చలి పంజా... మన్యం గజగజ

చలిమంట కాగుతున్న పర్యాటకులు

చింతపల్లి, న్యూస్‌టుడే: జిల్లా చలితో గజగజ వణుకుతోంది. కొద్దిరోజులుగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అరకులోయలో శుక్రవారం అత్యల్పంగా 4.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. ముంచంగిపుట్టు 4.4, చింతపల్లి 4.5, జి.మాడుగుల 4.7, పాడేరు 5, పెదబయలు, హుకుంపేట 5.2, కొయ్యూరు 9.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. చలి ప్రభావం అధికంగా ఉండడంతో స్థానికులు, పర్యాటకులు అనేక అవస్థలు పడుతున్నారు.

అరకులోయలో అప్రెంటిస్ మేళా 12న

చింతపల్లి, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 12న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా జరగనుంది. గతంలో ఐటీఐ పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించిన ఏ ట్రేడు విద్యార్థులైనా హాజరు కావచ్చు. ఆసక్తి ఉన్నవారు విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, పాస్‌ఫొటోలతో రావాలని చింతపల్లి ఆర్ఐటీఐ ప్రిన్సిపల్ రామ్మోహన రావు సూచించారు. వివరాలకు 94920 14850, 94943 77833 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు గౌడ, శెట్టిబలిజ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

▮ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ, శెట్టిబలిజ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

▮ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 10న), రేపు(ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

▮ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

రాజ్‌మా.. సిరుల సాగుకు ధీమా

చింతపల్లి, న్యూస్‌టుడే

రాజ్‌మా పంట అల్లూరి జిల్లాకే ప్రత్యేకం. దిగుబడులు బాగుంటే రైతుల పంట పండినట్లే. దిల్లీ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి ఉత్తరాది ప్రాంతాలతోపాటు ప్రపంచ దేశాల్లో వీటికి ప్రత్యేక డిమాండ్ ఉంది. జిల్లాలో రైతులకు వ్యవసాయ శాఖ ఏటా ఐదు వేల క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేస్తోంది. ఇతర పంటలతో పోలిస్తే అదునులో వర్షాలు కురిసినా, కురవకపోయినా శీతాకాలంలో కురిసే మంచు వల్ల ఏర్పడే తేమతో మంచి దిగుబడులు వస్తాయి. ఎరువులు, క్రిమిసంహారక మందులతో పనిలేదు.

■ మన్యం వ్యాప్తంగా పది వేల మంది రైతులు సుమారు 8 వేల హెక్టార్లలో రాజ్‌మాను వాణిజ్య పంటగా సాగు చేస్తున్నారు. ఏజెన్సీలోని 11 మండలాల్లో చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల మండలాల్లో అధికంగా సాగవుతోంది.

■ ప్రకృతి వైపరీత్యాలు ఏటా పంటను దెబ్బతీస్తుండటంతో రైతుల్లో సాగుపై ఆసక్తి తగ్గింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం రాజ్‌మా సాగును ప్రోత్సహిస్తోంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద 2024 నుంచి రబీలో రాజ్‌మాను మాత్రమే అధికారిక బీమా పొందే పంటగా ప్రభుత్వం గుర్తించింది. కరవు, అకాల వర్షాలు, అధిక వర్షాలు, తుపాన్లు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల వల్లే కాకుండా తెగుళ్లు, చీడపీడలు ఇతరత్రా కారణాల వల్ల పంట దిగుబడులు సరాసరి కంటే తగ్గినా బీమా పరిహారం అందుతుంది.

పంట కాలం	3 నెలలు
సాగు విస్తీర్ణం ఖరీఫ్‌లో	8,239 హెక్టార్లు
రబీలో	12,370 హెక్టార్లు
సాగు చేసే రైతులు	10 వేలు
మార్కెట్ ధర	కేజీ రూ.80 – రూ.100

■ చింతపల్లిలో విత్తనోత్పత్తి కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతన ప్రాజెక్టును మంజూరు చేసింది. అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతానికి చింతపల్లి పరిశోధనా స్థానంలో రాజ్‌మాలో కొత్త రకాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. 'చింతపల్లి రెడ్‌తో పాటు కాన్పూర్ పరిశోధనా కేంద్రం నుంచి తీసుకువచ్చిన అరుణ్, అంబర్, ఉత్కర్ష్, జ్వాలా వంటి కొత్త రకాలపై పరిశోధనలు కొనసాగిస్తున్నాం. వాటి ఫలితాల ఆధారంగా రాజ్‌మాలో కొత్త రకాలను రైతులకు అందించే ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రత్యేకంగా ఈ ప్రాంతానికే పరిమితమైన చింతపల్లి రెడ్ వెరైటీ నుంచే అధిక దిగుబడులు వచ్చేలా పరిశోధనలు చేసి వాటి విత్తనాలను అధికారికంగా విడుదల చేయాలన్న ఆలోచనతో ప్రత్యేక రాజ్‌మా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టా'మని ఏడీఆర్ **డాక్టర్ అప్పలస్వామి** పేర్కొన్నారు.

పరుగున వచ్చేలా.. ప్రాణం నిలిపేలా.. 14లో..
నిరాశ్రయులైన చిన్నారులకు ఆవాసం
దిగొచ్చిన గుడ్డు ధర 18లో..

24 నుంచి 'విశాఖ ఉత్సవ్'

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు 'విశాఖ ఉత్సవ్' పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మూడు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. 24, 25న అనకాపల్లి జిల్లాలో, 26 నుంచి 31 వరకు విశాఖ జిల్లాలో, ఫిబ్రవరి 1న అరకులో ఉత్సవాలు జరుగుతాయన్నారు. విశాఖలో భీమిలి, రుషికొండ, సాగర్‌నగర్, ఆర్కేబీచ్‌తో సహా 8 ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీ శ్రీభరత్ పలు సూచనలు చేశారు. హోం మంత్రి అనిత వర్చువల్‌గా మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడిలో సంక్రాంతి సంబరాలు

పాఠశాలలకు పండగ సెలవులు ప్రారంభంకానున్న నేపథ్యంలో శుక్రవారం పలుచోట్ల సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు. ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ బొండాపుట్టు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో భోగిమంటలు వేయించారు. మధ్యాహ్నం గ్రామస్థులతో భోజనాలు చేశారు. జి.మాడుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రంగవల్లులు, తోరణాలు, భోగి మంటలతో పండగ వాతావరణం నెలకొంది. ఎస్సై సాయిరాం పడాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. – **న్యూస్‌టుడే, అరకులోయ పట్టణం, జి.మాడుగుల, ముంచంగిపుట్టు**

అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో థింసా నృత్యాలతో సందడి చేస్తున్న అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు

వసూళ్లకు పాల్పడితే వేటు

ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ

అర్జీదారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ

పాడేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవల విషయంలో అలసత్వం వహించినా, ప్రజలపై దురుసుగా ప్రవర్తించినా, వసూళ్లకు పాల్పడినా.. బాధ్యులపై వేటు తప్పదని ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ శ్రీపూజ స్పష్టం చేశారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వేర్వేరు సమస్యలపై 81 వినతులు, రెవెన్యూ సంబంధ సమస్యలపై 19 వినతులు వచ్చాయి. సచివాలయాల పరిధిలోని వ్యవసాయ, ఇంజినీరింగ్, ఆరోగ్య, రెవెన్యూ విభాగాల సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల పంపిణీకి సంబంధించి రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి అంబేడ్కర్, ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల రద్దీ

దేవరాపల్లిలో సీటు కోసం ఇలా కిటికీలోంచి బస్సు ఎక్కుతూ..

సీట్లు.. పాట్లు.. ఫీట్లు

సంక్రాంతి సెలవుల నేపథ్యంలో బస్సులన్నీ కిటకిటలాడాయి. బస్సు మొదలయ్యే ప్రాంతాల్లోనే కాలు పెట్టడానికి సందు లేనంతగా నిండిపోయాయి. పాడేరు, దేవరాపల్లి బస్టాండ్లకు శుక్రవారం గురుకుల విద్యార్థులంతా భారీగా తరలివచ్చారు. బస్సులు రాగానే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సీట్ల కోసం పరుగులు తీశారు. బస్సులోని వాళ్లు దిగక ముందే కొంతమంది ఎక్కే ప్రయత్నం చేయడంతో గందర'గోల'ం నెలకొంది. పిల్లలేమో బస్సులో సీటు కోసం కిటికీల్లో నుంచి ప్రమాదకరంగా లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కొంతమంది కాలుజారి కింద పడగా, మరి కొంత మంది ఏదోలా..ఇదిగో ఇలా నానా అవస్థలు పడి బస్సులోకి వెళ్లగలిగారు. **– న్యూస్‌టుడే, పాడేరు, దేవరాపల్లి**

పరుగున వచ్చేలా.. ప్రాణం నిలిపేలా..

అధునాతన సదుపాయాలతో కొత్త 108 వాహనాల రాక

నక్కపల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులు.. అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడే జనాలకు అత్యవసర వైద్య సేవలు అందించే 108 నూతన వాహనాలు రహదారులపై పరుగులు తీస్తున్నాయి. కాల్ రాగానే రయ్‌మంటూ వెళ్తున్న కొన్ని వాహనాల్లో అధునాతన సదుపాయాలూ ఉన్నాయి. జిల్లాకు ఇటీవల కొత్తగా పలు వాహనాలు రాగా వీటిలో సేవలు మెరుగుపడ్డాయి. జిల్లా పరిధిలోని 24 మండలాల పరిధిలో ప్రస్తుతం 22 వాహనాల ద్వారా అత్యవసర వైద్య సేవలందిస్తున్నారు. ఏ ప్రమాదం జరిగినా, ఎవరైనా తీవ్ర అస్వస్థతకు గురైనా సమాచారం అందితే అక్కడకు చేరుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటి సేవలను మరింత మెరుగుపరిచారు. మరమ్మతుకు చేరుకున్న వాహనాల స్థానే కొత్తవి చేర్చారు. రాష్ట్రవ్యాప్తంగా వందల వాహనాలు కేటాయించగా, జిల్లాకు 12 వాహనాలు చేరాయి. ప్రస్తుతం పాత, కొత్త వాహనాలు సేవలందిస్తున్నాయి.

ఆరుచోట్ల ఏఎల్ఎస్‌లు

జిల్లాలో అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు (ఏఎల్ఎస్) వాహనాలు ఆరు ఉన్నాయి. ప్రభుత్వం ప్రస్తుతం కేటాయించిన వాటిలో కండిషన్ బాగాలేని మూడు వాహనాలను మార్పు చేసి, కొత్త వాటిని అందించింది. మిగిలినవన్నీ బేసిక్ లైఫ్ సపోర్టు (బీఎల్ఎస్) వాహనాలే. అన్ని వాహనాల్లో ప్రాణవాయువు, బీపీ మిషన్, సెక్షన్ ఆపరేటర్, మోనిటర్, స్ట్రెచర్, వీల్‌ఛైర్ తదితర సామగ్రి ఉండగా..ఏఎల్ఎస్‌లో వీటితో పాటు వెంటిలేటర్, ఆటో మెటిక్ డీఫిబ్రిలేటర్ (గుండె పోటుకు గురైనవారిని రక్షించేందుకు ఉపయోగించే పరికరాలు) ఉంటాయి.

నూతన వాహనాలు వచ్చిన ప్రాంతాలు

ఏఎల్ఎస్‌లు (3): నక్కపల్లి, నర్సీపట్నం, కె.కోటపాడు.
బీఎల్ఎస్‌లు (9): ఎస్.రాయవరం, గొలుగొండ, నాతవరం, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, మాకవరపాలెం, అచ్యుతాపురం, ఎలమంచిలి.

నక్కపల్లికి కేటాయించిన నూతన 108 ఏఎల్ఎస్ వాహనం

వాహనంలో అధునాతన సదుపాయాలు

కొత్త వాటికి ప్రతిపాదనలు

వాహనాల్లో చాలా వరకు ఎక్కువ దూరం తిరిగినవి జీవనకాలం ముగుస్తుండటంతో ప్రభుత్వం కొత్తవి కేటాయించింది. త్వరలో ఎలమంచిలి, మాకవరపాలేనికి ఏఎల్ఎస్ వాహనాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. జిల్లాలో మునగపాక, రాంబిల్లికి వాహనాల్లేవు. వీటికోసం కలెక్టర్ ప్రతిపాదనలు పంపించారు. అనమతులు రాగానే అక్కడ నుంచి 108లు వాహనాలు తిరుగుతాయి.
– వి.త్రినాథ్, జిల్లా మేనేజరు

సింహగిరిపై వైభవంగా అధ్యయనోత్సవాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఇరవై రోజుల పాటు జరిగిన అధ్యయనోత్సవాలు శుక్రవారం విశేష పారాయణల సమర్పణతో వైభవోపేతంగా పరిసమాప్తమయ్యాయి. అర్చకులు గురువారం రాత్రి నమ్మాళ్వార్ పరమపదోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి, నమ్మాళ్వార్‌లను ఆలయ ఆస్థాన మండపంలో కొలువుదీర్చి విశేష ఆరాధనలు చేశారు. శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని పరమపదవాసుడిగా బంగారు తొళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ ఆలయ బేడా మండపంలోని హంసమూలన దేవతామూర్తులను అధిష్ఠింపజేసి విశేష ఆరాధనలు, దివ్యప్రబంధ సేవాకాలం, ధూపదీప సేవలు నిర్వహించారు. విశేష నివేదనలు సమర్పించి అధ్యయనోత్సవాలను ముగించారు.

పరమపదవాసుడి అలంకరణలో హంసమూలన కొలువుదీరిన స్వామి

ధారోత్సవాలకు గంగధార ముస్తాబు..: సింహగిరిపై శనివారం నుంచి ప్రారంభం కానున్న ధారోత్సవాలను పురస్కరించుకుని పవిత్ర గంగధార పరిసరాలను అధికారులు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గంగధార ఎగువన ఉన్న రాతిమండపానికి సున్నాలు, రంగులు వేశారు. మండపానికి వెళ్లే మార్గంలో రంగవల్లికలతో అలంకరించారు. స్వామి, అమ్మవార్లకు నీరాట్టోత్సవంలో భాగంగా అభిషేకాలు నిర్వహించేందుకు ప్రత్యేక మండపాన్ని తీర్చిదిద్దారు. భోగి పండగ వరకు అయిదు రోజుల పాటు స్వామి, అమ్మవార్లు గంగధార వద్ద విశేష అభిషేకాలు, ఆరాధనలు అందుకుంటారు.

పల్లెగూటికి పండగొచ్చింది

పాడేరు, న్యూస్‌టుడే: మన్యం లోగిళ్లలో సంక్రాంతి శోభ ఉట్టిపడుతోంది. గిరి పల్లెల్లో ముందస్తు సంబరాలతో సందడి వాతావరణం నెలకొంది. కొత్త దుస్తుల కొనుగోలుకు గ్రామీణులంతా మండల కేంద్రాలకు, వారపు సంతలకు తరలి రావడంతో కళకళలాడుతున్నాయి. గిరిజన సంప్రదాయ వాయిద్యాలు తుడుము, డప్పుల విక్రయాలకు మంచి గిరాకీ ఏర్పడింది. తుడుం ఒకటి రూ. 2500 పైబడి ధర పలికింది. డప్పు ధర రూ. 1000 వరకు ఉందని స్థానికులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని వస్త్ర దుకాణాలన్నీ శుక్రవారం రద్దీగా కనిపించాయి.

వారపు సంతలో తుడుం, డప్పుల విక్రయాలు

మాడుగుల హల్వాకు సీఎం ప్రశంస

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరులో సేల్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ మేళా-2026 శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కడ డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని పలు రకాల వ్యాపారాలు చేస్తున్న మహిళలు స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించారు. అందులో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగులలో డ్వాక్రా సంఘంలో రుణం పొందిన కర్రి సత్యవతి భర్త మంగరాజు మాడుగుల హల్వా స్టాల్‌ను ఏర్పాటు చేశారు. సీఎం హల్వాను తిని బాగుందని ప్రశంసించి, హల్వా తయారీ విధానం, మార్కెటింగ్, ఎంత లాభం వస్తుంది అనే విషయాలపై ఆరా తీశారు. రూ. 5 వేల సహాయం అందజేశారు.

హల్వా రుచి చూస్తున్న సీఎం చంద్రబాబు

నిరాశ్రయులైన చిన్నారులకు ఆవాసం

చురుగ్గా నిర్మాణ పనులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నిరాశ్రయులైన చిన్నారులకు అనకాపల్లిలో ఆధునిక భవనం సమకూర్చేలా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేక చొరవ చూపారు. అనకాపల్లిలో 2016లో తెదేపా హయాంలో విజయరామరాజుపేట వద్ద నిరాశ్రయులైన చిన్నారులకు వసతితోపాటు విద్యాబుద్ధులు నేర్పించేలా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ఆవాసీయ విద్యాలయ వసతిగృహాన్ని ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, వీధుల్లో నిరాశ్రయులుగా తిరిగేవారు, అనాథలను ఇందులో ఉంచి రెండు నుంచి పదో తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పించేలా చర్యలు చేపట్టారు. గతంలో 100 మంది వరకు విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుతం 150 మందికి చేరారు. ఇక్కడి భవనం శిథిలస్థితికి చేరుకుంది. బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు ఉండేవారు. గత వైకాపా హయాంలో భవన మరమ్మతులపై కనీస దృష్టి సారించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన భవన నిర్మాణ పనులపై శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవ చూపారు. రూ.2.40 కోట్ల సమగ్రశిక్షా నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం ఉన్న భవనాన్ని పడగొట్టి నూతనంగా నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. వసతిగృహంలోని విద్యార్థులను ఉడ్‌పేట పాఠశాల భవనంలోకి మార్చారు. ఇక్కడి పనులు పూర్తయిన వెంటనే నూతన వసతి గృహ భవనంలోకి విద్యార్థులను మారుస్తారు. జూన్ నాటికి నిర్మాణ పనులు పూర్తి

ఉడ్‌పేటలోని పాఠశాలలో విద్యార్థులు

★ **జూన్‌కు పూర్తిచేస్తాం:** వసతి గృహ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. కింద విద్యార్థులు ఉండటానికి వీలుగా గదులతో పాటుగా డైనింగ్ హాలు మొదటి అంతస్తులో తరగతి గదుల నిర్మాణ పనులు చేపడుతున్నాం. పది సెంట్ల స్థలంలో ఆధునిక వసతులతో నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. **– డి.వి.నర్సింహరావు, సమగ్రశిక్షా ఈఈ, అనకాపల్లి**



బ్యాంకింగ్ సేవలపై అవగాహన

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) ఆధ్వర్యంలో ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు సహకారంతో శుక్రవారం ఇక్కడ ఏఎల్‌పురంలో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐపీపీబీ మేనేజర్ శివ పలు సూచనలు ఇచ్చారు. నాబార్డు ప్రతినిధులు ఐపీపీబీ ప్రతినిధులు, ఏఎల్‌పురం పోస్టుమాస్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

వీఆర్వో పేరు తొలగింపుపై కలెక్టర్‌కు నివేదిక

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎరకన్నపాలెం రైతులకు రోజున్నరపాటు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ నిలిచిపోయిన ఘటనపై నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి రమణ కలెక్టర్‌కు శుక్రవారం నివేదిక పంపారు. సచివాలయ లాగిన్ నుంచి వీఆర్వో శ్రీనివాస్ పేరును తొలగించడం వల్ల ఈ-కేవైసీ చేయడానికి వీలుకాలేదు. పాసు పుస్తకాల కోసం రైతులు పడిగాపులు పడుతున్న సమాచారం ఎంపీడీఓ ఉషశ్రీ దృష్టికి వెళ్లినా సత్వరం స్పందించలేదని నివేదికలో పేర్కొనట్లు సమాచారం. సచివాలయ లాగిన్‌లో వీఆర్వో పేరు తొలగింపునకు కారణమైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని నివేదికలో కోరినట్లు తెలిసింది.

యువ సమ్మేళనానికి ఎంపిక

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: తమిళనాడులో ఈ నెల 27 నుంచి జరగనున్న గిరిజన యువ సమ్మేళనానికి అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని నాగశ్రీ ఎంపికైంది. ఈ మేరకు విశాఖపట్నం మైభారత్ డిప్యూటీ మేనేజర్ మహేశ్వరరావు నుంచి సమాచారం వచ్చిందని ప్రిన్సిపల్ చలపతిరావు చెప్పారు. జాతీయ సేవా పథం ప్రోగ్రాం అధికారులతో కలిసి శనివారం నాగశ్రీని అభినందించారు.

రహదారి ఛిద్రం.. ప్రయాణం భయం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు నుంచి పెదబయలు వెళ్లే ప్రధాన రహదారిలో కుజబంగి, సిత్రాయిపుట్టు మధ్య రోడ్డు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సంపంగిపుట్టు, తమరాడ, అడుగులపుట్టు, కుజబంగి గ్రామాల సమీపంలో రోడ్డు మధ్యలో ఉన్న గుంతలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కనీస మరమ్మతులు చేపట్టక వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. పాడేరు వెళ్లే ప్రధాన రహదారిలో ఛిద్రమైన ప్రదేశాల్లో మరమ్మతులు చేపట్టాలని వాహన ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పెదబయలు, ముంచంగిపుట్టు మధ్య ఛిద్రమైన రోడ్డు

గాదెలబురుగు, సుజనపేట మధ్య రక్షణ గోడ లేని వంతెన

అంచుదిగితే.. ఆసుపత్రికే!

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండలంలో కొత్తూరు కూడలి నుంచి ఏనుగురాయి, సుజనపేట వెళ్లే ప్రధాన మార్గంలో నిర్మించిన వంతెనకు రక్షణగోడ లేక వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. వంతెనకు ఇరువైపులా రక్షణగోడ నిర్మించాల్సి ఉన్నప్పటికీ చర్యలు చేపట్టడం లేదు. అదుపుతప్పితే దిగువన ఉన్న పొలాల్లోకి దూసుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. వంతెన వద్ద రక్షణ గోడ నిర్మించాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సంగ్రామ్ ఆటల పోటీల్లో సీలేరు విద్యార్థుల సత్తా

కశింకోట, న్యూస్‌టుడే: సంగ్రామ్ అంతర్ పాఠశాలల ఆటల పోటీల్లో స్థానిక సెయింట్ జాన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఎన్‌టీపీసీ బాలభారతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థుల సత్తా చూపారు. షాట్‌పుట్‌లో వి.ఎస్.దీపక్ బంగారు, ఎం గ్రీష్మ రజత పతకాలు సాధించారు. 400 మీ పరుగులో ఎస్.చైతు తేజ బంగారు పతకం, రిలేలో ఎస్.చైతు తేజ, కె.దేవి ప్రేమ్‌చరణ్, ఆర్.రేవంత్, కె.దుర్గ వినయ్, పి.సాత్విక్ కాంస్య పతకాలను సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయిని కె.వేదిక తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల ఛైర్‌పర్సన్ బత్తుల అనూరాధ అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల ఛైర్‌పర్సన్ అనూరాధ తదితరులు


తలపడుతున్న నర్సీపట్నం - గాజువాక జట్లు

కబడ్డీ.. కబడ్డీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో నర్సీపట్నంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం రాత్రి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. వివిధ మండలాలకు చెందిన 30 జట్లు తలపడుతున్నాయి. తొలిరోజు నర్సీపట్నం - గాజువాక జట్ల మధ్య నువ్వా.. నేనా అన్నట్లు సాగిన పోటీలో గాజువాక జట్టు విజయం సాధించింది. జనసేన నాయకుడు దొరబాబు ఈ పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

కాపునాడు జిల్లా అధ్యక్షునిగా నర్సింహరాజు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కాపునాడు జిల్లా అధ్యక్షునిగా అనకాపల్లికి చెందిన పిల్లా నర్సింహరాజును నియమిస్తూ జాతీయ అధ్యక్షులు గల్లా సుబ్రహణ్యం ఉత్వర్వులు ఇచ్చారు. కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల అభ్యున్నతికి పాటుపడతానని నర్సింహరాజు తెలిపారు. తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి కృషి

అనకాపల్లి, న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయినాథ్ బాబూరావు పేర్కొన్నారు. అనకాపల్లిలో శుక్రవారం క్యాలెండర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్, శ్రీనివాసరావు, శివ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

JOBS

ఉచిత శిక్షణ: భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో. అర్హత: 10 ఆపైన, వయసు 18-30. ✆ 9959617457, 7331144859.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

జూన్‌కి ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో 38 రహదారుల ఆధునికీకరణకు రూ. 113 కోట్లు మంజూరు చేసినట్లు రవాణా, రహదారుల, భవనాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు పేర్కొన్నారు. వీటిలో ఇప్పటికే 22 పనులకు సంబంధించి టెండర్లు పూర్తి చేశామని, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రహదారి అభివృద్ధి పనులపై కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రధానమైన అడ్డురోడ్డు-నర్సీపట్నం, భీమిలి-నర్సీపట్నం, వడ్డాది-పాడేరు మార్గాల్లో పనులు ఈ ఏడాది జూన్‌కి పూర్తి చేస్తామన్నారు. ఎన్‌డీపీ పథకంలో రూ. 130 కోట్ల నిధులతో 62 కిలోమీటర్ల రహదారి మేర మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు. వంతెన పనులకు సంబంధించి గుత్తేదారులకు బకాయిల చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో గుత్తేదారులతో సమావేశం నిర్వహించామని.. బకాయిలు, బిల్లుల చెల్లింపులపై వారికి భరోసా కల్పించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ రద్దీ పెరిగిన నేపథ్యంలో ముఖ్యమైన మార్గాల్లో జాతీయ రహదారుల స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో రోడ్లు నిర్మిస్తామన్నారు. సమావేశంలో రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ ప్రభాకర్, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

రహదారి పనుల్లో నాణ్యత పరిశీలిస్తున్న అధికారులు

రోడ్డు పనుల తనిఖీ

ఎస్.రాయవరం: ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం, వేమగిరి గ్రామాల్లో నాబార్డు నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పంచాయతీ రాజ్ ప్రాజెక్టుల విభాగం నాణ్యత, నియంత్రణ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. నాణ్యత, నియంత్రణ ఈఈ వి.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డు నాణ్యతకు వినియోగించిన నల్లపిక్క, మిక్చర్ కొలతలు వేశారు. నాణ్యతలో రాజీ పడేది లేదని ఈఈ తెలిపారు. ఆయన వెంట డీఈఈ కుమార్ రాజా, ఏఈ సత్యనారాయణ, నాణ్యత తనిఖీ ఏఈలు శంకర్, రవికుమార్ ఉన్నారు.

ఛార్జీల బాదుడు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ రద్దీ ప్రైవేట్ ట్రావెల్స్‌కు వరంగా, ప్రయాణికులకు భారంగా మారింది. డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని వీరు ఛార్జీలను బాగా పెంచేశారు. పండగ దగ్గర పడేకొద్దీ గంటకో రేటు మారిపోతుండటంతో ప్రయాణికులు హడలిపోతున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే రెండు రెట్లకు చేరుకోవడం గమనార్హం.

❖ అనకాపల్లి జిల్లా నుంచి పండక్కి వేలాది మంది వారి స్వగ్రామాలకు బంధువుల ఇళ్లకు వెళ్తుంటారు. ఇక్కడి నుంచి ఉపాధి కోసం దూరప్రాంతాలకు వెళ్లిన వారు స్వగ్రామాలకు వస్తుంటారు. ఈ పండగ సీజన్‌లోనే రెండు లక్షల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు. విజయవాడ, హైదరాబాద్, బెంగుళూర్, తిరుపతి, భీమవరం, భువనేశ్వర్ తదితర ప్రాంతాల్లో జిల్లావాసులు ఎక్కువగా ఉంటున్నారు.

❖ విశాఖకు వచ్చే రైళ్లకు రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు అయిపోయాయి. ప్రత్యేక రైళ్లకు సైతం కొండవీటి చాంతాడంత నిరీక్షణ జాబితా ఉంటోంది. దీంతో రైల్లో రిజర్వేషన్ దొరకని వారందరికీ బస్సు ప్రయాణమే శరణ్యం. ముఖ్యమైన మార్గాల్లో ఆర్టీసీ బస్సులు వేటిలోనూ ఖాళీలు లేవు. ఈ రద్దీని ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు ఆసరాగా చేసుకుని ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్నారు. భోగి ముందు రోజు నుంచి ఈ ఛార్జీలు ఇంకా పెరుగుతాయని నిర్వాహకులు చెబుతున్నారు. మరోపక్క పాత డొక్కు బస్సులు సైతం రోడ్డెక్కిస్తున్నారు. అనుభవంలేని డ్రైవర్లతో వీటిని నడిపిస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఇవి పూర్తిగా నిండిపోతున్నాయి. కనీసం నించోడానికి సైతం సరైన చోటు ఉండటం లేదు. దీంతో కుటుంబాలతో బయలుదేరే వారు ఛార్జీ ఎక్కువైనా ప్రైవేటు బస్సుల్లోనే వెళ్లాల్సి వస్తోంది.

అనకాపల్లి నుంచి వివిధ ప్రాంతాల ఛార్జీలిలా

	ఆర్టీసీ	ప్రైవేటు
విజయవాడ	605	1800
అమలాపురం	386	1300
కడప	1240	3270
తిరుపతి	1266	3800
హైదరాబాద్	1041	2910
బెంగళూరు	-	4200

అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకని అధిక ప్రయాణ దరలు వసూలు చేసే ప్రైవేటు వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖాధికారి మనోహర్ హెచ్చరించారు. రవాణా కమిషనర్ **సునీల్‌సిన్హా** ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రైవేటు వాహనాల నిర్వాహకులతో మాట్లాడి నిబంధనలు వివరించామన్నారు. ఆర్టీసీ నిర్దేశించిన ధర కంటే 50 శాతం మాత్రమే గరిష్ఠ ధరగా నిర్ణయించామని, అంత కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ప్రైవేటు బస్సులో రవాణాశాఖ హెల్ప్‌లైన్ నంబరు 92816 07001 ప్రదర్శించాలని ఆదేశించారు.



సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు **ఈనాడు** లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

EENADU THE WAY CLASSIFIEDS

పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

జీఎస్‌టీ 5% అదనం

కందకాల కొలతల్లో తేడాలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్లలో ఉపాధి హామీ పథకం మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక ప్రశాంతంగా జరిగింది. మండల పరిషత్ సమావేశ మందిరం ఆవరణలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఉపాధి ఏపీఓ నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జల యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రబాబు సమక్షంలో గ్రామాల్లో జరిగిన పనుల పరిశీలన వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. 2024-25లో సుమారు రూ.21.50 కోట్లతో, 1530 పనులు చేశారన్నారు. చాలాచోట్ల కందకాల కొలతల్లో తేడాలున్నాయని వివరించారు. రోజువారీ వేతనాలు తగ్గించడం బాగోలేదని జడ్పీటీసీ సభ్యుడు సిద్ధాబత్తుల ఉమాదేవి అసంతృప్తి వ్యక్తం చేయగా, ఇంకా కొత్త విధానం అమలు కాలేదని... పాత పద్ధతిలోనే వేతనాలను చెల్లిస్తున్నామని పీడీ తెలియజేశారు. డీపీఓ లలిత దివ్యశ్రీ, అంబుడ్స్‌మెన్ వేణుగోపాల్, ఏపీఓ దివ్య, ఏపీడీ చిన్నారావు, ఎంపీపీ అప్పలనాయుడు, తెదేపా మండల అధ్యక్షులు పెట్ల లింగన్ననాయుడు పాల్గొన్నారు.

ప్రజావేదికలో వివరాలను వెల్లడిస్తున్న అధికారులు

ముమ్మరంగా వాహన తనిఖీలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో కోడి పందేలు, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డీఎస్పీ శ్రీనివాసరావు, గ్రామీణ సీఐ రేవతమ్మ శుక్రవారం పలు ప్రాంతాల్లో డ్రోన్ నిఘా, వాహన తనిఖీలు నిర్వహించారు. కొయ్యూరు మండలం డౌనూరు, గొలుగొండ మండలం రావణాపల్లి, ఏటిగైరంపేట, నర్సీపట్నం మండలం గబ్బాడ ప్రాంతాల్లో తనిఖీలు జరిగాయి. పండగ హడావుడి ముగిసే వరకు తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండల పరిషత్తు కార్యాలయం సమీపంలో శుక్రవారం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ఓ కారు అదుపు తప్పి డివైడర్ పైకి ఎక్కింది. కారులో ఉన్నవారంతా సురక్షితంగా బయటపడటంతో ఊపిరిపీల్చుకున్నారు.

డివైడర్‌పైకి ఎక్కిన కారు

ఎస్.రాయవరం: మండలంలోని వేమగిరిలో శుక్రవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. అచ్యుతాపురం సెజ్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులను వేమగిరిలో దించి, తిరిగి వెళ్తుండగా బస్సుపై విద్యుత్తు స్తంభం పడింది. బస్సులో డ్రైవర్ మాత్రమే ఉండడంతోపాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్తు సంస్థ అధికారులు బస్సుపై పడిన స్తంభాన్ని తొలగించి, కొత్తది ఏర్పాటు చేశారు.

విద్యార్థి, యువజనుల సమస్యలపై నిరసన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యార్థి, యువజన హక్కులు, సమస్యలు పరిష్కరించాలని కోరిన వారిపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించాలని అఖిల భారత యువజన సమాఖ్య, విద్యార్థి సమాఖ్య, వైకాపా విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు వియ్యపు రాజు, ఫణీంద్ర, హేమంత్ డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులపై అక్రమ కేసులకు నిరసనగా శుక్రవారం ర్యాలీ, కూడళ్లలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తాడుతో కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంత వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. విద్యార్థి, యువజనుల సమస్యల పరిష్కారాన్ని పూర్తిగా గాలికి విడిచి పెట్టారన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు సరికాదన్నారు. బాబ్జీ, వెంకటేష్, రమేష్, హరికృష్ణ, జగదీష్, సింహాద్రి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్‌డ్	254	300
స్కిన్‌లెస్	289	310

(c) eenadu

వంతొచ్చే వరకు వేచి ఉండాల్సిందే!

పెదబయలు జీసీసీ పెట్రోల్ బంకు వాహన చోదకుల సహనానికి పరీక్ష పెడుతోంది. రెండు పంపులు ఉండగా.. కొద్దిరోజులుగా ఒకటి పనిచేయడం లేదు. దానికి మరమ్మతు చేయించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఇంధన కోసం వాహన చోదకులు నిరీక్షించాల్సి వస్తోంది. పాఠశాలలకు సంక్రాంతి సెలవులు కావడంతో శుక్రవారం వసతి గృహాల నుంచి విద్యార్థులను తీసుకువెళ్లేందుకు ద్విచక్ర వాహనాలపై వచ్చిన తల్లిదండ్రులు పెట్రోలు కోసం బంకులో గంటల తరబడి వేచిఉండాల్సి వచ్చింది. జీసీసీ అధికారులు స్పందించి పంపు మరమ్మతుకు చర్యలు చేపట్టాలని చోదకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెదబయలు గ్రామీణం

బంకులో వాహనచోదకులు

రాకపోకలకు తొలగనున్న ఇక్కట్లు

సీలేరు రహదారి నిర్మాణం ప్రారంభం

చింతపల్లి, సీలేరు న్యూస్‌టుడే

చింతపల్లి నుంచి గూడెంకొత్తవీధి మీదుగా సీలేరు వెళ్లే మార్గం అంతర్రాష్ట్ర రహదారిగా పేరొందింది. నర్సీపట్నం, చింతపల్లి మీదుగా తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు వెళ్లే వారంతా ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. తుపాన్ల కారణంగా కోతకు గురై దారుణంగా తయారైంది. గూడెంకొత్తవీధి మండలం ఆర్వీనగర్ మొదలు దారకొండ, సీలేరు వరకు పలుచోట్ల పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. లారీలు, ఆర్టీసీ బస్సులు తరచూ మరమ్మతుకు గురవుతూ ఆగిపోతుండటంతో గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. రహదారి నిర్మాణం కోరుతూ స్థానికులు పలుమార్లు ఆందోళనలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం విపత్తుల నిర్వహణ నిధులు (ఎస్‌డీఎంఎఫ్) రూ. 8.7 కోట్లు కేటాయించింది. టెండర్లు పూర్తికావడంతో ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యాయి. మొదటి రీచ్‌గా ఆర్వీనగర్ నుంచి లంకపాకలు, రెండో రీచ్‌గా సప్పర్ల రెయిన్‌గేజ్ నుంచి దారాలమ్మ ఆలయం, మూడో రీచ్‌గా సీలేరు నుంచి పాలగెడ్డ వరకు 13 కి.మీ. దూరం రోడ్డు నిర్మాణం చేయనున్నారు.

రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బీ అధికారులు

గోతులమయంగా ఉన్న పాత మార్గాన్ని చదును చేసి తారుతో రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు ఆర్‌అండ్‌బీ జేఈఈ జయరాజ్ పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి పనులు పూర్తవుతాయన్నారు.

మల్లెపాడు గొంతెండుతోంది

వేసవికి ముందే మన్యంలో గిరిజన గ్రామాల్లో తాగునీటి ఎద్దడి కనిపిస్తోంది. అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ మల్లెపాడులో గుక్కెడు నీటి కోసం మహిళలు గంటలకొద్దీ వేచి ఉండాల్సి వస్తోంది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా.. ఫలితం లేదని వారంతా వాపోతున్నారు. గ్రామానికి దూరంగా ఉన్న కుళాయి వద్ద వేచి ఉంటూ నీటిని వంతుల వారీగా సేకరించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

నీటిని సేకరిస్తున్న మహిళలు

అ·వీ·ఇ·వీ

రీసర్వే పూర్తయిన రైతులకు పట్టాలు

అరకులోయ, న్యూస్‌టుడే: భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ దొన్నుదొర సూచించారు. మాదల పంచాయతీ బట్టివలసలో శుక్రవారం రైతులకు పాసుపుస్తకాలు అందజేశారు. మాదల పంచాయతీకి సంబంధించి రీసర్వేలో లోపాలున్నాయన్నారు. వాటిని సరిచేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. తహసీల్దార్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాల ఏర్పాటు

సీలేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి పంచాయతీ నూతుల గ్రామంలో వీధి దీపాల ఏర్పాటుకు సర్పంచి సుభద్ర చర్యలు చేపట్టారు. ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరితో కలిసి శుక్రవారం పంచాయతీ సిబ్బందితో స్తంభాలకు దీపాలను ఏర్పాటు చేయించారు.

జూదాలకు దూరంగా ఉండండి

కొయ్యూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడి పందేలు, జూదాలకు దూరంగా ఉండాలని మంప ఎస్సై శ్రీనివాస్ సూచించారు. ఆకులపాడు, గంగవరం, కించెవానిపాలెం గ్రామాల్లో స్థానికులతో శుక్రవారం సమావేశమయ్యారు. సైబర్ నేరాల బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. బైక్‌లపై వెళ్లే వారంతా విధిగా శిరస్త్రాణం ధరించాలన్నారు.

రణంకోటకు రహదారి నిర్మించాలి

హుకుంపేట, న్యూస్‌టుడే: దుర్గం పంచాయతీ రణంకోట గ్రామం వరకు రహదారి నిర్మించాలని కోరుతూ ఉప ఎంపీపీ కొండలరావు, గ్రామస్థులు కలిసి శుక్రవారం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ అడవితల్లి బాట కార్యక్రమంలో రూ. 8.5 కోట్ల నిధులు మంజూరైనా రణంకోట గ్రామం వరకు రహదారి నిర్మించేందుకు డబ్బులు సరిపోవని వదిలేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిపై ఐటీడీఏ పీఓ శ్రీపూజ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె స్పందించి 20 శాతం అదనపు నిధులతో రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు భాస్కర్‌రావు, ప్రసాద్‌రావు, సూరిబాబు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపీడీఓ ధర్మారావు అన్నారు. శుక్రవారం పెదగుడ గ్రామంలో చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలకు చెత్త నుంచి సంపదను సృష్టించడంపై అవగాహన కల్పించారు. చెత్తను సేకరించే బుట్టలను పంపిణీ చేశారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, ప్రతి గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి సింహాచలానికి సూచించారు. వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు రగ్గుల పంపిణీ

హుకుంపేట, న్యూస్‌టుడే: గిరిజన సమస్యల కోసం ఉద్యమాలు పోరాటాలే కాకుండా సామాజిక సేవా కార్యక్రమంలోనూ ముందే ఉంటామని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర పేర్కొన్నారు. మారుమూల బూర్జ పంచాయతీ మూడు గ్రామాల్లో 220 కుటుంబాలకు చలి రగ్గులు పంపిణీ చేపట్టారు. సంఘం నాయకులు కృష్ణరావు, దశరథ్, కొండలరావు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి, న్యూస్‌టుడే: చిలకలగెడ్డ ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మైదాన ప్రాంతానికి చెందిన దాతలు పుస్తకాలు, రగ్గులు వితరణగా అందజేశారు. ఎంపీపీ మిత్తుల వీటిని విద్యార్థులను పంపిణీ చేశారు.

పుస్తకాలు చూపుతున్న విద్యార్థులు

ఎన్జీవో కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

పాడేరు, న్యూస్‌టుడే: ఏపీ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం పాడేరు తాలూకా యూనిట్ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం ఈ ఎన్నిక నిర్వహించారు. సింగిల్ సెట్ నామినేషన్లు దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి జీవీఆర్‌ఎస్ కిషోర్, సహాయ ఎన్నికల అధికారి రంగాచారి ప్రకటించారు. సంఘ అధ్యక్షుడిగా ఎల్ఆర్‌బీ పాత్రుడు (వ్యవసాయ శాఖ), అసోసియేట్ అధ్యక్షుడిగా జి.సింహాద్రి (మెడికల్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి.మోహన్‌రావు (పాలిటెక్నిక్), పి.కృపారావు, కోశాధికారులుగా ఆర్.బాలకృష్ణ (గిరిజన సంక్షేమ), పి.రాంబాబు (పంచాయతీ రాజ్), మహిళ విభాగం ఉపాధ్యక్షురాలిగా పి.వెంకటలక్ష్మి (మెడికల్), కార్యదర్శిగా ఎస్.సంజీవరావు (వైద్య విభాగం), నిర్వహణ కార్యదర్శిగా ఎస్.శ్రీనివాసరావు (కమర్షియల్ టాక్స్), సంయుక్త కార్యదర్శులుగా కె.సురేష్ (వెటర్నరీ), జి.చిట్టిబాబు (మెడికల్), బింగయ్య (ఖాదీ బోర్డు), బి.సూర్యనారాయణ (జి.ఎస్.యు.ఎస్), సంయుక్త మహిళా కార్యదర్శిగా అమృతదుర్గ ప్రియదర్శిని (పంచాయతీ కార్యదర్శి), కోశాధికారిగా జి.సుబ్రహ్మణ్యం (ఇరిగేషన్) ఎన్నికయ్యారు. అంతకుముందు ర్యాలీ చేశారు.

నూతన కార్యవర్గ సభ్యులు

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆర్టీసీ విజయనగరం జోనల్ ఛైర్మన్ దొన్నుదొర చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు సమస్యలపై వినతులు అందజేశారు. ఎక్కడి సమస్యలను అక్కడే వెనువెంటనే పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎంపీపీ వరహాలమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు కొండయ్య, కార్యదర్శి రాజారావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న దొన్నుదొర

ఆశ్రమ పాఠశాలల్లో అదనపు భవనాలు

పెదబయలు, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల్లో అదనపు భవన నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో బాలికల ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో వసతులు తక్కువ, విద్యార్థినుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఇరుకు గదుల్లో అవస్థలు పడాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిన్నర కాలంలో అన్నింటినీ గాడిలో పెట్టి ఆశ్రమ పాఠశాలల్లో వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిధులు ఇవ్వడంతో అదనపు భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయి.

పెదబయలు నిర్మాణంలోనున్న భవనం

ప్రభుత్వ చొరవతో సుధాకర్ కుటుంబానికి న్యాయం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కొవిడ్ సమయంలో నర్సీపట్నం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే ఇవ్వలేదని చెప్పినందుకు గత ప్రభుత్వం ఆయన్ను వేధింపులకు గురిచేసి ప్రాణాలు కోల్పోయేలా చేసిందని ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య అన్నారు. నర్సీపట్నంలో శుక్రవారం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చొరవతో సుధాకర్ కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆయన కుమారుడికి డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి, కుటుంబానికి రూ.కోటి సాయం అందజేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. సీబీఐతో విచారణ చేయించి సుధాకర్ మరణానికి కారకులైన వారిని శిక్షించాలని కోరారు. దళిత పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దాసు, రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు పాపారావు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

పాడేరు, న్యూస్‌టుడే: సమాజంలో దివ్యాంగులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ పేర్కొన్నారు. ఐటీడీఏ ప్రాంగణంలో శుక్రవారం దివ్యాంగులకు చేయూతలో భాగంగా చక్రాల కుర్చీలు, మూడుచక్రాల సైకిల్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెదబయలు మండలం కిముడుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఒంటరి చంటి తలారిసింగి ఎలక్ట్రిక్ వస్తువులు బాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరారు. స్పందించిన జేసీ ఈ విషయం పరిశీలించాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. జిల్లా మేనేజర్ కె.కవిత, ప్రతిభావంతుల కౌన్సెలింగ్ అండ్ మానిటరింగ్ అధికారి కె.అప్పలనాయుడు పాల్గొన్నారు.

దివ్యాంగులతో ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ తదితరులు

ప్రొటోకాల్ ఉల్లంఘనపై మండిపాటు

సీలేరు, న్యూస్‌టుడే: అధికారిక కార్యక్రమాలకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉండటం లేదని, పలువురు అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదంటూ ఎంపీటీసీ సభ్యులు మండిపడ్డారు. ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన గూడెంకొత్తవీధి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలేంటని పలువురు సభ్యులు సంబంధిత అధికారులను నిలదీశారు. గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు మాట్లాడుతూ విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వసతిగృహాల్లో విద్యార్థుల మరణాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. విద్యార్థుల మరణాలపై సమగ్ర విచారణ జరిపించడంతోపాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. మండలంలో అటవీ శాఖ అడ్డంకుల కారణంగా రోడ్ల నిర్మాణం జరగడం లేదన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని శాఖల అధికారులు దృష్టిసారించాలని కోరారు. ఎంపీడీవో రమణబాబు, తహసీల్దారు అన్నాజీ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కళ్యాణ్, ఏటీడబ్ల్యూవో జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి

3,920 టన్నుల యూరియా విక్రయాలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు 3,920 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించినట్లు జిల్లా వ్యవసాయాధికారి నందు శుక్రవారం తెలిపారు. అన్ని పంటలకు 4,012 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని పేర్కొన్నారు. ఈ నెలాఖరు వరకు యూరియా కొరత ఉత్పన్నం కాకుండా 870 క్వింటాళ్లను సిద్ధం చేశామన్నారు. ఎక్కడా కొరత లేదని, డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధికంగా వసూలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థుల ఇంటిబాట

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవులు కావడంతో వసతిగృహ విద్యార్థులు ఇంటిబాట పట్టారు. తల్లిదండ్రులు రావడంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఇళ్లకు పయనమయ్యారు. పండగ అనంతరం ఈ నెల 19న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు.

వసతిగృహం నుంచి విద్యార్థులను తీసుకెళ్తున్న తల్లిదండ్రులు

అంతటా.. సంక్రాంతి సందడి

చింతపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో..

పాడేరు మండలం కుమ్మరిపుట్టు పాఠశాలలో..

పాఠశాలల్లో సంక్రాంతి ముందస్తు సందడి నెలకొంది. పాడేరు సెయింటాన్స్ పాఠశాల, కుమ్మరిపుట్టు పాఠశాల, చింతపల్లి డిగ్రీ కళాశాల, జడ్పీ పాఠశాల, కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భోగిమంటలు, హరిదాసుల సంకీర్తనలతో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పాడేరు/ పట్టణం, చింతపల్లి గ్రామీణం, కొయ్యూరు, హుకుంపేట

హరిదాసు వేషధారణలో మర్రిపాలెం డిగ్రీ కళాశాల విద్యార్థిరులు, సెయింటాన్స్ పాఠశాలలో..

మన్యంలోనూ ఈ-ఆటోలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలోనూ (ఈ-ఆటోలు) ఎలక్ట్రిక్ ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటివరకూ డీజిల్, పెట్రోలుతో నడిచే ఆటోలే అధికంగా ఉన్నాయి. ఇటీవల తక్కువ ఖర్చుతో విద్యుత్తుతో నడిచే ఎలక్ట్రిక్ ఆటోలు మార్కెట్‌లోకి వచ్చాయి. 9.2 అశ్వశక్తి బ్యాటరీ సామర్థ్యంతో ఇవి ఉంటాయి. ఒక్కసారి ఛార్జి చేస్తే సుమారు 300 కిలోమీటర్ల వరకూ ఇవి పనిచేస్తాయి. పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాలతో పోల్చితే నిర్వహణ వ్యయం తక్కువ కావడంతో వీటి కొనుగోలుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లో ఈ ఆటోలు రయ్‌రయ్‌మంటూ చక్కర్లు కొడుతున్నాయి.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

అరకులోయ, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు అరకులోయ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చలపతిరావు చెప్పారు. కాకినాడలో ఈ నెల 8న జరిగిన ఇండియా ట్రైబల్ గేమ్స్ పోటీల్లో ఓపెన్ కేటగిరీలో జావెలిన్‌త్రో, డిస్కస్ త్రోలో జ్యోతిక ప్రథమ స్థానం, డిస్కస్‌త్రోలో నీలవేణి ద్వితీయ స్థానం, 5కె పరుగులో శ్రావణికుమారి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. వీరంతా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపల్ చలపతిరావు, సిబ్బంది

కనీస వేతనాలు చెల్లించాలని ఆందోళన

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఐటీడీఏ పరిధిలో అరకులోయ గిరిజన మ్యూజియం, కొత్తవలస హెచ్‌ఎన్‌టీసీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ఉమామహేశ్వరరావు డిమాండు చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గిరిజన మ్యూజియం గేటు ఎదుట శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఐటీడీఏ నిర్మించిన ఉద్యోగుల నివాస గృహాలు శిథిలమయ్యాయి. గోడలు బీటలు వారి ప్రమాదకరంగా ఉన్నాయి. – రామారావు, స్థానికుడు. ✓: నివాస గృహాలను పరిశీలించాం. మరమ్మతులు చేపట్టేందుకు నిధుల మంజూరు కోరుతూ ప్రతిపాదనలు పంపాం. – రాముడు, ఏఈ, గి.సం.శాఖ

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లిలోని కొన్ని వీధుల్లో పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్నాయి. వీటిని నియంత్రించేందుకు స్తంభాల వద్ద స్విచ్‌లను అమర్చాలి. – యూవీ గిరి, చింతపల్లి ✓: స్విచ్‌లు లేని స్తంభాలను గుర్తించి త్వరలో అమరుస్తాం. – వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి

స్పందనకు వందనం

అరకులోయ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో మంజూరైన మొక్కలను రైతులకు పంపిణీ చేసినట్లు ఏపీవో జగదీశ్వరరావు శుక్రవారం చెప్పారు. 'మొక్కే కదా లెక్కేముందని' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు ఆయన స్పందించారు. పలువురు రైతులకు జామ మొక్కలు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకంలో వచ్చిన మొక్కల్లో కొన్ని నాసిరకంగా ఉండటంతో వాటిని మండల పరిషత్తు కార్యాలయం వెనక ఉంచినట్లు పేర్కొన్నారు.

పర్యాటకంగా అభివృద్ధికి సన్నాహాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఆంధ్ర, ఒడిశా సరిహద్దులోని జోలాపుట్టు జలాశయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పాడేరు డివిజనల్ అటవీ అధికారిణి ఉమామహేశ్వరి చెప్పారు. జోలాపుట్టు జలాశయం, పరిసర ప్రాంతాలను స్థానిక అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. జోలాపుట్టులో వాటర్ ఏరోడ్రోమ్స్ ఏర్పాటు చేస్తే పర్యాటకులు హెలికాప్టర్‌లో జలాశయంపై విహరించవచ్చన్నారు. బొంద్రుగుడ అటవీ ప్రాంతంలో గుగ్గిలం వనాలను, ముంచంగిపుట్టులోని అటవీ రేంజ్ కార్యాలయ భవనం మరమ్మతు పనులను పరిశీలించారు. మురళీకృష్ణ, నారాయణపడాల్, శ్రీను, వెంకటరాజు, రామారావు, రమేష్ పాల్గొన్నారు.

జోలాపుట్టు జలాశయాన్ని పరిశీలిస్తున్న డీఎఫ్‌వో ఉమామహేశ్వరి తదితరులు

కాలువలు మూసేస్తే ఎలా?

చిత్రాయిపుట్టు నుంచి బంగారుమెట్ట వరకు సుమారు ఐదు కిలోమీటర్ల దూరం రహదారి విస్తరణ పదేళ్లుగా ముందుకు కదలడం లేదు. ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనచోదకుల అవస్థలు వర్ణనాతీతం. ఎట్టకేలకు నిధులు మంజూరుకావడంతో విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రోడ్డు పక్కనున్న ఇళ్లలోని వారికి కొత్త కష్టాలు మొదలయ్యాయి. ఇళ్ల నుంచి మురుగు బయటకు పోయేందుకు స్థానికులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న కాలువలను మూసేయడంతో నీరంతా నిలుస్తోంది. పెదబయలు గాంధీబొమ్మ కూడలిలో బోరు వద్ద స్థానికులు నీటిని పట్టుకుంటుంటారు. ఈ బోరు పోయే నీరు, ఇళ్ల నుంచి మురుగు నీరు రాకుండా కాలువలను మట్టితో కప్పేస్తే ఎలా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు విస్తరణకు ముందే కాలువలు నిర్మించాల్సి ఉన్నా.. పనులు చేపట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడుతున్నారు.

– న్యూస్‌టుడే, పెదబయలు

ఇళ్ల నుంచి మురుగు బయటకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కాలువను మూసేశారిలా..

ఆటస్థలం కేటాయించాలని వినతి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడల సాధనకు వీలుగా ఆట స్థలం కేటాయించాలని కోరుతూ చింతపల్లి యువత తహసీల్దార్ శంకరరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేసింది. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ తదితర ఆటల్లో రాణించే క్రీడాకారులు ఉన్నారన్నారు. కొన్నేళ్లుగా డిగ్రీ కళాశాల మైదానంలో ఆడుకోవడంతోపాటు పోటీలు నిర్వహించే వారమన్నారు. ఇప్పుడు మైదానం చుట్టూ ప్రహరీ నిర్మించడంతో క్రీడా సాధనకు లోపలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. గతంలో ఈ మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించలేదన్నారు. ఈ పరిస్థితుల్లో యువకులు ఆడుకునేందుకు మైదానం కేటాయించాలని కోరారు. వీరేంద్రకుమార్, మచ్చిరాజు, శ్రీను, దినేష్‌కుమార్, గిరి, రాము వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న యువకులు

జనన నిరీక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ పోషకాహారం తీసుకోవాలని డీసీహెచ్‌ఎస్, చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలవేణి అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద శుక్రవారం ప్రధానమంత్రి సురక్ష మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుమారు 60 మంది రోగులకు వైద్యపరీక్షలు, అల్ట్రా స్కానింగ్ నిర్వహించారు. గర్భిణులు 9 నెలల్లో ఒక్కసారైనా స్కానింగ్ చేసుకోవాలని, దీనివల్ల ప్రమాదకర ప్రసవాలు ముందుగా గుర్తించడం వీలవుతుందన్నారు. ప్రసవ సమయానికి పది రోజుల ముందుగా చింతపల్లిలోని జనన నిరీక్షణ కేంద్రానికి రావాలని సూచించారు. ఆ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి ఏరియా ఆసుపత్రి వద్ద గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

(c) eenadu

ఈసారీ మాయమాటలే!

మత్స్యశాఖ తీరుపై ఆగ్రహం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రైవాడ జలాశయంలో చేపపిల్లలు వేయడంలో మరోసారి మోసం చేసే ప్రయత్నం జరిగింది. దీంతో వేటగాళ్లంతా ఎదురుతిరగడంతో శుక్రవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జలాశయంలో చేపపిల్లలు వేయడానికి విజయనగరం జిల్లా తాటిపూడి నుంచి చేపపిల్లలు తీసుకొచ్చిన మత్స్యశాఖ ఉద్యోగితోపాటు అదే జిల్లా నుంచి వచ్చిన మరో అధికారి మత్స్యకారులపై దురుసుగా ప్రవర్తించారు దీంతో వారి తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. విషయాన్ని తెలుసుకున్న ఎస్.ఐ. పి.సత్యనారాయణ తన సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ చొరవ తీసుకుని ఫోను ద్వారా సంప్రదించారు. గతంలో చెప్పినట్లు 4 లక్షల చేపపిల్లలు సంక్రాంతి తరవాత ఒకేసారి వేస్తామంటూ హామీ ఇవ్వడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

చేప పిల్లల వ్యానుకు అడ్డంగా బైఠాయించి ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

వివాదానికి కారణం ఇదే

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రైవాడ జలాశయంలో 4.5 లక్షల చేప పిల్లలు వేస్తున్నట్లు ప్రకటించిన మత్స్యశాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని గతేడాది నవంబరు 24న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే లాంఛనంగా కొన్ని చేపపిల్లలను విడిచిపెట్టి వెళ్లిపోయారు. అనంతరం తీసుకొచ్చిన చేప పిల్లలను పెంపకందారులు లెక్కించడంతో అసలు విషయం వెలుగుచూసింది. 4.5 లక్షలని చెప్పి కేవలం 25 వేలు మాత్రమే తేవడంతో అధికారులు, మత్స్యకారులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో అప్పటి హామీ మేరకు శుక్రవారం మధ్యాహ్నం పిల్లలను తీసుకొచ్చారు. 4 లక్షల చేపపిల్లలను ఒకే సారి వేస్తామని చెప్పి మళ్లీ 1.5 లక్షలు తేవడమేంటని ప్రశ్నించారు. ఈలోగా తెచ్చిన చేపపిల్లల్లో కొన్నింటిని వేయగా అప్పటికే అవన్నీ చనిపోవడంతో నీటిలో తేలిపోయాయి. దీంతో ఆగ్రహించిన మత్స్యకారులు మరోసారి మోసం చేయడానికి యత్నిస్తారా అంటూ వాదనకు దిగి అధికారుల వ్యానుకు అడ్డంగా బైఠాయించారు.

దిగొచ్చిన గుడ్డు ధర

రూ. 8 నుంచి రూ. 5.75కి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లాలో కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. గతనెలలో రికార్డు స్థాయిలో ధర పలికిన గుడ్డు మళ్లీ అదే స్థాయిలో తగ్గింది. వంద గుడ్ల ధర రూ. 775 నుంచి రూ. 575కి దిగివచ్చింది. రిటైల్‌గా ఒక్కొక్కటి రూ. 2 వరకు తగ్గడంతో రైతులకు మళ్లీ నష్టాలు ప్రారంభం అయ్యాయి. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి పెరగడం, చలికాలంలో గుడ్డు వినియోగం ఎక్కువగా ఉండటంలో డిసెంబరు 22 నాటికి ధర రికార్డు స్థాయికి చేరుకుంది. నెలాఖరు వరకూ అదే ధర కొనసాగింది. జనవరి నుంచి మళ్లీ తగ్గుముఖం పట్టింది. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి కోల్‌కతా, అసోం, బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ప్రాంతాలకు గుడ్లు ఎక్కువగా ఎగుమతి అవుతాయి. ప్రస్తుతం అక్కడా ఉత్పత్తి పెరగడంతో ధర తగ్గిందని పెంపకందారులు చెబుతున్నారు

కోడి గుడ్లు

ఆనందం లేకుండా పోయింది

గుడ్డు ధర పెరిగింది మంచి లాభాలు వస్తున్నాయన్న ఆనందం లేకుండా పోయింది. ఒక్క నెల మాత్రమే ధర బాగుంది. ఇదే ధర మరో రెండు నెలలు ఉంటే బాగుండేది. లాభాల బాట పడుతున్న రైతులు ఒక్కసారిగా మళ్లీ నష్టాల్లోకి పోయారు. చలికి పెద్దవి, పిల్లకోళ్లు చనిపోవడంతో ఆర్థికంగా నష్టపోయాం. ఎగుమతులు తగ్గడంతో ధర తగ్గిపోయింది. – పాపారెడ్డి, పౌల్ట్రీ రైతు ఎలమంచిలి

ఉమ్మడి విశాఖ జిల్లాలో గుడ్లు పెట్టే కోళ్లు	: 21 లక్షలు
రోజుకు ఉత్పత్తి	: 20 లక్షలు
ఒక్కో కోడికి సగటున అవుతున్న ఖర్చు	: రూ. 370
ఏడాదిలో కోడిపెట్టే గుడ్ల సంఖ్య	: 340
గుడ్డుకు రైతు సగటున పెడుతున్న ఖర్చు	: రూ.5.10
రైతుకు లభిస్తున్న ధర	: రూ. 5.75
చిల్లరన మార్కెట్‌లో ధర	: రూ. 7

నవ్య ఆలోచన.. సాంకేతిక సృజన..!

టెక్నాలజీ సమ్మిట్‌లో మెరిసిన ఆవిష్కరణలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నవ్య ఆలోచనలతో సాంకేతిక సృజన ఆవిష్కరించారు కాకినాడ కైట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు. సిరిపురం బాలల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఏపీ టెక్నాలజీ సమ్మిట్-2026లో కళాశాల విద్యార్థులు హ్యూమన్, డాగ్ రోబోలను ప్రదర్శించారు. చాలా తక్కువ ఖర్చుతో వీటిని తయారు చేశారు. వీటిని పరిశ్రమల్లో తనిఖీలు చేయడానికి ఉపయోగించవచ్చు. సిబ్బంది డ్రస్ కోడ్ పాటిస్తున్నారా.. భద్రతా నిబంధనలు సరిగా అమలవుతున్నాయా. . ఎక్కడ లోపాలు ఉన్నాయి.. గ్యాస్ లీకేజీలు అరికట్టడం తదితర అంశాల్లో హ్యూమన్ రోబో సమర్థంగా పనిచేస్తుందని కళాశాల విద్యార్థి సాయి తెలిపారు. ఇప్పటికే కొన్ని పరిశ్రమల్లో ఇవి సేవలు అందిస్తున్నాయని చెప్పారు.

★ డాగ్ రోబో సాధారణ కుక్కలు చేసే అన్ని పనులు చేస్తుంది. ఇంట్లోని సభ్యులు, బంధువులను గుర్తించి స్వాగతం పలుకుతుంది. అపరిచితులు వస్తే హెచ్చరిస్తుంది. హ్యూమన్, డాగ్ రోబోలు ఒకేలా పనిచేస్తాయని, వాటి ఆకారాన్ని బట్టి వినియోగించుకోవచ్చన్నారు.

హ్యూమన్, డాగ్ రోబోలు

సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సాల్యూషన్స్ స్టాల్

పదేళ్లలో ఇంతింతై..: నగరానికి చెందిన కిరణ్ ఎ.సంగీత్ సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థను 2015లో ప్రారంభించారు. ఏడుగురు ఉద్యోగులతో ఈ సంస్థ అంకురించింది. నాణ్యమైన సేవలందించడం ద్వారా వినియోగదారుల విశ్వాసం చూరగొన్నారు. ప్రధానంగా క్లౌడ్, ఏఐ, ఎస్.ఎ.ఎ.ఎస్ సేవలు అందిస్తున్నామని, దేశవిదేశాల్లోని బ్యాంకులు, ఈ-కామర్స్, ఫైనాన్స్, ఫార్మా, ల్యాబ్‌లకు సాఫ్ట్‌వేర్ సేవలు అందిస్తున్నామని సంస్థ సీఈవో కిరణ్ ఎ.సంగీత్ తెలిపారు. ప్రస్తుతం 400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని త్వరలో మరో 150 మందిని నియమిస్తామని చెప్పారు.

సమష్టి కృషితోనే డిజిటల్ టెక్నాలజీ అభివృద్ధి

ఈనాడు–విశాఖపట్నం, పెదవాల్తేరు–న్యూస్‌టుడే: ‘డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధికి సమష్టి కృషి అవసరం. సాంకేతికత వేగాన్ని అందిపుచ్చుకునే నేపథ్యంలో యువతను భవిష్యత్‌కు సిద్ధం చేసేలా విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాలు కలిసి పనిచేయాలి. దీన్ని అమల్లోకి తీసుకురావడానికి స్పష్టమైన ప్రణాళికలు, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల అభివృద్ధి అవసరం’ అని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్, ఏపీ ఇన్నోవేటర్స్ సమ్మిట్-2026 రెండో ఎడిషన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ‘స్టార్టప్‌లు, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే వాతావరణం ఏర్పడితే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. యువతకు మంచి భవిష్యత్తు అందుబాటులోకి వస్తుంది’ అని శ్రీభరత్ పేర్కొన్నారు. అంతకుముందు స్వాగత ప్రసంగం చేసిన ఏపీడీటీఐ నెట్‌వర్క్ ఛైర్మన్ కొసరాజు శ్రీధర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో పెట్టుబడుల ఆకర్షణకు మార్గం సుగమం అయిందన్నారు.

ఎవరేమన్నారంటే: ★ సింగల్ విండో విధానంలో అమలవుతున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ స్టార్టప్స్ ఎకోసిస్టమ్ బాగుంది. జాతీయస్థాయి స్టార్టప్ మద్దతు పథకాలు, కల్పతరు ఇండస్ట్రీ 4.0 వంటి కార్యక్రమాలు కీలకంగా ఉన్నాయని ఎస్‌టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ కవిత అన్నారు.

★ రెండు రోజులపాటు జరిగే సమ్మిట్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఐటాప్ (ఐటీఏపీ) నూతన అధ్యక్షులు దాసరి కిషోర్ సూచించారు.

★ భవిష్యత్‌లో జీసీసీలు ఏఐ ఆధారితంగా మారున్నాయని, అందుకు బలమైన విధానాలు, వనరులు, స్టార్టప్స్, ఎంఎస్ఎంఈల ఎకోసిస్టమ్ అవసరమని హెచ్‌సీఎల్ టెక్ అండ్ గ్లోబల్ జీసీసీ ప్రాక్టీస్ హెడ్ చెరుకూరి కిరణ్‌బాబు తెలిపారు. ఆయన గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు... ఆఫ్‌షోర్ యూనిట్ల నుంచి గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌గా ఎలా కీలకంగా ఎదుగుతాయో వివరించారు. ★ ఏఐపై భారత్ మేధా ఇంజనీరింగ్ డైరెక్టర్ సైరెన్, వర్చువల్‌గా హాజరైన గూగుల్ ప్రొడెక్ట్ లీడర్ మైత్రి గణపతి ప్రత్యేక సెషన్స్‌లో మాట్లాడారు.

కైరోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్, ఏరోగ్రావిటీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య పెట్టుబడి ఒప్పంద పత్రాలు చూపుతున్న ప్రతినిధులు. చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఏపీడీటీఐ ఛైర్మన్ కొసరాజు శ్రీధర్, ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ కవిత, తదితరులు

తొలిరోజు ఇలా: ఎస్‌టీపీఐ సమరిధ్-2.0 పథకం కింద రెండు పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి. కైరోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్ (డీప్‌టెక్ ఏఐ అండ్ సోలార్ అనలిటిక్స్ స్టార్టప్), ఏరోగ్రావిటీ ప్రైవేట్ లిమిటెడ్ (డ్రోన్ టెక్నాలజీ స్టార్టప్)లకు రూ.30లక్షల మ్యాచింగ్ ఫండింగ్ లభించింది. ★ ఆనంద్ పాగ్ ఇండియా, కైట్ విద్యార్థులకు ఎనిమిది ఇంటర్న్‌షిప్ అవకాశాలు వచ్చాయి. ★ ప్రాంగణంలో 20 వరకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఉత్తమ స్టార్టప్‌లకు శనివారం సాయంత్రం బహుమతి ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు కొసరాజు శ్రీధర్ తెలిపారు.

29, 30 తేదీల్లో విశాఖలో లోకాయుక్త ప్రత్యేక క్యాంప్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజలకు లోకాయుక్త సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం మహారాణిపేటలోని కృష్ణానగర్‌లో ఉన్న జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక లోకాయుక్త క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఉప లోకాయుక్త పి.రజని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంప్‌ను శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు తప్పవు

మునగపాక, న్యూస్‌టుడే: తెదేపాలో ఉంటూనే కొందరు పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తప్పవని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు హెచ్చరించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో తెదేపా మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ అధ్యక్షతన శుక్రవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలు తెదేపా నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఇకపై తెదేపా నాయకుల ద్వారా అభివృద్ధి పనులు చేద్దామని ఎంపీ చలపతిరావు అన్నారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు పార్టీకి చెడ్డపేరు వచ్చేలా దందాలకు పాల్పడుతున్నారని పలువురు తెలిపారు. ఆయనను పార్టీనుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసి జిల్లా పార్టీ అధ్యక్షుడికి పంపారు. జిల్లా పరిషత్తు మాజీ ఛైర్‌పర్సన్ లాలం భవాని, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, గవర కార్పొరేషన్ డైరెక్టరు భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు బొండా జగన్‌పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ చలపతిరావు

విశాఖ ఉక్కుకు లేని ప్రాధాన్యం మిత్తల్‌కు ఎందుకు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు లేని గనులు, పోర్టులు తదితర సదుపాయాలన్నీ ప్రైవేట్ రంగంలోని మిత్తల్ ఉక్కు కర్మాగారానికి ఎందుకు కట్టబెడుతున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు వీవీ శ్రీనివాసరావు, ఆర్ శంకరరావు ప్రశ్నించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు కానున్న మిత్తల్ ఉక్కుకు మేలు చేయడంలో ఉన్న ఆసక్తి, విశాఖ ఉక్కును కాపాడటం, అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వానికి లేదని ఆరోపించారు.

ఉచితంగా మొబైల్ మరమ్మతు సేవలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి పట్టణంలోని విశాఖ జిల్లా స్టేట్ బ్యాంక్ అనుబంధ గ్రామీణ స్వయం ఉపాధి ఉచిత శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మొబైల్ సర్వీసింగ్ శిబిరం నిర్వహించారు. సంస్థ సంచాలకుడు సీహెచ్.రాజేశ్వరరావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సంస్థకు చెందిన నిపుణులు, శిక్షణకు వచ్చిన అభ్యర్థులు సేవలు అందించారు. మొబైల్ సమస్యలు పరిష్కరించారు. అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవింగ్‌లో ఫోన్‌ను వినియోగించవద్దని కోరారు. శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో తరచూ ఇటువంటి ఉచిత సేవలను స్థానికులకు అందజేయడానికి కృషి చేస్తున్నామని రాజేశ్వరరావు ప్రకటించారు. లక్ష్మి, ఈశ్వర్, వెంకట్, అమ్మాజీ, నాగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాయణ పోటీల్లో ఎలమంచిలి విద్యార్థుల ప్రతిభ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: శ్రీమద్రామాయణం రాష్ట్రస్థాయి పోటీల్లో ఎలమంచిలి పట్టణానికి చెందిన సెయింట్ జూడ్స్ విద్యార్థులకు ఆరు పతకాలు లభించాయి. విజయవాడ విద్యావికాస సమితి రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించింది. సీనియర్ విభాగంలో పి.వైశాలికి ప్రథమ, ఎం.పార్థుకి ద్వితీయ, పి.కోటేశ్వరరావుకి తృతీయ బహుమతులు లభించాయి. జూనియర్ విభాగంలో కె.సహస్రకి ప్రథమ, కె.జోస్విత్‌కి ద్వితీయ, పి.జ్వాలకు తృతీయ బహుమతి లభించింది. మనదేశ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించడం అభినందనీయమని గీతా ప్రచార సమితి వ్యవస్థాపకులు శిష్ట్లా సోమయాజులు అన్నారు. పతకాలు సాధించిన వారిని శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. కె.సత్యనారాయణ, జస్బీర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు

రహదారి భద్రతపై అవగాహన

నక్కపల్లి, న్యూస్‌టుడే: రహదారి భద్రతపై శుక్రవారం కాగిత టోల్ ప్లాజా వద్ద అవగాహన సమావేశం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తున్నవారితో మాట్లాడి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించాలని కోరారు. సీటుబెల్టు పెట్టుకున్న వాహనదారులను అభినందిస్తూ పూలు అందించారు. తకరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీజీఎం నూనె శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతున్న ప్రతినిధులు

కోడి కూసింది... కాసులు కురిశాయి

అచ్యుతాపురం, బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడి పుంజుల ధరలు అమాంతం పెరిగాయి. ఇది పెంపకందారుల ముఖాల్లో ఆనందం నింపింది. అచ్యుతాపురంలో శుక్రవారం జరిగిన వారపుసంతకు భారీగా నాటుకోళ్లు విక్రయానికి వచ్చాయి. వీటి కోసమే ఎదురుచూస్తున్నాం అన్నట్లు పందెంరాయుళ్లు కొనుగోలుకు పోటీపడ్డారు. సాధారణ రోజుల్లో రూ. మూడు వేలు పలికే కోడిపుంజులు రూ. 10 వేల వరకు పలికాయి. కోడిపెట్టలు సైతం రూ. 1000 నుంచి రూ. మూడు వేలు వరకు ధర చెల్లించి మాంసం ప్రియులు కొనుగోలు చేశారు. పండగ సంత కావడంతో మహిళలు అధిక సంఖ్యలో కనిపించారు. ఇప్పటి వరకూ గోదావరి జిల్లాలకే ప్రత్యేకంగా నిలిచిన ఈ పందెం పుంజుల పెంపకం, శిక్షణ క్రమంగా మన జిల్లాలోనూ వ్యాప్తి చెందుతోంది. బుచ్చెయ్యపేట మండలంలింగభూపాలపుర అగ్రహారం గ్రామంలో ఔత్సాహికులు ప్రత్యేకంగా వీటిని పెంచుతున్నారు.

సంత కళకళ..

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి వారపు సంత శుక్రవారం క్రయ, విక్రయదారులతో కళకళలాడింది. పండగ ముందు జరిగిన సంత కావడంతో ప్రధానంగా మేకలు, గొర్రెలు, కోళ్ల వద్ద రద్దీ నెలకొంది. ఇక్కడకు పక్క జిల్లాల నుంచి అనేక మంది వచ్చారు. ముఖ్యంగా మూగజీవాల ధరలు భారీగా ఉన్నాయి. నాటు కోళ్ల ధరలైతే మరీ దారుణం. కేజీ బరువుండే సాధారణ కోడి రూ. రెండు వేలకుపైగా పలికింది. ఇక పందెం కోసం తెచ్చినవి రూ. ఏడెనిమిది వేల వరకు పలికాయి. కొందరు ఖరీదుతో సంబంధం లేకుండా వీటిని ఉత్సాహంగా కొనుగోలు చేసుకుని వెళ్లారు.

నక్కపల్లి సంతలో మేకలు, గొర్రెల క్రయవిక్రయాలు

మునగపాక ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం వైకాపాలో మళ్లీ ముసలం రాజుకొంది. ఆ పార్టీకే చెందిన ఎంపీపీ మళ్ల జయలక్ష్మిపై అవిశ్వాసం ప్రకటిస్తూ తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు అనకాపల్లి ఆర్డీఓ ఆయిషాకు, మునగపాక ఎంపీడీఓ ఉషారాణికి శుక్రవారం లేఖలు అందించారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలను వైకాపా కైవసం చేసుకుంది. మునగపాక-1 ఎంపీటీసీ సభ్యురాలు మళ్ల జయలక్ష్మిని ఎంపీపీగా ఎన్నుకున్నారు. వైకాపా ప్రభుత్వం ఓటమి చెందాక ఆమె జనసేన పార్టీలో చేరారని. మళ్లీ ఎవరికీ చెప్పకుండానే వైకాపా గూటికి చేరారని అందుకే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు ఎంపీటీసీ సభ్యులు తెలిపారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో మండల అభివృద్ధి కుంటుపడుతోందన్నారు.

అవిశ్వాస తీర్మానం ప్రతులను ఆర్డీఓకు అందజేస్తున్న సభ్యులు

నువ్వు పంట సాగుతో అధిక లాభాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నువ్వుల పంట సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిణి ఆశాదేవి పేర్కొన్నారు. తుమ్మపాలలో నువ్వుల పంటసాగు, తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆశాదేవి మాట్లాడుతూ రైతులు అధికంగా నువ్వు సాగుకు ముందుకు రావాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త సరిత మాట్లాడుతూ నువ్వు పంట సాగుకు రైతులు ఆసక్తి చూపాలన్నారు. అనంతరం డ్రోన్‌తో మందుల పిచికారీ విధానాన్ని వివరించారు. ఏడీఏ సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారి రంగాచారి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు రైతులకు ఎరువులు విక్రయిస్తే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని వ్యవసాయ సహాయ సంచాలకులు సుమంత దుకాణాదారులను హెచ్చరించారు. కోటవురట్ల, జల్లూరులలో ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఎరువుల నిల్వలు చూసి, రికార్డులను తనిఖీ చేశారు. ఏఓ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

దుకాణంలో ఎరువులను పరిశీలిస్తున్న సుమంత

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, **DHARMANA TVS:** GAJUWAKA, Cell: 7989851681, **OLIVE TVS:** N.A.D, Cell: 9182472619, **OLIVE TVS:** MVP COLONY, Cell: 8142299923, **OLIVE TVS:** MURALINAGAR, Cell: 8142299924, **OLIVE TVS:** PENDURTHY, Cell: 8142299970, **OLIVE TVS:** MADHURAWADA, Cell: 8142299972, **DHARMANA TVS:** MALKAPURAM, Cell: 9398656775, **DHARMANA TVS:** ANAKAPALLE, Cell: 8341546429, **Authorised Dealer: JHANVI TVS:** PADERU, Cell: 8341123619.

(c) eenadu

'పది' విద్యార్థుల పౌష్టికాహారానికి రూ.57.77 లక్షలు మంజూరు

ఈనాడు కథనానికి స్పందన

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టేందుకు రూ. 57,77,310 మంజూరు చేస్తూ జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ, మున్సిపల్, ఇతర ఉన్నత పాఠశాలల్లో 10,004 మంది పదో తరగతి చదువుతున్నారు. ఒక్కో విద్యార్థికి రూ.7.50 ఖర్చు చేయనున్నారు. శుక్రవారం 'ఈనాడు' అమరావతి గుంటూరు సంచికలో 'పౌష్టికాహారం సరే.. బిల్లుల మాటేమిటి?' శీర్షికతో కథనం ప్రచురితమవడంతో స్పందించిన జడ్పీ సీఈవో జ్యోతిబసు 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. నిధులు జిల్లా విద్యాశాఖ అధికారి ఖాతాకు జమ చేస్తారు. పల్నాడు, బాపట్ల జిల్లాలకు సంబంధించి నిధులను ఈనెల 11న విడుదల చేసే అవకాశం ఉందని జడ్పీ వర్గాలు తెలిపాయి.

ఐఏఎస్ అవ్వాలని మూడో తరగతిలోనే అనుకున్నా...

కలెక్టర్ తమీమ్ అన్సారియా

నేను మూడో తరగతిలో ఉన్నప్పుడే ఐఏఎస్ కావాలని అనుకున్నా. అదే కలలు కన్నా. ఐఏఎస్ అయ్యా. వసతిగృహాల విద్యార్థులు నాకు ప్రత్యేకం. మంచి స్టడీ మెటీరియల్ విద్యాజ్యోతి అందిస్తున్నాం. బాగా చదవండి. ప్రతి ఒక్కరూ రాష్ట్రస్థాయిలో టాపర్‌గా నిలవాలి. పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఉన్నతస్థాయికి ఎదగాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులు పర్యవేక్షణ చేయాలి.

- కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా.

మెటీరియల్ కిట్ అందిస్తున్న కలెక్టర్ తమీమ్

కలెక్టరేట్‌లో సాంఘిక, గిరిజన బీసీ, మైనారిటీ సంక్షేమ వసతిగృహాల్లోని పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ కల్పించే 'విజయం మనదే' కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యాజ్యోతి మెటీరియల్, పరీక్షల కిట్లను అందజేశారు. మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడు ప్రత్యూష సుబ్బారావు, జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల ఉప సంచాలకుడు యు.చెన్నయ్య, కె.మయూరి, డీటీడబ్ల్యూవో మురళీధర్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పార్థసారథి, డీఈవో షేక్ సలీంబాషా, వీవీఐటీ ప్రతినిధి రావు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, జిల్లా పరిషత్తు**

సరస్... ఆహ్లాద వేదిక

నెల్లూరు చెక్క కళాకృతులు

న్యూస్‌టుడే - కలెక్టరేట్

దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన హస్త కళా ఉత్పత్తులు.. సాంస్కృతిక కార్యక్రమాలు.. స్వయం ఉపాధి అవకాశాలపై మహిళలకు శిక్షణ కార్యక్రమాలతో సరస్‌లో రెండో రోజు సందడి నెలకొంది. సంక్రాంతి సెలవులు కావడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో సందర్శకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. విభిన్న వంటకాలను ఆహారప్రియులు ఆస్వాదిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం విజయనగరం కళాకారులు ప్రదర్శించిన పులి వేషాల నృత్యం.. పంజాబీయుల భాంగ్రా డ్యాన్స్, ఆదర్శ మహిళా మండలి కోలాటం, విద్యార్థుల కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి.

తాటిముఖ్వతో గృహోపకరణాలు

కలపతో చేసిన ఎడ్ల బండ్లు



మహిళలకు ప్రత్యేక శిక్షణ

సరస్‌లో అఖిల భారత డ్వాక్రా బజారులో పాల్గొన్న మహిళలతోపాటు ప్రదర్శనలో లేని ఇతర సంఘాల్లోని సభ్యులకు స్వయం ఉపాధి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ.. వారి ఉత్పత్తులకు ఎలా మార్కెటింగ్ చేయొచ్చు? ఆన్‌లైన్ ద్వారా ఎలా అమ్మొచ్చో అవగాహన కల్పిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలకు అందుబాటులో ఉన్న రుణాల వివరాలను తెలియజేసి, వారికి సహకారం అందించే దిశగా శిక్షణ ఇస్తున్నామని డీఆర్డీఏ ఇన్‌ఛార్జి పీడీ విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సహాయమంత్రి ఓఎస్డీ రూప్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల కోలాటం

పంజాబ్ భాంగ్రా నృత్యం

హుషారైన పాటతో శ్రీకృష్ణ తదితరులు

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతోత్సవానికి భారీగా హాజరైన జనం

తమన్ ఉత్సాహం

మంత్రి పార్థసారథి

సర్వేపల్లి సిస్టర్స్ రాగాలాపన

తారల మిలమిల.. సరిగమల గలగల

- ✧ సమ్మోహన సాగరంలో ఓలలాడిన గుంటూరు వాసులు
- ✧ ఘనంగా 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాల వేడుకలు

ఈనాడు @50 ఈటీవీ @30 వసంతాల వేడుకలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

చలన చిత్ర తారల మిలమిలలు.. సినీ సంగీత సరిగమల గలగలలు.. గుంటూరు ప్రజానీకాన్ని ఉర్రూతలూగించాయి. ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం గుంటూరు గుజ్జనగుళ్లలోని చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మిరుమిట్లు గొలిపే కాంతుల నడుమ.. చలన చిత్ర సంగీత దర్శకుడు తమన్ బృందం హుషారెత్తించే పాటలతో ప్రేక్షకులను మైమరపించారు. పాటపాటకు వేదిక ముందున్న వీక్షకులు పరవశంతో నృత్యాలు చేశారు. సాహితి, సహన వాగ్దేవి, సర్వేపల్లి సిస్టర్స్, శ్రీకృష్ణ తదితర గాయనీగాయకులు తమ పాటలతో సభికులను అలరించారు. వకీల్‌సాబ్‌లోని మగువా.. మగువా.., అల వైకుంఠపురంలోని నీ కాళ్లకు పట్టుకు వదలనన్నవి... బుట్టబొమ్మా.. బుట్టబొమ్మా.. తదితర పాటలతోపాటు త్వరలో విడుదల కానున్న లెనిన్ చిత్రంలోని పాటలకు యువత ఆనందంతో పాదం కలిపింది. సినీ నటుడు నందు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

☛ సినీ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

జన సంద్రం

కార్యక్రమానికి ఊహించిన దానికన్నా అధిక సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చారు. ప్రాంగణంతో పాటు పరిసరాలన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను అదుపు చేసి.. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూశారు.

స్టెప్పులేస్తున్న భాగ్యశ్రీ బోర్సే, అక్కినేని అఖిల్

అమ్మపుట్టిన ఊరు

గుంటూరు మా అమ్మ పుట్టిన ఊరు. అందుకే గుంటూరంటే ఎంతో ఇష్టం. అమ్మకు గుంటూరు వెళ్లొస్తానని ఎంతో ఆనందంగా చెప్పి వచ్చా. **- తమన్**

గుంటూరువాళ్లంటే ఇష్టం

గుంటూరుకు పక్కనే ఉన్న కృష్ణా జిల్లాలోని రామాపురం మా స్వగ్రామం. అందుకే గుంటూరువాళ్లంటే నాకిష్టం. తమన్‌కు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. అంతే ప్రేమను నా మీద చూపించడం ఆనందంగా ఉంది. **- అతిథిగా పాల్గొన్న సినీ హీరో అక్కినేని అఖిల్**

రామోజీరావు అందరికీ ఆదర్శం

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ 'ఈనాడు, ఈటీవీ' నిరంతరం ఎంతో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తుండడం ప్రశంసనీయమన్నారు. సంస్థల అధినేత రామోజీరావు అందరికీ ఆదర్శప్రాయులన్నారు. తెలుగు పత్రికారంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.

సంగీతోత్సవంలో ప్రేక్షకులు.. సందడి చేసిన యువ బృందం

ముద్ర రుణం... వ్యాపారానికి ఊతం

స్వయం ఉపాధికి చక్కని అవకాశం

మీకోసం

న్యూస్‌టుడే - కలెక్టరేట్

కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకుంటున్నారా..? ఇప్పటికే ఉన్న వ్యాపారాన్ని మరింతగా విస్తరించాలనుకుంటున్నారా..? అందుకు పెట్టుబడి కావాలి. ప్రైవేటు వ్యక్తుల వద్దకెళ్తే అధిక వడ్డీ భారం భరించాలి. బంగారమో..ఆస్తులనో తనఖా పెట్టాల్సి రావచ్చు... ఇలాంటి ఇబ్బందుల్లేకుండా వ్యాపారులను ప్రోత్సహించడానికి కేంద్రం తీసుకొచ్చిన ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) అక్కరకొస్తోంది. జిల్లాలో ఏటా రూ. వందలాది కోట్ల రుణాలు మంజూరవుతున్నాయి...

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మంజూరైన రుణాలు ఇలా....

పథకం	ఖాతాలు	రూ.కోట్లలో
శిశు	5,939	30.75
కిశోర్	14,509	156.85
తరుణ్	1,933	108.97
తరుణ్‌ప్లస్	684	71.43
మొత్తం	23,065	360.00

గత మూడేళ్లుగా ముద్ర రుణాలు మంజూరు చేశారిలా...

2023-24	82,058	898.00
2024-25	57,740	733.14
2025-26	23,065	367.92
	(ఇప్పటి వరకు)	

వివరాలివిగో.... ముద్ర యోజన పథకంలో నాలుగు విభాగాలున్నాయి. శిశు విభాగంలో కొత్తగా వ్యాపారం ప్రారంభించడానికి రూ.50 వేల వరకు రుణమిస్తారు. **కిశోర్ విభాగంలో...** యంత్రాల కొనుగోలు, వర్కింగ్ కేపిటల్‌కు రూ.5 లక్షల వరకు మంజూరు చేస్తారు. **తరుణ్ విభాగం..** వ్యాపార విస్తరణకు రూ.10 లక్షల వరకు తరుణ్ ప్లస్ విభాగంలో రూ.20 లక్షల వరకు పొందొచ్చు. బ్యాంకుకు వెళ్తే డిజిటల్ విధానంలో ఎలా దరఖాస్తు చేయాలో తెలియజేస్తారు. ఈ పథకం కింద రుణం పొందాలనుకున్నవారు అప్పటికే అదే యూనిట్‌పై మరో బ్యాంకులో రుణం తీసుకుని ఉండకూడదు. ఎంఎస్ఎంఈ యూనిట్లకైతే ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. వ్యాపారానికి సంబంధించి అన్ని రకాల అనుమతులతోపాటు కేవైసీ డాక్యుమెంట్లు ఉంటే రూ.10 లక్షల్లోపు రుణాలకు డిజిటల్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. వడ్డీ రేట్లు బ్యాంకు విధానాలపై ఆధారపడి ఉంటాయి. తిరిగి చెల్లించేందుకు ఐదేళ్ల వరకు గడువు ఉంటుంది.

రాష్ట్రంలోనే ప్రథమం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ముద్ర రుణాల మంజూరులో జిల్లా బ్యాంకర్లు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. ఇటీవల బ్యాంకర్ల సమావేశంలో కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

రాజధాని సిగలో పల్లె మెరిసేలా..

గ్రామాల్లో మౌలిక సదుపాయాల పనులు ప్రారంభం

న్యూస్‌టుడే - తుళ్లూరు

నవ్యాంధ్ర రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం రూ.904 కోట్లు కేటాయించింది. గ్రామాల్లో ఎలాంటి సదుపాయాలు ఉండాలో సవివర పథక నివేదికలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. రాజధాని ఎల్‌పీఎస్ లేఔట్ నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారులకే ఈ పనులు అప్పగించారు. రాజధాని గ్రామాలకు, కొత్తగా నిర్మిస్తున్న ఎల్‌పీఎస్ లేఔట్లకు మధ్య లెవెల్స్‌లో తేడా లేకుండా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. మౌలిక సదుపాయాల కల్పనపై గ్రామాల్లో ఇప్పటికే మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. స్థానికుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నారు. గ్రామసభలు పూర్తయినచోట నిర్మాణ పనులు ప్రారంభించారు.

దొండపాడులో సీసీ రోడ్డు పనులు

☛ దొండపాడులో నియోజకవర్గ తెదేపా మహిళా అధ్యక్షురాలు, రాజధాని మహిళా రైతు మైనేని గిరిజ కొబ్బరికాయ కొట్టి ఎస్సీ కాలనీలో సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.
☛ ఇప్పటికే నేలపాడు, మల్కాపురం, ఐనవోలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు మొదలయ్యాయి.

ఏయే పనులు చేస్తారంటే....

✷ ప్రతీ గ్రామంలోనూ మొత్తం సీసీ రోడ్లు నిర్మిస్తారు. ✷ మధ్యలో భూగర్భ మురుగుకాలువల వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. ✷ మురుగునీరు, తాగునీరు, వరద నీటి కోసం ప్రత్యేక పైపులైన్లు వేస్తారు. ✷ విద్యుత్తు లైన్లు వేసి వీధి దీపాలు అమరుస్తారు. ✷ ప్రతీ ఇంటికి ఈ మౌలిక సదుపాయాలను అనుసంధానం చేస్తారు. ✷ గ్రామాల ప్రధాన కూడళ్లలో హైమాస్ దీపాలు బిగిస్తారు.

దొండపాడులో... ✷ 8.20 కిలోమీటర్లమేర సీసీ రోడ్లు, 11.74 కిలోమీటర్ల వరద నీటి డ్రెయిన్లు, 16.40 కిలోమీటర్లమేర మురుగునీటి నిర్వహణ డ్రెయిన్లు, 8.67 కిలోమీటర్లలో తాగునీటి పైపులైన్లు నిర్మిస్తారు. ✷ వీధి దీపాలు, ఇతర సదుపాయాల కోసం ప్రభుత్వం రూ.28.60 కోట్లు కేటాయించింది. ✷ మిగిలిన గ్రామాల్లోనూ ఇదే విధంగా సమగ్ర ప్రణాళికను అమలు చేయనున్నారు. ✷ ఇప్పటికే గ్రామసభలు పూర్తయినచోట స్థానికులు కోరిన కల్యాణ మండపాలు, శ్మశాన వాటికలు, ఉద్యానవనాలు, వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణంతోపాటు పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ గ్రామసభల్లో హామీ ఇచ్చారు.

అమరావతి యువతకు శుభవార్త

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతిలో నిరుద్యోగ యువతకు ఏపీ సీఆర్డీఏ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. రాజధాని పరిధిలోని వివిధ సంస్థలో ఎలక్ట్రిషియన్ 5, ప్లంబర్ 10, కార్పెంటర్ 3, శుద్ధజల ప్లాంట్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ ఆఫీసర్ 1, హౌస్ కీపింగ్ సూపర్ వైజర్స్ 3, హౌస్ కీపింగ్ సిబ్బంది 300 ఖాళీలు ఉన్నాయని సీఆర్డీఏ అధికారులు వెల్లడించారు. జీతం రూ.15 వేల నుంచి 25 వేల వరకు ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు సీఆర్డీఏ సీనియర్ లైవ్లీహుడ్ స్పెషలిస్ట్ శంకర్ 98484 24207 నంబరులో సంప్రదించవచ్చు. లేదా రాజధాని గ్రామాల్లోని సీఆర్డీఏ ఫెసిలిటేటర్ల వద్ద పేర్లు నమోదు చేసుకొనే అవకాశం ఉంది.

గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా వందనాదేవి బాధ్యతల స్వీకారం

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా భీమని వందనాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఆమెను గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఛైర్‌పర్సన్‌కు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ, సంస్థ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

VISIT OUR EXCLUSIVE STORES NOW!
Chirala: 7799984204 | Guntur (Arundalpet): 9885121865 | Guntur (Brodipet): 9398346235
Guntur (Lakshmipuram): 6300366306 | Guntur Factory Outlet: 7671041758
Narasaraopeta: 6303073162 | Repalle: 7799984203 | Sattenapalli: 7569856641
Tenali: 7799984201 | Mangalagiri: 7893622625
For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

బీఆర్ స్టేడియం అభివృద్ధికి రూ.14 కోట్లు

కృషి ఫలించిందన్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధికి ముందడుగు పడిందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. బీఆర్ స్టేడియం అభివృద్ధిపై తాము ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిన రూ.170 కోట్ల క్రీడా మౌలిక వసతుల ప్రతిపాదనలో భాగంగా ఖేలో ఇండియా పథకం కింద బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేస్తూ కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ ప్రాథమిక ఆమోదం తెలిపిందన్నారు. తదుపరి నిర్మాణాలకు దశల వారీగా నిధులు సేకరిస్తామని పెమ్మసాని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన క్రీడా వసతులు అందుబాటులోకి రానున్నాయన్నారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందన్నారు. గుంటూరు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనుల్ని పట్టాలెక్కించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. క్రీడల్లో గుంటూరును ప్రోత్సహిస్తూ.. సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు పెమ్మసాని ధన్యవాదాలు తెలిపారు.

ఉపరితల జలాశయాలకు ఊపిరి

జీఎంసీలో ఏడుచోట్ల కొత్తవి ఏర్పాటు

ఈనాడు - అమరావతి

పగిలిపోయిన పైకప్పులు.. పట్టు తప్పిన స్తంభాలు.. పాచిపట్టిన గోడలు.. ప్రహసనంగా నిర్వహణ..

ఇదీ గుంటూరు నగరపాలక సంస్థలోని తాగునీటి ట్యాంకుల దుస్థితి. వీటిని ఆధునికీకరించి, పూర్తిగా శిథిలమైనవాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు అడుగులు పడుతున్నాయి. రూ.35 కోట్ల అంచనా వ్యయంతో తొలిదశలో ఏడు కొత్త నిర్మాణాలకు జీఎంసీ పచ్చజెండా ఊపింది.

నగర జనాభా అవసరాలకు రోజుకు 215 మిలియన్ లీటర్ల నీరు అవసరం. ప్రస్తుతం 150 ఎంఎల్‌డీ సరఫరా అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. తక్కెళ్లపాడు, సంగంజాగర్లమూడి నీటి శుద్ధి కేంద్రాల నుంచి 60 ఉపరితల జలాశయాల (జీఎంసీలో విలీనమైన గ్రామాలతో కలిపి) ద్వారా ఇంటింటికీ నీరు సరఫరా అవుతోంది.

ఇవన్నీ 30 ఏళ్ల క్రితం నిర్మించినవి. ఇందులో 15కుపైగానే దెబ్బతిన్నాయి.

అంకమ్మనగర్‌లో ఉపరితల జలాశయం నిర్మించనున్న స్థలం

పైకప్పులు పగిలిపోయి, స్తంభాలు పగుళ్లిచ్చాయి. కొంతకాలం క్రితం వరకు పక్షుల వ్యర్థాలు, దుమ్ము, ధూళి చేరి నీరు కలుషితమయ్యేది. కనీస శుభ్రతకూ నోచుకోలేదు. ఇటీవల మెలియాయిడోసిస్, డయేరియా ప్రబలడంతో వీటి నిర్వహణపై అధికారులు దృష్టి సారించారు. కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వాటిని పరిశీలించి, ట్యాంకుల పరిస్థితి చక్కదిద్దాలని ఆదేశించడంతో జీఎంసీవర్గాలు చర్యలకు పూనుకున్నాయి.

ఎక్కడెక్కడంటే...

- నగరంలో ఏడుచోట్ల కొత్త ట్యాంకులు నిర్మిస్తారు. ఉద్యోగనగర్‌లో 1,590 కేఎల్, ఏటీ అగ్రహారంలో 1,600 కేఎల్, బీఆర్‌స్టేడియం వద్ద 1,590 కేఎల్ సామర్థ్యంతో ఒక్కోటి రూ.4.50 కోట్ల సాధారణ నిధులతో నిర్మించేందుకు కౌన్సిల్ ఆమోదించింది. తాజాగా భూమిపూజ కూడా చేశారు.
- శారదానగర్, నెహ్రూనగర్, గుజ్జనగుండ్ల, బీఆర్‌స్టేడియం ప్రాంతాల్లో ఒక్కోటి రూ.5.71 కోట్ల అంచనా వ్యయంతో 1,850 కేఎల్ సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి పరిపాలన ఆమోదం రావాల్సి ఉంది.

రూ.3.28 కోట్లతో మోటార్లు...

- ఉండవల్లి వద్ద కృష్ణానది నుంచి నీటిని తోడి పోసేందుకు ఒక్కోటి 600 హెచ్‌పీ సామర్థ్యంతో రెండు మోటార్ల కొనుగోలు ప్రక్రియ టెండర్ల తుది దశలో ఉంది.
- స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడం, బిల్లుల విషయంలో ఇబ్బందులున్న దృష్ట్యా తాజా పనుల్లో తాత్సారానికి తావు లేకుండా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

(c) eenadu

11న వడ్డె ఓబన్న జయంత్యుత్సవాలు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: వడ్డె ఓబన్న 219వ జయంత్యుత్సవాలను ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించనున్నామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా శుక్రవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొంటారన్నారు.

అంచెలంచెలుగా.. శత వసంతంలోకి

కేసీ ఉన్నత పాఠశాల వందేళ్ల వేడుక రేపు

ముస్తాబైన పాఠశాల

చేబ్రోలు, న్యూస్‌టుడే: కేసీ పాఠశాల 2025 డిసెంబరు 25 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పూర్వ విద్యార్థులు, కమిటీ సభ్యులు ఈ నెల 11న శత వసంతాల వేడుకకు సిద్ధం చేశారు. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంకు చెందిన చిల్లర హనుమంతరావు సహకారంతో గాదె హనుమారెడ్డి 1925 డిసెంబర్ 17న 9 మంది సభ్యులతో శ్రీవిద్యాభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలను స్థాపించారు. 1954లో కొండవీటి కమిటీ పాఠశాలగా పేరు మార్చారు. చల్లా రామకృష్ణా రెడ్డి పాఠశాల కరస్పాండెంట్‌గా ఉన్న కాలంలో దాతల సహకారంతో 14 ఎకరాల మైదానం ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు.

దాతలు.. పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్వహణ..

స్థానిక దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అదనపు గదులు, నిర్వహణ సాగిస్తున్నామని విద్యాభివృద్ధి సంఘం ప్రస్తుత అధ్యక్షుడు గాదె వెంకటరెడ్డి తెలిపారు. పూర్వ విద్యార్థుల సహకారంతో రెండు డిజిటల్ తరగతి గదులను నిర్మించామన్నారు. విద్యాభివృద్ధికి కృషి చేసిన వారందరినీ శత వసంతాల వేడుకలో ఘనంగా సత్కరిస్తామన్నారు.

నేడు పోస్టల్ కవర్ ఆవిష్కరణ...

కేసీ ఉన్నత పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల లోగోతో శనివారం చేబ్రోలు పోస్టాఫీసులో పోస్టల్ కవర్లను ఆవిష్కరించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (10 & 11 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు.. పండగలు

ఆర్వీఆర్‌జేసీ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

గుంటూరు రూరల్, వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి, దసరా తదితర పండగలు సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలని ఆర్వీఆర్ అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. చౌడవరంలోని ఆ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేయగా, విద్యార్థులు ఆకర్షణీయమైన రంగులతో తయారు చేసిన గాలిపటాలను ఎగురవేశారు. కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ★ విజ్ఞానం పాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, సంచాలకులు హరిబాబు, ప్రిన్సిపల్ బాబులు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఆకట్టుకున్నాయి. భోగి మంటలు, ప్రభలు, బొమ్మలకొలువు, సంప్రదాయ క్రీడలు అలరించాయి.

కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో భోగి మంట వేస్తున్న కోయి సుబ్బారావు, శేఖర్ తదితరులు

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కోడి పందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా వెల్లడించారు. జంతు హింస నిరోధక చట్టం ప్రకారం కోడి పందేలు, ఎడ్ల పందేలు నివారణ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ కోడి పందేలు జరిగే అవకాశాలున్న ప్రదేశాలను గుర్తించాలని, అన్ని గ్రామాల్లో దండోరా వేయించాలన్నారు. గతేడాది నమోదైన కేసులు, చేపట్టిన చర్యలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, పోలీస్, పశు సంవర్ధక, పంచాయతీరాజ్ శాఖలతో మండల కమిటీలు ఏర్పాటు చేసి.. గ్రామాల్లో పోస్టర్లను అంటించాలని, కమిటీలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎక్కడా కోడి పందేలు జరగకుండా చూడాలన్నారు. జంతు సంక్షేమ సంఘాల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ నెల 14 నుంచి 31వ తేదీ వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. చర్చలు, ఇంటర్వ్యూలు, ర్యాలీలతో పాటు విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని, ప్రతి పాఠశాలలోనూ కైండ్‌నెస్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, డీపీవో నాగసాయికుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ కె.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాస్టారూ.. మీ కృషి ప్రశంసనీయం

✤ వెంకట్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ నుంచి అభినందనలు

'డ్రాయింగ్ టీచర్, సాహితీవేత్త, ఎన్‌సీసీ ఆఫీసర్ బహుముఖ ప్రతిభతో అన్ని రంగాల్లో రాణిస్తూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తున్న బెల్లంకొండ వెంకటేశ్వరరావు మాస్టారికి అభినందనలు.. తెనాలి మారీసుపేట ఎన్‌సీఆర్‌ఎన్‌ఎమ్ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తూ, పిల్లలతో నాటకాలు ప్రదర్శించడం, బొమ్మలు వేయించడం, మంచి చేతిరాత నేర్పిస్తూ విద్యార్థుల్లో విభిన్న ప్రతిభను వెలికి తీస్తున్న మీ కృషి ప్రశంసనీయం మాస్టారు' అంటూ మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా తెనాలి ఉపాధ్యాయుడు బెల్లంకొండ వెంకట్‌కు శుక్రవారం అభినందనలు తెలిపారు. 1998లో చిత్రకళోపాధ్యాయుడిగా ఎంపికైన వెంకట్ మాస్టారు ఆనాటి నుంచి నేటి వరకు తెనాలి పురపాలక సంఘ పరిధిలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తూ, ప్రస్తుతం ఎన్‌సీఆర్ పాఠశాలలో విద్యార్థులకు చిత్రకళను నేర్పుతున్నారు. తాజాగా తమ పాఠశాలలోని 100 మంది విద్యార్థులతో 1000 పోస్టుకార్డులపై చిత్రాలు గీయించి వాటినే గ్రీటింగ్ కార్డులుగా తమ తమ బంధువులతో పాటు నేతలు, అధికారులకూ పంపేలా ప్రోత్సహించారు. వాటిల్లో కొన్ని మంత్రి వరకు చేరగా ఇలా స్పందించారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఉపకార వేతనాల అందజేత 11న

మాట్లాడుతున్న కొండబోలు బసవపున్నయ్య

ఏటీ అగ్రహారం: శ్రీకాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 11న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య తెలిపారు. జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేవీఎల్‌పీ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేదరికం, ప్రతిభ ఆధారంగా.. ప్రభుత్వ సహాయం పొందని అన్ని సామాజికవర్గాలకు చెందిన 350 మంది విద్యార్థులకు రూ.50 లక్షలు చెక్కుల రూపంలో ఆదివారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమానికి సీసీఎల్ ప్రొడక్ట్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్, బొప్పన ద్వారకాప్రసాద్ (అమెరికా), డాక్టర్ పుట్టగుంట లక్ష్మి(కెనడా) హాజరవుతున్నట్లు వెల్లడించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

GOVERNMENT OF ANDHRA PRADESH DISTRICT LEVEL SAND COMMITTEE COLLECTORATE; PALNADU

NOTICE INVITING BIDS

Notice Inviting Bids for selection of Agency for Excavation of Sand at Pondugala-3 Open Sand Reach and Loading of Sand at the designated Stock point in Palnadu District, Andhra Pradesh.

Bid Notice No.952/DLSC/2023 Dt:09.01.2026

THE DISTRICT LEVEL SAND COMMITTEE, PALNADU invites Bids for each Open Reach from interested Agencies for Manual Excavation of Sand upto 1.00 Metre depth at Pondugala-3 Open Sand Reach and Loading of Sand into Tractors, Transportation to the designated Stock yard, Stocking/Heaping of sand at designated Stock yard and loading of sand through Excavator to the Consumer Vehicles at designated Stock yard including ramp and road maintenance in Palnadu District, Andhra Pradesh:

Sl. No	Name of the sand Reach	Extent (In Hectares)	Latitude	Longitude	Permitted Quantity	EC validity
1	Pondugala -3 Sand Reach, Pondugala Village, Amaravathi Mandal, Palnadu District	4.910	N 16°35'32.99" N 16°35'42.34" N 16°35'44.86" N 16°35'33.66"	E 80°15'53.08" E 80°15'54.34" E 80°15'58.33" E 80°15'59.31"	49,100 Cbm (73,650 MT)	18-09-2026

Note:
1. Bid document along with the information on the eligibility criteria, ECV, EMD, PSD, Timelines etc., can be obtained in working days from O/o. District Mines & Geology Officer, H.No.3-33-78, 3rd Lane, NGO Colony, Narasaraopet, Palnadu District-522601 on payment of Rs.10,000/- (Rupees Ten Thousand only) towards Bid document fee in the shape of Demand Draft drawn from any Indian Nationalized Bank in favour of 'PALNADU SAND ACCOUNT 2024' payable at Narasaraopet.
2. The Bid document can be obtained from 10-01-2026 to 24-01-2026.
3. Last date for submission of bid is 25-01-2026 by 5.00 PM.
4. The DLSC reserves the right to accept or reject any Bid and to annul the entire Bid process at any time without assigning any reasons whatsoever.

Place Narasaraopeta
Date: 09-01-2026

S/d- District Collector & Chairperson,
District Level Sand Committee, Palnadu.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FOR SALE

గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంఛైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact: 7670989630.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను.82.5 KV కెపాసిటీగల Kirloskar, Cummins, AshokLeyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ఫ్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 లు|| & కమర్షియల్ 37లు||, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

గుంటూరులో గాని, గుంటూరు పరిసర ప్రాంతములో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి, హైరైజ్‌డ్ Apts గాని, విల్లాస్ ప్రాజెక్ట్‌కి గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్‌కి గాని డెవలప్‌మెంట్‌కి అనువైనది. అని మీరు అనుకొంటే మమ్మల్ని సంప్రదించండి. మధు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ప్రై)లి||, గచ్‌బౌలీ, హైదరాబాద్. parkville.in కాంటాక్ట్: 9121286882.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణనగర్ Extn. లక్ష్మీనగర్, 2వ లైను, న్యూకన్‌స్ట్రక్షన్ గోవిందశ్రీనిలయంలో 2వఫ్లోర్ ఫ్లాట్- 303, ఫుల్ ఫిన్నిష్డ్ ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆: 9966552099.

PLOT FOR SALE

INNER RING ROAD

రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన GMC పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నందు భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, నారాయణ, NRI, SR, సంకల్ప కాలేజీలకు అతిచేరువలోను మరియు అమరావతి రోడ్, పొన్నెకల్లు నందు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు బాగా రీజనబుల్ ధరలో కలవు. ✆ 7799334555.

TENALI

తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ x రోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

పోర్ట్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598.

TO LET

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

JOBS

సొసైటి క్లరికల్ స్టాఫ్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్ మార్కెట్‌కు సేల్స్, సూపర్‌వైజర్స్, కళ్యాణమండపంనకు మేనేజర్, వంట మనిషి కావలెను. ✆ 9290069280, 91828 86854.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్ నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000 నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. ✆ 91000 69089.

APEX ఫిట్‌నెస్, లక్ష్మీపురం, గుంటూరు నందు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అ: ఇంటర్/డిగ్రీ విత్ కంప్యూటర్ నాలెడ్జి. ✆ 88850 36992.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు ★సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ డెలివరి బాయ్స్ ★ లొకేషన్: సత్తెనపల్లి, గుంటూరు, నరసరావుపేట. Age 18-45Yrs. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 97051 23436, 95812 34542, 9581234411.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (కమ్మవారు) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారి నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గుంటూరు: మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమీషన్ +ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9849886249.

హోమియో క్లినిక్‌లో 30 సం|| పైన హిందూ స్త్రీలు కావలెను. అ: ఇంటర్. టైం సా. 4-9 PM & క్యాంపు జీతం 10,000/-, నగరంపాలెం, గుంటూరు. 8500063308.

SHO లో పనిచేయుటకు MLT/DMLT/B.Sc. MLT/ ANM/GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

Earth Works & Construction కంపెని నందు పని (అమరావతి నందు) చేయుటకు Staff కావలెను. సూపర్‌వైజర్స్- 8Nos ★ అకౌంటెంట్స్ (Tally) -3Nos. తగిన అనుభవం కలవారు సంప్ర: 94410 40418, 90443 58999.

గుంటూరు, చంద్రమౌళినగర్‌లో కన్‌స్ట్రక్షన్ సైట్ వద్ద పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ మరియు కారు డ్రైవింగ్ వచ్చిన గుమస్తాలు కావలెను. 9963489782.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

అమరావతి చరిత్ర భావితరాలకు తెలియాలి

మాట్లాడుతున్న ఆలపాటి సురేష్, వేదికపై పోతుల బాలకోటయ్య తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విభజనానంతరం రాష్ట్ర రాజధాని ఏర్పాటుకు ఎదురైన ఆటంకాలు, రాజధాని సాధనకు చేసిన పోరాటం చరిత్రలో పొందుపరచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు శుక్రవారం మొదటి సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై పోతుల బాలకోటయ్య రాసిన 'నేను నా అమరావతి' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ మాట్లాడుతూ అమరావతి చరిత్ర భావితరాలకు తెలియడానికి 'నేను నా అమరావతి' పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజధానిపై ఆలోచనలు మారడం దురదృష్టకరమని, ఇది ప్రగతిని అడ్డుకుంటుందని వ్యాఖ్యానించారు. ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్ మాట్లాడుతూ అమరావతిని రాజధానిగా కొనసాగించాలనే ఉద్యమంలో పోతుల బాలకోటయ్య కీలక పాత్ర పోషించారని చెప్పారు. అమరావతి ఏ ఒక్క వర్గానికి చెందిన రాజధాని కాదన్నారు. సభకు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా, పేరం భుజంగరావు, హైకోర్టు న్యాయవాది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

12న ఉద్యోగ మేళా

కలెక్టరేట్: తెనాలి ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఈనెల 12న అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణులైనవారు వివరాలతో మేళాలో పాల్గొనవచ్చన్నారు. వివరాలకు 9985614465 నంబరును సంప్రదించవచ్చన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	45,460
అమ్మకాలు:	52,312
నిల్వలు:	8,891

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-19,000
నంబర్ 5	13,500-18,000
341	14,500-20,500
సూపర్ 10	13,500-19,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,500-15,000
బాడిగ	13,000-18,000
దేవనూరు డీలక్స్	13,500-20,500
ఆర్మూర్	12,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	12,000-18,000
నంబర్ 5	13,000-17,500
341	13,000-18,800
సూపర్ 10	13,000-18,200

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	12,000-17,500
తాలు	5,500-8,700

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్: ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో-ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ||నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో", అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఆర్.ఆర్. పేట, ఏలూరు** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **డి.13-02-2026**న ఆస్తులను విక్రయించుటకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేదీ & సమయం: 13-02-2026, మ|| 12.00 గం. నుండి సా|| 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేదీ : 12-02-2026 (10 ని||ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

తాడేపల్లిగూడెం బ్రాంచి (46470) ఫోన్ నెం.7077798855; Email: ubin0546470@unionbankofindia.bank

1 **ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) పేరు:** (1) M/s.GVA మెరైన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.14-32-12/3, రాజగృహ, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534101. (2) **శ్రీమతి నల్లమెల్లి దుర్గ జ్యోతి, మేనేజింగ్ డైరెక్టర్,** M/s.GVA మెరైన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.14-32-12/3, రాజగృహ, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534101. (3) **శ్రీమతి గెద్దపు విజయ భారతి, డైరెక్టర్,** M/s.GVA మెరైన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.14-32-12/3, రాజగృహ, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534101. (4) **శ్రీమతి నల్లమెల్లి దుర్గ జ్యోతి,** డోర్ నెం.14-32-12/3, రాజగృహ, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534101. (5) **శ్రీమతి గెద్దపు విజయ భారతి,** డోర్ నెం.14-32-12/3, రాజగృహ, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534101.

బకాయి మొత్తం: 04.01.2026 నాటికి రూ.1,83,80,361.06 (అక్షరాల ఒక కోటి ఎనభై మూడు లక్షల ఎనభై వేల మూడు వందల అరవై ఒక్క రూపాయలు మరియు ఆరు పైసలు మాత్రమే), మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు.

ఆస్తుల వివరాలు: మంగళగిరి వద్ద ఒరిజినల్ రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.7712/2022, తేదీ.11.07.2022.

ఎ-షెడ్యూల్ ఆస్తి:
గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, తాడేపల్లి మునిసిపాలిటీ మరియు తాడేపల్లి గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 117, 117/A, 117/1, 117/2, అసెస్మెంట్ నెం. 11430014071, డోర్ నెం.12-E312 నందు 19650.40 చ||గ|| మొత్తం స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 32 చ||గ||ల స్థలము మరియు ఫ్లాట్. **దీని సరిహద్దులు: తూర్పు:** బి. శ్రీనివాస రెడ్డి ఆస్తి కొంత మేరకు మరియు బి. రంగారెడ్డి ఆస్తి కొంత మేరకు, **పడమర:** వి. సాంబిరెడ్డి, ఎం. శిరీష, బి. నాగిరెడ్డి మొదలైనవారి ఆస్తులు, **ఉత్తరం:** మణిపాల్ హాస్పిటల్ ఆస్తి కొంత మేరకు మరియు బి. శివారెడ్డి ఆస్తి కొంత మేరకు, **దక్షిణం:** శ్రీమతి వి. శివమ్మ ఆస్తి.

బి-షెడ్యూల్ ఆస్తి
పైన పేర్కొన్న మొత్తం స్థలంలో నిర్మించిన "వజ్ర రెసిడెన్సీ" కాంప్లెక్స్ అపార్ట్‌మెంట్‌లలోని "స్టార్ 'E' బ్లాక్" రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. 12 (ప్రస్తుత ఫ్లాట్ నెం. 312). దీని ప్లింత్ ఏరియా 1293 చ||అ||, 163 చ||అ|| ఉమ్మడి స్థలం, స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ||అ|| కార్ పార్కింగ్ (ప్రస్తుత డోర్ నెం. 12-E 312), అసెస్మెంట్ నెం. 11430014071 మరియు అన్ని వసతులతో సహా. **దీని సరిహద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** పశ్చిమ వరండా, **ఉత్తరం:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము.
(గమనిక: సదరు ఆస్తి ప్రస్తుతం బ్యాంక్ యొక్క నిర్మాణాత్మక స్వాధీనంలో ఉంది).

రిజర్వుధర: రూ.38,00,000/- ధరావత్తు (10%): రూ.3,80,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.40,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం సంప్రదించవచ్చు.

తేది: 09.01.2026
ప్రదేశము: ఏలూరు

అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

తెనాలి

●తెనాలి ●పొన్నూరు

పదిలో ఉత్తీర్ణత శాతం పెరగాలి

విద్యార్థినికి విద్యాజ్యోతి పుస్తకం అందిస్తున్న అనూరాధ

చేబ్రోలు, న్యూస్‌టుడే: అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో తయారు చేయించిన విద్యాజ్యోతి పుస్తకాలను వినియోగించుకుని పదిలో మంచి మార్కులు సాధించాలని జడ్పీటీసీ సభ్యురాలు బత్తుల అనూరాధ అన్నారు. నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను ఆమె అందజేశారు. సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెదేపా మండల అధ్యక్షుడు పుస్తకాలను అందజేశారు. ఎంఈవో సుబ్బారావు పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల 13న తెనాలి ఎన్‌వీఆర్ కల్యాణ మండప ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెదేపా మహిళా ప్రతినిధులు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి పోటీలు ప్రారంభం అవుతాయని, ఆసక్తి ఉన్న మహిళలు కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం: 2900
అత్యల్పం: 1300
సగటు: 2000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

సైన్సు ల్యాబ్ భవనం ప్రారంభం

రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న సాంబశివరావు

కొల్లిపర, న్యూస్‌టుడే: అరుదైన గురుదక్షిణ ఇచ్చారంటూ విశ్రాంత ఉపాధ్యాయులు సంగాపు సాంబశివరావు అన్నారు. మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన పేరిట నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఆళ్ల శ్రీనివాసరెడ్డి దాతృత్వాన్ని కొనియాడారు. పాఠశాల ప్రాంగణంలో రూ.13.65 లక్షల సొంత నిధులతో ల్యాబ్ నిర్మించడం అభినందనీయమన్నారు. స్థానిక నేతలు ఆరగ కోటిరెడ్డి, వంగా లక్ష్మారెడ్డి, ఎ.శివనాగిరెడ్డి, కళ్లం వెంకటప్పారెడ్డి, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, ఝాన్సీలత, ప్రధానోపాధ్యాయులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు

చూశారా.. ఇకనైనా మారుస్తారా?

పొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలు

ప్రమాదకరంగా స్విచ్ బోర్డు

గడువు ముగిసిన సిలిండర్..

పొన్నూరు, న్యూస్‌టుడే

పొన్నూరు ప్రభుత్వ వైద్యశాలలో అగ్నిమాపక పరికరాల గడువు ముగిసింది. నెలలు గడుస్తున్నా అధికారులు వాటిని మార్చి కొత్తవి ఏర్పాటు చేసే ప్రక్రియపై దృష్టి సారించడం లేదు. పొన్నూరులో 30 పడకల ప్రభుత్వ వైద్యశాల ఉంది. రోజూ 200 నుంచి 250 మంది రోగులు వివిధ పరీక్షల నిమిత్తం వస్తుంటారు. వైద్యశాలలో చికిత్స పొందడానికి 30 పడకలు ఉన్నాయి.

ముందే మేలుకుంటే ప్రయోజనం.. వైద్యశాలలో అక్కడక్కడ కొన్ని స్విచ్‌బోర్డులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్ని ప్లగ్‌లు పాడవ్వడంతో వాటిని తొలగించారే కానీ.. కొత్తవి ఏర్పాటు చేయలేదు. ఆ ఖాళీ స్థలంలో టేప్ వేశారు. అందులోకి మూషికం, బల్లి కాని వెళితే విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉంది. ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అధికారులు మేలుకొని ఖాళీల్లో పరికరాలు ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

కొత్తవి ఏర్పాటు చేయాలి... ఆసుపత్రిలో అగ్నిమాపక పరికరాలను ఏవిధంగా ఉపయోగించాలో అందుకు సంబంధించిన బోర్డును ఏర్పాటు చేశారు. ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు వాటిని నివారించడానికి ఏర్పాటు చేసి సిలిండర్ల గడువు గతేడాది అక్టోబరు 22తో ముగిసింది. గడువు ముగిసి రోజులు గడుస్తున్నా నేటికి నూతన పరికరాలు ఏర్పాటు చేయలేదు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి నూతన పరికరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

వీలైనంత త్వరగా అందుబాటులోకి.. దీనిపై పొన్నూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ ఫిరోజ్‌ఖాన్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా.. అగ్నిమాపక పరికరాల గడువు ముగిసిందని నూతన పరికరాలు ఏర్పాటు చేయాలని అగ్నిమాపక అధికారులకు కోరామని చెప్పారు. వీలైనంత త్వరగా ఆ పరికరాలను అందుబాటులోకి తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

పోషకాహార పొట్లాలు అందిస్తున్న దాతలు, వైద్యాధికారిణి, ఎంపీడీవో

కొల్లిపర, న్యూస్‌టుడే: పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకున్న తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందని మున్నంగి పీహెచ్‌సీ వైద్యురాలు నేహారెడ్డి అన్నారు. శుక్రవారం కొల్లిపర హెల్త్ సెంటరులో నిర్వహించిన వితరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శరణ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు నంబూరు ఫణి దాతృత్వాన్ని కొనియాడారు. కొల్లిపర గ్రామంలోని 45 మంది గర్భిణులకు, తల్లులకు పోషక విలువలతో కూడిన ప్యాకెట్లను, చిన్నారులకు పాలపొడి డబ్బాలను అందించడం అభినందనీయమన్నారు. ఎంపీడీవో వి.విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, సంస్థ నిర్వాహకులు కె.లలిత్, బి.మనోహర్, షేక్ ఇనాయతుల్లా, కె.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

60వ జయంతి నివాళి

జననం 1966 — మరణం 2002

శ్రీమతి పసుపులేటి విజయలక్ష్మి గారు
మాజీ సర్పంచ్, ఎరుకలపూడి

ప్రతిక్షణం మా జ్ఞాపకాలన్నీ తానే అయి మిగిలిపోయిన మా బంగారుతల్లి కోసం

లయన్ రమణ పసుపులేటి (లేటు)
మాజీ సర్పంచ్
Past. Dist. Governor,
Lions Dist. 316H

కృష్ణ సిద్ధార్థ పసుపులేటి
(కుమారుడు)

శ్రీమతి జొన్నకూటి రాజేశ్వరి
(కుమార్తె) USA

మరియు మనుమలు, మనుమరాలు

ప్రజాసమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు భాగస్వాములు కావాలని పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల పేర్కొన్నారు. శుక్రవారం పొన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసిందని.. ఆ నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తం'

మాట్లాడుతున్న పీడీ శంకర్

కొల్లిపర, న్యూస్‌టుడే: ఉపాధి పనుల రికార్డుల నిర్వహణ అసహజంగా ఉందని వికసిత్ భారత్ జీరామ్‌జీ ప్రాజెక్టు డైరెక్టరు వి.శంకర్ అన్నారు. శుక్రవారం కొల్లిపర మండల పరిషత్ ప్రాంగణంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆయన మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మండల పరిధిలో రూ.4.21 కోట్ల నిధులతో ఉపాధి పనులు జరిగాయన్నారు. మస్టర్ల నమోదులో అలసత్వం కనిపిస్తోందని.. చేసిన పనులకు కొలతలు తీయలేదని, ఎంబుక్ నమోదు చేపట్టకుండా రూ.లక్షలు చెల్లించారని అసహనం వ్యక్తం చేశారు. ముందస్తు అంచనాలు తీసుకోవాలన్న విషయాన్ని క్షేత్రస్థాయి సిబ్బంది పరిగణలోకి తీసుకోలేదన్న విషయాలు తనిఖీల్లో వెల్లడయ్యాయని చెప్పారు. జిల్లా విజిలెన్స్ అధికారి హనుమంతరావు, శివన్నారాయణ, సోమయాజులు, లలిత, ఎంపీడీవో వి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ ఫామ్ క్షేత్రస్థాయి పరిశీలన

చేబ్రోలు, న్యూస్‌టుడే: పొన్నూరు మండలం వెల్లలూరుకు చెందిన 25 మంది పాడి రైతులు చేబ్రోలు మండలం సుద్దపల్లిలోని గోవిందా డెయిరీ ఫామ్‌ను గుంటూరు జిల్లా ఆత్మ సహకారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాడి పశువుల పెంపకం, దూడల యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై డెయిరీ ఫామ్ అధినేత నరసింహారావు రైతులకు వివరించారు.

ఫ్లాష్.. ఫ్లాష్.. అర్ధరాత్రి దాటాక ఘటన

తెనాలిలో ఏసీ మెకానిక్ దారుణ హత్య

చెంచుపేట శివారు కాలనీలో ఘాతుకం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణ శివారు చెంచుపేటలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురికావడం కలకలం రేపింది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. కాలనీకి చెందిన షేక్ ఫయాజ్(48) ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కర్రలతో ఆయనపై అత్యంత దారుణంగా దాడి చేశారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఫయాజ్ అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

ఫారెస్ట్రీ విభాగాన్ని సందర్శించిన ఇండోనేషియా అధ్యాపకురాలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఏఎన్‌యూలోని ఫారెస్ట్రీ విభాగాన్ని ఇండోనేషియాకు చెందిన నేషనల్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఏజెన్సీ అధ్యాపకురాలు ఆచార్య విద్యా పాత్రియాసారి, ఎస్ఆర్ఎం డీన్ డాక్టర్ రంగబాసియం సందర్శించారు. పాత్రియా మాట్లాడుతూ.. వ్యర్థాల నిర్వహణ, విధానాలు, బయో వ్యర్థాల సమర్థ వినియోగం, వాటి ద్వారా విలువైన ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. వ్యవసాయ వ్యర్థాల నుంచి హైడ్రోఫోబిక్ పదార్థాలను తయారు చేయవచ్చని చెప్పారు. వీటి ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించవచ్చన్నారు. బయో వ్యర్థాల వినియోగంపై సంయుక్త పరిశోధనలు చేసేందుకు త్వరలోనే ఎంవోయూ చేసుకుందామని ఆచార్య గంగాధర్ చెప్పారు.

నిర్బంధ తనిఖీ.. 86 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ఆటోనగర్(పెదకాకాని), న్యూస్‌టుడే: పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దిరాల కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు నిర్వహించినట్లు సీఐ నారాయణస్వామి తెలిపారు. ప్రతి ఇంటినీ తనిఖీ చేసి నివాసముంటున్న వారి ఆధార్ వివరాలతో పాటు వాహనాల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించామన్నారు. 80 మంది పోలీసులు తనిఖీల్లో పాల్గొన్నారని చెప్పారు. సరైన పత్రాలు లేని 86 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. గంజాయి వినియోగం, అక్రమ కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీ చేసినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు నమోదు చేసినట్లు చెప్పారు. అనంతరం సంకల్పం కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

జాతీయ స్థాయి కార్యశాల బ్రోచర్ ఆవిష్కరణ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఏఎన్‌యూలోని ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో జనవరి 19, 20 తేదీల్లో నిర్వహించే జాతీయ స్థాయి కార్యశాల బ్రోచర్‌ను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఎన్ఏబీహెచ్ 6వ ఎడిషన్ పేరుతో కార్యశాల ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ ఆచార్య నాగరాజు చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

వివేక పాఠశాలలో..

నారాయణ స్కూల్‌లో..

చేబ్రోలులో..

ముందస్తు సంక్రాంతి సంబరాలు

తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో శుక్రవారం సంక్రాంతి పండగ ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ కళాశాలలు, పాఠశాలలు, సంస్థల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. రంగవల్లికలు, ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. **- న్యూస్‌టుడే బృందం**

వివా ది స్కూల్‌లో...

పొన్నూరు: కూచిపూడి నృత్యం చేస్తూ..

నారాకోడూరులో..

సత్యనారాయణ సేవలు ఎనలేనివి

సత్యనారాయణ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న శ్రావణ్‌కుమార్, జయలక్ష్మి, శివకుమార్ తదితరులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మాజీ మంత్రి దివంగత అన్నాబత్తుని సత్యనారాయణ రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని వైకాపా జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తెనాలిలోని ఏఎస్ఎన్ కళాశాలలో నిర్వహించిన సత్యనారాయణ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏఎస్ఎన్ గొప్ప రాజకీయ చరిత్ర కలిగిన నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే శివకుమార్‌తో కలిసి ఏఎస్ఎన్ కళాశాలలోని సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం అన్నాబత్తుని శ్రావణ్‌కుమార్, జయలక్ష్మి, శివకుమార్, పుష్ప, సత్యనారాయణ చౌదరి తదితరులు సత్యనారాయణ సమాధి వద్ద నివాళులర్పించారు. డబుల్‌హార్స్ సంస్థ అధినేత మునగాల శ్యామ్‌ప్రసాద్, వరదరాజులు, మద్దాలి శేషాచలం, తోటకూర రమణారావు, పావులూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

జననం: 10-6-1949
మరణం: 30-12-2025

కీ॥శే॥ కాకుమాను రామమోహన్‌రావు గారు
ఆదాయపన్నుల శాఖ విశ్రాంత అధికారి - తెనాలి

ఉన్నతమైన విలువలతో కూడిన మీ జీవన ప్రస్థానం మా అందరికి ఆదర్శం..
అందరి శ్రేయస్సును కోరుకొనే మహా మనిషి మీరు.
దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: కాకుమాను పార్వతి

కుమారులు - కోడళ్ళు:
కాకుమాను నరేంద్ర - అన్నపూర్ణ
కాకుమాను ఉపేంద్ర - లక్ష్మీప్రవీణ

మనుమలు:
జశ్వంత్ చౌదరి,
వెంకటసాద్విక్, వర్ధన్‌సాయి
మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: ది.11-01-2026 ఆదివారం తెనాలి ఐతానగర్‌లోని నన్నపనేని సీతారామయ్య, సరస్వతమ్మ గార్ల కళ్యాణ మండలం నందు జరుగును. కావున తెలియజేయటమైనది. ✆ 93922 58688, 99665 05555.

విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

మాట్లాడుతున్న పద్మావతి

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మండలంలో 617 మంది రైతులు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాల్సి ఉందని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి పద్మావతి తెలిపారు. తక్కెళ్లపాడులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏడీఏ మోహనరావు, ఆత్మ పీడీ వెంకటేశ్వర్లు, లాం అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త పి.వెంకట్రావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ టి.నరసింహారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని చెప్పారు. నీటి యాజమాన్య పంటలపై అవగాహన కల్పించారు. సొసైటీ ఛైర్‌పర్సన్ జాలాది బ్రహ్మయ్య, తెదేపా రైతు విభాగం నేత మాచవరపు మల్లి, తదితరులు పాల్గొన్నారు.

రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని నిరసన

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 'ది తెనాలి బార్ అసోసియేషన్' ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులు బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరీశంకర్, అన్నం పిన్నారావు, జగ్జీవన్, పుణ్యవతి, లింకన్, తాడిబోయిన శ్రీనివాసరావు, మద్ది మల్లికార్జునరావు, దాసరి శ్రీధర్, గుమ్మడి రవిరాజు, శ్రీనివాసరావు, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు: నందికొట్కూరు
O.S.No. 42 OF 2021
కోర్టు వారి ఉత్తర్వు/సూచనల మేరకు

షేక్ మాలిక్ బాషా, తండ్రి పేరు యస్.సత్తార్ మియా, ముస్లిం, వయసు: 53 సం., వ్యాపారం, D.No. 22-49-B1, పగిడ్యాల రోడ్డు, నందికొట్కూరు టౌన్ & మండలం, కర్నూలు జిల్లా (ప్రస్తుతం నంద్యాల జిల్లా) - వాది

-VS-

ఎ.సుధాకర్, తండ్రి పేరు ఎ.శేషుడు, హిందూ, వయసు: 41 సం., వ్యాపారం H.No.10-4-1, వార్డు నెం.28, K.S.M.H. స్కూలు దగ్గర, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా - ప్రతివాది

Summons to the Defendant:

ఎ.సుధాకర్, తండ్రి పేరు ఎ.శేషుడు, హిందూ, వయసు: 41 సం., వ్యాపారం H.No.10-4-1, వార్డు నెం.28, K.S.M.H. స్కూలు దగ్గర, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా.

పై వాది, పై కోర్టు నందు ప్రతివాది అయిన మీపై తనకు రావలసిన చెక్కు అమౌంట్ను రాబట్టుకొనుటకు పై దావాను దాఖలు చేసియున్నారు. పైన కనబరచిన కేసులో ప్రతివాది అయిన నీకు ఎన్ని సార్లు సమనులు పంపిననూ నీవు తీసుకోనందువల్ల కోర్టు వారు పై కేసును 17-02-2026న నీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున నీవు తేదీ 17-02-2026 నాడు ఉదయం గం.10.30ని.లకు గౌరవనీయులైన పై కోర్టు వారి ఎదుట హాజరై నీ అభ్యంతరములు స్వయంగా కానీ లేదా నీ తరపు న్యాయవాదుల ద్వారా కాని తెలియజేసుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
నందికొట్కూరు, వాయిదా తేదీ: 17-02-2026
సి.సి.వి.రంగా రెడ్డి, న్యాయవాది,
డోర్ నెం. 11-519-1, సుబ్బారావు పేట,
నందికొట్కూరు. Cell: 94410 32210

సమయాన్ని సద్వినియోగం చేసుకోండి

తెనాలి టౌన్: చక్కటి భవితకు పునాది వేసే పదో తరగతిలో ప్రతి ఒక్కరు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, ప్రతి నిమిషం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సలీంబాషా విద్యార్థులకు సూచించారు. ఆయన తెనాలి పట్టణ ఎన్‌సీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, అంగలకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలను శుక్రవారం సందర్శించి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు.

ఆటో డ్రైవర్‌పై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సీఎం కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ భవానిశంకర్ గురువారం పట్టణ మారీసుపేటలోని రెండు గేట్ల వద్ద తన ఆటోతో నిలబడి ఉన్నారు. అప్పుడు నలుగురు యువకులు ఒక పాత సైకిల్‌ను విరగగొట్టి దాని వస్తువులను, రాళ్లను అటూ ఇటూ విసురుకుంటున్నారు. ఆ సమయంలో పాఠశాల నుంచి ఇళ్లకు వెళుతున్న విద్యార్థినులను.. అటు వైపు వెళ్లవద్దని రాళ్లు తగులుతాయని భవానిశంకర్ చెప్పారు. దాంతో అక్కడ ఉన్న యువకులు భవానిశంకర్‌పై దాడి చేసి.. అతని ఆటోలోనే అతన్ని ఎక్కించుకుని జగ్గడిగుంటపాలెం వరకు అటూఇటూ తిప్పి అక్కడ దించేసి ఆటోతో పాటు చరవాణి లాక్కుని వెళ్లిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సీఎస్ఆర్‌లో ముగిసిన శిక్షణ తరగతులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సంఘ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టై అండ్ డై శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు సమావేశానికి ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులో నిందితుడికి జైలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులో నిందితుడైన తిరుపతయ్యకు మూడు నెలలు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి పవన్‌కుమార్ తీర్పు వెలువరించినట్లు గ్రామీణ పోలీసులు శుక్రవారం తెలిపారు.

దాడి ఘటనలో..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వ్యక్తిపై దాడి చేసిన కేసులో నిందితుడైన గుర్రం నాగమల్లేశ్వరరావుకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తెనాలి న్యాయస్థానంలో న్యాయమూర్తి పవన్‌కుమార్ తీర్పు వెలువరించారని గ్రామీణ పోలీసులు శుక్రవారం తెలిపారు.

డ్రైవర్లు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిందే

పెదకాకాని, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లోని బస్సులు నడిపే డ్రైవర్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.మల్లేశ్వరి తెలిపారు. నంబూరులోని వీవీఐటీయూలో శుక్రవారం గుంటూరు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా మాసోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. యూనివర్సిటీలోని బస్సు డ్రైవర్లకు డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. టి.సౌజన్య, రాజకుమారి, వీవీఐటీయూ ట్రాన్స్‌పోర్టు కన్వీనర్ సురేంద్ర మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / सेन्ट्रल बैंक ऑफ़ इंडिया

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కండ్లకుంట బ్రాంచి, మెయిన్ రోడ్డు, మిల్క్ కలెక్షన్ సెంటర్, కండ్లకుంట గ్రామము, నకరికల్లు మండలం, పల్నాడు జిల్లా-522603.

ఇ-వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-IV A

[రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తి అమ్మకమునకు సంబంధించిన అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఋణగ్రహీత(లు) చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము వసూలు కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కండ్లకుంట బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మక / భౌతికంగా స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా ఆధీనంలోనున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై తేది.16.02.2026న ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్ PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com నందు విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) కు ఇందుమూలముగా సూచించటమైనది. రిజర్వుధర, ధరావత్తు మరియు స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి. మిగిలిన వివరముల కొరకు మరియు అమ్మకం నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ https://www.centralbankofindia.bank.in లేదా PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com లోని లింక్ ద్వారా తెలుసుకొనగలరు.

అకౌంట్/ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా: ఋణగ్రహీత/లు: M/s. శ్రీ శ్రీనివాస ఏజెన్సీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ మద్ది సత్యనారాయణ, తండ్రి: వెంకట సుబ్బయ్య, డి.నెం.5-87-61/3, చంద్రమౌళి నగర్, లక్ష్మీపురం, గుంటూరు-522 002. ఋణగ్రహీత: శ్రీ మద్ది సత్యనారాయణ, తండ్రి: వెంకట సుబ్బయ్య, ఫ్లాట్ నెం. 502, వెంకట సాయి రెసిడెన్సీ, కృష్ణానగర్, గుంటూరు-522 006. హామీదారు: శ్రీమతి కాశెట్టి దివ్యగాయత్రి, భర్త: కొండలరావు, డి.నెం. 11-2-2C, జడ్పీ స్కూల్ రోడ్, కావలి, నెల్లూరు-524 201.

డిమాండ్‌నోటీసు 13(2) తేదీనాటికి బకాయిమొత్తం: 07-03-2023 తేదీనాటికి రూ.35,98,342/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) ప్లస్ వడ్డీ మరియు ఖర్చులు, తదుపరి రికవరీలు ఏవైనా ఉంటే వాటిని తీసివేయబడును.

ఆస్తుల యొక్క వివరములు:

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, చేబ్రోలు గ్రామ పంచాయితీ మరియు గ్రామం, బ్లాక్ నెం.11, బ్రాహ్మణ వీధి, డి.నెం. 324/1, డోర్ నెం. 11-92లో గల 396.7 చ॥గ॥ స్థలం మరియు అందులో నిర్మించిన పెంకుటింటికి సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పిల్లలమర్రి కుమారి ఆస్తి, పడమర: మద్ది వెంకటేశ్వరరావుకు కేటాయించిన ఆస్తి, ఉత్తరం: వల్లూరు లక్ష్మీ కళ్యాణి స్థలం, దక్షిణం: ఐటమ్ నెం.2 లోని దారి స్థలం మరియు డి.వెంకటేశ్వరరావు. గమనిక: ప్రస్తుతం ఈ ఆస్తి 396.7 చ॥గ॥ విస్తీర్ణం కలిగిన ఖాళీ నివాస స్థలంగా ఉంది.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, చేబ్రోలు గ్రామ పంచాయితీ మరియు గ్రామం, బ్లాక్ నెం.11, బ్రాహ్మణ వీధి, డి.నెం. 324/1, డోర్ నెం. 11-92లో గల 48.7 చ॥గ॥ ఉమ్మడి మార్గము స్థలమునకు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పిసపాటి ఆదిలక్ష్మి కామేశ్వరి ఇల్లు మరియు కొంత మేరకు ఖాళీ స్థలం, పడమర: డి. వెంకటేశ్వరరావు ఇంటి గోడ, ఉత్తరం: ఐటమ్ నెం.1 లోని ఆస్తి (మద్ది సత్యనారాయణ ఆస్తి), దక్షిణం: బ్రాహ్మణ వీధి.

బ్యాంకుకు తెలిసి పైన పేర్కొన్న ఆస్తిపై ఉన్న ఇతర ఋణభారాల వివరాలు: తెలియదు.

రిజర్వుధర: రూ.28,55,000/- ధరావత్తు: రూ.2,85,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది & సమయం: 16.02.2026, ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 04.30 గం॥లలోపు (5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

EMDని సమర్పించుటకు ఆఖరు తేది: 16.02.2026 మ॥ 04.00 గం॥లలోపు

ఆస్తి తనిఖీ చేసుకొనుట కొరకు తేది & సమయం: 04.02.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల లోపు

1) ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ముందుగా, ఉద్దేశించిన బిడ్డర్లు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ - ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయాలి మరియు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ తర్వాత కొనుగోలుదారు బిడ్డర్ నమోదుకు చాలా ముందుగానే డిజి లాకర్ KYC ద్వారా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా EKYC చేయాలి. బిడ్డర్లు PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration నందు వివరములు నమోదు చేసుకోవాలి. తదనంతరం, https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా E-వ్యాలెట్‌లో EMD ని జమచేయాలి. బిడ్డరు విక్రయ సంబంధిత ఎడ్యుకేషనల్ వీడియోలు కొరకు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను సందర్శించండి. విక్రయం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: https://www.centralbankofindia.bank.in నందు ఇవ్వబడిన లింకును చూడండి మరియు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను దర్శించండి.

2) హెచ్1 బిడ్డరు తమ బిడ్ మొత్తము (EMD అమౌంట్‌ను మినహాయించుకొని) RTGS/NEFT/ నగదు బదిలీ పద్ధతుల ద్వారా ఖాతా సంఖ్య: 3434218221, ఖాతా పేరు: "బ్యాంక్ ఆక్షన్ కడప రీజియన్", బెనిఫిషియరీ యొక్క పేరు: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, IFSC Code: CBIN0281220 (IFSC కోడ్ నందలి 5వ అక్షరము "జీరో") నందు జమచేయవలెను.

తదుపరి వివరములకు సంప్రదించండి: శ్రీ అశోక్ కుమార్ కొరడ, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.6304906670

SARFAESI చట్టం 2002 యొక్క నిబంధన 8(6) క్రింద జారీచేసిన చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి యొక్క బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసికొనుటకు అమ్మకం చేయగలరని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

తేది: 08.01.2026, ప్రదేశము: కండ్లకుంట — సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

రైతుల అభ్యున్నతికి ప్రాధాన్యం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతికి మంత్రి నారా లోకేశ్ ప్రాధాన్యమిస్తున్నారని మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ అన్నారు. పెదవడ్లపూడి గ్రామంలో డొంకరోడ్డు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ..రూ. 35 లక్షల నిధులతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎంటీఎంసీ నగరపాలక సంస్థ డీఈ రమేష్, ఏ.ఈ ప్రసన్న, గ్రామ తెదేపా అధ్యక్షుడు యేళ్ల శివ రామయ్య, మాదల రమేష్‌బాబు, కనపాల సాగర్, జాలాది సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభించిన జవ్వాది కిరణ్ చంద్

ఈ-ఆటోలు ప్రారంభం

మంగళగిరి గ్రామీణం: నీరుకొండ గ్రామంలో చెత్త సేకరణను వేగవంతం చేయడానికి సీఆర్డీఏ ప్రవేశపెట్టిన ఈ-ఆటోలను పంచాయతీ అభివృద్ధి అధికారి నన్నపనేని నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. చెత్త సేకరణను వేగవంతం చేయడానికి ప్రతి 500 ఇళ్లకు ఒక ఆటోను ఏర్పాటు చేశామన్నారు.

వామపక్షాలు ఏకం కావాలి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: శ్రామిక వర్గ ప్రయోజనాల రక్షణ కోసం వామపక్షాలు ఏకం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి పిలుపునిచ్చారు. సీపీఐ శత వసంతాల వేడుకల్లో భాగంగా ఈ నెల 18న జరిగే 'చలో ఖమ్మం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మంగళగిరి, దుగ్గిరాల మండలాల్లో నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అధ్యక్షతన శుక్రవారం ప్రచార జాతా నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

హమ్మయ్యా.. వెతలు తీరాయి..

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు గ్రామ గణపతి నగర్ ఏరియాలో మురుగునీరు పేరుకుందని, దుర్వాసన వస్తోందని వాహనదారులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి కార్మికులతో పూడిక తీయించారు.

పాలడుగులో క్యాన్సర్ బాధితుల నిర్ధారణ సర్వే పూర్తి

మేడికొండూరు, న్యూస్‌టుడే: పాలడుగు గ్రామంలో క్యాన్సర్ బాధితులు సంఖ్య నిర్ధారించేందుకు చేపట్టిన సర్వే కార్యక్రమం పూర్తైంది. మందపాడు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురు, శుక్రవారం రెండు రోజులు పాటు సర్వే నిర్వహించారు. పాలడుగులో క్యాన్సర్ వ్యాధితో పదుల సంఖ్యలో మృతి చెందారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మందపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. 'గ్రామంలో 2020 నుంచి 2025 మధ్య మొత్తం 31 క్యాన్సర్ కేసులు వెలుగులోకి వచ్చాయి. వాటిల్లో 16 మంది చికిత్స తీసుకుని కోలుకున్నారు. మిగిలిన వారు కాలేయం, ఊపిరితిత్తులు, నోరు, గర్భాశయం, చర్మ సంబంధిత క్యాన్సర్‌తో మృతి చెందారని బయటపడింది. ప్రస్తుతం ఐదుగురు చికిత్స తీసుకుంటున్నారు. గతంలో జరిగిన మరణాలకు క్యాన్సర్ వ్యాధి ఒక్కటే కారణం కాదు. ముందస్తు చర్యలో భాగంగా ఆరోగ్య కార్యకర్తల ద్వారా అనుమానితులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.' అని తెలిపారు.

వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

వట్టిచెరుకూరు: పుల్లడిగుంట ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో..

వట్టిచెరుకూరు: వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో..

మంగళగిరి గ్రామీణం: మంగళగిరి అరవింద పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినుల నృత్యం

మంగళగిరిలో విద్యార్థుల ప్రదర్శన

మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో..

సంతోషాల సవ్వడి.. సంక్రాంతి సందడి

అదరహో.. ముందస్తు వేడుకలు

న్యూస్‌టుడే బృందం: సంతోషాలకు పర్యాయపదమైన 'సంక్రాంతి' సందడే వేరు. ఆ రోజు పల్లెలన్నీ పాడిపంటలు, బంధువులు, మిత్రులు, రంగ వల్లులు, కోడిపందేలు, పిండి వంటలు, ఆటపాటలతో కళకళలాడతాయి. ఆ సందడిని ప్రతిబింబిస్తూ మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల వ్యాప్తంగా పాఠశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, గ్రామాల్లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ★ మంగళగిరిలో నగర బాలోత్సవ కమిటీ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కత్తులతో కోడి పందేలు, జూదం పండగ సంప్రదాయం కాదంటూ రూపొందించిన దిష్టిబొమ్మలను ఊరేగించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం అరవింద ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ఏర్పాటు చేసిన బోగి మంటలో వాటిని దహనం చేశారు. కమిటీ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, ఆంధ్ర నాటక కళాసమితి విజయవాడ గౌరవాధ్యక్షుడు నన్నపునేని నాగేశ్వరరావు, వీజే విద్యాసంస్థల డైరెక్టర్ రాజశేఖర్, నిర్మలా జూనియర్ కళాశాల డైరెక్టర్ వీవీ ప్రసాద్, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

టిడ్కోలో మన ఇల్లు - మన సంక్రాంతి.. మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు నగరపాలక సంస్థ, టిడ్కో సంయుక్తంగా శుక్రవారం 'మన ఇల్లు మన సంక్రాంతి' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు పోటీలను నిర్వహించారు. విజేతలకు నగర పాలక కమిషన్ అలీంబాషా, తెదేపా నేతలు బహుమతులు ప్రదానం చేశారు. నగరపాలక అధికారులు పాల్గొన్నారు. 26వ బ్లాక్‌ను ఉత్తమ నిర్వాహణ బ్లాక్‌గా గుర్తించి పురస్కారం అందజేశారు.
★ తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ఛైర్మన్ వై.వి ఆంజనేయులు, ఆయన సతీమణి అనంతకుమారి పాల్గొని.. భోగి మంట వెలిగించారు. 40 అడుగుల ఎత్తు ప్రభను ఏర్పాటు చేసి పూజలు చేశారు. డైరెక్టర్ వినయ్ కుమార్, ప్రిన్సిపల్ నాగశ్రీనివాసరావు, డీన్స్ పాల్గొన్నారు.
★ గుంటూరు రూరల్ మండలం చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు, జాతీయ యువజన దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ★ కళ్ళం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఛైర్మన్ మోహనరెడ్డి, భరద్వాజ్, ఉమాశంకరరెడ్డి, ప్రిన్సిపల్ బీఎస్‌బీ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

పెదనందిపాడు: పెదనందిపాడు జడ్పీ పాఠశాలలో 'టగ్ ఆఫ్ వార్'లో విద్యార్థులు

మేడికొండూరు పేరేచర్ల ఇంటెల్ స్కూల్‌లో భోగి పళ్లు పోస్తున్న డైరెక్టర్ జయకుమార్

మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో భోగి మంట వెలిగిస్తున్న ఛైర్మన్ వై.వి ఆంజనేయులు, అనంత కుమారి

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో

ప్రత్తిపాడు: తుమ్మలపాలెం మిట్టపల్లి కళాశాలలో..

క్రీడల్లో విద్యార్థుల సత్తా

తాడేపల్లి, న్యూస్‌టుడే: జాతీయ అండర్-14 వాలీ బాల్ పోటీలకు ఏపీ జట్టుకు కెప్టెన్‌గా తాడేపల్లి మండలం వడ్డేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నవీనా ఎంపికైనట్లు హెచ్‌ఎం ప్రధానోపాధ్యాయుడు కాకుమాను జోజప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నెల్లూరులో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు నూతక్కి రవి, మాజీ సర్పంచి చినరంగా షరీఫ్ సంయుక్తంగా విద్యార్థిని నవీనాను అభినందించారు.

రెజ్లింగ్ పోటీలకు.. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జోజప్ప శుక్రవారం తెలిపారు. తాడికొండలోని ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో వీరు ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. అండర్-15 విభాగంలో ప్రియదుర్గ, గీకో రోమన్, అండర్-17 శ్యామల, శశిచరణ్ కుమార్, గోపీచంద్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

భూగర్భ విద్యుత్‌లైన్ల ఏర్పాటుకు ట్రాఫిక్ మళ్లింపు

తాడేపల్లి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి డాన్‌బాస్కో పాఠశాల సమీపంలో ప్రధాన రహదారి వద్ద భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఆ మార్గంలో వచ్చే వాహనాలను మళ్లింపు చర్యలు చేపట్టారు. ఉదయం 7 గంటల నుంచి 9: 30 గంటల వరకు పనులు జరుగుతున్నందున ఎర్రబాలెం నుంచి వచ్చే వాహనాలు రైల్వేగేటులో నుంచి, అదే విధంగా విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలు డాన్‌బాస్కో పాఠశాల ముందు నుంచి రైల్వేగేటు వైపు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. వాహనదారులు సహకరించాలని ఏడీఈఈ సురేష్‌బాబు శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో కోరారు.

శ్మశానాల అభివృద్ధికి మంత్రి లోకేశ్ చర్యలు

మంగళగిరి గ్రామీణం: మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో శ్మశానవాటికలను అభివృద్ధి చేస్తున్నారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో మక్కెవారిపేట మాదిగ శ్మశానవాటిక, ముస్లిం శ్మశానవాటికలను పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో మొత్తం 101 శ్మశానాలను అభివృద్ధి చేయడానికి మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఆయా చోట్ల విశ్రాంత గది, సీసీ రోడ్డు, నీటి సదుపాయం, సిమెంట్ బల్లలు, విద్యుత్తు దీపాలు, గోడలకు రంగులు, ప్రహరీ గోడ, సీసీ కెమెరాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిర్మాణానికి సహకరించిన తెదేపా నాయకులకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ కొడాలి విజయ్, ఆరుద్ర భూలక్ష్మి, తోట పార్థసారథి, కనికళ్ల చిరంజీవి, విన్నకోట శ్రీనివాసరావు, రుద్రు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్మశానవాటికను ప్రారంభిస్తున్న నందం అబద్ధయ్య, శ్రీనివాసరావు తదితరులు

యాంత్రీకరణతో మేలైన దిగుబడులు

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూ స్‌టుడే: కొర్నెపాడు రైతు నేస్తం ఫౌండేషన్‌ను ప్రముఖ ఉద్యాన శాస్త్రవేత్త ఐసీఏఆర్- సీపీసీఆర్ఐ సంచాలకులు పి.చౌడప్ప శుక్రవారం సందర్శించారు. ఇక్కడి కార్యక్రమాలను ఆయన స్వయంగా పరిశీలించారు. శిక్షణలో ఉన్న రైతులకు కొబ్బరి, కోకో, రబ్బరు పంటల్లో యాజమాన్య పద్ధతులు, కోకో పంట మార్కెటింగ్ సదుపాయాలను ఆయన వివరించారు. సాగులో యాంత్రీకరణతో తక్కువ ఖర్చుతో ఎక్కువ నాణ్యతగా ఉండే పంట చేతికి అందుతుందన్నారు. రైతులు ఆ దిశగా ఆలోచన చేయాలని సూచించారు.

ఫెన్సింగ్ తొలగించి.. హోటళ్లకు మార్గాలు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి వెంబడి ఉన్న రెండు హోటళ్ల యజమానులు తమ స్వార్థం కోసం జాతీయ రహదారి ఫెన్సింగ్ తొలగించి వినియోగదారులు వచ్చేందుకు అక్రమంగా దారి ఏర్పాటు చేసుకున్నారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలపరాదన్న నిబంధన ఉంది. ఇవి తమకు వర్తించవన్న తీరున మురుగన్, అరుణాచలం హోటల్స్ నిర్వాహకులు జాతీయ రహదారి ఫెన్సింగ్ తొలగించారు. అడ్డుగా ఉన్న సూచికల బోర్డులు పక్కన పడేశారు. అటుగా వెళ్లే వాహనాలను నిలిపేందుకు సిబ్బందిని నియమించారు. దీంతో సర్వీస్ రోడ్డు దాటి హోటల్స్‌కు వచ్చే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నా వారు పట్టించుకోలేదు. విషయం అధికారుల దృష్టికి రావటంతో జాతీయ రహదారి భద్రతా పర్యవేక్షణ సిబ్బందిని అక్కడకు పంపారు. కాల్వపై వేసిన రేకులు తీసివేయించి మరోసారి ఇలా చేస్తే ఇద్దరిపై కేసులు నమోదు చేస్తామని భద్రతా సిబ్బంది వారిని హెచ్చరించారు.

సూచిక తొలగించి..కాలువపై వేసిన ఇనుప రేకు

'ప్రజాప్రతినిధులను పట్టించుకోవడం లేదు?'

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధుల ప్రొటోకాల్‌ను ఎంపీడీవో లక్ష్మీదేవి, మరి కొందరు అధికారులు పటించుకోవడం లేదని ఎంపీపీ హెప్సీబా (వైకాపా) ఆరోపించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశాన్ని సభ్యులతో కలసి ఆమె వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సభ్యులు అంటే గౌరవం లేకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు. మండల నిధులు గ్రామాలలో అభివృద్ధి పనులకు కేటాయింపులో ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం సబబు కాదన్నారు. ఉప ఎంపీపీ సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యుడు కె. నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీకి సీటు ఏర్పాటు చేయరా అని ప్రశ్నించారు. తొలుత కొద్దిసేపు జరిగిన సర్వసభ్య సమావేశంలో కొప్పర్రు, పాలపర్రులలో విద్యుత్తు సమస్య పరిష్కారం చేసే విషయంలో ఆ శాఖ అధికారులు జాప్యం చేస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుపాను కారణంగా మేకలవాగు వరద వల్ల నష్టపోయిన పత్తి రైతులకు పరిహారం ఇంత వరకు ఇవ్వలేదని కట్రపాడు ఎంపీటీసీ అన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వివేకానందుడి జీవితం ఆదర్శనీయం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: వివేకానందుడి జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరిలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న యువజనోత్సవాలు శుక్రవారం ముగిశాయి. కరస్పాండెంట్ దామర్ల వెంకట నరసింహ అధ్యక్షతన జరిగిన సభలో చిల్లపల్లి మాట్లాడారు. పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, కళాశాల మాజీ కార్యదర్శి గోలి రామ్మోహన్‌రావు, పాలకవర్గ అధ్యక్షులు ఇసునూరి చంద్రమోహన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Before the Court of Hon'ble Addl. Judicial Magistrate Cum Prl. Junior Civil Judge, Vijayawada
CC No: 08/2018

Between:
Pulipati Narasimha Rao ... **Complainant**
And
Putta Venkateswara Rao ... **Accused**
To
Putta Venkateswara Rao S/o. Seetharamaiah
Hindu, aged about 45 Years, Door No: 9-60-3, Nehrubomma Centre, Ganapathi Rao Road, Kothapet, Vijayawada - 1
(Now he is Residing at 2-37, Near Bhavanarushi Swamy Temple, Atmakuru (V), Mangalagiri (M), Guntur District)

NOTICE OF PROCLAMATION U/S 82 of CRPC and 84 of BNSS

Under the Orders of the Hon'ble Addl. Judicial Magistrate Court cum Prl. Civil Judge (Junior Division) at Vijayawada. That a Complaint was Registered under above CC No:- 08/2018 U/s 138 of NI Act 1881 this is bring to the notice that sri Putta Venkateswara Rao S/o. Seetharamaiah, D.No 9-60-3, Nehru Bomma Center, Ganapathi Rao Road, Kothapet, Vijayawada-1 Now he is residing at D.No. 2-37, Near Bhavanarushi Swamy Temple, Atmakuru (V). Mangalagiri (M), Guntur District. Do hereby Instruct that you are not attending the Hon'ble Court. Since long time in spite of Non-Bailable Warrent issued against you. It has been shown to the satisfaction of this Hon'ble Court that you have been absconding or is Concealing yourself to avoid the execution of the said warrent. Hence you are here by instruct to attend the Court on 25-02-2026. And submit your objections in person or through your advocate. Failing which you will be declared as a proclaimed offender by the Hon'ble the Court as provided for under the above section. By order in the name of the Hon'ble Addl. Judicial Magistrate Cum Prl. Civil Judge (Junior Divison) at Vijayawada.

Adjournment Date: 25-02-2026
Kurapati Anantha Babu
Polisetti Santha Ram, Advocates
Vijayawada. Cell: 98484 58237, 98662 24410

అవీ ఇవీ

కార్మికులకు చేయూత

దుగ్గిరాల, న్యూస్‌టుడే: తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వల్లూరు నరసింహారావు శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు వితరణ చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా వారందరికీ హాట బాక్సులు పంపిణీ చేశారు. సర్పంచి బాణావత్ కుషీబాయి పాల్గొన్నారు.

మహిళా హక్కుల రక్షణకు ఫాతిమా కృషి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతికి, వారి హక్కుల కోసం దేశంలోని తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా కృషి చేశారని వైకాపా ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా స్థానిక ముర్తుజానగర్ జెండా చెట్టు కూడలి వద్ద ఫాతిమా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యాజ్యోతి పుస్తకాల అందజేత

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ హైస్కూళ్లలో పదో తరగతి విద్యార్థులకు గురువారం జడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ విద్యాజ్యోతి పుస్తకాలు అందజేశారు. ప్రభుత్వం సమకూర్చిన వీటిని హైస్కూళ్ల హెచ్‌ఎంల పర్యవేక్షణలో పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు జయరత్నరాణి, శోభాదేవి పాల్గొన్నారు.

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే: గొట్టిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాలను శుక్రవారం జడ్పీటీసీ కృష్ణారెడ్డి అందజేశారు. ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భరోసా

తుళ్లూరు, న్యూస్‌టుడే: మందడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం స్నేహస్థులు ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు నాలుగు గ్రీన్ బోర్డులు, 3 పుస్తకాల ర్యాక్‌లను విరాళంగా అందించారు. జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థి తరణికి రూ.5 వేలు సహాయాన్ని అందించారు. పీడీ సాంబశివరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈవోకు సత్కారం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఎంఈవో-2గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన రేవేంద్రపాడు హైస్కూలు హెచ్‌ఎం బీవీ కృష్ణారావును శుక్రవారం ఎస్టీయూ నాయకులు ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీధర్, నాయకులు ఉన్నం ప్రసాద్, నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: గ్రామాలలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని డీఎల్‌పీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన వరగాని, పుసులూరు గ్రామాలను సందర్శించి కార్యదర్శులు గోపీ, సంపత్‌లకు పలు సూచనలు చేశారు. వరగానిలో రహదారుల వెంట వ్యర్థాలను తొలగించాలన్నారు.

చిరు వ్యాపారిపై దాడి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో చిరు వ్యాపారికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. శ్రీనివాసరావుపేటకు చెందిన షేక్ ఫరీద్.. సుబ్బారెడ్డి నగర్‌లోని కూనం సుబ్బాయమ్మ కాంప్లెక్స్‌లో దుకాణం ఉంది. ఇక్కడ గోతాలు కుట్టుకుని విక్రయిస్తుంటారు. గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి దుకాణం వద్ద నిద్రపోతున్న ఫరీద్‌పై దాడి చేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నల్లపాడు పోలీసులు తెలిపారు.

భవనం పూర్తయి..నిరుపయోగంగా మారి..

మంగళగిరి గ్రామీణం: మంగళగిరి మండలం మక్కెవారిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్త భవనాన్ని గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకంలో భాగంగా నిర్మించారు. పూర్తిస్థాయిలో పనులు చేయకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో శిథిల స్థితికి చేరిన పాత భవనంలోనే ప్రస్తుతం తరగతులు కొనసాగుతున్నాయి. ఇక్కడ స్లాబు పెచ్చులూడి పడే ప్రమాదం పొంచి ఉందని, చిన్నారులను బడికి పంపించాలంటేనే భయంగా ఉందని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇక్కడ మొత్తం 25 మంది విద్యార్థులు ఉన్నారు. సమస్యను ఎంఈవో బాబు దృష్టికి తీసుకెళ్లగా..'మన బడి మన భవిష్యత్తు' కింద రూ. 80,000 నిధులు ఉన్నాయని, వీటిలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్తు మీటరు ఏర్పాటు, తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు ఇతర మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రాగానే పనులు మొదలు పెడతామని తెలిపారు.

యువతలో క్రీడా స్ఫూర్తి నింపడం అభినందనీయం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని మంత్రి నారా లోకేశ్ పెంపొందిస్తున్నారని జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీక్రిస్టినా అన్నారు. మంగళగిరిలో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్‌లీగ్ సీజన్-4 పోటీలను శుక్రవారం ఆమె తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్దిసేపు క్రికెట్ ఆడారు. సొంత నిధులతో నెలరోజులపాటు పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు కళ్లం రాజశేఖర్ రెడ్డి, కొప్పుల మధుబాబు, చిలువూరి శేషగిరి, ఏసుపాదం, బెజ్జం రామకృష్ణ, షేక్ కాశింబాబు, ఆరుద్ర బాజిబాబు తదితరులు పాల్గొన్నారు.

దాతల ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దాతను సత్కరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు, అధికారులు, నాయకులు

మంచికలపూడి(దుగ్గిరాల): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దాతల ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, ఎంఈవో కాజ శ్రీనివాసరావు అన్నారు. మంచికలపూడిలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలకు లక్షలాది రూపాయలు వెచ్చించి క్రీడాపరికరాలు సమకూర్చిన కొండపనేని విజయకృష్ణను శుక్రవారం పాఠశాలలో హెచ్‌ఎం రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. పరికరాలను అతిథులు ప్రారంభించారు. ప్రస్తుతం గుంటూరులో ఉంటున్న విజయకృష్ణ తన స్వగ్రామంలోని విద్యార్థుల కోసం గతం నుంచి సేవలు అందిస్తున్నారు. తాజాగా క్రీడాపరికరాలు ఇచ్చారు. సంపద ఉన్నా సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలనే మనసు గొప్పదన్నారు. ఎల్‌వీఆర్ క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్కూలు ఆటస్థలాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు కొండపనేని సుబ్బారావు, యేమినేని కోటేశ్వరరావు, న్యాయవాది రమేష్ బాబు(స్టాలిన్), తల్లిదండ్రుల కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షుడు శంకరరావు, షేక్ జహీదా తదితరులున్నారు. విద్యార్థులకు పెన్ను, పెన్సిల్, ఇతర సామగ్రితో కూడిన కిట్లు అందజేశారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు, వరగాని విద్యుత్తు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మురళీకృష్ణ తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

తుళ్లూరు, న్యూస్‌టుడే: మరమ్మతుల నిమిత్తం శనివారం రాయపూడి, దొండపాడు, అనంతవరం, విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8 గం.ల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తుళ్లూరు ఏ.ఈ చిలకరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

దుగ్గిరాల, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం దుగ్గిరాల, చింతలపూడి, చిలువూరు, రేవేంద్రపాడు, శృంగారపురం, పేరకలపూడి, చినపాలెం, తుమ్మపూడి గ్రామాల్లో శనివారం సరఫరా ఉండదని శుక్రవారం డిస్కం ఏఈ గోపి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాకుమాను, న్యూస్‌టుడే : కాకుమాను మండలంలో శనివారం విద్యుత్తు సరఫరా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్తు లైన్లు మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ పఠాన్ మౌలాలి చెప్పారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాలలో రెండో శనివారం సందర్భంగా విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని చెప్పారు. ఏఈ రవి తేజ బుధవారం తెలిపారు.

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి



చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు మా స్వగృహం 101, బ్లాక్-ఎ, సిరి గ్రీన్‌జ్యువెల్ అపార్ట్‌మెంట్స్ తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర. 522501. నందు జరుపబడును. కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1935 - 30-12-2025

గంజాయి విక్రయ కేసులో మహిళకు మూడేళ్ల జైలు

మంగళగిరి గ్రామీణం: గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన మహిళకు మూడేళ్ల జైలు శిక్ష పడింది. వివరాల్లోకెళితే.. చదల జ్యోతి అనే మహిళ 2025 మే 26వ తేదీన తాడేపల్లి మండలం నులకపేటలో మూడు కిలల గంజాయి విక్రయిస్తుండగా తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితురాలిని కోర్టులో హాజరుపరచగా జ్యోతి దోషిగా తేలడంతో గుంటూరు మొదటి అదనపు సెషన్స్ జడ్జి వీపీఎల్ సత్యవతి మూడేళ్ల జైలు, రూ. 1,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

అప్పుల బాధతో దుకాణదారుడి ఆత్మహత్య

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులో గురువారం రాత్రి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు కృష్ణ ప్రసాద్ (64) అనే వ్యక్తి గత కొంత కాలంగా తుళ్లూరులో చెప్పుల షాపు నిర్వహిస్తూ స్థానికంగా ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. కుటుంబ విభేదాల కారణంగా గత 10 సంవత్సరాల నుంచి భార్యతో వేరుగా ఉంటున్నారు. వీరికి సంతానం లేదు. మద్యానికి బానిసకావడం, అప్పులభారం, అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై కృష్ణ ప్రసాద్ గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి సోదరి భవాని ఫిర్యాదు మేరకు తుళ్లూరు ఎస్.ఐ మురళీధర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

'గడ్డి మందు కొనుగోలులో అవకతవకలు'

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ పంచాయతీకి సంబంధించి కొనుగోలు చేసిన గడ్డి మందు బిల్లుల్లో అవకతవకలు జరిగాయని పలువురు వార్డు మెంబర్లు ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన వార్డు సభ్యుల సమావేశానికి 18 మందికి గాను..బండారు హరిబాబు, షేక్ ఖాజా వలి, షేక్ మహమ్మద్ రఫి, గోగినేని గంగ మాత్రమే హాజరయ్యారు. గుమస్తా నేరుగా రిజిష్టర్ తెచ్చి వారితో సంతకాలు పెట్టించుకున్నారు. సమావేశం ముగిసిందని తెలిపి ఇన్‌ఛార్జి కార్యదర్శి అరుణ్ కుమార్, సర్పంచి సరోజిని, ఆమె భర్త నరసింహారావు, గుమస్తాతో సహా ఇంటి బాట పట్టారు. అనుమానం వచ్చి ఎజెండాపై ఆరా తీయగా అవసరం లేకపోయినా పంచాయతీకి డిసెంబర్ 2025లో గ్రామంలోని ఓ పురుగుల మందు దుకాణంలో రూ. 1,43,720 విలువైన గడ్డి మందు కొనుగోలు చేశారని, తాము స్టాక్ రూంలో తనిఖీ చేయగా బిల్లుకు సరిపడా గడ్డి మందు లేకపోవడంతో తాళాలు వేశారని వార్డు సభ్యులు తెలిపారు. సభ్యులు బయటకు వెళ్లగానే ఆ పురుగు మందు డబ్బాలను తిరిగి ఆ దుకాణానికి ఇచ్చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్‌ను ఆరా తీయగా.. కొనుగోలు చేసిన గడ్డి మందును తిరిగి దుకాణానికి పంపుతున్నామని, ఆ బిల్లులపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం అని తెలిపారు.

केनरा बैंक **కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వరంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు
డి నెం.54-15-4b, మొదటి అంతస్తు, లక్ష్మి ఎవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.
ఫోన్ : 0866-2428877, 94409 05184; ఇ-మెయిల్ ఐడి: pecovij@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతంలో అవసరమగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	మందడం	గుంటూరు	1500 చ॥అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ **https://www.canarabank.bank.in/tenders** లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు సమర్పణకు చివరి తేది 23.01.2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

ప్రదేశం : విజయవాడ | సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
తేది : 09.01.2026 | విజయవాడ సర్కిల్

(c) eenadu

గుంటూరు తూర్పు

అర్హతల మేరకు జీతాలు క్రమబద్ధీకరించాలి

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే : రాష్ట్రంలో పురపాలక, నగరపాలక సంస్థల విభాగాల్లో పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులకు వారి అర్హతలు, నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని జీతాలు క్రమబద్ధీకరించాలని ఏపీ రాష్ట్ర మున్సిపల్ ఇంజినీరింగ్, శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. శుక్రవారం యూనియన్ నాయకులు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌ను వెలగపూడిలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ఉద్యోగుల శ్రమను గుర్తించి జీవో నం. 124 జారీ చేసినా సాంకేతిక విద్యార్హత ఉన్న పలువురు అన్ స్కిల్ జీతాలు పొందుతున్నారని, వెంటనే వీటిపై దృష్టి సారించి శ్రమ దోపిడీకి గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సీడీఎంఏను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ.మధుబాబు, గంజి రామమూర్తి, మధు షకీలా, నాగిపోగు సుమన్, మల్లవరపు గణేష్, ఈర్ల రాము ఉన్నారు.

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘ నాయకులు

అభివృద్ధికి నోచుకోని రోడ్లను బాగు చేస్తున్నాం

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే : ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్లను బాగు చేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. ఆరో డివిజన్‌లోని సోము వారి వీధిలో రూ.66 లక్షలతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణానికి ఆయనతో పాటే మేయర్ కోవెలమూడి రవీంద్ర శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో దాదాపు అన్ని డివిజన్లలో ఏదో ఒక రూపంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, కార్పొరేటర్ పోతురాజు సమత, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

పట్నంబజారు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల మత్తులో వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఆర్ఎస్ఐ మదన్‌మోహన్ సూచించారు. శుక్రవారం నాజ్‌సెంటర్‌లో ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని చెప్పారు. మద్యం తాగి నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో తరలించకూడదని చెప్పారు.

11న ఉచిత పరీక్ష శిబిరం

పట్నంబజారు: సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 11న రెటినోపతి ఉచిత పరీక్ష శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్, పావులూరి రమేష్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 నుంచి 11 వరకు బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ భవనంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

ఆక్రమణల చెరలో బస్ షెల్టర్లు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

నగరంలో ప్రయాణికులకు ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లు ఆక్రమణల పాలయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ ఐలాండ్, మణిపురం వంతెన సమీపంలో, కాకానిరోడ్డు, పల్నాడు బస్టాండ్, మహిళా కళాశాల, నాజ్ సెంటర్, ఎంటీబీ కూడలి, లాడ్జి సెంటర్, అరండల్‌పేట, లక్ష్మీపురం, అమరావతి రోడ్డు, గుజ్జనగుండ్ల తదితర ప్రాంతాల్లో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా బస్ షెల్టర్లు ఏర్పాటు చేశారు. నిర్వహణ లోపంతో ఇవి పలు ప్రాంతాల్లో మరమ్మతులకు గురయ్యాయి. మిగిలిన వాటిని సమీపంలోని వ్యాపారులు ఆక్రమించారు. కొంత మంది వ్యాపార కార్యకలాపాలకు, మరికొన్ని చోట్ల వాహనాలు నిలిపేందుకు ఉపయోగిస్తున్నారు. దీంతో ప్రయాణికులు రోడ్లపై నిలబడాల్సి రావడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు.

☛ ప్రధానంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బస్ షెల్టర్లలో ఆక్రమణలు పెరిగాయి. కొన్ని చోట్ల ద్విచక్ర వాహనాలు నేరుగా బస్‌షెల్టర్ లోపల నిలిపి.. వెళ్లిపోతున్నారు. మరికొన్ని వాటి ముందు ట్రావెల్స్ కార్లు, మినీ వ్యాన్‌లు నిలుపుతూ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇలా ఏదో విధంగా ఇవన్నీ ఆక్రమణలకు గురవడంతో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు రోడ్లపై వేచి ఉండాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు బస్ షెల్టర్లపై దృష్టి పెట్టి ప్రయాణికులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పూల మార్కెట్ వద్ద పక్కన ఇలా..

ద్విచక్ర వాహనాలు నిలపడంతో బస్ షెల్టర్ బయట నిల్చున్న మహిళ

11న ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : 'జాతీయ విద్యా విధానం.. విద్యాహక్కు చట్టం, విద్య ప్రైవేటీకరణ.. ఆర్థిక అసమానతలు' అనే అంశాలపై ఈనెల 11న ఆదివారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, ఎండీ ఖాలీద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమ రథసారథి నూతలపాటి పరమేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా గుంటూరు ఏసీ కళాశాలలో సదస్సు ఉంటుందన్నారు. సదస్సులో విద్యావిధానం, విద్య ప్రైవేటీకరణ, ఆర్థిక అసమానతలపై ప్రముఖ న్యాయకోవిదుడు, జాతీయ సమాచార హక్కు చట్టం విశ్రాంత కమిషనర్ మాడభూషి శ్రీధర్, ప్రముఖ ఆర్థిక రంగ నిపుణుడు దేవభక్తుల పాపారావు వక్తలుగా పాల్గొనన్నారని తెలిపారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం

గుంటూరు నేరవార్తలు: యువత మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు పాడు చేసుకోవద్దని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని విద్యాసంస్థల వద్ద మాదక ద్రవ్యాలకు నో చెప్పండి అనే కార్యక్రమం నిర్వహించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదువు, సమాజాభివృద్ధిపై దృష్టి పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, కిరణ్, ఎలీషా, శాలి, లిఖిత, వెనిల్లా, రతన్‌కుమార్, రాజ్, హనిత, విజయ్, మాణిక్యం, శామ్యూల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో సారె మహోత్సవం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : దేవాదాయ శాఖకు చెందిన లాలాపేటలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం పురస్కరించుకొని శుక్రవారం సారె మహోత్సవం నిర్వహించారు. వేంకటేశ్వర స్వామి గోష్ఠి సభ్యులు స్వామికి నూతన వస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమ, పండ్లు, పూలు, పూజా సామగ్రి, వివిధ రకాల ఫలహారాలు తీసుకువచ్చారు. స్వామికి సమర్పించి పూజలు నిర్వహించారు. సహాయ కమిషనర్, ఆలయ ఈవో సుభద్ర ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గోష్ఠి సభ్యులు వెంకటసుబ్బమ్మ, కనకరత్నం, వాణి, శ్రీలక్ష్మి, ఇందుమతి పాల్గొన్నారు.

అమ్మవారికి సారె తీసుకువచ్చిన మహిళలు

కళాపరిషత్ నాటకోత్సవాలు ప్రారంభం

గుంటూరు సాంస్కృతికం : మూడు దశాబ్దాలుగా నాటక రంగానికి సేవలందిస్తున్న గుంటూరు కళాపరిషత్ నిర్వాహకుల కృషి ప్రశంసనీయమని ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు గుదె పాండు రంగారావు అన్నారు. నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు కళాపరిషత్ 28వ నాటకోత్సవాలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. సభకు పరిషత్ అధ్యక్షుడు పీవీ మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. పాండు రంగారావు మాట్లాడుతూ సమయపాలనకు పెట్టింది పేరు గుంటూరు కళాపరిషత్ అన్నారు. రావుల అంజిబాబు, ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ, ఉపాధ్యక్షుడు నాయుడు గోపి ప్రసంగించారు. అనంతరం మాయాజాలం, స్త్రీమాత్రేనమః, మమ్మల్ని బతకనివ్వండి నాటికలు ప్రదర్శించారు.

కనుల పండువగా కల్యాణోత్సవం

నెహ్రూనగర్: ఆయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లో సంక్రాంతి సంబరాలు, ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం కోమలవల్లి తాయారు సమేత సారంగపాణి స్వామి కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు, కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతుబజార్ వెళితే ముక్కు మూసుకోవాల్సిందే

బస్టాండు సెంటర్‌లోని ఎన్టీఆర్ రైతుబజారులో వ్యర్థాలు పేరుకున్నాయి. రైతుబజారులోని రైతులు, పూల వ్యాపారులు తమ దుకాణాల్లో వ్యర్థాల్ని దుకాణాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో పడేస్తున్నారు. దీంతో ఇటుగా వచ్చే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుళ్లిన కూరగాయల్ని ఇక్కడ పడేయడంతో ఆవులు ఇక్కడ చేరి వాటిని తింటున్నాయి. వీటి నుంచి దుర్వాసన వస్తున్న కారణంగా వినియోగదారులు ఇటు వచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నారు. వీటిని తొలగించాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవటం లేదని వినియోగదారులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. **-పట్నంబజారు, న్యూస్‌టుడే**

మురుగు బాధ ఇంకా ఎన్నాళ్లు?

శివారు ప్రాంతంగా పేరొందిన సాయిబాబా కాలనీలో మురుగు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఏర్పడి దాదాపు పదేళ్లు అవుతున్నా ఇక్కడ పక్కా కాలువల్ని నిర్మించడంలో అధికారులు మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారు. దీంతో గృహవాసులు ఇళ్లల్లోని వృథానీటిని బయటకు పంపేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. స్తంభించిన కాలువల కారణంగా దోమకాటు అధికమై రోగాలు వ్యాపిస్తున్నాయని ఆ ప్రాంతవాసులు తెలిపారు. ఈ ప్రాంతంలో కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. **-పట్నంబజారు, న్యూస్‌టుడే**

ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటు

పట్నంబజారు, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుంచి గుంటూరుకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. గుంటూరు-1 డిపో నుంచి 3 బస్సులు, గుంటూరు-2 డిపో నుంచి 5 బస్సులు, తెనాలి డిపో నుంచి 3 బస్సులు, మంగళగిరి డిపో నుంచి 2 బస్సులు, పొన్నూరు డిపో నుంచి 2 బస్సులు శనివారం ఉదయం హైదరాబాద్ వెళ్లి, అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లో ప్రయాణికుల్ని ఎక్కించుకుని ఆదివారం ఉదయం గుంటూరుకు చేరుకుంటాయని చెప్పారు. చెన్నైకి 2 బస్సులు, బెంగళూరుకు 2 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఆటో డ్రైవర్ ముసుగులో డ్రగ్స్ అమ్మకాలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : లిక్విడ్ గంజాయి, డ్రగ్స్ విక్రయాలు చేస్తున్న ఇద్దరిని కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం పోలీసుస్టేషన్‌లో సీఐ వీరయ్య చౌదరితో కలిసి నిందితుల వివరాలను తూర్పు డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. నెహ్రూనగర్‌కు చెందిన పటాన్ మున్నా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ తన స్నేహితుడు చిల్లర ప్రేమ్‌కుమార్‌తో కలిసి డ్రగ్స్, గంజాయి అమ్ముతున్నాడు. న్యూ గుంటూరు ప్రాంతంలో మత్తు పదార్థాల అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో డీఎస్పీ అజీజ్ పర్యవేక్షణలో సీఐ వీరయ్య చౌదరి నిఘా పెట్టారు. న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ క్వార్టర్ వద్ద సీఐతో పాటు ఎస్సై రవికిరణ్ రెడ్డి, సిబ్బంది డేగల కోటేశ్వరరావు, జానీ బాష, అనిల్‌కుమార్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు ఆకస్మిక దాడులు చేశారు. పటాన్ మున్నా, చిల్లర ప్రేమ్‌కుమార్‌ను అరెస్టు చేసి. 12 లిక్విడ్ గంజాయి డబ్బాలు, ఎండీఎం డ్రగ్ 3.12 గ్రాములు జప్తు చేశారు. ఇద్దరిని న్యాయస్థానంలో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ చెప్పారు.

నిందితుల వివరాలు తెలుపుతున్న డీఎస్పీ అజీజ్, సీఐ వీరయ్య చౌదరి

11న ముగ్గుల పోటీలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : సంక్రాంతి సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో 56వ డివిజన్‌లో 11న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక తెలిపారు. శుక్రవారం నెహ్రూనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. 11న ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నెహ్రూనగర్ 5వ వీధిలోని పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించే ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొనాలని కోరారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. సమావేశంలో నగర కార్యదర్శి కల్లగంటి త్రిపుర, సంయుక్త కార్యదరి గోపి, డివిజన్ అధ్యక్షుడు పులిగడ్డ నాగేశ్వరరావు, నాయకులు డేగల వెంకటేశ్వరరావు, గిరి, హరి, గోవర్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చిప్స్ కళాశాలలో సందడి

సంబరాల్లో ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర, సిబ్బంది

కబడ్డీ పోటీలు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు, జాతీయ యువజన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన సంక్రాంతి సంబరాలు, దేశ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఒకే వేదికపై జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు ప్రేరణగా గైటర్ రచనలు

పట్నంబజారు, న్యూస్‌టుడే : శరీర ధర్మ శాస్త్రాన్ని లోతుగా అర్థం చేసుకోవటం వైద్య విద్యకు పునాది అని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి అన్నారు. గుంటూరు వైద్య కళాశాల ఫిజియాలజీ విభాగం ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శరీర ధర్మశాస్త్రంలో ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త ఆర్థర్ గైటర్ విగ్రహాన్ని శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి సమక్షంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భవనం అనిత ఆవిష్కరించారు. వీరి తండ్రి భవనం ఆంజనేయరెడ్డి పేరు మీద విభాగ అభివృద్ధి కోసం అందించిన రూ.10 లక్షలతో ప్రాంగణంలో నిర్మించి, ఫిజియాలజీ విభాగంలో గ్రానైట్ టైల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ గైటర్ రచనలు ఎన్నోతరాల వైద్య విద్యార్థులను ప్రేరేపించాయని చెప్పారు. న్యూరో సర్జన్ డాక్టర్ భవనం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గైటర్ మొదట న్యూరో సర్జరీలో ప్రయాణం ప్రారంభించి, తర్వాత ఫిజియాలజీలో అవగాహన పెంచుకుని ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్తగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ మారుతి, అడ్మిన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సుందరాచారి తదితరులు

భగవంతుని నామస్మరణతో శుభాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే : బ్రహ్మ ముహూర్తంలో భగవంతుని నామస్మరణ చేస్తే అన్ని శుభాలు జరుగుతాయని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం 5 నుంచి సత్యసాయి ధనుర్మాస ప్రత్యేక నగర సంకీర్తన కార్యక్రమంలో సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ భగవాన్ నామంతో అందరినీ నిద్ర లేపేందుకు సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కొట్ల శంకర్ కిషోర్, మహంకాళి శ్రీనివాసరావు, పుల్లారావు, శివరామకృష్ణ, గోపీ తదితరులు పాల్గొన్నారు.

సంకీర్తన చేస్తున్న రామకృష్ణ తదితరులు

అదనపు నైపుణ్యాలతో వెంటనే ఉద్యోగావకాశాలు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు తాము ఎంచుకున్న గ్రూపులో సబ్జెక్టులపై పట్టు సాధించడంతో పాటు అదనపు నైపుణ్యాలు పెంచుకుంటే.. చదువు పూర్తవగానే వెంటనే ఉద్యోగావకాశాలు పొందవచ్చని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ సూచించారు. శుక్రవారం ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల 18వ వార్షికోత్సవం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మోహనకృష్ణ మాట్లాడుతూ అమరావతి రాజధాని కేంద్రంగా అనేక సాఫ్ట్‌వేర్ సంస్థలు రానున్న కాలంలో వస్తాయని.. కష్టపడి, క్రమశిక్షణతో చదువుకునే వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, డాక్టర్ శనక్కాయల రాధ మాధవి, ఇంటర్ బోర్డు ఆర్ఐవో జి.సునీత, డీవీఈవో జె.పద్మ, ప్రిన్సిపల్ షేక్ ముంతాజ్ పాల్గొన్నారు.

ఏపీటీఎస్ ఛైర్మన్ మోహనకృష్ణను సత్కరిస్తున్న అధ్యాపకులు, చిత్రంలో ఆర్ఐవో సునీత

ఆకట్టుకున్న బొమ్మలకొలువు

గుంటూరు నేరవార్తలు : నెహ్రూనగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. బాలలు, విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణలో, రంగు రంగుల ముగ్గులతో, భోగి మంటలతో సందడి చేశారు. బొమ్మలకొలువు ఆకట్టుకుంది. కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మల కొలువులో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే విద్యార్థులు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తేజ లిటిల్ ఛాంప్స్ స్కూల్ డైరెక్టర్ తేజ సురేష్ అన్నారు. పాత గుంటూరులోని తేజ లిటిల్ ఛాంప్స్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించగా విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు చిన్నారులు ధరించిన సంప్రదాయ దుస్తులు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా తల్లిదండ్రులు చిన్నారులకు భోగి పండ్లు పోశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణల్లో చిన్నారులు

గుంటూరు విద్య : బృందావన్ గార్డెన్స్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రంగవల్లులు, గొబ్బెమ్మలు, మామిడి తోరణాలు, చెరకు గడలు, అరటి చెట్లు, వెన్నకుండలతో అలంకరించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. వ్యక్తిత్వ వికాస శిక్షకుడు శ్రీధర్ నల్లమోతు ముఖ్య అతిథిగా, ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ శ్రావ్య కొమ్మినేని గౌరవ అతిథిగా హాజరైన జ్యోతి వెలిగించి.. కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో భోగిమంటలు, కోడిపందేలు, గంగిరెద్దుల హంగామా, కర్రసాము, మల్లయుద్ధం, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎస్. ఫ్రాన్సిస్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ అరోన్‌రెడ్డి, డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, బ్లూ హౌస్ మాస్టర్లు సీహెచ్ శ్రీలత, కె.ఉషారాణి, వ్యాఖ్యాత ఎస్.రోజా రమణి, ఎం.నాగమణి, డి.శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

సీతానగర్‌లో సంక్రాంతి సంబరాలు

గుంటూరు నేరవార్తలు: సీతానగర్‌లోని శ్రీ సరస్వతీ కమిటీ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డీవీ సుబ్బారావు, పండగ విశిష్టతను వివరించారు. డైరెక్టర్లు వరలక్ష్మి, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, శ్రీనివాసరావు, రామప్రభు, ప్రధానోపాధ్యాయిని మానస వీణ, ఉపాధ్యాయులు అరుణకుమారి, సంగీత, జయరాము, నాగమేరి పాల్గొన్నారు.

భోగి మంటలు వేస్తూ..

సీజీహెచ్ఎస్ సీనియర్ మెడికల్ అధికారిగా నాగార్జున

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సేవలందించే సీజీహెచ్ఎస్ (సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం) గుంటూరు వెల్నెస్ సెంటర్‌కు సీనియర్ మెడికల్ అధికారిగా డాక్టర్ కొండా నాగార్జున నియమితులయ్యారు. మేరకు ఆయన గుంటూరు నగరంపాలెంలోని కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నాగార్జున ముంబై నుంచి గుంటూరుకు రాగా, ఇక్కడ చేస్తున్న డాక్టర్ విద్య అహ్మదాబాద్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన నాగార్జునను ఎల్ఏసీ సభ్యులు, సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ నాయకులు పీవీ సత్యనారాయణ, ఎన్.ఎస్.నగేష్‌బాబు, సీజీహెచ్ఎస్ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు గుమ్మడి సీతారామయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి మృతిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : రాజాగారితోటలోని తేజ బార్ వెనక రోడ్డు పక్కన వృద్ధుడు మృతి చెంది పడి ఉన్నాడనే సమాచారంతో శుక్రవారం కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతుని పేరు, వివరాలు తెలియలేదని, మృతికి కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవాళ్లు కొత్తపేట పోలీసులను సంప్రదించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

పట్నంబజారు, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్వీ రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం గుంటూరులో పర్యటించిన ఆయన నగరంపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి క్లబ్ అధ్యక్షురాలు ఆర్.పద్మజ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాంప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్ని విస్తృతం చేస్తున్నట్లు చెప్పారు. క్లబ్ సభ్యుల సహాయ, సహకారాలతో పేదల్ని ఆదుకునేందుకు అందరూ సహకరించాలని కోరారు. క్లబ్ అధ్యక్షురాలు ఆర్.పద్మజ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా బియ్యం, నిత్యావసర సరకుల పంపిణీతో పాటు, ఉచిత వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. సెక్రటరీ అవంతీష్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ కె.ఎ.భాస్కర్, క్లబ్ ప్రతినిధులు ఆదిశేషు, శివన్నారాయణ, కృష్ణమోహన్, ఎ.చౌదరి, అప్పారావు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఎస్వీ రాంప్రసాద్, ఆర్.పద్మజ, ఆదిశేషు తదితరులు

సృజనాత్మకతకు వేదిక.. ముగ్గుల పోటీలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు గొప్ప వేదిక అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లె విజయలక్ష్మి జ్ఞాపకార్థం తెదేపా జిల్లా కార్యాలయంలో పాలడుగు అంజయ్య సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. పలువురు తెలుగు మహిళలు చూడముచ్చటగా రంగవల్లులు తీర్చిదిద్దారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు ముగ్గులను పరిశీలించారు. పోటీల్లో విజేతలగా నిలిచిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకురాళ్లు పంచుమర్తి కల్పన, పెండ్యాల పద్మలత, లక్ష్మిశైలజ, కార్పొరేటర్ మానం పద్మశ్రీ, శివజ్యోతి, నరస్వతి, మల్లీశ్వరి, రత్నకుమారి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, పంచుమర్తి కల్పన

పాలడుగులో క్యాన్సర్ బాధితుల నిర్ధారణ సర్వే పూర్తి

మేడికొండూరు, న్యూస్‌టుడే: పాలడుగు గ్రామంలో క్యాన్సర్ బాధితులు సంఖ్య నిర్ధారించేందుకు చేపట్టిన సర్వే కార్యక్రమం పూర్తైంది. మందపాడు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురు, శుక్రవారం రెండు రోజులు పాటు సర్వే నిర్వహించారు. పాలడుగులో క్యాన్సర్ వ్యాధితో పదుల సంఖ్యలో మృతి చెందారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మందపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. 'గ్రామంలో 2020 నుంచి 2025 మధ్య మొత్తం 31 క్యాన్సర్ కేసులు వెలుగులోకి వచ్చాయి. వాటిల్లో 16 మంది చికిత్స తీసుకుని కోలుకున్నారు. మిగిలిన వారు కాలేయం, ఊపిరితిత్తులు, నోరు, గర్భాశయం, చర్మ సంబంధిత క్యాన్సర్‌తో మృతి చెందారని బయటపడింది.. ప్రస్తుతం ఐదుగురు చికిత్స తీసుకుంటున్నారు. గతంలో జరిగిన మరణాలకు క్యాన్సర్ వ్యాధి ఒక్కటే కారణం కాదు.. ముందస్తు చర్యలో భాగంగా ఆరోగ్య కార్యకర్తల ద్వారా అనుమానితులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించాం.. ఆందోళన అవసరం లేదు.' అని తెలిపారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

11న రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : 'జాతీయ విద్యా విధానం.. విద్యాహక్కు చట్టం, విద్య ప్రైవేటీకరణ.. ఆర్థిక అసమానతలు' అనే అంశాలపై ఈనెల 11న ఆదివారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవ లింగారావు, ఎండీ ఖాలీద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమ రథసారథి నూతలపాటి పరమేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా గుంటూరు ఏసీ కళాశాలలో సదస్సు ఉంటుందన్నారు. సదస్సులో విద్యావిధానం, విద్య ప్రైవేటీకరణ, ఆర్థిక అసమానతలపై ప్రముఖ న్యాయకోవిదుడు, జాతీయ సమాచార హక్కు చట్టం విశ్రాంత కమిషనర్ మాడభూషి శ్రీధర్, ప్రముఖ ఆర్థిక రంగ నిపుణుడు దేవభక్తుల పాపారావు వక్తలుగా పాల్గొంటారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

కాలువలో పూడికతీత: గుండారావుపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు.

వ్యర్థాల తొలగింపు: రామనామ క్షేత్రం ప్రాంతంలోని ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలను తొలగించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

రూ.1.60 కోట్లతో జీటీ రోడ్డు ఆధునికీకరణకు చర్యలు


పూజ చేసి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, పక్కన మేయర్ రవీంద్ర

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు జీటీ రోడ్డు ఎత్తురోడ్డు నుంచి మెడికల్ క్లబ్ వరకు ఇరువైపులా రూ.1.60 కోట్లతో బీటీ లేయర్ వేసి ఆధునికీకరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఈ రహదారిలో గోతులతో ప్రజలు పడుతున్న ఇక్కట్లపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈమేరకు రహదారిలో మరమ్మతులు కాకుండా బీటీ లేయర్ వేసి ఆధునికీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు రహదారి పనులకు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

పట్టాభిపురం: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వైకాపా నేతలు హడావిడిగా పట్టాలు ఇచ్చి, ఇళ్లను చూపించలేదన్నారు. ఇప్పుడు బాధితులు వాటిపైనే ఎక్కువగా అర్జీలు ఇస్తున్నారన్నారు.

సృజనాత్మకతకు వేదిక.. ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవి, కల్పన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు గొప్ప వేదిక అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. మల్లె విజయలక్ష్మి జ్ఞాపకార్థం తెదేపా జిల్లా కార్యాలయంలో పాలడుగు అంజయ్య సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. పలువురు తెలుగు మహిళలు చూడముచ్చటగా రంగవల్లులు తీర్చిదిద్దారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, ఎమ్మెల్యే గళ్లా మాధవి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు ముగ్గులను పరిశీలించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న అందరికీ బహుమతులు ఇచ్చారు. మాధవి మాట్లాడుతూ యువతులు, మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. మాణిక్యరావు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, భవిష్యత్తు తరాలకు మన సంప్రదాయాలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకురాళ్లు పంచుమర్తి కల్పన, పెండ్యాల పద్మలత, లక్ష్మిశైలజ, కార్పొరేటర్ మానం పద్మశ్రీ, శివజ్యోతి, సరస్వతి, మల్లీశ్వరి, రత్నకుమారి, మాధవి పాల్గొన్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 27, వంగ 20, బెండ 38, పచ్చిమిర్చి 23, కాకర 28, బీర 45, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 24, క్యారెట్ 32, దొండ 40, బంగాళదుంప 24, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 38, దోస 37, సొర 20, పొట్ల 30, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 38, చామదుంప 24, బీట్‌రూట్ 23, కీరదోసకాయ 30, బీన్స్ 45, క్యాప్సికమ్ 55, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 75, వెల్లుల్లి 155.
- న్యూస్‌టుడే, పట్టాభిపురం

అభివృద్ధి సాగాలి.. పచ్చదనంపై వేటు ఆగాలి..

- **కృష్ణనగర్‌లో ఇష్టారాజ్యంగా చెట్ల తొలగింపు**

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

కృష్ణనగర్ యూనియన్ బ్యాంకు రోడ్డులో నరికిపడేసిన చెట్ల కొమ్మలు

కృష్ణనగర్ పార్కు రోడ్డులో ఇరువైపులా కాలువల వరకు ఖాళీ లేకుండా నిర్మించారిలా..

నగరంలో ఇప్పటికే ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. పర్యావరణంలో ధూళి కణాలతో పాటు విషతుల్యమైన కర్బన వాయువులు ఆందోళన కల్గిస్తున్నాయి. దీంతో నేత్ర సమస్యలతో పాటు శ్వాసకోస ఇబ్బందులు వస్తున్నాయి. ఈనేపథ్యంలో పచ్చదనం, చెట్ల పెంపకంపై దృష్టి పెట్టాల్సిన అధికారులు.. వాల్టా చట్టం ఉల్లంఘిస్తూ కృష్ణనగర్ అడ్డరోడ్లలో రహదారుల నిర్మాణం కోసం దశాబ్దాల నాటి చెట్లను సైతం పూర్తిగా తొలగించేస్తున్నారు. చెట్లను మొదలు వరకు నరికేయడంతో పాటు రహదారులను పూర్తిగా కాంక్రీట్‌తో నిర్మించడంతో పచ్చదనం పూర్తిగా కనుమరుగవుతోంది. అభివృద్ధి చేయాలే గాని, పచ్చదనంపై పూర్తిగా వేటు వేయడం సరి కాదని పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు.

అంచుల వెంట కొంత ఖాళీలు వదలాలి

- అడ్డరోడ్లలో పూర్తిగా చెట్లను తొలగించడం వల్ల పచ్చదనం మాయమైపోతుంది. రహదారుల వెంట అంచుల వద్ద సామాజిక చెట్ల పెంపకం కోసం కొద్దిపాటి స్థలం వదిలేస్తే ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. ● కృష్ణనగర్ పార్కు రోడ్డులో డ్రెయిన్ టు డ్రెయిన్ సీసీ రహదారి నిర్మించడంతో ఎక్కడా మొక్కలనేవే కనిపించని పరిస్థితి నెలకొంది. ● ఇప్పటికైనా ఇంజినీరింగ్ అధికారులు రహదారులు అభివృద్ధి చేసే క్రమంలో వాల్టా చట్టం పక్కాగా అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటేందుకు అంచుల వెంట రెండు అడుగుల స్థలం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ● ఇకపై డివిజన్‌లో రహదారుల నిర్మాణాలు చేపట్టే సమయంలోనూ మొక్కలు నాటేందుకు అవకాశం కల్పించేలా అంచులు వదిలేలా అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. లేకపోతే భవిష్యత్తు నగరం అంతా కాంక్రీట్ జంగిల్‌లా మారే అవకాశం ఉందంటున్నారు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటు

పట్నంబజారు, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుంచి గుంటూరుకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. గుంటూరు-1 డిపో నుంచి 3 బస్సులు, గుంటూరు-2 డిపో నుంచి 5 బస్సులు, తెనాలి డిపో నుంచి 3 బస్సులు, మంగళగిరి డిపో నుంచి 2 బస్సులు, పొన్నూరు డిపో నుంచి 2 బస్సులు శనివారం ఉదయం హైదరాబాద్ వెళ్లి, అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లో ప్రయాణికుల్ని ఎక్కించుకుని ఆదివారం ఉదయం గుంటూరుకు చేరుకుంటాయని చెప్పారు. చెన్నైకి 2 బస్సులు, బెంగళూరుకు 2 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సులు శనివారం ఉదయం చెన్నై, బెంగళూరుకు వెళ్లి ఆయా ప్రాంతాల నుంచి ప్రయాణికుల్ని గుంటూరుకు తీసుకొస్తాయని చెప్పారు.

కుమ్మర శాలివాహన సంఘం చేయూత

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: స్థానిక సాయినగర్‌కి చెందిన మద్దిగుంట్ల రవి కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం గుంటూరు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం దృష్టికి వెళ్లింది. దీంతో సంఘ జిల్లా అధ్యక్షుడు ఇందుర్తి శివన్నారాయణ స్పందించి విరాళాలు సేకరించి రవి కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పారెళ్ల బసవేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఆకారపు అంకమ్మరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిడతల నాగమల్లేశ్వరరావు, జిల్లా యువజన అధ్యక్షుడు మామిళ్లపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు వేగవంతం చేయండి

మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు పద్మావతి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి అన్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్‌లో శుక్రవారం ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజనపై గుంటూరు డివిజన్‌లోని మండలాల వ్యవసాయ అధికారులకు, వీఏఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీఎం కిసాన్ పథకంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో లాం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరావు, ఏడీఏ ఎన్.మోహన్‌రావు, గుంటూరు రూరల్ ఏవో బి.కిశోర్, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారులు, వీఏఏలు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: రహదారి విస్తరణ పనుల్లో భాగంగా లైన్ల మార్పు, విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ, మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని డీఈఈ గురవయ్య తెలిపారు. పండరీపురం, లక్ష్మీపురం, అశోక్‌నగర్, కోబాల్ట్‌పేట, బ్రాడీపేట, జార్జ్‌పేట, పట్టాభిపురం, కృష్ణనగర్, చంద్రమౌళినగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

కళాపరిషత్ నాటకోత్సవాలు ప్రారంభం

మాట్లాడుతున్న పాండురంగారావు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మూడు దశాబ్దాలుగా నాటక రంగానికి సేవలందిస్తున్న గుంటూరు కళాపరిషత్ నిర్వాహకుల కృషి ప్రశంసనీయమని ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు గుదె పాండురంగారావు అన్నారు. నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు కళాపరిషత్ 28వ నాటకోత్సవాలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు పరిషత్ అధ్యక్షుడు పీవీ మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. పాండురంగారావు మాట్లాడుతూ సమయపాలనకు పెట్టింది పేరుగా గుంటూరు కళాపరిషత్ గుర్తింపు పొందిందన్నారు. సభలో రావుల అంజిబాబు, ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ, ఉపాధ్యక్షుడు నాయుడు గోపి, కార్యదర్శి గుమ్మడి నాగేశ్వరరావు, ధనియాల గాంధీ తదితరులు ప్రసంగించారు. అనంతరం మాయాజాలం, ప్రేమమాత్రేనమః, మమ్మల్ని బతకనివ్వండి నాటికల ప్రదర్శన జరిగింది.

హనుమాన్ చాలీసా పారాయణంలో చిన్నారి ఖ్యాతి

ఖ్యాతి గాయత్రికి నగదు బహుమతి అందజేస్తున్న అసుంత, సుధాకరరెడ్డి, నిమ్మగడ్డ వెంకట్రావు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తక్కువ వ్యవధిలో హనుమాన్ చాలీసా పారాయణం చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుని చిన్నారి రేగుల ఖ్యాతి గాయత్రి అరుదైన ఘనత సాధించిందని టైనీ టాట్స్ పాఠశాల డైరెక్టర్లు ఎదురూరి అసుంత, సుధాకరరెడ్డి, నిమ్మగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రతిభ కనబర్చిన చిన్నారిని శుక్రవారం వారు అభినందించి రూ.10 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అసుంత మాట్లాడుతూ చిన్నారి ఖ్యాతి గాయత్రి కేవలం రెండు నిమిషాల నాలుగు సెకన్లు 28 సెంటీ సెకన్లలో హనుమాన్ చాలీసా పారాయణం పూర్తి చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుందన్నారు. డైరెక్టర్ నిమ్మగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గతంలో భగవద్గీతలో శ్లోకాలను రాగయుక్తంగా, శ్రావ్యంగా, తప్పుల్లేకుండా రెండో తరగతి చదువుతున్న ఖ్యాతి గాయత్రి పఠించి రికార్డు నెలకొల్పిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

నిత్యం ట్రాఫిక్ వెతలే..!

శ్యామలానగర్ రైల్వే గేటు వైపు వెళ్లాలంటే అవస్థలే

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

నిలిచిపోయిన వాహనాలు

కొత్త వంతెన నిర్మాణం కోసం శంకర్‌విలాస్ బ్రిడ్జిని తొలగించడంతో నగరంలోని మిగిలిన మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. శ్యామలానగర్ రైల్వే గేటు వైపు నుంచి రాకపోకలు సాగించే వాహనాలు పెరిగిపోయాయి. కొద్ది రోజులుగా ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రజలు హడలెత్తిపోతున్నారు. రైల్వే గేటు పడిన సమయంలో ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యాసంస్థల బస్సులు వచ్చినప్పుడు గేటు దగ్గర నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ వరకు ట్రాఫిక్ నిలిచిపోతుంది. అసలే ఇరుకుగా ఉండే రోడ్డులో డివైడర్లు ఏర్పాటు చేశారు. దీంతో వాహనచోదకులకు ఇబ్బందులు మరింత పెరిగాయి.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టేది

శ్యామలానగర్ వైపు వెళ్లే వాహనాలు, గేటు వైపు రాకపోకలు సాగించే వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఒక్కోసారి అరగంటకు పైగా ట్రాఫిక్ నిలిచిపోతుంది. ఇక్కడ ట్రాఫిక్ పోలీసులు పేరుకు ఉన్నా వాహనాలను క్రమబద్ధీకరించడంలేదన్న విమర్శలున్నాయి. వాహనాలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మార్గంలో భారీ వాహనాలు రావడంతో గురువారం సాయంత్రం అరగంటకు పైగా వాహనచోదకులు అవస్థలు పడాల్సి వచ్చింది. రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ పోలీసు ఉన్నా ఇటువైపు తొంగి చూడలేదు. విధుల్లో ఉన్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ కుర్చీలో కూర్చొని ప్రేక్షకపాత్ర వహించడం విమర్శలకు తావిచ్చింది. చాలా సందర్భాల్లో ఇటువంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు.

ముందే వచ్చిన పండగ

సంబరాల్లో పాల్గొన్న ప్రిన్సిపల్ విద్యాధర, సిబ్బంది


కబడ్డీ పోటీలు

ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు, జాతీయ యువజన దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన సంక్రాంతి సంబరాలు, దేశ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఒకే వేదికపై జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరు విద్య : బృందావన్ గార్డెన్స్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస శిక్షకుడు శ్రీధర్ నల్లమోతు ముఖ్య అతిథిగా, ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ శ్రావ్య కొమ్మినేని గౌరవ అతిథిగా హాజరైన జ్యోతి వెలిగించి.. కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో భోగిమంటలు, కోడిపందేలు, గంగిరెద్దుల హంగామా, కర్రసాము, మల్లయుద్ధం, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎస్.ఫ్రాన్సిస్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ అరోన్‌రెడ్డి, డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, బ్లూ హౌస్ మాస్టర్లు సీహెచ్ శ్రీలత, కె.ఉషారాణి, వ్యాఖ్యాత ఎస్.రోజా రమణి, ఎం.నాగమణి, డి.శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏటీ అగ్రహారం: నగరంలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాలతో శుక్రవారం నిర్వహించారు. జడ్పీ ప్రాంగణంలో శ్రీసత్యసాయి విద్యావిహార్ పాఠశాల, ఏటీ అగ్రహారం జీకేఆర్ హైస్కూల్, ఎన్జీవో కాలనీలో సుమేధ హైస్కూల్, పట్టాభిపురం టీజేపీఎస్ కళాశాల, జేకేసీ కళాశాల, కేఎల్‌పీ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించి, చిన్నారులకు భోగి పండ్లు పోయడం, విద్యార్థులతో కలిసి గాలి పటాలు ఎగురవేసి ఆనందాన్ని పంచుకున్నారు.

జడ్పీ ప్రాంగణంలో శ్రీసత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో..

కేఎల్‌పీ పాఠశాలలో చిన్నారులను భోగి పండ్లతో ఆశీర్వదిస్తున్న కార్యదర్శి కృష్ణప్రసాద్

పాలడుగులో క్యాన్సర్ బాధితుల నిర్ధారణ సర్వే పూర్తి

మేడికొండూరు, న్యూస్‌టుడే: పాలడుగు గ్రామంలో క్యాన్సర్ బాధితులు సంఖ్య నిర్ధారించేందుకు చేపట్టిన సర్వే కార్యక్రమం పూర్తైంది. మందపాడు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురు, శుక్రవారం రెండు రోజులు పాటు సర్వే నిర్వహించారు. ఈ నేపథ్యంలో మందపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. 'గ్రామంలో 2020 నుంచి 2025 మధ్య మొత్తం 31 క్యాన్సర్ కేసులు వెలుగులోకి వచ్చాయి. వాటిల్లో 16 మంది చికిత్స తీసుకుని కోలుకున్నారు. మిగిలిన వారు కాలేయం, ఊపిరితిత్తులు, నోరు, గర్భాశయం, చర్మ సంబంధిత క్యాన్సర్‌తో మృతి చెందారని బయటపడింది. ప్రస్తుతం ఐదుగురు చికిత్స తీసుకుంటున్నారు. గతంలో జరిగిన మరణాలకు క్యాన్సర్ వ్యాధి ఒక్కటే కారణం కాదు. ముందస్తు చర్యలో భాగంగా ఆరోగ్య కార్యకర్తల ద్వారా అనుమానితులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.' అని తెలిపారు.

అదనపు నైపుణ్యాలతో వెంటనే ఉద్యోగావకాశాలు

ఏపీటీఎస్ ఛైర్మన్ మోహనకృష్ణను సత్కరిస్తున్న అధ్యాపకులు, చిత్రంలో ఆర్ఐవో సునీత

గుంటూరు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు తాము ఎంచుకున్న గ్రూపులో సబ్జెక్టులపై పట్టు సాధించడంతో పాటు అదనపు నైపుణ్యాలు పెంచుకుంటే.. చదువు పూర్తవగానే వెంటనే ఉద్యోగావకాశాలు పొందవచ్చని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ సూచించారు. శుక్రవారం ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల 18వ వార్షికోత్సవం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మోహనకృష్ణ మాట్లాడుతూ అమరావతి రాజధాని కేంద్రంగా అనేక సాఫ్ట్‌వేర్ సంస్థలు రానున్న కాలంలో వస్తాయని. క్రమశిక్షణతో చదువుకునే వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్పొరేటర్ పోతురాజు సమత, డాక్టర్ శనక్కాయల రాధ మాధవి, ఇంటర్ బోర్డు ఆర్ఐవో జి.సునీత, డీవీఈవో జె.పద్మ, ప్రిన్సిపల్ షేక్ ముంతాజ్ పాల్గొన్నారు.

అర్హతలు పరిగణలోకి తీసుకుని జీతాలు క్రమబద్ధీకరించాలి

ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘ నాయకులు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే : రాష్ట్రంలో పురపాలక, నగరపాలక సంస్థల విభాగాల్లో పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులకు వారి అర్హతలు, నైపుణ్యాలను పరిగణలోకి తీసుకుని జీతాలు క్రమబద్ధీకరించాలని ఏపీ రాష్ట్ర మున్సిపల్ ఇంజినీరింగ్, శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. శుక్రవారం యూనియన్ నాయకులు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌ను వెలగపూడిలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ఉద్యోగుల శ్రమను గుర్తించి జీవో నం.124 జారీ చేసినా సాంకేతిక విద్యార్హత ఉన్న పలువురు అన్ స్కిల్ జీతాలు పొందుతున్నారని, వెంటనే వీటిపై దృష్టి సారించి శ్రమ దోపిడీకి గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సీడీఎంఏను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ.మధుబాబు, గంజి రామమూర్తి, మధు షకీలా, నాగిపోగు సుమన్, మల్లవరపు గణేష్, ఈర్ల రాము ఉన్నారు.

ఆటో డ్రైవర్ ముసుగులో డ్రగ్స్ అమ్మకాలు

నెహ్రూనగర్: లిక్విడ్ గంజాయి, డ్రగ్స్ విక్రయాలు చేస్తున్న ఇద్దరిని కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం పోలీసుస్టేషన్‌లో సీఐ వీరయ్య చౌదరితో కలిసి నిందితుల వివరాలను తూర్పు డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. నెహ్రూనగర్‌కు చెందిన పఠాన్ మున్నా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ స్నేహితుడు చిల్లర ప్రేమ్‌కుమార్‌తో కలిసి డ్రగ్స్, గంజాయి అమ్ముతున్నాడు. న్యూ గుంటూరు ప్రాంతంలో మత్తు పదార్థాల అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో డీఎస్పీ అజీజ్ పర్యవేక్షణలో సీఐ వీరయ్య చౌదరి నిఘా పెట్టారు. న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ క్వార్టర్ వద్ద సీఐతో పాటు ఎస్సై రవికిరణ్‌రెడ్డి, సిబ్బంది దేగల కోటేశ్వరరావు, జానీబాష, అనిల్ కుమార్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు ఆకస్మిక దాడులు చేశారు. పఠాన్ మున్నా, చిల్లర ప్రేమ్ కుమార్‌ను అరెస్టు చేసి.. 12 లిక్విడ్ గంజాయి డబ్బాలు, ఎండీఎం డ్రగ్ 3.12 గ్రాములు జప్తు చేశారు. ఇద్దరిని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సీఐ చెప్పారు.

ఆప్తా ఉపకార వేతనాల పంపిణీ 11న

హైదరాబాద్, న్యూస్‌టుడే: అమెరికన్ ప్రోగ్రెస్సివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) ఆధ్వర్యంలో చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇస్తున్నామని ఆప్తా అధ్యక్షుడు మధు ఉల్లి తెలిపారు. ఈనెల 11న గుంటూరులో విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగనుందని శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలిపారు. కార్యక్రమానికి చెందిన బ్రోచర్‌ను ఆప్తా సలహా కమిటీ ఛైర్మన్ సుబు కోటతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. 2008లో ప్రారంభమైన సంస్థ నాటి నుంచి ఇప్పటి వరకు 14వేల మంది విద్యార్థులకు రూ.21కోట్లు ఉపకార వేతనాలుగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ నుంచి ఇంజినీరింగ్ వరకు చదువుతున్న 1200 మందికి రూ.2కోట్లు ఇస్తున్నామని ప్రకటించారు.

వైద్య విద్యార్థులకు ప్రేరణగా గైటర్ రచనలు

కార్యక్రమంలో డాక్టర్ సుందరాచారి తదితరులు

పట్నంబజారు, న్యూస్‌టుడే : శరీర ధర్మ శాస్త్రాన్ని లోతుగా అర్థం చేసుకోవటం వైద్యవిద్యకు పునాది అని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి అన్నారు. గుంటూరు వైద్య కళాశాల ఫిజియాలజీ విభాగం ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శరీర ధర్మశాస్త్రంలో ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త ఆర్థర్ గైటర్ విగ్రహాన్ని శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి సమక్షంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ భవనం హనుమా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భవనం అనిత ఆవిష్కరించారు. వీరి తండ్రి భవనం ఆంజనేయరెడ్డి పేరు మీద విభాగ అభివృద్ధి కోసం అందించిన రూ.10 లక్షలతో ప్రాంగణంలో నిర్మించి, ఫిజియాలజీ విభాగంలో గ్రానైట్ టైల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ గైటర్ రచనలు ఎన్నోతరాల వైద్య విద్యార్థులను ప్రేరేపించాయని చెప్పారు. న్యూరో సర్జన్ డాక్టర్ భవనం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గైటర్ మొదట న్యూరో సర్జరీలో ప్రయాణం ప్రారంభించి, తర్వాత ఫిజియాలజీలో అవగాహన పెంచుకుని ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్తగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ మారుతి, అడ్మిన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకులపై కేసులు తొలగించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులు తొలగించాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా బాధ్యులు కరీం మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, వైకాపా విద్యార్థి విభాగం జిల్లా నాయకులు వినోద్, యువజన నాయకులు ఉత్తేజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కట్టా జవహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'అమరావతిపై జగన్ ప్రేలాపనలు ఆపాలి'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిని నదీగర్భంలో నిర్మిస్తున్నారని జగన్ పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ అధికారంలో ఉంటే అరాచకం.. లేకపోతే విధ్వంసం.. అనే నినాదంతో వైకాపా నడుస్తుందన్నారు. అమరావతి రాజధానిని విచ్ఛిన్నం చేయాలని జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. అంబేడ్కర్‌ను ప్రపంచం మొత్తం ఒక దిక్సూచిగా చూస్తుంటే జగన్ మాత్రం అవమానిస్తున్నారని మండిపడ్డారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ రాజధాని అమరావతిపై జగన్ కుట్ర మరోసారి బయట పడిందన్నారు. లోక్‌సభ శీతాకాల సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తారనే విషయం జగన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ అమరావతిపై ఇప్పటికీ జగన్ విషం జిమ్ముతున్నారన్నారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలని జగన్ చూస్తే ప్రజలు తిరగబడటం ఖాయమన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు కంచర్ల శివరామయ్య, చిట్టాబత్తిన చిట్టిబాబు, రావిపాటి సాయికృష్ణ, నాయుడు ఓంకార్, ఈరంటి వరప్రసాద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ID కార్డు పోయినది
పల్లె రత్నరాజు, S/o పల్లె నల్లయ్య అనే నాకు చెందిన ID కార్డు (HDFC బ్యాంకు) నెం: 240318672300276 ది.05-01-2026న A.T. అగ్రహారం నుండి గుంటూరు బస్టాండ్ ఏరియాలో పోయినది. దొరికినవారు సంప్రదించండి.
Ph: 78427 04987

(c) eenadu

స్పాన్సర్లకు సత్కారం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుక శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్లుగా వ్యవహరించిన వారికి జ్ఞాపికలిచ్చి ఘనంగా సత్కరించారు. సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ తరఫున గుంటూరు మేనేజర్లు అనిల్ కుమార్ గ్రంధి, సాంబశివరావు గుంటుపల్లి, ఫ్రీడం హెల్త్ కుకింగ్ ఆయిల్స్ బ్రాండ్ మేనేజర్ సురేష్ కుమార్, ఏరియా సేల్స్ మేనేజర్ వెంకటేశ్వరరావు, తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ గుంటూరు డిస్ట్రిబ్యూటర్స్ షేక్ ఖాశిం సాహెబ్, పవన్‌కుమార్, మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ లీలా శ్రీనివాసరావు, శ్రీలలితా రైస్ గుంటూరు సేల్స్ మేనేజర్ సర్తాజ్, వేగా జ్యూవెలరీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వనమా సుధాకర్, శ్రీభ్రమరా టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ గల్లా రామచంద్రరావు, దుర్గా నెయ్యి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి కాంతారావు, ఆర్టోస్ కూల్ డ్రింక్స్ గుంటూరు డిస్ట్రిబ్యూటర్ ప్రవీణ్, మల్లికా స్పైన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జె.నరేష్, ఆదిత్రి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు డైరెక్టర్ మాదల శ్రీనివాసబాబు, నర్సరావుపేట ఇంజినీరింగ్ కాలేజి వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి సత్యనారాయణ, శ్రేష్ఠ హాస్పిటల్స్ గుంటూరు డైరెక్టర్ డాక్టర్ సుస్మిత, శ్రీగోసలైట్స్ మెడికల్ అకాడమీ విజయవాడ డైరెక్టర్ నరేంద్రబాబు వెనిగళ్ల, విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ సీహెచ్.కోటేశ్వరరావు, మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి గుంటూరు డీన్ రమేష్ బాబు, లారెల్ హైగ్లోబల్ స్కూల్ డైరెక్టర్స్ దాస్‌తేజ శంకర్, రుతిక్ సుంకర, పిన్నకిల్ జూనియర్ కాలేజి విజయవాడ డైరెక్టర్ సాయిరాం, వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు ప్రొ ఛాన్సలర్స్ వాసిరెడ్డి మహదేవ్, వాసిరెడ్డి ప్రత్యూష, ఫిజికెమ్ మధుక్యూర్ జ్యూస్ అండ్ కాప్సూల్స్ జనరల్ మేనేజర్ గణేశ్, అంబికా దర్బార్ బత్తి డిస్ట్రిబ్యూటర్ శ్రీలక్ష్మీ, శ్రీనివాస ఏజెన్సీస్ శ్రీనివాసరావు, సిటీ డిజిటల్ జె.ప్రవీణ్, హారిక కేబుల్ నెట్‌వర్క్ కె.వెంకటేశ్వరరావు, అమరావతి కేబుల్ విజన్ ఎం.సాంబశివరావులకు జ్ఞాపికలు అందించి సత్కరించారు.

మంత్రి కొలుసు పార్థసారథి, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌ల నుంచి జ్ఞాపికలు అందుకుంటున్న స్పాన్సర్లు

M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క IBC, 2016 క్రింద కంపెనీ ఆస్తుల కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయము: డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522002, CIN: U16001AP2005PLC048552

లిక్విడేటర్: కాశీ శ్రీనివాస్ (IBBI Registration: IBBI/IPA-003/IPA-ICAI-N-000237/2019-2020/12840)

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు కార్పొరేట్ రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా IBC 2016 & IBBI (లిక్విడేషన్ ప్రక్రియ) రెగ్యులేషన్స్ 2016 క్రింద సంబంధిత లిక్విడేటర్ ద్వారా రూపొందించబడిన ప్రక్రియలో భాగంగా IBC కోడ్, 2016 క్రింద లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగముగా M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) సంస్థ యొక్క ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో", "ఏదైతే ఎలా ఉందో", మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన రికోర్స్ పద్ధతి కాకుండా" అమ్మబడును. ఇ-వేలమును **31.01.2026** న నిర్వహించబడును. సదరు అమ్మకపు ఇ-వేలం ప్లాట్‌ఫారం (ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో) https://ibbi.baanknet.com/eauction-ibbi/home ద్వారా నిర్వహించబడును. ప్రతిపాదిత ఇ-వేలం యొక్క వివరములు క్రింద తెలియజేయబడినవి.

ఆస్తుల వివరణ, రిజర్వు ధర, బయానా మరియు వేలం పెంపుదల విలువలు:

ఆంధ్రప్రదేశ్-522019, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మం॥, ఈదులపాలెం గ్రా॥ లోని సర్వే నెంబు. 5/1 మరియు యెనమదల గ్రా॥లోని సర్వే నెం. 774 పరిధి వద్ద కంపెనీ ఆస్తులు కలవు.
మరింత సమాచారం కొరకు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియ మెమోరాండంను రెఫర్ చేయగలరు.

లాట్ నెం.	ఆస్తి వివరణ	రిజర్వు ధర (రూ.)	బయానా (ఇఎండి) (రూ.)	వేలం పెంపుదల విలువ గుణిజాలలో (రూ.)
1	సుమారుగా 2,92,000 చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో భవనము & పారిశ్రామిక షెడ్లు	17,12,00,000	1,71,20,000	25,00,000
2	పొగాకు సూర్పిడికి సంబంధించిన ప్లాంట్ & మెషినరీ	11,04,00,000	1,10,40,000	25,00,000
3	ఆర్థిక ఆస్తులు	16,33,000	1,63,300	1,00,000

కీలక తేదీలు/వేలం సమయములు

స్థలం తనిఖీ	12.01.2026 నుండి 24.01.2026 వరకు
అర్హత గల డాక్యుమెంట్లు/EOI దాఖలు కొరకు ఆఖరి తేది	28.01.2026
బయానా మరియు దరఖాస్తు దాఖలు కొరకు ఆఖరి తేది	28.01.2026
ఇ-వేలం తేది మరియు సమయం	31.01.2026 న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య

వేలం యొక్క సంక్షిప్త నిబంధనలు:

1. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం పోర్టల్ నియమ నిబంధనల వివరాలు, ఇ-వేలం బిడ్డు ఫారం, అర్హత ప్రమాణాలు, బిడ్డర్ల ద్వారా డిక్లరేషన్, బయానా అవశ్యకతలు మొదలైన వివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్‌ను BAANKNET వేలం ప్లాట్‌ఫామ్, వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi/home నుండి డౌన్‌లోడ్ చేసుకొని వారంతట వారే నమోదు కావలెను. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ప్రాసెస్ సమాచార డాక్యుమెంటులో సూచించినట్లు వారి అర్హత డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయవలెను.
2. కాబోయే బిడ్డర్లు అవసరమైన పత్రాలను సమర్పించాలి/అప్‌లోడ్ చేయాలి మరియు బయానా డిపాజిట్ (ఇఎండి)ను BAANKNET వేలం ప్లాట్‌ఫామ్, వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi/home ద్వారా మాత్రమే డిపాజిట్ చేయాలి. ఇంకా, కాబోయే బిడ్డర్ వారు కోడ్ యొక్క సెక్షన్ 29ఎ ప్రకారం వర్తించే ఎటువంటి అనర్హత లేదని మరియు ఏ దశలోనైనా అనర్హులుగా గుర్తించబడితే, జమ చేసిన డబ్బు జప్తు చేయవచ్చునని హామీని సమర్పించాలి.
3. వేలం ప్రక్రియ పూర్తి అయిన తరువాత అర్హత గల డాక్యుమెంట్లను స్క్రూటినైజ్ చేయబడును.కావున బిడ్డర్లందరు అర్హత గల పత్రములను క్షుణ్ణముగా పరిశీలించి మరియు దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.
4. బిడ్డర్లు రిజర్వు ధరకు తగ్గకుండా బిడ్డు దాఖలు చేయవలందిగా బిడ్డర్లను కోరడమైనది మరియు బిడ్డరు ప్రతి లాట్‌కు విడివిడిగా బిడ్డింగ్ చేయాలి.
5. సంప్రదింపుల కమిటీతో సంప్రదించిన తరువాత విజయవంతమైన బిడ్డరు ప్రకటించబడతారు.
6. ఏ సమయములోనైన ఇ-వేలం యొక్క నియమ నిబంధనలలో మార్పు లేదా పొడిగించుట లేదా రద్దు చేయుట లేదా నిరాకరించుటకు లిక్విడేటర్‌కు హక్కులు కలవు. బిడ్డింగ్ విధానము పూర్తైన తరువాత కూడా ఏసమయములోనైన ఎటువంటి కారణము తెలుపకుండా మరియు/లేదా రద్దు చేయుటకు లేదా బిడ్డును నిరాకరించుటకు లిక్విడేటర్‌కు పూర్తి హక్కులు కలవు.
7. జీఎస్‌టి & ఇతర చార్జీలు, పన్నులు విధించినచో రిజర్వు ధర/అమ్మకపు తుది ధర మొ॥గు॥ వాటికి అదనముగా బిడ్డరే చెల్లించవలెను మరియు ప్రస్తుతానికి అమలులో ఉన్న వర్తించే చట్టాల ద్వారా నిర్వహించబడతాయి.
8. బిడ్ సమర్పించే ముందు, కాబోయే బిడ్డర్లు స్వతంత్ర విచారణలు చేసి, వారి స్వంత ఖర్చులతో స్వతంత్రంగా తగిన జాగ్రత్తలు తీసుకొని తమను తాము సంతృప్తి చెందవలెను. సైట్ సందర్శనలో సహాయం కోసం మరియు ఏదైనా ఇతర అదనపు సమాచారం కోసం కాబోయే బిడ్డర్ cirp.ethnictobacco@gmail.com కు అభ్యర్థన చేయవచ్చును.
9. వేలం ప్లాట్‌ఫారం యొక్క సంప్రదించు వివరములు: support.baanknet@psballiance.com, +91 8291220220.
10. M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ క్రింద) ఆస్తులు మరియు ప్రమోటర్ల బ్యాంక్రప్టసీ ట్రస్టీ విక్రయించే భూముల ఆస్తుల కోసం బిడ్ చేసే ఔత్సాహిక బిడ్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, ఇక్కడ M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ మరియు M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ భవనాలు & షెడ్లు నిర్మించబడినాయి.

కాశీ శ్రీనివాస్, లిక్విడేటర్
M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
IBBI/IPA-003/IPA-ICAI-N-000237/2019-2020/12840
AFA 31.12.2026 వరకు చెల్లుబాటవుతుంది
ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్,
మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500033
ఇ-మెయిల్: cirp.ethnictobacco@gmail.com

తేది: 10.01.2026
ప్రదేశం: హైదరాబాద్

M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క IBC, 2016 క్రింద కంపెనీ ఆస్తుల కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయము: డి.నెం. 6-5-15, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522002, CIN: U16000AP2009PTC065504

లిక్విడేటర్: కాశీ శ్రీనివాస్ (IBBI Registration: IBBI/IPA-003/IPA-ICAI-N-000237/2019-2020/12840)

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు కార్పొరేట్ రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా IBC 2016 & IBBI (లిక్విడేషన్ ప్రక్రియ) రెగ్యులేషన్స్ 2016 క్రింద సంబంధిత లిక్విడేటర్ ద్వారా రూపొందించబడిన ప్రక్రియలో భాగంగా IBC కోడ్, 2016 క్రింద లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగముగా M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) సంస్థ యొక్క ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో", "ఏదైతే ఎలా ఉందో", మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన రికోర్స్ పద్ధతి కాకుండా" అమ్మబడును. ఇ-వేలమును **31.01.2026** న నిర్వహించబడును. సదరు అమ్మకపు ఇ-వేలం ప్లాట్‌ఫారం (ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో) https://ibbi.baanknet.com/eauction-ibbi/home ద్వారా నిర్వహించబడును. ప్రతిపాదిత ఇ-వేలం యొక్క వివరములు క్రింద తెలియజేయబడినవి.

ఆస్తుల వివరణ, రిజర్వు ధర, బయానా మరియు వేలం పెంపుదల విలువలు:

ఆంధ్రప్రదేశ్-522019, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మం॥, ఈదులపాలెం గ్రా॥ లోని సర్వే నెంబు. 4/3, 4/4, 4/5 మరియు 4/6 మరియు యెనమదల గ్రా॥లోని సర్వే నెం. 774 పరిధి వద్ద కంపెనీ ఆస్తులు కలవు.
మరింత సమాచారం కొరకు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియ మెమోరాండంను రెఫర్ చేయగలరు.

లాట్ నెం.	ఆస్తి వివరణ	రిజర్వు ధర (రూ.)	బయానా (ఇఎండి) (రూ.)	వేలం పెంపుదల విలువ గుణిజాలలో (రూ.)
1	సుమారుగా 5,30,000 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో భవనాలు & పారిశ్రామిక షెడ్లు	31,01,00,000	3,10,10,000	25,00,000

కీలక తేదీలు/వేలం సమయములు

స్థలం తనిఖీ	12.01.2026 నుండి 24.01.2026 వరకు
అర్హత గల డాక్యుమెంట్లు/EOI దాఖలు కొరకు ఆఖరి తేది	28.01.2026
బయానా మరియు దరఖాస్తు దాఖలు కొరకు ఆఖరి తేది	28.01.2026
ఇ-వేలం తేది మరియు సమయం	31.01.2026 న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య

వేలం యొక్క సంక్షిప్త నిబంధనలు:

1. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం పోర్టల్ నియమ నిబంధనల వివరాలు, ఇ-వేలం బిడ్డు ఫారం, అర్హత ప్రమాణాలు, బిడ్డర్ల ద్వారా డిక్లరేషన్, బయానా అవశ్యకతలు మొదలైన వివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్‌ను BAANKNET వేలం ప్లాట్‌ఫామ్, వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi/home నుండి డౌన్‌లోడ్ చేసుకొని వారంతట వారే నమోదు కావలెను. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ప్రాసెస్ సమాచార డాక్యుమెంటులో సూచించినట్లు వారి అర్హత డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయవలెను.
2. కాబోయే బిడ్డర్లు అవసరమైన పత్రాలను సమర్పించాలి/అప్‌లోడ్ చేయాలి మరియు బయానా డిపాజిట్ (ఇఎండి)ను BAANKNET వేలం ప్లాట్‌ఫామ్, వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi/home ద్వారా మాత్రమే డిపాజిట్ చేయాలి. ఇంకా, కాబోయే బిడ్డర్ వారు కోడ్ యొక్క సెక్షన్ 29ఎ ప్రకారం వర్తించే ఎటువంటి అనర్హత లేదని మరియు ఏ దశలోనైనా అనర్హులుగా గుర్తించబడితే, జమ చేసిన డబ్బు జప్తు చేయవచ్చునని హామీని సమర్పించాలి.
3. వేలం ప్రక్రియ పూర్తి అయిన తరువాత అర్హత గల డాక్యుమెంట్లను స్క్రూటినైజ్ చేయబడును.కావున బిడ్డర్లందరు అర్హత గల పత్రములను క్షుణ్ణముగా పరిశీలించి మరియు దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.
4. బిడ్డర్లు రిజర్వు ధరకు తగ్గకుండా బిడ్డు దాఖలు చేయవలందిగా బిడ్డర్లను కోరడమైనది
5. సంప్రదింపుల కమిటీతో సంప్రదించిన తరువాత విజయవంతమైన బిడ్డరు ప్రకటించబడతారు.
6. ఏ సమయములోనైన ఇ-వేలం యొక్క నియమ నిబంధనలలో మార్పు లేదా పొడిగించుట లేదా రద్దు చేయుట లేదా నిరాకరించుటకు లిక్విడేటర్‌కు హక్కులు కలవు. బిడ్డింగ్ విధానము పూర్తైన తరువాత కూడా ఏసమయములోనైన ఎటువంటి కారణము తెలుపకుండా మరియు/లేదా రద్దు చేయుటకు లేదా బిడ్డును నిరాకరించుటకు లిక్విడేటర్‌కు పూర్తి హక్కులు కలవు.
7. జీఎస్‌టి & ఇతర చార్జీలు, పన్నులు విధించినచో రిజర్వు ధర/అమ్మకపు తుది ధర మొ॥గు॥ వాటికి అదనముగా బిడ్డరే చెల్లించవలెను మరియు ప్రస్తుతానికి అమలులో ఉన్న వర్తించే చట్టాల ద్వారా నిర్వహించబడతాయి.
8. బిడ్ సమర్పించే ముందు, కాబోయే బిడ్డర్లు స్వతంత్ర విచారణలు చేసి, వారి స్వంత ఖర్చులతో స్వతంత్రంగా తగిన జాగ్రత్తలు తీసుకొని తమను తాము సంతృప్తి చెందవలెను. సైట్ సందర్శనలో సహాయం కోసం మరియు ఏదైనా ఇతర అదనపు సమాచారం కోసం కాబోయే బిడ్డర్ cirp.indtob@gmail.com కు అభ్యర్థన చేయవచ్చును.
9. వేలం ప్లాట్‌ఫారం యొక్క సంప్రదించు వివరములు: support.baanknet@psballiance.com, +91 8291220220.
10. M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్ క్రింద) ఆస్తులు మరియు ప్రమోటర్ల బ్యాంక్రప్టసీ ట్రస్టీ విక్రయించే భూముల ఆస్తుల కోసం బిడ్ చేసే ఔత్సాహిక బిడ్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, ఇక్కడ M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ మరియు M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ భవనాలు & షెడ్లు నిర్మించబడినాయి.

కాశీ శ్రీనివాస్, లిక్విడేటర్
M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
IBBI/IPA-003/IPA-ICAI-N-000237/2019-2020/12840
AFA 31.12.2026 వరకు చెల్లుబాటవుతుంది
ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్,
మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500033
ఇ-మెయిల్: cirp.indtob@gmail.com

తేది: 10.01.2026
ప్రదేశం: హైదరాబాద్

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

IBC, 2016 మరియు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారుల పై దివాలా ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 లోని షెడ్యూల్-2 యొక్క పార్ట్-ఎ క్రింద
శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ మరియు
శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ (దివాలా ప్రక్రియలో)
M/s. ఎత్నిక్ ఆగ్రోస్ లిమిటెడ్ మరియు M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ వ్యక్తిగత హామీదారుల
బ్యాంక్రప్టసీ ట్రస్టీ శ్రీ కూరపాటి శింగరయ్య చౌదరి జారీ చేసిన వేలం నోటీసు
బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా: ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.ethnicagros@gmail.com

ఈ క్రింది ఆస్తులు శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ మరియు శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ (దివాలా ప్రక్రియలో) లకు చెందిన బ్యాంక్రప్టసీ ఎస్టేట్‌లో భాగమైన ఆస్తులు బ్యాంక్రప్టసీ ట్రస్టీ ద్వారా "ఎక్కడ ఎలా ఉన్నదో, "ఏది ఎలా ఉన్నదో" "ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" మరియు "ఎటువంటి రికోర్స్ లేని" విధానంలో ఇ-వేలం ద్వారా దిగువ పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం అమ్మకానికి ఉంచబడినవి.
ఆంధ్రప్రదేశ్-522019, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మం॥, ఈదులపాలెం, యనమదల గ్రామాల పరిధిలో క్రింది ఆస్తులు ఉన్నవి.

ఆస్తుల వివరణ

ఆస్తి నెం. 1: డాక్యుమెంట్ నెం. 3192/2006 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం, వద్ద ఉన్న సర్వే నెం. 5/1లో 5 ఎకరాల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ పేరున ఉన్నది.
ఆస్తి నెం. 2: డాక్యుమెంట్ నెం. 504/2009, 1012/2009 మరియు 2732/2010 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-యనమదల వద్ద ఉన్న సర్వే నెం. 774 లో 5 ఎకరాల 60 సెంట్లలో 30 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ పేరున ఉన్నది.
ఆస్తి నెం. 3: డాక్యుమెంట్ నెం. 3507/2006 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద ఉన్న సర్వే నెం. 5/1 లో 2 ఎకరాల భూమి విస్తీర్ణము శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ పేరున ఉన్నది.
ఆస్తి నెం. 4: డాక్యుమెంట్ నెం. 4218/2008 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద ఉన్న సర్వే నెం. 5/1 లో 1 ఎకరా 30 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ పేరున ఉన్నది.

రిజర్వు ధర, బయానా మరియు బిడ్డు పెంపుదల విలువలు మరియు వేలం సమయములు

రిజర్వు ధర	రూ. 8,70,00,000/-
బయానా (ఇఎండి)	రూ. 87,00,000/-
బిడ్డు పెంపుదల విలువ (గుణిజాలలో)	రూ. 25,00,000/-
ఆస్తి సందర్శన/ఆస్తి తనిఖీ	12.01.2026 నుండి 24.01.2026 వరకు
అర్హత గల డాక్యుమెంట్ల దాఖలుకు తేది	28.01.2026
బయానా దాఖలుకు చివరి తేది	28.01.2026
ఇ-వేలం తేది (బిడ్ల సమర్పణ)	31.01.2026న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య

వేలం యొక్క సంక్షిప్త నిబంధనలు:

1. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం నియమ నిబంధనల వివరాలు, ఇ-వేలం బిడ్డు ఫారం, అర్హత ప్రమాణాలు, బిడ్డర్ల ద్వారా డిక్లరేషన్, బయానా అవశ్యకతలు మొదలైన వివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్‌ను రిఫర్ చేయవలెను. సదరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: https://bankauctions.in లో చూడవచ్చును లేదా ఇ-మెయిల్: pg.ethnicagros@gmail.com ద్వారా పొందవచ్చును.
2. బిడ్ సంబంధిత పత్రాలను నిర్దేశించిన ఫార్మాట్లలో ఇ-మెయిల్ ద్వారా సమర్పించాలి, తరువాత ఒరిజినల్ పత్రాలను సమర్పించాలి.
3. బయానా డిపాజిట్ చేసిన ఆసక్తి గల దరఖాస్తుదారుడు, లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను సృష్టించడంలో సహాయం కొరకు pg.ethnicagros@gmail.com లేదా prakash@bankauctions.in కు ఇమెయిల్ ద్వారా బ్యాంక్రప్టసీ ట్రస్టీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చును మరియు ఫోన్ నెం. 8142000064.
4. ఈ ఆహ్వానం బిడ్డర్లను ఆహ్వానించడానికి ఉద్దేశించబడిందని మరియు అమ్మకాన్ని అమలు చేయడానికి బ్యాంక్రప్టసీ ట్రస్టీ వైపు నుండి ఎటువంటి బాధ్యతను సృష్టించదని స్పష్టం చేయబడింది. దివాలా ప్రక్రియ యొక్క ఆసక్తి దృష్ట్యా, బ్యాంక్రప్టసీ ట్రస్టీకి ఇ-వేలం ప్రక్రియలో ఏవైనా నిబంధనలు మరియు షరతులను పొడిగించడానికి /వాయిదా వేయడానికి /రద్దు చేయడానికి మరియు / లేదా సవరించడానికి, తొలగించడానికి హక్కు కలదు మరియు వేలం యొక్క ఏ దశలోనైనా ముందస్తు నోటీసు లేకుండా లేదా ఏదైనా కారణం చూపకుండా ఏదైనా బిడ్‌ను తిరస్కరించే హక్కు కలదు.
5. క్రెడిటర్ల కమిటీతో సంప్రదించిన తరువాత మాత్రమే విజయవంతమైన బిడ్డరును ప్రకటిస్తారు.
6. రిజర్వు ధర కంటే తక్కువ బిడ్డు అనుమతించబడదు. రెండు ఆస్తులను సమిష్టిగా అమ్ముతున్నారు గనుక ప్రతి ఆస్తికి విడివిడిగా బిడ్డింగ్ అనుమతించబడదు.
7. M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ లిక్విడేటర్ ద్వారా వేలం వేయబడుతున్న M/s. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ భవనాలు & షెడ్లకోసం బిడ్డింగ్ చేసే ఔత్సాహిక బిడ్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

తేది: 10 జనవరి, 2026 కూరపాటి శింగరయ్య చౌదరి, బ్యాంక్రప్టసీ ట్రస్టీ
ప్రదేశము: హైదరాబాద్ Reg. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

IBC, 2016 మరియు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారుల పై దివాలా ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 లోని షెడ్యూల్-2 యొక్క పార్ట్-ఎ క్రింద
శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ మరియు
శ్రీ తాడిశెట్టి వెంకట రావు (దివాలా ప్రక్రియలో)
M/s. ఎత్నిక్ ఆగ్రోస్ లిమిటెడ్ వ్యక్తిగత హామీదారుల
బ్యాంక్రప్టసీ ట్రస్టీ శ్రీ కూరపాటి శింగరయ్య చౌదరి జారీ చేసిన వేలం నోటీసు
బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా: ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.ethnicagros@gmail.com

ఈ క్రింది ఆస్తులు శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ మరియు శ్రీ వెంకట రావు (దివాలా ప్రక్రియలో) లకు చెందిన బ్యాంక్రప్టసీ ఎస్టేట్‌లో భాగమైన ఆస్తులు బ్యాంక్రప్టసీ ట్రస్టీ ద్వారా "ఎక్కడ ఎలా ఉన్నదో, "ఏది ఎలా ఉన్నదో" "ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" మరియు "ఎటువంటి రికోర్స్ లేని" విధానంలో ఇ-వేలం ద్వారా దిగువ పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం అమ్మకానికి ఉంచబడినవి.
ఆంధ్రప్రదేశ్-522019, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మం॥, ఈదులపాలెం, యనమదల గ్రామాల పరిధిలో క్రింది ఆస్తులు ఉన్నవి.

ఆస్తుల వివరణ

ఆస్తి నెం. 1: డాక్యుమెంట్ నెం. 504/2009, 1012/2009 మరియు 2732/2010 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-యనమదల వద్ద సర్వే నెం. 774 లో 5 ఎకరాల 60 సెంట్లలో 5 ఎకరాల 30 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ పేరున ఉన్నది.
ఆస్తి నెం. 2: డాక్యుమెంట్ నెం. 5740/2009 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద సర్వే నెం. 4/6 లో 2 ఎకరాల 33 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ పేరున ఉన్నది.
ఆస్తి నెం. 3: డాక్యుమెంట్ నెం. 5386/2009 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద సర్వే నెం. 4/6 లో 56 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ పేరున ఉన్నది.
ఆస్తి నెం. 4: డాక్యుమెంట్ నెం. 5385/2009 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద సర్వే నెం. 4/6 లో 3 ఎకరాల 83 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి వెంకట రావు పేరున ఉన్నది.
ఆస్తి నెం. 5: డాక్యుమెంట్ నెం. 235/2012 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద సర్వే నెం. 4/5 లో 1 ఎకరా 75 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి వెంకట రావు పేరున ఉన్నది.
ఆస్తి నెం. 6: డాక్యుమెంట్ నెం. 250/2012 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద సర్వే నెం. 4/3 లో 2 ఎకరాల 71 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి వెంకట రావు పేరున ఉన్నది.
ఆస్తి నెం. 7: డాక్యుమెంట్ నెం. 379/2012 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద సర్వే నెం. 4/4 లో 65 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి వెంకట రావు పేరున ఉన్నది.
ఆస్తి నెం. 8: డాక్యుమెంట్ నెం. 2473/2012 ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు-ఈదులపాలెం వద్ద సర్వే నెం. 4/4 లో 70 సెంట్ల భూమి విస్తీర్ణము శ్రీ తాడిశెట్టి వెంకట రావు పేరున ఉన్నది.

రిజర్వు ధర, బయానా మరియు బిడ్డు పెంపుదల విలువలు మరియు వేలం సమయములు

రిజర్వు ధర	రూ. 18,05,00,000/-
బయానా (ఇఎండి)	రూ. 1,80,50,000/-
బిడ్డు పెంపుదల విలువ (గుణిజాలలో)	రూ. 25,00,000/-
ఆస్తి సందర్శన/ఆస్తి తనిఖీ	12.01.2026 నుండి 24.01.2026 వరకు
అర్హత గల డాక్యుమెంట్ల దాఖలుకు తేది	28.01.2026
బయానా దాఖలుకు చివరి తేది	28.01.2026
ఇ-వేలం తేది (బిడ్ల దాఖలు)	31.01.2026న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య

వేలం యొక్క సంక్షిప్త నిబంధనలు:

1. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం నియమ నిబంధనల వివరాలు, ఇ-వేలం బిడ్డు ఫారం, అర్హత ప్రమాణాలు, బిడ్డర్ల ద్వారా డిక్లరేషన్, బయానా అవశ్యకతలు మొదలైన వివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్‌ను రిఫర్ చేయవలెను. సదరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: https://bankauctions.in లో చూడవచ్చును లేదా ఇ-మెయిల్: pg.ethnicagros@gmail.com ద్వారా పొందవచ్చును.
2. బిడ్ సంబంధిత పత్రాలను నిర్దేశించిన ఫార్మాట్లలో ఇ-మెయిల్ ద్వారా సమర్పించాలి, తరువాత ఒరిజినల్ పత్రాలను సమర్పించాలి.
3. బయానా డిపాజిట్ చేసిన ఆసక్తి గల దరఖాస్తుదారుడు, లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను సృష్టించడంలో సహాయం కొరకు pg.ethnicagros@gmail.com లేదా prakash@bankauctions.in కు ఇమెయిల్ ద్వారా బ్యాంక్రప్టసీ ట్రస్టీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చును మరియు ఫోన్ నెం. 8142000064.
4. ఈ ఆహ్వానం బిడ్డర్లను ఆహ్వానించడానికి ఉద్దేశించబడిందని మరియు అమ్మకాన్ని అమలు చేయడానికి బ్యాంక్రప్టసీ ట్రస్టీ వైపు నుండి ఎటువంటి బాధ్యతను సృష్టించదని స్పష్టం చేయబడింది. దివాలా ప్రక్రియ యొక్క ఆసక్తి దృష్ట్యా, బ్యాంక్రప్టసీ ట్రస్టీకి ఇ-వేలం యొక్క కాలక్రమాలతో సహా ఏవైనా నిబంధనలు మరియు షరతులను పొడిగించడానికి /వాయిదా వేయడానికి /రద్దు చేయడానికి మరియు / లేదా సవరించడానికి, తొలగించడానికి హక్కు కలదు మరియు వేలం యొక్క ఏ దశలోనైనా ముందస్తు నోటీసు లేకుండా లేదా ఏదైనా కారణం చూపకుండా ఏదైనా బిడ్‌ను తిరస్కరించే హక్కు కలదు.
5. క్రెడిటర్ల కమిటీతో సంప్రదించిన తరువాత మాత్రమే విజయవంతమైన బిడ్డరును ప్రకటిస్తారు.
6. రిజర్వు ధర కంటే తక్కువ బిడ్డు అనుమతించబడదు. రెండు ఆస్తులను సమిష్టిగా అమ్ముతున్నారు గనుక ప్రతి ఆస్తికి విడివిడిగా బిడ్డింగ్ అనుమతించబడదు.
7. M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ లిక్విడేటర్ ద్వారా వేలం వేయబడుతున్న M/s. ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ భవనాలు & షెడ్లకోసం బిడ్డింగ్ చేసే ఔత్సాహిక బిడ్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

తేది: 10 జనవరి, 2026 కూరపాటి శింగరయ్య చౌదరి, బ్యాంక్రప్టసీ ట్రస్టీ
ప్రదేశము: హైదరాబాద్ Reg. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728

23న మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

మెగా రక్తదాన శిబిరం, లైవ్ మ్యూజిక్ షో

ప్రచార ప్రతులను ఆవిష్కరిస్తున్న పోతినేని శ్రీనివాసరావు, అబద్ధయ్య

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా 'ప్రైడ్ ఆఫ్ మంగళగిరి' పేరుతో ఈ నెల 23న వివిధ కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు తెదేపా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరిలోని లోకేశ్ క్రీడాప్రాంగణం (బోగీ ఎస్టేట్)లో ప్రచార ప్రతులను వారు ఆవిష్కరించారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మెగా రక్తదాన శిబిరం, సాయంత్రం సింగర్ రేవంత్ లైవ్ మ్యూజిక్ షో నిర్వహించనున్నట్లు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు లోకేశ్ తన సొంత నిధులతో ఇప్పటికే 20 రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. 100 పడకల వైద్యశాల, శ్మశాన వాటికల అభివృద్ధి, భూగర్భ డ్రైనేజీ తదితర పనులతో నియోజకవర్గాన్ని ఏపీలోనే కాకుండా దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం రంగాల్లో మొదటిస్థానంలో నిలిపేందుకు లోకేశ్ కృషి చేస్తున్నారన్నారు. తితిదే పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, మంగళగిరి, తాడేపల్లి పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, వల్లభనేని వెంకట్రావు, ఎండీ ఇబ్రహీం, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి గుంటూరులో జాతీయ కౌన్సిల్ సమావేశాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను ఈ నెల 29, 30, 31, వచ్చే నెల ఒకటో తేదీ గుంటూరులో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆహ్వాన సంఘం కోశాధికారి జొన్నా శివశంకరరావు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. అనుబంధ రంగాలు, చరిత్ర, సైన్స్‌కు సంబంధించిన ఎగ్జిబిషన్లు, నాటికలు, జానపద కళాప్రదర్శనలు ఉంటాయని, యువతలో వ్యవసాయ రంగంపై ఆసక్తి పెంపొందించే విధంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు.

దస్త్రాల నిర్వహణకు ఈ-ఆఫీస్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని రెవెన్యూ శాఖకు సంబంధించిన దస్త్రాలన్నీ కూడా ఈ-ఆఫీస్ ద్వారానే నిర్వహించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో శుక్రవారం రెవెన్యూ అధికారులతో సమావేశం అయ్యారు. రెవెన్యూ శాఖపై ప్రజలకు సానుకూల దృక్పథం పెరగాలని సూచించారు. పీజీఆర్ఎస్‌లో ఎండార్స్‌మెంట్‌ను సక్రమంగా ఇవ్వాలన్నారు. ఇటీవల ప్రభుత్వం పలు అధికారాలను తహసీల్దార్లకు బదలాయించిందని, ప్రజలకు మేలు కలిగేలా వాటిని వినియోగించాలన్నారు. కారుణ్య నియామకాలు, పింఛన్ల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.

11 నాటికి పాసుపుస్తకాల పంపిణీ పూర్తి కావాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 11వ తేదీ లోగా పూర్తి చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి ప్రజలకున్న సమస్యలను పరిష్కరించేలా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లను విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టినా రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులన్నీ డిజిటలైజేషన్ చేయాలని, ముందుగా రికార్డుల జాబితా తయారు చేయాలని, పత్రాన్ని పక్కాగా స్కాన్ చేయాలని సూచించారు. పేజీల క్రమ సంఖ్య తప్పకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో జాప్యం జరగకూడదన్నారు. ఈకేవైసీ సమస్య వల్ల పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో జాప్యం జరుగుతోందని తహసీల్దార్లు వివరించారని, త్వరితగతిన పంపిణీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, శ్రీనివాస్, పార్థసారథి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ముగ్గురి హత్య కేసులో తండ్రీకొడుకులకు జీవితఖైదు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: ఆస్తి కోసం సొంత పిన్ని, ఆమె కుమారుడు, కుమార్తెను దారుణంగా హతమార్చిన కేసులో తండ్రీకొడుకులకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ్‌చక్రవర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లకు చెందిన షేక్ ఖాసిమ్‌కు తన బాబాయి భార్య షేక్ రహిమూన్‌తో ఆస్తి గొడవలున్నాయి. పెద్దల ద్వారా సంక్రమించిన నాలుగు ఎకరాల భూమిని, గ్రామంలో ఉన్న ఇంటిని రెండు కుటుంబాలూ సమానంగా పంచుకున్నాయి. ఖాసిమ్ కుటుంబం సత్తెనపల్లిలో స్థిరపడింది. రహిమూన్ (63) తన కుమార్తె మాలినీబీ(32), కుమారుడు అబ్దుల్ రెహ్మాన్ (36)తో ధూళిపాళ్లలో ఉండేవారు. పిల్లలిద్దరికీ వివాహం కాలేదు. మరో కుమారుడు జబ్బార్ కరోనా కాలంలో మృతి చెందారు. అతను మరణించడానికి ముందు ఖాసిమ్‌కు రూ.5 వేల అప్పు ఇచ్చారు. ఆ డబ్బులివ్వాలని షేక్ రహిమూన్.. ఖాసిమ్‌ను కోరడంతో ఇద్దరి మధ్య విభేదాలు పెరిగాయి. పిల్లలకు వివాహాలు కాలేదు కాబట్టి. . వారి భూమిని తమకు ఇవ్వాలని ఖాసిమ్ కోరాడు. రహిమూన్ నిరాకరించడంతో ఆ కుటుంబాన్ని హతమార్చాలని తన భార్య సుఫియా, కుమారుడు జాకీర్‌తో కలిసి కుట్ర పన్నాడు. 2023 జులై 5న రుణ బకాయి తీర్చేస్తానని చెప్పి రెహ్మాన్‌ను గ్రామ సమీపంలో ఓ ప్రాంతానికి పిలిచి అక్కడ ఖాసిమ్, అతని కుమారుడు గొంతు నులిమి హత్య చేశారు. అక్కడి నుంచి హతుని ఇంటికెళ్లి తల్లి రహిమూన్, సోదరి మాలినీబీలను కత్తులతో పొడిచి హతమార్చారు. కేసు దర్యాప్తు అనంతరం సత్తెనపల్లి పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఖాసిమ్, జాకీర్‌లపై నేరాన్ని ప్రాసిక్యూషన్ రుజువు చేయడంతో వారిద్దరికీ జీవితఖైదు, రూ.2,500 జరిమానా విధిస్తూ సుఫియాపై నేరారోపణ రుజువుకానందున ఆమెపై కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి సాయికల్యాణ చక్రవర్తి తీర్పు వెలువరించారు. సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు కేసు దర్యాప్తు చేయగా.. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బర్కత్‌అలీ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

(c) eenadu

సంస్కృతీ పరిమళం..
సకల జన పరవశం

సందడిగా ఆవకాయ్.. అమరావతి
తరలివచ్చిన నగర వాసులు

ఆకట్టుకున్న భారీ తోలుబొమ్మలు

ఉత్సవాలు వీక్షిస్తున్న ప్రముఖులు, ప్రజలు

ఈనాడు, ఈనాడు డిజిటల్, అమరావతి - న్యూస్‌టుడే, భవానీపురం : పున్నమిఘాట్‌లో 'ఆవకాయ్-అమరావతి' వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. విద్యుత్తు దీపాల వెలుగులతో కృష్ణా తీరానికి కొత్త వెలుగులొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ కృష్ణా నది మధ్యలో ఉన్న భవానీ ద్వీపంలో ప్రత్యేక సదస్సులు, మార్షల్ ఆర్ట్స్, నగాడా, తోలుబొమ్మలాట శిక్షణ శిబిరాలు జరిగాయి. సినిమాల్లో ప్రతినాయకుల పాత్ర, కథ చెప్పే విధానంలో పరిణామం, కథాకాలక్షేపం, ఓటీటీ యుగంలో సినిమాపై చర్చా కార్యక్రమాలు జరిగాయి. అభిలాష పేరుతో 'నవల నుంచి సినిమా వరకూ..' అనే అంశంపై సదస్సు నిర్వహించగా.. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, సినీ దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి చర్చలో పాల్గొన్నారు.

సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు.. ఉత్సవాల రెండో రోజు.. శుక్రవారం సాయంత్రం పున్నమిఘాట్‌లో జరిగిన సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మొదట చందన బాల కల్యాణ్ గ్రూప్ కర్ణాటిక్, భక్తి పాటలను పాడారు. త్యాగ రాజస్వామి, అన్నమాచార్య, రామదాస్, బాలమురళీకృష్ణ గీతాలను లయబద్ధంగా ఆలపించారు. వనశ్రీ రావు కూచిపూడి నృత్యం, రస యునైటెడ్ బృందం చేసిన నాట్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సాధు, అఘోరా, అర్ధనారీశ్వర, మహిషాసురమర్దిని తదితర నృత్య భంగిమలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ఆద్యంతం చూపరులను కట్టి పడేసింది.

గానామృతం

❖ భారీ తోలుబొమ్మల ప్రదర్శన, నృత్యాలను పిల్లలు ఆసక్తిగా తిలకించారు. డప్పు వాయిద్య కళాకారులు.. తమ ప్రదర్శనతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ❖ రాజస్థాన్ కళాకారుల నగాడా ప్రదర్శన రెండో రోజు కూడా కొనసాగింది.

వాయిద్యాలు వాయిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎంపీ కేశినేని, షరీఫ్, మంత్రి సత్యకుమార్

పప్పెట్‌ల తయారీ అనంతరం వాటితో చిన్నారులు

ఫ్రెంచ్ నృత్యకళాకారుడు గిల్లెస్ చుయెన్‌తో యువతకు డ్యాన్స్ శిక్షణ

ఆవకాయ్ ఉత్సవాల్లో విద్యార్థినుల జోష్

పట్టాభి స్మారక భవనం డీపీఆర్ సిద్ధం చేయండి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) సిద్ధం చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం పట్టాభి స్మారక భవన నిర్మాణంపై సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మచిలీపట్నంలో పట్టాభి స్మారక భవనంలో ఆయన విగ్రహం, కన్వెన్షన్‌హాల్, వైజ్ఞానిక ప్రదర్శనశాల, డిజిటల్ గ్రంథాలయం, విద్య, ఆరోగ్య, సాంస్కృతిక విభాగాల ఏర్పాటుతో పాటు యూనియన్ బ్యాంకు పరిపాలన భవనం ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఈ అంశంపై డిసెంబరు 31న సమావేశం నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. భవన నిర్మాణంతో పాటు పట్టాభి సీతారామయ్య సార్మక ట్రస్ట్‌కు విధివిధానాలు పకడ్బందీగా రూపొందించాలన్నారు. ప్రతిపాదిత 2 ఎకరాల స్థలంలో 1.50 ఎకరాలు ట్రస్ట్ పేరిట, 50 సెంట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరిట అలినేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ వెంకటరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

VISIT OUR EXCLUSIVE STORES NOW!
Vijayawada (PVP Mall): 7396848421 | Vijayawada (MG Road): 7842332555 | Vijayawada (One Town): 7396675373
Vijayawada (Becent Road): 9963472627 | Vuyyuru: 8233339143 | Chodavaram: 7396996819 | Kaikaluru: 7799932384
Kalidindi: 9676648111 | Machilipatnam: 9347008635 | Gudivada: 7799722666 | Challapalli: 7207711489
Nandigama: 7780278763 | Mylavaram: 7799932386 | Kondapalli: 9849505104 | Jaggayyapeta: 9550295897
Nuzveedu: 8074652678 | Tiruvuru: 9440949474 | Bhavanipuram: 7093492534 | Kanuru: 7995082526
For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

అక్షర ప్రపంచంలో.. ఆత్మీయ నేస్తాలు

మరో మూడ్రోజులే ప్రదర్శన

నూతన పుస్తకాలతో చిన్నారుల సందడి

ఈనాడు, అమరావతి: 36వ విజయవాడ పుస్తక మహోత్సవం మరో మూడు రోజుల్లో ముగియబోతోంది. ఈనెల 2 నుంచి ఆరంభమైన ప్రదర్శన.. 12 వరకు కొనసాగుతుంది. ఎనిమిది రోజులుగా జరుగుతున్న పుస్తక ప్రదర్శనకు.. ఈ ఏడాది అనూహ్య స్పందన వచ్చింది. మొదటి రోజు నుంచే పుస్తక ప్రియులు తండోపతండాలుగా తరలివచ్చి కొంటున్నారని నిర్వాహకులు వెల్లడించారు. కొనుగోళ్లు సైతం అనూహ్యంగా పెరిగాయని తెలిపారు.

'ఈనాడు'
సాయంత్రం 5గంటలకు: నవ్వుల విందు హాస్య ప్రసంగం. కృష్ణకుమారి, సుబ్రహ్మణ్యభట్టు హాస్యప్రసంగకర్తలు **సాయంత్రం 6 గంటలకు:** పాతికేళ్ల నాటక రంగం సదస్సు. సభాధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణ.
❖ **నేటి ప్రదర్శన వేళలు:** మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 9గంటల వరకు.

రాయితీ పుస్తకాలు... అన్ని స్టాళ్లలోనూ 10 శాతం రాయితీ ఇస్తున్నారు. కొన్ని దుకాణాల్లో.. ప్రత్యేక రాయితీల పేరుతో అదనంగా మరి కొంత పెంచి ఇస్తున్నారు. మరికొన్ని పుస్తకాలను ఐదు, ఆరేసి కలిపి.. ధర బాగా తగ్గించి విక్రయిస్తున్నారు. దీంతో పుస్తక ప్రియులు పెద్దసంఖ్యలో కొంటున్నారు.

లొంగుబాటలో... ప్రియాంక!

దిల్లీ ముఠాలో ఈమె కింగ్‌పిన్

ఈనాడు, అమరావతి

పిల్లల విక్రయాల కేసులో తప్పించుకు తిరుగుతున్న దిల్లీ ముఠాలో కీలక సూత్రధారి ప్రియాంక లొంగిపోనున్నట్లు తెలిసింది. నిందితురాలిని అరెస్టు చేసేందుకు విజయవాడ నుంచి ప్రత్యేక బృందం.. దిల్లీకి, తర్వాత మేరఠ్‌కు వెళ్లింది. పోలీసులు వెళ్లే ముందే ప్రియాంక ఉత్తరాఖండ్‌కు పరారైంది. అన్ని వైపులా దారులు మూసుకుపోవడంతో లొంగిపోయేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. మేరఠ్‌లో ఆమె అత్తమామలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో మాట్లాడుకుని విజయవాడ వచ్చి పోలీసుల లొంగిపోవాలని నిర్ణయం తీసుకుంది. త్వరలో న్యాయవాదితో కలసి నగరానికి రానున్నట్లు తెలిసింది.

పిల్లల అమ్మకాలతో భారీ ఆర్జన.. ఈమె... శిశు విక్రయాల ద్వారా భారీగా ఆర్జించినట్లు గుర్తించారు. ఈమె ఆర్థిక లావాదేవీలపై పోలీసులు దృష్టి పెట్టారు. ఖాతాల వివరాల కోసం సంబంధిత బ్యాంకులకు లేఖలు రాశారు. వివరాలు రాగానే లావాదేవీలను పరిశీలించనున్నారు. తదుపరి లావాదేవీలకు తావులేకుండా ఖాతాలను స్తంభింపజేయనున్నారు. వీటి విశ్లేషణతో ఇంకా ఎవరెవరితో లింకులు ఉన్నాయో బయటకు వచ్చే వీలుంది.

నిందితులపై రౌడీషీట్లు...

ఈ కేసులో నిందితులు బయటకు వచ్చినా పదేపదే ఈ నేరాలకు పాల్పడుతుండడంతో వీరిపై త్వరలో రౌడీషీట్లు తెరవనున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిందితులపై ఉన్న రౌడీషీట్లు తెరిచి, వాటిని సంబంధిత స్టేషన్లకు పంపనున్నారు. ముంబయి, అహ్మదాబాద్, దిల్లీకి చెందిన ఆరుగురిపై వెంటనే తెరవనున్నారు. దీంతో వీరిపై నిఘాకు ఆస్కారం ఏర్పడనుంది.

అనిల్‌కు రిమాండ్... పిల్లల విక్రయాల కేసులో నిందితుడు అనిల్‌కు న్యాయస్థానం రిమాండ్ విధించింది. శుక్రవారం సాయంత్రం మహారాష్ట్ర నుంచి పీటీ వారెంట్‌పై విజయవాడకు తెచ్చారు. గత ఏడాది మార్చిలో నమోదైన పిల్లల విక్రయాల కేసులో మహిళా స్టేషన్‌లో నమోదైన కేసులో అనిల్‌ను నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో.. కిడ్నాప్‌లో అరెస్టయి మహారాష్ట్రలోని జైలులో రిమాండ్‌లో ఉన్న అనిల్‌ను పీటీ వారెంట్‌పై నగరానికి ప్రత్యేక బృందం తెచ్చింది. మహిళా స్టేషన్ పోలీసులు నిందితుడిని న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. రిమాండ్ విధించడంతో కారాగారానికి తరలించారు. విక్రయాలలో కిరణ్ పెదనాన్న ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కస్టడీకి తీసుకున్న తర్వాత మరిన్ని వివరాలు రాబట్టే వీలుంది. ఇంకా అరెస్టు కావాల్సిన నూరి కోసం మరో బృందం థానే వెళ్లనుంది. మరో నిందితురాలు ఫరీనా కస్టడీ కోసం నున్న పోలీసులు పిటిషన్ వేయగా.. 1, 2 రోజుల్లో ఉత్తర్వులు వెలువడే వీలుంది.

కష్టాల తీరం చూడండి.. కడగండ్లు తీర్చండి

కేంద్ర బృందానికి వివరించిన ఎంపీ

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, కృత్తివెన్ను, కోడూరు

కృష్ణా జిల్లాలోని తీర గ్రామాల్లో సముద్ర కోత.. ఉప్పు నీటితో ఎదురవుతున్న సమస్యలను చెన్నై నుంచి వచ్చిన జాతీయ తీర పరిశోధన కేంద్రం (ఎన్‌సీసీఆర్) శాస్త్రవేత్తల బృందం శుక్రవారం పరిశీలించింది. తొలుత కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెంలో ఎన్‌సీసీఆర్ డైరెక్టర్ ఆర్.ఎస్.కంకరా, సలహాదారు ఎం.వి.రమణమూర్తి, శాస్త్రవేత్త జె.సతీష్‌కుమార్ పర్యటించారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గ్రామంలో ఎక్కడెక్కడ కోతకు గురవుతోందో గ్రామస్థులతో కలిసి పడవల్లో శాస్త్రవేత్తలను తీసుకెళ్లి దగ్గరుండి సమస్యలు చూపించారు. 'కోతకు గురవుతున్న తీరు.. ఎప్పటి నుంచి సముద్రం గ్రామం వైపు చొచ్చుకొస్తోంది. దీనికి ప్రధాన కారణాలు వంటి అన్ని సమస్యలను' స్థానికులను అడిగి శాస్త్రవేత్తల బృందం తెలుసుకుంది. గ్రామానికి ఎగువ నుంచి ఉప్పుటేరు, కొల్లేరు నీరు అధికంగా రావడం.. పూడిక పేరుకుపోవడం.. కడలి మొగ మూసుకుపోతుండడంతో ఇబ్బంది తలెత్తుతోందని నిపుణులకు బాలశౌరి, కాగిత కృష్ణప్రసాద్ వివరించి చెప్పారు. ❖ కోడూరు మండలం పాలకాయతిప్ప గ్రామంలోని ఔట్‌ఫాల్ స్లూయిస్‌లు దెబ్బతిన్న తీరును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌తో కలిసి ఎంపీ నిపుణుల బృందానికి చూపించారు. ఏళ్లుగా ఇవి ధ్వంసం కావడంతో సముద్రపు నీరు సాగు భూముల్లోకి చేరి బీళ్లుగా మారిన తీరును స్వయంగా చూపించారు.

చినగొల్లపాలెంలో కోతకు గురవుతున్న భూమిని బృందానికి చూపిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత

సమస్యలు గుర్తించాం

చినగొల్లపాలెం మొత్తం తిరిగి చూశాం. సముద్ర కోతకు గురవుతున్న తీరును గుర్తించాం. గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నాం. కోడూరులోని ఔట్‌ఫాల్ స్లూయిస్‌లు దెబ్బతినడంతో సాగు భూములు బీళ్లుగా మారిన తీరును పరిశీలించాం. వీటిపై నివేదిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాం. త్వరలోనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాం. **- ఆర్ఎస్ కంకరా, డైరెక్టర్**

సాధ్యమైనంత భూమి తిరిగి వస్తుంది

చినగొల్లపాలెంలో ఎగువను నుంచి కాలువల ద్వారా వస్తున్న నీరు మొగ మూసుకుపోవడం, పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలతో గ్రామాన్ని కోతకు గురిచేస్తోంది. గ్రామస్థులు మరిన్ని సమస్యలు మా దృష్టికి తెచ్చారు. సముద్రంలో ఇప్పటికే కలిసిపోయిన భూభాగంలో సాధ్యమైనంత వెనక్కు తెచ్చేందుకు అవకాశం ఉంది. రక్షణ గోడల నిర్మాణం, మొగ ద్వారం పెంచడం ఇతర విధానాల్లో ఏదైతే గ్రామానికి శాశ్వతంగా రక్షణ కల్పిస్తుందో వాటిపై అధ్యయనం చేస్తున్నాం. పరిశీలించిన అన్ని విషయాలను నివేదిక ద్వారా సంబంధిత మంత్రిత్వ శాఖలకు పంపిస్తాం. కోడూరు, నాగాయలంక మండలాల్లో 7చోట్ల ఔట్‌ఫాల్ స్లూయిస్‌లు దెబ్బతిన్నాయి. దీంతో ఈ మండలాల్లో సుమారు 6వేల ఎకరాలు బీళ్లుగా మారాయని గ్రామస్థులు, ఎంపీ, ఎమ్మెల్యేలు వివరించారు. వాటిపై పరిశీలన చేశాం. వీటిపైనా నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి అందించి పరిష్కారానికి కృషి చేస్తాం. **- శాస్త్రవేత్త ఎం.వి.రమణమూర్తి**

త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తాం

చినగొల్లపాలెంలో సముద్ర కోతకు గురవుతున్న తీరును.. కోడూరు, నాగాయలంక ప్రాంతాల్లోని ఔట్‌ఫాల్ స్లూయిస్‌లు ధ్వంసమైన స్థితిని చెన్నై నుంచి వచ్చిన శాస్త్రవేత్తల బృందానికి దగ్గరుండి చూపించాం. ఈ సమస్యలను పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం. నిపుణుల బృందాన్ని పరిశీలనకు పంపారు. చినగొల్లపాలెంలో రక్షణ గోడ, ఇతర నిర్మాణాలకు సుమారు రూ.300కోట్ల మేర నిధులు అవసరం. కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చేలా కృషి చేస్తాం. కొన్ని పరిశ్రమల ద్వారా వెలువడుతున్న కాలుష్యంతో మత్స్య సంపద దెబ్బతింటోందని మత్స్యకారులు తెలిపారు. ఈ సమస్యను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తాం. **- బాలశౌరి, ఎంపీ**

ఆదర్శప్రాయునికి అశ్రునివాళి

జననం 17-04-1934
మరణం 01-01-2026

కీ॥శే॥ శ్రీ తాతినేని భాస్కరరావు గారు
రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, నిడమానూరు & పారిశ్రామికవేత్త

సూర్యుడు తాను ప్రకాశిస్తూ సమాజాన్ని ప్రకాశింపచేసినట్లు పెద్దాయన తన విద్యాదానంతో ఎంతోమంది విద్యార్థుల భావి భవిష్యత్తుకు, తన అనుభవంతో పరిచయస్తులకు విద్యా, వ్యాపార, కుటుంబ వ్యవహారాలలో సహాయ సహకారాలనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఆయన జీవితాంతం సమాజ హితం కోసమే పాటుపడ్డారు. ఆయన తెరమరుగైనా వారి ప్రకాశం నిత్య నూతనం. వారి ఆత్మకు సదా శాంతి చేకూరాలని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాం.

కుమార్తెలు
అడుసుమిల్లి రాజ్యలక్ష్మి
పిన్నమనేని కుసుమకుమారి

అల్లుళ్ళు
డా॥ నారాయణరావు, USA
కృష్ణమోహన్, Model & Alankar Group

మనుమరాండ్రు
అపర్ణ (లేటు)- డా॥ రెడ్డయ్య బాబు ముమ్మనేని
తేజి - రాజేష్ బాబు యార్లగడ్డ

మనుమలు
అడుసుమిల్లి శ్రీ వంశీ - ఆర్తి
పిన్నమనేని శివ ప్రశాంత్ - స్వర్ణ ప్రసూన

మునిమనవరాళ్ళు, మునిమనువలు మరియు బంధుమిత్రులు.

పెద్దకర్మ : ది. 11-01-2026 ఆదివారం నాడు విజయవాడ, గురునానక్ కాలనీ, N.A.C.కళ్యాణవేదిక నందు జరుపబడును.

అమృతమూర్తికి అశ్రుతాంజలి

చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు మా స్వగృహం 101, బ్లాక్-ఏ, సిరి గ్రీన్‌జ్యువెల్ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర. 522501, నందు జరుపబడును, కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1936 - 30-12-2025

నేటి నుంచి పెరగనున్న రైళ్ల వేగం

విజయవాడ రైల్వే: విజయవాడ డివిజన్ పరిధిలో రాకపోకలు సాగించే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేగం శనివారం నుంచి పెరగనుంది. ఈ మేరకు రైల్వే బోర్డు నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. రైలు నంబరు 17479/17480 తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్, 17481 బిలాస్‌పూర్-తిరుపతి, 17259 విజయవాడ-నెల్లూరు, 17260 విజయవాడ-గూడూరు, 13433 బెంగళూరు-మాల్దా టౌన్, 12665 హౌరా-కన్యాకుమారి, 22817 హౌరా-మైసూర్, 13434 మాల్దాటౌన్-బెంగళూరు, 22807 సంత్రాగచి-చెన్నై, 22841 సంత్రాగచి-తాంబరం, 18567 విశాఖపట్నం-కొల్లాం, 22859 పూరి-చెన్నై, 13352 అల్లపూజ-ధన్‌బాద్, 18190,18189 ఎర్నాకులం-టాటా, 17267 కాకినాడటౌన్-విశాఖపట్నం, 17257 విజయవాడ-కాకినాడ టౌన్, 12842 చెన్నై-హౌరా, 17656 పాండిచ్చేరి-కాకినాడ టౌన్, 17209 బెంగళూరు-కాకినాడ.

(c) eenadu

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

ఛైర్మన్ ఎంఎస్‌బేగ్‌తో ఉద్యోగులు, సిబ్బంది

మచిలీపట్నం కార్పొరేషన్: జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎంఎస్‌బేగ్ అన్నారు. శుక్రవారం ఆయన మచిలీపట్నంలోని జిల్లా గ్రంథాలయంలో బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. తనపై నమ్మకంగా బాధ్యతలు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగులు అందరినీ సమన్వయం చేసుకుని పాఠకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచేలా కృషి చేస్తానన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్, ఉప గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, ఉద్యోగులు బి.విజయ్ కుమార్, ఐవీవీ రామారావు తదితరులు ఛైర్మన్‌ను సత్కరించారు.

NALLI'S సంక్రాంతి SALE కంచి వెడ్డింగ్ శారీస్ 49% DISCOUNT 1999 TO 29999

కంచి టిష్యూ ~~7935~~ ₹2999	కంచి వెడ్డింగ్ ~~5955~~ ₹1999
కంచి సాఫ్ట్ శిల్క్స్ ~~4965~~ ₹1599	పోచంపల్లి పట్టు ~~3975~~ ₹1299
కలంకారీ పట్టు ~~3475~~ ₹1599	కంచి బుట్టా ~~1995~~ ₹799
చెట్టినాడ్ హ్యాండ్‌ల్యూమ్స్ ~~1195~~ ₹599	వెంకటగిరి కాటన్ ~~999~~ ₹499

NALLI SILKS HALL
Masjid Lane, Eluru Road Cross, Arundelpet, Near Sonovision, VIJAYAWADA- 2
Ph : 94905 03563, 91606 36373

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలు, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, కళాశాల అధ్యాపకులు

ముగ్గులకు రంగులు అద్దుతున్న విద్యార్థినులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాల్లో భాగంగా పరిటాల సమీపంలోని ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనాడు-ఈఎఫ్ఎం 91.9 ఆధ్వర్యంలో శుక్రవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. కళాశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించింది. సంక్రాంతి నేపథ్యంలో వేసిన రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి. నేటి తరం విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగించేలా ఈనాడు - ఈఎఫ్ఎం ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ యు.ఏడుకొండలు అన్నారు. విద్యార్థినులు పి.అశ్విని - బి.స్నేహ (మొదటి), ఎన్.యోగీశ్వరి- ఎం.రోషిణిదత్ (ద్వితీయ), వి.సుశీల-సిహెచ్.ఛార్మి (తృతీయ) బహుమతులు సాధించారు. విజేతలకు డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ యు.ఏడుకొండలు బహుమతులు అందజేశారు. మిగిలిన విద్యార్థులకు ప్రియా ఓచర్లను బహుమతిగా అందజేశారు. కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్‌గా డైమండ్ నెస్ట్, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించాయి.

91.9 ఈ FM Mee FM VIJAYAWADA

19 నుంచి గుడివాడలో జాతీయ కబడ్డీ పోటీలు

జాతీయ కబడ్డీ పోటీల ప్రచార పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాము, తదితరులు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 జాతీయ కబడ్డీ పోటీలు ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ కబడ్డీ పోటీల ప్రచార పోస్టరును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ క్రీడలతో గుడివాడ ప్రతిష్ఠ మరింత పెరగనుందన్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, జనసేన నేత బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 12, 13వ తేదీలలో సంక్రాంతి పోటీలు: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతీ ఏటా మాదిరిగానే సంక్రాంతి సంబరాలు ఈనెల 12, 13వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రంగవల్లులు, వంటలు, వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. గుడివాడ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సంబరాలు విజయవంతం చేయాలని కోరారు.

మడ అడవుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు


పాలకాయతిప్ప వద్ద సముద్రపు పాయలో బోటులో అటవీ శాఖ బృంద సభ్యులు

పాలకాయతిప్ప(కోడూరు), న్యూస్‌టుడే: తీర ప్రాంతంలో మడ అడవుల అభివృద్ధికి కేంద్ర అటవీశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు హెడ్ డాక్టర్ పీవీ చలపతిరావు అన్నారు. కోడూరు మండలంలోని హంసలదీవి శివారు పాలకాయతిప్ప, రామకృష్ణాపురం శివారు బసవానిపాలెం తీర ప్రాంత మడ అడవులను తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర నుంచి వచ్చిన అటవీశాఖ అధికారుల బృందం శుక్రవారం పరిశీలించింది. పాలకాయతిప్ప అటవీశాఖ పరిధిలోని ప్రాంతాల పరిస్థితులను ఆరా తీశారు. తుపాను, సునామీలాంటి ఉపద్రవాల నుంచి మడ అడవులు పెట్టని కోటవలే కాపాడతాయని, వాటిని కాపాడుకోవాలని చలపతిరావు అన్నారు. పాలకాయతిప్ప సింకు వద్ద పడవలు నిలిపే ప్రాంతాన్ని, ఆ ప్రాంతంలో మడఅడవుల పెంపకాన్ని గురించి తెలుసుకున్నారు. సింకు వద్ద పాయలో బృంద సభ్యులు పడవపై షికారు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ ప్రశాంత్ రాజ గోపాల్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అటవీశాఖ అధికారులు, పాలకాయతిప్ప అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో/1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (10 & 11 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

బాలల అపహరణకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజా

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: బాలల అపహరణకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మచిలీపట్నం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ రాజా ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. తల్లిదండ్రులు లేకపోవడంతో మచిలీపట్నం వైఎస్సార్ కాలనీలో తాత వద్దే జీవనం సాగిస్తున్న పదేళ్ల సీతయ్య గడిచిన డిసెంబరు 6న కన్పించకుండా పోయాడు. డిసెంబరు 18న మచిలీపట్నం స్టేషన్‌లో బాలుడి తాత పెద్దిరాజు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా సీసీ ఫుటేజీలను జల్లెడ పట్టిన పోలీసులు నగరానికే చెందిన కందుల ఏడుకొండలు, తుమ్మా ప్రసాద్‌లను అనుమానితులుగా గుర్తించి వారిని విచారించడంతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. సంచార జాతుల వారికి చెందిన పిల్లలనే లక్ష్యంగా కొంతకాలంగా వారు అపహరణకు పాల్పడుతున్నట్లు తేలింది. కొద్ది నెలల కిందట ఇద్దరు బాలికలతో పాటు తాజాగా వైఎస్సార్ కాలనీకి చెందిన బాలుడిని తామే తీసుకెళ్లినట్లు అంగీకరించారు.

బాతుల కాపరులుగా పెట్టి..: నంద్యాల సమీపంలోని అన్నవరం గ్రామ పరిధిలో విడిపోయి వేరుగా ఉంటూ బాతులను పెంచుకుంటున్న తన భార్య లక్ష్మి, కొడుకు శ్రీధర్‌లకు చిన్నారులను విక్రయించినట్లు ఏడుకొండలు తెలిపాడు. ఆ పిల్లలు అక్కడే బాతులను కాస్తున్నట్టు చెప్పడంతో అన్నవరానికి వెళ్లిన పోలీసులు అక్కడి నుంచి ముగ్గురు చిన్నారులను తీసుకొచ్చారు. వైఎస్సార్ కాలనీకి చెందిన సీతయ్యను అతని తాతకు అప్పగించగా, బాలికల తల్లిదండ్రుల వివరాలు తెలియకపోవడంతో వారిని హోమ్‌కు తరలించారు. ఏడుకొండలు, ప్రసాద్‌తో పాటు వారికి సహకరిస్తున్న ఏడుకొండలు భార్య లక్ష్మిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న శ్రీధర్ కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తులో పాల్గొన్న ఆర్‌పేట సీఐ ఏసుబాబు, మచిలీపట్నం ఎస్సై ప్రభాకరరావు, పీఎస్సై మల్లికాసులు, ఇతర సిబ్బందిని అభినందించిన డీఎస్పీ వారికి రివార్డులు అందజేశారు.


నార్కొటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

గంజాయి, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుతో కలిసి కలెక్టర్ నార్కొటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా చేపలు, రొయ్యల చెరువుల వద్ద పనిచేస్తున్న బిహార్, బెంగాల్ తదితర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికుల జాబితా సేకరించి వారిపై దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న పొరుగు రాష్ట్రాల కూలీలపైనా నిఘా ఉంచాలన్నారు. పాఠశాలలు, వసతిగృహాలు, వైద్య, ఇంజినీరింగ్ కళాశాలల ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. సంక్రాంతి పండగ తర్వాత ఎస్పీతో కలిసి మూడు డివిజన్ల పరిధిలో గంజాయి అమ్మకాలు, సైబర్ నేరాలు, పోక్సో కేసులు తదితర ముఖ్యమైన అంశాలపై అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందిస్తామన్నారు. అమాయకులను అనవసరంగా గంజాయి కేసుల్లో ఇరికించవద్దని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయికి సంబంధించి 36 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 150 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.1.07 కోట్ల విలువైన 475.26 కేజీల గంజాయి, ఒక గ్రాము కొకైన్, 116 గ్రాముల సిరప్, ట్యాబెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కొన్ని ప్రభుత్వ విభాగాల సిబ్బంది, మహిళా పోలీసుల సమన్వయంతో ముఖ్య ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్టు చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో 326 ఈగల్ క్లబ్‌లు ఏర్పాటయ్యాయన్నారు. గంజాయితో సంబంధం ఉన్నట్టు గుర్తించిన 407 మందిపై నిఘా పెట్టామన్నారు. గంజాయిని వ్యతిరేకిస్తూ పోలీస్‌శాఖ రూపొందించిన గోడపత్రాలను, ఆకర్ష ఫౌండేషన్ అధినేత జి. శంకరరావు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ రచించిన పుస్తకాలను కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు. సంబంధితశాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

పంటల యాజమాన్య పద్ధతులపై శిక్షణ

పద్దారాయుడుతోట (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం పద్దారాయుడు తోటలో జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో మినుము, మొక్కజొన్న, పెసలు సాగు చేసే రైతన్నలకు శుక్రవారం శిక్షణ నిర్వహించారు. జిల్లా పీడీ పార్థసారథిరావు ప్రకృతి వ్యవసాయంపై సూచనలు అందించారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్ర అధికారులు డి.డి.కె. జ్యోతిరమణి, వ్యవసాయ అధికారి పద్మజ, మొవ్వ ఏవో సురేష్‌బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు: పెదముత్తేవి (కూచిపూడి), న్యూస్‌టుడే: పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలో శుక్రవారం ముత్తేవి గౌరకృష్ణ గురుదేవుల పర్యవేక్షణలో సామూహిక కుంకుమ పూజలు చేశారు. వాసుదేవకృష్ణచరణ్, రాధాకృష్ణ, ఆనంద్, లక్ష్మణదాస్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్ : డి.నెం.29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ రుణగ్రస్తునికి ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1) ఊచుల శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బారావు, హిందూ, డి.నెం.1-48, పసలపూడి, గున్నవపూడి, మండవల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) ఊచుల సుబ్బారావు, తండ్రి: అంజయ్య, డి.నెం.1-48, పసలపూడి, గున్నవపూడి, మండవల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) వంకినేని కోటేశ్వరి, భర్త: వెంకటేశ్వరరావు, డి.నెం.13/211, పాటిమీద, క్లబ్ రోడ్డు, గుడివాడ, ఆంధ్రప్రదేశ్.
సర్/మేడమ్,
విషయం:- 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలుతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా రుణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు రుణగ్రస్తులగు: ఊచుల శ్రీనివాసరావు కు చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: రుణ ఒప్పందం నెం. GUDVDTF1712280001
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT, చెన్నై ఉత్తరువుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది తేది 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది 30-11-2022 ద్వారా మార్పుచెందింది. దీని రిజిస్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేటు, గిండీ, చెన్నై-600 032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు అధీకృత అధికారి యొక్క ఆఫీస్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.25/300, 301, ICICI బ్యాంక్ ఎదురు, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా మరియు గుడివాడ నందు బ్రాంచి కార్యాలయం గలదు. (ఇక నుంచి కంపెనీగా/ రుణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ రుణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షను 13(2) క్రింద తేది.25-09-2025న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న తేది.25-09-2025 నాటికి బకాయి మొత్తం రూ.29,25,993/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ/ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను తేది. 18-12-2025న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి మరియు మా ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది.30-12-2025న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి. ఎందుకంటే సదరు భూమి ఖాళీ స్థలము.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు అయిన ఇటీవల వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
ఊచుల శ్రీనివాసరావుకి చెందిన ఆస్తి యొక్క షెడ్యూలు
కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ జిల్లా, బొమ్ములూరు గ్రామపంచాయతీ ఏరియా, గంగాధరపురం గ్రామము, ఆర్.యస్.నెం.9/3b మరియు 9/4 నందు 316 చ॥గ॥ లు మరియు లింక్ డాక్యుమెంట్స్ ప్రకారము 216 చ॥గ॥ లు లేదా 180.59 చ॥మీ॥ లు విస్తీర్ణము గల ఖాళీ ఇంటి స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: తుమ్మల సుబ్బారావు యొక్క స్థలము; దక్షిణం: పంచాయతీ బజారు; పడమర: పంచాయతీ బజారు; ఉత్తరం: పోరంబోకు. ఈ హద్దుల మధ్యలోని 216 చ॥గ॥ లు లేదా 180.59 చ॥మీ॥లు విస్తీర్ణము గల ఖాళీ ఇంటి స్థలము మాత్రము. (ఈ ఆస్తి గుడివాడ యస్.ఆర్.ఓ. డాక్యుమెంట్ నెం. 1472/2007 కు సంబంధించినది.)
ప్రదేశం: మచిలీపట్నం సం/- అధీకృత అధికారి
తేది: 09-01-2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్ : డి.నెం.29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ రుణగ్రస్తునికి ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1) హరికృష్ణ మూర్తి వెలగల, తండ్రి: సత్యనారాయణ వెలగల, డి.నెం.13-1-4, పాటిమీద, నీలమహల్ స్ట్రీట్, కంప్యూటర్ ఆపరేటర్, విశ్వభారతీ స్కూల్, గుడివాడ టౌన్, కృష్ణా జిల్లా. 2) వెలగల భవానీ, భర్త: హరికృష్ణ మూర్తి, డి.నెం.13/34-C, పాటిమీద, మాగంటి హాస్పిటల్ దగ్గర, గుడివాడ-521301, కృష్ణా జిల్లా. 3) వెంకట లక్ష్మి.యమ్, భర్త: మురళీకృష్ణ, డి.నెం.1/547-12, యానాది కాలనీ, షాదిఖానా దగ్గర, Sgt. In MPP స్కూల్, కొమ్మురు గ్రామము, ముదినేపల్లి మండలం, కృష్ణా జిల్లా.
సర్/మేడమ్,
విషయం:- 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలుతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా రుణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు రుణగ్రస్తులగు: వెలగల భవానీ కు చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: రుణ ఒప్పందం నెం. GUDVDTF2308290004
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT, చెన్నై ఉత్తరువుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది తేది 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది 30-11-2022 ద్వారా మార్పుచెందింది. దీని రిజిస్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేటు, గిండీ, చెన్నై-600 032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు అధీకృత అధికారి యొక్క ఆఫీస్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.25/300, 301, ICICI బ్యాంక్ ఎదురు, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా మరియు గుడివాడ నందు బ్రాంచి కార్యాలయం గలదు. (ఇక నుంచి కంపెనీగా/ రుణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ రుణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షను 13(2) క్రింద తేది.29-08-2025న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న తేది.29-08-2025 నాటికి బకాయి మొత్తం రూ.31,72,832/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ/ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను తేది. 18-12-2025న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు మరియు మా ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది.30-12-2025న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి. ఎందుకంటే సదరు భూమి ఖాళీ స్థలము.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు అయిన ఇటీవల వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
వెలగల భవానీకి చెందిన ఆస్తి యొక్క షెడ్యూలు
(రెక్టిఫికేషన్ డీడ్ నెం.7385/23 ప్రకారము)
కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ రూరల్ మండలం, బొమ్ములూరు గ్రామము మరియు గ్రామపంచాయతీ ఏరియా, సమీప డి.నెం.1-65-1, ఆర్.యస్.నెం.111/3 నందు 387.20 చ॥గ॥ లేదా 323.73 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: బజారు; దక్షిణం: దుక్కిపాటి నాగభూషణం యొక్క ఆస్తి; పడమర: బజారు; ఉత్తరం: లింగం నవీన్ యొక్క ఆస్తి.
ప్రదేశం: మచిలీపట్నం సం/- అధీకృత అధికారి
తేది: 09-01-2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 25/300, 301, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ఎదురుగా, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణాజిల్లా. మరియు బ్రాంచి ఆఫీస్ ఉయ్యూరు లో ఉంది. (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).
ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 08 జనవరి 2026న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. సింహాద్రి నాగ మల్లికార్జున రావు తండ్రి: బాబూ రావు, హెచ్.నెం. 3-358, అవనిగడ్డ, చల్లపల్లి, కృష్ణా జిల్లా-521121. 2. సింహాద్రి వెంకట లక్ష్మి భర్త: సింహాద్రి నాగ మల్లికార్జున రావు, హెచ్.నెం. 3-358, అవనిగడ్డ, చల్లపల్లి, కృష్ణా జిల్లా-521121. 3. సింహాద్రి దుర్గ వినయ్ తండ్రి: సింహాద్రి నాగ మల్లికార్జున రావు, హెచ్.నెం. 3-358, అవనిగడ్డ, చల్లపల్లి, కృష్ణా జిల్లా-521121. 4. చావలి రూబెన్ బాబు తండ్రి: సత్య వర్ధన రావు, హెచ్.నెం. 2-79, చందమ్మ ఎస్టేట్, మోపిదేవి గ్రామం, కృష్ణా జిల్లా-521125.	ఋణ ఖాతా నెం. VUYY4TF2303300002, ద్వారా రూ. 61,28,193/- (అక్షరాలా అరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల నూట తొంభై మూడు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 24-10-2025

సింహాద్రి వెంకట లక్ష్మి గారికి చెందిన ఆస్తి వివరము: ఐటమ్ నెం. 1: కృష్ణా జిల్లా, అవనిగడ్డ సబ్ డిస్ట్రిక్ట్, అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని అవనిగడ్డ గ్రామంలో ఆర్.ఎస్ నెం. 489/3: 1.21 ఎకరాలలో 0.38 సెంట్లు. ఆర్.ఎస్ నెం. 489/4: 0.60 ఎకరాలలో 0.27 సెంట్లు. ఆర్.ఎస్ నెం. 489/6: 1.81 ఎకరాలలో 0.38 సెంట్లు. మొత్తం 1.03 ఎకరాలు లేదా 4985.2 చదరపు గజాల వ్యవసాయేతర భూమికి హద్దులు: తూర్పు: పర్చూరి రామచంద్ర రావు గారి భూమి. దక్షిణం: పంట బోదె. పడమర: సింహాద్రి వెంకట లక్ష్మి గారి భూమి. ఉత్తరం: సింహాద్రి శివాజీ గారి భూమి. పైన పేర్కొన్న హద్దుల మధ్య ఉన్న ఎకరా 1.03 సెంట్లు లేదా 4985.2 చ.గ.ల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి అవనిగడ్డ ఎస్.ఆర్.ఓ లో నమోదైన డాక్యుమెంట్ నెం. 531/2011 కి సంబంధించినది).
ఐటమ్ నెం. 2: కృష్ణా జిల్లా, అవనిగడ్డ సబ్ డిస్ట్రిక్ట్, అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని అవనిగడ్డ గ్రామంలో ఆర్.ఎస్ నెం. 489/2: 1.71 ఎకరాలలో 0.42 సెంట్లు. ఆర్.ఎస్ నెం. 490/9: 0.85 ఎకరాలలో 0.34 సెంట్లు. మొత్తం ఎకరా 0.76 సెంట్లు లేదా 3678.4 చదరపు గజాల వ్యవసాయేతర భూమికి హద్దులు: తూర్పు: సింహాద్రి నాగ మల్లికార్జున రావు గారి భూమి. దక్షిణం: పంట బోదె. పడమర: సింహాద్రి శివాజీ భూమి. ఉత్తరం: గరికపాటి నాగ లక్ష్మి గారి భూమి. పైన పేర్కొన్న హద్దుల మధ్య ఉన్న ఎకరా 0.76 సెంట్లు లేదా 3678.4 చ.గ.ల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి అవనిగడ్డ ఎస్.ఆర్.ఓ లో నమోదైన డాక్యుమెంట్ నెం. 1241/2011 మరియు 3763/2012 కి సంబంధించినవి).
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.
తేది: 08.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : మచిలీపట్నం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 25/300, 301, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ఎదురుగా, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణాజిల్లా. మరియు బ్రాంచి ఆఫీస్ చల్లపల్లి లో ఉంది. (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).
ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 08 జనవరి 2026న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. వీరంకి శివ రత్న ప్రసాద్, తండ్రి: బాబూ రావు, హిందువు, డి.నెం. 3-16, వేములపల్లి, కృష్ణాజిల్లా, పిన్ కోడ్-521133, ఆంధ్రప్రదేశ్. 2. వీరంకి వనజ కుమారి, భర్త: శివ రత్న ప్రసాద్, డి.నెం. 3-16, వేములపల్లి, కృష్ణాజిల్లా, పిన్ కోడ్-521133, ఆంధ్రప్రదేశ్. 3. కాగిత శివ శంకరరావు, తండ్రి: కృష్ణ, డి.నెం. 1-0, కొంకేపూడి గ్రామం, పెడన మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.	ఋణ ఖాతా నెం. CHLPITF1803130006 ద్వారా రూ. 28,88,184/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 28-09-2025

వీరంకి రత్న ప్రసాద్ గారికి చెందిన ఆస్తి వివరము: కృష్ణాజిల్లా, పామర్రు సబ్-రిజిస్ట్రీ పరిధిలోని, పామర్రు మండలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో గల చట్లవానిపురం గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 209/2 లో గల మొత్తం 484 చదరపు గజాల లేదా 404.687 చదరపు మీటర్ల ఖాళీ నివాస స్థలం (డోర్ నెం. 32-93 కి సమీపంలో ఉన్నది). హద్దులు: తూర్పు: చట్ల దేవ సహాయం ఆస్తి, దక్షిణం: బొమ్మారెడ్డి బాసివి రెడ్డి మొదలగు వారి ఆస్తి, పడమర: 3 గజాల వెడల్పు గల ఉమ్మడి బాట, ఉత్తరం: వీరంకి శివ రత్న ప్రసాద్ గారి ఆస్తి.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.
తేది: 08.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : మచిలీపట్నం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 25/300, 301, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ఎదురుగా, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణాజిల్లా. మరియు బ్రాంచి ఆఫీస్ గుడివాడ లో ఉంది. (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).
ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 08 జనవరి 2026న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. గుడవల్లి నాగ సుధాకర్ రావు తండ్రి: సాంబయ్య, డి.నెం. 2/2, సూర్యారావుపేట, ఆకులమన్నాడు గ్రామం, గూడూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521366. 2. గుడవల్లి విజయ లక్ష్మి భర్త: సాంబయ్య, డి.నెం. 2/2, సూర్యారావుపేట, ఆకులమన్నాడు గ్రామం, గూడూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521366. 3. సాంటి ప్రసాద్, తండ్రి: సాంబయ్య, డి.నెం. 19/216ఎ, బేతవోలు, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521301.	ఋణ ఖాతా నెం. GUDVDTF2101130001 ద్వారా రూ. 28,80,351/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఎనభై వేల మూడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 24-10-2025

శ్రీ గుడవల్లి నాగ సుధాకర్ రావు గారికి చెందిన ఆస్తి వివరము: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ డిస్ట్రిక్ట్, గుడివాడ మున్సిపల్ ఏరియా, వార్డు నెం. 19, బేతవోలు గ్రామం, ఆర్.ఎస్ నెం. 147/6 లో గల డోర్ నెం. 19/216-బి-14 కలిగి పశ్చిమం వైపున ఉన్న 248 చదరపు గజాల లేదా 207.35 చదరపు మీటర్ల ఇళ్ల స్థలం మరియు దానిలో ఉన్న ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం హద్దులు: తూర్పు: సాంటి ప్రసాద్ ఆస్తి - 92.0 అడుగులు, దక్షిణం: మున్సిపల్ బజార్ - 24.0 అడుగులు. పడమర: మున్సిపల్ బజార్ - 94.0 అడుగులు. ఉత్తరం: అజ్జు ఇందిర ఆస్తి - 24.0 అడుగులు. పైన పేర్కొన్న హద్దుల మధ్య ఉన్న 248 చదరపు గజాల లేదా 207.35 చదరపు మీటర్ల ఇళ్ల స్థలం మరియు డోర్ నెం. 19/216-బి-14 గల ఆర్‌సిసి స్లాబ్ నివాస భవనం మాత్రమే. (ఈ ఆస్తి గుడివాడ ఎస్.ఆర్.ఓ లో నమోదైన డాక్యుమెంట్ నెం. 6331/2019 కు సంబంధించినది).
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.
తేది: 08.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : మచిలీపట్నం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 25/300, 301, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ఎదురుగా, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణాజిల్లా. (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).
ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 08 జనవరి 2026న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. శేషం నాగేష్ బాబు, తండ్రి: వెంకట నరసయ్య, డి.నెం. 1-125, పడ్డమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం, పిన్ కోడ్-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. శేషం వెంకట నరసయ్య, తండ్రి: దివారావు, డి.నెం. 1-125, పడ్డమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం, పిన్ కోడ్-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3. శేషం పద్మావతి, భర్త: వెంకట నరసయ్య, డి.నెం. 1-125, పడ్డమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం, పిన్ కోడ్-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.	ఋణ ఖాతా నెం. MCLPMTF1710200001, ద్వారా రూ. 38,09,540/- (అక్షరాలా ముప్పై ఎనిమిది లక్షల తొమ్మిది వేల ఐదు వందల నలభై రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 28-09-2025

4. మండ కృష్ణ అర్జున రావు, భర్త: వెంకట నరసయ్య, డి.నెం. 1-125, పడ్డమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం, పిన్ కోడ్-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
శేషం పద్మావతి కి చెందిన ఆస్తి వివరము: కృష్ణాజిల్లా, కవుతరం సబ్-రిజిస్ట్రీ, గుడ్లవల్లేరు మండలం, పడ్డమన్నాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వే నెంబర్లు 438/8, 439/1 లోని మొత్తం 2138 చదరపు గజాల లేదా 1787.368 చదరపు మీటర్ల (1414 + 724 చదరపు గజాలు) ఖాళీ నివాస స్థలం (డోర్ నెం. 2-1 కి సమీపంలో ఉన్నది). 1414 చదరపు గజాలకు హద్దులు తూర్పు: అద్దేపల్లి భారతమ్మ గారి ఆస్తి - 113 అడుగులు. దక్షిణం: రెండప భాగం ఆస్తి - 120 అడుగులు. పడమర: శేషం వెంకట నరసయ్య ఆస్తి - 105.6 అడుగులు, ఉత్తరం: శేషం జనార్ధన రావు ఆస్తి - 113 అడుగులు. 724 చదరపు గజాలకు హద్దులు: తూర్పు: అద్దేపల్లి భారతమ్మ ఆస్తి - 34 అడుగులు, దక్షిణం: మాకుల రవి కుమార్ ఆస్తి - 141 అడుగులు, పడమర: మండ నాగేశ్వర రావు ఆస్తి - 54 అడుగులు, ఉత్తరం: కొంత వరకు మొదటి భాగం ఆస్తి మరియు కొంత వరకు శేషం వెంకట నరసయ్య ఆస్తి - 155 అడుగులు.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.
తేది: 08.01.2026 అధీకృత అధికారి
ప్రదేశం : మచిలీపట్నం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

మచిలీపట్నం

• మచిలీపట్నం • పెడన

100 రోజుల ప్రణాళికతో విద్యా ప్రమాణాలు పెంపు

మచిలీపట్నంరూరల్, న్యూస్‌టుడే: నూరు రోజుల ప్రణాళికతో విద్యా ప్రమాణాలు పెంపొందుతాయని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. శుక్రవారం గుండుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల, చిన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలను డీఈవో సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల అభ్యాస ఫలితాలను పరిశీలించి, అసెస్‌మెంట్ పుస్తకాలు, నోట్స్ సవరణలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులతో నేరుగా సంభాషించి వారి విద్యా ప్రగతిని అంచనా వేశారు. నూరు రోజుల కార్యాచరణ ప్రణాళికను లక్ష్యబద్ధంగా, సమర్థంగా అమలు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

టమాట 27, వంగ 18, బెండ 36, పచ్చిమిర్చి 30, కాకర 46, క్యాబేజీ 22, క్యారెట్ 34, దొండ 35, బంగాళదుంప 23, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 32, దోస 38, సొర 20,15, అరటికాయ 7,8, చిక్కుళ్లు 32, బీర 30, చామదుంప 26, మునగ 12/10, కంద 42, బీట్

ధర వరలు

రూట్ 28, కీరదోస 30, బీన్స్ 56, క్యాప్సికం 56, అలసందలు 30, చిలకడదుంప 34, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 శని వారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.

సినిమాలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే:
రేవతి: ఈషా
మినీరేవతి: శంబాల
సిరికృష్ణ: రాజాసాబ్
సిరివెంకట్: రాజాసాబ్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

✦ నగరంలోని పీఆర్‌కాలనీకి వెళ్లే రహదారి పక్కన ఉన్న చెత్తమేటను తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను స్థానికులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బంది పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

✦ నగరంలోని రేవతికూడలి నుంచి రామానాయుడుపేట వెళ్లే రహదారి పక్కన ఉన్న డ్రైనేజీ పూడిపోవడంతో మురుగుపారుదలకు ఆటంకంగా మారింది. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

-మచిలీపట్నం కార్పొరేషన్,న్యూస్‌టుడే

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

గోపు జశ్వంత్ కుమార్

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ముంజులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి గోపు జశ్వంత్ కుమార్ జాతీయ స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అండర్ 17 విభాగంలో జశ్వంత్ కుమార్, అండర్ 14లో కాట్రగడ్డ మణికంఠ పాల్గొన్నారు. తర్ఫీదు ఇచ్చిన పీడీ కవితను ఎంఈవోలు ముబీనా భాను, వెంకటేశ్వరరావు అభినందించి బాలుడికి నగదు బహుమతి ఇచ్చారు. హెచ్ఎం విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

భవితకు భరోసా

మచిలీపట్నం(గొడుగుపేట),గూడూరు,న్యూస్‌టుడే

అందరి పిల్లల్లా వాళ్లు ఆడుకోలేరు.. మాట్లాడలేరు. అలాంటి చిన్నారులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంత వేదనకు గురవుతారో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు వివిధ అంశాలపై తర్ఫీదునిచ్చి సాధారణ విద్యార్థులకు దీటుగా తీర్చిదిద్దేందుకు భవిత కేంద్రాలు అనేక సేవలు అందిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఈ కేంద్రాలను పటిష్ఠం చేయడంతోపాటు అవసరమైన సిబ్బందిని నియమించి, చిన్నారులకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకుంది. ప్రస్తుతం ప్రతి కేంద్రంలో ఉన్న చిన్నారుల సంఖ్యకు అనుగుణంగా ఇద్దరు ఐఈఆర్పీలు, ఒక ఆయా, ఫిజియోథెరపిస్ట్‌ను నియమించారు.

అందుబాటులో అనేక సేవలు

● ప్రత్యేక అవసరాల చిన్నారులకు వారానికి ఒక రోజు ఫిజియోథెరపీ శిబిరాలు ● చిన్నారులకు వైకల్యాన్ని బట్టి ట్రైసైకిల్స్, వినికిడి యంత్రాలు తదితరం పంపిణీ ● మంచంపైనుంచి లేవలేని స్థితిలో ఉన్న వారికి ఐఈఆర్పీలు ఇంటికే వెళ్లి సేవలు ● చిన్నారులను భవితకేంద్రాలకు తీసుకొస్తున్నందుకు ఏడాదికి ఎస్కార్ట్ అలవెన్సు రూ.3వేలు, ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ రూ.3వేలు, హోంబేస్డ్ అలవెన్సు రూ.3వేలు. బాలికలకు ప్రత్యేక అలవెన్సులో భాగంగా అదనంగా రూ.2వేలు

మండలం	ప్రత్యేక అవసరాల చిన్నారులు
బందరు	330
గూడూరు	134
పెడన	93
బంటుమిల్లి	96
కృత్తివెన్ను	76

తల్లిదండ్రుల చొరవే కీలకం

ప్రత్యేక అవసరాల చిన్నారులపై తల్లిదండ్రులు కొంత శ్రద్ధవహిస్తే వారిలో అనూహ్యమైన మార్పులు చూడవచ్చని అధికారులు చెబుతున్నారు. బందరు, పెడన నియోజకవర్గాల్లో వందలాది మంది ప్రత్యేక అవసరాల చిన్నారులు ఉన్నారు. బందరు కేంద్రంలో 30 మంది, గూడూరులో 20, పెడనలో 18, బంటుమిల్లిలో 20, కృత్తివెన్ను మండలంలో 16 మంది మాత్రమే భవిత కేంద్రాల సేవలు పొందుతున్నారు. తల్లిదండ్రులు అవగాహన పెంచుకుని ఈ కేంద్రాల సేవలను వినియోగించుకుంటే చిన్నారుల్లో వైకల్యం అన్న ఆలోచనే మనసులోకి రాదనేది నిజం.

గూడూరు భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరాన్ని పరిశీలిస్తున్న డీవైఈవో శేఖర్‌సింగ్

అందరూ వినియోగించుకోవాలి

భవిత కేంద్రాల సేవలను అందరూ వినియోగించుకోవాలి. వివిధ రకాల పరికరాలతోపాటు వారికి అవసరమైన బోధనా సామగ్రిని పంపిణీ చేస్తున్నాం. కేంద్రాల్లో ఉన్న చిన్నారులు అనేక మంది సాధారణ విద్యార్థులకు దీటుగా రాణిస్తున్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఇళ్లకు వెళ్లి చిన్నారుల తల్లిదండ్రుల్లో చైతన్యం తెస్తున్నాం.

- ఏడుకొండలు, సహిత విద్య జిల్లా సమన్వయకర్త

మ్యాపింగ్ ప్రక్రియ పరిశీలన

స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణ మ్యాపింగ్ ప్రక్రియ తీరును కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మికంగా పరిశీలించారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీకి శుక్రవారం వెళ్లిన కలెక్టర్ ఓటర్ల గృహాలను సందర్శించి మ్యాపింగ్‌పై ఆరా తీశారు. 2002 జాబితాలోని ఓటర్లను 2025 జాబితాలోని ఓటర్లతో మ్యాపింగ్ చేసే క్రమంలో తలెత్తే సమస్యలను ఎన్నికల విభాగం అధికారులను అడిగారు. ఒకటో వార్డు, సోమలీల మౌనిక గ్రూప్ హౌసింగ్‌కాలనీ, 46వ డివిజన్, శ్రీనివాస నగర్‌లోని కొందరు ఓటర్లతో మాట్లాడారు. ఎన్నికల నమోదు అధికారి పోతురాజు, బూత్ స్థాయి అధికారులు రత్నారావు, ప్రణతి, డిప్యూటీ తహసీల్దార్ హఫీజ, నగర సహాయ కమిషనర్ గోపాలరావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

భూయజమానుల హక్కులు సురక్షితం: కొనకళ్ల

రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకం అందిస్తున్న నారాయణరావు, తెదేపా నేతలు

పొట్లపాలెం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: ప్రభుత్వ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం ద్వారా భూయజమానుల హక్కులను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. శుక్రవారం మచిలీపట్నం మండలం పొట్లపాలెం, కొత్తపూడి గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను కొనకళ్ల నారాయణరావు, తెదేపా నేతలు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ మీభూమి-మీహక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు సంబంధించి 525 పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గంలో రీసర్వే పూర్తయిన పొట్లపాలెం, కొత్తపూడి గ్రామాల రైతులకు వీటిని అందించామన్నారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పాస్‌పుస్తకాలతో భూమికి చట్టబద్ధత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కుంచె నాని, కాగిత వెంకటేశ్వరరావు, కాటం మధుసూదనరావు, లంకె నారాయణప్రసాద్, తలారి సోమశేఖర్, లంకె శేషగిరి, వాలిశెట్టి తిరుమలరావు, మేకా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడం ప్రశంసనీయం

జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న బండి రామకృష్ణ, గోపీచంద్, అనిత, బాలాజీ తదితరులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పరదేశంలో ఉంటున్నా...మాతృదేశంపై మమకారాన్ని, సంస్కృతి ప్రత్యేకతను గుర్తించి ప్రతి ఏటా సంప్రదాయ క్రీడలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తున్న వీర్నాల ఫౌండేషన్ అధినేత వీర్నాల బాలాజీ యువతకు ఆదర్శమని డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. నగరంలోని నోబుల్‌కళాశాల ప్రాంగణంలో మూడు రోజుల పాటు వివిధ విభాగాల్లో నిర్వహించనున్న పోటీలను ఆయన పలువురు ప్రముఖులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలపై యువత అవగాహన పెంపొందించుకుని, వాటి పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ చదువుతో పాటు సంప్రదాయంపై కూడా విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించాలన్నారు. ఫౌండేషన్ అధినేత బాలాజీ మాట్లాడుతూ విద్యతో పాటు శారీరక దృఢత్వం అవసరమని, అందుకే ఆయా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేటర్ దేవరపల్లి అనిత, ఏఎస్పీ సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన పోటీలకు విద్యార్థులు, యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు. పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పోటీలను పర్యవేక్షించారు. తొలిరోజు బాల, బాలికల కబడ్డీ పోటీలతో పాటు గణితం, సైన్స్ ఒలింపియాడ్ పోటీలు నిర్వహించారు.

కబడ్డీలో తలపడుతున్న యువకులు

ఒలింపియాడ్ పోటీల్లో విద్యార్థులు

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్న లక్ష్యంతోనే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. శుక్రవారం నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పలువురు నాయకులతో కలిసి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువలో సేవలు అందించేలా మంత్రి కొల్లు రవీంద్ర చర్యలు తీసుకున్నారని అన్నారు. తెదేపా నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, నాయకులు అక్కుమహంతి రాజా, ఇలియాస్‌పాషా, లంకిశెట్టి నీరజ, యువరాజ్, అబ్దుల్‌అజీమ్ పాల్గొన్నారు.

సంక్రాంతి బరులు సిద్ధం


పెడనలో..

పెడన, న్యూస్‌టుడే: సంక్రాంతికి కోడిపందేలు, జూదాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో గోదావరి జిల్లాల మాదిరిగా నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు మద్యం విక్రయాలను భారీగా చేసేందుకు ఇప్పటికే లీజుదారులు నిర్వాహకుల అనుమతులు తీసుకున్నారు. నియోజకవర్గంలోని కృత్తివెన్ను మండలం భీమవరానికి సమీపంలో ఉంటుంది. అక్కడి పందెంరాయుళ్లను ఆకర్షించేందుకు పెందుర్రు, పాశ్చాపురం ప్రాంతాల్లో భారీ బరులు సిద్ధం చేశారు. విజేతలకు బుల్లెట్ బైక్‌లను బహుమతులుగా ఇస్తామని నిర్వాహకులు ప్రకటించారు. బంటుమిల్లి మండలంలో బంటుమిల్లి, ములపర్రు, పెడన మండలం మడక, తోటమూల, పల్లోటి కాలనీ, కొంకేపూడిల్లో, గూడూరు మండలం గూడూరు, అడ్డరోడ్డు తదితర ప్రాంతాల్లో బరులు ఏర్పాట్లు చేస్తున్నారు. పెడనలో తొలిసారిగా బుల్లెట్‌లను విజేతలకు అందజేయనున్నారు. జూదాలతోపాటు గుండాట కూడా భారీగా జరగనుంది. భోగి రోజు నుంచి ప్రారంభించనున్న ఈ పోటీల్లో దాదాపు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు లావాదేవీలు జరుగుతాయన్న అంచనా వేస్తున్నారు.

‘విధ్వంసమే జగన్ సిద్ధాంతం’


మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: విధ్వంసమే జగన్ సిద్ధాంతం, అరాచకమే వైకాపా విధానమని తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి విమర్శించారు. శుక్రవారం మచిలీపట్నంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాజకీయ పార్టీకి అయినా సిద్ధాంతం ఉంటుందని, ఎలాంటి సిద్ధాంతాలు, విలువలు లేని పార్టీ వైకాపా అన్నారు. గత ఐదేళ్లలో ఏమీ చేయలేని జగన్, ప్రస్తుతం అంతా నేనే చేశానని చెప్పడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. భోగాపురం విమానాశ్రయం పూర్తికాకుండా అడ్డుకున్నది కాకుండా ఇప్పుడు అది పూర్తి చేసిందే తాము అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. నకిలీ మద్యంతో రూ.కోట్లు దండుకుని, పేదల ప్రాణాలు బలిగొన్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్వహణకు ముందుకొచ్చే సంస్థల యాజమాన్యాలను జైలుకు పంపుతామని బెదిరించడం దేనికి సంకేతమన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు, నాయకులు విజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమార్చన


ప్రత్యేక పూజలో సువాసినులు..

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని కాలేఖాన్‌పేట రసలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు కానుకొలను ఫణికిరణ్‌శర్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చండీ పూర్వక కోటి కుంకుమార్చన మహాయజ్ఞ మహోత్సవంలో భాగంగా శుక్రవారం హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీతో పాటు పలువురు ప్రముఖులు పూజల్లో పాల్గొన్నారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

గూడూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాజముద్రతో అందిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఐదుగుళ్లపల్లి గ్రామంలో నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపి నాగబాబు, తోట వేణు తదితరులతోపాటు తహసీల్దారు రాజ్యలక్ష్మి వీటిని పంపిణీ చేశారు. రెవెన్యూ క్లినిక్‌లను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచి గోవాడప్రేమ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు మురాల ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహం విద్యార్థులకు పరీక్ష అట్టల అందజేత

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: కృష్ణసంకల్పం కార్యక్రమంలో భాగంగా వసతి గృహాల విద్యార్థులకు పరీక్ష అట్టలను తహసీల్దార్ లక్కాప్రగడ శశికుమార్, ఎంపీడీవో నూతులపాటి శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. కలెక్టర్ డి.కె.బాలాజీ ఆదేశాల మేరకు ఈ పరీక్ష అట్టలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. పల్లెపాలెంలో బీసీ బాలుర వసతిగృహంలో 24మందికి, చినగొల్లపాలెం బీసీబాలుర వసతి గృహంలో 9మందికి, ఎస్సీబాలికల వసతిగృహంలో 12మందికి అట్టలు అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట

పెడన, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దళారులను ఆశ్రయించాల్సి వచ్చేదని కూటమి ప్రభుత్వం దీన్ని పూర్తిగా రూపుమాపిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక తోటమూల కార్యాలయంలో శుక్రవారం 41 మందికి రూ.15.45 లక్షల సహాయాన్ని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేశ్, తెదేపా నేతలు ప్రసాద్, శ్యామలయ్య పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

పెడన, న్యూస్‌టుడే: పెడన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 23వ వార్డులోని అమ్మఫుడ్ ఫౌండేషన్‌లో పేదలకు అన్నదానం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు బెజవాడ నాగరాజు తెలిపారు.

పోషకాహారం తప్పనిసరి

పెడన: గర్భిణులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని చేవేంద్రపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.ప్రదీప్‌కుమార్ చెప్పారు. పీహెచ్‌సీలో 34 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సందడిగా సంక్రాంతి సంబరాలు

ఎస్‌వీపబ్లిక్ స్కూల్లో బొమ్మలకొలువు వద్ద ఉపాధ్యాయులు


లేడియాంప్తిల్ కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మికి సత్కారం

మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లోని ఆయా పాఠశాలలు, కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలురు హరిదాసుల వేషధారణలు, బాలికలు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. **-న్యూస్‌టుడే, బృందం**

పెడన: నందమూరు పాఠశాలలో..

పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో..

బంటుమిల్లి డిగ్రీ కళాశాలలో భోగి మంట వేస్తూ..

పెదచందాల జడ్పీ ఉన్నత పాఠశాలలో..

కేజ్ కల్చర్ రుణాలపై ఎంపీ హామీ

తమ సమస్యలను ఎంపీ బాలశౌరికి వివరిస్తున్న గ్రామస్థులు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: కేజ్ కల్చర్ (పండుగప్ప చేపల సాగు)పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ 40 శాతం పోను మిగిలింది బ్యాంకు రుణాలతో పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎంపీ బాలశౌరి హామీ ఇచ్చారు. కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెం సముద్ర కోతకు గురవుతుండడంతో ఎంపీ చొరవతో చెన్నై నుంచి జాతీయ తీర పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల బృందం శుక్రవారం గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు. కేజ్ కల్చర్ (పండుగప్ప సాగు)కు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, 60శాతం రుణం తీసుకునేందుకు బ్యాంకు అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఎంపీకి వివరించారు. ఈ సాగుతో వచ్చే లాభాల గురించి బాలశౌరి అడిగి తెలుసుకున్నారు. వెంటనే మత్స్యశాఖ ఏడీని పిలిపించి ప్రత్యేక చొరవ తీసుకొని వారంలోగా కనీసం 15 మంది సాగు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలపై తాను సంబంధిత అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. గ్రామంలోని ఏటిపొగరు వద్ద జెట్టి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాస్త్రవేత్తల బృందం వెంట నీరుపారుదలశాఖ ఎస్ఈ మోహనరావు, ఈఈ కిరణ్, మత్స్యశాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద


వేడుకలో ప్రిన్సిపల్ విజయకుమారి తదితరులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: వివేకానందుడు యువతకు మార్గదర్శనం చేసిన మహనీయుడని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.విజయకుమారి కొనియాడారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన యువజన దినోత్సవంలో ఆమె మాట్లాడారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం దశదిశలా చాటిన స్వామి వివేకానందుని జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. ఆయన చేసిన సేవలు భావితరాలకు గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దుర్గాప్రసాద్, గోపి, కవిత, ఇంజినీరింగ్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: మచిలీపట్నంలోని జిల్లా కోర్టులో బాంబ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. కోర్టుల్లో బాంబులు పెడుతున్నారన్న వదంతుల నేపథ్యంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాలతో ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

దివ్యాంగుడికి మైత్రీ ఫౌండేషన్ సాయం

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగుడు రమేష్ కుటుంబానికి మైత్రీ ఫౌండేషన్ శుక్రవారం సాయమందించింది. ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుకుమార్ రూ.6వేల విలువైన నిత్యావసర సరకులను అందజేశారు. ప్రతినిధులు రిలాక్స్ ప్రసాద్, రాధాకృష్ణ, అనిల్, రమాదేవి, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో సైన్సు పాత్ర కీలకం

మాట్లాడుతున్న మహారాజు

మచిలీపట్నం (గొడుగుపేట): మానవ సమాజ అభివృద్ధిలో సైన్సు పాత్ర కీలకమని జీవ శాస్త్రవేత్త, సుప్రసిద్ధ సాహితీవేత్త డా.దేవరాజు మహారాజు అన్నారు. నగరంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జనవిజ్ఞానవేదిక, జ్యోతిబాపులే విజ్ఞాన కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సమాజాభివృద్ధిలో సైన్సు పాత్ర అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. అశాస్త్రీయభావాలు, మూఢనమ్మకాలు విస్తృతంగా ప్రచారం అవుతున్న తరుణంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మానవజాతి పరిణితి చెందడంతోపాటు వైజ్ఞానిక స్పృహ పెరగడంలో సైన్సు ముఖ్యపాత్ర పోషించిందన్నారు. వివిధ అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. జ్యోతిబాపులే విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డి.వాసు అధ్యక్షత వహించిన సదస్సులో జనవిజ్ఞానవేదిక కన్వీనర్ తాడంకి సునీల్, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు


ట్రావెల్స్ యజమానులతో మాట్లాడుతున్న ఏఎంవీఐ సోనిప్రియ

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సోనిప్రియ స్పష్టం చేశారు. రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం ప్రైవేటు ట్రావెల్స్ యజమానులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలను సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రయాణికుల భద్రతకు అవసరమైన అన్నిరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల చోటుచేసుకుంటున్న బస్సు ప్రమాదాలను గుర్తు చేస్తూ వాహనాల్లో అవసరమైన రక్షణ ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తిస్తే వాహనాన్ని సీజ్ చేస్తామంటూ హెచ్చరించారు. ప్రమాదాల నివారణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలు వివరిస్తూ రహదారి నిబంధనలు విధిగా పాటించాలని చెప్పారు. పండగ సీజన్ ముగిసే వరకూ తనిఖీలు కొనసాగుతుంటాయని, అధిక ఛార్జీలు వసూలు చేస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిధుల విడుదలకు ఎంపీకి వినతి

పెడన, న్యూస్‌టుడే: పెడన హిందూ శ్మశాన అభివృద్ధికి అవసరమైన నిధుల్ని హడ్కో సీఎస్ఆర్ కింద విడుదలకు ముందుకొచ్చిన నేపథ్యంలో సాంకేతిక ఇబ్బందుల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎంపీ బాలశౌరికి శుక్రవారం విజ్ఞప్తి చేశారు. కృత్తివెన్ను మండలంలో ఎంపీని కలిసిన బొడ్డు వేణుగోపాలరావు, బళ్ల ప్రసాద్ తదితరులు ఎంపీని కలిశారు. ప్రజలు రూ.2 కోట్ల వరకు విరాళాలు అందజేశారని తెలిపారు. నిధుల విడుదలయ్యేలా చూస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు వేణుగోపాలరావు చెప్పారు.

ప్రజానాట్య మండలి క్యాలెండర్ ఆవిష్కరణ

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని జ్యోతిబాపులే విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ప్రజానాట్య మండలి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండలబాబు, ఎస్‌కే ఖాసీం, పౌరసంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొడాలి శర్మ పాల్గొన్నారు.

భూవివాదంపై ఇరువర్గాల ఘర్షణ

పెదపట్నం (మచిలీపట్నంరూరల్): భూవివాదం నేపథ్యంలో పెదపట్నం శివారు గొల్లగూడెంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. బంటుమిల్లికి చెందిన బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్ పెదపట్నంలో రొయ్యలచెరువులు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి గొల్లగూడెంలోని చెరువుల వద్దకు వచ్చిన రంగనాథ్‌కు బంటుమిల్లి మండలం కొర్లపాడుకు చెందిన కొంత మంది వ్యక్తులకు మధ్య భూమికి సంబంధించి ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో తనపై దాడి జరిగినట్లు రంగనాథ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమస్య విన్నారు.. వెంటనే పరిష్కరించారు


డీఎంహెచ్‌వోని కలిసి ధన్యవాదాలు తెలియజేస్తున్న నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని వివిధ సంఘాల నాయకులు వినతిపత్రాలు ఇవ్వడంతో వెంటనే పరిష్కరించిన అధికారులు ఉద్యోగుల మన్ననలు అందుకున్నారు. ఏఎన్ఎంలు పనిభారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాధారణ విధులతో పాటు వివిధ సర్వేలు చేయించడం వల్ల ఒత్తిడికి గురవుతున్నారని శుక్రవారం ఉదయం వినతిపత్రం అందించగా సాయంత్రానికి పరిష్కరించారని ఏపీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు తెలిపారు. ఏఎన్ఎంల సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేసిన కలెక్టర్ డీకే బాలాజీ, డీఎంహెచ్‌వో యుగంధర్‌లకు సంఘ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సంఘ నాయకులు బి.వెంకటేశ్వరరావు, సురేష్‌బాబు, చాపరాల శ్రీధర్, బుజ్జిబాబు, ఏవీ ప్రసాద్, శ్యామ్‌ప్రసాద్ తదితరులు డీఎంహెచ్‌వోని కలిసిన వారిలో ఉన్నారు.

★ ఏఎన్ఎంలకు పనిభారం తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు కలెక్టర్ డీకే బాలాజీ, డీఎంహెచ్‌వో యుగంధర్‌లకు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్ మాట్లాడుతూ ఏఎన్ఎంల ఇబ్బందులను డీఎంహెచ్‌వోకి వివరించగా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఆయనతో పాటు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రామారావు, నాయకులు కోటేశ్వరరావు, రాంబాబు, పరమేశ్వరరావు, రవీంద్రబాబు, రామ్‌కుమార్ తదితరులు డీఎంహెచ్‌వోని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

ఎన్నారైల సామాజిక సేవలు ప్రశంసనీయం

వెంకట్రావు-సావిత్రి దంపతుల్ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, కూటమి నాయకులు

ఘంటసాల: ఘంటసాలకు చెందిన ఎన్నారై మూల్పూరి వెంకట్రావు-సావిత్రి సామాజిక సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ప్రవాసభారతీయుల దినోత్సవం సందర్భంగా వారిని కూటమి నాయకులు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, బండి పరాత్పరరావు, అయినపూడి భానుప్రకాష్, తదితర ప్రముఖులతో కలిసి సత్కరించారు. వారు పలు దశాబ్దాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.

ఘన సత్కారం

పరుచూరి రాంబాబును సత్కరిస్తున్న దృశ్యం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలలో మెజారిటీ సాధించిన రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ పరుచూరి రాంబాబును స్థానిక కన్వెన్షన్ హాలులో దివి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నారాయణ భట్, నేతలు ప్రసాద్, బి.ధనసురేష్, విజయ్‌కుమార్, రాధాకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గుడివాడ పట్టణం మందపాడు శివారు బేతెస్థ ప్రార్థన మందిరం సమీపంలోని వీధి దీపం వెలగడం లేదని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు.

గుడివాడ(సత్యనారాయణపురం) న్యూస్‌టుడే: గుడివాడ పట్టణం బేతవోలు రైలుగేటు వైపు వెళ్లే రహదారి వెంట విద్యుత్ స్తంభం కింద తీగజాతి మొక్కలు అల్లుకుని ప్రమాదం జరిగే అవకాశం ఉందన్న కథనంపై స్పందించిన అధికారులు అల్లుకున్న మొక్కలను సిబ్బందితో తొలగించారు.

గుడివాడ(సత్యనారాయపురం): గుడివాడ పట్టణం చెంచుకాలనీలో డ్రైనేజీ మురుగు నిండుకుని రోడ్డుపై పారుతుందని, కనీసం నడవటానికీ ఇబ్బందిగా ఉందన్న కథనంపై స్పందించిన మున్సిపల్ అధికారులు కాలువలో చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించారు.

గుడివాడ ఏజీకే పాఠశాలలో భోగి మంట

చల్లపల్లిలోని విజయా అకాడమీలో భోగిపండ్లు పోస్తూ..

అవనిగడ్డ ఎస్వీఎల్ కళాశాలలో..

అవనిగడ్డ భవిత కేంద్రంలో.

పాతఎడ్లంకలోని సర్కారు యూపీ పాఠశాలలో..

అవనిగడ్డ విద్యానికేతన్‌లో..

ఘనంగా సంక్రాంతి సంబరాలు

గుడివాడ, న్యూస్‌టుడే: సంక్రాంతి ప్రాధాన్యతను భావితరాలకు తెలపాలని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్ కుమార్ పేర్కొన్నారు. కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా రంగవల్లుల పోటీలు, బొమ్మల కొలువు, గంగిరెద్దుల విన్యాసాలు జరిగాయి.

గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్‌లో

రంగవల్లుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పాలకవర్గం అధ్యక్షుడు ఎల్ఆర్‌కె. ప్రసాద్, వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస్, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఏఎన్నార్ కళాశాలలో రంగవల్లుల పోటీలో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కోడూరులోని లక్ష్మి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థినుల నాట్య ప్రదర్శన

గుడివాడ టిడ్కో కాలనీలో..

ఉత్తమ కార్యకర్తలతో ఎమ్మెల్యే రాము

తెదేపా ఉత్తమ కార్యకర్తలకు సత్కారం

గుడ్లవల్లేరు: బూత్ ఇన్‌ఛార్జిలుగా కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం చేసిన మండలంలోని 12 మంది తెదేపా కార్యకర్తల్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సత్కరించారు. వారికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

చిన్నారుల్లో శారీరక, మానసిక శక్తిని పెంపొందించాలి

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: చిన్నారుల్లో, ప్రధానంగా బాలికలలో శారీరక, మానసిక శక్తులను పెంపొందించాల్సిన అవసరం ఉందని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక లయన్స్‌సేవా భవన్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'చిన్నారులపై లైంగిక వేధింపులు' అంశంపై ఆయన మాట్లాడారు. వైద్యాధికారిణి ఎం.యశస్విని చిన్నారులపై లైంగిక దాడులు జరగడానికి కారణాలు, వాటి నివారణపై వివరించారు. సోషల్ వర్కర్ అనంత్, తాతినేని వెంకటాద్రి, రాజేశ్వరరావు, పరంధామయ్య, జోషికుమారి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శిక్షకులు ఎన్ఎఫ్ఏ గంగరాజు ప్రకృతి వ్యవసాయం ఉపయోగాలు, పెరటితోట పెంపకం, మినుములో అంతర్‌పంటల ఆదాయం, మిద్దెసాగు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: కౌతవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 22 గ్రామ పంచాయతీలకు శనివారం విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్యామల వెల్లడించారు.

కూటమి ప్రభుత్వ ప్రాధాన్యాలు.. విద్య, వైద్యం

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

చల్లపల్లి, న్యూస్‌టుడే: విద్య, వైద్యం నిరుపేదలందరికీ అందాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లి నారాయణరావునగర్‌లో గ్రామీణ ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, దిలీప్‌కుమార్, వీరబాబు, వైద్యాధికారి శివరామకృష్ణ పాల్గొన్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

నాగాయలంక, న్యూస్‌టుడే: స్థానిక కేడీసీ బ్యాంకు కార్యాలయం ఎదుట నాగాయలంక, బర్రంకుల, పెదకమ్మవారిపాలెం, ఎదురుమొండి, పర్రచివర, ఏటిమొగ సంఘాల ఉద్యోగులు ధర్నా చేశారు. రామాంజనేయులు, పి.శ్రీనివాసరావు, భాస్కరరావు, కె.రాజేష్, కె.ఆనందబాబు నేతృత్వం వహించారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నియోజకవర్గంలోని ఉద్యోగులు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సంబంధిత అధికారులు, నాయకులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం వెంట ఉంటానని భరోసా ఇచ్చారు. పలువురు సహకార ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పేదరికం నిర్మూలనే వికసిత్ భారత్-జీ రామ్‌జీ యోజన లక్ష్యమని భాజపా నాయకులు జీవీ నగరాయులు చెప్పారు. మోదమూడిలో సర్పంచి బచ్చు బేబీ అధ్యక్షతన జరిగిన ఉపాధి శ్రామికుల సమావేశంలో మాట్లాడారు. తెదేపా నాయకులు బండే రాఘవ, బచ్చు రఘునాథ్ పాల్గొన్నారు.

కోడూరు: కోడూరులోని ప్రధాన కూడలిలో ఉపాధి పథకంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కన్వీనర్ గుండాబత్తిన నగరాయులు, కొండవీటి రామకృష్ణ, తుంగల వెంకటగిరి, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, శ్రీనుబాబు పాల్గొన్నారు.

బస్టాండులో పనిచేయని శౌచాలయం

శౌచాలయం వద్ద వేసిన ముళ్ల కంపలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి బస్టాండులో శౌచాలయాలు ఆరు రోజులుగా పనిచేయటం లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నీటిని మళ్లించే మోటారు మరమ్మతులకు గురవడంతో శౌచాలయానికి వెళ్లే మార్గంలో ముళ్లకంపలు వేశారు. ఇటీవల కాలంలో బస్టాండ్ వద్ద ప్రయాణికుల రాకపోకలు అధికమయ్యాయి. ముఖ్యంగా దేవాలయానికి వస్తున్న మహిళలకు మరుగు అవసరమవుతోంది. వెంటనే సమస్యను పరిష్కరించాలని జనం కోరుతున్నారు.

జీవిత బీమా ఉద్యోగుల ఆందోళన

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక జీవిత బీమా సంస్థ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు వై.వి.రమణమూర్తి, వి.నాగేశ్వరరావు, రాంబాబు, సుబ్రహ్మణ్యం, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇనుప గుండు విసిరే పోటీ

అవనిగడ్డ గ్రామీణం: పాత ఎడ్లంకలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉత్సాహంగా సాగిన ఇనుప గుండు విసిరే పోటీలను ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. 30 మంది యువకులు పాల్గొనగా కన్నా నాగరాజు మొదటి స్థానం, మునిపల్లి చినబాబు ద్వితీయ, కన్నా శశాంక తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. సొంత నిధులతో పోటీలు నిర్వహించిన పంచాయతీ ఈవో రోహిత్‌కుమార్‌ను అభినందించారు.

ఉద్యం రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న అధికారి వై.నాగేంద్ర భూపాల్

నాగాయలంక, న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల నిర్వాహకులు ఉద్యం రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక అధికారి వై.నాగేంద్ర భూపాల్ కోరారు. నాగాయలంక స్త్రీ శక్తి భవన్ సమావేశ మందిరంలో డ్వాక్రా మహిళలకు ఈమేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. రాయితీలు పొందేందుకు ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి అన్నారు. ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడారు.

8వ వర్ధంతి

తరతరాలుకు తరగని మంచితనం, మధురిమలను పంచి ఇచ్చిన మానవతామూర్తి. మీరు భువి నుండి దివికేగి నేటికి 8 సం॥లు గడిచిందన్న చేదు నిజాన్ని నమ్మలేకున్నాము. భౌతికంగా మీరు మా మధ్య లేకున్నా, మీ జ్ఞాపకాలు చిరకాలం మా హృదయాల్లో చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మ శాంతికై భగవంతుని కోరుకుంటూ..

భర్త: కోన దుర్గాప్రసాదరావు

కీ॥శే॥ శ్రీమతి కోన యశోధర
కృష్ణలంక, విజయవాడ
జననం: 4-5-1954 మరణం: 10-1-2018

కుమార్తెలు: వైశెట్టి సునీత, నిమ్మల వాసవి
అల్లుళ్ళు: శ్రీధర్, భక్త శివకుమార్ (U.S.A)
మనుమలు: సాయి అనురాగ్, అఖిల్
మనుమరాండ్రు: సాత్విక, సాహితి

శిక్షణలో పాల్గొన్న రైతులు

వెలివోలులో రైతులకు శిక్షణ

చల్లపల్లి: పట్టు పురుగుల పెంపకం, అపరాల పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై చల్లపల్లి మండలం వెలివోలులో రైతులకు శుక్రవారం శిక్షణ నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ కె.శ్రీనివాసరావు, ఎన్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు 47 అర్జీలు

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రజాదర్బార్ నిర్వహించారు. 47 అర్జీలను స్వీకరించారు. కూటమి నాయకులు పరుచూరి సుభాష్‌చంద్రబోస్, లక్ష్మణ్ శ్రీకాంత్, సర్పంచి రాచూరి ప్రసాద్‌బాబు, తహసీల్దారు విజయప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు, ఎస్సై ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రి న్యాయం చేశారు'


డాక్టర్ సుధాకర్, తోట చంద్రయ్య చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న తెదేపా నేతలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో జగన్ అరాచకాలకు బలైన డాక్టర్ సుధాకర్, తోట చంద్రయ్య కుటుంబాలను ముఖ్యమంత్రి ఆదరించి న్యాయం చేశారని తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు చెప్పారు. ఈమేరకు శుక్రవారం సుధాకర్, చంద్రయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీజీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీజీవోల సంఘం, దివి యూనిట్ క్యాలెండర్‌ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. దివి యూనిట్ అధ్యక్షుడు బి.రాజేంద్రకుమార్, కార్యదర్శి ఎస్.సురేష్, ఉపాధ్యక్షులు మస్తాన్‌రావు, అనిల్‌బాబు, కోశాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

పామర్రు, న్యూస్‌టుడే: పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర ప్రసాద్ డిమాండ్ చేశారు. కేడీసీసీ బ్యాంకు ఆవరణలో నిరాహార దీక్ష చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం తెలియజేశారు. నాయకులు నాగభూషణం, ఉద్యోగులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, ప్రసాద్, సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు 'గోకులం' ప్రాజెక్టుతో భరోసా

గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ బాలశౌరి, పక్కన ఎమ్మెల్యే మండలి

మెరకగౌడపాలెం(కోడూరు), న్యూస్‌టుడే: 'గోకులం' ప్రాజెక్టు పేద కుటుంబాలకు భరోసాగా నిలుస్తుందని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. కోడూరు శివారు మెరకగౌడ పాలెంలో 'గోకులం' షెడ్డును ఎంపీ శుక్రవారం ప్రారంభించారు. రూ.2లక్షలు ధరగా ఉన్న గోకులం యూనిట్‌ని అర్హత గల రైతు కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నేతలు వెంకట్రామ్, వెంకటేశ్వరరావు, మర్రే గంగయ్య, కోట రాంబాబు, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు. ❖ స్థానిక మెరకగౌడపాలెంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న సిమెంటు రహదారిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను మెరకగౌడపాలెం ప్రాంతవాసులు కోరారు. దీంతో రహదారిని పూర్తి చేయాలని ఎంపీడీవో జి.సుధాప్రవీణ్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.

శ్రీఅద్దంకి నాంచారమ్మ ఆలయంలో పూజలు

ఆలయంలో విజయానంద గిరి స్వామీజీ

విశ్వనాథపల్లి(కోడూరు), న్యూస్‌టుడే: కోడూరు మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలోని శ్రీఅద్దంకి నాంచారమ్మ అమ్మవారిని పెద్దకళ్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ విజయానంద గిరి స్వామీజీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హిందూ ధర్మం గురించి భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తోట వెంకట సూర్య నరసింహారావు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీకొండలమ్మ ఆలయంలో వేలంపాట

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థానంలో సేవల నిమిత్తం శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో వేలం పాట నిర్వహించారు. కెమెరాతో ఫొటోలు తీసి విక్రయించుకునేందుకు, భక్తులు సమర్పించిన మినుములు అమ్మకాలకు సంబంధించి హెచ్చు ధరకు పాడుకున్నారని ఈవో కొండలరావు వెల్లడించారు. ఛైర్మన్ ఈడే మోహన్, సభ్యులు రవీంద్రబాబు, సుగుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గీతా మందిరంలో గోపూజ

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి శ్రీఆర్యవైశ్య సంఘ భవనం గీతామందిరంలో గోపూజ నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి వరదా హరిగోపాల్, తమ్మన సతీష్‌కుమార్, కొల్లిపర సాంబశివరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆలయ అభివృద్ధి పనులకు విరాళం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అవనిగడ్డకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొమ్మినేని ఉమామహేశ్వరరావు సర్పంచి దాసరి విజయ్‌కమార్ ద్వారా రూ.10,500లను అందజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండలి భవన్నారాయణ పాల్గొన్నారు.

నేత్ర దానంతో మరో ఇద్దరికి చూపు!



నాగాయలంక, న్యూస్‌టుడే: స్థానిక 10వ వార్డుకు చెందిన **ఈదర హనుమాయమ్మ** (75) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కళ్లు మరో ఇద్దరికి చూపునిస్తాయని సదుద్దేశంతో నేత్రదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. మండవ మధుసూదనరావు ప్రోత్సాహంతో సుదర్శి మానవత సేవా సంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కనగంటి నారాయణల ఆధ్వర్యంలో విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రాలను దానం చేశారు. టెక్నీషియన్ మహేష్, సిబ్బంది శుక్రవారం మృతురాలి కళ్ల నుంచి కార్నియాలు సేకరించారు.

పాస్‌పుస్తకాల్లో తొలగని తప్పులు


పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న తహసీల్దారు శ్రీనునాయక్

పెదపారుపూడి, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు మాత్రం తొలగలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామసభలలో రైతులకు ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు ముద్రించారని ఆరోపిస్తున్నారు. వానపాములలో, జమీదింటకుర్రులో, కొర్నిపాడు, రావులపాడు పాస్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తహసీల్దారు శ్రీనునాయక్ తెలిపారు. సర్పంచులు శివరాం, రమేష్, నీటిసంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, విశ్వేశ్వరరావు, ఆర్.ఐ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బండికోళ్లంక ముఖద్వారం వద్ద స్టాపర్ల ఏర్పాటు

మోపిదేవి: జాతీయ రహదారి 216 బండికోళ్లంకకు వెళ్లే రహదారి సమీపంలో వాహనాల వేగాన్ని తగ్గించి, ప్రమాదాలు జరగకుండా ఎస్.ఐ గౌతమ్‌కుమార్ స్టాపర్లు ఏర్పాటు చేశారు. గతంలో ఇక్కడికి సమీపంలో ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో వీటిని ఏర్పాటు చేశారు.

జూద శిబిరంపై దాడి

మోపిదేవి(అవనిగడ్డ గ్రామీణం): మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ కొత్తపాలెంలో చిత్తులాట ఆడుతున్న వారిపై మోపిదేవి ఎస్సై గౌతమ్ కుమార్ నేతృత్వంలో పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో చిత్తులు ఆట ఆడుతున్న ఐదుగురు వ్యక్తుల నుంచి 4 ద్విచక్ర వాహనాలు, 3 సెల్ ఫోన్లు, రూ.10,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పెదపారుపూడి బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 3640), మెయిన్ రోడ్డు, పెదపారుపూడి, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521263. Email id: iob3640@iob.in, Mob : 8925953640 / 9848811322

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ కోపూరి ఠాగూర్ కుమార్ (ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి : శ్రీ కె. మధుసూదనరావు, డి.నెం. 4/4, పాత ఆర్.ఎస్.నెం.203/1, కొత్త ఆర్.ఎస్.నెం.203/8, పెదపారుపూడి, కృష్ణాజిల్లా, పిన్ - 521263.

NPA తేది. 02.12.2022, డిమాండ్ నోటీసు తేది : 21.12.2022, ఎక్నాలెడ్జిమెంట్ డిమాండ్ నోటీసు తేది : 21.12.2022

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.21.12.2022 నాటికి రూ.12,06,337/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 02-03-2023, స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: 07.03.2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.12,24,527/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్ - 521263, కృష్ణాజిల్లా, పెదపారుపూడి గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం.203/1, కొత్త ఎస్.నెం.203/8, డి.నెం.4/4లోని 123 చ॥గ॥ల విస్తీర్ణంతో గల నివాస ఇల్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : శ్రీరంగం శ్రీనివాస చక్రవర్తి గారి ఆస్తి - 46", దక్షిణం: పంచాయితీ బజారు - 24", పడమర : పాలడుగు చంద్రశేఖరరావు గారి స్థలం - 46", ఉత్తరం: గోగినేని మధుసూదనరావు గారి స్థలం మరియు ఉమ్మడి బజారు - 24". అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు.

రిజర్వుధర: రూ.8,80,000/- ధరావత్తు ధర : రూ.88,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

వేలం తేది మరియు సమయం: తేది.29-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 29-01-2026, మధ్యాహ్నం 1.00 గంటలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.10-01-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:10-01-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.29-01-2026, మ॥ 1.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రొపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పెదపారుపూడి బ్రాంచ్, మెయిన్ రోడ్డు, పెదపారుపూడి గ్రామం & మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521263. ఫోన్ నెం.: 9848811322 / 8925953640 & Email id: iob3640@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డ్ ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనివేళ సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 09-01-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మిని ఆర్ఎసిపిసి, యస్.వాణి టవర్స్, మొదటి అంతస్థు, హనుమాన్‌జంక్షన్ రోడ్, నూజివీడు-521 201.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు)

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత/లు 1) శ్రీమతి యలమంచలి రాజ్యలక్ష్మీ భర్త: విజయ సారధి 2) శ్రీ యలమంచలి విజయ సారధి తండ్రి: మోహనరావు బ్యాంక్ నుండి వారు పొందిన ఋణ సదుపాయముల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు మరియు ఋణ ఖాతాలు నిరర్థక ఆస్తులు (యన్‌పిఏ) గా వర్గీకరించబడినవని ఈ ప్రకటనమూలముగా తెలియచేయుటమైనది. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 యొక్క 13(2) విభాగం పరిధిలో వివరంగా తెలిపిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడినవి. కానీ అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి అందువలన వాటికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయుటమైనది.

వ.నెం.	ఋణగ్రహీత(లు) పేర్లు	ఆస్తుల వివరములు / అమలు చేయవలసిన సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీసు తేది	ఎన్‌పిఏ తేది	బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి)
1.	1) శ్రీమతి యలమంచలి రాజ్యలక్ష్మీ భర్త: విజయ సారధి 2) శ్రీ యలమంచలి విజయ సారధి తండ్రి: మోహనరావు ప్లాట్ నెం.113, శాంతి నగర్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301 అకౌంట్ నెంబర్లు: హెచ్‌యల్: 42236374997, టాప్‌అప్: 37170487415, టాప్‌అప్: 37247534165	శ్రీమతి యలమంచలి రాజ్యలక్ష్మీ భర్త: విజయ సారధి & శ్రీ యలమంచలి విజయ సారధి తండ్రి: మోహనరావు గార్లకి చెందినది: కృష్ణా జిల్లా, గుడివాడ, వలివర్తిపాడు గ్రామం, ఆర్‌యస్ నెం.174/10, గణేష్ హోర్మోని, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.113, ప్లింత్ ఏరియా 1204 చ॥అడుగులు, కామన్ ఏరియా 246 చ॥అడుగులు, కారు పార్కింగ్ 100 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 3487.76 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 55 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనము యొక్క రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.1698/2014, తేది:10-04-2014, గుడివాడ జెయస్ఆర్ఒ, కృష్ణా జిల్లా. భవనము హద్దులు: తూర్పు: కొసరాజు కిరణ్మయి యొక్క ఆస్తి-204.3 చ॥అడుగులు, దక్షిణం: కె. రామచంద్రారావు యొక్క ఆస్తి-155.0 చ॥అడుగులు, పడమర: 40 అడుగుల వెడల్పుగల మాస్టర్ ప్లాన్ రోడ్డు-201.0 చ॥అడుగులు, ఉత్తరం: పల్లి ప్రసన్న లక్ష్మీ యొక్క ఆస్తి-155.0 చ॥అడుగులు. ఫ్లాట్ నెం.113 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: వరండా & ఓపెన్ టు స్కై.	05-01-2026	02-01-2026	తేది:03-01-2026 నాటికి రూ.45,96,873/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలగునవి

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు చేపట్టటమైనది. పైన తెలిపిన ఋణగ్రహీత/లు మరియు / లేదా హామీదారు/లు (వర్తించునది) ను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 దినముల లోగా బకాయి మొత్తమును చెల్లించ వలసినదిగా కోరటమైనది. అట్లు చెల్లించని ఎడల, నోటీసు తేదీ నుండి 60 దినములు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 యొక్క 13వ విభాగంలోని (4)వ ఉప-విభాగం పరిధిలో తదుపరి చర్యలు చేపట్టబడతాయి. సదరు చట్టం యొక్క 13వ విభాగంలోని (8)వ ఉప-విభాగం పరిధిలోని నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం కలదని ఋణగ్రహీతలకు సూచించటమైనది.

తేది: 05-01-2026, ప్రదేశం: నూజివీడు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు • అవనిగడ్డ

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శనివారం మొవ్వ, గూడపాడు, నరసన్నపాలెం, మొవ్వపాలెం, వేములమడ, మూలపాలెం, కొండవరం గ్రామాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ విద్యుత్ నిలిపివేస్తున్నట్లుగా ఏఈ గోవిందరావు తెలిపారు.
తోట్లవల్లూరు: భద్రిరాజుపాలెం, బొడ్డపాడు, చినపులిపాక, వల్లూరుపాలెం గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ దేవదాసు తెలిపారు.
మంటాడ (పమిడిముక్కల): శనివారం పమిడిముక్కల విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 వరకు, కృష్ణాపురం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ గోవిందరావు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

అయ్యంకి (కూచిపూడి), న్యూస్‌టుడే: పీఏసీఎస్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధికి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణారావు మొవ్వ బ్రాంచ్ పరిధిలోని సంఘ సీఈవోలు కలిసి శుక్రవారం వినతిపత్రం అందించారు. స్పందించిన మంత్రి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. నాయకులు సత్యనారాయణ, రమణ, రవి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

మర్రిపాలెం(నాగాయలంక), న్యూస్‌టుడే: మర్రిపాలెం సచివాలయంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ వీరాంజనేయ ప్రసాద్, ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి విజయకుమారి బహుమతులు అందజేశారు.

ప్రభుత్వ డ్రెయిన్... ప్రైవేటు పెత్తనం

విన్నకోట(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే

అదో ప్రభుత్వ డ్రెయిన్... లక్షలు వ్యయం చేసి కొద్ది నెలల కిందటే తవ్వారు. ఆ డ్రెయిన్ గట్టున వెళ్తే పక్క మండలాన్ని త్వరగా చేరుకోవచ్చు. కానీ ఆ దారి వెంట ఎవరినీ వెళ్లనీయడం లేదు. ఇది మండలంలోని విన్నకోట పోల్‌రాజ్ డ్రెయిన్ గట్టు గుట్టు. ఈ డ్రెయిన్ వెంబడే ఆకుపచ్చని పరదాలు భారీగా కట్టేశారు. వెనుక డ్రెయిన్ ఏ మాత్రం కన్పించదు. గట్టున వెళ్లకుండా ఆదిలో ప్రభుత్వం నిర్మించిన వంతెన వద్ద ఏకంగా భారీ గేటును ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రాంత రైతులు, ఎస్సీ వర్గీయులు తమ పశువులను మేపేందుకు గట్టుకు వెళ్లడానికి లేదు. ముదినేపల్లి మండలం కోడూరుకు వెళ్లడానికి వాహన, పాదచారులకు అనుమతి లేదు. ఎవరైనా గేటు దాటి లోపలికి వెళ్తే కర్రలతో మనుషులు (భీమవరం వాళ్లు) వచ్చి బెదిరింపులకు దిగుతారు. ఈ డ్రెయిన్ గట్టుకు మరో పక్కన భీమవరానికి చెందిన ఓ వ్యక్తి రొయ్యలు, చేపల పెంపకం చేయడమే ఈ ప్రాంతవాసులకు సంకటంగా మారింది. దీనిపై డ్రెయినేజీ ఏఈఈ కుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తాను గురువారం ఈ ప్రాంతం పరిశీలించానని, వాటిని తొలగించాలని సూచించానని, లేకుంటే తామే ధ్వంసం చేస్తామని స్పష్టం చేశానని, ఇక నోటీసులు ఇస్తానని వెల్లడించారు.

డ్రెయిన్ గట్టుకు కట్టిన పరదాలు

వంతెన వద్ద గేటు పెట్టేసి....

పందేలకు రెడీ

సంక్రాంతి జూదాలకు సర్వం సిద్ధం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి జూదాలకు నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కోడి పందేలు చట్టరీత్యా నేరమని ప్రచార పోస్టర్లు ఆవిష్కరిస్తూ హెచ్చరికలు చేసినా ఫలితం లేదు. పోలీసుల హెచ్చరిక బోర్డులను తొలగించి మరీ రాజకీయ నేతల అండదండలతో జూదాల బరులు సిద్ధం చేస్తున్నారు. గుడివాడ నియోజకవర్గంలో కోడి పందేలకు రాష్ట్ర వ్యాప్తంగా ఓ క్రేజుంది. గతంలో వైకాపా నేత ఆధ్వర్యంలో గుడివాడలో భారీగా జూదాలు నిర్వహించారు. దీనికి దేశవ్యాప్తంగా చాలా మంది హాజరయ్యారు. ఇక్కడ జరిగే కోడి పందేలు, కోత ముక్క, గుండాట, చిత్తుల ఆటల్లో కోట్ల రూపాయలు చేతులు మారతాయి. ఈ ఏడు సంక్రాంతి జూదాలకు గుడివాడ నియోజకవర్గంలో సుమారు 12 చోట్ల అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో బరులను సిద్ధం చేస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా గుడివాడలోని బైపాస్ రోడ్డులో కోడి పందేలకు ఓ యువ నాయకుడు భారీ బరులను సిద్ధం చేస్తున్నారు. స్టేజి, దాని చుట్టూ వీఐపీలు, సాధారణ ప్రజలకు విడివిడిగా గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. రకరకాల ఆహారం, మద్యం అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. గుడివాడ శివారు టిడ్కో కాలనీ వద్ద మండల పార్టీ నేతలు కోడి పందేల బరులు ఏర్పాటు చేస్తున్నారు. గుడ్లవల్లేరు మండలంలో గుడ్లవల్లేరు, డోకిపర్రు, వేమవరం, కవుతరం, కూరాడ తదితర గ్రామాలలో, నందివాడ మండలంలోని పోలుకొండ, పుట్టగుంట, నందివాడ గ్రామాలలో భారీగా సంక్రాంతి జూదాలకు అధికార పార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు.

టిడ్కో కాలనీ సమీపంలో...

గుడివాడ బైపాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేస్తున్న బరి

ఆకర్షణీయమైన బహుమతులు

గుడివాడ నియోజకవర్గంలోని పలు సంక్రాంతి జూదాల బరులలో ఆకర్షణీయమైన బహుమతులను ఏర్పాటు చేస్తున్నట్లు జనం నోట నానుతోంది. కోడి పందేల్లో వరుసగా పలు ఆటలు గెలిస్తే బుల్లెట్ లాంటి వాహనాలు, పలు రకాల వస్తువులు బహుమతిగా ఇస్తున్నట్లు పలువురు చెబుతున్నారు.

ఊరంతా సంక్రాంతి సందడి

పామర్రు హితమ్ పాఠశాలలో గోదా కల్యాణం

కూచిపూడిలోని వేదిక్ శ్రీమేధా పబ్లిక్ స్కూలులో..

అడ్డాడ శ్రీ అరవింద విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ హైస్కూల్లో..

సీపీఐ సీనియర్ నాయకుడు బాబూరావు మృతి

పెదముత్తేవి (కూచిపూడి), న్యూస్‌టుడే: తొలితరం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు, నీటి సంఘ మాజీ అధ్యక్షులు నర్రా బాబూరావు(90) స్వగ్రామమైన పెదముత్తేవిలో గురువారం రాత్రి మరణించారు. ఆయన అంతిమయాత్రను శుక్రవారం నిర్వహించారు. ఆయన చల్లపల్లి భూపోరాట ఉద్యమంలో పాల్గొన్నారు. నేతలు అడ్డాడ ప్రసాద్‌బాబు, రామలింగేశ్వరరావు, సర్పంచి ఉప్పలపాటి నాగలక్ష్మిప్రసన్న, నర్రా చక్రధర్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నారాయణరావు, చంద్రశేఖరరావు, రామారావు, బి.శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు.

నర్రా బాబూరావు, అరుణ పతాకాలతో అంతిమయాత్ర నిర్వహిస్తూ...

ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ ముఖ్యం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా సరిచేసుకోవాలని ఈఆర్‌వో శ్రీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. తహసీల్దారు శ్రీను నాయక్, ఆర్.ఐ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈఆర్‌వో శ్రీదేవి

మొవ్వ (కూచిపూడి): మొవ్వ మండలంలో 54 పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితాలోని పాత నలుపు, తెలుపు చిత్రాల స్థానంలో రంగుల చిత్రాలు శనివారం సాయంత్రం లోపు పెట్టాలని పామర్రు నియోజకవర్గ ఎన్నికల అధికారిణి, డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రం అధికారులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మస్తాన్, సీనియర్ అసిస్టెంట్ రామమోహనరావు, ఆర్ఐ విజయదుర్గ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై సమావేశం

పమిడిముక్కల: ప్రకృతి వ్యవసాయంపై నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక మహిళా మండళ్ల సమైక్య సమావేశం శుక్రవారం పమిడిముక్కలలో జరిగింది. మండల వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి, అధికారులు శ్రీవనుష్, నిర్మల, ధర్మరాజు, మండల వ్యవసాయ విస్తరణాధికారి సునీల్ గవాస్కర్, ఏపీఎం లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

తోట్లవల్లూరు: చదువుతోనే మంచి భవిష్యత్తు అని ఎంఈవో 1, 2 వెంకటేశ్వరరావు, సురేష్ పేర్కొన్నారు. ఎస్.టి.యు రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో, దాత దేవరపల్లి బాబూరావు సహకారంతో పదో తరగతి వారి కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను మండలంలోని నాలుగు పాఠశాలల్లో 200 మందికి శుక్రవారం అందజేశారు. ఎస్.టి.యు జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానుయేలు, నాయకులు ముతాహర్ అలీ, నాగేశ్వరరావు, శివనాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఉపకరణాల పంపిణీ

పెదపారుపూడి: 'కలెక్టర్ సంకల్పం' పేరుతో అందిస్తున్న ఉపకరణాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు శ్రీను నాయక్ అన్నారు. పెదపారుపూడిలోని బాలుర వసతి గృహంలో ఉపకరణాలను అందజేశారు. ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం - ప్రభుత్వ ధ్యేయం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట గురుమూర్తి స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్‌లో పేర్కొన్నారు. దర్బార్‌లో వివిధ సమస్యలపై 40 అర్జీలు రాగా అందులో 16 అక్కడికక్కడే పరిష్కరించారు. మండల తెదేపా అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్, ఎమ్మెల్యే తమ్ముడు వర్ల చైతన్య, తహసీల్దార్ కుసుమకుమారి, డిప్యూటీ ఎంపీడీవో శ్యాంసన్‌బాబు, మండల పరిషత్తు ఏవో ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి

పాలకాయతిప్పలో ఔట్‌ఫాల్ స్లూయిస్ దెబ్బతిన్న తీరును శాస్త్రవేత్తల బృందానికి వివరిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ - న్యూస్‌టుడే, కోడూరు

దరఖాస్తు చేశారా ?

- ఐపీఆర్‌సీలో అప్రెంటిస్ ఖాళీలు (100)
  ఇంటర్వ్యూ తేదీ: 11.01.2026
- ఎన్‌హెచ్‌ఐడీసీఎల్‌లో అసోసియేట్స్ పోస్టులు (64)
  చివరి తేదీ: 12.01.2026

ప్రాక్టీస్ బిట్స్

జనరల్ స్టడీస్ - భౌతికశాస్త్రం

1. 20మీ.ఎత్తు ఉన్న భవనం పైనుంచి 0.5కిలోల బంతిని వదిలారు. అది నేలను తాకే ముందు దాని గతిశక్తి?
   1) 50J 2) 70J 3) 190J 4) 100J
2. 40 కిలోల బరువున్న ఒక అమ్మాయి 5 మీటర్ల ఎత్తు ఉన్న మెట్ల వరుసను 4 సెకన్లలో ఎక్కేస్తుంది. ఈ క్రమంలో ఆమె పొందే సామర్థ్యం?
   1) 200W 2) 500W 3) 250W 4) 100W
3. తలపై 50 కిలోల బరువు మోసే వ్యక్తి కదలకుండా నిశ్చలంగా ఉన్నాడు. అతడు చేసే పని?
   1) 25J 2) 10J 3) 0 4) 50J
4. వర్షాకాలంలో రోడ్లపై పడిన నూనెపై రంగులు కనబడటానికి కారణం?
   1) కాంతి విక్షేపణ 2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) కాంతి పరిక్షేపనం 4) కాంతి వ్యతికరణం
5. కిందివాటిలో సరికానిది?
   ఎ) పొగమంచు పట్టినపుడు వీధి దీపాల చుట్టూ కనిపించే రంగులు వలయాలకు కారణం - ధ్రువణం
   బి) అతిధ్వనులతో చేసే స్కానింగ్ ప్రక్రియ ద్వారా శరీర అంతరనిర్మాణం తెలుసుకోవడం - వివర్తనం
   సి) 3డీ ఫొటోగ్రఫీని హోలోగ్రఫీ అంటారు.
   డి) రాత్రిపూట ఆకాశం నల్లగా ఉంటుంది. కారణం కాంతి లేక పరిక్షేపణం జరగకపోవడం.
   1) ఎ 2) ఎ, సి 3) ఎ, డి 4) ఎ, బి

సమాధానాలు: 1-4; 2-2; 3-3; 4-4; 5-1.

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ఇంటి ఖర్చుల లెక్కలు, వ్యాపార లావాదేవీలు, సమయపాలన, ఏదైనా నిర్ణయం తీసుకోవడం తదితర నిత్య జీవిత వ్యవహారాల్లో కూడికలు, తీసివేతలు, భాగహారాలు, గుణకారాల వంటి గణిత పద్ధతులను తప్పకుండా ఉపయోగించాల్సి వస్తుంది. ఈ క్రమంలో సంఖ్యల మధ్య సంబంధాలను గ్రహించి, గణిత సూత్రాలను వాడి సమస్యలను తార్కికంగా పరిష్కరిస్తుంటారు. ఆ ప్రక్రియలనే సంఖ్యా పరిక్రియలు అంటారు. ఇందులో ఇచ్చిన ప్రశ్నలోని సంఖ్యల మధ్య నిర్దిష్ట నియమం లేదా నమూనా ఉంటుంది. దానిని గుర్తించి, ప్రశ్నకు అన్వయించి సమాధానాన్ని కనుక్కుంటే సులభంగా మార్కులు సాధించుకోవచ్చు. ఇందులో భాగంగా నంబర్ సిరీస్, మిస్సింగ్ నంబర్లు, సంఖ్యా సాదృశ్యం, గణిత గుర్తుల మార్పులపై పోటీ పరీక్షల్లో ప్రశ్నలు వస్తుంటాయి. వాటికి వేగంగా జవాబులు రాయాలంటే ప్రాథమిక గణిత సూత్రాలు, వర్గాలు, ఘనాలు, ప్రధాన సంఖ్యల మొదలైన వాటి గురించి అభ్యర్థులు తెలుసుకోవాలి.

గుర్తించి.. అన్వయించి.. కనిపెడితే!



సంఖ్యా పరిక్రియలు

సాధారణంగా గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు అనేవి ప్రాథమిక పరిక్రియలు. వీటిని వివిధ రకాల సంఖ్యలపై అనువర్తింపజేసి పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతారు. మొదటి రెండు పదాల్లో ఉపయోగించిన నియమాన్ని గుర్తించి, దానిని ఇచ్చిన ప్రశ్నకు అనువర్తింపజేయడం ద్వారా సమాధానాన్ని గుర్తించవచ్చు.

జనరల్ స్టడీస్ - రీజనింగ్

మాదిరి ప్రశ్నలు

1. $5 @ 3 = 34, 7 @ 2 = 53$ అయితే $10 @ 6 = ?$
1) 64 2) 100 3) 36 4) 136

వివరణ: $a @ b = a^2 + b^2$ ని అనుసరించి
$5 @ 3 = 5^2 + 3^2 = 25 + 9 = 34$
$7 @ 2 = 7^2 + 2^2 = 49 + 4 = 53$
$10 @ 6 = 10^2 + 6^2$
$= 100 + 36 = 136$ జ: 4

2. $23 \# 21 = 22, 57 \# 25 = 41$ అయితే $36 \# 18 = ?$
1) 27 2) 54 3) 28 4) 45

వివరణ: $a \# b = \frac{a+b}{2}$ ని అనుసరించి
$23 \# 21 = \frac{23+21}{2} = \frac{44}{2} = 22$
$57 \# 25 = \frac{57+25}{2} = \frac{82}{2} = 41$
$36 \# 18 = \frac{36+18}{2} = \frac{54}{2} = 27$ జ: 1

3. $9 \star 4 = 173, 12 \star 6 = 330$ అయితే $17 \star 4 = ?$
1) 440 2) 441 3) 445 4) 454

వివరణ: $a \star b = (a+b)^2 + b$ ని అనుసరించి
$9 \star 4 = (9+4)^2 + 4 = 13^2 + 4 = 169 + 4 = 173$
$12 \star 6 = (12+6)^2 + 6 = 18^2 + 6 = 324 + 6 = 330$
$17 \star 4 = (17+4)^2 + 4 = 21^2 + 4 = 441 + 4 = 445$ జ: 3

4. $16 ₹ 8 = 192, 10 ₹ 11 = 111$ అయితే $15 ₹ 4 = ?$
1) 301 2) 181 3) 201 4) 221

వివరణ: $a ₹ b = a^2 + b^2 - ab$ ని అనుసరించి
$16 ₹ 8 = 16^2 + 8^2 - 16 \times 8 = 256 + 64 - 128 = 320 - 128 = 192$
$10 ₹ 11 = 10^2 + 11^2 - 10 \times 11 = 100 + 121 - 110 = 221 - 110 = 111$
$15 ₹ 4 = 15^2 + 4^2 - 15 \times 4 = 225 + 16 - 60 = 241 - 60 = 181$ జ: 2

5. $20 \$ 10 = 27000, 5 \$ 3 = 512$ అయితే $15 \$ 5 = ?$
1) 6200 2) 9000 3) 8000 4) 27000

వివరణ: $a \$ b = (a+b)^3$ ని అనుసరించి
$20 \$ 10 = (20+10)^3 = 30^3 = 27000$
$5 \$ 3 = (5+3)^3 = 8^3 = 512$
$15 \$ 5 = (15+5)^3 = 20^3 = 8000$ జ: 3



6. $75 + 25 = 2500, 26 + 24 = 625$ అయితే $14 + 16 = ?$
1) 525 2) 445 3) 625 4) 225

వివరణ: $a + b = \left(\frac{a+b}{2}\right)^2$ ని అనుసరించి
$75 + 25 = \left(\frac{100}{2}\right)^2 = 50^2 = 2500$
$26 + 24 = \left(\frac{50}{2}\right)^2 = (25)^2 = 625$
$14 + 16 = \left(\frac{30}{2}\right)^2 = 15^2 = 225$ జ: 4

7. $143 - 123 = 6, 256 - 122 = 56$ అయితే $786 - 234 = ?$
1) 213 2) 312 3) 321 4) 322

వివరణ: $abc - def = a \times b \times c - d \times e \times f$ ని అనుసరించి
$143 - 123$
$= 1 \times 4 \times 3 - 1 \times 2 \times 3$
$= 12 - 6 = 6$
$256 - 122 = 2 \times 5 \times 6 - 1 \times 2 \times 2$
$= 60 - 4 = 56$
$786 - 234 = 7 \times 8 \times 6 - 2 \times 3 \times 4$
$= 336 - 24 = 312$ జ: 2



8. $72 \div 8 = 136, 84 \div 10 = 184$ అయితే $146 \div 3 = ?$
1) 155 2) 515 3) 115 4) 511

వివరణ: $a \div b = a + b^2$ ని అనుసరించి
$72 \div 8 = 72 + 8^2 = 72 + 64 = 136$
$84 \div 10 = 84 + 10^2 = 84 + 100 = 184$
$146 \div 3 = 146 + 3^2 = 146 + 9 = 155$ జ: 1



9. $7 \times 5 \times 3 = 101, 4 \times 6 \times 2 = 60$ అయితే $8 \times 9 \times 10 = ?$
1) 1245 2) 1145 3) 1415 4) 1545

వివరణ: $a \times b \times c = a^2 + b^2 + c^3$ ని అనుసరించి
$7 \times 5 \times 3 = 7^2 + 5^2 + 3^3$
$= 49 + 25 + 27$
$= 49 + 52 = 101$
$4 \times 6 \times 2 = 4^2 + 6^2 + 2^3$
$= 16 + 36 + 8 = 60$
$8 \times 9 \times 10 = 8^2 + 9^2 + 10^3$
$= 64 + 81 + 1000 = 1145$ జ: 2

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

సీనియర్ ఇంటర్ వృక్షశాస్త్రం

బ్యాక్టీరియమ్‌లు

ఫైనల్ పరీక్షలు 2026 - ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

2 మార్కులు



1. మానవుడి పేగుల్లో సాధారణంగా నివసించే బ్యాక్టీరియమ్ ఏది? దానిని జీవ సాంకేతికశాస్త్రంలో ఎలా ఉపయోగిస్తారు?
   జ: 1) ఎశ్చరీషియాకోలై (ఎ.కోలై) 2) ఇన్సులిన్ హార్మోన్ తయారీలో ఉపయోగిస్తారు.
2. బహురూప బ్యాక్టీరియమ్‌లు అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.
   జ: వాతావరణ పరిస్థితి, లభ్యమయ్యే పోషకాలను బట్టి వాటి ఆకారాన్ని మార్చుకునే బ్యాక్టీరియమ్‌లను బహురూప బ్యాక్టీరియమ్‌లు అంటారు. ఉదా: అసిటో బ్యాక్టర్
3. లైంగిక పైలస్ అంటే ఏమిటి? వాటి విధిని తెలపండి.
   జ: 1) బ్యాక్టీరియమ్‌లో సంయుగ్మం జరగడానికి కావలసిన సంయుగ్మనాళాన్ని లైంగిక పైలస్ అంటారు. 2) దాత కణం నుంచి DNAను గ్రహీత కణంలోకి బదిలీ చేయడానికి సంయుగ్మ నాళం తోడ్పడుతుంది.
4. జీనోఫోర్ అంటే ఏమిటి?
   జ: బ్యాక్టీరియమ్‌లోని ప్రధాన జన్యుపదార్థాన్ని జీనోఫోర్ అంటారు. ఇది రెండు పోగుల వలయాకార DNA.
5. ప్లాస్మిడ్ అంటే ఏమిటి? దాని ప్రాముఖ్యత?
   జ: 1) బ్యాక్టీరియం కణద్రవంలో అదనంగా ఉన్న చిన్న వలయాకార రెండు పోగుల DNAను ప్లాస్మిడ్ అంటారు. 2) జెనిటిక్ ఇంజినీరింగ్‌లో ప్లాస్మిడ్ క్లోనింగ్ వాహకంగా ఉపయోగపడుతుంది.
6. సంయుగ్మం అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?
   జ: 1) ఈ ప్రక్రియలో రెండు సజీవ బ్యాక్టీరియమ్‌లు దగ్గరగా చేరి దాత కణం నేరుగా DNAను గ్రహీత కణంలోకి బదిలీ చేస్తుంది. 2) ఈ విధానాన్ని లెడర్‌బర్గ్, టాటమ్‌లు ఎ.కోలైలో పరిశీలించారు.
7. జన్యు పరివర్తన అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?
   జ: 1) జన్యు పరివర్తన అంటే నగ్న DNA ఖండితాలను పరిసర వాతావరణం నుంచి గ్రహించి, గ్రహీత కణంలో దాని జన్యు సమాచారం వ్యక్తమవడం. 2) గ్రిఫిత్, స్ట్రెప్టోకోకస్ న్యూమోనియేలో కనుగొన్నారు.
8. జన్యువహనం అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?
   జ: 1) బ్యాక్టీరియోఫాజ్ ద్వారా జన్యుపదార్థం ఒక బ్యాక్టీరియం నుంచి వేరొక బ్యాక్టీరియమ్‌కు బదిలీ చెందడాన్ని జన్యువహనం అంటారు.
   2) ఈ విధానాన్ని లెడర్‌బర్గ్, జిండర్‌లు సాల్మొనెల్లా టైఫిమ్యూరియమ్‌లో కనుగొన్నారు.

అనువంశికతా సూత్రాలు, వైవిధ్యత (2 మార్కుల ప్రశ్నలు)

రచయిత: టి.నాగరాజు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

బ్రాహ్మణులు ఐక్యతతో మెలగాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కమలానంద భారతీ స్వామి, కేవీఆర్ కిశోర్ తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: బ్రాహ్మణులు ఐక్యతతో మెలగాలని శ్రీభువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతీస్వామి అన్నారు. గన్నవరం శ్రీగాయత్రీ మందిరంలో బ్రాహ్మణ పరిషత్, శ్రీగాయత్రీ మందిరం సంయుక్త ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను శుక్రవారం ఆవిష్కరించారు. ప్రస్తుత హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా మెలగాలని సూచించారు. బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు కేవీఆర్ కిశోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఎస్.వి. గోపాలకృష్ణ, ఎస్.రవికుమార్, ఎన్.మోహన్, పి.విష్ణుమూర్తి, ఎన్.మోహన్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

✦ కానూరు సనత్‌నగర్‌లో కొన్ని రోజులుగా పూడిక తొలగించక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ నజీర్ సిబ్బందిని పంపి పూడిక తీత పనులు చేయించి సమస్య పరిష్కరించారు.

✦ పోరంకి బందరురోడ్డుపై చెత్తకుప్పలు తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. **కానూరు, పోరంకి, న్యూస్‌టుడే**

నిత్యావసరాల అందజేత

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం పట్టణ శివారు దావాజీగూడెం స్పందన మానసిక వికాస కేంద్రానికి స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు శుక్రవారం అందించారు. క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి రోజును పురస్కరించుకొని రూ.20 వేల నిత్యావసర సరకులు అందించినట్లు సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు.

మురుగుమయం.. రోగాల భయం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

డ్రెయినేజీలుగా ప్రైవేటు స్థలాలు

పూర్తి స్థాయి డ్రెయినేజీగా మారిన సాగర్ కాలువ

గన్నవరం నియోజకవర్గంలో పలు పంచాయతీల్లో మురుగు సమస్యకు పరిష్కారం కావడం లేదు. బాపులపాడులో పంచాయతీలో డ్రెయినేజీ సమస్య మరింత తీవ్రంగా మారింది. దీని వల్ల పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో రోజురోజుకు బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సరైన డ్రెయినేజీ లేకపోయినా అనుమతులు జారీ చేస్తుండడంతో ఇష్టానుసారం నిర్మిస్తున్నారు. దీంతో సమీపంలో ఉన్న ప్రైవేటు స్థలాల్లోకి యథేచ్ఛగా మురుగు చేరుతుందని స్థల యాజమానులు వాపోతున్నారు.

★ వేలేరు రోడ్డులో రెండు అపార్ట్‌మెంట్లు నిర్మించారు. కానీ డ్రెయినేజీ సౌకర్యం కల్పించకపోవడంతో చాలాకాలం మురుగంతా రోడ్డుపైనే ప్రవహిస్తుంది. స్థానికుల అభ్యంతరాలతో నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌అండ్‌బీ రహదారిని తవ్వి తాత్కాలిక డ్రెయినేజీ ఏర్పాటు చేసినా, సరైన అవుట్ లెట్ లేకపోవడంతో మురుగంతా ఖాళీ స్థలాల్లోకి చేరుతుంది. ఈ ఒక్కచోటే కాదు గ్రామంలో దాదాపుగా గత పదేళ్ల కాలంలో నిర్మించిన భారీ భవంతులకు సక్రమమైన డ్రైనేజీ సౌకర్యం లేదన్నది బహిరంగ రహస్యం.

★ బాపులపాడుకు నాగార్జునసాగర్ జలాలు తీసుకొచ్చే ప్రధాన కాలువ పూర్తిగా మురుగు కాలువగా మారిపోయింది. ఏళ్ల తరబడి సాగర్ జలాల జాడ లేకపోవడంతో, కాలువల వెంట నివాసం ఉంటున్న వారు మురుగు నీటిని నేరుగా కాలువలోకి మళ్లిస్తున్నారు.

★ ఇటీవల ఓ ఆక్వా సంస్థ నిర్వాహకులు తమ వాడుక నీరు బయటకు పోయేలా నిబంధనలకు విరుద్ధంగా సాగర్ కాలువను తవ్వేశారు. దీంతో సమీపంలో ఉన్న వ్యవసాయ భూములు, నివాస స్థలాల్లోకి భారీగా మురుగు చేరి స్తంభించిపోయింది.

★ రెండు జిల్లాలకు సరిహద్దుగా ఉండడంతో ఎంతో కీలకంగా ఉన్న బాపులపాడులో పంచాయతీలో దశాబ్దాలుగా డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. స్థానికుల నుంచి ఫిర్యాదులు వెళ్లినప్పుడు జేసీబీలు, పొక్లెయిన్లు ఏర్పాటు చేసి పూడిక తీయడం మినహా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నైపుణ్య శిక్షణ సద్వినియోగం చేసుకోండి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్టు ఆవరణలో యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. కేంద్రం డైరెక్టర్ అమరేశ్వర్‌రెడ్డి, ట్రస్టు డైరెక్టర్ పరదేశితో కలిసి ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నాంచారరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. ఈనెల 20 నుంచి టైలరింగ్, ఏసీ, రిఫ్రిజిరేటర్ కోర్సులు ప్రారంభమవుతాయని చెప్పారు. వివరాలకు 63042 54730, 74161 69916 నంబర్లలో సంప్రదించాలని వెల్లడించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కానూరు, పోరంకి, యనమలకుదురు, గన్నవరం గ్రామీణం, హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : మరమ్మతుల నిమిత్తం నగరంలో పలు చోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ★ కానూరు మురళీనగర్, జేఆర్‌డీ పారిశ్రామికవాడ, వినాయకనగర్, పార్థసారథిరోడ్డు, సనత్‌నగర్, ఆటోనగర్ టర్మిల్‌రోడ్డు, గౌరీశంకర్‌రోడ్డు, నవతారోడ్డులో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.

★ పోరంకి సర్కిల్ పరిధిలో బీజేఆర్‌నగర్, నిడమానూరురోడ్డు, మహాలక్ష్మీనగర్, విష్ణుపురంకాలనీ, సాయినగర్, గద్దేఆర్టీసీకాలనీ, లక్ష్మీపురంకాలనీ, సీతాపురంకాలనీ, శ్రీనివాసనగర్, కృష్ణవేణిస్కూల్‌రోడ్డు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు.

★ యనమలకుదురు పరిధిలో మెయిన్‌విలేజ్, గ్యాస్‌గోడౌన్, వీఎంఆర్‌నగర్, గణపతినగర్, శ్రీనగర్‌కాలనీ, వీఆర్‌హోమ్స్, కమ్మిలివెంకటస్వామివీధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

గన్నవరం పరిధిలో.. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గన్నవరం పట్టణం, మర్లపాలెం, విమానాశ్రయం సిటీ, చిన్నఅవుటపల్లి, దుర్గాపురం, గొల్లనపల్లి, బీబీగూడెం, గోపవరపుగూడెం.. ★ ఉంగుటూరు మండలం నందమూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు వేమండ, నందమూరు, మానికొండ, చాగంటిపాడు, చికినాల, బొకినాల, మధిరపాడు.. ★ హనుమాన్‌జంక్షన్ ఉపకేంద్రంలో సాధారణ నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు బాపులపాడు, శేరీనరసన్నపాలెం, ముందడుగు కాలనీ, కె.సీతారాంపురం, పెరికీడు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు గుడివాడ ఈఈ జి.బి.శ్రీనివాసరావు తెలిపారు.

క్రీడా స్థలం రక్షణకు చర్యలు

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: రూ.50 కోట్ల విలువైన పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా స్థలం రక్షణ ఏర్పాట్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడున్నర ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ స్థలం ఆక్రమణలకు గురి కాగా కొద్దినెలల కిందట వీటిని తొలగించారు. దీంతో ఈ క్రీడ స్థలానికి రక్షణ ఏర్పాట్లు చేయడానికి పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధి కిలారు శివకుమార్, గ్రామస్థులు పూనుకున్నారు. ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పనులు పరిశీలించి మాట్లాడారు. ఈ స్థలానికి మెరక చేయడానికి సొంత నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. స్థలానికి రక్షణ గోడ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచి లింగాల భాస్కర్, కిలారు వీర బ్రహ్మాజీ, తెదేపా నాయకులు కోయ ఆనంద్, అనుమోలు ప్రభాకరరావు, తోటకూర భాస్కర్, చిగురుపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై అర్జీల అందజేత

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు దారుల నుంచి ఎమ్మెల్యే బోడేప్రసాద్ స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని సంబంధిత శాఖలకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు, నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఈ విషయంలో అధికారులు అలసత్వం చూపరాదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే ఉద్దేశంతోనే తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజా విజ్ఞప్తులపై ఏటీఆర్(యాక్షన్ టేకెన్ రిపోర్టు) తప్పనిసరి చేశానన్నారు. రేమల్లెలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. తొలుత రూ.44 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. తర్వాత రూ.36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ క్లినిక్‌కు శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీసర్వే పూర్తిగా తప్పులతడకగా సాగిందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఎమ్మెల్యేకు నివేదించారు. వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో జోగేశ్వరరావు, నాయకులు దయాల రాజేశ్వరరావు, కొల్లూరి చంద్రకాంత్, వేములపల్లి శ్రీనివాసరావు, కలపాల రాధాకృష్ణ, యనమదల సుధాకర్, కలపాల సూర్యనారాయణ, కుమార్, వడ్లమూడి మూర్తి, కొనకాల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధకులకు ప్రోత్సాహం

పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సామాజిక సేవా సంస్థలు యోగా ప్రయోజనాలు ప్రజలకు వివరించాలని యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.సురేంద్రనాథ్ బెనర్జీలు తెలిపారు. శుక్రవారం పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగా సాధనపై అవగాహన, ప్రాథమిక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ.. యోగా శిక్షకులకు నెలకు రూ. 5 వేలు, ఉత్తమ విద్యార్థికి రూ.5 వేలు చొప్పున వ్యక్తిగత ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధి మద్దాలి సాయిబాబు, యోగా గురువులు నేరెళ్ల తులసీకృష్ణ, గుత్తి విజయకుమార్, తెదేపా మండల ఉపాధ్యక్షుడు చలవాది రాజా తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవికి సారె సమర్పణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుప్పావై పారాయణం నిర్వహిస్తున్నారు. రోజూ రంగనాథస్వామిని, గోదాదేవిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేస్తున్నారు. శుక్రవారం అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం ధర్మకర్తల కుటుంబం తరఫున కాకాని అరుణ పట్టు వస్త్రాలు అందజేశారు. అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు.

స్వామి వివేకానంద జీవితం ఆదర్శం

కానూరు, న్యూస్‌టుడే : స్వామి వివేకానంద జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజనోత్సవాల్లో భాగంగా శుక్రవారం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రవిచంద్, సాయిబాబు, శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుసభలో పాపసంకీర్తనకు సముచిత స్థానం

తంబి చిత్రపటం వద్ద ప్రార్థనలు చేస్తున్న ఫాదర్ జోసఫ్ ప్రభాకర్, జోసఫ్ తదితరులు

పెద్దఅవుటపల్లి (గన్నవరం గ్రామీణం): కథోలిక తిరుసభలో పాప సంకీర్తనకు సముచిత స్థానం ఉందని విశాఖపట్నం మేత్రాసనం ద్రాక్షారామం విచారణ గురువు ఫాదర్ జోసఫ్‌ప్రభాకర్ అన్నారు. ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి జోసఫ్ తంబి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం 'పాప సంకీర్తన- అనుగ్రహ ఆవశ్యకత' అనే అంశంపై ధ్యానిస్తూ విద్యార్థులు, యువత కోసం ప్రత్యేక జపమాల, దివ్య పూజాబలి నిర్వహించారు. జోసఫ్‌ప్రభాకర్ మాట్లాడుతూ దేవునిపై భయభక్తులతో బ్రదర్ జోసఫ్ తంబి వలే యువత మెలిగి సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకోవాలని సూచించారు. ఏర్పాట్లను ఫాదర్ జోసఫ్ పర్యవేక్షించగా.. మఠకన్యలు, సంఘ పెద్దలు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓవర్ లోడు.. జనం గోడు

కంకిపాడు, న్యూస్‌టుడే : అధిక ఇసుక లోళ్లతో స్థానికులు, వాహనచోదకులు బెంబేలెత్తిపోతున్నారు. ఐదారు అడుగుల ఎత్తులో ఇసుక నింపి తరలిస్తున్నారు. ఫలితంగా వాహనాలు వెళ్లే సమయంలో ఇసుక జారి.. వేగనియంత్రికలు, గుంతలు, అండర్ పాస్‌ల వద్ద మేట వేస్తోంది. దీంతో ఇటీవల నిర్మించిన రహదారులు కుంగిపోతున్నాయి. పక్కన ఉన్న నివాస గృహాల్లోకి ఇసుక రేణువులతో కూడిన దుమ్ము వ్యాపిస్తోంది. ప్రయాణికుల కళ్లలో ఇసుక పడి అవస్థల పడుతున్నారు. ఓవర్‌లోడు భారీ టిప్పర్లపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

భారీ జేసీబీలతో లోడింగ్

కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో భారీ జేసీబీతో 15-20 అడుగుల నుంచి ఇసుకను తోడేస్తున్నారు. ఒక్కో టిప్పరుకు అనుమతి సామర్థ్యం 22-25 టన్నులు కాగా 35-40 టన్నుల ఇసుక లోడింగ్ చేస్తున్నారు. గుత్తేదారులు, టిప్పర్ల యజమానులు చేస్తున్న చట్ట విరుద్ధ రవాణాను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. టిప్పరు పై భాగంలో పరదాలతో కప్పడం కంటి తుపుడు పనిగా చెబుతున్నారు. కొన్ని టిప్పర్లపై చాలీచాలని, చిరిగిన పరదాలు కప్పుతూ నిబంధనలను అతిక్రమిస్తున్నారు.

రోడ్డు దుస్థితి మారదా?

గుంతలతో పాలెం రోడ్డు మార్గం

నున్న, న్యూస్‌టుడే: నున్న మ్యాంగో మార్కెట్ ఎదురుగా ఉన్న రోడ్డు మార్గం పాలెం మీదుగా నూజివీడుకు వెళ్లే దారి. మ్యాంగో మార్కెట్ వద్ద రోడ్డంతా గుంతలుగా మారింది. ఈ మార్గమంతా అధ్వానంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆదర్శమూర్తులకు సత్కారం

పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే : మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే తలంపుతో దేహదానం చేసిన దంపతులు, క్రీడల్లో ప్రతిభ చూపిన వ్యక్తిని పునాదిపాడులో శుక్రవారం రాత్రి సన్మానించారు. తాడిగడప లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ ట్రస్ట్ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు 'మోటివేషన్'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వసతిగృహ నిర్వాహక ప్రతినిధి అనుమోలు వెంకటరత్నం తెలిపారు. పునాదిపాడుకు చెందిన రైతు వేమూరి అజయ్‌కుమార్, అంజలీదేవి దంపతులు దేహదానం అంగీకార పత్రాలను లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ ఎల్.ఎస్.కుమార్‌కు అప్పగించారు. ✦ ఆర్టీసీలో పని చేస్తున్న రామకృష్ణ (59) వివిధ స్థాయిలో నిర్వహించిన నడక, పరుగు పోటీల్లో 225 పతకాలు సాధించడాన్ని ప్రస్తావించారు. కార్యక్రమంలో అనుమోలు శ్రీహరిరావు, వై.వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: పెనమలూరు మండలం గంగూరులో ఈనెల 11న యేర్నేని జానకిరామయ్య ఎస్టేట్‌లో నిర్వహించే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని భాజపా నాయకులు దీవి రోహిణికుమార్, తులసి కృష్ణ, మంద కృష్ణ, కుమార్ తదితరులు పిలుపునిచ్చారు. హిందూ బంధువులు అందరు రావాలని విజ్ఞప్తి చేశారు.

మహాసేన రాజేశ్‌కు సన్మానం

పెనమలూరు, న్యూస్‌టుడే: మహాసేన అధ్యక్షుడు రాజేశ్‌ను పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్, తెదేపా నాయకులు శుక్రవారం పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సన్మానించారు. ఈసందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. వైకాపా పాలనలో కుప్పకూలిన ప్రగతి, అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో పట్టాలెక్కిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని అభివృద్ధి పనుల్లో వేగం పెరిగిందని చెప్పారు. కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, అనంతనేని ఆజాద్, బోడే మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

ఎంకె విద్యాసంస్థల్లో ..

న్యూస్‌టుడే బృందం: పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్నారు. సంప్రదాయ వేషధారుల్లో ఆకట్టుకున్నారు. సంప్రదాయ వస్త్రాభరణాలు, రంగవల్లులు, భోగి మంటలు, విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఉయ్యూరులో బొమ్మల కొలువు

భోగిమంట వేస్తున్న శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, తదితరులు

వేలేరు నవోదయ విద్యాలయంలో..

నున్నలో...

కానూరు భాష్యం పాఠశాలలో..

గంగిరెద్దు ప్రదర్శన చూస్తున్న లక్ష్మణరావు తదితరులు

వైద్య విద్యార్థులు సందడి

పేదలకు అన్నదానం

కంకిపాడు, న్యూస్‌టుడే : కంకిపాడు లయన్స్ క్లబ్ చేపట్టిన 365 రోజుల అన్నదానం కార్యక్రమంలో భాగంగా సంఘ సభ్యుడు నెక్కలపూడి సుధాకరరావు ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కూడలిలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఎం.యుగంధర్, బి.జ్యోతి, మాజీ సర్పంచి బి.నాంచారయ్య, ఎన్.వెంకట సుబ్బారావు, కె.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం వీఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సిద్ధార్థ దంత వైద్య కళాశాల, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో డాక్టర్ సుధా, నాగేశ్వరరావు విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. పాఠశాల, కళాశాల ప్రిన్సిపాళ్లు బ్రదర్ సంతోష్‌కుమార్, రామోజీరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిని సంప్రదాయ బద్ధంగా చేసుకోవాలి

బొల్లపాడు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే : సంక్రాంతి పండగను సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని శుక్రవారం ఎంపీడీవో జీవీస్వీ శేషగిరిరావు ఆధ్వర్యంలో మండలంలోని బొల్లపాడు, ముదునూరులో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కోడి పందేలు చట్ట రీత్యా నేరమని చెప్పారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హనుమాన్‌జంక్షన్ కేడీసీసీ బ్యాంకు వద్ద..

ఉయ్యూరు గ్రామీణం: బ్యాంకు ముందు ఇలా..

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘ ఉద్యోగులు చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. నాలుగో రోజైన శుక్రవారం హనుమాన్‌జంక్షన్ కేడీసీసీ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో బ్రాంచి పరిధిలోని 15 సంఘాల ఉద్యోగులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. జీవో 36తో పాటు పెండింగ్ పీఆర్సీని తక్షణం అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయసు 62కు పెంచాలని డిమాండ్ చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్, వివిధ పార్టీల నాయకులు, రైతులు సంఘీభావం తెలిపారు. ఐకాస నాయకులు వీరపనేని రాజేశ్వరరావు, వడ్డి సుమన్, రాము, రామారావు, చలపతి, శ్రీనివాసరావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాటూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే : సమస్యలను పరిష్కరించి తమ డిమాండ్లను ఆమోదించాలని కోరుతూ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల కేడీసీసీ బ్యాంక్ ముందు చేస్తున్న నిరాహార దీక్షలు శుక్రవారం కొనసాగాయి. బొల్లపాడు సీఈవో గంగుల సుబ్బారావు నేతృత్వంలో ఏడు సంఘాల సీఈఓలు, సిబ్బంది దీక్షలో పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

రవాణా శాఖ అధికారుల ర్యాలీ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా పాటించాలని.. శిరస్త్రాణం, సీటు బెల్టు పెట్టుకోవాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.వి.ఎస్ సుబ్బారావు తెలిపారు. ఉయ్యూరు రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ద్విచక్రవాహనల ర్యాలీ నిర్వహించగా.. ఉయ్యూరు పురపాలక సంఘం కమిషనర్ జాస్తి రామారావు ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో సహాయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆయేషా ఉస్మానీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

రేమల్లెలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కళ్లేపల్లి నారాయణరావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం కానుమోలు, రేమల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థినులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈవో శ్రీరామ్ బాలాసింగ్, డిప్యూటీ ఎంపీడీవో సంపత్‌కుమార్, సహకార సంఘం ఛైర్మన్ దన్నే దుర్గారావు, ప్రధానోపాధ్యాయులు లూథర్‌పాల్, పద్మజ, వడ్లమూడి వెంకటకృష్ణారావు, కలపాల రాధాకృష్ణ, సుధాకర్, చంద్రకాంత్, వెంకటశివ అప్పారావు పాల్గొన్నారు.

కోడి పందేలకు బరులు సిద్ధం..!

కంకిపాడు, ఉయ్యూరు గ్రామీణం, పెనమలూరు: నాలుగు రోజులుగా వేచి ఉన్న శిబిర నిర్వాహకులు ఊపిరి పీల్చుకుని ఒక్కసారిగా రంగంలో దిగారు. కంకిపాడు మండలంలో ఉప్పులూరు, ఈడుపుగల్లు, గొడవర్రు, కంకిపాడు, ఉయ్యూరు గ్రామీణంలో ఆకునూరులో రెండు, కాటూరు, బొల్లపాడులో ఒక్కో శిబిరం.. పెనమలూరు మండలంలో యనమలకుదురులో బరులు సిద్ధం చేస్తున్నారు. ప్రతిపాదిత బరుల వద్ద జేసీబీలు, రోలర్లు తదితర యంత్రాలు, వివిధ రంగాల కార్మికులతో సందడి నెలకొంది. ఒక్కో శిబిరానికి రూ.15-20లక్షల పెట్టుబడి అవసరం ఉంటుందని అంచనా.

మహిళ మృతదేహం లభ్యం

పెనమలూరు, న్యూస్‌టుడే: బందరు కాలువలో దూకిన మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. దోనేపూడి పుష్పావతి (67) కానూరు నివాసి. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈనేపథ్యంలో ఆమె మానసిక ఆందోళనకు గురవుతున్నారు. దీంతో ఈనెల 5న తాడిగడప వంతెనపై నుంచి బందరు కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహం కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టారు. శుక్రవారం కంకిపాడు లాకుల వద్ద లభ్యమైంది. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఆస్పత్రికి తరలించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



మానవసేవే మాధవసేవగా భావించి పవిత్రమైన వైద్యవృత్తిలో నిస్వార్థమైన సేవలందించిన మహోన్నతవ్యక్తి, ఆదర్శమూర్తి, మా భవిష్యత్తుకు బంగారు బాటలువేసి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీరు మానుండి భౌతికంగా దూరమైనా మీ మధుర స్మృతులను మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

జననం 05-07-1947 మరణం 03-01-2026

కీ॥శే॥ డా॥ యెనిగళ్ళ నరసింహారావు గారు
నీలిమ హాస్పిటల్, గన్నవరం

పెద్దకర్మ: ది. 11-01-2026 ఆదివారం నాడు గన్నవరం A.B. కన్వెన్షన్ హాల్ నందు జరుపబడును.

కుటుంబసభ్యులు

(c) eenadu

పున్నమిఘాట్‌లో స్టాళ్ల వద్ద జనం సందడి

బోటులో షికారు.. భవానీద్వీపంలో హుషారు..

కళాకారుల విన్యాసాలు

కృష్ణా తీరం.. కళల వైభవం..

అట్టహాసంగా ఆవకాయ్ వేడుకలు

న్యూస్‌టుడే, భవానీపురం

విజయవాడలో అట్టహాసంగా జరుగుతున్న ఆవకాయ్ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. రెండో రోజైన శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం భవానీ ద్వీపంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు పున్నమిఘాట్‌లో కళాకారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. వివిధ ఉత్పత్తులు, ఆహార స్టాళ్ల వద్ద సందర్శకుల రద్దీ కనిపించింది.

పాటల రచనలో మార్పొచ్చింది...

భవానీపురం: యువతకు సినిమా రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తక్కువ సమయంలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకునే అవకాశముందని సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ పేర్కొన్నారు. 'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమాల్లో శుక్రవారం సినిమాల్లో సంగీతం, కవిత్వంపై 'కథల శబ్దం' పేరుతో చర్చా కార్యక్రమాన్ని పున్నమిఘాట్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో ప్రతి చిన్న విషయం ప్రాచుర్యం పొందుతుందని.. యువత చేసే రీల్స్‌తో చాలా మందికి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. గతంలో సినీ రచయితలు పాటలు రాయగానే సంగీత దర్శకులు సంగీతం సమకూర్చేవారని తెలిపారు. ప్రస్తుతం ట్యూన్ ఇస్తే తదనుగుణంగా పాటలు రాయాల్సి వస్తుందని వెల్లడించారు. ఆ విధంగా రాయడం గీత రచయితకు ఒక ఛాలెంజింగ్‌గా ఉంటుందని తెలిపారు. సంగీత దర్శకుడు శేఖర్ రవ్‌జియానీ మాట్లాడుతూ.. ప్రతి పాట విజయం వెనుక సంగీత దర్శకుడితో పాటు అందరి కృషి ఉంటుందని చెప్పారు. గాయని ప్రియాసారయ్య మాట్లాడుతూ.. ఆవకాయ్ అమరావతి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం తెలుగు చిత్ర గీతాలు ఆలపించారు. శ్యాం రక్షంద జలీల్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

అలరించిన సంగీత విభావరి

'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమంలో భాగంగా పున్నమిఘాట్ వద్ద శుక్రవారం నిర్వహించిన 'అజ్‌రంగ్ హై' సంగీత విభావరి ఆకట్టుకుంది. ఏవీజీ, నిజామీ బంధు బృందాలు వివిధ రకాల పాటలు పాడుతూ అలరించారు. ★ మెహ్ఫిల్-ఎ-సుఖాన్ పేరుతో ముషైరా(కవి సమ్మేళనం) కార్యక్రమం నిర్వహించారు. అజర్ ఇక్బాల్, ఇక్బాల్ అష్హర్, ఖుష్బీర్ సింగ్‌షాద్, నుస్రత్ మెహదీ, మురళీకృష్ణ, సైఫ్ నిజామి, సర్దార్ సలీమ్ తదితరులు కవితలు వినిపించారు. కళాకారులను, రచయితలను మంత్రి సత్యకుమార్, ఎంపీ కేశినేని శివనాథ్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూఖ్ షుబ్లీ తదితరులు సన్మానించారు.

వీనుల విందుగా సంగీత కచేరీ..

పున్నమిఘాట్‌లో వేదికపై ముషైరా..

భవానీద్వీపంలో కరాటే శిక్షణ శిబిరం..

ఆవకాయ్ అమరావతిలో నేటి కార్యక్రమాలు...

భవానీపురం, న్యూస్‌టుడే: కృష్ణానది ఒడ్డున ఉన్న పున్నమిఘాట్, నది మధ్యలో ఉన్న భవానీ ద్వీపంలోని వేదికలపై 'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం జరిగే కార్యక్రమాల వివరాలు..

సంగీతం జోరు.. కట్టిపడేసే సార్వత్రిక కథలు

భవానీద్వీపంలో (సమావేశాలు).. ★ **ఉదయం 11–11:50:** కథాకాలక్షేపం: స్టోరీ అవర్ యూకే వారి సంగీతం, మాటలతో సార్వత్రిక కథలు ★ **మధ్యాహ్నం 12–12:50గంటలకు:** నీటిపై రాతలు-తెలుగులో కథ చెప్పే కళ శ్రీకరుణతో బ్రీం, నన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి సంభాషణ ★ **మధ్యాహ్న 1–1:50 గంటలకు:** శుక్రవారం విడుదల: సినిమా అండ్ పాత్రికేయ వృత్తి. చల్లా భాగ్యలక్ష్మితో వరముళ్లపూడి, వడ్డి ఓంప్రకాష్ నారాయణ సంభాషణ ★ **మధ్యాహ్నం 2:30–3:20:** సుందరమైన తెలుగు-తెలుగు సాహిత్యం అండ్ సినిమా వైభవం. మోతాలీ అనురాధతో కసూర్తి మురళీకృష్ణ, మామిడి హరికృష్ణ, మౌనశ్రీ మల్లిక్, శ్రీపతి శర్మవేదాంతం గార్ల సంభాషణ ★ **సాయంత్రం 3:30–4:15:** అనువాద కళ: సరిహద్దులు లేని పదాలు

శిక్షణ శిబిరాలు.. ★ **ఉదయం 11–11:50:** తుహాస్ ఆదిత్యరాయ్‌తో మర్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరం ★ **మధ్యాహ్నం 12–12:50:** ప్రముఖ నగాడా వాయిద్యకారులు నాథూలాల్ సోలంకితో నగాడా శిక్షణ శిబిరం ★ **మధ్యాహ్నం 1–1:50:** ప్రముఖ తోలుబొమ్మలాట కళాకారుడు షమీమ్‌తో తోలుబొమ్మల తయారీలో శిక్షణ ★ **మధ్యాహ్నం 2:30–3:20:** ప్రఖ్యాత ఫ్రెంచ్ నృత్య కళాకారులు గిల్లెస్ చుయెన్‌తో నృత్య శిక్షణ శిబిరం

పున్నమిఘాట్ వద్ద...

★ **సాయంత్రం 4:30–5:30:** చౌరాస్తా వారి సంగీత ప్రదర్శన ★ **5:45–6:30:** నటసార్వభౌమ ఎన్టీఆర్, నటనా విశ్వరూపానికి నివాళి ★ **6:45–8:15** ప్రేమకథ(ఒక సంగీత నాటకం) ★ **రాత్రి 8:30–9గంటలకు:** ఉత్సవ ముగింపు ★ **రాత్రి 9:30–11గంటలకు:** జావేద్ అలీ-సంగీత కచేరీ

కథావస్తువుల్లో విస్తృత మార్పులు


మాట్లాడుతున్న పాపినేని శివశంకర్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: గత పాతికేళ్లలో కథావస్తువుల్లో విస్తృత మార్పులు వచ్చాయని, పర్యావరణం, విభిన్న లైంగికత వంటి అంశాలు కథల్లో ప్రతిఫలిస్తున్నాయని ప్రసిద్ధ కథకుడు పాపినేని శివశంకర్ అన్నారు. పుస్తక మహోత్సవంలో శుక్రవారం మూడో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదిక మీద 'పాతికేళ్ల కథ'పై చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ మంచి కథ ఏదైనా తనదైన తీరులో సమాజంలో వస్తున్న మార్పు, ఆలోచనకు అద్దం పడుతుందన్నారు. సమాజంలో మరుగున పడుతున్న విషయాల వైపు దృష్టి మరల్చి ఆలోచింపజేయడంలో కథకులు విజయవంతమవుతున్నారన్నారు. డా.ఎం.ఎస్.కె.కృష్ణజ్యోతి కథ నిర్మాణం, శిల్పం గురించి వివరిస్తూ, కథ సంక్షిప్తంగా ఉండి పాఠకుడికి అనుభూతిని మిగల్చాలన్నారు. సభకు వల్లూరి శివప్రసాద్ అధ్యక్షత వహించారు.

అమరావతి చరిత్ర భావితరాలకు తెలియాలి

మాట్లాడుతున్న ఆలపాటి సురేష్, వేదికపై పోతుల బాలకోటయ్య తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విభజనానంతరం రాష్ట్ర రాజధాని ఏర్పాటుకు ఎదురైన ఆటంకాలు, రాజధాని సాధనకు చేసిన పోరాటం చరిత్రలో పొందుపరచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు శుక్రవారం మొదటి సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై పోతుల బాలకోటయ్య రాసిన 'నేను నా అమరావతి' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ మాట్లాడుతూ అమరావతి చరిత్ర భావితరాలకు తెలియడానికి 'నేను నా అమరావతి' పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజధానిపై ఆలోచనలు మారడం దురదృష్టకరమని, ఇది ప్రగతిని అడ్డుకుంటుందని వ్యాఖ్యానించారు. ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్ మాట్లాడుతూ అమరావతిని రాజధానిగా కొనసాగించాలనే ఉద్యమంలో పోతుల బాలకోటయ్య కీలక పాత్ర పోషించారని చెప్పారు. అమరావతి ఏ ఒక్క వర్గానికి చెందిన రాజధాని కాదన్నారు. సభకు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా, పేరం భుజంగరావు, హైకోర్టు న్యాయవాది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచీకరణ యుగంలో అనువాదాలే సాంస్కృతిక వారధులు

మాట్లాడుతున్న సత్యరంజన్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులను అవగాహన చేసుకోవాలంటే అనువాద రచనలు ఎంతో అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. పుస్తక మహోత్సవంలో శుక్రవారం నాలుగో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై పాతికేళ్ల అనువాద సాహిత్యంపై చర్చా గోష్ఠి నిర్వహించారు. గోష్ఠికి అధ్యక్షత వహించిన ప్రజాశక్తి బుక్‌హౌస్ అనువాదకుడు కె.సత్యరంజన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజల ఐక్యతకు అనువాదాలు కీలక పాత్ర పోషించాయన్నారు. అనువాదాలకు కేంద్ర ప్రభుత్వ మద్దతు బలహీనంగా ఉందన్నారు. ఛాయా పబ్లికేషన్స్ సంపాదకులు అరుణాంక్ లత మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత రచనలను తెలుగులోకి తీసుకురావడంలో అనుమతులు, ప్రచురణల సవాళ్లను వివరించారు. వికీపీడియా నిర్వాహకుడు, బాల సాహిత్య అనువాదకుడు రహమానుద్దీన్ మాట్లాడుతూ ఇంటర్‌నెట్‌తో అనువాద పరిధి విస్తరించిందని, అయినా నాణ్యతాప్రమాణాలు ఇంకా స్థిరపడలేదన్నారు.

నవలలు సామాజిక స్పృహను ప్రతిబింబించాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మొహియుద్దీన్, రమాసుందరి తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆధునిక సమాజంలో అల్పసంఖ్యాకులు, అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలకు 'సయ్యోదా ఎక్స్' పుస్తకం అద్దం పడుతుందని ప్రముఖ కవి ఖాదర్ మొహియుద్దీన్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో శుక్రవారం రెండో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై రమాసుందరి అనువాద రచన 'సయ్యోదా ఎక్స్'(ఓ అపరిచిత భారతీయురాలు) పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవలలు పాఠకుల మనసుల్లో నిలిచిపోవాలంటే అవి సామాజిక స్పృహను ప్రతిబింబించాల్సిన అవసరం ఉందన్నారు. అనువాదకురాలు రమాసుందరి మాట్లాడుతూ రచయిత్రి నేహా దీక్షిత్ పాత్రికేయురాలిగా పనిచేసి రచయిత్రిగా ఎదిగారన్నారు. సమకాలీన సామాజిక పరిణామాలను నిష్పక్షపాతంగా ఈ రచనలో ప్రతిబింబించారని తెలిపారు. దిల్లీలో గృహపరిశ్రమల్లో పనిచేసే అసంఘటిత కార్మికుల జీవితాల్లో ప్రభుత్వ విధానాలు, సామాజిక మార్పుల ప్రభావాన్ని హృద్యంగా చిత్రీకరించారన్నారు.

8 రోజులు... 4 లక్షల మంది!

- రూ.5 కోట్లకు పైగా పుస్తక విక్రయాలు
- వీబీఎఫ్ఎస్ అధ్యక్షులు టి.మనోహర్‌నాయుడు

ముఖాముఖి

ఈనాడు – అమరావతి

'విజయవాడ పుస్తక మహోత్సవంలో ఈ ఏడాది సరికొత్త ఒరవడి కనిపిస్తోంది. యువత, విద్యార్థులు అత్యధికంగా పుస్తక మహోత్సవానికి తరలివస్తున్నారు. గత పదేళ్లలో ఎప్పుడూ ఈ పంథా కనిపించలేదు. వస్తున్న సందర్శకుల్లో 70 శాతం మంది యువతే ఉంటున్నారని' విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం (వీబీఎఫ్ఎస్) అధ్యక్షులు టి.మనోహర్‌నాయుడు వెల్లడించారు. 36వ పుస్తక మహోత్సవం ఎనిమిది రోజులు పూర్తయింది. మరో మూడు రోజులే ప్రదర్శన ఉంటుంది. చివరి మూడు రోజులు సెలవులు కావడంతో భారీగా పుస్తక ప్రియులు తరలిరానున్నారు. దీనికి తగ్గట్టుగా భద్రత, మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు మనోహర్ 'ఈనాడు' ముఖాముఖిలో వెల్లడించారు. ఆయన మాటల్లోనే...

ఆరంభం నుంచి అదిరింది: గత ఏడాది వరకూ పుస్తక మహోత్సవంలో చివరి ఐదు రోజులు రద్దీ ఎక్కువ ఉండేది. కానీ.. ఈసారి మొదటి రోజు నుంచి పుస్తక ప్రియులు భారీగా తరలివచ్చారు. అందుకే కొనుగోళ్లు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.

ఐదు ప్రవేశమార్గాలు: గతంలో రెండు ప్రవేశమార్గాలు మాత్రమే ప్రదర్శనకు ఉండేవి. ఇప్పుడు ఐదు మార్గాలలోంచి లోపలకు వచ్చేలా ఏర్పాట్లు చేశాం. అన్నింటి నుంచి రద్దీగా రాకపోకలు ఉంటున్నాయి.

పార్కింగ్ నిండిపోతోంది: పుస్తక మహోత్సవంలో వారాంతాలు, సెలవు దినాల్లో.. ఈ ఏడాది పార్కింగ్ మొత్తం నిండిపోయి.. ఎదురుగా ఉన్న పోలీసు శిక్షణ కేంద్రం స్థలంలోనూ నిలుపుతున్నాం. పుస్తకానికి.. ఆదరణ విపరీతంగా పెరుగుతోందనడానికి ఇదే నిదర్శనం.

ప్రముఖ సంస్థలన్నీ రావడంతో: దేశంలోని ప్రముఖ ప్రచురణ సంస్థలు ఈసారి తరలివచ్చాయి. అంతర్జాతీయ స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ ఉన్న ప్రచురణ సంస్థలు కూడా రావడంతో అన్ని రకాల పుస్తకాలూ కొలువుదీరడంతో కొనుగోళ్లు పెరిగాయి.

చివరి మూడు రోజులు భారీగా: చివరి మూడు రోజులైన.. శని, ఆది, సోమ సెలవులు కావడంతో.. ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో రద్దీ ఎక్కువై గేట్లను మూసేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితి లేకుండా ముందే అప్రమత్తంగా ఉన్నాం.

విక్రయాలు పెరిగాయి: గతంతో పోలిస్తే ఈసారి పుస్తకాల విక్రయాలు పెరిగాయి. ఎనిమిది రోజుల్లో 4 లక్షల మంది తరలివచ్చారు. రూ.5 కోట్ల వరకూ విక్రయాలు జరిగాయి. చివరి మూడు రోజుల్లో కనీసం మరో రెండు మూడు లక్షల మంది వస్తారని భావిస్తున్నాం.

తడబడితే క్షణం.. తల్లడిల్లదా బంధం..

పరిగెత్తి ఎక్కుతూ.. బస్సులో వేలాడుతూ..

పైకి లాగుతూ..

భవానీపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు పెద్ద ప్రమాదం తప్పింది. విజయవాడలోని బస్టాండ్ నుంచి మైలవరానికి సర్వీస్ నం.350 ఆర్టీసీ బస్సు శుక్రవారం రాత్రి వెళ్తుంది. బస్టాండ్‌లోనే బస్సు ప్రయాణికులతో నిండిపోయింది. భవానీపురం స్వాతి సెంటర్ వద్ద కళాశాల విద్యార్థులు భారీ సంఖ్యలో ఎక్కారు. బస్సు లోపల ఖాళీ లేకపోవడంతో విద్యార్థులు ఫుట్‌బోర్డుపైనే నిలబడ్డారు. కొందరు విద్యార్థులు గాల్లోనే వేలాడుతూ తోటి వారిని పట్టుకున్నారు. విద్యార్థులు ప్రమాదకరంగా వేలాడాన్ని రహదారిపై కార్లు, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహన చోదకులు డ్రైవర్‌ను అప్రమత్తం చేశారు. దీంతో భవానీపురం దర్గా సమీపంలో బస్సును ఆపి విద్యార్థులను కండక్టర్ కిందకు దింపేశాడు. ఆర్టీసీ బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

విజయవాడ.. పరిసర ప్రాంతాల్లో స్థిరాస్తి రంగం అభివృద్ధి

జ్యోతి వెలిగించే కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యేలు రామ్మోహన్, ఉమామహేశ్వరరావు, ప్రసాద్, క్రెడాయ్ ప్రతినిధులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విజయవాడ, పరిసర ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపార రంగం అభివృద్ధి చెందుతోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలోని బృందావన కాలనీ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో క్రెడాయ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ప్రాపర్టీ షోని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావులతో కలిసి శుక్రవారం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ చుట్టూ స్థిరాస్తి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం రాజధాని అమరావతి చుట్టూ అనేక రహదారులు, పైవంతెనల నిర్మాణం జరుగుతోందని, అవి పూర్తయితే ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రామ్మోహన్ మాట్లాడుతూ.. ఉచిత ఇసుక పథకం ద్వారా నిర్మాణ రంగ కార్మికులు, స్థిరాస్తి సంస్థల ప్రతినిధులకు మేలు జరిగిందని గుర్తు చేశారు. బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. గతేడాది నుంచి స్థిరాస్తి వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదని, ప్రవాసాంధ్రులు కొనేవారని, వారూ ముందుకు రావడం లేదని, వారిని ఆకర్షించేందుకు స్థిరాస్తి ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. క్రెడాయ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాంబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చాక స్థిరాస్తి రంగం ఊపందుకుందని తెలిపారు. క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ అధ్యక్షుడు జీఎస్ఆర్ మోహన్‌రావు, ఛైర్మన్ సి.సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కె.రఘురామ్, కోశాధికారి జి.సత్య సాయిరామ్, ప్రాపర్టీ షో ప్రధాన స్పాన్సర్ పి.కిరణ్ నాయుడు మాట్లాడుతూ.. సొంతింటి కల సాకారం చేసుకొనే వారి కోసం ప్రాపర్టీ షో ఏర్పాటు చేశామని తెలిపారు. ఫ్లాట్, విల్లా, ఓపెన్ ప్లాట్ కొనుగోలుదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడంతో పాటు రాయితీలు ఇస్తున్నట్లు వెల్లడించారు.

వివిధ లోగోలతో మూతలు సరఫరా చేశా!

విచారణలో వెల్లడించిన నిందితుడు ధారబోయిన ప్రసాద్

నకిలీ మద్యం కేసులో కస్టడీకి వచ్చిన నలుగురు నిందితులు

ఈనాడు - అమరావతి: 'తొలుత.. మనోజ్ కుమార్‌కు నేనే మూతలు సరఫరా చేశాను. అతను ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో తయారీ కేంద్రాలకు పంపాడు. ఆ తర్వాత నేనే స్వయంగా ఆర్డర్ తీసుకుని సరఫరా చేశానని' నకిలీ మద్యం కేసులో నిందితుడు ధారబోయిన ప్రసాద్ విచారణలో చెప్పాడు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఎక్సైజ్ పోలీసులు నలుగురు నిందితులను కస్టడీకి తీసుకున్నారు. విజయవాడ కారాగారంలో ఉన్న ప్రసాద్‌ను శుక్రవారం ఉదయం జైలు నుంచి అదుపులోకి తీసుకుని ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. మిగిలిన నిందితులు బాలాజీ, సుదర్శన్, తలారి రంగయ్యను నెల్లూరు కారాగారం నుంచి తేవడంలో ఆలస్యమైంది. వీరు సాయంత్రం రావడంతో తొలి రోజు వీరి విచారణ సాగలేదు. ★ ప్రసాద్‌కు ఎక్సైజ్ అధికారుల బృందం పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టింది. మనోజ్‌తో ఎలా పరిచయమైందని ప్రశ్నించారు. అతని సోదరుడితో తనకు పరిచయం ఉందన్నాడు. అలా అతనితో పరిచయమైందని వివరించాడు. 2022 నుంచి నకిలీ మద్యం తయారీ కోసం అల్యూమినియం మూతలు సరఫరా చేస్తున్నట్లు చెప్పాడు. మనోజ్ సరఫరా చేయలేక తప్పుకొన్న తర్వాత పలు బ్రాండ్ల లోగోలతో మూతలను అద్దేపల్లి సోదరులకు అందజేసినట్లు వెల్లడించాడు. సరఫరా చేసిన మూతలకు జనార్దనరావు తరఫున రవి తనకు చెల్లింపులు చేసినట్లు చెప్పాడని తెలిసింది. శనివారం నుంచి మిగిలిన ముగ్గురిని లోతుగా విచారించనున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలోతాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||. 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

FLAT FOR SALE

KANURU

కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధముగా 1700 S.ft న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ E/W కర్నోర్స్ 100% లోన్‌తో ✆ 76719 22845.

GENERAL

మన శ్రీసిటీ కన్‌స్ట్రక్షన్స్ వారి తాడేపల్లి బైపాస్‌లోని ప్రైమ్ లొకేషన్ నందు 9 ఫ్లోర్స్ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు విజయవాడ క్లబ్ రోడ్‌లో రివర్ వ్యూ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొరకు సంప్ర: 98493 03315, 84494 58449.

పోరంకి NH65 సమీపంలో ఈస్ట్ & నార్త్ ఫేసింగ్ ఫ్లోర్‌కి 1 3BHK 2000& 1700SFt ఫ్లాట్స్ & ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకము పవన్ ✆ 63010 55574

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

PLOT FOR SALE

For Sale: 150Yards Commercial Bit, North East Corner, Main Road, PVP Mall Beside GRT Hotel, Labbipeta, VJA. ✆ 98853 51555

రామవరప్పాడు 1st ఫ్లైఓవర్ తూర్పు సర్వీస్ రోడ్డుకు దగ్గరలో పడమర ఫేసింగ్ 68x80 ల|| (2) తూర్పు, పడమర, దక్షిణం రోడ్డు ఫేసింగ్‌తో 612చ||గ|| చుట్టూ ప్రహరీగోడలు మరియు మలబార్ వేపచెట్టు కలవి స్థలాలు అమ్మబడును. ✆ 99481 42499

మన శ్రీసిటీ వారి గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ బందరురోడ్, వెస్ట్ బైపాస్‌లలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు LP నంబర్‌తో అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 98493 03315, 84494 58449

గొల్లపూడి ఖలీల్‌ఖాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/S ఫేస్ 42x53 కొ||తో 247చ||గ||ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

VJA, కంచికచర్ల, ఔటర్‌రింగ్‌రోడ్డు DTCP & APCRDA ఇళ్ళమధ్య ప్లాట్స్ చ||గ|| 3,900/- నుండి 7,900/-. ✆ 99085 66079.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 92483 22545

మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ప్రక్కన E14 రోడ్ ఆనుకొని CRDA అప్రూవల్ లేవుట్ ప్లాట్ 200 Sq.Y అమ్మబడును. ✆ 99087 39516

NH-65, బెల్ కంపెనీ, మచిలీపట్నం పోర్ట్, గన్నవరం ఎయిర్ పోర్ట్, ORR లకు దగ్గరలో పామర్రు కార్పొరేషన్ పరిధిలో, బందర్ రోడ్, గంగూరులలోను CRDA అప్రూవ్డ్ వెంచర్లో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు & పరిటాల హైవే ఫేసింగ్‌లో మరో నూతన CRDA వెంచర్ త్వరలో ప్రారంభం. 77993 34555.

విజయవాడ, బందరు రోడ్డు పెనమలూరు CRDA LP No:104/25, ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్‌లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 97054 33765

TO LET

COMMERCIAL

7,000 S.Ft గోడౌన్ RCC Building VJA, ఆటోనగర్ 100 Feet రోడ్డులో లోడింగు & అన్ లోడింగుకు వీలుగా అద్దెకు ✆ 84312 51822.

JOBS

Wanted Supervisor, Telecaller, Manager for Real Estate Office in Vijayawada. ✆ 97364 54545, 94324 54545

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 16K + Incentives. Vijayawada. ✆ 96031 36899.

విజయవాడలో నూతనంగా ప్రారంభిస్తున్న ఆయోధ్యసొసైటీకు రికవరీ ఆఫీసర్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం+T.A. ✆ 80740 26839, 7013142818.

CALL FUSION BPO కాల్‌సెంటర్ నందు ప్రముఖ బ్యాంకుకు ★ టెలికాలర్స్, ★ టీమ్‌లీడర్లు ★ టీమ్‌మేనేజర్లు (విజయవాడ బ్రాంచికి) ★ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు విజయవాడ, విశాఖ, ఒంగోలు, కాకినాడ, చిత్తూరు, రాజమండ్రి బ్రాంచిలకు కావలెను. DRA సర్టిఫికేట్ వారికి ప్రాధాన్యత info@callfusionbs.com, ఇంటర్వ్యూ: 11-1-2026న ✆ 93905 00266.

Wanted Receptionist (F) Restaurant, VALET DRIVERS, Vijayawada. Contact: 73387 10254.

బ్యాంకు నందు పనిచేయుటకు Clerks Managers కావలెను. Rtd. VRS, టీచర్స్‌కు ప్రాముఖ్యత. SSC టు P.G. శాలరీ 30k. PF+ESI. ✆ 94935 75370

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

ప్రముఖ సిటీలో పెద్ద వారి దగ్గర కేర్‌టేకర్స్ ఆడ, మగ కావలెను. వంట చేయడానికి ఆడ మనిషి కావలెను. రూమ్+ భోజనం ఫ్రీ. మంచి జీతం. 7981181667.

విజయవాడ ఏరియాలో పెట్రోలింగ్ చేయుటకు పెట్రోలర్స్ కావలెను. భవానీపురం, మధురానగర్, గవర్నర్‌పేట, కరెన్సీనగర్, పోరంకి,. Q: ఇంటర్, 30 రోజులు డ్యూటీ. అనుభవం కలవారికి ప్రాధాన్యత. సంప్ర: 99515 99513, 95538 03009.

డైలీ ఇంటికొచ్చి డ్రెస్సింగ్ (2 Legs) డ్రెస్సింగ్ చేయుటకు ఫిమేల్ నర్స్ కావలెను. సీతారామపురం, ఏలూరు రోడ్. సంప్ర: ✆ 93482 88381

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

స్త్రీ అభ్యర్థిని 35 సం|| లోపు విజయవాడలోని ఇంట్లోనే ఉంటూ, ఇంటి పని ఒకరికి వెజిటేరియన్ వంట చేయుటకు కావలెను. సంప్ర: 92472 88381

ప్రభుత్వ బ్యాంక్ అనుబంధ సంస్థలో పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు కావలెను, Q: ఇంటర్, 20k To 40k. ✆ 98662 85503

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A:25-30Y, Sal:18-25k, Qul:డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181

Earth Works & Construction కంపెని నందు పని (అమరావతి నందు) చేయుటకు Staff కావలెను. సూపర్‌వైజర్స్- 8Nos ★ అకౌంటెంట్స్ (Tally) - 3Nos. తగిన అనుభవం కలవారు సంప్ర: 94410 40418, 90443 58999

ప్రముఖ ఫ్లైవుడ్ హోల్‌సేల్ షాపులో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Contact ✆ 92474 76434

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సంస్కృతీ పరిమళం..
సకల జన పరవశం

సందడిగా ఆవకాయ్.. అమరావతి
తరలివచ్చిన నగర వాసులు

ఆకట్టుకున్న భారీ తోలుబొమ్మలు

ఈనాడు, ఈనాడు డిజిటల్, అమరావతి - న్యూస్‌టుడే, భవానీపురం : పున్నమిఘాట్‌లో 'ఆవకాయ్-అమరావతి' వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. విద్యుత్తు దీపాల వెలుగులతో కృష్ణా తీరానికి కొత్త వెలుగులొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ కృష్ణా నది మధ్యలో ఉన్న భవానీ ద్వీపంలో ప్రత్యేక సదస్సులు, మార్షల్ ఆర్ట్స్, నగాడా, తోలుబొమ్మలాట శిక్షణ శిబిరాలు జరిగాయి. సినిమాల్లో ప్రతి నాయకుల పాత్ర, కథ చెప్పే విధానంలో పరిణామం, కథాకాలక్షేపం, ఓటీటీ యుగంలో సినిమాపై చర్చా కార్యక్రమాలు జరిగాయి. అభిలాష పేరుతో 'నవల నుంచి సినిమా వరకూ..' అనే అంశంపై సదస్సు నిర్వహించగా.. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, సినీ దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి చర్చలో పాల్గొన్నారు.

సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు. ఉత్సవాల రెండో రోజు.. శుక్రవారం సాయంత్రం పున్నమిఘాట్‌లో జరిగిన సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మొదట చందన బాల కల్యాణ్ గ్రూప్ కర్ణాటిక్, భక్తి పాటలను

ఉత్సవాలు వీక్షిస్తున్న ప్రముఖులు, ప్రజలు

గానామృతం

పాడారు. త్యాగరాజస్వామి, అన్నమాచార్య, రామదాస్, బాలమురళీకృష్ణ గీతాలను లయబద్ధంగా ఆలపించారు. వనశ్రీరావు కూచిపూడి నృత్యం, రస యునైటెడ్ బృందం చేసిన నాట్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సాధు, అఘోరా, అర్ధనారీశ్వర, మహిషాసురమర్దిని తదితర నృత్య భంగిమలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ఆద్యంతం చూపరులను కట్టి పడేసింది.

❖ భారీ తోలుబొమ్మల ప్రదర్శన, నృత్యాలను పిల్లలు ఆసక్తిగా తిలకించారు. డప్పు వాయిద్య కళాకారులు.. తమ ప్రదర్శనతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ❖ రాజస్థాన్ కళాకారుల నగాడా ప్రదర్శన రెండో రోజు కూడా కొనసాగింది.

వాయిద్యాలు వాయిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎంపీ కేశినేని, షరీఫ్, మంత్రి సత్యకుమార్

పప్పెట్‌ల తయారీ అనంతరం వాటితో చిన్నారులు

ఫ్రెంచ్ నృత్యకళాకారుడు గిల్లెస్ చుయెన్‌తో యువతకు డ్యాన్స్ శిక్షణ

ఆవకాయ్ ఉత్సవాల్లో విద్యార్థినుల జోష్

అతిక్రమిస్తే ప్రమాదం..
తేగలరా ప్రాణం..

ట్రాఫిక్ నియమాలు అతిక్రమించి ప్రయాణాలు చేస్తే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. పాఠశాల విద్యార్థులను ఆటోలో కిక్కిరిసి ఎక్కిస్తున్నారు. వెనుక ప్రమాదకరంగా కూర్చోబెట్టి తీసుకెళ్తున్నారు. తగదని చెబుతున్నా ద్విచక్ర వాహనంపై రాంగ్‌రూట్‌లో నలుగురు విద్యార్థులు శిరస్త్రాణం ధరించకుండా చక్కర్లు కొడుతున్న దృశ్యాలివి. **- ఈనాడు, అమరావతి**

మొగల్రాజపురంలో..

VISIT OUR EXCLUSIVE STORES NOW!
Vijayawada (PVP Mall): 7396848421 | Vijayawada (MG Road): 7842332555 | Vijayawada (One Town): 7396675373
Vijayawada (Becent Road): 9963472627 | Vuyyuru: 8233339143 | Chodavaram: 7396996819 | Kaikaluru: 7799932384
Kalidindi: 9676648111 | Machilipatnam: 9347008635 | Gudivada: 7799722666 | Challapalli: 7207711489
Nandigama: 7780278763 | Mylavaram: 7799932386 | Kondapalli: 9849505104 | Jaggayyapeta: 9550295897
Nuzveedu: 8074652678 | Tiruvuru: 9440949474 | Bhavanipuram: 7093492534 | Kanuru: 7995082526
For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

అక్షర ప్రపంచంలో.. ఆత్మీయ నేస్తాలు

మరో మూడ్రోజులే ప్రదర్శన

నూతన పుస్తకాలతో చిన్నారుల సందడి

ఈనాడు, అమరావతి: 36వ విజయవాడ పుస్తక మహోత్సవం మరో మూడు రోజుల్లో ముగియబోతోంది. ఈనెల 2 నుంచి ఆరంభమైన ప్రదర్శన.. 12 వరకు కొనసాగుతుంది. ఎనిమిది రోజులుగా జరుగుతున్న పుస్తక ప్రదర్శనకు.. ఈ ఏడాది అనూహ్య స్పందన వచ్చింది. మొదటి రోజు నుంచే పుస్తక ప్రియులు తండోపతండాలుగా తరలివచ్చి కొంటున్నారని నిర్వాహకులు వెల్లడించారు. కొనుగోళ్లు సైతం అనూహ్యంగా పెరిగాయని తెలిపారు.

'ఈనాడు'
సాయంత్రం 5గంటలకు: నవ్వుల విందు హాస్య ప్రసంగం. కృష్ణకుమారి, సుబ్రహ్మణ్యభట్టు హాస్యప్రసంగకర్తలు **సాయంత్రం 6 గంటలకు:** పాతికేళ్ల నాటక రంగం సదస్సు. సభాధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణ.
❖ **నేటి ప్రదర్శన వేళలు:** మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 9గంటల వరకు.

రాయితీ పుస్తకాలు... అన్ని స్టాళ్లలోనూ 10 శాతం రాయితీ ఇస్తున్నారు. కొన్ని దుకాణాల్లో.. ప్రత్యేక రాయితీల పేరుతో అదనంగా మరి కొంత పెంచి ఇస్తున్నారు. మరికొన్ని పుస్తకాలను ఐదు, ఆరేసి కలిపి.. ధర బాగా తగ్గించి విక్రయిస్తున్నారు. దీంతో పుస్తక ప్రియులు పెద్దసంఖ్యలో కొంటున్నారు.

లొంగుబాటలో... ప్రియాంక!

దిల్లీ ముఠాలో ఈమె కింగ్‌పిన్

ఈనాడు, అమరావతి

పిల్లల విక్రయాల కేసులో తప్పించుకు తిరుగుతున్న దిల్లీ ముఠాలో కీలక సూత్రధారి ప్రియాంక లొంగిపోనున్నట్లు తెలిసింది. నిందితురాలిని అరెస్టు చేసేందుకు విజయవాడ నుంచి ప్రత్యేక బృందం.. దిల్లీకి, తర్వాత మేరఠ్‌కు వెళ్లింది. పోలీసులు వెళ్లే ముందే ప్రియాంక ఉత్తరాఖండ్‌కు పరారైంది. అన్ని వైపులా దారులు మూసుకుపోవడంతో లొంగిపోయేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. మేరఠ్‌లో ఆమె అత్తమామలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో మాట్లాడుకుని విజయవాడ వచ్చి పోలీసుల లొంగిపోవాలని నిర్ణయం తీసుకుంది. త్వరలో న్యాయవాదితో కలిసి నగరానికి రానున్నట్లు తెలిసింది.

పిల్లల అమ్మకాలతో భారీ ఆర్జన.. ఈమె... శిశు విక్రయాల ద్వారా భారీగా ఆర్జించినట్లు గుర్తించారు. ఈమె ఆర్థిక లావాదేవీలపై పోలీసులు దృష్టి పెట్టారు. ఖాతాల వివరాల కోసం సంబంధిత బ్యాంకులకు లేఖలు రాశారు. వివరాలు రాగానే లావాదేవీలను పరిశీలించనున్నారు. తదుపరి లావాదేవీలకు తావులేకుండా ఖాతాలను స్తంభింపజేయనున్నారు. వీటి విశ్లేషణతో ఇంకా ఎవరెవరితో లింకులు ఉన్నాయో బయటకు వచ్చే వీలుంది.

నిందితులపై రౌడీషీట్లు... ఈ కేసులో నిందితులు బయటకు వచ్చినా పదేపదే ఈ నేరాలకు పాల్పడుతుండడంతో వీరిపై త్వరలో రౌడీషీట్లు తెరవనున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిందితులపై ఉన్న రౌడీషీట్లు తెరిచి, వాటిని సంబంధిత స్టేషన్లకు పంపనున్నారు. ముంబయి, అహ్మదాబాద్, దిల్లీకి చెందిన ఆరుగురిపై వెంటనే తెరవనున్నారు. దీంతో వీరిపై నిఘాకు ఆస్కారం ఏర్పడనుంది.

అనిల్‌కు రిమాండ్... పిల్లల విక్రయాల కేసులో నిందితుడు అనిల్‌కు న్యాయస్థానం రిమాండ్ విధించింది. శుక్రవారం సాయంత్రం మహారాష్ట్ర నుంచి పీటీ వారెంట్‌పై విజయవాడకు తెచ్చారు. గత ఏడాది మార్చిలో నమోదైన పిల్లల విక్రయాల కేసులో మహిళా స్టేషన్‌లో నమోదైన కేసులో అనిల్‌ను నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో.. కిడ్నాప్‌లో అరెస్టయి మహారాష్ట్రలోని జైలులో రిమాండ్‌లో ఉన్న అనిల్‌ను పీటీ వారెంట్‌పై నగరానికి ప్రత్యేక బృందం తెచ్చింది. మహిళా స్టేషన్ పోలీసులు నిందితుడిని న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. రిమాండ్ విధించడంతో కారాగారానికి తరలించారు. విక్రయాలలో కిరణ్ పెదనాన్న ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కస్టడీకి తీసుకున్న తర్వాత మరిన్ని వివరాలు రాబట్టే వీలుంది. ఇంకా అరెస్టు కావాల్సిన నూరి కోసం మరో బృందం థానే వెళ్లనుంది. మరో నిందితురాలు షరీనా కస్టడీ కోసం నున్న పోలీసులు పిటిషన్ వేయగా.. 1, 2 రోజుల్లో ఉత్తర్వులు వెలువడే వీలుంది.

12న మునగచర్లకు ఉప ముఖ్యమంత్రి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ మండలం మునగచర్లలో వీబీ జీ రామ్ జీ నిధులు రూ.10 లక్షలతో పైలట్ ప్రాజెక్టుగా నిర్మించిన సామూహిక పశువుల వసతిగృహం ప్రారంభానికి ఈనెల 12న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రానున్నారని డ్వామా జిల్లా పీడీ ఎ.రాము తెలిపారు. శుక్రవారం మునగచర్లలో పశువుల వసతి గృహాన్ని పరిశీలించారు. వాహనాల పార్కింగ్ స్థలాన్ని, సభా వేదిక ఏర్పాటుచేసే ప్రదేశాన్ని పర్యవేక్షించారు. ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావుకు సూచనలు చేశారు. వీబీ జీ రామ్ జీ నందిగామ ఏపీడీ బీఎల్.లక్ష్మీకుమారి, ఏపీవో శరత్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న పీడీ రాము తదితరులు

సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు

విజయవాడ నేరవార్తలు: ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం లేకుండా ముందస్తు భద్రతాచర్యల్లో భాగంగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు తెలిపారు. ఈనెల 10 నుంచి ఏప్రిల్ 9 వరకు నిబంధనలు అమలులో ఉంటాయన్నారు.

రూ.కోట్లు మింగేశారు..
మీకు కనిపిస్తోందా..?!

✦ మెప్మా పరిధిలో నకిలీ గ్రూపులతో రుణాలు
✦ వైకాపా జమానాలో ఐదేళ్లు సాగిన అక్రమం

ఈనాడు, అమరావతి

'తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట మున్సిపాలిటీల పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పరిధిలో నకిలీ గ్రూపులను ఏర్పాటు చేసి భారీగా దోచేశారు. వైకాపా హయాంలో రూ.50 కోట్లుపైగా విచ్చలవిడిగా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీటిలో చాలావరకూ తిరిగి చెల్లించడం లేదు. ఒక్క తిరువూరులోనే రూ.17 కోట్ల వరకూ నకిలీ గ్రూపుల పేరుతో బ్యాంకుల నుంచి తీసుకున్నారు. నందిగామ, జగ్గయ్యపేటల్లోనూ రూ.30-40 కోట్లు తినేసినట్లు సమాచారం. ప్రధానంగా ఆర్పీలు, సీవోలు, సీఎంఎంలే కీలక పాత్రధారులు.. వీరు పై అధికారుల సహకారంతో విచ్చలవిడిగా దోపిడీకి తెర తీశారు. కొందరు బ్యాంకు సిబ్బంది కూడా వీళ్లకు పూర్తిగా సహకరించారు.'

ఆర్పీలే గ్రూపులు పెట్టేసి దందా..

గ్రూపుల నిర్వహణను చూసే రిసోర్స్‌పర్సన్లే కీలకంగా ఉండి.. విచ్చలవిడిగా నకిలీ పేర్లతో.. గ్రూపులను సృష్టించారు. ఇలా ఒకే మహిళ పేరును నాలుగైదు గ్రూపుల్లో ఉంచి... ఆర్పీలు కూడా 5-10 గ్రూపుల్లో తమ పేర్లను నమోదు చేయించినట్లు తెలిసింది. పది మంది సభ్యులుండే ఒక్కో గ్రూపు మొత్తానికి కలిపి రూ.20 లక్షల రుణాలు తీసుకున్నారు. కానీ.. ఈ సభ్యుల్లో చాలామందికి అసలు రుణం తీసుకున్న విషయమే తెలియకుండా.. అందరూ కలిసి దోచేసి.. పంచుకున్నారు.

అక్రమాలు కోకొల్లలు...

✶ తిరువూరు చింతలకాలనీ మహిళా ఆర్పీ పది గ్రూపుల్లో సభ్యురాలిగా ఉండి.. రూ.3 కోట్లు వివిధ బ్యాంకుల్లో రుణం తీసుకున్నట్లు సమాచారం. వీటిలో చాలావరకూ తిరిగి చెల్లించడం లేదు.
✶ శాంతినగర్‌లో మరో మహిళా ఆర్పీ ఐదు గ్రూపుల్లో సభ్యురాలు. 50 మందిని సభ్యులుగా చూపిస్తూ రూ.కోటిన్నర రుణం తీసుకోగా.. చాలామంది సభ్యులకు రుణం తీసుకున్నట్లే తెలియదు.
✶ లంబాడీతండాలో ఒక ఆర్పీ గ్రూపు సభ్యులు కట్టిన డబ్బులను బ్యాంకుకు చెల్లించకుండా రూ.9 లక్షలు తినేయగా.. సదరు గ్రూపు సభ్యులకు కొత్త రుణాలు ఇవ్వడం లేదు. ✶ సుగాలికాలనీలో స్వయంకృషి గ్రూపు రూ.12 లక్షలు బ్యాంకు నుంచి తీసుకుంది. రూ.9 లక్షలు కట్టకుండా బకాయి పెట్టారు. ✶ భారతి అనే మరో గ్రూపు పేరుతో రూ.15 లక్షలు తీసుకుని.. ఇప్పటికి రూ.లక్ష మాత్రమే కట్టారు. ✶ పాత తిరువూరులో కనకమహాలక్ష్మి గ్రూపు రూ.20 లక్షలు తీసుకుని.. ఇప్పటికీ ఒక్క రూపాయి చెల్లించలేదు.

అధికారులకు ఫిర్యాదుల వెల్లువ...

జిల్లా ఉన్నతాధికారులు అందరికీ ఈ దందాపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా సహ చట్టం ద్వారా వివరాలు కోరుతూ.. సామాజిక కార్యకర్తలు దరఖాస్తులను పెడుతున్నారు. తిరువూరు పరిధిలో 27 మంది ఆర్పీల్లో.. సగం మంది అక్రమాలకు పాల్పడిన ఆరోపణలున్నాయి. సీపీఎం పి.టి.కొత్తూరు కార్యదర్శి ఎం.తిరుపతిరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

నేటి నుంచి పెరగనున్న రైళ్ల వేగం

విజయవాడ రైల్వే: విజయవాడ డివిజన్ పరిధిలో రాకపోకలు సాగించే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేగం శనివారం నుంచి పెరగనుంది. ఈ మేరకు రైల్వే బోర్డు నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. రైలు నంబరు 17479/17480 తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్, 17481 బిలాస్‌పూర్-తిరుపతి, 17259 విజయవాడ-నెల్లూరు, 17260 విజయవాడ-గూడూరు, 13433 బెంగళూరు-మాల్డాటౌన్, 12665 హౌరా-కన్యాకుమారి, 22817 హౌరా-మైసూర్, 13434 మాల్డాటౌన్-బెంగళూరు, 22807 సంత్రాగచి-చెన్నై, 22841 సంత్రాగచి-తాంబరం, 18567 విశాఖపట్నం-కొల్లాం, 22859 పూరి-చెన్నై, 13352 అల్లపూజ-ధన్‌బాద్, 18190,18189 ఎర్నాకులం-టాటా, 17267 కాకినాడటౌన్-విశాఖపట్నం, 17257 విజయవాడ-కాకినాడ టౌన్, 12842 చెన్నై-హౌరా, 17656 పాండిచ్చేరి-కాకినాడ టౌన్, 17209 బెంగళూరు-కాకినాడ.

అమృతమూర్తికి అశ్రుతాంజలి

చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు మా స్వగృహం 101, బ్లాక్-ఏ, సిరి గ్రీన్‌జ్యూయల్ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర. 522501, నందు జరుపబడును. కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1935 - 30-12-2025

ఆదర్శప్రాయునికి అశ్రునివాళి

జననం
17-04-1934

మరణం
01-01-2026

కీ॥శే॥ శ్రీ తాతినేని భాస్కరరావు గారు
రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, నిడమానూరు & పారిశ్రామికవేత్త

సూర్యుడు తాను ప్రకాశిస్తూ సమాజాన్ని ప్రకాశింపచేసినట్లు పెద్దాయన తన విద్యాదానంతో ఎంతోమంది విద్యార్థుల భావి భవిష్యత్తుకు, తన అనుభవంతో పరిచయస్తులకు విద్యా, వ్యాపార, కుటుంబ వ్యవహారాలలో సహాయ సహకారాలనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఆయన జీవితాంతం సమాజ హితం కోసమే పాటుపడ్డారు. ఆయన తెరమరుగైనా వారి ప్రకాశం నిత్య నూతనం. వారి ఆత్మకు సదా శాంతి చేకూరాలని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాం.

కుమార్తెలు
అడుసుమిల్లి రాజ్యలక్ష్మి
పిన్నమనేని కుసుమకుమారి

అల్లుళ్ళు
డా॥ నారాయణరావు, USA
కృష్ణమోహన్, Model & Alankar Group

మనుమరాండ్రు
అపర్ణ (లేటు)- డా॥ రెడ్డయ్య బాబు ముమ్మనేని
తేజ - రాజేష్ బాబు యార్లగడ్డ

మనుమలు
అడుసుమిల్లి శ్రీ వంశీ - ఆర్తి
పిన్నమనేని శివ ప్రశాంత్ - స్వర్ణ ప్రసూన

మునిమనవరాళ్ళు, మునిమనువలు మరియు బంధుమిత్రులు.

పెద్దకర్మ : ది. 11-01-2026 ఆదివారం నాడు విజయవాడ, గురునానక్ కాలనీ, N.A.C.కళ్యాణవేదిక నందు జరుపబడును.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (10 & 11 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలు, డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, కళాశాల అధ్యాపకులు

ముగ్గులకు రంగులు అద్దుతున్న విద్యార్థినులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాల్లో భాగంగా పరిటాల సమీపంలోని ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనాడు-ఈఎఫ్‌ఎం 91.9 ఆధ్వర్యంలో శుక్రవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. కళాశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించింది. సంక్రాంతి నేపథ్యంలో వేసిన రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి. నేటి తరం విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగించేలా ఈనాడు - ఈఎఫ్‌ఎం ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ యు.ఏడుకొండలు అన్నారు. విద్యార్థినులు పి.అశ్విని - బి.స్నేహ (మొదటి), ఎన్.యోగీశ్వరి- ఎం.రోషిణిదత్ (ద్వితీయ), వి.సుశీల-సిహెచ్.ఛార్మి (తృతీయ) బహుమతులు సాధించారు. విజేతలకు డైమండ్ నెస్ట్ మేనేజర్ సయ్యద్ నజీర్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ యు.ఏడుకొండలు బహుమతులు అందజేశారు. మిగిలిన విద్యార్థినులకు ప్రియా ఓచర్లను బహుమతిగా అందజేశారు. కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్‌గా డైమండ్ నెస్ట్, అసోసియేట్ స్పాన్సర్‌గా ప్రియా ఫుడ్స్ వ్యవహరించాయి.

91.9 FM Mee FM VIJAYAWADA

23 నుంచి శిర్డీలో అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మహాసభలు

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్, రమణ, జగదీశ్వరరావు, భారతీప్రసాద్, జానకి, శివప్రసాద్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని శిర్డీలో ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు జరగనున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పిలుపునిచ్చారు. ఎన్జీవో హోంలో శుక్రవారం కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 60 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సమాఖ్య దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 80 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు నేతృత్వం వహిస్తోందని తెలిపారు. జాతీయ కౌన్సిల్ సమావేశాలకు అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 1,200 మంది ప్రతినిధులు హాజరవుతారని, వివిధ దేశాల నుంచి కూడా ఆత్మీయ అతిథులు కూడా రానున్నారని చెప్పారు. మహాసభల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సీపీఎస్ అంశం, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వివిధ రాష్ట్రాల్లో ఉన్న వేతన సవరణ సమస్యలు, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లు, అంతర్జాతీయంగా జరుగుతున్న వివిధ పరిణామాలపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యోగినులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక రోజంతా చర్చ ఉంటుందని తెలిపారు. ఈనెల 26న అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గానికి ఎన్నికలు కూడా జరుగుతాయని, ఇందులో జాతీయ ఉపాధ్యక్షుడిగా తిరిగి పోటీచేస్తున్నట్లు విద్యాసాగర్ వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి డీవీ రమణ, రాజ్యలక్ష్మి, జగదీశ్వరరావు, భారతీప్రసాద్, జానకి, శివప్రసాద్, సుబ్బారెడ్డి, నాగభూషణం, సరస్వతి, డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమిత్ర స్టైఫండ్ విడుదల చేయాలి

ప్రదర్శనగా బయలుదేరిన న్యాయవాదులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: జూనియర్ న్యాయవాదులకు ఇవ్వాల్సిన న్యాయమిత్ర స్టైఫండ్ రూ.10 వేలను తక్షణం విడుదల చేయాలని బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఏపీ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని కోరారు. ఏపీ బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు శుక్రవారం బీబీఏ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాష మాట్లాడుతూ రాష్ట్ర న్యాయవాద సంఘం పిలుపుమేరకు విధులను బహిష్కరించామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్‌కుమార్, భాజపా లీగల్‌సెల్ అధ్యక్షుడు ఉప్పలపాటి శ్రీనివాసరాజు, అరిగెల శివరామ్‌ప్రసాద్, పిల్లా శ్రీనివాస్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్మాత సేవలో విదేశీ బృందం

ఆశీర్వచన మండపంలో పోలాండ్ వాసులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను పోలాండ్ దేశం నుంచి వచ్చిన బృందం శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ మంగళగిరి రాజు వారికి అమ్మవారి విశిష్టత తెలియజేశారు. ఆశీర్వచన మండపంలో వారికి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం వారికి అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. రాష్ట్ర పర్యటన నిమిత్తం వచ్చి అమ్మవారిని దర్శించుకున్నామని బృంద సభ్యులు తెలిపారు. హిందూ సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఆసక్తి కనబరిచారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి భాజపా కృషి

అర్జీలు స్వీకరిస్తున్న రాజ్యసభ సభ్యుడు వెంకట సత్యనారాయణ

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి భాజపా చర్యలు చేపడుతుందని రాజ్యసభ ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో జనతా వారధి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య భాజపా వారధిగా పని చేస్తుందన్నారు. ఏపీ భాజపా తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి శుక్రవారం వారధి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వీబీ-జీ రామ్‌జీ పథకంపై వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు విష ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఈ పథకాన్ని స్వాగతిస్తే వామపక్షాలు, కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. పశ్చిమ బంగాల్‌లో ఈడీ అధికారులను అడ్డుకునే ప్రయత్నం సీఎం మమతాబెనర్జీ చేయడం తగదన్నారు. ప్రజాస్వామ్యాన్ని సీఎం మమతా బెనర్జీ ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, లక్ష్మీప్రసన్న, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర మహాసభ

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న బొప్పరాజు, దామోదరరావు, శివకుమారిరెడ్డి, విజయలక్ష్మి, శాస్త్రి, ఫణి పేర్రాజు తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతి (ఉద్యోగ సంఘాల) నాలుగో రాష్ట్ర మహాసభను ఫిబ్రవరి 5న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్టు ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఐకాస రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నగరంలోని ఏపీ రెవెన్యూ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. మహాసభ ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌యాదవ్‌లను మహాసభలకు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఉద్యోగులు పెద్ద ఎత్తున మహాసభలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహాసభలో ఉద్యోగుల బకాయిలు, పీఆర్సీ, ఐఆర్ తదితరాలపై చర్చిస్తామన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్టు తెలిపారు. ఐకాస సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ.. 2017 ఫిబ్రవరి 5న 17 ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల కలయికతో ఏర్పడిన ఐకాస నేడు 96 శాఖలతో విస్తరించినట్టు తెలిపారు. ఏపీ ఐకాస మహిళా విభాగ కమిటీ ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ సైకం శివకుమారిరెడ్డి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, ఐకాస రాష్ట్ర నాయకులు ఫణిపేర్రాజు, బి.సురేష్‌కుమార్, పి.ఎస్.ఎస్.ఎన్.శాస్త్రి, ఎస్.మల్లేశ్వరరావు, టి.జయప్రకాశ్, డి.జి.ప్రసాద్, ఎ.అర్లయ్య, బి.శ్రీనివాసరావు, సుమన్, గరికపాటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న సచ్చిదానందస్వామి

స్వామిని ఆహ్వానిస్తున్న ఈవో, ఛైర్మన్

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మను విజయవాడ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి శిష్య బృందంతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో శీనానాయక్, పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

జిల్లాను ప్రగతిపథాన నడుపుదాం

ఏపీ ఎన్జీవో సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పారదర్శక పాలనలో ఉద్యోగుల పాత్ర కీలకమని, ప్రగతిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఏపీ ఎన్జీవో జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర నూతన క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళుతోందని, ఈ లక్ష్యాల సాధనలో ఉద్యోగులు కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ..నవ్య రాజధాని అమరావతికి గేట్‌వేగా ఉన్న ఎన్టీఆర్ జిల్లాలో ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. సంఘం జిల్లా సహాధ్యక్షుడు వేమూరి ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి వి.సతీశ్‌కుమార్, నాయకులు జి.రామకృష్ణ, వి.నాగార్జున, కె.శివలీల, శ్రీదేవి పాల్గొన్నారు.

సుదర్శన్ మధ్యంతర బెయిల్ ఉత్తర్వులు వాయిదా

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుడు సుదర్శన్ (ఏ 21) దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. తన భార్య గర్భిణి అని, ఆమెకు దగ్గర ఉండాల్సిన అవసరం ఉందని.. మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని నిందితుడి పిటిషన్‌పై శుక్రవారం ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. సుదర్శన్ పోలీసు కస్టడీకి ఇచ్చినందున తీర్పును ఈనెల 16కి వాయిదా పడింది.

అందుబాటులో యూరియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ పంటలకు రాబోయే ఆరు రోజులకు 1,364 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, 3,390 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయకుమారి తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

గడువు ముగిసిన పాలతో శ్రీచక్రానికి అభిషేకం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడిలో గడువు ముగిసిన పాలు విరిగిపోవడంతో శుక్రవారం శ్రీచక్ర నవావరణార్చన సేవలో ఉభయదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీచక్ర నవావరణార్చన సేవకు విశిష్టత ఉంది. శంకరాచార్యులు స్వయంగా ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి ఇక్కడ నిత్యం పూజ చేశారు. ఆర్జిత సేవ కావడంతో ఉభయదాతలు రూ.1000 టికెట్ రుసుము చెల్లించి పూజలో పాల్గొంటారు. శ్రీచక్రంపైన ఉన్న తొమ్మిది ఆవరణలను ఆవు పాలు(టెట్రా)తో పూజ చేయడానికి వినియోగిస్తారు. శ్రీచక్రంపైన వాటిని పోయగానే నీళ్లు, పాలుగా విడిపోవడంతో అక్కడ ఉన్న భక్తులు ముక్కున వేలేసుకున్నారు. టెట్రా ప్యాకెట్లను సిబ్బంది గమనించడం లేదని సమాచారం.

★ ఈ విషయంపై ఏఈవో వెంకటరెడ్డిని సంప్రదించగా పాలు విరిగిపోవడంపై సంబంధిత గుత్తేదారుతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్యాకెట్లు లీకైనప్పుడు ఈ విధంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఇటువంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'రాజధాని అమరావతిపై విషం కక్కుతున్న జగన్'

మాట్లాడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : పులివెందుల ఎమ్మెల్యే జగన్, అతని సొంత పత్రిక, రాజధాని అమరావతిపై విషం కక్కుతున్నాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. జగన్, అతని సొంత పత్రిక చెప్పేవన్నీ అబద్ధాలని, ఆ మాటలు ప్రజలు నమ్మరని తెలిపారు. విజయవాడలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... రాజధాని విజయవాడ, గుంటూరు మధ్యలో కట్టాలని జగన్ చెబుతున్నారని, ప్రస్తుత రాజధాని ఆ రెండు నగరాలకు సమీపంలో ఉందన్న విషయం అతనికి తెలియదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎప్పుడూ బాధపడాలనే జగన్ కోరుకుంటారన్నారు. మంగళగిరి, విజయవాడ, గుంటూరు కలిపి మహా నగరాన్ని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రూ.925 కోట్లు తన సొంత మనుషులకు కట్టబెట్టారని ఆరోపించారు. జగన్ హయాంలోనే ఆ పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం పూర్తి చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చరిత్రలో అత్యంత హీనమైన ఓటమి జగన్‌దే అని, వైకాపా చరిత్ర ముగిసిపోయిందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు ఏపీలో విద్యుత్తు ఛార్జీలు తగ్గించారని తెలిపారు.

కొండపల్లి బొమ్మల కళాకారుల కృషి అభినందనీయం

గొబ్బెమ్మల పాటకు నృత్యం చేస్తున్న అంబాసిడర్ డెల్ఫిన్, కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

కొండపల్లి, న్యూస్‌టుడే : శతాబ్దాలుగా ఉన్న హస్త కళా నైపుణ్యాన్ని కాపాడుకుంటూ భావితరాలకు కొండపల్లి బొమ్మను అందించాలని కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమని యూరోపియన్ అంబాసిడర్ హెర్వే డెల్ఫిన్ అన్నారు. కొండపల్లి కళాకారుల వీధిలోని ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను శుక్రవారం ఆయన జిల్లా అధికారులతో కలసి సందర్శించారు. అక్కడి బొమ్మల తయారీ విధానాన్ని, రంగులు అద్దే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. సాధారణ చెక్కతో జీవం ఉట్టిపడే బొమ్మలను తయారు చేయడం ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. కొంత సమయం కళాకారులతో గడిపి బొమ్మల తయారీని తిలకించారు. బొమ్మలను దుకాణాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా సంక్రాంతి రంగవల్లుల వద్ద మహిళలు చేసిన నృత్యం తిలకించి.. వారితో పాటు నృత్యం చేశారు. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, పర్యాటక అధికారులు సైతం కాసేపు నృత్యం చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, బొమ్మల కళాకారులు పాల్గొన్నారు.

11న అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ఎన్ఆర్ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : హైదరాబాద్‌లోని ప్రముఖ స్థిరాస్తి సంస్థ అయిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ఈ నెల 11న (ఆదివారం) విజయవాడ ఎంజీ రోడ్డులోని లెమన్ ట్రీ హోటల్‌లో ఉదయం 9.30 నుంచి రాత్రి 7 గంటల వరకు ఎన్ఆర్ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతికి నగరానికి ఎన్ఆర్ఐలు రానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో అత్యంత ఆకర్షణీయమైన, వారు కోరుకునే ఆధునిక హంగులతో 123 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌లో హైరేంజ్ అపార్టుమెంట్లు, ప్రీమియం బంగ్లాలు ఉన్నాయని తెలియజేశారు. ఇందులో హైస్ట్రీట్ రిటైల్ జోన్, షాపింగ్ మాల్, మల్టీప్లెక్స్ సౌకర్యాలు ఉంటాయని వివరించారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే కేసులు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని, వాహనాల్లో తప్పనిసరిగా అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందేనని సంయుక్త రవాణా కమిషనర్ ఎ.మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో ఆర్టీవోలు ఆర్.ప్రవీణ్, వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు, ప్రతినిధుల సమావేశం జరిగింది. సంక్రాంతి పండగను ఆసరాగా చేసుకుని కొంత మంది ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎవరైనా అధిక ఛార్జీలు వసూలు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణికుల పూర్తి వివరాలు, వాహన రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వాహన యజమానులు, డ్రైవర్ల నుంచి ఎలాంటి ఇబ్బంది కలిగినా 9281607001 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని జేటీసీ మోహన్ ప్రయాణికులకు సూచించారు.

పీపీపీకి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలి



మాట్లాడుతున్న రామకృష్ణ, వేదికపై రుద్రరాజు, ఈశ్వరయ్య, లక్ష్మణరెడ్డి, తులసిరెడ్డి, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, బాబూరావు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలంతా పార్టీలకతీతంగా ఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నాచౌక్‌లో సామూహిక దీక్షా శిబిరం నిర్వహించారు. శిబిరంలో మాజీ మంత్రి పేర్ని నాని, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్యలు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్మించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ విధానానికి వ్యతిరేకంగా వంద మంది మేధావుల సంతకాలు సేకరించి రాష్ట్ర గవర్నర్‌కు అందజేస్తామని చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఆలా వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దేవీప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, మస్తాన్‌వలీ, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, వసుంధర, గిడుగు రుద్రరాజు, జి.కోటేశ్వరరావు, సి.హెచ్.బాబూరావు, కె.ఎం.ఎ.సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై కేక్ కటింగ్‌ను అడ్డుకున్న పోలీసులు



పోలీసుల రాకతో కేకును క్యారీ బ్యాగ్‌లో పెట్టిన దుకాణం నిర్వాహకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొందరు దుకాణదారులు, సెక్యూరిటీ సిబ్బంది బాధ్యతా రహితంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మల్లికార్జున మహా మండపంలో దేవస్థానంలో దుకాణాలు నిర్వహించే నిర్వాహకుల పుట్టిన రోజు పురస్కరించుకొని శుక్రవారం కేక్ ఆర్డర్ ఇచ్చి అంతా సిద్ధం చేశారు. ఈ సమాచారం విలేకరులకు తెలియడంతో వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి కేక్ కట్టింగ్ కార్యక్రమం నిలిపి వేయించారు. పుట్టిన రోజు వేడుకలు మల్లికార్జున మహా మండపంలో నిర్వహించడం పట్ల దుర్గమ్మ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేకులు ఆలయ ప్రాంగణంలోకి వచ్చేంత వరకు సెక్యూరిటీ, పోలీసులు గమనించకపోవడం గమనార్హం.

బాలికపై అఘాయిత్యం.. నిందితుడికి 20 ఏళ్ల జైలు

భవానీపురం, న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవానీ శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి... భవానీపురంలో బాలిక కుటుంబ సభ్యులతో కలిసి ఉంటూ ఆరో తరగతి చదువుతుంది. 2024 ఆగస్టు 14న బాలిక ఇంట్లో నీరసంగా ఉండడంతో కుటుంబ సభ్యులు స్థానిక వైద్యుడికి చూపించారు. బాలికను లైంగికంగా వేధించినట్లు వైద్యుడు తెలిపారు. కుటుంబ సభ్యులు ప్రశ్నించగా.. ఇంటి సమీపంలో నివాసం ఉండే చింతాడ దుర్గారావు(58) అసభ్యంగా ప్రవర్తించి, అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఆగస్టు 15న తెలపగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించి దుర్గారావును పోలీసులు అరెస్టు చేశారు. 12 మంది సాక్షులను విచారించి ఆధారాలు కోర్టుకు సమర్పించారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.4 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గద్దం రాజేశ్వరరావు, వి.కృష్ణవేణి, మహిళా పోలీసుస్టేషన్ ఏసీపీ దైవప్రసాద్, ప్రస్తుత నార్త్ ఏసీపీ కె.స్రవంతి రాయ్, సీఎంఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు పర్యవేక్షణలో విచారణ సాగింది.

ఉపాధి హామీ చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటి: సీపీఎం

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కేంద్రం బీజీ జీరామ్‌జీ పథకాన్ని తేవడాన్ని నిరసిస్తూ 'ఇంటింటికీ ఉపాధి' పేరుతో సీపీఎం ఈనెల 18 నుంచి 21 వరకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వెల్లడించారు. బాలోత్సవ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పని దినాల పెంపు పేరుతో గతంలో ఉన్న చట్టాన్ని మార్చినట్లు చెబుతున్నారని, దీనికి చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. దీనిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేయాలని సీపీఎం నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం అందించడంతోపాటు అధికారులకు మహాజర్లు ఇవ్వనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అనే విషయంలో ఏమాత్రం సందేహం లేదని, దానిని వివాదం చేయడాన్ని తాము అంగీకరించబోమని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ విశాఖ ఎకనమిక్ రీజియన్ పేరుతో ఉత్తరాంధ్ర, కోనసీమ ప్రాంతాల్లోని భూములను ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తోందని విమర్శించారు.

12న జిల్లా స్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు తెలిపారు. స్త్రీ, పురుషులకు కర్రసాము, తాడు లాగుడు (టగ్ ఆఫ్ వార్), మహిళలకు తాడాట (స్కిప్పింగ్), తొక్కుడు బిళ్ల, పురుషులకు ఏడు పెంకులాట, గాలి పటాల ఎగురవేయడంలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్కిప్పింగ్ రోప్స్, గాలిపటాలను పోటీదారులు సమకూర్చుకోవాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈ నెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు స్టేడియంలో హాజరుకావాలని తెలిపారు.



బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

తిరుమలలో దర్శనాల పేరిట మోసం

మాజీ ఎంపీ పేరు చెప్పి నగదు వసూలు

పటమట, న్యూస్‌టుడే: తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చేయిస్తామంటూ అమాయకులను నమ్మించి, వేలాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన ఘటన తాజాగా విజయవాడలో వెలుగులోకి వచ్చింది. రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ పేరు చెబుతూ తిరుమల దర్శనం చేయిస్తానంటూ శివాజీ జోషి అనే వ్యక్తి కొంతమందిని నమ్మబలికాడు. వారు విడతల వారీగా శివాజీ పంపించిన వివిధ నంబర్లకు ఆన్‌లైన్‌లో రూ.40 వేల వరకు బదిలీ చేశారు. అనంతరం అతను ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. మోసపోయామని గ్రహించిన బాధితులు విషయాన్ని కనకమేడల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందించారు. తన పేరును దుర్వినియోగం చేస్తూ... మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తన వ్యక్తిగత సహాయకుడు డీవీడీ ప్రసాద్ ద్వారా శుక్రవారం పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తిరుపతి దర్శనాల పేరుతో మధ్యవర్తులను నమ్మవద్దని, ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పటమట సీఐ పవన్ కిషోర్ తెలిపారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు

Tenders are invited through ONLINE (www.tender.apeprocurement.gov.in) for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB, PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Dornala, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Badvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026, 4.00 PM, Bid Submission Closing Date & Time : 27.01.2026, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

NALLI'S సంక్రాంతి SALE కంచి వెడ్డింగ్ శారీస్ 49% DISCOUNT 1999 TO 29999

కంచి టిష్యూ	కంచి వెడ్డింగ్
₹7935 ₹2999	₹5955 ₹1999
కంచి సాఫ్ట్ శిల్క్స్	పోచంపల్లి పట్టు
₹4965 ₹1599	₹3975 ₹1299
కలంకారీ పట్టు	కంచి బుట్టా
₹3475 ₹1599	₹1995 ₹799
చెట్టినాడ్ హ్యాండ్లూమ్స్	వెంకటగిరి కాటన్
₹1195 ₹599	₹999 ₹499

NALLI SILKS HALL
Masjid Lane, Eluru Road Cross, Arundelpet, Near Sonovision, VIJAYAWADA- 2
Ph : 94905 03563, 91606 36373

సిద్ధార్థ అకాడమీ
స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

అత్యుత్తమ జ్ఞానం, నైపుణ్యంతో కూడిన విద్యా బోధనతో లక్షలాది విద్యార్థులను ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో విజేతలుగా, ఉత్తమ పౌరులుగా మలచిన
సిద్ధార్థ అకాడమీ వారికి స్వర్ణోత్సవ శుభాకాంక్షలు.

Accurate labs
(An NABL & BIS Accredited Laboratory)
3rd Floor, SPIIC Block, Siddartha College of Pharmaceutical Sciences, Polyclinic Road, Vijayawada-10
63019 59631, 0866-2488744 aefal.labs@gmail.com
www.accuratelabs.in /accuratelabsvja

(c) eenadu

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

అమరావతిపై జగన్ అబద్ధాల ప్రచారం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి అభివృద్ధిని చూడలేక మాజీ సీఎం జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి శుక్రవారం ఆరోపించారు. ఆయన ఎన్ని కుట్రలుచేసినా అమరావతి అభివృద్ధిని ఆపలేరన్నారు. కేసులు వేయించి అభివృద్ధిని అడ్డుకోవాలని చూడటం ఆయన సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు.

ముగ్గుల పోటీలు రేపు

జగ్గయ్యపేట గ్రామీణం: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఈ నెల 11న కాకతీయ కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు పోటీలు నిర్వహిస్తున్నామని, మొదటి బహుమతి రూ.5,116, రెండో బహుమతి రూ.3,116 మూడో బహుమతి రూ.2,116 అందిస్తున్నట్లు తెలిపారు.

అందంగా బాలరాముడు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పెద్దరామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బాలరాముణ్ని అందంగా అలంకరించారు. దీపోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

108 సంఘ ప్రధాన కార్యదర్శి యుగంధర్

నందిగామ, న్యూస్‌టుడే: టీఎన్‌టీయూసీ 108 ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శిగా నందిగామ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన జిల్లేపల్లి యుగంధర్ ఎన్నికయ్యారు. మంగళగిరిలోని తెదేపా ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర టీఎన్‌టీయూసీ సంఘ గొట్టిముక్కల రఘురాంరాజు ఆధ్వర్యంలో సంఘ రాష్ట్ర సమావేశం జరిగింది. మంత్రి ఆనం రామా నారాయణరెడ్డి యుగంధర్‌ను అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ★ తాటిగుమ్మి గ్రామ శివారులో పేడ దిబ్బలు, చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు ఈనాడు 'మేమున్నాం..మీకు తోడుగా..'కు తెలిపారు. ఈ విషయాన్ని కార్యదర్శి రత్నాకర్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఆయన పొక్లెయిన్ సాయంతో చెత్తను తొలగించి శుభ్రం చేయించారు. ★ జుజ్జూరు బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికుడు వెంకట్రావు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి మీర్జావలికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన వీధి దీపాలకు మరమ్మతులు చేయించాడు. ★ అల్లూరు శివారులో 11కేవీ విద్యుత్తు తీగలకు చెట్లు తగులుతున్నాయని గ్రామస్థులు మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా ఇన్‌ఛార్జి ఏఈ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.

డిజిటలైజేషన్‌తోనే రెవెన్యూ దస్త్రాలకు భద్రత

నందిగామ, పెనుగంచిప్రోలు (న్యూస్‌టుడే)

తహసీల్దారు కార్యాలయాల్లో రెవెన్యూ రికార్డుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. కంచికచర్ల తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రికార్డులకు సరైన రక్షణ లేక దగ్ధమయ్యాయి. కార్యాలయంలో కొన్ని సీసీ కెమెరాలు పని చేయట్లేదు. ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు పక్కనున్న కేడీసీసీ బ్యాంకు కెమెరాల ఫుటేజీపై ఆధారపడాల్సిన పరిస్థితి. రికార్డులు ఉన్న కార్యాలయ గదులు పక్కనే చెత్తాచెదారం ఉంది. ఈ చెత్తకు నిప్పంటుకుంటే కార్యాలయం అగ్నిప్రమాదానికి గురవడం ఖాయం. ఈ నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్‌తోనే సరైన భద్రత లభిస్తుందని అర్థమవుతోంది.

కంచికచర్ల తహసీల్దారు కార్యాలయంలో దస్త్రాలు

నందిగామ రెవెన్యూ డివిజన్‌లో ఎక్కువ తహసీల్దారు కార్యాలయాలు బ్రిటిష్ కాలం నాటి భవంతుల్లోనే ఉన్నాయి. నందిగామ, జగ్గయ్యపేట కంచికచర్ల కార్యాలయాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కనీసం రికార్డు గదులకు కిటికీలు, తలుపులు సక్రమంగా లేవు. విద్యుత్తు వైర్లు, బోర్డులు బాగా లేవు. ఈ కార్యాలయాల్లో భూములకు సంబంధించిన ఆర్.ఎస్.ఆర్., ఎఫ్ఎంబీ , పాత అడంగళ్లు, అసైన్‌మెంట్, ఇనాం, గృహాల స్థలాలతోపాటు ఇతర రికార్డులు ఉంటున్నా వీటి భద్రత గురించి ఎవరూ పట్టించుకోవట్లేదు. కొన్ని భూముల రికార్డులను కొందరు సిబ్బంది తమకు అవసరమైన వాటిని సరిచేసుకుంటున్నారు. వీటిల్లో ఆర్ఎస్ఆర్, పాత అడంగళ్లు, అసైన్‌మెంట్ భూములు రికార్డులు చాలా ముఖ్యమైనవి. ఈమేరకు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు రెవెన్యూ రికార్డులు అన్ని డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. ఇంకా ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదు. అప్పటివరకు రికార్డులున్న గదుల భద్రతను పర్యవేక్షించాల్సి ఉంది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

★ విద్యుత్తు షార్టు సర్క్యూట్‌తో అగ్నిప్రమాదాలు జరగకుండా పాత వైర్లు తొలగించాలి. ★ సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పూర్తిగా పని చేసేలా చూడాలి. ★ అగ్నిప్రమాదాల నివారణ పరికరాలు అందుబాటులో ఉంచాలి. ★ సాయంత్రం ఐదు గంటల లోపే సిబ్బంది ఆయా రికార్డుల గదుల్లోకి వెళ్లేలా చూడాలి. ★ గదులకు తలుపులు, కిటికీల తలుపులు బాగుండేలా చూడాలి ★ పరిసర ప్రాంతాల్లో చెత్త, చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

రికార్డులను భద్రపరుస్తాం

తహసీల్దారు కార్యాలయాల్లో రికార్డులన్నీ సీఎం ఆదేశాలు మేరకు డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తాం. కార్యాలయాల్లో రికార్డులకు తగిన భద్రత ఏర్పాట్లు చేస్తాం. కంచికచర్ల కార్యాలయంలో విలువైన రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయి. **-బాలకృష్ణ, ఆర్డీవో**

పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీలకు నిధులు కావాలని కోరిన వెంటనే స్పందించి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన జనసేన నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. త్వరలోనే జనసేన సభ్యత్వాలు ప్రారంభిస్తామని తెలిపారు. తిరువూరు ఇన్‌ఛార్జి మనుబోలు శ్రీనివాసరావు, గాదెవారిగూడెం సర్పంచి శ్రీనివాసరావు బాల్యానాయక్, కనగాల శ్రీనివాసరావు, రామారావు, కోటేశ్వరరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హాకీలో మెరిసిన విద్యార్థిని

గని ఆత్కూరు(కంచికచర్ల), న్యూస్‌టుడే: ఈ నెల 2 నుంచి 7 వరకూ గ్వాలియర్‌లో నిర్వహించిన అండర్-14 హాకీ అంతర్రాష్ట్ర టోర్నమెంట్‌లో తమ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఎస్‌కె.అఫ్రీన్ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గని ఆత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ తెలిపారు. విద్యార్థిని అఫ్రీన్‌ను పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఓంకార్, ఫిజికల్ డైరెక్టర్ మోహనలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

అఫ్రీన్

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ, అనాసాగరం, తొర్రగుడిపాడు విద్యుత్తు ఉప కేంద్రాల్లో మరమ్మతులు చేసేందుకు శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ స్టాలిన్‌కుమార్ తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు సరఫరా ఉండదన్నారు.

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు, నవాబుపేట గ్రామాల్లోని విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటకృష్ణ తెలిపారు.

కంచికచర్ల: పరిటాల విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ఉదయం 9 నుంచి మధ్నాహ్నం 12.30 గంటల వరకు పరిటాల, పరిటాల క్వారీ ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ దిబ్బయ్య తెలిపారు.

జగ్గయ్యపేట గ్రామీణం: మిట్టగూడెం, నాగమయ్యబజార్, మంగలిబజార్, బ్రాహ్మణబజార్, విశ్వబ్రాహ్మణబజార్, అద్దాలబజార్, ముక్త్యాలరోడ్డు, చాకలిబజార్, రంగస్వామిబజార్, విలియంపేట ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తునట్లు జగ్గయ్యపేట ఏఈఈ వి.ప్రమీల తెలిపారు.

మున్నేరు నీటి సరఫరాకు హామీ

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో మాట్లాడుతున్న బాలాజీ

పెనుగంచిప్రోలు: పోలంపల్లి వద్ద మున్నేరు ఆనకట్ట నుంచి ఆయకట్టుకు సాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. శుక్రవారం మధిరలో డిప్యూటీ సీఎం విక్రమార్కను మున్నేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ కలిసి సమస్య వివరించారు.

న్యాయవాదుల నిరసన

జగ్గయ్యపేట గ్రామీణం, నందిగామ:, న్యూస్‌టుడే: జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర స్టైపెండ్ అందజేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలని, వారి హక్కులకు భంగం కలిగించే హైకోర్టు సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరరావు, న్యాయవాదులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, గోపినాథ్, నరసింహారావు, ఆంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నందిగామలో జరిగిన నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నండ్రు బాబువిద్యాసాగర్, ప్రధానకార్యదర్శి అద్దంకి మణిబాబు, న్యాయవాదులు జీవరత్నం, శ్రీరామూర్తి, రమేష్, వజ్రయ్య, దాదాహుస్సేన్, సాంబశివరావు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

నందిగామలో కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విగ్రహావిష్కరణలో తాతయ్య, శ్రీరామ్, రఘురాం

జగ్గయ్యపేట గ్రామీణం: వత్సవాయి మండలం డబ్బాకుపల్లి గ్రామంలో తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపించి నివాళులు అర్పించారు. విగ్రహదాత మునగాల సుబ్బయ్య, వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు చిన్నబాబు, రామలక్ష్మి, లక్ష్మణరావు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

శ్రీవిద్య పాఠశాలలో కోలాటం ప్రదర్శిస్తున్న బాలికలు

చందాపురంలో గాలిపటాలను ఎగురవేస్తున్న విద్యార్థులు

నందిగామ నెహ్రూనగర్‌లో చిన్నారులకు భోగి పండ్లు..



రామన్నపేట పాఠశాలలో భోగి మంట వేసి నృత్యం చేస్తూ..

డూలాస్ పాఠశాల విద్యార్థుల నృత్యప్రదర్శన

రోటిలో పిండి దంచుతున్న ఎమ్మెల్యే సౌమ్య, కృష్ణకుమారి

విశ్వవాణి విద్యాలయంలో భోగి మంటల వద్ద నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. పల్లెసంస్కృతిని కళ్లకు కట్టేలా వేడుకలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో వేడుకలను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రారంభించారు. కోలాటం, బొమ్మలకొలువు, కోడిపందేలు, వంటలు తయారీ, గాలిపటాలను ఎగురవేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భోగిపళ్లు పోయడం, మంటలు వేయడం నిర్వహించారు. ఆటపాటలతో సందడి చేశారు. **న్యూస్‌టుడే యంత్రాంగం**

జగ్గయ్యపేట బాలికోన్నత పాఠశాలలో..

కోడి పందేలు చట్టరీత్యా నేరం

జగ్గయ్యపేట గ్రామీణం, పెనుగంచిప్రోలు, నందిగామ, వీరులపాడు, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పరిధిలో కోడి పందేలు నిర్వహించవద్దంటూ మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారావు, తహసీల్దార్ మనోహర్ శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బరులు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పెనుగంచిప్రోలులో తహసీల్దారు కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దారు శాంతలక్ష్మి, ఎంపీడీవో శ్రీను, సర్పంచి పద్మకుమారి పాల్గొన్నారు.
నందిగామలో స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దారు సురేష్‌బాబు తెలిపారు. ఎస్సై సూర్యవంశీ పాల్గొన్నారు. వీరులపాడులో పోలీసులు బరులు నిర్వహిస్తున్న, అందుకు సహకరిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అప్రమత్తత అవసరం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం రాత్రి చెర్వుకొమ్ముపాలెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంక్రాంతికి కోడిపందేలు నిర్వహించవద్దని చెప్పారు. నందిగామ సీఐ వైవీఎల్ నాయుడు, ఎస్సైలు మోహనరావు, సూర్యవంశీ, ఉపసర్పంచి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు విష్ణు పాల్గొన్నారు.

కాటిల్ అండర్ పాస్ ఏర్పాటుకు హామీ

కంచికచర్ల: నక్కలంపేట సమీపంలోని నక్కలవాగు వద్ద బైపాస్‌కు అండర్ పాస్ ఏర్పాటు చేయాలని స్థానికులు చేసిన విజ్ఞప్తి మేరకు హైవే అధికారులు శుక్రవారం బైపాస్‌ను పరిశీలించారు. నక్కలవాగు ప్రాంతంలో కాటిల్ అండర్ పాస్ ఏర్పాటుకు అధికారులు సుముఖత వ్యక్తం చేశారు. అమరావతి ప్రాజెక్టు డైరెక్టర్(ఎన్‌హెచ్ఏఐ) పార్వతీశం, రైతులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన యలమంచలి వెంకటరామప్రతాప్, ప్రియాంక దంపతులు తమ కుమార్తె బ్రాహ్మణి పేరుతో రూ.10,116 విరాళం అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్‌కు అందజేశారు.

బాలుడి వైద్యానికి సాయం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన కండక్టర్ బొడ్డు పరమేశ్వరరావు కుమారుడు దీపక్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఆర్టీసీ డిపోకు చెందిన సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ చిలకా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రైవర్లు రూ.20 వేలు అందజేశారు.

పాఠశాలకు ఎన్ఆర్ఐ వితరణ

కంచికచర్ల: మోగులూరు జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ కొండపనేని శ్రీనివాసరావు అభివృద్ధి పనులకు రూ.లక్ష విరాళం ప్రకటించారు. విద్యార్థులకు టూత్ పేస్టు, బ్రష్‌లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం వద్ద అధికారుల పరిశీలన

కంచికచర్ల, న్యూస్‌టుడే: 'పంట కొనరు.. గోడు వినరు' శీర్షికన పెసర రైతుల దుస్థితిపై ఈ నెల 9న ఈనాడు ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెసల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. నిబంధనలతో సంబంధం లేకుండా పెసలు కొనుగోలు చేయాలని రైతులు కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఏపీ మార్క్‌ఫెడ్ జీఎం(ప్రొక్యూర్‌మెంట్) లక్ష్మణ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ కిషోర్, జిల్లా మేనేజర్ నాగమల్లిక, మండల వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో కలిసి పెసలను పరిశీలిస్తున్న అధికారులు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చేగు విద్యాలయం 32వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు వేసిన నృత్యాలు అలరించాయి.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, స్టేజ్ మీద ప్రముఖులు

మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నందిగామ గ్రామీణం, పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: నల్లతామర పురుగుతో నష్టపోయిన మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ. ప్రసాద్ డిమాండు చేశారు. శుక్రవారం రామిరెడ్డిపల్లి గ్రామం, పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాల గ్రామంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమందరావు, కార్యదర్శి చుండూరు వెంకటసుబ్బారావుతో కలిసి నల్ల తామర పురుగు ఆశించిన మిరప తోటలను పరిశీలించారు. రైతులు ఎకరానికి రూ.1.30 లక్షలు పెట్టుబడి, రూ.25 వేలు కౌలు చెల్లించారన్నారు. మూడు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేనందున పెట్టుబడి ఖర్చులురావని చెప్పారు. ఎకరాకు రూ.75 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండు చేశారు. మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. రైతులు అబ్బూరి చౌదరిబాబు, ఆలపాటి శ్రీనివాసరావు, దర్శనాల బాలయ్య, నాగమల్లేశ్వరరావు, కొండానాయక్, అబ్బూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం పైరును ఏపీ రైతు సంఘం ప్రధానకార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ పరిశీలించారు. అధిక వర్షాలు, వైరస్ తెగుళ్ల వల్ల పైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులకు ఎకరానికి రూ.75 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు.

తోటను పరిశీలిస్తున్న కేవీవీ ప్రసాద్, జమలయ్య, యలమందరావు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గౌరవరం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం చింతకాని మండలం బసవాపురం గ్రామానికి చెందిన మంచాల వెంకటేశ్వర్లు(58) మృతి చెందారు. ఆదే వాహనంపై ఉన్న సాయికుమార్, పర్మిళ అనే చిన్నపాపకు స్వల్ప గాయాలయ్యాయి. వీరు ద్విచక్ర వాహనంపై చందర్లపాడు మండలం బ్రహ్మబొట్లపాలెం గ్రామం వెళ్లి వస్తుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందారు.

ఒకరి ఆత్మహత్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బూదవాడ గ్రామానికి చెందిన పటాపంచుల మహాలక్ష్మయ్య(58) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మహాలక్ష్మయ్య పురుగుమందు తాగి గ్రామంలో ఉన్న పాలేరు వద్ద గుంటలో పడి మృతిచెందాడు. స్థానికులు శుక్రవారం మృతదేహాన్ని గుర్తించి చిల్లకల్లు పోలీసులకు సమాచారం అందించారు.

Before the Court of Hon'ble Addl. Judicial Magistrate Cum Prl. Junior Civil Judge, Vijayawada
CC No: 08/2018

Between:
Pulipati Narasimha Rao ... Complainant
And
Putta Venkateswara Rao ... Accused
To
Putta Venkateswara Rao S/o. Seetharamaiah
Hindu, aged about 45 Years, Door No: 9-60-3, Nehrubomma Centre, Ganapathi Rao Road, Kothapet, Vijayawada - 1
(Now he is Residing at 2-37, Near Bhavanarushi Swamy Temple, Atmakuru (V), Mangalagiri (M), Guntur District)

NOTICE OF PROCLAMATION U/S 82 of CRPC and 84 of BNSS

Under the Orders of the Hon'ble Addl. Judicial Magistrate Court cum Prl. Civil Judge (Junior Division) at Vijayawada. That a Complaint was Registered under above CC No:- 08/2018 U/s 138 of NI Act 1881 this is bring to the notice that sri Putta Venkateswara Rao S/o. Seetharamaiah, D.No 9-60-3, Nehru Bomma Center, Ganapathi Rao Road, Kothapet, Vijayawada-1 Now he is residing at D.No. 2-37, Near Bhavanarushi Swamy Temple, Atmakuru (V), Mangalagiri (M), Guntur District. Do hereby Instruct that you are not attending the Hon'ble Court. Since long time in spite of Non-Bailable Warrent issued against you. It has been shown to the satisfaction of this Hon'ble Court that you have been absconding or is Concealing yourself to avoid the execution of the said warrent. Hence you are here by instruct to attend the Court on 25-02-2026. And submit your objections in person or through your advocate. Failing which you will be declared as a proclaimed offender by the Hon'ble the Court as provided for under the above section. By order in the name of the Hon'ble Addl. Judicial Magistrate Cum Prl. Civil Judge (Junior Divison) at Vijayawada.

Adjournament Date: 25-02-2026
Kurapati Anantha Babu
Polisetti Santha Ram, Advocates
Vijayawada. Cell: 98484 58237, 98662 24410

నందిగామ అభివృద్ధికి భారీగా నిధులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వ విప్ సౌమ్య తెలిపారు. స్థానిక ఐదో వార్డులో సీఆర్డీఏ, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.27.76 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, డ్రెయిన్, అశోక్‌నగర్‌లో సీఆర్డీఏ నిధులు రూ.14.59 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆమె శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఏఐఐబీ నుంచి రూ.110 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు, వార్డు కౌన్సిలర్లు రత్నకుమారి, రాము, అమరయ్య, ఓ ప్రవీణ, రామకృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న విప్ సౌమ్య

అమ్మవారికి ప్రత్యేక పూజలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు నుంచి రంగుల మహోత్సవానికి శ్రీగోపయ్యసమేతశ్రీలక్ష్మీతిరుపతమ్మ పరివార దేవతలు జగ్గయ్యపేట విచ్చేశారు. అర్చకులు శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి వివిధ పూలతో అందంగా అలంకరించారు. అమ్మవారిని వందల సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక తీర్థప్రసాదాలు స్వీకరించారు.



వివిధ పూలతో అలంకరించిన శ్రీగోపయ్యసమేత శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మవారు

పాఠశాల బస్సులను బాధ్యతతో నడపాలి

నందిగామ, న్యూస్‌టుడే: విద్యార్థులను తీసుకెళ్లే పాఠశాలల బస్సులు నడిపేటప్పుడు డ్రైవర్లు క్రమశిక్షణతో, బాధ్యతతో ఉండాలని స్థానిక ఆర్టీవో పద్మావతి తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రాంతీయ రవాణా శాఖా కార్యాలయం వద్ద శుక్రవారం స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. బస్సుల్లో తప్పనిసరిగా ప్రథమ చికిత్స కిట్టు ఉండాలని చెప్పారు. ఎమ్‌వీఐ ఎం.పూర్ణిమ మాట్లాడుతూ స్కూలు బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని, కనీసం ఐదేళ్ల అనుభవం ఉన్నవారే డ్రైవింగ్ చేయాలని కోరారు. విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు. కార్యాలయ ఏవో ప్రభాకరలింగం, శ్రీరామ డ్రైవింగ్ స్కూలు అధ్యక్షుడు రామారావు, స్కూళ్ల బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

గొప్ప లక్ష్యంతో ఎదగాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నప్పటినుంచి గొప్ప లక్ష్యం ఏర్పరచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.వందన అభిలషించారు. శుక్రవారం సాయంత్రం నందిగామ గౌతమ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో 'డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడదాం' అనే నినాదంతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకెళ్లాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మహిళా ఎస్సై మహతి, పాఠశాల ఛైర్మన్ రవీంద్రరాజు, కరస్పాండెంట్ సాయిఅఖిల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబూ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, గ్రంథపాలకుడు షేక్ ఆజాద్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి వందన, పక్కన ఎస్సై మహతి

ఉత్తమ అధ్యాపక ప్రదర్శన పురస్కారం అందజేత

కంచికచర్ల, న్యూస్‌టుడే: 2025(జులై - డిసెంబరు) ఎన్‌పీటీఈఎల్ సెషన్‌లో తమ కళాశాల అధ్యాపకులు ప్రదర్శించిన విశేష ప్రతిభకు ఉత్తమ అధ్యాపక ప్రదర్శన అవార్డు లభించిందని మిక్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.టి.వంశీ కిరణ్ తెలిపారు. ఈ సెషన్‌లో తమ కళాశాల అధ్యాపకులు ఎన్‌పీటీఈఎల్ కోర్సులలో చురుగ్గా పాల్గొని, ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.

అధ్యాపకులతో మిక్ కళాశాల ప్రిన్సిపల్ వంశీ కిరణ్

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము
పెనుగంచిప్రోలు (గ్రా & మం), NTR జిల్లా



టెండరు ప్రకటన

NIT No. REV-61/PRIN/1/2022-3 Dated: 09-01-2026

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునందు **పెద్ద తిరుణాళ్ళు- 2026** సందర్భంగా వివిధ నిర్వహణ మరియు ఏర్పాట్ల పనులు **(11 Nos)** చేయుటకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. టెండరు వివరములకొరకు **www.tender.apeprocurement.gov.in** ఈ-ప్రొక్యూర్‌మెంట్ సైట్ నందు చూడగలరు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం తూర్పు రాజగోపురం నందు ఉన్న గ్రానైట్ కట్ స్టోన్ flooringను Re-laying చేయుట, దేవాలయంలో గల ఇత్తడి, వెండి ద్వారాలకు పాలిషింగ్ చేయుటకు గాను **కొటేషన్స్ ది. 10-01-2026 నుండి 17-01-2026 వరకు** కోరబడుచున్నవి. వివరములకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించగలరు.

అమ్మవారి సేవలో
B. మహేశ్వరరెడ్డి డిప్యూటీ కమిషనర్ & కార్యనిర్వాహణాధికారి

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

గోసవీడు వేణుగోపాలస్వామి గుడిలో లక్ష తులసీ దళార్చన

గోదా రంగనాయకులకు పూజలు

గంపలగూడెం, ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని గోసవీడు రుక్మిణి సత్యభామా సమేత సంతాన మదన వేణుగోపాలస్వామి గుడిలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం మూలవిరాట్లు, గోదా రంగనాయకుల ఉత్సవమూర్తులకు లక్ష తులసీ దళార్చన వైభవంగా నిర్వహించారు. గోదాదేవి తిరుప్పావై పాశురాలు పఠించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

ధనుర్మాసోత్సవం సందర్భంగా ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రాధామాధవ భక్తసమాజం ఆధ్వర్యంలో స్వామికి చందన సహిత తిరుప్పావడ సేవ నిర్వహించారు. భక్తులు పాల్గొని పూజలు చేశారు. - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

సున్నంపాడులో వందశాతం ఇంటిపన్ను వసూళ్లు

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లాలో 100 శాతం ఇంటిపన్ను వసూలు చేసిన గ్రామంగా జి.కొండూరు మండలంలోని సున్నంపాడు గుర్తింపు పొందింది. పంచాయతీ కార్యదర్శి ఎల్.హరికృష్ణ కృషితో గ్రామంలో 249 కుటుంబాల నుంచి రూ.1,12,522 వసూలు చేసి ప్రభుత్వానికి కట్టించారు. ఎంపీడీవో బీవీ రామకృష్ణనాయక్, ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవో బసవ లింగేశ్వరరావు, కార్యదర్శి హరికృష్ణను అభినందించారు.

పైపులైన్ మరమ్మతులు | స్పందనకు వందనం

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణా జలాల పైపులైన్ పలుచోట్ల లీకై నీరంతా వృథాగా పోతుండగా 'ఈనాడు'లో ఈ నెల 9న 'పైపులైన్ లీకులు.. దాహం కేకలు' శీర్షికన కథనం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు పైపులైనుకు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించారు.

ప్రకటన

నా క్లయింట్ విజయవాడ కొత్తపేట D.No. 11-10-23 కాపురస్తురాలైన బూరగడ్డ శివసత్య అశ్విన్‌గారి భార్య బూరగడ్డ దీపిక గారి సూచన ప్రకారం తెలియజేయునది ఏమనగా.

రెడ్డిగూడెం మండలం కుదప గ్రామ R.S. No. 256/1 దాఖలా ఆస్తి కొమ్మవరపు వెంకటనారాయణగారి ఆస్తి అయి ఉన్నది. వారు వారి కుటుంబ సభ్యులు 1984 పూర్వము మూజువాణిగా పంచుకోగా షెడ్యూలు ఆస్తి అనగా R.S. No. 256/1లో కొంత భాగము, కొమ్మవరపు రామకోటి, రాజారావు, కేశవరావు మరికొంత భాగం కొమ్మవరపు వెంకటనారాయణకు సంక్రమించగా, ప్రభుత్వం వారు, వార్ల పేరుతో విడివిడిగా పట్టాదారు పాస్ పుస్తకంలను మంజూరు చేసినారు. పాటిబండ్ల నిర్మలారాణి గారు షెడ్యూలు ఆస్తిని దస్తావేజు నెం. 4954/2010, ది. 29-11-2010 మరియు దస్తావేజు నెం. 4628/2011, ది. 05-12-2011 (విస్సన్నపేట S.R.O.) రీత్యా క్రయం పొంది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ, ప్రభుత్వం వారు F-710880 (పట్టా నెం. 1020) ఆమె పేరుతో పట్టాదారు పాస్ పుస్తకంను మంజూరుచేయగా, సదరు పాటిబండ్ల నిర్మలారాణి సర్వసంపూర్ణ హక్కు భుక్తములతో షెడ్యూలు ఆస్తిని అనుభవించుచూ నా క్లయింట్‌కు విక్రయించుటకు ఖరారు పడి కొంత అడ్వాన్సును తీసుకొనియున్నారు. నా క్లయింట్ మిగతా క్రయ ప్రతిఫలమును పాటిబండ్ల నిర్మలారాణికు ఇచ్చి సక్రమమైన రిజిస్టర్ దస్తావేజును వ్రాయించుకొనుటకు సిద్ధంగా ఉన్నారు. కావున ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల దిగువ అడ్రస్‌కు 15 రోజులలోపుగా speed post with ack ద్వారా తెలియచేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు గానీ క్లయిమ్‌లు వగైరాలు సదరు ఆస్తిని బైండు చేయజాలవు అని యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: విస్సన్నపేట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, రెడ్డిగూడెం మండలం కుదప గ్రామం ఆర్.యస్. నెం. 256/1రు దాఖలా **1వ అయిటం:** య. 1-16 సెంట్లు మెరక మామిడి తోట భూమికి **హద్దులు. తూర్పు:** 18 లింకుల వెడల్పు జాయింటు దారి, **దక్షిణం:** కొమ్మవరపు రాజు గారి మెరక మామిడి తోట భూమి, **పడమర:** కొమ్మవరపు కేశవరావు గారి మెరక భూమి, **ఉత్తరం:** డొంక, **2వ అయిటం:** య. 1-22 సెంట్లు మెరక మామిడి తోట భూమికి **హద్దులు. తూర్పు:** కొమ్మవరపు రాజు గారి మెరక మామిడి తోట భూమి, **దక్షిణం:** కొమ్మవరపు రాజు కొంత, పాటిబండ్ల రాధిక గారి భూమి కొంత, **పడమర:** డొంక, **ఉత్తరం:** కొమ్మవరపు కేశవరావు గారి మెరక భూమి, **3వ అయిటం:** య. 1-03 సెంట్లు మెరక మామిడి తోట భూమికి **హద్దులు. తూర్పు:** కనపర్తి నాగభూషణం గారి మెరక మామిడి తోట భూమి, **దక్షిణం:** పాటిబండ్ల రాధిక గారి మెరక భూమి, **పడమర:** పై 1, 2 అయిటంల దాఖలా భూమి హద్దు, **ఉత్తరం:** పై 1, 2 అయిటంల దాఖలా భూమి హద్దు. వెరసి పై 1, 2, 3 అయిటంల దాఖలా మొత్తం య. 3-41 సెంట్లు మెరక భూమి మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

T.V.N.VASUDEVA RAO, Advocate
Gudivadavari Street, Vijayawada-520 001. AP

పల్లె పండగతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

జూపూడిలో సిమెంటు రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని గ్రామీణ రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. ఆయన శుక్రవారం కాచవరం, జూపూడి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులు రూ.15 లక్షల చొప్పున రూ.30 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రహదారుల పనులకు భూమిపూజ చేశారు. సర్పంచులు ప్రసాద్, దేవమాత, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యుడు అక్కల గాంధీ, కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

రహదారి పనులకు శంకుస్థాపన

తిరువూరు : పట్టణ బస్టాండ్ నుంచి తోకపల్లి రోడ్డు జాతీయ రహదారిని కలుపుతూ నిర్మించనున్న సీసీ రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 ఏళ్ల నుంచి రహదారి ప్రయాణంలో ఇక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. నేటితో ఈ ఇబ్బందులు, బాధలు తొలగిపోతాయని తెలిపారు. నియోజవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నిర్మల, బి.మహేష్, దుర్గా, జయప్రకాశ్, మనోజ్, ఎ.దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు చేయాలి



జెన్‌కో ఎండీ నాగలక్ష్మిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : పీఆర్‌సీ కమిటీ 2026 ఏర్పాటు చేయాలని ఏపీ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు జెన్‌కో ఎండీ నాగలక్ష్మిని కోరారు. విజయవాడలోని జెన్‌కో కార్యాలయంలో యూనియన్ సభ్యులు శుక్రవారం ఆమెను కలిసి పలు విషయాలు తెలిపారు. ఒప్పంద కార్మికులకు రావాల్సిన పీఆర్‌సీ బకాయిలను చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు మోహనరావు, రవీంద్ర కుమార్, సుధాకర్, రమేష్, షంషేవలీ కలిసి జెన్‌కో డైరెక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, సీజీఎం హెచ్‌ఆర్ పద్మ సుజాతను కలిశారు.

ప్రకటన

నా క్లయింట్ విజయవాడ కొత్తపేట D.No. 11-10-23 కాపురస్తుడైన బూరగడ్డ మల్లేశ్వరరావు గారి కుమారుడు బూరగడ్డ శివసత్య అశ్విన్ గారి సూచన ప్రకారం తెలియజేయునది ఏమనగా..

రెడ్డిగూడెం మండలం కుదప గ్రామ R.S.No. 203/1 దాఖలా ఆస్తి కొమ్మవరపు వెంకటనారాయణ గారి ఆస్తి అయియున్నది. వారు వారి కుటుంబ సభ్యులు 1984 పూర్వము మూజువాణిగా పంచుకోగా షెడ్యూలు ఆస్తి అనగా R.S.No. 203/1లో కొంత భాగము, కొమ్మవరపు రామకోటికి, రాజారావు, కేశవరావు మరికొంత భాగం కొమ్మవరపు వెంకటనారాయణకు సంక్రమించగా, ప్రభుత్వం వారు, వార్ల పేరుతో విడివిడిగా పట్టాదారు పాస్ పుస్తకంలను మంజూరు చేసినారు. పాటిబండ్ల రాధిక గారు షెడ్యూలు ఆస్తిని దస్తావేజు నెం. 4627/2011 ది. 05-12-2011 మరియు దస్తావేజు నెం. 4955/2010 ది. 29-10-2010 (విస్సన్నపేట S.R.O.) రీత్యా క్రయం పొంది సర్వ హక్కులతో అనుభవించుచూ, ప్రభుత్వం వారు F-708537 (పట్టా నెం. 1019) ఆమె పేరుతో పట్టాదారు పాస్ పుస్తకంను మంజూరు చేయగా, సదరు పాటిబండ్ల రాధిక సర్వసంపూర్ణ హక్కు భుక్తములతో షెడ్యూలు ఆస్తిని అనుభవించుచూ నా క్లయింట్‌కు విక్రయించుటకు ఖరారు పడి కొంత అడ్వాన్సును తీసుకొనియున్నారు నా క్లయింటు మిగతా క్రయ ప్రతిఫలమును సదరు రాధికకు ఇచ్చి సక్రమమైన రిజిస్టర్ దస్తావేజును వ్రాయించుకొనుటకు సిద్ధంగా ఉన్నారు. కావున ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల దిగువ అడ్రస్‌కు 15 రోజులలోపుగా speed post with ack ద్వారా తెలియచేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు గానీ క్లయిమ్‌లు వగైరాలు సదరు ఆస్తిని బైండు చేయజాలవు అని యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: విస్సన్నపేట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, రెడ్డిగూడెం మండలం కుదప గ్రామం ఆర్.యస్.నెం. 203/1రు దాఖలా **1వ అయిటం:** య. 0-62 సెంట్లు మెరక మామిడి తోట భూమికి **హద్దులు. తూర్పు:** ఆరేపల్లి బసవయ్యగారి మెరక మామిడి తోట భూమి, **దక్షిణం:** బండారు ముత్తయ్యగారి మెరక మామిడి తోట భూమి, **పడమర:** కొమ్మవరపు రాజు గారి మెరక మామిడి తోట భూమి, **ఉత్తరం:** దిగువ 2వ ప్రతి కొంత, కొమ్మవరపు రాజు గారి భూమి కొంత. **2వ అయిటం:** య. 1-17 సెంట్లు మెరక మామిడి తోట భూమికి **హద్దులు. తూర్పు:** కనపర్తి భూషణం గారి మెరక మామిడి తోట భూమి, **దక్షిణం:** పై 1వ ప్రతి భూమి కొంత, కొమ్మవరపు రాజు భూమి కొంత, **పడమర:** కొమ్మవరపు రాజు గారి మెరక మామిడి తోట భూమి, **ఉత్తరం:** కొమ్మవరపు రాజుగారి భూమి కొంత, పాటిబండ్ల నిర్మలకుమారి గారి భూమి కొంత. **3వ అయిటం:** య. 2-09 సెంట్ల మెరక మామిడి తోట భూమికి **హద్దులు. తూర్పు:** పై అయిటం దాఖలా ఆస్తి హద్దు, **దక్షిణం:** బండారు మత్తయ్య మెరక భూమి కొంత, దారి కొంత, **పడమర:** డొంక, **ఉత్తరం:** పాటిబండ్ల నిర్మలకుమారి గారి భూమి. వెరసి పై 1, 2, 3 అయిటంల దాఖలా మొత్తం య. 3-88 సెంట్లు మెరక భూమి మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

T.V.N.VASUDEVA RAO, Advocate
Gudivada Vari Street, Vijayawada-520 001. A.P.

గ్రామాల్లో మౌలిక వసతులకు చర్యలు

గొల్లపూడి, న్యూస్‌టుడే

సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు విజయవాడ గ్రామీణ మండలం ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి పేర్కొన్నారు. విజయవాడ గ్రామీణ మండలం సర్వసభ్య సమావేశాన్ని విజయవాడలోని మండల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులను కల్పించేందుకు వీలుగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఎనికేపాడు ప్రాథమిక పాఠశాలకు రంగులు వేయించాలని సర్పంచి పూర్ణచంద్రరావు కోరారు. గ్రామాల్లోని సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు తెలిపారు. త్వరలో సర్పంచుల పదవీ కాలం పూర్తవుతున్న దృష్ట్యా వివిధ పంచాయతీల సర్పంచులకు సన్మానం చేశారు. జడ్పీటీసీ సువర్ణరాజు, ఎంపీడీవో విగ్గిన్స్, పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ప్రజాప్రతినిధులు, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దామని రెడ్డిగూడెం ఎంపీపీ రామినేని దేవి ప్రవణ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో ఎంపీపీ మాట్లాడుతూ సమావేశాలకు అధికారులు అంతా హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మైలవరం ఏఎంసీ ఛైర్మన్ పి.నవ్యశ్రీ మాట్లాడుతూ

మాట్లాడుతున్న ఎంపీపీ దేవి ప్రవణ్య, జడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రభాకరరావు.

మార్కెట్ యార్డులో పత్తి కొన్నారని, రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తహసీల్దార్ జె.సుశీలాదేవి మాట్లాడుతూ భూముల రీసర్వే కూనపరాజుపర్వలో చేస్తున్నారని, మద్దులపర్వ, రెడ్డిగూడెం గ్రామాల్లో త్వరలో చేస్తామని పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు పి.విజయభాస్కరరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.ప్రభాకరరావు, ఉద్యాన అధికారి నరేంద్రకుమార్, ఏవో డి.శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం బి.రామకృష్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కీర్తి, ఎంఈవో పి.రమేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో కుంకుమ పూజలు

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు వేంకటాచల స్వామి ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజలు భక్తులు నిర్వహించారు. మహిళలు స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శుక్రవారం ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి పోటీలు

తిరువూరు : తిరువూరులో ఉమ్మడి కృష్ణా, ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాల స్థాయి డబుల్ బ్యాడ్మింటన్ పురుషుల విభాగం పోటీలు గద్దె వెంకటరమణ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో తిరువూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఉదయం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికే 'ప్రజాదర్బార్'

కొండపల్లి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అన్నారు. కొండపల్లి పురపాలిక కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో శుక్రవారం ఆయన ప్రజల నుంచి 241 దరఖాస్తులు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పాలకుల, అధికారుల దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి పాలనా యంత్రాంగం కృషి చేయాలని తెలిపారు. ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం, పురపాలిక సంఘ ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను, నాయకులు సీతారామయ్య, రామ్మోహనరావు, బాలాజీ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము
పెనుగంచిప్రోలు (గ్రా & మం), NTR జిల్లా

టెండరు ప్రకటన

NIT No. REV-61/PRIN/1/2022-3 Dated: 09-01-2026

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునందు **పెద్ద తిరుణాళ్ళు- 2026** సందర్భంగా వివిధ నిర్వహణ మరియు ఏర్పాట్ల పనులు **(11 Nos)** చేయుటకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. టెండరు వివరములకొరకు **www.tender.apeprocurement.gov.in** ఈ-ప్రొక్యూర్‌మెంట్ సైట్ నందు చూడగలరు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం తూర్పు రాజగోపురం నందు ఉన్న గ్రానైట్ కట్ స్టోన్ flooringను Re-laying చేయుట, దేవాలయంలో గల ఇత్తడి, వెండి ద్వారాలకు పాలిషింగ్ చేయుటకు గాను **కొటేషన్స్ ది. 10-01-2026 నుండి 17-01-2026 వరకు** కోరబడుచున్నవి. వివరములకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించగలరు.

అమ్మవారి సేవలో

B. మహేశ్వరరెడ్డి డిప్యూటీ కమిషనర్ & కార్యనిర్వాహణాధికారి

పునరుత్థానమును జీవమును నేనే;
నాయందు విశ్వాసముంచువాడు
చనిపోయినను బ్రతుకును
యోహాను: 11–25

మహిమ ప్రవేశం

నాన్నా, మీరూపం మా కళ్ళ ఎదుటే ఉంది. మాకు మార్గదర్శకమైన
మీ మాటలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి.
మీ చిరునవ్వు మాకు కనిపిస్తూనే ఉంది.
మీ ప్రతి ఆలోచనా మా గురించే అని మురిసిన వాళ్ళం.
మీ ఆలోచనలు మాకు జ్ఞాపకంగా మిగులుస్తారని అనుకోలేదు.
మీరు మాపైన చూపిన ప్రేమ, ఆప్యాయతలు, మా భవిష్యత్తుని నిర్మించిన మీ కృషి,
మా మనస్సులో ఎప్పుడూ నిలిచే ఉంటాయి.
మా నుండి దూరమై, దైవసన్నిధికి చేరుకున్న మీరు,
నిత్య విశ్రాంతి పొందారు అని విశ్వసిస్తూ...

కీ॥ శే॥ **పులి రమేష్‌బాబు** గారు
రిటైర్డ్ టీచర్, రాజుపేట, తిరువూరు
జననం: 05–06–1961 మరణం: 04–01–2026

భార్య: **లక్ష్మీ కనకం**
పెద్ద కుమారుడు – కోడలు
పులి హరీష్ - ఇందు ప్రతిమ
మనుమడు: **పులి ఇవాన్ష్** మనుమరాలు: **పులి అవీష**
చిన్న కుమారుడు – కోడలు
పులి శ్రీహర్ష - రమ్యజ్ఞ
చెల్లెలు : **శాంతాదేవి**
పెద్ద తమ్ముడు: **పులి ప్రభుదాసు**
చిన్న తమ్ముడు : **పులి ఆనంద సుధాకర్**
మరియు బంధుమిత్రులు

జ్ఞాపకార్ధ ప్రార్ధన కూడిక

ది. 10-01-2026 శనివారం ఉ॥ 10 గం॥లకు రాజుపేట, తిరువూరు, NTR జిల్లాలో మా స్వగృహం దగ్గరలో ఉన్న సూర్య ఫంక్షన్‌హాల్ నందు జరుగును అని తెలియపరుస్తున్నాము. 77994 45516, 99494 34570

(c) eenadu

తిరువూరు
• తిరువూరు • మైలవరం

రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరు

గాదెవారిగూడెం (గంపలగూడెం) : మండలంలోని గాదెవారిగూడెం పంచాయతీ పరిధిలోని అంతర్గత రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చొరవతో రూ.30 లక్షలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.75 లక్షలు మంజూరు చేశారని సర్పంచి చెన్నా శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. తమ గ్రామానికి నిధుల మంజూరుకు కృషి చేసిన జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభానును శుక్రవారం కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పలు అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు

ధర్నా విజయవంతానికి పిలుపు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై శనివారం విజయవాడ ధర్నా చౌక్‌లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న ధర్నా జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రామారావు, టి.అరుణ కోరారు. విద్యలో మాతృభాష మాధ్యమం అమలు చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని, గిరిజన ప్రాంతం ఉద్యోగ నియామక చట్టం అమలు చేయాలని, సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని తదితర ప్రధాన డిమాండ్లతో ధర్నా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి

విజయవాడలో జైహుస్సేన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీ సంఘీయులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : జిల్లాలో ఎ.కొండూరు మండలంలో తీవ్రంగా ఉన్న మూత్రపిండాల సమస్య పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జైహుస్సేన్‌కు శుక్రవారం మండల పరిధిలోని ఎస్టీ సంఘీయులు వినతిపత్రం అందజేశారు. విజయవాడలో ఆయన్ను కలిసి మండలంలో కిడ్నీ ప్రభావంతో గిరిజనులు మృతి చెందుతున్న విషయం వివరించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని, రేపూడి తండా ప్రజలకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని గోపిరాజు, మంగణ, కృష్ణ తదితరులు ఆయనకు వినతులు అందజేశారు.

సంక్రాంతి వేడుక.. ఆనంద డోలిక

గంపలగూడెం : కృష్ణవేణి విద్యాలయంలో బహుమతులు అందుకున్న బాలికలతో ఉపాధ్యాయులు

కొండపల్లి : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

పెనుగొలను బడిలో భోగిపండ్ల వేడుక

సంక్రాంతి అక్షరమాలగా లీలావతి పాఠశాల విద్యార్థులు

గంపలగూడెం : మండలంలోని దుందిరాలపాడు ప్రాథమిక పాఠశాలలో (హెచ్‌డబ్ల్యూ), అమ్మిరెడ్డిగూడెం ఏబీఎం పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా శుక్రవారం బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి విద్యాలయంలో బాలికలకు కె.నాగేశ్వరరావు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నిర్వాహకురాలు కె.దీప్తి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే : స్థానికంగా ఉన్న పలు ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. లీలావతి పాఠశాలలో, ఎస్ఎస్‌కే హైస్కూల్లో భోగి మంటలు, హరిదాసుల వేషాలు, పాల పొంగళ్లు, గోమాతకు పూజలు విద్యార్థులతో వైభవంగా నిర్వహించారు.

రంగవల్లులు వేసి.. గొబ్బెమ్మలు పెట్టి..

కొండపల్లి, న్యూస్‌టుడే : సంక్రాంతి పురస్కరించుకొని పురపాలిక ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంబరాలు శుక్రవారం నిర్వహించారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెట్టి నృత్యం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించారు.

పెనుగొలను (గంపలగూడెం) : సంక్రాంతి సందర్భంగా మండలంలోని పెనుగొలను ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. పలు పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయులు, గ్రామస్థులు బహుమతులు అందజేశారు.

చంద్రగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో భోగిమంటలు

మైలవరం, న్యూస్‌టుడే : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చంద్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో భోగిమంటలు, ఆటపాటలతో విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. స్థానిక బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో వేడుకలు నిర్వహించారు.

సహకార సంఘాల ఉద్యోగులకు సంఘీభావం

జి.కొండూరు, న్యూస్‌టుడే : జి.కొండూరు కేడీసీసీ బ్యాంకు ఆవరణలో ఐదు రోజులుగా మండల సహకార సంఘాల సిబ్బంది నిరాహార దీక్ష చేస్తున్నారు. దీనికి ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘ కార్యదర్శి పగడాల వీరాంజనేయులు, కేడీసీసీ జిల్లా మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు, కేడీసీసీ బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్.రంగబాబు శుక్రవారం సంఘీభావం తెలిపారు. మైలవరం, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండల్లాలోని కొందరు సహకార సిబ్బంది కొండపల్లిలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు వెళ్లి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు తమ డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. సంఘ కార్యదర్శులు నాగరాజు, కిషోర్, గోపిరెడ్డి, సహకార సభ్యులు పాల్గొన్నారు.

గంపలగూడెం, ఎ.కొండూరు : దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గంపలగూడెం, ఎ.కొండూరు మండలం కంభంపాడు సహకార బ్యాంకుల వద్ద పీఏసీఎస్‌ల ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష శుక్రవారం నిర్వహించారు. ఐదు రోజులుగా చేస్తున్న దీక్షలను విరమించారు. భవిష్యత్తులో జేఏసీ పిలుపు మేరకు ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని పీఏసీఎస్‌లో సీఈవోలు, సిబ్బంది తెలిపారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేట సహకార బ్రాంచి వద్ద ఉద్యోగులు మోకాళ్లపై నిల్చొని వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి విసంపల్లి నాగరాజు, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. స్థానిక నాయకులు దీక్షల్లో పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి

ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్‌ల సభ్యులు

ఊటుకూరు (గంపలగూడెం), న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షురాలు కె.శశికళ కోరారు. మండలంలోని ఊటుకూరులో శుక్రవారం నిర్వహించిన గ్రామ వాసవి, వనిత, కన్యక క్లబ్బులు, తునికిపాడు వాసవీ పరమేశ్వరి క్లబ్‌ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్లబ్ ప్రతినిధులు పి.సర్వేశ్వరరావు, నాగేంద్రరావు, ప్రకాశ్ బాబ్జి, వి.మురళీమోహన్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్వాంటమ్ ఇన్నోవేషన్ కేంద్రం ప్రారంభం

కోర్సు పూర్తి చేసి ధ్రువపత్రాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాళ్లు

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్వాంటం ఇన్నోవేషన్ కేంద్రాన్ని శుక్రవారం ఎల్బీ ఆర్‌సీఈ ప్రిన్సిపల్ కె.అప్పారావు, కళాశాల ప్రిన్సిపల్ పి.రంగారావు ప్రారంభించారు. మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యాలను పెంచటంలో భాగంగా ఆధునిక అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా పైతాన్ ఫుల్‌స్టాకుపై ఐదు రోజుల కార్యశాలలో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఎన్.వెంకటాద్రి, అధ్యాపకులు వి.ఫణికుమార్, కరీముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల కాలమానిని ఆవిష్కరణ

తిరువూరు: తిరువూరులోని అంబేడ్కర్ ఆలోచనల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదుల కాలమానిని శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవృత్తిలో సమయపాలన, బాధ్యత ముఖ్యమని తెలిపారు. న్యాయవాదుల మధ్య ఐక్యత, వృత్తిపరమైన విలువలను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు ఎ.ప్రభాకరరెడ్డి, అర్.మోహన్‌రెడ్డి, ఎం.మోహన్‌రాజు, ఎం.నాగేంద్రప్రసాద్, ఎ.శ్రీనివాసరావు, కె.ఆనంద్ స్వరూప్, ఎన్.సుబ్బారాయుడు పాల్గొన్నారు.

కోడి కత్తి పందేలు నిర్వహించొద్దు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగను సంప్రదాయంగా చేసుకోవాలని కోడి కత్తి పందేలు నిర్వహించరాదని విస్సన్నపేట తహసీల్దార్ కె.లక్ష్మీ కల్యాణి, ఎస్సై జి.రామకృష్ణ, ఎంపీడీవో చేకు చిన్న రాట్నాలు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే కోడికత్తి పందేలు కాదని.. సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించాలని చెప్పారు. విస్సన్నపేట, వేమిరెడ్డిపల్లి, తాతకుంట్ల పందెం రాయుళ్లకు, బరుల నిర్వాహకులకు నోటీసులు అందజేశామని, కొందరిని బైండోవర్ చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

కల్వర్టు పునర్నిర్మించరూ

గుంటుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి గ్రామానికి వచ్చే ప్రధాన రహదారిలో మురుగు కాలువపై నిర్మించిన కల్వర్టు శిథిలమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించి రహదారి విస్తరించాలని, కల్వర్టు ఎత్తు పెంచి కొత్తగా నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

లక్ష్మీపురంలో ప్రత్యేక సేవా శిబిరం

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శుభ్రత కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, ప్రదేశాలను శుభ్రపరుస్తూ స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.వి.ఎం.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారి ఎం.ఎసోబు, సర్పంచి జి.శ్రీనివాసరావు, ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్తు విజిలెన్స్ అధికారులు దాడులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండలంలో విద్యుత్తు వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాల్లో విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. విజిలెన్స్ జీఎం కేవీఎల్ఎన్ మూర్తి, ఈఈ పి.విజయకుమారి, డీవైఈఈ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు 36 బృందాలుగా ఏర్పడి 1680 గృహ సర్వీసులు, 328 వాణిజ్య సముదాయాలు పరిశీలించారు. వాటిలో 165 సర్వీసులకు అదనపు లోడు 282 కేడబ్ల్యూ మొత్తానికి రూ.5,64,800, మీటరు లేకుండా విద్యుత్తు చౌర్యం చేస్తున్న ఇద్దరికి రూ.4 వేలు జరిమానా విధించారు. తనిఖీల్లో విజయవాడ ఎస్ఈ యు.హనుమయ్య, నూజివీడు ఈఈ ఎ.సత్యనారాయణ, విస్సన్నపేట డీఈఈ ఎం.వీరబాబు, ఏఈ ఎస్.విజయభాస్కర్, డీఈఈలు, ఏఈలు, జేఈలు పాల్గొన్నారు.

యూరియా అమ్మకాల పరిశీలన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : స్థానిక పీఏసీఎస్‌లో యూరియా అమ్మకాలను తహసీల్దార్ జె.సుశీలాదేవి, ఏవో డి.శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. 180 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ప్రతిపాదన పెట్టామని, రెండు వారాల్లో వస్తుందని అన్నారు.

దరఖాస్తు చేశారా?

☛ ఐపీఆర్‌సీలో అప్రెంటిస్ ఖాళీలు (100)
ఇంటర్వ్యూ తేదీ: 11.01.2026

☛ ఎన్‌హెచ్‌ఐడీసీఎల్‌లో అసోసియేట్స్ పోస్టులు (64)
చివరి తేదీ: 12.01.2026

ప్రాక్టీస్ బిట్స్

జనరల్ స్టడీస్ - భౌతికశాస్త్రం

1. 20మీ.ఎత్తు ఉన్నభవనంపైనుంచి 0.5కిలోల బంతిని వదిలారు. అది నేలను తాకే ముందు దాని గతిశక్తి?
   1) 50J 2) 70J 3) 190J 4) 100J
2. 40 కిలోల బరువున్న ఒక అమ్మాయి 5 మీటర్ల ఎత్తు ఉన్న మెట్ల వరుసను 4 సెకన్లలో ఎక్కేస్తుంది. ఈ క్రమంలో ఆమె పొందే సామర్థ్యం?
   1) 200W 2) 500W 3) 250W 4) 100W
3. తలపై 50 కిలోల బరువు మోసే వ్యక్తి కదలకుండా నిశ్చలంగా ఉన్నాడు. అతడు చేసే పని?
   1) 25J 2) 10J 3) 0 4) 50J
4. వర్షాకాలంలో రోడ్లపై పడిన నూనెపై రంగులు కనబడటానికి కారణం?
   1) కాంతి విక్షేపణ 2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) కాంతి పరిక్షేపనం 4) కాంతి వ్యతికరణం
5. కిందివాటిలో సరికానిది?
   ఎ) పొగమంచు పట్టినపుడు వీధి దీపాల చుట్టూ కనిపించే రంగులు వలయాలకు కారణం - ధ్రువణం
   బి) అతిధ్వనులతో చేసే స్కానింగ్ ప్రక్రియ ద్వారా శరీర అంతరనిర్మాణం తెలుసుకోవడం - వివర్తనం
   సి) 3డీ ఫొటోగ్రఫీని హెలోగ్రఫీ అంటారు.
   డి) రాత్రిపూట ఆకాశం నల్లగా ఉంటుంది. కారణం కాంతి లేక పరిక్షేపణం జరగకపోవడం.
   1) ఎ 2) ఎ, సి 3) ఎ, డి 4) ఎ, బి

సమాధానాలు: 1-4; 2-2; 3-3; 4-4; 5-1.

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ఇంటి ఖర్చుల లెక్కలు, వ్యాపార లావాదేవీలు, సమయపాలన, ఏదైనా నిర్ణయం తీసుకోవడం తదితర నిత్య జీవిత వ్యవహారాల్లో కూడికలు, తీసివేతలు, భాగహారాలు, గుణకారాల వంటి గణిత పద్ధతులను తప్పకుండా ఉపయోగించాల్సి వస్తుంది. ఈ క్రమంలో సంఖ్యల మధ్య సంబంధాలను గ్రహించి, గణిత సూత్రాలను వాడి సమస్యలను తార్కికంగా పరిష్కరిస్తుంటారు. ఆ ప్రక్రియలనే సంఖ్యా పరిక్రియలు అంటారు. ఇందులో ఇచ్చిన ప్రశ్నలోని సంఖ్యల మధ్య నిర్దిష్ట నియయం లేదా నమూనా ఉంటుంది. దానిని గుర్తించి, ప్రశ్నకు అన్వయించి సమాధానాన్ని కనుక్కుంటే సులభంగా మార్కులు సాధించుకోవచ్చు. ఇందులో భాగంగా నంబర్ సిరీస్, మిస్సింగ్ నంబర్లు, సంఖ్యా సాదృశ్యం, గణిత గుర్తుల మార్పులపై పోటీ పరీక్షల్లో ప్రశ్నలు వస్తుంటాయి. వాటికి వేగంగా జవాబులు రాయాలంటే ప్రాథమిక గణిత సూత్రాలు, వర్గాలు, ఘనాలు, ప్రధాన సంఖ్యల మొదలైన వాటి గురించి అభ్యర్థులు తెలుసుకోవాలి.

గుర్తించి.. అన్వయించి.. కనిపెడితే!

సంఖ్యా పరిక్రియలు

సాధారణంగా గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు అనేవి ప్రాథమిక పరిక్రియలు. వీటిని వివిధ రకాల సంఖ్యలపై అనువర్తింపజేసి పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతారు. మొదటి రెండు పదాల్లో ఉపయోగించిన నియమాన్ని గుర్తించి, దానిని ఇచ్చిన ప్రశ్నకు అనువర్తింపజేయడం ద్వారా సమాధానాన్ని గుర్తించవచ్చు.

జనరల్ స్టడీస్ రీజనింగ్

మాదిరి ప్రశ్నలు

1. 5 @ 3 = 34, 7 @ 2 = 53 అయితే 10 @ 6 = ?
1) 64 2) 100 3) 36 4) 136

వివరణ: $a @ b = a^2 + b^2$ ని అనుసరించి
$5 @ 3 = 5^2 + 3^2 = 25 + 9 = 34$
$7 @ 2 = 7^2 + 2^2 = 49 + 4 = 53$
$10 @ 6 = 10^2 + 6^2$
$= 100 + 36 = 136$ జ: 4

2. 23 # 21 = 22, 57 # 25 = 41 అయితే 36 # 18 = ?
1) 27 2) 54 3) 28 4) 45

వివరణ: $a \# b = \frac{a+b}{2}$ ని అనుసరించి
$23 \# 21 = \frac{23+21}{2} = \frac{44}{2} = 22$
$57 \# 25 = \frac{57+25}{2} = \frac{82}{2} = 41$
$36 \# 18 = \frac{36+18}{2} = \frac{54}{2} = 27$ జ: 1

3. 9 ★ 4 = 173, 12 ★ 6 = 330 అయితే 17 ★ 4 = ?
1) 440 2) 441 3) 445 4) 454

వివరణ: $a \star b = (a+b)^2 + b$ ని అనుసరించి
$9 \star 4 = (9+4)^2 + 4 = 13^2 + 4 = 169 + 4 = 173$
$12 \star 6 = (12+6)^2 + 6 = 18^2 + 6 = 324 + 6 = 330$
$17 \star 4 = (17+4)^2 + 4 = 21^2 + 4 = 441 + 4 = 445$
జ: 3

4. 16 ₹ 8 = 192, 10 ₹ 11 = 111 అయితే 15 ₹ 4 = ?
1) 301 2) 181 3) 201 4) 221

వివరణ: $a ₹ b = a^2 + b^2 - ab$ ని అనుసరించి
$16 ₹ 8 = 16^2 + 8^2 - 16 \times 8 = 256 + 64 - 128 = 320 - 128 = 192$
$10 ₹ 11 = 10^2 + 11^2 - 10 \times 11 = 100 + 121 - 110 = 221 - 110 = 111$
$15 ₹ 4 = 15^2 + 4^2 - 15 \times 4 = 225 + 16 - 60 = 241 - 60 = 181$ జ: 2

5. 20 \$ 10 = 27000, 5 \$ 3 = 512 అయితే 15 \$ 5 = ?
1) 6200 2) 9000 3) 8000 4) 27000

వివరణ: $a \$ b = (a+b)^3$ ని అనుసరించి
$20 \$ 10 = (20+10)^3 = 30^3 = 27000$
$5 \$ 3 = (5+3)^3 = 8^3 = 512$
$15 \$ 5 = (15+5)^3 = 20^3 = 8000$ జ: 3



6. 75 + 25 = 2500, 26 + 24 = 625 అయితే 14 + 16 = ?
1) 525 2) 445 3) 625 4) 225

వివరణ: $a + b = \left(\frac{a+b}{2}\right)^2$ ని అనుసరించి
$75 + 25 = \left(\frac{100}{2}\right)^2 = 50^2 = 2500$
$26 + 24 = \left(\frac{50}{2}\right)^2 = (25)^2 = 625$
$14 + 16 = \left(\frac{30}{2}\right)^2 = 15^2 = 225$ జ: 4

7. 143 – 123 = 6, 256 – 122 = 56 అయితే 786 – 234 = ?
1) 213 2) 312 3) 321 4) 322

వివరణ: $abc - def = a \times b \times c - d \times e \times f$ ని అనుసరించి
$143 - 123$
$= 1 \times 4 \times 3 - 1 \times 2 \times 3$
$= 12 - 6 = 6$
$256 - 122 = 2 \times 5 \times 6 - 1 \times 2 \times 2$
$= 60 - 4 = 56$
$786 - 234 = 7 \times 8 \times 6 - 2 \times 3 \times 4$
$= 336 - 24 = 312$ జ: 2



8. 72 ÷ 8 = 136, 84 ÷ 10 = 184 అయితే 146 ÷ 3 = ?
1) 155 2) 515 3) 115 4) 511

వివరణ: $a \div b = a + b^2$ ని అనుసరించి
$72 \div 8 = 72 + 8^2 = 72 + 64 = 136$
$84 \div 10 = 84 + 10^2 = 84 + 100 = 184$
$146 \div 3 = 146 + 3^2 = 146 + 9 = 155$ జ: 1

9. 7 × 5 × 3 = 101, 4 × 6 × 2 = 60 అయితే 8 × 9 × 10 = ?
1) 1245 2) 1145 3) 1415 4) 1545

వివరణ: $a \times b \times c = a^2 + b^2 + c^3$ ని అనుసరించి
$7 \times 5 \times 3 = 7^2 + 5^2 + 3^3$
$= 49 + 25 + 27$
$= 49 + 52 = 101$
$4 \times 6 \times 2 = 4^2 + 6^2 + 2^3$
$= 16 + 36 + 8 = 60$
$8 \times 9 \times 10 = 8^2 + 9^2 + 10^3$
$= 64 + 81 + 1000 = 1145$ జ: 2

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

సీనియర్ ఇంటర్ వృక్షశాస్త్రం
బ్యాక్టీరియమ్‌లు

ఫైనల్ పరీక్షలు 2026
ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు



1. మానవుడి పేగుల్లో సాధారణంగా నివసించే బ్యాక్టీరియమ్ ఏది? దాని జీవ సాంకేతికశాస్త్రంలో ఎలా ఉపయోగిస్తారు?
జ: 1) ఎశ్చరీషియాకోలై (ఎ.కోలై) 2) ఇన్సులిన్ హార్మోన్ తయారీలో ఉపయోగిస్తారు.

2. బహురూప బ్యాక్టీరియమ్‌లు అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి. **2 మార్కులు**
జ: వాతావరణ పరిస్థితి, లభ్యమయ్యే పోషకాలను బట్టి వాటి ఆకారాన్ని మార్చుకునే బ్యాక్టీరియమ్‌లను బహురూప బ్యాక్టీరియమ్‌లు అంటారు. ఉదా: అసిటో బ్యాక్టర్

3. లైంగిక పైలస్ అంటే ఏమిటి? వాటి విధిని తెలపండి.
జ: 1) బ్యాక్టీరియమ్‌లో సంయుగ్మం జరగడానికి కావలసిన సంయుగ్మనాళాన్ని లైంగిక పైలస్ అంటారు. 2) దాత కణం నుంచి DNAను గ్రహీత కణంలోకి బదిలీ చేయడానికి సంయుగ్మనాళం తోడ్పడుతుంది.

4. జీనోఫోర్ అంటే ఏమిటి?
జ: బ్యాక్టీరియమ్‌లోని ప్రధాన జన్యుపదార్థాన్ని జీనోఫోర్ అంటారు. ఇది రెండు పోగుల వలయాకార DNA.

5. ప్లాస్మిడ్ అంటే ఏమిటి? దాని ప్రాముఖ్యత?
జ: 1) బ్యాక్టీరియం కణద్రవంలో అదనంగా ఉన్న చిన్న వలయాకార రెండు పోగుల DNAను ప్లాస్మిడ్ అంటారు. 2) జెనిటిక్ ఇంజినీరింగ్‌లో ప్లాస్మిడ్ క్లోనింగ్ వాహకంగా ఉపయోగపడుతుంది.

6. సంయుగ్మం అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?
జ: 1) ఈ ప్రక్రియలో రెండు సజీవ బ్యాక్టీరియమ్‌లు దగ్గరగా చేరి దాత కణం నేరుగా DNAను గ్రహీత కణంలోకి బదిలీ చేస్తుంది. 2) ఈ విధానాన్ని లెడర్‌బర్గ్, టాటమ్‌లు ఎ.కోలైలో పరిశీలించారు.

7. జన్యు పరివర్తన అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?
జ: 1) జన్యు పరివర్తన అంటే నగ్న DNA ఖండితాలను పరిసర వాతావరణం నుంచి గ్రహించి, గ్రహీత కణంలో దాని జన్యు సమాచారం వ్యక్తమవడం. 2) గ్రిఫిత్, స్ట్రెప్టోకోకస్ న్యూమోనియేలో కనుగొన్నారు.

8. జన్యువహనం అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?
జ: 1) బ్యాక్టీరియోఫాజ్ ద్వారా జన్యుపదార్థం ఒక బ్యాక్టీరియం నుంచి వేరొక బ్యాక్టీరియమ్‌కు బదిలీ చెందడాన్ని జన్యువహనం అంటారు.
2) ఈ విధానాన్ని లెడర్‌బర్గ్, జిండర్‌లు సాల్మోనెల్లా టైఫిమ్యూరియమ్‌లో కనుగొన్నారు.

అనువంశికత సూత్రాలు, వైవిధ్యత (2 మార్కుల ప్రశ్నలు)

రచయిత: టి.నాగరాజు

(c) eenadu

విజయవాడ తూర్పు

దోమల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: దోమలను లార్వా దశలోనే గుర్తించి నివారించాలని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు సూచించారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ... పాత్రలు, వస్తువులు, ఖాళీ స్థలాలు ఎయిర్‌కూలర్లు, గ్రైండర్లు, పూలకుండీలు, కొబ్బరి బొండాల్లో రోజుల తరబడి నీరు నిల్వ ఉంచకుండా చూడాలని అన్నారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించారు. దోమల నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మలేరియా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

✦ 2వ డివిజన్ మాచవరం కార్మిక నగర్ ఒకటో రోడ్డులో తాగునీటి పైపు లీకేజీ అవుతోందని స్థానిక నివాసి మురళి మేమున్నాం...మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పైపునకు వెల్డింగ్ చేయించారు.

✦ 3వ డివిజన్ గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ పక్కనే బైబిల్ స్కూల్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి వి. శంకరరావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపించి పూడిక తీయించారు.

✦ 4వ డివిజన్ కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ 4-6/150 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి నాగేశ్వరరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

నిరంతర పర్యవేక్షణ... సమర్థ నిర్వహణ

అన్న క్యాంటీన్లకు స్థాయీ సలహా కమిటీలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

అన్న క్యాంటీన్లను మరింత సమర్థంగా, పరిశుభ్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నగరంలో మొత్తం 11 క్యాంటీన్లు ఉన్నాయి. వాటి పర్యవేక్షణ కోసం స్థాయీ సలహా కమిటీలు ఏర్పాటు చేశారు. అందుకు జిల్లా అధికారులు, ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

☛ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో గల 11 క్యాంటీన్లను బలోపేతం చేయనున్నారు. అందుకు నగర పాలక సంస్థ కమిషనర్ ఇప్పటికే పంపిన స్థాయీ సలహా కమిటీల ఏర్పాటుకు కలెక్టర్, ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తెలిపారు. ప్యానల్ సభ్యుల ఏర్పాటు ప్రతిపాదనను ఆమోదిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

☛ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నామినేట్ చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్, లేదా అర్బన్ లోకల్ బాడీలోని కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థాయీ సలహా కమిటీల ఛైర్మన్‌గా ఉంటారు. సభ్యులుగా స్వర్ణ వార్డు పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శి, మహిళలు, బలహీన వర్గాల రక్షణ కార్యదర్శులు ఉంటారు. స్థానిక సంస్థల కమిషనర్లు నియమించిన నోడల్ అధికారులు ఇకపై కమిటీ కన్వీనర్లు ఉంటారు. ఇకపై క్యాంటీన్ల నిర్వహణలో సమాజ భాగస్వామ్యం, స్థానిక సంస్థల పర్యవేక్షణ ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

పాతబస్తీ క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకుంటూ..

నియమితులైన ఛైర్మన్లు వీరే

● పాతబస్తీ గాంధీజీ మహిళా కళాశాల ప్రాంగణం: బుల్లా విజయ్‌కుమార్ ● భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీ: మరుపిళ్ల రాజేష్ ● భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డు: ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ● అయోధ్యనగర్: పరసు నాగేశ్వరరావు ● గాంధీనగర్ ధర్నా చౌక్: నందేటి శంకర్ సింగ్ ● సింగ్‌నగర్ : అలా తారక రామారావు ● పటమట హైస్కూలు రోడ్డు: ముమ్మనేని వెంకట ప్రసాద్ ● నేతాజీ బ్రిడ్జి సాయిబాబా గుడి : పొట్లూరి శివసాయి ప్రసాద్ ● రాణిగారితోట: చెన్నుపాటి ఉషారాణి ● కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎం హైస్కూల్: జాస్తి సాంబశివరావు

ప్రతిభ చూపి.. బహుమతి పట్టి

విజేతలతో ప్రిన్సిపల్ పద్మజ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని నలంద విద్యానికేతన్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. వర్తమాన అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె. శ్రీహాస్ (8వ తరగతి) ప్రథమ, ఎ. మోక్షిత్ (8వ తరగతి) ద్వితీయ, ఎన్. కోమల్ రూప్ (8వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ మాదల పద్మజ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

నగరం గ్రేటర్ కాకముందే సమస్యల పరిష్కారం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ హయాంలో నగరంలో శరవేగంగా వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఎనిమిదో డివిజన్‌లో రూ. 1.80 కోట్లతో నిర్మించే మురుగు నీటి కాలువలు, రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం వారు శంకుస్థాపన చేశారు. ఆచార్య ఎన్జీ రంగా పార్కులో యోగా మెడిటేషన్ సెంటర్ ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి రూ. 2,800 కోట్ల అంచనాలతో డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నగరం గ్రేటర్ విజయవాడగా రూపాంతరం చెందేలోపు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, నాయకులు కొత్తపల్లి రమేశ్, మల్లెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్కిల్-3 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించి ఇబ్బందులు సృష్టిస్తున్న వారిని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్‌బాబు 22 మందిని విచారించారు. వారికి రూ. 5,410 అపరాధ రుసుం విధించి వసూలు చేయించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు మాట్లాడుతూ.. రహదార్లపై చెత్త వేయడం, మురుగు నీటి పారుదలకు ఆటంకాలు కలిగించడం, రహదార్లపైకి ఆవులు వదులుతూ సమస్యలు సృష్టించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని, న్యాయస్థానంలో హాజరు పరుస్తామని తెలిపారు. ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారం నిర్వహించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు రమేష్‌బాబు, బాలాజీ శ్రీనివాస మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

విచారణ నిర్వహిస్తున్న జడ్జి లెనిన్‌బాబు, పక్కన కార్పొరేషన్ అధికారి

ఆంధ్రా వంటకాలు భేష్

పటమట, న్యూస్‌టుడే: ఆంధ్రా వంటకాలు బాగున్నాయని ఈయూ రాయబారి హెర్వే డెల్ఫీ అన్నారు. శుక్రవారం గుణదల పార్క్ హయత్ హోటల్‌లో ఆయన సంప్రదాయ ఆంధ్రా వంటకాలను రుచి చూశారు. అరటాకులో వడ్డించిన గుంటూరు గోంగూర పచ్చడి, నాటుకోడి పులుసు, రాయలసీమ స్పెషల్ ఉలవచారు, నెల్లూరు చేపల పులుసు విశేషంగా ఆకట్టుకున్నాయి. పూతరేకులు, బొబ్బట్లు, పులిహోరా తిన్న తర్వాత యూరప్ డెజర్ట్‌లకు ఏ మాత్రం తీసిపోవని ప్రశంసించారు. స్టార్ హోటల్స్ అధ్యక్షుడు రామిశెట్టి వీరాస్వామి పాల్గొన్నారు. డెల్ఫీ మాట్లాడుతూ.. యూరోపియన్ దేశాల సాంకేతికత, పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాన్ని ఆర్థిక కేంద్రంగా మార్చే బ్లూ వ్యాలీ కార్యక్రమంపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు.

అరిటాకులో భోజనం చేస్తున్న ఈయూ రాయబారి హెర్వే డెల్ఫీ

పూర్తి స్థాయిలో విజయవాడ అభివృద్ధి: గద్దె

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: బెజవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్ని వేల కోట్ల రూపాయలైనా వెచ్చిస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ మొదటి రోడ్డులో రూ. 18 లక్షల వ్యయంతో చేపట్టిన పార్కు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గద్దె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. విజయవాడ, గుంటూరు, అమరావతి నగరాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారన్నారు. విజయవాడ అభివృద్ధికి తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు డీపీఆర్ సిద్ధం చేసి ఆమోదానికి కౌన్సిల్‌లో పెడితే వైకాపా ప్రజాప్రతినిధులు అడ్డుపడ్డారని ఆరోపించారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకొచ్చి విజయవాడ అభివృద్ధి చేయిస్తోందని తెలిపారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ.. గ్రేటర్ విజయవాడగా మారనున్న నగరంలో పార్కులు, డ్రెయిన్లు, రోడ్లు, వంతెనల నిర్మాణం చేయనున్నామన్నారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, కాలనీ అధ్యక్షుడు నల్లూరు సుబ్బారావు, జాస్తి కృష్ణారావు, చిగురుపాటి యుగంధర్, స్వర్ణ, ఆంజనేయులు, సురేంద్ర, ఆంజనేయవాసు, పోలగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో ప్రజా దర్బార్ నిర్వహణ

పటమట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హీరోయిన్ రిద్ధి కుమార్ సందడి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : హీరో ప్రభాస్ నటించిన రాజా సాబ్ చిత్రం హీరోయిన్ రిద్ధి కుమార్ శుక్రవారం నగరంలో సందడి చేసింది. ఆమెతో ఫొటోలు సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఆసక్తి కనబరిచారు. రాజా సాబ్ చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఓ సినిమా చేస్తున్నానని తెలిపారు. త్వరలో మరో తెలుగు చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తానని చెప్పారు.

11న కమ్మ వారి సంక్రాంతి సంబరాలు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌లో కమ్మ వారి సంక్రాంతి సంబరాలు-2026 నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గుమ్మడి రామకృష్ణ, కార్యదర్శి సూరపనేని స్వరూపరాణి, ఫౌండర్ సభ్యుడు ముత్తవరపు రామకృష్ణ తెలిపారు. కార్యక్రమ ఆహ్వాన ప్రతులను ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినోదం, ఆటలు, పాటలు, ఆత్మీయ సత్కారాలు, బహుమతి ప్రదానం, విందుతో సంబరాలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహిస్తామని తెలిపారు. కళలు, ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల ప్రదర్శన తదితర కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఈ సంవత్సరం సంబరాలకు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ప్రముఖ చదరంగ క్రీడాకారిణి కోనేరు హంపి తదితరులు హాజరవుతారని తెలిపారు.

ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు, స్వరూపరాణి, రామకృష్ణ తదితరులు

'రాజధానిపై విషం చిమ్ముతున్న జగన్'

ఆటోనగర్, న్యూస్‌టుడే: అమరావతిపై మాజీ సీఎం జగన్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని.. రాజధానిపై మరోసారి విషం చిమ్మారని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ్ ప్రసాద్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆటోనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయన తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటే మేలు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఉజ్వల భవిష్యత్తు కావాలని అనుకునే వారు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీసీపీ కేజీవీ సరిత అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై నలంద డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ.. వాటిని వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. యువత సన్మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డాక్టర్ జి. సమరం మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడితే ఏయే అనారోగ్య సమస్యలు వస్తాయో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం. అనూరాధ, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు వెలగా జోషి, కార్యదర్శి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం తొలగించండి

రమేష్ ఆస్పత్రి జంక్షన్‌లో రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉంది. గతంలో సర్వీస్ రోడ్డు విస్తరణ సమయంలో స్తంభాన్ని తొలగించడం మరిచారు. ప్రస్తుతం భారతీనగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు గురునానక్ రోడ్డు మలుపు తిరిగే సమయంలో అడ్డుగా ఉంటోంది. కార్పొరేషన్ అధికారులు తొలగించేందుకు ముందుకు వచ్చినా విద్యుత్తు శాఖ వెనుకంజ వేస్తోంది. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

మూత సక్రమంగా లేక అవస్థ

పటమట ఎన్ఎస్ఎం రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మూత సక్రమంగా లేదు. రోడ్డుకు సమాంతరంగా లేక తరచూ ద్విచక్రవాహనాలు ఎగిరి పడుతున్నాయి. దానిని సరి చేయాలని కార్పొరేషన్ అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. సర్కిల్-3 కార్యాలయం రోడ్డులోనే ఈ పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

ప్లాస్టిక్ వ్యర్థాల నిల్వతో ఇబ్బందులు

కృష్ణలంక పరిధిలోని కొన్ని అంతర్గత వీధుల్లో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత పోలీస్‌స్టేషన్ వీధి, మెట్ల బజారు మధ్యనున్న అంతర్గత వీధిలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిల్వ చేస్తున్నారు. ఆయా వీధుల్లోని ప్లాస్టిక్ తదితర వ్యర్థాల దుకాణదారులు సేకరించిన చెత్తను గ్రేడింగ్ చేసి రోడ్డుపై ఉంచుతున్నారు. వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **- కృష్ణలంక, న్యూస్‌టుడే**

అడ్డంగా వాహనదారులు... రాకపోకలకు ఇక్కట్లు

బెంజి సర్కిల్ వద్ద... బందరు రోడ్డు వైపు నుంచి వచ్చే వాహనదారులు ఫ్రీ లెఫ్ట్ తీసుకొని కృష్ణలంక వైపు వెళ్లకుండా.. ద్విచక్రవాహనదారులు అడ్డు పడుతున్నారు. ఫలితంగా వెనుక భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. బందరు రోడ్డుపై నుంచి వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

ముందస్తు వేడుక.. ఆనందం మెండుగా..

సిద్ధార్థ మహిళా కళాశాలలో భోగి మంటలు వేస్తున్న ప్రిన్సిపల్స్ పద్మజ, సుబ్రహ్మణ్యకుమార్

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : స్థానిక సిద్ధార్థ మహిళా కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినులు మెహిందీ, ముగ్గులు, సంప్రదాయ వస్త్రధారణ పోటీలో పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు. ప్రిన్సిపల్స్ వి. వి. సుబ్రహ్మణ్యకుమార్, ఎస్. పద్మజ పాల్గొన్నారు.

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పిన్నమనేని పాలీక్లినిక్‌రోడ్డులో నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. పల్లె వాతావరణాన్ని తలపించేలా ప్రాంగణాన్ని రంగవల్లులు వేసి తీర్చిదిద్దారు. పాల పొంగళ్లు, పిండి వంటలు చేశారు. చిన్నారులకు భోగిపళ్లు పోశారు. భోగి మంటలు వేశారు. విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ మాదల పద్మజ పర్యవేక్షించారు.

నలంద విద్యానికేతన్‌లో సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేస్తున్న విద్యార్థులు

అగ్ని ప్రమాదం.. కాలిబూడిదైన గృహోపకరణాలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాణిగారితోటలో సంభవించిన అగ్ని ప్రమాదంలో గృహోపకరణాలు కాలి బూడిదయ్యాయి. సేకరించిన వివరాల ప్రకారం.. రాణిగారితోట సంగుల పేరయ్య వీధిలోని ఓ ఇంటి పైఅంతస్తులో పొట్టేళ్ల పుష్పావతి తల్లి లక్ష్మమ్మతో కలిసి ఉంటున్నారు. పుష్పావతి తన కుమార్తెతో కలిసి శుక్రవారం ఉదయం ఆసుపత్రికి వెళ్లారు. మధ్యాహ్నం తిరిగొచ్చే సరికి ఇంటి నుంచి పొగలు వస్తున్నట్లు తెలిసింది. వెంటనే పైకెళ్లి చూడగా.. పొగ ఇంటిని చుట్టుముట్టడాన్ని గమనించి తల్లి లక్ష్మమ్మ, ఇంట్లోని గ్యాస్ సిలిండర్‌ని కిందికి తెచ్చారు. సమీపంలోని వారు వచ్చి మంటలు ఆర్పేందుకు యత్నించినప్పటికీ అప్పటికే మంటలు రేగడంతో ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వారు వచ్చి మంటలు ఆర్పినప్పటికీ.. అప్పటికే వాషింగ్ మిషన్, రిఫ్రిజరేటర్, గ్రైండర్ తదితర గృహోపకరణాలు, దుస్తులు కాలి బూడిదయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం తలెత్తినట్లు భావిస్తున్నామని అగ్నిమాపక సిబ్బంది పేర్కొన్నారు. సుమారు రూ. 4 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పోలీసులు వివరాలు సేకరించారు. తెదేపా నాయకుడు గద్దె క్రాంతి కుమార్, స్థానిక నాయకుడు కొక్కెర తిరుపతయ్యతో కలిసి వెళ్లి బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

పాడైన వాషింగ్ మిషన్

నూతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగావకాశాలు మెండు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఫ్యూయెల్ సెల్స్, బయో మెటీరియల్స్, క్వాంటం కంప్యూటింగ్, స్మార్ట్ మెటీరియల్స్, సెన్సార్లు వంటి నూతన సాంకేతిక రంగాలతో పాటు అంతరిక్ష విజ్ఞానంలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్‌సోర్స్‌డ్ సర్వీసెస్ (ఆప్‌కాస్ట్) కార్యదర్శి కె. శరత్ కుమార్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. తక్కువ ఖర్చుతో డీసీ విద్యుత్తును నిల్వ చేయడానికి ఉపయోగపడే బ్యాటరీ పదార్థాలపై క్రొయేషియాకి చెందిన ఆచార్యుడు లూకా పావిక్ మాట్లాడారు. గ్రీన్ మెటీరియల్స్ వినియోగంతో భవిష్యత్తులో పవర్ స్టోరేజీ రంగం దశాబ్ద కాలంలో 600 శాతం వృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, విద్యుత్తు ఉత్పత్తి తదితర అంశాలపై యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్యులు ఎం. మమత కుమారి మాట్లాడారు. ఆత్మనిర్భర్ భారత్ కింద గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, వినియోగం, నిల్వ సాంకేతికతలకు రూ. 20 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. చెన్నై ఐఐటీకి చెందిన ఆచార్య వై. ఎస్. ఆర్. కె. సి. శర్మ గణనాత్మక అనువర్తనాలపై ప్రసంగించారు. 78 మంది పరిశోధన పత్రాలు సమర్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ తెలిపారు. శరత్‌కుమార్, శర్మలను సన్మానించారు. సదస్సును డీన్ పరుచూరి వేణుగోపాలరావు, డి. బి. కరుణకుమార్ సమన్వయం చేశారు. తుమ్మల శ్రీకుమార్, కె. రాయప్ప రెడ్డి, ఎల్. ఏకాంబరం, సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

శరత్ కుమార్, శర్మలను సన్మానిస్తున్న ఫాదర్ మిల్కీయోర్, అధ్యాపకులు

అన్నదానం అభినందనీయం

భోజనం ప్యాకెట్ల వద్ద లయన్స్ క్లబ్ ప్రతినిధులు

విజయవాడ సిటీ : ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం అభినందనీయమని లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ అన్నారు. నగరంలోని చిగురుపాటి మంజువాణి వరప్రసాద్ లయన్స్ సేవా భవన్‌లో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వీవీపీఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో లక్ష మందికి ఆహార పదార్థాల (భోజనం ప్యాకెట్లు) పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. క్లబ్ ప్రతినిధులు ఎన్‌వీవీఎస్‌వీ ప్రసాద్, చెన్నారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కేవీ రమణారావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి

పటమట, కరెన్సీనగర్: జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో వైకాపా బలోపేతంపై దృష్టి పెట్టామని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. శుక్రవారం రామవరప్పాడు రింగ్ సమీపంలోని ఎం కన్వెన్షన్‌లో ఎన్టీఆర్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ రుహుల్లా, మేయర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజ, నియోజకవర్గాల బాధ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు ఎస్‌డీఎం సిద్ధార్థ క్రీడాకారిణి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలకు చెందిన ఎ. ఎస్తేరురాణి సౌత్ జోన్ అంతర్ వర్సిటీ మహిళా క్రికెట్ పోటీలకు అర్హత సాధించిందని ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్ తెలిపారు. చెన్నైలోని అన్నా వర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ నుంచి జరిగే టోర్నీలో తలపడే కృష్ణా వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. ఎస్తేరురాణిని, పీడీ ఎన్. హేమవెంకటలక్ష్మిని కళాశాల కన్వీనర్ సీహెచ్ కృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్థినులు అభినందించారు.

నాడు ఉద్యానం.. నేడు అధ్వానం

కృష్ణలంక, న్యూస్‌టుడే

రాణిగారితోట 17వ డివిజన్ తారకరామానగర్ కరకట్ట సమీపంలో 2018లో సుమారు రూ. 7.70 లక్షలతో వీఎంసీ నిర్మించిన మినీ పార్కు (ఉద్యానం) ఏడేళ్లు తిరగకుండానే రూపురేఖలు కోల్పోయింది. కళా విహీనంగా మారింది. దాతల సహకారంతో ఏర్పాటైన ఆట వస్తువులు ధ్వంసం అయ్యాయి.

☛ తారకరామా నగర్ కరకట్ట సమీపంలో పంప్ హౌస్ నిర్మించారు. ఆ ప్రాంతంలో సుమారు 300 గజాల స్థలం ఖాళీగా ఉంది. రక్షణగా ప్రహరీ లేకపోవడంతో రాత్రిళ్లు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు.

☛ డివిజన్ ఇరుగ్గా ఉండడం, పార్కు లేకపోవడం వల్ల కలిగే ఇబ్బందులను అప్పటి కార్పొరేటర్ నాటి వీఎంసీ కమిషనర్ జె. నివాస్ దృష్టికి తీసుకెళ్లారు. పంప్ హౌస్ స్థలాన్ని మినీ పార్కుగా తీర్చిదిద్దాలనే ప్రతిపాదన గురించి ఆయనకు వివరించారు. సమ్మతించిన కమిషనర్ సాధారణ నిధుల నుంచి మొత్తం రూ. 7.70 లక్షలు మంజూరు చేయగా.. పార్కు రూపుదిద్దుకుంది. స్థానిక దాతలు అందించిన రూ. 50 వేలతో సిమెంటు బల్లలు, పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలు ఏర్పాటు చేశారు. 2018 అక్టోబర్‌లో నివాస్ దానిని ప్రారంభించారు.



పాడైన పిల్లల ఆట వస్తువులు

పర్యవేక్షణ లోపంతో..

ప్రారంభించిన కొన్నేళ్లు బాగానే సాగినప్పటికీ వీఎంసీ ఉద్యాన విభాగం పర్యవేక్షణ లోపం వల్ల రూపురేఖలు కోల్పోయింది. ఆ ప్రాంతంలోని పిల్లలు సాయంత్రం వేళ ఆడుకునేందుకు పార్కుకు వెళ్లే వారని, క్రీడా వస్తువులు కొన్ని పాడైపోగా, కొన్ని దొంగల పాలయ్యాయని, నాటిన మొక్కలకు నీళ్లు పోయక ఎండిపోయినట్లు స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా వీఎంసీ అధికారులు స్పందించి పార్కును అభివృద్ధి చేసి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

కర్ణాటక అమ్మాయి.. విజయవాడలో అదృశ్యం

విజయవాడ, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువతి విజయవాడలో అదృశ్యమైంది. సీసీ కెమెరాల సాయంతో గంటల వ్యవధిలోనే పోలీసులు ఆమె ఆచూకీ కనుక్కున్నారు. సేకరించిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన అతను భార్య, కూతురు, బంధువులతో కలిసి శుక్రవారం టూరిస్ట్ బస్సులో విజయవాడ చేరుకున్నారు. దుర్గమ్మ దర్శనం అనంతరం వీఎంసీ సమీపంలోని హోల్డింగ్ ఏరియాకు చేరుకుని భోజనం చేశారు. ఆ సమయంలో అతని కుమార్తె అక్కడి నుంచి జారుకుంది. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కృష్ణలంక పోలీసులను ఆశ్రయించారు. సీసీ కెమెరాల సాయంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు యువతి బస్ స్టేషన్ వైపునకు వెళ్లినట్లు, అక్కడ తిరుపతి బస్ ఎక్కినట్లు గుర్తించారు. వెంటనే ఆ బస్సు డ్రైవర్‌కు ఫోన్ చేశారు. బస్సు శ్రీకాళహస్తి పరిసరాల్లో ఉన్నట్లు తెలుసుకున్నారు. అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బస్సు వద్దకు వెళ్లి యువతిని స్టేషన్‌కు తరలించారు. యువతి తల్లిదండ్రులు శ్రీకాళహస్తి బయలుదేరారు. ఆమెకు ఫేస్‌బుక్ ద్వారా పరిచయమై తిరుపతిలో ఉంటున్న యువకుడిని కలిసేందుకు తల్లిదండ్రుల కళ్లుగప్పి వెళ్లినట్లు సమాచారం.

డాక్యుమెంట్లు పోయినవి

కృష్ణాజిల్లా పటమట సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా పెనమలూరు మండలం, కానూరు గ్రామము డోర్ నెంబర్. 2-188/3, విజయదుర్గా ఎన్‌క్లేవ్ నందలి సెకండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం.ఎన్.ఎఫ్.నెం.1కు సంబంధించిన శ్రీ దంతగాని నాగకృష్ణ సుమంత్ గారు మరియు శ్రీ దంతగాని రవి గార్లకు సంబంధించిన పైన తెలిపిన ఫ్లాట్ యొక్క ఒరిజినల్ క్రయ దస్తావేజు నెం.7050/2017 మరియు 3476/2016 లు SBI కృష్ణలంక బ్రాంచ్ నుండి గాయత్రినగర్‌కు తీసుకువెళ్ళుచుండగా పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మాకు అందజేయగలరు.

ఆథరైజ్డ్ ఆఫీసర్,
భారతీయ స్టేట్‌బ్యాంక్, కృష్ణలంక బ్రాంచ్

8వ వర్ధంతి

తరతరాలుకు తరగని మంచితనం, మధురిమలను పంచి ఇచ్చిన మానవతామూర్తి. మీరు భువి నుండి దివికేగి నేటికి 8 సం॥లు గడిచిందన్న చేదు నిజాన్ని నమ్మలేకున్నాము. భౌతికంగా మీరు మా మధ్య లేకున్నా, మీ జ్ఞాపకాలు చిరకాలం మా హృదయాల్లో చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మ శాంతికై భగవంతుని కోరుకుంటూ..

కీ॥శే॥ శ్రీమతి కోనే యశోధర
కృష్ణలంక, విజయవాడ
జననం: 4-5-1954 మరణం: 10-1-2018

భర్త: కోనే దుర్గాప్రసాదరావు

కుమార్తెలు: వైశెటి సునీత, నిమ్మల వాసవి
అల్లుళ్ళు: శ్రీధర్, భక్త శివకుమార్ (U.S.A)

మనుమలు: సాయి అనురాగ్, అఖిల్ మనుమరాండ్రు: సాత్విక, సాహితి

(c) eenadu

విజయవాడ పశ్చిమ

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

విజయవాడ వన్‌టౌన్: విద్యుత్తు తీగల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 08 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీసీపీడీసీఎల్ ఈఈ పి.రవీంద్రబాబు శుక్రవారం తెలిపారు. చేపల మార్కెట్, దూది ఫ్యాక్టరీ వీధి, కాటుపల్లి వారి వీధి, సుబ్రహ్మణ్యస్వామి వీధి, కోమలవిలాస్ సెంటర్ కూడలి, డ్రైన్ వీధి, సైకం వారి వీధి, అమ్మా ఆసుపత్రి వీధి, గణపతిరావు రోడ్డు, బూరాడ వారి వీధి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు.

14న గోదాదేవి కల్యాణం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయవాగు సెంటర్‌లోని శ్రీవీరాంజనేయస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో ఈనెల 14న గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వై.సీతారామయ్య తెలిపారు. ఆలయ అర్చకులు విన్నకోట శ్రీనివాసశర్మ శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని వివరించారు. అదే రోజు సాయంత్రం అయ్యప్ప జ్యోతి దర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతి దర్శనం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం: ★ కర్మెల్ చర్చి వద్ద మురుగు కాలువలో పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? చిట్టినగర్ రైల్వేయార్డు మార్గంలో కుక్కల బెడద అధికంగా ఉంది. **- సూర్యనారాయణ** ✔ వాటిని పడతాం.**- సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

నేడు, రేపు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట: రెండో శనివారం, ఆదివారం వరుస సెలవు దినాలైనప్పటికీ జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఎస్ఈ యు. హనుమయ్య తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశం వినియోగించుకుని తమ విద్యుత్తు బిల్లులు చెల్లించాలని కోరారు.

పర్యావరణాన్ని రక్షిద్దాం

మొక్క పంపిణీ చేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్, దుర్గగుడి పాలకమండలి సభ్యులు బుల్లబ్బాయి తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు. 46వ డివిజన్ కలరా ఆసుపత్రి సెంటర్ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద దుర్గగుడి పాలక మండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరితాంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దేందుకు వనం-మనం పేరుతో నూతన సంవత్సరం కొత్త సంకల్పంతో ముందుకు సాగుదామని పేర్కొన్నారు. ప్రతి ఇంటా మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివకుమార్ పట్నాయక్, నాయకులు దేవిన హరిప్రసాద్, జేజిబాబు, శిరీష్, రాయన ప్రవీణ్‌కుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర పర్యవేక్షణ... సమర్థ నిర్వహణ

అన్న క్యాంటీన్లకు స్థాయీ సలహా కమిటీలు

విజయవాడ నగరపాలక సంస్థ, వన్‌టౌన్, న్యూస్‌టుడే

అన్న క్యాంటీన్లను మరింత సమర్థంగా, పరిశుభ్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నగరంలో మొత్తం 11 క్యాంటీన్లు ఉన్నాయి. వాటి పర్యవేక్షణ కోసం స్థాయీ సలహా కమిటీలు ఏర్పాటు చేశారు. అందుకు జిల్లా అధికారులు, ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

☛ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో గల 11 క్యాంటీన్లను బలోపేతం చేయనున్నారు. అందుకు నగర పాలక సంస్థ కమిషనర్ ఇప్పటికే పంపిన స్థాయీ సలహా కమిటీల ఏర్పాటుకు కలెక్టర్, ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తెలిపారు. ప్యానల్ సభ్యుల ఏర్పాటు ప్రతిపాదనను ఆమోదిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

☛ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నామినేట్ చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్, లేదా అర్బన్ లోకల్ బాడీలోని కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థాయీ సలహా కమిటీల ఛైర్మన్‌గా ఉంటారు. సభ్యులుగా స్వర్ణ వార్డు పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శి, మహిళలు, బలహీన వర్గాల రక్షణ కార్యదర్శులు ఉంటారు. స్థానిక సంస్థల కమిషనర్లు నియమించిన నోడల్ అధికారులు ఇకపై కమిటీ కన్వీనర్లు ఉంటారు. ఇకపై క్యాంటీన్ల నిర్వహణలో సమాజ భాగస్వామ్యం, స్థానిక సంస్థల పర్యవేక్షణ ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

పాతబస్తీ అన్నా క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకుంటున్న ప్రజలు

నియమితులైన ఛైర్మన్లు వీరే ● పాతబస్తీ గాంధీజీ మహిళా కళాశాల ప్రాంగణం: బుల్లా విజయ్‌కుమార్ ● భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీ: మరుపిళ్ల రాజేష్ ● భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డు: ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ● అయోధ్యనగర్: పరసు నాగేశ్వరరావు ● గాంధీనగర్ ధర్నా చౌక్: నందేటి శంకర్ సింగ్ ● సింగ్‌నగర్ : అలా తారక రామారావు ● పటమట హైస్కూలు రోడ్డు: ముమ్మనేని వెంకట ప్రసాద్ ● నేతాజీ బ్రిడ్జి సాయిబాబా గుడి : పొట్లూరి శివసాయి ప్రసాద్ ● రాణిగారితోట: చెన్నుపాటి ఉషారాణి ● కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎం హైస్కూల్: జాస్తి సాంబశివరావు

ప్రజారోగ్యానికి సమస్యలు సృష్టిస్తే చర్యలు

విచారణ నిర్వహిస్తున్న జడ్జి జి.లెనిన్‌బాబు, పక్కన కార్పొరేషన్ అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్కిల్-3 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించి ఇబ్బందులు సృష్టిస్తున్న వారిని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్‌బాబు 22 మందిని విచారించారు. వారికి రూ.5,410 అపరాధ రుసుం విధించి వసూలు చేయించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు మాట్లాడుతూ.. రహదార్లపై చెత్త వేయడం, మురుగు నీటి పారుదలకు ఆటంకాలు కలిగించడం, రహదార్లపైకి ఆవులు వదులుతూ సమస్యలు సృష్టించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని, న్యాయస్థానంలో హాజరు పరుస్తామని తెలిపారు. ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారం నిర్వహించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు రమేష్‌బాబు, బాలాజీ శ్రీనివాసమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మాల సామాజిక వర్గానికి పదవులు కేటాయించాలని వినతి

గద్దె అనూరాధకు వినతిపత్రం అందజేస్తున్న తెదేపా నాయకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మాల సామాజిక వర్గానికి రిజర్వేషన్ల ప్రాతిపదికన కార్పొరేషన్ పదవులు కేటాయించాలని తెదేపా నాయకులు కామా దేవరాజు నేతృత్వంలో శుక్రవారం జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా దేవరాజు మాట్లాడుతూ.. రిజర్వేషన్ల ప్రకారం మాల సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని కోరారు. ఎస్సీ సెల్‌లో మాల, మాదిగ విభాగాలను ఏర్పాటు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తమ వర్గానికి కూడా ప్రాతినిధ్యం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకరరావు, ప్రేమరాజ్, శ్యామ్, దుర్గారావు, సుభాషిణి, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని ఫాతిమా కృషి అభినందనీయం

ఫాతిమా చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎన్.వి.రావు, నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: దళితులకు, అంటరాని వర్గాలకు విద్య అందించడానికి అనేక అవమానాలను, ఎదురు దెబ్బలు అనుభవించి బాలికల విద్యాబోధనలో అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి షేక్ ఫాతిమా అని బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి.రావు అన్నారు. కేఎల్‌రావునగర్‌లోని సిండికేటు బ్యాంకు కాలనీలోని రాకేష్ పాఠశాలలో శుక్రవారం భారత దేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయిని షేక్ ఫాతిమా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి నుంచి బయటకు వచ్చిన జ్యోతిరావు పులె, సావిత్రీ బాయి పులె.. ఇద్దరికి ఫాతిమా పూణెలో ఆశ్రయం కల్పించారని తెలిపారు. సావిత్రీబాయి పులెతో ఉపాధ్యాయ శిక్షణ చేసి ఆమెతో కలిసి అనేక మందికి జీవితాంతం విద్య అందించారని అన్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాయన శేఖర్‌బాబు, అవంతి జూనియర్ కళాశాల డైరెక్టర్ రాజు, ఉపాధ్యాయులు ఎం.డి.షకీలా, సాధిక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రంగవల్లుల పోటీలు

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు రంగవల్లులు దోహదం చేస్తాయని జీఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ అన్నారు. లేబరుకాలనీలోని జీఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవీ క్లబ్ భవానీపురం ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయ్‌కిరణ్, లత, అరుణ, వాసవీ క్లబ్ ప్రతినిధులు మణికంఠ, కిరణ్ పాల్గొన్నారు.

వ్యాపార రంగాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న శ్రీహరి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆధునిక కాలంలో వినియోగదారుల అభిరుచుల, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్, ఇన్నోవేషన్ కీలకపాత్ర పోషిస్తున్నాయని డసాల్ట్ సిస్టమ్స్ సంస్థకు చెందిన సీనియర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ కోడూరు శ్రీహరి పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో బిజినెస్ ట్రాన్స్‌ఫర్మేషన్ అండ్ మోడ్రన్ ప్రొడక్టు క్రియేషన్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్పత్తుల అభివృద్ధిలో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వేగవంతమైన మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. మార్పులను స్వీకరించే వ్యాపార సంస్థలే భవిష్యత్తులో విజయవంతం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. సదస్సులో కళాశాల కార్యదర్శి అమర్‌సుధీర్, కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, విభాగాధిపతి వి.చంద్రశేఖరరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ది రాజాసాబ్: జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), నవరంగ్, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు).
– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

డైస్ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కేంద్రంలో చిన్నారులు, సిబ్బందితో మాధవి తదితరులు

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: విజయవాడ పాతాసుపత్రి ఆవరణలోని డైస్ కేంద్రం(డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్) సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్సీడీ-ఆర్బీఎస్‌కే ప్రోగ్రామ్ అధికారి జి.మాధవి అన్నారు. శుక్రవారం కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. పుట్టిన చిన్నారులకు చీలిన పెదవులు, అంగిలి సవరణకు సంబంధించిన చికిత్సలు మిషన్ స్మైల్ సంస్థ సౌజన్యంతో, స్క్రీనింగ్ పరీక్షలు డైస్ కేంద్రం నిర్వహిస్తుందని తెలిపారు.

మెట్ల మార్గాలు ధ్వంసం.. ప్రమాదాలకు ఆహ్వానం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

పాతబస్తీ వ్యాప్తంగా కొండ ప్రాంతంలో ఇళ్లు కట్టుకొని నివాసముంటున్న పలువురు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగం నిమిత్తం, వ్యక్తిగత పనులు కోసం రోజు కొండ కిందకు దిగి వెళ్తుంటారు. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో నడిచే కొన్ని మెట్ల మార్గాల్లో పలు చోట్ల మెట్లు ధ్వంసమయ్యాయి. దీంతో రాకపోకలు సాగిస్తున్న సమయంలో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంద్రకీలాద్రి కొండ ప్రాంతం బ్రాహ్మణ వీధి నుంచి పాల ఫ్యాక్టరీ వరకు విస్తరించి ఉంది. ఈ ప్రాంతమంతా ఐదు డివిజన్ల పరిధిలో విస్తరించి ఉంది. ఇక్కడి గృహాలు సుమారు రెండు దశాబ్దాల కిందట నిర్మించినవి. వీటిలో అనేక చోట్ల మెట్ల మార్గాలు ధ్వంసమయ్యాయి. వీటి స్థానంలో కొత్త మెట్లను నిర్మించాలని, లేదా ఉన్నవాటికి మరమ్మతులు అయినా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

జనాభా:	మొత్తం 75 వేలు
ఓటర్లు:	సుమారు 40 వేలు
డివిజన్లు:	సుమారు ఐదు

హామీ విస్మరించిన వైకాపా ప్రభుత్వం

2014-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం కొండ ప్రాంతాల అభివృద్ధికి సన్నాహాలు చేసింది. 2018-19 మధ్యకాలంలో నిధులు మంజూరు చేసింది. అభివృద్ధి పనులకు శంకుస్థాపన సమయంలో సార్వత్రిక ఎన్నికల వచ్చాయి. దీంతో చేపట్టిన పనులు నిలిచిపోయాయి. అనంతరం 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తర్వాత ఆ నిర్మాణ పనులు పట్టించుకోలేదు. ఐదేళ్ల వైకాపా పాలనలో కొండ ప్రాంతాల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించింది. 2019 ఎన్నికల సమయంలో కూడా కొండ ప్రాంతాల ప్రజలకు అభివృద్ధిపై హామీలిచ్చింది. అధికారం చేపట్టాక విస్మరించింది.

ఎక్కడెక్కడ..

బ్రాహ్మణవీధి, ఉప్పరవాగు, మల్లికార్జునపేట, ఇంద్రకీలాద్రి, కొండ ప్రాంతం, నెహ్రూబొమ్మ కూడలి, కొత్తపేట సుబ్రహ్మణ్యేశ్వరాలయం, వాగు సెంటర్‌లోని వడ్రపేట, బ్రాహ్మంగారిమఠం, ఎర్రకట్టపై వంతెన కొండ ప్రాంతం, వించిపేట, చెరువు సెంటర్, నాలుగు స్తంభాల సెంటర్.

కూటమిపైనే ఆశలు: కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం, ఇప్పుడిప్పుడే కొండ ప్రాంతాల అభివృద్ధిపై ఎమ్మెల్యే సుజనాచౌదరి అడుగులు వేస్తుండడంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ విధంగా మెట్ల మార్గాలపై కూడా దృష్టి సారించాలని కోరుతున్నారు.

సొరంగం అందాలు కనుమరుగు

కలంకారీ డిజైన్లతో సొరంగం (నాడు)

తెల్లటి రంగు పులిమి (నేడు)

అమరావతి రాజధానిలో భాగంగా విజయవాడ నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తరుణంలో చిట్టినగర్ సొరంగం అందవిహీనంగా దర్శనమిస్తుంది. లోపలి భాగంలో తెలుపు రంగు పులిమి వదిలేశారు. 2018 తెదేపా హయాంలో ఇదే సొరంగం కలంకారీ డిజైన్లతో చూడ ముచ్చటగా శోభిల్లింది. వైకాపా ప్రభుత్వంలో ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రచార ప్రతులు, ఇతర పోస్టర్లు సొరంగంలో అంటించడంతో కళావిహీనంగా మారింది. నగరానికే తలమానికంగా నిలిచిన ఈ సొరంగ మార్గం మళ్లీ కూటమి ప్రభుత్వంలో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గుర్తించి పూర్వ వైభవం తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. కొందరు ప్రకటనదారులు అడ్డగోలుగా ప్రతులు అంటిస్తున్నారు. ఈసారి అలాంటి వారిపై నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **– న్యూస్‌టుడే, చిట్టినగర్**

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, అజిత్‌సింగ్‌నగర్ పోస్ట్, ఇందిరానాయక్‌నగర్, డోర్ నెంబర్ 43-108/1- 58A-1 కాపురస్తులైన పెద్ది సత్తిబాబుగారి భార్య పెద్ది శివలక్ష్మి గారి సంజాయిషీతో యావన్మందికీ తెలియచేయునది ఏమనగా..

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ గవర్నరుపేట చెరుకుపల్లివారి స్ట్రీట్ కాపురస్తులు గడ్డమణుగు (లేటు) సీతారామాంజనేయ ప్రసాద్ గారి భార్య 1. గడ్డమణుగు అనురాధ గారు 2. యస్.యస్.యస్.సూర్యనారాయణ 3. రాఘవ గోపికృష్ణ 4. హేమంత్ గార్లు నలుగురు తరపున ది. 29-10-2021 తేదీన దస్తావేజు నెం. 10202/2021 రిజిస్ట్రీ కాబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ అయిన అవుటుపల్లి లక్ష్మణరావు గారి కుమారుడు అవుటుపల్లి దీరజ్ సింహ వద్ద నుండి దిగువ షెడ్యూలు ఆస్తిని, మా క్లయింటు క్రయం పొందుటకు కొంత బయానా ఇచ్చి, ది. 03-01-2026 తేదీన విక్రయ ఖరారు అగ్రిమెంటు చేసుకునియున్నారు. సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవరైనా వారసులు, ఏమైనా జప్తులు, అటాచ్‌మెంట్లు, ఇంజక్షన్ వగైరా హక్కులు ఉన్నయెడల ఈ ప్రకటన జారీచేసిన వారం రోజులలోపు నాకు లిఖితపూర్వకముగా తెలియచేయగలరు. లేనిచో ఈ ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి నా క్లయింటు రిజిస్ట్రేషను చేయించుకోగలరు. గడువు తీరిన తర్వాత వచ్చు క్లయిములు ఈ ఆస్తిని బైండు చేయజాలవని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా యిలాకా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని విజయవాడ విద్యాధరపురంలో గల ఆస్తి సర్వే నెం. 71/2 రు, చ॥గ॥లలో 527లలో ఉత్తర భాగంలో చదరపు గజాలు 365లు నివేశన స్థలంకి కొలతలు **హద్దులు: తూర్పు:** అ. 45.'0'లు మీ॥ 13.71ర్లు - 40 అడుగుల రోడ్డు, **దక్షిణం:** అ. 73.'0'లు మీ॥ 22.25ర్లు - నా తాలూకా మిగులు స్థలం, **పడమర:** అ. 45.'0'లు, మీ॥ 13.71ర్లు - ఇతరుల స్థలం, **ఉత్తరం:** అ. 73.'0'లు, మీ॥ 22.71ర్లు - వై.వి.రావు ఎస్టేట్స్ వారి ఆస్తి. సదరు హద్దులు మధ్యస్థలమైన చదరపు గజాలు 365లు నివేశన స్థలము సహా యిందలి మామూలు మార్గములు, నీటి వనరులు, యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా మాకు విక్రయ ఖరారు అగ్రిమెంట్ చేయడమైనది.

బి.వి.ఎస్.ఆర్.పి. ప్రసాద్, అడ్వకేట్
76-70-17/5, Flat No. 5. MIG-II Colony. Bhavanipuram, Vijayawada, Phone No.: 94401 74693
విజయవాడ, ది. 08-1-2026

ముందస్తు సంక్రాంతి సంబరాలు

సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీలోని ఎన్.బి.ఎల్ జైన్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రాలతో సంబరాలకు హాజరయ్యారు. రంగవల్లులు, ఆటలు, వంటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ సురేష్ తాటియా మాట్లాడుతూ.. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయిని సంధ్యారాణి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం తల్లిదండ్రుల బాధ్యతని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు ఎస్‌డీఎం సిద్ధార్థ క్రీడాకారిణి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలకు చెందిన ఎ.ఎస్తేరురాణి సౌత్ జోన్ అంతర్ వర్సిటీ మహిళా క్రికెట్ పోటీలకు అర్హత సాధించిందని ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్ తెలిపారు. చెన్నైలోని అన్నా వర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ నుంచి జరిగే టోర్నీలో తలపడే కృష్ణా వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. ఎస్తేరురాణిని, పీడీ ఎన్.హేమవెంకటలక్ష్మిని కళాశాల కన్వీనర్ సీహెచ్ కృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్థినులు అభినందించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నగరంలో హీరోయిన్ రిద్ధి కుమార్ సందడి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : హీరో ప్రభాస్ నటించిన రాజా సాబ్ చిత్రం హీరోయిన్ రిద్ధి కుమార్ శుక్రవారం నగరంలో సందడి చేసింది. ఆమెతో ఫొటోలు సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఆసక్తి కనబరిచారు. రాజా సాబ్ చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఓ సినిమా చేస్తున్నానని తెలిపారు. త్వరలో మరో తెలుగు చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తానని చెప్పారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. భోగాది సింహాచలం పాయకపురంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆయన తాపీ పనులు చేస్తుంటారు. ఈనెల 8న భవానీపురం బ్యాంకు సెంటర్ సమీపంలోని ఇంటి పని చేసేందుకు ఒప్పందం చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో కూర్చుని ఉన్న ఒక వ్యక్తిని సింహాచలం పనికి రమ్మని పిలవగా.. వస్తానని చెప్పాడు. ఇంటి పని ప్రారంభించిన కొద్దిసేపటికి అతడు అపస్మారక స్థితిలో కింద పడిపోయాడు. దీంతో విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

వాహనాన్ని ఢీకొన్న కారు గాలింపు

భవానీపురం, న్యూస్‌టుడే: రహదారి వెంట నిల్చున్న విద్యార్థిని ఢీకొట్టి వెళ్లిన కారు కోసం పోలీసులు గాలిస్తున్నారు. గొల్లపూడిలో దార్ల విజయ్‌ప్రణీత్ కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. మంగళగిరిలోని మెడికల్ కళాశాలలో చదువుతున్నాడు. ఈనెల 6న రాత్రి భవానీపురం స్వాతి సెంటర్ వద్ద విజయ్ ప్రణీత్ ద్విచక్ర వాహనంతో ఉండగా.. గొల్లపూడి నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు డ్రైవర్ ఢీకొట్టి వెళ్లిపోయాడు. ద్విచక్ర వాహనం బాగా దెబ్బతింది. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించిన పోలీసులు ఢీకొన్న కారును గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు

ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది

దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: దోమలను లార్వా దశలోనే గుర్తించి నివారించాలని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు సూచించారు. ఫ్రైడే-డ్రైడే సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ... ఇళ్లలోని పాత్రలు, వస్తువులు, ఖాళీ స్థలాలు ఎయిర్‌కూలర్లు, గ్రైండర్లు, పూలకుండీలు, కొబ్బరి బొండాల్లో రోజుల తరబడి నీరు నిల్వ ఉంచకుండా చూడాలని అన్నారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించారు. దోమల నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మలేరియా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగావకాశాలు మెండు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఫ్యూయెల్ సెల్స్, బయో మెటీరియల్స్, క్వాంటం కంప్యూటింగ్, స్మార్ట్ మెటీరియల్స్, సెన్సార్లు వంటి నూతన సాంకేతిక రంగాలతో పాటు అంతరిక్ష విజ్ఞానంలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్స్‌డ్ సర్వీసెస్ (ఆప్‌కాస్ట్) కార్యదర్శి కె.శరత్ కుమార్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. తక్కువ ఖర్చుతో డీసీ విద్యుత్తును నిల్వ చేయడానికి ఉపయోగపడే బ్యాటరీ పదార్థాలపై క్రొయేషియాకి చెందిన ఆచార్యుడు లూకా పావిక్ మాట్లాడారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, విద్యుత్తు ఉత్పత్తి తదితర అంశాలపై యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్యులు ఎం.మమత కుమారి మాట్లాడారు. ఆత్మనిర్భర్ భారత్ కింద గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, వినియోగం, నిల్వ సాంకేతికతలకు రూ. 20 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. చెన్నై ఐఐటీకి చెందిన ఆచార్య వై.ఎస్.ఆర్.కె.సి.శర్మ గణనాత్మక అనువర్తనాలపై ప్రసంగించారు. 78 మంది పరిశోధన పత్రాలు సమర్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ తెలిపారు. సదస్సును డీన్ పరుచూరు వేణుగోపాలరావు, డి.బి.కరుణకుమార్ సమన్వయం చేశారు. తుమ్మల శ్రీకుమార్, కె.రాయప్పరెడ్డి, ఎల్.ఏకాంబరం, సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హౌసింగ్ లోన్ సెంటర్-2, డోర్ నెం: 54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520008

Appendix – IV-A
[See Proviso to rule 8(6) R/W 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది 12-02-2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ **https://baanknet.com** ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: 1) శ్రీ పంచపర్వాల దొంతులేశ్వరరావు, తండ్రి: వెంకట హరినాద బాబు రావు, 2) శ్రీమతి పంచపర్వాల దివ్యలక్ష్మి, భర్త: దొంతులేశ్వరరావు, డోర్‌నెం.76-14-227/4, టీచర్స్ కాలని, పంతులుగారి బజారు, భవానిపురం, విజయవాడ-520012.

స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ పంచపర్వాల దొంతులేశ్వరరావు, తండ్రి: వెంకట హరినాద బాబు రావు

బకాయి మొత్తం: రూ. 75,74,046/- మరియు ది.09-06-2025 నుండి తదుపరి వడ్డీతో సహా.

డిమాండ్ నోటీసు తేది: 10-06-2025

స్థిరాస్తి వివరము: యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, భవానిపురం, టీచర్స్ కాలని, డోర్ నెం.76-14-227ఎ, కొత్త అసెస్‌మెంట్ నెం.85549, పాత అసెస్‌మెంట్ నెం.31246డి/1, మునిసిపల్ వార్డు నెం.4, ప్లాట్ నెం.32, ఆర్‌యస్ నెం.44/1లోని 175 చ॥గ॥ల విస్తీర్ణములో గ్రౌండు, మొదటి, రెండవ అంతస్థులతో నిర్మించిన ఆర్‌సిసి భవనము శ్రీ పంచపర్వాల దొంతులేశ్వరరావు, తండ్రి: వెంకట హరినాద బాబు రావు గారికి చెందిన రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.1713/2013, తేది:11-03-2013, విజయవాడ డిఆర్ఓ, కృష్ణా జిల్లా.

భవనము హద్దులు: తూర్పు: ఆల్తీ శివనాగేశ్వరరావు గారి ప్రహరీ గోడ, దక్షిణం: ప్లాట్ నెం.31, పడమర: మునిసిపల్ రోడ్డు, ఉత్తరం: షేక్ మహబూబ్ గాలెబ్ గారి ఆస్తి.

రిజర్వు ధర: రూ.1,51,00,000/- ధరావత్తు: రూ. 15,10,000/- బిడ్ పెంపుదల: రూ.25,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 12-02-2026 ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ ల వరకు

NEFT/RTGS సొమ్మును సమర్పించుటకు **https://baanknet.com** వెబ్‌పోర్టల్ ద్వారా (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా **https://baanknet.com** లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ పియస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్, టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ **https://baanknet.com** మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు ఆథరైజ్డ్ ఆఫీసర్, SBI, HLC-2, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ, ఫోన్ నెం.9441127661, ఇ-మెయిల్ ఐడి: sbi.21017@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సి: M/s.PRS Associates, మొబైల్ నెం:7013439314 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-01-2026
సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

విజయవాడ మధ్య

నేడు, రేపు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట: రెండో శనివారం, ఆదివారం వరుస సెలవు దినాలైనప్పటికీ జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఎస్‌ఈ యు.హనుమయ్య తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశం వినియోగించుకుని తమ విద్యుత్తు బిల్లులు చెల్లించాలని కోరారు. దీంతో పాటు ఏపీసీపీడీసీఎల్ కస్టమర్ యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే విద్యుత్తు సర్వీసు నంబరును యాప్‌లో రిజిస్టర్ చేసుకుని బిల్లులు చెల్లించవచ్చన్నారు. అదే విధంగా గూగుల్‌పే, ఫోన్ పే, అమేజాన్ పే, బిల్‌డెస్క్ యాప్‌ల ద్వారా కూడా విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని ఎస్‌ఈ తెలిపారు.

అలరించిన సంగీత కచేరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సంగీత సన్మండలి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో ఐదో రోజు శుక్రవారం సద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనా సంగీతోత్సవాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో కె.శశిధర్ వీణావాద్యంతో అలరించగా, మృదంగంతో కె.సద్గురుచరణ్ సహకరించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. డాబా కొట్లు సెంటర్ నుంచి న్యూరాజరాజేశ్వరిపేట వెళ్లే ప్రధాన రహదారి, జీవీఎస్ అపార్టుమెంట్ రోడ్డు, కల్యాణ్‌గౌరి ముందు రోడ్డు, చలసాని అపార్టుమెంట్ రోడ్డు, మంజునాథ అపార్టుమెంట్ రోడ్డు, సన్ సిటీ కాలనీ, జయమ్మ ఐ హాస్పిటల్ రోడ్డు, స్మైల్ హాస్పిటల్ ప్రధాన రహదారి, నూజివీడు రోడ్డు పరిసర ప్రాంతాల్లో కరెంటు ఉండదని వెల్లడించారు.

గాంధీనగర్: లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 వరకు లక్ష్మణరావు వీధి, బేగ్ వీధి, మంచాల వీధి, బత్తుల వారి వీధి, ఖాదర్ వీధి, డేవిడ్ వీధి, గంటివారి వీధి, గుర్రాల వీధి, హనుమాన్‌పేట, రైల్వేస్టేషన్, వెహికల్ డిపో, పాత ప్రభుత్వాస్పత్రి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు.

ఆగడాలకు అడ్డేది?

సమస్యల కేంద్రంగా ఫుడ్ కోర్టు

బీఆర్టీఎస్ రోడ్డులోని దుకాణాలు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే

నగరంలోని బీఆర్టీఎస్ రోడ్డులోని ఫుడ్ కోర్ట్ సమస్యలకు కేంద్రంగా మారుతోంది. రాత్రి వేళ కుటుంబ సభ్యులతో సరదాగా వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. పోలీసులు పర్యవేక్షిస్తున్నా.. మార్పు రావడం లేదు. సమయపాలన పాటించకపోవడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారు.

ఆకతాయిల వేధింపులు

ఫుడ్‌కోర్ట్ మందుబాబులకు అడ్డాగా మారుతుంది. ఆకతాయిలు మద్యం మత్తులో మహిళలను వేధిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బీఆర్టీఎస్ రోడ్డు వెంబడి ఖాళీ స్థలాలు, షెల్టర్‌లలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ సభ్యులు ఉంటూ.. స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. ఇక్కడికి రావాలంటేనే మహిళలు భయపడుతున్నారు. రహదారికి ఇరువైపులా కొందరు దుకాణదారులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. గత నెల రోజుల వ్యవధిలో సుమారు 15 వరకు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఇద్దరికి తీవ్ర గాయాలై ఆస్పత్రి పాలయ్యారు. ఫుడ్‌కోర్ట్ పరిసరాల్లో శుభ్రత అంతంత మాత్రంగానే ఉంటుంది. తిన్న ఆహార పదార్థాలను అక్కడే పడేయడంతో అపరిశుభ్రత నెలకొంటోంది. సంబంధిత అధికారులు దృష్టి పెట్టి.. ఆయా సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి రోజూ సందర్శకులు :	సుమారు 1000 మంది
దుకాణాలు :	100కు పైగా

అదుపుతప్పి పడుతున్నాం

ఫుడ్ కోర్ట్ నిర్వాహకులు తమ సామగ్రిని రహదారిపైనే పెట్టడంతో అదుపుతప్పి పడుతున్నాం. రాత్రి 10 గంటల నుంచి 12వరకు ఇదే పరిస్థితి ఉంటుంది. ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. అడిగితే ఎదురు దాడులకు దిగుతున్నారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి. **- వెంకటేశ్వరరావు, దుర్గాపురం**

ఇల్లు ఖాళీ చేయాలనిపిస్తోంది

కొందరు మద్యం తాగి ఇళ్ల ముందు తింటూ.. ఘర్షణ పడుతున్నారు. ప్రతి రోజూ చాలా ఇబ్బందిగా ఉంది. పక్కకి వెళ్లమంటే గొడవకు దిగుతున్నారు. రాత్రి కంటి మీద కునుకు ఉండడం లేదు. ఈ బాధలు తట్టుకోలేక ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోదామనిపిస్తోంది. **- లక్ష్మీరాజ్యం, స్థానిక నివాసితురాలు**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

సమస్యలు వింటున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. వివిధ డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే వినతిపత్రాలు తీసుకొని సంబంధిత అధికారులకు తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, వైద్యం, మౌలిక వసతులు తదితర అంశాలపై వచ్చిన అర్జీలకు జవాబుదారీతనంతో పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. గత 18 నెలల్లో సీఎం సహాయనిధి ద్వారా సుమారు రూ.5 కోట్లకు పైగా సాయం అందించినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధ పడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన 23వ డివిజన్‌కు చెందిన అంకసాల రమణకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందించారు. చికిత్సకు ఖర్చుచేసిన బిల్లులతో సీఎం సహాయనిధి దరఖాస్తు చేయగా రూ.1.04 లక్షల చెక్కు సీఎం కార్యాలయం నుంచి పంపించారు. కార్యక్రమంలో తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు చింతా దుర్గారావు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఉద్యోగోన్నతి పొందిన ఏఎస్సైలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీస్ పదోన్నతుల్లో ఎన్టీఆర్ కమిషనరేట్‌లో ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి లభించింది. ఎస్.మురళీకృష్ణ, సిహెచ్.ఉమామహేశ్వరరావు, ఎం.ఏలేశ్వరమెహర్‌బాబులకు పదోన్నతులు రాగా వారు శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. వారిని సీపీ అభినందించారు.

వివేకానందుని ప్రతిమాటా సందేశమే

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ నీరజ, అధ్యాపకులు

మాచవరం, న్యూస్‌టుడే: భారతీయ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిన ఆధునిక మహర్షి వివేకానందుడని ప్రిన్సిపల్ వల్లూరు నీరజ అన్నారు. ఈనెల 12న స్వామి వివేకానందుని జయంతి పురస్కరించుకొని శుక్రవారం స్థానిక సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల(మహిళల)లో యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ వివేకానందుడి ప్రతి మాటా ఒక సందేశమేనన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నిర్వహించిన ఉపన్యాసాల పోటీలో కవిత, పావని, మాధురిలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. సూక్తుల పోటీల్లో సౌమ్య, సాత్విక, మౌనికలు బహుమతులు గెలుపొందారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

విద్యార్థినులు వేసిన రంగవల్లులను తిలకిస్తున్న అధ్యాపకులు

మాచవరం: కళాశాల మహిళా సాధికారత విభాగం, కళాశాల ఇంక్లూజివ్ క్లబ్ సంయుక్తంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగవల్లుల పోటీలో 12 మంది విద్యార్థినులు పోటీపడగా.. ప్రియ, శ్రీదుర్గ, మృదుల వరుసగా తొలి మూడు బహుమతులు సొంతం చేసుకున్నారు. పొంగలి తయారీ, సంక్రాంతి వేదిక అలంకరణ, సంప్రదాయ వస్త్ర ప్రదర్శన, హాస్య నాటిక ప్రదర్శన జరిగాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.బాలకృష్ణ, ఐక్యూఏసీ సమన్వయకర్త శ్రీఅరుణ పాల్గొన్నారు.

సత్యనారాయణపురం(గాంధీనగర్): స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో గాలిపటాలు, వరికుప్పలు, చెరుకు గెలలు, బొమ్మల కొలువు, గొబ్బిళ్లు, రంగవల్లులతో అలంకరించారు. పాఠశాల ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరెక్టర్ శ్రీశాంతి పాల్గొన్నారు.

పాయకాపురం, న్యూస్‌టుడే: 61వ డివిజన్ హెచ్ బ్లాక్ 2వ రోడ్డు సమీపంలో తెదేపా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలు వెలిగించారు. అనంతరం మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలను ప్రకటించారు.

ముగ్గులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, తదితరులు

ధర వరలు

వంకాయలు-18/20, టమాటా-26, బెండ-36, పచ్చిమిర్చి-30, కాకర-46, బీర-30/32, క్యాలీ ఫ్లవర్-25/30, క్యాబేజీ-22, క్యారెట్-34, దొండ-34, బంగాళాదుంప-22, ఉల్లిపాయలు-26, గోరుచిక్కుళ్లు-32, దోస-30/38, సొర-15/20, పొట్ల-30, అరటికాయ-7/8, చామదుంప-24, అల్లం-74, మునగ-10/12, ఆకుకూరలు (కట్ట)-2.50, కంద-42, బీట్‌రూట్-28, కీరదోస-30, బీన్స్-56, క్యాప్సికమ్-56, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

-ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ.

ప్రజారోగ్యానికి సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు హెచ్చరించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్కిల్-3 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ కోర్టు నిర్వహించి ఇబ్బందులు సృష్టిస్తున్న వారిని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. జడ్జి లెనిన్ బాబు 22 మందిని విచారించారు. వారికి రూ.5,410 అపరాధ రుసుం విధించి వసూలు చేయించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు మాట్లాడుతూ.. రహదార్లపై చెత్త వేయడం, మురుగు నీటి పారుదలకు ఆటంకాలు కలిగించడం, రహదార్లపైకి ఆవులు వదులుతూ సమస్యలు సృష్టించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని, న్యాయస్థానంలో హాజరు పరుస్తామని తెలిపారు. ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారం నిర్వహించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు రమేష్‌బాబు, బాలాజీ శ్రీనివాసమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

మాచవరం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు తీసుకోవడం ద్వారా మీ భవిష్యత్తు మాత్రమే కాదు..దేశ భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ జి.రాజశేఖర్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగంతో కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి వంటి వాటికి అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. కళాశాల ప్రధానాచార్యుడు కె.కృష్ణకాంత్, నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ సమన్వయకర్త ఎస్.జాకబ్ మాట్లాడారు. నవజీవన్ బాలభవన్ నూజివీడు మండలం పొలసానపల్లిలో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్‌ను ఉచితంగా ఏర్పాటు చేసిందన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 94904 92020 నంబరుపై సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ సమన్వయకర్తలు నజ్మా, వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

‘మూడు స్వరాలు’ పుస్తకావిష్కరణ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న విజయవాడ పుస్తక మహోత్సవంలో శుక్రవారం జయంత్ విష్ణు నార్లిక్ ప్రతిభా వేదికపై జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కొత్త పద్యాల జుగల్బందీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయిని మనోజ నంబూరి రాసిన పద్య సంకలనం ‘మూడు స్వరాలు’ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఎం.రత్న కమల బాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కవి, రచయిత బాలాంత్రపు నాగ ప్రసూన, రచయిత అంజని యలమంచిలి, కవయిత్రి పద్మ వడ్లమూడి, ప్రముఖ సాహితీవేత్త మంజులూరి కృష్ణకుమారి, బుర్రా సాయిబాబులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత సీఐ ప్రసాద్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పండగ ప్రయాణం.. అవస్థలమయం..

సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో పండిట్ నెహ్రూ బస్టాండు రద్దీగా మారింది. ముఖ్యంగా ఉభయగోదావరి, విశాఖపట్నం వైపు బస్సుల ప్లాట్‌ఫాంల వద్ద ప్రయాణికులు బారులుదీరారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినా.. పడిగాపులు తప్పడం లేదు. **- ఈనాడు, అమరావతి**

బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు

పది విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో డీఈవో చంద్రకళ తదితరులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంకే బేగ్ మున్సిపల్ పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 10వ తరగతి ఏ, బీ గ్రేడ్ విద్యార్థులకు అమలు చేస్తున్న 100 రోజుల కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థుల ప్రగతికి తీసుకుంటున్న చర్యలపై ప్రధానోపాధ్యాయులు మైనం హుస్సేన్‌ను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆమె 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఇంకా 65 రోజులు సమయం ఉందని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైతే తప్పకుండా విజయం సాధిస్తారని హితబోధ చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన 21 పరీక్షల్లో వరుసగా తొలి మూడు స్థానాలు సాధించిన హారిక, రాహేలా, యశ్వితలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిలు బి.వెంకటేశ్వర్లు, తడవర్తి శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

దైనందిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా, పాలరాజు, రమేష్, దొరబాబు తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఓ అండ్ ఎం విద్యుత్తు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఓ అండ్ ఎం విద్యుత్తు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో దైనందిని, కాలమానిని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు తప్పనిసరిగా సేఫ్టీ టూల్ కిట్లు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిట్టూరి రమేష్, దొరబాబు, కిషోర్ కుమార్, జి.శ్రీనుబాబు, నత్తా జయరాజు, గిరి, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులా?’

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న విద్యార్థి, యువజన సంఘ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ, నిరుద్యోగ ఐకాస పేర్కొంది. పోలీసు నిర్బంధాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం లెనిన్‌కూడలిలో చేతులకు సంకెళ్లు వేసుకుని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, వైఎస్సార్ యువజన విభాగం, పి.వై.ఎల్, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, నిరుద్యోగ జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగితే జైల్లో పెట్టడం సరైనదేనా అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో విద్యార్థి నాయకులపై పెట్టిన రౌడీషీట్లను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తే గురువారం రాత్రి నుంచి విద్యార్థి సంఘ నాయకులకు వేధింపులు ఎదురయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో లంకా గోవిందరాజులు, పరుచూరి రాజేంద్రబాబు, ఎ.రవిచంద్ర, జి.వలరాజు, ఇంజరపు రాజేష్, కె.చైతన్య, భూషణం తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

‘మనుషులు మాయమవుతున్న కాలం’ నవల పరిచయం

మాట్లాడుతున్న రాజగోపాల్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీలంకలో తమిళ ఉద్యమ కాలంలో కుటుంబాల ఆవేదనను, అప్పటి సామాజిక మార్పులను ‘మనుషులు మాయమవుతున్న కాలం’ నవల ప్రభావవంతంగా చిత్రీకరించిందని చినుకు సంపాదకులు నండూరి రాజగోపాల్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు శుక్రవారం బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఉమ నూతక్కి అనువాదం ‘మనుషులు మాయమవుతున్న కాలం’ పుస్తకాన్ని పరిచయం చేశారు. గణేశానందన్ ఆంగ్లంలో రచించిన ‘బ్రదర్‌లెస్ నైట్’ నవలని ఛాయా పబ్లికేషన్స్ తెలుగులోకి తీసుకొచ్చింది. అనువాదకురాలు ఉమ మాట్లాడుతూ భావం, వస్తువు సంక్లిష్టమైన ఈ తరహా నవలలు ప్రాంతీయవాద పోరాటాలను అర్థం చేసుకునేందుకు దోహదపడతాయన్నారు. ఛాయా పబ్లికేషన్స్ సంపాదకులు అరుణాంక్ లత మాట్లాడుతూ అన్యాయాలపై జరిగే పోరాటాల్లో మానసిక సంఘర్షణలు సారూప్యంగా ఉంటాయన్నారు. కవి, రచయిత అనిల్ డ్యానీ సభను నిర్వహించారు.

నరహరిశెట్టి నరసింహారావుకు అభినందన

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడిగా వరుసగా నాలుగోసారి ఎన్నికైన నరహరిశెట్టి నరసింహారావును ఏఐసీసీ ఏపీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాగూర్ అభినందించారు. ఏపీసీసీ రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆంధ్రరత్నభవన్‌కు గురువారం వచ్చిన ఆయన నరహరిశెట్టిని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటాలను మరింతగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. నిబద్ధతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రతాంబూలం ఇస్తుందనేందుకు నరహరిశెట్టి నరసింహారావే ఉదాహరణ అని కొనియాడారు.

‘రాజధానిపై విషం చిమ్ముతున్న జగన్’

ఆటోనగర్: అమరావతిపై మాజీ సీఎం జగన్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని.. రాజధానిపై మరోసారి విషం చిమ్మారని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ్ ప్రసాద్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆటోనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయన తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు.

హోటల్ కార్మికుడి ఆత్మహత్య

గాంధీనగర్, న్యూస్‌టుడే: హోటల్ కార్మికుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. సత్యనారాయణపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పూర్ణానందపేటలోని సంజీవరావు వీధిలో సుమారు 6 నెలలుగా నివసిస్తున్న పంచహారతుల స్వామి(39) నాపరాళ్ల డిపో దగ్గర ఉన్న ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. శుక్రవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతను పనిచేసే హోటల్ యజమాని కొణికినేని శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు, జరిమానా

గాంధీనగర్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన 76 మందిపై మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం కేసులు నమోదు చేశారు. వారిని రైల్వే న్యాయస్థానంలో హాజరుపరచగా 68 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా, 8 మందికి 7 రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఆర్.వి.శర్మ తీర్పు చెప్పారు.

ప్రకటన

మా క్లయింటు, విజయవాడ కాపురస్తులు, జంపని హనుమంతరాజు గారి కుమారుడు, దుర్గాప్రసాద్ గారు యీ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందుటకు ప్రస్తుత అమెరికా కాపురస్తులు పటాపంచల మోహనరావు గారి కుమారుడు భరత్‌నాగ్ గారి తరపున వారి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజంటు, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, వేమూరి ఎన్‌క్లేవ్, ఫ్లాటు నెం. 101 కాపురస్తులు పటాపంచల జమలయ్య గారి కుమారుడు మోహనరావు మరియు ప్రస్తుత అమెరికా కాపురస్తులు పటాపంచల భరత్‌నాగ్ గారి భార్య ఈలప్రోలు నదియా గారి తరపున వారి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజంటు, విజయవాడ, మొగల్రాజపురం చలసాని వారి వీధి, డోరు నెం. 32-17-7 కాపురస్తులు ఈలప్రోలు వెంకటేశ్వరరావుగారి కుమారుడు శ్రీనివాసరావు గారల వద్ద విక్రయ ఖరారు అగ్రిమెంటుని పొందియున్నారు.

షెడ్యూలు ఆస్తిని సదరు పటాపంచల భరత్‌నాగ్ మరియు ఈలప్రోలు నదియా గారలు ది. 30-10-2017న విజయవాడ, అయోధ్యనగర్, రామలింగేశ్వరపేట, డోరు నెం. 20-6-134 కాపురస్తులు తోటకూర సూరపరాజు గారి కుమారుడు పుల్లంరాజు గారి వద్ద నుండి విజయవాడ సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు ఫైలు- క్రయ దస్తావేజు నెం. 11477/2017 మరియు సవరణ దస్తావేజు నెం. 11578/2017ల రీత్యా క్రయం పొంది వారల సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండివున్నది. కావున, మా క్లయింటు షెడ్యూలు ఆస్తిని సదరు పటాపంచల భరత్‌నాగ్ మరియు ఈలప్రోలు నదియా గారల తరపున వారి పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల వద్దనుండి క్రయం పొంది, రిజిష్టర్డు విక్రయ దస్తావేజును పొందుటలో ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు కాని, హక్కులు కాని, క్లెయిములు కాని, ఇతరత్రా ఆక్షేపణలు కాని యున్నయెడల వారం రోజులలో లిఖితపూర్వకముగా తెలియపరచవలసినదిగా కోరడమైనది. తదుపరి వచ్చు క్లెయిములు మా క్లయింటుని బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: విజయవాడ, అయోధ్యనగర్, రామలింగేశ్వరపేట, విజయవాడ, విలేజీ పోర్షన్ ఆర్.యస్.నెం. 105/A1A, మున్సిపల్ కార్పొరేషన్ వారి టి.యస్.ఆర్. కాపీ రీత్యా యన్.టి.యస్. నెం. 71, రెవెన్యూ వార్డు నెం. 14, బ్లాకు నెం. 11, అసెస్‌మెంట్ నెం. 18636 H/1 (పాతది), 144060 (దర్మిలా), 1073062733 (ప్రస్తుతపు) మరియు డోర్ నెం. 20-6-134 దాఖలా 295 చ॥గ॥ లేక 246.249 చ॥మీ॥ల నివేశన స్థలము మరియు అందలి గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి. కట్టడములకు హద్దులు: **తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** దండు నరసింహారెడ్డి గారి ఆస్తి, **పడమర:** 10 అ॥ల వెడల్పు దారి, **ఉత్తరం:** కడగల సీతారాములు గారి ఆస్తి.

తుర్లపాటి బైర్రాజు, పి.వి.వి. హరినాథ్‌బాబు
అడ్వకేట్స్, సత్యనారాయణపురం, విజయవాడ–520 011
Phone: 97053 53284

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హౌసింగ్ లోన్ సెంటర్-2, డోర్ నెం: 54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520008

Appendix – IV-A
[See Proviso to rule 8(6) R/W 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది 11-02-2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://baanknet.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ కందుకూరి నాగరాజు, తండ్రి: కె. నారాయణ మూర్తి
డోర్ నెం.23-4-49/ఎ, కాకరపర్తి వారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, యన్‌టీఆర్ జిల్లా–520011. ఫ్లాట్ నెం.501, 4వ అంతస్థు, "డెల్టాస్ రోషన్" అపార్ట్‌మెంట్ మధురానగర్, విజయవాడ మునిసిపాలిటి, యన్‌టీఆర్ జిల్లా–520012.

స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ కందుకూరి నాగరాజు, తండ్రి: కె. నారాయణ మూర్తి

బకాయి మొత్తం: ది.02-04-2025 నాటికి రూ.44,63,059/-

స్థిరాస్తి వివరము: యన్‌టీఆర్ జిల్లా, విజయవాడ మునిసిపాలిటి, మధురానగర్, యన్‌టీయస్ నెం.6, రెవిన్యూ వార్డు నెం.16, బ్లాక్ నెం.8, యల్‌పి నెం.29/83, ప్లాట్ నెం.21, డోర్ నెం.21-9/1-16, "డెల్టాస్ రోషన్" అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.501, 4వ అంతస్థు, ప్లింత్ ఏరియా 1050 చ॥అడుగులు, కామన్ ఏరియా 250 చ॥అడుగులు, పార్కింగ్ ఏరియా 100 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 198.56 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 39.71 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనము శ్రీ కందుకూరి నాగరాజు, తండ్రి: కె. నారాయణ మూర్తి గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.7251/2019, తేది:09-10-2019, గుణదల జెయస్ఆర్‌ఓ, విజయవాడ, యన్‌టీఆర్ జిల్లా. **అపార్ట్‌మెంట్ హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం.21లోని భాగం (కంద్రకొండ శంకరరావు గారికి అమ్మిన ఆస్తి), దక్షిణం: ప్లాట్ నెం.32, పడమర: యన్‌టీయస్ నెం.6 యొక్క ఆస్తి (పార్టు), ఉత్తరం: మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు. **ఫ్లాట్ హద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి వరండా, లిఫ్ట్ & మెట్లు.

రిజర్వు ధర: రూ.58,65,000/- ధరావత్తు: రూ. 5,86,500/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 11-02-2026 ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ ల వరకు

NEFT/RTGS సొమ్మును సమర్పించుటకు https://baanknet.com వెబ్‌పోర్టల్ ద్వారా (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://baanknet.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ పియస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్, టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ https://baanknet.com మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు (చీఫ్ మేనేజర్-SAM), SBI, HLC-2, (RACPC-2), యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ, ఫోన్ నెం.9441127661, ఇ-మెయిల్ ఐడి: agmracpc2.aovij@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: M/s DRS Associates: మొబైల్ నెం:90147 58586 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 08-01-2026
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

పున్నమిఘాట్‌లో స్టాళ్ల వద్ద జనం సందడి

బోటులో షికారు.. భవానీద్వీపంలో హుషారు..

కళాకారుల విన్యాసాలు

కృష్ణా తీరం.. కళల వైభవం..

అట్టహాసంగా ఆవకాయ్ వేడుకలు

న్యూస్‌టుడే, భవానీపురం

విజయవాడలో అట్టహాసంగా జరుగుతున్న ఆవకాయ్ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. రెండో రోజైన శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం భవానీ ద్వీపంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు పున్నమిఘాట్‌లో కళాకారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. వివిధ ఉత్పత్తులు, ఆహార స్టాళ్ల వద్ద సందర్శకుల రద్దీ కనిపించింది.

పాటల రచనలో మార్పొచ్చింది...

భవానీపురం: యువతకు సినిమా రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తక్కువ సమయంలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకునే అవకాశముందని సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ పేర్కొన్నారు. 'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమాల్లో శుక్రవారం సినిమాల్లో సంగీతం, కవిత్వంపై 'కథల శబ్దం' పేరుతో చర్చా కార్యక్రమాన్ని పున్నమిఘాట్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో ప్రతి చిన్న విషయం ప్రాచుర్యం పొందుతుందని.. యువత చేసే రీల్స్‌తో చాలా మందికి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. గతంలో సినీ రచయితలు పాటలు రాయగానే సంగీత దర్శకులు సంగీతం సమకూర్చేవారని తెలిపారు. ప్రస్తుతం ట్యూన్ ఇస్తే తదనుగుణంగా పాటలు రాయాల్సి వస్తుందని వెల్లడించారు. ఆ విధంగా రాయడం గీత రచయితకు ఒక ఛాలెంజింగ్‌గా ఉంటుందని తెలిపారు. సంగీత దర్శకుడు శేఖర్ రవ్‌జియానీ మాట్లాడుతూ.. ప్రతి పాట విజయం వెనుక సంగీత దర్శకుడితో పాటు అందరి కృషి ఉంటుందని చెప్పారు. గాయని ప్రియాసారయ్య మాట్లాడుతూ.. ఆవకాయ్ అమరావతి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం తెలుగు చిత్ర గీతాలు ఆలపించారు. శ్యాం రక్షంద జలీల్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

అలరించిన సంగీత విభావరి

'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమంలో భాగంగా పున్నమిఘాట్ వద్ద శుక్రవారం నిర్వహించిన 'అజ్‌రంగ్ హై' సంగీత విభావరి ఆకట్టుకుంది. ఏవీజీ, నిజామీ బంధు బృందాలు వివిధ రకాల పాటలు పాడుతూ అలరించారు. ★ మెహ్ఫిల్-ఎ-సుఖాన్ పేరుతో ముషైరా(కవి సమ్మేళనం) కార్యక్రమం నిర్వహించారు. అజర్ ఇక్బాల్, ఇక్బాల్ అష్హర్, ఖుష్బీర్ సింగ్‌షాద్, నుస్రత్ మెహదీ, మురళీకృష్ణ, సైఫ్ నిజామి, సర్దార్ సలీమ్ తదితరులు కవితలు వినిపించారు. కళాకారులను, రచయితలను మంత్రి సత్యకుమార్, ఎంపీ కేశినేని శివనాథ్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూఖ్ షుబ్లీ తదితరులు సన్మానించారు.

వీనుల విందుగా సంగీత కచేరీ..

పున్నమిఘాట్‌లో వేదికపై ముషైరా..

భవానీద్వీపంలో కరాటే శిక్షణ శిబిరం..

ఆవకాయ్ అమరావతిలో నేటి కార్యక్రమాలు...

భవానీపురం, న్యూస్‌టుడే: కృష్ణానది ఒడ్డున ఉన్న పున్నమిఘాట్, నది మధ్యలో ఉన్న భవానీ ద్వీపంలోని వేదికలపై 'ఆవకాయ్ అమరావతి' కార్యక్రమాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం జరిగే కార్యక్రమాల వివరాలు..

సంగీతం జోరు.. కట్టిపడేసే సార్వత్రిక కథలు

భవానీద్వీపంలో (సమావేశాలు).. ★ **ఉదయం 11–11:50:** కథాకాలక్షేపం: స్టోరీ అవర్ యూకే వారి సంగీతం, మాటలతో సార్వత్రిక కథలు ★ **మధ్యాహ్నం 12–12:50 గంటలకు:** నీటిపై రాతలు-తెలుగులో కథ చెప్పే కళ శ్రీకరుణతో బ్లీం, నన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి సంభాషణ ★ **మధ్యాహ్న 1–1:50 గంటలకు:** శుక్రవారం విడుదల: సినిమా అండ్ పాత్రికేయ వృత్తి. చల్లా భాగ్యలక్ష్మితో వరముళ్లపూడి, వడ్డి ఓంప్రకాష్ నారాయణ సంభాషణ ★ **మధ్యాహ్నం 2:30–3:20:** సుందరమైన తెలుగు-తెలుగు సాహిత్యం అండ్ సినిమా వైభవం. మోతాలీ అనురాధతో కసూర్తి మురళీకృష్ణ, మామిడి హరికృష్ణ, మౌనశ్రీ మల్లిక్, శ్రీపతి శర్మవేదాంతం గార్ల సంభాషణ ★ **సాయంత్రం 3:30–4:15:** అనువాద కళ: సరిహద్దులు లేని పదాలు

శిక్షణ శిబిరాలు.. ★ **ఉదయం 11–11:50:** తుహోస్ ఆదిత్యరాయ్‌తో మర్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరం ★ **మధ్యాహ్నం 12–12:50:** ప్రముఖ నగాడా వాయిద్యకారులు నాథూలాల్ సోలంకితో నగాడా శిక్షణ శిబిరం ★ **మధ్యాహ్నం 1–1:50:** ప్రముఖ తోలుబొమ్మలాట కళాకారుడు షమీమ్‌తో తోలుబొమ్మల తయారీలో శిక్షణ ★ **మధ్యాహ్నం 2:30–3:20:** ప్రఖ్యాత ఫ్రెంచ్ నృత్య కళాకారులు గిల్లెస్ చుయెన్‌తో నృత్య శిక్షణ శిబిరం

పున్నమిఘాట్ వద్ద...

★ **సాయంత్రం 4:30–5:30:** చౌరాస్తా వారి సంగీత ప్రదర్శన ★ **5:45–6:30:** నటసార్వభౌమ ఎన్టీఆర్, నటనా విశ్వరూపానికి నివాళి ★ **6:45–8:15** ప్రేమకథ(ఒక సంగీత నాటకం) ★ **రాత్రి 8:30–9గంటలకు:** ఉత్సవ ముగింపు ★ **రాత్రి 9:30–11గంటలకు:** జావేద్ అలీ-సంగీత కచేరీ

కథావస్తువుల్లో విస్తృత మార్పులు

మాట్లాడుతున్న పాపినేని శివశంకర్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: గత పాతికేళ్లలో కథావస్తువుల్లో విస్తృత మార్పులు వచ్చాయని, పర్యావరణం, విభిన్న లైంగికత వంటి అంశాలు కథల్లో ప్రతిఫలిస్తున్నాయని ప్రసిద్ధ కథకుడు పాపినేని శివశంకర్ అన్నారు. పుస్తక మహోత్సవంలో శుక్రవారం మూడో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదిక మీద 'పాతికేళ్ల కథ' పై చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ మంచి కథ ఏదైనా తనదైన తీరులో సమాజంలో వస్తున్న మార్పు, ఆలోచనకు అద్దం పడుతుందన్నారు. సమాజంలో మరుగున పడుతున్న విషయాల వైపు దృష్టి మరల్చి ఆలోచింపజేయడంలో కథకులు విజయవంతమవుతున్నారన్నారు. డా. ఎం.ఎస్.కె.కృష్ణజ్యోతి కథ నిర్మాణం, శిల్పం గురించి వివరిస్తూ, కథ సంక్షిప్తంగా ఉండి పాఠకుడికి అనుభూతిని మిగల్చాలన్నారు. సభకు వల్లూరి శివప్రసాద్ అధ్యక్షత వహించారు.

అమరావతి చరిత్ర భావితరాలకు తెలియాలి

మాట్లాడుతున్న ఆలపాటి సురేష్, వేదికపై పోతుల బాలకోటయ్య తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విభజనానంతరం రాష్ట్ర రాజధాని ఏర్పాటుకు ఎదురైన ఆటంకాలు, రాజధాని సాధనకు చేసిన పోరాటం చరిత్రలో పొందుపరచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. 36వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు శుక్రవారం మొదటి సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై పోతుల బాలకోటయ్య రాసిన 'నేను నా అమరావతి' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ మాట్లాడుతూ అమరావతి చరిత్ర భావితరాలకు తెలియడానికి 'నేను నా అమరావతి' పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వాలు మారినపుడల్లా రాజధానిపై ఆలోచనలు మారడం దురదృష్టకరమని, ఇది ప్రగతిని అడ్డుకుంటుందని వ్యాఖ్యానించారు. ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్ మాట్లాడుతూ అమరావతిని రాజధానిగా కొనసాగించాలనే ఉద్యమంలో పోతుల బాలకోటయ్య కీలక పాత్ర పోషించారని చెప్పారు. అమరావతి ఏ ఒక్క వర్గానికి చెందిన రాజధాని కాదన్నారు. సభకు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా, పేరం భుజంగరావు, హైకోర్టు న్యాయవాది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచీకరణ యుగంలో అనువాదాలే సాంస్కృతిక వారధులు

మాట్లాడుతున్న సత్యరంజన్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులను అవగాహన చేసుకోవాలంటే అనువాద రచనలు ఎంతో అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. పుస్తక మహోత్సవంలో శుక్రవారం నాలుగో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై పాతికేళ్ల అనువాద సాహిత్యంపై చర్చా గోష్ఠి నిర్వహించారు. గోష్ఠికి అధ్యక్షత వహించిన ప్రజాశక్తి బుక్‌హౌస్ అనువాదకుడు కె. సత్యరంజన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజల ఐక్యతకు అనువాదాలు కీలక పాత్ర పోషించాయన్నారు. అనువాదాలకు కేంద్ర ప్రభుత్వ మద్దతు బలహీనంగా ఉందన్నారు. ఛాయా పబ్లికేషన్స్ సంపాదకులు అరుణాంక్ లత మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత రచనలను తెలుగులోకి తీసుకురావడంలో అనుమతులు, ప్రచురణల సవాళ్లను వివరించారు. వికీపీడియా నిర్వాహకుడు, బాల సాహిత్య అనువాదకుడు రహమానుద్దీన్ మాట్లాడుతూ ఇంటర్‌నెట్‌తో అనువాద పరిధి విస్తరించిందని, అయినా నాణ్యతాప్రమాణాలు ఇంకా స్థిరపడలేదన్నారు.

నవలలు సామాజిక స్పృహను ప్రతిబింబించాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మొహియుద్దీన్, రమాసుందరి తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆధునిక సమాజంలో అల్పసంఖ్యాకులు, అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలకు 'సయ్యేదా ఎక్స్' పుస్తకం అద్దం పడుతుందని ప్రముఖ కవి ఖాదర్ మొహియుద్దీన్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో శుక్రవారం రెండో సభగా బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై రమాసుందరి అనువాద రచన 'సయ్యేదా ఎక్స్'(ఓ అపరిచిత భారతీయురాలు) పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవలలు పాఠకుల మనసుల్లో నిలిచిపోవాలంటే అవి సామాజిక స్పృహను ప్రతిబింబించాల్సిన అవసరం ఉందన్నారు. అనువాదకురాలు రమాసుందరి మాట్లాడుతూ రచయిత్రి నేహా దీక్షిత్ పాత్రికేయురాలిగా పనిచేసి రచయిత్రిగా ఎదిగారన్నారు. సమకాలీన సామాజిక పరిణామాలను నిష్పక్షపాతంగా ఈ రచనలో ప్రతిబింబించారని తెలిపారు. దిల్లీలో గృహపరిశ్రమల్లో పనిచేసే అసంఘటిత కార్మికుల జీవితాల్లో ప్రభుత్వ విధానాలు, సామాజిక మార్పుల ప్రభావాన్ని హృద్యంగా చిత్రీకరించారన్నారు.

8 రోజులు... 4 లక్షల మంది!

- రూ.5 కోట్లకు పైగా పుస్తక విక్రయాలు
- వీబీఎఫ్ఎస్ అధ్యక్షులు టి.మనోహర్‌నాయుడు

ఈనాడు - అమరావతి

'విజయవాడ పుస్తక మహోత్సవంలో ఈ ఏడాది సరికొత్త ఒరవడి కనిపిస్తోంది. యువత, విద్యార్థులు అత్యధికంగా పుస్తక మహోత్సవానికి తరలివస్తున్నారు. గత పదేళ్లలో ఎప్పుడూ ఈ పంథా కనిపించలేదు. వస్తున్న సందర్శకుల్లో 70 శాతం మంది యువతే ఉంటున్నారని' విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం (వీబీఎఫ్ఎస్) అధ్యక్షులు టి.మనోహర్‌నాయుడు వెల్లడించారు. 36వ పుస్తక మహోత్సవం ఎనిమిది రోజులు పూర్తయింది. మరో మూడు రోజులే ప్రదర్శన ఉంటుంది. చివరి మూడు రోజులు సెలవులు కావడంతో భారీగా పుస్తక ప్రియులు తరలిరానున్నారు. దీనికి తగ్గట్టుగా భద్రత, మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు మనోహర్ 'ఈనాడు' ముఖాముఖిలో వెల్లడించారు. ఆయన మాటల్లోనే...

ముఖాముఖి

ఆరంభం నుంచి అదిరింది: గత ఏడాది వరకూ పుస్తక మహోత్సవంలో చివరి ఐదు రోజులు రద్దీ ఎక్కువ ఉండేది. కానీ.. ఈసారి మొదటి రోజు నుంచి పుస్తక ప్రియులు భారీగా తరలివచ్చారు. అందుకే కొనుగోళ్లు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.

ఐదు ప్రవేశమార్గాలు: గతంలో రెండు ప్రవేశమార్గాలు మాత్రమే ప్రదర్శనకు ఉండేవి. ఇప్పుడు ఐదు మార్గాలలోంచి లోపలకు వచ్చేలా ఏర్పాట్లు చేశాం. అన్నింటి నుంచి రద్దీగా రాకపోకలు ఉంటున్నాయి.

పార్కింగ్ నిండిపోతోంది: పుస్తక మహోత్సవంలో వారాంతాలు, సెలవు దినాల్లో.. ఈ ఏడాది పార్కింగ్ మొత్తం నిండిపోయి.. ఎదురుగా ఉన్న పోలీసు శిక్షణ కేంద్రం స్థలంలోనూ నిలుపుతున్నాం. పుస్తకానికి.. ఆదరణ విపరీతంగా పెరుగుతోందనడానికి ఇదే నిదర్శనం.

ప్రముఖ సంస్థలన్నీ రావడంతో: దేశంలోని ప్రముఖ ప్రచురణ సంస్థలు ఈసారి తరలివచ్చాయి. అంతర్జాతీయ స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ ఉన్న ప్రచురణ సంస్థలు కూడా రావడంతో అన్ని రకాల పుస్తకాలూ కొలువుదీరడంతో కొనుగోళ్లు పెరిగాయి.

చివరి మూడు రోజులు భారీగా: చివరి మూడు రోజులైన.. శని, ఆది, సోమ సెలవులు కావడంతో.. ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో రద్దీ ఎక్కువై గేట్లను మూసేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితి లేకుండా ముందే అప్రమత్తంగా ఉన్నాం.

విక్రయాలు పెరిగాయి: గతంతో పోలిస్తే ఈసారి పుస్తకాల విక్రయాలు పెరిగాయి. ఎనిమిది రోజుల్లో 4 లక్షల మంది తరలివచ్చారు. రూ.5 కోట్ల వరకూ విక్రయాలు జరిగాయి. చివరి మూడు రోజుల్లో కనీసం మరో రెండు మూడు లక్షల మంది వస్తారని భావిస్తున్నాం.

తడబడితే క్షణం.. తల్లడిల్లదా బంధం..

పరిగెత్తి ఎక్కుతూ.. బస్సులో వేలాడుతూ..

పైకి లాగుతూ..

భవానీపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు పెద్ద ప్రమాదం తప్పింది. విజయవాడలోని బస్టాండ్ నుంచి మైలవరానికి సర్వీస్ నం.350 ఆర్టీసీ బస్సు శుక్రవారం రాత్రి వెళ్తుంది. బస్టాండ్‌లోనే బస్సు ప్రయాణికులతో నిండిపోయింది. భవానీపురం స్వాతి సెంటర్ వద్ద కళాశాల విద్యార్థులు భారీ సంఖ్యలో ఎక్కారు. బస్సు లోపల ఖాళీ లేకపోవడంతో విద్యార్థులు ఫుట్‌బోర్డుపైనే నిలబడ్డారు. కొందరు విద్యార్థులు గాల్లోనే వేలాడుతూ తోటి వారిని పట్టుకున్నారు. విద్యార్థులు ప్రమాదకరంగా వేలాడాన్ని రహదారిపై కార్లు, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహన చోదకులు డ్రైవర్‌ను అప్రమత్తం చేశారు. దీంతో భవానీపురం దర్గా సమీపంలో బస్సును ఆపి విద్యార్థులను కండక్టర్ కిందకు దింపేశాడు. ఆర్టీసీ బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

విజయవాడ.. పరిసర ప్రాంతాల్లో స్థిరాస్తి రంగం అభివృద్ధి

జ్యోతి వెలిగించే కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యేలు రామ్మోహన్, ఉమామహేశ్వరరావు, ప్రసాద్, క్రెడాయ్ ప్రతినిధులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విజయవాడ, పరిసర ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపార రంగం అభివృద్ధి చెందుతోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలోని బృందావన కాలనీ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో క్రెడాయ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ప్రాపర్టీ షోని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావులతో కలిసి శుక్రవారం ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ చుట్టూ స్థిరాస్తి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం రాజధాని అమరావతి చుట్టూ అనేక రహదారులు, పైవంతెనల నిర్మాణం జరుగుతోందని, అవి పూర్తయితే ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రామ్మోహన్ మాట్లాడుతూ.. ఉచిత ఇసుక పథకం ద్వారా నిర్మాణ రంగ కార్మికులు, స్థిరాస్తి సంస్థల ప్రతినిధులకు మేలు జరిగిందని గుర్తు చేశారు. బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. గతేడాది నుంచి స్థిరాస్తి వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదని, ప్రవాసాంధ్రులు కొనేవారని, వారూ ముందుకు రావడం లేదని, వారిని ఆకర్షించేందుకు స్థిరాస్తి ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. క్రెడాయ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాంబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చాక స్థిరాస్తి రంగం ఊపందుకుందని తెలిపారు. క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ అధ్యక్షుడు జీఎస్ఆర్ మోహన్‌రావు, ఛైర్మన్ సి.సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కె.రఘురామ్, కోశాధికారి జి.సత్య సాయిరామ్, ప్రాపర్టీ షో ప్రధాన స్పాన్సర్ పి.కిరణ్ నాయుడు మాట్లాడుతూ.. సొంతింటి కల సాకారం చేసుకొనే వారి కోసం ప్రాపర్టీ షో ఏర్పాటు చేశామని తెలిపారు. ఫ్లాట్, విల్లా, ఓపెన్ ప్లాట్ కొనుగోలుదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడంతో పాటు రాయితీలు ఇస్తున్నట్లు వెల్లడించారు.

వివిధ లోగోలతో మూతలు సరఫరా చేశా!

విచారణలో వెల్లడించిన నిందితుడు ధారబోయిన ప్రసాద్

నకిలీ మద్యం కేసులో కస్టడీకి వచ్చిన నలుగురు నిందితులు

ఈనాడు - అమరావతి: 'తొలుత.. మనోజ్ కుమార్‌కు నేనే మూతలు సరఫరా చేశాను. అతను ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో తయారీ కేంద్రాలకు పంపాడు. ఆ తర్వాత నేనే స్వయంగా ఆర్డర్ తీసుకుని సరఫరా చేశానని' నకిలీ మద్యం కేసులో నిందితుడు ధారబోయిన ప్రసాద్ విచారణలో చెప్పాడు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఎక్సైజ్ పోలీసులు నలుగురు నిందితులను కస్టడీకి తీసుకున్నారు. విజయవాడ కారాగారంలో ఉన్న ప్రసాద్‌ను శుక్రవారం ఉదయం జైలు నుంచి అదుపులోకి తీసుకుని ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. మిగిలిన నిందితులు బాలాజీ, సుదర్శన్, తలారి రంగయ్యను నెల్లూరు కారాగారం నుంచి తేవడంలో ఆలస్యమైంది. వీరు సాయంత్రం రావడంతో తొలి రోజు వీరి విచారణ సాగలేదు.

★ ప్రసాద్‌కు ఎక్సైజ్ అధికారుల బృందం పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టింది. మనోజ్‌తో ఎలా పరిచయమైందని ప్రశ్నించారు. అతని సోదరుడితో తనకు పరిచయం ఉందన్నాడు. అలా అతనితో పరిచయమైందని వివరించాడు. 2022 నుంచి నకిలీ మద్యం తయారీ కోసం అల్యూమినియం మూతలు సరఫరా చేస్తున్నట్లు చెప్పాడు. మనోజ్ సరఫరా చేయలేక తప్పుకొన్న తర్వాత పలు బ్రాండ్ల లోగోలతో మూతలను అద్దేపల్లి సోదరులకు అందజేసినట్లు వెల్లడించాడు. సరఫరా చేసిన మూతలకు జనార్దనరావు తరపున రవి తనకు చెల్లింపులు చేసినట్లు చెప్పాడని తెలిసింది. శనివారం నుంచి మిగిలిన ముగ్గురిని లోతుగా విచారించనున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును.బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలోతాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

FLAT FOR SALE

KANURU

కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధముగా 1700 S.ft న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ E/W కబోర్డ్స్ 100% లోన్‌తో ✆ 76719 22845.

GENERAL

మన శ్రీసిటీ కన్స్‌ట్రక్షన్స్ వారి తాడేపల్లి బైపాస్‌లోని ప్రైమ్ లొకేషన్ నందు 9 ఫ్లోర్స్ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు విజయవాడ క్లబ్ రోడ్‌లో రివర్ వ్యూ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొరకు సంప్ర: 98493 03315, 84494 58449.

పోరంకి NH65 సమీపంలో ఈస్ట్ & నార్త్ ఫేసింగ్ ఫ్లోర్‌కి 1 3BHK 2000& 1700SFt ఫ్లాట్స్ & ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకము పవన్ ✆ 63010 55574

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

PLOT FOR SALE

For Sale: 150Yards Commercial Bit, North East Corner, Main Road, PVP Mall Beside GRT Hotel, Labbipeta, VJA. ✆ 98853 51555

రామవరప్పాడు 1st ఫ్లైఓవర్ తూర్పు సర్వీస్ రోడ్డుకు దగ్గరలో పడమర ఫేసింగ్ 68x80 ల॥ (2) తూర్పు, పడమర, దక్షిణం రోడ్డు ఫేసింగ్‌తో 612చ॥గ॥ చుట్టూ ప్రహరీగోడలు మరియు మలబార్ వేపచెట్టు కలవి స్థలాలు అమ్మబడును. ✆ 99481 42499

మన శ్రీసిటీ వారి గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ బందరురోడ్, వెస్ట్ బైపాస్‌లలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు LP నంబర్‌తో అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 98493 03315, 84494 58449

గొల్లపూడి ఖలీల్‌భాయ్ రెస్టారెంట్ ఎదురు రోడ్డులో E/S ఫేస్ 42x53 కొ॥తో 247చ॥గ॥ల లేఅవుట్ ప్లాటు గజం: 35000/-లకే. (నో బ్రోకర్స్). ✆ 81429 75999

VJA, కంచికచర్ల ఔటర్‌రింగ్‌రోడ్డు DTCP & APCRDA ఇళ్ళమధ్య ప్లాట్స్ చ॥గ॥ 3,900/- నుండి 7,900/-. ✆ 99085 66079.

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్కు చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 92483 22545

మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ప్రక్కన E14 రోడ్ ఆనుకొని CRDA అప్రూవల్ లేవుట్ ప్లాట్ 200 Sq.Y అమ్మబడును. ✆ 99087 39516

NH-65, బెల్ కంపెనీ, మచిలీపట్నం పోర్ట్, గన్నవరం ఎయిర్ పోర్ట్, ORR లకు దగ్గరలో పామర్రు కార్పొరేషన్ పరిధిలో, బందర్ రోడ్, గంగూరులలోను CRDA అప్రూవ్డ్ వెంచర్లో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు & పరిటాల హైవే ఫేసింగ్‌లో మరో నూతన CRDA వెంచర్ త్వరలో ప్రారంభం. 77993 34555.

విజయవాడ, బందరు రోడ్డు పెనమలూరు CRDA LP No:104/25, ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్‌లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 97054 33765

TO LET

COMMERCIAL

7,000 S.Ft గోడౌన్ RCC Building VJA, ఆటోనగర్ 100 Feet రోడ్డులో లోడింగు & అన్ లోడింగుకు వీలుగా అద్దెకు ✆ 84312 51822.

JOBS

Wanted Supervisor, Telecaller, Manager for Real Estate Office in Vijayawada. ✆ 97364 54545, 94324 54545

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 16K + Incentives. Vijayawada. ✆ 96031 36899.

విజయవాడలో నూతనంగా ప్రారంభిస్తున్న ఆయోధ్యసొసైటీకు రికవరీ ఆఫీసర్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం+T.A. ✆ 80740 26839, 7013142818.

CALL FUSION BPO కాల్‌సెంటర్ నందు ప్రముఖ బ్యాంకుకు ★ టెలీకాలర్స్, ★ టీమ్‌లీడర్లు ★ టీమ్‌మేనేజర్లు (విజయవాడ బ్రాంచికి) ★ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు విజయవాడ, విశాఖ, ఒంగోలు, కాకినాడ, చిత్తూరు, రాజమండ్రి బ్రాంచిలకు కావలెను. DRA సర్టిఫికేట్ వారికి ప్రాధాన్యత info@callfusionbs.com, ఇంటర్వ్యూ: 11-1-2026న ✆ 93905 00266.

Wanted Receptionist (F) Restaurant, VALET DRIVERS, Vijayawada. Contact: 73387 10254.

బ్యాంకు నందు పనిచేయుటకు Clerks Managers కావలెను. Rtd. VRS, టీచర్స్‌కు ప్రాముఖ్యత. SSC టు P.G. శాలరీ 30k. PF+ESI. ✆ 94935 75370

ప్రముఖ Intl. క్లస్టర్ పార్కింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

ప్రముఖ సిటీలో పెద్ద వారి దగ్గర కేర్‌టేకర్స్ ఆడ, మగ కావలెను. వంట చేయడానికి ఆడ మనిషి కావలెను. రూమ్+ భోజనం ఫ్రీ. మంచి జీతం. 7981181667.

విజయవాడ ఏరియాలో పెట్రోలింగ్ చేయుటకు పెట్రోలర్స్ కావలెను. భవానీపురం, మధురానగర్, గవర్నర్‌పేట, కరెన్సీనగర్, పోరంకి,. Q: ఇంటర్, 30 రోజులు డ్యూటీ. అనుభవం కలవారికి ప్రాధాన్యత. సంప్ర: 99515 99513, 95538 03009.

డైలీ ఇంటికొచ్చి డ్రెస్సింగ్ (2 Legs) డ్రెస్సింగ్ చేయుటకు ఫీమేల్ నర్స్ కావలెను. సీతారామపురం, ఏలూరు రోడ్. సంప్ర: ✆ 93482 88381

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబందీ లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

స్త్రీ అభ్యర్థిని 35 సం॥ లోపు విజయవాడలోని ఇంట్లోనే ఉంటూ, ఇంటి పని ఒకరికి వెజిటేరియన్ వంట చేయుటకు కావలెను. సంప్ర: 92472 88381

ప్రభుత్వ బ్యాంక్ అనుబంధ సంస్థలో పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు కావలెను, Q: ఇంటర్, 20k To 40k. ✆ 98662 85503

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A:25-30Y, Sal:18-25k, Qul:డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181

Earth Works & Construction కంపెని నందు పని (అమరావతి నందు) చేయుటకు Staff కావలెను. సూపర్‌వైజర్స్- 8Nos ★ అకౌంటెంట్స్ (Tally) - 3Nos. తగిన అనుభవం కలవారు సంప్ర: 94410 40418, 90443 58999

ప్రముఖ ఫ్లైవుడ్ హోల్‌సేల్ షాపులో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Contact ✆ 92474 76434

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

సీటు కోసం ఇలా కిటికీలోంచి బస్సు ఎక్కుతూ..

సీట్లు.. పాట్లు.. ఫీట్లు

సంక్రాంతి సెలవుల నేపథ్యంలో బస్సులు కిటకిటలాడాయి. బస్సు మొదలయ్యే ప్రాంతాల్లోనే కాలు పెట్టడానికి సందు లేనంతగా నిండిపోయాయి. దేవరాపల్లి బస్టాండుకు శుక్రవారం గురుకుల విద్యార్థులంతా భారీగా తరలివచ్చారు. బస్సు రాగానే ముందే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బస్సు దగ్గరికి పరుగు తీశారు. బస్సులోని వాళ్లు దిగక ముందే కొంతమంది బస్సు ఎక్కే ప్రయత్నం చేయడంతో గందర'గోల' పరిస్థితి నెలకొంది. పిల్లలేమో బస్సులో సీటు కోసం కిటికీల్లో నుంచి ప్రమాదకరంగా లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కొంతమంది కాలుజారి కింద పడగా, మరి కొంత మంది ఏదోలా.. ఇదిగో ఇలా నానా అవస్థలు పడి బస్సులోకి వెళ్లగలిగారు.

– దేవరాపల్లి, న్యూస్‌టుడే

24 నుంచి 'విశాఖ ఉత్సవ్'

విశాఖపట్నం: ఉమ్మడి విశాఖ జిల్లావ్యాప్తంగా ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు 'విశాఖ ఉత్సవ్' పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి వెల్లడించారు. శుక్రవారం విశాఖ కలెక్టరేట్‌లో మంత్రి మాట్లాడుతూ... 24, 25న అనకాపల్లి జిల్లాలో, 26 నుంచి 31 వరకు విశాఖ జిల్లాలో, ఫిబ్రవరి 1న అరకులో ఉత్సవాలు జరుగుతాయన్నారు.

ఈనాడు అనకాపల్లి

శనివారం 10 జనవరి 2026

జూన్‌కి జిల్లాలో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి 14లో..

నిరాశ్రయులైన చిన్నారులకు ఆవాసం

దిగొచ్చిన గుడ్డు ధర 18లో..

సంప్రదాయ శోభ

జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. సంప్రదాయ వస్త్రధారణ, భోగిమంటలతో సందడి చేశారు. ఎలమంచిలిలో కేరళ సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు ఆకట్టుకున్నారు. – ఎలమంచిలి, నెహ్రూచౌక్, (అనకాపల్లి) న్యూస్‌టుడే

పరుగున వచ్చేలా.. ప్రాణం నిలిపేలా..

అధునాతన సదుపాయాలతో కొత్త 108 వాహనాల రాక

నక్కపల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులు.. అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడే జనాలకు అత్యవసర వైద్య సేవలు అందించే 108 నూతన వాహనాలు రహదారులపై పరుగులు తీస్తున్నాయి. కాల్ రాగానే రయ్‌మంటూ వెళ్తున్న కొన్ని వాహనాల్లో అధునాతన సదుపాయాలూ ఉన్నాయి. జిల్లాకు ఇటీవల కొత్తగా పలు వాహనాలు రాగా వీటిలో సేవలు మెరుగుపడ్డాయి. జిల్లా పరిధిలోని 24 మండలాల పరిధిలో ప్రస్తుతం 22 వాహనాల ద్వారా అత్యవసర వైద్య సేవలందిస్తున్నారు. ఏ ప్రమాదం జరిగినా, ఎవరైనా తీవ్ర అస్వస్థతకు గురైనా సమాచారం అందితే అక్కడకు చేరుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటి సేవలను మరింత మెరుగుపరిచారు. మరమ్మతుకు చేరుకున్న వాహనాల స్థానే కొత్తవి చేర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా వందల వాహనాలు కేటాయించగా, జిల్లాకు 12 వాహనాలు చేరాయి. ప్రస్తుతం పాత, కొత్త వాహనాలు సేవలందిస్తున్నాయి.

ఆరుచోట్ల ఏఎల్ఎస్‌లు

జిల్లాలో అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు (ఏఎల్ఎస్) వాహనాలు ఆరు ఉన్నాయి. ప్రభుత్వం ప్రస్తుతం కేటాయించిన వాటిలో కండిషన్ బాగాలేని మూడు వాహనాలను మార్పు చేసి, కొత్త వాటిని అందించింది. మిగిలినవన్నీ బేసిక్ లైఫ్ సపోర్టు (బీఎల్ఎస్) వాహనాలే. అన్ని వాహనాల్లో ప్రాణవాయువు, బీపీ మిషన్, సెక్షన్ ఆపరేటర్, మోనిటర్, స్ట్రెచర్, వీల్‌ఛైర్ తదితర సామగ్రి ఉండగా.. ఏఎల్ఎస్‌లో వీటితో పాటు వెంటిలేటర్, ఆటో మెటిక్ డీఫిబ్రిలేటర్ (గుండె పోటు బాధితులను రక్షించే పరికరాలు) ఉంటాయి.

నూతన వాహనాలు వచ్చిన ప్రాంతాలు

ఏఎల్ఎస్‌లు (3): నక్కపల్లి, నర్సీపట్నం, కె.కోటపాడు.

బీఎల్ఎస్‌లు (9): ఎస్.రాయవరం, గొలుగొండ, నాతవరం, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, మాకవరపాలెం, అచ్యుతాపురం, ఎలమంచిలి



నక్కపల్లికి కేటాయించిన నూతన 108 ఏఎల్ఎస్ వాహనం

వాహనంలో ఆధునిక సదుపాయాలు

కొత్త వాటికి ప్రతిపాదనలు

అంబులెన్స్‌ల్లో చాలావరకు ఎక్కువ దూరం తిరిగినవి జీవనకాలం ముగుస్తుండటంతో ప్రభుత్వం కొత్తవి కేటాయించింది. త్వరలో ఎలమంచిలి, మాకవరపాలేనికి ఏఎల్ఎస్ వాహనాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. జిల్లాలో మునగపాక, రాంబిల్లికి వాహనాల్లేవు. వీటికోసం కలెక్టర్ ప్రతిపాదనలు పంపించాం. అనమతులు రాగానే ఇక్కడ నుంచి 108 వాహనాలు తిరుగుతాయి.

– వి.త్రినాథ్, జిల్లా మేనేజరు

కబడ్డీ.. కబడ్డీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో నర్సీపట్నంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం రాత్రి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠగా జరిగాయి. వివిధ మండలాలకు చెందిన 30 జట్లు తలపడుతున్నాయి. తొలిరోజు నర్సీపట్నం - గాజువాక జట్ల మధ్య నువ్వా.. నేనా అన్నట్లు సాగిన పోటీలో గాజువాక జట్టు విజయం సాధించింది. జనసేన నాయకుడు దొరబాబు ఈ పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

తలపడుతున్న నర్సీపట్నం-గాజువాక జట్లు

ఛార్జీల బాదుడు

ఎలమంచిలి, న్యూస్‌టుడే

సంక్రాంతి పండగ రద్దీ ప్రైవేట్ ట్రావెల్స్‌కు వరంగా, ప్రయాణికులకు భారంగా మారింది. డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని వీరు ఛార్జీలను మూడు రెట్లు పెంచేశారు. పండగ దగ్గర పడేకొద్దీ గంటకో రేటు మారిపోతుండటంతో ప్రయాణికులు హడలిపోతున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే రెండు రెట్లకు చేరుకోవడం గమనార్హం.

జిల్లా నుంచి ఈ పండగ సీజన్‌లో రెండు లక్షల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు. విజయవాడ, హైదరాబాద్, బెంగుళూర్, భీమవరం, భువనేశ్వర్ తదితర ప్రాంతాల్లో జిల్లావాసులు ఎక్కువగా ఉంటున్నారు. విశాఖవైపు వచ్చే రైళ్లకు రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు అయిపోయాయి. ముఖ్యమైన మార్గాల్లో ఆర్టీసీ బస్సుల్లోనూ ఖాళీలు లేవు. ఈ రద్దీని ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు ఆసరాగా చేసుకుని ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్నారు. భోగి ముందురోజు నుంచి ఈ ఛార్జీలు ఇంకా పెరుగుతాయని నిర్వాహకులు చెబుతున్నారు. మరోపక్క ఇదే అవకాశంగా పాత, డొక్కు బస్సులు సైతం రోడ్డెక్కిస్తున్నారు.

అనకాపల్లి నుంచి వివిధ ప్రాంతాల ఛార్జీలిలా

	ఆర్టీసీ	ప్రైవేటు
విజయవాడ	605	1800
అమలాపురం	386	1300
కడప	1240	3270
తిరుపతి	1266	3800
హైదరాబాద్	1041	2910
బెంగళూరు	-	4200

అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అధిక ధరలు వసూలు చేసే ప్రైవేటు వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖాధికారి మనోహర్ హెచ్చరించారు. రవాణా కమిషనర్ సునీల్‌సిన్హా ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రైవేటు వాహనాల నిర్వాహకులతో మాట్లాడి నిబంధనలు వివరించామన్నారు. ఆర్టీసీ నిర్దేశించిన ధర కంటే 50 శాతం మాత్రమే గరిష్ఠ ధరగా నిర్ణయించామని పేర్కొన్నారు.

ప్రతి ప్రైవేటు బస్సులో రవాణాశాఖ హెల్ప్‌లైన్ నంబరు 92816 07001 ప్రదర్శించాలని ఆదేశించారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు గౌడ, శెట్టిబలిజ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ, శెట్టిబలిజ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 10న), రేపు(ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.✦ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. - న్యూస్‌టుడే, విశాఖపట్నం

నిరాశ్రయులైన చిన్నారులకు ఆవాసం

చురుగ్గా నిర్మాణ పనులు

ఉడ్‌పేటలోని పాఠశాలలో ఉంటున్న విద్యార్థులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నిరాశ్రయులైన చిన్నారులకు అనకాపల్లిలో ఆధునిక భవనం సమకూర్చేలా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేక చొరవ చూపారు. అనకాపల్లిలో 2016లో తెదేపా హయాంలో విజయరామరాజుపేట వద్ద నిరాశ్రయులైన చిన్నారులకు వసతితో పాటు విద్యాబుద్ధులు నేర్పించేలా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ విద్యాలయ వసతిగృహాన్ని ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, వీధుల్లో నిరాశ్రయులుగా తిరిగేవారు, అనాథలను ఇందులో ఉంచి రెండు నుంచి పదో తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పించేలా చర్యలు చేపట్టారు. గతంలో 100 మంది వరకు విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుతం 150 మందికి చేరారు. ఇక్కడి భవనం శిథిలస్థితికి చేరుకుంది. బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు ఉండేవారు. గత వైకాపా హయాంలో భవన మరమ్మతులపై కనీస దృష్టి సారించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన భవన నిర్మాణ పనులపై శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవ చూపారు. రూ.2.40 కోట్ల సమగ్రశిక్షా నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం ఉన్న భవనాన్ని పడగొట్టి నూతనంగా నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. వసతిగృహంలోని విద్యార్థులను ఉడ్‌పేట పాఠశాల భవనంలోకి మార్చారు. ఇక్కడి పనులు పూర్తయిన వెంటనే నూతన వసతిగృహ భవనంలోకి విద్యార్థులను మారుస్తారు.

జూన్ నాటికి నిర్మాణ పనులు పూర్తి

వసతిగృహ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. కింద విద్యార్థులు ఉండటానికి వీలుగా గదులతో పాటుగా డైనింగ్ హాలు మొదటి అంతస్తులో తరగతి గదుల నిర్మాణ పనులు చేపడుతున్నాం. పది సెంట్ల స్థలంలో ఆధునిక వసతులతో నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. - డి.వి.నర్సింహరావు, సమగ్రశిక్షా ఈఈ, అనకాపల్లి

భద్రతా పరికరాలను పరిశీలిస్తున్న ఎస్పీ

సిబ్బంది సమస్యల పరిష్కారానికి చొరవ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. విశాఖపట్నం కైలాసగిరి ఏ.ఆర్. ప్రధాన కార్యాలయం వార్షిక తనిఖీని శుక్రవారం ఆయన చేపట్టారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు భద్రతా పరికరాలను పరిశీలించారు. ఆయుధాగారం, నిల్వ, నిర్వహణ రిజిస్టర్లను పరిశీలించారు. ఏఆర్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి పాల్గొన్నారు.

ప్రజావేదికలో వివరాలను వెల్లడిస్తున్న అధికారులు

కందకాల కొలతల్లో తేడాలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్లలో ఉపాధి హామీ పథకం మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక ప్రశాంతంగా జరిగింది. మండల పరిషత్ సమావేశ మందిరం ఆవరణలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఉపాధి ఏపీఓ నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం దీన్ని నిర్వహించారు. జిల్లా జల యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రబాబు సమక్షంలో గ్రామాల్లో జరిగిన పనుల పరిశీలన వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. 2024-25లో సుమారు రూ.21.50 కోట్లతో, 1530 పనులు చేశారన్నారు. చాలాచోట్ల కందకాల కొలతల్లో తేడాలున్నాయని వివరించారు. రోజువారీ వేతనాలు తగ్గించడం బాగోలేదని జడ్పీటీసీ సభ్యుడు సిద్ధాబత్తుల ఉమాదేవి అసంతృప్తి వ్యక్తం చేయగా, ఇంకా పాత పద్ధతిలోనే వేతనాలను చెల్లిస్తున్నామని పీడీ తెలియజేశారు. డీవీఓ లలిత దివ్యశ్రీ, అంబుడ్స్‌మెన్ వేణుగోపాల్, ఏపీఓ దివ్య, ఏపీడీ చిన్నారావు, ఎంపీపీ అప్పలనాయుడు, తెదేపా మండల కమిటీ అధ్యక్షులు పెట్ల లింగన్ననాయుడు పాల్గొన్నారు.

సింహగిరిపై వైభవంగా ముగిసిన అధ్యయనోత్సవాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఇరవై రోజుల పాటు జరిగిన అధ్యయనోత్సవాలు శుక్రవారం విశేష పారాయణల సమర్పణతో వైభవోపేతంగా పరిసమాప్తమయ్యాయి. అర్చకులు గురువారం రాత్రి నమ్మాళ్వార్ పరమపదోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి, నమ్మాళ్వార్‌లను ఆలయ ఆస్థాన మండపంలో కొలువు దీర్చి విశేష ఆరాధనలు చేశారు. శుక్రవారం శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని పరమపదవాసుడిగా బంగారు తొళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలోని హంసమూలన దేవతామూర్తులను అధిష్ఠింపజేసి విశేష ఆరాధనలు నిర్వహించారు.

పరమపదవాసుడి అలంకరణలో హంసమూలన కొలువుదీరిన స్వామి

స్వచ్ఛ స్ఫూర్తికి పొగ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: చిత్రంలో మంటలు, పొగచూస్తే కోనసీమ బ్లో అవుట్‌గా భావిస్తే పప్పులో కాలేసినట్లే. ఇదేదో భారీ అగ్నిప్రమాదం కారణంగా లేచిన అగ్నికీలలు, కమ్ముకున్న పొగ కాదు. మండలంలోని రాజగోపాలపురం అమ్మవారి ఆలయం వద్ద ఉన్న చెరువులో గ్రామంలో సేకరించిన చెత్తకు ఇలా మంట పెడుతున్నారు. దీని కారణంగా మంటలులేచి, పొగ పెద్దఎత్తున కమ్ముకుంది. భారీ అగ్నిప్రమాదం సంభవించిందనే రీతిలో లేచిన మంటలు, పొగతో గ్రామస్థులు ఉక్కిరిబిక్కిరయ్యారు. చెత్తకు నిప్పుపెట్టకుండా సంపద తయారీ కేంద్రాలకు తరలించాలనే సూచనను ఎక్కడా గ్రామాల్లో అధికారులు పాటించడం లేదు. రోడ్ల పక్కన, ఊరి చివర, చెరువుల్లో వేసి తగలబెడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతిని అపహాస్యం చేస్తున్నారు.

రాజగోపాలపురం చెరువులో వ్యర్థాల దహనం

కాపునాడు జిల్లా అధ్యక్షునిగా నర్సింహరాజు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కాపునాడు జిల్లా అధ్యక్షునిగా అనకాపల్లికి చెందిన **పిల్లా నర్సింహరాజు**ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు గల్లా సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు ఇచ్చారు. కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల అభ్యున్నతికి పాటుపడతానని నర్సింహరాజు తెలిపారు. తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానన్నారు.

మేకల పెంపకందారుల సంక్షేమానికి కృషి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భర్నికాన సాయినాథ్ బాబూరావు పేర్కొన్నారు. అనకాపల్లిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. క్యాలెండర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ వైస్ ఛైర్మన్ సబ్బి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు శివ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ట్యాంకర్, లారీ ఢీ: డ్రైవర్ మృతి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఎలమంచిలి మండలం పులపర్తి సమీపాన శుక్రవారం తెల్లవారుజామున నీళ్ల ట్యాంకర్‌ను వెనుక వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీలో డ్రైవర్ మృతి చెందాడు. అనకాపల్లి నుంచి తుని వైపు వెళ్తున్న దిశలో ట్యాంకర్‌తో రోడ్డు డివైడర్లపై ఉన్న మొక్కలను తడుపుతున్నారు. ఇదే మార్గంలో వెనుక వస్తున్న లారీ దీన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో నీళ్లట్యాంకర్ రోడ్డుపై బోల్తాపడింది. ఢీకొట్టిన లారీ డ్రైవర్ హెచ్.వెంటయ్య (51) అక్కడికక్కడే మృతి చెందాడు. ట్యాంకర్‌లో ఉన్న ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మృతుడిది నల్గొండ జిల్లా తస్కనిగూడెంగా గుర్తించారు. గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సాయంతో బోల్తాపడిన వాహనాని తొలగించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని గ్రామీణ ఎస్సై ఉపేంద్ర చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రమాదానికి గురైన లారీని క్రేన్‌తో తొలగిస్తున్న పోలీసులు

జూన్‌కి జిల్లాలో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 38 రహదారులకు రూ. 113 కోట్లు మంజూరు చేసినట్లు రవాణా, రహదారుల, భవనాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు పేర్కొన్నారు. వీటిలో ఇప్పటికే 22 పనులకు సంబంధించి టెండర్లు పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రహదారి అభివృద్ధి పనులపై కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రధానమైన అడ్డురోడ్డు-నర్సీపట్నం, భీమిలి-నర్సీపట్నం, వడ్డాది-పాడేరు మార్గాల్లో పనులు ఈ ఏడాది జూన్‌కి పూర్తి చేస్తామన్నారు. ఎన్‌డీబీ పథకంలో రూ. 130 కోట్ల నిధులతో 62 కిలోమీటర్ల రహదారి మేర మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు. వంతెన పనులకు సంబంధించి గుత్తేదారులకు బకాయిల చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో గుత్తేదారులతో సమావేశం నిర్వహించామని.. బకాయిలు, బిల్లుల చెల్లింపులపై వారికి భరోసా కల్పించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ రద్దీ పెరిగిన నేపథ్యంలో ముఖ్యమైన మార్గాల్లో జాతీయరహదారుల స్థాయి ప్రమాణాలతో రోడ్లు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో చేపడతామన్నారు. ఈ సమావేశంలో రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ ప్రభాకర్, ఎస్ఈ ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణబాబు, చిత్రంలో కలెక్టర్ విజయకృష్ణన్

రాష్ట్రంలో రూ. 3 వేల కోట్లతో..

రాష్ట్రంలో రూ. మూడువేల కోట్లతో 10,500 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపడతామని రవాణా, రహదారులు, భవనాల శాఖ కృష్ణబాబు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సామర్థ్యానికి మించి 50 నుంచి 60 టన్నుల వాహనాలు ప్రయాణిస్తున్నాయన్నారు. అధికలోడ్‌తో వాహనం వెళ్తే టన్నుకు రూ. 2000 చొప్పున జరిమానా విధించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. గ్రామాల్లో ఎక్కువగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి దృష్టి సారిస్తామన్నారు. దీనివల్ల కాలువల నిర్మాణం సులభతరం అవుతుందన్నారు. అధిక లోడ్‌తో వెళ్తున్న వాహనాలను నియంత్రించేందుకు ఫిబ్రవరి నుంచి టోల్ గేట్ల వద్ద ఆటోమేటిక్ లోడ్ పరిశీలన యంత్రాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

ప్రమాదం మోసుకొస్తున్నారు!

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం నాన్ సెజ్‌కి ప్రమాదకరమైన హైడ్రో క్లోరిక్ యాసిడ్ రవాణా అవుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదు. యాసిడ్‌తో నిండిన ప్లాస్టిక్ డ్రమ్ములను ఫిట్‌నెస్‌లేని వాహనాల్లో ప్రమాదకరంగా రవాణా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చిన్నపాటి ప్రమాదం జరిగినా డ్రమ్ముల్లో ఉన్న యాసిడ్ కిందపడి వాహనచోదకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ట్యాంకర్ లారీల్లో రవాణా చేయాల్సిన యాసిడ్‌ను కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఇలా రవాణా చేస్తున్నారు. ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరనే ప్రశ్న వ్యక్తమవుతోంది. హైడ్రో క్లోరిక్ యాసిడ్‌ను ప్రమాదకరంగా రవాణా చేస్తున్న ఆటోకి అపరాధరుసుం విధించామని అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై సుధాకరరావు తెలిపారు.

అచ్యుతాపురం మీదుగా రవాణా అవుతున్న హైడ్రోక్లోరిక్ యాసిడ్ డ్రమ్ములు

విద్యార్థి, యువజనుల సమస్యలపై నిరసన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యార్థి, యువజన హక్కులు, సమస్యలు పరిష్కరించాలని కోరిన వారిపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించాలని అఖిల భారత యువజన సమాఖ్య, విద్యార్థి సమాఖ్య, వైకాపా విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు వియ్యపు రాజు, ఫణీంద్ర, హేమంత్ డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులపై అక్రమ కేసులకు నిరసనగా శుక్రవారం ర్యాలీ, కూడళ్లలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తాడుతో కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. విద్యార్థి, యువజనుల సమస్యల పరిష్కారాన్ని పూర్తిగా గాలికి విడిచి పెట్టారన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు సరికాదన్నారు. బాబ్జీ, వెంకటేష్, రమేష్, హరికృష్ణ, జగదీష్, సింహాద్రి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేతులకు తాళ్లతో నిరసన ప్రదర్శన

చలిమంట కాచుకుంటూ.. గాయపడిన వృద్ధురాలి మృతి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి మండలం లక్కవరంలో చలిమంట కాచుకుంటున్న వృద్ధురాలు అగ్ని ప్రమాదానికి గురై మృతి చెందింది. గ్రామీణ ఎస్సై ఉపేంద్ర కథనం ప్రకారం... లక్కవరం గ్రామంలో ఒంటరిగా ఉంటున్న తేలు రమణమ్మ (80) చలికి తట్టుకోలేక కట్టెలపొయ్యి వద్ద వేడినీళ్లు కాచుకుంటూ మంట కాగుతోంది. ప్రమాదవశాత్తు ఆమె చీరకు నిప్పు అంటుకుంది. ఈ నెల మూడున ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఈమెను విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఆమె మృతి చెందిందన్నారు. మృతదేహానికి శవపరీక్ష జరిపించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిన పెను ప్రమాదం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం వేమగిరిలో శుక్రవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. అచ్యుతాపురం సెజ్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులను వేమగిరిలో దించి, తిరిగి వెళ్తుండగా బస్సుపై ఆకస్మాత్తుగా విద్యుత్తు స్తంభం పడింది. ఈ సమయంలో బస్సులో డ్రైవర్ మాత్రమే ఉండడంతోపాటు, విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న విద్యుత్తు సంస్థ అధికారులు బస్సుపై పడిన స్తంభాన్ని తొలగించి, కొత్తది ఏర్పాటు చేశారు. బస్సు కొంతమేర దెబ్బతింది.

బస్సుపై పడిన విద్యుత్తు స్తంభం

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్డ్	254	300
స్కిన్‌లెస్	289	310

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ దరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

సూర్య సోలార్ ప్రాజెక్ట్ (PM SURYA GHAR SOLAR): డీలర్లు కావలెను ఆదాయం నెలకు 20,000/- ఆపైన ఏరంగం వారైనా జిల్లా/ మండలాల వారిగా చేరవచ్చు. వివరాలకు కాల్ చేయండి: 8919774276

EDUCATION

CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభమైన లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆9121314141

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

గోల్డెజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

REAL ESTATE

GENERAL

India's Largest Real Estate Company is looking for Channel Partners & Mediators at Visakhapatnam for Land purchase. Ct: 7386272829.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు వెంట్. 9052345356, 7993766619.

FLAT FOR SALE

ATCHYUTAPURAM

వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరానికి సమీపంలో అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్‌లో 2BHK ఫ్లాటు కే॥ 28.5 లక్షలు మాత్రమే. 7661942666

GAJUWAKA

900 Sft 2 BHK Flats for sale Vuda Colony, Near by Adarsha Ground Gajuwaka, Visakhapatnam. Cont: 9133337676.

KURMANNAPALEM

2BHK Flats, for Sale 960+80+18 Sft, Ready for Gruhapravesam, Phase-2, VUDA Layout @ Kurmannapalem, Owner. ✆ 8885516379.

MADHURAWADA

1529 Sft Flat Sale. Panorama Hills Celebrity Towers North East Facing 13th Flr, Modern Amenities ✆ 9000720732.

MVP COLONY

MVP Colony, Sector-8 Ushodaya Junction, 2BHK Flat with Seaview, for Sale, handover in 2 Months Ct : 9908232343.

PENDURTHI

2BHK 1000 Sft. & 3BHK 1260 Sft. Police Station, Pendurthi Jn. Zudio Backside Brundavan Garden. 8886216096, 9393108858.

RUSHIKONDA

3366 SFt. E/F 4 BHK Each Floor Single Flat Near Iskon Temple, Beach Road, Rushikonda, Vizag. Contact: 7095141019.

SIRIPURAM

1.16 Cr Siriavenue Apartment 3BHK N/F 1375 Sft UDS 46 Sqy Near Tirumala IIT Opp. Sampath Vinayaka Swamy Temple 9849352323

SEETHAMMADHARA

Rs.7,500/sft 3BHK Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

SUJATHANAGAR

Sale Sale New 3BHK Each Floor (Total G+5) 1990Sft Behind RK Function Hall 5Min. Walk to Main Rd, Sujathanagar. ✆6281051327

GENERAL

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

HOUSE FOR SALE

DWARAKANAGAR

HOUSE FOR SALE 444 Sq. YARDS (50 x 80) 3 STOREYED (5200 Sft) Old Building, EAST Facing, 40 Ft Road, CBM Compound, Behind CMR Jewellery. Near: Sampath Vinayaka Temple. Direct Parties only @ 7.5 Crores Cont: 9966195222 8142195222

GAJUWAKA

Independent House 113 Sq.Yrds Ramnagar Colony Sriharipuram with Car parking. Contact: 9895953690.

SUJATHANAGAR

సంక్రాంతి పండగఆఫర్ 60గ॥జా. ఇండిపెండెంట్ ఇల్లు కేవలం 18లక్షలు వేపగుంట, పెందుర్తి BRTSరోడ్ 300mtrs 7075748999, 9948883937.

PLOT FOR SALE

ANANDAPURAM

భూమాత గ్రూప్ యొక్క ఆనందపురం- భోగాపురం ఏరియాలో 167, 200, 267, 533 చ॥గ॥ ఓపెన్ ప్లాట్స్ లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. 8885567211

BHEEMILI

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

BHOGAPURAM

CMR Gold Fields @ Savaravilli Jn towards Sun ray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.

VMRDA Approved Plots very near to Nathavalasa Toll Gate, Bhogapuram, C.Wall Parks etc, Bank Loans ✆ 9550666109.

సంక్రాంతి గోల్డెన్ ఛాన్స్ భోగాపురం ఎయిర్‌పోర్ట్ 5ని బెటాలియన్ ఎదురుగా విజయనగరంలో VMRDA, RERA అప్రూవ్ లేఅవుట్‌లో 167, 200, 334, 500, 1000 చ॥గ॥, ఇండ్లస్థలాలు అమ్మకం. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వాళ్లకు లక్ష రూపాయల 916 గోల్డ్ గిఫ్ట్. ✆ 7330811149.

2,69,000/-కే 100గ॥లు భోగాపురం - రణస్థలం హైవేకి 8kmలో 69 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజి॥. ✆7672016183

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌ఫూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ళ స్థలాలు తక్కువ ధరలో 9949135149.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

PENDURTHI

పినగాడికి (పెందుర్తి) దగ్గర్లో - గుర్రంపల్లి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో VMRDA, RERA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ ఫుల్లీ డెవలప్ రిసార్ట్ ప్లాట్లు 150 గ॥ నుండి అతి తక్కువ ధరలో. బ్యాంక్ లోన్ & 5సం॥ ఫ్రీ మెయింటెనెన్స్‌తో సేల్. 9502720094

SHEELANAGAR

Urgent Sale VUDA approved Plot @ STBL LN Gardens 143 Sq.Yds. 26,000 Per Yrd. East Facing Nr. Vignan Institute. 9182299459.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Pendurthy Gurrammapalem Commercial 1 Acre with 5000 Sft. Shed E/F for Sale. (at P.S.L.) Ph.: 9948599119.

విశాఖపట్నం లీలామహల్‌జంక్షన్ 688 Sq.Yds G+5 ఫ్లోర్స్ మొత్తం 21680 Sft. కమర్షియల్ స్థలము అమ్మకం. 50 రూమ్స్. 1 ఫంక్షన్‌హాల్ నెలకు 6 లక్షలు అద్దెవస్తుంది. పూర్తి ఫర్నిచర్ కాలేజీలకు, హాస్టల్స్‌కుఅనుకూలం. లోన్ సదుపాయంకలదు. బిజినెస్ పార్టనర్ లేదా ఇన్వెస్టర్ కావలెను. 9154145710

TO LET

MADHURAWADA

3BHK Brand New Flat 1660 Sft Unfurnished 14th Floor Panoroma Hills Madhurawada, VSP. ✆ 6281051327.

SEETHAMMADHARA

Rental/Sale West Facing Flat No:1 Ram'sApt 960sft 2BHK with Pooja Room at B.S.Layout, Seethamadhara. 8309246838, 9441919865

COMMERCIAL

BEACH ROAD

600 Sft Office Space for Rent (Terrace) at Beach Road Mythrinagar, Vizag. Contact : 9030024268.

JOBS

Merchant Navy Required Seaman/ Oiler/Cook/ TME Electrical Officer. Qlf: 10th, 12th, ITI, B.Tech, Diploma. 9052220749, 9440939760

Opting Car Drives Available Contact: 9985039939.

Wanted DTP Operator MS Office, Photoshop Male or Female. Ph: 9705929214, 8019929214.

Receptionist cum Telecallers & Assistants Work from Your area. Earn Upto 30,000/- Pm. AJA HCS: ✆ 91004 28173

Wanted ITI and Diploma in Electrical Candidates both Men & Women Positives Controls Mulagada ✆ 9177199229, 8977790677

WANTED ❖ **MANAGERS** Above working / Retd. / VRS / Private & Public sector persons ❖Digital Marketing Experienced Female candidates. N R Chandra Kala, DGM B S Layout, Vizag ✆9441444567

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

బీచ్‌రోడ్ & MVPకాలనీ హోటల్ నందు పనిచేయుటకు నైట్&డే రిసెప్షనిస్ట్ (డ్రిగ్రీ) *సర్వీస్ బాయ్స్- 3 కావలెను. వ:28-40 ఏదైనా అనుభవం & లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. 9030024268.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) ఆఫీసు ఇంచార్జ్ కంప్యూటర్ నాలెడ్జి ఉన్నవారు అర్జంటుగా కావలెను. సంప్ర: 8885929369.

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో పనిచేయుటకు టెలీకాలర్స్ కావలెను. ఇంటర్/డిగ్రీ, జీతం 8K, 9AM to 6 PM. 9848577745/ 9666694545.

SECURITY GUARDS

Ex-ఆర్మీ సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ గంగవరం పోర్టులో కావలెను. 50 సం॥లోపు, 8 Hrs డ్యూటీ, జీతం: 20,000. ✆ 97057 67888, 97051 56333.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

అనకాపల్లి
• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: **రాజాసాబ్**, రామచంద్ర: **మారియో**, వెంకటేశ్వర: **రాజాసాబ్** సత్యనారాయణ స్క్రీన్1: **రాజాసాబ్**, స్క్రీన్2: **రాజాసాబ్**, పర్తిసాయి: **రాజాసాబ్**, షిర్డిసాయి: **అఖండ2** **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1, స్క్రీన్-2: **రాజాసాబ్**

డ్రైవర్ల ఆరోగ్యంపై అప్రమత్తం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బడి బస్సుల డ్రైవర్లు ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రాజన్న, ఏవీ రమణ సూచించారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అనకాపల్లి ఆర్టీవో కార్యాలయం వద్ద శనివారం వాహనాల డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఆరోగ్య పరీక్షలు చేయించారు. రహదారి నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. లీలా ప్రసాద్, గోపీకృష్ణ, ప్రవీణ్‌కుమార్, కాశీ విశ్వనాథ్, కావ్య, హసీనా తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులతో సాగునీటి కాలువలపై రెగ్యులేటర్లు

మంగళవరపుపేట సాగునీటికాలువను పరిశీలిస్తున్న ఏషియన్ పెయింట్స్ అధికారులు

మునగపాక, న్యూస్‌టుడే: సాగునీటి కాలువలపై దెబ్బతిన్న రెగ్యులేటర్లను సీఎస్ఆర్ నిధులతో పునర్నిర్మిస్తామని ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ మేనేజర్ దేవేందర్ తెలిపారు. పాటిపల్లి శివారు మంగళవరపుపేట సాగునీటి కాలువపై దెబ్బతిన్న రెగ్యులేటర్‌ను శుక్రవారం ఏషియన్ పెయింట్స్, అంబుజా సిమెంట్ ప్రతినిధులు పర్యవేక్షించారు. అనిల్, త్రిమూర్తులు, ఆడారి ముత్యాలనాయుడు, కొయిలాడ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

14నుంచి అనిత నివాసం వద్ద సంక్రాంతి సంబరాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: మంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద ఈనెల 14 నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. భోగి రోజున ముగ్గుల పోటీ ఉంటుందని, విజేతలకు నగదు బహుమతులు ఉంటాయన్నారు.

20న మండల పరిషత్తు సమావేశం

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందని ఆమె వెల్లడించారు.

తల్లిదండ్రులకు చిన్నారి అప్పగింత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో పాఠశాలకు వెళ్లకుండా ఒంటరిగా తిరుగుతున్న నాలుగేళ్ల చిన్నారిని పట్టణ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. పీహెచ్ఎన్ అగ్రహారంకి చెందిన నాలుగేళ్ల చిన్నారి అనకాపల్లిలోని ప్రైవేటు పాఠశాలలో చదువుతుంది. శుక్రవారం పాఠశాలకు వచ్చి వెళ్లడం ఇష్టంలేక ఒంటరిగా తిరుగుతుండడంతో గుర్తించిన పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ▼85 ఏళ్ల వృద్ధురాలు అనకాపల్లిలో ఒంటరిగా తిరుగుతుండటంతో గుర్తించిన పోలీసులు శంకరం గ్రామంలోని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు.

పేట ఎస్సైగా రమణ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేట ఎస్సైగా కె.రమణ నియమితులయ్యారు. అల్లూరి జిల్లా పెదబయలు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటికే ఇద్దరు ఎస్సైలు పురుషోత్తం, మహమ్మద్ ఆలీ పని చేస్తున్నారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

పండగ నాడు భోజన కార్మికులకు పస్తులా..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆకలి తీర్చే మధ్యాహ్నం భోజన పథకం కార్మికులను పండగ పూట పస్తులుండాల్సి వస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము ఆవేదన వ్యక్తం చేశారు. వంటలు చేసే మహిళలకు నాలుగు నెలలుగా వేతనాలు, బిల్లులు మంజూరు కాలేదని శుక్రవారం వివిధ ప్రభుత్వ పాఠశాలల వద్ద నిరసనకు దిగారు. ఈరుగుల గున్న, ఆర్.సత్యవతి, అందే రాము, సత్యవతి పాల్గొన్నారు.

హరిపాలెం పంచాయతీకి ట్రాక్టర్ అందజేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెం పంచాయతీకి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో సమకూర్చిన ట్రాక్టర్‌ను శుక్రవారం జనసేన ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ సుందరపు సతీష్‌కుమార్ ప్రారంభించి స్వయంగా కొంతదూరం నడిపారు. పంచాయతీ పరిధిలో చెత్త సేకరణకు ఇబ్బందిగా ఉన్న సమస్యను ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ దృష్టికి కూటమి నాయకులు తీసుకెళ్లారు. దీంతో ట్రాక్టర్ మంజూరు అయ్యింది. సర్పంచి మారిశెట్టి లక్ష్మీకాంతం, ఎంపీటీసీ సభ్యులు శరగడం జ్యోతిర్మయి, న్యాయవాది అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఏడాదికి రెండుసార్లు బోనస్

అచ్యుతాపురం: హెరిటేజ్ డెయిరీ సభ్యులకు ఏడాదికి రెండుసార్లు బోనస్ అందిస్తున్నట్లు డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు తెలిపారు. మండలంలో తిమ్మరాజుపేటలో 60 మంది పాడి రైతులకు రూ. 1.35 లక్షల సంక్రాంతి బోనస్‌ను శుక్రవారం ఆయన అందించారు. సర్పంచి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పల్లెదారులకు పండగే

పాయకరావుపేటలో మట్టిరోడ్డు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పల్లెల్లో రహదారులకు పండగొచ్చింది. ఇప్పటికే గతేడాది నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 330కి పైగా రోడ్లు, డ్రైయినేజీల అభివృద్ధి పనులు చేపట్టారు. ఇటీవలే మరో రూ.22 కోట్లు మరోసారి నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. వీటికి అదనంగా పంచాయతీరాజ్‌శాఖ నుంచి రూ.10 కోట్లు నిధులు కేటాయించారు. పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో రూ.32 కోట్లతో వీధి రోడ్లు, డ్రైనేజీలకు కొత్తరూపు తీసుకురానున్నారు. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేటలో వీధి రోడ్ల అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంటోంది. పట్టణ జనాభా 40వేలు దాటుతోంది. రోజురోజుకీ పట్టణం విస్తరిస్తోంది. ఆశించిన స్థాయిలో కొత్త కాలనీల్లో రోడ్లు, డ్రైయినేజీల వసతి సమకూరడం లేదు. దీంతోపాటు పాల్తేరు, సత్యవరం, మంగవరం, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో గ్రామాల్లో ఇప్పటికీ సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. తాజాగా నిధులు రావడంతో చాలావరకు పనులకు మోక్షం కలగనుంది. ప్రస్తుతం గ్రామ స్థాయిలో పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నారు.

తీరనున్న రహదారి కష్టాలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: దార్లపూడి గ్రామస్థులకు రహదారి కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. దార్లపూడి ప్రధాన కూడలి నుంచి వరాహ నది వంతెన వరకు ఆర్అండ్‌బీ రహదారి అభివృద్ధి చేయనున్నారు. సుమారు పదేళ్లుగా గుంతల పడిన రహదారిలో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. మరిడిమాంబ ఆలయం, రామాలయం తదితర ప్రదేశాల్లో భారీ గుంతలు ఏర్పడటంతో చిన్నపాటి వర్షం కురిసినా ఈ రహదారిపై రాకపోకలకు దార్లపూడితోపాటు, ఎలమంచిలి మండలం ఏటికొప్పాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత రహదారి అభివృద్ధి ప్రత్యేక దృష్టి సారించడంతో ఇటీవల రహదారి అభివృద్ధికి నాబార్డు నిధులు రూ.కోటి మంజూరయ్యాయి. సుమారు 1.66 కిలోమీటర్ల మేర 3.75 మీటర్ల వెడల్పు కలిగిన రహదారి అభివృద్ధి చేయనున్నారు. గత వారం హోంమంత్రి అనిత రహదారి అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. దీంతో త్వరలోనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభంకానున్నాయి. ఈ నిర్మాణం పూర్తయితే దార్లపూడి, ఏటికొప్పాక ప్రజలకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు తీరుతాయని ఆశిస్తున్నారు.

అధ్వానంగా దార్లపూడి ప్రధాన రహదారి

గుర్తుండేలా.. ఆకట్టుకునేలా!

ఛార్టులతో అంకెలు, అక్షరాలు నేర్చుకుంటున్న విద్యార్థులు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా అభియాన్ సమన్వయంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రథమ స్వచ్ఛంద సంస్థ 2025లో రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించింది. ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో కొందరు రాయడంలోనూ, చదవడంలోనూ వెనుకబడి ఉన్నారని ఈ సర్వే ద్వారా గుర్తించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం స్పందించి గ్యారంటీ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (జి.ఎఫ్.ఎల్.ఎన్) కార్యక్రమాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చింది.

రెండు భాగాలుగా..: డిసెంబర్ 18 నుంచి మొదలైన 75 రోజుల ప్రణాళిక మార్చి 23 నాటికి పూర్తి కావాలి. దీనికోసం 1,2 తరగతులను ఒక విభాగంగా, 3,4,5 తరగతులను మరో విభాగంగా ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులను ప్రత్యేక అంశాలతో ఉన్న పాఠ్య పుస్తకాలు, పరికరాలు అందించారు. ప్రతిరోజు మధ్యాహ్నం తెలుగు, గణితం, ఆంగ్ల పాఠ్యాంశాల్లో చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఎలమంచిలి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా నడుస్తోందని విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు.

అమలు ఇలా

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు నేర్చుకున్న అంశాలపై నూతన పద్ధతిలో బోధనకు 75 రోజుల ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా తయారు చేసిన బోధనోపకరణాలతో వినూత్న పద్ధతుల్లో పాఠాలు బోధిస్తున్నారు. తెలుగు, ఆంగ్లం అక్షరాలు, పదాలు, అంకెలను గుర్తించేలా, చదివేలా బొమ్మలు, రంగులు, ఇతర చిహ్నాలను ఉపయోగిస్తారు. అట్టలపై బొట్టుబిళ్లలను అతికించి అంకెలు నేర్పిస్తున్నారు.

మూలపేట మట్టిరోడ్డుకు మోక్షమెన్నడో?

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని మూలపేటలో రోడ్డు పనులు చేపట్టడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చూపుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు రూ.1.29 కోట్లతో తారు రోడ్డు పనులకు హుటాహుటిన శంకుస్థాపన చేశారు. పనులు మాత్రం పూర్తి కాలేదు. నాలుగునెలల క్రితమే పనులు చేపడతామని పంచాయతీరాజ్ ప్రాజెక్టు అధికారులు ప్రకటించారు. కానీ ఇంకా పనులు చేపట్టలేదు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పలు కూడళ్లలో వాహనాలను నిలుపుతుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వైకూడలి, నామవరం పెట్రోల్ బంకు, సీతారాంపురం తదితర చోట్ల నిత్యం పదుల సంఖ్యలో లారీలను రోడ్డు పక్కన నిలుపుతున్నారు. ఇటీవల రహదారి పక్కన నిలిపిన లారీని ఢీకొని ద్విచక్ర వాహన చోదకులు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. పోలీసులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

తుప్పల్లో అసంపూర్తిగా రైతు సేవా కేంద్రం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మారేడిపూడిలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం పనులు నాలుగేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. దాదాపు 85 శాతం మేర పనులు పూర్తయ్యాయి. వీటికి సంబంధించి బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో అవి కాస్తా కీటకాలు, విష సర్పాలకు ఆవాసంగా మారింది. తక్షణమే మిగిలిన పనులు పూర్తి చేసి గ్రామస్థులకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఈ కేంద్రాల పనులు పూర్తి చేయకపోవడంతో సచివాలయంలో సిబ్బంది ఉద్యోగులు ఆరుబయట గ్రామస్థులకు వీటి సేవలు అందిస్తున్నారు.

గడ్డి ట్రాక్టర్లతో ఇబ్బందులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గడ్డి ట్రాక్టర్లతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడంలేదు. కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల నుంచి గడ్డిలోడుతో వస్తున్న ట్రాక్టర్లు రయ్..రయ్‌మంటూ జాతీయ రహదారిపై దూసుకుపోతున్నాయి. పెద్దఎత్తున వీటిపై గడ్డి ఉంచడంతో రోడ్డులో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీనికితోడు గడ్డి గాల్లోకి ఎగిరి ప్రయాణికుల కళ్లలో పడుతోంది. వాస్తవానికి రాత్రిపూట మాత్రమే జాతీయ రహదారిపై వీటికి ప్రయాణించేందుకు అనుమతి ఉంది. ఇదేమి పట్టించుకోకుండా పగలు గడ్డి ట్రాక్టర్ల రోడ్డు పైకి వస్తున్నాయి. దీనివల్ల తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

సందడిగా ముందస్తు సంక్రాంతి

అనకాపల్లిలో గాలిపటాలు ఎగరవేస్తున్న చిన్నారులు

అనకాపల్లి భాష్యం పాఠశాలలో బొమ్మలకొలువు

హరిదాసులుగా ఎలమంచిలి సెయింట్ జూడ్స్ విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. హరిదాసుల వేషధారణలో, నృత్యాలతో అలకరించారు. ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనకాపల్లి, ఎస్.రాయవరం, ఎలమంచిలి, అచ్యుతాపురం, పాయకరావుపేట, మునగపాక మండలాల్లోని అన్ని పాఠశాలల్లో ఈ సంబరాలు సాగాయి. శనివారం నుంచి పాఠశాలలకు సెలవులు కావడంతో విద్యార్థులు వసతిగృహాల నుంచి ఇళ్లకు తరలివెళ్లారు. విద్యార్థినులు హరిదాసులు, గంగిరెద్దు, సోది వేషధారులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనకాపల్లి డైట్ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. - న్యూస్‌టుడే బృందం

పాయకరావుపేట గౌతమ్ మోడల్ స్కూల్‌లో..

తోటాడ ప్రాథమిక పాఠశాలలో...

పాయకరావుపేటలో...

అనకాపల్లి మినర్వా పాఠశాలలో భోగి వేడుకలో చిన్నారులు

చినదొడ్డిగల్లులో విద్యార్థినుల నృత్యం

అనకాపల్లి ఏఎంఏల్ కళాశాలలో..

PUBLIC NOTICE

Under the instructions of my client **INDUS IND BANK Anakapalle Branch,** I issued the following notice to general public. My client intends to grant loan to Sri.Bondalapu Tataji S/o Danayya by keeping the below mentioned schedule property of Sri.Bondalapu Tataji S/o Danayya as security by way of Registered Sale Agreement Court attachments, court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All the property admeasuring with an extent of 222.222 sq.yds or 185.804 sq.mts in covered under S.No.136-1, Gram Kantam, together with House bearing D.No.3-154, Assessment No.554 and constructed House plinth area is 300.0 sq.ft, situated at Lalamkoduru Village and Gram Panchayat, Rambili Mandal, Yelamanchili Sub-Registry, Anakapalle District. **East:** House of Surampudi chinakondadu; **West:** Vacant Site of Kambala Pedappalaraju; **North:** C.C.Road; **South:** House of Gara Yellarao

Y.T.K. Alisha Devi
Advocate
D.No.6-10-17, Velpulla Street
Anakapalle, Anakapalle-531001
Dt.10-01-2026. **Ph: 7794008570**

ఊరూరా పండగలా అభివృద్ధి కార్యక్రమాలు

అక్కిరెడ్డిపాలెంలో సిమెంట్ రహదారి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కొణతాల, మాజీ ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పండగలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కిరెడ్డిపాలెంలో ఉపాధి హామీ పథకంలో నిధులు రూ.40 లక్షలతో వెచ్చించి నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారి, మ్యాజిక్ డ్రైను, భట్లపూడిలో 35 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయ భవనం, గోకులం షెడ్లు, కోడూరులో ఉపాధి హామీ పథకం నిధులు రూ.31 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారిని ప్రారంభించి అందుబాటులోకి తీసుకువచ్చారు. కూటమి నాయకులు, ఎంపీపీ సూరిబాబు, మండల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అక్కిరెడ్డిపాలెం, కోడూరు గ్రామాల్లో సాలాపు సన్యాసమ్మ, తిర్రి రమణ అప్పారావు, నీలి నానాజీలకు రూ.1.23 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను కొణతాల, పీలా పంపిణీ చేశారు. శంకరం బొజ్జన్న కొండ వద్ద తీర్థం ఏర్పాట్లుపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. తీర్థం నిర్వహించే ప్రాంతాలను కొండను పరిశీలించారు.

అనకాపల్లి: పేదలందరికీ రేషన్‌కార్డులు అందిస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పార్టీ నాయకులు కర్రి బాబీ, పొలారపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, కొణతాల రత్నకుమారి, దాడి జగన్ పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి): ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన జనసేన నాయకుడు సతీష్ అనకాపల్లిలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణను కలిశారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

పాయకరావుపేట/ గ్రామీణం,ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులకు శుక్రవారం సైకిళ్లను పంపిణీ చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత వీటిని సమకూర్చిన విషయం తెల్సిందే. ఎస్.నర్సాపురం, సత్యవరం, మాసాహెబ్‌పేట, వెంకటనగరం, ఈదటం, అరట్లకోట తదితర గ్రామాల్లో విద్యార్థులకు నాయకులు వీటిని అందించారు. పెదగుమ్ములూరు, ధర్మవరం-అగ్రహారం, చినగుమ్ములూరు, రేవుపోలవరం, ఎస్.రాయవరం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తెదేపా నాయకులు సైకిళ్లు పంపిణీ చేశారు.

ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు

రేవుపోలవరంలో యువకులు, విద్యార్థుల ర్యాలీ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రేవుపోలవరంలో స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన బంగారుచిట్టి ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులు పాఠశాల నుంచి వివేకానందుడి సూక్తులు నినాదాలు చూస్తూ తీరంలోని వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ చేశారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు కోడా లోవరాజు, జనసేన నాయకుడు సంజీవరావు, తెదేపా నాయకులు రమణబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని అనకాపల్లి అడిషనల్ సివిల్ జడ్జి ఎ.రమేష్ పేర్కొన్నారు. పట్టణంలోని షిరిడీ సాయి లా కళాశాలలో శుక్రవారం జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో ఉన్న వనరులను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కళాశాల కరస్పాండెంట్ పెంటకోట వెంకటరావు, ప్రిన్సిపల్ శంకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రమేష్

డంపింగ్ యార్డులా తోటాడ కైలాసభూమి

మునగపాక: తోటాడ కైలాసభూమి డంపింగ్ యార్డును తలపిస్తోంది. దీంతో ఎవరైనా మృతిచెందితే దహనసంస్కారాలు జరిపేందుకు చెత్తకుప్పలు, బహిరంగ మలవిసర్జనను దాటుకొంటూనే వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తోటాడకు చెందిన ఒక వ్యక్తి శుక్రవారం మృతిచెందారు. అంత్యక్రియలకు ముక్కుమూసుకొని చెత్తకుప్పల మధ్య నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

చెత్తకుప్పల మధ్య నుంచి వెళ్తున్న గ్రామస్థులు

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీ నెట్టెం సత్యనారాయణ గారు
మామిడివాడ మాజీ సర్పంచ్
(రాంబిల్లి మండలం)
మంచికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి దైవసన్నిధికి చేరారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...
ఇ॥ కుటుంబ సభ్యులు
మామిడివాడ గ్రామప్రజలు
పెద్దకర్మ: తేది. 10-01-2026 స్థిరవారం మామిడివాడ గ్రామంలో మా స్వగృహము నందు జరుగును.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి పట్టణం: మళ్లవీధిలో కాలువలను శుభ్రం చేయడం లేదు. దోమలు పెరిగిపోతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు. - **శివ, మళ్లవీధి. ✓:** కాలువను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తాం. - **రవికుమార్, జీవీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్, అనకాపల్లి**

పాయకరావుపేట: పాయకరావుపేటలోని బస్టాండ్ వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. ఆవరణకు ఇరువైపులా ఉన్న దీపాలు మార్చాలి. ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. - **సూరిబాబు, ✓:** బస్టాండ్ వద్ద దీపాలు ఏర్పాటు చేస్తాం. - **కె.డేవిడ్, ఈవో**

పాయకరావుపేట: పాయకరావుపేటలోని సీతారామస్వామి కోవెల ఎదురుగా డ్రైనేజీలో మురుగు పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. - **పి.సుబ్బారావు, స్థానికుడు, ✓:** డ్రైనేజీ శుభ్రం చేయిస్తాం. కాలువలో చెత్త లేకుండా చూస్తాం. - **కె.డేవిడ్, ఈవో**

ఎలమంచిలి: ఎలమంచిలి పట్టణంలోని ఎర్రవరంలో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. ప్రజలను కరచి గాయపరుస్తున్నాయి. కోతుల సమస్య పరిష్కరించాలి. - **ఎం.రాంబాబు ✓:** కోతులు పట్టేవారిని రప్పించే పనిలో ఉన్నాం. కోతుల సమస్య పరిష్కరిస్తాం - **బాకూరి ప్రసాదరాజు, ఎలమంచిలి కమిషనర్**

అచ్యుతాపురం: అచ్యుతాపురం మండల విద్యాశాఖాధికారి కార్యాలయానికి సీసీ రోడ్డులేక ఇబ్బంది పడుతున్నాం. రోడ్డు నిర్మిస్తే అందరికి ప్రయోజనకరంగా ఉంటుంది. - **సత్యనారాయణ, ఉపాధ్యాయుడు, ✓:** రోడ్డు నిర్మించడానికి చర్యలు తీసుకుంటాం. - **శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి, అచ్యుతాపురం.**

గోతుల పూడ్చివేతకు పోలీసుల చొరవ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి షేకిళ్లపాలెం గ్రామాల మధ్య జాతీయ రహదారి పక్కన పడిన భారీ గోతులను స్థానిక గ్రామీణ ఎస్సై ఉపేంద్ర పూడ్పించారు. తన సొంత సొమ్ముతో వీటిని కప్పించి ప్రమాదాలు జరగకుండా నివారించారు. 'ఈనాడు'లో గతనెల 29న 'జాతీయ రహదారి అంచున ప్రమాదం' శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. గోతులు పూడ్పించి రోలర్‌తో రోలింగ్ చేయించారు. గోతుల సమస్య పరిష్కరించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు.

ఈనాడు కథనాలకు స్పందన

భక్తిశ్రద్ధలతో సింహాద్రి అప్పన్న చందనం పూజ

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక నందీశ్వరప్రాంగణంలో శుక్రవారం రాత్రి సింహాద్రి అప్పన్న చందనం పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భారీ సెట్ ఏర్పాటు చేశారు. పడిమెట్లు ఏర్పాటు చేశారు. అప్పన్న మాల ధరించిన భక్తులు భక్తి గీతాలు ఆలపిస్తూ పూజలు నిర్వహించారు. కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బొళ్లా నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా బాబ్జీ, రొబ్బి మల్లేశ్వరరావు, అయ్యగారు వెంకట రమణ మూర్తి, ఊడా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బొజ్జన్నకొండపై 16న బౌద్ధ మేళా

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రముఖ బౌద్ధ, పర్యాటక కేంద్రమైన బొజ్జన్న కొండ వద్ద ఈ నెల 16న ఘనంగా నిర్వహించనున్న బౌద్ధమేళాలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి కోరారు. తన నివాసంలో శుక్రవారం మేళా గోడ, కరపత్రాలను ఆమె విడుదల చేశారు. సిద్ధార్థ సోషల్ సర్వీస్,

పుణ్యకోటిపై వైకుంఠనాథుని దర్శనం

నక్కపల్లి: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఉపమాక వెంకన్న తిరువైకుంఠనాథునిగా దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు సతీసమేతుడైన స్వామివారిని ఆదిశేషుపై పుణ్యకోటిలో అలంకరించారు. నమ్మాళ్వార్, రామానుజన్‌లను శేషతల్ప వాహనంలో ఉంచి భక్తుల గోవిందనామస్మరణ నడుమా ఊరేగించారు.

రిప్లై ప్రకటన

తేది 28-12-2025 గల ప్రకటన ద్వారా పిట్టా వెంకట రమణమ్మ, బోరా వసంత, బోరా మంజు, బోరా కమల, గిన్ని వరలక్ష్మి గార్ల తరపున మంత్రి శ్రీనగేష్, అడ్వకేట్ గారు ఈనాడు దినపత్రికలో వెలువడిన ప్రకటనకు బదులుగా మా క్లయింట్లు చదరం రమణ కుటుంబ సభ్యులు, చదరం అప్పలనాయుడు కుటుంబ సభ్యులు, చదరం రామారావు కుటుంబ సభ్యులు వారు తెలియజేయునది ఏమనగా...

సదరు ప్రకటనలోని అంశములు నిరాధారమైనవని, సత్యదూరమని సదరు వ్యక్తులు కేవలం బ్లాక్ మెయిలింగ్ చేయాలని ఉద్దేశ్యంతో ఇచ్చినవి అని తెలియజేయడమైనది. సదరు సర్వే నెం 340/1P మరియు సర్వే నెం 340/3Pలలో మొత్తం Ac 2-64 cents విస్తీర్ణం గల భూమి మాకు వంశపారంపర్యంగా మా తాతగారు శ్రీ చదరం వెంకటస్వామి గారి నుంచి సంక్రమించినది అని తదుపరి, సదరు చదరం సత్యారావు గారి కుమారులు చదరం వెంకటరావు, చదరం హనుమంతరావు గారి కుటుంబ సభ్యులతో పాటు మా క్లయింట్లు చదరం రమణ కుటుంబసభ్యులు, చదరం అప్పలనాయుడు కుటుంబసభ్యులు, చదరం రామారావు కుటుంబసభ్యుల సమిష్టి భూమి అని, మరియు సదరు ఆస్తి అనిర్దిష్టపు, అవిభాజ్యపు ఆస్తి అని, సదరు ఆస్తి ఉమ్మడి ఆస్తి అని దానిపై ఎటువంటి క్రయ ప్రక్రియలు చేయుటకు వారికి మాత్రమే హక్కు లేదనియు పత్రికా ముఖేనా తెలియజేయుచున్నాము. కావున సదరు ఆస్తిపై మీరు ఇచ్చిన పత్రికా నోటీసుకు బదులుగా మా క్లయింట్లు రిప్లై ప్రకటనగా స్వీకరించ మనవి. తదుపరి వచ్చిన యావత్తు క్లయిములు నా క్లయింట్లు మరియు వారి కుటుంబ సభ్యుల హక్కులను బందించజాలవు.

ఆస్తి వివరం

అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మండలం, పిసినికాడ రెవెన్యూ విలేజ్‌లో చేరిన, సర్వే నెం. 340/1P మరియు సర్వే నెం. 340/3Pలో మొత్తం వెరశి 50 సెంట్లు విస్తీర్ణం గల భూమి.

ఇట్లు
BUDDHA SRINIVASA RAO, YALLA SUDHA BABU
Advocates, Anakapalli. Ph:**9440358008**

(c) eenadu

ఈసారీ మాయమాటలే!

మత్స్యశాఖ తీరుపై ఆగ్రహం

చేప పిల్లల వ్యానుకు అడ్డంగా బైఠాయించి ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రైవాడ జలాశయంలో చేపపిల్లలు వేయడంలో మరోసారి మోసం చేసే ప్రయత్నం జరిగింది. దీంతో వేటగాళ్లంతా ఎదురుతిరగడంతో శుక్రవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జలాశయంలో చేపపిల్లలు వేయడానికి విజయనగరం జిల్లా తాటిపూడి నుంచి చేపపిల్లలు తీసుకొచ్చిన మత్స్యశాఖ ఉద్యోగితోపాటు అదే జిల్లా నుంచి వచ్చిన మరో అధికారి మత్స్యకారులపై దురుసుగా ప్రవర్తించారు దీంతో వారి తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. విషయాన్ని తెలుసుకున్న ఎస్‌.ఐ. పి.సత్యనారాయణ తన సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ చొరవ తీసుకుని ఫోను ద్వారా సంప్రదించారు. గతంలో చెప్పినట్లు 4 లక్షల చేపపిల్లలు సంక్రాంతి తరవాత ఒకేసారి వేస్తామంటూ హామీ ఇవ్వడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

వివాదానికి కారణం ఇదే

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రైవాడ జలాశయంలో 4.5 లక్షల చేప పిల్లలు వేస్తున్నట్లు ప్రకటించిన మత్స్యశాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని గతేడాది నవంబరు 24న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే లాంఛనంగా కొన్ని చేపపిల్లలను విడిచిపెట్టి వెళ్లిపోయారు. అనంతరం తీసుకొచ్చిన చేప పిల్లలను పెంపకందారులు లెక్కించడంతో అసలు విషయం వెలుగుచూసింది. 4.5 లక్షలని చెప్పి కేవలం 25 వేలు మాత్రమే తేవడంతో అధికారులు, మత్స్యకారులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో అప్పటి హామీ మేరకు శుక్రవారం మధ్యాహ్నం పిల్లలను తీసుకొచ్చారు. 4 లక్షల చేపపిల్లలను ఒకే సారి వేస్తామని చెప్పి మళ్లీ 1.5 లక్షలు తేవడమేంటని ప్రశ్నించారు. ఈలోగా తెచ్చిన చేపపిల్లల్లో కొన్నింటిని వేయగా అప్పటికే అవన్నీ చనిపోవడంతో నీటిలో తేలిపోయాయి. దీంతో ఆగ్రహించిన మత్స్యకారులు మరోసారి మోసం చేయడానికి యత్నిస్తారా అంటూ వాదనకు దిగి అధికారుల వ్యానుకు అడ్డంగా బైఠాయించారు.

దిగొచ్చిన గుడ్డు ధర

రూ. 8 నుంచి రూ. 5.75కి

కోడి గుడ్లు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లాలో కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. గతనెలలో రికార్డు స్థాయిలో ధర పలికిన గుడ్డు మళ్లీ అదే స్థాయిలో తగ్గింది. వంద గుడ్ల ధర రూ. 775 నుంచి రూ. 575కి దిగివచ్చింది. రిటైల్‌గా ఒక్కొక్కటి రూ. 2 వరకు తగ్గడంతో రైతులకు మళ్లీ నష్టాలు ప్రారంభం అయ్యాయి. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి పెరగడం, చలికాలంలో గుడ్డు వినియోగం ఎక్కువగా ఉండటంలో డిసెంబరు 22 నాటికి ధర రికార్డు స్థాయికి చేరుకుంది. నెలాఖరు వరకూ అదే ధర కొనసాగింది. జనవరి నుంచి మళ్లీ తగ్గుముఖం పట్టింది. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి కోల్‌కతా, అసోం, బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ప్రాంతాలకు గుడ్లు ఎక్కువగా ఎగుమతి అవుతాయి. ప్రస్తుతం అక్కడా ఉత్పత్తి పెరగడంతో ధర తగ్గిందని పెంపకందారులు చెబుతున్నారు

ఆనందం లేకుండా పోయింది

గుడ్డు ధర పెరిగింది మంచి లాభాలు వస్తున్నాయన్న ఆనందం లేకుండా పోయింది. ఒక్క నెల మాత్రమే ధర బాగుంది. ఇదే ధర మరో రెండు నెలలు ఉంటే బాగుండేది. లాభాల బాట పడుతున్న రైతులు ఒక్కసారిగా మళ్లీ నష్టాల్లోకి పోయారు. చలికి పెద్దవి, పిల్లకోళ్లు చనిపోవడంతో ఆర్థికంగా నష్టపోయాం. ఎగుమతులు తగ్గడంతో ధర తగ్గిపోయింది. – పాపారెడ్డి, పౌల్ట్రీ రైతు ఎలమంచిలి

ఉమ్మడి విశాఖ జిల్లాలో గుడ్లు పెట్టే కోళ్లు	: 21 లక్షలు
రోజుకు ఉత్పత్తి	: 20 లక్షలు
ఒక్కో కోడికి సగటున అవుతున్న ఖర్చు	: రూ. 370
ఏడాదిలో కోడిపెట్టే గుడ్ల సంఖ్య	: 340
గుడ్డుకు రైతు సగటున పెడుతున్న ఖర్చు	: రూ.5.10
రైతుకు లభిస్తున్న ధర	: రూ. 5.75
చిల్లరన మార్కెట్‌లో ధర	: రూ. 7

నవ్య ఆలోచన.. సాంకేతిక సృజన..!

టెక్నాలజీ సమ్మిట్‌లో మెరిసిన ఆవిష్కరణలు

హ్యూమన్, డాగ్ రోబోలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నవ్య ఆలోచనలతో సాంకేతిక సృజన ఆవిష్కరించారు కాకినాడ కైట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు. సిరిపురం బాలల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఏపీ టెక్నాలజీ సమ్మిట్‌-2026లో కళాశాల విద్యార్థులు హ్యూమన్, డాగ్ రోబోలను ప్రదర్శించారు. చాలా తక్కువ ఖర్చుతో వీటిని తయారు చేశారు. వీటిని పరిశ్రమల్లో తనిఖీలు చేయడానికి ఉపయోగించవచ్చు. సిబ్బంది డ్రస్ కోడ్ పాటిస్తున్నారా.. భద్రతా నిబంధనలు సరిగా అమలవుతున్నాయా. . ఎక్కడ లోపాలు ఉన్నాయి.. గ్యాస్ లీకేజీలు అరికట్టడం తదితర అంశాల్లో హ్యూమన్ రోబో సమర్థంగా పనిచేస్తుందని కళాశాల విద్యార్థి సాయి తెలిపారు. ఇప్పటికే కొన్ని పరిశ్రమల్లో ఇవి సేవలు అందిస్తున్నాయని చెప్పారు.

★ డాగ్ రోబో సాధారణ కుక్కలు చేసే అన్ని పనులు చేస్తుంది. ఇంట్లోని సభ్యులు, బంధువులను గుర్తించి స్వాగతం పలుకుతుంది. అపరిచితులు వస్తే హెచ్చరిస్తుంది. హ్యూమన్, డాగ్ రోబోలు ఒకేలా పనిచేస్తాయని, వాటి ఆకారాన్ని బట్టి వినియోగించుకోవచ్చన్నారు.

సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ స్టాల్

పదేళ్లలో ఇంతింతై..: నగరానికి చెందిన కిరణ్ ఎ.సంగీత్ సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థను 2015లో ప్రారంభించారు. ఏడుగురు ఉద్యోగులతో ఈ సంస్థ అంకురించింది. నాణ్యమైన సేవలందించడం ద్వారా వినియోగదారుల విశ్వాసం చూరగొన్నారు. ప్రధానంగా క్లౌడ్, ఏఐ, ఎస్‌.ఎ.ఎ.ఎస్ సేవలు అందిస్తున్నామని, దేశవిదేశాల్లోని బ్యాంకులు, ఈ-కామర్స్, ఫైనాన్స్, ఫార్మా, ల్యాబ్‌లకు సాఫ్ట్‌వేర్ సేవలు అందిస్తున్నామని సంస్థ సీఈవో కిరణ్ ఎ.సంగీత్ తెలిపారు. ప్రస్తుతం 400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని త్వరలో మరో 150 మందిని నియమిస్తామని చెప్పారు.

సమష్టి కృషితోనే డిజిటల్ టెక్నాలజీ అభివృద్ధి

కైరోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్, ఏరోగ్రావిటీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య పెట్టుబడి ఒప్పంద పత్రాలు చూపుతున్న ప్రతినిధులు. చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఏపీడీటీఐ ఛైర్మన్ కొసరాజు శ్రీధర్, ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ కవిత, తదితరులు

ఈనాడు-విశాఖపట్నం, పెదవాల్తేరు-న్యూస్‌టుడే: 'డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధికి సమష్టి కృషి అవసరం. సాంకేతికత వేగాన్ని అందిపుచ్చుకునే నేపథ్యంలో యువతను భవిష్యత్‌కు సిద్ధం చేసేలా విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాలు కలిసి పనిచేయాలి. దీన్ని అమల్లోకి తీసుకురావడానికి స్పష్టమైన ప్రణాళికలు, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల అభివృద్ధి అవసరం' అని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్, ఏపీ ఇన్నోవేటర్స్ సమ్మిట్-2026 రెండో ఎడిషన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'స్టార్టప్‌లు, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే వాతావరణం ఏర్పడితే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. యువతకు మంచి భవిష్యత్తు అందుబాటులోకి వస్తుంది' అని శ్రీభరత్ పేర్కొన్నారు. అంతకుముందు స్వాగత ప్రసంగం చేసిన ఏపీడీటీఐ నెట్‌వర్క్ ఛైర్మన్ కొసరాజు శ్రీధర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో పెట్టుబడుల ఆకర్షణకు మార్గం సుగమం అయిందన్నారు.

ఎవరేమన్నారంటే: ★ సింగిల్ విండో విధానంలో అమలవుతున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ స్టార్టప్స్ ఎకోసిస్టమ్ బాగుంది. జాతీయస్థాయి స్టార్టప్ మద్దతు పథకాలు, కల్పతరు ఇండస్ట్రీ 4.0 వంటి కార్యక్రమాలు కీలకంగా ఉన్నాయని ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ కవిత అన్నారు.

★ రెండు రోజులపాటు జరిగే సమ్మిట్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఐటాప్ (ఐటీఏపీ) నూతన అధ్యక్షులు దాసరి కిషోర్ సూచించారు.

★ భవిష్యత్‌లో జీసీసీలు ఏఐ ఆధారితంగా మారున్నాయని, అందుకు బలమైన విధానాలు, వనరులు, స్టార్టప్స్, ఎంఎస్ఎంఈల ఎకోసిస్టమ్ అవసరమని హెచ్‌సీఎల్ టెక్ అండ్ గ్లోబల్ జీసీసీ ప్రాక్టీస్ హెడ్ చెరుకూరి కిరణ్‌బాబు తెలిపారు. ఆయన గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు... ఆఫ్‌షోర్ యూనిట్ల నుంచి గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌గా ఎలా కీలకంగా ఎదుగుతాయో వివరించారు. ★ ఏఐపై భారత్ మేధా ఇంజనీరింగ్ డైరెక్టర్ సైరెన్, వర్చువల్‌గా హాజరైన గూగుల్ ప్రొడక్ట్ లీడర్ మైత్రి గణపతి ప్రత్యేక సెషన్స్‌లో మాట్లాడారు.

తొలిరోజు ఇలా: ఎస్టీపీఐ సమరిధ్-2.0 పథకం కింద రెండు పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి. కైరోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్ (డీప్‌టెక్ ఏఐ అండ్ సోలార్ అనలిటిక్స్ స్టార్టప్), ఏరోగ్రావిటీ ప్రైవేట్ లిమిటెడ్ (డ్రోన్ టెక్నాలజీ స్టార్టప్)లకు రూ.30లక్షల మ్యాచింగ్ ఫండింగ్ లభించింది. ★ ఆనంద్ పాగ్ ఇండియా, కైట్ విద్యార్థులకు ఎనిమిది ఇంటర్న్‌షిప్ అవకాశాలు వచ్చాయి.★ ప్రాంగణంలో 20 వరకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఉత్తమ స్టార్టప్‌లకు శనివారం సాయంత్రం బహుమతి ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు కొసరాజు శ్రీధర్ తెలిపారు.

29, 30 తేదీల్లో విశాఖలో లోకాయుక్త ప్రత్యేక క్యాంప్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజలకు లోకాయుక్త సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం మహారాణిపేటలోని కృష్ణానగర్‌లో ఉన్న జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక లోకాయుక్త క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఉప లోకాయుక్త పి.రజని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంప్‌ను శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు తప్పవు

మునగపాక, న్యూస్‌టుడే: తెదేపాలో ఉంటూనే కొందరు పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తప్పవని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు హెచ్చరించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో తెదేపా మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ అధ్యక్షతన శుక్రవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలు తెదేపా నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఇకపై తెదేపా నాయకుల ద్వారా అభివృద్ధి పనులు చేద్దామని ఎంపీ చలపతిరావు అన్నారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు పార్టీకి చెడ్డపేరు వచ్చేలా దందాలకు పాల్పడుతున్నారని పలువురు తెలిపారు. ఆయనను పార్టీనుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసి జిల్లా పార్టీ అధ్యక్షుడికి పంపారు. జిల్లా పరిషత్తు మాజీ ఛైర్‌పర్సన్ లాలం భవాని, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, గవర కార్పొరేషన్ డైరెక్టరు భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు బొండా జగన్‌పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ చలపతిరావు

విశాఖ ఉక్కుకు లేని ప్రాధాన్యం మిత్తల్‌కు ఎందుకు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుకు లేని గనులు, పోర్టులు తదితర సదుపాయాలన్నీ ప్రైవేట్ రంగంలోని మిత్తల్ ఉక్కు కర్మాగారానికి ఎందుకు కట్టబెడుతున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు వీవీ శ్రీనివాసరావు, ఆర్ శంకరరావు ప్రశ్నించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు కానున్న మిత్తల్ ఉక్కుకు మేలు చేయడంలో ఉన్న ఆసక్తి, విశాఖ ఉక్కును కాపాడటం, అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వానికి లేదని ఆరోపించారు.

ఉచితంగా మొబైల్ మరమ్మతు సేవలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి పట్టణంలోని విశాఖ జిల్లా స్టేట్ బ్యాంక్ అనుబంధ గ్రామీణ స్వయం ఉపాధి ఉచిత శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మొబైల్ సర్వీసింగ్ శిబిరం నిర్వహించారు. సంస్థ సంచాలకుడు సీహెచ్.రాజేశ్వరరావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సంస్థకు చెందిన నిపుణులు, శిక్షణకు వచ్చిన అభ్యర్థులు సేవలు అందించారు. మొబైల్ సమస్యలు పరిష్కరించారు. అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవింగ్‌లో ఫోన్‌ను వినియోగించవద్దని కోరారు. శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో తరచూ ఇటువంటి ఉచిత సేవలను స్థానికులకు అందజేయడానికి కృషి చేస్తున్నామని రాజేశ్వరరావు ప్రకటించారు. లక్ష్మి, ఈశ్వర్, వెంకట్, అమ్మాజీ, నాగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాయణ పోటీల్లో ఎలమంచిలి విద్యార్థుల ప్రతిభ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: శ్రీమద్రామాయణం రాష్ట్రస్థాయి పోటీల్లో ఎలమంచిలి పట్టణానికి చెందిన సెయింట్ జూడ్స్ విద్యార్థులకు ఆరు పతకాలు లభించాయి. విజయవాడ విద్యావికాస సమితి రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించింది. సీనియర్ విభాగంలో పి.వైశాలికి ప్రథమ, ఎం. పార్థుకి ద్వితీయ, పి.కోటేశ్వరరావుకి తృతీయ బహుమతులు లభించాయి. జూనియర్ విభాగంలో కె.సహస్రకి ప్రథమ, కె.జోస్వితకి ద్వితీయ, పి.జ్వాలకు తృతీయ బహుమతి లభించింది. మనదేశ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించడం అభినందనీయమని గీతా ప్రచార సమితి వ్యవస్థాపకులు శిష్ట్లా సోమయాజులు అన్నారు. పతకాలు సాధించిన వారిని శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. కె.సత్యనారాయణ, జస్బీర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు

రహదారి భద్రతపై అవగాహన

నక్కపల్లి, న్యూస్‌టుడే: రహదారి భద్రతపై శుక్రవారం కాగిత టోల్ ప్లాజా వద్ద అవగాహన సమావేశం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తున్నవారితో మాట్లాడి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించాలని కోరారు. సీటుబెల్టు పెట్టుకున్న వాహనదారులను అభినందిస్తూ పూలు అందించారు. తకరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీజీఎం నూనె శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతున్న ప్రతినిధులు

కోడి కూసింది... కాసులు కురిశాయి

అచ్యుతాపురం, బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడి పుంజుల ధరలు అమాంతం పెరిగాయి. ఇది పెంపకందారుల ముఖాల్లో ఆనందం నింపింది. అచ్యుతాపురంలో శుక్రవారం జరిగిన వారపుసంతకు భారీగా నాటుకోళ్లు విక్రయానికి వచ్చాయి. వీటి కోసమే ఎదురుచూస్తున్నాం అన్నట్లు పందెంరాయుళ్లు కొనుగోలుకు పోటీపడ్డారు. సాధారణ రోజుల్లో రూ. మూడు వేలు పలికే కోడిపుంజులు రూ. 10 వేల వరకు పలికాయి. కోడిపెట్టలు సైతం రూ. 1000 నుంచి రూ. మూడు వేలు వరకు ధర చెల్లించి మాంసం ప్రియులు కొనుగోలు చేశారు. పండగ సంత కావడంతో మహిళలు అధిక సంఖ్యలో కనిపించారు. ఇప్పటి వరకూ గోదావరి జిల్లాలకే ప్రత్యేకంగా నిలిచిన ఈ పందెం పుంజుల పెంపకం, శిక్షణ క్రమంగా మన జిల్లాలోనూ వ్యాప్తి చెందుతోంది. బుచ్చెయ్యపేట మండలంలింగభూపాలపుర అగ్రహారం గ్రామంలో ఔత్సాహికులు ప్రత్యేకంగా వీటిని పెంచుతున్నారు.

సంత కళకళ..

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి వారపు సంత శుక్రవారం క్రయ, విక్రయదారులతో కళకళలాడింది. పండగ ముందు జరిగిన సంత కావడంతో ప్రధానంగా మేకలు, గొర్రెలు, కోళ్ల వద్ద రద్దీ నెలకొంది. ఇక్కడకు పక్క జిల్లాల నుంచి అనేక మంది వచ్చారు. ముఖ్యంగా మూగజీవాల ధరలు భారీగా ఉన్నాయి. నాటు కోళ్ల ధరలైతే మరీ దారుణం. కేజీ బరువుండే సాధారణ కోడి రూ.రెండు వేలకుపైగా పలికింది. ఇక పందెం కోసం తెచ్చినవి రూ. ఏడెనిమిది వేల వరకు పలికాయి. కొందరు ఖరీదుతో సంబంధం లేకుండా వీటిని ఉత్సాహంగా కొనుగోలు చేసుకుని వెళ్లారు.

నక్కపల్లి సంతలో మేకలు, గొర్రెల క్రయవిక్రయాలు

మునగపాక ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం వైకాపాలో మళ్లీ ముసలం రాజుకొంది. ఆ పార్టీకే చెందిన ఎంపీపీ మళ్ల జయలక్ష్మిపై అవిశ్వాసం ప్రకటిస్తూ తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు అనకాపల్లి ఆర్డీఓ ఆయిషాకు, మునగపాక ఎంపీడీఓ ఉషారాణికి శుక్రవారం లేఖలు అందించారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలను వైకాపా కైవసం చేసుకుంది. మునగపాక-1 ఎంపీటీసీ సభ్యురాలు మళ్ల జయలక్ష్మిని ఎంపీపీగా ఎన్నుకున్నారు. వైకాపా ప్రభుత్వం ఓటమి చెందాక ఆమె జనసేన పార్టీలో చేరారని. మళ్లీ ఎవరికీ చెప్పకుండానే వైకాపా గూటికి చేరారని అందుకే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు ఎంపీటీసీ సభ్యులు తెలిపారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో మండల అభివృద్ధి కుంటుపడుతోందన్నారు.

అవిశ్వాస తీర్మానం ప్రతులను ఆర్డీఓకు అందజేస్తున్న సభ్యులు

నువ్వు పంట సాగుతో అధిక లాభాలు

దుకాణంలో ఎరువులను పరిశీలిస్తున్న సుమంత

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నువ్వుల పంట సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిణి ఆశాదేవి పేర్కొన్నారు. తుమ్మపాలలో నువ్వుల పంటసాగు, తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆశాదేవి మాట్లాడుతూ రైతులు అధికంగా నువ్వు సాగుకు ముందుకు రావాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త సరిత మాట్లాడుతూ నువ్వు పంట సాగుకు రైతులు ఆసక్తి చూపాలన్నారు. అనంతరం డ్రోన్‌తో మందుల పిచికారీ విధానాన్ని వివరించారు. ఏడీఏ సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారి రంగాచారి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటె అధిక ధరలకు రైతులకు ఎరువులు విక్రయిస్తే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని వ్యవసాయ సహాయ సంచాలకులు సుమంత దుకాణాదారులను హెచ్చరించారు. కోటవురట్ల, జల్లూరులలో ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఎరువుల నిల్వలు చూసి, రికార్డులను తనిఖీ చేశారు. ఏఓ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, **DHARMANA TVS:** GAJUWAKA, Cell: 7989851681, **OLIVE TVS:** N.A.D, Cell: 9182472619, **OLIVE TVS:** MVP COLONY, Cell: 8142299923, **OLIVE TVS:** MURALINAGAR, Cell: 8142299924, **OLIVE TVS:** PENDURTHY, Cell: 8142299970, **OLIVE TVS:** MADHURAWADA, Cell: 8142299972, **DHARMANA TVS:** MALKAPURAM, Cell: 9398656775, **DHARMANA TVS:** ANAKAPALLE, Cell: 8341546429, **Authorised Dealer: JHANVI TVS:** PADERU, Cell: 8341123619.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1, ఆడి2, ఆడి3: ఆడి4: **రాజాసాబ్, రాజు:** అఖండ-2, బంగార్రాజు: ఈషా, శంబాల **చోడవరం:** సాయిలక్ష్మి: శంబాల, శ్రీ సాయిలక్ష్మి: **రాజాసాబ్,** పూర్ణా: అఖండ2

ఉన్నత చదువులకు పదో తరగతి కీలకం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఉన్నత చదువులకు వారధిగా ఉన్న పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ర్యాంకుల సాధనకు కృషి చేయాలని డీఈఓ అప్పారావునాయుడు పేర్కొన్నారు. ఆయన ఎ.కోడూరు ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్న శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పరీక్షల నేపథ్యంలో పలు సూచనలు చేశారు. విద్యార్థులు వెంట హెచ్‌ఎం శేఖర్ ఉన్నారు.

విద్యార్థులతో డీఈఓ

రాష్ట్రస్థాయిలో ప్రతిభ

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని మరుపాక ఏపీ మోడల్ స్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి తెలుగు, ఆంగ్ల ప్రతిభా పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ విజేతలుగా నిలిచారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో గతేడాది ఆగస్టులో మన సంస్కృతి, తెలుగు భాష ప్రాధాన్యం, ఆంగ్ల భాషపై రాష్ట్రస్థాయిలో ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. మరుపాక ఏపీ మోడల్ స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న వి.భాగ్యశ్రీ తెలుగు ప్రతిభపరీక్షలో జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. పదోతరగతి విద్యార్థిని కె.కీర్తన ఆంగ్లంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచింది. వీరిద్దరికీ జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు శుక్రవారం ఏపీ మోడల్ స్కూలుకు పంపించారు. ప్రిన్సిపల్ సత్యసునీల్ శుక్రవారం భాగ్యశ్రీ, కీర్తనలను అభినందించారు. ఎస్‌ఎంసీ ఛైర్మన్ కాశెట్టి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కీర్తన

పాడిరైతులకు పండగ ప్రోత్సాహకాలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే : పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటుగా ఏటా సంక్రాంతి పండగ ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు విశాఖ డెయిరీ డైరెక్టర్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం కొండల అగ్రహారం పాల కేంద్రం వద్ద సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులకు రూ.3.90కోట్లు చెక్కులు బోనస్‌గా అందజేశారు. ప్రతి రైతుకు పండగ లోగా అందజేస్తామన్నారు. డెయిరీ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

నమూనా చెక్కు అందజేస్తున్న డైరెక్టర్ సూర్యనారాయణ

ఉత్సాహంగా చేపల వేట

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం కోనాం జలాశయంలో చేపలవేట పెద్దఎత్తున జరుగుతోంది. జలాశయంలో నీటినిల్వలు తగ్గడంతో స్థానిక భోగుం దమ్మ మత్స్యకార సొసైటీ సభ్యులు శుక్రవారం నుంచి సామూహికంగా నాటు పడవలతో చేపలవేట సాగిస్తున్నారు. నీటి నిల్వలు తగ్గడంతో జలాశయంలో భారీగా చేపలు పట్టుబడుతున్నాయి. కిలో నుంచి ఐదు కిలోల బరువున్న చేపలు లభిస్తున్నాయి.

నాటు పడవలపై చేపల వేట

రింక్‌లో రివ్వున దూసుకెళ్లేలా..

రూ.35 లక్షలతో అభివృద్ధి పనులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ప్రాంతంలోని స్కేటింగ్ క్రీడాకారులకు ఉపయుక్తంగా ఉండేలా ప్రాంతీయ ఆసుపత్రి ఎదురుగా ఉన్న నందనవనం పార్కులో స్కేటింగ్ రింక్‌ను రూ.35 లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు. సభాపతి అయ్యన్నపాత్రుడు సిఫార్సుతో వీఎంఆర్‌డీఏ నిధులు కేటాయించింది. ఎనిమిదేళ్ల కిందట ఈ రింక్‌లోనే అయ్యన్న రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వందలాది మంది క్రీడాకారులు హాజరై పోటీ పడ్డారు. వైకాపా ప్రభుత్వం ఈ రింక్ నిర్వహణను గాలికొదిలేసింది. రింక్ చుట్టూ స్టీల్ రెయిలింగ్, రాడ్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. స్కేటింగ్ ప్రదేశం నాపరాళ్లు ఎగుడుదిగుడుగా ఉన్నాయి. రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించేలా అవసరమైన సదుపాయాలను కల్పించే పనులు తాజాగా చేపట్టారు. ప్రస్తుత ప్రహరీని మూడు అడుగుల ఎత్తు చేస్తున్నారు. రింక్‌లో పలకల మధ్య ఖాళీలు లేకుండా పనులు చేస్తున్నారు. గతంలో తొలగించిన గ్యాలరీ ప్రదేశంలో కొత్తగా గ్యాలరీ, వేదిక నిర్మించనున్నారు. సభలు, సమావేశాలకు వీలుగా ఈ వేదిక ఉపయోగపడేలా నిర్మించనున్నారు. కొత్తగా స్టీల్ రెయిలింగ్ అమర్చడం, మరుగుదొడ్ల మరమ్మతు తదితర పనులు చేపట్టనున్నారు. నెల రోజుల్లో పనులన్నీ పూర్తి చేయాలన్నది లక్ష్యమని మున్సిపల్ డీఈఈ కామేశ్వరరావు పేర్కొన్నారు.

గ్యాలరీ నిర్మించేది ఇక్కడే..

మహిళా రైతుల ధర్నా

చోడవరం, న్యూస్‌టుడే: బకాయిల చెల్లింపుల గురించి ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం దారుణమని చెరకు రైతులు, కార్మికులు వాపోయారు. బకాయిల నగదు చెల్లింపు, గోవాడ కర్మాగారాన్ని గాడిలో పెట్టాలని ఎనిమిది రోజులుగా జరుగుతున్న నిరసనలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ధర్నాలో మహిళలు పాల్గొన్నారు. రైతులు, కార్మికులు పొర్లు దండాలు పెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల సారథ్యంలో చేపట్టిన దీక్షలలో సేనాపతి సత్యారావు, రెడ్డిపల్లి అప్పలరాజు, కోన మోహన్, తనకల జగన్, సోమాదుల దేవి, బొబ్బిలి దేవి, మహాలక్ష్మి, దండుపాటి తాతారావు, శరగడం రామునాయుడు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చక్కెర కర్మాగారం వద్ద నినాదాలు చేస్తున్న మహిళ రైతులు

పట్టాదారు పాసుపుస్తకాల అందజేత

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం అమ్మపేట, గింజర్తి గ్రామాల్లో రైతులకు ప్రభుత్వం తాజాగా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు శుక్రవారం కూటమి నాయకులు, రెవిన్యూ సిబ్బంది రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మపేట సర్పంచి దేముడునాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, అమ్మపేట, లింగందొరపాలెం మాజీ సర్పంచులు రవి, గెడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

లూలూరు భూముల పరిశీలన

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని లూలూరు, నిమ్మలోవ రెవెన్యూ పరిధిలోని భూములను శుక్రవారం డీఆర్‌డీఓ అధికారులు పరిశీలించారు. ఇప్పటికే లూలూరు వద్ద నున్న డీఆర్‌డీఓ కేంద్రం ఉంది. దీనికి ఆనుకుని ఈ రెండు గ్రామాల్లో సుమారు 400 ఎకరాల భూములను అదనంగా తీసుకునే యోచనలో ఉన్నారు. అలాగే మాడుగుల మండల పరిధిలోకి వచ్చే ఉర్లోవ కొండ ప్రాంతంలో మరో 600 ఎకరాల భూములను తీసుకోవాలని భావిస్తున్నారు. అధికారులు పర్యటించి భూములను పరిశీలించారు. బుచ్చెయ్యపేట మండలంలోని భూములను చూసి తర్వాత మాడుగుల ప్రాంతానికి వెళ్లారు.

మార్చినాటికి పూర్తి కావాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వివిధ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను మార్చినాటికి పూర్తి చేయించాలని గృహనిర్మాణ సంస్థ ఈఈ ఎన్.శ్రీనివాసు చెప్పారు. బుచ్చెయ్యపేట మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఎన్టీఆర్ కాలనీ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలఖారులోగా పునాదులు, లింటల్, స్లాబ్ స్థాయిల్లో ఉన్న నిర్మాలన్నీ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ ఉమాశంకర్, ఏఈ అనిల్, ఎంపీడీఓ శివప్రసాద్‌నారాయణ పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది పీఏసీఎస్ ద్వారా అందించే సేవలపై శుక్రవారం ప్రచారం నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద వ్యాపారులతో పాటు ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అందజేసే రుణాల గురించి అవగాహన కల్పించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీ ఛైర్మన్ దొండా నరేష్, సీఈఓ శాంతి పాల్గొన్నారు.

డా.సుధాకర్ కుటుంబానికి న్యాయం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కొవిడ్ సమయంలో నర్సీపట్నం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే ఇవ్వలేదని చెప్పినందుకు గత ప్రభుత్వం ఆయన్ను వేధింపులకు గురిచేసి ప్రాణాలు కోల్పోయేలా చేసిందని ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య అన్నారు. నర్సీపట్నంలో శుక్రవారం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చొరవతో సుధాకర్ కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. దళిత పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దాసు, రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు పాపారావు పాల్గొన్నారు.

కార్యదర్శుల బాధ్యతల స్వీకరణ

చోడవరం, న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీ కార్యదర్శులుగా శుక్రవారం ఆరుగురు బాధ్యతలను స్వీకరించారు. ఎస్.శ్రీనివాసరావు(ఖండేపల్లి), కె.నాగేశ్వరరావు(ఖండేపల్లి), ఎ.సన్యాసిరావు(గంధవరం), రామారావు(చాకిపల్లి), శ్రీను(గవరవరం), గంగాధర్(లక్కవరం)లు తమ విధుల్లో చేరారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందజేస్తున్న పోషకాహారాన్ని తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. ఒమ్మలి గ్రామంలో అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సామూహిక సీమంతాలు, అన్నప్రాసన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులు, బాలితలు, పిల్లలు ఐసీడీఎస్ ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం, పెద్దేరు జలాశయం ఛైర్మన్ జగ్గారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఒమ్మలి పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ సన్యాసిరావు, ఐసీడీఎస్ పీవో కూటమినాయకులు పాల్గొన్నారు.

గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బండారు

★ మండలంలోని జాలంపల్లి సమీపంలోని పెద్దేరు జలాశయం ఆధునికీకరణ పనుల నిమిత్తం ఆర్‌ఎంసీ, రాచకట్టు ఛానల్‌కు సీసీలైన్ వేయడానికి సుమారు రూ.69 కోట్లతో చేపట్టనున్న పనులను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. జాలంపల్లి పంచాయతీలో సీసీరోడ్డు, బీటీరోడ్డుకు శంకుస్థాపన చేశారు. రాచగొప్పూరు, గొప్పులపాలెం జల్‌జీవన్‌మిషన్‌లో నీళ్ల ట్యాంకులు, అవురువాడ పంచాయతీ పరిధిలో అవురువాడ, తిరువాడ, అనుకూరులో పాఠశాల భవనం, ప్రహరీ ప్రారంభించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు జలాశయం ఛైర్మన్ అద్దేపల్లి జగ్గారావు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి

రావికమతం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఉన్నతస్థాయిలో నిలిపేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు చెప్పారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో రన్నింగ్ ట్రాక్, డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. హైస్కూలు ఆవరణలో మొక్కలు నాటి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. వమ్మవరంలో రూ.32 లక్షలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పీవీఎస్‌ఎన్.రాజు, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి గోవిందరావు, మండల తెదేపా అధ్యక్షుడు కోమటి శంకరరావు, ఎంపీడీవో మహేష్, ఎంఈవో-బ్రహ్మాజీ, ఎస్‌ఎంసీ శ్రీనివాసరావు, తెదేపా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉగ్గిన శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బంటు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

రావికమతం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా తెలుగు నాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్‌రాజు కొత్తకోటలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు నాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాతాళ రామారావు, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై పశువులు.. రాకపోకలకు తిప్పలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నంలోని అబీద్ కూడలిలో ఉదయాన్నే వాహనాల రద్దీ అధికంగా ఉంది. తల్లిదండ్రులు ఇద్దరు పనుల నిమిత్తం స్కూటర్‌పై వెళుతూ తమ కుమారుడిని పాఠశాలకు తీసుకువస్తున్నారు. ఇంతలో రోడ్డుకు అడ్డంగా వచ్చిన పశువులను తప్పించే ప్రయత్నంలో బండి అదుపుతప్పి పిల్లాడు జారికింద పడిపోయాడు. బాబును పశువులు తొక్కేసే సమయానికి అటుగా వెళుతున్న యువకులిద్దరు బాలుడిని పక్కకు తీశారు. ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

★ పురపాలికలోని ప్రధాన రోడ్లపై పశువుల సంచారం అధికమైంది. వీటితో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్న ఇక్కడ రోజూ పెరుగుతున్న వాహనాలకు తోడు ఇరుకు రహదారులతో ట్రాఫిక్ తీవ్రమవుతోంది. ఎప్పుడు ఎక్కడ పశువులు అడ్డొస్తాయో తెలియక వాహనచోదకులు నానా అవస్థలు పడుతున్నారు. ఇవి రోడ్ల మధ్యలో నుంచి పక్కకు వెళ్లడంలేదు. దీంతో జనానికి ఇబ్బంది తప్పడం లేదు. వీటి కారణంగా ప్రమాదాలు జరిగి చాలామంది గాయాలపాలవుతున్నారు.

అబీద్ కూడలిలోని ట్రాఫిక్‌లో పశువు

★ ఈ సమస్యను గతంలో పలువురు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అప్పట్లో వీటి యజమానులు 9 మందికి నోటీసులు ఇచ్చి రప్పించారు. వారి నుంచి బయటకు విడిచిపెట్టబోమని హామీ తీసుకొన్నారు. కొన్ని రోజులే ఇవి బయటకు రాలేదు తరువాత యథావిధిగా రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. ఒక దశలో పట్టుకొని బలిఘట్టంలోని గోశాలకు తరలించాలని అధికారులు తీసుకున్న నిర్ణయం కార్యరూపం దాల్చలేదు. దీనిపై స్థానిక సీఐ గఫూర్‌తో మున్సిపల్ అధికారులతో చర్చించి త్వరలోనే సమస్య పరిష్కారానికి నిర్ణయం తీసుకుంటామన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లోనూ ప్రధాన రోడ్లపైనా ఇవి సమస్యగా మారాయి. యజమానులు కొందరు వీటిని ఊరిలోకి వదిలేస్తున్నారు. వీటిలో కొన్ని ఏకంగా రహదారి మధ్యలో తిష్ఠ వేస్తున్నాయి. రోడ్డుపైనే మల, మూత్ర విసర్జన చేస్తుండటంతో పాదచారులు జారిపడుతున్నారు.

మాడుగుల హల్వాకు సీఎం ప్రశంస

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరులో సేల్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ మేళా-2026 శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కడ డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని పలు రకాల వ్యాపారాలు చేస్తున్న మహిళలు స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించారు. అందులో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగులలో డ్వాక్రా సంఘంలో రుణం పొందిన కర్రి సత్యవతి భర్త మంగరాజు మాడుగుల హల్వా స్టాల్‌ను ఏర్పాటు చేశారు. సీఎం హల్వాను తిని బాగుందని ప్రశంసించి, హల్వా తయారీ విధానం, మార్కెటింగ్, ఎంత లాభం వస్తుంది అనే విషయాలపై ఆరా తీశారు. రూ. 5 వేల సహాయం అందజేశారు.

హల్వా రుచి చూస్తున్న చంద్రబాబు

సత్ప్రవర్తనతో గుర్తింపు: డీఎస్పీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సమాజంలో సత్ప్రవర్తన ఉన్న వారికే గుర్తింపు లభిస్తుందని డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో సీనియరు విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం సందడిగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాల దూరంగా ఉండాలన్నారు. కరస్పాండెంట్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో కోడి పందేలు, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డీఎస్పీ శ్రీనివాసరావు, గ్రామీణ సీఐ రేవతమ్మ శుక్రవారం పలు ప్రాంతాల్లో డ్రోన్ నిఘా, వాహన తనిఖీలు నిర్వహించారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రోలుగుంట పోలీసులు రహదారుల్లో శుక్రవారం 'డ్రోన్'తో నిఘా పరిశీలించారు. ఈ మేరకు కొత్తకోట సీఐ కోటేశ్వరరావు పర్యవేక్షణలో రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు సిబ్బందితో అనుమానిత రహదారుల్లో విస్తృత తనిఖీలు చేపట్టడంతోపాటు డ్రోన్ కెమేరాలతో నిఘా ఏర్పాటు చేశారు.

డీఎస్పీని సత్కరిస్తున్న యాజమాన్యం

అట్టహాసంగా కబడ్డీపోటీలు ప్రారంభం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రేమసమాజంలో అండర్-14 కబడ్డీ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సాకేత్ ఫౌండేషన్, క్రీడాభారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలను సబ్‌రిజిస్ట్రార్ గీతాలక్ష్మి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉత్సాహాన్ని అందిస్తాయని, క్రీడల ద్వారా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం వస్తుందని గీతాలక్ష్మి పేర్కొన్నారు. సూర్యప్రకాశరావు, శ్రీనివాస్, క్రీడా భారతి ఏపీ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్‌రాజు, వేణుగోపాలరావు, పుల్లేటి గణేష్, అప్పలనాయుడు, వెంకటరావు, నాగమణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న సబ్‌రిజిస్ట్రార్ గీతాలక్ష్మి

కోడిపందేలపై అవగాహన

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని గొంప గ్రామంలో శుక్రవారం రావికమతం ఎస్సై రఘువర్మ ఆధ్వర్యంలో కోడిపందేలు, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై రఘు వర్మ మాట్లాడుతూ సంక్రాంతి పండగను వివాదాలు, గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

కరకలో తాగునీటి బోరు ఏర్పాటు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జడ్పీ నిధులతో కరక గ్రామంలో తాగునీటి బోరును ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం రిగ్గుతో బోరుబావి తవ్వకం పనులు చేపట్టారు. మండల వైకాపా అధ్యక్షుడు జోగా కొండబాబు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు, గొలజాన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రాజాంలో విద్యుత్తు లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. గ్రామంలో శుక్రవారం విద్యుత్తు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వినియోగదారులు ఏఈ వెంకటరమణకు వినతిపత్రాన్ని అందజేశారు. కెనరా బ్యాంకుకి వెళ్లేమార్గంలో విద్యుత్తు తీగలు ఇళ్లపై వేలాడుతున్నాయన్నారు.

రోలుగుంటలో బహుమతుల అందజేత

కొత్తకోటలోని ఎమ్మెల్యేరాజు తదితరులు

ముచ్చటగా ముందస్తు సంక్రాంతి

రోలుగుంట, న్యూస్‌టుడే: జిల్లాలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో వివిధ కార్యక్రమాలు జరిగాయి. 'విప్రో' నర్సీపట్నం ఏజెన్సీ ఆధ్వర్యంలో రోలుగుంట మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం సంబరాలు ప్రారంభమయ్యాయి. దీనిలోభాగంగా వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులతో ఆకట్టుకున్నారు.

చోడవరం/గ్రామీణం, కె.కోటపాడు, న్యూస్‌టుడే: చోడవరం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం. ఐ.వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. ఎంఈఓ సింహాచలం భోగి మంటల వేడుకల్లో పాల్గొన్నారు. జుత్తాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శేషగిరిరావు ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా చేశారు. కె.కోటపాటులో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.

రావికమతం, బుచ్చెయ్యపేట, చీడికాడ, మాకవరపాలెం న్యూస్‌టుడే: కొత్తకోట జడ్పీ హైస్కూల్లో భోగి మంటను వెలిగించి సంక్రాంతి సంబరాలను ఎమ్మెల్యే రాజు ప్రారంభించారు. మరుపాక ఏపీ మోడల్ స్కూలు, జూనియర్, రావికమతం జడ్పీ హైస్కూలు, యు.పి స్కూలల్లో సంక్రాంతి సంబరాలు కోలాహలంగా జరిగాయి. చీడికాడ మండలంలోని తురువోలు, చీడికాడ, అప్పలరాజుపురం బీసీ వసతి గృహాలు, కోనాం బాలికల గురుకులం, బాలుర గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల, మంచాల ఏపీ ఆదర్శ పాఠశాల వసతిగృహాల నుంచి విద్యార్థులు ఇళ్లకు వెళ్లారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో భోగిమంటలువేసి సంబరాలు చేసుకున్నారు.

సంప్రదాయ వస్త్రాల్లో బాలికల కోలాటం

పంచెకట్టుతో భోగిమంట చుట్టూ విద్యార్థుల నృత్యం

జుత్తాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో వేషధారణలు

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డు)ఆధ్వర్యంలో ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు సహకారంతో శుక్రవారం ఇక్కడ ఏఎల్‌పురంలో పోస్టల్, వివిధ బ్యాంకులు ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై ప్రజలకు ఉన్నతాధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐపీపీబీ మేనేజర్ శివ పలు సూచనలు ఇచ్చారు. నాబార్డు ప్రతినిధులు, ఏపీపీబీ ప్రతినిధులు, ఏఎల్‌పురం పోస్టుమాస్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో పేరు తొలగింపుపై కలెక్టర్‌కు నివేదిక

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: సచివాలయ లాగిన్ నుంచి వీఆర్వో శ్రీనివాస్ పేరును తొలగించడం వల్ల ఈకేవైసీ చేయడానికి వీలుకాక ఎరకన్నపాలెం రైతులకు రోజున్నరపాటు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ నిలిచిపోయిన ఘటనపై ఆర్డీవో రమణ కలెక్టర్‌కు శుక్రవారం నివేదిక పంపారు. పాసుపుస్తకాల కోసం రైతులు పడిగాపులు పడుతున్న సమాచారం ఎంపీడీవో ఉషశ్రీ దృష్టికి వెళ్లినా సత్వరం స్పందించలేదని నివేదికలో పేర్కొనట్లు సమాచారం. సచివాలయ లాగిన్‌లో వీఆర్వో పేరు తొలగింపునకు కారణమైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని నివేదికలో కోరినట్లు తెలిసింది.

అయ్యన్న పినతల్లి మృతి

నర్సీపట్నం అర్బన్: సభాపతి అయ్యన్నపాత్రుడు పినతల్లి పెదపాత్రుని లక్ష్మి శుక్రవారం మృతిచెందారు. ఆమె పార్థివదేహంపై పూలమాల ఉంచి అయ్యన్న తదితరులు నివాళులర్పించారు. విజయ్, పలువురు కౌన్సిలర్లు, తెదేపా నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

శ్రద్ధాంజలి

జననం: 10-10-1967 మరణం: 27-12-2025
కీ॥శే॥ వంటాకు కన్నంనాయుడు గారు
గొందుపాలెం గ్రామం, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.
పదుగురిని పలుకరిస్తూ.. అందరిలో మహోన్నత వ్యక్తిగా పేరుపొందారు. మీరులేని లోటు తీరనిది. భగవంతుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...
శోకతప్త హృదయాలతో... భార్య: వంటాకు నారాయణమ్మ, MPTC, గొందుపాలెం
అన్నదమ్ముడు కుటుంబం: వంటాకు శ్రీను Ex. సర్పంచ్ - ధమయంతి
కుమారుడు: తనీష్ మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
పెద్దకర్మ: తేది: 10-01-2026 శనివారం గొందుపాలెం గ్రామం, కె. కోటపాడు మండలంలో మా స్వగృహమునందు జరుగును.

శ్రద్ధాంజలి

మాట సూటిగా ఉంటుంది.. మనసు మెత్తగా ఉంటుంది.. మమకారమే తప్ప, అపకారం తెలియని ఆదర్శమూర్తి కీ॥శే॥ బండారు రామస్వామిపాత్రుడు గారు గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, గ్రామస్థాయిలో మరియు మండలస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ... 5 దశాబ్దాలు రాజకీయ రంగంలో సేవలందించి అందరి మన్ననలు పొందారు. మీరు లేని లోటు తీరనిది.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ బండారు రామస్వామిపాత్రుడు గారు
Ex. సర్పంచ్, Ex. MPTC
గొందుపాలెం గ్రామం, కె.కోటపాడు మండలం
జననం: 01-07-1953 మరణం: 31-12-2025
భార్య: బండారు ముత్యవమ్మ
కుమారులు - కోడలు: బండారు వెంకన్నపాత్రుడు - రేణుక, బండారు తారకేశ్వర కుమార్ - -
కుమార్తెలు - అల్లుళ్ళు: బండారు శాంతి - -, రొంగలి రామలక్ష్మి - సూర్యారావు, సబ్బవరపు వెంకట కుసుమ - మధుకుమార్
బావగారు: గొర్రుపోటు రామమూర్తి
అన్నయ్య కుమారులు: బండారు వెంకన్నపాత్రుడు - కుసుమ జగదీశ్వరి, బండారు వెంకటసత్యనారాయణ - లావణ్య
తమ్ముడు భార్య (మరదలు): బండారు భాగ్యలక్ష్మి
తమ్ముడు కుమారుడు: బండారు ఆంజనేయఅఖిల్
తమ్ముడు - మరదలు: బి.ఈశ్వరరావు - రామలక్ష్మి
మనువలు, మనువరాళ్ళు: వర్షిత, నవనీష్, మోక్ష, సృష్టిక్ నాయుడు
చెల్లెలు : వెలగల అక్కయ్యమ్మ
మరియు బంధువులు, మిత్రులు, గ్రామప్రజలు
పెద్దకర్మ: తేది 10-01-2026 శనివారం గొందుపాలెంలో (కె.కోటపాడు మండలం) మా స్వగృహమందు జరుగును.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్‌-1: **రాజాసాబ్‌**
స్క్రీన్‌-2: **రాజాసాబ్‌**

రహదారి నిర్మాణానికి డిమాండ్‌

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక కుంచమాంబకాలనీ నుంచి కాకిరెడ్డి మెట్ట, తోకాడకు వెళ్లే రహదారిని వెంటనే నిర్మించాలని స్థానిక నివాసితులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం నిరసనకు దిగారు. ప్లకార్డులు చేతపట్టుకుని, రోడ్డు నిర్మించాలని, ఆక్రమణలు తొలగించాలని నినదించారు. గత ఏడాది సెప్టెంబరులో రహదారి పనులకు శంకుస్థాపన చేసినా, నేటికీ పనులు చేపట్టకపోవడం దారుణమన్నారు. నివాసిత సంఘాల సభ్యులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్‌, చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

‘యువతరంగ్‌’..అదుర్స్‌..!

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: విజ్ఞాన్‌ ఇంజినీరింగ్‌, ఫార్మా, మహిళా ఇంజినీరింగ్‌ కళాశాలలు సంయుక్తంగా రెండు రోజులపాటు చేపట్టిన ‘యువతరంగ్‌ 2కే26’ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీపూజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. విజ్ఞాన్‌ విద్యా సంస్థల ఛైర్మన్‌ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, పలువురు టాలీవుడ్‌ నటుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్మిత సుధారాణి, ప్రపంచ కప్‌-2025 విజేత జట్టు సభ్యురాలు పి.కరుణకుమారి, విజ్ఞాన్‌ విద్యాసంస్థల సీఈవో ఎన్‌.శ్రీకాంత్‌, రెక్టార్‌ వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం నారపాడు శివారు బల్జిపాలెం గ్రామంలో రోడ్డుపక్కన వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. –కె.శ్రీనివాసరావు, బల్జిపాలెం. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –మామిడి శంకరరావు, సర్పంచి, నారపాడు.

?: సబ్బవరం జోడుగుళ్ల సమీపంలో పేరుకుపోయిన వ్యర్థాలను కొన్ని రోజులుగా తరలించడం లేదు.–కె.సత్యనారాయణ, పెదనాయుడుపాలెం. ✓: వెంటనే పరిశీలించి తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. –డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 98వవార్డు పద్మావతినగర్‌లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. –వెంకటేశ్వరరావు. ✓: పరిష్కారం: కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. –వెంకటస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం తీరాల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. –రమేశ్‌, వాడచీపురుపల్లి. ✓: వీధిదీపాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. –రమేశ్‌ నాయుడు, ఎంపీడీవో, పరవాడ

ఆదమరిస్తే దోచేస్తారు..

పండగ వేళ ముందు జాగ్రత్తలతో నేరాల నియంత్రణ

పెందుర్తి, న్యూస్‌టుడే: సంక్రాంతి.. తెలుగు వారందరికీ పెద్ద పండగ. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సొంతూళ్లకు వచ్చి పెద్దలను స్మరించుకుని కుటుంబమంతా సంతోషంగా సందడి చేస్తారు. ఉపాధి కోసం పల్లెలను వదిలి నగరానికి వచ్చిన వారంతా భోగి పండగ నుంచి సంక్రాంతి ముగిసే వరకు స్వగ్రామాలకు వెళ్లడం ఆనవాయితీ. ఇదే సమయంలో నేరగాళ్లు తాళాలు వేసి ఉన్న ఇళ్లపై కన్నేస్తారు. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పెందుర్తి నేర విభాగం ఎస్‌ఐ డి.సూరిబాబు సూచించారు. అవేంటంటే..

డి.సూరిబాబు, పెందుర్తి నేర విభాగం ఎస్‌ఐ

కాలనీల్లో అనుమానితులు సంచరించినా, అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్‌ఐ సూరిబాబు కోరారు. 1090, 100, 112 నెంబర్లతో పాటు పెందుర్తి నేర విభాగం ఎస్‌ఐ 83310 41618 నంబరుకు ఫోన్‌ చేసి సమాచారం అందించాలని సూచించారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌ యాప్‌తో భరోసా

పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న ఎల్‌హెచ్‌ఎంఎస్‌ (లాక్డ్‌ హౌస్‌ మోనిటరింగ్‌ సిస్టం) యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. గూగుల్‌ ప్లే స్టోర్‌ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్‌ చేసుకుని వ్యక్తిగత వివరాలతో రిజిష్టర్‌ చేసుకోవాలి. ఇంటికి తాళాలు వేసి పొరుగూళ్లకు వెళ్లేవారు యాప్‌లోని ‘రిక్వెస్ట్‌ పోలీస్‌ వాచ్‌’ అభ్యర్థన ద్వారా పోలీసు సేవలను వినియోగించుకోచ్చు. సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న వారి ఇళ్లను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తారు.

- ★ విలువైన ఆభరణాలు, నగదు, వస్తువులు ఇంటిలో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలి.
- ★ పని మనుషులకు ఇంటి తాళాలు ఇచ్చి పొరుగూళ్లకు వెళ్లరాదు.
- ★ బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకుని వెళ్లేవారి చూపు మరల్చడానికి ఆరుబయట దొంగలు పడేసిన చిల్లర నోట్లకు ఆకర్షితులు కాకూడదు.
- ★ గొలుసు దొంగతనాల నేపథ్యంలో నడిచి వెళ్లే మహిళలు మెడను పూర్తిగా వస్త్రంతో కప్పుకోవాలి.
- ★ రాత్రివేళ పడుకునేటప్పుడు తలుపులు, కిటికీలకు తప్పనిసరిగా గడియ పెట్టాలి. విలువైన వస్తువులు కిటికీల వద్ద ఉంచకూడదు.
- ★ ఇంట్లో ఒంటరిగా ఉండే మహిళలు, వృద్ధులు అపరిచితులను లోనికి రానీయకూడదు. ఇళ్లకు ఇనుప గ్రిల్‌ గేట్లు ఏర్పాటు చేసుకోవాలి.
- ★ ద్విచక్ర వాహనాలకు హ్యాండిల్‌ లాక్‌ అమర్చుకోవాలి. ★ అపార్టుమెంట్లు, బహుళ అంతస్తు భవనాల్లోకి కొత్తవారిని వివరాలు తెలుసుకోకుండా అనుమతించరాదు.
- ★ ఆటోల్లో ప్రయాణించే వారు ఆభరణాలు, నగదు జాగ్రత్తగా చూసుకోవాలి.

విశాఖ ఎయిర్‌పోర్టును కొనసాగించాలి

భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు డిమాండ్‌

వన్‌టౌన్‌, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ప్రస్తుతం సేవలు అందిస్తున్న ఎయిర్‌పోర్టును యథాతథంగా కొనసాగించాలని విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే (భాజపా) విష్ణుకుమార్‌రాజు డిమాండ్‌ చేశారు. శుక్రవారం ఆయన విశాఖ కలెక్టరేట్‌ వద్ద విలేకరులతో మాట్లాడారు. “భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే, విశాఖ ఎయిర్‌పోర్టును మూసేయడం తగదు. అవసరమైతే ఈ అంశంపై ప్రజల అభిప్రాయం సేకరించాలి. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించిన ఏడు అనుసంధాన రహదారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అవి అందుబాటులోకి వచ్చే వరకు విశాఖ-విజయవాడ మధ్య కనీసం రెండు వందేభారత్‌ రైళ్లు ఏర్పాటు చేయాలి. అనుసంధాన రహదారులు లేకపోతే... విశాఖ నుంచి భోగాపురం వెళ్లి, అక్కడ నుంచి విమానంలో విజయవాడ వెళ్లాలంటే కనీసం 5.30 గంటల సమయం పడుతుంది. దానికి బదులుగా వందేభారత్‌ రైల్లో వేగంగా వెళ్లొచ్చు. రుషికొండ ప్యాలెస్‌ను పెద్ద సంస్థలకు ఇవ్వడం సరైంది కాదు. విశాఖ ఉత్సవ్‌ నిర్వహణ సమయంలో రుషికొండ ప్యాలెస్‌ సందర్శనకు ప్రజలకు అనుమతి ఇవ్వాలి” అని విష్ణుకుమార్‌రాజు అన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలి

బాలికలతో ఎన్టీపీసీ హెచ్‌వోపీ ఆయస్కాంత జెనా తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్‌ ఆయస్కాంత జెనా అన్నారు. బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోతరగతి చదువుతున్న 115 మంది బాలికలకు శుక్రవారం ఎన్టీపీసీ దీపాంజలినగర్‌ బాలభారతి పబ్లిక్‌స్కూల్లో ఏర్పాటు చేసిన రెండురోజుల వింటర్‌ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కెరీర్‌ గైడెన్స్‌, నాయకత్వ లక్షణాలతో పలు సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.

అనుమానిత వ్యక్తులుంటే సమాచారం ఇవ్వండి

సీఐ మల్లికార్జునరావు

పరవాడ, న్యూస్‌టుడే: పండగ వేళ దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతికి సొంతూరు వెళ్లేవారు బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్లు, నమ్మకమైన బంధువుల ఇళ్ల వద్ద భద్రపరచుకోవాలన్నారు. ఇంట్లో విలువైన వస్తువులు విడిచిపెట్టి ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు ముందుగా సమాచారమిస్తే సంబంధిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పండగల సమయంలో నిరంతర పోలీస్‌ గస్తీ ఉంటుందన్నారు.

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

బైఠాయించిన ఆక్రమణదారులు

వేపగుంట, న్యూస్‌టుడే: వరలక్ష్మీనగర్‌ సమీప ప్రభుత్వ స్థలంలో శుక్రవారం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ఆక్రమణదారులకు, రెవెన్యూ అధికారులకు మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. రెవెన్యూ అధికారులు తొలుత యంత్రాలతో పది షెడ్లు తొలగించగా.. ఆక్రమణదారులంతా అడ్డుకున్నారు. తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. తమ విధులకు వారంతా ఆటంకం కల్పించడంతో ఆక్రమణలను ప్రోత్సహిస్తున్న ఐదుగురిపై సంబంధిత అధికారులు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఎరుకల సంఘ సభ్యులు డిమాండ్‌ చేశారు.

40 కిలోల గంజాయి పట్టివేత

గాజువాక, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల నుంచి నగరంలోకి గంజాయిని తరలిస్తున్న ముగ్గురు మహిళలను సిటీ టాస్క్‌ఫోర్స్‌, గాజువాక పోలీసులు శుక్రవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 40 కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. సీఐ పార్థసారథి వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మహిళలు గాజువాక 38 బస్‌స్టాప్‌ వద్ద గంజాయి మూటలు దించుతుండగా పోలీసులు దాడు లు చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అ వీ ఇ వీ

వివేకానందుడు ఆదర్శప్రాయుడు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని నరవ విశాఖ ఇంజినీరింగు కళాశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్‌ఈ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలను కళాశాల ప్రిన్సిపల్‌ ప్రదీప్‌వర్మ ప్రారంభించారు. వివేకానందుడు యువతకు ఆదర్శప్రాయుడని ఆయన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కళాశాల స్కౌట్స్‌ అండ్‌ గైడ్స్‌ విద్యార్థులు, కోఆర్డినేటర్‌ ఎం.సుదీప్తి, ఏవో సుబ్బరాజు, విభాగాధిపతి కె.తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

క్లాప్‌ వాహనం ఢీకొని వృద్ధుడి దుర్మరణం

మజ్జి రామారావు (పాతచిత్రం)

విశాలాక్షినగర్‌, న్యూస్‌టుడే : నడక ముగించుకుని మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకుంటాడనగా క్లాప్‌ వాహనం రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. సంక్రాంతి పండగ ముందు ఆ ఇంట్లో విషాదం నింపింది. శుక్రవారం ఉదయం ముడసర్లోవ నడకదారిలో చెత్తను సేకరించే క్లాప్‌ వాహనం ఢీకొట్టడంతో ఆరిలోవ శ్రీకాంత్‌నగర్‌కు చెందిన మజ్జి రామారావు (66) మృతిచెందారు. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామారావు శ్రీకాంత్‌నగర్‌లోని ఇంటి నుంచి ముడసర్లోవ చెరువు వరకు నడకకు వెళ్లి తిరిగి వస్తూ పాతస్కిల్‌ డెవలప్‌మెంట్‌ సెంటర్‌ వద్ద రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో ఆరిలోవ కాలనీ నుంచి డంపింగ్‌ యార్డు వైపు వెళ్తున్న క్లాప్‌ వాహనం బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ముక్కు, చెవి నుంచి తీవ్ర రక్తస్రావం కావటంతో అదే వాహనంలో విమ్స్‌ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వాహనం అతివేగంగా నడపటమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించామని, మృతుడి భార్య రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వాహనం డ్రైవర్‌ మురళీని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

వైభవంగా స్నపన తిరుమంజనం

శ్రీవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేస్తున్న అర్చకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వర స్వామికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీనివాసుడిని వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. ధూపదీప సేవలు జరిపి నూతన వస్త్రాలతో శ్రీవారిని అలంకరించారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 25వ పాశురాన్ని విన్నపం చేశారు. ఆండాళ్‌ అమ్మవారికి విశేష ఆరాధనలు సమర్పించారు. భక్తజనం పెద్ద సంఖ్యలో సేవాకాలంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఈవో నీలిమ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ, ఉచిత రవాణా సదుపాయం కల్పించారు.

హరిహర క్షేత్రంలో...

సుజాతనగర్‌ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్‌ కాలనీ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం తిరుప్పావై సేవాకాలం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు ముప్పిరాల అనంతాచార్యులు నేతృత్వంలో శ్రీవారిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో చూడముచ్చటగా అలంకరించారు. తిరుప్పావై 25వ పాశురాన్ని పారాయణం చేశారు.

రవినగర్‌లో..: వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్‌ శేషాద్రి శిఖరంపై గల కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

గోపీజనవల్లభస్వామి ఆలయంలో..

వేపగుంట, న్యూస్‌టుడే: లక్ష్మీనరసింహనగర్‌ గోపీజనవల్లభ స్వామి ఆలయంలో విశ్వశాంతి కోసం విష్ణుసహస్రనామ పారాయణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అప్పన్నపాలెం వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

భక్తుల సామూహిక పారాయణం

హరిహర సుతుడికి జేజేలు

భక్తుల పూజలందుకున్న అయ్యప్ప స్వామి

సుజాతనగర్‌ (పెందుర్తి), న్యూస్‌టుడే: హరిహర సుతుడు అయ్యప్ప స్వామి ఆవిర్భవించిన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో విశేష అభిషేకాలు, పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్‌ రెడ్డి నేతృత్వంలో అర్చకులు మణికంఠుడికి పంచామృతాభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి అష్టోత్తర శతనామార్చన జరిపారు. విశేష హారతులిచ్చి శరణుఘోషతో కొలిచారు.

ఘనంగా ఆధ్యాత్మిక సమ్మేళనం

ఉత్సవమూర్తులు

సాగర్‌నగర్‌, న్యూస్‌టుడే: ఇస్కాన్‌ మందిరం (సాగర్‌ నగర్‌)లో మూడు రోజులుగా జరుగుతున్న మహా సమ్మేళనంలో భాగంగా శుక్రవారం ఉత్సవ మూర్తుల్ని ప్రత్యేకంగా అలంకరించారు. రాధాకృష్ణులు, సుభద్ర బలభద్ర జగన్నాథ స్వామి లీలలు, మహిమల్ని అభివర్ణిస్తూ భజనల నిర్వహణ, గీతాలాపనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా పలు ఇస్కాన్‌ సంస్థల నిర్వాహకులతో పాటు విశాఖ అధ్యక్షుడు సాంబదాస్‌, మాతాజీ నితాయి సేవిని తదితర కృష్ణభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుతో ప్రయోజనం

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఈపీడీసీఎల్‌ ఈఈ బీకే.నాయుడు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ సూర్యఘర్‌ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్‌ ఈఈ బీకే.నాయుడు అన్నారు. శుక్రవారం వికాస్‌నగర్‌ ఇండోర్‌ స్టేడియం ఆవరణలో సౌర విద్యుత్తుపై స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్తు బిల్లుల భారం తగ్గించుకునేందుకు వీలుగా, ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్పొరేటర్‌ బీఎన్‌ పాత్రుడు, ఏఈలు రామకృష్ణ, రాజేంద్రప్రసాద్‌, నాయకులు రట్టి వాసు, బి.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

‘చలో ఖమ్మం’ విజయవంతానికి పిలుపు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: సీపీఐ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో నిర్వహించనున్న ‘చలో ఖమ్మం’ బహిరంగ సభకు కార్మికులు, రైతులు పెద్దఎత్తున తరలిరావాలని సీపీఐ నాయకుడు జి.వామనమూర్తి పిలుపునిచ్చారు. అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులో శుక్రవారం సీపీఐ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చివేసి ప్రైవేటు కంపెనీలు తమకు నచ్చిన విధంగా కార్మికులతో పని చేయించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కె.రాము, కేలం శివ, జి.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, అప్పలరాజు, సతీష్‌, వి.భాస్కరరావు, ఆర్‌.రమ్య తదితరులు పాల్గొన్నారు.

శిథిల రహదారికి మోక్షమెప్పుడో..

దర్పణం

నల్లరేగులపాలెం రోడ్డు దుస్థితి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక నుంచి నల్లరేగులపాలెం వెళ్లే రహదారి శిథిలమైంది. ఈ మార్గంలో పాదచారులు, వాహన చోదకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డును 2016లో నిర్మించారు. తర్వాత ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్డుపై గుంతలు ఏర్పడి స్థానికులు అవస్థలు పడుతున్నారు. తక్షణమే సంబంధిత రహదారికి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

సీతంపేట, న్యూస్‌టుడే: టెక్‌ మహీంద్ర ఫౌండేషన్‌ సహకారంతో నిర్మాణ్‌ ఆర్గనైజేషన్‌ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్‌, డిగ్రీ ఉత్తీర్ణులైన 18 నుంచి 28 ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్‌ మయూర్‌ పట్నాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైపింగ్‌, ఎం.ఎస్‌.ఆఫీస్‌, ఇంటర్నెట్‌, కమ్యూనికేషన్‌ ఇంగ్లీష్‌, హెచ్‌టీఎంఎల్‌, కోర్‌, జావా వంటి కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఎన్‌ఏడీలోని నిర్మాణ్‌ ఆర్గనైజేషన్‌ కేంద్రంలో లేదా చరవాణి నెంబరు 9908104113కు జూన్‌ 12వ తేదీలోపు సంప్రదించాలని సూచించారు.

సెల్‌ టవర్‌ ఏర్పాటుపై ఫిర్యాదు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలో సెల్‌ టవర్‌ ఏర్పాటును వ్యతిరేకిస్తూ దొప్పవానిపాలెం, ఏదురువానిపాలెం నిర్వాసిత గ్రామాల ప్రజలు శుక్రవారం దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జనావాసాల మధ్య టవర్‌ ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతాయన్నారు. తుపాన్లు, వర్షాల సమయంలో టవర్‌ విరిగిపడి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. తక్షణం టవర్‌ నిర్మాణ పనులను నిలుపుదల చేయకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక నాయకులు ఐ.వాసు, వై.గౌరినాయుడు, సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్‌ హ్యాండ్స్‌ ఛారిటబుల్‌ ట్రస్ట్‌ అధ్యక్షుడు దాడి శ్రీనుకు అనకాపల్లికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్‌ కొణతాల రామలింగస్వామి ట్రస్ట్‌ ఉత్తమ సంఘ సేవకుడి అవార్డు ప్రకటించింది. శ్రీను కొన్నేళ్లుగా రక్తదాన, అవయవదాన శిబిరాలు, అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు, ఉచిత అంబులెన్సు, తదితర సేవలు చేపడుతున్నారు. ఈ నెల 14న జరిగే వేడుకల్లో సంబంధిత అవార్డు అందుకోనున్నట్లు శ్రీను పేర్కొన్నారు.

రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

చినముషిడివాడ ఎన్‌ఆర్‌ఐ ఇండియన్‌ స్ప్రింగ్స్‌ పాఠశాలలో..

పాపయ్యరాజుపాలెం ఆక్స్‌ఫర్డ్‌ విద్యాలయంలో..

సంబరాల సంక్రాంతి.. తెచ్చింది సందడి

విద్యాలయాల్లో సంప్రదాయబద్ధంగా వేడుకలు

పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్‌ కళాశాలలో ఆకట్టుకున్న ముగ్గు

పెందుర్తి, న్యూస్‌టుడే: తెలుగింటి పెద్ద పండగ సంక్రాంతి పర్వదినాన్ని పెందుర్తి మండలంలోని వివిధ విద్యాలయాల్లో శుక్రవారం సందడిగా నిర్వహించారు. ముందస్తు సంబరాలతో బాలబాలికల్లో సందడి నెలకొంది. డూడూ బసవన్నలు, హరిదాసుల సంకీర్తనలు, భోగి మంటలు, పతంగులు, రైతన్నల వేషధారణలో చిన్నారులు ఈ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని గొట్టివాడ మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాలలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. విద్యార్థులు హరిదాసుడు తదితర వేషధారణల్లో పాల్గొని ఆయా పాత్రల గురించి వివరించారు. ఎంఈవోలు లక్ష్మణరావు, ఎం.జె.రవీంద్రబాబు, సర్పంచి మీన తదితరులు పాల్గొన్నారు. గాలిభీమవరం ఆర్యభట్ట పాలిటెక్నిక్‌ కళాశాలలోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం భరణికం పంచాయతీ బాపడుపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన వేడుకల్లో విద్యార్థులు భోగిమంట వేసి సందడి చేశారు. అనంతరం ఉపాధ్యాయుడు గంగాధరరావు తన సొంత నిధులు వెచ్చించి 15 మంది విద్యార్థులకు నూతన దుస్తులు; ఆయా, వంట మనిషికి వస్త్రాలు పంపిణీ చేశారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

మాట్లాడుతున్న పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్‌.ఆర్‌.వెంకటాపురం సమీప ఆళ్వార్‌దాస్‌ గ్రూప్‌ ఆఫ్‌ ఎడ్యుకేషనల్‌ ఇన్‌స్టిట్యూషన్స్‌ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలను పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయాలని, అందుకు ఇలాంటి వేడుకలు చక్కటి వేదికలని అన్నారు. వేపగుంట దుర్గా ప్లేస్కూల్లో, ప్రహ్లాదపురం ఆస్కార్‌ లిటిల్‌ స్కాలర్‌ ప్లేస్కూల్లోనూ ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో చేపట్టారు.

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాల ప్రాముఖ్యతను హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు వివరించారు. విద్యార్థులు సంక్రాంతి పాటలతో సందడి చేశారు.

సుజాతనగర్‌ రవీంద్రభారతి పాఠశాలలో..

పెందుర్తి శ్రీచైతన్య స్కూల్‌లో..

గొట్టివాడ మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాలలో..

విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయుడు గంగాధరరావు

భోగిమంటల వద్ద సందడి చేస్తున్న విద్యార్థులు

(c) eenadu

ఈనాడు అనంతపురం

శనివారం జనవరి 10, 2026 13

వాట్సప్‌లో టెట్ ఫలితాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఫలితాలు వాట్సప్‌లో కూడా తెలుసుకోవచ్చు. 9552300009 నంబరుతో వాట్సప్‌లో ఫలితాలు తెలుసుకోవచ్చు. లేదా https/// tet2dsc.apcfss.in లేదా http/// cse.ap.gov.in వెబ్‌సైట్‌లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. డిసెంబరు 10 నుంచి 21 వరకూ టెట్ పరీక్షలు జరిగాయి. అనంత జిల్లాలో 17,100 మంది టెట్ పరీక్షలు రాశారు. ఇందులో ఉద్యోగార్థులతోపాటు, ఉపాధ్యాయులు కూడా పరీక్షలు రాశారు.

అధిక టికెట్ ధరలు గుర్తిస్తే కఠిన చర్యలు

లక్ష్మీనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు, ప్రయాణికులతో నిబంధనలకు విరుద్ధంగా అధిక టికెట్ ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటాం. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50శాతం మాత్రమే గరిష్ఠంగా టికెట్ ధరలను ప్రైవేట్ బస్సుల్లో వసూలు చేయాలి. ప్రయాణికులు అధికంగా అభి బస్, రెడ్‌బస్ వంటి తదితర యాప్‌లలో బుక్ చేసుకుని ఉంటారు. వీటిలో వారు టికెట్ ధరలు ఎంత చెల్లించారన్న వివరాలు నమోదవుతాయి. కొత్తగా రిజిస్ట్రేషన్, ట్రాన్సాక్షన్ చేసుకునే ట్రాన్స్‌పోర్టు వాహనాలకు వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్‌లను అమర్చుకోవాలి.. ప్రైవేట్ బస్సులను ఆకస్మిక తనిఖీలు చేసేందుకు ప్రత్యేకంగా రవాణాశాఖ అధికారుల బృందాలను ఏర్పాటు చేశాం. నిబంధనలను అతిక్రమించి టికెట్ ధరలను వసూలు చేసినట్లు గుర్తిస్తే ఆ ప్రైవేట్ బస్సులు, వాటి యజమానులపై చర్యలు తప్పవు.

- శుక్రవారం ప్రైవేట్ బస్సుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఉప రవాణాశాఖ అధికారి వీరరాజు

పండగవేళ.. ప్రయాణ గండం!

సంక్రాంతి పండగ.. ఇంకేం వరుస సెలవులొచ్చేశాయ్.. ఊరెళ్దామని బస్టాండుకు పోతే.. కళ్లు బైర్లు కమ్మాయ్.. విపరీత రద్దీ.. బస్సులు రాగానే పోటీపడి ఎక్కుతున్న తీరు చూస్తే చాలామందికి వణుకు పుట్టింది. సీట్ల కోసం తువాలు, రుమాలు వేసుకొని సంపాదించుకోవడం ఇదివరకు చూశాం. ఇప్పుడు వాటిని మించి.. ఏకంగా పిల్లలను కిటికీల్లోకి దూర్చేస్తూ పడిన యాతన చూసి.. ఇలాంటి ప్రయాణం వద్దని వెనుదిరిగిన వాళ్లు కూడా ఉన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్‌లో కనిపించిన దృశ్యాలు చాలామందికి కాసింత గగుర్పాటు కలిగించింది.. **- ఈనాడు, అనంతపురం**

అమరావతిని నిర్మించి తీరుతాం

జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరు: మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి బెదిరింపులకు ఎవరూ భయపడరని, ప్రజా రాజధాని అమరావతిని నిర్మించి తీరుతామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేసి, రూ.వేల కోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ జగన్ అని ఆరోపించారు. రాయలసీమకు ద్రోహం చేసి కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతే రాజధాని అని, తన సొంతింటిని తాడేపల్లిలో కట్టుకున్నానని ప్రజలను నమ్మించి మోసంతో అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలన సాగించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలను చూసి జగన్ ఓర్వలేక పోతున్నాడని విమర్శించారు. సీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. సీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూ.6613 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా మడకశిరకు, కుప్పానికి నీళ్లిచ్చామని గుర్తుచేశారు.

చౌకదుకాణాల తనిఖీ

ఈనాడు కథనానికి స్పందన

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలంలోని రెండు చౌకదుకాణాల్లో శుక్రవారం జిల్లా సహాయ పౌర సరఫరాల అధికారి నంబూరి రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. చౌకదుకాణాల్లో జరుగుతున్న అక్రమాలపై 'తూకమేసి-మోసంచేసి' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం కథనం రావడంతో అధికారులు స్పందించారు. బూదిలి- 37, గోరంట్ల- 43 దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి బియ్యం పంపిణీ, నిల్వలపై ఆరాతీశారు. తూకాల విషయంలో పేదలకు మోసం జరిగితే సహించేదిలేదని హెచ్చరించారు.

ఒకసారి పండితే చేతికొస్తూనే ఉంటుంది!

నమ్మకమైన వాణిజ్య పంటగా కరివేపాకు

పెద్దపప్పూరులో సాగులో ఉన్న కరివేపాకు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: వంటకాల్లో వడ్డించాక పక్కకు తీసేసే కరివేపాకునే. రైతులు మాత్రం నమ్మకమైన పంటగా దగ్గరకు తీసుకుంటున్నారు. శ్రమ, పెట్టుబడి తక్కువగా ఉండడంతోపాటు అనంతపురం జిల్లాలో రెండు వేల ఎకరాల్లో పంట సాగులో ఉండి వాణిజ్యపరంగా వేగంగా విస్తరిస్తోంది. తాడిపత్రి నియోజకవర్గంలో పంట సాగు తక్కువ సమయంలోనే వెయ్యి ఎకరాలకు చేరడం విశేషం.

అనుకూలతలు..

- బిందు సేద్యానికి సరిపోయే పంట. మొదట పెట్టిన పొలంలో ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి ఉంటుంది.
- సాగు చేసిన ఆరు నెలల్లో పంట చేతికి వచ్చేస్తుంది. ఏడాదికి రెండుసార్లు చేతికి వచ్చే నమ్మకమైన పంట.
- పంటకు కాల పరిమితి లేదు. కోసిన అనంతరం నీటిని, ఎరువులను అందిస్తే చాలు మళ్లీ చేతికొస్తూనే ఉంటుంది. అయితే డిసెంబరు నుంచి జనవరిలో చేతికి వచ్చే పంటకు అధిక ధర లభిస్తుంది.
- ప్రస్తుతం టన్ను ధర రూ.50 వేలు పలుకుతుండడంతో మంచి లాభాలున్నాయి.

పొలాల వద్దకే ..

తాడిపత్రి మండలంలో యర్రగుంటపల్లి, రావివెంకటాంపల్లి, పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట, పెద్దపప్పూరు, షేక్‌పల్లి, శింగనగుంటపల్లి, తబ్బుల తదితర గ్రామాల పరిధిలో అధికంగా పంట సాగు ఉంది.

దిగుబడి: ఎకరాకు 8 టన్నులు

ఎగుమతి.. ఉపాధి

వ్యాపారస్థులు పొలాల వద్దకు వచ్చి నేరుగా పంటను కొనుగోలు చేస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై పట్టణాలకు వారు పంటను తరలించి విక్రయిస్తున్నారు. నవంబరు నుంచి ఫిబ్రవరి మధ్య తాడిపత్రి పరిధి నుంచి నిత్యం 80 టన్నుల దిగుబడి వస్తోంది. నిత్యం రూ.40 లక్షల వ్యాపారం జరుగుతోంది. వందల మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది.

VISIT OUR EXCLUSIVE STORES NOW!

Hindupur: 7901012990 | Tadipatri: 7386305798

For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

తవ్వేసి.. దోచేసి!

పెన్నాలో అక్రమార్కుల ఇసుక దందా

నదిలో తవ్వకాలు.. ఏర్పడిన గుంతలు ఇలా..

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పరిసరాల్లోని పెన్నా నుంచి ఇసుకను యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. అక్రమార్కులు నదిలో నుంచి పట్టపగలే ట్రాక్టర్లతో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పలు చోట్ల ప్రమాదకర రీతిలో గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ దందా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పెన్నా సుమారు 64 కిలోమీటర్ల పొడవు, ఒక కిలోమీటరు వెడల్పుతో ఉంటుంది. తాడిపత్రి మండలంలో 12 కిలోమీటర్ల మేరకు విస్తరించింది. దాని పరిధిలో అనేక చోట్ల ఇసుకను తోడుతున్నారు. హుస్సేనాపురం, ఆలూరు, బోడాయిల్లి, అక్కన్నపల్లి, సజ్జలదిన్నె, తాడిపత్రి పట్టణంలోని పాత, కొత్త వంతెనలు, నందలపాడ, చిన్నపొలమడ తదితర ప్రాంతాల్లో దందా సాగుతోంది.

నిల్వ ఉంచి..

ఆయా ప్రాంతాల నుంచి రోజూ సుమారు 100 ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుక తరలిపోతోంది. తాడిపత్రి పట్టణంతోపాటు ఇతర ప్రాంతాలలో ట్రాక్టర్ ఇసుకను రూ.1500-1700 వరకు విక్రయిస్తున్నారు. ఇక టిప్పర్లలో నంద్యాలకు అక్రమ రవాణా చేస్తున్నారు. అక్కడ ఒక టిప్పరు ఇసుక రూ.30 వేల వరకు అమ్ముతున్నారు. కొందరు రాత్రి వేళల్లో ఇసుకను తీసుకొచ్చి కొన్ని చోట్ల నిల్వ చేస్తున్నారు. దాన్ని తెల్లవారుజామున టిప్పర్ల సాయంతో తరలిస్తున్నారు. మరికొందరు సజ్జల దిన్నె, తాడిపత్రి పట్టణంలోని పలు ఇటుకల బట్టీలను కేంద్రాలుగా చేసుకుని.. నిల్వ ఉంచి అక్రమ రవాణా చేస్తున్నారు. గత ఏడాది అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు. అయినా ఎలాంటి ఫలితం కనిపించడం లేదు.

ప్రత్యేక నిఘా ఉంచుతాం..

- రోహిత్‌కుమార్ చౌదరి, ఏఎస్పీ తాడిపత్రి

పెన్నా నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతాం. ఆయా ప్రాంతాల్లో పోలీసు సిబ్బందితో తనిఖీలు నిర్వహించి డంప్‌లను జప్తు చేస్తాం. నదిలో సిబ్బందితో తనిఖీలు చేసి అక్రమంగా తరలించే వాహనాలను స్వాధీనం చేసుకుంటాం.

OBITUARY

Dr. Midathala Hampaiah Garu

29 September 1931 – 30 December 2025

Dr. Midathala Hampaiah, a distinguished ENT surgeon, medical educator, and former Superintendent of the Government ENT Hospital, Koti, Hyderabad, passed away peacefully on 30 December 2025 at 12:55 AM EST in Novi, Michigan, USA, surrounded by his loved ones. He was 94.

Born in Bangalore and raised in Guntakal, Andhra Pradesh, Dr. Hampaiah was the eldest grandson of Rai Sahib Midathala Hampaiah Garu. Overcoming early academic challenges, he went on to become one of the first doctors in his family, building a remarkable career marked by service, integrity, and excellence. His professional journey spanned Andhra Pradesh Government medical services, the United Kingdom, and Saudi Arabia, where he served with distinction as a surgeon, professor, and mentor

Above all, Dr. Hampaiah was a devoted family man, deeply committed to his loved ones, his patients, and his principles. Known for his wisdom, warmth, and disciplined approach to life, he also carried an enduring zest for travel, learning, and adventure. His legacy lives on through the many lives he touched—both personally and professionally.

He is survived by his wife Seemanthini Midathala, son Chandrasekhar Midathala, daughter Bhramaramba Rao, and extended family.

Son: CHANDRASEKHAR MIDATHALA +1 (248)982-6628
Daughter: BHRAMARAMBA RAO +91 8106531171

శిశువు మృతిపై తాఖీదు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఐసీడీఎస్ శాఖను కుదిపేసిన శిశుగృహ మరణానికి సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించి సస్పెండ్ అయిన పీడీ నాగమణి పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వ కార్యదర్శి ఎ.సూర్యకుమారి ఆదేశాలు జారీ చేశారు. ఏపీ ఉద్యోగుల సర్వీసు నిబంధనల ప్రకారం ఆమెకు తాఖీదు జారీ చేశారు. శిశుగృహ మరణంపై నిర్లక్ష్యంగా ప్రవర్తించినందుకే సస్పెండ్ చేశామని, దీనిపై పదిరోజుల్లోగా వివరణ రాతపూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారు. నిర్దేశించిన పదిరోజుల్లోగా సరైన వివరణ ఇవ్వకపోతే విచారణ జరపడానికి అవకాశముందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉత్తమ ఉత్తీర్ణతపై దృష్టి సారించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేందుకు దృష్టి సారించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి సూచించారు. తలుపూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ని విద్యార్థులకు అందించి మాట్లాడారు. రానున్న రోజులు ఎంతో కీలకమని, బాగా కష్టపడి చదవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

HOUSE FOR SALE

3 సెంట్లలో తూర్పు ముఖముగల రెండు అంతస్తుల ఇల్లు (ఇంటి నెం.5/45) శివాలయము దగ్గర విన్నయనగర్, ATP నందు అమ్మకమునకు కలదు. ✆ 8790830754

LAND FOR SALE

ఉరవకొండ నుంచి చీకలగుర్కికి వెళ్ళు రోడ్‌లో రోడ్డు సైడ్. ఉరవకొండకు 5 కి.మీ. హైవే రోడ్‌కు 2 కి.మీ. 6 ఎకరాల వ్యవసాయపొలం అమ్మబడును. ✆ 9490445625, 9440154664

PLOT FOR SALE

హిందూపురంలో కిరికెర ఇంద్రప్రస్థ లేఅవుట్ ఎదురుగా Saz Gardensలో ప్లాట్స్ కలవు. Ready to Registration సం: 8143917999.

TO LET

COMMERCIAL

షాపురాములు మేడనర్సింగ్ హోమ్ ఎడమప్రక్కన 2 షాపులు & గోడౌన్ బాడుగకు గుత్తిరోడ్ యూనియన్ బ్యాంక్‌కి ఎదురుగా గోడౌన్ 1250 Sqft ✆ 9866383155

JOBS

Wanted: Nurses, Wardens. Montessori Elite EM School, Gollapalli, Anantapur. Contact: 9052061355.

అనంతపురంలోని మిలిటరీ క్యాంటీన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత 10th, సంప్ర. ఫోన్: 9440075488.

మయూరిటైల్స్ శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారిరోడ్, సాయిబాబాగుడి దగ్గర, ATP. 9848189744.

ATP టౌన్ నందు పనిచేయడానికి లేడీ టెలీకాలర్స్‌కావలెను. Age: 21 to 40 అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం. ✆ 8919882518.

Mypatta కంపెనీలో కస్టమర్ సపోర్ట్ పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటేచాలు. ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చేవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. ✆ 9052888636.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ATP Amazonలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. మంచి జీతం. డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్ కచ్చితంగా ఉండాలి. ✆ 9959873633, 6304732734

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

చిట్టిచేతులతో గట్టి ఎత్తులు

చదరంగంలో రాణిస్తున్న బాలుడు

ఆన్‌లైన్‌లో శిక్షణ పొందుతున్న సాయిఈశ్వర్

హిందూపురం, న్యూస్‌టుడే: బాల్యం అంటే బడికి వెళ్లటం ఇంటికి చేరుకొన్న వెంటనే ఆటల్లో మునిగి తేలటం ఇది ప్రతి విద్యార్థి చేసే పనులు.. అయితే హిందూపురం పట్టణం ముక్కిడిపేటకు చెందిన కె.సాయిఈశ్వర్ ఒకటో తరగతి నుంచే చదరంగంపై మక్కువ పెంచుకొన్నాడు. శిక్షణ పొంది బెంగళూరు, కర్నూలులో జరిగిన పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతూ తల్లిదండ్రులు శ్వేత, శ్రీహర్ష ప్రోత్సాహంతో ఆన్‌లైన్‌లో కోచ్ గోపీనాథ్ నుంచి మెలకువలను నేర్చుకుని ఆటలో ఆరితేరాడు.

అంతర్జాతీయ రేటింగ్‌లో..

సాయిఈశ్వర్ ఇప్పటికే అనేక పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటగా గత డిసెంబరులో బెంగళూరులో జరిగిన 'కన్నూర్ బి లో 1800క్లాసిక్ టోర్నమెంటలో ఈఎల్‌ఓ 1569 రేటింగ్ సాధించాడు. గతేడాది తుమకూరులో నవంబరు 30న జరిగిన అంతర్జాతీయ రాపిడ్ టోర్నమెంట్‌లో ఈఎల్‌ఓ 1410 రేటింగ్ సాధించాడు. భవిష్యత్తులో గ్రాండ్‌మాస్టర్ స్థాయికి ఎదగాలని ముంబయికి చెందిన కోచ్‌తో ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకుంటానని చెబుతున్నాడు ఈ బుడతడు.

కఠోర దీక్షతో కల సాకారం!

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు యువకుడి ఎంపిక

ప్రశంసా పత్రం, పతకంతో మధు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

మనసుంటే మార్గం ఉంటుంది... చుట్టూ ఉన్న పరిస్థితులు సహకరించకున్నా.. మనసులో ఒక లక్ష్యం నిర్దేశించుకుని.. మొక్కవోని దీక్షతో సాధన చేస్తే అసౌకర్యాలు కూడా సౌకర్యంగా మారి విజయం దరికి చేరుస్తాయి. ఇదే తీరులో బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లికి చెందిన నాగరాజు- నారాయణమ్మల కుమారుడు మధు ఒకవైపు చదువుకుంటూనే అథ్లెటిక్ క్రీడలో రాణిస్తున్నాడు.

ఉపాధి హామీ పనులకు వెళ్తూ..

పాఠశాల స్థాయిలోనే పీఈటీ శ్రీనివాసులు ప్రోత్సాహంతో మధుకు పరుగు పందెంపై మక్కువ పెరిగింది. అప్పటి నుంచి నిత్యసాధన చేస్తున్నాడు. కుటుంబం పేదరికంలో ఉండటంతో పలు శుభకార్యాలు, పెళ్లిళ్లకు క్యాటరింగ్, డ్రైవర్, ఉపాధి కూలి పనులు చేస్తూ బీపీఈడీ పూర్తి చేసి నిరంతరం క్రీడా సాధన చేస్తున్నారు. అథ్లెటిక్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై త్వరలో జరగబోయే 'ఆల్ ఇండియా సౌత్ జోన్ అథ్లెటిక్స్' పోటీల్లో పాల్గొననున్నాడు.

నిత్య సాధన..

పాఠశాల స్థాయిలో పీఈటీలు ప్రోత్సహించినా.. కళాశాల స్థాయిలో మధుకు సరైన గురువు లేకుండా పోయారు. మరోవైపు డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్ తీసుకునే స్థోమత ఆయనకు లేదు. దీంతో ఇంట్లో యూట్యూబ్ అథ్లెటిక్స్‌లో మెలకువలు తెలుసుకుని రోజువారీగా సాధన చేస్తున్నాడు.

సాధించిన విజయాలు

● 2016, 2020, 2022లో గుంటూరులో జరిగిన అసోసియేషన్ మీట్ పోటీలో 4, 6వ స్థానాలు సాధించారు. ● అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పుడు తమిళనాడులోని చెన్నైలో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో మొదటి స్థానం. ● జనవరి 3, 4 తేదీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం కైవసం చేసుకుని 'ఆల్ ఇండియా' పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 12 నుంచి 16 తేదీల్లో కర్ణాటకలోని మంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు.

పోలీసుశాఖలో ఉద్యోగమే లక్ష్యం

చదువును కొనసాగిస్తూ, మరోపక్క పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నా. మొదట్లో ఉత్త కాళ్లతోనే మైదానంలో పరుగెత్తేవాడిని. సీనియర్ల సలహాతో స్పైక్స్ షూ(బూట్లు) కొనుగోలు చేసి నిత్య సాధన చేస్తున్నా. జాతీయస్థాయిలో పతకం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా. పోలీసు శాఖలో కొలువు సాధించాలనే తల్లిదండ్రుల లక్ష్యం మేరకు ముందుకెళ్తున్నా. **- మధు**

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా..

ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, జనవరి 10న), రేపు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

లేపాక్షి ఆలయ హుండీ లెక్కింపు

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలోని హుండీని శుక్రవారం ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో అధికారులు లెక్కించారు. 7 నెలలకు గాను రూ.8.16లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తిలు తెలిపారు. అర్చకులు శ్రీనివాసరావు, లక్ష్మీనరసింహశర్మ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో 16న పార్వేట ఉత్సవం

కదిరి, న్యూస్‌టుడే : శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధ్వర్యంలో ఈనెల 16న పార్వేట ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. మకర సంక్రాంతి మరుసటి రోజున (శుక్రవారం) కనుమ సందర్భంగా వేడుక నిర్వహిస్తారు. ఉదయం ఆలయంలో స్వామివారికి అభిషేక, నివేదన చేస్తారు. తర్వాత కదిరికి 5కి.మీల దూరంలోని కొండకు ఖాద్రీశుని తీసుకెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసిన తర్వాత రైల్వేస్టేషన్‌కు సమీపంలోని పాలపొంగుల మండపానికి వస్తారు. అక్కడి నుంచి పార్వేట మండపానికి చేరుకుని, ఆస్థాన పూజల తర్వాత పార్వేట ఉత్సవం జరుపుతారు. ఆ తర్వాత అశ్వవాహనంపై ఊరేగుతూ ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి భక్తుల దర్శనమిస్తూ ఆలయానికి చేరుకుంటారు.

వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేపట్టాలి

బహుమతులు అందజేస్తున్న ఆర్‌టీఈహెచ్ సీఈవో హఫీజ్‌బాష తదితరులు

అనంతపురం విద్య: విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్ సీఈవో హఫీజ్ బాష పేర్కొన్నారు. సమగ్రశిక్షా ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు నమూనా ప్రాజెక్టులు ప్రదర్శించారు. మైకెరీర్ మై ఫ్యూచర్, మైకెరీర్ మోడల్, ప్రొఫెషనల్ డ్రస్ కాంపిటీషన్ అంశాలపై విద్యార్థులు ప్రాజెక్టులు తయారుచేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర పరిశీలకులు యాచంద్ర, జీసీడీవో కవిత, ఏఎంఓ వేణుగోపాల్, ఆనందభాస్కరరెడ్డి, బాలమురళీకృష్ణ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండగలా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొందాం

పుట్టపర్తి, న్యూస్‌టుడే : గణతంత్ర దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో గణతంత్ర దినోత్సవ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పరేడ్ మైదానంలో చేపట్టాల్సిన పనులపై కలెక్టర్, ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ, వేదిక ఏర్పాట్లు, అలంకరణ పనులను చేపట్టాలని సూచించారు. ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని పోలీసుశాఖ తరపున చేపట్టాల్సిన అన్ని భద్రతా పరేడ్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో జేసీ మౌర్యభరద్వాజ్, డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా

ప్రశంసాపత్రాలు చూపుతున్న విద్యార్థినులు

తనకల్లు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి కరాటేలో తనకల్లు మండలంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని ఎస్వో హమీద శుక్రవారం తెలిపారు. జనవరి 4వ తేదీన హిందూపురంలో వారియర్ షోటో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. తనకల్లు కస్తూర్బా పాఠశాల నుంచి 20మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు రెండో స్థానం సాధించారన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ రూపేష్, పీఈటీ రాధా, కరాటే మాస్టర్ షేక్షావలి, విద్యార్థినులు పాల్గొన్నారు.

కూడలిలో పోటీ అనర్థం!

అనంత నగరంలోని రుద్రంపేట కూడలిలో ప్రయాణం దినదిన గండంగా మారుతోంది. ప్రతిరోజు సాయంత్రం ఉదయం నాలుగు వైపులా వాహనాలన్నీ ఎవరి దిక్కుకు వారు ఒకేసారి నడుపుతున్నారు. నేను ముందు వెళ్లాలి.. అంటే నేను వెళ్లాలి.. అని ప్రతి వాహనదారుడు భావించి పోటీ పడుతుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. **- ఈనాడు, అనంతపురం**

నేతన్న భరోసా, రాయితీ విద్యుత్తు అమలు చేయాలి

హిందూపురం, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నేతన్న భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలను వెంటనే వర్తింపజేయాలని చేనేత కార్మికుల ఐక్యవేదిక నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి సవితను కోరారు. శుక్రవారం సంఘం నాయకులు దేవరాజు, బాబు, శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డిలు పెనుకొండలో మంత్రిని కలిసి వినతిపత్రం అందించి చేనేత కార్మికుల ఇబ్బందులు వివరించారు. పట్టు ముడిసరకు ధరలు పెరిగినందున నేతన్న భరోసా పథకం చేనేత కార్మికులకు ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేస్తే విద్యుత్తు ఛార్జీలభారం తగ్గుతుందన్నారు. దీనిపై మంత్రి స్పందించి 200 యూనిట్ల రాయితీ పథకం జనవరి నుంచి అమల్లోకి వస్తుందన్నారు. నేతన్న భరోసా పథకం విషయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామని మంత్రి వివరించినట్లు స్థానిక విలేకరులకు సంఘం నాయకులు తెలిపారు.

ప్రదర్శనలో లేగదూడను చూపుతున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పరిటాల సునీత

పాల దిగుబడిలో వృద్ధి కీలకం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: పాల ఉత్పత్తిలో ఉమ్మడి జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆకుతోటపల్లి గ్రామంలో మూడురోజుల నుంచి జరుగుతున్న పాల దిగుబడి పోటీలు, మేలుజాతి లేగ దూడల ప్రదర్శనలు శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. పశుసంవర్ధక శాఖ జేడీ ప్రేమ్‌చంద్, ఏడీలు, వివిధ మండలాల పశువైద్యులు పాల్గొన్నారు.

'జిల్లా ఉత్తమ సుస్థిర రైతు'గా అతావుల్లా

ఎకాలజీ ఛైర్మన్ మల్లారెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న రైతు అతావుల్లా

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలంలోని అపిలేపల్లికి చెందిన రైతు అతావుల్లాకు జిల్లా కేంద్రంలోని ఏఎఫ్ ఎకాలజీ సంస్థలో శుక్రవారం 'జిల్లా ఉత్తమ సుస్థిర రైతు అవార్డు'ను ఏఎఫ్ ఎకాలజీ ఛైర్మన్ మల్లారెడ్డి అందించారు. రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడంతో ఉత్తమ అవార్డు వచ్చినట్లు అతావుల్లా సంతోషం వ్యక్తం చేశారు.

సెపక్‌తక్రా పోటీల్లో ప్రతిభ

ప్రిన్సిపల్‌తో విద్యార్థిని నీలిమ

ఉరవకొండ: మండలంలోని చిన్న ముష్టూరు వద్ద ఉన్న ఉరవకొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న నీలిమ జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ హనుమంతురాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెను శుక్రవారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పంజాబ్‌లోని 'పగ్వారా లవ్‌లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయం'లో ఈనెల 1 నుంచి 5 వరకు జరిగిన జాతీయస్థాయి పోటీల్లో నీలిమ ప్రతిభ చూపినట్లు చెప్పారు.

136 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత.. కేసు నమోదు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపల్లి సమీపంలోని ఒక షెడ్డులో అక్రమంగా దాచి ఉంచిన 136 బస్తాల రేషన్ బియ్యాన్ని అధికారులు గురువారం రాత్రి పట్టుకొన్నారు. రాత్రిపూట ఎవరూ గుర్తించకుండా గుట్టుగా ఐచర్ వాహనంలో లోడు చేయడానికి రేషన్ మాఫియా ప్రయత్నిస్తుండగా స్థానికుల సమాచారంతో ఇన్‌ఛార్జి తహసీల్దార్ మారుతిప్రసాద్, సీఎస్‌డీటీ మోహన్ నాయక్, ఎస్సై రమేశ్‌బాబు, సిబ్బందితో కలిసి చాకచక్యంగా గుర్తించారు. మొత్తం 136 బస్తాలు(68 క్వింటాళ్లు) చౌక బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అదే వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రి ఈవిషయం బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. పట్టుబడిన 136 బస్తాల రేషన్ బియ్యం తమవేనని సోమందేపల్లికి చెందిన ఉస్సేన్‌పీరా ముందుకు రావడంతో సీఎస్‌డీటీ మోహన్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసుకొని ఐచర్ వాహనాన్ని జప్తు చేసినట్లు ఎస్సై వివరించారు. స్వాధీనం చేసుకొన్న బియ్యాన్ని పెనుకొండ పౌర సరఫరాల శాఖ గోదాముకు తరలించినట్లు సీఎస్‌డీటీ చెప్పారు.

ఎక్సైజ్ నేరాలను అరికట్టాలి

మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, కమిషనర్ శ్రీధర్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఎక్సైజ్ నేరాలను నియంత్రించాలని ఆ శాఖ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన అధికారుల సమీక్షా సమావేశం జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. రాహుల్‌దేవ్ శర్మతో పాటు, ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్ హాజరై సమీక్షించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఎక్సైజ్ సురక్ష యాప్‌ను వినియోగించేలా విస్తృతంగా అవగాహన చేపట్టాలన్నారు. ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, ఈఎస్‌లు రామమోహన్‌రెడ్డి, గోవిందునాయక్‌లు, ఏఈఎస్‌లు నరసింహులు, శ్రీరామ్, రెండు జిల్లా ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

వాహనం బోల్తా... టమాటా నేలపాలు

కళ్యాణదుర్గం మండలంలోని పాలవాయి నుంచి టమాటా పంటను శుక్రవారం వాహనంలో అనంతపురం మార్కెట్‌కు తరలిస్తుండగా శీబాయి గ్రామంలో అదుపు తప్పి బోల్తాపడింది. పంట మొత్తం నేలపాలవడంతో తీవ్రంగా నష్టపోయామని బాధిత రైతులు వాపోయారు.
- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

యువకుడి ఆత్మహత్య

అనంత నేరవార్తలు: సన్నిహితంగా ఉంటున్న తన మిత్రునికి వివాహమవుతోందని మనస్తాపానికి గురైన మరో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరంలోని పాతూరుకు చెందిన హేమకుమార్ (37) అదే ప్రాంతానికి చెందిన మరో యువకునితో సాన్నిహిత్యంతో మెలిగేవాడు. ఇటీవల సదరు యువకుడికి వివాహం నిశ్చయమైంది. పెళ్లి చేసుకుంటే తనకు దూరమవుతాడనే బాధతో మనస్తాపానికి గురైన హేమకుమార్ శుక్రవారం తన ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB, PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Domala, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Badvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026, 4.00 PM, Bid Submission Closing Date & Time: 27.01.2026, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada

రుణం ఇప్పిస్తామని రూ.10.50 లక్షలు కాజేత

ధర్మవరం న్యూస్‌టుడే : ధర్మవరం పట్టణానికి చెందిన పూజారి చౌడయ్యకు రుణం ఇప్పిస్తామని రూ.10.50 లక్షలు నగదు తీసుకొని మోసం చేసిన తమిళనాడులోని నామ్‌కల్‌కు చెందిన లోకేశ్వర్‌రెడ్డి, సత్యం, సెదిన్, సెందిల్ సుబ్రహ్మణ్యం, సెందిల్ బాలాజీపై ధర్మవరం రెండో పట్టణ పోలీసులు శుక్రవారం చీటింగ్ కేసు నమోదు చేశారు. రూ.25 కోట్లు మార్ట్‌గేజ్ రుణం ఇప్పిస్తామని నామ్‌కల్‌కు చెందిన అమ్మతాయి ఫైనాన్స్ సంస్థకు చెందిన లోకేశ్వర్‌రెడ్డి మరో ముగ్గురు నమ్మబలికి ముందస్తుగా చౌడయ్య నుంచి రూ.10.50లక్షలు నగదు తీసుకున్నారు. రుణం ఇవ్వకపోగా తన నుంచి తీసుకున్న నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని చౌడయ్య ఫిర్యాదు చేయడంతో తమిళనాడుకు చెందిన నలుగురిపైన చీటింగ్ కేసు నమోదు చేశామని రెండో పట్టణ సీఐ రెడ్డప్ప తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

సావిత్రి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి పక్కన ఆటో కోసం కె.సావిత్రి (45) ఎదురుచూస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. ఎన్.నరసాపురం గ్రామానికి చెందిన పొదుపు సంఘం సభ్యులు ఏడుగురితో కలిసి సావిత్రి... పాతకొత్త చెరువు గ్రామంలో బ్యాంకుకు వెళ్లడానికి జాతీయ రహదారి వద్దకు వచ్చారు. రోడ్డు పక్కన ఇద్దరు కూర్చున్నారు. మిగిలిన వారు నిల్చున్నారు. గుంతకల్లు నుంచి అనంతపురానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు సావిత్రిని ఢీకొంది. మిగతా వారు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. సమాచారం అందుకున్న గ్రామస్థులు ఘటనాస్థలానికి చేరుకుని బస్సు డ్రైవర్‌కు దేహశుద్ధి చేశారు. గ్రామీణ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై బాలుముని... ప్రమాదస్థలాన్ని పరిశీలించి, మహిళల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతిరాలి భర్త లింగన్న, కుమారులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి


అశోక్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం కుటాగుళ్ల వద్ద బాహ్యవలయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జింకను తప్పించబోయి ద్విచక్ర వాహనదారుడు డివైడర్ ఢీకొన్న ప్రమాదంలో అశోక్ (25) మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు వైఎస్‌ఆర్ కడప జిల్లా లింగాల మండలం రాముట్లపల్లికి చెందిన అలివేలు కుమారుడు అశోక్ వ్యక్తిగత పనిమీద కదిరికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో యర్రదొడ్డి గంగమ్మగుడివైపు నుంచి స్వగ్రామానికి వెళ్తూ బాహ్యవలయరహదారి మలుపు వద్ద జింకను తప్పించే క్రమంలో వేగాన్ని నియంత్రించలేకపోయి.. డివైడర్‌ను ఢీకొని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. పట్టణ సీఐ నారాయణరెడ్డి ప్రమాదస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరిప్రభుత్వాసుపత్రికి తరలించి, కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ఫుట్‌బాల్ ఫైనల్లో నర్మదా వ్యాలీ, మాగన్‌సింగ్ రజ్వీ క్లబ్ జట్లు

కప్‌తో ఇరు జట్ల సారథులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇన్‌స్పైర్ కప్ జాతీయస్థాయి అండర్-17 బాలికల ఫుట్‌బాల్ ఫైనల్లో నర్మదా వ్యాలీ క్లబ్, రాజస్థాన్ మాగన్‌సింగ్ రిజ్వీ క్లబ్ జట్లు ప్రవేశించాయి. శుక్రవారం జరిగిన సెమీఫైనల్ పోటీల్లో ఆయా జట్లు ప్రత్యర్థులను చిత్తుగా ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లాయి. ఆర్డీటీ మైదానంలో జరిగిన తొలి సెమీఫైనల్లో నర్మదావ్యాలీ క్లబ్ జట్టు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుపై 9-0 గోల్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. కేవలం ఒక మ్యాచ్‌లో ఓడి వరుస విజయాలతో సెమీస్ చేరిన అనంతపురం జట్టుకు సెమీఫైనల్లో కళ్లెం పడింది. నర్మదా వ్యాలీ జట్టులోని తేజస్విని, సోమ్ని, అంబికా, లలిత అద్భుతంగా ఆడి గోల్స్ చేయడంతో జట్టు అవలీలగా గెలిచింది. ఇంకో సెమీఫైనల్లో రాజస్థాన్ మాగన్‌సింగ్ రిజ్వీ జట్టు పుదువాయ్ యూనికార్న్స్ జట్టుపై 2-1 గోల్స్‌తో పోరాడి గెలిచింది. ఈ పోటీ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. ఆట ప్రారంభమైన తర్వాత 12వ నిమిషంలో నిషకన్వర్ తొలి గోల్ చేసింది. యూనికార్న్స్ జట్టులోని సహానా 16వ నిమిషంలో గోల్ చేసి ప్రత్యర్థి ఆధిపత్యానికి గండికొట్టింది. అయితే 60వ నిమిషంలో హన్సా మెరుపు వేగంతో గోల్ చేయడంతో విజయం రాజస్థాన్ జట్టును వరించింది. శనివారం ఉదయం మూడో స్థానం కోసం వర్గీకరణ పోటీని, మధ్యాహ్నం ఫైనల్ పోటీని నిర్వహిస్తారు. శనివారంతో ఈ పోటీలు ముగుస్తాయి.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హత్య కేసులో నిందితుల అరెస్ట్

కొత్తచెరువులో నిందితులను నడిపించుకుంటూ తీసుకెళుతున్న పోలీసులు

పుట్టపర్తి పట్టణం, కొత్తచెరువు, న్యూస్‌టుడే: జనవరి 1న హత్యకు గురైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మాదినేని మహేష్ చౌదరి హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పుట్టపర్తి డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పట్టణ సీఐ శివాంజనేయులుతో కలిసి డీఎస్పీ పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. కొత్తచెరువు మండలం తిప్పాబట్లపల్లికి చెందిన మహేష్, మారుతీరెడ్డి, లోకేష్ గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారని, ఈక్రమంలో వీరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ కారణంగా మహేష్.. లోకేశ్‌పై దాడి చేశాడు. ఈఘటనపై బాధితుడు కొత్తచెరువు పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టాడు. ఈ విషయమై మాట్లాడటానికి మహేష్ జనవరి 1న రాత్రి 12:30 సమయంలో మారుతీరెడ్డి గెస్ట్‌హౌస్‌కి వెళ్లాడు. అప్పటికే కేసు గురించి మాట్లాడుతున్న మారుతీరెడ్డి, లోకేశ్, వంశీకిషోర్, బాలమిత్ర, అభిషేక్‌లు మహేష్‌పై దాడి చేసి హత్య చేశారు. తర్వాత మృతదేహాన్ని హంద్రీనీవా కాలువలో పడేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఈక్రమంలో పోలీసులు నిందితులను కొత్తచెరువులోని పెనుకొండ రోడ్డు వద్ద అరెస్ట్ చేశారు. వారి నుంచి ఇన్నోవా, రెండు ద్విచక్రవాహనాలు, మృతుడి ద్విచక్రవాహనం, హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్డు, ఐదు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.

● అంతకుముందు ఐదుగురు నిందితులను పోలీసులు కొత్తచెరువులో రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు. ధర్మవరం రోడ్డులోని రంపపుమిల్లు దగ్గర నుంచి నెహ్రూకూడలి మీదుగా పుట్టపర్తి రోడ్డులోని పెట్రోల్ బంక్ వరకూ నడిపించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ శివాంజనేయులును, కొత్తచెరువు ఎస్సై మారుతీశంకర్‌ను డీఎస్పీ అభినందించారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

నీటి వాల్వ్ గుంతలు.. ప్రమాదాలకు నెలవులు

బళ్లారి మిట్టపై గుంత...

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం: కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రధాన మార్గంలో నీటి పథకానికి సంబంధించిన పైప్‌లైన్ వాల్వ్ గుంతల కారణంగా నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బళ్లారి మిట్టపై మూడు, రాజీవ్‌బస్టాప్, జూనియర్ సివిల్‌జడ్జి కోర్టువద్ద, రెవెన్యూ కార్యాలయ సమీపంలో ప్రధాన రోడ్లపై వాల్వ్ గుంతలు మోకాలు లోతు ఉన్నాయి.

జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఎదురుగా...

గుంత ఏర్పడి మధ్య సిమెంట్ పైపులు ఉండగా అటుగా వెళ్లే ద్విచక్రవాహనాలు, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలు గుంతల కారణంగా ప్రమాదానికి గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో గుంతల్లో ఇరుక్కుపోవడం, వాటివల్ల అదుపు తప్పి కింద పడడం, పక్కనే ఉన్న డివైడర్లను ఢీకొంటున్నాయి. ఇలా చాలామంది గాయాలతో ఆస్పత్రులపాలయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాల్వ్ గుంతలకు మూతలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులను వివరణ కోరగా రోడ్డు మధ్యలో తాగునీటి పథకాల పైపులు ఉండడంతో వాల్వ్‌లు ఉన్నాయి. వాటికి సంబంధించి మూతల ఏర్పాటు తమదంటే తమ పరిధిలో లేదని చెప్పుకొంటుండటం రావడం గమనార్హం.

రెవెన్యూ కార్యాలయం వద్ద ..

దాడి ఘటనలో నిందితుల అరెస్టు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం కొర్రకోడులో పాస్టర్ల వాహనంపై దాడికి పాల్పడిన వారిని శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ రాజు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల తోడ్పాటు

ఉరవకొండ: కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో(1999-2000) పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో గవిమఠం పూర్వ పీఠాధిపతి కరిబసప్పస్వామి విగ్రహం చుట్టూ రూ.40 వేలతో గ్రిల్స్‌ను ఏర్పాటు చేయించారు. పూర్వ విద్యార్థుల ఉదారతను హెచ్‌ఎం సత్యనారాయణ అభినందించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ

గుండిగానిపల్లి(బ్రహ్మసముద్రం): గుండిగానిపల్లి పాఠశాలలో తాగునీటికి విద్యుత్తు మోటారు మరమ్మతుకు గురవడంతో వారం రోజులుగా తాగునీటి సమస్య నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న తెదేపా నాయకుడు రామచంద్రప్ప స్పందించి రూ.45 వేల విలువైన మోటార్, పంపుసెట్ వితరణ చేశారు. హెచ్‌ఎం సుహాసిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఊరెళ్తున్నారా.. ఇల్లు జాగ్రత్త

“ న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం: విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు వచ్చేశాయి...! ఇక స్వగ్రామాలకు, పుణ్యక్షేత్రాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి సమాయత్తం అయ్యే సమయంలో ప్రజలు ఒక్కసారి ఆలోచించండి. తాళాలు వేసిన ఇళ్లపై చోరుల కళ్లు పడే ప్రమాదం ఉంది. కొన్ని ముఠాలు పగలు రెక్కి నిర్వహిస్తూ రాత్రిళ్లు చోరీలతో ఇళ్లను గుల్ల చేసే అవకాశం ఉంది. అందుకే పండగలకు ఊరెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్లలోని బంగారు, వెండి ఆభరణాలు, నగదు లాకర్లలో భద్రపరుచుకోకపోతే దొంగలపాలవ్వక తప్పదు. ”

అనుసరించాల్సిన పద్ధతులు

ఊరెళ్లేవారు ఇరుగు పొరుగుతోపాటు సమీప పోలీస్‌స్టేషన్‌లో చెబితే ఆ వైపున పోలీసులు గస్తీ పెంచుతారు. ఇళ్లలో విలువైన బంగారు ఆభరణాలు, నగదు లేకుండా చూసుకోవాలి. ఇంటి ఎదుట నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలి. మీరెక్కడున్నా ఇళ్ల వద్ద ఏం జరుగుతుందోననేది ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. కొత్త వ్యక్తుల కదలికలు పసిగట్టాలి. అనుమానితులున్నారని గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలి. ఊరెళ్లినప్పుడు తెలిసిన వారు ఎవరైనా రాత్రిళ్లు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

అప్రమత్తత అవసరం

- రవిబాబు, డీఎస్పీ కళ్యాణదుర్గం

ఇళ్లకు తాళాలు వేసి ఊరెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. 11 పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు సంక్రాంతి సెలవులకు ఊరెళ్లేటప్పుడు స్థానిక స్టేషన్లలో సమాచారం ఇవ్వాలి. సిబ్బందితో ప్రత్యేక నిఘా, పర్యవేక్షణ నిర్వహిస్తాం. పోలీసుల గస్తీ పెంచుతాం.

ఇటీవలి ఘటనలు కొన్ని..

● నవంబరు 26న పార్వతీనగర్‌లో ఉండే ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ జావిద్ కుటుంబ సభ్యులతో కలిసి ఓ వివాహ వేడుకకు వెళ్లారు. తిరిగొచ్చేసరికి బీరువాలోని సుమారుగా రూ.20 వేల నగదు, నగలు చోరులు ఎత్తుకెళ్లారు.

● డిసెంబరు 31న కళ్యాణదుర్గం పట్టణంలోని రాచప్పబావి వీధిలో ఉంటున్న బొమ్మగానిపల్లి లైన్‌మెన్ మోతీలాల్ ఇంటికి తాళాలు వేసుకుని విధులకు వెళ్లారు. పట్టపగలే దొంగలు ఇంటి వెనుకాల తపులుపై ఉన్న వెంటిలేటర్ అద్దాలు పగులగొట్టి చేతులు లోనికి పెట్టి డోర్ తీసుకుని లోనికి ప్రవేశించారు. ఇంట్లో బీరువాలోని రూ.1.80 లక్షల ఆభరణాలు, రూ.20 వేలు నగదు ఎత్తుకెళ్లారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: గనిగెర ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో ఇళ్ల నుంచి వ్యర్థపు నీరు బయటికి వదులుతుండటంతో ప్రధాన రోడ్డు అపరిశుభ్రంగా మారుతోంది. **- స్థానికులు, గనిగెర**

సమాధానం: పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకుంటాం. **-చంద్రకళ, కార్యదర్శి**

సమస్య: శ్రీరామిరెడ్డి తాగునీటి కుళాయి పైపు విరిగిపోవడంతో ప్రజలు నీరందక ఇబ్బందులు పడుతున్నారు. **- వన్నూరప్ప**

సమాధానం: పైపునకు వెంటనే మరమ్మతు చేయించి నీరందించేలా చర్యలు తీసుకుంటాం. **- యుగంధర్, కార్యదర్శి**

- న్యూస్‌టుడే, కణేకల్లు

సమస్య: కాదలూరు నుంచి దొడగట్టకు వెళ్లే దారిలో ఇరువైపులా కంపచెట్లు, పొదలు పెరగడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. వాటిని తొలగించండి. **-గ్రామస్థులు**

సమాధానం: పరిశీలించి ముళ్లపొదల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-సురేష్, ఏఈ**

సమస్య: హులికల్లు గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ బోరు వద్ద నీరు లీకేజీ కావడంతో మురుగు పేరుకుపోయింది. **-పరమేష్, కల్యం**

సమాధానం: పరిశీలించి మరమ్మతునకు చర్యలు తీసుకుంటాం. **- రాజు, కార్యదర్శి**

- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

బాధ్యతగా విధులు నిర్వర్తించండి

మాట్లాడుతున్న ఉప ఎంపీపీ పుష్పవతి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి గ్రామాలను అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లాలని మండల ఉపాధ్యక్షురాలు పుష్పవతి పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సభలో ఆమె మాట్లాడారు. కలిసికట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని పలువురు సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గుండ్లపల్లి అటవీ ప్రాంతంలో నగర వనం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు. నిలిచిపోయిన నిర్మాణాల సామగ్రి ప్రస్తుతం ఎక్కడుందో తెలియదని, వాటిని రికవరీ చేయాలని తెదేపా నాయకులు అధికారులను కోరారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏకాంబరేశ్వరయ్య, తెదేపా నాయకులు ప్రసాద్, తిప్పయ్య,మల్లి, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని రాయదుర్గం మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, ఎంపీపీ ముల్లంగి నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సభలో పలువురు మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి, విద్యుత్తు సరఫరా, రోడ్లు తదితర సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునివేలు, ఏవో సాయికుమార్, ఎంఈవోలు ఈరన్న, మల్లికార్జున, పశువైద్యాధికారి వెంకటరెడ్డి, ఎంపీడీవో విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ● సభ ప్రారంభం కాగానే కొత్తగా ఎన్నికైన ముల్లంగి నాగమణితో ఎన్నికల అధికారి బొమ్మనహాళ్ ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎంపీపీ నాగమణి, పాల్గొన్న అధికారులు

కొనుగోలు కేంద్రం సద్వినియోగంతో మేలు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. వెంకటాద్రిపల్లిలో శుక్రవారం నాఫెడ్, మార్క్‌ఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏవో పృథ్వీసాగర్, తెదేపా నాయకులు సునీల్, జయరాములు, ఎర్రిస్వామి, పురుషోత్తం, రాధాకృష్ణ, శశిభూషణ్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తిచేయండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రహరీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్‌కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో శుక్రవారం ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్ లాల్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

తండ్రి చెంతకు చిన్నారి

కళ్యాణదుర్గం గ్రామీణం: పట్టణంలోని కంబదూరు బైపాస్‌లో ఓ చిన్నారి ఏడుస్తుండగా అటుగా వెళ్తున్న చందు, షాషావలీలు వెళ్లి గమనించి పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు చిన్నారి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా.. సాయంత్రం సుంకన్న అనే వ్యక్తి బాలుడు తన కుమారుడేనని స్టేషన్‌కు వచ్చి తీసుకెళ్లాడు.

పెంచులపాడు గ్రామస్థుల వినతి

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం పెంచులపాడులో ప్రభుత్వం పేదలకు ఒక్కొక్కరికి 92 సెంట్లు, మరికొందరికి 76 సెంట్లు భూమిని 70 మందికి పట్టాలు ఇవ్వగా... ప్రస్తుతం కొందరు వచ్చి ఈ స్థలం తమదని పేర్కొంటున్నారని డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

ఈ-పంట నమోదులో అలసత్వం తగదు

సెనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రవి, ఇతర సిబ్బంది, రైతులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన పంటల వివరాలను 'ఈ- పంట' యాప్‌లో నమోదు చేయాలని, ఈ విషయంలో రైతుసేవా కేంద్రాల సిబ్బంది కృషి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి రవి పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండలం గొట్కూరులో ఈ ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం మార్క్‌ఫెడ్ జిల్లా అధికారులతో కలిసి కూడేరులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పిన్నేశ్వరి, ఏవో శుభకర్, సర్పంచి లలితమ్మ, తెదేపా నాయకుడు మురళీ పాల్గొన్నారు. చిన్నముష్టూరు, బూదగవి గ్రామాల్లోనూ ఈ-పంట నమోదు అంశాన్ని ఏడీ సత్యనారాయణ పరిశీలించారు.

సస్య రక్షణతో అధిక దిగుబడులు సాధ్యం

కుందుర్పి: వ్యవసాయ పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తూ, పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పీడీ పద్మలత పేర్కొన్నారు. బసాపురం వ్యవసాయ రైతు సేవా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయ్‌కుమార్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లుగా ఆగిన నిర్మాణాలు

శెట్టూరు మండలం అయ్యగార్లపల్లిలో సచివాలయం, గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయి. బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు పనులు వదిలేశారు. దీంతో ఈ భవనాల చుట్టూ గడ్డి, కంపచెట్లు పెరిగి విష పురుగులకు నిలయంగా మారింది. మరోవైపు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆగిన నిర్మాణాలను పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈవోఆర్డీ రఘురామ్‌రావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, శెట్టూరు**

ఎన్నాళ్లు మురుగుతో ఇక్కట్లు?

గుమ్మఘట్ట మండలం శిరిగేదొడ్డిలోని ఎస్సీ కాలనీలో కాలువలు లేక రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. కనీసం నడవటానికి కూడా ఇబ్బందిగా మారడంతో ప్రజలు తంటాలు పడుతున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నిలబడి దోమలు వృద్ధి చెందుతున్నాయని వాపోతున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ జయరాములు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, గుమ్మఘట్ట**

పైపులైను లీకేజీ.. తాగునీరు కలుషితం

కణేకల్లుకు వేదవతి హగరీ నది నుంచి తాగునీరు సరఫరా చేసే ప్రధాన తాగునీటి పైపులైను లీకేజీలమయంగా మారింది. దీంతో నీరు కలుషితం అవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి ఈఓ చంద్రమౌళిని వివరణ కోరగా పరిశీలించి పైపులైను లీకేజీ మరమ్మతునకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, కణేకల్లు**

సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

ఉరవకొండ, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం భరోసాను అందిస్తోందని తెదేపా జిల్లా సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. పలు మండలాలకు చెందిన 32 మందికి సీఎం సహాయనిధి రూ.18.61 లక్షల చెక్కులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. * ఉరవకొండ నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జి గౌతమ్‌కుమార్ శుక్రవారం తెదేపా జిల్లా సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులను కలిశారు.

లబ్ధిదారులతో తెదేపా సీనియర్ పయ్యావుల శ్రీనివాసులు

పంటలు కాపాడాలని రైతుల ఆందోళన

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయంపల్లి సమీపంలోని ఓ కర్మాగారం వద్ద శుక్రవారం రైతులు ధర్నా చేశారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాల వల్ల దుమ్ము, దూళి సమీపంలోని 74ఉడేగోళం, ఆయతపల్లి, రాయంపలి, బీఎన్‌హళ్లి గ్రామాల్లోని పంటలపై పడటంతో దిగుబడులు తగ్గి పెట్టుబడులు కూడా రావడం లేదని పలువురు రైతులతోపాటు సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టారు. రాయదుర్గం అర్బన్ ఎస్సై ప్రసాద్ రైతులను సముదాయించారు. రాయదుర్గం డివిజన్ సీపీఐ కార్యదర్శి నాగార్జున, రైతు సంఘం కార్యదర్శి తిప్పేస్వామి, ఆయా గ్రామాల రైతులు గురుసిద్ద స్వామి, గోవిందు, సుధీర్, మోహన్, నాగరాజు, శశిధర్, కృష్ణ, రాజు, భీమ, యువరాజు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న అన్నదాతలు

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం ఆర్డీడీటీపీ సంజీవకుమార్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం పట్టణానికి వచ్చిన ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వంశీకృష్ణభార్గవతో కలిసి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్, బీపీఎస్ అమలు చేయడంలో బాగా వెనుకబడ్డారని తెలిపారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి అనధికారిక లేవుట్లకు వెంటనే నోటీసులు ఇవ్వాలని సూచించారు. అదే విధంగా బీపీఎస్‌కు సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని అనధికారిక భవనాలను గుర్తించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలతో ఈనెల 23వ తేదీన అనంతపురంలో జరిగే సమావేశానికి రావాలని అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో టీపీవో మహబూబ్‌జాన్, సచివాలయ ఉద్యోగులు, పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీడీటీపీ సంజీవకుమార్, పక్కన కమిషనర్ వంశీకృష్ణభార్గవ

ధర్మ పరిరక్షణకు ఏకం కావాలి

రాయదుర్గం గ్రామీణం, డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: సనాతన ధర్మం.. హిందువుల జీవన విధానమని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవిరెడ్డిపల్లి రాజేష్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం రాయదుర్గం మండలంలోని చదం గొల్లలదొడ్డిలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు రమేష్, వెంకటేశులు, నాగరాజు, సుధాకర్‌యాదవ్, గొల్లలదొడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవిరెడ్డిపల్లి రాజేష్

సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలి

రాయదుర్గం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని సోషలిస్ట్ మదన్‌గుప్తా సూచించారు. పట్టణంలోని సరస్వతి శిశు విద్యా మందిరంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హెచ్‌ఎం రాజేశ్వరి, శివనాగప్రసాద్, కార్యదర్శి తుకారాం, పూర్వవిద్యార్థులు విజయేంద్ర, చిదానంద, రవితేజ, మనోహర్, మాతాజీలు పాల్గొన్నారు.

'సంస్కృతిని తెలిపేదే సంక్రాంతి'

ఉరవకొండ: తెలుగువారి సంస్కృతిని, సంప్రదాయాలను సమాజానికి స్పష్టంగా తెలిపేదే సంక్రాంతి పండగ అని భాజపా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఆమె మాట్లాడారు. హిందీ పండితురాలు కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ పీవోలు వెంకటరాముడు, పరమేష్, అధ్యాపకులు రాజేష్, సిరాజ్‌అలీఖాన్, రాజశేఖర్, నీలి వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రమాదాలతో జీవితమే అంధకారం

రాయదుర్గం పట్టణం: అనుకోని ఘటనలతో జీవితమే అంధకారంగా మారుతుందని ఎంవీఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కణేకల్లు రోడ్డులోని రాయల్ పీజీ కళాశాలలో నిర్వహించిన రహదారి భద్రతా వారోత్సవాల్లో ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ బండి విక్రమ్, తెదేపా పట్టణ అధ్యక్షులు బండి చిన్నా, ప్రిన్సిపల్ మురళి పాల్గొన్నారు.

ప్రయాణికులకు పడిగాపులు!

ఆర్టీసీ ప్రాంగణంలో కిక్కిరిసిన ప్రయాణికులు

ఉరవకొండ: సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో శుక్రవారం ఉరవకొండతో పరిసరాల్లోని గురుకులాలు, వసతిగృహాలు, కేజీబీవీలు, ప్రైవేటు విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు సొంతూళ్లకు పయనం అయ్యారు. వీరిని తీసుకెళ్లడానికి కుటుంబ సభ్యులు అధికంగా వచ్చారు. వీరందరితో పట్టణంలోని ఆర్టీసీ ప్రాంగణం కిక్కిరిసి కనిపించింది. బస్సులు ఎక్కడానికి వారు పోటీపడ్డారు.

వరిగడ్డి సేకరణకు... తప్పని తిప్పలు

“ న్యూస్‌టుడే, ఉరవకొండ, విడపనకల్లు: పాడిపశువుల పెంపకందారులకు, రైతులకు వరిగడ్డిని సేకరించడానికి తిప్పలు తప్పడం లేదు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో సుమారు 25 వేలకుపైగా పశువులు ఉండగా, 50 వేల వరకు జీవాలున్నాయి. విడపనకల్లు మండలంలో హెచ్చెల్సీ కింద కొంతమేర మాత్రమే వరి సాగవుతోంది. దీనిని రైతులు యంత్రాలతో కోయిస్తుండటంతో వరి గడ్డి లభించడం కష్టంగా మారింది. ఇక కూడేరు, ఉరవకొండ, బెళుగుప్ప, వజ్రకరూరు మండలాల్లో వరి సాగు నామమాత్రమే. ”

పెరిగిన డిమాండ్

కణేకల్, బొమ్మనహాళ్ మండలాల నుంచి ఉరవకొండ నియోజకవర్గానికి ట్రాక్టర్లలో గడ్డిని తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. ఒక ట్రాక్టరు గడ్డి రూ.6 వేలపైనే పలుకుతోంది. ఒకవేళ దూరం పెరిగితే దాని ధర మరింత పెరగనుంది. కూలీలతో కోసిన వరిగడ్డి ట్రాక్టరు రూ.8 వేల వరకు పలుకుతోంది. నియోజకవర్గంలోని హెచ్చెల్సీ, హంద్రీనీవా కాలువల కింద మిరప, కంది, మొక్కజొన్న పంటలు ఎక్కువగా సాగవడంతో పశుగ్రాసం లభ్యత తక్కువ.

ట్రాక్టర్లలో తరలిస్తున్న వరిగడ్డి

గుంతకల్లుకు తరలింపు

విడపనకల్లు, కరకముక్కల, పాల్తూరు, హావళిగి, ఆర్.కొట్టాల, గడేకల్లు గ్రామాల నుంచి గుంతకల్లు, ఉరవకొండ ప్రాంతాలకు చెందిన పాడి రైతులు ఎక్కువగా ట్రాక్టర్ల ద్వారా రూ.8 వేలు వెచ్చించి వరిగడ్డిని కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. విడపనకల్లు మండలం నుంచి రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో దూర ప్రాంతాలకు వరిగడ్డి తరలిస్తుండటం గమనార్హం.

పీహెచ్‌సీల్లో గర్భిణులకు పరీక్షలు

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం పెద్దకొట్టాలపల్లి పీహెచ్‌సీలో వైద్యులు జయకుమార్ నాయక్, కల్యాణ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో 'ప్రధాన మంత్రి సురక్షా అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. 42 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. పెద్ద కొట్టాలపల్లి శ్రీబావికాటి లక్ష్మమ్మ రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు.

కొట్టాలపల్లిలో చికిత్స చేస్తున్న వైద్యులు, సిబ్బంది

కూడేరు(ఉరవకొండ): వైద్య సేవలకు వచ్చే గర్భిణులకు అన్నదానం చేయడానికి 'అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్' స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయమని సీఐ రాజు, ఉప తహసీల్దార్ దబ్బర ప్రసాద్ పేర్కొన్నారు. కూడేరు పీహెచ్‌సీలో పలువురికి వైద్య పరీక్షలు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు.

వజ్రకరూరు: వజ్రకరూరు పీహెచ్‌సీలో శుక్రవారం 'పీఎం సురక్షా అభియాన్' కార్యక్రమంలో భాగంగా వైద్యులు తేజస్వీ, సర్దారవలి ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు చేసి అవగాహన కల్పించారు.

వందరోజులు చరవాణి జోలికెళ్లొద్దు

శెట్టూరు, రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వంద రోజులు పదోతరగతి విద్యార్థులు చరవాణి, టీవీల జోలికి వెళ్లకుండా ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎంఈవో శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం లింగదీర్లపల్లి, గొల్లపల్లి, యాటకల్లు, చిన్నంపల్లి గ్రామాలల్లోని పదోతరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పరీక్షల ప్రిపరేషన్ తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి సెలవుల్లో సమయాన్ని వృథా చేయవద్దని, తల్లిదండ్రులుగమనిస్తుండాలని కోరారు.

విద్యార్థులు, తల్లితండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీధర్

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల సాధనకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కృషి చేయాలని డిప్యూటీ డీఈఓ మల్లారెడ్డి సూచించారు. ఆవులదట్ల ఉన్నత పాఠశాలను శుక్రవారం తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హెచ్‌ఎం విజయ భారతి పాల్గొన్నారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

మాట్లాడుతున్న డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేశ్

నూతన కమిటీ అధ్యక్షుడి ఎన్నిక

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) సమావేశం నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేశ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ తదితరులు హాజరయ్యారు. పీడీఎస్‌యూలోకి దాదాపు 50 మంది యువత చేరారు. నూతన కమిటీ ఎన్నికలో అధ్యక్షుడిగా అఖిల్, ప్రధాన కార్యదర్శిగా వినోద్, ఉపాధ్యక్షుడిగా మధు, భరత్ తదితరులు ఎన్నికయ్యారు.

జాతీయ స్థాయి చిత్రలేఖనంలో ప్రథమస్థానం

ఆదిత్య రామ్

యల్లనూరు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో జరిగిన వీరగాథ 5.ఓలో, యల్లనూరు మండలంలోని తిమ్మంపల్లిలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న రవి ఆదిత్య రామ్ ప్రథమ స్థానంలో నిలిచాడు. పోటీల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వేసినందుకు ప్రథమ బహుమతి సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. దీనికి డ్రాయింగ్ మాస్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు కవిత, ప్రధానోపాధ్యాయులు రామి రెడ్డి కృషి చేశారని ఆదిత్య వివరించారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జేసీ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ నాల్గో రోజు ఉత్సాహంగా సాగింది. సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ గెలిచినా ఓడినా ఒకే విధంగా ఉండాలని క్రీడాకారులకు తెలిపారు. పోటీలు చూసేందుకు వచ్చిన విద్యార్థినులను పలకరించి, ఇష్టమైన క్రీడలో రాణించాలని సూచించారు. మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పోటీలను తిలకించారు. ఆయన వెంట కౌన్సిలర్లు, తెదేపా కార్యకర్తలు ఉన్నారు.

ఆటలో ఎత్తుకు పైఎత్తులు

చదరంగంలో రాణిస్తున్న విద్యార్థులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లు పట్టణానికి చెందిన చిన్నారులు చదరంగంలో సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పాఠశాల స్థాయి నుంచే చదరంగంలో కోచ్‌ల వద్ద శిక్షణ ఇప్పిస్తున్నారు. విద్యార్థులు అంతర్జాతీయ చదరంగం టోర్నీల్లో ప్రతిభ కనబరిచి రేటెడ్ ప్లేయర్స్‌గా రికార్డు సాధిస్తున్నారు.

బరిలో దిగితే..

గుంతకల్లుకు చెందిన నరసింహప్రసాద్, శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు **లక్ష్మీనరసింహ.** తండ్రి ఆర్టీసీలో మెకానిక్‌గా పని చేస్తున్నారు. కుమారుడు రోటరీ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. 2025 ఆగస్టులో చెన్నైలో రాపిడ్ టోర్నీలో 4 పాయింట్లతో సత్తా చాటాడు. అదే ఏడాది అక్టోబరులో బెంగళూరు జరిగిన క్లాసిక్ టోర్నీలో 1416 రేటింగ్, నవంబరు బళ్లారిలో రాపిడ్ టోర్నీలో పాల్గొని 1473 రేటింగ్‌లో దూసుకెళ్లాడు. భవిష్యత్తు మరింతగా రాణిస్తానని చెబుతున్నాడు

కఠోర సాధనతో..

సాధన చేస్తున్న అక్కా, తమ్ముడు జ్యోత్స్న ప్రియా, లిశాంత్

గుంతకల్లుకు చెందిన అక్కా సోదరుడు జ్యోత్స్న ప్రియా, లిశాంత్ చదరంగంలో రాణిపస్తున్నారు. కఠోర సాధనతో ఆటపై పట్టు సాధించారు. అక్క సెయింట్ పీటర్స్ స్కూల్‌లో 9వ తరగతి, సోదరుడు ఏడో తరగతి చదువుతోంది. వీరి అమ్మ రాజేశ్వరి ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పని చేస్తోంది. జ్యోత్స్న ప్రియా 2025 నవంబరులో కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో చెస్‌లో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని 1473 రాపిడ్ రేటింగ్ సాధించింది. అదే ఏడాది వరుసగా కర్ణాటకలోని బళ్లారి, సిరిగుప్ప, గదగ, హగరి పట్టణాల్లో జరిగిన వివిధ చెస్ టోర్నీల్లో పాల్గొని బాలిక సత్తా చాటింది. మున్ముందు మరిన్ని విజయాలు అందుకుంటానని చెబుతోంది. ★ లిశాంత్ 2025 నవంబరు, డిసెంబరు మాసాల్లో కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ చెస్ పోటీల్లో పాల్గొని సత్తాచాటింది. క్లాసిక్‌లో 1416 రేటింగ్, రాపిడ్‌లో 1497 రేటింగ్‌తో రేటెడ్ ప్లేయర్‌గా రికార్డు సాధించాడు. ఆటపై మక్కువతో నిరంతరం సాధన చేస్తూ మెలకువలను నేర్చుకొంటూ పట్టుసాధిస్తున్నాడు.

మేమున్నాం....మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద డీఎంఎం గేటు రోడ్డులో చెత్తను, డ్రైనేజీలను శుభ్రం చేయడం లేదు. **- సురేశ్ స్థానికుడు**

సమాధానం: కార్మికులతో శుభ్రం చేయిస్తాం. **- రాజా, శానిటరీ కార్యదర్శి, 18వ సచివాలయం**

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: మేజర్ పంచాయతీలో ఐలమ్మకాలనీ సచివాలయం నుంచి జనచైతన్యనగర్ దారిలో చెత్త దిబ్బలుగా పేరుకుపోయింది. **- బాబాఫక్రుద్దీన్**

సమాధానం: పంచాయతీ సిబ్బందితో మాట్లాడి చెత్తదిబ్బలు తొలగిస్తాం. **- సదాశివ (డిప్యూటీ ఎంపీడీవో, బుక్కరాయసముద్రం).**

– న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

ముందస్తు సంక్రాంతి వేడుకలు

గుంతకల్లులో అలరించిన చిన్నారుల నృత్యప్రదర్శన

తాడిపత్రిలో..

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని పలు పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగవల్లికలు, సంప్రదాయ దుస్తుల్లో వచ్చి భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

కాలమానిని, డైరీల ఆవిష్కరణ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్‌కి చెందిన నేతలు నూతన కాలమానిని, డైరీ ఆవిష్కరించారు. శుక్రవారం ఎంఈవో-1 మస్తాన్‌రావు, ఎంఈవో-2 సుబ్బరాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేష ఫణి రాజు, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీప్రసాద్, పట్టణ, గ్రామీణం అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖాధికారి తారా చంద్రానాయక్ అన్నారు. గార్లదిన్నెలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం యూటీఎఫ్ కాలమానిని, డైరీ ఎంఈవోల చేత ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రామకృష్ణ, సురేష్ బాబు, సాంబశివుడు, షంషీర్ బాబా, వెంకట చౌదరి, చంద్రశేఖర్, లక్ష్మీ నరసింహ, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు

వందశాతం పన్నులు రాబడతాం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలో ప్రజల నుంచి ఆస్తి పన్నుతోపాటు నీటి పన్నులను వంద శాతం రాబడతామని కమిషనర్ జబ్బార్‌మియా తెలిపారు. సుంకాల వసూలు బృందాలు పట్టణంలో పర్యటిస్తుండగా ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పామిడి, న్యూస్‌టుడే: పామిడి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో రూ.50లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా మండలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

శిలాఫలకాన్ని ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అధికారులు

రామరాజుపల్లిలో ప్రజాదర్బార్

మండల పరిధిలోని రామరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమంలో గ్రామస్థుల సమస్యలపై వినతులు స్వీకరించారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పాసుపుస్తకాల పంపిణీ..

రామరాజుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జయరాం గ్రామ రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. పాసుపుస్తకాల్లో తప్పులు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో తేజోత్స్న, మండల తహసీల్దారు షర్మిల, డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్థమనాయుడు, రెవెన్యూ అధికారులు, పామిడి పట్టణ, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహన బ్యాటరీల చోరీ

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి, గుత్తిఆర్.ఎస్.లలో పురపాలిక కార్యాలయం వద్ద ఉన్న మూడు ట్రాక్టర్లు, కంప్యాక్టు వాహనాల బ్యాటరీలను గురువారం రాత్రి దుండగులు చోరీ చేశారు. దీంతో శుక్రవారం చెత్త తరలింపు ప్రక్రియ నిలిచిపోయింది. గుత్తిఆర్.ఎస్.లో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములుకు చెందిన రెండు మిల్లర్లు, ట్రాక్టర్‌ను రోడ్డు నిర్మాణాలకు ఉంచగా దుండగులు బ్యాటరీలను దోచుకెళ్లారు. ఈ రెండు సంఘటనలపై పోలీసులకు ఫిర్యాదులు చేశారు.

ప్యాసింజరు రైళ్ల నిలుపుదలకు వినతి

యాడికి, న్యూస్‌టుడే: రాయలచెరువు రైల్వే స్టేషన్‌లో ప్యాసింజరు రైళ్లు ఆగాలని లయన్స్ క్లబ్ సభ్యులు గుంతకల్లు రైల్వే డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రైల్వేస్టేషన్‌లలో అభివృద్ధి పనులు, రైలు మార్గాల పరిశీలనకు వెళ్తూ, రాయలచెరువు స్టేషన్‌లో ఆగారు. ఎగ్మోర్, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని క్లబ్ సభ్యులు కోరారు. ఇక్కడి ప్రయాణికుల పరిస్థితులు, వివిధ అంశాలను పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని డీఆర్ఎం తెలిపారు. సభ్యులు సూర్యనారాయణ, రవిప్రసాద్, సూరి, ప్రసాద్, అల్లాబకష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలకు ఆహ్వానం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జే.సీ కుటుంబం ఆధ్వర్యంలో 13న మహిళలకు ముగ్గుల పోటీలను మండలంలోని పేట శివాలయం సమీపంలో నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి తెలిపారు. పోటీల్లో మొదటి బహుమతిగా గ్రైండర్, ద్వితీయ బహుమతిగా రైస్ కుక్కర్, తృతీయ బహుమతిగా ప్రెషర్ కుక్కర్, మరికొన్ని బహుమతులను ఎమ్మెల్యే జే.సీ అస్మిత్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే మహిళలు పేర్లు నమోదు చేయుటకు 9849309958 నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

అలరించిన పాటల పోటీలు

పెద్దవడుగూరు: పెద్దవడుగూరులో సార్ (సోషల్ యాటిట్యూడ్ రెస్పాన్సిబిలిటీ) యువత కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఊరి పాటల సయ్యాట పాటలు, నృత్యపోటీలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ నటుడు శాంతికుమార్ హాజరయ్యారు. సొసైటీ అధ్యక్షుడు జంగం శ్రీనివాసులు మాట్లాడుతూ దివంగతులైన విశ్రాంత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య, జేవీవీ సభ్యుడు పెద్దయ్య స్మారకార్థం ఈ పోటీలను నిర్వహించామని తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన వారికి శాంతికుమార్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యదర్శి పూజారి శివయ్య, ట్రెజరర్ నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

సమయపాలన పాటించాల్సిందే!

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న ఈబీ.దేవి తదితరులు

బుక్కరాయసముద్రం: ప్రభుత్వ వైద్యశాలల్లో పని చేసే డాక్టర్లు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి ఈబీ.దేవి తెలిపారు. శుక్రవారం ఆమె బుక్కరాయసముద్రం ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణులకు నిర్వహిస్తున్న ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమానికి హాజరైన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసుపుల శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు స్వాతి లక్ష్మి, తెహరున్నీసా, సిబ్బంది మోహన్‌రావు, శ్రీనివాసులు, సుజాత, మహబూబ్ పాల్గొన్నారు.

టెంకాయల విక్రయానికి వేలం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన రంగనాథ స్వామి ఆలయంలో శుక్రవారం టెంకాయల విక్రయ వేలం పాట నిర్వహించారు. ఈనెల 26 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఇన్‌స్పెక్టర్ రాణి, ఆలయ కార్యనిర్వహణ అధికారిణి శోభ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఆలయంలో సంవత్సరం పాటు టెంకాయల విక్రయ వేలం పాట రూ.6.60లక్షలకు పాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రంగస్వామిరెడ్డి యాదవ్, నంద్యాల రంగారెడ్డి యాదవ్, సిబ్బంది రామకృష్ణ, బాలు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణలో ముగ్గురికి రిమాండ్

యల్లనూరు, న్యూస్‌టుడే: యల్లనూరు గ్రామంలో ఈనెల 1న ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ముగ్గురిని రిమాండ్‌కి పంపారు. వైకాపా, తెదేపా శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణలో పలువురిపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం సుబ్బరాయుడు, పవన్ కుమార్, ధర్మాలను పోలీసులు అరెస్టు చేశారు.

ఊరికెళ్లాలంటే కాలువ దాటాల్సిందే!

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నీలారెడ్డిపల్లికి వెళ్లే రహదారికి దగ్గరగా ఉన్న కాలనీకి వెళ్లాలంటే ప్రజలు హెచ్చెల్సీ ఆయకట్టు కాలువను దాటాల్సిందే. కాలవపై వంతెన నిర్మించకపోవడంతో ప్రజలు నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు ప్రయాణం సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని కాలవపై వంతెన నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

ఆధార్ కేంద్రం లేక అవస్థలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ఆధార్ కార్డులు లేక కొందరు, తప్పులను సవరించుకోవడానికి మరికొందరూ ఇలా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెదేపా నాయకులు అన్నారు. శుక్రవారం వీరు ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దారు రమాదేవిని కలిసి సమస్యను తెలియజేశారు. కార్డులను సరిదిద్దుకోవడానికి నిరుపేదలు హైదరాబాదు, బెంగుళూరుకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైనా వాటిని పొందలేక పోతున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించడానికి పట్టణంలో ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదుకోవాలని విన్నవించారు. దీనిపై వారు స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని చెప్పారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టరు మస్తాన్ యాదవ్, అంజి, హనుమంతు పాల్గొన్నారు.

రహదారులు అధ్వానం

పెద్ద పప్పూరు మండల కేంద్రంలో సుంకులమ్మ ఆలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వెళ్లే రహదారి మురుగునీటి కూపంలా మారింది. కాలనీలో మురుగు కాలువలు లేక కొందరు ఇళ్ల ఎదుట మురుగు ప్రవహించకుండా, దారి మధ్యలో వెళ్లేలా సిమెంట్‌తో అడ్డుకట్టలు వేశారు. దీంతో ద్విచక్ర వాహనదారులు, కాలినడకన వెళ్లేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. మురుగునీటి కాలువలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై ఉప ఎంపీడీవో సురేష్‌ను వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. **-న్యూస్‌టుడే, పెద్దపప్పూరు**

బాధితుడికి ఆర్థికసాయం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ రమేష్ కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో లయన్స్ క్లబ్ సభ్యులు అతడికి రూ.25వేల ఆర్థికసాయం అందించినట్లు అధ్యక్షులు సంజీవరెడ్డి తెలిపారు. బాధితునికి అందించాలని సీఐ శివగంగాధర్‌రెడ్డికి నగదు అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రాజానాయుడు, మహమ్మద్ రఫీ, అనురాధ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

పంట పొలంలో ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ తదితరులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గార్లదిన్నె, జంబులదిన్నె గ్రామాల్లో జరుగుతున్న ఏపీఏఐఎంఎస్ ఫార్మర్ యాప్ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఏడీఏ పొలాలను పరిశీలించారు. రైతులే స్వయంగా వారి చరవాణిలో ప్లేస్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకొని నమోదు చేసుకోవాలని కర్షకులకు తెలియజేశారు. వ్యవసాయానికి సంబంధించిన సమాచారం యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, ఏఈవో సూర్య హరిబాబు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రూ. 3 లక్షల విలువైన గొర్రెలు అపహరణ

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరులోని నెట్టికల్లుకు చెందిన గొర్రెల మందను దుండగులు అపహరించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పేటశివాలయం వెనక ప్రాంతంలో ఉన్న 25గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. వాటి విలువ సుమారు రూ.3లక్షల మేర ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో తెలిపాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

ప్రజాసమస్యలు సకాలంలో పరిష్కరిస్తాం

ప్రజా దర్బార్‌లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బుక్కరాయ సముద్రం, న్యూస్‌టుడే: ప్రజా దర్బారల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆరు మండలాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు ఇళ్ల పట్టాలు, దీర్ఘకాలికంగా నెలకొన్న భూ సమస్యలపై ఫిర్యాదులు అందాయన్నారు. బయన్నపేట గ్రామ శివారులో కొందరు వ్యక్తులు అక్రమంగా కొండను తొలిచి రాళ్లను తరలిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. మహిళలు రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సర్వే పనుల పరిశీలన

యాడికి, న్యూస్‌టుడే: మండలంలోని కుందనకోట వద్ద విద్యుత్తు ప్రాజెక్టు సంబంధించిన భూముల సర్వే పనులను శుక్రవారం సర్వే, భూదస్త్రాల అసిస్టెంట్ డైరెక్టర్ రూప్లా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమలపాడు, కుందనకోట గ్రామాల సమీపంలో ఇది వరకే ప్రాజెక్టుకు 300 ఎకరాల దాక భూమిని రెవెన్యూ అధికారులు అప్పగించారు. ఈ భూములను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ భూములను క్షుణ్ణంగా సర్వే చేస్తూ, పనులను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డికి సూచించారు. ఏపీ జెన్కో డీఈలు ఆంజనేయులు, రవికుమార్, సర్వేయర్ శేషసాయి, సర్వేయర్లు మౌలాలి, సాకెత్, చంద్ర పాల్గొన్నారు.

నెట్టికంటి శిల్పాకృతుల పరిశీలన

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయాభివృద్ధిలో భాగంగా శిల్పాకృతులను శుక్రవారం కర్నూలు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ గురు ప్రసాద్ పరిశీలించారు. ఉప కమిషనర్‌కు ఆలయా ఈవో విజయ రాజు జరుగుతున్న పనులు వివరించారు. అంజన్న చిత్రపటాన్ని ఈవో ఉపకమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఆలయాధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, NO. 5024636P Rank Rifleman **A. Naresh** serving in 20 Assam rifles, permanent resident of Kallur (R.S) post office Kallur (R.S), Garladinne Mandal, Anantapur District, Andra Pradesh-515774 took oath and solemnly affirmed vide affidavit dtd.13-31-2017 before the oath commissioner (judicial) Andra Pradesh that after my marriage, i had wrongly submitted the surname of my wife (NOK) as A. Yamuna with her date of birth as 01-01-1999 and the same hed been recorded in my service records. Her currect name and date of birth should be **Singanamala Yamuna** and **10-04-1999** respectively.

శ్రీ బొలికొండ రంగనాథస్వామి దేవస్థానము

తొండపాడు (V), గుత్తి (M), అనంతపురము (జిల్లా),

పై దేవస్థానమునకు 1) అన్నదానమునకు సరుకులు, 2) కూరగాయలు, 3) గ్యాస్, 4) వంట చెరకు, 5) ఎలక్ట్రికల్ గూడ్స్, 6) మినరల్ వాటర్ సప్లయ్, 7) ఆహ్వాన పత్రికలు, బుక్‌లెట్స్, వాల్‌పోస్టర్స్, 8) పందిర్లు, క్యూలైన్, 9) ఎలక్ట్రికల్ డెకరేషన్, 10) సప్లయర్ సామన్లు, 11) JCB పనులు, 12) పారిశుధ్య పనులు చేయుటకు లేబర్స్, 13) అన్నదానమునకు వంట మనిషి, 14) ఫ్లవర్ డెకరేషన్, 15) మట్టి తోలుటకు, 16) సున్నం పూతలు, 17) స్వామి వారికి వస్త్రములు సరఫరా చేయుటకు కొటేషన్లు ఆహ్వానించడమైనది. కావున ఆసక్తి కలవారు తమకొటేషన్స్‌ను 16-1-2026వ తేది లోపల దేవస్థాన కార్యాలయమునందు సమర్పించవలెను ఇతర వివరములకు సంప్రదించవలసిన నెంబరు: 9000381286

ఇట్లు: కార్యనిర్వహణాధికారి

చికిత్స పొందుతూ రైతు మృతి

నార్పల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చామలూరు గ్రామానికి చెందిన రైతు ఆంజినేయులు మంగళవారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గుర్తించిన స్థానికులు కర్నూలులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

13న రేకులకుంటలో గ్రామ దేవర

బుక్కరాయసముద్రం: ఈ నెల 13న మంగళవారం రేకులకుంట గ్రామంలో పెద్దమ్మతల్లి దేవర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. 56ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ జాతరను చేస్తున్నామని వివరించారు. సోమవారం రాత్రి నుంచే గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలిరావాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఆకలి తీరుస్తూ.. ఆదర్శంగా నిలుస్తూ

భోజనాన్ని అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ఆసుపత్రులకు వచ్చే రోగులకే కాకుండా వారి సహాయకులకు, పల్లెల నుంచి వచ్చిన నిరుపేదల ఆకలిని తీర్చడానికి గుంతకల్లు లయన్స్ క్లబ్ సభ్యులు వారి వంతు కృషిచేస్తున్నారు. ఇందుకు అయ్యే ఖర్చును సభ్యులే కాకుండా పలువురు దాతలు సాయం చేస్తున్నారు. పట్టణంలోని క్లబ్‌లో 60 మంది వరకు సభ్యులున్నారు. అలాగే వారు కంటి పరీక్షల శిబిరాలను, క్యాన్సర్‌పై అవగాహన సదస్సులు, మొక్కల పెంపకం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పేదలకు భోజనం అందజేస్తూ..

క్లబ్ ఆధ్వర్యంలో గత ఏడాది జూన్ నుంచి ప్రతి ఆదివారం పేదలకు ప్రభుత్వాసుపత్రి సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన శిబిరం ఏర్పాటు చేసి భోజనాన్ని అందజేస్తున్నారు. ఈనెల 3నుంచి 11వ రకు ప్రతి రోజూ భోజనాన్ని అందిస్తామని తెలిపారు. వంటలు వండి శిబిరానికి రోజు మధ్యాహ్నం పంపిణీ చేస్తున్నారు. అలాగే క్లబ్ చెందిన సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ 100మందికి పైగా భోజనాన్ని అందజేస్తున్నారు.

సేవల్లోనే సంతృప్తి

- ఖాజా గరీబున్ నవాజ్, అధ్యక్షుడు, లయన్స్ క్లబ్

నిరుపేదలకు భోజనం పెట్టడం మాకు సంతోషంగా ఉంది. ప్రజల ఆశీర్వాదాలతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయి. రాబోయే రోజుల్లో ఏడాది పొడవునా పేదలకు భోజనాన్ని అందించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. దాతల తోడ్పాటును కోరుకుంటున్నాం. కార్యక్రమంలో సభ్యులందరూ తమవంతు సాకారం అందిస్తున్నారు.

కన్నీటి వీడ్కోలు

నిగర్వి, నిరాడంబరులు, స్నేహశీలి,
ఉదార హృదయులు శ్రీ తలారి రామలింగప్ప
గారి ఆకస్మిక మరణం మాకు తీరని లోటు.
దైవసన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో.. ఇట్లు

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

కీ॥శే॥ శ్రీ తలారి రామలింగప్ప గారు
రియల్‌ఎస్టేట్ & గాయత్రి ఫంక్షన్ హాల్
గుంతకల్లు
మరణం: 09-01-2026

అంత్యక్రియలు: గుంతకల్లు టౌన్,
మా స్వగృహం పక్కన ఉన్న మామిడి తోట
నందు 10-01-2026 శనివారం
ఉదయం 10.30 గంటల నుండి జరుగును.

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

సాధనలో పాల్గొన్న పోలీసులు

ఫైరింగ్‌లో పోలీసుల సాధన

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మొబిలైజేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏఆర్ పోలీసు బలగాలకు శుక్రవారం మన్నీల గ్రామం వద్దనున్న ఫైరింగ్ రేంజ్ మైదానంలో ఫైరింగ్‌పై సాధన నిర్వహించారు. డీఎస్పీ నీలకంఠేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో ఆయుధాల వినియోగం, లక్ష్య సాధన, భద్రతా చర్యలపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు.

నగరంలో చిరంజీవి అభిమానుల సందడి

అభిమానిని సన్మానిస్తున్న టీసీ వరుణ్, భవాని రవికుమార్

కమలానగర్: నగరంలో హీరో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు సందడి చేశారు. 12న చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్' చిత్రం విడుదల సందర్భంగా మూవీ టికెట్‌ను పొందటానికి వేలం నిర్వహించారు. అఖిలభారత చిరంజీవి యువత, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ పాల్గొన్నారు. మొదటి టికెట్ తేజరాయల్ రూ.లక్ష 15 వేలు, రెండో టికెట్ హుసేన్ రూ.30 వేలు, మూడో టికెట్ తరాజ్ బాషా రూ.10 వేలకు సొంతం చేసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: హౌసింగ్ బోర్డు ఎల్ఐజీ బస్టాప్ వద్ద మురుగు కాలువపై శ్లాబ్ లేక ఇబ్బందిగా ఉంది. - వెంకట శ్రీనివాసులు
సమాధానం: పరిశీలించి శ్లాబ్ వేయిస్తాం
సమస్య: హౌసింగ్ బోర్డులో కుక్కల బెడద అధికంగా ఉంది. - ప్రశాంత్
సమాధానం: నగరంలోని అన్ని ప్రాంతాల్లో శునకాల తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది.
సమస్య: సోమనాథ్ నగర్ వంతెన నుంచి తపోవనానికి వెళ్లే దారి అధ్వానంగా ఉంది. - షణ్ముఖ నాయుడు
సమాధానం: పనులు ప్రారంభించాలని గుత్తేదారునికి ఆదేశిస్తాం.
సమస్య: మున్నానగర్‌లో మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వస్తోంది. - శ్రీనివాస్
సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. - అంజయ్య ఎంహెచవో, షాకీర్ ఈఈ - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

ప్రింటర్లు వచ్చేశాయ్.. కంప్యూటర్లే రాకున్నాయ్!

ప్రింటర్లను సచివాలయాలకు తీసుకెళ్తున్న సిబ్బంది

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలోని సచివాలయాలకు ప్రింటర్లు సరఫరా ప్రారంభమైంది. కంప్యూటర్లు వస్తే పూర్తిగా సమస్య తీరినట్లు అవుతుంది. సచివాలయాలు ఏర్పాటు అయిన తొలినాళ్లలో అందజేసినవి కావడంతో అవి పని చేయక మూలన పడ్డాయి. ప్రింటర్లు లేక సచివాలయాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈనాడులో 'పని చేయని ప్రింటర్లు..సచివాలయాల్లో తిప్పలు' శీర్షిక కథనం ప్రచురించిన విషయం విదితమే. స్పందించిన కమిషనర్ బాలస్వామి సమస్య ఎక్కువగా ఉన్న సచివాలయాలకు ప్రింటర్లు అందించారు.

రెండు విడతల్లో 31 సచివాలయాలకు..

నగరంలో మొత్తం 74 సచివాలయాలు ఉన్నాయి. ఇందులో నగరపాలక ఆధ్వర్యంలో 8 సచివాలయాలకు ఒక్కొక్కటి రూ.16 వేలు చొప్పున రూ.1.28 లక్షలు వెచ్చించి ప్రింటర్లు అందజేశారు. మరో 23 సచివాలయాలకు ఒక్కో ప్రింటర్‌కు రూ.24 వేలు వెచ్చించి రూ.5.52 లక్షలతో గ్రామ సచివాలయాల విభాగం నుంచి అందించారు. సచివాలయాల నుంచి ప్రజలకు 340 రకాల సేవలు అందిస్తున్నారు. ప్రజలు ఆయా సేవలకు రుసుములు చెల్లిస్తున్నా ప్రింటర్లు, స్కానర్లు లేకపోవడంతో బయటకు వెళ్లి జిరాక్స్ తీసుకోవాలంటే లబ్ధిదారులు ఇబ్బందులు పడేవారు. సమస్య తీరడంతో వారికి ఊరట కలగనుంది.

మూలకు చేరిన మానిటర్లు

నగరంలోని పలు సచివాలయాల్లో కంప్యూటర్లు పని చేయక సీపీయూలు, మానిటర్లు మూలన పడేశారు. కొన్ని సచివాలయాల్లో కనీసం ఒక్కటి కూడా సక్రమంగా పని చేయకపోవడం లేదు. కౌశల్ ద్వారా పలువురు నిరుద్యోగులకు ఉదయం, సాయంత్రం గంట సేపు శిక్షణ ఇస్తుండటంతో సచివాలయ ఉద్యోగులు వాటిని ఉపయోగించుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది. చాలా సచివాలయాల్లో ఒకటి, రెండు పని చేస్తున్నా శిక్షణ ఇచ్చే సమయంలో ప్రజలకు సేవలు అందడం లేదు. అదనంగా ఉంటేనే ఉపయుక్తంగా ఉంటుంది. సచివాలయానికి వచ్చేవారికి కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేదు. పలు సచివాలయాల్లో మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఉండడం లేదు. సచివాలయాల్లో స్టేషనరీ సరఫరా లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు.

వివేకానందుడి బోధనలు అనుసరణీయం

నాగమల్లి ఓబులేసును సన్మానిస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారులు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద బోధనలు యువత అనుసరించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఆన్‌సెట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం యువజనోత్సవాలు నిర్వహించారు. ప్రధానవక్తగా హాజరైన జైకిసాన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు హాజరయ్యారు. వైస్‌ప్రిన్సిపల్ సహదేవుడు, ఎన్ఎస్ఎస్ అధికారులు విష్ణుప్రియ, నాగభూషణ, సుగప్ప, బాలాజీనాయక్, బృంద, నాగార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పింఛను వ్యాలిడేషన్ యాక్ట్ రద్దుకు డిమాండ్

నిరసనలో విశ్రాంత ఉద్యోగులు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: పింఛను వ్యాలిడేషన్ చట్టం అమలు ఉపసంహరణ, 2026 జనవరి ఒకటి తేదీ నుంచి పే కమిషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థల విశ్రాంత ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘాల పిలుపు మేరకు స్థానిక బీఎస్ఎన్ఎల్, తపాలా శాఖ ప్రధాన కార్యాలయం ఆవరణలో శుక్రవారం విశ్రాంత ఉద్యోగులు ధర్నా చేశారు. విశ్వనాథ్, పద్మనాభచారి, శ్రీధర్‌బాబు, వన్నప్ప, సుధాకర్, నాగభూషణం పాల్గొన్నారు.

తెరుచుకున్న కామన్ సర్వీసు కేంద్రం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని అశోక్‌నగర్ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన డిజి-లక్ష్మి కామన్ సర్వీసు కేంద్రం ఎట్టకేలకు తెరిచారు. శుక్రవారం ఈనాడులో 'ప్రయోగాత్మక కేంద్రం..ఆరంభ శూరత్వం!' శీర్షిక కథనం ప్రచురించిన విషయం విదితమే. స్పందించిన కమిషనరు బాలస్వామి, మెప్మా పీడీ విశ్వజ్యోతి నగరపాలక మెప్మా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తెరుచుకునేలా చర్యలు తీసుకున్నారు.

ముందస్తు సంబరం.. తాకింది అంబరం

అనంత సాంస్కృతికం: నగరంలోని హరిహర దేవాలయంలో శుక్రవారం లలితా పరమేశ్వరీ మహిళామండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయి. రమ్యకృష్ణ (ప్రథమ), ఉమామహేశ్వరి (ద్వితీయ), సుధామణి (తృతీయ) విజేతలుగా ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఏపీ గ్రామీణబ్యాంకు విశ్రాంత సీనియర్ మేనేజర్ వాణి, విశ్రాంత మేనేజర్ పద్మావతి న్యాయ నిర్ణేతలుగా హాజరై విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

ఎస్కేయూ: విజయనగర న్యాయ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు, బొమ్మల కొలువులు, గంగిరెద్దులు, గోపూజ, కోలాటం, హరిదాసులు, భోగిపళ్ల తదితర కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ నిఖిలేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రచార్, మహేష్, వాసవి, లత, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రుద్రంపేట: రుద్రంపేట సమీపంలోని పీవీకేకే డిప్లొమా కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా ముగ్గుల పోటీలు, భోగి మంటలు, పిండి వంటల తయారీ, గాలి పటాలు, గ్రామీణ ఆటలు విద్యార్థినులు ఉత్సాహంగా జరుపుకొన్నారు. ముఖ్య అతిథిగా ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్ పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ వైభవ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

రుద్రంపేట: రంగవల్లి తీర్చిదిద్దుతున్న విద్యార్థినులు

బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: బ్యాంకుల ద్వారా వెలుగు సంఘం సభ్యులు పొందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు ఏజీఎం రాథోడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఏజీఎం శ్రీనివాసులు, ఏల్డీఎం నరేష్‌రెడ్డి, చీఫ్ మేనేజర్ గురుమూర్తి, ఏపీఎం పద్మావతి పాల్గొన్నారు.

సీఎం సార్.. బిల్లులు మంజూరు చేయండి

కమలానగర్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా గుత్తేదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని జిల్లా కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్ కోరారు. సీఎం కాంట్రాక్టర్లకు సంక్రాంతి కానుకగా పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరినట్లు ఆయన ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పోలీసులు నగరంలో పలుచోట్ల అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నగరంలోని పాతూరు అమ్మవారి శాలలో వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. అలాగే ఆర్ట్స్ కళాశాలలోనూ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ వెంకటేశ్ నాయక్, వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

నగరంలో నేడు

అనంత సాంస్కృతికం: నగరంలోని పాతూరు శ్రీశృంగేరి శారదా పీఠం దత్తాత్రేయ స్వామి దేవస్థానంలో ఈనెల 10న శనివారం ఉదయం 9 గంటలకు విష్ణుసహస్ర నామ పారాయణం, శ్రీనివాస కల్యాణం జరుగుతుందని గురు దత్త భక్త బృందం సభ్యులు తెలిపారు. ధనుర్మాసం పురస్కరించుకుని వైష్ణవ సంఘం సహకారంతో తిరుప్పావై పారాయణం జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు.

అలంకరణలో గాయత్రీమాత

ఆలయానికి వైదిక శోభ

అనంత సాంస్కృతికం: నగరంలోని హౌసింగ్‌బోర్డు శ్రీనివాస కల్యాణ మండపం సమీపాన ఉన్న గాయత్రి ఆలయంలో శుక్రవారం పలు ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడి ఆధ్వర్యంలో అర్చక బృందం పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పంచామృతాభిషేకం నిర్వహించి మంత్రపుష్పం, అష్టోత్తరం చేశారు.

భక్తి శ్రద్ధలతో కోటి కుంకుమార్చన

అనంత సాంస్కృతికం: స్థానిక మారుతి నగర్ కోదండ రామాలయంలో శుక్రవారం శ్రీలలిత పరమేశ్వరీ దేవి కోటి కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో జరిగింది. పెంచలకోన మణిద్వీప మహా సంస్థానం వ్యవస్థాపకురాలు విజయేశ్వరిదేవి మాత సూచనల మేరకు లలితా సహస్ర నామ కోటి కుంకుమార్చన నిర్వహించారు. వెయ్యి నామాల బీజాక్షరాలతో శాస్త్రోక్తంగా జరిపారు.

కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గౌతమి : **అఖండ-2,** నీలిమ : **అవతార్ ఫైర్ అండ్ యాష్,** గౌరి, గాయత్రి, త్రివేణి, తేజస్విని,తరంగిణి, ఎస్వీ సినిమా, శాంతి, సుధా : **రాజా సాబ్**

బోర్డు వాలింది.. ప్రమాదమే మిగిలింది

అనంతపురం- గుత్తి జాతీయ రహదారిలోని బల్లా కన్వెన్షన్ హాలు ముందు యూటర్న్‌లో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతమని పోలీసులు గుర్తించారు. ప్రమాద తీవ్రత తెలిసేలా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. యూటర్న్ తీసుకునే సమయంలో ఇటీవల ఓ భారీ వాహనం బోర్డును బలంగా ఢీకొనడంతో వాలిపోయింది. ఇదే దారిలో పోలీసులు, మంత్రుల కాన్వాయ్ తిరుగుతున్నా ఎవరు పట్టించుకోలేదు. హెచ్చరిక బోర్డును సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాంనగర్(అనంతపురం)

నీరు పట్టుకునేదెలా.. తాగేదెలా?

అనంతపురం గ్రామీణ ఆకుతోటపల్లి పంచాయతీ పరిధిలోని చిన్నకుంట గ్రామంలో మురుగునీటిలో తాగునీటి కుళాయి ఉంది. కుళాయి చుట్టూ పాచి పట్టి మురుగు నిల్వ ఉండడంతో అధ్వానంగా మారింది. తాగునీటి ట్యాంక్‌ను శుభ్రం చేయకపోవడంతో నీరు దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తాగునీటి ట్యాంక్‌ను, పరిసరాలను శుభ్రం చేయించాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాప్తాడు

కూలుతున్నా.. పట్టదా

నగరంలోని 50వ డివిజన్‌లో హెచ్చెల్సీ కాలనీ పరిధిలో ప్రధాన గేటుకు ఎడమవైపున విద్యుత్తు నియంత్రిక పక్కన విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేశారు. ఇక్కడ కొన్నేళ్ల నుంచి విద్యుత్తు స్తంభం పూర్తిగా రహదారి వైపునకు పూర్తిగా ఒరిగింది. ఈ దారిలో ప్రభుత్వ కార్యాలయాలకు అధికారులు వెళ్తున్నా పట్టించుకోవడం లేదు. విద్యుత్తు స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాంనగర్(అనంతపురం)

ఆటోడ్రైవర్ ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నగరంలోని ప్రియాంకనగర్‌కు చెందిన ఉప్పర రామకృష్ణ (59) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసై నిత్యం మద్యం తాగుతుండడంతో కాలేయం దెబ్బతిని ఆరోగ్యం క్షీణించింది. పలు చోట్ల చికిత్స చేయించుకున్నా తగ్గక పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కోడలు గుర్తించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మద్యం మత్తులో గొడవ.. ఒకరి మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఇరువురి మధ్య జరిగిన గొడవలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు మేరకు చంద్రబాబుకొట్టాలకు చెందిన తలారి ఆంజనేయులు (55) కొన్నేళ్లుగా పాతూరులోని ఓవర్‌హెడ్ ట్యాంకు వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అదే ట్యాంకుకు వంశీ అనే యువకుడు పొరుగు సేవల కింద వాటర్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి ట్యాంకు పరిసరాల్లో ఇద్దరు పూటుగా మద్యం తాగారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగి తారస్థాయికి చేరడంతో వంశీ...ఆంజనేయులుపై బండరాయితో దాడి చేశాడు. తలకు తీవ్ర గాయం కావడంతో క్షతగాత్రున్ని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విపణిలోకి సరికొత్త విద్యుత్తు వాహనాలు

కార్లను చూపుతున్న సీఈఓ ఆదిత్య మాచాని, సెల్స్ జీఎం వంశీకృష్ణ

కమలానగర్, న్యూస్‌టుడే: నేటి తరానికి అనువైన, వినియోగదారులు మెచ్చేలా విపణిలోకి సరికొత్త మహీంద్రా ఎక్స్‌యూవీ7ఎక్స్‌ఓ, ఎలక్ట్రిక్ వాహనమైన ఎక్స్‌ఈవీ9ఎస్‌లను తీసుకువచ్చామని మహీంద్రా షోరూమ్ సీఈఓ ఆదిత్య మాచాని, సెల్స్ జీఎం.వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం షోరూమ్‌లో వారు జ్యోతి ప్రజ్వళన చేసి కార్లను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహీంద్రా ఎక్స్‌యూవీ7ఎక్స్‌ఓ 7 రంగులలో రూ.13.66 లక్షల నుంచి లభిస్తుందని, ఎక్స్‌ఈవీ9ఎస్ 6 రంగుల్లో రూ.19.95 లక్షల నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు.
★ అనంతపురానికి చెందిన ఎంజీ బ్రదర్స్ కియా ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో కియా న్యూసెల్టోస్‌ను విపణిలోకి ప్రవేశపెట్టారు. దీనిపై ఎంజీ బ్రదర్స్ సీఈవో ఆదిత్య మాచాని మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్, మాన్యువల్ అండ్ ఆటోమేటిక్ వేరియంట్లలో 10 రంగుల్లో లభిస్తుందని ఎక్స్ షోరూం ధర రూ.10.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుందని వివరించారు.

రామ్‌రాజ్ షోరూమ్ ప్రారంభం

షోరూమ్ ప్రారంభిస్తున్న దగ్గుపాటి ప్రసాద్

కమలానగర్, న్యూస్‌టుడే: నగరంలోని సరోజిని రోడ్డులో రామ్‌రాజ్ బట్టల షోరూమ్‌ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. రామ్‌రాజ్ కాటన్ ఫౌండర్, ఛైర్మన్ కె.ఆర్. నాగరాజన్ ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే ను ఛైర్మన్ నాగరాజన్ సన్మానించారు.

తపాలా జీవిత బీమాకు విశేష స్పందన

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: తపాలా జీవిత, గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం పలువురిని ఆకట్టుకుంటోందని తపాలా శాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక పోలీసు శాఖ సముదాయం, సమావేశ మందిరంలో జరుగుతున్న మిల్లెట్స్ మేళాలో తపాలాశాఖ బీమా పథకాలపై ప్రచారం నిర్వహిస్తోంది. బీమా సంకల్ప్ 2.0 మెగా డ్రైవ్‌లో రూ.1.84 కోట్లు ప్రీమియం, లక్ష్య సాధనలో 147 శాతం సాధించి రాష్ట్రస్థాయిలో అనంతపురం డివిజన్‌కు మూడో స్థానం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎంపీడీవో దివాకర్ తదితరులు

రాంనగర్ (అనంతపురం): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గ్రామీణ ఎంపీడీవో దివాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎ.నారాయణపురం పంచాయతీలోని పాపంపేటలో రూ.75 లక్షలతో మూడు సీసీరోడ్లు, మూడు మురుగు కాలువల నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈవోఆర్డీ వెంకట్‌నాయుడు, ప్రత్యేకాధికారి సురేష్, బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీదేవి, నాయకులు గోవిందరాజులు, సాలమ్మ, రామాంజినమ్మ పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలపై వెంటనే స్పందించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎక్కడ విద్యుత్తు సమస్యలు వచ్చినా వెంటనే స్పందించాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్ సూచించారు. పి.కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న విద్యుత్తు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు.

'హామీల అమలుపై ప్రశ్నిస్తే కేసులా'

నిరసన తెలుపుతున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ఎన్నికలకు ముందు విద్యార్థి, యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై కేసులు నమోదు చేస్తారా? అంటూ పలు సంఘాల నాయకులు ప్రశ్నించారు. విద్యార్థి నాయకులపై రౌడీషీటు ఓపెన్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఐక్య విద్యార్థి యువజన సంఘాల నాయకులు నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సంక్రాంతి కానుకలు ఇవ్వాలి: సీపీఎం

గడియార స్తంభం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం శ్రేణులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికీ సంక్రాంతి కానుకలు ఇవ్వాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం నగరంలోని గడియార స్తంభం వద్ద నిరసన తెలిపారు. నాయకులు ముర్తుజా, వలి, ఇర్ఫాన్‌లు మాట్లాడుతూ పండగ నేపథ్యంలో ప్రతి కుటుంబానికి నిత్యావసర సరకులు ప్రభుత్వం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.

పేదరిక నిర్మూలనకే ప్రభుత్వం ప్రాధాన్యం

తపోవనం (అనంత గ్రామీణం): పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని డీసీఎంఎస్ అధ్యక్షుడు నెట్టెం వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం రాజీవ్‌కాలనీ పంచాయతీలోని పేదలకు డీసీఎంఎస్ ద్వారా దుప్పట్లు పంపిణీ చేశారు. జి.మహమ్మద్ రఫీ, సత్యనారాయణరెడ్డి, సర్పంచి డి.ఆశాబీ, పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలిరండి

ఆర్కేనగర్ (అనంతపురం): ఈ నెల 18న తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో జరిగే సీపీఐ శత సంవత్సరాల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీశ్ పిలుపునిచ్చారు.

తెదేపా బలోపేతానికి కలిసి పనిచేద్దాం: ఎంపీ

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: తెదేపాను మరింత బలోపేతం చేసేందుకు అంతా కలిసికట్టుగా పనిచేద్దామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా తెదేపా కార్యాలయానికి వచ్చిన ఎంపీ కొత్తగా ఎన్నికైన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పూలనాగరాజుకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వివిధ ప్రజా సంఘాలు, పార్టీ నాయకులు అధ్యక్షుడు పూలనాగరాజుకు అభినందనలు తెలిపారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

వెంకటేశ్వరస్వామి పేరిట స్థలాన్ని మార్చండి

రాంనగర్(అనంతపురం) : చిన్నంపల్లిలో పురాతన పుట్టశిల వెంకటేశ్వరస్వామి దేవాలయానికున్న స్థలాన్ని వెంకటేశ్వరస్వామి పేరు మీద మార్చాలని సర్పంచి మారినేని శివశంకర్ కోరారు. శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆర్టీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలి

కమలానగర్: ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని దండోరా, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు అక్కులప్ప పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా తెదేపా అధ్యక్షుడు, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజును పార్టీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు.

వాసవీమాత గ్రామోత్సవం

అనంత సాంస్కృతికం: వాసవీ దీక్ష మాలధారణ పురస్కరించుకొని నగరంలోని కొత్తూరు కన్యకాపరమేశ్వరీ దేవి నగరోత్సవం శుక్రవారం మనోహరంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక రథంలో అమ్మవారిని కొలువుదీర్చి ఉత్సవాన్ని ప్రారంభించారు.

పారిశుద్ధ్య కార్మికుల తొలగింపు ఆపాలి

కోవూరునగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల తొలగింపును వెంటనే నిలుపుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ తెలిపారు. ఏజెన్సీ సూపర్‌వైజర్ చేసిన దాడిలో గాయపడి సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న కార్మికురాలు నల్లమ్మను ఆయన శుక్రవారం పరామర్శించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.వి. నాయుడు, నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి ముత్తుజా, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, కార్మికులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎస్.కె.యు అడ్మిన్ శాఖ, అనంతపురము.

స్థిరాస్తి విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) & హామీదారు(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్.కె.యు అడ్మిన్ శాఖ కు రావాల్సిన బకాయి **రూ.4,13,75,080.37/- (రూపాయలు నాలుగు కోట్ల పదమూడు లక్షల డెబ్బై ఐదు వేల ఎనభై మరియు ముప్పై ఏడు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదనంతర వడ్డీ ఛార్జీలు మరియు వ్యయాల రాబట్టుకొనుటకు **28.01.2026** తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"ఏది అక్కడ ఉన్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలముగా ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలుపబడినవి.

ఋణగ్రస్తులు, కో-అప్లికెంట్ మరియు గ్యారంటారు/లు

1. శ్రీ బోయపాటి మహేష్, ఫార్మ్ చిరునామా/రిజిష్టర్డ్ కార్యాలయము: సర్వే నెం.424-1 & 424-2,అనంతసాగరం గ్రామము, మాల్యవంతము పంచాయితీ, బత్తలపల్లి మండలము, అనంతపురము జిల్లా, ఆంధ్రప్రదేశ్. నివాస చిరునామా: తండ్రి శ్రీ బోయపాటి గోపాల్, డోర్.నెం.3-18, ఎల్.ఐ.సి కాలని, అనంతపురము.
2. శ్రీ బోయపాటి గోపాల్, డోర్.నెం.3-18, ఎల్.ఐ.సి కాలని, అనంతపురము.
3. శ్రీమతి బోయపాటి అన్నపూర్ణ, భర్త: శ్రీ బోయపాటి గోపాల్, డోర్.నెం.3-18, ఎల్.ఐ.సి కాలని, అనంతపురము.

ఆస్తి వివరములు

ఆస్తి నెం.1: అనంతపురము, సర్వే నెం.435/2, వార్డు నెం.3 ప్లాటు నెం.36, డోర్.నెం.3/18-2, జె.ఎన్.టి.యు కాలేజ్ దగ్గర, కస్తూరి ఫార్మసీ కళాశాల వైపుగా, ఎల్.ఐ.సి కాలనీలో 24.37 సెంట్ల విస్తీర్ణము ఉన్న నివాస స్థలము మరియు భవనము. ఈ ఆస్తి శ్రీ బోయపాటి గోపాల్, తండ్రి: శ్రీ బి. అచ్చప్పకు చెందినది. దీనికి హద్దులు: ఉత్తరము: ఎమ్.ప్రీతికి చెందిన స్థలం, దక్షిణము: 30 అడుగుల రోడ్డు, తూర్పు: సర్వే నెం.435-3 నందు బి. గోపాల్‌కు చెందిన స్థలం, పడమర: సర్వే నెం.434-2 నందు బి. మహేష్ కు చెందిన స్థలం. **కొలతలు: విస్తీర్ణము:24.37 సెంట్లు. ఆస్తి నెం.2:** 2.అనంతపురము, సర్వే నెం.434/2, వార్డు నెం.3 ప్లాటు నెం.35, డోర్.నెం.3/18, జె.ఎన్.టి.యు కాలేజ్ దగ్గర, కస్తూరి ఫార్మసీ కళాశాల వైపుగా, ఎల్.ఐ.సి కాలనీలో 7.70 సెంట్ల విస్తీర్ణము ఉన్న నివాస స్థలము మరియు భవనము. ఈ ఆస్తి శ్రీ బోయపాటి మహేష్, తండ్రి:బోయపాటి గోపాల్‌కు చెందినది. దీనికి హద్దులు: ఉత్తరము: ప్లాటు నెం.35 నెంబరు నందలి మిగిలిన స్థలము, దక్షిణము: 30 అడుగుల రోడ్డు, తూర్పు: సర్వే నెం.435/1,2,3, సందలి స్థలము, పడమర:40 అడుగుల రోడ్డు, **కొలతలు: విస్తీర్ణము:7.70 సెంట్లు. ఆస్తి నెం.3:** 3.అనంతపురము, సర్వే నెం.435/3, ప్లాటు నెం.35, డోర్.నెం.3/18, ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డు, కస్తూరి ఫిజియోథెరపి కళాశాల దగ్గర, పాత కుమార్ పెన్సిల్ ఫ్యాక్టరి దగ్గర, ఎల్.ఐ.సి కాలనీలో 8.75 సెంట్ల విస్తీర్ణము ఉన్న నివాస స్థలము. ఈ ఆస్తి శ్రీ బోయపాటి గోపాల్, తండ్రి: శ్రీ బి. అచ్చప్పకు చెందినది. దీనికి హద్దులు:ఉత్తరము:కృష్ణమూర్తిగారి భార్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణము:పాత కుమార్ పెన్సిల్ ఫ్యాక్టరి, తూర్పు: రోడ్డు, పడమర:సొంత ఆస్తి, **కొలతలు: విస్తీర్ణము:8.75 సెంట్లు.**
ఆస్తి నెం.4: అనంతపురము, సర్వే నెం.435/3, ప్లాటు నెం.36, డోర్.నెం.3/18, ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డు, ఎల్.ఐ.సి కాలనీలో 19 సెంట్ల విస్తీర్ణము ఉన్న నివాస స్థలము. ఈ ఆస్తి శ్రీ బోయపాటి గోపాల్‌కు చెందినది. దీనికి హద్దులు:తూర్పు: రోడ్డు, దక్షిణము: మేస్త్రి చిన్న మాదన్న ఇతరులకు అమ్మిన ప్లాటు, పడమర: దేవరపల్లి ఓబన్న ఇతరులకు అమ్మిన ప్లాటు, ఉత్తరము: క్రిష్ణమూర్తికి చెందిన ఖాళీ స్థలము. కొలతలు: విస్తీర్ణము: 19 సెంట్లు.
బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు: తెలిసినంత వరకు ఏమీలేవు.

వేలం తేది మరియు సమయము
28.01.2026 మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు.
(10 నిముషముల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)

రిజర్వు ధర:
Property 1:Rs.2,05,08,503 /-, Property 2 : Rs. 47,12,400/-, Property 3 : Rs. 60,24,375 /-, Property 4 : Rs. 1,68,62,130/-
చెల్లించవలసిన ధరావత్తు:
Property 1: Rs. 20,50,850/-, Property 2 : Rs. 4,71,240 /-, Property 3 : Rs. 6,02,437/-, Property 4: Rs. 16,86,213/-
ధరావత్తు చెల్లించడానికి ఆఖరు తేది:27.01.2026
సవివరమైన నియమ నిబంధనలకొరకు ఈ క్రింద తెలిపిన లింక్ ను రెఫర్ చేయవలెను. రిజిస్ట్రేషన్ తదితర వివరములకు సంప్రదించవలసిన వెబ్‌సైట్:**https://baanknet.com**
రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమములకు చూడవలసిన వెబ్‌సైట్: **https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx**
వేలం సంబంధిత ఏవేని ఇతర వివరములకు సంప్రదించవలసిన ఇ-మెయిల్: **ubin0815225@unionbankofindia.bank** or contact Mr. Siddartha P,Union Bank of India, SKU ADMIN Branch.
తేది: 06.01.2026 సం/-అధీకృత అధికారి,
ప్రదేశము: అనంతపురము. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఈనాడు అన్నమయ్య

సీటు దొరికితే పండగే

తిరుపతి రైల్వేస్టేషన్‌లో రద్దీ

సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో శుక్రవారం బస్సులు, రైళ్లలో రద్దీ విపరీతంగా పెరిగింది. వసతిగృహాల్లోని విద్యార్థులు సొంతూళ్లకు పయనమయ్యారు. రద్దీ ఒక్కసారిగా పెరగడంతో సీట్లు దొరక్క చాలామంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొందరు కిటికీల్లోంచి లోనికి దూరడం కనిపించింది.

– అన్నమయ్య బృందం

సూళ్లూరుపేట, వెంకటగిరి బస్టాప్ వద్ద పరిస్థితి

చిట్టి తల్లి

పుట్టుకే పోరాటం

☛ మందిరం ఎదుట దొరికిన ఆడ శిశువు

☛ మదనపల్లెలో వెలుగు చూసిన దారుణం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి

కళ్లు తెరిచిన చిన్నారికి
కళ్లు మూసుకున్న లోకంలో పుట్టుకాయె
ముక్కుపచ్చలారని దేహానికి
వణికించే చలిగాలులే దిక్కాయె
ఆడపిల్లగా పుట్టిన నేరానికి
అమ్మపాలు ఎరుగక ఆకలాయె
దిక్కులు చూసే పాపాయికి
దిక్కే లేదని తెలియకపాయె
అమాయకత్వం పూసిన నవ్వుకు
అమానుషత్వం పరిచయమాయె
పిడికిలి బిగించిన పసికందుకు
చెడిపోయిన సమాజంలో
పుట్టుకే పోరాటమాయె

మదనపల్లె మండలం కొండామారిపల్లె పంచాయతీ బాలాజీనగర్‌లో ఉదయం అయిదు గంటల ప్రాంతంలో చిన్నారి ఏడుపులు వినిపించడంతో గౌతమి అనే మహిళ పోలీసులకు సమాచారమిచ్చారు. గ్రామీణ ఠాణా సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీ కార్యకర్త గంగాదేవి ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిశువు పేగు కోసేందుకు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో మూడు గంటల పాటు చిన్నారిని పర్యవేక్షణలో ఉంచి వైద్యులు పరీక్షలు చేశారు. ఆరోగ్యంగా ఉందని నిర్ధారించి శిశుగృహ మేనేజర్ సుప్రియకు అప్పగించారు. ఈ ప్రాంతంలో కుక్కలు ఎక్కువని, ఇటీవల పురపాలిక సిబ్బంది తరలించకపోయి ఉంటే చిన్నారి పరిస్థితి ఏమయ్యేదోనని స్థానికులు ఆందోళన చెందారు. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ఎవరైనా కాన్పు అయ్యారా? అని వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది విచారణ చేపట్టారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు**

అక్రమాలు పట్టుకోరు..

కట్టుకున్నా ముట్టుకోరు!

☛ ప్రణాళిక విభాగంలో కాసుల వేట

పురపాలికల్లో భవన నిర్మాణాలు పట్టణ ప్రణాళిక విభాగం నియమ నిబంధనల ప్రకారం జరగడం లేదు. పట్టణాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలంటే పట్టణ ప్రణాళిక విభాగం సూచనలు పాటించాలి. అయితే భవన యజమానులు నిబంధనలను పక్కనపెట్టి వారి సొంత నిర్ణయాలతో నిర్మాణాలు చేపడుతున్నారు. పురపాలక సంఘం జారీ చేసిన ప్లాను ప్రకారం ఒక్క నిర్మాణం కూడా జరగడం లేదు. ఇలాంటి అక్రమ నిర్మాణాలను నియంత్రించకుంటే భవిష్యత్తులో ఇబ్బంది తప్పదు. రెండంతస్తుల భవనానికి అనుమతి ఉంటే బహుళ అంతస్తులు నిర్మించడం, కొంతమంది పట్టణ ప్రణాళిక అనుమతి లేకుండానే నిర్మాణాలు చేపట్టడం జరుగుతోంది.

న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం

మదనపల్లెలో నిర్మిస్తున్న బహుళ అంతస్తు భవనం

■ క్షేత్రస్థాయి నుంచి కార్యాలయం వరకు భారీ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. మాట వినని వారి దరఖాస్తుల్లో ఏదో ఒక కొర్రీ పెట్టి షార్ట్ ఫాల్ కేటగిరిలో చేర్చి ఇబ్బందులకు గురిచేయడం పరిపాటైంది.

■ పట్టణ ప్రణాళిక విభాగంలో నిబంధనల ప్రకారం 15 రోజుల్లోగా ప్లాను ఇవ్వాలి. గడువు ముగిసిపోతే షార్ట్‌ఫాల్ కేటగిరిలోకి పడేస్తారు. ఆ తర్వాత దరఖాస్తుదారు కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే. ముడుపులు చెల్లిస్తే కానీ పనులు జరగవని బాధితులు వాపోతున్నారు.

గాడి తప్పిన నిబంధనలు

మదనపల్లె, రాయచోటి, పుంగనూరుల్లో పురపాలక సంఘాలున్నాయి. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగం కీలకమైంది. మదనపల్లె, రాయచోటి పురపాలక సంఘాల్లో అక్రమ నిర్మాణాలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. పట్టణ ప్రణాళిక విభాగంతో పాటు సచివాలయాల్లో టౌన్‌ప్లానర్స్ ఉన్నా ఇలాంటి నిర్మాణాలు కట్టడి కాలేదు.

అనుమతులు ఇలా...

■ జిల్లాలో పట్టణాలు వేగంగా విస్తరిస్తున్నాయి. మదనపల్లెలో ప్రశాంత్‌నగర్, రెడ్డీస్ కాలనీ విస్తరణ, రెడ్డెప్ప నాయుడు కాలనీ, ఎస్బీఐ కాలనీల్లో అపార్టుమెంట్లు, బహుళ అంతస్తులు, డూప్లెక్స్ హౌస్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయి. రాయచోటి పురపాలికలో కొత్తపేట రోడ్డు, బోస్‌నగర్, కె.రామాపురం, కొత్తపల్లె, మాసాపేట, రవి హాల్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు.

■ మదనపల్లె సెలెక్షన్ గ్రేడ్ పురపాలక సంఘానికి జీ ప్లస్-2 స్థాయి భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చే అధికారం ఉంది. ఆ పైన నిర్మాణాలు చేపట్టాలంటే ఆర్డీ (పట్టణ ప్రణాళిక విభాగం) స్థాయి అధికారి లేదా పీకేఎం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ) అధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ■ మదనపల్లెలో వందల సంఖ్యలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా ఆ శాఖ అధికారులు కనీసం అభ్యంతరం తెలపలేని పరిస్థితి నెలకొంది. మదనపల్లెలో అనధికార నిర్మాణాలు 113, వ్యత్యాసంతో 235 నిర్మాణాలు చేపట్టినట్లు టీపీఎస్ రెడ్డెమ్మ తెలిపారు.

పురపాలిక	ఇళ్ల సంఖ్య	జారీ చేసిన తాఖీదులు
మదనపల్లె	31,000	430
పుంగనూరు	15,000	55
రాయచోటి	28,000	150

మారిన తీరు

ఉపాధి జోరు

వీబీ-జీ రామ్-జీ చట్టం అమలుకు శ్రీకారం

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలు నివారించడానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ పేరును వీబీ-జీ రామ్-జీగా పేరు మార్చింది. రెండు రోజుల క్రితం పేరు మార్పుపై జిల్లాస్థాయిలో ఒకే రోజు ఉపాధి గ్రామసభలు ఏర్పాటు చేసి, శ్రామికులకు అవగాహన కల్పించారు. శ్రామికులకు స్థిరమైన జీవనోపాధి, వేతనాలకు భద్రత లభిస్తుందని ఉపాధి అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో పరిస్థితి ఇది

జాబ్‌కార్డులు : 1,69,182
వినియోగంలో ఉన్నవి : 1,46,146
శ్రామికులు : 2,89,302 మంది
పనిచేస్తున్నది: 2,38,874 మంది

వీటికి ప్రాధాన్యం

ఉపాధి హామీ పథకంలో ఇకపై నీటి భద్రత, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు.

పెరగనున్న పని దినాలు

ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో శ్రామికులకు వంద రోజుల పని కల్పిస్తున్నారు. కొత్త చట్టం అమలులోకి రావడం వల్ల వంద రోజుల పనిదినాలను 125కి పెంచారు. రోజుకు రూ. 307 కూలీగా ఇస్తున్నారు. అదనంగా పనిరోజుల కల్పించడం వల్ల రూ. 7,675 శ్రామికులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. కానీ శ్రామికులు పనులు చేసి, నెలల తరబడి బిల్లుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఇకపై కొత్త చట్టంలో వేతనాలు చెల్లింపులో ఆలస్యం ఉండదు. ఆలస్యమైతే అందుకు పరిహారం చెల్లిస్తారు.

వ్యవసాయ సీజన్‌లో పనులకు బ్రేక్

ఉపాధి పనులు చేస్తుండటంతో శ్రామికులు వ్యవసాయ పనులకు వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదు. దీనివల్ల రైతులకు వ్యవసాయ కూలీల కొరత వేధిస్తుంది. దీనిపై ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా పనులు కల్పించాలనే నిర్ణయం తీసుకుంది. విత్తనాలు వేసే సమయంలో, కోతలు కోసే సమయంలో వ్యవసాయ పనులకు 60 రోజులు కొత్త చట్టం ద్వారా పనులు నిలుపుతారు.

శ్రామికులకు అవగాహన

వీబీ-జీ రామ్-జీ పేరుతో అమలులోకి వచ్చిన కొత్త చట్టంపై శ్రామికులకు ఒక రోజు గ్రామసభలు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించాం. ఇందుకోసం ప్రతి పంచాయతీకి నిధులు కేటాయించాం. కొత్త చట్టంతో శ్రామికులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. **- వెంకట రత్నం ఉపాధి పీడీ, అన్నమయ్య జిల్లా**

ఒళ్లా.. విల్లా

■ యోగ సాధనలో దిట్టలీ బాలలు

■ జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా



వారు పుట్టుకతోనే దివ్యాంగులు, చెవిటి, మూగవారు.. అయితేనేం.. యోగ సాధనలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. శిక్షకురాలు చెప్పే విషయాలను నిమిషాల వ్యవధిలో నేర్చుకుని అట్టే చేసి చూపుతున్నారు. వారి యోగా విన్యాసాలు చూసిన వారెవరైనా ఈ పిల్లలది ఒళ్లా.. విల్లా అని ఆశ్చర్యపోతున్నారు. అంతేకాదు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. మదనపల్లెకు చెందిన వెలుగు ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాల విద్యార్థుల ప్రత్యేకత ఇది. సాధారణ విద్యార్థులకు తామేమాత్రం తీసిపోమని నిరూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారీ బాలలు.

న్యూస్‌టుడే, మదనపల్లె విద్య

జీవితానికి ఉప'యోగ'మేగా

జీవితానికి యోగాసనాలు ఎంతో ఉపయోగం.. అంతర్జాతీయ స్థాయి యోగాలో రాణించాలన్నదే లక్ష్యంతో గురువు అనితలక్ష్మీ, కార్యదర్శి ఉదయ్ మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మీ, ప్రిన్సిపల్ లీనా కుమారిల సహకారంతో సాధన చేస్తున్నా. జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటు గత నెల దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. అక్కడ ప్రతిభ చూపి ప్రశంసలు అందుకున్నా. అమ్మానాన్నలు వెంకట రమణారెడ్డి, మంజుల ఎంతో ప్రోత్సహిస్తున్నారు. **- మధులత, 7వ తరగతి, వెలుగు ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాల, మదనపల్లె**

సాధన చేస్తే సాధ్యమే

ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ యోగా చేయాలని పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పారు. మదనపల్లె, తిరుపతి, విజయవాడల్లో జరిగిన పోటీల్లో పాల్గొన్నాను. రాష్ట్రస్థాయి వరకు వెళ్లాను. వచ్చే ఏడాది తప్పకుండా జాతీయ స్థాయిలో రాణించాలని శిక్షణ తీసుకుంటున్నాను. అమ్మా, నాన్న సలీమ్‌అహ్మద్, ఆయేషా ప్రోత్సాహంతో శిక్షణ తీసుకుంటున్నాను.

- ఎస్.బీబీహాజీరా, 9వ తరగతి

గురువునై శిక్షణ ఇస్తా

యోగాలో నైపుణ్యం సాధించి గురువునై శిక్షణ ఇస్తాను. మా పాఠశాలలో శిక్షకురాలు చెప్పే విషయాలు ఎప్పటికప్పుడు నేర్చుకోవడం వల్ల యోగాసనాల్లో రాణిస్తున్నాం. రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి ప్రదర్శనలు ఇచ్చాను. జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో సత్తా చాటుతాను. అందుకు ఇప్పటి నుంచే శిక్షణ తీసుకుంటున్నాను. అమ్మ అరుణ సహకారం, వెలుగు పాఠశాల నిర్వాహకుల ప్రోత్సాహంతో రాణిస్తున్నా.

- డి.అక్షయ, 9వ తరగతి, మదనపల్లె

వాట్సప్ నుంచే టికెట్ బుకింగ్

పాఠశాలలకు సంక్రాంతి సెలవులు వచ్చాయి. పండగ సమయంలో జిల్లాలోని బస్టాండుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటోంది. ముఖ్యంగా రాయచోటి, మదనపల్లె, పీలేరు, పుంగనూరు బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. సాధారణ రోజుల్లోనే రాకపోకలు అధికంగా సాగిస్తుంటారు. పండగ రోజుల్లో రద్దీ రెండింతలు ఉంటోంది. బస్సుల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉంటోంది. ఈ నేపథ్యంలో సొంత గ్రామాలు, ఊళ్లు, బంధువుల ఇళ్లకు వెళ్లేవారు రద్దీ దృష్ట్యా ముందుగా బస్సుల్లో టికెట్లు రిజర్వేషన్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. ప్రయాణికుల సౌలభ్యం కోసం వాట్సప్ ద్వారా అడ్వాన్స్ రిజర్వేషన్ టికెట్ బుకింగ్ సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. బస్టాండులో రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే వాట్సప్ నుంచే టికెట్ బుక్ చేసుకోవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

రిజర్వేషన్ చేసుకోండిలా..: వాట్సప్ నంబరు 95523 00009ను సేవ్ చేసుకుని హాయ్ అని సందేశం పంపాలి. సర్వీసును ఎంచుకుని ఏపీఎస్ ఆర్టీసీ సర్వీస్‌పై క్లిక్ చేయాలి. టికెట్ బుకింగ్ ఎంపిక చేసుకుని ప్రయాణ వివరాలు, ప్రయాణికుల సమాచారం నమోదు చేయాలి. ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లించాలి. రిజర్వేషన్ చేసుకున్న టికెట్ల వివరాలు చరవాణికి వస్తాయి. బస్సు ఎక్కే సమయంలో ఈ టికెట్‌ను చూపించవచ్చు. బస్టాండులో అతికించిన క్యూ ఆర్ కోడ్‌ను చరవాణితో స్కాన్ చేయడం ద్వారా టికెట్ బుక్ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం కృషి

పీలేరు, న్యూస్‌టుడే: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసమే కేంద్రం 'ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం' అమలు చేస్తోందని కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి, అన్నమయ్య జిల్లా నోడల్ అధికారి బాలమురుగన్ పేర్కొన్నారు. శుక్రవారం పీలేరు మండలం పుట్టావాండ్లపల్లెలో ఆయన కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో కలిసి వరి, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, మిరప పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. దిగుబడుల పెంపు, పంటల విలువ పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. జిల్లాలో మరిన్ని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవో) స్థాపిస్తామన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించి రైతుతో మాట్లాడుతున్న బాలమురుగన్, కలెక్టర్ నిశాంత్‌కుమార్

ఆవులు పెరిగాయ్.. గేదెలు తగ్గాయ్

తేలిన పశువుల లెక్క

పునర్విభజన తర్వాత అన్నమయ్య జిల్లాలో పశుసంపద లెక్క తేలింది. పాత అన్నమయ్య జిల్లా కన్నా పునర్విభజన తర్వాత సంకర జాతి పాడి పశువులు, కోళ్లు పెరిగాయి. అంతే స్థాయిలో గొర్రెలు, మేకలు, గేదెలు తగ్గాయి. ఏటికేడు పంటల సాగులో నష్టాలు చవిచూస్తున్న సన్న, చిన్నకారు రైతులు పాడి, జీవాల పెంపకంపై దృష్టి సారించి తమ కుటుంబాలను పోషించుకొంటున్నారు. ఇందుకు కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ చేయూతనిస్తోంది.

జిల్లాలో పరిస్థితి ఇలా..

7 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి ఉన్న జిల్లాలో 25 మండలాలున్నాయి. రెండు మండలాలు మినహా సంకరజాతి పాడి పశువులే జీవనాధారంగా మారాయి. పాల ఆదాయంతోనే కుటుంబాలతో పాటు పిల్లల చదువు, పెళ్లిళ్లు, ఇతర అన్ని అవసరాలను వీటితోనే నెట్టుకొస్తున్నారు.

- న్యూస్‌టుడే, చిన్నమండెం

పునర్విభజన తర్వాత

పాత అన్నమయ్య జిల్లాలో 30 మండలాలుండగా, పునర్విభజన తర్వాత 25 మండలాలయ్యాయి. పుంగనూరు నియోజకవర్గంలో పశువులు, కోళ్ల పెంపకం అధికంగా ఉండడంతోనే వీటి సంఖ్య పెరిగింది.

■ జిల్లాలో సంకరజాతి పాడి ఆవులు, కోళ్లు పెరగగా, గేదెలు, గొర్రెలు, మేకలు తగ్గినట్లు జేడీ గుణశేఖరపిళ్లై తెలిపారు.

జిల్లాలో రైతులతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాడి పైన 2.20 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నట్లు అంచనా. రోజుకు ఏడు లక్షల పాల ఉత్పత్తి అవుతుండగా.. లీటరు ధర రూ. 32 నుంచి రూ. 40లు పైగా వెన్నశాతాన్ని బట్టి ధర వస్తోంది. ఈ లెక్కన సరాసరి లీటరు ధర రూ. 32 అనుకొన్నా రోజుకు రూ. 2.24 కోట్లను రైతులు పొందుతున్నారు. నెలకు రూ. 67 కోట్ల పైమాటే. పాడికి వేసే దాణా, బిస్కెట్, వడియాలు, బూసా, తౌడు తదితరాల ధరలు పెరగడంతో సగానికి పైగా ఖర్చు వస్తోందని రైతులు అంటున్నారు.

	పాత జిల్లా	ప్రస్తుత జిల్లా
ఆవులు	2,53,900	2,87,713
గేదెలు	67,943	21,440
గొర్రెలు	15,89,233	14,59,985
మేకలు	3,25,787	2,24,068
కోళ్లు	60,15,201	71,77,148

నాటి పుంగపురి.. నేటి పుంగనూరు

దక్షిణ భారతదేశంలో పాలన సాగించిన వైదుంబులు, బాణులు, పశ్చిమ గాంగులు, రాజ వంశీయులు, నవాబులు, ఆంగ్లేయులు పుంగనూరును ఒక్కొక్కరు ఒక్కో పేరుతో పిలిచారు. ఆ పేరు రావడానికి ఒకే కారణమని చరిత్రకారులు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. అందుకే పరుశురామ క్షేత్రంగా, వలవనారాయణ చతుర్వేది మంగళంగా, పంగానూరు, పులినాడు, పుంగపురి, పులినాట్‌కే ర్‌గా పిలవబడిన ఈ పట్టణం పుంగనూరుగా మారింది. ముని పుంగవుడైన కౌండిన్య మహర్షి ఈ ప్రాంతంలో సంచరించే వాడని ఆ ముని పుంగవుడైనందున ఈ ప్రాంతానికి పుంగనూరు పేరొచ్చిందని... ఈ ప్రాంతాన్ని పుంగవన్ పాలించడంతో పుంగనూరు అని, పులి అంటే తమిళంలో చింతపండు, నాడు అంటే దేశమని ఆలా పులినాడుగా పిలవబడింది. ఈ ప్రాంతంలో చింతచెట్లు ఎక్కువగా ఉండడంతో ఈ పేరు వచ్చిందని పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు**

సందడి షురూ!

సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో అప్పుడే పండగ సందడి మొదలైంది. విద్యాలయాల్లో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చిన్నమండెంలో తీసిన చిత్రమిది.

- న్యూస్‌టుడే, అన్నమయ్య బృందం

నడిచే దారిపై సరకు.. నడిపే దారి ఇరుకు!

పురపాలికల్లో ప్రధాన మార్గాలు, కాలువలను ఆక్రమించుకుంటున్నారు. నిత్యావసరాలు కొనుగోలు చేయాలన్నా, సొంత పనుల నిమిత్తం బజారుకు వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా పురపాలక కాలువలను ఆక్రమించి రోడ్లపైకి దుకాణాలు విస్తరించారు. కాలువలపై ఎలాంటి ఆక్రమణలు ఉండకూడదని సుప్రీంకోర్టు చెప్పినా పురపాలికల అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇరుకైన మార్గాల్లో రాకపోకలు సాగించడానికి ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. పండగల సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్‌టుడే, పుంగనూరు

పుంగనూరులో జాతీయ రహదారి ఆక్రమణకు గురైన నడకదారి

పుంగనూరు పురపాలికలో ఎన్టీఆర్ కూడలి నుంచి పురపాలక బస్టాండు, ఇందిరా కూడలి, నాగపాళ్యం, తహసీల్దారు కార్యాలయం, ప్రధాన తపాలా కార్యాలయం వరకు రోడ్లకు ఇరువైపులా గల పురపాలక కాలువలు కనబడవు. వాటిపై దుకాణాలు నెలకొల్పడంతో కొనుగోలుదారులు రోడ్లపై నిలబడి వ్యాపారాలు చేస్తున్నారు. ఇక కొనుగోలుకు వచ్చిన వారు తమ ద్విచక్ర వాహనాలు రోడ్లపైనే, ఆటోలు రోడ్లపైనే ఆ మార్గాల్లో రాకపోకలు సాగించే పాదచారులు, ద్విచక్ర వాహనదారుల పరిస్థితేమిటో అధికారులు గుర్తించాలి. కళ్ల ముందే కాలువలను ఆక్రమించడం, వర్షాలు, ఎండల నుంచి రక్షణకు కట్టే రేకులు, పట్టలు మరింత రోడ్డుపైకి రావడం, దుకాణానికి సంబంధించిన ప్రచార బోర్డులు కాలువలపై నెలకొల్పడంతో రోడ్డు ఇరుకుగా మారుతోంది. పురపాలక బస్టాండు సమీపంలో గల ముంబయి-చెన్నై జాతీయ రహదారికి ఇరువైపులా అద్దెకు భవనాలను తీసుకున్న దుకాణదారులు తమ అంగడి ముందు కాలువలు, ఖాళీ స్థలాల్లో పూలు, పండ్లు, కూరగాయలు విక్రయించుకోవడానికి రోజువారీ అద్దె వసూలు చేస్తున్నారు. దీంతో వారు మరింత రోడ్డుపైకి వస్తున్నారు.

■ **మదనపల్లెలోనూ...** జిల్లా కేంద్రం, విద్య, వైద్య, వ్యాపారపరంగా పేరొందిన పట్టణం మదనపల్లె. పట్టణంలో ఉన్న రహదారులు, కాలువలను అక్రమార్కులు ఆక్రమించేస్తున్నారు. ఫలితంగా పాదచారులు రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారు.

■ సీటీఎం రోడ్డు, పటేల్ రోడ్డు, నెహ్రూ బజారు, కదిరి రోడ్లలో రోడ్లపైనే వాహనాలు నిలిపేస్తున్నారు. కిరాణా, కూరగాయలు, పూల దుకాణాలు గల చిత్తూరు, బెంగళూరు బస్టాండ్ల వద్ద మరింత రద్దీ నెలకుంటోంది. పురపాలక కేంద్రాల్లో రోడ్లపై వాహనాలు నిలపకుండా, ఫుట్‌పాత్‌లపై దుకాణాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

VISIT OUR EXCLUSIVE STORES NOW!
Kadapa: 8095633339 | Madanapalli: 7396058467
Prodduturu: 7386687255 | Rajampeta: 8121692323
For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

(c) eenadu

పఠనంపై దృష్టి సారిస్తే గణన సులువు

● నైపుణ్యాల పెంపుపై కార్యాచరణ
● ప్రాథమిక స్థాయిలోనే గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్

కలికిరి, న్యూస్‌టుడే: పది, ఇంటర్మీయట్‌లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో 1-5 తరగతులకు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. పదో తరగతికి వంద రోజుల ప్రణాళిక, ఇంటర్ విద్యార్థులకు సంకల్ప్‌తో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పఠన, గణన నైపుణ్యాల సాధన హామీ (గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్) పేరుతో 75 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ప్రాథమిక స్థాయిలోనే కనీస సామర్థ్యాలైన ఆంగ్లం, తెలుగు రాయడం, చదవడం, గణితంలో ప్రాథమిక లెక్కలు చేయడం వంటివి తప్పనిసరిగా వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు విద్యాశాఖ నిర్దేశించింది. ● జిల్లాలోని సుమారు 3 వేల మంది ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం రెగ్యులర్ సిలబస్ ఉంటుంది. భోజన విరామం తర్వాత చదవడం, రాయడం, అర్థం చేసుకుని చెప్పడం, లెక్కలు చేసేలా చూడటం ఉపాధ్యాయుల బాధ్యత. పిల్లల స్థాయిని బట్టి గ్రూపులుగా విభజించి దానికి అనుగుణంగా బోధన చేస్తారు. ఈ నెల 8న అక్షరాల సాధన ప్రారంభించగా చివరి రోజు మార్చి 24 నాటికి సొంతంగా మాట్లాడటం, చదవడం, రాయడం లాంటివి సాధించనున్నారు.

కలిగిరి: విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయిని

కార్యాచరణ ఎలాగంటే..

- మధ్యాహ్నం 1 నుంచి 1:10 వరకు విద్యార్థులు ప్రశాంతత అలవర్చుకోవాలి
- 1:10 నుంచి 1:40 వరకు తెలుగు అక్షరాలు రాయడం, చదవడం
- 1:40 నుంచి 2:10 వరకు ఆంగ్ల పదాలు పలకడం, రాయడం
- 2:15 నుంచి 2:55 వరకు గణితంలో అంకెలు, సంఖ్యలు గుర్తించడం
- 2:55 నుంచి 3:35 వరకు ఫలితాలపై సమీక్ష పునశ్చరణ ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఆయువు పెంచేలా.. ఆరోగ్య విద్య

● ప్రైవేట్ పాఠశాలల్లోనూ తప్పనిసరి
● తాజా ప్రభుత్వం ఆదేశాలు

కలకడ, న్యూస్‌టుడే: ఉరుకులు, పరుగుల జీవితంలో ఒత్తిడిని జయించడం సవాల్‌గా మారింది. వయసు తారతమ్యాలు లేకుండా దీర్ఘకాలిక, సాధారణ వ్యాధుల బారిన పడుతున్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, ఆరోగ్య విద్య ప్రాధాన్యం ఇస్తున్నా.. ప్రైవేట్‌లో ర్యాంకులు, మార్కులంటూ విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో వారిలో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశాలున్నాయి. దీంతో ప్రైవేట్ పాఠశాలల్లోనూ వ్యాయామ విద్యను తప్పనిసరి చేశారు. క్రీడా పరికరాలు అందించి విధిగా సమయం కేటాయించాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ● అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 1796 ఉండగా, 1,08,560 మంది విద్యార్థులు ఉన్నారు. 463 ప్రైవేటు పాఠశాలల్లో 89,555 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువులకే తప్ప ఆటలు, వ్యాయామాలకు ప్రాధాన్యం లేదు. శారీరక శ్రమకు దూరం కావడంతో రుగ్మతలు ఎదుర్కొంటున్నారు. దీన్ని చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

కలకడ కస్తూర్బాలో యోగా సాధనలో విద్యార్థినులు

ఏ విధంగా అంటే : ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు యోగా, ఆరోగ్య విద్య, డ్రిల్, క్రీడలు నిర్వహించాలి. ప్రతి తరగతిలో వారానికి ఆరు పీరియడ్లను ప్రత్యేకంగా వీటికి కేటాయించాలని ఆదేశించింది. పాఠశాల అసెంబ్లీలో ప్రతి రోజూ పది నిమిషాల ధ్యానం, వారానికి ఓ పీరియడ్‌లో సిలబస్ ప్రకారం ఆరోగ్య విద్యకు కేటాయించాలని సూచించింది. ఈ మేరకు కాలనిర్ణయ పట్టిక విడుదల చేసింది.

శుభ పరిణామం : ఆరోగ్య విద్య ప్రవేశ పెట్టడం శుభ పరిణామం. ప్రతి విద్యార్థికి శారీరక శ్రమ అవసరం. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. ప్రభుత్వ నిర్ణయంతో కొంత సమయం ఆటలాడే అవకాశం లభిస్తుంది. ఫలితంగా దీర్ఘకాలంలో మేలు జరుగుతుంది. **- రమేష్‌నాయుడు, విద్యార్థి తండ్రి**

పక్కాగా అమలు చేస్తాం : ప్రైవేటు బడుల్లోనూ వ్యాయామ విద్య అమలయ్యేలా ప్రభుత్వం నిర్ణయించింది. అందరికీ ఆరోగ్యం అన్న నినాదంతో తీసుకున్న నిర్ణయం ఎంతో ఉపయుక్తం. పక్కాగా అమలయ్యేలా చూస్తాం. **- సుబ్రమణ్యం, డీఈవో**

లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా 11 లక్షలు మొక్కలు నాటడమే తన లక్ష్యంగా తమిళనాడుకు చెందిన ఓ యువకుడు సైకిల్ యాత్రను చేపట్టారు. యాత్రలో భాగంగా అతను శుక్రవారం వాల్మీకిపురంలో కనిపించారు. 'న్యూస్‌టుడే' అతన్ని పలుకరించగా పలు విషయాలు పంచుకున్నారు. తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన మత్త సెల్వన్ కరోనా సమయంలో ఆక్సిజన్ కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తించారు. మొక్కలు నాటాలనే ఆలోచనతో 2021లో సైకిల్ యాత్రను ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా 44,000 కిలోమీటర్ల యాత్రను చేసి, 2027 నాటికి 11,11,111 మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మానవ మనగడను దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటాలని సూచించారు.

సైకిల్ యాత్ర చేస్తున్న పర్యావరణ ప్రేమికుడు

రంగోత్సవ్ పోటీలు విజయవంతం చేయాలి

గోడ పత్రులు ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జి డైట్ ప్రిన్సిపల్ ఎం.నరసింహారెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: స్థానిక డైట్ కేంద్రంలో ఈనెల 20న నిర్వహించనున్న ఉమ్మడి వైఎస్సార్ జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు విజయవంతం చేయాలని డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం డైట్ కేంద్రంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. అయిదు విభాగాలలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. 6, 7, 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలకు అర్హులన్నారు. విద్యార్థులు వారిలోని ప్రతిభను స్వేచ్ఛగా, సృజనాత్మకంగా ప్రదర్శించే అవకాశం ఉంటుందన్నారు. చిత్ర, హస్త లేఖన పోటీలు, ముగ్గులు, పంజాబీ, ఆంధ్రప్రదేశ్ జానపద నృత్యం వంటి ప్రదర్శనలు ఉంటాయని ఆయన తెలిపారు. జిల్లా విజేతలకు ఈనెల 23న విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. డైట్ అధ్యాపకులు శివభాస్కర్, రెడ్డెప్పరెడ్డి, గిరిబాబుయాదవ్ పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కంటైనర్

ద్విచక్రవాహనదారుడి మృతి ● పెట్రోల్ లీకై చెలరేగిన మంటలు

ప్రమాదంలో కాలుతున్న కంటైనర్ వాహనం

రాయచోటి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తల్లిని చూసేందుకు వెళ్తున్న తనయుడిని కంటైనర్ రూపంలో మృత్యువు కబళించింది. ఈ ఘటన మండల పరిధిలోని గాలివీడు రింగ్ రోడ్డు కూడలిలో శుక్రవారం చోటుచేసుకుంది. మండలంలోని మాధవరం గ్రామం కంచరపల్లెకు చెందిన శ్రీనివాసులు(45) ద్విచక్ర వాహనంపై రాయచోటిలోని తల్లిని చూసేందుకు బయలుదేరారు. పట్టణ సమీపంలోని గాలివీడు రింగ్ రోడ్డు కూడలి వద్దకు రాగానే మదనపల్లె వైపు నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొని 30 మీటర్ల మేర వాహనాన్ని ఈడ్చుకెళ్లింది. శ్రీనివాసులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహనంలోని పెట్రోల్ లీక్‌కావడంతో కంటైనర్ ముందు భాగంలో మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కంటైనర్ ఇంజన్ భాగం పూర్తిగా కాలిపోయి బ్యాటరీలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. డ్రైవర్ పారిపోయి పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారని స్థానికులు తెలిపారు. ప్రమాద స్థలాన్ని ట్రాఫిక్ సీఐ కుళాయప్ప, అగ్నిమాపక శాఖ అధికారి వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి కంటైనర్ అతివేగం, అజాగ్రత్తే కారణమని గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ట్రాఫిక్ సీఐ కుళాయప్ప తెలిపారు.

నకిలీ మద్యం కేసులో నిందితులకు షరతులతో బెయిలు

ఈనాడు, అన్నమయ్య, న్యూస్‌టుడే- ములకలచెరువు: ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఏడుగురికి తంబళ్లపల్లె కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది అక్టోబర్ 3న నకిలీ మద్యం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. నకిలీ మద్యం సీసాలు, స్పిరిట్, లేబుళ్లు ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 33 మందిపై కేసు నమోదు చేశారు. ఏ6 మణిమారన్, ఏ7 ఆనందన్ శ్రీనివాసన్, ఏ9 వెంకటేషన్ సురేష్, ఏ12 కొడాలి శ్రీనివాస్‌రావు, ఏ14 నాగరాజు, ఏ20 సుదర్శన్, ఏ21 అష్రఫ్‌లకు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. వారంలో ఒక్క రోజు కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది.

రోడ్డు ప్రమాదంపై మంత్రి దిగ్భ్రాంతి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి రింగ్ రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో శ్రీనివాసులు మృతి చెందడం బాధాకరమన్నారు. వాహనదారులు ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని అందులో తెలియజేశారు. ఘటనాస్థలానికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకొని ఆస్తి నష్టాన్ని నివారించారన్నారు. శ్రీనివాసులు మృతి పట్ల ఆయన సంతాపం తెలియజేశారు.

రేపు జిల్లా టీ20 జట్ల ఎంపిక

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు క్రీడా మైదానంలో ఆదివారం జిల్లా టీ20 క్రికెట్ జట్ల ఎంపిక ఉంటుందని జిల్లా టీ20 క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అద్వైత్ శుక్రవారం తెలిపారు. అండర్-16, అండర్-19 విభాగంలో ఎంపిక ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు 8977377159, 8247308941 నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

APSRTC పల్లె వెలుగు
SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB, PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Dornala, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Badvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026, 4.00 PM. Bid Submission Closing Date & Time: 27.01.2026, 4.00 PM. Further details: Ph. No. 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada

అల వైకుంఠ దారిలో..!

❖ ప్రశాంతంగా ముగిసిన శ్రీవారి ద్వార దర్శనాలు ❖ 7.83 లక్షల మందికి అవకాశం

తిరుమల, న్యూస్‌టుడే: ఈ ఏడాది శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రశాంతంగా పూర్తికావడంతో భక్తజనం, తితిదే ఊపిరి పీల్చుకుంది. ఈ పది రోజుల్లోనే అత్యధికంగా 7.83 లక్షల మందికి దర్శనాలు కల్పించినట్లు తితిదే వెల్లడించింది. గత ఏడాది తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు దుర్మరణం పాలవడంతో తీవ్ర విమర్శలు మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో తితిదే అధికారులు ఈసారి పక్కా చర్యలు చేపట్టారు. డిసెంబర్ 30 నుంచి ఈనెల 8వ తేదీ వరకు ద్వార దర్శనాలకు ప్రణాళికలు సిద్ధం చేసి సఫలీకృతం అయ్యారు. మొదటి మూడు రోజులకు మొదటిసారి ఈ-డిప్ విధానంలో టోకెన్లు జారీచేసి దేశ వ్యాప్తంగా ఉన్న భక్తులకు అరుదైన అవకాశం కల్పించారు. మిగిలిన ఏడు రోజులు నేరుగా తిరుమలకు వచ్చిన భక్తులకు సర్వ దర్శనం కల్పించడంతో ఎక్కడా అవాంతరాలు లేకుండా దర్శనాలు పూర్తయ్యాయి.

స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

77% భక్తులు వేళకే రాక

ఈ పర్యాయం శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల కోసం తితిదే నూతనంగా తీసుకువచ్చిన విధానంపై భక్తులకు విస్తృతంగా ప్రచారం కల్పించారు. తిరుమల, తిరుపతితో పాటు, తమిళనాడు, కర్ణాటక ఆర్టీసీలను సమన్వయం చేసుకుని ఐదు భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు చేశారు. రేడియో బ్రాడ్ కాస్టింగ్, మీడియా, సోషల్ మీడియాలో నూతన విధానంపై అవగాహన కల్పించడంతో భక్తులు తితిదే ప్రణాళికను అర్థం చేసుకున్నారు. దీంతో మొదటిసారి టోకెన్లు కలిగిన భక్తులు 77 శాతం మంది వారికి కేటాయించిన సమయానికే దర్శనానికి రావడం గమనార్హం.

వరుసగా నాలుగు వైకుంఠ ద్వార దర్శనాల వివరాలు ఇలా..

పది రోజుల దర్శనాలు	2023 జనవరి	2023 డిసెంబర్	2025 జనవరి	2025 డిసెంబర్
దర్శించుకున్న భక్తులు	6,09,283	6,47,452	6,83,304	7,83,411
హుండీ కానుకలు (రూ.కోట్లలో)	39.40	40.18	34.43	40.43
లడ్డూల విక్రయం (లక్షల్లో)	34.60	35.60	34.05	43.94
అన్నప్రసాదాల పంపిణీ (లక్షల్లో)	13.71	16.95	23.74	33.03
తలనీలాలు సమర్పించిన భక్తులు (లక్షల్లో)	1.76	2.13	1.83	2.24

డ్రైవర్లు విశ్రాంతి నియమాలు పాటించాలి

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రైవేట్ బస్సుల చోదకులు విశ్రాంతి నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కె.ప్రసాద్ తెలిపారు. తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదాలను నివారించేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులకు ఇద్దరు డ్రైవర్లను ఖచ్చితంగా నియమించుకోవాలని యజమానులకు సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ పూర్తిగా నిషేదించడం జరిగిందన్నారు. ప్రతి బస్సులో ఫైర్ సేఫ్టీ పరికరాలు అమర్చుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందేందుకు ప్రభుత్వం ప్రకటించిన హెల్ప్‌లైన్ నెంబరు 9281607001ను బస్సుల్లో స్పష్టంగా చదవగలిగే రీతిలో ప్రదర్శించాలని ఆయన తెలిపారు. ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. రవాణా శాఖ అధికారులు, ప్రైవేట్ బస్సుల యజమానులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీటీవో కె.ప్రసాద్

నలుగురు ఎస్ఐలు బదిలీ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లాలో నలుగురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ కె.ధీరజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిమ్మనపల్లె ఎస్ఐ ఎం.విష్ణునారాయణను సదుం, అన్నమయ్య డీసీఆర్‌బీ ఎస్ఐ పి.రామకృష్ణను నిమ్మనపల్లె, పుంగనూరు ఎస్ఐ కె.హరిప్రసాద్‌ను డీసీఆర్‌బీ, డీఎస్‌బీలోని ఎస్.అన్సర్‌బాషాను పుంగనూరు స్టేషన్‌కు బదిలీ చేశారు. పోస్టింగ్ పొందిన ఎస్ఐలు కేటాయించిన ఠాణాల్లో రిపోర్టు చేయాలన్నారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన బీఏ పబ్లిక్ పాలసీ అండ్ ఆంత్రోపాలజీ కోర్సుకు సంబంధించిన మూడో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని పరీక్షల విభాగం అధికారులు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

కార్యాలయాలకు సొబగులు

పనుల వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ ధీరజ్

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె రేస్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న జిల్లా పోలీసు కార్యాలయాన్ని ఎస్పీ ధీరజ్ శుక్రవారం పరిశీలించారు. పెయింటింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని, కార్యాలయం చుట్టూ మట్టి వేయాలని సూచించారు. ఇంజినీర్లతో మార్పులు, చేర్పులపై చర్చించారు. డీఎస్పీ మహేంద్ర, సీఐలు మహమ్మద్‌రఫీ, రాజారెడ్డి, వెంకటరమణ, రవినాయక్, ట్రాఫిక్ సీఐ గురునాథ్, ఎస్సైలు ఉన్నారు. ● గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు.. మదనపల్లె పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న బీటీ కళాశాల మైదానంలో జనవరి 26న గణతంత్ర వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం స్టేజీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. పోలీసు మైదానం శుభ్రం చేస్తున్నారు. అక్కడే ఈసారి పరేడ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

వైకుంఠ ద్వార దర్శనాలపై 93% భక్తుల్లో సంతృప్తి

తిరుమల, న్యూస్‌టుడే: గత డిసెంబర్ 30 నుంచి ఈనెల 8వ తేదీ వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు తితిదే చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. స్థానిక అన్నమయ్య భవనంలో వైకుంఠ ద్వార దర్శనాల విజయవంతంపై తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. వైకుంఠ ద్వార దర్శనాలపై 93 శాతం మందికిపైగా భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీవారి ఆలయంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న తితిదే అనుబంధ ఆలయాల్లోనూ గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తితిదేతోపాటు వివిధ విభాగాల మధ్య సమన్వయం చేసుకోవడంతో ఎక్కువ మంది భక్తులకు దర్శనం కల్పించగలిగామని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి పేర్కొన్నారు. ఈ సంవత్సరం 7.83 లక్షల మంది భక్తులకు దర్శనం కల్పించినట్లు చెప్పారు. సమావేశంలో తితిదే బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, చిత్రంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి

జిల్లా అగ్నిమాపక అధికారిగా ఆదినారాయణరెడ్డి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా అగ్నిమాపక అధికారిగా ఆదినారాయణరెడ్డి శుక్రవారం రాయచోటిలో బాధ్యతలు స్వీకరించారు. తిరుమల అగ్నిమాపక అధికారిగా పనిచేస్తున్న ఆయనను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేశారు. ఇన్నాళ్లు జిల్లాలో సేవలందించిన అనీల్‌కుమార్‌ను గుంటూరు జిల్లా సత్తెనపల్లెకు బదిలీ చేశారు.



సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 లోని 22 కంపార్ట్‌మెంట్లలో వేచిఉన్నారు. వీరికి 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 73,580 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.57 కోట్ల హుండీ కానుకలు లభించాయి. గదుల కోసం రద్దీ కొనసాగుతోంది.

16 వేల టోకెన్ల జారీ : తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు శుక్రవారం 16 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం వేకువ జామున మూడు గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు. గురువారం ఉదయం 9 గంటలకు సర్వదర్శన టోకెన్ల జారీని ప్రారంభించారు. భక్తుల రద్దీ లేకపోవడంతో టోకెన్లు రాత్రి వరకు అందుబాటులో ఉన్నాయి.

అన్వేష.. నింగి దిశ

● ఇస్రో ఖాతాలో మరో వాణిజ్య ఉపగ్రహం
● 12న పీఎస్ఎల్వీ-సీ62 ప్రయోగం.. సర్వం సిద్ధం

ఈనాడు డిజిటల్, తిరుపతి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) 2026లో తొలి ప్రయోగానికి సర్వం సిద్ధం చేసింది. దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్-ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు శాస్త్రవేత్తలు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ నెల 12న ఉదయం 10.17 గంటలకు పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.

పీఎస్ఎల్వీ-సీ61 వైఫల్యం తర్వాత ఇదే.. : న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎస్ఐఎల్) చేపట్టిన 9వ పూర్తి స్థాయి వాణిజ్య మిషన్ ఇది. పీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 64వ ప్రయోగం కాగా, రెండు స్ట్రాప్-ఆన్ మోటార్లు కలిగిన డీఎల్ వేరియంట్‌లో ఇది 5వ మిషన్ కావడం విశేషం. గత ఏడాది మేలో జరిగిన పీఎస్ఎల్వీ-సీ61 వైఫల్యం తర్వాత జరుగుతున్న ప్రయోగం కావడంతో ఇస్రో దీనిని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

ప్రయోగానికి సిద్ధంగా పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్

మిషన్ ముఖ్యాంశాలు ఇవే..

❖ ఈ ప్రయోగం ద్వారా మొత్తం 16 పేలోడ్లను అంతరిక్షంలోకి పంపనున్నారు. ❖ ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహం ఈఓఎస్-ఎన్1. రక్షణ, పరిశోధన, అభివృద్ధి సంస్థ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, సరిహద్దుల్లో నిఘాకు, వ్యవసాయం, విపత్తుల నిర్వహణకు ఉపయోగపడనుంది.

❖ ప్రధాన ఉపగ్రహంతో పాటు భారత్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన 15 చిన్న ఉపగ్రహాలు కూడా నింగిలోకి వెళ్లనున్నాయి.

పీఎస్ఎల్వీ-సీ62: సాంకేతిక వివరాలు

- ఎత్తు: 44.4 మీటర్లు
- బరువు: 260 టన్నులు
- దశలు: ఘన, ద్రవ ఇంధనాలతో కూడిన 4 దశలు
- వేరియంట్: రెండు స్ట్రాప్-ఆన్ మోటార్లు కలిగిన పీఎస్ఎల్వీ-డీఎల్ రకం.

వినూత్నంగా 'కిడ్' రీ-ఎంట్రీ : ఈ మిషన్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం 'కిడ్' ప్రయోగం. ఉపగ్రహాలను కక్ష్యలోకి వదిలిన తర్వాత, రాకెట్ నాలుగో దశ(పీఎస్ 4)ను తిరిగి మండించి భూమి వైపు మళ్లిస్తారు. అప్పుడు స్పెయిన్‌కు చెందిన 'కిడ్' క్యాప్సూల్ రాకెట్ నుంచి విడిపోయి, భూ వాతావరణంలోకి ప్రవేశించి, దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో పడేలా ప్లాన్ చేశారు. భవిష్యత్తులో పునర్వినియోగ రాకెట్ల తయారీకి ఈ ప్రయోగం కీలకం కానుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

SRI AGASTHIYA SIVA NAADI JYOTISH ALAYAM
114, Kolimi Street, Near Durgamma Temple, Greamspet, Chittoor. Cell : 9885452610.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

LEASE/ RENT

GENERAL

కమర్షియల్ ల్యాండ్ హార్సిలీ హిల్స్ దగ్గర హైవే రోడ్డుకి స్కూలుకు, కాలేజీలకు, హస్పిటల్స్, హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌కు Lease/ Rentకు ఇవ్వబడును.93032 96785.

LAND FOR SALE

Factory Land with Shed, 50,000 Sq.Ft. (220x230 Ft) NH-440, Yerraguntla-Proddatur link Road, Hanumanguti. Price: Rs.350/ Sq.Ft. Ct: 9444191414.

TO LET

Scientific Warehouses with FCI specification of 13500 Sq.ft Each 2 ware houses totaling 27000 Sq.ft are redily Available for Accupation for Rent at adjacent National high-way Near to the International Airport at Renigunta. PCR Ware Housing Ltd #3-147 Guravarajupalli Tirupati-Srikalahasti Road Reni gunta - 517520, Tirupati Dist, A.P ✆ 98490 46567/ 98499 82900. Email: pcrayulu@ gmail. com & pcrwhltd@ gmail. com, web: www.pcr warehousingltd.com

JOBS

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 12K to 16K + Air Bypass Road, Tirupati. ✆ 90032 57293.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Cuddapah
#42-362-5, 2nd Floor, Sainath Square, Bhagyanagar COlony, Chinnachowk, Kadapa - 516002 AP
Subramanyam Narra 9866577754
Location: Madanapalli
Door No: 15-6-1, CTM Road, Revenue Ward No.15, Madanapally - 517325
Jeripothula Gangaraju 9177937204
Walk in on: 10th, January 2026 between 10am-5pm

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

V2 Value & Variety
Pongal In Style
Men's Wear ₹149* ONWARDS
Women's Wear ₹149* ONWARDS
Kid's Wear ₹99* ONWARDS
Lifestyle ₹99* ONWARDS
OFFERS AVAILABLE AT ALL
5 STORES IN ANDHRA PRADESH
5000+ Styles
295+ STORES
GRAND OPENING
MADANAPALLE, ANDHRA PRADESH
SPECIAL DEALS
UTILITY BAG ₹159 WORTH ₹999
ON PURCHASE OF ₹1599/-
NECKBAND ₹159 WORTH ₹1499
ON PURCHASE OF ₹1599/-
SOUNDBAR ₹399 WORTH ₹1999
ON PURCHASE OF ₹2599/-
EARBUDS ₹499 WORTH ₹2590
ON PURCHASE OF ₹3599/-
V-AVENUE INDUSTRIAL ESTATE, NEAR DOMINO'S PIZZA, MADANAPALLE, ANDHRA PRADESH - 517325
ANAKAPALLI : ANAKAPALLI RTC COMPLEX, NEAR BUS STAND, OPPOSITE VIJAY LAXMI HARDWARE
GAJUWAKA : CELEST MALL, NEW BUS STAND, NEAR SUJATA HOSPITAL, GAJUWAKA
VISAKHAPATNAM : NAD KOTHA ROAD, OPPOSITE PUNJAB NATIONAL BANK
VIZIANAGARAM : TANK BUND ROAD, BESIDE RTC COMPLEX AREA, BALAJI NAGAR
ALSO AVAILABLE AT: DELHI, BIHAR, HARYANA, JHARKHAND, UTTAR PRADESH, HIMACHAL PRADESH, KARNATAKA, ODISHA, TRIPURA, ANDRA PRADESH, CHATTISGARH KARNATAKA, MAHARASTRA, PUNJAB, RAJASTHAN, ARUNACHAL PRADESH, UTTARAKHAND, ASSAM, MADHYA PRADESH, JAMMU & KASHMIR, TELANGANA, WEST BENGAL & GOA
*TERMS & CONDITIONS APPLY: OFFER VALID TILL STOCKS LAST. PRICES & OFFERS ARE SUBJECT TO CHANGE AND CAN BE WITHDRAWN WITHOUT PRIOR NOTICE. QUANTITY RESTRICTIONS APPLY. PRODUCT PICTURES ARE INDICATIVE OF THE OFFERS ONLY AND MAY NOT MATCH WITH THE ACTUAL PRODUCTS. OFFERS FOR RETAIL CUSTOMERS ONLY. OFFERS MAY VARY AS PER LOCATION. INCASE OF ANY DISPUTE V2 RESERVES THE RIGHT TO TAKE THE FINAL DECISION. ALL MAJOR CREDIT CARDS ARE ACCEPTED.
www.v2retail.com
Follow Us On
support@v2kart.com
+91 8130 907 705

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • పీలేరు

షూటింగ్ బాల్ విజేతలకు అభినందనలు

ప్రశంసాపత్రాలందిస్తున్న పాఠశాల హెచ్‌ఎం తకివుల్లా

గుర్రంకొండ, న్యూస్‌టుడే: కావలిలో జరిగిన అంతర్‌జిల్లా షూటింగ్‌బాల్ విజేతలైన గుర్రంకొండ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ అయ్యాన్, పి.ఖాజిమోయినుద్దీన్‌ను శుక్రవారం ఆ పాఠశాల హెచ్‌ఎం తకివుల్లా ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. పీడీలు పద్మలత, రెడ్డిజానకి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయికి సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండగకు ఊరెళ్తే జరభద్రం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు సొంతూర్లకు వెళ్లే ప్రజలు జరభద్రంగా ఉండాలని స్థానిక సీఐ రాఘవరెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ పండగకు ఊర్లకు వెళ్లే కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని ఈ సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ఇంట్లోని నగలు, డబ్బులు బ్యాంకు లాకర్లలో పెట్టి వెళ్లాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సొంత వాహనాలను సైతం రోడ్లపై పెట్టకుండా ఇంటి ఆవరణలో భద్రపరుచుకోవాలన్నారు.

సరిమడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

రైతుల శ్రేయస్సే కూటమి లక్ష్యం

గుర్రంకొండ, న్యూస్‌టుడే: ప్రతి రైతు సంక్షేమం, శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. సరిమడుగు కల్యాణ మండపంలో జరిగిన రైతు సమావేశంలో మాట్లాడారు. రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి అధికారులు సిద్ధంగా ఉంటారన్నారు. మీరు మీ పాసు పుస్తకాల్లో ఏవైనా తప్పులుంటే సరిచేసుకోవాలని కోరారు. ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దారు ఫణికుమార్, ఆర్ఐ సదాశివ, తెదేపా నాయకులు జగదీష్‌కుమార్, మూర్తిరావు, నౌషాద్‌అలీ, చలపతి, పుల్లన్న, రమణ పాల్గొన్నారు.

మూరేవాండ్లపల్లెలో అవగాహన కల్పిస్తున్న ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్

గ్రామాల్లోనే విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తాం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: గ్రామాలకే వచ్చి విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని స్థానిక ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ అన్నారు 'కరెంటోళ్ల జనబాట'లో భాగంగా శుక్రవారం మండలంలోని వెలగపల్లెలో సిబ్బంది పర్యటించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో ఏఈ మాట్లాడుతూ వారంలో రెండుసార్లు మంగళ, శుక్రవారం రోజుల్లో అధికారులు, ట్రాన్స్‌కో సిబ్బంది సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పట్టణ, గ్రామీణ, వార్డులు, వీధులు, పొలాల్లో విద్యుత్తు స్తంభాలు సమస్యలన్నింటిని గుర్తించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఏఈ కోరారు.

రహదారులు ఛిద్రం.. ప్రయాణం నరకం

కలకడ, న్యూస్‌టుడే: నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారాయి. అభివృద్ధికి నోచుకోక గుంతలతో రోడ్డుకిరువైపులా కంపచెట్లతో దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనాల రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజక వర్గంలోని పలు మండలాల్లోని లింకు రోడ్లు ఇలాంటి పరిస్థితిలోనే ఉన్నాయి. ఫలితంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని చోదకులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వైనం

కలకడ: గుంతలతో అధ్వానంగా దేవులపల్లె రోడ్డు

కలకడలో అధికం

కలకడ మండలం కలకడ-గుర్రంకొండ రోడ్డు నుంచి దేవులపల్లె తారు రోడ్డు కంకర లేచి గుంతలు ఏర్పడ్డాయి. ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చోదకులు తెలిపారు. ప్రధాన మార్గం నుంచి ఎర్రకోటపల్లెకు వెళ్లే రోడ్డును కంపచెట్లు ఆక్రమించాయి. మలుపుల్లో వాహనాలు ఎదురుగా వచ్చి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కలకడ- కలికిరి రోడ్డు నుంచి కత్తివారిపల్లె రోడ్డు గుంతలమయమైంది. గువ్వలవారిపల్లె నుంచి మండెంవారిపల్లె రోడ్డు పరిస్థితి దారుణం. అక్కన్నగారికోట రోడ్డు, బాలయ్యగారిపల్లె రోడ్లు చాలాకాలంగా మరమ్మతులకు నోచుకోలేదు.

కలకడ: కంపచెట్లతో మూసుకుపోయిన ఎర్రకోటపల్లె రోడ్డు

ప్రతిపాదనలు పంపుతాం.. పాడైన రోడ్లను పరిశీలించి మరమ్మతులు, అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేస్తాం. ప్రభుత్వానికి పంపి నిధులు రాగానే పనులు చేపడతాం. **- కమలాకర్‌రెడ్డి, పీఆర్ డీఈఈ**

- కంభంవారిపల్లె మండలంలో గర్నిమిట్ట నుంచి చిన్నకమ్మవారిపల్లె తారురోడ్డు గుంతలతో నిండింది. రాకపోకలు సాగించాలంటే చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూపల్లె నుంచి ఝరిగడ్డ రోడ్డు తారులేచిపోయింది. మఠంపల్లె రోడ్డు మరమ్మతులకు ఎదురుచూస్తోంది.
- గుర్రంకొండ మండలంలో దిగువసరిమడుగు నుంచి తరిగొండ రోడ్డు గుంతలుపడి, తారులేచిపోవడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సరిమడుగు నుంచి చెర్లోపల్లె రోడ్డుది అదే పరిస్థితి.
- కలికిరి మండలంలో మహల్ నుంచి మఠంపల్లెకు వెళ్లే రోడ్డు గుంతలు పడి వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. గుండ్లూరు నుంచి వాల్మీకిపురం రోడ్డు దారుణంగా ఉంది.

రాయచోటి బస్టాండ్‌లో వేచిచూస్తున్న ప్రయాణికులు

ప్రయాణికులతో బస్టాండ్లు కిటకిట

పీలేరు గ్రామీణ, రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చి పనిచేస్తున్న కార్మికులు సైతం సొంతూర్లకు పయనమయ్యారు. దీంతో శుక్రవారం పీలేరు, రాయచోటి బస్టాండ్లు రద్దీగా మారాయి. పీలేరు నుంచి తిరుపతి, మదనపల్లె, చిత్తూరు ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు స్వగ్రామాలకు పయనమయ్యారు. తల్లిదండ్రులు ఆయా పాఠశాలల వద్దకు వెళ్లి పిల్లలను తీసుకొస్తున్నారు. బస్సులు సరిపడా లేక ఇబ్బంది పడ్డారు.

ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: మదనపల్లెలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని శుక్రవారం పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వైకాపా నాయకులతో వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపసర్పంచి కేశవరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు చింతల ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే

సంక్రాంతి ముందస్తు వేడుకలు

రాయచోటిలో..

లక్కిరెడ్డిపల్లె: ఆదర్శపాఠశాలలో భోగిమంటలు

న్యూస్‌టుడే, బృందం: పాఠశాలలకు పండగ సెలవులు ప్రారంభం కానున్న శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రెండు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులతో వచ్చి భోగి మంటలు వేశారు. రంగవల్లులు తీర్చిదిద్ది ఆనందంగా గడిపారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. రాయచోటి పట్టణం చిత్తూరు రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ మునియా నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వివిధ పిండి వంటలు తెప్పించి విద్యార్థులకు పంచి పెట్టి సంబరాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయచోటి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భోగి మంటలు వేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కలికిరిలో..

ముళ్ల పొదలు తొలగించాలి



పట్టణంలో కె.రామాపురం నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లే మార్గంలో నివాసాల మధ్యన ఉన్న ఖాళీ స్థలంలో ముళ్ల పొదలు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. ఈ ప్రాంతంలో స్థానికులు చెత్త, చెదారం వేస్తున్నారు. దీంతో అపరిశుభ్రత నెలకొంది. విష సర్పాలు స్థానిక నివాసాల్లోకి వస్తున్నాయి. ఏళ్ల తరబడి ఈ పరిస్థితి ఉందని, అధికారులు స్పందించి ముళ్ల పొదలు తొలగించి, శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

ఆదమరిస్తే ప్రమాదమే

పట్టణంలోని లాయర్ నాగిరెడ్డి వీధిలో సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండిపోయింది. రహదారి నిర్మాణం సమయంలో అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. ఎదురెదురుగా రెండు కార్లు వస్తే వెళ్లలేని దుస్థితి. రాత్రిపూట ఆదమరిచి ఉంటే ప్రమాదం బారిన పడాల్సిందే. ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యారు. స్తంభంతో పాటు స్థానికులు రహదారిని ఆక్రమించి మెట్లు నిర్మించడంతో ఇబ్బందిగా మారింది. ఆక్రమణలు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

పునాదుల దశ దాటని ప్రహరీ

కొర్నమిట్టపల్లె ప్రాథమిక పాఠశాలలో కట్టడాలు శిథిలావస్థకు చేరాయి. గత ఏడేళ్ల కిందట సర్వశిక్ష అభియాన్ పథకం కింద రూ.7 లక్షల అంచనాలతో ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. నిర్మాణం పునాదుల దశకు రావడంతో ప్రభుత్వం మారి వైకాపా అధికారంలోకి వచ్చింది. రాజకీయం చోటుచేసుకోవడంతో నిధులు మంజూరు చేయడానికి అధికారులు ముందుకు రాలేదు. దీంతో ప్రహరీ పునాదుల దశకే పరిమితమైంది. **- న్యూస్‌టుడే, కొర్నమిట్టపల్లె(కలికిరి)**

వారపు సంత.. వ్యాపారులకు చింత

పీలేరు వారపు సంతలో రెండు బజారు వీధుల స్థలంలో పూల వ్యాపారుల కోసం మూడేళ్ల కిందట షెడ్లు నిర్మాణం ప్రారంభించారు. ఆనక పైకప్పు వేయకుండా వదిలేశారు. అవి అసంపూర్తిగా ఉండటంతో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. సాయంత్రం నుంచి రాత్రి వరకు మద్యం సేవిస్తూ సీసాలు అక్కడే పడేస్తున్నారు. అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేస్తే ఇబ్బంది తీరి, పంచాయతీకి ఆదాయం సమకూరుతుంది. **- న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

గుట్టలు ధ్వంసం.. వాగుల్లో తవ్వకాలు

కదిరి ప్రధాన మార్గంలోని వెలిగల్లు జలాశయానికి సమీపంలోని సహజ వనరులను కొందరు అక్రమార్కులు ధ్వంసం చేస్తున్నారు. పర్యాటక కేంద్రానికి దగ్గరలోని గుట్టలు, వాగుల్లో డీకేటీ భూములున్నాయని ఇష్టరీతిన మట్టి తవ్వకాలు చేపట్టారు. గండిమడుగు కొండ దిగువన రోడ్డు వద్ద డీకేటీ భూములను కొనుగోలు చేసి యంత్రాలతో పనులు చేశారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి సహజ వనరులను కాపాడాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గాలివీడు**

పేదల ఆకలి తీర్చడమే లయన్స్ లక్ష్యం

పీలేరు, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీర్చడమే లయన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు ప్లాటినం ధ్యేయమని పీలేరు క్లబ్ గౌరవాధ్యక్షుడు బలసా వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం పీలేరు పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు, ఆరోగ్య సిబ్బందికి క్లబ్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. క్లబ్ సభ్యులు సురేష్‌కుమార్, వెంకట్రమణారెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

గాలివీడు, న్యూస్‌టుడే: మండలంలో అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు నియోజక వర్గ తెదేపా నేత మండిపల్లె లక్ష్మీప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలం పరిధిలో శుక్రవారం గుర్రంకొండ రోడ్డు నుంచి బుట్టిగారిపల్లె మీదుగా ఏడిగడ్డ గంగమ్మ ఆలయం వరకు చేపట్టనున్న రోడ్డు పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు. రూ.1.56 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. కుమార్ రెడ్డి, బీకే మహమ్మద్‌రియాజ్, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామ్మూర్తి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పురం రామ్మూర్తి అన్నారు. స్థానిక తిరుపతి మార్గంలో శుక్రవారం పీలేరు ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. యువత ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతిభను నిరూపించుకోవాలని ఆయన తెలిపారు. నిర్వాహకులు చైతన్య, శ్రీహరి, రెడ్డి, శివ పాల్గొన్నారు.

చెత్త నిల్వలు పరిశీలిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య

ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమలే

గాలివీడు, న్యూస్‌టుడే: ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమలే, వాటి నివారణ చర్యలే వ్యాధుల నిర్మూలనకు చక్కగా దోహదపడతాయని లక్కిరెడ్డిపల్లె మలేరియా ఉప యూనిట్ అధికారి జె.జయరామయ్య తెలిపారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా గాలివీడులోని పక్కీరారెడ్డి గారిపల్లె, ఎగువపల్లెలో ప్రజలకు.. దోమలు వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఫ్లకార్డులతో ర్యాలీ చేశారు. పర్యవేక్షకులు సురేంద్రరెడ్డి, హెచ్‌ఏ మల్లికార్జున, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దె బస్సులు నిలిపేస్తాం

పీలేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు స్త్రీశక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరగడం వలన డీజిల్ ఎక్కువ వినియోగం అవుతోందని దాంతో నష్టాలు వస్తున్నందున ఈనెల 12 నుంచి పీలేరు డిపోలో నడుస్తున్న 31 ఆర్టీసీ అద్దె బస్సులను నిలిపివేస్తున్నామని బస్సుల యజమానులు శుక్రవారం పీలేరు డీఎం హమ్మద్ రోషన్‌కు వినతిపత్రం ఇచ్చారు.

డీఎం హామద్ రోషన్‌కు వినతిపత్రం ఇస్తున్న బస్సుల యజమానులు

అక్షర జ్యోతి షేక్ ఫాతిమా

షేక్ ఫాతిమా చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయినిగా పనిచేసిన షేక్ ఫాతిమా అక్షర జ్యోతిగా మాలమహానాడు నాయకులు కొనియాడారు. ఆమె జయంతి సందర్భంగా పీలేరులో చిత్రపటానికి నివాళి అర్పించారు. ముస్లిం మైనార్టీ ఆడబిడ్డల అక్షర జ్ఞానాన్ని పెంపొందించారని ఆయన కొనియాడారు. జెట్టి మల్లికార్జున, దుబ్బా శ్రీకాంత్, మురుగేష్, రెడ్డెప్ప పాల్గొన్నారు.

ప్రణాళికతో వంద శాతం ఉత్తీర్ణత

ములకలచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు అమలు చేయాలని డీఈవో సుబ్రహ్మణ్యం సూచించారు. శుక్రవారం ములకలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. వెనుక బడిన విద్యార్థులపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అన్నమయ్య జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా చూడాలన్నారు. ఎంఈవోలు వెంకటరమణ, శంకరయ్య, హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఐఈఆర్‌టీ కోఆర్డినేటర్ జనార్దన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దారుణం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగినందుకు విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమని పీలేరు విద్యార్థి సంఘాల నేతలు సుంకర చక్రధర్, టీఎల్ వెంకటేష్, అమృతతేజ, ద్వారకనాథరెడ్డి, తదితరులు ధ్వజమెత్తారు. ఈ మేరకు పీలేరు ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు.

పీలేరు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

రాయచోటి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజులకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈస్ట్ ఏఈ నాగేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు మండల వ్యాప్తంగా విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ తెలిపారు. విద్యుత్తు లైన్లు, విద్యుత్తు సరఫరాలో లోపాలను సరిచేసే క్రమంలో విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నామని, ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి ట్రాన్స్‌కో సిబ్బందికి సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

మహల్(కలికిరి), న్యూస్‌టుడే: మహల్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మాజీ ఉపసర్పంచి, తెదేపా నాయకుడు సయ్యద్ ఆరిఫ్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతుని కుమారుడు సయ్యద్ ఫైరోజ్‌కు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహమ్మద్‌అలీ, మున్వర్ అలీ, నిజాముద్దీన్, బాబ్జి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్

సంబేపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తయారు చేసిన పదో తరగతి మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగమని సంబేపల్లె తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో సుబ్రమణ్యారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఎస్టీయూ దైనందిని, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, రవీంద్రనాథ్ రెడ్డి, మురళి కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు

ఉత్తమ కార్యకర్త ప్రశంసాపత్రం అందుకుంటున్న మాజీ సర్పంచి బసయ్య

రాయచోటి పట్టణం, సంబేపల్లి, రామాపురం, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో తెదేపాకు విశేష సేవలందించిన కార్యకర్తలను పార్టీ అధిష్ఠానం గుర్తించింది. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వారికి ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలు అందించింది. పట్టణంలోని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన 15 మందికి మంత్రి సోదరుడు, తెదేపా నేత మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు. సంబేపల్లె మండలానికి సిద్ధారెడ్డి, సాంబశివారెడ్డి, సహదేవరెడ్డి, రామాపురం మండలానికి చెందిన సురేంద్రరెడ్డి, చంద్రమౌళి, వెంకటరమణ, సుభహాన్, సాబ్ పీర, కృష్ణ, రమణ, నాగేంద్ర, ప్రదీప్‌రెడ్డి, లక్ష్మీ రెడ్డి, దేవదర్శన్‌రెడ్డి ఉన్నారు.

బాధ్యత తెలిసేలా.. బడుల్లో బాసలు

కలికిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల్లోని విద్యార్థుల ప్రార్థనలు ఇప్పుడు ఎంతో ప్రయోజనకరంగా ఉంటున్నాయి. విద్యా వ్యవస్థ సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం పాఠశాలల్లోని ప్రార్థన సమయంలో ప్రత్యేక ప్రతిజ్ఞలు ప్రవేశపెట్టారు. ఇవి పిల్లల్లో సామాజిక బాధ్యత, దేశభక్తి, సత్ప్రవర్తన పెంపొందించేందుకు దోహదపడనున్నాయి. నిత్యం చదువు అనుబంధ కార్యక్రమాలతో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు ఉదయం పూట ఉత్సాహంతో ప్రశాంతంగా నిర్వహించే ఈ ప్రమాణాలు వారిలో నూతనోత్తేజానికి, మేధో వికాసానికి తోడ్పడుతున్నాయి.

కలికిరి బాలికోన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

వివిధ అంశాలపై అవగాహన

పాఠశాలల్లో రోజూ జాతీయ గీతం, మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాడించడం ఎప్పటిలాగానే కొనసాగుతోంది. వీటికి తోడు భారతదేశం నా మాతృభూమి అంటూ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. కొత్తగా సామాజిక బాధ్యతలు గుర్తుచేసి వాటిని ఆచరణకు ప్రతి మంగళవారం రహదారి భద్రతపైన, బుధవారం బడుల్లోని జాగ్రత్తలు తదితర వాటిపైన ప్రమాణాలు చేస్తున్నారు. శుక్రవారం ప్రకృతి ప్రార్థన ఉంటుంది. జిల్లాలో లక్షకుపై విద్యార్థులతో ఇవి నిత్యం నిర్వర్తించేలా ప్రత్యేక టైంటేబుల్‌ను ప్రభుత్వం జారీ చేసింది.

పాట రూపంలో పక్షుల గొప్పతనం

ఇందులో భాగంగా పరిసరాలు, ప్రకృతిని కాపాడతామని బడి పరిశుభ్రంగా ఉంచి దాని రక్షణకు అన్ని విధాలా సాయపడతామని ప్రమాణం చేస్తున్నారు. కిలకిలలతో ప్రభాత గీతం పాడే పక్షిజాతిని, ప్రాణవాయువు ఇచ్చే వృక్షాలకు వినమ్రతతో నమస్కరిస్తున్నాను. చిట్టిచీమలతో శ్రమజీవన సౌందర్యాన్ని, కాకుల గుంపుతో ఐక్యత సందేశాన్ని అందిస్తున్న ప్రకృతి మాతా నీకు పాదాభివందనం అని వీరంతా ప్రార్థన చేస్తూ పంచభూతాల ఔనత్యాన్ని గుర్తిస్తున్నారు. ఇవి విద్యార్థులపై మంచి ప్రభావాన్ని చూపుతున్నాయని కలికిరి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయమ్మ తెలిపారు.

ప్రయాణంపై ప్రత్యేకంగా

విజ్ఞతతో బాధ్యతలు గుర్తెరుగుతామని విద్యార్థులు తమ ప్రతిజ్ఞల్లో పేర్కొంటున్నారు. రహదారి నాగరికతకు చిహ్నం.. ప్రయాణం ప్రగతి సంకేతం.. యుగ వారసులమైన మనకు ప్రయాణం తప్పనిసరి అవసరమని ప్రమాణాల్లో చెబుతున్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసులను గౌరవిస్తున్నామని, రోడ్డు భద్రతే ధ్యేయంగా వాహనాలు నడపడం కర్తవ్యంగా భావిస్తామని పేర్కొంటున్నారు.

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

పుంగనూరులో పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పుంగనూరు, న్యూస్‌టుడే: గూడూరుపల్లె కాలనీలో నియంత్రిక చుట్టూ ముళ్ల కంపలు పెరిగాయి. ఈనెల 5న ఇక్కడ సమస్యపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమవగా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. ✦ ఎంబీటీ దారిలో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు జరిగాయని ఈనెల 5న వార్త ప్రచురితమవగా సీఐ సుబ్బరాయుడు చర్యలు చేపట్టారు. ఆక్రమణలు తొలగించారు. ✦ డిగ్రీకళాశాల వెనుక వీధిలో పారిశుద్ధ్య లోపం, నక్కబండలో వీధి దీపాల సమస్యలపై వార్తలు ప్రచురితమవగా కమిషనరు మధుసూదనరెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాలతో పురపాలిక సిబ్బంది చర్యలు చేపట్టారు.

రసాయన ఎరువుల వాడకంతో నష్టం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: రసాయన ఎరువులు మోతాదుకు మించి వినియోగిస్తే వ్యవసాయ భూములు నిస్సారం అవుతాయని రాయచోటి భూసార పరీక్ష కేంద్రం అధికారిణి జి.సుధారాణి తెలిపారు. మండలంలోని గోళ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'భూమి ఆరోగ్యం'పై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శాంతకుమారి, ఉపాధ్యాయుడు ఎం.ప్రసాదబాబు, వీపీఏలు సుజాత, సునీత ఉన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ ముజమిల్ తెలిపారు. బి.కొత్తకోట, నాయనిబావి, బడికాయలపల్లె, కోటావూరు ఉప కేంద్రాల పరిధిలో సరఫరా నిలిపేస్తున్నట్లు చెప్పారు.

బడుల్లో సంక్రాంతి సంబరాలు

మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భోగి మంట చుట్టూ నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

న్యూస్‌టుడే, బృందం: విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో సంక్రాంతి ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు. భోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు భోగి మంటలు వేశారు. విజయభారతి పాఠశాలలో 1,500 మంది విద్యార్థులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద పురపాలిక ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయి.

పీటీఎం ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో భోగి మంట

విజయభారతి పాఠశాల విద్యార్థినులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

గుర్రంవాండ్లపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ములకలచెరువు శారద పాఠశాలలో ముగ్గుల పోటీలు

చారాల ఆదర్శ పాఠశాలలో సంబరాలు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
మదనపల్లె పట్టణం: 80085 74611
పీలేరు గ్రామీణం: 80085 74958
పుంగనూరు: 80085 74622

? మదనపల్లె మండలంలోని రంగారెడ్డికాలనీలో వీధి దీపాలు కొన్ని వెలగడం లేదు. - **సమీర్** ✦ వీధి దీపాలు బాగు చేస్తాం. - **తాజ్‌మస్రూర్, ఎంపీడీవో ?** మదనపల్లె ఈశ్వరమ్మకాలనీలో ఇళ్ల మధ్య మురుగు నిలిచిపోతోంది. - **ఆదినారాయణ** ✦ మురుగు నిల్వలు లేకుండా శుభ్రత పనులు చేపడతాం. - **భారతి, డిప్యూటీ ఎంపీడీవో ?** చిన్నతిప్పసముద్రం పంచాయతీలోని పలు వీధుల్లో దీపాలు వెలగడం లేదు. - **రమణ** ✦ పరిశీలించి చర్యలు చేపడతాం. - **పవన్‌కుమార్, కార్యదర్శి ?** వైఎస్ఆర్ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. బాబుకాలనీలో మురుగు కాలువల్లో మట్టి పేరుకుపోయింది. - **బాషా** ✦ పూడిక తొలగిస్తాం. బాబుకాలనీలో పరిశీలించి శుభ్రత పనులు చేపడతాం. - **తాజ్‌మస్రూర్, ఎంపీడీవో**

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు

ములకలచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని దేవలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికకు సంబంధించిన పుస్తకాలను దాత కేశవరెడ్డి అందజేశారు. ఎంఈవో వెంకటరమణ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు అందరూ సాయం చేయాలన్నారు. అందరూ బాగా చదివి రానున్న రోజుల్లో దాతలుగా మారాలని సూచించారు. ఎంఈవో-2 శంకరయ్య, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటరమణ, నరహరి, రామాంజనేయులు, రమేష్ ఉన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల నిరసన

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదుట శుక్రవారం పీఏసీఎస్‌ల ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. సహకార సంఘ ఉద్యోగులకు రూ.10 లక్షల గ్రాట్యుటీ, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, చిన్నరెడ్డెప్ప, రమణయ్య, చంద్రశేఖర్, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

రామసముద్రం, న్యూస్‌టుడే: ఏపీ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై స్వయం సహాయక సంఘాలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. నగదు రహిత లావాదేవీలు, రుణాలు, డిపాజిట్లు మొదలైన అంశాల గురించి వివరించారు. పీఎం సురక్ష, జీవన జ్యోతి బీమా, అటల్ పింఛను యోజన మొదలైన పథకాలతో పేదలకు మేలు జరుగుతుందని అవగాహన కల్పించారు. అందరూ వినియోగించుకోవాలని సూచించారు. బ్యాంకు క్షేత్రస్థాయి అధికారి పెరుమాళ్, ఏపీఎం సాంబశివ పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా కృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత తెలిపారు. శుక్రవారం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగినట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా సురేంద్రరెడ్డి, గౌరవ, సహాయ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, కోశాధికారిగా సుబ్రహ్మణ్యంరెడ్డి నియమితులయ్యారు. అనంతరం క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని సభ్యులు తెలిపారు. నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, వేంకటేశ్వరరెడ్డి, రెడ్డెప్ప, శ్రీనాథ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు తొలగించాలని డిమాండ్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థి యువజన సంఘాలపై పెట్టిన అక్రమ కేసులు, రౌడీషీట్లు తొలగించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలు, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థులు, యువతపై కేసులు పెట్టారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400 కోట్లు విడుదల చేయాలన్నారు. నాయకులు కృష్ణప్ప, సాయికిరణ్, నవ్య, గంగాధర్, తరుణ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



పుంగనూరు, న్యూస్‌టుడే: మండలంలోని దిగువ చింతవారిపల్లెలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శనం ఆవిష్కరించారు. అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాటం చేసిన అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుదర్శనం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అశోక్, సుమిత్ర, రామయ్య, మనోహర్, మోహన్, నాగరాజు, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

చెరువుల కన్నీరు

మదనపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: చెరువుల నిర్వహణను గాలికి వదిలేయడంతో చిట్టడవులను తలపిస్తున్నాయి. వందల ఎకరాలకు సాగు నీరు, గ్రామాలకు తాగు నీరు అందించాల్సి ఉన్నా.. ఎక్కడా ఆ పరిస్థితే లేదు. కట్టలపై భారీ వృక్షాలు, ముళ్ల కంపలు పెరగడంతో బలహీనపడ్డాయి. వర్షాలు కురుస్తున్నా నీరు చేరకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

302 చెరువులు అధ్వానం..

మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలో 1,959 చెరువులు ఉన్నాయి. గతంలో కురిసిన వర్షాలతో 357 చెరువుల్లో నీరు చేరింది. నిమ్మనపల్లెలోని బహుదా, తంబళ్లపల్లెలోని పెద్దేరు ప్రాజెక్టులు నిండాయి. 362 చెరువుల్లో 50 శాతానికి మించి నీరు లేదు. 938 చెరువుల్లో అరకొరగా చేరింది. మరో 302 చెరువులు అధ్వానంగా మారాయి. కాలువలు, కుంటలు, వంకల నిర్వహణ లేక తుప్పలతో నిండిపోయాయి.

బహుదా వంకలో పెరిగిన తుప్పలు

గ్రామాల్లో కానరాని నీరు..

మదనపల్లె నియోజకవర్గంలో 406 చెరువులు ఉన్నాయి. వీటిలో 60 మాత్రమే నిండాయి. 98 చెరువుల్లో సగం నీరు చేరింది. మదనపల్లె మండలంలోని అమ్మచెరువు, ఎర్రగానిచెరువు, వేంపల్లె చెరువు, పోతబోలు పంచాయతీ పరిధిలో నీరు కానరావడం లేదు. మదనపల్లె ప్రాంతంలో ఈసారి వర్షాలు తక్కువ. కేవలం బొమ్మచెరువు, పెంచుపాడు, చీకలబైలు పంచాయతీలోని చెరువుల్లో నీరుండగా వలసపల్లె, బసినికొండలో ఖాళీగా కనిపిస్తున్నాయి.

భారీ వృక్షాలతో సమస్య..

కొన్ని ప్రాంతాల్లో చెరువు కట్టలపై భారీ వృక్షాలు పెరిగిపోయాయి. మట్టికట్టలు బలహీనపడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. గత వైకాపా పాలనలో ఎలాంటి నిర్వహణ పనులు జరగలేదు. లచ్చారెడ్డిచెరువు కట్టపై భారీ వృక్షం ఉండటంతో బలహీనపడింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైతే పనులు చేస్తామని జలవనరులశాఖ అధికారులు చెబుతున్నారు.

చేపల చెరువుల వేలం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: బొమ్మనచెరువు పంచాయతీలో చేపల చెరువులు వేలం వేశారు. రూ.1.26 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఎంపీడీవో తాజ్‌మస్రూర్ తెలిపారు. బొమ్మనచెరువు ద్వారా రూ.90,500, కొత్తచెరువు నుంచి రూ.35,900 వచ్చినట్లు చెప్పారు. బత్తినచెరువును పాడేందుకు ఎవరూ రాలేదన్నారు. డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్‌నాయక్, కార్యదర్శి నాగమల్లి, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి కృషి

పెద్దతిప్పసముద్రం: సమాజం అభివృద్ధికి అందరూ పాటు పడాలని పెద్దతిప్పసముద్రం అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. టైలర్లు, ముత్తవలి, టెంట్ల యజమానులు శుక్రవారం సమావేశమయ్యారు. బాల్య వివాహాలతో నష్టాలపై ఐసీడీఎస్ అధికారులు హిజాద్, రామలక్ష్మి, సుబ్రహ్మణ్యం, పుష్పవతి అవగాహన కల్పించారు.

గుంతలతో గుబులు

పుంగనూరు పట్టణం నుంచి రాగానిపల్లె వెళ్లే దారి అధ్వానంగా మారింది. మట్టి కొట్టుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంకర, రాళ్లు తేలడంతో తయారైంది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కనీసం నడిచే వీలు లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు పట్టణం

షెడ్డు కింద చదువులు

చౌడేపల్లె మండలంలోని బండమీదపల్లె ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో దుస్థితి ఇది. సరిపడా గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో దాతలను ఆశ్రయించగా రేకుల షెడ్డు నిర్మించారు. దాని కిందనే మూడో తరగతి విద్యార్థులు 25 మందికి బోధన సాగుతోంది. అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చౌడేపల్లె

నాచుపట్టి.. నిరుపయోగంగా మారి

మదనపల్లె మండలంలోని మందబండ సమీపంలో తాగునీటి సంపు వద్దనున్న నీటి తొట్టె నాచుతో నిండిపోయింది. పశువులు తాగేందుకు, ఇంటి అవసరాల నిమిత్తం నీరు వినియోగిస్తారు. ప్రస్తుతం నాచుతో నిండిపోవడంతో వదిలేశారు. ఈ ప్రాంతంలో ఇంకుడు గుంతలు సైతం నిండిపోయి నీరు రోడ్డుపై పారడంతో దోమలకు ఆవాసంగా మారింది.

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

కూలితే అంతే సంగతి

పెద్దతిప్పసముద్రం మండలంలోని మద్దయ్యగారిపల్లె రోడ్డు పక్కనున్న విద్యుత్తు స్తంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. స్తంభానికి ఆనుకొని నియంత్రిక అమర్చారు. మరోవైపు చరవాణి టవరు ఉంది. రోడ్డుకు వంద మీటర్ల దూరంలో గ్యాస్ గోదాం ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం

అరుణ్‌తేజ

శ్రీనివాసులు


రాజన్న

విజయ్‌కుమార్‌గౌడు

తెదేపా మండలాధ్యక్షుల నియామకం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షులను నియమించింది. పట్టణానికి నాదెళ్ల అరుణ్‌తేజ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు. ✦ మండలానికి సీటీఎం గ్రామానికి చెందిన దేవరింటి శ్రీనివాసులను ఎంపిక చేశారు. ఆయన రెండో సారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ✦ నిమ్మనపల్లె మండలం బాధ్యతలను చింతలవారిపల్లెకు చెందిన రాజన్నకు అప్పగించారు. తెదేపా ఆవిర్భావం నుంచి ఈయన చేసిన సేవలను పార్టీ గుర్తించింది. ✦ రామసముద్రం మండలానికి అధ్యక్షుడిగా విజయ్‌కుమార్‌గౌడు నియమితులయ్యారు. తమపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా బలపర్చిన అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేస్తామని తెలిపారు. అధిష్ఠానానికి కృతజ్ఞతలు చెప్పారు.

ఒంటరి ఏనుగు బీభత్సం

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని జూపల్లెవారిపల్లె, కోటపల్లెలో ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించింది. గురువారం రాత్రి పంట పొలాలపై దాడులు చేసింది. సుబ్బరత్న పొలంలోని 30 మామిడి చెట్ల కొమ్మలు, బోరు మోటారు పైపులు, దామోదర పొలంలోని పది మామిడి చెట్లు, రాతి కూసాలు, బోరు మోటారు పైపులు విరిచేసింది.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

కల్లూరు, న్యూస్‌టుడే: హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని శ్రీకృష్ణానంద సరస్వతి, ఆర్ఎస్ఎస్ జిల్లా ఇన్‌చార్జి మల్లికార్జున పిలుపునిచ్చారు. కల్లూరులో శుక్రవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఊడగమాకులపల్లె వినాయక ఆలయంలో గోపూజ అనంతరం ర్యాలీ చేపట్టారు. భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాల గురించి వివరించాలన్నారు.

కల్లూరు పట్టణంలో ర్యాలీ

సమన్వయంతో పనిచేయాలి

కల్లూరు, న్యూస్‌టుడే: పిల్లలపై లైంగిక వేధింపుల నివారణ, బాధితులకు చేయూత ఇచ్చేందుకు గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో రాజశేఖర్‌బాబు సూచించారు. శుక్రవారం పులిచెర్లలో జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. వైద్యాధికారులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రవీణ్, ఎంఈవో సిద్ధరామయ్య, సీడీపీవో వాణిశ్రీదేవి పాల్గొన్నారు.

పాసు పుస్తకాల్లో అవే తప్పులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టాదారు పుస్తకాల్లో తప్పులు సరిదిద్దాలని ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యంను రైతులు కోరారు. శుక్రవారం కొత్తపల్లె పంచాయతీ సర్పంచి మహేశ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి పుస్తకాలు అందజేశారు. గతంలో చేసిన తప్పులే మళ్లీ వచ్చాయని, పూర్తిస్థాయిలో సరిదిద్ది ఇవ్వాలని పలువురు కోరారు. కొలతల్లోనూ తేడాలు ఉన్నట్లు చెప్పారు. రైతులు అర్జీలు ఇస్తే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్ఐ చెప్పారు.

ప్రణాళికతో వంద శాతం ఉత్తీర్ణత

విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈవో సుబ్రహ్మణ్యం

ములకలచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు అమలు చేయాలని డీఈవో సుబ్రహ్మణ్యం సూచించారు. శుక్రవారం ములకలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. వెనుక బడిన విద్యార్థులపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అన్నమయ్య జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా చూడాలన్నారు. సంక్రాంతి సెలవుల్లోనూ విద్యార్థులు పుస్తకాలు చదవాలన్నారు. ఎంఈవోలు వెంకటరమణ, శంకరయ్య, హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఐఈఆర్‌టీ కోఆర్డినేటర్ జనార్దన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

చికిత్స పొందుతున్న హారిక

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పాఠశాల నుంచి నడిచి ఇంటికి వెళ్తున్న విద్యార్థినిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయాలయ్యాయి. మండలంలోని బడికాయలపల్లె మండల ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుకుంటున్న హారిక శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వాహనదారుడు పారిపోయాడు. బాలిక కుడి కాలు విరగడంతో శరీరంపై గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్.నడింపల్లె పంచాయతీ ఎగువబొంపల్లెకు చెందిన నవీన్ శుక్రవారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పొలం పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు బాధితుడిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఓబన్న జయంతి నిర్వహణకు ఏర్పాట్లు

ఓబన్న చిత్రపటాలు బహూకరిస్తున్న నాయకులు

రామసముద్రం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని వడ్డెర సంఘ నాయకులు కోరారు. డిప్యూటీ ఎంపీడీవో గపూర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రతి కార్యాలయంలో ఈనెల 11న వేడుకలు నిర్వహించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవోకు 20 చిత్రపటాలు అందజేశారు. రామసముద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఓబన్న జయంతి నిర్వహిస్తామని చెప్పారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

విగ్రహాల ఊరేగింపులో నాయీ బ్రాహ్మణులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువులో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను నాయీ బ్రాహ్మణులు వైభవంగా నిర్వహించారు. ఉమాశంకర్ కాలనీలోని స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం పురవీధుల్లో మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. తెదేపా మండల కన్వీనరు సిద్ధ, భాజపా ఓబీసీ కోశాధికారి రామదాసు, వినాయక సేవా సంఘం అధ్యక్షుడు శేఖర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణ తగదు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు నిరసన తెలిపారు. శుక్రవారం సాయంత్రం సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది ఆందోళన చేపట్టారు. ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల ప్రైవేటీకరణ చేస్తే పల్లె ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. మేనేజర్లు శివకృష్ణమాచారి, దస్తగిరిరెడ్డి మాట్లాడారు. విశ్రాంత మేనేజరు రామ్‌రెడ్డి, గోవర్ధన్, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న గ్రామీణ బ్యాంకు సిబ్బంది

ఆకర్షణకు లోనైతే భవిష్యత్తు నాశనం

ప్రసంగిస్తున్న ఎస్సై నాగేశ్వరరావు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: యుక్త వయసులో ఆకర్షణలకు లోనైతే భవిష్యత్తు నాశనం అవుతుందని ఎస్సై నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మదనపల్లె శక్తిబృందం సభ్యులు యాప్ గురించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో 1930, 112, 1098కు ఫోన్ చేయాలన్నారు. బాగా చదివి స్థాయి పెంచుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. శక్తి బృందం సభ్యులు మునికుమార్ నాయక్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ తెలిపారు. శుక్రవారం పుంగనూరు బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు విద్యా సామగ్రి అందజేశారు. అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రుద్రాణి, ఉపాధ్యాయులు దీప, వెంకటరమణ, ఖాదర్ బాషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి చూపుతున్న బాలికలు

అతివేగంతో ప్రాణాలకు ప్రమాదం

చోదకులకు సూచనలిస్తున్న ఎంవీఐ సుప్రియ

పుంగనూరు, న్యూస్‌టుడే: వాహన చోదకులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎంవీఐ సుప్రియ సూచించారు. శుక్రవారం పాఠశాలల బస్సులు నడిపే చోదకులు, ఆటో డ్రైవర్లకు వాహనాల నిర్వహణ, డ్రైవింగ్‌లో పాటించాల్సిన నియమాల గురించి వివరించారు. సొంత కుటుంబంతో పాటు ఇతరుల గురించి ఆలోచించి విధులు నిర్వర్తించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆదాయ సాధన, డీజిల్ పొదుపులో జిల్లాలో మొదటి స్థానం సాధించేందుకు మదనపల్లె ఆర్టీసీ రెండో డిపో ఉద్యోగులు కృషి చేయాలని మేనేజరు బి.అమరనాథ్ సూచించారు. పలు విభాగాల్లో ఆదర్శంగా నిలిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. బాధ్యతగా పనిచేసి, అన్ని అంశాల్లో రాణించాలన్నారు. మెకానికల్ ఇంజినీరు యూస్నీలక్ష్మి, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న మేనేజరు అమరనాథ్

(c) eenadu

జన్మదిన శుభాకాంక్షలు

గౌ|| శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు

రాష్ట్ర రెవిన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, మంచి మనిషి, రేపల్లె నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,

రాష్ట్ర రెవిన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

గౌ|| శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి

మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...

International
DELHI PUBLIC SCHOOL
CBSE AFFILIATION NO : 130739
A UNIT OF DELHI PUBLIC SCHOOL INTERNATIONAL SCHOOL ORGANIZATION
AREPALLI RAOD, CHERUKUPALLI (M),PONNAPALLI (V),BAPATLA DIST, AP

CHAIRMAN - IDPS

PYNAM YEDUKONDALA REDDY

7799797931, 7799797932

7799797936, 9398476247

(c) eenadu

స్పాన్సర్లకు సత్కారం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుక శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్లుగా వ్యవహరించిన వారికి జ్ఞాపికలిచ్చి ఘనంగా సత్కరించారు. సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ తరఫున గుంటూరు మేనేజర్లు అనిల్ కుమార్ గ్రంధి, సాంబశివరావు గుంటుపల్లి, ఫ్రీడం హెల్త్ కుకింగ్ ఆయిల్స్ బ్రాండ్ మేనేజర్ సురేష్ కుమార్, ఏరియా సేల్స్ మేనేజర్ వెంకటేశ్వరరావు, తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ గుంటూరు డిస్ట్రిబ్యూటర్స్ షేక్ ఖాశిం సాహెబ్, పవన్‌కుమార్, మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ లీలా శ్రీనివాసరావు, శ్రీలలితా రైస్ గుంటూరు సేల్స్ మేనేజర్ సర్తాజ్, వేగా జ్యూవెలరీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వనమా సుధాకర్, శ్రీభ్రమరా టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ గళ్లా రామచంద్రరావు, దుర్గా నెయ్యి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి కాంతారావు, అర్బోస్ కూల్ డ్రింక్స్ గుంటూరు డిస్ట్రిబ్యూటర్ ప్రవీణ్, మల్లికా స్పైన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జె. నరేష్, ఆదిత్రి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు డైరెక్టర్ మాదల శ్రీనివాసబాబు, నర్సరావుపేట ఇంజినీరింగ్ కాలేజి వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి సత్యనారాయణ, శ్రేష్ఠ హాస్పిటల్స్ గుంటూరు డైరెక్టర్ డాక్టర్ సుస్మిత, శ్రీగోసలైట్స్ మెడికల్ అకాడమీ విజయవాడ డైరెక్టర్ నరేంద్రబాబు వెనిగళ్ల, విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ సీహెచ్. కోటేశ్వరరావు, మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి గుంటూరు డీన్ రమేష్‌బాబు, లారెల్ హైగ్లోబల్ స్కూల్ డైరెక్టర్స్ దాస్‌తేజ శంకర్, రుతిక్ సుంకర, పిన్నకిల్ జూనియర్ కాలేజి విజయవాడ డైరెక్టర్ సాయిరాం, వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు ప్రొ ఛాన్సలర్స్ వాసిరెడ్డి మహదేవ్, వాసిరెడ్డి ప్రత్యూష, ఫిజికెమ్ మధుక్యూర్ జ్యూస్ అండ్ క్యాప్స్యూల్స్ జనరల్ మేనేజర్ గణేశ్, అంబికా దర్బార్ బత్తి డిస్ట్రిబ్యూటర్ శ్రీలక్ష్మీ, శ్రీనివాస ఏజెన్సీస్ శ్రీనివాసరావు, సిటీ డిజిటల్ జె. ప్రవీణ్, హారిక కేబుల్ నెట్‌వర్క్ కె. వెంకటేశ్వరరావు, అమరావతి కేబుల్ విజన్ ఎం. సాంబశివరావులకు జ్ఞాపికలు అందించి సత్కరించారు.

మంత్రి కొలుసు పార్థసారథి, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, తదితరుల నుంచి జ్ఞాపికలు అందుకుంటున్న స్పాన్సర్లు

బానిస కూలీల వ్యవస్థ నిర్మూలించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: బానిస కూలీల వ్యవస్థను నిర్మూలించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వెట్టి చాకిరి నుంచి కూలీలకు విముక్తి కల్పించాలన్నారు. వ్యవసాయ, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగం, రాతి గనులు, వస్త్ర పరిశ్రమలు, గృహ సేవల్లో కార్మికులను బానిసలుగా మార్చకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పిల్లలతో పని చేయిస్తున్న దుకాణాల యజమానులపై 13 కేసులు నమోదు చేసి రూ. 36 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు ✦ రాజముద్ర పట్టాదారు పుస్తకాలు పంపిణీని వేగంగా పంపిణీ చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. రీ-సర్వే పట్టాదారు పాసు పుస్తకాలను ఈనెల 12 లోగా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. 13 మంది వీఆర్వోలు కేవలం 50 శాతం పని ✦ బాపట్ల నుంచి బెంగళూరు, హైదరాబాద్, ఒంగోలుకు బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ఆర్టీసీ అధికారులతో కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ✦ ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలో పెట్రోలు బంకు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. పాత బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న పురపాలక శాఖ స్థలాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ✦ వ్యవసాయ రంగంలో ఆధునిక సాగు విధానాలు అవలంబించేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. జాతీయ ఆహార భద్రత, పోషకాహార లోపం నివారణపై రైస్‌మిల్లర్ల సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి డీఏవో అన్నపూర్ణ మాట్లాడారు. వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, దిని, కాలమానిని, యూరియా అధిక వినియోగంతో వచ్చే నష్టాలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (10 & 11 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

కత్తితో మామను పొడిచిన అల్లుడు

మార్టూరు: నగదు చెల్లింపులో మామ, అల్లుడు మధ్య రేగిన వివాదం హత్యకు దారి తీసింది. మార్టూరులోని కోరిగుంటలో కొప్పరపు హుస్సేన్ సాహెబ్ (55) నివసిస్తున్నాడు. మార్టూరులోనే నివసించే అతడి కుమార్తె, భర్త నూర్‌బాషాకు గతంలో హుస్సేన్‌సాహెబ్ రూ. 80 వేలు నగదు ఇవ్వాలి. దీనిపై శుక్రవారం రాత్రి మామ, అల్లుడి మధ్య వివాదం తలెత్తగా నూర్‌బాషా కత్తితో మామను కడుపులో పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మోటారు సైకిల్‌పై మార్టూరు సీహెచ్‌సీకి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించి, పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు మార్టూరు పోలీసులు వెల్లడించారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

రేపల్లె బ్రాంచి

పి.బి. నెం.3, 5.30-11 బ్యాంక్ వీధి, రేపల్లె, బాపట్ల జిల్లా,
ఫోన్: 08648-222031,9912223840. ఇ-మెయిల్: repalle@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See proviso to rule 8(6) / 9(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/9(1) తో చదువుకుననే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.09-01-2026 నాటికి రూ.1,45,26,430/- (అక్షరాల ఒక కోటి నలభై ఐదు లక్షల ఇరవైఆరు వేల నాలుగు వందల ముప్పై రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని భౌతిక/నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.04-02-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని 1) మెస్సర్స్ శ్రీనివాస స్టీల్స్, యజమాని : ఘంటా శ్రీనివాసరావు(చనిపోయినచేత), శ్రీమతి ఘంటా అనసూయ(హామీదారు), శ్రీ ఘంటా ఫణికుమార్(చట్టబద్ధమైన వారసులు), తండ్రి: శ్రీనివాసరావు (లేటు), శ్రీమతి ఘంటా దివ్యశ్రీ(చట్టబద్ధమైన వారసురాలు), తండ్రి: శ్రీనివాసరావు (లేటు), మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ- వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

తనఖావుంచబడిన ఆస్తుల వివరములు : ఆస్తి నెం.1 : దస్తావేజు నెం.2865/2010 ప్రకారం బాపట్ల జిల్లా, రేపల్లె సబ్‌డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, పేటేరు గ్రామపంచాయతీ, పేటేరు గ్రామము లోని మెయిన్ రోడ్, డి.నెం.313/4, 313/14, డోరు నెం.7-129, డోరు నెం.8-1 లోని శ్రీమతి ఘంటా అనసూయ, భర్త : శ్రీ జి. శ్రీనివాసరావుకు చెందిన 454.30 చ॥గ॥ల విస్తీర్ణములోని కమర్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: యన్. సుశీల మరియు ఇతరుల యొక్క భూమి 45'-03", దక్షిణం: జి. అనసూయ యొక్క భూమి 79'-00"; పడమర : ఉమ్మడి గల్లీ మరియు ఎ. వెంకటస్వామి మరియు ఇతరుల యొక్క భూమి 58'-09", ఉత్తరం: కొల్లూరు సుబ్బారావు మరియు ఇతరుల యొక్క భూమి 79'-00".

ఆస్తి నెం.2 : దస్తావేజు నెం.5866/2010 ప్రకారం బాపట్ల జిల్లా, రేపల్లె సబ్‌డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, పేటేరు గ్రామపంచాయతీ, పేటేరు గ్రామము లోని మెయిన్ రోడ్, డి.నెం.313/5, డోరు నెం.8-1 లోని శ్రీమతి ఘంటా అనసూయ, భర్త : శ్రీ జి. శ్రీనివాసరావుకు చెందిన 194 చ॥గ॥ల విస్తీర్ణములోని కమర్షియల్ స్థలము/ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్ 29'-00", దక్షిణం: జి. నాగేశ్వరరావు యొక్క భూమి 63'-03"; పడమర : జి. అనసూయ యొక్క భూమి 30'-00", ఉత్తరం: జి. అనసూయ యొక్క భూమి 55'-00".

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంకుకు తెలిసినంత వరకు ఏమి లేవు
రిజర్వు ధర	రూ.73,90,000/-
ధరావత్తు సొమ్ము	రూ.7,39,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 04-02-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB896676793

బిడర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను మరియు ఇయండి స్థితి కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టబద్ధమైన/ చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.

స్థలం: రేపల్లె, తేది: 09-01-2026 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచి, బాపట్ల జిల్లా.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FOR SALE

గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంఛైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact: 7670989630.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను. 82.5 KV కెపాసిటీగల Kirloskar, Cummins, AshokLeyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

గుంటూరులో గాని, గుంటూరు పరిసర ప్రాంతములో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి, ఫైరెన్‌డ్ Apts గాని, విల్లాస్ ప్రాజెక్టుకి గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్‌కి గాని డెవలెప్‌మెంట్‌కి అనువైనది. అని మీరు అనుకొంటే మమ్మల్ని సంప్రదించండి. మధు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ప్రై॥)లి॥, గచ్‌బౌలీ, హైదరాబాద్. parkville.in కాంటాక్ట్: 9121286882.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణనగర్ Extn. లక్ష్మీనగర్, 2వ లైను, న్యూకన్‌స్ట్రక్షన్స్ గోవిందశ్రీనిలయంలో 2వఫ్లోర్ ఫ్లాట్- 303, ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆: 9966552099.

PLOT FOR SALE

INNER RING ROAD

రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన GMC పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నందు భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, నారాయణ, NRI, SR, సంకల్ప కాలేజీలకు అతిచేరువలోను మరియు అమరావతి రోడ్, పొన్నెకల్లు నందు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు బాగా రీజనబుల్ ధరలో కలవు. ✆ 7799334555.

TENALI

తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ x రోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

ఫోర్త్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598.

TO LET

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

JOBS

సొసైటి క్లరికల్ స్టాఫ్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్ మార్కెట్‌కు సేల్స్, సూపర్‌వైజర్స్, కళ్యాణమండపంనకు మేనేజర్, వంట మనిషి కావలెను. ✆ 9290069280, 91828 86854.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000 నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. ✆ 91000 69089.

APEX ఫిట్‌నెస్, లక్ష్మీపురం, గుంటూరు నందు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అ: ఇంటర్/డిగ్రీ విత్ కంప్యూటర్ నాలెడ్జి. ✆ 88850 36992.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు ★సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ డెలివరి బాయ్స్ ★ లొకేషన్: సత్తెనపల్లి, గుంటూరు, నరసరావుపేట. Age 18-45Yrs. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 97051 23436, 95812 34542, 9581234411.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (కమ్మవారు) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గుంటూరు: మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమీషన్ +ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9849886249.

హోమియో క్లినిక్‌లో 30 సం॥ పైన హిందూ స్త్రీలు కావలెను. అ: ఇంటర్. టైం సా. 4-9 PM & క్యాంపు జీతం 10,000/-, నగరంపాలెం, గుంటూరు. 8500063308.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/ GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

Earth Works & Construction కంపెని నందు పని (అమరావతి నందు) చేయుటకు Staff కావలెను. సూపర్‌వైజర్స్- 8Nos ★ అకౌంటెంట్స్ (Tally) -3Nos. తగిన అనుభవం కలవారు సంప్ర: 94410 40418, 90443 58999.

గుంటూరు, చంద్రమౌళినగర్‌లో కన్‌స్ట్రక్షన్ సైట్ వద్ద పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ మరియు కారు డ్రైవింగ్ వచ్చిన గుమస్తాలు కావలెను. 9963489782.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

వీర్‌గాథ ప్రాజెక్టు-2 పోటీల్లో విజేతగా గురుకుల విద్యార్థిని

కావూరు (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: యుద్ధంలో దేశం తరఫున వీరోచితంగా పోరాడి ప్రాణాలు త్యాగం చేసిన యోధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వీర్‌గాథ ప్రాజెక్టు-2 పోటీలు నిర్వహిస్తోంది. విద్యార్థులకు గత అక్టోబరు చివరి నుంచి నవంబరు చివరి వరకు కొన్ని లక్ష్యాలు నిర్దేశించారు. అందులో వీరుల త్యాగాలు.. వారి పోరాటాలపై కవితను చార్టుపై రాసి విద్యార్థులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. విజేతలను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా 100 విద్యార్థులను ఎంపిక చేసింది. అందులో ఇద్దరు ప్రభుత్వ, ఇద్దరు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు విజయం సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో చెరుకుపల్లి మండలం కావూరు పంచాయతీ పరిధి వినయాశ్రమం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కుచిపూడి వెంకట రమ్య విజేతగా నిలిచింది. ఈ చిన్నారి గ్యాలంటరీ అవార్డు గ్రహీత సుబేదార్ మేజర్ బానా సింగ్ పై రచించిన 'సియాచిన్ సింహం' కవిత రాసింది. ఆమెను రాష్ట్రం తరఫున నలుగురు విజేతల్లో ప్రథమురాలిగా ప్రకటించారు. చిన్నారి ఈనెల 26 దిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు పాల్గొంటుందని ప్రిన్సిపల్ కె. విజయలక్ష్మి తెలిపారు. ఎంఈవోలు నవీన్‌కుమార్, లాజర్, కావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ మండవ తాతాజీ, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో సుభానీ, ఎస్సై టి. అనిల్‌కుమార్ ఆమెకు అభినందనలు తెలిపారు.

చెరువులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

40 మంది ప్రయాణికులు సురక్షితం



నగరం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుకు శుక్రవారం ఉదయం పెనుప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. చీరాల నుంచి రేపల్లె వెళ్తున్న ఆర్టీసీ బస్సు చిలకాలవారిపాలెంలోని మలుపులో అదుపు తప్పి పక్కనే ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. బస్సు స్టీరింగ్, బ్రేకులు పనిచేయకపోవడాన్ని గుర్తించిన డ్రైవర్ సమయస్ఫూర్తితో తక్కువ వేగంతో చెరువులోకి పోనిచ్చారు. బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. గమనించిన స్థానికులు ప్రయాణికులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. డీఎం ఎ. వెంకటరమణ, డీపీటీవో సీహెచ్ విమల, ఇతర అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

ప్రపంచ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

బాపట్ల, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ప్రతిభ చూపి డిస్కస్‌త్రో, షాట్‌పుట్ పోటీల్లో విజేతగా నిలిచి పసిడి పతకాలు గెలిచాడు. జావెలిన్‌త్రోలో ద్వితీయ స్థానంతో రజత పతకం సాధించాడు. థాయిలాండ్‌లో నిర్వహించనున్న ప్రపంచ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ నాగరాజును ఎస్పీ ఉమామహేశ్వర్ అభినందించారు.

మంచి భవితకు ఇక్కడే పునాది

చీరాల: ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది చాలా కీలకమైనదని, మంచి భవిష్యత్తుకు ఇక్కడే పునాది పడుతుందని జిల్లా ఇంటర్ విద్యాధికారి జీకే జుబేర్ పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవం నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలను అభినందించారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact **80080 03297**

GOVERNMENT OF ANDHRA PRADESH DISTRICT LEVEL SAND COMMITTEE COLLECTORATE; PALNADU

NOTICE INVITING BIDS

Notice Inviting Bids for selection of Agency for Excavation of Sand at Pondugala-3 Open Sand Reach and Loading of Sand at the designated Stock point in Palnadu District, Andhra Pradesh.

Bid Notice No.952/DLSC/2023 Dt:09.01.2026

THE DISTRICT LEVEL SAND COMMITTEE, PALNADU invites Bids for each Open Reach from interested Agencies for Manual Excavation of Sand upto 1.00 Metre depth at Pondugala-3 Open Sand Reach and Loading of Sand into Tractors, Transportation to the designated Stock yard, Stocking/Heaping of sand at designated Stock yard and loading of sand through Excavator to the Consumer Vehicles at designated Stock yard including ramp and road maintenance in Palnadu District, Andhra Pradesh:

Sl. No	Name of the sand Reach	Extent (In Hectares)	Latitude	Longitude	Permitted Quantity	EC validity
1	Pondugala -3 Sand Reach, Pondugala Village, Amaravathi Mandal, Palnadu District	4.910	N 16°35'32.99" N 16°35'42.34" N 16°35'44.86" N 16°35'33.66"	E 80°15'53.08" E 80°15'54.34" E 80°15'58.33" E 80°15'59.31"	49,100 Cbm (73,650 MT)	18-09-2026

Note:
1. Bid document along with the information on the eligibility criteria, ECV, EMD, PSD, Timelines etc., can be obtained in working days from O/o. District Mines & Geology Officer, H.No.3-33-78, 3rd Lane, NGO Colony, Narasaraopet, Palnadu District-522601 on payment of Rs.10,000/- (Rupees Ten Thousand only) towards Bid document fee in the shape of Demand Draft drawn from any Indian Nationalized Bank in favour of 'PALNADU SAND ACCOUNT 2024' payable at Narasaraopet.
2. The Bid document can be obtained from 10-01-2026 to 24-01-2026.
3. Last date for submission of bid is 25-01-2026 by 5.00 PM.
4. The DLSC reserves the right to accept or reject any Bid and to annul the entire Bid process at any time without assigning any reasons whatsoever.

Place Narasaraopeta **S/d- District Collector & Chairperson,**
Date: 09-01-2026 District Level Sand Committee, Palnadu.

(c) eenadu

స్టెప్పులేస్తున్న శ్రీకృష్ణ తదితరులు

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతోత్సవానికి భారీగా హాజరైన జనం

తమన్ ఉత్సాహం

తారల మిలమిల.. సరిగమల గలగల

✧ సమ్మోహన సాగరంలో ఓలలాడిన గుంటూరు వాసులు
✧ ఘనంగా 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాల వేడుకలు

ఈనాడు @50 ఈటీవీ @30 వసంతాల వేడుకలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

చలన చిత్ర తారల మిలమిలలు.. సినీ సంగీత సరిగమల గలగలలు.. గుంటూరు ప్రజానీకాన్ని ఉర్రూతలూగించాయి. ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం గుంటూరు గుజ్జనగుళ్లలోని చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మిరుమిట్లుగొలిపే కాంతుల నడుమ.. చలన చిత్ర సంగీత దర్శకుడు తమన్ బృందం హుషారెత్తించే పాటలతో ప్రేక్షకులను మైమరపించారు. పాటపాటకు వేదిక ముందున్న వీక్షకులు పరవశంతో నృత్యాలు చేశారు. సాహితి, సహన వాగ్దేవి, సర్వేపల్లి సిస్టర్స్, శ్రీకృష్ణ తదితర గాయనీగాయకులు తమ పాటలతో సభికులను అలరించారు. వకీల్ సాబ్‌లోని మగువా.. మగువా.., అల వైకుంఠపురంలోని నీ కాళ్లకు పట్టుకు వదలనన్నవి... బుట్టబొమ్మా.. బుట్టబొమ్మ.. తదితర పాటలతో పాటు త్వరలో విడుదల కానున్న లెనిన్ చిత్రంలోని పాటలకు యువత ఆనందంతో పాదం కలిపింది. సినీ నటుడు నందు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

☛ సినీ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

జన సంద్రం

కార్యక్రమానికి ఊహించిన దానికన్నా అధిక సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చారు. ప్రాంగణంతోపాటు పరిసరాలన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను అదుపు చేసి.. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూశారు.

భాగ్యశ్రీ బోర్సే, అక్కినేని అఖిల్

అమ్మ పుట్టిన ఊరు

గుంటూరు మా అమ్మ పుట్టిన ఊరు. అందుకే గుంటూరంటే ఎంతో ఇష్టం. అమ్మకు గుంటూరు వెళ్లొస్తానని ఎంతో ఆనందంగా చెప్పి వచ్చా. **- తమన్**

మాది పక్కన రామాపురమే

గుంటూరుకు పక్కనే ఉన్న కృష్ణా జిల్లాలోని రామాపురం మా స్వగ్రామం. అందుకే గుంటూరువాళ్లంటే నాకిష్టం. తమన్‌కు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. అంతే ప్రేమను నా మీద చూపించడం ఆనందంగా ఉంది.

- అతిథిగా పాల్గొన్న సినీ హీరో అక్కినేని అఖిల్

రామోజీరావు అందరికీ ఆదర్శం

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ 'ఈనాడు, ఈటీవీ' నిరంతరం ఎంతో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తుండడం ప్రశంసనీయమన్నారు. సంస్థల అధినేత రామోజీరావు అందరికీ ఆదర్శప్రాయులన్నారు. తెలుగు పత్రికారంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.

సంగీతోత్సవంలో ప్రేక్షకులు

సందడి చేసిన యువ బృందం

వాలీబాల్ విజేతలు చీరాల సెయింట్ ఆన్స్

మహిళల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న రఘురామకృష్ణరాజు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో జైత్ర- 2026 పేరిట మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో వాలీబాల్ పురుషులు, మహిళల విభాగాల్లో చీరాల సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు ప్రథమ స్థానాల్లో నిలిచారు. విజేతలకు శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు శుక్రవారం బహుమతులు అందజేశారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

బాపట్ల: పండగ ముసుగులో ప్రైవేటు బస్సుల్లో ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని డీటీవో పరంధామరెడ్డి హెచ్చరించారు. రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం ప్రైవేటు ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సు ఛార్జీలకు సమాంతరం ప్రైవేటు బస్సు టిక్కెట్ల ధరలు ఉండాలన్నారు. ఏదైనా ఇబ్బంది తలెత్తితే కంట్రోల్ రూమ్ నంబరు 92816 07001కు ఫోన్ చేయాలని సూచించారు. ఎంవీఐ డీబీవీ రంగారావు పాల్గొన్నారు.

ప్రగతి బాటలు.. పర్యాటక సొబగులు

బాపట్ల, న్యూస్‌టుడే: సూర్యలంకను పర్యాటక క్లస్టర్‌గా అభివృద్ధి చేయాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో తీర ప్రాంతానికి మహర్దశ రానుంది. 15 కి.మీ. మేర బీచ్‌లను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. బాపట్ల- చీరాల మండలాల్లో తీర ప్రాంతాలను కలుపుతూ బీచ్ రోడ్డు నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం బీచ్, కారవాన్ టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది. కేరళ అలెప్పీ తరహాలో హౌస్ బోట్లు ప్రవేశపెడుతోంది. రిసార్టులు, నక్షత్ర హోటళ్ల నిర్మాణానికి రూ.485 కోట్ల పెట్టుబడులు రాగా.. కొత్తగా రెండు ఐదు నక్షత్రాలు, ఓ మూడు నక్షత్రాల హోటల్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. సూర్యలంక నుంచి వాడరేవు వరకు 15 కి.మీ. బీచ్ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. పాండురంగాపురం, అడవిపల్లెపాలెం, వాడరేవు తీరాలను కలుపుతూ బీచ్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎన్‌హెచ్‌లు 216ఏ, 167ఏలను కలుపుతూ తీరం వెంబడి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరుకు సీఎం చంద్రబాబు అనుమతి ఇచ్చారు.

ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ

రూ.11 కోట్లతో వంతెన నిర్మాణం

బాపట్ల, చీరాల మండలాల సరిహద్దుల్లో ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువపై వంతెన నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో వంతెన నిర్మాణ పనులు చేపట్టనున్నారు. 60 అడుగుల డొంక మార్గాన్ని బీచ్ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. బాపట్ల నుంచి పాండురంగాపురం వరకు రెండు వరుసల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.15.20 కోట్లు కేటాయించింది. మొదటి దశలో దీని నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. తర్వాత దశలో పాండురంగాపురం నుంచి వాడరేవుకు రోడ్డు నిర్మించటానికి ప్రణాళిక రూపొందించారు. వాడరేవు- పిడుగురాళ్ల మధ్య 167ఏ జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే హైదరాబాద్ నుంచి ఐదు గంటల్లో పర్యాటకులు వాడరేవు చేరుకుంటారు. అక్కడి నుంచి పాండురంగాపురం, రామాపురం బీచ్‌లకు వెళ్లేలా రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. పర్యాటక, ఆతిథ్య రంగాల ప్రగతితో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. వందల మంది యువతకు స్థానికంగా ఉద్యోగాలు లభిస్తున్నాయి.

75 టన్నుల ఎఫ్ఆర్‌కేలు కేటాయింపు

బాపట్ల, న్యూస్‌టుడే: ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ కొరతతో జిల్లాలో ధాన్యం సేకరణ నెమ్మదించిన వైనంపై 'మర ఆడదు.. సేకరణ సాగదు' శీర్షికన ఈ నెల 7న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పౌరసరఫరాల సంస్థ ఉన్నతాధికారులు స్పందించారు. జిల్లాకు 75 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ (ఎఫ్ఆర్‌కే) కేటాయించారు. తొలి విడతగా 30 టన్నులు రాగా.. రైస్ మిల్లర్లకు పంపించారు. మరో 30 టన్నులు శనివారం జిల్లాకు వస్తాయని, మిగిలిన 15 టన్నులు సోమవారం అందుతాయని పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీలక్ష్మి తెలిపారు.

TRIUMPH
FOR THE RIDE
NOW HIRING
For its showroom at Ongole
SALES
Branch Manager (1)
Experience in high-end motorcycle business
Showroom Executive (2)
Experience in high-end motorcycle business
Marketing Executives (2)
Exp. in automobiles with good communication skills
Front Office Executive-F (1)
Graduate with fluency in English
SERVICE
Works Manager (1)
Diploma/BTech with automobile Experience
Service Advisor (1)
Diploma, min. 2 years exp. in Automobile Industry.
Spares Incharge (1)
Diploma/BTech with automobile Experience
Technicians (2) & Helpers (2)
Minimum experience in relevant field.
Cashier (1)
Minimum experience in relevant field.
WALK-IN INTERVIEW on 11th January 2026
Send your resume to ceo.bajajvizag@varungroup.com
TRIUMPH ONGOLE
for details call : ✆ 73375 72424, 73375 42424

VISIT OUR EXCLUSIVE STORES NOW!
Chirala: 7799984204 | Guntur (Arundalpet): 9885121865 | Guntur (Brodipet): 9398346235
Guntur (Lakshmipuram): 6300366306 | Guntur Factory Outlet: 7671041758
Narasaraopeta: 6303073162 | Repalle: 7799984203 | Sattenapalli: 7569856641
Tenali: 7799984201 | Mangalagiri: 7893622625
For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

లోడు క్రమబద్ధీకరణకు విశేష స్పందన

రూ.7.22 కోట్ల రాబడి

డివిజన్	సర్వీసులు	పెరిగిన లోడు (కిలోవాట్లు)	ఆదాయం (రూ.కోట్లలో)
చీరాల	16,957	29,634	3,64,06,470
బాపట్ల	11,799	18,626	2,29,16,550
అద్దంకి	6484	10,500	1,29,27,850

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ తీసుకొచ్చిన అదనపు లోడు క్రమబద్ధీకరణ పథకానికి వినియోగదారుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఎవరికివారు తాము వినియోగిస్తున్న లోడుకు.. ప్రస్తుతమున్న దానికి తేడా గమనించి క్రమబద్ధీకరించుకోవడానికి ముందుకొచ్చారు. గత ఏడాది మార్చి నుంచి డిసెంబరు 31 వరకు ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. సాధారణ రోజుల్లో కిలోవాట్‌కు రూ.2500 వరకు చెల్లించాల్సి ఉండగా.. ప్రస్తుతం 50 శాతం రాయితీ అంటే రూ.1250 చెల్లిస్తే సరిపోతుంది. జిల్లావ్యాప్తంగా 35,240 సర్వీసుల ద్వారా 58,760 కిలోవాట్ల అదనపు లోడు నిమిత్తం రూ.7,22,50,870 చెల్లించారు.

పెరిగిన వినియోగం.. ప్రస్తుతం ప్రతి ఇంట్లో విద్యుత్తు వినియోగం పెరిగింది. అందుకే కొత్తగా సర్వీసు తీసుకునే వారు కనీసం రెండు కిలోవాట్లకు దరఖాస్తు చేస్తున్నారు. రెండు దశాబ్దాల కిందట 0.5 కిలోవాట్లకు మాత్రమే దరఖాస్తు చేసేవారు. ఇప్పుడు గీజర్, రైస్‌కుక్కర్, వాషింగ్ మిషన్, ఏసీ, ఫ్రిజ్ లాంటి వస్తువులను సాధారణ ప్రజలూ వినియోగిస్తున్నారు. విద్యుత్తు వినియోగం పెరిగిన క్రమంలో లో-ఓల్టేజీ సమస్య ఏర్పడుతోంది. అందుకు అనుగుణంగా అవసరమైనచోట విద్యుత్తు శాఖాధికారులు నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నారు. అదే లోడు తెలియకుంటే వీటి ఏర్పాటులో ఆలస్యం జరిగి సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుతం జిల్లాలో చాలా మంది అదనపు లోడు క్రమబద్ధీకరణకు ముందుకురావడంతో నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసే దిశగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ప్రభుత్వానికి ఎఫ్‌డీఆర్ పనుల ప్రతిపాదనలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో మొంథా తుపాను అనంతరం రూ.8 కోట్లతో వరద నష్ట పునరుద్ధరణ (ఎఫ్‌డీఆర్) పనులు పూర్తి చేసి రెండున్నర నెలలు గడిచినా ప్రతిపాదనలు ఈఎన్సీ నుంచి ప్రభుత్వానికి వెళ్లకపోవడంపై ఈనాడులో 'కదలని దస్త్రం.. తరగని రుణం' శీర్షికన శుక్రవారం ప్రచురితమైన కథనానికి జలవనరుల శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదనల దస్త్రం ఈఎన్సీ నుంచి శుక్రవారం ప్రభుత్వానికి వెళ్లింది. త్వరలో నిధులు విడుదలయ్యే అవకాశం ఉంది.

ప్రకాశం జిల్లా: విష్ణుప్రియ టీవీఎస్, ఒంగోలు: 7799121619 | ఎలైట్ టీవీఎస్, ఒంగోలు: 7095559009 | పవిత్ర సాయి టీవీఎస్, మార్కాపూర్: 9440355913 | శ్రీ సాయి శ్రీనివాస టీవీఎస్, గిద్దలూరు: 9394893246 | సుస్మిత టీవీఎస్, మేదరమెట్ల: 9632301264 | రాణి టీవీఎస్, సింగరాయకొండ: 8341785467 | జెఆర్ఆర్ టీవీఎస్, కంభం: 7330996544 | తిరుమల సాయి టీవీఎస్, దోర్నాల: 9010800500 | శ్రీ బాలాజీ టీవీఎస్. పామూరు 9966643264 | వాసవి టీవీఎస్, కనిగిరి: 9059723608 | సుగుణ టీ.ఎస్, దర్శి 95336225588 | శ్రీ వారాహి టీవీఎస్, కందుకూరు: 9010402532 | బాపట్ల జిల్లా: విష్ణు ప్రియ టీవీఎస్, చీరాల: 6281023626 | శివ ప్రియ ఆటోమోటివ్స్, అద్దంకి: 9985130799 | గాయత్రి మోటార్స్, ఇంకొల్లు 9573272099 | ఎ & ఎ ఆటోమోటివ్స్, మార్టూరు: 9704663217 | సయ్యద్ మోటార్స్ బాపట్ల: 9701309789 | పవన్ ఆటోమోటివ్స్, రేపల్లె: 9885709107 | విజయ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, చెరుకుపల్లి: 9346128595 | పవన్ మోటార్స్, కొల్లూరు: 9866709107.

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

12న ప్రాంతీయ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని 12న చీరాల ఏరియా వైద్యశాలలో ప్రత్యేకంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి వైద్యుడు రాజా సెల్వన్ తెలిపారు. ప్రధానంగా యువత, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేయడంతో పాటు ఇతరులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

అందుబాటులో యూరియా

పేరాల, న్యూస్‌టుడే: రైతులందరికీ అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, సాగుచేసిన ప్రతి రైతుకు సకాలంలో అందజేస్తామని చీరాల నగర్ పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.మనీషా అన్నారు. శుక్రవారం పంచాయతీలోని రైతు సురక్ష కేంద్రంలో రైతులకు యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. అనంతరం కర్షకులకు యూరియా పంపిణీ చేశారు. కార్యదర్శి శివకుమార్ చక్రవర్తి పాల్గొన్నారు.

ఆ మర్రి చెట్లకు 121 ఏళ్లు

వేటపాలెం, న్యూస్‌టుడే: ప్రస్తుతం స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే ఈ మర్రిచెట్లు ఉన్నాయి. ఇవి 121 సంవత్సరాల నాటివి. ఈ చెట్లను ఆరోజు నాటడం వెనుక గొప్ప చరిత్ర ఉంది. యూరప్‌లోని హాలెండ్ దేశం నుంచి జీసస్, మేరీ, జోసఫ్ (జేఎంజే) సంస్థకు చెందిన నలుగురు యువతులు వైద్యం, సామాజిక రంగాల్లో సేవలందించే నిమిత్తం ఆరోజున వేటపాలెం విచ్చేశారు. ఈస్థలంలో 1905 నుంచి 1911 మే 11వ తేదీ వరకు తమ అమూల్యమైన సేవలందించారు. రోగుల ఉపయోగార్థంతో పాటు తమ జ్ఞాపకార్థంగా వారు మర్రి మొక్కలను నాటారు. ప్రస్తుతం ఇవి చూపురులను ఆకట్టుకుంటున్నాయి. 2019లో వీటి చుట్టూ స్టీల్ రెయిలింగ్‌తో పాటు విద్యుత్తు దీపాలను, జేఎంజే స్ఫూర్తి స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేశారు.

వీధి పశువుల బెడద వీడేదెన్నడో?

చీరాలలో రోడ్డుకు అడ్డుగా ఆవులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే

వీధి పశువుల బెడద చీరాల పురపాలక సంఘాన్ని వీడటం లేదు. అయిదేళ్లుగా సమస్య తీవ్రంగా వేధిస్తున్నా.. నియంత్రణపై అధికారులు తగిన చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా ప్రయాణికులు, వ్యాపారులు, వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. చీరాల పట్టణ పరిధిలో 350 నుంచి 400 వరకు ఆవులు సంచరిస్తున్నాయి. ఇవి పట్టణంలో దాదాపు పది ఖాళీ ప్రదేశాల్లో రాత్రి పూట విశ్రాంతి తీసుకుని, పగలు పుర వీధుల్లో తిరుగుతుంటాయి. వాహనాలకు అడ్డుపడుతూ చోదకులను ప్రమాదాల బారిన పడేయడమే కాకుండా అవీ తరచూ గాయపడుతున్నాయి. ఉదయం కూరగాయల మార్కెట్, పండ్ల దుకాణాల ముందు అధికంగా కనిపిస్తున్నాయి. మార్కెట్ లోపలకి ప్రవేశించి కూరగాయలు, పండ్లను తింటూ నష్టపరుస్తున్నాయి. వ్యాపారులు నిత్యం ఒక వైపు విక్రయాలు చేస్తూ మరో వైపు కర్రలతో కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వినియోగదారులను తరచూ కుమ్ముతూ గాయపరుస్తున్నాయి. వీటి నియంత్రణకు గతంలో అధికారులు కొన్ని చర్యలు తీసుకున్నా.. ఫలించకపోవడంతో పూర్తిగా చేతులెత్తేశారు. వీధి పశువులలో 90 శాతం వాటికి యజమానులు ఉన్నారు. చెవులకు కమ్మలు తగిలించి ఉన్నాయి. పాలు పిండుకుని యజమానులు వాటి బాగోగులు పట్టించుకోకుండా బయటకు తరిమివేస్తున్నారు. పట్టణంలోనే కాక జాండ్రపేట, వేటపాలెం తదితర ప్రాంతాల్లో ఈ సమస్య వేధిస్తోంది.

❖ వీధి పశువులు ఎక్కడపడితే అక్కడ విసర్జించే మలమూత్రాలతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. వీటి నియంత్రణకు సీఎస్‌వీఆర్ విధానం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. క్యాప్చర్ (బంధించు), స్టెరిలైజ్ (సంతాన నిరోధ చికిత్స చేయడం), వ్యాక్సినేషన్ (టీకా వేయడం), రిలీజ్ (తిరిగి వదిలేయడం) విధానాన్ని అధికారులు అమలు చేస్తే ఫలితాలు కనపడతాయని అంటున్నారు. దీనికి గో యజమానులను సమావేశ పరిచి అవగాహన కల్పించి, జరిమానా విధించడం వంటికి చేయాలని కోరుతున్నారు.

❖ పట్టణంలో ఈ సమస్య పరిష్కారానికి చీరాల గోసంరక్షణ సమితి తన వంతు ప్రయత్నాలు చేస్తోంది. కష్టాలలో ఉన్న ఆవులను ఆదుకోవడం, వైద్యం అందించడమే కాకుండా సొంతంగా ఒక సంక్షరణశాలను దీని ప్రతినిధి బాలాజీ ప్రారంభించారు. గోవు పాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ.. ఉచితంగా ఎరువును, పెరటి మొక్కల పెంపకందారులకు అందిస్తున్నారు.

దేవాంగపురిలో అంతర్గత రోడ్లకు మహర్దశ

వాసవీనగర్ కాలనీలో రహదారి నిర్మాణం

పేరాల, న్యూస్‌టుడే: చీరాల మండలం దేవాంగపురిలో అంతర్గత రోడ్లకు మహర్దశ పట్టింది. పంచాయతీ పరిధిలోని 23 అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ.80 లక్షలు మంజూరయ్యాయి. ఇటీవల వాటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య ప్రారంభించారు. దీంతో త్వరలో ఇవన్నీ పూర్తి కానున్నాయి. పంచాయతీలోని వాసవీనగర్ కాలనీ ఏర్పడి 40 ఏళ్లవుతుంది. కాలనీలో 200కు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. కాలనీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అంతర్గత రోడ్లు లేక అవస్థలు పడుతున్నామని, రహదారుల నిర్మాణంపై చాలా ఆనందంగా ఉందని స్థానిక నివాసి గుగ్గిలం హనుమంతరావు తెలిపారు. రోడ్లకు మొత్తం రూ.80 లక్షలు మంజూరు కాగా, కేవలం వాసవీనగర్ కాలనీలో మూడు అంతర్గత రోడ్లకు రూ.20 లక్షలు మంజూరయ్యాయని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.

సాగునీరు పారేదెలా?

కాలువలో నీటి ప్రవాహానికి ఆటంకంగా తూడు

పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని సాగునీరు, మురుగు కాలువల్లో ముళ్లపొదలు, తూటికాడ, పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి దిగువకు పూర్తిస్థాయిలో నీరందని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. మండలంలోని బోడవాడ నుంచి రమణాయపాలెం వెళ్లే మార్గంలో ఆయా గ్రామాల పరిధిలో సుమారు 5310 ఎకరాల్లో మొక్కజొన్న, శనగ, మిరప, పెసలు, జొన్న పంటలు సాగుచేస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని కాలువల్లో పైన చెప్పిన విధంగా పేరుకుపోవడంతో సరిగ్గా నీరు పారక, ఉన్న కొద్దిపాటి నీటిని మోటార్ల ద్వారా పంటలకు తరలించుకోవాల్సి వస్తోందని కర్షకులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా కాలువల్లో పూడికతో పాటు తూడు తొలగించాలని కోరుతున్నారు.

శునకం.. భయం

గుంపుగా సంచరిస్తున్న కుక్కలు

పర్చూరు, న్యూస్‌టుడే: అదిలిస్తే దాడులకు పాల్పడేలా వీధి శునకాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీధుల వెంబడి గుంపులుగా సంచరిస్తుండటంతో ఆయా మార్గాల్లో వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడలి ప్రాంతాల్లో ఇవి తిరగడంతో ఎక్కడ దాడులు చేసి గాయపరుస్తాయోనని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో రోడ్లపై సంచరిస్తున్న కొందరు చిన్నారులతో పాటు పెద్దలనూ వెంటపడి కుక్కలు గాయపరిచిన ఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మాయాబజారులో మార్గంపైనే మురుగు

మురుగు వల్ల ఇబ్బందిగా ఉందని చూపిస్తున్న స్థానికులు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మాయాబజారులో మురుగు కాలువలోని మురుగు సిమెంటు రోడ్డుపైకి వస్తోంది. కొద్ది రోజులుగా ఇలా వస్తూనే ఉంది. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీనివల్ల తమకు ఇబ్బందిగా ఉందని స్థానికులు సుబ్బారావు, అంజమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ వారు పరిశీలించి, మురుగు నీరు రహదారిపైకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై చినగంజాం సచివాలయం-1 ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి దాసరి సుధీర్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా రహదారిపైకి మురుగు నీరు వస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి, వెంటనే కార్మిక సిబ్బందితో సమస్యను పరిష్కరిస్తానని వివరించారు.

స్పేస్ సైన్స్‌పై అవగాహన

విద్యార్థులతో శాస్త్రవేత్త మురళీవరప్రసాద్

కారంచేడు, న్యూస్‌టుడే: స్వర్ణ జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్పేస్ సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్పేస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరఫున మాజీ రాష్ట్రపతి, దివంగత అబ్దుల్‌కలాంతో పనిచేసిన స్పేస్ సైన్స్ విశ్రాంత శాస్త్రవేత్త అందె మురళీవరప్రసాద్, ఉగాది పురస్కార గ్రహీత వి.రాధాకృష్ణ, బుట్టా మోహన్‌లు హాజరయ్యారు. విద్యార్థులకు ఉపగ్రహాలు, క్షిపణుల తయారీ, భూమి పరిభ్రమణం వంటి అంశాలను వీడియో ద్వారా వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాదర్బారుకు 140 అర్జీలు

దరఖాస్తు స్వీకరిస్తున్న నాయకులు

చీరాల, న్యూస్‌టుడే: ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బారు నిర్వహించారు. దీనిలో 140 అర్జీలు వచ్చాయని నాయకులు తెలిపారు. వాటిని ఆయా శాఖలకు పంపి ప్రాధాన్యక్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. వైస్‌ఛైర్మన్ సుబ్బయ్య, సురేష్, పురుషోత్తం, లలిత, నాగేంద్రమణి, గూడూరి శివరామప్రసాద్ పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యం ముఖ్యం

నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

చీరాల, న్యూస్‌టుడే: డ్రైవర్లు కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, అప్పుడే వాహనాలు సురక్షితంగా నడపగలుగుతారని ఆర్టీసీ డీఎం జె.శ్యామల అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసంలో భాగంగా శుక్రవారం ఆర్టీసీ కార్మికులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డీఎం మాట్లాడుతూ కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదన్నారు. ఏమాత్రం అనుమానం ఉన్నా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

కూటమి ప్రభుత్వంలో పారదర్శక ప్రజాపాలన

రైతుకు పాసు పుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

యద్దనపూడి: రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శక ప్రజాపాలనను ముందుకు తీసుకెళుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. రైతుల పాసు పుస్తకాలపైన తన చిత్రాలు వేయించుకుని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని జగన్ దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. యద్దనపూడి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి పలువురు రైతులకు వాటిని అందజేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, తహసీల్దార్ రవికుమార్, డీటీ విష్ణు, సర్పంచి రేణుక, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనారాయణమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య పాల్గొన్నారు.

చినగంజాం: చింతగుంపల, గొనసపూడి, కడవకుదురు పంచాయతీ కార్యాలయాల వద్ద రెండో రోజైన శుక్రవారం గ్రామసభలు నిర్వహించి, 399 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. కడవకుదురు గ్రామసభకు కోనేరు రంగారావు కమిటీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్.లవన్న హాజరై పంపిణీ చేశారు. తహసీల్దార్ జె.ప్రభాకరరావు పాల్గొన్నారు. శని, ఆదివారాల్లోనూ అందజేస్తామని చెప్పారు.

తప్పులుంటే సరిచేస్తాం

పూసపాడు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: సర్వేలో తప్పులు దొర్లితే సరిచేస్తామని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పూసపాడులో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ పూసపాడు రెవెన్యూ పరిధిలో వంకాయలపాడు గ్రామం ఉందని, రెండు గ్రామాల్లో 3700 మంది రైతుల భూముల రీసర్వే పూర్తి చేశామన్నారు. సందేహాలుంటే తమ కార్యాలయంలో తెలియజేయాలని చెప్పారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

మార్టూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచే రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని డీటీవో టి.కె పరంధామరెడ్డి చెప్పారు. స్థానిక శ్రీ హర్షిణీ విద్యాసంస్థల్లో శుక్రవారం 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలను వీడియోల ద్వారా వివరించారు. అనంతరం పిల్లలతో రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఎంవీఐ రామకృష్ణరెడ్డి, ఎస్సై సైదా బాషా, ప్రిన్సిపల్ ఆంజనేయులు, హైవే అధికారులు రాకేష్‌గౌడ్, నరసింహారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

శనగ రైతుల సదస్సుకు తరలిరండి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: శనగ రైతులు.. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు శనివారం ఒంగోలు బైపాస్ రోడ్డులోని విష్ణుప్రియ కల్యాణ మండపంలో జరిగే శనగ రైతుల జిల్లా సదస్సుకు తరలిరావాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి పిలుపునిచ్చారు. సదస్సు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఇంకొల్లు నుంచి ఉదయం 9 గంటలకు ఒంగోలుకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు రోటరీ ప్రతినిధి జెట్టి స్వామి తెలిపారు.

సరదాల సంక్రాంతి.. సంతోషాల కాంతి

ముగ్గులు పరిశీలిస్తున్న న్యాయమూర్తులు

చీరాల, వేటపాలెం, ఇంకొల్లు, చినగంజాం, పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే

న్యాయవాదులు.. ఎపుడు వృత్తిపరమైన ఒత్తిడిలో తలమునకలవుతుంటారు. అటువంటి వారు సంక్రాంతి సంబరాల్లో సేదదీరారు.

యద్దనపూడి: సంక్రాంతి పొంగళ్లు వండుతున్న బాలికలు

మహిళా న్యాయవాదులు ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. వివిధ వంటకాలు వండి తమ పాకశాస్త్ర నైపుణ్యాన్ని ప్రదర్శించారు. న్యాయమూర్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళా న్యాయవాదుల ప్రతిభను అభినందించారు. ఈ సందడంతా శుక్రవారం కోర్టు ప్రాంగణంలో కనిపించింది. మహిళ న్యాయవాదులకు రంగవల్లులు, వంటకాల పోటీలు నిర్వహించారు. అనేక మంది తమ ప్రతిభ చూపారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకటవాహిని, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ పాల్గొన్నారు.

★ వేటపాలెం మండలం పందిళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించారు. పిల్లలకు ముగ్గులు, పతంగుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఆరో తరగతి విద్యార్థి పృథ్వీ రూపక్ వేసిన హరిదాసు వేషం అలరించింది. ప్రధానోపాధ్యాయిని తలమల దీప్తి పాల్గొన్నారు. ★ ఇంకొల్లు ఆదర్శ హైస్కూలు, సాయిరామ పాఠశాలల్లో చిన్నపిల్లలకు భోగిపళ్లు పోశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులు విభిన్న వేషాలతో ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ విజయభాస్కర్, సునీత పాల్గొన్నారు. ★ చినగంజాం మండలం కొత్తగొల్లపాలెం పాఠశాల ఆవరణలో హెచ్ఎం పింజల మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎస్.వెంకటసుబ్బయ్య, నందం నాగశివనాగమణి, పాలపర్తి రమాదేవి పర్యవేక్షణలో విద్యార్థినులు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. కట్టెపుల్లలతో ఉపాధ్యాయినులు పొంగలి వండారు. రామచంద్రానగర్ మండల పరిషత్ పాఠశాలలో హెచ్ఎం షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు సిద్ధం నాగమల్లేశ్వరరావు పర్యవేక్షలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. చినగంజాం మెయిన్ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పర్చూరులోని జడ్పీ ఉన్నత పాఠశాల, సామాజిక ఆరోగ్య కేంద్రం, ఆక్స్‌ఫర్డ్ స్కూల్, మార్టూరులోని రాయల్ పయనీర్స్, చైతన్య పాఠశాలలతో పాటు పలు విద్యాలయాల్లో వేడుకలు జరిగాయి.

ఇంకొల్లు: భిన్న వేషాలతో విద్యార్థులు

చినగంజాం: గాలిపటాలతో చిన్నారులు

వేటపాలెంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు

విద్యార్థులకు పిండివంటలు అందజేత

కారంచేడు: స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలలో పిండివంటలు తయారు చేసి విద్యార్థులకు పంచారు. హెచ్ఎం కె.విజయచంద్ర, ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డిలు తమ పిల్లలకు పతంగులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 8919838695 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

వేటపాలెం, న్యూస్‌టుడే: ★ నాయునిపల్లి రోడ్డులోని మురుగు కాలువలో చెత్త పేరుకుంది. దీంతో మురుగు ముందుకు కదలడంలేదు. దుర్వాసన వస్తోంది. **- రాము**

★ వెంటనే సిబ్బందిని పంపి అక్కడ బాగుచేయిస్తా. **- సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం**

రసాయనాల వినియోగంతో భూమికి నష్టం

ర్యాలీలో ఏఎంసీ ఛైర్మన్ జనార్దనరావు, రైతులు

కొత్తపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: రసాయనాలు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో భూమి నిస్సారంగా తయారు కావడమే కాకుండా తీవ్ర నష్టం కలుగుతుందని చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కౌతరపు జనార్దనరావు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ గ్రామసభలో ఆయన మాట్లాడారు. మాస్టర్ శిక్షకురాలు భారతి, తెలప్రోలు నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు స్వాతి పాల్గొన్నారు.

హిందూ ధర్మం గొప్పదనం వివరిద్దాం

మాట్లాడుతున్న చిదంబరశాస్త్రి

చినగంజాం, న్యూస్‌టుడే: హిందువులు హిందూ ధర్మాన్ని, విలువలు, సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకొని ఆచరించాలని చీరాలకు చెందిన అన్నదానం చిదంబరశాస్త్రి అన్నారు. హిందూ ధర్మం, సంస్కృతి మన పిల్లలకు తెలపాలన్నారు. హిందువుల ఆచార వ్యవహారాలను రాబోయే తరాలకు నేర్పాలన్నారు. పెదగంజాంలోని భావనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి హిందూ సమ్మేళనం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పురాణ ప్రవచకులు వాకాని రామకృష్ణసత్యసాయిబాబా, తెనాలి విభాగ్ ప్రచార ప్రముక్ అవ్వారు శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మాలను అందరూ తెలుసుకోవాలన్నారు. వాస్తు సిద్ధాంతి వేమూరి మురళీకృష్ణశాస్త్రి, అర్చకులు భావనారాయణ మాట్లాడారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ముగిసిన ఎన్‌సీసీ శిబిరం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో గడిచిన పదిరోజుల నుంచి నిర్వహిస్తున్న ఎన్‌సీసీ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్నల్ గోపాల్ త్రిపాఠి మాట్లాడుతూ క్యాడెట్లు నేర్చుకున్న శిక్షణతో నాయకత్వ లక్షణాలు, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. క్యాంప్ అడ్జిమెంట్ మేజరు బీఎస్ ఆర్‌కే రాజు, బోయన, సుబేదార్ మేజర్ నజీర్ అహ్మద్, ఎన్‌వోఎస్ వేదమణి, అంకరాజు, సుబేదార్ అవతార్ సింగ్, రవీంద్ర సింగ్, బీహెచ్ఎం రమేష్, హవల్దార్ దీపక్, షంషేర్ సింగ్ ఉన్నారు.

శిక్షణకు హాజరైన క్యాడెట్లు

హత్యాయత్నం కేసులో ఏడాది జైలు

చీరాల గ్రామీణం: హత్యాయత్నం కేసులో నిందితుడికి కోర్టు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. 2020 జనవరి 17న ఈపూరుపాలెం మార్కెట్ కూడలిలో మండల పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యుడైన షేక్ మస్తాన్‌పై ఇదే గ్రామానికి చెందిన షేక్ వదూద్ పాత గొడవలు కారణంగా తలపై దాడి చేసి, గాయపరిచాడు. అతడిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. తుది విచారణ ముగిసిన తర్వాత శుక్రవారం నిందితుడికి ఏడాది సాధారణ జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.సుధ తీర్పు వెలువరించారు.

దైవసేవకు పూర్వ విద్యార్థుల సహకారం

చినగంజాం, న్యూస్‌టుడే: వివిధ రంగాల్లో స్థిరపడిన సోపిరాలకు చెందిన 1994-95 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు నెల రోజుల పాటు దైవ సేవకు సహకరించారని శివాలయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు తెలిపారు. సోపిరాల అయ్యప్పస్వామి ఆలయం, శివాలయం పక్కపక్కనే ఉండగా గత ఏడాది అక్టోబరు 22 నుంచి డిసెంబరు 12 వరకు 50 రోజుల పాటు అయ్యప్ప మాలధారణ స్వాములు నిర్వహించిన పడి పూజ, భిక్షకు రోజుకు రూ.15 వేల వంతున 50 మంది దాతలు నిధులు సమకూర్చారని చెప్పారు. మళ్లీ గత ఏడాది డిసెంబరు 11 నుంచి జనవరి 10 వరకు కొనసాగిన పడి పూజ, భిక్షకు రోజుకు సుమారు రూ.10 వేలు చొప్పున నిధులు సమకూర్చారని తెలిపారు. సుమారు 40 మంది స్వాములు శనివారం ఇరుముడులు కట్టుకొని, శబరిమల వెళతారని వివరించారు. ఇరుముడి పూజకు ఎక్కువ మంది భక్తులు హాజరై అన్నప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని ఐసీడీఎస్ సీడీపీవో సులోచనారాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన 100 రోజుల జాతీయ బాల్య వివాహ నిర్మూలన కార్యక్రమం ముగింపు సమావేశంలో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయిని నాగేశ్వరి, ఐసీడీఎస్ పర్యవేక్షకులు, మహిళా సంరక్షణ ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థినులతో బాల్యవివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Chirala Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Machha Prasanna**, W/o Koteswara Rao, R/o. D.No. 3-21-8/1, Hariprasad Nagar, Perala, Chirala Mandal, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District Registration, Old Prakasam, District, Chirala Sub Registration, Chirala Mandal, Chirala Municipality, Perala Village,Old Municipal Ward No.2, Present Municipal Ward No. 3, Hariprasad Nagar Area, T.S.No.26, equalent to Perala Village Sy.No. 86/2 (L.P.No1112) D.No. 3-21-8, an extent of Ac.0-08 Cents (or) 387.2 Sq.yds (or)321.376 Sq.Mtrs of site, an extent of 1610 sq. feet of RCC Building and with Assessment No.1032014425, house, bounded by **East :** Site of Machha Venkata Kiran Yadav and this property Compound Wall. **South:** Site of Narala Pedda Kotaiah and Joint Compound Wall. **West:** Municipal Cement Road. **Narth:** 10.10 Feet wide passage.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, Ongole., 98856 29535

అవీ ఇవీ

14న ఆటల పోటీలు

పర్చూరు, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీ త్రివిక్రమస్వామి, శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయాల ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ఈనెల 14న మధ్యాహ్నం 2 గంటలకు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఈవో దామా నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్లోసైక్లింగ్, తాడులాగుట, మ్యూజికల్ ఛైర్, లెమన్ స్పూన్ వంటి పోటీలు ఉంటాయని చెప్పారు.

బూదవాడలో నేత్రదానం

బూదవాడ (ఇంకొల్లు) న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి (95) శుక్రవారం మృతిచెందారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రోటరీ అవయవ నేత్రదాన సలహా కేంద్రం ప్రతినిధులు జెట్టి స్వామి, ఎస్.రామమోహనరావులు పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి సిబ్బందిని పిలిపించి, మృతుడి కార్నియాలను సేకరించారు. దాత కుటుంబ సభ్యులు వెంకారెడ్డి, సుబ్బారావమ్మ, సుబ్బారెడ్డి, లక్ష్మీరాజ్యం, చంద్రమ్మలను రోటరీ ప్రతినిధులు అభినందించారు.

విద్యలో భాగంగా విజ్ఞాన యాత్ర

ఇంకొల్లు, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యలో భాగంగా ఇంకొల్లు ఆదర్శ పాఠశాల విద్యార్థులు శుక్రవారం విజ్ఞాన యాత్ర చేశారు. చిలకలూరిపేటలోని చైతన్య లిటిల్ ఛాంప్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రోబోటిక్ లీగ్ సైన్స్ ప్రదర్శనను సందర్శించారు. రోబోటిక్ టెక్నాలజీతో ప్రదర్శించిన సోలార్, సెన్సార్, వ్యవసాయ, గృహ సంబంధ నమూనాల పనివిధానం గురించి తెలుసుకున్నారు. కరస్పాండెంట్ టి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

రోటరీ గవర్నర్‌కు ఎమ్మెల్యే అభినందనలు

పర్చూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే: రోటరీ జిల్లా 3150 గవర్నర్‌గా 2028-29 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికైన కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ శుక్రవారం యద్దనపూడిలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలిశారు. క్లబ్ సేవలను విస్తృత పరచాలని ఎమ్మెల్యే సూచించి, అభినందించారు.

మన డబ్బు, మన లెక్కల యాప్‌తో ప్రయోజనం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: మన డబ్బు, మన లెక్కల యాప్ ద్వారా డ్వాక్రా సంఘాలకు ప్రయోజనం కలుగుతుందని వెలుగు లీగల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం చినగంజాం, మార్టూరు మండలాల గ్రామ సంఘాల సహాయకులకు శిక్షణ ఏర్పాటు చేశారు. పొదుపు, అప్పు వివరాలు ఎప్పటికప్పుడు యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నారీ గ్రామ సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, 10 సంఘాలకు ఒకరు చొప్పున శిక్షణిచ్చి వారి ద్వారా సంఘ సభ్యులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఏపీఎంలు అనూరాధ, సురేంద్ర, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

మాదిరి ప్రశ్నపత్రాలు అందజేత

పర్చూరు, న్యూస్‌టుడే: చెరుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన మాదిరి ప్రశ్నపత్రాలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బెంజిమన్ హనోక్, యూటీఎఫ్ నాయకులు వై.వి సుబ్బారావు, కె.మాధవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

బాపట్ల

•బాపట్ల • రేపల్లె • వేమూరు

13న ముగ్గుల పోటీలు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకొని 16వ వార్డు పద్మశాలీయ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు వార్డు సభ్యుడు వంగర వీరయ్య తెలిపారు. పోటీలో పాల్గొనేవారు ముగ్గు, రంగులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. మొదటి బహుమతి రూ.3 వేలు, రెండో బహుమతి రూ.2 వేలు, మూడో బహుమతి రూ.వెయ్యి విలువ కలిగిన బహుమతులు అందిస్తామని తెలిపారు.

క్విజ్‌లో పాల్గొని.. బహుమతులు సాధించి

బాపట్ల, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జెమ్స్ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చూపి విద్యార్థులు మణిదీప్ ప్రథమ, జెస్సీ ద్వితీయ, సూర్య హరిజ్యోతి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, ఉపాధ్యాయుడు శివవరప్రసాద్ బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్

దేశ సేవే లక్ష్యం.. క్రమశిక్షణతో పయనం

ఎన్‌సీసీలో రాణిస్తున్న విద్యార్థినులు

ఇసుకపల్లి (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, క్రమశిక్షణ అలవడేందుకు నేషనల్ క్యాడెట్ కోర్పు (ఎన్‌సీసీ) ఎంతగానో దోహదపడుతుంది. విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం, విలువలు అలవర్చుకుంటారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 25 ఏళ్లుగా ఎన్‌సీసీలో విద్యార్థులకు శిక్షణ ఇస్తూ వారిలో క్రమశిక్షణ పెంపొందిస్తున్నారు. దేశ రక్షణ దళాల సేవలపై అవగాహన కల్పించడంతో సైన్యంలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక్కడ చదువుకున్న ఎన్‌సీసీ క్యాడెట్లు అనేక మంది ఆర్మీ, పోలీసుశాఖలో ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు విద్యార్థినులు వారి మనోభావాలను న్యూస్‌టుడేతో పంచుకున్నారు.

వ్యక్తిత్వ వికాసం పెంపొందుతోంది

ఈ శిక్షణతో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతున్నాయి. జీవితంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే దాని నుంచి ఎలా బయటపడాలో తెలుస్తోంది. ఆడపిల్లలు మానసిక, శారీరక దృఢత్వం వృద్ధి చెంది దేశ భక్తి పెరుగుతోంది. పొన్నూరు మండలంలో పదిరోజులు ఎన్‌సీసీ శిక్షణ శిబిరంలో పాల్గొని వెపన్ షూటింగ్ నేర్చుకున్నాం. బీఎస్సీ డిగ్రీ తోపాటు ఎన్‌సీసీలో 'సీ' సర్టిఫికెట్ సాధించాలన్న పట్టుదలతో సాధన చేస్తున్నాం.

- చైతన్యలక్ష్మి, రవితేజ, బీఎస్సీ

రక్షణ శాఖలో చేరేలా శిక్షణ

డిగ్రీ పూర్తయిన తర్వాత రక్షణ శాఖలో చేరాలని లక్ష్యం పెట్టుకున్నాం. అందుకు ఎన్‌సీసీ 'సీ' ధ్రువపత్రం దోహదపడుతుంది. పోటీపరీక్షల్లో నెగ్గేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. ఇప్పటి నుంచే థియరీ అంశాలను నేర్చుకుంటున్నాం. ఎన్‌సీసీలో చేరడం వల్ల క్రమశిక్షణ, అనుకున్న గమ్యాన్ని చేరాలన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. రక్షణ, పోలీసుశాఖలో చేరి కొందరికైనా ఆదర్శంగా నిలవాలనే సంకల్పంతో ఉన్నాం. **- ప్రవల్లిక, వర్షిత, ద్వితీయ ఏడాది బీఎస్సీ కంప్యూటర్స్**

కష్టపడితేనే ఉజ్వల భవిత

ఎన్‌సీసీలో చేరడం వల్ల క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెరిగింది. పొన్నూరులో తీసుకున్న వెపన్ శిక్షణ, థియరీతో అనేక విషయాలు నేర్చుకున్నాం. వెపన్‌లో ఉన్న భాగాల గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. ఆర్మీ, పోలీసు శాఖల్లో ఉద్యోగం సాధించాలని నిర్ణయించుకున్నాం. **- ఆలియా బుసుం, స్వాతి, ద్వితీయ బీఎస్సీ**

జాతీయ జూడో పోటీలకు ఎంపిక

బాపట్ల, బాపట్ల వెస్ట్: పట్టణంలోని అంబేడ్కర్ గురుకుల విద్యాలయలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని జి. అమూల్య జాతీయ జూడో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. విద్యాలయలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లా స్థాయి జూడో పోటీల్లో అమూల్య విజేతగా నిలిచిందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. మణిపూర్‌లో ఈ నెల 23, 24న నిర్వహించే జాతీయ పోటీల్లో ప్రతిభ చూపి పతకం గెలవాలని ఆకాంక్షించారు.

అమూల్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్ పద్మావతి

విద్యతోనే ప్రగతి

నగరం: విద్యతోనే ప్రగతి సాధ్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మందా పెంచలయ్య మాదిగ, లక్ష్మి నరసయ్య, దుండు వందనం అన్నారు. పెద్దవరం శివారు శివంగులపాలెంలో శుక్రవారం జిల్లా నాయకులు పాల్గొని జెండా ఆవిష్కరించారు.

విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకోవాలి

కావూరు (చెరుకుపల్లి గ్రామీణ): విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యం నిర్దేశించుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి జుబేర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 54వ వార్షికోత్సవ వేడుకలో ఆయన పాల్గొన్నారు. గతంలో ఆయన ఇక్కడ అధ్యాపకుడిగా పనిచేశారు. యువతే దేశానికి వెన్నెముక అన్నారు. నేడు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు మార్కుల కోసం కాకుండా తమలోని సృజనాత్మకతను మెరుగుపరుచుకోవాలన్నారు. విద్యార్థుల నృత్య, గాన ప్రదర్శనలు అకట్టుకున్నాయి.

కాలువ అడ్డుకట్ట తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

వేమూరు: పెదరావూరు నుంచి జంపని వెళ్లే పంట కాలువకు అడ్డుకట్ట వేసి జంపనిలోని పంచాయతీ చెరువుకు నీరందిస్తున్నారు. దీంతో కాలువకు పక్కన ఉన్న పంట పొలాల్లోకి నీరు చేరుతోంది. సాగు చేసిన పైర్లు దెబ్బతింటాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఈనాడులో కాలువకు అడ్డుకట్ట వేసి.. చెరువుకు నీరు తరలించి అనే శీర్షికతో శుక్రవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు అడ్డుకట్ట తొలగించారు.

అతివలు.. స్వయం ఉపాధిలో రాణులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పొదుపు సంఘాల మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబానికి అండగా ఉండేలా మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టి సారించారు. రేపల్లె, నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల్లోని మహిళలు స్వయం ఉపాధి పొందేలా 592 పొదుపు సంఘాలకు మహిళలకు రూ. 140.60 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఇంటిని చక్కదిద్దే మహిళలు కుటుంబానికి బాసటగా నిలవాలని చైతన్యపరిచారు. రేపల్లె పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పని చేసే 30 మంది రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్, డివైజర్లు,ర్యాపిడో మోటారు బైక్‌లు అందజేశారు.

ట్యాబ్, డివైజర్ తీసుకున్న రేపల్లె మెప్మా ఆర్పీలతో మంత్రి అనగాని

క్యాలెండర్ ఆవిష్కరణ

రేపల్లె అర్బన్: రేపల్లె మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ సాంబశివరావు రాష్ట్ర చేతివృత్తిదారుల సమాఖ్య క్యాలెండరు ఆవిష్కరించారు. నాయకులు నాగాంజనేయులు, బాలాజీ, సుబ్బారావు, సాంబశివ రావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఆచార్యురాలు కృపావతి

ఆధునిక సాగుతో అధిక లాభాలు

బాపట్ల, న్యూస్‌టుడే: హైడ్రో ఫోనిక్స్ సాంకేతిక పరిజ్ఞానంతో గృహాల్లో తక్కువ విస్తీర్ణంలో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసి నాణ్యమైన ఉత్పత్తుల విక్రయం ద్వారా మహిళలు ఆదాయాన్ని సాధించాలని ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఏడీ స్మిత్ అన్నారు. కళాశాలలో హైడ్రో ఫోనిక్స్ సాగు సాంకేతిక పరిజ్ఞానంపై మహిళలకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఆచార్యురాలు కృపావతి మాట్లాడుతూ నీటిలో పోషకాలు కలిపి మొక్కలకు అందించి సాగు చేయడం ద్వారా తెగుళ్లు, పురుగులను నిరోధించగలమన్నారు. తక్కువ నీటితో మొక్కలు రెండింతలు వేగంగా పెరిగి ఉత్పత్తులు బాగా వస్తాయని పేర్కొన్నారు. ఎరువులు, పురుగు మందుల వినియోగం చాలా తక్కువగా ఉంటుందన్నారు.

దశాబ్దాల నాటి కల నెరవేరింది

నగరం శివారు మాన్యంవారిపాలెం, కాపులపాలెం, ఎస్టీ కాలనీ వాసుల ఏళ్ల నాటి కల కూటమి రాకతో నెరవేరింది. రేపల్లె ఆర్అండ్‌బీ రహదారి నుంచి మాన్యం వారిపాలేన్ని కలిపే అనుసంధాన రహదారికి మోక్షం కలిగింది. రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు. రేపల్లె రోడ్డు నుంచి యాదవపాలేన్ని కలుపుతూ మాన్యం వారిపాలెం వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారు. తాము పడ్డ ఇబ్బందులను గుర్తించి రహదారి నిర్మించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, నగరం**

నిర్మించిన సీసీ రోడ్డు

మిరప పైరులో ఉంచిన పసుపు అట్టలు

వినూత్న ఆలోచన.. దోమల నివారణ

కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెంలో ఎం.శ్రీనివాసరావు అనే రైతు మిరపలో దోమలను అరికట్టేందుకు వినూత్నంగా ఆలోచించారు. తనకున్న అర ఎకరంలో ఆముదం పూసిన పసుపు అట్టలు ఏర్పాటు చేశారు. మిరపలో బిందుసేద్యం ద్వారా నీరు అందించే పంపులకు పసుపు అట్టలు ఉంచి ఆముదం పూసి దోమలు అతుక్కునేలా ఏర్పాటు చేశారు. మొక్కలకు నీరు వదిలిన సమయంలో నీరు వదిలినప్పుడు దోమలు మిరప మొక్కల మీద నుంచి పసుపు అట్ట మీదకు వచ్చి వాలి అతుక్కుంటున్నట్లు రైతు తెలిపారు. దోమల వల్ల దిగుబడిపై ప్రభావం ఉంటుందని, వాటిని అరికట్టడానికి ఇలా చేసినట్లు వివరించారు. **- న్యూస్‌టుడే, బాపట్ల టౌన్**

(c) eenadu

సీఎం సహాయనిధి.. పేదల పెన్నిధి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో సేవలు పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) వరంలా మారింది. సాఫీగా సాగుతున్న కుటుంబంలో ఊహించని విధంగా అనారోగ్యం ఎదురైతే పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తం అందిస్తోంది.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

950 మందికిపైగా లబ్ధి.. రేపల్లె నియోజకవర్గంలో 950 మందికి పైగా బాధితులకు ఆర్థిక సాయం అందేలా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి చేశారు. రేపల్లె టౌన్, రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాలకు చెందిన బాధితులకు ఇప్పటి వరకు రూ.11 కోట్లకు పైగా నగదు చెక్కులు అందజేశారు. సీఎం సహాయ నిధి నుంచి లబ్ధి పొందేలా బాధిత కుటుంబీకుల నుంచి దరఖాస్తు స్వీకరణకు రేపల్లె కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు.

ఇంటర్ విద్య జీవితానికి మలుపు

బాపట్ల, న్యూస్‌టుడే: ఇంటర్ విద్య విద్యార్థి జీవితంలో కీలక మలుపుగా నిలుస్తుందని సరస్వతీ స్మారక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ అన్నారు. కళాశాల వార్షికోత్సవాన్ని టౌన్‌హాలులో శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ బాలికలు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఉత్సవంలో విద్యార్థులు నృత్యాలతో హోరెత్తించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగమణి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు హరిబాబు, బాలికోన్నత పాఠశాల హెచ్ఎం శివపార్వతి పాల్గొన్నారు.

ఫార్మాడీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు బాగు

బాపట్ల, న్యూస్‌టుడే: ఫార్మాడీ విద్యార్థులు కష్టపడి చదివి నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగ అవకాశాలు బాగా లభిస్తాయని బీఈఎస్ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. ఫార్మసీ కళాశాలలో ఫార్మాడీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత ఉత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సంగీత, నృత్యాలు, వినోదాత్మక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం లంకెవానిదిబ్బలో శుక్రవారం సత్యసాయి ట్రస్టు సహకారంతో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 128 పశువులకు గైనకాలజీ నిపుణుడు సుధాకర్ గర్భకోశ సంబంధిత తదితర వ్యాధుల పరీక్షలు చేశారు. 50 కిలోల మినరల్ మిక్చర్, 10 లీటర్ల కాల్షియం, లివర్ టానిక్, ఎదకు రావడానికి మందులు, 70 జామ మొక్కలు పశుపోషకులకు అందజేశారు.

నేడు

ధర్మ పరిరక్షణ..శిల్పశాల సదస్సు

బాపట్ల: హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లెళ్ల మూడి తితిదే కల్యాణ మండపంలో ధర్మ పరిరక్షణ- శిల్పశాల సదస్సు శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సంప్రదాయ క్రీడా పోటీలు

బాపట్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా సంప్రదాయ పోటీలు పురపాలక ఉన్నత పాఠశాల మైదానం, మినీ ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహిస్తున్నట్లు డీఎస్డీవో శ్రీనివాసరావు తెలిపారు.

(c) eenadu

ఇష్టపడి చదివితే సత్ఫలితాలు

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టపడి చదివితేనే సత్ఫలితాలు సాధిస్తారని డీవైఈవో శివ బాబు అన్నారు. చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. ఎంఈవో-2 రాజారత్నం పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చేలా

మోర్లవారిపాలెంలో కొళాయి నీటిని వదులుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నెలకొన్న తాగు నీటి సమస్య పరిష్కరించేలా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.30 కోట్లతో ఇప్పటికే 27 గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా గ్రామీణ తాగునీటి సరఫరాశాఖ అధికారులు దృష్టి సారించారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల పరిధిలో కారుమూరు, పేటేరు, మోర్లవారి పాలెం, బేతపూడి, పెనుమూడి, గుడ్డికాయలంక, పోటుమెరక, వడ్డివారిపాలెం, బొందలగరువు, చెన్నుపల్లివారిపాలెం, కైతేపల్లి, నల్లూరు సౌత్, మోళ్లగుంట, తుమ్మల, కుంచాలవారిపాలెం, తుమ్మల పాలెం, బలుసులపాలెం, నడింపల్లి, కొత్తపాలెం, అడవులదీవి, ఆముదాల పల్లి, కూచినపూడి, అల్లపర్రు, పూడివాడ, ఈదుపల్లి, పెద్దవరం, ఏలేటివారి పాలెం గ్రామాలకు ఓవర్‌హెడ్ ట్యాంకులు సమకూరుతున్నాయి. ఆయా పల్లెల్లో 4,842 నివాసాలకు కొళాయి కనెక్షన్లు ఇచ్చి తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. గత ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో తాముపడిన ఇబ్బందులు తీరనున్నాయని గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరులోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వివిధ అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ఏపీటీఎఫ్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలి

రేపల్లె అర్బన్, బాపట్ల, న్యూస్‌టుడే: గుంటూరులో ఈనెల 11న జరిగే ఏపీటీఎఫ్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని శుక్రవారం రేపల్లె, బాపట్ల కార్యాలయాల్లో కరపత్రాలు ఆవిష్కరించారు. జాతీయ విద్యా హక్కు చట్టం, విద్యా విధానం, విద్యారంగం ప్రైవేటీకరణపై వక్తలు ప్రసంగించారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సోషలిజం, హరిప్రసాద్, రవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం

కర్లపాలెం, న్యూస్‌టుడే: నర్రావారి పాలెం పంచాయతీ కట్టావారిలోని ఎంపీపీఎస్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించారు. పాఠశాలకు అవసరమైన బీరువా, కుర్చీ, టేబుల్‌ను ప్రధానోపాధ్యాయుడు యల్లావుల మురళీకి అందించారు. ఎంఈవో విజయశ్రీ, సర్పంచి నక్కల శేషాద్రి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డికి వివేకానంద పురస్కారం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ఐలవరం గ్రామంలోని వివేకానంద విద్యా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాసరెడ్డికి వివేకానంద పురస్కార్-2026 అవార్డుకు ఎంపికైనట్లు సంస్థ అధ్యక్షుడు జంజనం హేమశంకరరావు తెలిపారు. క్రీడల్లో విద్యార్థులను జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దారని తెలిపారు. యోగాలోనూ ఎంతోమంది విద్యార్థులకు నేర్పిస్తూ సేవ చేసినందుకుగాను అవార్డుకి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 12న వివేకానంద జయంతి రోజు అవార్డు అందిస్తామని చెప్పారు.

(c) eenadu

HAPPY BIRTHDAY
LEADER
మనసున్న మహారాజు
రేపల్లె ప్రజల హృదయ విజేత
మా అన్నయ్యకి
జన్మదిన శుభాకాంక్షలు
కొలసాని రాము
తెలుగు యువత అధ్యక్షులు రేపల్లె నియోజకవర్గం
తెలుగుదేశం పార్టీ

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, రాష్ట్ర రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు గౌ॥ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
యన్.సురేష్‌బాబు Dy.Executive Engineer APSPDCL
బి.పోతురాజు, A.E., చెరుకుపల్లి | యస్.రాజేష్, A.E., నిజాంపట్నం
షేక్ నాగుల్‌మీరా, A.E., నగరం | ఆశిష్‌ఖాన్, A.E., పిట్టలవానిపాలెం

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నగరం, కావూరు (చెరుకుపల్లి గ్రామీణ): నగరం సబ్ స్టేషన్ పరిధి అల్లపర్రు ఫీడర్, చెరుకుపల్లి మండలం కావూరు విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు శాఖ అధికారులు తెలిపారు. బెల్లంవారిపాలెం, బోరమాదిగపల్లి, చల్లమ్మ అగ్రహారం, యేలేటిపాలెం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, కావూరు, రాంబోట్లపాలెం, పొన్నపల్లి, నడింపల్లి ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు సరఫరా ఉండదన్నారు

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద వ్యక్తిత్వాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపల్ రవిచంద్రకుమార్ అన్నారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వివేకానంద జయంతి సందర్భంగా సమావేశం నిర్వహించారు. యువతపై స్వామి వివేకానంద ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అధ్యాపకులు కోటేశ్వరరావు, సుభాషిణి, నరసయ్య, బాలగురవయ్య ఎన్‌సీసీ విద్యార్థులున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా, రేపల్లె నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న గౌరవ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు...
గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి
P.పద్మ డివిజనల్ అభివృద్ధి అధికారి (DDO) మరియు కార్యాలయ సిబ్బంది, రేపల్లె

జన్మదిన శుభాకాంక్షలు
రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
గౌ॥ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు
పులి లాజర్, MEO-1 | K.కోటేశ్వరరావు, MEO-1
తురిమెళ్ళ నవీన్‌కుమార్, MEO-2 | ఘంటా వీరాంజనేయరావు, MEO-2
మరియు
చెరుకుపల్లి & నగరం మండలాల విద్యావనరుల కేంద్రం సిబ్బంది

రూ.100 కోట్లతో రహదారుల అభివృద్ధి

రేపల్లె-నిజాంపట్నం రోడ్డు

రేపల్లె నియోజకవర్గంలో అధ్వానంగా తయారైన రహదారుల అభివృద్ధికి మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టి సారించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యేలా చొరవ చూపారు. రేపల్లె-నిజాంపట్నం ప్రధాన రహదారికి రూ.12 కోట్లు, రేపల్లె- లంకెవానిదిబ్బ రూ.10.20 కోట్లు, రేపల్లె- గంగడిపాలెం రోడ్డు విస్తరణ అభివృద్ధి రూ. 49 కోట్లు, నగరం- పిట్లవానిపాలెం రూ.2 కోట్లు, నగరం- పూడివాడ-కమ్మవారిపాలెం రూ.4 కోట్లు, ఉప్పూడి ప్రధాన రోడ్డు రూ.1.05 కోట్లు, కోనఫలం-కొమరవోలు-చెక్కావారిపాలెం-ప్రజ్ఞం రూ.2.53 కోట్లు, రేపల్లె మండలం బేతపూడి నుంచి రావిఅనంతవరం వరకు అనుసంధాన రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, తుమ్మల- గాదెవారిపాలెం, తుమ్మల- బండికాయమోటు రూ.4 కోట్లు, కళ్లిఫలం- నిజాంపట్నం రూ.1.20 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేసేలా మంత్రి చర్యలు చేపట్టారు. వీటిలో పలు చోట్ల రహదారుల నిర్మాణ పనులు చేపట్టారు. మరికొన్ని పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వీటితోపాటు రేపల్లె పట్టణంలో రూ.8 కోట్లతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. – న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్, నగరం

జన్మదిన శుభాకాంక్షలు
ప్రజాసేవలో సమర్థతను చాటుకుంటూ.. రాజకీయ నాయకుడిగా అందనంత ఎత్తు ఎక్కుతూ.. ఆచరించాల్సిన రాజనీతి విషయంలో విలువలకు కట్టుబడుతూ.. ప్రతి విషయంలో విశ్వసనీయతను తెలుపుకుంటూ.. ముందుకు సాగుతున్న పేదప్రజల పెన్నిధి, రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు
లుక్కా గుడారు వెంకయ్య మాజీ సర్పంచ్, పెదమట్లపూడి, నగరం మండలం

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ.. రైతుల శ్రేయస్సు కోసం విశేష కృషి చేస్తున్న ఆపద్బాంధవులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
గౌ॥ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు
శీలం వీర్లంక వరప్రసాద్ ఇసుకపల్లి పీఏసీఎస్ డైరెక్టర్
సమ్మెట బసవరావు తెదేపా సీనియర్ నాయకులు
దావులూరి రాంబాబు, తెదేపా సీనియర్ నాయకులు
శీలం చలమయ్య, తెదేపా సీనియర్ నాయకులు
అంక సుబ్బారావు గ్రామ తెదేపా అధ్యక్షులు - గుడె రమాదేవి సర్పంచ్, కారుమూరు

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె నియోజకవర్గ అభివృద్ధికై నిరంతరం శ్రమిస్తున్న రేపల్లె శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి
మారుపూడి సుచిత్ర, సీడీపీవో ఐసీడీయస్ ప్రాజెక్టు, రేపల్లె
కార్యాలయ సిబ్బంది మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, రేపల్లె నియోజకవర్గం

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
పి.రామ్‌కుమార్ DEE, (FAC), రేపల్లె | బి.గోపాలకృష్ణ AE, చెరుకుపల్లి & రేపల్లె
జి.శ్రీనివాసరావు AE, నిజాంపట్నం | పి.శివరామకృష్ణ AE, నగరం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య శాఖ రేపల్లె సబ్ డివిజన్

జన్మదిన శుభాకాంక్షలు
రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మాత్యులు "శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి" ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
పిట్టి బాబురావు పర్సన్ | షేక్ బాజీ పర్సన్ | కొండేటి యద్భేజు (నాని) CEO | షేక్ పర్వీన్ ఆఫీస్ స్టాఫ్
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, కార్యాలయ సిబ్బంది, గూడవల్లి
ఆలపాటి నరేంద్రబాబు చైర్మన్ గూడవల్లి PACS

పట్టణాభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం బాపట్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం రూ. మూడు కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. పీ-4 కార్యాలయంలో పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డితో కలిసి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి పురపాలక సంఘంలో ప్రగతి పనులకు రూ.నాలుగు కోట్లు మంజూరు చేయాలని కోరామన్నారు. తొలి విడతలో రూ.మూడు కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. విద్యానగర్‌లో 216ఏ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డును కలుపుతూ తారు రోడ్డు నిర్మాణానికి రూ.కోటి, కోర్టు నుంచి ఫార్మసీ కళాశాల రహదారికి రూ. కోటి చొప్పున కేటాయించామన్నారు. మరో రూ.కోటితో చిల్లరగొల్ల పాలెం, శ్రీనివాసనగర్ కాలనీ, రాజీవ్‌గాంధీ కాలనీలో మురుగు కాలువలు, వివేకానంద కాలనీలో రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు.

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె డెల్టా టైగర్, ప్రజల మనిషి, రేపల్లె నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, భోళాశంకరుడు అయిన మా ప్రియతమ మంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు ఇంకా ఇంకా ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ... మీ
గౌ॥ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు
దాసరి వెంకటరమణ తెదేపా నాయకులు, ఆరుంబాక
పీటా వెంకటేశ్వర్లు తెదేపా నాయకులు, ఆరుంబాక

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
అందరితో కలసి మెలసి ఉంటూ మంత్రిపదవికే వన్నె తీసుకొస్తున్న రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
మీరు మరెన్నో జన్మదినోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ....
వీరంకి రంగారావు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి
మాజీ సర్పంచ్- వడ్లమూడి, చైర్మన్: గీత బంధు సేవా ట్రస్ట్

జన్మదిన శుభాకాంక్షలు
రైతు బాంధవుడు, ప్రజానాయకుడు, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు...
గౌ॥ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు
పి.ప్రేమ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రేపల్లె
పి.వీరయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రేపల్లె
వి.నరేంద్రబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పొన్నూరు
ఎం.అనిల్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తెనాలి
మరియు డ్రైనేజి డివిజన్ కార్యాలయ సిబ్బంది, రేపల్లె

ఏకీకృత కుటుంబ సర్వేతో మేలు

జమ్ములపాలెం (బాపట్లటౌన్), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేతో పేదలకు మేలు జరుగుతుందని బాపట్ల మండల స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీవో పల్నాటి శ్రీరాములు అన్నారు. జమ్ములపాలెం, నరసాయపాలెం గ్రామాల్లో ఆయన శుక్రవారం స్వర్ణ గ్రామ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏకీకృత సర్వే ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందుతాయని తెలిపారు.

సూక్ష్మ పోషక లోపాల నివారణతో దిగుబడులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: వేరుశనగ సాగులో సూక్ష్మ పోషక లోపాల నివారణతో మంచి దిగుబడులు సాధ్యమవుతాయని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్ సూచించారు. జింకు లోపిస్తే ఆకులు చిన్నవిగా మారి మొక్కలు గిడసబారతాయన్నారు. ఆకు ఈనెల మధ్య భాగం పసుపు రంగుకు మారతాయని..నివారణకు ఎకరాకు 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయాలని సూచించారు.

జన్మదిన శుభాకాంక్షలు
సహృదయులు, సేవా తత్పరులు, రేపల్లె నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
రేపల్లె పంచాయతీరాజ్ సబ్ డివిజన్, రేపల్లె
B.రామారావు, DEE PR, రేపల్లె | M.S.చక్రవర్తి AE PR, రేపల్లె & నిజాంపట్నం (I/C) మండలాలు
R.సురేంద్ర AE PR, నగరం మండలం | E.సేవా నాయక్ AE PR, చెరుకుపల్లి మండలం

జన్మదిన శుభాకాంక్షలు
నియోజకవర్గ అభివృద్ధికి ప్రగతి బాటలు వేస్తూ... ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు...
గౌ॥ అనగాని సత్యప్రసాద్ గారు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు
డాక్టర్ బి.నాంచారయ్య డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, తెనాలి
డాక్టర ప్రవీణ్‌కుమార్ రేపల్లె మండల పశువైద్యాధికారి | డాక్టర్ పి.మీనాక్షిదేవి తుమ్మల పశువైద్యశాల | డాక్టర్ ఎం.హేమప్రియా కూచినపూడి పశువైద్యశాల
డాక్టర్ మహేష్ ఆల్లమూడి పశువైద్యశాల | డాక్టర్ రోషన్‌బేగ్ గుత్తావారిపాలెం పశువైద్యశాల | డాక్టర్ కరీముల్లా నిజాంపట్నం పశువైద్యశాల

సర్వేకు సహకరించాలి

బాపట్లటౌన్: స్వామిత్వ సర్వేతో ప్రజలకు ఉపయోగం అని డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. అసోదివారిపాలెం, మరుప్రోలువారిపాలెం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నిరసన

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్, వైకాపా విద్యార్థి విభాగం, ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహ కూడలి వద్ద శుక్రవారం ధర్నా చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో 11న 1992 - 1993 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పెద్దసంఖ్యలో సంబంధిత విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొస్తూ యువత ఉద్యోగాల కల్పనకోసం పాటుపడుతున్న అభివృద్ధి ప్రదాత రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
DOCTUS BUSINESS SULUTIONS PVT LTD
కావూరు గ్రామం, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె నియోజకర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు 'గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి' జన్మదిన శుభాకాంక్షలు...
మరెన్నో జన్మదినోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
జి.సాంబశివరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
సిహెచ్.అగస్టిన్ పాల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు | కె.సుజాత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
ఆర్.శేఖర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు | యన్.శివరామకృష్ణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
ఉపకార్యపాలక ఇంజనీరు వారి కార్యాలయం సిబ్బంది పంచాయతీరాజ్ (ప్రాజెక్ట్స్), రేపల్లె

జన్మదిన శుభాకాంక్షలు
రేపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ శాఖామంత్రివర్యులు గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...
కోగంట వరప్రసాద్ (వరంబాబు) వంశధార రైస్ వర్కింగ్ కంపెనీ | డా॥ ముమ్మలనేని రమేష్, MS రేపల్లె
వల్లభనేని బుచ్చయ్య చౌదరి సెక్రటరీ & కరస్పాండెంట్, S.V.R.M.కాలేజి, నగరం | దండమూడి భాస్కరరావు
యలవర్తి శివకుమార్ ఆనంద్ మెడికల్స్ | వెనిగళ్ళ విద్యాధర్ దోనేపూడి
ముమ్మలనేని గోపాలరావు | చేకూరి వేదమూర్తి కారుమూరు
ఐనంపూడి వెంకటేశ్వరరావు కారుమూరు | ముమ్మలనేని చంద్రశేఖర్

(c) eenadu

సీతారాముల పట్టాభిషేకం

భట్టిప్రోలు: అద్దేపల్లిలో జరుగుతున్న శ్రీరామనామ స్మరణ కోటి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం వైభవంగా సీతారాముల పట్టాభిషేకం జరిగింది. తొలుత సీతారామ యజ్ఞం, అంకురార్పణ పూజలు నిర్వహించారు. చిన్నారుల భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

భట్టిప్రోలు, గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), బాపట్ల టౌన్, అమృతలూరు, బాపట్ల, బాపట్ల వెస్ట్,న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. చెరుకుపల్లి మండలం గూడవల్లి వనజాచంద్ర పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో బాలికలు రంగవల్లు వేశారు. బాపట్ల పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థినులు ముగ్గులు వేసి పొంగలి వండారు. గాలిపటాలు ఎగరవేశారు. చిన్నారులకు ఉపాధ్యాయులు భోగిపండ్లు పోశారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

వేమూరు, అల్లూరు(పిట్టలవానిపాలెం), చెరుకుపల్లి న్యూస్‌టుడే : బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో వైభవంగా ధనుర్మాస పూజలు జరిగాయి. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. జంపనిలోని చెన్నకేశవస్వామి ఆలయంలో గోదాదేవిని శాకంబరి దేవిగా అలంకరించి విశేష పూజలు చేశారు. పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

జంపనిలోశాకంబరిగా గోదాదేవి

సెప్టెంబరు చివరి నాటికి బీచ్ ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలి

అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: సూర్యలంకలో స్వదేశీ దర్శన్ కింద రూ.97.52 కోట్లతో చేపట్టిన బీచ్ అభివృద్ధి ప్రాజెక్టు పనులు సెప్టెంబరు నెలాఖరుకు పూర్తి చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సూర్యలంకలో ఆయన శుక్రవారం పర్యటించి చేస్తున్న మౌలిక వసతుల ప్రగతి పనులు పరిశీలించారు. వేగేశన మాట్లాడుతూ వసతుల కల్పనతో తీరం రూపురేఖలు మార్చి జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు.

కొత్త బస్సుల ప్రారంభోత్సవంలో మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రగతి చక్రం పరుగులు పెట్టేలా!

రేపల్లె అర్బన్: రేపల్లె ఆర్టీసీ డిపోనకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ 13 కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సులు ఏర్పాటు చేయించారు. గత వైకాపా పాలనలో డిపో నిరాదరణకు గురైంది. రేపల్లె నుంచి గుంటూరు, విజయవాడ వెళ్లిన ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు పల్లెటూర్లు వెళ్లే బస్సులు ఎక్కడ పడితే అక్కడే మరమ్మతులకు గురయ్యేవి. ప్రయాణికులు పడుతున్న ఇక్కట్లను అధికారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మెరుగైన రవాణా సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌కు ఇంద్ర ఏసీ, గుంటూరు, విజయవాడ, నగరం మీదుగా హైదరాబాద్, రేపల్లె నుంచి పెనుమూడి మీదుగా లంకెవానిదిబ్బకు ప్రయాణ సదుపాయం కల్పించారు. నియోజకవర్గంలోని ప్రజలు సంతోషంగా బస్సుల్లో ప్రయాణం చేసేలా చర్యలు చేపట్టారు.



(c) eenadu


అన్న అనగానికి జన్మదిన శుభాకాంక్షలు
పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, నిత్యం రాష్ట్ర అభివృద్ధికి
ఎనలేని కృషి చేస్తున్న అభివృద్ధి ప్రదాత, మాకు అత్యంత ఆప్తులు
మా అన్న గారు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
మునుముందు మీరు మరెన్నో ఉన్నత పదవులు
అధిరోహించాలని మనసారా కోరుకుంటూ..
శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రివర్యులు
M.అమర్‌నాథ్
TDP లీడర్, చీరాల
M.మహేంద్రనాథ్
చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి
శ్రీ M.M.కొండయ్య గారు
శాసనసభ్యులు, చీరాల

మనస్సున్న మహారాజుకి
జన్మదిన శుభాకాంక్షలు
మాటల్లో నిజాయితీ, చేతల్లో నిబద్ధత ..!
విలువల బాటలో నమ్మకంతో నడిచే నిజమైన నేత ..!
తుఫాను వచ్చినా తడబడని వటవృక్షం ..!
కష్టాల్లో ఉన్న వారిని, ఓటు వేసిన చేతికి న్యాయం
అందే దాకా నిద్రపోని నాయకత్వం !
సంక్షోభంలో ముందుండే ధైర్యం మీరు !
విజయాల్లో భాగస్వామ్యమైన వినయ శీలి ...
మీ నాయకత్వానికి ఇదే మా నిత్య హారతి ..!
రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామాత్యులు
మరియు తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి
శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
తిరుమల శ్రీనివాసుని ఆశీస్సులు ఆయనకు
ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ...
తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు
ఆర్.సి. మునిక్రిష్ణ
డిప్యూటీ మేయర్,
తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, తిరుపతి
తిరుపతి జిల్లా కూటమి నాయకులు

(c) eenadu

ఈనాడు చిత్తూరు

ఎర్రబారిన కుశస్థలి

నదిలో రసాయనాల ప్రవాహం

నగరి, న్యూస్‌టుడే: నగరి కుశస్థలి నదిలో రెండ్రోజులుగా మునుపెన్నడూ లేని విధంగా డైయింగ్ యూనిట్ల నుంచి విడుదలయ్యే రసాయనాల రంగునీటి వ్యర్థాలు ఏరులై పారుతున్నాయి. నది కాస్త ఎర్రనదిగా మారింది. దీంతో సాగు, భూగర్భ జలాలతో తాగునీటి అవసరాలు తీర్చుతున్న నది ప్రమాదకరంగా మారుతోంది. రసాయనాల కాలుష్యంపై ఇటీవలే ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ధర్నా చేసి తమ అభ్యంతరాలు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదని స్థానికులు వాపోతున్నారు.

రసాయనాల వ్యర్థాలతో ఎర్రగా మారిన నీరు

- నది: కుశస్థలి
- ప్రాంతం: నగరి, సత్యవేడు నియోజకవర్గాలు (ఒక్క పిచ్చాటూరు మండలం)
- దీనికింద ప్రాజెక్టులు: సత్రవాడ, బుగ్గ
- వీటి కింద అనుసంధాన చెరువులు: 43
- మొత్తం ఆయకట్టు: ఆరువేల ఎకరాలు పైనే
- తాగునీటి అవసరాలు: 15 గ్రామాలకు
- డైయింగ్ యూనిట్లు: మాన్యువల్- 43, యంత్రాలు-16
- నిత్యం వెలువడే రసాయనాలు: 10 లక్షల లీటర్లపైనే

తమిళనాడు నుంచి వచ్చి..

కొందరి స్వార్థం, వారి ఆదాయం కోసం తమిళనాడు నుంచి వస్త్రాలు నగరికి తెచ్చి ఇక్కడ రంగులద్ది, ఆ విషపూరిత నీటిని నదిలో వదులుతున్నారు. కేవలం అద్దెకు డైయింగ్ యూనిట్లు నడుపుతున్న వారి కారణంగా లక్షల లీటర్ల రసాయనాల వ్యర్థాలు ఇలా నదిలో ప్రవహిస్తున్నాయి. వాస్తవానికి రంగునీటిని శుద్ధి చేయాల్సిన ఈటీపీ మూలనపడ్డాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రారండోయ్ పక్షుల లోకంలో విహరిద్దాం

సూళ్లూరుపేట పట్టణం, దొరవారిసత్రం, తడ: నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పక్షుల పండగకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సందర్శకుల కోసం అటకానితిప్ప, నేలపట్టు, తడ రేవులో ఏర్పాట్లు చేపట్టారు. బోటు షికారుకు ఈ దఫా టిక్కెట్టు కేటాయించారు. 15 ఏళ్ల లోపు పిల్లలకు బోటు షికారు ఉచితం కాగా పెద్దలకు రేవులో బోటు షికారుకు రూ.30, ఇరకం దీవికి రూ.100లుగా నిర్ణయించినట్టు అధికారులు తెలిపారు. వీఐపీ బోటు షికారు కోసం ప్రత్యేకంగా జెట్టీ, రెండు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేశారు.

బీవీపాళెం రేవులో సిద్ధమైన వీఐపీ బోట్లు

కొండను కొల్లగొట్టి.. భూమిని చెరబట్టి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో కాస్త పలుకుబడి ఉండే చోటామోటా నాయకులు రాజకీయంగా.. రెవెన్యూ అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకుని చిత్తూరు నగర సరిహద్దు గ్రామాల్లో భూ ఆక్రమణకు పాల్పడుతున్నారు. ఇందుకు ఉదాహరణే చిత్తూరు గ్రామీణ మండలంలోని గువ్వకల్లు పంచాయతీ దిగువకండ్రిగ. వైకాపా హయాంలో ఈ పంచాయతీల్లో దాదాపు 15 ఎకరాల మేర భూ ఆక్రమణకు పాల్పడిన ఘటనలు అనేకం. 'ఈనాడు'లో ప్రచురితమైన వరుస కథనాలతో అధికారులు భూ ఆక్రమణకు కళ్లెం వేశారు. తాజాగా ఓ వ్యక్తి తన మామిడి తోట సమీప కొండ గుట్టపై కన్నేశాడు. ఐదెకరాల భూమి తన తోటలో కలుపుకొనేందుకు పథకం వేశాడు. తహసీల్దార్ కార్యాలయంలో ఓ కింది స్థాయి సిబ్బంది అండతో కొండను తొలిచి, ఆపై మట్టి విక్రయించేసి చేబులు నింపుకొని ఐదెకరాల భూమి ఆక్రమణకు పావులు కదిపాడు. నెల రోజులుగా ఈ ప్రక్రియ వేగం చేస్తున్నాడు.

కొండను తవ్వి చదును చేయిస్తున్న ఆక్రమణదారు

ఇటీవల దీనిపై "గుట్ట గుటుక్కు' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన తహసీల్దారు కల్యాణి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. ఆ భూములకు పట్టా ఉందని, తమకు రాజకీయ పలుకుబడి ఉందని చెప్పి భూ ఆక్రమణకు ఎవరూ అడ్డుపడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మళ్లీ ఆ వ్యక్తి బుధవారం నుంచి జేసీబీతో మట్టి తవ్వకాలు చేపట్టి కొండను చదును చేయడం మొదలు పెట్టాడు.

ఆక్రమణదారులపై ఉపేక్షించం..

దిగువకండ్రిగ కొండగుట్ట తవ్వకాలు నిలిపేశాం. ఏవైనా రికార్డులు ఉంటే తీసుకురావాలని ఆదేశించా. వాటిని పరిశీలించి, ఆక్రమణ అని తేలితే చర్యలు తీసుకుంటాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు.

–కల్యాణి, తహసీల్దార్, చిత్తూరు గ్రామీణ

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు: డీటీసీ

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రైవేటు ట్రావెల్స్ కాంట్రాక్టు క్యారేజీ(సీసీ) బస్సు యజమానులు, ఆపరేటర్లు సంక్రాంతి పండగ వేళ అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణాశాఖ ఉప కమిషనరు నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. చిత్తూరులో శుక్రవారం ఆయన బస్సు యజమానులు, ఆపరేటర్లతో సమావేశమయ్యారు. టికెట్లు ఖాళీ లేవని అదనపు ఛార్జీలు వసూలు చేయడం లేక ముందుగా ప్రకటించిన ప్రయాణ షెడ్యూల్ రద్దు చేయడం, వాయిదా వేయడం చేయరాదన్నారు. ఆర్టీసీ ఛార్జీలతో సమాన ఛార్జీలనే వసూలు చేయాలన్నారు.

హెల్ప్‌లైన్ నంబరు

ఈ నంబరు 9281607001 బస్సుల్లో అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి.

తొక్కుడుబిళ్ల ఆడేద్దాం.. గాలిపటాలు ఎగరేద్దాం

- 12న గ్రామీణ సంప్రదాయ క్రీడా పోటీలు
- విస్తృత ఏర్పాట్లలో క్రీడా ప్రాధికార సంస్థ

న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు): తెలుగువారికెంతో ప్రీతికరమైన పండుగ సంక్రాంతి. పండుగంటే గుర్తొచ్చేది పల్లె ప్రాంతాలు.. తెలుగు వారి జీవితంలో భాగమైన గ్రామీణ సంప్రదాయ క్రీడలు. తొక్కుడుబిళ్ల, ఏడు పెంకులాట. . ఇలా వివిధ క్రీడలు నేటి తరం మరిచిపోయిన పరిస్థితి.. తెలుగు వారి సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు తెలియజేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈసారి కొత్తగా 'గ్రామీణ సంప్రదాయ క్రీడా సంబరాలు' పేరిట పోటీలు నిర్వహించనుంది.. ఆదరణ కోల్పోతున్న ఈ ఆటలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ఉద్దేశం.

వేదిక ఇక్కడే..

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నేతృత్వంలో ఈ నెల 12న చిత్తూరులోని మెసానికల్ మైదానం కేంద్రంగా పోటీలు నిర్వహించేందుకు క్రీడా శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 8 గంటల నుంచి ఆయా విభాగాల్లో పోటీలు లాంఛనంగా జిల్లా యంత్రాంగం ప్రారంభించనుంది. ఆపై పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఇందుకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి.

క్రీడాంశాలు ఇవే..

మహిళలకు స్కిప్పింగ్, తొక్కుడుబిళ్ల, పురుషులకు లగోరి(ఏడు పెంకులాట), గాలిపటాలు ఎగరవేయడం, పురుషులు/మహిళలకు కర్రసాము, టగ్‌ఆఫ్‌వార్ పోటీలు నిర్వహిస్తారు. అన్ని వయసుల వారూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఆసక్తిగలవారు నేరుగా డీఎస్ఏ కార్యాలయానికి వచ్చి తమ పేర్లు నమోదు చేసుకుని క్రీడలలో పాల్గొనాలని డీఎస్‌డీవో ఉదయ్‌భాస్కర్ తెలిపారు.

అంబరం.. సంక్రాంతి సంబరం

విద్యాసంస్థలకు శనివారం నుంచి సెలవులు ప్రకటించడంతో జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో ఒకరోజు ముందే సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి.. భోగి మంటలు వెలిగించి నృత్యాలు చేశారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సందడే ఈ చిత్రం. – న్యూస్‌టుడే, నగరి

అల.. వైకుంఠ దారిలో వివరాలు 14లో..

VISIT OUR EXCLUSIVE STORES NOW!

Tirupati: 8639200136 | Tirupati Factory Outlet: 8790038113

For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

కీ॥శే॥ కొండేపాటి సత్యనారాయణ చౌదరి గారు

మరణం:03-01-2026

ఉత్తరక్రియలు

మంచితనం, మానవత్వానికి
మారు పేరుగా నిలిచి,
అనురాగం, ఆప్యాయతలను మాకు పంచి,
అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ...
అందరి హృదయాలలో
సుస్థిరస్థానం సంపాదించుకున్న
మా ఇంటి దైవం
శ్రీ కొండేపాటి సత్యనారాయణ చౌదరి గారు
తేది 3-1-2026 శనివారం స్వర్గస్తులైనారు
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

సోదరుడు **కొండేపాటి గంగాప్రసాద్**
కుమారుడు **కొండేపాటి రాజశేఖర్**

పెద్దకర్మ తేది: 11-1-2026 ఆదివారం ఉదయం 9.00గం॥లకు
సూళ్లూరుపేట, NH16, కీర్తి ఎన్‌క్లేవ్ ప్రక్కనగల
మా స్వగృహం నందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

(c) eenadu

251 విద్యుత్తు సమస్యల గుర్తింపు.. చిత్తూరు(మిట్టూరు): ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఆదేశాల మేరకు జిల్లాలో శుక్రవారం నిర్వహించిన 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమంలో 251 సమస్యలను అధికారులు గుర్తించారని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. సర్వీసు లైన్లు, 11కేవీ లైన్లు, ఎల్టీ లైన్ల మార్పు, సరఫరాలో అంతరాయాలు గుర్తించామని.. 32 వెంటనే పరిష్కరించామన్నారు. మిగిలిన 219 నిర్ణీత గడువు లోగా పరిష్కరించనున్నామని ఆయన పేర్కొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.11/583, 2వ అంతస్తు, ఓటికె రోడ్డు, చిత్తూరు- 517001

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : కడప-2 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది) నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (**SCUF**) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.06.01.2026** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **పి.సురేష్** తండ్రి పి.మార్కొండయ్య, వృత్తి: సందిని మినరల్ ఆక్వా వాటర్ ఆర్.ఓ, డి.నెం.2-36, పి.కొత్త కోట (గ్రామం), చిత్తూరుజిల్లా - 517112, ఫోన్: 9703742289

2) **పి.లావణ్య,** భర్త పి.సురేష్, డి.నెం.2-36, పి.కొత్త కోట (గ్రామం), చిత్తూరుజిల్లా - 517112, ఫోన్: 7989825002

3) ఎన్.ప్రభాకర్‌రెడ్డి, తండ్రి ఎన్.క్రిష్టారెడ్డి లేట్, డి.నెం.1-51, పి.కొత్తకోట, చిత్తూరుజిల్లా - 517112, ఫోన్: 9440725669

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 27,05,285/- (ఇరవై ఏడు లక్షల ఐదు వేల రెండు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) **అగ్రిమెంటు నెం: CHTORTF1712300011**
డిమాండ్ నోటీసు తేది: 18.09.2025, స్వాధీనం చేసుకున్న తేది: 06.01.2026
ఋణ మొత్తం రూ.12,00,000 (పన్నెండు లక్షల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరములు

చిత్తూరుజిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్ జిల్లా, పూతలపట్టు మండలం, పి.కొత్తకోట గ్రామ పంచాయితీ మరియు గ్రామలెక్కదాఖలా, సర్కారు మెట్ట సర్వేనెం.792ఎలోని ఎ.0.68 సెంట్లలో **ఐటంనెం1:- ప్లాటునెం.1 స్థలానికి కొలతలు:-**తూర్పు నుండి పడమర:40అ. లేదా 12.19 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 30అ. లేదా 9.14మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 1200 చ.అ. లేదా 133.33చ.గ.హద్దులు:తూర్పు:18అ. వెడల్పు గల రోడ్డు, పడమర: విక్రయదారు ఎస్.ప్రభాకర్ రెడ్డి వద్దనున్న ప్లాటునెం.2 పార్ట్, ఉత్తరం:పి.సురేష్‌కు విక్రయించిన ప్లాటు నెం.2 స్థలం, దక్షిణం: విక్రయదారు ఎన్.ప్రభాకర్‌రెడ్డి వద్దనున్న స్థలం. **ఐటంనెం2:- ప్లాటునెం.2 స్థలానికి కొలతలు:-**తూర్పు నుండి పడమర: 40అ. లేదా 12.19మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 30అ. లేదా 9.14మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 1200 చ.అ. లేదా 133.33 చ.గ. హద్దులు: తూర్పు: 18అ. వెడల్పు గల రోడ్డు,పడమర: గ్రావెల్ రోడ్డు, ఉత్తరం:ప్లాటు నెం.3 స్థలం, దక్షిణం: ప్లాటు నెం.1 స్థలం.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం — సం/- అధీకృత అధికారి,
తేది: 06.01.2026 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అల వైకుంఠ దారిలో..!

❖ ప్రశాంతంగా ముగిసిన శ్రీవారి ద్వార దర్శనాలు ❖ 7.83 లక్షల మందికి దర్శన భాగ్యం

తిరుమల, న్యూస్‌టుడే: ఈ ఏడాది శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రశాంతంగా పూర్తికావడంతో భక్తజనం, తితిదే ఊపిరి పీల్చుకున్నాయి. ఈ పది రోజుల్లోనే అత్యధికంగా 7.83 లక్షల మందికి దర్శనాలు కల్పించినట్లు తితిదే వెల్లడించింది. గత ఏడాది తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు దుర్మరణం పాలవడంతో తీవ్ర విమర్శలు మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో తితిదే అధికారులు ఈసారి పక్కా చర్యలు చేపట్టారు. డిసెంబర్ 30 నుంచి ఈనెల 8వ తేదీ వరకు ద్వార దర్శనాలకు ప్రణాళికలు సిద్ధం చేసి సఫలీకృతం అయ్యారు. మొదటి మూడు రోజులకు మొదటిసారి ఈ-డిప్ విధానంలో టోకెన్లు జారీచేసి దేశ వ్యాప్తంగా ఉన్న భక్తులకు అరుదైన అవకాశం కల్పించారు. మిగిలిన ఏడు రోజులు నేరుగా తిరుమలకు వచ్చిన భక్తులకు సర్వ దర్శనం కల్పించడంతో ఎక్కడా అవాంతరాలు లేకుండా దర్శనాలు పూర్తయ్యాయి.

స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

77% భక్తులు వేళకే రాక

ఈ పర్యాయం శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల కోసం తితిదే నూతనంగా తీసుకువచ్చిన విధానంపై భక్తులకు విస్తృతంగా ప్రచారం కల్పించారు. తిరుమల, తిరుపతితో పాటు, తమిళనాడు, కర్ణాటక ఆర్టీసీలను సమన్వయం చేసుకుని ఐదు భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు చేశారు. రేడియో బ్రాడ్ కాస్టింగ్, మీడియా, సోషల్ మీడియాలో నూతన విధానంపై అవగాహన కల్పించడంతో భక్తులు తితిదే ప్రణాళికను అర్థం చేసుకున్నారు. దీంతో మొదటిసారి టోకెన్లు కలిగిన భక్తులు 77 శాతం మంది వారికి కేటాయించిన సమయానికే దర్శనానికి రావడం గమనార్హం.

వరుసగా నాలుగు వైకుంఠ ద్వార దర్శనాల వివరాలు ఇలా..

పది రోజుల దర్శనాలు	2023 జనవరి	2023 డిసెంబర్	2025 జనవరి	2025 డిసెంబర్
దర్శించుకున్న భక్తులు	6,09,283	6,47,452	6,83,304	7,83,411
హుండీ కానుకలు (రూ.కోట్లలో)	39.40	40.18	34.43	40.43
లడ్డూల విక్రయం (లక్షల్లో)	34.60	35.60	34.05	43.94
అన్నప్రసాదాల పంపిణీ (లక్షల్లో)	13.71	16.95	23.74	33.03
తలనీలాలు సమర్పించిన భక్తులు (లక్షల్లో)	1.76	2.13	1.83	2.24

ఉద్యోగోన్నతుల వివాదంపై కలెక్టర్ ఆరా..

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ శాఖలో ఇష్టానుసారంగా చేసిన ఉద్యోగోన్నతులపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆరా తీశారు. 'డామిట్.. కథ అడ్డం తిరిగింది.? ఇష్టానుసారంగా ఉద్యోగోన్నతులు.. ఆపై నిలిపేస్తూ ఉత్తర్వులు' శీర్షికన ఈనాడు'లో శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీనిపై కలెక్టర్ స్పందించారు. ఆయన ఆదేశాలతో జిల్లా వ్యవసాయ శాఖలో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి 16 మంది గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ విస్తరణాధికారు(ఏఈవో)లుగా ఉద్యోగోన్నతులు, నియామకాలు.. ఆపై ఉద్యోగోన్నతుల రద్దు ఉత్తర్వుల వివరాలను.. కలెక్టర్‌కు.. వ్యవసాయశాఖ జిల్లా అధికారి మురళి సమర్పించారు. ఉద్యోగోన్నతులకు అనుమతులు ఉన్నాయా..? ఎలా ఇచ్చారు..? ఎందుకు రద్దు చేశారు.. తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ ప్రక్రియలో కలెక్టర్ ఏ నిర్ణయం తీసుకోనున్నారనే అంశంపై వ్యవసాయశాఖలో ఉత్కంఠ నెలకొంది.

యూరియా కొరత రానీయొద్దు: డీఏవో

చిత్తూరు(వ్యవసాయం): జిల్లాలో యూరియా కొరత రానీయొద్దని, అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, అన్నదాతకు అందుబాటులో ఉండి సాగు సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి ఆదేశించారు. స్థానిక జేడీ కార్యాలయంలో శుక్రవారం ఏవోలతో శుక్రవారం సమీక్షించారు. సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ముందస్తుగానే యూరియాను మండలాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తేవాలన్నారు. పక్కాగా ఈ-పంట నమోదు చేపట్టాలన్నారు. తరచూ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ దుకాణాలు తనిఖీ చేస్తూ నాణ్యమైన ఉత్పత్తులు అందేలా చూడాలన్నారు. ఆత్మ పీడీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, భూసార సంరక్షణ శాఖ డీడీ శశిచంద్రమౌళిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ పథక డీపీఎం శివశంకర్, మార్క్‌ఫెడ్ డీఎం శ్రీరాములు, ఏపీ విత్తన సంస్థ డీఎం జగదీష్ పాల్గొన్నారు.

డైయింగ్ యూనిట్లపై చర్యలు తీసుకోండి

నగరి, న్యూస్‌టుడే: నగరిలో అక్రమంగా నడుపుతున్న డైయింగ్ యూనిట్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్ చేశారు. నగరి కుశస్థలి నదిలో రంగునీరు ప్రవహించడాన్ని నిరసిస్తూ నదిలో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. వాహనాల రాకపోకలు అడ్డుకుని ఆందోళన చేశారు. డైయింగ్ యూనిట్ల నుంచి నిర్లక్ష్యంగా వదిలిన రంగునీటి రసాయనాల వ్యర్థాలు నదిలో ఎర్రగా ప్రవహిస్తుంటే, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించినా, కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. నూతన కమిషనర్ బాలాజీ నాయక్.. ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులతో చర్చించి సమస్య పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తానని, ఈరోజే డైయింగ్ యూనిట్ల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిరసన ప్రదర్శనలో సీపీఐ పట్టణ కార్యదర్శి వేలన్, బాషా, విజయ్‌కుమార్, రాజేంద్ర, ముత్తు పాల్గొన్నారు.

బాంబు బెదిరింపు మెయిల్‌పై కేసు

చిత్తూరు(నేరవార్తలు), పుత్తూరు: జిల్లా కోర్టులో మానవ బాంబు బెదిరింపు ఈ-మెయిల్‌పై కేసు నమోదు చేశామని చిత్తూరు వన్‌టౌన్ సీఐ మహేశ్వర తెలిపారు. మరోవైపున పుత్తూరు కోర్టు సముదాయానికి బాంబు బెదిరింపు కేసులో పుత్తూరు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

కోళ్ల పెంపకంపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న డీజీఎం బాబురాజ్

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రైతులకు కోళ్ల పెంపకంపై అవగాహన తప్పనిసరని శ్రీ వెంకటేశ్వర హేచరీస్ డీజీఎం డాక్టర్ బాబురాజ్ పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర హేచరీస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభ గ్రాండ్ఇన్ హోటల్‌లో కోళ్ల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక పద్ధతులు, వాతావరణ మార్పులకు అనుగుణంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తిలో అవగాహన పెంచుకోవాలన్నారు. కొవిడ్ అనంతరం అందరూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఈ క్రమంలోనే గుడ్లు ఆహారంగా తీసుకోవడంలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. గుడ్లకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగిందని, తదనుగుణంగా నాణ్యమైన చికెన్, గుడ్లు ఉత్పత్తి చేయాలన్నారు. కోళ్ల పెంపకంలో ఎదురయ్యే సమస్యలు, వ్యాధులు, నివారణ చర్యలపై హేచరీస్ అధికారులు, డాక్టర్లు వివరించారు. బాలాజీ హేచరీస్ డైరెక్టర్ ప్రణీత్, కోళ్ల రైతులు పాల్గొన్నారు.

డీఎంకే మాజీ అధ్యక్షుడు నందగోపాల్ శెట్టి మృతి

నగరి, న్యూస్‌టుడే: డీఎంకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నందగోపాల్ శెట్టి(98) శుక్రవారం నగరిలోని ఆయన స్వగృహంలో మరణించారు. ఆయన సుదీర్ఘకాలం డీఎంకే అధ్యక్షుడిగా సేవలు అందించారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత కరుణానిధికి సన్నిహితుడుగా రాజకీయాల్లో రాణించారు. నగరి నియోజకవర్గంలో మాజీ మంత్రి చెంగారెడ్డి, భాజపా మాజీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన చిలకం రామచంద్రారెడ్డికి సమకాలికులు. ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా ప్రశ్నించి పరిష్కారం కోసం పోరాటాలు చేసిన నాయకుడిగా గుర్తింపు సాధించారు. ఆయన మృతికి నియోజకవర్గంలోని డీఎంకే, తెదేపా, వైకాపా, భాజపా, సీపీఐ నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి మృతి

నగరి, న్యూస్‌టుడే: తమిళనాడు షోలింగర్ తాలుకా పర్వత్తూరుకు చెందిన భరత్‌కుమార్(25) శుక్రవారం.. తిరుపతి జిల్లా నారాయణవనంలో చనిపోయిన తన బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. ఆపై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా నగరి మండలం తడుకుపేట వద్ద అతడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, కేసు నమోదు చేశామని సీఐ మల్లికార్జునరావు తెలిపారు.

వాహనాల దొంగతనం కేసులో నలుగురికి జైలు

చిత్తూరు(న్యాయవిభాగం): వాహనాల దొంగతనాల కేసుల్లో వేర్వేరుగా నలుగురికి జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం స్థానిక నాలుగో అదనపు మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి షేక్ బాబాజాన్ తీర్పు చెప్పారు. ఏపీపీ ఉమాదేవి కథనం మేరకు. . చిత్తూరు నగరం ఈశ్వర్‌గుడి వీధిలో గతేడాది నవంబరు 5న ద్విచక్ర వాహనాల చోరీ జరిగింది. ఈ కేసులో స్థానిక టూటౌన్ పోలీసులు ఇద్దరు నిందితులు మహేష్, వాసిమ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వపరాలు పరిశీలించిన పిదప వీరికి మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అదే ఏడాది నవంబరులో దుర్గానగర్ కాలనీలో ఆటో దొంగతనం కేసులో పోలీసులు నిందితులు ఆదినారాయణ, షణ్ముగంను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వపరాలు పరిశీలించిన పిదప ఇద్దరికి ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

తెదేపా బలోపేతానికి మరింత కృషి

లోకేశ్‌తో షణ్ముగరెడ్డి, సునీల్‌కుమార్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్‌ను.. తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌చౌదరి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారు ఉండవల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి లోకేశ్ తమకు సూచించారని వారు పేర్కొన్నారు.

క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్కే మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లాకు చెందిన క్రీడాకారుల్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం అభినందించారు. హైదరాబాద్‌లో ఇటీవల అండర్-11, అండర్-14 విభాగాల్లో స్కే మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పతకాలు సాధించిన ఆటగాళ్లకు కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో పతకాలు అందజేశారు.

డి.ఎ.శ్రీనివాస్‌తో.. ఎమ్మెల్యే జగన్మోహన్ ములాఖత్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఓ కేసుకు సంబంధించి సీబీఐ విచారణలో భాగంగా బెంగళూరు పరప్పన అగ్రహార జైల్లో ఉన్న దివంగత మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు కుమారుడు డి.ఎ.శ్రీనివాస్‌తో.. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పుంగనూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. వారితోపాటు చిత్తూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాజూరు బాలాజీ ఉన్నారు.

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డీఆర్వో మోహన్‌కుమార్ అన్నారు. ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించనున్నామన్నారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ఏర్పాటు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. డీఎస్పీ సాయినాథ్, ఆర్డీవో శ్రీనివాసులు ఇతర అధికారులు ఉన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ST (ఎరుకల) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

EENADU Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191

PROFESSIONAL SERVICES

ASTROLOGY

SRI AGASTHIYA SIVA NAADI JYOTISH ALAYAM
114, Kolimi Street, Near Durgamma Temple,Greamspet, Chittoor. Cell : 9885452610.

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

HOUSE FOR SALE

GENERAL

Material Chennai - Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

PLOT FOR SALE

GENERAL

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యుంగరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు అనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

తిరుపతి మొగసిటీలో నేషనల్ హైవేకి దగ్గర తక్కువ బడ్జెట్‌కే TUDA అప్రూవల్ ప్లాట్స్ అందుబాటులో కలవు Cont: 8247045857, 9494392069.

తిరుపతి టౌన్‌లో 80 అడుగుల రేణిగుంట మెయిన్ రోడ్డుకు 40 అంకణాలు గల మంచి కమర్షియల్ (కార్నర్) స్థలం అమ్మబడును. బ్రోకర్లు వద్దు నేరుగా ఓనర్నే సంప్రదించండి: 9000899811.

LEASE/ RENT

GENERAL

కమర్షియల్ ల్యాండ్ హార్సిలీ హిల్స్ దగ్గర హైవే రోడ్డుకి స్కూలుకు, కాలేజీలకు, హాస్పిటల్స్, హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌కు Lease/ Rentకు ఇవ్వబడును.93032 96785.

TO LET

Scientific Warehouses with FCI specification of 13500 Sq.ft Each 2 ware houses totaling 27000 Sq.ft are redily Available for Accupation for Rent at adjacent National highway Near to the International Airport at Renigunta. PCR Ware Housing Ltd #3-147 Guravarajupalli Tirupati-Srikalahasti Road Renigunta - 517520, Tirupati Dist, A.P ✆98490 46567/ 98499 82900. Email: pcrayulu@gmail.com & pcrwhltd@gmail.com, web: www.pcrwarehousingltd.com

తిరుచానూరు వసుంధర నగర్‌లో Individual డూప్లెక్స్ 2BHK కార్ పార్కింగ్ ఇల్లు బాడుగకు ఇవ్వబడును. (ఆదిత్య అపార్ట్‌మెంట్ ఎదురుగా). 93808 45445.

JOBS

Tele Callers Female Qua: Any Degree & Basic system knowledge. N Sreenatha Reddy Recovery Agency, Bairagapattida, TPT ✆ 9032801545

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 12K to 16K + Air Bypass Road, Tirupati. ✆ 90032 57293.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీః 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Chittoor
Flat No : 10-196, 2nd Floor, Krishna Complex, UCO Bank Up Stairs, Chittoor, Andhra Pradesh - 517001
Gurunadha 9000688690
Location: Tirupathi
#19-12-10, 2nd Floor, Near Bairagipatteda Arch, Bairagipatteda, Tirupathi - 517501.
Chiranjeevi 9789816476
Walk in on: 10th, January 2026 between 10am-5pm

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE CLASSIFIEDS WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

104FM Tirupati ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిత్తూరు(మిట్టూరు), జీడీనెల్లూరు, పాలసముద్రం, పుత్తూరు: విద్యుత్తుశాఖ చిత్తూరు డివిజన్ పరిధిలో లైన్ల మరమ్మత్తు కారణంగా శనివారం సరఫరా నిలిపేస్తామని ఈఈ మునిచంద్ర తెలిపారు. మురకంబట్టు మినహా చిత్తూరు రూరల్, గుడిపాల, యాదమరి, ఐరాల, తవణంపల్లె, బంగారుపాళ్యం, పూతలపట్టు మండలాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు. ● జీడీనెల్లూరు, పెనుమూరు, పాలసముద్రం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని డీఈఈ శేషాద్రిరెడ్డి తెలిపారు. ● పుత్తూరు పట్టణ, గ్రామీణ మండలంలో ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఈఈ దేవాశీర్వాదం పేర్కొన్నారు.

తాగునీరు అందజేత

మండలంలోని చవటపల్లె గ్రామ ఎస్సీ కాలనీలో ఓ వీధిలో నెలకొన్న తాగునీటి సమస్యపై అధికారులు స్పందించారు. సిబ్బందిచే మరమ్మతులు చేయించి సరఫరా పునరుద్ధరింపజేశారు.

-న్యూస్‌టుడే, పూతలపట్టు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

● **సమస్య:** గురునగర్ కాలనీలోని డ్రైనేజీ కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-కాలనీవాసులు**

సమాధానం: కాలువలో పూడిక తొలగింపజేస్తాం. **-లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ**

న్యూస్‌టుడే, బంగారుపాళ్యం.. **సమస్య:** చిత్తూరు-పలమనేరు హైవేలో మాధవనగర్ వద్ద సూచిక బోర్డుకు తీగలు అలముకున్నాయి. **-సురేష్, వాహనదారుడు**

సమాధానం: తీగలు తొలగింపజేస్తాం. **-శ్రీనివాసులు, సీఐ**

న్యూస్‌టుడే, తవణంపల్లె.. **సమస్య:** చెర్లోపల్లి ఎస్సీ కాలనీలో కొన్ని రహదారులు గుంతలమయమై అధ్వానంగా ఉన్నాయి. **-స్థానికులు**

● **సమాధానం:** సీసీ రహదారులు నిర్మింపజేస్తాం. **-హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో**

రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

రైతుకు పట్టాదారు పుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

నిండ్ర, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. శ్రీరామాపురం దళితవాడలో తాగునీటి మోటారు పైపులైను, వీధి దీపాల ఏర్పాటు శిలాఫలకాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఉజ్వల దీపం పథకం లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఆర్డీవో అనుపమ, తహసీల్దార్ ఈశ్వర్, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ, శ్రీశైలం ఆలయ మాజీ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు జయమ్మ, మహేష్, తెదేపా నాయకులు దశరథవాసు, వెంకటేశులురెడ్డి, శివయ్యనాయుడు, మనోహర్‌నాయుడు, మనోజ్‌యాదవ్, చెంచయ్య నాయుడు, బాలకృష్ణ పాల్గొన్నారు.

12న పీఎంఎన్ అప్రెంటీస్‌షిప్ మేళా

చిత్తూరు విద్య: ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్‌షిప్ మేళా ఈ నెల 12న ఉదయం తొమ్మిది గంటలకు చిత్తూరులోని ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించనున్నామని చిత్తూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ఉత్తీర్ణత సాధించినవారు ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు. ఆసక్తిగల వారు అప్రెంటిస్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు చరవాణి సంఖ్య 96764 86678ను సంప్రదించాలని ఆయన కోరారు.

అడిగేదెవరు..?

◆ నివాసాల మధ్య తుక్కు వ్యాపారం
◆ రోడ్డు ఆక్రమించినా చర్యలు శూన్యం
◆ రాకపోకలకు నిత్యం సమస్యే

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

చిత్తూరు నగరంలోని గూలింగ్స్‌పేట సమీప ప్రాంతాలు ఆటోనగర్‌ను తలపిస్తున్నాయి.. రోడ్డుకు ఇరువైపులా తుక్కు సామానుల వ్యాపారం చేయడమే దీనికి కారణం.. అసలే ఇరుకు రోడ్లు.. ఆపై నివాసాల మధ్య రోడ్డుపై ప్లాస్టిక్, ఇనుప సామాన్లు.. పాడైపోయిన ద్విచక్ర వాహనాలను నిలిపి వ్యాపారాలు చేస్తుండటంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.. దీనిపై పలుమార్లు స్థానికులు ఆయా శాఖలకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమే.

గూలింగ్స్ పేటలో రోడ్డుపైనే పాత ద్విచక్ర వాహనాలు

నడిరోడ్డుపై ఇష్టానుసారంగా..

నగరంలోని గూలింగ్స్ పేట ఇరుకు ప్రాంతం. టౌన్‌బ్యాంకు దర్గా శాఖ వీధి లోనూ తుక్కు సామాన్ల వ్యాపారులు తమ వ్యాపారానికి సంబంధించిన వస్తువులు రోడ్డుకు ఇరువైపులా పేర్చేశారు. ఇక గూలింగ్స్‌పేట లోపల పాత టైర్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, సిమెంటు, స్టీలు కమ్మీలు తదితర తుక్కు వస్తువుల్ని దుకాణాల ఎదుటే పడేశారు. భవనాలకు సంబంధించిన పాత తలుపులు, కిటికీలు, సిమెంటు రేకులు తదితర వస్తువులు కోడ్ల పైనే పెట్టారు. దీంతో 20 అడుగుల రహదారి కాస్తా 10 అడుగులకు కుంచించుకుపోయింది. టౌన్ బ్యాంకు వీధిలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఇటువైపు వస్తే వాహనాల చోదకులకు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నారు. తుక్కు సామాన్ల దుకాణాలకు వచ్చే భారీ వాహనాలను రోడ్డుపైనే పెట్టి లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్నారు. గూలింగ్స్ పేట ప్రారంభం నుంచి మార్కెట్ చౌక్ కూడలి వరకు నిత్యం ట్రాఫిక్ నిలిచిపోతోంది. దుకాణాలకు వచ్చే వాహనాలను రోడ్డుపై నిలిపి ఉంచడంతో సమస్య ఎదురవుతోంది. చికెన్ సెంటర్ల ఇనుప బోన్లు సైతం వ్యాపారులు రోడ్డుపైనే పెట్టేస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

తప్పని శబ్ద కాలుష్యం..

దర్గా కూడలి నుంచి ప్రారంభయ్యే ఆర్టీసీ డిపో రోడ్డులో టింబర్ డిపోల కారణంగా శబ్ద కాలుష్యం ఎక్కువగా ఉంటోంది. ఇక్కడ వృక్షాల దుంగలను యంత్రాల ద్వారా కోస్తుండటంతో విపరీతమైన శబ్దం వస్తోంది. దీని కారణంగా స్థానికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నివాసాల మధ్య ఉన్న టింబర్ డిపోలను పారిశ్రామికవాడకు తరలించాలని పలుమార్లు స్థానికులు.. కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదులు చేసినా కనీస స్పందన లేదు. దర్గా కూడలిలోని ఓ మద్యం దుకాణం ఎదుట రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలను సాయంత్రం నుంచి రాత్రి వరకు నిలిపేస్తుండటంతో ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోతున్నాయి. మద్యం కొనుగోలుకు వచ్చేవారు రోడ్డుపైనే తమ వాహనాలు ఉంచడంతో సమీప ఆర్టీసీ డిపోనకు వెళ్లే బస్సులు సైతం అక్కడే నిలిచిపోతున్నాయి. ఇక్కడ సాయంత్రం ఆరు గంటల నుంచి రాకపోకలు స్తంభించడం పరిపాటిగా మారింది. వాహనచోదకులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో వ్యాపారుల వైఖరితో ఇబ్బందుల పాలవుతున్నారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు..

-వెంకట్రామిరెడ్డి, ఇన్‌ఛార్జి కమిషనర్

నగరంలో రోడ్డుపై ఆక్రమణలు చేపట్టిన వ్యాపారులకు నోటీసులు ఇస్తాం. స్పందించని పక్షంలో ఆక్రమణలు నిర్దాక్షిణ్యంగా తొలగిస్తాం. ఎవర్నీ ఉపేక్షించం.

సేంద్రియ ఎరువుల వినియోగంతో ప్రయోజనం

గంగాధరనెల్లూరు: రసాయనిక, క్రిమిసంహారక మందులతో కాక సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంటల్లో దీర్ఘకాలంగా అధిక దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్ర అధికారిణి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆమె నెల్లేపల్లెలో సేంద్రియ వ్యవసాయ ఆవశ్యకతపై రైతులకు జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. పెరుమాళ్లపల్లె ప్రాంతీయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త సరళ, ఏవో భవానీ, సమన్వయకర్తలు కవిత, ఢిల్లీప్రసాద్ పాల్గొన్నారు.

ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నేతలు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: పౌరుగు సేవలపై పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ ఇంజినీరింగ్, శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌కు విన్నవించారు. శుక్రవారం అమరావతిలో సురేష్ కుమార్‌ను కలిసిన యూనియన్ నాయకులు పలు సమస్యలు ఏకరవు పెట్టారు. జీతాల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు అమలు చేయాలని కోరారు. యూనియన్ రాష్ట్ర నేతలు మధుబాబు, షకీలా, గంజి రామ్మూర్తి, గణేష్, రాము, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించాలి

నగరి : రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు. శుక్రవారం టవర్‌క్లాక్ వద్ద విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఏఎంవీఐ హిమశేఖర్ పాల్గొన్నారు.

నాయకులకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ఘనంగా ఎంపీ జన్మదినోత్సవం

చిత్తూరు(జిల్లా పంచాయతీ): ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం లక్ష్మీనగర్ కాలనీలోని కార్యాలయంలో ఎమ్మెల్యే కేకు కోసి ఎంపీకీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ మణినాయుడు, తవణంపల్లె మండల తెదేపా అధ్యక్షుడు వెంకటేశ్వరచౌదరి, ఐరాల మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు, గిరినాయుడు, శివకుమార్ పాల్గొన్నారు. * లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో నాయకులు కేకు కోశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కోదండయాదవ్, రాజశేఖర్‌నాయుడు, బ్రహ్మయ్య, శోభన్‌బాబు, ధరణీప్రకాష్, మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

'విధ్వంసమే జగన్ సిద్ధాంతం'

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: విధ్వంసమే జగన్ సిద్ధాంతమని, అరాచకమే ఆయన ఆలోచనా విధానమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ ఆరోపించారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా నాయకులు అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్.. రాష్ట్రానికి చాలా ప్రమాదకరమని, వారి కుట్రలు ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, ప్రజల ఆదరణతో 15 ఏళ్లు నిరవధికంగా అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపాకు, జగన్‌కు ఇక రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. నాయకులు మోహన్‌రాజ్, ధరణీప్రకాష్, గోపాల్, మురుగన్, గోపి, పాండ్యన్ పాల్గొన్నారు.

వీధుల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టరాదు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు వీధుల్లో చేపట్టరాదని జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు.. ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన పాచిగుంట, కొత్తూరు గ్రామాలను పర్యటించి ఇంటి నిర్మాణంలో భాగంగా వీధుల వెడల్పు తగ్గిపోయేలా మెట్లు, వరండా, నీటి గుంతలు తవ్వడాన్ని పరిశీలించారు. ఇకపై కొత్త ఇంటి నిర్మాణం చేపట్టే ప్రతిఒక్కరూ పంచాయతీ అప్రూవల్ విధిగా తీసుకోవాలన్నారు. వీధుల్లో చేపట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించకపోతే పంచాయతీ సిబ్బందిచే బలవంతంగా తొలగింపజేస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో మనోహర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కుమార్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఈవో రవికుమార్‌నాయుడు

పోటీలు ప్రారంభిస్తున్న నిర్వాహకులు, యువకులు

క్రీడలు.. ఐక్యతకు నెలవు

పాలసముద్రం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలు సమైక్యత పెంపొందిస్తాయని కేజీపురం క్రికెట్ లీగ్ నిర్వాహకులు పేర్కొన్నారు. శుక్రవారం క్రిష్ణజిమ్మాపురం గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. యువత ఉద్యోగం, చదువు, వ్యవసాయానికే పరిమితం కాకుండా ఇలా పండగ నేపథ్యంలో క్రీడల్లో పాల్గొని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న ఎస్పీ తుషార్‌డూడి

లక్ష్యం కోసం శ్రమించాలి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నప్పటినుంచే తమ లక్ష్యాల కోసం శ్రమించాలని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. నగరంలోని బీవీరెడ్డి సీనియర్ సెకండరీ స్కూల్ 40వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. డీఈవో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో విద్య అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వారణాసి సౌమినిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడ చదివిన విద్యార్థులు ఎందరో దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ వైస్ ప్రెసిడెంట్ నచకేత్‌రెడ్డి, ప్రిన్సిపల్ కౌసల్య, ఏవో బెంజిమన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముందస్తు సంబరాలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: నగరంలోని బృందావన పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు వచ్చి గోమాతకు పూజలు చేశారు. భోగి మంటలు, పొంగళ్లు పెట్టారు. విద్యార్థులు హరిదాసులు, రైతుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ శైలజకుమారి, డైరెక్టర్ ప్రియతేజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. * పుత్తూరు డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో భోగి వేసి సంబరాలు జరిపారు. ఆర్థికశాస్త్రం అధ్యాపకుడు నరసింహులు కళాశాలలో పనిచేస్తున్న 10 మంది తాత్కాలిక ఉద్యోగులకు నూతన వస్త్రాలను అందజేశారు. **పుత్తూరు, పెనుమూరు, కార్వేటినగరం, నగరి, జీడీనెల్లూరు**లో సంబరాలు కనులపండువగా నిర్వహించారు.

చిత్తూరు విద్య: బృందావన పాఠశాలలో గోమాతకు పూజలుచేసిన కరస్పాండెంట్ శైలజకుమారి

కార్వేటినగరం.. సంబరాల్లో డీఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

మాట్లాడుతున్న వైద్యుడు దయాసాగర్

మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలని సత్యనారాయణపురం యూపీహెచ్‌సీ వైద్యులు దయాసాగర్ కోరారు. కొంగారెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మాదకద్రవ్యాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. ఎక్సైజ్ ఎస్సై మోహన్‌కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదమరి గుట్టపై ధ్యానం

యాదమరి: కర్ణాటక రాష్ట్రం మైసూరులోని యోగానంద మఠ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకరభారతి మహాస్వామి శుక్రవారం యాదమరికి విచ్చేశారు. అంజనాద్రి, శోభనాద్రి కొండలపై శుక్రవారం ఆయన దీపాలు వెలిగించి పూజలు, ధ్యానం చేశారు.

చెత్త సేకరణ ట్రాలీల పంపిణీ

యాదమరి: మండలంలోని 11 పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఇచ్చిన ట్రాలీలను పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఎంపీడీవో వీరేంద్ర, తెదేపా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురార్జీయాదవ్, రబీ పాల్గొన్నారు.

కాలనీల పేరు మార్పు తేదీ పొడిగించాలి

పుత్తూరు: మున్సిపాలిటీలోని దళిత, గిరిజన కాలనీల పేర్లు మార్పు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, కాలనీల పేరు మార్పునకు గడువు తేదీలు పొడిగించాలని సీపీఎం, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు వెంకటేష్, మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమిషనర్ నాగేశ్వరరావును కలిసి వినతి అందజేశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మిల్లెట్ తయారీ ఉత్పత్తులు పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

చిరుధాన్యాల ఉత్పత్తులు ప్రశంసనీయం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: గుంటూరులో జరుగుతున్న జాతీయ చేతివృత్తులు, చిరుధాన్యాల ఉత్పత్తులు, చేనేత వస్త్రాల ప్రదర్శనలో కార్వేటినగరానికి చెందిన నూర్జహాన్ ఏర్పాటు చేసిన మిల్లెట్ తయారీ ఉత్పత్తులను సీఎం చంద్రబాబు గురువారం ప్రారంభించారు. జిల్లా నుంచి చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు పరిశీలించి ప్రశంసించారని నూర్జహాన్ శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

కబడ్డీబాబు పుట్టినరోజు వేడుకలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, మాజీ ఎంపీ శివరామేగౌడ, కబడ్డీబాబు

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే: అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కాంగ్రెస్ నేత డాక్టర్ ఎం.వి.ప్రసాద్ బాబు(కబడ్డీబాబు) పుట్టిన రోజు వేడుకలు గురువారం రాత్రి బెంగళూరులోని ఇట్టిమడుగులో ఘనంగా జరిగాయి. భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు ఆయన్ను అభినందనలతో ముంచెత్తారు. భారీ కేకు కోసి పంచారు. చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, మాజీ ఎంపీ శివరామేగౌడ, మాజీ ఉపమేయర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ల గోవిందరాజు, నారాయణ, మాజీ మేయర్ వెంకటేశ్ మూర్తి, జేడీఎస్ నేత ఆర్‌వీ హరీశ్, కమ్మవారి సంఘం అధ్యక్షుడు రాజగోపాల నాయుడు, డైరెక్టర్ నీరాజక్షులు నాయుడు, కమ్మవారి సంఘం బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ ఎ.వి.నాగరాజు, బాలకృష్ణ గురూజీ హాజరయ్యారు.

యుగంధర్‌కు సత్కారం

పుత్తూరు: చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ప్రమాణస్వీకారం చేసిన పట్టణానికి చెందిన బీఆర్ యుగంధర్‌ను.. మొదలియార్ సామాజిక వర్గం శుక్రవారం సత్కరించారు. మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ధనపాల్, కౌన్సిలర్ కేశవాచ్చారి, నాయకులు బాలసుబ్రహ్మణ్యంరాజు, కేశవ, ఈశ్వర్‌యాదవ్ పాల్గొన్నారు.



అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

పుత్తూరులోని పంచాయతీరాజ్ అతిథిగృహం అధ్వానంగా తయారైంది. గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా శిథిలావస్థకు చేరుకుంది. కనీసం అతిథిగృహంలో చెత్త శుభ్రం చేయలేదు. దీంతో అందులో ఉన్న ఫర్నీచర్ మొత్తం పాడైంది. పరిసరాల్లోను పిచ్చి మొక్కలు పెరిగాయి. ఈ నేపథ్యంలో అధికారులు దీనిపై దృష్టి సారించి బాగు చేయించాల్సిన అవసరం ఉంది. **-న్యూస్‌టుడే, పుత్తూరు**

సమయపాలన పాటించాలి

వడమాలపేట, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో.. ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. 15వ ఆర్థిక సంఘం నిధులు తాగునీరు, పారిశుద్ధ్యానికి ఖర్చు చేయాలన్నారు. ఎంపీడీవో శేషగిరిరావు, ఆర్ఐ జానీబాషా ఏవో విజయకుమార్ పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో యోగేంద్ర సరస్వతి మఠాధిపతి

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని కర్ణాటక రాష్ట్రం మైసూరుకు చెందిన యోగేంద్ర సరస్వతి మఠాధిపతి శ్రీశ్రీశ్రీ శంకర భారతి మహా సరస్వతి శుక్రవారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిశోర్, అర్చకులు రాజగోపురం వద్ద స్వామిజీకి స్వాగతం పలికారు. దర్శన అనంతరం స్వామిజీకి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

శంకర భారతి మహా సరస్వతికి ప్రసాదాలు అందజేస్తున్న ఈవో కిశోర్

ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక

వెదురుకుప్పం: ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని సంఘ రాష్ట్ర నేతలు హేమచంద్రారెడ్డి, యువరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. హరిబాబు అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా భూపాల్, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా జయచంద్ర, ఉపాధ్యక్షుడిగా రాజయ్య, సభ్యులుగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పరదేశి, పరిశీలకులుగా చంద్రశేఖర్ వ్యవహరించారు.

హరిబాబు

భూపాల్

చంద్రశేఖర్

మద్యం సీసాలు స్వాధీనం.. నిందితుడి అరెస్ట్

కార్వేటినగరం, న్యూస్‌టుడే: డీఎంపురంలో శ్రీధర్‌కు చెందిన దుకాణంలో అక్రమంగా విక్రయించేందుకు ఉంచిన 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశామని ఎస్సై తేజస్విని శుక్రవారం తెలిపారు.



(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

'యువతను కాపాడుకుందాం'

కరపత్రాల ఆవిష్కరణలో ఎస్సై చందనప్రియ, యూటీఎఫ్ నాయకులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: యువతను మత్తుకు బానిస కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ప్రకాష్ పేర్కొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ఆ సంఘం నాయకులు స్థానిక ఎస్సై చందనప్రియ, పోలీసులతో కలిసి ఆవిష్కరించారు. గంజాయి వినియోగాన్ని అరికట్టడానికి పోలీసులతో కలిసి యూటీఎఫ్ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై మోహన్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శశికుమార్, నాయకులు సురేఖ, కార్తిక్, శవరణన్, వెంకటేష్, చంద్రప్రకాష్, కిరణ్ పాల్గొన్నారు.

వేలం ద్వారా రూ.61వేల ఆదాయం.. వి.కోట: వివిధ కేసుల్లో పట్టుబడ్డ నాలుగు ద్విచక్ర వాహనాలకు శుక్రవారం వేలం నిర్వహించగా రూ. 61,360 ఆదాయం వచ్చిందని సీఐ సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ఎమ్మెల్యేని సత్కరిస్తున్న గ్రామస్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: గంగవరం మండలం అప్పిశెట్టిపల్లెకు రోడ్డు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని పార్టీ కార్యాలయంలో గ్రామస్థులు శుక్రవారం సత్కరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామానికి మరో వైపు కూడా రోడ్డు నిర్మించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హరిబాబు, మంజునాథ్ పాల్గొన్నారు.

నీరుగారిన ఆశయం

✦ రూ.లక్షలు వ్యయం చేసినా ఫలితం శూన్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గంలో గ్రామీణ ఉపాధి నిధులతో పశువుల తాగునీటి తొట్టెలను నిర్మించారు. నాలుగు మండలాల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొట్టెల నిర్మాణానికి దాదాపు రూ.60 లక్షల వరకు వెచ్చించారు. ఇప్పటి వరకు 183 తొట్టెల నిర్మాణాలను ప్రారంభించగా.. 138 చోట్ల పూర్తి చేశారు. ఒక్కో తొట్టెకు రూ.32 వేలను ఖర్చు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులే పోటాపోటీగా తొట్టెలను నిర్మిస్తుండగా.. వాటిలో నీటి వసతిని పట్టించుకోవడం లేదు.

కోనేరుకుప్పం వద్ద పశువుల తాగునీటి తొట్టె దుస్థితి

వివరాలిలా..

మండలం	నిర్మాణం	పూర్తి
కుప్పం	18	18
శాంతిపురం	51	20
రామకుప్పం	102	92
గుడుపల్లె	12	8

◆ శాంతిపురం మండలం కోనేరుకుప్పం పంచాయతీ కేంద్రంలో పశువుల తాగునీటి తొట్టె దుస్థితికి చేరుకుంది. దాదాపు దశాబ్దం కిందట నిర్మించిన తొట్టెలో నీటి వసతి లేనందున.. నిర్మాణం శిథిలమవుతోంది.

◆ శాంతిపురం మండలం సోలిశెట్టిపల్లెలో ఆరు నెలల కిందట గ్రామీణ ఉపాధి నిధులు రూ.32 వేలతో నిర్మించిన తొట్టెకు నీటిని నింపలేదు.

తొట్టెల్లో చెత్త దిబ్బలు

ఏటా వేసవిలో మూగ జీవాలకు అందుబాటులోనే నీటి సౌకర్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో పదేళ్ల నుంచి తొట్టెల నిర్మాణం చేపడుతున్నారు. గతంలో నిర్మించిన తొట్టెల్లో నీటి వసతి లేనందున నిర్మాణాలు నెర్రెలు బారి దెబ్బతింటున్నాయి. చాలా చోట్ల నీళ్లు లేని తొట్టెల్లో చెత్త దిబ్బలు వేస్తున్నారు. ప్రస్తుతం చేపడుతున్న తొట్టెల్లోనూ ఇదే పరిస్థితి ఉంటోంది.

నిర్మాణం వరకే మా బాధ్యత..

తొట్టెల నిర్మాణం వరకే మా బాధ్యతని ఉపాధి సిబ్బంది పేర్కొంటున్నారు. రక్షిత మంచినీటి పథకాల ట్యాంకుల నుంచి తొట్టెల్లో నీటి సౌకర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వర్తించాలని చెబుతున్నారు. ఆయా శాఖల మధ్య సమన్వయం లేకపోవడం.. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో నీటి తొట్టెలు నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ ఆశయం నీరుగారుతోందని జనం విమర్శిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని గుండుబావి పరిసరాల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయింది. దీంతో దోమలు విపరీతంగా ఉంటున్నాయి. **- ప్రతాప్**

సమాధానం: సిబ్బందిని పంపి పరిసరాలు శుభ్రం చేయిస్తాం. **- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ప్యాలెస్ రోడ్డులో కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. **- కుమార్, కుప్పం**

సమాధానం: వీధి దీపాలను బాగు చేయిస్తాం. **- శ్రీనివాసరావు, కమిషనర్, కుప్పం పురపాలిక**

పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కాకతోపు ఎద్దులచెరువు సమీపంలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో మురుగు తొలగించి పిచ్చి మొక్కలను తొలగించారు.

ఆదాయం ఘనం.. సమస్యలు యథాతథం

అధ్వానంగా వి.కోట బస్టాండు

వి.కోట, న్యూస్‌టుడే: అంతరాష్ట్ర సరిహద్దు కూడలిలోని వి.కోట ఆర్టీసీ బస్టాండులో నెలకొన్న సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండు నుంచి రూ. కోట్లలో ఆదాయం లభిస్తున్నా.. వసతుల కల్పనలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

సమస్యలు ఇవి..

❍ దశాబ్దలుగా కంట్రోల్ కొరత వేధిస్తోంది. ❍ మరుగుదొడ్లు, తాగునీరు కనీస సౌకర్యాలు కరవు ❍ చాలా గ్రామాలకు సర్వీసులు తొలగించారు. ❍ బస్టాండు ఆవరణ చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతోంది. ❍ బస్టాండులోకి వచ్చే సీసీ రోడ్డు అధ్వానంగా ఉంది. ❍ బస్టాండుకు ఇన్, ఔటు మార్గాలను ఏర్పాటు చేయాలి.

ఆదాయం ఇలా

వి.కోట బస్టాండు చుట్టూ అధికారులు సుమారు 40 గదులు నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చారు. ఈ నిర్మాణాలతో ప్రతి నెలా బస్టాండుకు రూ.3లక్షల వరకు ఆదాయం లభిస్తోంది. దీంతో పాటు రైతులు సాగుచేసిన వ్యవసాయ ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు కార్గో సేవలు వినియోగిస్తున్నారు. దీని ద్వారా ప్రతి నెలా రూ.4లక్షల వరకు ఆదాయం ఉంటోంది.

వసతులు కల్పిస్తాం

బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పిస్తాం. సీసీ రోడ్డు వేయడానికి ఇది వరకే ప్రతిపాదనలు పంపాం. **- టీకే స్వామి, ఆర్టీసీ డీఎం**

బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న మధుసూదన్

పలమనేరు, న్యూస్‌టుడే: స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లు ఎంతో అప్రమత్తంగా ఉండాలని పలమనేరు మోటారు వాహన తనిఖీ అధికారి మధుసూదన్ తెలిపారు. శుక్రవారం తమ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆయన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గంగవరం సీఐ ప్రసాద్, ఆర్డీవో సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతి ముందస్తు సంబరాలు

గంగవరంలో భోగి మంటల వద్ద చిన్నారులు

శాంతిపురంలో..

శాంతిపురంలోని నోబుల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం నిర్వహించారు. హరిదాసులు, గంగిరెద్దుకు పూజలు చేశారు. ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతిభ చాటిన వారికి పాఠశాల కరస్పాండెంట్ సురేష్‌కుమార్, మాజీ సర్పంచి నారాయణప్ప బహుమతులు అందజేశారు.

- న్యూస్‌టుడే, శాంతిపురం, కుప్పం పట్టణం, గంగవరం

కుప్పంలో..

స్వచ్ఛమైన వాతావరణంతోనే ఉజ్వల భవిత

గుడుపల్లె, న్యూస్‌టుడే: జనావాసాల్లో స్వచ్ఛమైన వాతావరణం ఏర్పాటు చేసుకోగలిగితే ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం, ప్రతి వ్యక్తి ఉజ్వల భవిష్యత్తు వైపు కొనసాగుతారని స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణనాయుడు పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు నాలుగు రోజులుగా ప్రాథమిక ఆరోగ్యం, రైల్వేస్టేషన్ మార్గం, కాడేపల్లె, స్థానిక ఆలయాల వద్ద శుభ్రత పనులు చేపట్టారు. శుక్రవారం కళాశాల ఆవరణలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాల జాతీయ సేవా విభాగం అధికారి రమేష్ పాల్గొన్నారు.

కాడేపల్లె రైల్వేస్టేషన్ మార్గంలో శుభ్రత పనుల్లో విద్యార్థులు

ఉపాధి పనులు వేగవంతం

కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో బాలాజీ

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం వీరప్పల్లె సమీపంలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, కూలీలకు వేతనాల విషయంలో కాలయాపన లేకుండా చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఏపీవో మురుగేషన్ పాల్గొన్నారు.

వైద్య విద్యకు రూ.4 లక్షల సాయం

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్ తదితరులు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండలంలోని కొలమడుగు పంచాయతీ తోపుచేను గ్రామానికి చెందిన ధనమ్మ, మునిరత్నం కుమారుడు వినోద్‌కుమార్ ఉక్రెయిన్‌లో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. నాలుగో సంవత్సరం వైద్య చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడటంతో.. మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం తరపున కలెక్టర్, కడా పీడీ ద్వారా రూ. 4 లక్షల సాయం అందించారు. శుక్రవారం మండల సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని.. ఆర్థికసాయం చెక్కును విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. నాయకులు ఉదయ్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, రాజేంద్ర, నాగరాజు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్‌పై ఫిర్యాదు

గంగవరం, న్యూస్‌టుడే: మండలంలోని అంబేడ్కర్ భవన స్థలాన్ని సర్వే చేయకుండా సర్వే చేసినట్లు అధికారులకు తప్పుడు నివేదిక ఇచ్చిన మండల సర్వేయర్‌పై శుక్రవారం పలమనేరు నియోజకవర్గ అంబేడ్కర్ భవనాల అభివృద్ధి కమిటీ సభ్యులు సీఐ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు మునిరత్నం, శ్రీనివాసులు, మణి మాట్లాడుతూ... నెల కిందట అంబేడ్కర్ భవన స్థలాన్ని ఆక్రమించడానికి యత్నించగా.. దళిత నాయకులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. సర్వే చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మండల సర్వేయర్ ఎలాంటి సర్వే చేయకుండా నివేదిక ఇచ్చారని ఆరోపించారు. తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అసంపూర్తిగా ఆరోగ్య కేంద్ర భవనం

గంగినాయనిపల్లెలో వైకాపా ప్రభుత్వంలో నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. నాలుగేళ్లుగా భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.17.50 లక్షల నిధులు మంజూరు చేసింది. నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారుకు సకాలంలో బిల్లులు అందకపోవడంతో పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. ఆగిన భవన నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెడితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. అసంపూర్తి భవన నిర్మాణం పూర్తి చేయడానికి పాలకులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

ఎలా నడవాలి సారూ..?

రాయలపేట గ్రామంలోని సొలింపల్లె వద్ద ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహానికి వెళ్లే దారి అధ్వానంగా ఉంది. ఇదే దారిలో అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉంది. దారి పూర్తిగా గుంతలు పడి ఉండటంతో స్థానికులు పనికిరాని ఇటుకలు వేసి గుంతలు పూడ్చారు. అయితే చిన్నారులు మాత్రం నడిచేందుకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు వసతి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెద్దపంజాణి

లీకేజీలతో తిప్పలు

కుప్పం పట్టణంలోని పాతపేట విజయలక్ష్మి రోడ్డులో తాగునీటి పైపు పగిలి, నీరు వృథాగా పోతోంది. పైపు పగిలి రోజులు గడుస్తున్నా పట్టించుకోకపోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పైగా పైపులైను పాచిపట్టి అధ్వానంగా ఉండటంతో నీరు కలుషితమవుతోందని పేర్కొంటున్నారు. ఈ విషయమై ఏఈ ఆంజనేయులును వివరణ కోరగా.. తాగునీటి పైపులను బాగు చేయించి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

పగలే వెన్నెల

గంగవరం మండలం మేలుమాయి పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో పగలురాత్రీ తేడా లేకుండా వీధిదీపాలు వెలుగుతూనే ఉన్నాయి. మండలంలోని చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి. ప్రభుత్వం విద్యుత్తు పొదుపు పాటించాలని చెబుతున్నా పంచాయతీలు మాత్రం పట్టించుకోవడంలేదు. పంచాయతీ సిబ్బంది మేల్కొని వీధిదీపాల సమస్యను పరిష్కరించి విద్యుత్తును ఆదా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గంగవరం

కూటమి విజయాలు చాటిచెప్పాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లో చాటి చెప్పాలని మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉదయ్‌కుమార్, మంజునాథ్‌గౌడ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన తెలుగు యువత, ఐటీడీపీ విభాగాల సమావేశాల్లో వారు ప్రసంగించారు. పార్టీ పటిష్ఠతలో యువత కీలకంగా వ్యవహరించాలన్నారు. మండల యువత అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి అరవింద్, నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి శివకుమార్, నాయకులు వెంకటేష్, గిరిధర్, రాజేంద్ర పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని 33 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు అంతరాయం ఉంటుందని పలమనేరు విద్యుత్తు సబ్ డివిజన్ ఏడీఈ జీవన్‌కుమార్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పలమనేరు అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు అంతరాయం ఉంటుందని వివరించారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని శిక్షణ కలెక్టర్ నరేంద్రపాదల్ అన్నారు. శుక్రవారం రాయలపేట సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో బాలాజీ పాల్గొన్నారు.

తప్పిన సాగునీటి కష్టాలు

❖ హంద్రీ-నీవాతో చెరువుల్లో జలకళ
❖ హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను చెరువులకు అనుసంధానం చేయడంతో జలకళను సంతరించుకున్నాయి. చెరువులను నింపడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందాయి. బావులు, బోర్లలో పుష్కలంగా నీరు ఉండటంతో రైతులకు సాగునీటి కష్టాలు తీరాయి.

ట్రాక్టరుతో పొలాన్ని దమ్ము చేస్తున్న రైతు

ఖరీఫ్‌లో లోటు వర్షంతో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. మెట్ట భూముల్లో సాగు చేసే వేరుసెనగ, బోరు బావుల్లో వచ్చే నీటితో పండించే ఉద్యాన, కూరగాయల పంటల విస్తీర్ణం తగ్గింది. వరి అంతంతమాత్రంగానే సాగైంది. ప్రస్తుతం కృష్ణా జలాలతో చెరువులు నిండుకుండలను తలపిస్తుండటంతో రబీ పంటల సాగు ఆశాజనకంగా మారింది. రైతులు ఉద్యాన, కూరగాయల పంటలతో పాటు వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచారు.

పలమనేరు నియోజకవర్గంలో రబీ సీజనులో దాదాపు 7 వేల ఎకరాల్లో వరి సాగవుతుండగా ప్రస్తుతం రెట్టింపు విస్తీర్ణంలో వరి సాగయ్యే అవకాశం ఉందని అధికారుల అంచనా. అలాగే ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయి, టమాటా, బీర, బీన్స్, బంగాళాదుంప సాగు విస్తీర్ణం కూడా పెరిగింది.

విద్యాభ్యాసంలో విలువలు ముఖ్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువులతో ఉత్తమ విద్యార్థులుగా ఖ్యాతి గడించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. చెంగుబళ్ల పంచాయతీ సోగడబళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'విలువల బడి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మొక్కలు నాటారు. నాయకులు ఉదయ్‌కుమార్, నాగభూషణ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, గోపాల్, మంజునాథ్, శివ పాల్గొన్నారు.

ఎంపీ పుట్టినరోజు వేడుకలు

వి.కోట, న్యూస్‌టుడే: స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యకర్తలు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర వేర్ హౌస్ డైరెక్టర్ రంగనాథ్, నాయకులు రాంబాబు, ఈశ్వర్ గౌడు, ధీరజ్ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న నాయకులు

చౌక బియ్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం బస్తాలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పలమనేరు నుంచి కర్ణాటకకు అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యాన్ని దాసార్లపల్లె వద్ద ఎస్సై చందనప్రియ, పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. 90 బస్తాల రేషన్ బియ్యం, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గంగవరానికి చెందిన వాహన చోదకుడు సురేష్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

పల్లెరోడ్లకు మహర్దశ

❖ నాబార్డు నిధులతో పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ రోడ్లపై అధికారులు, నాయకులు అశ్రద్ధ వహించారు. ఫలితంగా రోడ్లు దుస్థితికి చేరడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ప్రధానంగా కాలువలు ఉన్న ప్రాంతాల్లో కల్వర్టులు లేకపోవడంతో వర్షాకాలంలో ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాబార్డు కింద రోడ్ల మరమ్మతులకు శ్రీకారం చుట్టింది.

ఊసరపెంట వద్ద చేపడుతున్న కల్వర్టు నిర్మాణం

ఎక్కడెక్కడంటే..

పలమనేరు నుంచి ఎం.కొటూరుకు ఊసరపెంట మీదుగా రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు నిధులు విడుదలయ్యాయి. అదే మార్గంలో రోడ్డుతో పాటు కల్వర్టు నిర్మాణానికి రూ.3.5 కోట్లు మంజూరయ్యాయి.
◆ పలమనేరు నుంచి కూర్నిపల్లె గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం రూ.70 లక్షలు * కె.సి.పల్లె నుంచి నగిరేపల్లెకు రూ.2 కోట్లు
◆ వి.కోట నుంచి సుద్దలకుప్పం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు విడుదలయ్యాయి.

12 గ్రామాలకు ప్రయోజనం

ఈ మార్గాలు బాగు పడితే పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి మండలాల పరిధిలోని 12 గ్రామాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.

– జయప్రకాష్, డీఈఈ, పీఆర్ పీఐయూ పలమనేరు

అన్న క్యాంటీన్‌ను అడ్డుకున్న వైకాపా నాయకులు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం మల్లానూరు పంచాయతీ కేంద్రంలో శుక్రవారం అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను వైకాపా మండల కన్వీనర్ మురుగేష్‌తో పాటు వారి అనుచరులు అడ్డుకున్నారు. దీనిపై మల్లానూరు పంచాయతీ తెదేపా అధ్యక్షుడు రమేష్ కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వేధింపులపై ఫిర్యాదు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: భర్త, కుటుంబీకులు వేధింపులకు గురిచేస్తున్నారని వివాహిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దపంజాణి మండలం రాజుపల్లెకు చెందిన జ్ఞానేంద్ర, ఉషారాణి 2017లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. జ్ఞానేంద్ర వేరే మహిళతో సన్నిహితంగా ఉంటూ కుటుంబాన్ని పట్టించుకోకుండా వేధింపులకు గురిచేస్తున్నారని బాధితురాలు పెద్దపంజాణి పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. భర్త, నలుగురు కుటుంబసభ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మారెప్ప తెలిపారు.

ఆలయ నిర్మాణం ప్రారంభం

రామకుప్పం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం నిర్మాణ పనులను ఆలయ నిర్వాహకుడు సీతాపతి శుక్రవారం పూజలు చేసి ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని.. అందులో భాగంగానే సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి రూ. 3.41కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

పూజలు చేస్తున్న ఆలయ నిర్వాహకుడు సీతాపతి

(c) eenadu

పూల హంస

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుపై ప్రజల్ని చైతన్యపరిచేందుకు యానాంలో నిర్వహించిన 24వ ఫల, పుష్ప ప్రదర్శనకు ఆఖరి రోజైన శుక్రవారం సందర్శకుల నుంచి విశేష స్పందన లభించింది. యానాంతో పాటు పరిసర పట్టణాలు, గ్రామాల నుంచి పెద్దఎత్తున జనం తరలివచ్చి వీక్షించారు. ఈ పర్యాయం గులాబీలు, చామంతులు, ఇతర పుష్పాలతో తీర్చిదిద్దిన అనేక రకాల జంతువుల నమూనాలు, ఆయుష్ శాఖ ప్రదర్శించిన హృదయాకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

- న్యూస్‌టుడే, యానాం



రాయవరం సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, వేదికపై జేసీ మేఘాస్వరూప్, ఎంపీ హరీష్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల, మంత్రులు సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, తదితరులు

జగ్గన్నతోట ప్రభల తీర్థానికి రాష్ట్ర పండగ్గా గుర్తింపు ఇవ్వడంతో సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే గిడ్డి, పండితులు

కొత్త పాస్ పుస్తకాలతో రైతులకు భరోసా

మండపేట, మండపేట గ్రామీణం, రాయవరం: ఆధునిక సాంకేతికతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు పూర్తి భరోసా లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాయవరంలో శుక్రవారం జరిగిన మీ భూమి- మీ హక్కు సభలో ఆయన మాట్లాడారు. పర్యాటకంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం ఏ జిల్లాకు అన్యాయం చేయరని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ పేర్కొన్నారు.

పండగ వేళ అదనపు వడ్డన!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

సంక్రాంతి వచ్చిందంటే ఎంత దూరంలో ఉన్నా పండగ మూడు రోజులూ సొంత ఊళ్లలో గడపాలని ప్రతిఒక్కరూ తాపత్రయం పడుతుంటారు. వీరి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు దోచుకుంటున్నారు. సాధారణ రోజుల్లో కంటే మూడు నాలుగు రెట్లు అదనంగా వసూలు చేస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు.

> **జిల్లాలో ఇలా..**
> ట్రావెల్స్ బస్సులు: 22
> గత సంవత్సరం నమోదు చేసిన కేసులు: 610
> విధించిన అపరాధ రుసుం: రూ.44.26 లక్షలు
> పండగ రోజుల్లో రాకపోకలు: 25 వేల మంది
> అధిక ధరలు వసూలు చేస్తే సంప్రదించాల్సిన నంబరు: 92816-07001

రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు

హైదరాబాద్ నుంచి అమలాపురం, రావులపాలెం, ముమ్మిడివరం ప్రాంతాలకు ప్రైవేటు ట్రావెల్స్ ఒక వ్యక్తికి రూ.1200 వరకు తీసుకుంటున్నారు. పండగ నేపథ్యంలో రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు పెంచినట్లు సమాచారం.

నిబంధనలకు విరుద్ధంగా..

కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనలకు విరుద్ధంగా బస్సులు తిప్పుతున్నారు. రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నా మార్పు రావడం లేదు. కేవలం కూర్చునేందుకు మాత్రమే అనుమతులు తీసుకుని ఏకంగా పడుకుని వెళ్లేవిధంగా సీట్లను మార్పుచేసి ప్రయాణికులను తరలిస్తున్నారు. అధిక ధరలు వసూలు చేస్తు కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణాశాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు.

పిఠాపురం.. పవనోత్సాహం

పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల్లో తెలుగుదనం ఉట్టిపడింది. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ పండగను అయిదురోజుల ముందుగానే ప్రారంభించారు. మహిళల రంగవల్లులు తిలకించారు. జానపదుల గీతికలు, శాస్త్రీయ నృత్యాలను వీక్షించారు. గర్భిణులకు నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. శాస్త్రీయ నృత్యకళాకారులు ఆయనకు తొలుత స్వాగతం పలికారు.

చరఖాపై నూలు వడుకుతున్న పవన్, చిత్రంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల, దుర్గేష్.. మాజీ ఎమ్మెల్యే వర్మ

కళాకారిణులకు నమస్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

రూప్‌చంద్.. ధర దిగాలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ధర ఆశాజనకంగా ఉండటంతో అత్యధికంగా జిల్లా రైతులు రూప్‌చంద్(చెరువు సందువ) సాగు చేపట్టారు. తీరా పట్టుబడి సమయానికి డీలా పడిపోయింది. ఆరంభంలో కేజీ రూ.130 ఉండగా ప్రస్తుతం రూ.83కి పడిపోయింది. టన్నుకు రూ.50 వేలు నష్టం వస్తుంది. ఇలా పది టన్నుల చేపలకు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లుతుంది. మిశ్రమ సాగులో రూప్‌చంద్ చేపలతో కలిపి వనామి రొయ్యలను ఎక్కువమంది సాగుచేశారు. ఇలాచేస్తే రొయ్యల్లో వ్యాధులను అధిగమించి లాభాలు ఆర్జించవచ్చని భావించారు. మరోపక్క చేపల మేతలు ధరలు పెరిగిపోవడంతో పెట్టుబడి భారం పడింది. ప్రస్తుతం ధరలు తారాస్థాయికి పడిపోవడంతో పెట్టుబడి ఖర్చులు రావని ఆందోళన మొదలైంది. జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో ఈ చేపలసాగు చేస్తున్నారు.

(c) eenadu

గ్యాస్ బావి నియంత్రణకు శకలాలే అడ్డంకి

• తరలింపు దాదాపు పూర్తి • నేడు మొదలుకానున్న బావి మూత ప్రక్రియ

–న్యూస్‌టుడే, మలికిపురం, మామిడికుదురు, పి.గన్నవరం

అయిదు రోజులుగా మండుతున్న మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి-5 బావిలో పీడనాన్ని పూర్తిగా నియంత్రించేందుకు విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉన్నా అక్కడి శకలాలు అడ్డంకిగా మారాయి. వర్క్ ఓవర్‌రిగ్ సహా డ్రిల్లింగ్ సైటులో ఉన్న యంత్ర పరికరాలు కాలిపోవడంతో ఘటన జరిగిన మూడో రోజు నుంచే వాటిని బయటకు తరలించే పనులు చేపట్టారు. భారీ క్రేన్ల సాయంతో పెద్ద సామగ్రిని వెంటనే బయటకు తీయగలిగినా బావి పైభాగంలోని రిగ్ శకలాలు, దాని చుట్టూ ఉన్న ఇనుప గొట్టాలు కాలిపోయి నేలలో బాగా అతుక్కుపోవడంతో తొలగించడం కష్టతరంగా మారింది. బావి చుట్టూ శీతలీకరణకు మంటలపైకి ప్రత్యేక పైపులతో నిరంతరాయంగా నీటిని విరజిమ్ముతుండడంతో ఏర్పడిన బురదలో ఉన్న చిన్నపాటి సామగ్రిని తీయడంలోనూ జాప్యం తప్పడం లేదు. మొత్తమ్మీద శుక్రవారం రాత్రికి దాదాపు శకలాల తరలింపు ప్రక్రియను పూర్తి చేశారు. శనివారం బావి క్యాపింగ్ ప్రక్రియ మొదలుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విపత్తు నిర్వహణ, నిపుణుల బృందాలు అక్కడి పరిస్థితిని పరిశీలించాయి. ఆర్‌సీఎంటీ బృందం ప్రతినిధి జి.శ్రీహరి బావి వద్ద పరిస్థితిని అత్యంత సమీపం నుంచి పర్యవేక్షించారు. దిల్లీ నుంచి వచ్చిన కేంద్ర మైనింగ్ అధికారులు గ్యాస్ బావి, సమీప ప్రదేశాన్ని పరిశీలించారు.

సైట్ నుంచి వస్తున్న కేంద్ర మైన్స్ బృందం

వెల్‌క్యాప్ పనులకు సిద్ధం

గ్యాస్‌తో మండుతున్న బావిలో పీడన స్థాయి తగ్గడంతో అగ్నికీలలు అయిదారు మీటర్ల ఎత్తుకు పరిమితమయ్యాయి. నీటిని విరజిమ్మే ప్రక్రియను కొనసాగిస్తూ మంటలను పూర్తిగా అదుపు చేసే ప్రక్రియ చేపట్టేందుకు నిపుణుల బృందం సమాయత్తమవుతోంది. బావి ముఖద్వారం వద్ద బ్లోఅవుట్‌కు దారితీసిన పరిస్థితిని నిశితంగా పరిశీలించాక మడ్ పంపింగ్, సిమెంట్ ప్లగ్ ప్రక్రియ ద్వారా దానికి మూత వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే బావి ఉన్న ఆవరణ, చుట్టుపక్కల ప్రాంతానికి ఇతరులు ఎవర్నీ రానీయకుండా పోలీసులు, ఓఎన్జీసీ సెక్యూరిటీ గార్డులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రక్షణ దుస్తులు, శిరస్త్రాణాలతోనే నిపుణులు, సిబ్బంది మాత్రమే ఆవరణలోకి వెళ్తున్నారు. పంట కాలువ నుంచి వచ్చే నీటిని ఏకధాటిగా పంపింగ్ చేసే విభాగం వద్ద మరో యూనిట్‌ను సిద్ధం చేసి దానిని కూడా ఉపయోగంలోకి తీసుకువచ్చారు.

గ్యాస్ బావి వద్ద క్రేన్‌తో శకలాల తొలగింపు

కాలువల్లో పటిష్టంగా అడ్డుకట్టలు

బ్లోఅవుట్ బావిపై నిరంతరాయంగా నీటిని విరజిమ్మేందుకు గూడపల్లి-1 పంట కాలువ జలాలే ఆధారమయ్యాయి. ఇప్పటికే దీనికి రెండు చోట్ల అడ్డుకట్టలు వేసి నీటిని గ్యాస్ బావి సైటు వైపు మళ్లించారు. ఇందుకు గాను కాలువలోకి 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. గూడపల్లి-1 కాలువకు వేసిన అడ్డుకట్ట ఒకపక్క తెగిపోవడంతో శుక్రవారం ఇసుక బస్తాలు వేసి పటిష్ఠం చేశారు. కాలువ దిగువ భాగంలో ఉన్న సుమారు 90 ఎకరాల వరి ఆయకట్టుకు సాగునీటి ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

15న అంతర్వేదిలో ఆర్జిత సేవలు రద్దు..: **అంతర్వేది:** మకర సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. ఆ రోజున స్వామి మూలమూర్తులకు, ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవలు జరుగుతాయని తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అంబాజీపేట బ్రాంచ్, అంబాజీపేట, తూర్పుగోదావరి జిల్లా
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె. సుధాకర్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.9966569629
ఆస్తి తనిఖీ కొరకు : 96766 94479

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు/హామీదారులు: శ్రీమతి ఉప్పుడి నూకరత్నం, భర్త: రాధాకృష్ణ, డి.నెం.3-2-83, శెట్టిబలిజ గ్రంథాలయం, జెడ్‌పి బాయ్స్ హై స్కూల్ ఎదురుగా, అమలాపురం, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. శ్రీ ఉప్పుడి జయరామ్, తండ్రి : రాధాకృష్ణ, డి.నెం.3-2-83, శెట్టిబలిజ గ్రంథాలయం, జెడ్‌పి బాయ్స్ హై స్కూల్ ఎదురుగా, అమలాపురం, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. శ్రీమతి పసుపులేటి శైలజ, భర్త: పి. వీరబాబు, బ్లాక్ నెం.1, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్1, ఇందిరమ్మ ఎపిటిఐఎస్, ఎస్. అచ్యుతాపురం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా డిమాండ్ నోటీసు తేది: 05-05-2025

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.05-05-2025 నాటికి రూ.32,58,625/- + భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తుల వివరములు
శ్రీమతి ఉప్పుడి నూకరత్నం, భర్త: రాధాకృష్ణ, ఉప్పుడి జయరామ్, తండ్రి : రాధాకృష్ణ, ఉప్పుడి శైలజ, తండ్రి : రాధాకృష్ణ వారికి చెందిన ఆస్తి: తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రీ, అమలాపురం మున్సిపాలిటీ, ఆర్.ఎస్.నెం.431/7 లోని 97.5 చ॥గ॥ల జిరాయితీ ద్రె విస్తీర్ణంలో డి.నెం.3-2-87తో గల ఆర్‌సిసి భవనం. హద్దులు: తూర్పు : సానబోయిన ప్రసాదరావు & ఇతరుల స్థలం - 48 అ॥లు, దక్షిణం: దారి - 18.3 అ॥లు, పడమర: ముంగండ రమేష్ గారి స్థలం - 48 అ॥లు, ఉత్తరం: సి. మార్క్ షేరర్ గారి స్థలం - 18.3 అ॥లు.,

రిజర్వు ధర : రూ.30,15,000/- ధరావత్తు : రూ.3,01,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 12-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-01-2026 నుండి 11-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 09-01-2026, ప్రదేశం: అంబాజీపేట సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కీర్తనలు ఆలపిస్తున్న మల్లాది శివానంద్‌యశ్వసి

మురిపించిన గాత్రసంగీత సభ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మండలంలోని ముంగండ చింతామణి గణపతి మందిరంలో సంగీత జగద్గురు త్యాగరాజస్వామి స్వర్ణోత్సవ ఆరాధన గాత్రసంగీత సభలు శుక్రవారం మూడో రోజుకు చేరుకున్నాయి. విజయవాడకు చెందిన మల్లాది శివానంద్‌యశ్వసి త్యాగరాజ కీర్తనలు శ్రావ్యంగా ఆలపించారు. వయొలిన్‌తో మల్లాది సింధు రాగేశ్వరి, మృదంగంతో కె.కార్తికేయఆదినారాయణశర్మ వాద్య సహకారం అందించారు. స్థానిక త్యాగరాజ ఆరాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 7న మొదలైన గాత్రసంగీత సభలు ఆదివారంతో పూర్తవుతాయి.

జిల్లాలో ఎరువుల కొరత లేదు: డీఏవో

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: నానో ఎరువుతో పంటకు త్వరగా పోషకాలు అందుతాయని, పర్యావరణానికి మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఎం.వెంకటరామారావు అన్నారు. భీమనపల్లిలో నాట్లు వేసిన వరిపొలాలను ఆయన శుక్రవారం పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియా కొరత లేదన్నారు. యూరియా 4,190 మెట్రిక్ టన్నులు, డీఏపీ 5,372 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 958 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 9,646 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ ఎరువులు 908 మెట్రిక్ టన్నులు ఆయా గ్రామాల ఆర్ఎస్‌కే, సొసైటీల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో గుత్తుల కుమార్‌బాబు, సర్పంచి పెయ్యల రాజ్‌కుమార్, సొసైటీ ఛైర్మన్ ఆకేటి పెద్ద, ఉపసర్పంచి కోలపల్లి గోవిందరాజు పాల్గొన్నారు.

ఇద్దరు రికవరీ ఏజెంట్ల అరెస్టు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఒక సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు రికవరీ ఉద్యోగులు నిధులు దుర్వినియోగం చేశారన్న ఫిర్యాదుతో వారిని అరెస్టు చేసి కొత్తపేట కోర్టులో హాజరుపర్చారు. రిమాండు విధించటంతో రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. కీర్తన ఫిన్‌సర్వ్ సంస్థలో రికవరీ ఏజెంట్లుగా పనిచేస్తున్న తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుమంతునిగూడేనికి చెందిన బొందల సందీప్, దుద్దుకూరుకు చెందిన తాడేపల్లి మురళి సభ్యుల నుంచి వాయిదాల కింద వసూలు చేసిన రూ.26,67,593 దుర్వినియోగం చేశారన్నారు. సంస్థ అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్ తాటిపాక నానిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గురువారం సాయంత్రం వారిని అరెస్టు చేశామన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం. 6-12-5/1, రెండవ అంతస్తు, కోటిపల్లి బస్ స్టాండ్ ఎదురుగా, ఇన్నీస్ పేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09.11.2022న సి.పి.నెం: 69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేశారు. తదనంతరం ది.30.11.2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్.బి.ఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: రాజమండ్రి-I, డి.నెం. 12-22-16, 1వ అంతస్తు, కళావతి కళ్యాణ మండపం ఎదురుగా, మెయిన్ రోడ్డు, ఆర్యపురం, రాజమహేంద్రవరం-533104, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇందుమూలంగా ఈ క్రింది నోటీసును జారీ చేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండ తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. దంగేటి నాగ లక్ష్మి, భర్త: శ్రీనివాసు, పండ్ల షాపు మరియు కొబ్బరికాయల వ్యాపారం, డోర్ నెం. 1-52/1ఎ, మెయిన్ రోడ్డు, పొడగట్లపల్లి-533236, రావులపాలెం మండలం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. 2. దంగేటి శ్రీనివాసు, తండ్రి: సత్యనారాయణ, వ్యాపారం, డోర్ నెం. 1-52/1ఎ, మెయిన్ రోడ్డు, పొడగట్లపల్లి-533236, రావులపాలెం మండలం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. 3. ఎరుబండి నాగ నరేంద్ర తండ్రి: దుర్గారావు, అరటిపండ్ల వ్యాపారం, డోర్ నెం. 2-19, రామాలయం వీధి, కట్టుంగ, తాడిపూడి, ఆత్రేయపురం-533235, ఆత్రేయపురం మండలం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.	30-04-2021 రూ. 6,00,000/- (అక్షరాలా ఆరు లక్షల రూపాయలు మాత్రమే)	27-11-2025 ది. 27-11-2025 తేది నాటికి రూ. 22,25,615/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. RAJA2TF2001210007, తేది: 21.01.2020

ఆస్తి వివరములు: తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం సబ్-జిల్లా, రావులపాలెం మండలం, పొడగట్లపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్ 2వ వార్డు పరిధిలోని జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్. నెం. 157/9 లో గల మొత్తం ఎకరా 1.50 సెంట్ల విస్తీర్ణంలో ఉత్తరం వైపున గల ఎకరా 1.10 సెంట్లలో తూర్పు వైపున ఉన్న ఎకరా 0.55 సెంట్లలో మళ్ళీ అందులో తూర్పు వైపున ఉన్న 1109.07 చదరపు గజాలలో మధ్య భాగంలోని 153.70 చదరపు గజాలలో ఉత్తరం వైపున ఉన్న 115 చదరపు గజాలు లేదా 96.15 చదరపు మీటర్ల ఖాళీ స్థలం, డోర్ నెం. 2-150 కి సమీపంలో. కొలతలు మరియు హద్దులు: తూర్పు: తమ్మనపూడి వెంకట రెడ్డి గారికి చెందిన భూమి - 28.8 అడుగులు, దక్షిణం: గొల్లకోటి మంగ తాయారుకు అమ్మిన ఆస్తి - 36.1 అడుగులు, పడమర: 6 గజాల వెడల్పు గల ఉమ్మడి బాట - 28.6 అడుగులు, ఉత్తరం: చెన్నంశెట్టి శ్రీ రంగ రాజేష్ గారికి చెందిన స్థలం - 36.4 అడుగులు.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ అస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: రాజమండ్రి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

25న ఏలేశ్వరంలో స్పార్క్ సదస్సు

ప్రత్తిపాడు: ఏలేశ్వరంలో జనవరి 25న స్పార్క్ (సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకడమిక్ రీసెర్చ్ క్యాబ్) ఆధ్వర్యంలో జినో సదస్సును నిర్వహిస్తున్నారు. సంబంధిత గోడపత్రికను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పెదశంకర్లపూడిలోని కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, స్పార్క్ ఛైర్మన్ సాయి సందీప్‌తో కలిసి ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతంలో సమ్మిట్ ఏర్పాటును ఎమ్మెల్యే అభినందించారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ కేంద్రీకృత సాంకేతిక ఆవిష్కరణల కోసం, కృత్రిమ మేధ, సైబర్ నేరాల తీరుతెన్నులపై అప్రమత్తత, యువ పారిశ్రామికవేత్తలకు దిశానిర్దేశం లక్ష్యంగా సమ్మిట్ జరుగుతుందని స్పార్క్ ఛైర్మన్ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. ఆయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

పేరు మార్పు

నేను అనగా గొడవర్తి **అనురాజిత,** D/o కేశవరావు, డోర్ నెం. 10-220, బొమ్మల టెంపుల్ వీధి, ఏడిద, మండపేట(మం), ఏడిద-533 234, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. నేను నా పేరును **మేకా అనురాజిత** (పాత పేరు) నుండి **గొడవర్తి అనురాజిత** (కొత్త పేరుగా) మార్చుకొనుచున్నాను. ఇకనుంచి నా భవిష్యత్ అవసరాలకై నా పేరును **గొడవర్తి అనురాజిత,** D/o కేశవరావుగా పిలువవలెను.

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

HOUSE FOR SALE

GENERAL

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

GENERAL

పెదపురం–జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹ 1.20 కోట్లు) ఫోన్: 96204 74470.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఔట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/- లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

GENERAL

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్ను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545.

AGRICULTURE LANDS

GENERAL

70 సెంట్లు వరి భూమి అమ్మకం. పద్దమూరు ఊరికి దగ్గర, మట్టి రోడ్ ఫేసింగ్. సామర్లకోట నుండి ప్రత్తిపాడు రోడ్. 42L. సంప్రదించండి: 9849301758.

TO LET

COMMERCIAL

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గోడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్- 9959538568, 9666430366.

కాకినాడ సుందర్‌నగర్ SRMT మాల్/ పోలీస్ స్టేషన్ రోడ్‌లో 275sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ షాప్/ ఆఫీస్‌కు అద్దెకు కలదు. Ph: 9642701008

JOBS

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీస్‌సెన్ సూపర్‌వైజర్స్ కావలెను. జీః 23,000/- టు 29000. వః 18-35. ✆ 77309 58410.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) మరియు ANM, GNM, జైనిక్‌లో అనుభవంగల నర్సులు కావలెను. సంప్ర॥ ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/- 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am-7 pm, బంజారాహిల్స్ Hyd ఇంట్లో. 81256 09569.

మా ఆఫీస్‌నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌చార్జెస్, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Kakinada
12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001
Murali Krishna 9030411112
Walk in on: 10th, January 2026 between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై॥ అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారుల సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అమలాపురం శ్రీహనుమాన్ పాఠశాలలో కోలాటం ఆడుతున్న విద్యార్థినులు

రామచంద్రపురం: మోడరన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో ఆర్డీవో అఖిల

సఖినేటిపల్లి: భోగిమంట చుట్టూ పల్లిపాలెం ఎంపీపీ పాఠశాల విద్యార్థులు

సంక్రాంతి.. సందడి

ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి అందమైన రంగవల్లులు వేసి, భోగిమంటలు వద్ద నృత్యాలు చేశారు. పల్లె సెట్టింగ్ వేసి హరిదాసు, సోదిఅమ్మ, రైతు, గంగిరెద్దు తదితర వేషాలతో అలరించారు. యువతులు రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనగా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు.. యువత కేరింతలతో ముందుగానే సంక్రాంతి సందడి నెలకొంది. – న్యూస్‌టుడే, బృందం

కొత్తపేట: సంప్రదాయాన్ని గుర్తుచేస్తూ ప్రభ వద్ద చిన్నారులు

సుంకరపాలెంలో హరిదాసుకు బియ్యం వేస్తూ..

అమలాపురం గ్రామీణం: శ్రీరామ పబ్లిక్ పాఠశాలలో..

ప్రభల ఉత్సవాలు ముగిసే వరకూ సెలవుల్లేవు : ఆర్డీవో శ్రీకర్

అంబాజీపేట: ప్రభుత్వం సంక్రాంతి ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో అవి ముగిసేవరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు మంజూరు చేసేదిలేదని, ఉత్సవాలకు అందరు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని కొత్తపేట ఆర్డీవో పి. శ్రీకర్ తెలిపారు. జగ్గన్నతోట తీర్థ ప్రాంతాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ప్రభల తీర్థానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రోన్‌ల సాయంతో పర్యవేక్షిస్తామన్నారు. తహసీల్దార్ చినబాబు, ఎంపీడీవో మమత తదితరులు పాల్గొన్నారు.



మన ప్రభ-మన సంస్కృతి గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

రాష్ట్ర పండగగా ప్రభల ఉత్సవం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: విశేష పురాణ చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్రపండగగా గుర్తించి శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చిందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వెల్లడించారు. ఏకాదశ రుద్రులు కొలువై ఉండే జగ్గన్నతోట ప్రభల తీర్థానికి ఈ విధమైన గుర్తింపు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పి.గన్నవరంలో క్యాంపు కార్యాలయం వద్ద మన ప్రభ-మన సంస్కృతి గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ విధమైన గుర్తింపుతో ఈసారి కోనసీమవ్యాప్తంగా ప్రభల ఉత్సవాలు మరింత ఘనంగా జరుగుతాయన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేలా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, నగరం ఎ.ఎం.సి. ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, సర్పంచి బొండాడ నాగమణి, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్, కోట రాజేంద్రప్రసాద్, శేరు శ్రీనుబాబు, పాలూరి ఫణి తదితరులు పాల్గొన్నారు.

బ్లో అవుట్ ఘటనపై ముఖ్యమంత్రి సమీక్ష

సీఎం చంద్రబాబునాయుడుతో ఎమ్మెల్యే, ఎంపీ, ఓఎన్జీసీ అధికారి

మలికిపురం, మామిడికుదురు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఇరుసుమండ బ్లో అవుట్ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం మండపేట మండలం రాయవరంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, జిల్లా కలెక్టర్, ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఓఎన్జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజరులతో సమీక్షించారు. ఈ విషయాలను ఎమ్మెల్యే వరప్రసాద్ విలేకరులకు వెల్లడించారు. ఏరియల్ వ్యూ ద్వారా బ్లోఅవుట్ ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారని, ఘటనపై విచారం వ్యక్తం చేశారన్నారు. ప్రమాద కారణాలు అడిగి తెలుసుకున్నారని, బాధ్యులపై ఈ నెల 26 లోగా చర్యలు తీసుకునేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారన్నారు. ప్రమాదానికి గురైన బావిని(ఇరుసుమండలోని మోరి-5) మూసివేయనున్నట్లు అసెట్ మేనేజరు చెప్పారన్నారు. ఇరుసుమండ, గుబ్బలపాలెం, లక్కవరం గ్రామాల్లో 6,300 కుటుంబాలకు నష్టపరిహారంతోపాటు 50 కేజీల బియ్యం, రూ. 5 లక్షల మెడికల్ ఇన్సూరెన్సు కవరేజీ అందించాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక యువతకు ఓఎన్జీసీలో ఉద్యోగాలు కల్పించాలని, బ్లో అవుట్ ప్రభావంతో కాలిపోయిన, దెబ్బతిన్న కొబ్బరి చెట్లు, వరి చేలకు నష్టపరిహారం అందజేయాలని కోరినట్లు చెప్పారు. లక్కవరంలో రూ. 25 కోట్లతో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని కోరినట్లు తెలిపారు.

గ్యాస్ బావి నియంత్రణకు చర్యలు వేగవంతం

మామిడికుదురు, మలికిపురం: ఇరుసుమండలోని మోరి-5 గ్యాస్ బావిని నియంత్రించి మూసివేయడానికి చర్యలు వేగవంతం చేస్తున్నట్లు ఓఎన్జీసీ దిల్లీ నుంచి శుక్రవారం ప్రకటించింది. బ్లోఅవుట్ నియంత్రణ ప్రణాళిక ప్రకారం డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్వహిస్తున్న బావిని అదుపులోకి తెచ్చి మూసివేయడానికి ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. గ్యాస్ బావి ప్రాంగణంలో కాలిపోయిన శకలాలను సీఎంటీ (క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్) ఆధ్వర్యంలో విజయవంతంగా తొలగించడంతో అక్కడికి చేరుకునేందుకు అవకాశం లభించినట్లు తెలిపింది.

రెండుగ్రామాల్లో కొబ్బరి, వరి చేలకు నష్టం

మలికిపురం: ఇరుసుమండ బ్లో అవుట్‌తో డ్రిల్లింగ్ సైట్ సమీపంలోని ఇరుసుమండ, లక్కవరం గ్రామాల పరిధిలోని కొబ్బరి, వరి చేలకు నష్టం వాటిల్లింది. పంట నష్టాలపై అధికారులతో ఎన్యుమరేషన్ బృందాలను నియమించి అంచనాలను రూపొందిస్తున్నారు. సర్వేలో *80 నుంచి 100* వరకు మాత్రమే కొబ్బరి చెట్లు దెబ్బతిన్నట్లు అధికారులు చూపుతున్నారని, ఈ సంఖ్య ఎక్కువగా ఉంటుందని రైతులు అంటున్నారు. దెబ్బతిన్న వరి చేలను మండల వ్యవసాయాధికారిణి సీహెచ్ రమ్యప్రియాంక వ్యవసాయ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ప్రైవేటు బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు

రావులపాలెం పట్టణం: ప్రైవేటు ట్రావెల్స్‌లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు. రావులపాలెంలోని జతీయరహదారిలో శుక్రవారం పలు ట్రావెల్స్ బస్సులను అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. తొమ్మిది బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేశారని గుర్తించి వారిని రూ.90 వేల జరిమానా విధించారు. మరో తొమ్మిది బస్సులకు ధ్రుపత్రాలు లేకపోవడంతో రూ.99,800 జరిమానా వసూలు చేశారు. తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, షణ్ముఖ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆండాళ్ అమ్మవారి గ్రామోత్సవం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుప్పావై ఇరవై అయిదో పాశుర విన్నపం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు పాశుర విశేషాలను భక్తులకు వివరించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆండాళ్ అమ్మవారి గ్రామోత్సవం కనులపండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యత

పోస్టర్లను చూపుతున్న విద్యార్థులు

సఖినేటిపల్లి: చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యత అని ఏపీ ఎస్జీసీ మానటరింగ్ అధికారి ప్రభావతి, జిల్లా విద్యా శాఖ సీఎంవో సుబ్రహ్మణ్యం అన్నారు. చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సఖినేటిపల్లిలంక జడ్పీ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివకేశవ యూత్ సభ్యులకు ప్రశంసలు

అంబాజీపేట: జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి రాష్ట్ర పండగగా గుర్తించటంలో గంగలకుర్రు అగ్రహారంలోని శివకేశవ యూత్ సభ్యులు కీలకపాత్ర పోషించారు. ఏకాదశ రుద్రుల ప్రభల ఉత్సవాన్ని ప్రపంచానికి చాటిచెప్పటంలో ఈ యూత్ సభ్యులు ముఖ్యభూమిక పోషించారు. ఏకాదశ రుద్రుల విశిష్ఠతను దిల్లీ వరకు తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండగగా ప్రకటించటంతో యూత్ సభ్యులను పలువురు అభినందించారు.

పైప్‌లైన్ గుంతలను వెంటనే పూడ్చాలి

పి.గన్నవరం: ప్రజలకు ఇబ్బంది లేకుండా వాటర్‌గ్రిడ్ పనులు పూర్తిచేయాలని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ తెలిపారు. పైపులైన్ కోసం తవ్విన గుంతలను పని పూర్తికాగానే పూడ్చేయాలని సూచించారు. మండలంలోని చాకలిపాలెం నుంచి మొండెపులంక వరకు కొనసాగుతున్న పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఏవీయస్ రాజన్, డీఈఈ ఎ.పద్మనాభం, తహసీల్దార్ పి.శ్రీపల్లవి, ఎంపీడీవో జి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఆలమూరులో ఉపాధి పనుల సామాజిక తనిఖీ

ఆలమూరు: ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 18 పంచాయతీల్లో చేపట్టిన పనులకు సంబంధించి గత నవంబరు నుంచి ఈ నెల 3వ తేదీ వరకు సామాజిక తనిఖీ బృందం సభ్యులు సామాజిక తనిఖీ నిర్వహించారని అధికారులు వివరించారు. ఆలమూరులో శుక్రవారం జరిగిన ప్రజావేదికలో పీడీ మధుసూదన్, అంబుడ్స్‌మన్, ఏపీవో, ఎంపీడీవో, ఎస్‌టీఎం, ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీ, పలువురు సర్పంచులు, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వేతన శ్రామికుల ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 658 పనులు చేయగా వేతనాల రూపంలో రూ.6.80 కోట్లు, పని సామగ్రికి రూ.3.87 కోట్లు మొత్తం రూ.10.67 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. సామాజిక తనిఖీలో మోదుకూరు, చింతలూరు, చెముడులంకలో రూ.8.25 లక్షల వరకు పనుల్లో అవకతవకలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. మోదుకూరు క్షేత్ర సహాయకుడు నెల్లి రాజును విధులు నుంచి తప్పించగా మిగిలిన గ్రామాల్లో క్షేత్ర సహాయకులు స్వచ్ఛందగా విధుల నుంచి వైదొలిగారని ఉపాధి హామీ ఏపీవో అరుణకుమారి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884
ఉ॥ 10 - మ॥ 1

ఆత్రేయపురం: లొల్ల గ్రామంలో పలుచోట్ల చెత్త పేరుకుపోయి ఇబ్బందిపడుతున్నాని స్థానికులు తెలిపిన సమస్యను పంచాయతీ సర్పంచి కాయల జగన్నాథం, కార్యదర్శి కృష్ణమాచార్యులు వద్ద ప్రస్తావించగా శుభ్రం చేయించారు.

ఆనంద ఉత్సవం.. సంక్రాంతి సంబరం

న్యూస్‌టుడే బృందం

రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ప్రభలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, రంగవల్లికలు, గొబ్బెమ్మలు భోగి మంటలతో సందడి చేశారు. బాలికలు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. విద్యార్థులు వివిధ వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. మామిడికుదురు మండలం నగరంలోని మండల పరిషత్ ప్రధాన ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకలో ముస్లిం చిన్నారులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజోలు, అంబాజీపేట, పి.గన్నవరం, సఖినేటిపల్లి, మలికిపురం, రావులపాలెం, కొత్తపేట, ఆత్రేయపురం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించిన సంక్రాంతి ముందస్తు సంబరాలు అంబరాన్నంటాయి.

గంగలకుర్రుఅగ్రహారం ఉన్నత పాఠశాలలలో ప్రభలతో విద్యార్థులు

పాశర్లపూడి హైస్కూల్‌లో సంప్రదాయ దుస్తులతో విద్యార్థినులు

రాజోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

రావులపాలెంలో ఎడ్ల బండిపై చిన్నారులు

గూడపల్లి పల్లిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద కోడి పందెం

నగరం ప్రాథమిక పాఠశాలలో శుభాకాంక్షలు చెబుతున్న ముస్లిం చిన్నారులు

మేడిచర్లపాలెం ఉన్నత పాఠశాలలో వేషధారణలో విద్యార్థులు

ముంగండ జడ్పీ ఉన్నతపాఠశాల వద్ద సంక్రాంతి ప్రభతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఉత్సవాల విజయవంతానికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యానందరావు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆత్రేయపురంలో మూడు రోజుల పాటు నిర్వహించే సంబరాలను విజయంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురంలో శుక్రవారం ఆయన ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులతో మాట్లాడారు. పడవ, ఈత, ముగ్గులు, డ్రాగన్ పడవలు, గాలిపటాలు ఎగరేయడంలో పోటీలు జరుగుతాయన్నారు. ఆంధ్ర, కేరళ తదితర రాష్ట్రాల నుంచి 250 మంది పాల్గొంటారన్నారు. జూనియర్ కళాశాల ప్రాంగణంలో సినీ సంగీత విభావరి, నారీనారీ నడుమ మురారి కార్యక్రమాలకు సినీనటుడు శర్వానంద్ విచ్చేస్తారని చెప్పారు. ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. కమిటీ అధ్యక్షుడు తాడిపూడి బాబు, రామకృష్ణంరాజు, సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అసోసియేషన్ వెత్సా అనిల్, రాష్ట్ర క్రీడా అసోసియేషన్ల ప్రతినిధులు పోటీలను విజయంతం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు తోడ్పడితేనే గుర్తింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సమాజ సేవకు తోడ్పడినపుడే తగిన గుర్తింపు లభిస్తుందని వాడపల్లి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అన్నారు. శుక్రవారం రావిచెట్టు సెంటర్ సామాజిక భవనంలో దేవస్థానం పాలకమండలి బ్రాహ్మణ సభ్యులు శిష్టా సూర్యకుటుంబరావు, వాడపల్లి సుందర శేషావతారం, పెండ్యాల భవానిలను గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. బ్రాహ్మణ సంఘం నాయకులు పోచిరాజు బాబురావు, ముక్కవిల్లి శ్రీరామచంద్రమూర్తి, బులుసు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

లొల్ల (ఆత్రేయపురం): ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెప్పారు, ఆయన లొల్ల పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అధికారులతో మాట్లాడి వారిలో పలువురి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు. మొత్తం 30 అర్జీలు స్వీకరించారు.

మామిడికుదురులో నినాదాలు చేస్తున్న అభిమాన సంఘ నాయకులు

వైకాపా మాజీ ఎమ్మెల్యే తీరుపై ఆందోళన

మామిడికుదురు: శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని రావులపాలెంలో ఏర్పాటు చేస్తున్న సమయంలో గత నెల 31న నెలకొన్న వివాదంలో కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి వ్యవహరించిన తీరుతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని మండల అభిమాన సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని నినదిస్తూ నగరం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయన్ని పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మద్దాల కృష్ణమూర్తి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కొమ్ముల కొండలరావు, ఎంపీటీసీ సభ్యుడు కొమ్ముల జంగమయ్య, నాయకులు గంధం భాస్కర్, పోతు కాశీ, బోనం బాబు, తుండూరి బుజ్జి పాల్గొన్నారు.

సూచికలు లేక ప్రమాదాలు

లొల్ల ర.భ. రహదారిలో మలుపులు ప్రమాదకరంగా మారాయి. హెచ్చరిక సూచికలు లేకపోవడంతో ప్రయాణికులతో పాటు వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకునే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధనుర్మాసం కావడంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య ఇటీవల పెరగడం, ట్రాఫిక్ ఎక్కువ కావడంతో పలు చోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ర.భ. డీఈ రాజేంద్ర వద్ద ప్రస్తావించగా సూచికలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.
– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

రాళ్లు తేలి.. అస్తవ్యస్తంగా మారి

మామిడికుదురులో ఎస్టీ కాలనీ నుంచి గన్నేరుపుంతకు వెళ్లే రహదారి సుమారు 300 మీటర్ల మేర రాళ్లు తేలి అస్తవ్యస్తంగా మారింది. కనీస మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో స్థానికులు యాతనలు పడుతున్నారు. దీనిని ఆనుకుని ఉన్న సిమెంటు రోడ్డు కూడా కొంత మేర దెబ్బతినడం, మధ్యలో డ్రెయిన్‌పై ఉన్న కాలిబాట వంతెనకు రెండు వైపులా అప్రోచ్‌లు లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. వీటికి ఆమోదం వచ్చిన వెంటనే పనులు చేపడతామని ఏఈ ఆనంద్ తెలిపారు.
– న్యూస్‌టుడే, మామిడికుదురు

మురుగు నిలిచి ఇక్కట్లు

ముక్తేశ్వరం ప్రధాన రహదారిలో తొత్తరమూడి వైపు డ్రెయినేజీలో పూడిక, చెత్త పేరుకుపోయింది. ఎక్కడికక్కడ మురుగు నిలిచి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. రాత్రివేళ దోమలతో ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. పరిశీలించి పూడికలు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి అన్వర్ తెలిపారు.
– న్యూస్‌టుడే, అయినవిల్లి

అక్విడక్టు వద్ద అల్లుకున్న తూడు

గన్నవరం ప్రధాన పంట కాలువ నుంచి సాగునీరు డొక్కా సీతమ్మ అక్విడక్టు ద్వారా రాజోలు దీవికి చేరుతుంది. రబీలో సుమారు 50 వేల ఎకరాలకు, రక్షిత తాగునీటి పథకాలకు ఈ నీరే ఆధారం. ఇక్కడ అక్విడక్టు ముఖద్వారం వద్ద తూడు అల్లుకుపోయి కాలువ పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సమస్యను జలవనరుల శాఖ డీఈఈ భూపతిరాజు రవిప్రసాద్‌రాజు దృష్టికి తీసుకువెళ్లగా శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

పైపులైన్‌కు రంధ్రం.. తాగునీరు వృథా

అంతర్వేది దేవస్థానం బుంగవారిపేట వద్ద ప్రధాన రహదారి కింద ఉన్న పైపులైన్‌కు రంధ్రంపడి తాగునీరు వృథాగా పోతోంది. రహదారిపై నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. లీకేజీ వద్ద గుంతలో స్థానికులు హెచ్చరిక సూచికగా కొబ్బరి ఆకును ఉంచారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శిరిషను వివరణ కోరగా పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, అంతర్వేది

బ్లోఅవుట్ బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

సీఎం చంద్రబాబును కలిసిన అమూల్య

రాజోలు, న్యూస్‌టుడే: బ్లోఅవుట్ బాధితులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని రాజోలు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య తెలిపారు. భూ యజమానులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాయవరం విచ్చేసిన ముఖ్యమంత్రిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరుసుమండలో సంభవించిన బ్లోఅవుట్ గురించి ఆరా తీశారన్నారు. బాధితులకు పార్టీ పరంగా అందించిన సేవల గురించి అడిగి తెలుసుకున్నారని ఆమె తెలిపారు.

అంతర్రాష్ట్ర చోరీ ముఠా సభ్యుల అరెస్టు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో బస్టాండ్‌లు, రద్దీ ప్రదేశాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల అంతర్రాష్ట్ర ముఠాను జనగామ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. జనగామ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పీ పండరి చేతన్‌నితిన్ కేసు వివరాలను వెల్లడించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పులిదిండి గ్రామానికి చెందిన కారెద్దుల లక్ష్మి, కట్టా జ్యోతి, కట్టా రమేష్ విజయవాడ మార్కెట్, గుంటూరు, తమిళనాడు రాష్ట్రంలోని మధురై, తెలంగాణలోని సిరిసిల్ల, సూర్యాపేట, నాగర్‌కర్నూల్ తదితర ప్రాంతాల్లో బస్టాండ్లు, రద్దీ ప్రదేశాల్లో చోరీలకు పాల్పడి జైళ్లకు కూడా వెళ్లొచ్చారు. గత నెల 25న జనగామ బస్టాండ్‌లో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఓ వృద్ధురాలి మెడలో ఉన్న 30 గ్రాముల బంగారు పుస్తెలతాడును అపహరించారు. బచ్చన్నపేటకు చెందిన పైసా నాగరాజు ఫిర్యాదు మేరకు జనగామలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. శుక్రవారం జనగామ బస్ స్టేషన్‌కు తిరిగి దొంగతనానికి ముగ్గురు నిందితులు రావడంతో ఎస్సై భరత్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.

గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

పాలకొల్లు మార్కెట్: స్నానం చేయడానికి గోదావరిలో దిగి అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు గ్రామానికి చెందిన యినుకొండ రామానాయుడు (43) మృతి చెందిన ఘటన పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడలో చోటుచేసుకుంది. యలమంచిలి పోలీసుల కథనం ప్రకారం ఆయన ఈ నెల 7న చించినాడ వచ్చారు. వంతెన సమీపాన వశిష్ఠ గోదావరిలో స్నానానికి దిగి గల్లంతయ్యారు. ఆయన మృతదేహం శుక్రవారం నదిలో లభ్యమైంది. అతడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వాడీవేడిగా మండల సమావేశం

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం వాడీవేడిగా జరిగింది. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వై.శ్రీధర్ తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన అధికారి హయాంలో జరిగిన పనులకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించడంతో సభలో దుమారం రేగింది. పైపులైన్ల పనులు అసంపూర్తిగా వదిలేశారని పినపళ్ల సర్పంచి సంగిత సుభాష్, మూలస్థానం ఎంపీటీసీ సభ్యులు ప్రశ్నించారు. దీనిపై శ్రీధర్ మాట్లాడుతూ ఇంతకుముందు అధికారులు చేసిన పనులతో తనకు సంబంధం లేదన్నారు. అక్కడే ఉన్న పినపళ్ల పంచాయతీ కార్యదర్శితో బదిలీపై వెళ్లిన అధికారితోనే పనులు చేయించుకోవాలని అనడంతో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారి మారిపోయి బాధ్యతలు స్వీకరించాక గతంలో ఉన్నవారు వచ్చి పనులు చేస్తారా అంటూ ప్రశ్నించారు. గుమ్మిలేరు సర్పంచి గుణ్ణం రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ మెర్ల గోపాలస్వామి, ఎంపీడీవో రాజు, తహసీల్దార్ కె.జె ప్రకాష్‌బాబు, ఏవో మీనా, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రాజోలు, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని రాజోలు సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి హితవు పలికారు. యూత్ డే వారోత్సవాల్లో భాగంగా రాజోలు శ్రీచైతన్య కళాశాలలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అమ్మినా, వినియోగించినా 20 ఏళ్ల వరకు శిక్ష పడుతుందన్నారు. న్యాయవాదులు ఎమ్.శ్రీదేవి, జె.హెచ్.సాగర్, ప్రిన్సిపల్ జి.ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మున్నీషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి

నాగప్రియ ఆత్మశాంతికి కొవ్వొత్తుల ర్యాలీ

రాజోలులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పురజనులు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలులో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన యువతి అప్పన నాగప్రియ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పురజనులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గాంధీ బొమ్మల కూడలిలో తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కూడలి నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆమె ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. సర్పంచి రేవు జ్యోతి, నేతల నాని, తిక్కిశెట్టి శ్రీనివాస్, నార్కెడుమిల్లి బాలకృష్ణ, ముదునూరి లతేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

మలికిపురం, న్యూస్‌టుడే: ఇరుసుమండ బ్లో అవుట్ వల్ల నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు ప్రభుత్వాన్ని కోరారు. బ్లోఅవుట్ ప్రాంతాన్ని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాస్, రుద్రరాజు గోపాలకృష్ణంరాజు, దేశినీడి భాస్కరరావు, మధురవిరామరాజు, చిలకపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ★ బ్లో అవుట్ వల్ల నష్టపోయిన ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం వసంతకాలనీలకు చెందిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఇరుసుమండలో ధర్నా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలు.. అక్రమ లేఅవుట్లు

న్యూస్‌టుడే – రాజోలు, అంబాజీపేట

పట్టించుకోని అధికారులు

రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో అక్రమ లేఅవుట్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా లేఅవుట్‌లు వేసి విక్రయిస్తుండటంతో కొనుగోలుదారులు పడరాని పాట్లు పడుతున్నారు. లేఅవుట్‌లో స్థలాలకు 10 సెంట్ల భూమిని సామాజిక అవసరాలకు తప్పనిసరిగా వదిలిపెట్టాలి. తాగునీరు, విద్యుత్తు, మురుగు కాలువ వ్యవస్థలను ఏర్పాటు చేసి విక్రయించాలి. ఇవేమీ పట్టించుకోకుండా మొక్కుబడిగా రహదారులు వేసి, స్థలాలను చూపించి విక్రయాలు చేస్తున్నారు. కొన్నిచోట్ల పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమ లేఅవుట్‌లలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడుతున్నారు.

రాజోలు మండలం శివకోటిలో నిబంధనలకు విరుద్ధంగా వేసిన లేఅవుట్‌లు

రెండు నియోజకవర్గాల్లో..

రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో 40 వరకు అక్రమ లేఅవుట్‌లు వెలిశాయి. తాటిపాక, మొగలికుదురు, గెద్దాడ, రాజోలు, పాలగుమ్మి, కడలి, అంబాజీపేట, పుల్లేటికుర్రు, ఇసుకపూడి, కె.పెదపూడి, పి.గన్నవరం, అయినవిల్లి, విలస, తొత్తరమూడి, మామిడికుదురు తదితర ప్రాంతాల్లో అధికంగా ఉన్నాయి. రాజోలు మండలం శివకోటి నుంచి మామిడికుదురు మండలం పాశర్లపూడి వరకు 216 జాతీయ రహదారికి అనుసంధానంగా బైపాస్‌ను ఆనుకొని పలుచోట్ల లేఅవుట్‌లు వేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి బైపాస్ రహదారికి సమాంతరంగా వేసినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. అంబాజీపేట మండలంలోని అంబాజీపేట, కె.పెదపూడి గ్రామాల్లోనూ అక్రమ లేఅవుట్‌లు వేశారు. కొన్ని పంచాయతీల్లో అక్రమలే అవుట్‌లు వేసిన ప్రాంతాల్లో అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ కొన్నాళ్ల తరువాత వాటిని తీసేసి దందా కొనసాగిస్తున్నారు.

అనుమతుల్లేని లేఅవుట్‌లపై సర్వే..

అనుమతులు లేని లేఅవుట్‌లపై సమగ్ర సర్వే చేసి నివేదిక ఇవ్వాలని గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చాం. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్‌లు వేసిన యాజమానులకు కూడా నోటీసులు ఇవ్వాలని చెప్పాం. అనధికారంగా వేసిన లేఅవుట్‌ల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం. అనుమతుల్లేని చోట స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నాం.
– పి.బొజ్జిరాజు, డీఎల్‌పీవో, అమలాపురం

లూటుకుర్రు మాజీ సర్పంచి వెంకటచలం మృతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామంలో అయిదు పర్యాయాలు సర్పంచిగా సేవలందించిన కశిరెడ్డి వెంకటచలం(99) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. 27 సంవత్సరాలపాటు సర్పంచిగా బాధ్యతలు నిర్వర్తించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, పీహెచ్‌సీకి ఎకరాన్నర, మహిళా మండలి భవనానికి 4 సెంట్ల స్థలాలను ఉచితంగా ఇచ్చారు. తుదిశ్వాస విడిచే వరకు తన పనులు తానే చేసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. సత్యసాయి భక్తుడిగా దాదాపు 12 ఏళ్ల పాటు పుట్టపర్తిలో ఉండి సేవలందించారు. వెంకటచలం మృతికి సంతాప సూచకంగా శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

రబీకి పూర్తి స్థాయిలో సాగునీరు

అల్లవరం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని ప్రధాన పంటకాలువల్లో జరుగుతున్న తూడు తొలగింపు పనులను పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ప్రతి ఎకరాకు సమృద్ధిగా సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా ప్రధాన డ్రెయిన్లు, పంట కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, ఇతర వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామన్నారు. అల్లవరం డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ దాట్ల గోపీరాజు, బండారు వెంకన్నబాబు, అడబాల రామకృష్ణ పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో రూ.లలో)

అమలాపురం రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరల వివరాలు. టమాటా: 34, వంగ(నలుపు/తెలుపు): 30/26, బెండ: 48, పచ్చిమిర్చి: 38, కాకర: 46, బీర: 44, క్యాలీఫ్లవర్: 26, క్యాబేజీ: 32, క్యారెట్: 38, దొండ: 38, బంగాళదుంప: 18, ఉల్లి: 20/30, గోరుచిక్కుళ్లు: 45, దోస: 26, చిక్కుడు: 24, చామదుంప: 43, కంద: 45, బీట్‌రూట్: 28, కీరదోస: 35, అల్లం: 75, క్యాప్సికం: 65, చిలకడదుంప: 40, గుమ్మడి: 34, ఉసిరి: 80, ముల్లంగి: 45, ఆనప: 28, పొట్లు: 25, అరటి: 6, మునగ: 20, కొత్తిమీర కట్ట: 25, కొబ్బరికాయ: 25.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

భాజపా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా వీరవెంకటరమణ

పామర్రు, న్యూస్‌టుడే: డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా భాజపా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా కె.గంగవరానికి చెందిన కాద వీరవెంకటరమణ నియమితులయ్యారు. ఈయన గతంలో పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్‌గా, జిల్లా మీడియా ప్యానల్ సభ్యునిగా, 2024 సాధారణ ఎన్నికల్లో అనపర్తి నియోజకవర్గ విస్తారక్‌గా పనిచేశారు. తనకు అవకాశమిచ్చిన నాయకులందరికీ వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు భూములు ఇవ్వాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: నిరుపేదలకు భూములు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్ డిమాండ్ చేశారు. అమలాపురం వేడుక మందిరంలో ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.సత్తిబాబు ఆధ్వర్యంలో సీపీఐ శత వసంతాల ముగింపు ఉత్సవాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న ఖమ్మంలో ముగింపు సభ ఘనంగా నిర్వహిస్తామన్నారు. మలికిపురం బ్లోఅవుట్‌లో కాలిపోయిన ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో తెదేపా, వైకాపాకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు పార్టీ ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రాము, గూడాల వెంకటరమణ, శీలం వెంకటేష్, కొప్పుల బాబి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్

అంబరం.. సంక్రాంతి సంబరం

అమలాపురం శ్రీవాగ్దేవి హైస్కూల్‌లో రంగవల్లి వేస్తున్న విద్యార్థినులు

అమలాపురం శ్రీహనుమాన్ పాఠశాలలో ప్రభల ఊరేగింపు

అమలాపురం పట్టణం, రామచంద్రపురం, ముమ్మిడివరం, కాట్రేనికోన, యానాం, అల్లవరం, ఉప్పలగుప్తం, పామర్రు, అమలాపురం గ్రామీణం, ద్రాక్షారామ, న్యూస్‌టుడే: అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రపురం నియోజకవర్గాల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి భోగిమంటలు వేశారు. రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. హరిదాసుల వేషధారణలతో సందడి చేశారు. గంగిరెద్దు వేషాలు, పల్లెటూరి సెట్టింగ్‌లు ఆకట్టుకున్నాయి. కోలాటం, డూడూబసవన్న విన్యాసాలు, ప్రభల ఊరేగింపులు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేతలకు ఆయా పాఠశాలల నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాకమిటీ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

యానాం రీజెన్సీ పబ్లిక్ స్కూల్లో భోగిపండ్లు పోస్తున్న తల్లిదండ్రులు

కాట్రేనికోనలో గంగిరెద్దు విన్యాసం

డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో భోగిపండ్లు పోస్తున్న జేసీ నిశాంతి

పామర్రులో ముగ్గుల పోటీలు

కృత్తివెంటి విద్యాసంస్థల్లో భోగిమంట వేస్తూ..

ముమ్మిడివరంలోని రావు బహదూర్ రఘుపతి వెంకటరత్నంనాయుడు మహిళా డిగ్రీ కళాశాలలో..

అభ్యసన సామగ్రి పంపిణీ

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది మార్చిలో జరగనున్న పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ (అభ్యసన సామగ్రి)ని ఎస్టీయూ ఆధ్వర్యంలో పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించిన ఈ మెటీరియల్‌ను ఎస్టీయూ నాయకులు ముద్రించి పుస్తకాల రూపంలో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని నంద్యాల విజయకుమారి, ఎస్టీయూ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి శివప్రసాద్, రచయిత కొంపెల్ల సుబ్బరాయశర్మ, ఎస్ఎంసీ ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: చెయ్యేరులోని వాండ్రపువారి వీధిలో రూ.8 లక్షలతో నిర్మించబోయే సీసీరోడ్డుకు మండల తెదేపా అధ్యక్షుడు, సర్పంచి చెల్లి సురేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. చెయ్యేరులో రూ.2 కోట్లతో సీసీరోడ్ల పనులు చేపడుతున్నామన్నారు. నడింపల్లి సుబ్బరాజు, సూర్యమహాలక్ష్మి, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఆర్థిక అవగాహన అవసరం

పామర్రు: మహిళా సమాఖ్య సభ్యులందరూ ఆర్థిక అవగాహన పెంచుకోవాలని విజన్ బిల్డింగ్ రెండో దశ శిక్షణలో అధికారులు సూచించారు. మండల కేంద్రం కె.గంగవరంలోని వెలుగు కార్యాలయంలో నాలుగు రోజులపాటు మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణ నిర్వహించారు. శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఏపీఎం శామ్యూల్ మాట్లాడుతూ శిక్షణ అంశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.దుర్గాదేవి, శిక్షకులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకంతో నష్టాలు

అమలాపురం గ్రామీణం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకంతో నష్టాలు భరించాల్సి వస్తోందని ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురం ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ప్రతినెలా రూ.30 వేల వరకు నష్టాన్ని భరిస్తున్నామని వాపోయారు. ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎదురు చూస్తున్నామన్నారు. ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపకుంటే ఈ నెల 12 నుంచి సమ్మెకు వెళతామని సంఘం జిల్లా అధ్యక్షుడు బాబి పేర్కొన్నారు.

సీఎంను కలిసిన కలెక్టర్, ఎస్పీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా రాయవరం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇటీవల సంభవించిన బ్లోఅవుట్ సంఘటనను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు వివరించారు.

ముఖ్యమంత్రితో కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్‌మీనా

ఘనంగా కృత్తివెంటి సంస్మరణ వేడుక

రామచంద్రపురం, న్యూస్‌టుడే: విద్యాదాత కృత్తివెంటి పేర్రాజు పంతులు 17వ సంస్మరణ దినోత్సవాన్ని రామచంద్రపురంలో శుక్రవారం నిర్వహించారు. కృత్తివెంటి విద్యాసంస్థల్లో తొలుత మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, కృత్తివెంటి విద్యాట్రస్టు ఛైర్మన్ సలాది వెంకప్పనాయుడు, పేర్రాజు పంతులు మనవడు కృత్తివెంటి పేర్రాజు పంతులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సిహెచ్.రామకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.హెచ్.నాగశ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో తాడి వీరరాఘవరెడ్డిలు గజమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పేర్రాజు పంతులు పేరు పెట్టేలా మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారన్నారు. ట్రస్టు బోర్డు ఛైర్మన్ వెంకప్పనాయుడు, సభ్యులు మార్ని సుబ్బారావు తదితరులు మాట్లాడారు. డాక్టర్ స్టాలిన్, పూర్వ విద్యార్థుల సంఘ కోశాధికారి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.తాతారెడ్డి, ఆర్థోస్ పరిశ్రమ అధినేత అడ్డూరి జగన్నాథవర్మ, మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు, ట్రస్టుబోర్డు సభ్యులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి పాల్గొన్నారు.

కృత్తివెంటి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయుడు, సత్యం, ఇతర ప్రముఖులు

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

కాట్రేనికోన: మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు పేర్కొన్నారు. ఆశఖ మాజీ ఛైర్మన్ నాగిడి నాగేశ్వరరావుతో కలిసి పల్లం, బలుసుతిప్పలో పర్యటించారు. గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో నెట్‌మేకింగ్ సెంటర్, వలలు, జెట్టి నిర్మాణం, బోటు రిజిస్ట్రేషన్ చేయించాలని స్థానికులు కోరారు. బోట్లకు, పడవలకు రిజిస్ట్రేషన్ లేకపోవడంతో వేటనిషేధ పరిహారం, రాయితీలు రాక నష్టపోతున్నామన్నారు. పెద్దిరాజు మాట్లాడుతూ సమస్యలు తీర్చేవిధంగా సీఎంతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇల్లింగి వెంకటరమణ, దండుప్రోలు సత్యం, సంగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పల్లంలో ఫిష్ డ్రయర్‌ను పరిశీలిస్తున్న పెద్దిరాజు

రిటర్నింగ్ అధికారుల నియామకం

యానాం: పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు వేసవిలో జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి లత్రిపాఠీ 30 నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. యానాం రిటర్నింగ్ అధికారిగా అంకిత్‌కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా చెల్లె నరేష్ నియమితులయ్యారు.

ఊడిన బోర్డు.. దారితెలియక తికమక

కాట్రేనికోన నుంచి ముమ్మిడివరం వెళ్లే దారిలో స్థానిక విద్యుత్తు కార్యాలయం వద్ద గ్రామాల పేర్లను సూచించే బోర్డు స్టాండు నుంచి ఊడిపడింది. దీంతో అమలాపురం, కాట్రేనికోన, ముమ్మిడివరం గ్రామాలకు వెళ్లే వాహనదారులంతా ఎటు వెళ్లాలో తికమక పడుతున్నారు. అధికారులు స్పందించి ఇక్కడి సూచిక బోర్డును స్టాండుకు అమర్చాలని వారంతా కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

గోడ కూలింది.. రక్షణ కరవైంది

చెయ్యేరు కాలువగట్టు ప్రాంతంలో పంటకాలువపై ఉన్న వంతెనకు ఓ వైపున రక్షణగోడ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. గత నాలుగేళ్లుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. రాకపోకల సమయంలో వేగంగా వచ్చే వాహనాలు నేరుగా కాలువలోకి దూసుకెళ్లే ప్రమాదం ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణం రక్షణగోడ నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

వంతెన శిథిలం.. కావాలి ప్రత్యామ్నాయం

ఉప్పలగుప్తం మండలం కూనవరం వద్ద డ్రెయిన్‌పై నిర్మించిన వంతెనకు వందేళ్లు పూర్తయి శిథిల స్థితికి చేరుకుంది. ఇరువైపులా రెయిలింగ్ తుప్పు పట్టి పిల్లర్లు సైతం పెచ్చులు ఊడుతున్నాయి. పది గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవడానికి ఇదే ఆధారం. నిత్యం పదుల సంఖ్యలో పాఠశాల బస్సులు ప్రయాణిస్తుంటాయి. అధికారులు ప్రత్యామ్నాయ వంతెన నిర్మించాలని అంతా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

ప్రకటన

మా క్లయింటు హైదరాబాద్ నగరం, మియాపూర్‌లోని RBRIOS నివాశితురాలు అయిన హేమాద్రిబొట్ల శివరామ శాస్త్రి గారి భార్య సూర్యవెంకట సీతామహాలక్ష్మి గారి త॥న యావన్మందికి తెలియచేయునది ఏమనగా,

రామచంద్రపురం పట్టణం, మున్సిపల్ పరిధిలోగల దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని మా క్లయింటు రామచంద్రపురం కాపు రస్తులు అయిన పెండ్యాల సూర్యనారాయణమూర్తి గారిభార్య నాగ కన్యాకుమారి గారి వద్ద క్రియం పొందుటకు నిర్ణయించుకుని సదరు నాగ కన్యాకుమారిగారితో బేరము ఫైనల్ చేసుకొనియున్నారు. సదరు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని మా క్లయింటు కొనుగోలు చేయు విషయంలో ఏమైనా అభ్యంతరములు ఎవరికైనను ఉన్నయెడల లేదా సదరు ఆస్తిపై ఎవరికైనా ఏమైనా హక్కులు, హామీలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఇరవై రోజులలోగా ఈ దిగువన తెల్పిన అడ్రస్ యందు తెలుపవలెను. లేనియెడల సదరు ఆస్తి నిర్వివాదమైనదనియు, నిష్పేచీయైన ఆస్తియని భావించి మా క్లయింటు సదరు ఆస్తిని కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసుకొనును. దర్మిలా ఎవ్వరూ ఏవిధముగా మా క్లయింటును ఆక్షేపింపజాలరు.

క్రియాస్తి షెడ్యూల్: పెండ్యాల నాగకన్యాకుమారి గారు ది.21-04-2005న రామచంద్రపురం SRO లో 911/2005 గా రి॥ కాబడిన క్రియ దస్తావేజు రీత్యా ముమ్మిడి వెంకటరమణ గారి వద్ద క్రియం పొందిన ఖాళీ స్థలం, ఆ దర్మిలా నిర్మించుకొన్న మేడ భవంతి వివరాలు

రామచంద్రపురం SRO లో చేరిన రామచంద్రపురం మున్సిపల్ ఏరియాలోని ముచ్చుమిల్లి శివారు అనిరెడ్డి వారి సావరంకు చెందిన R.S.No.277/1 లోని చేరినట్టిని రామచంద్రపురం మున్సిపల్ బ్లాకు 27 లోని గంగుమళ్ళ వారి వీధిలో గల D.No.27-4-13/2 గల గ్రౌండు మరియు ఫస్ట్ ఫ్లోర్ గల మేడ భవంతికి హద్దులు.

తూ: రాజవీధి; **ప:** మంతపూరి రామసుబ్రహ్మణ్యం గారి ఆస్తి; **ఉ:** బుడుగంటి సూర్యనారాయణమూర్తి గారి ఆస్తి; **ద:** రాజవీధి

(పై హద్దుల మధ్య గల 115 చ॥గ॥ స్థలం అందలి మేడ భవంతిసర్వం సహాయున్నూ.

అభ్యంతరములు తెలుపవలసిన చిరునామా:

బుద్ధవరపు సూర్యనారాయణ, అడ్వకేట్
రత్నంపేట, రామచంద్రపురం, సెల్: 73824 33400

అక్రమ కేసులు ఎత్తివేయాలని వినతి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థలో తలెత్తుతున్న లోపాలను ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వైకాపా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామన్నా కార్యరూపం దాల్చలేదన్నారు. అనంతరం డీఆర్వో కె.మాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన శ్రీనివాసరావు, పిల్లి సూర్యప్రకాశరావు, రవికుమార్, మట్టపర్తి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఫల, పుష్ప ప్రదర్శన

యానాం, న్యూస్‌టుడే: యానాం వ్యవసాయశాఖ స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 24 ఫల, పుష్ప, కూరగాయల ప్రదర్శన శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ప్రదర్శన కోసం విస్తృత ప్రచారం జరగడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. ఫల, పుష్ప ప్రదర్శన కోసం పుణె, కడియం ప్రాంతాల నుంచి తెచ్చిన వివిధ రకాల మొక్కల్ని శనివారం ఉదయం 6 గంటల నుంచి 50 శాతం రాయితీకి విక్రయిస్తామని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు తెలిపారు.

ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు

మాజీ ఎమ్మెల్యే అప్పారావుకు నివాళి

ద్రాక్షారామ: మాజీ ఎమ్మెల్యే పిల్లి అప్పారావు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. స్వగ్రామం వెంకటాయపాలెంలో నిర్వహించిన కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పాల్గొని విగ్రహానికి, చిత్రపటానికి నివాళి అర్పించారు. ద్రాక్షారామ పంచాయతీ నరసాపురపుపేటలో అప్పారావు విగ్రహాలకు పూలమాలలు వేశారు. రామచంద్రపురం, కె.గంగవరం ఎంపీపీలు అంబటి భవాని, పంపన నాగమణి, శాకా బాబి, సర్పంచి యల్లమిల్లి సతీష్‌కుమారి పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.స్వర్జన్‌రాజు డిమాండ్ చేశారు. ద్రాక్షారామ లిటిల్‌రోజ్ బీఈడీ కళాశాల ఆవరణలో ఉద్యోగుల సంఘం ప్రాంతీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ముందు దివంగత డి.శివనాగేశ్వరరావుకు నివాళులర్పించారు. బ్రాంచి కార్యదర్శి ఎస్‌వీవీ మునేశ్వరరావు, జి.ధనరాజ్, సీహెచ్ ప్రశాంత్, వై.రవితేజ, బి.రామ గంగాధర్, టి.పుల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై.స్వర్జన్‌రాజు

తల్లిదండ్రుల సేవలు శ్లాఘనీయం

యానాం: ప్రత్యేక ప్రతిభావంతుల సంరక్షణకు తల్లిదండ్రులు చేసే సేవలు శ్లాఘనీయమని, వారికి ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ దివ్యాంగుల పాఠశాల ఎప్పుడూ సహకారం అందిస్తుందని పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ అన్నారు. రాజీవ్ బీచ్‌లోని దివ్యాంగుల పాఠశాలలో బేటీ బచావో-బేటీ పడావో పథకం ద్వారా శుక్రవారం పలు పోటీలు నిర్వహించారు. వారి తల్లిదండ్రులను పరిపాలనాధికారి సత్కరించారు.

రహదారి భద్రత పాటించాలి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా ప్రమాణాలు.. నియమాలు పాటిస్తూ ఆటోలను నడపాలని.. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు సూచించారు. ఐ.పోలవరం మండలం మురమళ్లలోని కూడలి వద్ద ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఆటో డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా రవాణా అధికారి

వసతిగృహ విద్యార్థినులకు వితరణ

ముమ్మిడివరం: పేద విద్యార్థులు విద్యలో రాణించాలంటే మౌలిక వసతుల కల్పన అవసరమని.. పీపుల్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ముమ్మిడివరంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో 138 మంది విద్యార్థినులకు దుప్పట్లు, దువ్వెనలు, బ్లాక్ బోర్డు తదితర వస్తువులను శుక్రవారం అందజేశారు.

బ్లాక్ బోర్డు అందజేస్తున్న వెంకటేశ్వరరావు

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది.

నేడు, రేపు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.



శ్రద్ధాంజలి

40 సంవత్సరములుగా తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులుగా పార్టీ బలోపేతానికి మరియు గ్రామ అభివృద్ధికి కృషి చేసిన మంచి మనిషి, మాజీ సర్పంచ్

కీ॥శే॥ M.V.S.R. విశ్వనాథరాజు (చంటిరాజు) గారి మరణానికి చింతిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ M.V.S.R. విశ్వనాథరాజు (చంటిరాజు) గారు
పాలగుమ్మి, అమలాపురం మండలం

ముంజవరపు బ్రదర్స్ & సన్స్
పాలగుమ్మి

14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కోనసీమ ప్రజల ఆదరాభిమానాలతో 14వ వార్షికోత్సవం విజయవంతంగా జరుపుకుంటూ, నాణ్యమైన వైద్య సేవలతో, అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌తో, మెరుగైన సౌకర్యాలతో..

లత మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ మరియు స్పోర్ట్స్ క్లబ్ బాడీ బిల్డింగ్ & ఫిట్‌నెస్ జిమ్‌ను నేడు మా నూతన భవనం నందు ప్రారంభిస్తున్నాము.

లత మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్
మరియు
స్పోర్ట్స్ క్లబ్ - బాడీ బిల్డింగ్ & ఫిట్‌నెస్ జిమ్

డా॥ G.దిలీప్, BDS
దంత వైద్య నిపుణులు
ఎర్రవంతెన రోడ్, మెగామార్ట్ వెనుక
లత కాంప్లెక్స్, అమలాపురం, సెల్: 90304 01632

(c) eenadu

ప్రయాణికుల భద్రతే లక్ష్యం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రైవేటు ట్రావెల్స్ ప్రతినిధులు, కాంట్రాక్ట్ క్యారేజ్(సీసీ) యాజమాన్యాలు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా రవాణాశాఖ అధికారి సురేష్ కుమార్ ఆదేశించారు. డీటీవో కార్యాలయంలో సంబంధిత యాజమాన్యాలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

రైతుకు అండగా ఉంటాం

- సాంకేతికతతో భూమికి భద్రత
- రాయవరం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మండపేట, మండపేట గ్రామీణం, రాయవరం: ఆధునిక సాంకేతికతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు పూర్తి భరోసా లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాయవరంలో శుక్రవారం జరిగిన మీ భూమి- మీ హక్కు సభలో ఆయన మాట్లాడారు. రాయవరంలో డ్రెయిన్లు, సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే జోగేశ్వరరావు అడిగిన రూ.2.50కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ● సంక్రాంతి పండుగ 10 రోజుల ముందే వచ్చిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. నూతన సంవత్సర కానుకగా మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలిపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. ● తొలుత ఔత్సాహికులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. వారాహి వ్యవసాయ రోబో, మెటల్స్‌తో తయారు చేసిన విగ్రహాల ప్రదర్శన, కడియం నర్సరీ తదితర స్టాల్స్‌ను పరిశీలించారు.

మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, వేదికపై జేసీ మేఘాస్వరూప్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యే వేగుళ్ల, మంత్రులు సత్యప్రసాద్, నిమ్మల తదితరులు

సభకు హాజరైన రైతులు

స్టాల్స్ పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి

పిఠాపురం.. పవనోత్సాహం

పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల్లో తెలుగుదనం ఉట్టిపడింది. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ పండగను అయిదురోజుల ముందుగానే ప్రారంభించారు. మహిళల రంగవల్లులు తిలకించారు. జానపదుల గీతికలు, శాస్త్రీయ నృత్యాలను వీక్షించారు. గర్భిణులకు నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. శాస్త్రీయ నృత్యకళాకారులు ఆయనకు తొలుత స్వాగతం పలికారు.

కళాకారిణులకు నమస్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

చరఖాపై నూలు వడుకుతున్న పవన్, చిత్రంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల, దుర్గేష్.. మాజీ ఎమ్మెల్యే వర్మ

ఇక... ప్రైవేటు బడుల్లోనూ ఆటలు

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్: ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వ్యాయామ విద్య తప్పనిసరి చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి తరగతికి వారానికి ఆరు పిరియడ్లు ప్రత్యేకంగా వ్యాయామానికి కేటాయించాలని, ప్రతి విద్యార్థికి రోజుకు ఒక గంట శారీరక శ్రమ ఉండేలా చూడాలని ఆదేశించింది.

యోగా, డ్రిల్ తప్పనిసరి..

ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను రోజు ఒక గంట వ్యాయామ విద్యలో భాగం చేయాలని పేర్కొంది. పాఠశాల అసెంబ్లీలో ప్రతి రోజూ పది నిమిషాలు ధ్యానం, వారానికి ఒక పిరియడ్‌ను నిర్దేశించిన సిలబస్ మేరకు ఆరోగ్య విద్యకు కేటాయించాలని సూచించింది. ఆరోగ్య విద్య బోధన సమయంలో విద్యార్థికి నీతికథలు, నైతిక విలువలు, మంచి ప్రవర్తన, వంటివి బోధించాలి. సాయంత్రం సమయంలో యోగా, డ్రిల్, క్రీడలు వంటివి ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు విద్యార్థులను తప్పనిసరిగా భాగస్వామ్యం అయ్యేలా చూడాలని పేర్కొంది.

(c) eenadu

స్వచ్ఛ ఆర్తి.. సాధించే స్ఫూర్తి

● ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో స్వచ్ఛ గోదావరికి అపూర్వ స్పందన ● స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువత, నాయకులు, ప్రజలు

స్వచ్ఛ గోదావరి కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, అవంతి ఫీడ్స్ డీజీఎం డి.రామకృష్ణ, ఆంధ్రా సుగర్స్ చీఫ్ ఇంజినీర్ కె.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ప్రతినిధులు

కొవ్వూరు పట్టణం, చాగల్లు, న్యూస్‌టుడే: పురాణ ప్రాశస్త్యమైన.. ప్రకృతి అందాలకు నెలవైన కొవ్వూరు గోష్పద క్షేత్రంలో ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో తలపెట్టిన ‘స్వచ్ఛ గోదావరి’ కార్యక్రమానికి అపూర్వ స్పందన వచ్చింది. ప్రధాన రేవు, పరిసరాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడంలో పురపాలక సంఘ సభ్యులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కర్మాగారాల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు భాగస్వాములయ్యారు. మూడు రేవుల మెట్లపై ఉన్న నాచు తొలగించి జారిపడిపోకుండా ఇసుక పోయించారు. పూజాద్రవ్యాల వ్యర్థాలు, అపర కర్మల తర్వాత నదిలో విడిచిన వస్త్రాలు, వరద ప్రభావ తాకిడి నియంత్రణకు ఉన్న రక్షణ కట్టడం చుట్టూ పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. అనంతరం ఆంధ్రా సుగర్స్‌కు చెందిన అగ్నిమాపక యంత్రంతో రేవులు, ప్రాంగణాలను శుభ్రపర్చారు. ప్రకృతి సిద్ధమైన గోదావరి తీరాన నివాసం అదృష్టమని, గోదావరి ప్రక్షాళన ప్రణాళిక పవిత్ర కార్యంగా భావించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి పేర్కొన్నారు. జల పరిరక్షణ సంకల్పాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొవ్వూరు పట్టణాభివృద్ధితో పాటు గోదావరి ప్రాముఖ్యాన్ని పెంచే కార్యాచరణకు సహకరిస్తామన్నారు. గోవు గౌతమ గోదావరి పరిరక్షణ సమితి ప్రతినిధి వైకే శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి పరిరక్షణకు ఎనిమిదేళ్లుగా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

● అవంతి సంస్థల అధినేత అల్లూరి ఇంద్రకుమార్, ఆంధ్రాసుగర్స్ కర్మాగార సీఎండీ పెండ్యాల నరేంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది, ఏబీఎన్ పీఆర్ఆర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఆర్యవైశ్య సంఘం, లయన్స్‌క్లబ్, లిటరరీ క్లబ్, విఘ్నేశ్వర కార్పెంటర్స్ యూనియన్, ఆర్టీసీ డిపో అధికారులు, సిబ్బంది, పెన్షనర్ల సంఘ సభ్యులు, వాలంటీర్లు, పురపాలక అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

క్షేత్రంలోని ప్రధాన రేవులో వ్యర్థాల తొలగింపు పనులు

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నేడు అపర్ణ ఎన్ఆర్ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : సంక్రాంతిని పురస్కరించుకొని రాష్ట్రానికి తరలివచ్చే ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ)ల కోసం రాజమహేంద్రవరంలో ఈ నెల 10న ఎన్ఆర్ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహిస్తున్నారు. అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో హోటల్ షెల్టన్‌లో ప్రదర్శన ఉంటుంది. ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ ఎక్స్‌పో జరుగుతుంది. హైదరాబాద్‌లో పశ్చిమ, ఉత్తర దిశల్లో ప్రీమియం, మధ్య స్థాయి గేటెడ్ కమ్యూనిటీస్‌పై ఎన్ఆర్ఐలకు పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాజెక్టులు, ప్రత్యేక అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. 123 ఎకరాల్లో చేపట్టిన సమగ్ర అపర్ణ డెక్కన్ టౌన్‌షిప్ కూడా ఈ ప్రాజెక్టులో ఉందన్నారు. ప్రధానంగా 2, 2.5, 3, 4, 5 బీహెచ్‌కే హోమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను పెంపొందించుకోవాలి : కేఆర్ నాగరాజన్

కొనుగోలు చేసిన మొదటి వినియోగదారుడికి వస్త్రాలు అందిస్తున్న రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకుడు కేఆర్ నాగరాజన్, చల్లా శంకరరావు తదితరులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ, సంప్రదాయాలకు నెలవని.. వీటిని పెంపొందించుకోవల్సిన అవసరం ఉందని రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకుడు కేఆర్ నాగరాజన్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని దానవాయిపేటలో రామ్‌రాజ్ కాటన్ షోరూంను శుక్రవారం ప్రారంభించారు. నగరంలోని ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు నూతన షోరూం ప్రారంభించగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా నాగరాజన్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా రామ్‌రాజ్ కాటన్ ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. రాష్ట్రంలో ఇది 51వ స్టోర్ అని.. రాజమహేంద్రవరంలో రెండోదన్నారు. వేలాది కుటుంబాలు తమ సంస్థపై ఆధారపడి జీవనం సాగించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అన్ని వయసుల వారికి దుస్తులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. చల్లా శంకరరావు మాట్లాడుతూ నాణ్యత, మన్నికకు రామ్‌రాజ్ పెట్టింది పేరన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ అల్లు బాబి, చెరుకూరి వెంకటరామారావు, ఖాదీబాండార్ నిర్వాహకులు రమేష్, తుమ్మిడి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి క్యాబినెట్ హోదా

సీఎం చంద్రబాబును కలిసి పూలమొక్కను అందిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదాను కల్పిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లాకు చెందిన తనకు క్యాబినెట్ హోదా దక్కటం సంతోషంగా ఉందని, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు దక్కిన గౌరవంగా భావిస్తానని బొజ్జిరెడ్డి తెలిపారు. తాడేపల్లిలో శుక్రవారం సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

రంపచోడవరం, న్యూస్‌టుడే: ముసురుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పోతురాజుదొర జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల 27, 28 తేదీలలో కరీంనగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్-2025 ఆధ్వర్యంలో 12వ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఇందులో పోతురాజుదొర 800 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, 400మీటర్ల పరుగు పందెంలో రజత పతకాన్ని అందుకున్నారు. ఈ నెల 30నుంచి రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు.

ఈ నేలపై సంప్రదాయం పుట్టింది

సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి

మండపేట, మండపేట గ్రామీణం, ద్వారపూడి: కోనసీమ అంటే పచ్చని పొలాలు.. గోదారోళ్లు అంటే మర్యాదలే కావని.. ఈ నేలపై సంస్కృతి పుట్టిందని సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పేర్కొన్నారు. రాయవరంలో శుక్రవారం జరిగిన మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ నేలలో ఎన్నో కళలు, ఆచారాలు పుట్టాయన్నారు. వెటకారంలో కూడా నిండైన అందాన్ని నిండుదనాన్ని ఇచ్చే ఘనత కోనసీమ సొంతమన్నారు. జగ్గన్నతోట ప్రభల తీర్థం 17వ శతాబ్దంలో ప్రారంభమై నేటికీ నిర్విరామంగా సాగుతోందన్నారు. 11 గ్రామాల నుంచి ఏకాదశ రుద్రులను ప్రభల రూపంలో తీసుకొచ్చి వందల కిలోల బరువు ఉంటే ప్రభలను మోసుకుంటూ పొలాలు, పంట కాలువల మీద నుంచి వెళ్తుంటే చూసేందుకు రెండు కళ్లు చాలవన్నారు. ఇన్ని శతాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని రాష్ట్ర పండగ్గా గుర్తించే సంకల్పం ఈశ్వరుడు చంద్రబాబునాయుడికే ఇచ్చారా అని అనిపిస్తుందన్నారు. అది సంస్కృతిపై ఆయనకు ఉన్న గౌరవమన్నారు.

‘రైల్‌వన్ యాప్’లో జనరల్ టికెట్లకు 3 శాతం రాయితీ

ఈ నెల 14 నుంచి జులై 14 వరకు అవకాశం

ప్రధాన రైల్వేస్టేషన్‌లో ప్రచార ఫ్లెక్సీ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రైల్ వన్ మొబైల్ యాప్ ద్వారా జనరల్ (అన్‌రిజర్వ్డు) రైలు టికెట్లు కొనుగోలు చేసే ప్రయాణికులకు టికెట్ ధరలో 3 శాతం డిస్కౌంట్(తగ్గింపు) ఇవ్వాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఇటీవల భారతీయ రైల్వే ప్రారంభించిన ఈ యాప్ ద్వారా జనరల్ టికెట్ల కొనుగోలును సులభతరం చేయడం, డిజిటల్ విధానంలో నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాయితీ ప్రకటించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ సదుపాయం ఈ నెల 14 నుంచి జులై 14 వరకు అమలులో ఉంటుందన్నారు. దీనిపై అవగాహన కోసం రైల్వేవన్ మొబైల్ యాప్‌కు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీ బోర్డును రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేశారు.

● రైల్వేస్టేషన్‌లోని జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్ల ద్వారా ప్రయాణికులు ప్రతిరోజూ 4 నుంచి 5 వేల వరకు జనరల్ టికెట్లు, 1200 నుంచి 1500 వరకు ప్లాట్‌ఫామ్ టికెట్లు కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా పండగ సీజన్లలో జనరల్ బుకింగ్ కౌంటర్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూలైన్లలో ఎక్కువ సేపు నిరీక్షించాల్సి వస్తుంది. ఈ యాప్‌తో ఆ కష్టాలు ఇక తప్పనున్నాయి. ముఖ్యంగా ఈ యాప్ ద్వారా అన్‌రిజర్వ్డు టికెట్ల కొనుగోలు సులభతరం చేశారు. ప్రయాణికులు తమ ఇంటి వద్ద నుంచే ప్రయాణ, ప్లాట్‌ఫామ్ టికెట్ రెండూ బుక్ చేసుకోవచ్చు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

15న అంతర్వేదిలో ఆర్జిత సేవలు రద్దు..

అంతర్వేది: మకర సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. ఆ రోజున స్వామి మూలమూర్తులకు, ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవలు జరుగుతాయని తెలిపారు. ఆలయం, ప్రాంగణాన్ని ముందుగానే శుద్ధి చేయాల్సి ఉన్నందున అభిషేకం, ద్వాదశి మాస ఆర్జిత కల్యాణం రద్దు చేశామన్నారు. సుదర్శన నరసింహ హోమం, భక్తుల దర్శనాలుంటాయని చెప్పారు.

ఇద్దరు రికవరీ ఏజెంట్ల అరెస్టు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఒక సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు రికవరీ ఉద్యోగులు నిధులు దుర్వినియోగం చేశారన్న ఫిర్యాదుతో వారిని అరెస్టు చేసి కొత్తపేట కోర్టులో హాజరుపర్చగా రిమాండు విధించటంతో రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. కీర్తన ఫిన్‌సర్వ్ సంస్థలో రికవరీ ఏజెంట్లుగా పనిచేస్తున్న తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుమంతునిగూడేనికి చెందిన బొందల సందీప్, దుద్దుకూరుకు చెందిన తాడేపల్లి మురళి సభ్యుల నుంచి వాయిదాల కింద వసూలు చేసిన రూ. 26,67,593 దుర్వినియోగం చేశారన్నారు. సంస్థ అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్ తాటిపాక నానిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గురువారం సాయంత్రం వారిని అరెస్టు చేశామన్నారు.

(c) eenadu

పల్లెల్లో సంక్రాంతి శోభ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి అందమైన రంగవల్లులు వేసి, భోగి మంటలు వద్ద నృత్యాలు చేశారు. యువతులు రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనగా గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి.

- న్యూస్‌టుడే, బృందం

తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బసవన్న తలను నిమురుతున్న ఎంపీ పురందేశ్వరి

కపిలేశ్వరపురంలో సంప్రదాయ వస్త్రధారణలో సందడి

రంగంపేటలో కోలాట నృత్యం నడుమ హరిదాసు

బొమ్మూరు డైట్‌లో భోగి మంటల దగ్గర విద్యార్థులు

అమృతమూర్తికి అశ్రుతాంజలి

చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు మా స్వగృహం 101, బ్లాక్-ఏ, సిరి గ్రీన్‌జ్యాయల్ అపార్ట్‌మెంట్స్ తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ. ప్ర. 522501. నందు జరుపబడును, కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1935 - 30-12-2025

తెదేపాకు కార్యకర్తలే బలం: చంద్రబాబు

మండపేట, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే బలమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాయవరంలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమం అనంతరం ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలతోనే ఘన విజయం సాధించామన్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో సుపరిపాలన అందిస్తోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మెజార్టీ రావాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా పార్టీ కార్యకర్తల పనితీరు గుర్తించి వారికి పదోన్నతి కల్పిస్తామన్నారు. మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటామన్నారు. కార్యకర్తలు నీతిగా ఉండాలని, వారికి ఉపాధి మార్గాలు చూపిస్తామన్నారు. మండపేట నియోజకవర్గంలో ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పనితీరు బాగుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న చంద్రబాబు, వేదికపై మంత్రి నిమ్మల, ఎంపీ హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే వేగుళ్ల

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

వీరుళ్లమ్మ తల్లికి హరిద్రాభిషేకం

కలశాలతో తరలిన భక్తులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి గ్రామ దేవత.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి వీరుళ్లమ్మతల్లి సన్నిధి శుక్రవారం భక్తి సంద్రమైంది. సంక్రాంతి పండగని పురస్కరించుకొని నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం హరిద్రాభిషేకం అత్యంత వైభవంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి 1008 మంది మహిళలు స్వయంగా అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించారు. అంతకు ముందు అనపర్తి ఎర్రకాలువకు చేరుకొని పవిత్ర గోదావరి జలాలను కలశాలతో సేకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ అమ్మవారి చిత్రపటంతో శోభాయాత్రగా కదిలారు. కలశాలతో ఆలయానికి చేరుకుని గోదావరి జలాల్లో పసుపు కలిపి అమ్మవారిని అభిషేకించారు. మహిళలకు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు.

కలశాలతో ఊరేగింపుగా వీరుళ్లమ్మ ఆలయానికి వెళుతున్న మహిళలు

ఆర్టీసీ బస్సు @ 143 మంది ప్రయాణికులు

చింతూరు, న్యూస్‌టుడే: ఏజెన్సీలో ఘాట్ రోడ్డులో ఏకంగా 143మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఆర్టీసీ బస్సు, టైర్ పంక్చర్ అయి మధ్యలోనే ఆగిపోవటంతో ప్రయాణికులు రాత్రివేళ చలిలో వణుకుతూ నానా అవస్థలు పడ్డారు. పోలవరం జిల్లా చింతూరు మండలం తులసిపాకలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. గోకవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాజమహేంద్రవరంలో మధ్యాహ్నం భద్రాచలం పట్టణానికి బయలుదేరింది. పండగ రద్దీ, ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో రాజమహేంద్రవరం గోకవరం, రంపచోడవరం తదితర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ బస్సు ఎక్కేశారు. కాలుమోపే స్థలం లేకున్నా ప్రత్యామ్నాయం లేకపోవటంతో అందులోనే ప్రయాణించారు. అధిక లోడుతో చింతూరు మండలం తులసిపాక వచ్చేసరికి ముందు టైరు పంక్చర్ అయి ఆగిపోయింది. దీంతో ప్రయాణికులంతా తీవ్ర చలిలో వణుకుతూ రోడ్డుపక్కనే ఉండిపోయారు. కొందరు అటుగా వెళ్లే జీపులు ఎక్కివెళ్లారు. ఓ వ్యక్తి రెండు మూడుసార్లు మూర్ఛతో ఇబ్బంది పడ్డాడు. టైరు మార్చేందుకు బస్సులో పరికరాలు లేక అటుగా వెళ్తున్న వ్యానును ఆపి అందులో సామగ్రి సాయంతో సమస్య పరిష్కరించుకుని తిరిగి భద్రాచలం బయల్దేరారు.

చలిలో ఇబ్బంది పడుతూ వేచిఉన్న విద్యార్థులు

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

పేరు మార్పు

నేను అనగా గొడవర్తి అనురాజిత, D/o కేశవరావు, డోర్ నెం. 10-220, బొమ్మల టెంపుల్ వీధి, ఏడిద, మండపేట(మం), ఏడిద-533 234, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. నేను నా పేరును మేకా అనురాజిత (పాత పేరు) నుండి గొడవర్తి అనురాజిత (కొత్త పేరుగా) మార్చుకొనుచున్నాను. ఇకనుంచి నా భవిష్యత్ అవసరాలకై నా పేరును గొడవర్తి అనురాజిత, D/o కేశవరావుగా పిలువవలెను.

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

HOUSE FOR SALE

GENERAL

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ||ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

GENERAL

పెదపురం–జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹ 1.20 కోట్లు) ఫోన్: 96204 74470.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఔట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/- లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

GENERAL

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్కు చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545.

AGRICULTURE LANDS

GENERAL

70 సెంట్లు వరి భూమి అమ్మకం. పడ్లమూరు ఊరికి దగ్గర, మట్టి రోడ్ ఫేసింగ్. సామర్లకోట నుండి ప్రత్తిపాడు రోడ్. 42L. సంప్రదించండి: 9849301758.

TO LET

COMMERCIAL

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్- 9959538568, 9666430366.

కాకినాడ సుందర్‌నగర్ SRMT మాల్/ పోలీస్ స్టేషన్ రోడ్‌లో 275sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ షాప్/ ఆఫీస్‌కు అద్దెకు కలదు. Ph: 9642701008

JOBS

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీస్‌సెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) మరియు ANM, GNM, నైసిక్‌లో అనుభవంగల నర్సులు కావలెను. సంప్ర|| ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/- 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am-7 pm, బంజారాహిల్స్ Hyd ఇంట్లో. 81256 09569.

మా ఆఫీస్‌నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జెస్, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Kakinada
12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001
Murali Krishna
9030411112
Walk in on: 10th, January 2026 between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పై||
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement Contact:
8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తూర్పు గోదావరి (రాజమండ్రి): యూనిటీ టీవిఎస్, రాజమహేంద్రవరం: 8712650810 | శ్రీ ఎస్‌విఎస్ టీవిఎస్, రాజమహేంద్రవరం: 9281404762 | అమరావతి టీవిఎస్, కాకినాడ: 9396677999 | అమరావతి టీవిఎస్, రమణయ్యపేట: 9399992299 | అమరావతి టీవిఎస్, అమలాపురం: 9133500100 | పద్మిని టీవిఎస్, రావులపాలెం: 8712650832 | యూనిటీ టీవిఎస్, రామచంద్రపురం: 8919785143 | దేవి టీవిఎస్, తాటిపాక: 9985800999 | విరాగ్ టీవిఎస్, గొల్లపాలెం: 8919785143 | శ్రీ కళ్యాణి టీవిఎస్, మండపేట: 9618468555 | యూనిటీ టీవిఎస్, నిడదవోలు: 8712650862 | అమరావతి టీవిఎస్, సామర్లకోట: 9399991199 | శ్రీ లలితా టీవిఎస్, పిఠాపురం: 9848544779 | శ్రీ దేవి టీవిఎస్, ప్రత్తిపాడు: 9966547286 | శ్రీధర్ టీవిఎస్, జగ్గంపేట: 9573620902 | శ్రీ అరవింద టీవిఎస్, పెద్దాపురం: 9491768783 | శ్రీ లక్ష్మీ నరసింహ టీవిఎస్, కోరుకొండ: 9652924555 | అమరావతి టీవిఎస్, సుంకరపాలెం: 8186911116 | శ్రీ సత్య భవానీ టీవిఎస్, అన్నవరం: 9885865527 | కీర్తన టీవిఎస్, తుని: 7013681114 | మారుతీ టీవిఎస్, దేవరపల్లి: 9666991111.

(c) eenadu

రాజమహేంద్రవరం

21న రంగోత్సవ్ పోటీలు

బొమ్మూరు: జిల్లా విద్యా శిక్షణా సంస్థ(డైట్)లో జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు 21న నిర్వహిస్తామని డైట్ ప్రిన్సిపల్ ఆర్.జె.డి.రాజు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఆరు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు అర్హులని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రలేఖనం, వ్యాసరచన, వికసిత్ భారత్‌పై రోల్‌ప్లే, రంగోలి, జానపద నృత్య పోటీల్లో విద్యార్థులు ఏదో ఒక అంశాన్ని మాత్రమే ప్రదర్శించాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ద్వారా 20 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

టి.నగర్, న్యూస్‌టుడే: మల్లయ్యపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు మరమ్మతుల్లో భాగంగా ఈ నెల 10న ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని అధికారులు తెలిపారు. కాతేరు, సుబ్బారావుపేట, సంజీవయ్యనగర్, మిలిటరీ కాలనీ, వేణుగోపాలపురం, శాంతినగర్, భరత్‌నగర్, హెచ్‌పీ గ్యాస్ గోదాము, కొంతమూరు రోడ్డు, దాసరినగర్, దేవాంగుల వీధి, సీటీఆర్ఐ రోడ్డు, సుబ్బారావు పేట, గణపతి నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సరఫరా నిలిపివేస్తామన్నారు.

కేంద్ర కారాగారంలో వసతుల పరిశీలన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కేంద్ర కారాగారాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి శుక్రవారం సందర్శించారు. కారాగారంలో ఆహార ప్రమాణాలు, సదుపాయాలు పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడారు. వారి తరఫున ఉచితంగా వాదించాలన్నా బెయిల్ పిటిషన్లపై కోర్టుల్లో అప్పీలు వేయాలన్నా డీఎల్ఎస్ఏ సహకరిస్తుందన్నారు. సంస్థ నియమించిన పారాలీగల్ వాలంటీర్ల ద్వారా అర్జీలు అందించాలన్నారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌ను వినియోగించుకోవాలన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ధవళేశ్వరం: సంక్రాంతి పురస్కరించుకొని ఎవరైనా కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ధవళేశ్వరం సీఐ గణేష్ హెచ్చరించారు. రాజమహేంద్రవరం గ్రామీణ తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ యాక్షన్ టీం అధికారుల సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరావుతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

అభివృద్ధి చేస్తాం.. ఆనందం నింపుతాం: చంద్రబాబు

మండపేట, మండపేట గ్రామీణం, రాయవరం: మండపేట.. తూర్పుగోదావరి జిల్లాలో కలిసిన తర్వాత తొలిసారి సీఎం చంద్రబాబు రాయవరం రావడంతో శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. అభిమానులు, పార్టీ నాయకులు బ్రహ్మరథం పట్టారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 వరకు ఎంతో ఉత్సాహంగా సాగింది. రాయవరం అభివృద్ధికి నిధులు కేటాయించినపుడు సభా ప్రాంగణం చప్పట్లతో దద్దరిల్లింది.

కడియం నర్సరీ స్టాల్ వద్ద చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే గోరంట్ల

కడియం: దేశానికే తలమానికంగా నిలిచిన తూర్పుగోదావరి జిల్లాలోని కడియం నర్సరీలతో అంతర్జాతీయ టూరిజాన్ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాయవరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఉద్యాన ఎగుమతులు, ఎకో టూరిజం స్టాల్స్ సందర్శనలో భాగంగా కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏకేఎస్‌వీ నర్సరీ అధినేత రత్నం అయ్యప్ప స్వదేశీ మొక్కల నర్సరీని సీఎం గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలిసి సందర్శించారు.

లబ్ధిదారు కుమారికి పాస్ పుస్తకం ఇస్తున్న చంద్రబాబు

మూలారెడ్డి విగ్రహావిష్కరణ.. అనపర్తి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తండ్రి మూలారెడ్డి విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. స్థానిక ఎన్టీఆర్ కూడలిలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

కడియం: అధిక ఎరువుల వాడకంతో భూసారం దెబ్బతిని దిగుబడి తగ్గుతుందని డీఆర్‌సీ ఏడీ జయరామలక్ష్మి సూచించారు. జేగురుపాడులో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు పంట దిగుబడి, తెగుళ్ల నివారణ, కలుపు మొక్కలను తొలగించే పద్ధతులపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పురుగు మందులు ఇతర రసాయనాలతో పంటకు చేటు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. జీవామృతం, ప్రకృతిసేద్యం విధానాలు పాటిస్తే, మొక్కల్లో రోగ నిరోధక శక్తి పెరిగి అధిక దిగుబడులు నమోదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఏవో శ్రీనివాస్, ఏఈవో ప్రేమ్‌చంద్, ఆత్మ బీటీఎం రాజశేఖర్, మర్రెడ్డి రమేశ్ పాల్గొన్నారు.

క్రీడా హబ్‌గా రాజమహేంద్రవరం

టి.నగర్, న్యూస్‌టుడే: సాంస్కృతిక రాజధానిగా ఉన్న రాజమహేంద్రవరం క్రీడా హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖేలో ఇండియా నిధులతో క్రీడా రాజధానిగా తొలి అడుగు వేయడం జరిగిందన్నారు. ఖేలో ఇండియాలో భాగంగా నగరానికి రూ 13.76 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. నగరంలో మల్టీ పర్పస్ స్టేడియం నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి నిలబెట్టుకొన్నామన్నారు. నిధులు రావడానికి ఎంపీ పురందేశ్వరి కృషి చేశారన్నారు. అనంతరం రూ 9.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందుకున్న వారితో ఎమ్మెల్యే ఆదిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పురందేశ్వరి

సంస్కృతిని ప్రతిఫలింపజేసే పండగ సంక్రాంతి

రాజానగరం, న్యూస్‌టుడే: సంస్కృతిని ప్రతిఫలింప చేసేదే సంక్రాంతి అని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మండలంలోని తూర్పుగోనగూడెంలో గల ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ పండుగను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వారి సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన పేర్లతో నిర్వహిస్తారని చెప్పారు. ఆరుగాలం శ్రమించిన రైతు తమ పంటను ఇంటికి తెచ్చుకున్న సందర్భంగా ఆనందోత్సాహంతో ఈ పండుగను చేసుకుంటారని అన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన పిండి వంటలు, గంగిరెద్దుల నాట్యం తదితర ప్రదర్శనలను తిలకించారు. విద్యార్థులు తయారు చేసిన తెలుగు సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కె.ఉపేంద్ర రెడ్డి, వైస్ ఛైర్మన్ కె.అనూష, భాజపా నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, మోది సత్తిబాబు, ఆళ్ళ శివనాగరాజు, సర్పంచి గళ్ళా సత్యశ్రీ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

టి.నగర్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో పని చేసిన గుత్తేదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అండ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మద్దాల ధర్మాజీ, రాష్ట్ర కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిల్లులు చెల్లించకపోవడంతో ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకొంటున్నారన్నారు. గత ఎన్నికల్లో కూటమి వస్తే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. గుత్తేదారులు శ్రీనివాసరావు, విజయకుమార్‌బాబు, సురేష్‌బాబు, అప్పారావు, మార్గాని విజయకుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కళా రూపం.. ఉపాధికి ఊతం

దేవీచౌక్, న్యూస్‌టుడే: రంగు కాగితాలతో అద్భుతాలు సృష్టిస్తున్నారు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు. రంగు కాగితాలను కళారూపాలుగా మలిచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కేవలం యూట్యూబ్‌లో చూసి నేర్చుకుని తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్‌లో ఇటీవల కార్యశాల నిర్వహించగా 22 మంది విద్యార్థినీ విద్యార్థులు తమ 'పేపరు క్విల్లింగ్ ఆర్ట్'ను ప్రదర్శించారు. తాము రూపొందించిన చిత్రాలను ఇటీవల కళాశాల సందర్శనకు వచ్చిన ఐటీ, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్‌కు విద్యార్థినులు బహుమతిగా అందజేశారు. పేపరు క్విల్లింగ్ ఆర్ట్ ద్వారా డిగ్రీ అనంతరం ఉద్యోగాల కోసం చూడకుండా స్వయం ఉపాధి పొందవచ్చు. మరికొందరికి ఉపాధి కల్పించవచ్చు. పైగా ఇంటిదగ్గర ఉంటూనే దీనిపై పట్టు సాధించవచ్చు.

విద్యార్థులు తయారు చేసిన చిత్రాలను తిలకిస్తున్న మంత్రి లోకేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి (పాత చిత్రం)

కాగితాలతో తయారు చేసిన చిత్రాలు

ఇంట్లో అలంకారంగా..

పేపరు క్విల్లింగ్ ఆర్ట్ ద్వారా తయారు చేసిన కళారూపాలు తాము ఎంచుకున్న అంశాన్ని బట్టి విద్యార్థుల నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. వీటిని ఇంట్లో అలంకారంగా అమర్చుకోవచ్చు లేదా ఎవరికైనా బహుమతిగా ఇవ్వచ్చు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చు. క్విల్లింగ్ ఆర్ట్ ద్వారా ఒత్తిడి కూడా తగ్గుతుందని ఇన్నోవేషన్ హబ్ సమన్వయకర్త బేబీ నిర్మల తెలిపారు. ఈ కళను ఎవరైనా నేర్చుకోవచ్చు, దేన్నైనా తయారు చేయవచ్చన్నారు. చదువుతోపాటు ఇటువంటి ఆర్ట్ ఉంటే ఉపాధికి ఇబ్బంది ఉండదు.

ఆసక్తితో నేర్చుకుంటున్నా

పేపరు క్విల్లింగ్ ఆర్ట్ నేర్చుకుంటున్నా. ఈ క్రాఫ్ట్స్, ఆర్ట్స్ అంటే ఆసక్తి ఎక్కువ. సృజనాత్మక ఆలోచనలు, నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఇటువంటివి తయారు చేస్తుంటాను. ఈ ఆర్ట్ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు.

– సీహెచ్ మహిమా మూర్తి, బీఎస్సీ తృతీయ సంవత్సరం

తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చు

పేపరు క్విల్లింగ్ ఆర్ట్ ద్వారా తక్కువ ఖర్చుతో మనకు కావాల్సిన అలంకరణ వస్తువులను తయారు చేసుకోవచ్చు. చదువుతోపాటు ఈ ఆర్ట్‌ను ఒక అభిరుచిగా మార్చుకోవలనుకుంటున్నాను. భవిష్యత్తులో తయారు చేసిన వస్తువులను మార్కెట్‌లోకి తీసుకువచ్చే ఆలోచన ఉంది.

– కె.జాహ్నవి నాగ ప్రియాంక, బీఎస్సీ ప్రథమ సంవత్సరం

యూట్యూబ్‌లో చూసి నేర్చుకున్నా

పేపరు క్విల్లింగ్ ఆర్ట్‌ను యూట్యూబ్‌లో చూసి నేర్చుకున్నా. ఈ ఆర్ట్ అంటే చాల ఇష్టం. డిగ్రీ తర్వాత పేపరు క్విల్లింగ్ ఆర్ట్ ద్వారా వ్యాపారం చేయాలనే ఆలోచన ఉంది. ఇంట్లో ఉంటూనే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సంపాదించవచ్చు.

– జి.దీపిక, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

కుసుమ ధర్మన్న విగ్రహం ఏర్పాటుకు వినతి

టి.నగర్, న్యూస్‌టుడే: తొలి తెలుగు దళిత కవి కుసుమ ధర్మన్న కాంస్య విగ్రహాన్ని గోదావరి గట్టుపై ఏర్పాటు చేయాలని కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షులు, మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక కోర్లమ్మపేటలో పుట్టి, దళిత కవిగా సమాజంలో అణగారిన వర్గాల తరఫున తన గళం, కలంతో పోరాడారన్నారు. గాంధీ మహాత్ముని, బీఆర్ అంబేడ్కర్‌ను నగరానికి తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. కుసుమ ధర్మన్న మనుమరాలు కుసుమ రాధా మాట్లాడుతూ గోదావరి గట్టున ఎందరో సాహితీవేత్తలు, కళాకారులు విగ్రహాలు ఉన్నాయని, వాటి చెంతనే ధర్మన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. ★ కోనసీమలో జరుగుతున్న బ్లోఅవుట్‌పై హర్షకుమార్ స్పందించారు. ఓఎన్‌జీసీ ద్వారా నడవాల్సిన బావులను ప్రైవేటు పరం చేయడమేంటని ప్రశ్నించారు. దేశంలో ప్రభుత్వ సంస్థలను కార్పొరేటు శక్తులకు అప్పగించేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. దీంట్లో భాగంగానే ఇక్కడ బావులను కూడా ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

18న పవర్‌లిఫ్టింగ్ జిల్లా జట్టు ఎంపికలు

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్: జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పవర్‌లిఫ్టింగ్ సీనియర్స్, బాల, బాలికల జిల్లా జట్టు ఎంపికలు ఈ నెల 18న నేతాజీనగర్ శ్రీసాయి పవర్‌జిమ్‌లో నిర్వహించనున్నట్లు సంఘ కార్యదర్శి డీవీవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఫిబ్రవరి 14, 15తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 94928 28302ను సంప్రదించవచ్చన్నారు.

నిరుపయోగంగా బస్ షెల్టర్

రాజమహేంద్రవరం నగరంలోని చాలా ప్రాంతాల్లో ప్రయాణికులు అవస్థలు పడి బస్ కోసం వేచి ఉంటుంటే, బస్‌షెల్టర్‌లు నిరుపయోగంగా మారుతున్నాయి. నగరంలోని వై.జంక్షన్‌లో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. దీనికి సమీపంలో బస్‌షెల్టర్ నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి అవసరమైన చోట బస్‌షెల్టర్‌లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

పట్టింపులేని పారిశుద్ధ్యం

రాజమహేంద్రవరంలోని క్వారీ మార్కెట్ జంక్షన్ నుంచి కంబాలచెరువు వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న పీఅండ్‌టి కాలనీ రోడ్డులో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. దీంతో పాటు పైపులైను చుట్టూ గుంత ఏర్పడి అపాయకరంగా మారింది. కాలనీ వాసులు ఎక్కువగా ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళ చీకటిగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు గుంతను గమనించక ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి గుంత పూడ్చడంతో పాటు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

ప్రమాదకరంగా కల్వర్టు

నగరంలోని చాలా చోట్ల డ్రైనేజీ పలకలు, పూల కుండీలు, వాటర్ ఫౌంటైన్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. ఎస్.కే.వి.టి. కళాశాల గేటు ఎదురుగా తి.తి.దే.కల్యాణ మండపం రోడ్డుకు వెళ్లేదారిలో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. అసలే అసంపూర్ణంగా ఉన్న ఈ మలుపులో నిధులు లేమితో మరమ్మతులకు నోచుకోవడం లేదు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

కాలువలోకి దూసుకెళ్లిన లారీ

నిడదవోలు నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారిలో సమిశ్రగూడెం వద్ద పెట్రోల్ బంకు ఎదురుగా లారీ శుక్రవారం పశ్చిమ డెల్టా ప్రధాన కాలువలోకి దూసుకెళ్లింది. వెనక్కి తిప్పుతుండగా బ్రేక్ ఫెయిల్ కావడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

మార్కెట్‌లోకి కియా సెల్టాస్ కొత్త కారు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరంలోని కంటిపూడి కియా షోరూంలో శుక్రవారం కియా ఆల్ న్యూ సెల్టాస్ కారును ఏపీ క్రెడాయ్ ఛైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్ చేతులమీదుగా మార్కెట్లోకి విడుదల చేశారు.

కారు ప్రారంభిస్తున్న క్రెడాయ్ ఛైర్మన్ శ్రీనివాస్, కంటిపూడి గ్రూపు ఛైర్మన్ సర్వారాయుడు తదితరులు

ఈ సందర్భంగా కంటిపూడి గ్రూపు ఛైర్మన్ కండిపూడి సర్వారాయుడు మాట్లాడుతూ ఈ కారును భారత్‌లో మొట్టమొదటిసారిగా గ్లోబల్ కే3 ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకొచ్చామన్నారు. సరికొత్త డిజైన్, టైగల్ ఫేస్, ఆటోమేటిక్ స్ట్రీమ్‌లైన్ డోర్ హ్యాండిల్స్, ట్రినిటీ పానారోమిక్ డిస్‌ప్లే ప్యానెల్, 24 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్స్ ఇలా అనేక అత్యాధునిక సేవలు ఈ కారులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కంటిపూడి గ్రూపు ఎండీ సీహెచ్ సత్యనారాయణమూర్తి(చినబాబు), కె.వినయ్‌బాబు, ఎం.జగన్, కె.మన్మోహన్‌రామ్, సూర్య, కోమల తదితరులు పాల్గొన్నారు.

పింఛను మంజూరుచేసి ఆదుకోవాలి

గొల్లప్రోలు, పిఠాపురం, న్యూస్‌టుడే: దివ్యాంగురాలైన తన కుమార్తె కొప్పుల దుర్గకు పింఛను మంజూరుచేసి ఆదుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కోరేందుకు రాజమహేంద్రవరం శివారు హుకుంపేటకు చెందిన కొప్పుల సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి పిఠాపురం తరలివచ్చారు. దరఖాస్తును సంక్రాంతి సంబరాల దగ్గర అధికారులు తీసుకున్నారన్నారు.

పవన్‌కల్యాణ్‌ను కలిసేందుకు వచ్చిన దివ్యాంగురాలు దుర్గ

రహదారి భద్రతపై అవగాహన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని రాజమహేంద్రవరంలోని శశి విద్యాసంస్థల్లో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యత, వాహనదారులు పాటించాల్సిన నిబంధనలు, ప్రమాద నివారణ చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల 30 మంది వాలంటీర్లు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ వారు రూపొందించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఈ కార్యక్రమంపై ఆసక్తి పెంచేలా క్విజ్ పోటీలు, ఫ్లాష్‌మాబ్ నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు సీహెచ్ సంపత్‌కుమార్, బి.ఉమామహేశ్వరరావు, జి.ప్రణీత్‌కుమార్, శశి విద్యాసంస్థల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న పోలీసు అధికారులు

సంక్రాంతి సందడి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: మకర సంక్రాంతి అంటే కేవలం పండగ కాదని, చీకటి నుంచి వెలుగుకు మారే జీవిత సందేశం అని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం అన్నారు. శుక్రవారం ఎస్‌కేవీటీలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. డిగ్రీ విద్యార్థులు జంగమ దేవర, హరిదాసు వేషధారణలతో ఆకట్టుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. బొమ్మల కొలువు, కబడ్డీ, సంప్రదాయ దుస్తుల పోటీ, తాడాట, పరుగు పందేలు, ముగ్గుల పోటీ నిర్వహించారు. కళాశాల ఆవరణలో భోగిమంటలు వేశారు. అధ్యాపకులు డి.వి.రమణమూర్తి, జి.శరత్‌బాబు, వై.స్వర్ణశ్రీ, పి.వి.బి.సంజీవరావు, లలిత రమ్య, మేకల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

* కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ రాఘవ కుమారి నిర్వహణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగోలి పోటీలు, కృష్ణుడికి పూజ, భోగి మంటలు, గంగిరెద్దు, సన్నాయి మేళం, కోలాటం తదితర కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు.

* సీతారామ్‌పేట నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తెదేపా రాష్ట్ర నాయకులు నక్కా చిట్టిబాబు భోగిమంటను వెలిగించారు. ప్రధానోపాధ్యాయులు డీఎస్ఎస్ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతారామ్‌పేట ప్రాథమిక పాఠశాలలో హరిదాసు వేషధారణలో విద్యార్థి

రాజ్యలక్ష్మి కళాశాలలో కోలాటం ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఎస్‌కేవీటీ కళాశాలలో భోగిమంటలతో సంబరాలు

ఆభరణాల చోరీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న 15 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఘటన నగరంలోని రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. అల్కాట్‌గార్డెన్‌లోని గౌతమి వీధికి చెందిన పెద్దిరెడ్ల రాధిక శుక్రవారం ఉదయం పది గంటలకు తన తండ్రి తలకు గాయమైతే ఆసుపత్రికి తీసుకెళ్లారు. మధ్యాహ్నం 12.30 గంటలకు వచ్చి చూడగా తలుపులు తీసి ఉండటాన్ని గమనించారు. బీరువాలోని 15 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

విహారం కారాదు.. విషాదం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గోదావరిపై విహారం ఆహ్లాదం పంచుతుంది. సంక్రాంతి పండగ నేపథ్యంలో నదిపై విహారం చేసే వారి సంఖ్య పెరుగుతోంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు పండగకు సొంత ఊళ్లకు వస్తారు. వీరితోపాటు బంధువులు కూడా పర్యాటక ప్రాంతమైన గోదావరి అందాలను తిలకించడానికి మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా పాపికొండలు విహార యాత్రకు వెళ్తుంటారు. ఉదయం, సాయంత్రం వేళల్లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో నదిపై విహరించే విధంగా బోట్లు ఏర్పాటు చేశారు. స్పీడు బోటుతోపాటు, 20, 30 మంది వరకూ విహరించే విధంగా ఇవి అందుబాటులో ఉన్నాయి. నదిపై విహరించే సమయంలో భద్రతాపరంగా చర్యలు తీసుకోవల్సి ఉంది. ఆహ్లాదం కోసం వెళ్లే యాత్రికులు లైఫ్ జాకెట్లు ధరించడం లేదు.

పర్యవేక్షణ తప్పనిసరి

నదిపై నిత్యం పర్యాటక బోట్లు తిరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నదిపై విహరించేందుకు ఆస్కారం ఉంది. లైఫ్ జాకెట్లు ధరించని వారిని కూడా అనుమతి ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో యాత్రికులు సైతం ఉదాసీనంగా ఉంటారు, అలాంటి సమయంలో కూడా సిబ్బంది కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. పర్యాటకం ఆదాయం కోసమే కాకుండా ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉంది.

అనుమతి లేకుండానే..

అనధికారికంగా కొంత మంది నావలపై యాత్రికులను లంకల్లోకి తీసుకెళుతున్నారు. నిండు గోదావరిపై ఇలాంటి ప్రయాణం మరింత ప్రమాదకరం. ఏ మాత్రం అదుపుతప్పినా నదిలో పడిపోయే పరిస్థితి. కనీసం రక్షించేందుకు కూడా అవకాశం ఉండదు. గుట్టచప్పుడు కాకుండా గోదావరీ నదీ తీర ప్రాంతం నుంచి కొంత మంది ఉదయం, సాయంత్రం వేళల్లో నదిలోకి తీసుకెళుతున్నారు.

సమస్యలపై నిరసన

టి.నగర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పింఛన్‌దారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హెడ్ పోస్టాఫీసు వద్ద పింఛన్‌దారులు ధర్నా నిర్వహించారు. పోస్టల్, ఆర్ఎంఎస్, బీఎస్ఎన్ఎల్ పింఛన్‌దారులు ధర్నాలో పాల్గొన్నారు. సర్వీసులో ఉన్న ఉద్యోగులకు పింఛన్‌దారులకు న్యాయం చేయాలన్నారు. త్వరితగతిన 8వ వేతన కమిషన్‌ను అమలు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం విభాగం ఛైర్మన్ తిరుపతిరావు, కన్వీనర్ భాస్కరరావు, కో-కన్వీనర్ ధర్మరాజు, కోశాధికారి కేఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పింఛన్‌దారులు

నేడు అన్నమయ్య 'స్వరాభిషేకం'

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: బండ్లమూడి స్వామి ఆధ్వర్యంలో అన్నమయ్య స్వరాభిషేకం కార్యక్రమం జనవరి 10న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. శనివారం సాయంత్రం ఆనంకళా కేంద్రంలో నిర్వహించే సంగీత కార్యక్రమంలో భక్తిభావం, భజనల సమ్మేళనంగా సంగీతం ఉంటుందని చెప్పారు.

పాస్‌పోర్ట్ పోయినది

బద్దె రవీంద్రనాథ్ టాగూర్ S/o నరసింహ స్వామి, వీవర్స్ కాలని, రాజమండ్రి వారికి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.L5023193 ఇంటివద్ద నుండి కంబాలచెరువు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు సంప్రదించగలరు.
Cont: 62819 87411

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

భాజపా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా విజయ్‌భాస్కర్

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని కొండగుంటూరు గ్రామానికి చెందిన టి.విజయ్ భాస్కర్‌ను భాజపా మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేష్‌కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేసారు. ఆయన మాట్లాడుతూ పార్టీకి తాను అందిస్తున్న సేవలకుగాను తనకు ఈ గుర్తింపు లభించిందని, అందించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను భాజపా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పేపకాయల కాశి, మండలశాఖ అధ్యక్షుడు ఆళ్ళ శివ నాగరాజు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు	
ధవళేశ్వరం: 91212 29057	కడియం: 91212 29062
బొమ్మూరు: 91549 78039	మోరంపూడి: 94935 92696
రాజానగరం: 98492 36167	కోరుకొండ: 80085 74213

వ్యర్థాలు తొలగించారు..

ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. 'ఈనాడు'లో శుక్రవారం కాలువలో పేరుకున్న వ్యర్థాలు అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

– న్యూస్‌టుడే, ధవళేశ్వరం, మోరంపూడి,

చెత్త తీశారు

హుకుంపేట జాతీయ రహదారి పక్కన చెత్త పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో చెత్తతో ఇక్కట్లు శీర్షికన వార్త శుక్రవారం ప్రచురితమైంది. కార్యదర్శి కాశీ స్పందించి సిబ్బందిని పంపి చెత్తను తీయించారు.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

తాగునీటి కుళాయిలు రావడం లేదు

సమస్య: పిడింగొయ్యి పంచాయతీ కవలగొయ్యిలో గురువారం సాయంత్రం నుంచి మంచి నీటి కుళాయిలు రావడం లేదు. తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సంబంధింత అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలి. **- మరుకుర్తి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ**

పరిష్కారం: కొత్త పంచాయితీ కార్యదర్శి ఇంకా ఛార్జి తీసుకోలేదు. సోమవారం వచ్చే అవకాశం ఉందని పంచాయతీ సిబ్బంది తెలిపారు.

– న్యూస్‌టుడే, మోరంపూడి

కూడలి దాటాలంటే గుండె దడ

ఇటీవల జరిగిన ప్రమాదంలో ఢీకొన్న వాహనాలు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై ధవళేశ్వరం ఇండస్ట్రియల్ కాలనీ కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇక్కడ వాహనచోదకులు అపసవ్య దిశలో రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. హార్లిక్స్ ఫ్యాక్టరీతో పాటు వివిధ కర్మాగారాలు, జలవనరులశాఖలో పనిచేసే ఉద్యోగులు, వందలాది వాహనాలు కాటన్ బ్యారేజీ మీదుగా ఇటునుంచే జాతీయ రహదారి పైకి రాకపోకలు సాగిస్తుంటాయి. గత నెలలో ఇదే కూడలి వద్ద బస్సు యూటర్న్ తీసుకుంటుండగా పక్కన ఆగిన నాలుగు వాహనాలు ఒకదానినొకటి బలంగా ఢీకొన్నాయి. గత మూడేళ్లలో ఇక్కడ జరిగిన ప్రమాదాలలో నలుగురు మృతి చెందగా పలువురు క్షతగాత్రులయ్యారు. కూడలిలో యూటర్న్ వద్ద రోడ్డు దాటేటప్పుడు వాహనచోదకులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

కూడలి మలుపులో ఆటోలు నిలిపి

కూడలి సమీపంలో ఆటోలు నిలిపి ప్రయాణీకుల్ని ఎక్కించుకోవడంతో మలుపు తిరిగే వాహనాలను జాతీయ రహదారిపై వేగంగా వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి. ఉదయం, సాయంత్ర వేళల్లో ఇక్కడ ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉంటుంది. ఇక్కడ ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసు సిబ్బంది లేకపోవడం, కూడలి నుంచి వేమగిరి వైపు వెళ్లే వాహనాలు అపసవ్య దిశలో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. కూడలిలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తే కొంతవరకు ప్రమాదాలను నివారించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

జాతీయ రహదారిపై ఇండస్ట్రియల్ కాలనీ కూడలిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతంలో బ్లాక్ స్పాట్లను గుర్తించాము. ధవళేశ్వరం వెళ్లే మార్గంలో యూటర్న్ వద్ద రేడియం స్టిక్కర్లతో స్టాపర్, హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాము. అపసవ్య దిశలో ప్రయాణిస్తే జరిమానాతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తాం. ఇప్పటికే కూడలిలో వేగ నిరోధకాలను ఏర్పాటు చేశాం. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నాము.

- గణేష్, సీఐ, ధవళేశ్వరం

కడియం నర్సరీలను టూరిజం హబ్‌గా చేస్తాం

నర్సరీ స్టాల్‌ను సందర్శించిన సీఎం చంద్రబాబు నాయుడు

కడియం, న్యూస్‌టుడే: దేశానికే తలమానికంగా నిలిచిన కడియం నర్సరీలతో అంతర్జాతీయ టూరిజాన్ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాయవరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఉద్యాన ఎగుమతులు, ఎకో టూరిజం స్టాల్స్ సందర్శనలో భాగంగా కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏకేఎస్‌వీ నర్సరీ అధినేత రత్నం అయ్యప్ప స్వదేశీ మొక్కల నర్సరీని సీఎం గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలిసి సందర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో కడియం మొక్కలను ఓ బ్రాండ్‌గా చేసి నర్సరీ రంగాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. సుమారు రూ.లక్ష ధర పలికే పదేళ్ల తాడి చెట్టును చూసి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అమలాపురం ఎంపీ జీఎంసీ హరీశ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సంస్కృతిని ప్రతిబింబించేదే సంక్రాంతి

రాజానగరం, న్యూస్‌టుడే: సంస్కృతిని ప్రతిబింబించేదే సంక్రాంతి అని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మండలంలోని తూర్పుగోనగూడెంలో గల ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ పండుగను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వారి సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన పేర్లతో నిర్వహిస్తారని చెప్పారు. ఆరుగాలం శ్రమించిన రైతు తమ పంటను ఇంటికి తెచ్చుకున్న సందర్భంగా ఆనందోత్సాహంతో ఈ పండుగను చేసుకుంటారని అన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన పిండి వంటలు, గంగిరెద్దుల నాట్యం తదితర ప్రదర్శనలను తిలకించారు. విద్యార్థులు తయారు చేసిన తెలుగు సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కె.ఉపేంద్ర రెడ్డి, వైస్ ఛైర్మన్ కె.అనూష, భాజపా నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, మోది సత్తిబాబు, ఆళ్ళ శివనాగరాజు, సర్పంచి గల్లా సత్యశ్రీ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పురందేశ్వరి

కొత్త మోడల్ కారు ప్రారంభిస్తున్న క్రెడాయ్ ఛైర్మన్ శ్రీనివాస్, కంటిపూడి గ్రూపు ఛైర్మన్ సర్వారాయుడు తదితరులు

మార్కెట్‌లోకి కియా సెల్టాస్ కొత్త కారు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని కంటిపూడి కియా షోరూంలో శుక్రవారం కియా ఆల్ న్యూ సెల్టాస్ కారును ఏపీ క్రెడాయ్ ఛైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్ చేతులమీదుగా మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా కంటిపూడి గ్రూపు ఛైర్మన్ కండిపూడి సర్వారాయుడు మాట్లాడుతూ ఈ కారును భారత్‌లో మొట్టమొదటిసారిగా గ్లోబల్ కే3 ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకొచ్చామన్నారు. సరికొత్త డిజైన్, ట్రైగల్ ఫేస్, ఆటోమేటిక్ స్ట్రీంలైన్ డోర్ హ్యాండిల్స్, ట్రినిటీ పానారోమిక్ డిస్‌ప్లే ప్యానెల్, 24 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్స్ ఇలా అనేక అత్యాధునిక సేవలు ఈ కారులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కంటిపూడి గ్రూపు ఎండీ సీహెచ్ సత్యనారాయణమూర్తి(చినబాబు), కె.వినయ్‌బాబు, ఎం.జగన్, కె.మన్మోహన్‌రామ్, సూర్య, కోమల తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో పల్లె పండగ

పొంగలి తయారు చేస్తున్న విద్యార్థినులు

రాజానగరం, న్యూస్‌టుడే: పాలచర్లలోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు కనుల పండువగా జరిగాయి. ✦ వెలుగుబందలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు ముగ్గులు వేసి, కోలాటం ఆడి, భోగి మంటలు వేసారు. ఉపాధ్యాయుడు పవన్‌కుమార్ విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. హెచ్ఎం అగ్నేశ్వరరావు, రమణమూర్తి, సతీష్, శ్రీనివాస్, వెంకటలక్ష్మి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మూరు: బొమ్మూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆర్.జె.డి.రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు సంప్రదాయ అధ్యాపకుడు కె.వి.సూర్యనారాయణ బహుమతులు అందజేశారు. ✦ స్థానిక జీపీఆర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో సందడి చేశారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజానగరం: దివాన్‌చెరువులోని వీజేఎస్ ఫార్మసీ కళాశాల 2025 బి.ఫార్మసీ, ఫార్మా-డీ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం స్వాగత్ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

తెలుగు వారి జీవన విధానానికి ప్రతీక

రాజానగరం: మన సంస్కృతి, సంప్రదాయాల ఐక్యతను చాటే ఆనందకరమైన పండుగ సంక్రాంతి అని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. జీజీయూలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు రోజులపాటు జరుపుకునే సంక్రాంతి తెలుగు వారి జీవన విధానానికి ప్రతీక అన్నారు. అందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని స్వయంగా పల్లకీ మోశారు. భోగి మంటలను వెలిగించి సంక్రాంతి సంబరాలను అధికారికంగా ప్రారంభించారు. రంగోలి, పతంగుల పండుగ, ఎడ్లబండి ప్రదర్శన, గోశాల, విద్యార్థుల హరిదాసు వేషధారణ వంటి పలు కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులు, అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రొ.వీసీ కె.వి.బి.రాజు, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, సతీష్‌కుమార్, కన్వీనర్ కె.వల్లీ మాధవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పల్లకీ మోస్తున్న ఎమ్మెల్యే బత్తుల, జీజీయూ ప్రొ.వీసీ.రాజు

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

జేగురుపాడులో రైతులకు సూచనలిస్తున్న డీఆర్‌సీ ఏడీ

కడియం: అధిక ఎరువుల వాడకంతో భూసారం దెబ్బతిని దిగుబడి తగ్గుతుందని డీఆర్‌సీ ఏడీ జయరామలక్ష్మి సూచించారు. జేగురుపాడులో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు పంట దిగుబడి, తెగుళ్ల నివారణ, కలుపు మొక్కలను తొలగించే పద్ధతులపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పురుగుమందులు ఇతర రసాయనాలతో పంటకు చేటు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. జీవామృతం, ప్రకృతి సేద్యం విధానాలు పాటిస్తే, మొక్కల్లో రోగనిరోధక శక్తి పెరిగి అధిక దిగుబడులు నమోదు చేయవచ్చన్నారు. ఎంఏవో శ్రీనివాస్, ఏఈవో ప్రేమ్ చంద్, ఆత్మ బీటీఎం రాజశేఖర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పింఛను మంజూరు చేసి ఆదుకోవాలి

గొల్లప్రోలు, పిఠాపురం: దివ్యాంగురాలైన తన కుమార్తె కొప్పుల దుర్గకు పింఛను మంజూరుచేసి ఆదుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కోరేందుకు రాజమహేంద్రవరం శివారు హుకుంపేటకు చెందిన కొప్పుల సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి పిఠాపురం తరలివచ్చారు. దరఖాస్తును సంక్రాంతి సంబరాల దగ్గర అధికారులు తీసుకున్నారన్నారు.

సీసీ రహదారి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శ్రీకారం చుట్టారు. పల్లె పండగ 2.0 వారోత్సవాల్లో భాగంగా రఘుదేవపురంలో రూ.12 లక్షలతో సీసీ రహదారి ప్రారంభోత్సవం, రూ.10 లక్షలతో బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన, రూ.2.9 కోట్లతో రఘుదేవపురం-ముగ్గళ్ల రహదారి ప్రారంభోత్సవం, ఉండేశ్వరపురంలో రూ.10 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన, చినకొండేపూడిలో రూ.2.4 లక్షలతో సీసీ రహదారికి ఎమ్మెల్యే బత్తులతో పాటు ఆయన సతీమణి వెంకటలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు.

బ్యాడ్మింటన్ విజేతగా కేఎల్ వర్సిటీ జట్టు

ట్రోఫీతో కేఎల్ విశ్వవిద్యాలయం జట్టు

రాజానగరం, న్యూస్‌టుడే : సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల బ్యాడ్మింటన్ విజేతగా కేఎల్ విశ్వవిద్యాలయం జట్టు నిలిచింది. జీఎస్ఎల్ వైద్య కళాశాల వేదికగా నాలుగు రోజులుగా సాగుతున్న పోటీలు శుక్రవారం ముగిశాయి. ఫైనల్ పోరులో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్) జట్టు అద్భుత ప్రదర్శనతో ట్రోఫీని కైవసం చేసుకుంది.

ఉత్కంఠగా ఫైనల్..

కేఎల్ విశ్వవిద్యాలయం, గుంటూరు - జైన్ విశ్వవిద్యాలయం, బెంగళూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోటీ రసవత్తరంగా సాగింది. ఈ పోరులో 2-1 తేడాతో కేఎల్ విశ్వవిద్యాలయం విజయం సాధించింది. తొలుత సింగిల్స్‌లో కేఎల్‌యూ క్రీడాకారిణి శ్రీయాన్షి వలిశెట్టి పోరాడి ఓడినప్పటికీ డబుల్స్‌లో వైష్ణవితో కలిసి సత్తా చాటారు. నిర్ణయాత్మకమైన రెండో సింగిల్స్‌లో శ్రేష్ఠా రెడ్డి విజయం సాధించి కేఎల్ విశ్వవిద్యాలయాన్ని ఛాంపియన్‌గా నిలిపారు. జైన్ విశ్వవిద్యాలయం రెండో స్థానంతో సరిపెట్టుకుంది.

మూడో స్థానంలో కొట్టాయం

ఎంజీ విశ్వవిద్యాలయం, కొట్టాయం - ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయం, చెన్నై జట్ల మధ్య జరిగిన పోటీలో 2-1 తేడాతో ఎంజీ విశ్వవిద్యాలయం జట్టు గెలుపొంది మూడోస్థానంలో నిలిచింది. చెన్నై జట్టు నాలుగో స్థానానికి పరిమితమైంది.

బహుమతుల పంపిణీ

జీఎస్ఎల్ వైద్య కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.గన్ని సాధిక ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి క్రీడాకారిణులను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఇ.త్రిమూర్తి పర్యవేక్షణలో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. జీఎస్ఎల్ పీడీ జి.శ్రీనివాసులు సమన్వయకర్తగా వ్యవహరించగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.గురునాథ్, విశ్వవిద్యాలయ క్రీడా విభాగం అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో 94 విశ్వవిద్యాలయాల నుంచి 450 క్రీడాకారిణులు పాల్గొన్నారు.

సమగ్ర వివరాలతో పాస్ పుస్తకాలు: ఎమ్మెల్యే గోరంట్ల

రైతుకు పాస్ పుస్తకాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: రైతుల సమగ్ర వివరాలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోందని గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మీ భూమి - మీ హక్కులో భాగంగా వేమగిరిలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసి ఫొటోలకు ప్రాధాన్యతనిచ్చారని, ఆ తప్పిదాలు సరిచేసి తిరిగి రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ఉన్నవి అందించామన్నారు. లాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసి రైతుల శ్రేయస్సుకు కృషి చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పేరిట రైతులను ఆదుకుంటున్నామని వివరించారు. రీసర్వే అనంతరం స్థానిక రైతులకు మంజూరైన పాసు పుస్తకాలను రాష్ట్ర తెలుగురైతు కార్యవర్గ సభ్యుడు అన్నందేవుల చంటితో కలిసి పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది సేవలపై కూటమి సర్కార్ భారీ అంచనాలతో ముందుకు సాగుతోందని, సిబ్బంది ప్రజలకు చేరువగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను, పితాని శివరామకృష్ణ, సూరపురెడ్డి జానకిరామయ్య, దంగేటి సత్తిబాబు, జంగా వినోద్, వాసంశెట్టి బాలాజీ, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, డీటీ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రమేశ్, గ్రామకార్యదర్శి రూప్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

21న జిల్లాస్థాయి రంగోత్సవ్

బొమ్మూరు : జిల్లా విద్యా శిక్షణా సంస్థ(డైట్)లో జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు ఈనెల 21న నిర్వహిస్తామని డైట్ ప్రిన్సిపల్ ఆర్.జె.డి.రాజు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఆరు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు అర్హులని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రలేఖనం, వ్యాసరచన, వికసిత్ భారత్‌పై రోల్‌ప్లే, రంగోలి, జానపద నృత్య పోటీల్లో ఏదో ఒక అంశాన్ని మాత్రమే ప్రదర్శించాలని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ద్వారా 20వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు డైట్ అధ్యాపకులు ఆంజనేయులు, రోశెట్టి 9866864676, 9441206187 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

శతాధిక వృద్ధురాలి మృతి

కడియం : కడియం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు **చిలుకూరి బాపయ్యమ్మ**(103) గురువారం మృతి చెందారు. భర్త సూర్యారావు 27 ఏళ్ల కిందట చనిపోయారు. ఆమెకు ఏడుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారులలో లక్ష్మణరావు నీటి సంఘం డైరెక్టర్‌గా, నాగేశ్వరరావు గ్రామ జనసేన కమిటీ అధ్యక్షుడిగా, రాంబాబు కడియం ఆవ సంఘానికి అధ్యక్షుడిగా, సత్యనారాయణ నీటి సంఘం డైరెక్టర్‌గా పని చేశారు. ఆమె అంత్యక్రియల్లో గ్రామస్థులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: మండలంలోని చినకొండేపూడి గ్రామంలో శుక్రవారం ఉప్పటి కుమారికి చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో రూ.4.87 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని రెవెన్యూ అధికారులు గుర్తించారు. గ్యాస్ పొయ్యి నుంచి ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి పూర్తిగా ఆహుతైంది. తర్వాత గ్యాస్ బండ పేలి శబ్దం రావడంతో స్థానికులు భయాందోళన చెందారు.

మహాభారత క్విజ్ పోటీల్లో ప్రతిభ

విద్యార్థినులకు బహుమతి అందిస్తున్న షణ్ముఖ శర్మ

మోరంపూడి, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఋషి పీఠం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాభారత క్విజ్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థినులు తృతీయ స్థానం సాధించారని జాస్తి బుల్లమ్మాయి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె.రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ క్విజ్ పోటీల్లో 11 గ్రూపులు పాల్గొన్నాయని, డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న తులసి నాగసుధా, వీర కుమారిలు తృతీయ స్థానం విజేతలుగా నిలిచారని తెలిపారు. శుక్రవారం సత్కార సభలో ఆధ్యాత్మిక ప్రవచనకర్త సామవేదం షణ్ముఖ శర్మ వీరిని అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చిట్టూరి వెంకటేశ్వరరావు, సంస్కృతం అధ్యాపకురాలు ఎ.లక్ష్మీ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ రైడర్స్ ఆఫ్ రోటరీ బృందానికి ఘనస్వాగతం

రోటరీ బృందానికి స్వాగతం పలికిన వెంకన్నబాబు తదితరులు

రాజానగరం, న్యూస్‌టుడే : విశాఖపట్నం నుంచి మైసూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ రైడర్స్ ఆఫ్ రోటరీ బృందానికి రాజానగరంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ మండవిల్లి వెంకన్నబాబు, వారి బృందం శుక్రవారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం రోటరీ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు, సలహాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వపు అధ్యక్షుడు, కార్యదర్శులు ఇమ్మన్ని వెంకట్, సురేష్ ఉదయగిరికి, కార్తిక్, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10లోగా కమిటీలు వేయాలి

రాజానగరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం నమ్మించి, ప్రజలను మోసం చేసిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. దివాన్‌చెరువులో శుక్రవారం నిర్వహించిన ఏడు నియోజకవర్గాలకు చెందిన వైకాపా ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వివరించాలంటే పార్టీ నిర్మాణం పటిష్ఠంగా జరగాలన్నారు. సచివాలయ పరిధిని ప్రామాణికంగా తీసుకుని ఫిబ్రవరి 10వ తేదీ నాటికి కమిటీలు వేయాలన్నారు. వైకాపా రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ యాక్షన్ టీమ్ సమావేశంలో పాల్గొన్న అధికారులు

ధవళేశ్వరం, గోకవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకొని ఎవరైనా కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ధవళేశ్వరం సీఐ గణేష్ హెచ్చరించారు. శుక్రవారం రాజమహేంద్రవరం గ్రామీణ తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ యాక్షన్ టీం అధికారుల సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది కోడి పందేలు జరిగే స్థలాలను గుర్తించి నోటీసులు ఇవ్వాలన్నారు. గతంలో జూదాల కేసులలో నిందితులను బైండోవర్ చేయాలని తెలిపారు. పందేలు నిర్వహించే ప్రదేశంలో హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కోళ్లకు కత్తులు కట్టేవారిని గుర్తించి బైండోవర్ చేస్తున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై హరిబాబు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. ● గోకవరం మండలం కృష్ణునిపాలెంతో పాటు పలు గ్రామాల్లో ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కోడిపందాలకు సిద్ధం చేసిన బరులను శుక్రవారం ట్రాక్టర్లతో దున్ని ధ్వంసం చేశారు. జూదాలకు దూరంగా ఉండాలంటూ ఆయా గ్రామాలలో మైకులతో ప్రచారం నిర్వహించారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు కుటుంబసభ్యులతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు.

తొలి వైష్ణవ క్షేత్రం.. జనార్దనాలయం

జనవరి 28 నుంచి ఫిబ్రవరి 2 వరకు కల్యాణ మహోత్సవాలు

శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీజనార్దన స్వామి

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ప్రకృతి రమణీయత, ఆధ్యాత్మికత కలబోసిన మహిమాన్విత క్షేత్రం ధవళేశ్వరంలోని శ్రీలక్ష్మీజనార్దనస్వామి ఆలయం. పవిత్ర గోదావరి తీరాన కనిపించే ఈ ఆలయం ధవళేశ్వరంలోని ధవళగిరిపై ఉంది. మహావిష్ణువు జనార్దనుడిగా శ్రీదేవి, భూదేవిలతో కలిసి కొండమీద దర్శనమిచ్చే ఈ క్షేత్రాన్ని దర్శించుకొనేందుకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి ఈ ఆలయం కొండచుట్టూ మూడుసార్లు ప్రదక్షిణలు చేస్తారు. తొలి వైష్ణవ క్షేత్రంగా, నవ జనార్దనులలో ప్రథముడిగా చెప్పుకొనే ఈ మందిరంలోని స్వామి ఇక్కడ స్వయంభువుగా వెలిశాడని ప్రాచుర్యంలో ఉంది. ● క్రీస్తు శకం 11వ శతాబ్దంలో రాజమహేంద్రవరాన్ని పాలించిన చాళుక్య ప్రభువులు ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేసినట్లు చరిత్ర చెబుతోంది. అప్పటి నుంచి ఈ ఆలయం కాలానుగుణంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది.

29న రథోత్సవం..

ఈ ప్రాంగణంలోనే హనుమంతుండు, మహాలక్ష్మీ ఆండాళ్ ఉపాలయాలు ఉంటాయి. మాఘశుద్ధ ఏకాదశి నుంచి పౌర్ణమి మధ్యలో స్వామికి ప్రత్యేకంగా జరిపే కల్యాణోత్సవం, రథోత్సవాన్ని చూసేందుకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తరలివస్తారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 2 వరకు కల్యాణ మహోత్సవాలు జరుగుతాయి. జనవరి 29న రథోత్సవం జరుగుతుంది. స్వామిని పల్లకిలో ఊరేగించేటప్పుడు గ్రామంలోని ప్రతి ఇంటిముందూ ఆ పల్లకి ఆగడం, భక్తులు స్వామికి పూజలు చేసి, హారతులు ఇవ్వడం ఇక్కడి సంప్రదాయం.

స్వామివారి రథం

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

విద్యాపీఠంలో రాజ్యాంగ వజ్రోత్సవాలు నేడు

కొవ్వూరు పట్టణం : కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో ఈనెల 10న భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు నిర్వహించనున్నట్లు సంస్కారభారతి రాష్ట్ర అధ్యక్షుడు టీఎన్‌వీ రమణమూర్తి తెలిపారు. విద్యాపీఠం, సంస్కారభారతి, వివేకానంద యువజన సమితి సంయుక్తాధ్వర్యంలో సంస్కృత కళాశాలలో ఈ కార్యక్రమంలో ఉదయం రాజ్యాంగంలోని చిత్రాల ప్రదర్శన, సాయంత్రం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అధికారులు హాజరవుతారని తెలిపారు.

13న ముగ్గుల పోటీలు

దేవరపల్లి : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలస్థాయిలో శనివారం జరగాల్సిన ముగ్గుల పోటీలు 13వ తేదీకి వాయిదాపడినట్లు ఎంపీడీవో సీహెచ్ నాగార్జున రావు తెలిపారు.

లక్ష్మీదేవికి సారూప్య పూజ

కొవ్వూరు పట్టణం : పవిత్ర ధనుర్మాసంలో ద్వాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం లక్ష్మీదేవికి సారూప్య పూజ నిర్వహించారు. పాత ఊరు రుక్మిణి సత్యభామ సమేత వరద గోపాలస్వామిని చందనంతో అలంకరించారు. గోదాదేవిని లక్ష్మీదేవిగా అలంకరించి శ్వేత వర్ణ పుష్పాలతో పూజలు చేశారు. మహిళా భక్తులు తెల్లని వస్త్రాలను ధరించి లలిత, విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. తిరుప్పావై పాశుర పఠనం, పూజల అనంతరం దేవతామూర్తులకు విశేషాలంకరణలు చేశారు.

శ్వేత వర్ణ పుష్పాలంకరణలలో లక్ష్మీదేవి

అర్జీ స్వీకరించి సమస్య వింటున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కొవ్వూరు పట్టణం : ప్రభుత్వ పరంగా పౌరులకు సత్వర సేవలందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాలకు అర్హత తదితర అంశాలపై 17 మంది అర్జీలు ఇచ్చారు. ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, పట్టణ తెదేపా అధ్యక్షుడు అర్జెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల ద్వారా రెండు పంటలకు నీరు..

తాళ్లపూడి : ఎత్తిపోతల పథకాల ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. పైడిమెట్ట ఎత్తిపోతల పథకానికి రూ. 10 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్తు పరివర్తకాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పథకం అధ్యక్షుడు రామచంద్రం, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శుభ సంకల్పానికి సమష్టి భాగస్వామ్యం

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్వచ్ఛ గోదావరి

కొవ్వూరు పట్టణం, చాగల్లు, న్యూస్‌టుడే : గోదావరి కలుషితం కాకుండా తమ వంతు బాధ్యత వహిస్తూ స్వచ్ఛ గోదావరి సంకల్పాన్ని నెరవేర్చడంలో భాగస్వాములం అవుతామంటూ పురపాలక సంఘ సభ్యులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, కర్మాగారాల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు ప్రతిన బూనారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు గోష్పద క్షేత్రంలో చేపట్టిన 'స్వచ్ఛ గోదావరి' కార్యాచరణలో అంతా చేయి కలిపారు. ఉదయం 8 గంటలకే క్షేత్రానికి చేరుకుని నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం బాధ్యతతో సహకరించారు. స్వచ్ఛతకు సహకరించిన పలు వర్గాలకు చెందిన పలువురు అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారిలా..

మానవ మనుగడకు మూలాధారం..

మానవ మనుగడకు గోదావరి మూలాధారం. పరిరక్షణ సమితి ద్వారా గోదావరి శుభ్రత, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. పూజాద్రవ్యాల వ్యర్థాలు, విడిచిన దుస్తులతో ఆవరణ, నది అధ్వానంగా మారి భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. 'ఈనాడు' ఇచ్చిన స్ఫూర్తిని అంది పుచ్చుకుని గోదావరి స్వచ్ఛతలో అందరూ భాగములు కావాలి. - పడాల సుబ్బారెడ్డి, గోదావరి పరిరక్షణ సమితి ప్రతినిధి

కాలుష్య రహితమే లక్ష్యంగా..



పవిత్ర గోదావరిని స్వచ్ఛంగా ఉంచి భావితరాలకు ఆరోగ్యమనే సంపదను అందించాలి. క్షేత్రంలో ఆరంభమైన స్వచ్ఛ ఉద్యమం ఆదర్శంగా నిలవాలి. పూజా ద్రవ్యాల వ్యర్థాలు, దుస్తులు నదిలో వేయకుండా అందరూ సహకరించాలి. కాలుష్య రహిత గోదావరి భక్తులు, ఈ ప్రాంత వాసుల లక్ష్యం కావాలి. - పిల్లలమర్రి మురళీకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్

అగ్నిమాపక యంత్రంతో మెట్లను శుభ్రం చేసే పనులు

యువత సంకల్పిస్తేనే..

పవిత్ర నదీ జలాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. కళాశాల తరపున సామాజిక, స్వచ్ఛ ప్రణాళికకు తోడు 'ఈనాడు-ఈటీవీ' చేపట్టిన బృహత్కార్యంలో యువత స్వచ్ఛందంగా పాల్గొంది. ఇదే స్ఫూర్తి కొనసాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇలాంటి కార్యక్రమాలకు ఎన్‌ఎస్‌ఎస్ తోడ్పడుతుంది. - సుభాష్, ఏబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి

ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది..

కళాశాల ద్వారా నిర్వహించే ప్రయోజన కార్యక్రమాలకు తోడు తొలిసారిగా 'ఈనాడు-ఈటీవీ' నిర్వహించిన స్వచ్ఛ గోదావరి క్రతువులో పాల్గొన్నాను. తోటి విద్యార్థులు, ఆయా వర్గాల వారితో గోదావరి శుభ్రతలో భాగస్వామ్యం కావడం కొత్త ఉత్సాహాన్నిచ్చింది. - ఎస్.రాజ్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి

పది విద్యార్థులకు అల్పాహారం

గోపాలపురం : హుకుంపేట ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు మండల గణంకాధికారి జె.వెంకటేశ్వరరావు అల్పాహారం సమకూర్చారు.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

నల్లజర్ల : ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సీఐ రాంబాబు కోరారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం వీరవల్లి టోల్‌ప్లాజా వద్ద ఎన్‌హెచ్ఐటీ సదరన్ ప్రాజెక్ట్, జీఆర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదానం, ఆరోగ్య పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేశారు. దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా షేక్ జయంతి వేడుకలు

నిడదవోలు : దళితులు, ముస్లిం బాలికలకు విద్య అందాలనే సంకల్పానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు, తొలి ముస్లిం ఉపాధ్యాయిని ఫాతిమా షేక్ అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేఎఫ్‌బీ ఉర్దూ పురపాలక పాఠశాలలో శుక్రవారం ఫాతిమా షేక్ జయంతి నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుది దశకు టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు

గోపాలపురం, న్యూస్‌టుడే: మండలంలోని వేళ్లచింతలగూడెంలో ఆర్‌అండ్‌ఎం ఫౌండేషన్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీల్లో శుక్రవారం సెమీఫైనల్స్ మ్యాచ్‌లు పెన్వర్-ఫ్రెండ్స్-11, మోహిత్11- నరేష్11 జట్ల మధ్య హోరాహోరీగా సాగాయి. పెన్వర్, మోహిత్ 11 జట్లు విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్స్ ఆదివారం నిర్వహించనున్నారు. పెన్వర్ జట్టులో అధిక పరుగులు, వికెట్లు తీసిన వి.శివకు ఆర్‌అండ్‌ఎం ఫౌండేషన్ ఛైర్మన్ ఘంటా మధుకృష్ణ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందించారు.

నేడు ఎమ్మెల్యేలకు..

సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం జరిగే ఎమ్మెల్యేల క్రికెట్ పోటీలకు ఏర్పాట్లు చేశారు. మంత్రి దుర్గేష్, 12 నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు, సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు.

శివకు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ పురస్కారం అందిస్తున్న ఆర్‌అండ్‌ఎం ఫౌండేషన్ ఛైర్మన్ మధుకృష్ణ

నీట మునిగిన నారుమళ్లు.. ఆందోళనలో రైతులు

నారుమడిలో చేరిన నీటిని తోడుకుంటున్న రైతు

పెరవలి, న్యూస్‌టుడే : పంట కాలువలకు నీరు వదలడంతో వరి నారుమడులు జలమయమయ్యాయని పెరవలి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడి తూర్పు, పడమర కాలువల కింద సుమారు 500 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. నారుమడులు పూర్తి కావడంతో రైతులు దమ్ము పనుల్లో నిమగ్నమయ్యారు. నాలుగు రోజులుగా కాలువలకు నీరు వదులుతుండడంతో పంట పొలాలు, నారుమడులు నీట మునిగాయి. నారుమడుల్లో చేరిన నీటిని తోడుకునేందుకు అవస్థలు పడుతున్నామని రైతులు అంటున్నారు. దీనిపై జలవనరులశాఖ ఏఈ బాలమురళిని వివరణ కోరగా నీటిమట్టాన్ని తగ్గించే ఏర్పాట్లు చేశామన్నారు.

తపాలా కార్యాలయాల్లో ఆధార్ కేంద్రాల ఏర్పాటు

నిడదవోలు : నిడదవోలు, చాగల్లు, పెరవలి మండలం కానూరు తపాలా కార్యాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తాడేపల్లిగూడెం పోస్టల్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రాల్లో పేరు, చరవాణి నంబరు, పుట్టినతేదీ, చిరునామాల మార్పుతోపాటు, కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు కేంద్రాలు పని చేస్తాయన్నారు. మరిన్ని వివరాలకు నిడదవోలులో 08813-221022, చాగల్లులో 8500702465, కానూరులో 9490481331 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

యువకుడు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్

చాగల్లు, న్యూస్‌టుడే: గోపాలపురం మండలం వాదాలకుంటకు చెందిన వి.నవీన్ శుక్రవారం సాయంత్రం కొవ్వూరు గామన్ వంతెన వద్దకు చేరుకుని అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అటుగా వెళ్లేవారు గమనించి 112 నంబరుకు సమాచారం ఇచ్చారు. దీంతో పట్టణ కానిస్టేబుల్ సూరిబాబు అక్కడకు చేరుకుని నవీన్‌ను స్టేషన్‌కు తీసుకొచ్చారు. సీఐ విశ్వం నవీన్ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు.

రేషన్ దుకాణం తనిఖీ

గోపాలపురం : దొండపూడిలోని రేషన్ దుకాణంలో సరకుల తూనికల్లో తేడా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుండడంతో సీఎస్ డీటీ దివాకర్ సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. దుకాణదారుడు, లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించినట్లు ఆయన తెలిపారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

తాళ్లపూడి : సంక్రాంతి పురస్కరించుకొని మలకపల్లిలో నిర్వహిస్తున్న మద్దిపాటి వీర్రాజు, లక్ష్మి మెమోరియల్ ఛాంపియన్ షిప్ వాలీబాల్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. పోటీల్లో 16 జట్లు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ధర్మవరం, వేగేశ్వరపురం, మలకపల్లి జట్లు నిలిచాయి. వీరికి రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలతోపాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు సుబ్బరాయచౌదరి, నాయకులు పాల్గొన్నారు.

భాజపా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా విజయ్‌భాస్కర్

రాజానగరం : కొండగుంటూరుకు చెందిన టి.విజయ్ భాస్కర్‌ను భాజపా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఎం.నరేష్‌కుమార్ యాదవ్ ఆయనకు నియామక పత్రం అందించారు. సేవలకు గుర్తింపుగా దక్కిన ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను భాజపా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పేపకాయల కాశి, మండలశాఖ అధ్యక్షుడు ఆళ్ళ శివ నాగరాజు అభినందించారు.

మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

నిడదవోలు : స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు మరుగుదొడ్లఏర్పాటు చేయాలని పట్టణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు అన్నారు. కార్యాలయ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లకు అడ్డంగా గోడ నిర్మించడాన్ని నిరసిస్తూ శుక్రవారం కార్మికులు ధర్నా చేశారు. మరమ్మతుల పేరిట సిబ్బంది వినియోగించుకునే మరుగుదొడ్లకు వెళ్లడానికి వీలులేకుండా గోడ నిర్మించడం దారుణమని రాంబాబు అన్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన లారీ

నిడదవోలు : నిడదవోలు నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారిలో సమిశ్రగూడెం వద్ద పెట్రోల్ బంకు ఎదురుగా లారీ శుక్రవారం పశ్చిమ డెల్టా ప్రధాన కాలువలోకి దూసుకెళ్లింది. వెనక్కి తిప్పుతుండగా బ్రేక్ ఫెయిల్ కావడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం

చాగల్లు : కొవ్వూరులోని ఔరంగబాదు ఇసుక ర్యాంపు వద్ద గోదావరిలో సుమారు 40 ఏళ్ల వయస్సుగల వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం శరీరంపై గోదుమ రంగు ప్యాంటు మాత్రమే ఉంది. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచినట్లు పట్టణ సీఐ కె.విశ్వం తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 94407 96622 నంబరులో సంప్రదించాలన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

నల్లజర్ల : అనంతపల్లి ఎర్రకాలువ పైవంతెన సమీపంలోని జగనన్న కాలనీకి చెందిన శ్రీకాకుళపు విజయ్ ద్విచక్ర వాహనం గురువారం అర్ధరాత్రి చోరీకి గురైంది. ఇంటి ముందు ట్రాక్టర్‌తోపాటు మూడు ద్విచక్ర వాహనాలను నిలిపి ఉంచగా, తలకు ముసుగులు ధరించి నలుగురు రెండు ద్విచక్రవాహనాల్లో వచ్చి ఒక ద్విచక్రవాహనం హ్యాండిల్ తాళం పగులగొట్టి అపహరించారు. ఇదంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. దీనిపై బాధితుడు నల్లజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భార్యను గాయపరిచిన భర్తపై కేసు

నిడదవోలు : మండలంలోని కోరుమామిడికి చెందిన మెర్సీ, మల్లిపూడి ఆదాము దంపతుల మధ్య శుక్రవారం ఉదయం గొడవ జరిగింది. ఈ క్రమంలో భర్త తలపై కొట్టడంతో మెర్సీకి గాయం కావడంతో సమిశ్రగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆదాముపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలజీ సుందర రావు తెలిపారు.

నాచుపట్టి.. నీరు కారుతూ

దేవరపల్లి మండలం యర్నగూడెం సొసైటీ సమీపంలోని రక్షిత నీటి ట్యాంకు అంచులంటా నీరు కారుతూ, నాచుపట్టి ప్రమాదకరంగా దర్శనమిస్తుంది. దీనిని 1991 సంవత్సరంలో నిర్మించారు. ట్యాంకు ఆవరణ అపరిశుభ్రంగా తయారైనా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రతి 15 రోజులకోసారి ట్యాంకును శుభ్రం చేసి, వివరాలు అక్కడున్న బోర్డుపై నమోదు చెయాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు లేవన్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి అమ్మిరాజు వద్ద ప్రస్తావించగా పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

నడక దారి.. అధ్వానంగా మారి

నిడదవోలులోని పైవంతెన నడకదారి అధ్వానంగా మారి ఏళ్లు గడుస్తున్నా అధికారులు మరమ్మతులు ఊసెత్తకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలోసమిశ్రగూడేనికి చెందిన మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు వివిధ పనుల నిమిత్తం నిడదవోలు నడిచి వస్తుంటారు. పైకితేలిన పలకలు తగిలి, గంతల్లోపడి పలువురు గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నడకదారిపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. ఈ విషయం ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

మేట తొలగదు.. మురుగు పారదు

ఉండ్రాజవరం మండలం చివటం, కె.సావరం, దమ్మెన్ను పరిధిలో ప్రధాన మురుగు కాలువ మేట వేసింది. గుర్రపు డెక్క, తూడు అలముకున్నాయి. పలుచోట్ల పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో గ్రామాల్లో మురుగు నీటి ప్రవాహానికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. పూడిక, గుర్రపుడెక్క, తూడు తొలగింపునకు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని డ్రెయిన్‌శాఖ ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

ముందస్తు సంక్రాంతి శోభ

నల్లజర్ల శశి పాఠశాలలో భోగి మంట వెలిగిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి, తదితరులు

నిడదవోలు ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద..

కొవ్వూరు పట్టణం, చాగల్లు, తాళ్లపూడి, ఉండ్రాజవరం, పెరవలి, నల్లజర్ల, న్యూస్‌టుడే : కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలోని విద్యాలయాల్లో శుక్రవారం సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పల్లె వాతావరణం, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ వస్త్రధారణ, గొబ్బిళ్లు, భోగి మంటలు, పంటల ఉత్పత్తుల ప్రదర్శనలు, తీర్చిదిద్దిన రంగవల్లులు, బొమ్మల కొలువులు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ● కొవ్వూరులోని డిల్లీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. ధర్మవరంలోని స్వర్ణభారతి, కొవ్వూరులోని సంస్కృతోన్నత పాఠశాల, కొవ్వూరు ఏబీఎన్, పీఆర్ఆర్ కళాశాల, శ్రీసుబ్రహ్మణ్య హిందూ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల, అల్లూరి బాపినీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. ● తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, పైడిమెట్ట ప్రాథమిక పాఠశాల, తాళ్లపూడి మాంటిస్సోరీ, ఉండ్రాజవరం మండలంలోని తాడిపర్రు, ఉండ్రాజవరం, మోర్త, చివటం, సత్యవాడ, సూర్యారావుపాలెం, వేలివెన్ను, వడ్లూరు తదితర గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. ● నిడదవోలు మండలం పురుషోత్తపల్లి ఎంపీపీ నం-1 పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులకు దుస్తులు, తల్లులకు చీరలు, గాజులు, పసుపు అందించారు. నిడదవోలు ఎన్వీడీ మహిళా డిగ్రీ కళాశాలలో రంగవల్లులు, మెహందీ, సంప్రదాయ వస్త్రధారణ, పిండివంటల వంటి పోటీలను నిర్వహించి విజేతలకు ప్రధానాచార్యురాలు లెఫ్టినెంట్ డాక్టర్ రుద్ర చేతుల మీదుగా బహుమతులు అందించారు. పట్టణంలోని ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ● నల్లజర్ల శశి పాఠశాలలో నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని భోగి మంట వెలిగించారు.


కొవ్వూరులో గొబ్బెమ్మల వద్ద పాటలు పాడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయినులు


ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో..


తాళ్లపూడిలోని మాంటిస్సోరీ పాఠశాలలో బొమ్మల కొలువుతో చిన్నారులు

రహదారులపై ఇసుకతో ప్రమాదాలు

కొవ్వూరు : ఇష్టారాజ్యంగా తిరుగుతున్న ఇసుక లారీలతో ప్రయాణికులు వణుకుతున్నారు. వాహనాల జోరుతో ఓ పక్క భయపడే తరుణంలో రహదారిపై పడిన ఇసుక ప్రమాదాలను స్వాగతిస్తోంది. అధికంగా లోడు చేయడం, లారీలో అడుగు భాగం పాడై ఇసుక కింద పడటంతో దారి పొడవునా పరుచుకుంటోంది. ఇసుక నింపాక టార్పాలిన్లు కప్పి తరలించే నిబంధన అమలు కావడం లేదు. గోదావరిమాత విగ్రహం కూడలి వద్ద రాష్ట్ర రహదారిపై గోతులతో ఇసుక రాలి ఒక పొరలా తయారైంది. దీంతో ద్విచక్ర వాహనాలు, కార్లు సైతం అదుపు తప్పుతున్నాయి. ఈ అంశాన్ని ఆర్డీవో రాణి సుస్మిత దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యూనియన్ బైంక్ Union Bank of India
యుఎంఎఫ్‌బి తణుకు బ్రాంచ్ (08842)
డో.నెం.26-117, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్, తణుకు-534211.
ఫోన్ నెం.:9653608842 E-mail: UBIN0908843@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తణుకు బ్రాంచ్ (08842), డో.నెం.26-117, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, తణుకు-534211 చిరునామాలో సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ 01-10-2025న రుణగ్రహీతను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు: మెసర్స్ దేవి ఫ్యాబ్రిక్ అండ్ ట్రేడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి గమిడి శ్యామల, యూనిట్ చిరునామా (యాజమాన్యం): దేవి ఎన్‌క్లేవ్ డో.నెం.2-145/1, చివటం టు వడ్లూరు రోడ్ ఉండ్రాజవరం, ప.గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్-534218. నివాస చిరునామా: శ్రీ గమిడి శ్రీనివాస్‌రావు, డో.నెం.33/3/6 రామినీడి వారి వీధి ఇండియన్ పబ్లిక్ స్కూల్ దగ్గర, తణుకు పశ్చిమ గోదావరి ఆంధ్ర ప్రదేశ్-534211 మరియు హామీదారు : శ్రీ గమిడి శ్రీనివాస్, డో.నెం.33/3/6, ఇ.టీకే.33/3/6, ఆంధ్రప్రదేశ్1 తసువుకు ఇండియన్ పబ్లిక్ స్కూల్ దగ్గర నుండి 3, రామినీడి వారి వీధి, ఆంధ్రప్రదేశ్ నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.23,90,494.20 (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించండి.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/హామీదారులు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని తేది.05.01.2026న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) లోని నిబంధనలు గమనించగలరు.
ఋణగ్రహీత మరియు హామీదారులు/సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు.సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి రూ.23,90,494.20 (అక్షరాలా ఇరవై మూడు లక్షల తొంభై వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తణుకు బ్రాంచ్, వారి చార్జీకి లోబడి ఉంటాయి.
స్థిరాస్తి వివరములు
ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, చివటం గ్రామ పంచాయతీ, డోర్ నెం.1-61 సమీపంలో ఉన్న ఆర్.ఎస్.నెం.27/8లో 240చ.గ.ల ఖాళీ స్థలంలో ఉన్న ఆస్తికి హద్దులు: తూర్పు: పర్వతం సోమేశ్వరరావు గోడ, దక్షిణం: దాసరి సత్యనారాయణ మరియు ఇతరుల స్థలం 42.9 అడుగులు, పడమర: గమిడి శ్రీనివాసరావు స్థలం 50 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 43 అడుగులు.
తేది : 05.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తణుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తృతీయ వర్ధంతి
మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించి,
మా భవిష్యత్తుకై బంగారు బాటలు వేసి,
మా అందరి హృదయాలలో చెరగని
ముద్రవేసిన మీరు మా నుండి దూరమై
మూడు సంవత్సరాలు గడిచిననూ,
మీ మధుర జ్ఞాపకాలు మా మదిలో పదిలం.
మీ జీవితం మాకు మార్గదర్శకం.
కీ॥శే॥ నిట్టా రాజారావు గారు, M.A.,B.Ed
రిటైర్డ్ LFL HM
పల్లంట్ల, దేవరపల్లి మండలం
జననం: 04-09-1959 మరణం: 10-01-2023
ఇట్లు, భార్య: నిట్టా పాప
మరియు కుటుంబసభ్యులు

శ్రద్ధాంజలి
జననం: 02-02-1953 మరణం: 30-12-2025
కీ॥శే॥ శ్రీ కాసాని గోపాలకృష్ణ గారు
రిటైర్డ్ సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ &
లీగల్ అడ్వైజర్ (పోలీస్ డిపార్ట్‌మెంట్)
మా అందరికీ ప్రేమ, ఆప్యాయత, అనురాగాన్ని పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన శ్రీ కాసాని గోపాలకృష్ణ గారు ది.30-12-2025 మంగళవారం స్వర్గస్తులైనారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
ఇట్లు
భార్య: అనురాధ కాసాని
కుమారులు: కిషోర్ కాసాని, నరేష్ కాసాని
మరియు కుటుంబసభ్యులు
పెద్దకార్యం: ది.10-01-2026 స్థిరవారం, నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, తమ్మయ్యనగర్‌లో మా స్వగృహమునందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

మండపేట

•మండపేట •అనపర్తి

ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

పీఎంశ్రీ పాఠశాలగా గుర్తింపు

బిక్కవోలు: పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలకు పీఎంశ్రీ పాఠశాలగా గుర్తింపు లభించిందని హెచ్ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌లో 20 రోజులుగా విద్యార్థులు రూపొందించిన పలు వస్తువులను ప్రదర్శించారు. దీనికి పీఎంశ్రీ నుంచి రూ.50 వేల నిధులు విడుదల చేశారు. కార్యక్రమంలో క్రాఫ్ట్ ఉపాధ్యాయని విజయలక్ష్మి, ఆర్ట్ ఉపాధ్యాయుడు రమణమూర్తి, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎవరెవరు పాల్గొన్నారంటే..

అమలాపురం ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఐడీసీ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్, తూర్పుగోదావరి ఇన్‌ఛార్జి కలెక్టర్ వై.మేఘస్వరూప్, తదితరులు పాల్గొన్నారు. ✦ మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరిలో విలీనం చేసినందుకు జేఏసీ ఛైర్మన్ కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో సభ్యులు ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వేదికపై లబ్ధిదారు కుమారికి పాస్ పుస్తకం ఇస్తున్న చంద్రబాబు

జగన్నతోట ప్రభల తీర్థానికి రాష్ట్ర పండగ్గా గుర్తింపు ఇవ్వడంతో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న పండితులు

అభివృద్ధి చేస్తాం.. ఆనందం నింపుతాం

రాయవరం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మండపేట, మండపేట గ్రామీణం, రాయవరం: మండపేట.. తూర్పుగోదావరి జిల్లాలో కలిసిన తర్వాత తొలిసారి సీఎం చంద్రబాబు రాయవరం రావడంతో శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. అభిమానులు, పార్టీ నాయకులు బ్రహ్మరథం పట్టారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 వరకు ఎంతో ఉత్సాహంగా సాగింది. రాయవరం అభివృద్ధికి నిధులు కేటాయించినప్పుడు సభా ప్రాంగణం చప్పట్లతో దద్దరిల్లింది.

కార్వాన్‌లో వస్తున్న సీఎం చంద్రబాబు, అధికారులు, నాయకులు

కొత్త పాస్‌పుస్తకాలు అత్యంత సురక్షితం..

రైతుల భూహక్కులపై భద్రత కల్పించేలా పట్టాదారు పాస్ పుస్తకాలు తయారుచేసినట్లు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. అత్యంత సురక్షితంగా ఉండేలా ఆధునిక క్యూఆర్ కోడ్ సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసి, గ్రామసభల్లో ఇస్తున్నట్లు చెప్పారు. 158 గ్రామాల్లో సభలు నిర్వహించి 18,400 మందికి అందజేసినట్లు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసి, వినతులు స్వీకరించారు. 180 వినతులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి ఇస్తున్న మహిళ

సీఎం చంద్రబాబు వస్తుండగా చరవాణిలో బంధిస్తున్న అభిమానులు

● ఉదయం 9 గంటల నుంచే వివిధ గ్రామాల నుంచి ప్రజలు, అభిమానులు ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. ప్రజావేదిక ఏర్పాట్లను రాయవరం గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వుండవిల్లి రాంబాబు బృందం పర్యవేక్షించింది. తెదేపా అమలాపురం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు పరమహంస, ఎంపీటీసీ సభ్యులు సతీష్, సుబ్బారాయుడు, రిమ్మలపూడి వేణుగోపాలదొర, వీర్రాజు తదితరులు పర్యవేక్షించారు.

మూలారెడ్డి విగ్రహావిష్కరణ..

అనపర్తి మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. స్థానిక ఎన్టీఆర్ కూడలిలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెదేపాకు మూలస్తంభంగా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మూలారెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు, ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి, గోరంట్ల

రైతు సాయిబాబు పొలానికి వెళ్లి సీఎం చంద్రబాబు పంటలు పరిశీలించారు. అక్కడ ఆయనకు పాస్ పుస్తకం అందజేసి, మాట్లాడారు.
● **ముఖ్యమంత్రి:** సాయిబాబు గారు.. పట్టాదారు పాస్ పుస్తకం ఎలా ఉంది? ✦ **సాయిబాబు (రైతు):** బాగుంది సార్.. రాజముద్రతో పుస్తకం రావడం సంతృప్తిగా ఉంది. ●**సీఎం:** ఈ భూమి మీదేనా? ✦ **రైతు:** అవునండీ.. 1.03 ఎకరాలు ●**సీఎం:**. ఏం చదువుకున్నారు? ✦ **రైతు:** బీఎస్సీ, బీఈడీ చదివానండి. వ్యవసాయం అంటే ఆసక్తితో సాగు చేస్తున్నా. ●**సీఎం:** ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ తర్వాత సొమ్ములు జమ య్యాయా? ✦ **రైతు:** ఆరు గంటల నుంచి 24 గంటల్లోపే జమ అయ్యాయండి. ●**సీఎం:** ఏమ్మా.. సర్వే ఏ విధంగా చేశారు. రైతు భూమికి మనం ఏ దిశలో, ఎంత దూరంలో ఉన్నాం..? ✦ **గ్రామ సర్వేయర్లు మాధురి, కల్యాణిలు..** రోవర్‌తో సర్వే చేసిన తీరును సీఎంకు వివరించారు. ●**సీఎం:** పాస్‌బుక్‌ను రైతులకు ఎలా ఇస్తున్నారు? ✦**శైలజ (సర్వేయర్):** పుస్తకంపై క్యూఆర్ కోడ్ స్కాన్‌చేస్తే.. సర్వే నంబర్, ఎల్‌పీఎం, దారి ఏవిధంగా అన్నది కనిపిస్తుంది. వీఆర్వో లాగిన్ ద్వారా గ్రామం, ఆధార్ ఎంటర్‌చేశాక బయోమెట్రిక్, ఐరిస్ ఆప్షన్ ఎంచుకుని సబ్‌మిట్ చేస్తే పుస్తకం జారీచేస్తున్నాం సార్. ✦ రైతు, గ్రామ సర్వేయర్, వీఆర్వోల సంభాషణ అనంతరం బస్సులోనే సీఎం కొద్దిసేపు విశ్రాంతి తీసుకొని సభాస్థలికి బయలుదేరారు.

పల్లెల్లో సంక్రాంతి శోభ..

ఆకట్టుకున్న రంగవల్లులు.. చిన్నారుల నృత్యాలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకొని అనపర్తి మండలం పీరారామచంద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. విద్యార్థినులు రంగురంగుల రంగవల్లులు వేసి ఆకట్టుకున్నారు. హరిదాసు సంకీర్తనలు, సంప్రదాయ కోలాట నృత్యాలు అలరించాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు శీల జయరామ్ భోగి మంట వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

బిక్కవోలులో నృత్యంతో అలరిస్తున్న బాలికలు..

అంగర: అంగర, టేకి, మాచర, కపిలేశ్వరపురం, వల్లూరు తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. భోగిమంటలు వెలిగించి, నృత్యాలు చేస్తూ పాటలు పాడారు. హరిదాసు వేషధారణలో ఉన్న విద్యార్థులకు బాలికలు కానుకలు సమర్పించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు వంగా శ్రీనివాస్, చిట్టూరి వెంకట శ్రీధర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మండపేట గ్రామీణం: వెలగతోడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సొంటేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఏసురాజు, శ్రీహరి, సాయిబాబు, సహదేవుడు పాల్గొన్నారు.

మండపేట: విజ్ఞాన్ పాఠశాలలో హరిదాసు వేషధారణ, భోగి మంటలతో సందడి చేశారు. విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విజ్ఞాన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ యినపకోళ్ల గణేశ్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

బిక్కవోలు: మెళ్లూరు, బిక్కవోలు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నృత్యం, ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలకు జి.మామిడాడ కోకోకోల కంపెనీ సౌజన్యంతో బహుమతులు అందించారు. హెచ్ఎం లక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

వెలగతోడులో హరిదాసు వేషధారణలో విద్యార్థి

● పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణున్ని ఆహ్వానిస్తూ గోపికలు చేసిన నృత్యం, శివతాండవంతో రౌద్రాన్ని ప్రదర్శించారు. భోగి పండగను స్వాగతిస్తూ మంటచుట్టూ తిరుగుతూ చేసిన నృత్యం అలరించింది. ప్రాచీన వృత్తికళల వేషధారణలతో మరి కొంతమంది విద్యార్థులు అబ్బురపర్చారు. బొమ్మల కొలువుతో పాటు కుమ్మరి చక్రం, తోలుబొమ్మలాట ప్రదర్శిస్తూ వాటి తీరును విద్యార్థులకు వివరించారు. పదో తరగతి ఉపవాచకం రామాయణంలోని సుందరకాండ ఘట్టాన్ని తోలు బొమ్మలాట రూపంలో వివరించారు.

రంగంపేట: భోగి మంటలు.. ముగ్గుల పోటీలు.. హరిదాసు సందడితో రంగంపేటలోని శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సందడి నెలకొంది. విద్యార్థులు వివిధ వేషధారణలతో సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేశారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారధి అభినందించారు.

వల్లూరులో సహపంక్తి భోజనాలు చేస్తున్న విద్యార్థులు

హరిదాసు వేషధారణలో చిన్నారులు

విజ్ఞాన్ పాఠశాలలో సందడి

ప్రజాసేవే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పెదపూడి, న్యూస్‌టుడే: ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ ఛైర్‌పర్సన్ జుత్తుక సూర్యకుమారి అన్నారు. శుక్రవారం ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వంలో గుప్పెడు మట్టి వేయని రహదారులు ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. నాయకులు, అధికారులు సమన్వయంతో మరింత అభివృద్ధి సాధించాలని వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు గత మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, తహసీల్దారు సీతాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పనులు పక్కాగా చేపట్టాలి

పెదపూడి: గ్రామాల్లో అభివృద్ధి పనులు పక్కాగా చేపట్టాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, నాయకులతో ఆయన సమావేశమయ్యారు. పల్లెపండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులు, ఇతర పనులు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. పూర్తి నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలను రాజముద్రతో అందిస్తున్నామన్నారు. పెద్దాడ, అచ్యుతాపురత్రయం, శహపురం పంచాయతీలకు రూ.7.50 లక్షల చొప్పున విలువైన ట్రాక్టర్లను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, పెదపూడి సొసైటీ ఛైర్మన్ పుట్టా గంగాధర చౌదరి, నాయకులు నాగ తిరుపతిరావు పాల్గొన్నారు.

జనార్దనస్వామి ఆలయంలో లక్ష తులసిపూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి భూ సమేత జనార్దనస్వామి ఆలయంలో శుక్రవారం లక్ష తులసి పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు పెద్దింటి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు చేశారు. లక్ష్మీదేవికి కుంకుమపూజలు, భక్తులు సమర్పించిన వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిపించారు. మహిళలు లక్ష్మీ సహస్రనామ పారాయణం చేశారు.

21న జిల్లాస్థాయి రంగోత్సవ్

బొమ్మూరు : డైట్‌లో జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు ఈనెల 21న నిర్వహిస్తామని ప్రిన్సిపల్ ఆర్.జె.డి.రాజు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఆరు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు అర్హులని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రలేఖనం, వ్యాసరచన, వికసిత్ భారత్‌పై రోల్‌ప్లే, రంగోలి, జానపద నృత్య పోటీల్లో ఏదో ఒక అంశాన్ని ప్రదర్శించాలని పేర్కొన్నారు.

పత్రికా ప్రకటన

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: RAMACHANDRAPURAM
I.P. No.41/2025

Between:
Penugonda Srinivas, S/o. Bapayya, Hindu, aged 46 years, D.No.2-129, Poleramma gudi Veedhi, Penikeru, Alamuru Mandal, Dr. B.R. Ambedkar Konaseema District....Petitioner

And

1. Karribandi Durga Rajesh, Father's name not known, Hindu, aged 42 years, C/o. Vijaya Durga Sweet Shop, Opp Kantipudi Steels, Morampudi Junction, Rajamahendravaram, E.G.Dt.
2. Gandeti Durga Rao, Father's name not known, Hindu, aged 40 years, Model Colony, 1st Street, Rajamahendravaram, E.G.Dt.
3. Vaarahi Infra, Represented by its owner Kateru Nallababu, Father's name not known, Hindu, aged 42 years, East Railway Station Road, Beside Wine Shop, Rajamahendravaram, E.G.Dt.
4. Somu Constructions, represented by its owner Sri Somi Reddy, Father's name not known, Hindu, aged 40 years, D.No. 79-21-11/1A, Mallina Nagar, J.N.Road, Rajamahendravaram, E.G.Dt.
5. Rajahmundry Steels, Represented by its Proprietor, Katakam Swamy, Father's name not known, Hindu, aged 45 years, Besides Hanuman Nagar, Morampudi Junction, Rajamahendravaram, E.G.Dt.
6. Sri Lakshmi Steels, Represented by its Manohar, Father's name not known, Hindu, aged 30 years, Buttaigudern Road, Jangareddy Gudem.
7. Sri Lakshmi Ganesh Steels, Represented by its owner Pavan Kumar, Father's name not known, Hindu, aged 45 years, Main Road, Chagallu, W.G.Dt.
8. Sri Lakshmi Ganesh Cement and Iron General Stores, represented by its owner Suresh Kumar, Father's name not known, Hindu, aged 45 years, Main Road, I.Pangidi, W.G.Dt.
9. Gogada Tulasi Rao, Father's name not known, Hindu, aged 55 years, Lingampeta, Beside Water Plant, Opp A.P.Paper Mill Wall, Rajamahendravaram, E.G.Dt.
10. Janga Ramakrishna, Father's name not known, Hindu, aged 50 years, Near Water Plant, Opp Panchayathi Office, Katheru, Rajamahendravaram, E.G.Dt.
11. Vasam Trimurthulu, Father's name not known, Hindu, aged 52 years, C/o.Swarna Sindhu Constructions, Jura Hotel Road, Opp Hukumpeta Van Stand, Morampudi, Rajamahendravaram, E.G.Dt.
12. Ch.V.Krishna Reddy, Father's name not known, Hindu, aged 40 years, D.No.1-207, Chinna Veedhi, Near Gopal Swamy Temple, Ubalanka, Dr B.R.Ambedkar Konaseema District.
13. Kothapalli Ramakrishna, Father's name not known, Hindu aged 38 years, C/o.Kantipudi Steels, Shop No.25, Municipal Shopping Complex, Kambal Tank, Rajamahendravaram, E.G.Dt.
14. K.S.Singh, Father's name not known, Hindu, aged 38 years, Shop No.25, Municipal Shopping Complex, Kambal Tank, Rajamahendravaram, E.G.Dt.
15. Peruri Shamba Murthy, Father's name not known, Hindu, aged 50 years, Nandam Ganiraju Junction, Beside Petrol Bunk, Sandhya (Evening Edition) Office, Rajamahendravaram, E.G.Dt.
16. K.Shekar, Father's name not known, Hindu, aged 38 years, D.No.13-2-13, Kotilingalapeta, near shivalayam, Beside Ramalayam, Rajamahendravaram. E.G.Dt.
17. Penugonda Venkata Ramana, Father's name not known, Hindu, aged 54 years, Near Sivalayam, Beside Ramalayam, Kotilingalapeta, Rajamahendravaram, E.G.Dt.
18. Magapu Srinivas, Father's name not known, Hindu, aged 54 years, Near Sivalayam, Beside Ramalayam, Kotilingalapeta, Rajamahendravaram, E.G.Dt.
19. Penugonda Srinivas, S/o.P.Satyanarayana, Hindu, aged 46 years, Kapula Ramalayam back side Veedhi, Penikeru, Alamuru Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.
20. Buridi Durga, W/o.Raju, Hindu, aged 38 years, Housewife, Flat No.405, Royal Apartments, Opp Hukumpeta Van Stand, Rajamahendravaram, E.G.Dt.
21. Sai Durga Traders, Represented by its owner Srinivas, Father's name not known, Hindu, aged 40 years, D.No.89-17-51/5, NH 16, Hanuman Nagar, Morampudi Junction, Rajamahendravaram, E.G.Dt.
22. N.Veerababu, Father's name not known, Hindu, aged 29 years, C/o.Saraswathi Traders, Opp Vinayaka Temple, Bapuji Nagar, Hukumpeta, Rajamahendravaram, E.G.Dt.
23. Boddu Srinivas, Father's name not known, Hindu, aged 48 years, Beside Saibaba Temple Veedhi, Tilak Road, Rajamahendravaram, E.G.Dt.
24. Nunna Srinivas, Father's name not known, Hindu, aged 47 years, Opp Church, Saraswathi School Road, Hukumpeta, Rajamahendravaram, E.G.Dt.
25. Karibandi Mangatayaru, W/o not known, Hindu, aged 59 years, Housewife, C/o Vijaya Durga Sweet Shop, Kantipudi Steels, Morampudi Junction, Rajamahendravaram, E.G.dt.,.
26. Adabala Lakshmi Parvathi, W/o not known,Hindu, aged 60 years, Housewife, C/o Vijaya Durga Sweet Shop, Kantipudi Steels, Morampudi Junction, Rajamahendravaram, E.G.dt...
27. Dindi Praveen, Father's name not known, Hindu, aged 40 years, C/o Vijaya Durga Sweet Shop, Kantipudi Steels, Morampudi Junction, Rajamahendravaram, E.G.Dt.
28. Official Receiver, District Court premises, Rajahmundry, EG.DT.

...Respondents

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గల డెబిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషనులో పిటీషనర్ అయిన Penugonda Srinivas, S/o. Bapayya తనను ఇన్‌సాల్వెన్సీ ఋణగ్రస్తుడిగా డిక్లేర్ చేయుమని కోరుతూ శ్రీ పై కోర్టు వారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ దివి. 20-01-2026న వాయిదా వేసి ఉన్నారు. సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన క్లెయిములు గాని అభ్యంతరములు గాని ఉన్న యెడల సదరు ది. 20-01-2026న ఉదయం 10.30నిలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై తమ యొక్క అభ్యంతరములు శ్రీ కోర్టుకి తెలియపరచుకొనవలెను

V.GOPALARAO, సెల్: 98491 46692
B. V.V.S.Kameswararao
Advocates, Ratnampeta, RAMACHANDRAPURAM

రామచంద్రాపురం,
తేది: 09-01-2026.

రోడ్డు.. తళతళలాడేటట్టు..! కెనాల్ మార్గానికి కొత్తకళ

బిక్కవోలు, అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోని కెనాల్‌రోడ్డు ఎట్టకేలకు కొత్తకళను సంతరించుకుంటోంది. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృషితో సంక్రాంతి వేడుకలకు ముస్తాబవుతోంది. రోడ్డు అభివృద్ధి పనులకు మొత్తం రూ.ఏడు కోట్లు మంజూరు చేయించారు. ఇందులో రూ.4.5 కోట్ల పనులకు టెండర్లు పూర్తయ్యాయి. మరో రూ.2.5 కోట్ల పనులకు ఈ ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. ప్రస్తుతం కెనాల్‌రోడ్డులో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సంక్రాతి నాటికి పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

కెనాల్‌రోడ్డులో తారుపూత పనులు

ఇదీ పనుల తీరు..

గతంలో 2000 సంవత్సరంలో నల్లమిల్లి మూలారెడ్డి ఎమ్మెల్యేగా ఉండగా పూర్తిస్థాయిలో ఈ రోడ్డు నిర్మించారు. అనంతరం గుంతలు పూడ్చటమే తప్ప రోడ్డు పనులు చేపట్టిన దాఖలాలు లేవు. కొత్తగా రోడ్డువేయాల్సి ఉండగా ప్రపంచ బ్యాంకు నిధుల కోసం ఒప్పందాలు జరుగుతున్నాయని, త్వరలోనే నిధులు మంజూరవుతాయని అధికారులు చెబుతూ అప్పుడే రోడ్డు విస్తరణ పనులు చేస్తారని పేర్కొన్నారు. అనుకున్నట్లే ప్రపంచబ్యాంకు నిధులతో పది మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణానికి అంగీకారం లభించడంతో 2013లో పనులు ప్రారంభించినా కారణాంతరాలతో ఆయా పనులు ఆ తర్వాత నిలిచిపోయాయి. ప్యాచ్ వర్కులు చేయడమే కాని పూర్తిస్థాయిలో నిధులు రాలేదు. ఇన్నేళ్ల తరవాత పూర్తిస్థాయిలో నిధులు వచ్చాయని అధికారులు చెబుతూ పనులు ప్రారంభించారు. అనపర్తి నుంచి బిక్కవోలు వరకు 12 కి.మీ. మేర రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. సంక్రాంతి నాటికి సొబగులు అద్దుకుని ప్రయాణాలకు వీలుగా మారుతుందని, నెలాఖరుకు పూర్తిస్థాయిలో రోడ్డును అభివృద్ధి చేస్తామని ఏఈ రాంబాబు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

అంగర: గర్భిణులు తమ ఆరోగ్యంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారిణి డా.రత్నకుమారి అన్నారు. శుక్రవారం కపిలేశ్వరపురం మండలం అంగర పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. 25 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ముగ్గురిని హైరిస్క్‌గా గుర్తించి, కపిలేశ్వరపురం సామాజిక ఆసుపత్రికి పంపించారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవాలన్నారు. అనంతరం పడమర ఖండ్రిక ఆశా కార్యకర్త పి.సుజాత సౌజన్యంతో గర్భిణులకు పండ్లు, చిక్కీలు అందజేశారు. ఎంపీహెచ్ఈవో మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ నానిబాబు, బంగారుపాప పాల్గొన్నారు.

అంగరలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి డా.రత్నకుమారి

నృత్య నీరాజనం.. ముగిసిన త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి తితిదే కల్యాణ మండపంలో శ్రీశారదా సంగీత కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు శుక్రవారం రాత్రి వైభవంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో కర్ణాటక రాష్ట్ర సంగీత నృత్య అకాడమీ సభ్యుడు నాట్యాచార్య డా.వసంత్‌కిరణ్ శిష్య బృందం ప్రదర్శించిన శాస్త్రీయ, కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు మంత్రముగ్ధులను చేశాయి. శాస్త్రీయ సంగీత గీతాలకు అనుగుణంగా కళాకారులు అభినయం, పద ఘట్టనలతో ఆకట్టుకున్నారు. కూచిపూడిలోని గరిమను, భరతనాట్యంలోని లాలిత్యాన్ని మేళవించి ప్రదర్శించిన నృత్యరీతులు సభికులను అలరించాయి. డా.వసంత్‌కిరణ్ నట్టువాంగం, విదుషి గుత్తుల అరుణ మధురగాత్రంతో, విద్వాన్ మహదాసు శ్యామ్ నీలాద్రి వాయులీనంపై, విద్వాన్ మహదాసు ఏడుకొండలు మృదంగంపై సహకారం అందించారు. పరమేశు బయోటెక్ లిమిటెడ్ అధినేత తేతల ఉపేంద్రరెడ్డి సౌజన్యంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డా.వసంత్‌కిరణ్ శిష్య బృందం సభ్యులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. సమితి అధ్యక్షుడు చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షుడు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకటమునీశ్వర్‌రెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, మారెళ్ల శ్రీకృష్ణ ఫణీంద్ర, కర్రి వెంకటరామకృష్ణారెడ్డి, కర్రి రామారెడ్డి, పాలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నాట్యాచార్య డా.వసంత్‌కిరణ్ శిష్య బృందం నృత్య ప్రదర్శనలు

అమృతమూర్తికి అశ్రునివాళి



మా హృదయ ఫలకాలపై చెక్కిన
సజీవ శిల్పం మీ రూపం, అనురాగానికి
చిరునామా మీ హృదయం,
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం
మా అందరి హృదయాల్లో
సుస్థిరస్థానం పొందిన
శ్రీ కర్రి తిరుపతి వెంకటరెడ్డి
(లక్ష్మీరెడ్డి) గారి మరణం
మాకు తీరని లోటు. దైవసన్నిధికేగిన
మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ..
బాధాతప్త హృదయాలతో
నివాళులర్పిస్తూ...

Rtn. కర్రి తిరుపతి వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారు
కంతేరు సొసైటీ Ex.ఛైర్మన్, ఇరగవరం మండలం,
మే॥పా॥ శ్రీ చైతన్య రైస్‌మిల్, చెల్లూరు
K.P.R.హేచరీస్, అన్నాయిపేట,
శ్రీరామ్ కపిల హేచరీస్, కొత్తపేట
శారదా హేచరీస్, రాజుపాలెం (ఒంగోలు)

వియ్యంకులు - వియ్యపురాలు:
చింతా కృష్ణారెడ్డి
శ్రీమతి శారద, పసలపూడి,
వారి కుమార్తెలు, అల్లుళ్లు
మరియు కుటుంబసభ్యులు

శ్రీమతి కర్రి అంజనాదేవి - సూర్యనారాయణరెడ్డి
కర్రి శారదా కృష్ణ కపిల్ (USA) - శ్రీమతి లక్ష్మీ తేజ (USA)
డా॥ కర్రి లీలాకృష్ణ, MCH, యూరాలజీ - శ్రీమతి డా॥ కర్రి ప్రీతి, MS - OBG
K.అంజనాదేవి, K.సూర్య, K.శారదా కృష్ణారెడ్డి, K.నిర్మల్‌బాబు
శారదా కృష్ణ హాస్పిటల్, రామచంద్రపురం

శ్రీమతి కర్రి వనజ కుమారి - సుబ్బారెడ్డి (చైతన్య రాజుబాబు)
శ్రీమతి డా॥ ఆళ్ళ తేజస్విని - డా॥ సిద్ధార్థరెడ్డి
MD DM (Nefrology) MD, DM (Gastro Entrology)
A.లక్ష్మీ ఇషాంక్, A.క్రిషీల్ తేజోనిధ్ (శివారెడ్డి)
సిద్ధార్థ గ్యాస్ట్రో & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, గుంటూరు

శ్రీమతి డా॥ చింతా గిరిబాల, MS, OBG.
కర్రి రామచంద్రారెడ్డి, B.Com - శ్రీమతి స్వాతి ప్రియ, B.Sc., Home Science,
K.గిరి యాన్విక్,K.శౌర్య
శారదా నర్సింగ్ హోమ్, రామచంద్రపురం

శ్రీమతి కర్రి బుచ్చి సీతయ్యమ్మ - కర్రి రమేష్‌రెడ్డి
శ్రీమతి కొవ్వూరి స్వరూప, B.Com, Computers - కొవ్వూరి గంగిరెడ్డి, MS (UK) గంగిరెడ్డి షిప్పింగ్, వైజాగ్
డా॥ సత్తి శ్రావ్య, MS, OBG - డా॥ సత్తి రామకృష్ణారెడ్డి, MS Ortho
K.సాయి హేమాని, K.సితార, K.సాయి ఆద్య
శ్రీ ఆద్య OBG & Gynic Clinic, గొల్లల మామిడాడ

అంజనాద్రి ఆలయంలో క్రికెట్ ఆటగాడు ఇషాంత్ శర్మను సత్కరిస్తున్న అర్చకుడు

అంజనాద్రిపై ఇషాంత్‌శర్మ

గంగావతి, న్యూస్‌టుడే: భారత జట్టు క్రికెట్ ఆటగాడు, ఫాస్ట్ బౌలర్ ఇషాంత్‌శర్మను శుక్రవారం కొప్పళ జిల్లా గంగావతి సమీపంలోని కిష్కింధ అంజనాద్రిని దర్శించారు. 575 మెట్లు ఎక్కి కొండపైకి చేరుకుని ఆలయంలో విశేష పూజలు చేశారు. జపమాలతో కొద్దిసేపు హనుమంతుని ధ్యానించారు. ఆలయ సమితి ఆయనను సత్కరించి జ్ఞాపికను బహూకరించింది. ఇక్కడ ఎంతో ప్రసిద్ధి చెందిన హనుమ జన్మస్థానం దర్శించాలన్న తన చిరకాల కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందన్నారు.

పూజ చేస్తే పెళ్లి యోగమట!

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : పెళ్లి కావాలంటే.. మీరు పూజలు చేయాలని నమ్మించి, ఓ యువతి (21) నుంచి రూ.2 లక్షలు తీసుకుని మోసగించిన ఆరోపణలపై ఆడుగోడి పోలీసులు బెంగళూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చంద్రశేఖర్ సుగత్ గురూజీపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారులు అందించిన సమాచారం ప్రకారం.. ఆమె ఓ ప్రభుత్వేతర సంస్థలో పని చేస్తూ వసతిగృహంలో ఉండేది. కొన్నేళ్ల కిందట సామాజిక మాధ్యమంలో స్వామీజీ ప్రకటన చూశారట. అన్ని కష్టాలనూ నివారిస్తానని ఆయన ఇచ్చిన ప్రకటన నచ్చి సంప్రదించింది. గురూజీకి ఫోన్ చేసి పెళ్లి విషయాన్ని ప్రస్తావించింది. పెళ్లి యోగం పట్టాలంటే ప్రత్యేక పూజలు నిర్వహించాలని, కొంత ఖర్చు అవుతుందని గురూజీ నమ్మబలికాడనేది అభియోగం. ఆయన మాటలు నమ్మిన ఆమె రూ.2 లక్షలు అప్పగించింది. గురూజీ పూజలు నిర్వహించి.. పెళ్లి కాకపోతే నగదు వెనక్కి ఇస్తానని హామీనిచ్చాడు. ఎంతకీ పెళ్లి యోగమే పట్టకపోవడంతో ఆమె మళ్లీ స్వామీజీని సంప్రదించి డబ్బు వెనక్కి ఇవ్వాలని కోరింది. ఆగ్రహించిన గురూజీ బెదిరింపులకు పాల్పడినట్లు ఆ యువతి రాణా మెట్లెక్కింది. అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నారు.

అధిష్ఠానంపై చెరగని విశ్వాసం

ముఖ్యమంత్రికి తీపి తినిపిస్తున్న డీకే శివకుమార్, ఎంబీ పాటిల్

ఈనాడు, బెంగళూరు : ఇప్పటికే రాష్ట్ర రాజకీయ చరిత్రలో సుదీర్ఘకాల ముఖ్యమంత్రిగా రికార్డు పుటల్లో చేరిన సిద్ధరామయ్య ప్రయాణంపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. అటు అధిష్ఠానం నుంచి ఎలాంటి కదలిక లేకపోవటంతో అధికార పక్ష రాజకీయాలు ప్రస్తుతానికి నిశ్శబ్దంగా మారాయి. ఏ క్షణంలోనైనా కాంగ్రెస్ రాజకీయాలు వేగంగా మారే అవకాశాలు లేకపోలేదు.

ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించినా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలో ఏదో తెలియని ఆందోళన వెంటాడుతున్నట్లే కనిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రమంతటా పర్యటిస్తూ అభివృద్ధి పనులకు ఘనంగా శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి ఒక్కోచోట ఒక్కోలా ప్రకటనలు

● ఇంకెంత దూరం.. సిద్ధు పయనం?

చేస్తున్నారు. మొన్న హావేరిలో తాను ఎంత కాలం ఈ అధికారంలో ఉంటానో తెలియదని నిర్వేదం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి శుక్రవారం విజయపురలో ప్రజలు, అధిష్ఠానం ఆశీస్సులతో సుదీర్ఘ ముఖ్యమంత్రిగా ప్రయాణం చేయగలిగానన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేల కారణంగా తనకు రెండోసారి ముఖ్యమంత్రి పదవి దక్కిందన్నారు. ఇదే సమావేశంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, పరిశ్రమల మంత్రి ఎం.బి.పాటిల్‌లు రికార్డు సృష్టించిన ముఖ్యమంత్రికి స్వీటు తినిపించటం ఆసక్తికరం. వీరిద్దరూ ముఖ్యమంత్రి పదవికి పోటీదారులే. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన సముదాయంగా పరిగణించే లింగాయత్, ఒక్కలిగలకు ప్రతినిధులుగా ఉండే ఈ ఇద్దరి నేతలు ముఖ్యమంత్రిని అభినందించారు.

బడ్జెట్ వరకు పదిలం..

తన పదవి రానున్న బడ్జెట్ వరకు పదిలమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తెలియంది కాదు. ఆ భరోసాతోనే సంక్రాంతి తర్వాత శాఖల వారీగా పద్దులను పరిశీలించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి ఆపై బడ్జెట్ తయారీపై దృష్టి సారిస్తారు. డీకే శిబిరం మాత్రం సంక్రాంతి తర్వాత అధిష్ఠానం నుంచి ఆహ్వానం వస్తుందని విశ్వసిస్తుండగా, నేడో, రేపో ఎస్‌టీ సముదాయానికి చెందిన మంత్రి సతీశ్ జార్ఖిహొళి దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆయనను శుక్రవారం మాజీ మంత్రి కె.రాజణ్ణ కలిసి ప్రత్యేకంగా చర్చించటం గమనార్హం. మరో రెండు మూడు వారాల్లో ఏదైనా మార్పు సంభవిస్తే కేపీసీసీ అధ్యక్ష పదవికి తానూ పోటీదారుడినని రాజణ్ణ చేసిన వ్యాఖ్య చర్చనీయాంశమే. ఎన్ని పరిణామాలున్నా, వాదనలు వినిపించినా తన 17వ బడ్జెట్ ప్రవేశపెట్టేంత వరకు సిద్ధరామయ్య పీఠం కింద కదలిక రాకపోవచ్చని సమాచారం.

చైతన్యానికి ప్రతీక.. చెన్నమ్మ!

రాణి చెన్నమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర): స్వాతంత్ర్య సమరయోధురాలు రాణి చెన్నమ్మ నేటి మహిళలకు ఎంతో ఆదర్శమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. జిల్లా కేంద్రం విజయపుర ప్రయాణ ప్రాంగణం సమీపంలో చెన్నమ్మ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ సామాజిక అసమానతలు, దౌర్జన్యాల నివారణకు ఆమె ఎంతో శ్రమించారని వివరించారు. నేటి తరానికీ ఆమె ఆదర్శంగా నిలిచిపోయారన్నారు. అన్ని రంగాల్లో ప్రగతి సాధనకు మహిళలు ముందుకు రావాలనే పిలుపునిచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు శక్తి పథకాన్ని అమలులోకి తెచ్చామని, సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు ఎంబీ పాటిల్, డాక్టర్ మహదేవప్ప, లక్ష్మీ హెబ్బాళ్కర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు వెనక్కు

● మళ్లీ అయోమయంలో నియామక ప్రక్రియ
● 22లో రెండింటిని తిప్పి పంపిన లోకభవన్

ఈనాడు, బెంగళూరు

సర్కారు బిల్లులపై లోకభవన్ పునఃపరిశీలన

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రూపొందించిన ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ తిప్పి పంపారు. ఈ బిల్లుపై మరింత వివరణ అవసరమని సూచిస్తూ గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ఆర్.ప్రభుశంకర్ సర్కారుకు లేఖ రాశారు. ఈ లేఖలో ఎస్సీ వర్గీకరణ బిల్లుతో పాటు శ్రీచాముండేశ్వరి క్షేత్ర అభివృద్ధి మండలి బిల్లునూ వెనక్కు పంపారు. ఇటీవల బెళగావిలో ముగిసిన శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టిన 22 బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం పంపగా ఇందులో 19 బిల్లులకు మాత్రమే అనుమతి లభించింది. విద్వేష ప్రసంగం, విద్వేషపూరిత నేరాల నియంత్రణ బిల్లుపై గవర్నర్ పునఃపరిశీలన చేస్తున్నట్లు లోకభవన్ వెల్లడించింది.

నియామకాలకు అడ్డు..

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో వేలాది పోస్టుల భర్తీకి సిద్ధమైంది. నియామకాలతో పాటు వివిధ విద్యా సంస్థల్లో ప్రవేశ ప్రక్రియకు మరో మూడు నెలల సమయమే ఉంది. ఈ నియామకాలు, ప్రవేశాలకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఎంతో కీలకం. ఈ బిల్లు ఆధారంగానే పదోన్నతులు నిర్వహించాలని కూడా సర్కారుపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ అనివార్యతల నడుమ ఎస్సీ వర్గీకరణ బిల్లు విధానసౌధ, లోకభవన్ మధ్య వివరణ కోసం తచ్చాడుతుంటే చట్టరూపం దాల్చటం ఆలస్యమవుతుందని కర్ణాటక ఉద్యోగుల సంఘం, విద్యార్థులు, తల్లిదండ్రుల హక్కుల పరిరక్షణ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వచ్చే విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయ, ఉపన్యాసకులను నియమించాలి. ఇప్పటికే ఈ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. అంతకంటే ముందుగా పదోన్నతులతో ఆయా జిల్లాలకు బోధన సిబ్బందిని బదిలీ చేయాల్సి ఉండగా ఈ బిల్లు ఆలస్యం కావటంతో ఈ సమస్య మరింత జటిలం కానుందని ఈ సంఘాల ప్రతినిధులు వివరించారు.

అభ్యంతరమిదే..

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ 17 శాతాన్ని 6-6-5 నిష్పత్తితో గ్రూప్-ఏ (లెఫ్ట్)లోని 15 ఉపజాతులకు 6 శాతం, గ్రూప్-బీ(రైట్)లోని 18 ఉపజాతులకు 6 శాతం, గ్రూప్-సీ (లంబాణి, భోవి, కొరమ, కొరచ)లోని 59 వెనుకబడిన దళిత జాతులకు 5 శాతం విభజించారు. ఈ వర్గీకరణ విధానం అవైజ్ఞానికమని చిత్రదుర్గ ఎంపీ గోవింద కారజోళ (భాజపా) నేతృత్వంలోని పలు దళిత సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఆయా వర్గాలు గవర్నర్‌కు ప్రత్యేకంగా మనవి చేశాయి. గ్రూప్-సీ లోని లంబాణి, భోవి, కొరమ, కొరచలు వేర్వేరుగా ఒక శాతం రిజర్వేషన్ కోసం పట్టుబడుతున్నాయి. ఈ ఉపజాతుల జనసంఖ్య వాస్తవ గణాంకాలతో పాటు ఉద్యోగ భద్రతకు సంబంధించిన వివరణ ఇవ్వాలని సర్కారుకు లోకభవన్ కోరింది. ఇక చాముండేశ్వరి క్షేత్ర అభివృద్ధి మండలి కోసం సవరించిన దేవాదాయ చట్టం ప్రకారం ఈ శాఖలోని గ్రూప్-ఏ అధికారులనే మండలి కార్యదర్శిగా నియమించటంపై కేఏఎస్ అధికారులు అభ్యంతరం తెలిపారు. వీరి అభ్యంతరాలకు సర్కారు వివరణ ఇవ్వాల్సి ఉంది.

కమలదండు కన్నెర్ర

హుబ్బళ్లిలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో విపక్ష నాయకుడు ఆర్.అశోక్ తదితరులు

బెంగళూరు, న్యూస్‌టుడే : వాణిజ్యనగరి హుబ్బళ్లిలో భాజపా మహిళా కార్యకర్త ఒకరిని వివస్త్రను చేసిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ ఆ పార్టీ అగ్రనేతలు ఉద్యమించారు. విధానసభలో విపక్ష నేత ఆర్.అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం హుబ్బళ్లిలో మహా ప్రదర్శన నిర్వహించగా.. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఇదే డిమాండుతో ఆందోళనలు కొనసాగించారు. న్యాయం చేయాల్సిన పోలీసులే ఆమెను వివస్త్రను చేసి తరలించడం హేయమైన చర్యగా ఖండించారు. బాధ్యులైన అధికారులపై విచారణ జరపాలని, వారిని తక్షణమే విధుల నుంచి తప్పించాలని నినదించారు. బెళగావి చెన్నమ్మ కూడలిలో మహిళా మోర్చా కార్యకర్తల ప్రదర్శనతో ఆ ప్రాంతం స్తంభించింది. న్యాయం కావాలంటూ వారు నినదించారు.

వాణిజ్యనగరిలో హుబ్బళ్లిలో ఉద్యమించిన కాషాయదండు, మహిళాలోకం

సీఐడీ దర్యాప్తు?

బెంగళూరు (యశ్వంతపుర) : హుబ్బళ్లిలో ఓ భాజపా కార్యకర్తను వివస్త్రను చేశారనే ఆరోపణల నేపథ్యంలో కేసు దర్యాప్తును సీఐడీ విభాగానికి అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. ఆయన శుక్రవారం బెంగళూరులో విలేకర్లతో మాట్లాడుతూ జరిగిన సంఘటనలో వాస్తవాలను వెలికితీసేందుకు సీఐడీ దర్యాప్తునకు అప్పగిస్తే మంచిదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. నివేదిక వచ్చిన తరువాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్కడి పోలీసులే మహిళ వస్త్రాలను తొలగించారనే అపవాదును తోసిపుచ్చారు. బళ్లారిలో శాంతిభద్రతల సమీక్షకు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రభుత్వ ప్రతినిధిగా వెళ్లారని గుర్తు చేశారు.

సీపీఆర్ఐ అధికారికి సీబీఐ షాక్

ఈనాడు, బెంగళూరు : ఓ ప్రైవేటు సంస్థతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్న కేంద్ర విద్యుత్తు పరిశోధన కేంద్రం (సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) సంయుక్త సంచాలకుడు (జాయింట్ డైరెక్టర్) రాజారామ్ మోహన్‌రాయ్ చెన్ను సీబీఐ వలలో చిక్కారు. ఆయన అవినీతికి పాల్పడుతున్నట్లు గుర్తించిన సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. గురువారం రాత్రి తమకు అందించిన సమాచారంతో సీబీఐ అధికారులు బెంగళూరులో సోదాలు చేపట్టారు. ఆ అధికారి సుధీర్ గ్రూప్ ఆఫ్ కంపెనీకి అనుకూలంగా అనుమతులు మంజూరు చేసేందుకు రూ.9.5 లక్షలు వసూలు చేస్తుండగా పట్టుకున్నారు. రాజారామ్‌తో పాటు ఆ సంస్థ డైరెక్టర్ అతుల్ ఖన్నా, మరో ఇద్దరు సిబ్బందిని అదుపులో తీసుకుని విచారించారు. ఈ విచారణలో భాగంగా శుక్రవారం రాజారామ్ మోహన్ ఇంట్లో సోదాలు చేపట్టగా రూ.3.59 కోట్ల నగదు, రూ.4 లక్షల విలువైన అమెరికా, హాంకాంగ్, సింగపూర్, ఇండోనేషియా, మలేషియా కరెన్సీ నోట్లను గుర్తించారు. ఎలక్ట్రికల్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి ప్రైవేటు కంపెనీకి అనుమతి ఇచ్చే క్రమంలో లంచం తీసుకున్నట్లు సీబీఐ అధికార ప్రతినిధులు వెల్లడించారు.

కేరళ ముఖ్యమంత్రికి సిద్ధరామయ్య లేఖాస్త్రం

ఈనాడు, బెంగళూరు : భారతీయ సమైక్య వ్యవస్థలో బహుభాషలు, సంస్కృతుల పరిరక్షణ ప్రతి రాష్ట్ర బాధ్యతగా చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్‌కు మనవి చేశారు. ఆయన ఇటీవల కేరళ ప్రభుత్వం రూపొందించిన చట్టంలో మలయాళాన్ని అక్కడి విద్యా సంస్థల్లో ప్రథమ భాషగా తప్పనిసరి చేసింది. ఈ చట్టం కేరళ సరిహద్దుల్లోని జిల్లాల్లో కన్నడ మాధ్యమంలో చదివే వారికి, ఈ భాషల బోధనతో జీవనాన్ని సాగించేవారిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ లేఖలో కన్నడ పరిరక్షణకు విన్నవించారు. ఒక భాష మరో భాషను రక్షించేలా ఉండాలని, ప్రమాదకారి కాకూడదన్నారు. భాషా అల్ప సంఖ్యాకుల నమ్మకాన్ని, ఉపాధి, విద్యా వ్యవస్థలను దెబ్బతీసే ఈ చట్టం రూపొందించే ముందు పొరుగు రాష్ట్రాలతో చర్చించి ఉండాల్సిందన్నారు.

● మలయాళ చట్టానికి నిరసనగా 'కేరళ చలో' ఆందోళనకు సిద్ధమని కన్నడ భాష పరిరక్ష సంఘాలు హెచ్చరించాయి. కన్నడ చలువళి నేత వాటాళ్ నాగరాజ్ స్పందిస్తూ ఈ చట్టాన్ని 15రోజుల్లో రద్దు చేయకపోతే కేరళ- కర్ణాటక సరిహద్దులు మూసివేస్తామని హెచ్చరించారు.

జయమాల మెడలో వెండితెర దండ!

● సా.రా.గోవిందుకూ రాజ్‌కుమార్ అవార్డు

సా.రా.గోవిందు | జయమాల | ప్రగతి అశ్వర్థనారాయణ | సుందర్‌రాజ్ | సత్యు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం చలనచిత్ర రంగంలో జీవన సాఫల్య పురస్కారాలను ప్రకటించింది. 2020, 2021 సంవత్సరాలకు వర్తించేలా వీటి వివరాలను సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ ఎం.హేమంత్ నింబాళ్కర్ శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. 2020 సంవత్సర డాక్టర్ రాజ్‌కుమార్ పురస్కారాన్ని సీనియర్ నటి డాక్టర్ జయమాల, 2021 పరిధికి ఇదే అవార్డును సీనియర్ నిర్మాత సా.రా.గోవిందుకు అందించనున్నట్లు ప్రకటించారు. అవార్డు కింద తలా రూ.5 లక్షల నగదు, పురస్కారం, బంగారు పతకాన్ని సమర్పించి సత్కరిస్తారు. ఇదే అవధికి సంబంధించి పుట్టణ కణగాల్ అవార్డుకు సీనియర్ దర్శకులు ఎం.ఎస్.సత్యు, శివరుద్రయ్య పేర్లు ప్రకటించారు. డాక్టర్ విష్ణువర్ధన్ పురస్కారానికి ఫొటోగ్రాఫర్ ప్రగతి అశ్వత్థనారాయణ, సీనియర్ నటుడు ఎం.కె.సుందర్‌రాజ్ ఎంపికయ్యారు. నటీమణి జయమాల డాక్టర్ రాజ్‌కుమార్ నటించిన ప్రేమదకాణికె, బడవరబంధు, శంకర్‌గురు చిత్రాల్లో నాయకురాలిగా నటించారు. మరో వైపు గోవిందు.. డాక్టర్ రాజ్‌కుమార్ అభిమానుల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ దర్శకుడు డాక్టర్ బరగూరు రామచంద్రప్ప అధ్యక్షతన ఏర్పాటైన సమితి వీరిని ఎంపిక చేసింది. సీనియర్ ఫొటోగ్రాఫర్ బి.ఎస్.బసవరాజు, సీనియర్ పాత్రికేయుడు రఘునాథ్, కన్నడ సంస్కృతి శాఖ డైరెక్టర్ గాయత్రి ఈ సమితి సభ్యులుగా వ్యవహరించారు.

● పణంబూరులో 1959లో జన్మించిన జయమాల తండ్రి ఒమయ్య, తల్లి కమలమ్మ. ఆమె సహోదరి రత్నమాల చక్కని గాయకురాలు. తండ్రి మరణానంతరం జయమాల కుటుంబం చిక్కమగళూరుకు వలస వచ్చింది. అప్పటికే యక్షగాన కళాకారుడైన తండ్రి నుంచి ఆమె ఎన్నో మెలకువలు నేర్చుకున్నారు. అక్కతో కలిసి నాటకాల్లో ప్రయత్నాలు చేశారు. 'భూతయ్యనమగ' చిత్రంలో తొలిసారిగా వెండితెరకు పరిచయమయ్యారు. కన్నడ, తెలుగు, తమిళ, తుళు, మలయాళ భాషల్లో అనేక సినిమాల్లో నటించారు. రాజకీయ రంగంలో ప్రవేశించిన ఆమె ఓసారి మంత్రిగానూ పనిచేశారు. కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షురాలిగా సేవ చేశారు. రాజనీతిశాస్త్రంలో స్నాతకోత్తర విద్య పూర్తి చేసిన ఆమె 2008లో అదే శాస్త్రంలో పరిశోధక పట్టా అందుకున్నారు.

● సా.రా.గోవిందు మైసూరు జిల్లా కె.ఆర్.నగర తాలూకు సాలిగ్రామవాసి. 1953 జన్మించిన ఆయన తల్లిదండ్రులు రామేగౌడ, హనుమమ్మ. హాసనలో విద్యాభ్యాసం ముగించి బెంగళూరు చేరుకున్న ఆయన పూర్ణిమా ఎంటర్‌ప్రైజెస్ పతాకంపై తొలి చిత్రం 'త్రిమూర్తులు' సినిమా నిర్మాణానికి సహకారం అందించారు. గోకాక్ ఉద్యమంలో పాల్గొని కన్నడభాషోన్నతికి శ్రమించారు. ఇప్పటికే 16 చిత్రాలను నిర్మించిన ఆయన కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేశారు.

పురప్రవేశ ఊరేగింపులో వేదవర్ధన తీర్థ

ఉడుపిలో భక్తితాండవం

బెంగళూరు (కెంగేరి) : తొలిసారిగా ఉడుపి పర్యాయ పీఠాధిపతిగా శిరూరు మఠాధిపతి వేదవర్ధనతీర్థ శుక్రవారం పురప్రవేశ వేళ పండగ వాతావరణం నెలకొంది. ఉడుపి శివారు కడియాళికి ఉదయమే చేరుకున్న ఆయనకు సంప్రదాయ స్వాగతం లభించింది. శిరూరుమఠం పట్టపు దేవుళ్లు- రుక్మిణీ, సత్యభామ సహితంగా విఠలుడిని ఊరేగించారు. నెమలి అలంకార రథంపై వేదవర్ధనులను ఊరేగించారు. వేలమంది భక్తులు కదలివచ్చారు. భక్తి తాండవించింది. కృష్ణ జయనాదాలు మిన్నంటాయి. పర్యాయ పీఠాన్ని అధిరోహించే ముందు స్వామీజీ దేశంలోని పవిత్ర ఆలయాలు, మఠాలు సందర్శించి విచ్చేయడం ప్రస్తావనార్హం.

ఆ నలుగురి ఊపిరి తీసిన పొగమంచు

తుమకూరు, న్యూస్‌టుడే : శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనం ముగించుకొని స్వగ్రామాలకు వెనుదిరిగిన భక్తులు ప్రమాదం బారినపడ్డారు. వారు ప్రయాణిస్తున్న క్రూసర్ వాహనం రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒక బాలికతో పాటు నలుగురు అయ్యప్ప భక్తులు అక్కడికక్కడే మృతిచెందగా ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్ఘటన తుమకూరు తాలూకు కోరా పోలీసుస్టేషన్ పరిధిలోని వసంత నరసాపురం సమీపంలో 48వ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకొంది.

నుజ్జునుజ్జయిన క్రూసర్ వాహనం ముందుభాగం

మృతులు వీరే: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారు కొప్పళ జిల్లాలోని కుకనూరు, యల్బుర్గి ప్రాంతాలకు చెందిన గవిసిద్ధప్ప(40), మారతప్ప(35), వెంకటేశప్ప(30), సాక్షి(7)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ప్రశాంత్, ప్రవీణ్‌కుమార్, రాజప్ప, ఉలగప్ప, రాజేష్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు ఏడుగురు తుమకూరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల కిందట 11మంది అయ్యప్ప స్వాములు కొప్పళ జిల్లా నుంచి శబరిమలైకు క్రూసర్ వాహనంలో బయలుదేరి వెళ్లారు. అక్కడ అయ్యప్ప స్వామి దర్శనం అయ్యాక తిరుగు ప్రయాణంలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకొంది.

పొగమంచే కారణం : వసంత నరసాపురం పారిశ్రామిక ప్రాంతంలోని బెల్లావి క్రాస్ వద్ద పొగమంచు కారణంగా రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీ..క్రూసర్ వాహనచోదకుడికి కనిపించక ఢీకొట్టటంతో ఈ ప్రమాదం సంభవించింది. క్రూసర్ ముందు భాగం నుజ్జు నుజ్జయింది. ఈ ఘోర దుర్ఘటనతో జాతీయ రహదారిపై వాహనాలు కిలో మీటర్ల మేర నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ నెలకొంది. విషయం తెలియగానే కోరా పోలీసుస్టేషన్ అధికారులు, సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని క్రూసర్ వాహనంలో చిక్కుకొన్న మృతదేహాలను వెలికితీసి జిల్లా ఆస్పత్రిలోని శవాగారానికి తరలించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ట్రాఫిక్‌లో చిక్కుకొన్న వాహనాలను చక్కదిద్దారు. ఈ సందర్భంగా కోరా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాద స్థలానికి జిల్లా ఎస్పీ కె.వి.అశోక్, అదనపు ఎస్పీ గోపాల్, డీఎస్పీ చంద్రశేఖర్ వెళ్లి పరిశీలన జరిపారు.

తుమకూరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

లండన్ కన్నా.. బెంగళూరు మిన్న!

ఉద్యోగులకు బెంగళూరే ఉత్తమమనే భావన అబ్బురమే..

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : లండన్‌లో వార్షిక వేతనం రూ.1.3 కోట్ల కన్నా.. బెంగళూరులో రూ.45 లక్షలతోనే జీవితం సంతోషంగా ఉందని గూగుల్ ఇంజినీరు వైభవ్ అగర్వాల్ పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. లండన్‌లో అద్దెలు, పన్నులు, ఇతర ఖర్చులో పోను మిగిలేది ఏమీ ఉండదన్నారు. మన పనులు మనం చేసుకోవడం తప్పనిసరి అని గుర్తు చేశారు. బెంగళూరులో పనిమనుషులు, తక్కువ ఖర్చుతో విలాసవంతమైన జీవితాన్ని గడిపినా, కొంత నగదు ఆదా చేసుకోవచ్చని గణాంకాలతో సహా వివరించారు. నాణ్యత కలిగిన జీవనశైలి లండన్‌లో దక్కుతున్నా.. లగ్జరీ, కంఫర్ట్ కోసం బెంగళూరు ఉత్తమమని తేల్చారు.

దంత వైద్య విద్యార్థిని ఆత్మహత్య

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని ఓ ప్రైవేట్ దంత వైద్య కళాశాలలో చదువుతున్న యశస్విని (23) అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని సంబంధిత పోలీస్ అధికారులు వెల్లడించారు. జయనగరలోని ఆమె ఇంటి పడకగదిలో ఉరేసుకుని గురువారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. కళాశాల యజమాన్య వేధింపులు భరించలేకే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు ఈ సందర్భంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళాశాలలో ఆమె దంత వైద్య విద్య నాల్గో సంవత్సరం చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పారిశ్రామిక ప్రగతికి ముందడుగు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిర్మలానందనాథ్‌స్వామి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె, మంత్రి చెలువరాయస్వామి తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఒక్కలిగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే 1993 నాటి తరహాలో మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన పరిస్థితులు తలెత్తుతాయని ఆదిచుంచనగిరి మఠాధిపతి డాక్టర్ నిర్మలానందనాథ్‌స్వామి స్పష్టం చేశారు. బెంగళూరు ప్యాలెస్ మైదానంలో శుక్రవారం 'ఫస్ట్ సర్కిల్' పేరిట ఏర్పాటు చేసిన పారిశ్రామిక ఒక్కలిగర ఎక్స్‌పో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సామాజిక వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు, రాజకీయ ప్రాధాన్యానికి పెద్ద పీట వేయాలని సూచించారు. పారిశ్రామికంగా ఎదగడానికి ఉత్సాహమివ్వాలన్నారు. ఇప్పటికే ఉన్న కొద్దిపాటి అవకాశాలను అందుకుని పారిశ్రామిక ప్రగతికి ముందడుగు వేస్తున్న వారిని ప్రశంసించారు. కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె మాట్లాడుతూ దేశ ప్రజలకు ఎక్కువ ఉపాధి చూపించే వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామికరంగం వైపు అందరూ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని యువ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగం 55 శాతం ఉపాధి కల్పిస్తుంటే తరువాత స్థానం చిన్నతరహా పరిశ్రమలదేన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనసభ్యులు జీటీ దేవేగౌడ, శరత్‌బచ్చేగౌడ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

ఇరువర్గాల ఘర్షణపై ఆరు కేసుల నమోదు

◆ 26 మందిని అరెస్టు చేశాం ◆ ఐజీపీ హర్ష వెల్లడి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిలో ఈనెల 1న జరిగిన ఇరువర్గాల ఘర్షణ, అల్లర్లు, అంగరక్షకుల కాల్పులకు సంబంధించి మొత్తం ఆరు కేసులు నమోదయ్యాయి. నిబంధనల ప్రకారం విచారణ జరుగుతోంది. నగరంలో శాంతిభద్రతలు నియంత్రణలో ఉన్నాయని బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష వెల్లడించారు. శుక్రవారం ఐజీపీ విలేకరులతో మాట్లాడారు. కాల్పుల్లో మృతిచెందిన రాజశేఖర్ సోదరుడు ఈశ్వర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఘటనపై బ్రూస్‌పేటె పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు. జనవరి 2న చానాళ్ శేఖర్ బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. 11 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. బ్యానర్ తొలగింపుపై వాల్మీకి వర్గానికి చెందిన టి.లోకేష్ జనవరి 3న ఫిర్యాదు చేయగా డీసీఆర్ఐ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం తరపున నగర డీఎస్పీ చంద్రకాంత్ నందారెడ్డి గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో జనవరి 4న ఫిర్యాదు చేయగా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారని ఐజీపీ వివరించారు. గాలి జనార్దన్‌రెడ్డి బళ్లారి ట్రాఫిక్ సీఐ అయ్యనగౌడ పాటీల్‌కు జనవరి 5న ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్, ఇతర సెక్షన్లు కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వాల్మీకి సముదాయానికి చెందిన నాగరాజ్ డీసీఆర్ఐ పోలీస్ స్టేషన్‌లో జనవరి 6న ఫిర్యాదు చేయడంతో బీఎన్ఎస్, ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష

ఇప్పటికే 26 మంది అరెస్టు

ఇరువర్గాల ఘర్షణలో వీడియో చిత్రాలను పరిశీలించి ఇప్పటికే 26 మందిని అరెస్టు చేసి జైలుకు పంపాం. భవిష్యత్తులో బళ్లారిలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. బళ్లారి జిల్లా ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉండటంతో ప్రత్యేక దృష్టి పెట్టాం. నగరంలో హోటళ్లు, లాడ్జిలపైనా కన్నేసి ఉంచినట్లు చెప్పారు. నగరంలో కొత్తగా స్థిరపడిన వారి వివరాలు కూడా సేకరిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన వారిని అరెస్టు చేయడానికి వీడియోలను పరిశీలిస్తున్నాం. ఇప్పటికే పోలీసులు 193 ఇళ్లకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం వారు అందుబాటులో లేకపోవడంతో వెనుతిరిగి వచ్చారు. బళ్లారి నగరంలో శాంతిభద్రతలు నియంత్రణలో ఉన్నాయన్నారు. నగరంలో మట్కా, పేకాట తదితర అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. బళ్లారి జిల్లాతో పాటు విజయనగర, కొప్పళ, రాయచూరు జిల్లాల ఎస్పీలతో సమావేశమైనట్లు ఐజీపీ వివరించారు.

'జిల్లాలో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తాం'

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో మట్కా, పేకాట, క్లబ్బులు, అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అనుమతించబోమని జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డా.సుమన్ పెన్నేకర్ పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు. తన కార్యాలయంలో శుక్రవారం ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. పోలీసు ప్రయోజిత కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. ఆదేశాలను తప్పకుండా అమలు చేయాలని గట్టిగా హెచ్చరించినట్లు పోలీస్ వర్గాల ద్వారా తెలిసింది. సబ్ డివిజన్లలో కేసులు, ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్ పరిధిపై సమాచారం సేకరించారు. జిల్లాలో ప్రకృతి వనరులు ఉన్నాయి. వాటిని దుర్వినియోగం చేసుకోవడం చాలా తప్పు అవుతుంది. ఇష్టారాజ్యంగా మట్కా, పేకాట, క్లబ్బులు నిర్వహణతోపాటు అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని తెలిసింది. ఇలాంటివి ఎట్టి పరిస్థితిల్లో ఉపేక్షించవద్దని గట్టిగా సూచించారు. జిల్లాలో మట్కా, పేకాట వంటి అనేక కేసులు నమోదయ్యాయి. కేవలం అంకెలు మాత్రమే కాదు. అంకెలకు బదులుగా జూదాలను నియంత్రణ చేయడం చాలా ముఖ్యమన్నారు. పోలీసులు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే తాను సహించబోనని చెప్పినట్లు తెలిసింది. జిల్లాలో అక్రమాలు పరిమితికి మించి జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఇటీవల భాజపా నగరంలో ఆందోళన నిర్వహించిందని, ఇలాంటి వాటిని అరికట్టాలని పోలీసులకు సూచించారు.

జిల్లా పోలీస్ అధికారి డా.సుమన్ పెన్నేకర్

ముఖ్యమంత్రి వరకు వెళ్లింది

జిల్లాలో జరుగుతున్న మట్కా, పేకాట, ఇతర అక్రమాల వ్యవహారం ముఖ్యమంత్రి వరకు తెలిసింది. ఇందులో ఉన్నత పోలీస్ అధికారులు పాల్గొన్నారని ముఖ్యమంత్రికి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. బళ్లారి జిల్లాలో రెండు వర్గాల నడుమ తలెత్తిన ఘర్షణను నియంత్రణ చేయడానికి ఉన్నత పోలీస్ అధికారులను పంపారనేది పేరు మాత్రమే.. జిల్లాలో అక్రమాలను నియంత్రణ చేయడానికి కూడా వచ్చినట్లు గుర్తించాలన్నారు. అనంతరం ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన వివరాలను ఎస్పీ సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

రంగంలోకి దిగిన ఎస్పీ

ఘటనా స్థలంలో ఏఎస్పీ నవీన్‌కుమార్, డీఎస్పీ చంద్రకాంత్ నందారెడ్డి నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ డా.సుమన్ పెన్నేకర్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం సిరుగుప్ప రహదారి హవంబావిలోని మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి నివాసం ముందు ఘర్షణ, అల్లర్లు, కాల్పులు జరిగిన ప్రదేశాన్ని నూతన ఎస్పీ డా.సుమన్ పెన్నేకర్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో ఎస్పీ మాట్లాడారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలీస్ అధికారులతో నగరంలో శాంతిభద్రతలు, నేరాలు నియంత్రణ తదితర వాటిపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. బ్యానర్ల తొలగింపు ఘటనపై బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్‌లో ఆరు కేసులు నమోదయ్యాయి. విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే 26 మందిని అరెస్టు చేశామని, మిగిలిన వారిని అరెస్టు చేయడానికి వీడియోలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై పూర్తి సమాచారం సేకరిస్తున్నాం. త్వరలో అన్నింటికి సమాధానం చెబుతామన్నారు.

వెనెజువెలాపై దాడికి నిరసన

గంగావతి: వెనెజువెలాపై అమెరికా దాడిని గంగావతిలో శుక్రవారం సీపీఎం కార్యకర్తలు నిరసించారు. శ్రీకృష్ణదేవరాయ కూడలిలో అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా కార్యదర్శి నిరుపాది బెణకల్, మంజునాథ్ డగ్గి, కృష్ణప్ప నాయక్, రమేశ్, ఇమామ్, హుసేన్, రవి అక్కి రొట్టి, నాగరాజ్ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా..

ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, జనవరి 10న), రేపు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

నేడు సంక్రాంతి పురస్కారాల ప్రదానం

జయంతి జయప్రకాష్‌గుప్త

సెల్వమణి

గాదెప్ప

నాగరాజు

మఠం గురుప్రసాద్

శ్రీజారెడ్డి

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: బళ్లారి సాంస్కృతిక వ్యవహారాల సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతన ఆంగ్లసంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకుని సంక్రాంతి పురస్కారాల ప్రదానం, నాటకోత్సవం తదితర కార్యక్రమాలను జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు శీలా బ్రహ్మయ్య, అధ్యక్షుడు యశ్వంత్‌రాజ్ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ రంగంలో మేయర్ గాదెప్ప, ధార్మిక రంగంలో సెల్వమణి, భాషా సాంస్కృతిక విభాగంలో నాగరాజు, జ్యోతిష విభాగంలో మఠం గురుప్రసాద్, ధార్మిక, సమాజసేవలో ప్రముఖ లెక్కపరిశోధకుడు జయంతి జయప్రకాష్ గుప్త, కళావిభాగంలో నృత్యాచార్యిణి శ్రీజారెడ్డిలకు సంక్రాంతి పురస్కారాలను అందజేస్తామన్నారు. కళాంజలి కళాబృందంతో అయ్యప్ప స్వామి మహత్యం భక్తి ప్రధాన నాటక ప్రదర్శన, సంగీత గానాలాపన, నృత్య ప్రదర్శనలు ఏర్పాటుచేశామన్నారు. గత ఐదున్నర దశాబ్దాల నుంచి సంఘం ఆధ్వర్యంలో ఉభయ భాషల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కళాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ఆరేళ్ల నుంచి వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందించాం. ఈ ఏడాది నుంచి సంక్రాంతి పురస్కారాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సంఘం పదాధికారులు, సభ్యులు, కళాకారులు, కళాప్రియులు పాల్గొనాలని కోరారు.

చెట్టును ఢీకొన్న కారు-ఒకరి దుర్మరణం

ప్రమాద స్థలంలో మంజునాథ్ మృతదేహం

హొసపేటె, న్యూస్‌టుడే: చోదకుడి అదుపుతప్పిన కారు చెట్టును ఢీకొనడంతో ముందు సీట్లో కూర్చొన్న మంజునాథ్(36) అనే యువకుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. చోదకుడు రవికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన శుక్రవారం వేకువజామున పట్టణ పరిధి భట్రహళ్లి ఆంజనేయ ఆలయం వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశ్‌నగర్‌కి చెందిన స్నేహితులు మంజునాథ్, రవి రైల్వేస్టేషన్ నుంచి కారులో స్వస్థలం బయల్దేరుతుండగా, అదుపుతప్పిన కారు చెట్టును బలంగా ఢీకొంది.

బళ్లారి అమ్మాయి.. విజయవాడలో అదృశ్యం

విజయవాడ, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువతి విజయవాడలో అదృశ్యమైంది. సీసీ కెమెరాల సాయంతో గంటల వ్యవధిలోనే పోలీసులు ఆమె ఆచూకీ కనుగొన్నారు. సేకరించిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన అతను తన భార్య, కూతురు, బంధువులతో కలిసి శుక్రవారం టూరిస్ట్ బస్సులో విజయవాడ చేరుకున్నారు. కనకదుర్గమ్మ దర్శనం అనంతరం మధ్యాహ్నానికి వీఎంసీ సమీపంలోని హోల్డింగ్ ఏరియాకు చేరుకుని భోజనం చేశారు. ఆ సమయంలో అతని కుమార్తె అక్కడి నుంచి జారుకుంది. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కృష్ణలంక పోలీసులను ఆశ్రయించారు. సీసీ కెమెరాల సాయంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు యువతి బస్ స్టేషన్ వైపునకు వెళ్లినట్లు నిర్ధారించుకున్నారు. ఆమె తిరుపతి బస్ ఎక్కినట్లు బస్ స్టేషన్‌లోని కెమెరాల సాయంతో గుర్తించారు. ఆ బస్సు డ్రైవర్‌కు ఫోన్ చేశారు. బస్సు శ్రీకాళహస్తి పరిసరాల్లో ఉన్నట్లు తెలుసుకున్నారు. అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బస్సు వద్దకు వెళ్లి యువతిని స్టేషన్‌కు తరలించారు. యువతి తల్లిదండ్రులు శ్రీకాళహస్తి బయలుదేరారు. ఆమెకు ఫేస్‌బుక్ ద్వారా పరిచయమై తిరుపతిలో ఉంటున్న యువకుడిని కలిసేందుకు తల్లిదండ్రుల కళ్లుగప్పి వెళ్లినట్లు సమాచారం.

బాల్య వివాహాల నివారణే లక్ష్యం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లిడ్కర్ మండలి అధ్యక్షుడు ముండరగి నాగరాజు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు వారి సర్వతోముఖాభివృద్ధికి ఆటంకం. బాల్య వివాహ రహిత భారత దేశం సాధించడానికి ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజ్ పిలుపునిచ్చారు. ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పంచాయతీ నజీర్ సభాభవనంలో ఏర్పాటు చేసిన జాతీయ గీతం, వికసిత భారత్ జీ రామ్ జీ, వందేమాతరం, బాల్య వివాహ రహిత భారతదేశం అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో మహిళలు, పిల్లలు పోషకాహార లోపంతో బాధపడకూడదనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పోషణ్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పథకం జిల్లాలో చివరి వ్యక్తికి కూడా చేరాలన్నారు. భారత ప్రభుత్వ కర్ణాటక సమాచార శాఖ అదనపు డైరెక్టర్ రవీంద్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను వివరించారు. మేయర్ పూజారి గాదెప్ప పౌష్టికాహారం నివారణపై మాట్లాడారు. అధికారి శృతి మాట్లాడుతూ శుక్రవారం నుంచి మూడు రోజులు పాటు జరిగే అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు కరిష్మాపంత్, మధు, శ్వేత శర్మ, సురేశ్, దర్శన్, మాధవనంద, ప్రదీప్, వీరేంద్రకుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

నూతన ఐజీపీ, ఎస్పీలకు సీఎం, డీసీఎం దిశానిర్దేశం

బళ్లారి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ బెంగళూరు నుంచి విజయపురకు హెలికాప్టర్‌లో వెళ్తూ.. మార్గమధ్యలో సండూరు తాలూకా తోరణగల్లు సమీపంలోని జిందాల్ విమానాశ్రయంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష, జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్, ఎస్పీ డా.సుమన్ పెన్నేకర్, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, సండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణ, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ ప్రత్యేకంగా ఐజీపీ డా.పి.ఎస్.హర్ష, ఎస్పీ డా.సుమన్ పెన్నేకర్‌తో మాట్లాడారు. జనవరి 1న జరిగిన ఘర్షణ, అల్లర్లు, కాల్పుల అనంతరం బళ్లారి శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయి. ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలు, భద్రత గురించి అడిగి తెలుసుకున్నారు. బళ్లారిలో ఇక ముందు మట్కా, పేకాట, అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు, గంజాయి తరలింపు, తదితర అక్రమాలకు తావులేకుండా చూడాలి. జిల్లాలో ఏ లోపం జరిగినా.. ఐజీపీ, ఎస్పీనే వివరణ కోరతాం. మీరే బాధ్యత వహించాలని గట్టిగా సూచించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఏరికోరి గతంలో ముఖ్యమంత్రి నిఘా విభాగంలో పనిచేసిన ఐపీఎస్ అధికారి డా.పి.ఎస్.హర్షను ఐజీపీగా నియమించడం, కొడగు, దక్షిణ కన్నడ జిల్లాల్లో అక్రమాలపై ఉక్కుపాదం మోపిన ఎస్పీ డా.సుమన్ పెన్నేకర్‌ను నియమించారు. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతు లేకుండా ముఖ్యమంత్రి ఎంపిక చేయడంతో బళ్లారిలో అక్రమాలు నివారించడానికి అనుకూలంగా మారింది. జిందాల్ విమానాశ్రయానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తే జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు వాలిపోయేవారు. శుక్రవారం వారు వచ్చినా జిల్లాకు చెందిన సండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణ మినహా ఎవరూ కనిపించలేదు. ఎమ్మెల్యేలు నారా భరత్‌రెడ్డి, బి.నాగేంద్ర, గణేష్, బి.ఎం.నాగరాజు తదితరులు కనిపించకపోవడం గమనార్హం.

జిందాల్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

వివాహం చేయలేదని తండ్రినే కడతేర్చాడు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: తనకు వయస్సు పైపడుతున్నా వివాహం చేయలేదని తండ్రితో తగాదా పెట్టుకొన్న తనయుడు ఏకంగా అతన్ని హత్య చేసిన సంఘటన హొసదుర్గం తాలూకా అత్తిఘట్ట గ్రామంలో జరిగిందని పోలీసులు తెలిపారు. శుక్రవారం వారు తెలిపిన వివరాల మేరకు.. హత్యకు గురైన వ్యక్తిని సణ్ణనింగప్ప (65)గా గుర్తించగా నిందితున్ని అతని కుమారుడు నింగరాజు (35)గా తెలిపారు. సణ్ణనింగప్ప మొదటి భార్య మృతి చెందిన తర్వాత రెండో వివాహం చేసుకొన్నారు. మొదటి భార్యకు కుమారుడు, కుమార్తె ఉండగా ఇద్దరికీ వివాహం చేశారు. నింగరాజు రెండో భార్య కుమారుడు. వ్యవసాయం చేస్తున్న నింగరాజు వివాహం చేయాలని పలుసార్లు విజ్ఞప్తి చేసినా తండ్రి పెడచెవిన పెట్టడంతో ఇద్దరూ తగాదా పడుతుండేవారు. బుధవారం రాత్రి కూడా ఇద్దరూ ఇదే విషయంపై కొట్లాడుకొన్నారు. రాత్రి సణ్ణనింగప్ప నిద్రుస్తుండగా నింగరాజు ఇనుప చువ్వతో తండ్రిని చితకబాదాడు. తీవ్రంగా గాయపడిన సణ్ణనింగప్పను అతని భార్య హొసదుర్గం తాలూకా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా గురువారం రాత్రి ఆసుపత్రిలో చివరి శ్వాస వదిలాడు. హొసదుర్గం పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

జల్‌జీవన్ మిషన్ పనుల పరిశీలన

గోనూరు గ్రామంలో మురుగునీటి కాలువను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఆకాశ్

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేందుకు చేపట్టిన జల్‌జీవన్ మిషన్ తాగునీటి అభివృద్ధి పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈవో డాక్టర్ ఆకాశ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన దొడ్డసిద్ధవ్వనహళ్లి, గోనూరు, జెన్‌కోటె, సిద్ధాపురం, మానంగి, ఇంగళదాళ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు తాగునీరు ఎంతో ముఖ్యమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు సూచించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సమస్యలపై చర్చించారు. ఆయన వెంట గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ఈఈ అమరనాథ్, ఏఈఈ శివమూర్తి, టీపీఈవో రవి కుమార్ ఉన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ఎ॥ & కమర్షియల్ 37ఎ॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

JOBS

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

SECURITY GUARDS

Gunman (Ex Servicemen) Urgenlty Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun License Must. 12 Hours Duty, Rs. 40000/- + PF + Insurance. Age Below 55 years. Ph: 8297910885.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అనుమతి లేకుండా బ్యానర్లు కట్టొద్దు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి పట్టణంలో పురసభ అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దని పురసభ ముఖ్యాధికారి బి.మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా కట్టిన బ్యానర్లను తొలగిస్తున్నాం. ఇక ముందు అనుమతి లేకుండా కడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

గాంధీ పేరు ప్రస్తావించే నైతికత మీకెక్కడిది?

కాంగ్రెస్‌పై మాజీ మంత్రి బి.శ్రీరాములు ధ్వజం

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వికసిత భారత్ జీ రామ్ జీగా మార్పు చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ గందరగోళం సృష్టించి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపించారు. శుక్రవారం స్థానిక సిరుగుప్ప రహదారి హవంబావిలోని గ్లాస్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పించడానికి వికసిత భారత్ జీ రామ్ జీ పథకం అమలు చేశారన్నారు. జాబ్ కార్డుల పేరుతో ఇందులో కూడా భారీ అవినీతి జరిగింది. ఉపాధి పథకం 100 రోజులకు బదులుగా 125 రోజులకు పెంచింది. ఉపాధి హామీ డబ్బును మధ్యవర్తులకు వెళ్లకుండా నేరుగా లబ్ధిదారుడి ఖాతాలోకి చెల్లిస్తున్నారని తెలిపారు. కూలి డబ్బును కూడా పెంచారు. ఇప్పుడు అభివృద్ధి చెందిన భారతదేశం కావడంతో ఉపాధి హామీ పేరును మార్చారన్నారు. దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ మాత్రమే ఆరోపిస్తోందన్నారు. గాంధీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారు. ప్రస్తుతం నకిలీ గాంధీలు డబ్బును దోచుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. గాంధీజీ పేరును ప్రస్తావించడంలో నైతికత లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును కళంకం చేయడానికి కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ రహిత దేశంగా మారుతుందన్నారు. హుబ్బళ్లిలో ఒక మహిళను వివస్త్రను చేసి చితకబాదారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మాజీ ఎమ్మెల్యేలు గాలి సోమశేఖర్‌రెడ్డి, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు

సాక్ష్యాలు నాశనం చేయడానికి ప్రయత్నం

ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ఆరోపణలు

బళ్లారి, న్యూస్‌టుడే: బ్యానర్ అల్లర్ల సంఘటనలో మృతిచెందిన రాజశేఖర్ మృతదేహాన్ని మట్టిలో పూడ్చకుండా..సాక్ష్యాలను నాశనం చేయడానికి దహనం చేశారని మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. సిరుగుప్ప రహదారిలోని హవంబావిలోని నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్మశానవాటికలో దహనం చేయడంపై సిబ్బంది, కుటుంబసభ్యులు సంభాషణ వీడియోలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. చట్టం ప్రకారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. దానిని దహనం చేయాలా లేదా ఖననం చేయాలా అని కుటుంబసభ్యులు నిర్ణయిస్తారు. రఘు అనే యువకుడు సోముతో ఫోన్ చేసి మాట్లాడుతూ శ్మశానవాటికలో తండ్రి సమాధి వద్ద ఉన్న ప్రదేశాన్ని శుభ్రం చేయాలని చెప్పారు. కొద్దిసేపటికే అదే యువకుడు సోముకు ఫోన్ చేసి ఎమ్మెల్యే సూచనల మేరకు మృతదేహాన్ని దహనం చేయాలని చెప్పాడు. ఘటన జరిగి 9రోజులు గడిచినా ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సంఘటనకు సంబంధించి ఇప్పటి వరకు ఒక ప్రైవేట్ గన్‌మెన్‌ను మాత్రమే అరెస్టు చేశారని తెలిపారు. ఈ కాల్పులు భరత్‌రెడ్డి సమక్షంలోనే జరిగినప్పటికీ ఇప్పటివరకు భరత్‌రెడ్డిని అరెస్టు చేయలేదన్నారు. డీకే శివకుమార్ భరత్‌రెడ్డి తరపున శాంతిదూతగా వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎమ్మెల్యేకు అండగా నిలిచిందని ఆరోపించారు. ఎమ్మెల్యే రెండున్నర సంవత్సరాలుగా చేస్తున్న అక్రమాల వెనుక ఏఎస్పీ, డీఎస్పీలు ఉన్నారని తెలిపారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలి. ఐజీపీ, ఎస్పీలు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీరాములు, సోమశేఖర్‌రెడ్డి వద్ద ప్రైవేట్ గన్‌మెన్‌లు లేరు. మేము అధికారులకు మరో రెండు రోజులు సమయం ఇస్తాం. అరెస్టులు చేయకపోతే మా తదుపరి పోరాటం నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.



విలేకరులకు వివరాలుచూపుతున్న ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి

గుత్తేదారుపై చర్యకు పౌరకార్మికుల డిమాండ్

గంగావతి,న్యూస్‌టుడే: తమ సంఘం ఉపాధ్యక్షునిపై దాడిచేసిన గుత్తేదార్ ఎం.ఆర్ వెంకటేశ్‌పై చర్య తీసుకోవాలని గంగావతి నగరసభ పౌరకార్మికులు డిమాండ్ చేశారు. వారు శుక్రవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సఫాయి కర్మచారి కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.రఘు కొప్పళ పర్యటన సమయంలో గంగావతి ప్రయాణ ప్రాంగణం కార్మికులు సమస్యను ఆయన దృష్టికి తెచ్చారన్న కోపంతో ఉపాధ్యక్షుడు హనుమంతప్ప హులిహైదర్‌పై దాడి చేశారన్నారు. కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తున్న సంఘం ప్రతినిధులను అణగదొక్కాలనుకుంటే సహించేది లేదన్నారు. ఈ గుత్తేదారును బ్లాక్‌లిస్ట్‌లో ఉంచాలన్నారు. ప్రతినిధులు విజయ్ దొరరాజు, పరశురాం, మాయమ్మ, గిడ్డప్ప, కేశవనాయక్ పాల్గొన్నారు.

గంగావతిలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న పౌరకార్మికులు

ఆదర్శనీయం.. సిద్ధలింగ శివాచార్య స్వామి సేవలు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ఉజ్జయిని జగద్గురు దివంగత సిద్ధలింగ శివాచార్య స్వామి నాడు ముందుచూపుతో అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శంగా ఉన్నాయని బసవభూషణ స్వామి పేర్కొన్నారు. నాగరహాళ్ గ్రామంలో ఆయన 90వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నేతృత్వం వహించి స్వామి మాట్లాడారు. వీరశైవ విద్యావర్ధక సంఘం ప్రారంభానికి సిద్ధలింగ శివాచార్య స్వామి రూ.5వేలు ఇచ్చారన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యావర్ధక సంఘంలో అనేక మంది పేద, బడుగు, బలహీన వర్గాల వారు చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. నా.మ. మరుళారాధ్య స్వామి, నా.మ.జగదీశ్, అంబణ్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

సిద్ధలింగ శివాచార్య స్వామి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న స్వామీజీ, ఇతర సభ్యులు

ఆసుపత్రిలో సిబ్బందిని నియమించండి

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని శ్రీరామరంగా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సిబ్బందిని నియమించాలని గ్రామస్థులు డిమాండు చేస్తున్నారు. ఈ మేరకు తాలూకా వైద్యాధికారికి రాసిన వినతిపత్రాన్ని కంప్లిలో డాక్టర్ భరత్‌కుమార్‌కు శుక్రవారం సమర్పించారు. గ్రామ రైతు నాయకుడు పి.నారాయణ స్వామి మాట్లాడుతూ గ్రామంలోని ఆసుపత్రికి దేవలాపుర, హంపాదేవన హళ్లి, జవుకు, గోనాళు, మావినహళ్లి, సుగ్గేనహళ్లి తదితర గ్రామాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. తగినంత సిబ్బంది లేక ఇబ్బంది అవుతుందని, సిబ్బందిని నియమించాలన్నారు. గ్రామస్థులు నెట్టెప్ప, దేవరాజ్, శ్రీనివాస్, ఎం.పురుషోత్తం, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ భరత్ కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న శ్రీరామరంగా పురం గ్రామస్థులు

(c) eenadu

బళ్లారి

● బళ్లారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

దుర్గమ్మకు... ధనుర్మాస పూజలు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: నగర ఆరాధ్యదేవత కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం తల్లికి ధనుర్మాస పూజలు వైభవంగా జరిపారు. పుష్పాలు, ఆభరణాలు, నిమ్మకాయలు, రజతకవచంతో అలంకరించారు. సామూహిక కుంకుమార్చన, లలిత సహస్రనామ పఠనం, తదితర పూజలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సెల్వమణి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహ రహిత పంచాయతీకి పురస్కారం

హొసపేటె, న్యూస్‌టుడే: బాల్యవివాహ రహిత గ్రామ పంచాయతీలకు పురస్కార ప్రదానం చేసేందుకు పంచాయతీ అధికారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బాలల సంరక్షణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25వ సంవత్సరంలో బాల్యవివాహ రహిత గ్రామ పంచాయతీ వారు దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు సమర్పణ తరువాత ఎంపిక సమితి సభ్యులు వచ్చి పరిశీలన చేసి నివేదిక అందిస్తారు. ఒక్క బాల్యవివాహం జరగలేదని రుజువైతే అలాంటి పంచాయతీకి వార్షికంగా రూ.25వేల నగదు, ప్రశంసా పత్రం అందిస్తారు. ఈ నెల 17లోగా దరఖాస్తులను సమర్పించాలని అధికారి ఆ ప్రకటనలో కోరారు.

మహనీయుల జయంతుల నిర్వహణపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీసీ మహమ్మద్ ఝుబేర

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా వివిధ మహనీయుల జయంతులను ఆర్భాటంగా నిర్వహించాలని అదనపు జిల్లా పాలనాధికారి మహమ్మద్ ఝుబేర అధికారులకు సూచించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఏడీసీ మొదట అధికారులు, సంఘ సంస్థల సభ్యుల నుంచి వివరాలు సేకరించి మాట్లాడారు. జనవరి 19న జిల్లా ప్రధాన కార్యాలయంలో మహాయోగి వేమన జయంతి, జనవరి 21న అంబిగర చౌడయ్య, 25న సవితా మహర్షి జయంతులను డా.జోళదరాశి దొడ్డన గౌడ రంగమందిరంలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహనీయుల జయంతి సందర్భంగా ప్రత్యేక ఉపన్యాసం ఉండాలన్నారు. కార్యక్రమం ముందు నగరంలో చిత్రపటం ఊరేగింపు, కళాకారుల ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. రంగమందిరం చుట్టూ పరిశుభ్రంగా ఉండాలన్నారు. కన్నడ సాంస్కృతిక శాఖాధికారి నాగరాజు, పోలీస్ అధికారులు, డీడీపీఐ, డీడీపీయూ, ఉద్యానవన శాఖాధికారులతో వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

సర్కారు బడులను మూసేస్తే ఉద్యమమే

ఏఐడీఎస్‌వో ఆధ్వర్యంలో ఆందోళన

నగరంలో ప్రదర్శనగా వస్తున్న ఏఐడీఎస్‌వో సభ్యులు, తల్లిదండ్రులు

బళ్లారి, న్యూస్‌టుడే: 'మా ప్రాణాలను అర్పిస్తాంగాని... కేపీఎస్ - మాగ్నెట్ పథకం కింద రాష్ట్రంలో 40 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయనీయని' ఏఐడీఎస్‌వో రాష్ట్ర కోశాధికారి సుభాష్‌బెట్టద కొప్ప పేర్కొన్నారు. ఏఐడీఎస్‌వో నేతృత్వంలో శుక్రవారం గాంధీభవన్‌లో కేపీఎస్-మాగ్నెట్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన కూలీలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. వాటిని మూసివేస్తే విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మాత్రమే మూసివేయకూడదన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా రవాణా వ్యవస్థ కల్పిస్తామని విద్యార్థులు తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నారు. గుజరాత్‌లో ప్రభుత్వ పాఠశాలలు విలీనం పేరుతో చాలా పాఠశాలలు మూతపడటంతో సుమారు రూ.2.50 లక్షల మంది విద్యార్థులు పాఠశాలకు దూరమయ్యారని విచారం వ్యక్తం చేశారు. 6వ తరగతి నుంచి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ నేర్పించడానికి కేపీఎస్-మాగ్నెట్ ప్రాజెక్టును తీసుకుని వచ్చారు. ఈ ప్రాజెక్టుతో విద్యార్థులకు చదువు దూరం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కర్ణాటక మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, బళ్లారికి చెందిన ప్రముఖ వైద్యుడు డా.గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాలి. మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. పాఠశాలల్లో నెలకున్న మౌలిక సౌకర్యాలు కల్పించకుండా కేపీఎస్-మాగ్నెట్ ప్రాజెక్టు పేరుతో పాఠశాలలను మూసివేస్తున్నారని ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్, యశస్విని పథకం వంటి ప్రభుత్వ పథకాల కారణంగా ఆరోగ్య రంగాన్ని ప్రైవేటీకరణ చేశారని తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలిందన్నారు. విద్యను ప్రైవేటీకరిస్తే పేదలు, రైతులు, కార్మికులు పిల్లలు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఏఐడీఎస్‌వో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపూర్వ మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 60 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 21వేల ప్రభుత్వ పాఠశాల భవనాలు కూలిపోయే స్థితిలో ఉన్నాయి. 7500 పాఠశాలలకు ఏకోపాధ్యాయులు ఉన్నారు. 3500 ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు కూడా మరుగుదొడ్లు లేవు. విద్య, ఆరోగ్య రంగాల్లో భాజపా- కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణేనికి రెండు ముఖాలు అన్న చందంగా ముందుకు వెళ్తున్నాయని ఆరోపించారు. ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఉపాధ్యాయులు ఉప్పర్ నరసన్న ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని వివరించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు సోమశేఖర్‌గౌడ, జిల్లా అధ్యక్షుడు ఈరణ్ణ, కార్యదర్శి కంబళి మంజునాథ మాట్లాడారు. కార్యక్రమం ముందు విద్యార్థులు తల్లిదండ్రులు, సభ్యులు తదితరులు నగరంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, సుంకప్ప, బసవరాజ్, నాగరాజ, హనుమంతయ్య, కుమారప్ప, గాదలింగ, చంద్రశేఖర్, నీలమ్మ, రాము, గాళెప్ప, ఖండప్ప, నాగమ్మ, రుద్రమ్మ, వసంత్, బిసలహళ్లి, బేవినహళ్లి, కక్కబేవినహళ్లి, అమరాపురం, తగ్గినబూదిహాళ్, అసుండి, ఎత్తినబూదిహాళ్, యాళ్పి, బి.గోనాల్, కొర్లగొంది, గుడార్ నగర, హగలూరు, బి.గోనాళు గ్రామాల నుంచి ప్రజలు తరలి వచ్చి మద్దతు పలికారు.

మాట్లాడుతున్న ఏఐడీఎస్‌వో రాష్ట్ర కోశాధికారి సుభాష్ బెట్టద కొప్ప

రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం

ఆర్.హర్షిణి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి విద్యా సాగర ఇంటర్నేషనల్ పాఠశాల నాలుగో తరగతి విద్యార్థిని ఆర్.హర్షిణి రాష్ట్ర స్థాయి 'బ్రెయిన్ ఓ థాన్' పరీక్షలో 94 శాతం మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. బెంగళూరు ప్రైవేటు పాఠశాలల పాలక మండలి సమాఖ్య ఈ నెల 5న ఈ పరీక్ష నిర్వహించింది. విద్యా సంస్థ కార్యదర్శి పి.నాగేశ్వర రావు, ప్రిన్సిపల్ సాయి కిశోర్, ఉపాధ్యాయులు హర్షిణిని అభినందించారు.

వాల్మీకి జాతరను ఘనంగా ఆచరిద్దాం

మాన్వి,న్యూస్‌టుడే: రాజనహళ్లి మహర్షి వాల్మీకి జాతరను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. దావణగెరె జిల్లా హరిహర తాలూకా రాజనహళ్లిలో ఇందుకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 8, 9 రెండు రోజుల పాటు 8వ జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వాల్మీకి గురుపీఠం ప్రసన్నానంద స్వామీజీ విజ్ఞప్తి చేశారు. వాల్మీకి సముదాయ నాయకులు, ప్రముఖులు, పెద్దలతో సమావేశమై జాతర రూపురేఖల విషయమై చర్చించారు. భక్తుల సలహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్‌ను ఘనంగా సత్కరించారు. వాల్మీకి నిగమం అధ్యక్షుడు, ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్, ఎమ్మెల్యే రఘుమూర్తి వాల్మీకి సముదాయం ప్రముఖులు పాల్గొన్నారు.

బి.ఎం.సూగూరు జీపీ అధ్యక్షురాలిగా పీరమ్మ

బి.ఎం.సూగూరు పంచాయతీ అధ్యక్షురాలిగా ఎన్నికైన పీరమ్మతో ఇతర సభ్యులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సిరుగుప్ప తాలూకా బి.ఎం.సూగూరు గ్రామ పంచాయతీ అధ్యక్షురాలిగా పీరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఖాళీ అయిన అధ్యక్ష స్థానానికి శుక్రవారం ఎన్నిక నిర్వహించగా పీరమ్మ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆమె అధ్యక్షురాలిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పవన్‌కుమార్ ప్రకటించారు. పంచాయతీలో మొత్తం 16 స్థానాలు ఉండగా ఇటిగెహాళ్ గ్రామస్థులు సమస్యలు పరిష్కరించాలని రెండు స్థానాల్లో ఎన్నికను బహిష్కరించారు. మిగిలిన 14 స్థానాల్లో సభ్యులు ఉన్నారు. ఉపాధ్యక్షురాలిగా నిర్మల కొనసాగుతారని పంచాయతీ అభివృద్ధి అధికారి వీరన్నగౌడ పేర్కొన్నారు.

శిక్షణ సుధారణ సమితి సభ్యుడిగా కుమార స్వామి

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని మెట్రి గ్రామ యువ నాయకుడు హెచ్.కుమార స్వామిని కంప్లి విధానసభ క్షేత్ర శిక్షణ సుధారణ సమితి ప్రభుత్వ నియామక సభ్యుడిగా నియమితులయ్యారు. పాఠశాలల్లో పిల్లల దాఖలు, హాజరు, తదితర విధులు నిర్వహించనున్నారు.

సింధనూరులో అగ్నిప్రమాదం.. ఏడు దుకాణాలు దగ్ధం

అర్ధరాత్రి ఎగసిపడుతున్న మంటల్ని ఆర్పుతున్న అగ్నిమాపకదళం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు ప్రధాన రహదారి కనకదాస కూడలి సమీపంలోని మటన్ మార్కెట్ వద్ద గురువారం అర్ధరాత్రి ఉన్నపళంగా మంటలు వ్యాపించి ఏడు చిన్నపాటి దుకాణాలు దగ్ధమయ్యాయి. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో దుకాణాలు అంటుకుపోయి మంటలు ఎగిసిపడుతుండటం చూసిన జనం పోలీసులు, అగ్నిమాపకదళానికి కబురు పెట్టారు. వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపకదళం తెల్లవారుజాము వరకూ ప్రయత్నించి మంటల్ని ఆర్పింది. ప్రధాన రహదారిని ఆనుకుని ఫ్యాన్సీ, దుస్తులు, టైర్లు విక్రయించే దుకాణాలు ఉన్నాయి. షట్టర్లు తెరవకుండానే లోపలున్న సరకులు మొత్తం మంటలకు కాలి బూడిద అయ్యాయి. దుకాణాల వెనక ప్రాంతంలో నివాస భవంతులు ఉన్నాయి..ఎగిసిపడుతున్న మంటల్ని చూసి అక్కడి జనం భయభ్రాంతులయ్యారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

చదరంగంలో విద్యార్థుల ప్రతిభ

చదరంగంలో గెలుపొందిన స్మరణికలతో విద్యార్థులు, గురువులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: చదరంగంలో విద్యార్థులు ప్రతిభ కనబర్చి గెలుపొందారని శిక్షకుడు నాగరాజ్ పేర్కొన్నారు. పట్టణంలోని నీలకంఠేశ్వర ఆలయ ప్రాంగణంలో రెండు రోజులపాటు 16 సంవత్సరాలలోపు విద్యార్థులకు చదరంగ పోటీల్లో నిర్వహించినట్లు చెప్పారు. పోటీలకు బళ్లారి, రాయచూరు, కొప్పళ, సరిహద్దున ఆంధ్ర ప్రాంతం నుంచి 300 మంది విద్యార్థులు హాజరవగా, సిరుగుప్పకు చెందిన బ్రిలియెంట్ విక్టోరి అకాడమీ విద్యార్థులు యూబీ, యు-10 విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు 20 విద్యార్థులు గెలుపొంది స్మరణికలు, ప్రమాణపత్రాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులను అతిథుల చేతుల మీదుగా సన్మానించారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏ.పి

O.S.No. 451/2021

పసుల పెద్ద లింగమయ్య ...వాది

V/S

కె.శరభయ్య S/o కె.సిద్దప్ప R/o న్యూ ధారోజి, సుందర్ తాలుక్, బళ్లారి జిల్లా, కర్ణాటక. ...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాలోని ప్రతివాదికి పై కోర్టు వారు దావా సమను పంపినప్పటికి ముట్టనందున పై కోర్టు వారు ప్రతివాది అయిన మీకు 23-01-2026వ తేదీన ఉ॥ 10.30 గం॥లకు మీరు గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల మీ పరోక్షముగా దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 23-01-2026, కోర్టువారి ఉత్తర్వు మేరకు

S.N.Rajeswara Reddy, వాదిపరం అడ్వకేటు, నంద్యాల. సెల్: 9949346668

ఆకట్టుకున్న కళా సౌరభం

దేవి వేషధారణలో బాలికలు

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: శ్రీరామనగర్ శ్రీవిద్యా నికేతన్ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా రెండు రోజులపాటు జరిగిన కళా సౌరభం ఆకట్టుకుంది. బుధవారం రాత్రి పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి ఏడో తరగతి వరకు, గురువారం రాత్రి 8, 9 తరగతి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. దేవతలు, మహనీయుల వేషధారణ, యక్షగాన ప్రదర్శన, జానపద నృత్యాలు తదితర ప్రదర్శనలు జరిగాయి. విద్యా సంస్థ అధ్యక్షుడు నెక్కంటి సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలి. మానవతా విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. సంస్థ నిర్దేశకుడు హెచ్.కె.చంద్రమోహన్, అఖిల భారత బియ్యం యజమానుల సమాఖ్య ఉపాధ్యక్షుడు ఎన్.ఆర్.శ్రీనివాస్, గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శాంతప్ప, నాయకులు మన్నె కృష్ణమూర్తి, చెన్నుపాటి ప్రభాకర్, దామోదర రావు, డి.ఆర్.ప్రసాద్, చిలుకూరి వెంకటరామకృష్ణ, నెక్కంటి సత్యనారాయణ, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల యక్షగాన ప్రదర్శన

వివిధ మహనీయులు, దేవతల వేషధారణలో విద్యార్థులు

16న పురసభ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

కారటగి, న్యూస్‌టుడే: కారటగి పురసభ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక 16న జరగనుంది. ఆ రోజు ఉదయం నామపత్రాల స్వీకరణ, మధ్యాహ్నం ఎన్నిక జరగనుందని అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొక్కజొన్న రాశికి నిప్పు .. రూ.4 లక్షల నష్టం



మొక్కజొన్న కంకుల రాశికి అంటుకున్న మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు

హొసపేటె, న్యూస్‌టుడే: పొలంలో నిల్వ చేసిన మొక్కజొన్న కంకుల రాశికి నిప్పంటుకుని కాలిబూడిదైన ఘటన హొసపేటె తాలూకా గరగలో శుక్రవారం ఉదయం జరిగింది. రూ.4 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయారు. ఆ ప్రాంతానికి చెందిన రైతు సంజీవప్ప మొన్ననే మొక్కజొన్న కంకులను విడిపించి, పొలంలో నిల్వచేశారు. బేరం కుదిరితే మరో రెండు రోజుల్లో వాటిని విక్రయించాలనుకున్నారు. అంతలో ఆకస్మికంగా నిప్పంటుకుని కాలిబూడిది కావడంతో బాధిత రైతు లబోదిబోమంటున్నారు. స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేలోగా తీవ్ర నష్టం వాటిల్లింది. మరియమ్మనహళ్లి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

09-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1606.15	1624.46
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,292	9,390
నీటి నిల్వ (టి.ఎం.సి)	30.589	74.743

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

'నాతో జడ్పీ ఎన్నికల్లో పోటీ చేయగలవా?'

ఎమ్మెల్సీకి ప్రాధికార అధ్యక్షుడు బాబూగౌడ సవాల్

ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడకు సంఘీభావం చాటుతున్న బాబూగౌడ, ఇతర అనుచరులు

సింధనూరు, న్యూస్‌టుడే: త్వరలో జరిగే జడ్పీ ఎన్నికల్లో ఏ క్షేత్రంలోనైనా పార్టీ చిహ్నం లేకుండా మనిద్దరం పోటీ చేద్దాం.. నువ్వు గెలిస్తే నేను నా నగరాభివృద్ధి ప్రాధికార అధ్యక్ష పదవిని వదిలేసుకుంటా..నేను గెలిస్తే నీ ఎమ్మెల్సీ పదవిని వదులుకుంటావా..అని శుక్రవారం ఎమ్మెల్యే తనయుడు, నగరాభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు బాబూ గౌడ బాదర్లి ఎమ్మెల్సీ బసనగౌడకు సవాల్ విసిరారు. ఈ నెల అయిదున ప్రయాణ ప్రాంగణంలో విద్యార్థుల ఉచిత బస్సులు విడుదల కార్యక్రమం వేదికపై ఎమ్మెల్సీ ప్రసంగించకుండానే కార్యక్రమాన్ని ముగించేసిన సంఘటనపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గాల్లో ఆ రోజే ఘర్షణ తలెత్తగా..అనంతరం ఇరువర్గాల్లో రాజకీయ వైషమ్యాలు పెరిగి నాలుగు రోజుల నుంచి రచ్చగా మారింది. సంఘటన జరిగిన రోజునే విలేకరుల సమావేశంలో విధాన పరిషత్ సభ్యుడు బసనగౌడ ఎమ్మెల్యే బాదర్లి హంపన గౌడపై విమర్శలు గుప్పించారు. దీనికి తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే తనయుడు, బాబూగౌడ శుక్రవారం ఎమ్మెల్సీకి ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీ బసనగౌడ అసలు మా కుటుంబం వాడే కాదని స్పష్టం చేశారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్లు తన పబ్బం గడుపుతూ వచ్చారని బాబూగౌడ ఆరోపించారు. చలాకీగా ఉన్నాడని పార్టీలో అవకాశాలు ఇస్తే..మాకే ఎసరుపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబట్టారు. తను యువ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాడంటే..అది ఎమ్మెల్యే బాదర్లి చలవతోనే అని తెలిపారు. సంస్కారవంతులూ, ప్రజాబలం ఉన్నవారు అయినందునే బాదర్లి హంపనగౌడను సింధనూరు ప్రజలు అయిదుసార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని వివరించారు. మంత్రులందరూ నాకు తెలుసని..పనులు చేసిపెడతానని అమాయక కార్యకర్తలను మోసం చేస్తూ బసనగౌడ ఎదుగుతున్నాడని బాబూగౌడ దుయ్యబట్టారు. సీనియర్ ఎమ్మెల్యే బాదర్లిని విమర్శించే నైతికత బసనగౌడకు లేదని బాబూగౌడ అన్నారు. అనంతరం వివిధ వర్గాల ప్రముఖులతో బాబూగౌడ ఎమ్మెల్యేకు సంఘీభావం చాటారు.

అప్పులు తీర్చలేక రైతు ఆత్మహత్య



రంగప్ప (పాతచిత్రం)

సిరుగుప్ప, న్యూస్‌టుడే: రైతు రంగప్ప (62) అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే. . ఉప్పార హొసళ్లి గ్రామానికి చెందిన రైతు రంగప్ప తనకున్న భూమిలో వరి, ఇతర పంటలు సాగు చేయగా పంటలు దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయారు. రైతుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉంది. కెనరా బ్యాంకులో రూ.1.60 లక్షలు, ఇతర మార్గాల ద్వారా రూ.4 లక్షల వరకు అప్పులు ఉండటంతో గురువారం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబ సభ్యులు చెప్పారు. ఈమేరకు తెక్కెలకోట పోలీసుఠాణాలో ఫిర్యాదు చేశారు.

శ్రద్ధాంజలి

: జననం :
29 ఏప్రిల్ 1975

: మరణం :
30 డిసెంబర్ 2025

కీ॥శే॥ శ్రీమతి మల్లిన స్వర్ణలక్ష్మి గారు

W/o మల్లిన శ్రీనివాస రావు

కల్మషమెరుగని మనసుతో అందరి హృదయాలలో సుస్థిరస్థానం ఏర్పరచుకుని మా ఉజ్వల భవితకు బాటలు వేసిన మా ఇంటి దేవతవు నీవు. ప్రతినిత్యం మా జ్ఞాపకాలలో పదిలంగా ఉంటావు. నీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అంజలి ఘటిస్తున్నాము.

పెద్దకర్మ: తేది 11-01-2026 ఆదివారం

మా నివాసంలో ఏర్పాటు చేసిన ఈ పవిత్రమూర్తి శ్రద్ధాంజలి కార్యక్రమంలో మీరంతా పాల్గొని నివాళులు అర్పించమని కోరుచున్నాము.

స్థలం: రాయచూరు

Vibrant — Chemistry harnessed for value addition

MALLINA LIFE SCIENCES — INVENTED FOR LIFE

ఇట్లు

మల్లిన శ్రీనివాస రావు

కుమారులు: మల్లిన నందన్, మల్లిన రతిన్ చౌదరి

మరియు కుటుంబ సభ్యులు

చిరునామా : 1-11-77/88 & 89, బైపాస్ రోడ్, అమరావతి కాలనీ, రాయచూరు - 584101

మొబైల్: 9986006868, 9731363636

(c) eenadu

రాజధాని నగరంలో నిర్మించనున్న ఉపరితల వంతెనల విన్యాసమిదీ

సేతువుల సమాహారం! సంచారానికి ఉపకారం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్ర రాజధాని బెంగళూరు నగరాన్ని పట్టిపీడిస్తున్న సంచార రద్దీ నియంత్రించేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను చేపట్టనుంది. రహదారిపై రెండు భారీ ఉపరితల వంతెనలకు ప్రణాళిక రూపొందించారు. ఈ పనుల కోసం రూ.35 వేల కోట్లు వ్యయం చేస్తారు. సంచార రద్దీ ఎక్కువగా ఉన్న అవుటర్ రింగ్ రోడ్డుతో పాటు జేసీ రోడ్డు, కోరమంగల రహదారి, పాత మద్రాసు మార్గంలోని కొంతభాగం డబుల్ డెక్కర్ సేతువులు సిద్ధం చేస్తారు. వీటి కోసం ఇప్పటికే టెండర్ల ప్రక్రియ చేపట్టారు. ఇదివరకే నగరంలోని రాగిగుడ్డ నుంచి బీటీఎం లేఔట్ వరకు 3.5 కిలోమీటర్ల పొడవునా సిద్ధం చేసిన డబుల్ డెక్కర్ ఉపరితల ఆధారంగా రహదారి, మెట్రో మార్గాలను విజయవంతంగా ఉపయోగిస్తున్నారు. ఆ మార్గంలో సంచార రద్దీ ఊహించనంతగా అదుపులోకి వచ్చినట్లు గుర్తించారు. ఒకే వరుసలో రెండు మూడు ఉపరితల మార్గాలు నిర్మించాలనే ఆలోచన అద్భుత ఫలితాలనే అందిస్తోంది. తొలి దశలో 49 కిలోమీటర్ల పొడవునా ఇలాంటి రహదారులు నిర్మిస్తారు. రెండో దశలో మరో 60 కిలోమీటర్ల మార్గాన్ని అందుబాటులోకి తెస్తారు. కింద భాగంలో బస్సులు, టెంపోలు, ఆటోలకు అనుమతిస్తారు. తొలి అంతస్తు మార్గంలో కార్లు, ద్విచక్ర వాహనాలు దూసుకెళ్లవచ్చు. ఆ పై వరుసలో మెట్రో సందడి! సంచార రద్దీ తీవ్రంగా కనిపించే 53 రహదారులు, 68 కూడళ్ల మీదుగా ఈ తరహా సదుపాయాన్ని కల్పించాలనేది సర్కారు ఆలోచన. ఐటీ, నడవాల్లో సేతువుల సాయంతో రాకపోకలకు వెసులుబాటు కల్పిస్తే వరదల సమయంలోనూ ఇబ్బందులు ఉండవని అధికారులు భావిస్తున్నారు.

రాగిగుడ్డ- బీటీఎం లేఔట్ మధ్య నిర్మించిన 'డబుల్ డెక్కర్' వంతెన

నిత్యం హోసూరు రోడ్డులో కనిపించే సంచార రద్దీ



ఎలక్ట్రానిక్‌సిటీ సమీపంలో రూపుదాల్చిన భారీ సేతువు

డీకేపై కుమార వ్యంగ్యాస్త్రాలు

కుమారస్వామి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : మోసాలు, ఆక్రమణలు, కమీషన్లు, ఫిక్సింగ్, బలవంతంగా ఆస్తులు లాక్కోవడం తదితర కళలు నాకు తెలియవని, అంత అనుభవం (ఎక్స్‌పీరియన్స్) నాకు లేదని కేంద్ర మంత్రి కుమారస్వామి వ్యాఖ్యానించారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ కుమార పై విధంగా స్పందించారు. కుమార శుక్రవారం ఇక్కడ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనతాదళ్‌ను భాజపాలో విలీనం చేసే అంశం డీకే చర్చించాల్సిన అవసరం లేదని, మీ పరిపాలన అనుభవంపై మీరే ఓసారి మాట్లాడితే వినాలని ఉందన్నారు. వారి పరిపాలనపై ప్రజలను అడిగితే ఇంకా స్పష్టంగా చెబుతారని ఎద్దేవా చేశారు. భూములు స్వాధీనం చేసుకోలేమని, మరో మంత్రి బాధ్యతల్లో వేలుపెట్టలేమని, బెదిరింపులు, మోసాలకు పాల్పడిన చరిత్ర ఏదీ నాకు లేదన్నారు. నాపై విమర్శలు చేసిన వ్యక్తే ఇలాంటి వాటి సాయంతో పైకి వచ్చారని నిప్పులు చెరిగారు.

కేరళ ప్రభుత్వ నిర్ణయంపై నిరసన

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : కేరళ ప్రభుత్వం ఆమోదించిన మలయాళం భాషా ముసాయిదా- 2026ను కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ తంగడగి తీవ్రంగా వ్యతిరేకించారు. కేరళ సరిహద్దు జిల్లాల్లో ప్రజల మనసు పూర్తిగా కన్నడ భాషతో ముడిపడి ఉందన్నారు. కేరళలో దాదాపు 202 కన్నడ పాఠశాలలు ఉన్నాయని ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడాదిన్నర కిందట తాను ఎడనీరు మఠంలో కన్నడ పాఠశాలలను పరిశీలించినట్లు తెలిపారు. కాసరగూడు ప్రజల మనసు, జీవనం పూర్తిగా కన్నడమయమని చెప్పారు. అక్కడంతా కర్ణాటక వాతావరణమే వ్యాపించిందన్నారు. కేరళ ప్రభుత్వం కన్నడిగులకు వ్యతిరేక ముసాయిదా తేవడం సరికాదన్నారు. ఆ రాష్ట్రంలోని పాఠశాలల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. భాషా స్వాతంత్ర్యాన్ని ఆ ప్రభుత్వం ఉల్లంఘించినట్లు తప్పుబట్టారు. త్వరలో కర్ణాటక గడి అభివృద్ధి ప్రాధికార ప్రతినిధులు కేరళ గవర్నరును కలిసి ముసాయిదాను ఆమోదించవద్దని విజ్ఞప్తి చేస్తారని తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	50
క్యారెట్-	55
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)	-30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు	-75
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	70
టమాటా(సాధారణ)	-55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

గులాబీ రంగు! వనసీమకు సొబగు

రాజధాని నగర స్వాతంత్ర్య ఉద్యానవనం ఆవరణలోని పింక్ ట్రంపెట్ చెట్లు విరగబూశాయి. ఆనందరావు కూడలి నుంచి కేఆర్ కూడలికి వెళ్లే వాహనదారులను ఈ పూలు కనువిందు చేస్తుండగా.. ధర్నా చేసేందుకు వస్తున్న వారు ఈ పూల సోయగాలను ఇష్టపడి ఫొటోలు, స్వీయచిత్రాలు తీసుకుంటున్నారు. **-న్యూస్‌టుడే, గాంధీనగర**

కమిషనరేట్ పరిధిలోకి మరో రెండు ఠాణాలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బెంగళూరు నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోకి మాదనాయకనహళ్లి, రాజానుకుంటె పోలీసు ఠాణాలను చేర్చినట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ వెల్లడించారు. మొన్నటి వరకు బెంగళూరు గ్రామీణ జిల్లా పరిధిలో ఇవి ఉండేవి. రెండు పోలీసుఠాణాలనూ నగర పరిధిలోకి తెచ్చి వాయువ్య విభాగంలో చేర్పించారు. కొత్తగా చిక్కబాణవార పోలీసు ఉప విభాగాన్ని ఏర్పాటు చేశారు. దాని పరిధిలోనే 'రాజానుకుంటె' ఉంటుంది. వివిధ నేరాల విశ్లేషణ, శాంతిభద్రతల కోణంలో ఈ రెండు ఠాణాలూ నగర పరిధిలో ఉండటమే ఉత్తమమని ఉన్నతాధికారులు భావించి సిద్ధం చేసిన ప్రతిపాదనలను హోం శాఖ అంగీకరించడం గమనార్హం.

పట్టాలెక్కిన గులాబీ రైలు!

బోగీ లోపల పరిస్థితిని సమీక్షించే పనిలో నిపుణులు

సాంకేతికాంశాల సమీక్ష షురూ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర పరిధి కాళేనా అగ్రహార- తావరకెరె మధ్య 7.5 కిలోమీటర్ల ఉపరితల వంతెనపై గులాబీ రంగు మెట్రో రైలు సంచారాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టి, సాంకేతిక సమస్యలను గుర్తించే పని ప్రారంభించారు. బుధవారం రాత్రి నుంచి ఈ పని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని సంబంధిత అధికారులు వివరించారు. గులాబీ రంగు మార్గంలో తిరిగే నాజూకు వాహనాలను బెమల్ సంస్థ బీఎంఆర్‌సీఎల్‌కు ఇటీవలే అందించిన విషయం తెలిసిందే. తొలివిడతగా జాలహళ్లి- మల్లేశ్వరం మంత్రి మాల్ మధ్య రైలు పరుగులు తీసింది. ఆ సమయంలో బోగీ లోపలి భాగాలను ఇసుక బస్తాలతో నింపారు. బరువు, వేగం, కదలిక, శబ్దం.. తదితరాలను సమీక్షించడానికి యంత్రోపకరణాలను ఉపయోగిస్తున్నారు. తొలివిడతగా బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారు జాము వరకు ఏకధాటిగా మూడు రైళ్లను అటు ఇటు పరుగులు తీయించారు. ఆపై సమయంలో ఇతర అంశాలను సమీక్షించడం మొదలుపెట్టారు. కాళేనా అగ్రహార- తావరకెరె మధ్య మే నెలలోనే ఈ రైళ్ల సేవలను అందుబాటులోకి తేవాలని సంకల్పించారు.

సమకూరిన మరో రైలు

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : నగరంలోని ఆర్ వీరోడ్డు- బొమ్మసంద్ర మధ్య ఐటీ- బీటీ కారిడార్ ఎల్లో మార్గంలో ఫిబ్రవరిలో ఎనిమిదో పైలెట్ రహిత మెట్రో రైలు సంచారం ప్రారంభమవుతుంది. ఈ సేవల కోసం నాజూకు రైలు హెబ్బగోడి మెట్రో డిపోకు చేరుకుంది. ఈ వాహన సేవతో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఓ రైలు ఆయా ప్రాంగణాల్లో ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం 11 నిమిషాలకు ఓరైలు సంచరిస్తున్న విషయం తెలిసిందే. నిత్యం 1.25 లక్షల మంది ఈ దారిలో రాకపోకలు సాగిస్తున్నారు.

హెబ్బగోడి డిపోకు చేరుకున్న పైలెట్ రహిత మెట్రో రైలు

ఇంధన శాఖ ప్రగతి ఘనం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్ర నవీకరించిన ఇంధన అభివృద్ధి మండలి ప్రగతి పథంలో దూసుకెళుతోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఆధునిక శాస్త్ర, సాంకేతికతల సాయంతో ఈ అభివృద్ధి మరింతగా నమోదు చేయాలని ఆకాంక్షించారు. సాధించిన లాభాల్లో రూ.5 కోట్లను చెక్కు రూపంలో ముఖ్యమంత్రి సహాయనిధికి మండలి ప్రముఖులు అందించారు. బెంగళూరు విధానసౌధలో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఇంధన వనరుల శాఖ మంత్రి కేజే జార్జి, మండలి అధ్యక్షుడు రాజేగౌడ కలిసి ఈ చెక్కును అందించారు.



రూ.5 కోట్ల చెక్కు అందుకుంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

రంగంలోకి దిగిన ఎస్పీ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం సిరుగుప్ప రహదారి హవంబావిలోని మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి నివాసం ముందు ఘర్షణ, అల్లర్లు, కాల్పులు జరిగిన ప్రదేశాన్ని నూతన ఎస్పీ డా.సుమన్ పెన్నేకర్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం తనను కలిసిన విలేకరుతో ఎస్పీ మాట్లాడారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలీస్ అధికారులతో నగరంలో శాంతిభద్రతలు, నేరాలు నియంత్రణ తదితర వాటిపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. బ్యానర్ల తొలగింపు ఘటనపై బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్‌లో ఆరు కేసులు నమోదయ్యాయి. విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఘటనా స్థలంలో వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ

41 మందికి మాధ్యమ అకాడమీ పురస్కారాలు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : కర్ణాటక మాధ్యమ అకాడమీ- 2025 సంవత్సరపు పురస్కారాలను ప్రకటించారు. పాత్రికేయ రంగంలో చక్కని సేవలందించిన వివిధ పత్రికల పాత్రికేయులకు వీటిని అందిస్తారు. మొత్తం 41 మంది పాత్రికేయులు ఈ అవార్డులకు ఎంపికకాగా.. వీరిలో సరితా రై ప్రత్యేక అవార్డు అందుకోనున్నారు. ఇందులో భాగంగా జ్ఞాపిక, రూ.లక్ష నగదు బహుమతి అందిస్తారు. మిగిలిన వారికి రూ.50 వేల నగదు బహుమతి, జ్ఞాపిక, సత్కారం అందుకొనున్నారు. పురస్కారాలకు ఎంపికైన వారు.. : డి. కుమారస్వామి, బనశంకరి ఆరాధ్య, హేమా వెంకటేశ్, మంజునాథ వి.ఎల్, అనంతనాడిగ, గురురాజ్ వామన రావు జమఖండి, ఎం.ఎం. పాటిల్, ఎల్.వివేకానంద, ఆర్.పి.భరత్‌రాజ్ సింగ్, ఆచార్య పూర్ణానంద, మహమద్ అసద్, తుంగ రేణుక, మొహియుదీన్ పాషా, రుద్రప్ప అసంగి, సతీశ్ ఆచార్య, సోమశేఖర్ పడుకెరె, గుల్నార్ మిర్జా, గణేశ హెగ్గడే ఇట్టగి, హెచ్.ఎన్.హారతి, కె.లక్ష్మణ, ఉమా అనంత్, మంజునాథ మహాలింగపూర, టి.మంజునాథ, మల్లికా చరణవాడి, ప్రతిమా నందకుమార్, అమిత్ ఉపాధ్య, ప్రభుస్వామి నాటేకర్, సిద్ధేగౌడ. ఎన్., సంజీవ కాంబ్లే, కె.ఆర్.నీలకంఠ.

● ఎండోమెంట్ పురస్కారాలతో సువర్ణ గిరి పత్రికె (కొప్పళ), శివు (హుణసూరు), సంతోష ఈచినగుడి, చంద్రశేఖర బెన్నూరు, నాగరాజు, డాక్టర్ ఎ.నారాయణ, చేతన్ నాడిగేర, సిద్ధేశ్ త్యాగటూరు, ప్రహ్లాద్ కుళలి, కె.ఆనంద్‌శెట్టిని మాధ్యమ అకాడమీ సత్కరించనుంది.

వివాహం చేయలేదని కన్నతండ్రిని కడతేర్చాడు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: తనకు వయస్సు పై పడుతున్నా వివాహం చేయలేదని తండ్రితో తగాదా పెట్టుకొన్న తనయుడు ఏకంగా తండ్రినే హత్య చేసిన సంఘటన హొసదుర్గం తాలూకా అత్తిఘట్ట గ్రామంలో జరిగిందని పోలీసులు తెలిపారు. శుక్రవారం వారు తెలిపిన వివరాల మేరకు.. హత్యకు గురైన వ్యక్తిని సణ్ణనింగప్ప (65)గా గుర్తించగా నిందితున్ని అతని కుమారుడు నింగరాజు (35)గా తెలిపారు. సణ్ణనింగప్ప మొదటి భార్య మృతి చెందిన తర్వాత రెండో వివాహం చేసుకొన్నారు. మొదటి భార్యకు కుమారుడు, కుమార్తె ఉండగా ఇద్దరికీ వివాహం చేశారు. నింగరాజు రెండో భార్య కుమారుడు. వ్యవసాయం చేస్తున్న నింగరాజు తండ్రికి తనకు వివాహం చేయాలని పలుసార్లు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టడంతో ఇద్దరూ తగాదా పడుతుండేవారు. బుధవారం రాత్రి కూడా ఇద్దరూ ఇదే విషయంపై కొట్లాడుకొన్నారు. రాత్రి సణ్ణనింగప్ప నిద్రిస్తుండగా నింగరాజు అతనిపై ఇనుప చువ్వతో దాడి చేసి చితకబాదాడు. తీవ్రంగా గాయపడిన సణ్ణనింగప్పను అతని భార్య హొసదుర్గం తాలూకా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా గురువారం రాత్రి ఆసుపత్రిలో చివరి శ్వాస వదిలాడు. హొసదుర్గం పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

చెట్టును ఢీకొన్న కారు

హొసపేటె, న్యూస్‌టుడే: చోదకుడి అదుపుతప్పిన కారు చెట్టును ఢీకొనడంతో ముందు సీట్లో కూర్చొన్న మంజునాథ్(36) అనే యువకుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. చోదకుడు రవికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన శుక్రవారం వేకువజామున పట్టణ పరిధి భట్రహళ్లి ఆంజనేయ ఆలయం వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశ్‌నగర్‌కి చెందిన స్నేహితులు మంజునాథ్, రవి రైల్వేస్టేషన్ నుంచి కారులో స్వస్థలం బయల్దేరుతుండగా, అదుపుతప్పిన కారు చెట్టును బలంగా ఢీకొంది. క్షతగాత్రుడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విపణిలో నోరూరించే చెరకు!

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మకర సంక్రాంతి వేడుకలకు ఇంకో వారం సమయం ఉండగానే బెంగళూరు వీధులను సంప్రదాయ సరకులు ముంచెత్తుతున్నాయి. అనపకాయలు, పూలు, చెరకు గడల విక్రయాలు ఊపందుకున్నాయి. నగరంలోని కేఆర్ మార్కెట్‌కు చెరకు గడలు లారీల కొద్దీ తరలించుకొస్తున్నారు. మండ్య, రామనగర, పొరుగు రాష్ట్రం తమిళనాడు నుంచి బుధవారం పాతికకు పైగా లోడుల చెరకు వచ్చింది. పండగ సమయానికి మరో వెయ్యికి పైగా లోడుల చెరకు నగరానికి వస్తుందని వ్యాపార సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ మార్కెట్ నుంచే నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇతర మార్కెట్లకు చెరకు తరలి వెళుతుంది. చెరకు రసం స్టాళ్లకు కూడా ఇక్కడి మార్కెట్ నుంచే వీటిని సరఫరా చేస్తున్నారు. బెల్లం, తీపి, రసం.. తదితర రకాల చెరకు ఇక్కడి మార్కెట్‌లో లభిస్తోంది.

కేఆర్ మార్కెట్‌కు వచ్చిన చెరకుగడలు

ఇరు వర్గాల ఘర్షణలో ఆరు కేసుల నమోదు

● 26 మందిని అరెస్టు చేశాం ● ఐజీపీ హర్ష వెల్లడి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిలో ఈనెల 1న జరిగిన ఇరువర్గాల ఘర్షణ, అల్లర్లు, అంగరక్షకుల కాల్పులకు సంబంధించి మొత్తం ఆరు కేసులు నమోదయ్యాయి. నిబంధనల ప్రకారం విచారణ జరుగుతోంది. నగరంలో శాంతిభద్రతలు నియంత్రణలో ఉన్నాయని బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష వెల్లడించారు. శుక్రవారం ఐజీపీ విలేకరులతో మాట్లాడారు. కాల్పుల్లో మృతిచెందిన రాజశేఖర్ సోదరుడు ఈశ్వర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఘటనపై బ్రూస్‌పేటె పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు. జనవరి 2న చానాళ్ శేఖర్ బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. 11 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. బ్యానర్ తొలగింపుపై వాల్మీకి వర్గానికి చెందిన టి.లోకేశ్ జనవరి 3న ఫిర్యాదు చేయగా డీసీఆర్ఐ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం తరపున నగర డీఎస్పీ చంద్రకాంత్ నందారెడ్డి గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో జనవరి 4న ఫిర్యాదు చేయగా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారని ఐజీపీ వివరించారు. గాలి జనార్దన్‌రెడ్డి బళ్లారి ట్రాఫిక్ సీఐ అయ్యనగౌడ పాటిల్‌కు జనవరి 5న ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్, ఇతర సెక్షన్లు కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వాల్మీకి సముదాయానికి చెందిన నాగరాజ్ డీసీఆర్ఐ పోలీస్ స్టేషన్‌లో జనవరి 6న ఫిర్యాదు చేయడంతో బీఎన్ఎస్, ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష

ఇప్పటికే 26 మంది అరెస్టు

ఇరువర్గాల ఘర్షణలో వీడియో చిత్రాలను పరిశీలించి ఇప్పటికే 26 మందిని అరెస్టు చేసి జైలుకు పంపాం. భవిష్యత్తులో బళ్లారిలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. బళ్లారి జిల్లా ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉండటంతో ప్రత్యేక దృష్టి పెట్టాం. నగరంలో హోటళ్లు, లాడ్జిలపైనా కన్నేసి ఉంచినట్లు చెప్పారు. నగరంలో కొత్తగా స్థిరపడిన వారి వివరాలు కూడా సేకరిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన వారిని అరెస్టు చేయడానికి వీడియోలను పరిశీలిస్తున్నాం. ఇప్పటికే పోలీసులు 193 ఇళ్లకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం వారు అందుబాటులో లేకపోవడంతో వెనుతిరిగి వచ్చారు. ప్రస్తుతం బళ్లారి నగరంలో శాంతి భద్రతలు నియంత్రణలో ఉన్నాయన్నారు. నగరంలో మట్కా, పేకాట తదితర అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. బళ్లారి జిల్లాతో పాటు విజయనగర, కొప్పళ, రాయచూరు జిల్లాల ఎస్పీలతో సమావేశమైనట్లు ఐజీపీ వివరించారు.

అంధుల వికాసం.. నేత్రానందం!

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి కుటుంబాల బాలలు క్రీడా రంగంలో ఎదగాలంటే ఆర్థికంగా భారమే. శిక్షణ ఫీజు, సమవస్త్రాలు ఇలా అన్నింటిని ఆలోచించాలి. ఈ నేపథ్యంలో శివమొగ్గలోని శారదాదేవి అంధుల వికాస కేంద్రం పేద, మధ్య తరగతి కుటుంబాల్లోని దివ్యాంగుల పాలిట ఆలయంగా మారింది. ఇక్కడి క్రీడా పాఠశాల కోచ్ సురేశ్ బాలలకు గురుదేవుడు. 20 ఏళ్ల నుంచి తన వృత్తిని బాధ్యతగా కొనసాగిస్తున్నారు. హొసనగర నివాసి సురేశ్ వద్ద శిక్షణ పొందిన అంతర్జాతీయ క్రికెటర్, భారత దివ్యాంగుల జట్టు నాయకుడు శేఖర్‌నాయక్, వీరేశ్, రవి, నేటి ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు సభ్యురాలు కావ్య తదితరులు అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తున్నారు.

బాలలకు ప్రత్యేక శిక్షణనిస్తున్న సురేశ్

క్రీడాలయంలా శారదాదేవి కేంద్రం

● శబ్దం చేసే బంతి: దివ్యాంగులు క్రికెట్‌లో వినియోగించే బంతి విభిన్నంగా ఉంటుంది. బంతిలో గజ్జెలు ఉంటాయి. ఆ గజ్జెల శబ్దాన్ని అనుసరించి బౌలింగ్, బ్యాటింగ్ సాధన చేస్తారు. ఫీల్డింగ్ చేసేవారు కూడా బంతి శబ్దం ఆధారంగానే పసిగడతారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు శిక్షణనిస్తున్నారు. ఎవరికి ఏ క్రీడలో ఆసక్తి ఉందో ఆ క్రీడలో వారికి ప్రత్యేకంగా శిక్షణనిస్తున్నారు.

● దివ్యాంగులకు విద్యాభ్యాసం: పాఠశాలలో జరుగుతున్న శిక్షణ, విద్యా సంబంధిత కార్యక్రమాల గురించి కార్యదర్శి ఎ.కె.పరమేశ్వర్‌భట్ మాట్లాడుతూ శారదాదేవి అంధుల వికాస కేంద్రం 1986లో ప్రారంభమైంది. ముఖ్యంగా పేద అంధ విద్యార్థులకు శిక్షణ నిచ్చే వ్యవస్థలున్నాయి. ఇక్కడి బాలలకు దృష్టి లేకున్నా కూడా వినికిడి శక్తి బాగా ఉంది. దివ్యాంగులు తమ సొంత కాళ్లపై జీవితాన్ని కొనసాగించే వాతావరణం కల్పించి విద్యతో పాటు యోగా, క్రీడలు, ధ్యానం, సంగీత తరగతులు ఏర్పాటు చేశామన్నారు.

● కోచ్ సురేశ్ మాట్లాడుతూ క్రికెట్‌లో మూడు విభాగాలు ఉంటాయి. బి-1 క్యాటగిరి అంటే సంపూర్ణంగా అంధులు, బి-2 అంటే ఒక్కమీటర్ దూరం మాత్రం గుర్తించగలరు. బి-3 అంటే మూడు మీటర్ల వరకు వారి దృష్టి మసకగా ఉంటుంది. ఈ కేటగిరీల్ని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. అన్ని క్రీడల్లో తమ దివ్యాంగ విద్యార్థులు పతకాలను సాధించారన్నారు.

● విద్యార్థిని శోభా మాట్లాడుతూ చదరంగం, క్రికెట్ తదితర క్రీడలను నేర్చుతున్నారు. నిత్యం మా కోచ్ క్రికెట్ అభ్యాసం చేయిస్తారు. కావ్యాను మేము బంగారుపాప అని పిలుస్తామని తెలిపింది. పదోతరగతి విద్యార్థి తిప్పేస్వామి తాను అథ్లెటిక్స్‌లో పాల్గొంటున్నానన్నారు. క్రికెట్‌లో బంతి ఎలా వస్తుంది, బ్యాటింగ్ ఎలా చేయాలనేది కోచ్ నేర్పారు. కర్ణాటక జట్టు కెప్టెన్‌గా కూడా పాల్గొంటున్నట్లు చెప్పారు.

బ్యాటింగ్‌లో పాల్గొన్న అంధబాలుడు

EENADU Classifieds

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 అ|| & కమర్షియల్ 37అ||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

JOBS

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

SECURITY GUARDS

Gunman (Ex Servicemen) Urgenlty Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun License Must. 12 Hours Duty, Rs. 40000/- + PF + Insurance. Age Below 55 years. Ph: 8297910885.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

నిధి కోసం ఆలయంలో దొంగల తవ్వకాలు

ముళబాగిలు, న్యూస్‌టుడే: నిధి కోసం ఆలయంలో దొంగలు విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్న ఉదంతమిది. దీంతో తాలూకాలోని బైరకూరు, తొండహళ్లి మార్గంలోని వెయ్యి సంవత్సరాల నాటి కొత్తరామస్వామి ఆలయం కూలిపోయే స్థితికి చేరుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పుంగనూరుకు వెళ్లే రాష్ట్ర రహదారికి ఆనుకుని ఉన్న అనేక పురాతన దేవాలయాలు ఇదేవిధంగా నిధి వేటగాళ్ల చేతుల్లో పడి విలవిల్లాడుతూ శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కొత్తరామస్వామి ఆలయాన్ని ఓ సమాజం వారు వందల సంవత్సరాల క్రితం తమ సంప్రదాయం ప్రకారం నిర్మించారు. 10 ఏళ్లకు ఒకసారి కురుబ దేవర ఉత్సవాన్ని సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తారు. విజయదశమి నాడు మాత్రమే దేవర పూజలకు ఆలయం తెరిచి ఉంటుంది. ఏడాది మొత్తం ఆలయం మూసే ఉంటుంది. ఇదే అదునుగా నిధి వేటగాళ్లు పురాతన ఆలయంలో తవ్వకాలు మొదలుపెట్టారు.

సీఎం కుర్చీ ఖాళీ లేదు

చింతామణి (న్యూస్‌టుడే): రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీగా లేదని వక్ఫ్, వసతి శాఖ మంత్రి జామీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. ఆయన తాలూకాలోని కైవారంలో మైనార్టీ సమాజం సామూహిక వివాహ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, సీఎం సిద్ధరామయ్య పాలన ఉత్తమంగా ఉంది.. 2028 వరకూ ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఎవరూ ఆయన్ను మార్చలేరని..ఇది తన అభిప్రాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకొనే నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉంటామని వివరించారు. జేడీఎస్, భాజపా అధికారంలో ఎవరికీ ఇళ్లు ఇవ్వలేదని అబద్ధాలతోనే కాలం గడిపారని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో పెళ్లి చేసుకున్న ప్రతి జంటకూ ప్రభుత్వం రూ.50వేలు ప్రోత్సాహధనంగా అందిస్తుందని వివరించారు. ఉన్నత విద్యా శాఖ మంతి సుధాకర్ అన్న బాలాజీ రెడ్డితో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

హోసూరు కబుర్లు

సంపెంగి రాకతో టీవీకేకు అదనపు బలం

హోసూరు,న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లాలో ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామావు సంపెంగి ఇటీవల చెన్నై పార్టీ కార్యాలయంలో టి.వి.కె. అధ్యక్షుడు నటుడు విజయ్ సమక్షంలో సభ్యత్వం పొందారు. ఆయనను హోసూరులోని పరిశ్రమల ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, వాణిజ్య విభాగం, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు క్వారీ నిర్వాహకుల సమాఖ్య నిర్వాహకులు, మహిళ, విద్యార్థి విభాగాల ప్రతినిధులు ఘనంగా స్వాగతించారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త సంపెంగిని స్వాగతిస్తున్న పార్టీ నాయకుడు శెంగోట్టైయన్

ఈ సందర్భంగా మూడు రోజులుగా సంపెంగి సమక్షంలో వందలు సంఖ్యలో అభిమానులు, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు టి.వి.కె. పార్టీలో సభ్యత్వం పొందుతున్నారు. సంపంగి గతంలో ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీని బలపరిచారు. ఆయన శూలగిరి యూనియన్ నుంచి జిల్లా కౌన్సిలరుగా, యూనియన్ కౌన్సిలరుగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం క్వారీ నిర్వాహకుల సమాఖ్య అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టి.వి.కె. పార్టీ ప్రథమ శ్రేణి నాయకులైన శెంగోట్టైయన్ సంపంగిని అభినందించి ఆయనకు శాలువ కప్పి గౌరవించారు. ఆయన రాకతో టి.వి.కె.కు జిల్లాలో అదనపు బలం వచ్చినట్లయింది. శెంగోట్టైయన్ ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టిన సీనియరు నాయకులు, అక్కడి నాయకుల తీరు మీద అసంతృప్తి చెంది టి.వి.కె.లో చేరిన విషయం తెలిసిందే.

కాంగ్రెస్ మహిళా విభాగానికి కొత్త అధ్యక్షురాలు

హోసూరు,న్యూస్‌టుడే: హోసూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ మహిళ విభాగం అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించిన అందివాడి సరోజ మహిళా విభాగానికి కొత్త అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఆమెకు పార్టీలో మంచి గుర్తింపు ఉంది. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో విశిష్ట సేవలందించారు. ఆమె దశల వారీగా వివిధ పదవులను అలంకరించి పార్టీను బలపరిచారు. ఆమె మాతృ భాష తెలుగు. సరోజ సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించి ఆమెకు జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళ విభాగం(జనరల్) అధ్యక్షురాలిగా నియమించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్.ఎ.మురళీధరన్ సిఫార్సు మేరకు తమిళనాడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రంజిత్, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శెల్వ పెరుందగై నియమించారు.

సరోజ

రహదారి రక్షణ జాగృతి ప్రదర్శన

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే: రోడ్డు రక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ నెల జనవరి 1 నుండి 31 వరకు నెల మొత్తం అవగాహన ర్యాలీలు, ప్రకటనలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నేడు కెలమంగలం పట్టణంలో నాలుగు రోడ్ల కూడలి నుంచి మహోన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని డెంకణీకోట డీఎస్పీ ఆనందరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంలో వెళ్లేటపుడు తప్పక శిరస్త్రాణం పెట్టుకోవాలి, కారులో సీటు బెల్టు వేసుకోవాలి, రోడ్డు నియమాలను పాటించాలి తదితర నినాదాలు చేశారు. శిరస్త్రాణం పెట్టుకోని వారికి వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోడ్డు రవాణా శాఖ మండల ఇంజినీర్ కవిత, ఉప ఇంజినీర్లు నవీన్‌కుమార్, డేవిడ్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

నలుగురోడ్ల కూడలి గుండా కొనసాగుతున్న ఊరేగింపు

బాలికలకు అవగాహన శిబిరం

శూలగిరి (డెంకణీకోట) న్యూస్‌టుడే: శూలగిరి బాలికల మహోన్నత పాఠశాల్లో శుక్రవారం జిల్లా యంత్రాంగం, ఆర్‌డబ్ల్యూడీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కలిసి సంయుక్తంగా బాలికల జాగృతి అవగాహన శిబిరం నిర్వహించారు. బాల్య వివాహ నిషేధం, బాలికల మీద దాడులు, అత్యాచారాలు, బాల కార్మిక వ్యవస్థ నిషేధం, బాలికలకు గర్భం నిషేధం, మహిళా విద్యా, మహిళల హక్కులు, బాధ్యతలు మొదలైన అనేక విషయాలపై అవగాహన శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆరోగ్యాధికారి డాక్టర్.ప్రకాశ్, గ్రామాభివృద్ధి అధికారిణి మేఘలా, స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ముత్తురాజు, జలాలుద్దీన్, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలికలతో మాట్లాడుతున్న అధికారులు

హత్య కేసులో నలుగురికి సంకెళ్లు

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే: కెలమంగలం శివారు కుందుమారనపల్లి గ్రామానికి చెందిన గురుప్రసాద్(31) హత్య కేసులో నలుగురికి పోలీసులు బేడీలు వేశారు. గత బుధవారం రాత్రి నలుగురు దుండగులు గురుప్రసాద్‌ను కత్తితో పొడిచి హత్య చేసి పరారయ్యారు. ఈ కేసులో కెలమంగలం పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను గాలింపు చేపట్టారు. ఈ కేసులో డెంకణీకోట పటలమ్మ గుడి వీధికి చెందిన నాగరాజు కొడుకు వెంకటేశ్(28), తేరుపేటకు చెందిన కృష్ణప్ప కొడుకు దేవరాజు(23), కిసాన్ వీధికి చెందిన గోవిందరాజు కొడుకు నవీన్(25), కలగోపసందరం గ్రామానికి చెందిన మునిరాజు కొడుకు సురేశ్‌బాబు(40) నలుగురుని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

థణిసంద్రలో 60 గృహాల కూల్చివేత

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: యలహంక సమీపంలోని కోగిలులో ప్రభుత్వ భూమిలో తలెత్తిన గుడిసెలు తొలగింపు వివాదంగా మారింది. అలాంటి ఘటననే థణిసంద్ర ప్రాంతంలో బీడీఏ అధికారులు కొనసాగిస్తున్నారు. బీడీఏ భూమిలో అక్రమంగా తలెత్తిన 60 ఇళ్లను కూల్చివేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. థణిసంద్ర ప్రాంతంలోని అశ్వత్‌నగర, సారాపాళ్యలో అక్రమంగా తలెత్తిన ఇళ్లు, షెడ్లను జేసీబీ యంత్రాలతో కూల్చివేసే పనులను శుక్రవారం కూడా కొనసాగించారు. స్థానిక నివాసులు నుంచి ఎలాంటి ప్రతిఘటనలు రాకుండా 200 మంది పోలీసులను భద్రత కోసం వినియోగించారు. ఏళ్ల తరబడి నివసిస్తున్నామని, ఇళ్లకు ఈ-ఖాతా ఉందని, తాగునీరు విద్యుత్తు సరఫరా ఉందని అన్ని పత్రాలు ఉన్నా ఏపక్షంగా బీడీఏ అధికారులు వచ్చి తమ ఇళ్లను కూల్చివేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు ఆభూమి విక్రయించగా తాము కొనుగోలు చేశామని రిజిస్టర్ కూడా చేయించారని ఇప్పుడు బీడీఏ అధికారులు తమదిగా ప్రకటించి ముందుగా నోటీసులు ఇవ్వకుండా ఇంటి ముందు జేసీబీ యంత్రాలను తెచ్చి కూల్చివేతలు మొదలు పెట్టారని ఆరోపించారు. తమకు ప్రత్యామ్నాయ వ్యవస్థ కల్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

సారాపాళ్యలో కూల్చివేస్తున్న ఇళ్లు

క్రీడాకారులకు నగదు పురస్కారాల ప్రదానం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: వివిధ క్రీడల్లో పతకాలను సాధించిన జైన్ క్రీడాకారుల సాధనను ప్రోత్సహిస్తూ వారికి జైన్ విశ్వవిద్యాలయం తరపున నగదు బహుమతులు అందించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం జైన్ విశ్వవిద్యాలయం సీఎంఎస్ బిజినెస్ స్కూల్ క్యాంపస్‌లో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న జైన్ గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్, విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చెన్‌రాజ్‌రాయ్‌చంద్, ప్రొ.వైస్‌ఛాన్స్‌లర్ డా.దినేశ్‌నీలకంఠ్, క్రీడా విభాగం డైరెక్టర్ యు.వి.శంకర్ పాల్గొని క్రీడాకారులకు నగదు పురస్కారాలను అందించారు. విశ్వవిద్యాలయం, ఖేలో ఇండియా పోటీల ఈత విభాగంలో పతకాలను సాధించిన ఒలింపియన్ శ్రీహరి నటరాజ్‌కు రూ.4.05 లక్షల నగదు బహుమతి, అంతర్జాతీయ స్విమ్మర్ సోహన్ గంగూలికు రూ.3.10లక్షలు, భవ్యా సచ్‌దేవ్‌కు రూ.2.75 లక్షలు, శృంగీ రాజేశ్ బండేకర్‌కు రూ.2.50 లక్షల నగదు, జ్ఞాపికలు అందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన, రన్నరప్‌గా నిల్చిన ఇతర క్రీడాకారులందరికీ కలిపి మొత్తం రూ.35 లక్షలను బహుమతిగా అందించారు.

నగదు పురస్కారాల్ని అందుకున్న కీడాకారులతో ప్రముఖులు

అలరించిన చిన్నారుల నృత్యాలు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: జయనగర్ అయిదో బ్లాకులోని శ్రీనంజన్‌గూడు శ్రీరాఘవేంద్ర మఠం వ్యవస్థాపకుడు ఆర్.కె.వాదీంద్రాచార్య నేతృత్వంలో గురువారం ఉదయం రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు మహామంగళహారతులు, అన్న సంతర్పణ నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం ఆకట్టుకుంది. స్థానిక దిశా ట్రస్ట్ నృత్యాలయం గురువు డాక్టర్ దిశా మంజునాథ్ తన శిష్యురాళ్లు ఉమా, స్నేహ, సహనా తదితర 75 మంది బాలకళాకారిణులతో నిర్వహించిన భరత నాట్య ప్రదర్శన ఆహూతులను మంత్రముగ్ధుల్ని చేసింది. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రేక్షకులు ఈ నృత్య ప్రదర్శనను ఆస్వాదించారు.

గురు దిశా మంజునాథ్‌తో బాల నృత్య కళాకారిణులు

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ సమష్టి బాధ్యత

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: నేటి ఆధునిక సాంకేతిక యుగంలో కళ, సాహిత్యం, సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగౌతున్నాయి. రాబోయే తరాలకు మన సంప్రదాయాన్ని కాపాడే బాధ్యత మనందరిపైనా ఉందని హాప్‌కామ్స్ మాజీ డైరెక్టర్, సమాజసేవకుడు ఎం.జయరామ్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కెంగేరి ఉపనగరం శేషాద్రిపురం పీయూ కళాశాల ఆవరణలో రంగపరంపరే ట్రస్ట్, అమరేశ్వర విజయకర్ణాటక నాటక మండలి, నాట్య సరస్వతి శాంతలా కన్నడ కళాసంఘం, కల్పతరు సాంస్కృతిక సామాజిక క్రీడా ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రకవి కువెంపు జయంతి నేపథ్యంలో నిర్వహించిన నాటకోత్సవాల్ని ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభ వేడుకల్లో శాంతలాదేవి అభయగణపతి ఆలయం ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు డి.రామప్ప, కాంతరాజు, సమాజసేవకుడు హెచ్.ఎన్.మహేశ్, హెచ్.ఎన్.ప్రొ.జయరామ్, సీనియర్ పాత్రికేయుడు సుధీంద్రరావు, కళాకారిణి అనూగౌడ పాలికే మాజీ సభ్యుడు సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సత్యనారాయణ, జయకుమార్ తదితరులు

యశస్విని కోసం నమోదు చేసుకోండి

పావగడ, న్యూస్‌టుడే: తాలూకాలోని కె.టి.హళ్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం పొందిన ప్రజలు 2025-26 సంవత్సరానికి గాను ఆరోగ్య బీమా పథకం కోసం నమోదు చేసుకోవాలని సంఘం సభ్యుడు పాలేగార్ లోకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యశస్విని ఆరోగ్య బీమా పథకం ఈ నెల 3న ప్రారంభమైందని నమోదు చేసుకోవడానికి చివరి తేది మార్చి 31 వరకు ఉంటుందన్నారు. మిగిలిన వివరాల కోసం కె.టి.హళ్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉద్యోగుల ఐకమత్యంతోనే పనుల్లో నాణ్యత

సమావేశంలో మాట్లాడుతున్న నరసింహరాజు

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఒకరికొకరు సహకరించుకొంటూ ఐకమత్యంగా పనిచేసినపుడే ప్రజలకు నాణ్యమైన పనులు తొందరగా చేయడానికి వీలు అవుతుందని రెవెన్యూ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లాధ్యక్షుడు నరసింహరాజు హితవు పలికారు. ఆయన శుక్రవారం పట్టణంలోని తాలూకా మెజిస్ట్రేటు కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ శాఖ ఉద్యోగుల సంఘం సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగుల సమస్యల్ని త్వరలో పరిష్కరిస్తామని సంబంధిత మంత్రులు, జిల్లాధికారి హామీ ఇచ్చారన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రిన్సిపల్ జాయింటు సెక్రటరీ రంజిత్ కుమార్, గ్రామ పరిపాలన అధికారుల సంఘం జిల్లాధ్యక్షుడు దేవరాజు, రెవెన్యూ శాఖ ఉద్యోగుల అధికారి చంద్రశేఖర్, ఆర్.ఐ.లు కిరణ్‌కుమార్, రాజగోపాల్, రాజేష్, ఉద్యోగుల సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త కమిషనర్ బాధ్యతల స్వీకారం

తుమకూరు, న్యూస్‌టుడే: తుమకూరు మహానగర పాలికె నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శుభాకు ఇన్‌ఛార్జి కమిషనర్ యోగానందకు శుక్రవారం పుష్పగుచ్ఛం అందించి పలువురు స్వాగతించారు. కమిషనర్ మాట్లాడుతూ గతంలో బెళగావి మహానగర పాలికెలో కర్తవ్యం నిర్వహించి, ప్రస్తుతం ప్రభుత్వం ఆదేశం మేరకు తుమకూరు మహానగర పాలికె కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. నగరంలో దుమ్ము రహిత రహదారులు నెలకొల్పడంతో పాటు పాలికె పరిధిలోని నివాసితుల ఆరోగ్య సంరక్షణకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు శుభా స్పష్టం చేశారు.

శుభాకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ యోగానంద

మౌలిక సౌకర్యాల కల్పన ప్రభుత్వ బాధ్యత

బెంగళూరు(జాలహళ్లి),న్యూస్‌టుడే: నేటి ఆధునిక సమాజంలో ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటున్న బాలికలకు అన్ని సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్. మునిరాజు పేర్కొన్నారు. శుక్రవారం అబ్బిగిరి ప్రాథమిక పాఠశాల్లో రూ.5లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల్లో బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు, ఆటస్థలం, కంప్యూటర్ ల్యాబ్, ఆహ్లాదకరమైన ప్రత్యేక తరగతి గదులను నిర్మించి వారికి ప్రైవేటు స్కూళ్ల కంటే మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించి విద్యాబోధన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు

కబడ్డీబాబు పుట్టిన రోజు వేడుకలు

బెంగళూరు (యశ్వంతపుర),న్యూస్‌టుడే: అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కాంగ్రెస్ నేత డాక్టర్ ఎం.వి.ప్రసాద్ బాబు (కబడ్డీ బాబు) పుట్టిన రోజు వేడుకలు గురువారం రాత్రి బెంగళూరులోని ఇట్టిమడుగులో ఘనంగా జరిగాయి. భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు. వారి సమక్షంలో భారీ కేకును కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, మాజీ ఎంపీ శివరామేగౌడ, మాజీ ఉపమేయర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు గోవిందరాజు, నారాయణ, మాజీ మేయర్ వెంకటేశ్ మూర్తి, జేడీఎస్ నేత ఆర్‌వీ హరీశ్, కమ్మవారి సంఘం అధ్యక్షుడు రాజగోపాల నాయుడు, డైరెక్టర్ నీరాజక్షులు నాయుడు, కమ్మవారి సంఘం బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ ఎ.వి.నాగరాజు, బాలకృష్ణ గురూజీ తదితరులు హాజరయ్యారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీఎంపీ శివరామేగౌడ, కబడ్డీబాబు తదితరులు

ఇన్‌స్పెక్టర్‌పై బదిలీ వేటు

బెంగళూరు(ఆడుగోడి),న్యూస్‌టుడే: భాజపా మహిళ కార్యకర్త సుజాత హండి వివస్త్ర ఘటనకు సంబంధించి కేశ్వాపుర పోలీసు ఇన్‌స్పెక్టర్ ఎస్.కె.హట్టిపై బదిలీ వేటు వేశారు. ఆ పోలీసురాణా నుంచి ఆయనను హుబ్బళ్లి నగర పోలీసు కార్యాలయానికి బదిలీ చేశారు. ఘంటికేరి పోలీసురాణా ఇన్‌స్పెక్టర్ జాదవ్‌కు కేశ్వాపుర పోలీసురాణా బాధ్యతలు అప్పగించారు. చోటుచేసుకొన్న ఘటనపై ఏసీపీ శివరాజ్ కటికావి నేతృత్వంలోని ప్రత్యేక పోలీసు బృందం దర్యాప్తు చేపట్టారు.

యువకుడి హత్య

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: పై అంతస్తు భవనం నుంచి ఓయువకుడిని నిందితులు కిందకు దోసి హత్య చేసిన ఘటన గురువారం రాత్రి సూర్యనగర పోలీసురాణా పరిధిలో జరిగింది. హతుడిని రిప్పన్‌సింగ్(22)గా పోలీసులు గుర్తించారు. హత్యకు కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

డెలివరి బాయ్‌పై దాడి

బెంగళూరు(ఆడుగోడి): ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఫుడ్ డెలివరి బాయ్ మునీష్ ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచిన ఘటన గురువారం రాత్రి బయ్యప్పనహళ్లి పోలీసురాణాపరిధిలోజరిగింది. ద్విచక్రవాహనంలో వచ్చిన ఇద్దరు నిందితులు డెలివరి బాయ్ వాహనాన్ని ఢీకొట్టి గొడవపడి దాడి చేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు నిందితులు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

రూ.4 కోట్లకు మోసం: అరదండాలు

బెంగళూరు(యశ్వంతపుర): ఎలక్ట్రానిక్ సిటీ పోలీసురాణా పరిధిలో ఉన్న ఓప్రైవేట్ పాఠశాలకు రూ.4కోట్లు మోసగించిన నిందితులు సాగర్, మనోజ్‌లను సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. 2017లో పాఠశాలలో విద్యార్థులు చెల్లించిన వివిధ రకాల ఫీజులు రూపంలో వచ్చిన నగదును అక్కడ పని చేస్తున్న నలుగురు నిందితులు స్వాహా చేసినట్లు యజమాన్యం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసును సీసీబీ పోలీసులు విచారణ చేపట్టింది. పరారీలో ఉన్న నిందితులు మురళి, మోహన్‌ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

నాటు బాంబులు పెడుతూ దొరికారు

బెంగళూరు(యలహంక): కనకపుర పరిధిలోని కోడిహళ్లి పోలీసురాణా పరిధిలో పొలాలకు వచ్చే అటవీ జంతువులకు నాటుబాంబులు పెడుతున్నారనే ఆరోపణపై హోసదొడ్డి నివాసులు శివరాజు, కృష్ణమూర్తి, శివప్పలను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఆలనాథ గ్రామ శివార్లలో అటవీజంతువులు కోసం నిందితులు నాటుబాంబు పెడుతున్నారు. వాటిని తినేందుకు వచ్చే జంతువులు పేలి మృతి చెందుతున్న సంఘటనలు ఎక్కువ కావడంతో పోలీసులు నిఘా వేసి నిందితులను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

చోరీ సొత్తు స్వాధీనం

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: బంధువులు ఇంట్లో జరుగుతున్న శుభా కార్యక్రమానికి హాజరై పడక గదిలో ఉన్న బీరువా తెరిచి రూ.7లక్షలు విలువ చేసే బంగారు నగలు వెండి వస్తువులను దొంగిలించిన నిందితుడు మంజునాథ్‌ను సుబ్రహ్మణ్యపుర పోలీసులు అరెస్టు చేశారు. అతడు దొంగిలించిన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

అగ్నిప్రమాదంలో నలుగురికి గాయాలు

బెంగళూరు(ఆడుగోడి),న్యూస్‌టుడే: వంట గ్యాస్ లీకేజీ అనంతరం మంటలు లేచిన సంఘటనలో నలుగురు గాయపడిన ఘటన శుక్రవారం ఉదయం పీణ్యా పోలీసురాణా పరిధిలోని చొక్కసంద్రలో జరిగింది. నలుగురు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నలుగురు భవన కార్మికులు, ఉదయం 7.30గంటలకు కాఫీ కాసేందుకు వంటగది స్విచ్ వేయడంతో మంటలు వ్యాపించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

నిషేధిత ప్లాస్టిక్ సంచుల స్వాధీనం

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిషేధిత ప్లాస్టిక్ సంచులను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో దుకాణాలపై దాడులు నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనంతో పాటు జరిమానా విధించి వసూలు చేశారు. బొమ్మనహళ్లి ప్రాంతంలో వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 65 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకుని ఆయా దుకాణాల నుంచి రూ.88 వేలు, బెంగళూరు దక్షిణ ప్రాంతంలో 30 కిలోలు ప్లాస్టిక్ సామగ్రి స్వాధీనం చేసుకుని రూ.55వేలు, బీటీఎం లేఔట్‌లో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి 20 కిలోలు నిషేధిత ప్లాస్టిక్ సంచులు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని దుకాణం యజమానుల నుంచి రూ.30 వేలు జరిమానాలు వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగం వల్ల ఆరోగ్యం, పరిసరాలపై ప్రభావం చూపుతుందని ప్లాస్టిక్‌ను వాడొద్దని విజ్ఞప్తి చేశారు.

దుకాణాల నుంచి అధికారులు స్వాధీనం చేసుకున్న నిషేధిత ప్లాస్టిక్ సంచులు

369 వార్డుల రిజర్వేషన్ల ప్రకటన

పార్టీల్లో ఎన్నికల వాతావరణం

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) పరిధిలోని ఐదు నగర పాలికెల పరిధిలో ఉన్న 369 వార్డుల రిజర్వేషన్ల రాష్ట్ర నగరాభివృద్ధిశాఖ శుక్రవారం ఇక్కడ ప్రకటించింది. వార్డుల రిజర్వేషన్ల జాబితాపై ప్రజలు అభ్యంతరాలు, సలహాలు సూచనలు చేసేందుకు ఈనెల23 సాయంత్రం5.30 గంటల వరకు గడువు ఇచ్చారు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత నెలాఖరులో పూర్తి స్థాయిలో వార్డు రిజర్వేషన్ల జాబితాను ప్రకటిస్తారు. వార్డుల సరిహద్దులు గుర్తింపును ఇప్పటికే పూర్తి చేశారు. 50శాతం వార్డులను మహిళలకు రిజర్వు చేశారు. బెంగళూరు కేంద్ర నగరపాలికె పరిధిలో 63 వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఒక్కొక్క వార్డు, బీసీఏ 15వార్డులు, బీసీబీ4, సామాన్యులకు 25 వార్డులను రిజర్వు చేశారు. బెంగళూరు ఉత్తర నగర పాలికె-72వార్డుల్లో ఎస్సీ-9,ఎస్టీ-2,బీసీఏ-19,బీసీబీ-5,సాధారణ-5వార్డులు రిజర్వు చేసినట్లు అధికారులు తెలిపారు. బెంగళూరు దక్షిణ నగరపాలికె-72వార్డుల్లో ఎస్సీ-7,ఎస్టీ-1, బీసీఏ-19,బీసీబీ-5, సాధారణ-20వార్డులను కేటాయించారు. బెంగళూరు తూర్పు నగర పాలికె-50వార్డుల్లో ఎస్సీ-7,ఎస్టీ-1, బీసీఏ-14,బీసీబీ-3,సాధారణ-25వార్డులు రిజర్వు చేశారు. బెంగళూరు పడమటి నగర పాలికె-112వార్డుల్లో ఎస్సీ-9, ఎస్టీ-9,బీసీఏ-30,బీసీబీ-7, సాధారణ-64వార్డులను రిజర్వు చేసినట్లు నగరాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి నందకుమార్ వివరించారు. వార్డులు రిజర్వేషన్ల జాబితా బయటకు రావడంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా ఇప్పటి వరకు 774మంది దరఖాస్తులు చేసుకున్నారు. జేడీఎస్-భాజపా కలిసి పోటీ చేస్తాయా? విడివిడిగా పోటీ చేస్తాయా? అనే అంశంపై నేటి వరకు స్పష్టత రాలేదు. ఏది ఏమైనా ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించకపోతే మార్చిలో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని చికిత్సలు చేయాలి

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు తదితర ఘటనల్లో తీవ్రంగా గాయపడి చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను తరచు వేరే ఆసుపత్రికి తరలించడంపై జిల్లా పాలనాధికారి వెంకటేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య రక్షా సమితి సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇక్కడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలతో అనుసంధానం కలిగి రెండుచోట్లా నిపుణులైన వైద్యులు విధులను నిర్వహిస్తున్నప్పుడు ఇతర జిల్లాలకు, ప్రయివేటు ఆసుపత్రులకు రోగులను పంపడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఇక మీదట రోగులను అనవసరంగా ఇతర జిల్లాలకు పంపరాదన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అన్ని రకాల రోగులకు త్వరితగతిన వైద్య సేవలను అందించాలని సూచించారు. సభలో అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి, డీహెచ్ఓ డాక్టర్ రేణుప్రసాద్, నగరసభ కమిషనర్ లక్ష్మీ, వైద్యాధికారులు ఆనంద్, ప్రకాశ్, సమితి సభ్యులు డాక్టర్ శీతల్, ప్రశాంత, కోట్రేశ్, కిరణ్ శంకర్, గోవిందరాయ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి వెంకటేశ్

మహిళ బలవన్మరణం

ముళబాగిలు, న్యూస్‌టుడే: తాలూకాలోని బైరకూరు గ్రామానికి చెందిన కృష్ణమ్మ (40) జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఆమె అయిదేళ్లుగా చికిత్స పొందుతున్నప్పటికీ వ్యాధి నయం కాలేదు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని నంగలి పోలీసులు తెలిపారు.

విద్యార్థి మృతి

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: శివమొగ్గలోని ఓప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న బళ్లారి నివాసి గణేష్(21) హాస్టల్ భవనం స్నానం గదిలో కిందపడి మృతి చెందారు. గురువారం రాత్రి స్నానం చేసేందుకు వెళ్లిన సమయంలో గుండెపోటు వచ్చి మృతి చెంది ఉంటారని అనుమానిస్తున్నారు. సాటి విద్యార్థులు అతణ్ని ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకుండా పోయింది. కేసు దర్యాప్తులో ఉంది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నల్గొండ గారి యందు

ఇ.ఏ.నెం. 20 ఆఫ్ 2025 IN

ఇ.ఏ.నెం. 56 ఆఫ్ 2019 IN ఇ.పి.నెం. 33 ఆఫ్ 2007

మధ్యన:

కాలం వెంకట్ రెడ్డి ...పిటిషనర్/ పిటిషనర్/ డిక్రీ హోల్డర్

మరియు

1) గార్లపాటి రాంరెడ్డి (SINCE DIED)

2) శ్రీమతి గార్లపాటి అండాలు మరియు ఇతరులు

... రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు/జడ్జిమెంట్ డెబ్టర్స్

టు: శ్రీమతి గున్న అనిత, భర్త రవీందర్ రెడ్డి, వయస్సు 55 సంవత్సరాలు, నివాసం: కావేరి రెసిడెన్సీ, 31-మెయిన్, 3-A cross, ఫ్లాట్ నెం. 301, బి.టి.ఎం. సెకండ్ స్టేజ్, బెంగుళూరు నగరం – 560076, కర్ణాటక రాష్ట్రం ...జడ్జిమెంట్ డెబ్టర్ నెం.4

పైన తెలిపిన ఇ.ఏ.లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీకు తామీలు కావటం లేదు. కావున, ఈ పత్రిక ముఖంగా తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటనను నోటీసుగా భావించి మీరు గాని, మీ తరఫున మీ వకీల్ గారు గాని తేదీ.19-01-2026 నాడు ఉదయం 10.30 గం.లకు పైన తెలిపిన కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేని పక్షంలో మీ పరోక్షంలో సదరు దావా కోర్టు వారిచే తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

స్థలం: నల్గొండ జిల్లా తెలంగాణ

తేది: 09-01-2026

ఇట్లు: పి. రవీంద్రారెడ్డి, మోదాల మల్లేష్ అడ్వకేట్స్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా. Cell: 99859 46667

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

అంధులకు చేతికర్రలు వితరణ చేస్తున్న నిర్వాహకులు

ప్రపంచాన్నే చుట్టే శక్తి అంధులకుంది

సిరివార, (మాన్వి) : కళ్లులేవని కలత చెందకుండా ప్రపంచాన్నే చుట్టే శక్తి అంధులకుందని ది నేషనల్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ కర్ణాటక సంస్థ అధికారి నాగరాజ్ పేర్కొన్నారు. స్థానిక పట్టణ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అంధులకు చేతికర్రలు (వాకింగ్‌స్టిక్స్) వితరణ చేసి మాట్లాడారు. దివ్యాంగులు సులభంగా జీవనం సాగించేందుకు అనేక సాధనాలు, పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎన్‌ఏబీ జిల్లా నోడల్ అధికారిణి శ్రీదేవి, సహాయక అధికారి నవీన్‌కుమార్, రెవెన్యూ అధికారి గోపాల్, జిల్లా, తాలూకా సభ్యులు పాల్గొన్నారు.

వాల్మీకి జాతరను ఘనంగా ఆచరిద్దాం

మాన్వి,న్యూస్‌టుడే: రాజనహళ్లి మహర్షి వాల్మీకి జాతరను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. దావణగెరె జిల్లా హరిహర తాలూకా రాజనహళ్లిలో ఇందుకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 8, 9 రెండు రోజుల పాటు 8వ జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వాల్మీకి గురుపీఠం ప్రసన్నానంద స్వామీజీ విజ్ఞప్తి చేశారు. వాల్మీకి సముదాయ నాయకులు, ప్రముఖులు, పెద్దలతో సమావేశమై జాతర రూపురేఖల విషయమై చర్చించారు. భక్తుల సలహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్‌ను ఘనంగా సత్కరించారు. వాల్మీకి నిగమం అధ్యక్షుడు, ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్, ఎమ్మెల్యే రఘుమూర్తి వాల్మీకి సముదాయం ప్రముఖులు పాల్గొన్నారు.

ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల డీన్‌కు సన్మానం

సన్మానం స్వీకరించిన లింగప్ప

రాయచూరు, న్యూస్‌టుడే: ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) ఆర్ట్స్ కళాశాల డీన్‌గా నియమితులైన కన్నడిగుడు ఆచార్య లింగప్ప గోనాళ్‌ను కన్నడిగుల కల్యాణ అభివృద్ధి సంఘం సత్కరించింది. అధ్యక్షుడు ధర్మేంద్ర పూజారి, ఉపాధ్యక్షుడు బసవరాజ్, ప్రతినిధులు కీర్తికుమార్ మాన్వికర్, ప్రభు పూజారి, అమరనాథ్, రాజకుమార్, జగన్నాథ్, మారుతి తదితరులు డీన్ ఛాంబర్‌లో లింగప్పను సన్మానించారు. వందేళ్లకు పైగా ఘన చరిత్ర కల్గిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తొలిసారిగా కన్నడిగుడికి కీలక అధికార హోదా దక్కటాన్ని గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. ఉస్మానియాలో కన్నడ విభాగం ముఖ్యుడిగా పనిచేస్తున్న గోనాళ్ కలబురగి జిల్లా సురపుర తాలూకా దేవరగోనాళ గ్రామానికి చెందినవారు.

ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడకు సంఘీభావం తెల్పుతున్న బాబూగౌడ, అనుచరులు

'నాతో జడ్పీ ఎన్నికల్లో పోటీ చేయగలవా'

ఎమ్మెల్సీకి ప్రాధికార అధ్యక్షుడు బాబూగౌడ సవాల్

సింధనూరు, న్యూస్‌టుడే: త్వరలో జరిగే జడ్పీ ఎన్నికల్లో ఏ క్షేత్రంలోనైనా పార్టీ చిహ్నం లేకుండా మనిద్దరం పోటీ చేద్దాం.. నువ్వు గెలిస్తే నేను నా నగరాభివృద్ధి ప్రాధికార అధ్యక్ష పదవిని వదిలేసుకుంటా.. నేను గెలిస్తే నీ ఎమ్మెల్సీ పదవిని వదులుకుంటావా.. అని శుక్రవారం ఎమ్మెల్యే తనయుడు, నగరాభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు బాబూ గౌడ బాదర్లి ఎమ్మెల్సీ బసనగౌడకు సవాల్ విసిరారు. ఈ నెల అయిదున ప్రయాణ ప్రాంగణంలో విద్యార్థుల ఉచిత బస్సులు విడుదల కార్యక్రమం వేదికపై ఎమ్మెల్సీ ప్రసంగించకుండానే కార్యక్రమాన్ని ముగించేసిన సంఘటనపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గాల్లో ఆ రోజే ఘర్షణ తలెత్తగా.. అనంతరం ఇరువర్గాల్లో రాజకీయ వైషమ్యాలు పెరిగి నాలుగు రోజుల నుంచి రచ్చగా మారింది. సంఘటన జరిగిన రోజునే విలేకరుల సమావేశంలో విధాన పరిషత్ సభ్యుడు బసనగౌడ ఎమ్మెల్యే బాదర్లి హంపన గౌడపై విమర్శలు గుప్పించారు. దీనికి తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే తనయుడు, బాబూగౌడ శుక్రవారం ఎమ్మెల్సీకి ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీ బసనగౌడ అసలు మా కుటుంబం వాడే కాదని స్పష్టం చేశారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్లు తన పబ్బం గడుపుతూ వచ్చారని బాబూగౌడ ఆరోపించారు. చలాకీగా ఉన్నాడని పార్టీలో అవకాశాలు ఇస్తే.. మాకే ఎసరుపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబట్టారు. తను యువ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాడంటే.. అది ఎమ్మెల్యే బాదర్లి చలవతోనే అని తెలిపారు. సంస్కారవంతులూ, ప్రజాబలం ఉన్నవారు అయినందునే బాదర్లి హంపనగౌడను సింధనూరు ప్రజలు అయిదుసార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని వివరించారు. మంత్రులందరూ నాకు తెలుసని.. పనులు చేసిపెడతానని అమాయక కార్యకర్తలను మోసం చేస్తూ బసనగౌడ ఎదుగుతున్నాడని బాబూగౌడ దుయ్యబట్టారు. సీనియర్ ఎమ్మెల్యే బాదర్లిని విమర్శించే నైతికత బసనగౌడకు లేదని బాబూగౌడ అన్నారు. అనంతరం వివిధ వర్గాల ప్రముఖులతో బాబూగౌడ ఎమ్మెల్యేకు సంఘీభావం చాటారు.

11న కన్నడ సంకలనం విడుదల

సమావేశంలో మాట్లాడుతున్న బషీర్

రాయచూరు, న్యూస్‌టుడే: దనిగూడు హనిగవన సంకలనాన్ని ఈ నెల 11న స్థానిక రాగూర్ సభా భవనంలో ఆవిష్కరిస్తారని హొసమని ప్రకాశన సంస్థ అధ్యక్షుడు బషీర్ అహ్మద్ వెల్లడించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. సాహితీవేత్త వీరహనుమాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, జిల్లా కసాప మాజీ అధ్యక్షుడు మహంతేశ్ మస్కి సంకలనాన్ని విడుదల చేస్తారని, పలువురు ప్రముఖులను ఆహ్వానించామని వివరించారు. కన్నడ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిభావంత క్రీడాకారులకు సత్కారం

సన్మానం పొందిన ఆటగాళ్లతో అధికారులు

రాయచూరు: రాష్ట్ర స్థాయిలో రాణించిన జిల్లా క్రీడాకారులను నగరంలోని మహాత్మాగాంధీ మైదానంలో జరుగుతున్న ప్రభుత్వ ఉద్యోగుల క్రీడాకూటలో అధికారులు సత్కరించారు. ముస్కాన కుమారి, సమన్వి పాటిల్, అమృతా, వైష్ణవి లంబాణి (ఫుట్‌బాల్ క్రీడ, లయన్స్ పాఠశాల, రాయచూరు), గౌరమ్మ (ఫుట్‌బాల్, డి.యద్లాపూరు గ్రామం బడి, రాయచూరు తాలూకా), మల్లికార్జున (గుండురాయి విసిరే పోటీ, సిరివార, శాంతినికేతన్ స్కూలు) సన్మానం అందుకున్నారు. జిల్లా అదనపు పాలనాధికారి శివానంద, జిల్లా యువజన సబలీకరణ, క్రీడా శాఖాధికారి వీరేశ్ నాయక్, జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, పాఠశాలల ముఖ్య గురువులు, ఉపాధ్యాయులు ఆటగాళ్లను అభినందించారు. జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు కీర్తి తేవాలని అభిలషించారు.

సింధనూరులో అగ్నిప్రమాదం.. ఏడు దుకాణాలు దగ్ధం

అర్ధరాత్రి ఎగసిపడుతున్న మంటల్ని ఆర్పుతున్న అగ్నిమాపకదళం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు ప్రధాన రహదారి కనకదాస కూడలి సమీపంలోని మటన్ మార్కెట్ వద్ద గురువారం అర్ధరాత్రి ఉన్నపళంగా మంటలు వ్యాపించి ఏడు చిన్నపాటి దుకాణాలు దగ్ధమయ్యాయి. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో దుకాణాలు అంటుకుపోయి మంటలు ఎగిసిపడుతుండటం చూసిన జనం పోలీసులు, అగ్నిమాపకదళానికి కబురు పెట్టారు. వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపకదళం తెల్లవారుజాము వరకూ ప్రయత్నించి మంటల్ని ఆర్పింది. ప్రధాన రహదారిని ఆనుకుని ప్యాన్సీ, దుస్తులు, టైర్లు విక్రయించే దుకాణాలు ఉన్నాయి. షట్టర్లు తెరవకుండానే లోపలున్న సరకులు మొత్తం మంటలకు కాలి బూడిద అయ్యాయి. దుకాణాల వెనక ప్రాంతంలో నివాస భవంతులు ఉన్నాయి.. ఎగిసిపడుతున్న మంటల్ని చూసి అక్కడి జనం భయభ్రాంతులయ్యారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ల్యాండ్ లార్డ్ గోడపత్రిక ఆవిష్కరణ


విడుదల చేస్తున్న గురూజీ సాయి కిరణ్

రాయచూరు, న్యూస్‌టుడే: దునియా విజయ్ కథానాయకుడిగా నటించిన ల్యాండ్ లార్డ్ కన్నడ సినిమా గోడపత్రికను శుక్రవారం స్థానిక ఓం సాయి ధ్యానమందిరంలో ఆవిష్కరించారు. ఈ నెల 23న ఈచిత్రం విడుదల నేపథ్యంలో అభిమానులు తయారు చేయించిన పోస్టర్‌ను గురూజీ సాయి కిరణ్ విడుదల చేశారు. ఆయన ఉపన్యసిస్తూ రాయచూరు జిల్లాకు చెందిన యువకులు ఈ సినిమాలో నటించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రజల జీవన విధానం, సామాన్యుల నిత్య అగచాట్లు, అన్నదాతల కష్టాలను ఆధారంగా చేసుకుని రూపొందించిన సినిమాను చిత్ర మందిరాలకు వెళ్లి వీక్షించాలని కోరారు. ఉపాధ్యాయుడు దండప్ప బిరాదార్ ప్రసంగిస్తూ జిల్లాలో ఉత్తమ కళాకారులకు కొదవ లేదని చెబుతూ సినిమా రంగంలో అవకాశాలు మెరుగపడటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అభిమానులు తిమ్మయ్య శెట్టి, రాజశేఖర్ నూలి, మంజునాథ్ దళవాయి, ప్రకాష్, నవీన్, అంజనేయ, బసవరాజ్ పాల్గొన్నారు.

తాలూకా భాజపా అధ్యక్షుడిగా ఆర్కే

సిరివార, (మాన్వి): సిరివార తాలూకా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఆర్.కె.అమరేశ్ నియమితులయ్యారు. అదే విధంగా శరణప్ప నామలి దేవస్గూరు (రాయచూరు (గ్రామీణ) శాఖ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా శాఖ అధ్యక్షుడు వీరనగౌడ బి పాటిల్ లెక్కిహాళ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏ.పి
O.S.No. 451/2021
పసుల పెద్ద లింగమయ్య ...వాది
V/S
కె.శరభయ్య S/o కె.సిద్దప్ప R/o న్యూ ధారోజి, సుందర్ తాలుక్, బళ్లారి జిల్లా, కర్ణాటక. ...ప్రతివాది
దావా సమను
పై నెంబరు దావాలోని ప్రతివాదికి పై కోర్టు వారు దావా సమను పంపినప్పటికి ముట్టనందున పై కోర్టు వారు ప్రతివాది అయిన మీకు 23-01-2026వ తేదీన ఉ॥ 10.30 గం॥లకు మీరు గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల మీ పరోక్షముగా దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది: 23-01-2026, కోర్టువారి ఉత్తర్వు మేరకు
S.N.Rajeswara Reddy, వాదివరం అడ్వకేటు, నంద్యాల. సెల్: 9949346668

సూచనలు చేస్తున్న నోడల్ అధికారి

విద్యాలయాల్లో ఓటర్ల అక్షరాస్యత క్లబ్‌లు

రాయచూరు, న్యూస్‌టుడే: ఓటు హక్కు ప్రాధాన్యంపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు ఉన్నత పాఠశాలలు, పీయూసీ, డిగ్రీ, పీజీ కళాశాలల్లో ఓటర్ల అక్షరాస్యత క్లబ్‌లు స్థాపించాలని రాష్ట్ర స్వీప్ (సిస్టమ్యాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రికల్ పార్టిసిపేషన్) సమితి నోడల్ అధికారి వస్త్రద్ సూచించారు. ఆయన జిల్లా పంచాయతీ జల నిర్మల సభాభవనంలో స్వీప్ కార్యకలాపాల ప్రగతిని సమీక్షిస్తూ మాట్లాడారు. ఒక్క ఓటుతో అభ్యర్థుల గెలుపోటములు తారుమారైన విషయాన్ని తెలపాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలు చైతన్యం తేవటానికి ఉపకరిస్తున్నాయని హర్షం వెలిబుచ్చారు. ఓటర్ల జాబితా రూపకల్పన నుంచి పోలింగ్ ప్రక్రియ వరకు సంపూర్ణంగా వివరించాలని కోరారు. ఏ ఎన్నిక జరిగినా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఎం.హనుమంతప్ప, జడ్పీ సహాయక కార్యదర్శి రాఘవేంద్ర కులకర్ణి, ఎన్నికల తహసీల్దార్ జగదీష్, పీయూసీ విద్యా శాఖ ఉప నిర్దేశకుడు సోమశేఖరప్ప తదితరులు హాజరయ్యారు.

ఏపీఎంసీ కార్మికులకు ఇళ్ల స్థలాలు


హమాలీ కుటుంబాలకు హక్కుపత్రాలు అందిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

మాన్వి,న్యూస్‌టుడే: స్థానిక ఏపీఎంసీ యార్డులో అనేక ఏళ్లుగా హమాలీలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు హక్కు పత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్ర చిన్ననీటి శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్ హక్కు పత్రాలు వితరణ చేసి మాట్లాడారు. ఫిబ్రవరి నుంచి రేషన్ దుకాణాల్లో ఇందిరమ్మ కిట్ల ద్వారా రేషన్ సరకులు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ మాట్లాడుతూ భాజపాకు జరుగుతున్న అభివృద్ధి కనిపించటం లేదన్నారు. ప్రభుత్వం పంచ గ్యారంటీలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఏపీఎంసీలో పనిచేస్తున్న వారికి నివేశనాల కోసం, పశువుల సంత కోసం ముస్టూరు రోడ్డు వద్ద 23ఏళ్ల క్రితమే 10ఎకరాలకు పైగా స్థలాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. 74 మందికి హక్కు పత్రాలను పంచారు. మరో 50 మందికి సీనియార్టీ ఆధారంగా ప్లాట్లు కేటాయించాలని మంత్రి బోసురాజు అధికారులను ఆదేశించారు.

కల్యాణ కర్ణాటక శిక్షణాభివృద్ధికి దండిగా నిధులు


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బోసురాజు, స్వామీజీలు

మాన్వి: కల్యాణ కర్ణాటక ప్రాంతంలోని శిక్షణాభివృద్ధికి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాముఖ్యమిస్తుందని ఇందుకు విడుదల చేసిన నిధులే నిదర్శనమని రాష్ట్ర చిన్ననీటి శాస్త్రసాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు పేర్కొన్నారు. స్థానిక సర్వోదయ శిక్షణ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. శిక్షణపరంగా వెనుకబడిన కల్యాణ కర్ణాటకకు ముఖ్యమంత్రి ఏటా రూ. 5వేల కోట్ల నిధులు విడుదల చేస్తున్నారని ఇందులో శిక్షణ అభివృద్ధికి రూ. 1250 కోట్లు వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ మాట్లాడారు. కల్మఠ విరూపాక్ష పండితారాధ్యస్వామీజీ, చికల్‌పర్వి రుద్రమునీశ్వర మఠం సదాశివ మహాస్వామీజీ, కసాప జిల్లా కార్యదర్శి తాయప్ప, ముడా అధ్యక్షుడు గఫూర్, తాలూకా ప్రైవేట్ శిక్షణ సంస్థల ఒక్కూట అధ్యక్షుడు రాజా సుభాశ్చంద్రనాయక్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యం అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు ఉత్సవ్ మూడు రోజుల కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పాలనాధికారి సభా భవనంలో ఉత్సవ్ నిర్వహణపై జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉత్సవ విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు. వాణిజ్యోద్యమ సంఘం అధ్యక్షుడు కమలకుమార్ మాట్లాడుతూ పండగలో సంతోషంగా పాలుపంచుకుంటామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు నాగిరెడ్డి, రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు సావిత్రి పురుషోత్తం తన ప్రసంగంలో ఎటువంటి బాధ్యత అప్పగించినా స్వీకరిస్తామని చెప్పారు. కర్ణాటక సంఘం అధ్యక్షుడు శాంతప్ప మాట్లాడుతూ ప్రజలంతా ఉత్సవ్ కోసం నిరీక్షిస్తున్నట్లు చెప్పారు. జిల్లా అదనపు పాలనాధికారి శివానంద, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర వేదికను అలంకరించారు.

కమిషనర్‌పై ఆగ్రహం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : హుబ్బళిలో దళిత మహిళను అవమానించి, వివస్త్రను చేసిన పోలీసుల తీరు అత్యంత హేయమని, ఈ కేసు మూసివేతకు ప్రయత్నిస్తున్న హుబ్బళ్లి నగర పోలీసు కమిషనర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఇలాంటి సంఘటన మునుపెన్నడూ జరగలేదన్నారు. పోలీసు శాఖకే ఇది అవమానమని మండిపడ్డారు. హోం శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. మహిళకు రక్షణ కల్పించాల్సిన వారే వస్త్రాలను లాగేయడం సభ్యసమాజం తలదించుకునే సంఘటనగా వ్యాఖ్యానించారు. అక్కడి పోలీసు కమిషనర్ కాంగ్రెస్ పాలకులు చెప్పినట్లు చేస్తున్నారని తప్పుబట్టారు. బళ్లారి సంఘటన జరిగిన వెంటనే అక్కడి ఎస్పీని సస్పెండ్ చేశారని.. హుబ్బళ్లి విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

శ్రీశైల మల్లన్న వేడుకలకు వేళాయె!

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 8న ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మెరుగైన సౌకర్యాలతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని నంద్యాల కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. కర్ణాటకాంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రల నుంచి కదలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలూ కలగరాదని స్పష్టం చేశారు. వివిధ ప్రభుత్వశాఖల, దేవస్థానం అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూంలో కలెక్టర్ నేతృత్వంలో శుక్రవారం జరిగిన సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, అటవీశాఖ డీఎఫ్‌ఓలు విఘ్నేష్ అప్పావా, నీరజ్, భవిత కుమారి, ఆలయ ఈవో శ్రీనివాస్‌రావు, ధర్మకర్తల మండలి సభ్యులు భరద్వాజ శర్మ, ఆలా అనిల్‌కుమార్, కాశీనాథ్, రేఖా గౌడ్, గంగమ్మ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నీటి సరఫరా, తాత్కాలిక వసతి, మరుగుదొడ్ల సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వీఐపీలకు నిర్దిష్ట సమయాల్లోనే దర్శనాలు కల్పించనున్నట్లు చెప్పారు. అటవీ, పోలీసు శాఖల సహకారంతో వెంకటాపురం నుంచి శ్రీశైలం వరకు 46 కి.మీ దూరం అడవిలో పాదయాత్రకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లలో ఒకేసారి 13వేల మంది భక్తులు దర్శనం కోసం వేచి ఉంటున్నందున వారికి ప్రసాదం, తాగునీరు అందించాలన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

09-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1606.15	1624.46
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,292	9,390
నీటి నిల్వ (టి.ఎం.సి)	30.589	74.743

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఉలకరు.. పలకరు

కేఎస్‌ఆర్‌పీ బెటాలియన్ మంజూరు ఎన్నడు?

కర్ణాటక రిజర్వు పోలీసులు

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రానికి కేఎస్‌ఆర్‌పీ(కర్ణాటక స్టేట్ రిజర్వు పోలీస్) బెటాలియన్ మంజూరు చేయడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. కల్యాణ కర్ణాటక ప్రాంతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీలకు అతీతంగా రాయచూరులో నెలకొల్పాలని ఎప్పటి నుంచో అడుగుతున్నారు. సర్కారు గంభీరంగా పరిగణించడం లేదు. గతేడాది అసెంబ్లీ సమావేశాల్లో ఒత్తిడి తెచ్చారు. బెటాలియన్ అవసరాన్ని విడమరిచి చెప్పారు. ప్రజాప్రతినిధులు 2025లో ప్రభుత్వ కార్యదర్శికి లేఖ ఇవ్వగా.. ఆయన ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు సిఫార్సు చేశారు. అయితే ఆర్థికశాఖ అధికారులు నిధుల కొరత చూపి తిరస్కరించారు. ఇటీవల బెళగావిలో జరిగిన శీతాకాలపు సమావేశాల్లో ప్రస్తావించారు. ఎందుకు తిరస్కరించారో స్పష్టం చేయాలని పట్టుబట్టారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ లభించలేదు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారు.

రాయచూరులో ఎందుకంటే.. బెంగళూరు, మైసూరు, బెళగావి, కలబురగి, మంగళూరు, శివమొగ్గ, హాసన, తుమకూరులో బెటాలియన్లు ఉన్నాయి. మునీరాబాద్(విజయనగరం), విజయపురలో ఐఆర్‌బీ(ఇండియా రిజర్వు బెటాలియన్స్) పనిచేస్తున్నాయి. శాంతి భద్రతలను అదుపు చేయాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు పోలీస్ బృందాలు కలబురగి నుంచి రాయచూరుకు, మునీరాబాద్ నుంచి రాయచూరుకు చేరుకోవటానికి గంటల సమయం పడుతుందో. ఇందువల్లే ఇక్కడ కేఎస్‌ఆర్‌పీ అవసరమని పోలీస్ అధికారుల విశ్లేషణ.

అందుబాటులో భూమి రాయచూరు తాలూకా చంద్రబండ ఫిర్కా పరిధి అరసిగేరా గ్రామంలో 43 ఎకరాల భూమి లభ్యతను గుర్తించారు. కర్ణాటక భూ రెవెన్యూ చట్టం ప్రకారం బెటాలియన్ స్థాపనకు భూమిని కేటాయించాలని సంబంధిత శాఖ రెవెన్యూ అధికారులకు ప్రతిపాదనలు పంపారు. కేఎస్‌ఆర్‌పీ నెలకొల్పితే 1035 మంది భద్రతా సిబ్బందిని నియమించాలి. కార్యాలయంలో పనిచేయటానికి కనీసం 22 మంది సిబ్బంది అవసరం.

శ్రద్ధాంజలి

: జననం :
29 ఏప్రిల్ 1975
: మరణం :
30 డిసెంబర్ 2025
కీ॥శే॥ శ్రీమతి మల్లిన స్వర్ణలక్ష్మి గారు
W/o మల్లిన శ్రీనివాస రావు
కల్మషమెరుగని మనసుతో అందరి హృదయాలలో సుస్థిరస్థానం ఏర్పరచుకుని మా ఉజ్వల భవితకు బాటలు వేసిన మా ఇంటి దేవతవు నీవు. ప్రతినిత్యం మా జ్ఞాపకాలలో పదిలంగా ఉంటావు.
నీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. అంజలి ఘటిస్తున్నాము.
పెద్దకర్మ: తేది 11-01-2026 ఆదివారం
మా నివాసంలో ఏర్పాటు చేసిన ఈ పవిత్రమూర్తి శ్రద్ధాంజలి కార్యక్రమంలో మీరంతా పాల్గొని నివాళులు అర్పించమని కోరుచున్నాము.
స్థలం: రాయచూరు
Vibrant — Chemistry harnessed for value addition
MALLINA LIFE SCIENCES
ఇట్లు
మల్లిన శ్రీనివాస రావు
కుమారులు: మల్లిన నందన్, మల్లిన రతిన్ చౌదరి
మరియు కుటుంబ సభ్యులు
చిరునామా : 1-11-77/88 & 89, బైపాస్ రోడ్, అమరావతి కాలనీ, రాయచూరు - 584101
మొబైల్: 9986006868, 9731363636

(c) eenadu

పక్కాగా అందజేస్తాం

10 లక్షల పీఎంఏవై నివాసాల మంజూరుకు ప్రణాళికలు

కొత్తగా ప్రారంభమైన పీఎంఏవై నివాసం

రాయగడ పట్టణం, భువనేశ్వర్ న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) కింద రాష్ట్రంలో జనవరిలోగా 10 లక్షల నివాసాల మంజూరుకు సర్కారు ప్రణాళికలు సిద్ధం చేసింది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రబినా రాయణ్ నాయక్ శుక్ర వారం ఈ విషయం మీడి యాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంఏవై కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 37 లక్షల దర ఖాస్తులు అందాయన్నారు. వీటిలో 34 లక్షల మంది లబ్ధిదారుల జాబితాను ఖరారు చేశామన్నారు. కేంద్ర సర్కారు ఆమోదానికి వీటిని పంపించినట్లు మంత్రి నాయక్ వెల్లడించారు.

టోల్‌గేట్ల వద్ద వాహనదారులకు ఊరట

● ఏప్రిల్ 1 వరకు కాలుష్య అపరాధ రుసుం విధించరాదన్న సర్కారు

టోల్ గేట్

రాయగడ పట్టణం, భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వివిధ హైవేలపై ఉన్న టోల్‌గేట్ల వద్ద వాహనదారులకు ఊరట లభించింది. వాహన కాలుష్య పత్రాలకు సంబంధించి ఏప్రిల్ 1 వరకు జరిమానా విధించరాదని సర్కారు తేల్చి చెప్పింది. ఈమేరకు రవాణాశాఖ మంత్రి బిభూతి భూషన్ జెనా రాష్ట్ర రవాణా అథారిటీ(ఎస్టీఏ)కి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాలుష్య నియంత్రణ పరీక్ష కేంద్రాలు అంతగా అందుబాటులో లేకపోవడంతో, వాహన యజమానుల నుంచి ఫిర్యాదులు వెల్లువె త్తుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సూచించారు. కాలుష్య నియంత్రణ పత్రాలు లేని వాహనాలకు విధించే రూ.10 వేల జరిమానాను తగ్గించే విషయమై పరి శీలించాలని ఎస్టీఏను మంత్రి జెనా కోరారు.

కలుషిత నీరే కామెర్ల వ్యాధికి కారణం

జవహర్ నవోదయ విద్యాలయం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఖుర్దాలో జవహర్ నవో దయ విద్యాల యంలో కామెర్ల వ్యాధి వ్యాప్తి చెందడానికి నీటి కలుషితమే కార ణమని తేలింది. వంటగది, నీటి ట్యాంకులోని నీటి నమూనాలను పరిశీలించగా ఈ విషయం బయటపడిందని వైద్యవర్గాలు పేర్కొ న్నాయి. కామెర్ల వ్యాప్తి నేపథ్యంలో ఇప్పటికే పాఠశాలకు జనవరి 14 వరకు సెలవులు ప్రకటించి విద్యార్థులను వారి ఇళ్లకు పంపించిన విషయం తెలిసిందే. జిల్లా ముఖ్య వైద్యాధికారి సంజయ్‌రాయ్, జిల్లా ప్రజారోగ్య అధికారి రంజన్ మిత్రా పాఠశాలకు చేరుకుని సమీక్షిస్తు న్నారు. వ్యాధి నియంత్రణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

ముల్లంగి అనుకునేరు.. వంకాయలు

జయపురం మార్కెట్‌లో శుక్రవారం తెల్ల వంకాయలు అందుబాటులోకి వచ్చాయి. వీటి ధర కిలో రూ.100 ఉంటున్నా విని యోగదారులు కొనుగోలు చేసేందుకు ఎగబ డ్డారు. కొందరు వ్యాపారులు ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ నుంచి దిగుమతి చేసినట్లు తెలి పారు. వీటిలో పుష్కలంగా ఔషధ గుణాలు ఉన్నాయని, రక్తపోటు, గుండెపోటు, క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి బయట పడేందుకు సహాయపడతాయని రైతులు తెలిపారు.

– న్యూస్‌టుడే, జయపురం

నృత్య నీరాజనం

ఒడిస్సీ నృత్య గురువు కేళూ చరణ్ మహాపాత్ర్ శత జయంతి సందర్భంగా మూడు రోజుల వేడుకలు పుర స్కరించుకుని భువనేశ్వర్‌లోని రవీంద్ర మండపంలో ప్రముఖ ఒడిస్సీ కళాకారులు నృత్య కార్యక్రమం ఆద్యంతం అలరించింది. ప్రముఖ కళాకారిణులు సోనాలి మాన్‌సింగ్, కుంకుం మహంతి, ప్రియంవద మహంతి తమ శిష్యులతో కలిసి జయదేవుని గీతగోవిందం, శ్రీక్షేత్ర మహత్యం, దుర్గతి నాశిని నృత్యరూపకాలతో ఆక ట్టుకుంది. కార్యక్రమంలో సాంస్కృతిక, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఇతర అధికారులు, భువనే శ్వర్‌కు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, భువనేశ్వర్

16 వరకు చలిగాలులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా చలిగాలులు వీస్తున్నా యని, ఉత్తరకోస్తా, దక్షిణ ప్రాంతాల్లో మంచు తీవ్రత కొనసాగుతున్నట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం(ఐఎండీ) అధికారి ఉమా శంకర్‌దాస్ శుక్రవారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. కొంధ మాల్ జిల్లా జి.ఉదయగిరిలో అత్యల్ప ఉష్ణోగ్రత 2.8 డిగ్రీలుగా నమోదు కాగా, రవుర్కెలాలో 3.6, ఫుల్బాణిలో 5 డిగ్రీలుగా ఉంద న్నారు. రాష్ట్రంలోని మరో 25 కేంద్రాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపుగా నమోదయ్యాయన్నారు. శనివారం(10న) ఝార్సుగుడ, సుంద రగఢ్, అనుగుల్, కొంధమాల్, కలహండి, బొలంగీర్ జిల్లాలకు కోల్డ్ వేవ్ హెచ్చరికలు జారీ చేశామన్నారు. రాష్ట్రంలో చలిగాలుల తీవ్రత ఈ నెల 16 వరకు కొనసాగుతుందన్నారు.

నిర్లక్ష్యంగా నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు

● శిథిలావస్థకు చేరుకుంటున్న రూ.6 కోట్లతో నిర్మించిన బస్టాండ్

– న్యూస్‌టుడే, సిమిలిగుడ

ఓఎస్‌ఆర్‌టీసీ ఆధ్వర్యంలో నిర్మించిన సిమిలిగుడ కొత్త బస్టాండ్ నిరుపయోగంగా ఉంది. 2024 ఫిబ్రవరి 15న అప్పటి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బస్టాండ్ ప్రారంభించి ప్రజ లకు అంకితం చేశారు. రవాణా సదుపాయాలు మెరు గుపరిచేందుకు రూ.6 కోట్ల వ్యయంతో ఆధునిక సదు పాయాలతో దీన్ని నిర్మించారు. ఆరు ఎకరాల స్థలంలో ఆధునిక సదుపాయాలతో బస్టాండ్ అందంగా నిర్మిం చారు. విశాలమైన పార్కింగ్, ప్రయాణికుల షెడ్, చోదకుల వసతి గృహం, దుకాణాలు, మొబైల్ ఛార్జింగ్ గది, బస్సులు నిలిపే ప్రాంతం తదితర సదుపాయాలు సమకూర్చారు. ప్రారంభించి సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ వినియోగించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి బస్ యోజన బస్సులు మాత్రమే బస్టాండ్‌లోకి వెళుతున్నాయి. మిగతా బస్సులు వెళ్లడం లేదు. ప్రవేశ ద్వారం అధ్వా నంగా నిర్మించడంతో బస్సులు లోపలికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ఆరోపణలు వస్తున్నాయి. కొరాపు ట్ జిల్లాలో అభివృద్ధి చెందుతున్న సిమిలిగుడ పట్ట

సిమిలిగుడ బస్టాండ్

ణంలో బస్టాండ్ సమస్యతో వెంటాడుతోంది. తద్వారా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రయాణికులు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు, ప్రైవేటు బస్సులు బయట రోడ్డుపై ఆగుతున్నాయి. ఎక్కడికక్కడ పార్కింగ్ చేయ డంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. అయినా అధికా రులు పట్టించుకోవడం లేదు.

పెరుగుతున్న ట్రాఫిక్

సిమిలిగుడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురో జుకి తీవ్రమవుతోంది. జాతీయ రహదారిపై వెలిసిన ఈ పట్టణం మీదుగా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. పోలీసులు, ట్రాఫిక్ అధికా రుల నిర్లక్ష్యంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. స్థానికులు, ఇతరులు వాహనాలను రోడ్డు పక్కన ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా దుకాణ సముదాయాలు ఉండ టంతో రాకపోకలు చేస్తున్న వాహనదారులకు ఇబ్బం దులు తప్పడం లేదు. అధికారులు చర్యలు తీసుకో వడంలో జాప్యం చేస్తున్నారని ప్రజలు, వాహనదా రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..

కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్చొను బస్టాండ్ నిరుపయోగంపై 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్

గిరి పుత్రుల పూలబాట

దోలియాంబ సమీపంలో చామంతి సాగు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఒడిశా, ఆంధ్రా వివాదాస్పద కొఠియా గ్రామాల్లో గిరిజనులకు స్వయం ఉపాధి కల్పించేం దుకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తోంది. ఇప్పటికే ఇక్కడ గిరిజనులు స్ట్రాబెర్రీ, కొండ చీపుర్లు, తేనె ఉత్పత్తిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆన్‌లైన్‌లో సైతం ఇక్కడ ఉత్పత్తులు అమ్ముడుపోతున్నాయి. ఓర్మాస్, జిల్లా మినరల్ ఫండ్ ద్వారా మహిళలకు చామంతిపూల సాగుకు ప్రోత్సాహం అందిస్తు న్నారు. ఇప్పటికే పంట పండించే విధానంపై సలహాలు, సూచన లతో పాటు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇది లాభదాయక పంటని, గిరిజనులకు కాసులు కురిపిస్తున్నాయని పొట్టంగి సమితి అధికారి రామకృష్ణ నాయక్ తెలిపారు.

గజపతి కలెక్టర్‌గా అక్షయ్ సునీల్ అగర్వాల్

కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా నూతన కలెక్టర్‌గా అక్షయ్ సునీల్ అగర్వాల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలి కారు. కలెక్టర్ అక్షయ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరేలా, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈయన నయాగఢ్ కలెక్ట ర్‌గా విధులు నిర్వహించి, గజపతికి బదిలీపై వచ్చారు.

ఐఎన్ఎస్ చిలికాలో పాసింగ్ ఔట్ పరేడ్

గౌరవ వందనం స్వీకరిస్తున్న ముఖ్య అతిథి వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని నేవీ శిక్షణ కేంద్రం ఐఎన్ఎస్ చిలికాలో గురువారం 'పాసింగ్ ఔట్ పరేడ్' కనుల పండువగా జరిగింది. సదరన్ నేవల్ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఆయన పరేడ్‌ను పరిశీలించి, శిక్షణార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణా సమయంలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఆయన ట్రోఫీలు అంద జేశారు. 2,103 మంది అగ్నివీర్ (113 మంది మహిళా అగ్నివీర్, 270 మంది సీనియర్ సెకండరీ రిక్రూట్ (మెడికల్ అసిస్టెంట్), 44 మంది క్రీడా కోటా సెయిలర్స్, 295 మంది ఇండియన్ కోస్ట్ గార్డు నావిక్)లు పదహారు వారాలపాటు ఐఎన్ఎస్ చిలికాలో వివిధ అంశాల్లో కఠిన శిక్షణ పొందారు.

ధర్మేంద్రతో నిత్యానంద చర్చలు

సమావేశంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ధర్మేంద్ర, నిత్యానంద, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నిత్యానంద గొండ్ గురువారం సాయంత్రం దిల్లీలో కలిశారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలో ఉండటంతో కేంద్ర విద్యా విధానం(ఎన్ఈపీ) అమలు చేశారు. మరోవైపు ప్రభుత్వం పండిత గోదా వరీశ్ మిశ్ర ఆదర్శ పాఠశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం కింద ప్రతి పంచాయతీలో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటవు తాయన్న సంగతి తెలిసిందే. ఒక్కో పాఠశాల కింద రూ. 5 కోట్ల నుంచి రూ. 7 కోట్లు ఖర్చ వుతుంది. తొలిదశలో 118 నిర్మాణాలకు సీఎం మోహన్‌చరణ్ మాఝి శంకుస్థాపన చేసి నిధులు కేటాయించారు. ఒడిశా ఆదర్శ విద్యా లయాలు(ఓఏవీ) అన్ని సమితి కేంద్రాల్లో ఏర్పాటయ్యాయి. సెంట్రల్ స్కూళ్ల తరహాలో విద్యాభ్యాసం జరుగుతోంది. ఓఏవీ, గోదావరీశ్ విద్యాలయాలకు అయ్యే వ్యయమంతా రాష్ట్రప్ర భుత్వం భరిస్తోంది. ఇటీవల మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్స్) 10వ తర గతి వరకు ఏర్పాటు చేశారు. దీంతో విద్యాశా ఖపై ఆర్థికభారం పెరిగింది. కేంద్ర మంత్రికి నిత్యానంద పరిస్థితిని వివరించారు. రాష్ట్రంలో ఎన్ఈపీ అమలు కాగా వ్యయం పెరిగిందని నిధులు మంజూరు చేయాలని కోరారు. సాను కూలంగా స్పందించిన ధర్మేంద్ర రాష్ట్రానికి ఆర్థిక సాయం పెంచుతామన్నారు.

పేద యువతుల వివాహానికి సాయం

ఒప్పంద కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనక బడిన కుటుంబాల్లోని పేద యువతుల వివా హాలకు ప్రభుత్వం సాయం చేయనుంది. 'ముఖ్యమంత్రి కన్య వివాహ యోజన' అమ లుకు మహిళా, శిశు సంక్షేమశాఖ శ్రీకారం చుట్టింది. ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ ఈ శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. ఆమె అధ్యక్షతన గురు వారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో జరిగిన సమావేశంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో 'బయనిక' సంస్థతో మహిళా శిశు సంక్షేమశాఖ యంత్రాంగం ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం వివాహ సమయంలో యువ తులకు చీరలు, పట్టీలు, గాజులు, పసుపు కుంకుమ తదితర సామగ్రి ఉచితంగా సమకూరుస్తుంది.

● భాజపా తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం పథకం అమలు చేస్తోంది. వివాహానికి రూ.51 వేలు అంది స్తారు. దరఖాస్తు దాఖలు చేసిన వారం రోజుల్లో ఆ కుటుంబానికి చెందిన తల్లిదం డ్రులకు రూ.35 వేలు చెల్లిస్తారు. చీర, పట్టీలు, గాజులకు రూ. 10 వేలు, మరో రూ. 6 వేలు వధువుకి బహుమతిగా వివాహ సమయంలో చెల్లిస్తారు.

● ఉపముఖ్యమంత్రి ప్రభాతి విలేకరు లతో మాట్లాడుతూ.. ప్రభుత్వం త్వరలో వివాహానికి సంబంధించి తేదీ ప్రకటిస్తుం దని, ముఖ్యమంత్రి ఈ వేడుకలో పాల్గొం టారని తెలిపారు.

భద్రత కట్టుదిట్టం చేయాలి

డీజీపీ, హోంశాఖ అధికారులతో మాట్లాడుతున్న సీఎం మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భద్రత కట్టుదిట్టం చేయాలని అసాంఘికశక్తులపై ఉక్కు పాదం మోపాలని హోం శాఖ బాధ్యతలు పర్యవేక్షి స్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పోలీసు యంత్రాంగానికి ఆదేశించారు. గురు వారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్ సేవా భవన్‌లో శాంతిభద్రతల అంశంపై సీఎం సమీక్షా సమావేశం చేపట్టారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూగార్గ్, డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా ఇతర ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. గురువారం కటక్, సంబల్ పూర్, దేవ్‌గడ్ జిల్లాల జడ్జి కోర్టు లకు బాంబుల బెదిరింపు ఈ-మెయిల్‌లు అందిన సంగతి తెలి సిందే. దీనిపై సమావేశంలో కూలంకషంగా చర్చ జరిగింది. సమీప భవిష్యత్‌లో ఇలాంటివి పున రావృతం కాకుండా క్రైంబ్రాంచ్, సైబర్ సెల్ శాఖలు దృష్టిసారించా లని, కోర్టులకు అందిన ఈ-మెయి ల్‌పై న్యాయస్థానాలకు భద్రత కట్టు దిట్టం చేయాలని, గణతంత్ర వేడు కలు సమీపించిన నేపథ్యంలో అన్ని జిల్లాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై గట్టి నిఘా ఉంచా లని మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. సమావేశంలో ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ కూడా పాల్గొన్నారు.

హైకోర్టు వద్ద బందోబస్తు

రాష్ట్రప్రభుత్వం హైకోర్టుకు బందోబస్తు ఏర్పాటు చేసింది. అన్ని ప్రవేశదారుల్లో శుక్రవారం మెటల్ డిటెక్టర్లు అమర్చింది. న్యాయస్థానం కటక్ జిల్లా జడ్జి కోర్టు భద్ర తనూ కట్టుదిట్టం చేశారు. గురువారం కటక్, సంబల్‌పూర్, దేవ్‌గడ్ జిల్లాల జడ్జి కోర్టులకు బాంబు బెదిరింపు ఈ-మెయి ల్‌లు అందిన సంగతి తెలిసిందే. దీంతో హోంశాఖ అప్రమత్తమైంది. కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాల భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని పోలీసు యంత్రాం గాన్ని ఆదేశించింది.

మయూర్‌భంజ్ గజగజ

సిమిలిపాల్‌లో కురిసిన మంచు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉష్ణోగ్ర తలు పూర్తిగా పడిపోతు న్నాయి. గతంలో కన్నా ఈ ఏడాది చలి తీవ్రత అధికంగా పెరిగింది. మయూర్‌భంజ్ జిల్లాలో శుక్రవారం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. గత రెండు రోజులుగా సిమిలిపా ల్‌లో ఉష్ణోగ్రత (సున్నా డిగ్రీల సెల్సియస్)కు చేరగా, శుక్రవారం ఉష్ణోగ్రత మైనస్ 1కి పడిపోయింది. భారీ పొగమంచు కారణంగా సిమిలిపాల్, పడదేశ్, కరంజియా, శుక్రులి, రారువా, యాషిపూర్ ఠాకుర్ముండా ప్రాంతాలలో చలిగాలులు కొనసాగుతు న్నాయి. రాష్ట్రంలో అత్యంత స్వల్ప ఉష్ణోగ్రతలు ఈ జిల్లాలో నమోదవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

బడ్జెట్‌పై అభిప్రాయ సేకరణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక శాఖ 2026-27 సంవత్సరానికి బడ్జెట్ కసరత్తు ప్రారంభించింది. ఇటీవల అన్ని ప్రభుత్వ శాఖలకు నివేదికలు సమర్పిం చాలని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి నెలాఖరులో ఆర్థికశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి శాసనసభలో బడ్జెట్ ప్రవే శపెట్టే అవకాశం ఉంది. దీనికి ముందుగా ఆర్థికశాఖ ప్రజాభిప్రాయసేకరణ శ్రీకారం చుట్టింది. వివిధ రంగాల ప్రముఖులు, విద్యావంతులు బడ్జెట్‌లో దీనికి ప్రాధాన్యతివ్వాలి? సంక్షేమ పథకాలు, ప్రణాళికేతర వ్యయం నియంత్రించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై సూచనలు చేయాలని ఆర్థిక శాఖ వర్గాలు గురువారం రాత్రి కోరాయి. ఈనెలాఖరులోగా ఈ-మెయిల్, ఎస్ఎంఎస్, లేఖల ద్వారా అభిప్రాయాలు తెలియపర్చాలని కోరింది.

నైపుణ్యాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలవాలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నైపుణ్యంలో రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని సీఎం మోహన్‌చరణ్ మాఝి ఆకాంక్షించారు. భువనేశ్వర్‌లో కన్వెన్షన్ కేంద్రంలో ఏర్పాటైన 3 రోజుల 'ఒడిశా స్కిల్స్ 2025-26' శిక్షణ, పోటీల ముగింపు వేడుక శుక్రవారం సాయంత్రం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ పారిశ్రామిక రంగం విస్తరిస్తున్న తరుణంలో నైపుణ్యం కీలకం కాగా యువత ఆ దిశగా ప్రోత్సాహి స్తున్నామన్నారు. పారిశ్రామిక శిక్షణ కేంద్రాల్లో(ఐటీఐ) నిర్మాణ రంగానికి అవసర మవుతున్న కోర్సులు ప్రారంభిస్తున్నామ న్నారు. ఐటీఐలకు అత్యాధునిక యంత్ర సామగ్రి, అనుభవజ్ఞులైన నిపుణులతో శిక్షణ కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరిశ్ర మల శాఖ మంత్రి సంపద్ స్వెయిన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూగార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. స్కిల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన యువతీ యువకులకు మోహన్ పురస్కారాలు అందజేశారు.

పెరిగిన మొసళ్ల సంఖ్య

ఘోడాహాడొ నదిలో కనిపించిన మకరం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర అటవీ డివిజన్ ఆధ్వర్యంలో గంజాం జిల్లాలోని ఘోడాహాడొ నది, దాని పరిసరాల్లో 16 చెరు వుల్లో మూడు రోజులపాటు నిర్వహించిన మొసళ్ల లెక్కింపు ముగిసింది. మొత్తం 95 మొసళ్లను గుర్తించామని, ఘోడాహాడొ నదిలో 63, చెరువుల్లో 32 మకరాలు ఉన్నా యని బ్రహ్మపుర అటవీ అధికారి (డీఎఫ్‌వో) కార్యాలయం అధికారులు శుక్రవారం సాయంత్రం తెలిపారు. గతంలో 87 ఉండేవని ఇప్పుడు సంఖ్య పెరిగిందన్నారు.

పెన్‌కాక్ సిలాట్‌లో రాష్ట్ర క్రీడాకారులకు పతకాలు

పసిడి పతకాలతో క్రీడాకారిణులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: డయ్యులోని ఘోఘలా తీరంలో జరుగు తున్న రెండో ఖేలో ఇండియా బీచ్ క్రీడలు-2026లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటి పతకాలు గెలు చుకున్నారు. గురువారం మహిళా విభాగంలో నిర్వ హించిన రెగు విభాగంలో క్రీడాకారిణులు పియు దాస్, బసుందర తండి, ఉమావతి పాత్ర్‌లు మొదటి స్థానంలో నిలిచి పసిడి పతకాలు సాధించారు. పురుషుల విభాగంలో జరిపిన రెగు విభాగంలో పోటీపడిన క్రీడాకారులు రాహుల్ షా, సోను సెమ్మియ, అంశుమన్ భౌమిక్‌లు తృతీయ స్థానం పొంది కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. రాష్ట్ర క్రీడా శాఖ ఆ వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి విజేతలకు అభినందలు తెలిపింది.

రూ.55,873 కోట్ల ప్రాజెక్టులకు పచ్చజెండా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఢెంకనాల్ జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ గ్రూపు రూ. 35 వేల కోట్ల వ్యయంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయనుంది. ముఖ్యమంత్రి మోహ న్‌చరణ్ మాఝి అధ్యక్షతన ఉన్నతస్థాయి నిర్మాణాల ఆమోద సంఘం(హెచ్ఎల్‌సీ) సమావేశం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవ న్‌లో జరిగింది. రూ. 55,873 కోట్ల వ్యయంతో కూడిన 7 ప్రాజెక్టుల ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. ఈ నిర్మాణాలతో 14,500 మందికి ఉపాధి అవకాశాలు కలుగు తాయి. ఢెంకనాల్, గంజాం, ఖుర్దా జిల్లాల్లో ఉక్కు, టైటానియం, టైర్లు, జింక్ ఆక్సైడ్, కార్బన్ బ్లాక్ పరిశ్రమలు ఏర్పాటవుతాయి. సమావేశానంతరం ప్రధాన కార్యదర్శి(సీఎస్) అనూగార్గ్ విలేకర్లతో మాట్లాడుతూ ఆమోదం పొందిన నిర్మాణాలకు సంబం ధించి ఆయా కంపెనీలతో త్వరలో ఒప్పం దాలు కుదురుతాయని తెలిపారు.

చిలికా అభివృద్ధికి రూ.200 కోట్లు

చిలికా సరస్సు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆసియా ఖండానికి తలమానికంగా నిలుస్తున్న చిలికా ఉప్పునీటి సరస్సు సంరక్షణ, సౌకర్యాలకు కల్పనకు నడుం బిగిం చింది. ప్రభుత్వం రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ప్రజాపనులు, న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచం దన్ చెప్పారు. చిలికా పక్షుల జాతీయ మూడు రోజుల ఉత్సవాలు గురువారం రాత్రి ముగి శాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడారు. ప్రతి సంవత్సరం శీతాకాలంలో చిలికా ప్రాంతా నికి 6 లక్షల పైచిలుకు వలస పక్షులొస్తున్నా యని, వాటి అందాలు తిలకించేందుకు సందర్శ కుల సంఖ్య పెరుగుతున్నందున భద్రత సౌక ర్యాలకు ప్రాధాన్యతిచ్చామన్నారు. పక్షుల ఉత్స వాల నేపథ్యంలో ఏర్పాటైన సంప్రదాయ మత్స్యకారుల పడవల రేస్, ఫొటోగ్రఫీ పోటీలు జరిగాయి. వంటకాల ప్రదర్శన చేపట్టారు. ఈ పోటీల్లో విజేతలకు మంత్రి నగదు బహుమతు లందజేశారు. కార్యక్రమంలో చిలికా డీఎఫ్‌వో అమ్లాన్ నాయక్, రెవెన్యూ కార్యదర్శి పి. కె. దాస్, చిలికా సమితి అధ్యక్షురాలు జ్యోత్స్న బెహర, బాణపూర్ సమితి అధ్యక్షుడు అమరేంద్ర రణ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

16 నుంచి అంతర్జాతీయ చదరంగం పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశా చదరంగం సంఘం, ఒడిశా ఈ-స్పోర్ట్స్ సంఘాలు సంయుక్తంగా ఈ నెల 16 నుంచి ఒడిశా ఓపెన్ అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ చదరంగం పోటీలు ప్రారంభం కానున్నాయి. భువనేశ్వర్‌లోని సోవా క్యాంపస్-2లో ఈ నెల 24 వరకు కొనసాగుతాయి. గురువారం సాయంత్రం భువనేశ్వర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. టోర్నమెంట్ సంచా లకుడు దేబబ్రత భట్ మాట్లాడుతూ పదిరోజులు నిర్వహించనున్న పోటీల్లో 20 దేశాల నుంచి వెయ్యిమందికి పైగా క్రీడాకారులు పోటీప డతారని చెప్పారు. మూడు కేటగిరీల్లో జరగనున్న ఇందులో విజేత లకు మొత్తం రూ.45 లక్షల నగదు పురస్కారాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఒడిశా తరఫున 400 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారని, 15 మందికి పైగా గ్రాండ్ మాస్టర్లు, ఇంటర్నేషనల్ మాస్టర్స్ పోటీపడనున్నట్లు భట్ తెలిపారు. సమావేశంలో రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ రాజీవ్ శేఖర్ సాహు, నిర్వాహక సంఘం కార్యదర్శి అభిషేక్ మిత్ర, టోర్నీ పీఆర్వో ప్రణయ్ జెరి తదితరులు పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న టోర్నీ సంచాలకుడు భట్

(c) eenadu

జాతీయ స్థాయి నృత్య పోటీలు ప్రారంభం

విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేస్తున్న అతిథులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక 'రాక్ స్టార్ డ్యాన్స్ అకాడమీ' ఆధ్వర్యంలో స్థానిక గంజాం కళా పరిషత్ ఆవరణలో నాలుగు రోజుల జాతీయ స్థాయి నృత్య పోటీలు గురువారం జరిగాయి. జాతీయ స్థాయి ప్రముఖ నృత్య కళాకారిణి స్నేహా చక్రవర్తి, తారకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తొలిరోజు వండర్ కిడ్, సబ్ జూనియరు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

సీఎం మాఝితో నారాయణరావు భేటీ


ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝితో నారాయణరావు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝిని పర్లాఖెముండి మాజీ ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు గురువారం రాత్రి సీఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు. గజపతి జిల్లాను అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు సహకారం అందజేయాలని కోరారు.

రైతులకు సూచనలు

వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి సింగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల అభ్యున్నతికి 'ఫార్మర్ స్కిల్ అండ్ అగ్రికల్చర్ అగ్రి-ఇంకుబేషన్ సెంటర్(ఎఫ్ఎస్ఏఐసీ) ప్రారంభించనుంది. వ్యవసాయశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ శుక్రవారం భువనేశ్వర్‌లోని కృషి భవన్‌లో ఎఫ్ఎస్ఏఐసీ ఏర్పాటుకు సంబంధించి అధికారులతో చర్చలు జరిపారు. ఈ కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని సమితి కేంద్రాల్లో అన్నదాతలకు ఆధునిక పద్ధతులతో పంటల సాగు, అధికోత్పత్తులకు సూచనలిస్తారు. ఈ కేంద్రం భువనేశ్వర్‌లో ఏర్పాటు కానుండగా వ్యయ నివేదిక సమర్పించాలని సింగ్‌దేవ్ అధికారులకు ఆదేశించారు.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 12:30 నుంచి 1:30 వరకూ మహా నైవేద్యం ఆలయం మూత. 1:30 నుంచి రాత్రి 8:30 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6:00 గంటలకు సంధ్యాహారతి. – న్యూస్‌టుడే, రాయగడ

పార్కింగ్ రుసుం తగ్గించం

గోపాలపూర్: పూరీలోని భక్తనివాస్‌లో పార్కింగ్ రుసుం తగ్గించే ప్రసక్తే లేదని శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాడి శుక్రవారం పూరీలో విలేకర్లకు చెప్పారు. భక్త నివాస్‌లో ఇతర హోటళ్లతో పోలిస్తే గదుల అద్దె తక్కువగా వసూలు చేస్తున్నామన్నారు. కారుల్లో వస్తున్న వారికి రూ.500లు పార్కింగ్ ఛార్జీ చెల్లించడం పెద్ద సమస్య కాదన్నారు. ఈ మొత్తం చెల్లించేందుకు సుముఖంగా లేనివారు జగన్నాథ వల్లభ్ పార్కింగ్ స్థలంలో రూ.240లు చెల్లించి వాహనాలుంచి భక్తనివాస్‌లో ఉండొచ్చని స్పష్టం చేశారు.

గవర్నర్‌ను కలిసిన గోపాల్‌పూర్ ఆర్మీ అధికారులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: గోపాల్‌పూర్ ఎయిర్ డిఫెన్స్ గైడెడ్ మిస్సైల్ కేంద్రం(ఆర్మీ కేంద్రం) అధికారుల బృందం గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో గవర్నరు కంభంపాటి హరిబాబును కలిసింది. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ దేశమాత రక్షణలో చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రస్తుతించారు. అధికారులందర్ని అభినందించారు.

కళాకారుల ప్రతిభకు ఉత్సవాలు చక్కని వేదిక

ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న బీడీఓ డంబురుధర్ తదితరులు

కాశీనగర, న్యూస్‌టుడే: కాశీనగర్‌లో వారణాసి ఉత్సవాలు గురువారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రూపేష్‌కుమార్ ప్రాణిగ్రహి పాల్గొని మాట్లాడారు. కళాకారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

● గుసానిలో సమితి అధ్యక్షుడు నాగులపల్లి వీర్రాజు అధ్యక్షతన జరిగిన సమితి స్థాయి మహేంద్రతనయ ఉత్సవాల్లో ఎమ్మెల్యే రూపేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పామాయిల్ తయారీ కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పామాయిల్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. వ్యవసాయశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ శుక్రవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో దీనిపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవిందపాడి, ఉద్యానవన శాఖ సంచాలకుడు కులంగె గోరఖా ఖమన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆయిల్‌పామ్ చెట్లు విస్తారంగా నాటి ఆయాచోట్ల నూనె తయారీ కేంద్రాలు ప్రారంభించడానికి నిర్ణయించింది. ప్రైవేటు పెట్టుబడిదారులను ఇందులో భాగస్వాములుగా చేయాలని, దీనికి సంబంధించి వ్యవసాయశాఖ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని సింగ్‌దేవ్ ఆదేశించారు.

ఊరేగింపులో శ్రీరాముని బంగారు ధనుస్సు

జయపురం, సిమిలిగుడ, న్యూస్‌టుడే: రవుర్కెలా నుంచి ఒడిశా మీదుగా అయోధ్యకు శ్రీరాముని బంగారు ధనుస్సు వెళుతూ శుక్రవారం జయపురం, సిమిలిగుడ చేరుకుంది. విశ్వహిందూ పరిషత్ తరపున ధనస్సును ఘనంగా స్వాగతించారు. అక్కడ భక్తులు పూజలు చేసిన అనంతరం రాయగడ వైపు ప్రయాణమైంది.

మహేంద్రగిరి పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్

ధర్మరాజు మందిరం వద్ద ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, అటవీ సిబ్బంది

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన మహేంద్రగిరి పర్వతంపై సెంచూరియన్ వర్సిటీ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, అటవీ సిబ్బంది పర్వతంపై పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

విద్యా ఉపకరణాలు పంపిణీ

'ఫ్రెండ్స్ హెల్పింగ్ క్లబ్ (ఎఫ్‌హెచ్‌సీ) ఆధ్వర్యంలో 'టియర్స్2స్మైల్ ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం నగరంలోని సిటీ హైస్కూల్లో తెలుగు విద్యార్థులకు విద్యా ఉపకరణాలు పంపిణీ జరిగింది. 48 మంది వీటిని అందుకున్నారు. కార్యక్రమంలో స్కూలు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు గోపాల్ మిశ్ర, నిర్వాహక ఫౌండేషన్ ప్రతినిధి పి.శ్రీకాంత్ సేనాపతి (అప్పు) తదితరులు పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

గవర్నరుతో మంత్రి బిభూతి భేటీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: వాణిజ్య, రవాణా, ఉక్కు గనుల శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లో గవర్నరు కంభంపాటి హరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంగ్ల నూతన సంవత్సరం, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గోపాల్‌పూర్‌లో తీర సంబరాలు ఈనెల 22 నుంచి 26 వరకు జరగనుండగా దీనిపై వివరించినట్లు తెలిసింది.

పాలనాధికారికి వినతిపత్రం అందజేత

పాలనాధికారికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ తరపున పాలనాధికారికి శుక్రవారం ఓ వినతి పత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో ధాన్యం మండీల గురించి ప్రస్తావించారు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

వాసవి క్లబ్ బ్రహ్మపుర ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ జరిగిన కార్యక్రమం జరిగింది. మొదటి మూడు స్థానాల్లో వరుసగా జి.లావణ్య, సీహెచ్.స్వప్న, డి.రమణిలు నిలిచారు. –న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

పాదయాత్ర.. సమావేశం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'కేటరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఒడిశా' 9వ వార్షిక సర్వ సభ్య సమావేశం శుక్రవారం బ్రహ్మపురలో జరిగింది. స్థానిక గుసానినువాగాంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఇందులో రాష్ట్రంలోని వివిధ జిల్లాల సంఘం ప్రతినిధులు పాల్గొని, సంఘం అభివృద్ధి, సమస్యలపై చర్చించారు.

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అక్షయ్, పక్కన ఇతరులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అక్షయ్ మాట్లాడుతూ వివిధ ప్రజా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడం లాంటి తదితర అంశాలపై చర్చించారు.

కృషి మేళాతో రైతులకు మేలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని గజపతి క్రీడా మైదానంలో జోనల్ స్థాయి కృషి యంత్ర ప్రదర్శన మేళా నాలుగో రోజుకు చేరుకుంది. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, అతిథిగా కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ రైతులకు ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేసారు.

ఉత్తమ రైతుకు ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికను అందజేస్తున్న జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, కలెక్టర్ అక్షయ్

ఎమ్కేసీజీలో సమస్యలపై వినతిపత్రం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రిలోని వివిధ సమస్యలపై మానవ అధికార్ సురక్షా మంచ్ శుక్రవారం ప్రదర్శన చేపట్టింది. మంచ్ ప్రతినిధులు అబనీ గయా నాయకత్వంలో ప్రతినిధులు మనోజ్ తొరాయి, ఆదిత్య రథ్‌లు ఆసుపత్రి సూపరింటెండెంటు ఆచార్య దుర్గా మాధవ శత్పథిను కలిసి ఆయా అంశాలపై చర్చించి, ఓ వినతిపత్రాన్ని అందజేశారు. ఆసుపత్రిలోని లోపలి రోగుల వార్డులో చికిత్సలు పొందుతున్న వారికి దుప్పట్లు, శీతల వస్త్రాలు, మాస్క్ ఇతరత్రా లభించడంలేదన్నారు. ఇవి దారి మళ్లుతున్నాయని వారు ఆరోపించారు.

ప్రముఖులకు సన్మానాలు

ఖరగ్‌పూర్: పట్టణ మలంచా ప్రాంతంలో ఉన్న శ్రీ రామభక్త హనుమాన్ మందిర కమిటీ అనేక ఏళ్లుగా తెలుగు సంప్రదాయం ప్రకారం తెలుగు ప్రముఖులకు సంక్రాంతికి సన్మానాలు చేయనున్నట్లు తెలిపారు. కమిటీ ప్రముఖుడు కె.శ్రీనివాసరావు శుక్రవారం పాత్రికేయులు సమావేశంలో తెలిపారు.

డిప్యూటీ డైరెక్టర్ కళాశాల సందర్శన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ ప్రభుత్వ కళాశాలలో విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టర్ నమిత మాలి కళాశాలను శుక్రవారం సందర్శించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిశీలించారు.

గణతంత్ర దినోత్సవాల సన్నాహక సమావేశం

ప్రసంగిస్తున్న కలెక్టర్ కులకర్ణి, అధికారులు

రాయగడ, న్యూస్‌టుడే: జిల్లాలో గణతంత్ర దినోత్సవాల నిర్వాహణపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశభవనంలో సన్నాహక సమావేశం జరిగింది. కలెక్టర్ అశుతోష్ కులకర్ణి మాట్లాడుతూ జనవరి 26న జరగనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

కొరాపుట్‌లో షూటింగ్ సందడి

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో సినిమా షూటింగ్ సందడి కొనసాగుతోంది. అమిత్ మిశ్ర దర్శకత్వంలో వస్తున్న ఓ సినిమాకు సంబంధించి పలువురు నటులతో కొరాపుట్, జయపురం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతున్నట్లు మిశ్ర తెలిపారు.

అరకొర గదులు.. విద్యార్థులకు అవస్థలు

ఆరుబయట తరగతుల నిర్వహణ

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా దశమంతపూర్ సమితికి చెందిన నువగూడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తీరు ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. ఐదు తరగతుల అవసరమైన గదులు, సిబ్బంది లేకపోవడంతో ఆరుబయటే తరగతులు నిర్వహిస్తున్నారు. అధికారులకు గ్రామస్థులు ఎన్ని సార్లు వినతులు చేసినా స్పందించడం లేదని వాపోతున్నారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, సరిపడా సిబ్బంది అందచేయాలని స్థానికులు కోరుతున్నారు.

కబ్రిబడిని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కబ్రిబడి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత అన్నారు. బందుగాం సమితి కబ్రిబడి పంచాయతీలో ఎమ్మెల్యే శుక్రవారం సందర్శించారు. పలు అభివృద్ధి పనులు సమీక్షించారు. ★ దమన్‌జోడిలో నాల్కో టౌన్ షిప్‌కు చెందిన చతుర్ధమూర్తి సున్న బేష్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నాల్కో కార్యనిర్వాహక సంచాలకుడు నిరంజన్ సామల్ శిబిరాన్ని ప్రారంభించారు.

కబ్రిబడిలో సందర్శించిన ఎమ్మెల్యే పవిత్ర, నేతలు, కార్యకర్తలు

బీఈఎంసీలో సమస్యలు పరిష్కరించండి

పాలనాధికారి కీర్తి వాసన్‌కు వినతి పత్రం అందజేసిన మేయరు దొళాయి. చిత్రంలో కార్పొరేటర్లు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ)లో వివిధ సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గవర్నరు పేరిట ఓ వినతి పత్రాన్ని గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్‌కు బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి, వివిధ వార్డు కార్పొరేటర్లు అందజేశారు. శుక్రవారం వారంతా ఛత్రపురంలోని కలెక్టరు కార్యాలయంలో ఆయన్ను కలిసి వివిధ వార్డులలో నెలకొన్న సమస్యలను వారు వివరించారు. సిబ్బంది కొరతను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఏఐసీసీటీయూ కార్యకర్తల ఆందోళన

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లో ఆశా కార్యకర్తల ఉద్యమానికి మద్దతు పలుకుతూ ఏఐసీసీటీయూ కార్యకర్తలు గుణుపురం కొత్త బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకుంటే ఫిబ్రవరి 12న దేశవ్యాప్త ఆందోళన తప్పదన్నారు. అధ్యక్షుడు తిరుపతి గొమాంగో, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుణుపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న తిరుపతి గొమాంగో, కార్యకర్తలు

భారత మహిళా ఫుట్‌బాల్ జట్టుకు సహ కోచ్‌గా గాయత్రి మల్లిక్

గాయత్రి మల్లిక్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భారత మహిళా ఫుట్‌బాల్ జట్టు సీనియర్ క్రీడాకారిణి ఒడిశాకు చెందిన గాయత్రి మల్లిక్‌ను భారత సీనియర్ మహిళా జట్టుకు సహ కోచ్‌గా నియమించారు. ఈ నెల 10 నుంచి కోల్‌కతాలో జరగనున్న జాతీయ శిక్షణ శిబిరంలో ఆమె బాధ్యతలు స్వీకరించి జట్టు క్రీడాకారిణులకు శిక్షణ ఇస్తారు. రాష్ట్ర క్రీడా శాఖ శుక్రవారం ఆ వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ పోటీలకు భారత జట్టుకు శిక్షణ ఇచ్చే అవకాశం వచ్చినందుకు ఆమెకు ఆ శాఖ అభినందనలు తెలిపింది.

ఐటీఐ అవగాహన శిబిరం

శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఉమ్మర్‌కోట్ ఐటీఐ తరపున పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం అవగాహన శిబిరం జరిగింది. ఐటీఐ ట్రైనర్లు బాబుకుమార్ దొళాయి, ఆశిష్‌నాయక్, సందీప్ సారంగ తదితరులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రోడ్డు భద్రతపై సమీక్షా సమావేశం

నవరంగపూర్, న్యూస్‌టుడే: పాలనాధికారి డా.మహేశ్వర్ స్వయి అధ్యక్షతన శుక్రవారం రహదారి భద్రతపై సమీక్షా సమావేశం జరిగింది. రవాణా శాఖాధికారి జితేంద్రబోయ్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఎల్ఈడీ డిస్‌ప్లే ల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం తదితర అంశాలపై దృష్టిసారించారు.

సాగరంలో 7 కిలోల చేప పట్టివేత

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని జగన్నాథ్ సాగరంలో శుక్రవారం ఓ మత్స్యకారుడు 7 కిలోల చేపను పట్టుకున్నాడు. మొట్టమొదటిసారిగా పెద్ద చేపను పట్టుకున్నందుకు స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

జ్ఞానదీప్‌తో విద్యార్థులకు ప్రోత్సాహం

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం జ్ఞానదీప్ పేరుతో జిల్లా కేంద్రంలో విద్యా విభాగంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ మాట్లాడుతూ జ్ఞానదీప్ కార్యక్రమం జిల్లాలో 10, 12వ తరగతుల విద్యార్థులకు రానున్న పరీక్షలకు సన్నద్ధం చేసే ఒక కార్యక్రమం అని అన్నారు.

మిషన్‌శక్తి అదనపు కార్యదర్శి పర్యటన

ఎస్‌హెచ్‌జీ సంఘ సభ్యులతో కార్యదర్శి

నవరంగపూర్, న్యూస్‌టుడే: రాష్ట్ర మిషన్ శక్తి అదనపు కార్యదర్శి జ్యోతిశంకర్ మహాపాత్ర్ శుక్రవారం జిల్లాలో పర్యటించారు. స్థానిక మిషన్‌శక్తి, ఓఎల్ఎం అధికారులతో చర్చించారు. ఆయనతో సీడీఓ బరించి నారాయణ్, మిషన్ శక్తి ఆడిట్ అధికారి దీపక్ కాహాలి ఉన్నారు.

పొగాకు వ్యతిరేక దినం

ఖరగ్‌పూర్: పశ్చిమబెంగాల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో స్టూడెంట్ వీక్ కొనసాగుతోంది. మలంచా ప్రాంతంలోని తెలుగు విద్యాపీఠం ఉన్నత పాఠశాల హెచ్.ఎం. సాయి శ్రీధర్ పాఠశాలలో పొగాకు వ్యతిరేక దినం పాటిస్తున్నట్లు తెలిపారు.

టిప్పర్ ఢీకొని ఇద్దరి దుర్మరణం

నవరంగపూర్, న్యూస్‌టుడే: టిప్పర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ ఠాణా పరిధిలో భారండపరా భారతమాల రహదారిపై గురువారం రాత్రి జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం .. ఉదయ్‌పూర్ డీఎన్‌కే గ్రామానికి చెందిన విధాన్‌రాయ్(33), పరితోష్‌రాయ్(35) ద్విచక్ర వాహనంపై ఉమ్మర్‌కోట్ నుంచి స్వగ్రామానికి వెళుతుండగా భారండపరా గ్రామం వద్ద ప్రమాదం జరిగింది. స్థానికులు వారిద్దరిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మహిళ అనుమానాస్పద మృతి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: వాస్తవం బయట పెట్టాలని పోలీసులు చేసే ప్రయత్నంలో ఒక మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే స్థానిక చోటా టింగ్రా ప్రాంతానికి చెందిన రాగిణి టాండీ(65)ను బుధవారం రాత్రి అనుమతి లేకుండా ఇంటిపై శ్లాబ్ నిర్మాణ పనులు వేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో రాత్రి పది గంటల సమయంలో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఆమెను లాఠీతో కొట్టారని ఆరోపణ ఉంది. గురువారం అస్వస్థతకు గురైన ఆమె మృతి చెందింది. దీంతో గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఈ కేసు పోలీసు ఉన్నతాధికారులు వరకు వెళ్లింది. వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు.

పూరీలో ఒకరి హత్య

గోపాలపూర్, న్యూస్‌టుడే: దహన సంస్కారాల నిమిత్తం పూరీకి వచ్చిన ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. భద్రక్ జిల్లా బొంథా గ్రామంలో ఒకరు మృతిచెందగా గ్రామానికి చెందిన కొందరు మృతదేహాన్ని పూరీకి తెచ్చారు. వచ్చిన వారిలో ఇద్దరు కొట్లాటకు దిగారు. ఈ ఘటనలో రంజన్‌కుమార్‌దాస్(45) అనే వ్యక్తి మృతిచెందాడు. పూరీ సీబీచ్ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేశారు.

రెండు వాహనాలు ఢీకొని ఆరుగురికి గాయాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి సిరిసగుడ వద్ద శుక్రవారం ఉదయం రెండు వాహనాలు ఢీకొనడంతో ఆరుగురు గాయపడ్డారు. పాడువా ఠాణా అధికారి అశోక్ కుమార్ బిసోయి అందించిన వివరాల ప్రకారం...పాడువా నుంచి సిమిలిగుడ వైపు వెళ్తున్న బొలెరో, నందపూర్ నుంచి పాడువాకు వస్తున్న ఎకో వ్యాన్‌లు సిరిసగుడ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. దాంతో బొలెరోలో ఉన్న నలుగురు, వ్యాన్లో ఉన్న ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు గాయపడిన వారిని పాడువా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

తమ్ముడిని హత్యచేసిన అన్న

రాయగడ గ్రామీణం, మునిగూడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా అంబోదల పోలీసుస్టేషన్ బొడగంజిర గ్రామంలో బదన కచిమ(15)ను ఆయన పెదనాన్న కొడుకు బిసంబర కాచిమ్ గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి రోజు మాదిరిగా పంట కాపలాకు వెళ్తున్న బదనకచిమను ఆయన సోదరుడైన బిసంబర తన వెంట తీసుకొని వచ్చిన గొడ్డలితో దారుణంగా నరికి చంపాడు. పక్క పొలంలో ఉన్న వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని మునిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బిసంబరని అరెస్టు చేశారు. ఈహత్యకు పాతకక్షలే కారణమని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దోపిడీ కేసులో ఐదుగురి అరెస్టు

నవరంగపూర్, న్యూస్‌టుడే: దోపిడీ కేసులో నవరంగపూర్ జిల్లా కొసగుముడా సమితి కొడింగా పోలీసులు ఐదుగురిని శుక్రవారం అరెస్టు చేశారు. నిందితులు బొరిగుమ్మకు చెందిన దేవేంద్రబాగ్(21), సానదుబులి గ్రామానికి చెందిన హితేష్ బిసోయి(28), చపాలిగూడకు చెందిన గోవర్ధన్ భూమియా(25), కన్నేయిముండా గ్రామానికి చెందిన బేణుధర్ నాగ్(32)లుగా గుర్తించారు. వారి దగ్గర నుంచి కారు, 3 ద్విచక్ర వాహనాలు, 15 చరవాణులు, వెండి, బంగారు ఆభరణాలు, మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఐఐసీ జుగల్ కిషోర్ శబర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 4వ తేదీన బాగ్దేరి గ్రామానికి చెందిన ధన్‌బొత్ర ఇంట్లో చొరబడి వెండి ఆభరణాలు, డబ్బును దోచుకున్నారు. ధన్ ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితులను అరెస్టు చేశారు.

హత్య కేసులో మరొకరు..

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ సివిక్ వాలంటరీ పోలీసు తులసిరావు హత్య కేసు జిల్లాలో కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ హత్య కేసులో ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు మరో నిందితుడిని అరెస్టు చేసి గురువారం కోర్టు ముందు హాజరుపరిచారు.

పిస్తోలు స్వాధీనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక బి.ఎన్.పూర్ ఠాణా పరిధిలోని కొత్త బస్టాండు ప్రాంతంలో గురువారం పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురి యువకుల్ని పట్టుకున్నారు. పిస్తోలు, తూటాలు రెండు మ్యాగజిన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసినట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. తెలిపారు.

★ యువతితో ఏకాంతంగా ఉన్నప్పుడు తీసిన చిత్రాల్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన యువకుడ్ని బ్రహ్మపురలోని సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల ఠాణా అధికారులు అరెస్టు చేసి గురువారం న్యాయస్థానానికి తరలించారు. గంజాం జిల్లా బెల్లగావ్‌కు చెందిన నిందితుడి నుంచి చరవాణి, ఏకాంతంగా ఉన్న చిత్రాల డిజిటల్ కాపీలు స్వాధీనం చేసుకున్నామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ తెలిపారు.

★ బ్రహ్మపుర టౌన్ ఠాణా పోలీసులు గతంలో కొందరు నిందితుల్ని అరెస్టు చేసి, వారి నుంచి ఓ పిస్తోలు, కత్తులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక గేటు బజారు శాంతి నగర్ బిల్లో వీధికి చెందిన దొండ మహరణా (45) సరఫరా చేసినట్లు తేలింది. దీనితో దొండ మహరణాను అరెస్టు చేసి శుక్రవారం న్యాయస్థానానికి తరలించినట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ తెలిపారు.

గంజాయి మొక్కల ధ్వంసం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ పోలీసు, ఆబ్కారీ శాఖ సంయుక్తంగా జి.మాఝిగూడ పంచాయతీ గొడబెడ సమీపంలో గడియాజోడి అడవిలో గంజాయి సాగును శుక్రవారం ధ్వంసం చేశారు. ఠాణాధికారి డంబరుధర్ నేతృత్వంలో 29 ఎకరాల్లో సాగు చేస్తున్న గంజాయి మొక్కలను తొలగించారు.

వృద్ధులకు నిత్యావసరాలు అందజేత

వృద్ధులకు నిత్యావసరాలు అందిస్తున్న నళిని

రాయగడ, న్యూస్‌టుడే: పట్టణంలో రైతు కాలనీ నవజీవన్ ట్రస్ట్ వారు 40 మంది ఆదివాసీ వృద్ధులకు బియ్యం, పప్పులు వంటి 9 రకాల నిత్యావసరాలను ట్రస్ట్ నిర్వాహకురాలు బి.నళిని అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. శ్రీధర్ ఆచార్య సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

పైవంతెన మరమ్మతు పనులు వాయిదా వేయండి

కలెక్టర్‌ను కలిసేందుకు వచ్చిన కళింగ వైశ్య సంఘం సభ్యులు

రాయగడ, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం నుంచి చేపట్టనున్న పైదారి వంతెన (ఆర్బీ) మరమ్మత్తు పనులను వారం రోజుల పాటు వాయిదా వేయాలని కళింగ వైశ్య సంఘం సభ్యులు కలెక్టర్ అశుతోష్ కులకర్ణిని కోరారు. ఈ నెల 17 వరకూ మరమ్మత్తు పనులు వాయిదా వేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

11 నుంచి అండర్-17 ఫుట్‌బాల్ టోర్నమెంట్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఈ నెల 11వ తేదీ నుంచి జర్మన్ కప్ ఫుట్‌బాల్ పోటీలు స్థానిక బీఎన్ఆర్ మైదానంలో నిర్వహించనున్నట్లు పట్టణ పోలీస్ స్టేషన్ అధికారి పార్థసారథి పాల్ పాత్రికేయులకు తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు జర్మనీకి వెళ్లే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. పశ్చిమ మిడ్నాపూర్ ఎస్పీ మార్గదర్శకంలో ఈ పోటీలు జరుగుతాయి.

ఆపరేషన్ కమలం

సమావేశంలో పాల్గొన్న భాజపా జిల్లా నాయకులు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో భాజపా ఆధ్వర్యంలో ఆపరేషన్ కమలం పేరుతో ప్రత్యేక కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారు. సమావేశంలో పలువురు నూతన కార్యకర్తల చేరికలు కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్చో సమక్షంలో జరిపారు.

EENADU Classifieds
REAL ESTATE
రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.
JOBS
ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

మన చేతుల్లోనే.. ప్రకృతి నేస్తాల ఊపిరి..!

సముద్ర తాబేళ్లకు రక్షణ కరవవుతోంది. సిక్కోలు తీరంలో ఆలివ్ రిడ్లేల మృత్యుఘోష ఆగట్లేదు. ఇసుక తిన్నెలపై కళేబరాలుగా కనిపిస్తున్న దృశ్యాలు నిత్యకృత్యమైపోతున్నాయి. జీవవైవిధ్యాన్ని పెంపొందించే ఈ ప్రకృతి నేస్తాలను తక్షణమే కాపాడుకోవాలని, లేకుంటే అరుదైన జాతి అంతరించిపోయే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇలా చనిపోతున్నాయి..

చేపల వేటకు మెకనైజ్డ్ బోట్లు, నిషేధిత వలల వినియోగమే తాబేళ్ల మృత్యుఘోషకు ప్రధాన కారణాలు. ప్రధానంగా పెద్ద ఇంజిన్ బోట్లు సముద్రం 8 కి.మీ. లోతు నుంచి వేట సాగించాల్సి ఉన్నా నిబంధనలు అతిక్రమిస్తున్నారు. దీంతో ఇంజిన్ల పంకాలకు తాబేళ్లు తగిలి తీవ్రంగా గాయపడుతున్నాయి. మరికొన్ని వలలకు చిక్కి మృత్యువాత పడుతున్నాయి.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఆలివ్ రిడ్లేలను సంరక్షిస్తేనే పర్యావరణానికి మేలు

★ జిల్లాలోని పలు తీరాల్లో అటవీశాఖ కన్జర్వేషన్ పథకం కింద ట్రీ ఫౌండేషన్ సంస్థ సహకారంతో స్థానిక మత్స్యకార యువకులు హేచరీలను ఏర్పాటు చేసి సంరక్షిస్తున్నారు. మానవ తప్పిదాలతో ఆలివ్ రిడ్లేలకు ముప్పు తప్పట్లేదు.

దోకులపాడు తీరంలో మృత్యువాత పడిన ఆలివ్ రిడ్లేలు

సంపద వృద్ధిలో కీలకం..

సముద్రంలో ఆక్సిజన్ విడుదల చేసి సంపద వృద్ధి చేయడంలో ఆలివ్ రిడ్లేలు కీలక పాత్ర పోషిస్తాయి. చేప గుడ్లను నాశనం చేసే జెల్లీ ఫిష్‌ను నివారణకు దోహదపడతాయి. భారీగా పెరిగే నాచు కారణంగా సూర్యకిరణాలు అడుగు భాగం వరకు వెళ్లవు. అప్పుడు లోపల ఉండే జీవరాశులకు ముప్పు వాటిల్లుతుంది. ఆ నాచును ఆహారంగా తీసుకుని జీవవైవిధ్య పరిరక్షణకూ ఇవి మేలు చేస్తున్నాయి. ఇంజిన్ బోట్లు అతిక్రమణ, నిషేధ వలలు వినియోగంపై దృష్టిసారిస్తామని అటవీ శాఖ అధికారి మురళీకృష్ణనాయుడు తెలిపారు.

- ● జిల్లాలో తీరం పొడవు: 193 కి.మీ.
- ● అటవీశాఖ రేంజ్‌లు: శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ
- ● హేచరీలు(సముద్రపు తాబేళ్ల సంరక్షణ కేంద్రం): 16
- ● గతేడాది సేకరించిన గుడ్లు: 1.56 లక్షలు
- ● సముద్రంలోకి విడిచిపెట్టిన పిల్లలు: 79 వేలు
- ● ఏటా జిల్లాలో మృత్యువాత పడుతున్నవి: 2వేలకు పైగా

ఏం చేయాలంటే..

◆ అటవీ, మత్స్య శాఖ అధికారులు వేట సమయంలో నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలి. ◆ పాటించని వారిపై వన్య ప్రాణి చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ◆ తీర పరిసరాల పరిశుభ్రత, విషపూరిత జలాల నియంత్రణ విషయంలో కఠినంగా వ్యవహరించాలి.

గంజాయి రవాణా : ఒకరి అరెస్టు

చీడికాడ, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి వేపగుంటకు ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తున్న ఒకరిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశాలోని చిత్రకొండ మండలం కొత్తూరుకి చెందిన బురదంగి చంటిబాబు సరకును ఒడిశా నుంచి వేపగుంటకు తరలిస్తున్నాడు. ఈ క్రమంలో అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కోనాం కూడలిలో వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు నిందితుడు పోలీసులకు చిక్కాడు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకొని ద్విచక్రవాహనం, 10కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గంజాయితో పట్టుబడిన నిందితుడు

పుస్తకావిష్కరణ

వీరఘట్టం, న్యూస్‌టుడే: స.హ.చట్టం 5వ వార్షిక సావనీర్‌ను తహసీల్దార్ ఎ.సాయికామేశ్వర రావు స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం-2005ను అమల్లోకి తీసుకు వచ్చిందన్నారు. స.హ. చట్టం జిల్లా అధ్యక్షుడు ముద్ద వెంకటరమణ, చిట్టపుడివలస కూటమి నాయకులు కుమిలి లక్ష్మణ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

శిరస్త్రాణం తప్పనిసరి

సీతంపేట, న్యూస్‌టుడే: శిరస్త్రాణాలు ధరించకపోవడం వల్ల అధిక శాతం ప్రజలు మృతి చెందుతున్నారని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీతంపేట ఎస్సై వై.అమ్మనరావు అన్నారు. మండలంలోని మెట్టుగూడ కూడలి వద్ద శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టి, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎస్సై సంజీవు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

శ్రీకృష్ణావతారంలో శ్రీనివాసుడు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో 25వ రోజు(శుక్రవారం)స్వామి వారు శ్రీకృష్ణావతారంలో రుక్మిణీ సత్యభామా సమేతుడై భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని కేవిటి వీధిలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

రాయగడ, న్యూస్‌టుడే: రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రాంతీయ రవాణాశాఖ వారు మోటారు చట్టంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సర్క్యూట్ హౌస్ వద్ద కలెక్టర్ అశుతోష్ కులకర్ణి, అదనపు కలెక్టర్ నవీన్ చంద్ర నాయక్‌లు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ప్రాంతీయ రవాణాధికారి పోల్ బినయ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రమాణాలు నీట్లో.. ప్రాణాలు గాల్లో!

భద్రత పట్టని ప్రైవేటు బస్సులు

పండగ వేళా నామమాత్రపు తనిఖీలే

24.10.25 తెల్లవారుజామున కర్నూలు జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై 19 మంది మృత్యువాత పడ్డారు.

07.01.26 వేకువజామున తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పైవంతెనపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. ప్రమాదాన్ని డ్రైవరు గుర్తించడంతో అంతా సురక్షితంగా బయటపడ్డారు.

ఈనాడు, పార్వతీపురం

ప్రైవేటు బస్సుల ప్రమాదాలు భయాందోళన కలిగిస్తున్నాయి. కొందరు ట్రావెలర్స్ కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా వాహనాలు రోడ్డెక్కిస్తున్నారు. దీంతో ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నిరంతరం పర్యవేక్షించాల్సిన రవాణా శాఖాధికారులు నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు. ఎక్కడైనా ఘటన జరిగితే కొన్ని రోజులు హడావుడి.. ఆ తర్వాత మళ్లీ మామూలే. సంక్రాంతి పండగ వేళ ప్రయాణికులు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. ఈ నేపథ్యంలో యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అక్కడ రిజిస్ట్రేషన్.. ఇక్కడ ఆపరేషన్

ఉమ్మడి జిల్లా మీదుగా తిరిగే ప్రైవేటు బస్సుల్లో 95 శాతానికి పైగా మన రాష్ట్ర రిజిస్ట్రేషన్లు లేవు. వాటిని నాగాలాండ్, పుదుచ్చేరి, సిక్కిం రాష్ట్రాల్లోని తప్పుడు చిరునామాలతో రిజిస్ట్రేషన్లు చేసి మన రాష్ట్రంలో దూర ప్రాంతాలకు నడుపుతున్నారు. టూరిస్ట్ బస్సుల పేరుతో ప్రయాణికుల సర్వీసుల మాదిరి నిర్వహిస్తున్నారు.

స్లీపర్‌లో మారని సీను

పలు స్లీపర్ బస్సులు అదనంగా రెండు బెర్తులు ఏర్పాటు చేసుకుని తిరుగుతున్నాయి. కర్నూలు ప్రమాదం తర్వాత తనిఖీలు చేపట్టడంతో చాలామంది యజమానులు వాటిలో అదనపు బెర్తులు తొలగించారు. బీఎస్-6 వాహనాలు అందుబాటులోకి వచ్చినా భద్రత ప్రమాణాలు పాటించడంలో ప్రైవేటు సంస్థల యజమానులు గాలికొదిలేస్తున్నారు. ఆకస్మికంగా అగ్ని ప్రమాదం జరిగితే నియంత్రించలేని పరిస్థితి ఎదురవుతోంది.

అయిదు బస్సులను సీజ్ చేశాం

కర్నూలు బస్సు ప్రమాదం తర్వాత జిల్లా మీదుగా రాకపోకలు సాగించే 27 ప్రైవేటు బస్సులను గుర్తించి గత మూడు నెలల్లో తనిఖీలు చేపట్టామని, వాటిలో అయిదు బస్సులను సీజ్ చేశామని విజయనగరం జిల్లా రవాణాశాఖాధికారి మణికుమార్ 'ఈనాడు'కు తెలిపారు. వాటి ఫిట్‌నెస్ రద్దు చేశామన్నారు. పొరుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ జరిగిన వాటిని ఆయా రాష్ట్రాలకు వెనక్కి పంపించామన్నారు. ప్రైవేటు బస్సుల్లో అత్యవసర తలుపులకు అడ్డంగా ఉన్న పడకలను తొలగించామన్నారు. నిబంధనల గీత దాటితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

★ పార్వతీపురం, పాలకొండ, రాజాం, విజయనగరం నుంచి రోజూ ప్రైవేటు బస్సులు దూరప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి.

★ పార్వతీపురం, శ్రీకాకుళం నుంచి బయలుదేరే కొన్ని సర్వీసులు విజయనగరం మీదుగా వెళ్తున్నాయి. ఎక్కువగా హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, రేపల్లె, చీరాలకు నడుస్తున్నాయి.

★ చాలావరకు వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకుపోతున్నాయి.

★ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ప్రధాన పట్టణాలకు ఆయా రాష్ట్రాల బస్సులు ఉమ్మడి జిల్లా మీదుగా 150కి పైగా తిరుగుతున్నాయి.

★ ఎక్కువ సర్వీసులు రాత్రి పూట ప్రయాణించడం, మితిమీరిన వేగం, డ్రైవర్లకు సరైన నిద్ర లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

★ అగ్నిమాపక రక్షణ ప్రమాణాలు చాలామంది పాటించడం లేదు.

★ రవాణా శాఖాధికారులు ఎవరినైనా పట్టుకుని జరిమానా విధించేందుకు సిద్ధపడితే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో వారిపై ఒత్తిడి తెస్తున్నారు.

అడుగు పెట్టలేం.. అడవి దాటలేం

ఏళ్లుగా అటవీశాఖ అనుమతులకు నిరీక్షణ

మన్యం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం ఎక్కువ. కొండలపై గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించలేక.. డోలీ మోత తప్పని పరిస్థితి. ప్రభుత్వం ప్రజల కష్టాలు తీర్చేందుకు వీలుగా రహదారులు వేసేందుకు ఎన్ని నిధులు కేటాయించినా, అడవి మార్గంలో దారులు వేయాలంటే అటవీశాఖ అనుమతులు తప్పనిసరి. అలా కాదని పనులు చేస్తే ఇంజినీరింగు అధికారులు, గుత్తేదారులు కేసులను ఎదుర్కోవాల్సి వస్తుంది. జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖ చేపడుతున్న నాలుగు రహదారులు ఏళ్ల తరబడి అటవీ అనుమతుల కోసం నిరీక్షిస్తున్నాయి. కొన్ని నిధులు మురిగిపోయి, వెనక్కి వెళ్లిపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

– న్యూస్‌టుడే, పార్వతీపురం

కొమరాడ మండలం కొండ కూనేరు గ్రామానికి వెళ్లే మార్గం దుస్థితి ఇది. రూ.12.86 కోట్లు మంజూరు చేశారు. అటవీ భూమి అవసరం కాగా అనుమతులు కోరుతూ దస్త్రాలు పంపినా కదలిక లేదు.

మార్చిలోగా పూర్తి కాకుంటే..

కొమరాడ మండలం సరాయిపాడు నుంచి కొండకూనేరుకు 19.81 కిలోమీటర్ల బీటీ రహదారికి పంచాయతీరాజ్‌శాఖకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులు రూ.12.86 కోట్లు మంజూరు చేశారు. ఈ మొత్తం వచ్చి.. ఏళ్లు గడుస్తున్నా అటవీశాఖ అనుమతులు రాలేదు. ఈ ఏడాది మార్చి 31లోగా పూర్తికాని పక్షంలో నిధులు వెనక్కి వెళ్లిపోయే ప్రమాదం ఉంది.

పీఎం జన్‌మన్‌కు అడ్డంకులే

గిరిజన ప్రాంతాల్లో వసతుల కల్పనకు పీఎం జన్‌మన్ పథకం కింద మొదటి విడతలో రెండు రహదారులకు అటవీశాఖ అనుమతులు అవసరం ఉంది. కురుపాం మండలం రాముడిగూడ-బొడ్డుగాడిగూడ రోడ్డుకు రూ.2.95 కోట్లు, ఎగువపులిపుట్టి-గుమ్మిడిగూడకు రూ.2.50 కోట్లు మంజూరు చేశారు. నిర్మాణానికి ముందు సర్వేకు అటవీశాఖ అధికారుల అనుమతి కావాలి. అనుమతులు కోరుతూ విజ్ఞప్తి చేసినా స్పందన లేదు.

రిట్లపాడు రోడ్డు.. కదిలేదెన్నడు?

పంచాయతీరాజ్, అటవీ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చిన రహదారిగా పాచిపెంట మండలం ఆలూరు నుంచి రిట్లపాడుకు రూ.4 కోట్లతో నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు పనులు ప్రారంభించారు. కొంత అటవీ భూభాగం వినియోగించాల్సి ఉంది. దీనికోసం అనుమతులు కోరుతూ జిల్లాస్థాయి కమిటీలో అనుమతులు తీసుకోవాలని డీఎఫ్‌వోకు వినతి పత్రం సమర్పించారు. ఇంకా పూర్తిస్థాయి అనుమతులు రాలేదు.

ప్రయత్నిస్తున్నాం

అటవీ అనుమతుల కోసం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే సానుకూల ఫలితాలు వచ్చే వీలుంది. కొండకూనేరు రహదారిని మార్చిలోగా పూర్తి చేయాలి. దీనికి గడువు పెంచే వీలుంది. నిధులు మురిగిపోకుండా పనులు జరిగేలా చర్యలు చేపడుతున్నాం.

– వీఎస్ నగేష్‌బాబు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగు అధికారి

గ్రామాల్లో ముస్తాబు కార్యక్రమం అమలు చేయాలి

వీరఘట్టం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ముస్తాబు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని డీఎల్‌డీవో వీవీ గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని నడిమికెల్ల, కడకెల్ల గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించారు. రహదారులు, ఖాళీ ప్రదేశాల్లో వ్యర్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉప ఎంపీడీవో శాంతారావు, కార్యదర్శి ధర్మారావులను ఆదేశించారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

భామిని, న్యూస్‌టుడే: ప్రతి నెల గర్భిణులు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని బత్తిలి పీహెచ్‌సీ వైద్యాధికారులు రవీంద్ర, దామోదర్ అన్నారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో 53 మంది గర్భిణులకు పీఎంఎస్‌ఎంఏ కార్యక్రమం నిర్వహించారు. భామిని పీహెచ్‌సీ పరిధిలోని వైద్యాధికారిణి సంతోషిలక్ష్మీ ఆధ్వర్యంలో 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

గణతంత్ర దినోత్సవానికి ముందస్తు సమావేశం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరిలో జనవరి 26న గణతంత్ర దినోత్సవానికి జిల్లా ప్రభుత్వం తరఫున ముందస్తు సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో అదనపు కలెక్టర్ వేదవడ్ ప్రధాన్ పాల్గొని గణతంత్ర దినోత్సవం విషయంపై వివరాలు అందజేశారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇతరులు

ఎన్జీవో సంఘ కాలమానిని ఆవిష్కరణ

సీతంపేట, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో సంఘ పాలకొండ తాలూకా యూనిట్ టేబుల్ క్యాలెండర్‌ను శుక్రవారం సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో పీవో, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆవిష్కరించారు. ఏపీ ఎన్జీవో సంఘ గౌరవాధ్యక్షుడు ఎ.లిల్లీపుష్పనాథం, అధ్యక్షుడు పైల ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎన్.లక్ష్మీనాయుడు, పరిపాలనాధికారి సావిత్రి, సంఘ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐటీడీఏకు 8 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం పరిపాలనాధికారి(ఏవో) సునీల్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 8 వినతులు అందజేశారు. కోతాంకు చెందిన వంశమని, శ్రీను పవర్ టిల్లర్‌కు రుణం, టార్పాలిన్లు ఇప్పించాలని, కురసడిగూడకు చెందిన వెంకటేష్ పసుపు వ్యాపారానికి రుణం ఇప్పించాలని, దేవనాపురానికి చెందిన జయచంద్రన్ రెస్టారెంట్ వ్యాపారానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి తదితరులు పాల్గొన్నారు.

సీతంపేటలో సమస్యలు తెలుసుకుంటున్న ఐటీడీఏ ఏవో

చుక్కలు చూపిస్తున్నాయ్.. పిక్కలు పీకేస్తున్నాయ్..!

సగటున రోజుకు 118 మందిపై శునకాల దాడులు

గతేడాది 43 వేలకుపైగా కేసులు

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, బలగ

కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువవుతోంది. జిల్లాలోని వీధుల్లోనే కాకుండా ప్రధాన రహదారులు, రద్దీ కూడళ్లలోనూ స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులుగా సంచరిస్తూ జనాలపై దాడులు చేస్తున్నాయి. అధికారులు శస్త్రచికిత్సల పేరుతో రూ.లక్షల్లో ఖర్చు చూపిస్తున్నా.. క్షేత్రస్థాయిలో సమస్య మరింత బెంబేలెత్తిస్తోంది. రోజుకు సగటున రోజుకు 118 మందిని కరుస్తున్నాయి. గతేడాది 43,294 మంది కుక్కకాటుకు బాధితులు నమోదయ్యారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో గతేడాది అత్యధికంగా జనవరి, నవంబరు, ఫిబ్రవరి నెలల్లో ఎక్కువ కేసులు నమోదయ్యాయి. వేసవిలో కొంత తగ్గాయి. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో వీటి బెడద మరింత ఎక్కువగా ఉంది. ఆయా చోట్ల వీటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

నరసన్నపేట ప్రధాన రహదారిలో శునకాల గుంపు

శస్త్ర చికిత్సలా.. అవెక్కడ..

ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల్లో శునకాల సంతతి నియంత్రణ శస్త్ర చికిత్సలు జరగట్లేదు. శ్రీకాకుళం నగరంలోనూ బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా తరచూ నిలిపేస్తున్నారు. శ్రీకాకుళం నగరంలో 2021 నుంచి 2025 వరకు రూ.73.8 లక్షలు ఖర్చు చేసి 5,203 శస్త్ర చికిత్సలు చేసినట్లు చూపిస్తున్నా.. వీధుల్లో కుక్కల సంఖ్య తగ్గట్లేదు.

సర్వే బృందమే ఆశ్చర్యపోయింది..

ఇటీవల శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రిని ప్రపంచ బ్యాంకు సర్వే బృందం తనిఖీ చేసింది. ఆ సమయంలో కుక్కకాటు బాధితుల ఓపీ చూసి సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు. గత నెలలో 327 మందిపై శునకాల దాడిలో గాయపడి చికిత్స పొందడాన్ని గుర్తించి సూచనలు చేశారు. కుక్కల సంతతి నియంత్రణపై శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు.

అందుబాటులో వ్యాక్సిన్లు..

జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో యాంటీ రేబీస్ వ్యాక్సిన్, టీటీ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. అవసరానికి తగ్గట్లుగా ముందుస్తుగానే వాటిని సరఫరా చేస్తున్నాం. ప్రస్తుతం 13,342 టీకాలు నిల్వ ఉన్నాయి. ఎవరైనా శునకాల దాడిలో గాయపడితే వెంటనే సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలి. సంబంధిత అధికారులతో కలిసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ కె.అనిత, డీఎంహెచ్‌వో, శ్రీకాకుళం

గతేడాది కుక్కకాట్ల సంఖ్య..

జనవరి:	ఫిబ్రవరి:	మార్చి:	ఏప్రిల్:	మే:	జూన్:	జులై:	ఆగస్టు:	సెప్టెంబరు:	అక్టోబరు:	నవంబరు:	డిసెంబరు:
5,043	3,974	3,655	3,512	3,382	3,022	2,843	3,246	2,904	3,630	4,190	3,893

ఎరువు దరువు!

అమాంతం పెరిగిన ధరలు

అన్నదాతలపై ఆర్థిక భారం

బొబ్బిలిలోని ఓ దుకాణంలో ఎరువు బస్తాలు

– న్యూస్‌టుడే, బొబ్బిలి

ఓ వైపు సాగు ఖర్చులు పెరిగి.. ఆశించిన దిగుబడుల్లేక. . గిట్టుబాటు ధరరాక విలవిల్లాడుతున్న అన్నదాతలపై ఎరువుల ధరలు మరింత కుంగదీస్తున్నాయి. గడిచిన ఖరీఫ్‌తో పోల్చితే ఒక్కసారిగా పెరిగిపోయాయి. అనుకున్న మేరకు యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతుంటే మరో వైపు కాంప్లెక్సు రకాల ధరలను వ్యాపారులు అమాంతంగా పెంచేశారని ఆందోళన చెందుతున్నారు.

భారీగా వినియోగం..

జిల్లాలో ప్రస్తుత రబీలో 57 వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత వరకు 20 వేల హెక్టార్లలో పంటలు వేశారు. ఆ మేరకు 26 వేల మెట్రిక్ టన్నుల ఎరువు అవసరం కాగా, ఇంత వరకు 16 వేల టన్నులే గోదాంలకు చేరింది. గడిచిన ఖరీఫ్‌లో 1.15 లక్షల హెక్టార్లలో సాగుకు గానూ.. 1.25 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. 57 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 40 శాతం వరకు కాంప్లెక్సు రకాలనే వినియోగించారు. రబీలో ఎక్కువగా వరి, అపరాలు, మొక్కజొన్న, కూరగాయలు, మామిడితోటలు, పామాయిల్ వేశారు. వీటికి ఎక్కువగా కాంప్లెక్సు ఎరువులే వినియోగిస్తున్నారు. ఎకరాకు వరికి 7, మొక్కజొన్నకు 6, అపరాలకు 2, శనగకు 2, మామిడికి 4, పామాయిల్‌కు 3 బస్తాలు అవసరం. ఆ మేరకు మూడు ఎకరాల వద్ద రైతుపై రూ.1000 నుంచి రూ.1500 వరకు అదనపు భారం పడుతోంది.

ఇవీ తేడాలు (బస్తా ధర.. రూ.లలో)

రకం	ఖరీఫ్	రబీ
14.35.14	1800	1950
2020.0.13	1400	1450
28.28.0	1800	1900
పొటాష్	1700	1800
16.16.16	1450	1600
10.26.26	1720	1950

వ్యాపారుల దోపిడీ..

ఎరువుల కంపెనీలు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచేస్తున్నాయి. దీంతో తక్కువ ధర పలికే యూరియాను వినియోగిద్దామంటే అదీ దొరకని పరిస్థితి. ఒక వేళ దొరికినా వ్యాపారులు యూరియాతో కాంప్లెక్సు ఎరువులకు లింకు పెట్టి విక్రయిస్తున్నారు. పొటాష్ మొదలు ఎక్కువగా వినియోగించే 28.28.0, 16.16.16 తదితరాలను అందకుండా చేస్తున్నారు. గత ఖరీఫ్‌తో చూస్తే రబీలో బస్తాపై రూ.100 నుంచి రూ.150 వరకు పెరిగింది. 10.26.26 రకం ధర గరిష్ఠంగా రూ.230 వరకు చేరింది.

రబీలో కొరత లేకుండా చర్యలు.. పెరిగిన కాంప్లెక్సు ఎరువుల ధరల సమాచారం మాకు రావాల్సి ఉంది. వాటి పెరుగుల మా చేతుల్లో ఉండదు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందుబాటులో ఉంచాం. రబీలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం.

– వీటీ రామారావు, విజయనగరం జిల్లా వ్యవసాయాధికారి

కాబోయే అమ్మకు ఆహారం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రి, అన్నవరం పీహెచ్‌సీలో వైద్య సేవలు కోసం వచ్చిన గర్భిణులకు స్థానిక సత్యసాయి భక్తులు ఆహారం అందజేశారు. 75 మందికి ఆహార పొట్లాలను ఆ సంస్థ కన్వీనర్ కె.సుధాకర్, ఆధ్యాత్మిక బాధ్యుడు సీహెచ్ శ్రీను పంపిణీ చేశారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

(c) eenadu

ఈపీఎస్, నయినార్ భేటీ

పళనిసామికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నయినార్ నాగేంద్రన్

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ శుక్రవారం భేటీ అయ్యారు. చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని ఈపీఎస్ నివాసంలో జరిగిన భేటీలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల కేటాయింపునకు సంబంధించి చర్చలు జరిగాయి. భాజపా 56 నియోజకవర్గాలు అడిగేందుకు నిర్ణయించుకుంది. 2021 ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమిలో భాజపాకు 20 కేటాయించగా 4 చోట్ల విజయం సాధించడం గమనార్హం. భేటీ అనంతరం నయినార్ నాగేంద్రన్ విలేకర్లతో మాట్లాడుతూ... చెన్నైలో ఈ నెలాఖరులో ప్రధాని మోదీ నేతృత్వంలో సమావేశం జరుగనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈపీఎస్‌తో చర్చించినట్లు చెప్పారు. సీట్ల సర్దుబాటు చర్చ కూడా సజావుగా సాగిందని పేర్కొన్నారు. భాజపాకు ఏయే స్థానాలు దక్కాయో తర్వాత చెబుతామన్నారు.

కచ్చతీవు ఆలయ వేడుకలకు శ్రీలంక సన్నాహాలు

ఆంథోని ఆలయం

చెన్నై, న్యూస్‌టుడే: కచ్చతీవులోని ఆంథోని ఆలయ వేడుకలకు శ్రీలంక ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఆలయంలో ఏటా జరిగే వేడుకల్లో భారత్, శ్రీలంక నుంచి భక్తులు పాల్గొంటారు. ఈ ఏడాది వేడుకలు ఫిబ్రవరి 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు ధ్వజారోహణతో ప్రారంభం కానున్నాయి. రెండు రోజులపాటు జరగనున్న వేడుకల్లో శ్రీలంక, భారత్ నుంచి 4వేల మంది చొప్పున 8వేల మంది భక్తులు పాల్గొనడానికి అనుమతి ఇవ్వనున్నట్లు శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం ఈ వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పొంగలి తయారు చేస్తున్న విద్యార్థినులు

చెన్నైలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆర్ట్స్, సైన్స్ మహిళా కళాశాల ఆవరణలో శుక్రవారం సమత్వ పొంగల్ వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థినులు వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంచుకున్నారు. కళాశాల కరెస్పాండెంట్ చిన్ని బాలాజీ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.బి.వనిత తదితరులు పాల్గొన్నారు.

\- టీనగర్, న్యూస్‌టుడే

చిలక జోస్యం చెప్పించుకుంటూ..

గిండి లోక్‌భవన్‌లో జరిగిన వేడుకల్లో ఉట్టి కొడుతున్న గవర్నర్ ఆర్.ఎన్. రవి

28న ప్రధాని మోదీ రాక

ప్యారిస్, న్యూస్‌టుడే: కన్నియాకుమరిలో 28న జరగనున్న భాజపా మహిళా మహానాడులో ప్రధాని మోదీ పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అక్కడి ఓ ప్రైవేటు కళాశాల మైదానంలో జరిగే మహానాడులో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి, టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్ తదితరులు పాల్గొంటారని భాజపా నిర్వాహకులు పేర్కొన్నారు.

వాలంటీర్లకు టోపీ, సెల్‌ఫోన్ అందిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం 'ఉంగ కనవ సొల్లుంగ'(మీ కలలు చెప్పండి) అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా నియమించిన 50 వేల మంది వాలంటీర్లు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.91 కోట్ల కుటుంబాల్లోని ప్రతి వ్యక్తిని ఒకటికి రెండుసార్లు కలిసి వారి భవిషత్ ప్రణాళిక తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు. పథక ప్రారంభోత్సవం తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీప పాడియనల్లూరులో శుక్రవారం ఉదయం స్టాలిన్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కలలను సాకారం చేసి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ప్రభుత్వాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నదే తన లక్ష్యమని, అందుకు అహర్నిశలు పాటుపడుతున్నట్లు చెప్పారు. www.uks.tn.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా అభిప్రాయాలు నమోదు చేయొచ్చని వెల్లడించారు. వాలంటీర్లకు ప్రత్యేక టోపీ, సెల్‌ఫోన్, డేటా కార్డులను ముఖ్యమంత్రి అందజేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తీర్పు ఇచ్చినందుకు న్యాయమూర్తికి బెదిరింపులు



మాట్లాడుతున్న గవర్నర్ ఆర్ఎన్ రవి

మామల్లపురం, న్యూస్‌టుడే: తీర్పు ఇచ్చినందుకు హైకోర్టు న్యాయమూర్తిని బెదిరించిన సంఘటన దేశ చరిత్రలో ఎన్నడూ జరగలేదని గవర్నర్ ఆర్ఎన్ రవి తెలిపారు. చెంగల్పట్టు జిల్లా కాట్టాంగొళత్తూర్‌లోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో గురువారం సాయంత్రం భారత 75వ గణతంత్ర దినోత్సవంపై సదస్సు నిర్వహించారు. కులపతి పారివేందన్ అధ్యక్షత వహించారు. గవర్నర్ మాట్లాడుతూ మురుగన్ పవిత్రస్థలాల్లో తిరుప్పరంకుండ్రం ఒకటని, కార్తికదీపం రోజున అక్కడి కొండపైనున్న స్తంభంపై దీపం వెలిగించలేకపోయారని తెలిపారు. దీపం వెలిగించేందుకు ప్రయత్నించినవారిని అడ్డుకున్నారన్నారు. ఇదే విషయమై న్యాయమూర్తి తీర్పునిస్తే ఆయన్నే బెదిరించారని ఇలాంటి పరిస్థితిని ఎన్నడూ చూడలేదన్నారు. కొత్త ఆవిష్కరణలతో భారత్ బలమైన దేశంగా మారడానికి అందరం కష్టపడి పని చేయాలన్నారు.

ల్యాప్‌టాప్‌లపై రాజకీయం

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్-మే నెలల్లో జరగనున్నాయి. తన బలాన్ని నిరూపించుకునేందుకు అధికార డీఎంకే సన్నద్ధమవుతుండటంతో పాటు ఓట్లు రాబట్టుకునేందుకు జనాకర్షక కార్యక్రమాలతో ముందుకెళ్తోంది. ప్రత్యేకంచి యువ ఓటర్లపై దృష్టిపెడుతోంది.

ఈనాడు-చెన్నై

ఒకప్పుడు బాగా ప్రజాదరణ పొందిన ల్యాప్‌టాప్‌ల పంపిణీ పథకాన్ని 'ఉలగం ఉంగల్ కైయిల్' (ప్రపంచం మీ చేతుల్లో) పేరుతో తిరిగి తెరపైకి తెచ్చింది డీఎంకే. తాజాగా ఎం.కె.స్టాలిన్ ప్రారంభించారు. తొలి విడతగా 10లక్షల ల్యాప్‌టాప్‌లు ఇస్తున్నారు. జిల్లాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వాటి పంపిణీల్లో తీరికలేకుండా ఉన్నారు. వచ్చే ఏడాది మలి విడతలో మరో 10 లక్షలు పంపిణీ చేయనున్నారు. ఇందుకు సంబంధించి 2025-26 బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. ఇంజినీరింగ్, ఆర్ట్స్, సైన్స్, మెడికల్, అగ్రికల్చర్, లా, పాలిటెక్నిక్ విద్యార్థులకు అందిస్తామని చెప్పారు. డెల్, హెచ్‌పీ, ఏసర్‌లాంటి కంపెనీలకు చెందిన ల్యాప్‌టాప్‌లు అందిస్తున్నారు. ఫిబ్రవరిలోపు పంపిణీ పూర్తి చేయాలని అనుకుంటున్నారు. ఈ పథకం యువతను ఆకర్షించేలా ఉండటంతో రాజకీయంగా దుమారం రేగుతోంది.

అన్నాడీఎంకే ఆరోపణ..

2011లో ఉచిత ల్యాప్‌టాప్ పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి జయలలిత ప్రారంభించారు. 2020-21వరకు కొనసాగింది. రూ.7,350 కోట్లు వెచ్చించి 52 లక్షల మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన డీఎంకే.. కొవిడ్ కష్టాలు, ఆ తర్వాత జీఎస్టీ ద్వారా రాష్ట్రాల ప్రతిపత్తి తగ్గిందనే ఆరోపణల మధ్య పథకాన్ని ఆపేశారు. ఇప్పుడు తిరిగి ప్రారంభించారు. తాము విద్యార్థుల కోసం తెచ్చిన పథకాన్ని డీఎంకే లాగేసుకుందని అన్నాడీఎంకే ఆరోపిస్తోంది.

ఓట్ల కోసం కాక మరేంటి?

ఇవన్నీ ఎన్నికల గిమ్మిక్కులని అన్నాడీఎంకే, అనుబంధ పార్టీ వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. తమ ప్రభుత్వం కొనసాగించిన పథకాన్ని ఆపేసి ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని ల్యాప్‌టాప్ పథకాన్ని అందుకోవడం ఓట్లకోసం కాకపోతే మరేంటని ప్రశ్నిస్తున్నాయి. డీఎంకేకు ఓటమి భయం పట్టుకుందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి వ్యాఖ్యానించారు.

కెరీర్‌కు లాంచ్‌పాడ్

యువత ల్యాప్‌టాప్‌ను బహుమానంగా భావించొద్దని, ప్రపంచంలో ఎదగడానికి ఇదో అవకాశంగా తీసుకోవాలని స్టాలిన్ చెప్పారు. భవిష్యత్తు విద్యకు పెడుతున్న పెట్టుబడిగా భావించాలన్నారు. ప్రతిదానికి రెండు పార్శ్వాలు ఉంటాయని పేర్కొంటూ.. సినిమాలు, వీడియోగేమ్‌లకోసం కాకుండా బంగారు భవిష్యత్తును ఇచ్చే కెరీర్‌కు లాంచ్‌పాడ్‌గా వాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

- ఆకర్షణీయ పథకాలపై డీఎంకే కీలక ప్రకటనలు
- ఎన్నికల కోసమేనని అన్నాడీఎంకే విమర్శ

కీలక ప్రకటనలు

❖ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డీఎంకే పలు కీలక ప్రకటనలు చేసింది. తాజాగా 2కోట్ల కన్నా ఎక్కువ కుటుంబాలకు రూ.3000తో పాటు ఆకర్షణీయ పొంగల్ కానుక ఇస్తోంది. 2023-24లో రూ.1000 ఇవ్వగా ఇప్పుడు మూడింతలు పెంచారు.

❖ మహిళా హక్కు పథకంలో భాగంగా గృహిణులకు రూ.1000 అందిస్తున్నారు. గతేడాది మే దాకా 1.15 కోట్ల మంది లబ్ధిపొందారు. ఈ కార్యక్రమాన్ని విస్తరించడం కీలక అడుగుగా మారింది.

❖ పుదుమై పెణ్ పథకం కింద 6-12 తరగతుల విద్యార్థినులు గతేడాది జూన్ నాటికి 4.9లక్షల మంది లబ్ధిపొందగా మరో 75వేల మందికి పెంచారు.

❖ తమిళ్ ముదల్వన్ పథకంలో భాగంగా ఉన్నత విద్య చదువుతున్న బాలురకు నెలకు రూ.1000 ఇచ్చే పథకాన్ని 4.25 లక్షల మందికి విస్తరించారు.

❖ ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 17.53 లక్షల మంది విద్యార్థులకు అందిస్తున్నారు.

❖ తాజాగా ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పింఛన్ పథకాన్ని ప్రకటించడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా రెండుసార్లు కరవుభత్యం పెంపు, మూలవేతనంలో 50శాతం పింఛన్‌కు భరోసా కల్పిస్తున్నారు. ఉద్యోగుల 10శాతం భాగస్వామ్యంతో పాటు మిగిలిన పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నారు.

❖ ప్రజాకర్షక మక్కలై తేడి మరుత్తువమ్(ఇంటి వద్దకే ఆరోగ్యసేవలు) పథకం 2.2 కోట్ల మందికి చేరడంతో పాటు ప్రపంచదేశాల ప్రశంసలు పొందుతోంది.

❖ యువ ఓటర్లతో మనసు విప్పి మాట్లాడేందుకు ఎం.కె.స్టాలిన్ తాజాగా 'వైబ్ విత్ ఎంకేఎస్' సిరీస్‌ను ప్రారంభించారు. వారికి మరింత దగ్గరయ్యేలా విషయాలు చెబుతున్నారు. ఇలాంటి కార్యక్రమాలు తమకు ఓట్లు తెచ్చిపెడతాయనే భావన డీఎంకే వర్గాల్లో బలంగా ఉంది.

ఐఐటీఎంలో ఘనంగా సారంగ్

లాల్గుడి కృష్ణన్, విజయలక్ష్మి వయోలిన్ కచేరి

తోట తరణికి జ్ఞాపిక అందజేస్తున్న ఐఐటీఎం విద్యార్థుల డీన్ గుమ్మడి సత్యనారాయణ

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్‌లో సారంగ్ సాంస్కృతిక కార్యక్రమం గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ఓపెన్ ఎయిర్ థియేటర్ వేదికగా జరిగిన కార్యక్రమానికి పద్మశ్రీ పురస్కార గ్రహీత, సినీ కళా దర్శకుడు తోట తరణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఐఐటీ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి, తోట తరణి, విద్యార్థుల డీన్, ఆచార్యులు గుమ్మడి సత్యనారాయణ, సాంస్కృతిక సలహాదారు సుశాంత్ పాణిగ్రాహి, లాల్గుడి జీజేఆర్ కృష్ణన్, సారంగ్ కార్యదర్శి సాయి సంకల్ప్ తదితరులు జ్యోతి వెలిగించడంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. లాల్గుడి కృష్ణన్, విజయలక్ష్మిల వయోలిన్ కచేరీ, ప్రసన్న గిటార్ కచేరీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తోట తరణి మాట్లాడుతూ.. 'రాజ పార్వయ్' సినిమాతో తనకు కళా దర్శకుడిగా మంచి గుర్తింపు లభించిందన్నారు. తన తండ్రి తోట వెంకటేశ్వరరావు, జి.సుబ్బారావు లాంటి కళా దర్శకుల స్ఫూర్తితోనే తను ఆ విభాగంలో అడుగుపెట్టానన్నారు. అంజలి, నాయగన్, దళపతి, ఇండియన్ తదితర 200 చిత్రాలకు పని చేశానని గుర్తు చేసుకున్నారు. తోట తరణి సతీమణి శారద, కుమార్తె అంజన తదితరులు పాల్గొన్నారు. గుమ్మడి సత్యనారాయణ తోట తరణికి జ్ఞాపిక అందజేశారు.

పఠనాసక్తి పెంచుకోవాలి

పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

ఏర్పాటైన స్టాళ్లు

చెన్నై, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో పలు పుస్తకాలను ఆన్‌లైన్‌లో చదివే అవకాశాలున్నా పుస్తకాన్ని చేతిలోకి తీసుకుని పేజీలు తిప్పే అనుభూతి ప్రత్యేకమని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ప్రజలందరూ పఠనాసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. నందనం వైఎంసీఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటైన 49వ చెన్నై పుస్తక ప్రదర్శన-2026ను ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఆలోచన రేకెత్తించేందుకు కారణమైన పుస్తకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో పుస్తక ప్రదర్శనను నిర్వహిస్తున్న బపాసి(ది బుక్‌సెల్లర్స్, పబ్లిషర్స్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇండియా) ప్రయత్నం అభినందనీయమని తెలిపారు. 1977లో 13 స్టాళ్లతో ప్రారంభమైన ప్రదర్శన ప్రస్తుతం సుమారు 900 స్టాళ్లతో కొనసాగడం విజయానికి నిదర్శనమన్నారు. ఉత్తమ రచనలకు కరుణానిధి పేరిట పొర్కిళి పురస్కారాలు ప్రదానం చేయడం తనకు అదనపు సంతోషమని చెప్పారు. మంత్రులు మా.సుబ్రమణియన్, అన్బిల్ మహేశ్ పొయ్యామొళి, తమిళనాడు పాఠ్యపుస్తక సంస్థ ఛైర్మన్ దిండుగల్ లియోని, బపాసి అధ్యక్షుడు షణ్ముగం, ఉపాధ్యక్షులు నక్కీరన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గాంధేయవాది కన్నుమూత

వన్నిక్కాలై (పాతచిత్రం)

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దిండుగల్ జిల్లా ఒట్టన్‌సత్రం సమీపంలోని సత్తిరపట్టి గాంధీ సేవా సంఘం వ్యవస్థాపకుడు, గాంధేయవాది ఎం.వన్నిక్కాలై(92) అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. గ్రామీణ బాలికల విద్యను మెరుగుపరచడానికి ఆయన సత్తిరపట్టి గోపాలపురంలో శ్రీనివాస మెమోరియల్ బాలికల మహోన్నత పాఠశాల, స్వామి వివేకానంద విద్యాలయ ప్రాథమిక పాఠశాల నడుపుతున్నారు. నిరాశ్రయ విద్యార్థినులకు వసతిగృహం, వృద్ధాశ్రమం ఏర్పాటు చేశారు. నిరాశ్రయ పిల్లలకు విద్యాసేవలు అందిస్తున్నందుకు 1991లో రాష్ట్రపతి జాతీయ అవార్డు, 2024లో తమిళనాడు ప్రభుత్వం నుంచి ఉత్తమ గాంధేయవాది అవార్డు అందుకున్నారు. ఆయనకు మాణిక్యవాసగం, వాసుకి అనే పిల్లలున్నారు. వన్నిక్కాలై అంత్యక్రియలు సత్తిరపట్టి గోపాలపురంలోని వారి నివాసంలో శుక్రవారం జరిగాయి.

అన్నాడీఎంకేలో ఆశావహులతో ముఖాముఖి ప్రారంభం

మాట్లాడుతున్న ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థుల ఎంపికకు చెన్నై రాయపేటలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ముఖాముఖి ప్రారంభమైంది. మొదటిరోజు ఉదయం సేలం నగరం, సేలం సబర్బన్, ఈరోడు నగరం, ఈరోడు శివారు, కరూరు, దిండుక్కల్ తూర్పు, దిండుక్కల్ పశ్చిమ నియోజకవర్గాల్లో పోటీకి దరఖాస్తు చేసుకున్న వారితో పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి మాట్లాడారు. మధ్యాహ్నం నామక్కల్, తిరుప్పూరు నగరం, తిరుప్పూరు సబర్బన్ తూర్పు, తిరుప్పూరు సబర్బన్ పశ్చిమ, కోయంబత్తూరు నగరం, సబర్బన్ ఉత్తరం, దక్షిణ, నీలగిరి తదితర సీట్లకు ముఖాముఖి జరిగాయి. మిగిలిన పార్టీల కంటే ముందే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవడంతో అన్నాడీఎంకే శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి.

టీవీకే ఎన్నికల మేనిఫెస్టో తయారీకి 12 మందితో కమిటీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: టీవీకే ఎన్నికల మేనిఫెస్టో తయారీకి 12మందితో కూడిన కమిటీని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రకటించారు. అందులో కె.జి.అరుణ్‌రాజ్, జె.సి.డి. ప్రభాకర్, ఎ.రాజ్మోహన్, టి.ఎస్.కె. మయూరి, ఎ.సంపత్‌కుమార్, ఎం.అరుల్ ప్రకాశం, ఆర్.భరణిబాలాజీ, జె.మహమ్మద్ పర్వేజ్, డి.కె.ప్రభు, క్రిస్టీ పృథ్వీ, తేన్‌మొళి ప్రసన్న, ఎం.సత్యకుమార్ ఉన్నారు. కమిటీలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ ముఖ్య సమన్వయకర్త సెంగొట్టయన్ పేరు లేకపోవడం గమనార్హం. కమిటీ రాష్ట్రమంతటా పర్యటించి అన్ని వర్గాలను కలిసి వారి అభిప్రాయాలను సేకరిస్తుందని విజయ్ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేలా మేనిఫెస్టో సిద్ధం చేస్తామన్నారు.

తమిళ చిత్రసీమపై భాజపా దాడి: ఎంపీ జ్యోతిమణి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: 'జననాయగన్' సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్‌ను అడ్డుకోవడం తమిళ చిత్రపరిశ్రమపై భాజపా దాడి చేయడమేనని ఎంపీ జ్యోతిమణి ఆరోపించారు. పుదుకోట్టై విరాలిమలైలో ఆమె విలేకరులతో మాట్లాడారు. నేడు జననాయగన్, రేపు మరో చిత్రానికి ఇదే పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందని అందరూ ఖండించాలని కోరారు. ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్న డీఎంకే ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

వాట్సాప్ ద్వారా 50 రకాల సేవలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా 50 రకాల సేవలు అందుకోవచ్చు. ఇందుకు సంబంధించి చెన్నై నందంబాక్కం ట్రేడ్ సెంటర్‌లో మంత్రి పళనివేల్ త్యాగరాజన్ సమక్షంలో వాట్సాప్ అధికారులు, తమిళనాడు ప్రభుత్వ ఈ-సేవా సెంటర్ అధికారులు మధ్య ఇటీవల అవగాహన కుదిరింది. 7845252525 వాట్సాప్ నంబర్‌కు కావాల్సిన సేవకు సంబంధించిన పత్రాలను అప్‌లోడ్ చేస్తే పరిశీలన తర్వాత ఒకటి లేదా రెండురోజుల్లోనే సర్టిఫికెట్లు అందుతాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వ సేవలు సులభంగా, వేగంగా అందుకోవచ్చని పేర్కొన్నారు.

బామ్మ మాట.. లాభాల బాట

- చిరుధాన్యాల ఉత్పత్తులతో రూ.75 లక్షల టర్నోవర్
- ప్రధాని ప్రశంసలు అందుకున్న మదురై మహిళ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: భర్త ఆరోగ్యం కోసం అనుసరించిన విధానాన్నే ఆలోచనగా మార్చుకుని వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఉద్యోగాన్ని సైతం వదిలేశారు. చిరుధాన్యాల ఉత్పత్తులతో మదురై కళ్లిగుడికి చెందిన తమిళ్ సెల్వి ప్రధాని మోదీ ప్రశంసలు అందుకున్నారు. ఆమె ప్రారంభించిన 'తమిళ్ ఫుడ్స్' విజయప్రస్థానాన్ని వివరించారిలా..

ఎంఏ, ఎంఫిల్, ఎమ్మెస్సీ ముగించి మదురైలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 20 ఏళ్ల గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేశాను. అక్కడే వైస్ ప్రిన్సిపల్‌గా ఉద్యోగోన్నతి పొందా. మావారు వెంకటేష్‌కుమార్ ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ దుకాణం నడుపుతున్నారు. ఇద్దరు పిల్లలు. మదురైలోని విరగనూర్‌లో ఉంటున్నాం. ఒక రోజు మావారికి ఆకస్మికంగా ఏర్పడిన ప్రమాదంతో అనారోగ్యం బారినపడ్డారు. మందులతో మాత్రమే సరికాదని బలమైన ఆహారం ఇవ్వమని బామ్మ చెప్పడంతో చిరుధాన్యాలు కలిపిన గంజి తయారుచేసి నిత్యం ఇచ్చాను. ఆయన తొందరగా కోలుకున్నారు. అప్పుడే చిరుధాన్యాల గొప్పదనం అర్థమైంది. ఇతరులు కూడా లబ్ధి పొందాలనే ఆలోచనతో వ్యాపారంగా మార్చుకున్నాను. తొలుత 20 కిలోల పోషకపిండిని ఓ దుకాణానికి తీసుకెళ్లి ఇచ్చాను. నెలరోజులువుతున్నా ఒక్క ప్యాకెట్ కూడ అమ్ముడుకాలేదు. ఇది నా తొలి ఓటమి. టీచింగ్ ఉద్యోగమే చేసుకోమని స్నేహితులు సహా అందరూ అన్నారు. మార్కెట్‌లోకి తీసుకెళ్లే మార్గం తెలియకపోవడంతోనే ఉత్పత్తులు విక్రయమవలేదని తెలుసుకున్నాను. అనంతరం వ్యవసాయ అధికారులను కలిసి శిక్షణ తీసుకున్నాను. ధ్రువీకరణపత్రాలు పొంది లేబ్లింగ్ వేసిన తర్వాతే విజయం దక్కింది.

ఉత్పత్తులు తయారు చేస్తున్న మహిళలు

తమిళ్‌సెల్వి

నేరుగా కొనుగోలు చేసి..

రైతుల వద్ద నేరుగా చిరుధాన్యాలు కొనుగోలు చేసి వాటిని శుభ్రపరిచి పొడి చేసి, ఎలాంటి రసాయనాల్లేకుండా సహజంగా ఉత్పత్తులు తయారు చేస్తాం. ఆసక్తి ఉన్న మహిళలకు వ్యవసాయశాఖ ద్వారా శిక్షణ ఇస్తున్నాను. చక్కటి ఆరోగ్యం కోసం ఇలాంటి ఉత్పత్తులు ఎంతగానో తోడ్పడుతాయి.

మోదీతో మాట్లాడా..

2022లో కేవీఐసీ అధికారులు నా ఉత్పత్తుల నాణ్యతను చూసి నన్ను ఎంఎస్ఎంఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. దేశస్థాయిలో 13మంది మహిళా వ్యాపారవేత్తలు ఎంపికవగా తమిళనాడు తరఫున నేను వెళ్లాను. ప్రధానితో ఆంగ్లంలో మాట్లాడాను. మదురైలో 'తమిళ్ ఫుడ్స్' పేరిట కంపెనీ నడుపుతున్నానని చెప్పగానే ప్రశంసించారు. ఈ ఉత్పత్తులను ప్రపంచ స్థాయిలో మార్కెటింగ్ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ మదురై వచ్చినప్పుడల్లా మా ఉత్పత్తులు రుచి చూస్తుంటారు.

రూ.10 వేల పెట్టుబడితో..

ప్రారంభంలో ఈ వ్యాపారాన్ని కుటీర పరిశ్రమగా ప్రారంభించాను. 2017లో కేంద్ర ప్రభుత్వ కేవీఐసీ సాయంతో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం నుంచి రుణం తీసుకొని కళ్లిగుడిలో యూనిట్ ఏర్పాటు చేశాను. రాగి దోసెపిండి, చిరుధాన్య పోషకపిండి, పప్పుల పొడి, ఇడ్లీ పొడి, చిరుధాన్యాల లడ్డు, రాగి కుకీస్, రాగి దోసె రెడిమిక్స్, కిచిడి రెడిమిక్స్, గంజి రెడిమిక్స్, చిరుధాన్యాలతో తినుబండారాలు వంటి మొత్తం 100కు పైగా ఉత్పత్తులు తయారు చేస్తున్నాం. రూ.10వేల పెట్టుబడితో ప్రారంభించగా నేడు రూ.75లక్షలకు పైగా టర్నోవర్‌తో సాగుతోంది. 15 మంది గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాను. పేద, మధ్యతరగతి కుటుంబాలు లబ్ధిపొందేలా చిరుధాన్య ఆహార పదార్థాలు రూ.45 నుంచి రూ.325 వరకు విక్రయిస్తున్నాను. మా ఉత్పత్తులు తమిళనాడులోని పలు జిల్లాలకు, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాలకు పంపుతున్నాం.

జల్లికట్టు పోటీలకు సై

- గతేడాదికన్నా పెరిగిన క్రీడాకారులు, ఎద్దుల నమోదు

ప్యారిస్, న్యూస్‌టుడే: జల్లికట్టులో పాల్గొనేందుకు ఆసక్తి పెరిగింది. మదురై జిల్లాలో పోటీలు 15, 16, 17 తేదీల్లో అవనియాపురం, పాలమేడు, అలంగనల్లూర్‌లో జరగనున్నాయి. మొత్తం 15,047 ఎద్దులు, 5,234 మంది క్రీడాకారులు 7వ తేదీ సాయంత్రం నుంచి 8వ తేదీ సాయంత్రం వరకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నట్లు కలెక్టరు ప్రవీణ్‌కుమార్ ప్రకటన విడుదల చేశారు. గతేడాది 12,632 ఎద్దులు, 4,499 మంది క్రీడాకారులు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఎద్దులు, క్రీడాకారుల అర్హత పరిశీలించేందుకు రెవెన్యూ, వెటర్నరీ, వైద్య అధికారులతో కూడిన బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. అర్హత ఉన్న ఎద్దులు, క్రీడాకారులకు టోకెన్ కేటాయించనున్నట్లు, వాటిని ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

(c) eenadu

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుముడివాక్కం ప్రాంతంలో సరఫరాకు అంతరాయం కలగనుందని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ● **రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ సమీపం రామంజేరి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు. ఆ మేరకు రామంజేరి, తోమూరు, మేట్టుపాళ్యం, అరుంబాక్కం, రామాపురం, కనకమ్మసత్రం, పాండూర్, బూదూర్, కనకవల్లిపురం, తిరుపాచ్చూరు, కోట కాలనీ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

సబ్ ఇన్‌స్పెక్టరుకు అభినందనలు

ఎస్సై ముత్తురాజాకు రివార్డు అందిస్తున్న డీఐజీ శరవణన్

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి తాళముత్తునగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టరు అరుళప్పన్ నేతృత్వంలో 7వ తేదీ సబ్ ఇన్‌స్పెక్టరు ముత్తురాజా, ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టరు శివన్ తదితరులు గస్తీ చేపట్టారు. అప్పుడు రూ.కోటి విలువైన గంజాయి ఆయిల్‌తో ఉన్న రాజేష్, ఫ్రాన్సిస్‌లను అరెస్టు చేశారు. దీంతో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన పోలీసులను జిల్లా ఎస్పీ శిలంబరసన్ ప్రశంసించారు. ఈ నేపథ్యంలో తిరునెల్వేలి రేంజ్ డీఐజీ శరవణన్ సబ్ ఇన్‌స్పెక్టరు ముత్తురాజాను అభినందించి రివార్డు అందజేశారు.

నిత్య పూజలందుకుంటున్న యోగి వేమన

అత్తిమాంజేరిపేటలో 200ఏళ్ల నాటి ఆలయం

ఆలయం వద్ద నిర్వాహకుడు వెంకటేశన్

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: ప్రముఖ తెలుగు కవి యోగి వేమనకు తమిళనాడులోనూ ఉంది. అక్కడ ప్రతిరోజు త్రికాల పూజలు కూడా నిర్వహిస్తున్నారు. తిరువళ్లూర్ జిల్లా పళ్లిపట్టు సమీపం అత్తిమాంజేరిపేట గ్రామం ప్రధాన రోడ్డుపై ఈ ఆలయం నెలకొంది. దీనిని 200 వందల సంవత్సరాల క్రితం నిర్మించారు. గ్రామంలో సెంగుంద మొదలియార్ అనే కులస్థులు నివసిస్తున్నారు. వీరిలో ముత్తుమణి అనే వ్యక్తి పూర్వీకుల్లో ఓ జంటకు సంతానం లేకపోవడంతో తీవ్రమనోవేదనకు గురయ్యారు. అప్పట్లో ఈ ప్రాంతవాసులు నేత పనిచేసేవారు. లుంగీలు తయారుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేవారు. ఆ సమయంలో సంతానం లేని వ్యక్తి తన బాధను కడప ప్రాంతంలో తనకు పరిచయమైన వ్యాపారితో పంచుకున్నారు. అందుకు ఆ వ్యాపారి.. యోగి వేమనకు గుడి కట్టి పూజించాలని సలహా ఇచ్చారు. ఆ మేరకు ఆ వ్యక్తి ఆంధ్రాలోని కదిరి నుంచి వేమన విగ్రహాన్ని తీసుకొచ్చి తన గ్రామంలో గుడి కట్టి అందులో ప్రతిష్ఠించారు. అనంతరం ఆయనకు 10 మంది సంతానం కలిగారు. అప్పటి నుంచి వారు తరతరాలుగా వేమనకు పూజలు నిర్వహిస్తుచ్చారు.

గర్భాలయంలోని వేమన విగ్రహం

ఇటీవల కుంభాభిషేకం

కాలక్రమంలో ఆలయం పాడైంది. దీంతో ఎనిమిదో తరానికి చెందిన వెంకటేశన్, అముద దంపతులు ఆలయాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు. వీరికి ఆర్థిక స్థోమతలేక గ్రామంలోని పలువురి సాయంతో గతేడాది డిసెంబరులో పునరుద్ధరించి మహా కుంభాభిషేకం నిర్వహించారు. అప్పటి నుంచి వెంకటేశన్ ఆలయంలో నిత్యం మూడు కాల పూజలు నిర్వహిస్తున్నారు. వెంకటేశన్ దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. ప్రతిరోజు ఆలయానికి వందల సంఖ్యలో భక్తులు వచ్చి దర్శనం చేసుకొని వెళ్తుంటారు.

పాటల కాపీరైట్ వ్యవహారం

ఇళయరాజాకు మద్దతుగా ఆర్కే సెల్వమణి సాక్ష్యం

ప్యారిస్, న్యూస్‌టుడే: పాటల కాపీరైట్ కేసులో సంగీత దర్శకుడు ఇళయరాజాకు మద్దతుగా దర్శకుడు, నిర్మాత ఆర్కే సెల్వమణి కోర్టులో సాక్ష్యం ఇచ్చారు. మద్రాసు హైకోర్టులో మ్యూజిక్ మాస్టర్ అనే సంస్థ 2010లో దాఖలు చేసిన పిటిషన్‌లో ఇళయరాజా సంగీతం అందించిన పాండియన్, గుణా, దేవర్‌మగన్ తదితర 109 సినిమాల పాటలు, సంగీతంపై హక్కులను ఇళయరాజా భార్య జీవ నడుపుతున్న సంగీత సంస్థ నుంచి తాము తీసుకున్నామని తెలిపారు. తమ అనుమతి లేకుండా ఆ పాటలను యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమాల్లో ఎవరూ ఉపయోగించకూడదని, నిషేధం విధించాలని కోరారు. ఈ పిటిషన్ ఇదివరకు మద్రాసు హైకోర్టులో విచారణకు వచ్చింది. 1997లో చేసుకున్న ఒప్పందం సమయంలో యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమాల గురించి ఏమీ చెప్పలేదని, ఆడియో రిలీజ్‌కు మాత్రమే ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇళయరాజా తరఫున తెలిపారు. ఇళయరాజా మద్రాసు హైకోర్టులో ఉన్న మాస్టర్ కోర్టులో ఇదివరకే హాజరై వివరణ ఇచ్చిన నేపథ్యంలో ఆర్కే సెల్వమణి గురువారం హాజరై సాక్ష్యం ఇచ్చారు. ఇళయరాజా సంగీతం అందించిన పాటల కాపీరైట్స్ ఎప్పుడూ నిర్మాతలకు ఇవ్వలేదని, ఆయన వద్దే ఉందన్నారు. సంబంధిత సినిమాల్లోని పాటలను ఉపయోగించేందుకు సంబంధించిన హక్కు మాత్రమే నిర్మాతలకు ఇచ్చినట్లు సాక్ష్యం చెప్పారు. తదుపరి విచారణ న్యాయస్థానం 20కి వాయిదా వేసింది.

141 రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటు

చెన్నై సెంట్రల్ స్టేషనులో కెమెరాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

వడపళని, న్యూస్‌టుడే: దక్షిణ రైల్వే చెన్నై డివిజన్‌లో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 141 స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానమైన చెన్నై బీచ్ - తాంబరం, ఎమ్మార్టీఎస్ మార్గంలోని స్టేషన్లతో పాటు మొత్తం 59 స్టేషన్లలో కెమెరాలు పని చేస్తున్నాయని దక్షిణ రైల్వే శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. * చెన్నై సెంట్రల్-గుమ్మిడిపూండి సెక్షనులోని తండియార్‌పేట, కొరుక్కుపేట, వీఓసీ నగర్, తిరువొత్రియూర్, వింకో నగర్, కత్తివాక్కం, నందియంబాక్కం, మింజూర్, అనుపంబట్టు, పొన్నేరి, కవరైపేట్టై, గుమ్మిడిపూండి స్టేషన్లలో ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. * చెన్నై సెంట్రల్-జోలార్‌పేట్టై, అరక్కోణం సెక్షనులోని వ్యాసార్పాడి జీవా, పెరంబూర్ క్యారేజ్ వర్క్స్, వేపంపట్టు తదితర స్టేషన్లలో కూడా ఏర్పాటు చేస్తున్నారు. * సమస్యాత్మక ప్రాంతాలు, లెవల్ క్రాసింగు ప్రాంతాలైన పొన్నేరి, కవరైపేట్టై, మింజూర్, పట్టాభిరామ్, తిరునింద్రవూర్, అత్తిపట్టు తదితర 19 స్టేషన్లలో కెమెరాలు ఇప్పటికే పని చేస్తున్నాయి. ప్లాట్‌ఫారాలు, ప్రవేశ, బయటికి వెళ్లే మార్గాలు, బుకింగ్ కార్యాలయాలు, కాలినడక పైవంతెన, ప్రయాణికుల రద్దీ ప్రాంతాల్లో వీటిని అమర్చనున్నారు.

మల్లెపువ్వులు కిలో రూ.6,400

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మంచు తీవ్రంగా కురుస్తున్నందున మల్లెపువ్వుల దిగుబడి తగ్గింది. దీంతో ధర అమాంతం పెరిగింది. ఈరోడ్ జిల్లా సత్యమంగళం ఫ్లవర్ మార్కెట్‌లో కిలో రూ. 6,400 పలుకుతున్నాయి. ఈ నెల 7వ తేదీ రూ.2,700 ఉండగా గురువారం రూ.4,300కు పెరిగింది. శుక్రవారం ఒకేసారి రూ.6,400కి చేరింది. పొంగల్ నాటికి ధర ఇంకా పెరుగుతుందని, మిగిలిన పుష్పాల ధరలు కూడా పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. మదురై మార్కెట్‌లోనూ కిలో మల్లెలు రూ.6,000కు విక్రయిస్తున్నారు.

టీఎన్‌యూహెచ్‌డీబీ నివాస ప్రాంతాల్లో వీధి దీపాలు

ఎళిల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన దీపాలు

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు అర్బన్ హాబిటాట్ డెవలప్‌మెంట్ బోర్డు నివాస ప్రాంతాల్లో రూ.10.85 కోట్ల వ్యయంతో చెన్నై మహానగర పాలకసంస్థ వీధి దీపాలు ఏర్పాటు చేసింది. జీసీసీ పరిధిలోని టీఎన్‌యూహెచ్‌డీబీ నివాస ప్రాంతాల్లో ప్రజల భద్రత దృష్ట్యా వీధి దీపాలు లేని చోటు, ఎక్కువ వెలుతురు అవసరమయ్యే చోట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు గుర్తించారు. 123 ప్రాంతాల్లో 1,476 వీధి దీప స్తంభాలు, 9 హైమాస్ట్ లైట్లు, 2,782 ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసే పనులను రూ.10.85 కోట్ల వ్యయంతో చేపట్టారు. అందులో భాగంగా 48 నివాస ప్రాంతాల్లో 964 విద్యుత్తు దీప స్తంభాలు, 7 హైమాస్ట్ లైట్లు, 1,651 ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేశారు. వాటిని ప్రస్తుతం అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగతా పనులను కూడా పూర్తిచేసి ఈ నెలాఖరులోపు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీసీసీ వెల్లడించింది.

బలపడుతున్న డీఎంకే-కాంగ్రెస్ కూటమి

వీరమణిని సత్కరిస్తున్న అనిల్ జైహింద్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో డీఎంకే-కాంగ్రెస్ కూటమి బలపడుతుందని, ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తుందని ద్రావిడ కళగం అధ్యక్షుడు కె.వీరమణి తెలిపారు. చెన్నై పెరియార్ తిడల్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగ అధ్యక్షుడు అనిల్ జైహింద్ శుక్రవారం కె.వీరమణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్ జైహింద్ విలేకరులతో మాట్లాడుతూ... సామాజిక న్యాయంపై వీరమణితో అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపారు. తాను పెరియార్ సిద్ధాంతాలు పాటిస్తానని అన్నారు. తర్వాత వీరమణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో డీఎంకే-కాంగ్రెస్ కూటమి బలపడుతోందని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఏఐసీసీ ఓబీసీ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు నవీర్ తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించిన బైకర్లకు పరాశక్తి సినిమా టికెట్లు

టికెట్లు అందజేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ నగర పోలీసు విభాగం ఓ స్వచ్ఛంద సంస్థతో కలిసి శిరస్త్రాణధారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం తంజావూర్‌లో 70శాతం మంది ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణాలు ధరిస్తున్నారు. దీనిని 100శాతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జ్యోతి ఫౌండేషన్ తరఫున తంజావూర్ రౌండ్ రాణా ప్రాంతంలో శుక్రవారం శిరస్త్రాణం ధరించి వచ్చిన వాహన చోదకులకు శివకార్తికేయన్ నటించిన పరాశక్తి సినిమా టికెట్లను ఉచితంగా అందజేశారు. ఒక్కొక్కరికి తలా మూడు చొప్పున 50మందికి ఇచ్చారు.

డీఎంకేను గద్దె దించడానికే అన్నాడీఎంకేతో పొత్తు

అన్బుమణి

మామల్లపురం, న్యూస్‌టుడే: ప్రజా వ్యతిరేక డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించడానికే తాము అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకున్నామని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి పేర్కొన్నారు. డీఎంకే ప్రభుత్వ తీరును ఖండిస్తూ చెంగల్పట్టు జిల్లా తిరుక్కళికుంద్రంలో పీఎంకే తరఫున గురువారం రాత్రి బహిరంగ సభ నిర్వహించారు. పాల్గొన్న అన్బుమణి మాట్లాడుతూ.. డీఎంకే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన 505 హామీల్లో 66 మాత్రమే నెరవేర్చిందన్నారు. వన్నియర్లకు రిజర్వేషన్లు కల్పించలేదని, తెలంగాణ, కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాల్లో కుల గణన చేపట్టగా తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం వెనుకాడుతోందని ఆరోపించారు. ఇకపై వన్నియర్లు, షెడ్యూల్డ్ కులాల వారు, మత్స్యకారులు ఇతర వర్గాల ప్రజలు డీఎంకేకు ఓట్లు వేయరని, అవినీతి ఆరోపణలతో నిండిన ఈ పాలన అంతం కానుందని పేర్కొన్నారు.

మలేసియా విమానంలో సాంకేతిక లోపం

రెండ్రోజులుగా విమానాశ్రయంలో ప్రయాణికుల అవస్థ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి నుంచి మలేసియా వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయాణికులు రెండ్రోజులుగా విమానాశ్రయంలో వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తిరుచ్చి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మలేసియా రాజధాని కౌలాలంపూర్‌కు రాత్రి 10.30 గంటలకు ఓ విమానం వెళ్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమాన సేవలు రద్దు చేశారు. దీంతో అందులో వెళ్లాల్సిన 150మంది ప్రయాణికులు విమానాశ్రయంలోనే రెండ్రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. మరో విమానం ఏర్పాటు చేయకపోవడంతో విమాన సంస్థ సిబ్బందిపై ఆగ్రహిస్తున్నారు.

డ్యూబాల్, సిలంబంలో టీజేఎస్ విద్యార్థుల ప్రతిభ

విజేతలతో కరస్పాండెంట్ మనోజ్

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లో 10వ జాతీయ సీనియర్ డ్యూబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 1 నుంచి 6వ తేదీ వరకు జరిగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన 560 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన తిరువళ్లూర్ జిల్లా టీజేఎస్ పబ్లిక్ పాఠశాలలో ప్లస్‌టూ చదివే విద్యార్థి దిలీప్ రజత పతకం సాధించాడు. అదేవిధంగా జబల్‌పూర్‌లో జరిగిన 41వ జాతీయ సిలంబం (కర్రసాము) పోటీల్లో ప్లస్‌వన్ విద్యార్థి దీపేష్ కిరణ్ బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. గురువారం పాఠశాలకు చేరుకున్న వీరికి కరస్పాండెంటు మనోజ్, ప్రిన్సిపల్ కస్తూర్ అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

డీఎంకే గెలుపు మీ చేతుల్లోనే ఉంది

ఉదయనిధి స్టాలిన్

పొంగల్ సాయం అందజేస్తున్న ఉదయనిధి

చెన్నై, న్యూస్‌టుడే: రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే గెలుపు మీ (మహిళలు, విద్యార్థినులు) చేతుల్లో ఉందంటూ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. అన్నై దయాళు అమ్మాళ్ స్వచ్ఛంద సంస్థలో శిక్షణ పూర్తి చేసుకున్న, శిక్షణ పొందుతున్న 4,500 మందికి డీఎంకే తూర్పు జిల్లా తరఫున పొంగల్ సంక్షేమ సాయం అందజేసే కార్యక్రమం ప్యారిస్ కార్నర్‌లో గురువారం సాయంత్రం జరిగింది. ఇందులో ఉదయనిధి స్టాలిన్ పాల్గొని లబ్ధిదారులకు పొంగల్ సాయం అందజేసి మాట్లాడారు. స్థానిక భారతి కళాశాలలో రూ.25 కోట్ల వ్యయంతో ఆడిటోరియం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మరో 4 నెలల్లో అది అందుబాటులోకి రానుందని తెలిపారు. డీఎంకే ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని, గత నాలుగేళ్లలో రూ.950 కోట్ల ప్రయోజనాలను అందించిందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్‌తో కలిసి భాజపా 'ఎస్ఐఆర్'ను తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా 97లక్షల ఓట్లను తొలగించిందని ఆరోపించారు. చెన్నైలోనే 20 లక్షల ఓట్లు తొలగించారని, ముఖ్యంగా మహిళలు, మైనారిటీల ఓట్లను లక్ష్యంగా చేసుకుని ఈ తొలగింపు జరిగిందని తెలిపారు. జనవరి 18వ తేదీలోపు అర్హులైన అందరూ ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పునకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మంత్రి పి.కె.శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, ఎమ్మెల్యేలు తాగయం కవి, జోసెఫ్ సామువేల్, వెట్రియళగన్ తదితరులు పాల్గొన్నారు.

తీరాన నిలిపిన పడవలు

కొడియకరైలో కడలి కల్లోలం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడిన కారణంగా తమిళనాడు సముద్రతీర ప్రాంతాలకు వాతావరణ కేంద్రం భారీవర్ష సూచన చేసింది. తీవ్ర అల్పపీడనం తుపానుగా మారే అవకాశం ఉండటంతో నాగపట్టినం జిల్లా వేదారణ్యం ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సాధారణం కంటే బలమైన గాలులు వీస్తున్నాయి. కొడియకరై వద్ద సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో జాలర్లు శుక్రవారం వేటకు వెళ్లలేదు.

విమాన ప్రయాణికులకు 'స్మార్ట్ ట్రాలీ' సౌకర్యం

వడపళని, న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) త్వరలో స్మార్ట్ ట్రాలీలను అందుబాటులోకి తీసుకురానుంది. తద్వారా ప్రయాణికులు సెక్యూరిటీ హోల్డ్ ప్రాంతం గుండా షాపింగ్, భోజనం చేయడానికి సులభంగా వెళ్లవచ్చు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోలానే చెన్నైలో కూడా ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. సాంకేతికతతో నడిచే ఈ ట్రాలీల బ్యాగేజి క్యారియర్లకు తెర ఉంటుంది. ఇందులో ప్రయాణికులు ముందుగా వారి బోర్డింగ్ పాస్‌ను స్కాన్ చేసుకోవాలి. తర్వాత వారు పయనించే విమానం బయలుదేరే సమయం, ఇతర సమాచారం తెలుసుకోగలరు. స్మార్ట్ ట్రాలీల కోసం త్వరలోనే టెండర్లను కూడా ఆహ్వానించనున్నట్టు అధికారులు తెలిపారు. ముందుగా 100 ప్రవేశపెట్టాలనేది ఆలోచనగా ఉందని, అందులో 40 అంతర్జాతీయ టెర్మినల్, టీ-1, టీ-4 దేశీయ టెర్మినల్‌లో ఒక్కోచోట 30 ఏర్పాటు చేయాలనుకుంటున్నట్టు పేర్కొన్నారు.

కరూర్ తొక్కిసలాటపై విచారణకు 11న దిల్లీ వెళ్లనున్న విజయ్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట ఘటన విషయమై టీవీకే అధ్యక్షుడు విజయ్ వద్ద విచారణ జరిపేందుకు ఈనెల 6న సీబీఐ సమన్లు పంపింది. 12న హాజరవ్వాలని పేర్కొనగా ఆయన 11న దిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం విడుదలైంది.

13న గూడలూర్ రానున్న రాహుల్ గాంధీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 13వ తేదీ నీలగిరి జిల్లా గూడలూర్ రానున్నారు. అక్కడి ప్రైవేట్ మెట్రిక్యులేషన్ మహోన్నత పాఠశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొంటారు. ముందుగా ఆరోజు దిల్లీ నుంచి హెలికాప్టర్‌లో గూడలూర్-మైసూర్ రోడ్డులోని మార్తోమానగర్ వద్ద మైదానంలో దిగుతారు. అక్కడి నుంచి కారులో పాఠశాలకు చేరుకుంటారు. కార్యక్రమం ముగిసిన తర్వాత కేరళ రాష్ట్రం వెళ్తారు. ఏఐసీసీ సభ్యుడు, టీఎన్‌సీసీ ప్రధాన కార్యదర్శి అయిన కోసి బేబి నేతృత్వంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

వెబ్‌సైట్లలో 'పరాశక్తి' ప్రసారానికి నిషేధం

ప్యారిస్, న్యూస్‌టుడే: సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ ప్రధానపాత్రలో నటించిన 'పరాశక్తి' సినిమాను వెబ్‌సైట్‌లలో ప్రసారం చేసేందుకు నిషేధం విధిస్తూ మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. సినిమా ఈనెల 10వ తేదీ విడుదల కానున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో వెబ్‌సైట్‌లలో చట్టవిరుద్ధంగా ప్రసారం చేయడానికి నిషేధం విధించాలని కోరుతూ సినిమా నిర్మాణ సంస్థ డాన్ పిక్చర్స్ సంస్థ తరఫున మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి ధర్మాసనం. సినిమాను వెబ్‌సైట్‌లలో చట్టవిరుద్ధంగా ప్రసారం చేసేందుకు నిషేధం విధిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కృష్ణగిరి జలాశయం నీటి విడుదల

గిండి, న్యూస్‌టుడే: కృష్ణగిరి జలాశయం నుంచి సాగుకు శుక్రవారం కలెక్టర్ ఎస్.దినేష్‌కుమార్, ఎమ్మెల్యే మదియళగన్ నీటిని విడుదల చేశారు. దీంతో 9012 ఎకరాల పంట పొలాలకు లబ్ధి చేకూరనుంది. కుడి కాలువ నుంచి 75 ఘనపుటడుగులు, ఎడమ కాలువ నుంచి 76 ఘనపుటడుగుల నీటిని 120 రోజులపాటు విడుదల చేయనున్నారు. కార్యక్రమంలో డీఎంకే కృష్ణగిరి తూర్పు జిల్లా అధ్యక్షుడు నాగరాజన్, రైతులు పాల్గొన్నారు.

11న 'ఈసీఆర్'లో ట్రాఫిక్ ఆంక్షలు

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లాలో ఈనెల 11వ తేదీ ట్రయథ్లాన్ పోటీలు నిర్వహించనున్న కారణంగా ఈస్ట్ కోస్ట్ రోడ్డులో ట్రాఫిక్‌లో మార్పులు చేశామని జిల్లా కలెక్టర్ స్నేహ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చెన్నై నుంచి పుదుచ్చేరి వరకు ఉన్న ఈసీఆర్ (ఎన్‌హెచ్ 322-ఏ)లో శనివారం రాత్రి 11 నుంచి 11వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు కోవలం జంక్షన్ నుంచి సూలేరిక్కాడు (నెమ్మేలి) వరకు వాహనాల రాకపోకలకు నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పుదుచ్చేరి నుంచి వచ్చే వాహనాలు పూంజేరి, ఆలత్తూర్ బైపాస్ (ఓఎంఆర్) కేళంబాక్కం-చెన్నై మార్గంలో వెళ్లాలని సూచించారు.

డీఎంకే-కాంగ్రెస్ కూటమిపై బహిరంగంగా మాట్లాడొద్దు: సెల్వపెరుంతగై

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే-కాంగ్రెస్ కూటమి గురించి బహిరంగంగా మాట్లాడవద్దని టీఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు సెల్వపెరుంతగై పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో... ఎన్డీయేలో చేరని పార్టీలను దర్యాప్తు సంస్థలతో బెదిరించి బలవంతంగా చేరేలా చేస్తున్నారని ఆరోపించారు. తమిళనాడు ప్రజలు మద్దతు 'ఇండియా' కూటమికి ఉందన్నారు. అన్నాడీఎంకేని ఉపయోగించి తమిళనాడులో పట్టు సాధించడానికి మతతత్వ భాజపా తీవ్రంగా యత్నిస్తోందన్నారు. 'ఇండియా' కూటమిని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్ని కాంగ్రెస్ శ్రేణులు అనుమతించకూడదని తెలిపారు. కాంగ్రెస్-డీఎంకే కూటమి దృఢంగా ఉందన్నారు. అందువలన కూటమి గురించి పార్టీవారు బహిరంగంగా అభిప్రాయాలు వెల్లడించడం మానుకోవాలన్నారు.

ముగిసిన సాంకేతిక సదస్సు

సైదాపేట, న్యూస్‌టుడే: పలు సంస్థలతో పారిశ్రామిక పెట్టుబడులకు అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ప్రభుత్వ సమాచార సాంకేతిక, డిజిటల్ సేవలశాఖ తరఫున 'umagine tn –2026' పేరిట జరిగిన రెండు రోజుల సాంకేతిక సదస్సు ముగింపు వేడుక శుక్రవారం జరిగింది. చెన్నై నందంబాక్కం ట్రేడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సమక్షంలో బ్యాక్ స్టేజ్ పాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గేమింగ్ అండ్ టెక్నాలజీ, నాక్ స్టూడియోస్ మీడియా, అయిలెట్ టెక్నాలజీ, చెన్నై గేమ్స్, బీబాక్స్ స్టూడియోస్ తదితర పలు సంస్థలతో పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. కార్యక్రమంలో సమాచార సాంకేతిక, డిజిటల్ సేవలశాఖ మంత్రి పళనివేల్ త్యాగరాజన్, శాఖ కార్యదర్శి బ్రజేంద్ర నవనీత్, పలువురు ఉన్నతాధికారులు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒప్పందాలు చూపుతున్న సంస్థల ప్రతినిధులు

EENADU Classifieds

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

HOUSE FOR SALE

GENERAL

Material Chennai - Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

JOBS

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

స్టాలిన్ పరిపాలన బాగుంది : రామదాస్

దరఖాస్తులు స్వీకరిస్తున్న రామదాస్

సైదాపేట, న్యూస్‌టుడే: స్టాలిన్ ప్రభుత్వ పాలన బాగుందని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పీఎంకే తరఫున పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నవారికి దరఖాస్తుల పంపిణీ శుక్రవారం ప్రారంభమైంది. పీఎంకే రామదాస్ వర్గం, అన్బుమణి వర్గంగా చీలగా అన్బుమణి అన్నాడీఎంకే కూటమిలో చేరిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా రామదాస్ వర్గం తరఫున పోటీ చేయదలచిన వారికి 12వ తేదీ వరకు దరఖాస్తులు పంపిణీ చేస్తారు. శుక్రవారం కార్యక్రమాన్ని రామదాస్ ప్రారంభించి పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించారు. పార్టీ గౌరవ అధ్యక్షుడు జీకే మణి, రామదాస్ కుమార్తె శ్రీగాంధీ తదితర పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాస్ విలేకర్లతో మాట్లాడుతూ... గతంలో అధికారంలో భాగస్వామ్యం వద్దనే నిబంధనతో ఐదేళ్లు పూర్తిగా కరుణానిధి ప్రభుత్వానికి మద్దతిచ్చామని తెలిపారు. పీఎంకే తన నేతృత్వంలో ఉన్న ఏకైక వర్గమని చెప్పారు. తిరుమావళవన్ ఉండే కూటమిలో ఉంటారా? అని విలేకర్లు ప్రశ్నించగా.. రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చని బదులిచ్చారు. స్టాలిన్ పాలన బాగుందన్నారు. ఈ సందర్భంగా పీఎంకే సంస్థాగత కార్యదర్శి అన్బళగన్ విళుప్పురం నియోజకవర్గంలో పోటీ చేసేందుకు 27 మంది దరఖాస్తులు సమర్పించారు. రామదాస్ కుమార్తె శ్రీగాంధీ పోటీ చేసేందుకు 100 మందికి పైగా దరఖాస్తులు సమర్పించడం గమనార్హం.

అంగన్‌వాడీ ఉద్యోగుల ఆందోళన

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లాకు చెందిన అంగన్‌వాడీ ఉద్యోగులు శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కుటుంబ పింఛను రూ.9వేలు ఇవ్వాలని నినాదాలు చేశారు. సుమారు 300పైగా కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. స్థానిక పోలీసులు వారిని అరెస్టు చేసి కల్యాణ మండపానికి తరలించారు.

సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై పోర్టులో రూ.45 కోట్లతో అభివృద్ధి చేసిన ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ సిస్టమ్(ఈబీఎస్), కామరాజర్ రేవులో రూ.105 కోట్లతో పునరుద్ధరించిన నార్తర్న్ బ్రేక్ వాటర్‌హెడ్‌ను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్‌శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభించారు. గురువారం చెన్నైలో 'వీక్షిత్ భారత్, వీక్షిత్ పోర్ట్స్' కార్యక్రమం జరిగింది. చెన్నై రేవులో మూడు, కామరాజర్ రేవులో ఒక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 'వన్ నేషన్-వన్ పోర్ట్ ప్రాసెస్'(ఓఎన్‌ఓపీ)తో అనుసంధానించిన, పోర్ట్ క్లియరెన్స్ సర్టిఫికెట్లను ప్రాసెస్ చేసేందుకు కావాల్సిన 'ఇ-పోర్ట్ క్లియరెన్స్ పోర్టల్'ను మంత్రి ప్రారంభించారు. చెన్నై పోర్ట్ స్కూల్లో 20 మంది విద్యార్థులకు సెయిలింగ్‌లో శిక్షణ కోసం రాయల్ మద్రాస్ యాచ్ క్లబ్(ఆర్ఎంవైసీ)కి మంత్రి రూ. 18 లక్షల చెక్కు అందించారు. చెన్నై రేవులో 'ఇండియా ఇంటర్నేషనల్ యూత్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ 2026' పోటీలను ప్రారంభించారు. తండియార్‌పేటలోని 'స్వబోధిని స్కూల్ అండ్ వొకేషనల్ సెంటర్ ఫర్ స్పెషల్ చిల్డ్రన్'ను మంత్రి సందర్శించారు. దివ్యాంగుల తల్లిదండ్రులు, విద్యార్థులతో చర్చించి స్కూల్లో ఉన్న వసతులను పరిశీలించారు. పాఠశాలలో మొక్క నాటారు. ఆయన వెంట ఇండియన్ మేరిటైమ్ వర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ మాలిని వి.శంకర్, చెన్నై పోర్ట్ అథారిటీ ఛైర్‌పర్సన్ ఎస్.విశ్వనాథన్, కామరాజర్ పోర్ట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జేపీ ఇరెనె సింధియా ఉన్నారు.

(c) eenadu

యూ/ఏ ధ్రువపత్రంతో నేడు పరాశక్తి విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, శ్రీలీల, అధర్వ మురళి, రవి మోహన్ తదితరులు ముఖ్య తారాగణంగా నటించిన 'పరాశక్తి' తమిళనాట 1965లో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంతో రూపొందింది. శనివారం విడుదల కావాల్సిన ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ ధ్రువపత్రం జారీ చేసింది. అయితే చిత్రంలో 52 చోట్ల హిందీ వ్యతిరేక సంభాషణలు మ్యూట్ చేసినట్లు తెలిసింది. సెన్సార్ సర్టిఫికెట్‌కు ముందే బోర్డు సూచనల మేరకు 25 చోట్ల పదాలను మార్చారు. ఆ మేరకు 'తీ పరవట్టుం'ని 'నీతి పరవట్టుం', 'హిందీ అరక్కి'ని 'అరక్కి'గా మార్చారు. దిష్టిబొమ్మ దహనం చేసే, తపాలా కార్యాలయంపై పేడ కొట్టే, మృతదేహాలను చూపించే తదితర సన్నివేశాలను తొలగించారు. కొన్ని హిందీ వ్యతిరేక సంభాషణల సబ్ టైటిళ్లనూ తొలగించారు. సెన్సార్ బోర్డు కత్తెర్లు పోగా 162.43 నిమిషాలతో ఈ చిత్రం శనివారం విడుదల కానుంది.

వదనం ఫస్ట్‌లుక్...

చెన్నై: పి.టి.దినేశ్ కథ రాసి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'వదనం'. ఇందులో బిగ్‌బాస్ ఫేమ్ అమీర్ కథానాయకుడిగా నటిస్తున్నారు. ముఖ్యమైన పాత్రలో జిత్తన్ రమేశ్, దర్శకుడు పేరరసు, సింగం పులి, జయప్రకాశ్, సమీర్ దర్శన్, కాదల్ సుకుమార్, ప్రియదర్శిని తదితరులు ఇతర నటీనటులు. ఇంకా కొందరు అంగీకరించని జీవనవిధానాన్ని కేంద్రంగా చేసుకుని చిత్రాన్ని రూపొందిస్తున్నారు. గత ఆగస్టులో చిత్రీకరణ చెన్నైలో ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది.

దర్శకత్వానికి కథ సిద్ధం చేస్తున్న ప్రదీప్ రంగనాథన్

చెన్నై: 'లవ్ టుడే' చిత్రంతో ప్రేక్షకుల మనసు దోచుకున్న నటుడు ప్రదీప్ రంగనాథన్.. తర్వాత 'డ్రాగన్', 'డ్యూడ్' చిత్రాలతో వరుస హిట్లు కొట్టారు. ఆయన నటించిన తర్వాతి చిత్రం 'ఎల్.ఐ.కే' (లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ) విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం నటనపైన మాత్రమే తన దృష్టి ఉందన్నారు. దర్శకుడిగా మారే అవకాశం లేదని చెప్పలేనని, మంచి కథ సిద్ధమైతే మెగా ఫోన్ పట్టుకుంటానని తెలిపారు. ఇప్పటికే ఓ కథ మనసులో ఉందన్నారు. సగం కథను రాశానని, మిగతా కథ కూడా పూర్తయితే దర్శకత్వం చేస్తానని పేర్కొన్నారు.

సెన్సార్ బోర్డు వైఖరిపై దర్శకుడి ఆవేదన

షణ్ముగం ముత్తుసామి

చెన్నై: షణ్ముగం ముత్తుసామి దర్శకత్వంలో జీవీ ప్రకాశ్‌కుమార్ కథానాయకుడిగా నటించిన 'అడంగాదే' 2017లో విడుదల కావాల్సి ఉండగా అనివార్య కారణాలతో గత ఏడాది ఆగస్టు 27న విడుదలైంది. అప్పట్లో సెన్సార్ బోర్డు సకాలంలో సర్టిఫికెట్ ఇవ్వకపోవడమే దానికి కారణమనే విషయాన్ని ప్రస్తుతం దర్శకుడు తన 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. రంగరాజ్ పాండే (ప్రముఖ పాత్రికేయుడు)కు, సీబీఎఫ్‌సీకి సంబంధం ఏమిటో భాజపా మిత్రులు చెప్పగలరా? అని ప్రశ్నించారు. 'అడంగాదే' చిత్రం సెన్సార్‌లో తనకు ఏర్పడిన చేదు అనుభవం గురించి ప్రశ్నించినవారికి సమాధానం తెలుసా? అనీ ప్రశ్నించారు. సినిమాలో 'రంగరాజ్' అనే పేరును ఉపయోగించరాదని 2020 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధం ఏమైనా విధించాయా? అని తెలిపారు.

మెరినా తీరంలో 300 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: మెరినా తీరంలో ఉన్న అన్ని దుకాణాలు తొలగించి 300 షాపులకు మాత్రమే అనుమతివ్వాలని మద్రాసు హైకోర్టు తెలిపింది. తీరంలో తనకు దుకాణం కేటాయించకపోవడాన్ని సవాలు చేస్తూ దేవి అనే మహిళ దాఖలు చేసిన పిటిషన్ న్యాయమూర్తులు జస్టిస్ సురేష్ కుమార్, జస్టిస్ జగదీశ్ చంద్రల ధర్మాసనం ముందు గురువారం మళ్లీ విచారణకు వచ్చింది. కోర్టు ఆదేశాల అనంతరం 1,006 దుకాణాలకు మాత్రమే అనుమతి ఇచ్చేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు, 900 దుకాణాల్లో బొమ్మలు, హోటల్, ఫ్యాన్సీ దుకాణాలకు, 106 చిన్న దుకాణాలకు అనుమతి ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలిపారు. బ్లూ ఫ్లాగ్ జోన్ 2026 సెప్టెంబరులో అమల్లోకి వస్తుందని కార్పొరేషన్ తెలపడాన్ని ఆమోదించరని న్యాయమూర్తులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు స్మారకాల వద్ద ఉన్న ప్రాంతాన్ని వెంటనే బ్లూ ఫ్లాగ్ జోన్‌లోకి తీసుకురావాలన్నారు. దుకాణాలను పూర్తిగా ఎప్పుడు తొలగిస్తారో ప్రకటించాలన్నారు. మెరినాలో ఉన్న దుకాణాల కారణంగా దానిని బీచ్ అని ఎవరూ చెప్పలేకపోతున్నారన్నారు. ప్రెసిడెన్సీ కళాశాల ఎదురుగా ఉన్న 100 ఎకరాల స్థలాన్ని దుకాణాల్లేకుండా కార్పొరేషన్ ప్రకటించాలని తెలిపారు. మెరినాలో 1006 దుకాణాలకు అనుమతి ఇవ్వడం కుదరదని, కేవలం 300 దుకాణాలకు మాత్రమే అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రామికుల విగ్రహం వద్ద 100, లైట్‌హౌజ్ వద్ద 100, మిగిలిన చోట్ల 100 దుకాణాలను ఏర్పాటు చేసేందుకు కార్పొరేషన్ చర్యలు చేపట్టాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ 20కి వాయిదా వేశారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ST (ఎరుకల) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ST (ఎరుకల) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సెన్సార్ బోర్డులో రాజకీయ నాయకుల్లేరు

విలేకరులతో మాట్లాడుతున్న శరత్‌కుమార్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: సెన్సార్ బోర్డు ప్రస్తుతం 'జన నాయగన్'ను మాత్రమే ఆపలేదని, ఇంతకుముందు కూడా చాలా చిత్రాల విషయంలో అలా జరిగిందని నటుడు, భాజపా కార్యనిర్వాహకుడు శరత్ కుమార్ తెలిపారు. జయలలిత పాలనలో విజయ్ నటించిన ఓ సినిమాకు ఇలాగే జరిగిందని గుర్తు చేశారు. సెన్సార్ బోర్డులో రాజకీయ నాయకుల్లేరని తెలిపారు. కోయంబత్తూరులోని సాయిబాబా కాలనీలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్, శరత్‌కుమార్ ప్రారంభించారు. కళాశాల విద్యార్థినులు 500మందికి పైగా పాల్గొన్నారు.

పొంగల్ సంబరాల్లో గవర్నర్ సందడి

పొంగలి వండుతున్న గవర్నర్ దంపతులు

చెన్నై, న్యూస్‌టుడే: లోక్‌భవన్‌లో జరిగిన సంక్రాంతి సంబరాల్లో గవర్నర్ దంపతులు సందడి చేశారు. గిండిలోని లోక్‌భవన్‌లో గురువారం సాయంత్రం 'పొంగల్ పెరువిళా-2026' పేరిట సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఇందులో తమిళ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే పలు కార్యక్రమాలను నిర్వహించారు. గవర్నర్ దంపతులు ఆర్.ఎన్.రవి, లక్ష్మి వేడుకలను ఆసక్తిగా తిలకించారు. కొత్త కుండల్లో పొంగల్ వండారు. గవర్నర్ కళ్లకు గంతలు కట్టుకుని ఉట్టిని కొట్టారు. కార్యక్రమంలో లోక్‌భవన్ ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయ మంత్రి సోమన్న నుంచి పురస్కారం అందుకుంటున్న మలబిక ఘోష్

దక్షిణ రైల్వేకు పురస్కారాలు

వడపళని, న్యూస్‌టుడే: రైల్వే వారోత్సవాలలో భాగంగా శుక్రవారం న్యూదిల్లీలో జరిగిన 'అతి విశిష్ట్ రైల్ సేవా' పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో దక్షిణ రైల్వేకు మూడు విశిష్ట పురస్కారాలు, పలు డివిజన్లకు చెందిన 11 మందికి వ్యక్తిగత పురస్కారాలు లభించాయని దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయ మంత్రి వి.సోమన్న, రైల్వే బోర్డు ఛైర్మన్, సీఈఓ సతీష్ కుమార్, వివిధ రైల్వే విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు ఆర్ఎన్ సింగ్, ప్రిన్సిపల్ ఫైనాన్స్ అడ్వైజర్ మలబిక ఘోష్ 'అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ షీల్డ్' అందుకున్నారు. ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లీన్‌లీనెస్ షీల్డును అశ్వినీ వైష్ణవ్ నుంచి జీఎం ఆర్ఎన్ సింగ్, ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ పి.మహేష్ అందుకున్నారు.

'నలం కాక్కుం స్టాలిన్' వైద్య శిబిరం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా చెయ్యారు సమీపం ఆకూర్ గ్రామంలో నలం కాక్కుం స్టాలిన్ పథకం కింద ప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం జరిగింది. సబ్ కలెక్టరు అంబికా జైన్ అధ్యక్షతన ఎమ్మెల్యే జ్యోతి పాల్గొని గర్భిణులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. వైద్య బృందం రోగులకు పలు పరీక్షలు చేసి మందులు అందజేశారు.

పుదుచ్చేరిలో ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్ల సమ్మె

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ రవాణా సంస్థ ప్రకటనకు నిరసనగా పుదుచ్చేరి ప్రభుత్వ ఎలక్ట్రికల్ బస్సుల డ్రైవర్లు శుక్రవారం ఆకస్మికంగా సమ్మెకు దిగారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ రవాణా సంస్థ తరఫున ప్రైవేట్ సహకారంతో రూ.23 కోట్ల వ్యయంతో 25 ఎలక్ట్రికల్ బస్సులు గతేడాది నవంబరు నుంచి నడుపుతున్నారు. ఈ బస్సులకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభించింది. ఈ నేపథ్యంలో వేతన సమస్య, పీఎఫ్ ప్రీమియం తగ్గించకపోవడంపై సంస్థ తీరును ఖండిస్తూ శుక్రవారం డ్రైవర్లు సమ్మెకు దిగారు.

బస్సులు నిలిపి ఆందోళన చేస్తున్న సిబ్బంది

వాలంటీర్లకు గుర్తింపు కార్డులు

సైదాపేట, న్యూస్‌టుడే: 'ఉంగ కనవై సొల్లుంగ'(మీ కల చెప్పండి) పథకం శుక్రవారం చెన్నై రాయపేట వైఎంసీఏ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొన్నారు. వాలంటీర్లకు గుర్తింపు కార్డులు, ఇతర సామగ్రి అందించారు. మంత్రులు మా.సుబ్రమణియన్, శేఖర్‌బాబు, మేయర్ ప్రియ తదితర పలువురు పాల్గొన్నారు.

అటవీశాఖ తరఫున 100 రిజర్వ్ ఫారెస్ట్‌లకు సంబంధించిన సమాచారంతో ముద్రించిన పుస్తకాన్ని చెన్నై సచివాలయంలో శుక్రవారం మంత్రి రాజకణ్ణప్పన్ విడుదల చేశారు. కార్యక్రమంలో శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి సుప్రియా సాహు, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, ప్యారిస్**

'తెలుగు వెలుగు' సంక్రాంతి సంబరాలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో అల్లింగం రాజశేఖర్

టీనగర్, న్యూస్‌టుడే: తెలుగు వెలుగు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నై పెరంబూరులో సంక్రాంతి సంబరాలు జరిగాయి. సంస్థ అధ్యక్షుడు అల్లింగం రాజశేఖర్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నై మహానగర పాలక సంస్థ ఏఈవో మునిరామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సాంప్రదాయ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుతులు అందజేశారు.

పలు డిమాండ్లతో చెన్నై చేపాక్కం క్రికెట్ స్టేడియం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను అరెస్టు చేస్తున్న పోలీసులు

బస్సుపై పేలుడు పదార్థం విసిరిన ఇద్దరిపై గూండా చట్టం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా రాయక్కోట్టై సమీపంలోని ఓ ప్రైవేట్ సంస్థకి గతేడాది డిసెంబరు 12వ తేదీ అద్దె బస్సుల ద్వారా కార్మికులను తీసుకెళ్తున్నారు. బాలగురి సమీపంలో ఉన్నట్టుండి పేలుడు శబ్దం వినిపించింది. బస్సు ఓ వైపు అద్దం పగలగా అందులోని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ కార్మికుడు గాయపడ్డాడు. ఘటనపై కృష్ణగిరి సర్కిల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మేల్‌కొట్టాయ్‌కి చెందిన శక్తివేల్(26), ఎణ్ణెకొళ్‌పుదూర్‌కు చెందిన శేఖర్(20)ను అరెస్టు చేశారు. దర్యాప్తులో.. వారు అడవి పందులను వేటాడటానికి ఉంచుకున్న పేలుడు పదార్థం బస్సుపై విసిరినట్టు తెలిసింది. జిల్లా ఎస్పీ సిఫారసు మేరకు ఇద్దరిపై గూండా చట్టం నమోదు చేసి జైలుకు తరలించాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ప్రకారం ఇద్దరిని గురువారం జైలుకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

'జన నాయగన్'కు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులకు స్టే

ప్యారిస్, న్యూస్‌టుడే: 'జననాయగన్' సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి జారీ చేసిన ఉత్తర్వులకు మధ్యంతర స్టే విధిస్తూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. 'జననాయగన్'కు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్మాణ సంస్థ హైకోర్టులో కేసు వేసింది. దీనిని శుక్రవారం ఉదయం విచారించిన న్యాయమూర్తి జస్టిస్ ఆషా.. సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని, సమీక్షకు పంపిన ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఒక సభ్యుడి ఫిర్యాదు ఆమోదించరని, ఇలాంటివి కొనసాగిస్తే భవిష్యత్తులో ప్రమాదకరమవుతుందని తెలిపారు. అనంతరం సింగిల్ జడ్జి ఉత్తర్వులకు వ్యతిరేకంగా సెన్సార్ బోర్డు తరఫున దాఖలు చేసిన అప్పీల్‌పై మధ్యాహ్నం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం విచారణ జరిపింది. తమకు తగిన గడువు ఇవ్వకుండా ఉత్తర్వులు జారీచేశారని, సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేయాలని సెన్సార్ బోర్డు తరఫున తెలిపారు. గడువు ఇవ్వకుండా 24 గంటల్లో సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీచేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సెన్సార్ సర్టిఫికెట్ లేకుండా సినిమా విడుదల చేయడం ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. సూచించిన తేదీ నిర్ణయించి న్యాయస్థానంపై ఒత్తిడి తీసుకురావడం కుదరదన్నారు. విధానపరమైన సమస్యలు ఉన్నప్పుడు సర్టిఫికెట్ కోసం వేచి ఉండాలని తెలిపారు. రిలీజ్ తేదీ ప్రకటించినందున ఇష్టారీతిన వ్యవహరించడం కుదురుతుందా అని ప్రశ్నించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులకు మధ్యంతర స్టే విధించి విచారణ 21కి వాయిదా వేశారు.

దంపతుల దారుణహత్య

శేషురాజ్, దీపిక (పాతచిత్రాలు)

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దిండుగల్ పట్టణంలోని వేట్టపట్టి ప్రాంతంలో డీఎంకే నేత మాయాండి జోసఫ్(60) 2024 మేలో హత్యకు గురయ్యారు. ఈ కేసులో యాగప్పట్టికి చెందిన శేషురాజ్(41) సహా ఆరుగురిని దిండుగల్ పోలీసులు అరెస్టు చేశారు. శేషురాజ్ 10రోజుల క్రితం బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇదిలా ఉండగా దిండుగల్-నత్తం రోడ్డులో ఆర్ఎంటీసీ నగర్ ప్రాంతంలో గురువారం రాత్రి శేషురాజ్ నడిచి వెళ్తుండగా కారులో వచ్చిన దుండగులు నరికి చంపి పారిపోయారు. అలానే యాగప్పట్టిలోని శేషురాజ్ ఇంట్లో ఉన్న అతని రెండో భార్య దీపిక(37)ని కూడా దుండగులు హతమార్చారు. ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాయాండి జోసఫ్ హత్యకు ప్రతీకారంగా హత్యలు జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని కళాశాల విద్యార్థి మృతి

దినేష్ (పాతచిత్రం)

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పళ్లిపట్టు తాలూకా జంగాలపల్లికి చెందిన బుల్లోడు(49) ఆర్కాడుకుప్పం ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో పార్ట్‌టైం డ్రిల్ మాస్టర్‌గా పనిచేస్తున్నారు. ఈయనకు ముగ్గురు కుమారులున్నారు. అందులో రెండో కుమారుడు దినేష్(18) అరక్కోణం జయ కళాశాలలో డిగ్రీ తొలి ఏడాది చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై పొదటూరుపేటకు వెళ్లి స్నేహితులు మోహన్‌బాబు, నవీన్‌కుమార్‌తో కలిసి తిరుగు పయనమయ్యాడు. ఈచంతోపు బస్టాండు వద్ద మలుపులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొంది. ప్రమాదంలో దినేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మోహన్‌బాబు తలకు గాయమవడంతో పొదటూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నవీన్‌కుమార్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ఘటనపై పొదటూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Ph: 044-28232390

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 97910 83205, 97910 74993

కోర్టులో న్యాయమూర్తి ముందే గంజాయి మార్పిడి

జడ్జి ఆగ్రహం.. అరెస్టుకు ఆదేశాలు

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా పొట్టియపురం ప్రాంతానికి చెందిన నవీన్‌కుమార్ అనే వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో విశ్వ(23), విశ్వనాథన్(20) సహా మరో ఇద్దరిని ఓమలూర్ పోలీసులు గతంలో అరెస్టు చేశారు. ఇందులో విశ్వ, విశ్వనాథన్ ప్రస్తుతం బెయిల్‌పై ఉండగా, అదే కేసులో నిందితుడైన కన్నకురిచ్చికి చెందిన అజిత్‌కుమార్(29) ఇంకా సేలం జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. బుధవారం బెయిల్ పొడిగింపు కోసం విశ్వ తన అనుచరులతో కలిసి ఓమలూర్ కోర్టుకు వచ్చాడు. అదే సమయంలో జైలులో ఉన్న అజిత్‌కుమార్‌ను కూడా పోలీసులు విచారణ నిమిత్తం న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. కోర్టు హాల్‌లో న్యాయమూర్తి సమక్షంలోనే నిందితులు నిలబడి ఉండగా విశ్వ తన వద్ద ఉన్న ఓ చిన్న పొట్లాన్ని చాకచక్యంగా అజిత్‌కుమార్‌కు అందించాడు. గమనించిన న్యాయమూర్తి షర్మిల.. పొట్లం ఏంటని ప్రశ్నించారు. నిందితులు సమాధానం చెప్పకపోవడంతో వెంటనే తనిఖీ చేయాలని పోలీసులను ఆదేశించారు. పోలీసులు పొట్లాన్ని తెరచి చూడగా అందులో గంజాయి ఉంది. దీంతో న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. ఆ మేరకు విశ్వ, అజిత్ కుమార్, విశ్వనాథన్‌తో పాటు వారితో ఉన్న కమలేష్ అనే వ్యక్తిపై కూడా పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి సేలం సెంట్రల్ జైలుకు తరలించారు.

భారీగా ఎర్రచందనం పట్టివేత

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లాలోని భారీగా ఎర్రచందనం పట్టుబడింది. బద్వేలు, వేంపల్లె అటవీ రేంజి పరిధిలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 106 దుంగలను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.3 కోట్ల విలువైన దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు కడప డీఎఫ్‌వో వినీత్‌కుమార్ చెప్పారు. కడపలోని తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఆయన వివరాలు వెల్లడించారు. బద్వేలు అటవీ రేంజి పరిధిలో గోపులాపురం బ్లాక్ రిజర్వ్ ఫారెస్ట్, లోతువంత బీట్ పరిధిలో 75 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని డీఎఫ్‌వో వెల్లడించారు. ఈ సంఘటనలో చెన్నైకి చెందిన మహమ్మద్ రజుల్, సునీల్‌కుమార్, జ్ఞానమూర్తి, మైదుకూరు మండలానికి చెందిన నాగార్జున, తమిళనాడుకు చెందిన మణిని అదుపులోకి తీసుకున్నామన్నారు. చెందిన కుర్షిద్‌ఖాన్, తమిళనాడుకు చెందిన సామికన్ను, వేళు పరారీలో ఉన్నట్లు ఆయన చెప్పారు.

ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టరు ఆత్మహత్య

కుమరన్ (పాతచిత్రం)

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: పెంపుడు తల్లి అనారోగ్యంతో మృతి చెందడాన్ని జీర్ణించుకోలేక ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్య చేసుకున్నారు. తిరువళ్లూర్ జిల్లా ఆర్కేపేట పోలీసుస్టేషన్‌లో ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కుమరన్(59) పనిచేస్తున్నారు. ఈయన ఆర్కేపేట సమీపం అమ్మయార్‌కుప్పం గ్రామంలో నివసిస్తున్నారు. ఈయనకు భార్య జయంతి, కుమారులు దామోదరం, గోకుల్, కుమార్తె షర్మిల ఉన్నారు. కుమారులిద్దరు చెన్నైలో పోలీసు కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి కుమరన్ పడక గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కుమరన్ చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయారు. ఆయన పినతల్లి వేదవల్లి పెంచి పోలీసు ఉద్యోగం సాధించేలా చేసింది. ఈ క్రమంలో ఆమె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో మనోవేదనకు గురైన కుమరన్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది.

మూతబడిన ఇంట్లో మానవ అస్థిపంజరం లభ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కొత్తగిరి రామచంద్ శక్తిమలై ప్రాంతానికి చెందిన ఎస్ఎం మాథ్యూ అనే వ్యక్తి కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. దీంతో ఆయన కుమారుడు ప్రశాంత్ వేరే ప్రాంతంలో కాపురం పెట్టాడు. ఇదిలా ఉండగా విదేశం నుంచి బంధువులు వస్తున్నందున చాలాకాలంగా మూసి ఉన్న ఇంటిని శుభ్రం చేయడానికి గురువారం మనుషులను పంపారు. వారు ఇల్లు శుభ్రం చేస్తుండగా ఓ గదిలోని మంచంపై మానవ అస్థిపంజరం కనిపించింది. సమాచారం మేరకు కొత్తగిరి పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని అస్థిపంజరాన్ని స్వాధీనం చేసుకొని కొత్తగిరి ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. కేసు దర్యాప్తులో ఉంది.

డీఎంకే మాజీ అధ్యక్షుడు నందగోపాల్ శెట్టి మృతి

నందగోపాల్ శెట్టి (పాతచిత్రం)

నగరి, న్యూస్‌టుడే: డీఎంకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నందగోపాల్ శెట్టి(98) శుక్రవారం నగరిలోని ఆయన స్వగృహంలో మరణించారు. ఆయన సుదీర్ఘకాలం డీఎంకే అధ్యక్షుడిగా సేవలు అందించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధికి సన్నిహితుడిగా ఉన్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా ప్రశ్నించి పరిష్కారం కోసం పోరాటాలు చేసిన నాయకుడిగా గుర్తింపు సాధించారు. ఆయన మృతికి నియోజకవర్గంలోని డీఎంకే, తెదేపా, వైకాపా, భాజపా, సీపీఐ నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన అంత్యక్రియలు సాయంత్రం ముగిశాయని కుటుంబీకులు తెలిపారు.

క్రైం కార్నర్

హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పెన్నాగరం సమీపం ఆనైకల్లానూర్ గ్రామానికి చెందిన అన్బళగన్(40), అదే ప్రాంతానికి చెందిన మాతయ్యన్(63) మధ్య పాతకక్షలున్నాయి. 1997లో మాతయ్యన్ మరికొందరితో కలిసి అన్బళగన్‌పై దాడికి పాల్పడి ఇంటిని ధ్వంసం చేశాడు. తీవ్రంగా గాయపడిన అన్బళగన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు మాతయ్యన్‌ని అరెస్టు చేశారు. కేసు విచారణ ధర్మపురి జిల్లా అదనపు బెంచ్ కోర్టులో జరుగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం విచారణ ముగిసింది. నేరం రుజువు కావడంతో మాతయ్యన్‌కి జీవిత ఖైదు, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

వృద్ధురాలి ముక్కుపుడకలు లాక్కెళ్లిన నిందితుడి అరెస్టు

రమేష్

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా ఆరణి ప్రాంతానికి చెందిన 83 ఏళ్ల మహిళకు మోకాళ్ల నొప్పుల తైలం విక్రయించడానికి వచ్చిన ఓ వ్యక్తి ఆమె ముక్కుకున్న రెండు బంగారు పుడకలను లాక్కెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఆరణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి కాంచీపురం జిల్లాకు చెందిన రమేష్(43)ని శుక్రవారం అరెస్టు చేశారు. అతని నుంచి ముక్కు పుడకలను స్వాధీనం చేసుకున్నారు.

కార్లు ధ్వంసం చేసిన ఇద్దరు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా పుళల్ భజన ఆలయ వీధిలో రోడ్డు పక్కన నిలిపిన 4 కార్లను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పుళల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి తాళముత్తు నటరాజనగర్‌కు చెందిన జీవా, శరత్‌కుమార్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. పాతకక్షల కారణంగా ధ్వంసం చేసినట్లు దర్యాప్తులో తేలింది.

ఈనాడు ఏలూరు

'పుంజు'కొనే రోజుంది.. పందేనికి ముహూర్తముంది! | ఇద్దరు 50 కొట్టేశారు! | ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు | 14లో

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ/ నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (10 జనవరి 2026, శనివారం)**, రేపు **(11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.** వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

తితిదే ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో శ్రీనివాసుని కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని సూర్యకిరణ్ కల్యాణ మండపంపై ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామి, అమ్మవార్లు కొలువుదీరగా.. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీనివాసుని కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ క్రతువును వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ముందుగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. - **న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం పట్టణం**



కొలువుదీరిన స్వామి అమ్మవార్లు, హాజరైన భక్తులు

రుణ లక్ష్యాలు అధిగమిద్దాం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు నిర్దేశించిన లక్ష్యాలు వంద శాతం సాధించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (బ్యాంకర్ల) సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 2025-26 జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రుణ లక్ష్యం రూ.17,431 కోట్లు కాగా.. సెప్టెంబరు నాటికి రూ.8,952 కోట్లు అందించామన్నారు. 15,535 స్వయం సహాయక సంఘాలకు రూ.1421.17 కోట్ల రుణాలు మంజూరు లక్ష్యానికి రూ.13,562 సంఘాలకు రూ.1,233.67 కోట్లు అందజేసినట్లు వివరించారు.

సమీక్షిస్తున్న వెట్రిసెల్వి, చిత్రంలో ఎంపీ మహేశ్‌కుమార్, దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు ప్రభాకర్, ధర్మరాజు

✦ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, యువత, పారిశ్రామికవేత్తల అభ్యున్నతికి ప్రాధాన్యమిస్తున్నాయని ఎంపీ మహేశ్ కుమార్ తెలిపారు. జిల్లాలో 64 వేల మంది కిపైగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేశామన్నారు. అందులో 19,340 మందికి రూ.110 కోట్ల సాగు రుణాలు ఇచ్చారన్నారు. పీఎం సూర్యఘర్ యోజన ద్వారా 8,195 దరఖాస్తులందగా- 4,317 మందికి మంజూరు చేశారన్నారు. మిగతా దరఖాస్తుల తిరస్కరణకు కారణాలు ఏంటని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

✦ కిసాన్ క్రెడిట్ కార్డులను రైతులందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రభాకర్ సూచించారు. గ్రామాల నుంచి పట్టణాలకొచ్చే వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి రుణాలు పంపిణీ చేయాలన్నారు. ✦ సీసీఆర్‌సీ కార్డులు జారీ చేసిన ప్రతి కౌలు రైతుకు సాగు రుణాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ధర్మరాజు విజ్ఞప్తి చేశారు. పీఎం స్వనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి, పీఎం సూర్యఘర్ యోజన ద్వారా సౌర విద్యుత్తు దరఖాస్తుదారులకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు.

పూచీల్లేవని పేచీలు!

ధాన్యం విక్రయాలకు అన్నదాతల అవస్థలు

➥ ఏలూరు గ్రామీణ మండలం చాటపర్రుకు చెందిన రైతు కోడి సత్యనారాయణ పండించిన ధాన్యాన్ని సమీప మిల్లుకు తరలిద్దామని వెళ్లారు. అక్కడ యజమాని బీజీలు, ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయిందని చెప్పడంతో.. దెందులూరు మండలం పోతునూరులోని మిల్లుకు తరలించారు. వాహనదారుడు ఒక్కో బస్తాకు రూ.40 అదనంగా తీసుకున్నారు. సత్యనారాయణదే కాదు.. చాలామంది రైతుల పరిస్థితి ఇది.

➥ ఏలూరు శివారు కాట్లంపూడికి చెందిన పితాని రాజు ధాన్యం విక్రయిద్దామని కొనుగోలు కేంద్రానికెళ్లారు. బ్యాంకు లక్ష్యాలు, బీజీలు పూర్తయ్యాయని చెప్పడంతో.. ఆయన ధాన్యం కల్లంలోనే నిల్వ ఉంచేశారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ మార్పుతో ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో ఈ-పంట నమోదు 2.07 లక్షల ఎకరాలు కాగా కోతలు 2.05 ఎకరాల్లో పూర్తయ్యాయి. కుప్పలుపై ఉన్న పంట 22,371 టన్నులు కాగా కల్లాల్లో ఉన్నది 20,238 టన్నులు. గోనె సంచుల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం 9,708 టన్నులు.

కాట్లంపూడిలో బరకం కప్పిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి, వ్యయప్రయాసలకోర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలకు చి'వరి' వరకు అవస్థలు తప్పడం లేదు. రైతులు పండించిన ప్రతి గింజా కొంటామని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ప్రధానంగా వివిధ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో వారంతా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

చేతులెత్తేస్తూ.. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు 110 రైసు మిల్లులకు బ్యాంకు గ్యారంటీలిచ్చారు. ఇప్పటికే ఏలూరు, పెదపాడు, దెందులూరు తదితర మండలాల్లోని మిల్లుల గ్యారంటీలు పూర్తయ్యాయి.. ధాన్యం సేకరణకు అధికారులు అనుమతులివ్వాలని వాటి యజమానులు చెబుతున్నారు. మిల్లులకు లక్ష్యం, బ్యాంకు గ్యారంటీలు అయిపోయాయి.. తామేమీ చేయలేమని ఆర్‌ఎస్‌కే సిబ్బందీ చేతులెత్తేస్తున్నారు.

కొరవడిన సమన్వయం.. అధికారుల మధ్య సమన్వయం కొరవడటంతో అన్నదాతలు నలిగిపోతున్నారు. గోనె సంచులు, బీజీల సమస్యను పౌరసరఫరాల శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. ఏ మిల్లులకు గ్యారంటీలు, లక్ష్యాలు మిగిలాయో చెబితే అక్కడికి ధాన్యం తరలిస్తామని చెప్పినా సమాధానం ఇవ్వడం లేదంటూ ఏలూరు ఏవో సంధ్య పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారులు, ఏఈవోలు చూసుకోవాలని పౌరసరఫరాల సంస్థ డీఎం శివరామమూర్తి చెబుతున్నారు. ఎవరికి వారే.. యమునా తీరే అన్నట్లు అధికారులు వ్యవహరిస్తుండటంతో.. అన్నదాతలు నలిగిపోతున్నారు.

జిల్లా వివరాలివీ..
- రైసు మిల్లులు : 111
- బ్యాంకు గ్యారంటీలున్నవి : 103
- ధాన్యం దిగుబడి అంచనా: 5.08 లక్షల టన్నులు
- సేకరణ లక్ష్యం: 4.09 లక్షలు
- సేకరించింది: 3.94 లక్షలు

పండగకు పోదాం చలో చలో

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో ఇళ్లకు పయనమయ్యారు. ఆర్టీసీ అధికారులు వారికి సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో ఆటోలను ఆశ్రయించారు. - **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే**

సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే చర్యలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు శనివారం నుంచి ఈ నెల 18 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 19న పునఃప్రారంభం కానున్నాయి. క్రిస్టియన్ మైనార్టీ పాఠశాలలకు 15 వరకు సెలవులుంటాయి. ఆయా రోజుల్లో విద్యాలయాలు తెరిస్తే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని డీఈవో వెంకటలక్ష్మమ్మ, ఇంటర్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.యోహాన్ హెచ్చరించారు.

SHIRTS . TROUSERS . DENIMS . T-SHIRTS . SHORTS . ACCESSORIES

VISIT OUR EXCLUSIVE STORES NOW!

Akiveedu: 9177103355 | Bhimavaram (JP Road): 9390733907 | Bhimavaram (PP Road): 8332893969
Eluru: 7569530084 | Ganapavaram: 9542645433 | Jangareddygudem: 7013047806
Kaikaluru: 7799932384 | Kalidindi: 9676648111 | Narsapuram: 9493324433 | Palkol: 7981083807
Tadepalligudem: 8367455433 | Tanuku: 9704775477 | Nuziveedu: 8074652678

For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

అమృతమూర్తికి అశ్రుతాంజలి

చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు
మా స్వగృహం 101, బ్లాక్-ఎ, సిరి గ్రీన్‌జ్యూయల్ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ. ప్ర. 522501.
నందు జరుపబడును, కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1936 - 30-12-2026



శ్రద్ధాంజలి

ప్రేమ, ఆప్యాయతలను మాకు పంచి
మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్ది
మా భవిష్యత్తు అభివృద్ధికి బంగారు బాటలు వేసిన
శ్రీ కర్రి తిరుపతి వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారి
మరణం మాకు ఎప్పటికీ తీరనిలోటు.
దివికేగిన వారి పవిత్రాత్మకు
శాంతిని ప్రసాదించమని
భగవంతుని ప్రార్థిస్తూ...

Rtn. కర్రి తిరుపతి వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారు
కంతేరు సొసైటీ Ex. ఛైర్మన్, ఇరగవరం మండలం
మే॥పా॥ శ్రీ చైతన్య రైస్‌మిల్, చెల్లూరు, K.P.R. హేచరీస్, అన్నాయిపేట
శ్రీరామ్ కపిల్ హేచరీస్, కొత్తపేట, శారదా హేచరీస్, రాజుపాలెం
జననం: 24-03-1949 మరణం: 31-12-2025

భార్య: **శ్రీమతి సూర్యావతి**

తల్లిదండ్రులు:
కీ॥శే॥ కర్రి సుబ్బిరెడ్డి (మైనరు గారు)
కీ॥శే॥ కర్రి ప్రభావతి

కుమారులు: కర్రి రమేష్‌రెడ్డి, కర్రి సురేష్‌రెడ్డి (లేటు), M.T.V.రెడ్డి (వాసు) USA
కోడళ్ళు: బుచ్చి సీతాయమ్మ, ఆరతి, శిరీషా
మనుమడు: కర్రి వెంకట రిషిక్‌రెడ్డి
మనుమరాండ్రు: కొవ్వూరి స్వరూప - గంగిరెడ్డి (గంగిరెడ్డి షిప్పింగ్స్, వైజాగ్)
డా॥ సత్తి శ్రావ్య - డా॥ రామకృష్ణారెడ్డి, శ్రీ ఆద్య OBS & Gynae Clinic, జి.మామిడాడ
సహస్ర సాయి (USA)
మునిమనుమరాండ్రు: సాయి హేమాని, సితార, శ్రీ సాయి ఆద్య
తమ్ముడు: కర్రి శ్రీరామారెడ్డి — మరదలు: భారతి Tomboy, తణుకు
తమ్ముని కుమారుడు: కర్రి ప్రవీణ్‌రెడ్డి - రమ్యప్రభావతి — మనుమడు: సాత్విక్‌రెడ్డి
తమ్ముని కుమార్తె: కొవ్వూరి లలిత - సత్యనారాయణరెడ్డి — మనుమడు: పృధ్వీరెడ్డి - లక్ష్మీసమైఖ్య
చెల్లెళ్ళు-బావలు: ద్వారంపూడి సత్యవతి - సత్యనారాయణరెడ్డి, సత్తి సుభాదేవి - నారాయణరెడ్డి, సత్తి జయలక్ష్మి - రవీంద్రరెడ్డి
మేనల్లుళ్ళు-మేనకోడళ్ళు: కర్రి రమాదేవి - శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి వెంకట జ్యోతి - రాజ చెల్లారెడ్డి,
మేడపాటి వెంకట సునీత - సత్యనారాయణరెడ్డి (బాబి), ద్వారంపూడి శంకరరెడ్డి - గౌతమి (USA),
గుడిమెట్ల కవిత - శ్రీధర్‌రెడ్డి (లేటు), చింతా శిరి - శ్రీకాంత్ రెడ్డి (USA), సత్తి మణికంఠ రెడ్డి - అలేఖ్య
బావమరిది: మల్లిడి సత్యనారాయణరెడ్డి - సరస్వతి, తణుకు (కంతేరు)
మేనకోడళ్ళు: డా॥ కర్రి సూర్యప్రభ - డా॥ శ్రీనివాసులరెడ్డి, శ్రీ సూర్య నర్సింగ్ హోమ్, తణుకు
ద్వారంపూడి పద్మావతి - రామచంద్రారెడ్డి
వియ్యంకులు: చింతా కృష్ణారెడ్డి - శారద, పసలపూడి, బాబ్జి (లేటు) - డా॥ లక్ష్మి, చెన్నై, శివారెడ్డి - లక్ష్మి, నూతక్కి

బంధుమిత్రులు మరియు సంస్థల సిబ్బంది, కంతేరు గ్రామ ప్రజలు

శ్రీ చైతన్య రైస్‌మిల్, చెల్లూరు, రాయవరం మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా, K.P.R. హేచరీస్, అన్నాయిపేట, తొండంగి మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా
శ్రీరామ్ కపిల్ హేచరీస్, కొత్తపేట, తొండంగి మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా, శారదా హేచరీస్, రాజుపాలెం, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా

పెద్దకార్యం: ది. 10-01-2026 శనివారం ప॥గో॥జిల్లా ఇరగవరం మండలం, కంతేరు గ్రామంలో మా స్వగృహంనందు జరుపబడును. సెల్: 75695 09226

(c) eenadu

గంగానమ్మ కలశపూజ

అలంకరణలో అమ్మవారు

ఏలూరు తూర్పువీధిలోని గంగానమ్మ జాతర శాస్త్రోక్తంగా కొనసాగుతోంది. శుక్రవారం అమ్మవారిని మేడ ప్రాంగణంలో కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ, భాజా భజంత్రీల మధ్య మహిళలు వేదోక్తంగా కలశ పూజ చేశారు. అనంతరం నగర వీధుల్లో కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. - న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

పూజలు చేస్తున్న మహిళలు

పుంజుకునే రోజుంది.. పందేనికి ముహూర్తముంది!

కోడి జాతి ఆధారంగా జోస్యం | **సామాజిక మాధ్యమాలే వేదిక**

పాలకొల్లు, న్యూస్‌టుడే: గోదావరి జిల్లాల్లో సంక్రాంతి కోడిపందేల సందడి మొదలైంది. పలు ప్రాంతాల్లో భారీ బరులు సిద్ధమవుతుండగా.. పందెగాళ్ల మేలు జాతి కోడి పుంజులను బరిలో దింపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పందెం పుంజుల విజయావకాశాలు అంచనా వేసేందుకు కొందరు జ్యోతిష నిపుణులను ఆశ్రయిస్తున్నారు. పుంజు ఫొటోను వాట్సాప్‌లో పంపితే దాని జాతి, రంగును బట్టి పండగ మూడు రోజుల్లో పందేలకు ఏ సమయం అనుకూలమో చెబుతామంటూ సామాజిక మాధ్యమాల్లో పలువురు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సెంటిమెంట్లకు ప్రాధాన్యమిచ్చే పందెగాళ్లు వీటిపై ఆసక్తి చూపుతున్నారు.

సమయంతో సహా

భోగి రోజున ఉదయం 6 నుంచి 8 గంటల 24 నిమిషాల వరకు ఒక జాము, ఆపై 10.48 వరకు రెండవ జాము, మధ్యాహ్నం 1.12 వరకు మూడోజాము అంటూ నక్షత్రాల ఆధారంగా పందేలకు కొన్ని ముహూర్తాలు నిర్ణయించారు జ్యోతిష నిపుణులు. ఆయా ముహూర్తాల్లో పుంజుల జాతిని బట్టి గెలిచేవి, ఓడేవి అంటూ విభజించి జోస్యం చెబుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో యలమంచిలి, దర్భరేవు ప్రాంతాల్లో కొందరు పందెగాళ్లు ఇలాంటి వీటిని కచ్చితంగా అనుసరిస్తున్నారంటే అతిశయోక్తిలేదు. తన వద్ద ఉన్న రెండు పుంజులను బరిలో దించేందుకు ఏ సమయం అనుకూలమో ఆన్‌లైన్‌లో తెలుసుకోగా భోగి, కనుమ రోజులను సూచించారని యలమంచిలి మండలం మేడపాడుకు చెందిన విజయ్ చెబుతున్నారు. ఆన్‌లైన్ జోస్యానికి ఒక్కో పుంజుకు కనీసం డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ. 500 వరకు వసూలు చేస్తున్నారు.

మత్స్యశాఖ అధికారులతో ఫోన్ ఇన్

కలిదిండి, న్యూస్‌టుడే : ప్రత్యామ్నాయ చేపల పెంపకంపై ఆసక్తి ఉందా? ఆక్వా సాగులో భాగంగా తెల్ల చేపల పెంపకంలో తరచూ సమస్యలు ఎదుర్కొంటున్నారా.. వాటికి ప్రత్యామ్నాయంగా కొరమీను, నైల్ తిలాపియా, సీబాస్, పీతలు వంటివి పెంచాలనుకుంటున్నారా? సాగు విధానాలు, వాటిలో సమస్యలు - పరిష్కారాలు, ఖర్చు - ఆదాయం వంటి వాటిపై సందేహాలు తీర్చుకోవాలనుకున్నారా? మీ ఆలోచనలు పంచుకోవడానికి.. సందేహాలు నివృత్తి చేయడానికి 'ఈనాడు - మీతోడు' ముందుకొస్తోంది. మత్స్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎ.దేవీ వరప్రసాద్ రెడ్డితో 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు చేయాల్సిందల్లా మీ సమస్యలు, సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ఇక్కడ పేర్కొన్న నంబరుకు ఫోన్ చేయడమే.

తేదీ: 11.01.2026 (ఆదివారం)
సమయం: ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు
ఫోన్ నంబరు : 94408 14730

ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

వాలీబాల్‌లో విజేతగా నిలిచిన సెయింట్ ఆన్స్(చీరాల) జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న రఘురామకృష్ణరాజు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో గత మూడురోజులుగా జైత్ర-2026 పేరిట జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. విజేతలకు శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు బహుమతులు అందజేశారు. విజేతల వివరాలు విభాగాల వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఇలా ఉన్నాయి - **వాలీబాల్ పురుషులు :** చీరాల సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్, నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్, **వాలీబాల్ మహిళలు :** చీరాల సెయింట్ ఆన్స్, భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, **కబడ్డీ పురుషులు :** గుంటూరు లారా యూనివర్శిటీ, అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, **కబడ్డీ మహిళలు :** గుంటూరు సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, ఏలూరు రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలు, **బ్యాడ్మింటన్ మహిళలు :** భీమవరం ఎస్ఆర్‌కేఆర్, తాడేపల్లిగూడెం వాసవి ఇంజినీరింగ్, **బ్యాడ్మింటన్ పురుషులు :** నరసాపురం స్వర్ణాంధ్ర, భీమవరం ఎస్ఆర్‌కేఆర్ వరుసగా ప్రథమ స్థానాల్లో నిలిచాయి. పికిల్‌బాల్ పురుషుల విభాగంలో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ వరుసగా రెండు స్థానాలు దక్కించుకోగా... మహిళా విభాగంలో భీమవరం విష్ణు ఇంజినీరింగ్ ప్రథమ, ఎస్ఆర్‌కేఆర్ ద్వితీయస్థానంలో నిలిచాయి. కళాశాల కరస్పాండెంట్ ఎస్ఆర్‌కె నిశాంతవర్మ, డైరెక్టర్ ఎం.జగపతిరాజు, తాత్కాలిక ప్రిన్సిపల్ బీహెచ్ రామకృష్ణంరాజు, వ్యాయామ అధ్యాపకులు పి.సత్యనారాయణరాజు, సీహెచ్ హరిమోహన్, జి.సారికఅవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

సరదాగా.. కాసేపు..



చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి నుంచి గ్రీన్‌ఫీల్డు జాతీయ రహదారి మీదుగా శుక్రవారం ఉదయం జంగారెడ్డిగూడెం వెళ్లే సమయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సరదాగా రీల్ చేసి సోషల్ మీడియాలో హల్‌చల్ చేశారు. చింతలపూడి మండలం రేచర్ల సమీపంలో జాతీయ రహదారిని పరిశీలించి తన బృందంతో కలిసి కాసేపు స్టెప్పులేశారు. ఇన్‌స్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో వైరల్ అవుతోంది. త్వరలో ప్రారంభంకానున్న గ్రీన్‌ఫీల్డు హైవే చుట్టూ పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉండటంతో ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తూ నృత్యం చేయాలనిపించినట్లు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు.

హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం వద్దు

మాట్లాడుతున్న జవహర్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను పరిరక్షించాలని.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు, వివిధ సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రభుత్వ చట్టాలు, నోటిఫికేషన్లు తదితరాలపై ఎస్సీ కమిషన్‌కు పర్యవేక్షించే అధికారం ఉందన్నారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఎస్సీ కమిషన్ సరిగా పని చేయలేదని.. ఎస్సీలు, ప్రజా సంఘాల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏర్పడిన కమిషన్ పకడ్బందీగా పని చేస్తోందన్నారు. జిల్లాలో 34 ఎస్సీ అట్రాసిటీ, 22 భూ సమస్యలు, 21 సాధారణ కేసులు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. జిల్లాలో కొందరు అధికారులకు ఫోను చేసినపుడు సమావేశంలో ఉన్నామని, తర్వాత మాట్లాడతామని చెబుతున్నారన్నారు. సమావేశం పూర్తయ్యాక సైతం తిరిగి ఫోను చేయడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. పోలవరం తహసీల్దారుకు రెండు కేసులను ఎస్సీ కమిషన్ పంపగా.. నేటికీ పరిష్కారం చూపలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సీ కమిషన్ కార్యదర్శి చినరాముడు, కార్పొరేషన్ సంచాలకుడు ఆంజనేయులు, ఈడీ ముక్కంటి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడీ విశ్వమోహన్‌రెడ్డి, తహసీల్దారు గాయత్రి ఉన్నారు.

ఇద్దరు.. 50 కొట్టేశారు!

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసలై అక్రమంగా నగదు సంపాదించేందుకు ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని జోసెఫ్ నగర్‌లో గతేడాది డిసెంబరు 1న ఇంటి గ్రిల్ తాళాలు పగులగొట్టి లోపలున్న ద్విచక్ర వాహనం, ఫోన్ దొంగిలించారు. బాధితుడు కొరగంటి ప్రభాకర్ జనవరి 4న ఏలూరు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై పి.రాంబాబు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

స్వాధీనం చేసుకున్న రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

కూపీ లాగితే..

విచారణలో భాగంగా ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంటకు చెందిన మహ్మద్ షాకీర్ మెకానిక్‌గా పని చేస్తుంటాడు. ఓ ప్రైవేటు సంస్థలో సేల్స్‌మేన్‌గా పని చేస్తున్న ఏలూరు సుంకరవారితోటకు చెందిన మిత్రుడు గోపిశెట్టి సురేశ్‌తో కలిసి ఏడాదిగా ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్నట్లు తేల్చారు. షాకీర్ తన వద్దనున్న మారు తాళంతో వాహనాలు దొంగలిస్తుండగా.. సురేశ్ ఎవరైనా వస్తున్నారా అని చూసేవాడు. వారిపై నిఘా పెట్టిన పోలీసులు.. ఇద్దరు ఒకే ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. వీరు జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో రూ.25 లక్షలు విలువైన 50 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు నిర్ధారించారు. వీటిని వివిధ ప్రాంతాల్లోని 14 మందికి విక్రయిస్తున్నట్లు గుర్తించి.. మొత్తం 16 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఏఎస్పీ సూర్యచంద్రరావు, శిక్షణ ఎస్పీ జయశర్మ, డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ వి.కోటేశ్వరరావు, ఎస్సై పి.రాంబాబు పాల్గొన్నారు.

మళ్లీ వణికిస్తున్న చలి

12 డిగ్రీలకు పడిపోయిన కనిష్ఠ ఉష్ణోగ్రతలు

కుక్కునూరు, న్యూస్‌టుడే: తగ్గినట్టే తగ్గిన చలి మళ్లీ విజృంభించింది. చలి తీవ్రతతో జిల్లా వాసులు వణికిపోతున్నారు. నాలుగు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. జిల్లాలో 12.1 డిగ్రీల కనిష్ఠ స్థితికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నాలుగు రోజులు కిందటి వరకూ 18-19 డిగ్రీల నడుమ నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రతలు ప్రస్తుతం అత్యల్పంగా నమోదవుతుండటం గమనార్హం. జిల్లాలో అత్యల్పంగా 12.1 డిగ్రీల ఉష్ణోగ్రత జీలుగుమిల్లి మండలం పి.నారాయణపురంలో నమోదయింది. జిల్లాలోని దాదాపు 12 మండలాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 14 డిగ్రీలకు లోబడి నమోదు కావటం గమనార్హం. గురువారం ఉదయం 8.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు సగటు ఉష్ణోగ్రతలను ఆటోమెటిక్ వెదర్ స్టేషన్‌లు లెక్కలు కట్టాయి. ఆ లెక్కల ప్రకారం జిల్లాలో చలి తీవ్రత బాగా ఎక్కువగా నమోదవుతోంది. పగటిపూట 9 తర్వాత నుంచి సాయంత్రం 3 గంటల వరకూ 20 డిగ్రీలకు పైగా ఉంటున్న ఉష్ణోగ్రతలు ఆ తర్వాత పూర్తిగా పడిపోతున్నాయి. ఇక రాత్రి వేళల్లో కనిష్ఠ స్థాయికి చేరుకుంటున్నాయి.

జిల్లాలో అత్యల్పంగా నమోదైన వివరాలు	
పి.నారాయణపురం	12.1
గవరవరం	12.9
వట్టిగుడిపాడు	13.1
కోటపాడు	13.4
తాడువాయి	13.6
ధర్మాజీగూడెం	13.7
అల్లిపల్లి	13.9
వేగివాడ	14.2

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ రాక రేపు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి ఆదివారం ఏలూరు రానున్నారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహానికి ఉదయం 9.30 గంటలకు చేరుకుంటారు. గిరిజన భవన్‌లో ఉదయం 10 గంటలకు కమిషన్ సభ్యులతో కలిసి ఎస్టీ ఉద్యోగులు, సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరిస్తారు. ఏలూరు నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు బయల్దేరి రంపచోడవరం వెళ్తారు.

12న అప్రెంటిస్‌షిప్ మేళా

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 12న అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యుడు డి.భూషణం తెలిపారు. ప్రముఖ ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ప్రతిభావంతుల్ని ఉద్యోగాలకు ఎంపిక చేస్తారన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, వృత్తివిద్య కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 08812-230269 నంబరును సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మార్పులకు అనుగుణంగా పరీక్షలు: ఆర్ఐవో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంటర్ విద్యా మండలి రూపొందించిన మార్పులకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించాలని ఆర్ఐవో కె.యోహాన్ సూచించారు. స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ప్రవేశపెట్టిన అకడమిక్ సంస్కరణల ప్రకారం ప్రశ్నపత్రాల కూర్పు ఉంటుందన్నారు. ఈ నెల 21న నైతికత, మానవత విలువలు, 23న పర్యావరణ విద్య, 27 నుంచి వృత్తివిద్య కోర్సులు, ఫిబ్రవరి 1 నుంచి ప్రయోగ, 23 నుంచి థియరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు జి.కుసుమ, ఎల్.శ్యామ్‌కుమార్, బీవీ శ్రీనివాస్, కె.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండలానికో స్వచ్ఛ రథం: జడ్పీ సీఈవో

చెత్త సేకరణను పరిశీలిస్తున్న శ్రీహరి

తల్లాపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: త్వరలో మండలానికొకటి చొప్పున స్వచ్ఛ రథాలు అందజేయనున్నట్లు జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. అప్పారావుపేట, తల్లాపురంలో పారిశుద్ధ్య నిర్వహణను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. ప్రతి రోజూ చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ.. మూడు దశల్లో జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ రథాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్, పాడైపోయిన వస్తువులు, పుస్తకాలు సేకరించి కంది పప్పు, సబ్బులు తదితర నిత్యావసరాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవో రాజ్‌మనోజ్, సర్పంచులు నరసింహారావు, ఆంజనేయులు తదితరులున్నారు.

బస్సుల తనిఖీలకు ప్రత్యేక బృందాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు ట్రావెల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ ఉప కమిషనర్ కేఎస్ఎంవీ కృష్ణారావు తెలిపారు. ఉల్లంఘనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆర్టీవోలు ఎస్‌బీ శేఖర్, ఎస్.రంగనాయకులు ఆధ్వర్యంలో మోటారు వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికుల నుంచి అధికంగా టిక్కెట్ ధరలు వసూలు చేసినట్లు తమ దృష్టికొస్తే శాఖ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బస్సుల్లో అగ్నిప్రమాద రక్షణ పరికరాలు, ప్రథమ చికిత్స కిట్ తప్పకుండా ఉండేలా చూడాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాలని.. ఫిట్‌నెస్, బీమా తదితర పత్రాలున్న బస్సులను మాత్రమే తిప్పాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. అధికారుల కథనం మేరకు. . చింతలపూడికి చెందిన కంచర్ల సునీత, శ్రీకాకొల్లు సువర్ణరాజు మధ్య వివాహేతర సంబంధం ఉండేది. ఆమె ఇతరులతో ఫోన్‌లో మాట్లాడుతుండటంతో సువర్ణరాజుకు అసూయ కలిగింది. దాంతో సునీతను హత్య చేయాలని పన్నాగం పన్నాడు. 2023 జనవరి 20న చింతలపూడి మండలం బాలవారిగూడెం సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ దాడి చేసి, చీరతో ఉరేసి హత్య చేశాడు. సాక్ష్యాధారాలను మాయం చేసేందుకు శవాన్ని కొండ దిగువన రాళ్లపై పడేశాడు. అప్పట్లో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేశారు. ఏలూరు రెండో అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని శుక్రవారం తుది విచారణ చేపట్టారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో.. జీవిత ఖైదుతో పాటు రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. సెక్షన్ 201 ఐపీసీ ప్రకారం అయిదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా విధించారు. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చడంలో కీలకపాత్ర పోషించిన కోర్టు మానిటరింగ్ సెల్, కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అభినందించారు.

జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

'ఈనాడు-ఈటీవీ' అవగాహన సదస్సులో సీఐ

సదస్సులో మాట్లాడుతున్న సుభాశ్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: నిత్యం రహదారులపై ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటున్నాయి. వీటిల్లో కొందరు మృత్యువాత పడుతుంటే.. మరికొందరు క్షతగాత్రులుగా మారుతున్నారు. ప్రమాదాల నివారణకు పోలీస్, రవాణా శాఖాధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నా.. నిర్లక్ష్యం, తొందరపాటు, జాగ్రత్తలు తీసుకోకపోవడంతో కొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వీటన్నింటిని అధిగమించి సుఖవంతమైన ప్రయాణం సాగించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం వెంకటేశ్వర విద్యాసంస్థల్లో పోలీసు, రవాణా శాఖలతో అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు.

యువత భాగస్వామ్యం ముఖ్యం.. రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులతోపాటు యువత కూడా నడుంకట్టాలి. లైసెన్సు, ఇతర పత్రాలు లేకుండా విద్యార్థులు వాహనాలను నడపవద్దు. మైనర్లు వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం చేస్తే.. వారి తల్లి లేదా తండ్రిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తాం. కేసు నమోదైతే.. ఉన్నత చదువులకు, విదేశాలకు వెళ్లాలన్నా, ఉద్యోగాలు పొందాలన్నా ఇబ్బంది అవుతుంది. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు తలకు గాయం కావడం వల్లే జరుగుతున్నాయి. శిరస్త్రాణం ధరించడం వల్ల ప్రమాద తీవ్రత తగ్గుతుంది. యువత చరవాణిలో మాట్లాడుతూ..చాటింగ్ చేస్తూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారు. ప్రమాదం జరిగితే కుటుంబం ఏమవుతుందో ఆలోచించాలి. **- ఎంవీ సుభాశ్, సీఐ**

సేవాభావంతో ఉండాలి.. యువత సేవాభావంతో ఉండాలి. రహదారిపై ఏదైనా ప్రమాదం జరిగితే మనకెందుకులే అనుకోకుండా 108కి సమాచారం అందించడం, క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చడం వంటివి చేస్తే గుడ్ సమరిటన్‌గా పరిగణిస్తారు. ఇందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహక బహుమతి ఉంటుంది. **- ఏఎంవీఐ రవిగోపాల్**

తొందరపాటు తగదు.. తొందపాటుతో కుటుంబాలే నాశనమైన ఘటనలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా రహదారిపై ప్రయాణించేటప్పుడు వాహనాన్ని అధిగమించడం, అధిక వేగం వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదు. ప్రమాదం జరిగితే కుటుంబ పరిస్థితి ఏమవుతుందనే ఆలోచన ఉండాలి. **- వీరప్రసాద్, ఎస్సై**

మననం చేసుకోవాలి.. అధికారులు చెప్పిన ట్రాఫిక్ నిబంధనలు, జాగ్రత్తలను ద్విచక్రవాహనంపై వెళ్తున్నపుడు మననం చేసుకోవాలి. **- కె.నాగేశ్వరరావు, విద్యాసంస్థల డైరెక్టర్**

ధర్నా విజయవంతానికి డీటీఎఫ్ పిలుపు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సర్వీసులోని ఉపాధ్యాయులకు 'టెట్' రద్దు చేయాలని కోరుతూ.. శనివారం విజయవాడలో నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.కాంతారావు పిలుపునిచ్చారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం వర్చువల్ విధానంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కాంతారావు మాట్లాడుతూ.. పాఠశాలల్లో మాతృభాష మాధ్యమం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని కోరారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసరావు, సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండగకు వచ్చేవారు.. సకాలంలో చేరేలా

పోలీసుల ప్రత్యేక కార్యాచరణ

ఈనాడు-ఏలూరు: సుదూరాల నుంచి సంక్రాంతి పండగకు సొంతూరుకు వచ్చే వారు ట్రాఫిక్ సుడిగుండంలో చిక్కుకోకుండా సకాలంలో ఇంటికి చేరుకునేలా జిల్లా పోలీసులు ప్రత్యేక బందోబస్తుకు కార్యాచరణ సిద్ధం చేశారు. శుక్రవారం రాత్రి నుంచి ఈనెల 15 వరకు మూడు షిఫ్టుల్లో కలపర్రు టోల్ ప్లాజా వద్ద ఓ స్పెషల్ పార్టీ పోలీసు బృందం అక్కడే ఉంటుంది. నిత్యం కలపర్రు నుంచి గుండుగొలను దాకా హైవేపై రోడ్ సేఫ్టీ వాహనాలు నిరంతరం తిరుగుతూ ట్రాఫిక్‌ను పర్యవేక్షించాలని ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాలు జారీ చేశారు. కలపర్రు టోల్‌ప్లాజా మీదగానే కాకుండా మరికొన్ని వాహనాలు విజయవాడ నుంచి వయా నూజివీడు, హనుమాన్‌జంక్షన్, ఏలూరుకు వచ్చే అవకాశం ఉంది.

నూజివీడు మార్గంలో.. నూజివీడు-హనుమాన్ జంక్షన్, ఆగిరిపల్లి-నూజివీడు మధ్య మరో స్పెషల్ పార్టీ పోలీసులు తరచూ ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తూ వాహనాల్లో ప్రయాణించేవారు సకాలంలో ఇళ్లకు చేరుకునేలా బందోబస్తు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. మరికొందరు హైదరాబాద్ వైపు నుంచి కొందరు ఖమ్మం వయా దేవరపల్లి జాతీయ రహదారిపై జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం మీదుగా ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతాలకు వెళతారు. ఈ మార్గంలో కూడా రోడ్‌సేఫ్టీ వాహనాలు, ట్రాఫిక్ పోలీసులను బందోబస్తుకు ఆదేశించారు.

డ్రోన్లతో అంచనా

ప్రధానంగా విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలు కలపర్రు టోల్‌ప్లాజా వద్దకు దూసుకొచ్చి ట్రాఫిక్ స్తంభనకు అవకాశం ఉంటుందని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించటానికి ప్రత్యేకంగా అక్కడ ఒక డ్రోన్‌తో సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నారు. అదేవిధంగా జంగారెడ్డిగూడెం, నూజివీడు డీఎస్పీలు తమ పరిధిలో ఆయా మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు తెలుసుకోవడానికి పండగ పూర్తయ్యే వరకు డ్రోన్లతో పరిశీలించాలని సూచించారు. అవసరమైతే భారీ వాహనాలను ఇతర మార్గాల్లో పంపి సాధారణ ప్రయాణికులు సకాలంలో ఇళ్లకు చేరుకునేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిశోర్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

భోజన తయారీని పరిశీలిస్తున్న రత్నప్రసాద్ తదితరులు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ హెచ్చరించారు. పెదవేగి మండలం లక్ష్మీపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలన్నారు. ఎక్కడైనా పద్దెనిమిదేళ్లలోపు బాలికలకు పెళ్లిళ్లు చేస్తుంటే న్యాయ సేవాధికార సంస్థ, పోలీసులు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతకుముందు పాఠశాలలోని వంటశాలలను తనిఖీ చేశారు. భోజన తయారీని పరిశీలించారు. ఆయన వెంట ప్రధానాచార్యుడు రమేశ్, పీడీ జయరాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అంధుల ఆరాధ్యుడు బ్రెయిలీ: జేసీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంధులకు ఆరాధ్యుడు లూయిస్ బ్రెయిలీ అని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో శుక్రవారం బ్రెయిలీ జయంతి వేడుక నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జేసీ పూలమాల వేసి నివాళులర్పించారు. దృష్టి లోపంతో బాధపడే వారికోసం ప్రత్యేకంగా లిపిని కనుగొన్న గొప్ప వ్యక్తి బ్రెయిలీ అని కొనియాడారు. అనంతరం ఉత్తమ సేవలందించిన 20 మంది అంధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడీ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అభిషేక్ గౌడ

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

LAND FOR SALE

కొవ్వూరు (ప.గో.జిల్లా), లాయర్స్ కాలనీ నందు 295 గజాల స్థలం (45x59) సౌత్ వెస్ట్ కార్నర్, ఫుల్ LRS తో అమ్మబడును. సంప్రదించండి: 8897184499

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

PLOT FOR SALE

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకోండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

భీమవరం, PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.

JOBS

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9am-7pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో, 8125609569.

నల్లజర్ల దగ్గరలో ప్రముఖ కాలేజికి సెక్యూరిటీ గార్డ్స్ డ్యూటీ 8h, 10k. అ: SSC. Age: 20Y - 50Y. ✆: 85209 77729, 85209 77759.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఒకే వేదిక.. రుణం సులువిక!

వ్యవసాయ, విద్య, గృహ రుణాలైనా.. వ్యాపారానికి సంబంధించినవైనా సరే.. బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. రోజూ తిరగాల్సిన పని అంతకంటే లేదు. www.jansamarth.in వెబ్‌సైట్‌లో నమోదైతే చాలు.. నేరుగా బ్యాంకులు, ఆర్థికసంస్థలతో కనెక్ట్ అవుతారు. కాగితాల పని కూడా తగ్గుతుంది. రుణ మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతుంది.

అంతేకాదు దరఖాస్తు సమయంలోనే కేంద్రం ఏ జిల్లాలో ఏ పథకాలు అమలు చేస్తోంది? రాయితీలేంటో కనిపిస్తాయి. మొత్తం యూనిట్ వ్యయమెంత? అనేవీ తెలుస్తాయి.

వాటికి అనుగుణంగానే రుణమంజూరు ఉంటుంది. దీనికోసమే కేంద్రం జనసమర్థ్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం ఇందులో 8 విభాగాలకు సంబంధించి 15 రకాల పథకాల్ని పొందుపరిచారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పోర్టల్‌తో అనుసంధానం అవుతున్నాయి.

అంతా డిజిటల్ రూపంలోనే...

కేంద్రం అమలు చేసే క్రెడిట్ లింక్డ్ పథకాలన్నిటినీ ఒకే వేదికపైకి తెచ్చింది. అదే జనసమర్థ్.. దీనిద్వారా రుణాలు పొందడం సులువవుతుంది.

- ఈ పోర్టల్ ద్వారా తాము అర్హులో కాదో తనిఖీ చేసుకోవచ్చు. అక్కడే ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేయొచ్చు.
- బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు.. వాటి వెబ్‌సైట్లు వెదుక్కోవాల్సిన పనిలేదు.
- వివిధ రుణాలకు ఇక్కడి నుంచే దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత పత్రాలు ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేయాలి.
- ఇతర వేదికలపై దరఖాస్తులిస్తే.. వాటి పరిష్కారానికి ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేం. ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేస్తే సంబంధిత ఆర్థిక సంస్థలు కూడా దరఖాస్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది.
- దరఖాస్తు సమయంలోనే పాన్, జీఎస్‌టీ, ఉద్యమ్, సిబిల్ తదితర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో తనిఖీ చేస్తుంది. తద్వారా అన్నీ సక్రమంగా ఉంటే రుణ ఆమోదం కూడా వేగవంతంగా జరుగుతుంది.
- బ్యాంకు బ్రాంచిలకు పదేపదే వెళ్లాల్సిన పని ఉండదు. జవాబుదారీతనం మెరుగవుతుంది.
- మీ దరఖాస్తుపై రియల్‌టైమ్ అప్‌డేట్స్ ఇస్తారు. దరఖాస్తు ఎక్కడ ఉందో ట్రాకింగ్ విధానం కూడా ఉంటుంది. మీకు నచ్చిన బ్యాంకును ఎంచుకోవచ్చు.

ఎలాంటి రుణాలిస్తారు?

విద్యారుణాలు

- కేంద్ర ప్రభుత్వ వడ్డీ రాయితీ (సీఎస్ఐఎస్).
- పఢో పరదేశ్ పథకం.
- ఓబీసీ, ఈబీసీ విద్యార్థులకు డాక్టర్ అంబేడ్కర్ సీఎస్ఐఎస్.

వ్యవసాయం, వ్యవసాయ మౌలిక సౌకర్యాల నిధి రుణాలు

- వ్యవసాయ మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధి (ఏఐఎఫ్).
- అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ కేంద్రాలు (ఏసీఏబీసీ).
- కిసాన్ క్రెడిట్ కార్డులు
- కిసాన్ క్రెడిట్ కార్డు(మత్స్య).

ఈ కిసాన్ ఉపాజ్ నిధి

వ్యవసాయ ఉత్పత్తుల్ని డబ్ల్యూడీఆర్ఏ (వేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ) పరిధిలోని గోదాముల్లో నిల్వ చేసి.. సంబంధిత రశీదులపై రుణాలు తీసుకోవచ్చు.

గృహ రుణాలు

పట్టణప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస యోజన(పీఎంఏవై-యు 2.0)

రూఫ్‌టాప్ సోలార్

పీఎం సూర్యఘర్ పథకం కింద ఇందులో నమోదు చేసుకోవచ్చు.

ఎగుమతిదారులకు క్రెడిట్ గ్యారంటీ స్కీమ్

చిన్న, సూక్ష్మస్థాయి పరిశ్రమలు సహా అర్హులైన ఎగుమతిదారులకు అదనపు రుణం లభిస్తుంది. రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేయొచ్చు.

ఇతర వ్యాపార కార్యకలాపాల రుణాలు

- ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ)
- నేతన్నలకు ముద్ర పథకం (డబ్ల్యుఎంఎస్)
- ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై)
- ప్రధానమంత్రి వీధివ్యాపారుల ఆత్మనిర్భర్ పథకం (పీఎం స్వనిధి)
- నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (నమస్తే)
- స్టార్టప్ రుణాలు.

జనసమర్థ్.. భాగస్వాములెవరు?

ఈ వేదిక ద్వారా మొత్తం 250 ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులతోపాటు వివిధ ఆర్థిక, ఆర్థికేతర సంస్థల నుంచి రుణాలు పొందే వీలుంటుంది.

ప్రభుత్వరంగ బ్యాంకులు	12
ప్రైవేటు రంగ బ్యాంకులు	19
నాన్‌బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు	7
గ్రామీణ బ్యాంకులు	43
స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు	5
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు	164

అర్హత పరిశీలించుకోవాలి

- పోర్టల్‌లో మొబైల్/ఈమెయిల్ ద్వారా లాగిన్ అయి.. ఓటీపీ ధ్రువీకరణ ద్వారా ప్రొఫైల్ సృష్టించుకోవాలి.
- తొలుత అర్హత పరిశీలించుకోవాలి. తర్వాతే దరఖాస్తు చేయాలి.

అవసరమయ్యే పత్రాలు: ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా/స్టేట్‌మెంట్, ఆదాయ ధ్రువీకరణ, గుర్తింపు, విద్య, వ్యాపార సంబంధ పత్రాలు

- ఈనాడు, అమరావతి

జోడెద్ల బండి.. భలే ఉందండి!

బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వ్యక్తి.. నేడు కుటీర పరిశ్రమకు యజమాని అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం పాలూరుకు చెందిన శంకర్ విద్యాభ్యాసం తర్వాత పొట్టకూటి కోసం విదేశాలకు వెళ్లారు. కొన్నాళ్లు అక్కడ కష్టపడ్డాక తనకొచ్చిన కళనే నమ్ముకోవాలని భావించి సొంతూరుకు వచ్చేశారు. చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉన్న బొమ్మల తయారీపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం ట్రెండ్‌గా మారిన చెక్క ఎద్దుల బండి బొమ్మల తయారీని ఎంచుకున్నారు. ఫైబర్, కలప వాడి ఒక అడుగు పరిమాణం నుంచి ఏడడుగుల ఎత్తు వరకు వీటిని రూపొందిస్తున్నారు. ఈ బొమ్మలు అందంగా, ఆకర్షణీయంగా ఉండటంతో ఇళ్లు, ఫాంహౌస్‌లలో అలంకరణ వస్తువుగా పెట్టుకోవడానికి చాలా మంది కొనుగోలు చేస్తున్నారు. సోదరుడు కృష్ణ సహకారంతో ఆన్‌లైన్లోనూ ఆర్డర్లు తీసుకొని విదేశాలకు పంపిస్తున్నారు. కొనుగోళ్లు పెరగడంతో మరికొందరికి వీటి తయారీపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తుండటం విశేషం.

– ఈనాడు, అత్తిలి

భవిష్యత్తు ఆవాసం

ప్రస్తుత సాంకేతిక యుగంలో యువతరం అభిరుచులకు తగినట్లు కంపెనీలు తమ ఉత్పత్తులను ఆవిష్కరిస్తేనే వారిని ఆకట్టుకోగలవు. సరిగ్గా ఈ ధోరణిని అందిపుచ్చుకున్న విజయవాడకు చెందిన ఎకోపాలిస్టోన్ సంస్థ 'స్టారీ స్కై రూమ్స్' పేరుతో ఆధునిక ఇళ్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. నగరంలో జరుగుతున్న క్రెడాయ్ ప్రాపర్టీ షోలో వీటిని ప్రదర్శనకు ఉంచింది. ఇంటి మేడల మీద, విల్లాల్లో, ఖాళీ స్థలాల్లో ఇలా ఎక్కడైనా ఈ ఇంటిని ఒక్క రోజులోనే ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ రూమ్‌లను పూర్తిగా స్వచ్ఛమైన పాలీకార్బొనేట్ షీట్లతో రూపొందించడంతో పాటు యూవీ కోటింగ్ చేయడంతో ఎండ, వాన నుంచి రక్షణ అధికంగా ఉంటుంది. దీనికి అల్యూమినియం ఫ్రేమ్, తలుపు వాడారు. లోపల మంచం, సోఫా, ఫ్యాన్ ఏర్పాటు చేశారు. రెండు రకాలున్న ఇళ్లను ప్రదర్శనలో ఉంచారు. వాటిలో ఒకదానికి అటాచ్డ్ బాత్‌రూం ఉండటం విశేషం. ఇగ్లూ శైలిలో ఉన్న స్టారీ స్కై రూంలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

– ఈనాడు, అమరావతి

నా వయసు ఎప్పటికీ 197 ఏళ్లే..

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్టలోని గాంధారి ప్రకృతి వనంలో ప్రదర్శనకు ఉంచిన ఈ టేకు చెట్టు వయసు 197 ఏళ్లు. హాజీపూర్ మండలం ర్యాలి గ్రామ పంచాయతీ అటవీ ప్రాంతంలో రెండు శతాబ్దాల కిందట పెద్ద టేకు వనం ఉండేది. అలాంటి అడవిలో పెరిగిన చెట్టును 1993లో నరికివేశారు. 5.08 మీటర్ల చుట్టుకొలత ఉన్న వృక్షం వయసు అప్పటికి 197 ఏళ్లు అని గుర్తించిన అటవీ అధికారులు మొదలును కొన్నేళ్లు మంచిర్యాలలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో ప్రదర్శనగా పెట్టారు. రెండేళ్ల కిందట గాంధారి ప్రకృతి వనానికి తీసుకొచ్చారు. –న్యూస్‌టుడే, మంచిర్యాల పట్టణం

పురాణాల చిత్రరూపం

గుంటూరులో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సరస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిజన్స్ సొసైటీ) మేళాలో ఒడిశా రాష్ట్రానికి చెందిన వారసత్వ పట్టచిత్రకళ ఎంతగానో ఆకట్టుకుంటోంది. పురాణాలు, కావ్యాల్లో పేర్కొన్న పలు ఘట్టాలను తాళపత్రాలపై చిత్రాల రూపంలో వివరించే ఈ కళ వన్నె తగ్గలేదు. పూరి జిల్లా రఘురాజ్‌పుర్ గ్రామంలో వందల కుటుంబాలు ఇప్పటికీ వీటిని అద్భుతంగా రూపొందిస్తున్నారు. తొలుత శుద్ధమైన తాటాకులు సేకరించి వేపాకు, పసుపు నీళ్లలో ఉడకబెడతారు. తర్వాత మూడు నెలల పాటు నీడలో ఆరబెట్టి నాణ్యమైన తాళపత్రాలను తయారు చేసుకుంటారు. సిద్ధం చేసుకున్న తాటాకులపై ఘంటంతో రామాయణ, మహాభారతం, జగన్నాథ క్షేత్రమహత్యం, గణేశ్ చరిత్ర, శ్రీకృష్ణ లీలల్లో పేర్కొన్న ఘట్టాలను అత్యంత నైపుణ్యంగా చెక్కుతారు. ఒక్కో చిత్ర సమూహాన్ని పూర్తిచేయడానికి 10 రోజుల నుంచి ఏడాదిన్నర వరకు పడుతుందని చిత్రకారులు ఆలోక్ రంజన్ సాహో తెలిపారు. ఈ తాళపత్రాలు ఒక్కోటి రూ. 1,500 నుంచి రూ. 3.5 లక్షల వరకు పలుకుతాయన్నారు.

– ఈనాడు, అమరావతి

దిల్లీలో గద్దలకు చికెన్

గణతంత్ర దిన వేడుకల నాడు దేశ రాజధాని నగరంలో నిర్వహించే విమానాల విహంగ విన్యాసాలకు ఆటంకం లేకుండా చూసేందుకు దిల్లీ అటవీశాఖ సిద్ధమవుతోంది. ఈ సారి 1,275 కిలోల బోన్‌లెస్ చికెన్ ముక్కలతో గద్దలకు ఎర వేసి, ఎయిర్ షో వేళ అవి ఆకాశంలో ఎగరకుండా చూడాలని అధికారులు భావిస్తున్నారు. "గతంలో ఇందుకోసం గేదె మాంసాన్ని ఉపయోగించేవాళ్లం. మొదటిసారిగా ఈ ఏడాది చికెన్ వాడాలని నిర్ణయించాం. జనవరి 15 నుంచి 26 దాకా నగరంలోని 20 చోట్ల ఈ ఏర్పాట్లు చేస్తాం. ఇలా చేయడం వల్ల ఎయిర్ షోలో కిందిస్థాయిలో ఎగిరే విమానాలకు పక్షులు అడ్డురాకుండా ఉంటాయి" అని అధికారులు వివరించారు. –దిల్లీ

అలంకార చేపలు.. ఆదాయానికి బాటలు!

డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పెదమడికి చెందిన అన్నదమ్ములు వీరేంద్ర సాయివర్మ, సురేంద్రవర్మలు స్థానికంగా ఆర్నమెంటల్ ఫిష్ కల్చర్ (అలంకార చేపల పెంపకం)లో రాణిస్తున్నారు. చేపల సంతానోత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు అన్నీ వారే చూసుకుంటూ నెలకు రూ.3 లక్షల వరకు ఆర్జిస్తున్నారు. 'ఆక్వా కల్చర్‌తో పోల్చితే అలంకార చేపల పెంపకం లాభదాయకం. దాణా పెద్దగా తినవు. విద్యుత్తు ఖర్చులూ తక్కువే. రెండు, మూడు నెలల్లోనే చేపలు విక్రయించేందుకు సిద్ధమవుతాయి. ప్రస్తుతం ఏపీ, తెలంగాణల్లోని అక్వేరియం దుకాణాలకు సరఫరా చేస్తున్నాం. హోటళ్లు, రెస్టారెంట్లలో అలంకరణకూ పెద్ద చేపలు విక్రయిస్తున్నాం. పెద్దవి ఒక్కొక్కటి రూ. 5 వేల నుంచి రూ. 25 వేలకు ఇస్తున్నాం. ప్రస్తుతం 6 ఎకరాల్లో 22 రకాల చేపలు పెంచుతున్నాం. దీన్ని విస్తరించాలని చూస్తున్నాం' అని ఈ కోనసీమ కుర్రాళ్లు తెలిపారు.

– ఈనాడు, కాకినాడ

కుక్కునూరు- భద్రాచలం రహదారి పనులు ప్రారంభం

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు - భద్రాచలం ప్రధాన రహదారి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. మే నెలలో ఈ 40 కి.మీ.ల రహదారిని నిర్మించారు. అయితే గుత్తేదారుకు బిల్లులు పెండింగ్ పడటంతో, లేయర్ కోట్ పనులు నిలిచిపోయాయి. జులై - సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు రహదారి మళ్లీ దెబ్బతింది. పెద్దపెద్ద గుంతలు పడటం, అప్పట్లో నిర్మాణం చేయని ప్రాంతాల్లో రోడ్డంతా పాడవటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గుత్తేదారు ఆ పనులను తిరిగి శుక్రవారం నుంచి ప్రారంభించారు. ముందుగా ప్యాచ్ వర్క్ పనులు మొదలుపెట్టారు. ఆ పనులు పూర్తిచేసి, లేయర్ కోట్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో కుక్కునూరు మండలంలోని తెలంగాణ సరిహద్దు లంకాలపల్లి నుంచి బూర్గంపాడు సమీపంలోని తెలంగాణ సరిహద్దు వరకూ ఆంధ్రా ప్రాంతంలో ప్రయాణం రయ్ మంటూ సాగబోతోంది.

రేపు చదరంగం పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఆర్యవైశ్య యువజన సంఘ భవనంలో ఈ నెల 11న రాష్ట్రస్థాయి ర్యాపిడ్ చదరంగం పోటీలు నిర్వహిస్తామని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.కిశోర్ తెలిపారు. అండర్ 5 నుంచి 15 వరకు స్విస్ లీగ్ విధానంలో పోటీలు జరుగుతాయని ప్రకటనలో తెలిపారు

బతుకు భారమై.. తనువు చాలించి..

కలిదిండి, న్యూస్‌టుడే : ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు.. మూలలంక గ్రామానికి చెందిన తలారి యేసేబు(44) వ్యవసాయం, వంట పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కొన్ని రోజుల కిందట సొంత ఇల్లు నిర్మించారు. ఆ తరువాత తన కుమార్తెకు వివాహం కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇంటి నిర్మాణానికి చాలా ఖర్చయ్యింది.. ఇప్పుడు పెళ్లికి డబ్బు కావాలి అనే భయం పట్టుకుంది. దీంతో మానసికంగా ఆందోళనకు గురయ్యారు. తనకు బతకాలన్న కోరిక లేదని, చనిపోవాలనిపిస్తుందంటూ భార్య మరియమ్మతో పదే పదే చెప్పుకొచ్చారు. ఈ నెల 8న కోరుకొల్లులో వంట పని ఉందని చెప్పి బయటకు వచ్చి.. పందికొక్కు మందు తినేశారు. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బంధువులు యేసేబును భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అదే రోజు రాత్రి మరణించినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై ఆయన భార్య మరియమ్మ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈయనకు కుమార్తెతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. ఇల్లు కట్టుకుని.. పెళ్లి కుదుర్చుకుని సంతోషంగా ఉన్నారనుకుంటున్న సమయంలో ఇంటి పెద్ద ఆకస్మిక మరణం ఆ కుటుంబాన్ని తీరని శోకంలోకి నెట్టేసింది.

ద్విచక్ర వాహనంపై తీర్థయాత్ర

50కి పైగా క్షేత్రాలను దర్శించి వచ్చిన వాసవీ పెనుగొండ వాసి

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండ గ్రామానికి చెందిన గొట్టుపల్లి పాపారావు, కుటుంబ సమేతంగా ద్విచక్ర వాహనంపై శబరిమలతో పాటు 50కి పైగా పుణ్య క్షేత్రాల యాత్ర పూర్తి చేసి శుక్రవారం స్వస్థలానికి తిరిగి వచ్చారు. గ్రామంలో మినర్వా థియేటర్ సమీపాన పిండి మిల్లు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పాపారావు భార్య లత, చిన్న కుమార్తె దేదీప్యలతో కలిసి గతేడాది నవంబరు 22న యాత్రకు బయలుదేరారు. దాదాపు 5 వేల కిలోమీటర్లు ప్రయాణించి మంత్రాలయం, గోకర్ణం, ఉడిపి, శృంగేరి, ధర్మస్థలి, శ్రీరంగపట్నం, శ్రీశైలం, మహానంది, పళని, కన్యాకుమారి, రామేశ్వరం, అరుణాచలం, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు.

యాత్రలో పాపారావు కుటుంబ సభ్యులు

కక్ష సాధించాలనే ఆత్మహత్య డ్రామా

మిస్టరీ ఛేదించిన పోలీసులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కుల పెద్దలపై కక్ష సాధించాలనే ఉద్దేశంతోనే ఏలూరు జిల్లా ముసునూరు మండలం లోపూడికి చెందిన బొట్ల కనకారావు ఇద్దరు పిల్లలు, భార్యతో కలిసి ఆత్మహత్య డ్రామా ఆడారని నూజివీడు డీఎస్పీ కేవీఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కనకారావు, భార్య స్వప్న, కుమారులు హర్షవర్ధన్, బాను జితేంద్రలను విజయవాడలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. తమ సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి ఏలూరు, విజయవాడ, హైదరాబాద్‌లో సీసీ ఫుటేజీని పరిశీలించి వారి కదలికలను గమనించినట్లు తెలిపారు. కనకారావు 2025లో సారా విక్రయిస్తూ ఎక్సైజ్ అధికారులకు దొరకడంతో రెండుసార్లు కేసు నమోదు కాగా అరెస్టయినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ వ్యక్తితో సారా విక్రయాలు మాన్పించేందుకు కుల పెద్దలు పంచాయతీ నిర్వహించి రూ.లక్ష జరిమానా విధించారన్నారు. ఈ మొత్తం చెల్లించని పక్షంలో కుల బహిష్కరణ చేస్తామని హెచ్చరించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ నెల 4న భార్యా పిల్లలను తీసుకుని స్కూటీపై వెళ్తూ వాట్సాప్ స్టేటస్‌లో ఒక వీడియోను పోస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వీడియోలో తాను కొద్దిపాటి సారాను విక్రయించినందుకు రూ.లక్ష జరిమానా విధించారని, తన వద్ద డబ్బు లేదని చెప్పినా కులం నుంచి వెలివేస్తామని బెదిరించినట్లు తెలిపాడన్నారు. మానసిక వేదనకు గురై భార్య పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు, తమ మరణానికి గ్రామ పెద్దలే కారణమని పేర్కొన్నాడని చెప్పారు. అప్రమత్తమైన తాము కనకారావు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ పెద్దలను నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తదనంతరం జరిపిన విచారణలో ఈ విషయాలు వెల్లడయ్యాయన్నారు. బెదిరింపులకు దిగి గ్రామంలో వర్గ వైషమ్యాలు సృష్టించేందుకు యత్నించిన కనకారావుపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ రామకృష్ణ, నూజివీడు రూరల్, ముసునూరు ఎస్ఐలు లక్ష్మణబాబు, చిరంజీవి పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రసాద్, చిత్రంలో సీఐ, ఎస్ఐలు

గ్రంథాలయాల సమగ్రాభివృద్ధికి కృషి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆ సంస్థ అధ్యక్షుడు జుత్తుగ నాగరాజు అన్నారు. స్థానిక జిల్లా శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ఆయన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, గ్రంథాలయ కార్యదర్శి శేఖర్‌బాబు, సిబ్బంది నాగరాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. అనంతరం ప్రాంగణంలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేశారు. గ్రంథాలయంలోని పుస్తకాలు, దినపత్రికలు, పుస్తకాలు చదివే గదులను పరిశీలించారు. జిల్లాలో ఎన్ని గ్రంథాలయాలున్నాయి? ఎంత మంది పని చేస్తున్నారు? ఖాళీలెన్ని ఉన్నాయి? తదితర వివరాలు తెలుసుకున్నారు. గ్రంథాలయాల భవన నిర్మాణాలు, మరమ్మతులు, ఖాళీల భర్తీ, పుస్తకాల కొనుగోలు తదితరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపుతానని ఆయన పేర్కొన్నారు.

నాగరాజుకు పుష్పగుచ్ఛమిస్తున్న అప్పలనాయుడు, శేఖర్‌బాబు

గ్రామీణుల ఉపాధి పెంచడమే లక్ష్యం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఉపాధి పెంచడమే వీబీజీ రామ్‌జీ లక్ష్యమని ఆ పథకం రాష్ట్ర కన్వీనరు జి.మాలకొండయ్య అన్నారు. స్థానిక భాజపా జిల్లా కార్యాలయంలో పథకం అమలుపై శుక్రవారం కార్యశాల నిర్వహించి మాట్లాడారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీబీజీ రామ్‌జీ పథకం అమలు చేయనున్నారన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. నాయకులు విక్రమ్ కిశోర్, కె.సుధాకర్‌కృష్ణ, ఎన్.నెలరాజు, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా : జ్ఞాపిక టివిఎస్, సత్రంపాడు, ఏలూరు: 7095706969 | జ్ఞాపిక టివిఎస్, పాత బస్టాండ్: 7095701818 | ఈశ్వర టివిఎస్, భీమవరం: 7997993277 | ఈశ్వర టివిఎస్, పాలకొల్లు: 7997998266 | శ్రీ కృష్ణ టివిఎస్, తణుకు: 7702511992 | శ్రీ దుర్గా టివిఎస్, నరసాపూర్: 7997998256 | జ్ఞాపిక టివిఎస్, తాడేపల్లిగూడెం: 7095705454 | పవిత్రా టివిఎస్, కొయ్యలగూడెం: 9059906703 | ఈశ్వర టివిఎస్, మొగల్తూరు: 7997993268 | వెంకట్ శ్రీ టివిఎస్, జంగారెడ్డిగూడెం: 9492733338 | సన్ టివిఎస్, చింతలపూడి: 9908958794. గురు టివిఎస్, కైకలూరు: 9703014102.

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశాభివృద్ధి

దెందులూరు, న్యూస్‌టుడే: యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దేశాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రత్నప్రసాద్ మాట్లాడుతూ.. యువత కృత్రిమ మేధ తరహా సాంకేతికత సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణతో ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. న్యాయపరంగా ఏమైనా సమస్యలుంటే న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తేవాలన్నారు. టోల్‌ఫ్రీ నంబరు 15100ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కళాశాల ప్రధానాచార్యుడు నతానియేలు, సిబ్బంది, శిక్షకుడు రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర పాలనే ప్రభుత్వ ధ్యేయం: గన్ని

వినతిపత్రం స్వీకరిస్తున్న వీరాంజనేయులు

భీమడోలు, న్యూస్‌టుడే: సుస్థిర పాలన, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ శేషగిరి, గుండుగొలను సొసైటీ అధ్యక్షుడు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? కాకర్లమిల్లి నుంచి అడవికొలను వెళ్లే రహదారి పక్కన చెత్తాచెదారం పడేస్తున్నారు. సమీపంలోనే అంగన్‌వాడీ కేంద్రం ఉండటంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. - శ్రీనివాస్, స్థానికుడు

✔ సమస్య నా దృష్టికి రాలేదు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పరిసరాలు శుభ్రం చేయిస్తాం. - స్వామి, డిప్యూటీ ఎంపీడీవో

నగరమా.. పద్మవ్యూహమా!

అస్తవ్యస్తంగా ట్రాఫిక్ వ్యవస్థ

పవరుపేట(ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం ఏలూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. వాహనాల నిలుపుదలకు సరైన స్థలాల్లేకపోవడంతో.. వాహనదారులు రోడ్లపైనే ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. నగరంలో ఎటుచూసినా ఇదే సమస్య కనిపిస్తోంది. ఏలూరుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రోజూ సుమారు 50 వేల మందికి పైగా ప్రజలు వస్తుంటారు. వారిలో అత్యధికులు ద్విచక్ర వాహనాల్లోనే రాకపోకలు సాగిస్తున్నారు. దుకాణాల వద్ద వాహనాలు నిలిపేందుకు స్థలం లేకపోవడంతో.. రోడ్లపైనే నిలిపి పనులు పూర్తి చేసుకొని వస్తున్నారు. ఫలితంగా ఆయా మార్గాలు వాహనాలతో నిండిపోతున్నాయి.

ఎక్కడెక్కడ అంటే..?

ప్రధానంగా మెయిన్‌రోడ్డు సత్రంపాడు నుంచి ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్ వరకు ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉంటోంది. మెయిన్ బజారు, ఆర్ఆర్‌పేట, పవరుపేట, పత్తేబాద, తంగెళ్లమూడి, అగ్నిమాపక కూడలి నుంచి అమీనాపేట రోడ్డు రద్దీగా ఉంటాయి. మెయిన్ రోడ్డులోని జూట్ మిల్లు వద్ద నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు ఎలక్ట్రికల్, హోటళ్లు, వాహనాల షోరూమ్‌లు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా హోటళ్లకు వచ్చే వారంతా రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపేస్తున్నారు. ఫలితంగా దారి పొడవునా వాహనాలు బారులు తీరుతున్నాయి.

పాత బస్టాండ్ కూడలి సమీప మెయిన్ రోడ్డులో అడ్డదిడ్డంగా వాహనాలు

నిబంధనలు ఉల్లంఘించి..

నగరంలో ప్రధాన రహదారి పక్కన గజం స్థలం రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు పలుకుతోంది. దాంతో కొందరు యజమానులు పార్కింగ్ స్థలం వదలకుండా భవనాలు నిర్మిస్తున్నారు. మరికొందరు గృహ నిర్మాణాలకు అనుమతులు తీసుకుని.. వాణిజ్య అవసరాలకు అనుగుణంగా షట్టర్లు బిగిస్తున్నారు. ఇంకొందరు పార్కింగ్‌కు కేటాయించిన షెల్లార్లలో గదులు నిర్మించి అద్దెకిస్తున్నారు. నగరంలోని 50 డివిజన్లలో పట్టణ ప్రణాళిక అధికారుల పర్యవేక్షణ కొరవడుతోంది. చేతులు తడిపారా.. అనుమతి ఇచ్చామా అన్న చందాన వ్యవహరిస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాల్సిన పోలీసు యంత్రాంగం ఆ దిశగా చొరవ చూపకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శ్రీనివాసుడికి నవనీత అలంకరణ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక రామచంద్రరావుపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. స్వామివారిని నవనీత అలంకారంలో తీర్చిదిద్ది భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం కళా వేదికపై సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రవచనలు ఆకట్టుకున్నాయి.

నేత్రపర్వంగా పుష్పాభిషేకం

పవరుపేట(ఏలూరు ఆధ్యాత్మికం): పవరుపేటలోని శ్రీదేవి భూదేవి సమేత వాసుదేవస్వామి ఆలయంలో మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం, తులసీ దళార్చన, పుష్పాభిషేకం చేశారు. ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ జవ్వాజి రామగోపాల్, ఈవో ఎం.రామాంజనేయులు పర్యవేక్షించారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

ప్రభాకర్‌కు జ్ఞాపిక ఇస్తున్న ఎన్జీవోల సంఘ నాయకులు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సోమవరప్పాడులో ఎంఎస్ఎం పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో ఆయన్ను ఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చోడగిరి శ్రీనివాస్, నెరుసు రామారావు, సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. చింతమనేని మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పెదపాడు: అప్పనవీడులోని ఆశాజ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులు 62 మందికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతీమణి రాధారాణి, కుమార్తె నవ్యశ్రీ నూతన వస్త్రాలను అందజేశారు.

రుణాల సద్వినియోగంతో ఉన్నతి

ఎస్సీ కమిషన్ ఛైర్మన్

మాట్లాడుతున్న జవహర్, చిత్రంలో కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, సబ్ కలెక్టర్ వినూత్న తదితరులు

ఏలూరు కలెక్టరేట్, వన్‌టౌన్-న్యూస్‌టుడే: ఎస్సీలకు ప్రభుత్వం అందజేసే రుణాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ ఆకాంక్షించారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీలకు అమలవుతున్న పథకాలపై శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ సంచాలకుడు ఆంజనేయులు, ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన్నరాముడు, కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న తదితరులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. రుణాలతో ఎస్సీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. జిల్లాలో ఎస్సీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీల నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, ఏఎస్పీ సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ★ దెందులూరు మండలం ముప్పవరం పంచాయతీ నరసింహపురంలో మాదిగ సామాజిక భవన నిర్మాణానికి కొందరు అధికారులు అడ్డుతగులుతున్నారని, సర్పంచి విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఏపీ ఎస్సీ సర్పంచుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంతోశ్‌కుమార్ ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఇబ్బందులుంటే చెప్పండి: బడేటి

వృద్ధురాలితో మాట్లాడుతున్న చంటి

పవరుపేట(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక పవరుపేటలోని విడిది కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన్ను పలువురు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతులు అందజేశారు. చంటి మాట్లాడుతూ.. స్థానికంగా ఏవైనా ఇబ్బందులుంటే, తన దృష్టికి తేవాలని సూచించారు. ★ అయిదో డివిజన్‌లోని టీచర్స్ కాలనీలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.27 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే చంటి పరిశీలించారు. ఆయన వెంట నాయకులు వెంకటరత్నం, శివప్రసాద్, పెదబాబు తదితరులున్నారు.

పాఠశాలలకు క్రీడా సామగ్రి

భీమడోలు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి మంజూరైనట్లు ఎంఈవో-2 ఎ.భాస్కరకుమార్ తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం క్రీడా సామగ్రిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. భీమడోలు, పూళ్ల, గుండుగొలను క్లస్టర్ల పరిధిలోని 36 ప్రాథమిక, 6 ఉన్నత పాఠశాలలకు 29 రకాల సామగ్రి వచ్చాయని చెప్పారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం

ఎరువులు పంపిణీ చేస్తున్న ధర్మరాజు

భీమడోలు, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలులో ఉమ్మడి జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాన్ని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళి(చిన్నా)తో కలసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. నాయకులు శరణాల మాలతీరాణి, మదన్, శేషపు గిరి పాల్గొన్నారు.

యాజమాన్యాలపై చర్యలకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవు రోజుల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహించే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కె.నాని కోరారు. స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో వెంకట లక్ష్మమ్మను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు.

యూటీఎఫ్ ఔదార్యం అభినందనీయం: ఎమ్మెల్సీ

నగదు అందజేస్తున్న గోపీమూర్తి తదితరులు

బొమ్మిడి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల శాఖ ఔదార్యం అభినందనీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి కొనియాడారు. బొమ్మిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కాకిలేటి సాయిమోహన్ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఎడమ కాలుకు తీవ్ర గాయమై శస్త్రచికిత్సకు రూ.3 లక్షలు ఖర్చయింది. పేద కుటుంబం కావడంతో ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి యూటీఎఫ్ తరఫున ఆర్థిక సాయం కోరారు. ఆ సంఘం మండలాధ్యక్ష, కార్యదర్శులు వునుముల రాంబాబు, జోగినాయుడు ఆధ్వర్యంలో రూ.82,500 విరాళాలుగా సేకరించారు. ఈ మొత్తాన్ని పాఠశాలలో విద్యార్థి తల్లికి ఎమ్మెల్సీ చేతులమీదుగా శుక్రవారం అందజేశారు.

నేడు ఏలూరుకు మంత్రి జనార్దనరెడ్డి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి శనివారం సాయంత్రం 5.40 గంటలకు ఏలూరు రానున్నారు. స్థానిక గూడ్స్ షెడ్డు రోడ్డు వద్ద నిర్మించే రహదారి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. అనంతరం విజయవాడ బయల్దేరి వెళ్తారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం: పీడీ

దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పనుల్లో పారదర్శకత పాటించాలని, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని డ్వామా పీడీ సుబ్బారావు హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో ఉపాధిహామీ పథకం మండల స్థాయి ప్రజా వేదికను శుక్రవారం నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31 వరకు మండలంలో రూ.13.63 కోట్లతో పనులు చేపట్టారు. నవంబరు 23 నుంచి డిసెంబరు 31 వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించారు. ఆయా తనిఖీల్లో గుర్తించిన అంశాలను ప్రజా వేదికలో సిబ్బంది అధికారుల దృష్టికి తెచ్చారు. పనుల్లో అవకతవకలకు సంబంధించి సిబ్బందికి జరిమానా విధించారు. మరికొందరి నుంచి రికవరీకి ఆదేశించారు. వేతనదారులకు అదనంగా రూ.19 వేలు చెల్లించాలని సూచించారు. ఏపీడీలు పురుషోత్తమరావు, విక్టర్, డీవీవీవో అనుపమ, డీఎల్‌డీవో లక్ష్మి, ఎస్ఆర్‌పీ సీహెచ్ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఈషా
అంబిక మినీ	వృషభ
సాయి బాలాజీ	రాజాసాబ్
బాలాజీ	రాజాసాబ్
సత్యనారాయణ 1	మార్క్
సత్యనారాయణ 2	45
సత్యనారాయణ 3	పతంగ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	దండోర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సైక్ సిద్దార్థ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	మదం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఛాంపియన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	వనవీర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	శంబాల

తవ్వేశారు.. వదిలేశారు..

గణపవరం మండలం మొయ్యేరులో ఆరేళ్ల కిందట గత వైకాపా ప్రభుత్వ హయాంలో పైపులైన్ ఏర్పాటుకు సిమెంటు రోడ్డు మధ్యలో తవ్వి మట్టి పోసి వదిలేశారు. ఇప్పటికీ సిమెంటు పూత పూయలేదు. సైకిల్, ద్విచక్ర వాహనదారులపై ప్రయాణించేవారు అదుపు తప్పి పడుతున్నారు. - న్యూస్‌టుడే, గణపవరం

మురుగు తొలగక.. దుర్గంధం వీడక

ఏలూరు నగర శివారు పోణంగి రోడ్డులోని కాలువలో చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయాయి. రోజుల తరబడి డ్రెయిన్‌ను శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద ఎక్కువ ఉంటోంది. విపరీతమైన దుర్వాసన వస్తుండటంతో.. అక్కడ నివాసముంటున్న వారు ఇబ్బంది పడుతున్నారు. - ఈనాడు, ఏలూరు

పాదులు.. ప్రమాద హేతువులు

గణపవరం మండలం మొయ్యేరు మంచినీటి చెరువు గట్టు పైనున్న విద్యుత్తు పరివర్తకం చుట్టూ పాదులు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. సుమారు పదడుగుల మేర పైకి ఎగబాకడంతో తరచూ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని లైన్‌మేన్ వెంకటేశ్ తెలిపారు. - న్యూస్‌టుడే, గణపవరం

కాలువ చెంత.. నురుగుతో చింత!

ఏలూరు పోణంగి రోడ్డులోని కొందరు రైతులు పంటలను కాపాడుకునేందుకు మురుగు కాలువ నీటిని పొలాలకు మళ్లిస్తున్నారు. కాలువ చెంత డీజిల్ ఇంజిన్ ఏర్పాటు చేసి.. పొలాలకు తడులందిస్తున్నారు. మోటారు సాయంతో మురుగు నీటితో తోడుతుంటే తెల్లని నురుగు పేరుకుపోతోందిలా! - ఈనాడు, ఏలూరు

వృథా.. తప్పని వ్యధ

పెదవేగి మండలం రాయన్నపాలెం ప్రధాన రహదారి అంచునున్న తాగునీటి పైపులైను దెబ్బతింది. ఫలితంగా నీరు వృథాగా రోడ్డుపైకి చేరుతోంది. ఆ జలాలు తిరిగి పైపులైనులోకి వెళుతుండటంతో కలుషితమవుతోంది. అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేయించాలి. - న్యూస్‌టుడే, పెదవేగి(పెదపాడు)

ఆన్‌లైన్ మోసంపై ఫిర్యాదు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పడమర వీధికి చెందిన మహ్మద్ మాన్‌సూర్ అలీ చదువు పూర్తై ఇంటి వద్ద ఉంటున్నారు. అతడి ఫోన్‌కు ఓ లింక్ రాగా, దాన్ని తెరవడంతో టెలిగ్రామ్‌లో పెట్టుబడి పెడితే రెట్టింపు వస్తుందన్న సారాంశముంది. దాన్ని నమ్మిన అతడు.. రూ.37 వేలు పెట్టుబడి పెట్టారు. తిరిగి సొమ్ము ఇవ్వకపోవడంతో మోసపోయానని గ్రహించి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేశారు.

భార్యాపిల్లల అదృశ్యం

పెదపాడు: తోటగూడేనికి చెందిన షేక్ రహమాన్ ఆర్ఎస్‌కేలో పని చేస్తున్నారు. ఈ నెల 6న ఉదయం పనికెళ్లి సాయంత్రానికి ఇంటికి చేరారు. భార్య, ఇద్దరు పిల్లలు కనిపించకపోవడంతో పలుచోట్ల గాలించారు. వారి ఆచూకీ లేకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కట్టా శారద సతీశ్ తెలిపారు.

ద్విచక్ర వాహనదారుడికి జైలు

భీమడోలు: భీమడోలుకు చెందిన యరపతి వెంకటేశ్ మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతూ.. పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డారు. అతడిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఏలూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌లో హాజరుపరిచారు. అతడికి న్యాయమూర్తి కె.వి.మహేశ్వరి 21 రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మదీనాబాషా తెలిపారు.

ప్రమాద రహితం.. ప్రజా హితం!

రహదారి భద్రతపై అవగాహన సదస్సు

భీమడోలు, న్యూస్‌టుడే: 'సమాజంలోని ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలి. అప్పుడే ప్రమాదాలు ఆగుతాయి. ప్రయాణికులు సురక్షితంగా గమ్యాలకు చేరుతారు' అని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) పి.రమేశ్‌బాబు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యాన 'ప్రమాదాల నివారణ- సురక్షిత ప్రయాణం'పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎల్లప్పుడూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని.. ప్రమాద రహిత ప్రయాణాలు సాగిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మండల విద్యాశాఖాధికారులు- 1, 2 ఇ.శ్రీనివాసరావు, ఎ.భాస్కరకుమార్, ప్రధానోపాధ్యాయిని పద్మజ, ఎస్కే అహ్మద్, ఏఎంవీఐలు జగదీశ్, కల్యాణి, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల జోలికెళ్లొద్దు..

పద్దెనిమిదేళ్లలోపు పిల్లలు ద్విచక్ర వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని రమేశ్‌బాబు హెచ్చరించారు. విద్యార్థులు మేజర్లయ్యే వరకూ వాహనాల జోలికెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. కారులో ప్రయాణిస్తున్న వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని కోరారు. మితిమీరిన వేగం, మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.

భద్రత ప్రమాణాలు పాటిస్తామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

అవగాహన పెంచుకున్నాం

'ఈనాడు' సదస్సులో రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకున్నాం. జాతీయ, రాష్ట్ర రహదారులపై ఎలా ప్రయాణించాలన్న విషయం నేర్చుకున్నాం. ఈ విషయాన్ని తల్లిదండ్రులు, చుట్టుపక్కల ప్రజలకూ తెలియజేస్తాం. - జయలక్ష్మి, 9వ తరగతి

సిగ్నళ్ల ప్రాముఖ్యం తెలిసింది

కూడళ్లలోని ట్రాఫిక్ సిగ్నళ్ల ప్రాముఖ్యం తెలిసింది. ఏ సిగ్నల్ పడితే ఎలా వెళ్లాలో నేర్చుకున్నాం. జీబ్రా లైన్లు, ఫుట్‌పాత్‌లను ఎలా వినియోగించుకోవాలో సదస్సులో తెలుసుకున్నాం. - అమరేంద్రబాబు, 9వ తరగతి

ఉత్తర్వులు భోగి మంటల్లో వేయండి: సీపీఐ

మాట్లాడుతున్న జాతీయ కార్యవర్గ సభ్యురాలు వనజ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ జీ రామ్‌జీ, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలపాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. స్థానిక స్ఫూర్తి భవన్‌లో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బి.రాము అధ్యక్షత వహించారు. వనజ మాట్లాడుతూ.. ఏటా జనవరిలో సీపీఐ శ్రేణులు తమ సభ్యత్వం పునరుద్ధరించుకోవాలని సూచించారు. కొత్త సభ్యులు, శాఖలను ఏర్పాటు చేసుకునేందుకు పార్టీ నాయకత్వం కృషి చేయాలన్నారు. ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు జిల్లా నుంచి 3 వేల మంది తరలి వెళ్లనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

అక్రమ కేసులు ఎత్తేయాలంటూ ఆందోళన

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక అగ్నిమాపక కూడలిలో వివిధ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యయుతంగా సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టి, రౌడీ షీట్లు తెరుస్తున్నారని వాపోయారు. ఆయా కేసులను వెంటనే ఉపసంహరించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు టి.రాజు, శివకుమార్, కె.నాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జనతా వారధి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భాజపా జనతా వారధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ తెలిపారు. జిల్లా స్థాయిలో నలుగురు సభ్యులతో కమిటీని నియమించినట్లు చెప్పారు. కన్వీనర్‌గా నగరపాటి సత్యనారాయణ(చేబ్రోలు), కో-కన్వీనర్లుగా నెరుసు నెలరాజు(ఏలూరు), కుర్రా సుబ్రహ్మణ్య ప్రసాద్(ధర్మాజీగూడెం), బుర్రి శ్రీకర్ (చనుబండ) వ్యవహరించనున్నట్లు వివరించారు. భాజపా జిల్లా కార్యాలయంలో కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటూ సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు. వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ● భాజపా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉంగుటూరు మండలం తిమ్మయ్యపాలేనికి చెందిన గంజి బాలాజీ నియమితులయ్యారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించండి

జ్యోతి వెలిగిస్తున్న చంద్రశేఖర్, జయరావు తదితరులు

దుగ్గిరాల(పెదవేగి) న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. దుగ్గిరాలలోని సెయింట్ జోసెఫ్ దంత కళాశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్, ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావు అధ్యక్షత వహించారు. తొలుత విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సెయింట్ జోసెఫ్ కళాశాలకు మంచి పేరుందని, దాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాశాల కరస్పాండెంట్ మోజస్, ప్రధానాచార్యుడు స్లీవరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోడి పందేల బరుల ధ్వంసం

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా పెదవేగి మండలంలోని పలు గ్రామాల్లోని కోడి పందేల నిర్వహణకు ఏర్పాటు చేసిన బరులను పోలీసులు ధ్వంసం చేశారు. రామసింగవరం, బాపిరాజుగూడెం, లక్ష్మీపురం, వంగూరు, రాయన్నపాలెం తదితర గ్రామాల్లో సీఐ సీహెచ్ రాజశేఖర్, తహసీల్దారు భ్రమరాంబ, ఎస్సై హరిగోపాల్ పర్యటించారు. కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

మా కస్టమర్లకు వరల్డ్ హిందీ డే శుభాకాంక్షలు

శ్రీ సాయి పీతాంబరి శారీస్

ప్రదర్శన & అమ్మకము

తేదీలు: జనవరి: 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20.

లేడీస్ క్లబ్, గోసంరక్షణ వీధి, R.R. పేట

ఏలూరు, సెల్: 91005 99599

यूनियन बैंक Union Bank of India **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రాంతీయ కార్యాలయం, ఏలూరు.

కె.కె.ఎస్. కాంప్లెక్స్, రామచంద్రరావు పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్: 9441787466, 99089 97262

బ్యాంకునకు అద్దె భవనము కావలెను

భీమడోలు గ్రామం, భీమడోలు మండలం నందు బ్యాంకునకు 1260 నుండి 1540 చ.అ.లు భవనము పార్కింగ్ సౌకర్యంతో ముఖ్యంగా గ్రౌండ్ ఫ్లోర్ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్న / సిద్ధం చేస్తున్న / ఖాళీ ప్రదేశం (బ్యాంకు కు కావలసిన విధంగా సిద్ధం చేయబోతున్న) వున్న వాణిజ్య ప్రాంగణం కావలెను. సెపరేట్ కరెంటు మీటర్ కలిగి ఉండవలెను. కనీసం లోడు 20 కె.వి. బ్యాంక్ వారు విశాట్ / సోలార్ ప్యానల్‌ను బిల్డింగ్ పైన ఏర్పాటు చేసుకొనుటకు అంగీకరించవలెను.

యజమానులు / అధీకృత ప్రతినిధులు తేది.10-01-2026 నుండి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఏలూరు, కె.కె.ఎస్ కాంప్లెక్స్, రామచంద్రరావుపేట, ఏలూరు, ఏలూరు జిల్లా వారి నుండి పనివేళల్లో టెక్నికల్, ప్రైస్ బిడ్ ఫార్మాట్‌ను పొందగలరు లేదా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ : www.unionbankofindia.com మరియు https://eprocure.gov.in నందు లభించును.

టెక్నికల్ బిడ్ (భవనము యొక్క స్పెక్‌తో) మరియు ప్రైస్ బిడ్ విడివిడిగా సీల్డ్ కవర్‌లో సమర్పించవలెను. లేనిచో తిరస్కరించబడును. సదరు కవర్లను సమర్పించేందుకు కవర్లపై బిడ్ టైప్‌ను పేర్కొనుచు తేది.31-01-2026 (శనివారం) మధ్యాహ్నం గం.04-00 లలోపు సమర్పించవలెను. టెక్నికల్ బిడ్స్‌లో నకలు తమదే అని నిరూపించుకోవలసినదిగా సంబంధిత భవనము/స్థలమునకు చెందిన దస్తావేజు, ప్లాను, పర్మిషన్, పన్ను రశీదు మొ॥ జిరాక్స్ కాపీలు టెక్నికల్ బిడ్‌తో పాటు జతపర్చవలెను. అన్నివిధముల సిద్ధముగా ఉన్న భవనమునకు ప్రాధాన్యత ఇవ్వబడును.

టెక్నికల్ బిడ్ తేది.31-01-2026 (శనివారం) సాయంత్రం గం.04-30 లకు పైన తెలిపిన అడ్రస్ నందు యాజమానుల / అధీకృత ప్రతినిధులు సమక్షంలో తెరువబడును. కొట్టివేతలు ఉన్నచో ప్రైస్ బిడ్ తిరస్కరించే అధికారం బ్యాంకుకు కలదు. మధ్యవర్తిత్వం అంగీకరించబడదు. గవర్నమెంట్ లేదా ప్రభుత్వ సంస్థలకు లేదా భారత ప్రభుత్వ అధీకృత సంస్థలకు ప్రాముఖ్యత ఇవ్వబడును. బ్యాంకునకు ఏకారణం తెలుపకనే బిడ్ లేదా బిడ్స్‌ను తిరస్కరించు అధికారం కలదు.

సం/- రీజనల్ హెడ్, రీజనల్ ఆఫీస్, ఏలూరు

సంక్రాంతి వచ్చె.. సందళ్లు తెచ్చె!

పెదవేగి: ముగ్గులు వేస్తున్న మహిళలు

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఏలూరులోని ప్రభుత్వ డిగ్రీ, రామచంద్ర ఇంజినీరింగ్, సీఆర్ఆర్ డిగ్రీ కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. భోగి మంటలు, రంగవల్లులు, బొమ్మల కొలువులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలతో కళాశాలల ప్రాంగణాలు సందడిగా మారాయి. ఉంగుటూరు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, పెదవేగి, భీమడోలు, గణపవరం మండలాల్లోనూ కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు, విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. - న్యూస్‌టుడే బృందం

ఉంగుటూరు: విజేతలకు బహుమతులిస్తున్న దాత ఆమని

ఏలూరు: భోగి మంట వెలిగిస్తున్న సీఆర్ఆర్ విద్యాసంస్థల ప్రతినిధులు


పెదపాడు: హరిదాసుకు బియ్యం పోస్తున్న విద్యార్థినులు

(c) eenadu

పోలవరం

• పోలవరం • చింతలపూడి

శ్రీవారి ఆలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు చివరి రోజు వెండి శేషవాహనంపై ఊరేగారు. తొలుత అర్చకులు, పండితులు స్వామి, అమ్మవార్లను శేషవాహనంపై కొలువు తీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

వెండి శేషవాహనంపై కొలువైన స్వామి, అమ్మవార్లు.

గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించాలి: డీఎస్పీ

పోలవరం, న్యూస్‌టుడే: సంక్రాంతికి ప్రతి గ్రామంలో క్రీడలను ప్రోత్సహించాలని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక యువకులు పోలీసుల సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం డీఎస్పీ, మేఘా ఇంజినీరింగ్ సంస్థ జీఎం ఎ.గంగధరావుతో కలిసి స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచే క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కోడి పందేలు, జూదాలకు వెళ్తే జీవితంలో చాలా నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. అనంతరం డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడారు. నాలుగు రోజులపాటు జరిగిన పోటీల్లో మొత్తం 18 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నూకాలమ్మకు విశేష పూజలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం నూకాలమ్మ ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకాలు, మూలవిరాట్‌కు ఏకదశ హారతి వంటి పూజాదికాలు నిర్వహించారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

కుక్కునూరు, న్యూస్‌టుడే: జూదం వద్దు.. సంప్రదాయ క్రీడలే ముద్దు' అనే నినాదంతో కుక్కునూరు పోలీసులు వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేశారు. పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం నుంచి మంగళవారం వరకూ ఈ పోటీలు జరుగుతాయని ఎస్సై రాజారెడ్డి తెలిపారు. ఆసక్తిగల బృందాలు శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకూ 73307 27382 నంబరుకు ఫోన్ చేసి తమ బృందాల పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ మణేంద్రరావు, అధ్యాపకులు

అవగాహనతో.. ఆచరించేలా..

'ఈనాడు-ఈటీవీ' సదస్సులో విద్యార్థులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రహదారి భద్రతకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం పట్టణంలోని వెంకటేశ్వర విద్యాసంస్థల్లో పోలీస్, రవాణాశాఖ అధికారులు విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. పట్టణ సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్, ఏఎంవీఐలు కేడీవీ రవిగోపాల్, సీహెచ్ సత్యనారాయణ మూర్తిలు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై వివరించారు. అధికారులు సూచనలు పాటిస్తూ.. ప్రమాదాల నివారణలో పాలుపంచుకోవాలని విద్యాసంస్థల డైరెక్టర్లు కె.నాగేశ్వరరావు, సింగిరెడ్డి సత్యనారాయణ, గర్రె శ్రీధర్‌లు పిల్లలకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల అంతరంగాన్ని 'న్యూస్‌టుడే' ఆవిష్కరించింది.

చాలా విషయాలు తెలుసుకున్నాం..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో చాలా విషయాలు తెలుసుకున్నా. హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాలు అధికారులు చక్కగా వివరించారు. మా ఇంట్లో వాళ్లు ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉండేలా చూస్తా. హెల్మెట్ లేకపోతే దాచుకున్న డబ్బుతో కొనుగోలు చేసి ఇస్తా..' పావని, విద్యార్థిని.

కుటుంబ సభ్యులకు చెబుతా..

'అవగాహన కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలు కుటుంబసభ్యులు, బంధువులకు అర్థమయ్యేలా చెబుతా. చరవాణి మాట్లాడుతూ బండి నడిపితే కలిగే ప్రమాదాన్ని అధికారులు కళ్లకు కట్టినట్లు చెప్పారు. ఇక నుంచి అలా ఎవరైనా చేసినా వెంటనే జరిగే అనర్థాన్ని వారికి అవగతమయ్యేలా వివరిస్తా..' లోచన, విద్యార్థిని

నిబంధనలు పాటిస్తా..

రోడ్లపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటిస్తాం. ప్రమాదాల్లో ఎక్కువశాతం ద్విచక్రవాహనాలే ఉంటున్నాయని అధికారులు తెలిపారు. ప్రతిఒక్కరూ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు..' దివ్య, విద్యార్థిని

మితిమీరిన వేగం వద్దు..

'ద్విచక్ర వాహనాలపై మితిమీరిన వేగంతో వెళ్లడం శ్రేయస్కరం కాదు. మా వయసు వాళ్లే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నట్లు అధికారులు చెప్పారు. లైసెన్సు పొంది వాహనాన్ని నడిపే సామర్థ్యం వచ్చిన తరువాతనే ద్విచక్ర వాహనాన్ని నడుపుతా' బసవరాజు, విద్యార్థి

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..

జంగారెడ్డిగూడెం:	80085 74478
కొయ్యలగూడెం:	80085 74947
చింతలపూడి:	76759 19086

పోలవరం, న్యూస్‌టుడే:? పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో అప్తాల్మిక్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉంది. కంటి పరీక్షలు చేసే వారు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు.

- ఎంవీవీ. సుబ్బారావు, పోలవరం

✔ ప్రభుత్వం మారిన తర్వాత కంటి పరీక్షల విభాగం తీసివేశారు. నిర్ణయం ప్రభుత్వమే తీసుకోవాల్సి ఉంది.

- పూనెం రాంబాబుదొర, సూపరింటెండెంట్, పోలవరం సీహెచ్‌సీ

రహదారికి మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

వేలేరుపాడు, న్యూస్‌టుడే: రుద్రంకోట - వేలేరుపాడు గ్రామాల మధ్య రహదారికి ఎట్టకేలకు మరమ్మతులు చేయించారు. వర్షాలకు పెదవాగు వంతెన అప్రోచ్ కొట్టుకుపోవడంతోపాటు రహదారి దెబ్బతిన్న వైనంపై 'బస్సులు తిరగవు... తిప్పలు తప్పవు' శీర్షికన ఈ నెల 4న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జంగారెడ్డిగూడెం ఆర్అండ్‌బీ డీఈఈ హరికృష్ణ కంకర మట్టితో రహదారికి మరమ్మతులు చేయించారు.

రేపల్లెవాడలో ..

పందుగూడెంలో పతంగులతో చిన్నారులు

ముందస్తు సందడి..!

న్యూస్‌టుడే బృందం: చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పతంగులు, రంగవల్లులు, భోగి మంటలు, గంగిరెద్దులు, కోడిపుంజులతో సందడి వాతావరణం నెలకొంది. చిన్నారులకు భోగిపండ్లు పోశారు. గోదాకల్యాణం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు ఆటల పోటీలు నిర్వహించారు.

ద్వారకాతిరుమలలో.. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సూచనలతో ద్వారకాతిరుమలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 32మంది మహిళలు పాల్గొన్నారు. పి.భవానీ మొదటి బహుమతి, వి.నాగ రెండో బహుమతి, పి.రాజేశ్వరి మూడో బహుమతి గెలుచుకున్నారు.

సరిపల్లి ఎంవీఆర్ పాఠశాలలో..

కొయ్యలగూడెం ఎంపీపీ పాఠశాల (మెయిన్)లో ..

మొదటి బహుమతి వచ్చిన ముగ్గును పరిశీలిస్తున్న నాయకులు

జాతీయస్థాయికి ఎంపిక

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కాకినాడలో జరిగిన గిరిజన ఖేలో ఇండియా-2026 రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ద్వితీయ బీఏ విద్యార్థి బల్లవరపు రాహుల్ వెయిట్ లిఫ్టింగ్, మొదటి బీఏ విద్యార్థి గుజ్జు ఉదయ్‌కిరణ్ లాంగ్‌జంప్, మొదటి బీఎస్సీ విద్యార్థినులు కొర్రా అలేఖ్య హార్డిల్స్, వెట్టి అమృత షాట్‌పుట్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ మణేంద్రరావు తెలిపారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ అక్కులన్న తదితరులు అభినందించారు.

కాలమానిని ఆవిష్కరణ

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి మార్కెట్ యార్డు 2026వ సంవత్సరం కాలమానిని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏఎంసీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ చీదరాల దుర్గాపార్వతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సమగ్ర సమాచారంతో రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం రైతులకు అందిస్తోందని ఆర్డీవో ఎం.వి.రమణ అన్నారు. గవరవరంలో జరిగిన రెవెన్యూ గ్రామ సభలో శుక్రవారం ఆమె పాల్గొని పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎన్.నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గవరవరంలో పాల్గొన్న ఆర్డీవో రమణ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం రామన్నగూడెం పునరావాస కాలనీలో అల్లూరి సీతారామరాజు జిల్లా తుమ్మిలేరు పంచాయతీ కొల్లూరు, పోచవరం, కొండేపూడి, చొక్కనపల్లి, తుమ్మిలేరు గ్రామాలకు చెందిన నిర్వాసితులకు శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. 70 మందికి ఇచ్చినట్లు తహసీల్దారు పీవీ చలపతిరావు తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రాజముద్రతో నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందించడం కూటమి ప్రభుత్వానికి రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కూటమి నాయకులు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెంలో బీసీ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

సామాజిక అంశాలపై అవగాహన

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జి అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జడ్పీ ఉన్నత పాఠశాల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గ్రామంలో 'సామాజిక రుగ్మతలు-నిర్మూలన' పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

చిరంజీవి చిత్రం విజయం కోరుతూ..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రం ఘన విజయం సాధించడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 12న విడుదల కానున్న ఈ చిత్రం ప్రమోషన్స్‌ను జంగారెడ్డిగూడెం పట్టణంలో అభిమానులు శుక్రవారం ప్రారంభించారు.

వైకాపాను బలోపేతం చేసేందుకు కృషి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వైకాపాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే విధంగా కృషి చేస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో వైకాపా పట్టణ, మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైకాపా నాయకులు వంక రవీంద్రనాథ్, జెట్టి గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్తయితే .. బహుళ ప్రయోజనం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలో బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద దుకాణ, భవన సముదాయాన్ని నిర్మించనున్నారు. బుట్టాయగూడెంలో గిరిజన సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహ శిథిల భవనాన్ని తొలగించిన ఆ స్థలంలో కొత్తది నిర్మించేందుకు సిద్ధం చేస్తున్నారు. కేఆర్ పురం ఐటీడీఏలోని గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో పనులు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసింది. 'సుమారు 35 సెంట్ల భూమి ఉంటుంది. పదిహేను దుకాణాలు, ఒక గిడ్డంగి, స్టోర్ రూం, తదితర సదుపాయాల సముదాయాన్ని నిర్మిస్తాం' అని గిరిజన సంక్షేమ శాఖ ఏఈఏఎస్ సత్యనారాయణ తెలిపారు.

కేంద్రం నిర్మాణానికి సిద్ధం చేస్తున్న స్థలం

రోడ్డుపై పాలప్యాకెట్లు

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వ్యాన్‌లో తీసుకొస్తున్న పాలప్యాకెట్లు శుక్రవారం పోలవరం పంచాయతీ పరిధిలోని కృష్ణారావు పేట, యడ్లగూడెం గ్రామాల మధ్యలోని ఏటిగట్టు రహదారిపై జారీ పడ్డాయి. డ్రైవర్ గమనించకుండా వెళ్లి పోవడంతో రెండు అట్టపెట్టెలు విడిపోయి చెల్లచెదురుగా పడిన ప్యాకెట్లను స్థానికులు తీసి పక్కన పెట్టి వ్యాన్ కోసం పోలవరంలోని అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు వెళ్లి సమాచారం ఇచ్చారు. మార్గమధ్యంలో ఎక్కడైన పడిపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం మీద సమాచారం అంగన్‌వాడీ కేంద్రాలకు చేరడంతో సిబ్బంది వచ్చి ప్యాకెట్లు జాగ్రత్త చేశారు.

కృష్ణారావుపేట, యడ్లగూడెం గ్రామాల మధ్య రహదారిపై పడిపోయిన పాలప్యాకెట్లు

ప్రహరీ లేకున్నా పట్టించుకోరా..!

పోలవరం, న్యూస్‌టుడే: బోడిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల చుట్టూ నిర్మించిన ప్రహరీ కొంత భాగం గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు పడిపోయింది. ఐటీడీఏ అధికారులు చూసి వెళ్లారు.. తప్ప పునర్నిర్మాణం గురించి ఆలోచన చేయలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి వెంబడి ఉన్న గోడ పడిపోయిందని బయట వ్యక్తులు లోపలకు వెళ్లే అవకాశం ఉందని ఇటీవల ఆశ్రమ పాఠశాలల సందర్శనకు వచ్చిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బుజ్జిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని గ్రామస్థులు చెప్పారు.

కూలిపోయిన బోడిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల ప్రహరీ

పారిశుద్ధ్యంపై అందరూ శ్రద్ధ చూపాలి

టి.నర్సాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు అన్నారు. డ్రై డే ని పురస్కరించుకుని స్థానికులతో కలిసి శుక్రవారం వీధులు శుభ్రం చేసి, డ్రెయిన్లలో పూడికతీత కార్యక్రమాలు నిర్వహించారు.

వీధులు శుభ్రం చేస్తున్న నాయకులు

ప్రభుత్వ హోమియో భవన నిర్మాణానికి భూమిపూజ

కామవరపుకోట, న్యూస్‌టుడే: తడికలపూడిలో ప్రభుత్వ హోమియో ఆసుపత్రి భవన నిర్మాణానికి శుక్రవారం ఆయుష్ ఏలూరు జోన్-2 రీజనల్ డిప్యూటీ డైరెక్టర్(ఆర్‌డిడి) కుమార్‌బాబు, కూటమి నేతలు భూమి పూజ చేశారు.

ప్రకృతి వ్యవసాయంతోనే మేలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు కలిగే మేలును అధికారులు, సిబ్బంది తెలియచెప్పాలని ఏపీఎం బి.రామారావు అన్నారు. జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో మండల సమైక్య అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

సహకార ఉద్యోగుల నిరాహార దీక్ష

కామవరపుకోట, న్యూస్‌టుడే: సహకార సంఘాల సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు కామవరపుకోట బ్రాంచి పరిధిలోని ఆరు వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది శుక్రవారం ఉదయం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, జి.భుజంగరావులు మాట్లాడారు.

జీతాలు చెల్లించాలని వినతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఏపీ గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి జీతాల బకాయిలను చెల్లించాలని కోరుతూ కేఆర్‌పురం ఐటీడీఏలో పీవో రాములు నాయక్‌కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. గతేడాది నవంబరు నుంచి జీతాలు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులం కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పీవో హామీ ఇచ్చారు. ఎస్వీ ఫణికుమార్, ఆర్.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాములు నాయక్‌కు సమస్య విన్నవిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

బంగారు వస్తువుల చోరీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: మహిళ వద్ద నుంచి బంగారు వస్తువులు చోరీకి గురైన ఘటన జంగారెడ్డిగూడెంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం డిగ్రీ కళాశాల సమీపంలో నివాసముంటున్న చిట్టిపోతుల శ్రీదేవి.. గురువారం సాయంత్రం మరో మహిళతో కలిసి స్థానిక గంగానమ్మగుడి కూడలి వద్దకు షాపింగ్ నిమిత్తం వచ్చారు. బంగారు వస్తువులు ఇతర సామగ్రి కొనుగోలు చేసి ఆటోలో ఇంటికి తిరిగి పయనమయ్యారు. అయితే శ్రీదేవి ఇంటి వద్ద ఆటో దిగి చూసే సరికి సుమారు 7 కాసుల బంగారు వస్తువులు, రూ.5,600 ఉన్న చేతిసంచి కనిపించలేదు. దీంతో ఆమె శుక్రవారం జంగారెడ్డిగూడెం పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జూద శిబిరంపై దాడి

చింతలపూడి, న్యూస్‌టుడే: యర్రంపల్లి అటవీప్రాంతంలో జూద శిబిరంపై శుక్రవారం దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7,160 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బంధువుల ఇంట వివాహానికి వెళ్లిన తన భర్త నెల రోజులు దాటినా ఇంటికి రాలేదని చొప్పరామన్నగూడేనికి చెందిన మహిళ మంగతాయారు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం అన్నవరానికి చెందిన వంకాయలపాటి రవికి మంగతాయారుతో పదేళ్ల కిందట వివాహం కాగా వీరికి ఒక పాప, బాబు ఉన్నారు. కొంతకాలంగా చొప్పరామన్నగూడెంలో ఉంటున్నారు. రవి డిసెంబర్ 8న వివాహానికి అని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడని అప్పటి నుంచి పలు ప్రదేశాల్లోను, బంధువుల ఇళ్లలో వెతికినా ప్రయోజనం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ముగ్గురికి గాయాలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కనకాద్రిపురం వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. పోలవరం వైపు ద్విచక్ర వాహనంపై ముగ్గురితో వెళ్తుండగా కొయ్యలగూడెం వైపు వస్తున్న లారీ ఢీకొంది. వైద్యం నిమిత్తం గాయపడ్డవారిని రాజమహేంద్రవరం తీసుకువెళ్లినట్లు పోలీసులు చెప్పారు.

(c) eenadu

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

సారా రహిత రాష్ట్రమే లక్ష్యంగా నవోదయం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సారా రహిత రాష్ట్రమే లక్ష్యంగా ప్రభుత్వం నవోదయం- 2.0 కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎక్సైజ్ సీఐ ఎ.మస్తానయ్య తెలిపారు. ఎక్సైజ్ కేసుల్లో పాత నేరస్థులు ఐదుగురిని ఆగిరిపల్లి తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్ ఎదుట శుక్రవారం హాజరు పరిచి ఏడాది కాలానికి బైండోవర్ చేసినట్లు తెలిపారు. వారు నిబంధనలు ఉల్లంఘించి ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే రూ.లక్ష జరిమానా విధిస్తారని, ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తారని స్పష్టం చేశారు. నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల్లో గొలుసు దుకాణాలు నిర్వహించినా, సారా తయారీ, విక్రయాలు, రవాణా చేసినా, బెల్లం సరఫరా చేసినా, బెల్లపు ఊట కలిగి ఉన్నా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు

ప్రయాణం.. కాకూడదు ప్రమాదం

కలిదిండి, న్యూస్‌టుడే : చేపలు, రొయ్యల పట్టుబడులకు కార్మికులు దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఆపరేషన్ సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మట్టగుంటలో వాహన యజమానులు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనంలో పరిమితికి మించి మనుషులను ఎక్కించుకోవడం, అతి వేగం, మద్యం తాగి నడపడం వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా ఉంటున్నాయన్నారు. గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు రైల్వేస్టేషన్ రోడ్డులో స్టేట్ బ్యాంకు చెంతన కొందరు చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. సకాలంలో పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరించక వ్యర్థాల నుంచి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. దీనిపై స్థానికుడు నాగరాజు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ఫణి రాజకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె చెత్త వ్యర్థాలను తొలగింపజేసి పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు.

రాజముద్ర.. భూమికి భద్రత

- కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ
- అన్నదాత మోములో ఆనందం

నూజివీడు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో హడావుడిగా రీ-సర్వే చేసి రైతులను నిలువెల్లా ముంచారు. వందేళ్ల నాటి భూములను రీ సర్వే చేసి పక్కాగా రికార్డులు తయారు చేస్తామని చెప్పినా.. వారి తప్పులు రైతుల పాలిట శాపంగా మారి రెండు, మూడు సంవత్సరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కక, బ్యాంకు రుణాలు అందక నానా ఇబ్బందులు పడ్డారు. జగన్ మోహన్‌రెడ్డి ఫొటోతో పట్టాదారు పుస్తకాలు రైతులకు అందించి విమర్శలు మూటగట్టుకున్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రీ సర్వేపై దృష్టి సారించింది. పక్కాగా ప్రక్రియ చేపట్టే సర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్ర ఉన్న పట్టాదారు పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. చిక్కులు తొలగి అన్ని రకాల లబ్ధి పొందుతామని రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

నియోజకవర్గ సమాచారం..

మండలం	రెవెన్యూ గ్రామాలు	రీ సర్వే పూర్తయినవి
నూజివీడు	26	13
ఆగిరిపల్లి	23	13
ముసునూరు	16	07
చాట్రాయి	16	07

భూ సమస్యలకు పరిష్కారం.. రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. విడతల వారీగా అన్ని గ్రామాల్లో రీ సర్వే జరుగుతుంది. **- బి.వినూత్న, సబ్ కలెక్టర్, నూజివీడు.**

సంతోషం వచ్చింది..

భూ హక్కుపై రైతుల్లో ఉన్న ఆందోళనను కూటమి ప్రభుత్వం తొలగించింది. రాజ ముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పొందడం ఎంతో సంతోషంగా ఉంది. నా పొలానికి పక్కా భద్రత లభించినట్లైంది. బ్యాంకు రుణం, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సమస్య ఉండదు. **- తులాబందుల రత్న ప్రసాద్, చొప్పరమెట్ల**

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అలంకరణలో మల్లికార్జున స్వామి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని శోభనాచలుడి కొండపై ఉన్న దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం పుష్యమాసం కృష్ణ పక్షం సప్తమి సందర్భంగా పంచామృత, ఫలామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాహ పుష్కరిణి సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో లలితా సహస్ర నామార్చన, కుంకుమ పూజలను అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఈవో సీహెచ్ సాయి పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భాజపా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఫణీంద్ర

ముదినేపల్లి, న్యూస్‌టుడే: భాజపా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ముదినేపల్లికి చెందిన మొవ్వా ఫణీంద్రను రెండోసారి నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీకర్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. ఫణీంద్రను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, జిల్లా నాయకులు కోటప్రోలు కృష్ణ, మండల నాయకులు అభినందించారు.

పారదర్శక పాలనకే ఈ-గవర్నెన్స్

మాట్లాడుతున్న ఎంపీపీ శిరీష, వేదికపై ఎంపీడీవోలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం పారదర్శకతతో నిర్వహించేందుకు ఈ-గవర్నెన్స్ కార్యక్రమం ప్రారంభించినట్లు నూజివీడు ఎంపీపీ ఆరేపల్లి శిరీష తెలిపారు. శుక్రవారం నూజివీడు ఎంపీడీవో కార్యాలయంలో నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల కార్యదర్శులకు ఈ గవర్నెన్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని డీఎల్‌డీవో పి.వెంకటరత్నం, నూజివీడు ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్‌ల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీవో మాట్లాడుతూ ఈ గవర్నెన్స్‌పై శిక్షణ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు అన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. కాగిత రహిత పాలన చేస్తామని వివరించారు. జడ్పీటీసీ సభ్యుడు కృష్ణంరాజు, చాట్రాయి ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయలక్ష్మి, శిక్షకులు పాల్గొన్నారు.

ఆలయ పాలక మండళ్ల ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే కామినేని, ఈవో కొండలరావు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెంలోని పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అమృతేశ్వర స్వామి ఆలయాల నూతన పాలకమండళ్ల ప్రమాణస్వీకారం శుక్రవారం నిర్వహించారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు ఆధ్వర్యంలో తొమ్మిది మంది సభ్యుల చొప్పున ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఛైర్మన్‌గా బూరబోయిన బాలాజీ, అమృతేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్‌గా మీగడ ఫణీంద్ర కుమార్‌ను ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని పాలక మండలి సభ్యులకు పూలమాలలు వేసి అభినందించారు. ఆలయాల పవిత్రతను కాపాడుతూ, వాటి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, వీరమల్లు నరసింహారావు, కొత్తూరి విఠల్, కోటప్రోలు కృష్ణ, బొంగు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న పార్థసారథి

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శుక్రవారం ముసునూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 103 వినతులు స్వీకరించారు. కొన్నింటిని తక్షణమే పరిష్కరించగా.. మరికొన్ని త్వరలో పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు తీర్చాలని ఆదేశించారు. ప్రజాదర్బార్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ తెలియజేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 36 మందికి రూ.14,71,225 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఆపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు.

కాకినాడ మత్స్య సంస్థలో అధునాతన సేవలు

కలిదిండి, న్యూస్‌టుడే: కాకినాడలోని రాష్ట్ర మత్స్య సాంకేతిక సంస్థలో అత్యంత అధునాతన సాంకేతిక పరికరాల ద్వారా యాంటీ బయాటిక్స్, పెస్టిసైడ్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సేవలు రైతులకు తక్కువ ధరలకు అందిస్తారని చెప్పారు. సీపీపీ - రూ.17,00, ఎన్ఎఫ్ఎం - రూ.3,500, పెస్టిసైడ్స్ - రూ.4,700గా అప్పుడా ధర నిర్ణయించినట్లు చెప్పారు. విదేశాలకు ఎగుమతి చేసే ఆక్వా ఉత్పత్తులకు యాంటీ బయాటిక్స్, పెస్టిసైడ్స్ నిర్ణీత శాతం మాత్రమే ఉండాలని, వాటికంటే అధికంగా ఉంటే ఎగుమతి జరగవన్నారు. వీటిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ.. నియంత్రణలో ఉంచుకోవడానికి ఈ పరీక్షలు ఉపయోగ పడతాయని ఆయన వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

పోలవరం: కేపీ పాఠశాలలో చిన్నారులకు భోగి పళ్లు

చింతపాడులో భోగి మంట వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆటపాకలో ముగ్గులు వేస్తున్న బాలికలు

నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. నూజివీడు మండలంలోని అన్నవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గాలిపటాల పోటీలను నిర్వహించారు. చాట్రాయి మండలం పోలవరం మండల పరిషత్తు కేపీ పాఠశాలలో చిన్నారులైన విద్యార్థులకు భోగి పండ్లు పోసి, భోగి మంటలు వేశారు. ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలోని చుక్కపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముదినేపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బొమ్మల కొలువు, సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినుల కోలాటం ఆకట్టుకుంది. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు ఆకట్టుకున్నాయి. మండవల్లి మండలంలోని చింతపాడు జడ్పీ పాఠశాలలో విద్యార్థినులు సంప్రదాయాలకు అద్దంపట్టేలా అందమైన రంగవల్లులు వేశారు. నూజివీడులోని ఆర్కిడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో హరిదాసులు, వెంకటేశ్వరుడు వేషాలు వేశారు. **- న్యూస్‌టుడే బృందం**



నూజివీడు: పద్మావతీ వేంకటేశ్వరులుగా చిన్నారులు

నూజివీడు: హరిదాసు వేషధారణలో బాలుడు

రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం



మట్టగుంట : రైతుకు పాసు పుస్తకం అందిస్తున్న నాయకులు

మట్టగుంట (కలిదిండి), న్యూస్‌టుడే: రైతుల శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు తెలిపారు. మట్టగుంటలో శుక్రవారం తహసీల్దారు రామకృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్ఐ శ్యామల, డీసీ వైస్ ఛైర్మన్ నాగిడి వీరబ్రహ్మం పాల్గొన్నారు.

ముగిసిన రెవెన్యూ గ్రామసభలు.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి నిర్వహిస్తున్న గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. ముదినేపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో తహసీల్దారు లతీఫ్ పాషా మాట్లాడుతూ రీ సర్వే ద్వారా రైతుల భూసమస్యలు పరిష్కరించి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తే చర్యలు

కైకలూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం తరలించినా, విక్రయాలు సాగించినా చట్టపరమైన చర్యలు తప్పవని కైకలూరు ఎక్సైజ్ సీఐ ఎస్‌కే రమేశ్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో మాట్లాడుతూ గతంలో మద్యం అక్రమ విక్రయాల్లో నిందితులైన 17 మందిని బైండోవర్ చేశామని తెలిపారు. ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి పండగకు వచ్చే సమయంలో అక్కడి మద్యం తీసుకువస్తున్నారని ఇది ఏపీ ఎక్సైజ్ చట్టం ప్రకారం నేరంగా పరిగణిస్తారన్నారు. దీంతో పాటు మద్యం ఉన్న వాహనాలు సీజ్ చేస్తామని, దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గొలుసు దుకాణాలు, అక్రమ మద్యం రవాణాను గుర్తిస్తే తెలపాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని సాయిప్రణీత ఆంగ్లమాధ్యమ పాఠశాలలో 'శిక్షణతో భద్రత.. సాంకేతికత ద్వారా పరివర్తన' అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రతకు సంబంధించిన పలు అంశాలపై నూజివీడు ఎంవీఐ ఎస్‌బీ శేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎంవీఐలు టీవీ.కృష్ణవేణి, ఎల్.అన్నపూర్ణ లు పలు అంశాలను వివరించారు. ప్రిన్సిపల్ కానూరి అనూరాధ, పాఠశాల పర్యవేక్షకులు సత్యనారాయణ, ఫణీంద్ర, శాంతి సంయుక్త, యూన్సీ కల్యాణి పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల నిరసన ర్యాలీలు

నూజివీడు శిబిరంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కైకలూరు, న్యూస్‌టుడే: సహకార బ్యాంకుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తక్షణం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. అయిదు రోజులుగా ఉద్యోగులు మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నాలుగు మండలాల ఉద్యోగులు కైకలూరు కేడీసీసీ బ్యాంకు వద్ద రిలే దీక్షలు నిర్వహించారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి తాలూకా కూడలి వరకు ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజా ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని సురేశ్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వం దృష్టి సారించాలి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి సమస్యల పరిష్కారం పైన దృష్టి పెట్టాలని కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ కొమ్మన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నూజివీడులోని కేడీసీసీ బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కొమ్మన మాట్లాడుతూ పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచడం, ఉద్యోగ భద్రత తదితర అంశాల పైన సుదీర్ఘంగా మాట్లాడారు. కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కినేని ఆంజనేయ ప్రసాద్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. జనసేన నాయకులు ముత్యాల కామేశ్ ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు.

ముసునూరు, న్యూస్‌టుడే: సహకార సంఘ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ పీఏసీఎస్ ఉద్యోగులు ముసునూరు కేడీసీసీ బ్యాంకు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం అయిదో రోజుకు చేరుకున్నాయి. తమ సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగులు మాట్లాడుతూ జీవో నెం.36ను వెంటనే అమలు పరచి, 2019, 2024లో పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు, గ్రాట్యుటీ, వయోపరిమితి పెంపు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మంత్రిని కలిసిన కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ సభ్యులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ కాంట్రాక్ట్ టీచింగ్ ఫ్యాకల్టీ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం విజయవాడలోని మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి తమ సమస్య విన్నవించారు. తాము కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ నోటిఫికేషన్ ద్వారా వచ్చినప్పటికి గెస్ట్ ఫ్యాకల్టీ హోదాతో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. 8 సంవత్సరాలుగా ఆర్జీకేయూకేటీలో అంకితభావంతో పని చేస్తున్నామని వివరించారు. అసోసియేషన్ ప్రతినిధులు నజీర్ హుస్సేన్, సునీత, భవ్యశ్రీ, నేతాజి పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని ఎవరైనా కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఏఎస్సై ఆకుల శ్రీనివాసరావు హెచ్చరించారు. పెనుమిల్లి సచివాలయం వద్ద శుక్రవారం సాయంత్రం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పండుగను సంతోషంగా, కుటుంబంతో సరదాగా నిర్వహించుకోవాలన్నారు. అలాకాకుండా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ఆటోల్లో తీసుకొచ్చి రహదారి అంచులో వేస్తున్న చెత్త



నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పారిశుద్ధంపై ప్రజల్లో స్పందన కొరవడుతోంది. సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి పట్టణ పౌరులు పెట్టిన చిత్రాలను పరిశీలించి వెంటనే చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికి కొందరు మాత్రం పట్టణంలోని చెత్తను తీసుకుని వచ్చి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదార్లకు ఇరువైపులా పోసేస్తూ అధికారుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. ముఖ్యంగా ఈ పరిస్థితి నూజివీడు నుంచి రామన్నగూడెం వెళ్లే రహదారిలో కనిపిస్తోంది. రహదారి మార్జిన్‌లో చెత్తను ఆటోలు, ట్రాక్టర్లలో తీసుకుని వచ్చి పడేస్తుండటంతో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. సమీపంలోనే డంపింగ్ యార్డు ఉన్నా రహదారి మార్జిన్‌లను పాడు చేసే స్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుంటుంటే 'మా వాడే వదిలేయండి' అంటూ కొందరు నాయకులు ఫోన్లు చేస్తుండటంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరిస్తాం.. సహకరించండి అంటూ అధికారులు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

డీటీ వనజాక్షికి వినతిపత్రం అందిస్తున్న లాయర్లు

కైకలూరు, న్యూస్‌టుడే: వృత్తి పరమైన బాధ్యతలు నిర్వహిస్తున్న న్యాయవాదులకు రక్షణ కరవైందని కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయ్‌శంకర్ అన్నారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులు-జూనియర్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి డీటీ వనజాక్షికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. ఇందులో శరత్‌కుమార్, శ్రీరామచంద్రమూర్తి, ఎంఎస్ రాజు, శంకరశాస్త్రి, రాంబాబు, లక్ష్మణరావు, ఇందిర, రజీ మున్నీసా, అలేఖ్య, భవాని, ప్రభావతి, జితేంద్ర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ముసునూరు, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ముసునూరు మండలం వెంకటాపురం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని గోపవరం, చిల్లబోయినపల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ గౌరునాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి, చిగురుకోట సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మరమ్మతులు నిమిత్తం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు గుడివాడ డీఈఈ జీబీ శ్రీనివాసరావు తెలిపారు. చిగురుకోట, పెదకామనపూడి, చినకామనపూడి, బొమ్మినంపాడు, ములకలపల్లి, గోగినంపాడు, రాజానగరం, ముదినేపల్లి, పెయ్యేరు, గురజ, పెనుమల్లి, అన్నవరం, దాకరం గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన చెప్పారు.

గోనెపాడులో.. కైకలూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి-165 విస్తరణ పనుల నేపథ్యంలో మండలంలోని గోనెపాడులో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తు శాఖ ఈఈ జీబీ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

సామాజిక మాధ్యమాలతో అనర్థాలు

కైకలూరు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులపై దుష్ప్రభావం చూపి అనర్థాలకు దారి తీస్తుందని మండల విద్యాశాఖ అధికారులు రామారావు, శ్రీనివాస్, సీడీపీవో వి.దీప్తి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, రాష్ట్రీయ బాల స్వస్థ్య ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పిల్లలపై లైంగిక వేధింపులు- నివారణ అనే అంశంపై ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మారుతున్న సాంకేతికతను మంచి కంటే చెడుకే వినియోగించడం విచారకరమన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల బారిన పడి లైంగిక వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. యుక్త వయసులో శరీరంలో, మానసికంగా వచ్చే మార్పులపై అవగాహన కల్పించాలని ఏలూరు జనరల్ ఆసుపత్రి మానసిక వైద్యుడు వీర్రాజు సూచించారు.

కబడ్డీ ఆడి జోష్ నింపిన మాగంటి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని వారధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మీర్జాపురంలో సంప్రదాయ కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ, మంత్రి మాగంటి బాబు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన జట్లు మైదానంలో అడుగు పెట్టగానే ప్రేక్షకుల్లో జోష్ వెల్లివిరిసింది. ఆటగాళ్లు తమ వేగం, వ్యూహం, సమన్వయాన్ని ప్రదర్శిస్తూ ఉత్కంఠ భరితంగా ఆటలు ఆడారు. ఎంపీ సైతం క్రీడాకారులతో కలసి ఆట ఆడి యువతలో క్రీడాకారుల్లో జోష్ పెంచారు. విజేతలకు తన సొంత నగదును బహుమతిగా అందించి అభినందించారు. క్రీడాకారులకోసం తెచ్చిన జెర్సీలను అందించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ముసునూరు మండల పార్టీ అధ్యక్షులు యనమదల వాసు, గద్దే రఘు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కాపా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ యార్లగడ్డ ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.గాంధీ, నాయకులు గోగినేని రఘు, మందపాటి శంకర్, గొళ్ల వెంకటేశ్వరరావు, దండుబోయిన రవి, చిలకంటి బోసి, ఓలేటి రంగారావు, వజ్జ రాము, భరత్, తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకం.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్ తెలిపారు. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరును శుక్రవారం తహసీల్దారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. సీ, డీ గ్రేడ్ల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు. పదిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని ఎంఈవో కె.ఆనంద్ కుమార్ ఉపాధ్యాయులను సూచించారు. ప్రతి రోజు ప్రతి విద్యార్థికి వేకువజాము 'మేలుకొలుపు' కాల్ చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు పి.పుష్పలత తెలిపారు.

ఉపాధ్యాయుల ఆసరా.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఉపాధ్యాయులు ఆసరాగా నిలిచారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి గుంటూరు వంశీ అనే మోటార్ న్యూరో డిసీజ్ అనే వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల తీవ్ర అంగవైకల్యానికి గురై పాఠశాలకు రాలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ శ్రీదేవి, ఉపాధ్యాయులు సమకూర్చిన చక్రాల కుర్చీని శుక్రవారం గ్రామ సర్పంచి చిట్నేని విజయ చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కె.పద్మశ్రీ, ఎస్.కె.హసీనా, అంకం వెంకటేశ్వరరావు, కోటమ్మ పాల్గొన్నారు.

పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలు సాధ్యం.. **మండవల్లి, న్యూస్‌టుడే:** పట్టుదలతో శ్రమిస్తే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించొచ్చని మానవత సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా కెరీర్ గైడెన్స్ ఛైర్మన్ ప్రొఫెసర్ సుధాబత్తుల విజయ్‌కుమార్, సంస్థ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొండ్రెడ్డి సత్యనారాయణ అన్నారు. మండవల్లి జడ్పీ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. విద్యతో పాటు నైపుణ్యాన్ని అందిపుచ్చుకుంటే జీవితంతో స్థిరపడేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంటర్, పారా మెడికల్ కోర్సులపై అవగాహన కల్పించారు. అనంతరం గత విద్యా ఏడాది 6, 7, 8, 9 తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.



బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్న వారితో 'మానవత' ప్రతినిధులు, ఉపాధ్యాయులు

మధ్యాహ్న భోజనాన్ని రుచి చూడండి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చే ఆహారాన్ని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విధిగా రుచి చూసి నాణ్యత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని నూజివీడు ఎంఈవో-2 ఎస్.జమలయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బాపునగర్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో 2 మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల కోసం పలు అంశాలను రూపొందించిందన్నారు. ఉపాధ్యాయులు ఆయా అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను గుర్తించి వారికి సలహాలు సూచనలు అందించాలని నూజివీడు మండల వ్యవసాయశాఖ అధికారి పి.చెన్నారావు తెలిపారు. శుక్రవారం నూజివీడులోని కార్యాలయంలో రైతు సాధికార సంస్థ (ఆర్వైఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మ్యానేజ్డ్ నాచురల్ ఫార్మింగ్(ఏపీసీఎంఎన్ఎఫ్) కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ పురుగు మందులు వాడే రైతులను గుర్తించి వారిలో మార్పు తీసుకు రావాలన్నారు. రైతులు చేపట్టే కార్యక్రమాలను ఆర్ఎస్కే సిబ్బంది నమోదు చేస్తారని తెలిపారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కైకలూరు సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

ఇ.పి.నెం. 19/2018 ఇన్ ఒ.యస్.నెం. 41/2012

బిట్విన్:

నెక్కంటి జగన్మోహనరావు ... డిహెచ్.ఆర్./వాది

మరియు

Shaik Immam @ Immam Saheb (Died) and others

... జె.డి.ఆర్./ప్రతివాది

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కైకలూరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో ది. 02-02-2026వ తేదీన ఉదయం 10.30 ని॥ల లగాయితూ శ్రీ కోర్టు వేళలలో వేలం వేయబడును. ఆసక్తి గల వారు పాడుకొనవచ్చును. షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రన్స్ లేని నిష్పేచీ ఆస్తి అయివున్నది. వేలం షరతులు శ్రీ కోర్టువారి నుండి తెలుసుకొనవలెను.

షెడ్యూలు: పూర్వం కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ముదినేపల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ముదినేపల్లి మండలం, పెదపాలపర్రు గ్రామ పంచాయతీ ఏరియాలోని పెదపాలపర్రు గ్రామములోని పాత డోర్ నెం. 5-61, కొత్త డోర్ నెం. 5-58రుగా మరియు అసెస్మెంటు నెం. 387 రులో 266 చ.గ.ల స్థలము అందులోని డాబాకు హద్దులు: **తూర్పు:** మురుగుకాలువ, **దక్షిణం:** ఓగిరాల బాబురావు గారి ఇల్లు, **పడమర:** బజారు, **ఉత్తరం:** రోడ్డు

డి.హెచ్.ఆర్. విలువ: రూ. 2,00,000/-లు

అమీనా విలువ: రూ. 5,00,000/-లు

కైకలూరు, తేది. 09-01-2026

సం/- జి.యు.శంకర్, పి.పవన్‌కాంత్, CH.శంకరశాస్త్రి

అడ్వకేట్స్, కైకలూరు, ఫోన్: 94903 39161

(c) eenadu

ప్రైవేటు బస్సుల్లో అధిక ఛార్జీలపై చర్యలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ రవాణా శాఖ ఉప కమిషనర్ కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ యాప్‌ల్లోని ధరలను నిరంతరం పర్యవేక్షిస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే బస్ యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ప్రైవేటు బస్సులోను రవాణా శాఖ హెల్ప్‌లైన్ నంబరు 92816 07001ను ప్రదర్శించాలని ఆదేశించారు. ఈనెల 18వ తేదీవరకు ఎంవీఐలు, ఏఎంవీఐలు ప్రైవేటు బస్సులను నిరంతరం తనిఖీ చేస్తారని డీటీసీ శ్రీధర్ పేర్కొన్నారు.



రాయవరం సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, వేదికపై జేసీ మేఘాస్వరూప్, ఎంపీ హరీష్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల, మంత్రులు సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, తదితరులు

జగ్గన్నతోట ప్రభల తీర్థానికి రాష్ట్ర పండగగా గుర్తింపు ఇవ్వడంతో సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే గిడ్డి, పండితులు

కొత్త పాస్ పుస్తకాలతో రైతులకు భరోసా

మండపేట, మండపేట గ్రామీణం, రాయవరం: ఆధునిక సాంకేతికతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు పూర్తి భరోసా లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాయవరంలో శుక్రవారం జరిగిన మీ భూమి- మీ హక్కు సభలో ఆయన మాట్లాడారు. పర్యాటకంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం ఏ జిల్లాకు అన్యాయం చేయరని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ పేర్కొన్నారు.

పిఠాపురం.. పవనోత్సాహం

మూడు రోజుల వేడుకల ఆరంభం అదుర్స్

హరిదాసు వచ్చే వచ్చే..

నృత్యంతో స్వాగతం

పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురంలోని ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల్లో తెలుగుదనం ఉట్టిపడింది. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన సొంత నియోజకవర్గంలో పండగను అయిదురోజుల ముందుగానే ప్రారంభించారు. కాకినాడ నుంచి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, ఎస్పీ బిందుమాధవ్‌లతో కలిసి కాన్వాయ్‌లో ఇక్కడి అంబేడ్కర్ సెంటర్‌కు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పలు ప్రదర్శనలు తిలకించాక గోఆరాధన నిర్వహించారు. రంగవల్లులు, జానపదుల గీతికలు, శాస్త్రీయ నృత్యాలను మంత్రులు, పురప్రజలతో కలిసి వీక్షించారు. పల్లెపదాలు, ప్రగతి వీచికలు చూసి పరవశించారు. కళాకారులతో ముచ్చటించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు నారాయణ, మనోహర్, దుర్గేష్, ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీలు హరిప్రసాద్, కర్రి పద్మశ్రీ, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివశ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, వంపూరి గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే వర్మ, భాజపా నాయకుడు కృష్ణంరాజు, వాకపల్లి దేవి, మురాలశెట్టి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చరఖా తిప్పుతున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పక్కన మంత్రులు నారాయణ, మనోహర్, దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే వర్మ

అభివాదం చేస్తున్న పవన్

గిరిజన మహిళల థింసా నృత్యం

డప్పు కళాకారుల ఉత్సాహం



శ్రద్ధాంజలి

ప్రేమ, ఆప్యాయతలను మాకు పంచి
మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్ది
మా భవిష్యత్తు అభివృద్ధికి బంగారు బాటలు వేసిన
శ్రీ కర్రి తిరుపతి
వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారి
మరణం మాకు ఎప్పటికీ తీరనిలోటు.
దివికేగిన వారి పవిత్రాత్మకు
శాంతిని ప్రసాదించమని
భగవంతుని ప్రార్థిస్తూ...

Rtn. కర్రి తిరుపతి వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారు
కంతేరు సొసైటీ Ex. ఛైర్మన్, ఇరగవరం మండలం
మే॥పా॥ శ్రీ చైతన్య రైస్‌మిల్, చెల్లూరు, K.P.R. హేచరీస్, అన్నాయిపేట
శ్రీరామ్ కపిల్ హేచరీస్, కొత్తపేట, శారదా హేచరీస్, రాజుపాలెం
జననం: 24-03-1949 మరణం: 31-12-2025

భార్య: శ్రీమతి సూర్యావతి
తల్లిదండ్రులు:
కీ॥శే॥ కర్రి సుబ్బిరెడ్డి (మైనరు గారు)
కీ॥శే॥ కర్రి ప్రభావతి

కుమారులు: కర్రి రమేష్‌రెడ్డి, కర్రి సురేష్‌రెడ్డి (లేటు), M.T.V.రెడ్డి (వాసు) USA
కోడళ్ళు: బుచ్చి సీతాయమ్మ, ఆరతి, శిరీషా
మనుమడు: కర్రి వెంకట రిషిక్‌రెడ్డి
మనుమరాండ్రు: కొవ్వూరి స్వరూప - గంగిరెడ్డి (గంగిరెడ్డి షిప్పింగ్స్, వైజాగ్)
డా॥ సత్తి శ్రావ్య - డా॥ రామకృష్ణారెడ్డి, శ్రీ ఆద్య OBS & Gynae Clinic, జి.మామిడాడ
సహస్ర సాయి (USA)
మునిమనుమరాండ్రు: సాయి హేమాని, సితార, శ్రీ సాయి ఆద్య
తమ్ముడు: కర్రి శ్రీరామారెడ్డి
మరదలు: భారతి Tomboy, తణుకు
తమ్ముని కుమారుడు: కర్రి ప్రవీణ్‌రెడ్డి - రమ్యప్రభావతి
మనుమడు: సాత్విక్‌రెడ్డి
తమ్ముని కుమార్తె: కొవ్వూరి లలిత - సత్యనారాయణరెడ్డి
మనుమడు: పృధ్వీరెడ్డి - లక్ష్మీసమైఖ్య
చెల్లెళ్ళు-బావలు: ద్వారంపూడి సత్యవతి - సత్యనారాయణరెడ్డి, సత్తి సుభాదేవి - నారాయణరెడ్డి, సత్తి జయలక్ష్మి - రవీంద్రరెడ్డి
మేనల్లుళ్ళు-మేనకోడళ్ళు: కర్రి రమాదేవి - శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి వెంకట జ్యోతి - రాజ చెల్లారెడ్డి,
మేడపాటి వెంకట సునీత - సత్యనారాయణరెడ్డి (బాబి), ద్వారంపూడి శంకరరెడ్డి - గౌతమి (USA),
గుడిమెట్ల కవిత - శ్రీధర్‌రెడ్డి (లేటు), చింతా శిరి - శ్రీకాంత్ రెడ్డి (USA), సత్తి మణికంఠ రెడ్డి - అలేఖ్య
బావమరిది: మల్లిడి సత్యనారాయణరెడ్డి - సరస్వతి, తణుకు (కంతేరు)
మేనకోడళ్ళు: డా॥ కర్రి సూర్యప్రభ - డా॥ శ్రీనివాసులరెడ్డి, శ్రీ సూర్య నర్సింగ్ హోమ్, తణుకు
ద్వారంపూడి పద్మావతి - రామచంద్రారెడ్డి
వియ్యంకులు: చింతా కృష్ణారెడ్డి - శారద, పసలపూడి, బాబ్జి (లేటు) - డా॥ లక్ష్మి, చెన్నై, శివారెడ్డి - లక్ష్మి, నూతక్కి

బంధుమిత్రులు మరియు సంస్థల సిబ్బంది, కంతేరు గ్రామ ప్రజలు

శ్రీ చైతన్య రైస్‌మిల్, చెల్లూరు, రాయవరం మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా, K.P.R. హేచరీస్, అన్నాయిపేట, తొండంగి మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా
శ్రీరామ్ కపిల్ హేచరీస్, కొత్తపేట, తొండంగి మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా, శారదా హేచరీస్, రాజుపాలెం, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా

పెద్దకార్యం: ది. 10-01-2026 శనివారం ప॥గో॥జిల్లా ఇరగవరం మండలం, కంతేరు గ్రామంలో మా స్వగృహమందు జరుపబడును. సెల్: 75695 09226

(c) eenadu

15న అంతర్వేదిలో ఆర్జిత సేవలు రద్దు

అంతర్వేది, న్యూస్‌టుడే: మకర సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. ఆ రోజున స్వామి మూలమూర్తులకు, ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవలు జరుగుతాయని తెలిపారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఆదేశాలు సరే.. అమలు లేదే.. ??

- **అన్నవరం ఆలయంలో కొరవడిన పర్యవేక్షణ**

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం ఆలయం వ్రత విభాగంలో వరుస వివాదాలను ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. పలు ఫిర్యాదుల, ఐవీఆర్ఎస్ సర్వేలో భక్తుల నుంచి పలు అంశాలపై అసంతృప్తి వ్యక్తం కావడంతో చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈవో వి.త్రినాథరావు వ్రతాలు, ఆలయ విభాగ అధికారులతో చర్చించారు. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించి చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలిచ్చారు. డిప్యూటీ, సహాయ కమిషనర్లు ఇద్దరూ వ్రతాలు, ప్రధాన దేవాలయం వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. గతంలో పలు సందర్భాల్లో ఇలా ఆదేశాలిచ్చినా సక్రమంగా అమలు కావడం లేదు. ఈసారైనా ఆదేశాలు అమలు ఏ విధంగా ఉంటుందో చూడాలి.

చర్చించిన అంశాలివీ..: వ్రత టికెట్ల ఆదాయంలో 40 శాతం పురోహితులకు పారితోషికంగా ఇస్తుండటంతో భక్తులు పారితోషికం, సంభావనలు ఇవ్వనవసరం లేదు. ఈ విషయమై మండపాల్లో, ఆలయ పరిసరాల్లో ప్రచారానికి ఆటోమైక్‌ను సక్రమంగా వినియోగించడం లేదు. సీసీ కెమెరాల ద్వారా వీడియో, ఆడియోలను పర్యవేక్షించడం లేదు. భక్తుల నుంచి దానాల పేరుతో సొమ్ములు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలతో చర్యలు తీసుకున్నా మార్పు రావడం లేదు. అంతరాలయం దర్శనం రూ.200 టికెట్లు తీసుకున్న భక్తులకు ఉచితంగా ఇచ్చే ప్రసాదం కూపన్‌ను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఆన్‌లైన్ టికెట్ల ద్వారా వ్రతాలు, సేవా టికెట్లను ముందుగానే స్కాన్ చేసి నిర్ధారించుకున్న తర్వాతే మండపాల్లోకి, దర్శనానికి అనుమతించాలి.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

జిల్లా సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేయండి

- **ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ నిర్దేశం**

కాకినాడ నగరం, సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రాభివృద్ధి, పార్టీ బలోపేతం ధ్యేయంగా పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ సూచించారు. అచ్చంపేటలోని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప నివాసంలో శుక్రవారం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గాల్లో సమస్యలను పరిష్కరించుకుంటూనే పార్టీ బలోపేతంపైనా దృష్టి సారించాలన్నారు. ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని సూచించారు. నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ కమిటీల నియామకాలపై జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలకు చెప్పారు. పార్టీలో ఎటువంటి విభేదాలకు తావులేకుండా అందరూ కలిసి ఐక్యంగా సాగాలని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రభుత్వంపై వైకాపా సాగించే అసత్య ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆదేశించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన అందరికీ తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కూటమి నాయకులను సమన్వయం చేసుకుని ప్రభుత్వానికి అండగా నిలబడాలన్నారు. ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీలు పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, సత్యప్రభ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌వీఎస్ఎన్ వర్మ, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాసబాబా, కటకంశెట్టి బాబి, నిమ్మకాయల రంగనాథ్, ఎస్‌వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మంత్రి నారాయణ, ఎంపీ సతీష్‌బాబు, ఎమ్మెల్సీలు పద్మశ్రీ, రాజశేఖరం, ఎమ్మెల్యేలు నెహ్రూ, చినరాజప్ప, కొండబాబు, సత్యప్రభ, తదితరులు

పెచ్చులూడిన పైకప్పు.. తప్పిన ప్రమాదం

మెడికల్ వార్డులో కింద పడిన పెచ్చులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్‌లోని మెడికల్ వార్డు-1లో శుక్రవారం మధ్యాహ్నం పైకప్పు పెచ్చులూడి కింద పడ్డాయి. మంచం పక్కన పడడం, ఆ సమయంలో అక్కడ రోగులెవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. శిథిల భవనాలతో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకోవాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు సమ్మిట సాయిరామ్, రౌతు వీర వెంకట గణేశ్వరరావులను జిల్లా విద్యాశాఖాధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఉప విద్యాశాఖాధికారి ఈరంకి ప్రభాకర శర్మ తెలిపారు. ఇతర మండలం నుంచి తొమ్మిదో తరగతిలో చేరడానికి వచ్చిన విద్యార్థిని విషయంలో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు, వ్యక్తిగత సమాచారం అడిగి అవమానపరిచినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు విద్యాశాఖాధికారులకు బుధవారం ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈమేరకు ఈనెల 8వ తేదీన ఈనాడులో ‘ఇద్దరు ఉపాధ్యాయులపై విచారణ?’ శీర్షికన కథనం వెలువడింది. డీవైఈవో విచారణ జరిపి పంపిన నివేదికను పరిగణలోకి తీసుకొని పై ఇద్దరు ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యగా సస్పెండ్ చేస్తూ ఆ ఉత్తర్వులో పేర్కొన్నట్లు డీవైఈవో ప్రభాకర శర్మ తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, కాకినాడ - 533 001

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచరమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన

దిగువ వారికి

ఋణగ్రహీతలు/హామీదారులు వివరములు: 1) తుమ్మూరి నాగేశ్వరరావు, తండ్రి: వీరభద్రరావు, కార్పెంగ్ బిజినెస్, డి.నెం.1-191, EBC కాలనీ, మెయిన్ రోడ్డు, గొల్లప్రోలు -533 445, తూర్పుగోదావరి జిల్లా. **2) తుమ్మూరి ఉష,** భర్త: నాగేశ్వరరావు, గృహిణి, డి.నెం.1-191, EBC కాలనీ, మెయిన్ రోడ్డు, గొల్లప్రోలు -533 445, తూర్పుగోదావరి జిల్లా. **3) పలక నాగేశ్వరరావు,** తండ్రి: మార్కండేయులు, హుండ్ బిజినెస్, డి.నెం.10-182 రామాలయం దగ్గర, గాంధీనగర్, గొల్లప్రోలు -533 445, తూర్పుగోదావరి జిల్లా.

సర్/మేడమ్.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 క్రింద **తుమ్మూరి నాగేశ్వరరావు (హామీదారు)** గారికి చెందిన ఆస్తుల విక్రయము గురించి ఉద్దేశించిన అమ్మకం నోటీసు

లోన్ అకౌంట్ నెంబరు: PEDPUTF2301270008

1) ఇది మీకు తెలియజేయుడానికి, మేము మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు) **మా రిజిస్ట్రర్డ్ ఆఫీసు:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు** 6 వ అంతస్తులో(లెవల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2 ఔరం క్యూ పార్క్ జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై -400710, మరియు దాని శాఖలో ఒకటి **పెద్దాపురం** చిరునామా డి.నెం.11-1-1/2, మెదటి అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేడ పైన, పెద్దాపురం రోడ్, సామర్లకోట- 533 440, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.

2) సెక్యూర్డ్ క్రెడిటార్- **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ 27.11.2024** తేదిన డిమాండు నోటీసును అందించింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **27.11.2024** తేది నాటికి **రూ.39,40,095/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల నలభై వేల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)** బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ/ ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు)రూల్స్, 2002లోని రూల్ 8 తో చదివిన చట్టంలోని సెక్షన్13(4) ప్రకారం ఆస్తులను తేదీ.**13.03.2025** న స్వాధీనం చేసుకుంది మరియు చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం కార్యనిర్వాహక సహాయంతో ఆస్తులను తేదీ.**23.09.2025 న భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.

3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేది నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ ఇ-వేలం తేదీ మరియు సమయముతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేచబడతాయి.

4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేది లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో చట్టంలోని సెక్షన్13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

మీరు ఈనోటీసు తేది నుండి 30(ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడింది.

స్థిరాస్థి వివరములు

PEDPUTF2301270008 - ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ దస్తావేజు నెం.**748/2023** ద్వారా **తుమ్మూరి నాగేశ్వరరావు** గారిచే తనఖా ఉంచిన ఆస్తి:

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు -సబ్‌జిల్లా, గొల్లప్రోలు మండలం, వన్నెపూడి గ్రామపంచాయితీ మరియు గ్రామఖాతలు జిరాయితీ పొడి భూమి, సమీప డి.నెం. 2-371, యస్.నెం.17/1A నందు యు॥4.13 సెంట్లలో డాక్యుమెంట్ సెం.13 ద్వారా వెంకట సత్య విజయ దుర్గా సా-మిల్ యొక్క యు॥0.25 సెంట్లు లేదా 1210 చ॥గ॥ లేదా 1016.40 చ॥మీ॥ స్థలమునకు **హద్దులు: తూర్పు:** వెండర్ యొక్క స్థలం కొంతమేరకు పుష్కర కెనాల్ నుండి కొంతమేరకు **దక్షిణం:** టి. నాగేశ్వరరావు యొక్క స్థలం **పడమర:** పుంత రోడ్డు **ఉత్తరం:** గొల్లపల్లి గంగరాజు యొక్క స్థలం

ప్రదేశం: కాకినాడ, తేది: 08.01.2026 సం/-అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మాట్లాడుతున్న డీటీసీ కె.శ్రీధర్. చిత్రంలో ఆర్టీవో మురళీకృష్ణ

ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యమివ్వాలని ఉప రవాణా కమిషనర్ కె.శ్రీధర్ ప్రైవేటు బస్సు ఆపరేటర్లకు సూచించారు. కాకినాడ రవాణా శాఖ కార్యాలయంలో డీటీసీ ఆధ్వర్యంలో ప్రైవేటు ట్రావెల్స్, కాంట్రాక్ట్ క్యారేజ్(సీసీ) బస్సు యజమానులు, ఆపరేటర్లతో శుక్రవారం సమగ్ర అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణికులతో బాధ్యతాయుతంగా, మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలని సూచించారు. దూర ప్రాంత ప్రయాణాల్లో తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్లు ఉండాలని చెప్పారు. ప్రయాణికుల నుంచి అధికంగా, అనధికారికంగా ఛార్జీలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాంతీయ రవాణా అధికారి బీవీ మురళీకృష్ణ, ఎంవీఐలు, ఏఎంవీఐలు పాల్గొన్నారు.

25న ఏలేశ్వరంలో స్పార్క్ సదస్సు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఏలేశ్వరంలో జనవరి 25న స్పార్క్ (సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకడమిక్ రీసెర్చ్ క్యాబ్) ఆధ్వర్యంలో జినో సమిట్‌ను నిర్వహిస్తున్నారు. సంబంధిత గోడపత్రికను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పెదశంకర్లపూడిలోని కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, స్పార్క్ ఛైర్మన్ సాయి సందీప్‌తో కలిసి ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతంలో సమిట్ ఏర్పాటును ఎమ్మెల్యే అభినందించారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ కేంద్రీకృత సాంకేతిక ఆవిష్కరణల కోసం, కృత్రిమ మేథ, సైబర్ నేరాల తీరుతెన్నులపై అప్రమత్తత, యువ పారిశ్రామికవేత్తలకు దిశానిర్దేశం లక్ష్యంగా ఈ సమిట్ జరుగుతుందని స్పార్క్ ఛైర్మన్ తెలిపారు. అంకుర పరిశ్రమలకు సంబంధించి సూచనలు ఇచ్చేందుకు ప్రముఖ ఐటీ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు హాజరవుతారన్నారు.

(c) eenadu

నిర్మాణాల శిలాఫలకాలు ఆవిష్కరణ

వేదికపై మాట్లాడుతున్న మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ

పర్యాటక శాఖ స్టాల్ వద్ద పుస్తకావిష్కరణ

పాదగయ సాక్షిగా.. ప్రగతి సాక్షాత్కరించగా

పిఠాపురంలో ఇకపై ఏటా సంక్రాంతి ఉత్సవాలు జరుగుతాయని పవన్‌కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఇక్కడ జరిగిన తొలిరోజు 'పిఠాపుర సంక్రాంతి మహోత్సవాలు'లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.211 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందన్నారు. గతేడాది రూ.308 కోట్లతో పనులు చేపడితే 80 శాతం పూర్తయ్యాయని, ఈ ఏడాది రూ.211 కోట్ల పనుల్లో రూ.26 కోట్ల పనులు పూర్తయ్యాయన్నారు. వైకాపా హయాంలో ఎంత అభివృద్ధి జరిగింది, ఈ ఏడాదిన్నరలో ఎన్ని పనులు పూర్తయ్యాయో మేధావులు, నాయకులు చర్చించుకోవాలన్నారు. నేను రాకపోయిన పిఠాపురం నా గుండెల్లో ఉంటుందని చెప్పారు. ఇక్కడ రోడ్లు, డ్రెయినేజీలు లేని గ్రామం ఉండకూడదన్నారు. పట్టణంలో సమస్యలను పరిశీలించారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

గర్భిణులకు సీమంతం..

12న సంప్రదాయ క్రీడా పోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా జిల్లాస్థాయి సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు కాకినాడ డీఎస్‌ఏ డీఎస్‌డీవో సతీష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు స్కిప్పింగ్, తొక్కుడు బిళ్ల, టగ్ ఆఫ్ వార్, కర్రసాము.. పురుషులకు గాలిపటాలు, ఏడు పెంకులాట, కర్రసాము, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 12న ఉదయం 8.30 గంటలకు స్థానిక డీఎస్‌ఏ మైదానంలో జరుగుతాయని, ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనవచ్చని చెప్పారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి

చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు మా స్వగృహం 101, బ్లాక్-ఎ, సిరి గ్రీన్‌జ్యాయల్ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ. ప్ర. 522501. నందు జరుపబడును, కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1936 - 30-12-2026

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

పేరు మార్పు

నేను అనగా గొడవర్తి **అనురాజిత,** D/o కేశవరావు, డోర్ నెం. 10-220, బొమ్మల టెంపుల్ వీధి, ఏడిద, మండపేట(మం), ఏడిద-533 234, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. నేను నా పేరును **మేకా అనురాజిత** (పాత పేరు) నుండి **గొడవర్తి అనురాజిత** (కొత్త పేరుగా) మార్చుకొనుచున్నాను. ఇకనుంచి నా భవిష్యత్ అవసరాలకై నా పేరును **గొడవర్తి అనురాజిత,** D/o కేశవరావుగా పిలువవలెను.

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

HOUSE FOR SALE

GENERAL

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

GENERAL

పెదపురం–జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, ధర **₹1.40 కోటి** (ప్రభుత్వ విలువ ₹ 1.20 కోట్లు) ఫోన్: 96204 74470.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఔట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/-లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

GENERAL

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్కు చెక్ చేసుకోండి. ప్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545.

AGRICULTURE LANDS

GENERAL

70 సెంట్లు వరి భూమి అమ్మకం. వడ్లమూరు ఊరికి దగ్గర, మట్టి రోడ్ ఫేసింగ్. సామర్లకోట నుండి ప్రత్తిపాడు రోడ్. 42L. సంప్రదించండి: 9849301758.

TO LET

COMMERCIAL

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్- 9959538568, 9666430366.

కాకినాడ సుందర్‌నగర్ SRMT మాల్/ పోలీస్ స్టేషన్ రోడ్‌లో 275sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ షాప్/ ఆఫీస్‌కు అద్దెకు కలదు. Ph: 9642701008

JOBS

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) మరియు ANM, GNM, నైట్‌లో అనుభవంగల నర్సులు కావలెను. సంప్ర॥ ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/- 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am-7 pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో. 81256 09569.

మా ఆఫీస్‌నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌ఛార్జెస్, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యానీ, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE

WALK-IN INTERVIEW

SALES OFFICER
Experience: 0-3 Years
Qualification:
12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive:
Best in the Industry

Location: Kakinada

12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001

Murali Krishna
9030411112

Walk in on:
10th, January 2026
between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-85** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement
Contact:
8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, కాకినాడ - 533 001

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచరమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన

దిగువ వారికి

ఋణగ్రహీతలు/హామీదారులు వివరములు: 1)రాయి శాంతి, భర్త: శ్రీనివాసు, శ్రీపార్వతి పరమేశ్వర స్పాన్ పైప్స్ బిజినెస్, డి.నెం.9-2-79, గాంధీ బొమ్మ సెంటర్, కత్తులగూడెం పిఠాపురం -533 450, తూర్పుగోదావరి జిల్లా.

2)రాయి శ్రీనివాసు,తండ్రి.చిన చక్రం, శ్రీపార్వతి పరమేశ్వర స్పాన్ పైప్స్ బిజినెస్, డి.నెం.9-2-79, గాంధీ బొమ్మ సెంటర్, కత్తులగూడెం పిఠాపురం -533 450, తూర్పుగోదావరి జిల్లా.

3) పెనుమళ్ళ వెంకట పద్మనాథ రెడ్డి, తండ్రి వెంకటరెడ్డి ,రియల్‌ఎస్టేట్ మరియు కనస్ట్రక్షన్ బిజినెస్, డి.నెం.10-1-84, సొంటి వారి వీధి ,పిఠాపురం -533 450, తూర్పుగోదావరి జిల్లా.

సర్/మేడమ్.

విషయం:సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 క్రింద **రాయి శాంతి (హామీదారు)** గారికి చెందిన ఆస్తుల విక్రయము గురించి ఉద్దేశించిన అమ్మకం నోటీసు

లోన్ అకౌంట్ నెంబరు: PEDPUTF2108190005

1) ఇది మీకు తెలియజేయుటకు, మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు) మా రిజిస్ట్రర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు 6 వ అంతస్తులో(లెవల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2 ఔరం క్యూ పార్క్,జెన్ 4/1, టిటిసి,థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై -400710, మరియు దాని శాఖలో ఒకటి **పెద్దాపురం** చిరునామా డి.నెం.11-1-1/2, మెదటి అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేడ పైన,పెద్దాపురం రోడ్,సామర్లకోట- 533 440, తూర్పు గోదావరి జిల్లా,ప్రస్తుతం కాకినాడ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.

2)సెక్యూర్డ్ క్రెడిటార్- **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ 29.12.2023** తేదిన డిమాండు నోటీసును అందించింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **29.12.2023 తేది నాటికి రూ. 45,22,477/-(అక్షరాల నలభై ఐదు లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ/ ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున,అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు)రూల్స్,2002లోని రూల్ 8 తో చదివిన చట్టంలోని సెక్షన్13(4) ప్రకారం ఆస్తులను తేది. **17.09.2024** న స్వాధీనం చేసుకుంది మరియు చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం కార్యనిర్వాహక సహాయంతో ఆస్తులను తేది. **25.09.2025** న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా,మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేది నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది .ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ ఇ-వేలం తేదీ మరియు సమయముతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేచబడతాయి.

4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేది లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ,వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో చట్టంలోని సెక్షన్13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

మీరు ఈనోటీసు తేది నుండి 30(ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడింది.

స్థిరాస్థి వివరములు

PEDPUTF2108190005 - సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ దస్తావేజు నెం.**3318/2021** ద్వారా **రాయి శాంతి గారిచే తనఖా ఉంచిన ఆస్తి:**

షెడ్యులు నెం1: దస్తావేజు నెం.1506/2021 క్రింద కవర్ చేయబడిన ఆస్తి

తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట-సబ్‌జిల్లా, పిఠాపురం మండలం, ఫకృరుద్దీన్‌పాలెం గ్రామపంచాయితీ మరియు గ్రామఖాతలో ఎస్ నెం. 45 మొత్తం విస్తీర్ణములో 704 చ॥గ॥ లేదా 584.32 చ॥ మీ॥ సమీప డి.నెం. 2-26A తో గల ఖాళీ స్థలము **ఈ దిగువ హద్దులలో: తూర్పు:**మిరియాల రామారావు గారి స్థలం కొంతమేర మరియు దాతకి బహుమతిగా ఇచ్చిన స్థలం కొంతమేర 87.06 అ॥ **దక్షిణం:**దాతకి బహుమతిగా ఇచ్చిన ఆస్తి 80.06 అ॥ **పడమర:** మిరియాల వీర్రాజు గారి స్థలం 41 అ॥ మరియు వంగి 45 అ॥86.06 అ॥ **ఉత్తరం:** రాజా వీధి 65.00 అ॥

షెడ్యులు నెం2:దస్తావేజు నెం.1507/2021 క్రింద కవర్ చేయబడిన ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట-సబ్‌జిల్లా, పిఠాపురం మండలం, ఫకృరుద్దీన్‌పాలెం గ్రామపంచాయితీ మరియు గ్రామఖాతలో ఎస్ నెం. 45 సమీప డి.నెం. 2-26A తో గల స్థలము ఈ దిగువ హద్దులలో:

ఐటమ్ నెం.1: 1101 1/3 చ॥గ॥ ఖాళీ స్థలము ఈ దిగువ హద్దులలో: తూర్పు: సత్తి చెల్లారాయుడు గారి భూమి 88.00 అ॥, **దక్షిణం:** సత్తి చెల్లారాయుడు గారి భూమి 88.00 అ॥ **పడమర:** ఇరిగేషన్ కెనల్ 79 అ॥ మరియు వంగి 28 అ॥ మరియు ఉత్తరం వైపు 17.07 అ॥ 124.07అ॥ **ఉత్తరం:** దాత ఇచ్చిన ఆస్తి ఐటమ్ నెం.2లో కొంతమేర మరియు ఇతరుల ఆస్తి కొంతమేర 91.00 అ॥

ఐటమ్ నెం.2: 6 2/3 చ॥గ॥ ఖాళీ స్థలము ఈ దిగువ హద్దులలో:

తూర్పు: సత్తి చెల్లారాయుడు గారి భూమి 06.00అ॥, **దక్షిణం:** ఐటమ్ నెం.1లోని ఆస్తి 10.00 అ॥ **పడమర:** దాతకు బహుమతిగా ఇచ్చిన ఇతరుల ఆస్తి 06.00 అ॥ **ఉత్తరం:** మిరియాల రామారావు గారి స్థలం 10 అ॥

ఐటమ్ నెం.1మరియు 2 లు మొత్తం 1108 చ॥గ॥ లేదా 919.64 చ॥మీ॥ తూర్పువైపున 12 అ॥ మార్గముతో ప్రధానదారిని చేరుకోవడానికి ఉత్తరం వైపున అన్ని సౌకర్య హక్కులను కలిగి ఉంది.

ప్రదేశం:కాకినాడ, తేది:08.01.2026 సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

తూర్పు గోదావరి (రాజమండ్రి): యూనిటీ టీవీఎస్, రాజమహేంద్రవరం: 8712650810 | శ్రీ ఎస్‌వీఎస్ టీవీఎస్, రాజమహేంద్రవరం: 9281404762 | అమరావతి టీవీఎస్, కాకినాడ: 9396677999 | అమరావతి టీవీఎస్, రమణయ్యపేట: 9399992299 | అమరావతి టీవీఎస్, అమలాపురం: 9133500100 | పద్మిని టీవీఎస్, రావులపాలెం: 8712650832 | యూనిటీ టీవీఎస్, రామచంద్రపురం: 8919785143 | దేవి టీవీఎస్, తాటిపాక: 9985800999 | విరాగ్ టీవీఎస్, గొల్లపాలెం: 8919785143 | శ్రీ కళ్యాణి టీవీఎస్, మండపేట: 9618468555 | యూనిటీ టీవీఎస్, నిడదవోలు: 8712650862 | అమరావతి టీవీఎస్, సామర్లకోట: 9399991199 | శ్రీ లలితా టీవీఎస్, పిఠాపురం: 9848544779 | శ్రీ దేవి టీవీఎస్, ప్రత్తిపాడు: 9966547286 | శ్రీధర్ టీవీఎస్, జగ్గంపేట: 9573620902 | శ్రీ అరవింద టీవీఎస్, పెద్దాపురం : 9491768783 | శ్రీ లక్ష్మీ నరసింహ టీవీఎస్, కోరుకొండ: 9652924555 | అమరావతి టీవీఎస్, సుంకరపాలెం: 8186911116 | శ్రీ సత్య భవానీ టీవీఎస్, అన్నవరం: 9885865527 | కీర్తన టీవీఎస్, తుని: 7013681114 | మారుతీ టీవీఎస్, దేవరపల్లి: 9666991111.

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాట- 26, 26, వంకాయలు- 24, 34, 38, బెండకాయలు- 56, పచ్చిమిర్చి- 40, 44, 50, కాకరకాయ- 60, బీర- 25, 50, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 20, క్యారెట్- 30, దొండకాయలు- 44, బంగాళాదుంపలు- 20, 24, ఉల్లి- 25, 32, దోసకాయలు- 36, చిక్కుళ్లు- 18, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 26, కీరదోస- 30, బీన్స్‌కాయలు- 60, అల్లం- 68, క్యాప్సికం- 64 బొబ్బర్లు- 20, చిలకడదుంపలు- 38, ఒకటి చొప్పున ఆనపకాయ- 30, 35, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 7, మునగకాడ- 12, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 18, 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినీమాస్ 4స్క్రీన్- ది రాజాసాబ్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ది రాజాసాబ్, లక్ష్మి- ది రాజాసాబ్, సత్యగౌరి - ది రాజాసాబ్, తిరుమల- మార్క్, సీఅండ్‌సీ 1- ది రాజాసాబ్, సీఅండ్‌సీ 2- ది రాజాసాబ్, శ్రీప్రియ - అఖండ-2, పద్మప్రియ- ది రాజాసాబ్, సూర్య1(వాకలపూడి) - ది రాజాసాబ్, సూర్య 2.- ది రాజాసాబ్.

విద్యార్థులకు రామాయణంపై పరీక్ష

సాంబమూర్తినగర్, గాంధీనగర్: భానుగుడి బ్రిడ్జి వద్ద గల గిల్ట్ ఆఫ్ సర్వీస్ స్కూల్‌లో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు జిల్లా విద్యావికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో రామాయణంపై పరీక్షలు శుక్రవారం నిర్వహించినట్లు జిల్లా కన్వీనర్ రాజమహంతి రవిశంకర్ పట్నాయక్ తెలిపారు. విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ పద్మజ, సమితి కన్వీనర్ జీ. ఉదయ భానోజీరావు, రెడ్నమ్ రాజా, చల్లా శ్రీకృష్ణ వాణి, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

శిలాఫలకం.. వదిలేశారిలా!

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో భాగంగా నగరంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన శిలా ఫలకాలు నేడు శిథిలమై దయనీయ స్థితిలో దర్శనమిస్తున్నాయి. స్థానిక మధురానగర్‌లోని గోకులం సమీపంలోని ఓ శిలా ఫలకం శిథిలమై ఇలా మూలపడి ఉంది.

పూడిపోయిన కాలువలు: సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ 49వ డివిజన్ పరిధిలోని ఎస్‌బీహెచ్‌లో కాలనీలో పలు చోట్ల కాలువల్లో చెత్తాచెదారంతోపాటు పిచ్చిమొక్కలు, రాళ్లు, మట్టితో పూడిపోయాయి. దీంతో మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతుంది. దోమల బాధతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేయించాలని వారు విజ్ఞప్తిచేస్తున్నారు.

ఏఎస్‌డీ మహిళా డిగ్రీ కళాశాలలో భోగి మంటల వద్ద విద్యార్థినుల కోలాట నృత్యాలు, బొమ్మల కొలువు వద్ద ...

శ్రీభాస్కర్ పాఠశాలలో..

దక్ష స్కూల్‌లో..

ఊరంతా సంక్రాంతి సందడి

కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పచ్చని పైరుతో. పొలాల మధ్య బావులు.. హరిదాసుల సందడి.. డూడూ బసవన్నల రాక.. బొమ్మల కొలువులు.. ఇలా కళాశాల ప్రాంగణమంతా ఓ పల్లెటూరు వాతావరణాన్ని తలపించింది. సంక్రాంతి వచ్చింది తుమ్మెద.. అంటూ భోగి మంటల చుట్టూ విద్యార్థినుల కోలాట ప్రదర్శనలు ఎంత గానో ఆకట్టుకున్నాయి. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో సందడి చేశారు. బొమ్మల కొలువులు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఉత్సవాలకు కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాజరై విద్యార్థులను అభినందించారు. అనంతరం సెంట్రల్ లైబ్రరీ పైభాగాన ఉన్న కొత్త సెమినార్ హాలును ప్రారంభించారు. ప్రిన్సిపల్ డా. వి. అనంతలక్ష్మి, కెప్టెన్ డా. జి. ప్రమీలరాణి, సులక్షణ, ఆచార్యులు, ఎం. సువర్చల, ఎం. వసంతలక్ష్మి, కృష్ణగాయత్రి, నాగమల్లిక, ఎ. స్వాతి తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లోనూ సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా సాగాయి.

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

అక్కున చేర్చుకుని ఆదరించాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: సమాజంలో వివక్షకు గురవుతున్న దీర్ఘకాల వ్యాధిగ్రస్థులను ప్రతిఒక్కరూ సహృదయంతో అక్కున చేర్చుకుని ఆదరించాలని జేఎస్‌ఎస్‌డబ్ల్యూ మిషనరీ సంస్థ అధ్యక్షుడు పుత్రా హానక్, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ కంట్రోల్ విభాగ వైద్యాధికారి డా. ఎం. భరత్ అన్నారు. కాకినాడ ఆర్టీసీ బస్టాండు సమీపంలోని విముక్తి కాలనీలో సంస్థ ఆధ్వర్యంలో 370 మంది దీర్ఘకాల వ్యాధిగ్రస్థులకు శుక్రవారం నిత్యావసరాలు, మందులు, రగ్గులు, పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా డా. ఎం. భరత్ పాల్గొని వ్యాధిగ్రస్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మిషనరీ ఉపాధ్యక్షుడు జాకబ్ సుందర్, గ్లోరి శాంత, టీబీ ఎలిజబెత్, ఫిజియోథెరపిస్ట్, డా. ఎల్. శ్రీనివాస్, డీపీఎంవో ఎస్. లక్ష్మణరావు, ప్రతినిధు విశాల్‌ప్రేమ్, ప్రభుదాస్, చంద్రమోహన్, జాకోబ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందిని నియమించండి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలోని 36వ డివిజన్‌లో పారిశుద్ధ్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని డివిజన్ తెదేపా ఇన్‌ఛార్జి నల్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. దీనిపై ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ సత్యనారాయణకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. డివిజన్ పరిధిలో జీజీహెచ్, తితిదే కల్యాణ మండపం, దేవాలయాలు ఉండడంతో జనసంచారం ఎక్కువైందని, సకాలంలో చెత్త ఎత్తకపోవటంతో దుర్వాసన, దోమల సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రాఫిక్ ఐలాండ్ వివాదానికి తెర!

ఐలాండ్ మధ్యలో జాతీయ జెండా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని శారదాంబగుడి సమీపంలో ఉన్న కొండయ్యపాలెం పైవంతెన కూడలిలో ట్రాఫిక్ ఐలాండ్ విషయంలో చోటుచేసుకున్న వివాదానికి నగరపాలక సంస్థ అధికారులు తెరదించారు. ఐలాండ్ మధ్యలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఏర్పాటు చేసి సామరస్యాన్ని చాటారు. ఈ ఐలాండ్ మధ్యలో రోటరీ సంస్థ తమ చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని భావించింది. ఇంతలో కొంతమంది వంగవీటి రంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని పట్టుబట్టడంతో పెద్ద దుమారం రేగింది. ఈ వ్యవహారం కలెక్టర్ వద్దకు వెళ్లింది. రెండు నెలలపాటు ఇక్కడ పోలీసు పికెట్ నిర్వహించాల్సి వచ్చింది. ఇక్కడ రోటరీ సంస్థ చిహ్నం ఏర్పాటును విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలతో ఐలాండ్ మధ్యలో జాతీయ జెండాను ఏర్పాటు చేసి, వివాదాలకు తెరదించారు.

నగరపాలక సంస్థలో అంతర్గత బదిలీలు, డిప్యుటేషన్లు

కాకినాడ నగరం: నగరపాలక సంస్థలో 15 మందికి అంతర్గత బదిలీలు, డిప్యుటేషన్లు కల్పిస్తూ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వారు ఆయా స్థానాల్లో పనిచేయాలని సూచించారు.

అమ్మో.. ఆసుపత్రి

శిథిల భవనాలతో భయం.. భయం

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పలు భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ రోజూ ఓపీకి 2500, ఐపీకి 1500 రోగులు వస్తుంటారు. ఎంతో ప్రాధాన్యం కలిగిన ఇక్కడ దశాబ్దాల కిందట నిర్మించిన పలు భవనాలు అధ్వానంగా ఉన్నాయి. పైకప్పు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం కూడా పెచ్చులు కింద పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇలాంటి ఘటనలు జరిగిన సమయాల్లో అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వదిలేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు.

ఓ భవనం వెనుక వైపు అధ్వానంగా..

పై కప్పు పెచ్చులూడి కనిపిస్తున్న చువ్వలు

ప్రత్యేక దృష్టి అవసరం

కాకినాడ జీజీహెచ్‌లోని మెడికల్ వార్డు భవనం, ఓపీ భవనం, మాతాశిశు విభాగ భవనం, పీడియాట్రిక్స్, సర్జికల్, గుండె తదితర ప్రాధాన్యం కలిగిన విభాగాల్లోని భవనాలు, గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ వార్డుల్లో వందల మంది రోగులు నిత్యం చికిత్స పొందుతుంటారు. ఈ నేపథ్యంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. ఆసుపత్రిలో నిర్మిస్తున్న కొత్త ఎంసీహెచ్ బ్లాక్ అందుబాటులోకి వస్తే మాతాశిశువిభాగం ఉన్న రోగులకు ఇక్కట్లు తప్పనున్నాయి. మిగిలిన వార్డుల పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, రోగులు, వారి సహాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పవన్‌కల్యాణ్‌కు అధికారుల స్వాగతం

సంక్రాంతి సంబరాలను ప్రారంభించడానికి పిఠాపురం వెళ్లేందుకు కాకినాడ వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ప్రజాప్రతినిధులు అధికారులు ఘనస్వాగతం పలికారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, ఎస్పీ బిందుమాధవ్, ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, అధికారులు పుష్పగుచ్ఛాలు అందించారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

రంగారావు, రామ్‌ప్రసాద్‌లను గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య (ఆఫ్కాఫ్) ఛైర్మన్, వైస్ ఛైర్మన్లగా నియమితులైన వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన యాతగిరి రామ్‌ప్రసాద్, కాకినాడ జిల్లాకు చెందిన బలసాడి రంగారావులు శుక్రవారం నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కోస్తా జిల్లాల్లో మత్స్యకారుల సంక్షేమానికి కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకార సంఘ నాయకులు వారిని సత్కరించారు.

సచివాలయం.. అధ్వానం

బీటలు వారిన పై భాగం..

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: నగరంలోని 11వ డివిజన్ కాకినాడ డెయిరీఫారం కూడలి సమీపంలోని సచివాలయం-2 భవనం అధ్వాన స్థితిలో దర్శనమిస్తోంది. ముందు భాగం గోడలకు సిమెంటు ఊడిపోయి ఇటుకలు బయటకు కనబడుతున్నాయి. ప్రవేశ ద్వారం వద్ద టైల్స్ ముక్కలుగా ఊడిపోయి కాళ్లకు గుచ్చుకునేలా ఉన్నాయి. ఓ వైపు పిల్లర్ కింద భాగాన పూర్తిగా దెబ్బతిని ఇనుప చువ్వలు బయటకు దర్శనమిస్తున్నాయి. భవనం పై భాగాన అక్కడక్కడా పగుళ్లు ఏర్పడ్డాయి. మెట్ల మార్గం వద్ద పై భాగాన బీటలు వారి ఊడి పడేలా ఉన్నాయి. సచివాలయానికి వివిధ పనులమీద వచ్చేవారు పెచ్చులు తమపై పడతాయామోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్తంభం.. పారుదలకు ఆటంకం

కాకినాడలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు కాలువలో దర్శనమిస్తున్నాయి. ఒకటో డివిజన్ పరిధిలోని వైద్యనగర్ ప్రధాన రహదారిలో ఓ విద్యుత్తు స్తంభం కాలువకు అడ్డుగా ఉంది. దీంతో మురుగు పారుదలకు తరచూ ఆటంకం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోందని, సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాన్ని తొలగించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

గుంతల దారి.. ప్రమాదకరంగా మారి

కాకినాడ అశోక్‌నగర్ ప్రధాన రహదారి సుమారు అర కిలోమీటరు పొడవునా గుంతలమయంగా మారింది. అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని నగరవాసులు విన్నవిస్తున్నారు. –న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

కదలని మురుగు

కాకినాడ కల్పనా సెంటర్ వద్ద ప్రధాన రహదారి పక్కన కాలువ అధ్వానంగా దర్శనమిస్తోంది. వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగు పారే వీలులేకుండా ఉంది. దుర్వాసనతో పాటు దోమలవ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

12న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్ద ఈనెల 12న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె. లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డెక్కన్ కెమికల్స్, ఇసుజు మోటార్స్, ఇంజి, హోండాయ్ మోబీస్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, ప్రీమియం ఎనర్జిస్, అపోలోటైర్స్, శ్రీభవానీ కాస్టింగ్స్ కంపెనీల్లో వివిధ ఉద్యోగాలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. పోస్టులు, విద్యార్హత, వయసు, ఇతర వివరాలకు www.vikasajobs.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని కోరారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు అపహరణ

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు లాక్కొని పరారైన ఘటనపై కాకినాడ రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. బసవిరెడ్డివారివీధికి చెందిన వి. రంగమణి అనే వృద్ధురాలు అదేప్రాంతంలో పాన్‌షాప్ నిర్వహిస్తోంది. ఈ నెల 6న రాత్రి 10.30 గంటలకు షాప్ మూసి అదేప్రాంతంలో ఉంటున్న ఇంటికి వెళ్లి తలుపులు తీస్తోంది. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఆమె వద్దకు వేగంగా వచ్చి ఆమె మెడలో ఉన్న 30గ్రాముల బంగారు గొలుసును లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉద్యోగి అదృశ్యం.. కేసు నమోదు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: వ్యక్తి అదృశ్యంపై కాకినాడ మూడో పట్టణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. కాకినాడ, బాలాజీచెరువు, కొమ్మిరెడ్డివారివీధికి చెందిన ఎం. రామమూర్తి స్థానిక ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఈయన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని పలువురు నుంచి డబ్బులు తీసుకున్నాడనే ఆరోపణలున్నాయి. ఈనెల 8న ఉదయం ఓ వ్యక్తి వచ్చి రామమూర్తిని తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగాడు. త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తానని ఆయన బదులిచ్చాడు. అప్పటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయారు. దీనిపై రామమూర్తి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ, చ్చిరాజువారివీధికి చెందిన 36 ఏళ్ల వివాహిత వ్యక్తిగత కారణాలతో ఇంటి వద్ద ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబసభ్యులు చికిత్సనిమిత్తం గురువారం అర్ధరాత్రి జీజీహెచ్‌లో చేర్చారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మలికిపురం మండలం చింతలమోరి, బీచ్ నగర్‌కి చెందిన రాపాక వీరస్వామి(85)కి ప్రమాదవశాత్తూ జరిగిన ప్రమాదంలో గాయపడడంతో గురువారం అర్ధరాత్రి జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. దీనిపై మలికిపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

'నదీ గర్భం నుంచి జగన్ బయటకు రావాలి'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నదీ గర్భంలో ఉన్న తాడేపల్లి ప్యాలెస్ నుంచి మాజీ సీఎం జగన్ తక్షణం బయటకు వచ్చేయాలని, లేదంటే ఆయన మునిగిపోతారంటూ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, పార్టీ మీడియా సమన్వయకర్త ఉండవల్లి వీర్రాజు ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతిని నదీ గర్భంలో నిర్మిస్తున్నారంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం వారు వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. ప్రపంచంలో ప్రముఖ దేశాల ముఖ్య పట్టణాలు, భారతదేశంలో అనేక రాష్ట్రాల రాజధానులు నదులు, సముద్రాల పక్కనే వెలిశాయన్న వాస్తవాలను జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల ధర్నా

నినాదాలు చేస్తున్న నాయకులు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌సీసీపీఏ పిలుపు మేరకు పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ ప్రధాన తపాలా, బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయాల వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. పెన్షన్ క్లాజు రద్దు చేయాలని, వేతన సంఘం సిఫార్సులు అందరికీ అమలు పర్చాలని నినాదాలు చేశారు. అసోసియేషన్ ఛైర్మన్ మహేశ్వరరావు, బీఎస్‌ఎన్‌ఎల్ కన్వీనర్ తురగా సూర్యారావు, ఏఐపీఆర్పీఏ కార్యదర్శి డీఎల్‌ఎన్ శాస్త్రి, ఆల్‌ఇండియా పోస్టల్ అండ్ ఆర్‌ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

శారీరక పరిశుభ్రతతో ఆరోగ్యం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే ఆరోగ్యంగా ఉంటారని పాఠశాల విద్య ఆర్జేడీ జి. నాగమణి అన్నారు. స్థానిక సాలిపేట నగరపాలక సంస్థ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్‌బీఐ తరఫున సీఎస్‌ఆర్ కార్యక్రమం కింద శానిటరీ నాప్కిన్లను (ప్యాడ్స్) పంపిణీ చేశారు. బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ ఎంవీవీఎం కృష్ణ, ప్రధానోపాధ్యాయిని పుష్పగిరి, డీవైఈవో కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైడర్స్ ఆఫ్ రోటరీ సభ్యులకు స్వాగతం

రోటరీ క్లబ్ ప్రతినిధుల బృందం

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలో ఉన్న రోటరీ డిస్ట్రిక్ట్ సభ్యుల మధ్య స్నేహభావం పెంపొందించేందుకు మూడు రాష్ట్రాల్లో కొనసాగనున్న రైడర్స్ యాత్ర శుక్రవారం కాకినాడకు చేరుకుంది. వారికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. క్లబ్ అధ్యక్షులు సీవీ ఉమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రోటరీ క్లబ్ మైసూర్ వెస్ట్ అడ్వయిజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ యాత్ర విజయవాడ, హైదరాబాదు, కర్నూలు, హోస్పేట, మంగళూరు తదితర ప్రాంతాల మీదుగా మైసూర్ చేరుకుంటుందని, సుమారు 2300 కిలోమీటర్ల కొనసాగుతుందన్నారు. డా. గోపీనాథ్, డా. ప్రవీణ్‌సాన, డా. పవన్, ఎస్‌వీఎస్‌రావు, వీరభద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని, అర్హులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వైడీ రామారావు అన్నారు. లక్ష్మీనారాయణనగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 60 మంది వాలంటీర్లు, అధ్యాపకులు రక్తదానం చేశారు. వారిని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, మెడికల్ ఆఫీసర్ డా. దుర్గరాజు, అడ్డాల సత్యనారాయణ, ప్రిన్సిపల్స్ కె. కరుణ, డి. బ్యూలా, మహమ్మద్ షాహిద్దీన్, సి. సత్యనారాయణ, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ): యువజన వ్యవహారాలు, క్రీడ మంత్రిత్వశాఖ, మై భారత్ ఆధ్వర్యంలో కాకినాడ డీఎస్‌ఏ మైదానంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు శుక్రవారం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, పరుగుపందెం పోటీల్లో యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీఎస్‌డీవో సతీష్‌కుమార్, సత్యనారాయణ, రాంగోపాల్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, అథ్లెటిక్స్ కోచ్ నంది పాపారావు, సత్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు కప్, ధ్రువపత్రాలు అందజేస్తున్న ముఖ్యఅతిథులు



(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

రహదారి భద్రతపై అవగాహన

పెద్దాపురంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై మౌనిక

పెద్దాపురం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెద్దాపురం మెయిన్‌రోడ్డులో అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించి ద్విచక్రవాహనదారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. పెద్దాపురం ఎస్సై వి.మౌనిక, వాహనాల తనిఖీ అధికారి కె.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

సామర్లకోట, న్యూస్‌టుడే: పేదల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం సామర్లకోట తెదేపా కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్‌మోహన్, యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, బలుసు శ్రీనివాసు, టి.కృష్ణబాబు, ఎ.జార్జిచక్రవర్తి, జీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు తీసుకుంటున్న ఎమ్మెల్యే చినరాజప్ప

బాధలు వింటా.. బాసటగా ఉంటా..

సమస్యలు వింటున్న పవన్ కల్యాణ్

పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురంలో సంక్రాంతి సంబరాల ప్రారంభోత్సవం అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శుక్రవారం మధ్యాహ్నం ర.భ.శాఖ రహదారిపై కుంతీమాధవస్వామి ఆలయం నుంచి ప్రభుత్వాసుపత్రి మీదుగా కుక్కుటేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు విన్నారు. అందరినీ పలకరిస్తూ అభివాదం చేశారు. వినతి పత్రాలు స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. పెద్దింటి అనంతమ్మ ఇళ్ల స్థలం కావాలని, మరికొందరు మహిళలు విద్యుత్తు తీగలు కిందకు వేలాడి ఉన్నాయని, డ్రెయినేజీలు బాగోలేవని చెప్పారు. ఆలయ అర్చకులతో మాట్లాడి ఆలింగనం చేసుకున్నారు. పట్టణ పోలీసుస్టేషన్ సందర్శించి, ఎస్పీ బిందుమాధవ్, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు మణికుమార్, లోకేశ్‌లతో ముచ్చటించారు. డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి మాట్లాడుతూ పిఠాపురానికి శాశ్వత ఎమ్మెల్యేగా పవన్‌కల్యాణ్ ఉండాలని ఆకాంక్షించారు.

ఏర్పాట్ల తనిఖీ

గొల్లప్రోలు: గొల్లప్రోలు నుంచి కొత్తకాలనీలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శనివారం ఉదయం పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆర్డీవో మల్లిబాబు, ఎస్ఈ కంతు శుక్రవారం పరిశీలించారు.

విదేశీ వనిత సందడి

తప్పెటగుళ్లతో అలరింత

మాజీ ఎమ్మెల్యే వర్మను ఆప్యాయంగా పలుకరిస్తున్న పవన్‌కల్యాణ్

నటులు ఆర్‌కే సాగర్, ఆదిలను సత్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

గరగ నృత్యాలతో కళాకారులు

పాడా పట్టాలెక్కదా..?

పిఠాపురం: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు నిధులు తీసుకొచ్చి మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారు. ఇందులో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(పాడా)ను ఏర్పాటు చేశారు. కానీ అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. రెగ్యులర్ పీడీ లేకపోవడం, కలెక్టర్ పర్యవేక్షణ కొరవడడం, ఇతర ఉద్యోగులు డిప్యుటేషన్లపై రావడంతో పాడా పాలన పట్టాలెక్కలేదు. ఈ సంస్థ పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పద్మానగర్ కాలనీ సంఘం స్వచ్ఛభారత్

సర్పవరం: కాకినాడ అర్బన్ 2వ డివిజన్ వైద్య నగర్ -2 సచివాలయం పరిధిలో పద్మానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షుడు పి.సత్యనారాయణరావు, ఉపాధ్యక్షుడు ఎం.అజీజ్ మోహిద్దీన్ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి శ్రీనివాసరావు, జాయింట్ కార్యదర్శి వెంకటరాజు, కోశాధికారి నాగేశ్‌కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన 1.రేగని వెంకట స్వామి గారి కుమారుడు రేగని నాగేంద్ర ప్రసాద్ గారు మరియు 2. రేగని నాగేంద్ర ప్రసాద్ గారి కుమారుడు రేగని ప్రసన్న కుమార్ గారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం వారు పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం, పెద్దాపురం పద్మనాభ కాలనీ, డోర్ నెంబర్ 4-1-48/1రు కాపురస్తులు చిటికెల వీరయ్య గారి కుమారుడు చిటికెల నారాయణమూర్తి గారు ది.17-03-2022వ సం॥రం తేదీన రిజిష్టర్డ్ క్రయ దస్తావేజు నెంబర్ 1493/2022 ద్వారా పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ సాయి బాబా గుడి వెనుక వైపు డోర్ నెంబర్ 6-34 కాపురస్తులు మొగలి తిరుపతి రావు గారి కుమారుడు మొగలి శ్రీనివాసరావు గారి నుండి క్రయము పొందిన ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయుటకు నా క్లయింటు రేగని ప్రసన్న కుమార్ గారికి, చిటికెల నారాయణమూర్తి గారికి మధ్యన క్రయ అగ్రిమెంట్ జరిగింది. ఈ విషయమై ఎవరికైనాను ఏవిధమైన ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నచో ఈ నాటి నుండి 15 రోజులలోపు మాకు తెలియచేయవలెను. లేనిచో ఈ క్రింది షెడ్యూల్ ఆస్తి పై ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరములు లేవని తలచి నా క్లయింట్ క్రయమును జరిపి రిజిష్టర్ చేసుకొనునని తెలియపరచుచున్నాము.

షెడ్యూల్ ఆస్తి: పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్ రిజిష్ట్రార్ లో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలుకు సర్వే నెం. 324/4రు లో స్థలము మరియు ఇతరుల తాలుకు భూములు కలిపి ఇండ్ల స్థలములు, ప్లాట్లుగా విభజించిన ప్రైవేటు ప్లాన్ దాఖలా ప్లాట్లలో ప్లాట్ నెంబర్ 28రు లో ఈశాన్యం వైపు చ.గ.156లు లేక 130.43 చ.మీ.లు. స్థలం, అందుల ప్రస్తుత డోర్ నెంబర్ 2-293రు, అసెస్మెంట్ నెంబర్ 2521రు, ప్రస్తుత అస్సెస్మెంటు నెంబర్ 199252002151రు గల ఆర్.సి.సి.రూఫ్ బిల్డింగ్ సకు హద్దులు కొలతలు: తూర్పు: అ 54.0లు లేక 16.45 మీ.లు ప్లాను దాఖలా అ.40లు వెడల్పు గల రోడ్డు. పడమర: అ 54.0లు లేక 16.45 మీ.లు యీ ప్లాటు లోని మిగతా స్థలం. ఉత్తరం: అ 26.0లు లేక 7.92 మీ.లు ప్లాను దాఖలా అ.30లు వెడల్పు గల రోడ్డు. దక్షిణం: అ 26.0లు లేక 7.925 మీ.లు యీ ప్లాటు లోని మిగతా స్థలం.

సదరు కొలతలు, హద్దులు మధ్యస్థమైన చ.గ.156లు లేక 130.43 చ.మీ.లు స్థలం, అందుల ఆర్.సి.సి.రూఫ్ బిల్డింగ్, యావత్తు ఫిట్టింగ్స్, పై కప్పు, కరెంటు ఫిట్టింగ్స్, కరెంటు సర్వీస్ కనెక్షన్, మీటర్, డిపోజిట్లు, అందుల మామూలు మార్గములు, నీటి వనరులు, సమస్త యీజిమెంటు హక్కులు సర్వం సహా.

యనమల రామం,
డి.వి.యస్.శ్రీలక్ష్మి, అడ్వకేట్స్,
డో.నెం. 4-35, సుందర్ నగర్, సర్పవరం జంక్షన్,
కాకినాడ-5. సెల్: 9848442583.

అభివృద్ధి పనులు పక్కాగా చేపట్టాలి

అధికారులు, నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

పెదపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులు పక్కాగా చేపట్టాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పెదపూడి ఎపీడీవో కార్యాలయంలో అధికారులు, నాయకులతో ఆయన సమావేశమయ్యారు. పల్లెపండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులు, ఇతర పనులు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. పూర్తి నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలను రాజముద్రతో అందిస్తున్నామన్నారు. పెద్దాడ, అచ్యుతాపురత్రయం, శహపురం పంచాయతీలకు రూ.7.50 లక్షల చొప్పున విలువైన ట్రాక్టర్లను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, పెదపూడి సొసైటీ ఛైర్మన్ పుట్టా గంగాధర చౌదరి, నాయకులు సింగినీడి నాగ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

పిఠాపురం: మోడల్ పిఠాపురం మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఉపముఖ్యమంత్రి పవనకల్యాణ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పిఠాపురం ర.భ.శాఖ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీ మేరకు నిధుల కొరత రాకుండా చూసుకుంటానన్నారు. పాలన వ్యవహారాల్లో రాజకీయ ప్రమేయం ఉండదన్నారు. ప్రతి అడుగులో జవాబుదారీగా ఉంటానన్నారు. నిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు. ప్రతినెలా ప్రగతి నివేదిక కావాలన్నారు. స్వదేశీ జాతి చెట్ల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి: ప్రతిఒక్కరూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని పవన్‌కల్యాణ్ అన్నారు. వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పిఠాపురం మండల పరిధిలోని గ్రామాల పార్టీ బాధ్యులతో సమావేశం నిర్వహించారు. గ్రామం దాటి తన వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదన్నారు. వారికి భరోసాగా నిలవాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం వాకలపూడి తెదేపా కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి చేతుల మీదుగా కాకినాడ గ్రామీణ, కరప మండలాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు సుమారు రూ.10 లక్షలు విలువైన చెక్కులు అందజేశారు.

వాకలపూడిలో చెక్కులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

పోలీసుల అదుపులో వైకాపా నేతలు

గొల్లప్రోలు: పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన నేపథ్యంలో పలువురు వైకాపా నేతలు, దళిత నాయకులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. పిఠాపురానికి చెందిన కౌన్సిలర్లు వజ్రపు వీరేష్, బోను దేవా, వైకాపా నాయకులు బత్తిన రాజశేఖర్, వజ్రపు బాబీలను అదుపులోకి తీసుకుని గొల్లప్రోలు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పిఠాపురానికి చెందిన లోడా అప్పలరాజును తునిలో, సందక శ్యామలరావును కాకినాడలో అదుపులోకి తీసుకుని అక్కడి పోలీస్‌స్టేషన్లలో ఉంచారు. పవన్‌కల్యాణ్ పాల్గొనే సభకు వచ్చి ఎండపల్లిలో జరిగిన ఓ ఘటనపై ప్రశ్నిస్తూ అల్లర్లు సృష్టించే అవకాశం ఉందన్న కారణాలతో ముందస్తుగా వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు భావిస్తున్నారు.

ముగిసిన రోబోటిక్ శిక్షణ

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 6, 7, 8, 9, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మూడు నెలలపాటు నిర్వహించిన రోబోటిక్ శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. విద్యార్థులు తయారుచేసిన పాండా వైల్డ్ లైఫ్ శంకుర్రీ, రెయిన్ డిటెక్టర్, ఆటోమేటిక్ హ్యాండ్ వాష్, మినీ రోబోట్ రిమోట్ కార్ వితౌట్ ఆర్డునో, సేఫ్టీ సిస్టమ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిని పలువురు తిలకించారు. ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి, ఎన్‌సీసీ అధికారి సనపల సత్యనారాయణ, గణిత అధ్యాపకురాలు బి.శర్వాణి, శిక్షకురాలు కె.దివ్య, ఇతర అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రాజెక్టును వివరిస్తున్న విద్యార్థినులు

ప్రయాణికుడికి బ్యాగు అప్పగింత

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట రైల్వేస్టేషన్లో ఓ ప్రయాణికుడు మరిచిపోయిన బ్యాగును రైల్వే పోలీసులు సురక్షితంగా అప్పగించారు. గురువారం రాత్రి సామర్లకోట నుంచి విజయనగరం వెళ్తున్న రోషన్‌తేజ రైల్వేస్టేషన్ వెయిటింగ్ హాలులో సుమారు రూ.50 వేల విలువ గల ల్యాప్‌టాప్‌ని బ్యాగ్‌లో ఉంచి.. కంగారులో మరిచిపోయి రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. రైలులో బ్యాగు చూసుకోగా లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. బ్యాగును భద్రపరిచి ప్రయాణికుడు రోషన్‌తేజకు ఆర్పీఎఫ్ సిబ్బంది ఎర్రరాజు, రవికుమార్, సుజాతలు అప్పగించారు. ల్యాప్‌టాప్‌ను అందించిన సిబ్బందికి రోషన్ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామివారి దేవస్థానము
దేవదాయ - ధర్మదాయశాఖ - పంచారామ క్షేత్రం
సామర్లకోట పట్టణం మరియు మండలం - 533440, కాకినాడ జిల్లా.
(4వ పర్యాయం) టెండర్ - కం - బహిరంగ వేలం ప్రకటన
కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం మరియు పట్టణములో వేంచేసియున్న శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన ఖాళీస్థలము నందు కొబ్బరి కాయలు, అరటిపళ్ళు వగైరాలు తాత్కాలిక షాపు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకొను లైసెన్స్ హక్కుల కొరకు ఒక సంవత్సరం కాలపరిమితికి అనగా 01-02-2026 నుండి 31-01-2027 వరకు ది. 12-01-2026 సోమవారం ఉదయం 10.00 గం॥లకు శ్రీ స్వామివారి దేవాలయం వద్ద టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడును. పూర్తి వివరములు కార్యాలయం పనిచేయు సమయంలో తెలుసుకొనవచ్చును.
సామర్లకోట, ది. 07-01-2026. కార్యనిర్వాహణాధికారి గ్రేడ్-1
సెల్: 79893 89266 ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

సంస్కృతి.. సంప్రదాయం.. ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణం నియోజకవర్గాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పల్లెలంతా పండగ వెలుగులతో పరవశించగా.. పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులంతా చేసిన ప్రతిభా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ నృత్యాలు, జానపద గీతాలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారుల ఉత్సాహం మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

– న్యూస్‌టుడే, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు, సర్పవరం, తాళ్లరేవు, కాకినాడ గ్రామీణం

తాళ్లరేవులో భోగి మంట చుట్టూ నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

భోగి మంట వెలిగిస్తున్న నిమ్మకాయల రంగనాగ్, కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ శ్రీనివాసరావు

కొత్తపల్లి: సంప్రదాయ దుస్తుల్లో వీవీఎస్ విద్యార్థులు

సామర్లకోట గ్రామీణం: నృత్యాలు చేస్తున్న లక్ష్య పాఠశాల విద్యార్థులు

హరిదాసు- సోదమ్మ వేషధారణలో చిన్నారులు

విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ శ్రీ సంకురాత్రి గోపాలకృష్ణ గారు
మరణం: 30-12-2025
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా వ్యాపార అభివృద్ధికి మంచి దిశ నిర్దేశించి, మా అందరి మన్ననలు పొందిన మీరు, మా అందరి నుండి ముక్కోటి ఏకాదశి పర్వదినాన దైవసన్నిధికి చేరిన మీకు మా హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ...
TVR GROUP
T.V.R. Aqua
T.మాచరావు, 98497 94951
T.V.R. Industries
T.వెంకటరత్నం, 99482 82256
T.V.R. Infra
T.శ్రీనివాస్, 96767 77931

చొల్లంగి తీర్థం ఏర్పాట్లపై సమీక్ష

సమీక్షిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

కరప, న్యూస్‌టుడే: కరప మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 18వ తేదీన నిర్వహించే చొల్లంగి తీర్థం ఏర్పాట్లపై ఎంపీడీవో జె.శ్రీనివాస్ శుక్రవారం దేవాదాయ, పోలీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు, స్నానాల రేవు వద్ద భద్రత చర్యలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్, వైద్య శిబిరాలు తదితర అంశాలపై చర్చించారు. ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, సహాయ కమిషనర్ సురేష్‌నాయుడు, ఏవో నరసింహం, ఏఈఈ శైలజ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని కోర్టు ఉద్యోగి మృతి

సర్పవరం: లారీ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో కోర్టు ఉద్యోగి మృతి చెందగా.. మరో వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సంఘటన శుక్రవారం అచ్చంపేట కూడలిలో తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గణేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ గ్రామీణం ఇంద్రపాలెం స్వామి నగర్‌కు చెందిన రావులపూడి వీరబాబు (43) కాకినాడ కోర్టులో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. తన స్నేహితుడు రాజశేఖర్‌తో కలిసి పిఠాపురం నుంచి ద్విచక్రవాహనంపై కాకినాడ వస్తున్నారు. అచ్చంపేట కూడలి దగ్గరకు వచ్చేసరికి లైట్ హౌస్ నుంచి సామర్లకోట వెళుతున్న లారీ వారిని ఢీ కొట్టింది. వాహనం నడుపుతున్న వీరబాబు తలకు తీవ్రగాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాజశేఖర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. మృతుడి తండ్రి పైడిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ప్రమాదంలో రెండు కార్లు, ద్విచక్రవాహనం ఢీ

తాళ్లరేవు: లచ్చిపాలెం 216వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో కొంతమందికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం నుంచి కాకినాడ వెళ్తున్న కారు, కాకినాడ నుంచి అమలాపురం వస్తున్న కారు లచ్చిపాలెం వద్ద ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. సంఘటనలో ఉన్న కారును కాజులూరు నుంచి వస్తున్న ద్విచక్రవాహనం వచ్చి ఢీకొంది. ఆ సమయంలో ఓ కారులో ముగ్గురు, మరో కారులో ఇద్దరు, ద్విచక్రవాహనంపై ఇద్దరు ఉన్నారు. వీరందరికీ స్వల్పగాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.

ప్రణాళిక ప్రకారం కల్యాణమండపం నిర్మించాలి

బలుసులపేట కల్యాణ మండపం స్థలం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

సామర్లకోట న్యూస్‌టుడే: సామర్లకోట బలుసులపేటలో నిర్మించే కల్యాణ మండపాన్ని ప్రణాళిక ప్రకారం నిర్మించాలని కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు, ఆ ప్రాంత ప్రజలు నిరసన తెలిపారు. శుక్రవారం బలుసులపేట కల్యాణ మండపం నిర్మించే స్థలం వద్ద వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కృషితో రూ.20 లక్షలతో మండపం నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. గుత్తేదారుడు ప్రణాళికలో ఉన్న పరిమాణాలు కన్నా తగ్గించి నిర్మించేందుకు చూస్తున్నారని దానిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కనీసం 80*50 అడుగుల కొలతలతో మండపం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పురపాలక కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా స్పందన లేదన్నారు. నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరారు.

ప్రజాసేవే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పెదపూడి మండలపరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్‌పర్సన్ సూర్యకుమారి

పెదపూడి, న్యూస్‌టుడే: ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసీ ఛైర్‌పర్సన్ జుత్తుక సూర్యకుమారి అన్నారు. శుక్రవారం ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వంలో గుప్పెడు మట్టి వేయని రహదారులు ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. నాయకులు, అధికారులు సమన్వయంతో మరింత అభివృద్ధి సాధించాలని వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు గత మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి, తహసీల్దారు సీతాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

శిథిల కళింగలతో రైతుల ఇక్కట్లు

తాటిపర్తిలోని సంపర పేరయ్యచెరువు కళింగల శిథిలమై రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయకట్టు పొలాలకు సాగునీరందక వ్యయప్రయాసలకు గురవుతున్నారు. చెరువును అభివృద్ధిపరిచి కళింగలలకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. నిధుల కోసం ప్రతిపాదనలు పంపుతామని ఏఈ పద్మజ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పక్కా డ్రెయిన్లకు మోక్షమెప్పుడో?

పెద్దాపురం మండలం మర్లావ గ్రామ ప్రారంభంలో పక్కా మురుగుకాలువలను నిర్మించకపోవడంతో అధ్వానంగా తయారైంది. దీంతో మురుగునీరు ప్రవహించక.. రాత్రులు దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ సీసీ కాలువలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

ప్రధాన రహదారిపై గుంతలు

గొల్లప్రోలులోని ప్రధాన రహదారిపై గుంతలు ప్రమాదకరంగా మారాయి. రాత్రిపూట వాహనదారులు పడిపోయి గాయాల పాలవుతున్నారు. వర్షాల సమయంలో నీరు రోడ్డుపై నిలిచి గుంతలు కనిపించక వాహనదారులు నరకం చూస్తున్నారు. రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని రోడ్లు, భవనాలశాఖ ఏఈ లోవరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గ్రామపంచాయతీ కార్యాలయం, గాడిమొగ, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా.

టెండరు నోటీసు తేదీ: 09-01-2026

కాకినాడ జిల్లా, తాళ్లరేవు మండలం, గాడిమొగ గ్రామపంచాయతీ ఏరియాలో గ్రామపంచాయతీ నిధుల నుండి చేపట్టు ఈ దిగువ ఉదహరించిన పనులు పూర్తి చేయుటకు 22-01-2026 తేదీన ఉదయం 10:30 ని॥ల నుండి మధ్యాహ్నం గం.1:00ల వరకు పంచాయతీరాజ్ ఆర్ & బి మరియు పిడబ్ల్యుడి ప్రభుత్వ శాఖలలో రిజిస్టర్ కాబడిన కాంట్రాక్టర్లచే సీల్డ్ టెండర్లు నిర్వహించబడి ఆదేరోజు మధ్యాహ్నం గం 2.00 ల.కు అప్పటికి హాజరైన టెండర్‌దారులు సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండరు షరతులు తదితర విషయంలో గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకోవలెను

వ.సం.	పని పేరు	అంచనా విలువ	షెడ్యూల్	డిపాజిట్ రూ.
1	గాడిమొగ జీపీ లక్ష్మీపతిపురంలో చెక్కవారి ప్రాంతంలో కొత్త పైపులైన్ ఏర్పాటు	80,000/-	1000/-	4000/-
2	గాడిమొగ జీపీలోని పెదవలసల ఆవాసంలోని పెదవలసల రామాలయం నుంచి దుర్గాప్రసాద్(హెచ్) వరకు కొత్త పైపులైన్ అందించడం	80,000/-	1000/-	4000/-
3	గాడిమొగ జీపీ పెదవలసల ఆవాసంలో ఓలేటి అన్నవరం నుంచి పోలేపు సత్యనారాయణ వరకు కొత్త పైప్‌లైన్ ఏర్పాటు	1,60,000/-	1000/-	8000/-
4	గాడిమొగ జీపీలోని చినవలసల ఆవాసంలోని చినవలసల రామాలయం నుంచి కొత్త ఓహెచ్ఎస్ఆర్ వరకు కొత్త పైపులైన్ ఏర్పాటు	1,80,000/-	1000/-	9000/-
5	గాడిమొగ గ్రామంలో దండుప్రోలు నాగేంద్ర (హెచ్) నుండి సంగాడి కామేశ్వరి (హెచ్) వరకు సీసీ రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణం	1,80,000/-	1000/-	9000/-
6	గాడిమొగ జీపీలోని పెదవలసల ఆవాసంలో ఇప్పటికే ఉన్న సీసీ డ్రైన్లపై కవర్ స్లాబ్‌లను నిర్మాణం	3,00,000/-	1000/-	15000/-
7	పెదవలసలలోని సర్వే నెం. 583/1A2లోని 38వ లేన్‌లో ప్లాట్ నెం.1(9) నుంచి ప్లాట్ నం. 18 (0) వరకు, ప్లాట్ నెం.90 నుంచి (2) నుంచిప్లాట్ నెం.91 (108) లేన్ 3వరకు అంతర్గత గ్రావెల్ రోడ్ల ఏర్పాటు నుండి ప్లాట్ నెంబర్ 18 వరకు మరియు 2వ వీధిలో ప్లాట్ నెంబరు 37 నుండి 54 వరకు ఇంటర్నల్ గ్రావెల్ రోడ్ల నిర్మాణం	10,00,000/-	1000/-	50000/-
8	పెదవలసలలో సర్వే నెం. 583/1A2లోని లేన్ 5లో ప్లాట్ నెం.1 (130) నుండి ప్లాట్ నెం.18 (156) వరకు మరియు ప్లాట్ నెం.139 (197) నుండి ప్లాట్ నెం.156 (175) వరకు అంతర్గత గ్రావెల్ రోడ్ల ఏర్పాటు	10,00,000/-	1000/-	50000/-
9	గాడిమొగలోని లేఅవుట్ నెం.1లోని సర్వే నెం.619లోని లేన్ 3లోని ప్లాట్ నెం.1నుంచి ప్లాట్ నెం.79 వరకు, లేన్ నెం.4లో ప్లాట్ నెం.140 నుంచి ప్లాట్ నెం.619 వరకు అంతర్గత గ్రావెల్ రోడ్ల ఏర్పాటు	10,00,000/-	1000/-	50000/-
10	గాడిమొగలోని లేఅవుట్ నెం.1లోని సర్వే నెం.619లోని ప్లాట్ నెం.26నుంచి ప్లాట్ నెం.47 వరకు మరియు క్రాస్ రోడ్ 13వ ప్లాట్ నెం.79 నుంచి ప్లాట్ నెం.302 వరకు లేన్ నెం5లో ఇంటర్నల్ గ్రావెల్ రోడ్ల ఏర్పాటు	10,00,000/-	1000/-	50000/-

గమనిక:- 1) 17-01-2026వ తేదీ సాయంత్రం గం 5:00 వరకు షెడ్యూల్ A కొరకు దరఖాస్తులు తీసుకోబడును. దరఖాస్తుతో డిపాజిట్ చలానా రూపంలో SBI ట్రెజరి బ్రాంచ్, కాకినాడ యందు చెల్లుబాటు అయ్యే విధంగా సమర్పించవలెను. 2) 19-01-2026వ తేదీ ఉదయం 10:30 నుండి సాయంత్రం గం 5:00 వరకు షెడ్యూల్ A ఇవ్వబడును. 3) టెండరు వ్రాయు వారు స్వయంగా టెండర్ డిపాజిట్ వారి పేరున తీసి సమర్పించవలెను వారే స్వయంగా టెండర్ సమర్పించవలెను. 4) టెండరు ఏ కారణం చేతనైనను రద్దు చేయుటకు గాని వాయిదా వేయటం గాని పంచాయతీ కార్యదర్శి వారికి అధికారం కలదు. 5) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమంలో సిఎఫ్ఎంఎస్ఐడి ఉన్నవారికి చెల్లింపులు జరుపబడును.

సం/- కామాడి గోవాలక్ష్మి, సర్పంచ్, గ్రామపంచాయతీ, గాడిమొగ, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా.
సం/- ఎస్.రాజ్ పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, గాడిమొగ, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

లక్ష్మీనరసింహస్వామి అలంకరణ

తుని పట్టణం: ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని పాతబజారులో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శుక్రవారం లక్ష్మీ నరసింహస్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు ఆచరించారు. శ్రీసంస్థాన్ శాంతిఆశ్రమ మఠాధిపతి, హరిదాపూర్‌వాసి వామనాశ్రమ స్వామీజీ దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ ఛైర్మన్ కుక్కడపు బాలాజీ, పాలకమండలి సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు.

చిత్రాన్నంతో స్వామివారి రూపం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.అన్నవరంలో కొలువుతీరిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్వామివారి రూపాన్ని చిత్రాన్నం (పులిహోర)తో అర్చకులు తీర్చిదిద్దారు.

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం: అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. జగ్గంపేటకు చెందిన కె.వి.వి. విజయలక్ష్మి రూ.90 వేలు విలువైన పట్టువస్త్రాలను స్వామి, అమ్మవార్ల అలంకరణకు అందజేశారు.

ప్రత్తిపాడు మినర్వాలో భోగిపండ్ల వేడుకలో చిన్నారులు

రౌతులపూడిలో భోగి మంట వద్ద సందడి

ఆదిత్యలో సంక్రాంతికి అర్థాన్నిచ్చే దేవుళ్లు, వివిధ రకాల ప్రతిమలు

సంక్రాంతి సంబరాల్లో ఏలేశ్వరం కౌన్సిలర్లు

తుని జడ్పీహెచ్ఎస్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

చదువుల లోగిళ్లలో పెద్ద పండగ

కోటనందూరు: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లోన్ని పలు విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మూడు రోజులు పండుగ విశేషాలను బడి ఆవరణలో చిన్నారులు కళ్లకు కట్టారు. చిన్నారులంతా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బొమ్మల కొలువు, బొమ్మరిల్లు, హరిదాసు వేషధారణలు, రంగవల్లులు, భోగిమంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ముగ్గులు వేస్తూ, ఆట, పాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. భోగిమంటలు వేసి సందడి చేశారు. హరిదాసు వేషధారణ, గొబ్బెమ్మ పాటలతో సరదాగా గడిపారు. సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థులు భారతదేశ సంప్రదాయ వస్త్ర అలంకరణలతో అలరించారు. ఏలేశ్వరంలో జరిగిన వేడుకల్లో కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ , మూది నారాయణస్వామి, యండగొండి నాగబాబు, తెదేపా పార్లమెంటరీ కమిటీ నిర్వహణ కార్యదర్శి మామిడి లలిత, నాయకులు బుగత శ్రీను, మామిడి శ్రీను పాల్గొన్నారు. నేటి నుంచి విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో ఆనందంతో కేరింతలు కొట్టారు. - న్యూస్‌టుడే బృందం

వివేకానందలో సంక్రాంతి సంబరాల్లో భోగి మంట చుట్టూ సందడి

ప్రతి విద్యార్థి ప్రయోగాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

గండేపల్లి: ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ప్రయోగాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జేఎన్‌టీయూ(కే) మాజీ రిజిస్ట్రార్ సుమలత అన్నారు. సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో మూడో రోజు స్ట్రైడ్స్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ పి.కృష్ణారావు, వైస్ ఛైర్మన్ సతీష్, డైరెక్టర్ హరినాథబాబు, ప్రిన్సిపల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రైడ్స్‌లో ప్రయోగాత్మక పుస్తకాలను విడుదల చేసిన అధ్యాపకులు

అడవుల సంరక్షణ మన బాధ్యత

తుని గ్రామీణం: అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరిబాధ్యతని తుని సెక్షన్ అటవీ శాఖ అధికారి శేఖర్ బాబు సూచించారు. రాజుపేట గ్రామంలో స్థానికులకు అడవులు, వన్యప్రాణి సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అటవీజంతువులను వేటాడటం నిషేధమని వాటిరి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సిబ్బంది శివ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న తుని అటవీశాఖ అధికారి శేఖర్‌బాబు

కార్యకర్తల సేవలకు గుర్తింపు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుగ్గా వ్యవహరించిన తెదేపా కార్యకర్తలకు అధిష్ఠానం నుంచి ప్రశంసాపత్రాలు వచ్చాయి. వీటిని పెదశంకర్లపూడిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యప్రభ కార్యరక్తలకు అందజేశారు. నియోజకవర్గంలో 110 మందికి ఈ పత్రాలు అందాయి.

కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజాదర్బార్‌కు 133 వినతులు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే వినతులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ చక్కని వేదికని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గొల్లలగుంటలో నిర్వహించిన పల్లెపండుగ-2, ప్రజాదర్బార్, సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. గొల్లలగుంట సచివాలయం సమీపంలో రచ్చబండపై కూర్చుని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎస్వియస్ అప్పలరాజు, జీను మణిబాబు, అడపా భరత్, కొత్త కొండబాబు, తహసీల్దార్ జేవీఆర్ రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రచ్చబండపై కూర్చుని వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తాం

సగరపేట మోడల్‌స్కూల్‌లో వసతులు సమకూర్చి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు పీవీవీ సత్యనారాయణను ఇతర ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మండల పరిధిలో పాఠశాలను అభివృద్ధి చేసేందుకు సగం నిధులు సమకూరిస్తే మరో సగం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సమకూరుస్తామన్నారు. పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ అదనపు భవనం, కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

'ల్యాండ్ టైట్లింగ్‌తో మోసం చేయాలని చూశారు..'

కిర్లంపూడి: గత వైకాపా ప్రభుత్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను తెచ్చి రైతులకు వారి భూములపై హక్కులు లేకుండా చేయాలని అప్పటి ముఖ్యమంత్రి జగన్ చూశారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆరోపించారు. గెద్దనాపల్లిలో మీభూమి మీహక్కు గ్రామసభలో నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్తగా రాజముద్రతో ముద్రించిన పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. కొత్త కొండబాబు, ఎస్వియస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కిర్లంపూడి, జగ్గంపేట గ్రామీణం: గ్రామాల్లో ప్రజల సామాజిక అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. పల్లెపండుగ-2లో ఆయన పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముగ్గుల పోటీలను పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రతిభ చూపారు.. విజేతలయ్యారు

'ఈనాడు -ఈటీవీ' ఆధ్వర్యంలో పోటీలు

తుని, న్యూస్‌టుడే: 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం జరిగాయి. 'కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్' అంశాల్లో ఉన్న ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. న్యాయ నిర్ణేతలుగా కళాశాల అధ్యాపకులే వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో పి.కావ్యశ్రీ, ఎన్.అమృత వర్షిణి, జి.తను భార్గవి వరుసగా మూడు స్థానాలు సాధించారు. ఈనాడు సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను విజేతలకు ప్రిన్సిపల్ పివి రాజేష్, అధ్యాపకులు అందజేశారు.

గాయత్రి కళాశాలలో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

బహుమతులు, ప్రశంసాపత్రాలతో విజేతలు

'చెత్త' పని.. తెలియదా చెరువుకు చేటని..!

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

వాడకం నీటిని వదిలేయడానికి, ఊరు చెత్తను పోగేయడానికి తరతరాలుగా ఉన్న నీటి వనరులే లోకువ అవుతున్నాయి. నీళ్లు కలుషితమై, సాగు వనరులు దెబ్బతింటున్నా.. ఇప్పటికే ముంపు ముప్పు అనుభవానికి వచ్చినా యంత్రాంగం చోద్యం చూస్తోంది. జలవనరుల శాఖ, పంచాయతీలు విలువైన జలవనరులను సంరక్షించలేని పరిస్థితిల్లో ఉన్నాయి. ఓ పక్క ఆక్రమణల జాఢ్యం మరోవైపు చెత్త బెడదతో కాసారాలు కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. ఇప్పటికే నియోజకవర్గంలో 12 చెరువులు ఉనికిని కోల్పోయాయి. ఇప్పటికైనా తటాకాలను ముందు తరాలకు మిగిలేలా పరిరక్షించకపోతే ఊళ్లకు చేటే.

ఒమ్మంగి రాజు చెరువు వెంబడి చెత్త

ఇదీ పరిస్థితి.. నియోజకవర్గంలో 67 పంచాయతీల్లో 126 గ్రామాలు ఉన్నాయి. గ్రామానికి చేరవగానే 80 చెరువులు ఉన్నాయి. వీటిలో సాగు నీటి వనరులే ఎక్కువ. ఊళ్లో సేకరించిన చెత్తతోనే కాసారాల కడుపు నింపడం వల్ల నీరు కలుషితం అవుతున్నాయి. నియోజకవర్గ కేంద్రంలోని ఊర చెరువు, పుత్ర చెరువు, గోవిందరాజులు చెరువు ఇందుకు నిదర్శనం. వ్యర్థాలు, అనర్థాలు ఇందులోకే చేరుతున్నా కనీస చర్యలు లేవు. ఒమ్మంగిలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రధాన సాగు నీటి వనరు రాజు చెరువును గత కొంతకాలంగా వ్యర్థాలు ముంచెత్తుతున్నాయి. ఈ గ్రామంలో కొండవార, శ్మశానం వద్ద డంపింగ్ యార్డుగా వాడుతున్నది చాలక చెరువుకు చేటు తెస్తున్నారు.

● డంపింగ్ యార్డులు, సంపద తయారీ కేంద్రాలకు రూ.లక్షలు ఖర్చు పెట్టినా ఇప్పటికీ వ్యర్థాలను కాలువలు, చెరువుల చెంతకే చేరుస్తున్నారు. పౌర స్పృహ లేని తీరు నీటి వనరులను పాడు చేస్తున్నాయి. దీనిపై ఎంపీడీవో కుమార్‌బాబు వివరణ ఇస్తూ.. నీటి వనరుల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశాలిచ్చామన్నారు.

అస్తవ్యస్తంగా పంట కాలువ

ఏలేశ్వరంలోని తిమ్మరాజుచెరువు ద్వారా 5 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. తొమ్మిది కి.మీ. పరిధిలో ఏలేశ్వరం, లింగంపర్తి, సిరిపురం పేర్లతో ప్రధాన కాలువలు ఉన్నాయి. కాలువలు తుప్పలు, పిచ్చి మొక్కలతో దుర్భరంగా ఉండడంతో సాగునీరు అందడలేదని రైతులు వాపోతున్నారు. లింగంపర్తి నుంచి ఏలేశ్వరం వెళ్లే మార్గంలో ప్రధాన కాలువ తీరే ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం రెండో పంటకు చెరువు నుంచి నీరు పుష్కలంగా కావాలి. కాని కాలువల దుస్థితిలో నీటి ఎద్దడి నెలకొంటోంది. పంట కాలువలను తక్షణం శుభ్రం చేయించాలని అన్నదాతలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలేశ్వరం

అమ్మో రోడ్డంత భారీ యంత్రం

ఎన్‌హెచ్‌పై శుక్రవారం విశాఖ పట్నం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపుగా ట్రాలీ లారీపై భారీ యంత్రం వెళ్లింది. ఈ వాహనంపై యంత్రం భారీ సైజులో ఉండడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలకు ఇబ్బందులు తప్పలేదు. గండేపల్లి వచ్చేసరికి ఎన్‌హెచ్‌పై ఏర్పాటు చేసిన వేగం తెలిపే బోర్డు అడ్డు రావడంతో పోలీస్‌స్టేషన్ పక్కన వాహనాన్ని డ్రైవర్ నిలిపివేశాడు. - న్యూస్‌టుడే, గండేపల్లి

మురుగుకూపంలో నీటి పైపులు..?

జగ్గంపేట గ్రామీణ మండలం గుర్రంపాలెం శివారు సగరపేటలో తాగు నీటిని సరఫరా చేసే పైపులైన్లు అధ్వానంగా ఉన్నాయి. కాలువల్లో పైపులైన్లు ఉండడంతో తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న కల్వర్టు వద్ద డ్రైనేజీలో ఉన్న పైపులైనుకు పగుళ్లు ఏర్పడడంతో లీకులు ఏర్పడ్డాయి. పంచాయతీ అధికారులు దృష్టిసారించి పైపులైను సరిచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

ట్యాంకు పరిసరాల శుభ్రత పట్టదా..?

జగ్గంపేట గ్రామీణ మండలం వెంగాయమ్మపురంలో సచివాలయం సమీపంలో ఉన్న తాగునీటి పథకం చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. నీళ్లు పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన కుళాయిలు పాడవడంతో నీరు లీకవుతూ నాచు పట్టి అధ్వానంగా కనిపిస్తుంది. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పాలకులు దృష్టిసారించి ట్యాంకు వద్ద శుభ్రత చర్యలు చేపట్టాలి. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

వాడబలిజ కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

తొండంగి: వాడబలిజ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కోడ వెంకటరమణ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిఠాపురంలో ఏర్పాటు చేసిన ప్రజావినతుల స్వీకరణ కేంద్రంలో అందించారు. మత్స్యకార సంఘం నాయకులు అర్జిల్లి రమణ,చింతకాయల ముత్యాలు, బలరాం, ప్రకాషరావు, గంటా లక్ష్మణ్, చొక్కా మణికుమార్ తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

తొండంగి: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సప్తగిరి హేచరీ హెడ్ సత్తి సూర్యనారాయణరెడ్డి (పెదబాబు) అన్నారు. కేపీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రూ.60 వేలు విలువ చేసే క్రీడా సామగ్రిని ప్రిన్సిపల్ మెహర్, విద్యార్థులకు శుక్రవారం అందించారు. పెదబాబును విద్యార్థులు, అధ్యాపకులు సత్కరించారు. యాదాల రాజబాబు, సిబ్బంది ఉన్నారు.

వైద్య పరీక్షలు చేసి.. పోషకాహారం అందించి..

రౌతులపూడి, కోటనందూరు: రౌతులపూడి సామాజిక ఆసుపత్రిలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ జరిగింది. వైద్యాధికారి ఉమామహేశ్వరరెడ్డి, సౌమ్య 200 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్యపరీక్షలు చేశారు. కత్తిపూడి బుచ్చి సీతాయ్యమ్మ సత్రం ద్వారా మహిళలకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించారు. * కోటనందూరు పీహెచ్‌సీ వైద్యులు యామిని, సుధాకర్ గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు సేవ కమిటీ ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.

ఉద్యోగోన్నతి పొందిన కార్యదర్శులకు సత్కారం

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి మండలం శృంగవృక్షం, ఏవీనగరం గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్, శంకర్‌లు గ్రూప్ 1 కార్యదర్శులుగా పదోన్నతి పొందిన సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో సాయినవీన్, డిప్యూటీ ఎంపీడీవో శశి, కార్యదర్శుల సంఘం ప్రతినిధులు రాము, అప్పారావు, విశ్వాస్, శ్రీనివాస్, సూరిబాబు, సురేష్, తదితరులు వారిని సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

వంతెనపై రోడ్డు ధ్వంసం

సమస్య: భద్రవరంలో తిమ్మరాజు చెరువు కాలువపై కల్వర్టు నిర్మించారు. కల్వర్టుపై ఉన్న రహదారి ధ్వంసమైంది. మరమ్మతులు చేపట్టాలి.
- నాగేశ్వరరావు, భద్రవరం

సమాధానం: రహదారిపై పడిన గోతులను పూడ్చేందుకు అవసరమైన పనులు చేపడతాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. – సాయికిరణ్, జేఈ, ర.భ.శాఖ , ఏలేశ్వరం

- న్యూస్‌టుడే, ఏలేశ్వరం

వెదురు సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఇ.గోకవరంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డా. నరసింహారావు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వెదురు సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారులు సూచించారు. ఇ.గోకవరం గ్రామంలో వెదురు సాగు, మార్కెటింగ్‌పై రైతులకు శిక్షణ తరగతులను ప్రత్తిపాడు ఉద్యాన అధికారిణి దివ్యశ్రీ శుక్రవారం నిర్వహించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.సీవీ నరసింహారావు హాజరయ్యారు. ఎకరా విస్తీర్ణంలో వెదురు సాగు చేస్తే రెండేళ్లకు రూ.25వేలు రాయితీ అందిస్తుందన్నారు. ఎకరాకు 165 మొక్కలు నాటుకోవచ్చన్నారు.

తుని గ్రామీణం: అయిల్‌పామ్ సాగుచేసే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని పతంజలి ఫుడ్స్ ఏజీఎం రవీంద్ర తెలిపారు. సుబ్రయ్యమ్మపేట గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఉద్యానశాఖ అధికారిణి సుజాత, తెదేపా మండల అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, రైతులు, పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణపై అవగాహన

జగ్గంపేట గ్రామీణం: వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఎంపికచేసిన పాఠశాలల్లో మట్టి నమూనా సేకరణ, పరీక్ష విధానాలపై విద్యార్థులకు బీటీఎం నీలి బాబూరావు అవగాహన కల్పించారు. సేకరించిన మట్టి నమూనా వివరాలను మొబైల్‌యాప్‌లో ఆన్‌లైన్ చేసే విధానాన్ని వివరించారు. ఎడిఎ జి.శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటనందూరు: మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా సూక్ష్మపోషకాలైన జింక్, బోరాన్, మాంగనీస్‌లను ఉపయోగిస్తే అధిక దిగుబడి పొందవచ్చని భూసార వ్యవసాయాధికారి విజయ్ తెలిపారు. కోటనందూరులో సహాయ సంచాలకులు కె.జె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేల ఆరోగ్యం, భూసారం పరిరక్షణ పథకం గురించి శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శంఖవరం: రైతులు పంటల వివరాలను ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. కొంతంగిలో నమోదు ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. ఏఈవో శ్రీనివాస్, సహాయసిబ్బంది చిన్నారి, మణికంఠ ఉన్నారు.

తలపంటిపేట యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

తొండంగి: తలపంటిపేట యూత్, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలపంటిపేటలో జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంటు పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలను తెదేపా నాయకులు యనమల రాజేష్, కాలిబోయిన చంద్రరావు, చొక్కా అప్పారావు, యాదాల రామకృష్ణ, సతీష్, గంటా లక్ష్మణ్, తదితరులు ప్రారంభించారు. రాజేష్ మాట్లాడుతూ.. 80 జట్లు పాల్గొంటున్నాయని నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు.

నేడు కేవో మల్లవరంలో ప్రజాదర్బార్

తుని గ్రామీణం: కేవో మల్లవరంలో శనివారం ఎమ్మెల్యే యనమల దివ్య ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు చింతంనీడి నాగసోమరాజు తెలిపారు. తమ సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించుకోవచ్చు.

ఘనంగా ఫాతిమాషేక్ జయంతి

జగ్గంపేట గ్రామీణం: దేశంలో తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ జయంతి వేడుకలు జగ్గంపేటలో మసీద్‌కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వక్ఫ్‌బోర్డు మాజీ ఛైర్మన్ గఫూర్, ముస్లిం సోదరులు ఫాతిమాషేక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆడనిస్తారో.. అరికడతారో చూద్దాం..

తొండంగి: పందెంరాయుళ్లు పందేలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా పోలీసులు ఎంత హడావుడి చేసినా పండుగ మూడు రోజులు షరా మామూలుగా ప్రేక్షకపాత్ర పోషిస్తారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. కోడి పుంజులను గత నెల రోజుల నుంచి పందేలకు సిద్ధం చేస్తున్నారు. కొన్ని పుంజులకు ప్రత్యేక వలలు ఏర్పాటు చేసి ప్రత్యేక ఆహారం అందిస్తున్నారు. దీంతో పాటు ఈత మెలకువలు నేర్పిస్తున్నారు.



ప్రత్యేక శ్రద్ధతో పందెం కోడి

ఏర్పాట్లు ముమ్మరం

వేమవరం, వాకదారిపేట, గోపాలపట్నం,శృంగవృక్షం, కొమ్మనాపల్లి, కృష్ణాపురం, యల్లయ్యపేట, అద్దరిపేట, పైడికొండ, పెరుమాళ్లపురం, రావికంపాడు తదితర గ్రామాల్లో నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

జోరుగా బెట్టింగ్

కోడిపందేల వద్ద బెట్టింగ్ జోరుగా ఉంటుందనేది వాస్తవం. నిర్వాహకులతో పాటు బయట చూసే వారు సైతం ఒక్కో పందెంపై రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు బెట్టింగ్ వేస్తారని చెబుతున్నారు. మూడు రోజుల కిందట కృష్ణాపురంలో జూదం ఆడుతున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. సంక్రాంతి మూడు రోజులు పోలీసులు పందేలు, గుండాట ఆడనిస్తారా.. లేక అరికడతారో అనే చర్చ మండలవ్యాప్తంగా నడుస్తోంది.

బరిలో దిగితే పందెం కొట్టాల్సిందే..!

గండేపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి అంటే గుర్తొచ్చేది కోడి పందేలు. సంప్రదాయక పండుగలనే పెట్టుబడిగా చేసుకుని, జూదరుల మక్కువకు తగ్గట్టుగా పందెం పుంజుల పెంపకాలను సాగిస్తూ కొందరు ఆదాయం గడిస్తున్నారు. నీలాద్రిరావుపేటకి చెందిన ఇసరపు రమణ కొన్నేళ్లుగా పందెం పుంజుల పెంపకాన్ని వృత్తిగా మార్చుకున్నాడు.

పందెం పుంజుకు మటన్ తినిపిస్తున్న యజమాని

రోజూ విలువైన మేత..

ఈ పుంజులకు ఉదయాన్నే రాత్రి నానబెట్టి ఉంచిన బాదం పిక్కలు, నాస్తా (డ్రైఫ్రూట్స్), ఉడకబెట్టిన మటన్ 30 నుంచి 40 గ్రాములు ఇస్తున్నారు. సాయంత్రంపూట నానబెట్టి ఉంచిన గంట్లు, ధాన్యం పెడుతూ సిద్ధం చేస్తున్నారు.

అందుబాటులో ఉన్న జాతి పుంజులు..

ఒక ఎకరా కొబ్బరితోటను కౌలుకు తీసుకుని ఒక వైపు కొబ్బరి మొక్కలను పెంచుతూనే మరో వైపు ఈ పుంజుల పెంపకాన్ని చేపట్టారు. ప్రస్తుతం ఇతని వద్ద రెండేళ్ల వయస్సు కలిగిన పచ్చకాకి, నల్లజవ్లా, పింగలా, డేగ, కాకి, సేతువా, గౌడ అబ్బర్స్ తదితర జాతుల పుంజులు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో పుంజు విలువ సుమారు రూ.30 వేలు నుంచి, రూ.40వేలు వరకు ఉంది.

పాసు పుస్తకాల పంపిణీ

ప్రత్తిపాడు: భూసమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం రైతులు మన్నన పొందేలా కృషి చేస్తోందని రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు అన్నారు. ప్రత్తిపాడులోని సచివాలయం-2లో జరిగిన రెవెన్యూ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

'పంచామృతం' విక్రయాలు.. సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్

అన్నవరం: రత్నగిరిపై నిర్మాల్యం పత్రితో చేసిన పలు ఉత్పత్తుల అమ్మకానికి ఏర్పాటు చేసిన దుకాణం మరోసారి చర్చనీయాంశమైంది. పత్రి నిర్మాల్యం ద్వారా తయారుచేసిన వివిధ ఉత్పత్తులు (మొత్తం 22) అమ్మకానికి అధికారులు అనుమతి ఇచ్చారు. ఇక్కడ నిర్మాల్య పత్రితో ఫినాయిల్ పేరుతో సీసాలు విక్రయించడం గతంలో చర్చనీయాంశమవ్వగా వీటి విక్రయాన్ని నిలిపేశారు. ద్వారకా తిరుమలేశ పంచామృతం పేరుతో స్టిక్కర్ వేసి ప్రసాదంగా విక్రయిస్తున్నారని భక్తులు చెబుతున్నారు. ప్రసాదంగా చెప్పడంతో పలువురు కొనుగోలు చేశారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయం బయటకు రావడంతో చర్చకు దారితీసింది.

మల్లిసాలలో రెండు తాటాకిళ్లు దగ్ధం

జగ్గంపేట గ్రామీణం: మల్లిసాలలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. వివరాలివీ.. గ్రామానికి చెందిన దొంగల గౌరీ పార్వతి, చీకట్ల త్రిమూర్తులు, సారిపల్లి సీతామహాలక్ష్మికి నివాసం ఉంటున్న చెందిన ఇళ్లు షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమైనట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను ఆత్మకమిటీ ఛైర్మన్ పైడిపాల సూరిబాబు, సర్పంచి సర్వసిద్ధి నూకరత్నం, వీఆర్వో రాజా పరిశీలించారు.

జూదరుల అరెస్టు

గండేపల్లి: నాయకంపల్లి గ్రామ శివారున జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.2,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

(c) eenadu

తారుస పడని పనులు

● సంక్రాంతి నాటికి కష్టమే

హల్వి-ఉరుకుంద రహదారికి 11 కి.మీ. పొడవునా మరమ్మతులు చేసేందుకు రూ.11 లక్షలు మంజూరవగా ఇటీవలే పనులు ప్రారంభమయ్యాయి.

కర్నూలు		నంద్యాల
	మొత్తం రహదారులు (కి.మీ)	
1,886.517		1,512.605
1,805.876	మరమ్మతులు చేయాల్సింది (కి.మీ)	599.52
616.31	ఇప్పటి వరకు పూర్తి చేసింది (కి.మీ)	505.92

సంక్రాంతి నాటికి రహదారుల రూపురేఖలు మారాలి.. ఆ దిశగా తక్షణం పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారుల ఆలస్యంగా మేల్కొనడంతో పనులు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి. జిల్లాలో మొత్తం 33 పనులకు రూ.107.86 కోట్ల నిధులతో 240.43 కి.మీల పొడవునా రహదారులకు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇప్పటివరకు పరిశీలిస్తే రెండే పూర్తయ్యాయి. 15 రహదారులు టెండర్ల దశలోనే ఉండిపోయాయి.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం ఎమ్మిగనూరు

● నాబార్డు కింద ఏడు రహదారులకు రూ.18.81 కోట్లు మంజూరవగా.. ఇందులో రెండు మాత్రమే పూర్తయ్యాయి. మరో రెండు నడుస్తున్నాయి.

● ఎండీఆర్ ప్లాన్ కింద ఐదు పనులకు రూ.12.90 కోట్లు విడుదలవగా.. ఒకటి మాత్రమే జరుగుతోంది. మూడు ప్రారంభానికి సిద్ధమవుతుండగా.. మరొకటి టెండరు దశలో ఉంది.

● ఎస్‌హెచ్ ప్లాన్ కింద ఏడు రహదారులకు రూ.18.50 కోట్లు మంజూరవగా.. మూడు పనులు ప్రారంభ దశలో, నాలుగు వివిధ దశల్లో ఉన్నాయి. ఎండీఆర్ అదనపు ప్లాన్ కింద నాలుగు పనులు, ఎస్‌హెచ్ అదనపు ప్లాన్ కింద మూడు, ఎండీఆర్ కింద మూడు, ఎస్‌హెచ్ పరిధిలో ఒకటి, ఎండీఆర్ కింద మూడు పనులు మంజూరవగా.. అన్నీ టెండర్ల దశలోనే ఉండిపోయాయి.

తూములో రూ.5 కోట్లు

● నీళ్లు అందక రైతుల ఇక్కట్లు
● గత వైకాపా హయాంలో పనులు

పందికోన జలాశయం సమీపంలో హంద్రీ కాల్వకు ఏర్పాటుచేసిన తూము

కర్షకుల మేలు చెప్పి గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు రూ.కోట్లు మింగారు. హంద్రీ కాల్వకు 'తూము' పేరుతో రూ.కోట్లు కొట్టేశారు. ఇటీవల కొందరు రైతులు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు, ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడుకు ఫిర్యాదు చేయడం చేశారు. పత్తికొండ మండలం పందికోన గ్రామం వద్ద హంద్రీనీవా కాల్వ నుంచి నాలుగు పైపులు ద్వారా గాజులదిన్నె జలాశయానికి సాగునీరు తరలించేవారు. ఇందుకు రూ.56 లక్షల వరకు వెచ్చించారు. పైపులు కింది స్థాయి(బెడ్ లెవల్) వరకు ఏర్పాటు చేయడంతో 500 క్యూసెక్కులు తరలించడానికి వీలుండేది. ఆ నీటిని పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల పరిధిలోని 24,372 ఎకరాలకు అందించేవారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పైపుల స్థానంలో తూము ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందుకు రూ.5.90 కోట్లు వెచ్చించారు. అయితే ఆ తూమును 386 క్యూసెక్కుల నీళ్లు వెళ్లేలా నిర్మించారు. తూములోంచి బయటకు వచ్చే నీరు వాగులు, వంకల్లోకి వెళ్లి అక్కడికి చేరడానికి 48 కి.మీ. దాటాలి.. ఆ క్రమంలో 125 క్యూసెక్కులే గాజులదిన్నె జలాశయంలోకి వెళ్తున్నాయి. దీంతో జలాశయం నిండడానికి సుదీర్ఘ సమయం పడుతోంది. సాగుకు పూర్తిగా నీళ్లు అందడం లేదు. నిధులు దండుకోవడానికే తూమును నిర్మించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

– ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

తుంగలో మాటేసిన మారీచ్‌లు

అనుమతి లేకుండానే తవ్వకాలు ● నది లోపలికి మట్టి దారి నిర్మాణం

నిత్యం 50 టిప్పర్లలో తరలింపు

నిఘా నేత్రం

నదిలో దారి నిర్మాణానికి ఎర్రమట్టిని తీసుకెళ్తున్న టిప్పర్లు

గుడికంబాలి వద్ద టిప్పరులో ఇసుకను నింపుతూ..

రీచ్ వరకు వాహనాలు వెళ్లేందుకు నిర్మిస్తున్న రహదారి

తుంగభద్ర నదిలోని ఐదు డీసిల్టింగ్ పాయింట్ల వద్ద 3.50 లక్షల టన్నుల ఇసుక నిల్వలున్నాయి.. నిత్యం 20-30 వేల మెట్రిక్ టన్నులు తవ్వి నిల్వ ఉంచుతున్నాం.. ఇక్కడ నుంచి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో ఇసుక డిపోలకు రవాణా చేస్తున్నాం.. వివిధ ప్రభుత్వ పనులు, ప్రైవేటు భవన నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నాం. కౌతాళం మండలంలోని గుడికంబాలి, నదిచాగి, మరళి రీచ్‌లకు పర్యావరణ అనుమతులు (ఈసీ) లేకపోవడంతో గత పది రోజుల నుంచి తవ్వకాలు జరగడం లేదు.

గనుల శాఖ అధికారుల వివరణ!!

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఏకంగా నదిలోకి మట్టి దారి వేసి ఇసుకను తోడేస్తున్నారు. ఈసీ అనుమతులు వచ్చేందుకు నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో గుట్టుచప్పుడు కాకుండా తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకు భారీ యంత్రాలు వినియోగిస్తున్నారు. టిప్పర్లలో పరిమితికి మించి అధిక లోడుతో తరలిస్తున్నారు.

– న్యూస్‌టుడే, నిఘా విభాగం

పర్యావరణ అనుమతులకు లేఖ

● తుంగభద్ర నదిలో గుడికంబాలి, నదిచాగి, మరళి రీచ్‌ల్లో 3.52 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు ఉన్నట్లు 2024లో గుర్తించారు. అందులో కొంత భాగం తవ్వుకోవడానికి పర్యావరణ అనుమతులొచ్చాయి. 1.69 లక్షల మెట్రిక్ టన్నులు తోడేశారు.

● ఆయా రీచ్‌ల పరిధిలో ఇంకా 1.83 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గుడికంబాలిలో ఒక యూనిట్ ఇసుక రూ.39, నదిచాగి, మరళి రీచ్‌ల్లో టన్ను ధర రూ.40గా నిర్ణయించారు. ఈ మూడు రీచ్‌ల్లో పర్యావరణ అనుమతుల నిమిత్తం మైనింగ్ అధికారులు జిల్లా పాలనాధికారుల ఆమోదంతో ప్రభుత్వానికి లేఖలు పంపారు.

● మరళి రీచ్ పూర్తిగా నీటిలో మునిగి ఉండగా.. మిగిలిన రెండు చోట్ల యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. నిత్యం 40-50 టిప్పర్లు వెళ్తున్నట్లు నదీతీర గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఒక్కో టిప్పరులో 20 టన్నుల వరకు తీసుకెళ్తున్నారు.. ఇలా రోజుకు 800-1,000 టన్నుల మేర తరలుతోంది. రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వేబ్రిడ్జిలు లేకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారింది.

● రీచ్‌ల నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం మండలాల్లో టిప్పర్ (20 టన్నులు) ఇసుక రూ.14 వేల నుంచి రూ.16 వేలకు విక్రయిస్తున్నారు. కోడుమూరు, పత్తికొండ, ఆస్పరి ప్రాంతాలకు రూ.17 వేల నుంచి రూ.18 వేలకు అమ్ముతున్నారు.

నెలగా తవ్వకాలు

● కౌతాళం మండల పరిధిలోని ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతులు రావాల్సి ఉంది. ఇవేవీ పట్టించుకోని కొందరు నెల రోజుల నుంచి తవ్వకాలు ప్రారంభించారు. నది లోపలికి టిప్పర్లు వెళ్లేందుకు ఏకంగా మట్టి రోడ్డు నిర్మిస్తున్నారు. గుడికంబాలి వద్ద కి.మీ. మేర రహదారి నిర్మాణం కొనసాగుతోంది. అందుకోసం మట్టిని టిప్పర్లలో నదిలోకి తీసుకెళ్తూ తిరిగొచ్చే క్రమంలో ఇసుక నింపుతున్నారు. నదిచాగి వద్ద ఇదే పరిస్థితి నెలకొంది.

ప్రాజెక్టులకు రూ.950 కోట్లు అవసరం

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి 2026-27 సంవత్సరానికిగాను రూ.950 కోట్లతో ప్రాథమిక బడ్జెట్ తయారైంది. కర్నూలులోని కార్యాలయంలో కర్నూలు సీఈ కె.కబీర్‌బాషా శుక్రవారం ఇంజినీర్లతో సమావేశమయ్యారు. అత్యవసర పనులకు ఎంత నిధులు అవసరమన్న అంశాలపై సమీక్షించారు. మరోసారి చర్చించిన తర్వాత ఆన్‌లైన్ ద్వారా ఈఎన్‌సీ కార్యాలయానికి నివేదికలు పంపనున్నారు.

శ్రీశైలం బడ్జెట్‌పై అభ్యంతరం

ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టులకు రూ.280 కోట్లు, భూసేకరణకు రూ.154 కోట్లు కేటాయించాలని ఇంజినీర్లు పేర్కొన్నారు. వెలుగోడు జలాశయం నిర్వహణకు రూ.18 కోట్లు, 42 కి.మీ వరకు కాలువ పెండింగ్ పనులకు రూ.220 కోట్లు అవసరమని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టుకు రూ.245 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్‌పై సీఈ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఏడాది రూ.40 కోట్లతో పనులు నిర్వహించాలని ఇంజినీర్లకు సూచించారు. పశ్చిమ ప్రాంతంలోని 68 చెరువుల ప్రాజెక్టు నిర్వహణకు రూ.3 కోట్లు అవసరమని నివేదించారు. వివిధ ప్రాజెక్టులకు సైతం ప్రతిపాదించారు.

– న్యూస్‌టుడే, కర్నూలు జలమండలి

బరిలో దిగితే గోల్ కొట్టాల్సిందే

హాకీ స్టిక్ పట్టుకొని బరిలో దిగితే.. క్రీడా వ్యూహాలతో ప్రత్యర్థుల ఆటకట్టిస్తాడు.. బోల్తా కొట్టిస్తూ గోల్స్ సాధిస్తాడు.. పట్టు సాధించి పతకాలు ఒడిసిపడుతూ ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. ఆదోని మండలం పాండవగల్లుకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి పి.శ్రీనివాసరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికార్జున, నర్సప్పల వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. హాకీలో లెఫ్ట్‌అవుట్ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. గత నెల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాడు. అండర్-17 హాకీ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడమే తన లక్ష్యమని చెబుతున్నాడు క్రీడాకారుడు శ్రీనివాసరెడ్డి. – న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు:

కంది రైతు కంట కన్నీళ్లు

సిండికేటైన వ్యాపారులు ● పట్టింపులేని అధికారులు



అధికారులను నిలదీస్తున్న రైతులు

మార్కెట్‌కు పోటెత్తిన కందుల దిగుబడులు

మద్దతు ధరతో కందులు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఊరించింది. చాలా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ఉన్న ప్రాంతాల్లో అంతంతమాత్రమే కొనుగోళ్లు సాగుతుండటంతో రైతులు మార్కెట్‌కు సరకును తరలిస్తున్నారు. ఇదే అవకాశంగా వ్యాపారులు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. తమ సమస్యను అధికారులకు విన్నవిస్తే గిట్టుబాటు కాకుంటే వెనక్కు తీసుకెళ్లండని సలహా ఇచ్చారు. సరకును ఇంటికి తీసుకెళ్లలేక.. తక్కువ ధరకు అమ్ముకోలేక అన్నదాతలు నరకయాతన అనుభవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

● కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం కందుల దిగుబడులు పోటెత్తాయి. కర్నూలు జిల్లాతోపాటు అనంతపురం జిల్లా నుంచి రైతులు సరకు తీసుకొచ్చారు. వరుసగా మూడు, నాలుగు రోజులు వస్తుండటంతో రైతులు సరకును భారీగా తీసుకొచ్చారు.

● 4,254 క్వింటాళ్ల దిగుబడులు రాగా క్వింటా కనిష్ఠ ధర రూ.2,000, మధ్యస్థ ధర రూ.6,789, గరిష్ఠ ధర రూ.7,300 పలికింది. మార్కెట్‌కు పెద్ద ఎత్తున దిగుబడులు రావడంతో వ్యాపారులు సిండికేటయ్యారు.

● క్వింటాపై రూ.300 నుంచి రూ.500 వరకు ధర తగ్గించి కొనుగోలు చేశారు. మధ్యస్థ ధర పేరుతో ఎక్కువగా క్వింటా రూ.3 వేలకు కొనుగోలు చేస్తున్నారు.

● వ్యాపారుల తీరును నిరసిస్తూ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేశారు. ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారి పరిశీలన చేయలేదు. వ్యాపారులకే మద్దతు పలికారు. నాణ్యత ప్రమాణాలు లేవని.. సరకు పచ్చిగా ఉందంటూ క్వింటా రూ.3,000, రూ.3,500కు కొనుగోలు చేయడం దారుణమని రైతులు మండిపడ్డారు.

● "మీకు నచ్చితే విక్రయించండి.. లేకుంటే వెనక్కు తీసుకెళ్లండి" అని మార్కెట్ కమిటీ అధికారులు తెగేసి చెప్పడంతో అన్నదాతలు బిత్తరపోయారు. అధికారులు వ్యాపారుల వైపు మాట్లాడటంతో అన్నదాతలు తీవ్రంగా మండిపడ్డారు.

కొర్రీలు పెట్టి ధరలో కోత

ప్రభుత్వ మద్దతు ధర రూ.8 వేలు ఉండగా.. మార్కెట్‌లో క్వింటా రూ.6,400కు కొనుగోలు చేయడం దారుణమని డోన్ మండలం కొత్తకోట గ్రామ రైతు డి.శాంత రాజు పేర్కొన్నారు. తమ పంటను క్వింటా రూ.6,300కు అడిగారని శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సరకు నాసిరకంగా ఉందంటూ క్వింటా రూ.3,200కు కొనుగోలు చేస్తున్నారని సురేష్ వాపోయారు.

బెదిరించి బేరసారాలు

నిందితుడి వద్ద రూ.లక్షల వసూలు ● పోలీసు శాఖలో చర్చనీయాంశం

కర్నూలులోని ఓ పోలీసుస్టేషన్‌కు చెందిన నలుగురు నేర పరిశోధన బృందం (క్రైం పార్టీ) పోలీసులు కాసులకు కక్కుర్తి పడ్డారు. బస్సులో ప్రయాణికులను మత్తులోకి పంపి దోచుకునే కేసుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ పాత నేరస్థుడు నిందితుడిగా ఉన్నాడు. గతంలో హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వచ్చే బస్సుల్లో ఇదే తరహా నేరాలు జరిగాయి. అతడే ఆయా నేరాలకు పాల్పడినట్లు భావించిన సదరు క్రైం పార్టీ పోలీసులు హైదరాబాద్‌లోని అతని ఇంటికెళ్లారు. ఆయా నేరాలకు తాను పాల్పడలేదని అతడు చెప్పినా వినకుండా వాహనంలో బలవంతంగా ఎక్కించుకుని కర్నూలుకు బయలుదేరారు. పలు కేసుల్లో నిందితుడిని చేస్తామంటూ బెదిరించి బేరసారాలకు దిగారు. చివరికి రూ.లక్షల్లో వసూలు చేసి అతడిని మార్గమధ్యలో వదిలేసి ఏమీ ఎరగనట్లు కర్నూలుకు వచ్చేశారు. – న్యూస్‌టుడే, కర్నూలు

ఆధారాలతో సహా ఫిర్యాదు

● చేయని నేరానికి బెదిరించి డబ్బులు తీసుకోవటంతో నేరస్థుడు జీర్ణించుకోలేకపోయాడు. తనకు పరిచయమున్న.. పలుకుబడి కలిగిన వ్యక్తిని సంప్రదించాడు.. ఆ వ్యక్తి హైదరాబాద్‌లో ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిని కలిసి జరిగిన విషయాన్ని వివరించారు. సదరు ఐపీఎస్ అధికారి నేరుగా జిల్లా పోలీసు ఉన్నతాధికారికి ఫోన్ చేసి మాట్లాడారు.

● తర్వాత బాధితుడు పలువురిని వెంటబెట్టుకొని కర్నూలు వచ్చి పోలీసు ఉన్నతాధికారిని కలిసి జరిగిన ఘటన వివరించి పలు ఆధారాలు సమర్పించాడు. దీంతో పోలీసు ఉన్నతాధికారి ఆగ్రహానికి లోనై ఆ నలుగురు పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరువు సమస్యగా భావించిన పోలీసు అధికారులు వ్యవహారం ఎలా తేల్చాలో తెలియక తర్జనభర్జన పడుతున్నారు.

అక్రమార్కులకు ప్రజాప్రతినిధి అండ

● డబ్బులు వసూలు చేసిన నలుగురు పోలీసులు తెలివిగా ఓ ప్రజాప్రతినిధిని కలిసి తమను వివాదం నుంచి బయటపడేయాలని విన్నవించుకున్నారు. సదరు ప్రజాప్రతినిధి సానుకూలంగా స్పందించి జిల్లా పోలీసు ఉన్నతాధికారికి ఫోన్ చేసి వారిపై చర్యలు తీసుకోకుండా బదిలీతో సరిపెట్టాలని సూచించినట్లు తెలిసింది. ఈ వ్యవహారం ఏమవుతుందోనని ఉత్కంఠ పోలీసుల్లో నెలకొంది. ఎప్పటి నుంచో పలు ఆరోపణలున్న సదరు నలుగురు పోలీసులు.. అధికారుల అండదండలతో నెట్టుకొస్తున్న తరుణంలో తాజా ఘటన సంచలనంగా మారింది.

● మహిళా పోలీసుస్టేషన్ ఎస్సై లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కిన ఉదంతం మరిచిపోకముందే మరో వివాదం వెలుగు చూడటంతో ఉన్నతాధికారులు తలలు పట్టుకున్నారు.

అధనపు వెలుగులు

అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనకు మంచి స్పందన లభించింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాది మంది దీనిని సద్వినియోగం చేసుకున్నారు. గతేడాది మార్చి 1వ తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు విద్యుత్తు శాఖ దరఖాస్తులు స్వీకరించింది. ప్రస్తుతం ఇంట్లో పెరిగిన విద్యుత్తు పరికరాల వినియోగానికి అనుగుణంగా జనం అదనపు లోడుకు మొత్తం చెల్లించారు.

● ఉమ్మడి జిల్లాలో 11,552 విద్యుత్తు సర్వీసులకు సంబంధించి క్రమబద్ధీకరణ దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 17,028 కిలోవాట్ల అదనపు లోడుకు రూ.1,94,81,650 మేర నగదు జమ చేశారు. సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్‌మెంటు ఛార్జీలన్నీ కలిపి మొత్తం రూ.2,45,90,650 వసూలైంది. ఒక్కో కిలోవాట్‌కు రూ.1,250 చొప్పున ఎంత అదనపు లోడు ఉన్నా క్రమబద్ధీకరణకు విద్యుత్తు శాఖ 50 శాతం రాయితీ అందించింది.

– న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

డివిజన్	సర్వీసులు	ఆదాయం (రూ.లలో)
కర్నూలు	1,288	60,97,600
ఆదోని	1,754	52,38,950
ఎమ్మిగనూరు	591	21,93,350
నంద్యాల	5,432	1,84,01,250
ఆత్మకూరు	733	24,01,250
డోన్	1,754	55,85,250

● అదనపు లోడు పెంపుతో విద్యుత్తు శాఖకు వచ్చిన ఆదాయంతో నియంత్రికల సామర్థ్యం పెంచేలా చర్యలు చేపట్టింది. లోవోల్టేజీ సమస్యలు లేకుండా నిరంతర సరఫరా అందిస్తోంది. సింగిల్ ఫేస్ లైన్లను త్రీఫేస్ లైన్లుగా సామర్థ్యం పెంచి పల్లెలకు సైతం నిరంతర విద్యుత్తు సరఫరా అందిస్తున్నారు.

బస్సెక్కాలంటే ఫీట్లు చేయాల్సిందే

ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండు

బస్సులో సీటు కోసం అవస్థలు

సంక్రాంతి నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. పండగ సమీపిస్తుండటంతో జనం సైతం తమ స్వప్రాంతాలకు పయనమయ్యారు. ఫలితంగా నగరంలోని ఆర్టీసీ బస్టాండు శుక్రవారం కిక్కిరిసిపోయింది. వేలాది మంది తరలిరావడంతో కనీసం కాలు పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. బస్సు సర్వీసులు ఎక్కువగా లేకపోవడంతో జనం ఇబ్బందులు పడ్డారు. బస్సు లోపలికి రాగానే సీట్ల కోసం కుస్తీ పడ్డారు. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు విన్నవిస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

సైబర్ నేరగాళ్ల మోసాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా సైబర్ నేరగాళ్లు పలు రకాలుగా మోసాలకు పాల్పడతారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ, డీఐజీ విక్రాంత్‌పాటిల్ సూచించారు. ఆన్‌లైన్ షాపింగ్, ఆకర్షణీయమైన ఆఫర్లు, బహుమతులు, ట్రావెల్ బుకింగ్‌లు, రీఛార్జిల పేరుతో మోసాలకు పాల్పడతారని.. తొందరపడి నమ్మవద్దన్నారు.

ప్రైవేటు దోపిడీ

● పండగ వేళ ప్రయాణికులపై బాదుడు

ఎక్కడి నుంచి ఎక్కడికి	ఆర్టీసీ ఛార్జీ	ప్రైవేటు బస్సుల్లో (నాన్ ఏసీ) ఛార్జీ
కర్నూలు-హైదరాబాద్	రూ.350	రూ.600
కర్నూలు-బెంగళూరు	రూ.600	రూ.950
కర్నూలు-విజయవాడ	రూ.555	రూ.850
నంద్యాల-హైదరాబాద్	రూ.470	రూ.750

సంక్రాంతి పండగ సమీపిస్తోంది. అన్ని ప్రాంతాల్లో పండగ వాతావరణం నెలకొంది. విద్యా సంస్థలకు ఇప్పుడే సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో స్వప్రాంతాలకు వెళ్లేందుకు జనం సిద్ధమయ్యారు. ఇదే అవకాశంగా ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు. బస్సు ఛార్జీలను అమాంతం పెంచేశారు.

మూడు, నాలుగింతల వసూలు

● ఉమ్మడి జిల్లా నుంచి ప్రతిరోజూ సుమారు ఐదు వేల మంది వరకు హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాలకు రాకపోకలు సాగిస్తుంటారు. పండగ సమయాల్లో 20 వేల మందికిపైగా ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు తమ స్వప్రాంతాలకు వచ్చి వెళ్తుంటారు. దీనిని అవకాశంగా చేసుకొని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు.

● బీఆర్ఎస్, ఇందు, కావేరి, కేఎస్సార్, మార్నింగ్ స్టార్ తదితర ప్రైవేటు (ట్రావెల్స్) బస్సులు కర్నూలు, నంద్యాల నుంచి ప్రధాన నగరాలకు రాత్రి వేళల్లో బస్సులు నడుస్తుంటాయి. వీటిల్లో ప్రతి రోజూ టికెట్ ఛార్జీల్లో రూ.100 నుంచి రూ.200 వరకు ధరల్లో మార్పు ఉంటుంది. పండగ సమయాల్లో సాధారణ ఛార్జీలకన్నా మూడు, నాలుగింతలు అధికంగా ఉంటుంది. తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఖరీదైన పరుగు

ఎమ్మిగనూరులోని చేనేత మైదానంలో శుక్రవారం జరిగిన బండ లాగుడు పోటీలు అలరించాయి. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌కు చెందిన వృషభాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటిని ఓ విశ్రాంత పోలీసు అధికారి తీసుకొచ్చారు. ఒకటి రూ.60 లక్షలు కొనగా, మరోదాన్ని రూ.30 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 'ఖరీదైన' పరుగును చూసేందుకు వేలాది మంది వచ్చారు.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి అన్ని కులాల అవివాహిత వధూవరులకు **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్** కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 10న), రేపు(ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

అమ్మ దర్శనం.. అలంకార వైభవం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస పూజల్లో భాగంగా అర్చకులు గోదాదేవి సన్నిధిలో తిరుప్పావై ప్రబంధంలోని పాశురాలను స్వామికి విన్నవించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ సీఏవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు.

నేత్రపర్వంగా పల్లకోత్సవం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నందవరం గ్రామ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అర్చకులు అమ్మవారికి నేత్రపర్వంగా పల్లకోత్సవం నిర్వహించారు. అందంగా అలంకరించిన పల్లకిలో ఉత్సవ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు, అర్చకులు

వైభవంగా భ్రమరాంబాదేవికి ఊయలసేవ

స్వామిఅమ్మవార్లకు ఊయలసేవ నిర్వహిస్తున్న ఈవో దంపతులు, అర్చకులు

శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీభ్రమరాంబాదేవికి వైభవంగా ఊయలసేవ జరిగింది. ఆలయ ప్రాంగణంలో విశేష పుష్పాలంకరణలతో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊయలపై కొలువుదీర్చారు. అర్చకులు స్వామిఅమ్మవార్లకు షోడశోపచార పూజలు నిర్వహించారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్ర నామార్చనలు జరిపారు. – న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

ఆసుపత్రిలో పడితే

ఎమ్మిగనూరు ప్రాంతీయ ఆసుపత్రి ప్రధాన మార్గంలోని గేటు విరిగిపోయింది. దీనికి మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారు. అంతేకాక దీనికున్న చిన్న గేటు తెరచి ఉంచడంతో ఆసుపత్రికి వచ్చిపోయే వారు అలాగే వెళ్తున్నారు. గత కొన్నాళ్లుగా ఇలాగే ఉండటంతో ఎప్పుడైనా పడిపోయే ప్రమాదం ఉంది. ఆసుపత్రికి మరో మార్గం ఉన్నా అది భవనానికి దూరంగా ఉండటంతో ఇక్కడి నుంచే వచ్చేస్తున్నారు. ప్రమాదం జరగక ముందే ఆసుపత్రి అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని న్యాయవాదులంతా శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో న్యాయవాదులంతా విధులకు గైర్హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు జారీ చేసిన 10/25 సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల కుటుంబ సభ్యులకు ఆరోగ్యబీమా చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పండగ ప్రయాణం.. భద్రంగా సాగుదాం

☛ 44వ జాతీయ రహదారిలో తస్మాత్ జాగ్రత్త

వెల్దుర్తి, డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవులు మొదలయ్యాయి.. సొంతూళ్లకు త్వరగా చేరుకోవాలనే ఉత్సాహంతో ప్రమాదాల బారిన పడుతుంటారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లే 44వ జాతీయ రహదారిపై రద్దీ పెరిగిపోయింది. రహదారి నిర్వహణ అధ్వానంగా ఉంటోంది. ఇటీవల బస్సు ప్రమాదంలో 19మంది సజీవదహనం కావడంతో రాత్రి ప్రయాణించాలంటే ఆందోళన చెందే పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల్లో అభద్రతా భావాన్ని పోగొట్టేందుకు అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

● జాతీయ రహదారి కర్నూలులోని పంచలింగాల వద్ద మొదలుకుని ప్యాపిలి మండలం వరకు 70కి.మీ. మేర విస్తరించింది. రోజూ పదివేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. సెలవుల్లో ఈ సంఖ్య అధికమైంది.

వెల్దుర్తి కూడలిలో అడ్డగోలుగా వెళ్తున్న వాహనాలు

కొత్త లేయర్ పనులు చేపట్టకుండా.. అతుకులతోనే సరిపెట్టారు

కళ్లకు నేరుగా లైటింగ్

ఉమ్మడి జిల్లాలోని 44వ జాతీయ రహదారి డివైడర్ మధ్యలో చెట్ల పెంపకం చేపట్టాలి. నిర్వహణ లేక గతంలో పెంచిన మొక్కలు ఎండిపోయాయి. వెల్దుర్తి, కర్నూలు, మదార్‌పురం, అమకతాడు, కంబాలపాడు, ప్యాపిలి ప్రాంతాల్లో డివైడర్ మధ్య చెట్లు కనిపించని దుస్థితి. రాత్రివేళల్లో వ్యతిరేక దిశలో వచ్చే వాహనాల లైటింగ్ మరోవైపు వెళ్తున్న వాహన చోదకులకు పడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

నిఘా, తనిఖీలు అవసరం

● కర్నూలులోని టోల్ ప్లాజా వద్ద అధికారులు వాహనాల తనిఖీ చేపట్టాలి. నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు చేపట్టడం, డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడంతో ప్రమాదాలు అరికట్టొచ్చు.

● డోన్ ప్రాంతంలోని ఓ దాబా వద్ద ప్రైవేటు బస్సులు భోజనం కోసం నిలుపుతారు. నెల క్రితం ఇక్కడ భోజనం కోసం బస్సు దిగిన ప్రయాణికుడి లగేజీని కొందరు ఎత్తుకెళ్లారు.

● జాతీయ రహదారి అధ్వానంగా ఉండటంతో గంటలో జరగాల్సిన ప్రయాణం గంటన్నర పడుతోంది.

● పోలీసు పెట్రోలింగ్ వాహనం నిత్యం జాతీయ రహదారిపై పహారా కాసేలా చర్యలు తీసుకోవాలి. అమకతాడు టోల్ ప్లాజా సమీపంలో నిఘా పెంచి, ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలి.

వేగ నియంత్రికలు గుర్తించక

● ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్లలో పోలీసులు వేగ నియంత్రికలు ఏర్పాటు చేశారు. వాటికి జీబ్రా లైన్స్ చెదిరిపోయాయి. ప్రయాణికులు వాటిని గుర్తించలేకపోతున్నారు. వేగంగా వెళ్తూ.. ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనకాల వస్తున్న వాహనాలు ఢీకొడుతున్నాయి. వెల్దుర్తి, డోన్, కంబాలపాడు, ప్యాపిలి కూడళ్లలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

● వర్షాలకు దెబ్బతిన్న చోట మరమ్మతులు చేపట్టి జాతీయ రహదారి సిబ్బంది చేతులు దులుపుకొన్నారు. గుత్తి పెట్రోలు బంకు, నాయకల్లు ఉపరితల వంతెన, వెల్దుర్తి సమీపంలోని మదార్‌పురం, అమకతాడు స్టేజీ, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లో అతుకుల రోడ్డు వేశారు. వాహన చోదకులు వాటిని తప్పించే క్రమంలో ఒక్కసారిగా వాహనాన్ని పక్కకు తిప్పుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో కొత్త లేయర్ పనులు చేపడితే ప్రమాదాలు నివారించవచ్చు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

బస్సు డ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతున్న రవాణా శాఖ ఉప కమిషనర్ శాంతకుమారి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల నుంచి ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయడం, నిబంధనలు అతిక్రమించడం చేస్తే చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ శాంతకుమారి హెచ్చరించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2026లో భాగంగా శుక్రవారం బి.తాండ్రపాడులోని ఉప రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో టూరిస్టు, కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ప్రతి బస్సులో 9281607002 నంబరును డిస్‌ప్లే చేయాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఎలాంటి పేలుడు పదార్థాలకు అనుమతి ఇవ్వవద్దన్నారు. కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు రవీంద్ర కుమార్, నాగరాజునాయక్, గణేష్‌బాబు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువంటే ప్రాణం.. సేవలతో న్యాయం

☛ జాతీయ లా యూనివర్సిటీల్లో సీట్లు పొందిన యువతులు

సమాజంలో సాంకేతికత దినదినాభివృద్ధి చెందుతుండడంతో ఎక్కువ మంది విద్యార్థులు కంప్యూటర్ విద్య కోసం ట్రిపుల్‌ఐటీ, జేఈఈ మెయిన్స్‌లో పోటీపడుతున్నారు. పలువురు విద్యార్థులు మాత్రం సమాజానికి సేవ చేయాలని, ప్రజలకు చట్టాలపై అవగాహన, న్యాయం అందించాలని, న్యాయవాద వృత్తిలో స్థిరపడాలనే ఉద్దేశంతో న్యాయ విద్యపై ఆసక్తి చూపుతున్నారు. దేశంలోని 26 జాతీయ లా యూనివర్సిటీల్లో ప్రవేశాల కోసం లక్ష మందికి పైగా పోటీ పడిన జాతీయ స్థాయి పరీక్షల్లో నంద్యాల జిల్లాకు చెందిన ఇద్దరు యువతులు యాపమాను విజయలక్ష్మి, పీవీ నిత్యలీలా సత్తా చాటారు. ఇటీవల నిర్వహించిన కామన్ లా అడ్మిషన్ టెస్ట్(క్లాట్)-2026లో పరీక్షల్లో మంచి ర్యాంకులు పొంది జాతీయ యూనివర్సిటీల్లో సీట్లు పొందారు. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఎడ్యుకేషన్ విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అభినందించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల వ్యవసాయం(పాణ్యం గ్రామీణం)

చట్టాలపై అవగాహన కల్పిస్తా

- యాపమాను విజయలక్ష్మి, గోరుకల్లు

పాణ్యం మండలం గోరుకల్లు గ్రామానికి చెందిన పెద్దస్వామి, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె యాపమాను విజయలక్ష్మి హైదరాబాద్‌లో ఇంటర్ ఎంఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. తండ్రి నంద్యాలలో అడ్వకేట్‌గా, తల్లి వీఆర్వోగా పని చేస్తున్నారు. ఎలాగైనా న్యాయవాద వృత్తిలో స్థిరపడాలని, జాతీయ లా యూనివర్సిటీలో స్థానం పొందాలన్న లక్ష్యంతో నిత్యం సాధన చేసింది. పట్టుదలతో చదివి క్లాట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకు 4808తోపాటు ఏపీలో ఉమెన్ కేటగిరీలో 31వ ర్యాంకు సాధించి రాష్ట్రంలో ఉన్న ఏకైక జాతీయ లా యూనివర్సిటీ విశాఖపట్నంలోని దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీలో సీటు సాధించింది. పేదలకు సేవ చేయాలని, ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు న్యాయమూర్తిగా వెళ్లాలన్న లక్ష్యంతో చదువుతున్నట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ఉన్నత ఉద్యోగం సాధించాలి

- పీవీ నిత్యలీలా, పాణ్యం

మండల కేంద్రం పాణ్యంకు చెందిన పీవీ గోపీకృష్ణ రావు, రాధ దంపతుల కుమార్తె పీవీ నిత్యలీలా హైదరాబాద్‌లోని ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఎంఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. తండ్రి గోపీకృష్ణారావు ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రధాన అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. న్యాయ విద్యపై ఆసక్తి ఉండడంతో దానిపై దృష్టి పెట్టింది. దేశంలో ఉన్న ప్రముఖ లా యూనివర్సిటీల్లో సీటు సాధించాలని లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ఇంటర్‌తోపాటు ప్రత్యేకంగా పుస్తకాలు చదివింది. ఫలితంగా క్లాట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకు 1,854 సాధించి సిమ్లాలోని జాతీయ లా యూనివర్సిటీలో సీటు పొందింది. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అంతర్జాతీయ చట్టాలపై పట్టు సాధించి కార్పొరేట్ స్థాయిలో ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో చదువుతున్నట్లు నిత్యలీలా పేర్కొన్నారు.

వివేకానంద ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి

బహుమతులు అందుకున్న విద్యార్థులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలని సెట్కూరు ముఖ్య కార్యనిర్వహణాధికారి డా.వేణుగోపాల్ అన్నారు. నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జిల్లా యువజన సంక్షేమ శాఖ(సెట్కూరు) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విద్యా, మేధా, ప్రతిభా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి డీఎస్పీ మహబూబ్‌బాషా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్నారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి మాట్లాడుతూ.. నైపుణ్యాభివృద్ధి, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో పోటీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ లీగల్ సర్వీస్ యూనిట్ సభ్యుడు రాయపాటి శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి రాధిక, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల కన్వీనర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నైపుణ్యం పోర్టల్‌లో నిర్దేశించిన లక్ష్యం మేరకు రిజిస్ట్రేషన్లు, ఏఐ ఇంటర్వ్యూలు పూర్తి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వివిధ అంశాలపై జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ప్రభుత్వం రూపొందించిన నైపుణ్యం పోర్టల్ ద్వారా 5 వేల రిజిస్ట్రేషన్లు, 5 వేల ఏఐ ఇంటర్వ్యూలు నిర్వహించాలని లక్ష్యం నిర్ణయించగా.. ఎంతవరకు సాధించారని ఆరా తీశారు. సంక్రాంతిలోపు లక్ష్యాలను సాధించాలని, ప్రతి నెలా నాలుగు ఉద్యోగ మేళాలు ఏర్పాటు చేయాలని, స్కిల్ హబ్‌ల ద్వారా నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

డీఐజీ చెంతకు విజయ డెయిరీ వివాదం

☛ పోలీసులపై మాజీ ప్రజాప్రతినిధుల ఫిర్యాదు

ఈనాడు, కర్నూలు: విజయ డెయిరీ వివాదం రోజుకో మలుపు తిరుగుతూ చివరికి డీఐజీ చెంతకు చేరింది. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు శుక్రవారం కర్నూలు వచ్చి డీఐజీ కోయ ప్రవీణ్‌ను కలిశారు. కొద్దిరోజులుగా విజయ డెయిరీ వద్ద జరుగుతున్న పరిణామాలను వివరించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే డెయిరీ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. డెయిరీ డైరెక్టర్లు, అధికారులపై నంద్యాల పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. విజయ డెయిరీ పాల సొసైటీ అధ్యక్ష ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు.

ఉత్తర్వులు అమలు కావడం లేదంటూ..

పాల సొసైటీల అధ్యక్షుల ఎన్నికలు, త్రిసభ్య కమిటీ విచారణల కారణంగా డెయిరీ వద్ద ఇటీవలికాలంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి తలెత్తుతోంది. దీంతో అక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు ముందుజాగ్రత్త చర్యగా పోలీసులను మోహరిస్తున్నారు. వివాదాస్పదమైన నిర్ణయాలు తీసుకుంటూ వివాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో విజయ డెయిరీకి చెందిన కొందరు డైరెక్టర్లను తాజాగా బైండోవర్ చేశారు. దీంతో డెయిరీ ఛైర్మన్ ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు డెయిరీలోకి వస్తే ముందుగా యాజమాన్యం అనుమతి తీసుకోవాలని తాము గతంలో హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకున్నా అవి అమలు కావడంలేదని విన్నవించారు. ప్రతివాదులుగా వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, రేంజి డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల ఎస్పీ సునీల్ షొరాణ్, నంద్యాల తాలూకా సీఐ ఈశ్వరయ్యను చూపారు. వారు ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

కొనసాగుతున్న ఉత్కంఠ

ముత్యాలపాడు పాల సొసైటీ అధ్యక్షుడిగా భూమా విఖ్యాత్‌రెడ్డి ఎన్నిక చెల్లదని చూపించాలని డెయిరీ యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలతో వివాదాలు రోజురోజుకు ముదురుతున్నాయి. విచారణ కమిటీ వేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. డెయిరీ యాజమాన్యం ఎత్తులు పారకపోవడంతో ఆ వివాదం ఎలా ముగుస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

ఆర్‌యూకు సంక్రాంతి సెలవులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయానికి సంక్రాంతి సెలవులు ప్రకటించినట్లు డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ సీవీ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌యూ క్యాంపస్‌కు 11 నుంచి 18వ తేదీ వరకు, ఆర్‌యూ పరిధిలో ఉన్న కళాశాలలకు 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయన్నారు. 19న తరగతులు పునః ప్రారంభం అవుతాయన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

పురుగుమందు (కీటక నియంత్రణ) పిచికారి చేసే వ్యక్తులు కావలెను. అనుభవం ఉన్నవారు & లేనివారు. Q: SSC. అడ్డకల్ ప్రాంతం. ✆ 96527 02424.

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

కర్నూలులో శ్రీ మల్లికార్జున ఫర్నిచర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ పాస్॥ అనుభవం, ఇంగ్లీషు మాట్లాడటం రావాలి. ✆ 98493 50328.

EDUCATION

కర్నూలులో ఇంట్లో వంట పనిచేయుటకు బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఉదయం 7 గం॥ నుండి రాత్రి 7 గం॥ వరకు ✆ 98493 50328.

COACHING CENTRES

DDU - GKY, Sunskills ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత హాస్టల్ వసతితో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ & GDA నందు శిక్షణ ఇవ్వబడును. అర్హత: ఇంటర్, Age:30 సం॥లోపు. ✆ 93478 38576, 94940 71664.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామపరిధిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్:99853 43829

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్ డ్ సాలరీ, నో టార్గెట్, సంప్ర: 63055 97809.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏపీ ఎన్‌జీజీవో జిల్లా కార్యవర్గం ఎన్నిక

సంఘం నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ కర్నూలు జిల్లా శాఖ నూతన కార్యవర్గానికి శుక్రవారం జిల్లా కోర్టు సమీపంలోని ఏపీ ఎన్‌జీవో హోమ్‌లో ఎన్నిక నిర్వహించారు. మొత్తం 17 మందితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి బి.శ్రీనివాసులు ప్రకటించారు. సహాయ ఎన్నికల అధికారిగా నిత్య పూజయ్య, ఎన్నికల పరిశీలకుడిగా వై.ప్రసాద్ యాదవ్ వ్యవహరించారు. సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా వి.జవహర్ లాల్ (పశుసంవర్ధకశాఖ), కార్యదర్శిగా ఎంసీ కాశన్న (వ్యవసాయ), కోశాధికారిగా ఎం.భాస్కర్ నాయుడు (ఇరిగేషన్)లు ఎన్నికయ్యారు. సహాధ్యక్షునిగా ఎ.ఈశ్వరయ్య (వైద్య, ఆరోగ్య), ఉపాధ్యక్షునిగా డి.సాంబశివారెడ్డి (ట్రెజరీ), ఎం.సురేష్ వర ప్రసాద్(వైద్య, ఆరోగ్య), కె.కృష్ణమోహన్ (వైద్య, ఆరోగ్య), సి.నాగేంద్ర (రెవెన్యూ), బి.కర్ణ (రిజిస్ట్రేషన్), ఉపాధ్యక్షునిగా అరుణ (వైద్య, ఆరోగ్య), కార్య నిర్వాహక కార్యదర్శిగా పి.రామకృష్ణారెడ్డి (ఏపీజీఎల్ఐ), సంయుక్త కార్యదర్శులుగా కేసీహెచ్ కృష్ణుడు (ఇరిగేషన్), ఆర్.వి.రమణ (ఆర్‌అండ్‌బీ), కేపీ సుధాకర్ (వెటర్నరీ), పి.సత్యనారాయణ రాజు (బీసీ వెల్ఫేర్), బి.నాగ కిశోర్ (వ్యవసాయ), సంయుక్త కార్యదర్శిగా కార్తీక్ లక్ష్మి (వెటర్నరీ) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సంఘ నాయకులు, ఉద్యోగులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరిరెడ్డి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

సిలిండర్ డెలివరీలో అదనపు వసూళ్లు చేయొద్దు

మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: గ్యాస్ సిలిండర్ల పంపిణీలో వినియోగదారుల నుంచి డెలివరీ బాయిస్ అదనంగా వసూలు చేయరాదని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం దీపం-2 పథకం అమలు, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌పై కలెక్టర్ డా.ఎ.సిరితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సిలిండర్ల డెలివరీపై రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో కర్నూలు జిల్లా వెనుకబడి ఉందన్నారు. నిబంధనల ప్రకారం 15 కిలోమీటర్లలోపే గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగాలని, ఒక వేళ అదనపు దూరం ఉంటే ఆ భారాన్ని డిస్ట్రిబ్యూటర్లే భరించాలన్నారు. చాలా మంది సిబ్బందికి గ్యాస్ ఏజెన్సీల డిస్ట్రిబ్యూటర్లు సరైన సమయంలో వేతనాలు ఇవ్వడం లేదని.. పలు లోపాలు ఉన్నాయన్నారు. వాటిన్నింటిని సరిచేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకం కింద ఇప్పటికే రూ.2,600 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. ప్రభుత్వం ఛార్జీలు చెల్లిస్తున్నప్పుడు గ్యాస్ ప్రజల నుంచి అదనంగా ఎందుకు వసూలు చేస్తున్నారని నిలదీశారు. కలెక్టర్ డా.ఎ.సిరి మాట్లాడుతూ.. ఈసారి ప్రభుత్వం తీసుకునే ఫీడ్ బ్యాక్‌లో కర్నూలు జిల్లా ర్యాంకు 5 లేదా 6లో ఉండాలన్నారు. జేసీ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ఈసారి సంతృప్త స్థాయి పెరగకపోతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డీఎస్‌వో రాజా రఘువీర్, సివిల్ సప్లయీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులు 11న

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర వశిష్ఠ ప్రాథమిక పాఠశాలలో ఈనెల 11న 'పిల్లల పెంపకం..తల్లిదండ్రుల పాత్ర' అంశంపై ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆపద్బాంధం సేవాసమితి, వశిష్ఠ పాఠశాల నిర్వాహకులు చొక్కా సునీల్, పక్కీరప్ప తెలిపారు.

రంగోత్సవ పోటీలకు దరఖాస్తులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి రంగోత్సవ పోటీలకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ ఆయూబ్ హుస్సైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19వ తేదీలోపు దరఖాస్తులను డిప్యూటీ డీఈవో కార్యాలయంలో అందజేయాలన్నారు. జిల్లా స్థాయిలో 21వ తేదీన పోటీలు ఉంటాయన్నారు. ఇక్కడ రాణించిన వారిని 23న జరిగే రాష్ట్ర స్థాయి రంగోత్సవ పోటీలకు వెళ్తారని తెలిపారు. వివరాలకు 88017 61409, 99854 42740 నంబర్లకు సంప్రదించాలన్నారు.

పోస్టులు 78.. దరఖాస్తులు 4,300

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న 78 బోధనేతర సిబ్బంది పోస్టులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. ఈ పోస్టుల కోసం మహిళా నిరుద్యోగులు సైతం పోటీ పడుతున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటివరకు 78 పోస్టులకు 4,300 దరఖాస్తులు వచ్చినట్లు సమగ్ర శిక్ష ఏపీసీ లోకరాజు తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో కూడా దరఖాస్తుల స్వీకరణ ఉంది. దరఖాస్తులు 6 వేలు దాటవచ్చనే అంచనాలో అధికారులు ఉన్నారు.

ఫుట్‌బాల్ విజేత ఎమ్మిగనూరు చేతూ ఎఫ్‌సీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: శ్రీనీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో దేశంలో వివిధ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారని, గెలుపు ఓటములను క్రీడాకారులు స్ఫూర్తితో తీసుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర బీవీ ఫుట్‌బాల్ పోటీలు వైఎఫ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ముగిశాయి. స్థానిక ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీవీ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణనాయుడు, తెదేపా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు ఉరుకుందయ్యశెట్టి, పట్టణ అధ్యక్షుడు మహేష్, పీఈటీలు అనీఫ్, శ్రీనివాసులు, రాజు, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

గోల్ కొడుతున్న క్రీడాకారుడు

చేతూ ఎఫ్‌సీ(చెన్నై) ఎమ్మిగనూరు జట్టుకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

విజేతలు ఇలా..

విజేత: చేతూ ఎఫ్‌సీ(చెన్నై) ఎమ్మిగనూరు: బహుమతి రూ.లక్ష

రన్నర్: బాపూజీ హుబ్లీ(కర్నాటక) రూ.50వేలు

తృతీయ బహుమతి: నైట్‌ఎఫ్‌సీ ఎమ్మిగనూరు రూ.30వేలు

నాల్గో బహుమతి: చెట్బూరు (తెలంగాణ) రూ.20వేలు

ఉత్తమ స్కోరర్: వినయ్ (నైట్‌ఎఫ్‌సీ)

గోల్స్: ప్రవీణ్ (చేతూ ఎఫ్‌సీ)

టీం : ఎమ్మిగనూరు బి-టీం

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

టెట్ నిబంధనతో అభద్రతాభావం

దేవనకొండ, న్యూస్‌టుడే: టెట్ పరీక్ష నిబంధనతో ఇన్ సర్వీసు ఉపాధ్యాయుల్లో అభద్రతాభావం నెలకొందని రాష్ట్ర ఆప్టా అధ్యక్షుడు కాకి ప్రకాశ్‌రావు పేర్కొన్నారు. మండలంలోని మాచాపురం గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి టెట్ మినహాయింపు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. నాయకులు శ్రీనివాసులు, సుధాకర్, రాజశేఖర్, దస్తగిరి, దస్తగిరి, చంద్రకళ, ప్రకాశ్, రాజా, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పండగకైనా భృతి ప్రకటించండి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు నాగరాజు, రమేశ్‌నాయుడు, వీరచంద్రయాదవ్ కోరారు. ఆదోని పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్నా తీరు బాధాకరమన్నారు. నాయకులు లోక్యనాయక్, రవి, భీమరాజు, సుభాన్ పాల్గొన్నారు.

తితిదే కల్యాణ మండపం స్థల పరిశీలన

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తిలో తితిదే కల్యాణ మండపం ఏర్పాటు కోసం స్థలాన్ని తితిదే డివిజనల్ ఏఈవో మనోహర్, తెదేపా నాయకులు సుబ్బరాయుడు, ఆలంకొండ నబి, జ్ఞానేశ్వర్‌గౌడ్, రమాకాంత్‌రెడ్డి, బలరాంగౌడ్ పరిశీలించారు. బ్రహ్మగుండం, నక్కలదిప్ప, 44వ జాతీయ రహదారిలోని రామస్వామి ఆలయ భూములను పరిశీలించారు. కార్యక్రమంలో డీటీ గురుస్వామిరెడ్డి, తెదేపా నాయకులు ఐజయ్య, బజారు, శీను, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

తుగ్గలి, న్యూస్‌టుడే: ?: గుత్తి- పత్తికొండ ప్రధాన రహదారిలో చెరువు తండా గ్రామం నుంచి జొన్నగిరి వరకు గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- ఆనంద్‌కుమార్, జొన్నగిరి**

✔: గుత్తి- పత్తికొండ ప్రధాన రహదారి బాగు చేసేందుకు రూ.5 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించాం. ఆ ప్రాంతంలో కూడా చేస్తాం.
- శివరుద్రకుమార్, డీఈ ఆర్‌అండ్‌బీ, పత్తికొండ

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని పండిత్ నెహ్రూ రహదారిలో బాబు ప్లాజా ముందు భాగంలో రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. **- చెన్నకేశవ, ఆదోని** ✔: త్వరలో గుంతలు పూడ్చి, సమస్య పరిష్కరిస్తాం. **- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం**

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: ముత్తుకూరు ఎస్సీ కాలనీలో మారెమ్మవ్వ దేవాలయం వద్ద దుర్వాసన వస్తోంది. పారిశుద్ధ్య పనులు చేయించాలి. **- హరి, ముత్తుకూరు**

✔: కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపడతాం.
- జంప్లానాయక్, పంచాయతీ కార్యదర్శి, ముత్తుకూరు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: హులేబీడు గ్రామం బీసీ కాలనీలో సీసీ రహదారి లేక చాలా అవస్థలు పడుతున్నాం. **- గోవిందు, హులేబీడు**

✔: గ్రామాల్లో సీసీ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ఏర్పాటు చేస్తాం. **- మద్దిలేటిస్వామి, ఎంపీడీవో, ఆలూరు**

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: గ్రామంలో ప్రధాన రహదారిలో మురుగు ప్రవహిస్తుండటంతో గుంతలు పడి అధ్వానంగా ఉంది. మురుగు రహదారిపైకి రాకుండా చర్యలు తీసుకోవాలి. **- వెంకటేష్, గురుమూర్తి, కారుమంచి**

✔: ప్రధాన రహదారిపైకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటాం. ఇందుకు గ్రామస్థులు సైతం సహకరించాలి. **- గీతావాణి, ఎంపీడీవో, ఆస్పరి**

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలోని పట్టణం, మండలంలోని గ్రామాల్లో రెండో శనివారం సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ విభాగం ఏడీఈ పురుషోత్తం శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు నిలిపివేస్తామన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉపకేంద్రం, లైన్లలో మరమ్మతుల నిర్వహణ కోసం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఏఈ రఫీక్ తెలిపారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ ఏఈ జంబన్న తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలోని అన్న క్యాంటీన్‌ను పురపాలక సంఘం కమిషనర్ కృష్ణ శుక్రవారం పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

దొంగలున్నారు.. జాగ్రత్త!

ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన తండ్రీకుమారులు రమేశ్, రఘు పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో రూ.5 లక్షలు నగదు డ్రా చేసుకొని, కారులో బయల్దేరారు. మరో రూ.50వేలు అవసరం కావడంతో రహదారి పక్కన కారు నిలిపి, దుకాణంలోకి వెళ్లొచ్చే లోపు.. గుర్తుతెలియని దొంగలు కారు అద్దాలు పగలగొట్టి నిమిషాల వ్యవధిలో కారులోని రూ.5 లక్షలు దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని డివిజన్ పరిధిలోని ఆదోని, ఆలూరు పట్టణాల్లోని ప్రధాన బ్యాంకుల వద్ద దొంగలు రెక్కీ నిర్వహించి, నగదు డ్రా చేసుకొని వెళ్తున్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని రూ.లక్షలు దోచేస్తున్నారు. మూడు నెలల వ్యవధిలోనే ఇలాంటి చోరీలు సుమారు నాలుగు ప్రాంతాల్లో జరిగాయి. ఈ నేపథ్యంలో బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకునే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అధికారులు చెబుతున్నారు.

ఈ జాగ్రత్తలు పాటించాలి మరి

◆ బ్యాంకులో పెద్దమొత్తంలో నగదు డిపాజిట్, డ్రా చేసేందుకు వెళ్లాల్సి వస్తే.. ఒకరిని తోడుగా తీసుకెళ్లాలి. ◆ బ్యాంకులో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సెక్యూరిటీ లేదా బ్యాంకు అధికారులకు.. లేదా పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించాలి. ◆ ముఖ్యంగా బ్యాంకు బయట దొంగలు మీ వాహనానికి అడ్డంగా మరో వాహనం పెట్టి.. మీకు దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి సమయంలో మీ వద్ద పెద్ద మొత్తంలో నగదు ఉంటే జాగ్రత్తగా పడాలి. ◆ మరికొందరు మీ డబ్బు కింద పడిందనో.. ఈ డబ్బు మీదేనా అనో చెప్పి మీ దృష్టి మళ్లిస్తే.. మీతో ఉన్న నగదు ఎత్తుకెళ్లేందుకు ఇదో ఎత్తుగడ అనే విషయం గుర్తించాలి. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

◆ వాహనాల్లో నగదును తీసుకెళ్లే సమయంలో అనవసరంగా వాహనాలు ఆపి.. అందులో నగదు ఉంచి వెళ్లడం వంటివి చేయరాదు.

◆ ఏమరపాటుగా ఉంటే.. నగదు ఎత్తుకెళ్తున్నారు
◆ అప్రమత్తతే డబ్బుకు రక్ష

ఏటీఎం కేంద్రం వద్ద

◆ ఏటీఎం కేంద్రంలోకి నగదు డ్రా చేసేందుకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల సాయం తీసుకోరాదు. బంధువునో.. మిత్రుడినో తెలిసిన వారినో తోడు తీసుకెళ్లాలి.

◆ డబ్బులు డ్రా చేసే సమయంలో ఎవరైనా కేంద్రంలోకి వస్తే వారు కోడ్ చూడకుండా జాగ్రత్తలు వహించాలి. అవసరమైతే మీరు బయటే ఉండమని చెప్పాలి.

◆ ఏటీఎం కేంద్రంలో కొందరు దొంగలు మీకు దృష్టి మళ్లించేందుకు యత్నిస్తూ.. మీ కార్డును మార్చేసి.. మీ కోడ్‌ను కనుగొనేందుకు యత్నిస్తుంటారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండండి. అవసరమైతే పోలీసులకు సమాచారం అందించాలి.

బాధితులకు న్యాయం చేస్తాం

- మల్రిపాటి హేమలత, డీఎస్పీ, ఆదోని

ఇలాంటి దోపిడీలకు పాల్పడిన వారి కోసం పోలీసు బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. దొంగలను త్వరగా పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ముఖ్యంగా ప్రజలు బ్యాంకులకు, ఏటీఎం కేంద్రాలకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలి. అధిక మొత్తంలో డబ్బు ఉంటే.. ఒకరిని తోడుగా తీసుకెళ్లాలి. ఏటీఎం కేంద్రాల వద్ద కూడా అప్రమత్తంగా ఉండాలి.

అధికారుల సలహాలు పాటించండి

దేవనకొండ, న్యూస్‌టుడే: రైతులు అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ శివనారాయణ, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాఘవేంద్ర సూచించారు. శుక్రవారం ఫాక్స్ కల్యాణ మండపంలో వేరుసెనగ, మొక్కజొన్న పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

హాలహర్వి, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నెట్టికంటమ్మ, ఎంపీడీవో వరలక్ష్మి ఆదేశించారు. ఎంపీడీవో సమావేశం మందిరంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు వివిధ అంశాలపై చర్చించారు. మండలంలోని జరుగుతున్న అన్ని పనులపై ఎంపీడీవో దృష్టి సారించాలని జడ్పీటీసీ లింగప్ప అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మద్దికెర గోశాలలో ఆవుల చోరీ

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద ఉన్న గోశాలలో గుర్తుతెలియని వ్యక్తులు రెండు ఆవులను తోలుకెళ్లారు. అర్ధరాత్రి సమయంలో ముగ్గురు యువకులు మాస్కులు ధరించి గోశాలలోకి వెళ్లారు. వారు రెండు ఆవులను పట్టుకెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. మాంసం కోసమే వీటిని కబేళాలకు తరలించి ఉంటారని ఆలయ, గోశాల నిర్వాహకులు విజయ్‌ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

పల్లె కబుర్లు

చిరుమానుదొడ్డి (ఆస్పరి), న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన బాధిత రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దారు రామేశ్వరరెడ్డి హామీనిచ్చారు. గ్రామానికి చెందిన 70 మంది రైతులు తమ పట్టా భూములు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ భూమిగా చూపిస్తున్నాయని న్యాయం చేయాలని కోరుతూ ఇటీవల కలెక్టర్‌ను కలిశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దారు శుక్రవారం స్థానిక రైతులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ భీమేష్, వీఆర్వో మాబు, గ్రామస్థులు సోమశేఖర్‌యాదవ్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మారెళ్ల(తుగ్గలి), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మారెళ్ల, ఉప్పర్లపల్లి సహకార సంఘాల ఛైర్మన్లు అప్పా వేణు, వైవీ ప్రభాకర్‌రెడ్డి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆయా సహకార సంఘాల సీఈవోలు మనోహర్ నాయుడు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రుణం తీసుకున్న రైతులకు ప్రమాద బీమా ఉండడం వల్ల ప్రయోజకరంగా ఉంటుందని ఏపీజీబీ కర్నూలు ప్రాంతీయ మేనేజర్ నవీన్‌కుమార్ అన్నారు. కృష్ణగిరిలోని ఏపీజీబీ శుక్రవారం ఆయన సందర్శించారు. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు బోయ సుంకన్న పాము కాటుతో చనిపోయాడు. బజాజ్ హెల్త్ స్కీమ్ కింద రూ.4.55 లక్షలు చెక్కును శుక్రవారం ఆయన బాధిత కుటుంబానికి అందజేశారు.

ఆగవెలి (కృష్ణగిరి), న్యూస్‌టుడే: ఆగవెలి గ్రామంలో వీఆర్ఏగా పనిచేసిన తలారి బోయ గిడ్డయ్య కొద్దిరోజుల కిందట చనిపోయారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగం పెద్ద కుమారుడైన తనకు ఇవ్వకుండా తన తమ్మునికి ఇచ్చారని శుక్రవారం ఆర్డీవో భరత్‌నాయక్ ఎదుట వాపోయాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తనకు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని పురుగు మందు డబ్బా బయటకు తీశారు. అక్కడున్న పోలీసులు ఆ డబ్బా లాక్కున్నారు.

హోసూరు, దూదేకొండ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసినట్లు ఎస్టీయూ సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ తెలిపారు. పత్తికొండ పట్టణంతోపాటు మండలంలోని దూదేకొండ, హోసూరు, పందికోన, పులికొండ తదితర గ్రామాల్లోని విద్యార్థులకు అందజేశామన్నారు. ఎస్టీయూ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, ఎంసీ సుంకన్న, నాగరాజు, చంద్రశేఖర్, మారుతి, వెంకటేశ్వర్లు, బలరాముడు, వెంకట్రామయ్య, కౌలుట్లయ్య, చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారన్నారు.

రహదారి పనులు.. తప్పని అవస్థలు

వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. హొళగుంద బస్టాండు నుంచి వాల్మీకి కూడలి వరకు సీసీ రహదారి పనులు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద, కర్ణాటక బస్సులు బళ్లారి మార్గంలోని సాయిబాబా ఆలయం ఎదుట నిలిపేస్తున్నారు. కోగిలతోట, సుళువాయి, ముద్దటమాగి గ్రామాలకు వెళ్లేవారు దిగువకాల్వ నుంచి చుట్టూ వెళ్లలేక, ద్విచక్రవాహనదారులు, ప్రజలు పనులు జరుగుతున్న దారిలోనే అవస్థలు పడుతూ సీసీ రహదారి అంచున రాకపోకలు సాగిస్తున్నారు. - న్యూస్‌టుడే, హొళగుంద

నల్లగుండ్ల దారిలో.. గుడ్లు తేలేయాల్సిందే

తుగ్గలి- మారెళ్ల గ్రామం నుంచి నల్లగుండ్ల గ్రామానికి వెళ్లే రహదారి దెబ్బతినడంతో వాహనదారులకు నరకం కనపడుతోంది. రెండు గ్రామాల మధ్య ఐదు కి.మీ. తారు చెదిరిపోయి, గుంతలుగా మారింది. భారీ వర్షాలకు రోడ్డు అంచులు కోతకు గురయ్యాయి. ఇటీవల పలు చోట్ల గుంతలకు ప్యాచ్‌లు వేసి వదిలేశారు. తుగ్గలి మండలంలోని పలు గ్రామాల నుంచి నల్లగుండ్ల మీదుగా దేవనకొండకు వెళ్లేందుకు ఇది దగ్గరి దారి. దీంతో వాహనదారుల రద్దీ అధికంగా ఉంటోంది. రహదారి మరమ్మతులకు నిధులు కేటాయించాలని ఇటీవల గ్రామానికి వచ్చిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబును గ్రామస్థులు కోరారు. - న్యూస్‌టుడే, తుగ్గలి

నిర్వహణకు నీళ్లొదిలారు

ఆస్పరి మండలంలోని నగరూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి ట్యాంకు నిర్వహణను గాలికొదిలేశారు. ఈ ట్యాంకు శుభ్రతకు 'నీళ్లొదిలారు'. చుట్టూ గడ్డి మొలిచి, పాకర పేరుకుపోయింది. అంతేకాదు ఓ దగ్గర రంధ్రం పడటంతో నీరు వృథా అవుతోంది. స్థానికంగా 500మంది నివాసం ఉంటున్నారు. గత రెండు నెలలుగా శుభ్రం చేయడం లేదు. శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆస్పరి

ప్రమాదం తప్పించేందుకు చర్యలు

ఆదోని పట్టణంలోని రైల్వేస్టేషన్ రహదారిలో మర్చంట్ క్లబ్ ముందు భాగంలోని మార్గబిలం, గ్రిల్‌కు పురపాలక ఇంజినీరింగ్ విభాగం వారు శుక్రవారం సిమెంట్ పనులు చేపట్టారు. వాహనదారుల అవస్థలపై ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన 'కాలచక్రం ఆగిపోతుంది' అనే శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఈ గోపినాథ్ సిబ్బంది చేత సిమెంట్ పనులు చేయించి రంధ్రాలు మూయించారు. రూ.20వేల వ్యయంతో సుమారు పది వేల మందికి ఇబ్బందులు తొలగించారు.
- న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

వేగం కన్నా.. ప్రాణం విలువైంది

ఆదోని విద్య, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులు చాలా మంది వాహనాలు వేగంగా నడుపుతుంటారని, ఇది చాలా ప్రమాదమని ఆదోని మోటర్ వెహికల్ అధికారిణి శిశిరదీప్తి అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదోని పట్టణంలోని భీమా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేంద్రబాబు, వైస్ ప్రిన్సిపల్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ శిశిరదీప్తి

రక్షకులు.. విద్యా దాతలు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎస్సై విద్యశ్రీ

గణేకల్లు(ఆదోని విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రణాళికబద్ధంగా కష్టపడి చదవి ఉత్తీర్ణత సాధించాలని పెద్దతుంబళం ఎస్సై విద్యశ్రీ అన్నారు. ఆదోని మండలం గణేకల్లు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మొదటిసారిగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పోలీసు స్టేషన్ తరపున ఆల్-ఇన్-వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు.

యువత అడుగులు.. వరించిన కొలువులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని డాక్టరు జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. సుమారు 390 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగ యువతకు మంత్రణం నిర్వహించి 227 మందిని ఎంపిక చేశారని కళాశాల కరస్పాండెంట్ కె.ఎస్.మురళీబాబు, ప్రిన్సిపల్ డాక్టరు స్వామినాథ్, జిల్లా అధికారి ఆనంద్‌రాజ్‌కుమార్ తెలిపారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో నిర్వాహకులు

వ్యసనాలకు బానిసలైతే.. భవిష్యత్తు బలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: యువత అభివృద్ధి పథంలో నడవాలి కానీ.. మత్తుకు, చెడు వ్యసనాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం అవుతుందని ఆదోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అర్చన అన్నారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మండల న్యాయ సేవాధికార

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి జి.అర్చన

సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం యువజన దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది హెచ్‌ఎం శివకుమార్‌శర్మ, బాలకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటలు.. సిరుల పంటలు

జూటూరు సమీపంలో నిండుగా ఉన్న నీటి కుంట

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఖరీఫ్ ముగిసిందంటే చాలు ఎక్కడా చుక్క నీరు కనిపించని పరిస్థితి. మూగజీవాలు సైతం కి.మీ. దూరంలో వాగులు, వంకలకు వెళ్తే తప్ప దాహం తీరదు. వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు తప్ప మిగతా వారు రబీ సాగు ఎరుగరు. కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన పత్తికొండ పరిసర గ్రామాల్లో సాగునీటి సంగతేమో గానీ.. తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్న రోజులవి. వేసవిలో నీటి కష్టాలు చెప్పనలవి కాదు. ఈ ప్రాంతంలో ఏటా నెలకొంటున్న కరవు పరిస్థితుల నుంచి అన్నదాతను గట్టెక్కించాలన్న సంకల్పంతో 2017-18 మధ్య కాలంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పల్లెజీవం పథకం పేరుతో భూ సంరక్షణకు శ్రీకారం చుట్టారు.

ఆ గ్రామాల్లో అత్యధికంగా..

వర్షాకాలంలో వృథాగా పోయే నీటికి అడ్డుకట్ట వేసి నీటిని ఒడిసిపట్టి సంరక్షించడం వల్ల భూగర్భజలాలు పెంచే లక్ష్యంతో చేపట్టిన పథకం సత్ఫలితాలనిస్తోంది. పత్తికొండ మండలంలోని నలకదొడ్డి, జూటూరు, దేవనబండ, చిన్నహుల్తి, ఆర్.మండగిరి, పెద్దహుల్తి, హోసూరు, పుచ్చకాయలమడ తదితర ప్రాంతాల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసి 200లకు పైగా పంట కుంటలు, నీటి కుంటలు తవ్వారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఇంటర్మీడియేట్ దశ ఎంతో కీలకమని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నాగభూషణ్‌రెడ్డి అన్నారు. కళాశాల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చదువుతోపాటు, ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా కళాశాల వేడుక

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మణికంఠుడికి గ్రామోత్సవం

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామంలో శుక్రవారం అయ్యస్వామి పూజలు వైభవంగా జరిగాయి. గణపతి, అయ్యప్పస్వామి, కుమారస్వామికి ప్రత్యేక పూజల అనంతరం అయ్యప్పస్వామి మాలధారులు ఇరుముడి ధరించి, గ్రామంలో ఊరేగింపుగా శబరిమల బయల్దేరారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు.

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. ఆలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు ముగింపు సందర్భంగా ఆమె

క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న వైకుంఠం జ్యోతి

మాట్లాడారు. తుదిపోరులో ఎస్వీలెవెన్స్, రాక్‌స్టార్స్ జట్లు తలపడ్డాయి. రాక్‌స్టార్స్ విజయం సాధించింది. విజేత జట్టుకు వైకుంఠం సాయి దినేష్ రూ.30వేల నగదుతో పాటు కప్పును, రన్నర్స్ జట్టుకు వైకుంఠం శ్రీరామ్ రూ.20వేలు నగదు, కప్పు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ బిల్లేకల్లు వెంకటేష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి.. సంతోషాల కాంతి

ఆదోని భాష్యం ఉన్నత పాఠశాలలో భోగి మంటలు వేస్తున్న చిన్నారులు

ఆదోని సెయింట్ ఆంథోని ఉన్నత పాఠశాలలో నగదు బహుమతులు అందుకున్న ముగ్గుల పోటీ విజేతలు

ఆదోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో ఆవోపా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వెల్దుర్తి: హరిదాసు వేషధారణలో చిన్నారి

విద్యాలయాలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో పలు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పలు సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు చేపట్టి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో అలరించారు. భోగి మంటలు, గొబ్బెమ్మల విశిష్టతను ప్రత్యక్షంగా వివరించారు. సంబరాల్లో భాగంగా పాఠశాలల వద్ద తల్లులు తమ పిల్లలపై భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. పాఠశాలల్లో సంప్రదాయాలు ఉట్టిపడ్డాయి.
- న్యూస్‌టుడే, బృందం

మద్దికెర: విద్యాసాయి పాఠశాలలో భోగి మంటల చుట్టూ కోలాటం ఆడుతున్న విద్యార్థినులు

తుగ్గలిలోని నోవీ పాఠశాల విద్యార్థుల వేషధారణ

తుగ్గలి: సాధన పాఠశాలలో చిన్నారుల కోలాటం

సొంతూరికి పయనం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వం శనివారం నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో వసతి గృహాలు, గురుకుల, కస్తూర్బా ఆదర్శ పాఠశాలల విద్యార్థులు సొంతూళ్లకు పయనమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచే వసతి గృహాలకు చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను తీసుకొని బస్టాండ్‌కు చేరారు. కొందరు ద్విచక్రవాహనాలపై తీసుకెళ్లారు. దూర ప్రాంత విద్యార్థులు

పత్తికొండ ఆర్టీసీ ప్రాంగణంలో ప్రయాణికుల రద్దీ

ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల కోసం పడిగాపులు కాశారు. విద్యార్థులతో పాటు రోజువారీ ప్రయాణికులు సైతం వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాండుకు రావటంతో బస్సు ప్రాంగణం నిండిపోయింది. ఆయా మార్గాల్లోని బస్సులు వచ్చినప్పుడల్లా విద్యార్థులు సీట్ల కోసం ప్రయాస పడ్డారు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

బండ లాగి.. విజేతగా నిలిచి

✦ ప్రథమ స్థానంలో ధర్మవరం సుబ్బారెడ్డి వృషభాలు

విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని చేనేత మైదానంలో శుక్రవారం నిర్వహించిన బండలాగుడు పోటీల్లో సీనియర్ సైజు విభాగంలో ఏపీసీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి వృషభాలు విజేతగా నిలిచాయి. పోటీల్లో బండను 3,900 అడుగులు లాగాయి. నంద్యాల జిల్లా ఎస్.కొత్తూరు చెందిన బీరం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి ఎద్దులు 3,805 అడుగులు లాగి రెండో స్థానం సాధించాయి. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన విశ్రాంత ఏఎస్పీ సుంకి సురేందర్‌రెడ్డి ఎద్దులు 3,792 అడుగులు లాగి మూడో స్థానంలో నిలిచాయి. కడప జిల్లా మైదుకూరుకు చెందిన కుర్రా వెంకటేష్‌యాదవ్ వృషభాలు 3,600అడుగులు లాగి నాల్గో స్థానం.. చౌటుపల్లికి చెందిన మార్తల చంద్రఓబుల్‌రెడ్డి వృషభాలు 3347అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి రూ.లక్ష, రూ.75వేలు, రూ.50వేలు, రూ.30వేలు, రూ.20వేల నగదు బహుమతి అందజేశారు. మొత్తం 84 జతల ఎద్దులు పోటీల్లో పాల్గొన్నాయి. పోటీలను తిలకించేందుకు అర లక్షకు పైగా ప్రజలు వచ్చారు. మహిళలు వేలాదిగా తరలిరావడం విశేషం. కార్యక్రమంలో చంద్రశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, మహేంద్ర, విరుపాక్షిరెడ్డి, సీనియర్ యాంకర్లు వేమారెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో1 జె.రామచంద్రుడు అన్నారు. కోడుమూరులో శుక్రవారం కేజీబీవీ పాఠశాల, వర్కూర్ గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో తనిఖీ చేశారు.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.8,834

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ ధర పెరిగింది. క్వింటా గరిష్ఠ ధర రూ.8,834 మధ్యస్థ ధర రూ.8,610 కనిష్ఠ ధర రూ.3,132లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.6,044 మధ్యస్థ ధర రూ.6,034 కనిష్ఠ ధర రూ.5,670 పలికింది. కందులు క్వింటా గరిష్ఠ ధర రూ.7,030కు కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574913

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: ?: పట్టణంలోని తూర్పు బీసీ కాలనీలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. దోమల బెడద ఎక్కువైంది. **-సుధాకర్, స్థానికుడు** ✓: సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండల కేంద్రం సిద్ధప్ప పాలెం కాలనీలో ఉన్న డ్రైనేజీ కాలువలో మురుగు స్థిరంగా నిలిచి రాత్రి సమయంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. **- ఉసేని, స్థానికుడు** ✓: కార్మికులను పంపించి డ్రైనేజీ కాలువలో మురుగు శుభ్రం చేయిస్తాం. **-రంగాస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి**

ఈ దారికి రాని అధికారులు!

పరిశీలన

● గుంతలు పడటంతో తీవ్ర ఇబ్బందులు

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), గోనెగండ్ల, సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులు దారుణంగా మారాయి. ప్రయాణానికి నరకప్రాయంగా మారాయి. దశాబ్దాలుగా అడుగు లోతు గుంతల రోడ్లలో తీవ్ర ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నాయి. రాత్రుల్లో ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాకాలంలో మడుగులను తలపిస్తున్నాయి. గ్రామీణ రహదారులకు నిధులు విడుదల చేసి మరమ్మతులు చేపట్టి రోడ్డు కష్టాలు తీర్చాలని గ్రామీణవాసులు కోరుతున్నారు. ప్రతిసారి అధికారులు, పాలకులకు విన్నవించినా పట్టించుకున్న దిక్కులేదని వాపోయారు.

అర గంట సమయం

సి.బెళగల్-పొలకల్లు గ్రామాల మధ్యలో గుంతలు పడిన రహదారి

సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్లు నుంచి సి.బెళగల్ మీదుగా కంబదహాల్ గ్రామాలకు వెళ్లే రహదారిలో గుంతలు ఏర్పడ్డాయి. ఇసుక టిప్పర్లు అధిక లోడుతో రాకపోకలు సాగిస్తుండటంతో దారి గుంతలమయంగా మారింది. కారణంగా 15 కిలోమీటర్ల దూరం ప్రయాణం అర గంట సమయం పడుతోంది. ఎమ్మిగనూరు-కర్నూలు మధ్య రోజు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి.

రోడ్లు ఛిద్రం.. ప్రయాణం కష్టం

గోనెగండ్ల మండలంలోని పిల్లిగుండ్ల-నెరుడుప్పల మధ్య రహదారి అడుగడునా గుంతలు పడింది. రోడ్డు పొడవు సుమారు 3కిమీ. ఈ రోడ్డు దేవనకొండ, గోనెగండ్ల మండలాల్లోని ఐదు గ్రామాల ప్రజలకు ఎంతో అత్యవసరం. రోడ్డు నిర్మించినప్పటి నుంచి ఇంతవరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. జలాశయం ఆనకట్ట పనుల్లో మట్టి లారీలు రాకపోకలు సాగించడంతో మరింత అధ్వానంగా మారింది. గుంతల్లో నిత్యం వెన్నునొప్పులు వస్తున్నాయని పిల్లిగుండ్ల, నెరుడుప్పల, బి.ఐరన్‌బండ తదితర గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

10 గ్రామాలకు..

కౌతాళం మండలంలోని గోతులదొడ్డి-కుంబళనూరు క్యాంపు మధ్య రహదారిలో కల్వర్టు వర్షాకాలంలో నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో అధికారులు మూడు సార్లు తాత్కాలికంగా కల్వర్టు ఏర్పాటు చేసినప్పటికీ వర్షపు నీటికి కొట్టుకుపోయింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ తాత్కాలిక కల్వర్టును ఆర్‌అండ్‌బీ అధికారులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దీనిపైనే రాకపోకలు సాగుతున్నాయి. ఈ మార్గంలో సుమారు 10 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో తాత్కాలిక కల్వర్టు తెగిపోతే 10 గ్రామాల ప్రజలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు ఇప్పటికైనా స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గోతులదొడ్డి-కుంబళనూరు క్యాంపు మధ్య కొట్టుకుపోయిన కల్వర్టు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఎమ్మిగనూరు గ్రామీణం, గోనెగండ్ల, గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రసన్నాంజనేయులు తెలిపారు. గోనెగండ్ల, కులుమాల, కైరవాడి, గంజహళ్లి, ఎర్రబాడు విద్యుత్తు ఉప కేంద్రా పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సుధాకర్‌రావు పేర్కొన్నారు. కోడుమూరు, సి.బెళగల్, గూడూరు మండలాల్లో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డిప్యూటీ ఈఈ జేసన్ తెలిపారు.

జనంబాటతో విద్యుత్తు సమస్యల పరిష్కారం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం కరెంటోళ్ల జనంబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మిగనూరు విద్యుత్తుశాఖ డీఈ విజయరాజు అన్నారు. శుక్రవారం వేముగోడులో కార్యక్రమాన్ని ఏఈ సుధాకర్‌రావు నిర్వహించారు. డీఈ మాట్లాడుతూ.. ఒక గ్రామంలో పర్యటించి గుర్తించిన సమస్యలు, పరిష్కారం ఫొటోలను యాప్‌లో అప్‌డేట్ చేస్తున్నట్లు వెల్లడించారు. తెదేపా నాయకుడు వెంకటసాయినాథ్, అంపన్న, సిబ్బంది మురళి, కాంతగౌడ్, భాస్కర్, రత్నం, రంగనాథ్,కృష్ణుడు జయానంద్, తదితరులు పాల్గొన్నారు.

వేముగోడులో నిర్వహించిన కార్యక్రమంలో డీఈ విజయరాజు

పెద్దకడబూరు పోలీస్ స్టేషన్‌కు జాతీయ పురస్కారం

అవార్డు అందుకొంటున్న పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా పెద్దకడబూరు పోలీస్ స్టేషన్‌కు జాతీయ స్థాయి అత్యుత్తమ పురస్కారం లభించింది. శుక్రవారం విజయవాడ మంగళగిరిలో రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా చేతుల మీదుగా కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, కోసిగి సీఐ మంజునాథ్, పెద్దకడబూరు ఎస్ఐ నింజన్‌రెడ్డి అవార్డును అందుకొన్నారు. పెద్దకడబూరు పోలీసులు నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు, తక్షణ పరిష్కారాలు, సీసీ కెమెరాల ఏర్పాటులో సమష్టి కృషితో పని చేయడం వల్ల ఈ అవార్డు దక్కిందని కోసిగి సీఐ మంజునాథ్ తెలిపారు. దేశంలో పది స్టేషన్లు ఈ అవార్డుకు ఎంపిక కాగా, రాష్ట్రంలో పెద్దకడబూరు పోలీస్‌స్టేషన్ ఎంపిక కావడం గర్వకారణమని ఎస్ఐ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు.

పోటీ పరీక్షలతో పెరగనున్న ప్రతిభ

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ సురేష్‌కుమార్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నైపుణ్యంతో పోటీ పరీక్షల్లో ప్రతిభ సాధించాలని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ సురేష్‌కుమార్ అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ పోటీలు విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు. ఏజిల్, ఆద్విత్‌కృష్ణ, చైతన్య ప్రియలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గిరి, కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

దీపం పథకం అమలుపై ఆరా

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని హనుమాపురం, పెద్దకడబూరు గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు పర్యటించారు. ఇక్కడ అమలు అవుతున్న దీపం-2 పథకాన్ని పరిశీలించారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా, ధరల్లో తేడాలు ఏమైనా ఉన్నాయా అంటూ లబ్ధిదారులను ఆరా తీశారు. అనంతరం కార్యక్రమంలో తహసీల్దారు గీతాప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను ఆరా తీస్తున్న గోవిందరావు

భోగి మంటలు.. రంగవల్లులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జూలకల్లు గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు

రంగవల్లులు తీర్చిదిద్దుతున్న ఆదర్శ పాఠశాల విద్యార్థినులు

పాఠశాల ఆవరణంలో ఉత్సాహంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం విద్యార్థులు భోగి మంటల చుట్టూ చేరి పండగ సంబరాన్ని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దిల్షాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జీప్లస్ త్రీ ఇళ్ల కింద నిర్మించిన గృహాల్లో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బీవీ ఆదేశించారు. శుక్రవారం శివన్ననగర్ కాలనీలో ఉన్న జీప్లస్‌త్రీ ఇళ్లను పరిశీలించారు. సంక్రాంతికి పేదలకు ఇళ్లు పంపిణీ చేసే విధంగా చూడాలన్నారు. పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, హౌసింగ్ పీడీ రమణారెడ్డి, డీఈ నీరజా, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు గుంతలో..తాగునీటి కుళాయి

మండల పరిధిలోని సంజీవపురం గ్రామంలో చర్చి ఎదుట మురుగునీటి మధ్యలో తాగునీటి మినీ ట్యాంకు ఉండడంతో నీటిని తెచ్చేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు మధ్య నీళ్లు పట్టుకొని తాగడంతో అనారోగ్యం బారినపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నందవరం

విధుల్లో నిర్లక్ష్యం.. ప్రజలకు ఇబ్బందులు

ఆరోగ్య ఉపకేంద్రాల్లో విధులు నిర్వహించే ఎంఎల్‌హెచ్‌పీలు కనీసం ఒక గంట కూడా కేంద్రాల తాళాలు తెరవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోసిగి మండలం పల్లెపాడు గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీ గిరి, దుద్ది గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీ రోహిత్ అనే ఇద్దరు స్థానిక ఉప కేంద్రాల్లో విధులు నిర్వహించకుండా కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో కాలక్షేపం చేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉండగా కనీసం కేంద్రాలు తాళాలు కూడా తెరవడం లేదని మండిపడుతున్నారు. -న్యూస్‌టుడే, కోసిగి

ఆదమరిస్తే అంతే సంగతులు

నిత్యం రద్దీగా ఉండే రహదారిలో కల్వర్టు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఎమ్మిగనూరు పట్టణంలోని లక్ష్మీపేటలో ఐదో లైన్‌లో కల్వర్టు పూర్తిగా శిథిలమైంది. దారిలో నడక, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. దీంతో ఆటోలు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రివేళ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

కాలు కదపాలంటే.. కష్టం

మండలంలోని బైలుప్పల గ్రామ పంచాయతీలో ఎస్సీ కాలనీ మురుగుకు నిలయంగా మారింది. ఏళ్ల తరబడి మురుగులో దుర్వాసన మధ్య జీవనం సాగిస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగిస్తూ అవస్థలు పడుతున్నారు. అపరిశుభ్ర పరిసరాల వల్ల రోగాల బారినపడుతున్నారు. మురుగు నివారణకు పలుమార్లు పాలకులు, అధికారులకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. కాలనీకి డ్రైనేజీతో కూడిన సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

505 మంది గర్భిణులకు స్కానింగ్

స్కానింగ్ కోసం వచ్చిన గర్భిణులు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కింద 505మంది గర్భిణులకు ఉచితంగా స్కానింగ్ పరీక్ష నిర్వహించారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని పలు గ్రామాలతో పాటు పట్టణంలోని గర్భిణులు ఉదయం 9గంటలకే ఆసుపత్రికి చేరుకున్నారు. సాయంత్రం వరకు గైనకాలజిస్టులు సుజిత, ఫాతిమాతో పాటు హిమబిందు స్కానింగ్ చేశారు. మార్నింగ్ ఫన్నీ ఫ్రెండ్స్ బృందం గర్భిణులకు ఉచితంగా భోజనాన్ని వడ్డించారు. సూపరింటెండెంట్ ఆదినాగేష్ గర్భిణులకు అసౌకర్యం కలగకుండా రెండు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేశారు.

ఉగాది నాటికి లక్ష్యం పూర్తి చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉగాది నాటికి పేదల గృహాలు పూర్తి చేయాలనే లక్ష్యంతో నిధులు విడుదల చేసిందని హౌసింగ్ పీడీ రమణారెడ్డి పేర్కొన్నారు. హౌసింగ్ అధికారులతో శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో సమావేశాన్ని నిర్వహించారు. పీడీ రమణారెడ్డి మాట్లాడుతూ పీఎంఏవై కింద ఎమ్మిగనూరు పట్టణానికి 712, గ్రామీణ ప్రాంతాలకు 456 ఇళ్లు మంజూరు చేశామన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీమఠంలో సినీ నటి అర్చన అయ్యర్

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం) న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీగురు రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు శంబాల సినీ హీరోయిన్ అర్చన అయ్యర్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం మంత్రాలయానికి వచ్చారు. ఆమె ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. మఠంలో తెదేపా నేతలు వరదరాజు, సురేష్‌నాయుడు స్వాగతం పలికారు.

దర్శనం చేసుకొని వస్తున్న సినీనటి అర్చన

సమస్యల పరిష్కారానికి కృషి

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దారు వెంకటేష్ నాయక్ పేర్కొన్నారు. చనుగొండ్ల గ్రామంలో శుక్రవారం గ్రామసభ సమావేశం నిర్వహించారు. పలువురు రైతులు వినతులు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో స్వర్ణ పల్లకోత్సవం

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం) న్యూస్‌టుడే: మంత్రాలయం శ్రీ గురురాఘవేంద్ర స్వామికి శుక్రవారం

స్వర్ణ పల్లకిలో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూల బృందావనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్వర్ణ పల్లకిలో రాఘవేంద్ర స్వామి (వెండి ప్రతిమ)బృందావనం ఊరేగించారు. భక్తులు తరలివచ్చి బృందావనాన్ని ఊరేగించారు.

ఇసుక అక్రమ రవాణాపై దాడులు

కోడుమూరు, న్యూస్‌టుడే: వర్కూరు గ్రామంలో అక్రమంగా హంద్రీనదిలో ఇసుక తవ్వకాలు జరిపి రవాణా చేస్తున్న ట్రాక్టర్లను ఎస్సై డీవై స్వామి పట్టుకున్నారు. దాడిలో పోలీసులు 5 ట్రాక్టర్లను గుర్తించగా 2 ట్రాక్టర్లు పట్టుబడ్డాయి. అనుమతి పత్రాలు లేని పొక్లెయినర్, 6 ద్విచక్రవాహనాలను కోడుమూరు స్టేషన్‌కు తరలించారు. సరైన పత్రాలు చూపి వాహనాలు తీసుకోవాలని, అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

రహదారి భద్రతపై అవగాహన అవసరం

కోసిగి, న్యూస్‌టుడే: విద్యార్థులను ప్రైవేటు బస్సుల్లో పాఠశాల, ఇంటికి తరలించే డ్రైవర్లు జాగ్రత్త వహించాలని ఆదోని ఆర్టీవో ఆవేష్ కుమార్ అన్నారు. కోసిగిలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

118.17 లీటర్ల మద్యం ధ్వంసం

కోసిగి, న్యూస్‌టుడే: కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణరెడ్డి అన్నారు. కోసిగి శివారులో ఆదోని రోడ్డు పక్కన శుక్రవారం ఎక్సైజ్ సీఐ భార్గవ్‌రెడ్డిల ఆధ్వర్యంలో అక్రమ మద్యం ధ్వంసం చేశారు. 32 అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 118.17 లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.66,120 ఉంటుందన్నారు.

ధ్వంసం చేస్తున్న రామకృష్ణారెడ్డి, భార్గవ్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

నందవరం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో వైద్య సేవల కోసం రూ.లక్షల ఖర్చు చేసుకున్న పేదలకు సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. 36 మందికి రూ.27.72లక్షల చెక్కులను పంపిణీ చేశారు. నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన పింజరి దస్తగిరికి రూ.35 వేల చెక్కును అందజేశారు.

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని, డైరీలను ఆవిష్కరించారు. మండల విద్యాధికారిణి శోభారాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ తెలిపారు. కైరవాడి, చిన్నమరివీడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో స్టడీ మెటీరియల్‌ను ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయించారు.

నందవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్నట్లు ఉపాధ్యాయులు రామకృష్ణరాజు, బసవరాజు తెలిపారు. శుక్రవారం నందవరం జడ్పీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.

కొత్తకోట(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తకోట గ్రామంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో కొత్తకోట ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రకృతి వ్యవసాయంపై పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. సీఎస్ఏ సిబ్బంది ఉదయ్, వీరేష్, వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం) న్యూస్‌టుడే: ఎల్ఐసీ బీమా పాలసీ ప్రజలకు ఎంతగానో భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రాలయంలో కడప డివిజన్ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సును నిర్వహించారు. మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ భీమయ్య పాల్గొన్నారు.

ఈర్లదిన్నె(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో వెలసిన ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం ఆయా పురోహితుడు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా జరిపారు.

కోడుమూరు గ్రామీణం: మెయిన్ బజారులో వెలసిన శ్రీనీలకంఠేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ మాలధారులు శివ, పార్వతులకు అభిషేకాలు చేశారు.

కొండాపురం(సి.బెళగల్): కొండాపురం గ్రామంలో 11 మంది శివమాలలు ధరించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోసిగి, న్యూస్‌టుడే: జూదం ఆడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేష్‌రెడ్డి అన్నారు. కోసిగిలోని బసవన్న కొండపై ఎస్సై రమేష్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఐదుగురిని పట్టుకొని రూ.7,480 నగదు స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లా కేంద్రంగా చేయాలని డాక్టర్ గణేష్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ సర్కిల్ దీక్షలో శుక్రవారం పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రభుత్వం భూమి ఉండడంతో పాటు జిల్లాకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉన్నాయని ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంగా చేయాలని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు చార్లెస్ డిమాండు చేశారు. సోమప్ప కూడలిలో శుక్రవారం దీక్షలో పాల్గొన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: స్థానిక రంగప్ప గట్టు సమీపంలో నివాసం ఉంటున్న బాలిక అదృశ్యమైందని తండ్రి శుక్రవారం కోసిగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ ర్యాలీ

కోడుమూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం సరికాదని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. కోడుమూరులో శుక్రవారం కోట్ల సర్కిల్ వద్ద నిరసన ర్యాలీ చేపట్టారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముడు గౌడు మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు.

పోరాటం కొనసాగిస్తాం

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని సహకార శాఖ ఉద్యోగులు అన్నారు. పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. వేతన సవరణ, మధ్యంతర భృతి, జీవో నంబరు 36 అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సహకార ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి మహేంద్ర, సొసైటీ సీఈవోలు శివకుమార్ రెడ్డి, ఖాజా హుస్సేన్, లక్ష్మన్న, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలు.. క్రీడల్లో మెరికలు

■ రాష్ట్రస్థాయిలో సత్తా చాటుతున్న వర్కూరు విద్యార్థులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ కూలీల బిడ్డలు క్రీడల్లో రాణిస్తున్నారు. తమ పిల్లలు కూడా కూలీలు కాకూడదని భావించిన తల్లిదండ్రులు బాగా చదివించడంతో పాటు క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేందుకు చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. పాఠశాల పీడీ రసూల్‌బీ ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ బాక్సింగ్, రగ్బీ, హ్యాండ్‌బాల్‌లో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. ఊరికి, బడికి పేరు తెస్తూ మట్టిలో మాణిక్యాలుగా నిలుస్తున్నారు.. వర్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు.

ఉద్యోగం సాధించటమే లక్ష్యం: అరుణ, 10వ తరగతి

అమ్మ, నాన్న రామేశ్వరీ, గోపాల్‌లు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. క్రీడలంటే ఎంతో ఇష్టం. దాంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తున్నాను. పాఠశాల క్రీడల సమాఖ్య గతేడాది నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయిలో పోటీల్లో బాక్సింగ్‌లో అండర్-17లో సత్తా చాటాను. ఉమ్మడి జిల్లాలో 1వ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాను. రాజమహేంద్రవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సెమీ ఫైనల్ వరకు వెళ్లి 3వ స్థానంలో నిలిచాను. భవిష్యత్తులో క్రీడా కోట కింద ఉద్యోగం సాధించటమే లక్ష్యం.

వెయిట్ లిఫ్టింగ్‌లో 3వ స్థానం
పల్లవి, 9వ తరగతి

నాన్న దస్తగిరి ఆటో నడుపుతారు. అమ్మ వీరేషమ్మ కూలీ పని చేస్తారు. మొదటి నుంచి వివిధ క్రీడల్లో రాణిస్తున్నా. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలులో నిర్వహించిన రగ్బీలో జిల్లాలో 1వ స్థానంలో నిలిచాం. రాష్ట్రస్థాయిలో గుంటూరులో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటాను. 3వ స్థానంలో నిలిచి పతకం, ప్రశంస పత్రం అందుకున్నా. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఉంది.

పోలీసు కొలువు సాధిస్తా
రుచిత, 8వ తరగతి



తల్లిదండ్రులు నాగరాజు, సుజాతలు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. బడి సెలవుల్లో అమ్మ, నాన్నలకు సహకరిస్తాను. ఏడాది నుంచి పాఠశాలలో ఆటలు నేర్పిస్తుండటంతో ఆసక్తి పెంచుకున్నా. కర్నూలు అసోసియేషన్ నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో అండర్-14లో సత్తా చాటాను. దాంతో రాష్ట్రస్థాయిలో కర్నూలులో జరిగిన పోటీల్లో జట్టు తరపున రాణించి ప్రశంస పత్రం, పతకం అందుకున్నా. భవిష్యత్తులో పోలీసు అవుతా.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

క్విజ్ పోటీలు.. విజ్ఞానానికి బాటలు

విజేతలతో ఉపాధ్యాయులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: క్విజ్ పోటీలు విజ్ఞానానికి బాటలు వేస్తాయని ఇన్‌ఛార్జి హెచ్ఎం సునీల్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు స్మారక పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. అనంతరం విజేతలైన షాకీర్, షాషావలి, మైమూన్‌లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: పోటీల్లో పాల్గొంటే అభ్యసన సామర్థ్యం పెరుగుతుందని ప్రిన్సిపల్ మంజుల పేర్కొన్నారు. నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోటీల్లో తరచూ పాల్గొంటే జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం విజేతలైన శివపూజిత, మేఘన, జస్వితలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామాజనేయులు, ఏవో పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

పోటీ పరీక్షలో విద్యార్థులు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే ?: నంద్యాల చెక్‌పోస్టు నుంచి జోహరాపురం వెళ్లే వంద అడుగుల రస్తాలో వీధి దీపాలు సరిగా వెలగడక రాత్రివేళల్లో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. వెంటనే మరమ్మతులు చేపట్టాలి. – ఉపేంద్ర, స్థానికుడు
?: అబ్బాస్‌నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ, కృష్ణానగర్‌లలో దోమల బెడద ఎక్కువై రాత్రిళ్లు నిద్ర కరవవుతోంది. వెంటనే దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలి. – స్థానికులు
?: సంతోష్ నగర్ కాలనీలో రోడ్లు గుంతలమయంగా మారాయి. – స్థానికులు
✔: ఆయా ప్రాంతాల్లో సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతాం. దోమల నివారణ చర్యలు చేపడతాం. – నగరపాలక అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408 ఓర్వకల్లు : 63004 66875

అక్రమార్కులకు సహకారం

☛ బాధితుల గోడు పట్టని అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నాలుగో తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ కాలనీలోని కొన్ని స్థలాలను పలువురు అక్రమార్కులు హస్తగతం చేసుకున్నారు. అర్హులకు కేటాయించకుండా బయటి వ్యక్తులకు అమ్మేసుకున్నారు. పెద్దఎత్తున నిధులు వెనకేసుకున్నారు. మరోవైపు అధికారులు సైతం విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

నాలుగో తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ కాలనీ

1980లో సంఘం ఏర్పాటు

1980లో కర్నూలు జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ ఏర్పాటైంది. ఈ సంఘానికి ప్రభుత్వం 80.20 ఎకరాలు కేటాయించింది. సంఘంలో రూ.25 సభ్యత్వ రుసుము, ప్లాట్ కొనుగోలుకు రూ.1,300 చెల్లించిన వారికి 5.50 సెంట్లు ఇవ్వాలని.. డిప్ ద్వారా ప్లాట్లు ఇవ్వాలని నిర్ణయించారు. 1980-1983లో పలువురు సభ్యులకు ప్లాట్ల పత్రాలు పంపిణీ చేశారు.

యథేచ్ఛగా అక్రమాలు

● నగరం సమీపంలో విలువైన స్థలాలు ఉన్నాయి. మరోవైపు ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల ప్లాట్లను కాపాడాల్సిన సంఘం పాలకమండలి తమ ఇష్టానుసారంగా ప్లాట్లను ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేసి రూ.కోట్లు ఆర్జించింది. తమ కుటుంబ సభ్యులు, బయటి వ్యక్తులు, సంఘంతో సంబంధాలు లేనివారికి ఇష్టమొచ్చినట్లు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించారు. ● మొదట 731 ప్లాట్లు కేటాయించగా.. ఆ తర్వాత స్థలాన్ని 2.75 సెంట్లకు కుదించి 1,462 ప్లాట్లుగా లేఅవుట్‌ను మార్పు చేశారు. ఇదికూడా చట్ట విరుద్ధంగానే జరిగిందని పలువురు వాపోతున్నారు.

పలుమార్లు విచారించినా..

● 1997లో అప్పటి మేనేజింగ్ కమిటీని రద్దు చేయాలని. . అక్రమంగా రిజిస్టర్ చేసిన 68 ప్లాట్ల సేల్ డీడ్స్ రద్దు చేయాలని ఆనాటి సహకార శాఖ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఐదేళ్లకోసారి సంఘ పాలకమండలి ఏర్పాటై ప్లాట్లను అనర్హులకు కట్టబెడుతూ వచ్చింది. 2000-25 మధ్యకాలంలో భారీ అక్రమాలు జరిగాయి. ● నాలుగో తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో 2013-14 మధ్యకాలంలో అప్పటి కలెక్టర్ సుదర్శన్‌రెడ్డి కమిటీతో విచారణ చేయించారు. జరిగిన అక్రమాలపై కమిటీ సభ్యులు నివేదించారు. ● గృహ నిర్మాణ సంఘంలో జరుగుతున్న అక్రమాలపై 2016-17లో నాలుగో విచారణ చేపట్టారు. 137 ప్లాట్లను అనర్హులకు కేటాయించారని, 160కి పైగా ప్లాట్లను అమ్మేసుకున్నారని నిగ్గు తేల్చారు. ● 2021-2024 మధ్య పనిచేసిన సంఘం సైతం సభ్యులకు న్యాయం జరగకుండా అడ్డుకుందని పలువురు విమర్శించారు. దీనిపై పలువురు సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సహకార అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 5వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించగా.. చివరికి శనివారం జరిపేలా చర్యలు చేపట్టారు. ● బదిలీపై వెళ్లిన ఓ అధికారి తెరవెనుక ఉండి అక్రమార్కులకు వంతపాడుతున్నారన్న విమర్శలున్నాయి.

రాష్ట్ర అబ్కారీశాఖ కమిషనర్ శ్రీధర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

నాటుసారా పునరావృతం కానివ్వద్దు

కర్నూలు నేరవిభాగం:నాటుసారా నిరోధించిన ప్రాంతాల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అబ్కారీశాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్ సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మతో కలిసి శుక్రవారం అనంతపురంలో పర్యటించగా ఆ శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు వారిని కలిశారు.

29, 30 తేదీల్లో విశాఖలో లోకాయుక్త ప్రత్యేక క్యాంపు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజలకు లోకాయుక్త సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం మహారాణిపేటలోని కృష్ణానగర్‌లో ఉన్న జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక లోకాయుక్త క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఉప లోకాయుక్త పి.రజని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంప్‌ను శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ''ఈ క్యాంప్‌లో పెండింగ్‌లో ఉన్న, కొనసాగుతున్న ఫిర్యాదుల విచారణ ఉంటుంది. ఉద్యోగుల దుష్ప్రవర్తన, అవినీతి, అధికార దుర్వినియోగం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలకు చెందిన ఫిర్యాదులు స్వీకరిస్తాం. లోకాయుక్తకు వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నాం'' అని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని డీసీసీ నూతన అధ్యక్షుడు క్రాంతినాయుడు పేర్కొన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు జిలాని అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ పటిష్ఠతకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బజారన్న, అనంతరత్నం, ఖాజా హుస్సైన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు ఎమ్మార్పీఎస్ స్ఫూర్తి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: అన్ని ఉద్యమాలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం స్ఫూర్తిగా నిలిచిందని మాజీ మంత్రి మూలింటి మారెప్ప అన్నారు. లక్ష్మీనగర్‌లో వార్డు ఇన్‌ఛార్జి విక్కి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కర్నూలులోని అన్ని డివిజన్లలో పోటీ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విజయ్, జిల్లా అధ్యక్షుడు భాస్కర్, పాములకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరికాదు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: పించనర్ల సంఘాలకు అన్ని క్లాస్‌లను ఎత్తివేయాలన్న ప్రభుత్వ నిర్ణయం అన్యాయమని ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మద్దిలేటి, భాస్కర్ పేర్కొన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నామన్నారు.

ధర్నాలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

కర్నూలు క్రీడలు: ఈ నెల 11 నుంచి 15 వరకు ఛత్తీస్‌ఘడ్‌లో జరగనున్న జాతీయస్థాయి అండర్-17 పోటీలకు లక్ష్మీపురంలోని రిడ్డి పాఠశాలకు చెందిన విద్యార్థి పి.జీవన్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల సీఈవో గోపీనాథ్, కో-సీఈవో సౌమ్య గోపీనాథ్‌లు శుక్రవారం అభినందించారు. పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్‌కమల్ పాల్గొన్నారు.


పోటీలకు ఎంపికైన క్రీడాకారుడితో పాఠశాల యాజమాన్యం

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

కర్నూలు విద్య: జీవితం ఉజ్వలంగా ఉండాలంటే క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆర్జేడీ సురేష్ పేర్కొన్నారు. నగరంలోని కేవీఆర్ మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని ప్రిన్సిపల్ లాలెప్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా అధ్యాపకులు ప్రణాళిక రచించుకోవాలని సూచించారు. విద్యార్థినులకు సమస్యలుంటే వెంటనే మహిళా అధ్యాపకుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహిళా పోలీసు స్టేషన్ సీఐ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ ప్రభు చరణ్, విశ్రాంత ప్రిన్సిపల్ చెన్నయ్య పాల్గొన్నారు.

విద్యార్థినుల కోలాటం

సంక్షిప్త సమాచారం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: గత నాలుగు రోజులుగా కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరుగుతున్న ఫొటోగ్రాఫర్స్ క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. తుది పోటీల్లో ఎమ్మిగనూరు జట్టు, కర్నూలుపై విజయం సాధించింది. గెలుపొందిన జట్లకు మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ ట్రోఫీలు అందజేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం కల్లూరు పరిధిలోని సూర్య నారాయణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు సుధాకరప్ప డిమాండ్ చేశారు.

కల్లూరు గ్రామీణ: జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు రక్త కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో డా. భాస్కర్ మాట్లాడుతూ.. రక్తకేంద్రాలు మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలన్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ: కార్మికుల అంకితభావం వల్ల నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ తెలిపారు. శుక్రవారం ఆయన కల్లూరు, ముజఫర్ నగర్, బళ్లారిచౌరస్తా, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని ఎస్‌బీఐ కూడలి సమీప కాలనీకి చెందిన ఓ వెండి వ్యాపారి అదృశ్యమయ్యారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఈయన గురువారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కనిపించకుండాపోయారు. ఫోన్‌లోనూ అందుబాటులో లేకుండా పోవటంతో అతని కుటుంబసభ్యులు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలలు జాతీయ వైద్య ప్రమాణాలు కలిగి ఉండే విధంగా చేసి ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రజారోగ్య సౌకర్యాలకు సంబంధించిన నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికేషన్ అంశంపై డీఎంఅండ్‌హెచ్‌వో, డీసీహెచ్ఎస్ తదితరులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా ఆసుపత్రుల్లో ప్రమాణాలు పాటించే చర్యలు ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులను, మరమ్మతులు జరుగుతున్న వాటిని వెంటనే పూర్తి చేసి సర్టిఫికేట్ పొందేందుకు అనుకూలంగా పనులు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఎస్ఈలు, డీపీవోలను ఫోన్ ద్వారా ఆదేశించారు. సమావేశంలో డీఎం అండ్‌హెచ్‌వో డా.భాస్కర్, డీసీహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, డీఐవో డా.ఉమా, జిల్లా క్వాలిటీ అధికారి ముర్తుజావలి, క్వాలిటీ మేనేజ్‌మెంట్ డా.రూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తేయాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: రెడ్ బుక్ పాలనలో ప్రజాస్వామ్య హక్కులను హరించడం సిగ్గు చేటని పలు విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ నాయకులపై పెట్టిన రౌడీషీట్లు, కడపలో మరికొందరు ప్రజా సంఘాల నాయకులు పెట్టిన పీడీ యాక్ట్ ఎత్తివేయాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద యువజన సంఘాల ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. ఉరితాళ్లు మెడలో వేసుకొని నల్ల జెండాలు, చేతికి సంకెళ్లు వేసుకొని నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, వైకాపా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, రెడ్డిపోగు ప్రశాంత్, పీడీఎస్‌యూ నాయకులు రమణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మెడకు ఉరితాళ్లు వేసుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

బయోమెట్రిక్ తప్పనిసరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. శుక్రవారం ఆమె ఎంపీడీవోలు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. పింఛన్లు, రెవెన్యూ, హాజరు, సేవల నాణ్యత తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతం తక్కువగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రోడ్ల పైకి పశువులను వదిలితే కఠిన చర్యలు

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో జంతువులను వదిలి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ హెచ్చరించారు. శుక్రవారం ముజఫర్‌నగర్ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న పశువులను గుర్తించి సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశానికి తరలించారు. 30 మంది పశు యజమానులకు రూ.500 చొప్పున జరిమానా విధించారు. అనంతరం గార్గేయపురం సమీపంలో చేపడుతున్న డాగ్ షెల్టర్ పనులు, బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

పది ఉత్తీర్ణతకు కృషి చేయండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: పది పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని డీఈవో సుధాకర్ పేర్కొన్నారు. ఎస్టీయూ రూపొందించిన పదో తరగతి అభ్యసన సామగ్రిని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. స్టడీ మెటీరియల్ ప్రతి విద్యార్థికి అందజేసి చదువుకొనేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జనార్దన్, రాష్ట్ర సహాధ్యక్షుడు గోకారి తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: అయ్యప్పభక్తుల శరణుఘోషతో మణికంఠుడి ఆలయం మార్మోగింది. ఈ నెల 15న శబరిమలలో 'మకర జ్యోతి' ఉత్సవానికి బయలుదేరే వందలాది స్వాములకు వీడ్కోలు పలికేందుకు బంధువులు, మిత్రులతో సందడిగా మారింది. మండలం రోజులు పూర్తికావడంతో నగరంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వామి మాలధారులు ఇరుముళ్లు కట్టుకుని వాహనాల్లో బయలుదేరారు. అలాగే స్థానిక పాతబస్తీ లలితాపీఠంలో శుక్రవారం రాత్రి రేపల్లె వేడుకలు నిర్వహించారు. గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమస్యలు విలీనం.. అభివృద్ధి శూన్యం

☛ పన్నులు చెల్లిస్తున్నా సమకూరని వసతులు ☛ ఇబ్బందులు పడుతున్న జనం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కల్లూరు కాలనీలు, విలీన గ్రామాల్లో వసతులు కానరావడం లేదు. మౌలిక సదుపాయాలు లేక జనం అల్లాడుతున్నారు. కర్నూలు నగరపాలికకు ఏటా రూ. కోట్లలో పన్నులు చెల్లిస్తున్నా సౌకర్యాలను మాత్రం కల్పించడం లేదు. విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ చిత్రం విలీన గ్రామం లక్ష్మీపురానికి వెళ్లే దారి. జాతీయ రహదారి నుంచి ఈ గ్రామానికి వెళ్లేందుకు సుమారు రెండున్నర కి.మీ ఉంటుంది. గత ఐదేళ్లుగా రోడ్డు ఛిద్రంగా మారింది. దీంతో కంకర వేసి చేతులు దులుపుకొన్నారు. దుమ్ము విపరీతంగా పైకి లేస్తోంది. దీంతో రాకపోకల సమయంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఇక్కడ కనిపిస్తున్న దారి కల్లూరు పట్టణం 19వ వార్డు సోమిశెట్టినగర్ సమీపంలోనిది. రోడ్డు నిర్మాణానికి కంకర వేసి వదిలేశారు. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. సీసీ రోడ్డు నిర్మించాలని అధికారులకు విన్నవించినా స్పందన లేదంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

ఇప్పటికీ మట్టి రోడ్లే..

కల్లూరు పట్టణ పరిధిలో 16 వార్డులు, సుమారు 3 లక్షలకు పైగా జనాభా ఉంది. రోజు రోజుకు కాలనీలు విస్తరిస్తున్నాయి. పెరుగుతున్న జనాభాకు తగ్గట్లుగా వసతులు సమకూరడం లేదు. నగరానికి కూత వేటు దూరంలో ఉండే కాలనీల్లో ఇంకా మట్టిరోడ్లే ఉన్నాయి. చిన్నపాటి వర్షానికి సైతం దారులన్నీ బురదమయమవుతున్నాయి. కల్లూరు పట్టణ పరిధి నుంచి నగరపాలికకు వివిధ రకాల పన్నుల రూపంలో దాదాపు రూ.45 కోట్ల వరకు చెల్లిస్తున్నా అధికారులు మాత్రం సౌకర్యాలను కల్పించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

■ విలీన గ్రామాలు లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడు, దూపాడులలో 60 వేలకు పైగా జనాభా ఉన్నా అప్పటి గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు, కాలువలే ఉన్నాయి. నగరపాలికలోకి విలీనమైతే తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆశించిన జనానికి నిరాశే మిగులుతోంది.

■ కోడుమూరు ప్రాంతంలో స్టాంటన్‌పురం, మునగాలపాడు, మామిదాలపాడు, మాసమసీదు, ఎల్.పేట గ్రామాలు నగరపాలికలోకి విలీనం చేశారు. ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధి మాత్రం ముందుకు సాగడం లేదు.

వేలం వాయిదా ప్రకటన

మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.89/2023 in O.P.No.477/2007

1.బి.ఎల్లయ్య, Died by his L.Rs.
2.బి.సునీత, వయస్సు 49 సం.లు, భర్త లేట్ బి.ఎల్లయ్య, గోరుకల్లు గ్రామం, పాణ్యం మండలం, నంద్యాల జిల్లా. ...D.Hr.
-Vs-
The Special Deputy Collector, L.A. & Reh.(SSP), Kurnool. ...J.Dr.

పై అమలు అర్జీ నందు కోర్టు వారి ఉత్తర్వు మేరకు పై అమలు అర్జీ షెడ్యూలు దాఖలా చరాస్తులు క్రింద షెడ్యూలులో కనబరచినవి. 27-01-2026వ తేదీన పై కోర్టులో వేలం వేయుటకు నిర్ణయించబడినది. కనుక ఆసక్తి గలవారు హాజరై కోర్టు వేలమునందు పాల్గొనవచ్చును.

Schedule

S.No.	Item's Name	No.	D.Hr. Value	Court Ameena Value
1	Innova Crysta bearing No. AP39NB0972	1	Rs.9,00,000-00	Rs.12,00,000-00
2	Computers with Printers	4	Rs.1,00,000-00	Rs.2,00,000-00
	Total		Rs.10,00,000-00	Rs.14,00,000-00

పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు వాయిదా: 27-01-2026
Yapamanu Pedda Swamy
D.Hr. పరం అడ్వొకేట్, నంద్యాల
సెల్: 94924 04743

యూనియన్ బ్యాంక్ Union 34వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్‌నగర్, కర్నూలు.
ఖాతాదారుల సేవలో 33 వసంతాలు పూర్తిచేసుకుని నేడు 34వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభతరుణంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీ డి.రమేష్ నాయుడు గారికి, బ్యాంక్ సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
EZEE LOANS
Finance services
All Govt Bank & Non Banking Finance Corporation Services
M.మధు సుధాకర్ (DSA)
Opp: Hanuman Temple, Union Bank, AshokNagar, Kurnool
Cell: 96664 66052, 94407 14143.

Union Bank 34వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్ నగర్, కర్నూలు.
ఖాతాదారుల సేవలో 33 వసంతాలు పూర్తిచేసుకొని నేడు 34వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభతరుణంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీ డి.రమేష్ నాయుడు గారికి, బ్యాంక్ సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
Prop. K.వెంకటేశ్వర్లు
M/s. SRI KRISHNA SEEDS
Sy No. 239/1, Industrial Estate, Kallur, Kurnool.

Union Bank 34వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్‌నగర్, కర్నూలు.
ఖాతాదారుల సేవలో 33 వసంతాలు పూర్తిచేసుకొని నేడు 34వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభతరుణంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీ డి.రమేష్ నాయుడు గారికి, బ్యాంక్ సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ప్రొ॥ B.S.N REDDY
REDDY ALUMINIUM Traders & FABRICATORS House of Alluminium, Hardware & Plywood # 1&2, Municipal High School, Shopping Complex, Near Kotla Circle, Kurnool. 94402 90293.
REDDY ALUMINIUMS UPVC INDUSTRIES (House of UPVC Windows & Doors) # 76/97-30-4, Shed # 4 Nagendra Nagar, Kurnool. 93812 72838.

Union Bank 34వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్ నగర్, కర్నూలు.
ఖాతాదారుల సేవలో 33 వసంతాలు పూర్తిచేసుకొని నేడు 34వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభతరుణంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీ డి.రమేష్ నాయుడు గారికి, బ్యాంక్ సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...
Prop. M.వెంకటరావు
Sahaja Crop Sciences Private Limited, కర్నూలు

Union Bank 34వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్‌నగర్, కర్నూలు
ఖాతాదారుల సేవలో 33 వసంతాలు పూర్తి చేసుకొని నేడు 34వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభతరుణంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీ డి.రమేష్ నాయుడు గారికి, బ్యాంక్ సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
TATA POWER SOLAROOF
Rs.78,000/- ప్రభుత్వ సబ్సిడీ అందుబాటులో ఉంది. తక్కువ ధర EMI తో
కర్నూలు, నంద్యాల జిల్లాలకు TATA POWER SOLAROOF కు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీ వారు మాత్రమే
POWER YOUR HOME WITH THE SUN
TATA Power SolarRooftop Union Bank of India
Switch to Solar. Power Your Life.
Subsidy Benefits: 1 kW - ₹30,000 2 kW - ₹60,000 3 kW & Above - ₹78,000
KEERTHI SOLAR POWER AGENCIES
Head Office: Vegetable Market Godown No.4, Near RTC Bus-Stand, Kurnool, A.P.
Cell: 81062 23228, 94401 55473.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సంక్రాంతి ముందస్తు సంబరాలు అదరహో!

జిల్లాలోని విద్యాలయాల్లో శుక్రవారం సంక్రాంతి ముందస్తు సంబరాలు సందడిగా సాగాయి. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అంతటా కోలాహలం నెలకొంది. పామూరు శిశు మందిర్‌లోని వేడుకలను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, పామూరు

మెరుగైన సేవలకు రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలందించేందుకే రెవెన్యూ వ్యవస్థలో ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం ప్రకాశం, మార్కాపురం జిల్లాల రెవెన్యూశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జేసీ వద్ద ఉన్న అధికారాలను ఆర్డీవో, తహసీల్దార్లకు బదలాయించినట్లు తెలిపారు. భూముల మ్యుటేషన్, ఆన్‌లైన్, సర్వే వంటి విషయాల్లో ప్రతి మండల పనితీరును క్షుణ్ణంగా సమీక్షించనున్నట్లు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులపై ఉందన్నారు. 22(ఏ) భూముల జాబితాలో చేర్పులు, తొలగింపులకు ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు పాటించాలన్నారు. సమావేశంలో జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, కందుకూరు ఉపకలెక్టర్ హిమవంశీ, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌ఛార్జి ఉపకలెక్టర్ శివ రామిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, పక్కన జేసీ గోపాలకృష్ణ, ఉపకలెక్టర్ హిమవంశీ

వడివడిగా కలెక్టరేట్‌కు రూపు!

జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే 15 శాఖల వరకు అధికారులు బాధ్యతలు చేపట్టగా, అందుబాటులో భవనాలున్నచోట జిల్లా కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. మరోవైపు పట్టణ శివారు సుంకేసుల పునరావాస కాలనీలో కలెక్టరేట్ రూపుదిద్దుకుంటోంది. ఈనెలాఖరుకు పూర్తిస్థాయిలో కార్యకలాపాలు సాగించే విధంగా శరవేగంగా పనులు సాగుతున్నాయి.

–ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం

మార్కాపురం కలెక్టరేట్‌లో జరుగుతున్న భవన నిర్మాణ పనులు

◗ కలెక్టర్, జేసీ, డీఆర్వో, అనుబంధ కార్యాలయాల ఏర్పాటు

◗ ఈనెలాఖరు నాటికి పూర్తిచేయడమే లక్ష్యంగా కార్యాచరణ

కొత్త జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు బోర్డులకు పరిమితం చేయకుండా పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కలెక్టరేట్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించింది. పునరావాస కాలనీలో ప్రభుత్వ పాఠశాల నిమిత్తం నిర్మించిన మూడు భవనాలను కలెక్టరేట్ నిమిత్తం తీసుకున్నారు. దీనిలో ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న భవనం పైఅంతస్తులో కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం నిర్మిస్తున్నారు. దిగువన సంయుక్త కలెక్టర్ కార్యాలయం, సందర్శకులు వేచి ఉండే గది నిర్మిస్తున్నారు. మరో భవనంలో కింది అంతస్తులో ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించి పీజీఆర్ఎస్ హాలు, పైభాగాన డీఆర్వో కార్యాలయం రూపుదిద్దుకుంటున్నాయి. ఈ పనులు చాలా వరకు పూర్తికావొచ్చాయి. మూడో భవనంలో కలెక్టరేట్‌కు అనుబంధంగా ప్రజాసంబంధాలు, పౌరసరఫరాలశాఖ తదితర శాఖలు ఏర్పాటు చేస్తున్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో మట్టిని సరి చేసి అంతర్గత రహదారులు నిర్మించనున్నారు. జిల్లా కేంద్రంలో కార్యాలయాల ఏర్పాటు విషయమై కలెక్టర్ రాజాబాబు, డీఆర్వో ఓబులేసు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశాలిస్తున్నారు. కలెక్టరేట్‌లో జరుగుతున్న పనులను జేసీ గోపాలకృష్ణ పరిశీలించి సూచనలిచ్చారు.

అన్ని శాఖల పనులు ముమ్మరం

తర్లుపాడు రోడ్డు నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన రహదారిని నిర్మించారు. విద్యుత్తు శాఖ సిబ్బంది ప్రధాన లైను వేస్తున్నారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు నీటి ట్యాంకులు వినియోగంలోకి తీసుకొస్తున్నారు. కలెక్టరేట్‌కు వచ్చేవారికి షెడ్లు, మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది. రానున్న పది రోజుల్లో పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి పేర్కొన్నారు.

చేరుకోవాలంటే వ్యయప్రయాసలు

జిల్లా ప్రజలు కలెక్టరేట్‌కు చేరుకోవడం వ్యయప్రయాసగా మారింది. మార్కాపురం బస్టాండు నుంచి అక్కడకు చేరుకునేందుకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆటోల్లో వెళ్లాల్సి వస్తోంది. దీంతో రానుపోను ఆటోకు రూ.200 అడుగుతున్నారు. పట్టణం నుంచి అయిదు కిలోమీటర్ల దూరం ఉండడం, తర్లుపాడు రోడ్డు నుంచి లోపలకు పోవాలంటే మార్గం లేక ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు దృష్టిసారించి ఆ మార్గంలో వెళ్లే బస్సులను కలెక్టరేట్‌కు వెళ్లి వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటే సామాన్య ప్రజలకు కలెక్టరేట్ అందుబాటులో ఉంటుంది.

అమృతమూర్తికి అశ్రునివాళి

విజయ షుగర్ హాస్పిటల్ అధినేత భారతజ్యోతి మరియు మదర్‌థెరిస్సా అవార్డు గ్రహీత డా॥ మలినేని శ్రీనివాసరావు గారు తేది: 08-01-2026 గురువారం స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త.. హృదయాలతో

కీ॥శే॥ డా॥ మలినేని శ్రీనివాసరావు గారు
MBBS

జననం : 21-9-1946
మరణం: 08-01-2026

ఇట్లు మీ..
కుటుంబసభ్యులు
ఒంగోలు

తేది: 10-01-2026 శనివారం మధ్యాహ్నం ఒంగోలు ఆర్.టి.సి బస్టాండ్ వెనుక గల మహాప్రస్థానం నందు అంత్యక్రియలు జరుగును. కావున తెలియపరచడమైనది.

సంక్రాంతి పండగకు ప్రత్యేక బస్సు సర్వీసులు

మార్కాపురం, అంజయ్యరోడ్డు(ఒంగోలు), న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రకాశం, మార్కాపురం జిల్లాల పరిధిలోని అన్ని ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి ఆర్ఎం సత్యనారాయణ తెలిపారు. మార్కాపురం ఆర్టీసీ డిపోలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. సాధారణ ఛార్జీలతోనే బస్సులు నడపనున్నామని, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 350 బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌కు 100, బెంగళూరుకు 25, చెన్నైకు 25, విజయవాడకు 150 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ నెల 10 నుంచి 13 వరకు, తిరిగి 16 నుంచి 18వ తేదీ వరకు ప్రత్యేక బస్సు సర్వీసులుంటాయన్నారు

టెట్ ఫలితాల విడుదల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు నిర్వహించిన అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. గతేడాది డిసెంబరు 10 నుంచి 21వ తేదీ వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 8 కేంద్రాల్లో పరీక్షలు జరగ్గా 11 వేల మంది పరీక్ష రాశారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది ఫలితాలు విడుదల చేశారు. జిల్లాలో 39.27 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

శరవేగంగా ధాన్యం కొనుగోలు!

◗ జిల్లాలో 15 వేల టన్నుల సేకరణ లక్ష్యం ◗ రైతులకు రూ.9.5 కోట్ల చెల్లింపులు

న్యూస్‌టుడే, మార్కాపురం

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. మొత్తం 15 వేల టన్నులు సేకరించాలని పౌరసరఫరాలశాఖ లక్ష్యంగా నిర్దేశించింది. గత నెలలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించగా ఇప్పటివరకు 706 మంది రైతుల నుంచి 4,781 టన్నులు కొనుగోలు చేశారు. ఈ మేరకు రైతులకు రూ.11.23 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.9.5 కోట్లు జమ చేశారు. మిగిలినవారికి మరో నాలుగు రోజుల్లో జమ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా 48 గంటల్లోనే వారి ఖాతాలకు నగదు జమ చేస్తున్నారు. మార్చి నెలాఖరు వరకు కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంటాయని చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులతో కలిసి మార్కాపురం ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి తనిఖీ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

9 కేంద్రాల నుంచి సేకరణ

జిల్లాలో త్రిపురాంతకం మండలం విశ్వనాథపురం, కంకణాలపల్లి, త్రిపురాంతకం, పాత అన్నసముద్రం, ఎండూరివారిపాలెం, దూపాడు, నర్సింగ పురంతోపాటు పుల్లలచెరువు మండలం మానేపల్లి, ఇసుక త్రిపురవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. 100 కిలోల బస్తా మొదటి రకం రూ.2,389, సాధారణ రకం రూ.2,369, 75 కిలోల బస్తా మొదటి రకం రూ.1,740 కాగా, సాధారణ రకం రూ.1,725 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

48 గంటల్లో నగదు జమ

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను 48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ మేనేజరు వరలక్ష్మి తెలిపారు. మొత్తం 15 వేల టన్నుల ధాన్యం సేకరణ మార్చినాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

TRIUMPH
FOR THE RIDE

NOW HIRING
For its showroom at Ongole

SALES

Branch Manager (1)
Experience in high-end motorcycle business
Showroom Executive (2)
Experience in high-end motorcycle business
Marketing Executives (2)
Exp. in automobiles with good communication skills
Front Office Executive-F (1)
Graduate with fluency in English

SERVICE

Works Manager (1)
Diploma/BTech with automobile Experience
Service Advisor (1)
Diploma, min. 2 years exp. in Automobile Industry.
Spares Incharge (1)
Diploma/BTech with automobile Experience
Technicians (2) & Helpers (2)
Minimum experience in relevant field.
Cashier (1)
Minimum experience in relevant field.

WALK-IN INTERVIEW on 11th January 2026
Send your resume to ceo.bajajvizag@varungroup.com

TRIUMPH ONGOLE
for details call : ✆ 73375 72424, 73375 42424

VISIT OUR EXCLUSIVE STORES NOW!
Ongole: 7799984209 | Giddaluru: 9908177396
For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

రిటైనింగ్ గోడ నిర్మాణ పనులు

వెలిగొండకు వెలుగులు

◗ శరవేగంగా ఫీడరు కాలువ ఆధునికీకరణ పనులు

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన ఫీడరు కాలువ ఆధునికీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తొలి దశ పనులు జూన్ చివరి నాటికి పూర్తిచేసి కృష్ణా జలాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. ఆ దిశగా ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులు అడుగులేస్తున్నారు. కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు అందించే 21.8 కిలోమీటర్ల ఫీడరు కాలువను 15 ఏళ్ల కిందట నిర్మించారు. ఈ కాలువ చిన్నపాటి వరద నీటికే గండ్లు పడి శిథిలావస్థకు చేరింది. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో వరద నీటితో కరకట్ట కోతకు గురై సొరంగాల్లోకి వెళ్లడంతో లైనింగ్ పనులకు ఆటంకం ఏర్పడింది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఫీడరు కాలువ ఆధునికీకరణకు రూ.456 కోట్లు మంజూరు చేసింది. పనులకు భూమిపూజ చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 7వ తేదీన రావాల్సి ఉండగా పర్యటన వాయిదా పడింది. నిర్దేశిత గడువు సమీపిస్తుండడంతో 5.3 కిలోమీటర్ల కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణంతోపాటు 23.8 కిలోమీటర్ల కాలువ లైనింగ్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

పలు గ్రామాల పరిధిలో పనులు: గంటవానిపల్లె సమీపంలో కాలువ 6.5 కిలోమీటరు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టారు. మట్టి నాణ్యతను పరిశీలించి పునాది కోసం ఐదు నుంచి ఆరు అడుగుల లోతున గుంత తీశారు. అక్కడి నుంచి కాంక్రీట్‌తో పునాది పనులు చేపట్టారు. ఆ ప్రదేశంలో రెండు కిలోమీటర్ల వరకు రిటైలింగ్ వాల్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన పనులు చేస్తున్నారు. కడపరాజుపల్లె సమీపంలో 1.30 కిలోమీటర్లు, కటకాని పల్లె సమీపంలో 2 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. 23.8 కిలోమీటర్ల కాలువ అడుగు భాగంలో 23 మీటర్ల వెడల్పు, లోపలి భాగంలో ఇరువైపులా 7 మీటర్ల చొప్పున లైనింగ్ పనులు చేపట్టనున్నారు.

ప్రకాశం జిల్లా: విష్ణుప్రియ టివిఎస్, ఒంగోలు: 7799121619 | ఎలైట్ టివిఎస్, ఒంగోలు: 7095559009 | పవిత్ర సాయి టివిఎస్, మార్కపూర్: 9440355913 | శ్రీ సాయి శ్రీనివాస టివిఎస్, గిద్దలూరు: 9394893246 | సుస్మిత టివిఎస్, మేదరమెట్ల: 9632301264 | రాణి టివిఎస్, సింగరాయకొండ: 8341785467 | జెఆర్ఆర్ టివిఎస్, కంభం: 7330996544 | తిరుమల సాయి టివిఎస్, దోర్నాల: 9010800500 | శ్రీ బాలాజీ టివిఎస్. పామూరు 9966643264 | వాసవి టివిఎస్, కనిగిరి: 9059723608 | సుగుణ టి.ఎస్, దర్శి 95336225588 | శ్రీ వారాహి టివిఎస్, కందుకూరు: 9010402532 | బాపట్ల జిల్లా: విష్ణు ప్రియ టివిఎస్, చీరాల: 6281023626 | శివ ప్రియ ఆటోమోటివ్స్, అద్దంకి: 9985130799 | గాయత్రి మోటార్స్, ఇంకొల్లు 9573272099 | ఎ & ఎ ఆటోమోటివ్స్, మార్టూరు: 9704663217 | సయ్యద్ మోటార్స్ బాపట్ల: 9701309789 | పవన్ ఆటోమోటివ్స్, రేపల్లె: 9885709107 | విజయ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, చెరుకుపల్లి: 9346128595 | పవన్ మోటార్స్, కొల్లూరు: 9866709107.

(c) eenadu

నైతికత.. సాధిస్తేనే సార్థకత!

న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నైతిక విలువలు, పర్యావరణం సబ్జెక్టులకు సంబంధించి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ఉత్తీర్ణత సాధిస్తేనే మిగతా పరీక్షలకు అర్హత సాధిస్తారు. ఇప్పటి వరకు పాసు మార్కులు తెచ్చుకొని మమా అనిపించే పరిస్థితి కొనసాగేది. భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నతికి ఉపయోగపడే వీటిని కట్టుదిట్టంగా నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయ్యాయి.

సామాజిక బాధ్యత పెంపే లక్ష్యం..

విద్యార్థుల్లో లోపిస్తున్న నైతిక విలువలు, మానవత్వం, పెద్దలపై గౌరవ మర్యాదలతో పాటు, సామాజిక బాధ్యతలను పెంపొందించడమే ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం. విద్యార్థులకు ఫిబ్రవరి నెలాఖరున ప్రధాన పరీక్షలు జరగనున్నాయి. అంతకంటే ముందుగా సంక్రాంతి సెలవుల అనంతరం నైతిక విలువలపై పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంటర్ తర్వాత పై చదువులకు వెళ్లాల్సిన విద్యార్థులు వీటిలో ఫెయిల్ అయినట్లయితే నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఎన్ని దఫాలైనా ఇవి రాసి ఉత్తీర్ణత సాధిస్తేనే మిగిలిన వాటికి ఉపయోగం.

మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు

వందలో ప్రాక్టికల్స్‌కు 40 మార్కులు..

ల్స్‌కవంద మార్కులకు ఉండే వీటిలో థియరీలో నాలుగు ప్రశ్నల్లో ఒక్కొక్క ప్రశ్నకు 15 మార్కుల చొప్పున 60 మార్కులు, ప్రాక్టికల్‌కు 40 మార్కులు ఉంటాయని జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి ఆంజనేయులు తెలిపారు. పరిసరాల శుభ్రత, ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై ఫొటోలతో రూపొందించే చిన్న ప్రాజెక్టులను ప్రాక్టికల్స్ కింద పరిగణించి మార్కులు వేస్తారని తెలిపారు.

22,272 మంది విద్యార్థులు..

ఈ నెల 21న నైతిక విలువలు, 23న పర్యావరణం సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వీటిని చేపడతారు. జిల్లాలో 185 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోని ప్రథమ సంవత్సరం విద్యార్థులు 22,272 మంది ఉన్నారు. వీరంతా తప్పనిసరిగా వీటిని రాయాల్సి ఉంటుంది. పండగ సెలవుల తరువాత వచ్చే వీటిని మరచిపోయే అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటికే విద్యార్థులను అప్రమత్తం చేశారు. పబ్లిక్ పరీక్షలు అయినప్పటికీ వీటిని ఆయా కళాశాలల అధ్యాపకుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తారు.

రావినూతలలో క్రికెట్ సంక్రాంతి

❖ తొలిరోజు హోరాహోరీగా పోటీలు

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: రావినూతల ఆర్‌ఎస్‌సీపీ స్టేడియంలో శుక్రవారం 32వ సంక్రాంతి కప్ పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు విజయవాడ, గుంటూరు జట్లు విజయం సాధించాయి. ఉదయం యాస్పైర్ లెవెన్ హైదరాబాద్ - ఏసీసీ లెవెన్ విజయవాడ జట్ల మధ్య మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన విజయవాడ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 190 పరుగులు చేసింది. ఈ జట్టులో ఆదిల్ బేగ్ 30 బంతుల్లో 53 పరుగులు, అనంత్ 22 బంతుల్లో 50 పరుగులు చేసి రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 14.2 ఓవర్లలో 112 పరుగులకు ఆలౌట్ అయ్యి పరాజయం పాలైంది.

❖ శుక్రవారం మధ్యాహ్నం జీడీసీఏ లెవెన్ గుంటూరు- క్లాసిక్ లెవెన్ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుంటూరు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు హోరాహోరీగా పోరాడింది. 15 ఓవర్లలో 135 పరుగులు చేసి ఓటమి చెందింది. మ్యాచ్‌లకు అంపైర్లుగా అక్కులన్న, రాజు, స్కోరర్‌గా దినేష్‌రెడ్డి వ్యవహరించారు.

తలపడుతున్న విజయవాడ-హైదరాబాద్ జట్లు

నేటి మ్యాచ్‌ల వివరాలు..

శనివారం ఉదయం స్పార్టాన్ వారియర్స్ తిరుపతి - సౌత్ జోన్ సీసీ చెన్నై జట్ల మధ్య, మధ్యాహ్నం ఎంఆర్‌సీసీ చెన్నై- ఒకేషనల్ సీసీ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

కలెక్టర్ రాజాబాబును సత్కరిస్తున్న ఏపీఆర్‌ఎస్‌ఏ నాయకులు

కలెక్టర్, జేసీ, ఆర్డీవోలకు సన్మానం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా తొలి కలెక్టర్‌గా నియమితులైన ప్రకాశం కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న (ఇన్‌ఛార్జి, అద్దంకి), మార్కాపురం ఉపకలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డిని ఏపీఆర్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఆర్‌ఎస్‌ఏ జిల్లా అధ్యక్షుడు పిన్నిక మధుసూదనరావు, కార్యదర్శి వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, మార్కాపురం డివిజన్ నాయకులు కిరణ్, ఖలీల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మారిటైం బోర్డ్ ఛైర్మన్ సత్య, పక్కన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, తదితరులు

మంగళగిరిలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తాం

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (ఆర్‌ఎస్‌సీపీ) ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే సంక్రాంతి క్రికెట్ కప్..రాష్ట్ర ముఖచిత్రంలో రావినూతలకు శాశ్వతస్థానం కల్పిస్తోందని రాష్ట్ర మారిటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. కొరిశపాడు మండలం రావినూతలలో శుక్రవారం 32వ సంక్రాంతి కప్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ రావినూతలలో క్రికెట్ పోటీలను అంతర్రాష్ట్రస్థాయిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. త్వరలో మంగళగిరిలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్టేడియం అభివృద్ధికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాటుపడ్డారన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. స్టేడియం ఏర్పాటు వెనుక ఆర్‌ఎస్‌సీపీ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు, సభ్యుల కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పట్టాభి, సత్య కొద్దిసేపు బ్యాటింగ్ చేశారు. కార్యక్రమానికి ఆర్‌ఎస్‌సీపీ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. డీఎల్‌డీవో సువార్తమ్మ, భారత బ్యాడ్మింటన్ సమాఖ్య మాజీ కార్యదర్శి కరణం చెంచు పున్నయ్య చౌదరి, సింథైట్ పరిశ్రమ జీఎం అమరనేని ఆంజనేయులు, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఆర్‌ఎస్‌సీపీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యాలయాలకు సంక్రాంతి సెలవులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలకు ప్రభుత్వం శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించింది. సెలవు రోజుల్లో ఎవరూ తరగతులు నిర్వహించ వద్దని ఆదేశించారు. పదోతరగతి విద్యార్థులు ఇళ్ల వద్దనే వంద రోజుల ప్రణాళికను అనుసరించి చదువుకోవాలని సూచించారు. సబ్జెక్టు టీచర్లు పదో తరగతి విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడి ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్, జిల్లా నోడల్ అధికారి ఏవీ సుబ్బారెడ్డి హెచ్‌ఎంలు, ఎంఈవోలకు ఆదేశాలిచ్చారు. సెలవుల్లో తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 19న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి.

నియామకపత్రాలు అందజేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ

11 మంది సీనియర్ సహాయకులకు ఉద్యోగోన్నతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 11 మంది సీనియర్ సహాయకులకు సీనియారిటీ ప్రాతిపదికన పరిపాలనాధికారులు (ఏవో)గా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు జడ్పీ సీఈవో చిరంజీవి ఉత్తర్వులు జారీ చేశారు. సదరు నియామక ఉత్తర్వులను స్థానిక దక్షిణ బైపాస్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉప సీఈవో బాలమ్మ, ఏవో చల్లా శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏవో పేరు	ఉద్యోగోన్నతి కల్పించిన స్థానం
జి.సుగుణ శోభారాణి	జడ్పీ, ఒంగోలు
ఎం.శ్రీవాణి	జడ్పీ, ఒంగోలు
ఎం.ఇందిర	మద్దిపూడి
డి.ఖాసీం పీరా	బేస్తవారపేట
సీహెచ్‌వీ.కోటేశ్వరరెడ్డి	కంభం
సీహెచ్.ప్రసూన	సంతనూతలపాడు
జి.పద్మనాభరెడ్డి	పెదదోర్నాల
ఎం.రూపాదేవి	తాళ్లూరు
వి.సుధాకర్‌రెడ్డి	దర్శి
వి.శ్రీనివాసులురెడ్డి	సింగరాయకొండ
బీఎస్‌వీ.ప్రసాద్	సంతమాగులూరు

ఏజీపీగా నాగేంద్రరాజు బాధ్యతల స్వీకరణ



మార్కాపురం: మార్కాపురం సీనియర్ సివిల్ కోర్టు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా న్యాయవాది వనపర్తి నాగేంద్రరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తర్లుపాడుకు చెందిన ఆయన ఇక్కడే న్యాయవాదిగా ఉన్నారు. మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.

మార్కెట్ ఫీజు వసూలుకు విజిలెన్స్ బృందాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యాలను మార్చిలోగా పూర్తిచేయాలని మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల మార్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి వరలక్ష్మి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆర్జేడీ మాట్లాడుతూ.. మార్కెట్ ఫీజు వసూలుకు సిబ్బందితోపాటు, విజిలెన్స్ బృందాలను నియమించామన్నారు. చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ ఉత్పత్తుల రవాణాపై ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో ఏ పంట ఎంత సాగైంది, ఎంత ఉత్పత్తి వస్తుంది, ఇప్పటి వరకు ఎంత విక్రయం జరిగిందనే వివరాలు సేకరించాలన్నారు. కందుకూరు, కొండపి, మద్దిపాడు, మార్కాపురం, పొదిలి కమిటీల్లో ఫీజు వసూలు 50 శాతం లోపు ఉండటంతో వారిని వివరణ కోరారు. రానున్న మూడు నెలల్లో లక్ష్యం చేరుకోవాలన్నారు. రైతు బజార్లలో ధరలు పరిశీలించి ఏదైనా కూరగాయలు, నిత్యావసర వస్తువులను అధికధరలకు విక్రయిస్తుంటే ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి విక్రయించడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ పాల్గొన్నారు. మార్కెటింగ్ శాఖ డీఈ పవన్‌కుమార్‌కు ఈఈగా ఉద్యోగోన్నతి కల్పించి కడపకు బదిలీ చేసిన సందర్భంగా ఆయనను ఆర్జేడీ సత్కరించారు.

మూడు జిల్లాల మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమావేశమైన ఆర్జేడీ శ్రీనివాసరావు

బంగారు బాల్యాన్ని చిదిమేయొద్దు

మద్దిపాడు, న్యూస్‌టుడే: చిన్నతనంలోనే పెళ్లి చేసి బాలికల బంగారు బాల్యాన్ని చిదిమేయొద్దని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సూచించారు. శుక్రవారం మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలను లైంగికంగా వేధింపులకు గురిచేసినా, బాల్య వివాహాలు చేసినా, సహకరించినా జైలు పాలవుతారని హెచ్చరించారు. ఎవరికైనా బాల్య వివాహం జరుగుతుంటే పోలీసులకు సమాచారమిచ్చి నిలుపుదల చేయాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాలను నిర్మూలిస్తామని మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ అధికారి రత్న ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, కళాశాల అధ్యాపకులు కృష్ణారావు, సాగర్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడిన సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్, అధ్యాపకులు, ఐసీడీఎస్ సిబ్బంది

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 159, రిటైల్ లైవ్ - 186, చికెన్ విత్ స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్- 307

విధుల్లో నిర్లక్ష్యం తగదు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విధుల పట్ల నిర్లక్ష్యం తగదని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక దక్షిణ బైపాస్‌లోని పాత జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని గ్రామ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మండల కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అడిగిన ఏ సమాచారమైనా క్షేత్రస్థాయి నుంచి వెంటనే అందించాలని ఆదేశించారు. ఇంటి పన్నుల వివరాలను స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు కచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఇంటి అసెస్‌మెంట్లకు ఆధార్, చరవాణి నంబరు అనుసంధానంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనల మేర చేసిన పనులకు మాత్రమే బిల్లులు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎల్‌పీవో బి.సుబ్బారావు, సహాయ ఆడిట్ అధికారి కె.రమేష్‌బాబు, డీపీఆర్సీ జిల్లా సమన్వయకర్త మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు

వసతులున్నా లేదు విశ్రాంతి!

రవాణా వాహనాలను వందలాది కిలోమీటర్ల మేర అవిశ్రాంతంగా నడిపే చోదకులు సేద తీరేందుకు వీలుగా... అనంతపురం - అమరావతి జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 544డీ)పై పందిళ్లపల్లి టోల్‌ప్లాజా వద్ద అయిదేళ్ల క్రితం నిర్మించిన విశ్రాంత భవన సముదాయమిది. డార్మిటరీ, రెస్టారెంట్, ప్రథమ చికిత్సా కేంద్రం, మరుగుదొడ్లు తదితర వసతులు ఏర్పాటు చేశారు. వాహనాలు నిలిపేందుకు వీలుగా విశాల ప్రాంగణమూ ఉంది. ఇంతవరకు బాగానే ఉన్నా నేటికీ ఆ సముదాయాన్ని అందుబాటులోకి తీసుకురాలేదు. దీంతో రహదారుల పక్కనే భారీ లారీలు నిలుపుతూ కొందరు; అవిశ్రాంతంగా వాహనాలు నడుపుతూ మరికొందరు ప్రమాదాలకు కారణమవుతున్నారు. **- న్యూస్‌టుడే, బేస్తవారపేట**

చెల్లని చెక్కుల కేసుల్లో నిందితులకు జైలు, జరిమానా

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాకీలు చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కులు చెల్లని కేసుల్లో నిందితులకు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు శుక్రవారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. కందుకూరుకు చెందిన నిందితుడు కె.పున్నారావు ఒంగోలుకు చెందిన ఎం.శ్రీనివాస శ్రవణ్‌కుమార్ వద్ద రూ.11,65,000 అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం రూ.14 లక్షలకు చెక్కు ఇచ్చారు. అది చెల్లకపోవటంతో శ్రవణ్‌కుమార్ లాయరు నోటీసు పంపారు. ఆయన నుంచి సరైన స్పందన లేకపోవటంతో కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన న్యాయమూర్తి నిందితునిపై నేరం రుజువైనందున రెండేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారు. రూ.23,40,000లు ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు. ❖ మద్దిపాడు మండలం లింగంగుంటకు చెందిన ఎం.శ్రీకాంత్ ఒంగోలుకు చెందిన బి.జ్యోతి వద్ద రూ.3 లక్షలు అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం రూ.4,50,000లకు చెక్కు ఇచ్చారు. అది చెల్లలేకపోవడంతో ఇచ్చిన నోటీసుకు సరిగా స్పందించలేదు. దీంతో ఆమె శ్రీకాంత్‌పై కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువైనందున ఏడాది జైలు శిక్ష, రూ. 10 వేలు జరిమానా విధించారు. రూ.3,90,000లు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ❖ ఒంగోలుకు చెందిన కె.నారాయణప్ప హరీష్‌కుమార్ వద్ద ఒంగోలుకే చెందిన వై.నాగేశ్వరరావు రూ.లక్ష అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన రూ. లక్ష చెక్కు చెల్లలేదు. ఈ విషయాన్ని లాయరు నోటీసు ద్వారా తెలిపినప్పటికీ నిందితుడి నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున ఏడాది జైలుశిక్ష విధించారు. రూ. 2 లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ. 1,90,000 ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

గణతంత్ర వేడుకలకు ఎస్పీ కార్యాలయం సిద్ధం

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన మార్కాపురంలో ఎస్పీ కార్యాలయం పూర్తి స్థాయిలో సిద్ధమవుతోంది. ఇటీవల తర్లుపాడు రోడ్డులోని డీఎస్పీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం అక్కడే జిల్లా పోలీసు కార్యాలయానికి పనుల జరుగుతున్నాయి. సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం పనులను ప్రారంభించారు. ప్రధాన రహదారి నుంచి కార్యాలయం లోపలికి వచ్చే మట్టి రోడ్డు స్థానంలో కొత్తగా తారు రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు స్తంభాలు, ఇతర పనులను ఇప్పటికే పూర్తి చేశారు. కార్యాలయ ఆవరణలో ఉన్న భవనాలను కూడా పూర్తి స్థాయిలో ఆధునికీకరిస్తున్నారు. క్వార్టర్స్‌లో సిబ్బంది ఉండే గదులను ఖాళీ చేయాలని ఇప్పటికే సూచించారు. మరో వారం రోజుల్లోగా పనులన్నీ పూర్తవుతాయని సీఐ తెలిపారు. ఎస్పీ కార్యాలయంతో పాటు ఆయన నివాస గృహాన్ని కూడా అక్కడే ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. పాత కట్టడాలను కూల్చివేసి మైదానం సిద్ధం చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఏర్పడ్డాక తొలి సారిగా జాతీయ జెండా ఎగురవేయనున్నట్లు అధికారులు తెలిపారు.

పనులు పరిశీలిస్తున్న సీఐ సుబ్బారావు, ఎస్సై అంకమ్మరావు

నేడు, రేపు యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 51వ కౌన్సిల్ సమావేశాలు శని, ఆదివారాల్లో గుంటూరు ఏసీ కాలేజీలో జరుగుతాయని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, అబ్దుల్‌హై తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి యూనియన్ బాధ్యులు, కార్యకర్తలు, మహిళా ఉపాధ్యాయులు సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

జేవీవీ ఆధ్వర్యంలో ‘వక్త’

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్యా బుద్ధులతో పాటు, చక్కగా మాట్లాడం నేర్పించడం కోసం జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వక్త అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వక్త అంటే బాగా మాట్లాడగలిగేవాడన్నారు. విద్యార్థులకు తక్కువ సమయంలో సులువుగా స్పష్టంగా విషయాన్ని చెప్పగలిగేలా తీర్చిదిద్దడం ఈ పోటీల లక్ష్యమన్నారు. పాఠశాల, కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లా మధు, కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు చిన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎవరు ఆదేశించారని..!

❖ మద్యం ధరలు పెంచేసిన వ్యాపారులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచుతుందనే ప్రచారం మందుబాబుల జేబులకు చిల్లు పెడుతోంది. ఈ ప్రచారం బయటకు రాగానే జిల్లాలో మద్యం వ్యాపారులు ఒక్క సారిగా ధరలు పెంచేశారు. క్వార్టర్‌కు రూ.10, ఆ పైన సీసా పరిమాణాన్ని బట్టి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అధికార ప్రకటన విడుదల కానప్పటికీ మద్యం దుకాణాదారులు ధరలు పెంచి విక్రయాలు చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ అంశంపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగంను వివరణ కోరగా మద్యం ధరల ప్రతిపాదన ఉందని, ప్రభుత్వం నుంచి జీవో మాత్రం విడుదల కాలేదని చెప్పారు. ధరలు పెంచి విక్రయిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకుండానే ఎక్కువ ధరలకు విక్రయించే దుకాణాదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సీఎస్ఆర్ నిధులతో సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అరామ్కో కంపెనీ 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సౌర విద్యుదుత్పత్తి యూనిట్ల ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. శుక్రవారం కొత్తపట్నంలోని పీహెచ్‌సీలో టైడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అరామ్కో కంపెనీ వారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను ఆ కంపెనీ, స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీహెచ్‌సీల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మందుల నిల్వ గదులకు అనుసంధానం చేయడం వల్ల పాడవకుండా రోగులకు సకాలంలో వినియోగించేందుకు ఉపయోగపడతాయన్నారు.

యూరియా అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: యూరియాను ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జేడీఏ ఎస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. శుక్రవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లాలోని ఎరువుల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీ ధరలకే విక్రయించి రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. యూరియా ఇవ్వాలంటే ఇతర ఎరువులు కొనాలనే నిబంధన పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి దుకాణదారుడు స్టాక్ బోర్డులో నిల్వల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారులు, హోల్‌సేల్, రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

వ్యాపారులతో సమావేశమైన జేడీఏ శ్రీనివాసరావు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

REAL ESTATE

పొదిలి మున్సిపాలిటి పరిధిలో 25 సెంట్లలో 100 ఎర్రచందనం మొక్కలతో మా ఫామ్‌ల్యాండ్ మిమ్మల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. సంప్ర: 99088 22077.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 లక్ష & కమర్షియల్ 37లక్ష, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

PLOT FOR SALE

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ Xరోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584

ఒంగోలు గుంటూరుహైవే ఫేసింగ్ 24 గ॥ ప్లాటు. గది:1,50,000/- నెల్లూరు రోడ్ సూరారెడ్డిపాలెం. గది 45,000/- అప్రూవుల్ వెంచర్ స్పాట్.రి ✆99598 62819.

ఫోర్త్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598

TO LET

COMMERCIAL

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000 SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676.

JOBS

సుమన్ T.Vలో పనిచేయుటకు లింగసముద్రం, వలేటివారిపాలెం, కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, J. పంగులూరు, అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, కొరిశపాడు, ఒంగోలు, కొత్తపట్నం మండలాలకు రిపోర్టర్స్ కావలెను. ✆ 90590 20707

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/ GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు గార్డెనింగ్ వర్క్స్ తెలిసిన తోటమాలి మరియు మిల్క్‌బాయ్స్ కావలెను. టెన్త్ లేదా ఇంటర్ పాస్ లేక ఫెయిల్. జీతం నెలకు 15000 మరియు భోజనం వసతి కల్పించబడును. Cont:9701557906, 9440981322.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవుల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతోపాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Cherala
14-161, Ground Floor, Beside Khaja, Subramanyam Library, Chirala Prakasam, Andhra Pradesh - 523155
Vasudeva Reddy 9177041404
Location: Ongole
Dno.8, Gupthas Square, 3rd Floor, 60 Feet Road, Beside Satyam Theater, Ongole, Prakasam Dist, AP - 523001
Rakindhi Ravibabu 9010184144
Walk in on: 10th, January 2026 between 10am-5pm

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

గోకులం షెడ్డుకు భూమి పూజ

అర్ధవీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. అయ్యవారిపల్లి పంచాయతీ కొత్తూరులో నిర్మిస్తున్న గోకులం షెడ్డుకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఉపాధిహామీ పథంలో భాగంగా సుమారు రూ.2 లక్షలతో షెడ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు సుబ్బారెడ్డి, కాశిరెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

కంభం, న్యూస్‌టుడే: తురిమెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గ్రామ ఉపాధ్యాయ బృందం సహకారంతో రూ.25 వేల విలువైన సౌండ్ బాక్సులను శుక్రవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు, రాచర్ల ఎంఈవో మొయినుద్దీన్ వారిని అభినందించారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: టీచర్స్ కాలనీలో శుక్రవారం త్యాగరాజు స్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా సాగాయి. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కంభం ఏఎంసీ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

కంభం, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంభం బస్టాండ్, రైల్వేస్టేషన్, కందులాపురం కూడలి, బాలికల ఉన్నత పాఠశాల ప్రాంతాల్లోని యాచకులు, ఆపన్నులకు శుక్రవారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు తన్నీరు బాలరంగారావు, పులి శ్రీనివాసప్రసాద్, జాకిర్‌హుస్సేన్, వెంకటరావు, పేర్లి గుండయ్య, మహబూబ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు: ముండ్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో...

చింతలపాలెంలో రంగవల్లులు తీర్చిదిద్దుతున్న బాలికలు

రాచర్లలో ఉట్టి కొడుతున్న ఎంఈవో గిరిధరశర్మ

కంభంలో భోగిమంట వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వెలిగండ్లలో బాలికల కొలుకుల భజన

బేస్తవారపేట ఆదర్శ విద్యాలయంలో...

రాచర్ల: పలుగుంటపల్లిలో చిన్నారులపై భోగిపండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు

ముందే వచ్చిన సంక్రాంతి

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. హరిదాసుల వేషధారణలో రామ కీర్తనలు ఆలపిస్తూ విద్యార్థులు అలరించారు. భోగిమంటలు వేసి.. చుట్టూ నృత్యాలు చేశారు. చిన్నారులకు ఉపాధ్యాయులు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఉట్టి కొట్టే ఉత్సవం, బొమ్మల కొలువులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలు విద్యాలయాల్లో విద్యార్థులు, వారి తల్లులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పండగ ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తూ వివిధ వర్ణాలతో తీర్చిదిద్దిన ముగ్గులు హరివిల్లును తలపించాయి. భోగి, సంక్రాంతి, కనుమ పండగల ప్రాశస్త్యాన్ని ఉపాధ్యాయులు తెలియజేశారు. శనివారం నుంచి విద్యాలయాలకు పండగ సెలవులు కావడంతో ముందుగానే వేడుకలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే బృందం

హనుమంతునిపాడులో గీతానికి నృత్యం చేస్తున్న బాలికలు

సందడిగా క్రికెట్ పోటీలు

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

కంభం, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో ఎంఎస్‌వో కంభంపై ఒంగోలు రెవెన్యూ జట్టు; మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్‌లో ఒంగోలు రెవెన్యూపై మార్కాపురం సబ్ సెంటర్ జట్టు విజయం సాధించాయి. సాయిచంద్, అవినాష్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌లుగా నిలిచారు. కేతం శ్రీను, కాసిం వీరికి బహుమతులు అందజేశారు.

అంబవరంలో టోర్నీ ప్రారంభం.. సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం సాధ్యమవుతుందని అంబవరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షరీఫ్, సర్పంచి కె.కొండయ్య పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా పూర్వ విద్యార్థి ఎం.సుబ్బారెడ్డి సౌజన్యంతో బడి మైదానంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలన్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లు పోటాపోటీగా సాగాయి. ఎ.కొత్తపల్లి సర్పంచి శ్యామలమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా... ఈ జాగ్రత్తలు పాటించండి!

న్యూస్‌టుడే - కనిగిరి

ప్రజలకు డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనలు

సంక్రాంతి సందడి మొదలైంది. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు సెలవులు ప్రారంభం కావడంతో చాలా మంది సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో దొంగలూ చేతివాటం చూపుతూ... తాళం వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబాలతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు పాటించాలని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఇలా చేయండి...

- ప్రధాన ద్వారానికి వేసే తాళాలు కనిపించకుండా కర్టెన్లు కప్పాలి. ఇంట్లో తప్పనిసరిగా లైట్లు వేసి ఉంచాలి.
- అవకాశం ఉన్న వారు సెంట్రల్ లాక్ సిస్టమ్, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్లు వంటివి ఏర్పాటు చేసుకోవాలి.
- అవసరం మేరకే బంగారం, వెండి ఆభరణాలు వెంట తీసుకెళ్లి... మిగతా విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచడం ఉత్తమం.
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న వారు ఆన్‌లైన్‌లో తరచూ తనిఖీ చేస్తుండాలి.
- ఇళ్లు, బీరువాల తాళాలు పనిమనుషులు, కాపలాదారులకు ఇవ్వరాదు.
- కుటుంబంతో సహా దూరప్రాంతాలకు వెళ్లేవారు సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇస్తే... రాత్రి వేళ ఆ ఇంటి పరిసరాల్లో నిఘా పెంచుతాం. ఇందు కోసం ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌లోనూ వివరాలు పొందుపరచవచ్చు.

ప్రయాణంలోనూ అప్రమత్తం...

ప్రయాణ సమయంలో బస్టాండ్, రైల్వే స్టేషన్లలో అప్రమత్తంగా ఉండాలి. విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలు ఉంచే బ్యాగులను ఎక్కడపడితే అక్కడ వదిలేయకుండా జాగ్రత్త వహించాలి. అపరిచిత వ్యక్తులతో తక్కువగా మాట్లాడాలి. చరవాణులను భద్రంగా ఉంచుకోవాలి. లేకుంటే చోరులు వాటిని తేలిగ్గా కొట్టేసే అవకాశం ఉంది. బస్సులు, రైళ్లు ఎక్కి, దిగే సమయంలో అన్ని బ్యాగులు ఉన్నాయో లేవో సరి చూసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు, ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తున్న వారు తారసపడితే వెంటనే 112 ద్వారా పోలీసులు సమాచారం ఇవ్వాలి.

అవకాశాల సద్వినియోగంతోనే ప్రగతి

తురిమెళ్లలో విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ సోని

కనిగిరి, తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల వార్షిక వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నైపుణ్యాభివృద్ధితో పాటు అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కనిగిరిలో డిగ్రీ, జూ.కళాశాలల ప్రిన్సిపాళ్లు ఉషారాణి, పి.రమణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. తరిమెళ్లలో వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన 20 మంది విద్యార్థులకు రూ.26,300 నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రిన్సిపల్ జి.సోని, సర్పంచి సుభద్ర, మాజీ సర్పంచి వీరమ్మ, స్థలదాత వారసులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, కనిగిరి, కంభం**

తెదేపాలో చేరిన ఎంపీపీ వాకా

మర్రిపూడి, న్యూస్‌టుడే: మర్రిపూడి ఎంపీపీ(వైకాపా) వాకా వెంకటరెడ్డి, మరో ఎంపీటీసీ సభ్యుడు శుక్రవారం అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ముందుగా పొదిలి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ తన అనుచరులతో సుమారు 100 కార్లలో ర్యాలీగా అమరావతి వెళ్లారు. అక్కడ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సమక్షంలో తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి.. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మర్రిపూడి ఎంపీటీసీ సభ్యుడు ఉప్పు చిరంజీవిలకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వారితో పాటు మండలంలోని పలువురు వైకాపా కార్యకర్తలు తెదేపాలో చేరారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని కలిశారు. ఆయన వారిని అభినందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు.

ప్రథమ ఉపాధ్యాయినిగా విశేష సేవలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: దేశంలో ప్రథమ ముస్లిం ఉపాధ్యాయిని షేక్ ఫాతిమా 195 జయంతి వేడుకను బేస్తవారపేట ఎస్కే నేచురల్స్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ ఖాజామియా, రాష్ట్ర బీసీ పెన్షనర్ల ఉద్యోగ, ఉపాధ్యాయ ఐకాస ఛైర్మన్ మాదాసు రంగనాయకులు ఆమె సేవలను కొనియాడారు. ఐకాస వైస్ ఛైర్మన్ కె.చెన్నయ్య, కార్యదర్శి సిద్దిక్, వీఆర్వో శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బదిలీ సిబ్బందికి సత్కారం

కంభం, న్యూస్‌టుడే: పంచాయతీ ఈవోలుగా పనిచేసి ఉద్యోగోన్నతిపై బదిలీ అయిన డి.బ్రహ్మయ్య, పి.రమేష్‌రెడ్డిలను... సర్పంచి పల్నాటి బోడెయ్య, ఎంపీడీవో వీరభద్రాచారి, సచివాలయ సిబ్బంది శుక్రవారం ఘనంగా సత్కరించారు.

వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని కమిషనర్ ఎ.వి.రమణబాబు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతి దుకాణం వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చి వివరాలు సేకరిస్తారని, వారికి సహకరించాలని కోరారు. సిబ్బంది లైసెన్స్ రుసుము నోటీసు అందజేసిన తరువాతే పన్ను చెల్లించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? **అర్ధవీడు:** బొల్లుపల్లి వెళ్లే రహదారి నిండా గుంతలు, అంచులు కోతకు గురై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. **- రమేష్**

✓రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం.

? **అర్ధవీడు:** మాగుటూరు-వెలగలపాయ రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి కొమ్మలు రోడ్డుపైకి విస్తరించడంతో ప్రమాదాలు చోటు చేసుకుకుంటున్నాయి. **- రామయ్య**

✓ త్వరలో చిల్లచెట్ల తొలగింపు పనులు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం.

- నరసింహులు, ఆర్అండ్‌బీ డీఈ

లోయ రోడ్డు... అవస్థలు చూడు!

లోయ గ్రామాలను కలిపే కోనపల్లి రహదారి పరిస్థితి ఇది. అంచులు కోతకు గురై కంకర తేలడంతో అధ్వానంగా మారింది. అడ్డరోడ్డు ప్రారంభం నుంచి నారువానిపల్లి వరకు సుమారు 35 కిలోమీటర్ల మేర విస్తరించిన మార్గంలో 30 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఎంపీ చెరువు, అక్కపల్లి, గలిజేరుగుళ్ల, శింగరపల్లి బస్టాండ్ల వద్ద దారంతా ధ్వంసమై భారీ గుంతలేర్పడ్డాయి. వర్షాల సమయంలో వాటిలో నీరు చేరి పరిస్థితి మరింత దిగజారుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గత ఏడాది మరమ్మతులు చేపట్టినా ప్రస్తుతం పరిస్థితి మళ్లీ మొదటికే వచ్చింది. **- న్యూస్‌టుడే, బేస్తవారపేట**

దారికి అడ్డం... రాకపోకలకు కష్టం

కంభం పార్కు వీధిలోని ప్రాథమిక పాఠశాల సమీప రహదారిలో పరిస్థితి ఇది. దారి మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండడంతో అటుగా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రి వేళ మరింత సమస్యగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులకు చెప్పినా ఫలితం లేకపోయిందని... ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏఈ వెంకటనరసయ్య స్పందిస్తూ స్తంభం తొలగింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, కంభం**

హెచ్చరిక బోర్డులు తస్కరిస్తున్నారు!

గిద్దలూరు - నంద్యాల నల్లమల ఘాట్‌రోడ్డులోని మలుపులు వద్ద హైవే అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తరచూ చోరీకి గురవుతున్నాయి. దీంతో ఇటుగా వచ్చే ప్రయాణికులకు ఎక్కడ ఎలాంటి మలుపు ఉందో తెలియక ఇబ్బంది పడుతున్నారు. పలు చోట్ల దారి అంచుల్లో భారీ గుంతలు ఉండడం... రాత్రివేళ ఎదురుగా వచ్చే వాహనాల లైటింగ్ కారణంగా అవి కనిపించక అదుపుతప్పి పడిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. హెచ్చరిక బోర్డులు చోరీకి గురికాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం**

రహదారి నియమాలతో ప్రమాదాల నివారణ

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఎం సయానాబేగం తదితరులు

కనిగిరి, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించడం ద్వారా చాలా వరకు ప్రమాదాలను నియంత్రించవచ్చని కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం తెలిపారు. కనిగిరి పట్టణం చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో ఆమె మాట్లాడారు. రహదారులపై ఉండే గుర్తులు, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం, కారు నడిపే వారు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎస్.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రమాద బాధితులకు ఎలాంటి ప్రథమ చికిత్స అందించాలన్న విషయం తెలియజేశారు. విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రామశర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

అర్ధవీడు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. అర్ధవీడు మండల పరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు... మండలంలోని వివిధ గ్రామాల వారు హాజరై దాదాపు 200 అర్జీలు అందజేశారు. వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులు పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీపీ వెంకటరావు, ఎంపీడీవో కాశింపీరా, తెదేపా మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు రంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు, తాగునీటి సమస్యలు పరిష్కరించండి

మాట్లాడుతున్న ఎంపీపీ సావిత్రి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: సమస్యలు సకాలంలో పరిష్కరించడంలేదని... తాగునీటి సమస్య, విద్యుత్తు చిక్కులు తీవ్రంగా ఉన్నాయని సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన హెచ్‌ఎంపాడు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. హాజీపురం, కొత్తూరు గ్రామాలకు సాగర్ నీరు సక్రమంగా అందడం లేదని ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారెడ్డి తెలిపారు. వారానికి రెండుసార్లు కూడా సరఫరా చేయడం లేదని మరికొందరు సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున పాత విద్యుత్తు స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సర్పంచి మధు తెలపగా.. ఏఈ మణికంఠ స్పందిస్తూ పనులు జరుగుతున్నాయని త్వరలో అక్కడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యుత్తు సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడుతోందని, లోవోల్టేజీ కారణంగా కస్తూర్బా విద్యాలయం బాలికలు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంపీపీ, సర్పంచులను ఆహ్వానించడం లేదని... ప్రోటోకాల్ పాటించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పలువురు పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు తెలియజేశారు. ఎంపీడీవో ఎం.రంగసుబ్బారాయుడు, ఏఈలు శ్రీకాంత్, మణికంఠ, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఆయేషా బేగం తదితరులు పాల్గొన్నారు.

నేడు సంక్రాంతి సంబరాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పట్టణంలోని కాశీనాయన దేవస్థానంలో శనివారం మధ్యాహ్నం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు చేరెడ్డి యర్రారెడ్డి తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గేదెలకు విష రసాయనం.. దుండగుల దుశ్చర్య

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: కంచిపల్లె గ్రామానికి చెందిన భూతరాజు గురవయ్యకు చెందిన గేదెలకు గుర్తుతెలియని వ్యక్తులు విషపూరిత రసాయనం కలిపిన నీరు తాగించారు. దీంతో మూడు గేదెలు మృతిచెందగా మరొకటి ప్రాణాపాయ స్థితిలో ఉంది. శుక్రవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటుచేసుకుంది. దాదాపు రూ.3 లక్షల విలువైన పశు సంపద మృతిచెందడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

పామూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు భద్రతా నియమాలు పాటించాలని సీఐ మాకినేని శ్రీనివాసరావు తెలిపారు. వాహనచోదకులకు పామూరులో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ఎస్సై అనూక్, సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నకేశవులు మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

పీసీపల్లి, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరిగిన రహదారి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చినవరిమడుగుకు చెందిన తెదేపా నాయకుడు వీరపనేని చెన్నకేశవులు మృతదేహాన్ని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నిబద్ధత గల నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వెనెజువెలాపై అమెరికా దాడి దారుణం

మార్కాపురం, న్యూస్‌టుడే: వెనెజువెలాపై అమెరికా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మదురో దంపతులను అపహరించడం దారుణమని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, అందె నాసరయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మార్కాపురం కోర్టు కూడలిలో శుక్రవారం సాయంత్రం నిరసన తెలిపారు. ప్రపంచ దేశాల స్వేచ్ఛ, సార్వభౌమాధికారాన్ని హరించేలా అమెరికా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ వైఖరిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. వెనుజువెలా విషయమై మన దేశమూ స్పష్టమైన వైఖరి తెలియజేయాలన్నారు. మదురో దంపతులను తక్షణమే విడుదల చేయాలని పలు దేశాలు డిమాండ్ చేసిన విషయం ప్రస్తావించారు. నిరసనలో వామపక్ష నాయకులు డి.కె.ఎం.రఫి, గుమ్మా బాలనాగయ్య, షేక్ కాశిం, జి.రాజశేఖర్‌రెడ్డి, ఏడుకొండలు, తిరుపతయ్య, ఏనుగుల సురేష్, డేవిడ్, రమేష్, యోబు, తిరుపతయ్య, రైతు సంఘం నాయకుడు వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

బృహత్తర ప్రణాళికపై అభ్యంతరాలుంటే చెప్పండి

బృహత్తర ప్రణాళికను ప్రదర్శిస్తున్న కమిషనర్ శ్రీధర్, ఇతర అధికారులు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పురపాలక బృహత్తర ప్రణాళికను మున్సిపల్, మండల పరిషత్తు కార్యాలయాల్లో కమిషనర్ శ్రీధర్, ఇతర అధికారులు శుక్రవారం ప్రదర్శించారు. 2041 వరకు పట్టణ అవసరాలు తీర్చేలా రహదారుల విస్తరణ, చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనులను ఇందులో పొందుపరిచినట్లు కమిషనర్ తెలియజేశారు. దీనిపై ఎలాంటి అభ్యంతరాలున్నా 30 రోజుల్లోగా పట్టణ ప్రణాళిక విభాగంలో లిఖిత పూర్వకంగా అందజేయాలన్నారు. సలహాలు, సూచనలు సైతం చేయవచ్చన్నారు. మేనేజర్ ప్రసాద్, టీపీవో సువర్ణకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సారా తయారు చేస్తే కేసులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: అనధికారికంగా మద్యం విక్రయించినా, సారా తయారు చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా అబ్కారీ అధికారి ఎస్కే ఆయేషా బేగం తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలోని చిన్నారుట్ల, చింతల, బోడేనాయక్ తండాల్లో శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. చెంచు గిరిజనులతో మాట్లాడారు. పండగ సీజన్ నేపథ్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిరంతరం సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందన్నారు. సారా తాగడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. ఎక్సైజ్ సీఐ ముక్కు వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంలో చోటు

కనిగిరి, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య మహా సభ కనిగిరి మండల మహిళా విభాగం గౌరవాధ్యక్షురాలిగా దేవకి బిందుమాలిని ఎంపికయ్యారు. స్థానిక ఆర్యవైశ్య కార్యాలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో నియామకపత్రం అందజేశారు. అధ్యక్షురాలు మునగా ఉమాశివలక్ష్మి, కార్యదర్శి తాళ్లూరి అరుణ, హేమలత, శిరీష, లక్ష్మీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బిందుమాలినికి నియామకపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **VARIKUTI CHIRANJEEVI** S/o Srinivasulu, R/o Pamur (Post & Mandal) Prakasam District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District Registration, Kanigiri Sub Registration, Pamur Mandal, Pamur Panchayath and Village Sy.No. 200/2, Temple Street, Ward No.3, Old Door No. 3-237B, Present door No's 3-287, 3-287-1, assessment No.3518 East to West 68 feet, North to South 19.9 feet. covering an extent of 149.22 Sq.Yards of site in it an extent of 1017 Sq.feet of RCC ground floor and 720 Sq.ft., RCC first floor building bounded by **East :** Site of Gutti Malakondaiah **South :** Present House of Pabbathi Tirupathiah (Previously compound Wall of Elchuri Venkateswarlu. **West :** Panchayath Road. **North :** House Wall of Tirunagaram Narayana.

Sd/- **M.S.S.PRASAD**

Advocate & Legal Advisor, Ongole., 98856 29535

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • యర్రగొండపాలెం

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రసంగిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

పొదిలి, న్యూస్‌టుడే: ఓబులక్కపల్లి గ్రామంలోని శ్రీకంచి కామకోటి శంకర విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన స్పర్థ వార్షిక క్రీడోత్సవాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో విద్యా సంస్థ నెలకొల్పి సేవలు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాలయ ప్రిన్సిపల్ పద్మా గాయత్రి వార్షిక నివేదిక ప్రవేశపెట్టారు. ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ నాయకులు కందుల రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రామ్మోహనరావు, ఈసీ సభ్యులు సుబ్రహ్మణ్యం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన ఎంపీపీ వాకా

తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉగ్ర, ఎమ్మెల్యే నారాయణరెడ్డితో ఎంపీపీ వెంకటరెడ్డి

మర్రిపూడి, న్యూస్‌టుడే: మర్రిపూడి ఎంపీపీ(వైకాపా) వాకా వెంకటరెడ్డి, మరో ఎంపీటీసీ సభ్యుడు శుక్రవారం అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ముందుగా పొదిలి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ తన అనుచరులతో సుమారు 100 కార్లలో ర్యాలీగా అమరావతి వెళ్లారు. అక్కడ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి.. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మర్రిపూడి ఎంపీటీసీ సభ్యుడు ఉప్పు చిరంజీవిలకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వారితో పాటు మండలంలోని పలువురు వైకాపా కార్యకర్తలు తెదేపాలో చేరారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని కలిశారు. ఆయన వారిని అభినందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం యూటీఎఫ్ కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక జెడ్పీ పాఠశాల్లో శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా ఆర్.ఏసా నాయక్, ప్రధాన కార్యదర్శిగా డి.మల్లికార్జునరెడ్డి, గౌరవాధ్యక్షులుగా టి.చెన్నయ్య, ఉపాధ్యక్షులుగా కె.నరసింహారావు, కోశాధికారిగా ఆర్.రంగయ్యనాయక్, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

పెద్దారవీడు, న్యూస్‌టుడే:

?: పెద్దారవీడు నుంచి పుచ్చకాయలపల్లెకు వెళ్లే రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలి.
– మస్తాన్, పుచ్చకాయలపల్లె

✓: పరిశీలించి, చిల్లచెట్లను తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. – జాన్ సుందరం, ఎంపీడీవో

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: మండలంలోని తువ్వపాడు సమీప పొలాల్లో ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేసిన పశువుల తొట్టెలో నీరు నింపక నిరుపయోగంగా మారింది. – శివయ్య, స్థానికుడు

✓: సిబ్బందికి చెప్పి తొట్టిని నీటితో నింపుతాం. బులేనరావు, ఏపీవో

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని హిందూ శ్మశాన వాటిక రహదారి పక్కన వ్యర్థాలు వేస్తున్నారు.
– రవి. స్థానికుడు

✓: రహదారిపక్కన వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపడతాం – రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

నిఘా నేత్రం... అలంకారప్రాయం!

కొనకనమిట్లలో పనిచేయని సీసీ కెమెరాలు

న్యూస్‌టుడే, కొనకనమిట్ల

నేరాల నియంత్రణ, నిందితులను పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మారాయి. కొనకనమిట్ల పోలీసు స్టేషన్ పరిధిలో రూ. 1.50 లక్షలు ఖర్చు చేసి సీసీ కెమెరాలు అమర్చారు. పలు దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా.. మరికొన్ని కెమెరాలు పెట్టించారు. కొనకనమిట్ల, చినారికట్ల, గొట్లగట్టు, నాగిరెడ్డిపల్లె రోడ్డు కూడలి, ప్రధాన సెంటర్ తదితర ప్రాంతాల్లో 50 వరకు అమర్చారు. ప్రస్తుతం చాలా కెమెరాలు పనిచేయక నిరుపయోగంగా మారాయి.

బస్టాండ్ సెంటర్‌లో పని చేయని సీసీ కెమెరాలు

నిందితులను గుర్తించడంలో ఇబ్బందులు.. : కొనకనమిట్ల, చినారికట్లలో కెమెరాలు పని చేయకపోవడంతో దుకాణాల్లో దొంగతనాలు పెరిగాయి. నిందితులను గుర్తించడం, రహదారి ప్రమాదంలో వాహనాలు గుర్తించడం కష్టంగా మారుతోంది. దొనకొండ కూడలిలో ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు మరమ్మతులకు గురికావడంతో 565 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాలను గుర్తించడం పోలీసులకు కష్టంగా మారింది. గత నెలలో కొనకనమిట్ల, మర్రిపాలెం, చౌటపల్లి గ్రామాల్లోని దుకాణాల్లో దొంగతనాలు జరిగాయి. గతంలో నాగిరెడ్డిపల్లెలో మూడు సీసీ కెమెరాలను మద్యం మత్తులో ఓ ఆకతాయి పగలగొట్టాడు.

గ్రామాల్లో చోరీలు జరుగుతున్నా..: మర్రిపాలెంలో ట్రాక్టర్ ట్రాలీ, రైతులు పొలాల్లో ఏర్పాటు చేసుకున్న డ్రిప్ పైపులను దుండగులు చోరీ చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. గొట్లగట్టు బస్టాండ్‌లో ప్రయాణికుల బంగారు వస్తువులు అపహరణకు గురయిన ప్పటికీ నిఘానేత్రాలు పనిచేయకపోవడంతో చోరుల ఆచూకీ తెలుసుకోలేకపోయారు. కెమెరాలు పని చేయకపోవడంతో నిందితుని పట్టుకునే అవకాశం లేకుండా పోయింది. **దీనిపై ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా..** దాతల సహకారంతో కొనకనమిట్ల మండలంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వాటికి ప్రతి నెలా నెంబరు రీఛార్జి చేయకపోవడంతో పని చేయడం లేదు. వాటికి వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయులచే తయారు చేయబడిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను స్థానిక జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇటువంటివి తయారు చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేయడం ఆనందదాయకమన్నారు. గత సంవత్సరం కూడా ఇలాంటి స్టడీ మెటీరియల్ అందజేసి విద్యార్థులకు తమ వంతు సహకారం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మార్కాపురం జిల్లాలోని అన్ని మండలాల్లోని పాఠశాలల్లో వీటిని పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఎర్రయ్య, జిల్లా నాయకులు గాలెయ్య, వాణి, షరీఫ్, డి.శ్యామలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

వేపచెట్లకు వైరస్ దెబ్బ

జాతీయ రహదారి 565 దరిమడుగు సమీపంలో వైరస్ బారిన పడి ఎండిపోతున్న వేపచెట్లు

మార్కాపురం గ్రామీణం: జాతీయ రహదార్ల పక్కన వేపచెట్లు విస్తృతంగా ఎండిపోవడం ఆందోళనకు గురిచేస్తుంది. ప్రధానంగా మూడు కారణాలతో వేపచెట్లు ఇలా ఎండుముఖం పడతాయని అటవీ, ఉద్యానశాఖ అధికారులు చెప్తున్నారు. 'టీ మస్కిటో బగ్' అనే వైరస్ చిగుర్ల నుండి రసం పీల్చడం, 'డైబ్యాక్ డిసీజ్' వల్ల సోకే ఫంగస్, వాతావరణ మార్పులు కూడా కారణం కావచ్చని వారు అంటున్నారు. ఈ పరిస్థితిపై అటవీశాఖ, శాస్త్రవేత్తలు నమూనా పరీక్షలు చేపట్టి, సంరక్షణ చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

వెనెజువెలాపై తక్షణమే దాడులు ఆపాలి

మార్కాపురం కోర్టు కూడలిలో ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు, కార్యకర్తలు

మార్కాపురం, న్యూస్‌టుడే: వెనెజువెలా దేశంపై అగ్రరాజ్యం అమెరికా అత్యంత దారుణమైన రీతిలో దాడులకు పాల్పడి, అధ్యక్షుడు మదురో భార్యను బంధించటంపై సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు దగ్గుపాటి సోమయ్య, అందె నాసరయ్యలు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం మార్కాపురం కోర్టు కూడలిలో వెనెజువెలా దేశంపై దాడులను ఖండిస్తూ, తక్షణమే దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల స్వేచ్ఛ, స్వాతంత్రం, సార్వభౌమాధికారాన్ని అమెరికా హరించేదిశగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు డి.కె.ఎం.రఫీ గుమ్మా బాలనాగయ్య, షేక్ కాశీం, జి.రాజశేఖర్‌రెడ్డి, ఏడుకొండలు, తిరుపతయ్య, ఏనుగుల సురేష్, డేవిడ్, రమేష్, యోబు, తిరుపతయ్య, రైతు సంఘం నాయకుడు వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి రచనలతో ఆధ్యాత్మికత

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ప్రముఖ కవి దేవులపల్లి విశ్వనాథం రచించిన పురాణగాధలు- ప్రబోధం అనే పుస్తకాన్ని అఖిల భారత విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి యక్కలి రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో శుక్రవారం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో పూర్వకాలం నుంచి ఇప్పటి వరకు కొందరు మంచి కవులు ఉన్నారని వారిలో దేవులపల్లి ఒకరన్నారు. ఆయన కలం నుంచి ఎన్నో పుస్తకాలు వచ్చాయని అందులో పురాణగాధలు-ప్రబోధం అనే కొత్త పుస్తకం ఒకటన్నారు. ఇటువంటి పుస్తకాలను ప్రతి ఒక్కరు చదవాలని సూచించారు. అనంతరం ఆధ్యాత్మిక సేవా సంఘ నాయకుడు, కవి విశ్వనాథం, యక్కలి రాఘవులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాదరయ్య, ఐవి.సుబ్బారావు, నరసింహారావు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అఖిల భారత విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి యక్కలి రాఘవులు

కుర్చీయే ఉపాధ్యాయుడు

రాసుకుంటున్న విద్యార్థులు

మార్కాపురం, పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఖాళీ కుర్చే ఉపాధ్యాయుడిగా భావించిన విద్యార్థులు క్రమశిక్షణతో రాసుకుంటున్న ఈ దృశ్యం జిల్లా సరిహద్దు ప్రాంతంలోని చిన్నారుట్ల చెంచు గిరిజన గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కనిపించింది. పాఠశాలలో 17 మంది విద్యార్థులు ఉండగా ఏడు మంది మాత్రమే తరగతికి హాజరయ్యారు. మధ్యాహ్న భోజనం తర్వాత కుర్చీ ముందు కుర్చొని రాసుకుంటున్నారు. భోజనంలో గుడ్డు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని విద్యార్థులు తెలిపారు.

చిల్లచెట్లు తొలగింపు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: వెంకటాద్రిపాలెం నుంచి పునరావాస చెంచు కాలనీకి వెళ్లే రహదారి ఇరువైపులా చిల్లచెట్లు పెరిపోయిరోడ్లపైకి వచ్చాయి .. గిరిజనులు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి చిల్లచెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి జూనియర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్‌లు మ్యాచ్‌లు జరుగుతున్నాయి. శుక్రవారం యాపిల్ ఫ్యాషన్స్‌తో పెయింటర్ లెవెన్స్ జట్టు తలపడగా పెయింటర్స్ లెవెన్ జట్టు విజయం సాధించింది. సర్కాల్ లెవన్స్‌తో రోబో లెవెన్స్ తలపడగా రోబో లెవెన్స్ జట్టు గెలుపొందింది. మరో మ్యాచ్‌లో ఎస్ఎస్ లెవన్స్-బి తో పొదిలి సీనియర్స్ జట్టు తలపడగా ఎస్ఎస్ లెవెన్స్-బి జట్టు విజయకేతనం సాధించింది.

ఓ మ్యాచ్‌లో పరుగులు తీస్తున్న బ్యాట్స్‌మెన్లు

జేవీవీ క్యాలెండర్ ఆవిష్కరణ

శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు కృషి

పొదిలి, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మార్కాపురం డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు, పొదిలి ఎంఈవో-2 ఎం.నాగలక్ష్మి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జేవీవీ కృషిచేస్తోందన్నారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేవీవీ మండల ప్రధాన కార్యదర్శి వి.వెంకట్‌యాదవ్, విద్యా కమిటీ కన్వీనర్ నరేంద్ర, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ సాయిరాం, మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

పొదిలి, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ డైరీని శుక్రవారం పొదిలి ఎస్టీవో పి.చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శి జి.రమణారెడ్డి, డి.వెంకట్రావు, నాయకులు ఎస్కే జిలానీబాష, జి.రమణారెడ్డి, బాలకాశిరెడ్డి, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న పొదిలి ఎస్టీవో చంద్రశేఖర్

ఉపాధిహామీ పేరునే కొనసాగించాలి

పెద్దారవీడు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరునే కొనసాగించాలని సీపీఎం నాయకులు దగ్గుపాటి సోమయ్య ఆధ్వర్యంలో దేవరాజుగట్టు, గొబ్బూరు, సానికవరం, మద్దలకట్టు, రామాయపాలెం, తోకపల్లి గ్రామాల్లో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, తిరుపతిరెడ్డి, రైతులు, పాల్గొన్నారు.

పెద్దారవీడు: నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

జాతీయ రహదారిపై శునకాల గస్తీ

కొనకనమిట్ల: జాతీయ రహదారిపై వీధి కుక్కల సంచారంతో వాహనచోదకులు గాయాలపాలవుతున్నారు. ఒంగోలు- మార్కాపురం జాతీయ రహదారి కొనకనమిట్ల బస్టాండ్ కూడలిలో పదుల సంఖ్యలో కుక్కలు తిష్ఠ వేస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో గుంపులుగా తిరుగుతూ వాహనాలకు అడ్డంగా వస్తున్నాయి. వాటిని తప్పించే క్రమంలో ఒక్కోసారి చోదకులు జారి పడుతున్నారు. మరికొన్ని వెంబడిస్తుడంతో భయాందోళనకు గురై ప్రమాదాలకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి శునకాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు.

సంక్రాంతి ముందస్తు సంబరాలు

మార్కాపురం పట్టణం: హరిదాసుల వేషధారణల్లో ఆకట్టుకున్న సాయిబాలాజీ పాఠశాల విద్యార్థులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక సాయిబాలాజీ పాఠశాలలో విద్యార్థులు హరిదాసుల వేషధారణలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. అదే విధంగా కమలా, భాష్యం పాఠశాలల్లో విద్యార్థులు హరిదాసుల వేషధారణల్లో అలరించారు. ● **మార్కాపురం గ్రామీణం:** మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్జలకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు భోగి మంటలు వేశారు. విద్యార్థుల నృత్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ● **త్రిపురాంతకం గ్రామీణం:** మండలంలోని మేడపి జడ్పీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం కనులపండువగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులను వేశారు. హెచ్.ఎం కె.భూషణ్ పాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పతంగుల, క్విజ్ పోటీలు నిర్వహించారు. పలు రకాల హాస్య ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో పండగ వాతావరణం నెలకొంది. ● **యర్రగొండపాలెం పట్టణం:** యర్రగొండపాలెం వివిధ ప్రభుత్వ పాఠశాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు ముగ్గులు వేశారు. ● **పొదిలి:** పొదిలి మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత, గీతాంజలి, సన్‌షైన్, మాంటిస్సోరి, రాఘవేంద్ర పాఠశాలల్లో విద్యార్థులు పొంగళ్లు పెట్టి భోగిమంటలు వేశారు. హరిదాసుకీర్తనలు, తెలుగింటి వస్త్రధారణలతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

మార్కాపురంలో చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న విద్యార్థినులు

గజ్జలకొండలో భోగి మంటలు

యర్రగొండపాలెంలో ముగ్గులు..

వైభవంగా సారె సమర్పణ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి శుక్రవారం సారె సమర్పణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు మేళతాళాలతో సారెను తీసుకువచ్చి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆర్.రామారావు, ఎన్.వెంకటరమేష్, శ్రీను, టి.పెద్దవెంకటేశ్వర్లు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ● **త్రిపురాంతకం గ్రామీణం:** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా త్రిపురాంతకంలోని దగ్గుల వారి వీధిలోని కోదండ రామస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మ వారికి శుక్రవారం చీర సారె సమర్పించారు. కోదండ రామాలయం నుంచి వాసవీ మాత ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మార్కాపురం పట్టణం: అమ్మవారికి సారె తీసుకొస్తున్న మహిళలు

మధ్యాహ్న భోజన పథకం మెనూ పరిశీలన

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని కర్రోల ప్రాథమిక పాఠశాలను ఎంఈవో శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎంఈవో శ్రీనివాసులు

సారా తయారు చేస్తే కఠిన చర్యలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: అక్రమ మద్యం విక్రయించినా, నాటు సారా తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్‌కే ఆయేషా హెచ్చరించారు. నల్లమల అటవీ ప్రాంతంలోని చిన్నారుట్ల, చింతల, బోడేనాయక్ తండా గూడాల్లో ఆమె శుక్రవారం విస్తృత తనిఖీలు చేశారు. ఇంటింటా తిరిగి చెంచు గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పండుగల సీజన్ దృష్టిలో ఉంచుకుని దాడులు నిర్వహిస్తున్నామన్నారు. అక్రమంగా మద్యం తయారీ, నిల్వ, విక్రయాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తమ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటారన్నారు. సారా తాగడం వలన కలిగే అనర్థాల గురించి ఆమె చెంచు గిరిజనులకు వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ముక్కు వెంకటరెడ్డి సిబ్బంది ఉన్నారు.

చెంచు గిరిజనుడితో మాట్లాడుతున్న జిల్లా ఎక్సైజ్ అధికారి ఆయేషా

సస్యరక్షణపై అవగాహన

మర్రిపాలెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో జవహర్‌లాల్‌నాయక్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: జొన్న పంట సస్యరక్షణ చర్యలపై మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ రైతులకు అవగాహన కల్పించారు. ఆయన శుక్రవారం మర్రిపాలెం చెంచు గిరిజన గూడెంలో పొలం బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వీఏఏ పరిపూర్ణ, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పొదిలి, న్యూస్‌టుడే: మరమ్మతుల కారణంగా పొదిలి, ఉప్పలపాడు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కె.మోహన్‌రెడ్డి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఊరికి దూరంగా.. నిరుపయోగంగా!

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

మార్కాపురం నియోజకవర్గంలో 565 జాతీయ రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి మండలాల పరిధిలో సుమారు 30 ఉన్నాయి. వీటిలో ఒక్క దానిని కూడా పాదచారులు, ప్రయాణికులు ఉపయోగించుకోవడం లేదు. చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి.

పెదారికట్ల బస్‌షెల్టర్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు

బస్సులు ఆగకపోవడంతో.. జాతీయ రహదారికి అనుకొని ఉన్న గ్రామాల ప్రజలు, ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వారు వేచి ఉండేందుకు గ్రామానికి రెండు చొప్పున బస్‌షెల్టర్లు నిర్మించారు. వీటిని జనావాసాల మధ్య కాకుండా గ్రామాలకు కాస్త దూరంగా ఏర్పాటు చేశారు. దీంతో వీటిని వినియోగించేందుకు వీలు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో బస్సులు కూడా ఆగకుండా వెళ్లిపోతున్నాయి.

నిర్వహణ పట్టించుకోక.. ప్రయాణికుల భద్రత దృష్ట్యా బస్‌షెల్టర్ల లోపలికి వాహనాలు చొచ్చుకు రాకుండా ఇనుపరాడ్లతో బారికేడ్ల మాదిరిగా ఏర్పాటు చేశారు. కూర్చొనేందుకు బల్లలు సైతం అందుబాటులో ఉంచారు. చాలా చోట్ల పైకప్పు రేకులు గాలికి ఎగిరిపోయాయి. షెల్టర్ల నిర్వహణ బాధ్యతలను టోల్ ప్లాజాలకు అప్పగించారు. మేకలవారిపల్లె పరిధిలో నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారు. అక్కడ పిచ్చిమొక్కలను తొలగించి, శుభ్రం చేయిస్తే ఎండ, వర్షం సమయంలో ప్రయాణికులు కాసేపు సేదతీరేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

హైదరాబాద్‌కు ప్రత్యేక సర్వీసులు

పొదిలి: సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికుల కోసం పొదిలి డిపో నుంచి అదనంగా మూడు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం శంకరరావు తెలిపారు. రెగ్యులర్‌గా నడిచే తొమ్మిదికి అదనంగా వీటిని ఏర్పాటుచేశామని చెప్పారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పరివర్తకం చోరీ

యర్రగొండపాలెం: గోళ్లవిడిపి గ్రామంలోని పాశం శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లుకు చెందిన వ్యవసాయం విద్యుత్తు పరివర్తకం చోరీకి గురైంది. పరివర్తకాన్ని పగులగొట్టి అందులోని రాగితీగను చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. ఈ మేరకు విద్యుత్తు అధికారులకు ఫిర్యాదు చేశారు.

లక్ష్యంతో ముందుకెళితే విజయం

పొదిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు సరైన లక్ష్యంతో ముందుకెళితే సులువుగా విజయం దక్కుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వాసుదేవ్ అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన సీనియర్ విద్యార్థుల వీడ్కోలు, వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలకమైందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివిన ఎంతోమంది ఉన్నతస్థాయికి ఎదిగారని చెప్పారు. అనంతరం వివిధ గ్రూపుల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటా పాటలతో అలరించారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన

(c) eenadu



పందికోన జలాశయం సమీపంలో హంద్రీ కాల్వకు ఏర్పాటు చేసిన తూము

తూములో రూ.5 కోట్లు

■ నీళ్లు అందక రైతుల ఇక్కట్లు
■ గత వైకాపా హయాంలో పనులు

ఈనాడు, కర్నూలు, పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కర్షకుల మేలు చెప్పి గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు రూ.కోట్లు మింగారు. హంద్రీ కాల్వకు 'తూము' పేరుతో రూ.కోట్లు కొట్టేశారు. ఇటీవల కొందరు రైతులు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు, ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడుకు ఫిర్యాదు చేయడం చేశారు. పత్తికొండ మండలం పందికోన గ్రామం వద్ద హంద్రీనీవా కాల్వ నుంచి నాలుగు పైపులు ద్వారా గాజులదిన్నె జలాశయానికి సాగునీరు తరలించే వారు. ఇందుకు రూ.56 లక్షల వరకు వెచ్చించారు. పైపులు కిందిస్థాయి(బెడ్ లెవల్) వరకు ఏర్పాటు చేయడంతో 500 క్యూసెక్కులు తరలించడానికి వీలుండేది. ఆ నీటిని పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల పరిధిలోని 24,372 ఎకరాలకు అందించేవారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పైపుల స్థానంలో తూము ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందుకు రూ.5.90 కోట్లు వెచ్చించారు. అయితే ఆ తూమును 386 క్యూసెక్కుల నీళ్లు వెళ్లేలా నిర్మించారు. తూములోంచి బయటకు వచ్చే నీరు వాగులు, వంకల్లోకి వెళ్లి అక్కడికి చేరడానికి 48 కి.మీ. దాటాలి.. ఆ క్రమంలో 125 క్యూసెక్కులే గాజులదిన్నె జలాశయంలోకి వెళ్తున్నాయి. దీంతో జలాశయం నిండడానికి సుదీర్ఘ సమయం పడుతోంది. సాగుకు పూర్తిగా నీళ్లు అందడం లేదు. నిధులు దండుకోవడానికే తూమును నిర్మించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

నిరీక్షించి.. నీరసించి

■ నిండు గర్భిణులకు తప్పని తిప్పలు

డోన్ ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రతి నెలా 9వ తేదీన గర్భిణులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణతో పాటు సుఖప్రసవం అయ్యేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆసుపత్రికి పెద్దఎత్తున గర్భిణులు తరలిరావటంతో కిక్కిరిసిపోయింది. ఓపీ విభాగంతో పాటు, మందులు ఇచ్చే ప్రాంతంలో మహిళలతో రద్దీ నెలకొంది. కూర్చొనేందుకు కుర్చీలు లేక, తాగునీరు సౌకర్యం లేక గర్భిణులు ఇబ్బంది పడ్డారు. మొత్తం 210 మందికి పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి పర్యవేక్షకులు డా.హనీఫ్ తెలిపారు. – న్యూస్‌టుడే, డోన్

అలివిగాని అక్రమాలు

■ కృష్ణా నదిలో చేపల మాఫియా
■ నిషేధిత వలలతో వేట

అలివి వలను ఒడ్డుకు లాగుతున్న మత్స్యకారులు

చిన్న చేపలను గ్రేడింగ్ చేస్తూ..

నందికొట్కూరు, న్యూస్‌టుడే : కృష్ణానది 'మత్స్య' సంపదను మాఫియా కొల్లగొడుతోంది.. నిషేధిత అలివి వలలతో చేపలకు గాలం వేస్తున్నారు.. నిత్యం రెండు వేల టన్నుల మేర చేపలను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన నిధులు వెచ్చించి నదిలో ఏటా 21 లక్షలకు పైగా చేప పిల్లలు వదులుతుంటారు. నదిలో నీటిమట్టం 790 అడుగులకు వచ్చినప్పుడు చేపల వేట చేపట్టాలి. ప్రస్తుతం 878 అడుగుల నీటిమట్టం ఉన్నా వేటాడుతున్నారు. అక్రమార్కులు ఇతర ప్రాంతాల నుంచి వేటగాళ్లను రప్పించి రాత్రివేళ నదిలోకి పంపించి వేట కొనసాగిస్తున్నారు.

నిత్యం 2 వేల టన్నులు తరలింపు

● కృష్ణానదిలో వదిలే చేప పిల్లల్లో బేర్షలు, బట్టగెండె, పొట్టు, మోసు రకాలు ఉంటాయి. వీటిని ఔషధాలు, కాస్మోటిక్స్‌లో ఉపయోగిస్తారు. ఒకసారి అలివి వల నదిలో వేస్తే సుమారు 10 నుంచి 15 క్వింటాళ్ల వరకు చేపలు చిక్కుతాయి. వీటిలో సగం వరకు చేపపిల్లలే ఉంటాయి.. వాటిని నది ఒడ్డున ఆరబెట్టి రవాణా చేస్తున్నారు.

● నిత్యం రెండు వేల టన్నుల వరకు చేపలు పడుతున్నారు. వీటిలో 1,500 టన్నులను ఐస్ బాక్సుల్లో భద్రపరిచి విజయవాడ, గుంటూరు నగరాలతోపాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. అక్కడ కిలో రూ.200 నుంచి రూ.250 వరకు విక్రయిస్తున్నారు.

● వలలో చిక్కి చనిపోయిన వాటిని, చిన్న చేపలను మత్స్యకారులు ఎండబెట్టి వారే వ్యాపారం చేసుకుంటుంటారు. ఇవి కిలో రూ.50 నుంచి రూ.100 చొప్పున మార్కెట్‌కు తరలిస్తుంటారు. బయట ప్రాంతాల్లో కిలో రూ.100 నుంచి రూ.200కు అమ్ముతుంటారు.

నది ఒడ్డున తిష్ఠ

శాతనకోట, జంగంపాడు, నెహ్రూ నగర్, ముచ్చుమర్రి, చాబోలు, సంగమేశ్వరం, బలపాల తిప్ప, జానాలగూడెం ప్రాంతాల మీదుగా కృష్ణా నది ప్రవహిస్తోంది.

చేపల మాఫియా బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలతోపాటు వైజాగ్ నుంచి మత్స్యకారులను పిలిపించారు. ఒకొక్కరికి నెలకు రూ.12 వేల చొప్పున చెల్లిస్తున్నారు.

నాలుగు మండలాల్లోని ఎనిమిది ప్రాంతాల్లో 20 గుడారాలు వెలిశాయి. ఒక్కోదాంట్లో 10 నుంచి 20 మంది వరకు ఉంటున్నారు. వీరంతా అలివి (చేప పిల్లలూ పట్టుకొనేందుకు ప్రత్యేకంగా వాడేవి) వలలతో రేయింబవళ్లు నదిలో వేట కొనసాగిస్తున్నారు.

చేపల మాఫియా కనుసన్నల్లో దందా కొనసాగుతోంది. వివిధ శాఖ అధికారులు అటువైపు రాకుండా రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఇచ్చి మచ్చిక చేసుకొంటున్నారు.

పండక్కెళ్లొస్తాం

విద్యాసంస్థలకు జనవరి 10 నుంచి 18వ తేదీ వరకు సెలవులు ప్రకటించడంతో నంద్యాల పట్టణంలోని వసతిగృహాల్లో ఉండే విద్యార్థులు సొంతూర్లకు ప్రయాణమవుతున్నారు. దీంతో వసతిగృహాలు ఖాళీ అయ్యాయి. బస్టాండులో శుక్రవారం రద్దీ నెలకొంది. వివిధ బస్సులు ఎక్కేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రయాణికులు పోటీ పడ్డారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

బరిలో దిగితే గోల్ కొట్టాల్సిందే

హాకీ స్టిక్ పట్టుకొని బరిలో దిగితే.. క్రీడా వ్యూహాలతో ప్రత్యర్థుల ఆటకట్టిస్తాడు.. బోల్తా కొట్టిస్తూ గోల్స్ సాధిస్తాడు.. పట్టు సాధించి పతకాలు ఒడిసిపడుతూ ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. ఆదోని మండలం పాండవగల్లుకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి పి.శ్రీనివాసరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికార్జున, నర్సప్పల వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. హాకీలో లెఫ్ట్‌అవుట్ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. గత నెల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాడు. అండర్-17 హాకీ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడమే తన లక్ష్యమని చెబుతున్నాడు క్రీడాకారుడు శ్రీనివాసరెడ్డి.

– న్యూస్‌టుడే, ఆదోని క్రీడలు

ప్రాజెక్టులకు రూ.950 కోట్లు అవసరం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి 2026-27 సంవత్సరానికిగాను రూ.950 కోట్లతో ప్రాథమిక బడ్జెట్ తయారైంది. కర్నూలులోని కార్యాలయంలో కర్నూలు సీఈ కె.కబీర్‌బాషా శుక్రవారం ఇంజినీర్లతో సమావేశమయ్యారు. అత్యవసర పనులకు ఎంత నిధులు అవసరమన్న అంశాలపై సమీక్షించారు. మరోసారి చర్చించిన తర్వాత ఆన్‌లైన్ ద్వారా ఈఎన్‌సీ కార్యాలయానికి నివేదికలు పంపనున్నారు.

ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టులకు రూ.280 కోట్లు, భూసేకరణకు రూ.154 కోట్లు నిధులు కేటాయించాలని ఇంజినీర్లు పేర్కొన్నారు. వెలుగోడు జలాశయం నిర్వహణకు రూ.18 కోట్లు, 42 కి.మీ. వరకు కాలువ పనులకు రూ.220 కోట్లు అవసరమని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టుకు రూ.245 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్‌పై సీఈ అభ్యంతరం తెలిపారు. ఈ ఏడాది రూ.40 కోట్లతో పనులు నిర్వహించాలని సూచించారు. గోరుకల్లుకు గతేడాది రూ.53 కోట్లు కేటాయించిన నేపథ్యంలో 2026-27లో రూ.30 కోట్లు మంజూరు చేయాలన్నారు. ఇతర ప్రాజెక్టులకు ప్రతిపాదనలు చేశారు.

కళారాధన

శ్రీశైల మహాక్షేత్రంలోని ఆలయ దక్షిణ మాడవీధిలో శుక్రవారం కళారాధన కార్యక్రమం జరిగింది. స్థానిక భ్రమరాంబా నృత్య కళాశాల, నందికొట్కూరుకు చెందిన కళాకారిణులు పలు భక్తిగీతాలకు కూచిపూడి నృత్యాలు చేశారు. కళాకారిణులు చేసిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

వేదికపై నృత్యం చేస్తున్న కళాకారిణులు

ప్రైవేటు దోపిడీ

■ పండగ వేళ ప్రయాణికులపై బాదుడు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ సమీపిస్తోంది. అన్ని ప్రాంతాల్లో పండగ వాతావరణం నెలకొంది. విద్యా సంస్థలకు ఇప్పుడే సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో స్వప్రాంతాలకు వెళ్లేందుకు జనం సిద్ధమయ్యారు. ఇదే అవకాశంగా ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు. బస్సు ఛార్జీలను అమాంతం పెంచేశారు.

మూడు, నాలుగింతల వసూలు

☛ ఉమ్మడి జిల్లా నుంచి ప్రతిరోజూ సుమారు ఐదు వేల మంది వరకు హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాలకు రాకపోకలు సాగిస్తుంటారు. పండగ సమయాల్లో 20 వేల మందికిపైగా ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు తమ స్వప్రాంతాలకు వచ్చి వెళ్తుంటారు. దీనిని అవకాశంగా చేసుకొని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు.

☛ బీఆర్ఎస్, ఇందు, కావేరి, కేవీస్సార్, మార్నింగ్ స్టార్ తదితర ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు కర్నూలు, నంద్యాల నుంచి ప్రధాన నగరాలకు రాత్రి వేళల్లో బస్సులు నడుస్తుంటాయి. వీటిల్లో ప్రతిరోజూ టికెట్ ఛార్జీల్లో రూ.100 నుంచి రూ.200 వరకు ధరల్లో మార్పు ఉంటుంది. పండగ సమయాల్లో సాధారణ ఛార్జీలకన్నా మూడు, నాలుగింతలు అధికంగా ఉంటుంది. తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఎక్కడి నుంచి ఎక్కడికి	ఆర్టీసీ ఛార్జీ	ప్రైవేటు బస్సుల్లో (నాన్ ఏసీ) ఛార్జీ
కర్నూలు-హైదరాబాద్	రూ.350	రూ.600
కర్నూలు-బెంగళూరు	రూ.600	రూ.950
కర్నూలు-విజయవాడ	రూ.555	రూ.850
నంద్యాల-హైదరాబాద్	రూ.470	రూ.750

అధనపు వెలుగులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనకు మంచి స్పందన లభించింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాది మంది దీనిని సద్వినియోగం చేసుకున్నారు. గతేడాది మార్చి 1వ తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు విద్యుత్తు శాఖ దరఖాస్తులు స్వీకరించింది. ప్రస్తుతం ఇంట్లో పెరిగిన విద్యుత్తు పరికరాల వినియోగానికి అనుగుణంగా జనం అదనపు లోడుకు మొత్తం చెల్లించారు.

డివిజన్	సర్వీసులు	ఆదాయం(రూ.లలో)
కర్నూలు	1,288	60,97,600
ఆదోని	1,754	52,38,950
ఎమ్మిగనూరు	591	21,93,350
నంద్యాల	5,432	1,84,01,250
ఆత్మకూరు	733	24,01,250
డోన్	1,754	55,85,250

⏩ ఉమ్మడి జిల్లాలో 11,552 విద్యుత్తు సర్వీసులకు సంబంధించి క్రమబద్ధీకరణ దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 17,028 కిలోవాట్ల అదనపు లోడుకు రూ.1,94,81,650 మేర నగదు జమ చేశారు. సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్‌మెంటు ఛార్జీలన్నీ కలిపి మొత్తం రూ.2,45,90,650 వసూలైంది. ఒక్కో కిలోవాట్‌కు రూ.1,250 చొప్పున ఎంత అదనపు లోడు ఉన్నా క్రమబద్ధీకరణకు విద్యుత్తు శాఖ 50 శాతం రాయితీ అందించింది.

⏩ అదనపు లోడు పెంపుతో విద్యుత్తు శాఖకు వచ్చిన ఆదాయంతో నియంత్రికల సామర్థ్యం పెంచేలా చర్యలు చేపట్టింది. లోవోల్టేజీ సమస్యలు లేకుండా నిరంతర సరఫరా అందిస్తోంది. సింగిల్ ఫేస్ లైన్లను త్రీఫేస్ లైన్లుగా సామర్థ్యం పెంచి పల్లెలకు సైతం నిరంతర విద్యుత్తు సరఫరా అందిస్తున్నారు.

తారుస పడని పనులు

■ సంక్రాంతి నాటికి కష్టమే

కోవెలకుంట్ల నుంచి వెలగటూరు, బిజినవేముల గ్రామాల మీదుగా నంద్యాలకు వెళ్లే రహదారిలో ఎస్.కూలూరు వరకు 17 కి.మీ. పొడవునా పనులు చేసేందుకు రూ.5 కోట్లు మంజూరయ్యాయి.

నంద్యాల పట్టణం న్యూస్‌టుడే : సంక్రాంతి నాటికి రహదారుల రూపురేఖలు మారాలి.. ఆ దిశగా తక్షణం పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారుల ఆలస్యంగా మేల్కొనడంతో పనులు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి.

గత వైకాపా ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో జనం నరకయాతన అనుభవించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రహదారుల మరమ్మతులకు నిధులు విడుదల చేసినా పనులు మందకొడిగా సాగుతున్నాయి. పదుల సంఖ్యలో రోడ్ల పనులు.. ఇంకనూ టెండర్ల దశలోనే ఉండటం గమనార్హం. ప్రత్యేకించి కర్నూలు జిల్లాలో 85 శాతం రహదారులు దెబ్బతిన్నాయి. ఇప్పటికీ 40 శాతం పనులే పూర్తయ్యాయి.

మొత్తం రహదారులు	మరమ్మతులు చేయాల్సింది	ఇప్పటి వరకు పూర్తి చేసింది
1,512.605 కి.మీ.లు	599.52 కి.మీ.లు	505.92 కి.మీ.లు

ఇంకా టెండరు దశలోనే..

⏩ నంద్యాల జిల్లాలో నాబార్డు కింద రూ.46.10 కోట్లతో 38 పనులు మంజూరవగా.. ఇందులో ఐదు పనులు అసలు ప్రారంభమే కాలేదు. ఎండీఆర్ ప్లాన్ కింద ఎనిమిది పనులకు రూ.18.30 కోట్లు కేటాయింగా ఐదు పనులు ఇటీవలే ప్రారంభమయ్యాయి. మరో మూడు టెండరు దశలోనే ఉన్నాయి.

⏩ స్టేట్ హైవే ప్లాన్‌కు సంబంధించి 11 పనులకు రూ.30.15 కోట్లు మంజూరవగా.. ఒక్కటి మాత్రమే పూర్తవగా.. 10 పనులు ఇటీవలే ప్రారంభమయ్యాయి. ఎండీఆర్ అదనపు ప్లాన్ కింద 13 పనులకు రూ.42.30 కోట్లు కేటాయించగా.. అన్నీ టెండర్ల దశలోనే ఉండటం గమనార్హం.

⏩ ఎస్‌హెచ్ అదనపు ప్లాన్ పనులకు రూ.30.80 కోట్లు మంజూరవగా.. 10 పనుల్లో ఒక్కటి మాత్రమే పారంభమైంది. తొమ్మిది టెండర్ల దశలోనే ఉన్నాయి.

⏩ ఎండీఆర్ ప్లాన్ జీవో 615కు సంబంధించిన రెండు పనులు, జీవో 666కు సంబంధించి 11, జీవో నంబరు 619కు చెందిన 10 పనులు, ఎస్‌హెచ్ ప్లాన్ జీవో 666 కింద ఏడు పనులు మంజూరవగా అన్నీ టెండరు దశలోనే ఉన్నాయి. వివిధ పథకాల కింద జిల్లాలో 365.35 కి.మీ. పొడవునా 110 రహదారుల మరమ్మతులకు రూ.207.67 కోట్లు కేటాయించగా.. అందులో 33 పనులు మాత్రమే పూర్తయ్యాయి.. ఒక రోడ్డు పనులు మాత్రమే వేగంగా జరుగుతోంది. 21 పనులు ఇటీవలే ప్రారంభమవగా.. 55 టెండర్ల దశలోనే ఉండిపోయాయి.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 20 లక్షల మంది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని ఎంపీ డా.బైరెడ్డి శబరి పేర్కొన్నారు. రామకృష్ణ పీజీ కళాశాలలో ఎంపీ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి, వికాస్ ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ లాచారావు, ప్లేస్‌మెంట్ అధికారి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ డా.శబరి

మహాశివరాత్రికి ఘనమైన ఏర్పాట్లు



సమావేశంలో కలెక్టర్ రాజకుమారి, ఈవో శ్రీనివాసరావు, ఎస్పీ సునీల్ షొరాణ్

■ సమీక్షలో కలెక్టర్ రాజకుమారి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో వచ్చేనెల 8 నుంచి 18 వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మెరుగైన సౌకర్యాలతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ రాజకుమారి వివిధ శాఖ ఆదేశించారు. ప్రభుత్వశాఖల, దేవస్థానం అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూంలో కలెక్టర్ నేతృత్వంలో శుక్రవారం జరిగిన సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, అటవీశాఖ డీఎఫ్ఓలు విఘ్నేష్ అప్పావా, నీరజ్, భవిత కుమారి, ఆలయ ఈవో శ్రీనివాస్‌రావు, ధర్మకర్తల మండలి సభ్యులు భరద్వాజ శర్మ, ఆలా అనిల్‌కుమార్, కాశీనాథ్, రేఖాగౌడ్, గంగమ్మ, పలువురు జిల్లా స్థాయి, కర్ణాటక, తెలంగాణ, ప్రకాశం జిల్లాల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నీటి సరఫరా, తాత్కాలిక వసతి, మరుగుదొడ్ల సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వీఐపీలకు నిర్ణీత సమయాల్లోనే దర్శనాలు కల్పిస్తామన్నారు.

ఇవి తప్పకుండా చేపట్టాలి

⏩ 10 చోట్ల వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, 30 పడకల తాత్కాలిక వైద్యశాల, ప్రత్యేక వైద్యుల ఏర్పాటు జరుగుతుందన్నారు. డీఎంహెచ్ఓ మందులు, వైద్యులను సమకూర్చాలన్నారు.

⏩ ఆత్మకూరు-దోర్నాల, దోర్నాల-శ్రీశైలం మధ్య రహదారులకు మరమ్మతులు, ఇరువైపులా బర్మ్‌లను బలోపేతం చేయాలన్నారు. రహదారిపై రెండు వాహనాలు వెళ్లే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్అండ్‌బీ, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

⏩ అటవీ, పోలీసు శాఖల సహకారంతో వెంకటాపురం నుంచి శ్రీశైలం వరకు 46 కి.మీ దూరం అడవిలో పాదయాత్రకు సౌకర్యాలు కల్పించాలన్నారు.

⏩ భక్తులకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిల్టర్, క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలన్నారు.

⏩ శ్రీశైలంలోని హోటళ్లలో ఆహార పదార్థాలను నిర్ణీత ధరలకు విక్రయించాలన్నారు. సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ తనిఖీలు చేయాలన్నారు.

⏩ నాగర్‌కర్నూలు వైపు అక్కడి రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖ, ఆర్టీసీ అధికారులు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. లింగాలగట్టు స్నానఘాట్ల వద్ద రక్షణ ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు.

⏩ బీఎస్ఎన్ఎల్ అధికారులు ప్రైవేటు సెల్ టవర్ల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని సిగ్నల్స్ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

⏩ ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లలో ఒకేసారి 13 వేల మంది భక్తులు దర్శనం కోసం వేచి ఉంటున్నందున వారికి ప్రసాదం, తాగునీరు అందించాలన్నారు.

3 వేల మందితో బందోబస్తు

– సునీల్ షొరాణ్, ఎస్పీ

బ్రహ్మోత్సవాలకు 3వేల మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తాం. డ్రోన్‌లతో ట్రాఫిక్‌ను పర్యవేక్షించడంతోపాటు బ్లూకోల్ట్ సిబ్బంది ట్రాఫిక్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. ఘాట్‌రోడ్డుపై వాహనాలను నడిపే అనుభవం ఉన్న డ్రైవర్లకు విధులు కేటాయించాలి.

30 లక్షల లడ్డూలు విక్రయిస్తాం

– ఎం.శ్రీనివాసరావు, ఈవో

శ్రీశైల క్షేత్రంలో భక్తులకు 3.4 లక్షల చ.అ. విస్తీర్ణంలో తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల లడ్డూలు విక్రయిస్తాం. 27 ఎకరాల్లో కార్ పార్కింగ్ ప్రదేశాలు, రింగ్‌రోడ్డుకు ఒక వరుసలో పార్కింగ్ కల్పిస్తాం. 37 ఆర్.ఓ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తాం. డీవోటీ ఇన్ఫర్మేషన్ యాప్, చిన్నారులకు రిస్ట్‌ప్యాడ్‌లు ఏర్పాటు చేస్తాం. 606 సీసీ కెమెరాలతో క్షేత్రం అంతా పర్యవేక్షిస్తాం.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి అన్ని కులాల అవివాహిత వధూవరులకు **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్** కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 10న), రేపు(ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

అమ్మ దర్శనం.. అలంకార వైభవం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస పూజల్లో భాగంగా అర్చకులు గోదాదేవి సన్నిధిలో తిరుప్పావై ప్రబంధంలోని పాశురాలను స్వామికి విన్నవించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ సీఏవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు.

నేత్రపర్వంగా పల్లకోత్సవం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నందవరం గ్రామ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అర్చకులు అమ్మవారికి నేత్రపర్వంగా పల్లకోత్సవం నిర్వహించారు. అందంగా అలంకరించిన పల్లకిలో ఉత్సవ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు, అర్చకులు

ఘనంగా భ్రమరాంబాదేవికి ఊయలసేవ

స్వామిఅమ్మవార్లకు ఊయలసేవ నిర్వహిస్తున్న ఈవో దంపతులు, అర్చకులు

శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీభ్రమరాంబా దేవికి వైభవంగా ఊయలసేవ జరిగింది. ఆలయ ప్రాంగణంలో విశేష పుష్పాలంకరణలతో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊయలపై కొలువుదీర్చారు. అర్చకులు స్వామిఅమ్మవార్లకు షోడశోపచార పూజలు నిర్వహించారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్ర నామార్చనలు జరిపారు. – న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

బండ లాగి.. విజేతగా నిలిచి

☛ ప్రథమ స్థానంలో ధర్మవరం సుబ్బారెడ్డి వృషభాలు



బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని చేనేత మైదానంలో శుక్రవారం నిర్వహించిన బండ లాగుడు పోటీల్లో సీనియర్ సైజు విభాగంలో ఏపీసీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి వృషభాలు విజేతగా నిలిచాయి. పోటీల్లో బండను 3,900 అడుగులు లాగాయి. నంద్యాల జిల్లా ఎస్.కొత్తూరు చెందిన బీరం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి ఎద్దులు 3,805 అడుగులు లాగి రెండో స్థానం సాధించాయి. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన విశ్రాంత ఏఎస్పీ సుంకి సురేందర్‌రెడ్డి ఎద్దులు 3,792 అడుగులు లాగి మూడో స్థానంలో నిలిచాయి. కడప జిల్లా మైదుకూరుకు చెందిన కుర్రా వెంకటేష్‌యాదవ్ వృషభాలు 3,600అడుగులు లాగి నాల్గో స్థానం.. చౌటుపల్లికి చెందిన మార్తల చంద్రశేఖర్‌రెడ్డి వృషభాలు 3347అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి రూ.లక్ష, రూ.75వేలు, రూ.50 వేలు, రూ.30వేలు, రూ.20వేల నగదు బహుమతి అందజేశారు. మొత్తం 84 జతల ఎద్దులు పోటీల్లో పాల్గొన్నాయి. పోటీలను తిలకించేందుకు అర లక్షకు పైగా ప్రజలు వచ్చారు. మహిళలు వేలాదిగా తరలిరావడం విశేషం. కార్యక్రమంలో చంద్రశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, మహేంద్ర, విరుపాక్షిరెడ్డి, సీనియర్ యాంకర్లు వేమారెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

పండగ ప్రయాణం.. భద్రంగా సాగుదాం

☛ 44వ జాతీయ రహదారిలో తస్మాత్ జాగ్రత్త

వెల్దుర్తి కూడలిలో అడ్డగోలుగా వెళ్తున్న వాహనాలు

కొత్త లేయర్ పనులు చేపట్టకుండా.. అతుకులతోనే సరిపెట్టారు

వెల్దుర్తి, డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవులు మొదలయ్యాయి.. సొంతూళ్లకు త్వరగా చేరుకోవాలనే ఉత్సాహంతో ప్రమాదాల బారిన పడుతుంటారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లే 44వ జాతీయ రహదారిపై రద్దీ పెరిగిపోయింది. రహదారి నిర్వహణ అధ్వానంగా ఉంటోంది. ఇటీవల బస్సు ప్రమాదంలో 19మంది సజీవదహనం కావడంతో రాత్రి ప్రయాణించాలంటే ఆందోళన చెందే పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల్లో అభద్రతా భావాన్ని పోగొట్టేందుకు అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

● జాతీయ రహదారి కర్నూలులోని పంచలింగాల వద్ద మొదలుకుని ప్యాపిలి మండలం వరకు 70కి.మీ. మేర విస్తరించింది. రోజూ పదివేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. సెలవుల్లో ఈ సంఖ్య అధికమైంది.

కళ్లకు నేరుగా లైటింగ్

ఉమ్మడి జిల్లాలోని 44వ జాతీయ రహదారి డివైడర్ మధ్యలో చెట్ల పెంపకం చేపట్టాలి. నిర్వహణ లేక గతంలో పెంచిన మొక్కలు ఎండిపోయాయి. వెల్దుర్తి, కర్నూలు, మదార్‌పురం, అమకతాడు, కంబాలపాడు, ప్యాపిలి ప్రాంతాల్లో డివైడర్ మధ్య చెట్లు కనిపించని దుస్థితి. రాత్రివేళల్లో వ్యతిరేక దిశలో వచ్చే వాహనాల లైటింగ్ మరోవైపు వెళ్తున్న వాహన చోదకులకు పడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

నిఘా, తనిఖీలు అవసరం

● కర్నూలులోని టోల్ ప్లాజా వద్ద అధికారులు వాహనాల తనిఖీ చేపట్టాలి. నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు చేపట్టడం, డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడంతో ప్రమాదాలు అరికట్టొచ్చు.

● డోన్ ప్రాంతంలోని ఓ దాబా వద్ద ప్రైవేటు బస్సులు భోజనం కోసం నిలుపుతారు. నెల క్రితం ఇక్కడ భోజనం కోసం బస్సు దిగిన ప్రయాణికుడి లగేజీని కొందరు ఎత్తుకెళ్లారు.

● జాతీయ రహదారి అధ్వానంగా ఉండటంతో గంటలో జరగాల్సిన ప్రయాణం గంటన్నర పడుతోంది.

● పోలీసు పెట్రోలింగ్ వాహనం నిత్యం జాతీయ రహదారిపై పహారా కాసేలా చర్యలు తీసుకోవాలి. అమకతాడు టోల్ ప్లాజా సమీపంలో నిఘా పెంచి, ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలి.

వేగ నియంత్రికలు గుర్తించక

● ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్లలో పోలీసులు వేగ నియంత్రికలు ఏర్పాటు చేశారు. వాటికి జీబ్రా లైన్స్ చెదిరిపోయాయి. ప్రయాణికులు వాటిని గుర్తించలేకపోతున్నారు. వేగంగా వెళ్తూ.. ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనకాల వస్తున్న వాహనాలు ఢీకొడుతున్నాయి. వెల్దుర్తి, డోన్, కంబాలపాడు, ప్యాపిలి కూడళ్లలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

● వర్షాలకు దెబ్బతిన్న చోట మరమ్మతులు చేపట్టి జాతీయ రహదారి సిబ్బంది చేతులు దులుపుకొన్నారు. గుత్తి పెట్రోలు బంకు, నాయకల్లు ఉపరితల వంతెన, వెల్దుర్తి సమీపంలోని మదార్‌పురం, అమకతాడు స్టేజీ, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లో అతుకుల రోడ్డు వేశారు. వాహన చోదకులు వాటిని తప్పించే క్రమంలో ఒక్కసారిగా వాహనాన్ని పక్కకు తిప్పుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో కొత్త లేయర్ పనులు చేపడితే ప్రమాదాలు నివారించవచ్చు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎంపీ డా. బైరెడ్డి శబరి పేర్కొన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజా దర్బారు నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు సాధ్యమని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయం, రైతు సాధికార సంస్థ, సెర్ప్, వెలుగు శాఖల అధికారులతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం, ఎంపీడీవో నూర్జహాన్, వెలుగు ఏపీఎం గోపాల్, ఏవో కిశోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చదరంగం పోటీలు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలో ఈనెల 17న రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు వెంకటరాముడు శుక్రవారం తెలిపారు. బాలబాలికలు, మహిళలు, పురుషులకు విభాగాలవారీగా పోటీలు ఉంటాయన్నారు. ప్రవేశ రుసుం రూ.200 చెల్లించాలన్నారు. ఆసక్తి ఉన్నవారు వివరాల కోసం 8309253949, 9121340169 సంప్రదించాలన్నారు.

తాళాలు వేసే సంస్కృతి ఎక్కడైనా ఉందా?

డోన్, న్యూస్‌టుడే: భవనాలు పరిశీలించేందుకు వెళ్తే తాళాలు వేసే సంస్కృతి ఎక్కడైనా ఉందా అని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ సమీపంలో ఉడుములపాడు పరిధిలో నూతనంగా నిర్మించిన తితిదే కల్యాణ మండపం పరిశీలించేందుకు వెళ్లగా అక్కడ తాళం వేయటం ఏంటని ప్రశ్నించారు. వైకాపా హయంలో రూ. 3.30 కోట్లతో కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేశామన్నారు. భవనం పనులు ఎన్నికలనాటికే పూర్తయ్యే దశకు వచ్చాయన్నారు. ఏడాదిన్నర కాలంగా పనులు పూర్తిచేయకపోగా.. ఎందుకు నిరుపయోగంగా ఉంచారని పరిశీలించేందుకు వస్తే తాళాలు వేయటం సరికాదన్నారు. ఎవరి హయాంలో భవనాలు ప్రజల కోసం కడితే, వారు కనీసం పరిశీలించేందుకు కూడా అవకాశం లేదా అని ప్రశ్నించారు. ప్రజల గుండెల్లో నుంచి వైకాపా అభివృద్ధిని చెరపలేరన్నారు. ఏడాదిన్నర కాలంలో కూటమి ప్రభుత్వం ఏం అభివృద్ధి పనులు చేశారో తెలియజేయాలన్నారు. గతంలో ప్రారంభించిన పనులను ఆపారని ఆరోపించారు. ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రాజ్‌కుమార్, నాయకులు శ్రీరాములు, మల్లెంపల్లె రామచంద్రుడు, జాకీర్ హుసేన్ పాల్గొన్నారు.

గేటు ఎదుట మాట్లాడుతున్న రాజేంద్రనాథ్‌రెడ్డి

రాజకీయం చేయటం తగదు

మాట్లాడుతున్న వలసల రామకృష్ణ తదితరులు

డోన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చేసి ఓర్వలేక వైకాపా నాయకులు నిందలు వేయడం తగదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ తదితరులు పేర్కొన్నారు. వైకాపా నాయకులు వస్తున్నారంటేనే తితిదే కల్యాణ మండపం తలుపులు తెరిచి ఉంచుతారా, పట్టణ శివారులో ఉన్న భవనంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని తాళాలు వేస్తే దాన్ని రాజకీయం చేయటం మాజీ మంత్రికి తగునా అని వలసల రామకృష్ణ అన్నారు. కల్యాణ మండపం ప్రారంభం కాలేదని, అధికారులకు నియమ నిబంధనలు ఉంటాయని, మీరు వచ్చారని చెప్పగానే తాళాలు తెరిచి ఉంచుతారా అని ప్రశ్నించారు. మీకు అభివృద్ధి చూడాలంటే మా ఎమ్మెల్యే వెంట వస్తే చూపిస్తామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు విషయంలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. కూటమి ప్రభుత్వమే నియోజకవర్గంలో ప్రాజెక్టు ద్వారా ఎన్నో చెరువులు నింపి కళకళలాడేలా చేశారన్నారు. నియోజకవర్గం ప్రస్తుతం ప్రశాంతంగా ఉందన్నారు. తెదేపా రాష్ట్రకార్యదర్శి ఫణిరాజ్, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

శతశాతం ఫలితాలే లక్ష్యం

డబ్ల్యూగోవిందిన్నె (దొర్నిపాడు), న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో శత శాతం ఫలితాలే లక్ష్యమని డీఈవో జనార్దన్‌రెడ్డి తెలిపారు. దొర్నిపాడు మండలం డబ్ల్యూగోవిందిన్నెలోని ఎంపీపీ(స్పెషల్), డబ్ల్యూకొత్తపల్లెలోని జడ్పీ పాఠశాలలను శుక్రవారం డీఈవో తనిఖీలు చేశారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారమే అందిస్తున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలును సమీక్షించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఎంఈవో మనోహర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : ప్రయాణికుల భద్రతే అత్యున్నత ప్రాధాన్యంగా ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రైవేట్ ట్రావెల్స్, కాంట్రాక్ట్ బస్సు యజమానులు, ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వాహనాలు నడపటంలో అతివేగం, అజాగ్రత్తగా డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. రహదారి భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయడంతోపాటు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి బస్సులో అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాల్సిందిగా సూచించారు. ప్రతి బస్సుకు నిబంధనలు ఉండాలన్నారు.

చదువంటే ప్రాణం.. సేవలతో న్యాయం

☛ జాతీయ లా యూనివర్సిటీల్లో సీట్లు పొందిన యువతులు

సమాజంలో సాంకేతికత దినదినాభివృద్ధి చెందుతుండడంతో ఎక్కువ మంది విద్యార్థులు కంప్యూటర్ విద్య కోసం ట్రిపుల్‌ఐటీ, జేఈఈ మెయిన్స్‌లో పోటీపడుతున్నారు. పలువురు విద్యార్థులు మాత్రం సమాజానికి సేవ చేయాలని, ప్రజలకు చట్టాలపై అవగాహన, న్యాయం అందించాలని, న్యాయవాద వృత్తిలో స్థిరపడాలనే ఉద్దేశంతో న్యాయ విద్యపై ఆసక్తి చూపుతున్నారు. దేశంలోని 26 జాతీయ లా యూనివర్సిటీల్లో ప్రవేశాల కోసం లక్ష మందికి పైగా పోటీ పడిన జాతీయ స్థాయి పరీక్షల్లో నంద్యాల జిల్లాకు చెందిన ఇద్దరు యువతులు యాపమాను విజయలక్ష్మి, పీవీ నిత్యలీలా సత్తా చాటారు. ఇటీవల నిర్వహించిన కామన్ లా అడ్మిషన్ టెస్ట్(క్లాట్)-2026లో పరీక్షల్లో మంచి ర్యాంకులు పొంది జాతీయ యూనివర్సిటీల్లో సీట్లు పొందారు. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఎడ్యుకేషన్ విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అభినందించారు.

– న్యూస్‌టుడే, నంద్యాల వ్యవసాయం(పాణ్యం గ్రామీణం)

చట్టాలపై అవగాహన కల్పిస్తా

- యాపమాను విజయలక్ష్మి, గోరుకల్లు

పాణ్యం మండలం గోరుకల్లు గ్రామానికి చెందిన పెద్దస్వామి, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె యాపమాను విజయలక్ష్మి హైదరాబాద్‌లో ఇంటర్ ఎంఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. తండ్రి నంద్యాలలో అడ్వకేట్‌గా, తల్లి వీఆర్వోగా పని చేస్తున్నారు. ఎలాగైనా న్యాయవాద వృత్తిలో స్థిరపడాలని, జాతీయ లా యూనివర్సిటీలో స్థానం పొందాలన్న లక్ష్యంతో నిత్యం సాధన చేసింది. పట్టుదలతో చదివి క్లాట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకు 4808తోపాటు ఏపీలో ఉమెన్ కేటగిరీలో 31వ ర్యాంకు సాధించి రాష్ట్రంలో ఉన్న ఏకైక జాతీయ లా యూనివర్సిటీ విశాఖపట్నంలోని దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీలో సీటు సాధించింది. పేదలకు సేవ చేయాలని, ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు న్యాయమూర్తిగా వెళ్లాలన్న లక్ష్యంతో చదువుతున్నట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ఉన్నత ఉద్యోగం సాధించాలి

- పీవీ నిత్యలీలా, పాణ్యం

మండల కేంద్రం పాణ్యంకు చెందిన పీవీ గోపీకృష్ణరావు, రాధ దంపతుల కుమార్తె పీవీ నిత్యలీలా హైదరాబాద్‌లోని ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఎంఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. తండ్రి గోపీకృష్ణారావు ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రధాన అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. న్యాయ విద్యపై ఆసక్తి ఉండడంతో దానిపై దృష్టి పెట్టింది. దేశంలో ఉన్న ప్రముఖ లా యూనివర్సిటీల్లో సీటు సాధించాలని లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ఇంటర్‌తోపాటు ప్రత్యేకంగా పుస్తకాలు చదివింది. ఫలితంగా క్లాట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకు 1,854 సాధించి సిమ్లాలోని జాతీయ లా యూనివర్సిటీలో సీటు పొందింది. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అంతర్జాతీయ చట్టాలపై పట్టు సాధించి కార్పొరేట్ స్థాయిలో ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో చదువుతున్నట్లు నిత్యలీలా పేర్కొన్నారు.

డీఐజీ చెంతకు విజయ డెయిరీ వివాదం

☛ పోలీసులపై మాజీ ప్రజాప్రతినిధుల ఫిర్యాదు

ఈనాడు, కర్నూలు: విజయ డెయిరీ వివాదం రోజుకో మలుపు తిరుగుతూ చివరికి డీఐజీ చెంతకు చేరింది. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు శుక్రవారం కర్నూలు వచ్చి డీఐజీ కోయ ప్రవీణ్‌ను కలిశారు. కొద్ది రోజులుగా విజయ డెయిరీ వద్ద జరుగుతున్న పరిణామాలను వివరించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే డెయిరీ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. డెయిరీ డైరెక్టర్లు, అధికారులపై నంద్యాల పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. విజయ డెయిరీ పాల సొసైటీ అధ్యక్ష ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు.

ఉత్తర్వులు అమలు కావడం లేదంటూ..

పాల సొసైటీల అధ్యక్షుల ఎన్నికలు, త్రిసభ్య కమిటీ విచారణల కారణంగా డెయిరీ వద్ద ఇటీవలికాలంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి తలెత్తుతోంది. దీంతో అక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు ముందుజాగ్రత్త చర్యగా పోలీసులను మోహరిస్తున్నారు. వివాదాస్పదమైన నిర్ణయాలు తీసుకుంటూ వివాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో విజయ డెయిరీకి చెందిన కొందరు డైరెక్టర్లను తాజాగా బైండోవర్ చేశారు. దీంతో డెయిరీ ఛైర్మన్ ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు డెయిరీలోకి వస్తే ముందుగా యాజమాన్యం అనుమతి తీసుకోవాలని తాము గతంలో హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకున్నా అవి అమలు కావడంలేదని విన్నవించారు. ప్రతివాదులుగా వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, రేంజి డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల ఎస్పీ సునీల్ షొరాణ్, నంద్యాల తాలూకా సీఐ ఈశ్వరయ్యను చూపారు. వారు ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

కొనసాగుతున్న ఉత్కంఠ

ముత్యాలపాడు పాల సొసైటీ అధ్యక్షుడిగా భూమా విఖ్యాత్‌రెడ్డి ఎన్నిక చెల్లదని చూపించాలని డెయిరీ యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలతో వివాదాలు రోజురోజుకు ముదురుతున్నాయి. విచారణ కమిటీ వేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. డెయిరీ యాజమాన్యం ఎత్తులు పారకపోవడంతో ఆ వివాదం ఎలా ముగుస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

ప్రమాదాల నివారణపై అవగాహన

మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరిలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఫైర్, వైద్య, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సిద్ధరామప్ప దుకాణ సముదాయం, ప్రైవేటు సత్రాలలో అగ్ని ప్రమాదాలు జరిగితే ఎటువంటి చర్యలు తీసుకోవాలని మాక్ డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో నాగ జ్యోతి, తహసీల్దార్ శ్రీనివాసులు, జిల్లా ఫైర్ అధికారి శంకర్‌ప్రసాద్, పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం టోల్‌గేటు వద్ద కారులో మద్యం సీసాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : ఎవరైనా ఆలయ దర్శనానికి వస్తే పుష్పం, పత్రం, ఫలాలు తీసుకొచ్చి భగవంతుడికి సమర్పించడం పరిపాటి. ఆధునిక కాలం పోకడకు అలవాటు పడ్డ ఓ ప్రబుద్ధుడు ఏకంగా తన కారులో బీర్‌బాటిళ్ల కేస్‌తో శ్రీశైలానికి వచ్చాడు. శ్రీశైలంలోని దేవస్థానం టోల్‌గేటు సమీపంలో శుక్రవారం బందోబస్తు హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ హోంగార్డులతో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా.. వాహనంలో ఏకంగా బీర్ బాటిళ్ల కేస్ చూసి అవాక్కయ్యారు. యాత్రికుడికి దేవాదాయ చట్టం నిబంధనలు తెలియజేసి, పోలీస్ సిబ్బంది కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణానికి చెందిన రవి(29) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. పట్టణంలోని గొల్లపేటకు చెందిన గాజా ఎల్లయ్య పెద్ద కుమారుడు రవి వెలుగోడు సంఘం డెయిరీలో డిస్ట్రిబూటర్‌గా దుకాణం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి ఇంట్లో పంకాకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తల్లి గాజా మల్లేశ్వరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

గల్లంతైన మృతదేహం లభ్యం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కేసీ కాల్వలో దూకి మంగళవారం రాత్రి గల్లంతైన యువకుడి మృతదేహం బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్ సమీపంలో లభ్యమైనట్లు ఎస్సై తిరుపాలు తెలిపారు. పాములపాడు మండలంలోని కోల్స్‌ఆనందాపురానికి చెందిన వంశీ(22) ఇంట్లో కుటుంబసభ్యుల మధ్య అప్పుల విషయంలో వివాదం చోటుచేసుకోవడంతో మనస్తాపానికి గురై కేసీ కాల్వలో దుకాడు. పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టి శుక్రవారం మృతదేహాన్ని గుర్తించారన్నారు. మృతుడి తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

శవాన్ని బయటకు తీసిన పోలీసులు

కెనరా బ్యాంక్ Canara Bank

నంద్యాల మెయిన్-II బ్రాంచ్ (13374)
శ్రీనివాసనగర్, నంద్యాల, ఆంధ్రప్రదేశ్-518501.
ఫోన్ : 08514-225568, 9440905409

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, నంద్యాల మెయిన్-II బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): M/s భారతి సీడ్స్, ప్రొప్రయిటర్: పి శివా రెడ్డి, తండ్రి: పి లక్ష్మీ రెడ్డి మరియు హామీదారు: సూరా రమేష్ రెడ్డి, తండ్రి: సూరా వీర రెడ్డి వారు చెల్లించవలసిన బకాయి రూ. 2,17,07,744.14/- (తేదీ. 08.01.2026 నాటికి) + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, నంద్యాల మెయిన్-II బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేదీ.28.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 28-01-2026, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 27.01.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం-1: నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్, మూలసాగరం గ్రామం, సర్వే నెం.606/1 మరియు 606/2 పైకి, మొత్తం విస్తీర్ణం ఎ. 0.09 సెంట్లు లేదా 300 చ॥ లింకులు లేదా 450.12 చ॥గ॥ ఓపెన్ స్థలం. హద్దులు: తూర్పు: కుందం వెంకట సుబ్బా రెడ్డి భూమి, పడమర: మల్లెల శ్రీదేవి భూమి, ఉత్తరం: 18 లింకులు వెడల్పు రస్తా, దక్షిణం: ఎ వి ఆర్ ప్రసాద్ స్థలం.

రిజర్వు ధర: రూ. 28,63,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,86,300/-

ఆస్తి నెం-2: నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్, నంద్యాల మండలం మరియు టౌన్. 28వ వార్డు, సర్వే నెం. 2317 పైకి, డి.నెం. 28/790/73 MIG-II గల మొత్తం 233.33 చ॥గ॥ లేదా 620.75 చ॥అ॥ విస్తీర్ణంలోని స్థలం మరియు రెసిడెన్షియల్ ఇల్లు. హద్దులు: తూర్పు: ఇంటి నెం. ఎమ్‌ఐజి II - 72, పడమర: ఇంటి నెం. ఎమ్‌ఐజి II - 74, ఉత్తరం: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నెం. ఎమ్‌ఐజి II - 64. స్థలానికి కొలతలు: తూర్పు-పడమర: 35 అ॥, ఉత్తరం-దక్షిణం: 60 అ॥. ఇంటికి కొలతలు: తూర్పు-పడమర: 26 అ॥, ఉత్తరం-దక్షిణం: 24 అ॥.

రిజర్వు ధర: రూ. 1,52,77,000/- ధరావత్తు సొమ్ము: రూ. 15,27,700/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, నంద్యాల-II బ్రాంచ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్:9440905409. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220. ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 08-01-2026, ప్రదేశం: నంద్యాల సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నది మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

EDUCATION

COACHING CENTRES

DDU - GKY, Sunskills ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత హాస్టల్ వసతితో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ & GDA నందు శిక్షణ ఇవ్వబడును. అర్హత: ఇంటర్, Age:30 సం||లోపు. ✆ 93478 38576, 94940 71664.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామపరిధిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్:99853 43829

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్‌డ్ సాలరీ, నో టార్గెట్. సంప్ర: 63055 97809.

పురుగుమందు (కీటక నియంత్రణ) పిచికారి చేసే వ్యక్తులు కావలెను. అనుభవం ఉన్నవారు & లేనివారు. Q: SSC. అడ్డకల్ ప్రాంతం. ✆ 96527 02424.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 77997 97801.

కర్నూలులో శ్రీ మల్లిఖార్జున ఫర్నిచర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ సం|| అనుభవం, ఇంగ్లీషు మాట్లాడటం రావాలి. ✆98493 50328.

కర్నూలులో ఇంట్లో వంట పనిచేయుటకు బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఉదయం 7 గం|| నుండి రాత్రి 7 గం|| వరకు ✆ 98493 50328.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

ఎంపీ శబరికి సత్కారం

శబరికి జ్ఞాపిక అందజేస్తున్న శ్రీశైలం బోర్డు సభ్యురాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యురాలు జిల్లెల్ల శ్రీదేవి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాముల దంపతులు శుక్రవారం ఎంపీ డా.బైరెడ్డి శబరిని సన్మానించారు. నంద్యాల పార్లమెంట్ జనసేన నాయకుల భవనాసి వాసు కార్యకర్తలతో కలిసి ఆమెను సన్మానించారు. ఎంపీని కలిసిన వారిలో ప్రథమనందీశ్వర దేవస్థానం ఛైర్మన్ చలంబాబు, సీనియర్ న్యాయవాది శంకరయ్య, భీమలింగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ నారాయణ తదితరులున్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పార్నపల్లె గ్రామంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల్లో అనుమతులు లేని కాలం చెల్లిన ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని డీలర్లను ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని బైర్మల్‌వీధిలో నెల రోజులుగా ఇంటి నుంచి చెత్త తీసుకువెళ్లడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. - **కుమార్**

?: నివర్తినగర్‌లో కోతుల బెడద అధికంగా ఉంది. - **రామునాయక్**, ?: పట్టణంలోని అనకలపేటలో కుక్కల బెడద అధికంగా ఉంది. - **కుమార్‌రాయల్**

✓: సిబ్బందిని పంపి రోజూ చెత్తను తీసుకెళ్తాం. త్వరలోనే కోతులు, కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. - **లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని తలముడిపిలో బీసీ కాలనీకి వెళ్లే దారిలో కంప చెట్లు తొలగించాలి. - **రమణ, గ్రామస్థుడు** ✓: దారిలో ఉన్న కంప చెట్లను తొలగిస్తాం. - **కరీం, గ్రామ కార్యదర్శి.** ?: మిడుతూరు కూడలిలో మరుగు దొడ్డి మరమ్మతులకు గురైంది. - **లక్ష్మి, మిడుతూరు.** ✓: మరమ్మతులకు గ్రామసభ నుంచి అనుమతి తీసుకుని, చర్యలు తీసుకుంటాం. - **కల్యాణ్ సింగ్ తాత్కాలిక కార్యదర్శి.**

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: అర్బన్ కాలనీలో మెప్మా కార్యాలయం సమీపంలోని రెండు వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు.- **మునీర్, స్థానికుడు.** ✓: దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **షాహీర్ బాషా, పురపాలక ఏఈ.** ?: ఖల్లావీధి నుంచి కొత్తపేటకు వెళ్లే మార్గంలో మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. - **నబి, స్థానికుడు.** ✓: కాల్వలో పూడిక తొలగిస్తాం. - **జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పాణ్యం నుంచి బనగానపల్లెకు వెళ్లే రహదారిలో షాదీఖానా వద్ద వీధి లైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. వారం రోజులుగా సిబ్బందికి చెబుతున్నా పట్టించుకోవడం లేదు. - **శంకర్,** ✓: వీధి దీపాలను ఏర్పాటు చేస్తాం.

- **వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి, పాణ్యం.**

పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ సుమిత్ర

పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో మేధస్సు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొనడంతో విద్యార్థుల్లో మేధస్సు పెరిగి ఉత్తమ భవిష్యత్తు పొందుతారని ప్రిన్సిపల్ సుమిత్ర పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన హర్షిత్, జుబేర్ ఇలియాజ్, మోహన్‌రెడ్డిలకు ప్రిన్సిపల్ సుమిత్ర బహుమతులు అందజేశారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: జూనియర్ కళాశాల విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొనడంతో భవిష్యత్తు పోటీ పరీక్షలకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రిన్సిపల్ విజయభాస్కర్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన అర్షియ, జాహ్నవి, మదీహాలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ సుమిత్ర, సిబ్బంది దరగయ్య, మౌలాలి, రాముడు, షేక్షావలి పాల్గొన్నారు.

ఆడలేం.. ఆహ్లాదం పొందలేం

☛ అధ్వానంగా ఉద్యానవనాలు

పరిశీలన

నంద్యాల రైతునగరం, పురపాలకం, న్యూస్‌టుడే: పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రారంభమయ్యాయి. సెలవుల్లో పిల్లలతో కలిసి కుటుంబమంతా ఉద్యానవనాలకు వెళ్లి ఆహ్లాదంగా గడపాలనుకుంటారు. కానీ, సుమారు 3 లక్షల జనాభా ఉన్న నంద్యాల జిల్లా కేంద్రంలో సరైన ఉద్యానవనాలు లేక ఆహ్లాదం కరవైంది. కొన్ని పార్కులున్నా వాటిలో ఆట పరికరాలు విరిగిపోయాయి. మరికొన్నింటిలో కేవలం వాకింగ్‌ట్రాక్‌లు, బల్లలు మాత్రమే ఏర్పాటు చేశారు. ఉద్యానవనాల కోసం కేటాయించిన స్థలాల్లో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగాయి. వీటి నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శిస్తున్నారు. మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

● పట్టణంలో టౌన్ హాల్ పక్కన తెలుగు తల్లి ఉద్యానవనం, ఎన్జీవోస్‌కాలనీ హౌసింగ్ బోర్డు కాలనీ, రామనాథరెడ్డినగర్, దేవనగర్, రైతుబజారు, ఆటోనగర్ ప్రాంతాల్లో పార్కులు ఏర్పాటు చేశారు. వీటిలో తెలుగు తల్లి ఉద్యానవనం, హౌసింగ్ బోర్డులోని పురపాలక పార్కులో మాత్రమే ఆట పరికరాలున్నాయి.

విరిగిపోయిన పరికరాలు

● పట్టణంలోని పురపాలక టౌన్ హాల్ పక్కన తెలుగు తల్లి పార్కులో ఆట పరికరాలు పాడైపోయాయి. ఊయలలు విరిగిపోయి కడ్డీలు మాత్రమే మిగిలాయి.

● ఎన్జీవోస్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన జారుడు బండలు ధ్వంసమయ్యాయి. ఊయలలూ విరిగిపోయాయి.

● రామనాథరెడ్డినగర్ పార్కులో గడ్డి ఎక్కువగా పెరిగింది. పార్కుకు వచ్చేవారు విష పురుగులు సంచరిస్తున్నాయని భయపడుతున్నారు.

● లలితానగర్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలంలో కంపచెట్లు పెరిగి పాములు సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● మిగతా పార్కుల్లో అపరిశుభ్ర వాతావరణం, కుక్కల సంచారం, విద్యుత్తు స్తంభాల తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి.

నిరుపయోగంగా 'ఓపెన్ జిమ్ సామగ్రి'

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలో ప్రజలకు ఆహ్లాదం, వ్యాయామం కొరవడింది. పట్టణంలో చిన్నపిల్లల పార్కు, మినీ పార్కు ఉన్నా సామగ్రి, కుర్చీలు, బెంచీలు లేకపోవటంతో నిరుపయోగంగా ఉన్నాయి. 2018లో తెదేపా ప్రభుత్వం ఆత్మకూరుకు రూ.6 లక్షల విలువైన ఓపెన్ జిమ్ సామగ్రి కేటాయించింది. 2019లో ప్రభుత్వం మారిపోవటంతో వాటిని మూలన పడేశారు. దాదాపు ఆరేళ్లుగా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పుపట్టిపోతున్నాయి. వాటిని కస్తూరిబా పాఠశాల మార్గంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. కానీ, ఇంత వరకు ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంతం జనావాసాలకు దూరంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని సీనియర్ సిటిజన్స్ అభిప్రాయపడుతున్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణం, శివారులోని ఫాతిమానగర్, జగజ్జననీనగర్‌లో ఖాళీస్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి విష పురుగులు సంచరించడం, దోమల బెడదతో ప్రజలు భయపడుతున్నారని ఈనెల 8న 'ఈనాడు'లో 'కాలనీల్లో సమస్యల కూత' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పురపాలక అధికారులు ఖాళీస్థలాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల మందు పిచికారీ చేశారు.

రహదారికి మరమ్మతులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: డేనియల్‌పురంలో రహదారి దెబ్బతిని పగుళ్లు ఏర్పడ్డాయి. వాహనదారులు, పాదచారులు ఇబ్బందులపై డిసెంబరు 12న 'ఈనాడు'లో 'రహదారికి మరమ్మతులు చేయండి' శీర్షికతో పౌర పాత్రికేయంలో చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సిమెంటు చిప్స్ వేసి పూడ్చివేసి మరమ్మతులు చేపట్టారు.

పనిచేస్తున్న స్వీపింగ్ యంత్రాలు

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక సంఘం పరిధిలో ఒక చిన్న కంప్యాక్టర్ తప్ప అన్ని యంత్రాలు పనిచేస్తున్నాయని, ఉన్న రెండు స్వీపింగ్ యంత్రాల సహాయంతో రోజూ పట్టణాన్ని శుభ్రం చేస్తున్నట్లు పురపాలక కమిషనర్ శేషన్న తెలిపారు. వాహనాలకు చిన్నచిన్న మరమ్మతులుంటే వెంటనే పూర్తి చేసి వినియోగిస్తున్నామన్నారు.

పంచమ వార్షికోత్సవం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం గాంధీచౌక్‌లో ఉన్న కాళికాంబ చంద్రశేఖరస్వామి ఆలయంలో పల్లకి ఉత్సవ పంచమ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. అమ్మవారికి నిర్వహించే పల్లకి సేవా కార్యక్రమం 5వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణలు చేశారు. రాఘవేంద్రాచార్యులు, అంబరీష్, కైలాస్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకారంలో కాళికాంబ అమ్మవారు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీనవనంది పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, ఫుడ్ కాంటెస్టు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు పూలు, పండ్లు నెత్తిన పోసి సంబరాలు చేసుకున్నారు.

విద్యార్థులకు పూలు, రేగుపండ్లు పోస్తున్న యాజమాన్యం

☛ స్కాలర్స్ పాఠశాలలో విద్యార్థులకు సంప్రదాయ దుస్తులు వేయించి పండ్లు, పూలు వేశారు. దీంతో సందడి నెలకొంది.

తిమ్మాపురం(మహానంది): మహానందిలోని ఆదర్శ పాఠశాలలో ప్రధానాచార్యులు కే లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.

బండలు వేసి.. కాల్వను ఆక్రమించి

నంద్యాల పట్టణంలోని పద్మావతీనగర్ ప్రధాన రహదారిలో ఉన్న మురుగు కాల్వపై బండలు వేసి షెడ్డు నిర్మించారు. కాల్వను ఆక్రమించుకొని షెడ్ ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారు. దీంతో కాల్వలో మురుగు, చెత్త పేరుకుపోతుంది. షెడ్డు బయట గొలుసుకట్టి నో పార్కింగ్ బోర్డును ఏర్పాటు చేశారు. కొందరు ఇదే అదనుగా కాల్వలను ఆక్రమించుకుని చిన్నపాటి దుకాణం ఏర్పాటు చేసి బాడుగలు ఇచ్చుకుంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం

ప్రమాదకరంగా మట్టి కుప్పలు

నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా కేజీ రహదారిపై ఉన్న మట్టి కుప్పలు ప్రమాదకరంగా ఉన్నాయి. మూడు నెలల క్రితం ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు పైపులైన్ కోసం తీసిన మట్టిని వదిలేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, స్థానికులు, వాహనదారులకు ఇబ్బందిగా మారింది. గతంలో ఈ ప్రాంతంలో ఓ వ్యక్తికి ప్రమాదం జరిగింది. స్థానికులు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు మట్టికుప్పలు లేకుండా చూడాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నందికొట్కూరు

సంక్షిప్త సమాచారం

శ్రీశైలం, నంది సర్కిల్: శ్రీశైలంలోని పాతాళగంగా ప్రాంతంలోని ప్రజలకు ప్లాస్టిక్ వ్యర్థాలపై ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పారావు శుక్రవారం అవగాహన కల్పించారు. శ్రీశైలం సబ్ డీఎఫ్‌వో బబితాకుమారి, దోర్నాల సబ్ డీఎఫ్‌వో నీరజ్‌హన్స్, అటవీశాఖ సిబ్బంది ఉన్నారు.

తిమ్మాపురం(మహానంది): ఎం.తిమ్మాపురంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు హనుమంతు బల్లలు అందజేశారు. ఆయన సతీమణి సరస్వతీ జ్ఞాపకార్థం రూ.25 వేల విలువగల బల్లలు అందజేశారు.

గోపవరం(మహానంది): శక్తియాప్‌తో ఆపదలకు చెక్ పడుతుందని నంద్యాల డివిజన్ పోలీస్ శక్తి టీమ్ హెడ్‌కానిస్టేబుళ్లు డీఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని గోపవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శక్తియాప్‌పై అవగాహన కల్పించారు.

నంద్యాల గాంధీచౌక్: గుడిపాటిగడ్డలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం పూజలు చేశారు.

వెలుగోడు: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

వెలుగోడు: ఆత్మకూరు-నంద్యాల ప్రధాన రహదారిలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు వేశారు.

మిడుతూరు: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని మండల తెదేపా అధ్యక్షుడు కాతా రమేష్ రెడ్డి సూచించారు. మిడుతూరులోని జూనియర్ కళాశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఆయన హాజరై మాట్లాడారు.

ఆత్మకూరు: అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ మెడికల్ కళాశాల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

నందికొట్కూరు: అల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఫాతిమా షేక్ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

బొల్లవరం(మహానంది): రైతన్నల ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందని నంద్యాల కేసీ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఉల్లిగడ్డల బొల్లవరానికి చెందిన రైతు కిలారి వెంకటేశ్వర్లు ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన రూ.2 లక్షల నిధులతో నిర్మించిన గోకులంషెడ్లను శుక్రవారం మండలాధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్వినీతో కలిసి ప్రారంభించారు.

నంద్యాల రైతునగరం: పట్టణంలోని డీ1, డీ2 విద్యుత్తు సెక్షన్ల పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈలు నాగరాజు, రామయ్య తెలిపారు. ఉదయం 9 నుంచి 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

నంద్యాల రైతునగరం: చేతి వృత్తిదారులను ప్రభుత్వాలు ఆదుకోవాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండు చేశారు. సీపీఐ కార్యాలయంలో సమాఖ్య రాష్ట్ర సమితి నూతన కాలమానిని నాయకులు ఆవిష్కరించారు.

నంద్యాల పాతపట్టణం: హైదరాబాద్‌లో ఈనెల 5నుంచి 8వతేదీ వరకు జరిగిన 26వ జాతీయస్థాయి స్వే మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నంద్యాలకు చెందిన విద్యార్థులు అయాన్, నానివర్ధన్‌రెడ్డి పతకాలు సాధించినట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నూర్‌బాషా తెలిపారు.

తడి, పొడి వ్యర్థాలు వేరుచేయాలి

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ప్రజలందరూ తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి ఇళ్ల వద్దకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని పురపాలక కమిషనర్ బండి శేషన్న విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మూలసాగరం, హనీఫ్‌నగర్, ఎన్జీవోస్‌కాలనీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇంటి వద్ద గోడ పత్రికలను ప్రజలతో కలిసి అంటించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో భాగంగా నంద్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నామని, ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం నూతన నిర్మాణాలను పరిశీలించారు. తహసీల్దార్ సత్య శ్రీనివాసులు, ప్రణాళిక విభాగం అధికారి నరసింహమూర్తి, అధికారులు శబరిష్, విక్రమ్, లక్ష్మీనారాయణశర్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న పురపాలక కమిషనర్

ముస్లిం స్వర్ణకారుల సంక్షేమానికి కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ముస్లిం స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెదేపా నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో శుక్రవారం ముస్లిం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కాలమాన పట్టికలను ఆయన ఆవిష్కరించి, మాట్లాడుతూ.. తెదేపా మైనార్టీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముస్లిం స్వర్ణకార సంఘం రాష్ట్ర కమిటీలో నంద్యాల నుంచి నూతనంగా ఎన్నికైన అమీర్, మహ్మద్ యాకూబ్‌ను సన్మానించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, నసిరుల్లా, రసూల్, మాలిబాషా, జాఫర్, జాకీర్, ఉస్మాన్‌బాషా, ఖాజా మొహీద్దీన్ అబ్బాస్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

కాలమాన పట్టికలు విడుదల చేస్తున్న ఫయాజ్

జిళ్లెల్ల(గోస్పాడు): మండలంలోని జిళ్లెల్లలో పలు అభివృద్ధి పనులకు తెదేపా నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. నూతనంగా మంజూరైన హోమియోపతి ఆస్పత్రికి, ప్రాథమిక పాఠశాల అదనపు గదులకు భూమి పూజలు చేశారు. నాయకులు సదాశివారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అస్మద్దీన్, రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ కార్యాలయంలో సోదాలు

తిమ్మాపురం(మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని బిస్మిల్లా గ్యాస్ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం పౌరసరఫరాల డైరెక్టర్ రోణంకి గోవిందరావు, డిప్యూటీ డైరెక్టర్ భగవాన్ నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌తో పాటు కార్యాలయాన్ని జిల్లా డీఎస్‌వో రవికుమార్, మండల రెవెన్యూ తహసీల్దార్ పీ రమాదేవి, సీఎస్‌డీటీ సోమశేఖరరెడ్డి, ఆర్ఐ ఏవీ సుబ్బారావు, వీఆర్ఐ చలమయ్య పరిశీలించారు. గోడౌన్ నిర్వాహకులు అధిక మొత్తంలో నగదు వసూళ్లు చేస్తున్నారని, లబ్ధిదారులకు ప్రభుత్వం తిరిగి నగదును బ్యాంకుల్లో వేసే మొత్తం సైతం ఖాతాలకు జమ కాకపోవడం, డెలివరీ బాయ్స్ మాటతీరుతోపాటు మరిన్ని అంశాలపై అమరావతిలోని ఐవీఆర్ఎస్‌కు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ విషయంపై పరిశీలన చేశామని, హెచ్చరికలు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. త్వరలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

నంద్యాలను పరిశుభ్రంగా మారుద్దాం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని మెప్మా సీఎంఎం విజయభాస్కరరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా శుక్రవారం పట్టణంలోని మాల్దార్‌పేటలో ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ ఆదేశాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కౌన్సిలర్ సాధిక్, సచివాలయ సిబ్బంది, పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

అంతర్జాతీయ న్యాయసూత్రాలను రక్షించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : అంతర్జాతీయ న్యాయసూత్రాలను రక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామాంజనేయులు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మునెప్ప అన్నారు. పట్టణంలోని సాయిబాబానగర్ కూడలిలో శుక్రవారం సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ వెనెజువెలా దేశ సార్వభౌమాధికారంపై అమెరికా దాడిని, ట్రంప్ దురాక్రమణను ఖండించాలన్నారు. రామాంజనేయులు, సుంకయ్య, మురళీధర్, రఘురామమూర్తి, ప్రసాద్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

వినతిపత్రం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హెచ్చరించారు. పాములపాడు మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పలువురు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అధికారుల నిర్లక్ష్యంతోనే బనకచెర్లలో సీసీ రహదారి నిర్మాణ తిర్మాణంలో నిధులు ఆగిపోయాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్, డీటీ పఠాన్‌బాబు, ఎస్సై తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు గ్రామీణం: స్థానిక ఎన్నికల్లో సమష్టి కృషితో గెలుపు జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పాములపాడులో శుక్రవారం తెదేపా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పని తీరుపై చర్చించారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు కలియుగ దాన కర్ణుడిగా జవ్వాజీ సుంకన్నగౌడ్ అని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పటేల్ కూడలిలో ఆయన జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే పాల్గొన్నారు. * పురపాలక కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పురపాలక కమిషనర్ వెంకటరామిరెడ్డి సిబ్బందితో పూలమాల వేసి నివాళి అర్పించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వెలుగోడు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేల్పనూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజల వినతులను స్వీకరించారు. కొన్ని సమస్యల గురించి చరవాణిలో అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపారు.

ఎమ్మెల్యే బుడ్డాకు సమస్యలు వివరిస్తున్న ప్రజలు

రక్తనిధి కేంద్రాలు మార్గదర్శకాలు పాటించాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: రక్తనిధి కేంద్రాలు మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శారదాబాయి అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆమె రక్తనిధి కేంద్రాల నిర్వాహకులతో సమావేశమై మాట్లాడారు. సామాజిక సేవా దృక్పథంతో పనిచేయాలని, యువతతో రక్తదానంపై అవగాహన కల్పించాలన్నారు. నెలవారి నివేదికలు సకాలంలో ఇవ్వాలని, రక్తదాన శిబిరాలు, రక్తదాతల వివరాలు పోర్టల్లో నమోదు చేయాలన్నారు. నోడల్ అధికారి శ్రీనివాసవర్మ, అధికారులు అలీ హైదర్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు పనితీరు మార్చుకోవాలి

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లేశ్వరి అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని గ్రామాల సమస్యలపై చర్చించారు. వ్యవసాయ ఎరువులు, విత్తనాలు, ఆన్‌లైన్ పంటల వివరాలపై చర్చించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులను సంప్రదించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో సుమిత్రమ్మ ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండు చేశారు. బొమ్మలసత్రం కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, వైసీపీ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయకులు శుక్రవారం నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అడిగితే నాయకులపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. సూర్యప్రతాప్, నాగరాముడు, రాంబాబు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం సహకార పరపతి బ్యాంకుల్లో పని చేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం పేర్కొన్నారు. రిలేనిరాహార దీక్షల శిబిరం దగ్గర శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. జీవో నంబరు 36 వేతనాలు చెల్లించాలంటూ ఐదేళ్లుగా రకరకాల నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సహకార సీఈవోలు నాగేశ్వరరావు, సునీల్‌కుమార్‌రెడ్డి, శ్రీరాములు యాదవ్, శివశంకర్‌గౌడు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

వెలుగోడు, న్యూస్‌టుడే: సహకార సంఘం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగింది. సీఈవోలు కృష్ణమోహన్, గోపాల్, ముత్తుజావలి మాట్లాడుతూ..జీవో 36ను వెంటనే అమలు చేసి జీతాలు పెంచాలన్నారు. రామునాయక్, కిరణ్‌కుమార్, సురేష్‌రెడ్డి, శ్రీకాంత, జనార్ధన్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ నృత్యం.. చిన్నారి నైపుణ్యం

☛ కూచిపూడిలో ఆకట్టుకుంటున్న హారిక

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : నేటి తరం విద్యార్థినులు శాస్త్రీయ నృత్యంపై ఆసక్తి పెంచుకుంటున్నారు. బాల్యం నుంచే శిక్షణ తీసుకుంటూ ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటున్నారు. ఓ వైపు చదువులో రాణిస్తూనే.. నృత్య ప్రదర్శనలిస్తూ పతకాలు, ప్రశంసలు అందుకుంటున్నారు. నంద్యాలకు చెందిన విద్యార్థిని హారిక కూచిపూడి నృత్యం నేర్చుకుని తనదైన శైలిలో రాణిస్తోంది.

● నంద్యాల పట్టణం పద్మావతినగర్‌కు చెందిన మహేశ్, ఈశ్వరి దంపతుల కుమార్తె హారిక. 5వ తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచి కూచిపూడి నృత్యంపై ఆసక్తి ఉండటంతో బాలభవన్‌లో శిక్షకుడు నరసింహులు వద్ద శిక్షణ ఇప్పిస్తున్నారు. గత రెండేళ్లలో హారిక 50కి పైగా ప్రదర్శనలు ఇచ్చి పలువురి ప్రశంసలు, పతకాలు అందుకుంది.

హారిక

సాధించిన విజయాలు

● కర్నూలు, తిరుమల, శ్రీశైలం, మహానంది, రుద్రవరం, గని, బ్రహ్మంగారి మఠం, కొత్తూరు, నంద్యాల తదితర ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాల్లో కూచిపూడి ప్రదర్శనలు ఇచ్చి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు పొందింది.

● 2023లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంది.

● 2024 కళారాధన వారు నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకుంది.

● 2024లో మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలోని ఉత్సవాల్లో పాల్గొని ప్రశంసాపత్రాలు అందుకుంది.

● 2024లో నంద్యాలలో జరిగిన గణేష్ మహోత్సవాల్లో పాల్గొని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ చేతులమీదుగా బహుమతి పొందింది.

● 2025లో తిరుమలలో అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ప్రశంసాపత్రం అందుకుంది.

కుక్కదాడిలో మహిళకు గాయాలు

గడివేముల, న్యూస్‌టుడే : బిలకలగూడూరు గ్రామంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తోంది. కుక్కదాడిలో శుక్రవారం లక్ష్మిదేవి అనే మహిళ తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను గడివేముల పీహెచ్‌సీలో చేర్పించి వైద్యం అందించారు.

గడ్డివాము దగ్ధం

గడివేముల, న్యూస్‌టుడే : గడివేములలో శుక్రవారం సాయంత్రం గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన జమాల్ కల్లంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో గడ్డివాము దగ్ధమైంది. నంద్యాల నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు.

హత్యకేసుపై విచారణ

గడివేముల, న్యూస్‌టుడే : హత్యకు గురైన వినోద్‌కుమార్ కేసుపై డీఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్ శుక్రవారం విచారణ చేపట్టారు. హత్యకు గురైన వినోద్‌కుమార్‌కు సంబంధించిన ద్విచక్రవాహనాన్ని గడివేములలోని మద్దిలేరు వాగులో పడేశారు. మద్దిలేరు వాగు వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

రెవెన్యూ సమస్యలా ?

డోన్ డివిజన్ పరిధిలో రెవెన్యూ, భూ సమస్యలు, భూరీసర్వే, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ఇతర సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియడం లేదా.. డోన్ డివిజన్ ఆర్డీవో నరసింహులు దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటికి పరిష్కారం చూపేందుకు 'ఈనాడు' ఈ నెల 10న ఫోన్ఇన్ ఏర్పాటు చేసింది. డోన్, బనగానపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయా సమస్యల పరిష్కారానికి గానూ ఈ కింద నంబర్లకు శనివారం ఫోన్ చేస్తే చాలు.

తేది: జనవరి 10వ తేదీ (శనివారం)
సమయం: ఉదయం 10 గంటల నుంచి 11 గంట వరకు
✆: 7815959530, 8008574912

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. డోన్ పట్టణంలో చింతచెట్ల వద్ద మున్సిపల్ అధికారులు తమ దుకాణాలు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. త్రివర్ణ కాలనీ, బుడగ జంగాల కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

వినతిపత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే కోట్ల

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 150 అర్జీలు వచ్చాయి. వీటిలో కొన్నింటికి అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు, బ్యాంకు రుణాలు, రహదారుల ఏర్పాటు కోరుతూ పలువురు దరఖాస్తులు ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుంటే వైఎస్ జగన్ మాత్రం రాయలసీమ లిఫ్టు, రాజధానిపై అసత్య వాదనలు చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఎంపీడీవో నూర్జహాన్, తహసీల్దారు జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే

ఇన్‌ఛార్జుల పాలన.. ప్రజల వేదన

చాగలమర్రి, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రధాన శాఖల్లో ఇన్‌ఛార్జుల పాలన నడుస్తోంది. మండల పరిషత్, రెవెన్యూ, విద్య, గృహ నిర్మాణ శాఖలతో పాటు మరి కొన్ని శాఖల్లో ఇన్‌ఛార్జుల పాలన కొనసాగుతోంది. కొంత కాలంగా డిప్యూటీలుగా ఉన్న వారు ఇన్‌ఛార్జులుగా కొనసాగుతున్నారు. మరి కొందరు ఇక్కడ జీతం తీసుకుంటూ డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రాల్లో ఎంపీడీవోలు, తహసీల్దారులు ఇన్‌ఛార్జులుగా ఉండడంతో పాలన కుంటుపడుతోంది. ఆయా మండల కేంద్రాల్లో పూర్తిస్థాయి సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మండలాల్లో పరిస్థితి ఇలా..

★ చాగలమర్రి తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు లేక డీటీనే ఇన్‌ఛార్జి తహసీల్దారుగా కొనసాగుతున్నారు. ఇక్కడ రీసర్వే డిప్యూటీ తహసీల్దారు కూడా లేరు. ఒక జూనియర్ సహాయకుడు, ముగ్గురు గ్రేడ్-1 వీఆర్వోల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరో రెండు చోట్ల సచివాలయాల వీఆర్వోలు ఖాళీలు ఉన్నాయి.

★ చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మంజులవాణి డిప్యుటేషన్‌పై కర్నూలు జిల్లా డీపీఆర్‌సీకి వెళ్లారు. దీంతో ఈవోపీఆర్డీగా ఉన్న తాహీర్‌హుసేన్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా కొనసాగుతున్నారు. ఈవోగా ఉన్న తారకేశ్వరి జీఎస్ డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతి రావడంతో ఇన్‌ఛార్జి ఈవోగా విధులు నిర్వహిస్తున్నారు.

★ శిరివెళ్ల మండలంలో హౌసింగ్ ఏఈ, విద్యుత్తు ఏఈలు ఇన్‌ఛార్జి విధులు నిర్వహిస్తున్నారు. శిరివెళ్ల, యర్రగుంట్ల రెండు మేజర్ పంచాయతీల్లో ఈవోలు లేక ఇన్‌ఛార్జులపాలనే కొనసాగుతోంది.

★ ఆళ్లగడ్డ మండలంలో ఈవోపీఆర్డీ శిరివెళ్లకు చెందిన అధికారి ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలు ఇన్‌ఛార్జిలుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు.

★ రుద్రవరం మండలంలో ఇన్‌ఛార్జి ఎంఈవోనే విధులు నిర్వహిస్తున్నారు. విద్యుత్తు, హౌసింగ్ శాఖలో ఏఈలుగా ఇన్‌ఛార్జులే విధులు నిర్వహిస్తున్నారు.

★ ఉయ్యాలవాడ మండలంలో రెగ్యులర్ హౌసింగ్ ఏఈ లేకుండా పోయారు.

అధికారులు స్పందించడం లేదు: – అంకాల్‌రెడ్డి, రైతు, తోడేంళ్లపల్లె

వారసత్వంగా నాకు 7.76 ఎకరాలు రాగా.. రీసర్వే సమయంలో 7.10 ఎకరాలు మాత్రమే చూపించారు. పూర్తిగా ఉన్న పొలాన్ని ఆన్‌లైన్‌లో తక్కువ చూపించాలని సరిచేయాలని ఏడాది కాలంగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ముత్యాలపాడు సచివాలయంలో సర్వేయరు మారిన ప్రతిసారి దరఖాస్తు ఇవ్వాల్సి వస్తోంది. ఏడాది కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి సహకారంతో హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో పట్టణంలోని క్లబ్‌హౌస్‌లో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేయనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని జీనపల్లెలో ప్రధాన ప్రాంతాల్లో సీసీ రహదారి ఏర్పాటు చేయాలి. - **లక్ష్మీప్రసన్న.** ✔: నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు చేపడతాం. -**శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో, శిరివెళ్ల.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి. - **కాలనీ వాసులు.** ✔: త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తాం. - **మధుతేజరెడ్డి, ఏఈ.**

?: ఎంబాయి గ్రామంలోని బోయపేట కాలనీలో సీసీ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాం. - **మహేష్, ఎంబాయి.** ✔: నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే నిర్మిస్తాం. - **మహేష్, ఏఈ.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: అమడాల గ్రామం బీసీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక మరమ్మతులకు గురైంది. - **అంజి, స్థానికుడు.** ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **సుబ్బయ్య, లైన్‌మెన్.**

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: రైతులు పండించిన కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెదేపా మండల కన్వీనర్, పట్టణ అధ్యక్షురాలు ఉన్నం చంద్రశేఖర్, బుగ్గన ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఏవో విజయ్ కుమార్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 24 వేల ఎకరాల్లో కంది సాగు చేశారని, క్వింటా ధర రూ.8 వేలుగా మద్దతు ధర కల్పించామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో హరీష్, యశోద పాల్గొన్నారు.

రాళ్ల రహదారి.. అవస్థలే మరి

ఆళ్లగడ్డ మండలంలోని ఆర్.కృష్ణాపురం గ్రామం నుంచి బాచేపల్లె వెళ్లే రహదారి దుర్భరంగా మారింది. రోడ్డుపై గుంతలు పడి రాళ్లు తేలాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాగలమర్రి నుంచి అహోబిలానికి అధిక సంఖ్యలో భక్తులు ఈ దారిలోనే ప్రయాణిస్తుంటారు. దారి అధ్వానంగా ఉండటంతో అవస్థలు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. గతంలో రోడ్డుకు మరమ్మతులు చేసినప్పటికీ నాణ్యత లేమితో చేయడంతో ఫలితం లేకుండా పోయింది. అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఆర్.కృష్ణాపురం(ఆళ్లగడ్డ గ్రామీణం)

ఎత్తు రోడ్డు నిర్మాణంతో ఇక్కట్లు

డోన్ పట్టణం శివారు ప్రాంతం ఆర్టీసీ కాలనీలో ఓ వ్యక్తి తన ఇంటి ఎదుట సీసీ రోడ్డు ఎత్తుగా ఉండేలా నిర్మించారు. దీంతో ఆ వీధిలో ఏదైనా అపాయం జరిగితే కనీసం అంబులెన్స్ గానీ, ఫైరింజన్ రావాలన్నా, కనీసం ఆటోలు వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి. ఉండే కాస్త రహదారిలో ఎత్తులో రోడ్డు నిర్మాణం చేపట్టడం ఏమిటని, ఇలా అయితే వాహన రాకపోకలు ఎలా కొనసాగించాలని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని దారిలో వాహన రాకపోకలకు వీలు కల్పించాలని కాలనీ వాసులు కోరారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

ఒరిగిన స్తంభం.. పట్టించుకోని వైనం

చాగలమర్రి మండలంలోని రాంపల్లె గ్రామ సమీపంలోని పంట పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగి పోయాయి. పంట పొలాల్లో గతంలో ఎప్పుడో ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు ఓవైపు ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు కూలిపోతుందో తెలియక పొలాల్లో పనిచేసుకోలేకపోతున్నామని రైతులు, కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రమాదాలు జరగకముందే స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాంపల్లె(చాగలమర్రి)

విద్యుత్తు నియంత్రిక.. ప్రమాద ఘంటిక

శిరివెళ్ల గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే తక్కువ ఎత్తులోనున్న విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా మారాయి. నియంత్రికల చుట్టు రక్షణగా కంచె లేకపోవడం, ముళ్ల చెట్లు పెరగటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. నియంత్రికల పక్కనున్న కిరాణా దుకాణం వద్దకు సమీపాన ఉన్న విద్యార్థులు కొనుక్కునేందుకు వస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, శిరివెళ్ల

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నందున డోన్ పట్టణంతో పాటు వెంకటాపురం బొంతిరాళ్ల, అబ్బిరెడ్డిపల్లె, వెంకటనాయునిపల్లె గ్రామాల్లో విద్యుత్తు కోత ఉంటుందని డీఈఈ నాగేంద్ర తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కోత ఉంటుందన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రెండో శనివారం పురస్కరించుకుని ఆళ్లగడ్డలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఉప కేంద్రం నిర్వహణ, ఇతర మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా ఉండదని వారు తెలిపారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగావకాశాలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణం సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 48వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపల్ పులిపాటి కృష్ణయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య

డీఎస్పీ శ్రీనివాసులును సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించేందుకు పట్టుదల, ఏకాగ్రతతో చదివితే విజయాన్ని సాధించగలరని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో శుక్రవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'మన ఇల్లు.. మన సంక్రాంతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు కమిషనర్ పి.కిశోర్ బహుమతులను అందించారు. టిడ్కో గృహాల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

మహిళకు బహుమతి ఇస్తున్న కమిషనర్

సంక్రాంతి ముగ్గుల పోటీలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా ఈనెల 11న స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల మైదానంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి అశ్వర్థనారాయణ, రాజేష్‌కుమార్ తెలిపారు. పూర్తి వివరాలకు 9440079757, 9848296177 చరవాణి నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంఎస్ఆర్ క్యాంపు కార్యాలయం వద్ద సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 12న ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు క్యాంపు కార్యాలయం తెలిపింది. పేర్ల నమోదు కోసం 9848908076, 8328584299 నంబర్లలో సంప్రదించాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుస్తాం

డోన్, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా విజయం సాధిస్తుందని, కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేయాలని మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక తితిదే కల్యాణ మండపం సమీపంలో వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైకాపా విజయం సాధించి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ రాజ్‌కుమార్, సోమేష్‌యాదవ్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలియజేయండి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో నరసింహులు

డోన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో ఏవైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలని ఆర్డీవో నరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు వారికున్న అనుమానాలు, అభ్యంతరాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల సమస్యలు ఉన్నా తెలియజేస్తే వాటిని సరి చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

మండలాభివృద్ధికి సహకరిస్తాం

అవుకు, న్యూస్‌టుడే: కొలిమిగుండ్ల మండలాభివృద్ధికి సహకారం అందిస్తామని జిల్లా పరిషత్తు ఛైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మండలాధ్యక్షురాలు నాగవేణి ఆధ్వర్యంలో మండల సమావేశం శుక్రవారం నిర్వహించారు. విద్య, వైద్యం, తాగునీరు తదితర అంశాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు ప్రజలు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నట్లు విద్యాధికారి తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాపిరెడ్డి

విజయానికి కృషి చేయాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ సభ్యుడిగా ఎన్నికల బరిలో నిలిచిన బాలాజీ యలమంజుల శుక్రవారం ఆళ్లగడ్డకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతు తెలిపింది. అనంతరం ఆయన తెదేపా నేతలు భార్గవ్‌రామ్ నాయుడు, భూమా విఖ్యాత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తన విజయానికి కృషి చేయాలని కోరారు.

పల్లె ప్రగతికి ప్రత్యేక నిధులు

డోన్, న్యూస్‌టుడే: ప్రత్యేక నిధులతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఓబులాపురం గ్రామంలో శుక్రవారం అగ్రి

రహదారి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోట్ల తదితరులు

సోల్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో రూ.60 లక్షల నిధులతో ఏర్పాటు చేసే సీసీ రహదారి, వంతెన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో చెరువులు, నీటి కుంటలను ఇప్పటికే హంద్రీ నీవా నీటితో నింపి కళకళలాడేలా చేశామన్నారు. మార్చిలోగా గోరుకల్లు రిజర్వాయర్ నుంచి తాగునీటిని డోన్, ప్యాపిలి మండలాలకు వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శులు వలసల రామకృష్ణ, ఫణిరాజ్, ఓబులాపురం శేషిరెడ్డి, లక్ష్మీరెడ్డి, శ్రీనివాసులు, అర్జున్‌రెడ్డి, నారాయణ, లక్ష్మీనారాయణయాదవ్, కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిన్నమద్ది పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడే వారికే గుర్తింపు

డోన్ పట్టణం, బేతంచెర్ల, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికే గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిర్వహించిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన తెదేపా కార్యకర్తలకు శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, సీనియర్ నాయకుడు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులుయాదవ్, పట్టణ అధ్యక్షుడు టీఈ రాఘవేదంగ్రౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్యాపిలి, న్యూస్‌టుడే: రాచర్ల శివారులో ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించుకుంటున్నారని సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్ పేర్కొన్నారు. తహసీల్దార్ భారతిని కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల, హనుమాన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రిని బుగ్గన అర్జున్‌రెడ్డి అందజేశారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్సై సురేష్ హెచ్చరించారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: మండలంలో అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న 10 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరైనట్లు తెదేపా నాయకులు సురేంద్ర, సిద్ధి సత్యం తెలిపారు.

చాగలమర్రి, దొర్నిపాడు, న్యూస్‌టుడే: ముత్యాలపాడు సమీపంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాలలో, దొర్నిపాడులోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: కఠోర సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం బాడీ బిల్డింగ్‌లో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన వినోద్‌ను డీఎస్పీ సన్మానించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ముత్యాలపాడు గ్రామంలోని నాలుగో అంగన్‌వాడీ కార్యకర్త ప్రమీలమ్మ(58) కడప రిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సెప్టెంబరు 3న మృతి చెందినట్లు చాగలమర్రి పోలీసులు తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలోని కార్యకర్త నాలుగు నెలలుగా అంగన్‌వాడీ కేంద్రానికి రాకపోవడంతో పోలీసులు విచారణ చేపట్టి వివరాలు వెల్లడించారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: భాగ్యనగర్‌లో శుక్రవారం తెల్లవారుజామున రెండు ఇళ్లలో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: దిశ ఒలింపియాడ్‌లో గణితం, సైన్స్, ఆంగ్లం సబ్జెక్టుల్లో విద్యార్థులు ప్రతిభ చాటారని భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ జీవన్ శేషసాయినాథ్ పేర్కొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: శిరివెళ్ల ఎస్సై మధుసూదన్ శుక్రవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసి శాంతిభద్రతలపై చర్చించారు.

సంజామల, న్యూస్‌టుడే: గిద్దలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కొండసుంకేసులకు చెందిన ఓ వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి శుక్రవారం తెలిపారు.

అవుకు, న్యూస్‌టుడే: బాల్యవివాహంతో భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎంపీడీవో రామక్రిష్ణవేణి పేర్కొన్నారు. శుక్రవారం బాల్యవివాహాలపై వారు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: సంజామలకు చెందిన పూల విజయకుమార్ భార్య మాధురి మూడో కాన్పు కోసం కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. సాధారణ కాన్పులో 4.55 కిలోల బరువున్న మగ శిశువు జన్మించారు.

నిబంధనలు అమలుచేయకపోతే చర్యలు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహణ ఏజెన్సీలు మెనూను విధిగా అమలు చేయాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని ఏపీ స్టేట్ ఫుడ్ కమిటీ మెంబర్ లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు. శిరివెళ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం లక్ష్మీరెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు. మధ్యాహ్నభోజన పథకాన్ని విధిగా అమలు చేయాలని, వంటకు నాణ్యమైన ఆకుకూరలు, కూరగాయలను మాత్రమే వాడేలా చూడాలని సూచించారు.

మధ్యాహ్న భోజనం రుచిచూస్తున్న లక్ష్మీరెడ్డి

ప్రజా ప్రతినిధులంటే అంత అలుసా

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీ ఛైర్మన్ అంటే అంత లెక్కలేదా, అంత చిన్నచూపా అని ఛైర్మన్ సీహెచ్ చలంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్‌లో చాలా రోజులుగా ఉన్న వీధి దీపాల సమస్యను పరిష్కరిద్దామని కౌన్సిలర్లు ఇబ్రహీం, మహేశ్వరితో కలిసి కాలనీకి వస్తే కనీసం మున్సిపల్ కమిషనర్, సిబ్బంది కూడా రాకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఛైర్మన్ అంటే ఏమనుకున్నారో అర్థం కావడం లేదని వాపోయారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఏఈ, కమిషనర్ స్పందించక పోవడం దారుణమన్నారు. ఈ విషయంపై కమిషనర్, సిబ్బందిపై అనంతపురం మున్సిపల్ రీజినల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ చలంరెడ్డి

ఇంట్లో ఎవరున్నారు.. ఏం చేస్తున్నారు?

■ మొదలైన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో కుటుంబ గణన (హౌస్ హోల్డ్ సర్వే) చేసి మ్యాపింగ్ చేశారు. అప్పట్లో గ్రామ, వార్డు వాలంటీర్ల భాగస్వామ్యంతో పాటు హడావుడిగా చేపట్టడం తదితర కారణాలతో పలు చోట్ల పొరపాట్లు జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల లబ్ధి ఎంపిక విషయంలో నాటి తప్పిదాలు నేటికీ వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని సరి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొచ్చింది. దీని కోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్ఎస్-2925)కు శ్రీకారం చుట్టింది.

ఆన్‌లైన్‌లో వివరాల నమోదు

☛ బనగానపల్లి నియోజకవర్గంలోని 104 పంచాయతీల్లో నాలుగురోజుల క్రితం యూఎఫ్ఎస్ సర్వే ప్రారంభించారు. అందులో భాగంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు ఆయా మండల కార్యాలయాల్లో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.

☛ కుటుంబ పూర్తి వివరాలు సేకరణ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. గత ప్రభుత్వ హయంలో చేపట్టిన హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో మరణించిన, శాశ్వత వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తారు. యూఎఫ్ఎస్ సర్వేకు సంబంధించిన యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ స్థాయి వివరాలు నమోదు చేస్తారు.

పథకాలను క్రోడీకరించి..

☛ వ్యక్తిగత ఆధార్, పేరు, జనన తేదీ, చరవాణి సంఖ్య, ఉమ్మడి కుటుంబ

టంగుటూరులో సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

స్థాయిలో వివాహ స్థితి, తండ్రి, భర్త పేరు, వారి ఆధార్ నంబర్లు, కులం, మతం, విద్యార్హత, నమోదు చేయనున్నారు. ఉపాధి, ఆదాయం, ఇల్లు, తాగునీరు, మరుగుదొడ్డి, అంతర్జాలం, ఎల్‌పీజీ కనెక్షన్, వాహనాలు, ఆస్తుల వివరాలు నమోదు చేస్తారు.

☛ ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే సంక్షేమ పథకాలు వివిధ శాఖల ద్వారా అమలవుతున్నాయి. పథకాలను క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించనున్నారు.

మండలం	కుటుంబాలు
బనగానపల్లి	23,840
సంజామల	9,352
కోవెలకుంట్ల	12,362
అవుకు	12,440
కొలిమిగుండ్ల	12,940

యాప్‌తో యాతన

ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సంబంధించిన యాప్ ఓపెన్ కాకపోవడంతో సచివాలయ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది రోజుకు ఒకటి, రెండు కుటుంబాల వివరాలు కంటే నమోదు చేయలేకపోతున్నట్లు సిబ్బంది వాపోతున్నారు. యాప్ ఓపెన్ అయితే సర్వే మరింత వేగవంతంగా జరుగుతుంది.

(c) eenadu

ఈనాడు
పల్నాడు
శనివారం జనవరి 10, 2026
11

11న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక 'ఈనాడు' దిన పత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈటీవీ.. మీటీవీ అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలకు నరసరావుపేట వేదిక కాబోతోంది. ఈనెల 11న కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు ప్రత్యేక అతిథిగా ప్రముఖ సంగీత దర్శకుడు కోటి హాజరవుతున్నారు. ప్రముఖ బుల్లితెర ప్రయోక్త శ్రీముఖి యాంకర్‌గా వ్యవహరిస్తారు. కోటి బృందం సంగీత విభావరితో ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నారు. సినీ గాయనీగాయకుల గాన మాధుర్యంతో ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.

నేడు పాస్‌ల పంపిణీ

★ జనవరి 11న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కోడెల శివప్రసాదరావు స్టేడియంలో పాస్‌లు పంపిణీ చేస్తారు.

★ పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

13,356 టన్నుల ధాన్యం కొనుగోలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో 13,356.68 మెట్రిక్ టన్నుల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు నారదముని శుక్రవారం తెలిపారు. రూ.30.76 కోట్ల విలువైన ధాన్యాన్ని 1921 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 77 చోట్ల సేకరణ ప్రారంభించినట్లు వివరించారు.

స్టెప్పులేస్తున్న శ్రీకృష్ణ తదితరులు

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతోత్సవానికి భారీగా హాజరైన జనం

తమన్ ఉత్సాహం

తారల మిలమిల.. సరిగమల గలగల

✧ సమ్మోహన సాగరంలో ఓలలాడిన గుంటూరు వాసులు
✧ ఘనంగా 'ఈనాడు 50, ఈటీవీ 30' వసంతాల వేడుకలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

చలన చిత్ర తారల మిలమిలలు.. సినీ సంగీత సరిగమల గలగలలు.. గుంటూరు ప్రజానీకాన్ని ఉర్రూతలూగించాయి. ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం గుంటూరు గుజ్జనగుళ్లలోని చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మిరుమిట్లుగొలిపే కాంతుల నడుమ.. చలన చిత్ర సంగీత దర్శకుడు తమన్ బృందం హుషారెత్తించే పాటలతో ప్రేక్షకులను మైమరపించారు. పాటపాటకు వేదిక ముందున్న వీక్షకులు పరవశంతో నృత్యాలు చేశారు. సాహితి, సహన వాగ్దేవి, సర్వేపల్లి సిస్టర్స్, శ్రీకృష్ణ తదితర గాయనీగాయకులు తమ పాటలతో సభికులను అలరించారు. వకీల్ సాబ్‌లోని మగువా.. మగువా.., అల వైకుంఠపురంలోని నీ కాళ్లకు పట్టుకు వదలనన్నవి... బుట్టబొమ్మా.. బుట్టబొమ్మ.. తదితర పాటలతోపాటు త్వరలో విడుదల కానున్న లెనిన్ చిత్రంలోని పాటలకు యువత ఆనందంతో పాదం కలిపింది. సినీ నటుడు నందు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

☛ సినీ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

జన సంద్రం

కార్యక్రమానికి ఊహించిన దానికన్నా అధిక సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చారు. ప్రాంగణంతో పాటు పరిసరాలన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను అదుపు చేసి.. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూశారు.

భాగ్యశ్రీ బోర్సే, అక్కినేని అఖిల్

అమ్మపుట్టిన ఊరు

గుంటూరు మా అమ్మ పుట్టిన ఊరు. అందుకే గుంటూరంటే ఎంతో ఇష్టం. అమ్మకు గుంటూరు వెళ్తొస్తానని ఎంతో ఆనందంగా చెప్పి వచ్చా. **- తమన్**

మాది పక్కన రామాపురమే

గుంటూరుకు పక్కనే ఉన్న కృష్ణా జిల్లాలోని రామాపురం మా స్వగ్రామం. అందుకే గుంటూరువాళ్లంటే నాకిష్టం. తమన్‌కు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. అంతే ప్రేమను నా మీద చూపించడం ఆనందంగా ఉంది.
- అతిథిగా పాల్గొన్న సినీ హీరో అక్కినేని అఖిల్

రామోజీరావు అందరికీ ఆదర్శం

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ 'ఈనాడు, ఈటీవీ' నిరంతరం ఎంతో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తుండడం ప్రశంసనీయమన్నారు. సంస్థల అధినేత రామోజీరావు అందరికీ ఆదర్శప్రాయులన్నారు. తెలుగు పత్రికారంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.

సంగీతోత్సవంలో ప్రేక్షకులు

సందడి చేసిన యువ బృందం

నిధులు నిండుగా పనులు మెండుగా

ఇదీ పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రగతి

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, పిడుగురాళ్ల

- నిర్మాణ అంచనా వ్యయం రూ.500 కోట్లు
- ఇప్పటివరకు పనులకైన ఖర్చు : రూ.269 కోట్లు
- భవనాలు పూర్తి : 52.10 శాతం
- ఎప్పటిలోపు పూర్తవ్వాలంటే: ఏప్రిల్ 6, 2026

పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో ఇక వేగం పెరగనుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఎంబీబీఎస్ ప్రవేశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైద్య కళాశాలతో పాటు అనుబంధ బోధనాసుపత్రి బలోపేతానికి 837 పోస్టులు మంజూరుచేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకం (సీఎస్‌ఎస్) కింద రాష్ట్ర ప్రభుత్వమే కళాశాలను నిర్మించి, నిర్వహణ చూసుకుంటుందని వెల్లడించడం.. తాజాగా కేంద్రం కళాశాలకు రూ.195 కోట్లు మంజూరు చేయడంతో పనుల్లో పురోగతి కనిపించనుంది. గడువు సమీపిస్తున్న వేళ సకాలంలో పూర్తి చేసేందుకు చకచకా అడుగులు పడే అవకాశముంది.

పూర్తి కాకున్నా రంగులేసి.. ప్రారంభించేసి.. వైకాపా ప్రభుత్వ హయాంలో 2021లో పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 2023 డిసెంబరు 24 నాటికి పూర్తి చేయాలని ఆ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం 40 శాతం పనులే పూర్తి చేశారు. అయినా సరే ఎన్నికలు సమీపించాయని అప్పటికప్పుడు హడావిడిగా కొన్ని బ్లాకుల్ని ప్రారంభించారు. ముందువైపు రంగులు వేసి 2024 మార్చిలో ప్రారంభోత్సవాలు జరిపారు. అప్పటికి ఆరు బ్లాకుల్లో ఏ ఒక్కటీ పూర్తి కాలేదు.

420 పడకల ఆసుపత్రి.. పిడుగురాళ్ల వైద్య కళాశాల పనులు ప్రారంభించే సమయానికి 330 పడకలతో ఆసుపత్రి నిర్మాణం ప్రతిపాదనలో ఉంది. ప్రస్తుతం దాన్ని 420 పడకలకు పెంచారు. ప్రస్తుతం 300 మందే భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. వెయ్యి మంది ఉంటేనే ఏప్రిల్‌లోపు పనులు పూర్తయ్యే అవకాశముంది. అన్ని బ్లాక్‌లకు స్లాబ్‌లు వేశారు. విద్యార్థుల వసతిగృహాల నిర్మాణం 20 శాతంలోపే జరిగింది. ఎమర్జెన్సీ బ్లాక్ 90 శాతం, జనరల్ సర్జన్ బ్లాక్ 88 శాతం, డయాగ్నోస్టిక్, పరిపాలన విభాగం 75 శాతం, ఓపీ విభాగం 70 శాతం, కళాశాల భవనాలు 46 శాతం, బోధనాసుపత్రి పనులు 60 శాతంతో పురోగతిలో ఉన్నాయి.

నిర్మాణంలో వైద్య కళాశాల భవనం

❖ వైద్య కళాశాలకు నీటి సౌకర్యం కోసం పిడుగురాళ్ల మున్సిపాలిటీ నుంచి పైపులైన్లు వేశారు. కానీ మోటార్లు బిగించలేదు. అలాగే సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్తు పనులు చేపట్టాల్సి ఉంది. ❖ 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం ఏప్రిల్‌లోపు అన్ని పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఏపీఎంఎస్‌ఐడీసీ ఈఈ రమణారావు తెలిపారు.

ఆలిండియా వర్సిటీల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు భానుప్రకాష్

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి కె.భానుప్రకాష్ ఆలిండియా విశ్వవిద్యాలయాల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చుండు వెంకటరావు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలోని భారతీదాసన్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 14వ తేదీన జరిగే పోటీల్లో భానుప్రకాష్ పాల్గొంటాడని వివరించారు.

ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెలుగులు

అమరావతి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి చిహ్నంగా వెలుగొందుతున్న ధ్యానబుద్ధ ప్రాజెక్టు ఆధునికీకరణకు ఎట్టకేలకు పనులు ప్రారంభమయ్యాయి. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టును వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. కనీసం నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడంతో అధ్వానస్థితికి చేరింది. భారీ బుద్ధుని విగ్రహానికి రంధ్రాలు పడి వర్షపు నీరు చేరి, నల్లటి చారలు పడ్డాయి. పక్షులు గూళ్లు ఏర్పాటుచేసుకున్నాయి. లోపల వీడియోదర్శిని మరమ్మతులకు గురైంది. దీనిపై 'ఈనాడు, ఈటీవీ'లో పలు కథనాలు రావడంతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్పందించారు. గతేడాది ఫిబ్రవరిలో సీఎం చంద్రబాబు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులకు లేఖలు రాశారు. ఎమ్మెల్యే చొరవతో రూ.1.85 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో పర్యాటక శాఖ పనులు ప్రారంభించింది. మార్చి నాటికి పనులు పూర్తి చేస్తామని ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

హెల్మెట్ ధరించిన వారికి గులాబీలు ఇస్తున్న ఎడ్యుకేట్ ది సొసైటీ సభ్యులు

సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఎడ్యుకేట్ ది సొసైటీ సేవా సంస్థ నెహ్రూ యువ కేంద్ర, మై భారత్‌తో కలిసి గత ఆరేళ్లుగా రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాలని, కార్లలో ప్రయాణించేవారికి విధిగా సీటు బెల్టు ధరించాలని సూచిస్తూ.. గులాబీ పూలు అందజేసి ఆలోచింపజేస్తోంది. సత్తెనపల్లి, నరసరావుపేట పట్టణాల్లో క్రమం తప్పకుండా ర్యాలీలు నిర్వహిస్తోంది. ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో సదస్సులు నిర్వహించి యువతకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తోంది. ఆ సంస్థ బాధ్యుడు అన్సారి పోలీసు, రవాణా శాఖల నుంచి పురస్కారాలు అందుకున్నారు. సంస్థ నుంచి గతేడాది 40 మంది యువకులు శిక్షణ పొంది కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

యువ చైతన్యం.. ప్రాణాలు పదిలం

నరసరావుపేట, న్యూస్‌టుడే

ఇంటి నుంచి వాహనంపై వెళ్లిన వ్యక్తి తిరిగి వచ్చేవరకు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నేడు నెలకొంది. జిల్లాలో రోజూ ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో రహదారి భద్రత నిబంధనలపై అవగాహన పెంపొందించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు యువజన సంఘాలు కృషి చేస్తున్నాయి. పోలీసు, రవాణాశాఖల అధికారులతో కలిసి వినూత్న చైతన్య కార్యక్రమాలతో అందరిని ఆలోచింపజేస్తున్నాయి.

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సంఘాలు

శిరస్త్రాణం ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తున్న 'అమరావతి' బాధ్యులు

❖ జిల్లాలో 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 347 మంది మృతి చెందితే.. 2025కు వచ్చేసరికి ఆ సంఖ్య 366కి చేరింది. క్షతగాత్రులు 2024లో 265 మంది, గత ఏడాది 297 మంది నమోదయ్యారు.

❖ సత్తెనపల్లికి చెందిన అమరావతి సేవా సమితికి చెందిన యువకులు యముడు, చిత్రగుప్తుల వేషధారణలతో శిరస్త్రాణం ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తున్నారు. హెల్ప్ ఫౌండేషన్, పేస్ సొసైటీల యువత కూడా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినుకొండకు చెందిన నవ యువతరం సేవా సంస్థ రోడ్డు భద్రత ప్రాధాన్యాన్ని యువతకు వివరిస్తోంది.

చిట్టి రోబోలు.. బుల్లి డ్రోన్లు

చిలకలూరిపేటలో రోబోటిక్ లీగ్

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం : రాబోయే కాలమంతా టెక్నాలజీదే. అందుకే బడి నుంచే బాలలకు సాంకేతికతపై అవగాహన కల్పించేలా 'రోబోటిక్ లీగ్' పేరిట చిలకలూరిపేటలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. రోబోలు, డ్రోన్లు రోజువారీ పనులకు ఎలా వాడుకోవాలి? అనేది చిన్నారులతోనే వివరించే ప్రయత్నం పెద్దలను ఆకట్టుకుంటోంది. అన్నింటికి డ్రోన్లు వినియోగిస్తున్నారు. విద్యార్థి దశ నుంచే డ్రోన్లు, రోబోలపై ఆసక్తి పెరిగి, పెద్దయ్యాక ఆయా రంగాల్లో స్థిరపడటానికి ప్రదర్శన దోహదపడుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. రోబోలు, డ్రోన్ల పనితీరును విద్యార్థులతో చెప్పిస్తున్నారు. అందులో కొన్ని ఇలా..

రోబోటిక్ డెలివరీ.. కూరగాయలు, పచారీ సరకులు, మందులు వంటి వాటిని డెలివరీ చేసే యంత్రాన్ని ఏడో తరగతి విద్యార్థులు ప్రదర్శించారు. దీన్ని చరవాణి సాయంతో నడిపేలా రూపొందించారు. 18 కిలోమీటర్ల దూరంలోని వారికి ఏ వస్తువుల్ని అయినా డెలివరీ చేయడానికి వీలుగా తయారు చేశామని విద్యార్థులు యశ్వంత్, అలెగ్జాండర్, అబ్దుల్ బాషా తెలిపారు.

చెత్తను శుభ్రపరిచే యంత్రం.. ఇళ్లలో చెత్తను శుభ్రపరిచే యంత్రాన్ని విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఫోన్ ద్వారా ఆపరేట్ చేసేలా సెన్సార్లు అమర్చారు. మనం ఒకచోట కూర్చొని ఇంట్లోని చెత్తనంతా యంత్రంతో శుభ్రం చేయించవచ్చు. తొమ్మిదో తరగతి విద్యార్థిని సస్యశ్రీ, ఎనిమిదో తరగతి విద్యార్థి అష్రఫ్ ఈ యంత్ర విశేషాల్ని వివరించారు.

వ్యవసాయ పనులకు.. రైతులు సాగులో యంత్రాల్ని ఉపయోగించుకుని తక్కువ ఖర్చుతో త్వరగా పని పూర్తిచేసుకునేలా సోలార్, బ్యాటరీలతో నడిచేలా అగ్రి రోబోను ప్రదర్శించారు. వరి కోత యంత్రం డీజిల్‌తో పని లేకుండా.. బ్యాటరీ, సౌరశక్తితో పనిచేసేలా రూపొందించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు వెంకటనాగచరణ్, మనికంఠ ఈ యంత్రం ఎలా పనిచేస్తుందో వివరించారు.

పాతాళ గంగే.. ఆకాశాన ఇంటికొచ్చె



తాగునీటి పైపులైన్లు భూమిలోనో.. రోడ్డు పక్కనో ఉంటాయి.. కానీ వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో వీధి వీధినా విద్యుత్తు తీగల్లా వేలాడుతూ కనిపిస్తాయి. వెల్దుర్తి మండలంలో భూగర్భ జల లభ్యత తక్కువ. పంచాయతీ అధికారులు నీరున్న చోట బోరు తవ్వించి, ట్యాంకు నిర్మించి నీటిని నింపుతున్నారు. ఆ ట్యాంకు నుంచి గ్రామీణులే సొంతంగా పైపులు ఏర్పాటు చేసుకుని ఇంటింటికి నీటిని తీసుకెళుతున్నారు. ఒక్కో ట్యాంకుకు పదుల సంఖ్యలో పైపులు ఏర్పాటు చేశారు. వాటిని రోడ్డుపై ఏర్పాటు చేస్తే రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా.. దెబ్బతింటాయన్న ఉద్దేశంతో విద్యుత్తు స్తంభాల మీదుగా ఇలా వేలాడదీసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

- ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, కారంపూడి (మాచర్ల)

అరకు కాఫీ ఆస్వాదించండి


స్టాల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, పక్కన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్: అరకు గిరుల్లో పండించిన అసలైన కాఫీ రుచిని ఆస్వాదించే అవకాశం పట్టణ ప్రజలకు దక్కిందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబు, కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. అరకు కాఫీని జిల్లా ప్రజలకు పరిచయం చేస్తూ కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్‌ను శుక్రవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద ఎస్‌బీఐ ఆర్థిక సాయంతో గోనుగుంట్ల భార్గవి స్టాల్ ఏర్పాటు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని మరింతమంది ఉపాధి, వ్యాపార అవకాశాలు పొందాలని ఎంపీ ఆకాంక్షించారు. డీఆర్వో మురళి, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

సంబరాల సంక్రాంతి

వినుకొండ, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు పోటీపడి రంగవల్లులు తీర్చిదిద్దారు. మహిళా ఉపాధ్యాయులు, అధ్యాపకులు పిల్లలతో కలిసి గొబ్బెమ్మలాటలు ఆడారు. భోగి మంటలు వేసి సందడి చేశారు. సంప్రదాయ దుస్తుల్లో ఆటపాటలతో అలరించారు. హరిదాసు వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు అలరించాయి. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

(c) eenadu

స్పాన్సర్లకు సత్కారం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుక శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్లుగా వ్యవహరించిన వారికి జ్ఞాపికలిచ్చి ఘనంగా సత్కరించారు. సౌత్ఇండియా షాపింగ్ మాల్ తరపున గుంటూరు మేనేజర్లు అనిల్ కుమార్ గ్రంధి, సాంబశివరావు గుంటుపల్లి, ఫ్రీడం హెల్త్ కుకింగ్ ఆయిల్స్ బ్రాండ్ మేనేజర్ సురేష్ కుమార్, ఏరియా సేల్స్ మేనేజర్ వెంకటేశ్వరరావు, తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ గుంటూరు డిస్ట్రిబ్యూటర్స్ షేక్ ఖాశిం సాహెబ్, పవన్‌కుమార్, మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ లీలా శ్రీనివాసరావు, శ్రీలలితా రైస్ గుంటూరు సేల్స్ మేనేజర్ సర్తాజ్, వేగా జ్యూవెలరీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వనమా సుధాకర్, శ్రీభ్రమరా టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ గల్లా రామచంద్రరావు, దుర్గా నెయ్యి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి కాంతారావు, అర్బోస్ కూల్ డ్రింక్స్ గుంటూరు డిస్ట్రిబ్యూటర్ ప్రవీణ్, మల్లికా స్పైన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జె.నరేష్, ఆదిత్రి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు డైరెక్టర్ మాదల శ్రీనివాసబాబు, నర్సరావుపేట ఇంజినీరింగ్ కాలేజి వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి సత్యనారాయణ, శ్రేష్ఠ హాస్పిటల్స్ గుంటూరు డైరెక్టర్ డాక్టర్ సుస్మిత, శ్రీగోసలైట్స్ మెడికల్ అకాడమీ విజయవాడ డైరెక్టర్ నరేంద్రబాబు వెనిగళ్ల, విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ సీహెచ్.కోటేశ్వరరావు, మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి గుంటూరు డీన్ రమేష్ బాబు, లారెల్ హైగ్లోబల్ స్కూల్ డైరెక్టర్స్ దాస్‌తేజ శంకర్, రుతిక్ సుంకర, పిన్నకిల్ జూనియర్ కాలేజి విజయవాడ డైరెక్టర్ సాయిరాం, వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు ప్రొ చాన్సలర్స్ వాసిరెడ్డి మహదేవ్, వాసిరెడ్డి ప్రత్యూష, ఫిజికెమ్ మధుక్యూర్ జ్యూస్ అండ్ కాప్స్యూల్స్ జనరల్ మేనేజర్ గణేశ్, అంబికా దర్బార్ బత్తి డిస్ట్రిబ్యూటర్ శ్రీలక్ష్మీ, శ్రీనివాస ఏజెన్సీస్ శ్రీనివాసరావు, సిటీ డిజిటల్ జె.ప్రవీణ్, హారిక కేబుల్ నెట్‌వర్క్ కె.వెంకటేశ్వరరావు, అమరావతి కేబుల్ విజన్ ఎం.సాంబశివరావులకు జ్ఞాపికలు అందించి సత్కరించారు.

మంత్రి కొలుసు పార్థసారథి, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌ల నుంచి జ్ఞాపికలు అందుకుంటున్న స్పాన్సర్లు

సంప్రదాయ పోటీలను విజయవంతం చేయండి

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే సంప్రదాయ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించే పోటీల గోడపత్రికను ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీలతో కలిసి ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి పి. నరసింహరెడ్డి మాట్లాడుతూ తొక్కుడు బిళ్ల, తాడాట(మహిళలకు), కర్రసాము, టగ్‌ఆఫ్‌వార్(పురుషులకు, మహిళలకు), గాలిపటాలు, పేడు పెంకులాట(పురుషులకు) విభాగాల్లో పోటీలు ఉంటాయని, ఆసక్తి గల క్రీడాకారులు, ప్రజలు, డ్వాక్రా మహిళలు, ప్రజాప్రతినిధులు శనివారం ఉదయం 9గంటలకు స్టేడియం వద్దకు రావాలని కోరారు.

ప్రజల గుండెల్లో నిలిచిన వంగవీటి రంగా

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ఎమ్మెల్యేగా, నాయకుడిగా సేవలు చేసి ప్రజల గుండెల్లో వంగవీటి రంగా చిరస్థాయిగా నిలిచారని ఆయన తనయుడు రాధా అన్నారు. శుక్రవారం రాత్రి మాచర్ల మండలం కొత్తపల్లిలో రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాధాతోపాటు ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. తొలుత కాపు ప్రతినిధులు పెద్దఎత్తున గ్రామానికి చేరుకుని ర్యాలీ నిర్వహించారు. నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా అన్నారు. పోరాట యోధుడని కొనియాడారు.

రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన వంగవీటి రాధా, ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, లక్ష్మీనారాయణ

మాట కటువుగా ఉన్నా మనసు వెన్న

వినుకొండ, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పల్నాడు అంటే వల్లమాలిన అభిమానమని, ఇక్కడి ప్రజల మాటతీరు కాస్త కటువుగా ఉన్నా మనసు మాత్రం వెన్న అని, అందమైన హృదయం కలిగిన కలిగిన జిల్లా అని ప్రముఖ సినీనటుడు బ్రహ్మానందం అన్నారు. గీతాంజలి విద్యా సంస్థల సిల్వర్‌జుబ్లీ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. బ్రహ్మానందం మాట్లాడుతూ ముప్పాళ్లలో ఓ పేద కుటుంబంలో పుట్టిన తాను కష్టపడి చదివి పీహెచ్‌డీ చేశానని, తర్వాత సినీరంగంలోకి ప్రవేశించి 1200 చిత్రాల్లో నటించానన్నారు. విద్యార్థులకు రెండు ముక్కలు చెబితే స్ఫూర్తి పొంది గొప్పవాళ్లు అవుతారన్న భావనతో ఇటీవల విద్యా సంస్థల కార్యక్రమాలకు హాజరవుతున్నానని చెప్పారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ ఆశయాలు, ఆకాంక్షలను పిల్లలపై రుద్ద వద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాలను పిల్లలు తెలుసుకోవాలన్నారు. డీఈవో రామారావు, చైతన్య విద్యా సంస్థల డీజీఎం దుర్గాప్రసాద్, నవీన్ విద్యాసంస్థల అధిపతి చిన్నపరెడ్డి, గీతాంజలి విద్యా సంస్థల వ్యవస్థాపకులు ఎండ్లూరి శేషగిరిరావు, డైరెక్టర్ కిషోర్, ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న రాష్ట్రమహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, పక్కన సినీనటుడు బ్రహ్మానందం తదితరులు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టిబలిజ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (10 & 11 జనవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

APSRTC SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in"), for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB, PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Domala, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Badvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty Ananthapuramu District. For full Tender Notice please visit: "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026, 4.00 PM. Bid Submission Closing Date & Time: 27.01.2026, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
వ్యవసాయ మార్కెట్ కమిటీ, నరసరావుపేట

పత్రికా ప్రకటన

నెం.01/2026 తేది: 09.01.2026

పల్నాడు జిల్లాలోని నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ, శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ లో గల A బ్లాక్ 1వ ఫ్లోర్ లో (7) షాపులను నియమ నిబంధనలకు లోబడి అద్దెపై కేటాయించుటకు తేది: 17.01.2026 (శనివారం) ఉదయం 11.00 గం. లకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, నరసరావుపేట కార్యాలయంలో ఓపెన్ ఆక్షన్ నిర్వహించబడును. షెడ్యూల్ ఫారాలు కమిటీ కార్యాలయంలో రూ.500/- చెల్లించి తేది: 10.01.2026 నుండి పొందవచ్చును. ఓపెన్ ఆక్షన్ లో పాల్గొనే వారు షాపు ఒక్కింటికి రూ.10,000 /- (అక్షరాల పదివేల రూపాయలు మాత్రమే ధరావతు చెల్లించి పూర్తి చేసిన షెడ్యూళ్ళను వ్యవసాయ మార్కెట్ కమిటీ, నరసరావుపేట కార్యాలయంలో తేది: 17.01.2026 (శనివారం) ఉదయం 10.00 గం||ల లోపు సమర్పించవలెను. అదే రోజు ఉదయం గం|| 11.00 ని||లకు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, విజయవాడ వారి ఆధ్వర్యంలో ఓపెన్ ఆక్షన్ నిర్వహించబడును. ఆక్షన్ తేది మార్పు చేయుటకు / రద్దు చేయుటకు / నిబంధనలు మార్చుటకు వ్యవసాయ మార్కెట్ కమిటీకి అధికారం కలదు.

మరిన్ని వివరాలకు
కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, నరసరావుపేట,
ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురు, నరసరావుపేట, పల్నాడు జిల్లా – 522601
9182361225 (లేదా) 9247475748 ను సంప్రదించవచ్చును.

ప్రత్యేక శ్రేణి కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటీ నరసరావుపేట

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FOR SALE

గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంఛైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact: 7670989630.

INDUSTRY

GENERATORS

జనరేటర్స్ కావలెను.82.5 KV కెపాసిటీగల Kirloskar, Cummins, AshokLeyand కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 92487 11160, 92487 33306.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీ MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళస్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

గుంటూరులో గాని, గుంటూరు పరిసర ప్రాంతములో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి, హైరైజ్‌డ్ Apts గాని, విల్లాస్ ప్రాజెక్ట్‌కి గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్‌కి గాని డెవలప్‌మెంట్‌కి అనువైనది. అని మీరు అనుకొంటే మమ్మల్ని సంప్రదించండి. మధు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ప్రై||)లి||, గచ్చిబౌలీ, హైదరాబాద్. parkville.in కాన్‌టాక్ట్: 9121286882.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, గోరంట్ల, అన్నపూర్ణనగర్ Extn. లక్ష్మీనగర్, 2వ లైను, న్యూకన్‌స్ట్రక్షన్స్ గోవిందశ్రీనిలయంలో 2వఫ్లోర్ ఫ్లాట్- 303, ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అమ్మకం. ✆: 9966552099.

PLOT FOR SALE

INNER RING ROAD

రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన GMC పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నందు భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, నారాయణ, NRI, SR, సంకల్ప కాలేజీలకు అతిచేరువలోను మరియు అమరావతి రోడ్, పొన్నెకల్లు నందు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు బాగా రీజనబుల్ ధరలో కలవు. ✆ 7799334555.

TENALI

తెనాలిలో 2 లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ x రోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584.

ఫోర్త్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & ఫామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598.

TO LET

COMMERCIAL

Nice Commercial Building for Long Term Rent 3Fls with Lift & Cellar N/E Corner of 6/1 Arundelpet-Ravi, GNT. ✆ 7330724620.

JOBS

సొసైటి క్లరికల్ స్టాఫ్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్ మార్కెట్‌కు సేల్స్, సూపర్‌వైజర్స్, కళ్యాణమండపంనకు మేనేజర్, వంట మనిషి కావలెను. ✆ 9290069280, 91828 86854.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000 నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. ✆ 91000 69089.

APEX ఫిట్‌నెస్, లక్ష్మీపురం, గుంటూరు నందు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అః ఇంటర్/డిగ్రీ విత్ కంప్యూటర్ నాలెడ్జి. ✆ 88850 36992.

కావలెను: Vicks & Tide Company నందు పనిచేయుటకు ★సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ డెలివరి బాయ్స్ ★ లొకేషన్: సత్తెనపల్లి, గుంటూరు, నరసరావుపేట. Age 18-45Yrs. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 97051 23436, 95812 34542, 9581234411.

గుంటూరు కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహంలో ఉండి పూర్తి సమయం పనిచేయుటకు మహిళా అభ్యర్థులు (కమ్మవారు) ఇంటర్మీడియట్ ఆపై చదివిన వారి నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ✆ 83309 34815, 99087 02222.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్‌నర్స్ కావలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

గుంటూరు: మా సంస్థలో CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమీషన్ +ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9849886249.

హోమియో క్లినిక్‌లో 30 సం|| పైన హిందూ స్త్రీలు కావలెను. అః ఇంటర్. టైం సా. 4-9 PM & క్యాంపు జీతం 10,000/-, నగరంపాలెం, గుంటూరు. 8500063308.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/ GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

Earth Works & Construction కంపెని నందు పని (అమరావతి నందు) చేయుటకు Staff కావలెను. సూపర్‌వైజర్స్- 8Nos ★ అకౌంటెంట్స్ (Tally) -3Nos. తగిన అనుభవం కలవారు సంప్ర: 94410 40418, 90443 58999.

గుంటూరు, చంద్రమౌళినగర్‌లో కన్‌స్ట్రక్షన్ సైట్ వద్ద పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ మరియు కారు డ్రైవింగ్ వచ్చిన గుమస్తాలు కావలెను. 9963489782.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

నరసరావుపేట అర్బన్: జిల్లాలో కోడి పందేలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పందేలు నిర్వహించే గ్రామాల్ని గుర్తించి దండోరా వేయించాలన్నారు. పందేలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్పీ కృష్ణారావు, డీఆర్వో మురళి పాల్గొన్నారు.

పండగలా గణతంత్ర వేడుకలు.. జిల్లాలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సన్నాహాలపై ఆమె సమీక్ష నిర్వహించారు.

బాలుడి హత్య కేసులో ముగ్గురి అరెస్టు

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండలం హసానాబాద్‌లో ఈ నెల 4వ తేదీన గ్రామానికి చెందిన షేక్‌.ఖలీల్(11) అనే బాలుడి హత్య కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు పిల్లలను అరెస్టు చేసి, గుంటూరులోని బాలనేరస్థుల కోర్టులో హాజరు పరిచినట్లు క్రోసూరు ఎస్సై రవిబాబు తెలిపారు. అనంతరం విజయవాడలోని బాలనేరస్థుల ఆశ్రమానికి తరలించినట్లు చెప్పారు. ఖలీల్ గ్రామంలోని పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. తనతోటి పిల్లలు ముగ్గురితో తరచూ గొడవలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ముగ్గురు చిన్నారులు ఖలీల్‌ను నీటి కుంట వద్దకు పిలిచి, కత్తితో దాడి చేసి, అనంతరం కర్రతో తలపై బలంగా మోదడంతో మృతి చెందాడు. అనంతరం అతడిని నీటి కుంటలో పడేశారు. సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు నేతృత్వంలో క్రోసూరు సీఐ సురేష్, పోలీసులు కేసుపై దర్యాప్తు చేశారు.

ముగ్గురి హత్య కేసులో తండ్రీకొడుకులకు జీవిత ఖైదు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: ఆస్తి కోసం సొంత పిన్ని, ఆమె కుమారుడు, కుమార్తెను దారుణంగా హతమార్చిన కేసులో తండ్రీకొడుకులకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ్ చక్రవర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లకు చెందిన షేక్ ఖాసిమ్‌కు తన బాబాయి భార్య షేక్ రహిమూన్‌తో ఆస్తి గొడవలున్నాయి. పెద్దల ద్వారా సంక్రమించిన నాలుగు ఎకరాల భూమిని, గ్రామంలో ఉన్న ఇంటిని రెండు కుటుంబాలూ సమానంగా పంచుకున్నాయి. ఖాసిమ్ కుటుంబం సత్తెనపల్లిలో స్థిరపడింది. రహిమూన్ (63) తన కుమార్తె మాలినీబీ(32), కుమారుడు అబ్దుల్ రెహ్మాన్ (36)తో ధూళిపాళ్లలో ఉండేవారు. పిల్లలిద్దరికీ వివాహం కాలేదు. మరో కుమారుడు జబ్బార్ కరోనా కాలంలో మృతి చెందారు. అతను మరణించడానికి ముందు ఖాసిమ్‌కు రూ.5 వేల అప్పు ఇచ్చారు. ఆ డబ్బులివ్వాలని షేక్ రహిమూన్.. ఖాసిమ్‌ను కోరడంతో ఇద్దరి మధ్య విభేదాలు పెరిగాయి. పిల్లలకు వివాహాలు కాలేదు కాబట్టి.. వారి భూమిని తమకు ఇవ్వాలని ఖాసిమ్ కోరాడు. రహిమూన్ నిరాకరించడంతో ఆ కుటుంబాన్ని హతమార్చాలని తన భార్య సుఫియా, కుమారుడు జాకీర్‌తో కలిసి కుట్ర పన్నాడు. 2023 జులై 5న రుణ బకాయి తీర్చేస్తానని చెప్పి రెహ్మాన్‌ను గ్రామ సమీపంలో ఓ ప్రాంతానికి పిలిచి అక్కడ ఖాసిమ్, అతని కుమారుడు గొంతు నులిమి హత్య చేశారు. అక్కడి నుంచి హతుని ఇంటికెళ్లి తల్లి రహిమూన్, సోదరి మాలినీబీలను కత్తులతో పొడిచి హతమార్చారు. కేసు దర్యాప్తు అనంతరం సత్తెనపల్లి పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఖాసిమ్, జాకీర్‌లపై నేరాన్ని ప్రాసిక్యూషన్ రుజువు చేయడంతో వారిద్దరికీ జీవితఖైదు, రూ. 2,500 జరిమానా విధిస్తూ సుఫియాపై నేరారోపణ రుజువుకానందున ఆమెపై కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి సాయికల్యాణ చక్రవర్తి తీర్పు వెలువరించారు. సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు కేసు దర్యాప్తు చేశారు.

బాధ్యతల స్వీకారం

గుంటూరు: ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా భీమని వందనాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 – రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 – రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 – తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

GOVERNMENT OF ANDHRA PRADESH DISTRICT LEVEL SAND COMMITTEE COLLECTORATE; PALNADU

NOTICE INVITING BIDS

Notice Inviting Bids for selection of Agency for Excavation of Sand at Pondugala-3 Open Sand Reach and Loading of Sand at the designated Stock point in Palnadu District, Andhra Pradesh.

Bid Notice No.952/DLSC/2023 Dt:09.01.2026

THE DISTRICT LEVEL SAND COMMITTEE, PALNADU invites Bids for each Open Reach from interested Agencies for Manual Excavation of Sand upto 1.00 Metre depth at Pondugala-3 Open Sand Reach and Loading of Sand into Tractors, Transportation to the designated Stock yard, Stocking/Heaping of sand at designated Stock yard and loading of sand through Excavator to the Consumer Vehicles at designated Stock yard including ramp and road maintenance in Palnadu District, Andhra Pradesh:

Sl. No	Name of the sand Reach	Extent (In Hectares)	Latitude	Longitude	Permitted Quantity	EC validity
1	Pondugala -3 Sand Reach, Pondugala Village, Amaravathi Mandal, Palnadu District	4.910	N 16°35'32.99" N 16°35'42.34" N 16°35'44.86" N 16°35'33.66"	E 80°15'53.08" E 80°15'54.34" E 80°15'58.33" E 80°15'59.31"	49,100 Cbm (73,650 MT)	18-09-2026

Note:
1. Bid document along with the information on the eligibility criteria, ECV, EMD, PSD, Timelines etc., can be obtained in working days from O/o. District Mines & Geology Officer, H.No.3-33-78, 3rd Lane, NGO Colony, Narasaraopet, Palnadu District-522601 on payment of Rs.10,000/- (Rupees Ten Thousand only) towards Bid document fee in the shape of Demand Draft drawn from any Indian Nationalized Bank in favour of 'PALNADU SAND ACCOUNT 2024' payable at Narasaraopet.
2. The Bid document can be obtained from 10-01-2026 to 24-01-2026.
3. Last date for submission of bid is 25-01-2026 by 5.00 PM.
4. The DLSC reserves the right to accept or reject any Bid and to annul the entire Bid process at any time without assigning any reasons whatsoever.

Place Narasaraopeta
Date: 09-01-2026

S/d- District Collector & Chairperson,
District Level Sand Committee, Palnadu.

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

వీరవట్నంలో విస్తృత తనిఖీలు

గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ తదితరులు

రొంపిచర్ల: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తుగా గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. వీరవట్నంలో శుక్రవారం నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, 100 మంది పోలీసులు తనిఖీల్లో పాల్గొన్నారు. డ్రోన్ సాయంతో గ్రామాన్ని జల్లెడ పట్టారు. సరైన పత్రాలు లేని 19 వాహనాలు, గొడ్డళ్లు, కొడవళ్లు, గడ్డపారలు స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పండుగ సెలవులు.. కిక్కిరిసిన బస్సులు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలకు శనివారం నుంచి సెలవులు ప్రకటించడంతో చిలకలూరిపేట పట్టణం, చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉండే వసతిగృహాల విద్యార్థులు శుక్రవారం వారి సొంత ఊళ్లకు బయలుదేరారు. ఇతర ప్రయాణికులతో కలిసి చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ కిక్కిరిసింది. బస్సుల కోసం వరుస కట్టారు. సీట్ల కోసం కుస్తీపడ్డారు. బస్టాండ్ ప్రాంగణం మొత్తం విద్యార్థులతో నిండిపోయింది.

- న్యూస్‌టుడే, గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణం ఎన్నార్టీ సెంటర్, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా ద్విచక్రవాహనాలు నిలుపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- వెంకట్రావు.** ✔ పరిశీలించి సర్వీసు రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.
- రమేష్, సీఐ. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

అవే తప్పులు.. అన్నదాతకు తిప్పలు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో అన్నదాతలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారు. రీసర్వే పేరుతో ఇద్దరు రైతులకు ఇచ్చిన జాయింట్ ఎల్‌పీ(ల్యాండ్ పార్శిల్)నంబర్‌తో రైతులు కష్టాలు పడ్డారు. రెండున్నరేళ్లుగా కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ చేపట్టారు. ఇంత వరకు బాగానే ఉన్నా గత ప్రభుత్వంలో ఇచ్చిన జాయింట్ ఎల్‌పీ నంబర్లు తిరిగి కొత్తగా ఇచ్చిన పుస్తకాల్లో ప్రచురితమవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. జాయింట్ ఎల్‌పీ నంబర్లు మార్చమని దరఖాస్తు చేసుకున్నా తిరిగి అవే రావటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో సుమారు 150 వరకు జాయింట్ ఎల్‌పీ నంబర్లతో పాసు పుస్తకాలు వచ్చాయి. ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్యే అరవిందబాబు దృష్టికి తీసుకెళ్లటంతో వెంటనే సరిచేయాలని అధికారులకు సూచించారు. మండలంలో 450 పాసుపుస్తకాలు పాత జాయింట్ ఎల్‌పీ నంబర్లు ముద్రించి వచ్చాయని అధికారులు తెలిపారు.



పాసు పుస్తకంలో ముద్రించిన జాయింట్ ఎల్‌పీ నంబర్

రుణాలు, రైతు భరోసా అందదు.. జాయింట్ ఎల్‌పీ నంబర్లు ఉన్న పాసుపుస్తకాల రైతులకు ప్రభుత్వం అందించే రైతు భరోసా రాదని, బ్యాంకు రుణాలు మంజూరు కావని, ఈ సమస్యతో గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగా పుస్తకాలు ఇచ్చిన పాత తప్పులు అలానే ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రైతు భరోసా అందదని, అడంగల్ రాకపోతే బ్యాంకులు రుణాలు ఇవ్వవని రైతులు చెబుతున్నారు.

ప్రత్యేక శిబిరాల్లో సరిచేస్తాం

గత ప్రభుత్వంలో వచ్చిన పొరపాట్లను సరిచేయాలని కొందరు రైతులు అర్జీలు ఇచ్చారు. వాటిని సరిచేశాం. ఇంకా కొన్ని అప్‌డేట్ కాకపోవడంతో కొన్ని పుస్తకాల్లో అవే తప్పులు వచ్చాయి. మండలంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పొరపాట్లను సరిచేస్తాం. రైతుల సమస్యలు పరిష్కరిస్తాం.
- వేణుగోపాలరావు, తహసీల్దార్

విద్యుత్తు చౌర్యం నేరం

వివరాలు వెల్లడిస్తున్న విజిలెన్స్ డీఈ సుందరబాబు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యం సామాజిక నేరమని, అక్రమంగా విద్యుత్తు వినియోగించే వారు మొదటి తప్పిదానికి మూడురెట్లు, రెండవ తప్పిదానికి ఆరురెట్లు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఈఈ రాంబొట్లు తెలిపారు. మండలంలో శుక్రవారం విద్యుత్తు విజిలెన్స్, ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మీటర్లకు సీలు లేకపోతే ఇంటి యజమానిదే బాధ్యతన్నారు. విజిలెన్స్ డీఈ సుందరబాబు, ఈఈ రాంబొట్లు ఆధ్వర్యంలో 58 మంది అధికారుల పర్యవేక్షణలో 159 మంది సిబ్బంది 58 బృందాలుగా ఏర్పడి దొండపాడు, కొత్తపాలెం, భారతాపురం, గోకనకొండ, జాలలపాలెం, కొప్పుకొండ, శివాపురం, సూరేపల్లి గ్రామాల్లో 2474 సర్వీసులను తనిఖీ చేశారు. రూ. 7.32 లక్షల అపరాధ రుసుం విధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈలు శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, రవికుమార్, ఏఈ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మన మిత్ర వాట్సాప్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో తదితరులు

రొంపిచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలను ఇంటి వద్దనే సులభతరంగా అందించడానికి మన మిత్ర వాట్సాప్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని డిప్యూటీ ఎంపీడీవో బిక్కి కోటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో శుక్రవారం మన మిత్ర వాట్సాప్ యాప్‌పై సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మన మిత్ర వాట్సాప్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన రోబోల ప్రదర్శన

ప్రాజెక్టుల ప్రదర్శనలో విద్యార్థులు

గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే : భవిష్యత్తులో ఉపయోగపడే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి తయారుచేసిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. చిలకలూరిపేట పట్టణం గాంధీపేటలోని చైతన్య ఎలీట్ పాఠశాలలో శుక్రవారం 'వింటర్ రోబోటిక్ లీగ్-2026' ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు 100కు పైగా ప్రాజెక్టులు ప్రదర్శించారు. సెల్‌ఫోన్ల సాయంతో చిన్న డ్రోన్లను పైకి ఎగిరేలా చేయడం, రోబోల ద్వారా పనులు చేయించడం, 3డి ప్రింటింగ్ బొమ్మలు ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ ఈదర వెంకట గిరీష్ బాబు, ప్రిన్సిపల్ డీవీ లక్ష్మి, ఏవో రామకష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు.

సంక్రాంతి సంబరాలు.. ఆకట్టుకున్న రంగవల్లులు

పాఠశాలలు, కార్యాలయల్లో ముందస్తు వేడుకలు

హరిదాసుకు కానుకలిస్తూ..

న్యూస్‌టుడే, బృందం: నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో శుక్రవారం పలు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. మహిళలు, విద్యార్థులు రంగవల్లులు వేయడానికి పోటీ పడ్డారు. పొంగలి వంటలు చేశారు. గాలిపటాలు ఎగురవేశారు. సంప్రదాయ వస్త్రాలలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు, అధికారులు పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

దివ్యాంగ పాఠశాల్లో..

* మండలంలోని పెద్దరెడ్డిపాలెంలో ఈనెల 14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు హనుమంతరావు, శివనారాయణ శుక్రవారం తెలిపారు.

సంబరాల్లో చిన్నారులు

అలవాలలో భోగి మంట

గంగిరెద్దుల ప్రదర్శన

చిన్నారులకు భోగిపండ్లు పోస్తూ..

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: వ్యసాయరంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండలంలోని ఉప్పలపాడులో శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ రైతుకు భూమిపై హక్కును నిర్ధారించేది పట్టాదారు పాసుపుస్తకమని చెప్పారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో పుస్తకాలు పంపిణీ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి జిలాని, గట్టుపల్లి సత్యనారాయణ, పులిమి రామిరెడ్డి, రామకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న గృహనిర్మాణ పథకాలతో అర్హులైన పేదలకు నాణ్యమైన నివాసాలు అందిస్తున్నామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో కేసానుపల్లి పంచాయతీ పరిధిలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను శుక్రవారం ఎమ్మెల్యే అరవిందబాబుతో కలిసి 52 మంది లబ్ధిదారులకు అందజేశారు.

ఉపాధి కల్పనే లక్ష్యం

నూజండ్ల, న్యూస్‌టుడే: పచ్చదనం పెంపొందించడంతో పాటు పేదలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఐటీసీ సంస్థ పనిచేస్తుందని స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ నాయుడు అన్నారు. నూజండ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పచ్చదనం పెంపొందించడానికి మండలంలోని తంగిరాలను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. అక్కడ మొక్కలు నాటించి వాటి సంరక్షణకు కూలీలకు అవకాశం కల్పించి వారి జీవనోపాధులను మెరుగు పరుస్తాం అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో శావల్యాపురం మండలంలో కారుమంచి, బొల్లాపల్లి మండలంలో అయ్యన్నపాలెం, వినుకొండ మండలంలో వెంకుపాలెంను ఎంపిక చేసి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో ఉమాదేవి, ఏపీవో ఆంజనేయరాజు, ఐటీసీ సహాయ మేనేజర్ మనోజ్ పాల్గొన్నారు.

స్వచ్ఛ సంక్రాంతితో పారిశుద్ధ్యం మెరుగు

నూజండ్ల, న్యూస్‌టుడే: స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా శుక్రవారం నూజండ్లలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పట్టణాల నుంచి పండుగకు బంధువులు స్వగ్రామాలకు వస్తున్న సందర్భంగా వారికి స్వచ్ఛమైన వాతావరణం కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మండల స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య తెలిపారు. వీధులన్నీ స్వచ్ఛంగా ఉంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు.

శ్మశానంలో ఇనుప స్టాండ్ అపహరణ

నూజండ్ల, న్యూస్‌టుడే: శ్మశానంలో ఉన్న ఇనుప స్టాండ్‌లను గొంగలు వదలడం లేదు. నూజండ్లలోని హిందూ శ్మశాన వాటికలో దహన సంస్కారాలకు వినియోగించేందుకు ఇనుము స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇటీవల దహన సంస్కారాలకు ఓ శవాన్ని తీసుకెళ్లగా ఇనుప స్టాండ్ కనిపించలేదు. స్టాండ్ లేకపోవడంతో దొంగలు ఎత్తుకెళ్లారని గుర్తించారు. దీంతో కట్టెలు నేలపై పేర్చి దహన సంస్కారాలు నిర్వహించారు. ఇది దాదాపు రూ. 70 వేల వరకు ఖర్చు అవుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి లాలు మాట్లాడుతూ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, కొత్తది ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు.

నడిరోడ్డుపై గుంత.. ప్రయాణానికి చింత

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ అద్దంకి ఆర్‌అండ్‌బీ రోడ్డులోని గోనుగుంట్లవారి పాలెం వద్ద నడిరోడ్డుపై పెద్ద గుంత పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. దగ్గరికి వచ్చే వరకు గుంత కనిపించక రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సమీపంలోని ఇళ్లల్లో వినియోగించిన నీరు రోడ్డుపైన గుంతల్లో చేరి రాకపోకలు సాగించేవారిపైన పడుతోంది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పుతున్నాయని, రోడ్డు మార్జిన్లు దెబ్బతిన్నాయని స్థానికులు వాపోతున్నారు. పరిశీలించి గుంతలు పూడ్చుతామని ఆర్‌అండ్‌బీ ఏఈ నవ్య తెలిపారు.

రోడ్డుపై చెత్తాచెదారం

నూజండ్ల, న్యూస్‌టుడే: రోడ్డు వెంబడి చెత్తాచెదారం పేరుకుపోతోంది. నూజండ్లలోని కమ్మవారి పాలెం వెళ్లే వీధి సమీపంలో మిల్లు వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన వ్యర్థాలు, చెత్త దిబ్బలు పేరుకుపోయాయి. అటుగా వెళ్లేవారు దుర్వాసన, అపరిశుభ్రవాతావరణంతో ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ వారు కనీస చర్యలు చేపట్టడంలేదని, ఇప్పటికైనా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే తొలగిస్తామని కార్యదర్శి లాలు తెలిపారు.

రూ.లక్షలు వెచ్చించి.. అసంపూర్తిగా వదిలేసి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ మండలంలోని నడిగడ్డలో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు అసంపూర్తిగా మిగిలాయి. గత వైకాపా ప్రభుత్వం రూ. 21.8 లక్షలతో రైతు సేవా కేంద్రం నిర్మాణం చేపట్టింది. దాని పక్కనే ప్రభుత్వ ఆ భవనాలు నిరుపయోగంగా ఉండటంతో శిథిలమవుతున్నాయి. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు చేపడుతామన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఉందని ఎంపీపీ జయశ్రీ అన్నారు. శుక్రవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆమె మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. అర్హులైన వారికి పలు ప్రభుత్వ పథకాలు అందించడంలో మండలం వెనుకబడి ఉందని, ఇది అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సూరాబత్తుని విజయలక్ష్మి, ఎంపీడీవో పుట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయసంఘం(ఎస్టీయూ) రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం గణపవరం, నాదెండ్ల, జడ్పీ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దాతలు తూబాటి శ్రీహరిరావు, ఎ. నాగేశ్వరరావు సహకారంతో అందజేశారు. ✦ మండలంలోని పసుమర్రు మద్దికామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగపడేలా చిలకలూరిపేటకు చెందిన దాత ఊటుకూరి శంకరరావు తన భార్య ప్రమీలాదేవి జ్ఞాపకార్థం రూ. 25వేల విలువచేసే స్టీల్ ప్లేట్లు, గ్లాసులు శుక్రవారం అందజేశారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థి, యువజన సంఘాల నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, సంఘాల నేతలు కలెక్టరేట్ వద్ద డిమాండ్ చేశారు. ప్రధాన ద్వారం వద్ద కబడ్డీ ఆడి నిరసన తెలిపారు. ఎన్నికల హామీలు నెరవేర్చాలని కోరారు. సంఘాల నేతలు మహంకాళి సుబ్బారావు, షేక్ సుభాని, ఎం నాగేశ్వరరావు, కందుల శ్రీకాంత్, ఆకాష్ తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఉప్పరపాలెంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. మాలాధారణ భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. గ్రామంలోని దంపతులు పీటలపై కూర్చొని కల్యాణం నిర్వహించారు. కోలాటాలు, భజనలు అలరించాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. ప్రతి శాఖతో సమన్వయం చేసుకుంటూ అర్జీల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ✦ చిలకలూరిపేట ఆక్స్‌ఫర్డ్ ఐబీటీ పాఠశాలలో రోబోటిక్స్, ఏఈ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ, మానవ సంబంధాలు పెంచుకున్నప్పుడే విద్యార్థులు చదువుతో పాటు సమాజంలోనూ రాణించగలరని తెలిపారు.

తెదేపాలో చేరిక: పట్టణానికి చెందిన వైకాపా నాయకురాలు, స్థానిక రామాలయం కమిటీ మాజీ ఛైర్మన్ ఆల పాటి పద్మావతి కుటుంబంతో సహా శుక్రవారం తెదేపాలో చేరారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పురపాలకసంఘ ఛైర్మన్ ఎస్‌కే రఫాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, నాయకులు, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట (గ్రామీణ, న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతున్న నియోజకవర్గంలోని 52 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 30 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.

ప్రజాప్రతినిధులకు గౌరవం దక్కాలి

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం లభించడం లేదని జడ్పీటీసీ సభ్యుడు తుర్లపాటి చౌడయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈపూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. సభ్యుడు చౌడయ్య మాట్లాడుతూ గ్రామాల్లోని సచివాలయాల్లో పట్టించుకోవడంలేదని, గౌరవం ఇస్తున్నప్పుడు వారు ప్రజాప్రతినిధులను గౌరవించాలన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జన్మనిచ్చిన తల్లిదండ్రుల పేరుతో వారిని స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాల ప్రసూతి విభాగంలో శుక్రవారం మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తల్లిదండ్రులు రామారావు, సుబ్బరత్నంల జ్ఞాపకార్థం అన్నసంతర్పణ చేశారు. ఎంపీతో పాటు ఎమ్మెల్యే అరవిందబాబు పాల్గొని భోజనం వడ్డించారు.

రాజధానిపై జగన్ విషం కక్కడం దుర్మార్గం

వినుకొండ: గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరు మారలేదని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఐదేళ్లు రాజధాని అమరావతిని నాశనం చేసిన జగన్ మరోసారి కుట్రలకు తెరదీశారన్నారు.

త్వరితగతిన పాసు పుస్తకాల పంపిణీ

యడ్లపాడు, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాలు త్వరతగతిన పంపిణీ చేయటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మధులత అన్నారు. యడ్లపాడు మండలంలోని కారుచోల గ్రామాన్ని శుక్రవారం ఆర్డీవో సందర్శించారు. గ్రామ సచివాలయంలో పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. తహసీల్దార్ విజయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్ అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొని ఒకరి మృతి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక వెళ్లే ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందారు. వినుకొండ కారంపూడి రోడ్డులోని చెక్కవాగు వద్ద శుక్రవారం ప్రమాదం జరిగింది. బొల్లాపల్లి మండలం వడ్డెంగుంటకు చెందిన వేముల అశోక్ (25), ప్రసన్న ద్విచక్ర వాహనంపై వినుకొండ నుంచి స్వగ్రామం వెళ్తున్నారు. ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వేగంగా ద్విచక్ర వాహనం ఢీకొని అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రసన్నకు స్వల్ప గాయాలయ్యాయి. ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి ఘటన చూసి వెంటనే వెళ్లిపోయాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లారావు తెలిపారు.

ఆలయంలో హుండీ పగలగొట్టి చోరీ

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): నరసరావుపేట పట్టణంలో చోరులు రెచ్చిపోతున్నారు. ఆలయాల్లో చొరబడి హుండీలోని నగదు అపహరిస్తున్నారు. నరసరావుపేట పట్టణం శ్రీరాంపురంలోని రామాలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో శుక్రవారం తెల్లవారుజామున ఓ దుండగుడు చొరబడి తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించాడు. తనతో తెచ్చుకున్న ఇనుప చువ్వతో హుండీని పగలగొట్టి సుమారు రూ. 2800 చోరీకి పాల్పడ్డాడు. ఈ దృశ్యాలు ఆలయంలోని సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఘటనపై పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

వైకాపా నేత అరెస్టు

యడ్లపాడు, న్యూస్‌టుడే: వివాహితను అసభ్యంగా దూషించి దాడి చేసిన కేసులో వైకాపా నేతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యడ్లపాడుకు చెందిన వైకాపా నేత రాచమంటి చింతారావుకు అదే గ్రామానికి చెందిన గుంజి అంకమ్మకు ఆర్థిక వివాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చింతారావు ఈనెల 4న అంకమ్మ ఇంటికి వెళ్లి ఆమెను అసభ్యంగా దూషించి దాడి చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చింతారావును శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

గొర్రెల మందపైకి దూసుకెళ్లిన లారీ

రొంపిచర్ల, న్యూస్‌టుడే: గొర్రెల మందపైకి లారీ దూసుకెళ్లిన ఘటనలో ఆరు గొర్రెలు మృతి చెందగా.. మరికొన్ని గాయపడ్డాయి. అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిలో విప్పర్ల ఎస్టీ కాలనీ సమీపంలో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. విప్పర్లకు చెందిన మువ్వా వీరాంజనేయులు గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం గొర్రెలను మేతకు తోలుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చే క్రమంలో పిడుగురాళ్ల నుంచి చెన్నై వైపు వెళుతున్న లారీ గొర్రెల మందపైకి దూసుకెళ్లి బోల్తా పడింది. లారీ డ్రైవర్ గాయాలతో బయట పడ్డాడు. రొంపిచర్ల అదనపు ఎస్సై వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఖాళీ స్థలాల కంపు.. ఎప్పుడో కనువిప్పు

వినుకొండ సీతయ్యనగర్‌లో ఇళ్ల మధ్య మురుగు నీరు, కంపచెట్లు

వినుకొండ, నరసరావుపేట సెంట్రల్, చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాల్లో ఖాళీ స్థలాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. మురుగు, దోమల బెడదతో స్థానికులు తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ పురపాలక సంఘాల్లో పన్ను చెల్లిస్తున్న ఖాళీ స్థలాలు 4092 ఉన్నాయి. పల్లపు ప్రాంతాల్లో కొందరు యజమానులు మెరక పోయకుండా వదిలేయడంతో మురుగు నీరు చేరి కంపచెట్లు పెరిగాయి. దోమల సమస్యతో ప్రజలకు కంటి మీద కునుకు కరవైంది. చర్యలు తీసుకోవాల్సిన ప్రజారోగ్యశాఖ పట్టించుకోవడం మానేసింది.

వినుకొండ పురపాలకసంఘంలోని 32 వార్డుల్లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలున్నాయి. కొంతమంది నిర్మాణాలు చేయకుండా ఖాళీగా వదిలేయడంతో కంపచెట్లు పెరిగిపోయాయి. డ్రైనేజీ సక్రమంగా లేని చోట మురుగు చేరి కంపు కొడుతోంది. రెండో వార్డు సీతయ్యనగర్‌లోని 5, 6, 7 వీధుల్లో, విష్ణుకుండినగర్, దుర్గమ్మ గుడి బజారులో అధ్వానంగా ఉన్నాయి. ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచి కంపచెట్లు పెరిగాయి. ఇటీవల ప్రభుత్వ చీఫ్‌విప్ ఆంజనేయులుకు స్థానికులు ఫిర్యాదు చేశారు. యంత్రాలతో కాలువ తీయించి నీరు తొలగించారు.

పన్ను కడుతున్న స్థలాల వివరాలు

పురపాలక సంఘం	ఖాళీ స్థలాలు
నరసరావుపేట	867
చిలకలూరిపేట	2400
వినుకొండ	825

● నరసరావుపేట పురపాలక సంఘంలో 34 వార్డుల్లో చంద్రబాబునాయుడు కాలనీ, రామిరెడ్డిపేట, బరంపేట, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లోనూ ఖాళీ స్థలాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎన్జీవో కాలనీలో ముళ్ల పొదల నుంచి పెద్దపాము రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. జంతువు కళేబరం కుళ్లి దుర్వాసన వస్తోంది. ● చిలకలూరిపేటలోని 38 వార్డుల్లో వైఎస్ఆర్ కాలనీ, పోలిరెడ్డిపాలెం, ఆదిఆంధ్రకాలనీ, మదర్‌థెరీసా కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, రజక కాలనీ, బ్యాంక్ కాలనీ, వాసవీనగర్ సాయిబాబా గుడి ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీస్థలాలపై తగిన చర్యలు తీసుకుంటామని, యజమానులకు నోటీసులు ఇస్తామని ఆయా పురపాలక సంఘాల అధికారులు తెలిపారు.

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి •పెదకూరపాడు •మాచర్ల •గురజాల

వరిగ పంటతో మంచి రాబడి

సూచనలిస్తున్న శాస్త్రవేత్త నగేష్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: వరిగ పంట సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో మంచి రాబడి వస్తుందని శాస్త్రవేత్త నగేష్ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయశాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు చిరు ధాన్యాల పోషక విలువలు, పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాచవరం, పిడుగురాళ్ల మండలాల్లో ఈ ఏడాది వరిగ సాగు చేశారని చెప్పారు. వరి అన్నం కంటే వరిగలో ఎక్కువ పోషక విలువలు ఉంటాయని చెప్పారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో మాచర్లలోని పల్నాడు జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు హారిక, విశ్వ చైతన్య, శిరీష ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి డైరెక్టర్ నాగూర్‌వలి, ప్రిన్సిపల్ శివభాస్కర్, రబ్బాని, లక్ష్మీదేవి బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన రహదారి వెంట వ్యర్థాలు కుప్పలుగా ఉన్నాయి. **- సాంబశివరావు, బ్రాహ్మణపల్లి**
✔ పొక్లెయిన్‌తో కుప్పలు తొలగించి, వీధులను హరిత రాయబారులతో శుభ్రం చేయిస్తాం. **- ప్రియదర్శిని, కార్యదర్శి**
- న్యూస్‌టుడే, రాజుపాలెం

ప్రత్యేక ప్రణాళిక.. నిత్యం సాధన

గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సూచనలిస్తున్న ప్రత్యేకాధికారులు

'పది'లో వంద శాతం ఫలితాలే లక్ష్యం

అమరావతి, న్యూస్‌టుడే: పదో తరగతిలో నూరు శాతం ఫలితాల సాధనకు విద్యాశాఖ కార్యాచరణను ముమ్మరం చేసింది. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, విద్యార్థులతో నిత్యం సాధన చేయిస్తున్నారు. అందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. ఒక్క విద్యార్థి ఫెయిల్ అయినా సంబంధిత పాఠశాలను పర్యవేక్షిస్తున్న అధికారులపై చర్యలు తీసుకునేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే రంగంలోకి దిగిన ప్రత్యేకాధికారులు పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు తీరుతెన్నులను పరిశీలిస్తున్నారు. బోధన, పరీక్షల నిర్వహణపై ఆరా తీస్తున్నారు. విద్యార్థులకు పరీక్షలపై సూచనలిస్తున్నారు.

పర్యవేక్షణ ఇలా..

జిల్లాలోని 284 పాఠశాలల్లో 15,210 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఆ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఇతర అధికారులకు బాధ్యతలు అప్పగించారు. వారు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తారు. వెనుకబడిన వారిని గుర్తించి వంద రోజుల ప్రణాళిక ద్వారా మెరుగుపరుస్తారు. విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులను పర్యవేక్షిస్తున్నారు. ఎవరైనా విద్యార్థులు గైర్హాజరైతే తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడుతున్నారు. ఎప్పటికప్పుడు పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్నామని గురుకుల పాఠశాల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో శివపార్వతి తెలిపారు.

బాల్యవివాహాలతో ముప్పు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన

మాట్లాడుతున్న ప్రాజెక్టు అధికారి కృష్ణవేణి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: బాల్యవివాహాలతో ఎన్నో అనర్థాలు వస్తాయని, ఆడ పిల్లలు భారమని, చిన్న వయసులోనే పెళ్లి చేసి పంపించేయాలన్న ఆలోచన సరికాదని ఛైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారి కృష్ణవేణి అన్నారు. బాలికల విద్య, భద్రతకు ప్రతి ఒక్కరూ గళం విప్పాలన్నారు. శుక్రవారం మండాదిలోని జడ్పీ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థినులకు బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గ, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు లక్ష్మీప్రసన్న తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థిని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పేదరికం, నిరక్షరాస్యత కారణంగా ఆడపిల్లలకు చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేస్తున్నారన్నారు. బాల్యవివాహాలు నేరమని తల్లిదండ్రులకు నచ్చజెప్పాలని బాలికలకు సూచించారు. వైద్యురాలు మాట్లాడుతూ చిన్నవయసులో గర్భం దరిస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బాల్యవివాహాల విషయంలో వెల్దుర్తి మండలం ముందువరుసలో ఉండటం బాధించే విషయమన్నారు. ప్రధానోపాధ్యాయిని నాగరాజ కుమారి పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం

రోడ్లు నిర్మించాలని వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ జానీబాషా, మైనార్టీ నాయకులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారానికి భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. 29వ వార్డులో ఐదు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కౌన్సిలర్ జానీబాషా, స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్లా, బాబు తదితరులు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలని వివిధ రాజకీయ, దళిత, ప్రజాసంఘాల నాయకులు కోరారు. నిర్దేశిత గడువులోపు సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు ఆయన సూచించారు.

ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి నిధులు

నియోజకవర్గ పరిధిలో 25 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, రెండు బ్లాక్ ప్రజా ఆరోగ్య యూనిట్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.7.26 కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. గ్రామీణ వైద్యసేవల్ని మెరుగుపర్చే లక్ష్యంతో మంజూరైన నిధులతో త్వరితగతిన పనులు పూర్తి చేస్తామన్నారు.

రాజధానిపై జగన్ విషప్రచారం

పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

కన్నెగండ్ల(పెదకూరపాడు), న్యూస్‌టుడే: అధికారంలో ఉన్న ఐదేళ్లూ అమరావతిని సర్వనాశనం చేయటమే లక్ష్యంగా కుట్రలు పన్నిన వైకాపా అధ్యక్షుడు జగన్ ఇప్పటికీ విషం కక్కడం మానలేదని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా '100 రోజులు.. వంద గ్రామాలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కన్నెగండ్లలో పర్యటించారు. ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ మూడు రాజధానుల నాటకాన్ని మొదలుపెట్టి, అమరావతిని దెబ్బతీశారన్నారు. అనంతరం రాజముద్రతో నూతనంగా మంజూరైన పాసుపుస్తకాలను అన్నదాతలకు పంపిణీ చేశారు. తొలుత లగడపాడులోని గోకులం షెడ్డును ప్రారంభించారు. నాయకులు బ్రహ్మయ్య, రత్నకుమార్, గంగాధర్, శివరామకృష్ణ, బాలయ్య, ముంతాజ్, సర్పంచి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్రశాలలో అతిథి గృహాలు నిర్మిస్తాం

రెంటచింతల, న్యూస్‌టుడే: పురాతన పుణ్యక్షేత్రం సత్రశాలలో భక్తుల కోసం అతిథి గృహాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. సుమారు రూ.5 కోట్లతో నిర్మించనున్న ఆలయ పున:నిర్మాణ పనులను దేవాదాయశాఖ అధికారి పరమేశ్వరప్ప, డీఈ శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. మహాశివరాత్రి ఉత్సవాల అనంతరం పనులు ఆరంభించాలని ఇంజినీర్లను కోరారు. అతిథి గృహం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు స్థల సేకరణ చేసి దేవాదాయశాఖకు అప్పగించాలని తహసీల్దార్ మేరి కనకంను కోరారు. ప్రధాన, ఉప ఆలయాలు ఒకే వరుసలో ఉండేలా ఇంజినీర్లు ప్రణాళిక రూపొందించాలన్నారు. సంబంధిత మ్యాప్‌లను పరిశీలించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ శివయ్య, ఈవో రామిరెడ్డి, అబ్బిరెడ్డి, ప్రభురాజు, నరసింహారావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి, అధికారులు

మాచర్ల అభివృద్ధికి కృషి

మాచర్ల (కారంపూడి): మాచర్ల పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో పట్టణంలో రోడ్ల విస్తరణ పనులపై అధికారులతో సమీక్షించారు. రోడ్ల విస్తరణ, పచ్చదనం, సెంట్రల్ లైటింగ్ పనులపై అధికారులు తయారు చేసిన ప్రణాళికను ఆయన పరిశీలించారు.

ఆక్రమిత స్థలాలు గుర్తించండి.. పట్టణంలో ఆక్రమణలకు గురైన మున్సిపల్, ప్రభుత్వ స్థలాలను గుర్తించి, చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పట్టణంలో నూతనంగా నిర్మించనున్న మున్సిపల్ కాంప్లెక్స్ స్థలం, పట్టణానికి తాగునీటిని అందిస్తున్న క్వారీ, దేవళ్లమ్మ చెరువులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. పార్కు, కల్యాణ మండపం స్థలాలను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, తహసీల్దార్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద పరిరక్షణ చట్టం అమలు చేయాలి


పురవీధుల్లో నిరసన ప్రదర్శన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని కోరుతూ న్యాయవాదులు నినదించారు. వివిధ డిమాండ్ల పరిష్కారం కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఆందోళన చేశారు. నాలుగు కోర్టుల విధులను బహిష్కరించడమే కాకుండా ర్యాలీగా వెళ్లి ఆర్డీవో రమణకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ వెంటనే విడుదల చేయాలని, హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్ 10ని ఉపసంహరించుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం లాభదాయకం, ఆరోగ్యకరమని జిల్లా ప్రకృతి వ్యవసాయం శిక్షకుడు టి.సైదయ్య అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలో 125 మంది రైతులు 625 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాన్ని తట్టుకోగలిగే శక్తి సహజ వ్యవసాయంతో ఉంటుందన్నారు. ఏడాదంతా ఆదాయం వచ్చే పంటలు సాగు చేయాలని ఆయన కోరారు.

వంగవీటి రాధాకు స్వాగతం

దుర్గి, న్యూస్‌టుడే: వంగవీటి రంగా తనయుడు, కాపు నాయకుడు రాధాకు దుర్గిలో కాపు నాయకులు ఘనస్వాగతం పలికారు. కొత్తపలిలో రంగా విగ్రహావిష్కరణకు వెళుతూ దుర్గిలో కాసేపు ఆగి కాపు నాయకులతో మాట్లాడారు. అనంతరం బస్టాండు కూడలిలో కన్నెగంటి హనుమంతు విగ్రహానికి పూలదండ వేసి నివాళి అర్పించారు.

బాలికలకు 18 ఏళ్ల తర్వాతే వివాహం చేయాలి

మాచవరం: ఐసీడీఎస్ అధికారులు శుక్రవారం పిన్నెల్లి గ్రామ సచివాలయం, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో రాజేశ్వరి మాట్లాడుతూ అబ్బాయికి 21 ఏళ్లు, అమ్మాయికి 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం జరిపించాలని చెప్పారు.

పాఠశాలకు దాతల సాయం

రెంటచింతల, న్యూస్‌టుడే: దాతల సాయంతో పాఠశాలల అభివృద్ధి సాధ్యమని ఎంఈఓ-2 శివనాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంచికల్లు జడ్పీ ఉన్నత పాఠశాలకు మేఘాలయ రాష్ట్రం యాంకర్ అంజలి బీరువా, పేట్లు, గ్లాసులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. హరిదాసు వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ, పాపాయపాలెం సబ్ స్టేషన్ పరిధిలో లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం అన్ని గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తెలిపారు.

ముప్పాళ్ల: స్థానిక విద్యుత్తు ఉపకేంద్రంలో, లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ హరి శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు.

మాచర్ల: మాచర్ల విద్యుత్తు సబ్‌డివిజన్ పరిధిలోని మాచర్ల పట్టణం, గ్రామీణం, దుర్గి మండలాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు డీఈ రామయ్య తెలిపారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

క్రోసూరు(అచ్చంపేట): కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పలు పథకాలు ప్రవేశపెట్టిందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం క్రోసూరు, దొడ్లేరులోని పలు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి మెటీరియల్ అందజేశారు. జడ్పీటీసీ సభ్యురాలు జమిలా, తెదేపా నాయకులు కాశయ్య, రాణి, మొగల్‌జాన్, ప్రిన్సిపల్ మేరీసుజాన్ పాల్గొన్నారు.

75త్యాళ్లూరు(పెదకూరపాడు): 75 త్యాళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల, అమరావతి మండలం లింగాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు లింగాపురం గ్రామానికి చెందిన మైలాన్ ఫార్మాసూటికల్ జనరల్ మేనేజర్ మల్లేశ్వరరావు మెటీరియల్‌ను అందించారు.

పణిదం(సత్తెనపల్లి గ్రామీణ): గుంటూరు జడ్పీ సమకూర్చిన విద్యాజ్యోతి పుస్తకాలను పణిదం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అందించారు. పీఏసీఎస్ ఛైర్మన్ యర్రగుంట్ల వెంకటేశ్వర్లు వాటిని పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.

నిర్మించి.. వదిలేసి



క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో రూ.40 లక్షలతో 500 మెట్రిక్‌టన్నుల సామర్థ్యం కలిగిన బహుళ ప్రయోజనకర గోదామును వ్యవసాయ సహకార పరపతి సంఘం అనుబంధంగా నిర్మించారు. 20 నెలలుగా అది నిరుపయోగంగా ఉంది. మద్యం ప్రియులకు ఆవాసంగా మారింది. ఊరికి దూరంగా జగనన్న కాలనీలో దీన్ని నిర్మించారు. ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులు, సరకులు నిల్వ చేసుకునేలా అందుబాటులోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

గోడపై చెట్టు.. కూల్చకపోతే ఎట్టా

గురజాల, న్యూస్‌టుడే: పల్లెగుంత ఆదర్శ పాఠశాల భవనం గోడలను చీల్చుతూ మొక్క చెట్టుగా పెరిగింది. ఇది మరింత పెరిగి గోడలను కూల్చే వరకు ఆగకుండా తొలగించాల్సిన అవసరం ఉంది.

సంక్రాంతి సంబరాలు

వివేకానంద విద్యానికేతన్‌లో..

సత్తెనపల్లి: అమరావతి పబ్లిక్ స్కూల్‌లో..

సత్తెనపల్లి: భాష్యం పాఠశాలలో..

పిడుగురాళ్ల జడ్పీ పాఠశాలలో..

రెంటచింతల ఫాతిమా పాఠశాలలో..

క్రోసూరు పాఠశాలలో చిన్నారుల వేషధారణ

దైదలో ముగ్గుల పోటీలు

ఊరూరా సంక్రాంతి సంబరాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేశారు. భోగి మంటలు వేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. ఉపాధ్యాయులు పండగ విశిష్టత తెలియజేశారు.

- న్యూస్‌టుడే, బృందం

బెల్లంకొండ: పాపాయపాలెంలో..

గురజాల నవోదయ డిగ్రీ కళాశాలలో భోగి మంటలు

అమరావతి హిందూ హైస్కూల్‌లో..

భాజపా మండల మాజీ అధ్యక్షుడి మృతి

ధూళిపాళ్ల(సత్తెనపల్లి గ్రామీణ): భాజపా సత్తెనపల్లి మండల మాజీ అధ్యక్షుడు మట్టం కోటేశ్వరరావు(51) శుక్రవారం మృతి చెందారు. ఇటీవల ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జనసేన మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు నివాళి అర్పించారు. గతంలో ఆయన తెదేపాలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న పీయూడీఏ ఛైర్మన్ మధుబాబు, డీఎస్పీ జగదీష్ తదితరులు

దుర్గి, న్యూస్‌టుడే: ధర్మవరం గ్రామంలో ఈ నెల 11న చిరుమామిళ్ల సుబ్రహ్మణ్యస్వామి ఆరాధనోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం పీయూడీఏ ఛైర్మన్ మధుబాబు, డీఎస్పీ జగదీష్, ఎమ్మెల్యే తనయుడు గౌతమ్‌రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆటలతో అంతర్జాతీయ గుర్తింపు సాధించవచ్చన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గి యార్డు ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, నాయకులు సుబ్బారావు, హరి తదితరులు పాల్గొన్నారు.

అమ్మకడుపు చల్లగా..

పౌష్టికాహారం అందిస్తున్న ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినరాజు తదితరులు

అమరావతి, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంఎస్ఎంఈ డైరెక్టర్ గుడిపూడి చినరాజు తెలిపారు. శుక్రవారం ఆయన అమరావతిలోని కమ్యూనిటీ వైద్యశాలలో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. గైనకాలజిస్ట్ వీరాంజనేయులు, సమితి ప్రతినిధులు పూర్ణ, సాంబశివరావు, బెన్నిబాబు, అనిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెదకూరపాడు: వైద్యపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమని స్థానిక సీహెచ్‌సీ వైద్యుడు నారాయణ అన్నారు. మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీహెచ్‌సీ, 75త్యాళ్లూరు పీహెచ్‌సీలో గర్భిణులు, వారి సహాయకులకు ఆహారం సమకూర్చారు. ఫౌండేషన్ ప్రతినిధులు కృష్ణారావు, కిరణ్ పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ వేడుకలు

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరులోని సెయింట్ ఆన్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాల సిల్వర్‌జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంఈవోలు కృష్ణ, గణేష్ హాజరయ్యారు. విద్యార్థుల ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. విచారణ గురువు కిషోర్ రెడ్డి, కరస్పాండెంట్ విజయకుమారి తదితరులు మాట్లాడారు.

చిన్నారుల నృత్యం

విద్యార్థిని మృతిపై కేసు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని క్రిస్టియన్ పేటలో ఎనిమిదో తరగతి విద్యార్థిని రిషిత మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఆడుకుంటూ చీర ఉయ్యాల బిగుసుకుని తన కుమార్తె మృతి చెందిందని బాలిక తల్లి భూలక్ష్మి ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు.

తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు


మాట్లాడుతున్న ఎంపీపీ స్వర్ణమ్మబాయి

అచ్చంపేట, న్యూస్‌టుడే: రానున్న వేసవి దృష్ట్యా మండలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపీపీ భూక్యా స్వర్ణమ్మబాయి కోరారు. శుక్రవారం ఆమె మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. మండలంలో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, మురుగు కాలువల పనులు జరుగుతున్నాయన్నారు. మరో రూ.2.22 కోట్లతో ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు పీఆర్ ఏఈ శివయ్య వివరించారు. అచ్చంపేటకు స్కిల్ హబ్ కేంద్రం మంజూరైందని ఎంఈవో ప్రసాదరావు తెలిపారు. బెల్లంకొండ బ్రాంచి కాలువ సామర్థ్యం 500 క్యూసెక్కులకు పెంచాలని సభ్యులు కోరారు. సమావేశంలో ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, డీటీ జానీబాషా, ఏఈ రామారావు, నాయకులు పాపిరెడ్డి, రామారావు, రమేష్‌నాయక్, సర్పంచులు పి.శ్రీనివాసరావు, శంకర్ పాల్గొన్నారు.

ఏడుగురి అరెస్టు

ముప్పాళ్ల: మాదలలో మారణాయుధాలు కలిగి ఉన్న కేసులో మాబు సుబానితోపాటు మరో ఆరుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. పోలీసుల సోదాలో రెండు వర్గాలు మారణాయుధాలతో పట్టుబడ్డారు. దీంతో నిందితులను అరెస్టు చేశారు.

డీలర్‌పై కేసు నమోదు

సత్తెనపల్లి: పట్టణంలోని రంగాకాలనీలోని 2వ నంబరు చౌక దుకాణ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. దుకాణం నిర్వహణలో అవకతవకలపై అందిన ఫిర్యాదు మేరకు సీఎస్ డీటీ రవికుమార్, ఆర్ఐ బోసుబాబు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. బియ్యం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు.

స్వచ్ఛతలో మెరవాలి.. పోటీలో నిలవాలి

ముప్పాళ్లలో ఈ-ఆటోతో చెత్త సేకరణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: గ్రామసీమలే దేశానికి పట్టుగొమ్మలు. అవి స్వచ్ఛంగా, పచ్చగా, పర్యావరణహితంగా ఉంటే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుంది. చెత్త, వ్యర్థాలతో వీధులు నిండిపోతుండటం, మురుగు కాలువలు శుభ్రతకు నోచుకోవడం లేదని ఐవీఆర్ఎస్‌లో ఎక్కువమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాలు మూలకు చేరాయి. స్వచ్ఛతలో పల్లెలు వెనుకబడి ఉండటాన్ని ప్రభుత్వం గుర్తించి పంచాయతీల మధ్య పోటీ పెట్టింది.

సంక్రాంతి పురస్కారాలు అందుకోవాలని..

పరిశుభ్రత, పచ్చదనం, ఘనవ్యర్థాల నిర్వహణలో ఆదర్శంగా నిలిచే పంచాయతీలను స్వచ్ఛ సంక్రాంతి.. స్వచ్ఛ పంచాయతీ పురస్కారాలతో ప్రోత్సహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. స్వచ్ఛతకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, స్వచ్ఛ సేవకులను కూడా సత్కరించేలా చర్యలు తీసుకుంది. దీంతో సంక్రాంతికి పురస్కారాలు అందుకోవాలని పంచాయతీలు కృషి ఆరంభించాయి.

✦ గతేడాది స్వచ్ఛత పురస్కారాన్ని సత్తెనపల్లి మండలం నందిగామ పంచాయతీ అందుకుంది. అంతకుముందు రాష్ట్రస్థాయిలో అబ్బూరు, ఇరుకుపాలెం, కండ్లగుంట, ఎన్నాదేవి, భీమవరం, తురకపాలెం, పెదకూరపాడు, అచ్చంపేట పంచాయతీలు మెరిశాయి.

✦ చెత్త, వ్యర్థాలు లేకుండా వీధులు శుభ్రంగా మార్చడం, మురుగు కాలువల్లో పూడికతీత, ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాలను వాడుకలోకి తీసుకురావడం, వానపాముల తయారీ, మొక్కలు నాటి సంరక్షించడం, ప్లాస్టిక్ నిషేధం, హరిత రాయబారుల సేవల్ని పక్కాగా వినియోగించుకోవడం, ప్రజలు, మహిళా, యువజన సంఘాల భాగస్వామ్యంతో గ్రామాల్ని శుభ్రంగా మార్చే పంచాయతీలకు పురస్కారాలు అందజేయనున్నారు.

✦ సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో 168, గురజాల డివిజన్‌లో 134 పంచాయతీలు ఉన్నాయి. వీటికిగాను 30 నుంచి 40 పంచాయతీలు జిల్లా, రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు పీఆర్ అధికారులు తెలిపారు.

స్నేహితునికి
అశ్రునివాళి

ప్రాణ స్నేహితుడా...
నీతో గడిపిన
ప్రతి నిమిషం
ఒక మధురజ్ఞాపకం.
మధ్యలోనే మమ్మల్ని
వీడి వెళ్తావని
ఊహించలేదు.
నువ్వులేని లోటు
ఏనాటికీ పూడ్చలేనిది.
నీ ఆత్మకు శాంతి
చేకూరాలని
ఆ భగవంతుడిని
ప్రార్థిస్తున్నాం.

షేక్ నాగూర్ మీరావలి
మరణం : 08-01-2026

కనుమూరి డానియల్ (దానయ్య), నామేపల్లి కృష్ణ
నామేపల్లి వెంకటరాము, నామేపల్లి రాము, దేచవరం

(c) eenadu

11 నుంచి క్రీడా పోటీలు

పార్వతీపురం పట్టణం : సంక్రాంతి నేపథ్యంలో ఈ నెల 11న మండల స్థాయి, 12న జిల్లా స్థాయిలో సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో శ్రీధర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల విభాగంలో స్కిప్పింగ్, తొక్కుడు బిళ్ల, కర్రసాము, టగ్‌ఆఫ్ వార్ ఉంటాయన్నారు. పురుషుల విభాగంలో లాగోరి(ఏడు పెంకులాట), గాలిపటాలు, టగ్ ఆఫ్ వార్ నిర్వహిస్తామన్నారు. ఓపెన్ కేటగిరిలో యువత, ఉద్యోగులు, విద్యార్థులు అర్హులు. వివరాలకు 87126 22564 నంబరును సంప్రదించాలన్నారు.

పాఠశాలలకు పండగొచ్చింది..

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో చేపట్టిన ‘మన్యం కళావేదిక’ను శుక్రవారం మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. 15 మండలాల పాఠశాలల విద్యార్థులు జానపదం, థింసా, కోలాటం తదితర నృత్యరీతులతో అలరించారు.

గిరిజన సంప్రదాయ గీతానికి గుమ్మలక్ష్మీపురం మండలం పి.ఆమిటి గి.సం.బాలికల పాఠశాల విద్యార్థినుల నృత్యం
హరిదాసుగా విద్యార్థిని

అంగన్‌వాడీ కేంద్రాలకు టీవీలు

● సీఎస్ఆర్ కింద 200 కేటాయింపు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు టెలివిజన్ సెట్లు రానున్నాయి. ఇప్పటికే సాక్షమ్ పథకం కింద 620 కేంద్రాలకు టీవీలు అందజేయగా, కొత్తగా మళ్లీ రానున్నాయి. కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కేంద్రాలకు టీవీలు పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా మన్యం జిల్లాకు 200 టీవీలు రానున్నట్లు రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం తెలిపారు. జిల్లాలో 2,075 అంగన్‌వాడీ కేంద్రాలకు గానూ 2002 చోట్ల మాత్రమే విద్యుత్తు సదుపాయం ఉంది. సాక్షమ్ పథకం కింద శాశ్వత భవనాలు ఉన్న కేంద్రాలను ఎంపిక చేసి మౌలికసదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 688 సొంత భవనాలు ఉండగా, 158 అద్దెలేని భవనాల్లో కేంద్రాలు నడుస్తున్నాయి. 1,229 కేంద్రాలకు అద్దె చెల్లిస్తున్నారు. సీఎస్ఆర్ కింద వస్తున్న టీవీలను అద్దె భవనాల్లో నడుస్తున్న కేంద్రాలకు కూడా అవసరాన్ని బట్టి అందజేసేందుకు యోచిస్తున్నట్లు జిల్లా స్త్రీ శిశుసంక్షేమాధికారిణి కనకదుర్గ తెలిపారు.

విశాఖ సర్వీసులకు రైట్‌రైట్

పాలకొండ, న్యూస్‌టుడే

ఇక నుంచి పాలకొండ నుంచి విశాఖకు నేరుగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి వద్ద రైలు వంతెన ఎట్టకేలకు పూర్తికావడంతో ప్రయాణికుల కష్టాలు తీరాయి. పాలకొండ నుంచి నేరుగా విశాఖకు బస్సులు నడిపేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఆర్టీసీకి ఆదాయం పెరగనుంది. ఆదివారం నుంచి ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నట్లు అధికారులు చెప్పారు.

“చీపురుపల్లి వంతెనపై నుంచి పాలకొండ-విశాఖకు అదనపు సర్వీసులు నడుపుతాం. దీనికి పది బస్సులు సిద్ధం చేశాం. రద్దీని అనుసరించి సంఖ్య పెంచుతాం.”

– పి.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రజారవాణా అధికారి

మరో పది బస్సులు..

పాలకొండ నుంచి విశాఖకు 14 బస్సులు మాత్రమే తిరుగుతున్నాయి. అదనంగా మరో 10 కేటాయించారు. దీంతో రోజూ 80 ట్రిప్పులు నడపనున్నారు. ఇవి పాలకొండ నుంచి రాజాం, చీపురుపల్లి, గరివిడి, విజయనగరం మీదుగా విశాఖకు చేరుకుంటాయి.

● ప్రయాణికుల సంఖ్య పెరిగి ఆర్టీసీకి ఆదాయం వస్తుంది. రోజూ నాలుగువేల మంది రాకపోకలు సాగించే వీలుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విశాఖ మార్గంలో రోజుకు రూ. రెండు లక్షల వరకు ఆదాయం సమకూరుతోంది. అదనపు సర్వీసులతో మరో రూ.1.50 లక్షల వరకు ఆదాయం రానుంది. ఒక్క విశాఖ మార్గంలోనే నెలకు రూ.45 లక్షల మేర రాబడి సమకూరనుంది.

● దీంతోపాటు ప్రయాణికులకు సమయం, టికెట్ ధర ఆదా కానుంది. ప్రస్తుతం ఈ మార్గంలో ఆక్యుపెన్సీ రేషియో 58 మాత్రమే ఉంది. ఇది 80కి చేరుతుందని అధికారులు భావిస్తున్నారు.

పంచాయతీల్లో త్వరలో క్లస్టర్ల వ్యవస్థ

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో సచివాలయ సిబ్బందికి మరొక గురుతర బాధ్యతను అప్పగించేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ఈ మేరకు సచివాలయాల్లో ఉన్న శాఖలకు నేతృత్వం వహిస్తున్న జిల్లా అధికారులతో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడారు. పంచాయతీల్లో క్లస్టర్లకు సచివాలయ ఉద్యోగులు ప్రత్యేకాధికారులుగా వ్యవహరించనున్నారు. వీరికి ఒక్కొక్కరికీ ఆ పరిధిలోని 70 గృహాల బాధ్యతను అప్పగించనున్నారు. సంక్షేమ, ప్రగతి ఫలాలు అందేలా వీరు చూడాల్సి ఉంటుందన్నారు. సమస్య ఉంటే ఆ శాఖ ఉద్యోగి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఈ క్లస్టర్ అధికారుల వ్యవస్థ పనిచేస్తుందని అన్నారు.

భారత కీర్తిని చాటిన నేత వాజ్‌పేయీ

● విగ్రహావిష్కరణలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

పార్వతీపురం, పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురంలో ఏర్పాటు చేసిన భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహాన్ని కూటమి నాయకుల ఆధ్వర్యంలో భాజపా రాష్ట్రాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శుక్రవారం ఆవిష్కరించారు. అంతకుముందు ఆయన ఎమ్మెల్యే విజయచంద్ర, భాజపా జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాసరావులతో కలిసి వైకేఎం కాలనీలోని తెదేపా కార్యాలయం నుంచి నవిరి కాలనీ కూడలి వరకు కూటమి శ్రేణులతో ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాధవ్ మాట్లాడుతూ దేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటిన నేత వాజ్‌పేయీ అన్నారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రాలను కలుపుతూ స్వర్ణచతుర్భుజి రహదారులు నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో విగ్రహాల ఏర్పాటుకు భాజపా నిర్ణయించగా, తొలుత పార్వతీపురంలో ఏర్పాటుకు తానే ప్రయత్నించినట్లు ఎమ్మెల్యే విజయచంద్ర చెప్పారు. ప్రభుత్వ విప్ జగదీశ్వరి, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, అరకు తెదేపా అధ్యక్షురాలు తేజోవతి, పాలకొండ తెదేపా ఇన్‌ఛార్జి భూదేవి పాల్గొన్నారు.



(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా
వెలమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వెలమ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026 శనివారం), రేపు (11 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

సంక్రాంతి సందడొచ్చె.. సంబరాలు తీసుకొచ్చె

పార్వతీపురంలో బాలికల వేషధారణ

ముత్యాల ముగ్గులు.. రంగుల గొబ్బెమ్మలు.. హరిదాసుల కీర్తనలు.. భోగి మంటలు.. చిన్నారుల నృత్యాలు.. పిండి వంటలు.. సాంస్కృతిక కార్యక్రమాలు.. ఇలా ఒక్కటేమిటి.. ఏ పాఠశాల కెళ్లినా.. ఏ కళాశాలను సందర్శించినా.. ఒకటే సందడి.. అంతటా సంక్రాంతి ముందస్తు సంబరాలు శుక్రవారం అంబరాన్నంటాయి. విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, సాలూరు, పాలకొండ గ్రామీణం

పాలకొండలో స్టెప్పులేస్తున్న బాలికలు

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

సాలూరు, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం రూ.1,500 కోట్లు కేటాయించిందని గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. టిడ్కో గృహ సముదాయానికి మౌలిక సదుపాయాలు కల్పించి, సంక్రాంతి కానుకగా అప్పగిస్తామన్నారు. శుక్రవారం సాలూరు పుర కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎంతో పురోగతి చెందుతోందన్నారు. మహిళలకు ముగ్గులు, కుర్చీలాట తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. టిడ్కో ఈఈ మూర్తి, కమిషనర్ రత్నకుమార్, తెదేపా నాయకులు చిట్టి, పరమేశు, హర్ష, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బహుమతులు పొందినవారితో మంత్రి సంధ్యారాణి, అధికారులు, తెదేపా నాయకులు

నృత్యపోటీల్లో విజేతలుగా నిలిచినవారితో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

నాట్యంతో క్రమశిక్షణ, ఏకాగ్రత

పార్వతీపురం, న్యూస్‌టుడే: నృత్యాభినయాలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతుందని సంయుక్త కలెక్టరు యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మన్యం కళావేదికపై నిర్వహించిన నృత్యపోటీల్లో విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు.

విజేతలు వీరే.. పదిహేనేళ్లలోపు విభాగంలో..: ● సీతంపేట గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం, బలిజిపేట మండలం అరసాడ విద్యార్థులు ద్వితీయ, భామిని కేజీబీవీ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. **15 ఏళ్లు పైబడిన వర్గంలో..:** సాలూరు జీజేసీ, కురుపాం కేజీబీవీ, గరుగుబిల్లి కేజీబీవీ విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు.

నదిని దాటాల్సిన ప్రాంతం

వలస గ్రామాలకు మహర్దశ

సాలూరు మండలం నెలిపర్తి పంచాయతీ పరిధిలోని పుల్లేరుగుడ్డివలస, గడిగెడ్డవలస గ్రామస్థులు రాకపోకలకు వట్టిగెడ్డ దాటాలి. అదే ప్రధాన మార్గం కావడంతో చిన్న పనులకైనా ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో వారు పడుతున్న కష్టాలను చూసి కూటమి ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసింది. 3.3 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి రూ. 4.13 కోట్లు, వట్టిగెడ్డపై వంతెన నిర్మాణానికి రూ. 13.20 కోట్ల నిధులొచ్చాయని, టెండర్లు పూర్తయ్యాక త్వరలో పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ ఏఈ శంకరరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

హమ్మయ్యా.. అందుబాటులోకి వచ్చా

ప్రయాణికులూ బాగున్నారా.. ఎవరా అని చూస్తున్నారా.. నేనండీ చీపురుపల్లి రైల్వే పై వంతెనను. నన్ను తిట్టుకున్నది చాలండీ.. ఇక నుంచి నా బాధ మీకు ఉండదులెండీ. ఈరోజే (జనవరి 10) మన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కళా వెంకటరావు నన్ను ప్రారంభించనున్నారు. వంతెన సమస్యపై గత నెల 13న 'తిట్టుకుంటున్నారు నన్ను.. తీర్చండి జనం అవస్థలు' శీర్షికన 'ఈనాడు' కథనం ప్రచురించింది.

నేను శిథిలమవడంతో నాలుగేళ్ల కిందట నాపై నుంచి పెద్ద వాహనాల రాకపోకలు నిలిపివేశారు. అప్పటి నుంచి మీకు ముప్పుతిప్పలు పెడుతూ వచ్చా. 2023 మార్చిలో కొత్తగా నిర్మించడం ప్రారంభించారు. పనులు మొదలుపెట్టడం.. ఆపేయడం.. నత్తనడకన మూడేళ్ల పాటు లాగించారు. దీంతో రాజాం, పాలకొండ, ఒడిశా ప్రాంతాల నుంచి విశాఖ, విజయనగరం ప్రాంతాలకు వెళ్లేందుకు మీరు వ్యయప్రయాసలు పడ్డారు. మాయదారి వంతెన ముప్పుతిప్పలు పెడుతుందంటూ మీరు తిడుతుంటే మీ బాధ చూసినా.. ఏమీ చేయలేని పరిస్థితి. ప్రయాణికులతో పాటు ఆర్టీసీకి, పరిశ్రమలకు తీవ్ర నష్టం కలిగింది. ఎలాగోలా చివరికి నన్ను పూర్తి చేశారు. ఇన్నాళ్లూ ఇబ్బందులు పెట్టినందుకు మన్నించండి. ఇక నుంచి ప్రయాణం ఆనందించండి. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

ఇట్లు... మీ చీపురుపల్లి రైలు వంతెన

మోయలేని ప్రాణం.. వీడలేని పాశం

పిల్లల అనారోగ్య సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న సంతోషి కుమారి

తిరగని కార్యాలయం లేదు..
అడగని అధికారీ లేరు..
తిరిగి తిరిగి కాళ్లరిగిపోయాయ్..
ఏడ్చి ఏడ్చి కన్నీళ్లు ఇంకిపోయాయ్..
ఆమె కష్టాన్ని వినే నాథుడు లేడు..
భరోసానిచ్చే బంధుత్వమూ లేదు..
అందుకే కనిపించిన వారందరి కాళ్లూ పట్టుకుంటోంది
కనిపించని ఆ దేవుడినీ మొక్కుతోంది..
అమ్మ కదా.. ఆ పిల్లల బాగు కోసం అమ్మా అని వేడుకుంటోంది..

పెళ్లయిన కొన్నేళ్లకే ఇద్దరు పిల్లలు.. కుమారుడు, కుమార్తె పుట్టడంతో వారింట్లో ఆనందానికి అవధుల్లేవు. కానీ అంతలోనే బంగారం లాంటి ఆ బాలల్లో లోపాలు బయటపడ్డాయి. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కాకపోవడంతో తల్లిదండ్రులిద్దరూ కష్టపడి పెంచారు. ఇంతలోనే తండ్రి రాంబాబు చనిపోయాడు.. అంతే ఆ తల్లిని మరిన్ని కష్టాలు వెంటాడాయి. పిల్లలిద్దరూ బుద్ధిమాంద్యంతో మంచానికే పరిమితమయ్యారు. కూలి పనులు చేస్తూ వారిని పోషిస్తోంది. ప్రస్తుతం కుమారుడికి రూ.6 వేల పింఛను మాత్రమే వస్తోంది. కుమార్తెకు సైతం ఇవ్వాలని శుక్రవారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజును వేడుకున్నారు నగరంలోని కొత్తపేట నీళ్ల ట్యాంకు ప్రాంతానికి చెందిన కోరాడ సంతోషికుమారి. ఆమె వేదనను చూసి అక్కడున్నవారు సైతం కన్నీటిపర్యంతమయ్యారు. అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. – న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

రైతుల చేతుల్లోనే ప్రజారోగ్యం: అదితి

చిరుధాన్యాలతో ముగ్గు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: రైతులు అన్నం పెట్టే అమ్మలని, వారి చేతుల్లోనే ప్రజారోగ్యం ఉందని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. విజయనగరంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో ఉత్తరకోస్తా జిల్లాలకు చెందిన రైతులు, రైతు ఉత్పత్తి దారుల సంఘాల సభ్యులు, ఎన్‌జీవోల ప్రతినిధులు, శాస్త్రవేత్తలతో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పూర్వీకులు చిరుధాన్యాల సాగుకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని, వాటినే ఎక్కువగా తినేవారని చెప్పారు. అందుకే అనారోగ్య సమస్యలు వచ్చేవి కావని, వందేళ్ల వరకు జీవించేవారన్నారు. అధిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అభ్యుదయ రైతు పానిరాజు ఎమ్మెల్యేని కోరారు. చిరుధాన్యాల పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కె.శ్రీనివాసబాబు, ఆచార్య ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయం(పరిశోధన) సహ సంచాలకుడు సీహెచ్.ముకుందరావు, వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి టీఎస్ఎస్‌కే.పాత్రో, జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

పరిశోధన స్థానంలో డ్రోన్ల ప్రదర్శన

సుందర పాలకొండగా తీర్చిదిద్దుదాం

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండను సుందరంగా తీర్చిదిద్దుకుందామని సబ్‌కలెక్టర్ పవార్ స్వప్నిల్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వెంకటరాయుడు కోనేరును శుక్రవారం పరిశీలించారు. చుట్టూ వెదురుతో రక్షణ కంచె ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 25న కోనేరును శుభ్రం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. తమ వంతుగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు. తెదేపా అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గంటా సంతోష్‌కుమార్, నగరపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సుంకరి అనిల్‌దత్, మాజీ కౌన్సిలర్ శ్రీను, ఏఈ దేవీప్రసాద్ పాల్గొన్నారు.

దూసుకెళ్లే చక్రాలు.. దూరమయ్యే ప్రాణాలు

జాతీయ రహదారిపై మృత్యు హేళ

న్యూస్‌టుడే, భోగాపురం

ఉమ్మడి జిల్లా మీదుగా సాగే జాతీయ రహదారుల్లో ప్రధానమైనది ఎన్‌హెచ్ 16. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు పరుగులు పెడుతుంటాయి. సంక్రాంతి వేళ టోల్ గేటు వద్ద జాతరే. హైదరాబాద్, చెన్నై, బెంగళూరుతో పాటు తిరుపతి నుంచి విశాఖ వరకు స్థిరపడిన విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లావాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు వచ్చేందుకు ఇదే ఆధారం. సాధారణ రోజుల్లో నిత్యం 15 వేల వరకు వాహనాలు తిరిగితే.. పండగ రోజుల్లో ఆ సంఖ్య 18 వేల వరకు ఉంటుంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

● భోగాపురం మండలం రాజాపులోవ నుంచి పూసపాటిరేగ మండలం కందివలస గెడ్డ వరకు సాగే 32 కి.మీ. జాతీయ రహదారిపై ప్రమాదకర మలుపులు, పలుచోట్ల దీపాలు వెలగకపోవడం, సురక్షిత పార్కింగ్ జోన్లు-ఫుట్‌పాత్‌ల లేమి వంటి సమస్యలు కనిపిస్తున్నాయి.

ఏడాది	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2022	89	32	94
2023	96	34	88
2024	85	39	78
2025	87	37	91

పనిచేయని ఎస్‌వోఎస్ బాక్సు

పార్కింగ్ స్థలాలేవీ..

చోదకులు కాసేపు సేద దీరేందుకు సురక్షిత పార్కింగ్ జోన్లు లేవు. నారుపేట వద్ద పార్కింగ్ స్థలాన్ని నిరుపయోగంగా వదిలేశారు. సవరవిల్లి, పేరాపురం వద్ద ఏర్పాటు ప్రక్రియ ప్రతిపాదనలకే పరిమితమైంది.

● పండగ రోజుల్లోనైనా తాత్కాలికంగా అందుబాటులోకి తెస్తే ప్రమాదాలకు కాస్త అడ్డుకట్ట పడుతుందని ప్రయాణికులు కోరుతున్నారు.

బ్లాక్ స్పాట్‌లు గుర్తించినా..

● గతంలో 19 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. పోలిపల్లి, లింగాలవలస, నారుపేట, సవరవిల్లి, కందివలస, కనిమెట్ట, గొల్లపేట, చోడమ్మ అగ్రహారం ప్రాంతాలను అత్యంత ప్రమాదకరంగా భావిస్తున్నారు. ఈ ప్రదేశాల్లో మలుపులతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఎస్‌వోఎస్ ఉన్నా..

● రెండు కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఎస్‌వోఎస్ బాక్సులు ఇరువైపులా ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులకు తక్షణ సాయం అందించే వీటిపై సరైన అవగాహన లేక వినియోగించుకోలేకపోతున్నారు

● ఘటన వేళ అంబులెన్స్, పోలీసు, హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం చేరవేయడంలో ఈ బాక్సులు కీలకం. కొన్నిచోట్ల పని చేయకపోవడం, మరికొన్ని చోట్ల అవగాహన బోర్డులు లేకపోవడం సమస్యగా ఉంది.

● ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ దామోదర్ తెలిపారు. అవసరమైనచోట వేగ నిరోధకాల నిర్మాణం, సూచిక బోర్డులు ఏర్పాటు, రేడియం స్టిక్కర్లు, రంబుల్ స్ట్రిప్స్ వేయిస్తున్నామన్నారు.

EENADU Classifieds

EDUCATION

SPOKEN ENGLISH

Grammar +Spoken English training project at Schools, Colleges, Hotels & Corporate Offices Convo English Institute, VZM C:7286066661.

FINANCIAL SERVICES

బ్యాంక్ / ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆9121314141

ప్రకటన చిన్నదైనా
స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

FLAT FOR SALE

For sale (immediate) well maintained 2BHK flat (1065 Sq.ft) (Negotiable) ✆ 9666692035.

2&3 BHK Flats PVP కొత్తవలస, నాయుడు వీధిలో కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, SFT@ ₹2490/- మాత్రమే. సెల్: 9490945839, 8985388669

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

సంక్రాంతి గోల్డెన్ ఛాన్స్ భోగాపురం ఎయిర్‌పోర్ట్ 5వ బెటాలియన్ ఎదురుగా విజయనగరంలో VMRDA, RERA అప్రూవ్డ్ లేఅవుట్‌లో 167, 200, 334, 500, 1000 చ॥గ॥, ఇండ్లస్థలాలు అమ్మకం. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వాళ్లకు లక్ష రూపాయల 916 గోల్డ్ గిఫ్ట్. ✆ 7330811149.

High Way facing 261 Sq.Y site (VMRDA approved) AKSHAYA NAGAR in Nelivada, Bondapalli (Md.), VZM for sale. Contact: 9676743732.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

భూమాత గ్రూప్ యొక్క ఆనందపురం-భోగాపురంఏరియాలో 167, 200, 267, 533 చ॥గ॥ ఓపెన్ ప్లాట్స్ లోన్‌సదుపాయంతో అమ్మకమునకు కలవు. 8885567211

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Vizag
48-6-14/1, 1st Floor, Sitarama Enclave, Srinagar, Rama Talkies Road, Visakhaptanam, AP- 530016
Poosarla Arun Kumar
9666552227
Walk in on: 10th, January 2026 between 10am-5pm

సీతానగరం మండలం అంటిపేటలో కంకర తవ్వేసిన ప్రాంతం

కంకర.. సరిహద్దులు దాటుతోంది

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ప్రాంతాల్లో కంకర తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరించడంతో అన్నిచోట్లా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానంగా సీతానగరం మండలం తవ్వకాలకు వేదికగా మారింది. ఇది విజయనగరం జిల్లాకు సరిహద్దుల్లో ఉండడంతో అక్కడ లేఅవుట్లలో రహదారులు వేయడానికి ఇక్కడి నుంచి అక్రమంగా తరలించి వినియోగిస్తున్నారు. గురువారం స్థానికుల సమాచారంతో గనుల శాఖ అధికారులు కంకర తవ్వుతున్న ప్రాంతంలో దాడులు నిర్వహించారు. అంటిపేట పరిధిలో 77 క్యూబిక్ మీటర్ల మేర తవ్వి, బొబ్బిలి, పరిసర ప్రాంతాలకు తరలించినట్లు గుర్తించారు. రెండు లారీలు, జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ఏఏ ప్రాంతాల్లో దీన్ని వినియోగించినది గుర్తించి, వారిపై కూడా చర్యలకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిని సీతానగరం పోలీసులకు అప్పగించినట్లు జిల్లా గనుల శాఖ ఏడీ ఎ.శ్రీనివాసరావు చెప్పారు. వీటితో పాటుగా రూ.33 వేల అపరాధ రుసుము విధించినట్లు ఆయన తెలిపారు. అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుక, కంకర తవ్వితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్వారీ గుంతలో తెదేపా నేత మృతదేహం

గరివిడి, న్యూస్‌టుడే: వాకింగ్‌కు వెళ్లి ఈనెల 7న అదృశ్యమైన గరివిడి మండలం కోడూరు గ్రామానికి చెందిన తెదేపా నేత అడపా సూర్యనారాయణ(52) శుక్రవారం ఉదయం గ్రామ సమీపంలోని క్వారీ గుంతలో శవమై తేలడం కలకలం రేపింది. బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడం, చరవాణి స్విచ్ ఆఫ్ రావడంతో భార్య, మాజీ సర్పంచి జానకి రమణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈలోపు క్వారీ వైపునకు వెళ్లిన స్థానికులకు మృతదేహం కనిపించింది.

ఎన్నో అనుమానాలు.. నీటిలో మునిగి చనిపోతే 24 గంటల్లో తేలాల్సిన మృతదేహం రెండు రోజుల తర్వాత బయటపడడం ఏంటని, పెద్దగా ఉబ్బిలేకపోవడాన్ని గ్రామస్థులు అనుమానిస్తున్నారు. అతడు రోజూ తిరిగిన ప్రాంతమేనని, క్వారీ గుంత గుర్తించలేని పరిస్థితి ఉండదంటున్నారు. ఆ దిశగా దర్యాప్తు కొనసాగిస్తామని ఎస్సై లోకేశ్వరరావు తెలిపారు. చీపురుపల్లి ఆసుపత్రి వద్ద మృతదేహానికి ఎమ్మెల్యే కళా వెంకటరావు నివాళులర్పించారు. సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలని పోలీసులకు సూచించారు.

ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని డోలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డి.ఆశయ్యపై పోక్సో కేసు నమోదైంది. తనతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఓ విద్యార్థిని ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసింది. గురువారం పాఠశాలలో బాధితురాలి తల్లిదండ్రులు అతడిని నిలదీయడం, విద్యాశాఖ స్పందించి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు దర్యాప్తు చేస్తున్నట్లు రాజాం ఎస్సై ఉమాశంకరరావు తెలిపారు.

15 కిలోల గంజాయి స్వాధీనం

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు 15 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఒడిశా ప్రాంతం నుంచి ఎనిమిది మంది మూడు ద్విచక్ర వాహనాలపై సరకుతో కొట్టక్కి జాతీయ రహదారి మీదుగా వస్తుండగా.. అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితులు ఒడిశా, సాలూరు, చీపురుపల్లి, రాజాం ప్రాంతాలకు చెందినవారిగా గుర్తించారు. విషయాన్ని ఎస్సై ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా.. దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆటో ఢీకొని వృద్ధుడి మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సీఐ బాలకృష్ణ వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కృష్ణాపురానికి చెందిన ఎం.సింహాచలం(65) మధురవాడలోని ధర్మపురి కాలనీలో భార్యతో కలిసి నివాసముంటున్నారు. ఆరేళ్ల క్రితం సొంతూరును వదిలి జీవనోపాధి కోసం ఇక్కడికి వచ్చి వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. గురువారం రాత్రి కారుషెడ్డు కూడలి వద్ద దాటుతుండగా ఓ ఆటో బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కూల్చేసిన భవనాన్ని చూపుతున్న గ్రామస్థులు

రాత్రికి రాత్రే కూల్చేశారు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మండలం కోనాడ గ్రామంలో ఉన్న పాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని కొందరు వ్యక్తులు గురువారం రాత్రి కూల్చేయడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఇది ప్రభుత్వ భూమి అని, భవనం నిర్మించినప్పుడు జిరాయితీగా ఎవరూ అడ్డు చెప్పలేదని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఏర్పాటు కావడంతో విద్యార్థులను అక్కడికి తరలించారు. ప్రస్తుతం పాఠశాల సామగ్రి, ఇతర అవసరాలకు ఈ భవనం వినియోగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమకు చెందిన జిరాయితీ భూమి అని రాత్రి నేలమట్టం చేశారని గ్రామస్థులు ఆరోపించారు. శుక్రవారం ఉదయం గుర్తించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్ఐ కల్యాణి, సర్వేయర్లు చేరుకొని, రికార్డులు పరిశీలించారు. గతంలో ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మించారని, అనంతరం విద్యాలయానికి ఉపయోగించారన్నారు. కూల్చివేయడం నేరమని, ఈమేరకు నివేదికను ఉన్నతాధికారులకు అంజేస్తామని చెప్పారు.

19 నుంచి డీఎల్ఈడీ సెమిస్టర్ పరీక్షలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: డీఎల్ఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 19 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు www.bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	300	310

(c) eenadu

పాలకొండలో చిన్నారుల నృత్యాలు

భోగిమంటలో పిడకల దండ వేస్తున్న మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి, విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యే జయకృష్ణ

రంగవల్లికలు.. గొబ్బెమ్మలు.. భోగి మంటలు.. హరిదాసుల కీర్తనలు.. సంప్రదాయ వేషధారణలతో పల్లెల్లో పండగ శోభ కనిపించింది.. ముందస్తు సంక్రాంతి సందడి నెలకొంది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు.
– న్యూస్‌టుడే బృందం

మన్యానికి సంక్రాంతి శోభ

సాలూరులోని వేదసమాజం ఉన్నత పాఠశాలలో భోగి మంటలు

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టరు ప్రభాకరరెడ్డి, విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యే జయకృష్ణ, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో భోగి మంట వెలిగించి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గోమాతకు పూజ చేశారు. పండగకు సరైన వేదికగా నిలిచిందని కలెక్టరు ప్రభాకరరెడ్డి అన్నారు.

సీతానగరం మండలం బక్కుపేటలో...

సాలూరులో హరిదాసు సందడి

దేశభక్తి మా అభిమతం అంటూ..

వీరఘట్టం తలవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో..

అలరించిన నృత్యాలు

కళా వేదికలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు జానపదం, థింసా, కోలాటం ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రామకృష్ణ, డీఆర్వో హేమలత, డీఐఈవో నాగేశ్వరరావు, డీఈవో బ్రహ్మాజీ, డీజీపీవో కొండలరావు, గి.సం. సాధికారిత అధికారి విజయ శాంతి, పీడీ కనకదుర్గ పాల్గొన్నారు.

సీతంపేట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో..

ఎన్జీజీవో సంఘ కాలమానిని ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇతరులు

పాలకొండ, సీతంపేట, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీజీవో సంఘ పాలకొండ తాలూకా యూనిట్ టేబుల్ క్యాలెండర్‌ను శుక్రవారం సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో పీవో, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆవిష్కరించారు. ఏపీ ఎన్జీజీవో సంఘ గౌరవాధ్యక్షుడు ఎ.లిల్లీపుష్పనాథం, అధ్యక్షుడు పైల ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎన్.లక్ష్మీనాయుడు, పరిపాలనాధికారిణి సావిత్రి, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఐటీడీఏకు 8 వినతులు

సమస్యలు తెలుసుకుంటున్న ఐటీడీఏ ఏవో

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం పరిపాలనాధికారి(ఏవో) సునీల్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 8 వినతులు అందజేశారు. కొత్తాంకు చెందిన శ్రీను పవర్ టిల్లర్‌కు రుణం, టార్పాలిన్లు ఇప్పించాలని, కురసడిగూడకు చెందిన వెంకటేష్ పసుపు వ్యాపారానికి రుణం ఇప్పించాలని, దేవనాపురానికి చెందిన జయచంద్రన్ వ్యాపారానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి తదితరులు పాల్గొన్నారు.

పల్లె దారి.. అందంగా మారి!

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

కూటమి పాలనలో గిరిజన గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. వైకాపా అయిదేళ్ల పాలనలో నిర్లక్ష్యపు నీడలో మసగబారిన పల్లెలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో వెలుగులు నిండుతున్నాయి. ప్రధానంగా రహదారులను పూర్తిగా పట్టించుకోకపోవడంతో గతంలో ప్రజలు నరకాన్ని చూశారు. కూటమి పగ్గాలు చేపట్టినప్పు నుంచే గుంతలు లేని రాష్ట్రంగా ఏపీని మార్చాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా గిరిజన ప్రాంతాల్లోని కొండలపై గ్రామాలకు సైతం బాటలు వేస్తుండడంతో రయ్.. రయ్ మంటూ.. వాహనాలు పరుగులు తీస్తున్నాయి.

రూ.1.17 కోట్లతో ఆమిటి నుంచి కుడ్డపాలవలస వరకు నిర్మించిన రహదారి

రూ.17.50 కోట్లతో పనులు

కురుపాం డివిజన్‌లోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస మండలాల్లో నాబార్డు, పీఎం జన్‌మన్ పథకంలో రూ.17.50 కోట్లతో 10 రోడ్లు ప్రారంభించి ఏడాదిలోనే పూర్తిచేశారు. కొన్నింటికి అటవీ శాఖ అడ్డంకులున్నా.. అనుమతులు తెచ్చి ఇటీవల పనులు పూర్తిచేయడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గుంతల దారుల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజనులు సంక్రాంతికి ఊళ్లకు వచ్చే వారికి సుందరమైన దారులు స్వాగతం పలుకుతున్నాయి.

వీటికి మార్గం సుగమం

గుమ్మలక్ష్మీపురం మండలంలో ఆర్ అండ్‌బీ రహదారి నుంచి ఆమిటి వరకు రూ.1.20 కోట్లతో నాలుగు రోజుల కిందట పనులు పూర్తిచేశారు.
★ ఆమిటి నుంచి కుడ్డపాలవలస రూ.1.17 కోట్లతో, బాతుగుడబకు రూ.70 లక్షలతో రహదారి నిర్మించి కల నెరవేర్చారు. రూ.1.30 కోట్లతో ఉదయంపురం, రూ.2.80 కోట్లతో గుజ్జివాయి నుంచి డేరింగిపాడు పూర్తవ్వగా.. రూ.1.40 కోట్లతో జుంబిరి నుంచి కేదారిలంక, రూ.2.80 కోట్లతో తిత్తిరి నుంచి గాలిమానుగూడ, రూ.4.50 కోట్లతో తిత్తిరి నుంచి వై.పులిపుట్టి వరకు పనులు చేపడుతున్నారు. రూ.1.65 కోట్లతో జియ్యమ్మవలస మండలం పసువానివలస నుంచి చిలకవానివలస వరకు రోడ్ల నిర్మాణం పూర్తిచేశారు.

చురుగ్గా నిర్మాణాలు... కురుపాం డివిజన్‌లో నాబార్డు, పీఎం జన్‌మన్‌లో భాగంగా మంజూరైన నిధులతో రహదారి పనులు చురుగ్గా చేపడుతున్నాం. ఇప్పటికే కొన్ని పూర్తవగా.. మిగిలిన నిర్మాణాలు చివరిదశలో ఉన్నాయి. మరికొన్ని గ్రామాల రహదారులకు కొత్తగా నిధులు మంజూరయ్యాయి.
- శ్రీనివాసరావు, డీఈఈ, పీఆర్

రాజముద్రతో భూసమస్యలకు చెక్

ఎల్ఎన్‌పురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా రైతులకు ఉన్న భూసమస్యకు ప్రభుత్వం రాజముద్రతో అందిస్తున్న పాసుపుస్తకాల ద్వారా అడ్డుకట్ట పడనుందని కలెక్టరు ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్ఎన్‌పురంలో రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేశారు. జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డితో కలిసి రైతులకు భూహక్కు పత్రాలు అందించారు. పాసుపుస్తకాల్లో క్యూఆర్ కోడ్ గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు సురేష్, ఆర్ఐ నాగరాజు, పురుషోత్తం, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సంక్రాంతికి మన్యం నుంచి ప్రత్యేక బస్సులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు దూర ప్రాంతాల నుంచి జిల్లాలోని సొంతూళ్లు, బంధువుల ఇళ్లకు వచ్చే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. రోజూ తిరిగే రెగ్యులర్ సర్వీసులతో పాటు విశాఖ వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీపీటీవో వెంకటేశ్వరరావు శుక్రవారం చెప్పారు. సాలూరు నుంచి 4, పార్వతీపురం 8, పాలకొండ డిపో నుంచి 10 సర్వీసులు అదనంగా ఉంటాయన్నారు. ఇవి శుక్రవారం నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. పాలకొండ నుంచి రెండు బస్సులు విజయవాడ వరకు రాకపోకలు సాగిస్తాయన్నారు.

సెలవులకు పయనం

బస్సుల కోసం నిరీక్షిస్తున్న విద్యార్థులు

గుమ్మలక్ష్మీపురం: సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు శుక్రవారం ఇళ్లకు పయనమయ్యారు. దీంతో పిల్లల్ని తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు పాఠశాలలకు చేరుకున్నారు. దీంతో గుమ్మలక్ష్మీపురం కిటకిటలాడింది. వాహనాలు ప్రయాణికులతో కిక్కిరిశాయి.

సీతంపేట: పాఠశాలలు, విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు ఈ నెల 10 నుంచి ఇవ్వడంతో మండలంలోని ఆశ్రమ, గురుకుల పాఠశాలల విద్యార్థులు శుక్రవారం ఇంటిబాట పట్టారు. తమ పిల్లల్ని తీసుకు వెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఆయా విద్యా సంస్థలకు వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఇళ్లకు బయలుదేరారు. దీంతో బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు రద్దీగా కనిపించాయి.

ఎర్రటి వస్త్రాలే అప్రమత్తతకు సూచికలు

గరుగుబిల్లి మండలంలోని పార్వతీపురం, శ్రీకాకుళం ప్రధాన రోడ్డు నుంచి రావివలస వెళ్లే మార్గంలో కల్వర్టు రంధ్రం ప్రమాదకరంగా మారింది. వారం రోజుల కిందట ఇక్కడ ఓ యువకుడు ప్రమాదానికి గురై గాయాల పాలైయ్యాడు. దీంతో స్థానికులు ఆ ప్రాంతంలో ఎర్రటి వస్త్రాలు సూచికగా ఏర్పాటు చేశారు. రాత్రి సమయాల్లో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చోదకులు వాపోతున్నారు. గొయ్యి పూడ్చాలని వాహనచోదకులు, ప్రయాణికులు కోరారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న ఎంపీపీ దీనమయ్య

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురంలోని మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ దీనమయ్య సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. దీనికి 22 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా కొందరు గైర్హాజరవడంతో ఆయన మండిపడ్డారు. 14 మంది ఎంపీటీసీ సభ్యులకు ఆరుగురు, 24 మంది సర్పంచులకు 12 మంది మాత్రమే హాజరయ్యారు. ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలు ప్రస్తావించారు. ఎంపీపీ లక్ష్మి, ఉప ఎంపీపీ లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

చోరీల నియంత్రణకు వినూత్న ప్రచారం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: పండగ నేపథ్యంలో దొంగతనాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడానికి చినమేరంగి సీఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న ప్రచారం చేశారు. ఈమేరకు చినమేరంగి పోలీసు సర్కిల్ కార్యాలయంలో ప్రచార రథాలను పాలకొండ డీఎస్పీ రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు. చైన్‌స్నాచింగు, ఒంటరి మహిళలే లక్ష్యంగా బంగారం చోరీలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ సూచించింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్.ప్రశాంత్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ప్రచార రథాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ రాంబాబు

ఇంటర్ విద్య భవితకు పునాది

విద్యార్థినుల నృత్యం

కొమరాడ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సభ శుక్రవారం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖాధికారి(డీవీఈవో) మాట్లాడుతూ.. కీలకమైన ఇంటర్ విద్య ప్రతి విద్యార్థి భావితకు పునాది వేస్తుందన్నారు. పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయనను ఎన్ఎస్ఎస్ పీవో భాస్కరరావు, అధ్యాపకులు సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

బండి... ఎక్కడ నిలిపేదండి.!

పట్టణాల్లో పార్కింగ్ స్థలాలు కరవు

పాలకొండ, గ్రామీణం, సాలూరు, పార్వతీపురం పురపాలిక, న్యూస్‌టుడే

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాల్లో వాహనాల వినియోగం ఎక్కువగానే ఉంది. ఏ చిన్న అవసరమైనా ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వారే అధికం. కానీ వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పార్వతీపురంలో ఇలా..

పాలకొండలో పెద్ద కష్టమే..

నగరపంచాయతీ పాలకొండలో దాదాపు అయిదు వేల వరకు ద్విచక్రవాహనాలు, 300లకుపైగా ఆటోలు వినియోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం వేలాది మంది వాహనాలపై వస్తుంటారు. కానీ పట్టణంలో ఎక్కడా అధికారికంగా పార్కింగ్ స్థలాలు లేవు. దీంతో ఎక్కడపడితే అక్కడ నిలపడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. వడమ కూడలి నుంచి కార్గిల్ కూడలి వరకు రహదారి ఇరుగ్గా ఉంది. దీనికితోడు దుకాణాల ముందు నిలుపుతున్నారు. ప్రధానంగా ఎస్బీఐ, వడమ కూడలి, ఆర్టీసీ కాంప్లెక్సు, నాగవంశంవీధి, కార్గిల్ కూడళ్ల వద్ద ఈ సమస్య ఉంది. గతంలో పోలీసులు మూడు చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినా, తర్వాత పట్టించుకోకపోవడంతో ఆక్రమణలకు గురయ్యాయి. స్థలాలు పరిశీలిస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.

సాలూరులో రోడ్డుపైనే..

సాలూరు పట్టణంలో రోడ్డుపైనే నిలుపుతున్నారు. రెండువేల వరకు లారీలు, అయిదు వేల నుంచి పదివేల వరకు ద్విచక్ర వాహనాలు, వెయ్యి వరకు ఇతర వాహనాలు ఉన్నాయి. మూడు కిలోమీటర్ల మేర దుకాణాలు ఉన్నా, పార్కింగ్ స్థలాలు లేవు. చిన్నబజారు, బోసుబొమ్మకూడలి, దండిగాం రోడ్డు, శివాజీ కూడలి, కోటవీధి, ఎన్టీఆర్ కూడలి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. పాలకవర్గంతో చర్చించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ రత్నకుమార్ తెలిపారు.

జిల్లా కేంద్రంలోనూ పాట్లే..

జిల్లా కేంద్రం పార్వతీపురంలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ సుమారు 15 వేలకు పైగా ద్విచక్రవాహనాలు ఉన్నాయి. రోజూ జిల్లా కేంద్రానికి వివిధ పనులపై మరో అయిదు వేల వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్సు, సారికవీధికూడలి, సౌందర్య థియేటర్ కూడలి, పాత బస్టాండ్, పాలకొండ రోడ్డులో పార్కింగ్ సమస్య ఉంది. ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలాలు కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ డి.పావని తెలిపారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

గరుగుబిల్లి గ్రామీణం: రావివలస, ఉల్లిభద్రలో సీతప్ప కుటుంబం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అరకు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు కోట భరత్ క్రికెట్ టోర్నమెంటును శుక్రవారం ప్రారంభించారు. యువత చదువుతోపాటు క్రీడల్లో సత్తాచాటాలన్నారు.

న్యాయ అవగాహన సదస్సు

సీతానగరం: జోగింపేట కేజీబీవీలో శుక్రవారం పార్వతీపురం అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదరరావు ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినిలకు బాల్య వివాహాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరించారు. ప్రత్యేకాధికారిణి సంధ్య పాల్గొన్నారు.

నలుగురికి గాయాలు

పార్వతీపురం పట్టణం: మండలంలోని ఎర్రన్నగుడి సమీపంలో ఆటో విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న గొట్టివలసకు చెందిన రామలక్ష్మి, సావిత్రి, చీమలవలసకు చెందిన పార్వతి, లుధియానా గాయపడ్డారు. వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

వ్యాన్‌ను ఢీకొన్న లారీ

సీతానగరం: వ్యాన్‌ను లారీ ఢీకొన్న ప్రమాదం కాశాపేట వద్ద చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. విశాఖ నుంచి పార్వతీపురానికి వంట నూనె డబ్బాలతో వస్తున్న వ్యాను కాశాపేట వద్ద మరమ్మతుకు గురవడంతో పక్కన నిలిపారు. అదే సమయంలో విశాఖ నుంచి వచ్చిన లారీ వెనుక నుంచి ఢీకొంది. నూనె డబ్బాలు చిందరవందరగా పడ్డాయి.

350 మందికి టార్పాలిన్ల అందజేత

సీతంపేట: మండలంలోని చాకలిగూడ, కడగండి, రోలుగుడ్డి, కుమ్మరిగండి పంచాయతీల్లోని వివిధ గ్రామాలకు చెందిన 350 మంది గిరిజన రైతులకు రీడ్స్ స్వచ్ఛంద సంస్థ, జై ఆదివాసీ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో టార్పాలిన్లు అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

సీతానగరం: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే ఏపీఈపీడీసీఎల్ లక్ష్యమని ప్రజా ఫిర్యాదుల విభాగం ఛైర్మన్ సత్యనారాయణ అన్నారు. అప్పయ్యపేట విద్యుత్తు ఉపకేంద్రం వద్ద శుక్రవారం వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

పార్వతీపురం పట్టణం: ప్రతి విద్యార్థి క్రమ శిక్షణ అలవర్చుకొని, ప్రణాళికతో సాధన చేస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారి వై.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాలలో వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు. ప్రిన్సిపల్ శైలజారాణి పాల్గొన్నారు.

దర్యాప్తు నిర్వహించాలి

గుమ్మలక్ష్మీపురం: ఎల్విన్‌పేటలో ఉపాధి పనుల్లో అవకతవకలపై ఐటీడీఏ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానికుడు ఎస్.రామారావు తెలిపారు. తప్పుడు మస్టర్లు వేసి పనికి వెళ్లకుండా బిల్లులు చెల్లింపులతో జేబులు నింపుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో సీతంపేట కార్యదర్శి



సీతంపేట: 'మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయతీ' అంశంపై పుణేలో జరిగిన జాతీయ స్థాయి వర్క్‌షాప్(కార్యశాల)లో ఏపీ పంచాయతీ రాజ్ తరఫున సీతంపేట పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. ఇప్పటికే జిల్లాస్థాయిలో మహిళా స్నేహపూర్వక ఎంపికైందన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపునకు పంచాయతీలో చేస్తున్న కార్యక్రమాలను కార్యశాలలో వివరించానన్నారు.

సభ్యత్వ కార్డుల పంపిణీ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్రాంత సైనికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని సైనిక సంక్షేమ జిల్లా అధికారిణి ఎ.శైలజ పేర్కొన్నారు. పాలకొండలోని ఆ సంఘానికి సంబంధించిన కార్యాలయంలో శుక్రవారం ఆమె కార్డులు పంపిణీ చేశారు. ఆ సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డి.ఆనందరావు, వి.వెంకటరమణలు పాల్గొన్నారు.

చిట్టి చేతులు.. గట్టి చేతలు

వెదురు కర్రలతో తయారు చేసిన కుర్చీ

గరుగుబిల్లి మండలం రావివలస కస్తూర్బా విద్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలబాలికలు సృజనాత్మకతతో చేసిన పలు ప్రదర్శనలు, సేవలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. తక్కువ ఖర్చుతో వెదురుతో కుర్చీలు, ఫ్లవర్‌వైజ్, తొట్టెలు, సజ్జలు తయారు చేసి అబ్బురపరిచారు. తుప్పలు, డొంకలతో నిండుకున్న 2 ఎకరాల ఆటస్థలాన్ని పలుగు పార చేతపట్టి శ్రమదానం చేశారు. పాఠశాల ఆవరణలో పచ్చని మొక్కలు నాటారు. పరిశుభ్రతపై మిగతా వారికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. -న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

శ్రమదానంతో క్రీడామైదానం బాగుచేస్తున్న విద్యార్థులు

పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

వీరఘట్టం, న్యూస్‌టుడే: స.హ.చట్టం 5వ వార్షిక పుస్తకాలను తహసీల్దార్ ఎ.సాయికామేశ్వరరావు స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం-2005ను అమల్లోకి తీసుకు వచ్చిందన్నారు. స.హ.చట్టం జిల్లా అధ్యక్షుడు ముద్ద వెంకటరమణ, చిట్టపుడివలస కూటమి నాయకులు కుమిలి లక్ష్మణ పాల్గొన్నారు.

కమిటీలతో పార్టీ బలోపేతం

సాలూరు, న్యూస్‌టుడే: కమిటీలను సకాలంలో ఏర్పాటు చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని అరకు ఎంపీ జి.తనూజా రాణి అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి రాజన్నదొర నివాసంలో వైకాపా నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ పాల్గొని, మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేసేవారికి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కమిటీల వివరాలు కేంద్ర కార్యాలయానికి సకాలంలో పంపించాలని మాజీ మంత్రి బాలరాజు అన్నారు. సమావేశంలో జడ్పీ ఉపాధ్యక్షుడు బాపూజీ, వైకాపా నేతలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అరకు ఎంపీ తనూజా రాణి

ధాన్యం సేకరణ సమస్య పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షురాలు

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండల కేంద్రంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సభలో ఎంపీపీ శెట్టి శ్యామల మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు 40 కేజీలకు అదనంగా 2 కేజీలు మిల్లర్లు తీసుకుంటున్నారని తొడుము సర్పంచ్ సింహాచలం ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రభుత్వమే కొనుగోలు చేస్తే ఈ సమస్య ఉండదని పేర్కొన్నారు. మిల్లర్లపై ఫిర్యాదులు వస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి, వైస్ ఎంపీపీ, ఎంపీడీవో రమేష్ పాల్గొన్నారు.

విశ్రాంత సైనికుల సంక్షేమానికి కృషి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మాజీ సైనికులు, వీర నారీల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఈఎస్ఎం యూనియన్ డైరెక్టరు, విశ్రాంత బ్రిగేడియర్ వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆ సంఘ నాయకులతో సమావేశమయ్యారు. అనాథ పిల్లలకు ప్రస్తుతం నెలకు రూ.2,500 ప్రోత్సాహకంగా అందిస్తున్నామని, ఇక నుంచి వారి చదువుకు రూ.30వేలు అందిస్తామన్నారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శంకరరావు, సింహాచలం, సలహాదారు పి.కైలాసరావు, ట్రెజరర్ రమణ పాల్గొన్నారు.

సంఘ నాయకులతో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

మత్స్య సంపద పెంచుతాం

చేప పిల్లలు విడిచిపెడుతున్న సిబ్బంది

పాలకొండ, న్యూస్‌టుడే: మత్స్య సంపద పెంచేందుకు ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నట్లు ఆ శాఖ ఎఫ్‌డీవో శ్రీదేవి పేర్కొన్నారు. పాలకొండ మండలం తుమరాడ, తంపటాపల్లి గ్రామాల్లో శుక్రవారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎంపీపీ బి.భానుతో కలిసి చెరువులో చేపలను విడిచిపెట్టారు. మండల ప్రత్యేక పరిశీలకుడు జాడ శ్రీధర్, సర్పంచులు శోభారాణి, గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
పోలవరం
శనివారం జనవరి 10, 2026

పూల హంస

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుపై ప్రజల్ని చైతన్యపరిచేందుకు యానాంలో నిర్వహించిన 24వ ఫల, పుష్ప ప్రదర్శనకు ఆఖరి రోజైన శుక్రవారం సందర్శకుల నుంచి విశేష స్పందన లభించింది. యానాంతో పాటు పరిసర పట్టణాలు, గ్రామాల నుంచి పెద్దఎత్తున జనం తరలివచ్చి వీక్షించారు. ఈసారి గులాబీలు, చామంతులు, ఇతర పుష్పాలతో తీర్చిదిద్దిన అనేక రకాల జంతువుల నమూనాలు, ఆయుష్ శాఖ ప్రదర్శించిన హృదయాకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

- న్యూస్‌టుడే, యానాం

రాయవరం సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, వేదికపై జేసీ మేఘాస్వరూప్, ఎంపీ హరీష్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల, మంత్రులు సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, తదితరులు

జగ్గన్నతోట ప్రభల తీర్థానికి రాష్ట్ర పండగ్గా గుర్తింపు ఇవ్వడంతో సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే గిడ్డి, పండితులు

కొత్త పాస్ పుస్తకాలతో రైతులకు భరోసా

మండపేట, మండపేట గ్రామీణం, రాయవరం: ఆధునిక సాంకేతికతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు పూర్తి భరోసా లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాయవరంలో శుక్రవారం జరిగిన మీ భూమి- మీ హక్కు సభలో ఆయన మాట్లాడారు. పర్యాటకంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం ఏ జిల్లాకు అన్యాయం చేయరని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ పేర్కొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

● సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ శివకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే, విద్యార్థినులతో కలిసి థింసా నృత్యం చేశారు. రంగవల్లులను పరిశీలించి, పలు రకాల వంటకాలను రుచిచూశారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌ను అభినందించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు చక్రవర్తి, వెంకటేష్, మాణిక్యాలరావు, తెదేపా మండల అధ్యక్షుడు పెంటపాటి అనంతమోహన్, అరకు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు అడబాల బాపిరాజు, సిద్దా వెంకన్న, చోటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో థింసా నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

పిఠాపురం.. పవనోత్సాహం

కళాకారిణులకు నమస్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల్లో తెలుగుదనం ఉట్టిపడింది. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ పండగను అయిదురోజుల ముందుగానే ప్రారంభించారు. మహిళల రంగవల్లులు తిలకించారు. జానపదుల గీతికలు, శాస్త్రీయ నృత్యాలను వీక్షించారు. గర్భిణులకు నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. శాస్త్రీయ నృత్యకళాకారులు ఆయనకు తొలుత స్వాగతం పలికారు.

సూచికల్లేవు.. చూచి వెళ్లండి!

వీఆర్‌పురం-చింతూరు రహదారిలో వీఆర్‌పురం మండల పరిధిలోని అన్నవరం వాగుపై ఏర్పాటుచేసిన చప్టా రెండేళ్ల క్రితం కొట్టుకపోయింది. ప్రభుత్వం నెల రోజుల క్రితం ప్రత్యామ్నాయంగా తాత్కాలిక మట్టిదారి నిర్మాణం చేపట్టి, మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించారు. ఇదిలా ఉండగా శిథిల చప్టా రహదారిలో తిన్నగా ఉంటుంది. మట్టిదారి దీని పక్కకు ఏర్పాటుచేశారు. ఎలాంటి ప్రమాదకర సూచికలు లేకపోవటంతో కొందరు ద్విచక్ర వాహనదారులు చప్టా దాకా దూసుకొచ్చి గాయాలపాలవుతున్నారు. బస్సు డ్రైవర్లు నేరుగా వెళ్లి మళ్లీ వెనక్కి వస్తున్నారు.

– న్యూస్‌టుడే, వరరామచంద్రాపురం

(c) eenadu

స్వచ్ఛ ఆర్తి.. సాధించే స్ఫూర్తి

● ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో స్వచ్ఛ గోదావరికి అపూర్వ స్పందన ● స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువత, నాయకులు, ప్రజలు

స్వచ్ఛ గోదావరి కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, అవంతి ఫీడ్స్ డీజీఎం డి.రామకృష్ణ, ఆంధ్రా సుగర్స్ చీఫ్ ఇంజినీర్ కె.సత్యనారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ప్రతినిధులు

కొవ్వూరు పట్టణం, చాగల్లు, న్యూస్‌టుడే: పురాణ ప్రాశస్త్యమైన.. ప్రకృతి అందాలకు నెలవైన కొవ్వూరు గోష్పద క్షేత్రంలో ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో తలపెట్టిన ‘స్వచ్ఛ గోదావరి’ కార్యక్రమానికి అపూర్వ స్పందన వచ్చింది. ప్రధాన రేవు, పరిసరాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడంలో పురపాలక సంఘ సభ్యులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, కర్మాగారాల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు భాగస్వాములయ్యారు. మూడు రేవుల మెట్లపై ఉన్న నాచు తొలగించి జారిపడిపోకుండా ఇసుక పోయించారు. పూజాద్రవ్యాల వ్యర్థాలు, అపర కర్మల తర్వాత నదిలో విడిచిన వస్త్రాలు, వరద ప్రభావ తాకిడి నియంత్రణకు ఉన్న రక్షణ కట్టడం చుట్టూ పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. అనంతరం ఆంధ్రా సుగర్స్‌కు చెందిన అగ్నిమాపక యంత్రంతో రేవులు, ప్రాంగణాలను శుభ్రపర్చారు. ప్రకృతి సిద్ధమైన గోదావరి తీరాన నివాసం అదృష్టమని, గోదావరి ప్రక్షాళన ప్రణాళిక పవిత్ర కార్యంగా భావించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి పేర్కొన్నారు. జల పరిరక్షణ సంకల్పాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొవ్వూరు పట్టణాభివృద్ధితోపాటు గోదావరి ప్రాముఖ్యాన్ని పెంచే కార్యాచరణకు సహకరిస్తామన్నారు. గోవు గౌతమ గోదావరి పరిరక్షణ సమితి ప్రతినిధి వైకే శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి పరిరక్షణకు ఎనిమిదేళ్లుగా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

ప్రధాన రేవులో మెట్లపై నాచు తొలగించే పనులు

● అవంతి సంస్థల అధినేత అల్లూరి ఇంద్రకుమార్, ఆంధ్రాసుగర్స్ కర్మాగార సీఎండీ పెండ్యాల నరేంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది, ఏబీఎన్ పీఆర్‌ఆర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ఆర్యవైశ్య సంఘం, లయన్స్‌క్లబ్, లిటరరీ క్లబ్, విఘ్నేశ్వర కార్పెంటర్స్ యూనియన్, ఆర్టీసీ డిపో అధికారులు, సిబ్బంది, పెన్షనర్ల సంఘ సభ్యులు, వాలంటీర్లు, పురపాలక అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ నాయుడు కుల వధూ వరులకు ఈనాడు పెళ్లి పందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/నాయుడు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది.

రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నేడు అపర్ణ ఎన్‌ఆర్‌ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : సంక్రాంతిని పురస్కరించుకొని రాష్ట్రానికి తరలివచ్చే ప్రవాస భారతీయుల (ఎన్‌ఆర్‌ఐ)ల కోసం రాజమహేంద్రవరంలో ఈ నెల 10న ఎన్‌ఆర్‌ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహిస్తున్నారు. అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో హోటల్ షెల్టన్‌లో ప్రదర్శన ఉంటుంది. ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ ఎక్స్‌పో జరుగుతుంది. హైదరాబాద్‌లో పశ్చిమ, ఉత్తర దిశల్లో ప్రీమియం, మధ్య స్థాయి గేటెడ్ కమ్యూనిటీస్‌పై ఎన్‌ఆర్‌ఐలకు పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాజెక్టులు, ప్రత్యేక అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. 123 ఎకరాల్లో చేపట్టిన సమగ్ర అపర్ణ డెక్కన్ టౌన్‌షిప్ కూడా ఈ ప్రాజెక్టులో ఉందన్నారు. ప్రధానంగా 2, 2.5, 3, 4, 5 బీహెచ్‌కే హోమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను పెంపొందించుకోవాలి : కేఆర్ నాగరాజన్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ, సంప్రదాయాలకు నెలవని.. వీటిని పెంపొందించుకోవల్సిన అవసరం ఉందని రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకుడు కేఆర్ నాగరాజన్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని దానవాయిపేటలో రామ్‌రాజ్ కాటన్ షోరూంను శుక్రవారం ప్రారంభించారు. నగరంలోని ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు నూతన షోరూం ప్రారంభించగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా నాగరాజన్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా రామ్‌రాజ్ కాటన్ ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. రాష్ట్రంలో ఇది 51వ స్టోర్ అని.. రాజమహేంద్రవరంలో రెండోదన్నారు. వేలాది కుటుంబాలు తమ సంస్థపై ఆధారపడి జీవనం సాగించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అన్ని వయసుల వారికి దుస్తులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. చల్లా శంకరరావు మాట్లాడుతూ నాణ్యత, మన్నికకు రామ్‌రాజ్ పెట్టింది పేరన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ అల్లు బాబి, చెరుకూరి వెంకటరామారావు, ఖాదీబాండార్ నిర్వాహకులు రమేష్, తుమ్మిది గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన మొదటి వినియోగదారుడికి వస్త్రాలు అందిస్తున్న రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకుడు కేఆర్ నాగరాజన్, చల్లా శంకరరావు తదితరులు

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి క్యాబినెట్ హోదా

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదాను కల్పిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లాకు చెందిన తనకు క్యాబినెట్ హోదా దక్కటం సంతోషంగా ఉందని, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు దక్కిన గౌరవంగా భావిస్తానని బొజ్జిరెడ్డి తెలిపారు. తాడేపల్లిలో శుక్రవారం సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం చంద్రబాబును కలిసి పూలమొక్కను అందిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

రంపచోడవరం, న్యూస్‌టుడే: ముసురుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పోతురాజుదొర జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల 27, 28 తేదీలలో కరీంనగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్-2025 ఆధ్వర్యంలో 12వ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఇందులో పోతురాజుదొర 800 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, 400మీటర్ల పరుగు పందెంలో రజత పతకాన్ని అందుకున్నారు. ఈ నెల 30నుంచి రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు.

ఈ నేలపై సంప్రదాయం పుట్టింది

సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి

మండపేట, మండపేట గ్రామీణం, ద్వారపూడి: కోనసీమ అంటే పచ్చని పొలాలు.. గోదారోళ్లు అంటే మర్యాదలే కావని.. ఈ నేలపై సంస్కృతి పుట్టిందని సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పేర్కొన్నారు. రాయవరంలో శుక్రవారం జరిగిన మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ నేలలో ఎన్నో కళలు, ఆచారాలు పుట్టాయన్నారు. వెటకారంలో కూడా నిండైన అందాన్ని నిండుదనాన్ని ఇచ్చే ఘనత కోనసీమ సొంతమన్నారు. జగ్గన్నతోట ప్రభల తీర్థం 17వ శతాబ్దంలో ప్రారంభమై నేటికీ నిర్విరామంగా సాగుతోందన్నారు. 11 గ్రామాల నుంచి ఏకాదశ రుద్రులను ప్రభల రూపంలో తీసుకొచ్చి వందల కిలోల బరువు ఉంటే ప్రభలను మోసుకుంటూ పొలాలు, పంట కాలువల మీద నుంచి వెళ్తుంటే చూసేందుకు రెండు కళ్లు చాలవన్నారు. ఇన్ని శతాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని రాష్ట్ర పండగ్గా గుర్తించే సంకల్పం ఈశ్వరుడు చంద్రబాబునాయుడికే ఇచ్చారా అని అనిపిస్తుందన్నారు. అది సంస్కృతిపై ఆయనకు ఉన్న గౌరవమన్నారు.

‘రైల్‌వన్ యాప్’లో జనరల్ టికెట్లకు 3 శాతం రాయితీ

ఈ నెల 14 నుంచి జులై 14 వరకు అవకాశం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రైల్ వన్ మొబైల్ యాప్ ద్వారా జనరల్ (అన్‌రిజర్వ్డు) రైలు టికెట్లు కొనుగోలు చేసే ప్రయాణికులకు టికెట్ ధరలో 3 శాతం డిస్కౌంట్(తగ్గింపు) ఇవ్వాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఇటీవల భారతీయ రైల్వే ప్రారంభించిన ఈ యాప్ ద్వారా జనరల్ టికెట్ల కొనుగోలును సులభతరం చేయడం, డిజిటల్ విధానంలో నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాయితీ ప్రకటించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ సదుపాయం ఈ నెల 14 నుంచి జులై 14 వరకు అమలులో ఉంటుందన్నారు. దీనిపై అవగాహన కోసం రైల్వేవన్ మొబైల్ యాప్‌కు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీ బోర్డును రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేశారు.

● రైల్వేస్టేషన్‌లోని జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్ల ద్వారా ప్రయాణికులు ప్రతిరోజూ 4 నుంచి 5 వేల వరకు జనరల్ టికెట్లు, 1200 నుంచి 1500 వరకు ప్లాట్‌ఫామ్ టికెట్లు కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా పండగ సీజన్లలో జనరల్ బుకింగ్ కౌంటర్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూలైన్లలో ఎక్కువ సేపు నిరీక్షించాల్సి వస్తుంది. ఈ యాప్‌తో ఆ కష్టాలు ఇక తప్పనున్నాయి. ముఖ్యంగా ఈ యాప్ ద్వారా అన్‌రిజర్వ్డు టికెట్ల కొనుగోలు సులభతరం చేశారు. ప్రయాణికులు తమ ఇంటి వద్ద నుంచే ప్రయాణ, ప్లాట్‌ఫామ్ టికెట్ రెండూ బుక్ చేసుకోవచ్చు.

ప్రధాన రైల్వేస్టేషన్‌లో ప్రచార ఫ్లెక్సీ

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	152-00
రిటైల్ లైవ్	179-00
డ్రెస్డ్	260-00
స్కిన్‌లెస్	295-00

15న అంతర్వేదిలో ఆర్జిత సేవలు రద్దు..

అంతర్వేది: మకర సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. ఆ రోజున స్వామి మూలమూర్తులకు, ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవలు జరుగుతాయని తెలిపారు. ఆలయం, ప్రాంగణాన్ని ముందుగానే శుద్ధి చేయాల్సి ఉన్నందున అభిషేకం, ద్వాదశి మాస ఆర్జిత కల్యాణం రద్దు చేశామన్నారు. సుదర్శన నరసింహ హోమం, భక్తుల దర్శనాలుంటాయని చెప్పారు.

ఇద్దరు రికవరీ ఏజెంట్ల అరెస్టు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఒక సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు రికవరీ ఉద్యోగులు నిధులు దుర్వినియోగం చేశారన్న ఫిర్యాదుతో వారిని అరెస్టు చేసి కొత్తపేట కోర్టులో హాజరుపర్చగా రిమాండు విధించటంతో రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. కీర్తన ఫిన్‌సర్వ్ సంస్థలో రికవరీ ఏజెంట్లుగా పనిచేస్తున్న తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుమంతునిగూడేనికి చెందిన బొందల సందీప్, దుద్దుకూరుకు చెందిన తాడేపల్లి మురళి సభ్యుల నుంచి వాయిదాల కింద వసూలు చేసిన రూ. 26,67,593 దుర్వినియోగం చేశారన్నారు. సంస్థ అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్ తాటిపాక నానిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గురువారం సాయంత్రం వారిని అరెస్టు చేశామన్నారు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045 దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి మండలం తాడేపల్లి పంచాయతీ పరిధి, దారవాడ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి. **- లచ్చిరెడ్డి, ధారవాడ**

సమాధానం: నిర్మాణం పూర్తిచేసేందుకు చర్యలు చేపడతాం. **- ముత్యాలరావు, ఎంఈవో-2, మారేడుమిల్లి**

– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

సమస్య: రాజవొమ్మంగిలో వట్టిగెడ్డ జలాశయ ప్రధాన పంట కాలువకు రక్షణ గోడలు లేవు. ప్రమాదాలు సంభవిస్తున్నాయి. చర్యలు చేపట్టాలి. **- సురేష్, రాజవొమ్మంగి**

సమాధానం: సంబంధిత శాఖాధికారులతో చర్చిస్తాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. **- యాదగిరీశ్వరరావు, ఎంపీడీవో, రాజవొమ్మంగి**

– న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

వ్యర్థాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి మండలం సున్నంపాడు నుంచి నూరుపూడి మీదుగా తాడేపల్లి, డి.వెలమలకోట, దొరచింతలపాలెం పంచాయతీల పరిధిలోని గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి ఇటీవల అధికారులు చర్యలు చేపట్టారు. అయితే నిర్మాణ పనుల్లో భాగంగా తుప్పలు, కొమ్మలు, మట్టిని ప్రవాహానికి అడ్డుగా వాగులో వేసేశారు. నీరు ముందుకు కదలక లోతు పెరిగిపోయింది. దీంతో ఆయా పంచాయతీల గిరిజనులు వాగు దాటి వెళ్లేందుకు ఇబ్బంది పడేవారు. దీనిపై ఈ నెల 06న ఈనాడులో 'వ్యర్థాలు. . ప్రవాహానికి ఆటంకాలు..!' శీర్షికతో కథనం ప్రచురితమయింది. దీనికి అధికారులు స్పందించారు. వాగులో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ప్రవాహానికి మార్గం సుగమం అయింది.

నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు

● అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలు

గంగవరం, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజావసరాలను గుర్తించి అభివృద్ధి నిర్మాణాలను చేపట్టాలన్న స్పృహ ఉండేది కాదు. పోనీ అంతకు ముందు కొలిక్కి వచ్చిన నిర్మాణాలైనా వినియోగంలోకి తేవాలన్న ఆసక్తి ఉందా అంటే అదీలేదని అర్థమైంది. మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల తీరును చూస్తే ఈ విషయం అర్థమవుతుంది.

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పంద్రపోట్లపాలెం, పిండి కొండ వీధి, నూగుమామిడిలో అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవన నిర్మాణ పనులు తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభమయ్యాయి. సిమెంట్, కాంక్రీటు పనులన్నీ పూర్తయి తలుపులు, కిటికీల ఏర్పాటు వంటి చిన్నచిన్నవి మిగిలిపోయాయి. అనంతరం ప్రభుత్వం మారిపోయి 2019లో వైకాపా అధికారంలోకి వచ్చింది. అసంపూర్తి పనులు గాలికొదిలేసింది. మూడు చోట్లా అసంపూర్తి నిర్మాణాలు పూర్తిచేసి వినియోగంలోనికి తెచ్చేందుకు చొరవ చూపలేదు. దీంతో ప్రత్యామ్నాయం లేకపోవటంతో స్థానికంగా ఉన్న పాఠశాలల భవనాలల్లో విద్యార్థులతో కలిపి, మరికొన్ని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా పీపీపాలెం, పీకే వీధి అంగన్‌వాడీ సెంటర్ల పనులు పూర్తిచేసి వినియోగంలోనికి తేవాలని స్థానికులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పీపీ పాలెంలో నిరుపయోగంగా ఉన్న అంగన్‌వాడీ భవనం

'మండలంలో మొత్తం 55 అంగన్‌వాడీ కేంద్రాల్లో 11 అద్దె భవనాల్లో, మరో నాలుగు పక్కనే ఉన్న పాఠశాలల భవనాల్లో నిర్వహిస్తున్నారు. కొత్తగా పీఎం జన్‌మన్ పథకంలో రెండు సెంటర్లకు మాత్రమే నూతన భవనాలు మంజూరయ్యాయి. అవి నిర్మాణ దశలోనే ఉన్నాయి. నూగుమామిడి సమస్యను అక్కడి సర్పంచి పీవో దృష్టికి తీసుకెళ్తే ప్రత్యేకంగా కొంత నిధులు మంజూరుచేసి పనులు పూర్తిచేసారు. ఆ భవనం వినియోగంలోనికి వచ్చింది. మిగిలిన వాటినీ వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.'

- సుచరిత ఆదిలక్ష్మి, సీడీపీవో, గంగవరం.

భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆరోగ్యకర సమాజమే లక్ష్యం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.15 లక్షల వ్యయంతో ఆయుష్ భవనం నిర్మించేందుకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఏజెన్సీలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామన్నారు. పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్, తెలుగు యువత అధ్యక్షుడు అనుదీప్, సొసైటీ మాజీ అధ్యక్షుడు తాతారావు, పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించకపోవడంపై ఫిర్యాదు చేస్తాం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగిలో ఆయుష్ ఆసుపత్రి భవన్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానం లేకపోవడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, సర్పంచి మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు అచ్చియమ్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

చింతూరు, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే శిరిషాదేవి హాజరై వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం స్వయం ఉపాధి పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు. జమాల్ ఖాన్ ట్రస్టు తమ సొంత నిధులతో సామాజిక ఆసుపత్రికి నిర్మించిన మార్చురీ గదిని ప్రారంభించారు. తెదేపా మండల అధ్యక్షుడు జమాల్‌ఖాన్ నాయకులు జహంగీర్, వేగి నాగేశ్వరరావు, చిన ముత్తయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామాలకు విద్యార్థుల పయనం..

గుర్తేడు వెళ్లే ఆర్టీసీ బస్సులో రద్దీ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యాలయాలకు సెలవులు ప్రకటించారు. విద్యార్థులను తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు తరలి రావడంతో మారేడుమిల్లి కళకళలాడింది. స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు, గురుకుల, కస్తూర్బా జూనియర్ కళాశాలలు, పలు గురుకుల, ఆశ్రమ పాఠశాలలున్నాయి. వీటిల్లో వేలమంది విద్యార్థులు చదువుతున్నారు. శనివారం నుంచి వారికి సెలవులు కావడంతో శుక్రవారమే సాయంత్రం స్వస్థలాలకు పయనమయ్యారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేక ఎక్కువ మంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. గుర్తేడు, పాతకోట వెళ్లే బస్సులు కిటకిటలాడాయి.

భూపతిపాలెం జలాశయం అభివృద్ధి

● బోట్లు ఏర్పాటుకు చర్యలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: మండలంలో భూపతిపాలెం జలాశయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు చర్యలు చేపడుతున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి అధికారులతో ఆయన సమీక్షించారు. పీవో మాట్లాడుతూ భూపతిపాలెం ప్రాజెక్టులో వాటర్ స్పోర్ట్స్ సింగిల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ద్వారా పది బోట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. బోట్లు ఏర్పాటు, సేఫ్టీ, ఇన్సూరెన్స్ వంటి వాటిపై ఆరా తీశారు. పంచాయతీలో తీర్మానం చేయాలని.. మత్స్యశాఖ అనుమతులు తీసుకోవాలని తెలిపారు. తహసీల్దారు బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, వాటర్ స్పోర్ట్స్ సింగిల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మేనేజర్ అశోక్, జిల్లా పర్యాటక అధికారి దాసు, డిప్యూటీ ఎంపీడీవోలు రాజు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రుణాల వసూలు వేగవంతం చేయాలి

రాజవొమ్మంగి: డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాల వసూలు వేగవంతం చేయాలని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం వెలుగు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ నెల 24వ తేదీ లోపు లక్ష్యాల మేరకు రుణాలు వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఎం రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వస్త్రాల పంపిణీ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువు చెప్పటమే కాదు.. దయార్ద్ర స్వభావంతో స్పందించారీ ఉపాధ్యాయులు. సున్నంపాడు పంచాయతీ పరిధిలోని దేవరపల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుతున్న సుమారు పదిమంది విద్యార్థులకు తల్లిదండ్రులు లేరు. పండగకు కనీసం కొత్త దుస్తులు కొనివ్వలేని పరిస్థితుల్లో బంధువులు ఉండడంతో లండా వెంకటేశ్వర్లు చొరవతో పాఠశాల ఉపాధ్యాయులంతా రూ.పది వేలతో ఆ చిన్నారులకు దుస్తులు, బెల్టులు, జోళ్లు సమకూర్చారు. శుక్రవారం సర్పంచి బి.లచ్చిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు వీటినందించారు. ఇటీవల దేవరపల్లిలో జరిగిన సినిమా చిత్రీకరణ సందర్భంగా ఆ యూనిట్ సభ్యులు రూ.30 వేలతో సమకూర్చిన డిజిటల్ సౌండు బాక్సును పాఠశాలకు అందించారు. హెచ్ఎం నాగేశ్వరావు, పీడీ నరసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో..

ఏపీ జెన్‌కో డీఏవీ ఉన్నత పాఠశాల ఆవరణలో..

రాజవొమ్మంగి: కింద్ర పాఠశాలలో..

తోటపల్లి శ్రీఆదిత్యా పాఠశాలలో..

ముందస్తు సంబరాలు.. అలరించిన చిన్నారులు

మారేడుమిల్లి, మోతుగూడెం, చింతూరు, రాజవొమ్మంగి, ఎటపాక, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, విద్యార్థినులు వేషధారణలతో అలరించారు. భోగి మంటలు వేసి వాటి చుట్టూ నృత్యాలు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు.

● మారేడుమిల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థినులు రంగవల్లులను తీర్చిదిద్దారు. ● లోయరు సీలేరు ప్రాజెక్టులోని మోతుగూడెం ఏపీ జెన్‌కో డీఏవీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫణి కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. తొమ్మిది, పదో తరగతుల విద్యార్థినులు సీహెచ్.వెంకట అక్షయ, డి.సౌజన్య, టి.పూజిత, కె.స్పందన బహుమతులు అందుకున్నారు. ● రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ సత్యవేణి, కింద్ర మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గణేష్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులు అలరించారు. ● చింతూరు, భాస్కరా విద్యానికేతన్‌లో ప్రిన్సిపల్ రత్నమాణిక్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ● ఎటపాక మండల పరిధిలోని తోటపల్లి శ్రీఆదిత్యా పాఠశాలలో, నెలపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల్లు సంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి మంటలు వాటి చుట్టూ నృత్యాలు చేశారు.

నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

చింతూరు: విద్యానికేతన్‌లో..

ఏవో అభిషేక్‌తో తెదేపా నాయకులు, నిర్వాసితులు

న్యాయం చేయాలి

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం పరిహారం, పునరావాసాలకు దూరమైన కూనవరం మండలం శబరికొత్తగూడెంకు చెందిన పదహారు కుటుంబాల నిర్వాసితులు తెదేపా మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ధవళేశ్వరంలోని ఏవో అభిషేక్‌ను కలిశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు నిర్వాసితుల పరిస్థితిని ఏవోకు వివరించారు. గ్రామంలో అందరినీ నిర్వాసితులుగా గుర్తించారని.. పదహారు కుటుంబాలనే వదిలేశారని తెలిపారు. వారికి న్యాయం చేయాలని కోరారు. దీనికి ఆయన స్పందించారు. విచారణ చేపడతామన్నారు. పొడియం అప్పారావు, ఇంటి భాస్కర్‌రావు, నిర్వాసితులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం చదలవాడ పంచాయతీ ప్రధాన రైతు సేవా కేంద్రం వద్ద రైతుల నుంచి 660 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సచివాలయ వ్యవసాయ సహాయకులు ఎం.శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 276 మంది రైతులు 2700 ఎకరాల్లో వరి సాగు చేశారు. వీరు ఎంటీయూ-1121, 1064(120 రోజుల పంట)రకాలకు చెందిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రానికి విక్రయించారు. విక్రయించిన వారికి వెంటనే నగదు చెల్లిస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని విక్రయిస్తే కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలిస్తున్నట్లు తెలిపారు.

చదలవాడ రైతు సేవా కేంద్రం వద్ద..

6, 7 గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న నీరు

నీటి విడుదల పెంపు

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి నీటి విడుదల స్థాయిని పెంచినట్లు ఏడీఈ శివశంకర్ తెలిపారు. ఈ నెల 4న సాయంత్రం నుంచి వెయ్యి క్యూసెక్కుల వంతున నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం(9న) ఆరు గంటలకు 1036.30 అడుగులకు నీటి మట్టం చేరుకోవటంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 6, 7 గేట్లను 0.95 అడుగుల మేర ఎత్తి 2వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

కిశోర దశ జీవితంలో అత్యంత కీలకం

లక్కవరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న తులసిపాక పీహెచ్‌సీ సిబ్బంది

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం చదలవాడ పంచాయతీ లక్కవరం గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉదయ్ కుమార్‌రెడ్డి సిబ్బందితో కలిసి విద్యార్థులకు మద్యం, పొగాకు వినియోగంతో వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి జీవితంలో కిశోర దశ అత్యంత కీలకమైనదని.. అటువంటి సమయంలో దురలవాట్లకు లోనైతే మెదడు పనితీరు తగ్గిపోతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'కిశోర దశలో పొగాకు వినియోగంతో వచ్చే దీర్ఘకాలిక ప్రభావాలు' అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. విజేతలకు జిల్లా ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ ఇచ్చిన పాఠశాల సంచులను బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ దిలీప్‌సింగ్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కిషోర్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ లతశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు రాధ, అంజిబాబు, ఆరోగ్య ఉపకేంద్రాల తులసిపాక, లక్కవరం సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై...

ఎటపాక: బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'బాల్య వివాహ నిర్మూలనకు వంద రోజుల జాతీయ ప్రచారం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాంగోపాలపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. సూపర్‌వైజర్ రాధ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న సీఐ నరసింహమూర్తి తదితరులు

యువత క్రీడపై ఆసక్తి చూపాలి

అడ్డతీగల: యువత అన్ని రంగాల్లో ముందుండాలని భాజపా రాష్ట్ర కార్యదర్శి ఈరోజి స్వప్నకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన అల్లూరి క్రికెట్ టోర్నమెంట్‌ను అడ్డతీగల సీఐ నరసింహమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. ఈ టోర్నీలో మొత్తం 64 టీంలు పాల్గొంటాయని నిర్వాహకుడు బీరా బాలయోగి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వినోద్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు బూర్లె హరిబాబు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జర్తా వెంకట రమణారెడ్డి, బేస్ పాఠశాల డైరెక్టర్ డేనియల్ సందీప్, తెదేపా నాయకులు ఎడ్ల శ్రీను, బీరా వెంకటలక్ష్మి, జనసేన నాయకులు కుప్పాల జయరాం తదితరులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల రవాణా నేరం

మోతుగూడెం: చింతూరు సర్కిల్ డొంకరాయి పోలీస్‌స్టేషన్ పరిధి బొడ్డుమామిడి గ్రామంలో మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై ఎస్సై చరణ్ నాయక్ శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత చదువు, క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయం, కొనుగోలు, రవాణా వంటివి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. రహదారి భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై వివరించారు.

నేడు వాల్మీకి తెగ ఆత్మీయ సమ్మేళనం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండలం పెదగెద్దాడ గ్రామంలో శనివారం 'ఆదివాసీ వాల్మీకి ఆత్మీయ సమ్మేళనం' జరుగుతుందని ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూడ స్మిత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనికి రంపచోడవరం, అరకు, పాడేరు నియోజకవర్గాల నుంచి ఆదివాసీ వాల్మీకి కుటుంబ సభ్యులంతా హాజరవుతారన్నారు. ఉదయం 10 గంటలకు ఆత్మీయ సమ్మేళనం ప్రారంభమవుతుందని తెలిపారు. తెగకు చెందిన ఐఏఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత ఉద్యోగులు పాల్గొంటారని స్మిత్ పేర్కొన్నారు.

బాలలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

అడ్డతీగల, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పాలు, గుడ్డు కచ్చితంగా అందించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన అడ్డతీగల మండలంలో పర్యటించారు. వేటమామిడి అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం అడ్డతీగల సీహెచ్‌సీని సందర్శించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలు, ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న గర్భిణుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ● వేటమామిడి ఉద్యానవన కేంద్రాన్ని, ఏకలవ్య పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. రాయపల్లిలో గిరిజన సంక్షేమ ప్రభుత్వ పాఠశాలలో మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. మహిళా సంఘం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో వేరువేరుగా సమావేశమయ్యారు. తహసీల్దారు, మండల పరిషత్, ఏటీడబ్ల్యూవో కార్యాలయాలు సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. ఆయన వెంట గిరిజన సంక్షేమ శాఖ డీడీ రుక్మాగందయ్య, తహసీల్దార్ దొరకయ్య, ఎంపీడీవో ఏవీవీ కుమార్, ఏటిడబ్ల్యూవో కృష్ణమోహన్, వెలుగు ఏపీడీ దేగలయ్య, సీడీపీవో క్రాంతి కుమారి తదితరులు ఉన్నారు.

వేటమామిడిలో చిన్నారులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

ఆటపాటలతో కూడిన విద్య అందించాలి

అడ్డతీగల: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అవసరమని.. అదే చిన్నారుల భవిష్యత్తుకు మేలు చేస్తుందని అడ్డతీగల సీడీపీవో క్రాంతి కుమారి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పిల్లలకు ఎత్తు, బరువుకు తగిన విధంగా ఆహారం అందించాలన్నారు. విధి నిర్వహణలో చిన్నారులకు సేవలందించి.. ఉద్యోగ విరమణ పొందిన వెదరునగరం, ఊట్లపాలెం, డి.రామవరం ఆయాలకు శాలువ కప్పి.. పండ్లు, చీర అందించి ఘనంగా సత్కరించారు. తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుందరి, అరుణలత, బాపనమ్మ, స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌తో సేవలు

వై.రామవరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌తో సేవలు పొందవచ్చని ఎంపీడీవో బాపన్న దొర అన్నారు. శుక్రవారం వై.రామవరంలో మనమిత్ర గవర్నెన్స్‌పై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలను చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. దీంతో ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందవచ్చని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నా, కరెంటు బిల్లు చెల్లించాలన్నా, విమాన, రైలు, బస్సు టికెట్లు పొందాలన్నా, మనమిత్ర వాట్సాప్ మెసేజ్ ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు. సంక్షేమ సహాయకురాలు భాషిత, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

● యార్లగడ్డ సచివాలయాన్ని బాపన్నదొర ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో నిర్వహిస్తున్న విధులు, చేపడుతున్న చర్యలపై పలు సూచనలు చేశారు. అనంతరం హాజరు పట్టికను పరిశీలించారు. విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయుడు, పూర్వ విద్యార్థి చప్పా సత్యనారాయణ మూర్తి దాదాపు రూ పదిహేనువేల విలువ చేసే మైక్‌సెట్‌ను బహుకరించారు. తల్లిదండ్రులు నూకరాజు, సూర్యకాంతం జ్ఞాపకార్థం శనివారం అందజేసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుట్రవాడలో నీటి తొట్టెలు ప్రారంభిస్తున్న సర్పంచి

'ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి'

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని కార్మికులంతా సద్వినియోగం చేసుకోవాలని మారేడుమిల్లి ఎంపీడీవో రవికిశోర్ అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం స్థానిక కొత్తకాలనీలో చేపట్టిన పంట సంజీవిని పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కార్మికులతో మాట్లాడారు. ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిదినాలను పెంచడం జరిగిందన్నారు.

● పాములేరు పంచాయతీ కుట్రవాడలో 'పల్లెపండుగ' కార్యక్రమంలో భాగంగా పశువుల నీటి తొట్టెను సర్పంచి సార్ల రమాదేవితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో మణికుమారి, ఏఈ శ్రీనివాస్, మాజీ సర్పంచి సార్ల మంగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం: ప్రభుత్వ పథకాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఏపీవో రెడ్డిబాబు సూచించారు. ఉపాధి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమంలో మాట్లాడారు. కుందులూరు పంచాయతీలో ఉపాధి పథకంతో ఏర్పాటుచేసిన నీటి తొట్లను, ములకనపల్లి పంచాయతీలో క్యాటిల్ షెడ్లను ప్రారంభించారు. పథకంపై స్థానికులకు అవగాహన కల్పించారు.

(c) eenadu

పల్లెల్లో సంక్రాంతి శోభ

తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బసవన్న తలను నిమురుతున్న ఎంపీ పురందేశ్వరి

కపిలేశ్వరపురంలో సంప్రదాయ వస్త్రధారణలో సందడి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి అందమైన రంగవల్లులు వేసి, భోగి మంటలు వద్ద నృత్యాలు చేశారు. యువతులు రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనగా గంగిరెద్దుల విన్యాసాలు అలరించాయి.

- న్యూస్‌టుడే, బృందం

రంగంపేటలో కోలాట నృత్యం నడుమ హరిదాసు

బొమ్మూరు డైట్‌లో భోగి మంటల దగ్గర విద్యార్థులు

అమృతమూర్తికి అశ్రుతాంజలి

చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు మా స్వగృహం 101, బ్లాక్-ఏ, సిరి గ్రీన్‌జ్యూయల్ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ. ప్ర. 522501. నందు జరుపబడును, కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1935 - 30-12-2025

తెదేపాకు కార్యకర్తలే బలం: చంద్రబాబు

మండపేట, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే బలమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాయవరంలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమం అనంతరం ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలతోనే ఘన విజయం సాధించామన్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో సుపరిపాలన అందిస్తోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మెజార్టీ రావాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా పార్టీ కార్యకర్తల పనితీరు గుర్తించి వారికి పదోన్నతి కల్పిస్తామన్నారు. మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటామన్నారు. కార్యకర్తలు నీతిగా ఉండాలని, వారికి ఉపాధి మార్గాలు చూపిస్తామన్నారు. మండపేట నియోజకవర్గంలో ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పనితీరు బాగుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న చంద్రబాబు, వేదికపై మంత్రి నిమ్మల, ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే వేగుళ్ల

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

వీరుళ్లమ్మ తల్లికి హరిద్రాభిషేకం

కలశాలతో తరలిన భక్తులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి గ్రామ దేవత.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి వీరుళ్లమ్మతల్లి సన్నిధి శుక్రవారం భక్తి సంద్రమైంది. సంక్రాంతి పండగని పురస్కరించుకొని నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం హరిద్రాభిషేకం అత్యంత వైభవంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి 1008 మంది మహిళలు స్వయంగా అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించారు. అంతకు ముందు అనపర్తి ఎర్ర కాలువకు చేరుకొని పవిత్ర గోదావరి జలాలను కలశాలతో సేకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ అమ్మవారి చిత్రపటంతో శోభాయాత్రగా కదిలారు. కలశాలతో ఆలయానికి చేరుకుని గోదావరి జలాల్లో పసుపు కలిపి అమ్మవారిని అభిషేకించారు. మహిళలకు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు.

కలశాలతో ఊరేగింపుగా వీరుళ్లమ్మ ఆలయానికి వెళుతున్న మహిళలు

ఆర్టీసీ బస్సు @ 143 మంది ప్రయాణికులు

చింతూరు, న్యూస్‌టుడే: ఏజెన్సీలో ఘాట్ రోడ్డులో ఏకంగా 143మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఆర్టీసీ బస్సు, టైర్ పంక్చర్ అయి మధ్యలోనే ఆగిపోవటంతో ప్రయాణికులు రాత్రివేళ చలిలో వణుకుతూ నానా అవస్థలు పడ్డారు. పోలవరం జిల్లా చింతూరు మండలం తులసిపాకలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. గోకవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాజమహేంద్రవరంలో మధ్యాహ్నం భద్రాచలం పట్టణానికి బయలుదేరింది. పండగ రద్దీ, ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో రాజమహేంద్రవరం గోకవరం, రంపచోడవరం తదితర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ బస్సు ఎక్కేశారు. కాలుమోపే స్థలం లేకున్నా ప్రత్యామ్నాయం లేకపోవటంతో అందులోనే ప్రయాణించారు. అధిక లోడుతో చింతూరు మండలం తులసిపాక వచ్చేసరికి ముందు టైరు పంక్చర్ అయి ఆగిపోయింది. దీంతో ప్రయాణికులంతా తీవ్ర చలిలో వణుకుతూ రోడ్డుపక్కనే ఉండిపోయారు. కొందరు అటుగా వెళ్లే జీపులు ఎక్కివెళ్లారు. ఓ వ్యక్తి రెండు మూడుసార్లు మూర్ఛతో ఇబ్బంది పడ్డాడు. టైరు మార్చేందుకు బస్సులో పరికరాలు లేక అటుగా వెళ్తున్న వ్యానును ఆపి అందులో సామగ్రి సాయంతో సమస్య పరిష్కరించుకుని తిరిగి భద్రాచలం బయల్దేరారు.

చలిలో ఇబ్బంది పడుతూ వేచిఉన్న విద్యార్థులు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

పేరు మార్పు

నేను అనగా గొడవర్తి అనురాజిత, D/o కేశవరావు, డోర్ నెం. 10-220, బొమ్మల టెంపుల్ వీధి, ఏడిద, మండపేట(మం), ఏడిద-533 234, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. నేను నా పేరును మేకా అనురాజిత (పాత పేరు) నుండి గొడవర్తి అనురాజిత (కొత్త పేరుగా) మార్చుకొనుచున్నాను. ఇకనుంచి నా భవిష్యత్ అవసరాలకై నా పేరును గొడవర్తి అనురాజిత, D/o కేశవరావుగా పిలువవలెను.

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 90523 45356, 79937 66619.

HOUSE FOR SALE

GENERAL

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100ల||ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

GENERAL

పెదపురం-జగ్గంపేట మెయిన్ రోడ్డుపై 1 ఎకరా భూమి, దర ₹1.40 కోటి (ప్రభుత్వ విలువ ₹ 1.20 కోట్లు) ఫోన్: 96204 74470.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర నూతనంగా వేసిన లేఔట్‌లో 100 గజముల సైట్ రూ.4,50,000/- లకే అమ్మకం. Contact Cell: 95153 82999.

GENERAL

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్కును చెక్ చేసుకొండి. ప్రీ రిజిస్ట్రేషన్ పర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545.

AGRICULTURE LANDS

GENERAL

70 సెంట్లు వరి భూమి అమ్మకం. పడ్లమూరు ఊరికి దగ్గర, మట్టి రోడ్ ఫేసింగ్. సామర్లకోట నుండి ప్రత్తిపాడు రోడ్. 42L. సంప్రదించండి: 9849301758.

TO LET

COMMERCIAL

కాకినాడ-కొవ్వాడ to రేపూరు రోడ్, మసీద్ దగ్గరలో 51W x 22L (14 Ft. హైట్) గొడౌన్ అద్దెకు కలదు. Cont: వాట్సాప్- 9959538568, 9666430366.

కాకినాడ సుందరనగర్ SRMT మాల్/ పోలీస్ స్టేషన్ రోడ్‌లో 275sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ షాప్/ ఆఫీస్‌కు అద్దెకు కలదు. Ph: 9642701008

JOBS

Marketing/ Sales సోలార్ ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ కొరకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 82472 55119

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) మరియు ANM, GNM, గైనిక్‌లో అనుభవంగల నర్సులు కావలెను. సంప్ర|| ప్రగతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

కాకినాడ ఇంట్లోఉండి అమ్మాయికి పనులుచేయుటకు క్రైస్తవమహిళ కావలెను. Age 25to30 భోజనం వసతి జీ:15000/- 94403 96004, 94924 33897.

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98480 14512.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/ రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9 am-7 pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో. 81256 09569.

మా ఆఫీస్‌నందు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, ఇన్‌చార్జెస్, క్యాషియర్స్, Male, Female కావలెను. Contact Cell: 96423 75791

కాకినాడ, హోటల్-రెస్టారెంట్‌లో బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

స్టార్‌హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ, రాజమండ్రి బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు. ADM మరియు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 98668 47345.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification:
12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive:
Best in the Industry
Location: Kakinada
12-234/B, Lakhsmi Complex, Dantu Vari Street, Suryaraopet, Kakinada-AP -533001
Murali Krishna
9030411112
Walk in on:
10th, January 2026
between 10am-5pm

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-85 పైసలు

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement
Contact:
8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తూర్పు గోదావరి (రాజమండ్రి): యూనిటీ టివిఎస్, రాజమహేంద్రవరం: 8712650810 | శ్రీ ఎస్‌వీఎస్ టివిఎస్, రాజమహేంద్రవరం: 9281404762 | అమరావతి టివిఎస్, కాకినాడ: 9396677999 | అమరావతి టివిఎస్, రమణయ్యపేట: 9399992299 | అమరావతి టివిఎస్, అమలాపురం: 9133500100 | పద్మిని టివిఎస్, రావులపాలెం: 8712650832 | యూనిటీ టివిఎస్, రామచంద్రపురం: 8919785143 | దేవి టివిఎస్, తాటిపాక: 9985800999 | విరాగ్ టివిఎస్, గొల్లపాలెం: 8919785143 | శ్రీ కళ్యాణి టివిఎస్, మండపేట: 9618468555 | యూనిటీ టివిఎస్, నిడదవోలు: 8712650862 | అమరావతి టివిఎస్, సామర్లకోట: 9399991199 | శ్రీ లలితా టివిఎస్, పిఠాపురం: 9848544779 | శ్రీ దేవి టివిఎస్, ప్రత్తిపాడు : 9966547286 | శ్రీధర్ టివిఎస్, జగ్గంపేట: 9573620902 | శ్రీ అరవింద టివిఎస్, పెద్దాపురం : 9491768783 | శ్రీ లక్ష్మీ నరసింహ టివిఎస్, కోరుకొండ: 9652924555 | అమరావతి టివిఎస్, సుంకరపాలెం: 8186911116 | శ్రీ సత్య భవానీ టివిఎస్, అన్నవరం: 9885865527 | కీర్తన టివిఎస్, తుని: 7013681114 | మారుతీ టివిఎస్, దేవరపల్లి: 9666991111.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ/శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

రంగవల్లులు.. హరివిల్లులు

ఒంగోలు నగరంలోని పోలీసు కవాతు మైదానంలో శుక్రవారం సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు, చిన్నారుల కోసం పతంగులు, డ్రాయింగ్ పోటీలు, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు

మెరుగైన సేవలకు రెవెన్యూ వ్యవస్థలో

సంస్కరణలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలందించేందుకే రెవెన్యూ వ్యవస్థలో ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం ప్రకాశం, మార్కాపురం జిల్లాల రెవెన్యూశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జేసీ వద్ద ఉన్న అధికారాలను ఆర్డీవో, తహసీల్దార్లకు బదలాయించినట్లు తెలిపారు. భూముల మ్యుటేషన్, ఆన్‌లైన్, సర్వే వంటి విషయాల్లో ప్రతి మండల పనితీరును క్షుణ్ణంగా సమీక్షించనున్నట్లు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులపై ఉందన్నారు. 22(ఏ) భూముల జాబితాలో చేర్పులు, తొలగింపులకు ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు పాటించాలన్నారు. సమావేశంలో జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, కందుకూరు ఉపకలెక్టర్ హిమవంశీ, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌ఛార్జి ఉపకలెక్టర్ శివ రామిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, పక్కన జేసీ గోపాలకృష్ణ, ఉపకలెక్టర్ హిమవంశీ

కందుల కొనుగోలుకు కసరత్తు!

- మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కేంద్రాల ఏర్పాటు
- తొలి విడతలో 12 వేల టన్నుల సేకరణ

కంది పంట ఈనెలాఖరు నుంచి రైతుల చేతికందనుంది. దిగుబడులొచ్చిన వెంటనే దళారుల మాయజాలంతో ధరలు అమాంతం పతనమవుతున్నాయి. రైతులకు కష్టాలు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కందులు కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే రైతుల నమోదు ప్రక్రియ ప్రారంభించింది. –ఈనాడు, ఒంగోలు



◗ వర్షాధారంగా పంటలు పండే జిల్లాలో కందులు అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్నాయి. గతేడాది ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ. 7,650 ఉండగా, బయట మార్కెట్‌లో మాత్రం వ్యాపారులు రూ.6,600 చొప్పున కొనుగోలు చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా గతేడాది 26 వేల మెట్రిక్ టన్నుల కందులను రైతుల నుంచి సేకరించింది. ఈ ఏడాది ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ మార్క్‌ఫెడ్, వ్యవసాయశాఖ, సహకారసంఘాల అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 13న మరోసారి సమావేశం నిర్వహించి ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. కందుల సేకరణ విషయమై రైతు సేవా కేంద్రాల్లో రైతులు తమ వివరాలు నమోదు చేయిస్తున్నారు. ఇప్పటివరకు 600 మంది వరకు రైతులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ ఏడాది తొలి విడతలో 12 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతులు వచ్చాయి.

రూ.8 వేలు మద్దతు ధర

జిల్లాలోని సహకార సంఘాల్లో 40 నుంచి 45 కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఒక్కో రైతు నుంచి రోజుకు 40 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయనున్నారు. తేమ శాతం 12 శాతం ఉంటే ప్రభుత్వం పెంచిన మద్దతు ధర ప్రకారం క్వింటాకు రూ.8,000 ఇవ్వనున్నారు. ఈ మేరకు సొసైటీల్లో తేమ శాతం తూచే యంత్రాలు, జల్లెడలు, బయోమెట్రిక్ పరికరాలు సిద్ధం చేస్తున్నారు. రైతుల ఖాతాలోనే నేరుగా నగదు జమ చేయనున్నారు.

సీఎం యాప్‌లో నమోదు

ఈ-క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేయించుకున్న కంది రైతులు తన పంటను విక్రయించుకునేందుకు ముఖ్యమంత్రి యాప్‌లో వివరాలు పేర్కొనాలి. ఈ వివరాలు నేరుగా చేసుకోవచ్చు లేదా రైతు సేవా కేంద్రానికి వెళితే అక్కడ నమోదు చేస్తారు. వారు తేదీ కేటాయించి రైతు సెల్ నంబరుకు సందేశం పంపిస్తారు. ఆ తేదీలో సరకు తీసుకుని వెళితే పంట కొనుగోలు చేస్తారు. కంది రైతు తన పంటను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి హరికృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



విజయ షుగర్ హాస్పిటల్ అధినేత భారతజ్యోతి మరియు మదర్‌థెరిస్సా అవార్డు గ్రహీత డా॥ మలినేని శ్రీనివాసరావు గారు తేది: 08-01-2026 గురువారం స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త.. హృదయాలతో

కీ॥శే॥ డా॥ మలినేని శ్రీనివాసరావు గారు
MBBS
జననం : 21-9-1946
మరణం: 08-01-2026

ఇట్లు మీ..
కుటుంబసభ్యులు
ఒంగోలు

తేది: 10-01-2026 శనివారం మధ్యాహ్నం ఒంగోలు ఆర్.టి.సి బస్టాండ్ వెనుక గల మహాప్రస్థానం నందు అంత్యక్రియలు జరుగును. కావున తెలియపరచడమైనది.

సంక్రాంతి పండగకు ప్రత్యేక బస్సు సర్వీసులు

మార్కాపురం, అంజయ్యరోడ్డు(ఒంగోలు), న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రకాశం, మార్కాపురం జిల్లాల పరిధిలోని అన్ని ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి ఆర్ఎం సత్యనారాయణ తెలిపారు. మార్కాపురం ఆర్టీసీ డిపోలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. సాధారణ ఛార్జీలతోనే బస్సులు నడపనున్నామని, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 350 బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌కు 100, బెంగళూరుకు 25, చెన్నైకు 25, విజయవాడకు 150 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ నెల 10 నుంచి 13 వరకు, తిరిగి 16 నుంచి 18వ తేదీ వరకు ప్రత్యేక బస్సు సర్వీసులుంటాయన్నారు

టెట్ ఫలితాల విడుదల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు నిర్వహించిన అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. గతేడాది డిసెంబరు 10 నుంచి 21వ తేదీ వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 8 కేంద్రాల్లో పరీక్షలు జరగ్గా 11 వేల మంది పరీక్ష రాశారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది ఫలితాలు విడుదల చేశారు. జిల్లాలో 39.27 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

సొంతింటి కల సాకారం!

◗ జిల్లాలో 33,238 మంది అర్హుల గుర్తింపు

2029లోపు పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయి. ఇందులో భాగంగా ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద ఇళ్ల మంజూరు నిమిత్తం గృహనిర్మాణశాఖ అధికారులు గతంలోనే సర్వే చేపట్టి లబ్ధిదారులను గుర్తించారు. అవగాహన లేక కొంత మంది వినియోగించుకోలేదు. దీన్ని గుర్తించిన అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్రంతో మాట్లాడి మరో అవకాశం కల్పించారు. ఈ మేరకు గత రెండు నెలలగా జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గాల పరిధిలో నిర్వహించిన డిమాండు సర్వేలో 33,238 అర్హులను గుర్తించారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్

మేదరమెట్లలో గృహనిర్మాణ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి శ్రీనివాస ప్రసాద్

ప్రత్యేక యాప్‌లో వివరాలు

జిల్లా గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో 2024, నవంబరు నుంచి 2025, జులై వరకు పీఎంఏవై-2.0 కింద ఇళ్ల మంజూరు నిమిత్తం క్షేత్రస్థాయిలో ఏఈ, డీఈ, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు సర్వే నిర్వహించి వారి పూర్తి వివరాలను యాప్‌లో నమోదు చేశారు. సొంత నివాస స్థలం లేదా ఇంటి పట్టా కలిగి ఉండి ఇల్లు లేని పేదలు మిగిలి ఉండడంతో మరోసారి వారి పూర్తి వివరాలు సేకరించారు. గృహానికి దరఖాస్తు చేసుకున్న మహిళలు ప్రస్తుతం ఉంటున్న నివాసం, కొత్తగా నిర్మించుకోనున్న స్థలం వద్ద ఉన్న ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేశారు. పీఎంఏవై అర్బన్-2.0 కింద పక్కాగృహం మంజూరైన లబ్ధిదారులకు రూ.2.50 లక్షలు, పీఎంఏవై-2.0 గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.80 లక్షలు అందించనున్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఉన్నవారికి సైతం యూనిట్ విలువ రూ.2.50 లక్షలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దానికి అనుగుణంగా సర్వే యాప్‌లో నమోదు చేశారు. ఇప్పటికే అర్హులైన వారి నుంచి తెల్ల రేషన్ కార్డుతోపాటు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, భార్యాభర్తల ఆధార్ జెరాక్స్‌లను సేకరించారు. ఇక విడతల వారీగా లబ్ధిదారులకు పక్కాగృహాలు మంజూరు కానున్నాయి.

నియోజకవర్గాల వారీగా అర్హులు

నియోజకవర్గం	అర్హులు
కొండపి	7,354
దర్శి	3,975
ఎస్ఎన్‌పాడు	4,214
ఒంగోలు	1,986
కందుకూరు	9,569
అద్దంకి	6,140

TRIUMPH
FOR THE RIDE

NOW HIRING
For its showroom at Ongole

SALES
Branch Manager (1)
Experience in high-end motorcycle business
Showroom Executive (2)
Experience in high-end motorcycle business
Marketing Executives (2)
Exp. in automobiles with good communication skills
Front Office Executive-F (1)
Graduate with fluency in English

SERVICE
Works Manager (1)
Diploma/BTech with automobile Experience
Service Advisor (1)
Diploma, min. 2 years exp. in Automobile Industry.
Spares Incharge (1)
Diploma/BTech with automobile Experience
Technicians (2) & Helpers (2)
Minimum experience in relevant field.
Cashier (1)
Minimum experience in relevant field.

WALK-IN INTERVIEW on 11th January 2026
Send your resume to ceo.bajajvizag@varungroup.com
TRIUMPH ONGOLE
for details call : ✆ 73375 72424, 73375 42424

VISIT OUR EXCLUSIVE STORES NOW!
Ongole: 7799984209 | Giddaluru: 9908177396
For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

ఏసీబీ కాలువ వంతెన శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పక్కన నాయకులు, అధికారులు

గుంతల్లేని రహదారులే లక్ష్యం

బల్లికురవ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గుంతల్లేని నాణ్యమైన రహదారులు నిర్మించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. బల్లికురవ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ఆయన రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఏసీబీ బ్రాంచ్ కాలువపై రూ.2 కోట్లతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. అద్దంకి-సంతమాగులూరు రహదారి నిర్మాణ పనులకు శిలాఫలాకం ఆవిష్కరించారు. అనంతరం గుంటుపల్లిలోని మండల ప్రాథమిక వైద్యశాల అదనపు భవనంతోపాటు కేజీబీవీ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. కొత్తపాలెంలో సీసీ రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్లికురవ కూడలిలోని నందమూరి తారక రామారావు, గొట్టిపాటి హనుమంతరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 248 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోవిందరావు, హనుమంతరావు, రమేష్, నరేంద్ర, వెంకటరావు, శ్రావణి, పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు పీవీఆర్ పాఠశాల ముస్తాబు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని పీవీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబైంది. శని, ఆది వారాల్లో నిర్వహించే కార్యక్రమాలకు పూర్వ, ప్రస్తుత విద్యార్థులతోపాటు ప్రజాప్రతినిధులను ఆహ్వానించారు. తొలిరోజు కార్యక్రమాలకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మేయర్ గంగాడ సుజాత తదితరులు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. రెండోరోజు కార్యక్రమంలో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

ప్రకాశం జిల్లా: విష్ణుప్రియ టివిఎస్, ఒంగోలు: 7799121619 | ఎలైట్ టివిఎస్, ఒంగోలు: 7095559009 | పవిత్ర సాయి టివిఎస్, మార్కపూర్: 9440355913 | శ్రీ సాయి శ్రీనివాస టివిఎస్, గిద్దలూరు: 9394893246 | సుస్మిత టివిఎస్, మేదరమెట్ల: 9632301264 | రాణి టివిఎస్, సింగరాయకొండ: 8341785467 | జెఆర్ఆర్ టివిఎస్, కంభం: 7330996544 | తిరుమల సాయి టివిఎస్, దోర్నాల: 9010800500 | శ్రీ బాలాజీ టివిఎస్. పామూరు 9966643264 | వాసవి టివిఎస్, కనిగిరి: 9059723608 | సుగుణ టి.ఎస్, దర్శి 95336225588 | శ్రీ వారాహి టివిఎస్, కందుకూరు: 9010402532 | బాపట్ల జిల్లా: విష్ణు ప్రియ టివిఎస్, చీరాల: 6281023626 | శివ ప్రియ ఆటోమోటివ్స్, అద్దంకి: 9985130799 | గాయత్రి మోటార్స్, ఇంకొల్లు 9573272099 | ఎ & ఎ ఆటోమోటివ్స్, మార్టూరు: 9704663217 | సయ్యద్ మోటార్స్ బాపట్ల: 9701309789 | పవన్ ఆటోమోటివ్స్, రేపల్లె: 9885709107 | విజయ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, చెరుకుపల్లి: 9346128595 | పవన్ మోటార్స్, కొల్లూరు: 9866709107.

(c) eenadu

నైతికత.. సాధిస్తేనే సార్థకత!

న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నైతిక విలువలు, పర్యావరణం సబ్జెక్టులకు సంబంధించి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ఉత్తీర్ణత సాధిస్తేనే మిగతా పరీక్షలకు అర్హత సాధిస్తారు. ఇప్పటి వరకు పాసు మార్కులు తెచ్చుకొని మమా అనిపించే పరిస్థితి కొనసాగేది. భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నతికి ఉపయోగపడే వీటిని కట్టుదిట్టంగా నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయ్యాయి.

సామాజిక బాధ్యత పెంపే లక్ష్యం..

విద్యార్థుల్లో లోపిస్తున్న నైతిక విలువలు, మానవత్వం, పెద్దలపై గౌరవ మర్యాదలతో పాటు, సామాజిక బాధ్యతలను పెంపొందించడమే ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం. విద్యార్థులకు ఫిబ్రవరి నెలాఖరున ప్రధాన పరీక్షలు జరగనున్నాయి. అంతకంటే ముందుగా సంక్రాంతి సెలవుల అనంతరం నైతిక విలువలపై పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంటర్ తర్వాత పై చదువులకు వెళ్లాల్సిన విద్యార్థులు వీటిలో ఫెయిల్ అయినట్లయితే నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఎన్ని దఫాలైనా ఇవి రాసి ఉత్తీర్ణత సాధిస్తేనే మిగిలిన వాటికి ఉపయోగం.

మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు

వందలో ప్రాక్టికల్స్‌కు 40 మార్కులు..

ఒక్కో వంద మార్కులకు ఉండే వీటిలో థియరీలో నాలుగు ప్రశ్నల్లో ఒక్కొక్క ప్రశ్నకు 15 మార్కుల చొప్పున 60 మార్కులు, ప్రాక్టికల్‌కు 40 మార్కులు ఉంటాయని జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి ఆంజనేయులు తెలిపారు. పరిసరాల శుభ్రత, ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై ఫొటోలతో రూపొందించే చిన్న ప్రాజెక్టులను ప్రాక్టికల్స్ కింద పరిగణించి మార్కులు వేస్తారని తెలిపారు.

22,272 మంది విద్యార్థులు..

ఈ నెల 21న నైతిక విలువలు, 23న పర్యావరణం సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వీటిని చేపడతారు. జిల్లాలో 185 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోని ప్రథమ సంవత్సరం విద్యార్థులు 22,272 మంది ఉన్నారు. వీరంతా తప్పనిసరిగా వీటిని రాయాల్సి ఉంటుంది. పండగ సెలవుల తరువాత వచ్చే వీటిని మరచిపోయే అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటికే విద్యార్థులను అప్రమత్తం చేశారు. పబ్లిక్ పరీక్షలు అయినప్పటికీ వీటిని ఆయా కళాశాలల అధ్యాపకుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తారు.

రావినూతలలో క్రికెట్ సంక్రాంతి

❖ తొలిరోజు హోరాహోరీగా పోటీలు

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: రావినూతల ఆర్ఎస్‌సీఏ స్టేడియంలో శుక్రవారం 32వ సంక్రాంతి కప్ పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు విజయవాడ, గుంటూరు జట్లు విజయం సాధించాయి. ఉదయం యాస్పైర్ లెవెన్ హైదరాబాద్ - ఏసీసీ లెవెన్ విజయవాడ జట్ల మధ్య మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన విజయవాడ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 190 పరుగులు చేసింది. ఈ జట్టులో ఆదిల్ బేగ్ 30 బంతుల్లో 53 పరుగులు, అనంత్ 22 బంతుల్లో 50 పరుగులు చేసి రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 14.2 ఓవర్లలో 112 పరుగులకు ఆలౌట్ అయ్యి పరాజయం పాలైంది.

❖ శుక్రవారం మధ్యాహ్నం జీడీసీఏ లెవెన్ గుంటూరు- క్లాసిక్ లెవెన్ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుంటూరు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు హోరాహోరీగా పోరాడింది. 15 ఓవర్లలో 135 పరుగులు చేసి ఓటమి చెందింది. మ్యాచ్‌లకు అంపైర్లుగా అక్కులన్న, రాజు, స్కోరర్‌గా దినేష్‌రెడ్డి వ్యవహరించారు.

తలపడుతున్న విజయవాడ-హైదరాబాద్ జట్లు

నేటి మ్యాచ్‌ల వివరాలు..

శనివారం ఉదయం స్పార్టాన్ వారియర్స్ తిరుపతి - సౌత్ జోన్ సీసీ చెన్నై జట్ల మధ్య, మధ్యాహ్నం ఎంఆర్‌సీసీ చెన్నై- ఒకేషనల్ సీసీ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

దరఖాస్తులు సమర్పించేందుకు తరలివచ్చిన మహిళా అభ్యర్థులు

కేజీబీవీ పోస్టులకు పోటెత్తిన దరఖాస్తులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను పొరుగుసేవల పద్ధతిలో భర్తీ చేయడానికి ఇచ్చిన ప్రకటనకు విశేష స్పందన వచ్చింది. కేవలం మహిళా అభ్యర్థులతోనే పోస్టులు భర్తీ చేయనున్నారు. మొత్తం 104 పోస్టులకు శుక్రవారం సాయంత్రానికి 2 వేలకు పైగా దరఖాస్తులందాయి. ఈ నెల 11వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ రెండు రోజులు సెలవులు రావడంతో శుక్రవారం ఎక్కువ మంది తరలి వచ్చారు. దీంతో సమగ్ర శిక్ష కార్యాలయం వద్ద తీవ్ర రద్దీ నెలకొంది.

కలెక్టర్ రాజాబాబును సత్కరిస్తున్న ఏపీఆర్ఎస్ఏ నాయకులు

కలెక్టర్, జేసీ, ఆర్డీవోలకు సన్మానం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా తొలి కలెక్టర్‌గా నియమితులైన ప్రకాశం కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న (ఇన్‌ఛార్జి, అద్దంకి), మార్కాపురం ఉపకలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డిని ఏపీఆర్ఎస్ఏ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు పిన్నిక మధుసూదనరావు, కార్యదర్శి వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, మార్కాపురం డివిజన్ నాయకులు కిరణ్, ఖలీల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మారిటైం బోర్డ్ ఛైర్మన్ సత్య, పక్కన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, తదితరులు

మంగళగిరిలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తాం

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (ఆర్ఎస్‌సీఏ) ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే సంక్రాంతి క్రికెట్ కప్..రాష్ట్ర ముఖచిత్రంలో రావినూతలకు శాశ్వతస్థానం కల్పిస్తోందని రాష్ట్ర మారిటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. కొరిశపాడు మండలం రావినూతలలో శుక్రవారం 32వ సంక్రాంతి కప్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ రావినూతలలో క్రికెట్ పోటీలను అంతర్రాష్ట్రస్థాయిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. త్వరలో మంగళగిరిలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్టేడియం అభివృద్ధికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాటుపడ్డారన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. స్టేడియం ఏర్పాటు వెనుక ఆర్ఎస్‌సీఏ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు, సభ్యుల కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పట్టాభి, సత్య కొద్దిసేపు బ్యాటింగ్ చేశారు. కార్యక్రమానికి ఆర్ఎస్‌సీఏ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. డీఎల్‌డీవో సువార్తమ్మ, భారత బ్యాడ్మింటన్ సమాఖ్య మాజీ కార్యదర్శి కరణం చెంచు పున్నయ్య చౌదరి, సింథటైట్ పరిశ్రమ జీఎం అమరనేని ఆంజనేయులు, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఆర్ఎస్‌సీఏ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యాలయాలకు సంక్రాంతి సెలవులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలకు ప్రభుత్వం శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించింది. సెలవు రోజుల్లో ఎవరూ తరగతులు నిర్వహించ వద్దని ఆదేశించారు. పదోతరగతి విద్యార్థులు ఇళ్ల వద్దనే వంద రోజుల ప్రణాళికను అనుసరించి చదువుకోవాలని సూచించారు. సబ్జెక్టు టీచర్లు పదో తరగతి విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడి ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్, జిల్లా నోడల్ అధికారి ఏవీ సుబ్బారెడ్డి హెచ్ఎంలు, ఎంఈవోలకు ఆదేశాలిచ్చారు. సెలవుల్లో తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 19న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి.

11 మంది సీనియర్ సహాయకులకు ఉద్యోగోన్నతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 11 మంది సీనియర్ సహాయకులకు సీనియారిటీ ప్రాతిపదికన పరిపాలనాధికారులు (ఏవో)గా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు జడ్పీ సీఈవో చిరంజీవి ఉత్తర్వులు జారీ చేశారు. సదరు నియామక ఉత్తర్వులను స్థానిక దక్షిణ బైపాస్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉప సీఈవో బాలమ్మ, ఏవో చల్లా శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB, PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Domala, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Badvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026 4.00 PM, Bid Submission Closing Date & Time: 27.01.2026, 4.00 PM. Further details: Ph. No. 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada

మార్కెట్ ఫీజు వసూలుకు విజిలెన్స్ బృందాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యాలను మార్చిలోగా పూర్తిచేయాలని మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల మార్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి వరలక్ష్మి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆర్జేడీ మాట్లాడుతూ.. మార్కెట్ ఫీజు వసూలుకు సిబ్బందితోపాటు, విజిలెన్స్ బృందాలను నియమించామన్నారు. చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ ఉత్పత్తుల రవాణాపై ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో ఏ పంట ఎంత సాగైంది, ఎంత ఉత్పత్తి వస్తుంది, ఇప్పటి వరకు ఎంత విక్రయం జరిగిందనే వివరాలు సేకరించాలన్నారు. కందుకూరు, కొండపి, మద్దిపాడు, మార్కాపురం, పొదిలి కమిటీల్లో ఫీజు వసూలు 50 శాతం లోపు ఉండటంతో వారిని వివరణ కోరారు. రానున్న మూడు నెలల్లో లక్ష్యం చేరుకోవాలన్నారు. రైతు బజార్లలో ధరలు పరిశీలించి ఏదైనా కూరగాయలు, నిత్యావసర వస్తువులను అధికధరలకు విక్రయిస్తుంటే ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి విక్రయించడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ పాల్గొన్నారు. మార్కెటింగ్ శాఖ డీఈ పవన్‌కుమార్‌కు ఈఈగా ఉద్యోగోన్నతి కల్పించి కడపకు బదిలీ చేసిన సందర్భంగా ఆయనను ఆర్జేడీ సత్కరించారు.

మూడు జిల్లాల మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమావేశమైన ఆర్జేడీ శ్రీనివాసరావు

బంగారు బాల్యాన్ని చిదిమేయొద్దు

మద్దిపాడు, న్యూస్‌టుడే: చిన్నతనంలోనే పెళ్లి చేసి బాలికల బంగారు బాల్యాన్ని చిదిమేయొద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సూచించారు. శుక్రవారం మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలను లైంగికంగా వేధింపులకు గురిచేసినా, బాల్య వివాహాలు చేసినా, సహకరించినా జైలు పాలవుతారని హెచ్చరించారు. ఎవరికైనా బాల్య వివాహం జరుగుతుంటే పోలీసులకు సమాచారమిచ్చి నిలుపుదల చేయాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాలను నిర్మూలిస్తామని మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ అధికారి రత్నప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, కళాశాల అధ్యాపకులు కృష్ణారావు, సాగర్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడిన సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్, అధ్యాపకులు, ఐసీడీఎస్ సిబ్బంది

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 159, రిటైల్ లైవ్ - 186, చికెన్ విత్ స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్- 307

విధుల్లో నిర్లక్ష్యం తగదు

ఒంగోలు గ్రామీణం: విధుల పట్ల నిర్లక్ష్యం తగదని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక దక్షిణ బైపాస్‌లోని పాత జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని గ్రామ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మండల కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అడిగిన ఏ సమాచారమైనా క్షేత్రస్థాయి నుంచి వెంటనే అందించాలని ఆదేశించారు. ఇంటి పన్నుల వివరాలను స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు కచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఇంటి అసెస్‌మెంట్లకు ఆధార్, చరవాణి నంబరు అనుసంధానంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనల మేర చేసిన పనులకు మాత్రమే బిల్లులు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎల్‌పీవో బి.సుబ్బారావు, సహాయ ఆడిట్ అధికారి కె.రమేష్‌బాబు, డీపీఆర్సీ జిల్లా సమన్వయకర్త మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు

సీఎస్ఆర్ నిధులతో సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అరామ్కో కంపెనీ 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సౌర విద్యుదుత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. శుక్రవారం కొత్తపట్నంలోని పీహెచ్‌సీలో టైడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అరామ్కో కంపెనీ వారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను ఆ కంపెనీ, స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీహెచ్‌సీల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మందుల నిల్వ గదులకు అనుసంధానం చేయడం వల్ల పాడవకుండా రోగులకు సకాలంలో వినియోగించేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వరరావు, మండల వైద్యాధికారిణి శ్రావ్య, డాక్టర్ మహేష్, అరామ్కో కంపెనీ ప్రతినిధులు సవ్యసాచి, రీతువర్మ, టైడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌర విద్యుదుత్పత్తి ప్లాంటు ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజాబాబు

చెల్లని చెక్కుల కేసుల్లో నిందితులకు జైలు, జరిమానా

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాకీలు చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కులు చెల్లని కేసుల్లో నిందితులకు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు శుక్రవారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. కందుకూరుకు చెందిన నిందితుడు కె.పున్నారావు ఒంగోలుకు చెందిన ఎం.శ్రీనివాస శ్రవణ్‌కుమార్ వద్ద రూ.11,65,000 అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం రూ.14 లక్షలకు చెక్కు ఇచ్చారు. అది చెల్లకపోవటంతో శ్రవణ్‌కుమార్ లాయరు నోటీసు పంపారు. ఆయన నుంచి సరైన స్పందన లేకపోవటంతో కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన న్యాయమూర్తి నిందితునిపై నేరం రుజువైనందున రెండేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారు. రూ.23,40,000లు ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు. ❖ మద్దిపాడు మండలం లింగంగుంటకు చెందిన ఎం.శ్రీకాంత్ ఒంగోలుకు చెందిన బి.జ్యోతి వద్ద రూ.3 లక్షలు అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం రూ.4,50,000లకు చెక్కు ఇచ్చారు. అది చెల్లలేకపోవడంతో ఇచ్చిన నోటీసుకు సరిగా స్పందించలేదు. దీంతో ఆమె శ్రీకాంత్‌పై కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువైనందున ఏడాది జైలు శిక్ష, రూ. 10 వేలు జరిమానా విధించారు. రూ.3,90,000లు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ❖ ఒంగోలుకు చెందిన కె.నారాయణప్ప హరీష్‌కుమార్ వద్ద ఒంగోలుకే చెందిన వై.నాగేశ్వరరావు రూ.లక్ష అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన రూ. లక్ష చెక్కు చెల్లలేదు. ఈ విషయాన్ని లాయరు నోటీసు ద్వారా తెలిపినప్పటికీ నిందితుడి నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున ఏడాది జైలుశిక్ష విధించారు. రూ. 2 లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ.1,90,000 ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

నేడు, రేపు యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 51వ కౌన్సిల్ సమావేశాలు శని, ఆదివారాల్లో గుంటూరు ఏసీ కాలేజీలో జరుగుతాయని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, అబ్దుల్‌హై తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి యూనియన్ బాధ్యులు, కార్యకర్తలు, మహిళా ఉపాధ్యాయులు సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

జేవీవీ ఆధ్వర్యంలో 'వక్త'

ఒంగోలు నగరం: విద్యార్థులకు విద్యా బుద్ధులతోపాటు, చక్కగా మాట్లాడం నేర్పించడం కోసం జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వక్త అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వక్త అంటే బాగా మాట్లాడగలిగేవాడన్నారు. విద్యార్థులకు తక్కువ సమయంలో సులువుగా స్పష్టంగా విషయాన్ని చెప్పగలిగేలా తీర్చిదిద్దడం ఈ పోటీల లక్ష్యమన్నారు. పాఠశాల, కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లా మధు, కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు చిన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎవరు ఆదేశించారని..!

❖ మద్యం ధరలు పెంచేసిన వ్యాపారులు

ఒంగోలు నేరవిభాగం: రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచుతుందనే ప్రచారం మందుబాబుల జేబులకు చిల్లు పెడుతోంది. ఈ ప్రచారం బయటకు రాగానే జిల్లాలో మద్యం వ్యాపారులు ఒక్క సారిగా ధరలు పెంచేశారు. క్వార్టర్‌కు రూ.10, ఆ పైన సీసా పరిమాణాన్ని బట్టి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అధికార ప్రకటన విడుదల కానప్పటికీ మద్యం దుకాణాదారులు ధరలు పెంచి విక్రయాలు చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ అంశంపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగంను వివరణ కోరగా మద్యం ధరల ప్రతిపాదన ఉందని, ప్రభుత్వం నుంచి జీవో మాత్రం విడుదల కాలేదని చెప్పారు. ధరలు పెంచి విక్రయిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకుండానే ఎక్కువ ధరలకు విక్రయించే దుకాణాదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అమెరికాలో తెలుగు యువకుడి అదృశ్యం ?

ఈనాడు, ఒంగోలు : అమెరికాలో ఉన్నత చదువులకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైనట్లు సామాజిక మాధ్యమాల్లో వార్త హల్‌చల్ చేస్తోంది. అద్దంకి సమీప ప్రాంతానికి చెందిన **హరి కరసాని** (24) టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో ఉంటున్నాడు. మాస్టర్స్ చదువు ముగించుకుని అక్కడ ఉద్యోగ వేటలో ఉన్నాడు. గత నెల 22న హ్యూస్టన్ నుంచి అలస్కా రాష్ట్రంలోని డెనాలికి విహారయాత్రకు వెళ్లి.. అక్కడి నుంచే గత నెల 30న చివరిసారిగా తల్లిదండ్రులు, స్నేహితులతో మాట్లాడినట్లు తెలుస్తోంది. మరుసటి రోజు తాను ఉంటున్న హోటల్ ఖాళీ చేసినట్లు సమాచారం. అనంతరం చరవాణి స్విచ్ ఆఫ్ అయ్యింది. ఆ ప్రాంతంలో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటం..సమాచార వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఆచూకీ తెలియలేదు. అమెరికాలోని తెలుగు వారు ఆయన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

కాకి లెక్కలతో మభ్య పెట్టొద్దు

రావినూతల (మేదరమెట్ల): చెత్త రహిత గ్రామాలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. అందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. రావినూతలలో నిర్వహించిన 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీలు' కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. మొదట గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త ఏ విధంగా సేకరిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వారు అందించిన వివరాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ కాకిలెక్కలతో ప్రభుత్వాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేయవద్దని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం మాట్లాడుతూ.. చెత్త సేకరణలో భాగంగా రావినూతలకు రూ.20 లక్షల విలువ చేసే యంత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 311 పుష్‌కార్ట్స్, 982 ట్రైసైకిళ్లు, 13 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు, 8 విద్యుత్తు వాహనాలు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో స్వర్ణరథం పేరుతో చెత్తను కొనుగోలు చేసే వాహనం గ్రామాల్లో తిరుగుతుందన్నారు. సంక్రాంతి సమయానికి గ్రామాన్ని సుందర గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో సువార్తమ్మ, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఏపీవో గాయత్రి లక్ష్మి, ఏపీఎం మాణిక్యరావు కారుసాల నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అధికారులను ప్రశ్నిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

యూరియా అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: యూరియాను ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జేడీఏ ఎస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. శుక్రవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లాలోని ఎరువుల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీ ధరలకే విక్రయించి రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. యూరియా ఇవ్వాలంటే ఇతర ఎరువులు కొనాలనే నిబంధన పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి దుకాణదారుడు స్టాక్ బోర్డులో నిల్వల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారులు, హోల్‌సేల్, రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

వ్యాపారులతో సమావేశమైన జేడీఏ శ్రీనివాసరావు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

EDUCATION

DISTANCE EDUCATION
B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

REAL ESTATE

పొదిలి మున్సిపాలిటి పరిధిలో 25 సెంట్లలో 100 ఎర్రచందనం మొక్కలతో మా ఫామ్‌ల్యాండ్ మిమ్మల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. సంప్ర: 99088 22077.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు సెంట్. 9052345356, 7993766619.

PLOT FOR SALE

గుంటూరు To హైదరాబాద్ నేషనల్ హైవే ఫేసింగ్ బెల్లంకొండ Xరోడ్డుకి అతి సమీపంలో 11సెంట్ల కమర్షియల్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96767 70584

ఒంగోలు గుంటూరుహైవే ఫేసింగ్ 24 గ|| ప్లాటు. గది:1,50,000/- నెల్లూరు రోడ్ సూరారెడ్డిపాలెం. గది 45,000/- అప్రూవల్ వెంచర్ స్పాట్.రి ✆99598 62819.

ఫోర్త్ సిటీ, @శ్రీశైలం హైవే & సాగర్ హైవే ఓపెన్ ప్లాట్స్ & పామ్ ల్యాండ్ ఆల్ డెవలప్‌మెంట్స్ కంప్లీట్మెంట్ కంపెనీ సేల్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ కాల్ 9390261598

TO LET

COMMERCIAL

ఒంగోలు EKB ప్రక్కన ZUDIO షోరూమ్ ఎదురు 2000 SFT బిల్డింగులో 2nd ఫ్లోర్ కమర్షియల్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 97409 03676.

JOBS

సుమన్ T.Vలో పనిచేయుటకు లింగసముద్రం, పలేటివారిపాలెం, కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, J.పంగులూరు, అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, కొరిశపాడు, ఒంగోలు, కొత్తపట్నం మండలాలకు రిపోర్టర్స్ కావలెను. ✆ 90590 20707

ప్రముఖ Intl. క్లస్టర్ పార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

SHO లో పనిచేయుటకు MLT/ DMLT/ B.Sc. MLT/ ANM/ GNM/B.Sc. Nursing/ B.Sc. Nutrition చేసిన వారు కావలెను. శాలరీ 8-10 వేలు. 8 గంటల డ్యూటీ. సంప్ర: SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848391212.

వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు గార్డెనింగ్ వర్క్ తెలిసిన తోటమాలి మరియు మిల్క్‌బాయ్స్ కావలెను. టెన్త్ లేదా ఇంటర్ పాస్ లేక ఫెయిల్. జీతం నెలకు 15000 మరియు భోజనం వసతి కల్పించబడును. Cont:9701557906, 9440981322.

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతోపాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Cherala
14-161, Ground Floor, Beside Khaja, Subramanyam Library, Chirala Prakasam, Andhra Pradesh - 523155
Vasudeva Reddy 9177041404
Location: Ongole
Dno.8, Gupthas Square, 3rd Floor, 60 Feet Road, Beside Satyam Theater, Ongole, Prakasam Dist, AP - 523001
Rakindhi Ravibabu 9010184144
Walk in on: 10th, January 2026 between 10am-5pm

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కందుకూరు

• కందుకూరు • కొండపి

ఆలకూరపాడులో..

కందుకూరులో..

సంక్రాంతి సంబరం.. అంబరం!

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయుడు రాంబాబు అన్నారు. మండలంలోని పాతసింగరాయకొండ పరిధిలోని గవదగట్లవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం గాలి పటాలు ఎగురవేశారు.

కె.ఉప్పలపాడు పాఠశాలలో భోగి మంట

◗ కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. గాలి పటాలు ఎగురవేసి కేరింతలు కొట్టారు. నృత్యాలతో అలరించారు. భోగి మంటలు వేసి సంబరాలు చేశారు. ◗ గుడ్లూరు: మండలంలోని పలు పాఠశాలల్లో రంగవల్లుల పోటీలు నిర్వహించి.. సంక్రాంతి పండగ విశిష్టతను వివరించారు.

గుడ్లూరులో..

◗ వలేటివారిపాలెం: సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబే పండగ సంక్రాంతి అని ఎంపీడీవో శంకరరావు పేర్కొన్నారు. మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల, నలదలపూరు ఉన్నత పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

◗ కొండపి గ్రామీణం: కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

◗ టంగుటూరు: ఆలకూరపాడు ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, రంగోలి పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని రాయవారిపాలెం 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా టంగుటూరు టౌన్, పసుపుకుదురు, రాయవారిపాలెం, వెలగపూడి, అనంతవరం, తాళ్లపాలెం, ఆలకూరపాడు గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రామకృష్ణ తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలన్నారు.

రామతీర్థం జలాలు వచ్చేశాయి

మర్రిపూడి, న్యూస్‌టుడే: మండల ప్రజల దాహార్తి తీరింది. శుక్రవారం రామతీర్థం జలాశయం నుంచి నీటిని విడుదల చేయడంతో కనిగిరి సంపులోకి చేరింది. అక్కడి నుంచి మర్రిపూడి సీపీడబ్ల్యూఎస్ సంపు ద్వారా సరఫరా చేశారు. దీంతో పండగ సమయంలో నీటి అవస్థలు తప్పనున్నాయని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శనగ రైతు కుదేలు..!

టంగుటూరు, పొన్నలూరు, కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే

మూడేళ్లుగా గిట్టుబాటు ధర లేక నష్టాలు మూటగట్టుకుంటున్న శనగ రైతులకు ఈ ఏడాది కూడా కష్టాలు తప్పడం లేదు. పంట వేసిన నెలకే ఎండు తెగులు సోకి ఇబ్బంది పెడుతోంది. ఈ నేపథ్యంలో చేసేది లేక దున్నేసి మరో పంట వేసేందుకు పలువురు సన్నద్ధమవుతున్నారు.

9,845 ఎకరాలకు పరిమితం

కొండపి నియోజకవర్గంలో కాక్-2, బోల్ట్, జేజే-11 శనగ రకాలను రైతులు ఎక్కువగా సాగు చేస్తుంటారు. గతంలో రూ.9వేల నుంచి రూ.14 వేల మధ్య పలికిన ధర.. గత మూడేళ్లుగా భారీగా పడిపోవడంతో కుదేలయ్యారు. గతేడాది నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో 10,238 ఎకరాల్లో వేయగా. . ఈ ఏడాది 9,845 ఎకరాలకు పరిమితమైంది. మరోవైపు పొగాకు ధరలు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో ఎక్కువ మంది యూకలిప్టస్ సాగుపై మళ్లారు.

ప్రత్యేకంగా మందులు లేకపోవడంతో..

ఈ ఏడాది రబీలో అనేక ఆశల నడుమ శనగ సాగు చేపట్టిన రైతులకు ఆదిలోనే గట్టి దెబ్బతగిలింది. నెల రోజులకే ఎండు తెగులు సోకింది. కొండపి, మర్రిపూడి, పొన్నలూరు మండలాల్లో కాస్త తక్కువగా ఉన్నా టంగుటూరులో మాత్రం అధికంగా కనిపిస్తోంది. సమస్యను కొణిజేడుకు చెందిన ఓ రైతు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విత్తన శుద్ధి తప్పించి ప్రత్యేకంగా మందులు లేవని చెప్పడంతో చేసేది లేక పంట దున్నేసి పశువుల గ్రాసం సాగు చేశారు.

పెరిగిన ఖర్చులు.. తగ్గిన దిగుబడి

శనగ సాగులో ఏటికేడు ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ ఏడాది విత్తనాలు, భూమి కౌలు ధరలు కొంత మేర తగ్గినా దిగుబడిపై ప్రభావం పడనున్నట్లు రైతులు చెబుతున్నారు. ఎకరా కౌలు రూ.20 వేలు, విత్తనాలు రూ.5 వేలు, దున్నకం రూ.4,500, ఎరువులు రూ.5వేలు, మందులు రూ.3 వేలు, కలుపు, కోత, మిల్లరు, ఇంటికి చేర్చేందుకు కూలీల ఖర్చుతో రూ.12 వేల వరకు ఖర్చవుతోంది. మొత్తంగా రూ.49,500 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎకరానికి 8 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి తెగుళ్లు, వాతావరణ మార్పుల కారణంగా 4 నుండి 6 క్వింటాళ్లకు పడిపోయిందని రైతులు చెబుతున్నారు.

కొణిజేడులో ఎండిన శనగ పంటను ట్రాక్టర్‌తో దున్నుతున్న రైతు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహ కూడలి వెనుక కట్టెల అడితి సమీపంలో విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉంది. –ప్రభాకర్, స్థానికుడు

✓: నూతన స్తంభం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. –టీవీ నరసింహం, ఏఈ

?: గుడ్లూరు మండలం తెట్టు తూర్పు సర్వీసు రహదారిలో వ్యర్థాలు వేస్తున్నారు. – ధనుష్ రాజ

✓: పారిశుద్ధ్య కార్మికులకు తెలిపి సమస్య పరిష్కరిస్తాం. –మార్టిన్, పంచాయతీ కార్యదర్శి

?: కూచిపూడి ఎస్సీ కాలనీలో డీప్ బోరు మరమ్మతులకు గురవడంతో నీటికి ఇబ్బందిగా ఉంది. –కోటేశ్వరరావు, స్థానికుడు

✓: మరమ్మతు చేయించి, సమస్య పరిష్కరిస్తాం. –రాజకుమారి, పంచాయతీ కార్యదర్శి

కందుకూరు పట్టణం, గుడ్లూరు, మర్రిపూడి, న్యూస్‌టుడే

రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా

మాట్లాడుతున్న డీఎస్పీ సుబ్రహ్మణ్యం, పక్కన సీఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్‌కుమార్

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు డీఎస్పీ సీహెచ్‌వీబీ సుబ్రహ్మణ్యం తెలిపారు. సాధారణ తనిఖీలో భాగంగా శుక్రవారం కొండపి స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ముందుగా దస్త్రాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని స్టేషన్ అధికారికి సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొండపి మండల పరిధిలోని రౌడీ షీటర్లు ఊరు దాటి వెళ్లాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. కోడి పందేలు, జూదం వంటివి లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సీఐ, ఎస్సైలకు సూచించారు. సీఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్‌కుమార్, ఏఎస్సై అంకారావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎస్సై రమేష్‌బాబు

విద్యతోనే ఉజ్వల భవిత

మర్రిపూడి, న్యూస్‌టుడే: విద్యతో ఉజ్వల భవితకు పునాది వేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అల్లూరయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 24వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు తగ్గ కృషి చేస్తే విజయం చేకూరుతుందని పొన్నలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రబాబు అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై రమేష్‌బాబు సూచించారు. అనంతరం అన్నీ గ్రూపుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కూచిపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శివకోటేశ్వరరావు రూ.45,000 వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిచ్చిరెడ్డి, వైద్యాధికారి వీరబాబు, ఎంఈవో రంగయ్య, ఎంఈవో-2 శ్రీనివాసులు, విశ్రాంత ఎంఈవో 2 ప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదిగేలా వారిని ప్రోత్సహించాలని డీఆర్‌డీఏ పీడీ టి.నారాయణరావు సూచించారు. శుక్రవారం అయిదు మండలాల వెలుగు అధికారులు, సిబ్బందితో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి రుణాలపై చర్చించారు. ప్రతి నెలా గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి.. రుణాలు పొందడం, తిరిగి చెల్లించే పద్ధతులను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీ నీలకంఠేశ్వర్‌రెడ్డి, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

◗ మర్రిపూడి, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో నాగూర్‌వలీ అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎల్.కోటేశ్వరరావు, సీసీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నారాయణరావు

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

ఉలవపాడు: సామాజిక, ప్రసార మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దని కరేడు భూసేకరణ విభాగం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు నాగిరెడ్డి, నాసరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇండోసోల్ సోలార్ కంపెనీకి భూములు ఇచ్చేందుకు అంగీకార పత్రాలు ఇచ్చిన రైతులకు ఎకరానికి రూ.20 లక్షల చొప్పున పరిహారం ఇస్తున్నట్లు తెలిపారు. మొత్తం 2395 ఎకరాలకు అంగీకారం తెలుపుతూ పత్రాలు అందించారని, వాటిల్లో 1100 ఎకరాలకు సంబంధించి రూ.230 కోట్ల వరకు చెల్లించినట్లు పేర్కొన్నారు. కొన్ని మాధ్యమాల్లో ఎకరానికి రూ.22 లక్షలు పరిహారం ఇస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. ఎలాంటి అనుమానాలున్నా.. ఉలవపాడులోని తమ కార్యాలయంలో సంప్రదించి తగిన సమాచారం పొందవచ్చని వెల్లడించారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతికి పేకాట, కోడిపందేలు వంటి జూద శిబిరాలు నిర్వహించినా, పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సీహెచ్‌వీబీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. పట్టణంలోని పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూదం నిర్వహించిన స్థల యజమానులను కూడా నిందితులుగా చేర్చుతామని చెప్పారు. సబ్‌డివిజన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక బృందాలు నియమిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కందుకూరు, గుడ్లూరు సీఐలు అన్వర్‌బాషా, మంగారావు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని జంపాలవారిపాలెం సమీపంలో జూదం ఆడుతున్న నలుగురిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారి నుంచి రూ.35,800 స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

చెరువు కట్టకు మరమ్మతులు

మండలంలోని పూరేటిపల్లి చెరువు కట్టను గ్రామానికి చెందిన రైతు, తెదేపా నాయకుడు అత్తంటి శ్రీనివాసులు తన సొంత నిధులతో బాగు చేయించారు. గ్రామం నుంచి ఎస్సీ కాలనీకి ఈ కట్ట మీద నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. గత నవంబరులో కురిసిన వర్షాలకు మార్గంపై గోతులు పడి బురదమయంగా మారింది. దీంతో కాలనీ వాసులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ వారికి చెప్పినా పట్టించుకోకపోవడంతో శ్రీనివాసులు స్పందించారు. సొంత నిధులు రూ.లక్షతో చిల్ల చెట్లు తొలగించారు. గోతులు సరిచేయించి రాకపోకలకు అనుకూలంగా మార్చారు. దీంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - గుడ్లూరు, న్యూస్‌టుడే

సమాజ సేవతో గుర్తింపు

ఉలవపాడు, న్యూస్‌టుడే: సమాజ సేవతో విద్యార్థులకు గుర్తింపు వస్తుందని ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘం గ్రామంలో శిబిరం నిర్వహించి.. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు వేడుకలు కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సేవలను కొనియాడారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు గారపాటి గోపీచంద్ ప్రకాశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఈ-పంట నమోదు!

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే:

రైతులు సాగు చేసిన పంటల వివరాలు సక్రమంగా నమోదు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఈ-పంట యాప్‌ను తీసుకొచ్చింది. ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకుంది. గతంలో ఎక్కడో ఒక చోట ఉండి వివరాలు నమోదు చేయడంతో కచ్చితత్వం ఉండేది కాదు. ఈ కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వచ్చేది. విపత్తుల సమయంలో పంటకు నష్టం వాటిల్లితే క్షేత్రస్థాయిలో ఒకటి ఉంటే యాప్‌లో మరొక పంట వివరం ఉండేది. ఈ ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం యాప్‌ను తీర్చిదిద్దారు. రైతు సాగు చేసిన భూమి వద్దకు సిబ్బంది ఎప్పుడు వస్తారో ముందుగా చరవాణికి సమాచారం వస్తుంది. అనంతరం వారి సమక్షంలోనే వివరాలు నమోదు చేస్తారు. ఈ పంట వెబ్‌లింక్, క్యూఆర్ కోడ్‌తో వ్యవసాయ సిబ్బంది నమోదు చేసిన వివరాలను కర్షకులు సులువుగా తెలుసుకునే సదుపాయం కల్పించారు. బీమా వర్తింపు, విపత్తుల సమయంలో పంటలు దెబ్బతింటే.. సులభంగా పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. సిబ్బంది రోజూ ఎంత విస్తీర్ణంలోని వివరాలు నమోదు చేశారనే సమాచారాన్ని ఉన్నతాధికారులు పరిశీలిస్తూ పర్యవేక్షణ చేస్తున్నారు. రబీలో సాగు చేసిన పంటల వివరాలను ఈ విధానంలోనే నమోదు చేయనున్నారు. నియోజకవర్గంలో 25,966 ఎకరాల్లో వివిధ రకాల పంటలు వేయగా.. 6469 ఎకరాల్లోని వివరాలను ఈ-పంటలో నమోదు చేశారు. డివిజన్‌లో 24.90 శాతం పూర్తి చేశారు.

నియోజకవర్గంలో వివరాలు ఇలా..

మండలం	పంటలసాగు (ఎకరాలు)	నమోదు చేసినవి	శాతం
కందుకూరు	5439	683	13
లింగసముద్రం	7996	1725	22
గుడ్లూరు	5056	535	11
వలేటివారిపాలెం	4843	3015	62
ఉలవపాడు	2632	511	19

ఆనందపురంలో వివరాలు నమోదు చేస్తున్న వీఏఏ

వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలి

భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్టీవో నాగలక్ష్మి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వాహనాలు నడిపేటప్పుడు చోదకులు అప్రమత్తంగా ఉండాలని ఆర్టీవో టీవీ నాగలక్ష్మి సూచించారు. స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం పట్టణంలోని బస్సు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్టీవో మాట్లాడుతూ మద్యం తాగి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదన్నారు. తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవీఐ అనిల్‌కుమార్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలపై శిక్షణ

రైతులకు కరదీపికలు అందజేస్తున్న వ్యవసాయ అధికారులు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కె.బిట్రగుంటలో ప్రకృతి సాగుపై రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 మంది రైతులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యం గురించి మండల ఏవో కాశీవిశ్వనాథ్ వివరించారు. విత్తన శుద్ధి, జీవామృతం, కషాయాల తయారీపై జిల్లా ప్రాజెక్టు మేనేజరు వి.సుభాషిణి అవగాహన కల్పించారు. సమగ్ర పోషక యాజమాన్యం గురించి జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వ్యవసాయ అధికారిణి ఎ.శైలజారాణి వివరించారు, అనంతరం ప్రకృతి వ్యవసాయ కరదీపికలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వీఏఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సైనిక సంక్షేమ నిధికి విరాళాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: దేశ రక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్న సైనికులు, వారి కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉందని గుడ్లూరు అభ్యుదయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలాగరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో ఫ్లాగ్‌డే సందర్భంగా సైనిక సంక్షేమ నిధికి బాలబాలికలు విరాళాలు అందజేశారు. మండలంలోని శ్రీచైతన్య పాఠశాలల విద్యార్థులు కూడా విరాళాలు ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి అభినందన

జరుగుమల్లి, న్యూస్‌టుడే: ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపిన జరుగుమల్లి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్వీ ప్రసాద్‌ను శుక్రవారం పాఠశాలలో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఎంఈవో నాగేంద్రవదన్ హాజరయ్యారు. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ప్రసాద్‌ను అభినందించారు.

తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉగ్ర, ఎమ్మెల్యే నారాయణరెడ్డితో ఎంపీపీ వెంకటరెడ్డి

తెదేపాలో చేరిన ఎంపీపీ వాకా

మర్రిపూడి, న్యూస్‌టుడే: మర్రిపూడి ఎంపీపీ(వైకాపా) వాకా వెంకటరెడ్డి, మరో ఎంపీటీసీ సభ్యుడు శుక్రవారం అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ముందుగా పొదిలి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ తన అనుచరులతో సుమారు 100 కార్లలో ర్యాలీగా అమరావతి వెళ్లారు. అక్కడ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి.. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మర్రిపూడి ఎంపీటీసీ సభ్యుడు ఉప్పు చిరంజీవిలకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వారితో పాటు మండలంలోని పలువురు వైకాపా కార్యకర్తలు తెదేపాలో చేరారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని కలిశారు. ఆయన వారిని అభినందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు.

నూరు శాతం ఫలితాలు సాధించాలి

శాలువాలు పొందిన విద్యార్థినులతో ఎంఈవో ఆనందరావు

టంగుటూరు: పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఎంఈవో చెల్లి ఆనందరావు అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం టంగుటూరు మహాత్మా జ్యోతిరావ్ పులె బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల సన్నద్ధతను అడిగి తెలుసుకున్నారు. మంత్రి స్వామి సోదరి విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి సహకారంతో 140 మంది విద్యార్థినులకు శాలువాలు బహూకరించారు. కార్యక్రమంలో ఆలకూరపాడు హెచ్‌ఎం చెరుకూరి పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు గాయాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దారకానిపాడు-పూరేటిపల్లి మార్గంలోని మలుపులో శుక్రవారం ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహన చోదకుడు సామ్యేలుకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బసిరెడ్డిపాలేనికి చెందిన సామ్యేలు ద్విచక్ర వాహనంపై చినలాటరపి వెళ్లి వస్తుండగా దారకానిపాడు సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. క్షతగాత్రుడిని కందుకూరు ఆసుపత్రికి తరలించారు.

◗ కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వెలుగు సిబ్బందికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పొన్నలూరు మండల ఏపీఎం శ్రీనివాసరావు, సీసీ ప్రశాంత్ విధులకు హాజరయ్యేందుకు శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై కందుకూరు నుంచి బయల్దేరారు. కనిగిరిరోడ్డులోని లారీ కాటా సమీపంలోకి రాగానే మరో ద్విచక్ర వాహనదారుడు వారిని ఢీకొట్టడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో ప్రశాంత్ తలకు తీవ్ర, శ్రీనివాసరావుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రశాంత్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు రిమ్స్‌కు పంపారు.

20 సెంట్లు.. 20 రకాలు!

కందుకూరు, గుడ్లూరు, న్యూస్‌టుడే

మారుతున్న ప్రజల జీవన విధానాలకు అనుగుణంగా ప్రకృతి పద్ధతుల్లో కూరగాయలు సాగుచేసి లాభాలు పొందుతున్నారు. . గుడ్లూరు మండలం పాజర్ల, చేవూరుకు చెందిన పలువురు మహిళలు. వారంతా 20 సెంట్లలో చిక్కుడు, బెండ, దొండ, సొర, క్యారెట్, బీట్‌రూట్, కాకర, టమోట, వంగ, పాలకూర, చుక్కకూర, మెంతికూర, కొత్తిమీర, పొట్లకాయ, బీరకాయలు, మొక్కజొన్న తదితర 20 రకాలు సాగు చేసి, వాటిని వివిధ వేదికలపై విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ◗ పంట కాలాన్ని బట్టి ముందుగా కాపునకు వచ్చే వాటిని వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద వారంలో మూడు రోజులు అమ్మకానికి ఉంచుతున్నారు. సేంద్రియ పద్ధతిలో పండించినవి కావడంతో కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలు వీటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో వారానికి రూ. 3000 వరకు లాభం పొందుతున్నారు.

మౌనిక సాగు చేస్తున్న కూరగాయల పొలం

ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేందుకు కృషి

మేము ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయల సాగుచేస్తున్నాం. రోజూ ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయం వద్ద వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నాం. సేంద్రియ విధానం కావడంతో వారంతా ఆసక్తి చూపుతున్నారు. ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేందుకు కృషి చేస్తున్నాం. –రాఘవులు, పాజర్ల, రాజు, ఓగూరు

వారానికి రూ.2 వేలు లాభం

20 సెంట్లలో ఆకు కూరలతో పాటు వంకాయ, చిక్కుడు, మొక్కజొన్న, కాకర సాగు చేశా. ఇవి కాపునకు వచ్చేసరికి ఆకుకూరలు అమ్మకానికి సిద్ధమయ్యాయి. వాటిని విక్రయించా. వారానికి రూ.2000 లాభం వస్తోంది. దేశీయ ఆవును పోషణ ద్వారా జీవామృతం తయారు చేసి మొక్కలకు అందిస్తున్నా.

-పి.లలిత, పాజర్ల

అధికారుల సూచనలతో..

రెండు చోట్ల సాగుచేస్తున్నా. 20 రకాల కూరగాయల మొక్కలు పెంచుతున్నాం. వాటి కాలాన్ని బట్టి ముందుగా కోతకు వచ్చే వాటిని విక్రయిస్తూ లాభాలు పొందుతున్నాం. వారానికి కనీసం రూ. 3000 వరకు ఆదాయం వస్తోంది. వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ అధికారుల సహకారం, సూచనలతో ముందుకెళ్తున్నాం.

-ఎం.మౌనిక, చేవూరు

విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ

కొండపి గ్రామీణం: మండలంలోని ముప్పవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎంఈవో సురేఖ ఆధ్వర్యంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గవిని శివశంకర్ శుక్రవారం ఉచితంగా అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు నూరు శాతం ఫలితాల సాధనకు అభ్యసన సామగ్రి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.కోటిరెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సామగ్రి అందుకున్న విద్యార్థులతో ఎంఈవో సురేఖ, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ తదితరులు

(c) eenadu

అద్దంకి

•అద్దంకి • దర్శి

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? తూర్పుగంగవరం హరిదాసునగర్‌లో మురుగునీటి సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పూడిక తొలగించకపోవడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. సమస్యను వెంటనే పరిష్కరించాలి. - **వెంకటేశ్వర్లు, స్థానికుడు, తూర్పుగంగవరం.**

✓ వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. - **మల్లీశ్వరి, కార్యదర్శి, తూర్పుగంగవరం**

– తాళ్లూరు, న్యూస్‌టుడే

? స్థానిక బీసీ కాలనీలో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలి. - **స్థానికులు, ఏల్చూరు**

✓ తక్షణం పరిశీలిస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం. - **పూర్ణచంద్, పంచాయతీ కార్యదర్శి, ఏల్చూరు.**

– ఏల్చూరు (సంతమాగులూరు), న్యూస్‌టుడే

? కరిచేడు గ్రామంలోని హరిజనవాడలో పలు వీధుల్లో సిమెంట్ రహదారులు నిర్మించి, పక్కా కాలువలు నిర్మించలేదు. దీంతో నివాసాల నుంచి వచ్చే మురుగునీరు రహదారి పక్కన చేరడంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. – **ఓబులేష్, స్థానికుడు**

✓ కాలువలు నిర్మించాలని తీర్మానం చేశాం. అనుమతులతోపాటు నిధులు రాగానే వాటిని నిర్మిస్తాం. – కృష్ణయ్య, సర్పంచి

కరిచేడు, న్యూస్‌టుడే:

శివరాంపురంలో నగరోత్సవం

తాళ్లూరు: శివరాంపురంలో శుక్రవారం నగరోత్సవం నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాముల వారి 32వ ఆరాధనోత్సవం పురస్కరించుకొని నూతికట్టు విజయకృష్ణ గృహంలో స్వాముల వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైల్వేస్టేషన్‌ను తనిఖీచేసిన ఏడీఆర్ఎం

దొనకొండ: దొనకొండలోని రైల్వే స్టేషన్‌లో ఆగిన పనులు, సౌకర్యాలు గుంటూరు డివిజనల్ రైల్వే ఏడీఆర్ఎం రమేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. అమృత్‌భారత్‌లో భాగంగా మూడేళ్ల క్రితం రూ.18.19కోట్లుతో మొదలైన పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారని అధికారులను అడిగారు. త్వరగా పూర్తిచేయకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

గోవులకు దాణా వితరణ

దర్శి, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న 'హంగర్ సర్వీస్ వీక్' లో భాగంగా శుక్రవారం గోవులకు దాణా పంపిణీ చేశారు. దర్శి మండలం వెంకటాచలంపల్లివద్ద ఉన్న ఆశ్రమంలోని వంద గోవులకు రూ.10 వేల విలువ చేసే దాణాను లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యులు అందజేశారు. క్లబ్ సభ్యులు రవీంద్రబాబు, సత్యనారాయణ గుప్తా, రమేష్ సహకారంతో ఈ వితరణ చేశారు. కార్యక్రమంలో స్నేహ సభ్యులు ఫణిబాబు, అశోక్, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, వైద్యులు హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇక అభివృద్ధికి..అద్దంకి

రూ.3 కోట్ల నిధులు విడుదల

న్యూస్‌టుడే, అద్దంకి

అద్దంకి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎప్పటినుంచో పట్టణవాసులను మౌలిక సమస్యలు వేధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పురపాలక సంఘంలో పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ. మూడు కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా నిధులొచ్చాయని కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. ఇందుకు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవ చూపారన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీలు మెరుగుపర్చేందుకు వాటిని వెచ్చించనున్నారు. మురుగు సమస్య గత కొన్నేళ్లుగా వేధిస్తోంది. దీనికి త్వరలో పరిష్కారం లభించనుంది. అద్దంకిలోని అన్ని ప్రధాన వార్డుల్లో పనులు చేపట్టనున్నారు.

విల్లులా వెన్ను.. పతకాలపై కన్ను

చందవరం విద్యార్థుల జైత్రయాత్ర

న్యూస్‌టుడే, అద్దంకి, జె.పంగులూరు

పట్టుమని పదిహేనేళ్లు లేకపోయినా తమ విన్యాసాలతో అబ్బుర పరుస్తున్నారు చందలూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు. వెన్నును విల్లులా వంచి కఠోర సాధన చేస్తూ జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించి పతకాలు సాధించారు. పీడీ ప్రతిమ శిక్షణలో వారు రాటుదేలుతున్నారు. ఎన్నో ఏళ్ల కష్టానికి ఫలితం లభించిందని పీడీ అంటున్నారు. వారి పయనం ఎందరికో స్ఫూర్తిదాయకం.

యోగాలో తర్ఫీదునిస్తున్న పీడీ ప్రతిమ

ఏషియన్ పోటీల్లో సత్తా చాటుతా..

నా పేరు **శ్రుతి.** తల్లిదండ్రులు లాజర్, మార్తమ్మ వ్యవసాయ కూలీలు. చందలూరు జడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా. ఇప్పటి వరకు అయిదుసార్లు జాతీయ పోటీల్లో పాల్గొన్నా. మహారాష్ట్రలో జరిగిన యోగాసన భారత్‌లో జాతీయస్థాయిలో మూడో స్థానంలో నిలవడం ఎంతో ఆత్మవిశ్వాసాన్నిచ్చింది. త్వరలో జరగనున్న ఏషియన్ పోటీల్లో పాల్గొంటున్నా. దేశానికి ప్రాతినిథ్యం వహించి ప్రపంచంలో గుర్తింపు సాధించాలన్నది నా స్వప్నం.

రోజూ నాలుగు గంటలు సాధనచేస్తా

నా పేరు **హెబ్సిబా.** తల్లిదండ్రులు మేషక్, షారా. ఆరో తరగతి చదువుతున్నా. ప్రతి రోజు నాలుగు గంటలు తప్పనిసరిగా సాధన చేస్తా. ప్రతిమ మేడం మమ్మల్ని సొంత బిడ్డల్లా చూసుకుంటూ సెలవు రోజుల్లోనూ ఇంటి వద్ద శిక్షణ ఇస్తారు. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో డాక్టర్ కావడం నా లక్ష్యం.

ఆరుసార్లు రాష్ట్ర స్థాయి వెలుగులు

నా పేరు **మంగిశెట్టి వెంకటేష్.** తల్లిదండ్రులు వాసుబాబు, రమ్య. 8వ తరగతి చదువుతున్నా. గత రెండేళ్లుగా యోగా సాధన చేస్తున్నా. ఇప్పటివరకు ఆరుసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రెండుసార్లు జాతీయస్థాయికి ఎంపికయ్యా. రైల్వేలో కొలువు సాధించడం నా లక్ష్యం.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంఈవో-2 శ్రీనివాసరావు

క్విజ్‌లో మెరిసిన ప్రతిభ

అద్దంకి, న్యూస్‌టుడే : పోటీ పరీక్షలతో మెరుగైన భవిత సొంతమవుతుందని ఎంఈవో-2 కేవీ .శ్రీనివాసరావు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. మొత్తం 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్.లోకేష్‌రావు, పి.మణికంఠ ప్రసాద్, షేక్ మతీన్ వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు కేసీహెచ్.బసవయ్య, ఉపాధ్యాయులు కే.శ్రీనివాసరావు, జి.వేణుగోపాల్, బి.పద్మావతి, ఎస్.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

బల్లికురవ, న్యూస్‌టుడే: పలు బాధిత కుటుంబాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పరామర్శించారు. బల్లికురవ ఎస్సీ కాలనీకి చెందిన అమర్తపూడి ప్రశాంత్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం కొత్తపాలేనికి చెందిన తానికొండ పేరయ్య, అంబడిపూడికి చెందిన దద్దాల మోహన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మంత్రి వెంట మల్లినీడి గోవిందరావు, గొట్టిపాటి లక్ష్మయ్య, ధూళిపాళ్ల హనుమంతరావు, దద్దాల అంజయ్య తదితరులు ఉన్నారు.

జలజీవన్‌తో ఇంటింటికి శుద్ధ జలాలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధ జలాలు అందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బీవీ నాగేశ్వరరావు అన్నారు. కెల్లంపల్లి గ్రామంలో మిషన్ నిధుల నుంచి నిర్మించిన ఇంటింటికి కుళాయిలు, పథకాన్ని శుక్రవారం రాత్రి పరిశీలించి మాట్లాడారు. ఏఈ హనుమాన్‌బాబు, సర్పంచి గురవయ్య, మాజీ సర్పంచి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి గుర్నాథం, గ్రామస్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అథ్లెటిక్స్‌కు ఎంపిక

అద్దంకి, న్యూస్‌టుడే : అంతర్జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు అద్దంకి మండలం తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పీడీ ఉప్పాల మధుబాబు ఎంపికయ్యారు. ఈ నెల 6, 7 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి క్రీడా ప్రాంగణం వద్ద ఆల్ ఇండియా మాస్టర్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025-26 అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. జాతీయస్థాయిలో జరిగిన పోటీల్లో మధుబాబు 800 మీటర్లు, 4-100 రిలే పరుగులో బంగారు పతకం, 100 మీటర్ల పరుగులో వెండి, 1500 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించారు. ఏప్రిల్ నెలలో థాయ్‌లాండ్‌లో జరిగే అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటానని పీడీ వెల్లడించారు. ఆమేరకు తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట్యాల గంగాధరరావు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న పీడీ మధుబాబు

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నారాయణ, సమావేశానికి హాజరైన వెలుగు సిబ్బంది

పథకాలపై క్షేత్రస్థాయిలో అవగాహన

రామ్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే : వెలుగు ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను సిబ్బంది తెలుసుకుని వాటిని ప్రజలకు వివరించాలని పీడీ నారాయణ అన్నారు. అద్దంకి ఏఎంసీ ఆవరణలో శుక్రవారం నియోజకవర్గంలోని ఏపీఎంలు, సీసీలు, వీవోఏ తదితర సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీడీ నీలకంఠారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పీడీ మాట్లాడుతూ సెర్ప్, మెప్మా తరపున ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. నెలలో తొలి సోమ, బుధవారాల్లో చేపట్టిన పురోగతిపై మండలస్థాయి అధికారితో గ్రామస్థాయి అధికారి మాట్లాడాలన్నారు. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల నుంచి ప్రకాశం జిల్లాలో కలిసిన నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పీడీ వెల్లడించారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

తాళ్లూరు, న్యూస్‌టుడే : భూములకు రైతులే యజమానులని, అందుకే రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్నామని దర్శి నియోజకవర్గ తెదేపా బాధ్యురాలు డాక్టరు గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. మాధవరం సచివాలయం వద్ద శుక్రవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కొడిమెల రవి ప్రకాష్, కొడిమెల ఆదిత్య కుమార్‌లకు మంజూరైన ఎల్వోసీ పత్రాలను గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త కడియాల లలిత్‌సాగర్‌తో కలసి బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి తాటికొండ రేణుక, ఎంపీపీ టి.శ్రీను, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాటకరంగ కార్పొరేషన్ డైరెక్టరు ఓబులరెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, డీటీ ప్రశాంత్, ఆర్.ఐ.సుధీర్, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

దర్శి, న్యూస్‌టుడే: చందలూరులో రూ.30 లక్షలతో ఆయుష్మాన్ - ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేసారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, యువనాయకులు డి.లలిత్‌సాగర్‌తో కలిసి తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి భూమి పూజ చేసారు. దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలుగు యువత ఆధ్వర్యంలో చేపట్టిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను గొట్టిపాటి లక్ష్మి, ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు.

చందలూరులో వైద్యశాల భవనానికి భూమి పూజ చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు తదితరులు

ఉత్తమ ఫలితాలు సాధించాలి

స్టడీ అవర్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారిణి వరలక్ష్మి

తాళ్లూరు, న్యూస్‌టుడే : విద్యార్థులందరూ పట్టుదలగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రత్యేకాధికారిణి, మార్కెటింగ్‌శాఖ సహాయ సంచాలకురాలు వరలక్ష్మి సూచించారు. తాళ్లూరులోని బీసీ బాలికల వసతిగృహంతోపాటు కేజీబీవీ టైప్(4) వసతిగృహాల్లో శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరలో జరగబోయే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు తప్పకుండా నూరుశాతం మేరకు ఉత్తీర్ణులు కావాలన్నారు. వార్డెన్లు అన్నాకుమారి, తెరేజమ్మ, సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.

పరివర్తకం ధ్వంసం

అద్దంకి- దర్శి ప్రధానరహదారి పక్కనే చిలకలేరువాగు ఒడ్డున ఉన్న గొట్టిపాటి హనుమంతరావు ఎత్తిపోతల పథకం పరివర్తకాన్ని దుండగులు ధ్వంసం చేశారు. అనంతరం అందులోని రాగి తీగను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో అందులోని ఆయిల్‌ను అపహరించుకువెళ్లారు. తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి సొంత నిధులు వెచ్చించి పరివర్తకాన్ని ఏర్పాటు చేయించారు. ఏఈ అంకబాబు, ఎఎస్సై హనుమంతరావు పోలీసులు పరిశీలించారు. దీనిపై రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. - **ముండ్లమూరు, న్యూస్‌టుడే**

ఏళ్లనాటి పైపులు.. లీకవుతున్న జలాలు

దర్శి మండలం బొట్లపాలెంలోని వంతెన వద్ద పైప్‌లైన్ పగిలి తాగునీరంతా నేలపాలైంది. గతంలో దర్శి, తాళ్లూరు మండలాల్లో పలు గ్రామాలకు ఈ పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందుతుంది. ప్రస్తుతం లీకేజీ కారణంగా బొట్లపాలేనికి నీరందడం లేదని స్థానికులంటున్నారు. ఎన్ఏపీ తాగునీటి పథకం పైప్‌లైన్ ఏళ్ల నాటిది కావడంతో ఏదో ఒకచోట లీకవుతోంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని వివరణ కోరగా.. వెంటనే మరమ్మతులు చేస్తామన్నారు. - **దర్శి, న్యూస్‌టుడే**

దెబ్బతిన్న దారితో అవస్థ

కంకుపాడు మీదుగా వెళ్లే తాళ్లూరు-అద్దంకి రహదారి అధ్వానస్థితికి చేరింది. పెద్ద, పెద్ద గోతులేర్పడ్డాయి. ప్రధానంగా తాళ్లూరు నుంచి కుంకుపాడు వరకూ ఆరు కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డు రూపురేఖల్లేకుండా పోయింది. జిల్లా పరిధిలోని దాదాపు ఏడు మండలాలవాసులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ విషయమై తాళ్లూరు ఏఈ శంకరరావును సంప్రదించగా రహదారి అభివృద్ధికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపించామని, రాగానే అభివృద్ధి పరుస్తామన్నారు. - **తాళ్లూరు, న్యూస్‌టుడే**

ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకం

గుండ్లకమ్మ నది ఒడ్డున నాలుగు గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు వెళ్లే దారిని వారు యంత్రాలతో ఇష్టారాజ్యంగా తవ్వేశారు. దీంతో తమ పొలాలకు వెళ్లేందుకు మార్గం లేకుండాపోయిందని వారు వాపోతున్నారు. ఈ మేరకు తిమ్మాయపాలెం, రామాయపాలెం, దామావారిపాలెం, నర్రావారిపాలెం రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తమ వ్యవసాయ ఉత్పత్తులు తరలించే వీలు లేకుండాపోయిందని వారంటున్నారు. రైతులు ఏడుకొండలు, మోహనరెడ్డి, శ్రీను, కొండలరావు, నరసారెడ్డి తెలిపారు. - **తిమ్మాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే**

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

గంధోత్సవంలో జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఇతరులు

తాళ్లూరు, న్యూస్‌టుడే : తూర్పుగంగవరంలోని హజరత్ సయ్యద్ నాగూర్ మీరావలీ షరీఫ్ దర్గాలో శుక్రవారం సందల్ (గంధోత్సవం) వేడుక నిర్వహించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ పాల్గొన్నారు. దర్శి నియోజకవర్గ తెదేపా బాధ్యురాలు డాక్టరు గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త లలిత్‌సాగర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జెండా ఊరేగింపు నిర్వహించారు. వందలాదిమందికి అన్నదానం ఏర్పాటు చేశారు. పలువురు పెద్దలు, ముస్లిం వర్గీయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగిసిన శిక్షణ

దర్శి, న్యూస్‌టుడే: డ్రోన్ల వినియోగం, భద్రతా మార్గదర్శకాలపై విద్యార్థులకు దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ ప్రయోగాత్మక శిక్షణతో మేలు చేకూరుతుందన్నారు. ఏరిస్ ఆగ్రో ప్రతినిధులు వెంకటేశ్వరరావు, ట్రైనర్ ప్రతాప్, సందీప, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

తాళ్లూరు, న్యూస్‌టుడే : బొద్దికూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సరస్వతి గ్రంథాలయం, బీడీసీఎల్ గ్రంథాలయం ఆధ్వర్యాన బాలురు, బాలికలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. సీనియర్స్, జూనియర్స్‌గా విభజన చేసి చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విజేతలుగా నిలిచిన చిన్నారులకు వివిధ పాఠశాలల హెచ్ఎంలు సుబ్బారావు, పి.సుబ్బారెడ్డిల చేతులమీదుగా బహుమతులు పంపిణీ చేశారు. గ్రంథాలయ నిర్వాహకు రాలు వై.పద్మావతి, గ్రామ పెద్దలు ఎస్.అంజిరెడ్డి, ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

దొనకొండ, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మానాయక్ చెప్పారు. దొనకొండలోని ఎస్సీబాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. మెనూ ప్రకారం వంట తయారు చేశారా లేదా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సెలవు రోజుల్లో ఇళ్లకు రాకపోకలు సాగించే వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులకు వడ్డించే భోజనంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వార్డెన్ మంత్రూ నాయక్ పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం

అద్దంకి, బల్లికురవ, న్యూస్‌టుడే : సాగర్ కాలువపై వంతెన నిర్మాణం అద్దంకి నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష అని రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ర.భ. శాఖ నిధులు రూ. రెండు కోట్లతో నిర్మించిన వంతెనను రోడ్లు, భవనాల మంత్రి బీసీ.జనార్దనరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఓవైపు సాగర్‌నీరు విడుదలై, పారుదలకు రైతులు ఎదురు చూస్తున్న దశలో ఎవరికీ ఆటంకం లేకుండా నిర్మాణం పూర్తిచేయడం పట్ల సంబంధిత ర.భ.శాఖ అధికారులను మంత్రులు అభినందించారు. సాగర్ కాలువల ఏర్పాటైన సమయంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడం, రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో నూతన వంతెన నిర్మాణం అవసరమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రహదారులు, వంతెనల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముందుగా సాగర్ కాలువలో నీటి ప్రవాహాన్ని మంత్రులు పరిశీలించారు. అంతకుముందు స్థానిక అధికారులు మంత్రులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమంలో అద్దంకి ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ర.భ.శాఖ ఎస్ఈ ఎల్.శ్రీనివాసరెడ్డి, ఈఈ నళిని, డీఈ నరసింహారావు, ఏఈ శివన్నారాయణ, బల్లికురవ తహసీల్దార్ రవినాయక్, కూటమి నేతలు పాల్గొన్నారు.

◗ అద్దంకి-సంతమాగులూరు రాష్ట్రీయ రహదారిపై రూ.నాలుగు కోట్ల అంచనాతో చేపట్టనున్న మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు.

కస్తూర్బా గురుకులాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

అద్దంకి : శ్రీచైతన్య విద్యార్థినుల నృత్యాలు

తాళ్లూరు : ఓ పాఠశాలలో చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న అధికారులు, డైరెక్టర్లు, మహిళలు

దర్శి : సామంతపూడి ఎంపీపీ పాఠశాలలో..

మేదరమెట్ల : శ్రీ నాగార్జున స్కూల్‌లో హరిదాసు వేషధారణలో చిన్నారులు

పొతకమూరు జడ్పీ పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయినులు

ముందుగానే సంక్రాంతి వచ్చె..

ముందస్తు సంక్రాంతి సంబరాలు అద్దంకి, దర్శి నియోజకవర్గాల పరిధిలోని పలు పాఠశాలల్లో ఉత్సాహంగా జరిగాయి. భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల బృంద నృత్యాలు అలరించాయి. చిన్నారులకు భోగి పండ్లు వేసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆశీర్వదించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. - **న్యూస్‌టుడే బృందం**

అద్దంకి : మైలవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో..

దర్శి : భాష్యం పాఠశాలలో భోగి మంటల వద్ద ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

తాళ్లూరు : విద్యార్థుల బృంద నృత్యం

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

మంచి మనిషి, సహృదయులు
పేమా ఆప్యాయతానురాగాలను మాకు పంచి
అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన
నాగుబోతు లింగయ్య గారి మరణం
మాకు తీరనిలోటు వారి పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..
కుమారుడు - కోడలు
నాగబోతు రాంబాబు
- శాంతకుమారి
మనుమలు
నాగబోతు మనోజ్‌కుమార్
నాగబోతు గౌతమ్‌కుమార్
కీ॥శే॥ శ్రీ నాగుబోతు లింగయ్య గారు
మక్కెనవారిపాలెం, సంతమాగులూరు(మం)
ప్రకాశం జిల్లా,
మరణం: 27-12-2025
పెదకర్మ: నేడు ది. 10-01-2026 సంతమాగులూరు (మం)
మక్కెనవారిపాలెం గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

సఖి వన్‌స్టాప్ సెంటర్‌కు వాహనం కేటాయింపు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్‌కు అత్యవసర సేవల నిమిత్తం వాహనం కేటాయించారు. ఈ మేరకు సదరు వాహనాన్ని స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం కలెక్టర్ పి.రాజాబాబు ప్రారంభించారు. దీని ద్వారా మహిళలు, బాలికలు అత్యవసర, విపత్కర పరిస్థితుల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉందన్నారు. ఇబ్బందుల్లో ఉన్న వారు టోల్ ఫ్రీ నం. 181, 1098కు ఫోన్ చేసి తక్షణ సేవలు పొందాలని సూచించారు. సఖి వన్‌స్టాప్ సెంటర్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని వివరించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ పీడీ సువర్ణ, డీసీపీవో దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా పట్టణంలోని వివిధ ప్రాంతాలకు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని డీఈఈ ఆర్.మోహన్ రావు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

❒ **మద్దిపాడు:** మండల పరిధిలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ చెన్నారెడ్డి తెలిపారు. మద్దిపాడు సెక్షన్ పరిధిలోని అన్ని విద్యుత్తు ఉపకేంద్రాల్లో నిర్వహణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. దీంతో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

మ్యూజికల్ చైర్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

ఎడ్లబండి వద్ద ఎమ్మెల్యే సతీమణి నాగసత్యలత, కలెక్టర్ సతీమణి సుజాత, ఎస్పీ సతీమణి శ్రుతి తదితరులు

సన్నాయి మేళాలు.. బసవన్నల విన్యాసాలు

◗ **పోలీసు కవాతు మైదానం, విద్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు**

డోలు, సన్నాయి మేళాలు, గంగిరెద్దుల విన్యాసాలు, చెరకుగడలు, పొంగళ్లు, రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగిమంటలు.. ఇవీ శుక్రవారం ఒంగోలు నగరంలోని జిల్లా పోలీసు కవాతు మైదానం, పలు విద్యాసంస్థల్లో కనిపించిన కమనీయ దృశ్యాలు. మ్యూజికల్ ఛైర్స్, లెమన్ అండ్ స్పూన్ ఆటలు, ముగ్గుల పోటీలు, చిన్నారుల కోసం పతంగులు, డ్రాయింగ్ పోటీలు ఆకట్టుకున్నాయి. ఒంగోలు పోలీసు శిక్షణ కళాశాల(పీటీసీ) ప్రిన్సిపల్ జి.ఆర్.రాధిక, జిల్లా కలెక్టర్ రాజాబాబు సతీమణి పి.సుజాత, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలత, ఎస్పీ సతీమణి శ్రుతి దండు, ఆయా పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. –న్యూస్‌టుడే, బృందం

పోలీసు కవాతు మైదానంలో సన్నాయి మేళాలతో...

లెమన్ స్పూన్ ఆటలో...

శ్రీహర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో..

డ్రీమ్స్ ఒలింపియాడ్ స్కూలులో..

మద్దిపాడు: నారాయణ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

పనులు పక్కకు... నిధులు వెనక్కు!

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఒంగోలు నగరంలో దాదాపు 6 వేల జనాభా వినియోగించుకునేందుకు వీలున్న పార్కు అది. వైకాపా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి చేయడానికి రూ.75 లక్షలు ఒడా నిధులు సైతం కేటాయించారు. గుత్తేదారు 25 శాతం నిర్మాణ పనులు చేశాక బిల్లులు భయంతో చేతులెత్తేశారు. చేసిన పని వరకు బిల్లు చేసుకొని తప్పుకున్నారు. 2023 నుంచి పార్కు గురించి పట్టించుకున్న నాథుడే లేరు. ప్రస్తుతం ముళ్లకంప, పిచ్చి చెట్లు పెరిగి సర్పాలు తిరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక 25 శాతం లోపు జరిగిన పనులన్నీ రద్దు చేసింది. దానిలో ఈ పార్కు కూడా ఒకటి. కేటాయించిన నిధులు వెనక్కిపోయాయి. స్థానిక కార్పొరేటర్ చింతపల్లి గోపి ఇటీవల ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను కలిసి పార్కు నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఆ మేరకు శుక్రవారం కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పరిశీలించారు. రామనగర్ 15 లైన్లకు చెందిన ప్రజలు, అంబేడ్కర్ కాలనీ వాసులకు అహ్లాదం కోసం లేఅవుట్ రిజర్వ్ స్థలంలో పార్కు నిర్మాణం చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్‌జిమ్, పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కోరగా, త్వరలో వచ్చే 16వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణం చేపడతామని కమిషనర్ తెలిపారు.

రామనగర్ 9వ లైన్‌లో మున్సిపల్ పార్కు

లోపల పెరిగిన చిల్లచెట్లు

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

నాగులుప్పలపాడు: ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి, జేడీఏ వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం నాగులుప్పలపాడు మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయా శాఖల వారీగా సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తెళ్ల రవికుమార్, ఏవో వెంకట్రావు, విద్యుత్తు శాఖ ఏఈ సత్యనారాయణ, పీఆర్ ఏఈ వీరాంజనేయులు, పశు సంవర్ధశాఖ ఏడీ శ్రీనివాసులు, ఎంఈవో రవి, గుండ్లకమ్మ ఏఈ అజయ్‌బాబు, సర్పంచులు, ఎంపీటీ సభ్యులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

ఒంగోలు నగరం: జలవనరుల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల సంఘం ప్రకాశం యూనిట్ రూపొందించిన నూతన సంవత్సర డైరీని శుక్రవారం ఎస్ఈ వరలక్ష్మి ఆవిష్కరించారు. కన్‌స్ట్రక్షన్ సర్కిల్ ఎస్ఈ అబుదాలీం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డిప్యూటీ ఎస్ఈలు హరికృష్ణం రాజు, గురజాల, సంఘం అధ్యక్షులు బి.రాకేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ కార్మికుల సంఘం క్యాలెండర్..

చీమకుర్తి, న్యూస్‌టుడే: సీఐటీయూ అనుబంధ చీమకుర్తి గ్రానైట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరం క్యాలెండర్‌ను మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ, ఛైర్మన్ గోపవరపు రాజ్యలక్ష్మి తదితరులు శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, పల్లపల్లి ఆంజనేయులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మన సంస్కృతిని కాపాడాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సత్యవాణి, తదితరులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి తరానికి పెద్దల నేర్పిన సంస్కృతిని అందించాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భారతీయం సత్యవాణి సూచించారు. జిల్లా కాకతీయ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను స్థానిక కర్నూలు రోడ్డులోని మౌర్య హోటల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. డబ్బు వ్యామోహంతో పరుగులు తీస్తూ కుటుంబ విలువలు, సంప్రదాయాలు మర్చిపోతున్న నేటి యువతను చూస్తే బాధేస్తుందన్నారు. కార్యక్రమంలో దామచర్ల నాగసత్యలత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర, కాకతీయ సేవా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటరావు పాల్గొన్నారు. అనంతరం అయిదుగురు విద్యార్థులకు లాప్‌ట్యాప్‌లు, మరో 10 మందికి రూ.10 వేల చొప్పున ఉపకార వేతనాలు అందజేశారు.

రైల్వే నిర్వాసితుల స్థల సమస్య పరిష్కారానికి చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అన్నవరప్పాడు రైల్వే నిర్వాసితుల సమస్య పరిష్కారానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో సంబంధిత అధికారులతోపాటు, రైల్వే నిర్వాసిత ప్రతినిధులతో చర్చించారు. రైల్వే స్థలంలో 20 ఎకరాల విస్తీర్ణంలో గుడిసెవాసులు, 15 ఎకరాల్లో ఎన్జీవోలు, మరో 5 ఎకరాల్లో రైల్వే విశ్రాంత ఉద్యోగులు మార్కెట్ ధర మేరకు భూమి తీసుకునే విధంగా ప్రాథమికంగా నిర్ణయించారు. సమావేశంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, తహసీల్దార్ మధుసూదనరావు, డీఏవో షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

జేసీ గోపాలకృష్ణతో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

రైల్వేస్టేషన్ వద్ద వినియోగంలోకి మరుగుదొడ్లు

ఒంగోలు నగరం: రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికుల కోసం అవుట్‌గేట్ ఎదుట నగరపాలక సంస్థ నిధులతో లోటస్ మరుగుదొడ్లు నిర్మించారు. స్టేషన్ సమీపంలో మరుగుదొడ్లు లేనందున ప్రజలకు ఇబ్బందిగా ఉందని వినతులు రావడంతో ఇటీవల నిధులు కేటాయించి నిర్మాణం పూర్తిచేశారు. శుక్రవారం మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు సముదాయాన్ని ప్రారంభించారు. మున్సిపల్ ఇంజినీర్ ఏసయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

మద్దిపాడు: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఏపీ పొగాకు మెపకందారుల సమాఖ్య ఛైర్మన్ మండవ జయంత్‌బాబు తెలిపారు. శుక్రవారం దొడ్డవరప్పాడులో సర్పంచి బెజవాడ రాము అధ్యక్షతన జరిగిన రాజముద్రతో కూడిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

జనరల్ నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

యస్.ఎ.ఓ.పి.నెం. 1/2026

1) బొంతా సుధారాణి
2) బొంతా చరణ్ ... పిటిషనర్లు

వర్సెస్

1) బల్లికురవ ప్రియాంక
2) ది సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఒంగోలు

...రెస్పాండెంట్లు

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటిషనర్లు పై తెలిపిన నెంబరు కేసులో చనిపోయిన 1వ పిటిషనరు భర్త, 2వ పిటిషనరు తండ్రి అయిన బొంతా తిరుపతిస్వామి, 2వ రెస్పాండెంట్ వారి డిపార్ట్‌మెంట్‌నందు లస్కర్‌గా పని చేయుచూ మరణించినందున ఆయనకు రావలసిన షెడ్యూలు దాఖలా డెత్ బెనిఫిట్స్ మరియు వారసత్వంగా ఇవ్వవలసిన ఉద్యోగమునకు సక్సేషన్ సర్టిఫికేటు కోరుచూ దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై ఆక్షేపణలు ఉన్నవారు ఎవరైనను పై తెలిపిన వారి కోర్టు యెదుట తేది: 03.02.2026 ఉదయం 10.30 నిమిషములకు హాజరు పడి ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: లేటు బొంతా తిరుపతిస్వామికి 2వ రెస్పాండెంట్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నందు రావలసిన డెత్ బెనిఫిట్స్ మొత్తం రూ.12,00,000/-లు (అక్షరములా పన్నెండు లక్షల రూపాయలు మాత్రమే)మరియు కంపాసినేట్ గ్రౌండ్స్ మీద 2వ పిటిషనరుకు ఉద్యోగం నిమిత్తం.

కోర్టువారి ఉత్తర్వులతో...

సం/- **కుంచాల రాజశేఖర్**

స్థలం: ఒంగోలు **పైడి మురళీశ్రీధర్,**

తేది: 09.01.2026 పిటిషనర్ల తరుపున న్యాయవాదులు

అమ్మను గెలిపించాలని!

ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఈ దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. ఉమ్మడి జిల్లాలోని పోలీసు కుటుంబాల నుంచి పెద్దసంఖ్యలో మహిళలు పోటాపోటీగా ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో ఒక మహిళకు తోడుగా ఆమె కుమారుడు ఉత్సాహంగా ముగ్గులు వేస్తూ తన తల్లికి సహకరించాడు. పోటీల్లో పాల్గొనే వారు ఒకరిని సహాయకులుగా తీసుకెళ్లవచ్చు. ఈ పోటీకి వచ్చిన తన తల్లికి అందమైన రంగవల్లు తీర్చిదిద్దటంలో ఈ యువకుడు సహాయపడ్డాడు. – న్యూస్‌టుడే, ఒంగోలు

దారం ఒకటే.. గాలి పటాలు రెండు

ఒంగోలు పోలీస్ కవాతు మైదానంలో శుక్రవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఒక బాలుడు అందరి దృష్టిని ఆకర్షించాడు. అర్జున్ అనే ఏడేళ్ల బుడతడు ఏక కాలంలో ఒకే దారంతో రెండు గాలిపటాలను ఎగురవేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. మైదానంలో గుమికూడిన జనమంతా అతనివైపే దృష్టి కేంద్రీకరించారు. తీరా ఆరాతీస్తే ఆ బుడతడు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కుమారుడని తెలిసింది. అతను గాలి పటాలతో చేసిన విన్యాసాలు అలరించాయి. –న్యూస్‌టుడే, ఒంగోలు

శిరస్త్రాణ ధారణ.. ప్రాణానికి రక్షణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఒంగోలు నగరంలో శుక్రవారం మహిళలకు శిరస్త్రాణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వద్ద నగర మేయర్ గంగాడ సుజాత, డీటీసీ ఆర్.సుశీల జెండా ఊపి దీనిని ప్రారంభించారు. ట్రంక్ రోడ్డు, అద్దంకి బస్టాండ్ మీదుగా కర్నూలు రోడ్డు కూడలికి చేరుకుని తిరిగి కొత్తపట్నం బస్టాండ్ వరకు నిర్వహించారు. అనంతరం శిరస్త్రాణం ధారణ, రహదారి భద్రతా నియమాలపై మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు కె.రామచంద్రరావు, ఎల్.సురేంద్రప్రసాద్, ఏఎంవీఐలు ధర్మేంద్ర, జయప్రకాష్, భానుప్రకాష్, జస్వంత్‌తోపాటు, మెప్మా మహిళలు, ఎన్జీవో మహిళా విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న మేయర్ సుజాత, డీటీసీ సుశీల, మహిళా ఉద్యోగులు

ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

ఎండ్లూరు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: జీవన ఎరువులతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా వనరుల కేంద్రం ఏవో వి.వెంకటశేషమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎండ్లూరులో జీవన ఎరువుల వాడకంపై రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పత్రాల ఆధారంగా రైతులు ఎరువులు వాడుకోవాలన్నారు. వరి, మినుము, శనగ, మొక్కజొన్న పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. అనంతరం రబీలో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులకు కరదీపికలను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

? మార్కెట్ యార్డు ఎదుట గల చైతన్య కాలనీ ఎక్స్‌టెన్షన్‌లోని ఇళ్ల కోసం ఇటీవల రెండు విద్యుత్తు స్తంభాలు వేశారు. వీధి దీపాలు బిగించలేదు.
– శ్రీనివాసరావు, స్థానికుడు

✓ వీధి దీపాల కొత్త సెట్లు త్వరలో వస్తాయి.
– ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

? పెళ్లూరు నుంచి చెరువుకొమ్ముపాలెం రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రైవేటు కళాశాల హాస్టల్ నుంచి మురుగునీరు పక్కనున్న ఇళ్లు, ప్లాట్లలోకి వస్తుంది..– కృష్ణ, నగరవాసి

✓ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.–పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

? గద్దలగుంట ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర, సంగం డైరీ పార్లర్ ఎదుట కాలువలు, పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడం లేదు.
–కోటేశ్వరరావు, స్థానికుడు

✓ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.
–నూకతోటి పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, ఒంగోలు కర్నూలు రోడ్డు

జూదరుల అరెస్టు

చీమకుర్తి: చీమకుర్తి ఎన్ఎస్‌పీ కాలనీ శివారులో జరుగుతున్న జూద శిబిరంపై దాడి చేసి ఏడుమందిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.37,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎక్కడైనా జూదాలు జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లంపల్లిలో ఇటీవల నమోదైన అట్రాసిటీ కేసును శుక్రవారం డీఎస్పీ రమణకుమార్ విచారణ చేపట్టారు. గ్రామంలో తమపై దాడి చేసి కులం పేరుతో దూషించారని తాళ్లూరు మండలం శివరామపురానికి చెందిన విజయ్‌పాల్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య మంగళవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ అధికారిగా ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమణకుమార్ నియమితులయ్యారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితుడు, నిందితులను విచారించారు. తుది నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక తనిఖీలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు రైల్వేస్టేషన్ జీఆర్‌పీ పోలీసులు శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఒకటో నంబర్ ప్లాట్‌ఫారంపై పలువురిని తనిఖీ చేశారు. ఈ క్రమంలో బీడీలు, సిగరెట్లు, అగ్గిపెట్టెలతో పలువురు పోలీసులకు పట్టుబడ్డారు. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం కల్పించే వస్తువులతో ప్రయాణిస్తున్న వారిపై పెట్టీ కేసులు నమోదు చేశారు. ఈ తరహా వస్తువులతో రైళ్లలో ప్రయాణించకూడదని వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. రైలు ప్రయాణంలో ఏదైనా ప్రమాదం జరిగినా, ఈవ్‌టీజింగ్, దొంగతనాలు వంటివి జరిగితే రైల్వే హెల్ప్‌లైన్ 139 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు చేపట్టి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ మౌలా షరీఫ్, ఎస్సై టి.శ్రీరామ్ పాల్గొన్నారు.

విద్యుత్తు విజిలెన్స్ అధికారుల దాడులు

ఒంగోలు గ్రామీణం: ఒంగోలు నగరంలోని గోపాలనగర్, కమ్మపాలెం, ఇస్లాంపేట, క్లౌపేట, బండ్లమిట్ట తదితర ప్రాంతాల్లో విద్యుత్తు అక్రమ వినియోగంపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈఈ టి.హైమావతి ఆధ్వర్యంలో 39 బృందాలుగా ఏర్పడి, సుమారు 2 వేల సర్వీసులను పరిశీలించారు. అందులో 106 మంది అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్నట్లు గుర్తించి వారికి రూ.6.48 లక్షల అపరాధ రుసుము విధించారు. అక్రమ వినియోగడానికి పాల్పడిన వారికి జరిమానాతోపాటు, జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో ఒంగోలు డివిజన్ ఈఈ ఎం.హరిబాబు, డీఈలు పాండురంగారావు, ఆర్.మోహనరావు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమ కేసులు తొలగించాలని ఆందోళన

ఒంగోలు కలెక్టరేట్: విశాఖపట్టణంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ పలు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలు గురించి మాట్లాడితే కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతోపాటు, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని కోరారు. పలు సంఘాల నాయకులు పి.ప్రభాకర్, జి.శ్రీకాంత్‌రెడ్డి, పి.రవీంద్రారెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

హమ్మయ్య.. గుంతల రహదారులకు మోక్షం!

న్యూస్‌టుడే, ఒంగోలు కర్నూలు రోడ్డు, కొత్తపట్నం

వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్‌అండ్‌బీ రహదారుల గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా వదిలేయడంతో అవి పూర్తిగా దెబ్బతిన్నాయి. అయిదేళ్ల పాటు ఈ మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు, వాహన చోదకులు నానా అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత రోడ్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తగా నిర్మాణం చేపట్టడం తదితర పనులు వేగం పుంజుకున్నాయి. ఒంగోలు నియోజకవర్గంలో 11.6 కిలోమీటర్ల మేర ర.భ.శాఖ రోడ్లకు మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే వీటి పనులు చేపట్టనున్నారు. దీంతో ప్రజల ఇక్కట్లు తీరనున్నాయి.

● ర.భ శాఖ రోడ్ల మరమ్మతులకు నిధులు

రూ.3.95 కోట్లు మంజూరు..

నియోజకవర్గంలోని కొప్పోలు నుంచి ఆలూరు, మోటుమాల రోడ్డులో సుమారు నాలుగు కిలో మీటర్ల మేర, త్రోవగుంట నుంచి కరవది వరకు రహదారి 5.6 కిలోమీటర్లు, ఒంగోలు నుంచి పొందూరు రోడ్డులో సుమారు రెండు కిలో మీటర్లు.. మొత్తం 11.6 కిలోమీటర్ల మేర గుంతల పడిన రహదారులకు మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం రూ.3.95 కోట్లు విడుదల చేసింది. టెండర్ల ప్రక్రియ కూడా ఇప్పటికే పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

వచ్చే నెలాఖరుకు పనుల పూర్తి..

రోడ్ల మరమ్మతుల నిమిత్తం టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయినందున ఈ నెలాఖరు నుంచి పనులు చేపట్టనున్నారు. ఫిబ్రవరి చివరిలోపు పనులన్నీ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఇప్పటికే అధికారులు సమాయత్తమయ్యారు. త్వరలో ఈ రహదారుల్లో రయ్ రయ్‌మంటూ వాహనదారులు రాకపోకలు సాగించవచ్చు.


ఆలూరు- మోటుమాల మధ్య రహదారిపై ఏర్పడిన గుంతలు

ఒంగోలు నగర పరిసర ప్రాంత ప్రజలకు, "బాంబేటెక్స్" వారి శుభవార్త

బాంబేటెక్స్ జెంట్స్ క్లాత్ & కట్ పీసెస్ షోరూం | వరల్డ్ హిందీ డే

బాంబేటెక్స్ వారి క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో ఆఫర్.. ఆఫర్...

Raymond Phant	1.30 cut Rs. 500/-
Cotton shirt	1.60 Cut Rs. 300/-
BSL Phant	1.30 cut Rs. 500/-
Cotton shirt	1.60 Cut Rs. 300/-
OCM Phant	1.30 cut Rs. 500/-
Cotton shirt	1.60 Cut Rs. 300/-.
Vimal Phant	1.30 cut Rs. 350/-
Cotton shirt	1.60 Cut Rs. 300/-

Cotton Shirt 1.60 Cut 2+2=4 Shits Rs. 1000/-

Special Offer Linen Cotton Shirt 1.60 Cut Rs. 600/-

మా కస్టమర్స్, శ్రేయోభిలాషులు మరియు మిత్రులకు, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని ఎప్పటివలె మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము. సరికొత్త స్టాకు వచ్చియున్నది

BOMBAYTEX
GENTS CLOTH & CUT PIECES SHOW ROOM
SHOP NO. 134 & 135, S.B.M.C. ONGOLE.
PROP:- K.V. SUBBA RAO, CELL:- 9966003542

World Hindi Day

చేనేత హస్తకళ హ్యాండ్‌లూమ్ & హ్యాండిక్రాఫ్ట్స్

చేనేత హస్తకళా ఎగ్జిబిషన్



చేనేత వస్త్రములు

కలంకారి శారీస్, డ్రస్ మెటీరియల్స్, బెడ్‌షీట్స్ & లుంగీలు, పోచంపల్లి, బెడ్‌షీట్స్, డ్రస్ మెటీరియల్స్ & శారీస్ పొందూరు, చేబ్రోలు, ప్రొద్దుటూరు ఖాదీ వస్త్రములు మంగళగిరి, గద్వాల్ శారీస్ & డ్రస్ మెటీరియల్స్, జైపూర్, మీరట్ హైదరాబాద్ బెడ్‌షీట్స్, బెంగాలీ, చెందేరి, ఢిల్లీ, చీరాల డ్రస్ మెటీరియల్స్ & పట్టు శారీస్, బెనారస్, కోటా శారీస్, ఢిల్లీ కట్‌వర్క్స్ బాంబే రెడిమేడ్స్.

హస్తకళలు

కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యాలు.



ఖాదీ గ్రామోద్యోగ ఆయుర్వేద ఔషధాలు, లెదర్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు, మైసూర్ రోజ్‌వుడ్ ప్యానల్స్, షారాన్‌పూర్స్ వుడెన్ లాకర్స్, బ్లాక్ మెటల్, బ్రాస్ & వైట్ మెటల్స్ ఎన్నో మరెన్నో..

వేదిక : ఫ్యాన్సీ గూడ్ అసోసియేషన్ హాల్, రంగరాయుడు చెరువు, ఒంగోలు.

ప్రారంభం: 01-01-2026 నుండి 18-01-2026 వరకు

WE ACCEPT CREDIT & DEBIT CARD ALSO

మాస్క్ ధరించండి కరోనాకి దూరంగా ఉండండి

(c) eenadu

తప్పు చేసినా.. తాత్సారమేనా? ... III

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం జనవరి 10, 2026

సంక్రాంతి శోభ..

సంప్రదాయ హేల

సంక్రాంతి సెలవుల వేళ.. వివిధ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినులు పట్టు పరికిణీలు, పావడాలతో తరలిరాగా- విద్యార్థులు తామేమీ తక్కువ కాదన్నట్లు సంప్రదాయ దుస్తుల్లో తళుకులీనారు. భోగి మంటలు.. పొంగళ్లు.. సంక్రాంతి సందళ్లతో ఆడిపాడారు. సంగంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో వేడుకలు – న్యూస్‌టుడే, సంగం

ప్రతిపాదిస్తే మీరు..

అందుబాటులోకి ఎంపీ లాడ్స్ నిధులు

ఆగుతుందా ప్రగతి జోరు

రూ. 50 లక్షల ఎంపీ నిధులతో చేపట్టిన పీటర్ కెనాల్ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. 18వ లోక్‌సభలో 2024-25కు ఎంపీ లాడ్స్(మెంబర్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీం) కింద రూ. 5 కోట్లు విడుదల చేసింది. వ్యక్తిగత ప్రయోజనాలకు మినహా.. సామాజిక పనులకు వినియోగించేలా మార్గదర్శకాలు జారీ చేసింది. పార్లమెంట్ స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా- ప్రజలకు అవసరమైన తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్తు, వివిధ ప్రభుత్వ పాఠశాలలు తదితరాలకు వినియోగించుకునే అవకాశం ఉంది. ఎంపీ ద్వారా పనులకు ప్రతిపాదనలు వెళితే.. వాటిని ఆమోదించి.. గ్రౌండింగ్ చేయడానికి కలెక్టర్‌కు అధికారాలు ఇచ్చారు.

గత అయిదేళ్లలో...

17వ లోక్‌సభకు సంబంధించి.. ఎంపీ లాడ్స్ కింద రూ. 19.89 కోట్లు విడుదలయ్యాయి. కొవిడ్ కారణంగా ఒక ఏడాది ఇవ్వలేదు. ఈ నిధులను నాటి వైకాపా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేదు. 304 పనులను ప్రతిపాదించినా.. 2024 ఎన్నికల నాటికి రూ. 11.14 కోట్ల విలువైనవే పూర్తి చేశారు. రూ. 8.75 కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉన్నాయి. 2018-19 నుంచి 2023-24 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రూ. 24.29 కోట్లు విడుదల కాగా.. రూ. 18.35 కోట్లు ఖర్చు చేశారు. 2022-23 నుంచి 2023-24 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న బీద మస్తాన్‌రావు రూ. 9.24 కోట్లతో 100 పనులు మంజూరు చేయగా.. రూ. 4.69 కోట్లు ఖర్చు చేశారు.

- దీనిపై జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నరసింహారావు మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి 2024-25, 2025-26కు రూ. పది కోట్లు విడుదలయ్యాయి. ప్రతిపాదనలు రాగానే ఆమోదించి.. పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 17వ లోక్‌సభలో విడుదలైన నిధులు పూర్తిగా ఖర్చు కాకపోయినా.. 18వ లోక్‌సభకు జతవుతాయి. తాజాగా విడుదలైన నిధులకు ఎంపీలు ప్రతిపాదించిన పనులను కలెక్టర్ ద్వారా ఆమోదించి.. ఆయా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

	ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గత రెండేళ్లలో..!	ఎంపీ బీద మస్తాన్‌రావు మూడేళ్లలో..!
విడుదలైన నిధులు (రూ.కోట్లలో)	9.80	12.22
మంజూరు చేసిన పనులు	144	38
అంచనా వ్యయం (రూ.కోట్లలో)	8.37	3.37
చేసిన పనులు	59	–
విడుదల చేసిన నిధులు (రూ.కోట్లలో)	3.31	–
చేయాల్సిన పనులు	85	38
నిధులు (రూ.కోట్లలో)	5.06	3.37

టెట్ ఫలితాల్లో 48 శాతం ఉత్తీర్ణత

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: టెట్ ఫలితాల్లో జిల్లా అభ్యర్థులు 48 శాతం ఉత్తీర్ణత సాధించారు. టీచర్ ఎలిజిబుల్టీ పరీక్ష (టెట్) ఫలితాలను శుక్రవారం అమరావతిలో విడుదల చేశారు. గత ఏడాది డిసెంబర్ 10 నుంచి 21వ తేదీ వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 10,640 మంది దరఖాస్తు చేసుకోగా.. 9,928 మంది హాజరయ్యారు.

అవస్థల పయనం

విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వారితో ఆర్టీసీ బస్టాండ్లు రద్దీగా మారాయి. నెల్లూరు ప్రధాన బస్టాండ్‌లో ఈ పరిస్థితి నెలకొంది. తగినన్ని బస్సులు లేకపోవడంతో ప్రయాణికులకు నిరీక్షణ తప్పడంలేదు. అదనపు బస్సులు నడపాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ)

(c) eenadu

ఆలయాలు సందర్శించిన భారతీ మహాస్వామి

మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న స్వామీజీ

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: కుర్తాళం పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శ్రీ దత్తేశ్వరానంద భారతీ మహాస్వామివారు నెల్లూరులో పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హిందూ, ధార్మిక సంస్థల ప్రతినిధులను వెంట పెట్టుకొని నగరంలోని శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర ఆలయం, రంగనాథస్వామి ఆలయం, ఉస్మాన్ సాహెబ్ పేటలోని రామాలయం, శివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరులోని శ్రీగురుదత్తాత్రేయ మఠంలో పూజలు చేశారు.

సురక్షిత ప్రయాణానికి జాగ్రత్తలు పాటిద్దాం

ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఈఐఎల్ సీఈవో జన్మేజయ మహాపాత్ర, సిబ్బంది

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్ఈఐఎల్ ఎనర్జీ సీఈవో జన్మేజయ మహాపాత్ర సూచించారు. వరకవిపూడి వద్దనున్న ఎస్ఈఐఎల్ సంస్థ ఆవరణలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ విభాగం నిపుణులు పలు సూచనలు చేశారు. అనంతరం సీఈవో ఎస్ఈఐఎల్ సేఫ్టీ గైడ్ పుస్తకం ఆవిష్కరించారు.

సిబ్బంది సంక్షేమమే ధ్యేయం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయమని ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే జరిగింది. పలువురు సిబ్బంది బదిలీలు, ఆరోగ్య భద్రత, మెడికల్ సమస్యలు తదితరాలు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిశీలించిన ఆమె తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గౌడ/ శెట్టిబలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (జనవరి 10, శనివారం) రేపు (జనవరి 11, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్ సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

విద్యార్థుల ఉన్నతికి సంక్షేమ పునాది పుస్తకాలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: తెలుగు, ఇంగ్లిష్, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేందుకు సంక్షేమ పునాది పుస్తకాలు దోహదపడతాయని బీసీ సంక్షేమశాఖ అధికారిణి వెంకటలక్ష్మి తెలిపారు. వసతిగృహ విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా పుస్తకాలు పంపిణీ చేశారు. 43 ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు వీటిని అందజేశారు. దాత దొడ్ల డైయిరీ అధినేత దొడ్ల శేషారెడ్డి చేయూతతో రూ. 1.09లక్షలు ఖర్చు చేసి 1500 పుస్తకాలు ముద్రించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా అనుమతితో వీటిని 3 నుంచి 10వ తరగతి వరకు బీసీ వసతిగృహాల్లో చదివే విద్యార్థులకు వెంకటలక్ష్మి శుక్రవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోనే ప్రత్యేకంగా పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బీసీ సంక్షేమశాఖ అధికారిణి వెంకటలక్ష్మి

జిల్లాలో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు ప్రణాళికలు

మాట్లాడుతున్న బీద రవిచంద్ర. చిత్రంలో తెదేపా నాయకులు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ఈ ఏడాది మేలో జరిగే మహానాడు లోపు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ, నెల్లూరు లోక్‌సభ తెదేపా అధ్యక్షుడు బీద రవిచంద్ర తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు ప్రజల పక్షాన నిలిచారని, అదేబాటలో ప్రస్తుతం మంత్రి నారా లోకేశ్ అడుగులు వేస్తున్నారని తెలిపారు. 2027 మే 28 మహానాడు లోపు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, మండల కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. చెన్నైలో విగ్రహ ఏర్పాటుపై ఎంపీలు వేమిరెడ్డి, బీద మస్తాన్‌రావుతో చర్చిస్తున్నామన్నారు. నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 27వ తేదీతో మూడేళ్లు పూర్తవుతుందన్నారు. ఆ రోజు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు వివరించారు. సమావేశంలో వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు ఆనం వెంకట రమణారెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, బొమ్మి సురేంద్ర, పనబాక భూలక్ష్మి, పీఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our NELLORE Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
FT V	40	1,00,000	40,00,000
FT D	40	50,000	20,00,000
FT Z	40	25,000	10,00,000

Please Contact Branch Manager Mr. K. NAGESH BABU, for further details.
Mobile No. 8008143425, Landline: 0861-232451

సోమశిల.. పర్యవేక్షణ కల

జలాశయంపై దృష్టి పెట్టాలంటున్న అన్నదాతలు

జిల్లాలో అధికారికంగా, అనధికారికంగా 8 లక్షల ఎకరాలకు సాగునీరు, వివిధ మంచినీటి పథకాల ద్వారా ప్రజలకు తాగునీరు అందించే సోమశిల జలాశయంపై జలవనరుల శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. ప్రాజెక్టు ఆప్రాన్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పర్యవేక్షణకు అధికారుల కొరత నెలకొంది. రక్షణ చర్యలకు సిబ్బంది లేరు. జలాశయం సమస్యలపై 'ఈనాడు-ఈటీవీ' కథనం.

- న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి నగర్)

జిల్లాకు 2021లో భారీ వరదలు రావడంతో జలాశయ ఆప్రాన్ పనులు దెబ్బతిన్నాయి. ఇప్పటికి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా.. పనులు పూర్తికాలేదు. వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం పనులపై దృష్టి పెట్టి.. ఒకటిన్నర సంవత్సరం గడిచినా అసంపూర్తిగానే ఉన్నాయని రైతులు వాపోయారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో జలవనరుల శాఖ అధికారులు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పనులపై సమీక్షలు నిర్వహిస్తున్నా. పూర్తికావడంలో జాప్యం జరుగుతోంది.

అసంపూర్తిగా ఆప్రాన్ పనులు

అధికారుల కొరత..

అధికారులు, ఉద్యోగుల కొరతతో జలాశయంపై పర్యవేక్షణ కొరవడుతోంది. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఏమీ చేయలేని పరిస్థితి. 12 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఉండాలి. ప్రస్తుతం నలుగురే ఉన్నారు. డివిజనల్ ఇంజినీర్లు నలుగురు ఉండాలి. ఒకరితోనే కాలం నెట్టుకొస్తున్నారు.

❖ 'జలాశయం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. ఆప్రాన్ పనులు కూడా మొదలు పెట్టి పూర్తిచేస్తాం' అని సోమశిల జలాశయం ఈఈ శ్రీనివాస కుమార్ తెలిపారు.

అత్యవసర నిధి ఏదీ?

లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే జలాశయానికి అత్యవసర సమయంలో నిధులు ఖర్చు చేయడానికి కనీసం కోటి రూపాయలు ఉండాలి. ప్రస్తుతం రెండు లక్షల రూపాయలు లేని పరిస్థితి ఉంది. ప్రమాదాలు జరగకుండా చూసేందుకు జలాశయానికి 12 మంది సెక్యూరిటీ గార్డులు ఉండాలి. కనీసం ఒక్కరు కూడా లేరు. ప్రాజెక్టుపై రాత్రి సమయంలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు.

బ్లోఅవుట్ జరిగితే మా పరిస్థితి ఏంటి?: రుద్రకోట రైతులు


రుద్రకోట గ్రామసభలో మాట్లాడుతున్న రైతులు

కావలి, న్యూస్‌టుడే: కోనసీమ జిల్లాలో ప్రస్తుతం సంభవించిన బ్లోఅవుట్ స్థానికంగా ఇంధన శుద్ధి ప్లాంట్ ఏర్పాటయితే రాదనే గ్యారంటీ ఏముందంటూ కావలి మండలం రుద్రకోట రైతులు అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం రుద్రకోటలో బీపీసీఎల్‌కు సంబంధించి భూసేకరణ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కడి బ్లోఅవుట్‌తో 15 కిలోమీటర్ల దూరం వరకు 55 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందన్నారు. గ్రామాల వారిని దూర ప్రాంతాలకు తరలించారన్నారు. అలాంటప్పుడు తమ వ్యవసాయభూములు తీసుకుంటూ గ్రామం మాత్రం ఇక్కడే ఉండాలనడం తగదన్నారు. భవిష్యత్తు ప్రమాదాల దృష్ట్యా పునరావాస ప్యాకేజీ అమలు చేయాలన్నారు. పొరుగున ఉన్న కందుకూరు నియోజకవర్గం చేవూరు గ్రామ రైతుల భూములు తీసుకున్నారన్నారు. అక్కడి కుటుంబాల్లో 78 మందికి తాత్కాలికంగా ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం అందరినీ తొలగించారన్నారు. తమ గ్రామం జాతీయ రహదారి ఆనుకుని ఉన్నందున ఎకరా రూ.కోటి వరకు పలుకుతుందని అలాంటిది రూ.25లక్షల్లోపు ఇస్తే కుదరదన్నారు. కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని సభకు హాజరైన ఏపీ మారిటైంబోర్డు ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.రాజశేఖర్, ఆర్డీవో సన్నీవంశీకృష్ణలు హామీ ఇచ్చారు.

విద్యుత్తు మీటర్ల రీడర్ల సదస్సు రేపు

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తు మీటర్ల రీడర్స్ జిల్లా సదస్సు ఆదివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని తెలిపారు.

పరీక్షలంటే భయమా.. ప్రధానితో మాట్లాడతారా!



అనంతసాగరం, న్యూస్‌టుడే: పరీక్షలు అనగానే విద్యార్థులు ఒకింత ఒత్తిడికిగురవడం సహజం. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 23, పదోతరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో వారిలో ఒత్తిడిని తగ్గించడం, భయం పోగొట్టి సానుకూల దృక్పథం పెంపొందించడంతోపాటు ధైర్యంగా పరీక్షలు రాసేలా మార్గనిర్దేశం చేయడానికి జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది తొమ్మిదో విడత జరగనున్న నేపథ్యంలో కేంద్రీయ విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఎంపికైన విద్యార్థులు ప్రధానితో స్వయంగా మాట్లాడవచ్చు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రం అందజేస్తారు.

రిజిస్ట్రేషన్ నమోదు ఇలా..

ముందుగా పరీక్షా పే చర్చ అధికారిక పోర్టల్ innovateindia1.mygov.in లోకి వెళ్లాలి. అందులో 'పార్టిసిపెట్ యజ్' అనే దగ్గరకు వెళ్లి క్లిక్ చేయాలి. విద్యార్థులయితే.. స్టూడెంట్ (వ్యక్తిగతంగా), స్టూడెంట్(ఉపాధ్యాయ లాగిన్ ద్వారా) నమోదు చేసుకోవాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులయితే వేరుగా నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత పూర్తి పేరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేయగానే ఓటీపీ వస్తుంది. అది నమోదు చేసిన తర్వాత బయోడేటా, తరగతి, పాఠశాల తదితర వివరాలు నమోదు చేయాలి. తర్వాత అక్కడ ఇచ్చిన అయిదు బహుళైచ్ఛిక ప్రశ్నలకు జవాబు ఇవ్వాల్సి ఉంటుంది. మీరు ప్రధాని మోదీని ఏ ప్రశ్న అడగనున్నారో 500 పదాలకు మించకుండా పొందుపరచాలి. సబ్మిట్ కొడితే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఎంపికైన వారికి ప్రధానితో ప్రత్యక్షంగా చర్చలో పాల్గొనే అవకాశం దక్కుతుంది.

వీరు అర్హులు..

ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొనవచ్చు.

నమోదుకు తుది గడువు: జనవరి 11

వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

సిబ్బందికి సూచనలిస్తున్న డిస్కం ఎస్ఈ రాఘవేంద్రం

కోవూరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యమని డిస్కం ఎస్ఈ రాఘవేంద్రం అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం లోని తిప్ప గిరిజన కాలనీలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సమస్యలను యాప్‌లో నమోదు చేసి పరిష్కరిస్తామన్నారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ప్రైమరీ పాఠశాలలో వద్ద ప్రమాదకరంగా ఉన్న నియంత్రికకు రక్షణ కంచె ఏర్పాటు చేస్తామన్నారు. ఈఈ శేషాద్రి బాలచంద్ర, డీఈఈ మధుసూదన్‌రెడ్డి, ఏఈ గిరిధర్ సిబ్బంది పాల్గొన్నారు.

'స్వచ్ఛ సంక్రాంతి' పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

పొదలకూరు, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు అన్ని పంచాయతీల్లో స్వచ్ఛ సంక్రాంతి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డీఎల్‌పీవో రమణయ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం పొదలకూరు పట్టణంలోని రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించారు. దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు యశ్వంత్‌సింగ్, త్రివేద్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ.13,141
సవర ధర:	రూ.1,05,128
వెండి గ్రాము :	రూ.255.20

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	172
లేయర్	95
బ్రాయిలర్స్	298
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	328
లేయర్ మాంసం	162

కృష్ణపట్నం పోర్టుకు ఐసీసీ పర్యావరణ అవార్డు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: అదాని కృష్ణపట్నం పోర్టు 19వ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఛాంపియన్ 'ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ - 2025' అవార్డు అందుకుందని పోర్టు అధికారులు తెలిపారు. కోల్‌కతలో శుక్రవారం పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ భాగస్వామ్య సదస్సులో ఆ శాఖ అదనపు కార్యదర్శి రోష్నీ సేన్ చేతుల మీదుగా పోర్టు హెచ్ఎస్ఈ అధిపతి కౌశల్ సింగ్ అవార్డు అందుకున్నారు. వరుసగా రెండో సారి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని సీఈవో జగదీశ్ పటేల్ అన్నారు.

అవార్డు అందుకుంటున్న పోర్టు అధికారులు

నిత్యసాధన.. విజయ పథాన

సంగం, న్యూస్‌టుడే: పేదింటి పిల్లలే కావచ్చు.. కానీ ఆటల్లో రాణులు.. క్రమశిక్షణ, నిత్య సాధనతో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు.. సంగంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు. గత ఏడాది డిసెంబరు 24 నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన త్రోబాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడి ప్రతిభ చూపారు.

క్రమం తప్పకుండా : పి. అంజలి



మాది వెంకటాచలం మండలం కసుమూరు. అమ్మ శారద, నాన్న మధు చిరువ్యాపారం చేస్తుంటారు. త్రో బాల్ జట్టులో బ్యాక్ రోవ్(వెనుక వరుస) స్థానంలో ఉంటూ ప్రత్యర్థులు విసిరే బంతి లక్ష్యం చేరకుండా అడ్డుకుంటా. రొటేషన్ చేస్తూ.. సహచర క్రీడాకారులతో కలిసి రాణిస్తున్నా.. బేస్‌బాల్ కూడా ఆడతా. ఉన్నత పాఠశాల నుంచి అందులో శిక్షణ తీసుకున్నా.. ప్రస్తుతం సంగంలో ఇంటర్‌లో చేరిన తరువాత త్రోబాల్‌లో క్రమం తప్పకుండా సాధన చేస్తున్నా. ఈ క్రమంలోనే జాతీయస్థాయికి ఎంపికయ్యా.

ఆనందంగా ఉంది: బి.ఐశ్వర్య



మాది వెంకటాచలం మండలం కసుమూరు. అమ్మ మస్తానమ్మ, నాన్న శ్రీనివాసులు. రోజువారీ కూలీ పనులకు వెళ్తుంటారు. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నా. చదువుతో పాటు క్రీడలంటే ఇష్టం. జట్టులో ఫ్రంట్ రోవ్(ముందు వరుసలో) క్రీడాకారిణిగా రాణిస్తున్నా. బంతిని ఎటాకింగ్ త్రో చేస్తూ జట్టు విజయంలో నా వంతు పాత్ర పోషిస్తున్నా. వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీప్రసన్న, నజీమా మార్గదర్శనంలో శిక్షణ పొందడం మేలు చేస్తుంది. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది.

మరిన్ని విజయాలు సాధిస్తా



మాది ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం. అమ్మ శివలక్ష్మి గృహిణి. నాన్న ఎం.నరహరి డ్రైవరుగా పనిచేస్తున్నారు. సంగం గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నా. బీచ్ వాలీబాల్, వాలీబాల్, షూటింగ్‌బాల్, సెపక్‌తక్రా క్రీడలూ ఆడతా. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో ఫ్రంట్, సెంటర్, బ్యాక్ రోవ్‌ల్లో కార్నర్ పొజిషన్‌లో ఉంటూ డిఫెన్స్ చేస్తూ.. ప్రతిభ కనబరిచా. సెమీఫైనల్ వరకు వెళ్లడం ఆనందంగా ఉంది. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఇష్టం. అందుకనుగుణంగా శిక్షణ లభించడంతో పలు క్రీడల్లో రాణిస్తున్నా.. భవిష్యత్తులో మరెన్నో విజయాలు అందుకునేలా కష్టపడతా.

EENADU Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆ 7386201191

REAL ESTATE

ధనలక్ష్మీపురం, కాకుపల్లి ఎంట్రన్స్‌లో పార్చున్ ఫ్లెట్స్ లేఅవుట్ నందు 21.5 అం॥లలో అద్భుతమైన డూప్లెక్స్ విల్లా & G+1 విల్లా అమ్మబడును. & ఓపెన్ ఫ్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 93469 48665

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

HOUSE FOR SALE

Material Chennai - Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

PLOT FOR SALE

Buchi: 2 E/F Plots for sale. Each Plot 30 Ankanas in Pallam reddy Layout. Near Seshadri Nagar. Call: 9100317010

WANTED

అనంతసాగరం చుట్టు ప్రక్కల నీటి వసతి కలిగిన వ్యవసాయ భూమి లీజుకి కావలెను. వివరాలకు సంప్రదించండి. Contact 93907 62498, 94409 81322.

JOBS

Wanted Male/Female with good Communication Skills to work in game zone (Age<30) (10.30am-8.30pm) Part Time&Full Time roles available ✆ 9391663689

ప్రముఖ సిపుడ్స్ ఆఫీసులో పని చేయుటకు Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను (Female), జీతం:10,000 + T.A. వెంకటేశ్వరపురం, నెల్లూరు. Contact 9000623771

ప్రముఖ వెజిటేరియన్ హోటల్ స్టోన్‌హౌస్‌పేటలో పనిచేయుటకు సప్లయర్స్, ప్యాకింగ్ స్టాఫ్, హెల్పర్స్ కావలెను. (M/F). Cont: 8885423099

కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో వంట చేయడానికి అనుభవం కలిగిన, ఏ బాదరాబంది లేని 45 ఏళ్ళ వయస్సు పైబడిన మహిళ కావలెను. ఆకర్ష జీయమైన జీతం. Contact 98480 14512.

నెల్లూరు ముత్తుకూరు రోడ్ నందు ఉన్న పెట్రోల్‌బంక్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. cell: 7013059017

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

మెకానికల్ ఇంజనీర్ కావలెను. B.Tech మెకానికల్ ఇంజనీరింగ్ చదివి ఎక్స్‌కావేటర్స్ మరియు హెవీ వెహికల్స్ నిర్వహణ నందు అనుభవం కలిగి ఉండాలి. జీతం నెలకి : 30,000, ఇన్సెంటివ్స్ అదనం.సంప్రదించండి. Contact Number 93907 62498.

DRIVERS

హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. నెల్లూరు టౌన్‌లో కంపెనీ నందు పని చేయుటకు సంప్రదించండి. ✆ 98488 85034

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Nellore
Old Door No.1961, New Door No.16/2/462 & 16/2/462/B, Ward No.16, Srinivasa Agraharam, Nellore Town, Nellore-524002.
Shaik Shakeer Basha
7013233633
Walk in on: 10th, January 2026 between 10am-5pm

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు నరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వేడుకగా రాహుకాల పూజలు

నెల్లూరు దర్గామిట్టలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం మహిళలు రాహుకాల పూజలు నిర్వహించారు. పలువురు నిమ్మకాయలతో అమ్మవారికి మాలలు వేసి దీపాలు వెలిగించారు. దాదాపు రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఉచిత భోజన పథకానికి దాతలు సహకారం అందించాలని ఆలయ ఈవో జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. సాయంత్రం కుంభ హారతులు ఇచ్చి పల్లకీ సేవ నిర్వహించారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(సాంస్కృతికం)

గోడ.. ప్రమాద జాడ

పొదలకూరు మండలం మరుపూరు గ్రామ శివారులో సాగునీటి కాలువపై ఉన్న వంతెన రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా ఉంది. రోడ్డు దెబ్బతిని ఎదురెదురు వాహనాలు వంతెన చివరి నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. అదుపుతప్పితే కాలువలోకి పడిపోయే పరిస్థితి ఉంది. రోడ్డు, రక్షణ గోడలకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. - ఈనాడు, నెల్లూరు

ఖాళీ స్థలం.. మురుగునీటి కూపం

నెల్లూరు హరనాథపురం ప్రాంతంలో ఖాళీ స్థలాలు మురుగునీటి కూపాలను తలపిస్తున్నాయి. వర్షాకాలంలో చేరుతున్న నీరు.. రోజుల తరబడి ఎక్కడికక్కడ నిలిచిపోయి తీవ్ర దుర్గంధంతో పాటు రోగాలకు కారణమవుతున్నాయి. దోమలకు, విష పురుగులకు ఆవాసాలుగా మారాయని, పరిస్థితిని చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

అబ్బురం.. అభినయం

పాఠశాలలకు సంక్రాంతి సెలవుల నేపథ్యంలో.. చివరి రోజు వివిధ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించగా.. పొదలకూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో శ్రీహరి, గోదాదేవి కల్యాణోత్సవాన్ని ప్రదర్శించారు. ఆ క్రమంలో విద్యార్థులు ఇలా కొలువుదీరి అబ్బురపరిచారు. - న్యూస్‌టుడే, పొదలకూరు

తప్పు చేసినా.. తాత్సారమేనా?

ఇరిగేషన్ శాఖలో ఉద్యోగినిపై డీఈ స్థాయి అధికారి వేధింపులు

ఈనాడు, నెల్లూరు: పద్మావతి సెంటర్, న్యూస్‌టుడే: తోటి సిబ్బంది.. అక్కడున్న అధికారుల తోనే ఆమె నిత్యం పనిచేస్తారు. మరో సెక్షన్‌లోని ఓ ఉన్నతాధికారి ఆమెతో అనుచితంగా ప్రవర్తించినా.. వారిలో ఏ మాత్రం కనికరం లేదు. పైగా బాధితురాలి నోరు మూయించే ప్రయత్నం జరుగుతుండటం నిర్ఘాంతపరుస్తోంది. నెల్లూరులోని ఇరిగేషన్ శాఖలో క్వాలిటీ కంట్రోల్ డివిజనల్ స్థాయి హోదాలో ఉన్న ఓ అధికారి కొన్ని రోజులుగా సెంట్రల్ డివిజన్ కార్యాలయంలో తిష్టవేశారు. అక్కడున్న ఓ మహిళా ఉద్యోగిపై వేధింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల అవి కాస్త శృతి మించడంతో.. భయపడిన సదరు ఉద్యోగిని.. ఆందోళన వ్యక్తం చేస్తూ.. కన్నీటిపర్యంతమైనట్లు సమాచారం. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించినా.. కనీస చర్యలకు ఉపక్రమించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సెంట్రల్ డివిజన్‌లో ఉన్న కొందరు అధికారులు సదరు డీఈకి వత్తాసు పలుకుతున్నారని.. వివాదాస్పద అధికారి అని తెలిసినా.. అక్కడకు వచ్చేందుకు ప్రోత్సహించారని సంబంధితశాఖ వర్గాలే చెబుతుండటం గమనార్హం.

● దీనిపై నెల్లూరు క్వాలిటీ కంట్రోల్ ఈఈ ధనుంజయులును వివరణ కోరగా.. సదరు అధికారి ఏడాదిగా ఆ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. అక్కడ ఏం పని అని అడిగితే సమాధానం దాటవేసేవారని తెలిపారు. అతడి తీరుపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించి.. తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కాలువల్లో నిక్షిప్తం.. రోగాలే సమస్తం

మురుగునీటిలో తాగునీటి పైపులు

జిల్లాలోని నగరాలు, పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి పాలకవర్గాలు రూ.లక్షలు వెచ్చిస్తున్నా.. వ్యాధుల ముప్పు పొంచి ఉంది. పలుచోట్ల పైపులైన్లు మురుగు కాలువల్లో వెళుతున్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో మంచినీటి పైపులు లీకై, మురుగు నీటితో కలిసి.. అవి తాగి పదిమందికి పైగా చనిపోయారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్), కావలి, గూడూరు పట్టణం, ఆత్మకూరు

మురుగు కాలువ పక్కనే కుళాయిలు

9.5 కి.మీ. దూరం

నెల్లూరు నగరవ్యాప్తంగా 54 డివిజన్లు ఉన్నాయి. 44 వేల కుళాయి కనెక్షన్లు ఉండగా దాదాపు 10 లక్షల మంది జనాభా ఉన్నారు. ఆయా ప్రాంతాలకు ప్రతిరోజూ 82 ఎంఎల్‌డీ పంపిణీ చేస్తున్నారు. పైపులైన్ల లీకేజీలు, గొట్టాల్లోకి మురుగు చేరడం వల్ల తాగునీరు కలుషితమవుతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో 9.5 కి.మీ. దూరం తాగునీటి పైపులైన్లు మురుగు కాలువల నుంచి వెళుతున్నాయి. కోటమిట్ట, ఫత్తేఖాన్ పేట, మన్సూర్‌నగర్, కపాడిపాళెం, వెంగళరావునగర్‌లో ఈ పరిస్థితి ఉంది. 406 కుళాయిలు కాలువలోనే ఉన్నాయి.

కలుషిత నీరే సరఫరా

కావలి పురపాలక సంఘంలో 40 వార్డులు ఉండగా.. ఒకటిన్నర లక్షల మంది జనాభా నివాసం ఉంటున్నారు. 260 కి.మీ. దూరం పైపులైన్ల ద్వారా నీరందుతోంది. మురుగు కాలువల్లోనే పైపులైన్ల వ్యవస్థ అంతర్భాగంగా కొనసాగుతోంది. పైపులైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి వల్ల పట్టణంలోని ఎస్సీకాలనీ, తుపాన్‌నగర్, బైరాగులకాలనీ తదితర ప్రాంతాల్లో నీరు కలుషితం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

కాలువల్లోనే పైపులు

గూడూరు మున్సిపాలిటీలో 34 వార్డులు ఉండగా.. లక్షకు పైగా జనాభా నివాసం ఉంటున్నారు. పైపులైన్లు 10 కి.మీ. దూరం ఉన్నాయి. పురపాలక సంఘం ద్వారా ఇళ్లకు ఏర్పాటు చేసిన పైపులైను భూమిలో కాకుండా కాలువల్లో ఉండడంతో తాగునీరు వచ్చే సమయంలో పైపులు లీకులు, మరమ్మతుల గురి కావడంతో కలుషితమై వస్తున్నాయి. పట్టణంలోని రాజ వీధి, ఎగువ వీరారెడ్డిపల్లి, గిరిజన కాలనీ, సాదువుపేట, అంబేడ్కర్ నగర్, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో పైపులైన్లు మురుగు కాలువల నుంచి వెళుతున్నాయి.

వాల్వ్‌లో వృథా నీరు

ఆత్మకూరు పట్టణంలో ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకుల చుట్టూ నీరు నిల్వ చేరింది. నీటిలో వాల్వ్‌లు మునిగి ఉన్నాయి. దాంతో వాల్వ్‌ల లీకేజీ ద్వారా నిల్వ ఉన్న నీరు పైపుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఎల్ఆర్‌పల్లి ప్రాంతానికి ట్యాంకు నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గతంలో తాగునీరు కలుషితం అయినట్లు స్థానికులు తెలిపారు. అప్పట్లో అధికారులు పరిశీలించి సమస్య పరిష్కరించారు. ప్రస్తుతం అదే సమస్య నెలకొంది.

క్లోజ్‌.. స్టోరేజ్

జిల్లాలో రెండో అతిపెద్ద నిమ్మ మార్కెట్ పొదలకూరు. రైతులు నిమ్మకాయలు అమ్ముకోడానికి తెచ్చిన సమయంలో గిట్టుబాటు ధర లేకుంటే భద్రపరుచుకోడానికి ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ఉపయోగంలో లేదు. ఇక్కడ రెండేళ్ల కిందట షార్ట్ సర్క్యూట్ కావడంతో మరమ్మతులు చేయకుండా నిరుపయోగంగా ఉంచారు. దీంతో రైతులు వ్యాపారులు అడిగిన ధరకు కాయలు ఇచ్చి వెళ్లిపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. - ఈనాడు, నెల్లూరు

పంట లెక్క.. పక్కాగా!

రైతుల సమ్మతి ఉంటేనే.. ఈ- క్రాప్ పూర్తయినట్లు

- రబీలో సాధారణ సాగు విస్తీర్ణం: 4,46,233 ఎకరాలు
- ఇప్పటి వరకు సాగులోకి వచ్చింది: 3,45,115 ఎకరాలు
- ఎనిమిదో తేదీకి పూర్తయిన ఈ-క్రాప్: 50,112
- ఈ-పంట నమోదుకు గుర్తించిన ల్యాండ్ పార్సిల్స్: 3,54,207
- ఇప్పటి వరకు నమోదైనవి : 34164

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: పంటల సాగులో ఎంతో కీలకమైన ఈ-పంట యాప్‌ను అన్నదాతలకు ప్రయోజనకరంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దింది. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా.. మొదటి సారి రైతుల సమక్షంలో.. వారి సమ్మతితోనే రబీలో నమోదు ప్రక్రియ జరగనుంది.

సాగు ముమ్మరం

పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలన్నా.. బీమా వర్తించాలన్నా.. అకాల వర్షాలు, వరదలు, ఇతర విపత్తుల కారణంగా పంట దెబ్బతిని పరిహారం పొందాలన్నా ఈ-పంట నమోదు కీలకం. ప్రభుత్వాలు సైతం ఈ వివరాలనే ప్రామాణికంగా తీసుకుంటాయి. ఇంత కీలకమైన నమోదు ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. ప్రస్తుత రబీ సీజన్‌లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండగా.. గత ఏడాది కంటే ఎక్కువగానే సాగు జరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి.

ముందస్తు సమాచారం

ప్రక్రియ మొత్తం రైతుల సమ్మతితోనే జరగనుంది. ఏ రోజు సాగు వివరాలు నమోదు చేస్తారన్న సమాచారాన్ని ముందుగానే రైతు చరవాణికి పంపుతారు. పూర్తయ్యాక.. ముగిసినట్లు సంక్షిప్త సందేశం వెళుతుంది. ఈ- పంట వెబ్‌లింక్, క్యూఆర్ కోడ్‌తో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖల సిబ్బంది ఏయే వివరాలు నమోదు చేశారో రైతులు సులువుగా తెలుసుకోవచ్చు. పొరపాట్లు ఉన్నా.. తప్పులు దొర్లినా.. రైతులు తనకు వచ్చిన ఎస్ఎంఎస్ లింక్ ద్వారా తిరస్కరించవచ్చు. అది తిరిగి వీఏఏ లాగిన్‌కు వెళుతుంది. అలా రైతు సమక్షంలో తిరిగి వివరాలు సేకరించి.. సరిచేస్తారు. ఇవన్నీ జరగాలంటే మాత్రం .. ఆధార్‌కు ఫోన్ నంబరు లింక్‌అయి ఉండాలి.

● జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి మాట్లాడుతూ.. జిల్లాలో ఫిబ్రవరి 25వ తేదీ వరకు ఈ-పంట నమోదు జరుగుతుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉమంగ్‌.. 2,374 సేవలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సేవలను మరింత చేరువ చేసేందుకు ఉమంగ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో కేంద్ర సంస్థలకు సంబంధించి 866, రాష్ట్ర, స్థానిక సంస్థలవి 1508 ఉండగా- చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అత్యవసర సాయం(హెల్ప్‌లైన్) కూడా సులువుగా పొందొచ్చు.

15 శాఖల పథకాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న

ముఖ్యమైనవి..

ఆరోగ్యం, వెల్‌నెస్, పోలీసు, న్యాయ సహాయం, రేషన్, ఆధార్, రవాణా, విద్య, నైపుణ్య శిక్షణ, ఉద్యోగం, ఉపాధి, బిల్లుల చెల్లింపు, మహిళలు, పిల్లలు వృద్ధుల సంరక్షణ, ఈ-డిస్ట్రిక్ట్ సర్వీసు, రైతు, వ్యవసాయం, యువత ఉపాధి కల్పన, సోషల్ సెక్యూరిటీ, పింఛన్లు, ప్రజా ఫిర్యాదులు.

ప్రభుత్వ పథకాలు కూడా..

సుమారు 15 ముఖ్య శాఖలకు చెందిన 5870 పథకాల పూర్తి వివరాలను యాప్‌లో పొందుపరిచారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, బ్యాంకింగ్, వ్యాపారం, విద్య, వైద్యం, రవాణా, రాయితీలు తదితర సేవలు కూడా పొందొచ్చు.

● ఆధార్ సేవలతో పాటు ఉద్యోగుల, పెన్షనర్ల భవిష్య నిధి(పీఎఫ్), జీవన్ ప్రమాణ్ డిజిటల్ నిర్ధారణ వంటి సేవలు సులువుగా లభిస్తాయి. మున్సిపాలిటీ, ఇంటి, కుళాయి పన్ను చెల్లింపులు, రేషన్, బస్సు, రైల్వే, విమాన సర్వీసుల వివరాలు, టిక్కెట్ బుకింగ్ ఉన్నాయి.

డిజిటల్ లాకర్

ఈ యాప్‌లో డిజిటల్ లాకర్ సౌకర్యం కూడా ఉంది. ఆధార్, రేషన్, విద్య, ఇతర ధ్రువపత్రాలను నేరుగా డౌన్‌లోడ్ చేసుకుని భద్రపరుచుకోవచ్చు.

డౌన్‌లోడ్ ఇలా..

గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి యూఎంఏఎన్‌జీ అని టైప్ చేస్తే యాప్ కనిపిస్తుంది. అది ఇన్‌స్టాల్ చేసుకుని మీ చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

యువత దేశానికి మూల స్తంభాలు

జ్యోతి వెలిగించి వివేకానంద జయంతి ఉత్సవాలు ప్రారంభిస్తున్న వీసీ శ్రీనివాసులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వీసీ అల్లం శ్రీనివాసులు తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్నెల్ ఆధ్వర్యంలో నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఆయన జయంతిని నిర్వహించారు. యువత చేసిన పలు నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సెట్నెల్ సీఈవో నాగేశ్వరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ హజరత్‌బాబు, యూత్ అధికారి మహిధర్, బీసీ వెల్ఫేర్ అధికారిణి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నెలల గడువు.. లక్ష్యాలే బరువు

పల్లె పండగ పనుల వేగవంతానికి చర్యలు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: పల్లె పండగ పేరుతో ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న ఉపాధి(వీబీ జీ రామ్‌జీ) పనులను వేగవంతం చేయాలన్న ఆదేశాలు జిల్లా అధికారులకు అందాయి. దాంతో సంక్రాంతి ముగిసిన వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గత ఏడాది 1.0ను పూర్తి చేయగా.. ఈ ఏడాది 2.0ను మార్చిలోపు పూర్తి చేయాలని ఇటీవల ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ప్రస్తుత ఆదేశాలు జారీ అయ్యాయి.

ఇప్పటికే లక్ష్యం.. చేయాల్సిందే తథ్యం

జిల్లాలో వేయి మినీ గోకులాల నిర్మాణం కోసం రూ. 23 కోట్లు విడుదల చేయగా.. 600 మాత్రమే పూర్తి చేశారు. రెండు వేల ఎకరాల్లో నిమ్మ, మామిడి మొక్కలు నాటాలని.. ఎకరాకు రూ. 50వేలు కేటాయించగా- 1900 ఎకరాల్లో నాటినట్లు నివేదిక ఇచ్చారు. మిగిలిన 100 ఎకరాల్లో మార్చిలోపు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక 175 కి.మీ. సిమెంట్ రోడ్లు, 24 కి.మీ. బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 94కోట్లు విడుదల చేయగా.. 80 శాతం పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 2000 ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ. 76 లక్షలు విడుదల చేయగా.. 1642 పూర్తి చేశారు. రైతుల పొలాల్లో 1600 పంట గుంతలకు రూ. 43 లక్షలు విడుదల చేయగా.. 106 మాత్రమే పూర్తి చేశారు. 3,700 కంపోస్టు గుంతలకు రూ. 2 కోట్లు విడుదల కాగా.. 1590 నిర్మించారు. ఇక ఇంటింటా ఇంకుడు గుంతలు, పంట గుంతల నిర్వహణకు జాతీయస్థాయి అవార్డు లభించింది. దీనిపై డ్వామా పీడీ గంగాభవాని మాట్లాడుతూ.. 'రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు తప్పకుండా అనుకున్న లక్ష్యాలను చేరుకుంటాం. అందుకు తగ్గ ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం' అని అన్నారు.

కొడవలూరులో కంపోస్టు గుంత పనులను పరిశీలిస్తున్న పీడీ గంగాభవాని

వెంకయ్యనాయుడు రాక 12న

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9.25 గంటలకు హైదరాబాద్‌లో విమానంలో బయలుదేరి 10.35 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 12.10 గంటలకు వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్టుకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం గొలగమూడి రోడ్డులోని వీపీఆర్ శాంతి నికేతన్‌లోని విల్లా నంబరు -10ని సందర్శిస్తారు. 13, 14, 15, 16 తేదీల్లో స్వర్ణభారత్ ట్రస్టులోనే బస చేయనున్నారు. 17వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్లనున్నారు.

మార్కెట్ ఫీజు వసూలుకు విజిలెన్స్ బృందాలు

మూడు జిల్లాల మార్కెట్ కమిటీల కార్యదర్శులతో సమావేశమైన ఆర్జేడీ శ్రీనివాసరావు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యాలను మార్చిలోగా పూర్తిచేయాలని మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల మార్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి వరలక్ష్మి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆర్జేడీ మాట్లాడుతూ.. మార్కెట్ ఫీజు వసూలుకు సిబ్బందితోపాటు, విజిలెన్స్ బృందాలను నియమించామన్నారు. చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ ఉత్పత్తుల రవాణాపై ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో ఏ పంట ఎంత సాగైంది, ఎంత ఉత్పత్తి వస్తుంది, ఇప్పటి వరకు ఎంత విక్రయం జరిగిందనే వివరాలు సేకరించాలన్నారు. కందుకూరు, కొండపి, మద్దిపాడు, మార్కాపురం, పొదిలి కమిటీల్లో ఫీజు వసూలు 50 శాతం లోపు ఉండటంతో వారిని వివరణ కోరారు. రానున్న మూడు నెలల్లో లక్ష్యం చేరుకోవాలన్నారు. రైతు బజార్లలో ధరలు పరిశీలించి ఏదైనా కూరగాయలు, నిత్యావసర వస్తువులను అధికధరలకు విక్రయిస్తుంటే ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి విక్రయించడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ పాల్గొన్నారు. మార్కెటింగ్ శాఖ డీఈ పవన్‌కుమార్‌కు ఈఈగా ఉద్యోగోన్నతి కల్పించి కడపకు బదిలీ చేసిన సందర్భంగా ఆయనను ఆర్జేడీ సత్కరించారు.

కోడూరుపాడులో కార్డన్ సెర్చ్

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలంలోని కోడూరుపాడు గ్రామం కల్తీ కాలనీలో శుక్రవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇద్దరు సీఐలు, ఎనిమిది మంది ఎస్సైలు, సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పలు ఇళ్లల్లో సోదాలు చేయగా సరైన పత్రాలు లేని 28 బైక్‌లు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో నెల్లూరుగ్రామీణ ఇన్‌స్పెక్టర్ జి.వేణు, పొదలకూరు సీఐ రామకృష్ణా రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

రైల్వే పోలీసుల తనిఖీలు

ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే డీఎస్పీ, రైల్వే పోలీసులు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఇటీవల రైళ్లలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో నెల్లూరు రైల్వే పోలీసులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం ప్రధాన రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల సంచుల్లో మండే స్వభావం ఉన్న వస్తువులు ఉన్నాయేమో పరిశీలించారు. కొంత మంది తమ వద్ద ఉన్న అగ్గిపెట్టెలు, సిగరెట్ లైటర్లు స్వచ్ఛందంగా ఇచ్చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైలు ప్రయాణాల్లో అగ్ని ప్రమాదాలు జరిగే వస్తువులు తీసుకువెళ్లరాదని నెల్లూరు రైల్వే డీఎస్పీ మురళీధర్ ప్రయాణికులకు సూచించారు. రైల్వే సీఐ సుధాకర్, ఐపీఎఫ్ రమేష్, ఎస్సై హరిచందన, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల డిమాండ్లు పరిష్కరించాలి

కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు అమలు చేయాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ న్యాయవాదులు నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పులిమి అయ్యప్పరెడ్డి తదితరులు మాట్లాడుతూ.. హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమల్లోకి తేవాలని, న్యాయమిత్ర పథకం కింద జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక భృతి చెల్లించాలని, న్యాయవాదులకు ఆరోగ్య బీమా పథకం ప్రకటించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల విధుల బహిష్కరణతో వివిధ కోర్టుల్లో కేసులు విచారణ జరగక.. వాయిదాలు పడ్డాయి.

వంతెన పూర్తి... అప్రోచ్ రోడ్లు అసంపూర్తి

బ్రిడ్జి కింద ప్రవహిస్తున్న వరదనీరు

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

'**అ**సంపూర్తిగా ఉన్న పంబలేరు హైలెవల్ వంతెన పనులు త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.' సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ర.భ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గతేడాది జులై 21న గూడూరు పర్యటనలో ప్రకటించారు. ఆరు నెలలైనా పనులు మాత్రం అడుగు ముందుకు పడలేదు. 90 శాతం పనులు పూర్తయినా.. కేవలం పది శాతం పనులకు నిధులు కేటాయించక వాహనదారులు నరక యాతన పడుతున్నారు.

● గూడూరు పట్టణంలోని నుంచి వాహనాలు జాతీయ రహదారికి చేరుకునేందుకు వరదల సమయంలో చప్టాపై వరదనీరు ఉద్ధృతంగా ప్రవహించినపుడు ఇబ్బందులు పడ్డారు. అప్పట్లో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ చొరవ తీసుకొని హైలెవల్ వంతెన నిర్మాణాన్ని నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. వంతెన నిర్మాణం పూర్తయి అప్రోచ్ రోడ్ల పనులు నిలిచిపోయాయి. నిర్మాణ వ్యయం పెరిగిందని గుత్తేదారులు పనులు నిలిపేశారు.

● ర.భ శాఖ ఈఈ రామాంజనేయులు మాట్లాడుతూ... పంబలేరు హైలెవల్ వంతెన అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.9 కోట్లు అవసరమని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కంట్రోల్ రూము ఏర్పాటు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అల్ప పీడన ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజల సహాయార్థం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ హిమాన్షుశుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగ్నేయ బంగాళాఖాతం.. దాని సమీప తూర్పు భారత మహాసముద్ర ప్రాంతంలో ఏర్పడిన అల్ప పీడనం తీవ్ర వాయుగుండంగా మారిన కారణంగా.. ఈ నెల 10 నుంచి12వ తేదీ వరకు జిల్లాలో చిన్నపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూము నంబర్లు 0861-2331261, 7995576699, 1077లో సంప్రదించాలని సూచించారు.

(c) eenadu

దరఖాస్తు చేశారా?

☛ ఐపీఆర్‌సీలో అప్రెంటిస్ ఖాళీలు (100)
ఇంటర్వ్యూ తేదీ: 11.01.2026

☛ ఎన్‌హెచ్‌ఐడీసీఎల్‌లో అసోసియేట్స్ పోస్టులు (64)
చివరి తేదీ: 12.01.2026

ప్రాక్టీస్ బిట్స్

జనరల్ స్టడీస్ - భౌతికశాస్త్రం

1. 20మీ.ఎత్తు ఉన్నభవనంపైనుంచి 0.5కిలోల బంతిని వదిలారు. అది నేలను తాకే ముందు దాని గతిశక్తి?
   1) 50J 2) 70J 3) 190J 4) 100J
2. 40 కిలోల బరువున్న ఒక అమ్మాయి 5 మీటర్ల ఎత్తు ఉన్న మెట్ల వరుసను 4 సెకన్లలో ఎక్కే స్తుంది. ఈ క్రమంలో ఆమె పొందే సామర్థ్యం?
   1) 200W 2) 500W 3) 250W 4) 100W
3. తలపై 50 కిలోల బరువు మోసే వ్యక్తి కదలకుండా నిశ్చలంగా ఉన్నాడు. అతడు చేసే పని?
   1) 25J 2) 10J 3) 0 4) 50J
4. వర్షాకాలంలో రోడ్లపై పడిన నూనెపై రంగులు కనబడటానికి కారణం?
   1) కాంతి విక్షేపణ 2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) కాంతి పరిక్షేపనం 4) కాంతి వ్యతికరణం
5. కిందివాటిలో సరికానిది?
   ఎ) పొగమంచు పట్టినపుడు వీధి దీపాల చుట్టూ కని పించే రంగులు వలయాలకు కారణం - ధ్రువణం
   బి) అతిధ్వనులతో చేసే స్కానింగ్ ప్రక్రియ ద్వారా శరీర అంతరనిర్మాణం తెలుసుకోవడం - వివర్తనం
   సి) 3డీ ఫొటోగ్రఫీని హేలోగ్రఫీ అంటారు.
   డి) రాత్రిపూట ఆకాశం నల్లగా ఉంటుంది. కారణం కాంతి లేక పరిక్షేపణం జరగకపోవడం.
   1) ఎ 2) ఎ, సి 3) ఎ, డి 4) ఎ, బి

సమాధానాలు: 1-4; 2-2; 3-3; 4-4; 5-1.

గుర్తించి.. అన్వయించి.. కనిపెడితే!

జనరల్ స్టడీస్ - రీజనింగ్

ఇంటి ఖర్చుల లెక్కలు, వ్యాపార లావాదేవీలు, సమయపాలన, ఏదైనా నిర్ణయం తీసుకోవడం తదితర నిత్య జీవిత వ్యవహారాల్లో కూడికలు, తీసివేతలు, భాగహారాలు, గుణకారాల వంటి గణిత పద్ధతులను తప్పకుండా ఉపయోగించాల్సి వస్తుంది. ఈ క్రమంలో సంఖ్యల మధ్య సంబంధాలను గ్రహించి, గణిత సూత్రాలను వాడి సమస్యలను తార్కికంగా పరిష్కరిస్తుంటారు. ఆ ప్రక్రియలనే సంఖ్యా పరిక్రియలు అంటారు. ఇందులో ఇచ్చిన ప్రశ్నలోని సంఖ్యల మధ్య నిర్దిష్ట నియయం లేదా నమూనా ఉంటుంది. దానిని గుర్తించి, ప్రశ్నకు అన్వయించి సమాధానాన్ని కనుక్కుంటే సులభంగా మార్కులు సాధించుకోవచ్చు. ఇందులో భాగంగా నంబర్ సిరీస్, మిస్సింగ్ నంబర్లు, సంఖ్యా సాదృశ్యం, గణిత గుర్తుల మార్పులపై పోటీ పరీక్షల్లో ప్రశ్నలు వస్తుంటాయి. వాటికి వేగంగా జవాబులు రాయాలంటే ప్రాథమిక గణిత సూత్రాలు, వర్గాలు, ఘనాలు, ప్రధాన సంఖ్యల మొదలైన వాటి గురించి అభ్యర్థులు తెలుసుకోవాలి.

సంఖ్యా పరిక్రియలు

సాధారణంగా గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు అనేవి ప్రాథమిక పరిక్రియలు. వీటిని వివిధ రకాల సంఖ్యలపై అనువర్తింపజేసి పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడు గుతారు. మొదటి రెండు పదాల్లో ఉపయోగించిన నియమాన్ని గుర్తించి, దానిని ఇచ్చిన ప్రశ్నకు అనువర్తింపజేయడం ద్వారా సమాధానాన్ని గుర్తించవచ్చు.

మాదిరి ప్రశ్నలు

1. 5 @ 3 = 34, 7 @ 2 = 53 అయితే 10 @ 6 = ?
1) 64 2) 100
3) 36 4) 136

వివరణ: $a @ b = a^2 + b^2$ ని అనుసరించి

$5 @ 3 = 5^2 + 3^2 = 25 + 9 = 34$

$7 @ 2 = 7^2 + 2^2 = 49 + 4 = 53$

$10 @ 6 = 10^2 + 6^2$

$= 100 + 36 = 136$

జ: 4

2. 23 # 21 = 22, 57 # 25 = 41 అయితే 36 # 18 = ?
1) 27 2) 54
3) 28 4) 45

వివరణ: $a \# b = \frac{a+b}{2}$ ని అనుసరించి

$23 \# 21 = \frac{23+21}{2} = \frac{44}{2} = 22$

$57 \# 25 = \frac{57+25}{2} = \frac{82}{2} = 41$

$36 \# 18 = \frac{36+18}{2} = \frac{54}{2} = 27$

జ: 1

3. 9 ★ 4 = 173, 12 ★ 6 = 330 అయితే 17 ★ 4 = ?
1) 440 2) 441 3) 445 4) 454

వివరణ: $a ★ b = (a + b)^2 + b$ ని అనుసరించి

$9 ★ 4 = (9 + 4)^2 + 4 = 13^2 + 4 = 169 + 4 = 173$

$12 ★ 6 = (12 + 6)^2 + 6 = 18^2 + 6 = 324 + 6 = 330$

$17 ★ 4 = (17 + 4)^2 + 4 = 21^2 + 4 = 441 + 4 = 445$

జ: 3

4. 16 ₹ 8 = 192, 10 ₹ 11 = 111 అయితే 15 ₹ 4 = ?
1) 301 2) 181 3) 201 4) 221

వివరణ: $a ₹ b = a^2 + b^2 - ab$ ని అనుసరించి

$16 ₹ 8 = 16^2 + 8^2 - 16 \times 8 = 256 + 64 - 128 = 320 - 128 = 192$

$10 ₹ 11 = 10^2 + 11^2 - 10 \times 11 = 100 + 121 - 110 = 221 - 110 = 111$

$15 ₹ 4 = 15^2 + 4^2 - 15 \times 4 = 225 + 16 - 60 = 241 - 60 = 181$

జ: 2

5. 20 $ 10 = 27000, 5 $ 3 = 512 అయితే 15 $ 5 = ?
1) 6200 2) 9000 3) 8000 4) 27000

వివరణ: $a \$ b = (a + b)^3$ ని అనుసరించి

$20 \$ 10 = (20 + 10)^3 = 30^3 = 27000$

$5 \$ 3 = (5 + 3)^3 = 8^3 = 512$

$15 \$ 5 = (15 + 5)^3 = 20^3 = 8000$

జ: 3

6. 75 + 25 = 2500, 26 + 24 = 625 అయితే 14 + 16 = ?
1) 525 2) 445
3) 625 4) 225

వివరణ: $a + b = \left(\frac{a+b}{2}\right)^2$ ని అనుసరించి

$75 + 25 = \left(\frac{100}{2}\right)^2 = 50^2 = 2500$

$26 + 24 = \left(\frac{50}{2}\right)^2 = (25)^2 = 625$

$14 + 16 = \left(\frac{30}{2}\right)^2 = 15^2 = 225$

జ: 4

7. 143 – 123 = 6, 256 – 122 = 56 అయితే 786 – 234 = ?
1) 213 2) 312 3) 321 4) 322

వివరణ: $abc - def = a \times b \times c - d \times e \times f$ ని అనుసరించి

$143 - 123$
$= 1 \times 4 \times 3 - 1 \times 2 \times 3$
$= 12 - 6 = 6$

$256 - 122 = 2 \times 5 \times 6 - 1 \times 2 \times 2$
$= 60 - 4 = 56$

$786 - 234 = 7 \times 8 \times 6 - 2 \times 3 \times 4$
$= 336 - 24 = 312$

జ: 2

8. 72 ÷ 8 = 136, 84 ÷ 10 = 184 అయితే 146 ÷ 3 = ?
1) 155 2) 515 3) 115 4) 511

వివరణ: $a \div b = a + b^2$ ని అనుసరించి

$72 \div 8 = 72 + 8^2 = 72 + 64 = 136$

$84 \div 10 = 84 + 10^2 = 84 + 100 = 184$

$146 \div 3 = 146 + 3^2 = 146 + 9 = 155$

జ: 1



9. 7 × 5 × 3 = 101, 4 × 6 × 2 = 60 అయితే 8 × 9 × 10 = ?
1) 1245 2) 1145 3) 1415 4) 1545

వివరణ: $a \times b \times c = a^2 + b^2 + c^3$ ని అనుసరించి

$7 \times 5 \times 3 = 7^2 + 5^2 + 3^3$
$= 49 + 25 + 27$
$= 49 + 52 = 101$

$4 \times 6 \times 2 = 4^2 + 6^2 + 2^3$
$= 16 + 36 + 8 = 60$

$8 \times 9 \times 10 = 8^2 + 9^2 + 10^3$
$= 64 + 81 + 1000 = 1145$

జ: 2

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

సీనియర్ ఇంటర్ వృక్షశాస్త్రం - బ్యాక్టీరియమ్‌లు

ఫైనల్ పరీక్షలు 2026 - ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

1. మానవుడి పేగుల్లో సాధారణంగా నివ సించే బ్యాక్టీరియమ్ ఏది? దాని జీవ సాంకేతికశాస్త్రంలో ఎలా ఉపయోగిస్తారు?

జ: 1) ఎశ్చరీషియాకోలై (ఎ.కోలై) 2) ఇన్సులిన్ హార్మోన్ తయారీలో ఉపయోగిస్తారు.

2. బహురూప బ్యాక్టీరియమ్‌లు అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి. **2 మార్కులు**

జ: వాతావరణ పరిస్థితి, లభ్యమయ్యే పోషకాలను బట్టి వాటి ఆకా రాన్ని మార్చుకునే బ్యాక్టీరియమ్‌లను బహురూప బ్యాక్టీరియమ్‌లు అంటారు. ఉదా: అసిటో బ్యాక్టర్

3. లైంగిక పైలస్ అంటే ఏమిటి? వాటి విధిని తెలపండి.

జ: 1) బ్యాక్టీరియమ్‌లో సంయుగ్మం జరగడానికి కావలసిన సంయు గ్మనాళాన్ని లైంగిక పైలస్ అంటారు. 2) దాత కణం నుంచి DNAను గ్రహీత కణంలోకి బదిలీ చేయడానికి సంయుగ్మ నాళం తోడ్పడుతుంది.

4. జీనోఫోర్ అంటే ఏమిటి?

జ: బ్యాక్టీరియమ్‌లోని ప్రధాన జన్యుపదార్థాన్ని జీనోఫోర్ అంటారు. ఇది రెండు పోగుల వలయాకార DNA.

5. ప్లాస్మిడ్ అంటే ఏమిటి? దాని ప్రాముఖ్యత?

జ: 1) బ్యాక్టీరియం కణద్రవంలో అదనంగా ఉన్న చిన్న వలయాకార రెండు పోగుల DNAను ప్లాస్మిడ్ అంటారు. 2) జెనిటిక్ ఇంజినీరిం గ్‌లో ప్లాస్మిడ్ క్లోనింగ్ వాహకంగా ఉపయోగపడుతుంది.

6. సంయుగ్మం అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?

జ: 1) ఈ ప్రక్రియలో రెండు సజీవ బ్యాక్టీరియమ్‌లు దగ్గరగా చేరి దాత కణం నేరుగా DNAను గ్రహీత కణంలోకి బదిలీ చేస్తుంది. 2) ఈ విధానాన్ని లెడర్‌బర్గ్, టాటమ్‌లు ఎ.కోలైలో పరిశీలించారు.

7. జన్యు పరివర్తన అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?

జ: 1) జన్యు పరివర్తన అంటే నగ్న DNA ఖండితాలను పరిసర వాతావరణం నుంచి గ్రహించి, గ్రహీత కణంలో దాని జన్యు సమా చారం వ్యక్తమవడం. 2) గ్రిఫిత్, స్ట్రెప్టోకోకస్ న్యూమోనియేలో కనుగొన్నారు.

8. జన్యువహనం అంటే ఏమిటి? దాన్ని ఎవరు ఏ జీవిలో కనుగొన్నారు?

జ: 1) బ్యాక్టీరియోఫాజ్ ద్వారా జన్యుపదార్థం ఒక బ్యాక్టీరియం నుంచి వేరొక బ్యాక్టీరియమ్‌కు బదిలీ చెందడాన్ని జన్యువహనం అంటారు.
2) ఈ విధానాన్ని లెడర్‌బర్గ్, జిండర్‌లు సాల్మోనెల్లా టైఫిమ్యూ రియమ్‌లో కనుగొన్నారు.

అనువంశికత సూత్రాలు, వైవిధ్యత (2 మార్కుల ప్రశ్నలు)

రచయిత: టి.నాగరాజు

అక్కడ పాఠశాలల్లో అన్ని రకాల శిక్షలు రద్దు!

కరెంట్ అఫైర్స్

వ్యవసాయ భూముల్లో అడవుల పెంపకం కోసం రైతులకు ఆర్థిక ప్రోత్సాహాన్ని ఇచ్చే కార్బన్ క్రెడిట్ పథకం ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రారం భమైంది. పాఠశాలల్లో అన్ని రకాల శారీరక, మానసిక శిక్షలను మహారాష్ట్ర ప్రభుత్వం నిషే ధించింది. హైడ్రోజన్ ఇంధన సెల్‌తో నడిచే ప్రయాణికుల నౌక వారణాసిలో అందుబాటు లోకి వచ్చింది. మహాత్మా గాంధీ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రం రద్దు చేసి దాని స్థానంలో 'వీబీ- జీ రామ్ జీ' పేరుతో కొత్త బిల్లు తెచ్చింది. కృత్రిమ మేధ వినియోగంలో అమె రికా, చైనా తర్వాతి స్థానంలో భారత్ నిలి చింది. ప్రాధాన్యం ఉన్న ఇలాంటి వర్తమాన వ్యవహారాలన్నింటినీ వాటి పూర్వాపరాలతో సహా పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. ఇటీ వల భారత్‌లో మెస్సీ, విదేశాల్లో మోదీ పర్యట నల విశేషాలు, వార్తల్లో నిలిచిన ప్రాంతాలు, వ్యక్తులు, కీలక నియామకాలు, క్రీడల విజేతలు, అవార్డుల గ్రహీతలు, ముఖ్య సదస్సుల వివరాలనూ గుర్తుంచుకోవాలి.

మాదిరిప్రశ్నలు

1. సమాచార ప్రధాన కమిషనర్ (సీఐసీ)గా ఇటీవల ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు?



రాజ్‌కుమార్ గోయల్

   1) జయవర్మ సిన్హా
   2) సంజీవ్‌కుమార్ జిందాల్
   3) రాజ్‌కుమార్ గోయల్
   4) స్వాగత్‌దాస్
2. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పరిమితిని 74% నుంచి ఎంత శాతం పెంచే బిల్లుకు కేంద్రమంత్రి మండలి ఆమోదం లభించింది?
   1) 80% 2) 90% 3) 78% 4) 100%
3. పండ్ల తోటల సాగులో 2024–25లో 1.93 కోట్ల టన్నుల ఉత్పత్తితో దేశంలోనే తొలిస్థానంలో నిలిచిన రాష్ట్రం ఏది?
   1) తెలంగాణ 2) మహారాష్ట్ర
   3) ఆంధ్రప్రదేశ్ 4) మధ్యప్రదేశ్

నోట్: ✦ దేశవ్యాప్తంగా 71.70 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 8.07 లక్షల హెక్టార్లలో పండ్లు పండిస్తున్నారు.
✦ 1.68 కోట్ల టన్నుల ఉత్పత్తితో మహారాష్ట్ర 2వ స్థానంలో, 1.02 కోట్ల టన్నుల ఉత్పత్తితో మధ్యప్రదేశ్ 3వ స్థానంలో ఉంది.
✦ తెలంగాణ 15వ స్థానంలో నిలిచింది. (1.81 లక్షల హెక్టార్లలో పండ్లు పండిస్తున్నారు)
✦ ఆంధ్రప్రదేశ్‌లో 1.11 లక్షల హెక్టార్లలో అరటి పండిస్తున్నారు.

4. 5వ స్క్వాష్ ప్రపంచకప్ 2025ను గెలిచిన దేశం ఏది?
   1) ఇండియా 2) రష్యా 3) అమెరికా 4) కెనడా

నోట్: ✦ స్క్వాష్ వరల్డ్‌కప్ డిసెంబరు 9 నుంచి డిసెం బరు 14 వరకు చెన్నైలో జరిగింది. వరుసగా 3వ సారి ఈ వరల్డ్‌కప్ ఇండియా (చెన్నై 2011, 2023, 2025)లో జరిగింది.
✦ 2025 స్క్వాష్ ప్రపంచకప్ రన్నర్ - హాంకాంగ్.
✦ 1996లో మొదటి స్క్వాష్ వరల్డ్‌కప్ జరగ్గా ఆస్ట్రే లియా విజేతగా నిలిచింది. రెండోది 1999లో జరగగా విజేత- ఇంగ్లండ్. 3వ (2011), 4వ (2023) విజేత ఈజిప్ట్, 5వది 2025లో జరగ్గా విజేత- ఇండియా.

5. ఇటీవల ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ భారత్ పర్యటన సందర్భంగా 70 అడుగుల ఎత్తైన అతని ఇనుప విగ్రహాన్ని ఎక్కడ ఆవిష్కరించారు?
   1) హైదరాబాద్ 2) ముంబయి
   3) దిల్లీ 4) కోల్‌కతా
6. భారతదేశంలో 95, 96వ రామ్‌సర్ సైట్స్ గుర్తించండి.
   1) కోప్ర రిజర్వాయర్ (ఛత్తీస్‌గఢ్), సిలిసెర్ఢ్ లేక్ (రాజస్థాన్)
   2) ఉదయ్‌పూర్ లేక్ (బిహార్), కోప్ర రిజర్వాయర్ (ఛత్తీస్‌గఢ్)
   3) మినార్ వెట్‌లాండ్ కాంప్లెక్స్ (రాజస్థాన్), గోకుల్ రిజర్వాయర్ (బిహార్)
   4) కిచ్చన్ వెట్‌లాండ్ (రాజస్థాన్), సిలిసెర్ఢ్ లేక్ (రాజస్థాన్)
7. తొలి ఫెమీనా మిస్‌ఇండియా మెహర్ కాస్టలినో ఇటీ వల మరణించారు. ఏ సంవత్సరంలో ఆమె ఫెమీనా మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకున్నారు?
   1) 1971 2) 1974 3) 1964 4) 1969
8. కిందివాటిలో సరైంది.
   ఎ) భారత ప్రధాని నరేంద్ర మోదీ 2025, డిసెంబరు 15-18 తేదీల్లో జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ పర్యటనకు వెళ్లారు.
   బి) జోర్డాన్ ప్రధాని - అబి అహ్మద్ అలీ.
   సి) జోర్డాన్ రాజు - అల్ హుసేన్ బిన్ అబ్దుల్లా-2.
   డి) జోర్డాన్ - భారత్ మధ్య దౌత్య సంబంధాలు మొదలై 75 సంవత్సరాలు పూర్తయింది.
   1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి

నోట్: ✦ జోర్డాన్ దేశ ప్రధాని - జాఫర్ హసన్
✦ అబి అహ్మద్ అలీ - ఇథియోపియా ప్రధాని

9. 'ది వన్ క్రికెట్, మై లైఫ్ అండ్ మోర్' పుస్తక రచయిత?
   1) సచిన్ 2) రోహిత్ శర్మ
   3) విరాట్ కోహ్లీ 4) శిఖర్ ధావన్
10. ఫిఫా–2025 ఉత్తమ ఫుట్‌బాలర్లుగా ఎవరు ఎంపికయ్యారు?



ఉస్మాన్ డెంబెల్ | ఐతానా బొన్మాటి

   1) ఉస్మాన్ డెంబెల్ (పురుషుల) - ఫ్రాన్స్, ఐతానా బొన్మాటి (మహిళల) - స్పెయిన్
   2) కైలియన్ ఎంబప్పే (ఫ్రాన్స్), అలెక్సా పుటెల్లాస్ (స్పెయిన్)
   3) ఎర్లింగ్ హాలండ్ (నార్వే), సామ్ కెర్ (ఆస్ట్రేలియా)
   4) వినిసియస్ జూనియర్ (బ్రెజిల్), లారెన్ జేమ్స్ (ఇంగ్లండ్)

నోట్: ఐతానా బొన్మాటికి వరుసగా మూడో ఏడాది ఈ అవార్డు వచ్చింది.

11. కిందివాటిలో సరైనవి.
   ఎ) 47వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ డిసెంబరు 13-15 తేదీల్లో దేహ్రాడూన్‌లో జరిగింది.
   బి) జెరియాట్రిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సదస్సు ఉత్త ర్‌ప్రదేశ్‌లోని ఆగ్రాలో డిసెంబరు 12-14 తేదీల్లో జరిగింది.
   సి) మొదటి బ్రిడ్జ్ సమావేశం డిసెంబరు 8-11 తేదీల్లో అబుదాబిలో జరిగింది. (ప్రపంచంలోనే అతిపెద్ద మీడియా కార్యక్రమం).
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి, సి
12. కెనడాకు చెందిన ప్రపంచ ఆర్థిక సలహా సంస్థ అర్టన్ క్యాపిటల్ 2025 సంవత్సరానికి గాను, విడుదల చేసిన పాస్‌పోర్ట్ ఇండె క్స్‌లో మొదటి స్థానంలో నిలిచిన దేశం?



   1) సింగపూర్ 2) యూఏఈ
   3) స్పెయిన్ 4) ఇండియా

నోట్: ✦ సింగపూర్, స్పెయిన్ 2వ ర్యాంక్.
✦ బెల్జియం, ఫ్రాన్స్, స్వీడన్, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్ 3వ ర్యాంక్.
✦ ఇండియా 67వ ర్యాంక్.

13. కిందివాటిలో సరైంది.
   ఎ) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో 'విక సిత్ భారత్ రోజ్‌గార్, అజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ - జీ రామ్ జీ) బిల్లు - 2025ను కేంద్రం తీసుకొచ్చింది.
   బి) జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని 2005, సెప్టెంబరు 7న చేశారు.
   సి) ఉపాధిహామీ పథకం - 2006, ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లిలో అమల్లోకి వచ్చింది.
   డి) 2009లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం పేరును మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధిహామీ చట్టంగా మార్చారు.
   1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి
14. కిందివాటిలో సరైనవి.
   ఎ) ఇటీవల మోదీని ఇథియోపియా ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో సత్కరించింది.



   బి) ఇథియోపియా రాజధాని - అడిస్ అబాబా.
   సి) ఇథియోపియా కరెన్సీ - బిర్ర్
   డి) ఆఫ్రికన్ యూనియన్ ప్రధాన కార్యాలయం అడిస్ అబాబాలో ఉంది.
   1) ఎ, బి 2) ఎ, బి, సి, డి
   3) ఎ, బి, సి 4) ఎ, సి
15. ఏఐ (కృత్రిమమేధ) సాంకేతిక అభివృద్ధి వినియో గంలో అంతర్జాతీయంగా భారత్ ఏ స్థానంలో నిలిచింది?
   1) 2 2) 1 3) 3 4) 4

నోట్: ✦ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ '2025 గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ టూల్ నివేదిక వెల్లడించింది.
✦ అమెరికా, చైనా మొదటి, రెండో స్థానాల్లో ఉన్నాయి.

16. డిసర్ట్ సైక్లోన్-II సంయుక్త సైనిక విన్యాసాలు 2025, డిసెంబరు 18 నుంచి 30 వరకు యూఏఈలోని అబుదాబిలో ఏయే దేశాల మధ్య జరిగాయి?
   1) భారత్ - యూఏఈ 2) భారత్ - కువైట్
   3) భారత్ - ఖతర్ 4) భారత్ - మలేసియా

నోట్: ✦ ఏక్తా: భారత్ - మాల్దీవులు మధ్య నావికాదళ విన్యాసాలు.

17. ఎస్‌బీఐ కొత్త మేనేజింగ్ డైరెక్టర్‌గా కిందివారిలో ఎవరు నియమితులయ్యారు?
   1) కిరణ్ గుప్తా 2) రంజిత్ రంజన్
   3) రవికిరణ్ 4) రవిరంజన్

నోట్: ✦ ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా తొలి మహిళా అధ్యక్షు రాలిగా సంగీతా బారువా పిశారోటి ఎన్నికయ్యారు.

18. రైతుల కోసం కార్బన్ క్రెడిట్ పథకాన్ని ప్రారంభిం చిన రాష్ట్రం ఏది?
   1) రాజస్థాన్
   2) గుజరాత్
   3) ఉత్తర్‌ప్రదేశ్ 4) మధ్యప్రదేశ్
19. ఇటీవల వార్తల్లో నిలిచిన బోండీ బీచ్ ఏ దేశంలో ఉంది?
   1) ఆస్ట్రేలియా 2) కెనడా
   3) రష్యా 4) అమెరికా

నోట్: ✦ న్యూ సౌత్‌వేల్స్‌లోని సిడ్నీ నగరంలో ఉన్న ఈ బీచ్‌లో హనుక్కా వేడుకల్లో ఉగ్ర దాడి జరిగింది.

20. ప్రముఖ శిల్పి రామ్ సుతార్ ఇటీవల మరణిం చారు. ఆయనకు ఏ సంవత్సరంలో పద్మభూషణ్ అవార్డు వచ్చింది?
   1) 2014 2) 2016 3) 2020 4) 2018

నోట్: ✦ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (వల్లభాయ్ పటేల్), స్టాచ్యూ ఆఫ్ ప్రాస్పెరిటీ (కెంపెగౌడ), పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీ ముందు కూర్చొని ఉండే గాంధీ విగ్ర హాలు ఈయన రూపొందించినవే.
✦ 1999లో పద్మశ్రీ, 2016లో ఠాగూర్ అవార్డు, 2024లో మహారాష్ట్ర భూషణ్ అవార్డులు వచ్చాయి.

21. ఔషధ నాణ్యత ప్రమాణాలపై సహకారాన్ని పెంపొందించేలా భారతదేశంతో ఏ దేశానికి ఇటీవల అవగాహన ఒప్పందం జరిగింది?
   1) ఫిజీ 2) లైబీరియా
   3) సోమాలియా 4) జింబాబ్వే

నోట్: ✦ భారత్, ఇటలీ ఇటీవల ఆర్థిక సహకార ఉమ్మడి కమిషన్ ప్రోటోకాల్‌పై సంతకం చేశాయి.

22. యూఎన్‌ఈపీ ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు 2025లో ఎవరికి వచ్చింది?
   1) నందిని శర్మ 2) సుప్రియా సాహు
   3) కీర్తి సాహు 4) అనంతరావు
23. భారతదేశం తన మొదటి స్వదేశీ తయారీ హైడ్రో జన్ ఇంధన సెల్ ప్రయాణికుల నౌకను ఎక్కడ ప్రారంభించింది?

   1) చెన్నై
   2) వారణాసి
   3) కోల్‌కతా
   4) కొచ్చిన్

నోట్: ✦ ఈ నౌకను కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ రూపొందించింది. ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా దీన్ని నిర్వహిస్తోంది.

24. ఇటీవల ఏ రాష్ట్రం పాఠశాలల్లో అన్ని రకాల శారీ రక, మానసిక శిక్షలను నిషేధించింది?
   1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ
   3) కేరళ 4) మహారాష్ట్ర
25. ఇండియన్ మిలిటరీ అకాడమీ నుంచి గ్రాడ్యుయేట్ అయిన మొదటి మహిళ?
   1) సాయి జాదవ్
   2) సాధన ఎస్ నాయర్
   3) దీపికా మిశ్రా
   4) లోరీ రాబిన్సన్

రచయిత: బి.ధన్‌మోహన్‌రెడ్డి

సమాధానాలు

1-3, 2-4, 3-3, 4-1, 5-4, 6-1, 7-3, 8-2, 9-4, 10-1, 11-4, 12-2, 13-1, 14-2, 15-3, 16-1, 17-4, 18-3, 19-1, 20-2, 21-2, 22-2, 23-2, 24-4, 25-1.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

జలాశయానికి 3,293 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శుక్రవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 3,293 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 72.892 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 327.697 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీల ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 600 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 270 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

జేసీ ఆకస్మిక తనిఖీ

బిట్రగుంట: బోగోలు మండల తహసీల్దారు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కావలి ఆర్డీవో సన్ని వంశీకృష్ణతో కలిసి శుక్రవారం సాయంత్రం వచ్చారు. స్థానిక తహసీల్దారు శ్రీనివాసులురెడ్డితోపాటు కార్యాలయంలో అందుబాటులో ఉన్న సిబ్బందితో సమావేశమయ్యారు. భూసమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ అర్జీలు పరిష్కారంపై తక్షణమే పరిష్కారాలు చూపాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: సంగం మండలంలోని తరుణవాయి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఉడ్ హవుస్‌పేటలో వీధి దీపాలు పగటిపూట కూడా వెలుగుతున్నాయి. – రాజేష్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి**

? అనంతసాగరం మండలం కొత్తపల్లి వడ్డిపాలెం గ్రామంలోని పలు కాలనీల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. ముళ్లచెట్లు పెరిగిపోవడంతో విషసర్పాలు, కీటకాల వల్ల కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. – సురేష్, గ్రామస్థుడు

✓ పరిశీలించి విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేస్తాం. - **రమణరావు, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, అనంతసాగరం

రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ ధ్యేయం

బిట్రగుంట, దగదర్తి, న్యూస్‌టుడే: రైతులకు బహుళ ప్రయోజనాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా రాజముద్ర కలిగిన పట్టా

పాసుపుస్తకం చూపుతున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

దారు పాసుపుస్తకాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం బోగోలు మండలం శిద్ధవరంలో పాసుపుస్తకాల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పుస్తకాలపై దుర్మార్గంగా ఆయన ఫొటోలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. సీఎంగా చంద్రబాబునాయుడు లేకపోతే భూములన్నీ తనవేనని తాకట్టు పెట్టేవారని ఆరోపించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులురెడ్డి సీఐ పాపారావు, ఎస్సై ప్రభాకర్, తెదేపా నాయకులు కె.మధుబాబునాయుడు, ఎం. నాగేశ్వరరావు, అన్నంగి ఆదిశేషయ్య, సీహెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దగదర్తి మండలంలోని తురిమెర్లలో పర్యటించి పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మురుగు కాలువల నిర్మాణానికి రూ.50 లక్షల నుడా నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాయకులు రవికుమార్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మినుము పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

కలిగిరి: మినుము పంట సాగులో సరైన విత్తనాన్ని ఎంచుకుని, యాజమాన్య పద్ధతులను సక్రమంగా పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్.లోకేశ్‌బాబు తెలిపారు. మండలంలోని వెలగపాడు పంచాయతీ కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఎల్‌బీజీ-904 రకం మినుము విత్తనం పంటను వారు పరిశీలించారు.

దగదర్తి,న్యూస్‌టుడే: వేరుసెనగ పంటలో తక్కువ విత్తనాలు వాడటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కావలి వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు అన్నారు. ఆయన శుక్రవారం దగదర్తిలో వేరుసెనగ పంట సాగుపై రైతులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు ట్యాగ్ -24 రకం కాకుండా ట్యాగ్ - 73 రకం విత్తనాలు వాడాలని కోరారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు, విశ్వనాథరావుపేట పెద్ద పంచాయతీలతో పాటు గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని బోగోలు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సూచించారు. శుక్రవారం బోగోలు మండల ప్రజాపరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మేకల సుజాత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ కొందరు అధికారులు బాధ్యతగా పనిచేయడంలేదని ఆరోపించారు. ప్రొటోకాల్‌ను పాటించకపోవడం చట్టరీత్యా నేరమన్న విషయాన్ని కూడా మరిచిపోయారన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు మద్దిబోయిన కీర్తన, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

చూడరులే తవ్వేయ్.. అడగరులే నరికేయ్

ఉచిత ఇసుక పేరుతో అక్రమ దందా సాగుతున్నా.. అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు. అటవీ సంపద తరలిపోతున్నా.. కిక్కురుమనడం లేదు. పర్యావరణానికి విఘాతం, ప్రభుత్వ ఖజానాకి గండి పడుతున్నా.. తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తుండడంతో పలు విమర్శలకు తావిస్తోంది.

పిల్లాపేరును తోడేస్తున్నారు

దుత్తలూరు, న్యూస్‌టుడే: మండలంలోని తెడ్డుపాడు సమీపంలో ఉన్న పిల్లాపేరు వాగును అక్రమార్కులు ఇసుక కోసం ఇష్టారాజ్యంగా తోడేస్తున్నారు. రాత్రి పూట యంత్రాలతో ఇసుకను తవ్వి.. పగలు యథేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. దీంతో వాగులో భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయమై తహసీల్దారు నాగరాజును వివరణ కోరగా పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఇసుక తరలించగా ఏర్పడిన గుంతలు

రాత్రి సమయాల్లో తరలింపు..

కొరుగుంట అటవీ ప్రాంతంలో నరికి సిద్ధంగా ఉంచిన కలప

దగదర్తి : మండలంలోని దగదర్తి - సున్నపుబట్టి మధ్య వందల ఎకరాల్లో అటవీ ప్రాంతం విస్తరించింది. జిల్లా అటవీ, సోషల్ ఫారెస్ట్రీ, వీఎస్‌ఎస్‌ల ఆధ్వర్యంలో యూకలిప్టస్, సుబాబుల్, మద్ది, వెలగ, వేపవంటి చెట్లను సంరక్షిస్తున్నారు. విలువైన సంపద ను అక్రమార్కులు రాత్రిళ్లు నరికి ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. కొందరు స్థానికులు అటవీ సిబ్బందితో చేతులు కలిపి ఈ వ్యవహారం నడిపిస్తున్నారని కొరుగుంట గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పనిలో పనిగా విమానాశ్రయ భూముల్లోని కలపను కొట్టి తరలిస్తున్నారని చెబుతున్నారు. ఎండి, పడిపోయిన చెట్లను తీసుకు వెళుతుంటే కేసులు పెట్టి వేధిస్తున్న అటవీ సిబ్బంది ఈ విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

హిందూ సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు

కలిగిరి: ప్రపంచ దేశాల్లోనే హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని హిందూ పరిరక్షణ ట్రస్టు రాష్ట్ర కన్వీనర్, గూడూరు శ్రీ విజయదుర్గ అమ్మవారి ఉప పీఠాధిపతి కోట సునీల్‌కుమార్ స్వామి తెలిపారు. స్థానిక ఏఆర్ఆర్ కల్యాణమండపంలో శుక్రవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక కలిగిరమ్మ ఆలయంలో సీతాలక్ష్మణ సమేత కోదండరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడి నుంచి కల్యాణమండపం వరకు మెయిన్‌రోడ్డుపై గ్రామోత్సవం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రబోధ సంయోజక్ పుట్టా శేషు, ఎస్సై ఉమాశంకర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

అనంతసాగరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు జరగకుండా రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాల్సి ఉందని ఆత్మకూరు ఎంవీఐ రాములు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం అనంతసాగరంలోని వికాస్ పాఠశాలలో డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. విద్యార్థులను తీసుకు వెళ్లే బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండటంతో పాటు ప్రథమ చికిత్స కిట్, ఫైర్ ఎగ్జిట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని బస్సులకు స్టిక్కర్లను అంటించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీఐ రాములు

● **సంగం:** పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు మనమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సంగం ఎస్సై పి.రాజేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అన్ని సేవలను యాప్‌తో అందుబాటులోకి తెచ్చిందన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

వరికుంటపాడు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో యాదవ ఎంప్లాయిస్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండరును శుక్రవారం వివిధ శాఖలలో పని చేస్తున్న యాదవ ఉద్యోగులు ఆవిష్కరించారు. సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు పోలిబోయిన ఉప్పుకొండయ్య మాట్లాడుతూ సొసైటీ సామాజిక సేవా కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమానికి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఈ క్యాలెండరు ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మహేష్‌యాదవ్, సీహెచ్ వెంకటమోహన్, వెంకటేశ్వర్లు, మనోహర్‌యాదవ్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

కావలి, న్యూస్‌టుడే: నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడమే ధ్యేయమని ఏపీఎస్పీడీసీఎల్ కావలి గ్రామీణ సెక్షన్ ఏఈ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శుక్రవారం కరెంటోళ్ల జనంబాట కార్యక్రమంలో భాగంగా ఆయన మద్దూరుపాడులో పర్యటించారు. జాతీయ రహదారిపై విద్యుత్తు లైన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానికులను అడిగి పలు సమస్యలు తెలుసుకున్నారు. సత్వరం పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

చూపరులకు ఆహ్లాదం.. ప్రవాహానికి ఆటంకం!

సంగం ఆనకట్ట వద్ద భారీగా చేరుకున్న గుర్రపుడెక్క నీలి రంగు పుష్పాలు చూపరులను ఆకర్షిస్తున్నాయి. అయితే ఈ జాతి మొక్క సాగునీటి కాలువల్లో భారీగా చేరుతుండటంతో ప్రవాహానికి ఆటంకం కలగడమే కాకుండా పొలాల సాగుకు హానికరంగా మారడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. - **న్యూస్‌టుడే, సంగం**

రహదారి మలుపు.. ప్రమాదాలకు పిలుపు

ఖాదర్‌పూర్ నుంచి చినమాచనూరు వెళ్లే మార్గంలో ప్రమాదకర మలుపులు ఉండడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరువైపులా కంపచెట్లు పెరిగి వాహనదారులు ముఖాలకు తగులుతున్నాయి. అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు కంపచెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, మర్రిపాడు**

తుప్పు పడుతున్నా నిర్లక్ష్యమేనా

పాతదేవరాయపల్లి సచివాలయం వద్ద చెత్తను సేకరించే ట్రైసైకిళ్లు ఐదేళ్లుగా మూలన పడి తుప్పు పడుతున్నాయి. చెత్త సంపద తయారీ కేంద్రం ప్రారంభించిన ఏడాది వరకు గ్రామంలోని చెత్తను వీటిద్వారా కేంద్రానికి తరలించే వారు. గత ప్రభుత్వంలో కేంద్రం నిరుపయోగంగా మారడంతో నాటి నుంచి మూలన పడ్డాయి. **– న్యూస్‌టుడే, అనంతసాగరం**

వైభవంగా పసుపు దంచే కార్యక్రమం

స్థానిక బీసీ కాలనీ సమీపంలో సంతానలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం పలువురు మహిళలు పసుపు దంచే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 20వ తేదీన శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. అందులో భాగంగా తొలి విడతగా ఈ కార్యక్రమానికి నాంది పలికారు. **–న్యూస్‌టుడే, ఉదయగిరి**

చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి కళాశాలలో విద్యనభ్యసించే దశ చాలా కీలకమైందని, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చెన్నా రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో శుక్రవారం 2025-26 విద్యా సంవత్సరానికిగాను నూతనంగా ప్రవేశం పొంది ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని కళాశాలల అసోసియేట్ డాక్టర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు క్షేత్రస్థాయి పరిశీలనతో విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఏడీఈ శ్రీనివాసరావు

మైనింగ్ రద్దు చేయాలి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: వరికుంటపాడు, జంగంరెడ్డిపల్లె గ్రామాల సమీపంలోని పళ్లతిప్ప మైనింగు అనుమతిని వెంటనే రద్దు చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ ప్రాంతాన్ని మైనింగ్ ఏడీఈ శ్రీనివాసరావు పరిశీలించారు. 150 మంది పీజీఆర్ఎస్ ద్వారా అధికారులకు వినతులు సమర్పించగా.. ఆమేరకు ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తిప్పను ఆనుకొని వరికుంటపాడు, జంగంరెడ్డిపల్లె గ్రామాలతోపాటు బడి, గుడి, చర్చి, పొలాలు ఉన్నాయన్నారు. మైనింగ్ చేపడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. తిప్పకు 1.5 కి.మీ పరిధిలో ఎలాంటి కట్టడాలు, సాగు పొలాలు లేవంటూ అధికారులు కోర్టుకు నివేదికను సమర్పించారన్నారు. గుత్తేదారులకు కొమ్ముకాస్తున్నారన్నారు. అనంతరం ఏడీఈ మాట్లాడుతూ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతానన్నారు. సర్పంచి దిలీప్‌కుమార్, ఏపీ కన్స్యూమర్ హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర కన్వీనర్ వెంకటమోహన్, మేధావుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకుడు పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరుడి ఆలయ హుండీ లెక్కింపు

సంగం: సంగంలోని శ్రీకామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి వారి ఆలయంలో దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా గత 8నెలలకు గానూ రూ.1.95లక్షలు ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి పి.రఘురామయ్య తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉదయగిరి : పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ చెంగయ్య తెలిపారు. లైన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాను నిలిపివేయనున్నారు.

అనుమసముద్రంపేట: మండలంలో శనివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని డిస్కం ఏఈ నిరంజన్, శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. హసనాపురం, ఏఎస్‌పేట సబ్‌స్టేషన్ల పరిధిలో మెయింటెనెన్స్, లైన్ల మరమ్మత్తులు కారణంగా సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

బిట్రగుంట, వరికుంటపాడు: బోగోలు మండలంలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డిస్కం ఏఈ జడరాయ తెలిపారు. వరికుంటపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుంచి 1 గంట వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు డిస్కం ఏఈ ఖుద్దూస్‌బాష తెలిపారు.

బయట వ్యక్తుల గుర్తింపు కార్యక్రమం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: మండలకేంద్రమైన ఏఎస్‌పేటలో బయట వ్యక్తుల సమాచార సేకరణలో శుక్రవారం పోలీసు సిబ్బంది నిమగ్నమైంది. ఎస్పీ ఆదేశాలమేరకు స్థానిక ఎస్సై సైదులు, ఏఎస్సై బాస్కర్‌రెడ్డి, విక్రమ్‌రావు ఆధ్వర్యంలో కొత్త వ్యక్తుల గుర్తింపు చేపట్టారు. దర్గా పరిసరాలు, లాడ్జీల వద్ద కొంతకాలంగా బయటి నుంచి వచ్చి ఉంటున్న వారిని గుర్తించి వారి ఫొటోలు తీసి, ఆధార్ కార్డు, ఏ ప్రాంతం నుంచి వచ్చారు, ఎందుకు వచ్చారు. తదితర వివరాలను సేకరిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోలీసుల అదుపులో నగల చోరీ కేసు నిందితులు

వింజమూరు: స్థానిక యర్రబల్లిపాలెంలో జ్యోతిష్యం చెబుతామని వచ్చి 11 సవర్ల బంగారు నగలు, రూ.వేల నగదు కాజేసిన కేసులో నిందితులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాళహస్తి నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. బాధితులను విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఉదయగిరి, న్యూస్‌టుడే: పట్టణ శివారు ప్రాంతంలోని 167-బీజీ జాతీయ రహదారి సమీపంలో ఓ వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. పుల్లాయపల్లికి చెందిన పి.శివకుమార్ కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఉదయగిరి శివారు ప్రాంతంలోని జాతీయ రహదారి సమీపంలో పురుగుమందు తాగి భార్యకు ఫోన్ చేశారు. ఆమె కుటుంబ సభ్యులు, బంధువులకు తెలపడంతో వారు అతడ్ని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

జామాయిల్ కర్ర నరికివేతపై ఫిర్యాదు

ఉదయగిరి: సర్వరాబాదు సమీపంలో తన భూముల్లో అక్రమంగా జామాయిల్ కర్ర నరుకుతున్నారని కలువాయికి చెందిన ఓబులరాజు అనే వ్యక్తి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పొలం వద్దకు చేరుకుని కర్ర నరుకుతున్న కూలీలను స్టేషన్‌కు తరలించారు. సర్వరాబాదుకు చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి గురువారం రాత్రి తోట వద్దకు వచ్చి కర్ర తరలిస్తున్న లారీలను నిలిపి బెదిరించి నగదు తీసుకున్నాడని పోలీసులకు తెలిపారు. దాంతో పోలీసులు విచారణ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

వింజమూరు: బత్తినవారిపల్లె సమీపంలో వింజమూరు-చాకలకొండ రోడ్డులో శుక్రవారం టిప్పర్ ఢీకొనడంతో మోటార్ సైకిల్‌పై వెళుతున్న యువకుడికి గాయాలయ్యాయి. వివరాల మేరకు వరికుంటపాడు మండలం గణేశ్వరపురానికి చెందిన కె.ఆనంద్ వింజమూరుకు వస్తున్నారు. అదే క్రమంలో అటుగా వస్తున్న టిప్పర్ అదుపుతప్పడంతో ఢీకొట్టింది. అతని చెయ్యి నలిగిపోగా 108లో నెల్లూరు తరలించారు. దగదర్తి: కావలి నుంచి నెల్లూరుకు ద్విచక్రవాహనంపై వెళుతున్న శ్రీకాంత్ దామవరం కూడలి జాతీయ రహదారిపై అదుపు తప్పి కింద పడి గాయపడ్డారు. హైవే మొబైల్ సిబ్బంది ప్రాథమిక వైద్యం చేశారు. మెరుగైన వైద్యం కోసం కావలిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జూదరుల అరెస్టు.. కేసు నమోదు

సంగం: జెండాదిబ్బ శివారులో జూదం ఆడుతున్నారన్న సమాచారంతో శుక్రవారం ఎస్సై పి.రాజేష్ దాడి చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని రూ.12,500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

సమస్యలు పరిష్కరించాలంటూ రిలే దీక్షలు

వింజమూరు, ఉదయగిరిలో నినాదాలు చేస్తున్న సహకార సంఘం సిబ్బంది

ఉదయగిరి, ఆత్మకూరు, వింజమూరు, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక సహకార బ్యాంకు ఎదుట ఉద్యోగులు శుక్రవారం రిలే దీక్షలు నిర్వహించారు. జీవో నంబరు 36ను అమలు చేసి 2019, 2024 పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేయటంతోపాటు అప్పటి వరకు మధ్యంతర భృతిని ఇవ్వాలన్నారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జి.వెంకటసామయ్య, సీఈవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు ఎన్‌డీసీసీబీ ఎదుట రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఐదో రోజు అనంతసాగరం, బట్టేపాడు, భీమవరం, ఎన్నవాడ, అనుమసముద్రంపేట, రాజవోలు పీఏసీఎస్ సీఈవోలు దీక్షలు చేశారు. వింజమూరు బ్రాంచి వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

సంగంలో భోగి మంట వద్ద విద్యార్థినులు.. ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు.. సీతారామపురంలో.. కావలిలో మహిళకు బహుమతి పంపిణీ

అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో పాఠశాలలతోపాటు పలు కాలనీల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలతోపాటు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, ఖోఖో, తాడులాగుడు పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలను రంగవల్లులతో తీర్చిదిద్దారు. హరిదాసుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. సంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు వేసి చుట్టూ నృత్యాలు చేశారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **– ఉదయగిరి, ఆత్మకూరు, కావలి నియోజకవర్గ 'న్యూస్‌టుడే' బృందం**

చిన్న నీటి వనరులు గణించి.. లెక్క తేల్చి

మర్రిపాడులో సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో నీటి వనరులు ఎన్ని ఉన్నాయి. భూగర్భ జలం ఏ స్థాయిలో ఉంది. వంటి అంశాలపై జిల్లాలో చిన్న నీటి వనరుల గణన చురుగ్గా జరుగుతోంది. వాటి అభివృద్ధి, నిర్వహణకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించడానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 7వ చిన్న నీటి వనరుల గణన (సెవంత్ మైక్రో ఇరిగేషన్ సెన్సస్) యాప్‌లో వివరాలను నమోదు చేస్తున్నారు.

వివరాల సేకరణ ఇలా

గత మూడు నెలలుగా జిల్లాలో ఈ సర్వే చేస్తున్నారు. గ్రామం, రైతు పేరు, బోరు, బావుల పరిధిలో ఎంత పంట సాగవుతోంది, గ్రౌండ్ వాటర్ లభ్యత ఎంత? తదితర వివరాలను వీఆర్వో, ప్రణాళిక సిబ్బంది నేతృత్వంలో సమగ్రంగా సేకరిస్తున్నారు. నీటి లభ్యత తగ్గినప్పుడు, కరవు పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రభుత్వాలు పథకాలు రూపొందించి వాటి మనుగడకు చర్యలు తీసుకుంటాయి. 'ఇప్పటికే 95 శాతం సర్వే చేశామని, త్వరలోనే పూర్తవుతోందని, నీటి వనరుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని ఏఎస్‌వో రామ కిషోర్ తెలిపారు.

జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించినవి	
బోర్లు, బావులు:	77,558
చెరువులు, కుంటలు:	2,361

అయిదేళ్లకోసారి

అయిదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియ చేపడుతుంది. చెరువులు, పంట కాలువలు, భూగర్భ జలాలు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, బావులు, బోర్ల వివరాలను విస్తీర్ణంతో సహా లెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఏడో విడత జరుగుతోంది. ఆరో విడతలో ఎన్ని చెరువులు, బోర్లు, ఇతర వనరులు గుర్తించారు. ప్రస్తుతం వాటి స్థితిగతులను పరిశీలిస్తున్నారు. ఆక్రమణలకు గురయితే వాటి వివరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక అందజేయనున్నారు.

పేద విద్యార్థులకు బహుమతుల పంపిణీ

మర్రిపాడు, న్యూస్‌టుడే : పేద విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయ సహకారాలు అందిస్తున్న సాహో ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఆత్మకూరు ఆర్డీవో పావని అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ పూర్తిచేసి ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థికి ల్యాప్‌టాప్, పది, ఇంటర్‌లో ప్రతిభ చూపిన 15 మంది విద్యార్థులకు రూ. 5 వేల చొప్పున నగదు అందజేశారు. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ జీవితంలో స్థిరపడే వరకు తమ సహాయ సహకారాలు అందిస్తామని సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో తిరుపతయ్య, ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్, విశ్రాంత ఎంఈవో సత్యనారాయణ, సాహో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఆర్డీవో పావని, సాహో ఫౌండేషన్ సభ్యులు

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT GADWAL

OS NO: 01/2024

Between:

Kamireddy Amarender Reddy ..Plaintiffs

And

Chilakur Sanjay Reddy and Others ..Defendants

To:

1) G. Vijay kumar Reddy S/o: **Laxminarayan Reddy.** Age: 68 years, Occ: Agriculture, R/o: Alluru Village and Mandal, Nellore district, Andhra Pradesh

...Proposed Defendants No: 2

The notices/summons were send to you defendant No: 2 several times through Court and RP in the above case in **IA NO: 176/2025 in OS NO: 01/2024,** but you are managed to un-served the same. Hence, through this paper publication informed to you instead of service of summons as substitute service of notices/summons for your appearance in the above said case. The above case is posted on **28-01-2026 at about 10-30 AM,** Hence you are required to appear in the above said Hon'ble Court to defend the case, else the matter will be decided according to law

// By Order of the Court//

Sd/- K SUGUNAKAR GOUD and E SURESH GOUD Advocates, GADWAL. CELL NO. 9949065361

(c) eenadu

ఒకే వేదిక.. రుణం సులువిక!

వ్యవసాయ, విద్య, గృహ రుణాలైనా.. వ్యాపారానికి సంబంధించినవైనా సరే.. బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. రోజూ తిరగాల్సిన పని అంతకంటే లేదు. www.jansamarth.in వెబ్‌సైట్‌లో నమోదైతే చాలు.. నేరుగా బ్యాంకులు, ఆర్థికసంస్థలతో కనెక్ట్ అవుతారు. కాగితాల పని కూడా తగ్గుతుంది. రుణ మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతుంది.

అంతేకాదు దరఖాస్తు సమయంలోనే కేంద్రం ఏ జిల్లాలో ఏ పథకాలు అమలు చేస్తోంది? రాయితీలేంటో కనిపిస్తాయి. మొత్తం యూనిట్ వ్యయమెంత? అనేవీ తెలుస్తాయి.

వాటికి అనుగుణంగానే రుణమంజూరు ఉంటుంది. దీనికోసమే కేంద్రం జనసమర్థ్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం ఇందులో 8 విభాగాలకు సంబంధించి 15 రకాల పథకాల్ని పొందుపరిచారు.

రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పోర్టల్‌తో అనుసంధానం అవుతున్నాయి.

అంతా డిజిటల్ రూపంలోనే...

కేంద్రం అమలు చేసే క్రెడిట్ లింక్ పథకాలన్నిటినీ ఒకే వేదికపైకి తెచ్చింది. అదే జనసమర్థ్.. దీనిద్వారా రుణాలు పొందడం సులువవుతుంది.

- ఈ పోర్టల్ ద్వారా తాము అర్హులో కాదో తనిఖీ చేసుకోవచ్చు. అక్కడే ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేయొచ్చు.
- బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు.. వాటి వెబ్‌సైట్లు వెదుక్కోవాల్సిన పనిలేదు.
- వివిధ రుణాలకు ఇక్కడి నుంచే దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత పత్రాలు ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేయాలి.
- ఇతర వేదికలపై దరఖాస్తులిస్తే.. వాటి పరిష్కారానికి ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేం. ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేస్తే సంబంధిత ఆర్థిక సంస్థలు కూడా దరఖాస్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది.
- దరఖాస్తు సమయంలోనే పాన్, జీఎస్టీ, ఉద్యమ్, సిబిల్ తదితర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో తనిఖీ చేస్తుంది. తద్వారా అన్నీ సక్రమంగా ఉంటే రుణ ఆమోదం కూడా వేగవంతంగా జరుగుతుంది.
- బ్యాంకు బ్రాంచిలకు పదేపదే వెళ్లాల్సిన పని ఉండదు. జవాబుదారీతనం మెరుగవుతుంది.
- మీ దరఖాస్తుపై రియల్‌టైమ్ అప్‌డేట్స్ ఇస్తారు. దరఖాస్తు ఎక్కడ ఉందో ట్రాకింగ్ విధానం కూడా ఉంటుంది. మీకు నచ్చిన బ్యాంకును ఎంచుకోవచ్చు.

ఎలాంటి రుణాలిస్తారు?

విద్యారుణాలు

- కేంద్ర ప్రభుత్వ వడ్డీ రాయితీ (సీఎస్ఐఎస్).
- పఢో పరదేశ్ పథకం.
- ఓబీసీ, ఈబీసీ విద్యార్థులకు డాక్టర్ అంబేడ్కర్ సీఎస్ఐఎస్.

వ్యవసాయం, వ్యవసాయ మౌలిక సౌకర్యాల నిధి రుణాలు

- వ్యవసాయ మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధి (ఏఐఎఫ్).
- అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ కేంద్రాలు (ఏసీఏబీసీ).
- కిసాన్ క్రెడిట్ కార్డులు
- కిసాన్ క్రెడిట్ కార్డు(మత్స్య).

ఈ కిసాన్ ఉపాజ్ నిధి

వ్యవసాయ ఉత్పత్తుల్ని డబ్ల్యూడీఆర్ఏ (వేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ) పరిధిలోని గోదాముల్లో నిల్వ చేసి.. సంబంధిత రశీదులపై రుణాలు తీసుకోవచ్చు.

గృహ రుణాలు

పట్టణప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస యోజన(పీఎంఏవై-యు 2.0)

రూఫ్‌టాప్ సోలార్

పీఎం సూర్యఘర్ పథకం కింద ఇందులో నమోదు చేసుకోవచ్చు.

ఎగుమతిదారులకు క్రెడిట్ గ్యారంటీ స్కీమ్

చిన్న, సూక్ష్మస్థాయి పరిశ్రమలు సహా అర్హులైన ఎగుమతిదారులకు అదనపు రుణం లభిస్తుంది. రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేయొచ్చు.

ఇతర వ్యాపార కార్యకలాపాల రుణాలు

- ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ)
- నేతన్నలకు ముద్ర పథకం (డబ్ల్యుఎంఎస్)
- ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై)
- ప్రధానమంత్రి వీధివ్యాపారుల ఆత్మనిర్భర్ పథకం (పీఎం స్వనిధి)
- నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (నమస్తే)
- స్టార్టప్ రుణాలు.

జనసమర్థ్.. భాగస్వాములెవరు?

ఈ వేదిక ద్వారా మొత్తం 250 ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులతోపాటు వివిధ ఆర్థిక, ఆర్థికేతర సంస్థల నుంచి రుణాలు పొందే వీలుంటుంది.

ప్రభుత్వరంగ బ్యాంకులు	12
ప్రైవేటు రంగ బ్యాంకులు	19
నాన్‌బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు	7
గ్రామీణ బ్యాంకులు	43
స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు	5
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు	164

అర్హత పరిశీలించుకోవాలి

- పోర్టల్‌లో మొబైల్/ఈమెయిల్ ద్వారా లాగిన్ అయి.. ఓటీపీ ధ్రువీకరణ ద్వారా ప్రొఫైల్ సృష్టించుకోవాలి.
- తొలుత అర్హత పరిశీలించుకోవాలి. తర్వాతే దరఖాస్తు చేయాలి.

అవసరమయ్యే పత్రాలు: ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా/స్టేట్‌మెంట్, ఆదాయ ధ్రువీకరణ, గుర్తింపు, విద్య, వ్యాపార సంబంధ పత్రాలు

- ఈనాడు, అమరావతి

జోడెడ్ల బండి.. భలే ఉందండి!

బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వ్యక్తి.. నేడు కుటీర పరిశ్రమకు యజమాని అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం పాలూరుకు చెందిన శంకర్ విద్యాభ్యాసం తర్వాత పొట్టకూటి కోసం విదేశాలకు వెళ్లారు. కొన్నాళ్లు అక్కడ కష్టపడ్డాక తనకొచ్చిన కళనే నమ్ముకోవాలని భావించి సొంతూరుకు వచ్చేశారు. చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉన్న బొమ్మల తయారీపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం ట్రెండ్‌గా మారిన చెక్క ఎద్దుల బండి బొమ్మల తయారీని ఎంచుకున్నారు. ఫైబర్, కలప వాడి ఒక అడుగు పరిమాణం నుంచి ఏడడుగుల ఎత్తు వరకు వీటిని రూపొందిస్తున్నారు. ఈ బొమ్మలు అందంగా, ఆకర్షణీయంగా ఉండటంతో ఇళ్లు, ఫాంహౌస్‌లలో అలంకరణ వస్తువుగా పెట్టుకోవడానికి చాలా మంది కొనుగోలు చేస్తున్నారు. సోదరుడు కృష్ణ సహకారంతో ఆన్‌లైన్లోనూ ఆర్డర్లు తీసుకొని విదేశాలకు పంపిస్తున్నారు. కొనుగోళ్లు పెరగడంతో మరికొందరికి వీటి తయారీపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తుండటం విశేషం.

- ఈనాడు, అత్తిలి

భవిష్యత్తు ఆవాసం

ప్రస్తుత సాంకేతిక యుగంలో యువతరం అభిరుచులకు తగినట్లు కంపెనీలు తమ ఉత్పత్తులను ఆవిష్కరిస్తేనే వారిని ఆకట్టుకోగలవు. సరిగ్గా ఈ ధోరణిని అందిపుచ్చుకున్న విజయవాడకు చెందిన ఎకోపాలిస్టోన్ సంస్థ 'స్టారీ స్కై రూమ్స్' పేరుతో ఆధునిక ఇళ్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. నగరంలో జరుగుతున్న క్రెడాయ్ ప్రాపర్టీ షోలో వీటిని ప్రదర్శనకు ఉంచింది. ఇంటి మేడల మీద, విల్లాల్లో, ఖాళీ స్థలాల్లో ఇలా ఎక్కడైనా ఈ ఇంటిని ఒక్క రోజులోనే ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ రూమ్‌లను పూర్తిగా స్వచ్ఛమైన పాలీకార్బొనేట్ షీట్లతో రూపొందించడంతో పాటు యూవీ కోటింగ్ చేయడంతో ఎండ, వాన నుంచి రక్షణ అధికంగా ఉంటుంది. దీనికి అల్యూమినియం ఫ్రేమ్, తలుపు వాడారు. లోపల మంచం, సోఫా, ఫ్యాన్ ఏర్పాటు చేశారు. రెండు రకాలున్న ఇళ్లను ప్రదర్శనలో ఉంచారు. వాటిలో ఒకదానికి అటాచ్డ్ బాత్‌రూం ఉండటం విశేషం. ఇగ్లూ శైలిలో ఉన్న స్టారీ స్కై రూంలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

- ఈనాడు, అమరావతి

నా వయసు ఎప్పటికీ 197 ఏళ్లే..

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్టలోని గాంధారి ప్రకృతి వనంలో ప్రదర్శనకు ఉంచిన ఈ టేకు చెట్టు వయసు 197 ఏళ్లు. హాజీపూర్ మండలం ర్యాలి గ్రామ పంచాయతీ అటవీ ప్రాంతంలో రెండు శతాబ్దాల కిందట పెద్ద టేకు వనం ఉండేది. అలాంటి అడవిలో పెరిగిన చెట్టును 1993లో నరికివేశారు. 5.08 మీటర్ల చుట్టుకొలత ఉన్న వృక్షం వయసు అప్పటికి 197 ఏళ్లు అని గుర్తించిన అటవీ అధికారులు మొదలును కొన్నేళ్లు మంచిర్యాలలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో ప్రదర్శనగా పెట్టారు. రెండేళ్ల కిందట గాంధారి ప్రకృతి వనానికి తీసుకొచ్చారు. -న్యూస్‌టుడే, మంచిర్యాల పట్టణం

పురాణాల చిత్రరూపం

గుంటూరులో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సరస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిజన్స్ సొసైటీ) మేళాలో ఒడిశా రాష్ట్రానికి చెందిన వారసత్వ పట్టచిత్రకళ ఎంతగానో ఆకట్టుకుంటోంది. పురాణాలు, కావ్యాల్లో పేర్కొన్న పలు ఘట్టాలను తాళపత్రాలపై చిత్రాల రూపంలో వివరించే ఈ కళ వన్నె తగ్గలేదు. పూరి జిల్లా రఘురాజ్‌పుర్ గ్రామంలో వందల కుటుంబాలు ఇప్పటికీ వీటిని అద్భుతంగా రూపొందిస్తున్నారు. తొలుత శుద్ధమైన తాటాకులు సేకరించి వేపాకు, పసుపు నీళ్లలో ఉడకబెడతారు. తర్వాత మూడు నెలల పాటు నీడలో ఆరబెట్టి నాణ్యమైన తాళపత్రాలను తయారు చేసుకుంటారు. సిద్ధం చేసుకున్న తాటాకులపై ఘంటంతో రామాయణ, మహాభారతం, జగన్నాథ క్షేత్రమహత్యం, గణేశ్ చరిత్ర, శ్రీకృష్ణ లీలల్లో పేర్కొన్న ఘట్టాలను అత్యంత నైపుణ్యంగా చెక్కుతారు. ఒక్కో చిత్ర సమూహాన్ని పూర్తిచేయడానికి 10 రోజుల నుంచి ఏడాదిన్నర వరకు పడుతుందని చిత్రకారులు ఆలోక్ రంజన్ సాహో తెలిపారు. ఈ తాళపత్రాలు ఒక్కోటి రూ. 1,500 నుంచి రూ. 3.5 లక్షల వరకు పలుకుతాయన్నారు.

- ఈనాడు, అమరావతి

దిల్లీలో గద్దలకు చికెన్

గణతంత్ర దిన వేడుకల నాడు దేశ రాజధాని నగరంలో నిర్వహించే విమానాల విహంగ విన్యాసాలకు ఆటంకం లేకుండా చూసేందుకు దిల్లీ అటవీశాఖ సిద్ధమవుతోంది. ఈ సారి 1,275 కిలోల బోన్‌లెస్ చికెన్ ముక్కలతో గద్దలకు ఎర వేసి, ఎయిర్ షో వేళ అవి ఆకాశంలో ఎగరకుండా చూడాలని అధికారులు భావిస్తున్నారు. "గతంలో ఇందుకోసం గేదె మాంసాన్ని ఉపయోగించేవాళ్లం. మొదటిసారిగా ఈ ఏడాది చికెన్ వాడాలని నిర్ణయించాం. జనవరి 15 నుంచి 26 దాకా నగరంలోని 20 చోట్ల ఈ ఏర్పాట్లు చేస్తాం. ఇలా చేయడం వల్ల ఎయిర్ షోలో కిందిస్థాయిలో ఎగిరే విమానాలకు పక్షులు అడ్డురాకుండా ఉంటాయి" అని అధికారులు వివరించారు. -దిల్లీ

అలంకార చేపలు.. ఆదాయానికి బాటలు!

డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పెదమడికి చెందిన అన్నదమ్ములు వీరేంద్ర సాయివర్మ, సురేంద్రవర్మలు స్థానికంగా ఆర్నమెంటల్ ఫిష్ కల్చర్ (అలంకార చేపల పెంపకం)లో రాణిస్తున్నారు. చేపల సంతానోత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు అన్నీ వారే చూసుకుంటూ నెలకు రూ.3 లక్షల వరకు ఆర్జిస్తున్నారు. 'ఆక్వా కల్చర్‌తో పోల్చితే అలంకార చేపల పెంపకం లాభదాయకం. దాణా పెద్దగా తినవు. విద్యుత్తు ఖర్చులూ తక్కువే. రెండు, మూడు నెలల్లోనే చేపలు విక్రయించేందుకు సిద్ధమవుతాయి. ప్రస్తుతం ఏపీ, తెలంగాణల్లోని అక్వేరియం దుకాణాలకు సరఫరా చేస్తున్నాం. హోటళ్లు, రెస్టారెంట్లలో అలంకరణకూ పెద్ద చేపలు విక్రయిస్తున్నాం. పెద్దవి ఒక్కొక్కటి రూ. 5 వేల నుంచి రూ.25 వేలకు ఇస్తున్నాం. ప్రస్తుతం 6 ఎకరాల్లో 22 రకాల చేపలు పెంచుతున్నాం. దీన్ని విస్తరించాలని చూస్తున్నాం' అని ఈ కోనసీమ కుర్రాళ్లు తెలిపారు.

- ఈనాడు, కాకినాడ

ప్రైవేటు బస్సులపై ప్రత్యేక నిఘా

నెల్లూరు(రవాణా), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ డిమాండ్‌ను అడ్డు పెట్టుకుని ప్రైవేటు బస్సుల యజమానులు అధిక ధరలకు టికెట్లు అమ్మకుండా తగిన చర్యలు తీసుకోవాలని రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా తెలియజేశారని జిల్లా ఇన్‌ఛార్జి ఉప రవాణా కమిషనర్ మహ్మద్ మదని తెలిపారు. నగరంలోని జిల్లా ఉప రవాణా శాఖ వారి కార్యాలయంలో రవాణా శాఖ అధికారులు జిల్లాలోని ప్రైవేటు బస్సుల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. టికెట్ల ధరలు పెంచితే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ప్రైవేటు బస్సులో రవాణా శాఖ హెల్ప్‌లైన్ నంబర్ 9281607001ను డిస్ప్లే బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సుల యాజమానులతో మాట్లాడుతున్న రవాణా శాఖ అధికారులు

వరిణిలో చెత్త సంపద కేంద్రం వద్ద డీపీవో వసుమతి

పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత

విడవలూరు: పరిసరాలు శుభ్రత మనందరి బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారిణి వసుమతి సూచించారు. స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా చౌకచర్ల, వావిళ్ల, దంపూరు, దండిగుంట, వరిణి, గాదెలదిన్నె, రామతీర్థంలలో పంచాయతీ, సచివాలయాలను ఆమె శుక్రవారం సందర్శించారు. స్వచ్ఛ సంక్రాంతికి గ్రామాల్లో రోడ్ల వెంట ఉన్న చెత్త, పేడ దిబ్బలు తొలగించాలని సూచించారు. ఎంపీడీవో నగేశ్‌కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

గోదా దేవికి క్షేత్రోత్సవం

రాపూరు, న్యూస్‌టుడే: పెంచలకోనలో ధనుర్మాసం సందర్భంగా గోదా అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో క్షేత్రోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు

ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో త్వరలో సర్(ఎస్ఐఆర్) ప్రక్రియ చేపడుతున్నారని, బీఎల్‌వోలు, రాజకీయ పార్టీల నాయకులు ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని ఇన్‌ఛార్జి ఆర్డీవో నాగఅనూష తెలిపారు. గూడూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆమె సమీక్షించారు. ఆర్డీవో మాట్లాడుతూ బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలోని వ్యక్తుల వివరాలను సమగ్రంగా చూడాలన్నారు. తహసీల్దారు ప్రసాద్, వివిధ రాజకీయ పార్టీలు నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

ప్రతి గ్రామానికి తాగు, సాగు నీరందించడమే లక్ష్యం

పొదలకూరు, న్యూస్‌టుడే: సర్వేపల్లి నియోజకవర్గంలో ఎక్కడా తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పొదలకూరు మండలం మొగుళ్లూరులో రూ.43 లక్షలతో జల్‌జీవన్ మిషన్ కింద పూర్తిచేసిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎఫ్‌డీఆర్ నిధులు జిల్లా అంతటా కలిపి రూ.93 కోట్లు మంజూరు చేస్తే వంద కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు మస్తాన్‌బాబు, ప్రభాకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో పురపాలక కార్యాలయం ప్రారంభిస్తాం

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: పంతొమ్మిది నెలల్లో బుచ్చి పురపాలక సంఘంలో రూ.9.36 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ దాతలను ప్రోత్సహించి పీ-4 ద్వారా మార్కెట్ నిర్మించామన్నారు. పురపాలక కార్యాలయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ సుప్రజ, కమిషనర్ బాలకృష్ణ, శ్రీనివాసులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. ● భాజపా నాయకులు రేబాల కాలువపై ఇరు వైపులా అనుసంధానం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. రామకృష్ణానగర్ సచివాలయాన్ని బాలికల వసతిగృహంలోకి మార్చాలని, పలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. నాయకులు శ్రీనివాసులు, కల్యాణ్ తదితరులున్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించం

సమస్యలు తెలుసుకుంటున్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

రాపూరు, న్యూస్‌టుడే : నిత్యం అధికారుల చుట్టూ తిరగకుండా సకాలంలో వారి సమస్యలు పరిష్కరించడానికే ప్రతి శుక్రవారం ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రాపూరు మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సత్వరం సమస్యలు పరిష్కరించాలని కోరారు. సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. అనంతరం సిద్ధవరంలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. తహసీల్దారు లక్ష్మీనరసింహం, ఎంపీడీవో భవాని, నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి, అశోక్‌రెడ్డి, తిక్కమనేని ప్రసాద్‌నాయుడు తదితరులు ఉన్నారు.

మహిళల జోలికొస్తే కఠిన చర్యలు

పత్రాలు లేని వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

పొదలకూరు, న్యూస్‌టుడే : మహిళల జోలికొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున పొదలకూరు విష్ణుశ్వరపురం కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామీణ సబ్‌డివిజన్ పరిధిలోని ఆరుగురు సీఐలు, 12 మంది ఎస్సైలు, సిబ్బంది ఇంటింటా తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని ఆటోలు, ద్విచక్రవాహనాలు సీజ్ చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ చిన్న వయసులో మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. లైసెన్సులు లేనివారికి పోలీసుల సహకారంతో శిబిరం ఏర్పాటు చేసి అందిస్తామన్నారు. సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై హనీఫ్, వివిధ పోలీసు స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో.. ఆపన్నహస్తం

సీఎం సహాయ నిధితో బాధితులకు సాంత్వన

● వెంకటాచలం మండలం ఈదగాలి పాతూరుకు చెందిన మన్నవరపు సుబ్బయ్య అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. 12 రోజులు చికిత్స తీసుకున్న ఆయనకు మొత్తం రూ.3.50 లక్షల వరకు వైద్యం కోసం ఖర్చయింది. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.1.23 లక్షలు మంజూరయ్యాయి.

● వెంకటాచలంనకు చెందిన విష్ణుశ్వరమ్మ గ్రామంలో అల్పాహార హోటల్ పెట్టుకొని జీవిస్తోంది. అనారోగ్యం కారణంగా కాలికి శస్త్రచికిత్స చేసేందుకు వైద్యం కోసం రూ.1.80 లక్షలు వరకు ఖర్చయింది. సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా రూ.65 వేలు మంజూరు చేశారు.

న్యూస్‌టుడే, వెంకటాచలం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అనుకోకుండా అనారోగ్యానికి గురికావడమో, ప్రమాదవశాత్తు ప్రమాదాల బారిన పడిన వారికి సాయం కోసం ఎదురు చూసే బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అందిస్తోంది. దీర్ఘకాలిక ఇతర అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్యం పొందలేని పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. గత వైకాపా హయాంలో దరఖాస్తు చేసినా పట్టించునే పరిస్థితి లేకపోగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరిగి పునరుద్ధరించింది. తరచూ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే పని లేకుండా దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజుల్లోనే మంజూరవుతున్నాయి. వైద్య ఖర్చులతో కుదేలవుతున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొంత వరకు సాంత్వన కలిగిస్తున్నాయి.

నియోజకవర్గాల వారీగా వివరాలు..(రూ.కోట్లలో)		
సర్వేపల్లి	634	6.14
కోవూరు	571	6.20
గూడూరు	534	4.06

నియోజకవర్గం ■ లబ్ధిదారులు ■ అందిన సాయం ■


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న సోమిరెడ్డి

ఎమ్మెల్యేల ప్రత్యేక చొరవ

బాధితులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సీఎంఆర్ఆఫ్ దరఖాస్తులపై సర్వేపల్లి, కోవూరు, గూడూరు శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. వైద్య బిల్లులు, దరఖాస్తులు స్వీకరణ, సీఎంఆర్ఎఫ్‌కు తిరిగి దరఖాస్తు చేసేందుకు కార్యాలయాల్లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. దరఖాస్తులు వచ్చిన వెంటనే వాటిని సిఫార్సు చేయడంతో పాటు త్వరగా వారికి అందేలా పర్యవేక్షిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ముందస్తుగా ఎల్‌వోసీలను అందిస్తూ బాసటగా నిలుస్తున్నారు.

● కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 19 నెలల్లో ఒక్కో నియోజకవర్గంలో రూ.4 కోట్ల నుంచి రూ.7 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. వైద్య ఖర్చుల్లో 40 శాతానికి పైగా విడుదలవుతుండటం, దరఖాస్తుల సంఖ్య పెరిగింది.

● సర్వేపల్లి నియోజకవర్గంలోని 61 మంది లబ్ధిదారులకు రూ.33.53 లక్షల చెక్కులను ఎమ్మెల్యే సోమిరెడ్డి శుక్రవారం నెల్లూరులోని తన కార్యాలయంలో అందజేశారు.

సచివాలయాల్లో సేవలపై పరిశీలన

సైదాపురం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని మర్లపూడి సచివాలయ పరిధిలో ప్రజలకు అందుతున్న సేవలపై ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఇక్కడి సచివాలయంలో సేవల కోసం అందిన దరఖాస్తులు వాటి పరిష్కారాలను పరిశీలించారు. ప్రజల వినతులను సత్వరం పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సర్వేల్లో పురోగతిపై సిబ్బందితో ఆయన సమీక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : కోట మండలం సిద్ధవరం మార్గంలోని ర.భ రోడ్డు గుంతలమయంగా మారింది. వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. – సుబ్బయ్య, వాహనచోదకుడు
సమాధానం : త్వరలోనే మరమ్మతులు చేపడతాం. – మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం సాలిపేటకు వెళ్లే రోడ్డు మార్గంలో కొత్తనక్కావారిపాళెం వద్ద రోడ్డు మలుపు ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని పరిస్థితి నెలకొంది. – సుధాకర్, స్థానికుడు
✓ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. – రమేశ్, పంచాయతీరాజ్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాళెం కలుజు పారుదల కాలువలో వ్యర్థాలు, గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. – శ్రీనివాసులు, స్థానికుడు
✓ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. –అలీ, నీటిపారుదల శాఖ ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని వినాయక మాన్యంలో బోరు మరమ్మతులకు గురై ఏడాదిగా పనిచేయడం లేదు. – రమేశ్, స్థానికుడు
✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – యశ్వంత్ సింగ్, పంచాయతీ కార్యదర్శి

? రాపూరు మండలం కోటూరుపాడులో ఆలయం వద్ద ఇళ్లలో వినియోగించిన నీరు వచ్చి చేరుతోంది. – స్థానికులు
✓ శుభ్రం చేయిస్తాం.– భవాని, ఎంపీడీవో

? గూడూరు పురపాలక పరిధిలో చెన్నూరు వద్ద చెత్త పేరుకుపోయింది..–శేషు, చెన్నూరు
✓ తొలగిస్తాం.– వెంకటేశ్వర్లు, కమిషనర్

కష్టపడి చదివితే భవిత

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 46వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వృత్తివిద్యా శాఖ అధికారి కృష్ణారెడ్డిని సన్మానించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

తోటపల్లిగూడూరు : వరిగొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎకో ఫ్రెండ్లీ పర్యావరణం-ఆరోగ్య సూత్రం అనే అంశంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానంలో శ్రీదివ్యదర్శిని, ద్వితీయ స్థానంలో మోక్షిత, ఫణికుమార్, తృతీయ స్థానంలో పల్లవి, కేశవవర్ధన్ నిలిచారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి బహుమతులు అందజేశారు.

యువత క్రీడాస్ఫూర్తితో ఎదగాలి

క్రీడాకారులతో ద్వారకానాథ్

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: నందమూరి తారక రామారావు- బసవ తారకం జ్ఞాపకార్థం గత 39 ఏళ్లు నిర్విరామంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయని నుడా మాజీ ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ అన్నారు. పల్లిపాడు డైట్ కళాశాల మైదానంలో ట్రస్టు అధ్యక్షులు జానా గిరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్పొరేటర్ మునగాల నాగరాజు, సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు లాభదాయకం

ముగ్గుల రూపంలో ఆకట్టుకున్న ప్రదర్శన

పొదలకూరు, న్యూస్‌టుడే : రైతులు పంట మార్పిడిలో భాగంగా చిరుధాన్యాలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని జేడీఏ సత్యవాణి అన్నారు. శుక్రవారం పొదలకూరు చిరుధాన్య పరిశోధన కేంద్రంలో నిర్వహించిన చిరుధాన్య మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఒక ఎకరా వరిసాగుకు అవసరమైన నీటితో ఐదు ఎకరాల జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. ప్రకృతి సేద్యంపై రైతులు దృష్టి పెట్టాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజరు కన్నయ్య పేర్కొన్నారు.

పొట్టేలు వాగుపై రక్షణ గోడలేవీ..

పొదలకూరు పట్టణానికి సమీపంలో పొట్టేలు వాగుకు రెండు వైపులా రక్షణ గోడలు లేకపోవడంతో ప్రజలు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో వాగు ముందు ఉన్న చెట్లతో మార్జిన్ కనిపించక అవస్థలు పడుతున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని, అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

వైకుంఠ ధామంలో అవస్థలేనా?

పొదలకూరు శివాలయం వద్ద ఉన్న వైకుంఠధామం వద్ద వృద్ధులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన బల్లలు ధ్వంసమయ్యాయి. పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ప్రాంగణం మొత్తం ముళ్ల చెట్లు పెరిగి అధ్వానంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడేలా వినియోగంలోకి తేవాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కాలువలో బోరు.. నీరు పట్టేదెలా సారూ..!

గూడూరు మండలం తిరువెంగళాయపల్లిలో తాగునీటి బోరు వద్ద మురుగు కాలువ నిర్మాణంతో మధ్యలో నీరు పట్టేందుకు కూడా వీల్లేకుండా ఉంది. కాలువ నిర్మాణాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా బోరు కాలువ మధ్యలో ఉంచి నిర్మించారు. స్థానికులు నీరు పట్టుకునేందుకు వీలు లేక ప్రత్యామ్నాయంగా వేరే ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది.– న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

తూము గేటు మరమ్మతులు చేయరూ..!

కలువాయి మండలం వెదనపర్తి చెరువు నుంచి 10ఎల్ కాలువకు నీరు విడుదలయ్యే తూము గేటు మరమ్మతులకు గురికావడంతో నీరు పారుదల లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తూములో గేటు ఇరుక్కుపోవడంతో కొన్ని రోజులుగా సాగునీటికి అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి చెరువు తూము గేటుకు మరమ్మతులు చేసి పారుదల జరిగేలా చూడాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కలువాయి, వెంకటాచలం

సూచిక లేక అవస్థలు

పొదలకూరు నరసారెడ్డికాలనీ మీదుగా చిట్టేపల్లి వెళ్లే రోడ్డు ఓ మలుపు వద్ద ఏర్పాటు చేసి ఉన్న సూచిక గుర్తు చెరిగిపోయింది. కలువాయి, సోమశిలకు వెళ్లేందుకు ఈ మార్గం ప్రత్యామ్నాయంగా ఉండడంతో టిప్పర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. మలుపు వద్ద సూచిక లేకపోడంతో ఎటు వెళ్లాలో తెలియక తికమకపడుతున్నారు. అధికారులు స్పందించి నూతన సూచికను ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి

కోట: రిలే దీక్ష చేస్తున్న సహకార ఉద్యోగులు

గూడూరు పట్టణం, కోట, న్యూస్‌టుడే: కోట కేంద్ర సహకార బ్యాంకు వద్ద సహకార సంఘాల ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు దీర్ఘకాలిక సమస్యల పరిష్కార నిమిత్తం శుక్రవారం అయిదో రోజు కొనసాగింది. వీరికి బ్యాంకు అధికారులు కూడా మద్దతు పలికారు. ఊనుగుంటపాళెం, తిన్నెలపూడి, చిట్టేడు, సిద్ధవరం, కొత్తపాళెం సంఘాల సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు. ● జీవో నెంబర్ 36ని వెంటనే అమలు చేయాలని, సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకులు జోగి శివకుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని సహకార సంఘం బ్రాంచి వద్ద చేస్తున్న రిలేదీక్షలకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపి, దీక్షలో పాల్గొన్నారు. రమణయ్య, ప్రసాద్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రంగవల్లులు... ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

గూడూరులో రంగవల్లులు పరిశీలిస్తున్న ప్రతినిధులు

గూడూరు పట్టణం, విడవలూరు, మనుబోలు, పొదలకూరు, పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు రంగవల్లులని పలువురు అధికారులు తెలిపారు. గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని కళాశాలలు, పాఠశాలలో రంగవల్లుల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విడవలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. వావిళ్లలోని జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో హెచ్ఎం చెంచురామయ్య ఆధ్వర్యంలో, కోవూరులోని టీఎన్సీ ప్రభుత్వ జూనియర్ ముగ్గుల పోటీలు, భోగి మంటలు వేశారు. మనుబోలు జడ్పీ ఉన్నత పాఠశాల, చంద్రమౌళినగర్ ప్రాథమిక పాఠశాల, పొదలకూరు రాంనగర్‌లోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులిచ్చారు.

తోటపల్లిగూడూరులో చిన్నారుల నృత్యప్రదర్శన.. వావిళ్ల జడ్పీ హైస్కూల్‌లో..

నేడు సరఫరాకు అంతరాయం

కోవూరు, న్యూస్‌టుడే: ఎన్టీఎస్ మరమ్మతులు జరుగుతున్న కారణంగా కోవూరు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కోట, న్యూస్‌టుడే: కోట జూనియర్ సివిల్ కోర్టులో శుక్రవారం న్యాయవాదులు సమస్యల పరిష్కార నిమిత్తం విధులు బహిష్కరించారు. న్యాయవాదులు కాసేపు నినాదాలు చేశారు..

బుచ్చి మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ ప్రదర్శన

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: బుచ్చి పురపాలక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నుడా ద్వారా సిద్ధం చేసిన మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్‌ను ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల వద్ద నోటీసు బోర్డుల్లో పెట్టామని కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. మాస్టర్‌ప్లాన్‌లో ప్రతిపాదిత రోడ్లు, భవిష్యత్తులో రోడ్ల విస్తరణ చేసే వివరాలు, సర్వే నంబర్లతో సహా సమగ్రంగా పొందుపరిచారు. అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా పురపాలక కమిషనర్, నుడా వైస్ ఛైర్‌పర్సన్‌కు ఇవ్వొచ్చని లేదా ఈ మెయిల్ ద్వారా నైనా అభ్యంతరాలు తెలపొచ్చని పేర్కొన్నారు.

వ్యవసాయ పరికరాలు దగ్ధం చేశారని ఫిర్యాదు

కోట, న్యూస్‌టుడే: ఊనుగుంటపాళెంలోని వ్యవసాయ భూముల్లో ఉన్న షెడ్డును, వ్యవసాయ పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారని వెంకటయ్య, మరో బాధితుడు ఎస్సై పవన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. సుచేంద్రకు చెందిన షెడ్డు వ్యవసాయ భూముల్లో ఉంది. వ్యవసాయ పరికరాలను గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. ఎస్సై సిబ్బందితో వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఇందుకూరుపేట తాలుకా ఉద్యోగుల ఎన్నిక ఏకగ్రీవం

ఏపీజీఈఏ నూతన కార్యవర్గ సభ్యులు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) ఇందుకూరుపేట తాలుకా యూనిట్ ఎన్నికలు శుక్రవారం సీహెచ్‌సీ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగాయి. ఎన్నికల పరిశీలకులుగా లక్ష్మణ్ కుమార్, శ్రీనివాసులు వ్యవహరించారు. అధ్యక్షుడిగా సునీల్, ఉపాధ్యక్షులుగా మాధవి, శశికళ, నాగలక్ష్మి, ఖాజాబి, శ్రీనివాసరావు, రఘునాథ్ రెడ్డి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా దినేశ్, కవిత, మల్లికార్జున, అన్నపూర్ణ విద్యా సాగర్ రెడ్డి, హరీశ్, కోశాధికారిగా జయరామరాజు ఎన్నికయ్యారు. జిల్లా ఏపీజీఈఏ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి వారిని అభినందించారు.

విన్నవిస్తున్నా.. ఏడాదిగా నిర్లక్ష్యమెందుకో..!

కోటలోని ఎన్‌సీఆర్‌నగర్ సమీపంలోని వాహనాల రద్దీతో ఉండే ప్రధాన ర.భ రోడ్డు మార్గంలోని పంట కాలువకు అడ్డంగా నిర్మించిన కల్వర్టు దారుణంగా దెబ్బతిని ప్రమాదకరంగా ఉంది. ఆదమరిస్తే వాహనాలు కాలువలో పడి వాహనచోదకులు క్షతగాత్రులవుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపం నుంచి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అయితే రక్షణ గోడలు లేకుండా ఉన్న దెబ్బతిన్న కల్వర్టును పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధులకు, ర.భ అధికారులకు స్థానికులు పలుమార్లు వినతి పత్రాలిచ్చారు. ప్రతిపాదనలు పంపామని ఏడాదిగా అధికారులు చెబుతున్నారే తప్ప పనులు ప్రారంభించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోట

అక్షరాలు దిద్దిన బడికి.. అ'పూర్వ' సహకారం

మద్దిన రామయ్యచౌదరి, మంజులమ్మ దంపతులు నిర్మించిన సభావేదిక

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

వారంతా పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలను మరువలేదు. విద్యాబుద్ధులు నేర్పిన బడికి.. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఏదైనా మంచి చేయాలని సంకల్పించారు. కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం బడి బాగుకు ముందుకొస్తున్నారు. వారు చదువుకున్నప్పుడు లేని వసతులు నేటితరానికి అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారు. సౌత్‌ఆములూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కృషి.. పూర్వ విద్యార్థుల దాతృత్వంతో వసతులు సమకూరుతున్నాయి.

రూ.7 లక్షలతో వేదిక నిర్మాణం

పాఠశాల పూర్వవిద్యార్థి డాక్టర్ మద్దిన రామయ్యచౌదరి, మంజులమ్మ దంపతులు మెగా పేరెంట్స్ డే రోజు పాఠశాల వసతులకు కల్పనకు సహకరిస్తామని ప్రకటించారు. చెప్పినట్లుగా రూ.7లక్షలు వెచ్చించి మద్దిన లక్ష్మమ్మ, గుడ్లూరు సరోజనమ్మ జ్ఞాపకార్థం సభావేదిక నిర్మించారు.

ఆరు బయట వంట చేయకుండా..

పాఠశాలలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు సిబ్బంది వంట గది లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన పూర్వ విద్యార్థి డాక్టర్ బొల్లిని జయరామయ్య వసతుల కల్పనకు ముందుకొచ్చారు. తల్లి బొల్లిని రమణమ్మ జ్ఞాపకార్థం 3 లక్షల రూపాయలు వెచ్చించి వంటగది నిర్మిస్తున్నారు. పనులు చివరి దశలో ఉన్నాయి. దీంతో పాటు ఆట స్థలం చదును చేయించి పిల్లలు ఆడుకునేందుకు వీలుగా మరమ్మతులు చేయించారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణాలు పూర్తి స్థాయిలో నిర్మించేలా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

పూర్వ విద్యార్థి నిర్మిస్తున్న వంట గది

ఇంకా ఏం చేశారంటే..

● పూర్వ విద్యార్థి మండల పరిషత్తు ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు, సర్పంచి సరళకుమారి పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచారు. విద్యా వాలంటీరును నియమించి రూ.1.50 లక్షలు వేతనమిచ్చారు.

● జిల్లా కార్మికశాఖ సహాయ కమిషనర్ గౌస్.. తన తండ్రి రహంతుల్లా జ్ఞాపకార్థం పాఠశాలకు మైకు సెట్, పిల్లలకు క్రీడా సామగ్రి, ప్రతి ఏడాది విద్యార్థులకు ఐడీ కార్డులు, విద్యా సామగ్రి సమకూర్చారు.

● పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలను కలిసి పాఠశాల సమస్యలు తెలియజేసి వసతులు సమకూర్చడంలో ఉపాధ్యాయులు అహ్మద్‌బాషా కృషి ఉంది. పాఠశాల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలతో పాటు అధికారులు అభినందిస్తున్నారు.

CHANGE OF NAME

I **SYED GHOUSE BASHA** (Old Name), S/o **CHATTUBA SAHEB.** Residing at D.No.10-333, Maya Bazar, Gudur - 524101, Tirupati District, Andhra Pradesh. I Changed my Name to **SYED GOUSE BASHA.** Henceforth, I will be Known as **SYED GOUSE BASHA.**

IN THE COURT OF THE HON'BLE Ist ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT GADWAL

OS NO: 01/2024

Between:
Kamireddy Amarender Reddy ..*Plaintiffs*
And
Chilakur Sanjay Reddy and Others ..*Defendants*
To:
1) Y.Veeraswamy Reddy S/o: **Subbarami Reddy,** Age: 75 years, Occ: Agriculture, R/o: Varakavipudi, Thotapally Gudur Mandal, Nellore District, Andhrapradesh. ...*Proposed Defendants No: 3*

The notices/summons were send to you defendant No: 3 several times through Court and RP in the above case in **IA NO: 176/2025 in OS NO: 01/2024,** but you are managed to un-served the same. Hence, through this paper publication informed to you instead of issuing summons as substitute service of notices/summons for your appearance in the above said case. The above case is posted on **28-01-2026 at about 10-30 AM,** Hence you are required to appear in the above said Hon'ble Court to defend the case, else the matter will be decided according to law

// By Order of the Court//

Sd/- K SUGUNAKAR GOUD and E SURESH GOUD Advocates, GADWAL. CELL NO. 9949065361

(c) eenadu

నెల్లూరు
•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రికి రూ.లక్ష విరాళం

చెక్కు అందజేస్తున్న శ్రీనివాసులు, వసంత

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని పొదలకూరు రోడ్డు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ ఆసుపత్రికి పురిణి శ్రీనివాసులు, వసంతలు రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి జనరల్ మేనేజర్ భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వాణి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని వివేకానంద కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు చట్టాలపై, న్యాయసేవపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలపై అవగాహన పెంచుకొని వాటిని నిరోధించాలని తెలిపారు. ఇప్పటికీ కొన్నిచోట్ల బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే : నగరంలోని పలు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరనాథపురం సబ్‌స్టేషన్ ప్రాంతంలో హరనాథపురం, పినాకిని అవెన్యూ, ఆకుతోట, సర్వేపల్లి కాలువకట్ట, చిల్డ్రన్స్ పార్క్, అయోధ్యనగర్, మధురా నగర్, బలిజపాళెం, అపోలో ఆసుపత్రి, మెడికవర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు. వెంకటేశ్వరపురం సబ్‌స్టేషన్ పరిధిలో టిడ్కో ఇళ్లు తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుంది. రేబాల వీధి సబ్‌స్టేషన్ పరిధిలో రేబాలవీధి, రాంనగర్, ఏసీ నగర్, ఉస్మాన్‌సాహెబ్‌పేట, పప్పులవీధి పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు. రంగనాథ సబ్‌స్టేషన్ ప్రాంతంలో రంగనాయకులపేట, ఇసుక డొంక, కపాడిపాళెం, గురుతోట, ములుమూడి బస్టాండ్, రైల్వేఫీడర్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుంది. వైఎంసీఏ సబ్‌స్టేషన్ పరిధిలో పొగతోట, ట్రంక్‌రోడ్డు, వాహబ్‌పేట, ఆచారివీధి, సోమశేఖరపురం, రజకవీధి ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు.

భాజపా జిల్లా ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణమనాయుడు

వంశీధర్ రెడ్డి నుంచి నియామక పత్రం అందుకుంటున్న బాలకృష్ణమనాయుడు

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: భాజపా జిల్లా ఉపాధ్యక్షుడిగా సన్నపనేని బాలకృష్ణమనాయుడు నియమితులయ్యారు. నగరంలోని భాజపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణమనాయుడు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శునకాల నియంత్రణకు స్పెషల్ డ్రైవ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో శునకాల నియంత్రణకు ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు నగరపాలకసంస్థ వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. శుక్రవారం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. బాలాజీనగర్, కల్లూరుపల్లి, సుందరయ్యకాలనీ, పడారుపల్లి ప్రాంతాల్లో 13 వీధి శునకాలను పట్టుకుని పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటరుకు తరలించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టి చేతులు.. గట్టి ఎత్తులు

చెస్ ఆడుతున్న క్రీడాకారులు

● పేరు ● తల్లిదండ్రులు ● తరగతి

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడ విభాగం)

చిన్నారులు చదరంగంలో రాణిస్తున్నారు. చదువుకుంటూనే.. క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. చిట్టి చేతులు.. గట్టి ఎత్తులు అన్నట్లు వీరు వేసే ఎత్తులకు ప్రత్యర్థులు చిత్తవ్వాల్సిందే.. రామ్, లక్ష్మణ్ శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకుంటూ క్రీడలో పట్టు సాధించారు. వారే నగరానికి చెందిన ప్రణధ, దీక్షిత రావు, మెరాజ్ అమన్ దిలార్.

● ముద్దాల ప్రణధ ● కుర్మిళ, సాయికుమార్ ● 5
ఫిడే క్లాసిక్ రేటింగ్ - 1404

చిన్నప్పటి నుంచే చెస్‌లో ఆసక్తి చూపడంతో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని. . శిక్షణ ఇప్పించారు. ఇప్పటి వరకు పాల్గొన్న ప్రతి పోటీల్లో పతకం సాధించడం ప్రణధ ప్రత్యేకత. డి.రాజవర్ధన్ రెడ్డి 3వ మెమోరియల్ ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంటులో పాల్గొని ప్రతిభ చూపింది. తెలంగాణ చెస్ అకాడమీ టోర్నమెంటులో ద్వితీయ స్థానం, మేస్ట్రో చెస్ టోర్నమెంటులో రెండో స్థానం, 7వ ఐక్యూ కప్ చిల్డ్రన్స్ చెస్ టోర్నమెంటులో నాలుగో స్థానం సాధించింది.

● పసుపులేటి దీక్షిత రావు
● కల్యాణి, శ్రీనివాసులు నాయుడు ● 8
బ్లిట్జ్ రేటింగ్ 1486

విజయవాడ ఎస్ ఆర్ఆర్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంటులో బ్లిట్జ్ రేటింగ్ ప్రతిభ చూపింది. ఎస్‌జీఎఫ్ అండర్-14 పోటీల్లో 7వ స్థానంలో నిలిచింది. ఆలిండియా వన్ డే ఓపెన్ చెస్ అండర్ -13 పోటీల్లో ప్రథమ, తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంటు అండర్-13 పోటీల్లో ద్వితీయ, ఏపీసీఏ సెక్రటరీ కప్ ఆలిండియా ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంటు పోటీల్లో తృతీయ స్థానాలు సాధించింది. ఆలిండియా ఓపెన్ చెస్ టోర్నమెంటు పోటీల్లో తృతీయ, ఇందిరా గాంధీ మెమోరియల్ ఓపెన్ చెస్ పోటీల్లో ద్వితీయ, వైవీ రమణారెడ్డి మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంటు పోటీల్లో నాలుగో స్థానం సాధించి ప్రశంసలు పొందారు.

చదరంగంలో చిన్నారి మేధావులు

● షేక్ మెరాజ్ అమాన్ దిలార్
● కాషీఫా, షేక్ అల్తాఫ్ ● 3
ఫిడే రేటింగ్ : 1489

పాల్గొన్న ప్రతి పోటీలో ప్రథమ స్థానం సాధించడం అమాన్ దిలార్ ప్రత్యేకత. తాజాగా ఒడిశాలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ

చూపాడు. ఆలిండియా వన్ డే ఓపెన్ చెస్ టోర్నమెంటులో అండర్-7 విభాగంలో మొదటి బహుమతి, అంతర్ జిల్లాల చెస్ పోటీల్లో, ఇంటర్నేషనల్ చెస్ డే టోర్నమెంటు పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించాడు. తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంటు పోటీల్లో, ఏపీ స్టేట్ ఓపెన్ చెస్ టోర్నమెంటు పోటీల్లో ద్వితీయ స్థానాలు సొంతం చేసుకున్నాడు. ఆలిండియా బిలో 1699 చెస్ టోర్నమెంటు పోటీల్లో పాల్గొన్నాడు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం..

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి రోజూ ఉదయం 7 నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేశ్ ఆదేశాల మేరకు ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, క్లస్టర్ ఇన్‌ఛార్జులు మన్నెం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

సంప్రదాయం.. సంక్రాంతి సంబరం

భోగి మంటల మధ్య విద్యార్థుల నృత్యం

నెల్లూరు(మార్కెట్ సెంటర్, విద్య): నెల్లూరులో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు కోలాహలంగా సాగాయి. పలు పాఠశాలల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి సంబరాలు చేసుకున్నారు. పాఠశాలల ప్రాంగణాలు ముగ్గులతో అలంకరించి, గాలిపటాలు ఎగురవేశారు. భోగి మంటలు వేసి సందడి చేశారు. **నెల్లూరు(నగరపాలకసంస్థ):** నగరపాలకసంస్థ, ఏపీ టిడ్కోల సంయుక్త ఆధ్వర్యంలో అల్లీపురం టిడ్కో గృహ సముదాయం ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. అనంతరం విజేతలకు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మాధురి తదితరులు పాల్గొన్నారు. **నెల్లూరు(సాంస్కృతికం):** నెల్లూరు గణేశ్ ఘాట్ సమీపాన ఉన్న శ్రీ స్వర్ణ లింగేశ్వరస్వామి ఆలయం వద్ద ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలు పెట్టి పాటలు పాడారు. ఆటలు ఆడారు. సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. **నెల్లూరు(జడ్పీ):** నెల్లూరు నగరంలోని టౌన్ హాల్‌లో 11న సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కేతా అంకులు మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు కేతా సుబ్బారావుతో పాటు సభ్యులు ప్రకటించారు. **నెల్లూరుగ్రామీణం:** నెల్లూరు రూరల్ ధనలక్ష్మీపురంలో సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. **నెల్లూరు(టౌన్):** సంతపేట యనమలవారివీధిలో ప్రియదర్శిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి విజేత మహిళలకు బహుమతులు అందించారు.

పల్లెవాతావరణంలో చిన్నారులు.. బహుమతులు అందిస్తున్న పొంగూరు రమాదేవి

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆగవు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తుంటే విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ అన్నారు. శుక్రవారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, సంఘ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని, నిరుద్యోగ భృతి అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, నగర కార్యదర్శి వర్మ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు గౌస్ బాషా, జిల్లా కార్యదర్శి సుజిత్, నగర అధ్యక్షుడు చంద్రరెడ్డి, పీడీఎస్‌యూ నగర అధ్యక్షుడు ఆశీర్వాదం, ఏఐఎస్ఎఫ్ నాయకులు యస్థాని, సోహెల్, వైఎస్ఆర్ యువజన నాయకులు నాగార్జున, పీడీఎస్‌యూ నాయకులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘ నాయకులు

అక్రమాలు జరగకుండా ఉపాధి పథకంలో మార్పులు

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసిందని జిల్లా భాజపా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పథకం స్థానంలో తీసుకొచ్చిన ఈ కొత్త చట్టం గతంలో లాగా అవకతవకలు, అవినీతి జరగవని తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి, ప్రసాద్ గౌడ్, వినయ్ నారాయణ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ జరభద్రం!

నెల్లూరు నగరం కస్తూరిబా కళాక్షేత్రం వద్ద రూరల్ పోలీసు స్టేషన్ రోడ్డుపై గుంత ప్రమాదకరంగా ఉంది. పైపులైన్ నిర్మాణ పనుల కోసం రోడ్డు తవ్వేయడంతో గుంతగా మారింది. అందులో బండరాయి పెట్టడంతో వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

అటవీ ప్రాంతంలా స్థలాలు

నెల్లూరు నగరం బి.వి.నగర్ పరిధిలోని బ్యాంకు కాలనీలో చెట్లు అడవిని తలపిస్తున్నాయి. ఈ కారణంగా స్థానిక ప్రజలు దోమలు, విష పురుగులతో భయం భయంగా గడుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

కాలువ నిండా వ్యర్థాలే

నగరంలోని ప్రధాన కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. పొగతోటలోని ప్రధాన కాలువ ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో దుర్గంధంగా తయారైంది. ఆసుపత్రుల ప్రాంతం కావడంతో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. వాసన భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

మెడికవర్‌లో కిడ్నీ మార్పిడి చికిత్స

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న రోగికి నెల్లూరు మెడికవర్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ.. డయాలసిస్‌పై ఆధారపడిన వ్యక్తికి.. నెల్లూరులోని అనుభవజ్ఞులైన విభాగాల సమన్వయంతో అత్యాధునిక సదుపాయాలతో విజయవంతంగా చేసినట్లు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరులోనే ఈస్థాయి ట్రాన్స్‌ప్లాంట్ సేవలు అందించడం మా బృందానికి గర్వకారణమని పేర్కొన్నారు. సమావేశంలో మెడికవర్ ఆసుపత్రి నెల్లూరు వైద్యులు గోకుల్ నచికేత్, గౌతమి, జి.రంజిత్‌రెడ్డి, ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర కన్వీనర్‌గా అప్పాజీ

నియామక పత్రం అందుకుంటున్న అప్పాజీ

నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాలశాఖ స్టేజ్-2 కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని శుక్రవారం విజయవాడలో నిర్వహించారు. నెల్లూరుకు చెందిన తాళ్లూరి అప్పాజీ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్‌గా, నెల్లూరు జిల్లా స్టేజ్-2 కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

రంగనాథస్వామికి ఉత్సవం

నెల్లూరు(సాంస్కృతికం, న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలో తల్పగిరి శ్రీరంగనాథ స్వామి వారికి రాపత్తు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పల్లకీ సేవ వైభవంగా జరిగింది. ముందుగా వేద పండితులు మంత్రోచ్చారణ, వేదపఠనం చేశారు. ఉభయకర్తలతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈవో శ్రీనివాసులురెడ్డి ఏర్పాట్లు పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: కొత్తూరు వైఎస్సార్‌నగర్‌లో కాలువలు పూడికతో నిండిపోయాయి. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. - సుస్మిత, స్థానికురాలు

సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. - డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? కోటమిట్ట మెయిన్ రోడ్డు, మెక్లిన్స్‌రోడ్డులో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. గుంపులుగా చేరి ప్రజలను కరుస్తున్నాయి. విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. - ఖలీద్, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. - డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని పలు వీధుల్లో కాలువలు ఛిద్రమైపోయాయి. మురుగునీరు ముందుకు కదలక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - నాగేశ్వరరావు, స్థానికుడు

✓ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

-న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.1) షెడ్యూల్ : స్క్రీన్ 1..రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 2..రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 3.రాజాసాబ్ (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైస్)** స్క్రీన్..1.రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 2.రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 3.రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్.4..రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్.5..రాజాసాబ్ (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్** స్క్రీన్.. 1 రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 2. రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 3. రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్ 4. రాజాసాబ్ (తెలుగు)

చిన్నారుల సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: హెచ్ఐవీ బాధితులు, వారి పిల్లల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డీఎంహెచ్ఓ సుజాత తెలిపారు. నెల్లూరు పొదలకూరురోడ్డులోని సీఎస్‌సీ కార్యాలయంలో శుక్రవారం హెచ్ఐవీ బాధితులు, వారి పిల్లలలో సమావేశం జరిగింది. బాధితుల సమస్యలు, అవసరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ బాధితుల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో లెప్రసీ, ఎయిడ్ నివారణ అధికారి ఖాదరవల్లి, ఐసీడీఎస్ పీడీ సుజన, డిప్యూటీ డీఈవో నాయక్, డాక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఖాదర్‌వల్లీ

సీనియర్ న్యాయవాది మృతి

నెల్లూరు(లీగల్): నెల్లూరు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది వై.విజయమోహన్‌రెడ్డి (70) శుక్రవారం మృతి చెందారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా శాఖలో న్యాయవాదుల సమస్యలపై పోరాడిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతికి నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు జల్లి పద్మాకర్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తు అంకయ్య, మాజీ అధ్యక్షుడు జి. బాలసుబ్రమణ్యం, జిల్లా శాఖ కార్యదర్శి చుక్కా రమేష్ తదితరులు తమ సంతాపాన్ని ప్రకటించారు.

కార్మికురాలిని ఆదుకోవాలి

నెల్లూరు(విద్య): మూలాపేటలో ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మికురాలు వరలక్ష్మి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతోందని, ఈమెను, కుటుంబాన్ని ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

నక్ష సర్వేకు ప్రాధాన్యం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నక్ష సర్వే ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఒక్కరూ నిర్దేశించిన గృహాల సర్వేను క్రమం తప్పకుండా చేపట్టాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సచివాలయ అడ్మిన్, అమెనిటీస్ కార్యదర్శులు, వీఆర్వోలతో సమన్వయం చేసుకుని ప్లానింగ్ కార్యదర్శులు నక్ష సర్వే ప్రాజెక్టులో భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా అపార్ట్మెంట్లకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, ప్రతి భవనం కొలతలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిటీప్లానర్ రఘునాథరావు, ఏసీపీలు వేణు, సతీష్, టీపీబీవోలు తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ అధికారులకు సహకరించండి

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

నెల్లూరు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు అన్ని నియోజకవర్గాల్లో స్పెషల్ ఎంట్రెన్స్ రీజన్ జరుగుతోందని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో నగర నియోజకవర్గం పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం 117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఇంటింటి సర్వేకు వచ్చే బూత్ లెవెల్ అధికారులకు పూర్తి సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. కొత్త ఓటర్లను గుర్తించడం, నమోదు, తప్పులు లేని తుది ఓటరు జాబితాను రూపొందించడడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్‌వోలకు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఆనంద్, నగరపాలకసంస్థ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మావతి, వైకాపా, తెదేపా, జనసేన, భాజపా, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు కార్తీక్, అజయ్‌కుమార్, శ్రీకాంత్, హర్షవర్ధన్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NELLORE
E.P. No. 163 / 2024
O.S. No. 585 / 2019
Tammireddy Madhavaiah - DHR/ Plaintiff
Vs.
1. Pandiri Eswaramma
2. Pandiri Bhavani
3. Pandiri Venkatesh
(Defendants No. 3 being minor represented by his guardian next friend and mother 1st defendant Pandiri Eswaramma) - J.Drs/ Defendants
వేలం ప్రకటన
పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే. 29-01-2026దిన ఉదయం 10.30 గంటల నుండి సా. 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొన వచ్చును.
E.P. SCHEDULE PROPERTY
SPSR Nellore District - Gudur Registration District - Indukurupet Sub-Registration - Nellore Rural Mandal - Narayana Reddy Pet Panchayat - Gudipallipadu majara Narayana Reddy Pet area - Eswaraiah Thota - Sy. No. 397-1 - House No. 28/1/B-3/93 - Assessment No. 1031103074 - an extent of 15 ankanams or 120 sq. yds site including constructed ACC house - bounded by **East:** House of Badiginti Hyma, **South:** 6'-00" feet way, **West:** House of Suudha Sithaiah, **North:** Vacant site of Thidaa Ramamurthy. With all easementary rights.
DHR Value of Rs. 6,50,000/-
Field Assistant Value of Rs. 7,00,000/-
S.V.M.K.V. Prasad Rao, B.Com., LL.B.,
డిక్రీ హోల్డర్ తరఫు అడ్వకేట్, నెల్లూరు.

మీరు తొలగిస్తే.. మేము నిర్మిస్తాం..!

న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

నెల్లూరు నగరంలో ఏటా వర్షాకాలానికి ముందు మురుగు కాలువలను శుభ్రం చేస్తారు. ఇందుకు గత ఏడాది రూ.2.50 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేశారు. వర్షం కురిసినప్పుడు రహదారులపైకి మురుగు, వర్షం నీరు రాకుండా కాలువల్లో పూడిక తొలగించారు. ఇంత చేసినా ఆక్రమణల కారణంగా కాలువల్లోకి నీరు వెళ్లకుండా రహదారులపైనే చేరుతున్నాయి. కాలువలపై కట్టడాలు తొలగించినా మళ్లీ నిర్మాణాలు చేస్తున్నారు.

అయ్యప్పగుడి సమీపంలో కాలువపై నిర్మాణం

మళ్లీ ఆక్రమణలు

నెల్లూరునగరం 150 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కాగా.. 54 డివిజన్లలో 1.56 లక్షల గృహాలు ఉన్నాయి. ఏటా నగరంలోని పలు ప్రాంతాలు ముంపుబారిన పడుతున్నాయి. కాలువలపై ఆక్రమణలను తొలగించి పూడిక తీత పనులు చేపట్టారు. మళ్లీ దుకాణాలు, భవనాల యజమానులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ర్యాంపులు, మెట్లతో పాటు పలు కట్టడాలను నిర్మిస్తున్నారు. జీఎన్‌టీ రోడ్డు పొడవునా కాలువలు ఆక్రమణలకు గురి కావడంతో ప్రధాన రహదారిపైనే నీరు మడుగులా నిలుస్తోంది.

● కాలువలపై నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పలు ప్రాంతాల్లో తొలగించాం. ఆక్రమణలు మా దృష్టికి తీసుకొస్తే తొలగిస్తాం.
- వైవో నందన్, కమిషనర్, నగరపాలక సంస్థ

అదనంగా రూ.2 కోట్లు ఖర్చు

ఆక్రమణలు తొలగించడం మళ్లీ యజమానులు నిర్మిస్తుండటంతో ఏటా నగరపాలక సంస్థ రూ.2కోట్లకుపైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. వీటితో పాటు నగరంలోని 14 పంట కాలువలు ఇరువైపులా ఆక్రమణలకు గురయ్యాయి. కొందరు ఆక్రమించి విక్రయించేశారు. నగరంలోని వర్షపునీరు పంట కాలువల ద్వారా ప్రవహించాల్సి ఉంది. అధికారులు స్పందించి కాలువపై కట్టడాలు తొలగించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

కందమూరులో పొలంబడి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం కందమూరు గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారులు పొలం వద్దకు వెళ్లి పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలను ఆశించే తెగుళ్లు, మిత్రపురుగులు, శత్రుపురుగుల గురించి వివరించారు. పొలంలో లింగాకర్షక బుట్టలను అమర్చి, ఛాంపియన్ ఫార్ములా అనుసరించే పద్ధతులు తెలియజేశారు. వరిపంటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి నాగమోహన్, ఆత్మ పీడీ శారద, వ్యవసాయ విస్తరణ అధికారులు భారతి, గాంధీ, సర్పంచి పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారులు

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT GADWAL
OS NO: 01/2024
Between:
Kamireddy Amarender reddy ...Plaintiffs
And
Chilakur Sanjay Reddy and Others ...Defendants
To:
1) C.H. Koteswar Rao S/o Krishna Murthy, age: 67 years, Occ: Agriculture R/o: H.No.19/143, Kamathi Street, Nellore District, Andhra Pradesh
...Proposed Defendants No: 4
The notices/summons were send to you defendant No: 4 several times through court and RP in the above case in **IA NO: 176/2025 in OS NO: 01/2024,** but you were managed to un-served the same. Hence, through this paper publication informed to you instead of service of summons as substitute service of notices/summons for your appearance in the above said case. The above case is posted on **28-01-2026 at about 10-30 AM,** Hence you are required to appear in the above said Hon'ble court to defend the case, else the matter will be decided according to law.
// By order of the Court//
K Sugunakar Gound and E Suresh Goud
Advocats, Gadwal, Cell No: 9949065361

బడులకు సంక్రాంతి కళ

జిల్లావ్యాప్తంగా పలు విద్యాలయాల్లో ముందస్తుగా సంక్రాంతి పండగను అట్టహాసంగా నిర్వహించారు. సంప్రదాయాలను పాటిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబరాలు చేసుకున్నారు

-న్యూస్‌టుడే, ముదిగుబ్బ

రొళ్ల ఎంపీపీ, ఉప ఎంపీపీ పదవుల రద్దు

మడకశిర, న్యూస్‌టుడే: రొళ్ల మండలం ఎంపీపీ, రెండు వైస్ ఎంపీపీల పదవులు రద్దు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఎన్నికలకు తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది అక్టోబరు 29న ఎంపీపీ కవిత, వైఎస్ ఎంపీపీలు డీఎల్‌నాగరాజు, రత్నమ్మలపై అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఇందులో 11 మంది సభ్యులకుగాను 8 మంది ఆమోదించడంతో వీరు పదవులు కోల్పోయారు. ఈ పదవుల ఎంపిక కోసం ఎన్నికల కమిషనర్ తేదీలను ప్రకటించాల్సి ఉంది.

వాట్సప్‌లో టెట్ ఫలితాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఫలితాలు వాట్సప్‌లో కూడా తెలుసుకోవచ్చు. 9552300009 నంబరుతో వాట్సప్‌లో ఫలితాలు తెలుసుకోవచ్చు. లేదా https/// tet2dsc.apcfss.in లేదా http/// cse.ap.gov.in వెబ్‌సైట్‌లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. డిసెంబరు 10 నుంచి 21 వరకూ టెట్ పరీక్షలు జరిగాయి. అనంత జిల్లాలో 17,100 మంది టెట్ పరీక్షలు రాశారు. ఇందులో ఉద్యోగార్థులతోపాటు, ఉపాధ్యాయులు కూడా పరీక్షలు రాశారు.

సంప్రదాయ క్రీడాపోటీలకు ఆహ్వానం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లా స్థాయిలో సంప్రదాయ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కిషోర్ శుక్రవారం తెలిపారు. ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 11న సంప్రదాయ క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు తాడాట, కర్రసాము, తాడులాగుడు.. పురుషులకు కర్రసాము, ఏడుపెంకులాట, తాడులాగుడు, గాలిపటాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనాలనుకునే వారు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు **చరవాణి : 98481 87636** నంబరుకు సంప్రదించాలన్నారు.

పట్టని ఆరోగ్య కేంద్రాలు

■ వైద్యులు, సిబ్బంది, మందుల కొరత
■ రోగులకు అరకొర సేవలు

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, పుట్టపర్తి: పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన పట్టణ ఆరోగ్య కేంద్రాలు గాడి తప్పాయి. ప్రస్తుతం వాటిని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా పిలుస్తున్నారు. ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ఆసుపత్రులు వైద్యులు, సిబ్బంది, మందుల కొరతతో ఎవరికీ పట్టని ఆరోగ్య కేంద్రాలుగా మారాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ధర్మవరం 6, హిందూపురం 5, కదిరి 4, మడకశిర, పెనుకొండ, పుట్టపర్తిలలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 18 ఆరోగ్య కేంద్రాలున్నాయి.

పెనుకొండలోని జీఐసీకాలనీలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రం. రోజూ 30 మంది వరకు వస్తుంటారు. 10 పడకల కేంద్రం నిర్వహణకు భవనం సరిపోకపోవడంతో సామగ్రిని అటకెక్కించారు. అర్బన్‌కాలనీలో 2021, జూన్ 6న అప్పటి వైకాపా ప్రభుత్వం రూ.80 లక్షలతో భవన నిర్మాణం చేపట్టింది. 70 శాతం వరకు పూర్తి చేసి నిలిపేసింది.

శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన పుట్టపర్తి పట్టణ ఆరోగ్య కేంద్రం ఇది. రోజూ 40 మంది వైద్యం కోసం వస్తుంటారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో పరికరాలు నిరుపయోగంగాఉన్నాయి. మూడు నెలలుగా ఫార్మసిస్టు లేక స్టాఫ్‌నర్సే ఆ విధులూ నిర్వర్తిస్తున్నారు. భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్నారు.

ఇన్‌ఛార్జిలే దిక్కు..

జిల్లాలోని ఆయా కేంద్రాల్లో కేవలం 8 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. పుట్టపర్తి, పెనుకొండ, మడకశిరలో వైద్యులు లేరు. మిగిలినచోట్ల సగం మందే ఉన్నారు. లేని చోట్ల ఇన్‌ఛార్జులు పని చేస్తున్నారు. దీంతో కింది స్థాయి సిబ్బందే సేవలందిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లను ఒప్పంద ప్రాతిపదికన నియమించినా జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని వాపోతున్నారు.

★ ల్యాబ్ పరీక్షల్లో కీలకమైన సీబీపీ కిట్ల కొరత వేధిస్తోంది. చక్కెర వ్యాధి బాధితులకు ఇన్సులిన్ అందుబాటులో లేదు.

సమయపాలన ఏదీ..?

పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, లాస్ట్‌గ్రేడ్ సర్వీసు (ఎల్‌జీఎస్) ఒక్కొక్కరు వంతున ఉండాలి. సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. చాలా చోట్ల ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేసి నివేదికలిస్తున్నారు. గుండె, థైరాయిడ్, కాలేయం, మూత్రపిండాలను సంబంధించి రక్త నమూనాలు సేకరించి ప్రాంతీయ ఆసుపత్రులకు పంపాల్సి వస్తోంది. రక్తహీనతతో బాధపడే గర్భిణులకు కొన్ని కేంద్రాల్లో ఐరన్ ఇంజెక్షన్లు అందుబాటులో లేవు.

తగిన చర్యలు తీసుకుంటాం..

- నాగేంద్రనాయక్, డీసీహెచ్‌వో

పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి నివేదించాం. ప్రస్తుతం ఉన్నవారు సమయపాలన పాటించేలా చూస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వైద్యపరీక్షలు, మందులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

సచివాలయాల్లో సేవలు మెరుగుపడాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే : సచివాలయాల సేవలు మెరుగుదలకు క్షేత్రస్థాయి పనితీరు కీలకమని, ప్రజలకు అందిస్తున్న సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చూపరాదని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధశాఖ ప్రభుత్వ పథకాలు అమలు, సేవల్లో మెరుగుదల సానుకూల ప్రజాభిప్రాయాన్ని పెంచడం తదితర అంశాలపై ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, మున్సిపాలిటీ కమిషనర్లతో సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు, పౌరసేవల్లో అత్యంత పారదర్శకంగా.. వేగంగా ప్రజలకు సంతృప్తికర స్థాయిలో పనులు చేయాలన్నారు. ఇతర జిల్లాల కంటే శ్రీసత్యసాయి జిల్లా ర్యాంకింగ్ మెరుగుదలకు క్షేత్రస్థాయి పనితీరు అత్యంత కీలకమన్నారు. ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, సిబ్బంది ప్రవర్తన తదితర అంశాల ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, అధికారులు

తప్పులుండొద్దు.. పథకం చేజారొద్దు!

■ పకడ్బందీగా ఏకీకృత కుటుంబ సర్వే

నమోదు అంశాలివే..

- కుటుంబ ఐడీ, సభ్యుల జాబితా, ఈకేవైసీ, వ్యక్తిగత సర్వే
- ప్రాథమిక ప్రొఫైల్‌లో రుజువులు, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్, రేషన్‌కార్డు, పెళ్లి సంబంధిత పత్రాలు
- సామాజిక ప్రొఫైల్ నమోదు, కళాశాల వివరాలు
- విద్యార్హత, ఉపాధి నైపుణ్యం
- ఉద్యోగం, జీవనోపాధి
- ఆదాయ వివరాలు

జిల్లావ్యాప్తంగా..

మొత్తం సచివాలయాలు: 544
సిబ్బంది: 3810 మంది
సర్వేలో పాల్గొంటున్నవారు: 3,312 మంది
జిల్లాలోని నివాస గృహాల సంఖ్య: 6,30,358
6వ తేదీ మధ్యాహ్నం 1.30 వరకు సర్వే చేసిన గృహాల సంఖ్య: 19,563

ధర్మవరం పట్టణం, కదిరి న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రాయితీ పథకాలను అమలు చేస్తున్నాయి. వీటిలో లబ్ధిదారుల వివరాలు వేరువేరుగా ఉంటున్నాయి. దీనివల్ల అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందడం లేదు. అర్హులైన వారి వివరాలు సక్రమంగా లేకపోవడంతో పథకాలకు దూరమవుతున్నారు. కొందరు కూలీల వివరాలు ఆన్‌లైన్లో నమోదు కాకపోవడంతో వారు ఐటీ రిటర్న్ కడుతున్నారనే కారణంతో పలు పథకాలు దూరమవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే)ను మరింత పకడ్బందీగా చేపడుతోంది. ఈ మేరకు ప్రజల వివరాలు పక్కాగా నమోదు చేసే ప్రక్రియ ఊపందుకుంది.

వివరాలను నమోదు చేస్తున్న వార్డు సచివాలయ సిబ్బంది

తప్పని సరిగా పాల్గొనాలి

- సుధాకర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి

అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు, సంక్షేమం అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. కాబట్టి సచివాలయాల అధికారులు అందరూ ఈ సర్వేలు పాల్గొనాలి. ఏ ఒక్కరు గైర్హాజరైనా శాఖాపర చర్యలు తప్పవు. వివరాలలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలి..

అమరావతిని నిర్మించి తీరుతాం

జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరు: మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి బెదిరింపులకు ఎవరూ భయపడరని, ప్రజా రాజధాని అమరావతిని నిర్మించి తీరుతామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేసి, రూ.వేల కోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ జగన్ అని ఆరోపించారు. రాయలసీమకు ద్రోహం చేసి కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతే రాజధాని అని, తన సొంతింటిని తాడేపల్లిలో కట్టుకున్నానని ప్రజలను నమ్మించి మోసంతో అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలన సాగించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలను చూసి జగన్ ఓర్వలేక పోతున్నాడని విమర్శించారు. సీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. సీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూ.6613 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా మడకశిరకు, కుప్పానికి నీళ్లిచ్చామని గుర్తుచేశారు.

మాట్లాడుతున్న మంత్రి సవిత

జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

ధర్మవరం న్యూస్‌టుడే : జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు బత్తలపల్లి మండలం రామాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇబ్రహీం, జశ్విత ఎంపికయ్యారు. శుక్రవారం ఆ క్రీడాకారులను ప్రధానోపాధ్యాయుడు వెంకటనాయుడు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు. తమిళనాడులోని ఈ-రోడ్‌లో జరిగే జాతీయస్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటున్నారన్నారు.

శిశువు మృతిపై తాఖీదు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఐసీడీఎస్ శాఖను కుదిపేసిన శిశుగృహ మరణానికి సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించి సస్పెండ్ అయిన పీడీ నాగమణి పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వ కార్యదర్శి ఎ.సూర్యకుమారి ఆదేశాలు జారీ చేశారు. ఏపీ ఉద్యోగుల సర్వీసు నిబంధనల ప్రకారం ఆమెకు తాఖీదు జారీ చేశారు. శిశుగృహ మరణంపై నిర్లక్ష్యంగా ప్రవర్తించినందుకే సస్పెండ్ చేశామని, దీనిపై పదిరోజుల్లోగా వివరణ రాతపూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారు. నిర్దేశించిన పదిరోజుల్లోగా సరైన వివరణ ఇవ్వకపోతే విచారణ జరపడానికి అవకాశముందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఒకసారి పండితే చేతికొస్తూనే ఉంటుంది!

నమ్మకమైన వాణిజ్య పంటగా కరివేపాకు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: వంటకాల్లో వడ్డించాక పక్కకు తీసేసే కరివేపాకునే. రైతులు మాత్రం నమ్మకమైన పంటగా దగ్గరకు తీసుకుంటున్నారు. శ్రమ, పెట్టుబడి తక్కువగా ఉండడంతోపాటు అనంతపురం జిల్లాలో రెండువేల ఎకరాల్లో పంట సాగులో ఉండి వాణిజ్యపరంగా వేగంగా విస్తరిస్తోంది. తాడిపత్రి నియోజకవర్గంలో పంట సాగు తక్కువ సమయంలోనే వెయ్యి ఎకరాలకు చేరడం విశేషం.

పెద్దపప్పూరులో సాగులో ఉన్న కరివేపాకు

పొలాల వద్దకే

తాడిపత్రి మండలంలో యర్రగుంటపల్లి, రావివెంకటాంపల్లి, పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట, పెద్దపప్పూరు, షేక్‌పల్లి, శింగనగుంటపల్లి, తబ్జుల తదితర గ్రామాల పరిధిలో అధికంగా పంట సాగు ఉంది.

దిగుబడి: ఎకరాకు 8 టన్నులు

ఎగుమతి.. ఉపాధి

వ్యాపారస్థులు పొలాల వద్దకు వచ్చి నేరుగా పంటను కొనుగోలు చేస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై పట్టణాలకు వారు పంటను తరలించి విక్రయిస్తున్నారు. నవంబరు నుంచి ఫిబ్రవరి మధ్య తాడిపత్రి పరిధి నుంచి నిత్యం 80 టన్నుల దిగుబడి వస్తోంది. నిత్యం రూ.40 లక్షల వ్యాపారం జరుగుతోంది. వందల మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది.

అనుకూలతలు..

- బిందుసేద్యానికి సరిపోయే పంట. మొదట పెట్టిన పొలంలో ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి ఉంటుంది.
- సాగు చేసిన ఆరు నెలల్లో పంట చేతికి వచ్చేస్తుంది. ఏడాదికి రెండుసార్లు చేతికి వచ్చే నమ్మకమైన పంట.
- పంటకు కాల పరిమితి లేదు. కోసిన అనంతరం నీటిని, ఎరువులను అందిస్తే చాలు మళ్లీ చేతికొస్తూనే ఉంటుంది. అయితే డిసెంబరు నుంచి జనవరిలో చేతికి వచ్చే పంటకు అధిక ధర లభిస్తుంది.
- ప్రస్తుతం టన్ను ధర రూ.50 వేలు పలుకుతుండడంతో మంచి లాభాలున్నాయి.

తవ్వేసి..దోచేసి!

పెన్నాలో అక్రమార్కుల ఇసుక దందా

నదిలో తవ్వకాలు.. ఏర్పడిన గుంతలు ఇలా..

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పరిసరాల్లోని పెన్నా నుంచి ఇసుకను యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. అక్రమార్కులు నదిలో నుంచి పట్టపగలే ట్రాక్టర్లతో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పలు చోట్ల ప్రమాదకర రీతిలో గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ దందా అధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పెన్నా సుమారు 64 కిలోమీటర్ల పొడవు, ఒక కిలోమీటరు వెడల్పుతో ఉంటుంది. తాడిపత్రి మండలంలో 12 కిలోమీటర్ల మేరకు విస్తరించింది. దాని పరిధిలో అనేక చోట్ల ఇసుకను తోడుతున్నారు. హుస్సేనాపురం, ఆలూరు, బోడాయిల్లి, అక్కన్నపల్లి, సజ్జలదిన్నె, తాడిపత్రి పట్టణంలోని పాత, కొత్త వంతెనలు, నందలపాడ, చిన్నపొలమడ తదితర ప్రాంతాల్లో దందా సాగుతోంది.

నిల్వ ఉంచి..

ఆయా ప్రాంతాల నుంచి రోజూ సుమారు 100 ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుక తరలిపోతోంది. తాడిపత్రి పట్టణంతోపాటు ఇతర ప్రాంతాలలో ట్రాక్టర్ ఇసుకను రూ.1500-1700 వరకు విక్రయిస్తున్నారు. ఇక టిప్పర్లలో నంద్యాలకు అక్రమ రవాణా చేస్తున్నారు. అక్కడ ఒక టిప్పరు ఇసుక రూ.30 వేల వరకు అమ్ముతున్నారు. కొందరు రాత్రి వేళల్లో ఇసుకను తీసుకొచ్చి కొన్ని చోట్ల నిల్వ చేస్తున్నారు. దాన్ని తెల్లవారుజామున టిప్పర్ల సాయంతో తరలిస్తున్నారు. మరికొందరు సజ్జలదిన్నె, తాడిపత్రి పట్టణంలోని పలు ఇటుకల బట్టీలను కేంద్రాలుగా చేసుకుని.. నిల్వ ఉంచి అక్రమ రవాణా చేస్తున్నారు. గత ఏడాది అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు. అయినా ఎలాంటి ఫలితం కనిపించడం లేదు.

ప్రత్యేక నిఘా ఉంచుతాం..

- రోహిత్‌కుమార్ చౌదరి, ఏఎస్పీ తాడిపత్రి

పెన్నా నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతాం. ఆయా ప్రాంతాల్లో పోలీసు సిబ్బందితో తనిఖీలు నిర్వహించి డంపలను జప్తు చేస్తాం. నదిలో సిబ్బందితో తనిఖీలు చేసి అక్రమంగా తరలించే వాహనాలను స్వాధీనం చేసుకుంటాం.

చౌకదుకాణాల తనిఖీ

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలంలోని రెండు చౌకదుకాణాల్లో శుక్రవారం జిల్లా సహాయ పౌర సరఫరాల అధికారి నంబూరి రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. చౌకదుకాణాల్లో జరుగుతున్న అక్రమాలపై 'తూకమేసి-మోసంచేసి' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం కథనం రావడంతో అధికారులు స్పందించారు. బూదిలి- 37, గోరంట్ల- 43 దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి బియ్యం పంపిణీ, నిల్వలపై ఆరాతీశారు. తూకాల విషయంలో పేదలకు మోసం జరిగితే సహించేదిలేదని హెచ్చరించారు. అనంతరం స్థానిక గ్యాస్‌ఏజెన్సీ కార్యాలయంలో సిలిండర్ల పంపిణీ తీరును అడిగి తెలుసుకున్నారు.

(c) eenadu

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 అ|| & కమర్షియల్ 37అ||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

HOUSE FOR SALE

3 సెంట్లలో తూర్పు ముఖముగల రెండు అంతస్తుల ఇల్లు (ఇంటి నెం.5/45) శివాలయము దగ్గర విన్నయనగర్, ATP నందు అమ్మకమునకు కలదు. ✆ 8790830754

LAND FOR SALE

ఉరవకొండ నుంచి చీకలగుర్కికి వెళ్లే రోడ్‌లో రోడ్డు సైడ్. ఉరవకొండకు 5 కి.మీ హైవే రోడ్‌కు 2 కి.మీ. 6 ఎకరాల వ్యవసాయపొలం అమ్మబడును. ✆ 9490445625, 9440154664

PLOT FOR SALE

హిందూపురంలో కిరికెర ఇంద్రప్రస్థ లేఅవుట్ ఎదురుగా Saz Gardensలో ప్లాట్స్ కలవు. Ready to Registration సం: 8143917999.

TO LET

COMMERCIAL

షాపురూములు మేడనర్సింగ్ హోమ్ ఎడమప్రక్కన 2 షాపులు & గోడౌన్ బాడుగకు గుత్తిరోడ్ యూనియన్ బ్యాంక్‌కి ఎదురుగా గోడౌన్ 1250 Sqft ✆ 9866383155

JOBS

Wanted: Nurses, Wardens. Montessori Elite EM School, Gollapalli, Anantapur. Contact: 9052061355.

అనంతపురంలోని మిలిటరీ క్యాంటీన్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత 10th, సంప్ర. ఫోన్: 9440075488.

మయూరిటైల్స్ శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్, బళ్లారిరోడ్, సాయిబాబాగుడి దగ్గర, ATP. 9848189744.

ATP టౌన్ నందు పనిచేయడానికి లేడీ టెలికాలర్స్‌కావలెను. Age: 21 to 40 అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం. ✆ 8919882518.

Mypatta కంపెనీలో కస్టమర్ సపోర్ట్ పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటేచాలు. ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చేవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. ✆ 9052888636.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్‌నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ATP Amazonలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. మంచి జీతం. డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్ కచ్చితంగా ఉండాలి. ✆ 9959873633, 6304732734

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

చిట్టిచేతులతో గట్టి ఎత్తులు

చదరంగంలో రాణిస్తున్న బాలుడు

ఆన్‌లైన్‌లో శిక్షణ పొందుతున్న సాయిఈశ్వర్

హిందూపురం, న్యూస్‌టుడే: బాల్యం అంటే బడికి వెళ్లటం ఇంటికి చేరుకొన్న వెంటనే ఆటల్లో మునిగి తేలటం ఇది ప్రతి విద్యార్థి చేసే పనులు.. అయితే హిందూపురం పట్టణం ముక్కిడిపేటకు చెందిన కె.సాయిఈశ్వర్ ఒకటో తరగతి నుంచే చదరంగంపై మక్కువ పెంచుకొన్నాడు. శిక్షణ పొంది బెంగళూరు, కర్నూలులో జరిగిన పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతూ తల్లిదండ్రులు శ్వేత, శ్రీహర్ష ప్రోత్సాహంతో ఆన్‌లైన్‌లో కోచ్ గోపీనాథ్ నుంచి మెలకువలను నేర్చుకుని ఆటలో ఆరితేరాడు.

అంతర్జాతీయ రేటింగ్‌లో..

సాయిఈశ్వర్ ఇప్పటికే అనేక పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటగా గత డిసెంబరులో బెంగళూరులో జరిగిన 'కన్నూర్ బి లో 1800క్లాసిక్ టోర్నమెంటలో ఈఎల్ఓ 1569 రేటింగ్ సాధించాడు. గతేడాది తుమకూరులో నవంబరు 30న జరిగిన అంతర్జాతీయ రాపిడ్ టోర్నమెంట్‌లో ఈఎల్ఓ 1410 రేటింగ్ సాధించాడు. భవిష్యత్తులో గ్రాండ్‌మాస్టర్ స్థాయికి ఎదగాలని ముంబయికి చెందిన కోచ్‌తో ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకుంటానని చెబుతున్నాడు ఈ బుడతడు.

కఠోర దీక్షతో కల సాకారం!

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు యువకుడి ఎంపిక

ప్రశంసా పత్రం, పతకంతో మధు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

మనసుంటే మార్గం ఉంటుంది... చుట్టూ ఉన్న పరిస్థితులు సహకరించకున్నా.. మనసులో ఒక లక్ష్యం నిర్దేశించుకుని.. మొక్కవోని దీక్షతో సాధన చేస్తే అసౌకర్యాలు కూడా సౌకర్యంగా మారి విజయం దరికి చేరుస్తాయి. ఇదే తీరులో బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లికి చెందిన నాగరాజు- నారాయణమ్మల కుమారుడు మధు ఒకవైపు చదువుకుంటూనే అథ్లెటిక్ క్రీడలో రాణిస్తున్నాడు.

ఉపాధి హామీ పనులకు వెళ్తూ..

పాఠశాల స్థాయిలోనే పీఈటీ శ్రీనివాసులు ప్రోత్సాహంతో మధుకు పరుగు పందెంపై మక్కువ పెరిగింది. అప్పటి నుంచి నిత్యసాధన చేస్తున్నాడు. కుటుంబం పేదరికంలో ఉండటంతో పలు శుభకార్యాలు, పెళ్లిళ్లకు క్యాటరింగ్, డ్రైవర్, ఉపాధి కూలి పనులు చేస్తూ బీపీఈడీ పూర్తి చేసి నిరంతరం క్రీడా సాధన చేస్తున్నారు. అథ్లెటిక్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై త్వరలో జరగబోయే 'ఆల్ ఇండియా సౌత్ జోన్ అథ్లెటిక్స్' పోటీల్లో పాల్గొననున్నాడు.

నిత్య సాధన..

పాఠశాల స్థాయిలో పీఈటీలు ప్రోత్సహించినా.. కళాశాల స్థాయిలో మధుకు సరైన గురువు లేకుండా పోయారు. మరోవైపు డబ్బులు ఖర్చుపెట్టి కోచింగ్ తీసుకునే స్థోమత ఆయనకు లేదు. దీంతో ఇంట్లో యూట్యూబ్ అథ్లెటిక్స్‌లో మెలకువలు తెలుసుకుని రోజువారీగా సాధన చేస్తున్నాడు.

సాధించిన విజయాలు

- 2016, 2020, 2022లో గుంటూరులో జరిగిన అసోసియేషన్ మీట్ పోటీలో 4, 6వ స్థానాలు సాధించారు.
- అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పుడు తమిళనాడులోని చెన్నైలో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో మొదటి స్థానం.
- జనవరి 3, 4 తేదీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం కైవసం చేసుకుని 'ఆల్ ఇండియా' పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 12 నుంచి 16 తేదీల్లో కర్ణాటకలోని మంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు.

పోలీసుశాఖలో ఉద్యోగమే లక్ష్యం

చదువును కొనసాగిస్తూ, మరోపక్క పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నా. మొదట్లో ఉత్త కాళ్లతోనే మైదానంలో పరుగెత్తేవాడిని. సీనియర్ల సలహాతో స్పైక్స్ షూ(బూట్లు) కొనుగోలు చేసి నిత్య సాధన చేస్తున్నా. జాతీయస్థాయిలో పతకం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా. పోలీసు శాఖలో కొలువు సాధించాలనే తల్లిదండ్రుల లక్ష్యం మేరకు ముందుకెళ్తున్నా. **- మధు**

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా..

ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, జనవరి 10న), రేపు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

లేపాక్షి ఆలయ హుండీ లెక్కింపు

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలోని హుండీని శుక్రవారం ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో అధికారులు లెక్కించారు. 7 నెలలకు గాను రూ.8.16లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తిలు తెలిపారు. అర్చకులు శ్రీనివాసరావు, లక్ష్మీనరసింహశర్మ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో 16న పార్వేట ఉత్సవం

కదిరి, న్యూస్‌టుడే : శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధ్వర్యంలో ఈనెల 16న పార్వేట ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. మకర సంక్రాంతి మరుసటి రోజున (శుక్రవారం) కనుమ సందర్భంగా వేడుక నిర్వహిస్తారు. ఉదయం ఆలయంలో స్వామివారికి అభిషేక, నివేదన చేస్తారు. తర్వాత కదిరికి 5కి.మీల దూరంలోని కొండకు ఖాద్రీశుని తీసుకెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసిన తర్వాత రైల్వేస్టేషన్‌కు సమీపంలోని పాలపొంగుల మండపానికి వస్తారు. అక్కడి నుంచి పార్వేట మండపానికి చేరుకుని, ఆస్థాన పూజల తర్వాత పార్వేట ఉత్సవం జరుపుతారు. ఆ తర్వాత అశ్వవాహనంపై ఊరేగుతూ ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి భక్తుల దర్శనమిస్తూ ఆలయానికి చేరుకుంటారు.

వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేపట్టాలి

బహుమతులు అందజేస్తున్న ఆర్‌టీఈహెచ్ సీఈవో హాఫీజ్‌బాషా తదితరులు

అనంతపురం విద్య: విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్ సీఈవో హాఫీజ్ బాష పేర్కొన్నారు. సమగ్రశిక్షా ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు నమూనా ప్రాజెక్టులు ప్రదర్శించారు. మైకెరీర్ మై ఫ్యూచర్, మైకెరీర్ మోడల్, ప్రొఫెషనల్ డ్రస్ కాంపిటీషన్ అంశాలపై విద్యార్థులు ప్రాజెక్టులు తయారుచేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర పరిశీలకులు యాచంద్ర, జీసీడీవో కవిత, ఏఎంఓ వేణుగోపాల్, ఆనందభాస్కరరెడ్డి, బాలమురళీకృష్ణ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండగలా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొందాం

పుట్టపర్తి, న్యూస్‌టుడే : గణతంత్ర దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో గణతంత్ర దినోత్సవ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పరేడ్ మైదానంలో చేపట్టాల్సిన పనులపై కలెక్టర్, ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ, వేదిక ఏర్పాట్లు, అలంకరణ పనులను చేపట్టాలని సూచించారు. ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని పోలీసుశాఖ తరపున చేపట్టాల్సిన అన్ని భద్రతా పరేడ్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో జేసీ మౌర్యభరద్వాజ్, డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా

ప్రశంసాపత్రాలు చూపుతున్న విద్యార్థినులు

తనకల్లు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి కరాటేలో తనకల్లు మండలంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని ఎస్‌వో హమీద శుక్రవారం తెలిపారు. జనవరి 4వ తేదీన హిందూపురంలో వారియర్ షోటో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. తనకల్లు కస్తూర్బా పాఠశాల నుంచి 20మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు రెండో స్థానం సాధించారన్నారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ రూపేష్, పీఈటీ రాధా, కరాటే మాస్టర్ షేక్షావలి, విద్యార్థినులు పాల్గొన్నారు.

కూడలిలో పోటీ అనర్థం!

అనంత నగరంలోని రుద్రంపేట కూడలిలో ప్రయాణం దినదిన గండంగా మారుతోంది. ప్రతిరోజు సాయంత్రం ఉదయం నాలుగు వైపులా వాహనాలన్నీ ఎవరి దిక్కుకు వారు ఒకేసారి నడుపుతున్నారు. నేను ముందు వెళ్లాలి.. అంటే నేను వెళ్లాలి.. అని ప్రతి వాహనదారుడు భావించి పోటీ పడుతుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. **- ఈనాడు, అనంతపురం**

నేతన్న భరోసా, రాయితీ విద్యుత్తు అమలు చేయాలి

హిందూపురం, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నేతన్న భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలను వెంటనే వర్తింపజేయాలని చేనేత కార్మికుల ఐక్యవేదిక నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి సవితను కోరారు. శుక్రవారం సంఘం నాయకులు దేవరాజు, బాబు, శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డిలు పెనుకొండలో మంత్రిని కలిసి వినతిపత్రం అందించి చేనేత కార్మికుల ఇబ్బందులు వివరించారు. పట్టు ముడిసరకు ధరలు పెరిగినందున నేతన్న భరోసా పథకం చేనేత కార్మికులకు ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేస్తే విద్యుత్తు ఛార్జీలభారం తగ్గుతుందన్నారు. దీనిపై మంత్రి స్పందించి 200 యూనిట్ల రాయితీ పథకం జనవరి నుంచి అమల్లోకి వస్తుందన్నారు. నేతన్న భరోసా పథకం విషయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామని మంత్రి వివరించినట్లు స్థానిక విలేకరులకు సంఘం నాయకులు తెలిపారు.

పాల దిగుబడిలో వృద్ధి కీలకం

ప్రదర్శనలో లేగదూడను చూపుతున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పరిటాల సునీత

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: పాల ఉత్పత్తిలో ఉమ్మడి జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆకుతోటపల్లి గ్రామంలో మూడురోజుల నుంచి జరుగుతున్న పాల దిగుబడి పోటీలు, మేలుజాతి లేగ దూడల ప్రదర్శనలు శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎద్దు, పాడితో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. పశుసంవర్ధక శాఖ జేడీ ప్రేమ్‌చంద్, ఏడీలు, వివిధ మండలాల పశువైద్యులు పాల్గొన్నారు.

'జిల్లా ఉత్తమ సుస్థిర రైతు'గా అతావుల్లా

ఎకాలజీ ఛైర్మన్ మల్లారెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న రైతు అతావుల్లా

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలంలోని అపిలేపల్లికి చెందిన రైతు అతావుల్లాకు జిల్లా కేంద్రంలోని ఏఎఫ్ ఎకాలజీ సంస్థలో శుక్రవారం 'జిల్లా ఉత్తమ సుస్థిర రైతు అవార్డు'ను ఏఎఫ్ ఎకాలజీ ఛైర్మన్ మల్లారెడ్డి అందించారు. రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడంతో ఉత్తమ అవార్డు వచ్చినట్లు అతావుల్లా సంతోషం వ్యక్తం చేశారు.

సెపక్‌తక్రా పోటీల్లో ప్రతిభ

ప్రిన్సిపల్‌తో విద్యార్థిని నీలిమ

ఉరవకొండ: మండలంలోని చిన్న ముష్టూరు వద్ద ఉన్న ఉరవకొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న నీలిమ జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ హనుమంతురాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెను శుక్రవారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పంజాబ్‌లోని 'పగ్వారా లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయం'లో ఈనెల 1 నుంచి 5 వరకు జరిగిన జాతీయస్థాయి పోటీల్లో నీలిమ ప్రతిభ చూపినట్లు చెప్పారు.

136 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత.. కేసు నమోదు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపల్లి సమీపంలోని ఒక షెడ్డులో అక్రమంగా దాచి ఉంచిన 136 బస్తాల రేషన్ బియ్యాన్ని అధికారులు గురువారం రాత్రి పట్టుకొన్నారు. రాత్రిపూట ఎవరూ గుర్తించకుండా గుట్టుగా ఐచర్ వాహనంలో లోడు చేయడానికి రేషన్ మాఫియా ప్రయత్నిస్తుండగా స్థానికుల సమాచారంతో ఇన్‌ఛార్జి తహసీల్దార్ మారుతిప్రసాద్, సీఎస్‌డీటీ మోహన్ నాయక్, ఎస్సై రమేశ్‌బాబు, సిబ్బందితో కలసి చాకచక్యంగా గుర్తించారు. మొత్తం 136 బస్తాలు(68 క్వింటాళ్లు) చౌక బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అదే వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రి ఈవిషయం బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. పట్టుబడిన 136 బస్తాల రేషన్ బియ్యం తమవేనని సోమందేపల్లికి చెందిన ఉస్సేన్‌పీరా ముందుకు రావడంతో సీఎస్‌డీటీ మోహన్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసుకొని ఐచర్ వాహనాన్ని జప్తు చేసినట్లు ఎస్సై వివరించారు. స్వాధీనం చేసుకొన్న బియ్యాన్ని పెనుకొండ పౌర సరఫరాల శాఖ గోదాముకు తరలించినట్లు సీఎస్‌డీటీ చెప్పారు.

ఎక్సైజ్ నేరాలను అరికట్టాలి

మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, కమిషనర్ శ్రీధర్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఎక్సైజ్ నేరాలను నియంత్రించాలని ఆ శాఖ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన అధికారుల సమీక్షా సమావేశం జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. రాహుల్‌దేవ్ శర్మతో పాటు, ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్ హాజరై సమీక్షించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఎక్సైజ్ సురక్ష యాప్‌ను వినియోగించేలా విస్తృతంగా అవగాహన చేపట్టాలన్నారు. ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, ఈఎస్‌లు రామమోహన్‌రెడ్డి, గోవిందునాయక్‌లు, ఏఈఎస్‌లు నరసింహులు, శ్రీరామ్, రెండు జిల్లా ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రుణం ఇప్పిస్తామని రూ.10.50 లక్షలు కాజేత

ధర్మవరం న్యూస్‌టుడే : ధర్మవరం పట్టణానికి చెందిన పూజారి చౌడయ్యకు రుణం ఇప్పిస్తామని రూ.10.50 లక్షలు నగదు తీసుకొని మోసం చేసిన తమిళనాడులోని నామ్‌కల్‌కు చెందిన లోకేశ్వర్‌రెడ్డి, సత్యం, సేధిన్, సెందిల్ సుబ్రహ్మణ్యం, సెందిల్ బాలాజీపై ధర్మవరం రెండో పట్టణ పోలీసులు శుక్రవారం చీటింగ్ కేసు నమోదు చేశారు. రూ.25 కోట్లు మార్ట్‌గేజ్ రుణం ఇప్పిస్తామని నామ్‌కల్‌కు చెందిన అమ్మతాయి ఫైనాన్స్ సంస్థకు చెందిన లోకేశ్వర్‌రెడ్డి మరో ముగ్గురు నమ్మబలికి ముందస్తుగా చౌడయ్య నుంచి రూ.10.50లక్షలు నగదు తీసుకున్నారు. రుణం ఇవ్వకపోగా తన నుంచి తీసుకున్న నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని చౌడయ్య ఫిర్యాదు చేయడంతో తమిళనాడుకు చెందిన నలుగురిపైన చీటింగ్ కేసు నమోదు చేశామని రెండో పట్టణ సీఐ రెడ్డప్ప తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

సావిత్రి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి పక్కన ఆటో కోసం కె.సావిత్రి (45) ఎదురుచూస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. ఎన్.నరసాపురం గ్రామానికి చెందిన పొదుపు సంఘం సభ్యులు ఏడుగురితో కలిసి సావిత్రి... పాతకొత్త చెరువు గ్రామంలో బ్యాంకుకు వెళ్లడానికి జాతీయ రహదారి వద్దకు వచ్చారు. రోడ్డు పక్కన ఇద్దరు కూర్చున్నారు. మిగిలిన వారు నిల్చున్నారు. గుంతకల్లు నుంచి అనంతపురానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు సావిత్రిని ఢీకొంది. మిగతా వారు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. సమాచారం అందుకున్న గ్రామస్థులు ఘటనాస్థలానికి చేరుకుని బస్సు డ్రైవర్‌కు దేహశుద్ధి చేశారు. గ్రామీణ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై బాలుముని... ప్రమాదస్థలాన్ని పరిశీలించి, మహిళల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతిరాలి భర్త లింగన్న, కుమారులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఫుట్‌బాల్ ఫైనల్లో నర్మదా వ్యాలీ, మాగన్‌సింగ్ రజ్వీ క్లబ్ జట్లు

కప్‌తో ఇరు జట్ల సారథులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇన్‌స్పైర్ కప్ జాతీయస్థాయి అండర్-17 బాలికల ఫుట్‌బాల్ ఫైనల్లో నర్మదా వ్యాలీ క్లబ్, రాజస్థాన్ మాగన్‌సింగ్ రిజ్వి క్లబ్ జట్లు ప్రవేశించాయి. శుక్రవారం జరిగిన సెమీఫైనల్ పోటీల్లో ఆయా జట్లు ప్రత్యర్థులను చిత్తుగా ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లాయి. ఆర్డీటీ మైదానంలో జరిగిన తొలి సెమీఫైనల్లో నర్మదావ్యాలీ క్లబ్ జట్టు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుపై 9-0 గోల్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. కేవలం ఒక మ్యాచ్‌లో ఓడి వరుస విజయాలతో సెమీస్ చేరిన అనంతపురం జట్టుకు సెమీఫైనల్లో కళ్లెం పడింది. నర్మదా వ్యాలీ జట్టులోని తేజస్విని, సోమ్ని, అంబికా, లలిత అద్భుతంగా ఆడి గోల్స్ చేయడంతో జట్టు అవలీలగా గెలిచింది. ఇంకో సెమీఫైనల్లో రాజస్థాన్ మాగన్‌సింగ్ రిజ్వి జట్టు పుదువాయ్ యూనికార్న్స్ జట్టుపై 2-1 గోల్స్‌తో పోరాడి గెలిచింది. ఈ పోటీ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. ఆట ప్రారంభమైన తర్వాత 12వ నిమిషంలో నిషకన్వర్ తొలి గోల్ చేసింది. యూనికార్న్స్ జట్టులోని సహనా 16వ నిమిషంలో గోల్ చేసి ప్రత్యర్థి ఆధిపత్యానికి గండికొట్టింది. అయితే 60వ నిమిషంలో హన్నా మెరుపు వేగంతో గోల్ చేయడంతో విజయం రాజస్థాన్ జట్టును వరించింది. శనివారం ఉదయం మూడో స్థానం కోసం వర్గీకరణ పోటీని, మధ్యాహ్నం ఫైనల్ పోటీని నిర్వహిస్తారు. శనివారంతో ఈ పోటీలు ముగుస్తాయి.

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

అశోక్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం కుటాగుళ్ల వద్ద బాహ్యవలయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జింకను తప్పించబోయి ద్విచక్ర వాహనదారుడు డివైడర్ ఢీకొన్న ప్రమాదంలో అశోక్ (25) మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు వైఎస్ఆర్ కడప జిల్లా లింగాల మండలం రాముట్లపల్లికి చెందిన అలివేలు కుమారుడు అశోక్ వ్యక్తిగత పనిమీద కదిరికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో యర్రదొడ్డి గంగమ్మగుడివైపు నుంచి స్వగ్రామానికి వెళ్తూ బాహ్యవలయరహదారి మలుపు వద్ద జింకను తప్పించే క్రమంలో వేగాన్ని నియంత్రించలేకపోయి.. డివైడర్‌ను ఢీకొని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. పట్టణ సీఐ నారాయణరెడ్డి ప్రమాదస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరిప్రభుత్వాసుపత్రికి తరలించి, కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హత్య కేసులో నిందితుల అరెస్ట్

కొత్తచెరువులో నిందితులను నడిపించుకుంటూ తీసుకెళుతున్న పోలీసులు

పుట్టపర్తి పట్టణం, కొత్తచెరువు, న్యూస్‌టుడే: జనవరి 1న హత్యకు గురైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మాదినేని మహేష్ చౌదరి హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పుట్టపర్తి డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పట్టణ సీఐ శివాంజనేయులుతో కలిసి డీఎస్పీ పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. కొత్తచెరువు మండలం తిప్పాబట్లపల్లికి చెందిన మహేష్, మారుతీరెడ్డి, లోకేష్ గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారని, ఈక్రమంలో వీరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ కారణంగా మహేష్.. లోకేశ్‌పై దాడి చేశాడు. ఈఘటనపై బాధితుడు కొత్తచెరువు పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టాడు. ఈ విషయమై మాట్లాడటానికి మహేష్ జనవరి 1న రాత్రి 12:30 సమయంలో మారుతీరెడ్డి గెస్ట్‌హౌస్‌కి వెళ్లాడు. అప్పటికే కేసు గురించి మాట్లాడుతున్న మారుతీరెడ్డి, లోకేశ్, వంశీకిషోర్, బాలమిత్ర, అభిషేక్‌లు మహేష్‌పై దాడి చేసి హత్య చేశారు. తర్వాత మృతదేహాన్ని హంద్రీనీవా కాలువలో పడేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఈక్రమంలో పోలీసులు నిందితులను కొత్తచెరువులోని పెనుకొండ రోడ్డు వద్ద అరెస్ట్ చేశారు. వారి నుంచి ఇన్నోవా, రెండు ద్విచక్రవాహనాలు, మృతుడి ద్విచక్రవాహనం, హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్డు, ఐదు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.

- అంతకుముందు ఐదుగురు నిందితులను పోలీసులు కొత్తచెరువులో రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు. ధర్మవరం రోడ్డులోని రంపపుమిల్లు దగ్గర నుంచి నెహ్రూకూడలి మీదుగా పుట్టపర్తి రోడ్డులోని పెట్రోల్ బంక్ వరకూ నడిపించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ శివాంజనేయులును, కొత్తచెరువు ఎస్సై మారుతీశంకర్‌ను డీఎస్పీ అభినందించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) Syndicate

పుట్టపర్తి బ్రాంచ్ (2351) శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ బిల్డింగ్, పుట్టపర్తి-515134. శ్రీ సత్య సాయి జిల్లా.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

ఋణగ్రహీత: శ్రీ అలిజి నాగరాజు, తండ్రి: ఏ. వెంకటరమణ, డి.నెం. 3/132, కుమ్మరపేట, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా, ఏపి-515134.

హామీదారు: శ్రీ జ్యోతి కేశవ, తండ్రి: వెంకటేశులు, సాయి తేజ అపార్ట్‌మెంట్స్, యస్‌బిఐ లేన్ ఎదురుగా, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా, ఏపి-515134. హామీదారు యొక్క ప్రత్యామ్నాయ చిరునామా: శ్రీ జ్యోతి కేశవ, తండ్రి: వెంకటేశులు, డి.నెం. 6/79E, సాయి నాగ్ అపార్ట్‌మెంట్స్, చిత్రావతి రోడ్, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా, ఏపి-515134.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, పుట్టపర్తి బ్రాంచ్ నుండి శ్రీ అలిజి నాగరాజు (ఋణగ్రహీత) మరియు శ్రీ జ్యోతి కేశవ (హామీదారు) పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 31327210000388	తేదీ: 14.10.2009న రూ. 5,00,000/-	రూ. 4,24,370.37/- తేదీ 31.12.2025 నాటికి	12.7%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 29.12.2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 4,24,370.37/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల డెబ్బై రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

హిందూపూర్ ఆర్‌డి మరియు బుక్కపట్నం యస్‌ఆర్‌డి మరియు పుట్టపర్తి గ్రామం మరియు పంచాయితీ పరిధిలో ఇంటి ఆస్తి, ప్రభుత్వ మెట్ట యస్.నెం. 311/7, విస్తీర్ణం ఎ. 0.05 సెంట్లు ఎ. 0.07 సెంట్లు ఎ. 0.18 సెంట్లు. హద్దులు: తూర్పు: ఖైరుంబీ మరియు ఇతరుల భూమి, పడమర: కట్టమురి వెంకటేశ్వరరావు, ఉత్తరం: 20 అ|| వెడల్పు రోడ్డు, దక్షిణం: ముమ్మనేని పొదన్న భూమి. కొలతల మధ్య: తూర్పు నుండి పడమర: 58 అ||లు, ఉత్తరం నుండి దక్షిణం: 38.3 అ||లు, స్థలం మొత్తం విస్తీర్ణం: 5 సెంట్లు లేదా 246.50 చ||గ||లు. రోడ్డు విస్తరణ తర్వాత నికర విస్తీర్ణం: 4.8 సెంట్లు లేదా 232.63 చ||గ||లు.

తేది: 05.01.2026, ప్రదేశం: పుట్టపర్తి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

వక్కలిగుల అభివృద్ధికి సహకరించాలని వినతి

హనుమంతనాథస్వామిని సన్మానిస్తున్న రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ

మడకశిర : రాష్ట్రంలో ఉన్న వక్కలిగల అభివృద్ధికి కర్ణాటక తరుపున సహకరించాలని రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ కులస్తుల పీఠాధిపతి హనుమంతనాథ స్వామిజీని కోరారు. శుక్రవారం హొసకెరా తాలుకాలోని శ్రీలక్ష్మీదేవి దేవాలయంలో స్వామిజీని కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నరసేగౌడ్, రాజశేఖర్‌గౌడ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతిని బీఎస్పీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, నియోజకవర్గ అధ్యక్షుడు రామాంజనప్ప, పెన్నయ్య తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: చిగతుర్పి ఎస్సీ కాలనీలో మురుగునీరు ప్రవహిస్తోంది. **-మంజునాథ్**
సమాధానం: రెండు రోజుల్లో తొలగింపజేస్తాం. **-శివరుద్రమ్మ, సర్పంచి, చిగతుర్పి**
సమస్య: గుడ్డదహళ్లిలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **-కేశవమూర్తి**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం. **-సతీశ్‌బాబు, సర్పంచి, దేవరహట్టి**
సమస్య: చౌళూరు చౌడేశ్వరీ ఆలయ సమీపంలోని వీధుల్లో నీరు సక్రమంగా రావడం లేదు. **-శ్రీనివాసరాజు**
సమాధానం: రెండు రోజుల్లో మరమ్మతులు చేసి సరఫరా అయ్యేలా చూస్తాం. **-సుభాషిణి, కార్యదర్శి** -న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం గ్రామీణం

ప్రత్యేక నిధులతో పట్టణానికి మహర్దశ

కొనసాగుతున్న ఆర్టీసీ కాలనీ ప్రధాన రహదారి పనులు

హిందూపురం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి కింద రూ.92.50 కోట్ల నిధులు స్థానిక పురపాలక సంఘానికి మంజూరు చేయించారు. ఈ నిధులతో పట్టణంలో సీసీరోడ్లు, కాలువలు, కల్వర్టులు, నూతన రహదారుల ఏర్పాటు పనులు వార్డుల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నిధులతో పురపాలక సంఘం ఆవిర్భవించినప్పటి నుంచి నేటి

రూ.92.50కోట్లతో మౌలిక సదుపాయాలు

వరకు మౌలిక వసతులకు నోచుకోని వార్డుల్లో సైతం పనులు చేపడుతున్నారు.

తొలగనున్న దశాబ్దాల కాలంనాటి ఇబ్బందులు

● మున్సిపాలిటీలో తొలిగా ఏర్పాటైన ఆర్టీసీ కాలనీకి పధాన రహదారి సిమెంట్ రహదారిలేక ఆర్టీసీ కాలనీ, శాంతినగర్, గాజుల వీధి, త్యాగరాజనగర్ కాలనీకి వెళ్లే వారు మట్టి రహదారిలో రాకపోకలు సాగించేవారు. వర్షాకాలంలో ఈదారి బురదగా మారడంతో రాకపోకలు సాగించేందుకు పై కాలనీ వాసులు ఎంతో ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం ఈ రహదారిలో సీసీ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి.

● కంసలపేటలోని ప్రధాన రహదారికి మురుగుకాలువ లేక సమీప ఇళ్లల్లోని మురుగునీరు తరచూ రహదారిపైకి చేరేది. ప్రస్తుతం ఇక్కడ నూతనంగా కాలువ చేపట్టడంతో ఈ ప్రాంతం వారికి ఈ సమస్య శాశ్వతంగా దూరం అవుతండటంతో వారు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఎమ్మెల్యే కృషితోనే ప్రత్యేక నిధులు మంజూరు

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందూపురం పురపాలక సంఘానికి ఇంతపెద్దఎత్తున నిధులు మంజూరు కావటం ఎమ్మెల్యే బాలకృష్ణ కృషితోనే సాధ్యమైంది. ఈ నిధులతో పట్టణంలోని అనేక వార్డుల్లో రహదారులు, కాలువలు, కల్వర్టులు అందుబాటులోకి వస్తాయి. పనులు వేగంగా, నాణ్యతగా పూర్తి చేయటానికి నిరంతరం పరిశీలిస్తూ పర్యవేక్షిస్తున్నాం.
-డీఈ రమేశ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్, హిందూపురం

◆ పట్టణం- హిందూపురం ◆ జనాభా- 2.50లక్షలు ◆ వార్డులు- 38 ◆ పథకం- ప్రత్యేక అభివృద్ధి నిధులు ◆ మంజూరైన నిధులు- రూ.92.50కోట్లు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

అవగాహన కల్పిస్తున్న సీఐ రాజ్‌కుమార్

అగళి, న్యూస్‌టుడే: చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మడకశిర రూరల్ సీఐ రాజ్‌కుమార్, ఎస్సై శోభారాణి తెలిపారు. మండలంలోని మధూడి గ్రామంలో శుక్రవారం రాత్రి స్థానికులతో పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ భద్రత, పోక్సో చట్టం, రహదారి భద్రత, సైబర్ క్రైమ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ప్రధాన సర్కిళ్లలో కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను అరికట్టడానికి ఉపయోగపడతాయన్నారు. తెదేపా కన్వీనర్ తిప్పేస్వామి, ఏఎస్సైలు బషీర్, శ్రీరాములు, కానిస్టేబుళ్లు శివన్న, రాజన్న పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

రొద్దం: రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణులు, బాలింతలు, పలువురు రోగులకు సత్యసాయి సేవా సమితి మండల సభ్యులు భోజన వసతిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, ఓబుళేసు, రవిశేఖర్‌రెడ్డి, వైద్యాధికారి సోమశేఖర్ పాల్గొన్నారు.

మండల సమావేశం వాయిదా

రొళ్ల: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా వేశారు. అక్టోబర్ 29న పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ సమక్షంలో ఎంపీపీ కవిత, వైస్ ఎంపీపీలపై ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాసం పెట్టి నెగ్గారు. దీంతో అప్పటి నుంచి ఎంపీపీ ఎన్నిక జరగకుండా మండల సమావేశానికి గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం వరకు చూసి సమావేశాన్ని వాయిదా వేశామని ఉప ఎంపీడీవో సుధాకర్ తెలిపారు.

శాంతిభద్రతలు కాపాడుతాం

అమరాపురం: కర్ణాటక సరిహద్దును ఆనుకొని ఉన్న అమరాపురం మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా శాంతిభద్రతలు కాపాడుతామని కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వలీబాషా తెలిపారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఎస్సై ఇషాక్‌బాషా వీఆర్‌పై వెళ్లగా ఆయన స్థానంలో ఎన్‌పీకుంట నుంచి బదిలీపై ఈయన ఇక్కడకు వచ్చారు.

వక్క, తమలపాకు పంటల సాగుపై అవగాహన

పెనుకొండ నియోజకవర్గ రైతులకు వక్కసాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం మండలం వలస గ్రామ ఆదర్శ రైతు శివరుద్రప్ప వక్క, తమలపాకు తోటను పెనుకొండ నియోజకవర్గం రైతులు విజ్ఞానయాత్రలో భాగంగా శుక్రవారం పరిశీలించారు. పాల్గొన్న రైతులకు ఏడీ కృష్ణమీణన్, ఏవో మంజునాథ్‌తో పాటు శివరుద్రప్పలు ఈ పంటల సాగు విధానం, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఒకసారి సాగు వందేళ్ల వరకు పంట మార్పిడి లేకుండా దిగుబడి వస్తుందని తెలిపారు. త్వరలో అమరాపురంలో వక్క మార్కెట్ ఏర్పాటు అవుతుందని, పండిన పంట ఇక్కడే అమ్ముకోవచ్చని రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో రెండు నియోజకవర్గాల వ్యవసాయశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం అందరి బాధ్యత

కానుకులు అందుకున్న కార్మికులతో మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 400మంది కార్మికులను మంత్రి సవిత ఘనంగా సత్కరించి, కానుకలు, రూ.500 నగదు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాత్రి, పగలు తేడా లేకుండా ఎండావానలు లెక్కచేయకుండా నగరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలు ఎంతచెప్పుకొన్నా తక్కువే అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో కార్మికులే మొదటి సైనికులన్నారు. సీఎం చంద్రబాబు ప్రమాదబీమా పథకాన్ని ప్రవేశపెట్టడం వారి సేవలకు గుర్తింపన్నారు. నియోజకవర్గంలోని 16గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు పంపిణీ చేశారు. మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడిపి ప్రారంభించారు. డీపీవో సమత, ఆర్డీవో ఆనంద్‌కుమార్, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ

కొడిగెనహళ్లి (పరిగి): కొడిగెనహళ్లి ఎస్సీ కాలనీలో శుక్రవారం జల్ జీవన్ మిషన్ నిధులు రూ.30లక్షల వ్యయంతో చేపట్టనున్న ఉపరితల నీటి ట్యాంకు నిర్మాణానికి తెదేపా నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. తెదేపా మండల కన్వీనర్ ఎస్.ఎన్.గోవిందరెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, నాయకులు సోమప్ప, బాలాజీ, సూర్యనారాయణ, తిలక్, సంజీవరాయప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

'హైందవ సంస్కృతికి కృషి చేయాలి'

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కులాలు, ప్రాంతాలు, పార్టీలు వేరైనా మనమంతా హిందువులు అనే భావనతో జీవించినప్పుడే మన దేశాన్ని, ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకోగలుగుతామని, ప్రతి హిందువు హైందవ సంస్కృతి కోసం కృషి చేయాలని బెంగళూరు ఆధ్యాత్మిక పరిశీలకురాలు హారిక పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం రాత్రి పట్టణంలోని ముక్కడిపేటలో ఉన్న సూర్య వంశఆర్య కటిక కల్యాణ మండపంలో హిందూసమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి పణిభూషణ్ శర్మ మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మించాలన్నారు. తోటివారికి మనదేశ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేసినప్పుడు వారిలో సనాతనధర్మం అలవడుతున్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహణ సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆధ్యాత్మిక పరిశీలకురాలు హారిక

ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని వినతి

హిందూపురం, న్యూస్‌టుడే: స్థానిక పట్టుగూళ్ల మార్కెట్‌లో ఆన్‌లైన్ విధానం అందుబాటులోకి తీసుకురావాలని పట్టురైతుల సంఘం నాయకులు కోరారు. శుక్రవారం రాష్ట్ర పట్టుపరిశ్రమ అదనపు సంచాలకులకు స్థానిక మార్కెట్ అధికారి హంపయ్య ద్వారా వినతిపత్రం పంపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు సోమ్‌కుమార్, కార్యదర్శి సిద్దారెడ్డి, సంఘం నాయకులు కేఆర్ నవీన్, వేమారెడ్డి తదితరులు విలేకరులతో మాట్లాడారు. మార్కెట్‌లో ప్రస్తుతం ఈ-వేలం 3 విడతలుగా కొనసాగుతోందన్నారు. 3వ విడత వేలానికి సమయం అధికంగా తీసుకొంటున్నందున రైతులు గ్రామాలకు చేరుకోవాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. అందువలన దీనిని రెండు విడతలకు కుదించాలన్నారు. మార్కెట్‌లో హమాలీలకు కూలీ ఖర్చు కింద ఒక లాట్ గూళ్లకు రూ.30 చెల్లించే వారు కొంతకాలం నుంచి వారికి ఈ మొత్తం వారికి చేరటం లేదు అందువలన ఈ మొత్తం వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మార్కెట్ అధికారికి వినతిపత్రం అందిస్తున్న పట్టురైతుల సంఘం నాయకులు

కర్ణాటక మద్యం రాకుండా చూడండి

కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో మద్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎక్సైజ్ కమిషనర్ చమకూరి శ్రీధర్ కొడికొండ చెక్‌పోస్టు ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఎక్సైజ్ సీఐలతో సమావేశానికి ఆయన బయలుదేరి వెళ్లారు. దీనిలో భాగంగా కొడికొండ చెక్‌పోస్టు ఎక్సైజ్ అధికారుల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ(ఐపీఎస్), డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ నరసింహులు, కొడికొండ చెక్‌పోస్టు సీఐ శ్రీధర్, రామోహ్మన్, ఎస్సై విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎక్సైజ్ కమిషనర్ చమకూరి శ్రీధర్

రెయిలింగ్‌ను ఢీ కొట్టిన కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు

కొడికొండ(పరిగి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని నేతులపల్లి గ్రామ సమీపంలో కొడికొండ- శిర జాతీయ రహదారిలో జయమంగళి బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బెంగళూరులోని ఓ ఐటీ కంపెనీలో పని చేస్తున్న వినయ్, రమేష్‌లు మడకశిర వైపు నుంచి బెంగళూరు వెళుతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 5.15గంటల ప్రాంతంలో కారు అదుపు తప్పి జయమంగళి నదిపై నిర్మించిన రెయిలింగ్‌ను ఢీకొంది. గాయపడ్డ క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స కోసం హిందూపురం తరలించారు. తీవ్రంగా గాయపడ్డ వినయ్‌ను మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు.

జయమంగళి బ్రిడ్జిపై ప్రమాదానికి గురైన కారు

రోడ్డు దాటుతుండగా ప్రమాదం

పెనుకొండ: పట్టణ శివారులోని మూతబడిన ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని సోమందేపల్లి నుంచి ద్విచక్రవాహనంలో వచ్చిన ఉపాధ్యాయుడు రామకృష్ణనాయక్ ఢీకొన్నాడు. గుంతకల్లుకు చెందిన సాయినాథ్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి పెనుకొండ శివారులోని బంధువుల ఇంటికి వెళుతూ బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురయ్యాడు. క్షతగాత్రులను అంబులెన్సులో పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

తెలుగు సంస్కృతి సంప్రదాయలే సంక్రాంతి

పెనుకొండ, హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలే సంక్రాంతి పండగ అని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదిశేషరెడ్డి అన్నారు. శుక్రవారం వివిధ కళాశాలలు, పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకొన్నారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులతో సంప్రదాయాలను ప్రతిబింబింపజేశారు. అన్నిచోట్ల భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. హిందూపురం పట్టణంలోని వాసవి విన్నర్స్ పాఠశాలలో, మేళాపురంలో ఉన్న వేలంగి మాత విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు. **మడకశిర:** పట్టణంలోని స్థానిక సరస్వతీ విద్యామందిరంలో, గుడిబండ, రొద్దం మండలంలోని వివిధ పాఠశాలల్లో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ద్వారా విద్యార్థులు సంబరాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

వేలంగి పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

మడకశిరలోని సరస్వతీ విద్యామందిరంలో..

పెనుకొండలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలలో భోగిమంటలు

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని కొండూరు ఉన్నత పాఠశాలలోని గ్రంథాలయంలో ఏర్పాటు కోసం లేపాక్షికి చెందిన భీమరావు కుమార్తె విశ్రాంత సంస్కృత ఉపాధ్యాయురాలు ఉమాదేవి శుక్రవారం రూ.10వేల విలువ చేసే పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు శేష గిరిబాబుకు అందజేశారు. విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని హెచ్‌ఎంతో పాటు తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాసరావులు తెలిపారు.

నీటి ట్యాంకు నిరుపయోగం

పరిగిలో మండల ఏకాంప్లెక్స్ ఆవరణలో శ్రీసత్యసాయి ఉపరితల నీటి ట్యాంకు పదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. జయమంగళి నుంచి రక్షిత మంచినీటి బోర్ల ద్వారా ట్యాంకుకు నీటిని సరఫరా చేసి ప్రజలకు సరఫరా చేసేవారు. నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారింది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఏఈ ప్రత్యూష దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ కార్యదర్శితో చర్చించి వాడుకలోకి తీసుకొస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, పరిగి**

రోడ్డుపైనే పంట నూర్పిడి

కేపీతండా, హొట్టెబెట్ట గ్రామాల వద్ద జాతీయ రహదారిపై ఉలవ, కంది తదితర పంటలను నూర్పిడి చేస్తున్నారు. ఈదారిగుండా పెద్ద వాహనాలు సంచరిస్తుంటాయి. రోడ్డుపై పంటను నూర్పిడి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డుపై నూర్పిడి పనులు చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, రొళ్ల**

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సోమందేపల్లి ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు, మత పెద్దలు అక్బర్, జబీఉల్లా, కుళ్లాయప్ప, ఇమామ్‌వలి పేర్కొన్నారు. శుక్రవారం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం సమావేశమై ఈ విషయంపై చర్చించారు. ప్రస్తుతం అనేకచోట్ల తల్లిదండ్రులు తమ కుమార్తెలకు 18 ఏళ్లలోపే వివాహాలు జరిపిస్తుండటం వలన పలువురు తల్లీ బిడ్డలు అనారోగ్యాల బారిన పడటంతోపాటు ఒక్కోమారు మృత్యువాత పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నుంచి తమ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు జరిపించడానికి ప్రయత్నిస్తే అధికారుల దృష్టికి తీసికెళ్లి అడ్డుకొంటామని ప్రతిజ్ఞ చేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు, మత పెద్దలు, యువకులు

పీపీబీల పంపిణీ

గోరంట్ల : మండలంలోని ఓబుళాపురం, కాటేపల్లి రెవెన్యూ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్ పాల్గొన్నారు. కాటేపల్లిలో 143, ఓబుళాపురంలో 34 మంది రైతులకు పుస్తకాలు అందించారు. తెదేపా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, తహసీల్దార్ మారుతిప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బోధన.. సామాజిక బాధ్యత

చిన్నారుల్లో దేశభక్తి పెంచుతున్న కబ్ మాస్టర్

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: చదువుతో పాటు పిల్లలు అన్ని రంగాల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో వారికి ప్రాథమిక స్థాయి నుంచే స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు లేపాక్షి మండలం పులమతి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు (కబ్ మాస్టర్) ఫణిభూషణ్‌రావు. విద్యార్థులు, యువకులు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నారు.

విద్యార్థులు నేర్చుకునే అంశాలు

పెద్దలను, గురువులను ఎలా గౌరవించాలనే అంశాలను నేర్పుతారు. ప్రతి ఒక్కరితో మర్యాదగా నడుచుకోవడం, పరోపకారం చేయడం వంటి మంచి లక్షణాలను నేర్పుతూ వారిని ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దుతారు. పిల్లల్లో దేశభక్తి, దైవభక్తి పెంపొందించడం, సమాజసేవ, ప్రకృతిపై అవగాహన కల్పిస్తారు. పిల్లలు తరగతి గదితో పాటు బయట పరిసరాల ద్వారా ఎక్కువ విషయాలను తెలుసుకునేలా తీర్చిదిద్దుతారు. ఆటల్లో నైపుణ్యం నేర్పుట, తాళ్లతో ముడి వేయడం, గుర్తుల ఆధారంగా దారిని కనుక్కోవడం తదితర వ్యాయామాలు నేర్పుతారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలు ప్రవేశ్, ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థచరణ్ స్థాయి దాటిన వారికి గోల్డెన్ యారో సర్టిఫికెట్ ఇస్తారు.

బ్యాలెన్సింగ్ వాక్‌లో శిక్షణ పొందుతున్న పిల్లలు

మంచి లక్షణాలు అలవడుతాయి



ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ ఇవ్వడం వల్ల వారిలో దేశభక్తి పెరగడమే కాకుండా సమాజసేవ వంటి మంచి లక్షణాలు అలవడుతాయి. చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణించే అవకాశం ఉంటుంది. కబ్ మాస్టర్‌గా పలు జిల్లాల్లో ఎంతో మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చాను. ప్రస్తుతం స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగానికి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నా.
- ఫణిభూషణ్ రావు, కబ్ మాస్టర్, లేపాక్షి

(c) eenadu

పుట్టపర్తి
●పుట్టపర్తి ●ధర్మవరం ●కదిరి ●రాప్తాడు

ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

బుక్కపట్నంలో సామాజిక తనిఖీ

బుక్కపట్నం, న్యూస్‌టుడే : బుక్కపట్నంలో శుక్రవారం 19వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. 2024-25వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఖర్చులు, రికవరీ అంశాలపై తనిఖీ జరిపారు. మొత్తం రూ.8,64,73,767 ఖర్చు చేశారని అధికారులు వెల్లడించారు. రూ.22,850 వరకు రికవరీ చేశామని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి విజయ ప్రసాద్, జిల్లా అంబుడ్స్‌మెన్ శివారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలతో అనర్థాలు

మాట్లాడుతున్న ముదిగుబ్బ గ్రామీణ సీఐ సునీత

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, చిన్నవయసులోనే వివాహం చేసుకోవడంతో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని ముదిగుబ్బ గ్రామీణ సీఐ సునీత తెలిపారు. శుక్రవారం ముదిగుబ్బలోని ఎనుములవారిపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పట్నం ఎస్సై అర్షద్‌తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, రోడ్డు నిబంధనలు, సైబర్‌క్రైమ్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య : నల్లచెరువులో యల్లమ్మ వీధిలోని దిగువ బజారులో సిమెంటు రోడ్డు లేదు.
- యర్రగుడి ప్రభాకర, గణేష్, నంజప్ప

సమస్య : యల్లమ్మ స్వామి కాలనీలోని పలు వీధుల్లో మట్టి రోడ్లతో జనం ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరగడంతో రాత్రి పూట విషపురుగులు తిరుగుతున్నాయి. **- శ్రీరాములు,బాలాజీ, ఖాదర్‌బాషా**

సమస్య : నల్లచెరువులో రజక కాలనీలోని పలు వీధుల్లో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **- శివప్ప, శ్రీనివాసులు**

సమాధానం : యల్లమ్మస్వామి కాలనీలోని దిగువ బజారులో విద్యుత్తు దీపాలు వేయించడంతో పాటు, మట్టి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగిస్తాం. కాలనీ సీసీ రోడ్ల ఏర్పాటు గురించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.
-నరేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి
– న్యూస్‌టుడే, నల్లచెరువు

సమస్య: వివేకానంద రోడ్డులో కాలువలు నిండి మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. కాలువలో పూడిక తీసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాం. **-శ్రీవాణి, రామ్మూర్తి**

సమాధానం : సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. **- శివయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పుట్టపర్తి మున్సిపాలిటీ** – న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

సమస్య: మామిళ్లపల్లి బీసీ కాలనీకి పది రోజుల నుంచి తాగునీరు సక్రమంగా రావడం లేదు.
- వేణుగోపాల్, స్థానికుడు

సమాధానం: నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. **- అరుణ్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: ముక్తాపురం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతోంది. **- నరసింహ, స్థానికుడు**

సమాధానం: వృథా నీటిని అరికడతాం.
- సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి
– న్యూస్‌టుడే, కనగానపల్లి

సమస్య: వెంకటాంపల్లి ప్రధాన రహదారిపై మట్టి పేరుకుపోవడంతో పాదచారులు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- రామ్మోహన్‌రెడ్డి, స్థానికుడు

సమాధానం: జేసీబీతో మట్టిని తొలగించేందుకు చర్యలు చేపడతాం.
- చంద్రిక, పంచాయతీ కార్యదర్శి

సమస్య: దామాజిపల్లి ఎస్సీ కాలనీలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన సింగల్ ఫ్యూజ్ నియంత్రిక ఫ్యూజులు చేతికందేంత ఎత్తులో ఉంది. **- స్థానికులు**

సమాధానం: ప్రమాద నివారణకు చర్యలు చేపడతాం. **- రామాంజనేయులు, మండల విద్యుత్తు అధికారి** – న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

నివాస గృహాలపై మృత్యుఘంటికలు


ఓ గృహిణి ఇంటిపై చేతికందే ఎత్తులో విద్యుత్తు తీగలు

బిక్కుబిక్కుంటూ జీవనం

కదిరి, న్యూస్‌టుడే : మున్సిపాలిటీ కుటాగుళ్లలోని తారకరామా నగర్, ఎస్సీ కాలనీల్లోని నివాసాలపై విద్యుత్తు తీగలు వెళ్లాయి. ఆయా కాలనీల వాసులు అనుక్షణం.. భయం, భయంగా గడపాల్సి వస్తోంది. కదిరి- అనంతపురం మార్గంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఆ రెండు కాలనీలు ఉన్నాయి. ఇక్కడ అందరూ రెక్కల కష్టంతో జీవనం సాగించే పేదలే ఎక్కువగా ఉన్నారు. వీరి ఇళ్లపై విద్యుత్తు తీగలు ఉండటం వల్ల వర్షాకాలం వచ్చిందంటే భయంగా ఉండాల్సి వస్తోంది. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని స్థానికులు వాపోతున్నారు.

ఏళ్లుగా తీరని సమస్య

కుటాగుళ్లలో నలభై ఏళ్ల కిందట అగ్ని ప్రమాదం సంభవించింది. అదే సమయంలో ప్రచార నిమిత్తం వచ్చిన ఎన్టీఆర్ బాధితులను పరామర్శించారు. ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. వ్యవసాయ భూమిలో స్థల సేకరణతో గృహాలు మంజూరు చేశారు. అప్పటి నుంచి విద్యుత్తు లైన్లు తొలగించకుండా అలాగే కొనసాగిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాల ఎత్తు పెరగటంతో తీగలు పైకప్పు గోడలను తాకుతున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా సమస్య తీరడం లేదని జనం చెబుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ప్రస్తుతం విద్యుత్తులైన్ మార్చేందుకు అవకాశం లేదు. ఆ కాలనీల్లో పరిస్థితిని పరిశీలిస్తాం. లైన్లు మార్చేందుకు కాలనీల వాసులు తగిన సహకారం అందించాలి. మార్పునకు పాత లైన్ల సామగ్రిని వాడతాం. మిగిలిన ఖర్చులను స్థానికులు భరించాల్సి ఉంటుంది. లేదంటే లైన్లు మార్చేందుకు అవకాశం వస్తే సమస్య తీరుస్తాం.
-కృష్ణదేవ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు

ప్రతిభా పోటీలు.. విజ్ఞాన వేదికలు

నారాయణ పాఠశాలలో ప్రతిభావంతులతో ప్రిన్సిపల్, డీన్‌లు

వాల్మీకి పాఠశాలలో విజేతలైన విద్యార్థులతో కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

కదిరి, న్యూస్‌టుడే : కదిరిలోని నారాయణ, శ్రీవాల్మీకి పాఠశాలల్లో శుక్రవారం ఈనాడు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను విజేతలుగా ప్రకటించారు. శ్రీవాల్మీకి పాఠశాలలో జరిగిన పోటీలలో ఎనిమిదో తరగతి చెందిన కె.మోక్షిత ప్రథమ, తొమ్మిదోతరగతి ఎన్.సీమసాదియ, ఏడోతరగతి పి.దీపక్‌సాయి తృతీయ స్థానాలలో నిలిచారు. ప్రతిభా వంతులైన వారికి పాఠశాల కరస్పాండెంట్ అనిల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు ధనుంజయ, బాబుఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

● నారాయణ పాఠశాలలో జరిగిన పోటీల్లో సి.రుత్విజ ప్రథమ, తొమ్మిదోతరగతి ఎం.చైతన్య ద్వితీయ, ఎనిమిదో తరగతి ఎస్.షాగుఫా తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డీన్ విష్ణువర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సర్ఫరాజ్ ఖాన్, ఏవో జక్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి పట్టణం: కదిరి బ్లూమూన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఈనాడు ప్రతిభాపాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జనరల్ నాలెడ్జ్‌పై జరిగిన పోటీల్లో ప్రథమ స్థానంలో ఉస్మాన్ (7వతరగతి), ద్వితీయ స్థానంలో దేవేంద్ర (9వ తరగతి), తృతీయ స్థానంలో నవాజ్ రిహాన్ (8వతరగతి) నిలిచారు. విజేతలకు బ్లూమూన్ విద్యాసంస్థల ఛైర్మన్ శివశంకర్, ప్రధానోపాధ్యాయులు సురేంద్రరెడ్డి, మాధవరెడ్డి, ఉపాధ్యాయుడు రాజా బహుమతులను అందజేశారు.

కదిరి : విజేతలతో బ్లూమూన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

చేనేత కార్మికుల హామీలు నెరవేర్చాలి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని కదిరిగేట్ వద్ద ఉన్న చేనేత కార్మికుడి విగ్రహం వద్ద సీపీఐ నాయకులు కాలమానిని విడుదల చేశారు. హ్యాండ్‌లూమ్ ఏడీఓ సుబ్బానాయుడు, శీనునాయక్, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలపతి, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి మధు, నాయకులు రవికుమార్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే సమగ్రంగా నిర్వహించాలి

కనగానపల్లి, న్యూస్‌టుడే: తప్పులకు తావివ్వకుండా రీసర్వేను సమగ్రంగా నిర్వహించాలని ధర్మవరం ఆర్డీఓ మహేశ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రైతుల సమక్షంలో భూమి హద్దులను గుర్తించి సర్వే చేయాలన్నారు. భూమి కొలతల్లో తేడాలను గుర్తించి సరి చేయాలని సూచించారు. తహసీల్దార్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

యానిమేటర్ల సంఘం సంబరాలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: విధుల్లో కొనసాగాలంటే మూడేళ్లకోసారి రెన్యూవల్ చేసుకోవాలన్న జీఓను రద్దు చేయడంతో యానిమేటర్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. వెలుగు కార్యాలయ ఆవరణలో శుక్రవారం సమావేశమైన యానిమేటర్లు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేకు కోసి సహచరులతో కలిసి పంచుకున్నారు. కూటమి ప్రభుత్వానికి యానిమేటర్లు రుణపడి ఉంటారని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు.

తీసుకొన్న డబ్బు అడిగినందుకు బెదిరింపులు

ధర్మవరం న్యూస్‌టుడే : ధర్మవరంలోని పీఆర్టీ కాలనీకి చెందిన ఈదుర్ బాషా, అతని భార్య నూర్జహాన్, కుమారుడు అల్లాబకాష్ రూ.9 లక్షలు అప్పుతీసుకొని చెల్లించకుండా చంపుతామని బెదిరిస్తున్నారని దుర్గానగర్‌కు చెందిన ఉపాధ్యాయిని శ్రీవాణి శుక్రవారం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు ఈదుర్‌బాషా, అతడి భార్య కుమారుడిపై చీటింగ్ కేసు, బెదిరింపుల కేసు నమోదు చేశామని రెండో పట్టణ సీఐ రెడ్డప్ప తెలిపారు.

ఉపాధ్యాయుడిపై ఛీటింగ్ కేసు నమోదు

ధర్మవరం: ధర్మవరం పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు కృష్ణమూర్తిపై ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులు ఛీటింగ్ కేసు నమోదు చేశారు. పార్థసారథి నగర్‌కు చెందిన ఊర్మిళ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తిపై ఫిర్యాదు చేశారు. దివ్యాంగురాలైన తను ప్రతి నెలా వచ్చే రూ.6వేల పింఛన్ సొమ్మును ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి వద్ద చీటీ కడుతూ వచ్చారు. చీటీ పూర్తయినా డబ్బు ఇవ్వడంలేదని రూ.1.50 లక్షలకు పైగా తనకు రావాల్సి ఉందని ఊర్మిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

రామగిరి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడి పందేలు, గ్యాంబ్లింగ్, మట్కా వంటివి నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్సై ప్రదీప్‌రాజ్ తెలిపారు. శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ పోలీసులు ఆటోలో ప్రచారం నిర్వహించారు.

ధర్మవరం న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకొని ధర్మవరం పోలీసు సబ్ డివిజన్‌లో ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. ధర్మవరం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ మైకులు ఆటోలకు ఏర్పాటు చేసి గ్రామాల్లో ప్రచారం చేశారు.

హెచ్‌ఎన్ఎస్ఎస్ కాలువ పనుల పరిశీలన

నంబులపూలకుంట, న్యూస్‌టుడే : మండలంలోని చెరువులకు కృష్ణా జలాలతో నింపుతున్న సందర్భంగా హంద్రీనీవా కాలువను హెచ్‌ఎన్ఎస్ఎస్ చీఫ్ ఇంజినీరు నాగరాజు పరిశీలించారు. కాలువ ద్వారా వెలిగల్లు ప్రాజెక్టుకు నీరు పంపిణీపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండలంలోని చెరువులన్నింటిని కృష్ణా జలాలతో నింపుతామన్నారు. హెచ్‌ఎన్ఎస్ఎస్ 18వ ప్యాకేజీ కాలువను పరిశీలించారు. కాలువ పరిశీలన తరువాత తిమ్మమ్మమర్రిమానును సందర్శించారు.

సంబరంగా ముందస్తు సంక్రాంతి

కదిరి : బ్లూ మూన్ విద్యాసంస్థలో..

పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. పండగ సంప్రదాయం ఉట్టిపడేలా జరుపుకొన్నారు. విద్యార్థినులు బోగి మంటలు వేసి పాటలు పడుతూ నృత్యాలు చేశారు. ముత్యాల ముగ్గులు వేసి సందడి చేశారు. ముగ్గుల పోటీలు పెట్టి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.
–న్యూస్‌టుడే బృందం

ధర్మవరం : శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో

గాండ్లపెంట : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ధర్మవరం : పీసీఎంఆర్ రూపారాజా పాఠశాలలో..

దాడితోట ఉన్నత పాఠశాలలో..

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కృష్ణదేవ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో శనివారం సందర్భంగా 33/11కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కొత్తగా ఏర్పాటు చేసిన టవర్లకు విద్యుత్తు లైన్లు మార్పుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పట్టణంలో సరఫరా ఉండదన్నారు. విద్యుత్తు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన తెలిపారు.

'కార్పొరేట్ సంస్థకు అనుమతులివ్వద్దు'

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరంలో కార్పొరేట్ సంస్థ లెన్స్‌కార్ట్ ఆప్టికల్స్ ఏర్పాటుకు యత్నిస్తోందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వరాదని స్థానిక ఆప్టికల్ దుకాణ యజమానులు, సిబ్బంది అన్నారు. ఈమేరకు వారు శుక్రవారం ఇన్‌ఛార్జి పురపాలక కమిషనర్ సాయికృష్ణకు ధర్మవరం ఆప్టికల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిపాటి సురేష్ చౌదరి తదితరులు వినతిపత్రం అందజేశారు. ధర్మవరంలో ఆప్టికల్స్ దుకాణాల్లో 200 మంది పని చేస్తున్నారని, కార్పొరేట్ సంస్థ వల్ల ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని కమిషనర్‌కు వివరించారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

ముగ్గురిపై దాడి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం పిల్లవంకకాలనీలో రెండుకుటుంబాల మధ్యఉన్న మనస్పర్థలతో శుక్రవారం ఉదయం మహిళ, ఆమె కుటుంబసభ్యులపై కర్రతో దాడిచేసి గాయపరిచినలో వ్యక్తిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు పిల్లవంక కాలనీలో నివాసం ఉండే శాంతమ్మకు అదే ప్రాంతవాసి రమణతో గతంలో గొడవలు ఉన్నాయి. రమణ శుక్రవారం ఉదయం శాంతమ్మతో గొడవపెట్టుకుని ఆమెపై కర్రతో దాడి చేశాడు. ఈ విషయంలో తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు అంజినప్ప, అంజినమ్మ అడ్డుకోవడానికి యత్నించగా వారిపైనా దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన ముగ్గురిని స్థానికులు కదిరి ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. రమణపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలి

మాట్లాడుతున్న విభాగ్ భౌద్దిక్ ప్రముఖ్ శివకిషోర్

తాడిమర్రి, న్యూస్‌టుడే : నేటి తరం పిల్లలు దేవుళ్లను కూడా సక్రమంగా గుర్తించడం లేదని, వారికి క్రమ శిక్షణతో కూడిన నైతిక విలువలను నేర్పించాల్సిన బాధ్యత తల్లితండ్రులదేనని ఆర్ఎస్ఎస్ జిల్లా విభాగ్ భౌద్దిక్ ప్రముఖ్ శివకిషోర్ తెలిపారు. శుక్రవారం తాడిమర్రిలోని కోదండ రామాలయంలో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విదేశీ వస్తువుల వాడకం తగ్గించి స్వదేశీ వస్తువులను వాడితే దేశ భవిష్యత్తుకు లాభం చేకూరుతుందన్నారు. హిందువుల ఐక్యతను చాటాలని, ప్రతి పౌరుడు సమాజం పట్ల గౌరవం పెంచుకోవాలన్నారు. భాజపా మండల అధ్యక్షుడు దేవర రామ్మోహన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వివేకానందుడి స్ఫూర్తితో సాగుదాం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్, తదితరులు

కదిరి, న్యూస్‌టుడే : యువత స్వామి వివేకానందుడి స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రిన్సిపల్ స్మిత, కిసాన్‌మోర్చా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కదిరిలోని ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, మైభారత్, యువజన జాగ్రుతి సంయుక్తంగా స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా యువజనోత్సవాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. అన్‌సెట్ మేనేజరు శ్రీనివాసులు, జాగృతి సొసైటీ వ్యవస్థాపకుడు వెంకటేష్, మైభారత్ వాలంటీరు వాసుదేవ్, అధ్యాపకులు హైదర్‌వలి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'సాగునీటి విషయంలో రాజకీయాలొద్దు'

మాట్లాడుతున్న భాజపా అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి

తాడిమర్రి, న్యూస్‌టుడే : పీఏబీఆర్ కుడికాలువకు సాంకేతిక కారణాలతోనే నీటి విడుదల ఆలస్యమైందని, దాన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయని భాజపా అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో కూటమి నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వ సహకారంతో మంత్రి సత్యకుమార్‌యాదవ్, నాయకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. నియోజకవర్గానికి రావాల్సిన నీళ్లు తప్పకుండా వస్తాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పీఏబీఆర్ కుడికాలువకు హంద్రీనివా ద్వారా నీళ్లు అందించే అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పలువురు కూటని నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరిస్తాం

నల్లమాడ: మినీ గోకులం షెడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సింధూరారెడ్డి, పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు: ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. మండలకేంద్రంలోని వెంకటసాయి ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రద్ధగా విని సమస్య పరిష్కారానికి అక్కడే ఉన్న అధికారులకు తగిన సూచనలు చేశారు.

నల్లమాడ: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పెమ్మనకుంట పల్లి తండాలో శుక్రవారం రైతు శంకర్‌నాయక్ పొలంలో రూ.2.30లక్షలతో నిర్మించిన ప్రభుత్వ మినీ గోకులం షెడ్డును ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి కలిసి ప్రారంభించారు.

ఆక్రమణలు తొలగించాలి

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే : అమడగూరు మండలంలోని ఇద్దేవాండ్లపల్లిలో ప్రాథమిక పాఠశాల నుంచి ప్రారంభమయ్యే సీసీ రోడ్డుపై కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు ఓడీసీలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థులు శ్రీనివాసులు, మహేష్, రాము, సురేష్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్డును ఆక్రమించడంతో కనీసం ఆటో వచ్చే అవకాశం లేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న అమడగూరు తహసీల్దార్ రామనాథరెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కారించాలని సూచించారు.

వ్యసనాలతో జీవితాలు నాశనం

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసఫల సయ్యద్

కొత్తచెరువు, న్యూస్‌టుడే : వ్యసనాలకు అలవాటుపడితే విద్యార్థి భవిష్యత్తు అంధకారం అవుతుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసఫల సయ్యద్ పేర్కొన్నారు. కొత్తచెరువు సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జ్యోతిర్లత ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ సహకారంతో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు అతావుర్ రహిమాన్, కృష్ణమూర్తి, నాగేంద్ర, సీఐ మారుతీ శంకర్ పాల్గొన్నారు.

'రౌడీషీట్లు అప్రజాస్వామికం'

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడే విద్యార్థి సంఘాల నాయకులపై రౌడీషీట్లు తెరవడం అప్రజాస్వామికమని ఆ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గణేష్ కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టి రౌడీషీట్లు తెరవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, వైఎస్సార్ఎస్‌యూ విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

పిల్లల ఉద్యానం.. కళావిహీనం

దీపాలు లేని నీటి కొలను

పుట్టపర్తి, న్యూస్‌టుడే : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలోని అత్యంత పవిత్రమైన చిత్రావతి నది ఒడ్డున రూ.1.2 కోట్లతో ఏర్పాటు చేసిన చిన్నారుల ఉద్యానం నిర్వహణ అధ్వానంగా మారింది. సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి దాతల సహకారంతో చిన్నారులు, పర్యాటకులు, భక్తులను ఆహ్లాదం, ఆటవిడుపు కలిగించేందుకు పార్కు నిర్మాణ పనులు చేపట్టారు.

● పార్కులో చేపట్టిన పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో నిత్యం మరమ్మతులకు గురవుతోంది. ఫౌంటెన్‌లో లైట్లు లేకపోవడం, పిల్లలు ఆడుకునే పరికరాలు మరమ్మతులకు గురికావడం, కనీసం కాలకృత్యాలు తీర్చుకునేందుకు నిర్మించిన మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకరాకుండా.. అందులో పరికరాలు ఉంచారు. దీంతో చిన్నారులు, మహిళలు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి, ఉద్యాన నిర్వహణపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. పార్కు నిర్వహణకు సిబ్బందిని నియమించాం, మరమ్మతులకు గురైన పరికరాలను వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ క్రాంతికుమార్ తెలిపారు.

'ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారు'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : జిల్లా విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని, యాప్‌లు పని చేయకపోతే ఉపాధ్యాయులకు షోకాస్ నోటీసులు జారీ చేయడమేంటని యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి జయచంద్రారెడ్డి, రామకృష్ణనాయక్ ప్రశ్నించారు. ఈ నెల 7వ తేదీన సాయంత్రం సమయంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఫేషియల్ అటెండెన్స్(అవుట్ టైం)లో ఉపాధ్యాయులు వేయలేదు. దీంతో జిల్లాలోని 441 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీనిపై శుక్రవారం పట్టణంలో యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఫేషియల్ అటెండెన్స్‌కు రూపొందించిన యాప్‌లను సక్రమంగా పనిచేయడం లేదని, ముందు వాటిని సరిచేయాలని సూచించారు. బోధనేతర కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయులకు జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి నిదర్శనం

తాళం వేసి వెళ్లిపోయిన ఉపాధ్యాయుడు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని యర్రజినన్నగారిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. శుక్రవారం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు భోజనం చేయమని చెప్పి పాఠశాల నుంచి ఉపాధ్యాయుడు వెళ్లిపోయినట్లు విద్యార్థులు చెప్పారు. పాఠశాలలో 11 మంది విద్యార్థులు ఉండగా శుక్రవారం 8 మంది హాజరయ్యారు. ఈ విషయాన్ని మండల విద్యాధికారి మున్వర్‌బాషా దృష్టికి తీసుకెళ్లగా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యాప్రమాణాలు మెరుగుపడాలి

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగంతో విద్యా ప్రమాణాలను పెంచేలా బోధన సాగించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరిలోని బాలికల ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ నిధులతో నిర్మించిన భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు.

తలుపుల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన అభివృద్ధి పనుల్లో కొన్నింటిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం తలుపులలో ప్రారంభించారు. ఆసుపత్రిలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం పక్క వీధి, కోటలోని గాంధీనగర్‌లో సిమెంటు రోడ్లకు సంబంధించిన శిలాఫలకాలను ఆయన ప్రారంభించారు.

గాండ్లపెంట : ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, మండల అధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. రెక్కమాను సమీపంలో వెలిచెలమల గాండ్లపెంట సమీపంలో రహదారులకు శిలాఫలకం ఆవిష్కరించారు.

నంబులపూలకుంట: వెలిచెలమలలో ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని తెదేపా నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

శనివారం జనవరి 10, 2026

రెవెన్యూ క్లినిక్‌లు..! 14లో.. మూడు రైళ్లకు హాల్ట్

అదిగో డెక్క.. అందని నీటి చుక్క..!

ఈ చిత్రంలో కనిపిస్తున్నది పచ్చని పంట పొలం అనుకుంటే మీరు పొరబడి నట్లే.. ఇది లావేరు మండలం చిన్నమురపాక గ్రామానికి సమీపంలోని డాబాల చెరువు. 112.70 ఎకరాల విస్తీర్ణంలోని ఈ తటాకాన్ని అభివృద్ధి చేయకపోవడంతో ఎక్కడికక్కడ గుర్రపుడెక్క, పనికిరాని మొక్కలు, పూడిక పేరుకుపోయాయి. చెరువు నిండా నీరున్నప్పటికీ వినియోగించలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జలవనరులశాఖ ఏఈఈ కె.దాలయ్య మాట్లాడుతూ చెరువులో పూడిక తీయిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, లావేరు

కేసుల దర్యాప్తులో సాంకేతిక విశ్లేషణ కీలకం

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: కేసుల దర్యాప్తు పారదర్శకంగా సాగడానికి సాంకేతిక విశ్లేషణ అత్యంత కీలకమని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా అప్లికేషన్ల వినియోగం, సాంకేతిక విశ్లేషణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. న్యాట్‌గ్రిడ్ ద్వారా డేటా విశ్లేషణ, సీసీటీఎన్ఎస్‌లో ఎఫ్ఐఆర్ నుంచి ఛార్జిషీట్ వరకు సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని సూచించారు. క్రైం-మాక్ ద్వారా అంతర్ జిల్లా, అంతర్రాష్ట్ర నేరగాళ్ల గుర్తింపు, ఈ-సాక్ష్య ద్వారా డిజిటల్ ఆధారాలు భద్రపరిచే విధానం అమలు చేయాలన్నారు. సమన్ల జారీలో జాప్యాన్ని నివారించి సమయ పాలనకు వీలుగా ఈ-సమన్లు ఎస్ఎంఎస్ ద్వారా పంపాలని స్పష్టం చేశారు. 112కు వచ్చే కాల్స్‌కు స్పందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మారుమూల ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాల్లో నిరంతరాయంగా డ్రోన్ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అదనపు ఎస్పీలు కేవీ రమణ, పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సీహెచ్ వివేకానంద, షేక్ షహబాజ్ అహ్మద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026 శనివారం), రేపు (11 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

సంక్రాంతి శోభ

నరసన్నపేట బీసీ బాలికల వసతి గృహంలో సంబరాలు

జిల్లావ్యాప్తంగా సంక్రాంతి శోభ ఉట్టిపడుతోంది. ఎక్కడికక్కడ ముందస్తు సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. శుక్రవారం పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. బొమ్మల కొలువులు, భోగి మంటలు, సంప్రదాయ వేషధారణలతో అంతా సందడి చేశారు. విద్యార్థినులు రంగవల్లులు తీర్చిదిద్దారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట, సారవకోట

సారవకోట: అవలింగిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 50 వేల పిడకలతో భోగి మంట

వరి కాకుండా.. వర్రీ చెందకుండా..!

ఆరుతడి పంటల వైపు అన్నదాతల మొగ్గు

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం), నరసన్నపేట

జిల్లాలో రబీ పంటల సాగుపై రైతులు దృష్టి కేంద్రీకరించారు. వాతావరణం అనుకూలిస్తుండటంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గతంలో ఖరీఫ్, రబీ.. ఏ సీజనైనా వరి సాగు చేసేవారు. ఈ సారి వరికి ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయం వచ్చే పంటలకు ప్రాధాన్యమిస్తున్నారు. అధికారుల సూచనల మేరకు మంచి ఆదాయాన్నిచ్చే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.

నరసన్నపేట, పోలాకి, జలుమూరు, గార, ఆమదాలవలస, సరుబుజ్జిలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి తదితర మండలాల్లో రబీ సాగు ప్రారంభించారు. పలు మండలాల్లో ఖరీఫ్ కాలం ఆలస్యం కారణంగా ఇంకా రెండో పంట ఆరంభం కాలేదు. ఏటా రబీలో కేవలం సన్నరకాలు మాత్రమే సాగు చేసేవారు. వరికి సరైన ధర దక్కకపోవడంతో రైతులు పంట మార్పిడిపై కసరత్తు చేస్తున్నారు. రైతుల్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం రాయితీలు అందిస్తోంది. ఫలితంగా ఈ ఏడాది మొక్కజొన్న, చోడి తదితర పంటల సాగు విస్తీర్ణం పెరిగింది.

★ చెరకు సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. పరిశ్రమ నిర్లక్ష్యం కారణంగా ఖరీఫ్‌లో సాగు చేసిందే ఇప్పటికీ తొలగించలేదు. దీంతో పంట ఎండిపోయి దిగుబడులు తగ్గాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నరసన్నపేట మండలం కరగాం వద్ద సాగు చేస్తున్న చోడి పంట

జిల్లాలో వివరాలిలా.. ● రబీ సాధారణ సాగు విస్తీర్ణం: 70,319 హెక్టార్లు ● ఇప్పటి వరకు జరిగింది: 47,610 హెక్టార్లు

రబీలో ప్రధాన పంటల విస్తీర్ణం ఇలా..(హెక్టార్లలో..)

పంట	సాధారణం	సాగైంది	శాతం
వరి	7,973	3,438	43
మొక్క జొన్న	15,991	17,338	108
రాగులు	1,948	1,278	66
పెసర	13,632	7,976	59
మినుము	21,349	14,102	66
వేరుశనగ	4,143	2,842	69

★ మొక్కజొన్న సాగు పెరిగింది. జిల్లావ్యాప్తంగా సాధారణ విస్తీర్ణం 15,991 హెక్టార్లు కాగా.. ఇప్పటికీ 17,338 హెక్టార్లలో పంట వేశారు.

★ రాగులు, పప్పు దినుసులు, వేరుశనగ పంటలకు 40 నుంచి 50 శాతం వరకు రాయితీపై విత్తనాలు అందజేస్తున్నారు.

★ టెక్కలి, కొత్తూరు ప్రాంతాల్లో రాగుల సాగు గతం కంటే పెరిగిందని, మిగిలిన చోట్ల కూడా పెరిగేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి తెలిపారు.

నీరందేనా.. నిరాశేనా..

వంశధార కాలువల ద్వారా రబీలో వరికి సాగునీరివ్వమని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. రెండేళ్ల కిందట నీరందక పంటలు ఎండిపోయాయి. అయినప్పటికీ ఈ సారి కొందరు వరి సాగు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఉబాలు ముమ్మరంగా సాగుతున్నాయి. నీరివ్వకపోతే పరిస్థితి ఎలా ఉంటుందోనని వారంతా ఆందోళన చెందుతున్నారు.

వైభవంగా రథసప్తమి సప్తాహ్ అంకురార్పణ

సూర్యనమస్కారాల్లో పాల్గొన్న భక్తులు

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, అధికారులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో ఈ నెల 19 నుంచి 25 వరకు నిర్వహించనున్న 'రథసప్తమి సప్తాహ్' ఉత్సవాల అంకురార్పణ శుక్రవారం వైభవంగా జరిగింది. యోగా గురువుల పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో భక్తులు సూర్యనమస్కారాలు, ధ్యానం చేశారు. ఉత్సవాలకు సంబంధించి సిద్ధం చేసిన ప్రచార రథాన్ని ప్రారంభించారు. సప్తాహ్ గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ వేడుకల్లో భాగంగా హెలికాప్టర్ రైడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కేఆర్ మైదానంలో ఆదిత్యాలయంతో పాటు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల నమూనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈవో కె.ఎన్.వి.డి.వి.ప్రసాద్, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో ఎస్.వి.లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో యూరియా

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరతలేదని జిల్లా వ్యవసాయాధికారి త్రినాథస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుతం వివిధ కేంద్రాల్లో 996 టన్నులు అందుబాటులో ఉందని, మరో 2 వేల టన్నులు రానున్నట్లు చెప్పారు.

24 కేంద్రాలు.. రూ.2.88 కోట్లు..!

గిరిసీమల్లో కొత్త అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

గిరిజన ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పక్కా భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసింది. ప్రధానమంత్రి జన్‌జతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్‌మన్) పథకంలో భాగంగా పనులు చేపట్టేందుకు జిల్లాలో 26 చోట్ల కేంద్రాలను గుర్తించారు. మందస, కంచిలి మండలాల్లో వివిధ కారణాలతో అనుమతులు నిలిచిపోయాయి. 24 ప్రాంతాల్లో రూ.2.88 కోట్లతో స్థానిక అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపడుతున్నారు.

పాతపట్నం ప్రాజెక్టు పరిధి కొత్త ఎస్ఎన్ మనుగులో నిర్మిస్తున్న కేంద్రం

ఎంపికైన కేంద్రాలు..

ప్రాజెక్టు	సంఖ్య
పాతపట్నం	9
మందస	7
టెక్కలి	3
కాశీబుగ్గ	3
కొత్తూరు	2

★ ఒక్కో భవన నిర్మాణానికి రూ.12 లక్షల వ్యయంతో పనులు చేపడతారు.

★ 2,200 చదరపు అడుగుల విస్తీర్ణంలోని భవనంలో కామన్ హాల్, ఏఎన్ఎం సెంటర్, క్లాస్‌రూం, కార్యాలయం, మరుగుదొడ్లు, వంట గది, స్టోర్ రూం వంటివి నిర్మిస్తారు.

★ కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్తు సౌకర్యం, మురుగు నీటి వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలి.

★ రవాణా, ఇతర సౌకర్యాల్లేని గిరిజన ప్రాంతాల్లో(పీవీటీజీ) ఎక్కువగా వీటిని మంజూరు చేశారు.

★ మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యం, పోషణ, విద్యనందించేందుకు ఆయా ప్రాంతాల్లోని అవసరాలకు అనుగుణంగా నిర్మాణాల్లో మార్పులు చేసుకోవచ్చు.

త్వరలోనే అందుబాటులోకి..

అనుమతులు మంజూరైన చోట ఐసీడీఎస్ ప్రాజెక్టులవారీగా పనులకు సంబంధించి కార్యాచరణ సిద్ధం చేశాం. ప్రస్తుతం స్థల సమస్య కారణంగా ఓ కేంద్ర నిర్మాణం ఆగింది. మరో మూడు చోట్ల పనులు ప్రారంభం కావాల్సి ఉంది. త్వరలోనే అన్నింటినీ అందుబాటులోకి తీసుకొస్తాం.

– పి.రమాదేవి, ఈఈ, సీతంపేట ఐటీడీఏ

(c) eenadu

ఊరూరా సంక్రాంతి సంబరం..!

జిల్లావ్యాప్తంగా సంక్రాంతి సందడి మొదలైంది. పాఠశాలలకు శనివారం నుంచి సెలవులు ప్రకటించడంతో శుక్రవారం ముందస్తు సంబరాలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వేషధారణలో సందడి చేశారు. భోగి మంటలు, పిండి వంటల ప్రదర్శనలు, బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.
-న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, ఇచ్ఛాపురం, కంచిలి, పలాస పట్టణం, కోటబొమ్మాళి, కలెక్టరేట్(శ్రీకాకుళం)

సరుబుజ్జిలి: వెన్నెలవలస గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో కలిసి నృత్యం చేస్తున్న ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్

పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల నృత్య ప్రదర్శన

ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోగి మంట వద్ద సందడి

సంప్రదాయ వేషధారణలో శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు

కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

సరిహద్దు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు

సంక్రాంతి సమీపిస్తున్న నేపథ్యంలో ఒడిశా నుంచి ఆంధ్రాకు మద్యం, నాటు సారా అక్రమంగా రవాణా చేయకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎక్సైజ్ సీఐ కె.కృష్ణారావు తెలిపారు. శుక్రవారం పాతపట్నం, కొత్తూరు, మెళియాపుట్టి మండలాల సరిహద్దులోని సింగుపూర్, నేరేడిగూడ గ్రామాల్లో ఆంధ్ర, ఒడిశా ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. పాతపట్నం, కొత్తూరు, ఆమదాలవలస సిబ్బంది పాల్గొని 7,200 లీటర్ల బెల్లపు ఊట, 560 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

నగరపాలక సంస్థ కమిషనర్ బదిలీ

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావును ప్రభుత్వం బదిలీ చేసింది. పురపాలక శాఖ ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయన స్థానంలో నగరపాలక సంస్థ డీఈ కమలాకరరావుకు కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

బారువ తీరం అభివృద్ధికి చర్యలు

సోంపేట, న్యూస్‌టుడే: బారువ తీరాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సోంపేట మండలంలో బారువ తీరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ప్రైవేటు సంస్థల సహకారంతో కాటేజీ ఇతర వసతుల కల్పించేందుకు స్థానిక మండలాధికారులతో చర్చించారు. ఒడిశాలోని సోనాపూర్ బీచ్ మాదిరిగా తీర్చిదిద్దేందుకు స్థలం, ఇతర భౌగోళిక అంశాలు, ఎకువూరులో చేపడుతున్న రోడ్డు వంతెన నిర్మాణ పనులు పరిశీలించారు. పలాస ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్ అప్పలస్వామి, ఎంపీడీవో ఈశ్వరమ్మ, పంచాయతీరాజ్ ఇంజినీర్లు రామకృష్ణ, రవిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కార్గో విమానాశ్రయ ఏర్పాటుపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయం ఏర్పాటు విషయంపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని ప్రాజెక్టు ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. వజ్రపుకొత్తూరు మండల కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ సీతారామయ్యతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభావిత రైతుల అభిప్రాయం మేరకే విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. బలవంతపు భూసేకరణ ఉండదన్నారు. భూముల కోల్పోయిన వారికి ఆర్అర్ ప్యాకేజీ కింద పూర్తి రెట్టింపు పరిహారంతో పాటు ఉపాధి అవకాశం, భాగస్వామ్యం సైతం ప్రభుత్వం కల్పించనుందన్నారు. మొదట స్టేజ్ కింద బిడిమి, మెట్టూరు, చీపురుపల్లి పంచాయతీ పరిధిలో 652 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములు గుర్తించామన్నారు. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి సంబంధించి సీఆర్‌జెడ్, అటవీ శాఖ తదితర అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ప్రభావిత రైతుకు 15 మందితో కూడిన బృందం అవగాహన కల్పిస్తుందన్నారు. ఇన్‌ఛార్జి ఉప తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, పౌరసరఫరాల డీటీ రామారావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు

రూ.కోట్ల వ్యయం.. నెరవేరని లక్ష్యం !

రైతు సేవా కేంద్రాల్లో నిరుపయోగంగా మారిన కియోస్కులు

న్యూస్‌టుడే, లావేరు

వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని బీరాలు పలికింది. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకొచ్చి మరిన్ని సేవలందిస్తామని హంగామా చేసింది. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతు భరోసా (సేవా) కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కియోస్కులు నిరుపయోగంగా మారాయి. వీటిని అందుబాటులోకి తీసుకురావడానికి రూ.కోట్లు ఖర్చు చేసినా లక్ష్యం నెరవేరలేదు.

ఇదీ పరిస్థితి

❖ కియోస్కులతో బహుళ ప్రయోజనాలు అందిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. వ్యవసాయ శాఖ ద్వారా ఎరువులు, పురుగు మందులు, విత్తనాల బుకింగ్‌కు వాటిని వినియోగిస్తామని పేర్కొంది.

❖ పశు సంవర్ధక శాఖ ద్వారా దాణా, మినరల్ మిక్చర్, మందులు, ఉద్యాన శాఖ ద్వారా విత్తనాలు తీసుకోవడం, మత్స్య శాఖ ద్వారా ఫీడ్ మందుల బుకింగ్‌కు ఉపయోగించాలని సూచించింది.

❖ నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో అవన్నీ మూలకు చేరాయి. ప్రస్తుతం ఆయా శాఖల అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్లు ఉపయోగించి వివరాలు నమోదు చేస్తున్నారు.

❖ కొన్నిచోట్ల యంత్రాలకు డిస్‌ప్లే పని చేయడం లేదు. నెట్‌వర్క్ సమస్య నెలకొంది. ఆండ్రాయిడ్ బాక్సులు మొరాయిస్తుండటంతో వినియోగించడానికి వీలు పడటం లేదు.

❖ చాలాచోట్ల కియోస్కులకు టచ్ సమస్య ఉత్పన్నమైంది. సక్రమంగా విద్యుత్తు సరఫరా లేకపోవడంతో అలంకారప్రాయంగా మిగిలాయి.

లావేరు మండలం పెద్దలింగావలస రైతు సేవా కేంద్రంలో మూలకు చేరిన కియోస్క్

ప్రభుత్వానికి నివేదించాం..

కియోస్కులను గత ప్రభుత్వమే నేరుగా సరఫరా చేసింది. చాలాచోట్ల రైతు సేవా కేంద్రాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడంతో వినియోగించలేని పరిస్థితి నెలకొంది. యంత్రాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల సమాచారం నిక్షిప్తమై ఉంది. ప్రస్తుతం వాటి పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించాం. - త్రినాథస్వామి, జేడీ, వ్యవసాయ శాఖ, శ్రీకాకుళం

★ రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కియోస్కులు : 533 ★ యంత్రాల విలువ : సుమారు రూ.5.33 కోట్లు

నరసింహస్వామి అవతారంలో వెంకన్న

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చీడిపూడి గ్రామంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వరస్వామి శుక్రవారం నరసింహస్వామి అవతారంలో దర్శనమిచ్చారు. సమీప గ్రామాల భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేశారు.. - న్యూస్‌టుడే, సారవకోట

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	180	315	335

యువకుడి ఆత్మహత్య

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాశీబుగ్గ రోటరీ నగర్‌లో చోటుచేసుకుంది. సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు వజ్రపుకొత్తూరు మండలం బెండికి చెందిన డి.మహేశ్ (25) ఓ కొరియర్ ఏజెన్సీలో పనిచేస్తూ భార్య జ్యోత్స్నతో కలిసి కాశీబుగ్గలో నివసిస్తున్నాడు. గురువారం రాత్రి భార్యతో గొడవ పడి మనస్తాపంతో ఇంట్లో పంకాకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం తండ్రి సింహాచలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు.

చెట్టుపై నుంచి జారిపడి మృతి

పోలాకి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోడూరు గ్రామంలో శుక్రవారం కొబ్బరి చెట్టుపై నుంచి జారిపడి టెంక సంజీవి(50) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై జి.రంజిత్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 12:30 గంటల సమయంలో సదరు వ్యక్తి కొబ్బరి కాయలు కోసం చెట్టు ఎక్కారు. ఒక్కసారిగా జారి పడిపోయారు. వెంటనే అక్కడున్న వారు 108కు సమాచారం అందించి, నరసన్నపేట సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. సంజీవికి భార్య ముత్యాలు, ఇద్దరు కుమారులున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు.

భూ లావాదేవీల్లో మోసం.. వ్యక్తి అరెస్టు

పాతపట్నం, న్యూస్‌టుడే: భూ లావాదేవీలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై కె.మధుసూదనరావు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాతపట్నం మండలం చిన్నపద్మాపురం గ్రామానికి బాడాన వెంకటరావు ఇంటిని అమ్ముతానని చెప్పి ఒడిశాలోని లింగుపురం గ్రామానికి చెందిన కూర్మాన మాధవరావు అనే వ్యక్తిని మోసం చేశారు. రూ.23 లక్షల వరకు నగదు తీసుకున్నారు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు గతేడాది మే నెలలో పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం ఇటీవల పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి బాడాన వెంకటరావుకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో శుక్రవారం అరెస్టు చేసి, పాతపట్నం కోర్టులో హాజరు పరచగా 23 వరకు రిమాండు విధించినట్లు ఎస్సై చెప్పారు.

మూడు రైళ్లకు హాల్ట్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : సిక్కోలు వాసులకు రైల్వేబోర్డు శుభ వార్త అందించింది. జిల్లా మీదుగా ప్రయాణించే మూడు వారపు రైళ్లకు ఇచ్ఛాపురం, సోంపేట ఆర్ఎస్, పలాస, శ్రీకాకుళం రోడ్ స్టేషన్లలో నిలుపుదలకు ఆమోదించింది. వీటిలో రెండు అమృత్‌భారత్ రైళ్లు కాగా, ఒకటి వారపు ఎక్స్‌ప్రెస్. ఇవి నడిచే తేదీలను రైల్వే బోర్డు త్వరలోనే ప్రకటిస్తుందని డీఆర్‌యూసీసీ సభ్యుడు కట్టా సూర్యప్రకాశరావు తెలిపారు. నాగర్‌కోయిల్-న్యూజల్పాయ్‌గురి(20603, 20604), తిరుచురాపల్లి-న్యూజల్పాయ్‌గురి(20609, 20610) అమృత్‌భారత్ రైళ్లు, ఎస్ఎంవీటీ బెంగళూరు-రాధికాపూర్ (16223, 16224) వారంతపు రైలు జిల్లాలోని నాలుగు ప్రధాన రైల్వే స్టేషన్లలో ఆగనున్నాయి. ఇందుకు కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కూటమి ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలు, ఒడిశా ప్రాంత ప్రయాణికులు, జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాసరౌళో కృతజ్ఞతలు తెలిపారు.

APSRTC
SHORT TENDER NOTICE
పల్లె వెలుగు
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB. PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Donala, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Eadvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026, 4.00 PM, Bid Submission Closing Date & Time : 27.01.2026, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada

ANDHRA PRADESH EDUCATIONAL WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION SRIKAKULAM.
'e-procurement Short Tender Notice
NIT No.40-54/EE/DBSKLM/2025-26, Dt: 09.01.2026
Tender invited for the Works i.e., "Construction of Toilets and Bathrooms and Supply and Fixing of Mosquito Meshes to Social Welfare Hostels at various places in Srikakulam District". Further details can be obtained from the O/o the Executive Engineer, APEWIDC, Srikakulam and viewed at https://tender.apeprocurement.gov.in or Phone No. 9490346222.
Sd/- B.Ramakrishna
Executive Engineer,
A.P.E.W.I.D.C., Srikakulam.

ఉద్దానం-2 ప్రాజెక్టు ద్వారా 578 గ్రామాలకు తాగునీరు

పనులు పరిశీలిస్తున్న ఎస్ఈ శంకర్‌బాబు, ఇతర అధికారులు

హిరమండలం, న్యూస్‌టుడే: ఉద్దానం-2 ప్రాజెక్టు ద్వారా 578 గ్రామాలకు వంశధార జలాశయం నుంచి తాగునీరు సరఫరా చేసేందుకు పనులు చేపడుతున్నట్లు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇన్‌ఛార్జి ఎస్ఈ శంకర్‌బాబు అన్నారు. శుక్రవారం హిరమండలం గొట్టా బ్యారేజీ సెంటరు సమీపంలో ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాతపట్నం నియోజకవర్గం ఐదు మండలాల్లోని గ్రామాలతో పాటు మన్యం జిల్లాలోని సీతంపేట మండలంలో కొన్ని గ్రామాలకు తాగునీరు అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా రూ.256 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది చివరికి పనులు పూర్తికి గడువు ఉందన్నారు. ఏప్రిల్ నాటికి మెళియాపుట్టి మండలానికి, ఆతర్వాత మిగతా మండలాలకు నీరందిస్తామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని గుత్తేదారుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాణ్యతా నియంత్రణ విభాగం డీఈఈ శంకరరావు, ఏఈలు భాస్కరరావు, చైతన్య పాల్గొన్నారు.

తెదేపాలో 270 కుటుంబాల చేరిక

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం చాకిపల్లి పంచాయతీలో పలువురు నాయకులు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. వండాన శేఖర్, బావిశెట్టి దుర్గారావు, మాజీ సర్పంచి శవ్వాన మురళీ, బి.తిరుపతిరావు, బి.చిట్టిబ్రావుతో పాటు 270 కుటుంబాలకు చెందిన వారు సైకిల్ ఎక్కారు. వీరికి పాతపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పసుపు కండువాలు వేసి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పైల బాబ్జి పాల్గొన్నారు.

12న సంప్రదాయ క్రీడా పోటీలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12న శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి క్రీడా మైదానంలో సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో ఎ.మహేశ్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మహిళలకు తొక్కుడు బిళ్ల, స్కిప్పింగ్, పురుషులకు లాగోరి (7 పెంకులాట), గాలిపటాల పోటీలతో పాటు రెండు కేటగిరీల్లో టగ్ ఆఫ్ వార్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 93903 52942, 76800 75375కు ఫోన్ చేయాలని సూచించారు. srikakulam.dsa@gmail.comకు వివరాలు మెయిల్ చేసి సంప్రదించాలని కోరారు.

కేజీబీవీ పోస్టులకు దరఖాస్తు గడువు పెంపు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) పొరుగు సేవల కింద ఖాళీలు భర్తీ చేయడానికి దరఖాస్తు గడువు పొడిగించామని సమగ్ర శిక్షా ఏపీసీ పి.వేణుగోపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాలు సెలవు కారణంగా ఈ నెల 12, 13 తేదీల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

అక్రమ కేసులు ఎత్తివేయాల్సిందే

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ కూడలి వద్ద శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన గాడి తప్పిందని.. సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న వారిపై కేసులు బనాయించడం దారుణమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో, లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకాస ప్రతినిధులు కె.శ్రీనివాస్, పి.కిరణ్‌కుమార్, ఎం.పృథ్వీ, కె.సాయికుమార్, చందు, విజయ్ పాల్గొన్నారు.

EENADU
e Classifieds

FINANCIAL SERVICES
బ్యాంక్ / ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆9121314141

REAL ESTATE
రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

FLAT FOR SALE
శ్రీకాకుళం టౌన్ PNకాలనీ జంక్షన్ దగ్గర్లో వెంటనే దిగుటకు ప్రీమియం డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ తక్కువ ధరకే లభించును. ✆ 9827707719.

HOUSE FOR SALE
మధురవాడ హౌసింగ్ బోర్డు కాలనీలో 3 వేలు SFt. పెంట్‌హౌస్‌తో 2BHK ఇల్లు అమ్మకం. 35'x60'= 233.33 చ.గ. N/F 40 Ft. రోడ్డు. ✆ 8247701695, 9393108708.

PLOT FOR SALE
1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

భూమాత గ్రూప్ యొక్క ఆనందపురం-భోగాపురంఏరియాలో 167, 200, 267, 533 చ॥గ॥ ఓపెన్ ప్లాట్స్ లోన్‌సదుపాయంతో అమ్మకమునకు కలవు. 8885567211

JOBS
ఉచిత శిక్షణ భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో. అర్హత: 10 ఆపైన, వయసు 18-30. ✆ 9959617457, 7331144859.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు చానల్ పార్ట్నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

సూరాన్ బిల్డ్ మార్ట్ భైరవానిపేట జంక్షన్‌లో పని చేయుటకు మేనేజర్ కావలెను. షాప్ నిర్వహణ, కస్టమర్ హేండ్లింగ్, సేల్స్‌లో అనుభవం కలవారు ✆9567919746

SECURITY GUARDS
సెక్యూరిటీగార్డ్సులు, గన్‌మ్యాన్, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. 12గం॥ జీ॥ 15-25వేలు. ఫోటో, బయోడేటా వాట్సాప్ చేయండి. కోస్టల్ ఇండస్ట్రీయల్, టెక్కలి. 7306582829

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే ఊరుకోం

సూచనలు చేస్తున్న రవాణా శాఖ ఉప కమిషనర్ విజయసారథి

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేస్తే అపరాధ రుసుం విధించి బస్సులు సీజ్ చేస్తామని రవాణా శాఖ ఉప కమిషనర్ విజయసారథి స్పష్టం చేశారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల యజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50 శాతం గరిష్ఠ ధరగా నిర్ణయించాలని.. అంతకంటే ఎక్కువ ధరలకు టికెట్ విక్రయిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బస్సుల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలని సూచించారు. అన్ని బస్సుల్లో రవాణా శాఖ హెల్ప్‌లైన్ నంబరు 92816 07001తో కూడిన స్టిక్కర్లు అతికించాలని ఆదేశించారు. ఈ నెల 18 వరకు రవాణా శాఖ అధికారులు ప్రైవేటు బస్సుల్ని తనిఖీ చేస్తారన్నారు. ఇన్‌ఛార్జి ఆర్టీవో పీవీ గంగాధర్, ఎంవీఐలు పాల్గొన్నారు.

21న జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గార మండలం వమ్మరవల్లి డైట్ కళాశాలలో ఈ నెల 21న జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో ఎ.రవిబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిత్రలేఖనంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు గీయాలని, తెలుగు హ్యాండ్ రైటింగ్, ఆంగ్లంలో ఒక పేరాగ్రాఫ్ లేదా సూక్తులు, స్ఫూర్తినిచ్చే వాక్యాలు, రంగోలి పోటీలకు సంబంధించి వికసిత్ భారత్, నృత్య పోటీలు, రోల్ ప్లే తదితర అంశాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 94918 13995కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

సీఎం సహాయ నిధి.. పేదల పెన్నిధి

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే : రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని సకాలంలో విడుదల చేసి, పేద కుటుంబాలకు చెందిన 37 మంది చిన్నారుల ప్రాణాలను కాపాడగలిగామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. కొల్లివలస అంబేడ్కర్ గురుకులం విద్యార్థి బోనెల చరణ్ (8వ తరగతి) గత ఏడాది నవంబరులో జీబీ సిండ్రోమ్ వ్యాధి బారిన పడ్డాడు. విషయం తెలుసుకున్న మంత్రి స్వామి అప్పట్లోనే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను సంప్రదించి సీఎం సహాయ నిధి నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో చరణ్ చికిత్స పొంది, పూర్తిగా కోలుకున్నాడు. శుక్రవారం బాలుడు, అతడి తల్లిదండ్రులు విశాఖ కలెక్టరేట్‌లో మంత్రి స్వామిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చరణ్‌కు వైద్య సేవలు అందించిన డాక్టర్ పవన్, డాక్టర్ రామకృష్ణను మంత్రి అభినందించారు. విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చీ పాల్గొన్నారు.

బాలుడితో మాట్లాడుతున్న మంత్రి డీఎస్‌బీవీ స్వామి, చిత్రంలో బాలుడి తల్లిదండ్రులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రెవెన్యూ క్లినిక్‌లు..!

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం

న్యూస్‌టుడే, పొందూరు

గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజలు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం ఉండేది కాదు. ప్రతి మండల కేంద్రంలో అపరిష్కృత దస్త్రాలు పేరుకుపోయి ఉన్నాయి. వీటిని కొలిక్కి తీసుకురావడానికి ఉన్నతాధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా సంయుక్త కలెక్టర్ నుంచి కొన్ని అధికారులను ఆర్డీవో, తహసీల్దార్లకు బదిలీ చేశారు. మరో వైపు జిల్లా స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అనుసంధానంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌ల పేరిట నూతన విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న దస్త్రాలకు మోక్షం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు.

ఫిర్యాదు చేయాల్సిన అంశాలు

★ అడంగల్‌లో తప్పుల సవరణ (భూ వ్యత్యాసాలు, భూ వర్గీకరణ, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, సర్వే నంబరు తప్పిదాలు)
★ ఎఫ్ లైన్‌లో అర్జీలు, రీసర్వే, జాయింట్ ఎల్పీఎం సమస్యలు
★ ఆర్వోఆర్ అప్పీలు చేసుకోవడం
★ 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములు తొలగించడం
★ ఆక్రమణల తొలగింపు, ఆర్వోఎఫ్ఆర్, డీ పట్టా భూములు, ఇళ్ల పట్టాల సమస్యలు
★ భూ సేకరణ సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై ఫిర్యాదు చేయొచ్చు.

ఎనిమిది కౌంటర్ల ఏర్పాటు

❖ భూములకు సంబంధించి ఒక్కో సమస్యకు ఒక కౌంటర్ చొప్పున ఎనిమిది కౌంటర్లు ఏర్పాటు చేస్తారు. ఇక్కడ వివిధ అంశాలపై వచ్చిన అర్జీలను అధికారులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.
❖ కొత్తగా డీపట్టాల మంజూరు, పట్టా భూముల ఆన్‌లైన్, వన్‌బీ సమస్యలు, ఆక్రమణలు
❖ నిషేధిత జాబితా 22ఏ నుంచి తొలగింపు, అనధికారిక చెరువుల నిర్వహణ, ఇతర సమస్యలు
❖ వెబ్‌ల్యాండ్, మ్యుటేషన్, హెచ్ఆర్వో, సర్వేలో విస్తీర్ణంలో మార్పులు, ఇతర సమస్యలు పరిష్కరించనున్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తాం..

రెవెన్యూ క్లినిక్‌ల ఏర్పాటుతో భూ సంబంధిత సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి వీలవుతుంది. తహసీల్దారు, ఆర్డీవో, సంయుక్త కలెక్టర్ పరిధిలో దస్త్రాలు వేగంగా ముందుకు కదిలే అవకాశం ఉంది. అర్జీదారులు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం. - లక్ష్మణమూర్తి, డీఆర్వో, శ్రీకాకుళం

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

పలాస మండలం రామకృష్ణాపురం శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో కోలాటం

ఇచ్ఛాపురం మండలం కొళిగాం పాఠశాలలో..

ముందస్తు సంక్రాంతి సంబరం

పూండిలో డూడూ బసవన్నల విన్యాసం

కంచిలి : ఆకట్టుకొన్న బొమ్మల కొలువు

కవిటి కల్యాణి పాఠశాలలో విద్యార్థుల వేషధారణ

కంచిలి మండలం మకరాంపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో..

భోగిమంటలు, గొబ్బెమ్మలు.. రంగవల్లులు, పతంగులు.. వెరసి సంక్రాంతులు వెలుగులీనాయి. పల్లె సంస్కృతి పరిఢవిల్లింది. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో శుక్రవారం జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలు అంబరాన్ని తాకాయి. ఉత్సాహభరిత వాతావరణంలో చిన్నారుల నృత్యాలు, మాస్టార్ల సంప్రదాయ వస్త్రధారణ ఆకట్టుకుంది. వివిధ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందించారు.
– న్యూస్‌టుడే, బృందం

పండగకు ఇబ్బందులు లేకుండా చూడండి

పలాస, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సమయంలో కె.టి.రోడ్డులో ఇబ్బందులు లేకుండా చూడాలని టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, పురపాలక సంఘ అధ్యక్షుడు బళ్ల గిరిబాబులు కోరారు. పలాసలో శుక్రవారం సాయంత్రం సెంటర్ లైటింగ్ స్తంభాలకు ప్రత్యేక దీపాల అమరికను ప్రారంభించారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు లేక మూతబడి

కవిటి మండలం కొరికానపుట్టుగలో ఎస్ఎస్ఏ నిధులతో నిర్మించిన పాఠశాల భవనం నిరుపయోగంగా ఉంది. అక్కడ విద్యార్థులు తగ్గిపోవడంతో పాఠశాలను మూసివేశారు. దీంతో భవనం చుట్టూ కంపచెట్లు పెరగడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఎంఈవో ధనంజయ మజ్జిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

డీపట్టా భూముల్లో యమకంకరులు

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మందస, పలాస మండలాల సరిహద్దు ప్రాంతం గుడ్డిపద్ర సమీపంలోని డీపట్టా భూముల్లో గత కొన్ని రోజులుగా కంకర తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమార్కులు రాత్రివేళ యంత్రాలతో కొల్లగొట్టి టిప్పర్లతో తరలిస్తున్నారు. మందస, హరిపురం, అంబుగాం, పలాస, సోంపేట మండలాల్లోని పలు ప్రాంతాల్లో ప్రైవేటు అభివృద్ధి పనులకు మట్టిని వాడుకుంటున్నారు. పది రోజులుగా ఈ తంతు సాగుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

రాత్రివేళ తవ్వకాలు చేస్తున్న అక్రమార్కులు

ప్రైవేటు పనులకు మట్టి తరలింపు

★ భారీ వాహనాలతో గ్రామీణ రహదారుల వెంబడి కంకర తరలించడాన్ని చుట్టుపక్కల గ్రామాల యువత అడ్డుకోవడంతో వారికి తాయిలాలు ఇచ్చి యథావిధిగా ప్రక్రియ కొనసాగిస్తున్నారు.

గుడ్డిపద్ర సమీపంలోని డీపట్టా భూముల్లో కొల్లగొట్టిన కంకర

★ మందస మండలం గుడ్డిపద్ర, పలాస మండలం రంగోయి మధ్య ఐదు ఎకరాల కంకర మెట్టలో ఈ అక్రమ పర్వం సాగుతోంది. గతంలో వైకాపా పాలనలో పది అడుగులకు మించి తవ్వకాలు చేపట్టారు. ప్రస్తుతం అదే భూముల్లో ఐదడుగుల లోతు తవ్వకాలు చేపడుతున్నారు. రైతులను ఎరగా చూపి అక్రమాలకు దిగుతున్నారని పలువురు మండిపడుతున్నారు.

నిబంధనల బేఖాతరు..

వాల్టా చట్టం ప్రకారం మట్టి, కంకర తవ్వకాలు రెండు అడుగులకు మించి లోతు తవ్వకూడదు. ఇక్కడ మాత్రం 15 అడుగుల ఎత్తు కంకర మెట్టను సమాంతరంగా తవ్వేస్తున్నారు. ఈ తతంగంపై మండలస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు ఈ అక్రమాన్ని అడ్డుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

డీపట్టా భూముల్లో ఎలాంటి తవ్వకాలు చేపట్టరాదు. రెండు అడుగుల లోతుకు మించి తవ్వితే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– జి.వెంకటేశ్, పలాస ఆర్డీవో

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య : పురపాలకసంఘం లాలాపేట రెండో రహదారిలో ఇనుప ముక్క ప్రమాదకరంగా ఉంది.
- బి.త్రినాథరావు, ఇచ్ఛాపురం సమాధానం : విద్యుత్ సిబ్బందికి తెలియజేసి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? పలాస మండలం మోదుగులపుట్టి ప్రధాన వీధిలో నాలుగు వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి.
- స్థానికులు ★ త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం: రవి, పంచాయతీ కార్యదర్శి, టెక్కలిపట్నం
– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: రోజురోజుకు పని ఒత్తిడి ఎక్కువవుతుందని, కాస్త భారం తగ్గించాలని పలాస డివిజన్ పరిధి వ్యవసాయ, ఉద్యాన శాఖల సహాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు పలాస వ్యవసాయ సహాయ సంచాలకుడు రామారావుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.

బడి పక్కనే కంపు.. కంపు

ఇచ్ఛాపురం మండల పరిధి బెనుగానిపేట సమీప ప్రాథమిక పాఠశాల పక్కనే చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రధాన మార్గంలోనే వ్యర్థాలు పారబోయడంతో దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ వద్ద ప్రస్తావించగా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

రోడ్డెయ్యాలంటే.. అడ్డొస్తోంది

పలాస-కాశీబుగ్గ పురపాలక పరిధిలో రహదారుల్లో అడ్డంగా విద్యుత్తు స్తంభాలు ఉండటంతో పనులకు ఆటంకంగా మారుతోంది. తాళభద్ర గ్రామంలో కొత్తగా రోడ్డు పనులకు చర్యలు చేపట్టినా రహదారి మధ్యలో స్తంభం అడ్డుగా ఉండిపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. స్తంభాన్ని మార్చాలని పురపాలక సంఘం ద్వారా విద్యుత్తుశాఖకు విన్నవించినా అధికారులు వెనుకంజ వేస్తున్నారని గుత్తేదారుడు పేర్కొంటున్నారు. ఏఈ వివేకానంద మాట్లాడుతూ తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.– న్యూస్‌టుడే, పలాస

వృథా.. పట్టదా!

సోంపేట బీఎస్ కాలనీలో పైపులైన్ లీకేజీతో నెలల తరబడిగా శుద్ధజలం వృథా అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉదయం మంచినీటి సరఫరా సమయంలో రహదారితోపాటు పక్కనే ఉన్న స్థలాల్లోకి వరద చేరుతోందని చెబుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

ప్రమాదాలకు మార్గం

ఇచ్ఛాపురం మండలం కొళిగాం నుంచి బొడ్డబడ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడంలేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. ఏవో కె.రామారావు మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కట్టారు.. వదిలేశారు!

పలాస మండలం మాకన్నపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా ఉంది. రూ. లక్షలు ఖర్చు పెట్టి కేంద్ర నిర్మాణం చేశారని, వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇదే విషయం పంచాయతీ కార్యదర్శి లక్ష్మీశ్రీదేవి దృష్టికి తీసుకెళ్లగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం చుట్టూ కంచె వేసి త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

మత్తు వీడి.. భవిష్యత్తును నిర్మించుకోండి

మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి కిశోర్‌బాబు

సోంపేట, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆరో అదనపు జిల్లా జడ్జి కోడూరు కిశోర్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం సోంపేట సంస్కార భారతి విద్యాసంస్థలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆనందం పేరిట యువత, విద్యార్థులు తమ జీవితాలను పణంగా పెట్టొద్దని హితవు పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎస్.ఎస్.శైలేంద్ర, ఉపాధ్యక్షుడు ఎస్.భాస్కరరావు, న్యాయవాది డి.జోగారావు, ఎంపీపీ ఎన్.దాసు పాల్గొన్నారు.

జనసేన కార్యవర్గ ఎన్నిక

ఎన్నికైన సభ్యులను అభినందిస్తున్న దాసరి రాజు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం పట్టణ జనసేన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నియోజకవర్గ పార్టీ బాధ్యుడు దాసరి రాజు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ కార్యవర్గాన్ని శ్రేణులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.రుక్మాంగధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అనపాన దుర్యోధన, తడక సురేష్, ప్రేమ్‌కుమార్ సాహు, ఉపాధ్యక్షులుగా రమేష్, శ్యామ్, ఉప కార్యదర్శులుగా కలిగగౌడ, దుర్గాశి సోమేష్, చాట్ల శేఖర్, ప్రసాద్, సతీష్, సీదిరి ఢిల్లీ రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దాసరి రాజు వారిని అభినందించారు.

ప్రతిభా పురస్కారాల ప్రదానం

విజేతలతో కళాశాల కరస్పాండెంట్ శేషాద్రి

సోంపేట, న్యూస్‌టుడే: కొంచాడ రాజేశ్వరరావు స్మారక ప్రతిభా అవార్డు సోంపేట మోడల్ స్కూలు విద్యార్థి జామి ధరుణ్ గెలుచుకున్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షల్లో 810 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ద్వితీయస్థానంలో మైలపల్లి యశ్వంత్ కుమార్, తృతీయస్థానంలో ప్రియా మురహరి, బుద్ధ రాహుల్ నిలిచారు. విజేతలకు కొంచాడ రాజేశ్వరరావు డిగ్రీ, జూనియర్ కళాశాలల కరస్పాండెంట్ కె.శేషాద్రి నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందజేశారు. శుక్రవారం ఛైర్మన్ కె.సూర్యప్రతాప్ అధ్యక్షతన నిర్వహించిన కళాశాల వీడ్కోలు కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ విద్యార్థులను ఎంఈవో చిట్టిబాబు, ఇతర ప్రముఖులు ఘనంగా సన్మానించి అభినందించారు.

పల్లెల్లో పారిశుద్ధ్య పనులు

కంచిలిలో పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం, పలాస గ్రామీణం,న్యూస్‌టుడే: మండల పరిధిలో స్వచ్ఛ సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. శుక్రవారం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల నుంచి ఎస్.ఆర్.సిపురం పంచాయతీ పరిధి గ్రామాల్లోనూ, కంచమ్మతల్లి ఆలయ పరిసరాల్లోనూ శుభ్రతా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీటిని ఎంపీడీవో తిరుమలరావు, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రరావు, స్థానిక సర్పంచి, నాయకుల సమక్షంలో చేపట్టారు. ★ ఇచ్ఛాపురం మండలంలోని బాలకృష్ణాపురంలో ఎంపీడీవో వై.ప్రభాకరరావు ఆదేశాల మేరకు కాలువల్లో ఉన్న పూడికను తొలగించారు. ★ ఎంపీడీవో వసంతకుమార్ పలాస మండలం బ్రాహ్మణతర్లాలోని వీధుల్లో పనులను పరిశీలించారు.

వ్యాధి గుర్తింపుతోనే కిడ్నీ రక్షణ

మాట్లాడుతున్న వివేక్ ఝా

పలాస, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధులను ముందస్తుగా గుర్తిస్తేనే ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుందని జార్జ్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ డైరెక్టర్ వివేక్ ఝా పేర్కొన్నారు. పలాస కిడ్నీ పరిశోధన కేంద్రంలో మూత్రపిండాల వ్యాధి, అనీమియాపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 18 నుంచి 45 ఏళ్లలో ఉండే వారికి సీరమ్‌క్రియేటిన్, హెబీఏవన్‌సీ, రెండో సందర్శనలో సీబీసీ, జట్టు, డీఎన్ఏ, ఆర్ఎన్ఏ నమూనాల సేకరణ చేయడం ద్వారా వ్యాధిని గుర్తించవచ్చునన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కిశోర్, నోడల్ అధికారి రవీంద్ర, వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీపై సమావేశం

మందస, న్యూస్‌టుడే : ఉపాధి పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం మందసలో శుక్రవారం జరిగింది. వేతనదారులకు రూ. 31.44, మెటీరియల్ కాంపోనెంటు పనులకు రూ.18.27 కోట్లు ఖర్చు చేసినట్లు వివరాలు వెల్లడించారు. జిల్లా విజిలెన్స్ విభాగం నుంచి ప్రాజెక్టు కార్యనిర్వాహక అధికారిణి శ్రీదేవి, ఎంపీడీవో వెంకటరమణ, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ రాజేంద్ర, డ్వామా ఏపీవో రాజ్‌కుమార్, డీఆర్పీ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సందడిగా క్రికెట్ పోటీలు


మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంటున్న సోంపేట జట్టు సభ్యుడు ప్రత్యూష్

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మకరాంపురంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర టీ-20 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం శ్రీకాకుళం, బ్రహ్మపుర లీడ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బ్రహ్మపుర, పాలకొండ, సోంపేట జట్ల మధ్య సోంపేట విజయం సాధించాయి. బ్రహ్మపుర జట్టుకు చెందిన బీకే మరండి, సోంపేట జట్టుకు చెందిన ప్రత్యూష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను జడ్పీటీసీ సభ్యుడు ప్రతినిధి ఇప్పిలి క్రిష్ణారావు అందించారు.

మద్యం తాగి బండి నడిపిన కేసులో రూ.10 వేలు జరిమానా

సోంపేట, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో నిందితుడికి సోంపేట కోర్టు రూ.10 వేలు జరిమానా విధించిందని సోంపేట సీఐ బి.మంగరాజు, ఎస్సై బి.మోహిని తెలిపారు. కొత్తపేటకు చెందిన టి.నిఖిల్‌కుమార్ గత నెల 31న మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. శుక్రవారం సోంపేట సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ కె.శ్రీనివాసు జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ఇతర సమస్యల నేపథ్యంలో డ్రంక్‌అండ్‌డ్రైవ్ పరీక్షలు చేపడుతున్నామని, పట్టుబడిన వారికి జరిమానా, జైలు శిక్షలుంటాయని సీఐ హెచ్చరించారు.

రైల్వేగేటును ఢీకొన్న వ్యాన్

పలాస, న్యూస్‌టుడే: పలాస రైలు నిలయం సమీపంలో కాశీబుగ్గ లెవల్‌క్రాసింగ్ గేటును వ్యాన్ ఢీకొనడంతో ట్రాఫిక్ నిలిచింది. మెళియాపుట్టి నుంచి కాశీబుగ్గ వస్తున్న వ్యాన్ కాశీబుగ్గ వద్ద గేటు వేస్తున్న సమయంలో దాటేందుకు ప్రయత్నించగా గేటు విరిగిపోయింది. దీంతో తాత్కాలిక గేటు వేసి రైళ్ల రాకపోకలను సాగించారు. రైల్వే సిబ్బంది చేరుకుని మరమ్మతులు చేశారు. రైల్వే పోలీసులు చేరుకుని వాహనాన్ని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

ఘనంగా ప్రపంచ హిందీ భాషా దినోత్సవం

మండలంలోని బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఉమ్మడిగా ఆయా విద్యాలయాల ఆవరణలో ముందస్తుగా ప్రపంచ హిందీ భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వరరావు, హిందీ ప్రచారక్ నిరంజన్ ఖడంగ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వీరు హిందీ భాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా హిందీ అక్షరాలతో కూడిన ప్లకార్డులను విద్యార్థులు ప్రదర్శించారు. - న్యూస్‌టుడే, కంచిలి

బోధనకు మాత్రమే పరిమితం చేయాలి


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ ప్రతినిధులు

సోంపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, వెంటనే పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.చాణక్య డిమాండ్ చేశారు. శుక్రవారం సోంపేటలో ఏపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా టి.సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ఎ.ఢిల్లీరావు, ప్రధానకార్యదర్శిగా కె.హరీష్, ఉపాధ్యక్షులుగా టి.మీనకేతన్, డి.రవీంద్రభారతి, కె.తేజేశ్వరరావు, డి.దుర్గాప్రసాద్, కార్యదర్శులుగా కె.వెంకటరావు, కె.సంధ్య, బి.మురళి, బి.లక్ష్మి, టి.మన్మథరావు, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.అనంతరావు, బి.హరికృష్ణ, పి.వి.రమణ, పి.జయరాం, రేణుక, జి.రాజేష్, జి.నాగేశ్వరరావు, ఎ.తిరుమలరావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా చాణక్య, పరిశీలకునిగా పి.శ్రీరామ్మూర్తి వ్యవహరించారు.

రోజారమణిని ఆదర్శంగా తీసుకోండి

వ్యాయామ ఉపాధ్యాయురాలు, సావిత్రి బాయి పులే అవార్డు గ్రహీత రోజారమణి సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం సోంపేట బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు పుష్పాంజలి పాడి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మిని, శ్రీదేవి, ఉమాదేవి, జానకి, లీలావతి, వేణుగోపాల్, సుజాత, మాదవి, సుజాత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

క్రీడాకారులకు వేలం పాట

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధి మకరాంపురం క్రీడా మైదానంలో ఈ నెల 20 నుంచి జరగబోయే ఎంపీఎల్ సీజన్-1 క్రికెట్ పోటీలకు సంబంధించి శుక్రవారం సాయంత్రం క్రీడాకారుల వేలం పాట నిర్వహించారు. ఇందులో 10 ఫ్రాంచైజీ జట్లు, 162 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కవిటి గ్రామానికి చెందిన బెండాళం పృథ్వీని సాగర్ లెవెన్ జట్టు అత్యధికంగా రూ. 45 వేలకు సొంతం చేసుకోగా పలాసకు చెందిన సతీష్‌ను రూ.35 వేలకు సిద్ధూస్ లెవెన్ జట్టు దక్కించుకుంది.

12, 13 తేదీల్లో క్విజ్ పోటీలు

సోంపేట, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల 12న ఎకువూరులో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని వీరబ్రహ్మేంద్రస్వామి గ్రంథాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. జట్టుకు నలుగురు ఉండాలని, ముందుగా నమూనా పరీక్ష ఉంటుందని వివరించారు. 83743 73947, 70938 02360, 70816 00163 నంబర్లను సంప్రదించాలన్నారు. * కవిటి మండలం భైరిపురం గ్రామంలో కల్చరల్ క్లబ్ (బీసీసీ) రైజ్ సంస్థల ఆధ్వర్యంలో 13న ఉత్తరాంధ్ర స్థాయి ఓపెన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు వరుసగా రూ. 9,999. రూ. 7,777, రూ. 5,555 నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు 94941 65120, 99664 48737, 94936 52151 సంప్రదించాలన్నారు.

మత్స్య సంపదతో ఆర్థిక అండ


బొగాబంద చెరువులో చేప పిల్లలు విడిచిపెడుతున్న తెదేపా నాయకులు

మందస, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల్లో చేపల పెంపకం చేపట్టడం ద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుందని తెదేపా రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టరు బి.దుర్యోధనరావు పేర్కొన్నారు. ప్రభుత్వం సమకూర్చిన చేప పిల్లలను కొండలోగాం, కొంకడాపుట్టి, బొగాబంద, సాబకోట, చీపి, నర్సింగపురం చెరువుల్లో శుక్రవారం విడిచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పోటీతత్వంతోనే ఉన్నత స్థాయి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వంతోనే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని హెచ్ఎం సంతోషి అన్నారు. శుక్రవారం కవిటి మండలం ఇద్దివానిపాలెం ఉన్నత పాఠశాలలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. గెలుపొందిన వారికి ఈ నెల 12న వివేకానంద జయంతిని పురస్కరించుకొని బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుడు లక్ష్మణమూర్తి, సంఘ సభ్యులు వంక.శ్రీను, ముని, కామేష్, దుర్యోధన పాల్గొన్నారు.

సుందరరావు సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖాధికారి వరప్రసాద్

సోంపేట, న్యూస్‌టుడే: పశువైద్యంతో పాటు సామాజిక అంశాల్లో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న సుందరరావు సేవలు అభినందనీయమని జిల్లా ఉద్యానశాఖాధికారి రత్నాల వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కొర్లాంలో జాగృతి సంస్థ వ్యవస్థాపకుడు రాంబుడ్డి గణపతి అధ్యక్షతన జరిగిన సంతాపసభలో సొండికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రత్నాల కాశీవిశ్వనాథం, పశుసంవర్ధక ఏడీ అప్పలస్వామి, ఎక్సైజ్ సీఐ రమణ, వివిధ సంఘాల జిల్లా ప్రతినిధులు సింహాచలం, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

ఇచ్ఛాపురం గ్రామీణం, వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మపురం, లొద్దపుట్టి, కేశుపురం గ్రామాల్లో సీఎస్‌డీటీ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పాస్‌పుస్తకాలు శుక్రవారం పంపిణీ చేశారు. వాటి వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించారు. మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, ఎల్.పద్మనాభం, డి.కామేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తహసీల్దార్ సీతారామయ్య పేర్కొన్నారు. వజ్రపుకొత్తూరు మండలం సూర్యమణిపురం, డబ్బులపాడు గ్రామాల్లో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

మెయిన్‌గా మినీ అంగన్‌వాడీ కేంద్రాలు

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అంగన్‌వాడీ కేంద్రాలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లాలో పూర్వ ప్రాథమిక పాఠశాల స్థాయి మూడు నుంచి చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఉన్నతీకరించి ప్రధాన కేంద్రాలుగా మార్చింది.

✤ నేడు ప్రధాన కేంద్రంగా మారడంతో కార్యకర్తకు రూ. 11,500లు వేతనంతో పాటు ఒక సహాయకురాలు కూడా ఉంటారు. వారికి రూ.7 వేలు వేతనం అందుతుంది. దీంతో సేవలు మరింత విస్తృతంగా అందించవచ్చు. పర్యవేక్షణ, కేంద్రం నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుంది.

✤ ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో 4 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 97 మినీ కేంద్రాలకు మెయిన్ హోదా కల్పించారు. వాటి పరిధిలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సేవలు మరింత పెరగడానికి అవకాశాలు కల్పించినట్లైంది.

✤ మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పదో తరగతి పాసైన వారు కార్యకర్తగా పనిచేస్తుండటం, అక్కడ పిల్లల సంఖ్య ఆధారంగా ఉన్నతీకరణ జరిపారు. ఇప్పటికే కార్యకర్తలకు ఈ విషయంలో ఉత్తర్వులు అందించే ప్రక్రియ పూర్తయింది. ఇక సంక్షేమఫలాలు, ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ఎలాంటి మార్పులేదు. దీంతో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు అందనున్నాయి.

✤ నాడు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే ఒకరితోనే నిర్వహించేవారు. వారికి రూ.7 వేలు వేతనం అందేది. పూర్తిస్థాయి నిర్వహణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కొన్ని సమయాల్లో కష్టంగా ఉండేది.

అంగన్‌వాడీ కార్యకర్తలకు మెయిన్ హోదా పత్రాలు అందజేస్తున్న విప్ అశోక్

కూటమి ప్రభుత్వ నిర్ణయంతో మెరుగుపడనున్న సేవలు

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల వివరాలు

ప్రాజెక్టులు	మినీ కేంద్రాలు	ఉన్నతీకరించినవి	చిన్నారులు
ఇచ్ఛాపురం	9	8	72
సోంపేట	38	22	152
మందస	49	34	277
కాశీబుగ్గ	34	30	482

ఆదేశాలు జారీ చేశాం..

అంగన్‌వాడీ సిబ్బంది మరింత ఉత్సాహంగా పని చేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఇబ్బంది లేకుండా సేవలందించాలని ఆదేశాలు జారీ చేశాం. వీటిపై నిర్లక్ష్యం వహించిన కార్యకర్తలపై చర్యలు తీసుకుంటాం.
– ఎం.రాజేశ్వరి, పి.అరుణ, ఇచ్ఛాపురం, మందస ప్రాజెక్టుల సీడీపీవోలు

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నిర్మల

టెక్కలి, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్‌జడ్జి బి. నిర్మల అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వివేకానందుని స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్, ఏజీపీ వివేకానంద, ప్రిన్సిపల్ తిరుపతిరావు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి

మెళియాపుట్టి, కొత్తూరు: సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ ఈశ్వరమ్మ అన్నారు. మెళియాపుట్టి మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశాలను నిర్వహించారు. సభ్యుల అంగీకారంతో ఆమోదం తెలిపారు. ★ కొత్తూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ సావిత్రి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. రూ.97.34 కోట్లు ఆదాయం సమకూరనున్నట్లు అంచనా బడ్జెట్ రూపొందించారు.

న్యాయవాదుల భద్రతకు చట్టం తీసుకురావాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: న్యాయవాదుల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలని పాతపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు కోరారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో విధులు బహిష్కరించి నినాదాలు చేశారు.

ముందే పండగ శోభ

పాతపట్నం రవీంద్రభారతి విద్యాలయంలో..

కొత్తూరులో భోగిమంట వెలిగిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, నాయకులు

నరసన్నపేట, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించారు. బసవన్న, హరిదాసు వేషధారణలతో ఆకట్టుకున్నారు. అందంగా రంగవల్లులు వేసి, గాలిపటాలు ఎగరేశారు. భోగిమంటల వద్ద నృత్యాలు చేస్తూ సందడి చేశారు. శ్రీకాకుళంలో కొలువైన ఆదిత్యుని రథసప్తమి వేడుకలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో సూర్యనమస్కారాలు చేశారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. సంబరాల నిర్వహణకు తన వంతు సాయంగా రూ.15 వేలు అందించారు. – న్యూస్‌టుడే బృందం

సూర్యనమస్కారాలు చేస్తున్న గొల్లపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

టెక్కలిలోని ఏపీఎంజేపీలో సంక్రాంతి వేడుకలు

అంతరాయం ఉండదిక..!

పల్లె వాకిట త్రీఫేజ్ వెలుగులు

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

మతలబుపేట వద్ద తీగలు ఏర్పాటు చేస్తున్న విద్యుత్తు ఉద్యోగి

పల్లెల్లో మూడు ఫేజ్‌ల ద్వారా అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆర్డీఎస్ఎస్ (పునర్ వ్యవస్థీకరణ విద్యుత్తు పంపిణీ పథకం) కింద జిల్లాలో ఈ పనులకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం పట్టణాలు, నగరాలకు మాత్రమే మూడు ఫేజ్‌ల సౌకర్యం ఉంది. గ్రామాల్లో వ్యవసాయానికి ఇస్తున్న తొమ్మిది గంటల మినహా మిగిలిన సమయమంతా సింగిల్ ఫేజ్‌లోనే సరఫరా జరుగుతోంది. దీంతో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. వేసవిలో పరిస్థితి మరింత అధ్వానం.

వేర్వేరు మార్గాలు ఏర్పాటు

ఆర్డీఎస్ఎస్ ఫేజ్-1లో భాగంగా కేంద్ర ప్రభుత్వం జిల్లాలో రూ.135 కోట్లతో పనులు చేపట్టేందుకు 2022లోనే శ్రీకారం చుట్టింది. కేంద్రం నిధులు సమకూర్చగా, వైకాపా ప్రభుత్వం నిర్ల

నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో సర్వీసులు

మండలం	వ్యవసాయ	గృహ	హెచ్‌టీ
నరసన్నపేట	1,128	16,795	03
పోలాకి	1,328	19,314	34
జలుమూరు	438	17,395	49
సారవకోట	220	15,000	60

క్ష్యంతో పనులు నత్తనడకన సాగి పది శాతం కూడా పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేగం పుంజుకోవడంతో తొలిదశకు సంబంధించి ఈ ఏడాది మార్చి లోగా పూర్తి కానున్నాయి. ప్రస్తుతం గృహ, వ్యవసాయానికి ఒకే మార్గంలో సరఫరా జరుగుతోంది. ఇప్పుడు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అమలవుతున్న నేపథ్యంలో ఎంత మొత్తం వినియోగిస్తున్నారో కచ్చితమైన లెక్క తెలుస్తుంది. అధిక వినియోగం ఉన్న ఫీడర్లను రెండుగా విభజిస్తారు. దీంతో లోవోల్టేజీ సమస్య పరిష్కారంతో పాటు మెరుగైన సరఫరా వినియోగదారులకు అందుతుంది. నరసన్నపేట నియోజకవర్గానికి సంబంధించి నరసన్నపేట, పోలాకి, సారవకోట మండలాల్లో మొదటి విడత విడతలో సుమారు 80 శాతం పనులు పూర్తిచేశారు. జలుమూరు మండలంలో రెండో విడతలో పనులు చేపట్టే అవకాశం ఉంది.

ముమ్మరంగా పనులు

కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన స్తంభాలు, కండక్టర్లు, నియంత్రికలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో దశల వారీగా మూడు ఫేజుల విద్యుత్తు సరఫరా చేసేందుకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆర్డీఎస్ఎస్ పనులతో అవాంతరాలు లేని నిరంతర, నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు వీలు కలుగుతుంది.

– శ్రీధర్‌కుమార్, ఏడీ, విద్యుత్తుశాఖ

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: కళింగపట్నం- పాతపట్నం 326ఏ జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా తిలారు రైల్వేగేటు వద్ద పైవంతెన నిర్మించారు. బస్సులు వారధిపై ఆపడం లేదు. నారాయణవలస సమీపంలో నిలుపుదల చేస్తుండటంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. **- మల్లేశ్వరరావు, తిలారు**

★ పైవంతెన మీద వాహనాలు నిలిపేందుకు అనుమతులు లేవు. స్థానిక ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతంలో బస్సు షెల్టర్ నిర్మాణానికి కృషి చేయాలి. మా వద్ద నిధులు లేవు. **- కె.సత్యభాస్కరరావు, డీఈ జాతీయ రహదారుల విభాగం** – న్యూస్‌టుడే, జలుమూరు

?: నందిగాం మండలం సైలాడ గ్రామంలో సుమారు 15 వీధి దీపాలు రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతున్నాయి. దీంతో బల్బులు వేగంగా కాలిపోవడమే కాకుండా పంచాయతీకి ఎక్కువగా విద్యుత్తు బిల్లులు వచ్చే అవకాశముంది. **- సంజీవ్‌కుమార్, స్థానికుడు**

★ సమస్యను సంబంధిత సిబ్బందికి తెలియజేస్తాం. దీపాలు రాత్రి మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- సీహెచ్.రవి, పంచాయతీ కార్యదర్శి, సైలాడ** – న్యూస్‌టుడే, నందిగాం

పైన పటారం లోన లొటారం

కోటబొమ్మాళి బాలుర ఉన్నత పాఠశాలలో రూ.1.40 కోట్ల నాబార్డు నిధులతో సుమారు రెండేళ్ల కిందట పనులు చేపట్టారు. ఆరు తరగతి గదులు, పది మరుగుదొడ్లతో పాటు ఇతర నిర్మాణాలు చేపట్టారు. నాణ్యత.. మూణ్నాళ్ల ముచ్చట అన్న చందాన తలుపులకు అప్పుడే రంధ్రాలు ఏర్పడ్డాయి. దీనిపై పలువురు పెదవి విరుస్తున్నారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో డబీరు గోవిందరావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులకు తెలియజేశామని స్పష్టంచేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

తలలు పగిలితేనే తలకెక్కుతుందా..?

నరసన్నపేట మండలం ఉర్లాం రక్షిత నీటి ట్యాంకు ఎదురుగా 11కేవీ మార్గానికి సంబంధించిన విద్యుత్తు స్తంభం వాలిపోయి ప్రమాదకరంగా ఉంది. రహదారి పక్కన పరిస్థితి ఇలా ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలులు వీస్తే కూలే ప్రమాదముందని, సంబంధిత అధికారులు స్తంభాన్ని సరిచేయాలని కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఉర్లాం విద్యుత్తు ఉపకేంద్రం ఏఈ బాలకృష్ణ తెలిపారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

పథకం ఉన్నా.. ప్రయోజనం సున్నా



సారవకోట మండలం కూర్మనాథపురం పంచాయతీ బంజీరుపేటలో సౌర మంచినీటి పథకం కొన్ని నెలలుగా పనిచేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా అన్ని ఇళ్ల వద్ద కుళాయిలు ఏర్పాటు చేసినప్పటికీ, కొందరికి మాత్రమే నీరు వస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని, సౌర పథకం బాగు చేయిస్తే మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. పథకం బాగుచేయిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుబాబు అన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

మురుగు నీరు.. దోమలతో బేజారు

పోలాకి మండలం ప్రియాగ్రహారం గ్రామంలోని గరిమెళ్ల కాలనీలో కాలువల్లో పూడిక పేరుకుపోయి, మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. రహదారులపై ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సిబ్బందికి తెలియజేసి, తక్షణమే కాలువలు శుభ్రం చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పోలాకి

ఆర్భాటం.. అభాసుపాలు..!

ఎల్ఎన్‌పేట మండలం పెద్దకొల్లివలస పునరావాస కాలనీలో వైకాపా హయాంలో రూ.8 లక్షల అంచనాతో పాల కేంద్రం భవనం పనులు ప్రారంభించారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో గుత్తేదారు మధ్యలో వదిలేశారు. దీంతో సుమారు మూడేళ్లుగా ఇలా దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. పాలకులు, అధికారులు స్పందించి, పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని పాడి రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

నేరాలను అదుపు చేయాలి

మెళియాపుట్టిలో మహిళా పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

పాతపట్నం, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలోనే నేరాలను అదుపు చేయాలని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి అన్నారు. పాతపట్నం సర్కిల్ కార్యాలయం, మెళియాపుట్టి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఏడాదిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు. సరిహద్దు గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మహిళా పోలీసులతో మాట్లాడారు. టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు, సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ హేమసుందరరావు ఉన్నారు.

మత్స్యకారుల జీవనోపాధికి కృషి

హిరమండలం, న్యూస్‌టుడే: గిరిజన మత్స్యకారుల జీవనోపాధిని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు. శుక్రవారం హిరమండలం మేజర్ పంచాయతీ నౌగడ గ్రామ చెరువులో మత్స్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో చేప పిల్లలు విడిచిపెట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీతంపేట ఐటీడీఏ పరిధిలోని 16 మండలాల్లో 355 చెరువుల్లో చేప పిల్లలు విడిచిపెడుతున్నట్లు చెప్పారు.

నౌగుడలో చేప పిల్లలు విడిచిపెడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు

ఆధునిక విధానాలతో ప్రయోజనం

పాతపట్నం, న్యూస్‌టుడే: సాగులో ఆధునిక విధానాలు పాటిస్తే ప్రయోజనం చేకూరుతుందని శిక్షణ ఐఏఎస్ అధికారి పృథ్వీరాజ్ సూచించారు. శుక్రవారం మండలంలోని సీది, తీమర గ్రామాల్లో అవలంబిస్తున్న వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. తహసీల్దార్ ఎన్.ప్రసాదరావు, వ్యవసాయాధికారి కె. సింహాచలం పాల్గొన్నారు.

ఇంటి పన్ను ఆన్‌లైన్‌లో వసూలు చేయాలి

పోలాకి: పంచాయతీల్లో ఇంటి పన్ను ఆన్‌లైన్‌లో వసూలు చేయాలని ఈవోపీఆర్డీ బి.పద్మావతి అన్నారు. శుక్రవారం సాయంత్రం కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 31 పంచాయతీల పరిధిలో రూ.45 లక్షలు వసూలు కావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.10 లక్షల వచ్చిందని ఆమె అన్నారు. మార్చి నెలాఖరు వరకు సమయం ఉందని, లక్ష్యం చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు.

అధికార లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు

సారవకోటకు చెందిన బీఎస్ఎఫ్ జవాను పారశెల్లి ధర్మేంద్రబాబు (54) అంత్యక్రియలు శుక్రవారం అధికార లాంఛనాలతో జరిగాయి. నెలరోజుల సెలవుపై గత నెల 29న వచ్చిన ధర్మేంద్రబాబు అనారోగ్యంతో ఈనెల 8న మృతి చెందిన విషయం తెలిసిందే. మృతదేహానికి పాతపట్నం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం గ్రామానికి తీసుకొచ్చారు. బీఎస్ఎఫ్ అధికారులు భౌతికకాయంపై జాతీయ జెండాను కప్పి వందనం చేశారు. అనంతరం కుటుంబసభ్యులు, గ్రామస్థులు పూలమాలలు వేసి కన్నీటి వీడ్కోలు పలికారు. శ్మశానవాటిక వద్ద గౌరవ వందనంగా జవాన్లు గాల్లోకి కాల్పులు జరిపారు. మొదట గ్రామ పొలిమేర నుంచి యువకులు అంబులెన్స్ ముందు జాతీయ జెండా పట్టుకొని ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కుమారుడు ఉదయ్‌కిరణ్ తలకొరివి పెట్టారు. భార్య దేవి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. – న్యూస్‌టుడే, సారవకోట

సందడిగా వీడ్కోలు సభ

ప్రియాగ్రహారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు రెండో ఏడాది వారికి వీడ్కోలు చెప్పారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.ధనంజయరావు మాట్లాడుతూ.. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల పేరును జిల్లా స్థాయిలో నిలపాలని కోరారు. పలు పాఠశాలల నుంచి వచ్చిన హెచ్ఎంలకు సన్మానం చేశారు. విద్యార్థులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

రక్తదాన శిబిరం విజయవంతం

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ఎల్.వి. ఆర్.డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సత్యవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్పందన చేకూరింది. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ ఆరంగి మురళి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, ప్రిన్సిపల్ ప్రసాదరావు, పీవో మోహనరావు పాల్గొన్నారు.

పని ఒత్తిడితో ఇబ్బందులు

నరసన్నపేట: పని ఒత్తిడితో ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ వ్యవసాయ సహాయకులు వాపోయారు. ఈమేరకు ఆ శాఖ సహాయ సంచాలకుడు ఎల్.వి.మధుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ, అనుబంధ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఏడీ అన్నారు.

గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

నందిగాం, న్యూస్‌టుడే: గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా మండలాధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్ అన్నారు. ఐటీడీఏ అధికారులు మండలంలో ఉన్న గిరిజన గ్రామాల్లోని చెరువుల్లో శుక్రవారం చేప పిల్లలు విడిచిపెట్టారు. సొంటినూరు గ్రామం మూలబందలో అజయ్‌కుమార్ చేపపిల్లలు వదిలారు.

శివరాంపురంలో అగ్నిప్రమాదం

సంతబొమ్మాళి: శివరాంపురంలో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. వందేళ్ల మర్రిచెట్టుతో పాటు రెండు గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి. కోటబొమ్మాళి అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు.

ఐతమ్‌లో పుస్తకావిష్కరణ

టెక్కలి, న్యూస్‌టుడే: ఐతమ్‌లో అధ్యాపకుడు పి.సుమన్ రచించిన ప్రాబ్లమ్ సాల్వింగ్ ఇన్ పైథాన్ ప్రోగ్రామింగ్ పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

నరసన్నపేట, న్యూస్‌టుడే: మడపాం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.లోకేశ్వరి జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. 9వ తరగతి చదువుతున్న బాలిక ఈనెల 19 నుంచి గుడివాడలో జరిగే పోటీల్లో పాల్గొననుంది. ప్రధానోపాధ్యాయురాలు భారతి, పీడీ లక్ష్మణరావు, ఇతర ఉపాధ్యాయులు క్రీడాకారిణిని శుక్రవారం అభినందిస్తూ రూ.5 వేలు అందజేశారు.

జూదరుల అరెస్టు

నరసన్నపేట, న్యూస్‌టుడే: జూద శిబిరంపై పోలీసులు శుక్రవారం దాడిచేసి ఆరుగురిని అరెస్టు చేశారు. ఎస్సై-2 శేఖరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కోమర్తి సమీపంలోని ఓ తోటలో జూదం ఆడుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. రూ.19,660 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

సంతబొమ్మాళి: నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15 మంది పేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫౌండేషన్ సాయం అందించింది. సంస్థ నౌపడ శాఖ ఛైర్మన్ చిన్నారు విజయానందరాజా శుక్రవారం వారికి దుస్తులు అందజేశారు. హెచ్ఎం భానుప్రకాశ్, జయకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వాహనాలు అదుపుతప్పి గాయాలు

మెళియపుట్టి: మెళియాపుట్టి విద్యుత్తు ఉపకేంద్రం వద్ద రెండు ద్విచక్రవాహనాలు అదుపు తప్పడంతో ముగ్గురు యువకులు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మామిడిగుడ్డికిమ చెందిన ధర్మారావు, దిలీప్, శ్రీకాంత్ శుక్రవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలతో మెళియాపుట్టి వస్తుండగా అదుపు తప్పడంతో గాయాలయ్యాయి.

ఉత్తమ సేవలందించాలి

జలుమూరు, న్యూస్‌టుడే: పీహెచ్‌సీలకు వచ్చేందుకు రోగులు ఆసక్తి చూపే విధంగా సేవలందించాలని ఎంపీడీవో బి.చిన్నమ్మడు తెలిపారు. అచ్యుతాపురం పీహెచ్‌సీలో శుక్రవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. వైద్యాధికారిణి పూజారి సుజాత పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను విద్యార్థులు చైతన్య పరచాలని బ్యాంకు మేనేజర్ వెంకటనారాయణ పేర్కొన్నారు. మండలంలో రావిచెంద్రి ఉన్నత పాఠశాల ఆవరణలో నాబార్డు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర అధికారి ఏడుకొండలు, సీఎస్‌పీ పునీత్ పాల్గొన్నారు.

అమ్మవారికి విశేష అలంకరణ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: పెద్దబమ్మిడి పంచాయతీ నిమ్మాడకూడలి, కురుడు పంచాయతీ పాకివలస గ్రామాల్లోని దుర్గామహాలక్ష్మీ, కనకదుర్గమ్మ శుక్రవారం విశేష అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.

పాకివలసలో పూజలందుకుంటున్న కనకదుర్గాదేవి

అధికారుల ఉదాసీనత సరికాదు

నరసన్నపేట పట్టణంలో కొంతమంది ఆక్రమణలకు పాల్పడుతున్నా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని వైకాపా నాయకులు ఆరోపించారు. వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పోలాకి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడారు. అక్రమ నిర్మాణాలను అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సత్యనారాయణ వివరించినా, వైకాపా శ్రేణులు సంతృప్తి చెందలేదు. ఎంపీపీ ఆరంగి మురళి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట

బస్సులు కరవు.. పాట్లు తప్పవు

– న్యూస్‌టుడే, నందిగాం

పెద్దతామరాపల్లిలో ఆటో వెనక కూర్చొని ప్రమాదకరంగా ప్రయాణం

గతంలో నడిపిన ఆర్టీసీ సర్వీసులను నిలిపేయడంతో నందిగాం మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం ఆరు గంటలు దాటితే ప్రైవేటు వాహనాలు సైతం అరకొరగా అందుబాటులో ఉండటంతో కిక్కిరిసి, ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. నిత్యావసర సామగ్రి, ఇతర అవసరాలకు పలాస, టెక్కలి పట్టణాలకు ఇక్కడ ప్రజలు వెళ్తుంటారు. అక్కడ ఆలస్యమైతే ఎక్కడో ఓ చోట విశ్రమించక తప్పడం లేదు. ముఖ్యంగా వారి పనులు కంటే రాకపోకలకే ఎక్కువ సమయం పడుతోంది.

ఇదీ పరిస్థితి..

మండలం సుమారు 25 చ.కి.మీ. విస్తీర్ణంలో ఉంది. సుమారు 56 వేల జనాభా, 112 రెవెన్యూ గ్రామాలున్నాయి. తమలాపురం, మర్లపాడు, కవిటి అగ్రహారం ఉయ్యాలపేట గ్రామాలు మండల కేంద్రానికి దాదాపు 25 కి.మీ.దూరంలో ఉన్నాయి. వీరు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఉదయం 6 గంటలకు పయనమవ్వాలి. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి చేరుకునేసరికి సాయంత్రం ఆరు అవుతుంది. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే మరింత ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.

ప్రధాన కూడళ్లలోనూ ఇబ్బందులే

మండలంలో జాతీయ రహదారి నర్సిపురం నుంచి పెద్దబాణాపురం వరకు సుమారు 17 కి.మీ. మేర విస్తరించి ఉంది. ఈ మార్గానికి ఆనుకుని పాత్రునివలస, తురకలకోట, లట్టిగాం, కాపుతెంబూరు, నందిగాం, పెద్దతామరాపల్లి, గొల్లవూరు, నర్సిపురం కూడళ్లున్నాయి. ఆయా చోట్ల నుంచి ఆర్టీసీ బస్సు సదుపాయం లేక ప్రజలు ఆటోలపై ప్రయాణం చేయాల్సి వస్తోంది. పెద్దతామరాపల్లి కూడలికి సుమారు 45 గ్రామాల ప్రజలు రోజూ వస్తుంటారు. ఇక్కడ నుంచి సైతం అరకొరగానే సర్వీసులున్నాయి. సర్వీసుల సంఖ్య పెంచాలని, టెక్కలి, పలాస పట్టణాల నుంచి రాత్రి 7 గంటల నుంచి 10 గంటల వరకు బస్సులు నడపాలని మండలవాసులు కోరుతున్నారు.

ఆటోలే దిక్కు

గర్భిణులు, వృద్ధులను ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో వారు అడిగినంత సొమ్ము ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. నర్సిపురం కూడలి నుంచి జల్లపల్లి, లఖిదాసుపురం, దిమిలాడ, దేవళభద్ర గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. - బుడ్డ లక్ష్మమ్మ, లఖిదాసుపురం

ప్రతిపాదనలు పంపించాం

టెక్కలి డిపో పరిధిలో గతంలో 72 బస్సులుండేవి. ప్రస్తుతం ఆ సంఖ్య 42కి చేరింది. కొత్త బస్సుల కోసం ప్రతిపాదనలు పంపించాం. రాత్రి 9 గంటల వరకు సర్వీసులు నడిపేందుకు పలాస, శ్రీకాకుళం- 1, 2 డిపో మేనేజర్లతో చర్చిస్తాం. – శ్రీనివాసరావు, మేనేజరు, టెక్కలి ఆర్టీసీ డిపో

పంటల అవశేషాలు కాలిస్తే నష్టమే

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ఉదయ్‌బాబు

సారవకోట, న్యూస్‌టుడే: పంటల అవశేషాలు కాల్చడం వల్ల భూమికి నష్టం జరుగుతుందని, కలియదున్నితే భూసారం పెరుగుతుందని నరసన్నపేట వ్యవసాయశాఖ ఏడీ ఎల్వీ మధు, రాగోలు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త పి.ఉదయ్‌బాబు సూచించారు. శుక్రవారం మాళువలో జరిగిన కార్యక్రమంలో రబీ యాజమాన్య పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయాధికారులు సురేష్, వెంకటరావు, సర్పంచి కనకమ్మ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఉర్లాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులకు శుక్రవారం సత్యసాయి సేవ సమితి సభ్యులు పౌష్టికాహారాన్ని అందించారు. గర్భిణులతో పాటు వచ్చిన సహాయకులు, ఆశా కార్యకర్తలకు ఆహారం ఇచ్చారు. ఆర్.రమణమూర్తి, అల్లాడ రమణ, శంకరరావు, రాజు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

సారవకోట, న్యూస్‌టుడే: జమచక్రం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. కిమ్స్, జెమ్స్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు పాల్గొని సుమారు 250 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచి మెండ సంధ్య, ఏజీఎం నారాయణరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

శిక్షణ కానిస్టేబుళ్లతో మాట్లాడుతున్న ఎస్పీ

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మారుతున్న పోలీసింగ్‌కు అనుగుణంగా నూతన అంశాలు నేర్చుకోవాలని శిక్షణ కానిస్టేబుళ్లకు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు. తండ్యాంవలసలో జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఉదయం 6 గంటలకు పరేడ్, ఇతర అంశాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించారు. ఆయుధాల నిర్వహణ, డ్రిల్, చట్టాలు, సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తెరపై ఈనాడు

● కిన్నెర, కీర్తిక, మారుతి, సూర్య, ఎస్వీసీ (రామలక్ష్మణ), సరస్వతి : **రాజా సాబ్** ● సన్‌మ్యాక్స్: **ఈషా**
– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

భళా.. బాల

అరసవల్లి సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథసప్తమి సప్తాహ అంకురార్పణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సూర్యనమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు యోగాసనాలు వేసి ఔరా అనిపించుకున్నారు. వారిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు అభినందించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

సంక్రాంతి సందడి..

పాలకండ్యాం ప్రాథమికోన్నత పాఠశాలలో భోగి మంట

గాయత్రీ కళాశాలలో శ్రీనివాసానంద సరస్వతిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సత్యనారాయణ

పొన్నాడ కస్తూర్బా పాఠశాలలో జానపద నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పొందూరు డిగ్రీ కళాశాల ఆవరణలో..

వికాస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

వాడవాడలా సంక్రాంతి సందడి ముందే వచ్చేసింది. విద్యాసంస్థల్లో శుక్రవారం పండగ కళ ఉట్టిపడింది. విద్యార్థులు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలతో ఆకట్టుకున్నారు. భోగి మంటలు, ముత్యాల ముగ్గులు వేస్తూ సందడి చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు కావడంతో ముందుగానే వేడుకలు జరిపారు.
– న్యూస్‌టుడే, బృందం

సంపద సృష్టి.. ఏదీ దృష్టి..?

● రోడ్ల పక్కనే చెత్త దహనం

న్యూస్‌టుడే, పొందూరు

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచి స్వచ్ఛంగా మార్చాలనే సంకల్పం, పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చాలన్న లక్ష్యంతో సంపద సృష్టి కేంద్రాలు నిర్మించారు. ఇందులో గృహాల్లో సేకరించే చెత్తను కేంద్రాలకు తరలించి సేంద్రియ ఎరువుల తయారీకి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో సేకరించిన చెత్తను ప్రధాన రహదారుల పక్కన వేసి తగలబెడుతున్నారు. దీంతో వాహనదారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పొగ కమ్ముకోవడంతో వాయు కాలుష్యం పెరుగుతోంది. ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో సంపద కేంద్రాల నిర్వహణ దయనీయంగా మారింది.

పొందూరు మండలం మజ్జిలిపేట గ్రామ రహదారి పక్కన చెత్తను కాలుస్తున్న దృశ్యం

కేంద్రాలున్నా.. ఉపయోగించడం లేదు..

మండలాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలున్నా సిబ్బంది ఉపయోగించడం లేదు. గ్రామాల్లో సేకరించిన చెత్తను రహదారుల పక్కన పోగులు వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ లేక దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ప్రతి గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణకు హరిత రాయబారులను నియమించారు. వారు సేకరించిన చెత్తను గ్రేడింగ్ చేయలేక రహదారుల పక్కనే తగలబెడుతున్నారు. రూ. లక్షల వ్యయంతో నిర్మించిన కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి.

నియోజకవర్గంలో పరిస్థితి

● **పొందూరు:** కోటిపల్లి, మజ్జిలిపేట, తోలాపి, కనిమెట్ట, లోలుగు, కృష్ణాపురం, తండ్యాం, బాణాం గ్రామాల్లో రోడ్లపక్కనే చెత్త కాల్చివేస్తున్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాలున్నా నిర్వహణకు నోచుకోలేదు.

● **సరుబుజ్జిలి:** షళంత్రి, రొట్టవలస, కొత్తకోట, పాలవలస, అలమాజీపేట, సిందువాడ, మూలశవలాపురం, చిన్నకాగితాపల్లి, మతలాబుపేట, గోనుపాడు, చిగురువలస, సరుబుజ్జిలి గ్రామాల్లో అదే దుస్థితి.

● **ఆమదాలవలస:** రామచంద్రపురం, పొన్నాంపేట, చిట్టివలస, గాజులకొల్లివలస, వంజంగి, వంజంగిపేట, దూసి, మునగవలస, జొన్నవలస గ్రామాల్లో కేంద్రాలను ఉపయోగించడం లేదు.

● **బూర్జ:** పాలవలస, అప్పలపేట, కొల్లివలస, టి.డి.ఆర్.రాజుపేట, లక్కుపురం ప్రాంతాల్లో నిర్వహణ లేక పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు.. గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశాం. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని సూచించాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– గోపీబాల, డివిజనల్ పంచాయతీ అధికారి, శ్రీకాకుళం

ఎచ్చెర్ల నియోజకవర్గ సమస్యలపై నాగబాబు సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నాగబాబు

లావేరు, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సీఐ, ఎస్సైలతో ఎమ్మెల్సీ కె.నాగబాబు లావేరు మండలం జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అవసరమైన సేవలు అందించాలన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వక్సేన్ పాల్గొన్నారు. ● లావేరు మండలం బొంతుపేటకు చెందిన ఓ చిన్నారి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడటంతో మండల జనసేన కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె.నాగబాబును చిన్నారితో పాటు తల్లిదండ్రులు కలిసి వినతిపత్రం అందించారు. సీఎం సహాయ నిధి నుంచి సాయం చేయాలని కోరారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని నాగబాబు హామీ ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్‌తో కదల్లేని స్థితిలో ఉన్నానని పింఛను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్, గాంధీ కూడలి వద్ద ఇష్టానుసారంగా ఆటోలు నిలపడంతో రాకపోకలకు కష్టతరమవుతోంది. - **రమేష్, స్థానికుడు** ●: ఆటోలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. - **బాలరాజు, ఎస్ఐ, ఆమదాలవలస.**

?: ఎన్టీఆర్‌కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగటం లేదు. **-రామారావు, స్థానికుడు.** ●: ప్రతి రోజూ పారిశుద్ధ్య పనులు జరిగేలా పనులు చేపడతాం. - **జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస.** – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

పారిశుద్ధ్యం..అధ్వానం

శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు పంచాయతీ పరిధి బాలాజీనగర్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఇళ్ల వద్ద ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. దోమల బెడదతో స్థానికులు అల్లాడిపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి టి.తిరుమలాదేవిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా కాలువల నిర్మాణానికి అనుమతించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ప్రజలు ఇబ్బంది పడకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, రాగోలు(శ్రీకాకుళం గ్రామీణం)

రోడ్డుపై నిలిపేస్తున్నారు..

ఆమదాలవలస పట్టణంలో మోనింగి వారి వీధి నుంచి రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకూ ప్రధాన రహదారికి ఇరువైపులా ఆటోలు నిలుపుతున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేస్టేషన్ దగ్గర అరటి పండ్ల దుకాణాల వద్ద ఆటోలు పెట్టడంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఆటోలు రహదారిపై నిలపకుండా చర్యలు చేపడతామని బాలరాజు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

అక్రమంగా ఇసుక తరలింపు

ఆమదాలవలస మండలం చెవ్వాకులపేట ఇసుక రేవు నుంచి కొందరు అక్రమంగా ఇసుక ట్రాక్టర్లతో పట్టపగలే తరలిస్తున్నారు. చిట్టివలస కొండల్లో, రామచంద్రాపురం సాగరం చెరువులు, జగన్న కాలనీల వద్ద వాటిని నిల్వ చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఇసుకను లారీలతో తీసుకెళ్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై చర్యలు చేపడతామని తహసీల్దారు రాంబాబు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఆదమరిస్తే ఆసుపత్రికే..

గార మండలం సతివాడ-తంగుళ్లపేట-కొత్తపేట మీదుగా జీసీ రహదారికి ఉన్న ఆర్ అండ్‌బీ రహదారిపై రెండు చోట్ల కల్వర్టులకు రంధ్రాలు పడ్డాయి. సీఎస్పీ నుంచి జీసీ రహదారికి దగ్గర మార్గం కావడంతో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ప్రమాదకరంగా మారిన రంధ్రాలను పూడ్చివేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ గోవిందరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, గార (సతివాడ)

గొయ్యి తవ్వారు..వదిలేశారు

శ్రీకాకుళం నగరం బ్యాంకర్స్ కాలనీకి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్ మరమ్మతులకు రహదారి పక్కన ఇటీవల నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ సిబ్బంది గొయ్యి తవ్వారు. పని పూర్తయిన తర్వాత పూడ్చకుండా వదిలేశారు. ఆ మార్గం ఇరుకుగా మారడం.. గొయ్యి ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ఒడిశా వాసి ఆచూకీ లభ్యం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వద్ద ఈ నెల 8న అదృశ్యమైన ఒడిశా వాసి ఆచూకీ లభ్యమైంది. గుణుపురం సమితి విక్రంపూర్‌కు చెందిన సుశాంత్‌కుమార్ జెనా సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా శుక్రవారం ఉదయం గుణుపురంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆయన సోదరుడు జితేంద్రకు ఫోన్ చేసి సమాచారం తెలియజేశామని సీఐ పి.ఈశ్వరరావు తెలిపారు.

యువతకు స్ఫూర్తి వివేకానంద

సరుబుజ్జిలి: యువతకు స్వామి వివేకానందుడు స్ఫూర్తి కావాలని వెంకటసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బెండి పురుషోత్తమరావు అన్నారు. శ్రీ శారదా రామకృష్ణ సేవాసమితి సారథ్యంలో జాతీయ యువజన వారోత్సవాల నాలుగో రోజు కార్యక్రమాన్ని కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు మందపల్లి రామకృష్ణారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసమస్యలపై చర్చించి వారి నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. తెదేపా మండలాధ్యక్షుడు నూకరాజు, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్, నాగభూషణ్‌రావు, రాజు పాల్గొన్నారు.

రైతు ఖాతాలో నగదు వెంటనే జమకావాలి

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని లచ్చయ్యపేట సమీపంలో వెంకటరమణ రైస్ మిల్‌ను శుక్రవారం ప్రత్యేకాధికారి పి.రాధ తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యం, సరుబుజ్జిలి, పొందూరు గోదాంలకు పంపించే బియ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ వ్యక్తుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని, రైతులకు వెను వెంటనే నగదు చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని మిల్లు యాజమాన్యాలను కోరారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

లావేరు, న్యూస్‌టుడే: ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని నైస్ ఫౌండేషన్ బృందం సభ్యులు తెలిపారు. లావేరు మండలం గుమ్మడాం గ్రామంలో శుక్రవారం చేతులు ఏలా శుభ్రం చేసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఫౌండేషన్ సమన్వయకర్త రవితేజ, ఎంపీటీసీ ప్రతినిధి జగ్గు రోతు తవిటినాయుడు పాల్గొన్నారు.

విద్యుత్తు ప్లాంట్ నిర్మాణానికి సహకరించండి

సరుబుజ్జిలి,న్యూస్‌టుడే: వెన్నెలవలస, బసవమామిడివలస గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయనున్న సౌర విద్యుత్తు ప్లాంట్ నిర్మాణానికి గిరిజనులు సహకరించాలని సరుబుజ్జిలి తహసీల్దార్ ఎల్.మధుసూదన అన్నారు. ఆ రెండు గిరిజన గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో కలిసి శుక్రవారం ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. దీంతో ఆయా గ్రామాల గిరిజనులు నిర్మించవద్దని చెప్పారు. జీవనోపాధి చేసుకుంటూ సాగు చేసుకుంటున్న భూముల్లో ప్లాంట్ నిర్మించి అన్యాయం చేయవద్దన్నారు.

వెనెజువెలాపై అమెరికా దాడి సరికాదు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వెనెజువెలాపై దాడి చేసి అధ్యక్షుడు మదురోను అపహరించిన అమెరికా దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. భారత్‌పై ట్రంప్ విధించిన 500 శాతం టారిఫ్‌లు రద్దు చేయాలని.. మోదీ ప్రభుత్వం మౌనం వీడాలని డిమాండ్ చేశారు. వెనెజువెలాపై అమెరికా వైమానిక దాడులను, ఆ దేశ అధ్యక్షుడు మదురో దంపతుల అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని 7 రోడ్ల కూడలి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

నీటి తొట్టె.. దాహార్తి తీరేదెట్టా..

న్యూస్‌టుడే, గార

మనుషులకే నీరు దొరకడం కష్టంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో జీవాలకు మరింత ఇబ్బందిగా మారుతోంది. వేసవిలోనైతే భూగర్భ జలాలు అడుగంటి చెరువులు, కుంటలు ఎండి నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో జీవాల దాహార్తి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరందించేందుకు వీలుగా ఉపాధి నిధులతో 3 వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల తొట్టెలు నిర్మాణానికి గత ఏప్రిల్‌లో పనులు చేపట్టారు. రహదారులను ఆనుకొని వీటి నిర్మాణాలు చేపట్టారు. వనరులున్న చోట్ల కొంత వరకు నిర్మించినా, చాలావరకు దూరంగా ఉన్నాయి. ఇంత వరకు వాటిలో నీటి సౌకర్యం కల్పించలేదు. దీంతో అవన్నీ వినియోగానికి దూరంగా ఉన్నాయి.

● శ్రీకాకుళం నియోజకవర్గంలో గార, శ్రీకాకుళం గ్రామీణ మండలాల పరిధిలో ఒక్కో తొట్టెకు స్థానికంగా ఉన్న జీవాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వ సామర్థ్యం మేరకు రూ.32 వేలు నుంచి రూ.38 వేల వరకు వెచ్చించారు. నీరు సరఫరా చేసే గొట్టాలు అమరిక లేక అవి అలంకార ప్రాయంగా మారాయి.

నిజామాబాద్‌లో నీటి సౌకర్యం లేని తొట్టె

● ఉపాధి పథకం, ఇతర పథకాల ద్వారా గతంలో నిర్మించిన నీటి తొట్లు ఆనవాళ్లు లేకుండా పోయాయి. అప్పట్లో తొట్టె నిర్మాణానికి రూ.50 వేల వరకు వెచ్చించారు. నిర్మాణ సమయంలో నీటి వసతి చూడకుండానే నిర్మించారు. నీరు సరఫరా గొట్టాలు అమరిక చేయాల్సి ఉన్నా ఇంతవరకు చేపట్టలేదు. నీటి సరఫరా బాధ్యత ఏ విభాగం చేపట్టాలన్నది నేటికీ అధికారులు వద్ద స్పష్టత లేదు. వేసవిని దృష్టిలో ఉంచుకొని సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తాం' అని ఏపీవో సంధ్యారాణి అన్నారు.

గార, శ్రీకాకుళం గ్రామీణ మండలాల్లో నిర్మించిన నీటి తొట్టెలు

మండలం	గుర్తించిన పంచాయతీలు	మంజూరు	నిర్మించినవి
గార	25	26	17
శ్రీకాకుళం గ్రామీణం	21	21	19

బావాజీ నగర్‌లో ప్రబలిన అతిసారం

బలగ బావాజీతోట ప్రాంతంలో ట్యాంకర్‌తో నీటి సరఫరా

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధి బావాజీనగర్ ప్రాంతంలో నగరపాలక సంస్థ పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితమైంది. ఆ నీటిని తాగిన స్థానికులు అతిసారం బారిన పడి ఆసుపత్రిలో చేరారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సేవలందించారు. ఈ విషయమై నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు అందడంతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతానికి శుక్రవారం పైపులైన్ల ద్వారా నీటి సరఫరా నిలిపివేశారు. ట్యాంకర్‌తో పంపిణీ చేశారు. మట్టి కాలువకు ఆనుకుని ఓ ఇంటికి సంబంధించిన వ్యక్తిగత కుళాయి లీక్ కావడంతో ప్రధాన పైపులైన్‌లోకి మురుగు నీరు చేరినట్లు సిబ్బంది గుర్తించారు. ప్రజలు కుళాయి ద్వారా వచ్చే నీటిని ఒకటి, రెండు బిందెలు విడిచిపెట్టిన తర్వాత పట్టుకోవాలని.. కాచి చల్లారాక తాగాలని నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు సూచించారు. మురుగు నీటిలో ఉన్న పైపులైన్లు గుర్తించి రక్షిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం: ఎంపీ

సమస్య తెలుసుకుంటున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

రణస్థలం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం అర్జునవలసలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన ఫిర్యాదులను అక్కడే అధికారులకు చరవాణుల ద్వారా పరిష్కారానికి కృషి చేశారు. డీసీఎంఎస్ ఛైర్మన్ అవినాష్, పార్టీ మండలాధ్యక్షుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వ్యాలిడేషన్ యాక్ట్ రద్దు చేయాలి

నిరసన తెలుపుతున్న కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘ ప్రతినిధులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యాలిడేషన్ యాక్ట్-2025ను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు కేవస్ ప్రసాదరావు, కె.చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాకుళం ప్రధాన తపాలా కార్యాలయం ఆవరణలో ధర్నా చేపట్టారు. 8వ సీపీసీలో టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌లో సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్.రమేష్, సింహాచలం, డి.వెంకటేశ్వరరావు, కె.కామేశ్వరరావు, పి.మల్లేశ్వరరరావు, పాణిగ్రహి వెంకటరావు, గోపి, పి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరించుకోని భవనాలు, లేఅవుట్లపై చర్యలు తీసుకోండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో అనధికారిక భవనాలు, లేఅవుట్లు, అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం కల్పించిన బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కు గడువులోగా దరఖాస్తు చేయని పక్షంలో చర్యలు తీసుకోవాలని ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

సమాజ నిర్మాణానికి తోడ్పడాలి

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్స్ ప్రధాన భూమిక పోషించాలని జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత తమ పిల్లలదేనని అన్నారు. సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామూహిక సూర్య నమస్కారాలు

లావేరు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు సామూహిక సూర్య నమస్కారాలు నిర్వహించారు. రథసప్తమి పర్వదినాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండగా నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రధానోపాధ్యాయులు పి.జగన్నాథరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాలు చేయించారు.
– న్యూస్‌టుడే, లావేరు

నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్‌సీసీ పాత్ర కీలకం

క్యాడెట్లకు శిక్షణ ఇస్తున్న ఎన్‌సీసీ అధికారిణి వెంకటలక్ష్మి

సింగుపురం(శ్రీకాకుళం గ్రామీణం), న్యూస్‌టుడే: యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్‌సీసీ పాత్ర కీలకమని కమాండింగ్ అధికారి, లెఫ్టినెంట్ కల్నల్ శశాంక్ కుష్వాహా అన్నారు. సింగుపురం పంచాయతీ పరిధి మునసబుపేట వద్ద గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఎన్‌సీసీ సీఏటీసీ-07 శిబిరంలో ఉత్తరాంధ్ర నుంచి పాల్గొన్న 144 మంది క్యాడెట్లతో మాట్లాడారు. సాంస్కృతిక, సామాజిక సేవ, విపత్తుల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 10 రోజుల పాటు శిబిరం కొనసాగుతుందన్నారు. ఎన్‌సీసీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ప్రదీప్ కె మీనన్, సుబేదర్ మేజర్ బల్వంత్ సింగ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు నాశనం

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు సూచించారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం గూడెంలో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని సమూలంగా దెబ్బతీస్తాయని తెలిపారు. వాటిని అరికట్టే బాధ్యత అందరిపై ఉందన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపల్ వై.పోలినాయుడు, సర్పంచి ఎంపీపీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

అందరి కృషితోనే బాల్యవివాహాల నిర్మూలన

శిక్షణ ఇస్తున్న ఐసీపీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: అందరి భాగస్వామ్యంతోనే బాల్యవివాహాలు నివారించగలమని ఇంటిగ్రేటెడ్ ఛైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ (ఐసీపీఎస్) జిల్లా ప్రాజెక్టు అధికారి లక్ష్మునాయుడు అన్నారు. మండల కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో శుక్రవారం ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులకు బాల్యవివాహాల నివారణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ పథకం గురించి వారికి వివరించారు. ఇన్‌ఛార్జి సీడీపీవో కె.అరుణకుమారి, సూపర్‌వైజర్లు కృష్ణవేణి, కవిత, పి.లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

రణస్థలం: సీతారాంపురం సమీపంలో జీడి తోటలో జూదమాడుతున్న ఏడుగురిని జేఆర్‌పురం పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. రూ.1,95,960 వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.

CHANGE OF NAME AND ADDRESS

I, Ponnana Bhavani, W/o late Ponnana Ravi, Service No G/3001964K, Rank:Rfn (GD),aged about 36 years, residing at Door No : 32/76, BC Colony, Voppangi Village, Sanivada Post, Srikakulam Mandal, Srikakulam District, Pin - 532401,Andhra Pradesh.

I submit that in my Husband's Service records, his address mentioned as Village **Navanambadu**, Post **Ponnam**, PS: **Peddapadu**,Town:**Amadalavalasa**, Tahsil: **Peddapadu**,District:**Srikakulam** State: Andhra Pradesh, **NRS: Srikakulam Road, Pin:532185.** I further submit that presently we are residing in **Voppangi Village , Sanivada Post,Srikakulam Mandal, Srikakulam District.** I above mentioned contents are true and correct.

(c) eenadu

ఈనాడు
తిరుపతి

శనివారం జనవరి 10, 2026 13

సీటు దొరికితే పండగే

తిరుపతి రైల్వేస్టేషన్‌లో రద్దీ

సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో శుక్రవారం బస్సులు, రైళ్లలో రద్దీ విపరీతంగా పెరిగింది. వసతిగృహాల్లోని విద్యార్థులు సొంతూళ్లకు పయనమయ్యారు. రద్దీ ఒక్కసారిగా పెరగడంతో సీట్లు దొరక్క చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొందరు కిటికీల్లోంచి లోనికి దూరడం కనిపించింది.

– ఈనాడు, తిరుపతి

సూళ్లూరుపేట, వెంకటగిరి బస్టాప్ వద్ద పరిస్థితి

అనధికార పెత్తనం.. వినీతికి అందలం

• సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తుల విధులు

• కీలక బాధ్యతలతో అక్రమాలకు ఆస్కారం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో అనధికార ఉద్యోగుల పెత్తనం సాగుతోంది. రోజుకు 10 - 30 ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరిగే కార్యాలయాలలో ముగ్గురు, నలుగురు ఉద్యోగులే ఉంటున్నారు. పనిభారం పెరగడంతో సబ్ రిజిస్ట్రార్లు అనధికార ఉద్యోగులను నియమించుకుంటున్నారు. కొందరు వారితో అవినీతి దందాకు పాల్పడుతున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అనిశా దాడుల్లో అనధికార ఉద్యోగుల వద్ద నగదు లభ్యమైంది.

తిరుపతి ఆర్‌ఓ కార్యాలయంలో అధికార, అనధికార ఉద్యోగులు

సచివాలయ ఉద్యోగులు ఉన్నా..

గత ప్రభుత్వం గ్రామ సచివాలయాలలో ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించింది. విధివిధానాల అమలు సరిగాలేకపోవడంతో పథకం అమలు నిర్వీర్యమైంది. సచివాలయ సిబ్బందిని అవసరం ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో విధులు కేటాయిస్తే.. బాధ్యతగా నిర్వహిస్తారు. దీంతో జవాబుదారీతనం పెరిగి.. అవినీతి తగ్గే అవకాశం ఉంటుంది.

ప్రతిచోటా నలుగురైదుగురు..

తిరుపతి జిల్లాలో 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లను మాత్రమే ప్రభుత్వం నియమిస్తోంది. అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగే కార్యాలయాలలో మరో జూనియర్ అసిస్టెంట్, ఒక అటెండర్‌తో భర్తీ చేస్తోంది. ఆ సిబ్బందే పత్రాల పరిశీలన, విలువకు తగ్గట్టుగా బ్యాంకులో చలనా చెల్లించారా అనే పర్యవేక్షణ, ఆ తర్వాత అసైన్ నంబరు ఇచ్చి.. క్రయ, విక్రయదారులు, సాక్షుల బయోమెట్రిక్, వేలిముద్రలు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ అనంతరం పది నిమిషాల్లో డాక్యుమెంట్లు కొనుగోలుదారుడికి అప్పగించాలి. ఇలా జరిగే ప్రతి రిజిస్ట్రేషన్‌ను పర్యవేక్షించాల్సి ఉంది. దీంతో ప్రతి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నలుగురు, ఐదుగురు ఉద్యోగులను విధుల్లో పెట్టుకుంటున్నారు. వారితో కీలకమైన బయోమెట్రిక్, చెక్ స్లిప్పులు, రికార్డుల పరిశీలన, ఈసీ, నకళ్లు అందజేసే పనులు అప్పగిస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ లాగిన్ ద్వారా అనధికార ఉద్యోగులు చేసే పనుల్లో అవకతవకలకు పాల్పడే ఆస్కారం ఎక్కువగా ఉంది.

కనిపించని అనిశా నంబర్లు..

అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారుల నంబర్లు జిల్లాలోని ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ కనిపించడం లేదు. ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక చాలామంది నిమ్మకుండి పోతున్నారు.

ఫిర్యాదు చేయండి..
94404 46130, 94404 46193

రూ.24.93లకు కొని.. రూ.20లకు విక్రయం

• తితిదేపై భక్తుల టెంకాయల భారం
• నాలుగు నెలలకు రూ.1.47 కోట్ల నష్టం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులకు అఖిలాండం వద్ద విక్రయిస్తున్న కొబ్బరికాయలు, కర్పూరంతో తితిదేపై అదనపు భారం పడుతోంది. రోజూ వేల సంఖ్యలో భక్తులు అఖిలాండం వద్ద మొక్కులు తీర్చుకుంటారు. ఇటీవల బోర్డు తీసుకున్న నిర్ణయంతో ఆదాయం రాకపోగా తితిదేనే అదనంగా భరించాల్సి వస్తోంది. గత డిసెంబరులో నాలుగు నెలల అవసరాల కోసం 30 లక్షల కొబ్బరికాయల సరఫరాకు టెండర్లను ఆహ్వానించింది. తిరుపతికి చెందిన రెండు సంస్థలు పాల్గొనగా రూ.24.93లకు ఒకటి చొప్పున సరఫరా చేసేలా ఆమోదించారు.

రూ.20లకు విక్రయం

తితిదే ప్రస్తుతం ఒక్కోటి రూ.20లకు మాత్రమే విక్రయిస్తోంది. దాదాపు 30 లక్షల కొబ్బరికాయల కొనుగోలుతో తితిదేకు రూ.1.47 కోట్ల నష్టంతోపాటు కర్పూరం భారం అదనంగా భరించాల్సి వస్తోంది. గతేడాది సెప్టెంబరులో ఇదే తరహాలో 15 లక్షల కొబ్బరికాయలను రూ.29.70 చొప్పున కొని రూ.20లకు విక్రయించారు. గతంలో శ్రీవారి ఆలయం ఎదుట కొబ్బరికాయల విక్రయ కేంద్రాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. దీంతో తితిదేకు ఆదాయం వచ్చేది. అయితే కొంతకాలంగా తితిదేనే కొబ్బరికాయలు కొని శ్రీవారి సేవకుల ద్వారా విక్రయిస్తోంది. నష్టం నేపథ్యంలో బోర్డు సభ్యులు మరోసారి సమీక్షించాలన్న అభిప్రాయం అధికారుల నుంచి వ్యక్తమవుతోంది.

అల.. వైకుంఠ దారిలో • చిట్టితల్లి పుట్టుకే పోరాటం — వివరాలు 14లో..

రారండోయ్ పక్షుల లోకంలో విహరిద్దాం

బీవీపాలెం రేవులో సిద్ధమైన వీఐపీ బోట్లు

సూళ్లూరుపేట పట్టణం, దొరవారి సత్రం, తడ: నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పక్షుల పండుగకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సందర్శకుల కోసం అటకానితిప్ప, నేలపట్టు, తడ రేవులో ఏర్పాట్లు చేపట్టారు. బోటు షికారుకు ఈ దఫా టిక్కెట్లు కేటాయించారు. 15 ఏళ్ల లోపు పిల్లలకు బోటు షికారు ఉచితం కాగా పెద్దలకు రేవులో బోటు షికారుకు రూ.30, ఇరకం దీవికి రూ.100లుగా నిర్ణయించినట్టు అధికారులు తెలిపారు. వీఐపీ బోటు షికారు కోసం ప్రత్యేకంగా జెట్టీ, రెండు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేశారు.

12న సంప్రదాయ క్రీడా పోటీలు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: 'సంక్రాంతి సంబరాల్లో' భాగంగా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సంప్రదాయ ఆటలపోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియం, శ్రీశ్రీనివాస క్రీడ సముదాయంలో పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తిగల క్రీడాభిమానులు, సామాన్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొనవచ్చని, వివరాలకు 70956 36012, 77801 24037లో సంప్రదించాలన్నారు.

ఆటల పోటీల వివరాలు

• స్కిప్పింగ్, తొక్కుడుబిల్ల (మహిళలు)
• ఏడు పెంకులాట, పతంగుల పోటీ (పురుషులు)
• టగ్ ఆఫ్ వార్, కర్రసాము (పురుషులు, మహిళలు)

దూసుకొచ్చి.. పైకెక్కి

ఈ కారును చూడండి.. త్రుటిలో ప్రమాదం తప్పింది. తిరుపతి-రేణిగుంట మార్గంలో భూగర్భ డ్రైనేజీ మరమ్మతు పనులు జరుగుతున్నాయి. సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో.. గురువారం రాత్రి ఓ కారు దూసుకొచ్చి ఇలా పైకి ఎక్కేసింది. శుక్రవారం అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకొన్నారు.

– న్యూస్‌టుడే, రేణిగుంట

కీ॥శే॥ కొండేపాటి సత్యనారాయణ చౌదరి గారు

మరణం:03-01-2026

ఉత్తరక్రియలు

మంచితనం, మానవత్వానికి
మారు పేరుగా నిలిచి,
అనురాగం, ఆప్యాయతలను మాకు పంచి,
అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ...
అందరి హృదయాలలో
సుస్థిరస్థానం సంపాదించుకున్న
మా ఇంటి దైవం
శ్రీ కొండేపాటి సత్యనారాయణ చౌదరి గారు
తేది 3-1-2026 శనివారం స్వర్గస్తులైనారు
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..
సోదరుడు **కొండేపాటి గంగాప్రసాద్**
కుమారుడు **కొండేపాటి రాజశేఖర్**

పెద్దకర్మ తేది: 11-1-2026 ఆదివారం ఉదయం 9.00గం॥లకు
సూళ్లూరుపేట, NH16, కీర్తి ఎన్‌క్లేవ్ ప్రక్కనగల
మా స్వగృహం నందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

(c) eenadu

శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర హోంమంత్రి

తిరుమల, తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీవారిని హోంమంత్రి అనిత శుక్రవారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు అతిథిగృహం వద్ద మంత్రికి తితిదే సూపరింటెండెంట్ భాస్కర్ నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి బస ఏర్పాట్లు చేశారు. వెంట ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో భాస్కర్ తదితరులున్నారు.

* తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారిని కూడా మంత్రి అనిత దర్శించుకున్నారు.

ఆలయం ఎదుట హోంమంత్రి అనిత, ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ తదితరులు

మెట్టులో చిరుత.. ఘాట్‌రోడ్డులో ఏనుగు

రోడ్డు సమీపంలో ఏనుగు

శ్రీవారి మెట్టు వద్ద వేచి ఉన్న భక్తులు

తిరుమల, చంద్రగిరి, న్యూస్‌టుడే: తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మొదటి ఘాట్ రోడ్డులోని ఏడో మైలు వద్ద ఏనుగు సచారంతో రాకపోకలకు కాసేపు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం సాయంత్రం ఏనుగుల ఆర్చికి సమీపంలో వెదురు బొంగులు తినేందుకు యత్నించగా అటుగా వెళ్తున్న వాహనచోదకులు గుర్తించి ఆగిపోయారు. వెంటనే తితిదే అటవీ, విజిలెన్స్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని అటవీ ప్రాంతంలోకి తరిమివేశారు. అనంతరం ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. శ్రీవారి మెట్టు మార్గంలోని 450వ మెట్టు వద్ద గురువారం సాయంత్రం చిరుతపులిని గుర్తించడంతో తితిదే సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం భక్తులను శ్రీవారి మెట్టు వద్ద నిలువరించారు. సిబ్బందితో భద్రత కల్పిస్తూ గుంపులుగా అనుమతించారు.

చిట్టి తల్లి పుట్టుకే పోరాటం

- మందిరం ఎదుట దొరికిన ఆడ శిశువు
- మదనపల్లెలో వెలుగు చూసిన దారుణం

● కళ్లు తెరిచిన చిన్నారికి కళ్లు మూసుకున్న లోకంలో పుట్టుకాయె

● ముక్కు పచ్చలారని దేహానికి వణికించే చలిగాలులే దిక్కాయె

● ఆడపిల్లగా పుట్టిన నేరానికి అమ్మపాలు ఎరుగక ఆకలాయె

● దిక్కులు చూసే పాపాయికి దిక్కే లేదని తెలియకపాయె

● అమాయకత్వం పూసిన నవ్వుకు అమానుషత్వం పరిచయమాయె

● పిడికిలి బిగించిన పసికందుకు చెడిపోయిన సమాజంలో పుట్టుకే పోరాటమాయె

● అప్పుడప్పుడే చీకట్లతోపాటు మంచు దుప్పట్లు వదిలి వెళ్తుంటే.. ఓ పార్థనా మందిరం నుంచి వస్తున్న రోదనలు ఆ గ్రామాన్ని నిద్రలేపాయి. వణుకుతూ వీధిలోకి వెళ్లిన గ్రామస్థులకు పాత దుస్తుల మధ్య పేగు కూడా సక్రమంగా కోయకుండా ఉన్న పసికందును చూసి కళ్లు చెమర్చాయి. మందిరం మెట్లపై గజగజ వణుకుతున్న శిశువును చూసి అక్కున చేర్చుకున్నారు. చుట్టుపక్కల ఎవరూ కనిపించకపోవడంతో ఆసుపత్రిలో చేర్చి ఆయువు నిలిపారు. ఈ అమానవీయ ఘటన మదనపల్లె మండలంలో చోటుచేసుకుంది. ● కొండామారిపల్లె పంచాయతీ బాలాజీనగర్‌లోని ఉదయం అయిదు గంటల ప్రాంతంలో చిన్నారి రోదనలు వినిపించడంతో గౌతమి అనే మహిళ పోలీసులకు సమాచారమిచ్చారు. గ్రామీణ ఠాణా సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీ కార్యకర్త గంగాదేవి ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిశువు పేగు కోసేందుకు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో మూడు గంటల పాటు చిన్నారిని పర్యవేక్షణలో ఉంచి వైద్యులు పరీక్షలు చేశారు. ఆరోగ్యంగా ఉందని నిర్ధారించి శిశుగృహ మేనేజర్ సుప్రియకు అప్పగించారు. ఈ ప్రాంతంలో కుక్కలు ఎక్కువని, ఇటీవల పురపాలిక సిబ్బంది తరలించకపోయి ఉంటే చిన్నారి పరిస్థితి ఏమయ్యేదోనని స్థానికులు ఆందోళన చెందారు. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ఎవరైనా కాన్పు అయ్యారా? అని వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది విచారణ చేపట్టారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి

\- న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు

బహిరంగ ప్రకటన

దీని ద్వారా తెలియజేయడమేమనగా, మా క్లయింట్, తిరుపతి జిల్లా, తడ మండలం, పెరియవట్టు (17.48 ఎకరాలు) మరియు రామాపురం (10.05 ఎకరాలు) గ్రామాలలో ఉన్న సంబంధిత సర్వే నంబర్లలోని మొత్తం 27.53 ఎకరాల భూములను, ఇకపై "షెడ్యూల్ ఆస్తి"గా పిలవబడే ఈ భూములను, దిగువ పేర్కొన్న ప్రస్తుత యజమానుల నుండి కొనుగోలు చేయడానికి ఉద్దేశించారు. యజమానుల పేర్ల తర్వాత బ్రాకెట్లలో సర్వే నంబర్లు మరియు ఎకరాలలో విస్తీర్ణం ఇవ్వబడ్డాయి, అవి: I. **పెరియవట్టు గ్రామం** - 1. శ్రీమతి రమ్య (95/1A1B3 – 1.42); 2. శ్రీ రమేష్ రాజా (95/1A1B1 – 0.88, 107/3E – 0.45, 108/2 – 1.00); 3. శ్రీ జయప్రకాష్ (107/1A3 – 0.12, 107/2 – 1.40, 107/3A – 1.33, 108/1A2 – 0.36, 108/1B2 – 0.61); 4. శ్రీమతి శ్రీదేవి (108/1A1 – 0.345); 5. శ్రీమతి రూప (107/1A – 0.32); 6. శ్రీ సాయికుమార్ పొన్నగంటి (107/1A2 – 0.32, 107/1B – 0.64), 7. శ్రీ నరేంద్ర రెడ్డి, శ్రీ ఉమాపతి రాజు, శ్రీ గోపాల్ రెడ్డి & శ్రీమతి జ్యోతి (107/3D – 1.40); 8. శ్రీ నరేంద్ర రెడ్డి & శ్రీ చంద్రశేఖర్ (107/3P1 – 0.70, 107/3P2 – 0.70); 9. శ్రీ పూడి వెంకటేశన్ (108/1 – 0.125); 10. శ్రీ సురేష్ & శ్రీ గోవిందసామి (108/1A – 0.72, 109/21B – 0.085); 11. శ్రీ ఏడురు మునుసామి చట్టపరమైన వారసులు అనగా శ్రీమతి శాంతమ్మ, శ్రీ ఏడురు దినేష్, శ్రీ ప్రభు, శ్రీ సిలంబరసన్ & శ్రీమతి అమల వీరన్ (109/9 – 0.13); 12. శ్రీ దురైకన్ను యొక్క చట్టపరమైన వారసులు, శ్రీమతి వాసంతి & శ్రీ సెల్వరాజ్, చట్టపరమైన శ్రీమతి మునిమ్మ వారసులు, శ్రీ అంగు రెడ్డి, శ్రీమతి కల్పన, శ్రీమతి సెల్వి & శ్రీ అశోక్ మరియు శ్రీ ఏడురు మునుసామి యొక్క చట్టపరమైన వారసులు అనగా శ్రీమతి శాంతమ్మ, శ్రీ ఏడురు దినేష్, శ్రీ ప్రభు, శ్రీ సిలంబరసన్ & శ్రీమతి అమల వీరన్ (109/10-0.14, 109/15- 0.25); 13. శ్రీ మేడిపాలయము అంగు రెడ్డి (109/12A – 0.975); 14. శ్రీమతి చనుమూరు శ్రీదేవి (109/12B - 0.365, 109/20B - 0.13, 109/23 - 0.13, 109/24 - 0.45); 15. శ్రీమతి ఏడురు చంద్రమ్మ (109/13 - 0.42); 16. శ్రీమతి ఏడురు లక్ష్మి (109/14 - 0.25); 17. శ్రీ శ్రీనివాసన్ (109/16 - 0.13, 109/19- 0.31); 18. శ్రీ గోపాల్ రెడ్డి & శ్రీ ఉమాపతి రాజు (109/17 - 0.15, 109/18B - 0.165, 109/21A – 0.085); 19. శ్రీ బాలాజీ (109/18A - 0.165); 20. శ్రీ జయకుమార్ (109/20A - 0.14, 109/22 - 0.17); II. **రామాపురం గ్రామం** - 1. శ్రీమతి రూప (120/4C1 – 0.10); 2. శ్రీ. శేఖర్ రెడ్డి (119/2A-0.245, 119/2B-0.245); 3. శ్రీ సురేష్ & శ్రీ గోవిందసామి (105/13 - 0.15); 4. శ్రీ చనుమూరు రమణయ్య (120/1 - 0.44, 120/2 - 0.41, 120/6 - 0.06); 5. శ్రీ జయప్రకాష్ (118/1 - 0.16, 118/4 - 0.10, 118/6 - 0.11, 118/7 - 0.34, 118/9 - 0.30); 6. శ్రీ శంకర్ (105/8B-0.11, 105/11 - 0.21); 7. శ్రీ రాధా చెట్టియార్ (105/10 – 0.19, 119/3 - 0.64); 8. శ్రీ పూడి దేవి (105/2 - 0.16, 105/3 -0.12, 105/4-0.10, 105/5-0.10, 105/6-0.16, 105/7-0.17, 105/8A-0.12); 9. శ్రీ కమ్మరిపాలెం రాఘవ రెడ్డి (120/4B - 0.215); 10. శ్రీమతి అంబక్కం అలుమేలమ్మ (105/1 - 0.34); 11. శ్రీ గోపాల్ రెడ్డి, శ్రీ ఉమాపతి రాజు, శ్రీ నరేంద్ర రెడ్డి & శ్రీమతి జి. జ్యోతి (120/ 5 - 0.25, 120/5A - 0.30); 12. శ్రీ చంద్రశేఖర్, శ్రీమతి కె జ్యోతి, శ్రీ నరేంద్ర రెడ్డి & శ్రీమతి జి జ్యోతి (120/3A - 0.23, 120/4C - 0.105); 13. శ్రీమతి కాంచన (105/15 - 0.37, 120/4D – 0.57); 14. శ్రీ మారి చెట్టి (105/9 - 0.21, 105/12 0.14); 15. శ్రీమతి శ్రీ దేవి (105/14 - 0.74, 118/2 - 0.10, 118/3 - 0.12, 118/5 - 0.21, 118/8 - 0.30, 118/10 - 0.31, 119/1 - 0.36) మరియు 16. శ్రీ గోపాల్ రెడ్డి & శ్రీ ఉమాపతి రాజు (120/3B - 0.20, 120/3B1 - 0.03, 120/4A - 0.21);

పైన పేర్కొన్న యజమానుల కాకుండా, షెడ్యూల్ ప్రాపర్టీపై ఏ విధమైన హక్కు/టైటిల్/ఆసక్తి కలిగిన ఏదైనా వ్యక్తి లేదా సంస్థలు (బ్యాంకులు/సొసైటీలు/ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ సహా), తనఖా/ఛార్జ్/క్లెయిమ్/ఎన్‌కంబ్రన్స్/డిమాండ్ సహా అమ్మకం, బదిలీ, అసైన్‌మెంట్, మార్పిడి, ఛార్జ్, ఎన్‌కంబ్రన్స్, అద్దె, ఉపఅద్దె, లీజు, ఉపలీజు, లైసెన్స్, తనఖా, వారసత్వం, షేర్, గిఫ్ట్, డివైజ్, లీన్, నిర్వహణ, బీక్వెస్ట్, ఈజ్‌మెంట్, ట్రస్ట్, ఒడంబడిక, స్వాధీనం, నిర్వహణ, ఎఫ్ఎస్ఐ వినియోగం, అభివృద్ధి హక్కులు, లేదా ఏ రకమైన ఇతర విధానాల ద్వారా అయినా, తమ క్లెయిమ్‌లను పూర్తి డాక్యుమెంటరీ సాక్ష్యం/రుజువుతో కలిపి, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 దినాల్లోగా దిగువ సంతకం చేసిన వారికి సమర్పించాలి, లేకపోతే, అటువంటి హక్కులు, ఏవైనా ఉంటే, వదులుకున్నట్లు/మినహాయించినట్లు పరిగణించబడుతుంది మరియు పైన పేర్కొన్న యజమానులు లేదా వారి వారసులు/అసైనీలు తప్ప మరే ఇతర వ్యక్తి(లు) లేదా సంస్థలకు షెడ్యూల్ ప్రాపర్టీలో/పై ఏ హక్కు/టైటిల్/క్లెయిమ్ మరియు/లేదా ఆసక్తి లేదని మరియు మా క్లయింట్ దానిని లావాదేవీ చేయడానికి స్వేచ్ఛగా ఉన్నారని భావించబడుతుంది.

మా క్లయింట్ల తరపున మరియు వారి కోసం

ఫాక్స్‌మండల్ & అసోసియేట్స్, సొలిసిటర్స్ & అడ్వొకేట్స్

ఎఫ్ఎమ్ హౌస్, నం. 302, అన్నా సలై, తేయనంపేట్, చెన్నై - 600 006

ఫోన్: 044-2436 1030 & 044-4305 1000, realestate.chennai@foxmandal.in

నిమ్మ రైతుకు కాస్త ఊరట

వెంకటగిరి గ్రామీణం(బాలాయపల్లి), న్యూస్‌టుడే: నిమ్మ ధరలు కాస్త పెరగడం రైతులకు ఊరటనిస్తోంది. కొన్ని నెలలుగా కాయలు తెంచే కూలీలు, తరలించడానికి బాడుగలు, గోనె సంచుల ఖర్చులకూ చాలీచాలని రీతిలో ఉన్న ఈ ధరల్లో కిలోకు రూ.10కి పైగా పెరిగింది. గూడూరు, బాలాయపల్లి మండలం జయంపు మార్కెట్లలో రెండు రోజులుగా కిలో రూ.25-29 దాకా పలికాయి. ఇటీవల కిలో రూ.10-15కు పరిమితమైన దృష్ట్యా ప్రస్తుత ధరలతో కొంత మేలు చేకూరుతోంది.

ఇదే కారణం : మార్కెట్లకు గతంతో పోల్చితే సగం సరుకు కూడా రావడం లేదు. తోటల్లో కోత పరిమాణంలోని కాయల్లేవు. అందుకే ఈ మార్పు చోటుచేసుకుందని వ్యాపారులు, రైతులు చెబుతున్నారు. పచ్చ కాయలు కిలో రూ.25 దాటుతున్నాయి. రంగు(పండ్లు) కాయలు రూ.20 దాకా పలుకుతున్నాయి. స్థానిక మార్కెట్ల నుంచి ఒడిశా, బిహార్, కేరళ, కోయంబత్తూరు, చెన్నై, బెంగళూరుకు తరలించి విక్రయాలు చేస్తున్నారు. గూడూరు నుంచి కొందరు గుజరాత్, ముంబయి నగరాల్లోని కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునే వ్యాపారులకు తరలిస్తున్నారు. దిల్లీ, లఖ్‌నవూ ప్రాంతాల్లో చలితీవ్రత దృష్ట్యా అక్కడి అవసరాలకు బీజాపూర్ సరుకు సరిపోతుందని చెబుతున్నారు. నెలాఖరు నుంచి ఇంకొంత పెరగవచ్చని భావిస్తున్నారు. ● తోటలు ఎక్కువ ఉండే బాలాయపల్లి, డక్కిలి, వెంకటగిరి, సైదాపురం, రాపూరుతో పాటు గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల పలు మండలాల్లోనూ పూత, పిందె అంతంతమాత్రంగానే ఉంది. ఫలితంగా ధరలకు సీజన్‌గా భావించే వేసవిలో దిల్లీతో పాటు ఉత్తరాది అవసరాల మేర ఆశించిన రేట్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఏదేమైనా మూడు నెలలుగా గిట్టుబాటు లేని నిమ్మకు తాజా ధరలు గుడ్డిలో మెల్ల చందమే.

శ్రీసిటీలో హెల్తియం మెడిటెక్ పరిశ్రమ విస్తరణ

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: ప్రముఖ వైద్యపరికరాల తయారీ సంస్థ హెల్తియం మెడిటెక్ శ్రీసిటీలో తన తయారీ యూనిట్‌ను విస్తరించింది. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి, హెల్తియం సీఈవో అనీష్ బఫ్నా, ఇతర ప్రముఖుల సమక్షంలో నూతన యూనిట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనీష్ బఫ్నా మాట్లాడుతూ నాణ్యమైన వైద్య పరికరాల తయారీ ద్వారా దిగుమతులను తగ్గించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా రోగులకు అత్యాధునిక సాంకేతికత ఉత్పత్తులను అందించగలుగుతామన్నారు. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ, వైద్య పరికరాల తయారీరంగంలో ఇదో మైలురాయిగా నిలిచిందన్నారు. 2012లో శ్రీసిటీలో స్థాపించి శస్త్రచికిత్స స్యూటర్లు, గాయాల మూసివేత పరికరాలు, మెష్‌లను తయారుచేస్తున్న ఈ కంపెనీ విస్తరణతో నెలకు 1.3 లక్షల డజన్ల నుంచి 2.8లక్షల డజన్లకు పెరగనుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇక్కడ ఉత్పత్తులు దేశంతోపాటు యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా సహా 90 పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు.

విస్తరణ యూనిట్‌ను ప్రారంభిస్తున్న యాజమాన్య ప్రతినిధులు

నారావారిపల్లెలో ఏర్పాట్ల పరిశీలన

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగ్రామం నారావారిపల్లెకు రానుండడంతో జిల్లా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం పరిశీలించారు. స్వర్ణ నారావారిపల్లెలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్న నిర్మాణాలు పరిశీలించి సూచనలు చేశారు. ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ శివరామ సుబ్బయ్య, నాయకులు అబ్బూరి కోదండ, శ్రీధర్‌నాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, ఏఎంసీ ఛైర్మన్ గౌస్‌బాషా పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ భవనం పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాని

విద్యానికేతన్‌లో క్రీడా సందడి

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మోహన్‌బాబు యూనివర్సిటీ అనుబంధ పాఠశాల శ్రీవిద్యానికేతన్‌లో 33వ వార్షిక క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఛాన్సలర్ మంచు మోహన్ బాబు, ప్రో.ఛాన్సలర్ మంచువిష్ణుతో పాటు ముఖ్యఅతిథిగా గోవా రవాణాశాఖ మంత్రి మావిన్ గాలిన్హో హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు కర్ర సాము, అంబ్రెల్లా డ్రిల్ వంటి వినూత్న క్రీడలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. మంచు మోహన్‌బాబు సినీ రంగంలో స్వర్ణ జయంతి సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రత్యేక నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. వైస్ ఛాన్సలర్ నాగరాజ రామారావు, రిజిస్ట్రార్ డా.కె.సారథి పాల్గొన్నారు.

క్రీడాజ్యోతి వెలిగిస్తున్న మంచు మోహన్‌బాబు, మంచు విష్ణు తదితరులు

ఆవిష్కరణలకు ఎంఎస్ఎంఈలే పునాది

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: దేశ ఆర్థికాభివృద్ధి, నూతన ఆవిష్కరణలకు ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు బలమైన పునాదిగా నిలుస్తున్నాయని విశాఖపట్నం శాస్త్రవేత్త భవ్య మంజీర పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ, నేషనల్ రీసెర్చ్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్, శ్రీపద్మావతి మహిళా వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఎంఎస్ఎంఈ/స్టార్టప్‌లను టెక్నాలజీ ఆవిష్కరణ ద్వారా బలోపేతం చేయడం: ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్(ఐపీఆర్), టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ మరియు కమర్షలైజేషన్ అంశంపై శుక్రవారం కార్యశాలనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ప్రారంభమయ్యే చిన్న పరిశ్రమల నమూనాలు, స్థానిక వనరులు, నైపుణ్యాలను వినియోగించుకుంటూ వేగంగా ఎదిగే సామర్థ్యం కలిగి ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆంగ్రూ పోషణ ఇంక్యుబేటర్ సీఈవో మోహన్, తిరుపతి ఎంఎస్ఎంఈ స్టార్టప్‌ల ఫోరం ఛైర్మన్ రామిరెడ్డి మాట్లాడారు. మహిళా వర్సిటీ టీబీఐ సీఈవో సూర్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్యశాలలో పాల్గొన్న అతిథులు

బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగావకాశాలు మెండు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రూప తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ కెరీర్ కౌన్సెలింగ్ సెల్, ప్లేస్‌మెంట్ సెల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహిళా వర్సిటీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వర్సిటీ విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ స్వాతి, వర్సిటీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిషోరి తదితరులు పాల్గొన్నారు.

అగ్గిపుల్ల.. ప్రాణం తీసింది

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యసనమే ఓ వృద్ధుడి ప్రాణం తీసిన ఘటన మండలంలోని కందులవారిపల్లిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కేశవులురెడ్డి(75) అనారోగ్యంతో కొద్దిరోజులుగా మంచానికే పరిమితమయ్యాడు. రాత్రి బీడీ అంటించుకున్నాక విసిరేసిన అగ్గిపుల్ల దుప్పటిపై పడింది. చలికాలం కావడంతో రెండుమూడు దుప్పట్లు కప్పుకొని ఉండడం... మంచం ప్లాస్టిక్ దారాలతో అల్లినది కావడంతో అగ్గి త్వరగా అంటుకొని వృద్ధుడి శరీరం కొంత భాగం కాలిపోయింది. అతని కేకలతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు చికిత్స కోసం రుయాకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందారు.

కేశవులురెడ్డి (పాతచిత్రం)

రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులు, యూనియన్ నాయకులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులను శుక్రవారం నగరంలోని ఇంజినీర్ల భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా సాంబశివమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామమూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా బీవీ రవీంద్ర, కోశాధికారిగా ప్రసాద్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పి.సుగుణాకరరావు తెలిపారు.

రేపటి నుంచి సంక్రాంతి సంబరాలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ఆదివారం నుంచి ఈనెల 16 వరకు సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు ఏవోలు సుధాకర్, ఖాదర్‌వల్లీ తెలిపారు. శుక్రవారం సంబరాల ప్రచార కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజీ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

EENADU eClassifieds

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191

PROFESSIONAL SERVICES

ASTROLOGY

SRI AGASTHIYA SIVA NAADI JYOTISH ALAYAM

శ్రీ అగస్త్య మహర్షి జ్ఞానిక పురాతన తాళపత్ర గ్రంథము ద్వారా మీ భవిష్యత్తు ఫలితాలు, మంచిచెడులు, అన్ని సమస్యలకు పరిష్కారాలు సూచించబడును.

114, Kolimi Street, Near Durgamma Temple,Greamspet, Chittoor. Cell : 9885452610.

REAL ESTATE

GENERAL

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

HOUSE FOR SALE

GENERAL

Material Chennai - Gummidipoondi Highway on Road, Ind. House 1BHK @ 25L, 2BHK @ 29L, Opposite Railway Station, Loan 90%. Ct: 9361799693/ 9500161915.

PLOT FOR SALE

GENERAL

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

తిరుపతి మెగాసిటీలో నేషనల్ హైవేకి దగ్గర తక్కువ బడ్జెట్‌కే TUDA అప్రూవల్ ప్లాట్స్ అందుబాటులో కలవు Cont: 8247045857, 9494392069.

తిరుపతి టౌన్‌లో 80 అడుగుల రేణిగుంట మెయిన్ రోడ్డుకు 40 అంకణాలు గల మంచి కమర్షియల్ (కార్నర్) స్థలం అమ్మబడును. బ్రోకర్లు వద్దు నేరుగా ఓనర్‌నే సంప్రదించండి: 9000899811.

LEASE/ RENT

GENERAL

కమర్షియల్ ల్యాండ్ హార్స్లీ హిల్స్ దగ్గర హైవే రోడ్డుకి స్కూలుకు, కాలేజీలకు, హాస్పిటల్స్, హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌కు Lease/ Rentకు ఇవ్వబడును.93032 96785.

TO LET

Scientific Warehouses with FCI specification of 13500 Sq.ft Each 2 ware houses totaling 27000 Sq.ft are redily Available for Accupation for Rent at adjacent National highway Near to the International Airport at Renigunta. PCR Ware Housing Ltd #3-147 Guravarajupalli Tirupati-Srikalahasti Road Renigunta - 517520, Tirupati Dist, A.P ✆98490 46567/ 98499 82900. Email: pcrayulu@gmail.com & pcrwhltd@gmail.com, web: www.pcrwarehousingltd.com

తిరుచానూరు వసుంధర నగర్‌లో Individual డూప్లెక్స్ 2BHK కార్ పార్కింగ్ ఇల్లు బాడుగకు ఇవ్వబడును. (ఆదిత్య అపార్ట్‌మెంట్ ఎదురుగా). 93808 45445.

JOBS

Tele Callers Female Qua: Any Degree & Basic system knowledge. N Sreenatha Reddy Recovery Agency, Bairagapattida, TPT ✆ 9032801545

REQUIRE FEMALE Admission Counsellors for Nakshatra Overseas Sal: 12K to 16K + Air Bypass Road, Tirupati. ✆ 90032 57293.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE

WALK-IN INTERVIEW

SALES OFFICER

Experience: 0-3 Years

Qualification: 12th or Any Degree

Age: upto 27 years

Salary: Upto 2.7 LPA

Incentive: Best in the Industry

Location: Chittoor

Flat No : 10-196, 2nd Floor, Krishna Complex, UCO Bank Up Stairs, Chittoor, Andhra Pradesh - 517001

Gurunadha 9000688690

Location: Tirupathi

#19-12-10, 2nd Floor, Near Bairagipatteda Arch, Bairagipatteda, Tirupathi - 517501.

Chiranjeevi 9789816476

Walk in on: 10th, January 2026 between 10am-5pm

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

పడవ ప్రయాణం.. అరచేతిలో ప్రాణం

వీళ్లంతా ఇరకం దీవి విద్యార్థులు. బడికెళ్లాలంటే నిత్యం అర కి.మీ నడక.. ఏడు కి.మీలు పడవ ప్రయాణం సాగించాలి. దీవిలోని పాళెంతోపు కుప్పంలో ఉపాధ్యాయుల్లేక పాఠశాల మూత పడింది. దాంతో విద్యార్థులు దీవి నుంచి నిత్యం బీవీపాళెం రేవుకు పడవలో చేరుకుని, అక్కడి నుంచి స్థానికంగా ఉండే పాఠశాలకు నడిచి వెళ్తున్నారు. వర్షమొస్తే తడిసి ముద్దవ్వాల్సిందే. లైఫ్ జాకెట్లు లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. విద్యార్థుల భద్రత గాలిలో దీపంలా మారినా అధికారులు పట్టించుకున్న దాఖలాల్లేవు. వీరే కాదు .. మరో 50 మంది విద్యార్థులు తమిళనాడు పరిధిలోని సున్నాంబుగోళంలో ఉన్న తమిళ పాఠశాలకు వెళ్తున్నారు. వీరికీ లైఫ్ జాకెట్లు లేవు. **-న్యూస్‌టుడే, తడ**

అల వైకుంఠ దారిలో..!

❖ ప్రశాంతంగా ముగిసిన శ్రీవారి ద్వార దర్శనాలు ❖ 7.83 లక్షల మందికి భాగ్యం

తిరుమల, న్యూస్‌టుడే: ఈ ఏడాది శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రశాంతంగా పూర్తికావడంతో భక్తజనం, తితిదే ఊపిరి పీల్చుకున్నాయి. ఈ పది రోజుల్లోనే అత్యధికంగా 7.83 లక్షల మందికి దర్శనాలు కల్పించినట్లు తితిదే వెల్లడించింది. గత ఏడాది తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు దుర్మరణం పాలవడంతో తీవ్ర విమర్శలు మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో తితిదే అధికారులు ఈసారి పక్కా చర్యలు చేపట్టారు. డిసెంబర్ 30 నుంచి ఈనెల 8వ తేదీ వరకు ద్వార దర్శనాలకు ప్రణాళికలు సిద్ధం చేసి సఫలీకృతం అయ్యారు. మొదటి మూడు రోజులకు మొదటిసారి ఈ-డిప్ విధానంలో టోకెన్లు జారీచేసి దేశ వ్యాప్తంగా ఉన్న భక్తులకు అరుదైన అవకాశం కల్పించారు. మిగిలిన ఏడు రోజులు నేరుగా తిరుమలకు వచ్చిన భక్తులకు సర్వ దర్శనం కల్పించడంతో ఎక్కడా అవాంతరాలు లేకుండా దర్శనాలు పూర్తయ్యాయి.

స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

77% భక్తులు వేళకే రాక

ఈ పర్యాయం శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల కోసం తితిదే నూతనంగా తీసుకువచ్చిన విధానంపై భక్తులకు విస్తృతంగా ప్రచారం కల్పించారు. తిరుమల, తిరుపతితో పాటు, తమిళనాడు, కర్ణాటక ఆర్టీసీలను సమన్వయం చేసుకుని ఐదు భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు చేశారు. రేడియో బ్రాడ్ కాస్టింగ్, మీడియా, సోషల్ మీడియాలో నూతన విధానంపై అవగాహన కల్పించడంతో భక్తులు తితిదే ప్రణాళికను అర్థం చేసుకున్నారు. దీంతో మొదటిసారి టోకెన్లు కలిగిన భక్తులు 77 శాతం మంది వారికి కేటాయించిన సమయానికే దర్శనానికి రావడం గమనార్హం.

వరుసగా నాలుగు వైకుంఠ ద్వార దర్శనాల వివరాలు ఇలా..

పది రోజుల దర్శనాలు	2023 జనవరి	2023 డిసెంబర్	2025 జనవరి	2025 డిసెంబర్
దర్శించుకున్న భక్తులు	6,09,283	6,47,452	6,83,304	7,83,411
హుండీ కానుకలు (రూ.కోట్లలో)	39.40	40.18	34.43	40.43
లడ్డూల విక్రయం (లక్షల్లో)	34.60	35.60	34.05	43.94
అన్నప్రసాదాల పంపిణీ (లక్షల్లో)	13.71	16.95	23.74	33.03
తలనీలాలు సమర్పించిన భక్తులు (లక్షల్లో)	1.76	2.13	1.83	2.24

సర్వ దర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 లోని 22 కంపార్ట్‌మెంట్లలో వేచిఉన్నారు. వీరికి 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 73,580 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.57 కోట్ల హుండీ కానుకలు లభించాయి. గదుల కోసం రద్దీ కొనసాగుతోంది.

16 వేల టోకెన్లు జారీ : తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు సర్వదర్శన టోకెన్లు శుక్రవారం 16 వేలు జారీ చేశారు. వీరికి శనివారం వేకువ జామున మూడు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు. గురువారం ఉదయం 9 గంటలకు సర్వ దర్శన టోకెన్ల జారీని ప్రారంభించారు. భక్తుల రద్దీ లేకపోవడంతో టోకెన్లు రాత్రి వరకు అందుబాటులో ఉన్నాయి.

రోగుల వాహనం సిద్ధం

స్విమ్స్ - శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రికి వచ్చే భక్తులకు బ్యాటరీ వాహనం సిద్ధమైంది. రోగులు, వారి సహాయకులను తీసుకెళ్లడానికి సమకూర్చిన బ్యాటరీ వాహనం మరమ్మతులకు గురికావడంతో పక్కన పెట్టారు. ఈనెల 6వ తేదీన 'ఈనాడు'లో 'కదిలించే చికిత్స లేదా' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి మరమ్మతు చేయించారు.. రోగులు, వారి సహాయకులకు అందుబాటులో ఉంచారు. **-ఈనాడు, తిరుపతి**

తిరుమల దర్శనాల పేరిట మోసం

పటమట, న్యూస్‌టుడే: తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చేయిస్తామంటూ అమాయకులను నమ్మించి, వేలాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన ఘటన తాజాగా విజయవాడలో వెలుగులోకి వచ్చింది. రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ పేరు చెబుతూ తిరుమల దర్శనం చేయిస్తానంటూ శివాజీ జోషి అనే వ్యక్తి కొంతమందిని నమ్మబలికాడు. విడతల వారీగా ఆన్‌లైన్‌లో రూ.40 వేల వరకు బదిలీ చేశారు. అనంతరం అతను ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. మోసపోయిన బాధితులు విషయాన్ని కనకమేడల దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

93 శాతం భక్తుల్లో సంతృప్తి

తిరుమల, న్యూస్‌టుడే: గత డిసెంబర్ 30 నుంచి ఈనెల 8వ తేదీ వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు తితిదే చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. స్థానిక అన్నమయ్య భవనంలో వైకుంఠ ద్వార దర్శనాల విజయవంతంపై తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఛైర్మన్ మాట్లాడుతూ.. 'స్వామివారి దర్శనానికి విచ్చేసి భక్తులందరూ తితిదే కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షించాం. గతంలో ఎన్నడూ లేనివిధంగా టోకెన్‌లేని భక్తులకు కూడా వేగంగా దర్శనం కల్పించాం. వైకుంఠ ద్వార దర్శనాలపై 93 శాతం మందిపైగా భక్తులు సంతృప్తి వ్యక్తం చేశార'న్నారు. శ్రీవారి ఆలయంతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న తితిదే అనుబంధ ఆలయాల్లోనూ గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ముందస్తు ప్రణాళికకు అనుగుణంగా తితిదేతో పాటు వివిధ విభాగాల మధ్య సమన్వయం చేసుకోవడంతో ఎక్కువ మంది భక్తులకు దర్శనం కల్పించగలిగామని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి పేర్కొన్నారు. తితిదే బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, చిత్రంలో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి

ఉద్యోగోన్నతుల వివాదంపై కలెక్టర్ ఆరా

ఈనాడు కథనాలకు స్పందన

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ శాఖలో ఇష్టానుసారంగా చేసిన ఉద్యోగోన్నతులపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆరా తీశారు. 'డామిట్.. కథ అడ్డం తిరిగింది.? ఇష్టానుసారంగా ఉద్యోగోన్నతులు.. ఆపై నిలిపేస్తూ ఉత్తర్వులు' శీర్షికన ఈనాడు'లో శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీనిపై కలెక్టర్ స్పందించారు. ఆయన ఆదేశాలతో జిల్లా వ్యవసాయ శాఖలో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి 16 మంది గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ విస్తరణాధికారు(ఏఈవో)లుగా ఉద్యోగోన్నతులు, నియామకాలు.. ఆపై ఉద్యోగోన్నతుల రద్దు ఉత్తర్వుల వివరాలను.. కలెక్టర్‌కు.. వ్యవసాయశాఖ జిల్లా అధికారి మురళి సమర్పించారు. ఉద్యోగోన్నతులకు అనుమతులు ఉన్నాయా..? ఎలా ఇచ్చారు..? ఎందుకు రద్దు చేశారు.. తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ ప్రక్రియలో కలెక్టర్ ఏ నిర్ణయం తీసుకోనున్నారనే అంశంపై వ్యవసాయశాఖలో ఉత్కంఠ నెలకొంది.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

భట్రాజు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు భట్రాజు కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', భట్రాజు కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

గిరిప్రదక్షిణకు ఏర్పాట్లు పూర్తి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కైలాసగిరి ప్రదక్షిణోత్సవాన్ని పురస్కరించుకుని రోడ్డు నిర్వహణ పనులు ముమ్మరం చేశారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పూర్తి చేశారు. వేయిలింగాల కోన నుంచి తుపాన్‌నగర్ వరకు ఉన్న మట్టిరోడ్డు స్థానంలో రూ.9.8 కోట్లు వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని దాదాపు పూర్తి చేశారు. సుమారు 23 కిలోమీటర్లు పొడవు ఉన్న ప్రదక్షిణ మార్గంలోని రోడ్డుకు ఇరువైపులా మట్టిరోడ్డుపై ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి భక్తులు నడిచేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు. గతేడాది దాదాపు 7 వేలు నుంచి 10 వేల మంది భక్తులు ఈ విశేషోత్సవంలో పాల్గొన్నారు. ఈ దఫా మరింతగా పెరిగే అవకాశముందని ఆలయ అధికారులు భావిస్తున్నారు. ముక్కంటి ఆలయం తరఫున కనుమ పండుగ సందర్భంగా ఈ నెల 16వ తేదీన ఈ విశేషోత్సవాన్ని నిర్వహించనున్నారు.

ఆహ్వానోత్సవంగా.. ప్రసిద్ధి..: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని కైలాసగిరుల్లోని దేవతలు, రుషులు, సిద్ధులు, యోగులను ఆహ్వానిస్తూ కనుమ పండుగ రోజున (16వ తేదీన) విశేషోత్సవాన్ని నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో కల్యాణోత్సవం అనంతరం(ఫిబ్రవరి 19న) మరుసటి రోజున ఆహ్వానించిన వాళ్లందరికీ వీడ్కోలు పలికే విధంగా ఉత్సవాన్ని జరపనున్నారు. సాక్షాత్తు దేవతామూర్తులు కదలి వెళ్లే విశేష ఉత్సవానికి ఏటా భక్తజన ఆదరణ పెరుగుతుండటం విశేషం.

కైలాసగిరి ప్రదక్షిణోత్సవానికి సిద్ధమైన మార్గం

క్యాంపు కోర్టులో పలువురికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: తిరుమల క్యాంపు కోర్టులో పలువురు నిందితులకు రూ.35,500 జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి పల్లపోలు కోటేశ్వరరావు శుక్రవారం తీర్పు వెలువరించారు. తిరుమల ట్రాఫిక్ ఒకటో, రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ అంతరాయం కేసులో పలువురుపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారణ సమయంలో నిందితులు నేరం అంగీకరించారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన బీఏ పబ్లిక్ పాలసీ అండ్ ఆంత్రోపాలజీ కోర్సుకు సంబంధించిన మూడో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని పరీక్షల విభాగం అధికారులు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన వివిధ కళాశాలల విద్యార్థులు

క్రీడా పోరు.. వైద్య విద్యార్థుల హుషారు

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గరివిడి పశువైద్య కళాశాలలో జరుగుతున్న అంతర పశువైద్య కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటీలు చివరి అంకానికి చేరుకున్నాయి. శుక్రవారం పలు పోటీలు జరిగాయి. బాలికల బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్స్‌లో గన్నవరం జట్టుపై గరివిడి విజయం సాధించింది. బాలురలో గరివిడిపై తిరుపతి విజేతగా నిలిచింది. క్విజ్‌లో తిరుపతి సత్తాచాటింది. అథ్లెటిక్స్‌లో విజేతలను ప్రకటించి, బహుమతులు అందజేశారు.

● **అథ్లెటిక్స్ విజేతలు వీరే: బాలుర విభాగంలో:** 1500 మీటర్ల పరుగులో ఆనంద్ శేఖర్ (తిరుపతి), 5 వేల మీటర్ల పరుగులో ఆనందశేఖర్ (తిరుపతి), ఎస్.గోపీకృష్ణ (తిరుపతి).. లాంగ్‌జంప్‌లో ఎన్.విజయ (తిరుపతి), షాట్‌పుట్‌లో ఎన్.విజయ(తిరుపతి), ఆర్.ఎస్.జ్ఞానేశ్వర్ (తిరుపతి).. డిస్కస్‌త్రోలో హెచ్‌జీ శ్రీధన్ (తిరుపతి), జావెలిన్‌త్రోలో టి.చైతన్య (తిరుపతి), ఎం.రామకృష్ణ (తిరుపతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.

● **బాలికల విభాగంలో:** 1500 మీటర్ల పరుగులో ఎస్.సాయి (తిరుపతి), టి.ఆర్.స్పందన (తిరుపతి), 5 వేల మీటర్ల పరుగులో స్పందన (తిరుపతి).. లాంగ్ జంప్‌లో జి.అంజలి (తిరుపతి), షాట్‌పుట్‌లో జి.దివ్య (తిరుపతి).. డిస్కస్ త్రోలో జి.దివ్య (తిరుపతి), జావెలిన్‌త్రోలో తిరుపతి విద్యార్థులు జి.సాయిరేఖ, జి.అంజలి, ఎం.కావ్యశ్రీ (గరివిడి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

కేసులు ఎత్తివేయాలంటూ ధర్నా

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: యువత, విద్యార్థులపై పెడుతున్న అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ అఖిలపక్ష విద్యార్థి, యువజన విభాగాల నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం వైకాపా విద్యార్థి విభాగం, జాతీయ న్యాయ విద్యార్థి సంఘం (ఎన్ఎల్ఎస్ఏ), ఏఐఎస్ఎఫ్ తదితర విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాకు మద్దతుగా వైకాపా యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన అభినయరెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితో పాటు వైకాపా రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు తరలివచ్చారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని పోలీసులు చెప్పినా వినకపోవడంతో.. వారిని పోలీసులు పక్కకు తీసుకెళ్లే ప్రయత్నంలో స్వల్ప తోపులాట, తొక్కిసలాట చోటుచేసుకుంది. అనంతరం వారు ఆర్డీవో రామమోహన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

రోడ్డుపై బైఠాయించిన వైకాపా నాయకులు, కార్యకర్తలు

'మద్యం సీసాల సీసీ ఫుటేజీ చూపించాలి'

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తిరుమలలో ఖాళీ మద్యం సీసాలకు సంబంధించిన వ్యవహారంలో దమ్ముంటే సీసీ ఫుటేజీ మొత్తం చూపించాలంటూ తితిదే ఛైర్మన్ బి.ఆర్.నాయుడుకు తితిదే మాజీ ఛైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి సవాలు విసిరారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు. నాలుగో తేదీన వైకాపా కార్యకర్త కోటి ఖాళీ మద్యం సీసాలను వీడియో తీసింది వాస్తవమేనని, అయితే వాటిని అతడే పెట్టాడని తప్పుడు ప్రచారం చేశారని, దీనివెనుక వైకాపా ఉందని తప్పుడు కేసులు నమోదు చేసి దుర్మార్గంగా వ్యవహరించారని ఆరోపించారు.

అన్వేష.. నింగి దిశ

❖ ఇస్రో ఖాతాలో మరో వాణిజ్య ఉపగ్రహం

❖ 12న పీఎస్ఎల్‌వీ-సీ62 ప్రయోగం.. సర్వం సిద్ధం

ఈనాడు డిజిటల్, తిరుపతి -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట (పట్టణం): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) 2026లో తొలి ప్రయోగానికి సర్వం సిద్ధం చేసింది. దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్-ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు శాస్త్రవేత్తలు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ నెల 12న ఉదయం 10.17 గంటలకు పీఎస్ఎల్‌వీ-సీ62 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.

పీఎస్ఎల్‌వీ-సీ61 వైఫల్యం తర్వాత ఇదే..

న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎస్ఐఎల్) చేపట్టిన 9వ పూర్తిస్థాయి వాణిజ్య మిషన్ ఇది. పీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 64వ ప్రయోగం కాగా, రెండు స్ట్రాప్-ఆన్ మోటార్లు కలిగిన డీఎల్ వేరియంట్‌లో ఇది 5వ మిషన్ కావడం విశేషం. గత ఏడాది మేలో జరిగిన పీఎస్ఎల్‌వీ-సీ61 వైఫల్యం తర్వాత జరుగుతున్న ప్రయోగం కావడంతో ఇస్రో దీనిని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

ప్రయోగానికి సిద్ధంగా పీఎస్ఎల్‌వీ-సీ62 రాకెట్

రాకెట్ సాంకేతిక వివరాలు

ఎత్తు: 44.4 మీటర్లు **బరువు:** 260 టన్నులు
దశలు: ఘన, ద్రవ ఇంధనాలతో కూడిన 4 దశలు.
వేరియంట్: రెండు స్ట్రాప్-ఆన్ మోటార్లు కలిగిన పీఎస్ఎల్‌వీ-డీఎల్ రకం.

మిషన్ ముఖ్యాంశాలు ఇవే..

❖ ఈ ప్రయోగం ద్వారా మొత్తం 16 పేలోడ్లను అంతరిక్షంలోకి పంపనున్నారు.

❖ ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహం ఈఓఎస్-ఎన్1. రక్షణ, పరిశోధన, అభివృద్ధి సంస్థ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, సరిహద్దుల్లో నిఘాకు, వ్యవసాయం, విపత్తుల నిర్వహణకు ఉపయోగపడనుంది.

❖ ప్రధాన ఉపగ్రహంతో పాటు భారత్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన 15 చిన్న ఉపగ్రహాలు కూడా నింగిలోకి వెళ్లనున్నాయి.

వినూత్నంగా 'కిడ్' రీ-ఎంట్రీ

ఈ మిషన్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం 'కిడ్' ప్రయోగం. ఉపగ్రహాలను కక్ష్యలోకి వదిలిన తర్వాత, రాకెట్ నాలుగో దశ(పీఎస్ 4)ను తిరిగి మండించి భూమి వైపు మళ్లిస్తారు. అప్పుడు స్పెయిన్‌కు చెందిన 'కిడ్' క్యాప్సూల్ రాకెట్ నుంచి విడిపోయి, భూ వాతావరణంలోకి ప్రవేశించి, దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో పడేలా ప్లాన్ చేశారు. భవిష్యత్తులో పునర్ వినియోగ రాకెట్ల తయారీకి ఈ ప్రయోగం కీలకం కానుంది.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

నామినేషన్ దాఖలు చేస్తున్న న్యాయవాది గల్లా సుదర్శనరావు

నామినేషన్ దాఖలు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: ఫిబ్రవరి 13న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు తిరుపతి న్యాయవాదుల సంఘం నుంచి సీనియర్ న్యాయవాది గల్లా సుదర్శనరావు, తిరుపతి న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు తమిదలపాటి దినకర్ వేర్వేరుగా శుక్రవారం హైకోర్టు ప్రాంగణంలో నామినేషన్లు దాఖలు చేశారు. న్యాయవాదుల సమస్యలపై పోరాడనున్నట్లు వారు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ గంగాధర్‌రెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: సమస్య : వేదాంతపురం అగ్రహారం పంచాయతీలోని జాతీయ రహదారి నుంచి చెంచులక్ష్మి కాలనీ వచ్చే దారిలో పగటి పూట వీధి దీపాలు వెలుగుతున్నాయి. పంచాయతీకి విద్యుత్తు ఛార్జీల పెరిగే అవకాశం ఉంది. **-గుణశేఖర్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. **- విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి**

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు నాశనం

మాట్లాడుతున్న సంచాలకులు డాక్టర్ ఆర్‌వీ కుమార్

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని స్విమ్స్ సంచాలకులు డా.ఆర్‌వీ కుమార్, డీఎస్పీ శ్యామ్‌సుందర్ హెచ్చరించారు. శుక్రవారం స్విమ్స్ యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ర్యాగింగ్‌కు గురైతే యాజమాన్యానికి ఎలా తెలియజేయాలి.. విద్యార్థులకు ఎలాంటి సహకారం అందజేస్తామనే విషయాలను తెలిపారు. సీఐ తమీమ్ అహ్మద్, సైకాలజిస్టు డాక్టర్ ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ అపర్ణ బిట్ల తదితరులు పాల్గొన్నారు.

డీఐఈవో రాజశేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపక బృందం

ఘనంగా ప్రభుత్వ కళాశాలల వార్షికోత్సవాలు

చంద్రగిరి, పాకాల, న్యూస్‌టుడే: చారిత్రక ప్రాధాన్యత కలిగిన చంద్రగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పేరు ప్రఖ్యాతలతో పాటు పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఘన కీర్తి ఉందని ఇన్‌ఛార్జి డీఐఈవో రాజశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో శుక్రవారం 44వ వార్షికోత్సవం వేడుకలు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమణ అధ్యక్షతన నిర్వహించారు. 30 మంది విద్యార్థినులకు రూ.3 వేల వంతున నగదు, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ● ప్రభుత్వ బాలుర కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీప్రకాష్ అధ్యక్షతన కళాశాల వార్షికోత్సవాలు నిర్వహించారు. పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని ప్రిన్సిపల్ రెడ్డిరామరాజు అధ్యక్షతన నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీరమేష్‌కుమార్, బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

గంగ లీకేజీలు పట్టవా..?

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: నగరవాసుల గొంతులు తడపాల్సిన తెలుగుగంగ నీరు అనేక రకాలుగా వృథా అవుతోంది. రోజులు, నెలలుగా కాదు ఏళ్లుగా పైపులైన్ల నుంచి నీరు వృథాగా పోతోంది. ఎన్నిసార్లు మరమ్మతులు చేస్తున్నా పదేపదే లీకేజీలు ఏర్పడుతున్నాయి. కొన్నింటిని అధికారులు గుర్తించి మరమ్మతులు చేస్తుంటే, మరి కొన్నింటిని అలానే వదలి పెట్టేస్తున్నారు. అలా తాత్సారం చేసిన లీకేజీల ద్వారా రోజూ కొన్ని వందల లీటర్ల నీరు వృథా అవుతోంది.

తెలుగు గంగ ఫిల్టర్ హౌస్ ఎదుటే వృథా

సమస్యలు ఇక్కడే..

అర్బన్ మండలం మంగళం పరిధిలో తెలుగుగంగ నీటి ప్రధాన శుద్ధి కేంద్రం ఉంది. కేంద్రానికి కండలేరు నది నుంచి శ్రీకాళహస్తి, రేణిగుంట, అన్నాసామిపల్లె మీదుగా పైపులైన్లు వేశారు. తిరుమలగనర్ సమీపంలోని ప్రధాన శుద్ధి కేంద్రం నిర్మించారు. కరకంబాడి-తిరుపతి ప్రధాన రహదారిని అనుకుని చెన్నాయగుంట గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న పంప్‌హౌస్ నుంచి మోటార్ల సాయంతో శుద్ధిచేయని నీరు ప్రధాన శుద్ధి కేంద్రానికి పంప్ చేస్తుంటారు. ఈక్రమంలో ఏర్పాటు చేసిన పైపులైన్లు అనేకచోట్ల లీకేజీలకు గురవుతున్నాయి.

❖ పంపుహౌస్‌కు ఎదురుగా కరకంబాడి మార్గాన్ని అనుకుని ఏర్పడిన లీకేజీ కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది.

❖ అదే మార్గంలో రామచంద్రనగర్‌కు ఎదురుగా చికెన్‌సెంటర్ వద్ద కొన్నినెలలుగా నీరు వృథాగా పోతోంది. పందులకు ఆవాస కేంద్రంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది.

❖ మంగళం డిపోకు వెళ్లే మార్గంలో మార్బల్స్ విక్రయ కేంద్రం వద్ద ఉన్న గేటువాల్వు, దానికి తూర్పువైపున కొద్దిదూరంలో మరోచోట పెద్ద ఎత్తున నీరు ఉబికి వస్తోంది.

❖ కరకంబాడి మార్గం నుంచి మంగళం డిపోకు వెళ్లే మార్గం కిందివైపున ఇటీవల పైపులు పగిలి మూడురోజుల పాటు పెద్దఎత్తున నీరు వృథాగా పోయింది. ఆలస్యంగా సమస్యను గుర్తించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు.

❖ అక్కారంపల్లె వద్ద ఎస్వీపూర్ హోమ్‌కు సమీపంలో సీపీఆర్ అపార్ట్‌మెంట్స్‌కు ఎదురుగా ప్రధాన రహదారికి కిందవైపున అమర్చిన పైపులైను నుంచి గడిచిన కొన్ని నెలలుగా నీరు పోతోంది. స్థానిక అపార్ట్‌మెంటు వాసులు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి సమస్య తీసుకుని వెళ్లినా స్పందించలేదు.

అర్జీలు స్వీకరిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తదితరులు

కార్యకర్తలు ప్రజలకు వారధిగా ఉండాలి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా భాజపా కార్యకర్తలు ఉండాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ జోన్‌కు సంబంధించిన భాజపా వారధి కార్యక్రమం తిరుపతిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, మీడియా ప్యానలిస్ట్ గాలి పుష్పలత, నాయకులు మోహన్, వరప్రసాద్, ప్రేమ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, ప్రశాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

'రౌడీయిజానికి కారణం వైకాపానే'

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతిలో వైకాపా పాలనలో రౌడీయిజం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు హేమంత్‌రాయల్ అన్నారు. శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో మాట్లాడారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైకాపా శ్రేణులపై రౌడీషీట్లు తెరుస్తున్నారని అమాయకులపై కాదన్నారు.

రుణ మంజూరు పత్రాల అందజేత

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతిలోని బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాలయంలో పని చేస్తున్న 12 మంది సభ్యులకు ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల చొప్పున, రూ.96 లక్షల రుణ మంజూరు పత్రాలు, చెక్కును శుక్రవారం సొసైటీ పూర్వ మేనేజర్ బాలకృష్ణ మూర్తి అందజేశారు. బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు చిత్రపు హనుమంతరావు, సొసైటీ సీనియర్ అసిస్టెంట్ పీఆర్ఎల్ కుమార్, అసిస్టెంట్ కార్తీక్, పోటు సభ్యులు అన్నదానం బాల సుబ్రహ్మణ్యం, పోటు కార్మిక సొసైటీ ప్రెసిడెంట్ మణికంఠ, అప్పరాజు వెంకట రమణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో విద్య, క్రీడలు, ఎన్‌సీసీ, సంగీతం, నాట్యం, ఎన్ఎస్ఎస్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినులకు శుక్రవారం ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థినులకు విద్యతోపాటు వివిధ రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తితిదే ఇంజినీరింగ్ సిబ్బంది దామోదర్, ఉదయ్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థినులు

వారధి దారిలో బేఖాతరు

గరుడ వారధి నుంచి ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌కు వారధి ర్యాంపుపై ఏపీఎస్ ఆర్టీసీ వాహనాలు మాత్రమే వెళ్లాల్సి ఉంది. ఇతర వాహనాలకు ప్రవేశం లేదని.. నిబంధనలకు విరుద్ధంగా వస్తే రూ.1000 జరిమానా విధించనున్నట్లు అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయినా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఆటోల, ద్విచక్ర వాహనాలు వెళ్తూ కనిపించాయి. **- ఈనాడు, తిరుపతి**

వద్దన్నా.. అడ్డదారులే

నాయుడుపేట - పూతలపట్టు జాతీయ రహదారిలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవిలాల క్రాస్ నుంచి ఉప్పరపల్లి క్రాస్‌కు వెళ్లే మార్గంలో ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదకరంగా డివైడర్ దాటుతున్నారు. నిత్యం ఈ ప్రాంతాల్లో వాహనాలు వేగంగా వస్తుంటాయి. అనుకోని ఘటన జరగకముందే తిరుచానూరు పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- ఈనాడు, తిరుపతి**

వ్యర్థం.. అనర్థం

తిరుపతి గరుడ కూడలి నుంచి చెర్లోపల్లికి వెళ్లే మార్గంలో రహదారి పక్కన ఇష్టానుసారం వ్యర్థాలు డంపింగ్ చేస్తున్నారు.. నగరపాలక సంస్థ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా బేఖాతరు చేస్తూ ఖాళీ కొబ్బరిబోండాలు.. చెత్తాచెదారం భవనం నిర్మాణ వ్యర్థాలు వేస్తున్నారు. నిత్యం ఈ మార్గంలో శ్రీవారి భక్తులు.. యాత్రికులు రాకపోకలు సాగిస్తుంటారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **-ఈనాడు, తిరుపతి**

చిరుతుందా.. గుంపుగా గోవింద

శ్రీవారి దర్శనార్థం నిత్యం వేలసంఖ్యలో భక్తులు దేశవిదేశాల నుంచి వస్తుంటారు. కొందరు కనుమ దారిలో వాహనాల్లో.. మరికొందరు అలిపిరి కాలినడక మార్గం.. శ్రీవారి మెట్టు మార్గంలో కాలినడకన వెళ్తుంటారు. గురువారం సాయంత్రం 450 మెట్టు వద్ద చిరుత సంచారంతో శుక్రవారం ఉదయం నుంచి భక్తులను గుంపులుగా అనుమతించారు. విధుల్లో ఉన్న సెక్యూరిటీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పరుగులు తీయవద్దని.. గోవింద నామస్మరణ చేస్తూ వెళ్లాలని సూచించారు. **- ఈనాడు, తిరుపతి**

'అమరావతిపై జగన్ విషం'

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధాని అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విషం కక్కుతూ రాక్షసుడిలా తయారయ్యారని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ విమర్శించారు. శుక్రవారం నగరంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అమరావతి నీట మునిగిపోతుందని జగన్ తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమల పవిత్ర గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

గర్భిణులకు సీమంతం

పాకాల: లయన్స్‌క్లబ్ రీజినల్ ఛైర్మన్ రామయ్య ఆధ్వర్యంలో పాకాల ప్లాటినం, దామలచెరువు మ్యాంగో లయన్స్ క్లబ్ సహకారంతో గర్భిణులకు శుక్రవారం దామలచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సీమంతోత్సవంలో సారె పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్‌ల అధ్యక్షులు తులసీరామన్, రెడ్డిబాషా, ప్రతినిధులు జీడీనాగూర్, నిజాముద్దీన్, ముస్తఫాసాహెబ్, ఏఎన్ఎం అమరావతి పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కొటాల పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెన్నైకి చెందిన భానుప్రకాష్ ఐదు కంప్యూటర్లను వితరణ చేశారు. దోర్నకంబాల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జగదీష్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛను విధానం రద్దు చేయాలని నిరసన

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. పది సంఘాలకు చెందిన సభ్యులు పాల్గొని డిమాండ్లు పరిష్కరించాలని నినదించారు. 8వ వేతన సంఘం బకాయిలను 2026 జనవరి నుంచి వర్తింపచేయాలని కోరారు. ఆదాయపన్ను శాఖ మాజీ అసిస్టెంట్ కమిషనర్ ఏపీ నాయుడు, అసోసియేషన్ అధ్యక్షుడు ఏఆర్ సౌందర్యరాజన్, కన్వీనర్ వైఎస్ రాజు, వెంకట ముని, చంద్రశేఖర్, దేవరాజన్, మునికృష్ణయ్య, వీవీ నాయుడు పాల్గొన్నారు.

ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు తిరుపతిలోని కోర్టు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రాజా పవన్‌కుమార్ తెలిపారు. భాకరాపేట పోలీస్‌స్టేషన్‌లో 2018లో నమోదైన కేసులో ముద్దాయిగా ఉన్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన సంపత్ అరుల్, వెంకటేశం సతీష్ కుమార్‌కు 5 సంవత్సరాల జైలుశిక్ష, రూ.3 లక్షలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు వెలువరించారు.

విద్యార్థులను అభినందిస్తున్న బీసీఎం పాఠశాల ఉపాధ్యాయులు

జాతీయస్థాయిలో రాణింపు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఇటీవల చెన్నైలో జరిగిన 27వ జాతీయ జంప్ రోప్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బీసీఎం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జాతీయ స్థాయిలో రజతం, ఐదు కాంస్య పతకాలు సాధించారు. విజేతలను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్రాంతి ముందస్తు సంబరాలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు. భోగిమంటల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలతో పాఠశాల ప్రాంగణాల్లో కోలాహలం కనిపించింది. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

ఆర్‌కే వీక్ష ది స్కూల్లో..

లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో..

భోగిమంటల కార్యక్రమంలో వండర్ కిడ్స్ యాక్టివిటీ బేస్డ్ స్కూల్ విద్యార్థులు

ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎస్వీయూ వీసీ ఆచార్య నరసింగరావు తదితరులు

భారతీయ విద్యాభవన్ వార్షికోత్సవం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: స్థానిక భారతీయ విద్యాభవన్ 36వ వార్షికోత్సవం పాఠశాల ఆడిటోరియంలో శుక్రవారం జరిగాయి. ముఖ్య అతిథులుగా తిరుపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ, ఎస్వీయూ వీసీ ఆచార్య నరసింగరావు, సంస్కృత వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వెంకట నారాయణరావు పాల్గొన్నారు. పాఠశాల సంచాలకులు నడింపల్లి సత్యనారాయణరాజు, ప్రిన్సిపల్ పద్మజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

పాకాల, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా అర్హులందరికీ మినీ గోకులాలను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తినాని పేర్కొన్నారు. మండలంలోని పదిపుట్లబైలు పంచాయతీ పెరుమాళ్లగుడిపల్లిలో నూతనంగా నిర్మించిన మినీ గోకులాలను శుక్రవారం ఆయన ప్రారంభించి గోపూజ నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీ సభ్యురాలు నంగా పద్మజారెడ్డి ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పెండింగ్‌లో ఉన్న గదుల నిర్మాణం, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. తెదేపా మండల కన్వీనర్ నాగరాజనాయుడు, కార్యదర్శి ఫల్గుణ, సింగిల్‌విండో అధ్యక్షురాలు సావిత్రి, నాయకులు పాల్గొన్నారు.

మినీ గోకులాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పులివర్తినాని

సంక్రాంతి దోపిడీ ఉపేక్షించం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగల రద్దీ సందర్భంగా ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు టిక్కెట్ ధరలు పెంచితే కఠిన చర్యలు తప్పవని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (జేటీసీ) కృష్ణవేణి హెచ్చరించారు. తిరుపతి డీటీఓ కార్యాలయంలో శుక్రవారం ట్రావెల్స్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. టిక్కెట్ ధరలు పెంచినా.. అనుమతులు లేకుండా బస్సులు నడిపినా సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం మంచు తీవ్రత ఎక్కువగా ఉన్నందున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మార్కెట్‌లోకి కియా సెల్టోస్ కారు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: స్థానిక చంద్రగిరి-రేణిగుంట జాతీయ రహదారిపై ఉన్న హోషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ కియా షోరూంలో శుక్రవారం కొత్త కియా సెల్టాస్ మోడల్ కారును నగర మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా షోరూం ఎండీ సి.జగన్నాథరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. షోరూం డైరెక్టర్లు చెరుకు నిరంజన్, సి.భారతి, సి.హోషిమారెడ్డి, సి.ఆశిష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారును ఆవిష్కరిస్తున్న హోషిమారెడ్డి, ఆశిష్‌రెడ్డి తదితరులు

ఆంగ్రూ పోషణ్ ఇంక్యుబేటర్లకు ముగిసిన శిక్షణ

తిరుపతి(వ్యవసాయం), న్యూస్‌టుడే: అగ్రి ఇంక్యుబేషన్ కేంద్రంలో జరిగిన నాలుగు వారాల వ్యవసాయ అంకుర సంస్థల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ పరిశోధనా అభివృద్ధి కార్పొరేషన్ అధికారిణి భవ్య మజీర, పరిశోధన ఏడీఆర్ సుమతి వచ్చి ప్రసంగించారు. శిక్షణ పూర్తి చేసుకున్న 28 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సీఈవో కదిరి మోహన్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

అంకుర ఔత్సాహికులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు

'తిరుమలపై వైకాపా తప్పుడు ప్రచారం'

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుమలపై వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ ఆరోపించారు. శుక్రవారం నగరంలోని తన నివాసంలో తెదేపా నాయకులతో కలిసి మాట్లాడారు. తిరుమలలో మద్యం సీసాల కుట్ర వెనుక ఆపార్టీ నాయకుల హస్తం బయటపడిందన్నారు. అనంతరం ప్రజాదర్బారులో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రుద్రకోటి సదాశివం, మన్నెం శ్రీనివాసులు, ఊట్ల సురేంద్రనాయుడు, దుద్దు నాగభూషణం, కుమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

My ward Choppa Anvika Reddy, D/o. Choppa Dushyanth Reddy, residing at D.No.1/1, Choppavaripalli, Chitvel, Nagavaram, YSR Kadapa District-516110. In my ward original mark sheets my surname was wrongly entered as **CHOOPA (old) to CHOPPA (new)**. It is truly declared that both the original and revised/changed name(s) are of one and the same individual.

PUBLIC NOTICE

I, S. Tripura, Chairman of KMM Institute of Postgraduate Studies, Ramireddipalle, Tirupati - 517102, hereby inform the public that the Name of our Society has been changed from KMM Social Educational Development Society (Regd. No. 361 of 1987) to Anil Memorial Educational Foundation **(Regd. No. 261 of 2024).** The registered office has been updated to: 5-5-335, 1st Floor, Reservoir Road, Tirupati - 517501. This change is effective from 30-03-2025 for all future Correspondence and legal purposes.

S. TRIPURA, Chairman, KMM INSTITUTE OF POSTGRADUATE STUDIES

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: స్థానిక సరోజనీదేవి రోడ్డులోని పాత ప్రసూతి ఆస్పత్రి కూడలిలో శుక్రవారం తెల్లవారుజామున వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. స్థానికులు గుర్తించి 108లో రుయాకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లేకపోయాయి. మృతదేహాన్ని రుయాకు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థిని గాయపడటంపై వివాదం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: మంగళంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న తమ కుమార్తె చరితను అకారణంగా కొట్టి కన్ను దెబ్బతినేలా గాయపరిచిన ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని పాప తల్లిదండ్రులు రాజేష్, భానుప్రియ శుక్రవారం మీడియా ఎదుట వాపోయారు. అక్టోబర్ 14వ తేదీన ఘటన జరిగిందని, హెచ్‌ఎంకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పాఠశాల ఉపాధ్యాయురాలు చిన్నారి చరితను కొట్టలేదని, బాత్రూమ్‌కు వెళ్లి వస్తుండగా తలుపు రేకు తగిలి గాయమైందని పాఠశాల హెచ్‌ఎం చెబుతున్నారు.

మద్యం దుకాణంలో రూ.2.88 లక్షల చోరీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: చెర్లోపల్లిలోని బడి వైన్ షాపులో చోరీ జరిగినట్లు సీఐ చిన్నగోవిందు తెలిపారు. గురువారం రాత్రి మద్యం దుకాణం మూసి ఆరోజు వసూళ్లు రూ.2.88 లక్షలు అక్కడే పెట్టి షట్టర్ బీగాలు వేసి వెళ్లారు. మరుసటి రోజు ఉదయానికి డ్రాలో ఉండాల్సిన నగదు కన్పించలేదు. ఎస్సై శ్రీరాములు ఘటనా స్థలం పరిశీలించారు. పైనుంచి నుంచి గుర్తు తెలియని వ్యక్తి వచ్చి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు.

తిరుమలలో కారు ప్రమాదం

తిరుమల, న్యూస్‌టుడే: ఎస్వీ గెస్ట్‌హౌస్ సమీపంలో ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. చెన్నైకు చెందిన భక్తులు కారులో గెస్ట్‌హౌస్ నుంచి కిందకు దిగుతున్న సమయంలో హేండిల్ బిగుసుకుపోవడంతో ఘటన జరిగిందని. గాయపడిన ప్రయాణికుడిని అశ్విని ఆసుపత్రికి తరలించారు.

కొబ్బరికాయల చోరీపై ఫిర్యాదు

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: దీందార్లపల్లి పంచాయతీ బుడ్డారెడ్డిగారిపల్లికి చెందిన మనోహర తన పొలంలో కొబ్బరి కాయలు చోరీ అవుతున్నట్లు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామ సర్వేనంబర్ 158, 159లో ఉన్న భూమిలో కొబ్బరి చెట్లు, అల్లనేరేడు, వేపచెట్లు ఉన్నాయని రాత్రివేళ తమ గ్రామానికి చెందిన కొందరు టెంకాయలు దొంగలించడం, కొన్ని చెట్లు నరికి వేస్తున్నారని న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మద్యం విక్రేత అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తిరుపతి పడమర పీఎస్ సీఐ మురళీమోహన్ తెలిపారు. స్థానిక రాజీవ్‌గాంధీ కాలనీ జీవకోనకు చెందిన చంటి (37) అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారంతో నిఘా పెట్టారు. శుక్రవారం వివేకానంద కూడలిలో ఉన్న అంజిని అరెస్టు చేశారు. 215 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

పోక్సో కేసులో నిందితుడి..

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో ఈనెల 2న నమోదైన పోక్సో కేసులో వడమాలపేట మండలం పాదిరేడుకు చెందిన నిందితుడు శ్రీరాములు దేశయ్య అలియాస్ నాగరాజు (27) పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈనెల 2న మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఓ చిన్నారిపై నగరాజు అఘాయిత్యాన్ని పాల్పడ్డారు. దీనిపై చిన్నారి తల్లిదండ్రులు తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. నిందితుడిని రిమాండ్‌కు పంపించినట్లు చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, సీఐ సునీల్‌కుమార్ తెలిపారు.

DISTRICT LEVEL
GANDHI SHILP BAZAAR - 2026
An Exclusive Exhibition cum - Sale of Handicrafts & Handlooms from all over India
Date : 09.01.2026 to 15.01.2026
Time : 10.00 am to 9.00 pm (Including Sunday)
VENUE **SHILPARAMAM** Tiruchanur Road, Tirupati, (A.P.)
PRODUCTS ON DISPLAY CUM SALE
Wooden Toys, Wood Sculpture, Art Metalware, Leather Products, Embroidery Products, Pottery and Clay, Handloom Products etc.,
Organised by : O/o Development Commissioner (Handicrafts), Ministry of Textiles, Government of India, New Delhi
Handicrafts Service Centrea, Tirupati

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

శ్రీకాళహస్తి: సంక్రాంతిని పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కార్యాలయ సిబ్బంది తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ పోటీలకు ఎమ్మెల్యే ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొననున్నట్లు వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

న్యాయమిత్ర భృతిని ప్రారంభించాలి

సత్యవేడు: న్యాయ మిత్ర భృతిని వెంటనే ప్రభుత్వం పునః ప్రారంభించాలని అడ్వకేట్స్ బార్ కౌన్సిల్ సభ్యులు శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి వెంకట నాగరాజుకు, తహసీల్దార్ రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. వెంకటేశ్వర్లు, కోశాధికారి జానయ్య, కార్యదర్శి ముని చంద్రశేఖర్, న్యాయవాదులు పాల్గొన్నారు

పంట నమోదుతో ప్రయోజనాలు

తొట్టంబేడు: ప్రస్తుతం సాగవుతున్న అన్ని పంటల వివరాలు ఈ-పంటలో నమోదు కావాలని, తద్వారా రైతులకు అదనపు ప్రయోజనాలున్నాయని జిల్లా వ్యవసాయాధికారి ఎస్. ప్రసాద్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం తొట్టంబేడు మండలంలో పర్యటించారు.

శ్రీఆనందవల్లీదేవికి ప్రత్యేక పూజలు

ఏర్పేడు: గుడిమల్లం శ్రీపరశురామేశ్వర స్వామి ఆలయంలోవెలిసిన శ్రీఆనందవల్లీదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో క్షీరం, నారికేళం, వివిధ సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

శిశు ఆరోగ్య సేవలకు ఊపిరిపోయడమే లక్ష్యం

వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శిశు ఆరోగ్య సేవలకు ఊపిరిపోయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని(ఎస్ఎన్‌సీయూ) శుక్రవారం ఆయన ప్రారంభించారు. శిశు మరణాల నియంత్రణకు, అప్పుడే పుట్టిన బిడ్డల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇకపై ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ, వైద్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో తిరుపతి, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడే పది పడకలు ఏర్పాటు చేశామన్నారు. ఆస్పత్రి పర్యవేక్షకుడు డా.మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **తొట్టంబేడు:** క్రీడలతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మెరుగు పడడంతో పాటు మానసికోల్లాసాన్ని పొందవచ్చునని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'బొజ్జల టోర్నమెంట్-2' క్రీడా పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. కూటమి నేతలు హాజరయ్యారు.

భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం

కూటమి ప్రభుత్వంలో పాఠశాలలకు వసతులు

నారాయణవనం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో సర్కారు పాఠశాలలకు మహర్దశ కలిగినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియం వద్ద జడ్పీ నిధులతో ఫ్లోరింగ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆడిటోరియం నిర్మాణానికి సహకరించిన తాస జ్యూస్ ఫ్యాక్టరీ మేనేజర్ మురుగేషన్‌ను ఘనంగా సత్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, నాయకులు లక్ష్మణ్, రామన్, సుబ్రహ్మణ్యం, కేవస్ రవి, సుబ్రహ్మణ్యం, హరి పాల్గొన్నారు. బీఎన్‌కండ్రిగ: అధికారులు ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

రూ.కోట్లు.. బాగుపడ్డ రోడ్లు

గ్రామీణ ప్రజల్లో ఆనందం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గ్రామాల్లో అంతర్గత రోడ్లు లేక గ్రామీణులు అవస్థలు పడుతున్నారు. ఎక్కువ దుస్థితికి చేరిన రోడ్లను గుర్తించడమే కాకుండా మండల అభివృద్ధి నిధులు, ఉపాధి హామీ పథకం తదితర నిధులతో కూటమి ప్రభుత్వం రోడ్లను అభివృద్ధి పరిచింది. దీంతో గ్రామీణ ప్రజల్లో ఆనందం నిండింది.

ఐదేళ్లు.. పట్టని వైనం

వైకాపా పాలన ఐదేళ్లల్లో గ్రామీణాభివృద్ధికి పూర్తిగా మంగళం పలికింది. రోడ్లు దుస్థితికి చేరి గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నా నిధులు విదిల్చిన పాపానపోలేదు. అయితే వాళ్ల కోసం వేసిన రోడ్లపైనే మళ్లీ రోడ్లకు, అవసరం లేని ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు పంపిణీ చేసిన దాఖలాలు లేకపోలేదు. ఇలా గ్రామీణ ప్రజలు అవస్థలను గాలికి వదలిపెట్టింది.

చియ్యవరం కొత్తఇండ్లలో వేసిన సిమెంటు రోడ్డు

సిమెంటు రోడ్లతో అభివృద్ధి..: నియోజక వర్గ పరిధిలో మారుమూల ప్రాంతాల్లో దుస్థితికి చేరిన రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సంకల్పించారు. ఈ మేరకు పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టారు. నియోజక వర్గ పరిధిలో రూ.1.55 కోట్లతో 30 గ్రామాల్లో సిమెంటు రోడ్లు వేశారు. ✦ ఏర్పేడు మండలంలో రూ.1.25 కోట్లతో 22 రహదారులు, తొట్టంబేడులో రూ.1.5 కోట్లతో 26, రేణిగుంటలో మొత్తం 1.56 కోట్లతో 20 రోడ్లు వేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో మురుగునీటి కాల్వల్లో వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతోంది. **- శ్రీనివాస్, పానగల్**

సమాధానం: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. **- దామోదరం, పారిశుద్ధ్య విభాగం అధికారి, పురపాలక సంఘం**

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: సమస్య: కలవగుంటలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రమైతే దోమల బెడద అధికంగా ఉంది. **- గిరి**

సమాధానం: సంబంధిత పంచాయతీ కార్యదర్శితో చర్చించి వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. **- పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో, శ్రీకాళహస్తి**

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: నాగలాపురంలోని టీఆర్ఆర్ కల్యాణ మండపం ఎదురుగా తాగునీటి కుళాయి దెబ్బతిని నీరు వృథా అవుతోంది. కుళాయిలకు బిరడాలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలి. **- జగదీష్**

సమాధానం: రెండు రోజుల్లో సిబ్బందితో కుళాయిలకు మరమ్మతులు చేయిస్తాం. **- రాధిక, ఈవో**

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

శ్రీకాళహస్తి: పట్టణంలోని హౌసింగు బోర్డు కాలనీలో తాగునీటి బోరు వద్ద వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. దీనిపై మేమున్నాం మీకు తోడుగాలో ప్రచురితమైన కథనానికి పారిశుద్ధ్య విభాగం అధికారులు స్పందించారు.

ఆక్రమణలు నిలువరించాలని వినతి

కొట్టే సాయిప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న హిందూ ధార్మిక మండలి సభ్యులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో ఆలయ భూములు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు ముందస్తు చర్యలు చేపట్టాలని భక్తుల తరఫున హిందూ ధార్మిక మండలి సభ్యులు కోరారు. ఈ విషయమై శుక్రవారం ముక్కంటి ఆలయ ఈవో బాపిరెడ్డి, ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌లకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. సుబ్బరామిరెడ్డి, రమేష్ బాబులు మాట్లాడుతూ కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో ప్రస్తుతం ఉన్న సిమెంటు రోడ్డుకు రెండు వైపులా మట్టితో నడకమార్గాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, విద్యుద్దీపాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఛైర్మన్‌తో పాటు సభ్యులైన దండి రాఘవయ్య, మురళిలతో కలసి గిరిప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడేవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లోని 24 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఆమె రూ.22.01 లక్షల మేర నగదు చెక్కులను అందజేశారు. విజయకుమార్, రవి, రమేష్, రేణుకమ్మ, దుర్గాప్రసాద్, కిషోర్, ఉమేష్, గోపీనాథ్, మధు, నివేదిత, మహబూబ్ నేతలు పాల్గొన్నారు.

మహిళల ప్రగతితోనే గ్రామాల అభివృద్ధి

పిచ్చాటూరు: మహిళల ప్రగతి పయనంతోనే గ్రామాల అభివృద్ధి ముడిపడి ఉందని ఏపీఎం చంద్రకళ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో గ్రామ సంఘాల అధ్యక్షులకు విజన్ బిల్డింగ్‌పై నాలుగు రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా శుక్రవారం సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు.

తెదేపా మండల అధ్యక్షుడి నియామకం

నాగార్జున నాయుడు

ఓబులవారిపల్లె, చిట్వేలి, న్యూస్‌టుడే: చిట్వేలి మండల తెదేపా అధ్యక్షుడిగా కాకర్ల నాగార్జుననాయుడు, కార్యదర్శిగా అనంతయ్య యాదవ్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెదేపా మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిందన్నారు. చిట్వేలి మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అందరి సహకారం అవసరమన్నారు.

యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

పుల్లంపేట, న్యూస్‌టుడే: నేటి యువతకు వివేకానందుడు ఆదర్శమని వత్తలూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి అన్నారు. శుక్రవారం పాఠశాలలో వివేకానందుడి జయంతిని ముందుస్తు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ-2.0 సంస్కరణలపై అవగాహన

మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: పన్ను రేట్ల సరళీకరణ, డిజిటల్ అనుసరణలో జీఎస్టీ-2.0 నూతన ఆవిష్కరణలతో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతుందని ఏపీ ఆడిట్ కమిషనరేట్ కమిషనర్(గుంటూరు) పి.ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. జీఎస్టీ-2.0 సవరణలు, ఆడిటర్ల పాత్రపై అవగాహన కల్పించేందుకు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీసిటీలో అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెవెన్యూ సంఘ నాయకులకు సన్మానం

రేణిగుంట : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తూ రాష్ట్ర రెవెన్యూ సర్వీసస్ సంఘం, డివిజన్ శాఖలో పదవులు పొందిన అధికారులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడిగా డీటీ శ్యామ్, సంఘం రాష్ట్ర కౌన్సిలర్‌గా రీసర్వే డీటీ దిలీప్‌కుమార్, డివిజన్ సంయుక్త కార్యదర్శిగా జయకృష్ణ, వీఆర్వో సంఘం డివిజన్ అధ్యక్షుడిగా శంకరయ్య, రేణిగుంట మండల అధ్యక్షుడిగా బాబు ఎన్నికైన విషయం విదితమే. తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మండల సర్వేయర్ కరుణాకర్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ సర్వేయర్లు సన్మానించారు.

జాతీయస్థాయిలో విద్యార్థినుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

రేణిగుంట: విశాఖపట్నంలో నిర్వహించిన 3వ జాతీయ బీచ్ గ్రాప్లింగ్ పోటీల్లో తమ విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచినట్లు రేణిగుంట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఫ్లస్ ప్రధానోపాధ్యాయురాలు శ్యామల తెలిపారు. శుక్రవారం పతకాలు సాధించిన విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ విద్యార్థినులు 9 మంది 9 బంగారు పతకాలు సాధించడంతో పాటు రాష్ట్రానికి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించి పెట్టారన్నారు. వీరిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఉషశ్రీ మార్చిలో థాయిలాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ బీచ్ గ్రాప్లింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీడీ పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటసుబ్బారెడ్డి

ప్రభుత్వ భూములు కాపాడాలి

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండలంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని ఎంపీపీ వెంకటసుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దారు పుల్లారెడ్డితో ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. పుల్లంపేట ఉన్నత పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఎంఈవోలు ఎంపీపీని కోరారు. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మొక్కజొన్న క్షేత్రాన్ని సందర్శించిన శాస్త్రవేత్తలు, రైతులు

సంఘాలతో రైతులకు సంఘటిత శక్తి

నారాయణవనం, న్యూస్‌టుడే: రైతు ఉత్పత్తిదారు సంఘాల ద్వారానే రైతులకు సంఘటిత శక్తి పెరుగుతుందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త శ్రీరాముకుమార్, దివ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని జంగాలపల్లిలో తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, చిత్తూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) సహకారంతో రైతు ఉత్పత్తిదారు సంఘాల ఏర్పాటు, నిర్వహణపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొక్కజొన్న ప్రదర్శనా క్షేత్రాలు సందర్శించి కత్తెర పురుగు నివారణకు పురుగు మందులు పంపిణీ చేశారు.

వీధి దీపాలు ఆర్పేదెవరు

రేణిగుంట మండలంలోని గాజులమండ్యం పంచాయతీ బాలాజీనగర్‌లో పగటి పూట వీధి దీపాలు వెలుగుతున్నాయి. రాత్రుల్లో వెలిగించిన దీపాలను ఉదయానే ఆర్పి వేయాలి. చాలా రోజులుగా ఇక్కడ వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. అంబేడ్కర్ కూడలి నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ కూడలికి వెళ్లే రోడ్డులోని మెడికల్ షాపు వద్ద వీధి దీపం వెలుగుతూనే ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

ఆకట్టుకుంటున్న సినీనటుల గాలి పటాలు

సంక్రాంతి పండగకు పతంగులు ఎగురవేసేందుకు పిల్లలు ఆసక్తిని కనబరుస్తున్నారు. ఇన్నాళ్ల పాటు వివిధ రకాల జంతువులు, మొక్కలు, పుష్పాలతో వస్తూ వచ్చిన గాలిపటాలు ప్రస్తుతం సెలబ్రిటీ పంతగులకు ఎక్కువగా డిమాండ్ పలుకుతోంది. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ తరహా గాలి పటాలు కొనుగోలు చేసేందుకు పిల్లలు, యువత ఆసక్తిని కనబరుస్తున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఎస్‌పీడీసీఎల్ గ్రామీణ ఈఈ చిన్నరెడ్డప్ప తెలిపారు. రెండో శనివారం సందర్భంగా ఉదయం గం.9 నుంచి మధ్యాహ్నం గం.2ల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు వివరించారు. ఈ కారణంగా శ్రీకాళహస్తి పట్టణం, గ్రామీణం, తొట్టంబేడు, బీఎన్ కండ్రిగ, ఏర్పేడు, కేవీబీపురం మండలాల్లో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగ దారులు సహకరించాలని కోరారు. **రేణిగుంట:** రేణిగుంట డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ రమేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురవరాజుపల్లె, ఎల్లమండ్యం, గుత్తివారిపల్లె సబ్‌స్టేషన్ల పరిధిలో 11 కేవీ లైన్లు, ఎల్‌టీ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం గం.8 నుంచి మధ్యాహ్నం గం.2ల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. **నాగలాపురం:** నాగలాపురం, బీరకుప్పం, సుబ్బానాయుడుకండ్రిగ ఉపకేంద్రాల పరిధిలో విద్యుత్తు సరఫరాలో శనివారం ఉదయం గం.10 నుంచి గం.12ల వరకు అంతరాయం ఉంటుందని ఏఈ పృథ్వీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. **రైల్వేకోడూరు:** ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు మండలాల పరిధిలో శనివారం ఉదయం గం.8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ ప్రియదర్శన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం, మరమ్మతు కార్యక్రమాలు చేపట్టాల్సి ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు): ముచ్చివోలు పాఠశాలలో భోగి మంటలు

నాగలాపురం: డిగ్రీ కళాశాలలో ..

పుల్లంపేట: ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గు

ఓబులవారిపల్లి: పొంగళ్లు పెడుతున్న ప్రిన్సిపల్ హరిత, అధ్యాపకులు, విద్యార్థులు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట, నాగలాపురం, నారాయణవనం, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పుల్లంపేటలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన పుల్లంపేటకు చెందిన విజయలక్ష్మి, లక్ష్మి, ధనలక్ష్మికి రూ.25 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన బుజ్జమ్మ, శిరీషకు రూ.15 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన చంద్రకళ, వెంకటసుబ్బమ్మ, సుప్రియకు రూ. ఐదు వేలు అందజేశారు. **- న్యూస్‌టుడే బృందం**

ఎంపీడీవోగా గుణశేఖర్‌రాజు

నాగలాపురం, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవోగా గుణశేఖర్‌రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తున్న బాలాజీనాయక్ నగరి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ కాగా.. ఏవోగా పని చేస్తున్న గుణశేఖర్‌రాజు ఉద్యోగోన్నతిపై ఎంపీడీవోగా చేరారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ హరిత

సరస్వతీదేవిని కొనలేరు

ఓబులవారిపల్లె: చిన్నఓరంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డీఆర్ హరిత మాట్లాడుతూ ధనంతో ఎవరినైనా కొనవచ్చని, సరస్వతీదేవిని కొనలేరన్నారు. విద్యార్థినీ విద్యార్థులు నృత్య ప్రదర్శన, ర్యాంప్‌వాక్‌తో ఆకట్టుకున్నారు. ఈ ఏడాది ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో బాగా చదివిన 30 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500 నగదు బహుమతి అందించారు. ఎంఈవో రెడ్డయ్య, అధ్యాపకులు చంద్రశేఖర్, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నేరి సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. చల్లపాళెంకు చెందిన భవనకుమార్(38) గ్రామానికి సమీపంలోని పరిశ్రమలో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. కుటుంబ కలహాలతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం రావడంతో మృతదేహాన్ని పరిశీలించి శవపంచనామా నిమిత్తం శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని దాసు కుప్పం అటవీ ప్రాంతంలో నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి మద్యం తాగి చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. ముస్లిం కుటుంబానికి చెందిన 45 నుంచి 50 మధ్య వయసు, లుంగీ ధరించి ఉన్నాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు.

ఆటోబోల్తా.. కూలీలకు గాయాలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బాలపల్లె-జ్యోతి కాలనీ సమీపంలో శుక్రవారం కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సుమారు 13 మంది కూలీలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరంతా శ్రీకాళహస్తి మండలం చియ్యవరం గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. కోడూరు పరిధిలోని శెట్టిగుంట గ్రామంలో వరి నాట్లకు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని సమీపంలోని లక్ష్మీగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు.

గొలుసు చోరీ కేసులో ఒకరి అరెస్టు

నిందితుడు, రికవరీ చేసిన బంగారంతో డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసులు

రైల్వేకోడూరు, పుల్లంపేట, న్యూస్‌టుడే: మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించిన దొంగను అరెస్టు చేసినట్లు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. రైల్వేకోడూరు పోలీసు స్టేషన్లో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ నెల 5వ తేదీ ఉదయం పుల్లంపేట మండలం రామక్కపల్లి హరిజనవాడకు చెందిన సిగమాల అన్నపూర్ణ, ఆమె చెల్లెలు ఇందిరమ్మ ప్రభుత్వాసుపత్రికి నడుచుకుంటూ వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఆగంతకుడు అన్నపూర్ణ మెడలోని మూడు తులాల బంగారు గొలుసు అపహరించుకు పారిపోయాడు. రూరల్ సీఐ శ్రీనివాసులు, పుల్లంపేట ఎస్సై చిన్నరెడ్డప్ప ఆధ్వర్యంలో రాజంపేట పట్టణానికి చెందిన రావూరు మోహన్ ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించి శుక్రవారం పుల్లంగేరు వంతెన సమీపంలో అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి ద్విచక్ర వాహనం, చరవాణితోపాటు అపహరణకు గురైన రూ.3.50 లక్షల విలువైన బంగారు గొలుసు రికవరీ చేసినట్లు వివరించారు. ఈ కేసులో ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందించారు.

దాడికి పాల్పడిన నిందితుడి ..

తొట్టంబేడు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శంకర్‌పై బీరు సీసాతో దాడి చేసిన ఇస్మాయిల్‌ను శుక్రవారం అరెస్టు చేసినట్లు రెండో పట్టణ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ నెల 7తేదీన జరిగిన ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పల్లెటూరి పిల్లలు.. బంగారు కొండలు

రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న పల్లం విద్యార్థులు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: ఏర్పేడు మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. పాఠశాలలో 500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నప్పటికీ 150మందికి పైగా విద్యార్థులు వివిధ క్రీడల్లో రాణిస్తున్నారు. ఇందులో భాగంగానే ఐదుగురు విద్యార్థులు గ్రాప్లింగ్ పోటీలో జాతీయ స్థాయిలో బంగారు పతకాలను కైవసం చేసుకోగా పదుల సంఖ్యలో విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో రెజ్లింగ్, అథ్లెటిక్స్, వాలీబాల్‌లో బంగారు, వెండి పతకాలను సొంతం చేసుకున్నారు.

ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు

క్రీడలంటే నాకు ఎంతో ఇష్టం. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రెండు సార్లు గ్రాప్లింగ్ పోటీల్లో బంగారు పతకాలను సాధించా. ఇదేరీతిలో మరింత ఉత్సాహంతో రాణిస్తూ ఉత్తమ క్రీడా కారుడిగా రాణించాలన్నదే నా ఆకాంక్ష. **- మునికుమార్**

జాతీయస్థాయిలో రాణిస్తా

ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో వివిధ పాఠశాల క్రీడాకారులతో తలపడి ఉత్తమ ప్రతిభను కనబరిచా. ఈ నేపథ్యంలోనే బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నా. క్రీడల్లో మెలకువలు నేర్చుకుని జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధిస్తా. **- హర్షవర్ధన్**

క్రీడాకోటాలో ఉద్యోగం

సెపక్‌తక్రా క్రీడా పోటీలకు రెండు పర్యాయాలు ఎంపికయ్యా. ఉత్తమ ప్రతిభను కనబరిచినప్పటికీ బంగారు పతకానికి దూరమయ్యాను. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఆ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తా. **- రోహిత**

సెపక్‌తక్రాలో సత్తా

మా వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సెపక్‌తక్రా క్రీడలో రాష్ట్ర స్థాయిలో రెండు పర్యాయాలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించా. దీంతో మారుమూల ప్రాంతంలో పుట్టినప్పటికీ జాతీయ క్రీడాకారిణిగా రాణించడం ఆనందంగా ఉంది. **- సీహెచ్. శిరీషా**

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చు

సత్యవేడు, న్యూస్‌టుడే: రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని పుత్తూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం శ్రీసిటీ, సత్యవేడు ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులకు ప్లేట్ల వితరణ

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: వెస్టవరత్తూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి విద్యార్థులకు ప్లేట్లను వితరణ చేశారు. వీటిని ఎంఈవో-2 మునిసుబ్రమణ్యం శుక్రవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు హేమంత్ కుమార్, ఉపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వేడుకోలు

సత్యవేడు: తమ పొలంలో డీకేటీ భూములు ఉన్నాయని ఎన్ఆర్‌అగ్రహారానికి చెందిన వ్యక్తులు తన పొలం చుట్టూ ఉన్న రాళ్లను తొలగించి తనపై దాడికి పాల్పడ్డారని బాధితుడు చెంచయ్య శుక్రవారం ఎస్సై సాయినాథ్‌చౌదరికి ఫిర్యాదు చేశారు. విచారించి న్యాయం చేయాలని కోరారు.

విద్యుత్తు వలయం ధ్వంసం

విద్యుత్తు వలయాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: విద్యుత్తు వలయాన్ని ధ్వంసం చేసి రాగితీగలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుని వెళ్లిన ఘటన శ్రీకాళహస్తి మండలంలోని గంగలపూడిలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఈశ్వరయ్య, కోటేశ్వరయ్యకు చెందిన వ్యవసాయ పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగలు అపహరణకు గురికావడంతో పంటలకు నీటి సమస్య తలెత్తింది. దీనిపై విద్యుత్తుశాఖ అధికారులు, పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. చోరీల నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని కోరారు.

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

సుందరంగా తీర్చిదిద్దిన పర్యావరణ విజ్ఞాన కేంద్రం ❖ తడ: పడవలు ఎక్కేందుకు ఏర్పాటైన ర్యాంపులు

నేటి నుంచే పక్షుల పండగ

దొరవారిసత్రం: వలస ప్రాధాన్యం తెలిపేలా ఏర్పాటు చేస్తున్న సైకతశిల్పం

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పక్షుల పండగ కోసం నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. పండుగ నిర్వహణ ప్రత్యేకాధికారి భానుప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు పనులు చేపట్టారు. దొరవారిసత్రం జాతీయ రహదారి నుంచి పక్షుల కేంద్రం వరకు రహదారికి ఇరువైపులా సున్నాలు వేసి పారిశుద్ధ్యం మెరుగుపరిచారు. పక్షుల కేంద్రంలో సందర్శకులు రాకపోకలు సాగించేందుకు వీలుగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. వలస పక్షుల ప్రాముఖ్యతను తెలియజేసేలా సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయిస్తున్నారు. విహంగ వీక్షణకు వచ్చే సందర్శకులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా విశాలమైన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దారు శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, ఎస్సై అజయ్‌కుమార్, స్థానిక అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనులు చక్కబెడుతున్నారు.

తడ, న్యూస్‌టుడే: తడ మండలం బీవీ పాళెం రేవులో పక్షుల పండగ ఏర్పాట్లు శుక్రవారం హడావుడిగా మొదలయ్యాయి. పండగ ఒక రోజు అదనంగా పెంచడంతో పాటు సీఎం చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారన్న సమాచారంతో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సందర్శకులు బోటు షికారు చేసేందుకు అనువుగా పడవల రేవులో ఏడు ర్యాంపులు సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం స్థలం చదును, రేవు వద్ద ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలు తొలగించే పనులు పూర్తి చేశారు. సందర్శకుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు వేదిక పనులు పూర్తి చేయాల్సి ఉంది. వీధులు శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించారు. బ్యారికేడ్లు, టిక్కెట్ కౌంటర్ పనులు రాత్రి పొద్దుపోయే వరకు సాగాయి.

తీరంలో అలల ఉద్ధృతి

వాకాడు, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శనివారం, ఆదివారం వర్షసూచన ఉండడంతో శుక్రవారం ఉదయం నుంచి సముద్ర తీరంలో అలల ఉద్ధృతి ఎక్కువగా కన్పించింది. వాకాడు మండలం లోని తూపిలిపాలెం, కొండూరు పాలెం, వైట్‌కుప్పం, నవాబుపేట, తానాకట్ట ప్రాంతాల్లో అలలు పెద్ద పెద్ద శబ్దాలతో ఎగసిపడడంతో అక్కడి మత్స్యకారుల్లో ఆందోళన చెందారు. సాయంత్రం చిరుజల్లులు పడ్డాయి.

కొనసాగుతున్న క్రీడా పోటీలు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం కూడా క్రీడా పోటీలు కొనసాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారు శనివారం సెమీఫైనల్ పోటీల్లో పాల్గొంటారు.

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

జోరుగా పాసు పుస్తకాల పంపిణీ

✦ ఐదేళ్ల సమస్యలకు పరిష్కారం.. అన్నదాతల హర్షం

సూళ్లూరుపేట, నాయుడుపేట, న్యూస్‌టుడే: ఐదేళ్ల తరువాత రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేయడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొత్తగా భూములు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్లు చేసుకున్న తరువాత, ఇదే తరహాలో వారసత్వంగా సంక్రమించిన భూములు మ్యుటేషన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న వారికి రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి.. మొదట 1బీ అడంగల్ పంపిణీ తరువాత పోస్టు ద్వారా రెవెన్యూశాఖ నుంచి రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు వచ్చేవి.

తన్నమాలలో రైతులకు పాసుపుస్తకాలు అందజేస్తున్న అధికారులు

రీసర్వేతో ఇబ్బందులు

వైకాపా ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కారణంగా పలువురు రైతుల భూములు వివరాలు తారుమారయ్యాయి. సర్వే ఆధారంగా ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలపై వైకాపా రంగులతో ప్రతి పేజీ మీద జగన్ ఫొటో ముద్రించి గత ప్రభుత్వం పాసుపుస్తకాలు పంపిణీ చేసింది. వీటిని తీసుకునేందుకు పలువురు రైతులు నిరాకరించారు. తీసుకున్న రైతులకు బ్యాంకులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చేందుకు నిరాకరించాయి. రైతు భరోసా, వ్యవసాయ రాయితీలు పొందడానికి రైతులు ఇబ్బందులు పడ్డారు.

❍ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసింది. భూముల యాజమాన్యపు హక్కులతో కూడిన రాజముద్రతో పాసు పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు ఈనెల 2వ తేదీ నుంచి రైతులకు గ్రామ సభల ద్వారా కొత్త పుస్తకాలు పంపిణీ చేయడంతో సీజన్‌లో పంట రుణాలు తీసుకునే వెసులుబాటు కలిగింది. రీసర్వే పూర్తయిన తొమ్మిది మండలాల్లో మొదటి విడతగా 14,271 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు.

మండలం	పాసు పుస్తకాలు
వాకాడు	371
చిట్టమూరు	1927
దొరవారిసత్రం	1234
సత్యవేడు	1021
నాయుడుపేట	4824
ఓజిలి	2675
సూళ్లూరుపేట	908
పెళ్లకూరు	677
తడ	603

మాలధారణ భక్తుల పాదయాత్ర

వెంకటగిరి, న్యూస్‌టుడే: చెంచమ్మ మాలధారణ భక్తులు శుక్రవారం ఆలయం వరకు పాదయాత్ర చేసి దీక్ష విరమించారు. 21 రోజులు దీక్ష చేపట్టిన భక్తులు పట్టణంలోని తితిదే కల్యాణ మండపంలో ఇరుముడులు కట్టుకున్నారు. ఈవో శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరి నుంచి డక్కిలి మండలం కొలితోటలోని చెంచమ్మ ఆలయం వరకు వందలాది మంది నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ పాదయాత్రలో గరుడవాహనంపై చెంచమ్మ తల్లిని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. మార్గమధ్యలో కౌన్సిలర్ డిల్లీబాబు అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చారు.

గరుడ వాహనంపై చెంచమ్మ తల్లి ఊరేగింపు

కొత్తగుంట ఆక్రమణలమయం

చిట్టమూరు, న్యూస్‌టుడే: నాయుడుపేట- దుగరాజపట్నం రహదారిలో చిట్టమూరు మండలం కొత్తగుంట కూడలి ఆక్రమణలమయంగా మారింది. ఇక్కడ ర.భ.శాఖ రోడ్డు మార్జిన్లు చూద్దామన్నా కనిపించడం లేదు. ఇరువైపులా దుకాణాలు వెలవడంతో నిత్యం ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండే బస్సు షెల్టరు సైతం ఆక్రమణల మాటున కనిపించడం లేదు. ఆ షెల్టరు ప్రస్తుతం ద్విచక్ర వాహనాల స్టాండు.. ఆటో స్టాండుగా మారిపోయింది. దాంతో ప్రయాణికులు ఎండైనా వానైనా రోడ్డుపైనే నిల్చొని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కూడలి ప్రాంతంకు నిత్యం వందలాది మంది పలు గ్రామాల నుంచి వస్తుంటారు. అలాగే వ్యాపార కూడలి కూడా కావడంతో రద్దీగా ఉంటుంది. అయితే రోడ్డు ఆక్రమణల్లో చిక్కుకోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. పలుమార్లు ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఇకనైనా ర.భ.శాఖ అధికారులు పట్టించుకుని రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. బస్సు షెల్టరు ప్రయాణికులకు అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ర.భ.శాఖ ఈఈ రామాంజనేయులును వివరణ కోరగా నోటీసులిచ్చి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వాహనాల స్టాండుగా బస్సు షెల్టరు

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుశిక్ష తప్పదని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. శుక్రవారం వాకాడు, వెంకటగిరి, డక్కిలి మండలాల్లో గురువారం రాత్రి మద్యం తాగి లారీలు నడుపుతున్న ఇద్దరు డ్రైవర్లు, ఆటో తోలుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వాహనాలు సీజ్ చేశామన్నారు. సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

నాయుడుపేట డీఎస్పీ కార్యాలయం వద్ద సీజ్ చేసిన వాహనాలు

రోడ్డంతా గుంతలు.. ఎలా రాకపోకలు

నాయుడుపేట నుంచి మేనకూరు సెజ్‌కు వెళ్లే మార్గంలో రోడ్డంతా గుంతలు పడింది. భారీ వాహనాలు తిరిగే దారి పట్టించుకోకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. రాత్రివేళల్లో టిప్పర్లు తిరగడంతో రోడ్డు మరీ దారుణంగా తయారవుతోంది. నిత్యం వాహనాలు తిరిగే దీనిని బాగు చేయాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

మడుగులా మురుగు.. తొలగించేదెవరు?

తడకండ్రిగ పంచాయతీ రాజీవ్‌నగర్ కాలనీ ప్రజలకు మురుగు నీటి కాలువ ఏళ్ల తరబడిగా ఏర్పాటు కాలేదు. కాలనీకి వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కనే మురుగు మడుగులా మారింది. ఏపీ గ్రామీణ బ్యాంకు, హెచ్‌పీ గ్యాస్ కార్యాలయానికి వచ్చే వినియోగదారులు మురుగు నీటిలోనే నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహన దారులు అదుపుతప్పి గుంతల్లో పడిపోతున్నారు. – న్యూస్‌టుడే, తడ

ప్రమాదాలు జరుగుతున్నా పట్టదా!

వాకాడు-చిట్టమూరు మార్గంలో చెరువు మూలకట్ట వద్ద ప్రమాదకర మలుపు ఉంది. మలుపు పక్కన చెట్ల పొదలు కమ్ముకోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. పొదలు తొలగిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ర.భ.శాఖ అధికారులకు విన్నవిస్తున్నా.. పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, వాకాడు

రహదారా.. డంపింగ్ యార్డా!

పండ్లూరు జాతీయ రహదారి నుంచి ఓజిలికి వెళ్లే మార్గంలో ర.భ రోడ్డు పక్కనే ప్లాస్టిక్ వ్యర్థాలు పడేశారు. ఈ దారిలో రాకపోకలు సాగించే వారు దుర్వాసన భరించలేక అవస్థలు పడుతున్నారు. జాతీయ రహదారికి పక్కనే ఉన్న ప్రముఖ రెస్టారెంటులో వ్యర్థాలను ఇక్కడ పడేస్తున్నారని స్థానికులు అంటున్నారు. అధికారులు తొలగింపు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఓజిలి

కోతకు గురై.. ప్రయాణికులకు అవస్థ

పూలతోటమిట్ట సమీపంలో ఉన్న ర.భ రహదారి చప్టాపై ప్రమాదం పొంచి ఉంది. పూలతోట చెరువు నిండిన తరువాత అదనపు నీరు ఈ చప్టా నుంచి కింద ఉన్న మరో చెరువుకు వెళ్తుంది. దీని వల్ల ఇది కోతకు గురై.. గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, దొరవారిసత్రం

ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం దివాళా

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన మాజీ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దివాళా చేశారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విమర్శించారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో 63 మంది లబ్ధిదారులకు రూ.43 లక్షలు విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కులు అందించారు. వైకాపా ఐదేళ్ల పాలనలో పేదలకు సీఎం సహాయనిధి చెక్కులు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు సత్యనారాయణ, టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆనంద్, నేతలు సోమయ్య, కోటిరెడ్డి, చంద్రమౌళిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందించి, మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

మేమున్నాం.. మీకు తోడుగా..

సూళ్లూరుపేట: 88979 08890
నాయుడుపేట: 80085 73970
వెంకటగిరి: 80085 73966

నాయుడుపేట, న్యూస్‌టుడే: **సమస్య:** నాయుడుపేట మండలం మేనకూరు పంచాయతీలో రోడ్డుపై మురికి నిలిచిపోయింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది: – స్థానికులు

సమాధానం: రోడ్డుపై మురికినీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం. – కమిషనర్, ఫజులుల్లా

సమస్య: మండలంలోని గొట్టిప్రోలు బీసీ వసతి గృహంలో మరుగుదొడ్లు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – స్థానికులు

సమాధానం: కొన్ని మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాం. మరికొన్ని నిర్మిస్తాం. –సర్పంచి, రామిరెడ్డి

సమస్య: పట్టణంలో మార్కెటు వీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. – స్థానికులు

సమాధానం: కుక్కల నియంత్రణకు ప్రణాళిక సిద్ధం చేశాం. ఇబ్బందుల్లేకుండా చేస్తాం.– కమిషనర్, ఫజులుల్లా

పేదల విషయంలో రాజకీయాలు వద్దు

చిట్టమూరు, న్యూస్‌టుడే: పేదలకు సాయం చేసే విషయంలో ఎలాంటి రాజకీయాలు వద్దని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పెళ్లకూరు పంచాయతీ తిమ్మారెడ్డివాగులో ప్రజాదర్బార్ నిర్వహించారు. ముందుగా రూ.25 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రంను ఆయన ప్రారంభించారు. తర్వాత మండలంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.7.28 కోట్లు రుణాల చెక్కును అందజేశారు. సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్మన్ ప్రమీల, తెదేపా మండల అధ్యక్షుడు గణపర్తి కిషోర్‌నాయుడు, నేతలు అన్నారెడ్డి మనోజ్‌రెడ్డి, భారతమ్మ, సునీల్‌రెడ్డి, బాబురెడ్డి, మధురెడ్డి పాల్గొన్నారు.

❖ ఈశ్వరవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మొలకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

తిమ్మారెడ్డివాగులో భోగి మంట వేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్, నేతలు

సంక్రాంతి ముందస్తు సంబరాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు పలు గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భోగిమంటలు వేసి చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో టిడ్కో గృహ సముదాయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ బహుమతులు అందించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ సాంబశివయ్య, ప్రధానోపాధ్యాయిని రాధ, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు. **సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని ఎస్‌వీఎస్‌ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ఎస్.బి శంకర్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పతంగి పోటీలు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాలలో భోగి మంటను వేశారు. **నాయుడుపేట:** పట్టణంలోని బిరదవాడ సమీపంలో నిర్మించిన టిడ్కో గృహాల వద్ద శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి ముందస్తు వేడుకలు నిర్వహించారు. గృహాల వద్ద రంగులతో ఆకట్టుకునే ముగ్గులు వేసి సంబరాలు చేశారు. సంక్రాంతి తరువాత పనులు పూర్తయిన 60 గృహాలను లబ్ధిదారులకు అప్పగించనున్నట్లు కమిషనర్ ఫజులుల్లా తెలిపారు. మెప్మా సీఎంఎం సురేంద్ర, సీవోలు నారాయణమ్మ, చెంచులత, డీసీవో ముషీర్ అహ్మద్ పాల్గొన్నారు. **నాయుడుపేట పట్టణం:** రాజగోపాలపురం పాఠశాల్లో విద్యార్థులు భోగి మంటలు వేశారు. పలు వేషధారణలతో పురవీధుల్లో తిరిగారు. విన్నమాల ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరిపారు.

చిత్రలేఖనం పోటీలు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో మన సంస్కృతి, సంప్రదాయం అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ స్థానం రూ.2,116, రెండో బహుమతి రూ.1,516, మూడో బహుమతి రూ.1,116 అందజేశారు. నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన జాస్మిన్‌కు డీవైఈవో సనత్‌కుమార్ నూతన వస్త్రాలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయిని మృదుల ఉన్నారు.

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న డీవైఈవో సనత్‌కుమార్

కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు శిక్షణ

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో వెలుగు కార్యాలయంలో ఆదర్శ గ్రామాల మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్‌డీవో పీడీ శోభన్‌బాబు మాట్లాడుతూ మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలని, ఈ 5 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి సాధించాలని తెలిపారు. ముగ్గుల పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా అధికారి లోకనాథం, ఏపీఎం ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

రామపురం, చెర్లోపల్లిలో గ్రామసభలు

బాలాయపల్లి, డక్కిలి, న్యూస్‌టుడే: రీసర్వే గ్రామాల్లో పట్టాదారు పుస్తకాల పంపిణీ ముగిసింది. బాలాయపల్లి మండలం రామపురంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో తహసీల్దారు విజయలక్ష్మి ప్రసంగిస్తూ 15 గ్రామాలకు 3,532 పుస్తకాలకుగాను 1520 పంపిణీ చేశామన్నారు. మిగతా వాటిల్లో 673 మంది మృతి చెందిన రైతుల పేర్లతో ముద్రితమైన దృష్ట్యా మ్యుటేషన్ చేసి వారసుల పేర్లతో కొత్త పుస్తకాలు తెప్పిస్తామన్నారు. 1025 నోషనల్ ఖాతా నంబర్లతో, మరో 126 ఆధార్ సంఖ్యకు ఈకేవైసీ అనుసంధానం లేక పంపిణీ చేయలేదన్నారు. ✦ డక్కిలి మండలం చెర్లోపల్లి, సూరాయపాళెంల్లో తహసీల్దారు శ్రీనివాసులు పంపిణీ చేశారు. 12 గ్రామాల్లో 2,153 పుస్తకాలకు గాను భూ యజమానులు మృతి చెందడం, నోషనల్ ఖాతా నంబర్లతో ముద్రితమవడం వంటి కారణాలతో 300కుపైగా పంపిణీ చేయలేదన్నారు.

రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన అధికారులు

పీ4తో మెరుగైన జీవన ప్రమాణాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పీ4తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం కలెక్టర్‌కు వెంకటగిరి నియోజకవర్గంలో టీవీఎస్ సంస్థ చేస్తున్న అభివృద్ధిని వివరించారు. యంగ్ ప్రొఫెషనల్ చెంచయ్య మాట్లాడుతూ సంస్థ ద్వారా ఇప్పటికే అంగన్‌వాడీ, పాఠశాలలు, ఆలయాలను అభివృద్ధి పరిచినట్లు చెప్పారు. సంస్థ చేస్తున్న పలు అభివృద్ధి పనులను తెలిపారు. చీఫ్ ప్లానింగ్ అధికారి రాజశేఖర్, ప్రత్యేకాధికారి ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టీవీఎస్ సంస్థ చేస్తున్న అభివృద్ధిని కలెక్టర్‌కు వివరిస్తున్న ప్రతినిధులు

డ్రంకన్ డ్రైవ్ కేసు

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలో ఓ వ్యక్తి మద్యం తాగి వాహనం నడపటంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిఖిల్ బాబు తెలిపారు. ఆ మేరకు రూ.పది వేలు జరిమానా విధించినట్లు చెప్పారు.

యువత లక్ష్యం కలిగి ఉండాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: యువత తమకంటూ లక్ష్యం కలిగి ఉండాలని వెంకటగిరి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాంధీ అన్నారు. శుక్రవారం బీఎన్ఎస్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తుకు బానిసలుగా మారి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు అనుపమ, భావన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాంధీ

ఉపాధి పనుల్లో అక్రమాలు

✦ రూ.88,936 వేల రికవరీ

నాయుడుపేట, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలో శుక్రవారం జరిగిన సామాజిక ప్రజావేదికలో ఉపాధి పథకంలో అవకతవకలను అధికారులు గుర్తించారు. బాధ్యుల నుంచి రూ.88,936 వేలు రికవరీ చేశారు. పీడీ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో.. సామాజిక ప్రజావేదిక తనిఖీ అధికారులు పంచాయతీల వారిగా జరిగిన పనులను, వాటి నివేదికలను వివరించారు. పలు చోట్ల పనులు చేయకనే మాస్టర్లలో పేర్లు నమోదు చేసి ఉండడం.. మరికొన్ని గ్రామాల్లో చెల్లింపులకు తగినట్లు పనులు లేకపోవడం.. విదేశాల్లో ఉన్న వ్యక్తుల పేర్లు మాస్టర్లో నమోదు చేసి నిధులు దుర్వినియోగం చేయడాన్ని ప్రశ్నించారు. ఏపీవో గణేష్, సామాజిక తనిఖీ అధికారి లోకేశ్, డీఆర్పీలు అంకయ్య, చెంచు కృష్ణయ్య, ఎంపీపీ ధనలక్ష్మీ, ఎంపీడీవో సురేష్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ వేదిక నిర్వహిస్తున్న పీడీ శ్రీనివాసప్రసాద్, ఇతర అధికారులు

ప్రతిభ చాటారు.. విజేతగా నిలిచారు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల విద్యార్థులకు ప్రకృతి, జీవవైవిధ్యం గురించి డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎంపిక చేశారు. విజేతలైన విద్యార్థులకు రేపు బహుమతులు ఇవ్వనున్నారు. కార్యక్రమంలో ఎంఈవో1 సునీలా, ఎంఈవో2 శీనయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆగని పంపుసెట్లు, స్టార్టర్ల చోరీలు

● రైతుల ఫిర్యాదులను పట్టించుకోని పోలీసులు

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ పంపుసెట్ల చోరీలు గత రెండేళ్ల కాలంలో ఎక్కువ కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెళ్లకూరు, నాయుడుపేట, ఓజిలి మండలాల్లో స్వర్ణముఖి తీరంలో వ్యవసాయ పంపుసెట్లు అధికంగా ఉన్నాయి. వీటికి రాగి తీగలతో కూడిన స్టార్టర్లు అమర్చుతారు. కొందరు ఏటా పంటలు సాగు చేసే సమయంలో పంపు సెటక్లు ఉన్న స్టార్టర్ల తీగలు కత్తిరించి.. వీటిని వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

సాగు కాలంలోనే

ఏటా డిసెంబరు, జనవరిలో ఈ తరహా చోరీలకు పాల్పడుతున్నారు. ఈ సమయంలో రైతులు రెండో పంటకు సిద్ధమవుతుంటారు. కొన్ని చోట్ల నాట్లు వేసి ఉంటారు. దీంతో రైతులు గత్యంతరం లేక కొత్తవి తెచ్చుకోవాల్సిన పరిస్థితి. గత ఏడాది జనవరిలో పెళ్లకూరు మండలంలో నెలబల్లి, భీమవరం, అక్కగారిపేట, జీలపాటూరు, చిల్లకూరు ప్రాంతాల్లో 60 వరకు స్టార్టర్లు దొంగిలించారు. వీటిపై స్థానిక రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మళ్లీ అమర్చుకోవాలంటే అదనపు వ్యయం

సీఎన్‌పేట సమీపంలో విద్యుత్తు నియంత్రికను పడగొట్టి రాగి తీగలను చోరీ చేశారు. నాయుడుపేట మండలంలో కాపులూరు చిలమత్తూరు గ్రామాల్లో ఏడాది క్రితం 20 వరకు స్టార్టర్ల చోరీ జరిగింది. పంపుసెట్టుకు ఉన్న స్టార్టరు కొనుగోలు చేసి అమర్చాలంటే రైతుకు రూ.6 వేలు ఖర్చు అవుతుంది. చోరీ జరిగిన ప్రతిసారి కొత్తది కొనుగోలు చేసి అమర్చడం, దొంగలు వీటిని కత్తిరించి తీసుకెళ్లడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక తవ్వకాలతో

స్వర్ణముఖి నదీ తీరంలో అక్రమ ఇసుక తవ్వకాలతో చిగురుపాడు కలవకూరు, పుల్లూరు మెట్టు ప్రాంతాల్లో నదిలో రైతులకు చెందిన పైపులైన్లు ధ్వంసం అయ్యాయి. ఇటీవల వరద తాకిడికి పంపుసెట్లు మరమ్మతులకు గురయ్యాయి. తాజాగా స్టార్టర్లు ఎత్తుకెళ్లారు. అన్నదాతల ఆక్రందన వినేవారు కరవయ్యారు.

దర్యాప్తులో అలసత్వం

పొలాల్లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నా పోలీసులు దృష్టి సారించడం లేదు. చోరీల సమయంలో రైతులు ఇస్తున్న ఫిర్యాదులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. గత ఏడాది జరిగిన చోరీలు ఛేదించి ఉంటే మళ్లీ ఇవి జరగకుండా ఉండేవని రైతులు వాపోతున్నారు.

(c) eenadu

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం శుక్రవారం దాదాపు అయిదు గంటల సేపు సాగింది. ఇన్‌ఛార్జి మంత్రి డీఎస్‌బీవీ స్వామి, కలెక్టర్ హరేంధిరప్రసాద్, విప్ గణబాబు, ఎంపీ శ్రీభరత్‌ను చిత్రంలో చూడొచ్చు.

–న్యూస్‌టుడే, వన్‌టౌన్ ... 14లో

కంచేస్తాం.. పంచేస్తాం!!

ప్రభుత్వ భూమి నిర్భీతిగా ఆక్రమణ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ, రెవెన్యూ శాఖల మధ్య కొరవడిన సమన్వయం ఆక్రమణదారులకు వరంలా మారుతోంది. కళ్లముందు ఇష్టారీతిన కబ్జాలు జరుగుతున్నా తమది కాదన్నట్లు వ్యవహరిస్తు చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు అక్రమార్కుల పరమవుతున్నాయి. ✦ పీఎంపాలెం హౌసింగ్‌బోర్డు కాలనీ ఎల్ఐజీ నివాసాల వద్ద అటవీ శాఖ ప్రహరీకి చేరువగా సుమారు రూ.10 కోట్లు విలువ చేసే ప్రభుత్వ ఖాళీ స్థలం ఉంది. ఆర్‌హెచ్ కాలనీ నీళ్ల ట్యాంకు నుంచి సాయిబాబా ఆలయం వరకు ఉన్న ఈ భూమిని కొందరు కబ్జా చేసి ఇళ్ల స్థలాలుగా హద్దులు వేసుకుని రాత్రికి రాత్రి ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. మరికొందరు కంటైనర్లు ఏర్పాటు చేశారు. కొందరు వైకాపా నాయకుల ప్రోద్బలంతో, పేదల ముసుగులో ఈ ఆక్రమణలకు తెరతీసినట్లు సమాచారం. సుమారు 30కి పైగా ప్లాట్లు వేయడంతో పాటు నేడో రేపో పక్కాగా రేకుల షెడ్లు నిర్మించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గత 20 రోజులుగా బహిరంగంగా ఈ కబ్జాల తంతు జరుగుతున్నా జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక్కడి విషయంపై ఆయా శాఖల ఉన్నతాధికారులకు, కింది స్థాయి అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా ఇంత వరకు ఎలాంటి చర్యలకు ఉపక్రమించక పోవడంపై విమర్శలొస్తున్నాయి.

ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఆక్రమించి వేసిన ఇనుప కంచె

చలి పంజా... మన్యం గజగజ

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతం చలికి గజగజ వణుకుతోంది. అరకులోయలో శుక్రవారం అత్యల్పంగా 4.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు.

సందడిగా దీప స్తంభ పండగ ..18లో

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు గౌడ, శెట్టిబలిజ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గౌడ, శెట్టిబలిజ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జనవరి 10న), రేపు(ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ✦ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

(c) eenadu

బహుముఖ ప్రజ్ఞాశాలి... 'జయలక్ష్మి'

తెలుగు, హిందీ భాషల వ్యాప్తికి కృషి

జయలక్ష్మి

జ్ఞానాపురం, న్యూస్‌టుడే

తెలుగు, హిందీ భాషల్లో అనేక పుస్తకాలు, వ్యాసాలు, కథలు, కవితలు రాసి, అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సంస్కృతిని ప్రచారం చేస్తున్నారీ బహుముఖ ప్రజ్ఞాశాలి... 'డాక్టర్ పీకే.జయలక్ష్మి'. ఆమె రచనలు ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ద్వారా ప్రసారమవుతున్నాయి. **నేడు ప్రపంచ హిందీ దే** సందర్భంగా ఆమె ప్రతిభపై కథనం.

ఇదీ నేపథ్యం.. : ■ నగరానికి చెందిన జయలక్ష్మి జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో హిందీ విభాగాధిపతిగా సేవలు అందిస్తున్నారు. ఆమె ఇప్పటి వరకు 50కి పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పరిశోధక పత్రాలు సమర్పించారు.

■ 2005 నుంచి 'ప్రతిభ' పేరిట స్వీయ సంపాదకీయంలో హిందీ పత్రికను నిర్వహిస్తూ... విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. విదేశీ మంత్రిత్వ శాఖ, భారతీయ సాంస్కృతిక సంబంధాల పరిషత్ తరఫున రెండేళ్ల పాటు బల్గేరియాలోని సోఫియా విశ్వవిద్యాలయంలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పని చేశారు. అక్కడి విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను బోధించారు. ఆమె మార్గదర్శకత్వంలో పలువురు విద్యార్థులు పీహెచ్‌డీలు పూర్తి చేశారు. ఇంకొందరు కొనసాగిస్తున్నారు.

■ ఆమె మొత్తం 8 తెలుగు, 8 హిందీ పుస్తకాలు రచించి, ప్రచురించారు. అలాగే 177 పరిశోధక వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. 12 సెమినార్ జర్నల్స్‌కు, 4 హిందీ పాఠ్య పుస్తకాలకు సంపాదకీయం వహించారు.

సేవలకు గుర్తింపు : ఆమె సేవలకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 30కిపైగా అవార్డులు దక్కాయి. రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు, విశిష్ట హిందీ సేవా సన్మాన్, మహిళా రత్న, విశాఖ హిందీ రత్న, ఉగాది పురస్కారం, ఉమెన్స్ ఐకాన్, దుబాయి హిందీ అకాడమీ నుంచి నారీ శక్తి భాషా సన్మాన్, నేపాల్‌లో గ్లోబల్ పీస్ అవార్డు... ఇలా పలు పురస్కారాలు సొంతం చేసుకున్నారు.

సాహిత్యంపై పట్టు : ■ హిందీ సాహిత్య భారతీ, విశాఖ సాహితీ, సహృదయ సాహితీ, వాజా వంటి సంస్థల్లో కీలక సభ్యురాలిగా ఉంటూ.. తెలుగు, హిందీ భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. వివిధ దేశాల్లో పర్యటిస్తూ, పలు వేదికలపై భారతీయ సాంస్కృతిక విలువలను ప్రచారం చేస్తున్నారు. 'ప్రొఫెసర్ పీకే జయలక్ష్మి' పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ హిందీ బోధన సాగిస్తున్నారు. ప్రతి ఆదివారం నగరంలోని శిశువికాస్ విద్యార్థులకు ఉచితంగా హిందీ శిక్షణ ఇస్తున్నారు.

రచించిన తెలుగు, హిందీ పుస్తకాలు

రోడ్ల నిర్మాణంలో జాప్యమెందుకు?

వాడీవేడిగా సాగిన డీఆర్సీ సమావేశం

సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ప్రతిపాదించిన అనుసంధాన రహదారుల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుండడంపై జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జూన్ నుంచి ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభించేలా కసరత్తు జరుగుతుంటే, రహదారులకు సంబంధించి భూసేకరణ అంశమే కొలిక్కి రాకపోవడంపై మండిపడ్డారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు నత్తనడకను సాగుతున్నాయని ఆరోపించారు.

★ విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం దాదాపు అయిదు గంటలసేపు సాగింది. అనుసంధాన రహదారుల నిర్మాణంతో పాటు, ఇతర అంశాలపై చర్చ జరిగింది.

★ **ఇన్‌ఛార్జి మంత్రి డీఎస్‌బీవీ.స్వామి :** విశాఖ కీర్తిప్రతిష్ఠలు పెరిగేలా అభివృద్ధి ప్రాజెక్టుల కార్యాచరణ అమలు చేయాలి. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు, తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నగరంలో నీటి నిల్వ రిజర్వాయర్ల సామర్థ్యం పెంచాలి. భూ సర్వే పక్కాగా చేపట్టాలి. టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి. మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించాలి. మాతా శిశు మరణాలు తగ్గించాలి.

★ **ఎంపీ శ్రీభరత్ :** 'మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణంలో వేగం పెంచాలి. జిల్లాలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలి.

★ **కలెక్టర్ హరేంధిరప్రసాద్ :** జిల్లాలో కాలుష్య నివారణకు పటిష్ఠ చర్యలు అమలు చేస్తున్నాం. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలకు భారీగా జరిమానాలు విధిస్తున్నాం. నగరంలో పలుచోట్ల ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే ద్వారకానగర్ వద్ద ఉన్న ఓ కేంద్రం జాతీయ ఎయిర్ క్వాలిటీ కంట్రోల్ కేంద్రంతో అనుసంధానమై ఉంది. ఆ కేంద్రం డేటాను మాత్రమే విశ్లేషించడంతో విశాఖలో కాలుష్యం ఎక్కువగా ఉన్నట్లు నివేదికలు వస్తున్నాయి.

★ **ప్రభుత్వ విప్ గణబాబు :** ఎన్ఏడీ వద్ద చేపట్టిన ఆర్వోబీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. గోపాలపట్నం తహసీల్దార్ కార్యాలయానికి పక్కా భవనం నిర్మించాలి.

★ **గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు:** కోర్టు కేసుల పరిష్కార అంశాలపై అధికారులు దృష్టి సారించి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి. గాజువాకలో 296 జీఓను పక్కాగా అమలు చేయాలి.

★ **ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు :** పాఠశాలలకు ప్రహరీలు నిర్మించి, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలి. ఆకతాయిల చర్యలను అడ్డుకోవాలి. ప్రభుత్వ భూములను పరిరక్షించాలి.

★ **దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ :** దక్షిణం పరిధిలో రైతుబజార్ ఏర్పాటు చేయాలి. జ్ఞానాపురం మార్కెట్‌కు అదనపు స్థలం కేటాయించాలి. జిల్లాస్థాయిలో కొందరు అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదు.

★ **పెందుర్తి ఎమ్మెల్యే రమేష్‌బాబు :** పెందుర్తిలో సామాజిక భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలి. మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి.

★ సమావేశంలో మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులునాయుడు, వరుదు కల్యాణి, కార్పొరేషన్ ఛైర్మన్లు సీతంరాజు సుధాకర్, గండి బాబ్జీ, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ.ప్రణవ్‌గోపాల్, జేసీ మయూర్‌అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

WALK-IN-INTERVIEW
A 3 Decades well estd. ORG. Required
❖ZONAL MANAGERS: M/F- 3 No's
☛P.G., 35+ Working/ Retd; Central/ State/ All Dept's, GR-1 Gaz. Officers.
☛Salary+ Perks: Rs. 2.50 Lakhs P.M.
❖DIVL. MANAGERS: M/F- 9 No's
☛Degree, 30 +, All Govt. & Private Sectors Retd.
☛Salary + Perks Rs. 2.00 Lakhs P.M.
❖BRANCH MANAGERS: Only Female
☛25 +, Degree, 3Yrs. Marketing exp. in any sector
☛Salary + Perks Rs. 1.50 Lakhs.
INTERVIEWS ON: 10th & 11th - Jan-26
Con: RAMA NAIDU, M.A
DOCTORS COLONY, VSP
Ph: 7893784569

ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యంగా బస్సులు నడపాలి

మాధవధార, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు బస్సులు నడపాలని, ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ డీటీవో ఆర్.సి.హెచ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం బస్సులు నడపాలని, వివిధ కారణాలను చూపి బస్సులను అకస్మాత్తుగా రద్దు చేయడం, వాయిదా వేయడం వంటివి చేస్తే ప్రయాణికులు ఇబ్బందులు పడతారన్నారు. ప్రతి బస్సులో ఇద్దరు డ్రైవర్లు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారం ఉండాలని తెలిపారు. అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్ 9281607001 బస్సులో ప్రయాణికులందరికీ కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న డీటీవో ఆర్.సి.హెచ్.శ్రీనివాస్

ప్రొటోకాల్ ఉల్లంఘనపై మేయర్ ఆగ్రహం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశంలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై మేయర్ పీలా శ్రీనివాసరావు మండిపడ్డారు. సమావేశంలో చివరి సీటు కేటాయించడంపై కినుక వహించి, బయటకు వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. జిల్లా అధికారులు గమనించి, వెంటనే ఆయన వద్దకు వెళ్లి సర్దిచెప్పారు. ప్రత్యేక ఆహ్వానితునిగా మాత్రమే మేయర్ హాజరవుతారని చెప్పడంతోనే చివరిలో కుర్చీ ఏర్పాటు చేశామని వివరణ ఇచ్చారు. ఆ తర్వాత ఇన్‌ఛార్జి మంత్రి సీటు దగ్గరలోకి మేయర్ సీటును మార్చారు.

యూసీడీ డీపీఓగా పద్మజ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ యూసీడీ డీపీఓగా బీహెచ్‌వీఆర్.పద్మజ నియమితులయ్యారు. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళంలో అసిస్టెంట్ ఆడిట్ అధికారిణిగా పని చేస్తున్న పద్మజ డిప్యుటేషన్‌పై విశాఖ వస్తున్నారు. ప్రస్తుతం యూసీడీ డీపీఓలుగా మొత్తం ఏడుగురు ఉండగా, ఇప్పుడు మరొకరిని నియమించారు. ఇప్పుడు ఉన్న వారికే పని లేకపోవడంతో సహాయ వైద్యాధికారులుగా, జెడ్సీలుగా బాధ్యతలు అప్పగించారు. అయితే కొందరు అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి, పైరవీలతో విశాఖలో ఉండేందుకు వీలుగా డీపీఓలుగా ఇతర సంస్థల నుంచి డిప్యుటేషన్‌పై వస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

★ వేపగుంట- జుత్తాడ మధ్య అభివృద్ధి చేయనున్న 80 అడుగుల రహదారికి జీవీఎంసీ సాధారణ నిధుల నుంచి రూ.22.39 కోట్లు వినియోగించుకునేలా మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ అనుమతులు ఇచ్చింది.

సరకు రవాణా సామర్థ్యం పెంపుపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : భవిష్యత్తులో పోర్టు సరకు రవాణా నిర్వహణ సామర్థ్యాన్ని మరింతగా మెరుగుపరుచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయానం, జలరవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ సూచించారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం విశాఖ పోర్టును సందర్శించారు. పోర్టు కార్యకలాపాలు, అభివృద్ధి పనులు, పీపీపీ బెర్త్‌ల పనితీరు, కార్గో హ్యాండ్లింగ్, ఆర్థిక పరిస్థితి, రోడ్డు, రైలు మార్గాల అనుసంధానం, మౌలిక వసతులు, బెర్తుల ఆధునికీకరణ, యాంత్రీకరణ, పైవంతెనల నిర్మాణం, ఫిషింగ్ హార్బర్ నిర్వహణ... తదితర అంశాలపై ఆరా తీశారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేటు లిమిటెడ్(వీసీటీపీఎల్)ను సందర్శించి, కంటైనర్ స్కానింగ్ తీరును పరిశీలించారు. అంతకు ముందు ఆయనకు పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు, ఉప ఛైర్‌పర్సన్ రోష్ని అపరాంజి, ఇతర అధికారులు స్వాగతం పలికారు. పోర్టు సీఐఎస్ఎఫ్ సిబ్బంది గౌరవ వందనం అందించారు.

పోర్టు ఛైర్మన్ అంగముత్తు, ఉప ఛైర్‌పర్సన్ రోష్ని అపరాంజి, ఇతర అధికారులతో మాట్లాడుతున్న కేంద్ర నౌకాశ్రయాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్

మంత్రి లోకేశ్‌తో భేటీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన చోడె వెంకటపట్టాభిరామ్, లొడగల కృష్ణ శుక్రవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను అమరావతిలో కలిశారు. కీలక బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంతో పాటు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి కీలక సూచనలు చేశారు.

నారా లోకేశ్‌తో పట్టాభిరామ్, కృష్ణ

సమర వర్సిటీ ఛైర్మన్ సందర్శన

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇథియోపియాలోని సమర విశ్వవిద్యాలయం ఛైర్మన్ డాక్టర్ మహమ్మద్ ఉస్మాన్ దరాస శుక్రవారం సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ పరిశోధనలు, ఇతర విభాగాల్లో పరస్పర సహకారానికి డీఎస్ఎన్ఎల్‌యూ వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావుతో చర్చించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఇథియోపియాలో విద్య, అందుబాటులో ఉన్న వసతుల కోసం దరాస వివరించారు.

డాక్టర్ మహమ్మద్ ఉస్మాన్ దరాసను విద్యార్థులకు పరిచయం చేస్తున్న వీసీ సూర్యప్రకాశరావు

ఈనెల 11 నుంచి గురుపూజోత్సవాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ ది వరల్డ్ టీచర్ ట్రస్ట్(జగద్గురు పీఠం) ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 13 వరకు మాస్టర్ సీవీవీ 65వ గురుపూజోత్సవాలను జిల్లా పరిషత్ సమీపంలోని అంకోసా ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు సంస్థ కార్యనిర్వాహక సభ్యులు చింతలపాటి సత్యదేవ్, అజ్జరపు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1962లో గురు పూజలను మాస్టర్ ఎక్కిరాల రామకృష్ణ(ఇ.కె.) గుంటూరులో ప్రారంభించారని తెలిపారు. దేశం నలుమూలల నుంచి 2500 మంది, జర్మనీ, అర్జెంటీనా, స్పెయిన్, అమెరికా దేశాల నుండి 25 మంది విదేశీ సాధకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ధారోత్సవాలకు గంగధార ముస్తాబు

ధారోత్సవాలకు ముస్తాబైన గంగధార పరిసరాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై శనివారం నుంచి ప్రారంభం కానున్న ధారోత్సవాలను పురస్కరించుకుని పవిత్ర గంగధార పరిసరాలను అధికారులు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గంగధార ఎగువన ఉన్న రాతి మండపానికి సున్నాలు, రంగులు వేశారు. మండపానికి వెళ్లే మార్గంలో రంగవల్లికలతో అలంకరించారు. స్వామి, అమ్మవార్లకు నీరాట్టోత్సవంలో భాగంగా అభిషేకాలు నిర్వహించేందుకు ప్రత్యేక మండపాన్ని తీర్చిదిద్దారు. భోగి పండగ వరకు అయిదు రోజుల పాటు స్వామి, అమ్మవార్లు గంగధార వద్ద విశేష అభిషేకాలు, ఆరాధనలు అందుకుంటారు.

బెట్టింగ్ కేసులో ఇద్దరి అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: నగరంలో సంచలనం సృష్టించిన క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైం పోలీసులు ఎండాడలోని ఓ ఇంటిపై దాడులు చేశారు. అక్కడ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం పైడిపర్రు గ్రామానికి చెందిన మాకిరెడ్డి రాంబాబు (40), అదే మండలంలో సంజయ్ గాంధీనగర్‌కు చెందిన సత్య హేమ సుబ్రహ్మణ్యమూర్తి (33)లను అదుపులోకి తీసుకున్నారు. చరవాణులు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. బెట్టింగ్ కేసులో ఇటీవల పలువుర్ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	148	145
లైవ్	175	165
డ్రెస్డ్	254	300
స్కిన్‌లెస్	289	310

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

సూర్య సోలార్ ప్రాజెక్ట్ (PM SURYA GHAR SOLAR): డీలర్లు కావలెను ఆదాయం నెలకు 20,000/- ఆపైన ఏరంగం వారైనా జిల్లా/ మండలాల వారిగా చేరవచ్చు. వివరాలకు కాల్ చేయండి: 8919774276

EDUCATION

CRT, English Skills & Personality Development. Excellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభమైనదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ ✆7386201191

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆9121314141

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

REAL ESTATE

GENERAL

India's Largest Real Estate Company is looking for Channel Partners & Mediators at Visakhapatnam for Land purchase. Ct: 7386272829.

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు సెంట్. 9052345356, 7993766619.

FLAT FOR SALE

ATCHYUTAPURAM

వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరానికి సమీపంలో అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్‌లో 2BHK ఫ్లాటు కే|| 28.5 లక్షలు మాత్రమే. 7661942666

GAJUWAKA

900 Sft 2 BHK Flats for sale Vuda Colony, Near by Adarsha Ground Gajuwaka, Visakhapatnam. Cont: 9133337676.

KURMANNAPALEM

2BHK Flats, for Sale 960+80+18 Sft, Ready for Gruhapravesam, Phase-2, VUDA Layout @ Kurmannapalem, Owner. ✆ 8885516379.

MADHURAWADA

1529 Sft Flat Sale. Panorama Hills Celebrity Towers North East Facing 13th Flr, Modern Amenities ✆ 9000720732.

MVP COLONY

MVP Colony, Sector-8 Ushodaya Junction, 2BHK Flat with Seaview, for Sale, handover in 2 Months Ct : 9908232343.

PENDURTHI

2BHK 1000 Sft. & 3BHK 1260 Sft. Police Station, Pendurthi Jn. Zudio Backside Brundavan Garden. 8886216096, 9393108858.

RUSHIKONDA

3366 SFt. E/F 4 BHK Each Floor Single Flat Near Iskon Temple, Beach Road, Rushikonda, Vizag. Contact: 7095141019.

SIRIPURAM

1.16 Cr Siriavenue Apartment 3BHK N/F 1375 Sft UDS 46 Sqy Near Tirumala IIT Opp. Sampath Vinayaka Swamy Temple 9849352323

SEETHAMMADHARA

Rs.7,500/sft 3BHK Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

SUJATHANAGAR

Sale Sale New 3BHK Each Floor (Total G+5) 1990Sft Behind RK Function Hall 5Min. Walk to Main Rd, Sujathanagar. ✆6281051327

GENERAL

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

2BHK 1125 Sft. East & West Facing Flats for Sale at Pineapple Colony, Arilova with Car Park. 7396663627, 9985746625.

HOUSE FOR SALE

DWARAKANAGAR

HOUSE FOR SALE 444 Sq. YARDS (50 x 80) 3 STOREYED (5200 Sft) Old Building, EAST Facing, 40 Ft Road, CBM Compound, Behind CMR Jewellery. Near: Sampath Vinayaka Temple. Direct Parties only @ 7.5 Crores Cont: 9966195222 8142195222

GAJUWAKA

Independent House 113 Sq.Yrds Ramnagar Colony Sriharipuram with Car parking. Contact: 9895953690.

SUJATHANAGAR

సంక్రాంతి పండగఆఫర్ 60గ||జా. ఇండిపెండెంట్ ఇల్లు కేవలం 18లక్షలు వేపగుంట, పెందుర్తి BRTSరోడ్ 300mtrs 7075748999, 9948883937.

PLOT FOR SALE

ANANDAPURAM

భూమాత గ్రూప్ యొక్క ఆనందపురం- భోగాపురం ఏరియాలో 167, 200, 267, 533 చ||గ|| ఓపెన్ ప్లాట్స్ లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. 8885567211

BHEEMILI

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

BHOGAPURAM

CMR Gold Fields @ Savaravilli Jn towards Sun ray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.

VMRDA Approved Plots very near to Nathavalasa Toll Gate, Bhogapuram, C.Wall Parks etc, Bank Loans ✆ 9550666109.

సంక్రాంతి గోల్డెన్ ఛాన్స్ భోగాపురం ఎయిర్‌పోర్ట్ 5వ బెటాలియన్ ఎదురుగా విజయనగరంలో VMRDA, RERA అప్రూవ్ లేఅవుట్‌లో 167, 200, 334, 500, 1000 చ||గ||, ఇండ్లస్థలాలు అమ్మకం. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వాళ్లకు లక్ష రూపాయల 916 గోల్డ్ గిఫ్ట్. ✆ 7330811149.

2,69,000/-కే 100గ||లు భోగాపురం రణస్థలం హైవేకి 8kmలో 69 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజి||. ✆7672016183

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమింగ్‌పూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ళ స్థలాలు తక్కువ ధరలో 9949135149.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

PENDURTHI

పినగాడికి (పెందుర్తి) దగ్గర్లో - గుర్రంపల్లి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో VMRDA, RERA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ ఫుల్లీ డెవలప్డ్ రిసార్ట్ ప్లాట్లు 150 గ|| నుండి అతి తక్కువ ధరలో, బ్యాంక్ లోన్ & 5సం|| ఫ్రీ మెయింటెనెన్స్‌తో సేల్. 9502720094

SHEELANAGAR

Urgent Sale VUDA approved Plot @ STBL LN Gardens 143 Sq.Yds. 26,000 Per Yrd. East Facing Nr. Vignan Institute. 9182299459.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Pendurthy Gurrammapalem Commercial 1 Acre with 5000 Sft. Shed E/F for Sale. (at P.S.L.) Ph.: 9948599119.

విశాఖపట్నం లీలామహల్‌జంక్షన్ 688 Sq.Yds G+5 ఫ్లోర్స్ మొత్తం: 21680 Sft. కమర్షియల్ స్థలము అమ్మకం. 50 రూమ్స్. 1 ఫంక్షన్‌హాల్ నెలకు 6 లక్షలు అద్దెవస్తుంది. పూర్తి ఫర్నిచర్ కాలేజీలకు, హాస్టల్స్‌కుఅనుకూలం. లోన్ సదుపాయంకలదు. బిజినెస్ పార్టనర్ లేదా ఇన్వెస్టర్ కావలెను. 9154145710

TO LET

MADHURAWADA

3BHK Brand New Flat 1660 Sft Unfurnished 14th Floor Panoroma Hills Madhurawada, VSP. ✆ 6281051327.

SEETHAMMADHARA

Rental/Sale West Facing Flat No:1 Ram'sApt 960sft 2BHK with Pooja Room at B.S.Layout, Seethamadhara. 8309246838, 9441919865

COMMERCIAL

BEACH ROAD

600 Sft Office Space for Rent (Terrace) at Beach Road Mythrinagar, Vizag. Contact : 9030024268.

JOBS

Merchant Navy Required Seaman/ Oiler/Cook/ TME Electrical Officer. Qlf: 10th, 12th, ITI, B.Tech, Diploma. 9052220749, 9440939760

Opting Car Drives Available Contact: 9985039939.

Wanted DTP Operator MS Office, Photoshop Male or Female. Ph: 9705929214, 8019929214.

Receptionist cum Telecallers & Assistants Work from Your area. Earn Upto 30,000/- Pm. AJA HCS: ✆ 91004 28173

Wanted ITI and Diploma in Electrical Candidates both Men & Women Positives Controls Mulagada ✆ 9177199229, 8977790677

WANTED ❖ MANAGERS Above working / Retd. / VRS / Private & Public sector persons ❖Digital Marketing Experienced Female candidates. N R Chandra Kala, DGM B S Layout, Vizag ✆9441444567

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం||లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

బీచ్‌రోడ్ & MVPకాలనీ హోటల్ నందు పనిచేయుటకు నైట్&డే రిసెప్షనిస్ట్ (డ్రిగీ) *సర్వీస్ బాయ్స్- 3 కావలెను. వ:28-40 ఎవ్వైనా అనుభవం & లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. 9030024268.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

ప్రముఖ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) ఆఫీసు ఇంచార్జ్ కంప్యూటర్ నాలెడ్జి ఉన్నవారు అర్జంటుగా కావలెను. సంప్ర: 8885929369.

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీలో పనిచేయుటకు టెలీకాలర్స్ కావలెను. ఇంటర్/డిగ్రీ, జీతం 8K, 9AM to 6 PM. 9848577745/ 9666694545.

SECURITY GUARDS

Ex-ఆర్మీ సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ గంగవరం పోర్టులో కావలెను. 50 సం||లోపు, 8 Hrs డ్యూటీ, జీతం: 20,000. ✆ 97057 67888, 97051 56333.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **రాజాసాబ్**
స్క్రీన్-2: **రాజాసాబ్**

రహదారి నిర్మాణానికి డిమాండ్

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక కుంచమాంబకాలనీ నుంచి కాకిరెడ్డి మెట్ట, తోకాడకు వెళ్లే రహదారిని వెంటనే నిర్మించాలని స్థానిక నివాసితులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం నిరసనకు దిగారు. ప్లకార్డులు చేతపట్టుకుని, రోడ్డు నిర్మించాలని, ఆక్రమణలు తొలగించాలని నినదించారు. గత ఏడాది సెప్టెంబరులో రహదారి పనులకు శంకుస్థాపన చేసినా, నేటికీ పనులు చేపట్టకపోవడం దారుణమన్నారు. నివాసిత సంఘాల సభ్యులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

'యువతరంగ్'..అదుర్స్..!

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: విజ్ఞాన్ ఇంజినీరింగ్, ఫార్మా, మహిళా ఇంజినీరింగ్ కళాశాలలు సంయుక్తంగా రెండు రోజులపాటు చేపట్టిన 'యువతరంగ్ 2కే26' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీపూజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, పలువురు టాలీవుడ్ నటుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్మిత సుధారాణి, ప్రపంచ కప్-2025 విజేత జట్టు సభ్యురాలు పి.కరుణకుమారి, విజ్ఞాన్ విద్యాసంస్థల సీఈవో ఎన్.శ్రీకాంత్, రెక్టార్ వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం నారపాడు శివారు బల్జిపాలెం గ్రామంలో రోడ్డుపక్కన వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. -కె.శ్రీనివాసరావు, బల్జిపాలెం. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -మామిడి శంకరరావు, సర్పంచి, నారపాడు.

?: సబ్బవరం జోడుగుళ్ల సమీపంలో పేరుకుపోయిన వ్యర్థాలను కొన్ని రోజులుగా తరలించడం లేదు. -కె.సత్యనారాయణ, పెదనాయుడుపాలెం. ✓: వెంటనే పరిశీలించి తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 98వవార్డు పద్మావతినగర్‌లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -వెంకటేశ్వరరావు. ✓: పరిష్కారం: కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. -వెంకటస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం తీరాల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. -రమేశ్, వాడచీపురుపల్లి. ✓: వీధిదీపాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. -రమేశ్ నాయుడు, ఎంపీడీవో, పరవాడ

ఆదమరిస్తే దోచేస్తారు..

పండగ వేళ ముందు జాగ్రత్తలతో నేరాల నియంత్రణ

పెందుర్తి, న్యూస్‌టుడే: సంక్రాంతి.. తెలుగు వారందరికీ పెద్ద పండగ. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సొంతూళ్లకు వచ్చి పెద్దలను స్మరించుకుని కుటుంబమంతా సంతోషంగా సందడి చేస్తారు. ఉపాధి కోసం పల్లెలను వదిలి నగరానికి వచ్చిన వారంతా భోగి పండగ నుంచి సంక్రాంతి ముగిసే వరకు స్వగ్రామాలకు వెళ్లడం ఆనవాయితీ. ఇదే సమయంలో నేరగాళ్లు తాళాలు వేసి ఉన్న ఇళ్లపై కన్నేస్తారు. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పెందుర్తి నేర విభాగం ఎస్ఐ డి.సూరిబాబు సూచించారు. అవేంటంటే..

డి.సూరిబాబు, పెందుర్తి నేర విభాగం ఎస్ఐ

కాలనీల్లో అనుమానితులు సంచరించినా, అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ సూరిబాబు కోరారు. 1090, 100, 112 నెంబర్లతో పాటు పెందుర్తి నేర విభాగం ఎస్ఐ 83310 41618 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

- ★ విలువైన ఆభరణాలు, నగదు, వస్తువులు ఇంటిలో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలి.
- ★ పని మనుషులకు ఇంటి తాళాలు ఇచ్చి పొరుగూళ్లకు వెళ్లరాదు.
- ★ బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకుని వెళ్లేవారి చూపు మరల్చడానికి ఆరుబయట దొంగలు పడేసిన చిల్లర నోట్లకు ఆకర్షితులు కాకూడదు.
- ★ గొలుసు దొంగతనాల నేపథ్యంలో నడిచి వెళ్లే మహిళలు మెడను పూర్తిగా వస్త్రంతో కప్పుకోవాలి.
- ★ రాత్రివేళ పడుకునేటప్పుడు తలుపులు, కిటికీలకు తప్పనిసరిగా గడియ పెట్టాలి. విలువైన వస్తువులు కిటికీల వద్ద ఉంచకూడదు.
- ★ ఇంట్లో ఒంటరిగా ఉండే మహిళలు, వృద్ధులు అపరిచితులను లోనికి రానీయకూడదు. ఇళ్లకు ఇనుప గ్రిల్ గేట్లు ఏర్పాటు చేసుకోవాలి.
- ★ ద్విచక్ర వాహనాలకు హ్యాండిల్ లాక్ అమర్చుకోవాలి. ★ అపార్టుమెంట్లు, బహుళ అంతస్తు భవనాల్లోకి కొత్తవారిని వివరాలు తెలుసుకోకుండా అనుమతించరాదు.
- ★ ఆటోల్లో ప్రయాణించే వారు ఆభరణాలు, నగదు జాగ్రత్తగా చూసుకోవాలి.

ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌తో భరోసా

పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న ఎల్‌హెచ్ఎంఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలతో రిజిష్టర్ చేసుకోవాలి. ఇంటికి తాళాలు వేసి పొరుగూళ్లకు వెళ్లేవారు యాప్‌లోని 'రిక్వెస్ట్ పోలీస్ వాచ్' అభ్యర్థన ద్వారా పోలీసు సేవలను వినియోగించుకోచ్చు. సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న వారి ఇళ్లను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తారు.

విశాఖ ఎయిర్‌పోర్టును కొనసాగించాలి

భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ప్రస్తుతం సేవలు అందిస్తున్న ఎయిర్‌పోర్టును యథాతథంగా కొనసాగించాలని విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే (భాజపా) విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విశాఖ కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. "భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే, విశాఖ ఎయిర్‌పోర్టును మూసేయడం తగదు. అవసరమైతే ఈ అంశంపై ప్రజల అభిప్రాయం సేకరించాలి. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించిన ఏడు అనుసంధాన రహదారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అవి అందుబాటులోకి వచ్చే వరకు విశాఖ-విజయవాడ మధ్య కనీసం రెండు వందేభారత్ రైళ్లు ఏర్పాటు చేయాలి. అనుసంధాన రహదారులు లేకపోతే... విశాఖ నుంచి భోగాపురం వెళ్లి, అక్కడ నుంచి విమానంలో విజయవాడ వెళ్లాలంటే కనీసం 5.30 గంటల సమయం పడుతుంది. దానికి బదులుగా వందేభారత్ రైల్లో వేగంగా వెళ్లొచ్చు. రుషికొండ ప్యాలెస్‌ను పెద్ద సంస్థలకు ఇవ్వడం సరైంది కాదు. విశాఖ ఉత్సవ్ నిర్వహణ సమయంలో రుషికొండ ప్యాలెస్ సందర్శనకు ప్రజలకు అనుమతి ఇవ్వాలి" అని విష్ణుకుమార్‌రాజు అన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలి

బాలికలతో ఎన్టీపీసీ హెచ్‌వోపీ ఆయస్కాంత జెనా తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ ఆయస్కాంత జెనా అన్నారు. బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోతరగతి చదువుతున్న 115 మంది బాలికలకు శుక్రవారం ఎన్టీపీసీ దీపాంజలినగర్ బాలభారతి పబ్లిక్‌స్కూల్లో ఏర్పాటు చేసిన రెండురోజుల వింటర్ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కెరీర్ గైడెన్స్, నాయకత్వ లక్షణాలతో పలు సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.

అనుమానిత వ్యక్తులుంటే సమాచారం ఇవ్వండి

సీఐ మల్లికార్జునరావు

పరవాడ, న్యూస్‌టుడే: పండగ వేళ దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతికి సొంతూరు వెళ్లేవారు బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్లు, నమ్మకమైన బంధువుల ఇళ్ల వద్ద భద్రపరచుకోవాలన్నారు. ఇంట్లో విలువైన వస్తువులు విడిచిపెట్టి ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు ముందుగా సమాచారమిస్తే సంబంధిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పండగల సమయంలో నిరంతర పోలీస్ గస్తీ ఉంటుందన్నారు.

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

వేపగుంట, న్యూస్‌టుడే: వరలక్ష్మీనగర్ సమీప ప్రభుత్వ స్థలంలో శుక్రవారం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ఆక్రమణదారులకు, రెవెన్యూ అధికారులకు మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. రెవెన్యూ అధికారులు తొలుత యంత్రాలతో పది షెడ్లు తొలగించగా.. ఆక్రమణదారులంతా అడ్డుకున్నారు. తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ విధులకు వారంతా ఆటంకం కల్పించడంతో ఆక్రమణలను ప్రోత్సహిస్తున్న ఐదుగురిపై సంబంధిత అధికారులు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఎరుకల సంఘ సభ్యులు డిమాండ్ చేశారు.

బైఠాయించిన ఆక్రమణదారులు

40 కిలోల గంజాయి పట్టివేత

గాజువాక, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల నుంచి నగరంలోకి గంజాయిని తరలిస్తున్న ముగ్గురు మహిళలను సిటీ టాస్క్‌ఫోర్స్, గాజువాక పోలీసులు శుక్రవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 40 కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. సీఐ పార్థసారథి వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మహిళలు గాజువాక 38 బస్‌స్టాప్ వద్ద గంజాయి మూటలు దించుతుండగా పోలీసులు దాడు లు చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అ వీ ఇ వీ

వివేకానందుడు ఆదర్శప్రాయుడు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని నరవ విశాఖ ఇంజినీరింగు కళాశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ ప్రదీప్‌వర్మ ప్రారంభించారు. వివేకానందుడు యువతకు ఆదర్శప్రాయుడని ఆయన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కళాశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, కోఆర్డినేటర్ ఎం.సుదీప్తి, ఏవో సుబ్బరాజు, విభాగాధిపతి కె.తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

క్లాప్ వాహనం ఢీకొని వృద్ధుడి దుర్మరణం

మజ్జి రామారావు (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : నడక ముగించుకుని మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకుంటాడనగా క్లాప్ వాహనం రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. సంక్రాంతి పండగ ముందు ఆ ఇంట్లో విషాదం నింపింది. శుక్రవారం ఉదయం ముడసర్లోవ నడకదారిలో చెత్తను సేకరించే క్లాప్ వాహనం ఢీకొట్టడంతో ఆరిలోవ శ్రీకాంత్‌నగర్‌కు చెందిన మజ్జి రామారావు (66) మృతిచెందారు. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామారావు శ్రీకాంత్‌నగర్‌లోని ఇంటి నుంచి ముడసర్లోవ చెరువు వరకు నడకకు వెళ్లి తిరిగి వస్తూ పాతస్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వద్ద రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో ఆరిలోవ కాలనీ నుంచి డంపింగ్ యార్డు వైపు వెళ్తున్న క్లాప్ వాహనం బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ముక్కు, చెవి నుంచి తీవ్ర రక్తస్రావం కావటంతో అదే వాహనంలో విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వాహనం అతివేగంగా నడపటమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించామని, మృతుడి భార్య రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వాహనం డ్రైవర్ మురళీని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

వైభవంగా స్నపన తిరుమంజనం

శ్రీవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేస్తున్న అర్చకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వర స్వామికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీనివాసుడిని వేదమంత్రాల నడుమ పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. ధూపదీప సేవలు జరిపి నూతన వస్త్రాలతో శ్రీవారిని అలంకరించారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 25వ పాశురాన్ని విన్నపం చేశారు. ఆండాళ్ అమ్మవారికి విశేష ఆరాధనలు సమర్పించారు. భక్తజనం పెద్ద సంఖ్యలో సేవాకాలంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఈవో నీలిమ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ, ఉచిత రవాణా సదుపాయం కల్పించారు.

హరిహర క్షేత్రంలో...

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ కాలనీ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం తిరుప్పావై సేవాకాలం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు ముప్పిరాల అనంతాచార్యులు నేతృత్వంలో శ్రీవారిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో చూడముచ్చటగా అలంకరించారు. తిరుప్పావై 25వ పాశురాన్ని పారాయణం చేశారు.

రవినగర్‌లో..: వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

గోపీజనవల్లభస్వామి ఆలయంలో..

వేపగుంట, న్యూస్‌టుడే: లక్ష్మీనరసింహనగర్ గోపీజనవల్లభ స్వామి ఆలయంలో విశ్వశాంతి కోసం విష్ణుసహస్రనామ పారాయణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అప్పన్నపాలెం వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

భక్తుల సామూహిక పారాయణం

హరిహర సుతుడికి జేజేలు

భక్తుల పూజలందుకున్న అయ్యప్ప స్వామి

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: హరిహర సుతుడు అయ్యప్ప స్వామి ఆవిర్భవించిన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో విశేష అభిషేకాలు, పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో అర్చకులు మణికంఠుడికి పంచామృతాభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలతో అలంకరించి అష్టోత్తర శతనామార్చన జరిపారు. విశేష హారతులిచ్చి శరణుఘోషతో కొలిచారు.

ఘనంగా ఆధ్యాత్మిక సమ్మేళనం

ఉత్సవమూర్తులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్ మందిరం (సాగర్ నగర్)లో మూడు రోజులుగా జరుగుతున్న మహాసమ్మేళనంలో భాగంగా శుక్రవారం ఉత్సవమూర్తుల్ని ప్రత్యేకంగా అలంకరించారు. రాధాకృష్ణులు, సుభద్ర బలభద్ర జగన్నాథ స్వామి లీలలు, మహిమల్ని అభివర్ణిస్తూ భజనల నిర్వహణ, గీతాలాపనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా పలు ఇస్కాన్ సంస్థల నిర్వాహకులతో పాటు విశాఖ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీ నితాయి సేవిని తదితర కృష్ణభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుతో ప్రయోజనం

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఈపీడీసీఎల్ ఈఈ బీకే.నాయుడు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ ఈఈ బీకే.నాయుడు అన్నారు. శుక్రవారం వికాస్‌నగర్ ఇండోర్ స్టేడియం ఆవరణలో సౌర విద్యుత్తుపై స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్తు బిల్లుల భారం తగ్గించుకునేందుకు వీలుగా, ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ బీఎన్ పాత్రుడు, ఏఈలు రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, నాయకులు రట్టి వాసు, బి.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

'చలో ఖమ్మం' విజయవంతానికి పిలుపు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: సీపీఐ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో నిర్వహించనున్న 'చలో ఖమ్మం' బహిరంగ సభకు కార్మికులు, రైతులు పెద్దఎత్తున తరలిరావాలని సీపీఐ నాయకుడు జి.వామనమూర్తి పిలుపునిచ్చారు. అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులో శుక్రవారం సీపీఐ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చివేసి ప్రైవేటు కంపెనీలు తమకు నచ్చిన విధంగా కార్మికులతో పని చేయించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కె.రాము, కేలం శివ, జి.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, అప్పలరాజు, సతీష్, వి.భాస్కరరావు, ఆర్.రమ్య తదితరులు పాల్గొన్నారు.

శిథిల రహదారికి మోక్షమెప్పుడో..

దర్పణం

నల్లరేగులపాలెం రోడ్డు దుస్థితి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక నుంచి నల్లరేగులపాలెం వెళ్లే రహదారి శిథిలమైంది. ఈ మార్గంలో పాదచారులు, వాహన చోదకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డును 2016లో నిర్మించారు. తర్వాత ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్డుపై గుంతలు ఏర్పడి స్థానికులు అవస్థలు పడుతున్నారు. తక్షణమే సంబంధిత రహదారికి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

సీతంపేట, న్యూస్‌టుడే: టెక్ మహీంద్ర ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన 18 నుంచి 28 ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మయూర్ పట్నాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైపింగ్, ఎం.ఎస్.ఆఫీస్, ఇంటర్నెట్, కమ్యూనికేషన్ ఇంగ్లిష్, హెచ్‌టీఎంఎల్, కోర్, జావా వంటి కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఎన్ఏడీలోని నిర్మాణ్ ఆర్గనైజేషన్ కేంద్రంలో లేదా చరవాణి నెంబరు 9908104113కు జూన్ 12వ తేదీలోపు సంప్రదించాలని సూచించారు.

సెల్ టవర్ ఏర్పాటుపై ఫిర్యాదు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలో సెల్ టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ దొప్పవానిపాలెం, ఏదురువానిపాలెం నిర్వాసిత గ్రామాల ప్రజలు శుక్రవారం దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జనావాసాల మధ్య టవర్ ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతాయన్నారు. తుపాన్లు, వర్షాల సమయంలో టవర్ విరిగిపడి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. తక్షణం టవర్ నిర్మాణ పనులను నిలుపుదల చేయకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక నాయకులు ఐ.వాసు, వై.గౌరినాయుడు, సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీనుకు అనకాపల్లికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కొణతాల రామలింగస్వామి ట్రస్ట్ ఉత్తమ సంఘ సేవకుడి అవార్డు ప్రకటించింది. శ్రీను కొన్నేళ్లుగా రక్తదాన, అవయవదాన శిబిరాలు, అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు, ఉచిత అంబులెన్సు, తదితర సేవలు చేపడుతున్నారు. ఈ నెల 14న జరిగే వేడుకల్లో సంబంధిత అవార్డు అందుకోనున్నట్లు శ్రీను పేర్కొన్నారు.

రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

చినముషిడివాడ ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో..

పాపయ్యరాజుపాలెం ఆక్స్‌ఫర్డ్ విద్యాలయంలో..

సంబరాల సంక్రాంతి.. తెచ్చింది సందడి

విద్యాలయాల్లో సంప్రదాయబద్ధంగా వేడుకలు

పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆకట్టుకున్న ముగ్గు

పెందుర్తి, న్యూస్‌టుడే: తెలుగింటి పెద్ద పండగ సంక్రాంతి పర్వదినాన్ని పెందుర్తి మండలంలోని వివిధ విద్యాలయాల్లో శుక్రవారం సందడిగా నిర్వహించారు. ముందస్తు సంబరాలతో బాలబాలికల్లో సందడి నెలకొంది. డూడూ బసవన్నలు, హరిదాసుల సంకీర్తనలు, భోగి మంటలు, పతంగులు, రైతన్నల వేషధారణలో చిన్నారులు ఈ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని గొట్టివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. విద్యార్థులు హరిదాసుడు తదితర వేషధారణల్లో పాల్గొని ఆయా పాత్రల గురించి వివరించారు. ఎంఈవోలు లక్ష్మణరావు, ఎం.జె.రవీంద్రబాబు, సర్పంచి మీన తదితరులు పాల్గొన్నారు. గాలిభీమవరం ఆర్య భట్ట పాలిటెక్నిక్ కళాశాలలోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం భరణికం పంచాయతీ బాపడుపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన వేడుకల్లో విద్యార్థులు భోగిమంట వేసి సందడి చేశారు. అనంతరం ఉపాధ్యాయుడు గంగాధరరావు తన సొంత నిధులు వెచ్చించి 15 మంది విద్యార్థులకు నూతన దుస్తులు; ఆయా, వంట మనిషికి వస్త్రాలు పంపిణీ చేశారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

మాట్లాడుతున్న పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్.ఆర్.వెంకటాపురం సమీప ఆళ్వార్‌దాస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలను పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయాలని, అందుకు ఇలాంటి వేడుకలు చక్కటి వేదికలని అన్నారు. వేపగుంట దుర్గా ప్లేస్కూల్లో, ప్రహ్లాదపురం ఆస్కార్ లిటిల్ స్కాలర్ ప్లేస్కూల్లోనూ ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో చేపట్టారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయుడు గంగాధరరావు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాల ప్రాముఖ్యతను హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు వివరించారు. విద్యార్థులు సంక్రాంతి పాటలతో సందడి చేశారు.

భోగిమంటల వద్ద సందడి చేస్తున్న విద్యార్థులు

సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో..

పెందుర్తి శ్రీచైతన్య స్కూల్‌లో..

గొట్టివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో..

(c) eenadu

సందడిగా దీప స్తంభ పండగ

మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

న్యూస్‌టుడే, పెదవాల్తేరు : బీచ్ రోడ్డులోని ఎంజీఎం పార్కులో దీప స్తంభ పండగ (లైట్‌హౌస్ ఫెస్టివల్) సందడిగా మొదలైంది. శుక్రవారం ఉదయం కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలమార్గాల శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ చేతుల మీదుగా 44 ఫెస్టివల్ స్టాళ్లను ప్రారంభించారు. ఏర్పాటు చేసిన హస్తకళ, చేనేత కళా ఉత్పత్తులు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దీప స్తంభాల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక, వారసత్వ సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు భళా అనిపించాయి. కూచిపూడి నృత్య, బుర్రకథ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సముద్రాల సంరక్షణ, తీర ప్రాంతాల శుభ్రతపై ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆలోచింపజేసింది. ఈశాన్య భారత సంస్కృతిని తెలియజేసే ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేసింది. దేశ గొప్పతనాన్ని తెలియజేసేలా వందేమాతరం గీతానికి కళాకారులు నృత్యం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సంగీత ప్రదర్శనలు, గీతాలాపనలు యువతను అలరించాయి.

విశాఖ ప్రేమలో: దీపస్తంభ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ 'విశాఖ నగరం చాలా అందమైంది. నగరం బ్యూటిఫుల్‌గా..ప్రజలు డ్యూటీఫుల్‌గా ఉంటారు. నగర అందాలు, ప్రకృతి ఆహ్లాదకర వాతావరణాన్ని చూస్తే ప్రేమలో పడాల్సిందే. అంత రమణీయంగా, కమనీయంగా ఇక్కడి పరిసరాలుంటాయి. అందుకే నగరంతో ప్రేమలో పడనివాడు ఎవరూ ఉండరు. ఇక్కడ న్యాయ విద్య చదివా, ఎమర్జెన్సీ సమయంలో విశాఖలోని జైలులో ఉన్నా' అని పేర్కొన్నారు.

వేదికపై గీతాలాపన....అలరించిన నృత్య ప్రదర్శన

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డీఎస్‌బీవీ.స్వామి, చిత్రంలో ఎమ్మెల్యేలు పల్లా, గణబాబు, ఎంపీ శ్రీభరత్, కలెక్టర్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చీ

24 నుంచి 'విశాఖ ఉత్సవ్'

ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు 'విశాఖ ఉత్సవ్' పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మూడు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. 24, 25న అనకాపల్లి జిల్లాలో, 26 నుంచి 31 వరకు విశాఖ జిల్లాలో, ఫిబ్రవరి 1న అరకులో ఉత్సవాలు జరుగుతాయన్నారు. విశాఖలో భీమిలి, రుషికొండ, సాగర్‌నగర్, ఆర్కేబీచ్‌తో సహా 8 ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీ శ్రీభరత్ పలు సూచనలు చేశారు. హోం మంత్రి అనిత వర్చువల్‌గా మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చీ, కార్పొరేషన్ ఛైర్మన్లు సీతంరాజు సుధాకర్, గండిబాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

నవ్య ఆలోచన.. సాంకేతిక సృజన..!

టెక్నాలజీ సమ్మిట్‌లో మెరిసిన ఆవిష్కరణలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: నవ్య ఆలోచనలతో సాంకేతిక సృజన ఆవిష్కరించారు కాకినాడ కైట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు. సిరిపురం బాలల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఏపీ టెక్నాలజీ సమ్మిట్-2026లో కళాశాల విద్యార్థులు హ్యూమన్, డాగ్ రోబోలను ప్రదర్శించారు. చాలా తక్కువ ఖర్చుతో వీటిని తయారు చేశారు. వీటిని పరిశ్రమల్లో తనిఖీలు చేయడానికి ఉపయోగించవచ్చు. సిబ్బంది డ్రెస్ కోడ్ పాటిస్తున్నారా.. భద్రతా నిబంధనలు సరిగా అమలవుతున్నాయా. . ఎక్కడ లోపాలు ఉన్నాయి.. గ్యాస్ లీకేజీలు అరికట్టడం తదితర అంశాల్లో హ్యూమన్ రోబో సమర్థంగా పనిచేస్తుందని కళాశాల విద్యార్థి సాయి తెలిపారు. ఇప్పటికే కొన్ని పరిశ్రమల్లో ఇవి సేవలు అందిస్తున్నాయని చెప్పారు.

★ 'డాగ్ రోబో సాధారణ కుక్కలు చేసే అన్ని పనులు చేస్తుంది. ఇంట్లోని సభ్యులు, బంధువులను గుర్తించి స్వాగతం పలుకుతుంది. అపరిచితులు వస్తే హెచ్చరిస్తుంది. హ్యూమన్, డాగ్ రోబోలు ఒకేలా పనిచేస్తాయని, వాటి ఆకారాన్ని బట్టి వినియోగించుకోవచ్చ'ని వివరించారు.

హ్యూమన్, డాగ్ రోబోలు

సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ స్టాల్

పదేళ్లలో ఇంతింతై..: నగరానికి చెందిన కిరణ్ ఎ.సంగీత్ సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థను 2015లో ప్రారంభించారు. ఏడుగురు ఉద్యోగులతో ఈ సంస్థ అంకురించింది. నాణ్యమైన సేవలందించడం ద్వారా వినియోగదారుల విశ్వాసం చూరగొన్నారు. ప్రధానంగా క్లౌడ్, ఏఐ, ఎస్.ఎ.ఎ.ఎస్ సేవలు అందిస్తున్నామని, దేశవిదేశాల్లోని బ్యాంకులు, ఈ-కామర్స్, ఫైనాన్స్, ఫార్మా, ల్యాబ్‌లకు సాఫ్ట్‌వేర్ సేవలు అందిస్తున్నామని సంస్థ సీఈవో కిరణ్ ఎ.సంగీత్ తెలిపారు. ప్రస్తుతం 400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని త్వరలో మరో 150 మందిని నియమిస్తామని చెప్పారు.

సమష్టి కృషితోనే డిజిటల్ టెక్నాలజీ అభివృద్ధి

ఈనాడు-విశాఖపట్నం, పెదవాల్తేరు-న్యూస్‌టుడే: 'డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధికి సమష్టి కృషి అవసరం. సాంకేతికత వేగాన్ని అందిపుచ్చుకునే నేపథ్యంలో యువతను భవిష్యత్‌కు సిద్ధం చేసేలా విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాలు కలిసి పనిచేయాలి. దీన్ని అమల్లోకి తీసుకురావడానికి స్పష్టమైన ప్రణాళికలు, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల అభివృద్ధి అవసరం' అని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్, ఏపీ ఇన్నోవేటర్స్ సమ్మిట్-2026 రెండో ఎడిషన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'స్టార్టప్‌లు, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే వాతావరణం ఏర్పడితే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. యువతకు మంచి భవిష్యత్తు అందుబాటులోకి వస్తుంది' అని శ్రీభరత్ పేర్కొన్నారు. అంతకుముందు స్వాగత ప్రసంగం చేసిన ఏపీడీటీఏ నెట్‌వర్క్ ఛైర్మన్ కొసరాజు శ్రీధర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో పెట్టుబడుల ఆకర్షణకు మార్గం సుగమం అయిందన్నారు.

కైరోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్, ఏరోగ్రావిటీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య పెట్టుబడి ఒప్పంద పత్రాలు చూపుతున్న ప్రతినిధులు. చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఏపీడీటీఏ ఛైర్మన్ కొసరాజు శ్రీధర్, ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ కవిత, తదితరులు

ఎవరేమన్నారంటే: ★ సింగల్ విండో విధానంలో అమలవుతున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్, స్టార్టప్స్ ఎకోసిస్టమ్ బాగుంది. జాతీయస్థాయి స్టార్టప్ మద్దతు పథకాలు, కల్పతరు ఇండస్ట్రీ 4.0 వంటి కార్యక్రమాలు కీలకంగా ఉన్నాయని ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ కవిత అన్నారు.

★ రెండు రోజుల పాటు జరిగే సమ్మిట్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఐటాప్ (ఐటీఏఏపీ) నూతన అధ్యక్షులు దాసరి కిషోర్ సూచించారు.

★ భవిష్యత్‌లో జీసీసీలు ఏఐ ఆధారితంగా మారున్నాయని, అందుకు బలమైన విధానాలు, వనరులు, స్టార్టప్స్, ఎంఎస్ఎంఈల ఎకోసిస్టమ్ అవసరమని హెచ్‌సీఎల్ టెక్ అండ్ గ్లోబల్ జీసీసీ ప్రాక్టీస్ హెడ్ చెరుకూరి కిరణ్‌బాబు తెలిపారు. ఆయన గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు... ఆఫ్‌షోర్ యూనిట్ల నుంచి గ్లోబల్ ఎంటర్‌ప్రైజస్‌గా ఎలా కీలకంగా ఎదుగుతాయో వివరించారు. ★ ఏఐపై భారత్ మేధా ఇంజనీరింగ్ డైరెక్టర్ సైరెన్, వర్చువల్‌గా హాజరైన గూగుల్ ప్రొడక్ట్ లీడర్ మైత్రి గణపతి ప్రత్యేక సెషన్స్‌లో మాట్లాడారు.

తొలిరోజు ఇలా: ఎస్టీపీఐ సమరిధ్-2.0 పథకం కింద రెండు పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి. కైరోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్ (డీప్‌టెక్ ఏఐ అండ్ సోలార్ అనలిటిక్స్ స్టార్టప్), ఏరోగ్రావిటీ ప్రైవేట్ లిమిటెడ్ (డ్రోన్ టెక్నాలజీ స్టార్టప్)లకు రూ.30లక్షల మ్యాచింగ్ ఫండింగ్ లభించింది. ★ ఆనంద్ పాగ్ ఇండియా, కైట్ విద్యార్థులకు ఎనిమిది ఇంటర్న్‌షిప్ అవకాశాలు వచ్చాయి.★ ప్రాంగణంలో 20 వరకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఉత్తమ స్టార్టప్‌లకు శనివారం సాయంత్రం బహుమతి ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు కొసరాజు శ్రీధర్ తెలిపారు.

సింహగిరిపై వైభవంగా ముగిసిన అధ్యయనోత్సవాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఇరవై రోజుల పాటు జరిగిన అధ్యయనోత్సవాలు శుక్రవారం విశేష పారాయణల సమర్పణతో వైభవోపేతంగా పరిసమాప్తమయ్యాయి. అర్చకులు గురువారం రాత్రి నమ్మాళ్వార్ పరమపదోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి, నమ్మాళ్వార్‌లను ఆలయ ఆస్థాన మండపంలో కొలువుదీర్చి విశేష ఆరాధనలు చేశారు. శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని పరమపదవాసుడిగా బంగారు తొళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలోని హంసమూలన దేవతామూర్తులను అధిష్ఠింపజేసి విశేష ఆరాధనలు, దివ్యప్రబంధ సేవాకాలం, ధూపదీప సేవలు నిర్వహించారు. విశేష నివేదనలు సమర్పించి అధ్యయనోత్సవాలను ముగించారు.

పరమపదవాసుడి అలంకరణలో కొలువుదీరిన స్వామి

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

గాజువాక, న్యూస్‌టుడే : జాతీయ స్థాయిలో ప్రభుత్వ పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి ఏళ్ల నుంచి చేస్తున్న పోరాటానికి త్వరలోనే ఫలితం రానుందని అఖిల భారత పింఛనుదారుల ఆందోళన కమిటీ ఛైర్మన్ అశోక్ రావత్ అన్నారు. శుక్రవారం గాజువాకలోని శ్రీకృష్ణ యాదవ కల్యాణ మండపంలో విశాఖ పింఛనుదారుల ఆందోళన కమిటీ ఆధ్వర్యంలో ఈపీఎస్-95 పింఛనుదారుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రావత్ మాట్లాడుతూ... ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, హక్కులు సాధ్యమవుతాయన్నారు. కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉరుకూటి బాబూరావు, ఎ.వి.ఎన్.ఎం. అప్పారావు, ఇతర సభ్యులు రమాకాంత్, సరిత, ఉక్కు కార్మిక నాయకులు రాజశేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోరాట కమిటీ ఛైర్మన్ అశోక్ రావత్

భారతీయ సంస్కృతి, పండగలను మరువరాదు

మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడికి జ్ఞాపిక అందిస్తున్న జీవీఎల్ నరసింహారావు, చిత్రంలో ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, గణబాబు, ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారతీయ వేద సంస్కృతి, పండగలు, మాతృభాషను ఎన్నటికీ మరువరాదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ఆత్మనిర్భర్ సంక్రాంతి' సంబరాలకు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'మన పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలి. నేటి యువత భారతీయత అంటే ఏమిటో తెలుసుకొని అనుసరించాలి. ప్రపంచంలో ఏదేశానికి లేని కుటుంబ వ్యవస్థ మనకుంది. మన వంటలు తినాలి.. మన దుస్తులు ధరించాలి. మన మాతృభాష మాట్లాడాలి. నేను, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ మాతృభాషలోనే విద్యను అభ్యసించాం. ప్రాథమిక, ఉన్నత పాఠశాల వరకు మాతృభాషలోనే బోధన ఉండాలి. ప్రభుత్వ ఉత్తర, ప్రత్యుత్తరాలు తెలుగు భాషలోనే కొనసాగాలి. కన్నతల్లి, కన్న ఊరు, గురువు, మాతృభాషను మరువరాదు. ఆంగ్ల భాషలో చదివితేనే ఉద్యోగాలు వస్తాయన్నది సరైంది కాదు. బ్రిటీషు వారు మన దేశానికి రాక ముందు మన జీడీపీ ప్రపంచంలో నాలుగోవంతు ఉండేది. అప్పట్లో విశ్వగురువుగా గుర్తింపు తెచ్చుకుంది' అని వెంకయ్యనాయుడు చెప్పారు. కార్యక్రమంలో ఉత్తరం, పశ్చిమం ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, గణబాబు, ఆంధ్రవిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్, భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలను తిలకిస్తూ...

'సీఎం సహాయనిధి... పేదల పెన్నిధి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని సకాలంలో విడుదల చేసి, పేద కుటుంబాలకు చెందిన 37 మంది చిన్నారుల ప్రాణాలను కాపాడగలిగామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శ్రీకాకుళం జిల్లా కొల్లివలస అంబేడ్కర్ గురుకులం విద్యార్థి బోనెల చరణ్ (8వ తరగతి) గత ఏడాది నవంబరులో జీబీ సిండ్రోమ్ వ్యాధి బారిన పడ్డాడు. విషయం తెలుసుకున్న మంత్రి స్వామి అప్పట్లోనే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను సంప్రదించి సీఎం సహాయ నిధి నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో చరణ్ చికిత్స పొంది, పూర్తిగా కోలుకున్నాడు. శుక్రవారం బాలుడు, అతడి తల్లిదండ్రులు విశాఖ కలెక్టరేట్‌లో మంత్రి స్వామిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చరణ్‌కు వైద్య సేవలు అందించిన డాక్టర్ పవన్, డాక్టర్ రామకృష్ణను మంత్రి అభినందించారు. విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చీ పాల్గొన్నారు.

బాలుడితో మాట్లాడుతున్న మంత్రి డీఎస్‌బీవీ.స్వామి, చిత్రంలో బాలుడి తల్లిదండ్రులు

సెమ్స్, ఫార్మాజెల్ సంస్థల మధ్య ఒప్పందం

సింధియా, న్యూస్‌టుడే: ఫార్మా జెల్ (ఇండియా)ప్రైవేట్ లిమిటెడ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్ (సెమ్స్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈమేరకు శుక్రవారం ఫార్మా ప్లాంట్ మేనేజర్ టి.జె.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సూర్యదేవర అప్పారావు, మేనేజర్ కె.వి.ఎన్.రవికృష్ణ సెమ్స్‌ను సందర్శించారు. తరగతి గదులు, ల్యాబ్ తదితర సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ నిధులతో సెమ్స్‌లో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించారు. ఫార్మా కంపెనీల్లో ఆటోమేషన్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీర్లకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ మేరకు శిక్షణ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చిడి చేసుకున్నారు. సెమ్స్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి, కమాండర్ గోపీకృష్ణ శివ్వం (రిటైర్డ్ నేవీ) మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రధాన ఫార్మా సంస్థల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.

ఒప్పంద పత్రం చూపుతున్న ఇరు సంస్థల ప్రతినిధులు

ఏపీలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా బాగుంది

ఉత్తరాఖండ్ రాష్ట్ర సీఈసీ పురుషోత్తం

ఆనందపురం, న్యూస్‌టుడే: ఏపీలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా అద్భుతంగా ఉందని ఉత్తరాఖండ్ రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) డాక్టర్ పురుషోత్తం అన్నారు. ఆయన ఆనందపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి శుక్రవారం తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి ఆస్తి పంపకాలకు సంబంధించిన ఆస్తులను ఎనీవేర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా, సులభతరంగా జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సమన్వయంతో రిజిస్ట్రేషన్ జరగడం ఆధునిక సాంకేతిక వినియోగానికి నిదర్శనమన్నారు. కేవలం 15 నిమిషాల్లో దస్తావేజులు ఇవ్వడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఏపీ ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సబ్ రిజిస్ట్రార్ కశిరెడ్డి బాలాజీ, సీనియర్ అసిస్టెంట్ పి.సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ వై.రవికుమార్, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు.

ఉత్తరాఖండ్ రాష్ట్ర సీఈసీ పురుషోత్తంకు రిజిస్టర్ దస్తావేజు పత్రాలను అందిస్తున్న సబ్‌రిజిస్ట్రార్ కశిరెడ్డి బాలాజీ

నౌకాదళంలో వృత్తి నైపుణ్యానికి పెద్దపీట

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళం శిక్షణలో వృత్తి నైపుణ్యాలు, సాంకేతిక అవగాహనకు పెద్దపీట వేస్తున్నామని సదరన్ నేవల్ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా అన్నారు. ఈ మేరకు ఐ.ఎన్.ఎస్. చిల్కాలో జరిగిన అగ్నివీర్‌ల పాసింగ్ అవుట్ పెరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. 16 వారాలపాటు సాగిన శిక్షణలో క్రమశిక్షణ, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేలా సన్నద్ధతపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. పాసింగ్ అవుట్‌లో మొత్తం 2,173 మంది పాల్గొనగా వీరిలో 113మంది మహిళల సహా 2,103మంది అగ్నివీర్‌లు, 270 మంది మెడికల్ సహాయకులు, 44మంది క్రీడాకారుల ఎంట్రీ, కోస్టుగార్డుకి చెందిన 295 మంది నావికులు ఉన్నారని నేవీ వర్గాలు తెలిపాయి. శిక్షణలో ఉత్తమ మహిళా అగ్నివీర్‌గా నిలిచిన అనితాయాదవ్ జనరల్ బిపిన్ రావత్ రోలింగ్ ట్రోఫీ అందుకున్నారు. ఐ.ఎన్.ఎస్. చిల్కా కమాండింగ్ అధికారి బి.దీపక్ అనిల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేవీ, కోస్టుగార్డు అధికారులు, అగ్నివీర్‌ల కుటుంబీకులు పాల్గొన్నారు. తొలుత సమీర్ సక్సేనా నావికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

వైస్ అడ్మిరల్ సమీర్‌సక్సేనా నుంచి ట్రోఫీ అందుకుంటున్న అనితాయాదవ్

మురికివాడల అభివృద్ధికి సహకరించండి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని మురికివాడల అభివృద్ధికి సహకరించాలని మురికివాడల నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఎం.లక్ష్మి అన్నారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవీఎంసీ బడ్జెట్‌లో 40 శాతం నిధులు మురికివాడలకు కేటాయించి..కాలువలు, రహదారుల నిర్మాణంతో పాటు, విద్యుత్తు సౌకర్యం, ఇతర సదుపాయాలు కల్పించాల్సి ఉన్నా, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏడీసీ ఎస్ఎస్.వర్మకు వినతిపత్రం అందించారు.

ఆందోళనలో పాల్గొన్న మురికివాడల నివాసితుల సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, **DHARMANA TVS:** GAJUWAKA, Cell: 7989851681, **OLIVE TVS:** N.A.D, Cell: 9182472619, **OLIVE TVS:** MVP COLONY, Cell: 8142299923, **OLIVE TVS:** MURALINAGAR, Cell: 8142299924, **OLIVE TVS:** PENDURTHY, Cell: 8142299970, **OLIVE TVS:** MADHURAWADA, Cell: 8142299972, **DHARMANA TVS:** MALKAPURAM, Cell: 9398656775, **DHARMANA TVS:** ANAKAPALLE, Cell: 8341546429, **Authorised Dealer: JHANVI TVS:** PADERU, Cell: 8341123619.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- సైక్ సిద్దార్థ
రాములమ్మ- శంబాలా
తాతా- రాజాసాబ్
సప్తగిరి- రాజాసాబ్

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక యువభారత్, వివేకానంద రీడింగ్ రూమ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అనే అంశంపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువభారత్ సంస్థ భీమిలి కన్వీనర్ ఎస్. జోగారావు, విశ్రాంత ఉపాధ్యాయులు జి.పైడిరాజు, కె.ఎస్.నాయుడు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

సంగివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస పరిధి సంగివలస ప్రాంతానికి చెందిన ఊళ్ల బాలకృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.5,01,491 చెక్కును ఎంపీ శ్రీభరత్ నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అందించారు. జీర్ణాశయ సమస్యలతో బాధపడుతున్న ఆయనకు ఎంపీ ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయగా ఈ మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. కార్యక్రమంలో తెదేపా నాయకులు పిట్టా వెంకటరావు, చీపుళ్ల సాయి, జోగ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న ఎంపీ శ్రీభరత్

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: మధురవాడ వంతెన సమీప ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌పై దుకాణాలు పెట్టడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – ప్రయాణికుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: బక్కన్నపాలెం (మధురవాడ)లో కెటి కాలనీ పరిసరాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. – స్థానికులు ✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – వేణు, విద్యుత్ ఏఈ

?: పీఎంపాలెం ప్రధాన దారిలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. – రమణయ్య ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – సాయికుమార్, శానిటరీ అధికారి

?: సాగర్‌నగర్ కూడలిలో ట్రాఫిక్ పోలీసులు లేక వాహనాలు నిలిచిపోతున్నాయి. – చిన్నారావు, స్థానికుడు ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపడతాం. – ప్రభాకర్, ట్రాఫిక్ సీఐ

?: బక్కన్నపాలెం(మధురవాడ) నుంచి రేవళ్లపాలేనికి వెళ్లే దారి గతుకులమయంగా ఉంది. – స్థానికులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

యునానీ వైద్యానికి మంచి రోజులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే

దేశీయ వైద్య విభాగం ఆధ్వర్యంలో భీమిలి సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) ప్రాంగణంలో అరకొర వసతుల్లో నిర్వహిస్తున్న యునానీ డిస్పెన్సరీకి త్వరలోనే శాశ్వత భవనం సమకూరనుంది. ఇందు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.30 లక్షలు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల మౌలిక వసతుల కల్పన సంస్థ (ఏపీ ఎంఎస్ఐడీసీ)కి ఈ భవన నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. దీనిపై సంస్థ జూనియర్ ఇంజినీర్ ఎన్. గోవిందరావు మాట్లాడుతూ రానున్న నాలుగు నెలల్లో నిర్మాణాన్ని పూర్తిచేసి అప్పగిస్తామని పేర్కొన్నారు.

■ **నిర్మించనున్న వసతులు:** వైద్యుని కన్సల్టెన్సీ ఛాంబర్, పేషెంట్ల వెయిటింగ్ హాల్, ఫార్మసీ గది, స్టోర్ రూమ్, జనరల్ టాయిలెట్.

■ **పూర్తిస్థాయి సిబ్బంది అవశ్యం..:** ఆయుష్‌కు చెందిన యునానీ డిస్పెన్సరీని భీమిలిలో 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు. ఇందులో ఒక వైద్యుడు, ఒక కాంపౌండర్, ఎ.ఎన్.ఎం. అటెండర్‌తో నిర్వహించేవారు. ఆ తర్వాత ఈ వైద్యంపై ప్రభుత్వం శీతకన్ను వేయడంతో సిబ్బంది బదిలీలు, ఉద్యోగ విరమణ చేయడంతో కొత్త వారిని నియమించలేదు. కొన్నాళ్ల పాటు సిబ్బంది లేక మూసివేశారు. మరికొన్నాళ్లు మందులు లేక నిర్వహణ కుంటుపడింది. గత ఏడాది క్రితం ఇక్కడ ఒక వైద్యురాలిని నియమించడంతో మళ్లీ కొనసాగుతోంది. దేశీయ వైద్యానికి పూర్వ వైభవం తీసుకురావడానికి పూర్తిస్థాయి సిబ్బందిని ప్రభుత్వం నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

■ **పేదలకు మెరుగైన సేవలు..:** భీమిలి యునానీ డిస్పెన్సరీ ద్వారా పేద రోగులకు అవసరమైన మందులు అందించి సాంత్వన కలిగించేందుకు సేవలందిస్తున్నాం. ప్రతీరోజు ఇక్కడకు 10 నుంచి 15 మంది రోగులు వస్తున్నారు. ఆయుర్వేదం తరహాలో లేహ్యాలు, గుళికలు, చూర్ణాలు, ద్రావకాలను చికిత్సలో వినియోగిస్తాం. ఇక్కడ కీళ్ల, మోకాళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్ వంటి వివిధ రకాల రుగ్మతల నివారణకు 32 రకాల మందులు ఉన్నాయి. త్వరలో థెరపీ సేవలను సైతం అందుబాటులోకి తీసుకొస్తాం. – డా.బిరుదుల ప్రతిభ, వైద్యురాలు యునానీ డిస్పెన్సరీ, భీమునిపట్నం

చురుగ్గా చదును పనులు

మధురవాడ, న్యూస్‌టుడే: ఎండాడ న్యాయ కళాశాల రోడ్డులో జీవీఎంసీ మధురవాడ జోన్ నూతన కార్యాలయం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో మట్టిని తరలించి చదును చేస్తున్నారు. సుమారు ఎకరా స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మించాలని ఇటీవల ఎమ్మెల్యే గంటా జోన్ ఇంజినీరింగ్ అధికారులతో జరిగిన సమీక్షలో సూచించారు. జోనల్ సమావేశ మందిరంతో పాటు ఆయా విభాగాల కార్యకలాపాలకు విశాలమైన గదులు, వాహనాల పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. దీంతో అధికారులు భవన నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో రోడ్డుకు లోతట్టులో ఉన్న ఆయా స్థలంలోకి లారీలతో మట్టిని తరలిస్తున్నారు. 2018లో అప్పటి మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు ఇక్కడ కార్యాలయం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అనంతరం వైకాపా అధికారంలోకి వచ్చాక ఐదేళ్ల పాటు పట్టించుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడంతో ఏడాదిలోగా భవన నిర్మాణం పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్నారు.

మధురవాడ జోన్ నూతన కార్యాలయం నిర్మాణ స్థలం ఇదే..

చదువుతోనే ఉన్నత భవిత

భీమునిపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుపట్ల దృష్టి సారించి ఉన్నత భవితకు కృషి చేయాలని భీమిలి ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పి.స్వాతిభవాని పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవం భీమిలిలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా న్యాయమూర్తి స్వాతి భవాని మాట్లాడుతూ సంస్కారవంతమైన సమాజ ఆవిష్కరణకు పాఠశాలలోనే పునాది వేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘం అధ్యక్షుడు ఎన్.జనార్దనరావు, న్యాయవాదులు కె.మంజుల, డి.కనకమహాలక్ష్మి, కె.సుధాకర్, బి.భాస్కరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి పి.స్వాతిభవాని

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా, తదితరులు

14న మకరజ్యోతి దర్శనం వేడుక

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బీచ్‌రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో ఈనెల 14న సాయంత్రం మకరజ్యోతి దర్శనం వేడుక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. 14న శబరిమలైలో భక్తులకు దర్శనం ఇచ్చే తరహాలో భీమిలిలో కర్పూర రాశులతో జ్యోతిని వెలిగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని పేర్కొన్నారు. అయ్యప్పస్వామి ట్రస్ట్ అధ్యక్షుడు సుసరాపు మాధవ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి ముసునూరి సూర్యశ్రీనివాస్, మొకర నర్సింగరావు, కదిరి జగన్నాథం పాల్గొన్నారు.

శతశాతం ఫలితాలకు కృషి

కొమ్మాది, న్యూస్‌టుడే: దివీస్ సంస్థ అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ పేర్కొన్నారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో దివీస్ సంస్థ రూ.2.50 లక్షల నిధులతో 747 మంది పదోతరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లను శుక్రవారం అందించారు. డీఈవోతో పాటు దివీస్ సంస్థ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్.రావు, సీఎస్ఆర్ మేనేజర్ సురేష్, ప్రధానోపాధ్యాయులు మొలుగు వెంకటరావు, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ జి.అచ్యుతరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 30 ప్రభుత్వ పాఠశాలల్లో రూ.8.51 లక్షల నిధులతో 2504 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని సురేష్ తెలిపారు.

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు డీసీఈబీ (డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు) రూపొందించిన అధ్యయన పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు మోడల్‌పేపర్లను అందిస్తున్న డీఈవో ప్రేమకుమార్ తదితరులు

29, 30 తేదీల్లో విశాఖలో లోకాయుక్త ప్రత్యేక క్యాంప్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజలకు లోకాయుక్త సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం మహారాణిపేటలోని కృష్ణానగర్‌లో ఉన్న జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక లోకాయుక్త క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఉప లోకాయుక్త పి.రజని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంప్‌ను శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. "ఈ క్యాంప్‌లో పెండింగ్‌లో ఉన్న, కొనసాగుతున్న ఫిర్యాదుల విచారణ ఉంటుంది. ఉద్యోగుల దుష్ప్రవర్తన, అవినీతి, అధికార దుర్వినియోగం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలకు చెందిన ఫిర్యాదులు స్వీకరిస్తాం. లోకాయుక్తకు వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

■ **సహజవనరుల వినియోగానికి ప్రాధాన్యం**

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రస్తుత, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని సహజవనరుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరమని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ) వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ వీఎస్ఆర్‌కే ప్రసాద్ పేర్కొన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. 'మెరుగైన పర్యావరణం కోసం వ్యర్థాల నుంచి సంపద' అనే అంశంపై మాట్లాడారు. రోడ్లపై కాలుష్యాన్ని తగ్గించడంలో విద్యుత్తు వాహనాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. డేటా సెంటర్ల విషయంలో నీరు, శక్తి వినియోగంపై సరైన ప్రణాళిక ఉన్నప్పుడే పరిసర ప్రాంతాల ప్రజల్లో ఎలాంటి ఆందోళనలు ఉండవన్నారు. విశాఖ ఛాప్టర్ ఛైర్మన్ ఎంకేవీఎల్ నరసింహం, వైస్ ఛైర్మన్ ఆర్‌పీ శర్మ, కార్యదర్శులు ఎ.గోవిందరావు, అనిల్ సౌధి, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల సీనియర్ పీఆర్ నిపుణులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐఐపీఈ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ వీఎస్ఆర్‌కే ప్రసాద్

■ **ఆటో ఢీకొని వ్యక్తి మృతి**

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పీఎంపాలెం పోలీసుస్టేషన్ సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కృష్ణాపురానికి చెందిన ముగడ సింహాచలం (65) మధురవాడలోని ధర్మపురి కాలనీలో భార్యతో కలిసి నివాసముంటున్నారు. ఆరేళ్ల క్రితం సొంతూరును వదిలి జీవనోపాధి కోసం ఇక్కడికి వచ్చి వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి కారుషెడ్డు కూడలి వద్ద నడుస్తూ రోడ్డు దాటుతుండగా ఓ ఆటో బలంగా ఢీకొట్టింది. తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

■ **అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన**

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ ప్రాంగణంలో రాష్ట్ర విపత్తు, అగ్నిమాపక సేవల విభాగాల ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మూడు రోజుల పాటు జరిగిన అవగాహన కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. జిల్లా సంబంధిత విభాగాధికారి ఎస్.రేణుకేష్, గీతం సేఫ్టీ, సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగాధికారులు కేపీ చక్రధర్, కె.మధు, ఆర్.గోపీకుమార్, డీన్ అరుణ్‌కార్తిక్ సమక్షంలో అత్యవసర పరిస్థితుల్లో అధునాతన సాంకేతికతలను వినియోగించే తీరుతెన్నులను సిబ్బందికి వివరించారు. ఎం.వరప్రసాద్, కేవీటీ ప్రసాద్, ఎన్.గోపీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

మంటలను ఆర్పుతున్న దృశ్యం

ఐక్యతతో దేశ సంస్కృతి పరిరక్షణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతిని రక్షించుకోవడం ద్వారా మాత్రమే దేశ ఔన్నత్యాన్ని కాపాడుకోవటానికి అవకాశం ఉంటుందని భీమిలిలోని యోగా చైతన్య సంస్థకు చెందిన యోగాచార్య సి.హెచ్.వెంకటరమణ ఉద్ఘాటించారు. సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి భీమిలి బీచ్ వద్ద హిందూ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ధర్మమార్గంలో సంపాదించడంతో పాటు కొంత భాగాన్ని సమాజం కోసం ఖర్చుచేస్తేనే సార్థకత ఉంటుందన్నారు. ప్రధాన వక్తగా హాజరైన ఆర్.ఎస్.ఎస్.సహ క్షేత్ర సంచాలక్ దూసి రామకృష్ణ మాట్లాడుతూ అన్ని సమస్యలకు పరిష్కారం హిందుత్వంలోనే ఉందన్నారు. దేశంలో కులాలు ఎన్ని ఉన్నా మనమంతా హిందువులమనే భావన రావాలని కోరారు. గౌరవ అతిథి ప్రవచనకర్త రామకృష్ణానంద భారతదేశ గొప్పదనాన్ని పేర్కొంటూ ప్రసంగించారు. తమ్మిన నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జి.వెంకటప్పడు, ఎం.షణ్ముఖరావు, ఎం.ఆదిత్య, జి.వెంకటనారాయణ, కె.సునీత, పి.వెంకటేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రధాన వక్త

అప్రమత్తతతోనే దొంగతనాలకు అడ్డుకట్ట

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం క్రైం పోలీసుల ఆధ్వర్యంలో దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఎస్ఐ జి.వెంకటరావు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తరువాత వరుసగా గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ మేరకు శుక్రవారం కృష్ణాపురంలో పర్యటించారు.

పొగ మంచు.. ప్రమాదమని గుర్తించు

వాహనదారులకు పోలీసుల సూచన

మధురవాడ, న్యూస్‌టుడే

శీతాకాలం కావడంతో మంచు తెరలు దారులను కప్పేస్తున్నాయి. ప్రకృతి రమణీయత ఎలా ఉన్నా హిమం కురిసే సమయంలో రోడ్లు సరిగ్గా కనిపించడం లేదు. ఉదయం వాహనాలు నడిపే వారు, రోడ్డుపై నడక సాగించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లేకుంటే ప్రమాదానికి లోనై విలువైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. ఇలాంటి సమయాల్లో ప్రాణ నష్టం చోటుచేసుకున్న ఘటనలు అనేకం. వాహనదారులు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

■ **వాహనం గుర్తించేలోపే ప్రమాదం..:** చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల నగరంతో పాటు శివార్లలోని జాతీయరహదారులపై పొగ మంచు కమ్ముకుంటోంది. దీంతో ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించే లోపు ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. రాత్రి సమయంలో మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం మంచిది కాదు. ఇలాంటి సమయాల్లో వాహన ప్రయాణం చేయకుంటే మేలు. తప్పనిసరైతే జాగ్రత్తలు, నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి. రోడ్డు సరిగ్గా కనిపించనప్పుడు హెడ్‌లైట్లు బీమ్‌లో ఉంచుకుని ఫాగ్ లైట్లను వాడాలి. వాహనం కండిషన్ సరిగ్గా ఉండాలి. డ్రైవింగ్‌లో చరవాణులు మాట్లాడకుండా, ఎదురుగా వెళ్తున్న వాహన వేగాన్ని అంచనా వేసుకుని దాటించే ప్రయత్నం చేయాలి.

జరిగిన ఘటనలు ఇలా..: ■ రెండేళ్లకు ముందు కొమ్మాది కూడలిలో పొగమంచు కారణంగా ఐదు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ■ ఏడాదిన్నర క్రితం కారుషెడ్డు కూడలిలో మంచు కారణంగా మలుపు తిరుగుతున్న బస్సు ట్రాలీని ఢీకొట్టింది. డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ■ ఇటీవల కారుషెడ్డు కూడలి వద్ద చేపల లోడుతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది

మంచులో ప్రయాణం శ్రేయస్కరం కాదు..: వాహనదారులు ఉదయం పూట మంచు తగ్గిన తరువాత ప్రయాణించడం మంచిది. అత్యవసరమైతే మరో చోదకుడిని వెంట ఉంచుకుని, తక్కువ వేగంతో వాహనాలను నడపాలి. వాహనం నేర్చుకుంటున్నా, పూర్తిగా డ్రైవింగ్ రాకున్నా మంచులో నడపడం శ్రేయస్కరం కాదు. ఇంజిన్, టైర్లు, ముందు అద్దాలు సరిగ్గా ఉంటేనే వాహనం నడపాలి. – నల్లి సాయి (పీఎంపాలెం ట్రాఫిక్ సీఐ)

ఘనంగా సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సందడి మొదలైంది. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం గ్రామీణ వాతావరణం ఉట్టి పడేలా పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఆవరణలో రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంట చుట్టూ నృత్య ప్రదర్శన చేశారు. పోటీ పడి గాలి పటాలు ఎగురవేయడంతో పాటు బొమ్మల కొలువు నిర్వహించారు. హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. చిన్నారులకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు. – న్యూస్‌టుడే బృందం

మధువారడ శ్రీ వెంకటేశ్వర విద్యాపీఠ్ పాఠశాలలో..

కొమ్మాది చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో..

కృష్ణవికాస్ విజయం పాఠశాలలో డప్పులతో సందడి చేస్తున్న విద్యార్థులు

గంభీరం వాగ్దేవి విద్యాలయంలో..

తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

భీమిలి డిగ్రీ కళాశాలలో..

మధురవాడలోని ఆళ్వార్‌దాస్ ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో..

వేములవలస వెంకటేశ్వర స్కూల్‌లో..

భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాలలో..

తాళ్లవలస తిరుమల పాఠశాలలో విద్యార్థులకు భోగి పండ్లు వేస్తున్న డైరెక్టర్లు, ఉపాధ్యాయులు

సందడిగా అనిట్స్ ప్రజ్ఞానోత్సవం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: సంగివలస అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రజ్ఞానోత్సవం ముగింపు శుక్రవారం సాయంత్రం సందడిగా జరిగింది. సినీ కొరియోగ్రాఫర్, ఈటీవీ ఢీ న్యాయనిర్ణేత, అనిట్స్ కళాశాల పూర్వవిద్యార్థి విజయ్ బిన్నీ ముఖ్య అతిథిగా హాజరై తన స్టెప్పులతో అలరించారు. విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రజ్ఞానోత్సవ్ విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి నృత్య చేస్తున్న సినీ కొరియోగ్రాఫర్ విజయ్‌బిన్నీ

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస పద్మశాలి సేవా సంఘం క్యాలెండర్‌ను సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు, తెదేపా మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొప్పల రమేశ్, ప్రభావతి దంపతులు క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పద్మశాలీయులంతా తమ హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి కె.మురళి, ఉపాధ్యక్షులు మాదాబత్తుల అప్పలరాజు, నాయకులు కోసూరు రాంబాబు, తెడ్లాపు చంటి, ఎంవీ త్రినాథ్, రుషి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

ప్రాంగణ ఎంపికలో 53 మందికి కొలువులు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస సమీప కవులవాడ అవంతి రీసెర్చ్ అండ్ టెక్నలాజికల్ అకాడమీకి చెందిన 53 మందికి హైదరాబాద్‌కి చెందిన విజన్ టెక్ బహుళజాతి సంస్థలో ఉద్యోగాలు వచ్చాయి. గత రెండ్రోజులుగా కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో దాదాపు 105 మంది పాల్గొనగా 53 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. రూ.2.4 లక్షల వార్షిక వేతనాన్ని కంపెనీ అందించనుందని ప్లేస్‌మెంట్ అధికారి చెప్పారు. వీరిని అవంతి విద్యాసంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి డాక్టర్ ప్రియాంక, ప్రిన్సిపల్ మోహనరెడ్డి, తదితరులు అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

దుర్గాలమ్మకు ప్రత్యేక పూజలు

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతరగట్టుపై వెలిసిన దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పట్నాలహరిప్రసాద్‌శర్మ, రాంబాబుశర్మ, మూర్తిశర్మలు కర్పూర హారతి, నీరాజన మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పీఎంపాలెం గాయత్రీనగర్‌కు చెందిన మురళీకృష్ణ, సునీత దంపతుల ఆర్థిక సహాయంతో ప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్నం సాయిప్రియాగార్డెన్స్‌కు చెందిన శ్రీనివాసరఘుకుమార్, మమత దంపతుల కుమారులు వంశీ, వినీత్‌ల సహకారంతో అన్నసమారాధన చేపట్టారు. ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, నిర్వహణ కార్యదర్శి పోతిన శివ తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధనను ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

అనంతునికి జలాభిషేకం

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని అనంతుని గిరిపై కొలువై ఉన్న శ్రీఅనంత పద్మనాభ స్వామికి శుక్రవారం మహా జలాభిషేకం నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున గోస్తనీనది నుంచి 108 కళశాలలతో మహిళలు ఘాట్ రోడ్డు గుండా నడుచుకుంటూ (నాలుగు కిలో మీటర్ల దూరం) కొండపైకి చేరుకున్నారు. అర్చకులు స్వామివారికి గోస్తనీనదీ జలాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు టి.పద్దు, కె.ఎర్నాయుడు, టి.పైడిరాజు, శ్రీఅనంత పద్మనాభ స్వామి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

గోస్తనీ నదీ జలాలతో భక్తులు

ఘనంగా ఆధ్యాత్మిక సమ్మేళనం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్ మందిరం (సాగర్‌నగర్)లో మూడు రోజులుగా జరుగుతున్న మహా సమ్మేళనంలో భాగంగా శుక్రవారం ఉత్సవ మూర్తుల్ని ప్రత్యేకంగా అలంకరించారు. రాధాకృష్ణులు, సుభద్ర బలభద్ర జగన్నాథస్వామి లీలలు, మహిమల్ని అభివర్ణిస్తూ భజనలు నిర్వహణ, గీతాలాపనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా పలు ఇస్కాన్ సంస్థల నిర్వాహకులతో పాటు విశాఖ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీ నితాయిసేవిని తదితర కృష్ణభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులు

(c) eenadu

విశాఖ తూర్పు

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

సీతంపేట, న్యూస్‌టుడే: టెక్ మహీంద్ర ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన 18 నుంచి 28 ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మయూర్ పట్నాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైపింగ్, ఎం.ఎస్. ఆఫీస్, ఇంటర్నెట్, కమ్యూనికేషన్ ఇంగ్లీష్, హెచ్‌టీఎంఎల్, కోర్, జావా వంటి వంటి కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వివరాలకు చరవాణి నెంబరు 9908104113లో సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ?: 22వ వార్డు శివాజీపాలెం గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వెదజల్లుతోంది. – ఎల్లాజి, శివాజీపాలెం ✓: తక్షణమే సిబ్బందిని పంపించి పూడిక తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు పైనాపిల్‌కాలనీ సీఐడీ కార్యాలయం వీధిలో నెల రోజుల నుంచి వీధి దీపాలు వెలగటం లేదు. – మాధవరావు, పైనాపిల్ కాలనీ ✓: మరమ్మతులు చేయించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు.

హనుమంతువాక (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: హనుమంతువాక నుంచి పాతపందుల ఫారం వరకు కొండవాలులో ఇటీవల దోమలు వృద్ధి చెందాయి. రాత్రుళ్లు నిద్ర కరవవుతోంది. – సౌజన్య, గృహిణి. ✓: ఫాగింగ్ చేయించి దోమల నివారణ చర్యలు తీసుకుంటాం. – మంగరాజు, మలేరియ నివారణ అధికారి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: జోడుగుళ్లపాలెం పోలీసు అవుట్‌పోస్టు నుంచి సీఆర్‌పీఎఫ్ కార్యాలయం వరకు ప్రధాన రహదారిలో గోతులు పడ్డాయి. రాత్రివేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. – నల్ల అప్పారావు, సంజీవ్‌నగర్ కాలనీ. ✓:త్వరలో రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. – వెంకటరావు, డీఈ

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 23వ వార్డు చైతన్యనగర్‌లో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలు తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదోవార్డు సుందర్‌నగర్ కూడలి నుంచి పాతడెయిరీ ఫారం కూడలి వరకు ప్రధాన రహదారిలో పశుసంచారం అధికంగా ఉందని, రాత్రివేళల్లో వాటిని ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాజా రవికుమార్ స్పందించారు. వెంటనే సిబ్బందితో పశు నియంత్రణ చర్యలు చేపట్టారు.

పండక్కి ఊరెళ్తున్నారా.. ఇల్లు జాగ్రత్త..!

ఎల్‌హెచ్‌ఎంఎస్ వ్యవస్థతో రక్షణ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

★ విజయనగరానికి చెందిన అప్పలనాయుడు ఇటీవల సొంతూరు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి దొంగలు ఇంటి తలుపులు తెరచి, బీరువా బద్దలు కొట్టి డబ్బు, బంగారు అపహరించుకుపోయారు.

★ శ్రీకాకుళంకు చెందిన మన్మథరావు గతేడాది సంక్రాంతి పండగ సందర్భంగా శిర్డీ ప్రయాణం పెట్టుకున్నాడు. తిరిగి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడి నగదు, డబ్బు తీసుకెళ్లిపోయారు.

సంక్రాంతికి నగరవాసులు అధిక సంఖ్యలో సొంతూళ్లకు వెళుతుంటారు. ఇళ్లకు తాళాలు వేసి అదే రక్షణగా భావిస్తుంటారు. కాని చోరులు ఇలాంటి ఇళ్లనే ఎంచుకుని దొంగతనాలు చేస్తున్నారు. కష్టార్జితం మొత్తం దొంగలు పాలు కావడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అలాంటి పరిస్థితి నివారణకు పోలీసులు ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) అందుబాటులోకి తెచ్చారు.

★ ఏమిటీ ఎల్‌హెచ్‌ఎస్: పండగలు, తీర్థయాత్రలు, అత్యవసర పనులపై ఊర్లకు వెళ్లేవారి ఇళ్లల్లో విలువైన వస్తువులు దొంగల బారిన పడకుండా పోలీస్ వ్యవస్థ తీసుకొచ్చిన ఉచిత మొబైల్ అప్లికేషనే 'లాక్డ్ హౌస్ మేనేజ్‌మెంట్ సిస్టం.' చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ఇంటి చిరునామా, ఫోన్ నంబర్ నమోదు చేసి, ఎప్పుడు ఊరు వెళ్తున్నారు, ఎప్పుడు తిరిగి వస్తారు తదితర వివరాలు పోలీస్ వాచ్ రిక్వెస్ట్‌కు పంపాలి. దీంతో పోలీసులు ఆయా ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు, వైఫై, సెన్సార్లు బిగిస్తారు. కమాండ్ కంట్రోలు రూం ద్వారా 24గంటలు పర్యవేక్షిస్తారు. అనుమానాస్పద వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశిస్తే అలారం మోగి దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందుతుంది. దీంతో పోలీసులు ఆ ఇంటికి చేరుకుని దొంగతనాన్ని అరికడతారు.

★ ఆరిలోవ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలు: దారపాలెం నుంచి జోడుగుళ్లపాలెం. విశాలాక్షినగర్ నుంచి రుషికొండ అక్కడి నుంచి ఎండాడ వరకు.

★ వార్డులు : 6 (8, 9, 9, 10, 11, 12, 13)
★ జనాభా : 2,40,000
★ కాలనీలు : 85

★ రక్షణగా నిలుస్తుంది: ఇల్లు వదిలి నాలుగైదు రోజులు ఊర్లకు వెళ్లాల్సి వస్తే డబ్బు, బంగారానికి భద్రత ఉండదు. అటువంటి వారి కోసం పోలీస్‌శాఖ ఎల్‌హెచ్‌ఎంఎస్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. అవసరమైనవారు ఈ వ్యవస్థను సద్వినియోగం చేసుకొని ఇంటికి రక్షణ ఏర్పాటు చేసుకోవచ్చు. – మల్లేశ్వరరావు, సీఐ ఆరిలోవ

క్లాప్ వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

మజ్జి రామారావు (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : నడక ముగించుకుని మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకుంటాడనగా క్లాప్ వాహనం రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. సంక్రాంతి పండగ ముందు ఆ ఇంట్లో విషాదం నింపింది. శుక్రవారం ఉదయం ముడసర్లోవ నడకదారిలో చెత్తను సేకరించే క్లాప్ వాహనం ఢీకొట్టడంతో ఆరిలోవ శ్రీకాంత్‌నగర్‌కు చెందిన మజ్జి రామారావు (66) మృతిచెందారు. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామారావు శ్రీకాంత్‌నగర్‌లోని ఇంటి నుంచి ముడసర్లోవ చెరువు వరకు నడకకు వెళ్లి తిరిగి వస్తూ పాతస్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వద్ద రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో ఆరిలోవ కాలనీ నుంచి డంపింగ్ యార్డు వైపు వెళ్తున్న క్లాప్ వాహనం బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ముక్కు, చెవి నుంచి తీవ్ర రక్తస్రావం కావటంతో అదే వాహనంలో విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వాహనం అతివేగంగా నడపటమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించామని, మృతుడి భార్య రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వాహనం డ్రైవర్ మురళీని అదుపులోకి తీసుకున్నామని సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

ఏఆర్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కైలాసగిరిలోని ఏఆర్ పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా శుక్రవారం సందర్శించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయుధగారం, వాహనాల పనితీరు, సంక్షేమ విభాగం, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు పరిశీలించి సూచనలు ఇచ్చారు. రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణారావు, ఎల్.మన్మథరావు, బి.రమణమూర్తి, సీహెచ్ సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

బిందె నిండాలంటే అరగంట..

ఆరిలోవ అంబేడ్కర్ నగర్‌లో సన్నటి ధారగా వస్తున్న నీరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : వారం రోజులుగా కుళాయిల నుంచి నీటి ధార తక్కువగా వస్తుండడంతో గాంధీనగర్, ఆరిలోవ, రవీంద్రనగర్ ప్రాంతాల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సోమ, మంగళవారాలలో కుళాయిలు పూర్తిగా ఇవ్వలేదని తరువాత రోజు నుంచి అరగంట సమయం సన్నటి ధారగా ఇస్తుండడంతో అరగంటకు కూడా బిందె నిండటం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనిపై మంచినీటి సరఫరా విభాగ అధికారుల వివరణ కోరగా టీఎస్సార్ నుంచి సరఫరా ఆగిందని అందుకే రెండు రోజులు ఇవ్వలేకపోయామన్నారు. సమస్యను అధికారులకు విన్నవించామని, త్వరలో పరిష్కారమవుతుందని చెప్పారు.

దర్పణం

గుంతకు కర్రతో గంతలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డు మద్దిలపాలెం శివాలయం నుంచి కేఆర్‌ఎంకాలనీ సీఎంఆర్ శ్మశానవాటికకు వెళ్లే మార్గంలో రహదారి మధ్యలో గుంత పడింది. ప్రమాదాలు జరగకుండా కాలనీవాసులు గుంతలో కర్రను ఏర్పాటు చేశారు. అయితే రాత్రుళ్లు దాన్ని గమనించని వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

క్లిక్ క్లిక్

త్యాగరాజస్వామి కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

238 మంది కళాకారులు..75 కచేరీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో త్యాగరాజస్వామి ఆరాధన ట్రస్టు, విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కచేరీలు నిర్వహించారు. మొత్తం 238 మంది కళాకారులు పాల్గొన్నారు. పది నిమిషాల కచేరీలు 66, 30 నిమిషాల కచేరీలు 9, మొత్తం 75 కచేరీలు నిర్వహించారు. నగరానికి చెందిన నాట్య కళాక్షేత్రం విద్యార్థులు త్యాగరాజ స్వామి కీర్తనలకు కూచిపూడి నృత్యం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాభారతి నిర్వాహకులు జీఆర్కే ప్రసాద్ (రాంబాబు), పంతుల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని కాపాడిన పోలీసులు

మాధవధార, న్యూస్‌టుడే: తల్లి డబ్బులు ఇవ్వలేదనే కోపంతో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించగా, సకాలంలో స్పందించిన కంచరపాలెం పోలీసులు ఆ యువకుడిని కాపాడి కౌన్సెలింగ్ ఇచ్చారు. రెడ్డి కంచరపాలెం చెందిన సంతోష్(20) ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం డబ్బులు ఇవ్వాలని తన తల్లిని అడిగాడు. దీంతో ఆమె గట్టిగా మందలించడంతో కోపంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని తలుపులు వేసి గదిలోకి వెళ్లాడు. వెంటనే తల్లి 112కు సమాచారం ఇవ్వడంతో కంచరపాలెం ఎస్సై రవికుమార్ తలుపులు విరగ్గొట్టి ఆత్మహత్యకు యత్నిస్తున్న సంతోష్‌ను అడ్డుకొని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

హుద్‌హుద్ కాలనీ వాసుల ఆందోళన

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు హుద్‌హుద్ కాలనీ వాసులు శుక్రవారం ఆందోళనకు దిగారు. కాలనీలోని 320 గృహాల్లో కొన్నింటికి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నందున ఆందోళన చేపట్టామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు వి.సీతామహాలక్ష్మి తెలిపారు. దీనిపై ఆరిలోవ ఉప విద్యుత్తు కేంద్రం ఏఈ రవి కుమార్‌ను వివరణ కోరగా విద్యుత్తు సరఫరా నిలిపివేయలేదని, నోటీసులు ఇస్తున్నామని చెప్పారు.

సత్యసాయి విద్యా విహార్‌లో హరిదాసు వేషధారణలో విద్యార్థులు

విశాఖవ్యాలీ పాఠశాలలో..

ఎంఎల్‌బీటి స్కూల్లో విద్యార్థినుల నృత్యం

సంక్రాంతి వచ్చే.. సంబరాలు తెచ్చే..!

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎంవీపీకాలనీలోని సత్యసాయి విద్యావిహార్ మందిరంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, భోగి మంటలు వేశారు. బొమ్మల కొలువు ఆకట్టుకుంది. సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.ఎస్.ఎస్.నాయుడు, ప్రిన్సిపల్ చేకూరి వరలక్ష్మీ పాల్గొన్నారు.

★ వాల్తేరు అప్‌ల్యాండ్‌లోని పొదర్ జంబో కిడ్స్ పాఠశాలలో చిన్నారులు హరిదాసుల వేషధారణల్లో సందడి చేశారు. పాఠశాల డైరెక్టర్ రిధి పారెక్ పాల్గొన్నారు.

★ ఎంవీపీకాలనీ, ద్వారకానగర్‌ల్లోని గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థినులు రంగవల్లులు తీర్చిదిద్దారు. తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. కార్యక్రమంలో గాయత్రి విద్యాపరిషత్ ఉపాధ్యక్షుడు డి.దక్షిణామూర్తి, కళాశాల ప్రిన్సిపల్ కె.ఎస్.బోస్ తదితరులు పాల్గొన్నారు.

హిడెన్ స్ప్రౌట్స్ విద్యార్థుల కోలాటం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ వ్యాలీ పాఠశాలలో చిన్నారులు హరిదాసులు, తెలుగుతల్లి వేషధారణల్లో వచ్చి అలరించారు. రంగవల్లులు తీర్చిదిద్ది భోగి మంటలు వేశారు. విశాలాక్షినగర్ సంజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు భోగి పళ్లు పోశారు. తోటగరువు జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఎస్ఐజీనగర్ ప్రాథమిక పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో శుక్రవారం భోగిమంట వేసి పిండివంటలు పంచిపెట్టారు. విద్యార్థులు కోలాటాలు, నృత్యాలు చేసి అబ్బురపరిచారు. లయన్స్ క్లబ్ నార్త్ ఈస్టు విశాఖపట్నం కన్వీనర్ వీరభద్రరావు, సంస్థ నిర్వాహకుడు కండిపిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డు గాయత్రీ విద్యాపరిషత్ ఎంఎల్‌బీటీ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గొబ్బెమ్మలు, హరిదాసుల వేషధారణలు, భోగి మంటలు, బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ కె.మధురవాణి పాల్గొన్నారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: పెదగదిలి ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు

మత్తుతో జీవితాలు చిత్తు..

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్‌కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలతో అనర్థాలపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఐ.విజయబాబు, జిల్లా వినియోగదారుల సంఘాల ఛైర్మన్ ఎం.సత్యనారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.జయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

'విద్యార్థులపై వైకాపా కపట ప్రేమ'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు నిలిపేసింది గత వైకాపా ప్రభుత్వమేనని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, శాప్ ఛైర్మన్ రవి నాయుడు ఒక ప్రకటనలో ఆరోపించారు. విద్యార్థి సంఘాలపై జగన్ కపటప్రేమ చూపిస్తున్నారన్నారు. వైకాపా మాయలో విద్యార్థి సంఘాలు పడొద్దని కోరారు. గత ప్రభుత్వంలో విద్యార్థులను రాజకీయాల కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. నారా లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని పేర్కొన్నారు.

పని ఒత్తిడి తగ్గింపునకు విన్నపం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విధుల్లో పని ఒత్తిడి తగ్గించాలని వార్డు పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులు విన్నవించారు. ఈ మేరకు వారు శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసి సమస్య వివరించారు. రోజూ ఉదయం 5 గంటల నుంచే పారిశుద్ధ్య పర్యవేక్షణ విధులు ప్రారంభం అవుతున్నా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు హాజరు పడుతుందన్నారు. ఆ తర్వాత కార్యాలయం విధులు, సర్వేలతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మేయర్ హామీ ఇచ్చారు.

ఉత్సాహంగా పారా అథ్లెటిక్స్ పోటీలు

పోటీలకు హాజరైన క్రీడాకారులు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలో పోలీస్ బ్యారెక్స్ మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పారా అథ్లెటిక్స్ పోటీలను ఏడీ కార్యాలయం సూపరింటెండెంట్ పద్మావతి ప్రారంభించారు. 100, 200, 400, 1500 మీటర్ల పరుగు పందెంతో పాటు, షాట్‌పుట్, డిస్కత్రో, జావెలెన్‌త్రో పోటీల్లో ఇరవై మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారు ఈనెల 27 నుంచి నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ శీతల్‌మదాన్, అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వరరావు, రామస్వామి పాల్గొన్నారు.

శుభ్రత పాటించని బిర్యానీ పాయింట్లకు జరిమానా

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: 28వ వార్డులోని రహదారులు, కాలిబాటల్లో బిర్యానీ పాయింట్లు నిర్వహిస్తూ రహదారులపై చెత్త వేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ శుక్రవారం తనిఖీలు చేపట్టారు. వ్యర్థాలను పోగులుగా వేసిన నాలుగు బిర్యానీ పాయింట్లకు రూ.20 వేల జరిమానా విధించారు.

సందడిగా అనిట్స్ ప్రజ్ఞానోత్సవం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: సంగివలస అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రజ్ఞానోత్సవం ముగింపు శుక్రవారం సందడిగా జరిగింది. సినీ కొరియోగ్రాఫర్, ఈటీవీ ఢీ న్యాయనిర్ణేత, అనిట్స్ కళాశాల పూర్వ విద్యార్థి విజయ్ బిన్నీ ముఖ్య అతిథిగా హాజరై తన స్టెప్పులతో అలరించారు. ప్రజ్ఞానోత్సవ్ విజేతలకు అతిథులు బహుమతులు, జ్ఞాపికలు అందించారు.

ఎక్కడి వాహనాలు అక్కడే..!

జగదాంబకూడలిలో వాహనాల రద్దీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ కొనుగోళ్లు, కొత్త సినిమాల విడుదల సందర్భంగా శుక్రవారం జగదాంబకూడలిలో ట్రాఫిక్ స్తంభించింది. గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమీపంలోనే కేజీహెచ్‌తో పాటు ఇతర ఆసుపత్రులు ఉండడంతో అత్యవసరంగా వెళ్లే వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ సిబ్బంది విధుల్లో ఉన్నా.. వాహనాల క్రమబద్ధీకరణ సాధ్యం కాలేదు. ఇక్కడి కూడలిలో ఎక్కడికక్కడ నడకమార్గాలను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తుండడంతో, పాదచారులు ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించి, స్వల్ప ప్రమాదాలకు గురయ్యారు.

29, 30 తేదీల్లో విశాఖలో లోకాయుక్త ప్రత్యేక క్యాంప్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజలకు లోకాయుక్త సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖ జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక లోకాయుక్త క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఉప లోకాయుక్త పి.రజని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంప్‌ను శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. "ఈ క్యాంప్‌లో పెండింగ్‌లో ఉన్న, కొనసాగుతున్న ఫిర్యాదుల విచారణ ఉంటుంది. ఉద్యోగుల దుష్ప్రవర్తన, అవినీతి, అధికార దుర్వినియోగం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలకు చెందిన ఫిర్యాదులు స్వీకరిస్తాం. లోకాయుక్తకు వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

విశాఖ ఎయిర్‌పోర్టును కొనసాగించాలి

భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో ప్రస్తుతం సేవలు అందిస్తున్న ఎయిర్‌పోర్టును యథాతథంగా కొనసాగించాలని విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే (భాజపా) విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విశాఖ కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. "భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే, విశాఖ ఎయిర్‌పోర్టును మూసేయడం తగదు. అవసరమైతే ఈ అంశంపై ప్రజల అభిప్రాయం సేకరించాలి. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించిన ఏడు అనుసంధాన రహదారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అవి అందుబాటులోకి వచ్చే వరకు విశాఖ-విజయవాడ మధ్య కనీసం రెండు వందేభారత్ రైళ్లు ఏర్పాటు చేయాలి. అనుసంధాన రహదారులు లేకపోతే... విశాఖ నుంచి భోగాపురం వెళ్లి, అక్కడ నుంచి విమానంలో విజయవాడ వెళ్లాలంటే కనీసం 5.30 గంటల సమయం పడుతుంది. దానికి బదులుగా వందేభారత్ రైల్లో వేగంగా వెళ్లొచ్చు. రుషికొండ ప్యాలెస్‌ను పెద్ద సంస్థలకు ఇవ్వడం సరైంది కాదు. విశాఖ ఉత్సవ్ నిర్వహణ సమయంలో రుషికొండ ప్యాలెస్ సందర్శనకు ప్రజలకు అనుమతి ఇవ్వాలి" అని విష్ణుకుమార్‌రాజు అన్నారు.

'పింఛనుదారుల సమస్యల్ని పరిష్కరించాలి'



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు అచ్యుతరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : దేశంలో పింఛనుదారుల సమస్యల్ని పరిష్కరించడంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఏఐటీయూసీ నాయకుడు అచ్యుతరావు ఆరోపించారు. శుక్రవారం ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో భాజపా ఉనికిని కాపాడుకునేందుకు, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానం అమలు చేస్తున్నారని ఆరోపించారు. 8వ పే కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్, రామాంజనేయులు, పి.మణి, బి.నాగభూషణం, డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి మోక్షం

మూడుచోట్ల సిద్ధమవుతున్న నీటిశుద్ధి కేంద్రాలు

శ్రీకాంత్‌నగర్‌లో ప్రారంభానికి సిద్ధం చేసిన నీటి శుద్ధి కేంద్రం

ఆరిలోవ, న్యూస్‌టుడే

నియోజకవర్గంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ఎట్టకేలకు అందుబాటులోకి రానుంది. మూడుచోట్ల నీటిశుద్ధి యంత్రాలు అమర్చుతున్నారు. కేంద్రాలకు విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చారు. తుప్పుపట్టిన షట్టర్లకు రంగులు వేసి బాగుచేశారు. భవనాలను శుభ్రం చేసి సున్నం వేశారు. త్వరలో ఈ కేంద్రాలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభిస్తారని 12వ వార్డు తెదేపా అధ్యక్షుడు గాడి సత్యం తెలిపారు.

★ ఆరిలోవ ప్రాంత ప్రజలకు శుద్ధిచేసిన తాగునీరు (20లీటర్లు) రూ.2కు అందించడానికి తెదేపా ప్రభుత్వ హయాంలో ఇక్కడ ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని చేపట్టారు. 11వ వార్డు ఆరిలోవ ముస్తఫాకాలనీలో ఒకటి, 12వ వార్డు శ్రీకాంత్‌నగర్‌లో ఒకటి, 13వ వార్డు పైనాపిల్ కాలనీ జేఎన్ఎన్‌యుఆర్‌ఎం గృహసముదాయం దగ్గర మరొకటి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు పక్కా భవనాలు నిర్మించి నీటిశుద్ధి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించారు. ఒక్కో కేంద్రానికి రూ.15 లక్షల వ్యయమైంది. ఇంతలో ఎన్నికలు రావడంతో ప్లాంట్ల ప్రారంభోత్సవం ఆగిపోయింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని ప్రారంభించలేదు. ప్రజలకు మంచినీరు అందించే నీటిశుద్ధి కేంద్రాలు రాజకీయ కారణాలతో వృథాగా మారి తుప్పుపట్టి పాడయ్యాయి. ఐదేళ్లు పట్టించుకోకపోవడంతో యంత్రాలు పనిచేయడం లేదు. ప్రస్తుతం కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని గుత్తేదారు తెలిపారు. మూడు చోట్ల నీటిశుద్ధి కేంద్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

సీతంపేట, న్యూస్‌టుడే: టెక్ మహీంద్ర ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన 18 నుంచి 28 ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మయూర్ పట్నాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైపింగ్, ఎం.ఎస్. ఆఫీస్, ఇంటర్నెట్, కమ్యూనికేషన్ ఇంగ్లీష్, హెచ్‌టీఎంఎల్, కోర్, జావా వంటి వంటి కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఎన్ఏడీలోని నిర్మాణ్ ఆర్గనైజేషన్ కేంద్రంలో కాని లేదా చరవాణి నెంబరు 9908104113కు జూన్ 12వ తేదీలోపు సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సత్యంకూడలి ఎడమవైపు పార్కులో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. – **రాము** ✓: సిబ్బందితో చెత్త తరలించే ఏర్పాటు చేస్తాం. – **సన్యాసిరావు, 25వ వార్డు పారిశుద్ధ్య అధికారి**

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓస్‌కాలనీలోని 43ఏ/11కు స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగక అవస్థలు పడుతున్నాం. – **అర్చన** ✓: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం.
– **అర్చన, వీధి దీపాల ఏఈ**

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-8లోని కాలువల్లో వ్యర్థాలు నిల్వ ఉండటంతో మురుగు ఎక్కడికక్కడ నిల్వ ఉండిపోతోంది. – **ఏ.అప్పారావు**
✓: సిబ్బందితో కాలువను శుభ్రం చేయిస్తాం. – **బి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 31వ వార్డు డాబాగార్డెన్స్ లక్ష్మీవీధిలో అర్ధరాత్రి సమయంలో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి. –**ఎస్.వి.జగదీష్**
✓: రాత్రి సమయంలో పోలీసుల గస్తీ పెంచి, ఆకతాయి చర్యలను నియంత్రిస్తాం.
– **ఎర్రన్నాయుడు, రెండోపట్టణ సీఐ.**

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం

నియోజకవర్గంలో ప్రారంభమైన ఏకీకృత కుటుంబ సర్వే

మాధవధార, న్యూస్‌టుడే

అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకానికి దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరిస్తున్నారు. గతంలో పలు కారణాలతో అర్హత ఉన్న వారు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ఒక్కో పథకానికి ఓ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వే చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. హడావిడిగా అప్పటికప్పుడు చేపట్టిన సర్వేలతో అర్హులైన కొందరు పలురకాల కారణాలతో అందుబాటులో లేకపోవడం, అవగాహన లేకపోవడంతో పథకాలకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో 'ఏకీకృత కుటుంబ సర్వే' పేరుతో సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటా నిర్వహించే సర్వే ఉత్తరం నియోజకవర్గంలో ప్రారంభమైంది. పథకం ఉద్దేశం, ప్రయోజనం తెలియక కొందరు సచివాలయం సిబ్బందికి సహకరించకుండా ఉండటంతో ప్రజలకు ముందుగా అవగాహన కల్పిస్తే, ఈ సర్వే వేగవంతంగా సాగుతుందని పలువురు చెబుతున్నారు.

సర్వేలో భాగంగా వివరాలు సేకరిస్తున్న సచివాలయం సిబ్బంది

ఇవీ సేకరిస్తారు..

గతంలో ఎప్పుడు లేని విధంగా సర్వే జరగడంతో పూర్తి స్థాయిలో కొందరి వివరాలు అప్‌డేట్ కాలేదు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్, కుటుంబ వివరాలన్నీ యూనిఫైడ్ ఫామిలీ సర్వే యాప్‌లో అనుసంధానం చేస్తున్నారు. ఆయా సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు వారికి కేటాయించిన నివాసాలకు వెళ్లి కుటుంబ ఆర్థిక, సామాజిక, అర్హత, ఉద్యోగ వివరాలన్నీ నమోదు చేస్తున్నారు. కుటుంబ ఐడీ, సభ్యుల జాబితా, ఓటరు ఐడీ, పాస్‌పోర్టు, రేషన్ కార్డు, మ్యారేజీ ధ్రువపత్రాలు, కళాశాల ఐడీలు, విద్య, నైపుణ్యం, ఉద్యోగం, జీవనోపాధి, ఆదాయ వివరాలు.

మొత్తం సచివాలయాలు	89
సర్వేలో పాల్గొంటున్న సిబ్బంది	318
జనాభా	6.2 లక్షలు
ఇళ్లు	1.2 లక్షలు
వార్డులు	17

విశాఖ ఎయిర్‌పోర్ట్‌ను కొనసాగించాలి

ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ప్రస్తుతం సేవలు అందిస్తున్న ఎయిర్‌పోర్టును యథాతథంగా కొనసాగించాలని విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే (భాజపా) విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విశాఖ కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. "భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే, విశాఖ ఎయిర్‌పోర్టును మూసేయడం తగదు. అవసరమైతే ఈ అంశంపై ప్రజల అభిప్రాయం సేకరించాలి. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించిన ఏడు అనుసంధాన రహదారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అవి అందుబాటులోకి వచ్చే వరకు విశాఖ-విజయవాడ మధ్య కనీసం రెండు వందేభారత్ రైళ్లు ఏర్పాటు చేయాలి. అనుసంధాన రహదారులు లేకపోతే... విశాఖ నుంచి భోగాపురం వెళ్లి, అక్కడ నుంచి విమానంలో విజయవాడ వెళ్లాలంటే కనీసం 5.30 గంటల సమయం పడుతుంది. దానికి బదులుగా వందేభారత్ రైల్లో వేగంగా వెళ్లొచ్చు. రుషికొండ ప్యాలెస్‌ను పెద్ద సంస్థలకు ఇవ్వడం సరైంది కాదు. విశాఖ ఉత్సవ్ నిర్వహణ సమయంలో రుషికొండ ప్యాలెస్ సందర్శనకు ప్రజలకు అనుమతి ఇవ్వాలి" అని విష్ణుకుమార్‌రాజు అన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన వన్నెంరెడ్డి సతీష్‌ను శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందించారు. జోన్-4 కార్యాలయం ఆవరణలోని దక్షిణం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహించి, గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలన్నారు. పార్టీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

పని ఒత్తిడి తగ్గింపునకు విన్నపం

మేయర్‌తో వార్డు పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నిత్యం విధుల్లో పని ఒత్తిడి తగ్గించాలని వార్డు పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులు విన్నవించారు. ఈ మేరకు వారు శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసి సమస్య వివరించారు. రోజూ ఉదయం 5 గంటల నుంచే పారిశుద్ధ్య పర్యవేక్షణ విధులు ప్రారంభం అవుతున్నా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు హాజరు పడుతుందన్నారు. ఆ తర్వాత కార్యాలయం విధులు, సర్వేలతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మేయర్ హామీ ఇచ్చారు.

'చలో ఖమ్మం' విజయవంతానికి పిలుపు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: సీపీఐ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో నిర్వహించనున్న 'చలో ఖమ్మం' బహిరంగ సభకు కార్మికులు, రైతులు పెద్దఎత్తున తరలిరావాలని సీపీఐ నాయకుడు జి.వామనమూర్తి పిలుపునిచ్చారు. అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులో శుక్రవారం సీపీఐ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చివేసి ప్రైవేటు కంపెనీలు తమకు నచ్చిన విధంగా కార్మికులతో పని చేయించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కె.రాము, కేలం శివ, జి.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, అప్పలరాజు, సతీష్, వి.భాస్కరరావు, ఆర్.రమ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జి.వామనమూర్తి

నిబంధనలు పాటించి వాహనాలు నడుపుతాం

నిబంధనలు పాటిస్తామని డ్రైవింగ్ పరీక్ష వచ్చేవారితో ప్రతిజ్ఞ చేయిస్తున్న రవాణా శాఖ అధికారులు

మాధవధార, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించి, వాహనాలు నడపాలని రవాణా శాఖ అధికారులు పేర్కొన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలో పలు కూడళ్ల, కళాశాలలో, గంభీరం డ్రైవింగ్ ట్రాక్ వద్ద వాహనదారులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపే చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, కారు నడిపే చోదకులు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. గంభీరం డ్రైవింగ్ ట్రాక్ వద్ద డ్రైవింగ్ పరీక్షకు వచ్చే చోదకులతో క్రమం తప్పకుండా నిబంధనలు పాటించి వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి.. ప్రమాదకరంగా మారి

దర్పణం

బాలయ్యశాస్త్రి లేఅవుట్ అభయాంజనేయస్వామి ఆలయం పక్కన ఎడమచేతివైపు రహదారిలో ప్రయాణించే వాహన చోదకులకు అవస్థలు తప్పడం లేదు. పైపులైన్ పనుల నిమిత్తం కొద్ది రోజుల కిందట తవ్వేసి సరిగ్గా పూడ్చకుండా వదిలేశారు. రాళ్లు పైకి తేలి, మట్టి ఉండటంతో వాహన చక్రాలు జారి ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారి దారుణంగా తయారైనా కనీసం పట్టించుకోవడం లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గురుద్వారా

ప్రముఖ కళాకారుడు, రంగస్థల నటుడు బి.వి.ఎ.నాయుడు మృతి

మాధవధార, న్యూస్‌టుడే: ప్రముఖ కళాకారుడు, రంగస్థల నటుడు, నంది అవార్డు గ్రహీత బగాది వెంకట అప్పలనాయుడు(84) శుక్రవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 11 ఏళ్ల వయసులోనే పౌరాణిక నాటకాల్లో శ్రీకృష్ణుడు వేషధారణతో నాటకాల్లో ప్రవేశించి తన జీవితాన్ని పూర్తిగా నాటక రంగానికే అంకితం చేశారు. శ్రీకృష్ణ రాయబారం నాటకంలో దుర్యోధనుడిగా 5వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. ఈయన ప్రతిభకు మెచ్చి రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డుతో సత్కరించింది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక పురస్కారాలు అందుకున్నారు. పోర్టులో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందారు. పోర్టులో విశ్రాంత ఉద్యోగులందరూ కలిసి కళాకారుల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ఈయన కృషి ఎంతగానో ఉంది. ఈయనకు భార్య సీతాదేవి, కుమారులు విజయసారథి, విజయసాయి, కుమార్తె బి.పుష్పలత ఉన్నారు.

మనస్తాపంతో వివాహిత బలవన్మరణం

మాధవధార, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో మనస్తాపం చెంది వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనకు సంబంధించి కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. **దుంగ సుగుణ**(39), భర్త డి.గణేశ్, పాపతో కలిసి మురళీనగర్ పీఆర్‌గార్డెన్స్‌లో నివాసముంటున్నారు. గణేశ్ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా సుగుణకు పళ్ల నొప్పితో పాటు, పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. పలుమార్లు వైద్యం చేయించినప్పటికీ నయం కాకపోవడంతో తరచూ బాధపడుతుండేది. శుక్రవారం ఉదయం తన భర్త డ్యూటీకి వెళ్లిపోగా, పాప కళాశాలకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సుగుణ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మధ్యాహ్నం భర్త ఇంటికొచ్చి చూసేసరికి ఉరేసుకొని ఉండటంతో కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. కంచరపాలెం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేషధారణలతో మెప్పించి.. నృత్యాలతో అలరించి..

కంచరపాలెంలోని గిరీషా శ్రీచైతన్య పాఠశాలలో..

26వ వార్డు జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో..

నక్కవానిపాలెం శారదా విద్యానిలయంలో..

గిరిజనులతో మహిళా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

కంచరపాలెం, న్యూస్‌టుడే: కంచరపాలెంలోని గిరీషా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. రైతులు, సోదిచెప్పే మహిళ, హరిదాసు వేషధారణలు వేశారు. భాజపా జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు పార్వతి, ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు, పిండి వంటలు, భోగి పళ్ల వేడుక, నృత్యాలు వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్పొరేటర్ ముక్కా శ్రావణి, ఎంఈవో డి.రామారావు, బాలమణి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: నక్కవానిపాలెం శారదా విద్యా నిలయం పాఠశాల చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. పాఠశాల ఆవరణలో రంగవల్లులు, భోగి మంటలు వేసి విద్యార్థులంతా నృత్యాలు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది.

మురళీనగర్, న్యూస్‌టుడే: మాడుగుల మండలం గిరిజన ప్రాంతం మల్లెపాడులో మహిళా వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. పాల్గొన్న వారందరికీ జిల్లా 101 గవర్నర్ ఆర్.ఆర్.ఎస్.మహేశ్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. దుస్తులు, వంట సామగ్రి, రగ్గులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డి.శిరీష, పి.కమల, కోశాధికారి సి.హెచ్.వరలక్ష్మి, డిప్యూటీ గవర్నర్ కె.మాధవి, పూర్వ అధ్యక్షులు ఎం.శేషామణి తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ ఆర్.మంజుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.

★ ఏవీఎన్ కళాశాలలో జరిగిన వేడుకల్లో వైస్ ఛైర్మన్ అదీప్‌భానోజీరావు, ప్రిన్సిపల్ కృష్ణకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

★ పైడా విద్యా సంస్థల ఆవరణలో నిర్వహించిన సంబరాల్లో సంస్థ అధినేత పైడా కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైడా విద్యా సంస్థల ఆవరణలో..

పాతనగరం ఏవీఎన్ కళాశాలలో...

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో...

29, 30 తేదీల్లో విశాఖలో లోకాయుక్త ప్రత్యేక క్యాంప్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజలకు లోకాయుక్త సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం మహారాణిపేటలోని కృష్ణానగర్‌లో ఉన్న జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక లోకాయుక్త క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఉపలోకాయుక్త పి.రజని తెలిపారు.

PUBLIC NOTICE
(DOCUMENT LOST)

Public is hereby informed that Smt. Dubbula Meenakshi wife of Sri Bunga Balakrishna Resident of Door No.57-27-89, Siddhartha Nagar, Old ITI Junction, Visakhapatnam (Urban) – 530 007, lost original Registered Sale Deed No.184/1996 dated 01.02.1996, Registered Sale Deed No. 2774/2006 dated 06.11.2006 were lost while she was relocating her house from Old ITI Junction to Maddilapalem and in the transit the said original documents were lost and they are beyond recovery. The public are requested that anyone who finds the referred lost original sale deeds may be handed over to the below mentioned address:
Document No.1: Registered Sale Deed No.184/1996
Document No.2: Registered Sale Deed No.2774/2006 is situated

SCHEDULE OF THE PROPERTY

All the site of an extend of 400 square yards or 334.45 square meters Covered by S.No. 175, situated in Dondaparthi Village, Lalitha Nagar area, Allipuram Ward, within the limits of Grater Visakhapatnam Municipal Corporation, Dwarakanagar Sub Registrar's Office and Visakhapatnam District and bounded by:
East: Remaining Part of K. Ganeswara Rao, **South:** 33 Feet Wide Road, **West:** Remaining Part of K. Ganeswara Rao, **North:** Property belongs K. Vasudeva Rao

MEASUREMENTS :
East Wing: 118 feet or 35.96 meters
South Wing: 30 feet or 9.14 meters
West Wing: 111 feet or 33.83 meters
North Wing: 32.83 feet or 10.02 meters

Out of which an undivided and unspecified share measuring 30 square yards or 25.08 square meters along with together with B-Schedule

'B' SCHEDULE : Flat No. 8, in Third Floor of with plinth area of 850 square feet inclusive of common areas apartment known as 'RAGHU ENCLAVE' bearing Door No. 49-12-2/40 Asst. No.51679, Electricity Service Connection No 0010 130336 in Ward No.29 situated at Lalitha Nagar Area, Dondaparthi Village, within the limits of Visakhapatnam Municipal Corporation and bounded by:
East: Flat No.7, **South:** Corridor, **West:** Flat No.9, **North:** Open space

S. NAGESH KUMAR, B.L.
V.(G) VIJAYA, B.Com, BL
Flat No.104, Ground Floor, Shree Ganesh Enclave, Dondaparthi, Near Yerukamamba Temple, Visakhapatnam - 530016.
Mob: 9848282374, 8106523333, 9848286374

ఉత్సాహంగా పారా అథ్లెటిక్స్ పోటీలు

పోటీలకు హాజరైన క్రీడాకారులు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలో పోలీస్ బ్యారెక్స్ మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పారా అథ్లెటిక్స్ పోటీలను ఏడీ కార్యాలయం సూపరింటెండెంట్ పద్మావతి ప్రారంభించారు. 100, 200, 400, 1500 మీటర్ల పరుగు పందెంతో పాటు, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో పోటీల్లో ఇరవై మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారు ఈనెల 27 నుంచి నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ శీతల్‌మదాన్, అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వరరావు, రామస్వామి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావై సేవాకాలం

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక శ్రీసీతారామాలయంలో శుక్రవారం గోదా రంగనాథస్వామికి తిరుప్పావై 24వ పాశుర పఠనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు. ఆలయ అర్చకులు గొడవర్తి రఘురామాచార్యులు తిరుప్పావై విశిష్టతను భక్తులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా సీతారామచంద్ర సహిత లక్ష్మణమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈనెల 14న బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం 6 గంటలకు సీతారాములకు తులసిదళాలతో సహస్రనామార్చన, 8 గంటలకు గోదారంగనాథస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో సీతారామచంద్రస్వామి

ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని కాపాడిన పోలీసులు

మాధవధార, న్యూస్‌టుడే: తన అవసరాలకు తల్లి డబ్బులు ఇవ్వలేదని కోపంతో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించగా, సకాలంలో స్పందించిన కంచరపాలెం పోలీసులు ఆ యువకుడిని కాపాడి కౌన్సెలింగ్ ఇచ్చారు. రెడ్డి కంచరపాలెం చెందిన సంతోష్(20) ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం డబ్బులు ఇవ్వాలని తన తల్లిని అడిగాడు. దీంతో ఆమె గట్టిగా మందలించడంతో కోపంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని తలుపులు వేసి గదిలోకి వెళ్లాడు. వెంటనే తల్లి 112కు సమాచారం ఇవ్వడంతో సకాలంలో స్పందించిన కంచరపాలెం ఎస్సై రవికుమార్ అక్కడకు చేరుకొని తలుపులు విరగ్గొట్టి ఆత్మహత్యకు యత్నిస్తున్న సంతోష్‌ను అడ్డుకొని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

'అక్రమ అరెస్టులు సరికాదు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన వారితో పాటు, వైకాపా నాయకులను కూటమి ప్రభుత్వం ఇష్టానుసారంగా అరెస్టు చేయడం సరికాదని వైకాపా నగర అధ్యక్షుడు కేకే.రాజు అన్నారు. శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెంటనే అరెస్టులు ఆపాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

గురుద్వారా, న్యూస్‌టుడే: సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆనంద్ ఆశ్రమం పీఠాధిపతి, ఆంధ్ర ప్రాంత సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనంద సరస్వతీ స్వామీజీ అన్నారు. గురుద్వారా దరి వసంతబాల పాఠశాలలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన హిందూ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఉపన్యసించారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడానికి అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి మహత్యం, వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి జీవిత చరిత్రల నాటిక ప్రదర్శన అలరించాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, జనసేన ఉత్తరం సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్, ఆంధ్ర ప్రాంత బౌద్ధ ప్రముఖ్ కొండపల్లి రామారావు, హేమ, చొక్కాకుల వెంకట్రావ్, నిర్వహణ కమిటీ అధ్యక్షులు గుంటూరు భారతి, మహిళా ఉపాధ్యక్షురాలు జుజ్జులూరి హేమ, సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసనంద స్వామీజీ, చిత్రంలో ఉషాకిరణ్, హేమ తదితరులు

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం క్రీడలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. యువతలో స్వామి వివేకానంద ఆశయాలను పెంపొందించే లక్ష్యంతో సృజనవాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'జాతి నిర్మాణంలో యువత పాత్ర' అనే అంశంపై వ్యాసరచన, క్రీడల్లో చదరంగం పోటీలు జరిపారు. విజేతలకు ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వై.భరత్ సందీప్‌కుమార్, విభాగాధిపతి ఆచార్య పి.ఎం.భాషా తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె.వి.రమణ తదితరులు

'పింఛనుదారుల సమస్యల్ని పరిష్కరించాలి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : దేశంలో పింఛనుదారుల సమస్యల్ని పరిష్కరించడంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఏఐటీయూసీ నాయకుడు అచ్యుతరావు ఆరోపించారు. శుక్రవారం ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో భాజపా ఉనికిని కాపాడుకునేందుకు, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానం అమలు చేస్తున్నారని ఆరోపించారు. 8వ పే కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో 8నాయకులు వరప్రసాద్, రామాంజనేయులు, పి.మణి, బి.నాగభూషణం, డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు అచ్యుతరావు

ఎక్కడి వాహనాలు అక్కడే..!

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ కొనుగోళ్లు, కొత్త సినిమాల విడుదల సందర్భంగా శుక్రవారం జగదాంబకూడలి ట్రాఫిక్ స్తంభించింది. గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమీపంలోనే కేజీహెచ్‌తో పాటు ఇతర ఆసుపత్రులు ఉండడంతో అత్యవసరంగా వెళ్లే వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ సిబ్బంది విధుల్లో ఉన్నా.. వాహనాల క్రమబద్ధీకరణ సాధ్యం కాలేదు. ఇక్కడి కూడలిలో ఎక్కడికక్కడ నడకమార్గాలను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తుండడంతో, పాదచారులు ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించి, స్వల్ప ప్రమాదాలకు గురయ్యారు.

జగదాంబకూడలిలో వాహన రద్దీ

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

ఎయిర్‌పోర్టులో మంత్రి సర్బానంద సోనోవాల్, విశాఖ పోర్టు అధికారులు

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

ఎన్‌ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: నగర పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ శుక్రవారం చెన్నై నుంచి విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో బయలుదేరి నగరంలోని వివిధ ప్రదేశాలను సందర్శించారు.

29, 30 తేదీల్లో విశాఖలో లోకాయుక్త ప్రత్యేక క్యాంప్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజలకు లోకాయుక్త సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం మహారాణిపేటలోని కృష్ణానగర్‌లో ఉన్న జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక లోకాయుక్త క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఉప లోకాయుక్త పి.రజని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంప్‌ను శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. "ఈ క్యాంప్‌లో పెండింగ్‌లో ఉన్న, కొనసాగుతున్న ఫిర్యాదుల విచారణ ఉంటుంది. ఉద్యోగుల దుష్ప్రవర్తన, అవినీతి, అధికార దుర్వినియోగం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలకు చెందిన ఫిర్యాదులు స్వీకరిస్తాం. లోకాయుక్తకు వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, పెదగంట్యాడ: ?: కూర్మన్నపాలెం శివారు అశోక్‌నగర్ రోడ్డునెంబర్-6లో పైపులైన్ లీకుతో తాగునీరు నేలపాలవుతోంది. –అనురాధ, గృహిణి. ✔: సిబ్బందిని పంపి, మరమ్మతులు చేయిస్తాం. –కేదార్‌నాథ్, ఏఈ

?: పెదగంట్యాడ ఉక్కు నిర్వాసితకాలనీల్లో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. రోడ్లపై నడిచే వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి. –ఆనందరావు, పెదగంట్యాడ ✔: కుక్కల పట్టివేతకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్.

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: 90వ వార్డు లక్ష్మీనగర్ ఎఫ్‌బ్లాక్ కాలువలో మురుగు ముందుకు కదలడంలేదు. –ఉమ, లక్ష్మీనగర్ ✔: తక్షణమే సిబ్బందితో కాలువలో పూడికను తీయిస్తాం. – బుచ్చిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: 92వ వార్డు నరసింహనగర్‌లో పైపులైను కోసం తీసిన గోతులు పూడ్చలేదు. – సోమేశ్, నరసింహనగర్ ✔: త్వరలో రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. – ఎస్.వెంకటలక్ష్మి, డీఈ.

ఖాళీ స్థలాల పరిరక్షణ షురూ..!

గాజువాక, న్యూస్‌టుడే : జనావాసాల మధ్య ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు జీవీఎంసీ యంత్రాంగం చర్యలు చేపట్టింది. జోన్-6 పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్యం అధికారులు వార్డుల వారీగా ఖాళీ స్థలాలను గుర్తించారు.

యంత్రంతో చదును చేస్తున్న దృశ్యం

ఆయా ప్రాంతాల్లో ముళ్లకంపలు, ఆక్రమణలు తొలగించి రక్షణ కంచెలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.

★ గాజువాక నియోజకవర్గంలో ప్రధానంగా దాదాపు 135 చోట్ల ఖాళీ స్థలాలు ఉన్నాయి. రెండేళ్ల కిందట 80 స్థలాలకు ఇంజినీరింగ్ సిబ్బంది రక్షణ ఏర్పాట్లు చేశారు. ఆ చర్యలతో ఆక్రమణలకు కొంత మేర అడ్డుకట్ట పడింది. ఇప్పుడు మిగిలిన స్థలాలపై దృష్టి సారించారు. కొన్ని స్థలాలను పార్కులుగా, క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

* ఇప్పటికే ఓపెన్‌జిమ్ పేరుతో పిల్లలు ఆడుకునేందుకు, పెద్దలు వ్యాయామం చేసేందుకు పరికరాలను అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

మరీ ఇంత నిర్లక్ష్యమా..?

గాజువాక, న్యూస్‌టుడే : జీవీఎంసీ అధికారుల మధ్య సమన్వయం లేక పది మంది దాహార్తిని తీర్చే చేతిపంపు నిరుపయోగంగా మారింది. జీవీఎంసీ 66వ వార్డు ఇందిరాకాలనీలో అధ్వానంగా మారిన

ఇందిరాకాలనీలో...

దర్పణం

రోడ్డును ఇటీవల సీసీ రోడ్డుగా తీర్చిదిద్దారు. అయితే రహదారి పక్కనే ఉన్న చేతి పంపు ఎత్తు పెంచకుండానే రోడ్డు వేశారు. దీంతో ఆ పైపు పూర్తిగా రోడ్డులోకి కూరుకుపోవడంతో నీళ్లు పట్టుకునేందుకు వీల్లేకుండా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నివాసితులు కోరుతున్నారు.

'విశాఖ ఎయిర్‌పోర్ట్‌ను కొనసాగించాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ప్రస్తుతం సేవలు అందిస్తున్న ఎయిర్‌పోర్టును యథాతథంగా కొనసాగించాలని విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే (భాజపా) విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విశాఖ కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. "భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే, విశాఖ ఎయిర్‌పోర్టును మూసేయడం తగదు. అవసరమైతే ఈ అంశంపై ప్రజల అభిప్రాయం సేకరించాలి. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించిన ఏడు అనుసంధాన రహదారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అవి అందుబాటులోకి వచ్చే వరకు విశాఖ-విజయవాడ మధ్య కనీసం రెండు వందేభారత్ రైళ్లు ఏర్పాటు చేయాలి. అనుసంధాన రహదారులు లేకపోతే... విశాఖ నుంచి భోగాపురం వెళ్లి, అక్కడ నుంచి విమానంలో విజయవాడ వెళ్లాలంటే కనీసం 5.30 గంటల సమయం పడుతుంది. దానికి బదులుగా వందేభారత్ రైల్లో వేగంగా వెళ్లొచ్చు. రుషికొండ ప్యాలెస్‌ను పెద్ద సంస్థలకు ఇవ్వడం సరైంది కాదు. విశాఖ ఉత్సవ్ నిర్వహణ సమయంలో రుషికొండ ప్యాలెస్ సందర్శనకు ప్రజలకు అనుమతి ఇవ్వాలి" అని విష్ణుకుమార్‌రాజు అన్నారు.

విజేతలకు పత్రాలు అందించిన హెచ్‌ఎం విజయప్రశాంతి, ఉపాధ్యాయులు

చిత్రలేఖనంలో బాలల ప్రతిభ

గాజువాక, న్యూస్‌టుడే : ఇటీవల నెల్లూరు జిల్లాలో అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో గాజువాక హైస్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన వారిని శుక్రవారం హైస్కూల్ ఆవరణలో అభినందించారు. హెచ్‌ఎం విజయప్రశాంతి, చిత్రలేఖన ఉపాధ్యాయుడు భావనారుషి, విశ్వేశ్వరరావు పాల్గొని బాలలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

40 కిలోల గంజాయి పట్టివేత

గాజువాక, న్యూస్‌టుడే : గిరిజన ప్రాంతాల నుంచి నగరంలోకి గంజాయిని తరలిస్తున్న ముగ్గురు మహిళలను సిటీ టాస్క్‌ఫోర్స్, గాజువాక పోలీసులు శుక్రవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 40 కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. సీఐ పార్థసారథి వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మహిళలు గాజువాక 38 బస్‌స్టాప్ వద్ద గంజాయి మూటలు దించుతుండగా పోలీసులు దాడులు చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి ప్యాకెట్లు

'యువతరంగ్'..అదుర్స్..!

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: విజ్ఞాన్ ఇంజినీరింగ్, ఫార్మా, మహిళా ఇంజినీరింగ్ కళాశాలలు సంయుక్తంగా రెండు రోజులపాటు చేపట్టిన 'యువతరంగ్ 2కే26' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీపూజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, పలువురు టాలీవుడ్ నటుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్మిత సుధారాణి, ప్రపంచ కప్-2025 విజేత జట్టు సభ్యురాలు పి.కరుణకుమారి, విజ్ఞాన్ విద్యాసంస్థల సీఈవో ఎన్.శ్రీకాంత్, రెక్టార్ వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శన

ప్రసంగిస్తున్న లావు రత్తయ్య

ఆత్మవిశ్వాసంతో సాగాలి

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే : నేటి యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రామికనగర్ ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్.కవిత, ప్రిన్సిపల్ డాక్టర్ బాలకృష్ణ పలు సూచనలు చేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వై.ఈశ్వరరాజు, సీహెచ్. రామసన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసోత్సవాలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కునగరం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం గోదాదేవి నీరాట ఉత్సవం, పంచామృతాభిషేకం నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం, పాశుర విన్నపం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలందుకున్న అమ్మవారు

సందడే.. సందడి..!

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

పాతగాజువాక రవీంద్రభారతిలో..

నడుపూరు ఉన్నత పాఠశాలలో..

శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో..

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : విశాఖ పశ్చిమం, గాజువాక నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి వేడుకలు జరిగాయి. బాలలు ప్రత్యేక వేషధారణతో భోగిమంటలు, గొబ్బెమ్మలు, ముగ్గులు, గాలిపటాలతో సందడి చేశారు. పాతగాజువాక రవీంద్రభారతి, నడుపూరు హైస్కూల్, చైతన్యనగర్ శ్రీసూర్యతేజ్, శ్రీచైతన్య టెక్నో పాఠశాలల్లో కార్యక్రమాలు జరిగాయి.

✦ అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి విజ్డమ్ ప్రీస్కూల్, పార్మాసిటీ పునరావాస కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు జరిగాయి.

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం, ఎల్లపువానిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కునగరం శ్రిష్టి వరల్డ్ స్కూల్, అరబిందో ఐడియల్ హైస్కూల్ ప్రాంగణాల్లో కార్యక్రమాలు జరిగాయి.

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్ శ్రీసాయిలత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.

అగనంపూడి విజ్డమ్ ప్రీస్కూల్‌లో..

జీవీఎంసీ 89వ వార్డులో..

ఉక్కునగరం శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో...

63వ వార్డు క్రాంతినగర్‌లో..

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నివాసితులు

రహదారి నిర్మాణానికి డిమాండ్

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక కుంచమాంబకాలనీ నుంచి కాకిరెడ్డి మెట్ట, తోకాడకు వెళ్లే రహదారిని వెంటనే నిర్మించాలని స్థానిక నివాసితులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం నిరసనకు దిగారు. ప్లకార్డులు చేతపట్టుకుని, రోడ్డు నిర్మించాలని, ఆక్రమణలు తొలగించాలని నినదించారు. గత ఏడాది సెప్టెంబరులో రహదారి పనులకు శంకుస్థాపన చేసినా, నేటికీ పనులు చేపట్టకపోవడం దారుణమన్నారు. నివాసిత సంఘాల సభ్యులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటుపై ఫిర్యాదు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలో సెల్ టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ దొప్పవానిపాలెం, ఏదురువానిపాలెం నిర్వాసిత గ్రామాల ప్రజలు శుక్రవారం దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జనావాసాల మధ్య టవర్ ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతాయన్నారు. . తక్షణం టవర్ నిర్మాణ పనులను నిలిపేయాలన్నారు. నాయకులు ఐ.వాసు, వై.గౌరినాయుడు, సింహాచలంనాయుడు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సమ్మేళనం

ఎన్‌ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: హిందూ సమాజ ఐక్యతే మన దేశ బలమని శ్రీశక్తి పీఠం విశ్వసాయి గురూజీ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముందుగా వేద స్వస్తి, గోపూజ చేశారు. భగవద్గీత శ్లోకాలు, కోలాటం, వేణునాదం, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. పంచ పరివర్తన, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన, పౌర విధులు, స్వదేశీ భావనలపై సందేశాత్మకంగా తెలియజేశారు. కార్యక్రమంలో సుధాకర్, పద్మజ, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు జ్ఞాపికలు అందజేస్తున్న విశ్వసాయి గురూజీ

సౌర విద్యుత్తుతో ప్రయోజనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ ఈఈ బీకే.నాయుడు అన్నారు. శుక్రవారం వికాస్‌నగర్ ఇండోర్ స్టేడియం ఆవరణలో సౌర విద్యుత్తుపై స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యుత్తు బిల్లుల భారం తగ్గించుకునేందుకు వీలుగా, ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ బీఎన్ పాత్రుడు, ఏఈలు రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, నాయకులు రట్టి వాసు, బి.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీకే.నాయుడు

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి ఆర్.ప్రసాద్ ఆర్థిక సాయంతో గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం డీసీఈబీ స్టడీమెటీరియల్ వితరణగా ఇచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికను చక్కగా అమలు చేయాలన్నారు. హెచ్‌ఎం స్వర్ణలత, ఎక్సైజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం(నాతయ్యపాలెం), న్యూస్‌టుడే: అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు తెదేపా నాయకులు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. 55 మంది విద్యార్థులకు సుమారు రూ.15 వేలు విలువ చేసే పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతంకు తెదేపా నాయకులు లంక మురళి,ఎస్.అనంతలక్ష్మి అందజేశారు.

గోపాలపట్నంలో మెటీరియల్ అందించిన ఎమ్మెల్యే గణబాబు, తదితరులు

అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

క్రీడలతో మానసిక ఉల్లాసం

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం అన్నారు. భెల్ క్రీడా మైదానంలో బీహెచ్‌పీవీ విశ్రాంత ఉద్యోగుల పిల్లల సహకారంతో బీహెచ్‌పీవీ హార్ట్‌ఫుల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఈడీ రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. భెల్ కార్మిక నాయకులు బొండా బాబూరావు, ఎస్.సాహు, నిర్వాహకులు రమేశ్, నానిబాబు, జె.రాము, పసుపులేటి శ్రీనివాసులు, ఎం.ఎం.కుమార్, శేఖర్, సుబేదాన్, రామకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం కూర్మన్నపాలెం పరిసరాల్లో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు, ముగ్గుల పోటీలను 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, వార్డు తెదేపా అధ్యక్షుడు నల్లూరి సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజేతలకు ఈనెల 18న బహుమతులు అందజేస్తామన్నారు. నాయకులు కర్రి ఈశ్వరరావు, బొడ్డ రమణ, రమేష్, వెంకటేశ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో భెల్ ఈడీ సుబ్రహ్మణ్యం, తదితరులు

కూర్మన్నపాలెంలో పోటీలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కోటేశ్వరరావు

నేటి నుంచి సెలవులు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలకు వర్సిటీ అధికారులు శనివారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. ఈ నాలుగు ట్రిపుల్ ఐటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 24 వేల మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో విద్యార్థులు స్వస్థలాలకు బయలుదేరారు. ఈ నెల 19న ఆయా క్యాంపస్‌లకు చేరుకోవాల్సి ఉంటుందని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్, ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు.

26న 'యూత్-2కే' రన్

గాజువాక, న్యూస్‌టుడే : మహాత్మా, మదర్ థెరిసా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 26న గాజువాకలో 'యూత్-2కే రన్ నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సీపీ శంఖబ్రతబాగ్చీ చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరించారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా గాజువాక కూడలి నుంచి జింక్ గేటు వరకు యువత ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు జాగరపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ, యూత్ సభ్యులు

ఉత్తమ సేవలకు గుర్తింపు

గాజువాక, న్యూస్‌టుడే : రాష్ట్రాభివృద్ధికి ఐటీ మంత్రి లోకేశ్ చేస్తున్న కృషికి తగిన గుర్తింపు దక్కిందని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం గాజువాక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల ది వీక్ మ్యాగజైన్ కవర్‌పేజీపై లోకేశ్ చిత్రంతో వార్త ప్రచురితమవడం అభినందనీయమన్నారు. అనంతరం సంబంధిత ప్రచారపత్రిక ఆవిష్కరించారు. పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు శివప్రసాద్, సత్యారావు, అబ్బాయి, గాంధీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు

శ్రద్ధాంజలి
మీ రూపం మా కళ్ళెదుటే ఉంది. మీ మాటలు మాకు వినిపిస్తూనే ఉన్నాయి. మీ కష్టపడే తత్వం, కుటుంబ ఉన్నతికై శ్రమించిన తీరు, చెరగని చిరునవ్వుతో మా మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారు. మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: శీతిని అప్పలకొండ
పెద్దకుమారుడు - కోడలు: S. శంకరరావు - వరలక్ష్మి
చిన్నకుమారుడు - కోడలు: S. ఈశ్వరరావు - హేమావతి
కుమార్తె - అల్లుడు: వెంకటలక్ష్మి - గొంతిన ప్రసాదరావు
& మనుమలు, మనుమరాళ్ళు, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు
పెద్దకర్మ: తేది. 10-01-2026 శనివారం
ఎల్.వి. నగర్, స్ట్రీట్ నెం.2, డ్రైవర్స్ కాలనీ, గాజువాకలో మా స్వగృహము నందు జరుపబడును. Cell:9959347682
కీ॥శే॥ శీతిని బాబురావు గారు
Retired BHPV Employee
జననం: 01-07-1945 మరణం: 27-12-2025

ప్రమాదరహితంగా వాహనాలను నడపాలి

సింధియా, న్యూస్‌టుడే: ఈ ఏడాది ప్రమాదరహితంగా వాహనాలను నడపాలని సీనియర్ ఎంవీఐ ఎం.బుచ్చిరాజు సూచించారు. శుక్రవారం పోర్టు ఎక్జిమ్ పార్కులో విశాఖ లారీ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపరాదని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలన్నారు. పీసీబీ సర్టిఫికెట్లు, ఎఫ్‌సీలు, బీమా పత్రాలు లేకుండా రోడ్డుపైకి వాహనాలు తేవొద్దన్నారు. రవాణా శాఖ ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. 15ఏళ్లు దాటిన పాత వాహనాలను తొలగించి కాలుష్యం తగ్గించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డ్రైవర్లకు ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఎంవీఐలు గణేష్ రెడ్డి, రాజారావు, మల్కాపురం పోలీసులు ఎస్.షణ్ముఖరావు, కె.శ్రీనివాసరావు, రమణ, సంఘం ప్రతినిధులు పి.లక్ష్మీనారాయణ, కె.అర్జునరావు, కె.కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ ఎంవీఐ ఎం.బుచ్చిరాజు

(c) eenadu



ఛార్జీలు పెంచితే కఠిన చర్యలు

ఈనాడు, విజయనగరం: సంక్రాంతి సందర్భంగా ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు టికెట్ ధరలు పెంచితే ఉపేక్షించబోమని, కఠినంగా వ్యవహరిస్తామని రవాణాశాఖ జిల్లా అధికారి డి.మణికుమార్ హెచ్చరించారు. జిల్లా మీదుగా సర్వీసులు నడుపుతున్న వారితో శుక్రవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆర్టీసీ కంటే గరిష్ఠంగా 50 శాతం ఛార్జీలు మాత్రమే పెంచుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈనెల 10 నుంచి 18 వరకు ప్రత్యేక డ్రైవ్ ఉంటుందని, 92816 07001 నంబరులో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

భీమాళి తాండ్రకు గుర్తింపు

ఒక జిల్లా- ఒక ఉత్పత్తి కింద ఎంపిక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: 'ఒక జిల్లా- ఒక ఉత్పత్తి' కింద జిల్లా నుంచి ఎల్.కోట మండలం భీమాళికి చెందిన మామిడి తాండ్రను ఎంపిక చేసినట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఎగుమతులకు అనుకూలంగా తయారీ, ప్యాకేజింగ్, మార్కెటింగ్, నిల్వ, బ్రాండింగ్.. తదితర ప్రక్రియలపై దృష్టిసారిస్తామన్నారు. ఆధునికతను జోడించి, ఆ ప్రాంత రైతులు, తయారీదారులు, మహిళా సంఘాలకు చేయూతనివ్వాలని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఎఫ్‌పీవోను పునరుత్తేజం చేసి, మూతపడిన శీతల గిడ్డంగిని తెరవాలని స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా వాహనాన్ని ఏర్పాటు చేసి, ఉత్పత్తుల సరఫరాలో భాగస్వామ్యం చేయాలన్నారు.

వైద్య సేవలపై అసంతృప్తి..

పీహెచ్‌సీల్లో అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజూ 50కి తగ్గకుండా ఓపీ నమోదయ్యేలా చూడాలన్నారు. ప్రసవాలు భారీగా తగ్గడాన్ని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూసేకరణను వేగవంతం చేయాలన్నారు.

అభివృద్ధి వేగవంతం చేయాలి

అయ్యన్నపేట: అమృత్ భారత్ రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని వాల్తేరు డివిజన్ ఏడీఆర్ఎం శాంతారామ్ ఆదేశించారు. శుక్రవారం విజయనగరం రైల్వేస్టేషన్‌ను సందర్శించి పనుల ప్రగతిపై ఆరా తీశారు. సంక్రాంతి వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిషేధిత పదార్థాల రవాణాపై నిఘా పెట్టాలని, చోరీలను నియంత్రించాలన్నారు. డివిజనల్ సీనియర్ సెక్యూరిటీ కమిషనర్ అజయ్‌ప్రకాశ్ దుబే, స్టేషన్ మేనేజర్ మురళీ, ఇన్‌స్పెక్టర్ ఆర్‌కే.రావు తదితరులు పాల్గొన్నారు.



జీ రాం జీ అమలుకు..
పైలట్ ప్రాజెక్టుగా విజయనగరం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఏప్రిల్ నుంచి అమలు కానున్న వీబీ జీ రాం జీ పథకం అమలుకు పైలట్ ప్రాజెక్టుగా జిల్లా ఎంపికైనట్లు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. విజయనగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం జరిగిన కార్యశాలలో మాట్లాడారు. ఉపాధి పథకం స్థానంలో వస్తున్న ఈ పనులతో గ్రామీణ ప్రాంతాల వారికి పూర్తిస్థాయిలో లబ్ధి కలుగుతుందన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ సెంట్రల్ డైరెక్టర్ వైవీకే షణ్ముఖకుమార్ మాట్లాడుతూ గ్రామాలను కేటగిరీల వారీగా విభజించి పనులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. 120 రోజుల పని దినాలతో సగటు వేతనం పెరుగుతుందన్నారు. రాష్ట్ర డైరెక్టర్ జి.సురేష్‌కుమార్, గ్రామీణాభివృద్ధి అదనపు కమిషనర్ ఎం.శివప్రసాద్, నాణ్యత నియంత్రణ ముఖ్య అధికారి బి.గోపీచంద్, లీడ్ బ్యాంకు ప్రబంధకుడు రమణమూర్తి, డ్వామా పీడీ శారదాదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ అప్పలనాయుడు

రాష్ట్రాభివృద్ధిని జగన్ ఓర్వలేరు

• అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

గజపతినగరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వేలాది కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చెందుతూ ప్రజలకు వసతులు దరిచేరుతుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి గిట్టదని, సహించలేక విధ్వంసకర చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడుతున్నారని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ధ్వజమెత్తారు. గజపతినగరం మండలంలోని మరుపల్లి బాలాజీ పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్య కళాశాలలకు సంబంధించి ప్రభుత్వం పీపీపీ విధానం ఉత్తమంగా భావించి, ఆ దిశగా వెళ్తుంటే టెండర్లకు ఎవరూ రాలేదని పైశాచిక ఆనందం పొందుతూ జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ మాటలను వారి పార్టీ నేతలే విశ్వసించడం లేదని, ప్రజలు దూరం పెడుతున్నా ఆయన తీరు మారడం లేదన్నారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, రెడ్డి పావని, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు, కరస్పాండెంట్ రెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

వెలమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, వెలమ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026 శనివారం), రేపు (11 జనవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

సంక్రాంతి సందడొచ్చె.. సంబరాలు తీసుకొచ్చె

కోమటిపల్లిలో విద్యార్థినుల సందడి

ఎస్.కోట మండల కేంద్రంలోని వరలక్ష్మీ పాఠశాలలో భోగి మంట

రాజాం పట్టణంలోని జీసీఎస్ఆర్ కళాశాలలో ముగ్గులేస్తున్న విద్యార్థినులు

ముత్యాల ముగ్గులు.. రంగుల గొబ్బెమ్మలు.. హరిదాసుల కీర్తనలు.. భోగి మంటలు.. చిన్నారుల నృత్యాలు.. పిండి వంటలు.. సాంస్కృతిక కార్యక్రమాలు.. ఇలా ఒక్కటేమిటి.. ఏ పాఠశాలకెళ్లినా.. ఏ కళాశాలను సందర్శించినా.. ఒకటే సందడి.. అంతటా సంక్రాంతి ముందస్తు సంబరాలు శుక్రవారం అంబరాన్నంటాయి. విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం, శృంగవరపుకోట, రాజాం

నేటినుంచి ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు సెలవులు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలకు వర్సిటీ అధికారులు శనివారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. ఈ నాలుగు ట్రిపుల్ ఐటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 24 వేల మంది సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. 19న ఆయా క్యాంపస్‌లకు చేరుకోవాలని వర్సిటీ అధికారులు తెలిపారు.

సంప్రదాయ క్రీడాపోటీలు.. విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో విజయనగరంలోని రాజీవ్‌క్రీడా మైదానంలో ఈనెల 10 నుంచి 12 వరకు సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు తెలిపారు. కర్రసాము, తాడాట, ఏడుపెంకులాట.. తదితర ఆటల్లో పాల్గొనవచ్చన్నారు.

APSRTC SHORT TENDER NOTICE పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB, PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Donala, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Badvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026, 4.00 PM, Bid Submission Closing Date & Time: 27.01.2026, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada


హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

మా గురువుగారు, సేవాతత్పరులు గౌ॥ శ్రీ డా॥ తిరుమల ప్రసాద్ గార్కి... ఇవియే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ...

శ్రీసౌజన్య హాస్పిటల్స్ బైపాస్ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా, పార్వతీపురం

డా॥ P.B.P.R. నాయుడు (నాని) DNB General Medicine

గౌ॥ శ్రీ డా॥ తిరుమల ప్రసాద్ గారు Master of Robotic Surgery

TIRUMALA MEDICOVER HOSPITALS
A Unit of Sahrudaya Health Care (Vizianagaram) Pvt. Ltd.
#8-24, P.S.R. Complex, Lower Tank Bund Road, Vizianagaram- 535003, ANDHRA PRADESH.
Cell: 9866394898, 9848145149

వయోజన విద్యా శాఖ, విజయనగరం జిల్లా అక్షర ఆంధ్ర (ULLAS)
అక్షరాస్యతా కేంద్రాలకు లెర్నర్ కిట్ సరఫరాకు
షార్ట్ టెండర్ నోటీసు

రేఖా నెం. 21/DDAE/VZM/ULLAS- Akshara Andhra/2025, Dt: 09.01.2026

జిల్లాలో గల గ్రామాలలో నిర్వహించుచున్న అక్షర ఆంధ్ర (ULLAS) అక్షరాస్యతా కేంద్రాలకు లెర్నర్ కిట్స్ సరఫరాకు గాను ఆసక్తి గల సంస్థల నుండి దరఖాస్తు కోరడమైనది. తేది. 12.01.2026 నుండి తేది. 20.01.2026 వరకు కార్యాలయపు పనివేళల యందు రూ. 1000/-లకు, ఛైర్మన్, జిల్లా సాక్షరతా సమితి విజయనగరం వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులో మాత్రమే తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ఇచ్చి టెండర్ షెడ్యూల్ పొందవచ్చును. మరియు తేది. 20.01.2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు పూర్తిచేసిన సీల్డ్ టెండర్లు ఉపసంచాలకులు, వయోజన విద్య, విజయనగరం వారి కార్యాలయంలో స్వీకరించబడును. అదే రోజు అనగా తే. 20.01.2026 ది నాడు సాయంత్రం 5.00 గంటలకు శ్రీయుత సంయుక్త కలెక్టర్ మరియు ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, విజయనగరం వారి సమక్షంలో వారి కార్యాలయము నందు టెండర్లు తెరువబడును. పూర్తి వివరములు టెండర్ షెడ్యూల్‌లో లభించును. టెండర్ షెడ్యూల్, ఉపసంచాలకులు, వయోజన విద్యా శాఖ, విజయనగరం వారి కార్యాలయం రూ. నెం.46, కలెక్టరేట్ కాంప్లెక్స్, విజయనగరం - 535003లో పొందవచ్చును.

ఈ క్రింది తెలిపిన వస్తువులు 27 మండల మరియు 4 మునిసిపల్ కార్యాలయంలకు సరఫరాచేయు నిమిత్తం టెండరు కోరడమైనది. ఒక్కొక్క లెర్నర్ కిట్ విలువ రూ. 5.00

S. No.	Name of the Item	Size	Number to be Supplied
1	Pencil	Standard Branded Material	110915
2	Eraser	Standard Branded Material	110915
3	Sharpener	Standard Branded Material	110915

సం/– సంయుక్త కలెక్టర్
విజయనగరం

హమ్మయ్యా.. అందుబాటులోకి వచ్చా

ప్రయాణికులూ బాగున్నారా.. ఎవరా అని చూస్తున్నారా.. నేనండీ చీపురుపల్లి రైల్వే పై వంతెనను. నన్ను తిట్టుకున్నది చాలండీ.. ఇక నుంచి నా బాధ మీకు ఉండదు లెండీ. ఈరోజే (జనవరి 10) మన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కళా వెంకటరావు నన్ను ప్రారంభించనున్నారు. వంతెన సమస్యపై గత నెల 13న 'తిట్టుకుంటున్నారు నన్ను.. తీర్చండి జనం అవస్థలు' శీర్షికన 'ఈనాడు' కథనం ప్రచురించింది.

నేను శిథిలమవడంతో నాలుగేళ్ల కిందట నాపై నుంచి పెద్ద వాహనాల రాకపోకలు నిలిపివేశారు. అప్పటి నుంచి మీకు ముప్పుతిప్పలు పెడుతూ వచ్చా. 2023 మార్చిలో కొత్తగా నిర్మించడం ప్రారంభించారు. పనులు మొదలుపెట్టడం.. ఆపేయడం.. నత్తనడకన మూడేళ్ల పాటు లాగించారు. దీంతో రాజాం, పాలకొండ, ఒడిశా ప్రాంతాల నుంచి విశాఖ, విజయనగరం ప్రాంతాలకు వెళ్లేందుకు మీరు వ్యయప్రయాసలు పడ్డారు. మాయదారి వంతెన ముప్పుతిప్పలు పెడుతుందంటూ మీరు తిడుతుంటే మీ బాధ చూసినా.. ఏమీ చేయలేని పరిస్థితి. ప్రయాణికులతో పాటు ఆర్టీసీకి, పరిశ్రమలకు తీవ్ర నష్టం కలిగింది. ఎలాగోలా చివరికి నన్ను పూర్తి చేశారు. ఇన్నాళ్లూ ఇబ్బందులు పెట్టినందుకు మన్నించండి. ఇక నుంచి ప్రయాణం ఆనందించండి.

– న్యూస్‌టుడే, చీపురుపల్లి

ఇట్లు... మీ చీపురుపల్లి రైలు వంతెన

మోయలేని ప్రాణం.. వీడలేని పాశం

పిల్లల అనారోగ్య సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న సంతోషి కుమారి

తిరగని కార్యాలయం లేదు..
అడగని అధికారీ లేరు..
తిరిగి తిరిగి కాళ్లరిగిపోయాయ్..
ఏడ్చి ఏడ్చి కన్నీళ్లు ఇంకిపోయాయ్..
ఆమె కష్టాన్ని వినే నాథుడు లేడు..
భరోసానిచ్చే బంధుత్వమూ లేదు..
అందుకే కనిపించిన వారందరి కాళ్లూ పట్టుకుంటోంది
కనిపించని ఆ దేవుడినీ మొక్కుతోంది..
అమ్మ కదా.. ఆ పిల్లల బాగు కోసం అమ్మా అని వేడుకుంటోంది..

పెళ్లయిన కొన్నేళ్లకే ఇద్దరు పిల్లలు.. కుమారుడు, కుమార్తె పుట్టడంతో వారింట్లో ఆనందానికి అవధుల్లేవు. కానీ అంతలోనే బంగారం లాంటి ఆ బాలల్లో లోపాలు బయటపడ్డాయి. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కాకపోవడంతో తల్లిదండ్రులిద్దరూ కష్టపడి పెంచారు. ఇంతలోనే తండ్రి రాంబాబు చనిపోయాడు.. అంతే ఆ తల్లిని మరిన్ని కష్టాలు వెంటాడాయి. పిల్లలిద్దరూ బుద్ధిమాంద్యంతో మంచానికే పరిమితమయ్యారు. కూలి పనులు చేస్తూ వారిని పోషిస్తోంది. ప్రస్తుతం కుమారుడికి రూ.6 వేల పింఛను మాత్రమే వస్తోంది. కుమార్తెకు సైతం ఇవ్వాలని శుక్రవారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజును వేడుకున్నారు నగరంలోని కొత్తపేట నీళ్ల ట్యాంకు ప్రాంతానికి చెందిన కోరాడ సంతోషికుమారి. ఆమె వేదనను చూసి అక్కడున్నవారు సైతం కన్నీటిపర్యంతమయ్యారు. అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

రైతుల చేతుల్లోనే ప్రజారోగ్యం: అదితి

చిరుధాన్యాలతో ముగ్గు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: రైతులు అన్నం పెట్టే అమ్మలని, వారి చేతుల్లోనే ప్రజారోగ్యం ఉందని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. విజయనగరంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో ఉత్తరకోస్తా జిల్లాలకు చెందిన రైతులు, రైతు ఉత్పత్తి దారుల సంఘాల సభ్యులు, ఎన్జీవోల ప్రతినిధులు, శాస్త్రవేత్తలతో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పూర్వీకులు చిరుధాన్యాల సాగుకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని, వాటినే ఎక్కువగా తినేవారని చెప్పారు. అందుకే అనారోగ్య సమస్యలు వచ్చేవి కావని, వందేళ్ల వరకు జీవించేవారన్నారు. అధిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అభ్యుదయ రైతు పానిరాజు ఎమ్మెల్యేని కోరారు. చిరుధాన్యాల పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కె.శ్రీనివాసబాబు, ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం(పరిశోధన) సహ సంచాలకుడు సీహెచ్.ముకుందరావు, వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి టీఎస్ఎస్‌కే.పాత్రో, జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

పరిశోధన స్థానంలో డ్రోన్ల ప్రదర్శన

సుందర పాలకొండగా తీర్చిదిద్దుదాం

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండను సుందరంగా తీర్చిదిద్దుకుందామని సబ్‌కలెక్టర్ పవార్ స్వప్నిల్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వెంకటరాయుడు కోనేరును శుక్రవారం పరిశీలించారు. చుట్టూ వెదురుతో రక్షణ కంచె ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 25న కోనేరును శుభ్రం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. తమ వంతుగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు. తెదేపా అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధికారి ప్రతినిధి గంటా సంతోష్‌కుమార్, నగరపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సుంకరి అనిల్‌దత్, మాజీ కౌన్సిలర్ శ్రీను, ఏఈ దేవీప్రసాద్ పాల్గొన్నారు.

దూసుకెళ్లే చక్రాలు.. దూరమయ్యే ప్రాణాలు

జాతీయ రహదారిపై మృత్యు హేళ

న్యూస్‌టుడే, భోగాపురం

ఉమ్మడి జిల్లా మీదుగా సాగే జాతీయ రహదారుల్లో ప్రధానమైనది ఎన్‌హెచ్ 16. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు పరుగులు పెడుతుంటాయి. సంక్రాంతి వేళ టోల్ గేటు వద్ద జాతరే. హైదరాబాద్, చెన్నై, బెంగళూరుతో పాటు తిరుపతి నుంచి విశాఖ వరకు స్థిరపడిన విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లావాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు వచ్చేందుకు ఇదే ఆధారం. సాధారణ రోజుల్లో నిత్యం 15 వేల వరకు వాహనాలు తిరిగితే.. పండగ రోజుల్లో ఆ సంఖ్య 18 వేల వరకు ఉంటుంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

● భోగాపురం మండలం రాజాపులోవ నుంచి పూసపాటిరేగ మండలం కందివలస గెడ్డ వరకు సాగే 32 కి.మీ. జాతీయ రహదారిపై ప్రమాదకర మలుపులు, పలుచోట్ల దీపాలు వెలగకపోవడం, సురక్షిత పార్కింగ్ జోన్లు-ఫుట్‌పాత్‌ల లేమి వంటి సమస్యలు కనిపిస్తున్నాయి.

పనిచేయని ఎస్‌వోఎస్ బాక్సు

ఏడాది	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2022	89	32	94
2023	96	34	88
2024	85	39	78
2025	87	37	91

పార్కింగ్ స్థలాలేవీ..

చోదకులు కాసేపు సేద దీరేందుకు సురక్షిత పార్కింగ్ జోన్లు లేవు. నారుపేట వద్ద పార్కింగ్ స్థలాన్ని నిరుపయోగంగా వదిలేశారు. సవరవిల్లి, పేరాపురం వద్ద ఏర్పాటు ప్రక్రియ ప్రతిపాదనలకే పరిమితమైంది.

● పండగ రోజుల్లోనైనా తాత్కాలికంగా అందుబాటులోకి తెస్తే ప్రమాదాలకు కాస్త అడ్డుకట్ట పడుతుందని ప్రయాణికులు కోరుతున్నారు.

బ్లాక్ స్పాట్‌లు గుర్తించినా..

● గతంలో 19 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. పోలిపల్లి, లింగాలవలస, నారుపేట, సవరవిల్లి, కందివలస, కనిమెట్ట, గొల్లపేట, చోడమ్మ అగ్రహారం ప్రాంతాలను అత్యంత ప్రమాదకరంగా భావిస్తున్నారు. ఈ ప్రదేశాల్లో మలుపులతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఎస్‌వోఎస్ ఉన్నా..

● రెండు కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఎస్‌వోఎస్ బాక్సులు ఇరువైపులా ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులకు తక్షణ సాయం అందించే వీటిపై సరైన అవగాహన లేక వినియోగించుకోలేకపోతున్నారు

● ఘటన వేళ అంబులెన్స్, పోలీసు, హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం చేరవేయడంలో ఈ బాక్సులు కీలకం. కొన్నిచోట్ల పని చేయకపోవడం, మరికొన్ని చోట్ల అవగాహన బోర్డులు లేకపోవడం సమస్యగా ఉంది.

● ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ దామోదర్ తెలిపారు. అవసరమైనచోట వేగ నిరోధకాల నిర్మాణం, సూచిక బోర్డులు ఏర్పాటు, రేడియం స్టిక్కర్లు, రంబుల్ స్ట్రిప్స్ వేయిస్తున్నామన్నారు.

EENADU eClassifieds

EDUCATION

SPOKEN ENGLISH

Grammar +Spoken English training project at Schools, Colleges, Hotels & Corporate Offices Convo English Institute, VZM C:7286066661.

FINANCIAL SERVICES

బ్యాంక్ / ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు, స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆9121314141

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

FLAT FOR SALE

For sale (immediate) well maintained 2BHK flat (1065 Sq.ft) (Negotiable) ✆ 9666692035.

2&3 BHK Flats PVP కొత్తవలస, నాయుడు వీధిలో కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, SFT@ ₹2490/- మాత్రమే. సెల్: 9490945839, 8985388669

PLOT FOR SALE

1355 SqYds Plot NH-5 2KM from 'Y' Jn., to Bheemili, &2KM from Anandapuram Beside Urban Wood Layout. @10K. Per SqYd. 9866281672

సంక్రాంతి గోల్డెన్ ఛాన్స్ భోగాపురం ఎయిర్‌పోర్ట్, 5వ బెటాలియన్ ఎదురుగా విజయనగరంలో VMRDA, RERA అప్రూవ్ లేఅవుట్‌లో 167, 200, 334, 500, 1000 చ॥గ॥, ఇండ్లస్థలాలు అమ్మకం. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వాళ్లకు లక్ష రూపాయల 916 గోల్డ్ గిఫ్ట్. ✆ 7330811149.

High Way facing 261 Sq.Y site (VMRDA approved) AKSHAYA NAGAR in Nelivada, Bondapalli (Md.), VZM for sale. Contact: 9676743732.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

భూమాత గ్రూప్ యొక్క ఆనందపురం-భోగాపురంఏరియాలో 167, 200, 267, 533 చ॥గ॥ ఓపెన్ ప్లాట్స్ లోన్‌సదుపాయంతో అమ్మకమునకు కలవు. 8885567211

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE
WALK-IN INTERVIEW
SALES OFFICER
Experience: 0-3 Years
Qualification: 12th or Any Degree
Age: upto 27 years
Salary: Upto 2.7 LPA
Incentive: Best in the Industry
Location: Vizag
48-6-14/1, 1st Floor, Sitarama Enclave, Srinagar, Rama Talkies Road, Visakhaptanam, AP- 530016
Poosarla Arun Kumar 9666552227
Walk in on: 10th, January 2026 between 10am-5pm

కంకర.. సరిహద్దులు దాటుతోంది

సీతానగరం మండలం అంటిపేటలో కంకర తవ్వేసిన ప్రాంతం

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ప్రాంతాల్లో కంకర తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరించడంతో అన్నిచోట్లా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానంగా సీతానగరం మండలం తవ్వకాలకు వేదికగా మారింది. ఇది విజయనగరం జిల్లాకు సరిహద్దుల్లో ఉండడంతో అక్కడ లేఅవుట్లలో రహదారులు వేయడానికి ఇక్కడి నుంచి అక్రమంగా తరలించి వినియోగిస్తున్నారు. గురువారం స్థానికుల సమాచారంతో గనుల శాఖ అధికారులు కంకర తవ్వుతున్న ప్రాంతంలో దాడులు నిర్వహించారు. అంటిపేట పరిధిలో 77 క్యూబిక్ మీటర్ల మేర తవ్వి, బొబ్బిలి, పరిసర ప్రాంతాలకు తరలించినట్లు గుర్తించారు. రెండు లారీలు, జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ఏఏ ప్రాంతాల్లో దీన్ని వినియోగించినదీ గుర్తించి, వారిపై కూడా చర్యలకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిని సీతానగరం పోలీసులకు అప్పగించినట్లు జిల్లా గనుల శాఖ ఏడీ ఎ.శ్రీనివాసరావు చెప్పారు. వీటితో పాటుగా రూ.33 వేల అపరాధ రుసుము విధించినట్లు ఆయన తెలిపారు. అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుక, కంకర తవ్వితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కూల్చేసిన భవనాన్ని చూపుతున్న గ్రామస్థులు

రాత్రికి రాత్రే కూల్చేశారు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మండలం కోనాడ గ్రామంలో ఉన్న పాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని కొందరు వ్యక్తులు గురువారం రాత్రి కూల్చేయడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఇది ప్రభుత్వ భూమి అని, భవనం నిర్మించినప్పుడు జిరాయితీగా ఎవరూ అడ్డు చెప్పలేదని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఏర్పాటు కావడంతో విద్యార్థులను అక్కడికి తరలించారు. ప్రస్తుతం పాఠశాల సామగ్రి, ఇతర అవసరాలకు ఈ భవనం వినియోగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమకు చెందిన జిరాయితీ భూమి అని రాత్రి నేలమట్టం చేశారని గ్రామస్థులు ఆరోపించారు. శుక్రవారం ఉదయం గుర్తించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్ఐ కల్యాణి, సర్వేయర్లు చేరుకొని, రికార్డులు పరిశీలించారు. గతంలో ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మించారని, అనంతరం విద్యాలయానికి ఉపయోగించారన్నారు. కూల్చివేయడం నేరమని, ఈమేరకు నివేదికను ఉన్నతాధికారులకు అంజేస్తామని చెప్పారు.

క్వారీ గుంతలో తెదేపా నేత మృతదేహం

గరివిడి, న్యూస్‌టుడే: వాకింగ్‌కు వెళ్లి ఈనెల 7న అదృశ్యమైన గరివిడి మండలం కోడూరు గ్రామానికి చెందిన తెదేపా నేత అడపా సూర్యనారాయణ(52) శుక్రవారం ఉదయం గ్రామ సమీపంలోని క్వారీ గుంతలో శవమై తేలడం కలకలం రేపింది. బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడం, చరవాణి స్విచ్ ఆఫ్ రావడంతో భార్య, మాజీ సర్పంచి జానకి రమణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈలోపు క్వారీ వైపునకు వెళ్లిన స్థానికులకు మృతదేహం కనిపించింది.

ఎన్నో అనుమానాలు.. నీటిలో మునిగి చనిపోతే 24 గంటల్లో తేలాల్సిన మృతదేహం రెండు రోజుల తర్వాత బయటపడడం ఏంటని, పెద్దగా ఉబ్బిలేకపోవడాన్ని గ్రామస్థులు అనుమానిస్తున్నారు. అతడు రోజూ తిరిగిన ప్రాంతమేనని, క్వారీ గుంత గుర్తించలేని పరిస్థితి ఉండదంటున్నారు. ఆ దిశగా దర్యాప్తు కొనసాగిస్తామని ఎస్సై లోకేశ్వరరావు తెలిపారు. చీపురుపల్లి ఆసుపత్రి వద్ద మృతదేహానికి ఎమ్మెల్యే కళా వెంకటరావు నివాళులర్పించారు. సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలని పోలీసులకు సూచించారు.

ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని డోలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డి.ఆశయ్యపై పోక్సో కేసు నమోదైంది. తనతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఓ విద్యార్థిని ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసింది. గురువారం పాఠశాలలో బాధితురాలి తల్లిదండ్రులు అతడిని నిలదీయడం, విద్యాశాఖ స్పందించి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు దర్యాప్తు చేస్తున్నట్లు రాజాం ఎస్సై ఉమాశంకరరావు తెలిపారు.

15 కిలోల గంజాయి స్వాధీనం

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు 15 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఒడిశా ప్రాంతం నుంచి ఎనిమిది మంది మూడు ద్విచక్ర వాహనాలపై సరకుతో కొట్టక్కి జాతీయ రహదారి మీదుగా వస్తుండగా.. అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితులు ఒడిశా, సాలూరు, చీపురుపల్లి, రాజాం ప్రాంతాలకు చెందినవారిగా గుర్తించారు. విషయాన్ని ఎస్సై ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా.. దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆటో ఢీకొని వృద్ధుడి మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సీఐ బాలకృష్ణ వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కృష్ణాపురానికి చెందిన ఎం.సింహాచలం(65) మధురవాడలోని ధర్మపురి కాలనీలో భార్యతో కలిసి నివాసముంటున్నారు. ఆరేళ్ల క్రితం సొంతూరును వదిలి జీవనోపాధి కోసం ఇక్కడికి వచ్చి వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. గురువారం రాత్రి కారుషెడ్డు కూడలి వద్ద దాటుతుండగా ఓ ఆటో బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

19 నుంచి డీఎల్ఈడీ సెమిస్టర్ పరీక్షలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: డీఎల్ఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 19 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు www.bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	300	310

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

నడకా నరకమే..!

సంతకవిటి మండలం కొత్తూరు- రామచంద్రాపురం రహదారి రాళ్లు తేలి దారుణంగా పాడైంది. కేఆర్‌పురం- ఎంఆర్ అగ్రహారం గ్రామాల మధ్య రహదారి అధ్వానంగా తయారయ్యింది. శాశ్వత రోడ్డు పనులు చేపట్టేందుకు గతేడాది ప్రభుత్వం రూ.69 లక్షలు మంజూరు చేసినా.. సకాలంలో బిల్లులు అందక గుత్తేదారు పనులు నిలిపివేశారు. రాళ్ల దారిపై రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడుతున్నామని వాహనచోదకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని పీఐయూ ఏఈ ఆనంద్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ★ టమాటా: 40 ★ వంకాయలు: 30 ★ దొండ: 40 ★ బీర: 60 ★ బెండ: 50 ★ కాకర: 50 ★ చిక్కుడు: 30 ★ ఆనపకాయ (ఒకటి): 25 ★ అరటి (జత): 20 ★ మునగ: 80 ★ ఉల్లి: 36 ★ బంగాళదుంపలు: 26 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 120 ★ పచ్చిమిర్చి: 60 ★ క్యాబేజీ: 25/30 ★ క్యారెట్: 40

మాదకద్రవ్యాల రవాణాపై నిఘా

వంగర, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు సూచించారు. శుక్రవారం వంగరలో మహిళా పోలీసులతో మాట్లాడారు. సంక్రాంతికి గ్రామాల్లో జరిగే జూదాలపై నిఘా ఉంచాలన్నారు. సమాచారం వెంటనే తెలియజేయాలని పేర్కొన్నారు. రాజాం రూరల్ సీఐ ఉపేంద్రరావు, వంగర ఎస్సై షేక్‌శంకర్ ఉన్నారు.

ఆభరణాలు వేసేందుకు అనుమతివ్వండి

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించే సమయంలో ఆభరణాలు వేసేందుకు అనుమతివ్వాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. ఈ మేరకు శుక్రవారం అమరావతిలో దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ రామచంద్రమోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బొబ్బిలి మండలం కొత్తపెంట, బాడంగి మండలం గూడెపువలస గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి నిధులివ్వాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

రేగిడి, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారుల బాగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పేర్కొన్నారు. ఎంఆర్‌పేట వీపీ రోడ్డు నుంచి గదబపేట వయా కొమెర వెంకటాపురం వరకు 8.1 కిలోమీటర్ల రహదారి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.2.10 కోట్లు నాబార్డు నిధులు మంజూరయ్యాయన్నారు. తక్షణమే పనులు ప్రారంభించి, రహదారి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నాయకులు కిమిడి అశోక్, దూబ ధర్మారావు, జి.నారాయణరావు, పీఐయూ డీఈ టి.కన్యాకుమారి, ఏఈ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోరు.. వైద్య విద్యార్థుల హుషారు

గరివిడి, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గరివిడి పశువైద్య కళాశాలలో జరుగుతున్న అంతర కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. శుక్రవారం అథ్లెటిక్స్‌లో విజేతలను ప్రకటించి, బహుమతులు అందజేశారు. గరివిడి విద్యార్థులు పలు పతకాలు సాధించారు. ఎన్.రాజేష్ బాలుర 1500 మీటర్ల పరుగులో ప్రథమ, 5 వేల మీటర్ల పరుగులో ద్వితీయస్థానాలు సాధించాడు. డి.సాయిశ్రీ వేణు లాంగ్‌జంప్‌లో ద్వితీయ, ఎ.ప్రసన్నసాయి షాట్‌పుట్‌లో ద్వితీయ, డిస్కస్‌త్రోలో ప్రథమ.. జావెలిన్‌త్రోలో ఎ.నవీన్ కృష్ణ ద్వితీయ స్థానాలు సాధించారు. ఎం.భువనేశ్వరి బాలికల 1500 మీటర్ల పరుగులో ద్వితీయ, 5 వేల మీటర్ల పరుగులో ప్రథమ స్థానాలు సాధించింది. వి.సాయిపూజిత లాంగ్ జంప్‌లో ద్వితీయ, డిస్కస్‌త్రోలో ప్రథమ.. జావెలిన్‌త్రోలో ఎం.కావ్యశ్రీ తృతీయ, లాంగ్‌జంప్‌లో ఎన్.ప్రణీత తృతీయ స్థానాల్లో నిలిచారు.

అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన విద్యార్థులు

రాజాం పట్టణానికి తాగునీటి సరఫరా బంద్ నేడు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం రక్షిత తాగునీటి పథకం నుంచి పట్టణానికి శనివారం తాగునీటి సరఫరా ఉండదని పురపాలిక కమిషనర్ ఎ.రామచంద్రరావు, ఏఈ వెంకటరామరాజు శుక్రవారం తెలిపారు. రేగిడి మండలం సంకిలి నాగావళి నది వద్ద పథకం జనరేటర్‌కు సంబంధించి విద్యుత్తు ప్యానెల్ కంట్రోల్ బోర్డు మరమ్మతులకు గురైందన్నారు. దీంతో పంపింగ్ నిలిచిపోయిందని పేర్కొన్నారు. డోలపేట, శ్రీకాకుళం రహదారుల్లోని ట్యాంకులు నిండి ఉన్నాయని, అక్కడి నీటిని ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తామన్నారు. మరమ్మతులు పూర్తి చేయించి, ఇబ్బంది లేకుండా చూస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

బాలికా.. నృత్య దీపిక

న్యూస్‌టుడే – బొబ్బిలి

బొబ్బిలి ప్రాంతంలోని చిన్నారులు సంప్రదాయ నృత్యంలో మెరికలు. కూచిపూడి, భరతనాట్యంలో రాణిస్తున్నారు. వేదికలపై ప్రదర్శనలతో అదరగొట్టి, ఆకట్టుకుంటున్నారు. అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకొని ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో భారత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన మహాబృంద కూచిపూడి- 2 కళావైభవం ప్రదర్శనలో పాల్గొన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో తమ పేర్లు చిరస్థాయిగా ఉండేలా ప్రతిభ చూపారు.

నాట్య మాధురి..

ఎం.వి.టి.మాధురి పట్టణంలోని డ్రీమ్ ఇండియా పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. భరత, కూచిపూడి నృత్యాల్లో ప్రతిభను కనబర్చుతోంది. 2022లో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాధించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రదర్శనలో పాల్గొంది. 2023లో అమరావతిలో జరిగిన జానపదబాట, 2024లో విజయనగరం రామనారాయణంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం దక్కించుకుంది. 2024లో త్యాగరాజుస్వామి అవార్డుతో గుర్తింపు సంపాదించుకుంది. తండ్రి ఎం.వి.టి.రమణ ప్రైవేటు ఉద్యోగి. తల్లి సునీత కుమారి గృహిణి.

పతకాల మానసవీణ..

ఎం.మానసవీణ పట్టణంలోని శ్వేతాచలపతి సంస్థానం ఉన్నత పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. భరత, కూచిపూడి నాట్యాలలో ప్రావీణ్యం సంపాదించింది. 2023లో అమరావతిలో జరిగిన పోటీల్లో రాష్ట్రస్థాయి జానపద నటి అవార్డు సొంతం చేసుకుంది. అదే ఏడాది విశాఖలో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో కూచిపూడి నృత్యంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. 2024లో త్యాగరాజుస్వామి అవార్డు సాధించింది. అదే ఏడాది రామనారాయణంలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. హైదరాబాద్ కళావైభవంలోనూ పాల్గొంది. తండ్రి సత్యనారాయణ వైద్యుడు. తల్లి రాజేశ్వరి బ్యాంకు ఉద్యోగిని. రెండేళ్ల నుంచి సంగీత నృత్య కళాసమితిలో శిక్షణ పొందుతోంది.

నమస్విని.. పురస్కారాల గని

బొబ్బిలి పట్టణానికి చెందిన **టి.నమస్విని** తారకరామ కాలనీలోని పురపాలిక పాఠశాలలో అయిదో తరగతి చదువుతోంది. ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. 2023లో విశాఖ డ్యాన్స్ విశిష్ట కళా సంస్థ నిర్వహించిన నృత్య పోటీల్లో కూచిపూడి నాట్యంలో ద్వితీయస్థానం సొంతం చేసుకుంది. 2023లో అమరావతిలో జరిగిన జానపదబాట పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. 2024లో చిన్నారి ప్రతిభను గుర్తించి, హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ త్యాగరాజు స్వామి అవార్డు అందజేసింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రదర్శనలో పాల్గొంది. మరిన్ని పురస్కారాలు అందుకుని, ముందుకుసాగడమే తన లక్ష్యమని చిన్నారి చెబుతోంది. మూడేళ్ల వయసు నుంచే శిక్షకుడు, ప్రముఖ నృత్యకారుడు కోన రవి వద్ద తర్ఫీదు పొందుతోంది. తండ్రి శ్రీనివాస్ ఉపాధ్యాయుడు, తల్లి గౌరీశ్వరి గృహిణి.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరం

సంతకవిటి: వైజ్ పాఠశాలలో భోగిమంట వద్ద విద్యార్థులు

న్యూస్‌టుడే బృందం: ఎడ్ల బళ్లు.. డూడూ బసవన్నలు.. హరిదాసు కీర్తనలు.. రంగు రంగుల రంగవల్లికలు.. గొబ్బెమ్మలు.. పతంగుల ఎగరవేత.. భోగి మంటలు.. కోలాటాలు.. సాంస్కృతిక నృత్యాలతో కళాశాలలు, పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈనెల 10 నుంచి సెలవులు కావడంతో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.

రామభద్రపురం: నాయుడువలస పాఠశాలలో భోగిమంట

చీపురుపల్లి: విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ

గజపతినగరం: విద్యార్థులతో నృత్యం చేస్తున్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

బొబ్బిలి: భోగిపండ్లు పోస్తున్న ఉపాధ్యాయినులు

గరివిడి: జోడెడ్ల బండితో ఇంజినీరింగ్ విద్యార్థుల సందడి

పుస్తకాలతో మమేకమవ్వాలి

బాడంగి, న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తకాలతో మమేకమైతే కొత్త విషయాలు తెలుస్తాయని డీఎస్పీ భవ్యారెడ్డి అన్నారు. శుక్రవారం బాడంగి మండలం గజరాయునివలస ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి పుస్తకాలు ఉపయోగపడతాయని, చరవాణులు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. బొబ్బిలి మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయురాలు చిట్టిమోజుల ఉషారాణి సహకారంతో కాకినాడకు చెందిన ఇంజినీరింగ్ అల్మెనీ ట్రస్టు సౌజన్యంతో పుస్తకాలు అందించారు. రోటరీ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు, డిప్యూటీ డీఈవో మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పరిశీలిస్తున్న డీఎస్పీ భవ్యారెడ్డి

గంట్యాడలో నటుడు అజయ్ సందడి

గంట్యాడ, గ్రామీణం, న్యూస్‌టుడే: సినిమా చిత్రీకరణలో భాగంగా శుక్రవారం గంట్యాడ మండలంలోని కొండ తామరపల్లిలో సినీ నటుడు అజయ్ సందడి చేశారు. ఆయన్ను చూసేందుకు స్థానికులు పోటీపడ్డారు. కథ నచ్చడంతో విలన్ పాత్రలో నటిస్తున్నానని, చిత్రీకరణ దాదాపు పూర్తయిందని తెలిపారు. విజయనగరం రావడం ఇదే తొలిసారని, ఇక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు.

క్యాంటీన్ ఏర్పాటు చేయాలని వినతి

బొబ్బిలి, న్యూస్‌టుడే: విజయనగరంలో సైనిక క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని మాజీ సైనికులు కోరారు. శుక్రవారం మన్యం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర సైనిక సంక్షేమాధికారి, బ్రిగేడియర్ వెంకటరెడ్డికి విన్నవించారు. ఆయనను బొబ్బిలిలో కలిసి, సమస్యలు తెలిపారు. ఈసీహెచ్‌ఎస్ సౌకర్యం కల్పించాలని కోరారు. మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షుడు రేవళ్ల కిరణ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు మరడ రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

లక్ష్మణరావు (పాతచిత్రం)

గుర్ల, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన గుర్ల మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పున్నపురెడ్డిపేటకు చెందిన పి.లక్ష్మణరావు (42) తాపీ పనిచేస్తూ.. కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఈనెల 4న భార్య పుష్పతో కలిసి ద్విచక్రవాహనంపై విజయనగరం పనికి వెళ్తుండగా.. గూడేం కూడలి సమీపంలో ఎదురుగా వచ్చిన ఓ వ్యాను ఢీకొట్టింది. లక్ష్మణరావు తీవ్రంగా గాయపడడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మృతునికి భార్య, అయిదేళ్లు, మూడేళ్ల వయసున్న కుమారులు యశ్వంత్, దయాసాగర్ ఉన్నారు. బంధువుల రోదనలు మిన్నంటాయి. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పి.నారాయణరావు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో ఇంటిపెద్ద దుర్మరణం

శ్రీను (పాత చిత్రం)

బాడంగి, న్యూస్‌టుడే: తలకు తీవ్రగాయమై అనుమానాస్పద స్థితిలో పడిఉన్న వ్యక్తి ఆసుపత్రిలో మృతిచెందిన ఘటన బాడంగి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాడంగి మండలం గొల్లాది గ్రామానికి చెందిన గిరడ శ్రీను వ్యవసాయం చేస్తూ.. జీవనం సాగిస్తున్నారు. ఈయనకు భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. కుమార్తెలకు వివాహమైంది. కుమారుడు ఆర్మీలో పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం డొంకినవలస ఎత్తువంతెన వద్ద శ్రీను పడి ఉండడం స్థానికులు గుర్తించారు. తలకు తీవ్ర గాయమై, అపస్మారక స్థితిలో ఉండటంతో సీహెచ్‌సీకి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ త్రినాథ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదవశాత్తు పడిపోయారా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అనేది పరిశీలిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో మూడు పూరిళ్లు దగ్ధం

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలం గుచ్చిమిలో విద్యుదాఘాతంతో శుక్రవారం మూడు పూరిళ్లు దగ్ధమయ్యాయి. రాజాన శ్రీను ఇంట్లో విద్యుదాఘాతంతో గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. దీంతో పక్కనున్న రాజాన అప్పన్న, గుంట సత్యనారాయణ ఇళ్లు కూడా కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని, మంటలను అదుపు చేశారు. అప్పటికే అప్పన్న శాలలో ఉన్న రెండు ద్విచక్రవాహనాలు దగ్ధం కాగా.. సుమారు రూ.4 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రభుత్వం దృష్టికి గిరిజనుల సమస్యలు

గిరిజనులతో మాట్లాడుతున్న అధికారులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఆందోళన చెందకుండా సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, ఆర్డీవో రామ్మోహనరావు కోరారు. గురువారం బొబ్బిలి మండలం కృపావలస, దీవెనవలస, రామన్నవలస, చినబట్టివలస, సియోనవలస గ్రామాల గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఉరి తాళ్లతో నిరసన తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు శుక్రవారం కృపావలసలో అయిదు గ్రామాల గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. సాలూరు మండలం కొదమ, పట్టు చెన్నూరు గ్రామాల నుంచి 15 ఏళ్ల కిందట వచ్చామని, పంచాయతీ లేకపోవడంతో పథకాలు అందడంలేదన్నారు. అధికారులు ఇంటింటి సర్వే చేయించారు. నివేదిక కలెక్టరుకు పంపిస్తామన్నారు. డీడీవో కిరణ్‌కుమార్, డిప్యూటీ రేంజ్ అధికారి రాజగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

300 కుటుంబాలు తెదేపాలో చేరిక.. రేగిడి: మండలంలోని ఖండ్యాంలో పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు శుక్రవారం తెదేపాలో చేరారు. మాజీ ఉప ఎంపీపీ జి.జగ్గునాయుడు, సర్పంచి కె.ముత్యాలమ్మ, ఉప సర్పంచి జి.అనురాధతో పాటు సుమారు 300 కుటుంబాలు చేరాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పార్టీలోకి ఆహ్వానించారు. ★ పుర్లిలో రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సర్పంచి సుగుణ పాల్గొన్నారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

బాడంగి: మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏడీపీ రత్నాకర్ అన్నారు. వెలుగు కార్యాలయంలో ఏపీఎం రత్నకుమార్ ఆధ్వర్యంలో మండలం సమాఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. ★ పిన్నవలస పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు.

దూషించిన వ్యక్తిపై కేసు

వంగర: వంగర మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తనను కులం పేరుతో దూషించి, లైంగికంగా వేధిస్తున్నట్లు అదే గ్రామానికి చెందిన మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్‌శంకర్ తెలిపారు. చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, రాజాం రూరల్ సీఐ ఉపేంద్రరావు శుక్రవారం గ్రామాన్ని సందర్శించి, వివరాలు సేకరించారని తెలిపారు.

గోకులాల పరిశీలన

తెర్లాం: ప్రభుత్వం మంజూరు చేసిన గోకులాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో రేగి రాంబాబు అన్నారు. శుక్రవారం తెర్లాంలో నిర్మాణంలో ఉన్న గోకులాలను పరిశీలించారు. ఉపాధి హామీ ఈసీ బుజ్జి పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

గుర్ల: పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యపడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం గుర్ల డీసీసీబీ కార్యాలయం వద్ద సహకార ఉద్యోగులు నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. జిల్లా సహకార ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి బెల్లాన రామునాయుడు, ఉద్యోగులు పాల్గొన్నారు. ★ చీపురుపల్లి: చీపురుపల్లిలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మద్దతు తెలిపారు. సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేశారు.

పురుగుల నీరు వస్తోంది

బొబ్బిలి: పాతబొబ్బిలిలో తాగునీటి కుళాయిల నుంచి పురుగులతో కూడిన నీరు వస్తోందని మహిళలు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. తెల్లటి పురుగులు వస్తున్నాయని వాపోయారు. నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని ఏఈ గుప్త అన్నారు.

ఎన్‌ఆర్‌ఐ ఔదార్యం

రేగిడి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం మందరాడకు చెందిన ఎన్‌ఆర్‌ఐ లెంక జగన్ లింగాలవలస ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల విలువైన షూస్ అందజేశారు.

మాజీ జడ్పీటీసీ మృతి

బాడంగి: ముగడ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ తెంటు సూర్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సంతాపం తెలిపారు.

ఆపత్కాలంలో అండగా సహాయనిధి

రాజాం, న్యూస్‌టుడే: బాధిత కుటుంబాలకు ఆపత్కాలంలో సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. రాజాం పట్టణం, రేగిడి, సంతకవిటి, వంగర, రాజాం మండలాల్లోని 58 మందికి రూ.28.25 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. పురపాలిక కార్యాలయంలో కార్మికులకు సామగ్రి పంపిణీ చేశారు. నాయకులు గురవాన నారాయణరావు, ఎన్.సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

పురపాలిక కార్మికుడికి సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొయ్యకొండవలస గిరిజన గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగారావు, ఉపాధ్యాయులు కలిసి ఎనిమిది మంది పేద విద్యార్థులకు రూ.18 వేలు విలువైన దుస్తులు, నిత్యావసరాలు అందజేశారు. ★ **రామభద్రపురం:** రామభద్రపురం మండలంలోని 20 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు సొంత డబ్బులతో దుస్తులు సమకూర్చారు. మండల వనరుల కేంద్రంలో ఎంఈవోలు తిరుమల ప్రసాద్, పెంటయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. ★ **సంతకవిటి:** ఎంఆర్ అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం దార రేవతి ఆరుగురు విద్యార్థులకు రూ.20 వేలు విలువైన దుస్తులు అందజేశారు.

గ్రామాలను శుభ్రంగా తీర్చిదిద్దండి

బొబ్బిలి గ్రామీణం: స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని డీపీవో మల్లికార్జునరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. స్వర్ణ పంచాయతీ, స్వామిత్వ సర్వేలు పంచాయతీల వారీగా ఎంత జరిగాయో అడిగారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో స్వామి వారికి సహస్ర దీపాలంకరణ పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాలార్చన, బాలభోగం చేపట్టారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ ప్రదక్షిణలు గావించి పల్లకీలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం కాలాక్షేప మండపంలో సహస్ర దీపాలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

✦ ఎన్సీఎస్: **ది రాజాసాబ్** ✦ శ్రీకృష్ణ: **ది రాజాసాబ్** ✦ ఆదిత్య: **వినరా ఓ వేమ** ✦ లీలా మహల్: **గుర్రం పాపిరెడ్డి** ✦ రంజనీ స్క్రీన్- 1: **ది రాజాసాబ్** ✦ శివరంజనీ స్క్రీన్-2: **ది రాజాసాబ్** ✦ హిమగిరి: **ది రాజాసాబ్** ✦ సప్తగిరి: **ది రాజాసాబ్.**

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

రక్తదానంతో ప్రాణదానం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని నా ఊరు విజయనగరం వ్యవస్థాపకురాలు జి.విశాలాక్షి పేర్కొన్నారు. ఎన్.వి.ఎన్ బ్లడ్‌బ్యాంక్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువతీయువకులు దానం చేశారు.

ఆనందాల హరివిల్లు.. సంక్రాంతి సందళ్లు

జామిలో సంప్రదాయ వస్త్రధారణలో బాలికలు

జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు హరిదాసు వేషధారణలతో అలరించారు. భోగి మంటలు, చిన్నారులకు భోగిపళ్లు వేసి సందడి చేశారు. – న్యూస్‌టుడే, బృందం

ఎయిమ్ పాఠశాలలో చిన్నారుల సందడి

ఫోర్చుసిటీ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విజయనగరంలో..

నెల్లిమర్లలో వేడుకలు

కొట్యాడ ఉన్నత పాఠశాల్లో భోగి మంటలు

సామూహిక మండపారాధన

ధనుర్మాసం సందర్భంగా ఎస్.కోట పట్టణంలో వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున సామూహిక మండపారాధన పూజలు నిర్వహించారు. అష్టలక్ష్మిలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, శృంగవరపుకోట

రహదారి నిర్మించండి.. వేపాడ: సోంపురం - ఆనందపురం ప్రధాన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్థులు ఎమ్మెల్యే లలిత కుమారికి వినతిపత్రం ఇచ్చారు.

సంచార గ్రంథాలయం ప్రారంభం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విశాలాంధ్ర బుక్ హౌస్‌కు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని విజయనగరం ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు అన్నారు. శుక్రవారం కోట కూడలిలో సంచార గ్రంథాలయాన్ని ప్రారంభించారు. బుక్‌హౌస్ ప్రబంధకుడు సయ్యద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

రద్దు చేయాలని డిమాండు

విజయనగరం కోట: పింఛనుదారులకు ఇబ్బంది కలిగించే వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని బీఎస్ఎన్ఎల్, తపాలా శాఖ యూనియన్ నాయకులు భాస్కరరావు, నారాయణరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం నగరంలో ఆందోళన చేపట్టారు.

మత్తుతో జీవితం చిత్తు

కంటోన్మెంట్: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని తెలుగు భాషా సేవా సంఘం అధ్యక్షుడు ఆర్.బి.రామానాయుడు పేర్కొన్నారు. కణపాక నవజీవన్ ఎడ్యుకేషన్ ఆశ్రమంలో జరిగిన సదస్సులో మాట్లాడారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

భోగాపురం: సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా దివీస్ ప్రతినిధులు మహారాజపేట జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్, ప్రాథమిక పాఠశాలలకు బోధనోపకరణాలు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, ఎంఈవో రమణమూర్తి, హెచ్ఎం పద్మావతి ఉన్నారు.

పశువైద్యం.. దయనీయం

జామి మండలంలో పశువైద్యం దయనీయంగా మారింది. సిబ్బంది కొరత వేధిస్తోంది. వైద్యాధికారి, అటెండర్ మాత్రమే ఉన్నారు. ఇటీవల కాంపౌండర్ బదిలీ కాగా, ఆయన స్థానం భర్తీ చేయలేదు. 1, 3 సచివాలయాలకు వెటర్నరీ సహాయకులు లేరు. వైద్యాధికారి సెలవు పెట్టినా, సమావేశాలకు వెళ్లినా ఆరోజు పశువులకు వైద్య సేవలు అందవు. సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులు ఎదకు వచ్చే సమయంలో ఇంజక్షన్ చేయాల్సి ఉండగా, వైద్యాధికారి అందుబాటులో లేక ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయిస్తున్నామని చెప్పారు. దీనిపై వైద్యాధికారి సంతోషకుమారి మాట్లాడుతూ ఒక్కరే ఉండడంతో ఇబ్బంది వస్తోందని, ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, జామి

జామి యల్లారమ్మ హుండీ ఆదాయం రూ.1,26,794

జామి, న్యూస్‌టుడే: జామి యల్లారమ్మ హుండీ ఆదాయం రూ.1,26,794 వచ్చినట్లు ఎస్.కోట దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వై.వి.రమణి తెలిపారు. శుక్రవారం ఆలయ ఈవో ఎం.ప్రసాదరావు, సర్పంచి చిప్పాడ లక్ష్మి ఆధ్వర్యంలో లెక్కించారు. ఆలయ సేవాకమిటీ సభ్యులు అల్లాడ ఎర్నాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు వర్రి రమణ తదితరులు పాల్గొన్నారు. పాటదారులు రాకపోవడంతో కొబ్బరికాయల వేలం వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు.

దారి ఇరుకు.. ప్రమాదం జరిగితే అడక్కు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలో నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది. పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయకుండా వాణిజ్య భవనాలు, కల్యాణమండపాలు, కళాశాలలు, స్టడీ సెంటర్లు, ఆసుపత్రుల నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో దారులు ఇరుకుగా మారుతున్నాయి. రోడ్లపైనే వాహనాలు నిలుపుతుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. నగర పాలిక ఆదాయానికీ గండి పడుతోంది. అధికారులు సైతం మిన్నకుంటున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వాణిజ్య భవనాల వద్ద పార్కింగ్ స్థలాల కరవు

నగరంలో ఇదీ పరిస్థితి..

తోటపాలెం బాలాజీ నగర్ దారిలో కొత్తగా వెలసిన వాణిజ్యభవనాల వద్ద పార్కింగ్ సౌకర్యం లేదు. రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది.

★ ట్యాంక్‌బండ్ రోడ్డు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మార్గంలో ఇదే పరిస్థితి. వాణిజ్య కాంప్లెక్స్‌లకు సంబంధించిన సెల్లార్, స్టిల్ట్‌ఫ్లోర్‌లలో దుకాణాలు కట్టేశారు. గుమ్చీదారి, జిడ్డువారి వీధి, కోట నుంచి సింహాచలం మేడ మీదుగా ఎంఆర్ కళాశాల దారిలో సమస్య ఉంది. ★ ఐనాక్స్ వెనక వాణిజ్య భవనాల నిర్మాణాలు రోడ్డుపైకి వస్తుండడంతో విస్తీర్ణం తగ్గిపోతోంది. ★ డాబాతోటదారిలో కాలువలు కనుమరుగవుతున్నా చర్యల్లేవు.

★ పూల్‌బాగ్ రోడ్ ఆక్రమణలతో కుచించుకుపోతోంది. రైల్వేస్టేషన్, కలెక్టరేట్, ఎంజీ రోడ్, ఏజీ రోడ్, తోటపాలెం, కలెక్టరేట్ నుంచి గంట్యాడ, దాసన్నపేట రైతుబజారు కూడలిలోనూ ఇక్కట్లే. దీంతో నిబంధనలకు విరుద్ధంగా కట్టిన భవనాల యజమానులకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం బీపీఎస్ తీసుకురావడంతో కొందరు దరఖాస్తు చేసుకున్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ మార్గంలో రోడ్డుపైనే వాహనాలు

చర్యలు తీసుకుంటున్నాం..

నగరంలో ప్రస్తుతం సెల్లార్లు, స్టిల్ట్ ఫ్లోర్‌లు లేకుండా కొత్తగా భవన నిర్మాణాలు జరగడం లేదు. నడకదారులపై ఆక్రమణలను గుర్తించి ఎప్పటికప్పుడు తొలగిస్తున్నాం. పర్యవేక్షణ పెంచాం. నిబంధనలమేరకు నిర్మాణాలు జరగని వాటికి నోటీసులు జారీ చేస్తున్నాం.

– రమణమూర్తి, హరిబాబు, సిటీ సహాయ ప్రణాళిక అధికారులు

★ రోడ్డుమార్జిన్ ఆక్రమణలు - 672 ★ ఆక్రమణల రుసుము - రూ.9.66 లక్షలు ★ బీపీఎస్‌కు వచ్చిన దరఖాస్తులు - 374 ★ ఆదాయం - రూ.32.30 లక్షలు

బాధిత కుటుంబానికి అండ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: గరివిడి పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన ఎ.గోవిందరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సహోద్యోగులు స్పందించి రూ.1.48 లక్షల విరాళాన్ని పోగు చేశారు. శుక్రవారం నగరంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ దామోదర్ చేతులమీదుగా అందించారు. ★ శారదా సేవా సంఘం, శ్రీజ్ఞానసరస్వతి, శ్రీపశుపతినాథేశ్వర స్వామి ఆలయ ప్రతినిధులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్‌ను ఎస్పీ దామోదర్‌కు అందజేశారు.

చెక్కు అందిస్తున్న ఎస్పీ దామోదర్

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి కనకలక్ష్మి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మన ప్రవర్తనపైనే భవిష్యత్తు ఆధారపడి ఉందని ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్ బి.కనకలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని పేర్కొన్నారు. మైనర్లయినా శిక్షలు తప్పవని, గంజాయి జోలికి పోవద్దన్నారు. న్యాయవాదులు బి.సత్యనారాయణ, వారాది ఈశ్వరరావు, అనురాధ, శివ, ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వరరావు, ఏజీపీ టీవీ రమణమూర్తి పాల్గొన్నారు.

క్రీడా సామర్థ్యాలు పెంపొందించాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: బాలికల క్రీడా సామర్థ్యాలను పెంపొందించేందుకు నాంది ఫౌండేషన్ కృషి చేస్తుందని సంస్థ స్కిల్ అసోసియేట్ సంతోషి పేర్కొన్నారు. శుక్రవారం కొట్యాడ ఉన్నత పాఠశాలలో 115 మంది బాలికలకు క్రీడా పరికరాలు, ఇతర సామగ్రి అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు జామి అప్పలనాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కిట్లు అందుకున్న బాలికలు, ఉపాధ్యాయులు

పోటీ పరీక్షలతో నైపుణ్యాల మెరుగు

పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

లక్కవరపుకోట, కొత్తవలస, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగు పడతాయని ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఎల్.కోటలో మండలస్థాయి స్పెల్-బీ పోటీ పరీక్షలను నిర్వహించారు. 2 నుంచి ఇంటర్మీడియట్ వరకు విభాగాల వారీగా జరిగాయి. 190 మంది హాజరయ్యారు. 16 మంది విజేతలను జిల్లా స్థాయికి పంపిస్తామన్నారు. కొత్తవలసలో 19 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఎంఈవో శ్రీదేవి తెలిపారు.

ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లపై అవగాహన కల్పించండి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రాంతీయ పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ చామంతి సూచించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రణాళిక విభాగం కార్యదర్శులతో మాట్లాడారు. రెండు పథకాల కింద ఇప్పటివరకు 1252 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరగాలని స్పష్టం చేశారు. టీపీవో అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో పాల్గొన్న ఆర్‌డీడీ చామంతి తదితరులు

పంచాయతీ సాధారణ సమావేశం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మేజరు పంచాయతీ సాధారణ సమావేశం సర్పంచి ఎం.ఎర్రయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. వైఎస్సార్ వాణిజ్య సముదాయంలోని 20 దుకాణాలు, కార్యాలయానికి ఉత్తరాన ఉన్న ఆరు దుకాణాల గుత్త ఈ ఆర్థిక సంవత్సరంతో ముగుస్తున్నందున మరో 3-5 ఏళ్లు కొనసాగించాలని దుకాణదారులు అర్జీ పెట్టుకున్నారు. దీనిపై వార్డు సభ్యుడు జి.రాము అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. 2026-27లో స్వామిత్వ సర్వే కోసం టెండర్లు పిలిచేందుకు ఆమోదించారు. కుమ్మరబంజరులో రూ.7లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనకు రాము అభ్యంతరం తెలిపారు. సమావేశంలో ఉప సర్పంచి పి.మంగవేణి, ఈవో వి.కృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బైరెడ్డిపాలెంలో పూరిల్లు, షెడ్డు తొలగింపు

నిర్మాణాలను తొలగించకుండా అడ్డుకుంటున్న బాధితులు

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో భాగంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం బైరెడ్డిపాలెంలో అవసరమైన భూములు ఇచ్చేందుకు రైతులు నిరాకరిస్తూ కోర్టును ఆశ్రయించారు. విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా సర్వే నంబర్ 72-11, 13, 16లో ఉన్న నిర్మాణాలను తొలగించి బాధితులకు రూ.25 లక్షల పరిహారం అందించాలని గురువారం కోర్టు ఆదేశించింది. దీంతో శుక్రవారం ఆ సర్వే నంబర్‌లో ఉన్న పూరిల్లు, రేకుల షెడ్డును తొలగించేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సిద్ధమవ్వగా బాధితులు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అనంతరం వాటిని తొలగించారు. ఈ నెల 20న సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తొలగించేందుకు గడువు ఇచ్చినట్లు అధికారులు చెప్పారు. కొత్త భవనం నిర్మాణమయ్యే వరకు విద్యార్థులను అంగన్‌వాడీ కేంద్రానికి తరలించనున్నట్లు ఎంఈవో బి.చంద్రమౌళి తెలిపారు. సీఐ దుర్గాప్రసాద్, ఎస్సై పాపారావు, సూర్యకుమారి, తహసీల్దారు రమణమ్మ, అధికారులు పాల్గొన్నారు.

గోస్తనీ నదిలో వ్యక్తి మృతదేహం లభ్యం

శృంగవరపుకోట: మండలంలోని కొట్టాం గ్రామంలో గోస్తనీ నదిలో గుర్తు తెలియని మృతదేహం శుక్రవారం లభ్యమైంది. వీఆర్వో సూరిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు. మృతుడికి 30-35 ఏళ్ల వయసుంటుందని, నలుపు, ఎరుపు రంగు గల హాఫ్ హ్యాండ్స్ టీ షర్టు, సిమెంటు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు తమను సంప్రదించాలని సీఐ తెలిపారు.

వేతనాలు ఇవ్వాలని వినతి

లక్కవరపుకోట: వేతనాలు అందజేయాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం సిటూ జిల్లా కార్యదర్శి ఎం.రమణ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎస్.అప్పారావుకు వినతిపత్రం అందజేశారు. వేతనాలందక కుటుంబ పోషణ భారమవుతోందన్నారు.

చరవాణుల దొంగ అరెస్టు

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కదులుతున్న రైళ్లలో ప్రయాణికుల నుంచి చరవాణులు ఎత్తుకెళుతున్న దొంగను అరెస్టు చేసినట్లు జీఆర్పీ ఎస్సై వి.బాలాజీరావు తెలిపారు. ఒడిశాకు చెందిన పాపుసేత్ కొన్ని నెలలుగా దొంగతనాలు చేస్తున్నాడని, శుక్రవారం ఆర్పీఎఫ్ ఎస్సై రమణ ఆధ్వర్యంలో సిబ్బంది అదుపులోకి తీసుకున్నారన్నారు. రూ.2 లక్షల విలువైన చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

కేసులు ఎత్తివేయాలి

ఉడాకాలనీ: వైకాపా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం తగదని యువజన, విద్యార్థి విభాగం నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.ఈశ్వర్ కౌశిక్ అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ కూడలిలో నిరసన తెలిపారు. వెంటనే కేసులు ఎత్తివేయాలన్నారు.

అనధికార మద్యం దుకాణాలపై దాడులు

భోగాపురం: మండల పరిధిలో అనధికార మద్యం దుకాణాలపై శుక్రవారం అబ్కారీ అధికారులు దాడులు చేశారు. ఇద్దరు మహిళలను అరెస్టు చేసి, 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై చంద్రమౌళి తెలిపారు.

తొమ్మిది మందిపై కేసు

కొత్తవలస: గవరపాలెంలో రీసర్వే సందర్భంగా భూమి వద్ద గొడవకు దిగి పరస్పరం దాడిచేసుకున్న ఘటనలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జోగారావు శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన సోదరులు దొడ్డి శ్రీనివాసరావు, దొడ్డి వెంకట అప్పారావుల భూమిలో గురువారం సర్వే నిర్వహించారు. అది మాదంటే మాదని ఇరువర్గాల వారు కొట్లాడుకున్నారు. ఇందులో అప్పారావుతో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఇరువర్గాల పరస్పర ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశారు.

ఆలయంలో హుండీ చోరీ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్లలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలోకి చోరీ జరిగింది. గురువారం అర్ధరాత్రి దేవాలయంలోకి ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు హుండీ చోరీ చేశారు. అందులో ఉన్న సుమారు రూ.1.50 లక్షలు దొంగిలించినట్లు ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై బి.గణేష్ తెలిపారు.

పేద విద్యార్థులకు నూతన వస్త్రాల అందజేత

వస్త్రాలు అందజేస్తున్న డీఈవో మాణిక్యంనాయుడు, ఉపాధ్యాయులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలో రామతీర్థం ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలను శుక్రవారం డీఈవో మాణిక్యంనాయుడు చేతుల మీదుగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు నగేష్‌కుమార్, డీసీఈబీ కార్యదర్శి టి.సన్యాసిరాజు, విశ్రాంత డైట్ అధ్యాపకుడు చందక రామ్మూర్తి పాల్గొన్నారు. **కొత్తవలస:** మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావు, జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సీహెచ్.ఈశ్వరరావు, వీరభద్రపురంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం జి.వెంకటనాయుడు అందజేశారు. **ఎస్.కోట:** ధర్మవరం, బొడ్డవర పాఠశాలలో ఉపాధ్యాయులు దుస్తులు అందజేశారు.

పూర్తి అదనపు బాధ్యతలు

అప్పలరాజు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ కమిషనరుగా పూర్తి అదనపు బాధ్యతలను సహాయ కమిషనరు కిల్లాన అప్పలరాజుకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంతవరకు ఇక్కడ కమిషనరుగా పనిచేసిన పి.నల్లనయ్య జీవీఎంసీకి అదనపు కమిషనరుగా బదిలీ అయ్యారు.

నేడు, రేపు పాసుపుస్తకాల పంపిణీ

కొత్తవలస, న్యూస్‌టుడే: మండల పరిధిలో శని, ఆదివారాలు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తామని తహసీల్దారు (ఎఫ్ఏసీ) బి.సునీత తెలిపారు. శుక్రవారంతో గడువు ముగిసినా చాలా మిగిలి ఉండడంతో రెండు రోజులు పొడిగించారన్నారు. కంటకాపల్లి, రామలింగపురం గ్రామాల్లో కొత్తవలస పీఏసీఎస్ ఛైర్మన్, తెదేపా మండలాధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

భోగాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం పోలిపల్లిలోని ఆయన స్వగృహంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు తాగునీరు, రహదారులు, కాలువలు, విద్యుత్తు సమస్యలపై అర్జీలు అందజేశారు. త్వరితగతిన పరిష్కరిస్తానని అన్నారు. ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.76,114లు విలువైన చెక్కులను అందజేశారు. నాయకులు కొత్తకోట రమణ, తోగులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్జీ స్వీకరిస్తున్న మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు

పోషకాలతో కూడిన ఆహారం అందించాలి

కేజీబీవీలో బాలికల ప్రతిభా సామర్థ్యాలు పరీక్షిస్తున్న సత్యం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పోషకాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలని మధ్యాహ్న భోజన పథకం సమన్వయకర్త కె.సత్యం అన్నారు. శుక్రవారం ఎల్.కోటలో ఉన్నత పాఠశాల, కేజీబీవీలను సందర్శించి భోజనాల నాణ్యత, రుచి పరిశీలించారు. ఆకుకూరలు, కాయగూరలు పాఠశాల ఆవరణలో పెంచాలన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ప్రత్యేక అధికారిణి ప్రవీణ ఉన్నారు.

ప్రజల ఆస్తులకు ప్రభుత్వ రాజముద్ర

వేపాడ, న్యూస్‌టుడే: ప్రజల ఆస్తులకు హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. శుక్రవారం వేపాడలో పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యుడు శానాపతి అప్పలనాయుడు, తహసీల్దారు జె.రాములమ్మ, మాజీ ఎంపీపీ లక్ష్మి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కె.రమణమూర్తి పాల్గొన్నారు. **పూసపాటిరేగ:** పేరాపురంలో తహసీల్దారు ఎన్వీ రమణ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి పి.తమ్మినాయుడు పాసుపుస్తకాలను అందజేశారు.

వేపాడలో పాసుపుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే లలిత కుమారి

స.హ. చట్టంపై అవగాహన

ర్యాలీ నిర్వహిస్తున్న వెలుగు సభ్యులు, ఉద్యోగులు

నెల్లిమర్ల(డెంకాడ), న్యూస్‌టుడే: మహిళా సంఘాల సభ్యులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగుండాలని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డెంకాడ వెలుగు కార్యాలయంలో విజన్ బిల్డింగ్ మాడ్యూల్-2 శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొదుపు, సభ్యుత్వ రుసుము, వాటా, సీఐఎఫ్, స్త్రీనిధి రుణాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు తుమ్మురోతుల లలిత, సీసీలు సూరిబాబు, విశ్వేశ్వరరావు, మంజుశ్రీ పాల్గొన్నారు.

సీతారామరాజు మృతికి సంతాపం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: శ్రీనివాస జూనియర్ కళాశాల వ్యవస్థాపకుడు ఉప్పలపాటి **సీతారామరాజు** గురువారం రాత్రి కన్నుమూశారు. జిల్లాలో ప్రైవేటు రంగంలో తొలి మహిళా కళాశాలను స్థాపించారు. విద్యాసంస్థల ఏర్పాటుకు ముందు బొబ్బిలి ఆర్ఎస్ఆర్‌కే.రంగారావు కళాశాలలో విభాగాధిపతిగా, వాణిజ్యశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేశారు. విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలిచారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

'సీఎంఏ'లో అత్యుత్తమ ఫలితాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: అఖిల భారతస్థాయిలో నిర్వహించిన సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ఆర్.ఎస్.అకాడమీ డైరెక్టర్ ఎ.రమేష్ తెలిపారు. సంస్థ నుంచి 26 మంది పరీక్షకు హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

(c) eenadu

విద్యాజ్యోతులు.. స్వర్ణోత్సవ కాంతులు | 14లో | ఆలయాభివృద్ధికి ధర్మకర్తల మండలి కృషి అవసరం

కాపు/తెలగ/నాయుడు కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ/నాయుడు కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ/ నాయుడు కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (10 జనవరి 2026, శనివారం), రేపు (11 జనవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 91549 18858 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.



ప్రమాదమని తెలిసీ.. బతుకుపోరులో అలసి..

ఈ చిత్రం చూడండి.. ఎంత ప్రమాదకరంగా నిద్రిస్తు ఉన్నారో.. ఎప్పుడో తెల్లవారుజామున దూరప్రాంతాలకు చేపల పట్టుబడికి వెళ్లిన కూలీలు లారీలో లోడు చేసిన తర్వాత ఇలా పడుకుని ఇంటికి వస్తుంటారు. ఆ సమయంలో ఏమాత్రం పక్కకు కదిలినా.. ప్రాణాలకే ముప్పు. తణుకు పైవంతెన సమీపం లోని జాతీయ రహదారిపై ఈ దృశ్యం కనిపించింది. **- ఈనాడు, తణుకు**

పుంజుకొనే రోజుంది..
పందేనికి ముహూర్తముంది!

- కోడి జాతి ఆధారంగా జోస్యం
- సామాజిక మాధ్యమాలే వేదిక

పాలకొల్లు, న్యూస్‌టుడే: గోదావరి జిల్లాల్లో సంక్రాంతి కోడిపందేల సందడి మొదలైంది. పలు ప్రాంతాల్లో భారీ బరులు సిద్ధమవుతుండగా.. పందెగాళ్లు మేలు జాతి కోడి పుంజులను బరిలో దింపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పందెం పుంజుల విజయావకాశాలు అంచనా వేసేందుకు కొందరు జ్యోతిష నిపుణులను ఆశ్రయిస్తున్నారు. పుంజు ఫొటోను వాట్సాప్‌లో పంపితే దాని జాతి, రంగును బట్టి పండగ మూడు రోజుల్లో పందేలకు ఏ సమయం అనుకూలమో చెబుతామంటూ సామాజిక మాధ్యమాల్లో పలువురు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సెంటిమెంట్లకు ప్రాధాన్యమిచ్చే పందెగాళ్లు వీటిపై ఆసక్తి చూపుతున్నారు.

సమయంతో సహా

భోగి రోజున ఉదయం 6 నుంచి 8 గంటల 24 నిమిషాల వరకు ఒక జాము, ఆపై 10.48 వరకు రెండవ జాము, మధ్యాహ్నం 1.12 వరకు మూడో జాము అంటూ నక్షత్రాల ఆధారంగా పందేలకు కొన్ని ముహూర్తాలు నిర్ణయించారు జ్యోతిష నిపుణులు. ఆయా ముహూర్తాల్లో పుంజుల జాతిని బట్టి గెలిచేవి, ఓడేవి అంటూ విభజించి జోస్యం చెబుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో యలమంచిలి, దర్భరేవు ప్రాంతాల్లో కొందరు పందెగాళ్లు ఇలాంటి వీటిని కచ్చితంగా అనుసరిస్తున్నారంటే అతిశయోక్తిలేదు. తన వద్ద ఉన్న రెండు పుంజులను బరిలో దించేందుకు ఏ సమయం అనుకూలమో ఆన్‌లైన్‌లో తెలుసుకోగా భోగి, కనుమ రోజులను సూచించారని యలమంచిలి మండలం మేడపాడుకు చెందిన విజయ్ చెబుతున్నారు. ఆన్‌లైన్ జోస్యానికి ఒక్కో పుంజుకు కనీసం డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ.500 వరకు వసూలు చేస్తున్నారు.

నాటి ప్రభుత్వ తప్పటడుగులు!

- గందరగోళంగా పాసు పుస్తకాలు
- భూసర్వేలో పాపాలే కారణం



భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గతంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాజమహేంద్రవరం ముద్రించిన వాటిని కొన్ని నెలల కిందటే జిల్లాలకు సరఫరా చేయగా ఈనెల తొమ్మిదో తేదీలోగా పంపిణీ పూర్తి చేయాలి. ఆ పుస్తకాల్లో చాలావరకు తప్పులు దొర్లడంతో పంపిణీ చేయకుండా పక్కనపెట్టారు. బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు పొందడానికి ఇవెంతో అవసరం.

- భీమవరం మండలం కొమరాడ గ్రామానికి 661 పాసు పుస్తకాలు రాగా 215 మాత్రమే సవ్యంగా ఉన్నాయి. రైతులకు వాటిని మాత్రమే పంపిణీ చేశారు. 301 జేఎల్‌పీఎంలతో ఉన్నాయి. 145 పుస్తకాల్లో డేటా తప్పిదాలు ఉన్నాయి.
- పోడూరు మండలం కవిటం, పి.పోలవరం గ్రామాలకు 900 పుస్తకాలు రాగా వాటిలో 300 మాత్రమే సరిగా ఉన్నాయి. మిగిలిన వాటిలో వివిధ తప్పులున్నాయి.
- ఉండి మండలం వాండ్రంలో 700 పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉండగా 210 మాత్రమే రైతులకు అందించారు. 500 పుస్తకాల్లో తప్పులున్నట్లు గుర్తించి పక్కనపెట్టారు.

వైకాపా పాలనలో రీసర్వే హడావుడిగా చేశారు. ఫలితంగా ఎన్నో తప్పులు దొర్లి కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి. గతంలో కొందరికి కలిపి సంయుక్త ఎల్‌పీఎంలు కేటాయించారు. దాన్ని రద్దు చేస్తూ ఒక్కో రైతుకు వేర్వేరుగా వాటిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానిలో భాగంగా చాలా వరకు పరిష్కరించారు. కానీ అప్పటికే కొత్తపాసుపుస్తకాల ముద్రణ పూర్తయి జిల్లాకు చేరుకున్నాయి. వాటిలో ఎక్కువ శాతం జేఎల్‌పీఎంతో వచ్చేశాయి. కొన్ని పుస్తకాల్లో పేరు.. చిరునామా వంటి చిన్న తప్పులు ఎక్కువగా వచ్చాయి.

త్వరలో కొత్తవి ఇస్తాం

'తప్పులు ఉన్నట్లు గుర్తించిన పాసు పుస్తకాల స్థానంలో కొత్తవి వీలైనంత త్వరగా ముద్రించి రైతులకు అందజేస్తాం. సరిగా ఉన్నవాటిని మాత్రమే ప్రస్తుతం పంపిణీ చేస్తున్నామని' జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

జిల్లాలో ఇలా..	రీసర్వే పూర్తయిన గ్రామాలు - 110	జిల్లాకు వచ్చిన పాసు పుస్తకాలు - 75,192	పంపిణీకి అనువుగా ఉన్నవి - 40,715	సంయుక్త ఎల్‌పీఎంలతో వచ్చినవి- 24,269	సమాచారం సరిపోలనివి 4,870	పొలం గతంలో అమ్మేసినవి, మృతి చెందిన వారివి 4,838

నరసాపురం: స్వర్ణాంధ్ర కళాశాలలో భోగి మంట వద్ద విద్యార్థినుల కోలాటం

సంక్రాంతి సందడండోయ్

జిల్లావ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో భోగి మంటలు వేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనల మధ్య విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు. బొమ్మల కొలువు, రంగవల్లులు, గొబ్బెమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

- నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో శ్రీనివాసుని కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని సూర్య కిరణ్ కల్యాణ మండపంపై ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామి, అమ్మవార్ల కొలువుదీరగా.. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీనివాసుని కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ క్రతువును వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

- జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే

SHIRTS . TROUSERS . DENIMS . T-SHIRTS . SHORTS . ACCESSORIES

VISIT OUR EXCLUSIVE STORES NOW!

Akiveedu: 9177103355 | Bhimavaram (JP Road): 9390733907 | Bhimavaram (PP Road): 8332893969
Eluru: 7569530084 | Ganapavaram: 9542645433 | Jangareddygudem: 7013047806
Kaikaluru: 7799932384 | Kalidindi: 9676648111 | Narsapuram: 9493324433 | Palkol: 7981083807
Tadepalligudem: 8367455433 | Tanuku: 9704775477 | Nuzlveedu: 8074652678

For Any Information Mail Us at stores@twills.in/Ph: 9398118797, 9381000310

అమృతమూర్తికి అశ్రుతాంజలి

చెరగని చిరునవ్వుతో..
మమతల మాధుర్యాన్ని పంచుతూ..
మంచికి మారుపేరుగా,
ఆత్మీయులుగా అందరి మనస్సుల్లో నిలిచి..
మా అభివృద్ధికి బంగారు బాట వేసి..
మా హృదయాల్లో చెరగని ముద్ర వేసి..
దైవ సన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: పి గిరీష్ కుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ:
ది. 11-01-2026 ఆదివారం ఉదయం 11 గంటలకు మా స్వగృహం 101, బ్లాక్-ఏ, సిరి గ్రీన్‌జ్యూయల్ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆ. ప్ర. 522501, నందు జరుపబడును, కావున తెలియజేయడమైనది.

శ్రీ పాతూరి శ్రీహరి రావు
12-12-1935 - 30-12-2025



శ్రద్ధాంజలి

ప్రేమ, ఆప్యాయతలను మాకు పంచి
మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్ది
మా భవిష్యత్తు అభివృద్ధికి బంగారు బాటలు వేసిన
శ్రీ కర్రి తిరుపతి
వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారి
మరణం మాకు ఎప్పటికీ తీరనిలోటు.
దివికేగిన వారి పవిత్రాత్మకు
శాంతిని ప్రసాదించమని
భగవంతుని ప్రార్థిస్తూ...

Rtn. కర్రి తిరుపతి వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారు
కంతేరు సొసైటీ Ex. ఛైర్మన్, ఇరగవరం మండలం
మే॥పా॥ శ్రీ చైతన్య రైస్‌మిల్, చెల్లూరు, K.P.R. హేచరీస్, అన్నాయిపేట
శ్రీరామ్ కపిల్ హేచరీస్, కొత్తపేట, శారదా హేచరీస్, రాజుపాలెం
జననం: 24–03–1949 మరణం: 31–12–2025

భార్య: **శ్రీమతి సూర్యావతి**

తల్లిదండ్రులు:
కీ॥శే॥ కర్రి సుబ్బిరెడ్డి (మైనరు గారు)
కీ॥శే॥ కర్రి ప్రభావతి

కుమారులు: కర్రి రమేష్‌రెడ్డి, కర్రి సురేష్‌రెడ్డి (లేటు), M.T.V.రెడ్డి (వాసు) USA
కోడళ్ళు: బుచ్చి సీతాయమ్మ, ఆరతి, శిరీషా
మనుమడు: కర్రి వెంకట రిషిక్‌రెడ్డి
మనుమరాండ్రు: కొవ్వూరి స్వరూప - గంగిరెడ్డి (గంగిరెడ్డి షిప్పింగ్స్, వైజాగ్)
డా॥ సత్తి శ్రావ్య - డా॥ రామకృష్ణారెడ్డి, శ్రీ ఆద్య OBS & Gynae Clinic, జి.మామిడాడ
సహస్ర సాయి (USA)
మునిమనుమరాండ్రు: సాయి హేమాని, సితార, శ్రీ సాయి ఆద్య
తమ్ముడు: కర్రి శ్రీరామారెడ్డి
మరదలు: భారతి Tomboy, తణుకు
తమ్ముని కుమారుడు: కర్రి ప్రవీణ్‌రెడ్డి - రమ్యప్రభావతి
మనుమడు: సాత్విక్‌రెడ్డి
తమ్ముని కుమార్తె: కొవ్వూరి లలిత - సత్యనారాయణరెడ్డి
మనుమడు: పృథ్వీరెడ్డి - లక్ష్మీసమైఖ్య
చెల్లెళ్ళు-బావలు: ద్వారంపూడి సత్యవతి - సత్యనారాయణరెడ్డి, సత్తి సుభాదేవి - నారాయణరెడ్డి, సత్తి జయలక్ష్మి - రవీంద్రరెడ్డి
మేనల్లుళ్ళు-మేనకోడళ్ళు: కర్రి రమాదేవి - శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి వెంకట జ్యోతి - రాజ చెల్లారెడ్డి,
మేడపాటి వెంకట సునీత - సత్యనారాయణరెడ్డి (బాబి), ద్వారంపూడి శంకరరెడ్డి - గౌతమి (USA),
గుడిమెట్ల కవిత - శ్రీధర్‌రెడ్డి (లేటు), చింతా శిరి - శ్రీకాంత్ రెడ్డి (USA), సత్తి మణికంఠ రెడ్డి - అలేఖ్య
బావమరిది: మల్లిడి సత్యనారాయణరెడ్డి - సరస్వతి, తణుకు (కంతేరు)
మేనకోడళ్ళు: డా॥ కర్రి సూర్యప్రభ - డా॥ శ్రీనివాసులరెడ్డి, శ్రీ సూర్య నర్సింగ్ హోమ్, తణుకు
ద్వారంపూడి పద్మావతి - రామచంద్రారెడ్డి
వియ్యంకులు: చింతా కృష్ణారెడ్డి - శారద, పసలపూడి, బాబ్జి (లేటు) - డా॥ లక్ష్మి, చెన్నై, శివారెడ్డి - లక్ష్మి, నూతక్కి

బంధుమిత్రులు మరియు సంస్థల సిబ్బంది, కంతేరు గ్రామ ప్రజలు

శ్రీ చైతన్య రైస్‌మిల్, చెల్లూరు, రాయవరం మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా, K.P.R. హేచరీస్, అన్నాయిపేట, తొండంగి మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా
శ్రీరామ్ కపిల్ హేచరీస్, కొత్తపేట, తొండంగి మండలం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా, శారదా హేచరీస్, రాజుపాలెం, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా

పెద్దకార్యం: ది. 10-01-2026 శనివారం ప॥గో॥జిల్లా ఇరగవరం మండలం, కంతేరు గ్రామంలో మా స్వగృహంనందు జరుపబడును. సెల్: 75695 09226

SPECIAL COMBOS + FREE SHOPPING
FLAT 50%
SPOT SHOPPING VOUCHER
SAREES, LADIES MEN'S & KIDS WEAR (In Special Counters)

చీరలు
- 10 @ ₹999 ఐస్ క్రష్ జార్జెట్, 60 గ్రామ్స్ షిఫాన్ శారీస్
- 5 @ ₹999 వైట్ చిల్లీ జార్జెట్ శారీస్
- 4 @ ₹999 రాధే శ్యామ్ శారీ
- 2 @ ₹899 సాఫ్ట్ బుట, మోడర్న్ సిల్క్ శారీస్
- MRP ₹750 SPL OFFER PRICE ₹499 కోట తలంబాల ప్రింటెడ్ శారీ
- MRP ₹350 SPL OFFER PRICE ₹199 సనలో పట్టు శారీ
- MRP ₹400 SPL OFFER PRICE ₹269 బిర్లా లెనిన్ ప్రింటెడ్ శారీ
- MRP ₹600 SPL OFFER PRICE ₹399 బర్నిర్లి డిజిటల్ ప్రింటెడ్ శారీ
- MRP ₹650 SPL OFFER PRICE ₹429 మైసూర్ సిల్క్ డిజిటల్ శారీ
- MRP ₹700 SPL OFFER PRICE ₹449 సాఫ్ట్ ప్రింటెడ్ శారీ

లేడీస్ వేర్
- 2 @ ₹399 ఫ్యాషన్ టీ-షర్ట్స్
- 3 @ ₹777 ఫ్యాషన్ షర్ట్స్ & స్లీవ్ ఫ్యాషన్
- 2 @ ₹899 పార్టీ ప్యాంట్స్ / డెనిమ్ ట్రౌజర్స్
- 3 @ ₹999 ఫ్యాషన్ కుర్తీస్ & టాప్స్
- 2 @ ₹1899 ఫ్యాన్సీ 3పీస్ సల్వార్ సెట్స్

మెన్స్ & కిడ్స్ వేర్
- 2 @ ₹499 బాయ్స్ ఫ్యాషన్ టీ-షర్ట్స్, గర్ల్స్ టాప్ ఫ్యాషన్ & డెనిమ్ ప్యాంట్స్
- 3 @ ₹999 గర్ల్స్ పార్టీ ఫ్యాషన్ & వెస్ట్రన్ ఫ్రాక్స్, బాయ్స్ ఫ్యాషన్ షర్ట్స్ & కాటన్ ఫ్యాషన్స్
- 4 @ ₹999 మెన్స్ క్యాజువల్ టీ-షర్ట్స్
- 3 @ ₹999 మెన్స్ క్యాజువల్ షర్ట్స్, కాటన్ ట్రౌజర్స్, టీ-షర్ట్స్
- 2 @ ₹1499 మెన్స్ ఫ్యాషన్ షర్ట్స్, ట్రౌజర్స్

*T & C APPLY

SCAN THE QR FOR STORE LOCATIONS

మావుళ్లమ్మ టెంపుల్ స్ట్రీట్, భీమవరం

Follow Us on: /klmfashionmall /klm_fashionmall

(c) eenadu

భోజన తయారీని పరిశీలిస్తున్న రత్నప్రసాద్ తదితరులు

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ హెచ్చరించారు. పెదవేగి మండలం లక్ష్మీపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలన్నారు. ఎక్కడైనా పద్దెనిమిదేళ్లలోపు బాలికలకు పెళ్లిళ్లు చేస్తుంటే న్యాయ సేవాధికార సంస్థ, పోలీసులు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతకుముందు పాఠశాలలోని వంటశాలను తనిఖీ చేశారు. భోజన తయారీని పరిశీలించారు. ఆయన వెంట ప్రధానాచార్యుడు రమేశ్, పీడీ జయరాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు జిల్లాకు రానున్న ర.భ.శాఖ మంత్రి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రహదారులు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి శనివారం భీమవరం రానున్నారు. విజయవాడ నుంచి లోసరి మీదుగా వచ్చి ఉపసభాపతి రఘురామకృష్ణరాజు నివాసంలో మధ్యాహ్నం భోజనం అనంతరం కోపెల్ల వద్ద బొండాడ డ్రెయిన్‌పై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. తర్వాత తణుకు, తాడేపల్లిగూడెంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని సాయంత్రానికి ఏలూరు వెళ్లనున్నారని సమాచారశాఖ వర్గాలు తెలిపాయి.

చెత్త సేకరణను పరిశీలిస్తున్న శ్రీహరి

మండలానికో స్వచ్ఛ రథం: జడ్పీ సీఈవో

తల్లాపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: త్వరలో మండలానికొకటి చొప్పున స్వచ్ఛ రథాలు అందజేయనున్నట్లు జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. అప్పారావుపేట, తల్లాపురంలో పారిశుద్ధ్య నిర్వహణను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. ప్రతి రోజూ చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ.. మూడు దశల్లో జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ రథాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్, పాడైపోయిన వస్తువులు, పుస్తకాలు సేకరించి కంది పప్పు, సబ్బులు తదితర నిత్యావసరాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవో రాజ్‌మనోజ్, సర్పంచులు నరసింహారావు, ఆంజనేయులు తదితరులున్నారు.

విద్యా జ్యోతులు.. స్వర్ణోత్సవ కాంతులు!

వాసవీ పెనుగొండ, మార్టేరు, న్యూస్‌టుడే

గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసి వారి ఉజ్వల భవితకు బాటలు వేసిన వాసవీ పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి (ఎస్‌వీకేపీ) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వర్ణోత్సవ శోభ సంతరించుకొంది. తొలుత నాలుగు కోర్సులతో 240 మంది విద్యార్థులతో ఈ విద్యాసంస్థ ప్రారంభమైంది. ప్రస్తుత డిగ్రీ, పీజీల్లో 22 కోర్సులు నిర్వహిస్తుండగా దాదాపు 1,600 మంది విద్యార్థులు ఉన్నారు.

వేడుకలకు సిద్ధమైన ఎస్‌వీకేపీ కళాశాల

ఇంటర్మీడియట్‌లో మరో 1000 మంది విద్యార్థులు విద్యనభిస్తున్నారు. ఈ విద్యాలయంలో ఇప్పటి వరకు సుమారు 50వేలకు పైగా విద్యార్థులు వివిధ కోర్సులు పూర్తి చేశారు.

తొలిసారిగా కంప్యూటర్ విద్య

1974లో అప్పటి విద్యాశాఖ మంత్రి ఎం. వెంకట కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంకా సత్యనారాయణ సహకారంతో వర్తక ప్రముఖుడు, చలనచిత్ర నిర్మాత కోట్ల వెంకట్రామయ్య అధ్యక్షుడిగా, ఎనిమిది మంది సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో ఈ కళాశాల ఏర్పాటైంది. నాటి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రాజా సాగిసూర్యనారాయణరాజు ప్రారంభించిన ఈ కళాశాల 30 గ్రామాల విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసింది. తర్వాత డాక్టర్ కేవీస్ రాజు నేతృత్వంలో కళాశాల కొత్త కోర్సులతో విస్తరించి ఎస్‌వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలగా రూపాంతరం చెందింది. ● ఈ ప్రాంతంలో తొలిసారిగా 1987లో డిగ్రీ స్థాయిలో కంప్యూటర్ విద్యా కోర్సులు, 1992లో ఎంసీఏ కోర్సును ప్రారంభించారు. ఇక్కడ చదివిన వారిలో కొందరు అమెరికా, ఇంగ్లాండు, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. ● 1976లో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్), 1978లో క్రీడా విభాగం ఏర్పాటైంది. 2006లో ప్రాంభించిన నైపుణ్య శిక్షణ, ప్రాంగణ ఎంపికల విభాగం ద్వారా ఏటా 350 మందికి శిక్షణ ఇస్తున్నారు.

ఏర్పాట్లు పూర్తి

శనివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించేందుకు సర్ణోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించే ప్రారంభోత్స సభలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. అనంతరం గురుపూజోత్సవం జరగనుంది. 11న 'ఉన్నత విద్యారంగం- ఎదుర్కొంటున్న సవాళ్లు-పరిష్కారాలు' అంశంపై సదస్సు నిర్వహించనున్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీనివాసన్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రసన్నశ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు మధ్యాహ్నం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. 12న ముగింపు సభలో శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, మంత్రి కందుల దుర్గేశ్ తదితర ప్రముఖులు పాల్గొంటారని విద్యాసంస్థల అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు తెలిపారు.

అలంకరణలో అమ్మవారు

గంగానమ్మ కలశపూజ

ఏలూరు తూర్పువీధిలోని గంగానమ్మ జాతర శాస్త్రోక్తంగా కొనసాగుతోంది. శుక్రవారం అమ్మవారిని మేడ ప్రాంగణంలో కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ, భాజా భజంత్రీల మధ్య మహిళలు వేదోక్తంగా కలశ పూజ చేశారు. అనంతరం నగర వీధుల్లో కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. **- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం**

పూజలు చేస్తున్న మహిళలు

ఆలయాభివృద్ధికి ధర్మకర్తల మండలి కృషి అవసరం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆలయాభివృద్ధికి నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. ఛైర్మన్‌గా బొండాడ నాగభూషణం, సభ్యులుగా రామాయణం శ్రీనివాసరావు, పుదిసి మణికంఠమీనాక్షి, అతికెల ఆంజనేయప్రసాద్, గుసిడి జానకినాగశిరీష, కారెంపూడి ఆదిలక్ష్మి, అరసవల్లి బాలసుబ్రహ్మణ్యం, మిర్తిపాటి గున్నేశ్వరరావు, మల్లువలస లక్ష్మీనిర్మల, గొంతెన రమణ, యండ సత్యవతి, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, పాపోలు ఏడుకొండలతో ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం. నగేష్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆలయ కళా మండపంలో నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 13 నుంచి ప్రారంభం కానున్న మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాలకు వచ్చే భక్తులందరికీ అమ్మవారి దర్శనం కల్పించేందుకు సభ్యులందరూ కృషి చేయాలన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, పలువురు కూటమి నాయకులు మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే, కూటమి నాయకులతో ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి ఆశీస్సులు అందించిన ఎక్స్‌అఫిషియో సభ్యుడు, ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ ప్రమాణస్వీకార కార్యక్రమంలో కన్పించకపోవడం చర్చనీయాంశమైంది.


ధర్మకర్తల మండలి సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

తపాలాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న తపాలా, బీఎస్‌ఎన్‌ఎల్ పింఛనుదార్లు

పింఛన్లు పెంచాలని డిమాండ్

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఈ ఏడాది 2026 నుంచి అమలు కానున్న 8వ వేతన సంఘంలో పింఛన్లు పెంపు చేయాలని కోరుతూ బీఎస్‌ఎన్‌ఎల్, తపాలాశాఖ పింఛనుదార్ల సంఘాల సభ్యులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. తపాలాశాఖ కార్యాలయం ఎదుట ఉమ్మడి జిల్లా కేంద్ర పింఛనుదార్ల సంఘాల పిలుపు మేరకు రెండుశాఖల ప్రతినిధులు సంయుక్తంగా ధర్నా నిర్వహించి పలు డిమాండ్లపై నినాదాలు చేశారు. పలువురు మాట్లాడుతూ తాము ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యల్లో పింఛన్లకు సంబంధించిన నిబంధనలు, మార్పులు సవరించాలన్నారు. తపాలాశాఖ ప్రతినిధులు కేవీవీఎస్ మూర్తి, మలపాక వెంకటేశ్వర్లు, లంక సత్యనారాయణ, బీఎస్‌ఎన్‌ఎల్ ప్రతినిధులు కేవీ సత్యప్రకాష్, సీహెచ్.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు భీమవరంలో అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ఎన్‌ఆర్‌ఐ ప్రాపర్టీ ఎక్స్‌పో

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ భీమవరంలో ఎన్‌ఆర్‌ఐ ప్రాపర్టీ ఎక్స్‌పోను శనివారం నిర్వహిస్తుంది. భీమవరం ఆనంద ఇన్ హోటల్‌లో ఉదయం 9.30 నుంచి రాత్రి 7 గంటల వరకు ఎక్స్‌పో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో గత మూడురోజులుగా జైత్ర-2026 పేరిట జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. విజేతలకు శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు బహుమతులు అందజేశారు. విజేతల వివరాలు విభాగాల వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఇలా ఉన్నాయి - **వాలీబాల్ పురుషులు :** చీరాల సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్, నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్, **వాలీబాల్ మహిళలు :** చీరాల సెయింట్ ఆన్స్, భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, **కబడ్డీ పురుషులు :** గుంటూరు లారా యూనివర్శిటీ, అమరావతి ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ, **కబడ్డీ మహిళలు :** గుంటూరు సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, ఏలూరు రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలు, **బ్యాడ్మింటన్ మహిళలు :** భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్, తాడేపల్లిగూడెం వాసవి ఇంజినీరింగ్, **బ్యాడ్మింటన్ పురుషులు :** నరసాపురం స్వర్ణాంధ్ర, భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ వరుసగా ప్రథమ స్థానాల్లో నిలిచాయి. పికిల్‌బాల్ పురుషుల విభాగంలో భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ వరుసగా రెండు స్థానాలు దక్కించుకోగా... మహిళా విభాగంలో భీమవరం విష్ణు ఇంజినీరింగ్ ప్రథమ, ఎస్‌ఆర్‌కేఆర్ ద్వితీయస్థానంలో నిలిచాయి. కళాశాల కరస్పాండెంట్ ఎస్‌ఆర్‌కె నిశాంతవర్మ, డైరెక్టర్ ఎం.జగపతిరాజు, తాత్కాలిక ప్రిన్సిపల్ బీహెచ్ రామకృష్ణంరాజు, వ్యాయామ అధ్యాపకులు పి.సత్యనారాయణరాజు, సీహెచ్ హరిమోహన్, జి.సారికఅవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో విజేతగా నిలిచిన సెయింట్ ఆన్స్(చీరాల) జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న రఘురామకృష్ణరాజు

సరదాగా.. కాసేపు..

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి నుంచి గ్రీన్‌ఫీల్డు జాతీయ రహదారి మీదుగా శుక్రవారం ఉదయం జంగారెడ్డిగూడెం వెళ్లే సమయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సరదాగా రీల్ చేసి సోషల్ మీడియాలో హల్‌చల్ చేశారు. చింతలపూడి మండలం రేచర్ల సమీపంలో జాతీయ రహదారిని పరిశీలించి తన బృందంతో కలిసి కాసేపు స్టెప్పులేశారు. ఇన్‌స్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో వైరల్ అవుతోంది. త్వరలో ప్రారంభంకానున్న గ్రీన్‌ఫీల్డు హైవే పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉండటంతో ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తూ నృత్యం చేయాలనిపించినట్లు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు.

అధ్యయనంతోనే బంగారుబాట

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్‌లో బేసిక్స్ అధ్యయనం చేస్తే భవిష్యత్తు బంగారుబాటలా ఉంటుందని పూర్వ విద్యార్థులు సూచించారు. 1996-2000లో ఎస్‌ఆర్‌కేఆర్‌లో కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు సిల్వర్ జూబ్లీ రీ యూనియన్ పేరిట కళాశాలలో శుక్రవారం సమావేశమయ్యారు. దేశ విదేశాల్లో వివిధ ఉన్నత హోదాల్లో స్థిరపడటానికి అధ్యాపకులు చెప్పిన విషయాలను పాటించడమే కారణమన్నారు. ఇస్రో శాస్త్రవేత్త సమత, అమెరికాలో స్థిరపడిన పెన్మెత్స సతీశ్, నూతక్కి విజయ తదితరులు పాల్గొని గురువులను సన్మానించారు. కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి సాగి రామకృష్ణ నిశాంతవర్మ, డైరెక్టర్ ఎం.జగపతిరాజు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బీహెచ్ రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ రాక రేపు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి ఆదివారం ఏలూరు రానున్నారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహానికి ఉదయం 9.30 గంటలకు చేరుకుంటారు. గిరిజన భవన్‌లో ఉదయం 10 గంటలకు కమిషన్ సభ్యులతో కలిసి ఎస్టీ ఉద్యోగులు, సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరిస్తారు. ఏలూరు నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు బయల్దేరి రంపచోడవరం వెళ్తారు.

బెట్టింగ్ కేసులో ఇద్దరు అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: నగరంలో సంచలనం సృష్టించిన క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైం పోలీసులు ఎండాడలోని ఓ ఇంటిపై దాడులు చేశారు. అక్కడ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం పైడిపర్రు గ్రామానికి చెందిన మాకిరెడ్డి రాంబాబు(40), అదే మండలంలో సంజయ్ గాంధీనగర్‌కు చెందిన సత్య హేమ సుబ్రహ్మణ్యమూర్తి(33)లను అదుపులోకి తీసుకున్నారు. చరవాణులు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. బెట్టింగ్ కేసులో ఇటీవల పలువుర్ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

ఇద్దరు.. 50 కొట్టేశారు!

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసలై అక్రమంగా నగదు సంపాదించేందుకు ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని జోసెఫ్ నగర్‌లో గతేడాది డిసెంబరు 1న ఇంటి గ్రిల్ తాళాలు పగులగొట్టి లోపలున్న ద్విచక్ర వాహనం, ఫోన్ దొంగిలించారు. బాధితుడు కొరగంటి ప్రభాకర్ జనవరి 4న ఏలూరు మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై పి.రాంబాబు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

కూపీ లాగితే..

విచారణలో భాగంగా ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంటకు చెందిన మహ్మద్ షాకీర్ మెకానిక్‌గా పని చేస్తుంటాడు. ఓ ప్రైవేటు సంస్థలో సేల్స్‌మేన్‌గా పని చేస్తున్న ఏలూరు సుంకరవారితోటకు చెందిన మిత్రుడు గోపిశెట్టి సురేశ్‌తో కలిసి ఏడాదిగా ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్నట్లు తేల్చారు. షాకీర్ తన వద్దనున్న మారు తాళంతో వాహనాలు దొంగలిస్తుండగా.. సురేశ్ ఎవరైనా వస్తున్నారా అని చూసేవాడు. వారిపై నిఘా పెట్టిన పోలీసులు.. ఇద్దరు ఒకే ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. వీరు జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో రూ.25 లక్షలు విలువైన 50 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు నిర్ధారించారు. వీటిని వివిధ ప్రాంతాల్లోని 14 మందికి విక్రయిస్తున్నట్లు గుర్తించి.. మొత్తం 16 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఏఎస్పీ సూర్యచంద్రరావు, శిక్షణ ఎస్పీ జయశర్మ, డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ వి.కోటేశ్వరరావు, ఎస్సై పి.రాంబాబు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

కిడ్నాప్ కలకలం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని ఎముకల ఆసుపత్రి వైద్యుడి తండ్రిని కిడ్నాప్ యత్నం చేయడం ఈ ప్రాంతంలో కలకలం రేపింది. శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో వైద్యుడి తండ్రి ఆకివీడులోని యోగా కేంద్రంలో యోగసాధన చేసి తాను సాగు చేస్తున్న చేపల చెరువు వద్దకు వెళ్తున్నారు. ఆలపాడు వద్ద కొంతమంది కారు ఆపి పోలీసులమని చెప్పి కిడ్నాప్ చేసే ప్రయత్నం చేయగా ఆయన వారి నుంచి తప్పించుకొని వెళ్లిపోయినట్లు తెలిసింది. అయితే అడ్డగించిన యువకులు భీమవరంలోని ఒక ప్రైవేటు కళాశాల విద్యార్థులని సమాచారం. కైకలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన జరిగినట్లు తెలిసింది.

హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం వద్దు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను పరిరక్షించాలని.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ అతిథి గృహంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు, వివిధ సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రభుత్వ చట్టాలు, నోటిఫికేషన్లు తదితరాలపై ఎస్సీ కమిషన్‌కు పర్యవేక్షించే అధికారం ఉందన్నారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఎస్సీ కమిషన్ సరిగా పని చేయలేదని. ఎస్సీలు, ప్రజా సంఘాల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏర్పడిన కమిషన్ పకడ్బందీగా పని చేస్తోందన్నారు. జిల్లాలో 34 ఎస్సీ అట్రాసిటీ, 22 భూ సమస్యలు, 21 సాధారణ కేసులు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. జిల్లాలో కొందరు అధికారులకు ఫోను చేసినపుడు సమావేశంలో ఉన్నామని, తర్వాత మాట్లాడతామని చెబుతున్నారన్నారు. సమావేశం పూర్తయ్యాక సైతం తిరిగి ఫోను చేయడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. పోలవరం తహసీల్దారుకు రెండు కేసులను ఎస్సీ కమిషన్ పంపగా.. నేటికీ పరిష్కారం చూపలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సీ కమిషన్ కార్యదర్శి చినరాముడు, కార్పొరేషన్ సంచాలకుడు ఆంజనేయులు, ఈడీ ముక్కంటి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడీ విశ్వమోహన్‌రెడ్డి, తహసీల్దారు గాయత్రి ఉన్నారు

మాట్లాడుతున్న జవహర్

12న అప్రెంటీస్‌షిప్ మేళా

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 12న అప్రెంటీస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యుడు డి.భూషణం తెలిపారు. ప్రముఖ ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ప్రతిభావంతుల్ని ఉద్యోగాలకు ఎంపిక చేస్తారన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, వృత్తివిద్య కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 08812-230269 నంబరును సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. అధికారుల కథనం మేరకు.. చింతలపూడికి చెందిన కంచర్ల సునీత, శ్రీకాకొల్లు సువర్ణరాజు మధ్య వివాహేతర సంబంధం ఉండేది. ఆమె ఇతరులతో ఫోన్‌లో మాట్లాడుతుండటంతో సువర్ణరాజుకు అసూయ కలిగింది. దాంతో సునీతను హత్య చేయాలని పన్నాగం పన్నాడు. 2023 జనవరి 20న చింతలపూడి మండలం బాలవారిగూడెం సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ దాడి చేసి, చీరతో ఉరేసి హత్య చేశాడు. సాక్ష్యాధారాలను మాయం చేసేందుకు శవాన్ని కొండ దిగువన రాళ్లపై పడేశాడు. అప్పట్లో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేశారు. ఏలూరు రెండో అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని శుక్రవారం తుది విచారణ చేపట్టారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో.. జీవిత ఖైదుతో పాటు రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. సెక్షన్ 201 ఐపీసీ ప్రకారం అయిదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా విధించారు. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చడంలో కీలకపాత్ర పోషించిన కోర్టు మానిటరింగ్ సెల్, కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అభినందించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా : డి.నెం. 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 (సదరు చట్టం) యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్)**, గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్)గా పిలువబడేది. యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. **బ్రాంచ్ ఆఫీస్ : తాడేపల్లిగూడెం (ఇప్పుడి నుండి కంపెనీ / లెండర్ గా పిలువబడును)**

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని ఈ క్రింది తేదీన స్వాధీన పరచుకున్నారు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి	స్వాధీనత తేది
1) ఈతకోట చంద్రశేఖర్, తండ్రి: సత్యనారాయణ, డి.నెం.13-10-34, వార్డు నెం.22, కొబ్బరితోట, తాడేపల్లిగూడెం బజార్, పశ్చిమగోదావరి జిల్లా-534102, 2) ఈతకోట నాగులసి, భర్త: చంద్రశేఖర్, డి.నెం.13-10-34, వార్డు నెం.22, కొబ్బరితోట, తాడేపల్లిగూడెం బజార్, పశ్చిమగోదావరి జిల్లా-534102, 3) సఖినిశెట్టి ప్రవీణ్ కుమార్, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.12-4-10/3, ఇవిఎం స్కూల్ రోడ్డు,చ తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా-534102	ఋణ ఖాతా నెం. TDPLMTF1708300005 యొక్క రిఫరెన్సు క్రింద రూ.37,40,634/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల నలభై వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించవలసి యున్నది డిమాండ్ నోటీసు తేది : 24-10-2025	09 జనవరి, 2026

ఈతకోట చంద్రశేఖర్ గారికి చెందిన షెడ్యూల్ ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డిస్ట్రిక్ట్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, పాత 3వ వార్డు, ప్రసుత ఎలక్షన్ వార్డు నెం.28, 12వ బ్లాకు, పాత అసెస్‌మెంట్ నెం.675 & 676, డి.నెం.12-9-9/1 నుండి 8 టైల్ ఇల్లు పడమర వైపు పోర్షన్ డి.నెం.1-9-9/4, 8, అసెస్‌మెంట్ నెం.1080013271తో గల 101 1/2 చ॥గ॥లు లేదా 84.86 చ॥మీ॥ల స్థలం మరియు **హద్దులు: తూర్పు :** ఇంటి ఆస్తి ఇ రామాంజనేయులు గారికి అమ్మబడింది:57.5 అ॥లు, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు : 13.5 అ॥లు, **పడమర :** ఇ సత్యనారాయణ గారి ప్రహరీ గోడ : 57.5 అ॥లు, **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు : 18.25 అ॥లు.

సాధారణ ప్రజానీకమంతటికి కూడా ఈ నోటీసు ద్వారా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి చట్టపరమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగా బదిలీ చేయరాదు లావాదేవి జరుపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : ఏలూరు, తేది : 09-01-2026 — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా : డి.నెం. 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 (సదరు చట్టం) యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్)**, గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్)గా పిలువబడేది. యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. **బ్రాంచ్ ఆఫీస్ : గణపవరం (ఇప్పుడి నుండి కంపెనీ / లెండర్ గా పిలువబడును)**

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని ఈ క్రింది తేదీన స్వాధీన పరచుకున్నారు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి	స్వాధీనత తేది
1) మల్లుల నరసింహా స్వామి, తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం.10-56, అరుంధతి పేట, తణుకు మండలం, వెంకటాపురం, పశ్చిమగోదావరి జిల్లా-534215, 2) మల్లుల భార్గవి, భర్త: మల్లుల నరసింహా స్వామి, డి.నెం.10-56, అరుంధతి పేట, తణుకు మండలం, వెంకటాపురం, పశ్చిమగోదావరి జిల్లా-534215, 3) గిరెడ్డి సురేష్, తండ్రి: తాతారావు, డి.నెం.4-42-13, యల్లారమ్మ గుడి వీధి, మండపాక, తణుకు మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534215.	ఋణ ఖాతా నెం. GANA1TF2204300002 యొక్క రిఫరెన్సు క్రింద రూ.34,37,337/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) చెల్లించవలసి యున్నది డిమాండ్ నోటీసు తేది : 24-09-2025	09 జనవరి, 2026

మల్లుల భార్గవి గారికి చెందిన షెడ్యూల్ ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఏరియా, తణుకు సబ్-డిస్ట్రిక్ట్, తణుకు మండలం, మండపాక గ్రామ పంచాయితీ నుండి విడిపోయిన వెంకటరాయపురం టౌన్‌షిప్ ఆర్ఎస్ నెం.533/2లోని 145.2 చ॥గ॥లు స్థలం అందు డి.నెం.10-56, అసెస్‌మెంట్ నెం.1081022072, ప్లింత్ ఏరియాతో 220 చ॥అ॥లతో గల ఆర్‌సిసి భవనం మరియు **హద్దులు: తూర్పు :** మర్లపూడి వెంకటరావు గారి ఇల్లు - 36.0 అ॥లు, **దక్షిణం :** ఇమంది రవి గారి ఇల్లు - 36.04 అ॥లు, **పడమర :** ఇమంది రూపారాణి గారి ఇల్లు-36.00 అ॥లు, **ఉత్తరం :** రోడ్డు - 36.04 అ॥లు.

సాధారణ ప్రజానీకమంతటికి కూడా ఈ నోటీసు ద్వారా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి చట్టపరమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగా బదిలీ చేయరాదు లావాదేవి జరుపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : ఏలూరు, తేది : 09-01-2026 — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల॥ & కమర్షియల్ 37ల॥, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

LAND FOR SALE

కొవ్వూరు (ప.గో.జిల్లా), లాయర్స్ కాలనీ నందు 295 గజాల స్థలం (45x59) సౌత్ వెస్ట్ కార్నర్, ఫుల్ LRS తో అమ్మబడును. సంప్రదించండి: 8897184499

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

PLOT FOR SALE

అమరావతి కొనేయండి. ఒక ప్లాట్ ఫ్రీగా కొట్టేయండి, మరొక ప్లాట్ కిక్కిచ్చే లక్‌ను చెక్ చేసుకొండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫర్ స్పాట్‌పేమెంట్స్, బ్యాంక్‌లోన్ 9248322545

భీమవరం, PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.

JOBS

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్టనర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

వంటమనిషి పు/స్త్రీలు నాన్ వెజ్ & వెజ్ వంట చేయుటకు భీమవరం/రాజమండ్రి వారికి ప్రాధాన్యత. టైం: 9am-7pm, బంజారాహిల్స్, Hyd ఇంట్లో, 8125609569.

నలజర్ల దగ్గరలో ప్రముఖ కాలేజికి సెక్యూరిటీ గార్డ్స్ డ్యూటీ 8h, 10k. అ: SSC. Age: 20Y - 50Y. ✆: 85209 77729, 85209 77759.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

(c) eenadu

ఒకే వేదిక.. రుణం సులువిక!

వ్యవసాయ, విద్య, గృహ రుణాలైనా.. వ్యాపారానికి సంబంధించినవైనా సరే.. బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. రోజూ తిరగాల్సిన పని అంతకంటే లేదు. www.jansamarth.in వెబ్‌సైట్‌లో నమోదైతే చాలు.. నేరుగా బ్యాంకులు, ఆర్థికసంస్థలతో కనెక్ట్ అవుతారు. కాగితాల పని కూడా తగ్గుతుంది. రుణ మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతుంది.

అంతేకాదు దరఖాస్తు సమయంలోనే కేంద్రం ఏ జిల్లాలో ఏ పథకాలు అమలు చేస్తోంది? రాయితీలేంటో కనిపిస్తాయి. మొత్తం యూనిట్ వ్యయమెంత? అనేవీ తెలుస్తాయి.

వాటికి అనుగుణంగానే రుణమంజూరు ఉంటుంది. దీనికోసమే కేంద్రం జనసమర్థ్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం ఇందులో 8 విభాగాలకు సంబంధించి 15 రకాల పథకాల్ని పొందుపరిచారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పోర్టల్‌తో అనుసంధానం అవుతున్నాయి.

అంతా డిజిటల్ రూపంలోనే...

కేంద్రం అమలు చేసే క్రెడిట్ లింక్డ్ పథకాలన్నిటినీ ఒకే వేదికపైకి తెచ్చింది. అదే జనసమర్థ్.. దీనిద్వారా రుణాలు పొందడం సులువవుతుంది.

- ఈ పోర్టల్ ద్వారా తాము అర్హులో కాదో తనిఖీ చేసుకోవచ్చు. అక్కడే ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేయొచ్చు.
- బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు.. వాటి వెబ్‌సైట్లు వెదుక్కోవాల్సిన పనిలేదు.
- వివిధ రుణాలకు ఇక్కడి నుంచే దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత పత్రాలు ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేయాలి.
- ఇతర వేదికలపై దరఖాస్తులిస్తే.. వాటి పరిష్కారానికి ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేం. ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేస్తే సంబంధిత ఆర్థిక సంస్థలు కూడా దరఖాస్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది.
- దరఖాస్తు సమయంలోనే పాన్, జీఎస్‌టీ, ఉద్యమ్, సిబిల్ తదితర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో తనిఖీ చేస్తుంది. తద్వారా అన్నీ సక్రమంగా ఉంటే రుణ ఆమోదం కూడా వేగవంతంగా జరుగుతుంది.
- బ్యాంకు బ్రాంచిలకు పదేపదే వెళ్లాల్సిన పని ఉండదు. జవాబుదారీతనం మెరుగవుతుంది.
- మీ దరఖాస్తుపై రియల్‌టైమ్ అప్‌డేట్స్ ఇస్తారు. దరఖాస్తు ఎక్కడ ఉందో ట్రాకింగ్ విధానం కూడా ఉంటుంది. మీకు నచ్చిన బ్యాంకును ఎంచుకోవచ్చు.

ఎలాంటి రుణాలిస్తారు?

విద్యారుణాలు

- కేంద్ర ప్రభుత్వ వడ్డీ రాయితీ (సీఎస్ఐఎస్).
- పఢో పరదేశ్ పథకం.
- ఓబీసీ, ఈబీసీ విద్యార్థులకు డాక్టర్ అంబేడ్కర్ సీఎస్ఐఎస్.

వ్యవసాయం, వ్యవసాయ మౌలిక సౌకర్యాల నిధి రుణాలు

- వ్యవసాయ మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధి (ఏఐఎఫ్).
- అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ కేంద్రాలు (ఏసీఏబీసీ).
- కిసాన్ క్రెడిట్ కార్డులు
- కిసాన్ క్రెడిట్ కార్డు(మత్స్య).

ఈ కిసాన్ ఉపాజ్ నిధి

వ్యవసాయ ఉత్పత్తుల్ని డబ్ల్యూడీఆర్ఏ (వేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ) పరిధిలోని గోదాముల్లో నిల్వ చేసి.. సంబంధిత రశీదులపై రుణాలు తీసుకోవచ్చు.

గృహ రుణాలు

పట్టణప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస యోజన(పీఎంఏవై-యు 2.0)

రూఫ్‌టాప్ సోలార్

పీఎం సూర్యఘర్ పథకం కింద ఇందులో నమోదు చేసుకోవచ్చు.

ఎగుమతిదారులకు క్రెడిట్ గ్యారంటీ స్కీమ్

చిన్న, సూక్ష్మస్థాయి పరిశ్రమలు సహా అర్హులైన ఎగుమతిదారులకు అదనపు రుణం లభిస్తుంది. రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేయొచ్చు.

ఇతర వ్యాపార కార్యకలాపాల రుణాలు

- ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ)
- నేతన్నలకు ముద్ర పథకం (డబ్ల్యుఎంఎస్)
- ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై)
- ప్రధానమంత్రి వీధివ్యాపారుల ఆత్మనిర్భర్ పథకం (పీఎం స్వనిధి)
- నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (నమస్తే)
- స్టార్టప్ రుణాలు.

జనసమర్థ్.. భాగస్వాములెవరు?

ఈ వేదిక ద్వారా మొత్తం 250 ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులతోపాటు వివిధ ఆర్థిక, ఆర్థికేతర సంస్థల నుంచి రుణాలు పొందే వీలుంటుంది.

ప్రభుత్వరంగ బ్యాంకులు	12
ప్రైవేటు రంగ బ్యాంకులు	19
నాన్‌బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు	7
గ్రామీణ బ్యాంకులు	43
స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు	5
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు	164

అర్హత పరిశీలించుకోవాలి

- పోర్టల్‌లో మొబైల్/ఈమెయిల్ ద్వారా లాగిన్ అయి.. ఓటీపీ ధ్రువీకరణ ద్వారా ప్రొఫైల్ సృష్టించుకోవాలి.
- తొలుత అర్హత పరిశీలించుకోవాలి. తర్వాతే దరఖాస్తు చేయాలి.

అవసరమయ్యే పత్రాలు: ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా/స్టేట్‌మెంట్, ఆదాయ ధ్రువీకరణ, గుర్తింపు, విద్య, వ్యాపార సంబంధ పత్రాలు

- ఈనాడు, అమరావతి

జోడెద్ల బండి.. భలే ఉందండి!

బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వ్యక్తి.. నేడు కుటీర పరిశ్రమకు యజమాని అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం పాలూరుకు చెందిన శంకర్ విద్యాభ్యాసం తర్వాత పొట్టకూటి కోసం విదేశాలకు వెళ్లారు. కొన్నాళ్లు అక్కడ కష్టపడ్డాక తనకొచ్చిన కళనే నమ్ముకోవాలని భావించి సొంతూరుకు వచ్చేశారు. చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉన్న బొమ్మల తయారీపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం ట్రెండ్‌గా మారిన చెక్క ఎద్దుల బండి బొమ్మల తయారీని ఎంచుకున్నారు. ఫైబర్, కలప వాడి ఒక అడుగు పరిమాణం నుంచి ఏడడుగుల ఎత్తు వరకు వీటిని రూపొందిస్తున్నారు. ఈ బొమ్మలు అందంగా, ఆకర్షణీయంగా ఉండటంతో ఇళ్లు, ఫాంహౌస్‌లలో అలంకరణ వస్తువుగా పెట్టుకోవడానికి చాలా మంది కొనుగోలు చేస్తున్నారు. సోదరుడు కృష్ణ సహకారంతో ఆన్‌లైన్లోనూ ఆర్డర్లు తీసుకొని విదేశాలకు పంపిస్తున్నారు. కొనుగోళ్లు పెరగడంతో మరికొందరికి వీటి తయారీపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తుండటం విశేషం.

– ఈనాడు, అత్తిలి

భవిష్యత్తు ఆవాసం

ప్రస్తుత సాంకేతిక యుగంలో యువతరం అభిరుచులకు తగినట్లు కంపెనీలు తమ ఉత్పత్తులను ఆవిష్కరిస్తేనే వారిని ఆకట్టుకోగలవు. సరిగ్గా ఈ ధోరణిని అందిపుచ్చుకున్న విజయవాడకు చెందిన ఎకోపాలిస్టోన్ సంస్థ 'స్టారీ స్కై రూమ్స్' పేరుతో ఆధునిక ఇళ్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. నగరంలో జరుగుతున్న క్రెడాయ్ ప్రాపర్టీ షోలో వీటిని ప్రదర్శనకు ఉంచింది. ఇంటి మేడల మీద, విల్లాల్లో, ఖాళీ స్థలాల్లో ఇలా ఎక్కడైనా ఈ ఇంటిని ఒక్క రోజులోనే ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ రూమ్‌లను పూర్తిగా స్వచ్ఛమైన పాలీకార్బొనేట్ షీట్లతో రూపొందించడంతోపాటు యూవీ కోటింగ్ చేయడంతో ఎండ, వాన నుంచి రక్షణ అధికంగా ఉంటుంది. దీనికి అల్యూమినియం ఫ్రేమ్, తలుపు వాడారు. లోపల మంచం, సోఫా, ఫ్యాన్ ఏర్పాటు చేశారు. రెండు రకాలున్న ఇళ్లను ప్రదర్శనలో ఉంచారు. వాటిలో ఒకదానికి అటాచ్డ్ బాత్‌రూం ఉండటం విశేషం. ఇగ్లూ శైలిలో ఉన్న స్టారీ స్కై రూంలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

– ఈనాడు, అమరావతి

నా వయసు ఎప్పటికీ 197 ఏళ్లే..

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్టలోని గాంధారి ప్రకృతి వనంలో ప్రదర్శనకు ఉంచిన ఈ టేకు చెట్టు వయసు 197 ఏళ్లు. హాజీపూర్ మండలం ర్యాలి గ్రామ పంచాయతీ అటవీ ప్రాంతంలో రెండు శతాబ్దాల కిందట పెద్ద టేకు వనం ఉండేది. అలాంటి అడవిలో పెరిగిన చెట్టును 1993లో నరికివేశారు. 5.08 మీటర్ల చుట్టుకొలత ఉన్న వృక్షం వయసు అప్పటికి 197 ఏళ్లు అని గుర్తించిన అటవీ అధికారులు మొదలును కొన్నేళ్లు మంచిర్యాలలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో ప్రదర్శనగా పెట్టారు. రెండేళ్ల కిందట గాంధారి ప్రకృతి వనానికి తీసుకొచ్చారు. –న్యూస్‌టుడే, మంచిర్యాల పట్టణం

పురాణాల చిత్రరూపం

గుంటూరులో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సరస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిజన్స్ సొసైటీ) మేళాలో ఒడిశా రాష్ట్రానికి చెందిన వారసత్వ పట్టచిత్రకళ ఎంతగానో ఆకట్టుకుంటోంది. పురాణాలు, కావ్యాల్లో పేర్కొన్న పలు ఘట్టాలను తాళపత్రాలపై చిత్రాల రూపంలో వివరించే ఈ కళ వన్నె తగ్గలేదు. పూరి జిల్లా రఘురాజ్‌పూర్ గ్రామంలో వందల కుటుంబాలు ఇప్పటికీ వీటిని అద్భుతంగా రూపొందిస్తున్నారు. తొలుత శుద్ధమైన తాటాకులు సేకరించి వేపాకు, పసుపు నీళ్లలో ఉడకబెడతారు. తర్వాత మూడు నెలల పాటు నీడలో ఆరబెట్టి నాణ్యమైన తాళపత్రాలను తయారు చేసుకుంటారు. సిద్ధం చేసుకున్న తాటాకులపై ఘంటంతో రామాయణ, మహాభారతం, జగన్నాథ క్షేత్రమహత్యం, గణేశ్ చరిత్ర, శ్రీకృష్ణ లీలల్లో పేర్కొన్న ఘట్టాలను అత్యంత నైపుణ్యంగా చెక్కుతారు. ఒక్కో చిత్ర సమూహాన్ని పూర్తిచేయడానికి 10 రోజుల నుంచి ఏడాదిన్నర వరకు పడుతుందని చిత్రకారులు ఆలోక్ రంజన్ సాహో తెలిపారు. ఈ తాళపత్రాలు ఒక్కోటి రూ.1,500 నుంచి రూ.3.5 లక్షల వరకు పలుకుతాయన్నారు.

– ఈనాడు, అమరావతి

దిల్లీలో గద్దలకు చికెన్

గణతంత్ర దిన వేడుకల నాడు దేశ రాజధాని నగరంలో నిర్వహించే విమానాల విహంగ విన్యాసాలకు ఆటంకం లేకుండా చూసేందుకు దిల్లీ అటవీశాఖ సిద్ధమవుతోంది. ఈ సారి 1,275 కిలోల బోన్‌లెస్ చికెన్ ముక్కలతో గద్దలకు ఎర వేసి, ఎయిర్ షో వేళ అవి ఆకాశంలో ఎగరకుండా చూడాలని అధికారులు భావిస్తున్నారు. "గతంలో ఇందుకోసం గేదె మాంసాన్ని ఉపయోగించేవాళ్లం. మొదటిసారిగా ఈ ఏడాది చికెన్ వాడాలని నిర్ణయించాం. జనవరి 15 నుంచి 26 దాకా నగరంలోని 20 చోట్ల ఈ ఏర్పాట్లు చేస్తాం. ఇలా చేయడం వల్ల ఎయిర్ షోలో కిందిస్థాయిలో ఎగిరే విమానాలకు పక్షులు అడ్డురాకుండా ఉంటాయి" అని అధికారులు వివరించారు. –దిల్లీ

అలంకార చేపలు.. ఆదాయానికి బాటలు!

డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పెదమడికి చెందిన అన్నదమ్ములు వీరేంద్ర సాయివర్మ, సురేంద్రవర్మలు స్థానికంగా ఆర్నమెంటల్ ఫిష్ కల్చర్ (అలంకార చేపల పెంపకం)లో రాణిస్తున్నారు. చేపల సంతానోత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు అన్నీ వారే చూసుకుంటూ నెలకు రూ.3 లక్షల వరకు ఆర్జిస్తున్నారు. 'ఆక్వా కల్చర్‌తో పోల్చితే అలంకార చేపల పెంపకం లాభదాయకం. దాణా పెద్దగా తినవు. విద్యుత్తు ఖర్చులూ తక్కువే. రెండు, మూడు నెలల్లోనే చేపలు విక్రయించేందుకు సిద్ధమవుతాయి. ప్రస్తుతం ఏపీ, తెలంగాణల్లోని అక్వేరియం దుకాణాలకు సరఫరా చేస్తున్నాం. హోటళ్లు, రెస్టారెంట్లలో అలంకరణకూ పెద్ద చేపలు విక్రయిస్తున్నాం. పెద్దవి ఒక్కొక్కటి రూ.5 వేల నుంచి రూ.25 వేలకు ఇస్తున్నాం. ప్రస్తుతం 6 ఎకరాల్లో 22 రకాల చేపలు పెంచుతున్నాం. దీన్ని విస్తరించాలని చూస్తున్నాం' అని ఈ కోనసీమ కుర్రాళ్లు తెలిపారు.

– ఈనాడు, కాకినాడ

కుక్కునూరు- భద్రాచలం రహదారి పనులు ప్రారంభం

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు - భద్రాచలం ప్రధాన రహదారి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. మే నెలలో ఈ 40 కి.మీ.ల రహదారిని నిర్మించారు. అయితే గుత్తేదారుకు బిల్లులు పెండింగ్ పడటంతో, లేయర్ కోట్ పనులు నిలిచిపోయాయి. జులై - సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు రహదారి మళ్లీ దెబ్బతింది. పెద్దపెద్ద గుంతలు పడటం, అప్పట్లో నిర్మాణం చేయని ప్రాంతాల్లో రోడ్డంతా పాడవటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గుత్తేదారు ఆ పనులను తిరిగి శుక్రవారం నుంచి ప్రారంభించారు. ముందుగా ప్యాచ్ వర్క్ పనులు మొదలుపెట్టారు. ఆ పనులు పూర్తిచేసి, లేయర్ కోట్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో కుక్కునూరు మండలంలోని తెలంగాణ సరిహద్దు లంకాలపల్లి నుంచి బూర్గంపాడు సమీపంలోని తెలంగాణ సరిహద్దు వరకూ ఆంధ్రా ప్రాంతంలో ప్రయాణం రయ్ మంటూ సాగబోతోంది.

రేపు చదరంగం పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఆర్యవైశ్య యువజన సంఘ భవనంలో ఈ నెల 11న రాష్ట్రస్థాయి ర్యాపిడ్ చదరంగం పోటీలు నిర్వహిస్తామని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.కిశోర్ తెలిపారు. అండర్ 5 నుంచి 15 వరకు స్పేస్ లీగ్ విధానంలో పోటీలు జరుగుతాయని ప్రకటనలో తెలిపారు

బతుకు భారమై.. తనువు చాలించి..

కలిదిండి, న్యూస్‌టుడే : ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు.. మూలలంక గ్రామానికి చెందిన తలారి యేసేబు(44) వ్యవసాయం, వంట పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కొన్ని రోజుల కిందట సొంత ఇల్లు నిర్మించారు. ఆ తరువాత తన కుమార్తెకు వివాహం కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇంటి నిర్మాణానికి చాలా ఖర్చయ్యింది.. ఇప్పుడు పెళ్లికి డబ్బు కావాలి అనే భయం పట్టుకుంది. దీంతో మానసికంగా ఆందోళనకు గురయ్యారు. తనకు బతకాలన్న కోరిక లేదని, చనిపోవాలనిపిస్తుందంటూ భార్య మరియమ్మతో పదే పదే చెప్పుకొచ్చారు. ఈ నెల 8న కోరుకొల్లులో వంట పని ఉందని చెప్పి బయటకు వచ్చి.. పందికొక్కు మందు తినేశారు. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బంధువులు యేసేబును భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అదే రోజు రాత్రి మరణించినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై ఆయన భార్య మరియమ్మ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈయనకు కుమార్తెతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. ఇల్లు కట్టుకుని.. పెళ్లి కుదుర్చుకుని సంతోషంగా ఉన్నారనుకుంటున్న సమయంలో ఇంటి పెద్ద ఆకస్మిక మరణం ఆ కుటుంబాన్ని తీరని శోకంలోకి నెట్టేసింది.

ద్విచక్ర వాహనంపై తీర్థయాత్ర

50కి పైగా క్షేత్రాలను దర్శించి వచ్చిన వాసవీ పెనుగొండ వాసి

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండ గ్రామానికి చెందిన గొట్టుపల్లి పాపారావు, కుటుంబ సమేతంగా ద్విచక్ర వాహనంపై శబరిమలతో పాటు 50కి పైగా పుణ్య క్షేత్రాల యాత్ర పూర్తి చేసి శుక్రవారం స్వస్థలానికి తిరిగి వచ్చారు. గ్రామంలో మినర్వా థియేటర్ సమీపాన పిండి మిల్లు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పాపారావు భార్య లత, చిన్న కుమార్తె దేదీప్యలతో కలిసి గతేడాది నవంబరు 22న యాత్రకు బయలుదేరారు. దాదాపు 5 వేల కిలోమీటర్లు ప్రయాణించి మంత్రాలయం, గోకర్ణం, ఉడిపి, శృంగేరి, ధర్మస్థలి, శ్రీరంగపట్నం, శ్రీశైలం, మహానంది, పళని, కన్యాకుమారి, రామేశ్వరం, అరుణాచలం, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు.

యాత్రలో పాపారావు కుటుంబ సభ్యులు

కక్ష సాధించాలనే ఆత్మహత్య డ్రామా

మిస్టరీ ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రసాద్, చిత్రంలో సీఐ, ఎస్ఐలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కుల పెద్దలపై కక్ష సాధించాలనే ఉద్దేశంతోనే ఏలూరు జిల్లా ముసునూరు మండలం లోపూడికి చెందిన బొట్ల కనకారావు ఇద్దరు పిల్లలు, భార్యతో కలిసి ఆత్మహత్య డ్రామా ఆడారని నూజివీడు డీఎస్పీ కేవీఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కనకారావు, భార్య స్వప్న, కుమారులు హర్షవర్ధన్, బాను జితేంద్రలను విజయవాడలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. తమ సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి ఏలూరు, విజయవాడ, హైదరాబాద్‌లో సీసీ ఫుటేజీని పరిశీలించి వారి కదలికలను గమనించినట్లు తెలిపారు. కనకారావు 2025లో సారా విక్రయిస్తూ ఎక్సైజ్ అధికారులకు దొరకడంతో రెండుసార్లు కేసు నమోదు కాగా అరెస్టయినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ వ్యక్తితో సారా విక్రయాలు మాన్పించేందుకు కుల పెద్దలు పంచాయతీ నిర్వహించి రూ.లక్ష జరిమానా విధించారన్నారు. ఈ మొత్తం చెల్లించని పక్షంలో కుల బహిష్కరణ చేస్తామని హెచ్చరించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ నెల 4న భార్యా పిల్లలను తీసుకుని స్కూటీపై వెళ్తూ వాట్సాప్ స్టేటస్‌లో ఒక వీడియోను పోస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వీడియోలో తాను కొద్దిపాటి సారాను విక్రయించినందుకు రూ.లక్ష జరిమానా విధించారని, తన వద్ద డబ్బు లేదని చెప్పినా కులం నుంచి వెలివేస్తామని బెదిరించినట్లు తెలిపాడన్నారు. మానసిక వేదనకు గురై భార్య పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు, తమ మరణానికి గ్రామ పెద్దలే కారణమని పేర్కొన్నాడని చెప్పారు. అప్రమత్తమైన తాము కనకారావు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ పెద్దలను నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తదనంతరం జరిపిన విచారణలో ఈ విషయాలు వెల్లడయ్యాయన్నారు. బెదిరింపులకు దిగి గ్రామంలో వర్గ వైషమ్యాలు సృష్టించేందుకు యత్నించిన కనకారావుపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ రామకృష్ణ, నూజివీడు రూరల్, ముసునూరు ఎస్ఐలు లక్షణబాబు, చిరంజీవి పాల్గొన్నారు.

గ్రంథాలయాల సమగ్రాభివృద్ధికి కృషి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆ సంస్థ అధ్యక్షుడు జుత్తుగ నాగరాజు అన్నారు. స్థానిక జిల్లా శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ఆయన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, గ్రంథాలయ కార్యదర్శి శేఖర్‌బాబు, సిబ్బంది నాగరాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. అనంతరం ప్రాంగణంలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేశారు. గ్రంథాలయంలోని పుస్తకాలు, దినపత్రికలు, పుస్తకాలు చదివే గదులను పరిశీలించారు. జిల్లాలో ఎన్ని గ్రంథాలయాలున్నాయి? ఎంత మంది పని చేస్తున్నారు? ఖాళీలెన్ని ఉన్నాయి? తదితర వివరాలు తెలుసుకున్నారు. గ్రంథాలయాల భవన నిర్మాణాలు, మరమ్మతులు, ఖాళీల భర్తీ, పుస్తకాల కొనుగోలు తదితరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపుతానని ఆయన పేర్కొన్నారు.

నాగరాజుకు పుష్పగుచ్ఛమిస్తున్న అప్పలనాయుడు, శేఖర్‌బాబు

గ్రామీణుల ఉపాధి పెంచడమే లక్ష్యం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఉపాధి పెంచడమే వీబీజీ రామ్‌జీ లక్ష్యమని ఆ పథకం రాష్ట్ర కన్వీనరు జి.మాలకొండయ్య అన్నారు. స్థానిక భాజపా జిల్లా కార్యాలయంలో పథకం అమలుపై శుక్రవారం కార్యశాల నిర్వహించి మాట్లాడారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీబీజీ రామ్‌జీ పథకం అమలు చేయనున్నారన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. నాయకులు విక్రమ్ కిశోర్, కె.సుధాకర్‌కృష్ణ, ఎన్.నెలరాజు, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా : జ్ఞాపిక టీవీఎస్, సత్రంపాడు, ఏలూరు: 7095706969 | జ్ఞాపిక టీవీఎస్, పాత బస్టాండ్: 7095701818 | ఈశ్వర టీవీఎస్, భీమవరం: 7997993277 | ఈశ్వర టీవీఎస్, పాలకొల్లు: 7997998266 | శ్రీకృష్ణ టీవీఎస్, తణుకు: 7702511992 | శ్రీదుర్గా టీవీఎస్, నరసాపూర్: 7997998256 | జ్ఞాపిక టీవీఎస్, తాడేపల్లి గూడెం: 7095705454 | పవిత్రా టీవీఎస్, కొయ్యలగూడెం: 9059906703 | ఈశ్వర టీవీఎస్, మొగల్తూరు: 7997993268 | వెంకట్ శ్రీ టీవీఎస్, జంగారెడ్డిగూడెం: 9492733338 | సన్ టీవీఎస్, చింతలపూడి: 9908958794. గురు టీవీఎస్, కైకలూరు: 9703014102.

(c) eenadu

భీమవరం

• భీమవరం • ఉండి

బానిసైతే భవిష్యత్తు భారమే: డీఎస్పీ

ప్రదర్శనలో రఘువీర్ విష్ణు, అధ్యాపకులు, విద్యార్థులు

దుంపగడప(ఆకివీడు), న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు బానిస కావద్దని.. భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని డీఎస్పీ రఘువీర్ విష్ణు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆయన దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులందరూ తెలివైన వారే కానీ సమయాన్ని వృథా చేయకుండా ఇష్టంగా చదువుకునే వారే సులభంగా ఉన్నత స్థితికి చేరుకుంటారని వివరించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కె.సుజాత, ఎస్సై నాగరాజు, అధ్యాపకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దానేశ్వరి అమ్మవారికి విశేష పూజలు

సారె తీసుకొస్తున్న మహిళలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నుంచి గుమ్ములూరు వెళ్లే రహదారిలో ఉన్న దానేశ్వరి అమ్మవారి ఆలయ వార్షిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు మాదివాడ గంగానమ్మ ఆలయం నుంచి చలివిడి పానకాలు, చీర సారెలతో ప్రదర్శనగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే:

? బ్యాంకు కాలనీకి వెళ్లే మార్గానికి ఆనుకుని ఉన్న మురికి కాలువ పొడవునా పలు చోట్ల వీధి దీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. - కె.సత్యనారాయణ, స్థానికుడు.

? బంట్రోతులవారి వీధిలో పది రోజులుగా దీపాలు వెలగడం లేదు. - బి.సుబ్రహ్మణ్యశర్మ

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సాంబశివ, విద్యుత్తు పురపాలక ఏఈ.

? బ్యాంకు కాలనీ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - కె.సత్యనారాయణ, స్థానికుడు

✔ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - ఎస్.చంటిబాబు, పురపాలక పారిశుద్ధ్య అధికారి.

మురుగు పారుదలకు చర్యలు

ఉండి, న్యూస్‌టుడే: పెదపుల్లేరులో ప్రధాన రహదారి వెంబడి మురుగునీటి పారుదల సౌకర్యాన్ని మెరుగుపరిచే పనులు చేపట్టారు. 'మేమున్నాం.. మీకు తోడుగా'లో శుక్రవారం ప్రచురితమైన వార్తకు గ్రామ కార్యదర్శి వి.అప్పారావు స్పందించి చర్యలు తీసుకున్నారు.

తవ్వుకుపోవడమే.. ఆక్రమణల జోలికెళ్లరా..

ట్రాక్టర్‌లో మట్టి రవాణా

కొండయ్యచెరువులో తవ్వకం పనులు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పరిధిలో దొరగారి, కొండయ్య చెరువుల అభివృద్ధి పనుల మాటున మట్టి తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అనేక ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఈ చెరువులను వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు తవ్వి అప్పగించేలా..దీని నిమిత్తం కొంత మేర మట్టిని బయటకు తరలించుకునేలా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. అయితే ముందు మట్టిని విక్రయించుకుని దోచుకుంటున్నారు. చివరికి చేసిన పనులు అస్తవ్యస్తంగా ఆక్రమణదారులకు భరోసాగా ఉంటున్నాయి. దీనికి నిదర్శనంగా ఇప్పటికే ప్రైవేటు వ్యక్తికి అప్పగించిన దొరగారి చెరువు తవ్వకం పనులు నిలుస్తున్నాయి. నెలల తరబడి తవ్వి మట్టిని బయటకు తరలించి, చివరికి లోతుగా చేసి వదిలేశారు. అదే తీరున కొండయ్య చెరువు పనులు ఉన్నాయి.

తరలింపుపైనే శ్రద్ధ.. 6.20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొండయ్య చెరువు 30 ఏళ్లగా నిరుపయోగం ఉంది. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఆదేశాలతో చెరువు భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. చుట్టూ సుమారు 2 ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైంది. ఆక్రమించిన చెరువు భూమిలో కంకర రోడ్లు, వరి, కొబ్బరిసాగు చేస్తున్నారని అధికారులు గుర్తించారు. గత ఏడాది ఆగస్టు 6న చెరువు తవ్వకం పనులకు ఉపసభాపతి కొబ్బరికాయకొట్టి శ్రీకారం చుట్టారు. తవ్వకం పనులు నత్తనడకగా.. సాగుతున్నాయి. మట్టిని బయటకు తరలించేందుకు చూపించే చొరవ తవ్వకం పనులు పూర్తిచేయడానికి చూపడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ ఆక్రమణలు తొలగింపు దిశగా పనులు జరగలేదు. ఇలా అయితే లక్ష్యం మేరకు ఈ చెరువు పనులు పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ విషయాన్ని కమిషనర్ కృష్ణమోహన్ దృష్టికి తీసుకెళ్లగా ఆక్రమణలు తొలగించి, చెరువు తవ్వకం పనులు చేయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ముగిసిన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

గాత్ర కచేరీలో శ్రీనివాసశర్మ తదితరులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అన్నమయ్య, త్యాగరాజ స్వామి కీర్తనలతో ప్రముఖ సంగీత విద్వాంసుడు యనమండ్ర శ్రీనివాసశర్మ(కొవ్వూరు) గాత్ర కచేరీ సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ముగింపు సందర్భంగా రెండోపట్టణంలో అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో శుక్రవారం రాత్రి శ్రీనివాసశర్మ గాత్ర కచేరీలో అన్నమయ్య, త్యాగరాజస్వామి కీర్తనలు, భక్తి పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. హనుమంతురామ్‌చరణ్, మంగళగిరి శ్రీధర్, సరస్వతుల హనుమంతరావు వాయిద్య సహకారం అందించారు. సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు, పలువురు సభ్యులు, అకాడమీ గౌరవాధ్యక్షుడు జి.విశ్వేశ్వరరావు, అధ్యక్షుడు యు.కాశీవిశ్వనాథరాజు, ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.ఆదిత్య, కరస్పాండెంట్ సీహెచ్.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి చేయండి : ఉపసభాపతి

పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవ సభలో రఘురామకృష్ణరాజు

చెరుకువాడ(ఉండి), న్యూస్‌టుడే: దేవాలయాల అభివృద్ధికి నూతన పాలకవర్గ కమిటీలు మరింతగా కృషి చేయాలని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. చెరుకువాడలో ఇటీవల పునఃప్రతిష్ఠించిన చెన్నమల్లేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాల ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ సభ ఆలయ కార్యనిర్వహణాధికారి చరణ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ ఆలయాలను దాతలు, గ్రామస్థులంతా కలిసి అద్భుతంగా నిర్మించారన్నారు. గ్రంథాలయాల సంస్థ జిల్లా ఛైర్మన్ జుత్తిగ నాగరాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ యడవల్లి వెంకటేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఇర్రింకి బుజ్జి, మాజీ ఛైర్మన్ పెన్మెత్స పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సురక్షిత నీరు.. తన నియోజకవర్గ పరిధిలో ప్రజలందరికీ సురక్షితమైన నీరందించేందుకు దాతల సహకారంతో అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నానని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తెలిపారు. చెరుకువాడ రాజులపేటలో కెనరాబ్యాంక్ సహకారంతో ఏర్పాటుచేసిన మైక్రోఫిల్టర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో మైక్రోఫిల్టర్లు అందుబాటులోకి రావడంతో తాగునీటి కాలుష్య సమస్యకు విముక్తి లభించిందని తెలిపారు. చెరుకువాడలో చెరువు నిర్వహణ బాగుందని, స్వచ్ఛమైన నీరందించేందుకు నిరంతరం చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్పంచి కొండవీటి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసరావు, ఏఈ హరనాథరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సుభాషిణి, గ్రామ తెదేపా అధ్యక్షుడు ఉంగరాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న సీతారామలక్ష్మి

దివ్యాంగులకు పింఛన్ల కోసం కృషి: తోట

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు పింఛన్ల మంజూరుకు కృషి చేస్తానని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. మొత్తం 30 దరఖాస్తులు వచ్చాయని, అధికశాతం దివ్యాంగులు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు అర్జీలు ఇచ్చారన్నారు. త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, రజక కార్పొరేషన్ ఛైర్మన్ ఉప్పులూరి చంద్రశేఖర్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు, తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, మండల అధ్యక్షుడు గణపతి, ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో సమాజానికి ప్రమాదం

నందమూరుగరువు(వీరవాసరం), న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి, వ్యక్తులకు ప్రమాదమని భీమవరం 2వ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి ఎన్.జ్యోతి అన్నారు. శుక్రవారం భీమవరం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నిరోధంపై నందమూరుగరువులో నిర్వహించిన సదస్సులో న్యాయమూర్తి జ్యోతి పాల్గొన్నారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, చట్టపరమైన ఇబ్బందులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది పి.అంబేడ్కర్, సర్పంచి మేకల వెంకట చలపతిరావు, ఎస్సై ఎం.రాజ్‌కుమార్, బాలల రక్షణ అధికారి బి.సెహెమియా, వీరవాసరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న న్యాయమూర్తి జ్యోతి

వేగవంతంగా ప్రక్షాళన పనులు

ఉండి, న్యూస్‌టుడే: పులుగుమ్మ ఛానల్ ప్రక్షాళన పనులు వేగంగా సాగుతున్నాయని ఉండి డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు తెలిపారు. ఉండి, వెలివర్రు గ్రామాల మధ్య పులుగుమ్మ ఛానల్‌పై ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూమిని ఖాళీ చేయించి అభివృద్ధి పరచాలనే ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఆదేశాలతో పనులు చేయిస్తున్నామని వివరించారు. శుక్రవారం ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ఈ ఛానల్‌పై నడిచివెళ్లే మార్గం గతంలో లేదన్నారు. ఆక్రమణల తొలగింపుతో ఆఖరి ఎకరానికి సాగునీరు సాఫీగా వెళ్తోందన్నారు. డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు, నీటి సంఘం సభ్యులు, రైతుల సహకారంతో ఈ ఛానల్ ప్రక్షాళన జరుగుతోందని చెప్పారు.

నరసాపురం రైల్వేస్టేషన్లో తనిఖీలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం రైల్వేస్టేషన్లో శుక్రవారం డీఆర్‌ఎం మోహిత్ సోంకియా తనిఖీలు చేశారు. 'అమృత్ భారత్'లో భాగంగా రైల్వే స్టేషన్‌లో రూ.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. స్టేషన్‌లో పలు విభాగాలను తనిఖీ చేశారు.

కృష్ణమ్మ చెరువు ప్రక్షాళనకు రూ.కోటి!

ఉపసభాపతి ఆదేశంతో కలెక్టర్‌కు ప్రతిపాదనలు

ఉండి, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రమైన ఉండిలో కృష్ణమ్మ మంచినీటి చెరువు ప్రక్షాళనకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. వేసవి వస్తే చాలు తీవ్రరూపం దాలుస్తున్న తాగునీటి సమస్య నుంచి ఉండికి విముక్తి కల్పించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు ఆదేశాలతో రూ.కోటి అంచనాలతో కలెక్టర్ కార్యాలయానికి ఇటీవల ప్రతిపాదనలు పంపించామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ తానింకి శ్రీనివాసరావు తెలిపారు. చాలాకాలం కిందట అభివృద్ధి పరిచిన ఈ చెరువులో మట్టిపూడికతీత పనులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతారు. చుట్టూ గట్లను ఎత్తు చేసి నడక మార్గంతో సుందరీకరణ పనులు చేపట్టనున్నారు.

ప్రయాణికుల భద్రతే ముఖ్యం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా బస్సులు నడపాలని జిల్లా రవాణాధికారి కృష్ణారావు పేర్కొన్నారు. ఆ శాఖ జిల్లా కార్యాలయంలో ప్రైవేటు ట్రావెల్స్, ఒప్పంద బస్సుల యాజమాన్యాలు, డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్సుల నిర్వహణ పాటించాల్సిన రహదారి నిబంధనల గురించి వివరించారు.

ఓటు నమోదు నిరంతర ప్రక్రియ

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని నమోదుతో పాటు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పలువురు ప్రతినిధులు అన్నారు. శుక్రవారం శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నర్సయ్యఅగ్రహారంలో కలెక్టర్, రెవెన్యూశాఖల సహకారంతో నిర్వహించిన ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి ఎస్.ఎస్.రావు, రెవెన్యూ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వెంకట్రావు, వీఆర్‌వోలతోపాటు నిర్వాహకుడు రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు..

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పట్టణం, మండలంలోని అనేక పాఠశాలల్లో, దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేశారు. రంగవల్లుల పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో ప్రిన్సిపల్ కె.సుజాత, పీబీ ప్రతాప్‌కుమార్, కె.చంద్రశేఖర్, కె.రాజరాజేశ్వరి తదితర లయన్స్ క్లబ్ ప్రతినిధులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలైన విద్యార్థినులతో క్లబ్ ప్రతినిధులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పీఎస్ఎం గరల్స్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో 69 మంది విద్యార్థినులు పాల్గొనగా దాతల సహకారంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వెండి పట్టీలు అందించారు. క్లబ్ తరపున పాల్గొన్న అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు క్లబ్ అధ్యక్షుడు మునగ వెంకటచిన్నయ్య తెలిపారు. కార్యదర్శి బంగారు రజనీకాంత్, కోశాధికారి కేవీఎస్ఎస్ గుప్త, సంక్రాంతి సంబరాల కమిటీ ఛైర్మన్ ఎంవీవీ రవిచిన్నారావు క్లబ్ సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే : ఆయురారోగ్యాలు పెంపొందించడానికి ముగ్గులు వేసే పవిత్రమైన సంప్రదాయం మన దని వేండ్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవీవీ శ్రీనివాస్ తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు రంగోలి, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు రంగు రంగుల సంక్రాంతి ముగ్గులు వేశారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

దుంపగడప కళాశాలలో సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కాలమానిని ఆవిష్కరణ

పెదఅమిరం(కాళ్ల), న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శుక్రవారం కాళ్ల మండలం పెదఅమిరం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో స్వాతి, ఇతర పంచాయతీ అధికారుల సమక్షంలో విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సునీల్‌రాజు, ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్, కార్యదర్శి సుజాత, కోశాధికారి శ్రీనివాస్ ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

కోలమూరు(ఉండి), న్యూస్‌టుడే: జనసాంద్రత గల ప్రదేశాలు, నివాసాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జాతీయ కీటక వ్యాధి జనిత నిర్మూలన కార్యక్రమం భీమవరం సబ్ యూనిట్ అధికారి ఏఎస్ఎస్ఎన్‌మూర్తి తెలిపారు. కోలమూరులో 'ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వివిధ నివాస ప్రాంగణాల్లో పారిశుద్ధ్య తీరును పరిశీలించారు. యండగండి పీహెచ్‌సీ ఎంపీహెచ్‌సీవో ఘంటసాల వెంకటేశ్వరరావు, ఇతర వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కల్పించి మాట్లాడారు.

శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు, ఆకివీడు లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్

శ్రీ సన్నిధి రామవెంకటేశ్వరరావు గారి

అకాల మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

కీ॥శే॥ Ln. సన్నిధి రామవెంకటేశ్వరరావు గారు (వెంకన్నబాబు), ఆకివీడు

లయన్స్ క్లబ్ సభ్యులు - ఆకివీడు

PMJF.Ln. డా॥ MVS రాజు PDG	Ln. నేరెళ్ళ రామచెంచయ్య
PMJF.Ln. డా॥ Ch. కృష్ణంరాజు, PMCC	Ln. పల్లి అప్పిరెడ్డి
PMJF.Ln. RVS సూర్యనారాయణరాజు, 2nd VDG	Ln. పల్లి రంగారెడ్డి
PMJF.Ln. V.V. కృష్ణంరాజు, RC	Ln. గుర్రం అరవింద్
MJF.Ln. P.V. మురళీకృష్ణంరాజు	Ln. CA B. చింతారావు
Ln. K.L.నరసింహం	PMJF Ln. జుంగాదాసు
Ln. వేజెళ్ళ సూర్యనారాయణరాజు (దిలీప్)	Ln. సన్నిధి రామ వెంకటేశ్వరరావు (వెంకటేశ్వర బిజినెస్)
Ln. మిక్కిలి దుర్గాప్రసాద్	MJF.Ln. Md.సిరాజుద్దీన్
Ln. పేర్ని సుబ్రమణ్యం (ZC)	Ln. మోటుపల్లి శ్రీనివాసరావు
Ln. గమిడి వీరకుమారి (డెవలప్‌మెంట్ ఆఫీసర్ LIC)	వెంకటేశ్వర మెడికల్స్ (సన్నిధి కృష్ణమూర్తి)

రెయిన్‌బో మెంబర్స్

పేరూరి V.S.N.రాధాకృష్ణ	గుర్రం సత్యనారాయణ
వీరమల్లు రామకృష్ణ ఆంజనేయులు	ఓలేటి వెంకట సత్య సురేష్‌కుమార్
ఓలేటి వెంకట శ్రీనివాసకుమార్	గొంట్లా మురళీకృష్ణ
పెన్మెత్స రామకృష్ణంరాజు	కొప్పర్తి రవికుమార్
కనగర్ల వెంకటేశ్వరరావు (బుజ్జి) జువ్వలపాలెం, 89853 65555	సాయిరామ్ కట్‌పీసెస్ M.వెంకట్రావు, ఆకివీడు

శ్రీనివాస రైస్‌మిల్లు మే॥ పా॥ Ln. గొంట్లా సత్యనారాయణ & సన్స్ ఆకివీడు, 93903 11111

సమాజం పట్ల గౌరవంగా ఉండండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సమాజం పట్ల హిజ్రాలు గౌరవంగా వ్యవహరించాలని, ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని డీఎస్పీ రఘువీర్ విష్ణు అన్నారు. భీమవరం పరిసర ప్రాంతాల్లోని హిజ్రాలతో సమావేశాన్ని డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సమాజంలో గౌరవంగా బతకడానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. ట్రాన్స్‌జెండర్లకు ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిశీలిస్తానన్నారు. సీఐలు ఎం.నాగరాజు, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేరు మార్పును నిరసిస్తూ దీక్ష

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11న భీమవరం ప్రకాశం చౌక్ వద్ద నిరాహార దీక్ష చేయనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు అంకెం సీతారామ్ తెలిపారు. మాజీ ఎంపీ బాపిరాజు, మాజీ మంత్రి జేడీ శీలం, సీనియర్ నాయకులు కేబీఆర్ నాయుడు తదితరుల దీక్షలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

యువకుల ఘర్షణపై కేసు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం అయిభీమవరంలోని ప్రధాన కూడలి వద్ద గురువారం అర్ధరాత్రి కొందరు యువకుల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కాళ్ల మండలం కలవపూడి గ్రామానికి చెందిన మంతెన వినయ్‌వర్మ మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ఆకివీడులో సినిమా చూసి కారులో తిరిగి స్వగ్రామం వెళ్తున్నారు. అదే సమయంలో ఆకివీడుకు చెందిన ఆరుగురు యువకులు కుప్పనపూడి గ్రామ పరిధిలోని తాళ్లకోడు ప్రాంతంలో పుట్టినరోజు వేడుకలు చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో కారు, ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. దీంతో ద్విచక్రవాహనాలపై వచ్చిన యువకులు కారును వెంబడించి జగదీష్ క్యాటరింగ్ ప్రాంతంలో ఘర్షణ పడటంతో ఇరువర్గాల యువకులకు స్వల్పగాయాలయ్యాయి. శుక్రవారం సంఘటనా స్థలాన్ని, కారును ఎస్సై నాగరాజు పరిశీలించారు. వివరాలు సేకరించారు. వినయ్ వర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

వ్యక్తి అదృశ్యంపై...

వీరవాసరం, న్యూస్‌టుడే: తోలేరు గ్రామానికి చెందిన పితాని రామకృష్ణ ఈనెల 7 నుంచి కనిపించడంలేదంటూ అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.రాజ్‌కుమార్ తెలిపారు. రామకృష్ణ కొద్ది రోజులుగా మానసికంగా ఇబ్బంది పడుతున్నారని తండ్రి సత్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

విద్యార్థులకు అభ్యసన పుస్తకాల అందజేత

బహుమతులు, పుస్తకాలతో విద్యార్థులు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ రూపొందించిన అభ్యసన పుస్తకాలను పాఠశాల జూనియర్ అసిస్టెంట్ బోను దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో శుక్రవారం అందజేశారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

★ రాయకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకపాత్రాభినయం, చిత్రలేఖనం, వ్యాసరచన, నృత్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చదువులో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన నుదురుపాటి లలిత నగదు ప్రోత్సాహకం అందజేశారు. సర్పంచి గెడ్డం భాస్కరరావు, వీరవాసరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ, ఉప ఎంపీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు కడలి నెహ్రూ, ప్రధానోపాధ్యాయుడు కానుకొలను శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

వీరవాసరం డీసీసీబీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

వీరవాసరం, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు వీరవాసరం డీసీసీబీ బ్రాంచ్ వద్ద సహకార ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మేడిది గణపతి రవీంద్రనాథ్, లింగం శ్రీనివాస్, అడబాల రామలింగేశ్వరరావు, యాళ్ళబండి శ్రీనివాస్ ప్రసాద్, నాతిరెడ్డి సురేష్, నర్సింహమూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి మరమ్మతులు

కాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని జాతీయ రహదారిపై మరమ్మతులు ముమ్మరం చేశారు. ఇటీవలి పెదఅమిరం నుంచి ఏలూరుపాడు వరకు రహదారి మొత్తం ధ్వంసమైంది. ర.భ. అధికారులు ఇప్పటికే అక్కడక్కడా తాత్కాలికంగా గోతులు పూడ్చారు. ప్రస్తుతం పండగ వేళ వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపడుతున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

దుంపగడప(ఆకివీడు), న్యూస్‌టుడే: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సంక్రాంతి యువజనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శుక్రవారం దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో ఉండి, భీమవరం, కైకలూరు నియోజకవర్గాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఆకివీడు పట్టణ వైకాపా అధ్యక్షుడు అంబటి రమేష్ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గేదెల ధనుష్, డోకల రవితేజ, బొడ్డుపల్లి రాంబాబు, గోపిశెట్టి రాంబాబు, పెంకి అప్పారావు, సందక సూరిబాబు తదితర నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరంలో సంక్రాంతి సంబరాల పేరిట కొల్లా భాస్కరమ్మ, గుండా లక్ష్మీరత్నావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం కొనసాగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 8 జట్లు పోటీలకు హాజరైనట్లు నిర్వాహకుడు, గుండా జయప్రకాశ్ నాయుడు తెలిపారు.


శ్రద్ధాంజలి

మంచితనం, మానవత్వం, మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి, మాకు విద్యాబుద్ధులు నేర్పించి, మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి మార్గదర్శకులు, మా తండ్రి గారైన

కీ॥శే॥ యిన్నమూరి వెంకటేశ్వరరావు గారి

మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ యిన్నమూరి వెంకటేశ్వరరావు గారు

ఆకివీడు. మరణం: 30-12-2025

కుమారులు: CA యిన్నమూరి V.V.S. క్రిష్ణారావు (ఆడిటర్) యిన్నమూరి వెంకటరమేష్ మరియు కుటుంబసభ్యులు

వైకుంఠ సమారాధన: ది 10-01-2026 శనివారం ఆకివీడు, పాతబస్టాండ్ దగ్గర, మా స్వగృహము నందు జరుగును

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

నరసాపురం రైల్వేస్టేషన్లో తనిఖీలు

స్టేషన్ ఆవరణను పరిశీలిస్తున్న డీఆర్ఎం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం రైల్వేస్టేషన్లో శుక్రవారం డీఆర్ఎం మోహిత్ సోంకియా తనిఖీలు చేశారు. 'అమృత్ భారత్'లో భాగంగా రైల్వే స్టేషన్‌లో రూ.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. స్టేషన్‌లో పలు విభాగాలను తనిఖీ చేసి ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. స్టేషన్ మేనేజర్ జి. మధుబాబు, రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో నరసాపురం డిపో నుంచి హైదరాబాద్‌లోని మియాపూర్‌కు సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డి తెలిపారు. ఈ బస్సులు జనవరి 10, 11, 12, 13వ తేదీల్లో నరసాపురం నుంచి ఉదయం 5 గంటలకు బయలుదేరి రాత్రికి మియాపూర్ చేరతాయన్నారు. తిరిగి రాత్రి 8.30 గంటలకు అక్కడి నుంచి నరసాపురానికి బయలు దేరతాయన్నారు. పండగ తరువాత 16వ తేదీ నుంచి ప్రయాణికుల రద్దీ తగ్గే వరకు ఇవే సర్వీసులను రాత్రి 8 గంటలకు నరసాపురం నుంచి మియాపూర్ నడుపుతామన్నారు. వీటికి ముందస్తు బుకింగ్ సదుపాయం అందుబాటులో ఉందన్నారు. వివరాలకు డిపో బుకింగ్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

సంక్రాంతి పండగ.. సంప్రదాయం నిండుగ!

విద్యాలయాల్లో ముందస్తు సంబరాలు

కలగంపూడి ఫార్మసీ కళాశాల వద్ద..

పాలకొల్లు, యలమంచిలి, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ముందస్తు సంక్రాంతి సంబరాలతో విద్యాలయాల్లో శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు భోగిమంట వెలిగించారు. కలగంపూడి జిట్స్ కళాశాలలో ఛైర్మన్ సీహెచ్‌వీ నారాయణరావు సంబరాలు ప్రారంభించారు. నరసాపురం వైఎన్ కళాశాలలో వేడుకల్లో డీఎస్పీ శ్రీవేద అరవింద, కళాశాల పాలకవర్గం, విద్యార్థులు కలిసి భోగి మంట వెలిగించారు. అనంతరం డీఎస్పీ శ్రీవేద అరవింద, కళాశాల పూర్వ విద్యార్థి, సెంట్రల్ లండన్ డిప్యూటీ మేయర్ ఆరేటి ఉదయ్‌ను పాలకవర్గ ప్రతినిధులు సన్మానించారు.

పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో..

నరసాపురం: వైఎన్ కళాశాలలో గంగిరెద్దు విన్యాసం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సామాజిక భవనం వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పి.సుభాష్ బాబు, సభ్యులు ఎన్‌వీఎస్ పాపారావు నాయుడు, ఎం.ఉపేంద్ర, ఎస్.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు: భోగిమంట వెలిగిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

పోడూరు, ఆచంట, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పండితవిల్లూరు, తూర్పుతాళ్లు, ఆచంట (మెయిన్) మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, హరిదాసు వేషధారణలతో అలరించారు. నరసాపురం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్సై సురేశ్, ఏఎస్సై కె. సత్యనారాయణ బహుమతులు అందజేశారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? జాతీయ రహదారిపై పలు ప్రాంతాల్లో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- సతీశ్ కుమార్, మొగల్తూరు**

✔ పరిశీలించి వీధిదీపాలకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటాం. **- వెంకటరమణ, ఎన్ఎహెచ్ ఏఈ**

నరసాపురం, న్యూస్‌టుడే: ? థామస్‌బ్రిడ్జి సమీపాన జాతీయ రహదారి వెంబడి తాగునీటి పైపులైను లీకేజీతో శుద్ధి జలాలు వృథాగా పోతున్నాయి. **- రాంబాబు, నరసాపురం**

✔ పైపులైనుకు మరమ్మతులు చేయించేలా చర్యలు చేపడతాం. **- ఆర్.గంగావరప్రసాద్, పురపాలక డీఈ**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? యర్రమిల్లి వారి వీధిలో చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది. **- జె. నాగరాజు, నరసాపురం**

✔ చర్యలు తీసుకుంటాం. **- పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

బొమ్మల కొలువు వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం కొప్పర్రులోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని ఉప్పుగంటి రాజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో చిన్నారులకు భోగిపండ్లు పోశారు. కొండపల్లి బొమ్మలు, ఇతర ప్రతిమలతో కొలువు ఏర్పాటు చేశారు.

సొంత భవనాల నిర్మాణానికి నివేదిక

అంగన్‌వాడీ సమస్యలపై 'ఫోన్‌ఇన్'లో సీడీపీవో వెల్లడి

ఈనాడు మీతో డు

సమస్యలు తెలుసుకుంటున్న ఊర్మిళ

మొగల్తూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేలా కృషి చేస్తామని ఐసీడీఎస్ సీడీపీవో బి. ఊర్మిళ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలను సీడీపీవో దృష్టికి తీసుకువెళ్లేందుకు శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్ ఇన్'లో పలువురు తమ ప్రాంతాల్లో సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలను అద్దె గదుల్లో, పాఠశాలల తరగతి గదుల్లో నిర్వహిస్తుండటంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు తెలిపారు.

● ముత్యాలపల్లిలో కేంద్రాలకు సొంత భవనాలు లేవని గ్రామానికి చెందిన రాంబాబు తెలిపారు. సరిపల్లి శివారు చినమామిపల్లి పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన గది ఇరుకుగా ఉండటంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని దాసరి రామారావు తెలిపారు. శేరేపాలెం పంచాయతీ నవుడూరివానిగరువులో కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికుడు శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు.

● ఎల్‌బీచర్ల పాఠశాలలో కేంద్రానికి సొంతభవనం నిర్మించాలని రామోహనరావు, పట్టణంలో పలు చోట్ల ఇరుకు గదుల్లోనే అంగన్‌వాడీ నిర్వహిస్తున్నారని పెద్దిరాజు, రాంబాబు తదితరులు సీడీపీవో దృష్టికి తీసుకువచ్చారు.

● ఆయా ప్రాంతాల్లో కేంద్రాల నిర్మాణానికి స్థలాలు, నిధులు కేటాయించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని సీడీవోపీ పేర్కొన్నారు.

రంగవల్లులతో పండగ కళ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఇళ్ల ముందు వేసే రంగవల్లులతో సంక్రాంతి పండగ శోభ వస్తుందని పాలకొల్లు పట్టణ సీఐ కె.రజనీ కుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళలకు శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఎస్సై జీజే ప్రసాద్, ఏఎస్సై మార్లింగం, శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతి అందిస్తున్న సీఐ

విద్యుత్తు తీగల తొలగింపు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురంలో ప్రభుత్వ ఆసుపత్రి సమీప రహదారిలో విద్యుత్తు పరివర్తకం దిమ్మ ఒరిగిపోయింది. దీనికి సంబంధించి విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారిన తీరుపై 'ఈనాడు'లో గత నెల 21న 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు ఆ ప్రాంతంలో విద్యుత్తు తీగలను తొలగించి సమస్యను పరిష్కరించారు.

పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా పురపాలక పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను కమిషనర్ బి. విజయసారథి శుక్రవారం పంపిణీ చేశారు. పురుషులకు ఖాకీ దుస్తులు, మహిళలకు చీరలతో పాటు కుట్టు పువ్వులు అందించినట్లు ఆయన తెలిపారు.

దుర్గమ్మకు కుంకుమ పూజలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు యడ్లబజారు వద్ద ఉన్న కనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని స్వర్ణ, రజత ఆభరణాలు, పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

అమ్మవారి ఘటాలతో గ్రామోత్సవం

పోడూరు, న్యూస్‌టుడే: పి.పోలవరం గ్రామదేవత శ్రీ వనువులమ్మ జాతరలో భాగంగా అమ్మవారి ఘటాలతో శుక్రవారం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ నెల 18న జాతర నిర్వహించి 19న అమ్మవారిని గుడికి సాగనంపుతామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సహకార సంఘాల ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరసాపురం పట్టణం, మొగల్తూరులలోని డీసీసీబీ శాఖ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సొసైటీ సిబ్బంది ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాలకు చెందిన నాయకులు మాట్లాడారు. డిమాండ్ల సాధనకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

మొగల్తూరు: శిబిరంలో సొసైటీ ఉద్యోగులు

కోడి పందేలను అడ్డుకోండి: సీపీఎం

పోడూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సంప్రదాయం ముసుగులో నిర్వహించే కోడిపందేలను అడ్డుకోవాలని చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. కోడి పందేలు నిర్వహించకూడదని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా పలు ప్రాంతాల్లో బరులు ఏర్పాటు చేస్తున్నారన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మేఘాలకు రంగేసినట్లు ఆకాశం విరబూసినట్లు!

నీలాకాశంలో మేఘాలు శుక్రవారం సూర్యాస్తమయ వేళ నరసాపురం ప్రాంతంలో ఇలా వర్ణ రంజితంగా కనిపించి అబ్బురపరిచాయి. స్థానికులు డాబాల పైకి ఎక్కి ఈ దృశ్యాలను చరవాణుల్లో చిత్రీకరించారు. **- న్యూస్‌టుడే, నరసాపురం పట్టణం**

గోదావరిలో మునిగి కోనసీమ వాసి మృతి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: స్నానం చేయడానికి గోదావరిలో దిగిన వ్యక్తి మృత్యువాతపడిన ఘటన యలమంచిలి మండలం చించినాడలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు గ్రామానికి చెందిన యినుకొండ రామానాయుడు (43) ఈ నెల 7న చించినాడ వచ్చారు. వంతెన సమీపాన వశిష్ఠ గోదావరిలో స్నానానికి దిగిన ఆయన మునిగిపోయి గల్లంతయ్యారు. ఆయన మృతదేహం శుక్రవారం నదిలో లభ్యమైంది. దీనిపై అతడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ.. పోడూరు, న్యూస్‌టుడే: జిన్నూరుకు చెందిన ఇళ్ల శ్రీనివాసరావు (40) ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసరావు గత నెల 22న రాత్రి ఇంటి వరండాలో నడుస్తూ జారి పడిపోవడంతో తలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను కాకినాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై అతడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

పారదర్శక సేవలే ప్రభుత్వ లక్ష్యం

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం 'ప్రజా వినతుల పరిష్కార వేదిక' నిర్వహించారు. ఈ సందర్భంగా 123 మంది ఇళ్లు, స్థలాలు, సంక్షేమ పింఛన్ల మంజూరు కోరుతూ వినతులు అందించారు. ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, నాగిడి రాంబాబు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, శిరిగినీడి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

వినతులు స్వీకరిస్తున్న రామరాజు, షరీఫ్, నాయకులు

జనసేన కార్యాలయంలో.. నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని జనసేన కార్యక్రమంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, సొసైటీ అధ్యక్షుడు నిప్పులేటి తారకరామారావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యత

పాలకొల్లు, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలకొల్లులో పట్టణ స్థాయి ముగ్గుల పోటీలను స్థానిక డీలక్స్ థియేటర్ రోడ్డులో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంగర మాట్లాడుతూ సంప్రదాయాలను, కళలను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. ప్రారంభ సమయంలో వచ్చిన మంత్రి నిమ్మల పోటీదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీల్లో 130మంది మహిళలు పాల్గొనగా న్యాయనిర్ణేతలు లెక్కింశెట్టి సునీత, ఝాన్సీ, జయలక్ష్మి 10 మందిని విజేతలుగా నిర్ణయించి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వర్లు, పెశ్చెటి బాబు, బోనం చినబాబు, కర్నేని రోజారమణి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న అంగర

ఐఈఎస్ విజేతకు సత్కారం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన గోపిశెట్టి కవిత ఇటీవల ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పూలపల్లి గ్రామంలో ఆమె చదువుకున్న పాఠశాల ఛైర్మన్ రాపాక రత్నరాజు, ఉపాధ్యాయులు శుక్రవారం కవితకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

కవితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కేంద్రమంత్రి ఆదేశాలతో బస్సు సౌకర్యం

మొగల్తూరు, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం పీఎంలంక నుంచి కేపీపాలెంలో పాఠశాలకు వచ్చే విద్యార్థుల కోసం ఆర్టీసీ సంస్థ శుక్రవారం నుంచి బస్సు సౌకర్యం కల్పించింది. గత నెల 28న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పీఎంలంక పర్యటనకు వచ్చిన సందర్భంగా బస్సు ఏర్పాటు చేయాలని హైస్కూల్ ప్లస్ విద్యార్థులు ఆమెకు వినతిపత్రం అందించారు. దీనిపై మంత్రి స్పందించి బస్సు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. డీఎం సుబ్బన్నరెడ్డి ఆయా మార్గాలను పరిశీలించి బస్సు సేవలు ప్రారంభించారు. తొలి రోజు డీఎంఈ అందే శివకుమార్ విద్యార్థులతో కలిసి బస్సులో ప్రయాణించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎంఈ

అదనపు ధరకు యూరియా విక్రయాలు

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదంలోని రైతు సేవా కేంద్రంలో యూరియా బస్తాకు అదనంగా రూ.15 వసూలు చేస్తుండటంపై రైతులు సిబ్బందిని నిలదీశారు. ఈ కేంద్రానికి శుక్రవారం 25 టన్నుల యూరియా వచ్చింది. మండలంలోని పలు సొసైటీల్లో 45 కిలోల యూరియా బస్తాను రూ.265 చొప్పున విక్రయించగా.. పెనుమదంలో దిగుమతి చేసిన వాటిని మాత్రం రవాణా ఛార్జీల పేరిట రూ.280 చొప్పున విక్రయించారు. ఈ అంశంపై వ్యవసాయాధికారి విశ్వేశ్వరరావును వివరణ కోరగా ఈ అంశం తన దృష్టికి వచ్చిందని, అదనంగా వసూలు చేసిన సొమ్మును రైతులకు తిరిగి చెల్లించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం X అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో
EP 6/2023 in O.S. 8/2015
DHR: జుత్తిగ సత్యనారాయణ
Vs
JDR: Dr. పాము శ్రీధర్
To: Dr. పాము శ్రీధర్, S/o కృష్ణమూర్తి, R/o D.No. 2-133, మొగల్తూరు, మొగల్తూరు మండలం

పై నెంబరు EP లో మీకు Order 21 Rule 64 Sale Notice అమలు పర్చు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువల్ల ఈ ప్రకటన ద్వారా సదరు Sale Notice అమలు జరపడమైనది. కాబట్టి ది. 19-01-2026 సం॥ తేదీన ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టులో మీరు స్వయముగా గాని మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను దాఖలు చేసుకొనవలసినదిగాను లేని యెడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.

By Order of Court
సం/- గునిశెట్టి శ్రీనివాసరావు
నర్సాపురం DHR తరపు అడ్వకేటు
8-1-2026 నర్సాపురం, సెల్: 95531 26234

నిర్వహణ గాలికి!

మార్టేరు- అత్తిలి ప్రధాన రహదారిలో ఆలమూరు వద్ద గొంతేరు డ్రెయిన్‌పై ఉన్న వంతెన నిర్వహణ లేక అధ్వానంగా మారింది. ఈ వంతెనకు ఇరువైపులా రహదారిపై మట్టి, ఇసుక పేరుకుపోయాయి. రక్షణ గోడలపై పొదులు ఎగబాకాయి. రహదారి సైతం కోతకు గురై గుంతలు ఏర్పడటంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశంపై ఆర్అండ్‌బీ ఏఈ యశ్వంత్ స్పందిస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

మడ అడవుల్లో చెరువుల తవ్వకాలు అడ్డగింత

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం దర్బరేవు వద్ద మడ అడవుల్లో ఆక్వా చెరువుల తవ్వకాలను శుక్రవారం అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు అడ్డుకున్నారు. అక్కడ పనులు చేస్తున్న పొక్లెయిన్‌ను సీజ్ చేశారు. దీంతో స్థానిక రైతులు, అధికారుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. కొన్నేళ్లుగా ఈ భూముల్ని సాగు చేస్తున్నామని, ఇటీవల ప్రభుత్వం పట్టాలు కూడా ఇచ్చిందని స్థానికులు అధికారులకు చెప్పారు. ఇవి ప్రభుత్వ భూములని, వీటిలో చెరువులు తవ్వడం చట్టవిరుద్ధమని అధికారులు వారికి స్పష్టం చేశారు. మడ అడవులను చెరువులుగా మార్చిన వారిపై కేసులు నమోదు చేసినట్లు అటవీశాఖ సెక్షన్ అధికారి సురేశ్, బీట్ ఆఫీసర్ కె.రామప్రసాద్ తెలిపారు.


చెరువులు తవ్విన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆలయంలో ఆభరణాల చోరీ

మొగల్తూరు, న్యూస్‌టుడే: తూర్పుతాళ్లు పరిధి గుత్తుల వారిమెరకలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 8న రాత్రి చోరీ జరిగింది. దుండగులు కిలో బరువున్న వెండి కిరీటం, ఇతర ఆభరణాలు చోరీ చేసినట్లు ఆలయ నిర్వాహకుడు గుత్తుల సుబ్బన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.వాసు తెలిపారు.

వృద్ధురాలి మెడలో గొలుసు..

నరసాపురం, న్యూస్‌టుడే: రహదారిపై నడిచి వెళ్తుండగా వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్లిన ఘటన నరసాపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. థామస్‌బ్రిడ్జి సమీపాన వృద్ధురాలు నడిచి వెళ్తుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమెను ఆపి రైల్వేస్టేషన్‌కు ఎటు వెళ్లాలని అడిగారు. ఆమె దారి చెబుతుండగా ద్విచక్రవాహనం వెనుక కూర్చొన్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు లాగాడు. ఆమె వారిని ప్రతిఘటిస్తూ కేకలు వేశారు. ఈ క్రమంలో గొలుసులో కొంత భాగం తెగి ఆమె చేతిలో ఉండగా.. మిగిలిన భాగంతో దుండగులు పరారయ్యారు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవని తణుకులోని జిల్లా ఆసుపత్రి క్లినికల్ సైకాలజిస్టు ఎన్‌వీఆర్ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. పోక్సో, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. ఎంఈవోలు డి.శుభాకరరావు, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

సాధన చేసి.. విజేతలుగా నిలిచి

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాల విద్యార్థులు. గత నెల 29, 30 తేదీల్లో తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన అంతర్ జిల్లా క్రీడోత్సవాల్లో రాణించి రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నిత్య సాధనతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని.. భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా గుర్తింపు పొందేందుకు కృషి చేస్తామని విద్యార్థులు చెబుతున్నారు.

క్రీడా కోటలో కొలువు కోసం

అంతర్ జిల్లా క్రీడోత్సవాల్లో బాట్మింటన్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో విజేతగా నిలిచా. గత ఆగస్టు నుంచి కళాశాలలో ఇచ్చిన శిక్షణ ఈ పోటీల్లో రాణించేందుకు దోహదపడింది. ఇదే స్ఫూర్తితో మరిన్ని పోటీల్లో రాణిస్తా. క్రీడా కోటలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం. **- బి.వర్షిణి**

శిక్షకుల ప్రోత్సాహంతో..

బాడ్మింటన్ డబుల్స్‌లో ద్వితీయ స్థానంలో నిలిచా. ఈ విజయం ఆత్మవిశ్వాసం పెంచింది. క్రీడల్లో రాణించేందుకు శిక్షకులు, సహచర విద్యార్థులు, కళాశాల యాజమాన్యం అందించిన సహకరించారు. భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే లక్ష్యం. **- సీహెచ్ సత్యరేణుక**

జాతీయ స్థాయిలో ఆడాలని..

అంతర్ జిల్లా క్రీడా పోటీల్లో రాణించడం ఎంతో స్ఫూర్తి నింపింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకొనే దిశగా సాధన కొనసాగిస్తా. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతా. **- టి.సృజన కృప సాగరిక**

నమ్మకం ఏర్పడింది

ఈ పోటీల్లో డిస్కస్ త్రోలో తృతీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నా. క్రీడల్లో రాణించేలా కోచ్‌లు, కళాశాల నిర్వాహకులు ప్రోత్సహించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో రాణిస్తాననే నమ్మకం ఏర్పడింది. ఇదే స్ఫూర్తితో మరింత సాధన చేస్తా. **- సీహెచ్ దీపిక**

అథ్లెటిక్స్‌లో విజేతగా..

100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో విజేతగా నిలిచారు. ఈ విజయాలు మరిన్ని పోటీల్లో రాణించగలననే నమ్మకం నింపాయి. క్రీడా కోటాల్లో ఉద్యోగం సంపాదించమే నా లక్ష్యం. **- డి.ఉషా సాయిశ్రీ**

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పాలకొల్లు రవాణా శాఖ అధికారులు శుక్రవారం పూలపల్లి బైపాస్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు యజమానులు, సిబ్బందికి నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి బస్సులో అత్యవసర ద్వారాన్ని ఏర్పాటు చేయడంతో పాటు దాని పని తీరును తరచూ పరిశీలించాలని ఎంవీఐ అజ్మీర బద్దు సూచించారు. పండగ రోజులుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం X అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో
EP 7/2023 in O.S. 9/2015
DHR: వేగేశ్న శ్రీనివాసరాజు
Vs
JDR: Dr. పాము శ్రీధర్
To: Dr. పాము శ్రీధర్, S/o కృష్ణమూర్తి, R/o D.No. 2-133, మొగల్తూరు, మొగల్తూరు మండలం

పై నెంబరు EP లో మీకు Order 21 Rule 64 Sale Notice అమలు పర్చు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువల్ల ఈ ప్రకటన ద్వారా సదరు EPలో Sale Notice అమలు జరపడమైనది. కాబట్టి ది. 20-01-2026 సం॥ తేదీన ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టులో మీరు స్వయముగా గాని మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను దాఖలు చేసుకొనవలసినదిగాను లేని యెడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.

By Order of Court
సం/- గునిశెట్టి శ్రీనివాసరావు
నర్సాపురం DHR తరపు అడ్వకేటు
8-1-2026 నర్సాపురం, సెల్: 95531 26234

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ఆరోగ్యంపై అవగాహన శిబిరం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి సమతుల్యమైన ఆహారం తీసుకొని శారీరక వ్యాయామం చేయాలని పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు అన్నారు. తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స కోశాధికారి, యోగా గురువు లయన్ బడుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నిత్య యోగా శిబిరంలో చిరు ధాన్యాలు, పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహనా శిబిరం నిర్వహించారు. అనంతరం డైమండ్స్ లయన్స్ తరపున రాగి జావ, చిరు ధాన్యాలతో చేసిన ఆహారం అందించారు. పలువురు వైద్యులు, యోగా, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికపై ఆకస్మిక తనిఖీ

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ శివారు ట్రినిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఏపీ సాంఘిక సంక్షేమ అంబేడ్కర్ గురుకులం మహాత్మా జ్యోతిరావు పులే బీసీ వేల్ఫేర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారి వై.నారాయణ శుక్రవారం సందర్శించి 100 రోజుల ప్రణాళికను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. స్లిప్‌టెస్ట్ నిర్వహణ, మార్క్స్ ఎంట్రీ పక్కాగా నిర్వహించి గైర్హాజరు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని ప్రధానోపాధ్యాయుడు తెలియజేశారు. మండల విద్యా శాఖాధికారులు వి.హనుమ, పీఎంకే జ్యోతి, నక్క శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లి చెరువులో వ్యర్థాలు పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. - దేవరాజు
✔ వ్యర్థాలు తొలగింపజేసి దోమల నివారణ చర్యలు చేపడతాం - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్
? వెంకట్రామా సినిమాహాల్ రోడ్డులో పందుల సంచారంతో పరిసరాలు కాలుష్యమవుతున్నాయి - విజయ్
✔ పందుల సంచారం అరికట్టేలా చర్యలు చేపడతాం - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

భవిష్యత్తుకు భరోసా

● పీఎం శ్రీ పాఠశాలల్లో నైపుణ్య శిక్షణ
● సాంకేతిక, అనుభవపూర్వక విద్యా బోధనకు కూటమి ప్రభుత్వం కృషి

విజ్ఞాన యాత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్‌కు దీటుగా అనుభవం, నైపుణ్యంతో కూడిన విద్యనభ్యసించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు ప్రతి మండలంలో ఉన్నత పాఠశాలలను పీఎం శ్రీగా ఎంపిక చేసి ప్రమాణాలతో కూడిన విద్య బోధించేలా కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా అత్తిలి బల్లిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు పీఎం శ్రీ నిధుల నుంచి కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు, వృత్తి విద్యా కోర్సులైన ఆటో మొబైల్, వ్యవసాయం, హస్త కళలు, చిత్రలేఖనం గ్రంథాలయం, విజ్ఞాన యాత్రలు, బాలికలకు ప్రాణ రక్షణ విద్యల్లో మెరుగైన శిక్షణ అందిస్తున్నారు.

కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు.. రసాయన చర్యలను పుస్తకంలో చదవడమే కాకుండా ప్రయోగశాలలో చేసి చూపడం ద్వారా విద్యార్థులు అవగాహనతోపాటు నైపుణ్యంతో విద్యనభ్యసిస్తారు. వివిధ మొక్కలు, జంతువుల నమూనాలు ప్రదర్శిస్తారు. మానవ శరీర నిర్మాణం చూసి అవగాహన పెంచుకుంటున్నారు.

వృత్తి విద్యా కోర్సులు.. ఆటో మొబైల్ వ్యవస్థ గురించి ల్యాబ్ ద్వారా ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకునేలా శిక్షణనిస్తున్నారు. వ్యవసాయ పరికరాల గురించి, సాగు విధానాల గురించి పిల్లలు ప్రత్యక్షంగా నేర్చుకుంటున్నారు.

స్కౌట్స్ - గైడ్స్.. బాలల్లో క్రమశిక్షణ, సేవా భావం పెంపొందించేలా స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణనిస్తూ పాఠశాల నుంచి ఉత్తమ విద్యార్థుల్ని తీర్చిదిద్దుతున్నాం.

క్రాఫ్ట్, డ్రాయింగ్‌లో శిక్షణ.. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఉపాధి పొందేలా విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయులతో చదువుతోపాటు హస్త కళలు, చిత్రలేఖనంలో శిక్షణ ఇస్తున్నాం. కుట్టు శిక్షణలో తర్ఫీదునిస్తున్నాం.

అత్యుత్తమ బోధన

విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నతంగా ఉండేలా పీఎం శ్రీ ద్వారా ఉత్తమ బోధన కొనసాగిస్తున్నాం. విద్యార్థులకు ఏటా విజ్ఞాన యాత్రల ద్వారా చక్కటి అనుభవపూర్వక విజ్ఞానం అందిస్తున్నాం.
- పెండ్యాల భరణీ కుమార్, ప్రధానోపాధ్యాయుడు, బల్లిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల

దానేశ్వరి ఆలయ హుండీల ఆదాయం లెక్కింపు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వ గ్రామంలో కొలువైన దానేశ్వరి అమ్మవారి ఆలయ హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ పాలకవర్గ ఛైర్మన్ పత్తి రామకృష్ణ పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. 90 రోజులకు రూ.8,80,542 ఆదాయం వచ్చిందని రామకృష్ణ తెలిపారు. ఆలయ పాలకవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే : ధనుర్మాసం సందర్భంగా గ్రామదేవత బలుసులమ్మ అమ్మవారికి శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రదీప్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సుమారు 400 మందికి అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల్‌సేవ చేసి ముగించారు.

నీటి నిల్వలు లేకుండా చూసుకోండి

తణుకు, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం గంధంవారి వీధిలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. వారంలో పొడివారం పాటించడం ద్వారా దోమలకు అడ్డుకట్ట వేయొచ్చని పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది కె.అనుషా, సువర్ణ, కె.రామకృష్ణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపాను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన నందమూరి తారక రామారావు చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 1983 జనవరి 9న ఎన్టీఆర్ తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి 43 ఏళ్లు పూర్తయిందన్నారు. ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటున్నారన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న న్యాయవాది వెంకటేశ్వర్లు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై తణుకు మండలం పైడిపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో సీనియర్ న్యాయవాదులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది కౌరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల మనిషి విచక్షణ కోల్పోవడం, అనారోగ్యానికి గురవుతారన్నారు. మత్తు పదార్థాలు విక్రయించినా.. రవాణా చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు, న్యాయవాదులు కామన మునిస్వామి, ఎస్‌కే మోతీ, అజయ్ కుమార్, పారాలీగల్ వాలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

మాట్లాడుతున్న తాతాజీ

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని ప్రిన్సిపల్ పి.నాగవేణి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ భాజపా బాధ్యుడు ఈతకోట తాతాజీ మాట్లాడారు. కళాశాలలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రిన్సిపల్ నాగవేణి మాట్లాడుతూ తరగతి గదులు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, గీతాలపనలు అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. భాజపా నాయకుడు రామగాని సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మారుతీ ఆలయంలో పూజలు

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం భాగ్యలక్ష్మీపేటకు చెందిన పలువురు మహిళలు, చిన్నారులు కోలాటం నేర్చుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మారుతీ ఆలయంలో గజ్జెపూజ నిర్వహించారు. ముందుగా స్వామి వార్లను దర్శించుకున్నారు. తిరుమల తిరుపతిలో వీరు కోలాట ప్రదర్శన ఇవ్వనున్నారు.

5751 మందికి పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

ఇరగవరం, న్యూస్‌టుడే: ఏలేటిపాడులో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. 258 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశామని తహసీల్దార్ ఎం.సుందరరాజు చెప్పారు. మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి 6,569 పాసు పుస్తకాలు వచ్చాయి. గ్రామ సభల ద్వారా 5,751 మందికి పట్టాదారు పుస్తకాలు అందించామన్నారు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం అత్తిలి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదుట సహకార సంఘాల ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 36వ జీవో తక్షణం అమలు చేయాలని, వేతన సవరణ చేపట్టాలన్నారు. సహకార సంఘాల వాటా ధనంపై రావాల్సిన ఆరు శాతం డివిడెండ్ వడ్డీని వెంటనే చెల్లించాలన్నారు. 2019 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారిని వెంటనే క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు.

దళితులను విస్మరించిన జగన్

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: దళితుల పట్ల వివక్ష చూపుతూ వారిని ఎన్నో రకాలుగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇబ్బందులకు గురి చేశారని తణుకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొండేటి శివ విమర్శించారు. కొవిడ్ సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను హింసించి ఆయన ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేరేపించారని ఆరోపించారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన డాక్టర్ సుధాకర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు అతడి కుమారుడికి ఉప తహసీల్దార్ ఉద్యోగం ఇచ్చి ఆదుకుందన్నారు. దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓటు నమోదు నిరంతర ప్రక్రియ

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని ఓటు నమోదుతో పాటు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పలువురు ప్రతినిధులు అన్నారు. శుక్రవారం శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నర్సయ్యఅగ్రహారంలో కలెక్టర్, రెవెన్యూశాఖల సహకారంతో నిర్వహించిన ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి ఎస్.ఎస్.రావు, రెవెన్యూ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎం.వెంకట్రావు, వీఆర్‌వోలు జి.యాకోబు, ఎ.శ్యామ్, వై.సన్యాసిరావు, నిర్వాహకుడు సీహెచ్.రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

జూద క్రీడలు అరికట్టాలి

తణుకు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా చట్టవిరుద్ధమైన కోడి పందేలు, జూద క్రీడలు అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పీవీ.ప్రతాప్, పట్టణ కార్యదర్శి ఎ.అజయ కుమారి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎస్సై శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇటువంటి సందర్భాల్లో క్రీడా పోటీలు నిర్వహించాలని కోరారు.

నీళ్ల ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అమరజీవి జలధారలో భాగంగా శుక్రవారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో అత్తిలి మట్టపర్తిగరువులో 90 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. సర్పంచి గంటా విజేత కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

రహదారి మధ్యలో గొయ్యి.. చూడకుంటే ప్రమాదమోయి

ఇరగవరం నుంచి అర్జునుడుపాలెం వెళ్లే రహదారిలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఆ ప్రాంతమంతా రాళ్లు లేచాయి. దీంతో వాహనాలు అదుపుతప్పి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. వెంటనే గోతులు పూడ్చించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఇరగవరం

ముందే వచ్చిన సంక్రాంతి

పెదతాడేపల్లి గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయుల సందడి

గోయంకా మహిళా కళాశాలలో వాసవీక్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో..

అత్తిలి : డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రంగవల్లి దిద్దుతున్న విద్యార్థిని

తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రాంగణాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హరిదాసు వేషధారణలు, భోగి మంటలు, పిండి వంటకాలు, గంగిరెద్దుల విన్యాసాలు, గొబ్బిళ్ల పూజలతో ఆయా ప్రాంగణాలు కళకళలాడాయి. మహిళలకు రంగవల్లులు, యువత, విద్యార్థులకు సంప్రదాయ వస్త్రధారణ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి పీఎంశ్రీ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సంబరాల్లో జిల్లా విద్యా శాఖాధికారి వై.నారాయణ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే బృందం

ఆనాల కుటుంబానికి మానవత సంతాపం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలి మండల మానవత గౌరవ ఛైర్మన్ ఆనాల ఆదినారాయణ చిన్న కుమారుడు అబిరామ్ ఇటీవల మరణించగా మానవత స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రారెడ్డి తదితరులు ఆదినారాయణ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అబిరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కడప జిల్లా మానవత అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, సంస్థ కెరీర్ గైడెన్స్ ఛైర్‌పర్సన్ రాధాపుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టి కేంద్రంపై సూచనలు

పట్టెంపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెంలో సంపద సృష్టి కేంద్రాన్ని శుక్రవారం ఉప ఎంపీడీవో ఎం.వెంకటేశు సందర్శించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్థానికుల నుంచి తడి, పొడి చెత్త సేకరణపై వివరించారు. పంచాయతీ కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

45 మందిపై బైండోవర్ కేసు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : సంక్రాంతి నేపథ్యంలో కోతాట, గుండాట, కోడి పందేలు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా ముందస్తుగా మండలంలో 45 మందిని అదుపులోకి తీసుకొని వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు.

నేడు ప్రారంభోత్సవాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : శనివారం అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలో నూతనంగా నిర్మించిన సీసీ రహదారిని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభిస్తారని, అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీడీవో శామ్యూల్ తెలిపారు.

యూటీఎఫ్ ఔదార్యం అభినందనీయం: ఎమ్మెల్సీ

బొమ్మిడి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల శాఖ ఔదార్యం అభినందనీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి కొనియాడారు. బొమ్మిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కాకిలేటి సాయిమోహన్ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఎడమ కాలుకు తీవ్ర గాయమై శస్త్రచికిత్సకు రూ.3 లక్షలు ఖర్చయింది. పేద కుటుంబం కావడంతో ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి యూటీఎఫ్ తరపున ఆర్థిక సాయం కోరారు. ఆ సంఘం మండలాధ్యక్ష, కార్యదర్శులు వునుముల రాంబాబు, జోగినాయుడు ఆధ్వర్యంలో రూ.82,500 విరాళాలుగా సేకరించారు. ఈ మొత్తాన్ని పాఠశాలలో విద్యార్థి తల్లికి ఎమ్మెల్సీ చేతులమీదుగా శుక్రవారం అందజేశారు.

ప్రయాణికుల భద్రతే ముఖ్యం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా బస్సులు నడపాలని జిల్లా రవాణాధికారి కృష్ణారావు పేర్కొన్నారు. ఆ శాఖ జిల్లా కార్యాలయంలో ప్రైవేటు ట్రావెల్స్, ఒప్పంద బస్సుల యాజమాన్యాలు, డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్సుల నిర్వహణ పాటించాల్సిన రహదారి నిబంధనల గురించి వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ ఆహ్వానం

25 SILVER JUBILEE CELEBRATIONS ALUMNI


Ln. గ్రంధి సత్యనారాయణ గారు
ఛైర్మన్

గత 25సం॥లుగా మా విద్యాసంస్థ అభివృద్ధికి సహకారం అందిస్తున్న మా శ్రేయోభిలాషులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు. నేడు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు విచ్చేయుచున్న

CA. V.V.N. లక్ష్మీనారాయణ గారు
సెక్రటరీ & కరస్పాండెంట్

అతిరథమహారథులకు, మా విద్యార్థినీ, విద్యార్థులకు, పూర్వ విద్యార్థులకు అందరికీ స్వాగతం-సుస్వాగతం
Principal & Staff
SRI VASAVI
GRANDHI MANIKYALA RAO (GMR)
JUNIOR, DEGREE & B.Ed Colleges
K.N.Road, Beside SBI, Tadepalligudem-2
Ph: 08818-221890, 93262 29278

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యుఎంఎఫ్‌బి తణుకు బ్రాంచ్ (08842)
డో.నెం.26-117, ఎస్.ఎస్.సి. బోస్ రోడ్, తణుకు-534211.
ఫోన్ నెం.:9653608842 E-mail: UBIN0908843@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తణుకు బ్రాంచ్ (08842), డో.నెం.26-117, ఎస్.ఎస్.సి.బోస్ రోడ్, తణుకు-534211 చిరునామాలో సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ **01-10-2025**న రుణగ్రహీతను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు: మెసర్స్ దేవి ఫాబ్రిక్ అండ్ ట్రేడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి గమిడి శ్యామల, యూనిట్ చిరునామా (యాజమాన్యం): దేవి ఎన్‌క్లేవ్ డో.నెం.2-145/1, చివటం టు వడ్లూరు రోడ్ ఉండ్రాజవరం, ప॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్-534218. నివాస చిరునామా: శ్రీ గమిడి శ్రీనివాస్‌రావు, డో.నెం.33/3/6 రామినీడి వారి వీధి ఇండియన్ పబ్లిక్ స్కూల్ దగ్గర, తణుకు పశ్చిమ గోదావరి ఆంధ్ర ప్రదేశ్-534211 మరియు హామీదారు : శ్రీ గమిడి శ్రీనివాస్, డో.నెం.33/3/6, ఇ.డీ.శీ.33/3/6, ఆంధ్రప్రదేశ్ 1 తనపుకు ఇండియన్ పబ్లిక్ స్కూల్ దగ్గర నుండి 3, రామినీడి వారి వీధి, ఆంధ్రప్రదేశ్ నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.**23,90,494.20** (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) ఆ నోటీసు అందిన తేదీ నుండి **60** రోజులలోపు తిరిగి చెల్లించండి.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/హామీదారులు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని **తేది.05.01.2026**న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపబడమైనది. ఋణగ్రహీత'లు సెక్యూర్డ్ ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) లోని నిబంధనలు గమనించగలరు.

ఋణగ్రహీత మరియు హామీదారులు/సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి రూ.**23,90,494.20** (అక్షరాలా ఇరవై మూడు లక్షల తొంభై వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తణుకు బ్రాంచ్, వారి చార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, చివటం గ్రామ పంచాయతీ, డోర్ నెం.1-61 సమీపంలో ఉన్న ఆర్.ఎస్.నెం. 27/8లో 240చ.గ.ల ఖాళీ స్థలంలో ఉన్న ఆస్తికి హద్దులు: తూర్పు: పర్వతం సోమేశ్వరరావు గోడ, దక్షిణం: దాసరి సత్యనారాయణ మరియు ఇతరుల స్థలం 42.9 అడుగులు, పడమర: గమిడి శ్రీనివాసరావు స్థలం 50 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 48 అడుగులు.

తేది : 05.01.2026 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తణుకు | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రద్ధాంజలి
మంచి మనిషి, స్నేహశీలి, మాకు అత్యంత ఆత్మీయులు శ్రీ KTV లక్ష్మీరెడ్డి గారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.
కీ॥శే॥ శ్రీ కర్రి తిరుపతి వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారు
కంతేరు సొసైటీ మాజీ అధ్యక్షులు
గుడిమెట్ల వీరవెంకట సత్యనారాయణరెడ్డి
శ్రీమతి ఆదిలక్ష్మి, పంచాయతీ సర్పంచ్, కంతేరు
డా॥ G.L. ఆదినారాయణరెడ్డి PT., BPT, MPT, ఆర్థోపెడిక్, MKCT, CSDN, OFTT, CMT, Sr. కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్
డా॥ G. అలేఖ్యరెడ్డి, PT., BPT, MPT, NEUROLOGY, Child Birth Educator, Sr. కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్
శ్రీ ప్రజ్ఞా ఫిజియోథెరపి & రిహాబిలిటేషన్ సెంటర్
గోదావరి అర్బన్ బ్యాంక్ ప్రక్కన, మీనాక్షి మెడికల్స్ వీధి, తణుకు
శ్రీ శరవణ్ ఫిజియోథెరపి క్లినిక్
శుభమస్తు ఫంక్షన్ హాల్ వెనుక, కోటి రూపాయల బిల్డింగ్ వీధి, వెలగలేరు
సెల్: 96761 77363, 89853 44255

శ్రద్ధాంజలి
మా సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రీ KTV రెడ్డి (లక్ష్మీరెడ్డి) గారి ఆకస్మిక మరణమునకు చింతిస్తూ.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.
శ్రీ కర్రి తిరుపతి వెంకటరెడ్డి (లక్ష్మీరెడ్డి) గారు
కంతేరు సొసైటీ మాజీ అధ్యక్షులు
ఘంటా శ్రీనివాసరావు, ఛైర్‌పర్సన్
దాంగ మునేశ్వరరావు, పర్సన్ మరియు సంఘ సభ్యులు, రైతులు.
సిబ్బంది: మండ శ్రీనివాస్, CEO, దిడ్ల భానుప్రసాద్, అవిడి హరీష్, కాడమంచిలి రాజు, జవ్వాది చిరుకృష్ణ
ది కంతేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి. నెం W.G. 4241 - కంతేరు

శ్రద్ధాంజలి
మా మిత్రులు రొటేరియన్‌గా, కంతేరు సొసైటీ అధ్యక్షుడిగా, M.G.F. వాకర్స్ ఇంటర్నేషనల్‌గా సేవా కార్యక్రమాలను నిర్వహించి పేరొందిన కేటీవీ రెడ్డి గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.
K.T.V. రెడ్డి గారు

బసవ రామకృష్ణ - శ్రీమతి శ్రీదేవి టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి	గమిని రామలక్ష్మీనారాయణ (రాంబాబు), గమిని బనియన్స్
చిట్టూరి వెంకటేశ్వరరావు వెంకటేశ్వర ఫర్నీచర్స్	చిక్కాల వెంకట సత్యనారాయణ ట్రెజరర్, వాకర్స్ అసోసియేషన్
నాయుడు సత్యనారాయణ వాకర్స్ సభ్యులు	యలమర్తి రాజేంద్రబాబు వాకర్స్ సభ్యులు

శ్రద్ధాంజలి
రోటరీ క్లబ్ సీనియర్ నాయకునిగా మంచితనాన్ని అణువణువునా నింపుకొని, స్నేహ మాధుర్యానికి ప్రాణమిచ్చి అందరి అభిమానం అందుకొన్న మా ఆత్మీయులు శ్రీ కె.టి.వి.రెడ్డి (లక్ష్మీరెడ్డి) గారి మరణం అందరికీ తీరని లోటు. వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ... అంజలి ఘటిస్తున్నాము.
శ్రీ కె.టి.వి.రెడ్డి గారు
రోటరీ క్లబ్ ఆఫ్ తణుకు

PHF Rtn. కలగర వెంకట కృష్ణ	Rtn. Dr. ఎస్.వి.శ్రీనివాసరావు
PHF Rtn. చిట్టూరి వెంకటేశ్వరరావు	PHF Rtn. యర్రంశెట్టి రామారావు
PHF Rtn. రాకేష్ అగర్వాల్	PHF Rtn. Dr. కె.సత్యనారాయణరాజు
PHF Rtn. మల్లిన అరుణ సారథి	Rtn. అక్కిన కాశీ విశ్వనాథం
Rtn. పోతుల శ్రీనివాసరావు	PHF Rtn. నూలి సత్యనారాయణమూర్తి
PHF Rtn. Dr. డి.శ్రీహరి	PHF Rtn. ఆనందం మస్తాన్‌రావు (బాబి)
Rtn. పుట్టా సత్యనారాయణ	PHF Rtn. పుట్టా రామచంద్రరావు
Rtn. ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం	PHF Rtn. ఎం.సత్యనారాయణరెడ్డి
Rtn. ఉద్దరాజు పవన్‌కుమార్‌రాజు	Rtn. రెడ్డి రంగారావు (RRR)
Rtn. మేడికొండ వెంకటేశ్వరరావు	PHF Rtn. అనపర్తి ప్రకాశరావు
PHF Rtn. జె.ఎస్.సుబ్రహ్మణ్యం	Rtn. Dr. వి.టి.శ్రీనివాసరెడ్డి
PHF Rtn. గోకవరపు సుధాకర్	PHF Rtn. Dr. వి.వెంకటరాజు
Rtn. ఆకుల శ్రీవెంకట శేషుబాబు	Rtn. మధినపూడి రామకృష్ణ శివరావు
Rtn. అడ్డాల సుబ్రహ్మణ్య రాజేంద్రప్రసాద్	PHF Rtn. ఐనంపూడి శ్రీదేవి

ఈనాడు వైఎస్సార్ కడప

శనివారం జనవరి 10, 2026 13

వ్రతంబూనితిమి వాసవీ మాతా

వాసవీ మాత మాలధారణలో భాగంగా మండల, అర్ధ మండల దీక్ష చేసిన భక్తులు, ఆర్య అనుబంధ సంస్థల సభ్యులు కడప నగరం అమ్మవారిశాలలో శుక్రవారం పూజలు నిర్వహించారు. తొలుత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. జనవరి 20న అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుగొండలో ఇరుముడి సమర్పించి దీక్ష విరమణ చేపట్టనున్నారు.
- న్యూస్‌టుడే, మారుతీనగర్(కడప)

వ్రతంలో పాల్గొన్న దంపతులు

సంక్రాంతి లక్ష్మలం.. ఊరెళ్తున్నాం

ముందస్తు సంక్రాంతి సంబరాలతో విద్యాలయాల్లో శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అదరహో అనిపించారు. ● ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు శనివారం నుంచి సెలవులివ్వడంతో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు ఇళ్లకు పయనమయ్యారు.
- న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ, ప్రొద్దుటూరు గ్రామీణ

జగనన్న పాపాల వెల్లువ!

పులివెందులలో రూ. 30 కోట్ల వరకు రుణాలు

ఆరా తీస్తే క్షేత్రస్థాయిలో కనిపించని లబ్ధిదారులు

ఈనాడు, కడప: వైకాపా హయాంలో ప్రవేశపెట్టిన 'జగనన్న పాల వెల్లువ' పథకం.. ఆచరణలో ఎన్నో లోపాలు.. పాపాలను మూటగట్టుకుంది. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ)ని బురిడీ కొట్టించింది. కాగితాల్లో భారీగా రుణాలిచ్చారు. ఇప్పుడు ఆరా తీస్తే రుణగ్రహీతలు కనిపించడం లేదు. రుణం చెల్లింపు కాలపరిమితి తీరిపోవడంతో రాబట్టడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. నోటీసులు ఇవ్వడానికి వారి చిరునామాలు వెతకడానికి డీసీసీబీ అధికారులు క్షేత్రస్థాయిలో తంటాలు పడుతున్నారు. తెర వెనుక కథపై ఆరా తీస్తే పులివెందులకు చెందిన కొందరు వైకాపా నేతలు, డీసీసీబీలో ఇద్దరు అధికారులు కలిసి రుణమాయ సాగించినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది.

ఓటరు జాబితా ఆధారంగా నమోదు

జగనన్న పాల వెల్లువ పథకం కింద మహిళా పాడి రైతులకు రుణాలివ్వాలని గత వైకాపా ప్రభుత్వం నిర్ణయించింది. పాలను అమూల్ కంపెనీకే విక్రయించాలనే షరతుతో డీసీసీబీ ద్వారా రుణాలు ఇప్పించింది. జిల్లాలో రూ. 30 కోట్ల వరకు లక్ష్యంగా పెట్టుకోగా.. సింహభాగం పులివెందుల నియోజకవర్గానికే కేటాయించారు. అక్కడ రైతుల నుంచి అప్పటి ఆర్‌బీకేల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే నిబంధన ఉన్నప్పటికీ పట్టించుకోలేదు. ఓటరు జాబితా ఆధారంగా పేర్లు నమోదు చేసి ఒక్కో వ్యక్తికి రూ. 80 వేల నుంచి రూ. 90 వేల వరకు చెల్లించినట్లు నమోదు చేశారు. వీటిలోనూ 90 శాతం వరకు పులివెందుల, వేంపల్లె పీఏసీఎస్‌ల పరిధిలోనే ఇచ్చినట్లు చూపారు. అవి రికవరీ కాకపోవడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

మాయ చేసిన ఇద్దరు అధికారులు

మూడేళ్ల కింద రుణం ఇచ్చిన సమయంలో పని చేసిన బ్యాంకు డీజీఎంతో పాటు వైకాపాతో అంటకాగిన ఓ అధికారిణి పాత్ర ఉన్నట్లు తేలింది. పీఏసీఎస్‌ల నుంచి కాకుండా ఏకంగా డీసీసీబీ నుంచే రుణాలను కేటాయించేలా చేసినట్లు విమర్శలు ఎదుర్కొంటున్నారు. రుణంతో పాడి పశువును కొనుగోలు చేసి పాలు సరఫరా చేసిన తర్వాత బిల్లు చెల్లింపు నుంచి కంతుల మేర వసూలు చేసుకోవాలనే నిబంధన ఉంది. మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక కంతు కూడా చెల్లించని దాఖాలాలున్నాయి. రుణాలు తిరిగి చెల్లించని వారికి తాఖీదులు జారీ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా సహకార శాఖ ఆదేశించడంతో జగనన్న పాల వెల్లువలో రుణాల మాయ వ్యవహారం బయటికి వచ్చింది. రుణగ్రహీత వివరాలు క్షేత్రంలో కనిపించకపోవడంతో మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యల వద్దకు వెళ్లి రుణాలు తీసుకున్న వారి వివరాలుంటే ఇవ్వాలని డీసీసీబీ అధికారులు కోరుతున్నారు.

ఆట ముగిసింది.. విజేతలెవ్వరో తేలింది

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు వేదికగా నాలుగు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి బాలికల అండర్-14 వాలీబాల్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. హోరాహోరీగా సాగిన పోరులో పశ్చిమ బెంగాల్ జట్టు విజేతగా నిలిచింది. ఆటలను చూసేందుకు పెద్దసంఖ్యలో క్రీడాభిమానులు తరలివచ్చారు.

నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్న పశ్చిమ బెంగాల్ - హరియాణా క్రీడాకారిణులు

గెలిచిన సంతోషంలో విజేత జట్టు సభ్యుల ఉద్వేగం

సమయం లేదు మిత్రమా

ఉత్సవాలకు చకచకా ఏర్పాట్లు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రం గండికోట ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించే వారసత్వ ఉత్సవాలకు ముస్తాబవుతోంది. అన్నివర్గాల వారు తిలకించేందుకు అనువుగా వేదికను తీర్చిదిద్దుతున్నారు. సమయం దగ్గర పడుతుండడంతో అధికార యంత్రాంగం, ఈవెంట్ మెనేజ్‌మెంట్ యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోంది. గండికోట వైభవం 3డీలో తిలకించేలా ఈ సారి 'డోమ్ ఎక్స్‌పీరియన్స్'ను అందుబాటులోకి తేనుంది.

ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ శ్రీధర్

పోలీసుల భారీ భద్రత

పర్యాటకులు భారీగా తరలివస్తారనే ఉద్దేశంతో నిఘా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. గండికోటను ఆయన శుక్రవారం సందర్శించి భద్రతా ఏర్పాట్లపై సూచనలిచ్చారు.

జయప్రదానికి వినతి

గండికోట వారసత్వ ఉత్సవాలను ప్రజలు జయప్రదం చేయాలని కలెక్టర్ శ్రీధర్ కోరారు. ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీలో అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఇవీ కార్యక్రమాలు...: ● కళాకారులతో సంగీత, నృత్య, నాటక, హాస్య ప్రదర్శనలు ● అడ్వెంచర్ క్రీడలు, బోటింగ్, ట్రెక్కింగ్, హెలికాప్టర్, ఎయిర్ బెలూన్‌తో విహంగ వీక్షణం, గ్రామీణ క్రీడల ప్రదర్శన. ● రాత్రివేళ బస చేసేందుకు టెంట్ హౌస్‌లు, సంప్రదాయ రుచులను అందించే ఫుడ్ స్టాళ్లు ● గ్రామీణ చేతి వృత్తి కళాకారులు రూపొందించిన ఉత్పత్తులు, హ్యాండ్ లూమ్స్, సంప్రదాయ కళారూపాల ప్రదర్శన, విక్రయశాలలు. ● ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక ప్రదర్శనలు. ● మంగ్లీ, రామ్ మిర్యాల, శివమణి వంటి ప్రముఖ కళాకారులతో కార్యక్రమాలు.

గండికోట.. రహస్యాన్ని ఛేదిద్దాం

రేపటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు

ఈనాడు, కడప-జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: చారిత్రక వైభవానికి సజీవ సాక్ష్యం.. తెలుగువారి శౌర్యప్రతాపాలకు నిలువెత్తు నిదర్శనం.. గండికోట. పర్యాటకుల స్వర్గధామంగా 'గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా'గా పేరొందిన ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరం. శత్రుదుర్భేద్యమైన కోట దుర్గం.. పచ్చదనాన్ని కప్పుకొన్న ప్రకృతి అందాలు. ఔరా అనిపించే శిల్పాకళా నైపుణ్యం. ఘన చరిత్ర ఈ కోట సొంతం. ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు ఇక్కడ వారసత్వ ఉత్సవాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధుల్నీ కేటాయించింది. ఈ నేపథ్యంలో గండికోటలో సందర్శించాల్సిన ప్రాంతాల గురించి తెలుసుకుందాం.

పెన్నాలోయ 'గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా'గా ప్రసిద్ధి. పడమర, ఉత్తర దిక్కుల్లో పెన్నానది దాదాపు 300 అడుగుల లోతులో 250 అడుగుల వెడల్పుతో ప్రవహిస్తుంటుంది.

రంగనాథాలయం ఆలయ ప్రస్తావన క్రీ.శ.1557 నాటి ఒక శాసనంలో కనిపిస్తుంది. ఆలయ నిర్మాణ శైలి విజయనగర రాజుల కళాభిరుచికి నిదర్శనంగా నిలుస్తుంది.

బందీఖానా నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షల అమలుకు సాక్ష్యంగా నిలుస్తుంది ఈ కట్టడం.

జుమ్మా మసీదు మీర్ జుమ్లా నిర్మించారు. మూడు ప్రవేశ ద్వారాలతో ఇస్లామిక్ భారతీయ శిల్పకళా నైపుణ్యాల మేళవింపుతో ఒకేసారి 300 మంది ప్రార్థనలు చేసుకునేలా ఉంటుంది. లోపల 64, వెలుపల 32 గదులున్నాయి.

మాధవరాయ ఆలయం క్రీ.శ.16వ శతాబ్దానికి చెందిన శాసనాల్లో ఈ ఆలయ ప్రస్తావన ఉంది. ఇక్కడి శిల్పకళ, నిర్మాణం విజయనగర రాజుల కాలానిదిగా చరిత్రకారులు చెబుతున్నారు.

ధాన్యాగారం జుమ్మా మసీదు పక్కనే ఎత్తయిన ధాన్యాగారం కనిపిస్తుంది. కరవు కాటకాలు, ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు ఇందులో ధాన్యాన్ని నిల్వ చేసేవారు.

కత్తుల కోనేరు పూర్వం యుద్ధం ముగిసిన తర్వాత సైనికులు తమ కత్తులను ఇక్కడి కోనేరులో కడిగేవారని.. అందుకే దీనికి ఆ పేరు వచ్చిందంటారు. ఇప్పటికీ నీరు ఎరుపు రంగులోనే ఉండటం విశేషం.

ముకోణం: అన్నదాతా.. అరచేతిలోనే సమాచారమంతా!

పంట సాగు సమయం.. తెగుళ్లు, చీడపీడలు ఆశిస్తే ఏ మందు పిచికారీ చేయాలో తెలుసుకునేందుకు.. నూర్పిడి తర్వాత దిగుబడులు ఎక్కడ విక్రయించుకోవాలి, ఎలాంటి ధర ఉందో ఆరా తీసేందుకు.. అమలు చేసే పథకాలు, కార్యక్రమాల వివరాలు అవగాహన కల్పించుకునేందుకు ప్రభుత్వం ఒక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. అదే వ్యవసాయ సమాచార నిర్వహణ(ఏపీఏఐఎంఎస్) వ్యవస్థ. దీంతో కర్షకుడు పంటల సాగుకు అవసరమయ్యే సమాచారం తెలుసుకోవచ్చు. నేరుగా వ్యవసాయ శాఖ అధికారులకు కానీ శాస్త్రవేత్తలతో ఫోన్‌లో మాట్లాడాలనుకున్నా యాప్‌లో అందుకు సంబంధించిన వివరాలుంటాయి. ఇందుకు రైతులు చేయాల్సిందల్లా మీ సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లడమే. అక్కడ సిబ్బంది మీ చరవాణిలో ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ డౌన్‌లోడ్ చేయిస్తారు. - న్యూస్‌టుడే, కడప వ్యవసాయం

హలో రాజంపేట

మాట్లాడుతున్న సినీ కథానాయకుడు నిఖిల్ సిద్ధార్థ.. చిత్రంలో గంగిరెడ్డి

రాజంపేట మండలం బోయనపల్లిలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయం వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సినీ కథానాయకుడు నిఖిల్ సిద్ధార్థ హాజరై విద్యార్థులతో కొద్దిసేపు నృత్యం చేసి ఉత్సాహపరిచారు.
- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

ఇంత స్మార్ట్‌గా ఎలా అందిస్తున్నారు!

సీకేదిన్నె జిల్లా పరిషత్ పాఠశాలలోని స్మార్ట్ కిచెన్‌ను దిల్లీకి చెందిన ఐసీసీ సీనియర్ మేనేజర్ రిషిక, ఈఎం శ్రద్ధా శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. స్మార్ట్ కిచెన్ ద్వారా ఎన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నారు.. సమయానుకూలంగా ఎలా చేరవేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను ప్రశ్నించారు. స్మార్ట్ కిచెన్ శుభ్రత.. అక్కడి వసతులు.. పనిచేస్తున్న సిబ్బంది వంటి అంశాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వారి వెంట ప్రాజెక్ట్ అసోషియేట్ మల్హోత్రా, డీఈవో కార్యాలయం ఏడీ అనిల్‌కుమార్, ఎంఈవో రమాదేవి, ఏపీఎం రాజు ఉన్నారు. - న్యూస్‌టుడే, చింతకొమ్మదిన్నె

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our **PRODDATUR** Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT CC	50	60,000	30,00,000
LT C	50	30,000	15,00,000
FT T	40	10,000	4,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr. G. VIJAYA BHASKAR**, for further details.
Mobile No. **80082-88878**, Landline: **08564-256733, 243978**

వేసవిలో గట్టెక్కేలా!

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఈ ఏడాది వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు దృష్టి సారించారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే జల ఘోష ఎదురుకానున్న పల్లెల సమాచారాన్ని సేకరించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అవసరమైన రూ. 4.04 కోట్లు జిల్లాకు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

అంశం	గ్రామాలు	నిధులు (రూ.లక్షల్లో)
అద్దె బోర్లు	26	9.146
బోర్ల శుభ్రం	26	18
బోర్ల లోతు తవ్వకం	78	76.9
పశువులకు నీటి రవాణా	90	63.52
గ్రామీణకు నీటి రవాణా	142	272.99

ఇవీ గుర్తించిన అంశాలు

● గొట్టపు బావుల్లో భూగర్భ జలాల పెంపునకు చర్యలు ● గ్రామీణులు, పశువులకు ట్యాంకర్ల ద్వారా సరఫరా. ● ప్రైవేట్ గొట్టపు బావులను అద్దెకు తీసుకోవడం. ● గొట్టపు బావుల్లో పూడికతీత.

నియోజకవర్గాల వారీగా నిధుల ప్రతిపాదనలు

నియోజకవర్గం	నిధులు (రూ.లక్షల్లో)
జమ్మలమడుగు	12.37
కమలాపురం	32.51
రాజంపేట	47.50
మైదుకూరు	62.58
పులివెందుల	103.81
బద్వేలు	181.80

అనిశా వలలో అవినీతి వీఆర్వో

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ మంజూరుకు అవసరమైన ఎన్‌వోసీ జారీకి లంచం తీసుకుంటూ మంటపంపల్లె రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసులు అవినీతి నిరోధక శాఖ(అనిశా) అధికారులకు శుక్రవారం దొరికిపోయారు. కడప ఏసీబీ డీఎస్పీ జి.సీతారామారావు వెల్లడించిన వివరాల మేరకు.. గుంటికాడిపల్లెకు చెందిన చింతకుంట రాజారెడ్డికి 1.79 ఎకరాలు, ఆయనకు వరుసకు సోదరుడైన రమణారెడ్డికి 3.51 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్‌కు అవసరమైన ఎన్‌వోసీ కోసం రెవెన్యూ అధికారులకు గత నెల 19న దరఖాస్తులు సమర్పించారు. ఒక్కో దరఖాస్తుకు రూ. తొమ్మిది వేలు లంచం, చలానా రుసుం రూ. 2 వేలు చొప్పున మొత్తం రూ. 22 వేలు ఇవ్వాలని వీఆర్వో శ్రీనివాసులు డిమాండ్ చేశారు. చివరికి రూ. 20 వేలకు అంగీకరించారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని రాజారెడ్డి అనిశా అధికారులను సంప్రదించారు. వారి సూచనల మేరకు రూ. 15 వేలు ఇస్తుండగా డీఎస్పీ జి.సీతారామారావు ఆధ్వర్యంలో అధికారులు ఒంటిమిట్టలో వీఆర్వోను పట్టుకున్నారు. కేసు నమోదు చేసి కర్నూలు అనిశా కోర్టుకు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఎవరైనా పనులు చేయకుండా లంచం కోసం వేధిస్తే 9440446191 నంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు.

నగదుతో శ్రీనివాసులు

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : 99899 97626

కరెంటోళ్లకు కనక మహాలక్ష్మి

సమకూరిన అధనం రూ. 70.12 లక్షలు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థ పరిధిలో కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల డివిజన్లున్నాయి. జిల్లావ్యాప్తంగా 5,844 కిలోవాట్ల మేర వినియోగదారులు అదనంగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. క్రమబద్ధీకరణకు వినియోగదారులకు రాయితీపై గడువు ఇస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాదిలో 50 శాతం రాయితీతో వసూలుకు ఆదేశాలు ఇచ్చింది. తొలుత ఒక గడువు ఇచ్చింది. మళ్లీ ఆగస్టు నుంచి డిసెంబరు 31 వరకు మరోసారి అవకాశం కల్పించింది. తాజాగా ఆ గడువు ముగిసింది. వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు.

వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్తు అధికారులు

అదనపు వినియోగం 5,844 కిలోవాట్లు

అదనపు లోడు క్రమబద్ధీకరణతో విద్యుత్తు సంస్థకు రూ. 70,12,800 ఆదాయం సమకూరింది. నాలుగు డివిజన్లలో రెండోసారి ఇచ్చిన అయిదు నెలల గడువులో 3,633 సర్వీసులకు వినియోగదారులు ముందుకొచ్చారు. దీంతో 5,844 కిలోవాట్లు అదనంగా ఇప్పటి వరకు వినియోగిస్తున్నట్లు తేలింది. క్రమబద్ధీకరణలో భాగంగా డెవలప్‌మెంట్ ఛార్జెస్ కింద రూ. 58.44 లక్షలు, సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ. 11,68,800లను వసూలు చేసింది. మొత్తం కలిపి రూ. 70,12,800 వసూలైంది.

ఇకపై పూర్తిగా చెల్లింపు

రాయితీ విధానం ముగియడంతో ఇకపై వినియోగదారులు పూర్తి మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. తాము తీసుకున్న కిలోవాట్లకు మించి వినియోగిస్తున్నారనే విషయాన్ని అధికారులు గుర్తించి ఇకపై కూడా నోటీసులు ఇస్తారు. అప్పుడు పూర్తి మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది. కొత్తగా గృహాలకు ఇచ్చే సర్వీసులకు పట్టణాల్లో 5 కిలోవాట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్లకు సర్వీసు ఇస్తారు. మరీ మారుమూల ప్రాంతమైతే. వినియోగదారు పరిస్థితిని గమనించి ఒక కిలోవాట్‌తో కూడా సర్వీసు ఇచ్చే వీలుంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

(c) eenadu

రారండోయ్ గండికోట ఉత్సవాలకు..

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: గండికోట ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని జిల్లా ప్రజలంతా తరలిరావాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కడప నగరంలోని గండికోట ఉత్సవాలకు సంబంధించి శుక్రవారం మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ మార్గ్ నుంచి మొదలైన ర్యాలీ ఎర్రముక్కపల్లెకూడలి, ఐటీఐ సర్కిల్, బిల్టప్, అల్మాస్‌పేట, అన్నమయ్య కూడలి, మాసాపేట, అప్సర కూడలి మీదుగా వైజంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. దేశం గర్వించేలా ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. నగరపాలక ఉద్యోగులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన ర్యాలీలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, అధికారులు, ఇతరులు

12న సంప్రదాయ ఆటల పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కడప వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 12న సంప్రదాయ ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషా తెలిపారు. స్కిప్పింగ్, తొక్కుడుబిల్ల, కర్రసాము, డికోరి ఆట, టగ్‌ఆఫ్‌వార్, గాలి పటాల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు, ప్రజాప్రతినిధులు ఈ సంక్రాంతి సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మందులు కావాలంటే.. వేచి ఉండాల్సిందే!

● ఫార్మసీ విభాగంలో మందులిచ్చే చోట దుస్థితి

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఫార్మసీ విభాగం (డ్రగ్స్ స్టోర్)లో అడుగు పెట్టేందుకు చోటు లేనంతగా మారిపోయింది. ఈ విభాగం నుంచి ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సూదులు, మందులు, మాత్రలు, శస్త్ర చికిత్స పరికరాలు, ఇతర అన్ని రకాల మందులు ఇవ్వాల్సి ఉంటుంది. సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి వచ్చిన మందులు ఇక్కడే నిల్వ చేసి ఇక్కడి నుంచి ఐపీ, ఓపీ విభాగాలకు కావాల్సిన అన్ని వైద్య పరికరాలు, మందులు సరఫరా చేస్తారు. దీంతో ఇక్కడ ఉన్న అన్ని గదులు మందుల పెట్టెలతో నిండిపోయాయి. దీంతో మనుషులు తిరగాలన్నా ఖాళీ స్థలం లేదు.

ఫార్మసీ విభాగంలోకి వెళ్లేందుకు దారి లేకుండా ఇలా..

ఇదీ పరిస్థితి!

★ నిత్యం వందలాది మంది రోగులు నెల మందులు తీసుకునేందుకు ఇక్కడికే రావాలి. వార్డుల్లోకి, క్యాజువాలిటీలోకి మందులు తీసుకెళ్లడానికి ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు ఇండెంట్‌కు వచ్చే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఇక్కడ పని చేసే సిబ్బంది దాదాపు 20 మంది కూర్చోవాలన్నా మందుల పెట్టెల మధ్యలోనే కూర్చోవాల్సిన పరిస్థితి తలెత్తుతోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ప్రతి రోజూ నెల మందులకు వచ్చే వారి సంఖ్య రోజుకు దాదాపు 150 నుంచి 250 వరకు ఉంటుంది. వీరంతా మందుల కోసం ఇక్కడే బారులు తీరి ఉంటారు. ఈ విభాగం మొత్తం మందుల డబ్బాలతో నిండిపోవడంతో ఈ ప్రాంతం మొత్తం చీకటిగా ఉండి ఊపిరిక కూడా ఆడట్లేదు. ఇక్కడున్న స్థలం సరిపోవడం లేదు. గదులు, కారిడార్, హాల్ ఇతర ప్రదేశాలన్నీ మందుల డబ్బాలతో నిండిపోయాయి. మందులకోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఊపిరాడటం లేదు

నా పేరు అచ్చమ్మ. మాది ఖాజీపేట. అయిదేళ్లుగా మధుమేహం, రక్తపోటు ఉంది. మొదటి నుంచి ఈ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకుంటున్నా. ప్రతి నెలా మందులు ఇక్కడ నుంచే తీసుకెళతాను. నెల మందులు ఇచ్చే విభాగంలో నిల్చోవాలన్నా స్థలం ఉండదు. పెద్ద ఎత్తున మందుల బాక్సులు ఉంటున్నాయి. వెలుతురు సరిగా ఉండట్లేదు. వరుసలో నిల్చుని మందులు తీసుకునే లోపు ఊపిరి ఆడకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం.

\- అచ్చమ్మ, నెల మందులకు వచ్చిన రోగి

ఇబ్బందులు పడుతున్నాం

నా పేరు వెంకటరెడ్డి మాది కమలాపురం. గత రెండేళ్ల కిందట తిరుపతిలో గుండెకు స్టంట్ వేశారు. మందులు ప్రైవేట్‌లో తీసుకుందామంటే దాదాపుగా రూ.రెండు వేలకు పైగా అవుతుంది. అంత డబ్బులు పెట్టలేక సర్వజన ఆసుపత్రికి వస్తున్నా. ఇక్కడ మందులు తీసుకోవాలంటే వరుసలో నిల్చోవాల్సి వస్తోంది.

\- వెంకటరెడ్డి, నెల మందులకు వచ్చిన రోగి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఈడిగ / గౌడ్ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఈడిగ / గౌడ్ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఈడిగ / గౌడ్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జనవరి 10న), రేపు (ఆదివారం, జనవరి 11న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ఆన్‌లైన్ కోర్సులు సద్వినియోగం చేసుకోవాలి

వైవీయూ, న్యూస్‌టుడే: రెగ్యులర్ కోర్సులతో పాటు ఆన్‌లైన్ కోర్సులు చదవాలని.. అధిక నాణ్యతగల విద్యనందించే స్వయం, స్వయంప్లస్, మూక్స్ ఆన్‌లైన్ కోర్సులలో ప్రతి విద్యార్థి నమోదు కావాలని వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. పీఎం-యూ పీఎం ఉష ఆధ్వర్యంలో ఓపెన్ డిస్టెన్స్ ఆన్‌లైన్ కోర్సులైన స్టడీ వెబ్ ఆఫ్ యాక్టివ్ లర్నింగ్ ఫర్ యంగ్ యాస్పిరింగ్ మైండ్ (స్వయం) మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ (మూక్స్) కార్యక్రమాల అమలుపై వర్క్‌షాపును స్థానిక వైవీయూలోని అన్నమయ్య సెనెట్ హాల్లో శుక్రవారం నిర్వహించారు.

జనంబాట పట్టాం.. లోపాలు సరిదిద్దుతున్నాం

కమలాపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకే 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం చేపట్టినట్లు విద్యుత్తు శాఖ ఎస్ఈ రమణ తెలిపారు. అధికారులతో కలిసి కొండాయపల్లె గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఇంటింటికీ తిరిగి పన్నెండు లోపాలను గుర్తించి అందులో రెండింటిని వెంటనే పరిష్కరించారు. మిగిలినవి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు. సౌర పలకల ఏర్పాటుతో ఉచితంగా విద్యుత్తు పొందే అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు 64 ప్రాంతాలను సందర్శించి 435 లోపాలను గుర్తించి 198 వెంటనే పరిష్కరించామని చెప్పారు. మిగిలినవి ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఆయన వెంట డీఈఈ కిరణ్, ఏఈ చాంద్‌బాషా, విద్యుత్తు సిబ్బంది ఉన్నారు.

ఒంటిమిట్ట: వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తామని విద్యుత్తు తిరుపతి ఎస్పీడీసీఎల్ సీజీఎం ఎన్.శోభా వాలంటీనా అన్నారు. కరెంటోళ్ల జనబాటలో భాగంగా కొత్త మాధవరంలో ఆమె శుక్రవారం పర్యటించారు. సమస్యలపై ఆరా తీశారు. గ్రామస్థులు దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజీఎం వెంట కడప ఈఈ ఎన్.హరిసేవ నాయక్, డీఈ పి.సుబ్రహ్మణ్యం, ఏఈ సి.జయకేశవరెడ్డి ఉన్నారు.

చేనేత నాయకులతో మాట్లాడుతున్న ఎస్పీడీసీఎల్ సీజీఎం శోభా వాలంటీనా

నేటి నుంచి ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలకు వర్సిటీ అధికారులు శనివారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. ఈ నాలుగు ట్రిపుల్ ఐటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 24 వేల మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి సంక్రాంతి సెలవులు ప్రకటించారు. దీంతో విద్యార్థులు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ నుంచి స్వస్థలాలకు బయలుదేరారు. పులివెందుల డిపో అధికారులు విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఈ నెల 19న ఆయా క్యాంపస్‌లకు చేరుకోవాల్సి ఉంటుందని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామిగుప్తా వివరించారు.

జగన్‌లో ఇంకా అవే అరాచక ఆలోచనలు

ఈనాడు, కడప: మాజీ సీఎం జగన్‌లో అరాచక ఆలోచనల తీరు మారలేదని భాజపా నేత, 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత కార్యక్రమాల అమలుపై అధికారులతో కడపలో శుక్రవారం సమీక్షించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 'రాష్ట్ర అప్పులపై జగన్ అసత్యాలు పలుకుతున్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించే సమయానికి అన్ని రకాల అప్పులు కలుపుకొని రూ.2,57,500 కోట్లుగా జగన్ చెప్పారు. 2019లో చంద్రబాబు పదవి నుంచి దిగిపోయే నాటికి రూ.3,90,247 కోట్లుగా వివరించారు. ఇందులో ఏది నిజమో? ఏది అబద్ధమో? అర్థం కావడంలేదు. తన పాలనలో మైనింగ్ మాఫియా, భూముల కొనుగోలు, అమ్మకాల ద్వారా వచ్చిన అవినీతి సొమ్ము ఏ ఖాతాకు వెళ్లాయో చెప్పాలని' డిమాండ్ చేశారు. మరోసారి రాజధానిపై మాట్లాడి అభినవ తుగ్లక్‌లాగా జగన్ వ్యవహరించారని ధ్వజమెత్తారు.

★ **వివరాలు లేకుండా ఎలా వస్తారు? :** వివరాలు లేకుండా సమావేశానికి ఎందుకొచ్చారంటూ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను 20 సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రయోజిత కార్యక్రమాలపై కలెక్టరేట్‌లో అధికారులతో లంకా దినకర్ శుక్రవారం సమీక్షించారు. కేంద్ర ప్రయోజిత కార్యక్రమాలు పలు అమలు చేస్తుండగా వాటి వివరాలతో రాకుండా సమావేశానికి అధికారులు రావడంపై గట్టిగా నిలదీశారు. అక్కడి నుంచి వెళ్లిపోయిన అధికారులు తర్వాత కొంత సమయానికి సమాచారంతో సమావేశానికి వచ్చారు. దేశంలోని 112 ఆకాంక్షిత జిల్లాల్లో 2025లో మార్చి, జూన్ మాసాల్లో త్రైమాసిక ర్యాంకింగ్‌లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, ఇందుకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ కృషిని అభినందించారు. ఈ సమీక్షకు కడప కమిషనర్ మనోజ్‌రెడ్డి హాజరయ్యారు.

అధికారులతో సమీక్షిస్తున్న లంకా దినకర్. చిత్రంలో సీపీవో హాజరతయ్య, ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వరనాయుడు, ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

జిల్లా క్రికెట్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కడప క్రీడలు, న్యూస్‌టుడే : వైఎస్‌ఆర్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో శుక్రవారం చేపట్టిన జిల్లా క్రికెట్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా మునికుమార్‌రెడ్డి, కార్యదర్శిగా రెడ్డిప్రసాద్, ఉపాధ్యక్షుడిగా సాయిపృథ్వీతేజ్, సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారిగా కరుణాకర్, కౌన్సిలర్‌గా విష్ణుమోహన్‌రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గంతో జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు

23 నుంచి గ్రామీణ ప్రాంత యువకులకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు: కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 23 నుంచి నిరుద్యోగులకు సెల్‌ఫోన్ రిపేర్స్-సర్వీస్, ఫొటోగ్రఫీ-వీడియోగ్రఫీలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆరీఫ్ తెలిపారు. మరిన్ని వివరాలకు 94409 05478, 99856 06866 మొబైల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

APSRTC

SHORT TENDER NOTICE పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Toilet Block and Septic Tank in Bus Station at Ramabhadrapuram in Vizianagaram District. 2. Providing CC Pavement to Yard for the Bus Station at Amadalavalasa, Srikakulam District. 3. Providing CC Pavement in place of damaged drive way from sub way to Platform No.7 in DB PNBS, at Vijayawada, NTR District. 4. Improvements to damaged CC Pavement at In Gate of Bus Station at Chilakaluripet, Palnadu District. 5. Construction of Bus Station (3 Platforms) at Domale, Prakasam District. 6. Providing CC Pavement to the drive way and Yard in Bus Station at Chinnamandem, Annamayya District. 7. Construction of 500 users Septic Tank for Toilets in Bus Station at Badvel, YSR District. 8. Construction of Temporary Bus Station at Gooty, & (9). Expansion of Bus Station (3 Platforms) at Rayadurg & (10). Construction of Toilet Block in Temporary Bus Station at Gooty, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 21.01.2026, 4.00 PM, Bid Submission Closing Date & Time : 27.01.2026, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 23/CCE/APSRTC/2025-26, Dt.07.01.2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada

ROC No.573/2011/A1, తేదీ: 09.01.2026

ప్రొద్దుటూరు పురపాలక సంఘము

బహిరంగ వేలం ప్రకటన

ప్రొద్దుటూరు పురపాలక సంఘంనకు చెందిన వివిధ ఏరియాలలో ఖాళీగా వున్న షాపు రూములను నెలసరి బాడుగ ప్రాతిపదికపై 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకు నెలసరి బాడుగపై తేదీ: 20.01.2026 మంగళవారం ఉదయం 11.00 గంటల నుండి మునిసిపల్ ఆఫీసు నందు బహిరంగవేలము జరుపుటకు నిర్ణయించబడినది. వివరములు ఈ క్రింద తెలుపబడినది.

వ. నెం.	లొకాలిటీ	కేటగిరీ	షాపు రూము నెంబర్లు	మొత్తం షాపు రూములు
1	గాంధీరోడ్‌లోని వసంతపేట షాపింగ్ కాంప్లెక్స్	యస్.సి.	16	1
		వికలాంగులు	6	1
		జనరల్	5, 10, 11, 14	4
		బి.సి. (నాయీ బ్రాహ్మణ/రజక సొసైటీ)	4	1
2	గాంధీ రోడ్‌లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రక్కన గల షాపు రూములు	జనరల్	9	1
3	టి.బి. రోడ్డులోని కామిశెట్టి సుబ్బారావు, టి.బి.షాపింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్	వికలాంగులు	6	1
		జనరల్	12,13,15,16,18,23, 16,30,37,39,40,42, 43,45,46,48, 50	
		యస్.సి.	47	1
4	టి.బి. రోడ్డులోని కామిశెట్టి సుబ్బారావు, టి.బి.షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు	యస్.సి.	1	1
		జనరల్	2,3,7,8	4
	మొత్తము షాపు రూములు			31

పై తెలిపిన బహిరంగ వేలములో పాల్గొను పాటదారులు జనరల్ కేటగిరి వారు వేలపు డిపాజిట్ రూ.50,000/-లు, రిజర్వేషన్ కేటగిరీ వారు (యస్.సి./యస్.టి/బి.సి.(నాయీబ్రాహ్మణ/రజక సొసైటీ)/వికలాంగులు) వేలపు డిపాజిట్ రూ.25,000/-లు చెల్లించి, యస్.సి./యస్.టి/ బి.సి. (నాయీ బ్రాహ్మణ/ రజక సొసైటీ) కేటగిరీ వారు కుల ధ్రువీకరణ పత్రం, వికలాంగుల కేటగిరీ వారు PHC సర్టిఫికేట్ మరియు అన్ని కేటగిరుల వారు మండల తహసిల్దార్/ మునిసిపల్ కమిషనర్ వారు జారీ చేసిన 2.00 లక్షలు విలువ గల సాల్వెన్సీ ధ్రువపత్రం మరియు ఆధార్ కార్డు జిరాక్స్ వేలంనకు ముందు సమర్పించి వై.యస్.ఆర్. జిల్లా అసాధారణ గజిట్ నెం.111/2021 తేదీ: 13.12.2021లోని నియమ నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

ఇట్లు: సం/- కమిషనర్, ప్రొద్దుటూరు పురపాలక సంఘం

విజేత పశ్చిమ బెంగాల్

● ముగిసిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగులో అండర్-14 జాతీయస్థాయి బాలికల వాలీబాల్ పోటీలు జరగడం చాలా సంతోషంగా, గర్వంగా ఉందని తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి అన్నారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారంతో వాలీబాల్ పోటీలు ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు మన జమ్మలమడుగు నేల తాకడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. జాతీయస్థాయి బాలికల అండర్-14 వాలీబాల్ ఆఖరి పోరులో హరియాణాను 3-1 తేడాతో ఓడించి పశ్చిమబెంగాల్ బెంగాల్ జట్టు విజేతగా నిలిచింది. మొదటి సెట్‌లో పశ్చిమబెంగాల్ జట్టు 21- 25తో వెనుకబడినా తర్వాత పుంజుకుని వరుసగా మూడు సెట్లలో 25-13, 25-19, 25-16 పాయింట్లతో విజయం సాధించింది. అనంతరం విజేత జట్టుకు ట్రోఫీని అందజేసి రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి అండర్ -14 బాలికల వాలీబాల్ విజేతగా నిలిచిన పశ్చిమ బెంగాల్ జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

దొంగ అరెస్టు.. 30 గ్రాముల బంగారం స్వాధీనం

పులివెందుల, న్యూస్‌టుడే: రెండేళ్ల కిందట జరిగిన చోరీ కేసులో నిందితుడిని పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. పట్టణంలోని ప్రశాంతి నగర్‌కు చెందిన అల్లాబకాష్ అనే వ్యక్తి ఇంట్లో ముగ్గురు దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ మేరకు గతంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఆ కేసులో నిందితులలో ఒకరైన నల్లమోతుల సురేష్ కదిరి రింగ్ రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అరెస్టు చేసి విచారించగా దొంగతనం చేసుకున్నట్లు ఒప్పుకొన్నట్లు సీఐ తెలిపారు. అతని వద్ద నుంచి 30 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

లింగాల, న్యూస్‌టుడే: సత్యసాయి జిల్లా కదిరిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లింగాల మండలం రామన్నూతలపల్లెకు చెందిన అశోక్(26) మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై బెంగళూరు వెళ్తుండగా కదిరిలోకి వెళ్లగానే ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కదిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

106 ఎర్రచందనం దుంగల పట్టివేత

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: జిల్లాలోని బద్వేలు, వేంపల్లె అటవీ రేంజి పరిధిలో రూ.3 కోట్ల విలువైన 106 దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకుని ఆరుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు డీఎఫ్‌వో వినీత్‌కుమార్ చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో వివరాలు వెల్లడించారు. బద్వేలు అటవీ రేంజి పరిధిలో గోపులాపురం బ్లాక్ రిజర్వ్ ఫారెస్ట్, లోతువంత బీట్ పరిధిలో 75 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో చెన్నైకి చెందిన మహమ్మద్ రజుల్, సునీల్‌కుమార్, జ్ఞానమూర్తి, మైదుకూరు మండలానికి చెందిన నాగార్జున, తమిళనాడుకు చెందిన మణిని అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి చెందిన కుర్షిద్‌ఖాన్, తమిళనాడుకు చెందిన సామి కన్ను, వేలు పరారీలో ఉన్నారు.

★ వేంపల్లె అటవీ డివిజన్‌లోని బోనగొండి చెరువు బీటు పరిధిలో ఉన్న గోరివికనుమ రిజర్వ్ ఫారెస్టు ప్రాంతంలో ఈ నెల 8న కూంబింగ్ చేపట్టారు. ఎర్రచందనం దుండలను తరలిస్తుండగా సిబ్బంది గుర్తించి ఖాజీపేట మండలం రావులపల్లెకి చెందిన రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 6 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. వీరపునాయునిపల్లె ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని పొలాల్లో మరో 25 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. సబ్ డీఎఫ్‌వో స్వామి వివేకానంద, బద్వేలు, వేంపల్లె, కడప అటవీక్షేత్రాధికారులు నయాంఅలీ, బాలసుబ్రహ్మణ్యం, ప్రసాద్ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, అదుపులో ఉన్న స్మగ్లర్లతో డీఎఫ్‌వో వినీత్‌కుమార్, అటవీ సిబ్బంది

వార్షికోత్సవం సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

లక్ష్యంతో ముందుకెళ్తేనే భవిత

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని.. ప్రణాళిక బద్ధంగా చదివితే తప్పక అనుకున్న స్థానానికి చేరుకుంటారని ప్రముఖ సినీ హీరో నిఖిల్ సిద్దార్థ పేర్కొన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాయ వార్షికోత్సవ ముగింపు వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చేసే పనిపై శ్రద్ధ వహించి చేసుకుంటూ వెళ్తే అవకాశాలు వాటంతట అవే వస్తాయన్నారు. విద్యార్థులకు తన సందేశం ద్వారా ఉత్తేజపరిచారు. అనంతరం విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేశారు. అంతక ముందు అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఛాన్స్‌లర్ చొప్పాగంగిరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నాడు చిన్న కళాశాలగా ప్రారంభమై.. నేడు విశ్వవిద్యాలయం వరకు చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల వీసీ సాయిబాబారెడ్డి, వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి, రిజిస్ట్రార్ మల్లికార్జునరావు, రాజంపేట పురపాలక ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకులు ప్రైవేటీకరిస్తే ఉద్యమిస్తాం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: గ్రామీణ బ్యాంకులు ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని ఏపీజీబీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్, ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డిలు అన్నారు. కడప మరియాపురంలోని ప్రాంతీయ కార్యాలయం వద్ద శుక్రవారం ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేరళ, తమిళనాడు, హరియాణా గ్రామీణ బ్యాంకులకు సంబంధించి 2026 మార్చి చివరి నాటికి ఐపీవో (ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్)కు సంబంధించిన ముసాయిదా ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. అనంతరం ఏపీజీబీ కడప రీజనల్ మేనేజరు శ్రీనివాస ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ధర్నాలో ఏపీజీబీ సంఘాల నాయకులు రాహుల్ తేజ్, వేణుగోపాల్, సందీప్, వలి, యశ్వంత్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఛార్జీలు వసూలు చేస్తే కేసులు

స్పందనకు వందనం

కడప చిన్నచౌకు: జిల్లాలోని ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులెవరూ సంక్రాంతి పండుగ పేరిట అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయభాస్కర్ స్పష్టం చేశారు. 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన 'భద్రత మరచి డిక్కీల్లో కుక్కేస్తున్నారు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ట్రావెల్స్ యజమానులతో సమావేశమయ్యారు. అధిక లోడు తీసుకెళ్లరాదని వారికి సూచించారు.

మాట్లాడుతున్న బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయభాస్కర్, చిత్రంలో ఏఎంవీఐ లక్ష్మీప్రసన్న

ఉపాధిలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

వీరబల్లి, న్యూస్‌టుడే : ఉపాధి పథకంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ వెంకటరత్నం అన్నారు. శుక్రవారం వీరబల్లి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సామాజిక ప్రజా వేదికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సామాజిక తనిఖీ బృందం వారు చేపట్టిన తనిఖీ నివేదిక వివరాలను ఆయన వెల్లడించారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీలు చేపట్టారు. రూ.37,99,426 విలువైన పనులకు సంబంధించి అవకతవకలు చోటు చేసుకోవడంతో రికవరీ చేయాలని ఆదేశించారు. గ్రామసభలో రూ.30,414 నగదును రికవరీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్‌బాబు, ఎస్.టి.ఎం. టి.కొనయ్య, ఎస్ఆర్పీ చక్రం తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్ నిందితులకు న్యాయ సహాయం

కడప న్యాయవిభాగం: రిమాండ్‌లో ఉన్న నిందితులకు న్యాయ సహాయం అందించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి ఏస్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. జిల్లా కోర్టులోని న్యాయసేవా సదన్ భవనంలో శుక్రవారం అండర్ ట్రయల్ కమిటీ రివ్యూ సమావేశం నిర్వహించారు. న్యాయవాదులు శాంత, వినయ్ కుమార్, చంద్రకాంతమ్మ, సౌజన్య, నీల కంఠేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఈడీ, ఎంఈడీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

వైవీయూ, న్యూస్‌టుడే: వైవీయూ పరిధిలోని బీఈడీ, ఎంఈడీ కళాశాలల విద్యార్థుల మూడో సెమిస్టర్ ఫలితాలను వీసీ బెల్లంకొండ రాజశేఖర్ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కేఎస్‌వీ కృష్ణారావుతో కలిసి శుక్రవారం ఆయన కార్యాలయంలో విడుదల చేశారు. ఫలితాల కోసం విద్యార్థులు https:///www.yvuexams.inesults.aspx వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

రాములోరి సేవలో అనిశా డీఎస్పీ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని అవినీతి నిరోధక శాఖ కడప డీఎస్పీ జి.సీతారామారావు శుక్రవారం సందర్శించారు. ఆలయ మర్యాదలతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. శిల్పసంపద అద్భుతంగా ఉందన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

రాజధానిలో రాయపూడికి 9KM గజం 10,500/-, మంగళగిరిలో విల్లా 42 ల|| & కమర్షియల్ 37ల||, 15 వేలు రెంట్. 9052345356, 7993766619.

LAND FOR SALE

Factory Land with Shed, 50,000 Sq.Ft. (220x230 Ft) NH-440, Yerraguntla-Proddatur link Road, Hanumanguti. Price: Rs.350/ Sq.Ft. Ct: 9444191414.

JOBS

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్‌చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23,000/- టు 29000. వ: 18-35. ✆ 77309 58410.

ప్రముఖ Intl. క్లస్టర్ ఫార్మింగ్ సంస్థ కొరకు ఛానల్ పార్ట్నర్స్ కావాలి. అధిక ఆదాయం. సేల్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ✆ 7799797801.

MARKETING/ SALES

HINDUJA HOUSING FINANCE

WALK-IN INTERVIEW

SALES OFFICER

Experience: 0-3 Years

Qualification: 12th or Any Degree

Age: upto 27 years

Salary: Upto 2.7 LPA

Incentive: Best in the Industry

Location: Cuddapah

#42-362-5, 2nd Floor, Sainath Square, Bhagyanagar COlony, Chinnachowk, Kadapa - 516002 AP

Subramanyam Narra 9866577754

Location: Madanapalli

Door No: 15-6-1, CTM Road, Revenue Ward No.15, Madanapally - 517325

Jeripothula Gangaraju 9177937204

Walk in on: 10th, January 2026 between 10am-5pm

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 330/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

సమస్యలు తెలుసుకుంటాం.. పరిష్కరిస్తాం

ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, న్యూస్‌టుడే : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. కొన్ని సమస్యలపై ఆయా మండలాల అధికారులతో ఆయన చరవాణితో మాట్లాడారు. వీటిని త్వరగా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు.

స్థలం కేటాయించాలని వినతి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : బద్వేలు పట్టణంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని ఏపీ మీడియా ఫెడరేషన్ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షుడు ఆవుల కిశోర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పలువురు జర్నలిస్టులతో కలిసి ఆర్డీవో చంద్రమోహన్‌కు వినతి పత్రం సమర్పించారు. బద్వేలులో ప్రెస్‌క్లబ్ లేకపోవడంతో జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆర్డీవోకు వివరించారు.

నందలూరు విద్యార్థుల ప్రతిభ

నందలూరు, న్యూస్‌టుడే : కడపలోని సాయిబాబా పాఠశాలలో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి వేదిక్ గణితం పోటీల్లో నందలూరు జ్ఞానదీప్తి పాఠశాల విద్యార్థులు ఎం.గీత, ఫాతిమా జోయ, ఎస్.తహజీబ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి తెలిపారు. అదేవిధంగా ఎస్.మహమ్మద్ ఇబ్రహీం, జాహ్నవి, సుమిత్ర ప్రత్యేక ప్రతిభ కనబరిచి సత్తా చాటారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, అరుణ్ కుమార్, లక్ష్మి, రాజి, దివ్య, మీనా, తబుసం, అయేషా తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

కలసపాడు, న్యూస్‌టుడే : గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకోవాలని వైద్యాధికారి శైలజ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్‌లో (పీఎంఎస్ఎంఏ) భాగంగా గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్, బీపీ, షుగర్, హెచ్ఐవీ తదితర పరీక్షలు చేశారు. అవసరమైన మందులు అందించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఆఖరి మజిలీకీ అవస్థే!

❖ శ్మశానవాటికల పరిస్థితి దయనీయం

బద్వేలు పురపాలకలోని పెద్ద అగ్రహారంలో దారి సౌకర్యం లేని బ్రాహ్మణ శ్మశానవాటిక

బద్వేలు, న్యూస్‌టుడే : బద్వేలుకు పురపాలక హోదా కలిగి రెండు దశాబ్దాలు కావస్తున్నా శ్మశానవాటికల రూపు రేఖలు మాత్రం మారలేదు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో పుర జనులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు ఎలా చేయాలని మదనపడే దుస్థితి నెలకొంది. పురపాలక సంఘం పరిధిలో 35 వార్డులు ఉన్నాయి. యాభై వేల పైచిలుకు నివాస గృహాలున్నాయి. సుమారు లక్షా పది వేల పైచిలుకు జనాభా నివసిస్తున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే చెరువైనా.. కుంట అయినా శ్మశానం అయినా కబ్జాదారులు ఆక్రమించి కట్టడాలు చేపడుతున్నారు.

బయనపల్లెలో రోడ్డు పక్కనే అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

● అక్రమ కట్టడాలతో భాకరాపేటలో శ్మశానస్థలం వివాదాస్పదంగా మారింది. ఇటీవల ఒకరు చనిపోతే అంత్యక్రియలు విషయం ఘర్షణకు దారితీసి పోలీసుల భద్రత మధ్య ఆ ప్రక్రియ చేయాల్సి వచ్చింది.

● పూలభావి వీధి, దర్గా వీధికి సంబంధించి స్థానిక నెల్లూరు రోడ్డు పక్కనే ఉన్న రుద్రభూమి అత్యంత దయనీయ స్థితిలో ఉంది. పూలభావి వీధి, దర్గా వీధి వాసులు ఆఖరి మజిలీ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● మైదుకూరు రోడ్డు హిందూ శ్మశానవాటిక పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. అగ్రహారంలోని బ్రాహ్మణ శ్మశానవాటికకు వెళ్లేందుకు దారిసౌకర్యం లేదు. ముళ్ల కంపలు రోడ్డును కప్పేశాయి. బ్రాహ్మణ సామాజిక వర్గంలో ఎవరైనా మృతి చెందితే మృతదేహాలను తీసుకెళ్లాలంటే అనేక బాధలు పడుతున్నారు. అనేక పర్యాయాలు పాలకులకు, అధికారులకు తెలిపినా స్పందించిన దాఖలాలు లేవు.

● మార్కెట్ వీధి, పప్పుల వీధికి చెందిన రుద్రభూముల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది బయనపల్లె వాసులు చెరువు గట్టును శ్మశానంగా వినియోగించుకుంటున్నారు. చెరువు నీరు ముంచేయడంతో బద్వేలు - కడప ప్రధాన రహదారి పక్కనే మట్టి తోలుకుని విధిలేని పరిస్థితుల్లో అంత్యక్రియలు జరుపుతున్నారు.

● ఈ విషయాన్ని పురపాలక కమిషనర్ నరసింహారెడ్డి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా రుద్రభూముల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు.

రూ.7 కోట్లు నిధులు వెనక్కి

వైకాపా ప్రభుత్వ హయాంలో శ్మశానవాటికల్లో సౌకర్యాల కల్పనకు రూ.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వీటిని సకాలంలో వినియోగించకపోవడంతో వెనక్కు వెళ్లాయి. కూటమి ప్రభుత్వం అయినా చొరవ తీసుకుని నిధులు సమకూర్చి శ్మశానవాటికల్లో సౌకర్యాలు సమకూర్చాలని పురజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కుటుంబ నియంత్రణపై కునికి పాట్లు

పోరుమామిళ్ల ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేసే గదికి తాళం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : పోరుమామిళ్ల వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిలిపివేశారు. దీంతో శస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సిన మహిళలు వ్యయప్రయాసాలు భరించి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. పోరుమామిళ్ల ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయకపోవడంతో మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. దూరప్రాంతాలకు వెళ్లి రూ. 10,000కు పైగా ఖర్చు భరిస్తున్నారు. పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాలకు చెందిన మహిళలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేయించుకుంటున్నారు. ఆసుపత్రిలో అన్ని వసతులు ఉన్నా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడం లేదని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రూ.వేలకు వేలు ఖర్చు చేస్తున్నారు. గత అయిదు నెలలుగా స్త్రీ వ్యాధి నిపుణురాలు మెడికల్ లీవ్‌లో ఉన్నారు. అప్పటి నుంచి ఈ శస్త్రచికిత్సలు నిలిపివేశారు. అయిదు నెలల నుంచి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స కోసం వచ్చే మహిళలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పోరుమామిళ్ల ఆసుపత్రిలో ఈ శస్త్ర చికిత్సలు చేయించేలా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి పర్యవేక్షకుడు శివకృష్ణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఆసుపత్రిలో కుటుంబ నియంత్ర శస్త్రచికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రికి ఇటీవలే మహిళా వైద్యురాలిని నియమించారన్నారు. త్వరలోనే ఈ శస్త్రచికిత్సలు ఆమె చేస్తారన్నారు.

ఖాదర్‌వలి జెండా ఊరేగింపు

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

వీరబల్లి, న్యూస్‌టుడే : మండలంలోని పుత్తావాండ్లపల్లిలో ఖాదర్‌వలి జెండా ఊరేగింపు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం మాజీ సర్పంచి ఎస్.కుళాయిరెడ్డి ఆర్థిక సహకారంతో భక్తులకు అన్న వితరణ చేశారు. జెండా ఊరేగింపు కార్యక్రమంలో కుళాయిరెడ్డి, చంద్రమ్మ దంపతులు పూలబాసికం సమర్పించి పూజలు చేశారు. వారు సొంత నిధులతో దర్గా నిర్మించి అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో వీఆర్డీఎస్ సురేంద్రారెడ్డి, దర్గా కమిటీ నిర్వాహకులు ఖాసీం, రసూల్, రహంతుల్లా, ఖాదర్ బాషా, నాగరాజు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

ముసల్‌రెడ్డిపల్లెలో పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ చేస్తున్న తహసీల్దారు మధురవాణి

కలసపాడు, న్యూస్‌టుడే : మండలంలోని ముసల్‌రెడ్డిపల్లె, దూలంవారిపల్లెల్లో శుక్రవారం తహసీల్దారు మధురవాణి 60 మంది రైతులకు రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వోలు వెంకటసుబ్బమ్మ, చెన్నయ్య, తెదేపా నాయకుడు పి. రామకృష్ణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

డాక్యుమెంట్ నెం. 441/1975 డాక్యుమెంట్ రిజిష్టర్ తేది: 17.04.1975 కొప్పురపు గురపయ్య, తండ్రి సుబ్బారాయుడు, డాక్యుమెంట్ నెం. 871/2018, రిజిష్టర్ తేది: 23.12.2017 వడ్లకుంట మధుసూదన్‌రావు, తండ్రి వడ్లకుంట రాచరాయుడు, బద్వేల్ అను పేరుమీద గల ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ బద్వేలు టౌన్‌లో ఇంటి వద్ద నుండి మోటర్ సైకిల్ మీద జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుతుండగా పోయినవి. దొరికినచో క్రింది సెల్ నెంబర్‌కు తెలుపగలరు.

V.Madhusudhan Rao
Cell : 9866312456

నేడు హిందూ సమ్మేళనం

సుండుపల్లి : తిమ్మసముద్రంలోని రామాలయం వద్ద శనివారం సాయంత్రం మూడు గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా హిందూ సైన్యం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. హిందూ బంధువులు హాజరు కావాలని కోరారు.

ప్రతి గ్రామానికి స్వచ్ఛ రథం

రాజంపేట : రాజంపేట మండలంలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ స్వచ్ఛ రథంలో ప్రజలు తమ వద్ద ఉండే పాత సామగ్రిని ఇచ్చేసి దాని విలువకు తగినట్లు సరకులు పొందొచ్చన్నారు. గత నెల 24 నుంచి గ్రామాల్లో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణమ్మ, మన్నూరు సింగిల్ విండో అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుబ్బనరసయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తులు అందజేత

నందలూరు, న్యూస్‌టుడే : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులకు సర్పంచి జంబు సూర్య నారాయణ, డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి చేతుల మీదుగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. అలాగే సబ్బులు, నూనె డబ్బాలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

పాసుపోర్టు పోయినది

పాసుపోర్టు నెం: F1468319, లేబాకు సుమతి, W/o వెంకటసుబ్బయ్య, D.No.3/68, లేబాకు (గ్రామం, నందలూరు (మం), కడప జిల్లా (ప్రస్తుతం), అన్నమయ్య జిల్లా (ముందు)కి చెందిన వీరి పాసుపోర్టు లేబాకు నుండి నందలూరుకు వస్తుండగా నందలూరులో పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

Cell: 9063066215

రాజంపేట గ్రామీణ : సంబరాల్లో విద్యార్థినులు

బద్వేలు గ్రామీణ : నారాయణ పాఠశాలలో..

కలసపాడు : సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

ముందస్తు సంక్రాంతి సందడి

బద్వేలు : బాలుర ఉన్నతపాఠశాలలో..

రాజంపేట, బద్వేలు నియోజకవర్గాల్లోని విద్యాలయాలు సంక్రాంతి సంబరాలతో హోరెత్తాయి. సెలవుల ఇస్తున్న నేపథ్యంలో శుక్రవారం పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. భోగి మంటలు, హరిదాసు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు. తెలుగు వారు సంక్రాంతి పండగను ఎలా జరుపుకొంటారో తెలిసేలా కార్యక్రమం నిర్వహించారు. ఆట పాటలతో సంబరాలు చేసుకున్నారు. **- న్యూస్‌టుడే బృందం**

రాజంపేట : భోగిమంట వద్ద గొబ్బిళ్లు ఆడుతున్న విద్యార్థినులు

పోరుమామిళ్ల : శ్రీవైష్ణవి పాఠశాలలో..

నందలూరు : సంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు

గండికోట ఉత్సవాలు విజయవంతం చేద్దాం

ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ ఎస్.లక్ష్మీనారాయణ

రాజంపేట, న్యూస్‌టుడే : మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా గండికోటలో జనవరి 11 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న ఉత్సవాలను విజయవంతం చేయాలని రాజంపేట పురపాలక కమిషనర్ ఎస్.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పురపాలక కార్యాలయం నుంచి ర.భ. శాఖ కార్యాలయం వరకు శుక్రవారం నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం గండికోటలో నిర్వహిస్తున్న వేడుకల్ని తిలకించి.. సంబరాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి అయ్యవారయ్య, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, పురపాలక అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సరస్ మేళాలో మాధవరం చేనేత వస్త్రాల ప్రదర్శన

సిద్దవటం, న్యూస్‌టుడే : గుంటూరులో నిర్వహించిన సరస్ మేళా-2026లో సిద్దవటం మండలం మాధవరం చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించారు. మాధవరం-1 ఎస్‌కేఆర్ నగర్‌కు చెందిన శ్రీ రామదాసు చేనేత సహకార సంఘం తరఫున గురువారం చేనేత హ్యాండ్ లూమ్స్ వస్త్ర ప్రదర్శన నిర్వహించగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేసినట్లు ఆ సంఘం ఛైర్మన్ వెంకట్ తెలిపారు. తమ శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలో యథావిధిగా కొనసాగించడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన చెప్పారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము డి.నెం.4/95, 1వఅంతస్తు, చలపతి కాంప్లెక్స్, పాత బస్టాండ్, రాజంపేట,కడప జిల్లా

స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

గమనిక: ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ ఎన్.సి.ఎల్.టి. చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనది. అనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది: 30.11.2022 నాటి సర్టిఫికెట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్‌కు అనుగుణంగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా తేది:30.11.2022 నుండి మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(యస్‌యఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 14తో ప్రకారం సంక్రమించిన అధికారములను దిగువ సంతకం దారు అయిన ఎస్ఎఫ్ఎల్ అధీకృత అధికారి వారు వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప వారి ఆదేశాల మేరకు ది.08.01.2026న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) షేక్ మహబూబ్ బాషా, తండ్రి షేక్ అహ్మద్, డి.నెం.4/35, ఉస్మాన్ నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా
2) షేక్ షాహీన్, భర్త షేక్ అహ్మద్ డి.నెం.4/35, ఉస్మాన్ నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా
3) షేక్ నాసిర్, తండ్రి షేక్ అహ్మద్, డి.నెం.4/35, ఉస్మాన్ నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా

డిమాండ్‌నోటీసు ప్రకారం బకాయి మొత్తం రూ.28,90,183/- (ఇరవై ఎనిమిది లక్షల తొంభై వేల ఒక వంద ఎనభై మూడు రూపాయలు మాత్రమే),తదుపరి వడ్డీ మరియు ఇతర కాంట్రాక్టువల్ ఛార్జీలు, ప్రస్తుత తేదీ నాటికి వడ్డీతో సహా పెనాల్టీలు, వ్యయాలు, ఖర్చులు. రుణ ఖాతా నెం.RJMPTTF2305310002
డిమాండ్‌నోటీసు తేది: 25.08.2025

స్థిరాస్తి వివరములు

అన్నమయ్య జిల్లా, మునుపటి వైయస్ఆర్ కడప జిల్లా, రాజంపేట సబ్ జిల్లా, రాజంపేట టౌన్ మరియు మున్సిపాలిటీ, వార్డునెం.4, ఉస్మాన్ నగర్ ఏరియా, రాజంపేట గ్రాలెక్కదాఖలా సర్కారు మెట్ట సర్వేనెం.1021/1లో ఎ.0.01 సెంట్లు మరియు 349 చ.లింకులు లేదా 65.32 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం.4/35, అసెస్‌మెంట్ నెం.112000785 గల ఆర్‌సిసి బిల్డింగ్ హద్దులు: తూర్పుం రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ స్థలం, ఉత్తరం:ఎస్.మహబూబ్ బాషా ఇల్లు, దక్షిణం: ఎస్.షాహీబా షా ఇల్లు ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 28అ. లేదా 8.53 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం : తూర్పు వైపు: 23అ.లేదా 7.01మీ. పడమర వైపు: 16అ. లేదా 4.87 మీ. వెరశి 60.66 చ.గ.ల స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర: 25అ. లేదా 7.62మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు : 23అ. లేదా 7.01మీ. మరియు పడమర వైపు: 16అ. లేదా 4.87మీ. వెరశి 487.5చ.అ. మరియు ఇందున నిర్మించిన 2 బాత్‌లలో ఒక్కక్క బాత్‌రూము కొలతలు తూర్పు నుండి పడమర:7అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 6అ. వెరశి 42 చ.అ. మరియు వాటికి అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలం, కొళాయి కనెక్షన్ మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం : రాజంపేట
తేది : 08.01.2026

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : పరిసరాల శుభ్రత పాటిస్తే అంటువ్యాధులు దూరంగా ఉండొచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు కె.నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం బద్వేలు పురపాలికలో జరుగుతున్న జాతీయ కీటక జనిత వ్యాధులు - స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ల విరేచనాలు కాకుండా ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరే తాగాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. పొలం పనులకు వెళ్లే వారు తప్పకుండా ఇంటి వద్ద నుంచి తీసుకెళ్లినా నీరే తాగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి రమేశ్‌రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మునిరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ, వైద్యులు పాల్గొన్నారు.

గీతా సేవా సత్సంగ్ కార్యవర్గం ఎన్నిక

వేణుగోపాల్‌రెడ్డి

రామచంద్రయ్యనాయుడు

చెంగయ్య

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట గీతా సేవా సత్సంగ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా నాగా వేణుగోపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో వీహెచ్‌పీ ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కార్యదర్శిగా బొట్టా రామచంద్రయ్యనాయుడు, కోశాధికారిగా చీనేపల్లి చెంగయ్య, ఉపాధ్యక్షులుగా తుంగా వెంకటరమణారెడ్డి, పూల సుబ్బయ్య, బద్వేలు సుబ్బరాయుడు, ఆకేపాటి మహేశ్వరమ్మ, బి.రామసుబ్బమ్మ, సహాయ కార్యదర్శులుగా మదన్‌మోహన్ రెడ్డి, యతిరాజం హరినాథ్‌శర్మ ఎన్నికయ్యారు. ఈ కమిటీ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతం చేస్తామని నూతన కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

రీ సర్వేకు సహకరించండి

నేకనాపురంలో సిబ్బందికి సూచనలిస్తున్న ఏడీఏ శాంతారాజ్

సిద్దవటం, న్యూస్‌టుడే : రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలు అధికారులకు చూపించి నాల్గో విడత రీ సర్వేకు సహకరించాలని ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏడీఏ శాంతారాజ్ తెలిపారు. శుక్రవారం సిద్దవటం మండలం నేకనాపురంలో జరిగిన రీ సర్వేను ఏడీఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల కిందట సర్వే జరిగిందని, తిరిగి ప్రస్తుతం రీ సర్వే కొనసాగుతుందన్నారు. భూములకు పక్కాగా హద్దులు ఏర్పాటు చేస్తారన్నారు. ఎవరైనా రైతులు మరణించినట్లయితే వారి వారసులు వెంటనే మ్యుటేషన్ చేయించుకోవాలని సూచించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టరు బాలాజీ, మండల సర్వేయర్ సోమశేఖర్, వీఆర్వో రేణుక, గ్రామ సర్వేయర్లు రవితేజ, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : మండలంలోని రామేశ్వరం గ్రామం సమీపంలో కోడి పందెం ఆడుతున్న పది మంది జూదరులను శుక్రవారం అరెస్టు చేశామని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.1,290 నగదు, మూడు కోడి పుంజులు, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక గూడ్స్ ఆటో స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ వివరించారు.

ఆలయంలో కోనేరు ప్రారంభం

పూజలు చేసి కోనేరును ప్రారంభిస్తున్న భక్తులు

సుండుపల్లి : పెద్దబలిజపల్లి, గుట్టకాడ బలిజపల్లి సమీపంలోని సిద్ధేశ్వర ఆలయం వద్ద రూ.3.90 లక్షల వ్యయంతో నిర్మించిన కోనేరును శుక్రవారం ప్రారంభించారు. రాయచోటి కృషి డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకుడు లక్ష్మీకర సంకల్పంతో భక్తులు, దాతల సహకారంతో మూడేళ్ల క్రితం సిద్ధేశ్వర ఆలయం నిర్మించారు. శివరాత్రి ఉత్సవాలకు సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది నూతనంగా కోనేరు నిర్మించారు. పురోహితుల వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్దబలిజపల్లి, గుట్టకాడబలిజపల్లెలకు చెందిన భక్తులు హాజరయ్యారు. గ్రామస్థులు లక్ష్మీకరను శాలువాతో సన్మానించారు.

ప్రమాదాల నివారణపై అవగాహన



హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని కోరుతూ బైక్ ర్యాలీ

హెల్మెట్ ధరిస్తే ప్రయాణం సురక్షితం

సుండుపల్లి, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్ఐ ఎస్.కె.ఎం. హుస్సేన్ పేర్కొన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం సుండుపల్లి ప్రధాన రహదారుల్లో హెల్మెట్ ధరించి వాహనదారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. పోలీసులు, పలువురు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

సిద్దవటం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాల నివారణపై అందరూ అవగాహన పెంచుకోవాలని సిద్దవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా సిద్దవటం మండలంలోని భాకరాపేటలో శుక్రవారం రహదారి భద్రత ప్రచార కార్యక్రమంపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడారు. అనంతరం ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు దశరథరామనాయుడు, తెదేపా మండల మాజీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, తుర్రా ప్రతాప్, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

భాకరాపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఐ, ప్రజలు

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



మాట్లాడుతున్న వెలుగు ఏపీఎం ఖాదర్‌వలి

వీరబల్లి, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి మంచిదని వెలుగు ఏపీఎం ఖాదర్‌వలి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల రైతు సమాఖ్య అధ్యక్షుడు రాచన్న అధ్యక్షతన జరిగిన బీటీడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించే పంటలకు మంచి ఆదాయం లభిస్తుందన్నారు. రైతులు మునగ సాగుపై మక్కువ చూపాలన్నారు. త్వరలో మండలంలో ఏర్పాటయ్యే మునగ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మునగ పౌడర్ ఉత్పత్తులు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల ఆదాయం రెట్టింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ యూనిట్ బాధ్యుడు ఆంజనేయులు, బీటీడీ సభ్యులు గంగాధర, కాంకర్ పర్సన్ అనిత, సీఆర్పీలు పాల్గొన్నారు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

రసాయన ఎరువుల వినియోగంతో అనర్థాలు

కరపత్రాలను చూపిస్తున్న రైతులు, వ్యవసాయాధికారులు స్వాతి, కో ఆర్డినేటర్ కృష్ణప్రియ, ఏవో

ముద్దనూరు, న్యూస్‌టుడే: రసాయన ఎరువులు, పురుగు మందులు పంటల సాగులో ఉపయోగించడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయాధికారి కె.స్వాతి, డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ ఎన్.కృష్ణప్రియ తెలిపారు. మండల పరిధి తిమ్మాపురం రైతు సేవా కేంద్రంలో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం, మండల వ్యవసాయధికారుల సమక్షంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయం, మేలైన పద్ధతులను అనుసరించి పంటలను సాగుచేయాలని సూచించారు.

ఎన్జీవో సంఘం డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ భావన, ఎన్జీవో సంఘ నాయకులు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో సంఘం డైరీని శుక్రవారం డీఎస్పీ భావన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టే వివిధ అవగాహన కార్యక్రమాలకు ఏపీ ఎన్జీవో సంఘం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు రామసుబ్బయ్య యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రమీల, నాయకులు నాగార్జున, సదాశివయ్య, సభ్యులు వరప్రసాద్, నరసింహ, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే సత్ఫలితాలు

మాట్లాడుతున్న న్యాయమూర్తి ఖాజామొయినుద్దీన్

మైదుకూరు, న్యూస్‌టుడే : నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు విద్యార్థులు ప్రణాళికతో చదవాలని మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి షేక్ ఖాజామొయినుద్దీన్ అన్నారు. పిల్లలను ఉన్నత స్థానంలో చూసుకోవాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇలియాస్ అహ్మద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లక్ష్యం సాధించాలనే వివేకానందుని మాటలను గుర్తు తెచ్చుకుని ఎంచుకున్న రంగంలో రాణించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను ఏకాగ్రతతో వినాలన్నారు. పాఠశాల స్కౌట్ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం అధ్వానం..
దుర్వాసనతో సతమతం

పురపాలక పరిధిలో మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తం

– న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

గాంధీ పార్కు వద్ద దుస్థితి ఇలా..

ఖాదర్‌హుస్సేన్ మసీదువీధిలో రోడ్డుపై పారుతున్న మురుగు

ప్రొద్దుటూరు పట్టణం పరిధిలోని పలు వీధుల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. కాలువలో పూడిక తొలగించక పోవడంతో మురుగు రహదారులపై పారుతోంది. దీంతో ప్రజలు దుర్వాసన, దోమల బెడదతో అవస్థలు పడుతున్నారు. అధికారులు పట్టించుకోవాలి.

● సుందరాచార్యుల వీధి నుంచి ఖాదర్‌హుస్సేన్ మసీదు వీధికి వెళ్లే ప్రాంతంలో మురుగు నీరంతా రోడ్డుపై పారుతోంది. ఈ దారిలో ప్రజలు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. ఆషారేషరీఫ్ వీధిలోని కొన్ని ప్రాంతాల్లో పూడికను తొలగించలేదు.

● కొత్తకొట్టాల ఉన్నత పాఠశాల నుంచి ఖాదర్ హుస్సేన్ మసీదుకు వెళ్లే చిన్న సందులో మురుగు రోడ్డుపై పారుతోంది. మసీదు, పాఠశాలకు వెళ్లే వారు అధ్వాన రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. మురుగు కాలువల్లో పూడిక తొలగింపు సక్రమంగా చేపట్టకపోవడంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

● గాంధీపార్కు ఆవరణలోని ఆడిటోరియం ముందు వైపు ఉన్న మురుగు కాలువ దోమలకు నిలయంగా మారింది. పార్కులోని క్యాంటీన్ నుంచి వచ్చే వ్యర్థాలతో అపరిశుభ్రత నెలకొంది.

● ఈ విషయమై పురపాలక సంఘ పారిశుద్ధ్య అధికారి నూర్‌బాషా మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

పది ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత ముఖ్యం

దువ్వూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి త్వరలో జరిగే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్‌వో మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన యత్వ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. సంస్థ ప్రతినిధులు శ్రీనాథ్, రాంబాబుల ఆధ్వర్యంలో రాత పరీక్ష, ముఖాముఖిలు జరపగా 9 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వారిని కళాశాల జయచంద్రారెడ్డి, డీన్ నాగరాజు, అధ్యాపకులు అభినందించారు.

ఉద్యోగాలు పొందిన ఇంజినీరింగ్ విద్యార్థులు, నిర్వాహకులు, అధ్యాపకులు

వెల్లాల ఆలయానికి రూ. 28.49 లక్షల ఆదాయం

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాలలోని చెన్నకేశవ, సంజీవరాయుని స్వామి, భీమలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయానికి సంబంధించిన తలనీలాలు, టెంకాయలు, పూజ సామగ్రికి ఉత్సవ కమిటీ ఛైర్మన్ జీఎల్.నారాయణరెడ్డి, ఈవో కేవీ.రమణ నిర్వహించిన వేలం పాటలో ఆలయానికి రూ.28.49 లక్షల ఆదాయం లభించింది. తలనీలాలను టంగుటూరు చెందిన ఉపేంద్ర రూ.15.60 లక్షలు, టెంకాయలు నంద్యాలకు చెందిన భాస్కర్ రూ.10.20 లక్షలు, పూజ సామగ్రి రూ.2.26 లక్షలకు పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేలం పర్యవేక్షణాధికారి మోహన్‌రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వాలిడేషన్ పింఛను చట్టం రద్దు చేయాలి

ధర్నా చేస్తున్న విశ్రాంత తపాలా ఉద్యోగులు, సిబ్బంది

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తపాలాశాఖ పరిధిలోని వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని ఆల్ ఇండియా పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మీరెడ్డి డిమాండు చేశారు. శుక్రవారం పట్టణ ప్రధాన పోస్టల్ కార్యాలయం బయట ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ధర్నా చేపట్టారు. పార్లమెంట్ ఇటీవల ఆమోదించిన వ్యాలిడేషన్ పెన్షన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సంఘం నాయకులు నినదించారు. కేంద్రం ప్రకటించిన గెజిట్‌లో అన్ ఫండ్ కాస్ట్ ఆఫ్ నాన్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ అనే క్లాజ్‌ను సత్వరమే తొలగించాలన్నారు. 8వ వేతన సవరణ సంఘం సిఫార్సు చేసిన 2025 డిసెంబరు 31వ తేదీ నాటికి ముందు ఉద్యోగ విరమణ అయిన వారికి పింఛను ఈ నెల ఒకటో తేదీ నుంచి అమలు చేయాలని డిమాండు చేశారు. 50 శాతం డీఏ/డీఆర్‌తోపాటు మూలవేతనం/పెన్షన్‌లో 7వ వేతన సవరణ సంఘం చేసిన సిఫార్సులను కలిపి ఆమోదించాలన్నారు. ధర్నాలో సంఘం గౌరవ అధ్యక్షుడు కంబగిరి రావు, అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, కోశాధికారి సుందరం, సభ్యులు శరత్ బాబు, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందించాలని వినతి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ విద్యుదుత్పత్తి కేంద్రానికి సమీపంలో ఉన్న తమకు నాణ్యమైన కరెంటు అందడం లేదని మేకలబాలాయపల్లె గ్రామస్థులు వాపోయారు. శుక్రవారం విద్యుత్తు శాఖ గ్రామీణ ఏఈ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మేకల బాలయపల్లె గ్రామంలో కరెంటోళ్ల జనం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు విద్యుత్తు శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలో దాదాపు 1,900 సర్వీసులు ఉన్నప్పటికీ తమకు సింగిల్‌పేజ్ కరెంట్ మాత్రమే వస్తున్నట్లు తెలిపారు. మాగ్రామానికి నాణ్యమైన విద్యుత్తు అందించాలని గ్రామస్థులు కోరారు.

బకాయిల విడుదలకు డిమాండ్

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో ఫీజురియింబర్స్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఇంజినీరింగ్, డిగ్రీ, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థుల కోర్సు పూర్తి అయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాజధానిపై అనవసర వ్యాఖ్యలు తగవు

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పక్కన నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో అవమానాలపాలైన మాజీ సీఎం జగన్ ఆ చెడ్డపేరును రూపుమాపుకొనేందుకు అమరావతి రాజధానిపై అనవసర వ్యాఖ్యలు చేస్తూ కొత్తనాటకానికి తెరలేపారని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేల లింగారెడ్డి ఆరోపించారు. ప్రొద్దుటూరులోని తన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ప్రతిపక్ష నేత హోదాల్లో అమరావతి రాజధానిగా ఒప్పుకున్న తర్వాతనే ఈ నిర్ణయం కార్యరూపం దాల్చిందని గుర్తుచేశారు. అమరావతిలో శరవేగంగా అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో అది కృష్ణానది పరివాహక ప్రాంతమని జగన్ కుట్రపూరితంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అమరావతికి వరద ప్రభావం ఉండదని మద్రాస్ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చిందన్నారు. నాయకులు కామిశెట్టి బాబు, రామునాయుడు, షామీర్ బాషా, టప్పా బాషా పాల్గొన్నారు.

పూడిక తొలగక.. మురుగు పారక

ప్రొద్దుటూరు కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మండీమార్కెట్ రోడ్డులో మున్సిపల్ నిధులతో నిర్మించిన మడూరు కాలువలో పెద్ద ఎత్తున పోగైన వ్యర్థాలు, పూడిక తొలగించకపోవడంతో మురుగుపారుదలకు విఘాతం ఏర్పడుతోంది. సకాలంలో స్వచ్ఛత పనులు చేపట్టకపోవడంతోనే సమస్య జటిలమవుతోంది. దుర్వాసన, దోమలు, జ్వరాలు, విషపురుగుల నుంచి ప్రజారోగ్యానికి ముప్పువాటిల్లుతోంది. మడూరు కాలువలోని ప్రధాన వంతెనలు వద్ద జాలరీలు ఏర్పాటు చేస్తే ఎక్కడికక్కడ వ్యర్థాలు తొలగింపునకు సౌకర్యవంతంగా ఉంటుందని సీనియర్ సిటిజన్లు చెబుతున్నారు. ఈ విషయమై కొత్తపల్లె పంచాయతీ నరసింహులును 'న్యూస్‌టుడే'ను వివరణ కోరగా ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు పూడిక పనులు చేపట్టేవిధంగా పురపాలక అధికారులపై ఒత్తిళ్లు తీసుకువస్తామన్నారు.

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

పోలీసుల విధి విధానాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులతో మాట్లాడుతున్న రైటర్ రామ్‌గోవింద్

ఖాజీపేట, న్యూస్‌టుడే: పోలీస్‌స్టేషన్ విధి విధానాలపై విద్యార్థులకు ఖాజీపేటలోని పోలీస్ స్టేషన్ రైటర్ రామ్‌గోవింద్ శుక్రవారం అవగాహన కల్పించారు. స్టేషన్ హౌస్, ఆఫీస్ గది, రిసెప్షన్ విభాగం, లాకప్, కంప్యూటర్‌లో నిక్షిప్తమైన వివరాలతోపాటు దస్త్రాల నిర్వహణ తీరును వివరించారు. పోలీస్ స్టేషన్‌లో జరిగే విధులు, ప్రజలకు అందించే సేవలను తెలిపారు. విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరుగుతోందని పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.

విద్యా సదస్సు విజయవంతానికి వినతి

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఈనెల 11న గుంటూరులో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో నాయకులతో కలిసి అందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, సయ్యద్‌బాషా, రమేష్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

12న అల్లసాని పెద్దన విగ్రహావిష్కరణ

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామ శివాలయం వద్ద ఈ నెల 12న ఆంధ్ర కవితా పితామహుడు అల్లసానిపెద్దన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు నిర్వాహకులు కొత్తపు రామమోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ నేపథ్యంలో అల్లసానిపెద్దన జీవితం, సాహిత్యం అనే అంశంపై శతాధిక కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఎర్రగుంట్లలో రైల్వే ఆసుపత్రి నిర్మించాలి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ పరిధిలో దాదాపు 1000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వారి కోసం ప్రత్యేక ఆసుపత్రిని నిర్మించాలని ఎస్సీఆర్ ఎంయూ యూనియన్ నాయకులు కోరారు. ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఎస్సీఆర్ఎంయూ యూనియన్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రైల్వే లోకో పైలెట్లు, రన్నింగ్‌స్టాఫ్, ట్రైన్ మేనేజర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మధు, శేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

మైలవరం: మైలవరం రాణా పరిధిలోని దక్షిణ కాలువ సమీపంలో జూదమాడుతున్న వారిపై పోలీసులు దాడులు చేసి శుక్రవారం ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.5,110 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్యాంసుందర్‌రెడ్డి వివరించారు.

కొండాపురం: కె.సుగుమంచిపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై అనిల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

అలరించిన సంప్రదాయ వస్త్రధారణ

ఉత్సవాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ భావన, చిత్రంలో ఎస్ఆర్ఐటీ ప్రతినిధులు, విద్యార్థులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలల ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను డీఎస్పీ భావన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు సంప్రదాయబద్ధంగా జరిగే పండగలకు ప్రాధాన్యమైన సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థినులు, అధ్యాపకుల వస్త్రధారణ అలరించాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామీణ సీఐ నాగభూషణ్, ఎస్ఆర్ఐటీ విద్యాసంస్థల అధ్యక్షుడు బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైఎస్ ఛైర్మన్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ కల్యాణ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టరు పాండురంగన్ రవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: సామాజిక, రాజకీయ, చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా రాయలసీమ విద్యావంతుల వేదిక పని చేస్తోందని ఆ సంస్థ కన్వీనర్ ఎస్పీ మహమ్మద్ తెలిపారు. శుక్రవారం స్థానిక వేదవ్యాస డిగ్రీ కాలేజీలో విద్యావంతుల వేదిక రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో భార్గవి, నవిత, అనితలు వరుస విజేతలుగా నిలిచారు. వీరికి నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు, కథల పుస్తకాలు అందజేశారు. సీమలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి పరిచి ఇక్కడే నిరుద్యోగులకు వలసలు వెళ్లకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. ఆ దిశగా విద్యార్థులు కూడా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీవీ జిల్లా కో కన్వీనర్ జగదీష్, లెక్చరర్ వరలక్ష్మి, కాలేజీ ప్రిన్సిపల్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థినులు, నిర్వాహకులు

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు ఎంతో మేలు

మాట్లాడుతున్న సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ ఆనంద్‌కుమార్

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఎంతో ఉపయోగపడనున్నాయని సెంట్రల్ జీఎస్టీ (గుంటూరు) కమిషనర్ ఆనంద్‌కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం వసంతపేటలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన సెంట్రల్ జీఎస్టీపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు రోడ్ల, గృహ నిర్మాణాలు, ఉద్యోగుల వేతనాలు తదితర వాటికి వినియోగించే నిధులన్నీ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారా వసూలు చేసినవేనన్నారు. నూతన సంస్కరణల వలన పన్నుపై పన్ను విధించే విధానానికి స్వస్తి పలికారన్నారు. సంస్కరణలో భాగంగా 5 లేక 18 శాతం పన్నులను మాత్రమే వసూలు చేస్తున్నారన్నారు. విలాస వస్తువులు, పొగాకు వంటి వస్తువులపై మాత్రమే 40 శాతం పన్ను ఉందన్నారు. ఈ విధానం వలన మధ్య, పేద తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. జీఎస్టీ సంస్కరణల వలన రాబడి తగ్గుతుందని అందరూ భావించారని జీఎస్టీ అధికారులు, అకౌంటెంట్స్, ఆడిటర్స్, ట్యాక్స్‌ప్రాక్టీసర్స్‌లందరూ సముష్టిగా కృషితో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 65 లక్షల నుంచి 1.43 కోట్లకు పెరిగిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఉపాధ్యక్షుడు సాధు గోపాలకృష్ణ, మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురేష్, ఆడిటర్ల సంఘ అధ్యక్షుడు వరదరాజులు, జీఎస్టీ సహాయక కమిషనర్ రాజనరసింహారెడ్డి, సెంట్రల్ జీఎస్టీ తిరుపతి సహాయక కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, CHITTIBOYINA NAGESWARUDU S/o CHITTIBOYINA SHESHAIAH (Old Name), residing at D.No.00 Bhumayapalle Village, Khajipeta Mandal, YSR Kadapa Dist, A.P-516203 hereby declare that I have changed my name as CHITTIBOINA NAGESWARUDU S/o CHITTIBOINA SESAIAH (New Name) for all future purposes

CHANGE OF NAME
I, Kalle Krishnaveni alias Enjala Krishnaveni (Old Name), W/o Enjala Srinivas, D.No. 3/90, Ramaiahpally (V & Post), Puttapaka, Karimnagar (Dist), Telangana hereby declare that I have changed my Name as Kalle Krishnaveni (New Name) for all future purposes.

15న లింగమయ్య స్వామి తిరునాల

పోతురాజు వెండి విగ్రహం

కొండాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చౌటిపల్లె ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఈనెల 15వ తేదీ లింగమయ్య స్వామి తిరునాల వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ మాజీ సర్పంచి వెల్లాల రామలింగేశ్వరరెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రతి ఏడాది పుష్యమాసం చివరి గురువారం గ్రామంలో తిరునాల నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దాతల సహకారంతో సుమారు రూ.12 లక్షలతో వ్యయంతో 5 కేజీల వెండిని వినియోగించి 'పోతురాజు విగ్రహం' తయారు చేయించినట్లు తెలిపారు. పూర్వం పోతురాజు ఊరు చుట్టూ ఖడ్గం పట్టుకుని తిరిగేవారని తద్వారా అంటువ్యాధులు, కలరావంటి వ్యాధులు రాకుండా గ్రామాన్ని కాపాడేవాడని ప్రజల నమ్మకం.

ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం కడప కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ. . మధ్యాహ్న భోజన కార్మికుల ఉద్యోగ భద్రత స్మార్ట్ కిచెన్ల రూపంలో దూరం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మీ చేతిలోనే పసిపిల్లల ప్రాణాలు.. అప్రమత్తంగా ఉండండి

స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ వంశీధర్

ఖాజీపేట, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులు నడిపే డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సీఐ వంశీధర్ సూచించారు. ఖాజీపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతే ముఖ్యమని, ప్రతీ స్కూల్ బస్సులో సహాయకులను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. యాజమాన్యాలు అనుభవం గల నైపుణ్యంతో కూడిన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని డ్రైవర్ల లైసెన్స్‌లను పరిశీలించారు. విద్యార్థులను ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్ణయించిన ప్రదేశాల్లోనే బస్సులను నిలపాలని సూచించారు. డ్రైవర్లు అధిక స్పీడ్, మద్యం సేవించి, సెల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరని, సీట్లకు మించి విద్యార్థులను తీసుకెళ్లరాదని స్పష్టం చేశారు.

అవగాహనతో ప్రమాదాల నివారణ

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: నిర్లక్ష్యం వీడి అప్రమత్తంగా ఉండి, రహదారి నియమాలపై అవగాహన కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ఆర్టీవో మనీష అన్నారు. జాతీయ రహదారి మాసోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యా సంస్థల వాహనాల డ్రైవర్లు, సహాయకులు, సూపర్‌వైజర్లు, నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ.. విద్యార్థులు వాహనంలో ఉన్నప్పుడు అత్యంత జాగ్రత్తగా నడపాలని తెలిపారు. సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం ద్వారా జరిగే ప్రమాదాలను వివరించారు. అనంతరం అగ్నిమాపక అధికారులు వాహనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ఎంవీఐ నారాయణ నాయక్, ట్రాఫిక్ సీఐ రాజగోపాల్, అగ్నిమాపక అధికారి వీరన్న, కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజశ్రీ మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 88/2024
తప్పెట రెడ్డెరి పెద్ద ఓబులరెడ్డి, తండ్రి పెద్ద సుబ్బారెడ్డి, గడ్డమాయపల్లె గ్రామం, మైదుకూరు మండలం, కడప జిల్లా - వాది
Vs
తప్పెట చంద్ర ఓబులరెడ్డి, తండ్రి లేట్ చిన్న నరసింహారెడ్డి, గడ్డమాయపల్లె గ్రామం, మైదుకూరు మండలం, కడప జిల్లా, ప్రస్తుతం అయ్యప్పస్వామి వీధి, కమలాపురం మండలం, కడప జిల్లా. - ప్రతివాది
దావాలో ప్రతివాదికి సమన్ మరియు I.A. 807/2024లో నోటీసు
వాది దావా అగ్రిమెంటును గురించి నీపైన స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ నిమిత్తం దావా ఆస్తిని గురించి రిజిష్టర్ దస్తావేజును వ్రాయించమని కోరి దావా దాఖలు చేసినాడు. అందులోనే నీవు సదరు ఆస్తిని ఇతరులు ఎవ్వరికీగాని దస్తావేజులు వ్రాయించకూడదని ఇంజంక్షన్ కోరి I.A. No. 807/2024 పిటీషన్ను దాఖలు చేసినాడు. ఇందులో నీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 23-01-2026 తేదీన పగలు గం॥ 10-30 నిలకు పై తెలిపిన కోర్టులో హాజరై తెలుపుకోవలయును. లేనంతట కోర్టు వారు నీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు : సి.సుదర్శనరెడ్డి, బి.శ్రీనివాసులరెడ్డి, అడ్వకేట్స్, ప్రొద్దుటూరు.
ఎస్.షబ్బీర్, అడ్వకేట్, మైదుకూరు.

విద్యాలయాల్లో సంక్రాంతి ముందస్తు సంబరాలు

జమ్మలమడుగులో హరిదాసు వేషధారణలో చిన్నారులు

అన్ని పాఠశాలల్లో సంక్రాంతి ముందస్తు సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణలో భోగి మంటలు, పాలపొంగు, కోలాట నృత్యం తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సంప్రదాయ వారసత్వాలను ఈ తరం పిల్లలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

-న్యూస్‌టుడే, బృందం

దువ్వూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేసిన ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు

కొండాపురం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో హరిదాసు వేషధారణలో విద్యార్థులు

చాపాడు మండలం నక్కలదిన్నె పాఠశాలలో సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సురక్షిత ప్రయాణమే లక్ష్యం

మైదుకూరు, న్యూస్‌టుడే : జాతీయ రహదారిపై ప్రయాణం సురక్షితం చేసేలా హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ ప్రతినిధులు మైదుకూరు మండలం బసవాపురం టోల్‌గేట్ సిబ్బందికి శనివారం శిక్షణ ఇచ్చారు. ఉద్యోగులు వృత్తి నైపుణ్యం మెరుగు పరచుకోవడం, ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం అందించాలని సూచించారు. ప్రతినిధులు తిరునగరి నటరాజ్, ఎస్.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ప్రొద్దుటూరు గ్రామీణ : 33 కేవీ ఫీడర్ల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎస్పీడీసీఎల్ పట్టణ డీఈ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వీధులు, రోడ్లపై కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బంది తొలగిస్తారన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

అలరించిన కవి సమ్మేళనం

కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు, పద్య కవులు, కళాకారులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: కడపలోని ప్రసిద్ధ కవులు, రచయితలతో ఆకాశవాణి కడప కేంద్రంలో ఆకాశవాణి ప్రాంగణంలో శుక్రవారం సంక్రాంతి కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ పద్య కవితలతో సమకాలిన పరిస్థితులను, దేశ విదేశ పరిస్థితులను, ప్రజల జీవన స్థితిగతులను వర్ణిస్తూ కవులు కవితలు వినిపించారు. ఆకాశవాణి కడప కేంద్రం ఉపసంచాలకులు చుండూరు మహేష్, ప్రొఫెసర్ వినోదిని, ఈశ్వర్‌రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

వైవీయూలో ఎఫ్ఎంఎస్ ప్రారంభం

ఎఫ్ఎంఎస్‌ను ప్రారంభిస్తున్న వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయంలో వెబ్‌సైట్ ఫ్యాకల్టీ మేనేజ్మెంట్ సిస్టంను వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. విశ్వవిద్యాలయంలో పని చేసే అధ్యాపకుల రోజువారీ ప్రగతిని నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ఐటీ సెల్ డైరెక్టర్ ఆచార్య తుమ్మలకుంట శివ వెబ్‌సైట్‌లోని ఎఫ్ఎంఎస్ క్షంక్షన్ గురించి వివరించారు. పీఎం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సుబ్రహ్మమణ్యంశర్మ పాల్గొన్నారు.

అంతర పంటల సాగు లాభదాయకం

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో అంతర పంటలు సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని కడప డివిజన్ ఏడీఏ లక్ష్మీ మాధవి అన్నారు. కడప వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయాధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో కలిసి రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా శుక్రవారం పెండ్లిమర్రి మండలం చెన్నరాజుపల్లె పొలాల్లో ప్రకృతి వ్యవసాయంలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి కషాయాల తయారీ, పిచికారీపై అవగాహన కల్పించారు.

యువతలో కర్తవ్య బోధనను పెంపొందిస్తాయి

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుసూదన్‌రావు

కమలాపురం, న్యూస్‌టుడే: వివేకానందుడి బోధనలు యువతలో ఆత్మగౌరవం, ధైర్యం, కర్తవ్య బోధనను పెంపొందిస్తాయని న్యాయమూర్తి మధుసూదన్‌రావు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆ కూడళ్లు దాటితే అదే పది వేలు!

అప్రమత్తంగా లేకుంటే ప్రమాదం తప్పదు

అలంఖాన్‌పల్లె సమీపంలోని ఇర్కాన్ కూడలిలో దుస్థితి ఇది

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో 62 బ్లాక్ స్పాట్లు ఉన్నట్లు రవాణా-ఆర్అండ్‌బీ అధికారులు గుర్తించారు. కానీ కొన్ని చోట్ల ప్రమాద నివారణ చర్యలు చేపట్టినప్పటికీ చాలా ప్రాంతాలు అలానే వదిలేశారు. ఆ ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. బ్లాక్ స్పాట్ల వద్ద నివారణ చర్యలు చేపడితే ఎంతో మందిని ప్రాణాపాయం నుంచి తప్పించొచ్చు.

★ నగరంతో పాటు శివారు ప్రాంతంలోని రాజంపేట వైఎస్సార్ కూడలి అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఈ కూడలి వద్దకు వస్తే రెండు కళ్లు పని చేయాలి.. లేదంటే ప్రాణాలు పోతాయి. రెప్పపాటులో వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదాలు జరిగే వీలుంది. ఈ కూడలి వద్ద కేవలం ఒక రోడ్డుపై మాత్రమే స్పీడ్ బ్రేకులున్నాయి. మిగిలిన మూడు రోడ్లపై ఎలాంటి స్పీడ్ బ్రేకులు లేకపోవడంతో పాటు ప్రమాదకర కూడలి అనే బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ కూడలి నగరంలోకి వచ్చే వాహనదారులకు ఎంతో కీలకం. పైగా తిరుపతికి వెళ్లే జాతీయ రహదారిపై కూడలి ఉంది.

★ అలంఖాన్‌పల్లె సమీపంలోని ఇర్కాన్ కూడలి మీదుగానే వాహనాలు తరచూ భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ కూడలి నిర్మాణం సరిగా చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కడప నుంచి వెళ్లే వారు కూడలి వద్దకు రాగానే అటు చలమారెడ్డి పల్లె రోడ్డు.. ఇటు రాజంపేట రోడ్డు వైపు చూసి దాటుకోవాలి, లేదంటే ఏదో ఒక వైపు నుంచి వాహనాలు వచ్చి ఢీకొడతాయి. ఈ కూడలి వద్ద 2022లో మూడు ప్రమాదాలు, 2023లో అయిదు ప్రమాదాలు, 2024లో నాలుగు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.

★ జాతీయ రహదారి కావడంతో భారీ వాహనాలు రోడ్డు పక్కనే ఆపడం వల్ల రాత్రి వేళల్లో కనిపించకపోవడంతో ఇతర వాహనదారులు వచ్చి ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల ఈ కూడలి సమీపంలో ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.

సీతారామయ్య కృషి అమోఘం



సీతారామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు లయన్ చిన్నపరెడ్డి

వైవీయూ, న్యూస్‌టుడే: దివంగత సిద్దవటం సీతారామయ్య పర్యాటక రంగానికి చేసిన కృషి అమోఘమని ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు లయన్ చిన్నపరెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దనరాజు అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శుక్రవారం సిద్దవటం సీతారామయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. రెడ్డిసేవాసమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, న్యాయవాది భారవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగుల రిలే దీక్షలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని ఆర్టీసీ ఎన్ఎంయూ జోనల్ నాయకులు సుబ్బారావు స్పష్టం చేశారు. కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 53వ రోజుకు చేరాయి. ఆర్ఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్టీసీ ఆర్ఎం చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించకుంటే ఎన్ని రోజులైన దీక్షలు చేస్తామన్నారు. ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి సుధాకర్ ఉన్నారు.

దీక్షలో పాల్గొన్న ఎన్ఎంయూ నాయకులు

పెండ్లిమర్రిలో చిన్నారిని భోగి పండ్లతో ఆశీర్వదిస్తున్న ఉధ్యాపకులు

కడపలోని సాంఘిక వసతి గృహంలో భోగి మంట వద్ద విద్యార్థినుల సందడి

ముందే వచ్చిన సంక్రాంతి

విద్యాలయాల్లో సంబరాలు

జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాలయాల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు కావడంతో ఆయా విద్యాసంస్థల్లో వేడుకలు చేపట్టారు. రంగురంగుల హరివిల్లులు, గొబ్బెమ్మలతో పండుగ వాతావరణాన్ని తలపించాయి. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. భోగి మంటల చుట్టూ కోలాటాలు, నృత్యాలు చేస్తూ అలరించారు.

- న్యూస్‌టుడే, బృందం

రామరాజుపల్లెలో ఆకట్టుకున్న నాగార్జున స్కూల్ చిన్నారుల నృత్య ప్రదర్శన

ఓంశాంతినగర్‌లో సంప్రదాయ దుస్తులతో ఫోకస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

వేంపల్లె చైతన్య పాఠశాలలో అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

'పరిహారంతో ఎలాంటి సంబంధం లేదు'

కడప చిన్నచౌకు: కలివికోడి నష్ట పరిహారం విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని ఏపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిరెడ్డి అన్నారు. కడప ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. సీబీసీఐడీ వారు విచారించినది వాస్తవమేనన్నారు. కలివికోడి విషయంలో తాను ఎలాంటి అక్రమాలకు, అవినీతికి పాల్పడలేదన్నారు.

ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

పులివెందుల, న్యూస్‌టుడే: ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ అన్నారు. శుక్రవారం కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

★ విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొంది భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవాలని డీఎస్పీ మురళీనాయక్ అన్నారు. పులివెందులలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసించే విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

వాజ్‌పేయీకి నివాళి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప ఎర్రముక్కపల్లెలోని వాజ్‌పేయీ విగ్రహానికి శుక్రవారం 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. వాజ్‌పేయీ చేసిన కార్యక్రమాలను ఆయన వివరించారు. అనంతరం జిల్లా భాజపా నాయకులతో కలిసి పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. జిల్లా భాజపా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు.

ఫిబ్రవరిలో జాతీయ సదస్సు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కళాశాల సిబ్బంది

కడప విద్య, న్యూస్‌టుడే: నగరంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మను) పాలిటెక్నిక్ కళాశాలలో ఫిబ్రవరి 12, 13 తేదీలలో జాతీయ స్థాయి సదస్సు జరగనుందని ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ ముక్సిత్‌ఖాన్ అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో శుక్రవారం అధ్యాపకులతో కలిసి సదస్సుకి సంబంధించిన పోస్టర్లు, బ్రోచర్లను ఆవిష్కరించారు. కోఆర్డినేటర్ డాక్టర్ హకీముద్దీన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా కక్షిదారులైన మల్లె రాజేష్ మరియూ నామా సాయి శృతి వారు ఇచ్చిన సూచనల మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా! మా కక్షిదారుడు అయిన మల్లె రాజేష్ క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని 05.01.2026వ తేదీన పత్తి ఆంజనేయులు కుమార్తె అయిన నామా సాయి శృతి వద్ద నుండి విక్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసియున్నారు. మా కక్షిదారుడైన మల్లె రాజేష్‌కు అమ్మిన వారైన నామా సాయి శృతికి షెడ్యూలు దాఖలా ఆస్తి ఆమె తండ్రి అయిన పత్తి ఆంజనేయులు వ్రాయించిన వీలునామా తేదీ : 15.07.2024 ద్వారా సంక్రమించి ఆమె స్వాధీనానుభవంలో వున్నది. అయితే సాయి జస్వంత్ అను అతను క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తికి, అతనికి ఎటువంటి సంబంధం గానీ, హక్కు అనుభవం గానీ లేకున్నా అతను పత్తి ఆంజనేయులు రెండవ భార్య కుమారుడనని చెప్పుకొనుచూ తనకు పత్తి ఆంజనేయులు 20.02.2023వ తేదీన ఒక వీలునామా వ్రాయించాడని ప్రజలను నమ్మబలుకుచూ, తద్వారా ఇతరులకు షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మవలెనని ప్రయత్నం చేయుచున్నారని తెలిసినది. షెడ్యూలు దాఖలా ఆస్తి పత్తి ఆంజనేయులు చివరి వీలునామా తేదీ : 15.07.2024 ద్వారా నామా సాయి శృతికి సర్వ సంపూర్ణ హక్కులు సంక్రమించి యున్నవి. తద్వారా విక్రయ దస్తావేజు 05.01.2026 ద్వారా మా కక్షిదారునికి సంక్రమించినది. కనుక యావన్మందికి తెలియజేయడం ఏమనగా క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి మీద సాయి జస్వంత్‌కు ఎటువంటి సంబంధం లేదు, ఎవరైనా సాయి జస్వంత్‌తో షెడ్యూలు దాఖలా ఆస్తి మీద ఎటువంటి లావాదేవీలు, క్రయవిక్రయాలు జరుపవద్దని మనవి. ఒకవేళ జరిపిన యెడల వారికి ఎటువంటి హక్కులు సంక్రమించవని తెలియజేస్తూ మా కక్షిదారులు తీసుకొనబోవు సివిల్ మరియూ క్రిమినల్ చర్యలకు వారు బాధ్యత వహించగలరని తెలియజేయడమైనది.

షెడ్యూలు

కడప డి., కడప అర్బన్ సబ్.డి., కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన పాత కడప మజరా 11వ వార్డు, కార్పొరేషన్ వార్డు నెం. 32 రుకు చెందిన దేవుని కడపలోని కార్పొరేషన్ డోర్ నెం. 32/71-2-1, అసెస్‌మెంటు నెం. 1013086355 రు గల ఆర్.సి.సి. స్లాబ్ మహడి మిద్దె ఇల్లు, బిడువు జాగా వగైరాలు అనగా ఉక్కాయపల్లె గ్రామం పొలంలో : సర్కారు పుంజ డి.నెం. 567/1 రులో య 5.85 సెంట్లు పైకి య 0.05 సెంట్లు లేక 0.020 హెక్టార్లు గల జాగా. ఈ జాగాలో వుండు ఆర్.సి.సి. స్లాబ్ మహడి మిద్దె ఇల్లు, బిడువు జాగా వగైరాలకు **హద్దులు : తూర్పు :** ఇతరుల జాగా, **పడమర :** పత్తి నారాయణ గారి డోర్ నెం. 32/72 రు గల ఇల్లు, **ఉత్తరం :** కాలువ, **దక్షిణం :** రోడ్డు.

డి.అరవింద్, టి.మోహన్ క్రిష్ణ,
అడ్వకేట్స్, కడప.

ప్రశ్నించే వారి గొంతు నొక్కేస్తారా?

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపిస్తున్న విద్యార్థి సంఘాలు, ఉద్యోగాలు కావాలంటున్న యువజనుల గొంతు నొక్కాలని చూస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర హెచ్చరించారు. కడప కలెక్టరేట్ ఎదుట శుక్రవారం విద్యార్థి, యువజనసంఘాలు ఆందోళన చేపట్టాయి. కొందరు విద్యార్థి సంఘాల నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

కడప విద్య, న్యూస్‌టుడే : కడప నగరంలోని నగరపాలక ఉర్దూ బాలుర, సాలెనాగయ్య ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం ఎస్టీయూ అకడమిక్ ఫోరం రూపొందించిన పదోతరగతి స్టడీ మెటీరియళ్లను నాయకులు పంపిణీ చేశారు. ఎస్టీయూ రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు ఎస్ఎండీ ఇలియాస్‌బాషా మాట్లాడుతూ.. పదోతరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఎస్టీయూ సీనియర్ నాయకులు జయరామయ్య, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాదిక్‌అలీ, సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్‌అబ్దుల్‌వాజిద్ పాల్గొన్నారు.

భాజపా జెండా తొలగించిన వారిని శిక్షించాలి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని పూల అంగళ్ల కూడలిలో ఉన్న భాజపా జెండాను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారని వెంటనే వారిని శిక్షించాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏపీమార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ వంగల శశిభూషణ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భానుప్రకాష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు భాజపా జెండాను తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించారు. పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఉన్న భాజపా స్తంభానికి ఉన్న జెండాను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించడంపై వారు తీవ్రంగా ఖండించారు.

ప్రమాణం చేసిన పురపాలక ఛైర్మన్

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్ తప్పు చేశారని అందు వల్లనే తనపై దాడి జరిగిందని తెదేపా నాయకులు గురువారం ఆరోపించారు. దీనిపై స్పందించిన పురపాలక ఛైర్మన్ తాను ఏ తప్పు చేయలేదని, ఎవరూ తనపై దాడి చేయలేదని అమ్మవారి వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధమని ప్రకటించారు. ఈ మేరకు పట్టణంలోని సుంకులమ్మ ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని తెదేపా నాయకులు సవాల్ విసిరడంతో శుక్రవారం ఆయన ఆలయం వద్దకు వెళ్లి ప్రమాణం చేశారు.

కాలిపోయిన విద్యుత్తు దీపాలు

వేంపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని వీరన్నగట్టుపల్లెలో శుక్రవారం రెండు కోతులు విద్యుత్తు హైటెన్షన్ తీగలపై పడి మృతి చెందడంతో పాటు 55 ఎల్ఈడీ వీధి దీపాలు కాలిపోయాయి. గ్రామంలోని గంగమ్మచెట్టు వద్ద ఆ కోతులు విద్యుత్తు తీగలపై పడడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించి పంచాయతీకి చెందిన రూ. 1.20 లక్షల విలువ చేసే 55 ఎల్ఈడీ వీధి దీపాలు కాలిపోయాయని గ్రామ సర్పంచి నాగమ్మ, కార్యదర్శి సుధా తెలిపారు.

రైలులో మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: గోవా రాష్ట్రానికి చెందిన 11 మద్యం సీసాలను రైలులో తరలిస్తున్న షోలాపూర్‌కు చెందిన బసవరాజును కడపలో అరెస్టు చేసినట్లు కడప రైల్వే జీఆర్పీ, ఆర్పీఎఫ్ ఎస్సైలు సునీల్‌కుమార్‌రెడ్డి, నాగభూషణంలు తెలిపారు. చెన్నై నుంచి ముంబయికి వెళుతున్న రైలులో ఇతను మద్యం సీసాలు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. అతను అదే ట్రైన్‌లో బెడ్ రోలర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు.

నేడు టీచర్స్ హౌస్‌బిల్డింగ్ సొసైటీ సమావేశం

కడప విద్య, న్యూస్‌టుడే: నగరంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 9.30 గంటలకు టీచర్స్ హౌస్‌బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరగనుందని అధ్యక్ష, కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, బాలశౌరిరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో పబ్బాపురం ప్లాట్ల సాధన వ్యవహారంపై ప్రత్యేక చర్చలు జరపనున్నామని తెలిపారు.

ఇద్దరు ఎస్సైల బదిలీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో పని చేస్తున్న ఇద్దరు ఎస్సైలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొద్దుటూరు ఒకటో పట్టణ ఠాణాలో పని చేస్తున్న శ్రీకాంత్‌ను ప్రొద్దుటూరు గ్రామీణ ఠాణాకు, మైదుకూరులో పని చేస్తున్న బి.అరుణ్‌రెడ్డిని వీఆర్ కడపకు బదిలీ చేశారు. బదిలీ అయిన ఎస్సైలు రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు.

పెన్షన్ బిల్లు రద్దు చేయకపోతే ఉద్యమిస్తాం

మాట్లాడుతున్న కళ్యా సుధాకర్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: పెన్షన్-2025 బిల్లు రద్దు చేయకపోతే ఉద్యమిస్తామని ఆలిండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళ్యా సుధాకర్ అన్నారు. బీఎస్ఎన్ఎల్ జీఎం కార్యాలయంలో ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్-2025 బిల్లు విభజించు-పాలించు అన్న రీతిలో ఉందని విమర్శించారు. వెంకటేశ్వర్లు, బాల గోవిందప్ప, హరినాథ్‌రెడ్డి, కొండన్న, ఓజికే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ కడప పరిధి ఈఈ హరిసేవ్యానాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా రెండో శనివారం విద్యుత్తు సబ్‌స్టేషన్లలో నిర్వహణ కారణంగా సరఫరా నిలుపుదల చేస్తామన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు కడప, చెన్నూరు, వల్లూరు, పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో శనివారం విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన

కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం కడప కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల ఉద్యోగ భద్రత స్మార్ట్ కిచెన్ల రూపంలో దూరం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా, నాయకులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండ్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో కడప ఆర్టీసీ బస్టాండ్ సొంత ఊళ్లకు వెళ్లే విద్యార్థులతో వద్ద శుక్రవారం కిక్కిరిసింది. కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాలతో పాటు పులివెందుల, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులతో బస్సులు నిండిపోయాయి. ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు.

కోన చెరువుకు తరలిన కృష్ణమ్మ

స్పందనకు వందనం

లింగాల, న్యూస్‌టుడే: వెలిదండ్ల వరదరాజస్వామి సమీపంలోని పాత చెరువుకు లింగాల కుడికాలువ నుంచి వెలిదండ్ల ఎత్తిపోతల పథకం ద్వారా శుక్రవారం కృష్ణాజలాలను తరలించారు. పెంచికల బసిరెడ్డి జలాశయం(పీబీఆర్)లో జలాలు పుష్కలంగా ఉన్నా... ఏఈలు, డీఈలు, లస్కర్ల కొరతతో 17 ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులు, కుంటలను నింపలేని పరిస్థితి తలెత్తిందని ఈ నెల 2న 'కృష్ణమ్మా..దరిచేరేదెప్పుడమ్మా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. వేసవిలో సాగు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చెరువులు, కుంటలు నింపాలని అధికారులను ఆదేశించడంతో జలాలను విడుదల చేశారు.

(c) eenadu